ఈనాడు
అల్లూరి సీతారామరాజు

దీపం శివం.. ప్రకాశం శుభం

కళాశాల ప్రాంగణంలో దీపశోభ

వైభవంగా 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' కార్తిక దీపోత్సవం

ఈనాడు డిజిటల్, అనకాపల్లి
న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

దీపకాంతులతో నర్సీపట్నం బాలికల కళాశాల మైదానం ధగధగా వెలిగిపోయింది. ప్రమథ నాథుడైన పరమశివుడిని స్మరిస్తూ ప్రతి ఒక్కరినోటా ఓంకార నాదం ప్రతిధ్వనించింది. మార్మోగిన వేదమంత్రోచ్చారణతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆతిథ్యంలో శనివారం సాయంత్రం నర్సీపట్నంలో 'కార్తిక దీపోత్సవం' అంగరంగ వైభవంగా జరిగింది. వందలాది మంది మహిళలు, యువతులు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణతో కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు. కార్తిక దీపోత్సవానికి ఎలాంటి విఘ్నాలు కలగకుండా అర్చకులు ఫణికుమార్‌శర్మ నేతృత్వంలో తొలుత గణపతి పూజ నిర్వహించారు. జ్యోతిష్య, ఆధ్యాత్మిక వేత్త నిట్టల ఫణిభాస్కరశర్మ ప్రవచనం చేశారు. కార్తిక మాస విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం సామూహికంగా మహిళలతో దీపోత్సవ పూజ జరిపించారు. సుమారు మూడువేల మంది మహిళలు, చిన్నారులు, యువతులు రెండు గంటలపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. భక్తి ప్రపత్తులతో మహిళలు దీపాలు వెలిగించి.. కైలాసనాథుడిని ప్రార్థించారు. మహా హారతితో కార్యక్రమం ముగిసింది. దీపోత్సవానికి సిద్ధం చేసిన మైదానం పూర్తిగా నిండిపోయింది. అనేకమంది బ్యారికేడ్ల బయటనుంచే దీపారాధనను వీక్షించారు.

జ్యోతి వెలిగిస్తున్న అయ్యన్న దంపతులు

పూజలు చేస్తున్న మహిళలు

సరిలేని నారి.. సేంద్రియ సిరి!

వ్యవసాయంలో రాణిస్తున్న ఉన్నత విద్యావంతురాలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

చదివిందేమో ఎంఏ, బీఎడ్.. చేసేది సేంద్రియ వ్యవసాయం. ప్రణాళికబద్ధంగా విభిన్న పంటలు సాగుచేస్తూ ప్రత్యేకత చూపుతోంది ఓ గిరిజన యువతి. వ్యవసాయంలో, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రాణిస్తూ రైతు నేస్తం పురస్కారానికి ఎంపికైంది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతులమీదుగా ఇటీవల అవార్డు అందుకున్న అడపా లక్ష్మిపై ప్రత్యేక కథనం.

గూడెంకొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ నిట్టమామిడిపాలెంకి చెందిన లక్ష్మి.. తండ్రికి వ్యవసాయంలో సాయపడుతూ పెరిగింది. దీంతో వ్యవసాయంపై మక్కువ పెంచుకుంది. తండ్రి 2010లో చనిపోవడంతో ఒక్కసారిగా కుంగుబాటుకు గురైంది. 2015లో ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఎంఏ బీఎడ్ పూర్తిచేసింది. ఈ కోర్సు పూర్తయిన తరువాత ఉపాధ్యాయ వృత్తిలోకి వెళ్లవచ్చు. అలా కాకుండా వ్యవసాయం చేయాలనుకుంది. 2016 నుంచి వివిధ పంటల సాగు ప్రారంభించింది. తల్లిదండ్రుల ద్వారా వచ్చిన పది ఎకరాల భూమిలో సేంద్రియ పంటల సాగుకు శ్రీకారం చుట్టింది. కాఫీ, మిరియాలు, రాజ్‌మా చిక్కుళ్లు, పసుపు, అల్లం, మామిడి, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేస్తూ మంచి దిగుబడులు సాధిస్తోంది. సాగుతోపాటు వ్యవసాయ సదస్సులకు, మార్కెటింగ్ సమావేశాలకు హాజరై అవగాహన పెంచుకుంది. తన పంటలకు తానే స్వయంగా విశాఖ, బెంగుళూరు వంటి ప్రాంతాల్లో మార్కెటింగ్ చేసుకుని లాభాలు ఆర్జిస్తోంది. సేంద్రియ పంటలతోపాటు అనుబంధ రంగాలపైనా దృష్టి సారించింది. ఈ ఏడాది నుంచి పెరటికోళ్లు, చేపల పెంపకాన్ని ప్రారంభించింది. ఫుడ్ ప్రాసెసింగ్‌లోనూ అనుభవం సాధించి ధ్రువీకరణ పత్రం కూడా అందుకుంది..

రైతుసేవా పురస్కారం అందుకుంటూ..

కుటుంబసభ్యుల ప్రోత్సాహం: లక్ష్మి చేస్తున్న సేంద్రియ వ్యవసాయానికి కుటుంబసభ్యుల ప్రోత్సాహం దక్కుతోంది. సోదరులు, సోదరి, బావ ఆమెకు సాయపడుతుండటంతో ధైర్యంగా పంటల సాగు చేపడుతోంది. వీరి సహకారంతోనే రాష్ట్రస్థాయి వ్యవసాయ సదస్సులకూ హాజరవుతోంది. పూర్తి సేంద్రియ వ్యవసాయం చేస్తూ ప్రత్యేకత చాటుతోంది. హైదరాబాద్‌లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు.

ఆరోగ్యకర ఆహారం కోరుకుంటున్నారు

జనాభాకు తగ్గట్లుగా ఆహార ఉత్పత్తుల సాగు జరగడం లేదు. ఇదే తరుణంలో ప్రజలు మంచి ఆరోగ్యకరమైన ఆహారాన్ని కోరుకుంటున్నారు. అందుకే ఎలాంటి రసాయనాలు వినియోగించకుండా సేంద్రియ విధానంలో పండిస్తే లాభాలు తప్పక వస్తాయి. వ్యవసాయ అనుబంధ రంగాలపైనా పట్టు సాధిస్తే నష్టాలు ఉండవు. నాకు పురస్కారం రావడంలో కుటుంబసభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉంది.

– లక్ష్మి, రైతునేస్తం పురస్కార గ్రహీత

ఏరు దాటాలి

వాగు దాటుతున్న ఎర్నాపల్లి గ్రామ గిరిజనులు

చింతపల్లి మండలంలోని ఎర్రబొమ్మలు పంచాయతీ ఎర్నాపల్లి గ్రామానికి వెళ్లాలంటే మధ్యలో రెండు వాగులు దాటాలి. తుపాను కారణంగా కురిసిన వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. నాలుగు రోజులైనా ప్రవాహం తగ్గలేదన్నారు. ఈ క్రమంలో నిత్యావసర సరకులు తెచ్చుకోవడానికి, ఆసుపత్రికి వెళ్లేందుకు అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లోతైన వాగును ప్రమాదకరంగా దాటుతున్నారు. ప్రభుత్వం స్పందించి వంతెనలు నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చింతపల్లి గ్రామీణం

ఊరు చేరాలి

ట్రాక్టర్‌లో చాపరాయి గెడ్డ దాటుతున్న సచివాలయ సిబ్బంది

తుపాను ప్రభావంతో గిరిజన గ్రామాల్లో పింఛను పంపిణీకి సిబ్బంది సాహసం చేస్తున్నారు. పోతంగి పంచాయతీ పరిధిలోని పెదపాడు, కోసింగి, చంపాపట్టి, జాకరవలస, శీలంగొంది గ్రామాలకు వెళ్లే మార్గంలో చాపరాయి గెడ్డ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేసేందుకు సచివాలయ సిబ్బంది ట్రాక్టర్‌లో గెడ్డను దాటి అక్కడకు చేరుకుని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

– న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

సొగసు చూడాలి

మన్యంలో మంచు అందాలు కనువిందు చేస్తున్నాయి. మొంథా తుపాను కారణంగా కురిసిన వర్షాలు నాలుగు రోజుల పాటు మంచు జాడ లేదు. వర్షాలు తెరిపివ్వడంతో మంచు కురుస్తోంది. పర్యాటకులు వివిధ ప్రాంతాల నుంచి తరలి వస్తున్నారు. శనివారం ఉదయం పెదబయలు మండలం కిముడుపల్లి మాటీలో శనివారం ఉదయం మంచుదుప్పటి పరుచుకున్న దృశ్యమిది. – న్యూస్‌టుడే, పెదబయలు

రూ.వెయ్యి కోట్ల.. పరిహారం వేడుక

ముంపు మండలాల్లో పండగ వాతావరణం

నిర్వాసితుల మోములో సంతోషం

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

వేలేరుపాడు, వేలేరుపాడు గ్రామీణ, కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితులకు పునరావాస పరిహారం రూ.వెయ్యి కోట్లు జమ చేయడంతో ముంపు మండలాల్లో శనివారం పండగ వాతావరణం నెలకొంది. వేలేరుపాడులో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన చెక్కుల పంపిణీకి వేలాది మంది తరలివచ్చారు. అంతకు ముందు మంత్రి నిమ్మల, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, శిరీషాదేవి, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, జడ్పీ ఛైర్మన్ ఘంటా పద్మశ్రీలకు రాష్ట్ర సరిహద్దు గ్రామం మేడేపల్లి వద్ద కూటమి నాయకులు, నిర్వాసితులు ఘన స్వాగతం పలికారు. సభా ప్రాంగణం వరకు ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వేదికపై వేలాది మంది కరతాళ ధ్వనుల మధ్య ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జేసీ అభిషేక్ గౌడ, జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ, కేఆర్‌పురం ఐటీడీఏ పీవో రాములునాయక్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిర్వాసితుల ఖాతాల్లో పరిహారం జమ

కూనవరం, న్యూస్‌టుడే: పోలవరం ముంపు గ్రామాల్లోని నిర్వాసితుల ఖాతాలకు పరిహారం జమవుతోంది. పశ్చిమ గోదావరి జిల్లా వేలేరుపాడు మండలంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం బహిరంగ సభ నిర్వహించిన అనంతరం సాయంత్రం నుంచి నిర్వాసితుల ఖాతాల్లో ఇళ్ల విలువకు సంబంధించిన పరిహారాలు జమయ్యాయి. వ్యక్తిగత పరిహారాలు వచ్చే ఏడాది వస్తాయని అధికారులు చెబుతున్నారు. కూనవరం మండలం నుంచి కొండ్రాజుపేట, టేకుబాక గ్రామాలకు చెందిన వారికి ముందుగా పరిహారం జమవుతోంది. వీరితోపాటు కూళ్లపాడు, పంద్రాజుపల్లి, శబరికొత్తగూడెం గ్రామాల నిర్వాసితులకు త్వరలో జమ కానున్నాయి.

సంక్షోభంలోనూ సంక్షేమం

గత ఐదేళ్ల పాలనలో సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన ఘనత సీఎం చంద్రబాబుదే. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారు. ముంపు మండలాల్లో 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు పరిహారం అందించేందుకు కృషి చేస్తా.

- మిరియాల శిరీషాదేవి, రంపచోడవరం ఎమ్మెల్యే

వికాస్ బ్యాంక్ ఖాతాదారుల సంగతేంటి?

నిర్వాసితుల్లో అయోమయం

చింతూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పోలవరం నిర్వాసితులకు నిర్మాణాలకు సంబంధించి పరిహారం పంపిణీ చేపట్టింది. ఇందులో భాగంగా కూనవరం మండలంలో రెండు గ్రామాలకు చెందిన వారి బ్యాంకు ఖాతాల్లో శనివారం నగదు జమ చేసింది. ఇటీవల బ్యాంకుల విలీనంలో భాగంగా ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) తోపాటు మరో మూడింటిని చైతన్య గోదావరి బ్యాంకులో విలీనం చేశారు. వీటిలో ఖాతాలున్న నిర్వాసితులకు పరిహారం జమ కాలేదు.

★ ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్, ఏపీ వికాస్ బ్యాంకుతోపాటు మరో రెండు బ్యాంకులు చైతన్య గోదావరిలో విలీనమయ్యాయి. ఈ ప్రక్రియతో గత నెలలో సుమారు పది రోజులపాటు లావాదేవీలు నిలిచిపోయాయి. ఇటీవలే సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం విలీనమైన బ్యాంకులు యూనియన్ బ్యాంకు నిర్వహణలోకి రావడంతో ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్‌తో పనిచేస్తున్నాయి. గతంలో ఏపీజీవీబీ ఖాతాదారులకు ఎస్‌బీఐ ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్‌తో సేవలు అందించింది. బ్యాంకు విలీనంతో గ్రామీణ వికాస్ బ్యాంకు ఖాతాదారులకు ఖాతా నంబర్లు మారిపోయాయి. అప్పుడు 11 అంకెలతో ఉన్న ఖాతా నంబరు ప్రస్తుతం 15 అంకెలకు పెరిగింది. ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ కూడా మారిపోయింది.

★ కూనవరం మండలంలో పోలవరం శాఖ గతంలోనే నిర్వాసితుల నుంచి బ్యాంకు ఖాతాలను సేకరించి బిల్లులు చేయడంతో అప్పుడు ఏపీజీవీబీ ఖాతా నంబర్లు ఇచ్చిన నిర్వాసితులకు చిక్కొచ్చిపడింది. ఖాతా నంబరు మారినా పరిహారం జమవుతుందని బ్యాంకు అధికారులు చెబుతున్నట్లు కొందరు ఖాతాదారులు వెల్లడిస్తున్నారు.

★ ఏపీజీవీబీ ఖాతాదారులకు పరిహారం ఎలా జమవుతుందో స్పష్టత లేకపోవడంతో వారంతా అయోమయంలో పడ్డారు. గత నెలలో ఏపీజీవీబీ ఖాతా నంబర్లు మారడంతో కొత్తగా బిల్లు చేసే నిర్వాసితులకు సమాచారం ఇచ్చి పోలవరం అధికారులు ఖాతా నంబర్ల మార్పునకు చర్యలు తీసుకుంటున్నారు.

అన్ని జిల్లా కేంద్రాల్లో పుస్తక ప్రదర్శన

అనకాపల్లి, న్యూస్‌టుడే: ప్రతి జిల్లా కేంద్రంలో పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు విజయవాడ పుస్తక మహోత్సవ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కె.లక్ష్మయ్య, కన్వీనర్ బి.ఉమామహేశ్వరరావు, సొసైటీ ముఖ్య సలహాదారుడు షేక్ రహ్మాన్, జనసాహితి వేదిక రాష్ట్ర కన్వీనర్ బ్రహ్మారెడ్డి తెలిపారు. శనివారం అనకాపల్లి ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీటికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ముందుగా అనకాపల్లి జిల్లా నుంచి ప్రారంభిస్తామని.. తర్వాత శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, పాడేరు, విశాఖలో నిర్వహిస్తామని చెప్పారు. పుస్తక ప్రదర్శన ప్రాంగణానికి అల్లూరి సీతారామరాజు నామకరణం చేశామని, సాహితీ వేదికకు వడ్డాది పాపయ్య పేరు పెట్టామన్నారు. కేజీ నుంచి పీజీ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, బాల సాహిత్యం నుంచి భారతం, రామాయణం వరకు అన్నిరకాల పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. రోజూ మధ్యాహ్నం 3 నుంచి సాహిత్య, సాంస్కృతిక ప్రదర్శనలు, వ్యక్తిత్వ వికాస సదస్సులు, కవి సమ్మేళనం ఉంటాయన్నారు.

సేవలకు గుర్తింపు

సీఎం నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న ప్రవంతి

పెదబయలు, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో గర్భిణులను ఆసుపత్రులకు తరలించి సురక్షిత ప్రసవాలు చేయడంలో కీలకపాత్ర పోషించిన పెదబయలు ఐసీడీఎస్ ప్రాజెక్టు సిబ్బందికి గుర్తింపు దక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. గతనెల 29, 30 తేదీల్లో ఐసీడీఎస్ సిబ్బంది నలుగురు గర్భిణులను పీహెచ్‌సీలకు తరలించి ప్రసవం చేశారు. పీడీ ఝాన్సీరామ్ పడాల్, సీడీపీవో జె.స్రవంతి, సూపర్‌వైజర్లు కె.సింహాచలం, ఎం.సింహాచలం, పి.మంగమ్మ తదితరులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

గిరిజన బాలికల అదృశ్యం

ఉచిత బస్సు వివరాలతో పట్టుకున్న పోలీసులు

రింతాడలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: అదృశ్యమైన గిరిజన బాలికలను గంటల వ్యవధిలోనే పోలీసులు పట్టుకున్నారు. గూడెంకొత్తవీధి మండలం రింతాడ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు వసతిగృహం నుంచి శుక్రవారం ఉదయం బయటకు వెళ్లిపోయారు. పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం అందించి సాయంత్రం వరకు వెతికారు. వారు దొరక్కపోవడంతో సాయంత్రం ఆరు గంటలకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా ద్వారా సమాచారం అందుకున్న గూడెంకొత్తవీధి ఎస్సై సురేశ్ తన బృందంతో రంగంలోకి దిగారు. పాఠశాలకు వెళ్లి వివరాలు సేకరించారు. రాత్రి సమయంలో వసతిగృహ సంక్షేమాధికారిని తీసుకుని విశాఖ వెళ్లారు. ఆ ముగ్గురు బాలికలు ఆధార్‌కార్డు సాయంతో ఆర్టీసీ బస్సులో విశాఖపట్నం వెళ్లినట్లు, రాత్రి 9 గంటల సమయంలో అక్కడి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో అక్కడి పోలీసులను అప్రమత్తం చేసి వారిని పట్టుకున్నారు. రాత్రి 11 గంటలకు వారిని అదుపులోకి తీసుకుని తెల్లవారుజామున 4 గంటలకు రింతాడ వసతిగృహానికి చేర్చారు. సమాచారం అందిన అయిదు గంటల్లోనే అదృశ్యమైన బాలికల ఆచూకీ కనుక్కున్న పోలీసులను పలువురు అభినందించారు.

బాలికలు అప్రమత్తంగా ఉండాలి: ప్రస్తుతం బాలికలపై దాడులు జరుగుతున్నాయని, వారు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ సూచించారు. రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. బాలికలు చదువు, ఆటలపై శ్రద్ధ చూపాలన్నారు. పక్కదారి పడితే భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. బాలికలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిఘా పెట్టాలన్నారు. ఏటీడబ్ల్యూఓ జయనాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర, భవాని తదితరులు పాల్గొన్నారు.

పాపికొండల యాత్రకు పచ్చజెండా

దేవీపట్నం, న్యూస్‌టుడే: పాపికొండల విహారయాత్రకు జలవనరుల శాఖ అధికారులు పచ్చజెండా ఊపారు. మొంథా తుపాను నేపథ్యంలో గత నెల 26 నుంచి పర్యాటక బోట్లను నిలిపివేశారు. వారం రోజుల అనంతరం అనుమతించడంతో ఆన్‌లైన్‌లో టికెట్ల బుకింగ్ మొదలైంది. గండిపోశమ్మ ఆలయం నుంచి ఆదివారం రెండు బోట్లు పాపికొండల పర్యాటకానికి బయలుదేరుతాయని జలవనరుల శాఖ ఏఈ భాస్కర్ చెప్పారు.

వందేభారత్' రీషెడ్యూల్

విశాఖపట్నం: లింక్ రైళ్లు అందుబాటులో లేక పలు రైళ్లను రీషెడ్యూల్ చేసినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం పవన్‌కుమార్ తెలిపారు. శనివారం బయలుదేరాల్సిన విశాఖ- న్యూదిల్లీ (20805) ఏపీ ఎక్స్‌ప్రెస్ ఆదివారం ఉదయం 8 గంటలకు, ఆదివారం ఉదయం 5.45 గంటలకు బయలుదేరాల్సిన విశాఖ-సికింద్రాబాద్ (20833) వందేభారత్ 11.30 గంటలకు బయలుదేరుతాయన్నారు.

కనబడుటలేదు
వయస్సు 62 సం॥లు
ది.12-04-2025 నుండి కనబడుటలేదు.
ఆచూకి తెలిసినవారు
ఈ క్రింది నంబర్స్‌ను సంప్రదించండి.
తగిన పారితోషికం ఇవ్వబడును.
94919 00609
94913 33606
ద్విభాష్యం శ్రీనివాస్

WANTED FACULTY
BALAJEE POLYTECHNIC
Marupalli, Gajapathinagaram, VZM Dist - 535270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	M.TECH / B.TECH
	CSE (COMPUTERS)	M.TECH / B.TECH / MCA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (Male/Female)	D.P.ED, B.P.ED
	LAB ASSISTANTS (DEEE,DME,DCE,DECE,DCME)	DIPLOMA RELEVANT BRANCH

✤ Please send your resumes to E-mail :- balajee.edu@gmail.com
✤ 2024/25 Appearing candidates are also eligible.
Mobile No's :- 8331865609, 8008083353, 7799772299

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక

రంపచోడవరం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ముగ్గురు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో పదో తరగతి విద్యార్థిని చుండం లహరి, అండర్-14 విభాగంలో 8, 9 తరగతుల విద్యార్థినులు పల్లాల శృతిరెడ్డి, చెదల మోనిభార్గవి గత నెలలో కాకినాడలో జరిగిన జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలలో సత్తా చాటి బంగారు పతకాలు సాధించారు. విజయవాడలో ఈ నెల 3 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. గురుకుల పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ అన్నామణి, వైస్ ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, వార్డెన్ అరుణకుమారి, వ్యాయామ ఉపాధ్యాయిని దుర్గాభవాని, ఉపాధ్యాయులు వీరిని అభినందించారు.

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ అన్నామణి, వైస్ ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, పీడీ దుర్గాభవాని

విద్యార్థిని అభినందిస్తున్న కేఎన్ పురం పాఠశాల ఉపాధ్యాయులు

వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు..

ఎటపాక, న్యూస్‌టుడే: కొత్తూరు నారాయణపురం (కేఎన్ పురం) గిరిజన ఆశ్రమ పాఠశాల పదో తరగతి విద్యార్థి అపకా శివమణి అండర్-17 విభాగంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ఈ నెల 1 నుంచి 3 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు కన్నారావు, ప్రసాద్ అభినందించారు.

స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల త్యాగాలు ఎనలేనివి

థింసా నృత్యం చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, పీఓ శ్రీపూజ తదితరులు

పాడేరు, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంత్యుత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో శనివారం ఈ ఉత్సవాలను కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ ప్రారంభించారు. ఈనెల 15 వరకు జరుగుతున్న ఉత్సవాల్లో మొదటిరోజు గిరిజన సంప్రదాయ నృత్యాలతో భారీ ర్యాలీగా ఐటీడీఏ కార్యాలయం నుంచి కాఫీ హౌస్ వద్దకు చేరుకున్నారు. ముందుగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల సేవలను, త్యాగాలను గౌరవించడం ఈ జయంత్యుత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. గిరిజన సాంఘిక సమస్యలపై పోరాడిన సంఘసంస్కర్తల విజయగాథలు కనుమరుగు అవ్వకుండా ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయన్నారు. గిరిజన ఆచార, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. గిరిజన అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఆదికర్మయోగి అభియాన్ ద్వారా జిల్లాలో 521 గ్రామాల అభివృద్ధి ప్రణాళికలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. ఈ ప్రక్రియలో జిల్లాకు జాతీయ అవార్డు లభించిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ సభ్యులు కె.కృష్ణారావు, బొర్రా నాగరాజు, ఏపీఓ ఎం.వెంకటేశ్వరరావు, పరిపాలనాధికారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కమనీయం.. శ్రీనివాసుని కల్యాణం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గొందిపాకలులో తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఆధ్వర్యంలో శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం శనివారం కనులపండువగా జరిగింది. సంప్రదాయబద్ధంగా, వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. గోవిందుని నామస్మరణతో సభా ప్రాంగణం మార్మోగింది. కల్యాణానికి హాజరైన వేలాదిమంది భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. భక్తులకు తిరుపతి లడ్డూ, ప్రసాదం, కుంకుమ పంపిణీ చేశారు. భారీ స్థాయిలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు. మారుమూల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. గొందిపాకలు, బద్దిమెట్ట, చిన్నబరడ, చిక్కుడుబట్టి గ్రామస్థులు ఈ కల్యాణం విజయవంతానికి కృషి చేశారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, ఎంపీపీ కోరాబు అనూషాదేవి, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచి సాగిన వరలక్ష్మి, గోవిందు మాస్టారు, సహకార సంఘం ఛైర్‌పర్సన్ అబ్బాయినాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ హస్వంత్, జనగాని వెంకటగిరి, అయ్యప్పస్వామి, రమేష్ సింహాచలం, వెంకటేశ్వర్లు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గొందిపాకలులో శ్రీనివాసుని కల్యాణం నిర్వహిస్తున్న తితిదే వేద పండితులు

వైభవంగా అంబలం పూజ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు పట్టణ పరిధిలోని అయ్యప్ప దేవాలయ సన్నిధిలో శనివారం సాయంత్రం అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్ప మాలధారులు స్వామియే శరణం అయ్యప్ప అంటూ పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. భారీగా భక్తులు పాల్గొన్నారు.

◄ అంబలం పూజలో మాలధారులు

పరుగుతో మమేకం.. ఉపయోగాలు అనేకం!!

ఆదివారం ప్రత్యేకం

★ 'వైజాగ్ రన్నర్స్' కృషికి ఫలితం
★ మారథాన్ నిర్వహణకు ఏర్పాట్లు

ఈనాడు, విశాఖపట్నం: కొందరి ఆలోచన.. ఎందరికో ప్రేరణగా మారింది. అదే 'వైజాగ్ రన్నర్స్'గా ఏర్పడింది. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహనకు ఏటా చక్కటి కార్యక్రమాలు చేపడుతున్నారు. నిర్వహించే 'మారథాన్'లో వేల మంది భాగస్వాములవుతున్నారు.

ఏడాది	మారథాన్‌లో భాగస్వాములు
2025	అంచనా 10,000
2024	సుమారు 8000
2023	6000
2022	4000

★ పదేళ్ల క్రితం... బాలకృష్ణ (బిజినెస్), భరత్ చౌహాన్ (విశ్రాంత నౌకాదళ కెప్టెన్), కె.శ్రీనివాస్ (బిల్డర్), వైద్యులు డా.రాధిక, డా.గాయత్రి.. ఇలా కొందరు కలిసి అలవాటుగా బీచ్‌లో నడక సాగించేవారు. పలు మారథాన్లలో పాల్గొనేవారు. పరుగుపై ఆసక్తి ఉన్న ఇంకొందరు వీరికి జతయ్యారు. అందమైన బీచ్ రోడ్డునే వేదికగా చేసుకొని 'మారథాన్'లు నిర్వహించాలని భావించారు. 'వైజాగ్ రన్నర్స్' పేరుతో 2021లో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేశారు.

★ 2022 నుంచి ఇప్పటివరకు మూడుసార్లు మారథాన్ నిర్వహించగా ఈ నెల 30న నాలుగోసారి చేపట్టనున్నారు. పరుగుకు వచ్చే వారికి తగిన సౌకర్యాలు కల్పించాలంటే ఆర్థిక సహకారం అవసరం. ఈ సంస్థకు మొదటి నుంచి సంధ్య మెరైన్స్ సంస్థ సహకరిస్తోంది. మరికొందరు విరాళాలు అందిస్తున్నారు.

పోటీ ఇలా..

32 కి.మీ.: 'ఎంజీఎం' గ్రౌండ్ నుంచి కురుసుర జలాంతర్గామి, ఆర్‌కేబీచ్, సీహారియర్ మ్యూజియం, కైలాసగిరి, జూ, సాగర్‌నగర్, ఇస్కాన్ టెంపుల్, పెద్ద రుషికొండ, రామానాయుడు స్టూడియో మీదుగా వెళ్లి ఫిల్మ్‌నగర్ క్లబ్ వద్ద మలుపు తీసుకొని మళ్లీ ఎంజీఎం గ్రౌండ్‌కు చేరుకోవాలి.

21 కి.మీ.: ఎంజీఎం గ్రౌండ్స్ వద్ద ప్రారంభమై బీచ్ రోడ్డు మీదుగా కైలాసగిరి, ఇస్కాన్ టెంపుల్, రాడిసన్‌బ్లూ వద్ద మలుపు తీసుకొని తెన్నేటిపార్క్ మీదుగా ఎంజీఎంకు రావాలి.

10 కి.మీ.: ఎంజీఎం గ్రౌండ్ వద్ద ప్రారంభమై బీచ్ రోడ్డు మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద మలుపు తీసుకొని రోప్ వే వరకు వెళ్లి అక్కడ మలుపు తీసుకొని ఎంజీఎంకు చేరుకోవాలి.

5 కి.మీ.: ఎంజీఎం పార్క్ వద్ద ఆరంభించి ఎన్టీఆర్ విగ్రహం వద్ద మలుపు తీసుకొని వైఎంసీఏ వరకు.

మూడు విభాగాల్లో విజేతలకు బహుమతి (రూ.లలో)

కి.మీ.	32	21	10
విన్నర్	45,000	40,000	15,000
మొదటి రన్నర్	35,000	30,000	10,000
రెండో రన్నర్	25,000	20,000	7,500

నమోదు ఇలా: వైజాగ్ రన్నర్స్, వైజాగ్ మారథాన్ వెబ్‌సైట్ల ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చు.

కేటగిరీలు

★ ఓపెన్‌తో పాటు వయసుల వారీగా ప్రైజ్‌మనీ అందిస్తారు.
★ ప్రతి విభాగంలో పురుషులు, మహిళలకు వేర్వేరుగా విన్నర్‌తో పాటు ఇద్దరు రన్నర్లకు నగదు ప్రోత్సాహకాలుంటాయి.
★ ఓపెన్ కేటగిరీతో పాటు 45-54 వయసుల మధ్య ఒక కేటగిరీ, 55-64 మధ్య ఇంకో కేటగిరీ, అలాగే 65ప్లస్ కేటగిరీ ఉంటాయి.

అన్ని రకాల సౌకర్యాలతో: సరదాగా పరిగెట్టే మేము ఇప్పుడు మారథాన్ నిర్వహిస్తున్నాం. ఆరంభించినప్పటి నుంచి మంచి స్పందన వస్తోంది. పాల్గొనే వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం. ఎక్కడికక్కడ తాగునీటి సదుపాయం, వైద్య సహకారం ఏర్పాటు చేస్తాం. అథ్లెట్లను ప్రోత్సహించేందుకు ఇదో అవకాశం. నగర ప్రజలకు ఆరోగ్యంపై అవగాహనకూ దోహదపడుతుంది' అని వైజాగ్ రన్నర్స్ సభ్యులు భరత్ చౌహాన్ పేర్కొన్నారు.

పోలీసు కార్యాలయంలో రక్తదాన శిబిరం

రంపచోడవరం, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని రంపచోడవరంలోని పోలీసు కార్యాలయంలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటైంది. డీఎస్పీ సాయిప్రశాంత్ శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. ప్రాంతీయ ఆసుపత్రి డాక్టర్ స్పందన, సీఐలు సన్యాసినాయుడు, గౌరీశంకర్, నరసింహమూర్తి, ఎస్సైలు వెంకటరావు, భూషణం, షరీఫ్, రాజ్‌కోటి, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న డీఎస్పీ సాయిప్రశాంత్

ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సాధిక్, సీఆర్పీఎఫ్ అధికారులు

మోతుగూడెం, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పోలీసు విధులపై అవగాహన కల్పించారు. మోతుగూడెం స్టేషన్లో శనివారం ఓపెన్ హౌస్ పేరిట పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్సై సాధిక్, సీఆర్పీఎఫ్ అధికారులు జెన్‌కో డీఏవీ, జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఆయుధాల వినియోగం, ఎఫ్ఐఆర్ నమోదు, సివిల్, క్రిమినల్ కేసుల మధ్య వ్యత్యాసంపై అవగాహన కల్పించారు.

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంపీడీఓ ప్రేమ్‌కుమార్ అన్నారు. పూలుగుడ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఆవరణలో పీఆర్‌టీయూ ఆధ్వర్యాన ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీడీఓ ప్రారంభించారు. సుమారు 200 మంది పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. విశాఖపట్నంలోని దంత వైద్య నిపుణులు సేవలందించారు. పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ.. విధి నిర్వహణతోపాటు సమాజ సేవకు తమ సంఘం కట్టుబడి ఉందన్నారు. ఎంఈవో-2 గెన్ను, పీఆర్‌టీయూ నాయకులు రమేష్‌కుమార్, శ్రీనివాస్, కృష్ణ, లక్ష్మయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దంత పరీక్ష చేయించుకుంటున్న ఎంఈవో సుందర్‌రావు, పీఆర్‌టీయూ నాయకులు

పరీక్ష కేంద్రాల్లో వసతులు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటుకు జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు, సహాయ కమిషనర్ (పరీక్షలు) శశికుమార్, పాడేరు ఎంఈఓ-1, ఎంఈఓ-2లు మేరీజాన్, సరస్వతీదేవి శనివారం స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలను సందర్శించారు. పరీక్ష కేంద్రం ఏర్పాటుకు అవసరమైన గదులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మరియానాకు డీఈఓ సూచించారు. ఇతర ప్రైవేటు విద్యా సంస్థలను పరిశీలించారు. సుమారు 250 మంది విద్యార్థులకు ఒక్కో కేంద్రాన్ని కేటాయించనున్నారు. విద్యార్థులకు బల్లలు, బెంచీలు, గదులు, ఇతర మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా పరిశీలిస్తున్నట్లు డీఈఓ పేర్కొన్నారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

తరగతి గదిని పరిశీలిస్తున్న డీఈఓ బ్రహ్మాజీరావు, ఎంఈవో-2 సరస్వతీదేవి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు కమ్మ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబరు 2న), రేపు (సోమవారం, నవంబరు 3న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు హాజరై ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: దూసరపాము శివారులో శనివారం ఓ కారు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. భీమవరం నుంచి కుటుంబంతో రాజవొమ్మంగి వైపు వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు కారు అద్దాలు పగలకొట్టి లోపల ఉన్న వారిని బయటకు తీశారు.

తుపాను బాధితులకు వితరణ

నిత్యావసరాలు అందజేస్తున్న ఫాదర్ స్టీఫెన్, నాయకులు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: మొంథా తుపాను బాధితులకు జి.మాడుగుల మలయంగార్ క్యాథలిక్ చర్చి ఆధ్వర్యంలో శనివారం నిత్యావసరాలు అందజేశారు. చర్చి ఫాదర్ స్టీఫెన్, సొలభం, జి.మాడుగుల సర్పంచులు హనుమంతరావు, రాంబాబు బాధితులకు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ ఎం.వెంకట గంగరాజు, మాజీ సర్పంచి రమణ, కూటమి నాయకులు రామరాజు, కళ్యాణం, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

రెండు కుటుంబాలకు సామగ్రి అందజేత

చింతూరు, న్యూస్‌టుడే: ఏజెన్సీకోరుకు చెందిన రెండు కుటుంబాలకు ఇంటి నిర్మాణ సామగ్రిని జమాల్‌ఖాన్ ట్రస్టు సమకూర్చింది. నిమ్మలగూడెంలో శనివారం జరిగిన కార్యక్రమంలో రవ్వా రాములమ్మ, బీరబోయిన సీతమ్మకు ట్రస్టు ఛైర్మన్ జమాల్‌ఖాన్ సామగ్రిని అందజేశారు. కార్యదర్శి ఇమ్రాన్‌ఖాన్, మల్లయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

అవినీతికి తావివ్వొద్దు

సీలేరు, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అవినీతికి తావివ్వొద్దని ఏపీ జెన్‌కో విజిలెన్స్ విభాగం సీలేరు ఇన్‌ఛార్జి అధికారి కోటేశ్వరరావు సూచించారు. ఏపీ జెన్‌కో విజిలెన్స్ ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం సీలేరులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెక్యూరిటీ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 2 వరకు జరుగుతున్న విజిలెన్స్ అవగాహన కార్యక్రమాలు జెన్‌కో ఆస్తుల పరిరక్షణకు దోహదం చేస్తాయన్నారు. జెన్‌కో ఈఈ(సివిల్) ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, డీఏవీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శరత్‌కుమార్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న విజిలెన్స్ అధికారి కోటేశ్వరరావు

ముంపు జాబితాలో లేకుంటే భద్రాచలంలో కలపండి

ఎటపాక, న్యూస్‌టుడే: పోలవరం ముంపు జాబితాలో ఎటపాక మండలం లేకుంటే భద్రాచలం మండలంలో కలపాలని నిర్వాసితుల జేఏసీ నాయకులు డిమాండు చేశారు. పోలవరం ముంపు సమస్యలపై శనివారం వారంతా సమావేశమయ్యారు. పోలవరం ముంపు జాబితాలో ఉంటే ఏ కాంటూరులో ఉందో అధికారులు చెప్పాలని కోరారు. రాఘవయ్య, వాసు, శివబాబు, రాజు, బొజ్జయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోలవరం నిర్వాసితుల జేఏసీ నాయకులు

ఆధారాలుంటేనే పట్టాల మార్పిడి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పట్టాల్లో పేర్లు మార్పిడికి ఆధారాలు, ధ్రువపత్రాలు తప్పనిసరని తహసీల్దారు సరస్వతి రైతులకు సూచించారు. ములకనపల్లిలో శనివారం గ్రామసభ ఏర్పాటైంది. 'తాతలు, తండ్రులు చనిపోయారు. వారి పేర్లతోనే నేటికీ పట్టాదారు పాసుపుస్తకాలున్నాయి. అప్పుడు తెలియక పేర్లు మార్చుకోలేదు. ఇప్పుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు, పోలవరం పరిహారం తీసుకోవడానికి ఇబ్బందిగా ఉందం'టూ గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేసిన రైతులు హాజరయ్యారు. గ్రామంలో ఎవరైనా పట్టాల్లో పేర్లు మార్చుకోవాలని అనుకుంటే, చనిపోయిన వారి ధ్రువపత్రాలు, వారికి, మీకున్న రక్త సంబంధం వివరాలతో ధ్రువపత్రాలు, మీ ధ్రువపత్రాలు ఒరిజినల్స్, జిరాక్స్‌లు తీసుకు రావాలన్నారు. వీఆర్వో, వీఆర్ఏ, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న తహసీల్దారు సరస్వతి

విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలా?

పెదబయలు, న్యూస్‌టుడే: గిన్నెలకోట పంచాయతీ లండులు ప్రాథమిక పాఠశాలకు సుమారు ఇరవై రోజులుగా విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయుడిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు ప్రశ్నించారు. శనివారం పాఠశాలను సందర్శించగా మూతపడి ఉంది. ఇదేటని గ్రామస్థులను అడగ్గా.. గత నెల 13 నుంచి ఉపాధ్యాయులు రావడం లేదని చెప్పారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న సుమారు 30 మంది చదువుకు దూరమవుతున్నారని సంఘ నాయకుడు బూడిద మాధవరావు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకోవడం తగదన్నారు. బాబూజీ, రాంబాబు, రాజుబాబు, మూర్తి, లండులు, గ్రామస్థులు చంటిబాబు, శైలజ, శ్రీనివాస్, నాగురాజు తదితరులు పాల్గొన్నారు.

మూతబడిన పాఠశాల

మలేరియాపై అప్రమత్తం

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తూరు కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని జోనల్ మలేరియా అధికారిణి ప్రభావతి శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో మలేరియా పాజిటివ్ వచ్చిన ఇద్దరు విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా తీశారు. విద్యార్థినులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. దోమతెరల వినియోగంపై అవగాహన కల్పించారు. మలేరియాపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎంటమాలాజిస్టు అసిస్టెంట్ డైరెక్టర్ కె.వి ప్రసాద్ మాట్లాడుతూ.. దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతగిరి పీహెచ్‌సీ వైద్యాధికారిణి జ్ఞానేశ్వరి, ఎంపీహెచ్‌వో తిరుపతిరావు, సబ్ యూనిట్ అధికారి బాబూరావు సింహాచలం, రాంచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాన్ని తనిఖీ చేస్తున్న ప్రభావతి తదితరులు

తప్పుడు డాక్యుమెంట్లు ఇచ్చినవారిపై కేసు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులకు బెయిల్ ఇవ్వడానికి కోర్టుకు తప్పుడు డాక్యుమెంట్లు ఇచ్చిన ఇద్దరిపై పట్టణ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. కోర్టు సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. న్యాయస్థానం, పోలీసులను తప్పుదోవ పట్టించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భర్తపై ఫిర్యాదు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: నీలకంఠరావువీధిలో ఉంటున్న భర్త రాము తనను వేధిస్తున్నాడని భార్య మాధవి శనివారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ఆర్.లత తెలిపారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

కళాకారులతో ఐటీడీఏ పీవో శ్రీపూజ, మాజీ ఎమ్మెల్యేలు గిడ్డి ఈశ్వరి, భాగ్యలక్ష్మి

కళాకారిణి ప్రదర్శన

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: నాటా సభ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి గిరి శీతల సాంస్కృతిక నృత్య పోటీలు స్థానిక మోదకొండమ్మ అమ్మవారి ఆడిటోరియంలో శనివారం ప్రారంభమయ్యాయి. రెండురోజులపాటు ఈ పోటీలు జరగనున్నాయి. కూచిపూడి, భరత నాట్యం విభాగాల్లో ప్రతిభ చూపిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, మాజీ ఎమ్మెల్యేలు గిడ్డి ఈశ్వరి, కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఉమానీలకంఠేశ్వరస్వామి దేవాలయ ధర్మకర్త చీపురు రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నృత్యకారులు పాల్గొన్నట్లు నిర్వాహకులు చైతన్య ప్రభు తెలిపారు. ఆధ్యాత్మిక బృంద సభ్యులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో వైద్య శిబిరం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవాపథం, ఏపీడీఎంసీ ఆరోగ్య రథం ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వైద్యాధికారులు కుశాల్‌చైతన్య, వైద్య సిబ్బంది, ప్రిన్సిపల్ నాయక్, వైస్ ప్రిన్సిపల్ కొండబాబు, ఎన్ఎస్ఎస్ పీఓలు విజయలక్ష్మి, నాగబాబు, అనితకుమారి తదితరులు పాల్గొన్నారు. ★ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అరకులోయ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ప్రిన్సిపల్ చలపతి రావు, అధ్యాపకసిబ్బంది, విద్యార్థులు నివాళులు అర్పించారు. తెలుగు అధ్యాపకులు రోజారాణి, కె.ధర్మారావు, బాలరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

తొలిరోజు 92.46 శాతం పింఛన్ల పంపిణీ

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. కె.కోడాపల్లి పంచాయతీ పరదేశిపుట్టు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందించారు. వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతినెలా ఒకటినే పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. తొలిరోజు జిల్లాలో 92.46 శాతం పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి.మురళి, తహసీల్దారు రాజ్‌కుమార్, ఎంపీడీఓ డేవిడ్‌రాజు, సర్పంచి చిలకమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు పింఛను సొమ్ము అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఆర్టీసీ బస్సు కింద పడి ప్రయాణికుడి మృతి

గోకవరం, న్యూస్‌టుడే: బస్సు ఎక్కబోయి ప్రమాదవశాత్తు అదే బస్సు కింద పడి ప్రయాణికుడు మృతి చెందాడు. వివరాలివీ.. అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం జడేరు గ్రామానికి చెందిన షేక్ సాయిబాబా(55) గోకవరంలో అల్లుడి ఇంటికి వచ్చాడు. తన ఇంటికి వెళ్లేందుకు శనివారం తిరుగు ప్రయాణమైన సాయిబాబా తూర్పుగోదావరి జిల్లా గోకవరం డిపోలో అడ్డతీగల వెళ్లే బస్సు ఎక్కాడు. కొత్తపల్లిలో బస్టాండు వద్ద బస్సు ఆగగా కిందకు దిగాడు. మరలా తిరిగి బస్సు ఎక్కే సమయంలో కాలు జారి పడిపోయాడు. డ్రైవర్ గమనించక కొంత దూరం ఈడ్చుకుపోవడంతో వెనక టైరు కింద పడి కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. వెంటనే స్థానికులు 108 కు సమాచారం అందించగా వారు వచ్చే లోపే మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి - రంపచోడవరం రహదారిలో శనివారం ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనంతో ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గుజ్జుమామిడివలస పంచాయితీ గొందివాడకు చెందిన చెదల సత్యనారాయణరెడ్డి బైక్‌పై వస్తూ.. ఆగి ఉన్న లారీని వేగంగా ఢీకొట్టాడు. గాయపడిన అతడ్ని 108 వాహనంలో రంపచోడవరం ఆసుపత్రికి తరలించారు.

ఫోర్జరీ కేసులో నిందితుడికి ఏడాది జైలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఫోర్జరీ కేసులో ఒకరికి ఎలమంచిలి న్యాయస్థానం ఏడాది జైలు శిక్ష విధించినట్లు ఎస్సై కె.సన్నిబాబు శనివారం తెలిపారు. న్యాయంపూడికి చెందిన కొప్పినీడు వెంకటరమణ ఫోర్జరీ, మోసానికి పాల్పడినట్లు 2015లో అప్పటి తహసీల్దారు పి.సుందరరావు ఫిర్యాదు చేశారు. ఈ కేసును అప్పటి ఎస్సై లొడ్డు రామకృష్ణ దర్యాప్తు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి ఏడాది జైలు, రూ. 9 వేల జరిమానా ఏజేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి విధించినట్లు ఆయన వెల్లడించారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	111	105
లైవ్	138	125
డ్రెస్డ్	200	220
స్కిన్‌లెస్	228	230

EENADU e Classifieds

AUTO JOBS

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

కావలెను
సెక్యూరిటీ గార్డ్: 50 No's ప్రముఖ హాస్పటల్ లో పనిచేయుటకు జీతం:14,000+ ఉచిత వసతి PF, ESI కలదు (డ్యూటీ 12 గం.) ఫోన్: 95026 86907 8247036280, 7386665282

రామకృష్ణగ్రూప్ VJA, [illegible] 92814 52838, 92814 52845.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ SL/Dist & We need Investmnt 5L-6Cr. Good Returns. ✆ 9908981464

[illegible] 6309572064, 7386275652.

[illegible] 96025 91122, 99490 21122.

హైదరాబాద్/ గుంటూరులోని [illegible] 9731567105, 9731722666.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ [illegible] 6281037879.

PEOPLE CARE

OLD AGE HOME

[illegible] 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

[illegible] 93999 55545.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. [illegible]

పెరుగుతున్న గోదావరి.. ముంపులో పోశమ్మగండి

వరద నీటిలో గండిపోశమ్మ ఆలయం

దేవీపట్నం, ఎటపాక, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తుతుండటంతో గోదావరి పరవళ్లు తొక్కుతోంది. గండిపోశమ్మ ఆలయం వద్ద శనివారం మూడు అడుగుల మేర నీటి మట్టం పెరిగింది. ఆలయం మండపంతోపాటు క్యాలైన్లు ముంపునకు గురయ్యాయి. ఆలయ అధికారులు ఆదివారం దర్శనాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఎటపాక మండలంలోని నందిగామ, తోటపల్లి, నెల్లిపాక, మురుమూరు గ్రామాలకు సమీపంలోని పొలాలు ముంపునకు గురయ్యాయి.

తోటపల్లి వాగులో వరద

మహనీయుడు పొట్టి శ్రీరాములు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక డిగ్రీ కళాశాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ప్రిన్సిపల్ విజయభారతి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగా రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు ఆయన అని కొనియాడారు. అధ్యాపకులు రమణ, జగదీష్‌బాబు, నాగేశ్వరరావు, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ విజయభారతి

గిరి గ్రామాల్లో దాహం కేకలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మన్యంలోని గిరి గ్రామాల్లో తాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. ఏనుగురాయి పంచాయతీలోని బొండాపుట్టు గ్రామంలో గిరిజనులు తాగునీటికి అల్లాడుతున్నారు. గ్రామంలో బొండాపుట్టు, డి.బొండాపుట్టు వీధులు ఉన్నాయి. డి.బొండాపుట్టులో నీటి ఎద్దడి నివారణకు ఆరు నెలల క్రితం సుమారు రూ.1.20 లక్షలు కేటాయించి బోరు నిర్మించారు. కానీ పైపులు అమర్చటం మరిచారు. గ్రామంలో ఉన్న మరో బోరు అడగంటి బురదనీరు వస్తుండటంతో మహిళలు పొలాల్లోని ఊటనీరు తెచ్చుకుంటున్నారు. రెండు కి.మీ.ల దూరంలోని పొలాల్లో ఊటనీరు వినియోగిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలకు ఊటనీరు కలుషితమై వ్యాధులబారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బొండాపుట్టులో ఊటనీరు సేకరిస్తున్న మహిళలు

బొడ్డగందిలో బురద నీరే గతి

పొలం గట్టు మీదుగా నీరు మోసుకొస్తున్న మహిళలు

పెదబయలు మండలం కొరవంగి పంచాయతీ బొడ్డగొంది గ్రామంలో సుమారు 20 కుటుంబాలు ఉన్నాయి. దాదాపు 150 మంది జనాభా నివసిస్తున్నారు. ఈ గ్రామానికి ఇప్పటి వరకు తాగునీటి సదుపాయం కల్పించడంలో అధికారులు, ప్రభుత్వాలు విఫలమయ్యాయి. కిలోమీటర్ల దూరంలోని ఊట నీటిని సేకరించి.. పొలం గట్ల పైనుంచి మోసుకుంటూ తీసుకొస్తున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. వర్షాకాలంలో బురద నీరే గతి అవుతోందని చెప్పారు. అధికారులు ఇప్పటికైనా స్పందించాలని కోరారు. – పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

పనసపుట్టులో పాట్లు

పోతంగి పంచాయతీ కోసంగి పనసపుట్టు మోడల్ కాలనీలో నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. బోరు తరచూ మరమ్మతులకు గురవుతోంది. గత్యంతరం లేక రెండు కిలోమీటర్ల దూరంలోని కొత్తవలస సమీపంలో ఊటగెడ్డ నుంచి నీటితో దాహం తీర్చుకుంటున్నామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని గిరిజనులు కోరుతున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

సుదూర ప్రాంతం నుంచి బిందెలతో మోసుకొస్తూ..

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న వైద్య సిబ్బంది

సమస్యలు పరిష్కరించాలని వినతి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ ఆదివాసి మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సున్నం శ్రీరాములదొర బృందం మంత్రి రామానాయుడికి వినతిపత్రం అందజేశారు. పదేళ్లుగా వైద్యశాలల్లో తాత్కాలికంగా పనిచేస్తున్న వారందర్నీ రెగ్యులర్ చేయాలని, లేకుంటే వంద శాతం మూల వేతనం ఇప్పించాలని విన్నవించారు. నరేశ్, అనూషా, జ్యోతి, శ్రీనివాస్, తాతయ్య పాల్గొన్నారు.

నేడు మంత్రి రవీంద్ర రాక

చోడవరం, న్యూస్‌టుడే: మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం చోడవరం మండలంలో పర్యటిస్తారని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. రాయపురాజుపేట గ్రామంలో భూలోకమ్మను దర్శించుకుంటారు.

గలగండ.. సమస్యలతో దడ

పెదబయలు మండలం గలగండ పంచాయతీలోని పలు గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పంచాయతీ కేంద్రంలో ప్రధాన వీధిలో తాగునీటి గ్రావిటీ పథకం కొన్నేళ్లుగా మూలకు చేరినా పట్టించుకునే నాథుడే లేడు. గ్రామంలో ఇన్ఫోసిస్ ద్వారా అదనపు పథకాన్ని పునరుద్ధరించి తాగునీటి అవసరాలు తీరుస్తున్నారు. సిరసపల్లి, గసాబు తదితర గ్రామాల్లోనూ తాగునీటి సమస్య వెంటాడుతోంది. సిరసపల్లి గ్రామంలో మరుగుదొడ్లు కొన్నేళ్లుగా అసంపూర్తిగా ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రం మరమ్మతులకు గురయ్యాయి. సిరసపల్లిలో సుమారు రెండు వేల ఎకరాలకు సాగునీరందించే చెక్‌డ్యాం రెండేళ్లుగా పాడైంది. దీనిపై పలుమార్లు కలెక్టర్, ఐటీడీఏ పీవోకు విన్నవించుకున్నా ఉపయోగం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రోడ్లు, వీధిదీపాలు, కాలువలు లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. – పెదబయలు, న్యూస్‌టుడే

మరమ్మతులకు గురైన చెక్‌డ్యాం

తుప్పలు.. తిప్పలు!

పాడేరు నుంచి పెదబయలు మీదుగా ముంచంగిపుట్టు వరకు రహదారికిరువైపులా తుప్పలు ఏపుగా పెరగడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రమాదకర మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు ఇక్కట్లకు గురవుతున్నారు. కిలగాడ వద్ద పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. – పెదబయలు, న్యూస్‌టుడే

కిలగాడ ప్రమాదకర మలుపు వద్ద..

ఓనూరు దారి.. బురదగా మారి!

పాడేరు మండలం వంట్లమామిడి పంచాయతీ పరిధిలోని ఓనూరుకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానిక గిరిజనులు కోరుతున్నారు. ఇటీవల వర్షాలకు మండలకేంద్రం నుంచి ఓనూరు వరకు మూడు కిలోమీటర్ల మేర రోడ్డు బురదమయమైంది. ద్విచక్రవాహనాలు, పాదచారులు కూడా రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం డోలీమోతలు తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తారు రోడ్డు నిర్మించాలని అక్కడి ప్రజలు విన్నవిస్తున్నారు. – పాడేరు, న్యూస్‌టుడే

అ వీ ఇ వీ

విద్యా సామగ్రి అందజేత

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లాలోని విద్యార్థులకు ఎస్.రాయవరం పీఆర్టీయూ నాయకులు చేపట్టిన అభ్యసన సామగ్రి సేకరణకు పూర్వ విద్యార్థులు పుస్తకాలు, పెన్నులు అందించారు. ధర్మవరం-అగ్రహారానికి చెందిన గన్నెం నవీన్, భార్గవ్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. పీఆర్టీయూ నాయకులు అభ్యసన సామగ్రి సేకరణ కోసం తెలియజేయగా, తమ వంతుగా రూ.6 వేల విలువ చేసే 700 పెన్నులు, స్టేషనరీ కిట్లను శనివారం అందించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షుడు భద్రరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సమన్వయకర్త సత్యనారాయణ దాతలను అభినందించారు.

విప్లవవీరులకు నివాళి

రంపచోడవరం, న్యూస్‌టుడే: భూమి, భుక్తి, విముక్తి కోసం విప్లవ వీరుల బాటలో నడుద్దామని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు పల్లాల లచ్చిరెడ్డి, కత్తుల బాలురెడ్డి పిలుపునిచ్చారు. ఆనెంపల్లి, కాకవాడ గ్రామాల్లో శనివారం విప్లవ వీరుల స్మారక స్తూపాల వద్ద జెండాలు ఎగురవేసి నివాళులర్పించారు. ఏఐకేఎంఎస్ నాయకులు అశోక్, జోగమ్మ, మంగయ్య, ధర్మారెడ్డి, బుల్లమ్మ, సూరిబాబు పాల్గొన్నారు.

సెల్ సంకేతాలొచ్చే దాకా ఓపిక పట్టాలి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: రేషన్ సరకులు ఇచ్చే పద్ధతి మారింది. ఈ-పోస్‌కు సంకేతాలు అందే వరకు కాస్త ఓపిక పట్టాలని తహసీల్దారు సరస్వతి సూచించారు. వడ్డిగూడెం కాలనీలోని రేషన్ దుకాణాన్ని శనివారం తనిఖీ చేశారు. రేషన్ తీసుకోవడం ఆలస్యం అవుతోందని, అందరం కూలీ పనులకు వెళ్లకుండా ఉండాల్సి వస్తోందని చెప్పగా ఆమె పైవిధంగా స్పందించారు. అనంతరం సరకుల నిల్వలు, రికార్డుల్లో నమోదైన వివరాలు పరిశీలించారు.

మురుగుకాలువలు శుభ్రం

సీలేరు, న్యూస్‌టుడే: మురుగు కాలువల్లో పూడికతీతకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నామని పంచాయతీ కార్యదర్శి పరశురామ్ తెలిపారు. సీలేరులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శనివారం పరిశీలించారు.

కాశీబుగ్గ ఘటనపై దిగ్భ్రాంతి

పాడేరు, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో 9 మంది మృతిచెందడం బాధాకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి పాచిపెంట అప్పలనర్సయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల్లో మహిళలు, చిన్నపిల్లలు ఉండడం విచారకరమన్నారు. బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

రాజవొమ్మంగిలో పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన

రాజవొమ్మంగి, మోతుగూడెం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉమారామలింగేశ్వర స్వామికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. కార్తిక మాసం ఏకాదశి సందర్భంగా వేద పండితులు ఉదయం గణపతి పూజ, ఏకాదశ రుద్రాభిషేకాలు చేశారు. అనంతరం లక్ష బిల్వార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయాన్ని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం అన్న సమారాధన ఏర్పాటైంది. శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామికి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు. ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. లోయరు సీలేరు ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్తిక ఏకాదశిని పురస్కరించుకుని వేకువజామునే సీలేరు నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో పూజలు చేశారు.

మల్లవరంలోని మల్లవేశ్వరాలయంలో..

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు పట్టణంలోని ఆలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. సుండ్రుపుట్టు వద్ద వేంకటేశ్వరస్వామి ఆలయానికి తెల్లవారుజాము నుంచి భక్తులు భారీగా చేరుకున్నారు. ప్రధాన అర్చకులు కొండబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపారాధన చేశారు.

సుండ్రుపుట్టు వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

శిథిల భవనంలోనే పశువైద్యం

కూనవరం, న్యూస్‌టుడే: మూగ జీవాలకు వైద్యం అందించే వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరినా ఒక్కరూ పట్టించుకోవడం లేదు. వైద్యులు, సిబ్బంది పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదు. టేకులబోరులోని పశువైద్యశాల భవనాన్ని మూడు దశాబ్దాల కిందట నిర్మించారు. ఐదేళ్లుగా శిథిలావస్థకు చేరువైంది. వైద్యులు, సిబ్బంది ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని విధులు నిర్వహించాల్సిన పరిస్థితి. నాలుగు గదులుగా ఉన్న భవనం పైకప్పు పెచ్చులూడి పడుతోంది. వర్షానికి గదులన్నీ కారుతున్నాయి. మందులు తడవకుండా జాగ్రత్త చేసేందుకు సిబ్బంది భవనంపై టార్పాలిన్లు ఏర్పాటు చేశారు. మొక్కలు మొలిచి వాటి వేర్లు చొచ్చుకురావడంతో గోడలు బీటలు వారాయి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి వైద్యశాలకు మరమ్మతులు చేయించాలని పశుపోషకులు కోరుతున్నారు.

శిథిలమైన వైద్యశాలపై కప్పిన టార్పాలిన్

గోడలపై మొక్కల వేర్లు

పాఠశాల గేటుకు తాళాలు

చింతూరు, న్యూస్‌టుడే: స్వీపర్ పోస్టు తమకే కేటాయించాలని డిమాండు చేస్తూ స్థల దాత శనివారం పెదసీతనపల్లి పాఠశాల గేటుకు తాళం వేశారు. దీంతో విద్యార్థులు పాఠశాల బయట రచ్చబండపై కూర్చోవాల్సి వచ్చింది. సమాచారం అందుకున్న ఎస్సై రమేశ్ అక్కడకు చేరుకుని ఇరు పక్షాలతో మాట్లాడి గేటు తాళం తీయించారు.

చెట్టు కింద విద్యార్థులకు పాఠాలు

తుపాను ప్రభావంతో జిల్లాకు పెను నష్టం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: తుపాన్‌తో జిల్లాలో పెను నష్టం సంభవించిందని, పెద్ద ఎత్తున రైతులు నష్ట పోయారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. అనకాపల్లి మండలంలో శనివారం ఆయన పర్యటించారు. నీట మునిగిన పంటలను పరిశీలించారు. రైతులను మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో పూర్తిస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి వీలైనంత త్వరగా రైతులకు పరిహారం అందజేయాలన్నారు. లేని పక్షంలో రైతులు సాగుకు సన్నద్ధం కాలేరన్నారు. ఇంతవరకూ గ్రామాల్లో వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ పంట నష్టాన్ని కూడా అంచనా వేయకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

సోమ కుమారుడికి ఉద్యోగంపై హర్షం

అరకులోయ, కొయ్యూరు, న్యూస్‌టుడే: మావోయిస్టుల చేతిలో హతమైన మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ కుమారుడు సురేష్‌కుమార్‌కి కారుణ్య నియామకం కింద డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం మంజూరుచేయడంపై అరకులోయ నియోజకవర్గ తెదేపా శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి. అరకులోయలోని అబ్రహం గృహంలో శనివారం సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం మాట్లాడుతూ.. తమ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకున్న సీఎం చంద్రబాబునాయుడు, యువ నేత నారా లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు రుణపడి ఉంటామన్నారు. తమ కుటుంబం పార్టీకి ఎల్లప్పుడూ విధేయతగా ఉంటుందన్నారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. సోమ సతీమణి ఇచ్ఛావతి, ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు. కొయ్యూరులో జీసీసీ మాజీ ఛైర్మన్ ఎంవీవీ ప్రసాద్ మాట్లాడుతూ.. గిరిజనులపై చిత్తశుద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి నిరూపించుకున్నారని కొనియాడారు.

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న తెదేపా శ్రేణులు

బిర్సా ముండా సేవలు చిరస్మరణీయం

ఐటీడీఏలో రైతులకు పరికరాలు పంపిణీచేస్తున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి, పీవో స్మరణ్‌రాజ్ తదితరులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: గిరిజన హక్కులు, చట్టాల అమలుకు పోరాటం చేసిన వారిలో భగవాన్ బిర్సా ముండా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి అన్నారు. బిర్సాముండా 150 జయంతిని పురస్కరించుకొని ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటైన కార్యక్రమానికి డీఎస్పీ సాయిప్రశాంత్, మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్, కోసూరి సత్యనారాయణరెడ్డి, ఎస్టీ కమిషన్ డైరెక్టర్ సునీత తదితరులు హాజరయ్యారు. బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెలుగు, ఉద్యాన శాఖల ద్వారా 36 మంది గిరిజన రైతులకు రాయితీపై పవర్ టిల్లర్లు, ఆయిల్ ఇంజిన్లు పంపిణీ చేశారు. ఐటీడీఏ కార్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీ చేశారు. సర్పంచి బొజ్జయ్య, ఐటీడీఏ ఏపీవో రమణ, డీడీ రుక్మాంగదయ్య, వెటర్నరీ డీడీ షరీఫ్, తహసీల్దారు బాలాజీ, ఎంపీడీవో రాజబాబు, పీహెచ్‌వో దేవదానం, ఈఈ శ్రీనివాసరావు, వెలుగు ఏపీడీ డేగలయ్య, ఏటీడబ్ల్యూవోలు తులసీదాసు, కృష్ణమోహన్, డీడీ కార్యాలయ పర్యవేక్షకులు కిషోర్ పాల్గొన్నారు.

చింతూరు: జన జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు చింతూరు ఐటీడీఏలో ఘనంగా జరిగాయి. బిర్సాముండా, పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు ఇన్‌ఛార్జి పీవో శుభమ్ నొఖ్వాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు శ్యామల వెంకటరామయ్యను సన్మానించారు. ఏపీఆర్ కళాశాల మైదానంలో మొక్కలు నాటారు. డీఎఫ్‌వో రవీంద్రనాథ్‌రెడ్డి, ఏపీవోలు తులసి, రాజ్‌కుమార్, ఏఎస్‌డీఎస్ డైరెక్టర్ గాంధీబాబు పాల్గొన్నారు.

చింతూరులో స్వాతంత్ర్య సమరయోధుడిని సన్మానిస్తున్న ఇన్‌ఛార్జి పీవో శుభమ్ నొఖ్వాల్, అధికారులు

చింతపల్లిలో బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి ఏకలవ్య ఆదర్శ పాఠశాలలో జన్ జాతీయ గౌరవ్ దివస్ ఉత్సవాలను ప్రిన్సిపల్ మనోజ్‌కుమార్ శనివారం ప్రారంభించారు. భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల హక్కుల కోసం బిర్సా ముండా ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలపోటీలు నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు విద్యుద్దీపాల వితరణ

కూనవరం, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్‌స్టేషన్‌కు కాచవరం పంచాయతీ సర్పంచి సాయిరమణ నాలుగు విద్యుద్దీపాలు వితరణగా ఇచ్చారు. స్టేషన్ పరిసరాలు అంధకారంలో ఉండటంతో దీపాలను సమకూర్చారు. వీటిని తెదేపా నాయకులు ఆదినారాయణ, రాజారావు, కిరణ్, నాగరాజు ఎస్సై లతశ్రీకి శనివారం అందజేశారు.

ఎస్సై లతశ్రీకి దీపాలు అందిస్తున్న తెదేపా నాయకులు

శ్రమదానంతో తుప్పల తొలగింపు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: తమ గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు గిరిజనులు శ్రమదానం చేశారు. రింతాడ పంచాయతీ చెలకవీధి గిరిజనులకు ఉప సర్పంచి సోమేష్‌కుమార్, పెసా కార్యదర్శి రాజేష్ శనివారం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దీంతో స్వచ్ఛందంగా శ్రమదానంతో రోడ్డుకు ఇరువైపులా తుప్పలను తొలగించారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు.

రింతాడ చెలకవీధిలో తుప్పలు తొలగిస్తున్న గిరిజనులు

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కిలగాడలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దొన్నుదొర

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని విజయనగరం రీజియన్ ఆర్టీసీ ఛైర్మన్ దొన్నుదొర అన్నారు. కిలగాడ, లుంగాపుట్టు, బొండాపుట్టు, ముంచంగిపుట్టు గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెదేపా మండల అధ్యక్షురాలు సన్యాసమ్మ, జగన్నాయ్, పీఏసీఎస్ అధ్యక్షులు బాబూజీ, గడ్డంగి రామ్మూర్తి, శాస్త్రిబాబు, సర్పంచి లక్ష్మణ్ పాల్గొన్నారు.

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కితలంగి, కించుమండ, తోటవలస, పోతంగి, డుంబ్రిగుడ, కండ్రుం గ్రామాల్లో లబ్ధిదారులకు తెదేపా అరకు పార్లమెంటరీ కోశాధికారి నాగేశ్వరరావు, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు పింఛన్లు పంపిణీ చేశారు.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజనుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. రాజుపాకలులో మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ ఊర్మిళతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

పాడేరు, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాల అమల్లో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉంటుందని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. ముళ్లుమెట్టలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నాయకులు బొర్రా నాగరాజు, కొట్టగుళ్లి సుబ్బారావు, రొబ్బి రాము, సిరగం సూర్యకాంతమ్మ పాల్గొన్నారు.

ముళ్లుమెట్టలో సొమ్ము అందిస్తున్న జీసీసీ ఛైర్మన్ శ్రావణ్‌కుమార్, నాయకులు

వరరామచంద్రాపురం, ఎటపాక, కూనవరం, న్యూస్‌టుడే: బదిలీపై సచివాలయాలకు కొత్తగా వచ్చిన సిబ్బందిని గ్రామాల్లో పింఛనుదారుల ఇళ్లకు తీసుకువెళ్లి తెదేపా నాయకులు పింఛన్లు పంపిణీ చేయించారు. నరేశ్, ప్రకాశ్, రామారావు, రాజు తదితరులు పాల్గొన్నారు. ఎటపాక మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో తెదేపా అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు పాల్గొన్నారు.

★ తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోడే మధుసూదనరావు.. లింగాపురం, తాళ్లగూడెం గ్రామాల్లో లబ్ధిదారులకు పింఛను సొమ్ము పంపిణీ చేశారు. సర్పంచి శంకర్ పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గంజిగెడ్డ నుంచి సింధిపుట్టు వెళ్లే మార్గంలోని వంతెన ప్రమాదకరంగా ఉంది. వానొస్తే వరదనీరు వంతెనపైకి చేరుతోంది. – ధనుర్జాయ్, స్థానికుడు, ✓: వంతెనకు మరమ్మతులు చేయిస్తాం. – మురళీకృష్ణ, మండల ఇంజినీరు, ముంచంగిపుట్టు

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెంలోని ప్రధాన రహదారి నుంచి పీహెచ్‌సీకి వెళ్లే దారిలో రెండు చోట్ల విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. రాత్రిపూట ఆసుపత్రికి వెళ్లేవారంతా ఇబ్బంది పడుతున్నారు. – స్థానికులు, రాజేంద్రపాలెం, ✓: విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు తీసుకొంటాం. – మౌనిక కమల, పంచాయతీ కార్యదర్శి

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు	అరకులోయ: 63034 86346
89853 66570	రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలో వీధి దీపాలు పగలంతా వెలుగుతున్నాయి. రాత్రి వెలిగి, ఉదయాన్నే ఆరిపోయేలా చర్యలు చేపట్టాలి. – రాంబాబు, మారేడుమిల్లి, ✓: వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూస్తాం. – శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం - పాతగాంధీనగరం వెళ్లే రహదారి మలుపుల్లో గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. – జి.సురేష్, పెదగెద్దాడ, ✓: మలుపులను పరిశీలించి గోతులు పూడ్చించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం. – ప్రదీప్, ఏఈ, ఆర్‌అండ్‌బీ, రంపచోడవరం

సమావేశంలో మాట్లాడుతున్న పద్మ

మహిళా పథకాలు అమలు చేయాలి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ఎన్నికల మేనిఫెస్టోలో మహిళల కోసం ప్రత్యేకంగా ప్రస్తావించిన పథకాలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ డిమాండ్ చేశారు. ఉమ్మడివరంలో శనివారం ఐద్వా మండల సమావేశం నిర్వహించారు. రహదారి సౌకర్యం లేక వీఆర్‌పురం వాసులు ఉచిత బస్సు పథకాన్ని పూర్తిగా వినియోగించుకోలేక పోతున్నారన్నారు. ప్రతి నెలా మహిళలకు రూ.1500 ఇస్తామన్న హామీని ఎప్పట్నుంచి అమలు చేస్తారని ప్రశ్నించారు. ఎంపీపీ లక్ష్మి, వీరమ్మ, నాగమ్మ, అశ్విని, భద్రమ్మ, బూబమ్మ, చిన్నక్క, రమాదేవి పాల్గొన్నారు.

(c) eenadu

అయ్యారే.. మాయాబజార్

మాయాబజార్... గుంటూరులోనే కాదు.. దేశవ్యాప్తంగా పేరొందిన ప్రాంతం.. నగరంలో ఎవరిని అడిగినా తప్పక చిరునామా చెప్పే ఏకైక ప్రదేశం... ఇంతకీ ఈ పేరు వెనుక కథేమిటో చూద్దామా...

మాయాబజార్ ప్రాంతం

70 ఏళ్ల కిందటి సంగతి.. గుంటూరు నగర నడిబొడ్డున లారీలు, చిన్నకార్ల వంటి వాహనాలను విడదీసి విడిభాగాలను తక్కువ ధరలకు విక్రయించేవారు. ఎవరూ మరమ్మతులు చేయలేని వాహనాలను ఇక్కడికి తీసుకొచ్చేవారు. ఆటోమొబైల్ టెక్నాలజీ అందుబాటులో లేని ఆ రోజుల్లోనే ఇక్కడి అనుభజ్ఞులైన మెకానిక్‌లు వాటికి కొత్త రూపు తెచ్చేవారు. ప్రతీ భాగం ఇక్కడ దొరికేది. అదే సమయంలో చుట్టుపక్కల ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలను చోరీ చేసేవారు వాటిని ఇక్కడ అమ్మేవారు. పనివారు వాటి విడిభాగాలను క్షణాల్లో విడదీసి తక్కువ ధరలకే విక్రయించేవారు. జిల్లాలో ఎక్కడ వాహనం చోరీకి గురైనా పోలీసులు ఇక్కడే విచారణ చేసేవారు. 1960 ప్రాంతంలో ఈ మార్కెట్‌కు మాయాబజార్ అనే పేరు వచ్చిందని పెద్దలు చెబుతున్నారు. 1965లో అప్పటి ప్రధాన మంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి, నాటి కాంగ్రెస్ అగ్రనేత కామరాజ్‌నాడార్ గుంటూరుకు వచ్చినప్పుడు మాయాబజారు గురించి స్థానిక పెద్దలు చెప్పారు.. ఆ ప్రాంతంలో పర్యటించారు. అప్పట్లోనే ఆ బజారుకు లాల్ బహదూర్ ఓల్డ్ మోటార్ పార్ట్స్ మార్కెట్ (ఎల్‌బీ మార్కెట్)గా పెద్దలు నామకరణం చేశారు. అయినా మాయాబజార్‌గానే పేరుగాంచింది. ఇతర ప్రాంతాల నుంచి చాలామంది కార్లు, బస్సుల యజమానులు ఇక్కడికొచ్చి మరమ్మతులు చేయించుకునేవారు. ప్రస్తుతం 200కు పైగా దుకాణాలు ఉండగా.. ఆరొందలమందికిపైగా కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

తుపానుకు దెబ్బతిన్న పంటలను సంరక్షించుకుందాం

ఈనాడు రైతోడు

రేపు డయల్ యువర్ ఆంగ్రూ వీసీ

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో పంటలు దెబ్బతిన్నాయి. వరి, పత్తి, నేలవాలాయి. మిర్చి, అపరాలు, కూరగాయలు, ఉద్యాన పంటలు నీటిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించే ఫోన్ ఇన్ కార్యక్రమంలో పొలాల్లోని పంటల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు తెలియజేసేందుకు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి, శాస్త్రవేత్తలు తెలిపారు. వీరు కార్యక్రమంలో పాల్గొని పంటలను కాపాడుకోవడానికి అవసరమైన సూచనలు చేస్తారు. రైతులు తమ సందేహాలను ఈ కింది నంబరుకు ఫోన్ చేసి తమ సందేహాలను తెలియజేయవచ్చు.

- న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు (గుంటూరు)

ఫోన్ నంబరు: 9849176527 ఫోన్ చేయాల్సిన సమయం: ఈ నెల 3వ తేదీ సోమవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

93.70 శాతం పింఛన్లు పంపిణీ

జిల్లాపరిషత్తు: ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా శనివారం 2,37,656 మందికి పింఛన్లు అందజేశారు. మొత్తం 2,53,614 మందికి రూ.110.82 కోట్లు ప్రభుత్వం విడుదల చేయగా, రూ.103.42 కోట్లు పంపిణీ చేశారు. 93.70 శాతం నమోదైంది.

లెక్క తేలింది

ఈనాడు – అమరావతి

జిల్లాలో మొంథా తుపానుకు వాటిల్లిన నష్టం లెక్క తేలింది. 1,296 హెక్టార్లలో వ్యవసాయ పంటలు.. 1,534.35 హెక్టార్లలో ఉద్యానవన పంటలు నష్టపోయినట్లు అధికారులు గుర్తించారు.

2,830.35 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టం

వ్యవసాయ పంటల నష్టం వివరాలు హెక్టార్లలో

మొత్తం విస్తీర్ణం: 1,296 హెక్టార్లు
- వరి: 808 ● మినుము: 444
- పత్తి: 32 ● సోయాబీన్: 13

సర్వే చేసిన పొలాలు: 3,187
దెబ్బతిన్న రైతులు: 1,549

వ్యవసాయ పంటలు దెబ్బతిన్న మండలాలు: కాకుమాను, చేబ్రోలు, పెదకాకాని, మంగళగిరి, పెదనందిపాడు, తాడేపల్లి, ప్రత్తిపాడు

ధ్వంసమైన ఉద్యాన పంటల వివరాలు హెక్టార్లలో...

పంట	విస్తీర్ణం	రైతులు
అరటి	333.20	563
పసుపు	360.80	700
కూరగాయలు	324.90	646
పూలు	25.00	114
తమలపాకు	40.65	58
బొప్పాయి	2.80	1
మిర్చి	447.00	831
మొత్తం	1534.35	2913

- గృహనిర్మాణశాఖ పరిధిలో పాడైన ఇళ్లు : 17
- పశుసంవర్ధకశాఖ పరిధిలో చనిపోయిన పశువులు : 9
- ఆర్‌అండ్‌బీ పరిధిలో దెబ్బతిన్న రహదారులు : 20

ఉద్యానపంటలు ధ్వంసమైన మండలాలు: మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర, తాడికొండ, పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని, ప్రత్తిపాడు, పెదనందిపాడు, వట్టిచెరుకూరు

క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలిస్తాం – నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి

మొంథా తుపానుకు దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాం. వేల ఎకరాల్లో పంట నీట మునిగినట్టు తుపాను సమయంలో ప్రాథమిక నివేదిక ఇచ్చాం. వర్షాలు తగ్గాక నీరు పొలాల నుంచి వెళ్లిపోయాక నిబంధనల మేరకు నష్టాన్ని లెక్కిస్తే వ్యవసాయ పంటలు 1,296 హెక్టార్లలో దెబ్బతిన్నట్టు గుర్తించాం. ఆదివారం మరోసారి క్షేత్రస్థాయిలో ప్రతీ పొలాన్ని పరిశీలించి తుది నివేదిక సిద్ధం చేస్తాం. పంట నష్టపోయిన ప్రతీ రైతు వివరాలు సేకరించాలని క్షేత్రస్థాయి యంత్రాంగానికి దిశానిర్దేశం చేశాం.

మత్తు వదిలించే సంకల్పం

- కళాశాలలు వేదికగా వినూత్న కార్యక్రమాలు
- 'ఈనాడు'తో ఎస్పీ వకుల్ జిందాల్

ఈనాడు – అమరావతి

తెలిసీ తెలియక డ్రగ్స్ రుచి చూసినవారు క్రమంగా మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ పరిస్థితి రాకుండా యువతను సన్మార్గంలో నడుపుకునేలా చేయడానికి 'సంకల్పం' పేరుతో పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడతామని ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు. అన్ని కళాశాలల్లో లఘు చిత్రాలను ప్రదర్శించి, బ్రోచర్లు పంపిణీ చేస్తామని వివరించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే నష్టాలతో పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేసే కళాశాలలకు ప్రశంసాపత్రాలు అందజేస్తామని 'ఈనాడు'తో చెప్పారు. వివరాలు ఆయన మాటల్లోనే..

★ యువత కొంతమంది మత్తుకు అలవాటు పడి పెడదోవ పడుతున్నారు. మత్తు నుంచి వారిని కాపాడేందుకు 'సంకల్పం' కార్యక్రమాలు చేపడతాం. లఘుచిత్ర ప్రదర్శనతోపాటు పలు విషయాలు సమగ్రంగా వివరిస్తాం.

★ మత్తు పదార్థాలు వాడేవారు, రవాణాదారులు, క్రయవిక్రయదారుల సమాచారం తెలియజేసేందుకు కళాశాలల్లో సంకల్ప పెట్టెలు ఏర్పాటు చేస్తాం. పదిహేను రోజులకోసారి వాటిని తెరిచి ఫిర్యాదులను పరిశీలిస్తాం. ఫిర్యాదుదారులు తమ పేర్లను రాయాల్సిన అవసరం లేదు.

ఆట కట్టిస్తాం

★ డ్రగ్స్ రవాణా చేస్తూ ఎవరైనా పట్టుబడినా.. విక్రయిస్తూ, కొంటూ దొరికినా.. వారి నుంచి పూర్తి వివరాలు రాబట్టి మూలాలకు చెక్ పెడతాం. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా నిఘా పెట్టాం.

★ నల్లమందు, గంజాయి, మార్ఫిన్, హెరాయిన్, కొకైన్ మూలాలు ఎప్పటికప్పుడు కొత్త మార్గాలను వెదుక్కుంటున్నాయి. వీటిని గుర్తించి ఆట కట్టిస్తాం.

★ యువత మత్తుకు అలవాటు పడితే మాన్పించడం కష్టం. ప్రారంభ దశలోనే అడ్డుకట్ట వేయాలి. విజయనగరంలో 'సంకల్పం'తో సత్ఫలితాలు సాధించాం. ఇక్కడి పరిస్థితులకు తగ్గట్టుగా కొన్ని మార్పులు చేసి వచ్చే వారంలో ప్రారంభిస్తాం.

ఇది 'మన తెలుగు యుద్ధ విద్య' గురూ..!

కర్రసాము సాధన చేస్తూ...

చైనాలో పుట్టిన 'కరాటే.. కుంగ్‌ఫూ' మాదిరిగానే మన తెలుగు నేలపై పుట్టిన ఆత్మ రక్షణ విద్యే కర్రసాము. వందల ఏళ్ల క్రితం బందిపోట్లు, క్రూరమృగాల నుంచి రక్షణ పొందేందుకు దీన్ని వినియోగించేవారు. ఒకప్పుడు పల్లెల్లో దీనికి ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. ఇందులో ఆరితేరిన వారు 'ఆ ఊరి మొనగాళ్లు' అనిపించుకునేవారు. కాలక్రమేణా ఈ విద్య ఆదరణ కోల్పోతోంది. ప్రస్తుతం దీన్ని నేర్చుకునేవారు.. నేర్పించేవారు కూడా తగ్గిపోయారు. ఇలాంటి పరిస్థితిలో కర్రసాముకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు నడుం కట్టారు ఫిరంగిపురానికి చెందిన ఖరీదు సాంబయ్య (చంటి). ఆడ, మగ పిల్లలకు కర్రసాము నేర్పుతూ వారిలో ఆత్మస్థైర్యం నింపుతున్నారు. అంతేకాదు దానిలో మెలకువలను వివరిస్తూ పుస్తకం కూడా రాశారు.

కర్ర తిప్పితే పతకమే...

సాంబయ్య డిగ్రీ చదువుతున్న సమయంలో ఆసక్తితో కర్రసాము నేర్చుకున్నారు. తర్వాత 4 ఏళ్ల పాటు సాధన చేశారు. రాష్ట్ర స్థాయిలో 20, జాతీయ స్థాయిలో 25, అంతర్జాతీయ స్థాయిలో 15 మొత్తం 60 బంగారు పతకాలు, 30 వెండి, 30 బ్రాంజ్ పతకాలు సాధించారు. 16 అవార్డులు అందుకుని ఔరా అనిపిస్తున్నారు. రెండేళ్లుగా పొన్నూరు మండలం బ్రాహ్మణపల్లి, ఫిరంగిపురం, గుంటూరు నగరం గోరంట్ల, తెనాలి గంగానమ్మపేట శిక్షణ కేంద్రాలు నడుపుతున్నారు. 120 మందికి ఈ విద్యలో శిక్షణ ఇస్తున్నారు. మన నేలపై పుట్టిన ఆత్మరక్షణ విద్య అంతరించి పోకూడదనే ఉద్దేశంతో కృషి చేస్తున్నానని సాంబయ్య చెబుతున్నారు.

- న్యూస్‌టుడే, ఫిరంగిపురం గ్రామీణం, మేడికొండూరు

అమరావతి నాకెప్పుడూ ప్రత్యేకమే

- ఈ ప్రాంత జ్ఞాపకాలు నాలో స్ఫూర్తి నింపుతాయి
- విట్ ఏపీ స్నాతకోత్సవంలో జస్టిస్ ఎన్.వి.రమణ

ఈనాడు, అమరావతి – న్యూస్‌టుడే, తుళ్లూరు

అమరావతిలో ఉండడం నాకెప్పుడూ ప్రత్యేకమే. ఇక్కడి నేల, గాలి, నీరు.. ఇవే నన్ను విద్యార్థి నాయకుడిగా, న్యాయవాదిగా తీర్చిదిద్దాయి. ఆ రోజుల్లో కృష్ణా నదిలో ఈత కొట్టాం.. ఈ ప్రాంతంలోని ప్రతీ అంగుళం తెలిసినట్టే ఉంటుందన్నారు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ. జ్ఞాపకాలు స్ఫూర్తి నింపుతూనే ఉన్నాయన్నారు. శనివారం అమరావతిలోని విట్ ఏపీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఐదో స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బెంగళూరుకు చెందిన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సీనియర్ డైరెక్టర్ రాజీవ్‌వర్మ, విట్ విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్, విట్ వైస్ ప్రెసిడెంట్స్ శంకర్ విశ్వనాథన్, జి.వి.సెల్వం, వైస్ ఛాన్సలర్ ఎస్.వి.కోటారెడ్డి, రిజిస్ట్రార్ జగదీష్ చంద్ర ముదిగంటి, అకడమిక్స్ డీన్ ఎన్.మధుసూదన్‌రావు పాల్గొన్నారు.



వీఐటీ ఏపీ స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వీ రమణ

ఫార్మారంగంలో పరిశ్రమ స్థాపిస్తా

– మేఘన, విజయవాడ

ఎమ్మెల్సీ కెమిస్ట్రీలో బంగారుపతకం సాధించడం సంతోషంగా ఉంది. హైదరాబాద్‌లోని ఓ సంస్థలో రూ.4 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం వచ్చింది. ఫార్మా రంగంలో రాణించి పరిశ్రమ స్థాపించాలన్నది నా లక్ష్యం.

సెమీ కండక్టర్స్‌లో శాస్త్రవేత్తగా ఎదగాలని..

– డాక్టర్ అంజు, కేరళ

భౌతికశాస్త్రంలో పీహెచ్‌డీ చేశా. మాగ్నటిక్ సెమీ కండక్టర్స్ అభివృద్ధిపై 6 పరిశోధన పత్రాలు ప్రచురించాం. సెమీ కండక్టర్ రంగంలో శాస్త్రవేత్తగా ఎదగాలన్నది నా కల.

ఆర్మీలో న్యాయాధికారి అవుతా...

– తెహసీన్ అఫ్రిన్, చందోలు

బీబీఏఎల్‌ఎల్‌బీలో బంగారుపతకం సాధించా. నాన్న స్ఫూర్తితో ఇండియన్ ఆర్మీలో న్యాయాధికారి ఉద్యోగం సాధించాలని సాధన చేస్తున్నా.

7న లాం చలపతి కళాశాలలో ఉద్యోగ మేళా

జిల్లాపరిషత్తు(గుంటూరు),న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 7న లాంలోని చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. శనివారం కలెక్టరు కార్యాలయంలో ఉద్యోగ మేళా పోస్టర్లను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. సుమారు 30కి పైగా కంపెనీల ప్రతినిధులు మేళాకు హాజరై అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేసుకుంటారన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి దుర్గాబాయి పాల్గొన్నారు.

గుంటూరు శిబిరం.. చేర్చింది శిఖరం

హర్మన్‌ప్రీత్ కౌర్.. ప్రస్తుత భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్... మహిళల ప్రపంచకప్ పోటీల్లో భారత్‌ను ఫైనల్స్‌కు చేర్చిన ప్రతిభాశాలి. ఈమే కాదు.. నాటి కెప్టెన్ మిథాలీ రాజ్, జులన్‌గోస్వామి, వేద కృష్ణమూర్తి, పూనమ్‌యాదవ్ వంటి అనేకమందికి గుంటూరుతో అనుబంధం ఉంది. అదెలా అంటే...

గుంటూరులో జెమీమా (పాతచిత్రం)

మహిళల క్రికెట్ అభివృద్ధికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2007లో గుంటూరు జేకేసీ కళాశాలలో క్రికెట్ అకాడమీ ఏర్పడింది. 2020 వరకు నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆరు శిబిరాలు నిర్వహించారు. వివిధ వయసుల విభాగాల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి మ్యాచ్‌లు జరిగాయి. జేకేసీ కళాశాల క్రీడా మైదానంలో 2010లో నెల రోజులపాటు చైనా జాతీయ జట్టు ప్రాక్టీస్ చేసింది. 2011లో టీమ్ ఇండియాకు ప్రత్యేక శిబిరం ఇక్కడే నిర్వహించారు. అప్పటి కెప్టెన్ మిథాలీరాజ్, జులన్‌గోస్వామి, వేదకృష్ణమూర్తి, పూనమ్‌యాదవ్ తదితర క్రీడాకారిణులు పాల్గొన్నారు. ఇప్పటి కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ కూడా ఇక్కడ ప్రాక్టీస్ చేశారు. 2011లోనే బీసీసీఐ నిర్వహించిన అండర్-19 ప్రత్యేక శిబిరం కోసం ఎంపిక చేసిన 30 మందిలో స్మృతి మంధాన ఉంది. ఆమె ప్రాక్టీస్ మ్యాచ్‌లో సెంచరీ కూడా చేసింది. 2011లో ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మలేసియా, హాంకాంగ్, సింగపూర్, నేపాల్ క్రీడాకారులతో కలిసి ఏర్పడిన జట్టుకు వెంకటపతి రాజు శిక్షణ ఇచ్చారు.

జెమీమా రాణించింది ఇక్కడే

ఈ వరల్డ్‌కప్ సెమీస్‌లో ఆసీస్‌ను ఓడించడంలో కీలక పాత్ర పోషించిన జెమీమా రోడ్రిక్స్ 2017లో అండర్-19 ముంబయి వన్డే జట్టుకు నాయకత్వం వహించింది. గుంటూరులో నిర్వహించిన ఫైనల్స్‌లో ఆమె 26 పరుగులు చేసి 51 పరుగులకు 3 వికెట్లు తీసింది. ఈ టోర్నీలో జెమిమా ఒక డబుల్ సెంచరీతోపాటు మొత్తం 5 సెంచరీలు సాధించి జట్టును ఒంటి చేత్తో ఫైనల్స్‌కు చేర్చింది. ఫైనల్స్‌లో ఆంధ్రా చేతిలో ఓటమిపాలైనా బ్యాటర్‌గా, బౌలర్‌గా రాణించి ప్రశంసలు అందుకుంది. ఆంధ్రా జట్టుకు ఆడిన స్నేహదీప్తి, ఎస్.మేఘన, పి.అనూష, అంజలి శర్వాణి, కల్పన టీమ్ ఇండియాకు ఆడారు. ఎన్.అనూష, గుంటూరుకు చెందిన ఝాన్సీలక్ష్మి, పద్మజ, పుష్పలత ఇండియా ప్రాబబుల్స్ వరకు ఆడారు. వీరంతా జెమీమాతో కలిసి ఆడారు. 2020 నుంచి మహిళల క్రికెట్ అకాడమీని గుంటూరు నుంచి మంగళగిరికి మార్చారు.

- న్యూస్‌టుడే, ఎస్వీఎన్‌కాలనీ (గుంటూరు)

యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలకు ఊతం

- కళాశాలల్లో విద్యార్థులకు విదేశీ భాషల అభ్యసనం
- 60 మంది భాషా పండితులకు వాటిలో శిక్షణ

న్యూస్‌టుడే – ఏఎన్‌యూ: విదేశాల్లో ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేలా యువతను తీర్చిదిద్దడం కోసం చేపట్టిన 'వసుధ' ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం మరింత విస్తరించనుంది. ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న 60 మంది భాషా పండితులకు మంత్రి లోకేశ్ సూచనల మేరకు జపనీస్, ఇటాలియన్, కొరియన్, జర్మన్ భాషల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నారు. వచ్చే ఏడాది నుంచి మొదలయ్యే ఈ శిక్షణ ఏడాదిపాటు సాగుతుంది. శిక్షణ పొందిన భాషాపండితులు కళాశాలల్లోని విద్యార్థులకు ఆ భాషల్లో తర్ఫీదు ఇస్తారు. అలాగే సాంఘిక, గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో ఉంటున్న 150 మంది విద్యార్థులకు జర్మన్ భాష నేర్పిస్తున్నారు. తర్వాత వారికి కొరియన్, జపనీస్, ఇటాలియన్ భాషలను కూడా నేర్పించనున్నారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 13 నర్సింగ్ కళాశాలల్లోని 2,329 మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషపై శిక్షణ ఇస్తున్నారు. అక్కడ ఒక్కో ఉద్యోగానికి నెలవారీ కనీస వేతనం రూ.2.30 లక్షలు. బీ2 (డిగ్రీ) లెవెల్ వరకు ఆ భాష నేర్చుకుంటే ఉద్యోగం కచ్చితంగా వస్తుందని అధికారులు వెల్లడించారు. తాజాగా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు ఏఎన్‌యూ రెక్టార్ ఆచార్య రామినేని శివరామ్‌ప్రసాద్‌తో సమావేశమయ్యారు.

జీజీహెచ్‌లో భవన నిర్మాణానికి చేయూత అభినందనీయం

నగరంపాలెం, న్యూస్‌టుడే: గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో రూ.10 కోట్ల వ్యయంతో ఆర్థో, ట్రామా విభాగాలకు భవనం నిర్మించేందుకు డెక్కన్ టుబాకో ఎక్స్‌పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఎండీ షఫీక్ ఖాన్ ముందుకు రావడం అభినందనీయమని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం జీజీహెచ్‌లో రూ.10 కోట్లతో అజీజ్ ఉల్లాఖాన్ పేరున ఆర్థో, ట్రామా విభాగాలకు భవన నిర్మాణంపై అవగాహన ఒప్పందం(ఎంవోయూ) కుదిరింది. ముఖ్య అతిథులుగా పెమ్మసాని చంద్రశేఖర్, తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. పెమ్మసాని మాట్లాడుతూ జీజీహెచ్‌లో నెలకు 350కి పైగా ఆర్థో సర్జరీలు జరుగుతాయన్నారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఇతర జిల్లాల నుంచి ప్రజలు వచ్చి చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే నసీర్, తాను షఫీక్‌ఖాన్‌ను సంప్రదించగా వెంటనే స్పందించి తండ్రి పేరున భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఆర్థో, ట్రామా విభాగాల్లో 85 పడకలు, 15 ఐసీయూ పడకలు, 2 ఆపరేషన్ థియేటర్లు, 5 వెయిట్ జోన్స్, ఒక ఫిజియోథెరపీ గది తదితర సౌకర్యాలు ఈ నిర్మాణం ద్వారా ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. త్వరలో పనులు ప్రారంభించి, 18 నెలల్లోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో దాదాపు రూ.82 కోట్ల విలువైన సౌకర్యాలను సీఎస్‌ఆర్, ప్రభుత్వ నిధుల ద్వారా జీజీహెచ్‌కు అందించామన్నారు. ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ జీజీహెచ్ అభివృద్ధికి తోడ్పడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాత షఫీక్‌ఖాన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీఎంఈ డాక్టర్ రఘునందన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ తదితరులు పాల్గొన్నారు.

దాత షఫీక్‌ఖాన్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని తదితరులు

వృద్ధురాలి కుటుంబానికి ఇబ్బందులు రాకుండా చూడండి

తుళ్లూరు, న్యూస్‌టుడే: తన సమస్యను పరిష్కరించాలని లేదంటే కారుణ్య మరణానికి అనుమతించాలని హైకోర్టును ఆశ్రయించిన రాయపూడికి చెందిన నెల్లూరి శేషగిరమ్మ కుటుంబానికి అండగా నిలవాలని అధికారులు, కూటమి నాయకులకు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ సూచించారు. రాయపూడి మత్స్యకార కాలనీలోని తుపాను బాధితులకు శనివారం నగదు పరిహారం పంపిణీ చేశారు. దీనికి హాజరైన ఎమ్మెల్యే మానసిక వైకల్యంతో బాధపడుతున్న శేషగిరమ్మ మనుమరాలు శ్యామలకు రూ.6 వేల పింఛన్ సొమ్మును అందించారా..? లేదా..? అని ఆరా తీశారు. వెంటనే పింఛన్‌ను అందించాలని సూచించడంతో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, సచివాలయ సిబ్బంది ఆమె ఇంటి వద్దకు వెళ్లి నగదు అందజేశారు.

శ్యామలకు దివ్యాంగ పింఛన్ సొమ్ము అందజేస్తున్న అధికారులు

అమృత్ సరోవర్ మోడల్ ప్రాజెక్టుగా వెంగళాయపాలెం

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: గ్రామీణ గుంటూరు మండలం వెంగళాయపాలెం అమృత్ సరోవర్ ప్రాజెక్టుకు మోడల్ గ్రామంగా ఎంపికైంది. ఈ పథకం కింద రూ.80 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. గ్రామంలోని తాగునీటి చెరువును సమగ్రంగా అభివృద్ధి చేస్తారు. చెరువు చుట్టూ గ్రామస్థులు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వీలుగా ట్రాక్ నిర్మిస్తారు. వాకింగ్‌కు వచ్చిన వారు సేద తీరడానికి బల్లలు, కాంతి కోసం విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేస్తారు. మోడల్ ప్రాజెక్టుకు ఎంపిక చేయడంతో ఈనెల 10న పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ శనివారం వెంగళాయపాలెం గ్రామాన్ని సందర్శించి అమృత్ సరోవర్ ప్రాజెక్టు కింద చేయనున్న పనుల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఈనెల 10వ తేదీ లోపు పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీపీవో బి.వి.నాగసాయికుమార్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు వి.శంకర్, జిల్లాపరిషత్తు డిప్యూటీ సీఈవో సీహెచ్ కృష్ణ, గ్రామీణ గుంటూరు మండలం ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, సర్పంచి లలితకుమారి పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
సత్తెనపల్లి బ్రాంచ్, డి.నెం.9-8-27, గ్రౌండ్ ఫ్లోర్, పాత బస్టాండ్ దగ్గర, వద్దవల్లి, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, ఆం.ప్ర-522403.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన అనుబంధం-4-ఎ (రూల్స్ 6(2) & 8(6) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్సెమెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏది ఎక్కడ ఉంటే అలానే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఇ-వేలం తేది & సమయం: 05-12-2025 మ॥ 02:00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు
ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం తేది : 29.11.2025 నుండి 03.12.2025 ఉ॥ 11:00 గం॥ల నుండి సా॥ 04:00 గం॥ల వరకు (ముందస్తు అనుమతితో మాత్రమే)

ఋణగ్రహీతలు : 1) M/s ప్రవహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు, శ్రీవిన్ కోల్డ్ స్టోరేజ్ సర్వే నెం.54-బి, 55-1, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 2) M/s. ప్రవాహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, CIN U15122AP2016PTC103983, ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ AP-04-0004740 ఫ్లాట్ నెం.టిక్-116, రెయిన్ ట్రీ పార్క్, నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, నంబూరు పోస్ట్, గుంటూరు-522508. ఆంధ్రప్రదేశ్. 3) శ్రీమతి చింతపల్లి ప్రణుతి, డైరెక్టర్ ఆఫ్ M/s. ప్రవాహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి॥మీ॥ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 4) శ్రీమతి తెళ్ల నళిని, డైరెక్టర్ ఆఫ్ M/s ప్రవాహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.44, LILAC, L&T సెరీన్ కౌంటీ, ఉర్దూ విశ్వవిద్యాలయం దగ్గర, టెలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032. హామీదారులు : 1) శ్రీ చింతపల్లి ప్రదీప్ చక్రవర్తి, డోర్ నెం.44, LILAC, L&T సెరీన్ కౌంటీ, ఉర్దూ యూనివర్సిటీ దగ్గర, టెలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032. 2) శ్రీ విపిన్ ధొండియాల్, డోర్ నెం. 4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి॥మీ॥ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 3) శ్రీమతి చింతపల్లి జయశ్రీ, డోర్ నెం. 4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి॥మీ॥ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 4) శ్రీ చింతపల్లి ప్రవీణ్ చక్రవర్తి, డోర్ నెం.26-1-72, చక్రవర్తి నిలయం, నగరంపాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్(ప్రాతినిధ్యం వహిస్తున్న జీపీఏ హోల్డర్ శ్రీమతి చింతపల్లి జయశ్రీ). 5) శ్రీమతి చింతపల్లి ప్రణుతి, డోర్ నెం.4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి.మీ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 6) శ్రీమతి తెళ్ల నళిని, డోర్ నెం.44, LILAC, L&T సెరీన్ కౌంటీ, ఉర్దూ యూనివర్సిటీ దగ్గర, టెలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032.

బకాయి మొత్తం: తేది 10.05.2025 నాటికి రూ.7,31,47,795.15 (అక్షరాల ఏడు కోట్ల ముప్పై ఒక్క లక్షల నలభై ఏడు వేల ఏడు వందల తొంభై ఐదు రూపాయల పదిహేను పైసలు మాత్రమే) తేది 11.05.2025 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు, ఏవైనా ఉంటే, వాటితో సహా, రియలైజేషన్ వరకు.

స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం / భౌతికం : నిర్మాణాత్మకంగా

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్ డిస్ట్రిక్ట్, రాజుపాలెం గ్రామపంచాయతీ లిమిట్స్, రాజుపాలెం, డి నెం.54/బి – ఎకరా 2.50 సెంట్లు, డి నెం:55/1 – ఎకరా 3.08 సెంట్లు, మొత్తం ఎకరా 5.58 సెంట్లలోని ఇందులో ఎకరా 5.05 సెంట్లలోని ఫ్యాక్టరీ భూమి మరియు భవనం 21.03.2006 తేదీ (డాక్యుమెంట్ నెం:1215/2006) తేదీ 12.10.2009 తేదీ (డాక్యుమెంట్ నెం:6861/2009) తేదీ 12.10.2009 తేదీ (డాక్యుమెంట్ నెం:6861/2009) ద్వారా ఆస్తి యజమానులు ఎకరా 1.50 సెంట్ల భూమిని విక్రయించినారు, అది ఇక్కడ మినహాయించబడింది మరియు ఎకరా 5.05 – ఎకరా 1.50 = ఎకరా 3.55 సెంట్లు వ్యవసాయేతర భూమి. హద్దులు : తూర్పు : వసపెద కోటయ్య ఇతరుల యొక్క భూమి, దక్షిణం : రోడ్డు, గుంటూరు, హైదరాబాద్ హైవే, పడమర : రాయవరపూర్ బ్రహ్మయ్య ఇతరుల యొక్క భూమి, ఉత్తరం : రైల్వే భూమి. పై హద్దుల యందు విస్తీర్ణం 3.55 ఎకరాలులోని స్థలం.

రిజర్వు ధర: రూ.4,01,41,000/- ధరావత్తు సొమ్ము: రూ.40,14,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-

ఆస్తి నెం.2 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్ జిల్లా, రాజుపాలెం మండలం, రెడ్డిగూడెం గ్రామ డి నెం.23-1A1 నందు విస్తీర్ణం ఎకరా 12.64 లోని ఎకరా 1.06 సెంట్లులోని విస్తీర్ణం ఎకరా 0.50 సెంట్లు రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ తేది.18.11.2010 (డాక్యుమెంట్ నెం.10376/2010) వ్యవసాయేతర భూమి మరియు ఆర్‌సిసి భవనం కలదు. హద్దులు : తూర్పు : శ్రీవిన్ ఫుడ్ ప్రోడక్ట్స్ యొక్క స్థలం, దక్షిణం : రోడ్డు, గుంటూరు, హైదరాబాద్ హైవే, పడమర : శివరాత్రి కోటయ్య గారి స్థలం, ఉత్తరం : చింతపల్లి ప్రభాకర రావు గారి స్థలం.

రిజర్వు ధర: రూ.86,31,000/- ధరావత్తు సొమ్ము: రూ.8,63,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.3 : షెడ్యూల్ ఎ : గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం యొక్క సబ్ రిజిస్ట్రార్ యొక్క పరిధి, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.214/1లోని ఎకరా 7-30 సెంట్లు, ఆర్ ఎస్ నెం.217లోని ఎకరా 2-68 సెంట్లు, ఆర్ ఎస్ నెం.216/2 లోని ఎకరా 9-34 సెంట్లు, ఆర్.ఎస్ నెం.213/1ఎ లోని ఎకరా 0-77 సెంట్లు మరియు ఆర్ ఎస్ నెం.213/బి1 లోని ఎకరా 1-02 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 21-11 సెంట్లు లేదా 102172.4 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ స్థలం ఒకే ముక్కగా ఏర్పడిన రెసిడెన్షియల్ ఫ్లాట్. హద్దులు : ఉత్తరం : ఆస్తి కొంతవరకు మొదటి భాగం యొక్క పార్టీ నంబర్ 2 కి చెందినది, దక్షిణం : ఆస్తి కొంతవరకు మొదటి భాగంలోని పార్టీ నెం.2 కి చెందినది, కొంతవరకు జాతీయ రహదారికి చెందినది మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్ కు చెందిన స్థలం, తూర్పు : శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్‌కి చెందిన ఇతరుల భూమి, పడమర : కొంతవరకు కంతేరు రోడ్డు, కొంతవరకు ఇతరుల భూమి, కొంతవరకు మొదటి భాగం లోని పార్టీ నెం.2 కి చెందిన ఆస్తి.

షెడ్యూల్ బి : గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం యొక్క సబ్ రిజిస్ట్రార్ యొక్క పరిధి, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.213/1 మరియు ఆర్ ఎస్ నెం.213/బి1, 214/1, 217 మరియు 216/2 నందు ఎకరా 21.11 సెంట్లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 116-00 చ॥గ॥లు భూమి నందు టీక్ బ్లాక్, మొదటి అంతస్తులోని బిల్టప్ ఏరియా 1744 చ॥అ॥లుతో అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.0116 మరియు పార్కింగ్ ఏరియా 134 చ॥అ॥లుతో పార్కింగ్ స్పేస్ నెం.MPTW STILT REGULAR No.1342 తో కలదు. హద్దులు : ఉత్తరం : యూనిట్ నెం.0115 తరువాత ఓపెన్ టు స్కై, దక్షిణం : యూనిట్ నెం.0117 తరువాత ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై.

షెడ్యూల్ ఎ భూమి నందు విస్తీర్ణం 116.00 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని ఉమ్మడి వాటాతో ఉన్న భూమితో పాటు షెడ్యూల్ బి లోని షెడ్యూల్ ఎ భూమితో చెప్పబడిన టీక్ బ్లాక్ 1వ అంతస్తులోని బిల్టప్ ఏరియా 1744 చ॥అ॥లుతో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.0116 తో కలదు.

రిజర్వు ధర: రూ.50,78,000/- ధరావత్తు సొమ్ము: రూ.5,07,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.4 : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు గ్రామం యొక్క డి నెం.457 వద్ద లే-అవుట్ ఆమోదిత ప్లాన్ వైడ్ నెం.35/55 ప్రకారం విభజించబడిన ఫ్లాట్ కొంత ఆస్తి నందు ఫ్లాట్ నెం.100 నందు విస్తీర్ణం 133 1/3 చ॥గ॥లు స్థలం నందు భూమి & భవనం కలదు. హద్దులు : తూర్పు: ఫ్లాట్ నెం.99 లోని ఆస్తి – 40'-00", దక్షిణం : 20 అ॥ల రోడ్డు – 30'-00", పడమర: ఫ్లాట్ నెం.101 లోని ఆస్తి – 40'-00", ఉత్తరం: ఫ్లాట్ నెం.89 లోని ఆస్తి – 30'-00". పై హద్దుల యందు విస్తీర్ణం 133 1/3 చ॥గ॥లు లోని స్థలం.

రిజర్వు ధర: రూ.47,99,000/- ధరావత్తు సొమ్ము: రూ.4,79,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్: https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్ లైన్ ఆక్షన్ పోర్టల్ https://Baanknet.com లింక్ను చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి, టెలిఫోన్ నెం. : 08641-233599, మొబైల్ నెం.: 89775 13917 నందు సంప్రదించగలరు.

తేది : 30.10.2025, ప్రదేశం: సత్తెనపల్లి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

'ఏపీ-ఎస్‌ఆర్‌ఎం'కు 'ఎడ్యుకేషన్ ఇంపాక్ట్' అవార్డు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఏపీ ఎస్ ఆర్ఎం యూనివర్సిటీకి ఐఐఆర్ఎఫ్ (ఇండియన్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్) అందించే ఎడ్యుకేషన్ ఇంపాక్ట్ అవార్డు-2026 లభించింది. పరిశ్రమలు, పారిశ్రామిక వర్గాలతో బలమైన సంబంధాలు కలిగి ఉండడం, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే కార్యక్రమాల నిర్వహణలో కృషికి ఈ గుర్తింపు లభించింది. శుక్రవారం సాయంత్రం దిల్లీలో నిర్వహించిన 8వ వార్షిక ఇండస్ట్రియల్ అకాడమీ సమ్మేళనంలో ఈ పురస్కారాన్ని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్, డా. కార్తీక్ రాజేంద్రన్, కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు.

అతిథుల నుంచి అవార్డు అందుకుంటున్న ఆచార్య సతీష్‌కుమార్, కార్తీక్ రాజేంద్రన్, పంకజ్ బల్వేరియా తదితరులు

ఉత్తమ అధ్యాపక అవార్డులు.. ఏపీ-ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు డా. కె.ఎ సునీత, డా. తోసిఫ్‌ఖాన్‌లకు ఇదే వేదికపై 'పద్మవిభూషణ్ డా. మురళీమనోహర్ జోషి ఉత్తమ అధ్యాపక అవార్డులు' ప్రదానం చేశారు. బోధన, పరిశోధన రంగాల్లో వీరిద్దరి కృషి ఈ గుర్తింపు లభించిందని శనివారం వర్సిటీ యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది.

91.9FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హ్యాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

నల్లబర్లీ పొగాకు రైతులకు బకాయిలు చెల్లించాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: జిల్లాలో నల్లబర్లీ పొగాకు రైతులకు ఇప్పటికీ ప్రభుత్వం నుంచి డబ్బులు రాలేదని ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతిపత్రాలు అందజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకును ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయకపోవడంతో ప్రభుత్వమే రంగంలోకి దిగి కొనుగోలు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు రెండు నెలల కిందట పొగాకు అమ్మారు. జిల్లాలో 700 మంది రైతులకు రూ.7.5 కోట్లు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు రబీ సీజన్‌లో పంట వేయలేక పోయారు. చొరవ తీసుకుని ప్రభుత్వం నుంచి సొమ్ము ఇప్పించాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

పెమ్మసాని చంద్రశేఖర్, బూర్ల రామాంజనేయులకు సమస్య వివరిస్తున్న కల్లూరి శ్రీనివాసరావు

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (2 & 3 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

95501 28306 & 83744 45190

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062.

రాజమండ్రిలో ప్రముఖ సంస్థకు కాంట్రాక్టుకు తిరిగిన 2022 Sept మోడల్, కండీషన్‌లో గల Bolero-Neo (నియో), N4 వెహికల్స్ 20 మొత్తంగా/ విడివిడిగా అమ్మబడును. సం.ప్ర: 96761 44027.

గుంటూరు జెకెసి కాలేజీ క్యాంపస్ నందు 2008 చార్వలేట్ టవేరా కారు డీజిల్ అమ్మబడును.: 96000/- Last Date: 15/11/2025. 91338 86604.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464.

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

BUILDING CONSTRUCTION

MARBLES & GRANITES

కోటి గ్రానైట్స్: న్యూస్టాక్, ఎక్స్‌పోర్ట్ ఫినిష్, బల్క్ స్టాక్ గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక డిస్కౌంట్ సాయిబాబా రోడ్, గుంటూరు. 94402 49796.

WATER PROOFING

బాత్‌రూమ్‌లీకేజీ గోడలపై చెమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

EDUCATION

SPOKEN ENGLISH

ఛాలెంజ్! ఇంగ్లీషు 26రోజులలో 26గట్ల ద్వారా మాట్లాడండి. రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు వాట్సాప్ ద్వారా హాజరుకండి. ప్రామాణిక, 10/4అరండల్‌పేట, గుంటూరు. ✆: 94405 39029.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEST CONTROL

చెదపురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ ISOసంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆ 9030509880, 7702127789.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

రైస్ మిల్లు అమ్మబడును

పిడుగురాళ్ళ పోలీస్ స్టేషన్ దగ్గరలో పిల్లుట్ల మెయిన్ రోడ్డు తూర్పుఫేస్‌లో వున్న 6 సెంట్లలో కట్టుబడి చేసిన నాయుడు గారు రైస్‌మిల్లు అమ్మబడును. (50 ఇయర్స్ ఓల్డ్) రైస్ మిల్లు డిమాలిష్ చేసుకొని కమర్షియల్ కాంప్లెక్స్ గాని హాస్పిటల్ గాని కట్టుకొనుటకు అనుకూలం. ఫోన్ నెం: 9440820434 మరియు 9492768117

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677.

REAL ESTATE

GENERAL

CRDA అప్రూవ్డ్‌తో గుంటూరు అమరావతి, విజయవాడ గేటెడ్ కమ్యూనిటీ ఓపెన్ ప్లాట్స్, ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంక్‌లోన్ కలదు. ✆ 83176 90776.

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదల చినవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర॥ 8919562183.

FLAT FOR SALE

BAPATLA

బాపట్ల, సరాలశెట్టివారిపాలెం; కొత్త అపార్ట్‌మెంట్ అమ్మకం - 2వ ఫ్లోర్; కార్పెట్ ఏరియా-900 Sft, కార్ పార్కింగ్; ఈస్ట్ ఫేసింగ్. ✆ 94415 03970.

BRODIPET

గుంటూరు, 6/18బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ నార్త్‌ఫేస్ 100% వాస్తు ప్రతి ఫ్లోర్ 2000sft పుల్లీ పర్నిచర్డ్ 1st & 5th ఫ్లోర్స్ అమ్మబడును. సంప్ర. 9396272999, 9248713999.

INNER RING ROAD

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు, YSR బొమ్మదగ్గర ఇండస్ హార్మోని, 5వ ఫ్లోర్, 502, 3BHK, 1500Sft, వెస్ట్‌ఫేస్, ఫ్లాట్ అమ్మకానికి కలదు. 6304046369.

GENERAL

Sathya Classic Apartment, FlatNo:101, East Facing, 3BHK, (1345Sq Feet Around), 6/19 Brodipeta, Guntur. Land mark Near Ragha vendra Swamy Temple. ✆:97422 58945, 94404 34223.

విజయవాడ పోరంకిలో బందరురోడ్‌కి 100మీ॥ న్యూ అపార్ట్‌మెంట్ పార్కింగ్ + 5Nos 3BHK ఫ్లాట్స్ మొత్తం బిల్డింగ్ అమ్మకం ✆ 98851 56973.

గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ ఆక్యూపై 3BHK 2300Sft డ్యూప్లెక్స్ ఈస్ట్ ఫేసింగ్ అమ్మకం. సంప్ర: 94909 60449.

గుంటూరు మల్లికార్జునపురం హరిహర ఎంక్లేవ్ నందు 3BHK (2900 Sft) నార్త్ ఫేస్, ఫుల్ ఫినిష్డ్, 5 ఫ్లోర్స్, 5 ఫ్లాట్స్ అమ్మకం. ✆ 93915 11135.

గుంటూరు, ఉద్యోగనగర్, మెయిన్ రోడ్డుకి దగ్గర బృందావన్ పార్ట్యూన్, 3 ఫ్లోర్, 2 BHK, 1200 S.Ft., వెస్ట్‌ఫేస్, కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 8465986377.

గుంటూరు స్తంభాలగరువు Licకాలనీ 2లైన్ శ్రీ రాధాకృష్ణటవర్స్ 2BHK Sft1250 ఈస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. 9491942233.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ గోరంట్ల సాయిసౌధా అపార్ట్‌మెంట్ రోడ్డు 1400 sft 2bhk 215చ॥గ॥ 2కార్ల పార్కింగ్ బ్యాంక్ లోన్ గృహప్రవేశానికి సిద్ధం. 98495 10021.

గుంటూరు, అమరావతిరోడ్, హిందూ ఫార్మసీ కాలేజీవెనుక, కొండయ్య కాలనీ, 2వ లైనులో 60 చ.గ.లోని 1BHK ఇండిపెండెంట్ హౌస్. అమ్మబడును. 9849920533.

ARUNDELPETA

గుంటూరు, 16/2 అరండల్‌పేట, మెయిన్ రోడ్డుకి దగ్గరలో నార్త్‌ఫేస్ 123చ॥గ॥ (60'X18.3) ఇల్లు అమ్మకం సుమారు Rs.2.10 Lakhs. 98661 21632.

CHUTTUGUNTA

గుంటూరు, చుట్టుగుంట, లక్ష్మీనగర్ 3వ లైన్‌లో 102 చ॥గ॥, 3 పోర్షన్స్, డాబా, ఈస్ట్ ఫేస్ ఇల్లు అమ్మకానికి కలదు. 85198 97706.

KOTHAPETA

కొత్తపేట, కుగ్లర్ హాస్పిటల్ రోడ్డు, లీలా కార్తికేయ ఎదురు 180 చ॥గ॥, నార్త్ ఈస్ట్ ఫేస్, పాత ఇల్లు అమ్మకం. 98669 10045, 92811 82204.

INNER RING ROAD

NANDURI's Infra Triplex Villas for sale at 4th line ESR Nagar, Inner Ring Road, Guntur. Contact: 9090919126, 8520001199.

TENALI

తెనాలి ఐతానగర్ గొలిదొంక వాటర్ ప్లాంట్ రోడ్‌లో 147 గ॥లోని ఇండిపెండెంట్ హౌసెస్-2 అమ్మకం. ఉత్తరం ఫేసు. 100% వాస్తు. ✆ 91333 91224.

తెనాలి బోస్‌రోడ్ పెమ్మసాని థియేటర్ ఎదురుగా 97 గజాలలోని G+3 కమర్షియల్ హౌస్ (2కోట్లు) అమ్మబడును. రెంట్స్ వస్తున్నాయి. ✆ 88857 78194.

GENERAL

SVN colony 8th lane, Guntur D-64 North face Indipendent House (70x50) for sale. 99893 00250, 93475 36222.

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

గుంటూరు, మారుతీనగర్ ఆర్ నుండి వెళ్లే మె రోడ్డులో రింగ్‌రోడ్డు దగ్గరగా, 24k అద్దె వచ్చు సౌత్ ఇల్లు 40'x80'=355 చ.గ. (గ॥ 75000) 94402 08170.

గుంటూరు, నెహ్రూనగర్, 2వ లైన్, 160 చ॥గ॥, నార్త్ ఫేస్, G+1, నెలకి 20 వేలు అద్దె వచ్చుచున్న ఇల్లు అమ్మకం. నో బ్రోకర్స్. 83175 83065.

వెంగళాయపాలెంలో సాయిబాబా గుడి వెనుక 203 చదరపు గజములలో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 99660 27658, 80967 00746.

గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ నందు నూతనంగా నిర్మిస్తున్న 3 అంతస్తుల విల్లాస్ అమ్మకంనకు కలవు. సం॥ 90909 19126.

పొన్నూరు రోడ్డు, ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్‌కు 200 మీ॥ దూరంలో ఈస్ట్‌ఫేస్ 100 అ॥ రోడ్డుతో 272 గ॥ల, 2 ఫ్లోర్ ఇల్లు అమ్మకం. అద్దె 45000 వచ్చును. 63027 27534.

గుంటూరు పండరీపురం 4వ లైన్‌లో 30 వేలు అద్దె వచ్చు మూడంతస్తుల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకంనకు కలదు. వివరాలకు సం॥ సెల్. 89852 97643.

గుంటూరు లక్ష్మీపురం 3వలైన్ UBI దగ్గర 236 చ॥గ॥ 5ఫ్లోర్ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్1856 చ॥అ॥ 3BHK) ఫ్లోర్ వైజ్ / పూర్తి బిల్డింగ్ అమ్మకము. ✆ 88866 77515.

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ॥గ॥, RCC G+F బిల్డింగ్ అమ్మబడును. బ్యాంకు లోన్ వచ్చును. అద్దెలు రూ:25,000/-. 63018 95461, 89787 51714.

వెంగళాయపాలెంలో సాయిబాబాగుడి వెనుక 203 చదరపు గజములలో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు ✆ 99660 27658, 80967 00746.

గుంటూరు సిటీ పొన్నూరు రోడ్ కరెంట్ ఆఫీసు ఎదురు బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్ ప్రక్కన 2BHK G+1, ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మబడును. 97040 49199.

గుంటూరు సిటీ SVNకాలనీ నందన వనంలో 466గ॥ ఇల్లు పడమర, దక్షిణం రోడ్లతో అమ్మకానికి కలదు. నోబ్రోకర్స్, డైరెక్ట్ 9849502430, 8341342696.

LAND FOR SALE

GENERAL

వినుకొండలో సెంటు 40వేలు, 55వేలు. 2 1/2సెంట్లు (133చ॥గ) లక్షమాత్రమే. 11సెంట్లు 38అవకాడ మొక్కలతో 6 లక్షలు. క్లబ్ హౌస్ రిసార్ట్స్‌తో. 9032063116.

450 ఎకరాల్లో ★అవకాడో ★ పామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6లక్షలకే ★5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455.

6.4 ఎకరాలు అమ్మకం. సంతగుడిపాడు, రొంపిచర్ల మండలం. ఎకరం 16 లక్షలు. Contact: 87903 01586 / 63009 92445.

For sale of 40x60 rectangular 267 Sq Yards west facing cornor bit with South Road also at Venkataramana Colony, Guntur ✆ 9440074770.

గుంటూరు, సిద్ధార్థనగర్, శుభమ్ ఎదురు లైన్ ప్రైమ్ ఏరియా, క్లియర్ టైటిల్, నార్త్ ఫేస్ 41'x62' =280 చ॥గ॥ రూ.1 లక్ష/గ॥. 94402 08170.

సత్తెనపల్లి టౌన్ పరిధిలో నరసరావుపేట రోడ్ ఆనుకొని బైపాస్‌రోడ్ ప్రక్కన పడమర, ఉత్తరంలో 18x63 అ॥ కమర్షియల్ కాంప్లెక్స్‌కు అనువైన స్థలం అమ్మబడును ✆ 94405 76271.

చీరాల ILTD కాలనీ, 148 చ॥గ॥ ప్లాట్, కళ్యాణ మండపం రోడ్డులో అమ్మకంనకు కలదు. పూర్తి వివరాల కొరకు సంప్రదించండి. మూర్తి ✆ 99592 26383.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

గుంటూరు వికాస్‌నగర్ 1వ లైనులో 330 చ॥గ॥ ఇంట్ల స్థలం (పడమర ఫేసింగ్) అమ్మకమునకు కలదు. ఆసక్తిగలవారు సంప్రదించగరు. ✆98855 55888.

గుంటూరు మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్ ఫేస్-1 ఏరియాలో ఇండ్ల మధ్యలో 121 గజాలు స్థలం అమ్మకంనకు కలదు. సం॥ సెల్: 94949 64459.

పాత పొన్నూరు వీరాంజనేయ నగర్ అప్రూవ్డ్ లేఅవుట్ LP. No: 144/87 W/F, 325 + 255= 580గ॥ అమ్మకం ✆ 94409 47645, 82478 25050.

గుంటూరు జిల్లా పేరేచర్ల జంక్షన్ దగ్గర సుభాన్‌చంద్రబోస్ కళ్యాణ మండపం రోడ్డు 460 చ॥గజాల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: ✆: 62815 56902.

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామంలో 33 అడుగుల R&B రోడ్, పడమర ఫేసింగ్‌తో 19సెంట్ల స్థలము అమ్మకం. సెంటు 9 లక్షలు. ✆ 82475 88099.

అమరావతి AP రాజధానిలో శాఖమూరు ప్లాటు 250 గజాలు పడమర ప్లాటు నెం. 15-133-582-1273-29-B1 అమ్మబడును. Ph: 90567 89919.

PLOT FOR SALE

ARAKU/PADERU

గ్లోబల్ డేటాహబ్ & AP ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న వైజాగ్-అరకురోడ్డులో VMRDA, DTCP & ఫామ్‌ల్యాండ్ ప్లాట్లు అందుబాటు ధరలో 9676049978.

BRODIPET

165చ॥గ॥ తూర్పు ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. బ్రాడీపేట 1/19 పలైన్, గుంటూరు. Cont: 94402 41440.

MANGALAGIRI

మంగళగిరి Delight దాబా ప్రక్కన సందులో 221చ॥గ॥, నార్త్‌ఫేస్ ఖాళీ స్థలము అమ్మకం. ఇల్లు/గోడౌన్కు అనుకూలము. 79894 27931, 98490 73671.

REPALLE

10 సెంట్లు మరియు 05 సెంట్లు స్థలం అమ్మబడును (45x96) తూర్పు ఫేసింగ్, 18 అడుగుల రోడ్, రేపల్లె రుచులు హోటల్ ప్రక్కన, రేపల్లెపట్నం నుంచి పెనుమూడి వెళ్ళే రోడ్డు. ✆ 9505885993 9393107955

GENERAL

Guntur to Vijayawada Nagarjuna University Highway 3rd Bit 550 Sq.Yds. Sekhar Babu ✆ 9440337476, 9948862363.

GUNTUR Pattabhipuram 2nd lane, east facing 3Bhk full finished flat read to Occupy. ✆ 9666618459, 9440652119.

SHOP FOR SALE

GENERAL

గుంటూరు బస్‌స్టాండ్ దగ్గర మంగళగిరి రోడ్డులో పద్మజ పెట్రోలు బంకు ఎదురుగా అన్నపూర్ణ హోల్‌సేల్ క్లాత్ మార్కెట్‌లో 148 నంబరు షాప్ అమ్మబడును. ✆ 82475 88099.

LEASE/ RENT

GENERAL

అద్దంకి Prime Location లో 10,000 Sft RCC Building Rent/Lease కలదు. కావలసినవారు సంప్ర. ✆: 98481 50402.

PROPERTY FOR SALE

GENERAL

1)గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్‌లో 968చ.గ.ల ఖాళీస్థలము తూర్పు ఫేసింగ్‌తో 2) గుంటూరుసిటీ జొంతపాడు సర్వీస్‌రోడ్‌లో 1795 చ॥గ॥లలో నిర్మించివున్న గోడౌన్ స్థలముతో కలిపి పైరెండు ఆస్తులు Bank వేలంద్వారా అమ్మకమునకు కలవు. ✆ 9866613606.

LEASE/ SALE

GENERAL

A.P.స్టేట్‌లో ఫస్ట్ గేమ్‌జోన్ 5ఏళ్ల విశ్వాసంతో చిలకలూరిపేటలో బాగా నడుస్తున్న గేమ్‌జోన్ మంచి లాభాలతో సేల్/లీజుకి అందు బాటులో ఉంది. ✆ 92478 65416.

TO LET

3 BHK House (1st) for Office/ Family(s) for Rent. 2/8 Sivalayam, Brodiepet, Guntur. Call: Lakshmi 9000235533.

నగరంపాలెం; వికాస్ హాస్పిటల్ ప్రక్క వీధిలో డబుల్ బెడ్‌రూం +అటాచ్డ్; 1వ అంతస్థులో నార్త్ ఫేసింగ్ ఇల్లు అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆ 92467 60466.

మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగ్ రోడ్ ఫేస్-1లో (2రోడ్ కార్నర్ బిట్) 1st ఫ్లోర్ 2షాప్స్ అద్దెకు ఇవ్వబడును. Just bake (పైన) గోరంట్ల. 86393 56174.

గుంటూరు కోరిటపాడు చైతన్యపురి కాలనీ 3 వీధిలో చైతన్య హోమ్స్‌లో 2nd ఫ్లోర్ 3 BHK ఫ్లాట్ (SF1) సెమీ ఫర్నిష్డ్ ఫ్లాట్ రెంట్‌కి కలదు ✆ 9866532817.

COMMERCIAL

బాపట్ల జిల్లా, నగరం నందు శ్రీకృష్ణ మందిరం దగ్గర వ్యాపార సంస్థలకు దక్షిణముఖ 229చ॥గ॥లో 2స్టేర్ హౌస్ (1300Sft) అద్దెకు. ✆ 94908 48822.

అరండల్‌పేట మెయిన్‌రోడ్, 9వ లైను ఫేసింగ్ 1 గ్రౌండ్‌ఫ్లోర్ 1500 Sft, 1st ఫ్లోర్ 1800Sft బ్యాంకులకు, షాపులకు, ఆఫీసులకు అద్దెకు. 98857 73311.

ఏటుకూరు బైపాస్ నుంచి 2 KM దూరం అనంతవరప్పాడు తారురోడ్ ప్రక్కన ఈస్ట్ ఫేస్ 296 చ॥గ॥ (33.9X79 కొ॥) ఖాళీస్థలం / కన్‌స్ట్రక్షన్ చేసి గాని అద్దెకు కలదు. 83095 45094.

గుంటూరు, శ్రీనగర్ 7/5 లైన్ మసీద్ దగ్గర, 1600, 1100, 600 చ॥అ॥ రేకుల షెడ్ గొడౌన్స్ మొత్తముగా/ విడివిడిగా అద్దెకు కలవు. 99489 59888.

గుంటూరు RTC ఆ బస్టాండ్ ఎదురు, 40అ॥లు రోడ్‌లో 6 ఫ్లోర్స్ గల బిల్డింగ్ 17,000 Sft, సెల్లార్ పార్కింగ్ సౌకర్యముతో ఫ్లోర్ వైజ్‌గా లేదా మొత్తముగా అద్దెకు ఇవ్వబడును. బ్యాంక్/ హాస్పిటల్స్/ కార్పొరేట్ ఆఫీసులకు/ స్కూల్స్/ ఈ కామర్స్ సంస్థలకు అనుకూలం. ఫైర్ NOC, Pollution NOC కలదు. 85199 93945.

గుంటూరు జిన్నాటవర్ సెంటర్ ఛాంబర్ బిల్డింగ్ సందులో ఉషా మెషిన్స్ షాపు 1stఫ్లోర్లో 500 చ॥అ॥ విస్తీర్ణంతో ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. 9966237138.

JOBS

Wanted Male / Female Sales Executives For Promoting Ayurvedic, Products Guntur & Krishna Dist. ✆ 92465 94888.

Wanted English Teacher to teach up to VIII Class for a reputed School at Pattabhipuram, Guntur. ✆ 9948989979.

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

LIC Required Part/ Full Time Employees. Earn upto 50k per month. Qualification S.S.C. Ph: 91770 43914.

Wanted Accountant to work in Guntur with Tally knowledge. 99599 86689.

WANTED Teachers qual: B.Sc, B.A, Hindi, B.E.D, D.E.D Sal: 10k to 15k NTR U.R Vidya mission Guntur. Ph: 99859 96591, 96423 94248.

Wanted female nurse for home patient. Exp: BSc nursing & food and Nutrition. Timings: morning 6am to 6pm pls send ur Biodata with photo to following mail ID (staffbala5@gmail.com)

100 లేలాండ్ లారీలు ఉన్న ట్రాన్స్‌పోర్ట్ కం.కి వెహికల్ మెకానికల్ ఫోర్‌మెన్ కొరకు 10 సం. అనుభవం సూపర్‌వైజర్స్ కావ॥, వ. 30-40లోపు. 8019011178.

M.S.ఆఫీస్ వర్క్ తెలిసిన ఆఫీస్ అసిస్టెంట్ (F) కావలెను. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత; సంప్ర॥ 16/2 అరండల్‌పేట; గుంటూరు. ✆ 63038 55979.

గుంటూరు అరండల్‌పేట నందు ప్రముఖ హోటల్లో వర్క్ చేయుటకు టిఫిన్ మాస్టర్, హెల్పర్స్, వెయిటర్స్, కెప్టెన్, హోటల్ బాయ్స్ కావలెను. 99009 61963.

గుంటూరు నగరంలో, హెర్బల్ ప్రొడక్ట్స్ సేల్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. 18-30 సం॥లోపు కాంటాక్ట్: 90302 70222.

Vivardha గ్లోబల్ ప్రై.లి, గుంటూరులో ట్యాలీ, MSOffice, GST ఫైలింగ్‌లో min 5 సం॥ అనుభవమున్న అకౌంటెంట్-1 కావలెను. 9989770055.

ప్రముఖ నిర్మాణ సంస్థ నందు పనిచేయుటకు 0-5 సం.ల అనుభవంగల సివిల్ (Civil) ఇంజినీర్స్ మరియు సూపర్‌వైజర్స్ కావలెను. చిరునామా-తుళ్ళూరు(v), గుంటూరు(D) అమరావతి. ✆ 80741 48454/ 90001 23286.

గుంటూరు జిల్లాలోని ప్రముఖ హాస్పిటల్‌కు క్రింది పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు PROలు కావలెను. పర్చూరు, అద్దంకి, చీరాల, బాపట్ల, వేమూరు, రేపల్లె, నరసరావుపేట, వినుకొండ, మాచర్ల, సత్తెనపల్లి, గురజాల, పెద్దకూరపాడు, చిలకలూరిపేట పరిసర ప్రాంతాల్లో కావలెను. సంప్ర: 77968 66666.

దుగ్గిరాల ఆఫీసులో పనిచేయుటకు డిగ్రీ చదివి ఇంగ్లీషు, హిందీలో అనర్గళంగా మాట్లాడి, కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన లేడీ కావలెను. ✆ 73966 46787.

గుంటూరులో ఇన్సూరెన్స్ కంపెనీ మహిళా బ్రాంచ్ కస్టమర్ సర్వీస్ ఛానల్‌లో పనిచేయుటకు వివాహిత మహిళలకు ఉద్యోగ అవకాశం. Qly: డిగ్రీ Age: 21-45సం. జీ: 12 వేలు ఇన్సెంటివ్ 7,500/- ✆ 93979 79111.

గుంటూరు ITC Hotel దగ్గరలోగల ఆఫీస్ నందు కారు, టూవీలర్, ఆఫీస్ కంప్యూటర్ మూడింటిలో అనుభవంకలిగిన వారికి ఉద్యోగం కలదు. ✆ 6305044677, 8886222222.

WANTED HDFC BANK కొరకు గుంటూరు & ప్రకాశంజిల్లాల్లో పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికేట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి. లలితా ఫైనాన్స్ లింక్స్ కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ. ✆9951001348

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th అపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18వేలు. ✆ 95420 47788, 82475 00574.

ఆఫీస్ అసిస్టెంట్ కం మేనేజర్ కంప్యూటర్ నాలెడ్జ్ తో. జీతం నెగోషియబుల్. A.P. కాటన్ అసోసియేషన్, లక్ష్మీపురం, గుంటూరు. ఫార్వర్డ్ రెజ్యూం. apcottonassociation@gmail.com

వాచ్ మెన్, ఆయా కావలెను. హాస్పటల్ నందు భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. 80195 59657, 9949125425, 91334 30333.

బెంగుళూరులో తెలుగు డాక్టర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు: 20 నుండి 45 సం. జీతం 20 వేలు+ భోజనం+ వసతి. ఫోన్: 8106335414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+జీతం. ✆ 96764 91122.

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+ వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 01122, 96769 01122.

Tally అనుభవం సేల్ డేటా ఎంట్రీతో పాటు గుమస్తా వర్క్ చేయుటకు & 10 చదివిన షాప్‌లో డెలివరీ బాయ్స్ కావలెను. 8142842888, 8639348580.

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్స్, నర్సెస్ (MPHW) వాచ్‌మెన్స్ కావలెను. కొత్తవారికి కూడ ప్రాధాన్యత. అహల్యా నర్సింగ్‌హోమ్, శివాలయంవెనుక, కొత్తపేట, గుంటూరు. 9246427459.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

7 HILLS ఆఫీస్ నందు కంప్యూటర్ ఆపరేటర్-1, Tally అకౌంటెంట్-1, స్టాఫ్(Female) కావలెను. 35 సం॥లోపు. భారత్‌పేట, గుంటూరు. 7288877785.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

రేపల్లె-సజ్జావారిపాలెం భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాలవారు కావలెను. మంచి జీతం+వసతి+ పని నేర్పించబడును. సెల్: 92461 64672.

చైతన్య సాయి పేపర్‌మిల్స్ గుంటూరు ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవమున్న సీనియర్ అకౌంటెంట్ మరియు యడవల్లి నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 90595 14555.

సెక్యూరిటీ గార్డులు చందోలులో పనిచేయుటకు కావలెను వ॥ 40Y, చదువు: 10th, డ్యూటి: 12 గం॥, జీతం: 16,800/-. ✆ 95506 06916.

ఒబెన్ ఎలక్ట్రిక్‌బైక్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★టెక్నీషియన్స్ కావలెను. అనుభవం గలవారు సంప్రదించండి. ✆ 99516 66619.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

పబ్లికేషన్స్ బుక్‌వర్క్‌లో 2 సం॥ల పైబడి అనుభవం కల్గిన పేజ్‌మేకర్, ఇన్ డిజైన్ వచ్చిన "ఆపరేటర్లు" కావలెను. ఆ॥జీతం. ✆ 74169 52459.

తెలంగాణ రాష్ట్రం నల్గొండలో వర్క్ సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు కావలెను. అర్హత: ఇంటర్, డిగ్రీ. జీతం: 18,000/-. సంప్ర ✆ 83286 81139.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ రంగంలో అనుభవం కల్గిన "మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను & డెలివరీ బాయ్స్ కావలెను. ✆ 87902 33667.

శ్రీ శివ డిజిటల్స్ నందు పనిచేయుటకు ఫోటోషాపు, DTP వచ్చిన సీనియర్స్ Male/Female కావలెను. ఉప్పుబజారు, తెనాలి. ✆: 9618171384, 9849620254.

గుంటూరు, చుట్టుగుంట దగ్గర, మిర్చి ఎక్స్‌పోర్ట్స్ నందు పని చేయుటకు గుమస్తా కావలెను. శాలరీ: 10-12k. 97057 15211.

రియల్ ఎస్టేట్ నందు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఫ్రెషర్స్/ ఎక్స్‌పీరియన్స్. ఆకర్షణీయమైన రాబడి+ ఇన్సెంటివ్స్ కలవు. ✆: 83416 56190.

కొరిటెపాడు క్రొత్త టీ షాప్‌లో పనిచేయుటకు టీ మాస్టర్ (స్త్రీ/పు), హెల్పర్స్ (స్త్రీ/పు) కావలెను. క్రొత్తవారికి ట్రైనింగ్ ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం. స్త్రీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. ✆ : 88976 57999.

కాకానిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్ కావలెను. 12 Hrs. DUTY. ఆసక్తిగలవారు సంప్ర: శ్రీనివాస్: 8830536175, రవి: 8099941234.

స్టాఫ్ కావలెను. ఆటోమొబైల్స్ రంగంలో పనిచేయుటకు గుంటూరు లోకల్ (M) వ్యక్తులు. MSఏజెన్సీస్ ఆటోనగర్, ఉ॥ 9.30-8.00 PM, వ:20-30 సం॥ జీ:11వేలు-12వేలు డైరెక్ట్. 9394154995.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు స్త్రీ పు కావలెను. సంప్ర॥ 63029 61665.

గుంటూరు నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు Sanskrit (PGT/TGT) టీచర్ కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. ✆ 99085 20110.

గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం ఉన్న కార్ డ్రైవర్ కావలెను. అనుభవమునుబట్టి జీతం ఇవ్వబడును. 9985237668.

R.K ఇంజనీరింగ్ కాలేజీ నందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం+ భోజనం +ఉచిత వసతి కల్పించబడును. కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ, 97014 73399.

గుంటూరు, కృష్ణనగర్‌లో మా ఇంట్లో వుండుటకు ఏ బాదరా బందీలేని ఆడమనిషి కావలెను. ✆ 93933 33444, 91212 91913.

గుంటూరు, కొత్తపేట, నవీన్ హాస్పిటల్ నందు నర్సింగ్ స్టాఫ్, క్యాషియర్, ఫార్మసిస్ట్ పోస్టులకు వేకెన్సీలు కలవు. సంప్రదించగలరు. ✆ 94934 38552.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్ లో పనిచేయుటకు స్టోర్‌కీపర్, ఫ్లోర్ సూపర్‌వైజర్, కిచెన్ సూపర్‌వైజర్, టి & కాఫీ మాస్టర్, స్టాల్ మరియు మౌరి, క్లీనింగ్ పనివారు కావలెను. ✆ 63050 54647.

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. ✆ 9666242777.

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి జూనియర్ ఇంజినీర్స్ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్) Junior Engineers (Electronics and Instrumentation) అవసరం. అర్హత: B.Tech/ M.Tech Engineers స్థానం: బాపట్ల. బయోడేటా పంపగలరు: info@udayaquaconnects.com

WANTED DUTY DOCTORS Eligibility: MBBS / Allied sciences For Krishna Children's Hospital at Bose centre, Kothapet, Guntur. Ph: 0863-2221461. WhatsApp: 98486 60848 Mail: krishnachildrenshospital.1990@gmail.com

కావలెను

WANTED SALES Executive / Promoter / Consultant SERVICE Executive / Promoter / Consultant APPLY WITH RESUME SIVA MEDICAL SYSTEMS # 13-2-70/A, 2nd Lane, Gunturivari Thota, Kottapeta, Guntur - 522 001. Cell: +91-707 777 6580, hr@sivamedicalsystems.in / sivamedicalsystems@gmail.com

VALLHABHA MILK require Sales Executives (Milk & Milk Products) Location Vijayawada, Guntur, Ponnur, Tenali, Mangalagiri, Kurnool and Gadwal. Graduates with good communication skills, Freshers or 2-3 years experienced candidates in FMCG / Dairy sector for selling Milk and Dairy products. MBA Freshers are aslo eligible. Salary Negotiable for Deserving Candidates. Interested Candidates may contact immediatly. Cell: 9030111497 email: hr@vallhabhamilk.com

FACULTY/ TEACHERS

Wanted Teachers: Eng, Maths, Physics, Chemistry, Biology, Social, Hindi, Pri-Primary- Sri Vidhathri World School. ✆ 8019676724.

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 99489 89979.

డ్రైవర్ కావలెను: హెవి వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన గుంటూరు లోకల్ డ్రైవర్ కన్న స్కూల్ వ్యాను నడుపుటకు కావలెను. ✆ 94406 44248.

ENGINEERING

Engineer for consulting firm in Guntur specializing in designing of R.C.C and Steel Structures. Civil B. tech / Diploma holders with proficiency in Auto Cad may please send their resume to: silparupamguntur@gmail.com

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

(c) eenadu

తెనాలి

•తెనాలి •పొన్నూరు

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధి తహసీల్దారు కార్యాలయం రోడ్డులోని లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు.

3న పింఛనుదారులతో సమావేశం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: లైఫ్ సర్టిఫికెట్‌కు సంబంధించి పింఛన్లు ఇబ్బందులను పరిష్కరించేందుకు ఈ నెల 3వ తేదీ (సోమవారం) ఉదయం బ్యాంకు ఆవరణలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్‌బీఐ తెనాలి ప్రధానశాఖ ముఖ్య అధికారి వాసుదేవరావు శనివారం తెలిపారు. పింఛన్ల విభాగ కార్యదర్శి ప్రదీప్ కుమార్ రావునూరి, పింఛన్లు హాజరై తమ అభిప్రాయాలు తెలియచేయాలని కోరారు.

ఏడాది కాలంగా రోజా అన్నదానం

తెనాలి పట్టణ చెంచుపేటలోని శ్రీ శబరి వృద్ధాశ్రమ ప్రాంగణంలో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించి శనివారంతో ఏడాది పూర్తయిందని నిర్వాహకులు తెలిపారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమం రానున్న రోజుల్లోనూ కొనసాగిస్తామని వివరించారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

పంచారామాలకు ప్రత్యేక బస్సు

కార్తికమాసం సందర్భంగా తెనాలి ఆర్టీసీ డిపో నుంచి పంచారామాలకు ప్రత్యేక బస్సులను ప్రారంభించారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి బస్సు బయల్దేరింది. సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరం, అమరావతి క్షేత్రాల దర్శనం అనంతరం ఆదివారం రాత్రి బస్సు తిరిగి తెనాలి చేరుతుందని డిపో మేనేజర్ రాజశేఖర్ వివరించారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తెనాలి: 80085 73125 పొన్నూరు: 80085 73144

? తెనాలి పట్టణ చెంచుపేట డొంక రోడ్డులో ఒక ట్రాక్టర్ నెల రోజులుగా నిలిపి ఉంచారు. అది ఎవరిదో తెలియదు. రాకపోకలకు ఇబ్బంది. - **శ్రీనివాసవరప్రసాద్, స్థానికులు - చెంచుపేట** ✓ అడ్డు తొలగించి, వాహనం ఎవరిదో దర్యాప్తు చేస్తాం. - **సాంబశివరావు, త్రీ టౌన్ సీఐ**

? తెనాలి పట్టణ యడ్లలింగయ్య కాలనీలో మురుగు కాలువల నిర్వహణ సరిగ్గా లేక దోమల బెడద అధికంగా ఉంది. - **స్థానికులు, యడ్లలింగయ్య కాలనీ** ✓ మురుగు పారుదల, దోమల నివారణ చర్యలు తీసుకుంటాం.- **రామఅప్పలనాయుడు, పురపాలక కమిషనర్** – న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ప్లంబర్లకు అవగాహన సదస్సు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని కుమార్ పంపుల ఆవరణలో శుక్రవారం రాత్రి ప్లంబర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. పరికరాల వినియోగం, నిర్వహణలో కొత్త పోకడలను వివరించారు. కొత్త సుబ్రహ్మణ్యం, కొత్త శేషుకుమార్ పర్యవేక్షించారు.

మంత్రి చెప్పినా.. మమ అనిపించారు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో అధ్వాన స్థితికి చేరిన పట్టణంలోని చినరావూరు సత్యనారాయణ పార్కును అభివృద్ధి చేసి, సుందరంగా తీర్చిదిద్దాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించినా ఉపయోగం లేకుండా పోయింది. రూ.కోటి ఖర్చు చేసి అంతగా అవసరం లేని పనులను చేయించిన అధికారులు.. సందర్శకులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న మ్యూజికల్ ఫౌంటెయిన్, బోటు షికారును మాత్రం అందుబాటులోకి తీసుకురాలేకపోయారు. ఇటీవల రూ.కోటి నిధులతో పనులు చేయగా పార్కుకు అంతగా అవసరం లేని, పట్టణ వాసులు కోరుకోని పనులకే కేటాయించారు. ఇందులో రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన ఏనుగు బొమ్మలు మొదలైనవి ఉన్నాయి. తమకు కమీషన్లు అందే పనులకే ప్రాధాన్యం ఇచ్చి, సందర్శకుల అవసరాలను పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ పనుల నాణ్యతలోనూ డొల్లతనం బయటపడుతోంది. మ్యూజిక్ ఫౌంటెయిన్‌కు రూ.2 లక్షలు ఖర్చు చేస్తే అందుబాటులోకి వస్తుందని గతంలో మంత్రికి చెప్పిన అధికారులు.. ఇప్పటికీ దానిని మూసే ఉంచారు. బోటు షికారుకు అవకాశం ఉన్నా.. సిబ్బంది నియామకాలు, లైఫ్ జాకెట్లు ఇతరత్రా అవసరాలపై దృష్టి పెట్టకపోవడంతో బోట్లు అలా మూలన పడున్నాయి. దీంతో ప్రస్తుతం ఇక్కడకు వచ్చేవారు నడక, వ్యాయామ పరికరాల వినియోగానికే పరిమితమవుతున్నారు. ఫౌంటెయిన్, బోటు షికారు వంటి ఆహ్లాదం కలిగించే వాటిని పునరుద్ధరించాలని, పార్కుకు కళ తీసుకురావాలని సందర్శకులు కోరుతున్నారు.

ఏళ్లుగా మూసి ఉంచిన మ్యూజికల్ ఫౌంటెయిన్

నిరుపయోగంగా బోట్లు

లోక్ అదాలత్‌తో సులభంగా కేసుల పరిష్కారం

పొన్నూరు, న్యూస్‌టుడే: వచ్చే నెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొని కేసులను సులభంగా పరిష్కరించుకోవచ్చని పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.రుక్మిణి పేర్కొన్నారు. శనివారం పొన్నూరు సివిల్ కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీసు అధికారులతో జాతీయ లోక్ అదాలత్‌పై ఆమె సమీక్ష నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో క్రిమినల్, సివిల్, మనోవర్తి, కుటుంబ తగాదాలు చెక్ బౌన్స్ తదితర కేసులను పరిష్కరించుకునే వెసులుబాటు ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఆమె కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి జి.రుక్మిణి

డిసెంబరు 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ గురించి కక్షిదారులకు అవగాహన కలిగించాలని జడ్జి పి.రాజశేఖర్ సూచించారు. తెనాలి న్యాయస్థానాల ప్రాంగణంలో ఆయన శనివారం పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని కోరారు.- **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

ఆ త్యాగం సదా స్మరణీయం

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో రాష్ట్రావతరణ దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాముల చిత్రపటానికి ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీసీ మాట్లాడుతూ రాష్ట్రావతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం గురించి రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్ పలు విషయాలను పంచుకున్నారు. అనంతరం జాతీయ విజిలెన్స్ డే సందర్భంగా అవినీతికి వ్యతిరేకంగా అధ్యాపకులు, విద్యార్థులతో వీసీ ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాళ్లు వీరయ్య, సురేష్‌కుమార్, యూజీ పరీక్షల విభాగం సమన్వయకర్త ఆచార్య ఎన్‌వీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్షకు దిగి ప్రాణాలు కోల్పోయిన పొట్టిశ్రీరాములు చిరస్మరణీయులని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. వీరు శనివారం మారీసుపేటలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు ఎ.సాంబశివరావు, పి.శ్రీధర్, నరసింహారావు, రఘునాథగుప్త, పి.శివ, హరిప్రసాద్, సుబ్బారావు, నగేష్, అమరవాణి, భాస్కర్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

రోడ్లు, కాలువలకు అధిక ప్రాధాన్యం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: రోడ్లు, కల్వర్టులు, కాలువల నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ జె.రామఅప్పలనాయుడు పేర్కొన్నారు. వీరు శనివారం 2, 4, 5, 7, 8, 9 వార్డుల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.

ప్రభుత్వంపై విమర్శలు తగవు

నంబూరులో నగదు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర. పక్కన తహసీల్దార్ కృష్ణకాంత్, తెదేపా నాయకులు

పెదకాకాని, న్యూస్‌టుడే: తుపాను నేపథ్యంలో ముందస్తుగా అధికారులను అప్రమత్తం చేసి, ప్రజలను పునరావాస ప్రాంతాలకు తరలించిన ప్రభుత్వంపై విమర్శలు తగవని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు పడకముందే కాలువలు, డ్రెయిన్లలో పూడికలు తీయడం వంటి పనులు చేపట్టినా విమర్శలు చేయటం దుర్మార్గపు చర్య అని అన్నారు. నంబూరు యానాది కాలనీలో ఇటీవల పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి తహసీల్దార్ పరాశరం కృష్ణకాంత్‌తో కలిసి ఆయన నగదు పంపిణీ చేశారు. తుపాను బాధితులకు 2 రోజుల్లో పరిహారం ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. తుపాను ప్రభావం ఉన్న మూడు రోజులు నిద్రాహారాలు లేకుండా అధికారులు పని చేయడం అభినందనీయమని చెప్పారు. పెదకాకాని మండలంలో 353 మందికి రూ.3,31,000 నగదు పంపిణీ చేశారు. తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మోసిన్, తెదేపా మండలాధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, పెదకాకాని సొసైటీ ఛైర్‌పర్సన్ జయరామిరెడ్డి, గుంటూరు ఛానల్ డీసీ బూషిబాబు పాల్గొన్నారు.

పొన్నూరు: తుపాను బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో 1,160 మందికి రూ.11.30 లక్షల నగదును ఆయన పంపిణీ చేశారు. తుపాను ప్రభావం తగ్గిన వెంటనే బాధితులకు రూ.1,600 విలువైన నిత్యావసర వస్తువులను అందచేశామని చెప్పారు. తహసీల్దార్ మహమ్మద్ జియావుల్‌హక్, కమిషనర్ ఎం.రమేష్‌బాబు, కూటమి నేతలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

తెనాలి (కొత్తపేట): పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండకు వాసవీ పెనుగొండగా నామకరణం చేసేందుకు అంగీకరించిన సీఎం చంద్రబాబు, మంత్రి సవితలకు పెనుగొండ పీఠాధిపతి, తెనాలి సాలిగ్రామ మఠం అధిపతి ప్రజ్ఞానంద సరస్వతి, మఠం ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం స్థానిక గంగానమ్మపేట సాలిగ్రామ మఠంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరికి వారు ప్రత్యేక పూజలు చేశారు. మాతృ మండలి సభ్యులు పలువురు పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్‌నకు ఎంపికైన ఏఎన్‌యూ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు హైదరాబాద్‌లోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ సంస్థలో ఇంటర్న్‌షిప్ అవకాశాన్ని పొందారు. నవంబరు 3 నుంచి మే వరకు వారు ఇంటర్న్‌షిప్‌లో ఉంటారని ప్రాంగణ ఎంపికల విభాగం అధికారి డాక్టర్ తౌసీఫ్ అహ్మద్ చెప్పారు. బోటనీ, మైక్రోబయాలజీ నుంచి లక్ష్మీ అనూష, సత్తిబాబు, భావన, బయో కెమిస్ట్రీ విభాగం నుంచి వేమూరి శైలజ, బయోటెక్నాలజీ నుంచి రోహిణి, అజయ్‌లు ఇంటర్న్‌షిప్ సాధించారు. వీరికి నెలకు రూ.25 వేలు ఇస్తారని తౌసీఫ్ అహ్మద్ వెల్లడించారు. ఇంటర్న్‌షిప్‌ను విజయవంతంగా పూర్తి చేసిన వారికి రూ.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం లభిస్తుందన్నారు. ఇంటర్న్‌షిప్ సాధించిన విద్యార్థులను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, రిజిస్ట్రార్ సింహాచలం, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వీరయ్య అభినందించారు. కార్యక్రమంలో ఆచార్య మల్లికార్జున, ఆచార్య ఉమామహేశ్వరరావు, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వీధి దీపాల ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

పొన్నూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మాచవరం, పచ్చల తాడిపర్రు, దండమూడి, ఆరెమండ, మామిళ్లపల్లి, బ్రాహ్మణ కోడూరు, ములుకుదురు, దండమూడి, మన్నవ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ఈ నెల 1న ఈనాడులో 'దీపాలు వెలగవు.. చీకట్లు తొలగవు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఇందుకు మండల అధికారులు స్పందించారు. తుపాను గాలులకు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 450 వీధి దీపాలు పాడైపోయినట్లు ఈవోపీఆర్డీ వేమల శ్రీనివాసరావు శనివారం తెలిపారు. వెలగని వీధి దీపాలను తొలగించి నూతన వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ములుకుదురులో వీధి దీపాన్ని ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

బాగా చేయమంటే బెట్టు చేస్తున్నారు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: గతంలో చేసినట్టు నాణ్యత లేని పనులు చేయొద్దని.. నిబంధనల ప్రకారం పదికాలాలపాటు నిలిచేలా రోడ్లు వేయాలని మున్సిపల్ ఇంజినీర్ (ఎంఈ) కోరడమే పాపమైంది. మేము కాకపోతే ఇంకెవరు చేస్తారనే భావనతో ఏకంగా టెండర్లు వేయడానికి కూడా గుత్తేదార్లు ముందుకు రావడం లేదు. కొందరు అధికారులూ వారికి వత్తాసు పలుకుతూ అభివృద్ధికి అడ్డుగా నిలవడం గమనార్హం. తెనాలి పురపాలక సంఘం పరిధిలో ఇటీవల రూ.2 కోట్ల విలువైన 20 అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచారు. వీటిల్లో మూడు పనులకే టెండర్లు దాఖలు కాగా 17 పనులకు ఎటువంటి స్పందనా రాలేదు. నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మించేటప్పుడు 5 బొచ్చల కంకరకు 3 బొచ్చెలు ఇసుక వేయాలి. దీనికి భిన్నంగా గత అధికారులు ఏడు బొచ్చెల కంకరకు 4 లేదా 5 బొచ్చెలు ఇసుక, డస్ట్ వినియోగించి పనులు చేయించారు. ఇలా వేసిన రోడ్లలో సిమెంటు వెంటనే తొలగిపోయి కంకర తేలిపోతుంది. ఈ తర్వాత పలు మార్లు సిమెంటు పూయించడం, బిల్లులు చెల్లించడం పరిపాటిగా ఉండేది. ఇలా జరగకుండా నిబంధనల ప్రకారం నిర్మాణ సామగ్రి వాడాలని ప్రస్తుత మున్సిపల్ ఇంజినీర్ శ్రీకాంత్ గుత్తేదార్లకు సూచించారు. టెండరు నిబంధనల్లో డస్ట్‌కు బదులు ఇసుకను చేర్చారు. ఇలా చేస్తే పదేళ్ల వరకు రోడ్ల మన్నికకు ఢోకా ఉండదని ఎంఈ చెబుతున్నారు. కొందరు గుత్తేదార్లు దీనికి సుముఖంగానే ఉన్నా.. మరికొందరు మాత్రం టెండర్లు వేయడం లేదు. గతంలో లంచాలు పుచ్చుకుని నాసి రకం పనులను అనుమతించిన అధికారులు కూడా వారితో జట్టుకట్టినట్లు సమాచారం. దీంతో పనులు ముందుకు నడవక.. రోడ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారింది. వార్డుల్లో ప్రజలు తమను ప్రశ్నిస్తున్నారని కౌన్సిలర్లు సమావేశాల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎంఈని సంప్రదించగా కొన్ని పనులకే టెండర్ వేశారని, మిగిలిన వాటికి మరోసారి పిలిచినట్టు వివరించారు.

రేసింగ్ క్లబ్‌లో చోరీ.. దొంగల అరెస్టు

నిందితులతో సీఐ నారాయణస్వామి, సిబ్బంది

పెదకాకాని, న్యూస్‌టుడే: గుంటూరు శివారులో ఉన్న హైదరాబాద్ రేసింగ్ క్లబ్‌లోకి చొరబడి రూ.4.31 లక్షలను దోచుకెళ్లిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పెదకాకాని సీఐ నారాయణస్వామి శనివారం తెలిపిన కథనం ప్రకారం.. గుంటూరు పరమయ్యకుంటకు చెందిన సయ్యద్ ఖాజా ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని భావించి ఓ బాలుడితో కలిసి చోరీకి ప్రణాళిక వేశాడు. అక్టోబరు 27న ఇద్దరూ క్లబ్‌లోకి చొరబడి లాకర్‌ను బద్దలుకొట్టారు. అందులో ఉన్న రూ.4,31,691 నగదును ఎత్తుకెళ్లారు. నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించారు. పెదకాకాని పీహెచ్‌సీ సమీపంలో వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కి పంపినట్లు సీఐ చెప్పారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసరావు, సుబ్బారావు, కానిస్టేబుల్ సుధాకర్, శ్రీనివాసులు, ఇర్ఫాన్‌లను అభినందించారు.

పాఠశాల బస్సు.. కారు ఢీ

తెనాలి టౌన్: పట్టణ వహాబ్‌రోడ్డులో కొత్త వంతెన వద్ద శనివారం సాయంత్రం ప్రైవేటు పాఠశాల బస్సు, కారు ఢీకొన్నాయి. కారు ముందు భాగం కొంత మేర దెబ్బతినగా ఎవరికీ గాయాలుకాలేదు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

తల్లిదండ్రుల చెంతకు బాలిక

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ వసతి గృహంలో ఉంటూ అదృశ్యమైన ఇంటర్ విద్యార్థినిని త్రీ టౌన్ పోలీసులు గుర్తించారు. తెలిసిన మహిళతోనే వెళ్లినట్లు దర్యాప్తులో తేలగా.. బాలికను శనివారం తల్లిదండ్రులకు అప్పగించారు.

ఐఎంఏ తెనాలి శాఖ అధ్యక్షుడిగా శ్యామ్‌ప్రసాద్

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తెనాలి శాఖకు గత నెల 31న జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షుడిగా కొత్తమాసు శ్యామ్‌ప్రసాద్, సంయుక్త కార్యదర్శి టి.రాకేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా జి.కోటేశ్వరప్రసాద్, ఉపాధ్యక్షుడిగా జి.రవిశంకరరావు, కోశాధికారిగా టి.అఖిలేష్ ఎన్నికయినట్లు ఎన్నికల అధికారులు జి.నరసింహారావు, ఎంవీ సత్యనారాయణ, జి.శివప్రసాద్‌బాబులు తెలిపారు. వీరు శనివారం ఐఎంఏ తెనాలిశాఖ కార్యాలయంలో మాట్లాడి, నూతన కార్యవర్గ సభ్యులకు ధ్రువపత్రాలు అందించారు.

ధ్రువపత్రాలు చూపుతున్న నూతన కార్యవర్గ సభ్యులు

తుపాను బాధితులకు నగదు అందజేత

చేబ్రోలు, న్యూస్‌టుడే: తుపాను కారణంగా మండలంలోని పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న 117 కుటుంబాలకు రూ.2.72 లక్షల సాయాన్ని అందజేసినట్టు తహసీల్దార్ శ్రీనివాస శర్మ వెల్లడించారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ఊహారాణి, తెదేపా, జనసేన మండల పార్టీ అధ్యక్షులు రామరాజు, శ్రీరాములు ఆయా గ్రామాల రెవిన్యూ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు నగదు అందిస్తున్న నాయకులు

గృహాల తనిఖీ

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ లేఔట్లలో ఆప్షన్ త్రీ కింద నిర్మించిన లబ్ధిదారుల ఇళ్ల నాణ్యతను పరిశీలిస్తున్నట్టు జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జేవీఎస్ఆర్‌కేవీ ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన శనివారం పట్టణ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన పెదరావూరు లేఔట్‌లో తనిఖీలు నిర్వహించారు. గృహ నిర్మాణ సంస్థ ఈఈ వై.భాస్కరరావు, ఇన్‌ఛార్జి ఏఈ డి.బాలాజీ, ఇంజినీరింగ్ కార్యదర్శి వి.భాస్కర్ పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నేడు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వాకర్స్ క్లబ్ తెనాలి-2 ఆధ్వర్యంలో పట్టణ చెంచుపేటలోని సంఘ కార్యాలయం వద్ద ఈ నెల 2వ తేదీ (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు ఆయుర్వేద వైద్యంపై అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు వేజళ్ల ఉమామహేశ్వర్ శనివారం తెలిపారు. ఆయుర్వేద వైద్యురాలు జె.మహిత హాజరై మాట్లాడతారని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొలకలూరులో..

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సహాయ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెనాలి మండలం కొలకలూరులో ఈ నెల 2 (ఆదివారం)న చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ జొన్నలగడ్డ అనుపమ్ శనివారం తెలిపారు. స్థానిక గ్రంథాలయ ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించే శిబిరంలో సీనియర్ వైద్యుడు డాక్టర్ కె.పురుషోత్తమరావు వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు.

గుంతల చింత తీరేదెన్నడు?

పొన్నూరు, న్యూస్‌టుడే

వైకాపా పాలనలో రహదారులు గుంతలమయంగా మారినా నిధులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం వహించారు. కూటమి పాలనలో నిధులు ఇచ్చినా క్షేత్రస్థాయిలో అనుకున్నంత వేగంగా పనులు సాగడం లేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొన్నూరు నియోజకవర్గ పరిధిలో సుమారు 180 కి.మీ. మేర రోడ్లు భవనాలశాఖకు సంబంధించిన రహదారులు ఉండగా 66 కి.మీ. మేర గోతులు ఎక్కువగా ఉన్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది నవంబరులో నియోజకవర్గ పరిధిలో రహదారుల మరమ్మతులు కోసం రూ.4 కోట్లు మంజూరు చేశారు. ఈ ఏడాది సంక్రాంతిలోపు రహదారుల మరమ్మతులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

టెండర్లు రద్దు చేసి.. పొన్నూరు మండల పరిధిలోని చింతలపూడి నుంచి ములుకుదురు వరకు చేపట్టాల్సిన పనులకు రూ.4 కోట్ల నిధి నుంచి రూ.40 లక్షలు కేటాయించారు. నెలలు గడుస్తున్నా మరమ్మతులు నిర్వహించలేదు. దీంతో సుమారు 3 నెలల క్రితం టెండర్లను రద్దు చేసి మళ్లీ టెండర్లు నిర్వహించారు. ఈ గుత్తేదారు కూడా రెండు నెలలు గడిచినా పనులను ప్రారంభించలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు అసలే గుంతలమయంగా ఉన్న పొన్నూరు-బాపట్ల ప్రధాన రహదారి ఇంకా దారుణంగా మారింది. గుంతల్లోకి నీరు చేరి అవి కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతుండటంతో కొన్ని చోట్ల స్థానికులే గుంతలున్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అధికారులు స్పందించి రహదారుల మరమ్మతులను చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై రోడ్డు భవనాలశాఖ సహాయ ఇంజినీరు గోగినేని శ్రీనివాసరావును న్యూస్‌టుడే వివరణ కోరగా త్వరలోనే పనులు చేపడతామని తెలిపారు.

చింతలపూడి వద్ద అధ్వానంగా పొన్నూరు-బాపట్ల రహదారి

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

కొలకలూరు బ్రాంచి
మెయిన్ రోడ్డు, కొలకలూరు, గుంటూరు జిల్లా, పిన్-522307. ఫోన్: 9324988340.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు **ది.17-11-2025**, సోమవారం సాయంత్రం 4.00 గం॥లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.17-11-2025** మధ్యాహ్నం 2.00 గం॥లలోపు తమ గుర్తింపుకార్డును చూపి రూ.5,000/-లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
033816540005478	గంపల శోభారాణి, కేరాఫ్: కామేశ్వరరావు, 8-84/2, యాదవుల బజార్, కొలకలూరు, గుంటూరు జిల్లా-522307.	31.50

తేది: 01-11-2025, ప్రదేశం: కొలకలూరు సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొలకలూరు బ్రాంచి, గుంటూరు జిల్లా.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

తెనాలి బ్రాంచి
బలిజేపల్లివారి వీధి, మారీస్‌పేట, తెనాలి - 522202, గుంటూరు జిల్లా. ఫోన్: 9912223806. ఇ-మెయిల్: tenali@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" [See proviso to rule 6(2) / 8(6)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/6(2) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము ది.31-10-2025 తేదీ నాటికి రూ.1,79,72,423/- (అక్షరాల ఒక్క కోటి డెబ్బైతొమ్మిది లక్షల డెబ్బైరెండు వేల నాలుగు వందల ఇరవైమూడు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ... [illegible]

రిజర్వు ధర	ఆస్తి నెం.1 : రూ.1,36,30,000/-
ధరావత్తు సొమ్ము	ఆస్తి నెం.1 : రూ.13,63,000/-
బిడ్ పెంపుదల మొత్తం	ఆస్తి నెం.1 : రూ.10,000/-
ఇ-వేలం తేది	19-11-2025
ఇ-వేలం సమయం	ఉ॥10.00 గం॥ల నుండి సా॥04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6695987397A

... https://baanknet.com ... PSB Alliance ... support.baanknet@psballiance.com ... [illegible]

గుంటూరు తూర్పు

ఆర్‌ఐ సుబ్బారావుపై సస్పెన్షన్‌ వేటు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యం వహించిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ కె.సుబ్బారావును సస్పెండ్‌ చేస్తూ కమిషనర్‌ శ్రీనివాసులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గాంధీపార్కు, కలెక్టర్‌ కౌంటర్‌ సిబ్బంది నుంచి వసూలు చేసిన రూ.6,44,875 మొత్తాన్ని ట్రెజరీ చెల్లించకుండా నిర్లక్ష్యం వహించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని తెలిపారు. ఆయనపై క్రిమినల్‌ కేసు నమోదు చేయాలన్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

నోడల్‌ అధికారి కరీముల్లాఖాన్‌కు సీఎం అభినందన

నగరపాలక సంస్థ: మొంథా తుపాను సమయంలో ప్రజలకు విస్తృతంగా జీఎంసీ నుంచి సేవలు అందించడంలో ప్రతిభ చూపిన నోడల్‌ అధికారి పఠాన్‌ కరీముల్లాఖాన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన క్యాంప్‌ కార్యాలయంలో అభినందించారని కమిషనర్‌ పులి శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని కరీముల్లాఖాన్‌ అందుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందన వందనం

☛ ఆరండల్‌పేట ప్రధానరోడ్డు పైడు కాలువల్లో పూడికలు చేరి మురుగు నీరు పారుదలకాక దుర్వాసనకు అవస్థలు పడుతున్నామని స్థానికుడు హనుమంతరావు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్‌ ఆయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో కాలువల్లో పూడికలు తీయించారు.

☛ గుంటూరువారితోట మూడోలైన్‌లో చెత్తకుప్పలు తీయపోవడంతో వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు ప్రదీప్‌ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు.

☛ గుంటూరువారితోట 6వ లైన్‌ పైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీరు నిలిచిపోయి దోమలవ్యాప్తి అధికంగా ఉందని స్థానికుడు మహమూద్‌ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్‌ ఆయూబ్‌ఖాన్‌ దృష్టికి తీసుకెళ్లడంతో పూడిక తీయించారు.

☛ వెంకట్రావుపేట ప్రధాన రోడ్డులో చెత్తకుప్పలు రెండు రోజులుగా అలాగే వదిలేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు అనిల్‌కుమార్‌ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తరలించారు.

- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

అభివృద్ధికి దూరంగా చాకలికుంట

న్యూస్‌టుడే – నగరపాలక సంస్థ

మురుగునీటితో చాకలికుంట ప్రాంతం

ఏటుకూరురోడ్డులోని చాకలికుంట ప్రాంతంలో అపరిశుభ్ర పరిస్థితులు నెలకొని చుట్టుపక్కల ప్రాంతాల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించి గతంలో పలుమార్లు స్థానికులు జీఎంసీలో వినతులు అందజేసినా అధికారులు ఆవేదనను పట్టించుకోలేదు. కుంట చుట్టూ ఉన్న స్థలాన్ని గతంలో కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో ఇక్కడి వారు అడ్డుకున్నారు. అధికారులు ఇటీవల తాత్కాలికంగా ఫెన్సింగ్‌ వేసి చేతులు దులిపేసుకున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల కాలువల నుంచి వస్తున్న మురుగునీరు కలుస్తుండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. దుర్వాసనకు దోమల వ్యాప్తి అధికంగా ఉండి రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఏటుకూరురోడ్డు చాకలికుంట చుట్టుపక్కల గాంధీనగర్‌, రాంనగర్‌ కాలనీ, సుగాలికాలనీ, డీఎస్‌నగర్‌ తదితర ప్రాంతాలు చెరువులో ఉన్నాయి. కుంటకు చుట్టుపక్కల ఉన్న కొందరు దుకాణదారులు, సిమెంటు ఇటుకల తయారీ, భవన నిర్మాణ సామగ్రి అద్దెకు ఇచ్చేవారు పక్క స్థలాన్ని ఆక్రమించి సామగ్రిని ఉంచుతున్నారు. చాకలికుంట అభివృద్ధికి గతంలో కొన్ని పనులు జరిగినా తర్వాత నిర్వహణ లోపంతో పరిస్థితి మొదటికొచ్చింది. పైడు కాలువల నుంచి మురుగునీరు కుంటలోకి చేరకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పుడున్న మురుగునీటిని తోడించి మట్టి ముళ్లకంపలు నాటి పచ్చదనం అభివృద్ధి చేయడంతోపాటు వాకింగ్‌ ట్రాక్‌, ఓపెన్‌ జిమ్‌ నిర్మిస్తే స్థానికులకు ఉపయోగకరంగా ఉంటుంది.

చేతివృత్తిదారులకు ప్రభుత్వం అండ

ఎన్టీఆర్‌ భరోసా పింఛన్‌ సొమ్ము అందజేస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్‌ నసీర్‌

ఎన్టీఆర్‌ సర్కిల్‌, న్యూస్‌టుడే: చేతివృత్తిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్‌ నసీర్‌ పేర్కొన్నారు. సంజీవయ్యనగర్‌, రాజీవ్‌గాంధీ నగర్‌ తదితర ప్రాంతాల్లో ఆయన ఎన్టీఆర్‌ భరోసా పింఛన్లు అందజేశారు. చేనేత, చర్మ కార్మికులకు పింఛన్‌ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌ ముప్పవరపు భారతి, తెదేపా నాయకులు చిట్టాబత్తిన చిట్టిబాబు, గోళ్ల ప్రభాకర్‌, మహమూదా నసీంహరావు, గుడిమెట్ల దయారత్నం తదితరులు పాల్గొన్నారు. ★ బుచ్చయ్యతోట, నెహ్రూనగర్‌ తదితర ప్రాంతాల్లో తెదేపా బీసీ సెల్‌ అధ్యక్షుడు వేమూరికొండ శ్రీనివాస్‌, ప్రధాన కార్యదర్శి మేడిబోయిన సోమశేఖర్‌ తదితరులు పింఛన్‌ సొమ్ము లబ్ధిదారులకు అందజేశారు. **పట్నంబజారు:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని డిప్యూటీ మేయర్‌ షేక్‌ సజీల అన్నారు. కింగ్‌ హోటల్‌ సెంటర్లోని 7వ డివిజన్‌లో కొత్తగా అర్హులైన వారికి శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. షేక్‌ షౌకత్‌, జానీ, చంద్ర, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణాలపై సమీక్ష

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: హైరిస్క్‌తో ఉన్న గర్భిణుల ఆరోగ్యం నిరంతరం పర్యవేక్షించాలని డీఎంహెచ్‌వో డాక్టర్‌ కె.విజయలక్ష్మి చెప్పారు. శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఛాంబర్‌లో సబ్‌డిస్ట్రిక్ట్‌ లెవల్‌ మాతృ మరణాల సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. గత రెండు నెలల్లో రాజీవ్‌గాంధీనగర్‌, ఐపీడీ కాలనీ, సుద్దపల్లిడొంక, ఏటుకూరు పరిధిలోని ఆరోగ్యకేంద్రాల్లో నాలుగు మాతృ మరణాలకు కారణాలను సమీక్షించారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్‌ రోహిణిరత్నశ్రీ, డాక్టర్‌ అన్నపూర్ణ, డాక్టర్‌ దాసరి శ్రీనివాసులు, ఐసీడీఎస్‌ పీడీ ప్రసూన, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న నగల ప్రదర్శన

ప్రదర్శనలో నగలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గల్లా మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రింగ్‌రోడ్డులోని సిద్ధార్థ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పాన్‌ ఇండియా నగల ప్రదర్శనను గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి శనివారం ప్రారంభించారు. ప్రదర్శనలో 25కు పైగా బ్రాండెడ్‌ నగల స్టాళ్లను ఆమె పరిశీలించారు. ఎక్స్‌పో నిర్వాహకులు సజ్జా అన్నపూర్ణ, నిరంజన్‌ మాట్లాడుతూ ఆది, సోమవారాలు ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు. దేశంలోని అన్ని రకాల ప్రఖ్యాతిగాంచిన జ్యూయలరీని అందుబాటులో ఉంచామన్నారు.

3 నుంచి అయ్యప్పలకు అన్నసమారాధన

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ఈ నెల 3 నుంచి నెహ్రూనగర్‌ ప్రధాన రహదారిలో శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో అయ్యప్పలకు అన్నసమారాధన మహోత్సవం ప్రారంభిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ఆళ్ల శ్రీనివాసరావు, పద్మావతి శనివారం తెలిపారు.

పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై చర్యలు తప్పవని కమిషనర్‌ శ్రీనివాసులు హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన 56, 27 వార్డు సచివాలయ సంక్షేమ కార్యదర్శులు టి.రాజాబాబు, సీహెచ్‌ విజయలక్ష్మికి షోకాజ్‌ నోటీసులు జారీ చేశామని తెలిపారు. శనివారం కావేరినగర్‌లో ఎన్టీఆర్‌ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ★ ఏతాల వారీగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్‌ శ్రీనివాసులు ఆదేశించారు. కావేరి నగర్‌, కేవీపీకాలనీ, ఇన్నర్‌రింగ్‌ రోడ్డు, శ్రీరామనగర్‌ ప్రాంతాల్లో పర్యటించారు. పర్యటనలో ఏసీపీ రోషన్‌, డీఈఈ రమేష్‌బాబు, ఏఎస్‌ఈ లంకిడి రాజేష్‌ తదితరులు పాల్గొన్నారు. ★ చుట్టుగుంట వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్‌ శ్రీనివాసులు పరిశీలించారు.

వరద బాధితులకు చేయూత

బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న తులసమ్మ, చిత్రంలో మేయర్‌ కోవెలమూడి, డాక్టర్‌ రాఘవశర్మ, డాక్టర్‌ లలిత

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వ మహిళా కళాశాల విశ్రాంత అధ్యాపకురాలు మేకా తులసమ్మ మొంథా తుపాను బాధితులకు ఒక నెల సరిపడా నిత్యావసరాలను శనివారం అందజేశారు. లలితా సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్‌లో జరిగిన కార్యక్రమంలో మేయర్‌ కోవెలమూడి రవీంద్ర, హాస్పటల్‌ ఛైర్మన్‌ పీవీ.రాఘవశర్మ, డాక్టర్‌ పి.విజయ, డాక్టర్‌ పి.అనురాగ్‌, డాక్టర్‌ ఎన్‌.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భద్రత ఏర్పాట్లపై పరిశీలన

పట్నంబజారు, న్యూస్‌టుడే: కార్తికమాసంలో భక్తుల తొక్కిసలాట నేపథ్యంలో నగరంలోని పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం డీఎస్పీ అబ్దుల్‌ అజీజ్‌ ఆధ్వర్యంలో పాతగుంటూరు, లాలాపేట పోలీసులు ఆర్‌.అగ్రహారం, పట్నంబజారు, లాలాపేట, పాతబస్టాండు సెంటర్‌, పాతగుంటూరు, కాకానిరోడ్డు ప్రాంతాల్లోని దేవాలయాలను పరిశీలించారు. ముఖ్యమైన సందర్భాల్లో ఎంతమంది భక్తులు వస్తారు, క్యూలైన్ల ఏర్పాటు, రద్దీ ఎక్కువగా ఉన్న సందర్భాల్లో అత్యవసర ద్వారాలు ఉన్నాయా అనే విషయాలపై వివరాలు తెలుసుకున్నారు. రద్దీ సందర్భాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో నిర్వాహకులకు సూచనలు చేశారు.

దాతృత్వం అభినందనీయం

షఫీక్‌ఖాన్‌కు అభినందనలు తెలుపుతున్న డిప్యూటీ మేయర్‌ షేక్‌ సజీల

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రముఖ వ్యాపారవేత్త డక్కెన్‌ టుబాకో అధినేత షఫీక్‌ ఖాన్‌ తన తండ్రి పేరుతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి సుమారు రూ.10 కోట్ల సొంత నిధులతో అజీజ్‌ఖాన్‌ ఆర్థో అండ్‌ ట్రామా బ్లాక్‌ నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావటం అభినందనీయమని డిప్యూటీ మేయర్‌ షేక్‌ సజీల అన్నారు. ఈ మేరకు శనివారం ఆమె షఫీక్‌ఖాన్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

గుంతలమయంగా రోడ్డు

పొన్నూరురోడ్డులోని విద్యుత్తు భవన్‌ కార్యాలయం ఎదుట రోడ్డంతా దారుణంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డంతా గుంతలమయంగా మారిందని స్థానికులు తెలిపారు. వాహనదారులు, పాదచారులు ప్రమాదవశాత్తు వాటిల్లో పడి గాయాల పాలవుతున్నారు. గుంతలను పూడ్చాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి ప్రయోజనం లేదని ఆ ప్రాంతవాసులు తెలిపారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ బకాయిలివ్వండి

మాట్లాడుతున్న రామకృష్ణ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ. 6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ బకాయిలు వెంటనే విడుదల చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ డిమాండ్‌ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్‌) ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న రాష్ట్రవ్యాప్త బస్సు జాతా శనివారం గుంటూరుకు చేరుకుంది. నగరంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర విజ్ఞానమందిర ఆవరణలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పార్వతీపురంలో విద్యార్థులు నీళ్లు లేక ఇబ్బంది పడుతుంటే నేటికీ మంత్రి, అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదని మండిపడ్డారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో కార్పొరేట్‌ వ్యక్తులకు అప్పజెప్పాలన్న ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్‌ చేశారు. ఏఐఎస్‌ఎఫ్‌ ప్రధాన కార్యదర్శి నాసర్‌జీ మాట్లాడుతూ మూతపడిన 4,500 ప్రభుత్వ పాఠశాలలను పునఃప్రారంభించాలన్నారు. ఏఐఎస్‌ఎఫ్‌ రాష్ట్ర కార్యదర్శి శశి మాట్లాడుతూ ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3,480 ప్రొఫెసర్‌ పోస్టులు భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అభి, సుమన్‌, చరణ్‌, యశ్వంత్‌ రఘువీర్‌ పాల్గొన్నారు.



KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

గుంటూరు పట్టాభిపురం బ్రాంచ్
ఇంటి నెం.3-14-59, IOC పెట్రోల్ బంక్ మొదటి వీధి ప్రక్కన, మీసేవా సెంటర్ దగ్గర, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006

ముందస్తు అమ్మకపు నోటీసు

ఋణగ్రహీత (01) : రాజ్ ఆటోమొబైల్స్, ప్రాతినిధ్యం వహించు ఏకైక ప్రొప్రయిటర్ : శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, ఫ్లాట్ నెం.62, ఎన్‌హెచ్-16, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522001.
ప్రత్యామ్నాయంగా: శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, తండ్రి: శ్రీ ఇంటూరి శ్రీనివాసరావు, ఇంటి నెం.3-10, చందవరం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522549.
హామీదారు (02): శ్రీమతి ఇంటూరి శ్రీనివాసరావు, తండ్రి : శ్రీ ఇంటూరి శ్రీ హరి, ఇంటి నెం.3-10, చందవరం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522549.
ప్రత్యామ్నాయంగా: శ్రీ ఇంటూరి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ ఇంటూరి శ్రీ హరి, ఇంటి నెం.18-4-233, 5వ లైన్, కొరిటిపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007.
హామీదారు కమ్ టైటిల్ హోల్డర్ (03): శ్రీమతి శ్వేతా పెద్ది, భర్త: శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, ఫ్లాట్ నెం.402, శ్రీదేవి హోమ్స్, కొరిటిపాడు, 1వ లైన్, హనుమయ్య నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006
ప్రత్యామ్నాయంగా: శ్రీమతి శ్వేతా పెద్ది, భర్త: శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, ఇంటి నెం.3-10, చందావరం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522549.

విషయం : మెస్సర్స్ రాజ్ ఆటో మొబైల్స్ - సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) క్రింద బ్యాంకు వద్ద ఉన్న స్థిరాస్తుల అమ్మకం కొరకు నోటీసు - సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల రిడంప్షన్ హక్కు గురించి ముందస్తు అమ్మకం ప్రకటన

క్రింది సంతకందారుడు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు పట్టాభిపురం బ్రాంచ్‌కు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం) లోని సెక్షన్ 13 (12) క్రింద లభించిన అధికారాలు వినియోగించుకొని **తేదీ.11.08.2025** న పై ఋణగ్రస్తులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. సదరు ఋణగ్రహీతలు తీసుకున్న ఋణ బకాయిలు నిమిత్తం నోటీసులో వివరించిన బకాయి **రూ.63,83,652.15 పై (అక్షరాలా అరవై మూడు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల యాభై రెండు రూపాయల పదిహేను పైసలు మాత్రమే)** తో వర్తించే వడ్డీ మరియు దానిపై అయిన సంబంధిత ఖర్చులు, ఛార్జీలు మరియు కాస్ట్స్ మొత్తాన్ని మీరు సదరు నోటీసు చేరిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా, సెక్షన్ 13 (2) (నిబంధనలు) క్రింద కోరడమైనది. పైన వివరించిన బకాయి మొత్తాలను మీరు చెల్లించనందున క్రింది సంతకందారుడు సర్ఫేసి చట్టం 2002 నందు సెక్షన్ 13(4) లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్ 6/8 నిబంధనల క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని షెడ్యూలులో వివరించిన ఆస్తిని **తేది.21.10.2025** న దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకొని మరియు **తేది.22.10.2025** న **ఈనాడు** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్** దినపత్రికలలో ప్రచురించడం జరిగింది.

సెక్యూర్డ్ స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత క్రింది సంతకందారుడు వాటిని అమ్ముటకు నిర్ణయించారు. తదనుగుణంగా 2002 సర్ఫేసి చట్టంలోని నిబంధనలు 6(1) మరియు 8(5) ప్రకారం దిగువ వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని అమ్ముటకు దిగువ వివరించిన ఏ ఒక్క పద్ధతినైనా పాటిస్తూ అమ్ముటకు నిశ్చయించుటక జరిగింది.

స్థిరాస్తిని తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసి చట్టం 2002 లోని సెక్షన్ 13 నందు సెక్షన్ (8) నిబంధనల ప్రకారం దిగువ సంతకందారుడు మీకు రూల్ 6(2) మరియు 8(6) క్రింద 30 రోజుల నోటీసును పంపబడుతుంది. ఈ సెక్షన్ యొక్క నిబంధన మీ తక్షణ సూచన కొరకు క్రింద జతచేయబడినది.

పైన పేర్కొన్న వాటి దృష్ట్యా, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు భవిష్యత్ వడ్డీ, అన్ని ఖర్చులు మరియు ఛార్జీలతో పాటు క్రింద పేర్కొన్న మొత్తం బకాయిలను చెల్లించవలెను. అటుల చెల్లించుటలో విఫలమైనచో దిగువ సంతకందారు సదరు చరాస్తులు/స్థిరాస్తులను పైన తెలిపిన ఏదైనా పద్ధతి ద్వారా విక్రయించుటకు చర్యలు తీసుకొనగలరు. అన్ని సంబంధిత పక్షాల ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన పద్ధతులను అనుసరించవచ్చు.

చెల్లించవలసిన బకాయిల వివరములు :

క్ర.సం.	ఋణ సౌకర్యం	అకౌంట్ నెంబర్	తేది.31.10.2025 నాటికి బకాయి మొత్తం
1	ఓపెన్ క్యాష్ క్రెడిట్	4896223000000042	రూ.64,93,566.15 పై

షెడ్యూల్ చరా/స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : **శ్రీమతి శ్వేత పెద్ది గారి పేరున గల తనఖా ఆస్తి :** ఆంధ్రప్రదేశ్, గుంటూరు, పెదకాకాని మండలం, రామాలయం గుడి దగ్గర, తక్కెళ్లపాడు, అసెస్‌మెంట్ నెం.254, 255, పంచాయతీ డి.నెం. 2-106, 2-106ఎ, మండల సర్వేయర్, తహసిల్దార్ కార్యాలయం మరియు ప్రత్యేక రిజిస్టర్ 59/2023 ద్వారా ఇవ్వబడిన ఎండార్స్‌మెంట్, డి.నెం.71/ఎ,బి లోని 432 చదరపు గజాల విస్తీర్ణంలో గల నివాస భూమి. **హద్దులు: తూర్పు:** అప్పసాని ప్రసాద్, ఎన్.కోటేశ్వరరావు గార్ల ఇంటి ప్రహరీ గోడ, **పడమర:** యర్రం నాగేశ్వరరావు గారి ఇంటి స్థలం, **ఉత్తరం:** గుప్తా జయప్రకాష్ గారి ఇంటి స్థలం, **దక్షిణం:** చిగురుపాటి నాగేశ్వరరావు గారి ఇంటి స్థలం, **మళ్ళీ పడమర:** గుప్తా జయప్రకాష్ గారి ఇంటి స్థలం, **మళ్ళీ ఉత్తరం:** పంచాయతీ బజార్.

దయచేసి ఈ నోటీసును సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) ప్రకారం నోటీసుగా పరిగణించబడింది.

గమనిక : ఒకవేళ మీరు ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు మొత్తం బకాయిలను అన్ని ఖర్చులు మరియు ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి భవిష్యత్ వడ్డీని చెల్లించడంలో విఫలమైతే, ఆస్తి రిజర్వుడ ధర, వేలం తేదీ మొ॥ పూర్తి వివరాలతో కూడిన ప్రత్యేకమైన వేలం/అమ్మకం ప్రకటపంపబడుతుంది.

ప్రదేశం : గుంటూరు పట్టాభిపురం
తేది : 01.11.2025

సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

విద్యారంగంలో సేవలకు గుర్తింపు

వర్సిటీ నుంచి అందిన గౌరవ డాక్టరేట్‌ చూపుతున్న చలపతి విద్యాసంస్థల ఛైర్మన్‌ వై.వి ఆంజనేయులు

తాడికొండ, న్యూస్‌టుడే: చలపతి విద్యాసంస్థల అధినేత యలమంచిలి వీరాంజనేయులు అమెరికాకు చెందిన బర్లింగ్టన్‌ విశ్వవిద్యాలయం నుండి శనివారం గౌరవ డాక్టరేట్‌ అందుకున్నారని ప్రిన్సిపల్‌ నాగశ్రీనివాసరావు తెలిపారు. మూడు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధే లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషికి గాను ఈ ఘనత లభించిందన్నారు. పేదలకు ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానం, యలమంచిలి ఫౌండేషన్‌ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ఆయన చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. ఈ గౌరవం తనతో పాటు విద్యా సంస్థల సిబ్బందికి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు దక్కుతుందని తెలిపారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

రాళ్లకుప్పలు తొలగించారు

ఈనాడు కథనాలకు స్పందన

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రైలుపేటలో మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేస్తూ రాళ్ల ముక్కలు రోడ్డుకు అడ్డంగా వేయడంతో వాహన చోదకులు ఇబ్బందులపై 'ఈనాడు'లో అక్టోబర్‌ 23న 'వాహనాలు అదుపు తప్పుతున్నాయి' శీర్షికతో చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు వేగవంతం చేయించి రోడ్డుపై అడ్డంగా ఉన్న రాళ్లకుప్పలు తీయించారు.

విద్యుత్తు తీగలకు మరమ్మతులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: కన్నావారితోటలో రహదారులపై వేలాడుతున్న విద్యుత్తు తీగలకు శనివారం అధికారులు మరమ్మతులు చేయించారు. గత నెల 28న 'ఈనాడు'లో ప్రచురితమైన 'ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు' కథనానికి అధికారులు స్పందించారు. అనవసరంగా ఉన్నవాటిని తొలగించారు.

వైభవంగా పవిత్రోత్సవాలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నెహ్రూనగర్‌ 2వ వీధిలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

WANTED

Experienced Female **Video Shooters & Editor -**
We are looking for experienced girls who can shoot and edit videos for **Youtube** and **Instagram** for a Saree business. Applicants should be creative, skilled in video quaity enhancement and faliliar with **Social Media Posting.** Salary negotiable.
Interested Candidate may contact :
GOLDEN THREADS
Call : 98668 13691

రేపటి నుంచి పనులు నిలిపేస్తాం \ గుత్తేదారుల సంఘం

జీఎంసీ కార్యాలయం ఎదుట నిరసన

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: డిమాండ్లు పరిష్కారం కానందున సోమవారం నుంచి అభివృద్ధి పనులు నిలిపేస్తున్నట్టు గుంటూరు నగరపాలకసంస్థ కాంట్రాక్టర్ల సంఘం నాయకులు ప్రకటించారు. శనివారం జీఎంసీ కౌన్సిల్‌ హాల్‌లో ఇంజినీరింగ్‌ అధికారులతో సమావేశాన్ని వారు బహిష్కరించారు. గుత్తేదారు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ బిల్లులను సీఎఫ్‌ఎంఎస్‌ నుంచి డీలింక్‌ చేశాక కమిషనర్‌ కార్యాలయం మూడు నెలలు ఆలస్యం చేసిందన్నారు. ఫీఫో (ఫస్ట్‌-ఇన్‌-ఫస్ట్‌-అవుట్‌) విధానంలో బిల్లుల చెల్లింపు ఉండాలని ప్రభుత్వం ఆదేశాలిస్తున్నా అధికారులు క్రమ పద్ధతిని పాటించడం లేదన్నారు. నిధి పోర్టల్‌లో బిల్లులు అప్‌లోడ్‌ చేయాలన్నారు. శనివారం నాటికి పెండింగ్‌ బిల్లుల సీరియల్‌ జాబితాను విడుదల చేయాలని, లేనిపక్షంలో పనులు కొనసాగించలేమని మేయర్‌, ముగ్గురు ఎమ్మెల్యేలకు తెలియజేసినా స్పందన లేకపోవడం విచారకరమన్నారు.

బిల్లుల చెల్లింపులపై అపోహలు వద్దు

మాట్లాడుతున్న కమిషనర్‌ శ్రీనివాసులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: టెండరు ఆమోదం పొందిన పనులు నిర్దేశిత అంచనా మేరకు గుత్తేదారులు చేయాలని, బిల్లుల చెల్లింపులపై అపోహలు అవసరం లేదని.. చెల్లింపులు పారదర్శకంగా ఉంటాయని కమిషనర్‌ శ్రీనివాసులు తెలిపారు. శనివారం నగరపాలకసంస్థ కౌన్సిల్‌ హాల్‌లో గుత్తేదారులు, ఇంజినీరింగ్‌ అధికారులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్‌ మాట్లాడుతూ రెండు నెలల్లో నిధి పోర్టల్‌ ద్వారా గుత్తేదారులకు చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనులు చేయించడంలో అధికారులు గుత్తేదారులను సమన్వయం చేసుకోవాలన్నారు. నూరు శాతం పూర్తయిన పనుల ఎం.బుక్‌. రికార్డు, బిల్లులు నిధి పోర్టల్‌లో అప్‌లోడ్‌ చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్న ఏఈలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మార్చి 2025 నాటికి వర్క్‌ఆర్డర్‌ పొంది పనులు ప్రారంభించని వాటిని నోటీసులు ఇచ్చి రద్దు చేయాలని ఏఈలను ఆదేశించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎస్‌ఈ సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, వేణుగోపాల్‌, విష్ణు, గుత్తేదారు సంఘం అధ్యక్షులు కొండా రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌ ఎగ్జిబిషన్‌లో విద్యార్థుల ప్రతిభ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: హిందూకళాశాల ఆఫ్‌ ఇంజినీరింగ్‌, టెక్నాలజీ గత నెల 31 నుంచి నవంబరు 1 వరకు నిర్వహించిన సైన్స్‌ ఎగ్జిబిషన్‌లో బహుమతులు గెలుచుకున్న ఆక్స్‌ఫర్డ్‌ హైస్కూల్‌ 8, 9 తరగతుల విద్యార్థులను శనివారం పాఠశాలలో కరస్పాండెంట్‌ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్‌ సుజాత అభినందించారు.

విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్‌ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్‌ సుజాత

అనిశా ఆధ్వర్యంలో పోటీలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో విజిలెన్స్‌ అవగాహన వారం- 2025 సందర్భంగా అనిశా రేంజ్‌ ఆధ్వర్యంలో విద్యార్థినులకు పోటీలు నిర్వహించారు. వక్తృత్వంలో ఎం.జ్యోతి, పి.శాంతిశ్రీ, షేక్‌ జహీరా, వ్యాసరచనలో టి.తబిత, పి.శైలజ, వి.పూజ బహుమతులు సాధించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు సాధించిన విద్యార్థినులతో అధికారులు, అధ్యాపకులు

(c) eenadu

గుంటూరు పశ్చిమ

తుపాను బాధితులకు సత్వర సాయం

నగదు సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తుపాను బాధితులకు సత్వర సాయం అందజేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే సాధ్యమైందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. మహాప్రస్థానం రోడ్డులోని భాగ్యనగర్‌లో తుపాను బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన నగదు సాయాన్ని ఆమె అందజేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మన్నెవరి రాజేష్, మానం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

? అంకమ్మనగర్ సైడ్ కాలువలు వ్యర్థాలతో పూడిపోవడంతో మురుగు పారడం లేదు. **-స్థానికులు, అంకమ్మనగర్**

✔ పారిశుద్ధ్య సిబ్బందితో కాలువల్లో పూడిక తీయిస్తాం. **-అంగడి వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

స్పందనకు వందనం

★ కంకరగుంట వంతెన కింద చెత్త పేరుకు పోవడంతో దోమలు వ్యాపిస్తున్నాయని స్థానికులు సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటరీ సూపర్‌వైజర్ అంగడి రాజేష్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన స్పందించి సిబ్బందితో చెత్త తొలగించి.. అక్కడినుంచి బయటికి చేరవేశారు. చర్యలు తీసుకున్నారు. **-న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

నిత్యావసరాల పంపిణీ

నగరంపాలెం, న్యూస్‌టుడే: తుపాను బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. శనివారం నగర శివారు ప్రాంతమైన శివనాగరాజులోని వాసులకు గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల విశ్రాంత అధ్యాపకులు మేకా తులసమ్మ నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ చేశారు. లలిత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ పి.వి.రాఘవశర్మ, డాక్టర్ పి.విజయ, డాక్టర్ పి.అనురాగ్, డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోవాలాల ఇష్టారాజ్యం.. ప్రజలకు ప్రాణసంకటం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కొందరు ఆటోవాలాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రయాణికులను చేరవేయాల్సిన ఆటోల పైన నిబంధనలకు విరుద్ధంగా పార్సిల్స్ కట్టి రవాణా చేస్తుండడంతో వాహనదారులకు ప్రాణసంకటంగా మారింది. గుంటూరు నగరంలో ఎక్కడ చూసినా ఈ తరహా పరిస్థితి కనిపిస్తోంది. ఆటోలకు పైన ఇనుప కడ్డీలు, పైపులు, జల్లెడలు తదితర సామగ్రి కట్టి రవాణా చేస్తున్నారు. దీంతో ఆటో వెనుక ప్రయాణించే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ముందు ప్రయాణించే వాహనం ఏదో ఒక కారణంతో ఆగితే ఆటో డ్రైవర్లు ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనుక వచ్చే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

ప్రయాణికులను చేరవేయాల్సిన ఆటో పైన సామగ్రి రవాణా చేస్తున్నారిలా...

ఆదమరిస్తే అంతే సంగతులు...

★ నాలుగు రోజుల కిందట డొంకరోడ్డులో ప్రయాణికుల ఆటోపైన పార్సిల్ సామగ్రి తరలిస్తూ.. ఒక్కసారిగా నిలిపివేయడంతో ఓ ద్విచక్రవాహన చోదకుడికి తగిలి కిందపడి గాయాలు పాలయ్యారు.

★ పట్టాభిపురం రహదారిలో ఆటోపైన ఇనుప రాడ్లు తరలిస్తుండగా దగ్గరకు వచ్చే వరకు కనిపించక వాహనచోదకుడు బ్రేక్ వేయడంతో త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. లేదంటే పెద్ద ప్రమాదమే జరిగేది.

★ అమరావతిరోడ్డులోనూ మంచినీటి పైపులైన్లు ఆటోపైన తరలిస్తుండగా ద్విచక్ర వాహనం వెనుక ప్రయాణిస్తున్న చోదకుడు ఒకరికి అవి తగలడంతో ప్రమాదం సంభవించింది. ఎడమ చేయి విరగడంతో కొన్నాళ్లు ఇంటికే పరిమితం కావాల్సి వచ్చింది.

★ బ్రాడీపేట, లక్ష్మీపురం, విద్యానగర్, గుజ్జనగుండ్ల, ఎస్వీఎన్‌కాలనీ, ఏటీ అగ్రహారం, పలకలూరురోడ్డు, శ్రీనివాసరావు తోట ఇలా అన్ని ప్రాంతాల్లోనూ ఆటోవాలాలు నిబంధనలకు విరుద్ధంగా పార్సిళ్లను పైన కట్టి చేరవేస్తున్నా ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

★ భవన నిర్మాణ సామగ్రిని చేరవేసేందుకు ప్రత్యేకంగా రవాణా చేరవేసే ఆటోలు ఉంటాయి. వాటిలోనే తరలించాల్సి ఉండగా ఆటో డ్రైవర్లు కక్కుర్తి పడి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఇప్పటికైనా ఈ తరహా పోకడలకు చెక్ పెట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ఆకట్టుకున్న హరికథాగానం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శనివారం రాత్రి కళ్లం హరనాథరెడ్డి జయంతి జరిగింది. ఈ సందర్భంగా వేదవతి భాగవతారిణి శ్రీకృష్ణ రాయబారం హరికథాగానం చేశారు. తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షుడు మస్తాన్‌రావు, విద్వాన్ నూతలపాటి తిరుపతయ్య, జాగర్లమూడి మల్లికార్జునరావు తదితరులు హరనాథరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

లక్ష రుద్రాక్షల అభిషేకం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఏకాదశి సందర్భంగా శ్రీనగర్ గౌరీ సమేత శంకరస్వామి వారికి లక్ష రుద్రాక్షల అభిషేకం నిర్వహించారు. స్వామివారికి అర్చన, సహస్ర మృత్తికాలింగార్చన చేశారు. ఆలయ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌తోపాటు వేదపండితులు పాల్గొన్నారు.

వైభవంగా పుష్పయాగం

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: కార్తిక శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని ఎస్వీఎన్‌కాలనీలోని శ్రీపద్మావతి గోదాసమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పుష్పయాగం జరిగింది. మొత్తం 16 రకాల పుష్పాలతో వేద పండితులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయపాలక మండలి అధ్యక్షుడు వల్లికాటి పూర్ణచంద్రరావు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు రండి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరులో వచ్చే ఏడాది జనవరి మూడు నుంచి జరగనున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డిని పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ హైదరాబాదులో ఆహ్వానం అందించారు. సభల్లో నందమూరి తారకరామారావు వేదికపై జనవరి 4వ తేదీ సాయంత్రం నిర్వహించే తెలుగు వైభవ పురస్కారాల సభకు ఆయన ముఖ్యఅతిథిగా వస్తానన్నారని ఒక ప్రకటనలో వెల్లడించారు.

త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డికి ఆహ్వానపత్రం అందిస్తున్న గజల్ శ్రీనివాస్

WANTED
Experienced Female Video Shooters & Editor -
We are looking for experienced girls who can shoot and edit videos for **Youtube** and **Instagram** for a Saree business. Applicants should be creative, skilled in video quality enhancement and falliliar with **Social Media Posting.** Salary negotiable.
Interested Candidate may contact :
GOLDEN THREADS
Call : 98668 13691

విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్ణయించుకోండి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఏ రంగంలో స్థిరపడాలనేది విద్యార్థి దశలోనే లక్ష్యం పెట్టుకుని అందుకు కృషి చేస్తే ఉన్నత స్థానం పొందుతారని జిల్లా కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం జాతీయ ఆదివాసీ నేత బిర్సా ముండా జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా మహిళా ప్రగతి ప్రాంగణంలోని గిరిజన సంక్షేమ కళాశాల విద్యార్థినుల వసతిగృహంలో జాతీయ గౌరవ దివస్ నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి కలెక్టరు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య విలువ తెలుసుకోవాలన్నారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాల గురించి తల్లిదండ్రులతోపాటు సమాజానికి తెలియజేయాలని సూచించారు. అనంతరం హాస్టల్ ప్రాంగణంలో కలెక్టరు మొక్క నాటారు. విద్యార్థినులతో కలిసి బృందం చిత్రం దిగారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి [illegible]ధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నుంచి జ్ఞాపిక స్వీకరిస్తున్న కలెక్టరు తమీమ్ అన్సారియా

స్వచ్ఛతతో ఆరోగ్యకర సమాజం

జిల్లాపరిషత్తు: స్వచ్ఛతతో ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సహాయ సంచాలకులు ఆర్.రమేష్‌చంద్ర అన్నారు. శనివారం నగరంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో సీబీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ-2025 కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేమూరి వసుంధర, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో సీబీసీ ఏడీ రమేష్ చంద్ర

వైద్య కళాశాల అభివృద్ధికి డాక్టర్ సుందరాచారి చొరవ వెలకట్టలేనిది

నగరంపాలెం, న్యూస్‌టుడే: ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గుంటూరు వైద్య కళాశాల రూపురేఖలు మార్చడానికి డాక్టర్ ఎన్.వి.సుందరాచారి చూపిన చొరవ వెలకట్టలేనిదని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ కొనియాడారు. శనివారం గుంటూరు వైద్య కళాశాలలో ప్రిన్సిపల్‌గా డాక్టర్ ఎన్.వి.సుందరాచారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ పాల్గొని మాట్లాడుతూ జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా తనకు, వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ సుందరాచారికి ఒకే సమయంలో బాధ్యతలను ప్రభుత్వం అప్పగించిందన్నారు. ప్రభుత్వ ఆశయాల ప్రకారం ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు తమ సంయుక్త కృషి కొనసాగుతుందన్నారు. డాక్టర్ సుందరాచారి నాయకత్వంలో వైద్య కళాశాల ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి మాట్లాడుతూ తాను చదివిన వైద్య విద్యా సంస్థకే ఇప్పుడు ప్రిన్సిపల్‌గా సేవ చేసే అవకాశం రావడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశంలోని పది అగ్ర వైద్య కళాశాలల్లో ఒకటిగా దీన్ని నిలబెట్టడం తమ లక్ష్యమన్నారు. ఒక ఏడాదిలో పూర్వ విద్యార్థులు, సామాజిక సేవాభావం కలిగిన వ్యక్తులు కలిసి కళాశాలలో సుమారు రూ.7.7 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అదనంగా కళాశాల సీడీఎస్ నిధుల ద్వారా సుమారు రూ.1.5 కోట్లతో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. కళాశాల అభివృద్ధికి ముందుకొచ్చి సహకరించిన ప్రతి ఒక్కరికీ సుందరాచారి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్(అడ్మిన్) డాక్టర్ శ్రీధర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


డాక్టర్ ఎన్.వి.సుందరాచారిని పుష్పగుచ్ఛంతో అభినందిస్తున్న డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్
KVB Karur Vysya Bank Smart way to bank
బుద్ధం బ్రాంచ్, 216-హైవే వెల్లటూరు రోడ్, వెటర్నరీ హాస్పిటల్ ప్రక్కన,
బుద్ధం గ్రామం, కర్లపాలెం మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522111

ముందస్తు అమ్మకపు నోటీసు

ఋణగ్రహీత (01) : శ్రీమతి వరలక్ష్మి కలుగూరు, భర్త : శ్రీ కలుగూరు ప్రవీణ్,
ఇంటి నెం.304, సూర్యలంక రోడ్, ఏబి కాలేజ్ హాస్టల్ దగ్గర, బాపట్ల, ఆంధ్రప్రదేశ్-522101.
ప్రత్యామ్నాయ చిరునామా : శ్రీమతి వరలక్ష్మి కలుగూరు, భర్త : శ్రీ కలుగూరు ప్రవీణ్,
ఫ్లాట్ సం.303, రిషి ఎన్‌క్లేవ్-2, 3వ లైన్, పాంటలూన్స్ పక్కన, గుంటూరు-522007.
సహ ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్ (02): శ్రీ కలుగూరు ప్రవీణ్, తండ్రి : శ్రీ కె.రామ కోటి,
ఇంటి నెం.304, సూర్యలంక రోడ్, ఏబి కాలేజ్ హాస్టల్ దగ్గర, బాపట్ల, ఆంధ్రప్రదేశ్-522101
ప్రత్యామ్నాయ చిరునామా : శ్రీ కలుగూరు ప్రవీణ్ తండ్రి : శ్రీ కె.రామ కోటి, ఫ్లాట్ నం.303, రిషి ఎన్‌క్లేవ్-2, 3వ లైన్, పాంటలూన్స్ పక్కన, గుంటూరు-522007.

విషయం : శ్రీమతి వరలక్ష్మి కలుగూరు - సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) క్రింద బ్యాంకు వద్ద ఉన్న స్థిరాస్తుల అమ్మకం కొరకు నోటీసు - సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల రిడంప్షన్ హక్కు గురించి ముందస్తు అమ్మకం ప్రకటన

క్రింది సంతకందారుడు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, బుద్ధం బ్రాంచ్ కు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం) లోని సెక్షన్ 13 (12) క్రింద లభించిన అధికారాలు వినియోగించుకొని **తేది.14.07.2025** న పై ఋణగ్రస్తులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. మరియు **తేది.30-07-2025 న డిమాండ్ నోటీసును ఆంధ్రప్రభ మరియు న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** దినపత్రికలలో ప్రచురించినారు. సదరు ఋణగ్రహీతలు తీసుకున్న ఋణ బకాయిలు నిమిత్తం నోటీసులో వివరించిన బకాయి **రూ.32,05,976.00 (అక్షరాల ముప్పై రెండు లక్షల ఐదు వేల తొమ్మిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)** తో వర్తించే వడ్డీ మరియు దానిపై అయిన సంబంధిత ఖర్చులు, ఛార్జీలు మరియు కాస్ట్స్ మొత్తాన్ని మీరు సదరు నోటీసు చేరిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా, సెక్షన్ 13 (2) (నిబంధనలు) క్రింద కోరడమైనది. పైన వివరించిన బకాయి మొత్తాలను మీరు చెల్లించనందున క్రింది సంతకందారుడు సర్ఫేసి చట్టం 2002 నందు సెక్షన్ 13(4) లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్ 6/8 నిబంధనల క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని షెడ్యూలులో వివరించిన ఆస్తిని **తేది.21.10.2025** న దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకొని మరియు **తేది.22.10.2025 న ఈనాడు** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్** దినపత్రికలలో ప్రచురించడం జరిగింది.

సెక్యూర్డ్ స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత క్రింది సంతకందారుడు వాటిని అమ్ముటకు నిర్ణయించారు. తదనుగుణంగా 2002 సర్ఫేసి చట్టంలోని నిబంధనలు 6(1) మరియు 8(5) ప్రకారం దిగువ వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని అమ్ముటకు దిగువ వివరించిన ఏ ఒక్క పద్ధతినైనా పాటిస్తూ అమ్ముటకు నిశ్చయించుటక జరిగింది.

స్థిరాస్తిని తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసి చట్టం 2002 లోని సెక్షన్ 13 నందు సెక్షన్ (8) నిబంధనల ప్రకారం దిగువ సంతకందారుడు మీకు రూల్ 6(2) మరియు 8(6) క్రింద 30 రోజుల నోటీసును పంపబడుతుంది. ఈ సెక్షన్ యొక్క నిబంధన మీ తక్షణ సూచన కొరకు క్రింద జతచేయబడినది.

పైన పేర్కొన్న వాటి దృష్ట్యా, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు భవిష్యత్ వడ్డీ, అన్ని ఖర్చులు మరియు ఛార్జీలతో పాటు క్రింద పేర్కొన్న మొత్తం బకాయిలను చెల్లించవలెను. అటుల చెల్లించుటలో విఫలమైనచో దిగువ సంతకందారు సదరు చరాస్తులు/స్థిరాస్తులను పైన తెలిపిన ఏదైనా పద్ధతి ద్వారా విక్రయించుటకు చర్యలు తీసుకొనగలరు. అన్ని సంబంధిత పక్షాల ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన పద్ధతులను అనుసరించవచ్చు.

చెల్లించవలసిన బకాయిల వివరములు :

క్ర.సం.	ఋణ సౌకర్యం	అకౌంట్ నెంబర్	తేది.05.10.2025 నాటికి బకాయి మొత్తం
1	పర్సనల్ లోన్ సెక్యూర్డ్	4851926000000027	రూ.33,08,349.00

షెడ్యూల్ చరా/స్థిరాస్తి వివరములు
షెడ్యూల్ - ఎ : (శ్రీ కలుగూరు ప్రవీణ్ గారి పేరున గల తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు) : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, తెనాలి మున్సిపాలిటీ, 8వ బ్లాక్, 4వ వార్డు, టి.ఎస్.నెం.498, 497, ఇంటి నెం.18-12-24 నందు ఉన్న 99.46 చదరపు గజాల విస్తీర్ణంతో (సేల్ డీడ్ ప్రకారం) నివాస భూమి మరియు భవనం **హద్దులు: తూర్పు:** గుమ్మడి ప్రభాకర్‌రావు గారి ఇంటి గోడ, **దక్షిణం:** మున్సిపల్ బజార్, **పడమర:** ఈ ఆస్తికి మరియు వేములపల్లి వెంకట శేషగిరి గారి ఆస్తికి మధ్య ఉమ్మడి గోడ, **ఉత్తరం:** ఈ ఆస్తి యొక్క కాంపౌండ్ గోడకు ఆనుకొని ఉన్న సూరిశెట్టి వీరయ్య గారి ఆస్తి.
దయచేసి ఈ నోటీసును సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) ప్రకారం నోటీసుగా పరిగణించబడింది.
గమనిక : ఒకవేళ మీరు ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు మొత్తం బకాయిలను అన్ని ఖర్చులు మరియు ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి భవిష్యత్ వడ్డీని చెల్లించడంలో విఫలమైతే, ఆస్తి రిజర్వుడ ధర, వేలం తేది మొ॥ పూర్తి వివరాలతో కూడిన ప్రత్యేకమైన వేలం/అమ్మకం ప్రకటింపబడుతుంది.
ప్రదేశం : బుద్ధం సం/- అధీకృత అధికారి,
తేది : 01.11.2025 ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

నిర్యాణము



శ్రీ గింజుపల్లి చిన్న వీరయ్య చౌదరి గారు
మేనేజింగ్ పార్టనర్: శ్రీ జీ.వీ.ఆర్ చౌదరి మెడికల్ స్టోర్స్
జిన్నాటవర్ సెంటర్, గుంటూరు.
శ్రీ జీసీవీ చౌదరి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్
బృందావన్ గార్డెన్స్, గుంటూరు
ది.01-11-2025 శనివారం స్వర్గస్తులైనారని తెలియపర్చుటకు చింతిస్తున్నాం. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాం.
కీ॥శే॥ గింజుపల్లి చిన్న వీరయ్య చౌదరి గారు
జననం : 05-08-1951 మరణం : 01-11-2025
ఇట్లు : కుటుంబ సభ్యులు
KALYANI ADS
అంతిమయాత్ర : ది.02-11-2025 ఆదివారం ఉ॥ 10 గం॥లకు గుంటూరు, జె.కె.సి. కాలేజ్ రోడ్ లోని శ్రీ నిలయం అపార్ట్‌మెంట్ లోని మా స్వగృహము నుండి స్థంబాల గరువు లోని మహాప్రస్థానం నకు బయలుదేరును.

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్
KVB Karur Vysya Bank Smart way to bank
గుంటూరు పట్టాభిపురం బ్రాంచ్
ఇంటి నెం.3-14-59, IOC పెట్రోల్ బంక్ మొదటి వీధి ప్రక్కన, మీసేవా సెంటర్ దగ్గర,
పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006

ముందస్తు అమ్మకపు నోటీసు

ఋణగ్రహీత (01) : రాజ్ ఆటోమొబైల్స్, ప్రాతినిధ్యం వహించు ఏకైక ప్రొప్రయిటర్ : శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, ప్లాట్ నెం.62, ఎన్‌హెచ్-16, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522001.
ప్రత్యామ్నాయంగా: శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, తండ్రి: శ్రీ ఇంటూరి శ్రీనివాసరావు, ఇంటి నెం.3-10, చందవరం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522549.
హామీదారు (02): శ్రీమతి ఇంటూరి శ్రీనివాసరావు, తండ్రి : శ్రీ ఇంటూరి శ్రీ హరి, ఇంటి నెం.3-10, చందవరం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522549.
ప్రత్యామ్నాయంగా: శ్రీ ఇంటూరి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ ఇంటూరి శ్రీ హరి, ఇంటి నెం.18-4-233, 5వ లైన్, కొరిటిపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007.
హామీదారు కమ్ టైటిల్ హోల్డర్ (03): శ్రీమతి శ్వేతా పెద్ది, భర్త: శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, ప్లాట్ నెం.402, శ్రీదేవి హోమ్స్, కొరిటిపాడు, 1వ లైన్, హనుమయ్య నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006
ప్రత్యామ్నాయంగా: శ్రీమతి శ్వేతా పెద్ది, భర్త: శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, ఇంటి నెం.3-10, చందావరం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522549.

విషయం : మెస్సర్స్ రాజ్ ఆటో మొబైల్స్ - సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) క్రింద బ్యాంకు వద్ద ఉన్న స్థిరాస్తుల అమ్మకం కొరకు నోటీసు - సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల రిడంప్షన్ హక్కు గురించి ముందస్తు అమ్మకం ప్రకటన

క్రింది సంతకందారుడు **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు పట్టాభిపురం బ్రాంచ్** కు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం) లోని సెక్షన్ 13 (12) క్రింద లభించిన అధికారాలు వినియోగించుకొని **తేది.11.08.2025** న పై ఋణగ్రస్తులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. సదరు ఋణగ్రహీతలు తీసుకున్న ఋణ బకాయిలు నిమిత్తం నోటీసులో వివరించిన బకాయి **రూ.63,83,652.15 పై (అక్షరాలా అరవై మూడు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల యాభై రెండు రూపాయల పదిహేను పైసలు మాత్రమే)** తో వర్తించే వడ్డీ మరియు దానిపై అయిన సంబంధిత ఖర్చులు, ఛార్జీలు మరియు కాస్ట్స్ మొత్తాన్ని మీరు సదరు నోటీసు చేరిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా, సెక్షన్ 13 (2) (నిబంధనలు) క్రింద కోరడమైనది. పైన వివరించిన బకాయి మొత్తాలను మీరు చెల్లించనందున క్రింది సంతకందారుడు సర్ఫేసి చట్టం 2002 నందు సెక్షన్ 13(4) లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్ 6/8 నిబంధనల క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని షెడ్యూలులో వివరించిన ఆస్తిని **తేది.21.10.2025** న దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకొని మరియు **తేది.22.10.2025** న **ఈనాడు** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్** దినపత్రికలలో ప్రచురించడం జరిగింది.

సెక్యూర్డ్ స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత క్రింది సంతకందారుడు వాటిని అమ్ముటకు నిర్ణయించారు. తదనుగుణంగా 2002 సర్ఫేసి చట్టంలోని నిబంధనలు 6(1) మరియు 8(5) ప్రకారం దిగువ వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని అమ్ముటకు దిగువ వివరించిన ఏ ఒక్క పద్ధతినైనా పాటిస్తూ అమ్ముటకు నిశ్చయించుటక జరిగింది.

స్థిరాస్తిని తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసి చట్టం 2002 లోని సెక్షన్ 13 నందు సెక్షన్ (8) నిబంధనల ప్రకారం దిగువ సంతకందారుడు మీకు రూల్ 6(2) మరియు 8(6) క్రింద 30 రోజుల నోటీసును పంపబడుతుంది. ఈ సెక్షన్ యొక్క నిబంధన మీ తక్షణ సూచన కొరకు క్రింద జతచేయబడినది.

పైన పేర్కొన్న వాటి దృష్ట్యా, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు భవిష్యత్ వడ్డీ, అన్ని ఖర్చులు మరియు ఛార్జీలతో పాటు క్రింద పేర్కొన్న మొత్తం బకాయిలను చెల్లించవలెను. అటుల చెల్లించుటలో విఫలమైనచో దిగువ సంతకందారు సదరు చరాస్తులు/స్థిరాస్తులను పైన తెలిపిన ఏదైనా పద్ధతి ద్వారా విక్రయించుటకు చర్యలు తీసుకొనగలరు. అన్ని సంబంధిత పక్షాల ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన పద్ధతులను అనుసరించవచ్చు.

చెల్లించవలసిన బకాయిల వివరములు :

క్ర.సం.	ఋణ సౌకర్యం	అకౌంట్ నెంబర్	తేది.31.10.2025 నాటికి బకాయి మొత్తం
1	ఓపెన్ క్యాష్ క్రెడిట్	4896223000000042	రూ.64,93,566.15 పై

షెడ్యూల్ చరా/స్థిరాస్తి వివరములు
షెడ్యూల్-ఎ : శ్రీమతి శ్వేత పెద్ది గారి పేరున గల తనఖా ఆస్తి : ఆంధ్రప్రదేశ్, గుంటూరు, పెదకాకాని మండలం, రామాలయం గుడి దగ్గర, తక్కెళ్లపాడు, అసెస్‌మెంట్ నెం.254, 255, పంచాయతీ డి.నెం. 2-106, 2-106ఎ, మండల సర్వేయర్, తహసిల్దార్ కార్యాలయం మరియు ప్రత్యేక రిజిస్టర్ 59/2023 ద్వారా ఇవ్వబడిన ఎండార్స్‌మెంట్, డి.నెం.71/ఎ,బి లోని 432 చదరపు గజాల విస్తీర్ణంలో గల నివాస భూమి.
హద్దులు: తూర్పు: అప్పసాని ప్రసాద్, ఎస్.కోటేశ్వరరావు గార్ల ఇంటి ప్రహరీ గోడ, **పడమర:** యర్రం నాగేశ్వరరావు గారి ఇంటి స్థలం, **ఉత్తరం:** గుప్తా జయప్రకాష్ గారి ఇంటి స్థలం, **దక్షిణం:** చిగురుపాటి నాగేశ్వరరావు గారి ఇంటి స్థలం, **మళ్లీ పడమర:** గుప్తా జయప్రకాష్ గారి ఇంటి స్థలం, **మళ్లీ ఉత్తరం:** పంచాయతీ బజార్.
దయచేసి ఈ నోటీసును సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) ప్రకారం నోటీసుగా పరిగణించబడింది.
గమనిక : ఒకవేళ మీరు ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు మొత్తం బకాయిలను అన్ని ఖర్చులు మరియు ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి భవిష్యత్ వడ్డీని చెల్లించడంలో విఫలమైతే, ఆస్తి రిజర్వుడ ధర, వేలం తేది మొ॥ పూర్తి వివరాలతో కూడిన ప్రత్యేకమైన వేలం/అమ్మకం ప్రకటపంపబడుతుంది.
ప్రదేశం : గుంటూరు పట్టాభిపురం సం/- అధీకృత అధికారి,
తేది : 01.11.2025 ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

వైకాపా నేతలవి శవరాజకీయాలు: మోహనకృష్ణ

పట్టాభిపురం: కాశీబుగ్గలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీని పోలీసులకు తెలియజేసి ఉంటే తొక్కిసలాట జరగకుండా నియంత్రించే అవకాశం ఉండేదని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ ఆలయంలో తొక్కిసలాట జరిగి భక్తులు ప్రాణాలు కోల్పోవడం విచారకరం. ఈ ఘటనలో ప్రతి ఒక్కరి ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే వైకాపా నేతలు శవరాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఈ ఆలయం ప్రభుత్వ ఆధీనంలో లేదు. ప్రభుత్వానికి సంబంధం ఏమిటని మోహనకృష్ణ ప్రశ్నించారు.

కాశీబుగ్గలో తొక్కిసలాట దురదృష్టకరం: దేగల

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కాశీబుగ్గలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన తొక్కిసలాట దురదృష్టకరమని ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్ పేర్కొన్నారు. క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సంఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి పంపిచడంతోపాటు క్యూలైన్లను వెంటనే క్రమబద్ధీకరించి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసిందన్నారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు మంత్రులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారన్నారు. దీనిని కూడా వైకాపా నాయకులు సిగ్గు లేకుండా శవ రాజకీయం చేస్తున్నారని దేగల మండిపడ్డారు.

విద్యారంగంలో సేవలకు గుర్తింపు

తాడికొండ, న్యూస్‌టుడే: చలపతి విద్యాసంస్థల అధినేత యలమంచిలి వీరాంజనేయులు అమెరికాకు చెందిన బర్లింగ్టన్ విశ్వవిద్యాలయం నుండి శనివారం గౌరవ డాక్టరేట్ అందుకున్నారని ప్రిన్సిపల్ నాగశ్రీనివాసరావు తెలిపారు. మూడు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధే లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషికి గాను ఈ ఘనత లభించిందన్నారు. పేదలకు ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానం, యలమంచిలి ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ఆయన చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. ఈ గౌరవం తనతో పాటు విద్యా సంస్థల సిబ్బందికి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు దక్కుతుందని తెలిపారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

అందిన గౌరవ డాక్టరేట్ చూపుతున్న చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వై.వి ఆంజనేయులు

ఆకట్టుకుంటున్న నగల ప్రదర్శన

నగలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రింగ్‌రోడ్డులోని సిద్ధార్థ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పాన్ ఇండియా జ్యూయలరీ ప్రదర్శనను గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి శనివారం ప్రారంభించారు. ప్రదర్శనలో 25కు పైగా బ్రాండెడ్ జ్యూయలరీ స్టాళ్లను ఆమె పరిశీలించారు. జ్యూయలరీ ఎక్స్‌పో నిర్వాహకులు సజ్జా అన్నపూర్ణ, నిరంజన్ మాట్లాడుతూ ఆది, సోమవారాలు ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు. దేశంలోని అన్ని రకాల ప్రఖ్యాతి గాంచిన జ్యూయలరీని అందుబాటులో ఉంచామన్నారు.

కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యం

వికాస్ క్లినిక్ ప్రారంభోత్సవంలో సీఎండీ గళ్లా రామచంద్రరావు, ఎమ్మెల్యేలు మాధవి, నసీర్

నగరపాలక సంస్థ: కుటుంబం మొత్తానికి సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించేందుకు వికాస్ క్లినిక్ ఏర్పాటు చేసినట్టు వికాస్ హాస్పటల్స్ సీఎండీ గళ్లా రామచంద్రరావు తెలిపారు. శనివారం అమరావతిరోడ్డులోని రాయల్ ఓక్ ఎదుట వికాస్ క్లినిక్‌ను ప్రారంభించారు. పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, తూర్పు ఎమ్మెల్యే ఎండీ నసీర్, తెదేపా నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రైమరీ, స్పెషాలిటీ సేవలను అందిస్తామని రామచంద్రరావు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అగ్నిప్రమాదంలో గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండా వెంకటప్పయ్య కాలనీకి చెందిన పార్వతి (60) గత నెల 22న గ్యాస్ పొయ్యిపై నీళ్లు వెచ్చబెడుతుండగా ప్రమాదవశాత్తూ మంటలు అంటుకుని శరీరం కాలింది. అప్పటి నుంచి ఆమె ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు నగరంపాలెం రాణాలో కేసు నమోదైంది.

భార్యపై భర్త కత్తితో దాడి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: భార్యపై కత్తితో దాడి చేసిన భర్త మీద పట్టాభిపురం రాణాలో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రమౌళీనగర్‌కు చెందిన రాము, రామలక్ష్మికి ఆరు సంవత్సరాల కిందట వివాహమైంది. రాము కూలి పనులకు వెళ్తుంటాడు. రామలక్ష్మి ఇళ్లల్లో పనులు చేస్తుంటుంది. రాము మద్యానికి బానిసై ఆమెను వేధింపులకు గురిచేస్తుండడంతో పుట్టింటికి వెళ్లిపోయింది. అక్కడే ఉంటుంది. భార్య కాపురానికి రావడం లేదని సాయిబాబారోడ్డులో పనికి వెళ్లి వస్తున్న రామలక్ష్మిపై భర్త రాము కత్తితో దాడి చేశాడు. గాయాలు పాలైన ఆమె పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కంటి సంరక్షణలో నూతన ప్రమాణం

SRI GEETHA EYE HOSPITAL
హరిహర సినిమాస్ వెనుక, 4వ లైను, లక్ష్మీపురం, గుంటూరు.
ఫోన్ : 85009 22266
గుంటూరులో 40 సం॥ల అనుభవంగల వైద్యులచే
పూర్తిస్థాయి కంటి హాస్పిటల్
ది.02-11-2025 ఆదివారం
ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ లకు
గొప్ప ప్రారంభం
అధునాతన సౌకర్యాలతో నూతన భవన సముదాయం.
ప్రత్యేకతలు :
★ శుక్లం ఆపరేషన్
★ కంటి నరము & రెటీనా సంబంధిత ఆపరేషన్లు
★ నీటి కాసులు (గ్లాకోమా) చికిత్స
★ కంటి రెప్ప వాలడం, గడ్డల చికిత్స
★ కంటి కాన్సర్ చికిత్సలు
★ కంటి అద్దాలు తొలగించే లేజర్ చికిత్సలు
ఆహ్వానించువారు :

డా॥ పి. మోహన కృష్ణ M.S (Oph), FVRS, (Aravind Eye Hospital, Coimbatore) Vitreoretinal Surgeon
డా॥ పి. నరసింహారావు M.B.B.S., D.O., (RIO-Chennai)
డా॥ బి. ప్రత్యూష M.S (Oph), FCRS (Aravind Eye Hospital) Anterior Segment Surgeon & Cornea & Refractive Surgeon
ఆరోగ్యశ్రీ, EHS మరియు అన్ని ఇన్సూరెన్స్ అందుబాటులో
KALYANI ADS
అతిథులకు, డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇదే మా ఆహ్వానం...

నల్లమడ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

రేటూరు వద్ద బురదలో నడుచుకుంటూ వెళ్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, రామాంజనేయులు

కాకుమాను, న్యూస్‌టుడే: నల్లమడ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కాకుమాను మండలంలోని అప్పాపురం, రేటూరులలో దెబ్బతిన్న వరి పైర్లను, నల్లమడ వాగును ఆయన ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం పెమ్మసాని మీడియాతో మాట్లాడుతూ.. గుంటూరు ఛానల్‌కు సంబంధించి సీఎం చంద్రబాబు సహకారంతో ఈ ఏడాది బడ్జెట్‌లో నిధులు కేటాయించామన్నారు. భూ సేకరణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని చెప్పారు. నల్లమడ వాగు ఆధునికీకరణకు కూడా వచ్చే బడ్జెట్‌లో నిధులు మంజూరు చేసేందుకు సీఎంతో మాట్లాడతామన్నారు. నల్లమడ వాగుకు సంబంధించి 450 ఎకరాల భూసేకరణ చేయాలని, ఇందులో 120 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. మిగతాది రైతుల నుంచి సేకరణ చేస్తామన్నారు. అప్పాపురం యూటీల వద్ద పూడిక తొలగింపునకు వెంటనే నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వాగును 50 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించేలా ఆధునికీకరణ చేయాల్సి ఉందన్నారు. పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ.. బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. జీడీసీసీ చైర్మన్ వద్దాణం హరిబాబు, జనసేన సమన్వయకర్త నాగేశ్వరరావు, తెదేపా నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ✤ నల్లమడ వాగును పరిశీలనకు వెళ్లే మార్గంలో ట్రాక్టర్ సైతం వెళ్లేందుకు వీలు లేకపోవడంతో పెమ్మసాని, బూర్ల, కలెక్టర్ ఇతర అధికారులు కాలినడకన బురదలోనే నడిచి వెళ్లారు.

రైతులకు న్యాయం చేస్తాం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం గుంటూరు కలెక్టరేట్‌లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాతో కలిసి అధికారులతో సమీక్షించారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ.. 2,500 హెక్టార్లలో వరి మునిగిందన్నారు. పత్తి క్వింటాలుకు సీసీఐ కనీస మద్దతు ధర రూ. 8,100 ప్రకటించిందన్నారు. తుపాను వల్ల తేమ శాతం పెరిగే అవకాశం ఉన్నా.. రైతుకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు. జిల్లా కలెక్టర్, అధికారులు చాలా అద్భుతంగా పనిచేశారన్నారు. వారిని అభినందించినట్లు తెలిపారు.

3న జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక

ఫిరంగిపురం (గ్రామీణం), న్యూస్‌టుడే: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో నవంబరు మూడో తేదీ సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలు జరగనున్నాయి. అనంతరం జిల్లా జట్లను ఎంపిక చేస్తారు. పాల్గొనే అభ్యర్థులు 16 ఏళ్ల లోపు వారై.. బాలురు 60, బాలికలు 55 కేజీల లోపు బరువు ఉండాలి. ఆధార్ కార్డు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలి. సోమవారం మధ్యాహ్నం 1 గంట నుంచి పోటీలు ప్రారంభమవుతాయని, మరింత సమాచారానికి 76808 50815, 88012 46431 నంబర్లలో సంప్రదించాలని ఆ సంఘం అధ్యక్షుడు కె.మహేష్, కార్యదర్శి అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

మంగళగిరిలో బంగారు గరుడ వాహనంపై నరసింహుడు

దుగ్గిరాలలో సామూహిక సత్య వ్రతంలో భక్తులు

ఆలయాల్లో 'కార్తిక' శోభ

మంగళగిరి, దుగ్గిరాల, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి పురస్కరించుకుని మంగళగిరి లక్ష్మీనృసింహస్వామికి శనివారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు, భక్తులకు తీర్థ గోష్ఠి నిర్వహించారు. విశేష అభిషేకాలు, శాంతి కల్యాణం జరిపించారు. స్వామివారు, చెంచులక్ష్మి, రాజ్యలక్ష్మి అమ్మవార్లను బంగారు గరుడ వాహనంపై ఊరేగించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు ఏకాదశి ప్రాధాన్యాన్ని వివరించారు. ✤ దుగ్గిరాల స్థానిక రైలు పేటలోని కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం జరిగింది. అధిక సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.

వేములూరిపాడు పాఠశాల విద్యార్థులకు ప్రథమ స్థానం

గుంటూరు సాంస్కృతికం, ఫిరంగిపురం (గ్రామీణం), న్యూస్‌టుడే: స్థానిక హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన సైన్స్ ఎక్స్‌పో విజన్ ఎక్స్ 2025-26 శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో వేములూరిపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని రూ. 4500 అందుకున్నారు. వీరు రూపొందించిన స్మార్ట్ యాక్సిడెంట్ డిటెక్షన్ సిస్టమ్ ప్రాజెక్టులో సాహిత్య, లోహిత, భవాని, ప్రసన్న ఉన్నారు. ద్వితీయ బహుమతిని హిందూ కాలేజీ హైస్కూల్‌కు చెందిన ఆనంద్, ఆర్య, అనీల్‌కుమార్ అందుకున్నారు. వీరు రూపొందించిన స్మార్ట్ లివింగ్ అండ్ టెక్నాలజీ ప్రాజెక్టుకు రూ.2500 నగదు బహుమతి లభించింది. తృతీయ బహుమతిని గుంటూరు భాష్యం బ్లూమ్స్‌కి చెందిన భరద్వాజ్, స్టీవెన్ అందుకున్నారు. వీరు చేసిన ప్రాజెక్ట్ స్మార్ట్ హ్యాండ్ కమ్యూనికేటర్‌కు రూ. 1500 నగదు లభించింది. ఈ ఎక్స్‌పోలో సుమారు 42 పాఠశాలల నుంచి 250 ప్రాజెక్టులతో 750 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతి ప్రదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి, డైరెక్టర్ పీఎం.ప్రసాద్, ప్రిన్సిపల్ చిన్నం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు, బహుమతి అందుకుంటున్న పాఠశాల బృందం

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.ల్లో)



నెల్లూరు: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, లైవ్ ధర 148, డ్రెస్డ్ విత్ స్కిన్ - 215, విత్అవుట్ స్కిన్ - 244. కృష్ణా జిల్లాలో: విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 లైవ్ ధర 142 విత్ స్కిన్ - 206, విత్అవుట్ స్కిన్ - 234. ఉభయ గోదావరి జిల్లాలు & ఖమ్మం: లేయర్ ఫారం ధర ... లైవ్ - 132, 141, 152 విత్ స్కిన్ - 252 విత్అవుట్ స్కిన్ - 262.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్య & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

బ్యాంకు వద్ద ఉద్యోగులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ఖాతాదారులు అప్రమత్తతతో ఉండాలని బ్యాంక్ ఆఫ్ బరోడా గుంటూరు ప్రాంతీయ మేనేజర్ ఎస్.కె.కిరణ్‌రెడ్డి అన్నారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా నగరంలోని బ్యాంకు కార్యాలయం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు పేరుతో భయపెడుతున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

అండర్-14, అండర్-17 క్రికెట్ జట్లకు ఎంపికలు

ఎంపికకు హాజరైన క్రీడాకారులు

గుంటూరు(క్రీడలు), న్యూస్‌టుడే: జిల్లా స్కూల్ ఎస్‌జీఎఫ్ అండర్-14, అండర్-17 క్రికెట్ జట్లకు క్రీడాకారుల ఎంపిక గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డులోని శుభం క్రికెట్ అకాడమీలో శనివారం జరిగింది. పెదకాకాని జడ్పీ హైస్కూల్ ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 400 మంది క్రీడాకారులు హాజరయ్యారు. అండర్-14, అండర్-17 బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ ఎంపికలకు అధ్యక్షులుగా పెదకాకాని జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బాష్యం రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బాపూల్‌రెడ్డి, లక్ష్మీపతి వ్యవహరించారు.

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ వారి ప్రకటన

ఆర్.నెం. 2187/2014/M1 తేది: 1-11-2025

వేలం నోటీసు

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ అధీనములోని రేవు "ఇబ్రహీంపట్నం పెర్రీ నుండి గుంటూరు జిల్లా, రాయపూడి పెర్రీ వరకు కృష్ణా నదిపై లాంచి తిప్పుకొనుటకు 2025-2026 సం.మునకు (అనగా ది. 15-11-2025 నుండి ది. 14-11-2026 వరకు) రూ. 22,55,000/-లుగా నిర్ణయించబడిన అప్ సెట్ ధరకు లాంచి తిప్పుకొని, సుంకము వసూలు చేసుకొనుటకు గాను ది. 11-11-2025న సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, మచిలీపట్టణం నందు నిర్వహించబడును. వేలంలో పాల్గొనువారు ఉదయము గం.11.00లు నుండి మధ్యాహ్నం గం. 1.00లు లోపు సీల్డ్ టెండర్ వేయుటకు, మరియు బహిరంగ వేలము మధ్యాహ్నం గం.3.00లకు నిర్వహించబడును. జిల్లా ప్రజా పరిషత్ వారు నిర్దేశించిన షరతులకు లోబడి వేలం నిర్వహించుటకు గాను ముందుగా పాటదారులు (సీల్డ్ టెండర్‌దారులు మరియు బహిరంగ వేలములో పాల్గొనువారు) చెల్లించవలసిన ధరావతు రూ.5,64,000/- లు డిమాండ్ డ్రాఫ్టుతో సంబంధిత ధ్రువపత్రములు ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం వారి పేరున తీసుకొని వేలంలో పాల్గొనవలెను. ఇతర వివరములకు/షరతులకు కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందలి M సెక్షన్ మరియు ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయపు పనివేళలందు సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం

మొంథాతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కంద పంటను పరిశీలిస్తున్న రామకృష్ణ, నాయకులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ప్రాతూరు, కుంచనపల్లి ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలను ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఒక్కో రైతుకు ఎకరాకు రూ.లక్ష నష్టం వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో మెట్ట ప్రాంత రైతులకు ఎకరాకు రూ.30 వేలు, డెల్టా ప్రాంత నష్టపోయిన రైతులకు పెట్టుబడి మొత్తం ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సత్యసాయి బాబా జయంతి వేడుకకు అధికారులు మంత్రులతో కమిటీ వేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. దానికి బదులు రైతుల కష్టాలు తెలుసుకునేందుకు మంత్రులను క్షేత్రస్థాయికి పంపించి ఉంటే బాగుండేదన్నారు. ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, నాయకులు చిన్ని తిరుపతయ్య, రంగారెడ్డి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి మహాలక్ష్మీరావు మృతి


మహాలక్ష్మీరావు (పాత చిత్రం)

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా విశ్రాంత న్యాయమూర్తుల పోరం తొలి అధ్యక్షుడు, అనంతపురం జిల్లా విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి కాండ్రగుల మహాలక్ష్మీరావు గుంటూరులో మృతి చెందారు. బాధ్యతల నుంచి విరమణ పొందాక ఆయన రాజమహేంద్రవరంలో స్థిరపడ్డారు. గుంటూరు జిల్లా విశ్రాంత న్యాయమూర్తుల పోరం ఆవిర్భావం నుంచి ఆయన అధ్యక్షుడిగా కొనసాగారు. వృద్ధాప్య సమస్యలతో అస్వస్థతకు గురైన ఆయన గుంటూరులో అదనపు జిల్లా జడ్జిగా విధులు నిర్వహిస్తున్న తన కుమార్తె నివాసం వద్దకు వచ్చారు. నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం వేకువజామున మృతి చెందారు. ఆయన జిల్లా జడ్జిలు వీపీఎల్ సత్యవతి, ఆర్.శరత్‌బాబు, షమ్మి, వర్షిన్ సుల్తానాబేగం, కుమురం తదితరులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం రాజమహేంద్రవరానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. అఖిల జిల్లా జడ్జిలు ఎల్.వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

పాఠశాలలో అగ్నిప్రమాదం

వంట గదిలో గ్యాస్ లీకై మంటలు

దగ్ధమైన వంట సామగ్రి

తాడికొండ, న్యూస్‌టుడే: గ్యాస్ లీకైన పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన తాడికొండ మండలం లచ్చన్నగుడిపూడి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హనుమంతరావు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో వంట సిబ్బంది మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్నారు. ఈ క్రమంలో గ్యాస్ పొయ్యి వద్ద ఉన్న రెగ్యులేటర్ పైపు లీకై మంటలు చెలరేగాయి. దీంతో అంతా భయాందోళనలకు గురై పరుగులు తీసి కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. వెంటనే ఉపాధ్యాయులు స్పందించి లోపల ఉన్న 32 మంది విద్యార్థులను బయటకు పంపారు. ఈ క్రమంలో మంటల తీవ్రతకు వంట చేసే అరుగు గచ్చు విరిగి పైపుపై పడడంతో మంటలు ఆగిపోయాయి. వెంటనే స్థానికులు వెళ్లి రెగ్యులేటర్‌ను నిలిపివేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సంఘటనా స్థలానికి డీఈవో రేణుక చేరుకుని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వంట గది, తరగతి గది వేర్వేరుగా ఉండడం, సిబ్బంది అప్రమత్తతతో అందరూ సురక్షితంగా బయటపడ్డారని చెప్పారు. వంట సామగ్రి పూర్తిగా కాలిపోయాయని చెప్పారు.

వంట చేసే సిబ్బంది నిర్లక్ష్యమే కారణం.. రెండు రోజుల కిందటే సిలిండర్ పైపును మార్చారు. ఈ క్రమంలో సరిగా బిగించకపోవడం వల్లే గ్యాస్ లీకై మంటలు చెలరేగాయని తేలింది. ఇది కేవలం వంట చేసే సిబ్బంది నిర్లక్ష్యం వల్లే జరిగిందని, తమ పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

బీఈడీ, బీటెక్, ఎంటెక్ ఫలితాల విడుదల

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జులైలో నిర్వహించిన బీఈడీ, బీటెక్, ఎంటెక్, నానోటెక్ పరీక్షల ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ శనివారం విడుదల చేశారు. నానో టెక్నాలజీలో మొదటి ఏడాది రెండో సెమిస్టర్‌లో ముగ్గురు పరీక్ష రాయగా ఇద్దరు, రెండో ఏడాది రెండో సెమిస్టర్‌లో 17 మంది రాయగా 8 మంది ఉత్తీర్ణులయ్యారు. బీఈడీ రెండో సెమిస్టర్‌లో 6,743 మంది పరీక్ష రాయగా 5,862 మంది, బీటెక్ రెండో ఏడాది రెండో సెమిస్టర్‌లో పరీక్ష రాసిన 198 మంది, ఎంటెక్ నాలుగో సెమిస్టర్‌లో 25 మంది, ప్రత్యేక బీఈడీ రెండో సెమిస్టర్‌లో పరీక్ష రాసిన 25 మంది పాసయ్యారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈ నెల 10లోపు బీటెక్, ఎంటెక్ విద్యార్థులు రూ. 2,190 చెల్లించాలని సీఈ తెలిపారు. బీఈడీ మూడో సెమిస్టర్, ఎల్ఎల్ఎం మూడో సెమిస్టర్ పునఃమూల్యాంకన పరీక్షల ఫలితాలూ విడుదలయ్యాయి.

'మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలి'

తాడేపల్లి, న్యూస్‌టుడే: మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ సూచించారు. తాడేపల్లి మండలం ప్రాతూరులో శనివారం తుపాన్ పంట నష్టాన్ని పరిశీలించిన అనంతరం ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు నాయకులు ఒకటికి రెండుసార్లు చర్చలకు సిద్ధమని ప్రకటన చేసిన నేపథ్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఏ ప్రభుత్వమైనా చర్చలు జరపాలి తప్ప.. మేం సిద్ధంగా లేమనడం నియంతృత్వ పద్ధతి అవుతుందన్నారు. మావోయిస్టులు కూడా జన జీవన స్రవంతిలో కలవడానికి ముందుకు రావాలని, అణగారిన వర్గాల కోసం పాటు పడుతున్న మావోయిస్టుల పట్ల తమ సానుభూతి ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, శ్రీ టవర్స్, # 30-22-79, 1వ అంతస్తు, కొల్లిపర శ్రీరాములు స్ట్రీట్, ఎస్‌బిఐ బ్యాంక్ ప్రక్కన, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-1, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి- 400708. నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ చార్జిచేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువపేర్కొనబడిన స్థిరాస్తి 1. మెసర్స్ లక్ష్మీ వెంకట శ్రీనివాస కాటన్ ట్రేడింగ్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైటర్ శ్రీ ఎగ కోటేశ్వరరావు & 2. శ్రీ ఎగ సుబ్బారావు & 3. శ్రీ ఎగ నరసింహారావు నుండి సెక్యూర్ క్రెడిటార్‌కు 07.06.2023 నాటికి రావల్సిన బకాయిలు రూ. 61,17,531/- (అరవై ఒక్క లక్షల పదిహేడు వేల ఐదు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే) (ఈ మొత్తం 07.06.2023 వరకు లెక్కించిన వడ్డీతో కలిసి ఉంటుంది)లతో పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదిక" 05.12.2025న విక్రయించబడుతుంది. అవసరమైన వివరాలను జతపరిచిన వేలం షెడ్యూలులో చూడండి.

తెల్సిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవేని ఉంటే)	లేవు
రిజర్వ్ ధర (రూ.లలో)	రూ. 68,07,150/- (అరవై ఎనిమిది లక్షల ఏడు వేల ఒక వంద యాభైరూపాయలు మాత్రమే)
ధరావతు (రూ.లలో)	రూ. 6,80,715/- (ఆరు లక్షల ఎనభై వేల ఏడు వందల పదిహేను రూపాయలు మాత్రమే) గుంటూరు వద్ద చెల్లింపయ్యేలా 'యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్' పేరిట డిడి/ పిఒ ద్వారా.
బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)
ధరావతుతో బిడ్స్/ టెండరు దాఖలుకు చివరి తేది, సమయము మరియు ప్రదేశం	04.12.2025 సా.5.00 గం.లోగా. శ్రీ ముంగండ రాజును ఉద్దేశించి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, అగ్రి ఏరియా ఆఫీస్, డి.నెం.5/25/92 (3/7), బ్రాడీపేట, ... గుంటూరు-522002.
బహిరంగ ఇ-వేలం తేది, సమయము మరియు ప్రదేశం	05.12.2025 ఉ. 11.00 గం. నుండి మ.12.00 గం. ... https://www.bankeauctions.com

స్థిరాస్తుల షెడ్యూలు

[illegible]

తేది: 02-11-2025, ప్రదేశం: గుంటూరు

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ ... విజయవాడ - 520002.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

తెల్సిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవేని ఉంటే)	లేవు
రిజర్వ్ ధర (రూ.లలో)	రూ. 25,20,000/- ...
ధరావతు (రూ.లలో)	రూ. 2,52,000/- ...
బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)
ధరావతుతో బిడ్స్/ టెండరు దాఖలుకు చివరి తేది, సమయము మరియు ప్రదేశం	04.12.2025 సా. 5.00 గం.లోగా. ... గుంటూరు-522002.
బహిరంగ ఇ-వేలం తేది, సమయము మరియు ప్రదేశం	05.12.2025 ఉ. 11.00 గం. నుండి మ.12.00 గం. ... https://www.bankeauctions.com

స్థిరాస్తుల షెడ్యూలు

[illegible]

తేది: 02.11.2025, ప్రదేశం: గుంటూరు

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, E-Mail : iob1178@iob.in.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేదీ:31-10-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.3,92,52,486.68 పై (అక్షరాల మూడు కోట్ల తొంభై రెండు లక్షల యాభై రెండు వేల నాలుగు వందల ఎనభై ఆరు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.20-11-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ఫ్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత/తనఖాదారు పేరు & చిరునామా : మెస్సర్స్ ఓమ్ పౌల్ట్రీ ఫారమ్స్, భాగస్వామ్య సంస్థ, జి.టి. రోడ్డు, చినకోండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : శ్రీ పరుచూరి మాధవరావు (మేనేజింగ్ పార్ట్‌నర్ / తనఖాదారు/ హామీదారు), జి.టి. రోడ్డు, చినకోండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. శ్రీమతి పరుచూరి నాగరాజ కుమారి, భర్త : శ్రీ పరుచూరి మాధవరావు (పార్ట్‌నర్/తనఖాదారు/హామీదారు), జి.టి. రోడ్డు, చినకోండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ, తండ్రి : శ్రీ పరుచూరి మాధవరావు (పార్ట్‌నర్/తనఖాదారు/హామీదారు), ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, సాయి వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్, విజయపురి కాలనీ, 5వ లేన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. శ్రీమతి పరుచూరి వెంకట శ్రీలక్ష్మి, భర్త : శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ (పార్ట్‌నర్/హామీదారు), ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, సాయి వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్, విజయపురి కాలనీ, 5వ లేన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. హామీదారు/తనఖాదారు పేరు & చిరునామా: శ్రీమతి ఎస్. సుధా వాహిని, తండ్రి : శ్రీ పరుచూరి మాధవరావు (హామీదారు/తనఖాదారు), జిపిఎ హోల్డర్: శ్రీ పరుచూరి మాధవరావు (మేనేజింగ్ పార్ట్‌నర్/తనఖాదారు) జి.టి. రోడ్డు, చినకోండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001.

NPA తేది. 23.05.2024 | డిమాండ్ నోటీసు తేది : 30.05.2024

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.23-05-2024 నాటికి రూ.4,34,06,207/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 03.08.2024, | స్వాధీనత నోటీసు పేపరు ప్రచురణ తేది: 06.08.2024

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.23-05-2024 నాటికి రూ.4,34,06,207/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తుల వివరములు:

1. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నడింపాలెం గ్రామం మరియు పంచాయితీ, చినకోండ్రుపాడు, నడింపాలెం డి.నెం.129/3, 111/3M. 111-3L3, 139, 111/3L5, 1113M , 129/3, 111/3L4, 111/3M వద్ద గల యావత్తు ఆస్తి.

ఐటమ్-1: దాక్యుమెంట్ నెం.2483/1994 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: (శ్రీ పరుచూరి మాధవరావు గారిచే ఎగ్జిక్యూట్ చేయబడిన గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ దాక్యుమెంట్ నెం.746/2007 ప్రకారం): గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.02 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: ఎన్‌హెచ్-5, దక్షిణం : ఆర్. వెంకటేశ్వరరావు గారి భూమి, పడమర : ఎ. వీర రాఘవులు గారి భూమి, ఉత్తరం : కె.లక్ష్మీ కుమారి గారి భూమి.

ఐటమ్-2: దాక్యుమెంట్ నెం.176/1999 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.2.32 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : పి. వెంకటేశ్వరరావు మరియు పి. మాధవరావు గార్ల భూమి, దక్షిణం : ఇతరుల ఆస్తి, పడమర : విశ్వనగర్ యొక్క భూమి, ఉత్తరం : ఎ. వీర రాఘవులు గారి భూమి.

ఐటమ్-3: దాక్యుమెంట్ నెం.1807/1996 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.72 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు :బాబులాల్ రమేష్ కుమార్ కంకారియా గారి భూమి, దక్షిణం : పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, పడమర : నాయుడు ట్యాంక్ బంక్, ఉత్తరం : వేములపల్లి రామ్ ప్రసాద్ గారి భూమి.

ఐటమ్-4: దాక్యుమెంట్ నెం.2763/1999 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.52 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : పరుచూరి మాధవరావు మరియు ఇతరుల భూమి, దక్షిణం : సొంత ఆస్తి, పడమర : సర్కార్ పోరంబోకు కాట, ఉత్తరం : ఎ. వీర రాఘవులు గారి భూమి.

ఐటమ్-5: దాక్యుమెంట్ నెం.719/2002 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.51 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : అళ్ళ పరమేశ్వరుడు గారి భూమి, దక్షిణం : పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, పడమర : పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, ఉత్తరం : అళ్ళ వీరాస్వామి గారి భూమి.

ఐటమ్-6: దాక్యుమెంట్ నెం.718/2002 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.15 సెంట్లు (డి.నెం.111/ఎల్3 లోని ఎ.0.92 సెంట్లు మరియు డి.నెం.139 లోని ఎ.0.23 సెంట్లు) విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఏలూరి వీరయ్యగారి అమ్మిన భూమి, దక్షిణం : సొంత భూమి, పడమర: నాయుడు చెరువు కట్ట, ఉత్తరం : అళ్ళ మల్లయ్య సన్స్ వీరయ్య మరియు వెంకటేశ్వర్లు గార్ల భూమి.

ఐటమ్-7: దాక్యుమెంట్ నెం.1861/2001 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.11 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఎన్‌హెచ్-5, దక్షిణం : పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, పడమర : పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, ఉత్తరం : కె వి సుబ్బారావు గారు ఇతరులకు అమ్మిన భూమి.

ఐటమ్ 1 నుండి 7వరకు మొత్తం విస్తీర్ణం ఎ.7.35 సెంట్లు, దీనిలో ఎ.0.23 సెంట్లు రోడ్డు విస్తరణ కొరకు వదిలిపెట్టారు మరియు మరొక ఎ.1.96 సెంట్లు (ఐటమ్ నెం.2లోని ఎ.0.52 సెంట్లు, ఐటమ్ నెం.4 లోని ఎ.0.52 సెంట్లు మరియు ఐటమ్ నెం.6 లోని ఎ.0.92 సెంట్లు) అసైన్డ్ భూమి కొరకు వదిలిపెట్టారు. వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం వాల్యుయేషన్ మొత్తం విస్తీర్ణం ఎ.5.16 సెంట్లు.,

రిజర్వుధర: రూ.4,57,58,000/- ధరావత్తు ధర : రూ.45,75,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

2. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం, డి.నెం.154-3ఎ, Spl.Reg. No. 417/2020-C ద్వారా ప్రత్తిపాడు, తహశీల్దార్ గారు ఇచ్చిన ఎండోర్స్‌మెంట్ ప్రకారం గల రీసర్వే నెం.154-3ఎ1 లోని ఎ.1.57 సెంట్లు విస్తీర్ణం గల భూమి శ్రీమతి పరుచూరి నాగరాజ కుమారి గారి పేరున కలదు (దాక్యుమెంట్ నెం.16/1989). హద్దులు: తూర్పు : ట్రంక్ రోడ్డు, దక్షిణం : లక్ష్మీ జిన్నింగ్ మిల్ యొక్క భూమి, పడమర : డొంక, ఉత్తరం : ట్యాంక్ పోరంబోకు.

మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లు, దీనిలో ఎ.0.01 సెంట్లు రోడ్డు వెడల్పు కొరకు వదిలి పెట్టారు. వాల్యుయేషన్ ప్రకారం వాల్యుయేషన్ మొత్తం విస్తీర్ణం ఎ.1.56 సెంట్లు. ఈ హద్దులలోని విస్తీర్ణం ఎ.1.56 సెంట్లు లేదా 7550.40 చ॥గ॥లు లేదా 6313.09 చ॥మీ॥ల స్థలం.

రిజర్వుధర: రూ.1,88,63,000/- ధరావత్తు ధర : రూ.18,86,300/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

* రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ బిడ్‌తో విజయవంతమైనచో టిడిఎస్ @ 1% వసూలు చేయబడును.

వేలం తేది మరియు సమయం: తేది.20-11-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 20-11-2025, మధ్యాహ్నం 01.00 గంట లోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

ప్రతీ ఆస్తినకు బిడ్ పెంపుదల విడిగా పైన తెలుపబడినది | బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది. 02-11-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:02-11-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.20-11-2025, మ॥ 01.00 గం॥ వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https://baanknet.com/eauction-psb/bidder-registration లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in/e-Auctions.aspx మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, మొబైల్ నెం.: 8925951178 & E-Mail : iob1178@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్: M/s. Bank Asset Auction Network (BAANKNET) , రిజిస్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.baanknet @psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 01-11-2025, ప్రదేశం : గుంటూరు | సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

ఆలయాల్లో కార్తిక పూజలు

నాగులపాడు(పెదనందిపాడు: కార్తిక ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం నాగులపాడు లోని వల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులు దీపారాధనలు చేశారు. కమిటీ ఛైర్మన్ గొల్లపూడి సాంబశివరావు, సభ్యులు పర్యవేక్షించారు.

ఆంజనేయస్వామికి మొక్కుతున్న మహిళలు, రైతులు

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

తుళ్లూరు: రాజధాని గ్రామం రాయపూడిలో శనివారం ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 10.51 గంటలకు మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ పండితులు ఆంజనేయస్వామి విగ్రహం, జీవ ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ స్వామి వారిని దర్శించుకున్నారు. గ్రామ ప్రజల సహకారంతో అన్నప్రసాద వితరణ జరిగింది. రాజధాని మహిళలు, రైతులు, రైతు కూలీలు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

వింజనంపాడులో..

పెదనందిపాడులో..

వింజనంపాడు(వట్టిచెరుకూరు): వింజనంపాడు శ్రీకోదండ రామస్వామి ఆలయం ప్రాంగణంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అన్నప్రసాద వితరణ, రాత్రికి దీపారాధన కార్యక్రమాలు జరిగాయి. వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం సహకారంతో క్రతువులు నిర్వహించారు.

తుపాను తెచ్చిన కష్టం

ప్రత్తిపాడులో గుంటూరు-పర్చూరు మార్గం అత్యంత అధ్వానంగా మారింది. తుపాను ప్రభావంతో రెండురోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డు గోతులమయం కావడంతో వాహనచోదకులు రాకపోకలు సాగించడానికి అష్టకష్టాలు పడుతున్నారు. గుంటూరు నుంచి పెదనందిపాడు, పర్చూరు తదితర ప్రాంతాలకు వెళ్లడానికి ఇది ప్రధానమైన మార్గం కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంది. భారీ వాహనాలు వెళ్లే క్రమంలో రోడ్డుకిరువైపులా ఉన్న దుకాణాల వద్ద ఉన్నవారిపై బురద నీరు పడుతోంది. ఆర్అండ్బీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన కనీసం గోతులైనా పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. **-ఈనాడు, ప్రత్తిపాడు**

చక్కబడి అక్కరకొచ్చేనా..?

భయపెడుతున్న పాఠశాలలు
శిథిలావస్థలో భవనాలు, కూలిన ప్రహరీలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే

శిథిలావస్థకు చేరిన భవనాలు... పడిపోయిన ప్రహరీ ..సగం విరిగి పడిపోయిన భవనం... దుగ్గిరాల మండలంలో పాఠశాలల దయనీయ పరిస్థితిని తెలుపుతున్నాయి. వీటిపై వెంటనే చర్య తీసుకోకుంటే ప్రమాదం జరిగే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

☛ దుగ్గిరాల ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల భవనం పైపెచ్చులు రాలిపడుతున్నాయి. పిల్లర్లు దెబ్బతిన్నాయి. ఇక్కడ 35 మంది విద్యార్థులు చదువుతున్నారు. వర్షం వస్తే ముందు అంతా నీరే. ఇదే గదుల్లో అంగన్‌వాడీ కేంద్రం కూడా ఉంది.

☛ గొడవర్రు దళితవాడ పాఠశాల భవనం పైకప్పు నుంచి వర్షం నీరు కిందకు దిగుతోంది. ఇక్కడ 30 మంది పిల్లలు చదువుతున్నారు. రెండు భవనాలు ఉండగా ఒకటి పూర్తిగా నిరుపయోగమైంది. ఉన్న ఒక్క గదిలోనే ఇద్దరు టీచర్లు తరగతులు నిర్వహిస్తున్నారు. ☛ దుగ్గిరాల శివారు గ్రామం దేవరపల్లి అగ్రహారం ప్రాథమిక పాఠశాల భవనం కూడా క్రమంగా శిథిలావస్థకు చేరుతోంది. ☛ ఈమని జిల్లా పరిషత్తు హైస్కూలు ప్రహరీగోడ రెండు చోట్ల కొంత కాలం క్రితం విరిగిపడిపోయింది. దీంతో అక్కడ అడ్డుగా తెర కట్టారు. ఇదే ప్రహరీలో మరో కొంత భాగం అక్టోబర్‌లో కురిసిన వర్షానికి విరిగి పడిపోయింది. ఆ సమయంలో పిల్లలెవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. రక్షణ లేని కారణంగా చేలల్లో నుంచి విష పురుగులు స్కూలులోకి వచ్చే అవకాశం ఉంది. ☛ పెదపాలెం జిల్లా పరిషత్తు హైస్కూలు పాత భవనం సగం విరిగిపోయింది. మిగిలిన సగం ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితి ఉంది. 250 మంది పిల్లలు ఇక్కడ చదువుతున్నారు. మిగిలిన సగభాగం భవనంలోని ఒక గదిలో ప్రధానోపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారు.

ఈమని హైస్కూలులో కూలిన గోడ

దుగ్గిరాల ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల పైకప్పు ఇలా..

ప్రతిపాదనలు పంపాం..

'దుగ్గిరాల ఎస్టీ కాలనీ పాఠశాలను మాతో పాటు ఇంజినీర్లు కూడా పరిశీలించారు. కూల్చివేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం అక్కడ ఉన్న స్కూలును కమ్యూనిటీ భవనంలోకి మారుస్తున్నాం. గొడవర్రు, దేవరపల్లి అగ్రహారం పాఠశాలల భవనాలకు మరమ్మతులకు గతంలోనే ప్రతిపాదనలు పంపాము' అని ఎంఈవో కాజ శ్రీనివాసరావు తెలిపారు.

బాగుపడిన రహదారి

మంగళగిరి గ్రామీణం: చినకాకాని గ్రామ ఎన్నారై ఆసుపత్రి సమీపంలో రహదారి గుంతలమయంగా మారింది. మొంథా తుపాన్ కారణంగా రహదారి పక్కనే ఉన్న డ్రైనేజీ కాలువ పొంగి ప్రవహించడంతో మరింత దారుణంగా తయారైందని స్థానికులు మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి వెంటనే మరమ్మతులు నిర్వహించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. దీంతో సుమారు రూ.5 లక్షల వ్యయంతో రహదారిని బాగు చేయించారు.

విరాళం అందజేత

పెదనందిపాడు, న్యూస్‌టుడే: స్థానిక శిర్డీ సాయి బాబా మందిర్‌కు చెందిన అన్నపూర్ణాలయ అభివృద్ధి నిమిత్తం పెదనందిపాడుకు చెందిన జుజ్జూరి పుష్పావతి, సరితలు శనివారం మందిర్ కమిటీ వారికి రూ. 25,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఐవీఎఫ్ రాష్ట్ర జీఎస్టీ సలహా కమిటీ ఛైర్మన్‌గా నియామకం

ఈమని(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) జీఎస్టీ సలహా కమిటీ రాష్ట్ర ఛైర్మన్‌గా ఈమనికి చెందిన **సంకా లక్ష్మీనరసింహమూర్తి**ని నియమిస్తూ ఫెడరేషన్ కేంద్ర కమిటీ ఛైర్మన్ నుంచి శనివారం సంబంధిత పత్రాలు పంపారు. దిల్లీ కేంద్రంగా ఈ సంస్థ పనిచేస్తోంది. మూడేళ్ల పాటు ఆ ఈ పదవిలో ఉంటారు. పలువురు అభినందనలు తెలిపారు.

సేంద్రియ సాగు పరిశీలన

కొర్నెపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: కొర్నెపాడు 'రైతునేస్తం' ఫౌండేషన్‌ను బాపట్ల వ్యవసాయ కళాశాల మూడో సంవత్సరం విద్యార్థులు శనివారం సందర్శించారు. ఇక్కడ అమలవుతున్న సేంద్రియ వ్యవసాయం, ద్రావణాలు, కషాయాల తయారీపై ఆ ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు సమగ్రంగా వివరించారు.

విద్యార్థులకు చిరుసాయం

తాడేపల్లి: తాడేపల్లి మండలం గుండిమెడలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపకరణాలను కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ విభాగం, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్తంగా శనివారం పంపిణీ చేసింది. సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ జయంతి పురస్కరించుకుని విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, బిస్కెట్లు అందజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సురేష్‌కుమార్, డాక్టర్ సీహెచ్ నాగమణి, డాక్టర్ మోహన్‌రావు, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డితోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు ఆర్థిక సాయం అందజేత

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా ఉపాధి కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. మంగళగిరి గాలిగోపురం వద్ద ఉన్న శ్రీరాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు సమావేశ మందిరంలో శనివారం నగరపాలక అధికారులతో కలసి కూటమి నాయకులు 1050 కుటుంబాలకు పరిహారం అందించారు. నగరపాలక కమిషనర్ అలీంబాషా, తితిదే పాలకవర్గ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, తెదేపా మంగళగిరి అధ్యక్షుడు పడవల మహేష్, భాజపా పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ★ ఆత్మకూరులోబాధితులకు తెదేపా గుంటూరు పార్లమెంటు ప్రధానకార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ఆర్థికసాయం పంపిణీ చేశారు.

దుగ్గిరాల, న్యూస్‌టుడే: చిలువూరులో ఎంపీపీ షేక్ జబీన్, తహసీల్దార్ సునీత, సర్పంచి చిలువూరు మాణిక్యం తదితరులు తుపాను పరిహారం అందజేశారు.

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: కారంపూడిపాడులో తుపాన్ పునరావాస కేంద్రంలో ఉన్న 22 కుటుంబాల వారికి రూ.3 వేలు చొప్పున ఆర్థిక సాయం, నిత్యావసరాలను తహసీల్దారు క్షమారాణి శనివారం అందించారు. తెదేపా నాయకులు మర్రి సాంబశివరావు, నాగరాజులు పాల్గొన్నారు.

తుళ్లూరు: రాయపూడి మత్స్యకార కాలనీలోని తుపాను బాధితులకు శనివారం ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్.. తుళ్లూరు తహసీల్దార్ ఎం.హరిబాబు, రాయపూడి సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఎస్ భాగ్యరేఖలతో కలిసి నగదు పంపిణీ చేశారు.

మంగళగిరి గ్రామీణం: పెదవడ్లపూడిలో మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ తుపాను బాధిత కుటుంబాలకు నిత్యావసర సరకులు, రూ.1000 నగదు సహాయం పంపిణీ చేశారు.

తాడేపల్లి: సీతానగరం పునరావాస కేంద్రంలో తహసీల్దార్ సీతారామయ్య 271 కుటుంబాలకు ప్రభుత్వం అందజేసిన పరిహారాన్ని పంపిణీ చేశారు. నగరపాలక డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: ప్రత్తిపాడు మండలంలోని తుపాను బాధితులకు 147 కుటుంబాలకు రూ.3.44 లక్షలు పంపిణీ చేశారు. తహసీల్దారు సుజాత, తెదేపా నాయకుడు గింజుపల్లి శివరామ్‌ప్రసాద్, రాష్ట్ర గ్రీన్, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కాసు పెంటారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వట్టిచెరుకూరు: కారంపూడిపాడులో..

మంగళగిరి గ్రామీణం: పెదవడ్లపూడిలో జవ్వాది కిరణ్ చంద్..

మంగళగిరిలో పరిహారం సొమ్ము పంపిణీ చేస్తున్న జానకీదేవి, మహేష్, కమిషనర్ అలీంబాషా

చిలువూరులో..



నిర్యాణము

శ్రీ గింజుపల్లి చిన్న వీరయ్య చౌదరి గారు

మేనేజింగ్ పార్టనర్ : శ్రీ జీవీ.ఆర్ చౌదరి మెడికల్ స్టోర్స్

జిన్నాటవర్ సెంటర్, గుంటూరు.

శ్రీ జీసీవీ చౌదరి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్

బృందావన్ గార్డెన్స్, గుంటూరు

ది.01-11-2025 శనివారం స్వర్గస్తులైనారని తెలియపర్చుటకు చింతిస్తున్నాం. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాం.

కీ॥శే॥ గింజుపల్లి చిన్న వీరయ్య చౌదరి గారు

జననం : 05-08-1951 మరణం : 01-11-2025

ఇట్లు : కుటుంబ సభ్యులు

KALYANI ADS

అంతిమయాత్ర : ది.02-11-2025 ఆదివారం ఉ॥ 10 గం॥లకు గుంటూరు, జె.కె.సి. కాలేజ్ రోడ్ లోని శ్రీ నిలయం అపార్ట్‌మెంట్ లోని మా స్వగృహము నుండి స్థంబాల గరువు లోని మహాప్రస్థానం నకు బయలుదేరును.

వేలం ప్రకటన

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపాల్ సివిల్ జడ్జీ (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No. 77/2023 in O.S. No. 223/2022

Between:

Kattepogu Babu Rao ...DHR

and

Konda Sri Siva Nagi Reddy ...JDR

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై తెలిపిన DHR, JDR వద్ద నుండి తనకు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDR పై E.P. దాఖలు చేసి JDRకి చెందిన దిగువ షెడ్యూలు ఆస్తిని పై తెలిపిన కోర్టులో జప్తుచేసి తదుపరి వేలం ద్వారా తన బాకీ వసూలు చేసి ఇప్పించవలసినదిగా కోరియున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 17-11-2025వ తేదిన ఉదయం 10-30 గంటలకు పై తెలిపిన కోర్టులో, కోర్టు వారి నిబంధనల ప్రకారం వేలం జరుపబడునని తెలియజేయటమైనది. కావున ఆసక్తిగల పాటదారులు ది. 17-11-2025వ తేదిన ఉదయం 10-30 గంటలకు జరుగు వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనగలరు.

షెడ్యూలు

Schedule: Guntur District, Mangalagiri Sub District, within the limits of Mangalagiri Municipality, Mangalagiri Town, D.No. 234, 235, 236/1, 3rd Ward, D.No. 3-156, Assesment No. 1023007246 House site and House therein by. **East:** Property of Chatla Subramanyam 19.6 Feet, **South:** Muncipal Bazar 50.3 Feet, **West:** Muncipal Bazar 22.0 Feet, **North:** Property of Kollipara Chandravathi 50.3 Feet. within the boundaries an extent of 116 Sq. Yards or 96.98 Mts., RCC Building therein.

DHR విలువ: Rs. 13,00,000/- **Amin విలువ: Rs. 1,00,00,000/-**

వేలం తేది: 17-11-2025 **తదుపరి విచారణ తేది: 24-11-2025**

ఇట్లు

దొడ్డక బ్రహ్మానందరావు, చిలకా శ్రీధర్, నూతక్కి ఆనందకుమార్

DHR తరుపున న్యాయవాదులు, మంగళగిరి. Cell: 98480 70567, 91103 24222

వేలం నోటీసు

మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)

ఓ.యస్.నెం.476/2006, ఇ.పి.11/2009

Between: B.Venkata Rajam S/o Sammaiah, Hindu, Business, Resident of House No.10-111/1, Vinayaka Nagar, Balanagar, Hyderabad, Telangana State. ... (DHR)

Vs

Chennupati Rangarao, S/o Late Subbarao, R/o D.No.18/4, Kendriya Vihar, Block No.18, Flat No.4, Mayuri Nagar, Miyapur, Hyderabad - 50, Telangana State. ... (JDR)

ఈ నెంబరు అమలు బాకీ క్రింద JDR తాలూకు షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని ది.06.11.2025వ తేదిన ఉదయం 10.30 గం.ల నుంచి సాయంత్రం 5.00 గం.లలోపు పై కోర్టువారిచే బహిరంగంగా వేలం జరుపబడును. కావలసినవారు బాపట్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) వారి కోర్టులో జరుపు వేలంలో పాల్గొనవచ్చునని తెలియపరచటమైనది.

'A'-Schedule Item No.1: Narasaraopet R.D-Guntur Dist. - Chilakaluripet Sub-Dist-Pedanandipadu Mandal, Uppalapadu Village D.No.334/6 an extent of Ac.1-58 Cents land bounded by: East: P.Balasurya Prabhakara Rao land, South: P.Venkateswarlu gari land, West: P.Venkateswarlu etc. land, North: P.Venkateswarlu land.

Out of which JDR's undevided 1/3th share.

DHR Value: Rs.50,000/-, Ameen Value: Rs.3,20,000/-

Union Bank, Uppalapadu వారికి తనఖా గలదు. ఆ తనఖాకి లోబడి వేలంపాట జరుపబడును.

'B'-Schedule Item No.1: Narasaraopet R.D-Guntur Dist. - Chilakaluripet Sub-Dist-Pedanandipadu Mandal, Palaparru Village D.No. 258 an extent of Ac.2-04 Cents land bounded by: East: Ch.Subba Rao land, South: D.Somaiah land, West: N.Lakshmamma land, North: P.Peda Nagaiah land.

Out of which JDR's undevided 1/3th share.

DHR Value: Rs.50,000/-, Ameen Value: Rs.4,00,000/-

Union Bank, Uppalapadu వారికి తనఖా గలదు. ఆ తనఖాకి లోబడి వేలంపాట జరుపబడును.

'B'-Schedule Item No.II: Narasaraopet R.D - Guntur Dist. - Chilakaluripet Sub-Dist-Pedanandipadu Mandal, Palaparru Village D.No.258 an extent of Ac.1-50 Cents land bounded by: East: P.Anjaneyulu etc. land, South: Thokala Venkatappaiah land, West: Ch.Rajarao land, North: Podila Ramaiah land.

Out of which JDR's undevided 1/3th share.

DHR Value: Rs.50,000/-, Ameen Value: Rs.3,00,000/-

Union Bank, Uppalapadu వారికి తనఖా గలదు. ఆ తనఖాకి లోబడి వేలంపాట జరుపబడును.

వేలం తేది: 06-11-2025

Further Hearing Date: 25-11-2025

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు, రామినేని వెంకటేశ్వర్లు

DHR తరుపు అడ్వకేట్, బాపట్ల.

ఒరిజినల్ పాస్‌పోర్ట్ & 10th సర్టిఫికేట్ పోయినవి

నల్లగొండ సురేష్‌కుమార్ S/o అహరోన్‌రావు, ఉండవల్లి గ్రామం డోర్ No. 1-446, మాలతి అపార్ట్‌మెంట్ SF-4, తాడేపల్లి మం., గుంటూరు జిల్లా, అను నాకు సంబంధించిన ఇండియన్ పాస్‌పోర్టు నెం. A2148057, తేదీ 27-9-1996 Expiry Dt. 26-9-2006 మరియు 10th Class Original సర్టిఫికెట్ (Roll No. 076399, అక్టోబర్ 1991)ను నేను ఇల్లు మారే సమయమున అనగా ది. 15-10-2025న పోగొట్టుకొనియున్నాను. ఎవరికైనా దొరికిన ఎడల దయచేసి ఈ ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

✆ 888 65 97 555

రహదారికి మరమ్మతులు చేయించండి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: రహదారి పాడైపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పెదనందిపాడు ఒకటో వార్డు ప్రజలు శనివారం కాకుమాను మండల వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించేందుకు వెళుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే రామాంజనేయులుకు, కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు వార్డులో నివసించే వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రహదారిపై నీరు నిలిచి మురుగు వెళ్లేందుకు కూడా వీలు లేదని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. మంత్రి కారు దిగి రహదారిని పరిశీలించారు. త్వరలో తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రత్తిపాడు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నాగేశ్వరరావు, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, తెదేపా నాయకులు శివరామకృష్ణయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆప్యాయంగా పలకరిస్తూ.. భరోసా అందిస్తూ..

కాకుమాను, న్యూస్‌టుడే: అమ్మా బాగున్నారా.... అంటూ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే రామాంజనేయులు కాకుమానులో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం పింఛన్ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, తెదేపా నాయకులు సునీల్ చౌదరి, అగస్టిన్‌బాబు, పూర్ణచంద్రరావు, తహసీల్దారు వెంకటస్వామి, ఎంపీడీవో యుగకీర్తి పాల్గొన్నారు.

పింఛను పంపిణీ చేస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే రామాంజనేయులు, కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఫిరంగిపురం ప్రకాశం పంతులు కాలనీ, గొల్లపాలెం, రేపూడి, వేమవరంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. తుపాను బాధితులకు నిత్యావసరాలు, ఆర్థికసాయం అందించిందని ఆయన తెలిపారు. ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేయాలని, ప్రకాశం పంతులు కాలనీలో రోడ్లు సక్రమంగా లేవని, తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆయా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

పెదనందిపాడు: పెదనందిపాడు మండలంలో 90 శాతం మేర 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ పూర్తి అయినట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో స్వామిరెడ్డి తెలిపారు. 6629 మందికి గాను 5949 మందికి నగదు అందజేశారని పేర్కొన్నారు.

వట్టిచెరుకూరు: మండలంలో రూ.2.96 కోట్ల విలువైన పింఛన్‌లను అధికారులు శనివారం పంపిణీ చేసినట్లు ఎంపీడీవో రమేష్‌బాబు తెలిపారు.

వృద్ధులకు వైద్య పరీక్షలు

మంగళగిరి: గోలి కమల ఆరో వర్ధంతిని పురస్కరించుకుని మంగళగిరిలోని సౌజన్య వృద్ధుల సేవా నిలయం వాసులకు డాక్టర్ గోలి రామ్మోహన్‌రావు ఉచిత ఆరోగ్య పరీక్షలు శనివారం నిర్వహించారు. ఉచితంగా ఒక నెల రోజులకు సరిపడా మందులు పంపిణీ చేశారు. మార్కండేయ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షుడు జొన్నాధుల బాబూ శివప్రసాద్, టెక్స్-7 అధినేత క్రాంతికుమార్, ఆశ్రమ నిర్వాహకులు జోగేంద్ర చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. సమాజానికి గోలి కమల చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు.

వృద్ధులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ గోలి రామ్మోహన్‌రావు

(c) eenadu

నల్లమడ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

కాకుమాను, న్యూస్‌టుడే

నల్లమడ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కాకుమాను మండలంలోని అప్పాపురం, రేటూరులలో దెబ్బతిన్న వరి పైర్లను, నల్లమడ వాగును ఆయన ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలసి శనివారం పరిశీలించారు అనంతరం పెమ్మసాని మీడియాతో మాట్లాడుతూ.. గుంటూరు ఛానల్‌కు సంబంధించి సీఎం చంద్రబాబు సహకారంతో ఈ ఏడాది బడ్జెట్‌లో నిధులు కేటాయించామన్నారు. భూ సేకరణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని చెప్పారు. నల్లమడ వాగు ఆధునికీకరణకు కూడా వచ్చే బడ్జెట్‌లో నిధులు మంజూరు చేసేందుకు సీఎంతో మాట్లాడతామని వెల్లడించారు. నల్లమడ వాగుకు సంబంధించి 450 ఎకరాల భూసేకరణ చేయాలని, ఇందులో 120 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. మిగతాది రైతుల నుంచి సేకరణ చేస్తామన్నారు. అప్పాపురం యూటీల వద్ద పూడిక తొలగింపునకు వెంటనే నిధులు మంజూరు చేసేందుకు చర్యలు

రేటూరు వద్ద బురదలో నడుచుకుంటూ వెళ్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, రామాంజనేయులు

తీసుకుంటామన్నారు. వాగును 50 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించేలా ఆధునికీకరణ చేయాల్సి ఉందన్నారు. పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ.. బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. జీడీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, జనసేన ప్రత్తిపాడు సమన్వయకర్త నాగేశ్వరరావు, తెదేపా నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ✤ నల్లమడ వాగును పరిశీలనకు వెళ్లే మార్గంలో ట్రాక్టర్ సైతం వెళ్లేందుకు వీలు లేకపోవడంతో పెమ్మసాని, బూర్ల, కలెక్టర్ ఇతర అధికారులు కాలినడకన బురదలోనే నడిచి వెళ్లారు.

రైతులకు న్యాయం చేస్తాం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం గుంటూరు కలెక్టరేట్‌లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియాతో కలిసి అధికారులతో సమీక్షించారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ..2,500 హెక్టార్లలో వరి మునిగిందన్నారు. పత్తి క్వింటాలుకు సీసీఐ కనీస మద్దతు ధర రూ. 8,100 ప్రకటించిందన్నారు. తుపాను వల్ల తేమ శాతం పెరిగే అవకాశం ఉన్నా..రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు. జిల్లా కలెక్టరు, అధికారులు చాలా అద్భుతంగా పనిచేశారన్నారు. వారికి అభినందనలు తెలిపారు.

3న జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో నవంబర్ మూడో తేదీ సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలు జరగనున్నాయి. అనంతరం జిల్లా జట్లను ఎంపిక చేస్తారు. పాల్గొనే అభ్యర్థులు 16 ఏళ్ల లోపు వారై.. బాలురు 60, బాలికలు 55 కేజీలు లోపు బరువు ఉండాలి. ఆధార్ కార్డు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలి. సోమవారం మధ్యాహ్నం 1 గంట నుంచి పోటీలు ప్రారంభమవుతాయని, మరింత సమాచారానికి 76808 50815, 88012 46431 నంబర్లలో సంప్రదించాలని ఆ సంఘం అధ్యక్షుడు కె.మహేష్, కార్యదర్శి అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

మంగళగిరిలో బంగారు గరుడ వాహనంపై నారసింహుడు

దుగ్గిరాలలో సామూహిక సత్య వ్రతంలో భక్తులు

ఆలయాల్లో 'కార్తిక' శోభ

మంగళగిరి, దుగ్గిరాల, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి పురస్కరించుకుని మంగళగిరి లక్ష్మీనృసింహస్వామికి శనివారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు, భక్తులకు తీర్థ గోష్ఠి నిర్వహించారు. విశేష అభిషేకాలు, శాంతి కల్యాణం జరిపించారు. స్వామివారు, చెంచులక్ష్మి, రాజ్యలక్ష్మి అమ్మవార్లను బంగారు గరుడ వాహనంపై ఊరేగించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు ఏకాదశి ప్రాధాన్యాన్ని వివరించారు. ✤ దుగ్గిరాల స్థానిక రైలుపేటలోని కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం జరిగింది. అధిక సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.

విద్యారంగంలో సేవలకు గుర్తింపు

గౌరవ డాక్టరేట్ చూపుతున్న వై.వి ఆంజనేయులు

తాడికొండ, న్యూస్‌టుడే: చలపతి విద్యాసంస్థల అధినేత యలమంచిలి వీరాంజనేయులు అమెరికాకు చెందిన బర్లింగ్టన్ విశ్వవిద్యాలయం నుండి శనివారం గౌరవ డాక్టరేట్ అందుకున్నారని ప్రిన్సిపల్ నాగశ్రీనివాసరావు తెలిపారు. మూడు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధే లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషికి గాను ఈ ఘనత లభించిందన్నారు. పేదలకు ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానం, యలమంచిలి ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ఆయన చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. ఈ గౌరవం తనతో పాటు విద్యాసంస్థల సిబ్బందికి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు దక్కుతుందని తెలిపారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

అమరజీవికి నివాళి

పెదనందిపాడులో నివాళులర్పిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని ప్రధాన వీధిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ ఏపీ అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ, మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణ శ్రేష్ఠి, పంచుమర్తి మురళీకృష్ణ, భోజనపల్లి తాండవ, చెరుకూరి సత్యనారాయణ, నేరళ్ల బాలాజీ, నేరళ్ల వాసు, గొల్లపూడి సురేష్ పాల్గొన్నారు. బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడు గుడిపాటి అర్జునరావు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెదనందిపాడు: పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ప్రిన్సిపల్ వీరరాఘవయ్య, సిబ్బంది, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమాప్రియ, సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

వేములూరిపాడు పాఠశాల విద్యార్థులకు ప్రథమ స్థానం

ప్రశంసాపత్రాలు, బహుమతి అందుకుంటున్న పాఠశాల బృందం

గుంటూరు సాంస్కృతికం, ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన సైన్స్ ఎక్స్‌పో విజన్ ఎక్స్ 2025-26 శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో వేములూరిపాడు జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిగా రూ. 4500 అందుకున్నారు. వీరు రూపొందించిన స్మార్ట్ యాక్సిడెంట్ డిటెక్షన్ సిస్టమ్ ప్రాజెక్టులో సాహిత్య, లోహిత, భవాని, ప్రసన్న ఉన్నారు. ద్వితీయ బహుమతిని హిందూ కాలేజీ హైస్కూల్‌కు చెందిన ఆనంద్, ఆరీఫ్, అనీల్‌కుమార్ అందుకున్నారు. వీరు రూపొందించిన స్మార్ట్ లివింగ్ అండ్ టెక్నాలజీ ప్రాజెక్టుకు రూ.2500 నగదు బహుమతి లభించింది. తృతీయ బహుమతిని గుంటూరు భాష్యం బ్లూమ్స్‌కి చెందిన భరద్వాజ్, స్టీవెన్ అందుకున్నారు. వీరు చేసిన ప్రాజెక్ట్ స్మార్ట్ హ్యాండ్ కమ్యూనికేటర్‌కు రూ. 1500 నగదు లభించింది. ఈ ఎక్స్‌పోలో సుమారు 42 పాఠశాలల నుంచి 250 ప్రాజెక్టులతో 750 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతి ప్రదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి, డైరెక్టర్ పీఎం.ప్రసాద్, ప్రిన్సిపల్ చిన్నం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, రిటైల్ ధర - 148, చికెన్ విత్‌స్కిన్ - 215, చికెన్ స్కిన్‌లెస్ - 244.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ వారి ప్రకటన

ఆర్.నెం. 2187/2014/M1 తేది: 1-11-2025

వేలం నోటీసు

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ ఆధీనములోని రేవు "ఇబ్రహీంపట్నం ఫెర్రీ నుండి గుంటూరు జిల్లా, రాయపూడి ఫెర్రీ వరకు కృష్ణా నదిపై లాంచి తిప్పుకొనుటకు 2025-2026 సం.మునకు (అనగా ది. 15-11-2025 నుండి ది. 14-11-2026 వరకు) రూ. 22,55,000/-లుగా నిర్ణయించబడిన అప్ సెట్ ధరకు లాంచి తిప్పుకొని, సుంకము వసూలు చేసుకొనుటకు గాను ది. 11-11-2025న సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, మచిలీపట్టణం నందు నిర్వహించబడును. వేలంలో పాల్గొనువారు ఉదయము గం.11.00లు నుండి మధ్యాహ్నం గం. 1.00లు లోపు సీల్డ్ టెండర్ వేయుటకు, మరియు బహిరంగ వేలము మధ్యాహ్నం గం.3.00లకు నిర్వహించబడును. జిల్లా ప్రజా పరిషత్ వారు నిర్దేశించిన షరతులకు లోబడి వేలం నిర్వహించుటకు గాను ముందుగా పాటదారులు (సీల్డ్ టెండర్‌దారులు మరియు బహిరంగ వేలములో పాల్గొనువారు) చెల్లించవలసిన ధరావతు రూ.5,64,000/- లు డిమాండ్ డ్రాఫ్ట్‌తో సంబంధిత ధ్రువపత్రములు ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం వారి పేరున తీసుకొని వేలంలో పాల్గొనవలెను. ఇతర వివరములకు/షరతులకు కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందలి M సెక్షన్ మరియు ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయపు పనివేళలందు సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం

మొంథాతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కంద పంటను పరిశీలిస్తున్న రామకృష్ణ, నాయకులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో నష్టపోయిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ప్రాతూరు, కుంచనపల్లి ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలను ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఒక్కో రైతుకు ఎకరాకు రూ.లక్ష నష్టం వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో మెట్ట ప్రాంత రైతులకు ఎకరాకు రూ.30 వేలు, ఉద్యాన పంటల సాగుచేసిన రైతులకు సిబ్బంది మొత్తం ప్రాతిపదికన చెల్లించాలని డిమాండ్ చేశారు. సత్యసాయి బాబా జయంతి వేడుకలకు ఆగమేఘాలపై ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. దానికి బదులు రైతుల కష్టాలు తెలుసుకునేందుకు మంత్రులను క్షేత్రస్థాయికి పంపించి ఉంటే బాగుండేదన్నారు. ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి, నాయకులు చిన్ని తిరుపతయ్య, రంగారెడ్డి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి మహాలక్ష్మిరావు మృతి



మహాలక్ష్మిరావు (పాత చిత్రం)

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా వినియోగదారుల ఫోరం తొలి అధ్యక్షుడు, అనంతపురం జిల్లా విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి కాంగ్రెగుల మహాలక్ష్మిరావు గుంటూరులో మృతి చెందారు. ఆయన రాజమహేంద్రవరంలో స్థిరపడ్డారు. గుంటూరు జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షునిగా మంచి గుర్తింపు పొందారు. వృద్ధాప్య సమస్యలతో అస్వస్థతకు గురైన ఆయన గుంటూరులో అదనపు జిల్లా జడ్జిగా విధులు నిర్వహిస్తున్న తన కుమార్తె నిలయం వద్దకు వచ్చారు. నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం వేకువజామున మృతి చెందారు. అదనపు జిల్లా జడ్జిలు వీవీఎల్ సత్యవతి, ఆర్.శరత్‌బాబు, షమ్మి తదితరులు నివాళులర్పించారు. అనంతరం రాజమహేంద్రవరానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. అక్కడి అదనపు జిల్లా జడ్జిలు ఎల్.వెంకటేశ్వరరావు, శ్రీనివాస రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

పాఠశాలలో అగ్నిప్రమాదం

వంట గదిలో గ్యాస్ లీకై మంటలు

దగ్ధమైన వంట సామగ్రి

తాడికొండ, న్యూస్‌టుడే: గ్యాస్ లీకేజీతో పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన తాడికొండ మండలం లచ్చన్నగుడిపూడి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హనుమంతరావు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో వంట సిబ్బంది మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్నారు. ఈ క్రమంలో గ్యాస్ పొయ్యి వద్ద ఉన్న రెగ్యులేటర్ పైపు లీకై మంటలు చెలరేగాయి. దీంతో అంతా భయాందోళనలకు గురై పరుగులు తీసి కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. వెంటనే ఉపాధ్యాయులు స్పందించి లోపల ఉన్న 32 మంది విద్యార్థులను బయటకు పంపారు. ఈ క్రమంలో మంటల తీవ్రతకు వంట చేసే అరుగు గచ్చు విరిగి పైపుపై పడడంతో మంటలు ఆగిపోయాయి. వెంటనే స్థానికులు వెళ్లి రెగ్యులేటర్‌ను నిలిపివేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సంఘటనా స్థలానికి డీఈవో రేణుక చేరుకుని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వంట గది, తరగతి గది వేర్వేరుగా ఉండడం, సిబ్బంది అప్రమత్తతతో అందరూ సురక్షితంగా బయటపడ్డారని చెప్పారు. వంట సామగ్రి పూర్తిగా కాలిపోయాయని చెప్పారు.

వంట చేసే సిబ్బంది నిర్లక్ష్యమే కారణం.. రెండు రోజుల కిందటే సిలిండర్ పైపును మార్చారు. ఈ క్రమంలో సరిగా బిగించకపోవడం వల్లే గ్యాస్ లీకై మంటలు చెలరేగాయని తేలింది. ఇది కేవలం వంట చేసే సిబ్బంది నిర్లక్ష్యం వల్లే జరిగిందని, తమ పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

బైక్‌లు ఢీ: ముగ్గురికి గాయాలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల గ్రామంలో అంజనా సూపర్ మార్కెట్ ఎదురుగా శనివారం రాత్రి 9.40 గంటల సమయంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులు దుగ్గిరాలకు చెందిన వారేనని చెబుతున్నారు. వేగంగా వాహనాలు నడపడం ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఒక వాహనం రైలుపేట నుంచి వస్తుండగా, మరో వాహనం ప్రధాన రహదారిపై వెళుతూ ఢీకొన్నాయి. బాధితులను దుగ్గిరాల 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

తాడేపల్లి, మంగళగిరి: తెనాలి డివిజన్ స్థాయి అండర్-14 విభాగంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆటల పోటీలను డిప్యూటీ డీఈవో శాంతకుమారి శనివారం ప్రారంభించారు. మంగళగిరిలోని డాన్‌బాస్కో ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడల్లో రాణిస్తే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఎంఈవోలు బాబు, నాగేశ్వరరావు, డాన్‌బాస్కో పాఠశాల కరస్పాండెంట్ పాదర్ జోజ్, తెనాలి డివిజన్ కోఆర్డినేటర్ రమేష్‌బాబు, మంగళగిరి మండల కోఆర్డినేటర్ దాసరి భాస్కర్‌రావు, రవి, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

'మావోయిస్టులతో చర్చలు జరపాలి'

తాడేపల్లి, న్యూస్‌టుడే: మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ సూచించారు. తాడేపల్లి మండలం ప్రాతూరులో శనివారం తుపాన్ పంట నష్టాన్ని పరిశీలించిన అనంతరం ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు నాయకులు ఒకటికి రెండుసార్లు చర్చలకు సిద్ధమని ప్రకటన చేసిన నేపథ్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఏ ప్రభుత్వమైనా చర్చలు జరపాలి తప్ప.. మేం సిద్ధంగా లేమనడం నియంతృత్వ పద్ధతి అవుతుందన్నారు. మావోయిస్టులు కూడా జన జీవన స్రవంతిలో కలవడానికి ముందుకు రావాలని, అణగారిన వర్గాల కోసం పాటు పడుతున్న మావోయిస్టుల పట్ల తమ సానుభూతి ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ...) యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, శ్రీ టవర్స్, # 30-22-79, 1వ అంతస్తు, కొల్లిపర శ్రీరాములు స్ట్రీట్, ఎస్‌బిఐ బ్యాంక్ ప్రక్కన, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-1, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సన్ రోడ్, ఏరోలి, నవీ ముంబై - 400708. నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ ...

[illegible]

AXIS BANK LIMITED

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, E-Mail : iob1178@iob.in.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేది:31-10-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.3,92,52,486.68 పై (అక్షరాల మూడు కోట్ల తొంభై రెండు లక్షల యాభై రెండు వేల నాలుగు వందల ఎనభై ఆరు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.20-11-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత/తనఖాదారు పేరు & చిరునామా : మెస్సర్స్ ఓమ్ పౌల్ట్రీ ఫారమ్స్, భాగస్వామ్య సంస్థ, జి.టి. రోడ్డు, చినకోండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్ : శ్రీ పరుచూరి మాధవరావు (మేనేజింగ్ పార్టనర్ / తనఖాదారు/ హామీదారు), జి.టి. రోడ్డు, చినకోండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. శ్రీమతి పరుచూరి నాగరాజ కుమారి, భర్త : శ్రీ పరుచూరి మాధవరావు (పార్టనర్/తనఖాదారు/హామీదారు), జి.టి. రోడ్డు, చినకోండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ, తండ్రి : శ్రీ పరుచూరి మాధవరావు (పార్టనర్/తనఖాదారు/హామీదారు), ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, సాయి వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్, విజయపురి కాలనీ, 5వ లేన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. శ్రీమతి పరుచూరి వెంకట శ్రీలక్ష్మి, భర్త : శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ (పార్టనర్/హామీదారు), ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, సాయి వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్, విజయపురి కాలనీ, 5వ లేన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. హామీదారు/తనఖాదారు ...

[illegible]

తేది : 01-11-2025, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

(c) eenadu

దెబ్బతిన్న పంటల రక్షణపై కేవీకే శాస్త్రవేత్తతో ఫోన్‌ఇన్ రేపు

డి.సుధారాణి

మొంథా తుపాను పంటల్ని నిలువునా ముంచేసింది. దీనికి ముందు వర్షాలు చాలా వరకు దెబ్బతీశాయి. వరుస అలజడుల నేపథ్యంలో ఉన్న పంటనైనా కాపాడుకోవాలని రైతు తాపత్రయ పడుతున్నాడు. ఈనేపథ్యంలో వరి, మినుము, చెరకు, తదితర పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతుల సందేహాలను నివృత్తి చేయడానికి 'ఈనాడు.. మీతోడు' ఆధ్వర్యంలో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సమన్వయకర్త డి.సుధారాణితో ఫోన్‌ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రైతుల సమస్యలు, సందేహాలకు ఆమె సమాధానాలు ఇస్తారు. అన్నదాతలు చేయాల్సిందల్లా కింది సెల్ నెంబరుకు సూచించిన సమయంలో ఫోన్ చేయడమే. - **ఘంటసాల, న్యూస్‌టుడే**

సెల్ నెంబరు 8008 201253 | **తేదీ: 03-11-2025 సోమవారం ఉదయం: 11 నుంచి 12 గంటల వరకు**

యానాదుల అభ్యున్నతికి మంత్రి కొల్లు చొరవ

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే : పెదపట్నంలోని యానాదుల దుర్భర స్థితిని చూసి మంత్రి కొల్లు రవీంద్ర చలించారు. పీ-4 పథకంలో భాగంగా పది యానాదుల కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు శనివారం ప్రకటించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినా వారి కనీస అవసరాల కోసం అగచాట్లు పడటం మనోవేదనకు గురి చేసిందన్నారు. తక్షణమే వారికి ఆధార్, రేషన్ కార్డులు ఇప్పించాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.5 లక్షల చొప్పున నిధులు అందిస్తుండగా, అవసరం మేరకు ఎస్టీ కార్పొరేషన్ నుంచి కూడా నిధులు ఇప్పించాలన్నారు. కొల్లు ఫౌండేషన్ ద్వారా పిల్లల చదువులు, కుటుంబంలోని వారికి ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, తెదేపా మండల అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, లంకే నారాయణ ప్రసాద్, మీనవల్లి నాగేశ్వరరావు, గోపు సత్యనారాయణ, గడిదేశి రవి తదితరులు పాల్గొన్నారు.

దత్తత తీసుకున్న కుటుంబాలతో మంత్రి కొల్లు రవీంద్ర

తక్షణ ప్రవేశాలకు దరఖాస్తులు

కృష్ణా విశ్వవిద్యాలయం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : కృష్ణా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆంగ్ల విభాగంలో తక్షణ ప్రవేశాలకు ఉపకులపతి కె.రాంజీ అనుమతి ఇచ్చారని ఆ శాఖ విభాగాధిపతి దిలీప్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలోనే నోటిఫికేషన్ విడుదల అవుతుందని చెప్పారు. ఎంఏ ఇంగ్లీష్‌కు ఏడాదికి ఫీజు రూ.11 వేలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు ఫోన్ నం:94947 47401లో సంప్రదించాలని కోరారు.

సముద్ర స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

మచిలీపట్నం కలెక్టరేట్: కార్తిక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జేసీ నవీన్ తదితరులతో సమీక్షించారు. చిలకలపూడి పాండు రంగస్వామి ఉత్సవాలు కొనసాగుతున్నాయని చెప్పారు. కార్తిక పౌర్ణమి నేపథ్యంలో సుమారు లక్షన్నర మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు సముద్ర తీరానికి వస్తారని తెలిపారు. వీరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మంగినపూడికి బస్సులు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. సాధ్యమైన వరకు ప్లాస్టిక్ వినియోగించకుండా చూడాలని కోరారు. ఎస్పీ మాట్లాడుతూ గతం కన్నా మెరుగైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల్లో ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్వో చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

RAILWAY RECRUITMENT BOARD
Notifications Released
NTPC: UNDER GRADUATES 3058 VACANCIES L D: 27-11-25 | GRADUATES 5810 VACANCIES L D: 20-11-25
JE 2569 VACANCIES L D: 30-11-25
మా ప్రత్యేకతలు :
2000 పేజీల మెటీరియల్ (తెలుగు / ఇంగ్లీషులలో)
తెలుగు మీడియంలో క్లాసుల నిర్వహణ
అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన
ప్రతిరోజూ 3 గంటల చొప్పున కోచింగ్
లైబ్రరీ సదుపాయం, ఆన్‌లైన్ మోడల్ టెస్టుల నిర్వహణ
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం 10-11-2025 (1.30 pm - 4.30 pm)
Sreedhar's® CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

మేలుకుందాం... మార్చుకుందాం!

ఈనాడు, అమరావతి

దుర్గగుడి ఘాట్‌రోడ్డుకు.. ప్రత్యామ్నాయం ఏదీ?

1.1.2008: దుర్గగుడిలో భవానీ దీక్షల విరమణ వేడుకల వేళ.. భక్తులు ఆలయానికి పోటెత్తారు. క్యూలైన్లు కిక్కిరవడంతో.. ఘాట్‌రోడ్డు మీదుగా వారిని పైకి వదిలేశారు. భారీగా ఘాట్‌రోడ్డు మీదకు రావడంతో.. పరిస్థితి చేయి దాటింది. భక్తులు ఎటూ వెళ్లే వీలులేక.. తొక్కిసలాట జరిగి ఎనిమిది మంది చనిపోగా.. చాలామంది గాయపడ్డారు.

ఈ ఘటనకు సరిగ్గా 17 ఏళ్లు. కానీ.. ఇప్పటికీ ఏ ఉత్సవాలు జరిగినా.. ఆ ఘాట్‌రోడ్డే దిక్కు. వాహనాలు వెళ్లడానికి, దిగడానికి ఒకటే మార్గం. ఘాట్‌రోడ్డు మీద నుంచే ఓ మూలగా క్యూలైన్లను వేయాల్సిన పరిస్థితి. క్యూలైన్లు కిక్కిరిసిపోతే.. ఘాట్‌రోడ్డు మీద నుంచి నడిచి వందల మంది కొండపైకి వచ్చేస్తుంటారు. సెప్టెంబరులో దసరా వేడుకల్లోనూ.. ఇంతే. ఘాట్‌రోడ్డుకు ప్రత్యామ్నాయంగా అనేక మార్గాలను అన్వేషించినా.. అవేవీ కార్యరూపం దాల్చలేదు.

ఈవోలు మారినప్పుడల్లా.. : ఈవోలు మారినప్పుడల్లా.. ప్రత్యామ్నాయ.. నమూనాలు మారిపోతున్నాయే తప్ప శాశ్వత పరిష్కారం దొరకలేదు. తాజాగా.. కాశీబుగ్గలో వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాటలో తొమ్మిది మంది చనిపోయిన నేపథ్యంలో.. మనమూ అత్యంత అప్రమత్తంగా ఉండాలి. సాధారణ రోజుల్లోనే వేలాదిగా.. ఏటా రెండు కోట్ల మంది వస్తుండడంతో.. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దుర్గగుడికి వచ్చివెళ్లేందుకు సరైన పరిష్కారం కనుగొనాలి.

రెండో ఘాట్‌రోడ్డు ప్రతిపాదన.. : ప్రస్తుత ఘాట్‌రోడ్డుకు ఓంకారం మలుపు వద్ద కలిసేలా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఇంద్రకీలాద్రిపై చేపట్టాలనే ప్రతిపాదన ఉంది. కె.ఎల్.రావు హెడ్‌వాటర్ వర్క్స్ ప్రాంతం నుంచి కొండపైకి మరో ప్రత్యామ్నాయ మార్గం వేయాలని ప్రణాళికలు వేశారు. ఈ ప్రాంతానికి పక్కనే.. గత ఈవో రామారావు హయాంలో ప్రస్తుత ఘాట్‌రోడ్డుకు సపోర్టింగ్ వాల్ నిర్మించారు. ప్రత్యామ్నాయ ఘాట్‌రోడ్డు ప్రతిపాదనను మాత్రం పక్కన పెట్టేశారు.

నమూనాలతో సరి: కొండపైకి కింద నుంచి నేరుగా పిల్లర్ల ద్వారా కనకదుర్గానగర్ మీదుగా ఓ ర్యాంప్‌ను నిర్మించే ప్రతిపాదనలు, నమూనాలు రూపొందించినా కార్యరూపం దాల్చలేదు. ఏడంతస్తుల మహామండపం మెట్ల మార్గం నుంచి భక్తులను భారీగా పంపడానికి వీల్లేదని అధికారులు హెచ్చరించారు. దీంతో మహామండపం పైభాగం వరకూ చేరేలా ర్యాంప్ వేయాలని నమూనాలు వేసి.. రూ.లక్షలు కరిగించారు. ☛ దసరా వేళ.. గతంలో పవర్ లిఫ్టులను కూడా కనకదుర్గానగర్ మీదుగా ఏర్పాటు చేసి.. భక్తులను కొండపైకి తీసుకెళ్లాలని ఏర్పాట్లు చేసినా.. మూణ్నాళ్ల ముచ్చటే అయ్యాయి.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) | SSC (Staff Selection Commission)
and All other Competitive Exams
Batches on } 6-11-2025 (10 am - 1 pm)
Sreedhar's® CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

నిలకడగా కృష్ణా నది వరద

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కృష్ణా నదిలో వరద ప్రవాహం శనివారం నిలకడగా ఉంది. నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి ఉదయం ఆరు గంటలకు 2,05,950 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేశారు. తర్వాత ప్రవాహం తగ్గింది. ఉదయం తొమ్మిది గంటలకు బ్యారేజీ వద్ద 40 గేట్లను నాలుగు అడుగులు, 29 గేట్లను మూడు అడుగుల మేర ఎత్తారు. సముద్రంలోకి 1,67,174 క్యూసెక్కులు విడుదల చేశారు. సాయంత్రం ఆరు గంటల వరకు ఇదే పరిస్థితి ఉంది.

భవానీ మండల దీక్షలు ప్రారంభం

ఇంద్రకీలాద్రి: భవానీ మండల దీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. దుర్గమ్మ ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు చేసి.. పల్లకీలో ఊరేగింపుగా మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తుకు తీసుకొచ్చారు. ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణతో గణపతి పూజ చేయించి.. లాంఛనంగా దీక్షలు ప్రారంభించారు. అప్పటికే దీక్షా వస్త్రాలు ధరించిన భక్తులు మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తుకు చేరుకున్నారు. అర్చకులు వారికి మాలధారణ చేశారు. భవానీల శరణు ఘోషతో మహామండపం మార్మోగింది. ఈనెల 5 వరకు మండల దీక్షల స్వీకరణకు వీలుందని స్థానాచార్య తెలిపారు. అర్ధ మండల దీక్షల స్వీకరణ ఈనెల 21 నుంచి 25 వరకు చేపట్టవచ్చన్నారు.

దుర్గగుడి సౌర విద్యుత్తు ప్లాంట్‌లో మార్పులు

రెండు 500 కిలోవాట్లు చొప్పున విభజిస్తూ దరఖాస్తు

ఈనాడు కథనానికి స్పందన

సూర్యారావుపేట : ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానానికి సౌర విద్యుత్తు ఏర్పాటులో దుర్గగుడి అధికారులు మార్పులు చేస్తూ దరఖాస్తు చేసుకున్నారని విద్యుత్తు శాఖ ఎస్ఈ ఎ.హనుమయ్య తెలిపారు. సౌర విద్యుత్తు మిగులు ఉన్నా.. దుర్గగుడికి విద్యుత్తు బిల్లులు భారం వస్తోందంటూ 'ఈనాడు'లో 'సౌరబారికి.. నిబంధనల గ్రహణం' శీర్షిక ప్రచురితమైన కథనంపై ఎస్ఈ స్పందించారు. దుర్గగుడికి సంబంధించి 2022, సెప్టెంబరు 5న 1000 కిలోవాట్ల (1 మెగావాట్) సామర్థ్యం ఉన్న సౌర విద్యుత్తు ప్లాంట్‌ను పాతపాడులో ఏర్పాటు చేశారని తెలిపారు. కాని ఏపీ ఈఆర్సీ నిబంధనల ప్రకారం సౌర విద్యుత్తు ప్లాంట్ 500 కిలోవాట్లకు మించరాదన్నారు. అంతే కాకుండా ఏపీసీపీడీసీఎల్‌తో దుర్గగుడి అధికారులు ఎలాంటి సౌర ఒప్పందం కుదుర్చుకోలేదని వివరించారు. ఈ విషయాన్ని దుర్గగుడి అధికారులకు లేఖ ద్వారా తెలియజేశామని.. వారు ప్లాంట్ సామర్థ్యాన్ని రెండు 500 కిలోవాట్లుగా విభజిస్తూ దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆ దరఖాస్తును వెంటనే అనుమతించామని.. వారు నెట్ మీటరింగ్ ఏర్పాటు చేసుకుంటే ఉత్పత్తి అయ్యే సౌర విద్యుత్తు దుర్గగుడి లెక్కలోకి వస్తుందని ఎస్ఈ వివరించారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓపెన్‌హౌస్

పోలీసు ఆయుధాలు పరిశీలిస్తున్న విద్యార్థులు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ప్రారంభించారు. పలు విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాల పనితీరును స్వయంగా వివరించడంతో పాటు ప్రదర్శించి చూపించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పరంగా చేపట్టే కార్యక్రమాలను అందరికి తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. ప్రదర్శనలో ఉంచిన ఏకే- 47, మెషీన్‌గన్, రివాల్వర్, గ్రెనేడ్, టియర్ గ్యాస్ గన్, వైర్‌లెస్ సెట్ తదితరాల పనితీరును వివరించారు. బాంబులు నిర్వీర్యం చేసే విధానం, క్లూస్ బృందం ఆధారాలు సేకరించే పద్ధతులు, వజ్ర వాహనం ద్వారా జరిగే ప్రభావం గురించి తెలిపారు. అనంతరం పోలీస్ జాగిలాల ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. ఏఎస్పీలు వీవీ.నాయుడు, సత్యనారాయణ, డీఎస్పీ రాజా తదితరులు పాల్గొన్నారు.

తుపాను గాయం.. ప్రభుత్వ సాయం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం : మొంథా తుపాను ప్రభావం జిల్లాను అల్లకల్లోలం చేసింది. చేతికి వచ్చిన పంట పొలాలతో పాటు.. 528 గృహాలు దెబ్బతిన్నాయి. తుపాను కారణంగా జిల్లాలో జీవనం కోల్పోయిన చేనేత, మత్స్యకారులతో పాటు.. 37,130 కుటుంబాలకు ప్రభుత్వం నిత్యావసర సరకుల కిట్లను పంపిణీ చేస్తోంది. ఇప్పటికే 19,257 కుటుంబాలకు అందించారు. ఇంకా 17,873 కుటుంబాలకు అందించాల్సి ఉంది. ఒక్కో కిట్ 25 కేజీల బియ్యం, (50కేజీలు చేనేత, మత్స్యకారులకు) పప్పు, బంగాళ దుంపలు, చక్కెర, ఉల్లిపాయలు కేజీ చొప్పున, నూనె ఒక లీటర్ ఉంటుంది. జిల్లాలోని ముంపు, లోతట్టు ప్రాంతాల నుంచి పునరావాస కేంద్రాలకు వచ్చిన 8546 కుటుంబాలు (23,744 మంది)కు ఒక్కో కుటుంబానికి రూ.3వేల చొప్పున సాయం అందిస్తోంది. ఇప్పటికే 4,900 మంది ఖాతాల్లో డబ్బులు పడ్డాయని కలెక్టరేట్ అధికారులు వివరించారు. మిగిలిన వారి బ్యాంకు ఖాతాల నంబర్లు సరిగా లేకపోవడంతో తహసీల్దార్లు ప్రత్యేకంగా వివరాలు సేకరిస్తున్నారని రెండు మూడు రోజుల్లో అందరి ఖాతాల్లో నగదు చేస్తామని చెప్పారు. జిల్లాలో సుమారు 47,773 హెక్టార్లలో పంటలకు నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. పూర్తి స్థాయిలో నష్టాల వివరాలను సేకరిస్తున్నారు.

ఎవరీ బంగారు?!

వైకాపా హయాంలో డీజీపీ కార్యాలయం వద్ద కలిశానన్న ఫిర్యాది..

> వైకాపా హయాంలో పోలీసు శాఖలో తిష్ఠ వేసి అనేక వ్యవహారాలు చక్కబెట్టుకున్న నిడిగుంట అరుణ అరాచకాలు విజయవాడలోనూ సాగాయి. ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యవహారంలో సూర్యారావుపేట స్టేషన్‌లో రమేష్‌బాబు అనే వృద్ధుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. దీనిపై శుక్రవారం పీటీ వారెంట్‌పై నిందితురాలు అరుణను విజయవాడలోని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో తిరిగి నెల్లూరు కారాగారానికి తరలించారు.

> ఈమె చేతిలో మోసపోయిన పలువురు బాధితులు ఉన్నారని భావిస్తున్నారు. ప్రస్తుతానికి ఒక్కరే ఫిర్యాదు చేశారు. 2021లో తాను డీజీపీ కార్యాలయం బయట బంగారు అలియాస్ రజనీకాంత్‌ను కలిసి.. తెలిసిన వారికి ఉద్యోగాలు కావాలని అడిగినట్లు ఫిర్యాదుదారుడు చెబుతున్నారు. బంగారు అనే వ్యక్తి పోలీసు శాఖలో ఉద్యోగా? లేక అప్పట్లో డీజీపీ కార్యాలయంలో అరుణ ఏర్పాటు చేసుకున్న వ్యక్తా? అనేది బయటకు రాలేదు. ఈ కేసుపై పోలీసులు గోప్యత పాటిస్తున్నారు. అరుణను కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు రాబట్టే యోచనలో ఉన్నారు.

పోలీసు శాఖలో ఉద్యోగా? లేక అరుణ నియమించుకున్న ఏజెంటా?

ఈనాడు - అమరావతి

ప్రస్తుతం అరుణ.. నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంది. అయినా ఆమె వ్యవహార శైలి ఏమాత్రం మారలేదు. విజయవాడలో కోర్టుకు తెచ్చిన సందర్భంలోనూ ఫిర్యాదుదారుడి పట్ల దురుసుగా ప్రవర్తించింది. నేను బయటకు వచ్చాక నీ అంతు చూస్తా.. నిన్ను నాశనం చేస్తా అని విరుచుకుపడింది. తాను జైలులో ఉన్నా.. ఓ ఎస్సై ద్వారా తనకు అన్నీ తెలుస్తుంటాయని హెచ్చరించింది. గూడూరుకు చెందిన బుల్లెట్ బాబు అలియాస్ ఉదయభాస్కర్‌పై అక్కడ పలు కేసులున్నాయి. ఇతనితో కలసి ఈ కేసులో అరుణ డబ్బులు వసూలు చేసింది.

అరుణ

భయపడి నాలుగున్నరేళ్ల తర్వాత ఫిర్యాదు

ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలకు అరుణ, ఆమె అనుచరుడు బుల్లెట్‌బాబు.. విజయవాడలో విడతల వారీగా రూ.24.50 లక్షలు తీసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పించమని తనను ఆశ్రయించిన వీరులపాడు వారి నుంచి డబ్బు తీసుకుని అరుణ ముఠాకు రమేష్‌బాబు ఇచ్చినట్లు తెలిసింది. వైకాపా హయాంలో నెల్లూరు జిల్లాలో ఆమె హవా నడుస్తుండడంతో రమేష్‌బాబు.. ఆమెకు వ్యతిరేకంగా ఫిర్యాదు ఇచ్చేందుకూ సాహసించలేదు. ఇందుకు వీరి బెదిరింపులే కారణం. రెండేళ్ల కిందట డబ్బులు వెనక్కి ఇవ్వమని అడగడంతో. నెల్లూరు పిలిపించి.. వృద్ధుడిని తీవ్రంగా బెదిరించి పంపారు. ఇటీవల అరుణ అరెస్టు తర్వాత.. నెల్లూరు పోలీసులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఫిర్యాదుదారుడు రమేష్‌బాబు కలిశారు. వారి సూచన మేరకు విజయవాడలో ఫిర్యాదు చేశారు.

వీఓఐపీ ద్వారా కాల్స్.... తాము ఏ నెంబరు నుంచి ఫోన్ చేస్తున్నామో తెలియకుండా ఉండేందుకు అరుణ అనుచరులు ప్రాక్సీ సర్వర్, వీఓఐపీ (వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రొటోకాల్) ద్వారా మాట్లాడేవారు. ఎక్కడా మొబైళ్లను వాడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. డబ్బులు తీసుకునేందుకు ఈ గ్యాంగ్ విజయవాడ వచ్చినప్పుడు రమేష్‌బాబు ఫోన్ తీసుకుని అందులో వివరాలను క్షుణ్నంగా పరిశీలించేవారు. ఫోన్ రికార్డింగ్ చేస్తున్నారా? ఏవైనా కీలక ఆధారాలు ఉన్నాయా? అని పరిశీలించాకే ఇచ్చేవారు. తీసుకున్న డబ్బులు కానీ, ఉద్యోగాలు కానీ ఇవ్వకపోవడంతో... రూ.24.50 లక్షలు రమేష్‌బాబు వీరులపాడు వారికి అందజేశారు.

రేషన్ దందాకు.. రంగు పడుద్ది

అక్రమ రవాణా అరికట్టే కిట్ల సరఫరా

ఈనాడు, అమరావతి

అధికారులు పట్టుకున్నా అవి రేషన్ బియ్యమే అని నిరూపించేందుకు పుణ్యకాలం గడిచిపోతోంది. ఈ ఆలస్యానికి కళ్లెం వేసేందుకు కూటమి సర్కారు వినూత్న ప్రయత్నం చేసింది. పట్టుబడిన వెంటనే ర్యాపిడ్ పరీక్ష ద్వారా అవి రేషన్ బియ్యమా లేక సాధారణ బియ్యమా అని తేల్చి చెప్పేందుకు రంగం సిద్ధం చేసింది. సంబంధిత కిట్లు క్షేత్ర స్థాయికి చేరాయి.

జిల్లాలకు చేరిన 61 కిట్లు.. కృష్ణాకు 43, ఎన్టీఆర్‌కు 18 చొప్పున మొత్తం 61 కిట్లు ఆయా జిల్లాల డీఎం కార్యాలయాలకు సరఫరా చేశారు. అక్కడ నుంచి ఇప్పటికే 90 శాతం కిట్లు ఎన్ఫోర్స్‌మెంట్ డీటీలు, విజిలెన్స్, పౌరసరఫరాల అధికారులకు అందజేశారు. త్వరలో వీటితో పరీక్షలు మొదలవుతాయి.

పట్టుకున్న చోటే తేలుస్తారు.. చౌక బియ్యం పట్టుకున్న తర్వాత పట్టుబడిన వారు అవి రేషన్ బియ్యం అని ఒప్పుకోరు. అప్పుడు ఆ బియ్యం నమూనాలు జిల్లాలోని డీఎం కార్యాలయంలోని ల్యాబ్‌కు పంపిస్తారు. అక్కడ నిపుణులు పరీక్షించి నివేదిక ఇచ్చే నాటికి ఆలస్యం అవుతుంది. కొన్నిసార్లు నివేదికలు తారుమారు చేసే ప్రమాదం లేకపోలేదు. ఈ జాప్యాన్ని నివారించేందుకు హైడ్రోక్లోరిక్ యాసిడ్, థియోసైనెట్ ద్రావకాలతో ప్రత్యేక కిట్లు అందుబాటులోకి తెచ్చారు.

పరీక్షించేది ఇలా.. పేదలకు పోషకాలు అందించేందుకు ప్రతి వంద బియ్యపు గింజలకు ఐరన్, బీ12, ఫోలిక్ యాసిడ్ పోషకాలున్న ఓ బియ్యపు గింజను (ఫోర్టిఫైడ్ కెనల్) కలుపుతారు. సాధారణ బియ్యంలో ఈ ప్రత్యేకత ఉండదు. బియ్యం పట్టుకున్నాక అందులో 50 గ్రాముల బియ్యం ప్లాస్టిక్, పేపర్ ప్లేట్‌లోకి తీసుకుంటారు. బియ్యం మొత్తం తడిసేలా హైడ్రోక్లోరిక్ యాసిడ్‌ను స్ప్రే చేస్తారు. 10శాతం థియోసైనెట్ ద్రావణాన్ని పోయాలి. ప్రత్యేక పోషకాలున్న బియ్యపు గింజలు ముదురు ఎరుపు రంగులోకి మారతాయి. సాధారణ బియ్యం అయితే యథాస్థితిలో ఉంటాయి.

WANTED STAFF FOR
GENERATOR Service Engineers & Technicians
Exp in Ele. and Mech. generator maintenance and repair. And
Marketing Sales Executive. Exp and Freshers can also apply
SRIVATSASA ENERGY SOLUTION PVT LTD, VJA
Ph: 73373 59983
srivatsasaes@gmail.com

స్థలం అమ్మకం
విజయవాడ పరిధిలో
Opp. పెన్నమనేని మెడికల్ రీసర్చ్ సెంటర్
SLV ANJANI HEIGHTS ROAD
213.2 చ॥గజాలు
గండిగుంట గ్రామము, ఉయ్యూరు 266.5 చ॥గజాలు
2 ఎకరముల భూమి ఇబ్రహీంపట్నం, తుమ్మలపాలెం, APHML కాలనీ ప్రక్కన (100 మీటర్స్ From విజయవాడ, హైదరాబాద్ హైవే, నో బ్రోకర్స్)
ఫోన్: 7702301326

వైద్యవిద్యకు నాంది.. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం

మాజీ ఉద్యోగులతో వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం: మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు ఆధునిక వైద్యం అందుబాటులోకి తీసుకురావడం శుభ పరిణామమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి అన్నారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం 39వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వైద్య విద్యాసంస్థలను ఒకే గూటికి చేర్చి.. మొదటి ఆరోగ్య విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిరస్మరణీయుడని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో వైద్య కళాశాల రావడంతో సేవలు సామాన్యులకు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సును యువత అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని సూచించారు. డైరెక్టర్ ఫర్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) జి.రఘునందన్ మాట్లాడుతూ వైద్య విద్యలో యూజీ, పీజీ సీట్లు పెరగడం సంతోషమని, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయానికి వెన్నుదన్నుగా ఉంటామని చెప్పారు. ☛ విశ్వ విద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్వ విద్యాలయ పరిధిలోని పరిశోధనలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది 40 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. విశ్వ విద్యాలయంలో పనిచేసిన మాజీ ఉద్యోగులకు శీతలీకరణ గదిని ప్రారంభించారు. రిజిస్ట్రార్ రాధికారెడ్డి, మానసిక వైద్య నిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి, చక్రధరరావు మాట్లాడారు.

SAI PROPERTIES & PROJECTS Ltd.
WANTED
Asst. Customer Relationship Manager
Female Candidate with Good English communication, 5+ years of experience in CRM / Client Servicing roles, preferable in Real Estate industry background.
DTP OPERATOR
Male, any Graduate, 2-5+ years of experience. Proficiency in CorelDRAW, Photoshop, Telugu Typing is mandatory.
MADHAVI, HR Manager ✆ 85228 74446

దివిసీమలో వరద తగ్గుముఖం

పులిగడ్డలో ఆక్విడక్టును తాకుతూ ప్రవహిస్తున్న వరద నీరు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: దివిసీమలో శుక్రవారం ఉద్ధృతంగా ఉన్న కృష్ణమ్మ వరద నీటి ప్రవాహం శనివారం తగ్గుముఖం పట్టింది. పులిగడ్డలోని ఆక్విడెక్టు వద్ద సాయంత్రం 1.80 లక్షల క్యూసెక్కుల వరద నీటి ప్రవాహం ఉందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. పులిగడ్డ ఆక్విడక్టు నుంచి వరద నీరు సాగరుడి వైపు బిరబిరా తరలిపోతోంది. విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి 1.67 లక్షల క్యూసెక్కుల వరద నీటిని జలవనరుల శాఖ సముద్రంలోకి విడుదల చేసినట్లు డీఈఈ గణపతి పేర్కొన్నారు. మరో మూడు రోజులు కృష్ణా నదిలో వరద నీటి ప్రవాహం ఉంటుందని ఆయన తెలిపారు.

☛ మండలంలో నదీ గర్భగ్రామమైన పాత ఎడ్లంకను కృష్ణమ్మ వరదనీటితో చుట్టుముట్టింది. అయినా ప్రజలు మర పడవలో ప్రయాణాలు సాగిస్తున్నారు.

దారిలో గణగణ.. గుండెలో దడదడ

ప్రసాదంపాడు వద్ద రహదారి అంతా గుంతలమయం

రామవరప్పాడు సమీపంలో రహదారి మధ్యలో గుంతలు

గుంతలతో ఉన్న ఈ రోడ్డును ఇదేదో... మారుమూల గ్రామాల్లో కచ్చారోడ్డు అనుకుంటే పొరపాటే.. కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి ఇది. విజయవాడ సమీపంలోని రామవరప్పాడు నుంచి గన్నవరం వరకు ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి అంతా గుంతలమయంగా మారింది. నిత్యం సాధారణ ప్రజల రాకపోకలతో పాటు, సీఎం, ప్రజాప్రతినిధులు, అధికారగణం అంతా గన్నవరం విమానాశ్రయానికి ఇటు నుంచే ప్రయాణం సాగించాలి. గుంతలతో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. చోదకుల గుండెలు అదురుతున్నాయి. శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. **- ఈనాడు, అమరావతి**

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

VEHICLES FOR SALE
Kusalava Hyundai Promise

* 2018 Model Santro AT Just for Rs.3.25 Lakhs
• Air Bags
• ABS
• Automatic
Finance Available with low EMI
1 Lakh per
5 Years - Rs.2,327/-
3 Years - Rs.3,418/-
* Conditions apply.
Available More Models
Creta, i 20, Verna, Exter, Nios, G.i10, Swift Dzire, Nexon, Brezza, Polo, Honda City, Baleno etc.
Kusalava Hyundai
Ph: +91 99664 20510

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 98102 99062

రాజమండ్రిలో ప్రముఖ సంస్థకు కాంట్రాక్టుకు తిరిగిన 2022 Sept మోడల్, కండీషన్‌లో గల Bolero- Neo (నియో), N4 వెహికల్స్ 20 మొత్తంగా/ విడివిడిగా అమ్మబడును. సం.ప్ర: 9676144027

BUSINESS SERVICES

BUSINESS OFFER

అమరావతి CRDA పరిధిలో రానున్న జింఖానా క్లబ్ కొరకు పార్టనర్స్ & ఇన్వెస్టర్స్ కావలెను. ✆ 62817 64753.

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

లైఫ్‌టైమ్ స్థిరమైన ఆదాయం కావాలా ? ఎలాంటి పెట్టుబడి లేకుండా జీవితకాల అవకాశం. కొద్దిమందికే అవసరం ఉన్నవారు సంప్ర: ✆ 90909 00069

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 63095 72064, 73862 75652.

విజయవాడలోని ప్రముఖ హోల్‌సేల్ మెడికల్ (రన్నింగ్‌లోవున్న) డిస్ట్రిబ్యూటర్‌కు స్లీపింగ్ పార్టనర్ కావలెను. ఆసక్తిగలవారు సంప్ర : 94407 41128.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting Any Time Any Where ✆ 97043 64389.

SOLAR PRODUCTS

రూ.16000/-తో సోలార్ విద్యుత్ 30సం.లు ఫ్రీ కరెంటు. రూ. 78,000/- క్యాష్ బ్యాంక్ సబ్సిడి AP టాప్ సోలార్ కంపెనీ. మహాశి నాగరాజు ✆ 81431 25777

BUILDING CONSTRUCTION

Raghava Associates We Do VMC/ APCRDA/ LRS/BPS Approvals, Elevations & Structural Designs, Building Contracts. ✆ 98851 12999.

ARCHITECT & ENGINEERS

ఈశ్వర్ అసోసియేట్స్: BPS ప్లాన్స్ Govt. లైసెన్స్‌డ్ M.Tech ఇంజినీర్‌చే VMC & CRDAలో అప్లై చేయబడును. ✆ 89777 71989.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 yrs Exp. ★ 5 yrs. Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504.

SASI WATER PROOFING
1) బాత్‌రూమ్స్ లీకేజ (టైల్స్ పగలకొట్టకుండా)
2) స్లాబ్ లీకేజ (ఫ్లోరింగ్ పగలకొట్టకుండా కోటింగ్స్)
3) వాటర్ ట్యాంక్ లీకేజ
4) చెదల మందు కొట్టబడును.
5) FOSROC CHEMICALS SHOP
✆ 99121 89279

EDUCATION

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, All Objective సబ్జెక్ట్స్ ట్యూటర్స్‌కు. ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

మీ ఇళ్ల బిల్డింగ్స్ కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ.1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కబోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEST CONTROL

Tarun Pest ★ 25 yrs. Exp., 5 yrs. Warranty ★ Smell Less ★ Bayer Chemicals (Pest and Other Insects Control). ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

భారీపరిశ్రమలోని ఉపయోగించని/ పనికిరాని యంత్ర పరికరాలు కొనబడును. ఏదైనా పరిశ్రమ అమ్మాలని/ కొనాలని ఉన్నా సంప్ర॥ amaravati.hyd26@gmail.com ✆ 94403 78266.

INDUSTRIAL SHED

1828 Sq.yds Industrial Land @ APIIC Kondapalli, Amaravati, AP with compound wall, 25hp power, 5000 sft shed. Cont: 97046 35917

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 995175 1166, 95052 76677

REAL ESTATE

గొల్లపూడిలో 26 వేలు అద్దె వచ్చు 1500చ.అ. కమర్షియల్ ఆఫీస్ 32 లక్షలు. విజయవాడ వన్‌టౌన్‌లో అద్దెలు వచ్చు బిల్డింగ్స్, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా శ్రీవాసవి రియల్‌ఎస్టేట్స్. ✆ 93970 43430, 98856 40945.

మంచి Investment చేయాలి అనుకుంటున్నారా! అయితే తక్కువ టైంలో ఎక్కువ returns వచ్చే మా రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కంద్రిక వెస్ట్ బైపాస్ హైవేను ఆనుకుని 55 ఎకరాల Residential ప్లాట్స్‌నందు invest చేసుకోగలరు. Pre Launching ఆఫర్ కలదు. ఫ్యామిలీతో సైట్ విజిట్ ఫ్రీ. ✆ 81848 96999.

గొల్లపూడి, రాయనపాడు, కంచికచర్ల పరిసర ప్రాంతాలలో మీ ప్లాట్స్, స్థలాలు, పొలాలు, అమ్మదలచిన వారు సంప్రదించండి. ✆ 92469 61688.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

బందరురోడ్‌లో CRDA లేఅవుట్ గేటెడ్ కమ్యూనిటీలో గజం రూ.14000 & 20,000. హౌస్-45లక్షలు/ 68లక్షలు 92460 30956, 92906 68557

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర॥ 89195 62183.

FLAT FOR SALE

Premium 3BHK Flat 2360 Sq.Ft., Fully Furnished & Ready to Occupy. 2 Car Parkings, Loyola College Road, VJA. ✆ 80999 56788.

Gannavaram 3BHK Flat for sale. 85Lacs 98666 69123, 2BHK 4Flours Building for Sale. 3.5Cr (Under Construction). 76748 19123

VJA, New RTC Colony, E/F, New 2BHK (1400S.Ft) Individual Floor & Ayyappa Nagar, E/F & W/F, 2BHK (1100S.Ft), Semi Furnished, 100% Loan Approval. ✆ 90144 47273.

4 BED ROOM LUXURY FLATS
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 SQ FEET
UDS 137 YARDS
(INCLOUD 3 CAR PARKINGS)
20X15 BED ROOMS 4
10X15 & 10X8 BATH ROOMS 4
20X15 KITCHEN
20X15 DINNING HALL
20X15 DRAWING HALL
20X10 HOME THEATER
60X17 LIVING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road, Tadepalli
CONTACT
gn-fab DOORS&WINDOWS
92464 95788 / 99

విజయవాడ, అయోధ్యనగర్, శ్రీనివాస్ హైట్స్-3 మరియు బృందావనంలో కార్, టూవీలర్ పార్కింగ్‌తో 2nd ఫ్లోర్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ రెండు 3BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 63013 51779.

కానూరు మహదేవపురం కాలనీ వద్ద 1400 S.Ft. గల 3BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. ✆ 98493 11499, 70328 58359.

విజయవాడ నక్కలరోడ్డు ఆంధ్రహాస్పిటల్ ఆనుకొని 6 ఫ్లోర్ల న్యూకమర్షియల్ బిల్డింగ్ (2024 ప్లాన్), 1 ఫ్లాట్ 2670 Sft. మొత్తం 12 ఫ్లాట్లు అమ్మకము. ✆ 88856 64444, 92479 86114.

APARTMENT FOR SALE

విజయవాడ చిట్టినగర్ ఏరియాలో 186 చ.గ. గల G+5 అపార్ట్‌మెంట్ లో ప్రతి ఫ్లోర్ 1350 SFT ఫుల్లీ ఫర్నీచర్, కార్ పార్కింగ్ మరియు లిఫ్ట్ సౌకర్యంతో పూర్తిగా కానీ, లేక విడివిడిగా కాని అమ్మబడును.
✆ 98660 72200

VJA రామవరప్పాడు తూర్పు/ పడమర రోడ్లుతో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధముగా కలదు. ✆ 98485 98331.

విజయవాడ పోరంకిలో బందరురోడ్‌కి 100మీ॥ న్యూ అపార్ట్‌మెంట్ పార్కింగ్ + 5Nos 3BHK ఫ్లాట్స్ మొత్తం బిల్డింగ్ అమ్మకం ✆ 98851 56973.

విజయవాడ, NTR కాలనీలో అన్ని సౌ॥ తో గృహప్రవేశంకు సిద్ధముగా ఉన్న ఈస్ట్ ఫేసింగ్ 3BHK ఫ్లాట్స్. ✆ 93946 26067/ 94903 53541.

విజయవాడ: న్యూ 3BHK :ఫ్లాట్స్ (1700 SFt.) గద్దె వెంకటరామయ్య నగర్ &న్యూ 2BHK ఫ్లాట్స్ (1170S.Ft) పాయకాపురం, ఊడాకాలనీ. ✆ 86881 98639

3BHK Duplex Flat 2320 Sft two car parking, 66 Yards UDS. 1st Lane, Venkateswara Nagar, VIJ. 94402 32921.

2BHK Apartments for Sale in Eedupugallu With 2Lifts Near to Airport Cost 13 Lakhs. ✆ 96426 61177.

FLAT FOR SALE: West Facing, Fully Furnished 3 BHK New Flat, 1925 Sft, Beside Slate International School, Poranki. Car parking 100 Sft. ✆ 81065 49293.

2 BHK ఫ్లాట్, రీజనబుల్ రేటుకే ప్రసాదంపాడు సాయిబాబా గుడి దగ్గరలో N/E కార్నర్, 100% వాస్తుతో 1st ఫ్లోర్‌లో అమ్మకమునకు కలదు. ✆ 96422 44567

మొగల్‌రాజపురం SBI కాలనీ, 4thలైన్‌లో గృహప్రవేశమునకు సిద్ధముగా దేవిరెసిడెన్సీనందు 3BHK డీలక్స్‌ఫ్లాట్ (2650S.Ft.) అమ్మబడును. ✆ 99497 46789

టైం హాస్పిటల్‌కి ఎదురుగా బందరురోడ్డుకి అతిసమీపమున అశోక్ నగర్ నందు 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 76800 70510.

మొగల్రాజపురం జమ్మిచెట్టు ఫ్లాట్ 302 శ్రీరామ్ ప్రియా రెసిడెన్సీ 3 BHK ఈస్ట్ ఫేస్. ✆ 94910 40015

పోరంకి, సాయినగర్‌లో 2500 SFT గల ఫుల్లీ ఫర్నిష్డ్ 1st ఫ్లోర్ ఫ్లాట్ (ఫ్లోర్‌కి ఒకటి మాత్రమే) అమ్మబడును ✆ 94908 67888.

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడ, గొల్లపూడి, దేవీనగర్, సింగ్‌నగర్, యనమలకుదురు, వెటర్నరీ కాలనీ, తాడిగడపలో అమ్మకమునకు కలవు. ✆ 70134 39314.

సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ,నందమూరి నగర్ మారుతి కార్ల షోరూం వెనుక షిరిడీసాయి హైట్స్‌లో ఫర్నిష్డ్ 3BHK ఫ్లాట్స్ టోటల్‌ప్లింత్ 1,431 SFt, 4th ఫ్లోర్, W/F రెడీటుఆక్యుపై @ 53ల బ్యాంక్‌లోన్ తో. ✆ 98492 42413

మాచవరం SRR కాలేజ్ ప్రక్కన HDFC బ్యాంకు ప్రక్క రోడ్డులో 3 BHK ఫ్లాట్, 1350 S.Ft. అమ్మకం ✆ 94904 08529, 94404 89894.

పటమట న్యూ RTC కాలనీ ప్రైమ్ లొకేషన్ 40 అ॥ రోడ్డు (తూర్పు) ఫేస్
ఫ్లోర్‌కి ఒక్క 3 BHK డీలక్స్ ఫ్లాట్
అమ్మకమునకు కలదు
✆ 98668 05653

మొగల్‌రాజ్‌పురం వద్ద - 2,3 BHK, బృందావన్‌కాలనీలో - 2, 3 BHK, లలితా జ్యువలరీలో 5 BHK డూప్లెక్స్ హౌస్, 3 BHK, పటమటలో 3, 4 BHK (నో బ్రోకర్స్). ✆ 92999 99714.

ముత్యాలంపాడు శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ వారి జంపాని హైట్స్‌లో న్యూ 3BHK డీలక్స్ ఫ్లాట్స్ సేల్. రెడీటు ఆక్యుపై ✆ 90520 66846, 8074815982

పడమట మీసేవ దగ్గర సాయిరమ్య నివాస్ పెంట్ హౌస్ 700 sft (25.8 Sq.Yds) కార్‌పార్కింగ్‌తో 25 లక్షలకి అమ్మకం. ✆ 9848254909.

పోరంకి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డులో కబోర్డ్ వర్క్, కార్ పార్కింగ్, CRDA అప్రూవల్‌తో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 92464 75466.

కానూరు, శ్రీరామ్‌నగర్, సిద్ధార్థ కాలేజ్‌రోడ్, Opp శ్యామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్, 2145Sft, డీలక్స్ 3BHK విత్ కబోర్డ్స్, ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్‌తో 2nd ఫ్లోర్ అమ్మకం ✆ 82475 88099

KANURU

3BHK - 1470Sft North, 2BHK-1240Sft East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 77028 76445

Sri Lakshmi Nilayam, NTR Marg, Siri Nagar (Opp.Ria Orthopedic Hospital) Just 10 mins from Benz Circle 2BHK 1100 Sq.ft E/F, Car Parking Living: 950 Sq.ft, Site: 48 Sq.Yds Price: 65Lakhs WhatsApp Only: 76720 96106

కానూరు, మురళీనగర్, బల్లెంవారి వీధిలో, E/W, న్యూ 3BHK (1400 S.Ft) ఫ్లాట్స్ కబోర్డ్స్, కారు పార్కింగ్. 56లక్షలు. ✆ 89195 70872, 96428 47736

న్యూ 3 BHK ఫ్లాట్స్
కానూరు విజయలక్ష్మి థియేటర్ దగ్గర మైత్రి నగర్‌లో 1895 S.Ft. గల 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి.
99497 16957

బందరు రోడ్‌కి దగ్గర్లో కానూరు రత్నదీప్ సూపర్ మార్కెట్ ప్రక్కన 2400SFt గల న్యూ 3BH డీలక్స్ ఫ్లాట్స్ గలవు. 89196 79256, 99898 55219

3BH తూర్పు ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకానికి కలవు. ★ బల్లెంవారి వీధి, గౌరిశంకర్ నగర్, కానూరు 97017 98726, 89196 79256

TADIGADAPA

150 చ॥గ॥ G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు (E/F) తాడిగడప, మనోజ్‌నగర్‌లో అమ్మకానికి కలవు కబోర్డ్స్ & కార్ పార్కింగ్. ✆ 98851 22909.

Tadigadapa donka road Vinod public school road 2 nd floor 2 bhk old for sale. Ph: 98493 61306

తాడిగడప డొంక, వాటర్ ట్యాంక్‌రోడ్ BSR Towers, 1st ఫ్లోర్, 2BHK (950 Sft) ఫ్లాట్ అమ్మకం. ✆ 99122 16465, 79930 95440.

బందరు రోడ్డు సిద్ధార్థ Eng. కాలేజి ఎదురు తాడిగడప పద్మజానగర్ కాలనీలో న్యూ 3BHK (1800 S.Ft.) అమ్మకం. (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) ✆ 94400 31268

PENAMALURU

ప్రియ పచ్చళ్ళు Opp. సీతాపురం కాలనీలో 1119చ.అ. ఫ్లింత్, 70చ.అ. కామన్, 120చ.అ. కార్‌పార్కింగ్, 47 చ.గ.లు అవిభాజ్య వాటాతో 3BHK వెంకట్రామ్ టవర్స్, ఫ్లాట్ నెం.201 బ్యాంకు వారి వేలం ద్వారా అమ్మకం ప్రారంభ ధర: 41,00,000/- ఫోన్: 90301 61117

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్లో 2&3&4 BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

RAMAVARAPPADU

2BHK ఫ్లాట్ అమ్మకం 1100SFt, 2nd ఫ్లోర్ లిఫ్ట్ కార్ పార్కింగ్ సౌ॥లతో మనస్విని హైట్స్, చిన్మయ జ్ఞాన మందిరం దగ్గర రామవరప్పాడు. ✆ 83743 34268

3 BHK W/F 1735 Sft 62 UDS 2006 Blt. 75 Lacs. 302 Reshma Apart. Nr. Ayush Apcob Lane Sriramachandra Ngr. VJA. ✆ 9885016655.

GANNAVARAM

గృహప్రవేశమునకు సిద్ధముగా గన్నవరం శ్రీనగర్ కాలనీలో అమరావతి ఎన్‌క్లేవ్ నందు 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 94406 61789.

SATYANARAYANAPURAM

2BHK Flat in S.N. Puram VJA for sale 24 yrs.old Around 1350sft including free space no Car park. ✆ 81798 00259.

VJA , సత్యనారాయణపురం, మాచే నూతనంగా నిర్మించిన 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధముగా కలవు. ✆ 94403 57164, 98666 01999.

HOUSE FOR SALE

Independent House for sale. Nethaji Street, Sitharampuram, VZA. Near Anil estate. E/F, 279 Sq.Yd. Suitable for both resi & comm purpose. Prime location. Clear title. Ph: 8790277465

గురునానక్ కాలనీ RR గార్డెన్స్‌లో 312 చ॥గ॥లలో కమర్షియల్ & రెసిడెన్షియల్ G+2 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 90327 93366.

VJA, బందరురోడ్డుకి దగ్గరలో ఆశోక్‌నగర్‌లోని కాకతీయ బజారు నందు 242 గజాలలో G+1 ఇల్లు అమ్మకం. ✆ 83416 37777, 77027 74977

ఆశోక్‌నగర్ టైం హాస్పిటల్ ఎదురు రోడ్డులో 160 చ॥గ॥ల్లో బిల్డింగ్ & కానూరులో తూర్పుఫేస్ 170 గ॥లు రీజనబుల్ రేటుకే. ✆ 85238 99999.

VJA కుమ్మరిపాలెం, గుప్తాసెంటరు, సిటీ బస్టాపు ప్రక్కన 108 చ॥గ॥ ర్.జి G+2 బిల్డింగ్ విడిగా, మొత్తంగా అమ్మబడును.1,2 ఫ్లోర్లు కలిపి 65ల. ✆9849831931

174 Sq.Yds. Commercial Stilt+G+2 New Building at Srinagar, Opp. RTC Complex Lane, Vizag. No Brokers. Ph: 8099228855.

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

VJA సాంబమూర్తిరోడ్ దుర్గాపురం వాకర్స్ ట్రాక్ ఎదురుగా మెయిన్ రోడ్‌లో 221చ॥గ॥ G+2 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకం. ✆ 8333943849, 8919764267

VJA చిట్టినగర్ Frizerpet Dr. No: 5-7-13 నందు 112 చ.గ.లలో G+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ 70 లక్షలకే అమ్మకం. ✆ 98662 52947

3BHK 153 చ.గ. (25x55) W/F CRDA అప్రూవ్డ్ (G+1) 30 Ft. రోడ్ కబోర్డ్స్ సౌ.లతో అమ్మకం. కోడూరు కాలనీ, యనమలకుదురు. ✆ 82478 16275.

చిన్న అవుటపల్లి పిన్నమనేని మెడికల్ కాలేజీ ఎదురు రోడ్లో 330 చ॥గ॥ G+4 నార్త్ ఈస్ట్ కార్నర్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 93472 52488.

VJA పెదపులిపాక రోడ్డు యనమలకుదురులో 96 గ॥లలో 2B/R న్యూ G+1 బిల్డింగ్ గృహప్రవేశానికి సిద్ధంగా గలది అమ్మబడును. ✆ 92471 78887.

వినాయక్‌నగర్, యనమలకుదురు నందు 104 చ॥గ॥ (G+1) 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకము. 65 లక్షలు (6 Yrs. Old). ✆ 98857 03515.

VJA రమేష్ హాస్పిటల్ దగ్గర, LIC కాలనీ గ్రూప్‌హౌస్‌లో 1100 S.Ft. E/F, 45 గజాలు అమ్మకం. లోను సదుపాయం. 62 లక్షలు ✆ 78423 88856.

107.5 చ.గ.లలో గల 2BHK గ్రౌండ్ ఫ్లోర్ RCC ఇల్లు దేవినగర్ 6వ లైనులో అమ్మకానికి కలదు. కొనుగోలుదారులు మాత్రమే సంప్ర॥ ✆ 90300 27833

250గ॥లలో డాబాఇల్లు 2 పోర్షన్స్ క్రింద. పైన 1 పోర్షన్ రేకులషెడ్ గజం 25వేలు మచిలీపట్నం నేషనల్ కాలేజి దగ్గర అమ్మకం ✆ 89785 42665

CURRENCY NAGAR

VJA, Ramavarappadu Ring: E/F G+1+1 House in 214 Sq. Yards & 190 Sq, Yards Open Plot for Sale. ✆ 98800 79199, 97406 05740.

SATYANARAYANAPURAM

W/F G+2 Indp. House 172 Sq.yds @ Mutyalampadu, Teacher's Colony, 3rd Ln Govt. Press. Vijayawada ✆ 9281442425/ 9440455760.

LAND FOR SALE

15 Acres Agricultural Road side Land (Vari Polam) for sale at Vinnakota of Krishna Dist. Call: 9985558821

గుడివాడ మండలం, కొమరవోలు శివారు తటివర్రు గ్రామము నందు 20 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. సంప్ర: 93462 81147, 83676 38755.

కృష్ణా NTR జిల్లా విస్సన్నపేట దగ్గర లోని తారు రోడ్డు ఫేస్ చుట్టూ ఫెన్సింగ్ బోర్ సౌకర్యంతో య1-50 సెంట్లు డ్రాగన్ తోట అమ్మకము ✆ 96189 70292

కంకిపాడు ప్రొద్దుటూరు గాయత్రి విహార్ రోడ్డులో PRL గార్డెన్స్ ఎదురుగా 1 ఎకరం Land అమ్మబడును. ✆ 90003 33366.

450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంత్సరంకి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

విజయవాడ- Hyd హైవే ప్రక్కల కంచికచర్ల, పరిటాల, నందిగామ, జగ్గయ్యపేట, అమరావతిలలో 10, 30, 50 ఎకరముల పొలాల బిట్లు అమ్మకం. 8121714569.

RAMAVARAPPADU

రామవరప్పాడు ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర లేఅవుట్లకు అనుకూలమైన ఎకరం భూమి అమ్మకానికి కలదు. కాల్ : 7288861234.

PLOT FOR SALE

Gunadala, Near Prime Avenue Jewel City, HP Petrol Bunk, Layout East & West 200, 400 Sq. Yards Plots. ✆ 88825 79999.

పోరంకి to నిడమానూరు రోడ్డుకి 2వ బిట్టు నార్త్‌ఫేస్ 850చ॥గ॥లు సౌత్‌ఫేస్ రోడ్డులో E/F 195 చ॥గ॥లు అమ్మకం. ✆ 99859 34555.

బందరు రోడ్డుకి 1KM గంగూరు బిగ్‌బాస్కెట్ ఎదురు ఇంటి నిర్మాణమునకు అనువైన W/F 278 చ॥గ॥లు అమ్మకం. ✆ 93476 00733.

గన్నవరంలో పాలిటెక్నిక్ నుండి హైవేకి వెళ్లే ఉత్తరం రోడ్డులో 5 ఫ్లాట్ల తరువాత 3 సెంట్స్ అమ్మకమునకు కలదు. ✆ 73829 02887, 96404 41792

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటి, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

ఓపెన్ ప్లాట్ 169 గ॥ మంచి ప్రైమ్ లొకేషన్, రామలింగేశ్వరనగర్, బెంజ్‌సర్కిల్ దగ్గర, తక్కువ ధరకే, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 91778 57001.

పొట్టిపాడు టోల్‌గేట్‌కి 1/2km లో తారురోడ్డు ప్రక్కన సెంటు 2,60,000/- & ఇళ్ళ ప్రక్కన 1,65,000/- 10, 20 సెంట్లు కలవు. ✆ 78933 89194.

రాజధాని అమరావతి అనంతవరంలో 300 చదరపు గజముల రెసిడెన్షియల్ స్థలము అమ్మకమునకు కలదు. (డైరెక్ట్ పార్టీస్) ✆ 73968 40626.

Guntur to Vijayawada Nagarjuna University Highway 3rd Bit 550 Sq.Yds. Sekhar Babu ✆ 9440337476, 9948862363.

స్థలము అమ్మకం
పామర్రు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ దగ్గర, అనిత గార్డెన్స్ ఎదురుగా ఉన్న ఎ.1.37 సెంట్లు విస్తీర్ణం గల నివాస స్థలము యొక్క కనీసపు ధర రూ.1,11,30,000/-గా నిర్ణయించి బ్యాంకు వేలము నందు అమ్మబడును.
98496 36969
83309 52080

Baghamberpet PRIME Location Plot 120 Sq.yard/ 1080 Sqft Contact: 9884758983

VJA భారతీనగర్ 4వ రోడ్డులో W/F 45x55 కొ॥తో 275చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మకం. నోబ్రోకర్స్ ✆ 99081 88188, 99490 59900.

CRDA ఓపెన్‌ప్లాట్స్ ఇండిపెండెంట్ హౌసెస్, విల్లాస్ ఔటర్ రింగ్ వెస్ట్ బైపాస్ గన్నవరం ఎయిర్‌పోర్ట్ దగ్గరలో బ్యాంక్ లోన్‌తో సేల్. ✆ 98490 79557.

బందరురోడ్డు, పోరంకి, ఈడుపుగల్లు, ఆకునూరు, పామర్రు (హైవేఫేస్) ఏలూరు రోడ్డు, గూడవల్లిలో ఓపెన్ ప్లాట్స్, విల్లాలు అమ్మకానికి కలవు ✆ 97012 84449.

బందరురోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్ సైడ్ కంకిపాడు దగ్గరలో 450 చ॥గ॥ ప్లాట్ అమ్మకమునకు కలదు సంప్ర : 98483 43355.

హరివిల్లు వారి మెగా గేటెడ్ కమ్యూనిటీ గండిగుంట, ఆగిరిపల్లి, పరిటాల, మచిలీపట్నం వెంచర్లో కంపెనీ డైరెక్ట్ సేల్. ✆ 70368 25555.

విజయవాడ మధురానగర్ పప్పులమిల్లు ఎదురు రోడ్డులో 140 గజాల రేకులషెడ్ ఉత్తరం రోడ్డు21×60 కొలతలు గల స్థలం అమ్మకం.సంప్ర ✆ 9866121779

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CCరోడ్లతో విల్లాస్ & విల్లాప్లాట్స్ పెనమలూరు, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లి, పరిటాలలో. ✆ 92473 90000.

పాత పొన్నూరు వీరాంజనేయనగర్ అప్రూవ్డ్ లేఅవుట్ LP.No: 144/87 W/F, 325+255=580గ॥ అమ్మకం ✆ 94409 47645, 82478 25050.

విజయవాడ సూర్యారావుపేట, చలసాని వెంకట కృష్ణయ్య వీధిలో N/E ఈశాన్యం 140 చ॥గ॥లు అమ్మకం. ✆ 90009 00559, 99596 48467.

విజయవాడ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీలో, తూర్పుఫేస్ (38x68 కొ.) 287 గ. ఖాళీ స్థలం అమ్మబడును. (నో బ్రోకర్స్) ✆ 99517 90136.

పోరంకి బందరురోడ్డు శివాలయం సమీపంలో వెస్ట్ ఫేస్ 940 చ॥గ॥లు అమ్మకం. చ॥గ॥ 36000/- . ✆ 90003 33366

ప్రసాదంపాడు విజయవాడ ఆయుష్ హాస్పిటల్ నుండి నందమూరి ప్రసాద్ రోడ్ 2KM ఉత్తరం-తూర్పుఫేస్ 1230చ॥గ॥ (2రోడ్లు) గజం: 75K. ✆ 88866 08888.

VJA, పెనమలూరు CRDA LP No.104/25 ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

మచిలీపట్నం ఆటోనగర్ ప్రక్కన పోతేపల్లిలో మెయిన్‌రోడ్ ప్రక్కన రైల్వేగేటుకు దగ్గరలో తూర్పు ఉత్తరం ఫేసింగ్‌తో 440చ॥గ॥ స్థలం అమ్మబడును.✆ 90301 62444

కంచికచర్ల మండలం, పరిటాల గ్రామంలో, ఇళ్లకు మధ్యలో 15 సెంట్లు & 25 సెంట్లు స్థలములు సెంటు 4 లక్షలు మాత్రమే. ✆ 86105 36141.

VJA పోరంకి 40 అ.రోడ్స్ CRDA గేటెడ్‌కమ్యూనిటీలో 174, 220, 330, 500గ. ప్లాట్లు చ.గ.28,500/- స్పాట్ Reg. బ్యాంక్‌లోన్‌తో ✆ 98498 65959

అమరావతి రాజధానిలో 200 అ. ORRకి దగ్గరగా మరియు హరివిల్లువారి అన్ని CRDA వెంచర్లలో 200, 300, 400 గ. డైరెక్ట్‌సేల్. ✆ 92464 73929

GANNAVARAM

గన్నవరం ఎయిర్‌పోర్ట్ 9KM రైల్వేస్టేషన్ 6KM పరిధిలో, పోలవరంకాల్వ ప్రక్కన, 100 అ.రోడ్డు, 10, 12, 15సెం. ప్లాట్లు. సెం. 2.5ల ✆ 99636 43786

NUNNA ROAD

256 చ॥గ॥ స్థలం తూర్పు (East) సింగ్‌నగర్ మెయిన్ రోడ్డుకి 130 మీటర్ల దూరంలో విజయవాడ NTR. Ph: 9063781000, 9154542000.

MANGALAGIRI

మంగళగిరి Delight దాబా ప్రక్కన సందులో 221చ॥గ॥, నార్త్‌ఫేస్ ఖాళీ స్థలము అమ్మకం. ఇల్లు/గోడౌన్కు అనుకూలము. 79894 27931, 98490 73671.

COMMERCIAL SPACE FOR SALE

నందిగామ, చందాపురం బైపాస్ రోడ్‌కి కమర్షియల్ బిట్ 1000 చ॥గ॥ అమ్మకానికి లేదా డెవలప్‌మెంట్‌కు కలదు. సం॥ప్ర॥ ✆ 9849546408.

Above 10,000 S.Ft. Plus House Built in 428 Sq. Y in Commercial Area Close to Bundar Rd & Pantakaluva Rd, P&T Colony-3 Suitable for Commercial Purpose. ✆ 94915 44908

విజయవాడ గొల్లపూడి మార్కెట్ యార్డ్ దగ్గర నూతనముగా నిర్మించిన కమర్షియల్ షాప్స్ 35 లక్షలకే అమ్మకం. Ready to Occupy. ✆ 99851 51976.

గన్నవరం దగ్గర వీరపనేనిగూడెంలో 1ఎకరం 33 సెంట్లు స్థలంలో గల ఇండస్ట్రియల్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 93472 52458.

VJA వన్‌టౌన్ శివాలయంవీధి విజయభాను కాంప్లెక్స్ 1st ఫ్లోరునందు షాపునెం: 21 & 22 మొత్తం 258 SF.t గల షాపులు అమ్మకం/అద్దెకు ✆ 96526 91177

WANTED

సత్యనారాయణపురం లేదా దగ్గర ఏరియాలో ఇల్లు లేదా స్థలం కావలెను కాంటాక్ట్ శర్మ, తెనాలి ✆ 9940128400.

PROPERTY FOR SALE

New RTC colony, Vijayawada: (Autonagar Bus stand ku eduru road lo) - Housing plot 147 gajalu amma kaniki kaladu : contact @9949563175.

LEASE/ SALE

A.P. స్టేట్‌లో ఫస్ట్ గేమ్‌జోన్ 5ఏళ్ల విశ్వాసంతో చిలకలూరిపేటలో బాగా నడుస్తున్న గేమ్‌జోన్ మంచి లాభాలతో సేల్/ లీజుకి అందుబాటులో ఉంది. ✆ 92478 65416.

చిట్టినగర్ వైశ్యా కాలనీలో 3 అంతస్తుల బిల్డింగ్‌లో 3 పోర్షన్లుగా అమ్మకం లేదా అద్దెకు. కృష్ణలంక శంకరమఠంవీధిలో గ్రౌండ్ & ఫస్ట్‌ఫ్లోర్లు అద్దెకు ✆ 98481 10301, 9246375420

TO LET

VJA MG రోడ్డు, D అడ్రస్ మాల్ ప్రక్క సందు మారుతి సుజుకి సర్వీస్ సెంటర్ దగ్గర కమర్షియల్ బిల్డింగ్ ఫ్లోర్‌కి 2300 S.Ft.తో 3 ఫ్లోర్లు అద్దెకు కలదు. Ph: 63051 06597.

2 BHK Independent House 2nd Floor for Rent. Near Nalanda School, Beside Trendset Mall, Benz Circle, VJA. ✆ 99497 76210.

విజయవాడ PVP రోడ్డు, మొగల్‌రాజపురంలో 3 BHK ఫ్లాట్ రెసిడెన్స్/ ఆఫీస్/గోడౌన్స్‌కు అద్దెకు
88858 89922
92993 58470

VJA వెటరనరీ కాలనీ రోడ్ 3లో 2 BHK ఫస్ట్ ఫ్లోర్ మార్బుల్ ఫ్లోరింగ్ కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 98669 11607

3BHK, 4th Fl, E facing గంగా, Dolphin Estates, Good Ventilation, కామయ్యతోపు బందర్ రోడ్ contact: 98482 36907

3BHK 1600SFt డీసెంట్ ఫ్లాట్ 2nd ఫ్లోర్, W/F, స్పేషియస్ కార్ పార్కింగ్ అన్నివసతులతో లక్ష్మీ రెసిడెన్సి, M.R.పురం వద్ద అద్దెకు ✆ 98854 42812.

గుణదల 3 వంతెనల సెంటర్, షిర్డీసాయినగర్ 2వ లైన్‌లో ఈస్ట్‌ఫేస్ 1st ఫ్లోర్ 2 BHK ఇండివిడ్యువల్ హౌస్, కార్‌పార్కింగ్‌తో అద్దెకు ✆ 99484 20818

COMMERCIAL

600 Sq.ft G/F Semi Furnished Commercial Office Space For Rent at Old PNT Colony, Beside Nirmala Convent. ✆ 70368 82222

South facing G+3 Commercial building with 2 lifts Close to all transport hubs & one town Wholesale market for rent. Bhavanipuram, Vijayawada. Cont no: 92471 41718.

వన్‌టౌన్ శ్రీను హోటల్ ప్రక్కసందులో, లిఫ్ట్ బిల్డింగ్ ఎదురు, 12x22 కొ.గల షాపు ఫుల్లీ ఫర్నిచర్, రెడీమేడ్, ఫ్యాన్సీ, బొటిక్, టైలరింగ్, స్టీల్, హోమ్ అప్లయన్స్‌కు అనువుగా ఉన్న షాపు అద్దెకు కలదు. ✆ 93481 81920.

VJA, భారతీనగర్ దగ్గర ఆయుష్ హాస్పిటల్ రోడ్డులో 1750 S.Ft. కార్పెట్ ఏరియా కలిగిన కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును.
✆ 94917 13123

చిట్టినగర్ సెంటర్, ఓల్డ్ పోస్టాఫీస్ బిల్డింగ్‌లో 170గ॥ 1st ఫ్లోర్ ఆఫీస్/ ఫైనాన్స్ సంస్థలు/ C&F ఏజన్సీలు, ఇతర కమర్షియల్స్‌కు అద్దెకు. ✆ 80084 17110.

విజయవాడ రామవరప్పాడు NH ఫేసింగ్ GF 2300 S.Ft, FF 2500 S.Ft, సెల్లార్ పార్కింగ్‌తో కమర్షియల్‌గా అద్దెకు కలదు. ✆ 94937 94159.

VJA పటమట పంటకాలువ రోడ్డు 3600 S.Ft. గల G+2 కమర్షియల్ బిల్డింగ్, SBI ప్రక్కన 3rd ఫ్లోర్ 1600 S.Ft. అద్దెకు. ✆ 81433 23334

నున్నలో 3 ఫ్లోర్స్ బిల్డింగ్ అద్దెకు
నున్న D Mart దగ్గర 3 ఫ్లోర్స్ బిల్డింగ్ Each ఫ్లోర్ 2 Flats, Each Flat 1300 అ॥ కమర్షియల్ పర్పస్, ఆఫీసులకు, హాస్టల్స్‌కు, లాడ్జిలకు అద్దెకు
✆ 88865 85558
Whatsapp: +61420 488854

VJA లబ్బీపేటలో 9000 sft కాలేజీలకు బ్యాంక్స్, గోడౌన్స్, గోల్డ్‌షాపులు,హాస్టల్స్‌కు అద్దెకు / లీజుకు ఇవ్వబడును ✆ 77939 29255, 77027 99355

పాయకాపురం, రాజీవ్‌నగర్‌లో 1,2&3 అంతస్తుల బిల్డింగు ప్రతి ఫ్లోర్ 1100 sft మొత్తంగా/ విడివిడిగా లిఫ్ట్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 96424 61965.

Tolet
వినాయక్ థియేటర్, సెంటిని హాస్పిటల్ ప్రక్కన, రోడ్ ఫేసింగ్ గ్రౌండ్, 1st ఫ్లోర్ మొత్తం 3200 చ. అ. బిల్డింగ్, కమర్షియల్‌కు, ఆఫీసులకు అద్దెకు
93936 40662
— Whatsapp —

కొత్తపేట బ్రాహ్మణవీధి నందు మెయిన్ రోడ్డులో సుమారు 1000 చ.అ. విస్తీర్ణముగల బిల్డింగ్ గ్రౌండ్‌ఫ్లోర్ ఆఫీస్/గోడౌన్ కొరకు అద్దెకు కలదు. ✆ 94495 99028.

విజయవాడ, బీసెంట్‌రోడ్డు సమీపాన ఏలూరురోడ్డు సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌కు అతిదగ్గర్లో 5 షాపులు అద్దెకు కలవు సంప్రదించండి. ✆ 63003 49570.

COMMERCIAL SPACE FOR RENT
Opp: KIA Service Center, 100 Ft.Mahanadu Road, VJAYAWADA
✣ 100% Vastu
✣ 100 Ft. Road Facing
✣ Ground Floor 5000 Sft
✣ Ready to Occupy
✣ Suitable for Banks, Show Rooms, Office Space Etc.,
S V PRIDE
✆: 93999 31323

విజయవాడ సింగ్‌నగర్ YSR రింగురోడ్ దగ్గర కమర్షియల్ న్యూ బిల్డింగ్ 1వ & 4వ ఫ్లోర్లు (ఫ్లోర్ 5000 sft) అద్దెకు కలవు. ✆ 92464 75133.

బందరు రోడ్ ఫార్చ్యూన్ మురళీపార్క్ ప్రక్కన వెంకటేశ్వర కాంప్లెక్స్ గ్రౌండ్‌ఫ్లోర్ & రెండవ అంతస్తులో అద్దెకు కలవు. ✆ 99492 10888, 98854 33858

గొల్లపూడి అయ్యప్పస్వామి గుడి దగ్గరలో (2 రోడ్లు) హైవేఫేసింగ్ 4800 Sft. 3 ఫ్లోర్లు అద్దెకు కలవు. ఆఫీసులకు ప్రాధాన్యత. సంప్రదించండి ✆ 70131 08383.

SECOND SALE

టిఫిన్ సెంటర్‌కి సంబంధించిన పొయ్యలు, కళాయిలు, గిన్నెలు, గ్రైండర్ మొ॥ & ఎలక్ట్రికల్ చెరుకు మిషన్ అమ్మకానికి కలవు ✆ 70320 72432

JOBS

Wanted Real Estate Marketing Executives and Female Telecallers. LIC Colony, Vijayawada. ✆ 94324 54545.

Wanted Immediately Primary Maths Teacher & High School English Teacher in 1Town, VJA. ✆ 77024 41807/ 98495 78303.

Wanted Telecallers & Marketing Agents on Commission basis for well reputed Real Estate Company. ✆ 81848 96999.

100 లీలాండ్ లారీలు ఉన్న ట్రాన్స్‌పోర్ట్ కం.కి వెహికల్ మెకానికల్ ఫోర్‌మెన్ కొరకు 10 సం. అనుభవం సూపర్‌వైజర్స్ కావ॥, వ. 30-40లోపు. ✆ 80190 11178

VJAలోని ప్రముఖ సూపర్‌మార్కెట్‌లో పనిచేయుటకు సిస్టమ్ ఆపరేటర్లు, సేల్స్‌గర్ల్స్, మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు కావలెను. సంప్ర ✆ 95779 23333.

స్వగృహఫుడ్స్‌లో పని చేయుటకు సేల్స్ బాయ్స్, సేల్స్‌గర్ల్స్ కావలెను. అర్హత 10th, పార్ట్‌టైం/ఫుల్‌టైం. 20 సం. -35సం.లోపు. MG రోడ్ VJA ✆ 81425 45000

ప్రముఖ నిర్మాణ సంస్థ నందు పనిచేయుటకు 0-5 సం.ల అనుభవంగల సివిల్ (Civil) ఇంజినీర్స్ మరియు సూపర్‌వైజర్స్ కావలెను. చిరునామా-తుళ్ళూరు(v), గుంటూరు(D) అమరావతి. ✆ 80741 48454/ 90001 23286

VJA బెంజిసర్కిల్ జ్యోతి కన్వెన్షన్ వెనుక హోటల్ భవాని విలాస్‌లో పనిచేయుటకు స్టాల్ బాయ్స్ 1 గర్ల్స్ కిచెన్ హెల్పర్స్ క్యాషియర్ కావలెను. ✆ 90004 95555

ప్రముఖ డిజిటల్ ప్రెస్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. Q:10th, ఇంటర్, ఏలూరు రోడ్డు రామమందిరం ఎదురు, VJA ✆ 93934 35363

Furniture Showroom Requires Male Helpers Q: 10th / Inter (25-45). Alankar Steel Products, Museum Road, VJA . ✆ 70325 78687

Practical Training in Tally, Prime, GST, TDS & TCS Returns. Contact : Veda Computers, VJA-10. ✆ 98485 82191.

Wanted Male/ Female Candidates For Data Entry & Marketing Executive. Good Salary For The Right Candidates @ Elite Grains, MG Complex, Gollapudi, Vijayawada. Contact: 97955 35352.

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

Wanted Primary Social Teacher (3 to 6 Classes). Salary 12k. To work in Private School Patamata VJA. Ph: 90300 07495/96.

Wanted Male Office Clerk for 17 Yr. Old Pharma Company at Vijayawada Inter/Degree with 1Yr. Computer exp. ✆ 76590 13180/ 93910 82207.

Wanted female telecallers & Data Entry Operators to work in Sri Medha Junior College, Labbipet. Age: 25-40. Qual: Any Degree. Pay upto 13k+incentives. ✆ 63024 84206.

Required Marketing Sales Executives for Aluminium Glass Railing & Windows. Salary + Incentive + Allowance C: 8500050777.

Wanted Female Video Editor (Fresher / Experienced) at Arun Tattoo Studio, Benz Circle, Vijayawada. ✆ 95057 60918.

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th అపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు,పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు స్త్రీ/ పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18వేలు ✆ 95420 47788, 82475 00574

ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (లేడిస్) మరియు రిసెప్షనిస్టులు కావలెను. ✆ 94907 55383, 99083 87799.

బెంగుళూరులో తెలుగు డాక్టర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు:30 నుండి 45 సం. జీతం 20 వేలు+భోజనం+వసతి. ఫోన్: 8106335414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో + వ + జీతం. ✆ 96764 91122.

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+ వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 01122, 96769 01122.

భవానీపురం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నందు పార్ట్ టైం/ ఫుల్ టైం పనిచేయుటకు పంపు బాయ్స్ కావలెను. ✆ 92464 00563, 90305 51555.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

MORE CLASSIFIEDS ON PAGES 8

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

❖ నగరంలోని బైపాస్ రోడ్డులో పంబలగూడెం సమీపంలో పబ్లిక్ కుళాయి ట్యాప్ పగిలి నీరు వృథాగా పోతుంది. ఈ సమస్యను స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం... మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. స్పందించిన కమిషనర్ బాపిరాజు సిబ్బందిని పంపి కొత్త ట్యాప్ వేయించారు. ❖ నగరంలోని ఇనుగుదురుపేటలో రోడ్డు పక్కన వేసిన చెత్త కుప్పలను తొలగించడం లేదని స్థానికులు సమస్యను 'మేమున్నాం.. మీకు తోడు'గా ద్వారా అధికారులకు తెలిపారు. వారు సంబంధిత సిబ్బందిని పంపి వాటిని తీయించారు.

? నగరంలోని కార్మిక శాఖ కార్యాలయానికి వెళ్లే సందులో రహదారి పక్కన వ్యర్థాలు పేరుకున్నాయి. – స్థానికులు

✓ సిబ్బందిని పంపి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – బాపిరాజు, నగరపాలక సంస్థ కమిషనర్ – న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

ప్రతి ఇంటికీ పథకాలు

గూడూరు: ఊరూరా అభివృద్ధి.. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. శనివారం ఆయన గూడూరుతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించి పింఛన్లు పంపిణీ చేసి లబ్ధిదారులతో మాట్లాడారు. డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహ స్వామి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

చెట్ల వ్యర్థాల తొలగింపు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : తుపాన్ కారణంగా స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో కూలిన చెట్లను అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సాయంతో తొలగించారు. మిగిలిన కొమ్మలను, చెట్ల వ్యర్థాలను స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా బంటుమిల్లి రెవెన్యూ సిబ్బంది శనివారం తీసి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఆర్‌ఐ శివ శంకర్, దయాకర్, జయరాజు, భీమరాజు, సుబ్బారావు పాల్గొన్నారు.

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

ధర వరలు

టమాట 27, వంగ 50, బెండ 44, పచ్చిమిర్చి 26, కాకర 40, క్యాబేజీ 28, క్యారెట్ 72, దొండ 35, బంగాళదుంప 33, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 44, దోస 22, సొర 25, అరటికాయ 5/6, చిక్కుళ్లు 90, బీర 42, చామదుంప 30, మునగ 10/08, కంద 46, బీట్‌రూట్ 50, కీరదోస 38, బీన్స్ 95, క్యాప్సికం 78, అలసందలు 50, బెండకదుంప 44, కొత్తిమీర 30/15, పుదీనా 15/5 ఆదివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలే వర్తిస్తాయి. ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఎస్టేట్ అధికారిని ఫోన్ 91823 61295లో సంప్రదించవచ్చు. – న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

సినిమాలు

రేవతి : బైసన్
సిరికృష్ణ : బాహుబలి
సిరివెంకట్ : మాస్ జాతర
– న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

సృజన వెలికితీసి.. ఉపాధికి బాటలు వేసి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే

మగ్గం వర్కులో శిక్షణ పొందుతున్న మహిళలు

ఉన్నత విద్యలే కాదు కొద్దిపాటి చదువు ఉన్నా వారిలో కూడా ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటోంది. అలా యువతలోని సృజనాత్మకతను వెలికితీసి వారిని వెన్నుతట్టి ప్రోత్సహిస్తోంది మచిలీపట్నంలోని పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థ. గతంలో కుట్టుశిక్షణ, బ్యూటీపార్లర్ తదితర కోర్సులు ఉంటే మారుతున్న కాలానుగుణంగా మార్కెట్‌లో ఆదరణ ఉన్న అధునాతన కోర్సులను ప్రవేశ పెట్టి యువతను వివిధ రంగాల్లో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతోంది. మిషన్ ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్, విస్తళ్లు తయారీ, రోల్డ్‌గోల్డ్, పెయింటింగ్, సిల్క్‌త్రెడ్ జ్యూవెలరీ, కలంకారీ, గిఫ్ట్ ఆర్టికల్స్ తయారీ, ఆర్థిక అక్షరాస్యత, ఫొటో ఎడిటింగ్, చరవాణి మరమ్మతులు, ఫ్యాషన్ డిజైనింగ్ ఇలా అనేక కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. చరవాణి, ఏసీ మెకానిజం, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, కంప్యూటర్ డీటీపీ, టాలీలో ఉచితంగా శిక్షణ ఇస్తుంది.

ఇప్పటి వరకు నిర్వహించిన బ్యాచ్‌లు	480
శిక్షణ పొందిన అభ్యర్థులు	12,290
ఉపాధితో స్థిరపడింది	9,284
బ్యాంకు రుణాలు పొందినది	4,377

ఖాళీ సమయం వృథా చేయకుండా..

ప్రస్తుతం పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా ఇంటి వద్ద ఉంటూనే ఉపాధి పొందేందుకు ఉత్సుకత చూపిస్తున్నారు. అలాంటి వారికి సంస్థ ఉచిత శిక్షణతో పాటు పలు వసతులు కల్పిస్తుంది. ఈ నేపథ్యంలో మచిలీపట్నం, పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను తదితర ప్రాంతాలకు చెందిన వారు శిక్షణకు పట్టాభి సంస్థనే ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికే అనేకులు స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకుని కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. ఇప్పటి వరకు 12 వేల మందికి పైగా శిక్షణ అందించగా సగానికి పైగా మహిళలే ఉండటం విశేషం.

సేవలు వినియోగించుకోవాలి

సంస్థ ద్వారా మరిన్ని అధునాతన కోర్సులు ప్రవేశ పెట్టేందుకు చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికీ పలు విభాగాల్లో శిక్షణ కొనసాగుతుంది. అందరూ దీన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం.
– బి.స్వర్ణశ్రీ, సంస్థ డైరెక్టర్

క్యాండిల్ ర్యాలీలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, పోలీస్ అధికారులు

అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : సమాజ రక్షణ కోసం అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయమని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం భాగంగా శనివారం నగరంలోని లక్ష్మీటాకీస్ సెంటర్ నుంచి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో ఆయనతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అమరవీరులకు నివాళులర్పించారు.

మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే : మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం మచిలీపట్నం మండల పరిధిలోని కానూరు, తాళ్లపాలెం గ్రామాల్లోని మత్స్యకార కుటుంబాలకు ఆయన నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. కానూరులో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ❖ దేశంలో అత్యధిక పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని మంత్రి రవీంద్ర అన్నారు. శనివారం మచిలీపట్నం ఉత్తర మండలం పెదపట్నంలోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం గొల్లగూడెంలో పర్యటించి గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె నాని, కాగిత వెంకటేశ్వరరావు, మీసాల నాగేశ్వరరావు, గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కానూరు: నిత్యావసరాలు అందిస్తున్న మంత్రి రవీంద్ర

పెనుమల్లి: నాయకుల ఆధ్వర్యంలో..

గూడూరు మండలం ఐదుగుళ్లపల్లిలో..

పెడన, న్యూస్‌టుడే : తుపాను పునరావాస కేంద్రాలకు వచ్చిన 148 బాధిత కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేస్తున్నామని తహసీల్దార్ అనిల్ కుమార్ చెప్పారు. అలాగే వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేశామన్నారు. పట్టణంలో 1600 మంది చేనేత కార్మికులకు నిత్యావసరాల కిట్ల పంపిణీ ప్రారంభించామని చెప్పారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మండలంలోని చోరంపూడిలో జరిగిన కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొని బియ్యం, ఇతర సరకులు, కూరగాయలు పంపిణీ చేశారు.

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : లక్ష్మీపురం పల్లెపాలెం గ్రామంలో పాటు మండల వ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

గూడూరు, న్యూస్‌టుడే : ఐదుగుళ్లపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహ స్వామి, సర్పంచి జి. ప్రేమ్ కుమార్‌తో కలిసి సరకులు పంపిణీ చేశారు. మల్లవోలులో జరిగిన పంపిణీలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటూ అన్ని విధాల ఆదుకుంటుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. శనివారం కృత్తివెన్ను మండలంలోని మునిపెడ, నీలిపూడి, కొమ్మాల్లపూడి పంచాయతీల్లోని గ్రామాల్లో ఆయన పర్యటించారు. తుపాన్ కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. అనంతరం నీలిపూడిలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, డీసీ ఛైర్మన్ నెక్కంటి విజయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి నేలవాలిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. డీసీ ఛైర్మన్ పోతన స్వామి, నాయకులు తోట వేణు, కటకం నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నీలిపూడి : అన్నదాతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాగిత

కర్షకుల అభ్యున్నతి.. సమాజ ప్రగతి

పెడన : రైతుల అభ్యున్నతి పటిష్ఠంగా ఉన్నప్పుడే సమాజంలోని అన్ని వర్గాల ప్రగతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. [illegible] ఉందని గుర్తు చేశారు. నూతన కమిటీ నిస్వార్థ సేవలను అందించి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, కౌన్సిలర్ మట్టా పావనీ, కూటమి నాయకులు చందన నారాయణరావు, యక్కల శ్యామలయ్య, వికృతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యంతో కర్షకులు కుదేలు

పెడన, బంటుమిల్లి, న్యూస్‌టుడే : తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.25 వేల పరిహారం అందజేయాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలంలోని సాతులూరు, అర్తమూరులో ఆమె శనివారం పర్యటించి తుపానుకు నష్టపోయిన అన్నదాతలను పరామర్శించారు. ఎకరాకు సుమారు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టామని, పంట చేతికొస్తుందనుకున్న సమయంలో తుపానుతో పాడైపోయిందని పలువురు రైతులు ఆమె వద్ద వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకునేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యంతో కర్షకులు కుదేలయ్యారని, ఈ సమయంలో సర్కారు ముందుకు రావాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా ఇన్‌ఛార్జి మార్పేడి బాబీ, నియోజకవర్గాల కన్వీనర్లు శౌరి నాగరాజు, అంబే శ్రీరామ్మూర్తి, మద్యం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు గణేశ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రైతుల బాధలు తెలుసుకుంటున్న షర్మిల

సమరయోధుల స్ఫూర్తితో ఉత్తేజితులు కావాలి

మచిలీపట్నం కలెక్టరేట్: గిరిజనులు, అణగారిన వర్గాల కోసం జీవితాలు అర్పించిన సమరయోధుల స్ఫూర్తితో ఆయా వర్గాల వారు ఉత్తేజితులు కావాలని జేసీ నవీన్ అన్నారు. జనజాతీయ గౌరవ దివస్‌లో భాగంగా శనివారం కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పించారు. డీఆర్వో చంద్రశేఖరరావు, గిరిజన సంక్షేమాధికారి ఫణి దూర్జటి, కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న జేసీ నవీన్

సమస్యలతో సతమతం.. పరిష్కరిస్తే సంతోషం

బంటుమిల్లి, న్యూస్‌టుడే

తాగునీరు, డ్రెయినేజీ వ్యవస్థ తదితర సమస్యలతో మండల కేంద్రం బంటుమిల్లిలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికప్పుడు పాలకులు మారుతున్నారు తప్ప అవి పరిష్కారానికి నోచుకోవడం లేదని వాపోతున్నారు. బంటుమిల్లిలో 2,200 నివాసాలు ఉండగా 850 కుళాయిలు మాత్రమే ఉన్నాయి. సుమారు పదెకరాల విస్తీర్ణంలో రక్షిత తాగునీటి పథకం ఉండగా ఇప్పుడున్న జనాభా అవసరాలకు సరిపోవడం లేదు. దీంతో అత్యధికులు వారి ఇళ్ల వద్ద బోర్లు వేయించుకుని ఆ నీటినే వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వాలు జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటా కుళాయిలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నాయి తప్పితే ఆచరణకు నోచుకోవడం లేదని పలువురు ఆవేదన చెందుతున్నారు. తెదేపా హయాంలో మల్లేశ్వరం సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని విస్తరించి దాన్ని బంటుమిల్లికి అనుసంధానం చేశారు. ఇంటింటా కుళాయి ఏర్పాటు చేయడం కోసం సుమారు 9 ఎకరాల్లో చెరువు తవ్వారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా దానిని మూలకు చేర్చి ఆశయాన్ని నీరుగార్చింది.

అసంపూర్తిగా సీసీ డ్రెయిన్ నిర్మాణం

శిలాఫలకం ఆవిష్కరించారు అంతే..

ప్రస్తుతం ఉన్న నివాసాలు, నిర్మాణాలకు సరిపడే విధంగా డ్రెయినేజీ వ్యవస్థ లేదు. దీంతో చిన్నపాటి వర్షానికే మురుగుతో కలిసి వాన నీరు రోడ్లపైకి చేరుతుంది. ఉన్న వాటిలో కూడా సకాలంలో పూడిక తీయకపోవడం, పనులు చేయడానికి వీలు లేకుండా పలుచోట్ల ఆక్రమణలకు గురికావడంతో డ్రెయినేజీ సదుపాయం ఉన్న ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. గత వైకాపా ప్రభుత్వం రూ.7 కోట్లతో సీసీ డ్రెయినేజీ నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించి పనులు ప్రారంభించిన కొద్ది రోజులకే వాటిని ఆపేశారు. కూటమి సర్కారు అయినా ఆయా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



బంటుమిల్లిలో శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

పెడనలో ఆర్యవైశ్య సంఘ నాయకులు

మచిలీపట్నం: జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో..

ఆంధ్ర రాష్ట్ర ప్రదాత పొట్టి శ్రీరాములు

బందరు ఐదు రోడ్ల కూడలిలో..

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేపట్టి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లోని శ్రీరాములు విగ్రహాలు, చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రాన్ని మరింత ప్రగతిలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ సమైక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. – న్యూస్‌టుడే, బృందం

జిల్లా గ్రంథాలయంలో..

మంగినపూడిలో..

మద్దిపట్ల : ప్రతిష్ఠించిన దేవతామూర్తులు

కృత్తివెన్ను రామాలయంలో..

బంటుమిల్లిలో భక్తుల పూజలు

కార్తిక పూజలు.. సామూహిక వ్రతాలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : కార్తిక మాసం ఏకాదశి సందర్భంగా శనివారం నగరంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన జరిగింది.

గూడూరు, న్యూస్‌టుడే : మద్దిపట్లలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌తో పాటు పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధనలో పాల్గొన్నారు.

బంటుమిల్లి: స్థానిక శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు. సహస్ర దీపాలతో స్వామివారికి అలంకరణ చేశారు.

కృత్తివెన్ను: కృత్తివెన్ను పల్లెపాలెంలోని రామాలయంలో స్వామివారికి పంచామృత అభిషేకం అష్టోత్తర పూజ చేశారు. ఆంజనేయ స్వామి వారికి తమలపాకు అర్చన నిర్వహించారు.

పెడన: నందమూరు వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో కార్తిక దీపోత్సవం జరిగింది. దీనికి ఆధ్యాత్మిక ప్రవచనకర్త రమా రావి విచ్చేసి పురాణాల్లో కార్తికానికి ఉన్న విశిష్ఠతను విద్యార్థులకు తెలిపారు.

మచిలీపట్నం రూరల్ : ఎస్.ఎన్.గొల్లపాలెంలోని శ్రీఉమా సమేత సోమేశ్వర స్వామికి, మంగినపూడిలో నగరేశ్వర స్వామికి, పోతేపల్లిలో విజయకనకదుర్గ మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

బంటుమిల్లి : పాశ్చాపురంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో వార్షిక పవిత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం ఉత్సవమూర్తులకు పంచామృతాలు, వివిధ జలాలు, సుగ్రంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు.

బందరు: వ్రతాలు ఆచరిస్తున్న దంపతులు

పాశ్చాపురం : హోమం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా పాండు రంగస్వామి ఉత్సవాలు

మచిలీపట్నం(గొడుగుపేట) : మచిలీపట్నంలో ప్రసిద్ధి చెందిన పాండు రంగస్వామి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు తన శిష్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ భక్త బృంద ప్రతినిధి, గోల్డ్ ప్రిన్స్ సంస్థల అధినేత చలమలశెట్టి నరసింహారావు ఆయనకు పాండు రంగస్వామి ప్రతిమ అందించి సత్కరించారు. ఆదివారం స్వామి వారి రథోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఆదుకుందాం.. అండగా నిలుద్దాం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం...అండగా నిలుద్దాం అంటూ డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ అన్నారు. శనివారం నగరంలోని జనసేన కార్యాలయంలో నవీన్‌మిట్టల్ కాలనీకి చెందిన వరలక్ష్మికి కుట్టుమిషన్‌తో పాటు అవసరమైన పరికరాలను ఆయన పంపిణీ చేశారు. ఆ పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, నాయకులు తోట రాజేష్, హేమశ్రీ, భవాని పాల్గొన్నారు.

కుట్టుమిషన్ పంపిణీ చేస్తున్న రామకృష్ణ, నాయకులు

వృత్తి శిక్షణ ఎంతో ఉపయోగం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : విద్యార్థులకు వృత్తి శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యామ్ మనోహర్ అన్నారు. నగరంలోని లేడీయాంప్తిల్ కళాశాల ఒకేషనల్ విద్యార్థులు బ్యాంకుకు వృత్తి శిక్షణ నిమిత్తం వచ్చారు. ఈ సందర్భంగా వారితో సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మి, బ్యాంకు జీఎం బీఎల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న సీఈవో శ్యామ్ మనోహర్

21న 'ఇట్లు మీ ఎదవ' చిత్రం విడుదల

భాస్కరపురం(మచిలీపట్నం) : మచిలీపట్నంలో నిర్మించిన 'ఇట్లు మీ ఎదవ' చిత్రం ఈ నెల 21న విడుదలవుతుందని కథానాయకుడు, దర్శకుడు త్రినాథ్ కటారి తెలిపారు. శనివారం వేమూరి కల్యాణ మండపంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇందులో మచిలీపట్నానికి చెందిన 14 మంది కొత్త వారికి అవకాశం కల్పించామని చెప్పారు. నిర్మాత బళారి శంకర్, ఎడిటర్ ఉద్ధవ్ తదితరులు పాల్గొన్నారు.

బీమా చేయండి.. ధీమాగా ఉండండి

మచిలీపట్నం(గొడుగుపేట): తపాలా శాఖ ఆధ్వర్యంలో తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ వచ్చే అనేక బీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు తెలిపారు. బంటుమిల్లి మండలం కంచడానికి చెందిన కె.సావిత్రమ్మ గ్రామీణ తపాలా బీమా పాలసీ తీసుకోగా ఆమె ఇటీవల మృతి చెందారు. నామినీ అయిన కె.రామకృష్ణకు రూ.3.28 లక్షలను చెక్కు రూపంలో శనివారం బందరులోని కార్యాలయంలో అందజేశారు. ఉద్యోగులు పాల్గొన్నారు.

నమూనా చెక్కు ఇస్తున్న శ్రీనివాసరావు, ఉద్యోగులు

నిర్దేశిత ప్రదేశంలోనే చెత్త వేయాలి

పెడన గ్రామీణం: గ్రామాల్లోని చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో వేయాలని మచిలీపట్నం డివిజన్ డీఎల్‌పీవో రజావుల్లా తెలిపారు. పెనుమల్లిలో జరుగుతున్న స్వామిత్వ సర్వే తీరును ఆయన శనివారం పరిశీలించారు. గ్రామ కార్యదర్శి, సర్వేయరు, సచివాలయ సిబ్బంది 92 నోటీసులు ఎంత మందికి ఇచ్చారని ఆరా తీశారు. కొన్ని ఇళ్లకు వెళ్లి క్లాప్‌మిత్రాలు ప్రతి రోజు చెత్త సేకరణకు వస్తున్నారా లేదా? అని తెలుసుకున్నారు. డిప్యూటీ ఎంపీడీవో నాగిరెడ్డి పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ

కృత్తివెన్ను: కృత్తివెన్ను మండల డిప్యూటీ ఎంపీడీవోగా మన్యం శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన కాకినాడ జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారని, పంచాయతీ కార్యదర్శిగా పని చేసి పదోన్నతిపై గ్రేడ్-1గా వచ్చినట్లు ఎంపీడీవో నూతులపాటి శ్రీనివాసరావు తెలిపారు.

కలంకారీ పరిశ్రమ సందర్శన

పెడన, న్యూస్‌టుడే : స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, విజయవాడ విద్యార్థులు శనివారం పెడనలోని కలంకారీ పరిశ్రమను సందర్శించారు. కలంకారీ హస్తకళలు రూపుదిద్దుకునే విధానం, రంగుల తయారీ, ప్రింటింగ్ ప్రక్రియలను అధ్యయనం చేశారు. అనంతరం బ్లాక్ మేకింగ్‌లో జాతీయ అవార్డు సంయుక్తంగా సాధించిన సోదరులు కొండ్రు గంగాధర్, నరసయ్యల తయారీ కేంద్రాన్ని సందర్శించి వారిని అభినందించారు.

ప్రింటింగ్ ప్రక్రియ తిలకిస్తున్న విద్యార్థులు

ప్రతిభ చూపారు.. విజేతగా నిలిచారు

పెడన, న్యూస్‌టుడే : ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో 8-10వ తరగతి చదువుతున్న బాలలకు విద్యా శాఖ అధికారులు మండల స్థాయిలో ప్రతిభాపాటవ పోటీలను గత నెలలో నిర్వహించారు. ఇందులో మండల స్థాయి విజేతలకు శనివారం నియోజకవర్గ స్థాయిలో స్థానిక ఎంఈవో కార్యాలయంలో పోటీలు జరిగాయని ఎంఈవో వైవీ హరినాథ్ చెప్పారు. విజేతలు త్వరలో జరగనున్న జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు.

విద్యార్థులతో ఎంఈవో, ఉపాధ్యాయులు

RENT/LEASE
న్యూ 2BHK ఇండిపెండెంట్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్, ముస్తాఖాన్‌పేట, మచిలీపట్నంలో నెలకు 9,500/- అద్దె
✆ 94412 50042/9849167170

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

సామర్థ్యాలకు అనుగుణంగా కోర్సుల ఎంపిక

ప్రదర్శనలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

తాడిగడప(కానూరు), న్యూస్‌టుడే: పదో తరగతి తరువాత విద్యార్థులు తమ ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా తగిన కోర్సులు ఎంపిక చేసుకోవాలని సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం ఐటీ విభాగాధిపతి మన్నే సునీత అన్నారు. శనివారం తాడిగడప జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డిప్లమో, ఇంటర్, డిగ్రీ, ఇతర కోర్సులు, ఉపకార వేతనాల గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్యాంప్రసాద్, పి. మాధవి పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

పెనమలూరు, న్యూస్‌టుడే: ◆ గంగూరు మంచి నీటి ట్యాంకుల్లో నీరు రంగుమారి దుర్వాసన వస్తోందని గ్రామస్థులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామ కార్యదర్శి ప్రకాష్‌నాథ్ స్పందించి సమస్య పరిష్కరించారు. ◆ పెనమలూరు-చోడవరం మార్గంలో అంబేడ్కర్ కాలనీ వద్ద రహదారికి ఇరువైపులా ముళ్ల చెట్లు పెరిగిపోయి ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామ కార్యదర్శి అహ్మద్ స్పందించి.. సమస్య పరిష్కరించారు. ◆ పెనమలూరు పల్లెపేట, చిన్నగుడి ప్రాంతాల్లో కొన్ని వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామ కార్యదర్శి అహ్మద్ స్పందించి.. కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు.

? ఉంగుటూరు-గుడివాడ మార్గం దారుణంగా తయారైంది. మరమ్మతులు చేపట్టాలి. **- రామకృష్ణ, ఉంగుటూరు**
✔ మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. **- ఎంపీడీవో, ఉంగుటూరు**
? గన్నవరం మండలం పురుషోత్తపట్నంలో తాగునీటి కనెక్షన్లు మంజూరు చేయాలి. **- వెంకటేశ్వరరావు, పురుషోత్తపట్నం**
✔ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం. **- రోహిణి, సర్పంచి** – గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే

మహిళా విద్యకు పునాది

పునాది దశలో కళాశాల భవన నిర్మాణం

కంకిపాడు, న్యూస్‌టుడే

మహిళా విద్యను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పునాదిపాడుకు చెందిన ప్రవాసాంధ్రుడు, విద్యావేత్త పోలవరపు మాధవరావు.. జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి ముందుకొచ్చారు. రూ.1.25 కోట్ల అంచనాతో పనులు ప్రారంభించారు. నాలుగు నెలల్లో కొత్త తరగతి గదులు అందుబాటులోకి తీసుకొస్తామని దాత కుమార్తె, పర్యవేక్షకురాలు వీరమాచనేని శోభాప్రసాద్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

కళాశాలగా వర్గోన్నతి

పునాదిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు నాలుగేళ్ల కిందట మహిళా జూనియర్ కళాశాలగా వర్గోన్నతి కల్పించారు. అందుకు తగ్గట్టు అదనపు తరగతి గదులు, ప్రయోగశాల, వ్యాయామ విద్య అందుబాటులో లేవు. ప్రస్తుతం చాలీచాలని వసతులతో బోధన కొనసాగుతోంది. ఇక్కడ 35 మంది ఇంటర్ విద్యార్థులు, ఆరుగురు అధ్యాపకులు ఉన్నారు. ఈ నేపథ్యంలో సమస్యను ఇటీవల స్వగ్రామం పునాదిపాడు వచ్చిన మాధవరావుకు గ్రామస్థులు, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు తదితరులు తెలియజేశారు.

అనుమతి మంజూరు

పునాదిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల పాత భవనం తొలగించడంతో ఏర్పడిన విశాలమైన స్థలం గత 20 ఏళ్లుగా ఖాళీగా ఉంది. ఇది అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారడంతో గ్రామస్థులతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆకతాయిల బెడద ఎదుర్కొంటున్నారు. ఆ స్థలాన్ని కళాశాల భవన నిర్మాణానికి ఇవ్వాలని పాఠశాల, స్థానిక ప్రతినిధులు కోరగా.. కలెక్టర్, జడ్పీ సీఈవోలు అనుమతి ఇచ్చారు. ఏడు గదులకు రూ.1.25 కోట్లతో అంచనా వేశారు. నిధులు అందుబాటులో లేవని మొత్తం దాతలే భరించాలని సూచించారు. దీంతో కళాశాల భవనం నిర్మాణానికి అవసరమైన నిధులు తానే భరించడానికి మాధవరావు అంగీకరించారు. ఆరు మరుగుదొడ్ల నిర్మాణానికి మాత్రం కలెక్టర్ నిధులు మంజూరు చేశారు.

రూ.2 లక్షలతో ప్రయోగశాలలు

కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులకు చెందిన విద్యార్థినులు ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రయోగశాలలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి రూ.2లక్షలతో ల్యాబ్‌లను కూడా మాధవరావు అందుబాటులోకి తీసుకువచ్చారని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు తెలిపారు.

మక్కువతోనే..

నా తల్లిదండ్రులు నాగశిరోమణి, మాధవరావుకు విద్యపై మక్కువ ఎక్కువ. బాలికా(మహిళా)విద్య అవసరాన్ని తరచూ తెలియజేస్తుంటారు. ఆ నేపథ్యంలోనే కళాశాల భవన నిర్మాణ బాధ్యత చేపట్టారు. **- వీరమాచనేని శోభాప్రసాద్, దాత కుమార్తె**

పుస్తకాల పంపిణీ

పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

కడవకొల్లు (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్ష రాసే కడవకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులకు శనివారం మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ప్రచురించిన మెంటల్ ఎబిలిటీ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డీకే వసంత విహారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ

కానూరు, న్యూస్‌టుడే: పీవీపీ సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి మిక్స్‌డిజైన్ అండ్ క్యూబ్ టెస్టు జాతీయ స్థాయి పోటీల్లో సీజన్-3లో ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు శనివారం తెలిపారు. సివిల్ విభాగాధిపతి వెంగల జగదీష్ నేతృత్వంలో సివిల్ ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కె.దినేష్, ఎం.గోవర్ధన్, ఎం.వరప్రసాద్‌లు.. నవంబరు 1న చెన్నై ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి, రూ.లక్ష రూపాయల ప్రథమ బహుమతి అందుకున్నారన్నారు. ఈ పోటీని ఆర్డీసీ కాంక్రీట్ సంస్థ, ఇండియన్ కాంక్రీట్ ఇనిస్టిట్యూట్ చెన్నై సెంటర్ సంయుక్తంగా నిర్వహించాయన్నారు. దేశ వ్యాప్తంగా 484 బృందాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులను సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, అధ్యాపకులు అభినందించారు.

ప్రథమ బహుమతి అందుకున్న విద్యార్థులు దినేష్, గోవర్ధన్, వరప్రసాద్ తదితరులు

రాష్ట్రస్థాయి పోటీలకు తెన్నేరు విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, వ్యాయామ ఉపాధ్యాయులు

తెన్నేరు (కంకిపాడు), న్యూస్‌టుడే: మండలంలోని తెన్నేరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఈ నెల రెండో వారంలో నిర్వహించే రాష్ట్రస్థాయి 'హ్యాండ్‌బాల్' పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాసరావు తెలిపారు. 17 ఏళ్ల లోపు బాలికల విభాగంలో కూరపాటి నిహారిక, 14 ఏళ్ల లోపు విభాగంలో ఉప్పు తేజస్విని, 17ఏళ్ల లోపు బాలుర విభాగంలో మాతంగి మున్ని.. ఇటీవల నిర్వహించిన డివిజన్ స్థాయి టోర్నీలో ప్రతిభ చూపారన్నారు. వీరితో పాటు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు (పీడీ) మిరియాల సాయికుమార్‌ను శనివారం పాఠశాల్లో నిర్వహించిన సభలో అభినందించారు. ఎస్ఎంసీ ఛైర్మన్ లంకా నాగబాబు, ఉపాధ్యాయ ప్రతినిధి దాసరి రవికిషోర్ పాల్గొన్నారు.

రహదారుల ధ్వంసంతో అవస్థలు

మద్దూరు-గోసాల మార్గం ఇలా..

కంకిపాడు, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు ప్రధాన రహదారులు ధ్వంసమయ్యాయి. మద్దూరు-గోసాల, ఉప్పులూరు-గూడవల్లి (వయా వేల్పూరు), కోమటిగుంట-తెన్నేరు, ఈడుపుగల్లు-ఉప్పులూరు వంతెన, కోలవెన్ను-కొణతనపాడు రోడ్లపై భారీ గోతులు పడ్డాయి. అటుగా ప్రయాణం అంటేనే వాహనదారులు హడలిపోతున్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసులు సైతం చాలా వరకు తగ్గించారు. ఉప్పులూరు-వేల్పూరు మధ్య బుడమేరు వంతెనపై రాకపోకలకు తరచూ రద్దు చేస్తుండటంతో వాహనదారులు కంకిపాడు, పోరంకి, తాడిగడప మీదుగా గన్నవరం వెళ్లాల్సి వస్తోంది. ప్రయాణానికి అనువుగా కనీసం మరమ్మతులైనా చేపట్టాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

రామలింగేశ్వరుడికి భస్మాభిషేకం

ప్రత్యేక అలంకరణలో స్వామి

యనమలకుదురు, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఏకాదశిని పురస్కరించుకుని యనమలకుదురు రామలింగేశ్వరస్వామికి శనివారం భస్మాభిషేకం ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక దాత సంగా నరసింహారావు, ఈవో భవానీ, అర్చకులు జీఆర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి పురస్కరించుకుని హనుమాన్‌జంక్షన్‌లోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామికి శనివారం పాలు, పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి.. దర్శించుకున్నారు.

హనుమాన్‌జంక్షన్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: మడిచర్ల భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామికి శనివారం లక్ష బిల్వార్చన నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. లక్ష వత్తులతో దీపోత్సవం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలు

ఉయ్యూరు (గ్రామీణం): గండిగుంట అయ్యప్పస్వామి ఆలయంలోని సాయిబాబా ఉపాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.

నేడు పుష్ప యాగం

కానూరు: కార్తిక మాసం క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా తాడిగడప లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం పుష్పయాగం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

పింఛనుదారులకు అండగా ప్రభుత్వం

కాకానినగర్‌లో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

గండిగుంట (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛను మొత్తం పెంచడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. శనివారం గండిగుంట శివారు కాకానినగర్‌లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇటీవల తుపాను కారణంగా దెబ్బతిన్న గృహాల యజమానులకు తన సొంత నిధులు రూ.30వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వ సాయం జమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో గండిగుంట ఉపసర్పంచి దండమూడి రాంబాబు, నగర పంచాయతీ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ కొండ ప్రవీణ్, ఎంపీడీవో జీవీఎస్ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

అమరజీవికి ఘన నివాళి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం శనివారం నిర్వహించారు. స్థానిక కోనాయి చెరువు సమీపంలోని కర్షక భవనం ఆవరణలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. అనంతరం ఓ విద్యార్థినికి రూ.5వేలు అందించినట్లు సంస్థ అధ్యక్షుడు ప్రసాదరావు, బాలకృష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ముక్కామల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టంపై ప్రాథమిక అంచనా

కంకిపాడు, న్యూస్‌టుడే: ఈదురుగాలులు, భారీ వర్షానికి నేలవాలిన వరి పొలాలను వ్యవసాయ, రెవెన్యూ అధికారులు ఇటీవల పరిశీలించారు. మండలంలో సుమారు 6వేల ఎకరాల్లోని పంటకు నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశారు. పైరును రక్షించుకునే విధానాలను రైతులకు తెలియజేశారు. నష్టపరిహారం త్వరగా అందేలా చూడాలని బాధిత రైతులు కోరారు. మండల ఏవో ఉషారాణి, తహసీల్దార్ భవనారాయణ, డీసీ ఛైర్మన్ దేవినేని రత్నభూషణ్ పరిశీలన బృందంలో ఉన్నారు. పెనమలూరు, కంకిపాడు మండలాల్లో సుమారు 270 ఎకరాల విస్తీర్ణంలోని ఉద్యాన పంటలకు నష్టం జరిగిందని అంచనా వేసినట్లు హెచ్‌వో హరిచంద్ ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో అధికంగా అరటి తోటలు ఉన్నాయన్నారు. పెనమలూరు మండలంలో 142మంది రైతులకు చెందిన 205 ఎకరాలు, కంకిపాడు మండలంలో 44 మంది రైతులకు చెందిన 65 ఎకరాల్లోని అరటి, తమలపాకు, కూరగాయలు, బొప్పాయి తోటలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు.

చామ దుంప కుళ్లింది

దావులూరు పరిధిలో ఎకరం విస్తీర్ణంలో చామ దుంప పైరు వేశా. సుమారు రూ.80వేలు ఖర్చు చేయగా పంట చేతికి వచ్చే దశలో భారీ వర్షాలకు కుళ్లిపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలి.

-ఈడా వీరాస్వామి, రైతు, ప్రొద్దుటూరు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత మౌనికకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న అర్చకుడు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి పోరంకికి చెందిన బండి మౌనిక రూ.1,03,000 విరాళం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వారికి దేవస్థానం అర్చకుడు వారికి విరాళం రశీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

విద్యార్థినులకు ఆర్థిక సాయం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో శనివారం ప్రముఖ పారిశ్రామికవేత్త నూకల వెంకట సాంబశివరావు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు విద్యార్థినులకు రూ.15 వేలు విద్యా సాయం అందజేశారు. కళాశాల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను బహూకరించారు.

చౌక బియ్యం పట్టివేత

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: ఓగిరాల నుంచి అక్రమంగా తరలిస్తున్న చౌక బియ్యాన్ని గ్రామస్థులు పట్టుకొని అధికారులకు అప్పగించారు. శుక్రవారం రాత్రి గ్రామం నుంచి ఓ ఆటోలో బియ్యం వెళుతుండటం గమనించిన స్థానికులు, వాహనాన్ని అడ్డగించారు. అందులో ఉన్నది రేషన్ బియ్యమే అని నిర్ధారించుకున్నాక రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి స్వాధీనం చేసుకుని, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పౌర సరఫరాల గోదాము నుంచి రేషన్ డిపోలకు వచ్చే సంచుల్లోనే బియ్యం తరలిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. దీనిపై విచారణ చేపట్టామని పీడీఎస్ డీటీ అంకాలు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

నైపుణ్యాలతోనే కార్పొరేట్ రంగంలో రాణింపు

కానూరు, న్యూస్‌టుడే: కార్పొరేట్ రంగంలో రాణించాలంటే ప్రొఫెషనల్ మర్యాద, కమ్యూనికేషన్, నాయకత్వం వంటి నైపుణ్యాలు అవసరమని హైదరాబాదు మైలాన్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ మానవ వనరుల విభాగాధిపతి నాగినేని మల్లికార్జున అన్నారు. శనివారం సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో కార్పొరేట్ సంసిద్ధత అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంబీఏ విభాగాధిపతి శ్రీరామ్, ప్రాంగణ ఉపాధి అధికారి శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యూట్ బ్యాగుల తయారీపై ఉచిత శిక్షణ

విజయవాడ సిటీ : మహిళలు స్వయం ఉపాధి సాధించాలనే లక్ష్యంతో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ ఛాంబర్స్) ఆధ్వర్యంలో అపర్ణ జ్యూట్ క్రియేషన్స్ సహకారంతో ఉచితంగా జ్యూట్ బ్యాగుల తయారీపై శిక్షణ ఇస్తున్నట్లు ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పి.భాస్కరరావు తెలిపారు. ఆసక్తి గలవారు 94908 80172 నంబరుకు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

పోలీస్ స్టేషన్లలో వంశీ హాజరు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వరుసగా 18వ శనివారం వీరవల్లి, హనుమాన్ జంక్షన్ పోలీస్‌స్టేషన్లలో హాజరయ్యారు. వివిధ కేసుల్లో అరెస్టయి, బెయిల్‌పై విడుదలైన క్రమంలో వంశీ, న్యాయస్థానాలు విధించిన షరతుల మేరకు వారానికోసారి వివిధ పోలీస్‌స్టేషన్లలో హాజరై సంతకాలు చేయాల్సి ఉండటంతో, ఈ శనివారం కూడా రెండు పోలీస్‌స్టేషన్లలో హాజరయ్యారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన్ను కలిశారు.

నేడు జిల్లా మహా సభ

గన్నవరం గ్రామీణం: ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా జిల్లా 9వ మహా సభ ఆదివారం గన్నవరంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘ గన్నవరం మండల అధ్యక్షుడు మామిడి గణేష్ తెలిపారు.

రైతులను ఆదుకునేలా కార్యాచరణ

దెబ్బతిన్న మినుము పైరుని పరిశీలిస్తున్న గోపాలకృష్ణ, నాయకులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ పేర్కొన్నారు. బాపులపాడు మండలం సింగన్నగూడెంలో వర్షాలకు దెబ్బతిన్న మినుము పొలాలను ఆయన ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు శనివారం పరిశీలించారు. మండల వ్యాప్తంగా 5 వేల ఎకరాల్లో వరి, 1,500 ఎకరాల్లో మినుముకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా తేలిందని, వ్యవసాయాధికార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టం వివరాలు నమోదు చేస్తున్నారని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా గోపాలకృష్ణ పేర్కొన్నారు. నాయకులు రంగామణి, లక్ష్మీనారాయణ, కృష్ణారావు, శేషగిరిరావు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

గండిగుంట (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: గండిగుంట పంచాయతీ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేశారు. రహదారుల పక్కన ఉన్న వ్యర్థాలు, చెత్త తొలగించారు. వీధుల్లో బ్లీచింగ్, సున్నం చల్లించారు. గ్రామ కార్యదర్శి కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

'అంతిమ' కష్టాలు!

చిట్టడవిని తలపిస్తున్న బాపులపాడు క్రైస్తవ శ్మశానవాటిక

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రం గన్నవరంలో ప్రధాన శ్మశానవాటిక పరిసరాలు మొన్నటి వరకు డంపింగ్ యార్డుగా ఉన్నాయి. చెత్త సమస్య కొంత తగ్గినా.. ఇప్పటికీ దీని పరిసరాలు అత్యంత అధ్వానంగానే ఉన్నాయి. బాపులపాడు మండలం నారాయణపురం శ్మశాన వాటిక వాగుకు అవతల ఉండటంతో వర్షాకాలంలో భౌతికకాయాన్ని అంత్యక్రియలకు వీలుగా చేరవేయడం గ్రామస్థులకు కష్టంగా మారుతోంది. ఈ రెండే కాదు.. గన్నవరం నియోజకవర్గంలో చాలా వరకు శ్మశాన వాటికల నిర్వహణ అత్యంత ఘోరంగా ఉంది. పూర్తి సౌకర్యాలు ఉన్న వాటిని వేళ్ల మీద లెక్కించొచ్చు.

నియోజకవర్గంలో ఇలా..

❖ మండలాలు-4, ❖ గ్రామ పంచాయతీలు-84, ❖ శ్మశానవాటికలు-240 (సుమారుగా), ❖ కనీస సదుపాయాలు ఉన్నవి-60, ❖ పూర్తి వసతులతో ఉన్నవి-10

అరణ్యాలే..

గ్రామాల్లో ఏ శ్మశాన వాటిక చూసినా చిన్నపాటి అరణ్యాలను తలపిస్తున్నాయి. పొదలు, ముళ్ల చెట్లు దట్టంగా పెరిగిపోయాయి. పట్టుమని పది నిమిషాలు కూడా నిలుచునేందుకు వీల్లేకుండా ఉంది. మేజరు పంచాయతీల్లోని హిందూ శ్మశాన వాటికల పరిస్థితి కొంతలో కొంత నయమన్నట్లుగా ఉన్నా, మిగతా చోట్ల మాత్రం అన్ని మతాల శ్మశానవాటికల దుస్థితి దాదాపు ఒకలా ఉంది.

దారులూ అంతంత మాత్రమే..

చాలాచోట్ల మృతదేహాలను శ్మశాన వాటికలకు తరలించడం ప్రహసనంగా మారింది. గ్రామ పొలిమేరల్లో ఉండే వాటి వరకు రహదారి సౌకర్యం బాగానే ఉన్నా.. అక్కడి నుంచి లోపలకు వెళ్లేందుకు సరైన దారి కూడా లేదు.

ఊతమిస్తే ఉపశమనం

శ్మశాన వాటికల అభివృద్ధికి గతంలో ఉపాధి హామీ పథకంలో రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. ఇప్పుడు కూడా ఆ తరహాలో నిధులు వచ్చేలా కార్యాచరణ చేపడితే శ్మశానాలన్నీ స్వర్గధామాలుగా మారేందుకు బాటలు పడతాయి.

స్వదేశాగమన శుభాకాంక్షలు

శ్రీ అంగిరేకుల మురళీకృష్ణ
శ్రీమతి శైలజారాణి గారు
కానూరు

మాకు అత్యంత ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, అనునిత్యం ప్రజాసేవలో పరితపించే ప్రజా సేవకులు, తెలుగుదేశం పార్టీకి విశిష్ట సేవలందిస్తున్న శ్రీ అంగిరేకుల మురళీకృష్ణ - శ్రీమతి శైలజారాణి గార్లు అమెరికా పర్యటన దిగ్విజయం ముగించుకుని నేడు స్వదేశానికి విచ్చేయుచున్న సందర్భముగా శుభాకాంక్షలు తెలియజేస్తూ..

సందు సురేష్

మాకినేని సురేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు
ఉప్పాల వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నాయకులు
వెలిశల సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ నాయకులు
చిట్రోజు నాగేంద్రబాబు జనసేన పార్టీ నాయకులు
అల్లూరి అజయ్ జనసేన పార్టీ నాయకులు
మైనం వెంకి తెలుగుదేశం పార్టీ నాయకులు
సత్రం శివయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు
బల్లా శివ తెలుగుదేశం పార్టీ నాయకులు
Sk. భరత్ కరీమ్ తెలుగుదేశం పార్టీ నాయకులు

గుడివాడ: ఎస్‌జీఆర్కే పాఠశాల విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసన్

అవనిగడ్డ: విజేతలతో సెయింట్ ఆన్స్ పాఠశాల ప్రిన్సిపల్ లూథ్‌మేరీ

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

ఆకట్టుకున్న ప్రదర్శనలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ఎస్వీఎల్ క్రాంతి డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులు మొదటి ఏడాది విద్యార్థులకు స్వాగతం పలికి వేడుకలు నిర్వహించారు. పిరమిడ్ ఆకారంతో బాలికలు చేసిన నృత్య ప్రదర్శన ఆకర్షణగా నిలిచింది. కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్స్ బాబూ రాజేంద్రప్రసాద్, నాగేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతిభాపాటవ పోటీలకు స్పందన

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ రాజేంద్రనగర్‌లోని ఎస్‌జీఆర్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలకు స్పందన లభించింది. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కె.దీపిక, ఎస్ఎస్ జితేంద్ర, ఆర్.రోహిత్‌కుమార్‌లు వరుసగా విజేతలుగా నిలిచారు. వారికి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసన్, ఉపాధ్యాయిని ఎస్.లక్ష్మిలు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక సెయింట్ ఆన్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ఎం.కావ్యశ్రీ, జి.గీతిక, జి.హేమ నాగలాస్యల్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్ లూథ్‌మేరీ బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయిని మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఆకులు రాలి బోసిపోయిన బొప్పాయి తోట

పాడైన అరటి

ఎండిన పసుపు మొక్కలు చూపుతున్న దంపతులు

మొంథా ముంచేసి.. నష్టాన్ని మిగిల్చి..

తుపాను తగ్గినా కర్షకులకు తప్పని కష్టాలు

మోపిదేవి, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావం అవనిగడ్డ నియోజకవర్గంపై ఎక్కువగా పడింది. పలు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. తుపాను తగ్గినా ఇంకా పలుచోట్ల రైతులకు ఇక్కట్లు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మోపిదేవి మండలంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. అరటి, బొప్పాయి తోటలు దెబ్బతిన్నాయి. మండలంలో దాదాపు 150 ఎకరాల్లో బొప్పాయి సాగు చేస్తున్నారు. మార్కెట్‌లో మంచి ధర ఉంది. తుపాను అనంతరం ఆకులు రాలి మోడుగా మారి పండిపోతున్న కాయలను కోయకుండా వదిలేస్తున్నారు. నాణ్యత లేదనే కారణంతో ధర కూడా తక్కువగా పలుకుతోందని రైతులు వాపోతున్నారు. అలాగే అరటి తోటలు నేలవాలడంతో కర్షకులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

అరటి తోట నేలవాలింది - మత్తి రామకృష్ణ, కె.కొత్తపాలెం

గత నెలలో సాగులో ఉన్న అరటి తోటను వరద ముంచేసింది. యంత్రాల సాయంతో నీటిని బయటకు తోడివేయించాం. ఇందుకు రూ.5వేలు ఖర్చు అయ్యింది. అనంతరం తుపాను గాలికి తోట మొత్తం ధ్వంసమయ్యింది. నష్టపరిహారం ఇస్తారో, ఇవ్వరో కూడా తెలియదు.

ప్రభుత్వం ఆదుకోవాలి - బొందలపాటి వరప్రసాద్ మోపిదేవివార్పు

2025 సంవత్సరం రైతులకు నష్టాలను మిగిల్చింది. ఎన్నడూ లేనివిధంగా కృష్ణా నదికి దాదాపు 70 రోజులకు పైగా వరదలు రావడం నడ్డి విరిచింది. ఈ తుపాను కోలుకోలేని దెబ్బతీసింది. ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రవచన కర్త చాగంటి రాక నేడు

కూచిపూడి, న్యూస్‌టుడే: ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు ఆది, సోమవారాల్లో మొవ్వ, కూచిపూడి గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం ఉదయం మొవ్వలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి సన్నిధిలో, సోమవారం సాయంత్రం కూచిపూడిలోని గంగా బాలా త్రిపురసుందరీ సమేత రామలింగేశ్వరస్వామి సన్నిధిలో పాల్గొంటారు. కూచిపూడి సిద్ధేంద్ర యోగి వేదికపై నిర్వహించే కూచిపూడి నాట్య ప్రదర్శనలను తిలకించనున్నారు.

లక్ష్య సాధనకు మార్కులే కీలకం

ఐనపూరు(పమిడిముక్కల), న్యూస్‌టుడే: పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించేందుకు కృషి చేయాలని రాష్ట్ర సమగ్ర శిక్షా అధికారి కె.శైలజ తెలిపారు. ఐనపూరు, చోరగుడి జడ్పీ పాఠశాలలను శనివారం ఆమె సందర్శించి విద్యార్థుల అవగాహన సామర్థ్యాన్ని పరిశీలించారు. చేతి రాత ఆకర్షణీయంగా ఉండాలని అందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ప్రధానోపాధ్యాయుడు తమ్మన వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

పామర్రు(గ్రామీణం, న్యూస్‌టుడే: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా తెలిపారు. శనివారం మండలంలోని కురుమద్దాలి రూరల్ స్కిల్ డవలప్‌మెంట్ సెంటరులో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించడంతో ఎంతో మంది ఉపాధ్యాయులుగా స్థిరపడ్డారని పేర్కొన్నారు. పామర్రు, గుడివాడ, ఉయ్యూరు తదితర ప్రాంతాలకు చెందిన 176 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి 103 మందిని ఎంపిక చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ పి.నరేష్‌కుమార్, జిల్లా ఉపాధి అధికారి డి.విక్టర్‌బాబు, సర్పంచి జి.విజయభారతి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి తుర్లపాటి మధు, టి.గుణరంజన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామపాద క్షేత్రంలో ప్రత్యేక పూజలు

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక శ్రీరామపాద క్షేత్రం పుష్కర ఘాట్ కృష్ణా నది ఒడ్డున శనివారం సాయంత్రం ఆగమ పండితులు అంబా సాయికిరణ్‌శర్మ ఆధ్వర్యంలో పార్థివ శివలింగానికి పుష్పార్చన నిర్వహించారు. అనంతరం కోటి వత్తుల దీపాన్ని వెలిగించారు. భక్తులు తరలివచ్చారు.

అవనిగడ్డ (గ్రామీణం), న్యూస్‌టుడే: దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కల్యాణ వేంకటేశ్వని ఆలయంలో కోటి దీపోత్సవం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి కేదారేశ్వర స్వామి వ్రతాలు చేశారు.

ఎన్టీఆర్ సామాజిక పింఛన్లతో పేదలకు భరోసా

అశ్వరావుపాలెం(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: పేద వృద్ధులు, వితంతువులకు, దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని అశ్వరావుపాలెంలో సర్పంచి లంకమ్మప్రసాద్‌తో కలిసి ఆయన పింఛన్లు పంపిణీ చేశారు.

పామర్రు(గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కురుమద్దాలిలో ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా పునరుద్ధరించాలి

సొర్లగొంది(నాగాయలంక), న్యూస్‌టుడే: తుపాను వల్ల నాగాయలంక మండలంలోని పలు గ్రామాల్లో ఇంతవరకు విద్యుత్తు సరఫరా పునరుద్ధరించలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు అంధకారంలో మగ్గుతూ కనీసం తాగునీటికి కూడా నోచుకోవడం లేదు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ శనివారం తీరప్రాంత గ్రామాల్లో పర్యటించి విద్యుత్తు పునరుద్ధరణ పనులను పరిశీలించారు.

వరద ఉద్ధృతి పరిశీలన

అవనిగడ్డ (గ్రామీణం), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు వెంకట్రామ్ మండలంలో పాత ఎడ్లంక పల్లెపాలెంలో వరద ఉద్ధృతిని కూటమి నేతలతో కలిసి పరిశీలించారు. గ్రామస్థులు రాకపోకలకు పడవలను ఏర్పాటు చేయాలని పంచాయతీ ఈవో రోహిత్ కుమార్‌కు సూచించారు. అత్యవసర వైద్యసేవలకు 108 కాని, ప్రైవేటు వాహనాన్ని కాని అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు.

వైభవంగా సత్యదేవుని శిఖర ప్రతిష్ఠ

విద్యుత్తు వెలుగుల్లో ఆలయం

గుడ్లవల్లేరు: స్థానిక సంతోష్‌లోని రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఆలయ శిఖర, యంత్ర ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. తొలుత పలు హోమాలు, పూర్ణాహుతి, యంత్ర, శిఖర స్థాపన, సంప్రోక్షణ, శాంతి కల్యాణాన్ని కనుల పండువగా చేశారు. భక్తులు హాజరయ్యారు. అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ ఏర్పాట్లు పర్యవేక్షించింది.

నిరుపయోగంగా చెత్త బండి

గుడివాడ మండపాలో చెత్త సేకరణకు ఉపయోగించే బండి నిరుపయోగంగా మారింది. మరమ్మతులు చేయిస్తే ఉపయోగపడుతుంది. ప్రభుత్వ సిబ్బంది దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుడివాడ (సత్యనారాయణపురం)

నీరు పారదు.. దుర్గంధం వీడదు

నంగేగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే: మండలంలోని నంగేగడ్డ ఆలయ పరిసరాల్లో గృహాల మధ్య వాననీరు నిల్వ చేరింది. దీంతో

స్థానికులు దుర్గంధంతో సతమతమవుతున్నారు. ఆలయ పరిసరాలు ఆక్రమణలకు గురికావడం, మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వానంగా మారడం ఈ పరిస్థితికి దారితీసిందని నివాసులు వాపోతున్నారు. అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కొమ్మలు ఇలా.. వ్యాయామం ఎలా?

గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలు తుప్పుపట్టి నిరుపయోగంగా మారాయి. పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో సాధకులు ఇబ్బందిపడుతున్నారు. తుపాను కారణంగా కూలిన చెట్టు కొమ్మలను మున్సిపల్ సిబ్బంది ఇక్కడ పడేయడంతో మరింత అసౌకర్యంగా మారింది. కొమ్మలను తొలగించాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుడివాడ(సత్యనారాయణపురం)

పొంచి ఉన్న ప్రమాదం

గుడివాడ నిమ్మతోట ఆంజనేయస్వామి గుడి సమీపంలోని విద్యుత్తు స్తంభానికి పిచ్చి మొక్కలు అల్లుకుని ప్రమాదకరంగా మారింది. దీనివల్ల తరచూ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి పిచ్చి తీగలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుడివాడ(సత్యనారాయణపురం)

ప్రశంసాపత్రాలు అందిస్తున్న జన విజ్ఞాన వేదిక సభ్యులు

మండల స్థాయి చెకుముకి టాలెంట్ పోటీలు

పామర్రు, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక పామర్రు మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు పోటీలను స్థానిక జడ్పీ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 14 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 42 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని జన విజ్ఞాన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దునుకు రఘునాథరావు, కె.నాగమల్లేశ్వరరావు తెలిపారు. పోటీల్లో జమీదగ్గుమిల్లి జడ్పీ ప్రథమ, కొత్త నిమ్మకూరు జడ్పీ ద్వితీయ స్థానంలో నిలిచాయన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక పామర్రు మండల కన్వీనర్ డాక్టర్ పి.సురేష్‌చంద్రారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య పీడితులకు తక్షణ సాయం

చెక్కులను పంపిణీ చేసిన కూటమి నేతలు

గుడివాడ: అనారోగ్యంతో బాధపడే వారికి తక్షణం సాయం అందించేలా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధిని అందిస్తోందని.. గతంలో వైకాపా ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ సరిగా అమలు కాక రోగులు ఇబ్బందులు పడ్డారని గుడివాడ జనసేన బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక ప్రజావేదికలో 15 మందికి రూ.8.11 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను శనివారం కూటమి నేతలు అందించారు. వెనిగండ్ల రామకృష్ణ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ ఆరికపూడి రామశాస్త్రి, సర్పంచి రాధాకృష్ణ, అందుగుల ఏసుపాదం, అంజిరెడ్డి, రబ్బాని, కూర్మా శ్రీను పాల్గొన్నారు.

నాగాయలంక ఎంపీడీవోగా చంద్రశేఖర్

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక ఎంపీడీవోగా కె.ఎం.చంద్రశేఖర్ శనివారం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన వెంగళరావు ఉద్యోగ విరమణ చేయడంతో కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌కు ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

శ్రీకాకుళం,(ఘంటసాల): రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం శ్రీకాకుళం పంచాయతీ పరిధిలోని శీలంవారిపాలెంలో తుపానుకు దెబ్బతిన్న వరి పంటను కూటమి నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు.

చల్లపల్లి, న్యూస్‌టుడే: మండలంలో నడకుదురులో తుపాన్‌కు దెబ్బతిన్న ఉద్యాన, వాణిజ్య పంటలనుశనివారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరిశీలించారు.

తెదేపా కార్యకర్తకు పరామర్శ

కోడూరు(అవనిగడ్డ), న్యూస్‌టుడే: మండల పరిధిలోని బడేవారిపాలెంకు చెందిన దివ్యాంగుడు, తెదేపా కార్యకర్త అయిన అనుమకొండ వీరాంజనేయులుపై అదే గ్రామానికి చెందిన అనుమకొండ వెంకటేశ్వరరావు కత్తితో దాడి చేసి మెడపై గాయపరిచాడు. శనివారం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.శ్రీనివాసరావు పరామర్శించి ధైర్యం చెప్పారు. జిల్లా ఎస్పీతో మాట్లాడినట్లు చెప్పారు.

తుపానును సమర్థంగా ఎదుర్కొన్నాం

నిత్యావసర సరకుల కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మండలి

కె.కొత్తపాలెం(మోపిదేవి): ప్రకృతి విపత్తులను కూటమి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. శనివారం తుపాను పునరావాస బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన సరకుల కిట్లను ఆయన పంపిణీ చేశారు. సర్పంచి మాధవి, ఎంపీటీసీ కో-ఆప్షన్ సభ్యుడు చందన రంగారావు, రత్నగోపాల్, తహసీల్దార్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపానును ప్రభుత్వ అధికారులంతా దీటుగా ఎదుర్కొని ఉత్తమ సేవలు అందించారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బాధితులకు నిత్యావసర సరకులు అందించారు.

పాతఎడ్లంక(అవనిగడ్డ గ్రామీణం): మండలంలో పాత ఎడ్లంక పల్లెపాలెంలో తుపాను బాధిత కుటుంబాలకు మండలి వెంకట్రామ్ నిత్యావసర సరకుల కిట్లు పంపిణీ చేశారు.

నాగాయలంక: మొంథా తుపాను పునరావాస బాధితులు, మత్స్యకారులకు 6,900 మందికి అధికారులు నిత్యావసర వస్తువులను అందజేశారు.

పామర్రు గ్రామీణం: మండలంలోని కురుమద్దాలిలో శనివారం తుపాను బాధితులకు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులను, ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా తెలిపారు. మండల కేంద్రమైన పెదపారుపూడి సచివాలయంలో శనివారం పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరకులను పంపిణీ చేశారు.

తోట్లవల్లూరులో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘ నాయకులు

కూచిపూడిలో..

పొట్టి శ్రీరాములు సేవలు ఎనలేనివి

న్యూస్‌టుడే బృందం: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం గుడివాడ, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు సేవలు ఎనలేనివని కొనియాడారు.

నాగాయలంక ఆర్యవైశ్య కల్యాణ మండం వద్ద ..

వీరంకిలాకులో..

మానవ వికాసానికి దైవారాధన అనివార్యం

సత్యవ్రతాల్లో భక్తులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మానవ వికాసానికి దైవారాధన అనివార్యమని శృంగేరీ విరూపాక్ష పీఠాధిపతులు జగద్గురు భారతీ స్వామి వారు చెప్పారు. శనివారం స్థానిక లక్ష్మీనారాయణస్వామి దేవాలయం(విష్ణాలయం)లో కార్తిక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కర్‌రావు దంపతులు ఏర్పాటు చేసిన ఉచిత సామూహిక సత్య వ్రతాలను స్వామీజీ ప్రారంభించారు. 400 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో లక్ష్మీనారాయణస్వామి వారికి లక్ష తులసి పూజ జరిగింది.

భక్తితో హనుమాన్ చాలీసా పారాయణం

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: వేకనూరులోని సంతాన వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం వికాస తరంగిణీ భక్త బృందం ఆధ్వర్యంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. వైఖానస ఆగమ పండితులు దీవికృష్ణమాచార్యులు బ్రహ్మత్వంలో నాగవల్లీ దళార్చన చేశారు. 108 వడలు దండగా చేసి అలంకరించారు.

చేయి కలిపారు.. రహదారి బాగు చేసుకున్నారు

రహదారిలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న గ్రామస్థులు

మామిడికోళ్ల (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే : మండలంలోని మామిడికోళ్ల నుంచి గుడ్లవల్లేరు వచ్చే మామిడికోళ్ల- కౌతవరం 1వ వార్డు రహదారికి ఇరువైపులా కంప చెట్లు పెరిగి ప్రయాణం ప్రమాదకరంగా మరింది. దీంతో శనివారం మాజీ సర్పంచి తోట మల్లికార్జునరావు ఆధ్వర్యంలో గ్రామస్థులు ముళ్లచెట్లను తొలగించి ట్రాక్టర్ కల్టివేటర్‌తో రహదారిని బాగు చేసుకున్నారు.

శివరామ కృష్ణ క్షేత్రంలో హరేరామ భజన

కోడూరు(అవనిగడ్డ), న్యూస్‌టుడే: స్థానిక శివరామ కృష్ణ క్షేత్రం శనివారం హరేరామ నామస్మరణతో మార్మోగింది. భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల అందజేత

కార్యక్రమంలో పార్థసారథి, అనసూయ దంపతులు, ఎస్సై సత్యనారాయణ

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే : మండలంలోని గుడ్లవల్లేరు, కౌతవరం గ్రామాల్లోని పారిశుద్ధ్య కార్మికులకు శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. వాసవి జాగృతి ఇంటర్నేషనల్, హైఫ్ ఫౌండేషన్ సంయుక్తంగా కొల్లిపర సత్యనారాయణరావు, సత్యవతి దంపతులు, వారి మనవడు సత్య వెంకట రాజేశ్ జ్ఞాపకార్థం కొల్లిపర పార్థసారథి, అనసూయ దంపతులు రూ.75 వేలతో వారికి దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ, జాగృతి అధ్యక్షుడు తిరువీధి వేణుగోపాల్, గోట్రు నాగబాబు, శేగు వెంకటప్రసాద్, భవిత, కంతేటి హరినాధ బాబు, జూపూడి సంపూర్ణమ్మ, మోహన్‌బాబు పాల్గొన్నారు.

శిబిరంలో వైద్యసేవలు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే : స్థానిక జన్మభూమి వైద్య శిబిరంలో శనివారం ఉచిత వైద్య సేవలు అందించారు. స్వచ్ఛాంధ్ర మిషన్ మాజీ వైస్ ఛైర్మన్ డాక్టర్ సీఎల్ వెంకట్రావ్, ఏలూరు సెయింట్ జోసఫ్ దంత కళాశాల, విజయవాడ పీవీఆర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది దంత, గుండె పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

(c) eenadu

EENADU e Classifieds

JOBS

SS సోలార్ సిస్టమ్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను యూనియన్ బ్యాంక్ ప్రక్కన, పోరంకి, విజయవాడ. ✆ 80191 51577.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

కావలెను: మా పట్టు చీరల షోరూమ్‌నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. మేనేజర్, ఫ్లోర్ సూపర్‌వైజర్స్, సేల్స్‌మెన్, సేల్స్‌ఉమెన్, క్యాషియర్స్, రిసీవర్స్, షోల్డర్స్, హెల్పర్స్, ప్యాకింగ్, హౌస్‌కీపర్స్, ఎలక్ట్రీషియన్, డ్రైవర్స్. ★ అర్హత, అనుభవంబట్టి జీతం ★ PF, ESI సౌకర్యం ★ కొత్తవారికి అవకాశం. కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్ ✆ 9014216820

ఒక సామాజిక, ఆధ్యాత్మిక సంస్థకు యువ పట్టభద్రుడు/ రిటైర్డ్ పట్టభద్రుడు అవసరం, బహు బాషలలో ప్రావీణ్యం కలిగిన సమర్థుడు, ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవలపై ఆసక్తి వున్నవారు సంప్రదించగలరు svot23@gmail.com సంప్రదించండి ✆ 95505 28188, 91829 47105.

తెలంగాణ రాష్ట్రం నల్గొండలో వర్క్ సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు కావలెను. అర్హత: ఇంటర్, డిగ్రీ. జీతం: 18,000/-. సంప్ర ✆ 83286 81139.

రాయ్‌పూర్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక హోటల్/ రెస్టారెంట్ కోసం అనుభవజ్ఞుడైన సౌత్ ఇండియన్ వంట మాస్టర్ టిఫిన్స్, కాఫీ, టీ మొ|| చేయుటకు కావలెను. మంచి జీతం కలదు. ఉచిత నివాసం, భోజన వసతి & వారి పిల్లలకు ఉచిత విద్య కలదు ✆: 9425296305, 9329027580

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన "మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను&డెలివరీ బాయ్స్ కావలెను. ✆ 87902 33667.

ఐశ్వర్య గోల్డ్ కంపెనీలో పనిచేయుటకు MBA అర్హత గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిష్టు కావలెను. విజయవాడ, గాంధీనగర్. Ph: 99495 63945.

VJA శ్రీరామయ్య మెస్‌లో పని చేయడానికి కూరగాయల కట్టింగ్ మాస్టర్స్, (6am -6Pm 17,500 Rs.) సప్లయర్లు జెంట్స్ (10am - 6Pm , 11,500 Rs.) కావలెను. ✆ 98844 94628, 92464 01797

కీర్తి ఫైనాన్స్ బావాజీపేట, 1వ లైన్, విజయవాడలో పనిచేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్ (M), ★ **కంప్యూటర్ నాలెడ్జ్** 2 వీలర్ ఉన్న లేడీ అడ్మినిస్ట్రేటర్ కావలెను. ✆ 92469 22778.

వర్కర్స్ పోస్టుకు పురుషులు మరియు మహిళలు కావలెను. 10వ తరగతి పాసైన వారు. మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంటవారి వీధి, గవర్నరుపేట, విజయవాడలో సంప్రదించండి. ఫోన్: 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని) సా||5 గం.లకు

అలంకార్ థియేటర్ దగ్గర సైటికి సూపర్వైజర్స్, 12 గం. డ్యూటీ, జీతం: 15K & తుళ్ళూరులో సె|| సూ.వైజర్స్-3 (ఎకామిడేషన్ ఫ్రీ) కావలెను. ✆ 93911 11702.

R.K ఇంజనీరింగ్ కాలేజీ నందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం+భోజనం+ఉచిత వసతి కల్పించబడును. కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ, 97014 73399.

ఫ్యామిలీ కావలెను. కంకిపాడు దగ్గర PRL గార్డెన్స్ ఫంక్షన్‌హాలులో పనిచేయుటకు ఫ్యామిలీ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 90003 33366.

విజయవాడ సూర్యారావుపేట నందు 4 మరియు 5 తరగతుల ఇంగ్లీష్ మీడియం పిల్లలకు, 10వ తరగతి గణితం సబ్జెక్టు చెప్పుటకు మాస్టారు కావలెను. 94941 41919, 94941 55234

ఫార్చ్యూన్ మురళీ పార్క్ అనుబంధ సంస్థ వారికి విజయవాడలో పనిచేయుటకు FMCG సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. కనీసం 5సం||లు అనుభవం గలవారు సంప్ర. ✆ 90103 94000.

ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థకు సివిల్ ఆటోక్యాడ్ అనుభవం కలిగినవారు వెంటనే సంప్రదించండి (1-4 years exp) విజయవాడ. ✆ 94917 55456

గన్నవరం దగ్గరలోని హస్పిటల్‌లో చేయుటకు Lady Gynecologist కావలెను. వివరాలకు సంప్రదించండి. ✆ 94903 39898.

Vallhabha
VALLHABHA MILK require
Sales Executives (Milk & Milk Products)
Location
Vijayawada, Guntur, Ponnur, Tenali, Mangalagiri, Kurnool and Gadwal.
Graduates with good communication skills, Freshers or 2-3 years experienced candidates in FMCG / Dairy sector for selling Milk and Dairy products. MBA Freshers are aslo eligible. Salary Negotiable for Deserving Candidates. Interested Candidates may contact immediatly.
Cell : 9030111497
email : hr@vallhabhamilk.com

ప్రముఖ జ్యూట్‌బ్యాగ్ తయారీ సంస్థకు టైలర్లు కావలెను. Sal 8K-12K, పీస్ వర్క్ కూడా ఇవ్వబడును. రామవరప్పాడు / ప్రసాదంపాడు / గుణదల ప్రాంతస్థులకు ప్రాధాన్యం. ✆ 94908 80172, 79957 54525.

1గ్రామ్ జ్యూయలరీ షాపులో పూసల దండలు తయారు చేయుటకు లేడీస్ కావలెను. శాలరీ:10వేలు. వ:18-30Y, 10Am-7Pm (దండల తయారీ నేర్పబడును. అనుభవం అవసరంలేదు. సాయి శ్రీనివాస పెరల్స్, స్వర్ణలోక్ కాంప్లెక్స్, VJA 93937 79999

వెజ్ పచ్చళ్ళు, నాన్ వెజ్ పచ్చళ్ళు తయారీలో మంచి అనుభవంగల వారు కావలెను. ✆ 63015 78945, 79952 82854.

గాంధీ నగర్‌లో మెడికల్ C&F నందు పనిచేయుటకు హెల్పర్స్ Boys కావలెను. హోల్‌సేల్ మెడికల్‌లో చేసిన వారికి ప్రాధాన్యత. ✆ 62816 21081.

Castrol ఆయిల్ డిస్ట్రిబ్యూటర్ విజయవాడకు వ్యాన్‌తో వెళ్లి స్టాక్ లోడింగ్/ అన్ లోడింగ్ చేయుటకు చురుకైన యువకులు కావలెను. ✆ 94939 39411.

విజయవాడ, పటమట ఆడిట్ ఆఫీసులో పనిచేయుటకు ఆఫీసు అసిస్టెంట్ Tally వచ్చిన యువతీయువకులు కావలెను. సంప్ర ✆ 89780 45020.

FACULTY/ TEACHERS

Wanted Teachers: Eng, Maths, Physics, Chemistry, Biology, Social, Hindi, Pri-Primary- Sri Vidhathri World School. ✆ 8019676724.

Wanted Teachers to Teach 6 to10 Class Science, Hindi Walk in at Sri Bhashitha School- Mopidevi ✆ 9440727560, 7729953754.

మచిలీపట్నంలోని ప్రముఖ ప్లే స్కూల్ నందు Female Teachers (Min Degree) కావలెను. Contact: 63093 39500

DRIVERS

విజయవాడ ఏలూరు రోడ్డులో వ్యాలెట్ పార్కింగ్ నందు పని చేయుటకు డ్రైవర్స్ కావలెను. ✆ 98486 11113 / 96183 82562

SECURITY GUARDS

విజయవాడ పోరంకి 100 Ft రోడ్డులోని ప్రైవేట్ హాస్పటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ జీ: 18,000/-, గార్డులు జీ: 15,300/-, 12గం||ల డ్యూటీ EPF+ESI. ✆ 92477 65076

సెక్యూరిటీ గార్డులు కావలెను. పిన్నమనేని పాలీ క్లినిక్ ఏరియాలో ప్రముఖ జ్యూయలరీ మాల్‌కు. జీతము: 15,000/- + ఫుడ్, PF, ESI ఫెసిలిటి కలదు. ✆ 8099444758, 9640148367.

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

సేవలకు గుర్తింపు

సీఎం చంద్రబాబు నుంచి అవార్డు అందుకుంటున్న నాగాయలంక పశువైద్యాధికారి మౌనిక, కోడూరు తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, ఉయ్యూరు ఆర్అండ్‌బీ డీఈ బలరాం, గంపలగూడెం తహసీల్దార్ రాజకుమారి

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక పశువైద్యురాలు మౌనిక సేవలకు పురస్కారం లభించింది. మొంథా తుపాన్ సమయంలో నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామ సమీపంలోని పాత ఉపకాలి లంకలో దిబ్బలపైకి నలుగురు కాపరులు 910 గొర్రెలను తీసుకెళ్లి చిక్కుకున్నారు. సమాచారం తెలుసుకున్న నాగాయలంక పశువైద్యురాలు మౌనిక అప్రమత్తమై సాయంత్రం పడవల్లో లంకకు చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. విపత్తు పరిస్థితుల్లోనూ నిబద్ధతతో విధులు నిర్వహించినందుకు రాష్ట్ర ప్రభుత్వం మొంథా తుపాను ఫైటర్ పేరుతో అవార్డు అందించింది. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి మౌనిక పురస్కారం అందుకున్నారు.

కోడూరు(అవనిగడ్డ), న్యూస్‌టుడే: తుపాను బాధితులకు విస్తృత సేవలందించినందుకు తహసీల్దార్ సౌజన్య కిరణ్మయికి ముఖ్యమంత్రి చంద్రబాబు పురస్కారం అందించారు. కలెక్టర్, ఆర్డీవో తదితరులు ఆమెను అభినందించారు.

పెనమలూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు ఆర్అండ్‌బీ సబ్‌డివిజన్ డీఈ దాసర్తి బలరాం.. సైక్లోన్ మొంథా ఫైటర్ పురస్కారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి నుంచి అందుకున్నారు. ఆయన ఇటీవల ఉయ్యూరు, గన్నవరం ప్రాంతాల్లో తుపాన్ విధులు నిర్వహించారు. బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడం, రహదారులపై విరిగిపడిన చెట్లను తొలగించడంతో పాటు ప్రమాదాలు, ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో అప్రమత్తంగా వ్యవహరించినందుకు పురస్కారం లభించింది.

గంపలగూడెం, న్యూస్‌టుడే: మొంథా తుపాన్ నేపథ్యంలో అత్యుత్తమ సేవలు అందించిన గంపలగూడెం తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి సీఎం చంద్రబాబు నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. తుపాను కదలికల ఆరంభం నుంచి తీరం దాటే వరకు ఆమె అప్రమత్తంగా ఉంటూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు రెవెన్యూ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. తోటమూల, ఊటుకూరు, ఆర్లపాడులో పల్లపు ప్రదేశాల్లో నివసించే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. 57 కుటుంబాలకు అల్పాహారం, భోజన వసతి, వైద్య సదుపాయం, నిద్రించేందుకు చాపలు ఏర్పాటు చేశారు. ప్రతి కుటుంబానికి ఆర్థికసాయం, బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు సువర్ణావకాశం
నేడు, రేపు అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (2 & 3 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

అమరావతి నాకెప్పుడూ ప్రత్యేకమే

స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న జస్టిస్ ఎన్వీ రమణ

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, తుళ్లూరు : అమరావతిలో ఉండడం నాకెప్పుడూ ప్రత్యేకమే. ఇక్కడి నేల, గాలి, నీరు.. ఇవే నన్ను విద్యార్థి నాయకుడిగా, న్యాయవాదిగా తీర్చిదిద్దాయి. ఆ రోజుల్లో కృష్ణా నదిలో ఈత కొట్టాం.. శివాలయానికి వెళ్లేవాళ్లం. ఈ ప్రాంతంలోని ప్రతి అంగుళం నాకు తెలిసినట్లే ఉంటుందన్నారు సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ. శనివారం అమరావతిలోని విట్ ఏపీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఐదో స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. క్లాస్ ఆఫ్ 2025కు చెందిన 3,117 మంది పట్టభద్రులకు డిగ్రీ పట్టాలు, 28 మందికి బంగారు పతకాలు అందించారు.

ఫార్మారంగంలో పరిశ్రమ స్థాపించాలని..

ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో బంగారుపతకం సాధించడం సంతోషంగా ఉంది. కోర్సు చేస్తుండగానే హైదరాబాద్‌లోని ఓ సంస్థలో ఏడాదికి రూ.4 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం వచ్చింది. భవిష్యత్తులో ఫార్మారంగంలో రాణించి పరిశ్రమ స్థాపించాలన్నది నా లక్ష్యం.
- మేఘన, విజయవాడ

ఉపాధ్యాయుడిపై విచారణ

ఘంటసాల, న్యూస్‌టుడే: ఆర్థికంగా నష్టపోయిన బాధితులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఉయ్యూరు డీవైఈవో పద్మారాణి తెలిపారు. ఉపాధ్యాయుడు గద్దె శ్రీనివాస్‌పై వచ్చిన అభియోగాలపై విచారణ జరిపేందుకు పద్మారాణి, మచిలీపట్నం ఎంఈవో ప్రసాద్, ఘంటసాల-1 ఎంఈవో

డీవైఈవో పద్మారాణికి వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

శివశంకరరావులు శనివారం ఘంటసాల ఎంఈవో కార్యాలయం వద్దకు వచ్చి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు.. విచారణాధికారులకు వినతి పత్రాలను అందజేశారు. బాధితులు దోనేపూడి అహోబలరావ్, దోనేపూడి నాగేశ్వరరావు, కిశోర్‌కుమార్, టి.రంగారావులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు గద్దె శ్రీనివాస్ చిట్టీలు, ఫైనాన్స్, ఫ్లాట్స్ వ్యాపారం చేస్తూ తమను ఆర్థికంగా మోసం చేశారని ఆరోపించారు. డీవైఈవో, మచిలీపట్నం ఎంఈవోలు మాట్లాడుతూ డీఈవో ఆదేశాల మేరకు విచారణకు వచ్చామని, నివేదికను డీఈవోకు నాలుగు రోజుల్లో అందజేస్తామన్నారు. బాధితులు టి.వీర్రాజు, డి.జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం తగ్గించి చూపుతున్న ప్రభుత్వం

నేలవాలిన వరిని పరిశీలిస్తున్న షర్మిల

పెడన, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిని, సుమారు రూ.20 వేల కోట్ల నష్టం వాటిల్లిందని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల అన్నారు. అయితే అధికారులు రూ.800 కోట్లు మాత్రమే నష్టపోయినట్లు ప్రభుత్వం ప్రకటించడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలంలో తుపానుకు దెబ్బతిన్న వరిపైరును శనివారం ఆమె పరిశీలించారు. కూటమి ప్రభుత్వం రీసర్వే ఆధారంగా నష్టపోయిన ప్రతి రైతుకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధిక ప్రీమియం చెల్లించలేక 60 లక్షల మంది రైతులు బీమాకు దూరంగా ఉన్నారని, రాష్ట్రంలోని అన్నదాతలకు ప్రభుత్వం ఉచిత బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. గత వైకాపా ప్రభుత్వం కూడా రైతులను మోసం చేసిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తుపానును జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రానికి పెద్ద మొత్తంలో సాయం అందించాలని షర్మిల కోరారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో చాగంటి

కోటేశ్వరరావుకు స్వామి చిత్రపటం అందిస్తున్న ఎమ్మెల్యే మండలి, డీసీలు

మోపిదేవి, న్యూస్‌టుడే: ప్రముఖ ప్రవచనకర్త, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు శనివారం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావు, వేద పండితులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. నాగదేవత పుట్టకు పూజలు చేసి మంగళహారతులు సమర్పించారు. వేదపండితులు ఆశీర్వచనంతో చాగంటిని దీవించారు. ఎమ్మెల్యే, ఆలయ డీసీలు ఆయనకు స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాలు ఇచ్చి పట్టువస్త్రాలతో సత్కరించారు. [illegible] పాల్గొన్నారు.

☛ పెదకళ్లేపల్లిలో నాగేశ్వరస్వామి, టేకుపల్లిలో రామేశ్వరస్వామి ఆలయాలను చాగంటి కోటేశ్వరరావు దర్శించుకుని పూజలు చేశారు. ఆలయాల్లో ఆయనకు సన్మానాలు చేశారు.

4న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : జిల్లా స్థాయి యువజనోత్సవాలు ఈ నెల 4న గుడ్లవల్లేరులోని ఏ.ఏ.ఎన్.ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతాయని జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతీ, యువకులు తమ కళా నైపుణ్యం, జాతీయ భావం పెంపొందించడంలో భాగంగా ప్రతి ఏడాది వీటిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన వారి పేర్లను ఆన్‌లైన్‌లో https:///short-url.org/1cs3S లింకు ద్వారా 3వ తేదీలోగా నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఇతర వివరాలకు 99495 22694, 90321 15987 నంబర్లలో కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలని సూచించారు.

తమిళనాడులో యాత్రికులపై దాడికి యత్నం

గొడవకు దిగిన ఆటోవాలాలు ● మంత్రి లోకేశ్ చొరవతో సురక్షితంగా బయటపడిన వైనం

దగ్గరుండి జిల్లా వాసులను పంపిస్తున్న ఎస్పై

కోడూరు(అవనిగడ్డ), న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ చొరవతో ఉమ్మడి కృష్ణా జిల్లా వాసులు.. తమిళనాడులో ఆటో డ్రైవర్ల దాడి యత్నం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. కోడూరు, విజయవాడ ప్రాంతాలకు చెందిన 50 మంది భక్తులు మొక్కులు చెల్లించుకోడానికి తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తమిళనాడులోని నాగపట్నంలో ఉన్న వేలంకిణి ప్రాంతానికి వెళ్లారు. శనివారం వేలాంగిణి మాతను దర్శించుకుని తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో 50 మంది ప్రయాణికులు తమ లగేజీని బస్సుల్లోకి పెడుతుండగా వెనక ఉన్న తమిళ ఆటోవాలాలు బస్సును వేగంగా తీయమని చెప్పారు. ఐదు నిమిషాలు ఆగమని యాత్రికులు కోరారు.. వారి మాటలను పట్టించుకోకుండా గొడవకు దిగారు. దాడి చేసేందుకు కర్రలు, రాళ్లతో సిద్ధమయ్యారు. వెంటనే తిరుపతి శ్రీనివాసరావు వాట్సాప్ ద్వారా మంత్రి లోకేశ్ వ్యక్తిగత సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే లోకేశ్ స్పందించి తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధితో ఫోన్‌లో మాట్లాడారు. అక్కడి ఉప ముఖ్యమంత్రి ఐజీకి ఫోన్ చేయడంతో పోలీస్ అధికారులు రంగంలోకి దిగారు. అక్కడి ఎస్పై సంఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులకు రక్షణ కల్పించారు. సుమారు 30 కి.మీ. వరకు ఎస్పై ఆధ్వర్యంలో పోలీసులు రక్షణగా ఉండి వారిని సురక్షితంగా పంపించినట్లు తిరుపతి శ్రీనివాసరావు తెలిపారు. మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

అమరజీవి సేవలు అజరామరం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు అజరామరమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, సహాయ కలెక్టర్ ఫర్హీన్‌జాహిద్, డీఆర్వో చంద్రశేఖరరావులతో కలిసి ఆయన శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పునాది వేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధనకు ప్రాణాలు అర్పించి అమరజీవి అయ్యారని, ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని తెలిపారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కొల్లు, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తదితరులు

దివ్యాంగుల ఉపకరణాలకు నిర్ధారణ పరీక్షలు

పమిడిముక్కల, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలకు కావాల్సిన ఉపకరణాల కోసం వైద్య నిర్ధారణ పరీక్ష శిబిరాలను ఈనెల 6 నుంచి 13 వరకు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుముదినీ సింగ్ తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల 18 ఏళ్ల లోపు బాలబాలికలు ఈ శిబిరాల్లో పాల్గొనాలని సూచించారు. ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, రేషన్‌కార్డు, సదరమ్ ధ్రువపత్రం, వైకల్యం తెలిపే 2 చిత్రాలు, తీసుకొని రావాలని చెప్పారు. వైద్యులు పరీక్షిస్తారని సహిత విద్యా సమన్వయకర్త కళ్లేపల్లి ఏడుకొండలు తెలిపారు.

★ **6 మచిలీపట్నం, పెడన :** మచిలీపట్నం, పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను. ★ **7 గుడివాడ:** గుడివాడ, పెదపారుపూడి, గుడ్లవల్లేరు, నందివాడ. ★ **10 గన్నవరం:** గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు. ★ **11 అవనిగడ్డ(చల్లపల్లి):** అవనిగడ్డ, చల్లపల్లి, మోపిదేవి, నాగాయలంక, కోడూరు, ఘంటశాల. ★ **12 పెనమలూరు(కంకిపాడు):** పెనమలూరు, ఉయ్యూరు, కంకిపాడు. ★ **13 పామర్రు :** పామర్రు, పమిడిముక్కల, తోట్లవల్లూరు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : మొంథా తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. గురుమూర్తి స్థానిక రైతులతో కలిసి నీట మునిగిన పొలాలను శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలతోపాటు ఎగువ ప్రాంతాల్లో నుంచి మురుగు నీరు వచ్చి పల్లపు ప్రాంతాలు నీట మునిగాయని తెలిపారు. పీ4 పథకం ద్వారా సేకరించిన నిధులతో కాలువల్లో పేరుకున్న గుర్రపు డెక్కను తొలగించామన్నారు. వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్ల పాటు కాల్వలు, డ్రెయిన్లపై దృష్టి సారించలేదన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గోరిపర్తి గోపయ్య, వల్లూరు రాంబాబు, కృష్ణా, తోట సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

3.5 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం

నూతన వరి వంగడాలను పరిశీలిస్తున్న సత్యనారాయణ, శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు

దాలిపర్రు(ఘంటసాల), న్యూస్‌టుడే: రాష్ట్రంలో 35 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారని మొంథా తుపానుతో అధిక వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 3.5 లక్షల ఎకరాల్లో వరికి నష్టం జరిగిందని ప్రాథమిక అంచనాల ద్వారా తెలుస్తోందని గుంటూరు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన కేంద్రం సంచాలకులు పాలడుగు వెంకట సత్యనారాయణ తెలిపారు. శనివారం దాలిపర్రులో చిరుసంచుల దశలో ఉన్న నూతన వరి వంగడాల పంటను, తుపానుకు దెబ్బతిన్న పలు పంటలను ఆయన పలువురు శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. డాక్టర్ పీవీ సత్యనారాణ మాట్లాడుతూ భూసారాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అధిక వర్షాల వల్ల వరిపంట దెబ్బతిని తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందని దీని నివారణకు హెక్జాకొనజోల్ 400 మి.లీ. ఎకరాకు పిచికారీ చేయాలన్నారు. [illegible] వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు డి.సుధారాణి, వి.సత్యప్రియ లలిత, కె.నాగేంద్రరావు, శాస్త్రవేత్తల బృందం, ఏడీఏ ఎస్.శ్యామల, ఏవో డి.అనూష, రైతులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హ్యాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

స్వదేశానికి వస్తామని.. తిరిగిరాని లోకాలకు..

శేషగిరిరావు, అనసూయ (పాతచిత్రం)

గోకరాజుపల్లి(వీరులపాడు), న్యూస్‌టుడే: అమెరికాలో స్థిరపడిన కుమారుడి కుటుంబంతో సరదాగా గడిపేందుకు వెళ్లారు ఆ దంపతులు. త్వరలోనే ఇండియాకు వస్తున్నాం అంటూ బంధువులకు సమాచారం అందించారు. ఇంతలోనే జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం అందరినీ కంటతడి పెట్టించింది. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం గోకరాజుపల్లికు చెందిన పంచుమర్తి శేషగిరిరావు, అనసూయ దంపతులు. అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ సిటీలో స్థిరపడిన కుమారుడు శ్రీనివాస్ కుటుంబంతో సరదాగా గడిపేందుకు ఈ ఏడాది జూన్‌లో వెళ్లారు. అక్టోబరు 04న స్థానికంగా ఉంటున్న బంధువుల ఇంటికి వెళ్లేందుకు కోడలు మౌనిక, మనుమడు దేవాన్ష్‌లతో శేషగిరిరావు, అనసూయ దంపతులు కారులో బయలుదేరారు. మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో శేషగిరిరావు దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ అక్టోబరు 19న మృతిచెందారు. డిసెంబరు 05న స్వదేశానికి వస్తామని తమ బంధుమిత్రులకు ఫోన్ చేసిన శేషగిరిరావు దంపతులు.. అమెరికా నుంచి శనివారం గోకరాజుపల్లికి విగతజీవులుగా రావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శేషగిరిరావు కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం పరామర్శించారు.

తల్లిదండ్రుల గొడవలు.. సోదరితో విభేదాలతో బాలిక బలవన్మరణం

పెనమలూరు, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల మధ్య గొడవలు, ఇంటి పనుల్లో సోదరితో విభేదాలు ఓ బాలికను బలవన్మరణానికి పురికొల్పాయి. యనమలకుదురు లంబాడీపేటకు చెందిన దంపతులకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె(14) ఎనిమిదో తరగతి చదువుతోంది. చీటికీ మాటికీ తల్లిదండ్రులు తరచూ గొడవలు పడుతుండటంతో బాధపడుతుండేది. ఆ విషయాన్ని తల్లి వద్ద ప్రస్తావించి.. అలా చేయొద్దని చెబుతుండేది. అయినా వారి తీరు మారకపోవడంతో మనస్తాపానికి గురయ్యేది. పైగా. . ఇంటి పనులు చేయడంలోనూ సోదరితో తరచూ విభేదాలు ఏర్పడుతుండేవి. శుక్రవారం అక్కాచెల్లెళ్లు ఇంటి పనివిషయంలో గొడవపడ్డారు. అనంతరం సోదరి సమీపంలోని బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొంది. రాత్రి 7 గంటల సమయంలో ఇంటికి వచ్చిన తండ్రికి.. చిన్న కుమార్తె ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. వెంటనే స్థానికుల సాయంతో సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. దీనిపై మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా

అతిథుల నుంచి బహుమతులు అందుకుంటున్న వీరనాగఅను, అనిల్‌సాయి

గుడివాడ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాల స్ట్రాంగ్ మెన్‌గా విజయవాడకు చెందిన సీహెచ్ లితేష్ అనీల్ సాయి, స్ట్రాంగ్ ఉమెన్‌గా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంకు చెందిన ఎన్.వీరనాగఅనులు నిలిచారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో జరిగిన క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలకు శుక్రవారం రాత్రి ముగింపు సభలో బహుమతులు అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.వెంకటరావు, కార్యదర్శి వి.మల్లేశ్వరరావులు మాట్లాడుతూ స్టేడియం ప్రారంభం నుంచి ఉమ్మడి జిల్లాల పరిధిలో అన్ని రకాల పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. పోటీల్లో 120 మంది పవర్ లిఫ్టర్లు పాల్గొన్నారు. స్త్రీ, పురుషులకు 18 విభాగాల్లో పోటీలు నిర్వహించి స్వర్ణ, రజత, కాంస్య పతకాలు అందించారు. స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, సభ్యులు దొప్పలపూడి రవికుమార్, వల్లభనేని లక్ష్మీవరప్రసాద్, సంఘ కృష్ణా జిల్లా కార్యదర్శి మహ్మద్ సైదా, స్టేడియం కోచ్ మారెళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ వారి ప్రకటన

ఆర్.నెం. 2187/2014/M1 తేది: 1-11-2025

వేలం నోటీసు

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ ఆధీనములోని రేవు "ఇబ్రహీంపట్నం ఫెర్రీ నుండి గుంటూరు జిల్లా, రాయపూడి ఫెర్రీ వరకు కృష్ణా నదిపై లాంచి తిప్పుకొనుటకు 2025-2026 సం.మునకు (అనగా ది. 15-11-2025 నుండి ది. 14-11-2026 వరకు) రూ. 22,55,000/-లుగా నిర్ణయించబడిన అప్ సెట్ ధరకు లాంచి తిప్పుకొని, సుంకము వసూలు చేసుకొనుటకు గానూ ది. 11-11-2025న సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, మచిలీపట్టణం నందు నిర్వహించబడును. వేలంలో పాల్గొనువారు ఉదయము గం.11.00లు నుండి మధ్యాహ్నం గం. 1.00లు లోపు సీల్డ్ టెండర్ వేయుటకు, మరియు బహిరంగ వేలము మధ్యాహ్నం గం.3.00లకు నిర్వహించబడును. జిల్లా ప్రజా పరిషత్ వారు నిర్దేశించిన షరతులకు లోబడి వేలం నిర్వహించుటకు గాను ముందుగా పాటదారులు (సీల్డ్ టెండర్‌దారులు మరియు బహిరంగ వేలములో పాల్గొనువారు) చెల్లించవలసిన ధరావతు రూ.5,64,000/- లు డిమాండ్ డ్రాఫ్ట్‌తో సంబంధిత ధ్రువపత్రములు ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం వారి పేరున తీసుకొని వేలంలో పాల్గొనవలెను. ఇతర వివరములకు/షరతులకు కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందలి M సెక్షన్ మరియు ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయపు పనివేళలందు సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం

హరిహర క్షేత్రం.. కోటి లింగాల సంకల్పం..!

జగ్గయ్యపేట మండలం ముక్త్యాల సమీపంలో కోటిలింగ హరిహర క్షేత్రం.. కోటి లింగాల ప్రతిష్ఠా సంకల్పంతో కొనసాగుతోంది. చుట్టూ పచ్చదనం, పక్కనే కృష్ణమ్మ పరవళ్లు, పంచముఖ స్వామి దర్శనంతో అక్కడికి వచ్చిన భక్తులు చక్కటి ఆధ్యాత్మిక అనుభూతి పొందుతున్నారు. కంచికచర్లకు చెందిన గద్దె ప్రసాద్ ఆలోచనతో రెండు దశాబ్దాల కిందట క్షేత్రం ఏర్పాటైంది. ఐదు అవతారాల్లో

(పంచముఖ అమృత లింగేశ్వరస్వామి) శివుడు దర్శనమిస్తున్నారు. ప్రధాన ఆలయానికి నాలుగువైపులా నాలుగు ద్వారాలు, నందీశ్వరులు, ధ్వజ స్తంభాలు ఉండటం ఇక్కడి విశేషం. పంచముఖేశ్వరాలయం ప్రతితో కొలువుదీరిన శివాలయం, కోనేటి రాయుడి పేరుతో పూజలు అందుకునే వేంకటేశ్వరస్వామి ఆలయం ఇక్కడ ప్రధాన ఆలయాలు. ఇక్కడ ఎవరైనా స్వహస్తాలతో లింగ ప్రతిష్ఠ చేసుకునే అవకాశం ఉంది. దాతల సహకారంతో ప్రధాన ఆలయం చుట్టూ 108 ఉపాలయాలు నిర్మించారు. ఇప్పటికి 3 లక్షలకు పైగా లింగాల ప్రతిష్ఠ పూర్తయింది. ఈ క్షేత్రం విజయవాడకు 90 కి.మీలు, జగ్గయ్యపేటకు 10 కి.మీల దూరంలో ఉంది. కార్తికంలో వన సమారాధనలకు భక్తులు, సందర్శకులు ఆలయానికి పోటెత్తుతున్నారు.

ఈనాడు, అమరావతి- న్యూస్‌టుడే, జగ్గయ్యపేట

మేధను మలిచి.. మేటిగా నిలిపి!



విద్యాధరపురం నుంచి చిట్టినగర్ ప్రాంతానికి రాకపోకలు సాగించాలంటే కబేళా సెంటర్, పాల ఫ్యాక్టరీ మీదుగా తిరిగి నగరానికి రావాల్సి వచ్చేది. పాదచారులు ఆంజనేయ వాగు నుంచి కొండపైకి ఎక్కి నాలుగు స్తంభాల సెంటర్‌కు చేరుకుంటారు. ప్రజల సమస్యలను తెలుసుకున్న ప్రముఖ ఇంజినీర్ కె.ఎల్.రావు తన మదిలో మెదిలిన ఆలోచనకు శ్రీకారం చుట్టారు. సొరంగం మార్గం ఏర్పాటు చేస్తే అటు ఇటు ప్రజల రాకపోకలకు సునాయాసంగా ఉంటుందని గ్రహించారు. భవిష్యత్తులో హైదరాబాద్ నుంచి నగరంలోకి కూడా వచ్చేందుకు బైపాస్ రోడ్డుగా ఉపయోగపడుతుందని భావించారు. 1964లో చిట్టినగర్ వద్ద కొండను తవ్వి సొరంగం పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక కార్మికులతో పాటు కేరళ నుంచి ప్రత్యేకంగా కార్మికులను రప్పించి పనులు ప్రారంభించారు. పూర్తి కావడానికి రెండున్నర ఏళ్ల సమయం పట్టింది. ఇప్పుడు వేల సంఖ్యలో ప్రజలు ఆ మార్గం ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం దాని నిర్వహణను అధికారులు పట్టించుకోవాలని నగర పౌరులు కోరుతున్నారు.

- ఈనాడు అమరావతి, న్యూస్‌టుడే, చిట్టినగర్

ఆదమరువకు.. అవకాశం ఇవ్వకు..!

సామాజిక మాధ్యమాలతో తస్మాత్ జాగ్రత్త

ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థిని చిత్రం ఇటీవల ఓ అశ్లీల వెబ్‌సైట్‌లో ప్రత్యక్షమైంది. స్నేహితుల ద్వారా తెలుసుకున్న ఆ యువతి.. వెబ్‌సైట్ చూసి హతాశురాలైంది. ఫొటో కింద ఆమె ఫోన్ నంబరు కూడా ఉండడంతో దానికి విపరీతంగా ఫోన్లు రావడం మొదలైంది. ఫోన్లు చేస్తున్న వారు అసభ్యంగా మాట్లాడటం మొదలు పెట్టడంతో భరించలేకపోయింది. తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. విచారణలో ఆమె సహ విద్యార్థి దీనికి ఒడిగట్టాడని బయటపడింది.

- ఈనాడు అమరావతి

స్నేహితులతో పార్టీ.. పండగలు, పబ్బాల నాడు... కొత్త దుస్తుల్లో దిగిన ఫొటోలు.. కాలేజి ట్రిప్‌లో సరదా వీడియోలు.. చివరకు దైవ సన్నిధిలో గడిపిన ఆధ్యాత్మిక సమయం.. సందర్భం ఏదైనా.. తీసిన సెల్ఫీలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం డిజిటల్ యుగంలో సర్వసాధారణమైంది. తమ భావాలను ఇతరులతో పంచుకునేందుకు వీటిని వేదికలుగా వాడుకుంటున్నారు. సమస్తం సోషల్ మీడియా వేదికలపై నలుగురితో పంచుకుంటున్నారు. తమ స్టేటస్‌ను తరచూ అప్‌డేట్ చేస్తున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, వాట్సాప్, స్నాప్‌చాట్.. తదితర సోషల్ మీడియా వేదికలను ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

మోసగాళ్లకు అడ్డా...

సోషల్ మీడియా ఖాతాల్లోని ఫొటోలను తీసుకుని నేరగాళ్లు వాటిని మార్ఫింగ్ చేస్తూ బాధితుల స్నేహితులు, బంధువులకు షేర్ చేస్తున్నారు. వాటిని అడ్డు పెట్టుకుని నగ్నంగా వీడియో కాల్స్ చేయమనీ, ఫొటోలు పంపమని మోసగాళ్లు ఒత్తిడి చేస్తున్నారు. సమస్య అంతటితో పరిష్కారం అవుతుందని, ఆ వ్యక్తి చెప్పినట్లే చేస్తున్నారు. ఆ తర్వాత కూడా వేధింపులు ఆగడం లేదు. ఫొటోలను సేకరించి వాటిని డేటింగ్, పోర్న్ సైట్లలో పోస్ట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

ఇలా ఎదుర్కొందాం..

☛ మార్ఫింగ్ ఫొటోలు, మీ అనుమతి లేకుండా సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతున్న వాటిని గుర్తించి, తొలగించేందుకు StopNCII.org ఆన్‌లైన్ టూల్‌ను సమర్థంగా ఉపయోగించుకోవచ్చు. చిత్రాలను అప్‌లోడ్ చేయకుండానే తొలగించేందుకు అవకాశం ఉంది.

1. తొలుత ఈ వెబ్‌సైట్‌లోకి వెళ్లి.. మీ మొబైల్‌లోని చిత్రం లేదా వీడియోను సెలెక్ట్ చేయండి.
2. మీ పరికరంలోని సంబంధిత చిత్రం లేదా వీడియోకు సంబంధించి డిజిటల్ ఫింగర్ ప్రింట్ (హ్యాష్)ను రూపొందిస్తుంది. మీ పరికరం నుంచి హ్యాష్ మాత్రమే వెళ్తుంది. ఎలాంటి ఫొటో కానీ వీడియో కానీ షేర్ కాదు.
3. మీ కేస్ రిజిస్టర్ అయ్యాక మీకు నెంబరు వస్తుంది. దీని ద్వారా పిన్‌ను ఉపయోగించి స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చు.
4. వివిధ సామాజిక మాధ్యమ వేదికలపై ఆ హ్యాష్‌తో సరిపోలే వాటి కోసం శోధించి, వాటిని తొలగిస్తుంది.
5. ఈ వెబ్‌సైట్ తరచుగా మన హ్యాష్‌లకు మ్యాచ్ అయ్యే వాటి కోసం తనిఖీ చేస్తుంది.

పూజకు పవిత్రం.. సువాసన భరితం!

ఈనాడు, అమరావతి

గులాబీ.. తెలుపు.. పసుపు వర్ణంతో ఆకట్టుకుంటున్న ఈ పుష్పాన్ని.. నాగలింగం, శివలింగం అని పిలుస్తుంటారు. నాగుపాము పడగ నీడలో శివలింగం ఉన్నట్లుగా సహజసిద్ధంగా పూసే ఈ పూలను కార్తిక మాసంలో శివపూజకు ఎంతో పవిత్రమైనవిగా భావిస్తారు. ఈ చెట్టుకు మరో విశిష్టత కూడా ఉంది. కొమ్మలకు కాకుండా, నేరుగా కాండానికి పూలు పూస్తాయి. ఎంతో సువాసన వెదజల్లుతాయి. వీటితో పూజ చేస్తే మోక్షం కలుగుతుందని భక్తుల నమ్మకం. సదరు చెట్టును ఆంగ్లంలో కానన్‌బాల్ అని పిలుస్తారు. కాయలు గుండ్రంగా సపోటా పరిమాణంలో ఉండటమే కారణం. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని భారీ నాగలింగం వృక్షానికి పూసిన పూలివి.

కలంకారీకి జీఐ ఉంది తెలుసా!

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కలంకారీ పరిశ్రమ జిల్లాలోని పెడనలో విస్తరించింది. ఈ హస్తకళకు కేంద్ర ప్రభుత్వం జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్(జీఐ) జారీ చేసింది. భారతదేశంలో మరెక్కడా ఈ తరహా హస్తకళలు లేవని జీఐ ద్వారా స్పష్టమైంది. చెన్నైలోని జీఐ కార్యాలయం ద్వారా పెడన కలంకారీకి జీఐ జారీ అయింది. అలాగే కొంతమంది ఉత్పత్తిదారులు కూడా దీన్ని వ్యక్తిగతంగా పొందారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ నిర్వహించే ఎగ్జిబిషన్లలో పాల్గొంటున్నారు. కృష్ణా జిల్లాలో ఓ చిన్న పట్టణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం విశేషం.

- న్యూస్‌టుడే, పెడన

ఎంత లోతో ఎవరికెరుక ?

కొండపల్లి కోటపై ఉన్న ఈ కోనేళ్ల లోతు ఇప్పటికీ ఎవరికీ తెలియదు.. ఎప్పుడో 13వ శతాబ్దంలో కొండపల్లి కొండపై రెడ్డిరాజులు కోట నిర్మించుకున్నారు.. అప్పటికే ఈ కోనేరు ఉందని చరిత్ర చెబుతోంది...అయితే రాచరిక రోజుల [illegible] అనంతరం [illegible] ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఆ కోనేళ్లలో పడి చనిపోవడంతో వాటికి ఆ పేరు వచ్చిందని పూర్వీకులు చెబుతున్నారు. ఎగువ భాగంలో కొండపై పడిన వర్షం నీరు ఇందులోకి చేరడంతో ఇప్పటి వరకు ఎండిపోయిన దాఖలాలు లేవు. సముద్ర మట్టానికి 1100 అడుగుల ఎత్తులో కొండ ఉండడంతో ఇది దాదాపు అంతే లోతు ఉంటుందని అంచనా. బ్రిటిష్ వారు సైతం కోనేళ్ల లోతు గురించి అధ్యయనం చేసినా ప్రయోజనం లేదని చరిత్ర చెబుతోంది. కోట సందర్శనకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నా.. అత్యంత ప్రమాదకరమైనది కావడంతో గతంలో వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు పెట్టారు. అయితే ప్రస్తుతం అవి పనిచేయకపోగా ఫెన్సింగ్ కూడా పూర్తిగా ధ్వంసమైంది.

- న్యూస్‌టుడే, కొండపల్లి

క్రికెట్ రాణులు.. భావితారలు..!

విజయవాడ క్రీడలు, అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే

ప్రపంచ మహిళా క్రికెట్ వేదికపై భారత జట్టు ఆదివారం దక్షిణాఫ్రికాతో ఫైనల్‌లో తలపడనుంది. భారత జట్టులోని హర్మన్ ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, జెమీమాతో పాటు రాష్ట్రానికి చెందిన శ్రీచరణి వంటి మేటి క్రికెటర్లను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో ఎంతో మంది యువతులు సాధన బాట పట్టారు. భారత జట్టులో స్థానమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

పిన్న వయసులోనే ప్రతిభ..

గాయత్రీ నగర్‌కు చెందిన వడ్డే ఆంజనేయులు, అనితల కుమార్తె అక్షయ. క్రికెట్‌పై మక్కువతో ఐదేళ్లుగా మెలకువలు నేర్చుకుంటోంది. ప్రస్తుతం 8వ తరగతి చదువుతోంది. 2019లో వేసవి శిక్షణ శిబిరంలో తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. 2020లో కోచ్ కె.శ్రీనివాస్ వద్ద శిక్షణ పొందింది. నిరంతర కృషితో ఆల్‌రౌండర్‌గా సాధన చేసి రాణించింది. 2024లో ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-15 క్రికెట్ టోర్నీలో 74 పరుగులు చేసి.. జట్టును సెమీ ఫైనల్‌కు తీసుకువెళ్లింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా రూ.10వేల చెక్కు అందుకుంది. ఇటీవల రాష్ట్ర స్థాయి [illegible]నపు అండర్-19 క్రికెట్ టోర్నీలోనూ మెరుగైన ప్రతిభను ప్రదర్శించింది. భారత జట్టులో స్థానం సాధించే దిశగా సాధన చేస్తోంది.

తల్లి ప్రోత్సాహంతో సాగుతూ..

అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన మాలకొండ శివకుమార్, జ్యోతి దంపతుల పుత్రిక పూజిత. ఏసీఏ క్రికెట్ కోచ్ కె.శ్రీనివాస్ వద్ద గత ఏడేళ్లుగా క్రికెట్ సాధన చేస్తోంది. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతోంది. 2018లో జిల్లా అండర్-16 జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. 2019లో ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-16 టోర్నీలో స్పిన్ బౌలర్‌గా రాణించింది. సెంట్రల్ జోన్ జట్టులో స్థానం సాధించింది. ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నీలో తలపడింది. 2022లో మంగళగిరిలో జరిగిన ఏసీఏ ఇంటర్ జోనల్ అండర్-19 టీ20, వన్డే టోర్నీల్లో సత్తా చాటింది. చెన్నైలో.. బీసీసీఐ ఆలిండియా అండర్-19 టీ20 క్రికెట్ టోర్నీలో తలపడగా.. జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. 2023లో ముంబయిలో బీసీసీఐ ఆలిండియా టీ20 క్రికెట్ టోర్నీలో తలపడి రన్నరప్ ట్రోఫీ సొంతం చేసుకోవడానికి దోహదపడింది. అత్యధిక వికెట్లు (16) సాధించిన బౌలర్‌గా రికార్డు సృష్టించింది. మూలపాడులోని ఇంటర్ జోనల్ అండర్-23, సీనియర్స్ (మహిళల)టోర్నీల్లో పాల్గొని రాణించింది. ఏసీఏ సీనియర్స్ టీ20 క్రికెట్ జట్టులో స్టాండ్ బైగా నిలిచింది. ఏసీఏ అండర్-23 టీ20 జట్టులో స్థానం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేస్తోంది పూజిత.

తండ్రి కల నెరవేర్చేందుకు..

ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లికి చెందిన పోతాని హరిబాబు, స్వప్నల పెద్ద కుమార్తె లక్ష్మీ ఐశ్వర్య. కోచ్ కే.కె ప్రసాద్ పర్యవేక్షణలో గత ఐదేళ్లుగా సాధన చేస్తోంది. ప్రస్తుతం ఇంటర్ చదువుతోంది. మంగళగిరిలో.. ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-15 అంతర జిల్లాల క్రికెట్ టోర్నీలో తలపడి జట్టు విన్నర్ ట్రోఫీ సాధించడానికి దోహదపడింది. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలింగ్ ప్రతిభ చాటుతోంది. ఏసీఏ అండర్-15 జట్టులో కూడా స్థానం సాధించింది. 2023లో బరోడాలో బీసీసీఐ ఆలిండియా క్రికెట్ టోర్నీ, 2024లో రాజస్థాన్‌లో అండర్-19 క్రికెట్ టోర్నీలో జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' టైటిల్ అందుకుంది. అండర్-19 జట్టులో స్టాండ్ బైగా ఎంపికైంది. ఇటీవల విశాఖలో ఉమెన్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్ టీ20 టోర్నీలోనూ రాణించింది.

మునేరు, పాలేరు.. వైవిధ్య సెలయేరు...

కృష్ణా నదిలో కలిసే మునేరు, పాలేరు నదుల(ఏరుల) పుట్టుక తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్నాయి. 195 కిలోమీటర్ల పొడవు గల మునేరు పుట్టుక వరంగల్ జిల్లా పాకాల సరస్సు నుంచి ఆరంభం అవుతుంది. ఇది ఖమ్మం జిల్లా మీదుగా ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ, కంచికచర్ల, వీరులపాడు మండలాల మీదుగా ప్రవహించి చందర్లపాడు మండలం ఏటూరు గ్రామం వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. మునేరుకు కూచివాగు, దూళ్ల(డొల్ల) వాగు, నల్లవాగు, ఇసుక వాగు ఉప నదులుగా ఉన్నాయి. మరో నది పాలేరు పుట్టుక వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం కురచపల్లి వద్ద ప్రారంభమవుతుంది. ఇది 104 కిలోమీటర్లు ప్రయాణించి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం రావిరాల వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది.

- ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే

ఆదర్శం... అనుసరణీయం

పర్యావరణ హితం కోసం కృష్ణా జిల్లా కలెక్టరేట్ అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ బాలాజీ కొన్ని వారాలుగా ప్రతి శనివారం సైకిల్‌పై విధులకు హాజరవుతున్నారు. 'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా సైకిల్‌పై మచిలీపట్నంలోని వీధుల్లో తిరుగుతూ పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తూ కార్యాలయాల శుభ్రత కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. శబ్ద, వాయు కాలుష్య నివారణ కోసం సాధ్యం కాదన్న పనిని ఆయన చేసి చూపిస్తూ.. జిల్లాలోని అధికారులు, ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కలెక్టరేట్ ఆవరణలోకి ప్రతి శనివారం సైకిల్, కాలినడకన కానీ విధులకు రావాలని సిబ్బందికి సూచించారు. ఆయన ఆచరించి చూపిస్తున్న ప్రయత్నానికి మేము సైతం అంటూ జేసీ నవీన్, డీఆర్వో చంద్రశేఖర్‌రావు, పలువురు అధికారులు సైకిళ్లపై విధులకు హాజరుకాగా..కలెక్టరేట్ ఏవో రాధిక, మిగిలిన వారంతా కాలినడకన వచ్చారు.

- ఈనాడు డిజిటల్, మచిలీపట్నం-న్యూస్‌టుడే, కలెక్టరేట్

ప్రకృతి ఒడిలో.. పరవశ జడి..!

ఈనాడు, అమరావతి

విజయవాడ నగరంలో.. వారాంతాలు, సెలవు రోజుల్లో అతిపెద్ద వినోదం సినిమా. ఇది తప్పితే.. ఉన్న మరో ఏకైక మార్గం. సరదాగా కుటుంబాలతో కలిసి హోటళ్లకు వెళ్లి రావడమే. దీంతో అవి కిక్కిరిసిపోతుంటాయి. దశాబ్దాలుగా ఈ రెండింటితోనే అధికంగా కాలక్షేపం చేస్తున్న నగర వాసులు.. ప్రస్తుతం చుట్టుపక్కల ఉన్న పర్యాటక ప్రదేశాలపైనా దృష్టి సారిస్తున్నారు. చిన్నాపెద్దా కలిసి వెళ్లి సేదదీరి వచ్చేందుకు అనేక ప్రదేశాలు విజయవాడ చుట్టుపక్కలున్నాయి.

కొండపల్లి రిజర్వ్ ఫారెస్టులోని మూలపాడుకు కుటుంబాలతో కలిసి వారాంతాల్లో వెళ్లి సేదదీరుతున్నారిలా..

విజయవాడలోని గాంధీకొండ, అమరావతి రాజధాని ప్రాంతం, ఉండవల్లి గుహలు, కొండవీడు, కొండపల్లి కోటలు, మచిలీపట్నం, బాపట్ల బీచ్‌లకు వారాంతాల్లో సరదాగా పిల్లలతో కలిసి ఉదయం వెళితే సాయంత్రం వరకూ గడిపి వచ్చేందుకు అవకాశం ఉంది. ఆయా ప్రాంతాలన్నింటికీ బస్సులు విజయవాడ, గుంటూరు వైపు నుంచి పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి.

సినిమాలకున్న క్రేజే వేరు.. నగరంలోని సాధారణ థియేటర్లలో ఒక్కో దానిలో 600 నుంచి 700, మల్టీప్లెక్స్‌లలో 200-350 వరకూ సీటింగ్ ఉంది. ఆదివారం వస్తే మొత్తం 70 థియేటర్లలో ఒక్కో ఆటకు కనీసం 30వేల మంది చొప్పున సినిమాలు చూస్తుంటారు. నాలుగు ఆటలకు కలిపి 1.20 లక్షల మంది ఉంటారు.

కృష్ణా తీరంలోకి పయనం.. విజయవాడకు ఉన్న అతిపెద్ద వరం కృష్ణా నది. నదీ తీరం, ప్రకాశం బ్యారేజీ, ఘాట్లకు వెళ్లి కాసేపు కూర్చుని సేదదీరి రావొచ్చు.

✪ దేశంలోనే మంచినీటి సరస్సుల మధ్యలో ఉన్న అరుదైన వాటిలో ఒకటైన భవానీద్వీపం ఉంది. పున్నమిఘాట్ నుంచి బోటు ద్వారా ద్వీపానికి వెళ్లి సేదదీరొచ్చు.

✪ ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం,

వాకింగ్, ట్రెక్కింగ్..

ఆదివారం వస్తే.. స్థానికంగా ఉండే క్లబ్‌లు, సంఘాల ఆధ్వర్యంలో వాకింగ్, ట్రెక్కింగ్, రన్నింగ్ కార్యక్రమాలు ఉదయాన్నే ఏర్పాటు చేస్తున్నారు. అమరావతి వాకర్స్ అండ్ రన్నర్స్(ఆవార) ఆధ్వర్యంలో కృష్ణా నది తీర పరిసరాల్లో పాల్గొనొచ్చు. ✤ కృష్ణా నది ఇసుకలో [illegible] సరదాగా రావొచ్చు. ✤ విజయవాడ అడ్వెంచర్ క్లబ్(వీఏసీ) ఆధ్వర్యంలో వారాంతాల్లో ప్రకృతిలో మమేకమయ్యేలా అనేక కార్యక్రమాలను గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్నారు.

పిల్లలకు ప్రత్యేకం..

ఆదివారం ఇంట్లో ఉండమంటే పిల్లలు ఊరుకోరు. కాలనీల్లో ఆడుకుందామంటే.. సరైన పార్కులు లేవు, ఆట స్థలాలు కానరావు. అందుకే.. విజయవాడలో అందరికీ అందుబాటులో ఉండే రాజీవ్‌గాంధీ పార్కు. దీన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారు. ఇక్కడ పిల్లలకు ఆట పరికరాలు, అమ్యూజ్‌మెంట్ పార్కు, ప్రైవేటు సంస్థల గేమ్ జోన్లు అందుబాటులో ఉన్నాయి.

సైబర్ క్రైమ్స్ డీసీపీగా కృష్ణప్రసన్న

పలువురు ఐపీఎస్‌ల నియామకం

ఈనాడు , అమరావతి: విజయవాడ సైబర్ క్రైమ్ స్టేషన్‌ను ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. తొలిసారిగా ఈ విభాగానికి ఇన్‌ఛార్జిగా ఐపీఎస్ అధికారికి పోస్టింగ్ ఇచ్చింది. శనివారం రాత్రి చేసిన ఐపీఎస్ అధికారుల బదిలీల్లో సైబర్ క్రైమ్స్ డీసీపీగా కృష్ణప్రసన్న రానున్నారు. ప్రస్తుతం సీఐడీ ఎస్పీగా ఉన్నారు. మద్యం కేసులో ఏర్పాటైన సిట్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటి వరకు సైబర్‌కు ఏసీపీ ఇన్‌ఛార్జిగా వ్యవహరించేవారు. ★ గ్రామీణ డీసీపీగా పనిచేస్తున్న మహేశ్వరరాజు ఈగల్ ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో లక్ష్మీనారాయణ రానున్నారు.

★ విశాఖపట్నం లా అండ్ ఆర్డర్ డీసీపీ-1 గా పనిచేస్తున్న కృష్ణకాంత్ పటేల్.. విజయవాడ డీసీపీ-1గా బదిలీ అయ్యారు. రెండేళ్ల కిందట ఆయన విజయవాడలో నెల రోజులు పనిచేశారు. ఇక్కడి నుంచి తిరుపతి ఎస్పీగా వెళ్లారు.

★ వక్ఫ్ సర్వే కమిషనర్‌గా ఉన్న షేక్ షిరీన్ బేగం.. విజయవాడ ట్రాఫిక్ డీసీపీగా బదిలీ అయ్యారు.

అభిమాన సంద్రం

అశ్వారావుపాలెం జడ్పీ ఉన్న పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేసి అక్టోబరు 31న ఉద్యోగ విరమణ చేసిన కోసూరు **సముద్రాలు**ను విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్థులు శనివారం ఘనంగా సత్కరించారు. సముద్రాలు దంపతులను ఎడ్లబండిపై కూర్చోబెట్టి శిష్యులే భుజాలపై మోస్తూ, మేళతాళాలు, మంగళవాయిద్యాలతో ఊరేగించారు.

ప్రధానోపాధ్యాయుడు రవికిరణ్ అధ్యక్షతన సముద్రాలు దంపతులను ఘనంగా సన్మానించారు. సముద్రాలు అంకితభావంతో విధులు నిర్వహించారని, ఆయన పనిచేసిన ప్రతి పాఠశాల నందనవనంగా తీర్చిదిద్దారని ఎంఈవో ఎన్.శివశంకరరావు తెలిపారు. సర్పంచి లంకమ్మప్రసాద్, ఉప సర్పంచి నాగరాజు, విశ్రాంత తెలుగు పండితులు డాక్టర్ గుడిసేవ విష్ణుప్రసాద్, కడవకొల్లు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

- అవనిగడ్డ (గ్రామీణం), న్యూస్‌టుడే

(c) eenadu

నిలకడగా కృష్ణా నది వరద

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కృష్ణా నదిలో వరద ప్రవాహం శనివారం నిలకడగా ఉంది. నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి ఉదయం ఆరు గంటలకు 2,05,950 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేశారు. తర్వాత ప్రవాహం తగ్గింది. ఉదయం తొమ్మిది గంటలకు బ్యారేజీ వద్ద 40 గేట్లను నాలుగు అడుగులు, 29 గేట్లను మూడు అడుగుల మేర ఎత్తారు. సముద్రంలోకి 1,67,174 క్యూసెక్కులు విడుదల చేశారు. సాయంత్రం ఆరు గంటల వరకు ఇదే పరిస్థితి ఉంది.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) SSC (Staff Selection Commission)
and All other Competitive Exams
Batches on } 6-11-2025 (10 am - 1 pm)
Sreedhar's® CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

మేలుకుందాం... మార్చుకుందాం!

ఈనాడు, అమరావతి

1.1.2008: దుర్గగుడిలో భవానీ దీక్షల విరమణ వేడుకల వేళ.. భక్తులు ఆలయానికి పోటెత్తారు. క్యూలైన్లు కిక్కిరవడంతో.. ఘాట్‌రోడ్డు మీదుగా వారిని పైకి వదిలేశారు. భారీగా ఘాట్‌రోడ్డు మీదకు రావడంతో.. పరిస్థితి చేయి దాటింది. భక్తులు ఎటూ వెళ్లే వీలులేక.. తొక్కిసలాట జరిగి ఎనిమిది మంది చనిపోగా.. చాలామంది గాయపడ్డారు.

దుర్గగుడి ఘాట్‌రోడ్డుకు.. ప్రత్యామ్నాయం ఏదీ?

రెండో ఘాట్‌రోడ్డు ప్రతిపాదన.. : ప్రస్తుత ఘాట్‌రోడ్డుకు ఓంకారం మలుపు వద్ద కలిసేలా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఇంద్రకీలాద్రిపై చేపట్టాలనే ప్రతిపాదన ఉంది. కె.ఎల్.రావు హెడ్‌వాటర్ వర్క్స్ ప్రాంతం నుంచి కొండపైకి మరో ప్రత్యామ్నాయ మార్గం వేయాలని ప్రణాళికలు వేశారు. ఈ ప్రాంతానికి పక్కనే.. గత ఈవో రామారావు హయాంలో ప్రస్తుత ఘాట్‌రోడ్డుకు సపోర్టింగ్ వాల్ నిర్మించారు. ప్రత్యామ్నాయ ఘాట్‌రోడ్డు ప్రతిపాదనను మాత్రం పక్కన పెట్టేశారు.

ఈ ఘటనకు సరిగ్గా 17 ఏళ్లు. కానీ.. ఇప్పటికీ ఏ ఉత్సవాలు జరిగినా.. ఆ ఘాట్‌రోడ్డే దిక్కు. వాహనాలు వెళ్లడానికి, దిగడానికి ఒకటే మార్గం. ఘాట్‌రోడ్డు మీద నుంచే ఓ మూలగా క్యూలైన్లను వేయాల్సిన పరిస్థితి. క్యూలైన్లు కిక్కిరిసిపోతే.. ఘాట్‌రోడ్డు మీద నుంచి నడిచి వందల మంది కొండపైకి వచ్చేస్తుంటారు. సెప్టెంబరులో దసరా వేడుకల్లోనూ.. ఇంతే. ఘాట్‌రోడ్డుకు ప్రత్యామ్నాయంగా అనేక మార్గాలను అన్వేషించినా.. అవేవీ కార్యరూపం దాల్చలేదు.

ఈవోలు మారినప్పుడల్లా.. : ఈవోలు మారినప్పుడల్లా.. ప్రత్యామ్నాయ.. నమూనాలు మారిపోతున్నాయే తప్ప శాశ్వత పరిష్కారం దొరకలేదు. తాజాగా.. కాశీబుగ్గలో వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాటలో తొమ్మిది మంది చనిపోయిన నేపథ్యంలో.. మనమూ అత్యంత అప్రమత్తంగా ఉండాలి. సాధారణ రోజుల్లోనే వేలాదిగా.. ఏటా రెండు కోట్ల మంది వస్తుండడంతో. . భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దుర్గగుడికి వచ్చివెళ్లేందుకు సరైన పరిష్కారం కనుగొనాలి.

నమూనాలతో సరి: కొండపైకి కింద నుంచి నేరుగా పిల్లర్ల ద్వారా కనకదుర్గానగర్ మీదుగా ఓ ర్యాంప్‌ను నిర్మించే ప్రతిపాదనలు, నమూనాలు రూపొందించినా కార్యరూపం దాల్చలేదు. ఏడంతస్తుల మహామండపం మెట్ల మార్గం నుంచి భక్తులను భారీగా పంపడానికి వీల్లేదని అధికారులు హెచ్చరించారు. దీంతో మహామండపం పైభాగం వరకూ చేరేలా ర్యాంప్ వేయాలని నమూనాలు వేసి.. రూ.లక్షలు కరిగించారు. ☛ దసరాల వేళ.. గతంలో పవర్ లిఫ్ట్‌లను కూడా కనకదుర్గానగర్ మీదుగా ఏర్పాటు చేసి.. భక్తులను కొండపైకి తీసుకెళ్లాలని ఏర్పాట్లు చేసినా.. మూణ్నాళ్ల ముచ్చటే అయ్యాయి.

భవానీ మండల దీక్షలు ప్రారంభం

ఇంద్రకీలాద్రి: భవానీ మండల దీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. దుర్గమ్మ ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు చేసి.. పల్లకీలో ఊరేగింపుగా మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తుకు తీసుకొచ్చారు. ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణతో గణపతి పూజ చేయించి.. లాంఛనంగా దీక్షలు ప్రారంభించారు. అప్పటికే దీక్షా వస్త్రాలు ధరించిన భక్తులు మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తుకు చేరుకున్నారు. అర్చకులు వారికి మాలధారణ చేశారు. భవానీల శరణు ఘోషతో మహామండపం మార్మోగింది. ఈనెల 5 వరకు మండల దీక్షల స్వీకరణకు వీలుందని స్థానాచార్య తెలిపారు. అర్ధ మండల దీక్షల స్వీకరణ ఈనెల 21 నుంచి 25 వరకు చేపట్టవచ్చన్నారు.

దెబ్బతిన్న పంటల రక్షణపై కేవీకే శాస్త్రవేత్తతో ఫోన్‌ఇన్ రేపు

డి.సుధారాణి

మొంథా తుపాను పంటల్ని నిలువునా ముంచేసింది. దీనికి ముందు వర్షాలు చాలా వరకు దెబ్బతీశాయి. వరుస అలజడుల నేపథ్యంలో ఉన్న పంటనైనా కాపాడుకోవాలని రైతు తాపత్రయ పడుతున్నాడు. ఈనేపథ్యంలో వరి, మినుము, చెరకు, తదితర పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతుల సందేహాలను నివృత్తి చేయడానికి 'ఈనాడు..మీతోడు' ఆధ్వర్యంలో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సమన్వయకర్త డి.సుధారాణితో ఫోన్‌ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రైతుల సమస్యలు, సందేహాలకు ఆమె సమాధానాలు ఇస్తారు. అన్నదాతలు చేయాల్సిందల్లా కింది సెల్ నెంబరుకు సూచించిన సమయంలో ఫోన్ చేయడమే.

\- ఘంటసాల, న్యూస్‌టుడే

8008 201253

తేదీ: 03-11-2025 సోమవారం
ఉదయం: 11 నుంచి 12 గంటల వరకు

దుర్గగుడి సౌర విద్యుత్తు ప్లాంట్‌లో మార్పులు

రెండు 500 కిలోవాట్లు చొప్పున విభజిస్తూ దరఖాస్తు

ఈనాడు కథనానికి స్పందన

సూర్యారావుపేట : ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానానికి సౌర విద్యుత్తు ఏర్పాటులో దుర్గగుడి అధికారులు మార్పులు చేస్తూ దరఖాస్తు చేసుకున్నారని విద్యుత్తు ఎస్ఈ యు.హనుమయ్య తెలిపారు. సౌర విద్యుత్తు మిగులు ఉన్నా.. దుర్గగుడికి విద్యుత్తు బిల్లులు భారం వస్తోందంటూ 'ఈనాడు'లో 'సౌరబానికి.. నిబంధనల గ్రహణం' శీర్షికన ప్రచురితమైన కథనంపై ఎస్ఈ స్పందించారు. దుర్గగుడికి సంబంధించి 2022, సెప్టెంబరు 5న 1000 కిలోవాట్ల (1 మెగావాట్) సామర్థ్యం ఉన్న సౌర విద్యుత్తు ప్లాంట్‌ను పాతపాడులో ఏర్పాటు చేశారని తెలిపారు. కానీ ఏపీ ఈఆర్‌సీ నిబంధనల ప్రకారం సౌర విద్యుత్తు ప్లాంట్ 500 కిలోవాట్లకు మించరాదన్నారు. అంతే కాకుండా ఏపీసీపీడీసీఎల్‌తో దుర్గగుడి అధికారులు ఎలాంటి సౌర ఒప్పందం కుదుర్చుకోలేదని వివరించారు. ఈ విషయాన్ని దుర్గగుడి అధికారులకు లేఖ ద్వారా తెలియజేశామని.. వారు ప్లాంట్ సామర్థ్యాన్ని రెండు 500 కిలోవాట్లుగా విభజిస్తూ దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆ దరఖాస్తును వెంటనే అనుమతించామని.. వారు నెట్ మీటరింగ్ ఏర్పాటు చేసుకుంటే ఉత్పత్తి అయ్యే సౌర విద్యుత్తు దుర్గగుడి లెక్కలోకి వస్తుందని ఎస్ఈ వివరించారు.

RAILWAY RECRUITMENT BOARD
Notifications Released
NTPC: UNDER GRADUATES 3058 VACANCIES L D: 27-11-25 | GRADUATES 5810 VACANCIES L D: 20-11-25
JE 2569 VACANCIES L D: 30-11-25
మా ప్రత్యేకతలు :
☞ 2000 పేజీల మెటీరియల్ (తెలుగు / ఇంగ్లీషులలో)
☞ తెలుగు మీడియంలో క్లాసుల నిర్వహణ
☞ అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన
☞ ప్రతిరోజూ 3 గంటల చొప్పున కోచింగ్
☞ లైబ్రరీ సదుపాయం, ఆన్‌లైన్ మోడల్ టెస్టుల నిర్వహణ
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం } 10-11-2025 (1.30 pm - 4.30 pm)
Sreedhar's® CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

రేషన్ దందాకు.. రంగు పడుద్ది

అక్రమ రవాణా అరికట్టే కిట్ల సరఫరా

ఈనాడు, అమరావతి

అధికారులు పట్టుకున్నా అవి రేషన్ బియ్యమే అని నిరూపించేందుకు పుణ్యకాలం గడిచిపోతోంది. ఈ ఆలస్యానికి కళ్లెం వేసేందుకు కూటమి సర్కారు వినూత్న ప్రయత్నం చేసింది. పట్టుబడిన వెంటనే ర్యాపిడ్ పరీక్ష ద్వారా అవి రేషన్ బియ్యమా లేక సాధారణ బియ్యమా అని తేల్చి చెప్పేందుకు రంగం సిద్ధం చేసింది. సంబంధిత కిట్లు క్షేత్రస్థాయికి చేరాయి.

జిల్లాలకు చేరిన 61 కిట్లు.. కృష్ణాకు 43, ఎన్టీఆర్‌కు 18 చొప్పున మొత్తం 61 కిట్లు ఆయా జిల్లాల డీఎం కార్యాలయాలకు సరఫరా చేశారు. అక్కడ నుంచి ఇప్పటికే 90 శాతం కిట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు, విజిలెన్స్, పౌరసరఫరాల అధికారులకు అందజేశారు. త్వరలో వీటితో పరీక్షలు మొదలవుతాయి.

పట్టుకున్న చోటే తేలుస్తారు.. చౌక బియ్యం పట్టుకున్న తర్వాత పట్టుబడిన వారు అవి రేషన్ బియ్యం అని ఒప్పుకోరు. అప్పుడు ఆ బియ్యం నమూనాలు జిల్లాలోని డీఎం కార్యాలయంలోని ల్యాబ్‌కు పంపిస్తారు. అక్కడ నిపుణులు పరీక్షించి నివేదిక ఇచ్చే నాటికి ఆలస్యం అవుతుంది. కొన్నిసార్లు నివేదికలు తారుమారు చేసే ప్రమాదం లేకపోలేదు. ఈ జాప్యాన్ని నివారించేందుకు హైడ్రోక్లోరిక్ యాసిడ్, థియోసైనేట్ ద్రావకాలతో ప్రత్యేక కిట్లు అందుబాటులోకి తెచ్చారు.

పరీక్షించేది ఇలా.. పేదలకు పోషకాలు అందించేందుకు ప్రతి వంద బియ్యపు గింజలకు ఐరన్, బీ12, ఫోలిక్ యాసిడ్ పోషకాలున్న ఓ బియ్యపు గింజను (ఫోర్టిఫైడ్ కెనెల్) కలుపుతారు. సాధారణ బియ్యంలో ఈ ప్రత్యేకత ఉండదు. బియ్యం పట్టుకున్నాక అందులో 50 గ్రాముల బియ్యం ప్లాస్టిక్, పేపర్ ప్లేట్‌లోకి తీసుకుంటారు. బియ్యం మొత్తం తడిసేలా హైడ్రోక్లోరిక్ యాసిడ్‌ను స్ప్రే చేస్తారు. 10శాతం థియోసైనేట్ ద్రావణాన్ని పోయాలి. ప్రత్యేక పోషకాలున్న బియ్యపు గింజలు ముదురు ఎరుపు రంగులోకి మారతాయి. సాధారణ బియ్యం అయితే యథాస్థితిలో ఉంటాయి.

3 నుంచి యువతకు నైపుణ్య శిక్షణ

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): నిరుద్యోగ యువత స్వయంఉపాధికి జనశిక్షణ సంస్థాన్‌లో ఉచితంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఛైర్‌పర్సన్ ఎస్.విద్యాకన్నా, డైరెక్టర్ ఎ.పూర్ణిమ తెలిపారు. 3 నుంచి అసిస్టెంట్ డ్రెస్ మేకర్ (3 నెలలు), 5 నుంచి హ్యాండ్ ఎంబ్రాయిడరీ (3 నెలలు), 7 నుంచి అసిస్టెంట్ జ్యూట్ క్రాఫ్ట్ ప్రొడక్ట్ మేకర్ (3 నెలలు), 8 నుంచి బ్యూటీ కేర్ అసిస్టెంట్ (3 నెలలు), 11 నుంచి కటింగ్, టైలరింగ్ (3 నెలలు), 12 నుంచి మెషిన్ ఎంబ్రాయిడరీ (2 నెలలు), 13 నుంచి ఏసీ రిపేర్ (3 నెలలు), హోమ్ క్రాఫ్ట్ (పది రోజులు), 14 నుంచి జామ్, జ్యూస్‌లు (7 రోజులు), 17 నుంచి టెక్స్‌టైల్ ప్రింటింగ్ (2 నెలలు), 23 నుంచి స్మాకింగ్ (15 రోజులు) 24 నుంచి ఫ్యాబ్రిక్ పెయింటింగ్ (15 రోజులు), మిర్రర్ వర్క్ (15 రోజులు) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మొగల్రాజపురంలోని రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్న జనశిక్షణ సంస్థాన్ కార్యాలయం లేదా 0866-2470420 నంబరులో సంప్రదించాలని కోరారు.

VISAKHA DAIRY
Sealed quotations are invited for supply of starflex boards, Backlit Glow sign boards, digital Wall stickers and job works of wall/shop painting. For details visit our website www.visakhadairy.com.
Managing Director

VISAKHA DAIRY
VEHICLES FOR SALE
1. Bolero Camper
2. 15KL Tanker with chassis
3. CAR ALUTURAS - Mahindra
Further details visit our website:
www.visakhadairy.com
Managing Director

WANTED STAFF FOR
GENERATOR Service Engineers & Technicians
Exp in Ele. and Mech. generator maintenance and repair. And
Marketing Sales Executive. Exp and Freshers can also apply
SRIVATSASA ENERGY SOLUTION PVT LTD, VJA
Ph: 73373 59983
srivatsasaes@gmail.com

స్థలం అమ్మకం
విజయవాడ పరిధిలో
Opp. పెన్నమనేని మెడికల్ రీసర్చ్ సెంటర్
SLV ANJANI HEIGHTS ROAD
213.2 చ॥గజాలు
గండిగుంట గ్రామము, ఉయ్యూరు 266.5 చ॥గజాలు
2 ఎకరముల భూమి ఇబ్రహీంపట్నం, తుమ్మలపాలెం, APHML కాలనీ ప్రక్కన (100 మీటర్స్ From విజయవాడ, హైదరాబాద్ హైవే, నో బ్రోకర్స్)
ఫోన్: 7702301326

ఎవరీ బంగారు?!

వైకాపా హయాంలో డీజీపీ కార్యాలయం వద్ద కలిశానన్న ఫిర్యాది..

వైకాపా హయాంలో పోలీసు శాఖలో తిష్ఠ వేసి అనేక వ్యవహారాలు చక్కబెట్టుకున్న నిడిగుంట అరుణ అరాచకాలు విజయవాడలోనూ సాగాయి. ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యవహారంలో సూర్యారావుపేట స్టేషన్‌లో రమేష్‌బాబు అనే వృద్ధుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. దీనిపై శుక్రవారం పీటీ వారెంట్‌పై నిందితురాలు అరుణను విజయవాడలోని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో తిరిగి నెల్లూరు కారాగారానికి తరలించారు.

ఈమె చేతిలో మోసపోయిన పలువురు బాధితులు ఉన్నారని భావిస్తున్నారు. ప్రస్తుతానికి ఒక్కరే ఫిర్యాదు చేశారు. 2021లో తాను డీజీపీ కార్యాలయం బయట బంగారు అలియాస్ రజనీకాంత్‌ను కలిసి.. తెలిసిన వారికి ఉద్యోగాలు కావాలని అడిగినట్లు ఫిర్యాదుదారుడు చెబుతున్నారు. బంగారు అనే వ్యక్తి పోలీసు శాఖలో ఉద్యోగా? లేక అప్పట్లో డీజీపీ కార్యాలయంలో అరుణ ఏర్పాటు చేసుకున్న వ్యక్తా? అనేది బయటకు రాలేదు. ఈ కేసుపై పోలీసులు గోప్యత పాటిస్తున్నారు. అరుణను కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు రాబట్టే యోచనలో ఉన్నారు.

పోలీసు శాఖలో ఉద్యోగా? లేక అరుణ నియమించుకున్న ఏజెంటా?

ఈనాడు - అమరావతి

ప్రస్తుతం అరుణ.. నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంది. అయినా ఆమె వ్యవహార శైలి ఏమాత్రం మారలేదు. విజయవాడలో కోర్టుకు తెచ్చిన సందర్భంలోనూ ఫిర్యాదుదారుడి పట్ల దురుసుగా ప్రవర్తించింది. నేను బయటకు వచ్చాక నీ అంతు చూస్తా.. నిన్ను నాశనం చేస్తా అని విరుచుకుపడింది. తాను జైలులో ఉన్నా.. ఓ ఎస్సై ద్వారా తనకు అన్నీ తెలుస్తుంటాయని హెచ్చరించింది. గూడూరుకు చెందిన బుల్లెట్ బాబు అలియాస్ ఉదయభాస్కర్‌పై అక్కడ పలు కేసులున్నాయి. ఇతనితో కలిసి ఈ కేసులో అరుణ డబ్బులు వసూలు చేసింది.

అరుణ

భయపడి నాలుగున్నరేళ్ల తర్వాత ఫిర్యాదు

ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలకు అరుణ, ఆమె అనుచరుడు బుల్లెట్‌బాబు.. విజయవాడలో విడతల వారీగా రూ.24.50 లక్షలు తీసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పించమని తనను ఆశ్రయించిన వీరులపాడు వారి నుంచి డబ్బు తీసుకుని అరుణ ముఠాకు రమేష్‌బాబు ఇచ్చినట్లు తెలిసింది. వైకాపా హయాంలో నెల్లూరు జిల్లాలో ఆమె హవా నడుస్తుండడంతో రమేష్‌బాబు.. ఆమెకు వ్యతిరేకంగా ఫిర్యాదు ఇచ్చేందుకూ సాహసించలేదు. ఇందుకు వీరి బెదిరింపులే కారణం. రెండేళ్ల కిందట డబ్బులు వెనక్కి ఇవ్వమని అడగడంతో. నెల్లూరు పిలిపించి.. వృద్ధుడిని తీవ్రంగా బెదిరించి పంపారు. ఇటీవల అరుణ అరెస్టు తర్వాత.. నెల్లూరు పోలీసులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఫిర్యాదుదారుడు రమేష్‌బాబు కలిశారు. వారి సూచన మేరకు విజయవాడలో ఫిర్యాదు చేశారు.

వీఓఐపీ ద్వారా కాల్స్....

తాము ఏ నెంబరు నుంచి ఫోన్ చేస్తున్నామో తెలియకుండా ఉండేందుకు అరుణ అనుచరులు ప్రాక్సీ సర్వర్, వీఓఐపీ (వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రొటోకాల్) ద్వారా మాట్లాడేవారు. ఎక్కడా మొబైళ్లను వాడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. డబ్బులు తీసుకునేందుకు ఈ గ్యాంగ్ విజయవాడ వచ్చినప్పుడు రమేష్‌బాబు ఫోన్ తీసుకుని అందులో వివరాలను క్షుణ్నంగా పరిశీలించేవారు. ఫోన్ రికార్డింగ్ చేస్తున్నారా? ఏవైనా కీలక ఆధారాలు ఉన్నాయా? అని పరిశీలించాకే ఇచ్చేవారు. తీసుకున్న డబ్బులు కానీ, ఉద్యోగాలు కానీ ఇవ్వకపోవడంతో... రూ.24.50 లక్షలు రమేష్‌బాబు వీరులపాడు వారికి అందజేశారు.



SAI PROPERTIES & PROJECTS Ltd.
WANTED
Asst. Customer Relationship Manager
Female Candidate with Good English communication, 5+ years of experience in CRM / Client Servicing roles, preferable in Real Estate industry background.
DTP OPERATOR
Male, any Graduate, 2-5+ years of experience. Proficiency in CorelDRAW, Photoshop, Telugu Typing is mandatory.
MADHAVI, HR Manager ✆ 85228 74446

అత్యంత పారదర్శకంగా పింఛన్ల పంపిణీ

కేదారేశ్వరపేట: పేదలు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు దోహదం చేస్తాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. శనివారం ఖుద్దూస్‌నగర్, కేదారేశ్వరపేటలో అధికారులతో కలిసి ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. జిల్లాలో వివిధ క్యాటగిరీల పింఛన్లకు సంబంధించి లబ్ధిదారులకు రూ.99.43 కోట్లు అందజేస్తున్నట్లు వివరించారు. పలువురు లబ్ధిదారులతో ఆయన స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఎ.ఎన్.వి.నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

VEHICLES FOR SALE
Kusalava Hyundai Promise

* 2018 Model Santro AT Just for Rs.3.25 Lakhs
- Air Bags
- ABS
- Automatic

Finance Available with low EMI
1 Lakh per
5 Years - Rs.2,327/-
3 Years - Rs.3,418/-
*Conditions apply.
Available More Models
Creta, i 20, Verna,Exter, Nios, G.i10,Swift Dzire, Nexon, Brezza, Polo, Honda City, Baleno etc.
Kusalava Hyundai
Ph: +91 99664 20510

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 98102 99062

రాజమండ్రిలో ప్రముఖ సంస్థకు కాంట్రాక్టుకు తిరిగిన 2022 Sept మోడల్, కండిషన్‌లో గల Bolero- Neo (నియో), N4 వెహికల్స్ 20 మొత్తంగా/ విడివిడిగా అమ్మబడును. సం.ప్ర: 9676144027

BUSINESS SERVICES

BUSINESS OFFER

అమరావతి CRDA పరిధిలో రానున్న జింబ్ ఖానా క్లబ్ కొరకు పార్ట్నర్స్ & ఇన్వెస్టర్స్ కావలెను. ✆ 62817 64753.

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

లైఫ్‌టైమ్ స్థిరమైన ఆదాయం కావాలా ? ఎలాంటి పెట్టుబడి లేకుండా జీవితకాల అవకాశం. కొద్దిమందికే అవసరం ఉన్నవారు సంప్ర: ✆ 90909 00069

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 63095 72064, 73862 75652.

విజయవాడలోని ప్రముఖ హోల్‌సేల్ మెడికల్ (రన్నింగ్‌లోవున్న) డిస్ట్రిబ్యూటర్‌కు స్లీపింగ్ పార్ట్నర్ కావలెను. ఆసక్తిగలవారు సంప్ర : 94407 41128.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting Any Time Any Where ✆ 97043 64389.

SOLAR PRODUCTS

రూ.16000/-తో సోలార్ విద్యుత్ 30సం.లు ఫ్రీగా కరెంటు. రూ. 78,000/- క్యాష్ బ్యాంక్ సబ్సిడి AP టాప్ సోలార్ కంపెనీ. మహేశ్ నాగరాజు ✆ 81431 25777

BUILDING CONSTRUCTION

Raghava Associates We Do VMC/ APCRDA/ LRS/BPS Approvals, Elevations & Structural Designs, Building Contracts. ✆ 98851 12999.

ARCHITECT & ENGINEERS

ఈశ్వర్ అసోసియేట్స్: BPS ప్లాన్స్ Govt. లైసెన్స్‌డ్ M.Tech ఇంజనీర్‌చే VMC & CRDAలో అప్లై చేయబడును. ✆ 89777 71989.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 yrs Exp. ★ 5 yrs. Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504.

SASI WATER PROOFING
1) బాత్‌రూమ్స్ లీకేజ (టైల్స్ పగలకొట్టకుండా)
2) స్లాబ్ లీకేజ (ఫ్లోరింగ్ పగలకొట్టకుండా కోటింగ్స్)
3) వాటర్ ట్యాంక్ లీకేజ
4) చెదల మందు కొట్టబడును.
5) FOSROC CHEMICALS SHOP
✆ 99121 89279

EDUCATION

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, All Objective సబ్జెక్ట్స్ ట్యూటర్స్‌కు. ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

మీ ఇళ్ళ బిల్డింగ్స్ కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ.1 వడ్డికి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కబోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

Tarun Pest ★ 25 yrs. Exp., 5 yrs. Warranty ★ Smell Less ★ Bayer Chemicals (Pest and Other Insects Control). ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

భారీపరిశ్రమలోని ఉపయోగించని/ పనికిరాని యంత్ర పరికరాలు కొనబడును. ఏదైనా పరిశ్రమ అమ్మాలని/ కొనాలని ఉన్నా సంప్ర|| amaravati.hyd26@gmail.com ✆ 94403 78266.

INDUSTRIAL SHED

1828 Sq.yds Industrial Land @ APIIC Kondapalli, Amaravati, AP with compound wall, 25hp power, 5000 sft shed. Cont: 97046 35917

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 995175 1166, 95052 76677

REAL ESTATE

గొల్లపూడిలో 26 వేలు అద్దె వచ్చు 1500చ.అ. కమర్షియల్ ఆఫీస్ 32 లక్షలు. విజయవాడ వన్‌టౌన్‌లో అద్దెలు వచ్చు బిల్డింగ్స్, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా శ్రీవాసవి రియల్‌ఎస్టేట్స్. ✆ 93970 43430, 98856 40945.

మంచి Investment చేయాలి అనుకుంటున్నారా! అయితే తక్కువ టైంలో ఎక్కువ returns వచ్చే మా రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కంద్రిక వెస్ట్ బైపాస్ హైవేను ఆనుకుని 55 ఎకరాల Residential ప్లాట్స్‌నందు invest చేసుకోగలరు. Pre Launching ఆఫర్ కలదు. ఫ్యామిలీతో సైట్ విజిట్ ఫ్రీ. ✆ 81848 96999.

గొల్లపూడి, రాయనపాడు, కంచికచర్ల పరిసర ప్రాంతాలలో మీ ఫ్లాట్స్, స్థలాలు, పొలాలు, అమ్మదలచిన వారు సంప్రదించండి. ✆ 92469 61688.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

బందరురోడ్‌లో CRDA లేఅవుట్ గేటెడ్ కమ్యూనిటీలో గజం రూ.14000 & 20,000. హౌస్- 45లక్షలు/ 68లక్షలు 92460 30956, 92906 68557

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర|| 89195 62183.

FLAT FOR SALE

Premium 3BHK Flat 2360 Sq.Ft., Fully Furnished & Ready to Occupy. 2 Car Parkings, Loyola College Road, VJA. ✆ 80999 56788.

Gannavaram 3BHK Flat for sale. 85Lacs 98666 69123, 2BHK 4Flours Building for Sale. 3.5Cr (Under Construction). 76748 19123

VJA, New RTC Colony, E/F, New 2BHK (1400S.Ft) Individual Floor & Ayyappa Nagar, E/F & W/F, 2BHK (1100S.Ft), Semi Furnished, 100% Loan Approval. ✆ 90144 47273.

4 BED ROOM LUXURY FLATS
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 SQ FEET
UDS 137 YARDS
(INCLOUD 3 CAR PARKINGS)
20X15 BED ROOMS 4
10X15 & 10X8 BATH ROOMS 4
20X15 KITCHAN
20X15 DINNING HALL
20X15 DRAWING HALL
20X10 HOME THEATER
60X17 LIVING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road, Tadepalli
CONTACT
gn-fab DOORS&WINDOWS
92464 95788 / 99

విజయవాడ, అయోధ్యనగర్, శ్రీనివాస్ హైట్స్-3 మరియు బృందావనంలో కార్, టూవీలర్ పార్కింగ్‌తో 2nd ఫ్లోర్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ రెండు 3BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 63013 51779.

కానూరు మహదేవపురం కాలనీ వద్ద 1400 S.Ft. గల 3BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. ✆ 98493 11499, 70328 58359.

విజయవాడ నక్కలరోడ్డు ఆంధ్రహాస్పిటల్ ఆనుకొని 6 ఫ్లోర్ల న్యూకమర్షియల్ బిల్డింగ్ (2024 ప్లాన్), 1 ఫ్లాట్ 2670 Sft. మొత్తం 12 ఫ్లాట్లు అమ్మకము. ✆ 88856 64444, 92479 86114.

APARTMENT FOR SALE

విజయవాడ చిట్టినగర్ ఏరియాలో 186 చ.గ. గల G+5 అపార్ట్‌మెంట్ లో ప్రతి ఫ్లోర్ 1350 SFT ఫుల్లీ ఫర్నీచర్, కార్ పార్కింగ్ మరియు లిఫ్ట్ సౌకర్యంతో పూర్తిగా కానీ, లేక విడివిడిగా కాని అమ్మబడును.
✆ 98660 72200

VJA రామవరప్పాడు తూర్పు/ పడమర రోడ్లుతో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధముగా కలదు. ✆ 98485 98331.

విజయవాడ పోరంకిలో బందరురోడ్‌కి 100మీ|| న్యూ అపార్ట్‌మెంట్ పార్కింగ్ + 5Nos 3BHK ఫ్లాట్స్ మొత్తం బిల్డింగ్ అమ్మకం ✆ 98851 56973.

విజయవాడ, NTR కాలనీలో అన్ని సౌ|| తో గృహప్రవేశంకు సిద్ధముగా ఉన్న ఈస్ట్ ఫేసింగ్ 3BHK ఫ్లాట్స్. ✆ 93946 26067/ 94903 53541.

విజయవాడ: న్యూ 3BHK :ఫ్లాట్స్ (1700 SFt.) గద్దె వెంకటరామయ్య నగర్ &న్యూ 2BHK ఫ్లాట్స్ (1170S.Ft) పాయకాపురం, ఉడాకాలనీ. ✆ 86881 98639

3BHK Duplex Flat 2320 Sft two car parking, 66 Yards UDS. 1st Lane, Venkateswara Nagar, VIJ. 94402 32921.

2BHK Apartments for Sale in Eedupugallu With 2Lifts Near to Airport Cost 13 Lakhs. ✆ 96426 61177.

FLAT FOR SALE: West Facing, Fully Furnished 3 BHK New Flat, 1925 Sft, Beside Slate International School, Poranki. Car parking 100 Sft. ✆ 81065 49293.

2 BHK ఫ్లాట్, రీజనబుల్ రేటుకే ప్రసాదంపాడు సాయిబాబా గుడి దగ్గరలో N/E కార్నర్, 100% వాస్తుతో 1st ఫ్లోర్‌లో అమ్మకమునకు కలదు. ✆ 96422 44567

మొగల్‌రాజపురం SBI కాలనీ, 4thలైన్‌లో గృహప్రవేశమునకు సిద్ధముగా దేవిరెసిడెన్సీనందు 3BHK డీలక్స్‌ఫ్లాట్ (2650S.Ft.) అమ్మబడును. ✆ 99497 46789

టైం హాస్పిటల్‌కి ఎదురుగా బందరురోడ్డుకి అతిసమీపమున అశోక్ నగర్ నందు 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 76800 70510.

మొగల్రాజపురం జమ్మిచెట్టు ఫ్లాట్ 302 శ్రీరామ్ ప్రియా రెసిడెన్సీ 3 BHK ఈస్ట్ ఫేస్. ✆ 94910 40015

పోరంకి, సాయినగర్‌లో 2500 SFT గల ఫుల్లీ ఫర్నిష్డ్ 1st ఫ్లోర్ ఫ్లాట్ (ఫ్లోర్‌కి ఒకటి మాత్రమే) అమ్మబడును ✆ 94908 67888.

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడ, గొల్లపూడి, దేవీనగర్, సింగ్‌నగర్, యనమలకుదురు, వెటర్నరీ కాలనీ, తాడిగడపలో అమ్మకమునకు కలవు. ✆ 70134 39314.

సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ,నందమూరి నగర్ మారుతి కార్ల షోరూం వెనుక షిర్డీసాయి హైట్స్‌లో ఫర్నిష్డ్ 3BHK ఫ్లాట్స్ టోటల్‌ప్లింత్ 1,431 SFt, 4th ఫ్లోర్, W/F రెడీటుఆక్యుపై @ 53ల బ్యాంక్‌లోన్ తో. ✆ 98492 42413

మాచవరం SRR కాలేజ్ ప్రక్కన HDFC బ్యాంకు ప్రక్క రోడ్డులో 3 BHK ఫ్లాట్, 1350 S.Ft. అమ్మకం ✆ 94904 08529, 94404 89894.

పటమట న్యూ RTC కాలనీ ప్రైమ్ లొకేషన్ 40 అ|| రోడ్డు (తూర్పు) ఫేస్
ఫ్లోర్‌కి ఒక్క 3 BHK డీలక్స్ ఫ్లాట్
అమ్మకమునకు కలవు
✆ 98668 05653

మొగల్‌రాజ్‌పురం వద్ద - 2,3 BHK, బృందావన్‌కాలనీలో - 2, 3 BHK, లలితా జ్యూయలరీలో 5 BHK డూప్లెక్స్ హౌస్, 3 BHK, పటమటలో 3, 4 BHK (నో బ్రోకర్స్). ✆ 92999 99714.

ముత్యాలంపాడు శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ వారి జంపాని హైట్స్‌లో న్యూ 3BHK డీలక్స్ ఫ్లాట్స్ సేల్. రెడీటు ఆక్యుపై ✆ 90520 66846, 8074815982

పడమట మీసేవ దగ్గర సాయిరమ్య నివాస్ పెంట్ హౌస్ 700 sft (25.8 Sq.Yds) కార్‌పార్కింగ్‌తో 25 లక్షలకి అమ్మకం. ✆ 9848254909.

పోరంకి టెలిఫోన్ ఎక్స్చేంజ్ రోడ్డులో కబోర్డ్ వర్క్, కార్ పార్కింగ్, CRDA అప్రూవల్‌తో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 92464 75466.

కానూరు, శ్రీరామ్‌నగర్, సిద్ధార్థ కాలేజ్‌రోడ్, Opp శ్యామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్, 2145Sft, డీలక్స్ 3BHK విత్ కబోర్డ్స్, ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్‌తో 2nd ఫ్లోర్ అమ్మకం ✆ 82475 88099

KANURU

3BHK - 1470Sft North, 2BHK-1240Sft East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 77028 76445

Sri Lakshmi Nilayam, NTR Marg, Siri Nagar (Opp.Ria Orthopedic Hospital) Just 10 mins from Benz Circle 2BHK 1100 Sq.ft E/F, Car Parking Living: 950 Sq.ft, Site: 48 Sq.Yds Price: 65Lakhs WhatsApp Only: 76720 96106

కానూరు, మురళీనగర్, బల్లెంవారి వీధిలో, E/W, న్యూ 3BHK (1400 S.Ft) ఫ్లాట్స్ కబోర్డ్స్, కారు పార్కింగ్. 56లక్షలు. ✆ 89195 70872, 96428 47736

న్యూ 3 BHK ఫ్లాట్స్
కానూరు విజయలక్ష్మి థియేటర్ దగ్గర మైత్రి నగర్‌లో 1895 S.Ft. గల 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి.
99497 16957

బందరు రోడ్‌కి దగ్గర్లో కానూరు రత్నదీప్ సూపర్ మార్కెట్ ప్రక్కన 2400SFt గల న్యూ 3BH డీలక్స్ ఫ్లాట్స్ గలవు. 89196 79256, 99898 55219

3BH తూర్పు ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకానికి కలవు. ★ బల్లెంవారి వీధి, గౌరిశంకర్ నగర్, కానూరు 97017 98726, 89196 79256

TADIGADAPA

150 చ||గ||ల G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు (E/F) తాడిగడప, మనోజ్‌నగర్‌లో అమ్మకానికి కలవు కబోర్డ్స్ & కార్ పార్కింగ్. ✆ 98851 22909.

Tadigadapa donka road Vinod public school road 2 nd floor 2 bhk old for sale. Ph: 98493 61306

తాడిగడప డొంక, వాటర్ ట్యాంక్‌రోడ్ BSR Towers, 1st ఫ్లోర్, 2BHK (950 Sft) ఫ్లాట్ అమ్మకం. ✆ 99122 16465, 79930 95440.

బందరు రోడ్డు సిద్ధార్థ Eng. కాలేజి ఎదురు తాడిగడప పద్మజానగర్ కాలనీలో న్యూ 3BHK (1800 S.Ft.) అమ్మకం. (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) ✆ 94400 31268

PENAMALURU

ప్రియ వచ్చళ్ళు Opp. సీతాపురం కాలనీలో 1119చ.అ. ఫ్లింత్, 70చ.అ. కామన్, 120చ.అ. కార్‌పార్కింగ్, 47 చ.గ.లు అవిభాజ్యపు వాటాతో 3BHK వెంకట్రామ్ టవర్స్, ఫ్లాట్ నెం.201 బ్యాంకు వారి వేలం ద్వారా అమ్మకం ప్రారంభ ధర: 41,00,000/- ఫోన్: 90301 61117

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్లో 2&3&4 BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

RAMAVARAPPADU

2BHK ఫ్లాట్ అమ్మకం 1100SFt, 2nd ఫ్లోరు లిఫ్ట్ కార్ పార్కింగ్ సౌ||లతో మనస్విని హైట్స్, చిన్మయి జ్ఞాన మందిరం దగ్గర రామవరప్పాడు. ✆ 83743 34268

3 BHK W/F 1735 Sft 62 UDS 2006 Blt. 75 Lacs. 302 Reshma Apart. Nr. Ayush Apcob Lane Sriramachandra Ngr. VJA. ✆ 9885016655.

GANNAVARAM

గృహప్రవేశమునకు సిద్ధముగా గన్నవరం శ్రీనగర్ కాలనీలో అమరావతి ఎన్‌క్లేవ్ నందు 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 94406 61789.

SATYANARAYANAPURAM

2BHK Flat in S.N. Puram VJA for sale 24 yrs.old Around 1350sft including free space no Car park. ✆ 81798 00259.

VJA , సత్యనారాయణపురం, మాచే నూతనంగా నిర్మించిన 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధముగా కలవు. ✆ 94403 57164, 98666 01999.

HOUSE FOR SALE

Independent House for sale. Nethaji Street, Sitharampuram, VZA. Near Anil estate. E/F, 279 Sq.Yd. Suitable for both resi & comm purpose. Prime location. Clear title. Ph: 8790277465

గురునానక్ కాలనీ RR గార్డెన్స్‌లో 312 చ||గ||లలో కమర్షియల్ & రెసిడెన్షియల్ G+2 ఇండివిడ్యూవల్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 90327 93366.

VJA, బందరురోడ్డుకి దగ్గరలో ఆశోక్‌నగర్‌లోని కాకతీయ బజారు నందు 242 గజాలలో G+1 ఇల్లు అమ్మకం. ✆ 83416 37777, 77027 74977

అశోక్‌నగర్ టైం హాస్పిటల్ ఎదురు రోడ్డులో 160 చ||గ||ల్లో బిల్డింగ్ & కానూరులో తూర్పుఫేస్ 170 గ||లు రీజనబుల్ రేటుకే. ✆ 85238 99999.

VJA కుమ్మరిపాలెం, గుప్తాసెంటరు, సిటీ బస్టాపు ప్రక్కన 108 చ||గ|| రి.జి G+2 బిల్డింగ్ విడిగా, మొత్తంగా అమ్మబడును.1,2 ఫ్లోర్లు కలిపి 65ల. ✆9849831931

174 Sq.Yds. Commercial Stilt+G+2 New Building at Srinagar, Opp. RTC Complex Lane, Vizag. No Brokers. Ph: 8099228855.

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

VJA సాంబమూర్తిరోడ్ దుర్గాపురం వాకర్స్ ట్రాక్ ఎదురుగా మెయిన్ రోడ్‌లో 221చ||గ|| G+2 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకం. ✆ 8333943849, 8919764267

VJA చిట్టినగర్ Frizerpet Dr. No: 5-7-13 నందు 112 చ.గ.లలో G+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ 70 లక్షలకే అమ్మకం. ✆ 98662 52947

3BHK 153 చ.గ. (25x55) W/F CRDA అప్రూవుడ్ (G+1) 30 Ft. రోడ్ కబోర్డ్స్ సౌ.లతో అమ్మకం. కోడూరు కాలనీ, యనమలకుదురు. ✆ 82478 16275.

చిన్న అవుటపల్లి పిన్నమనేని మెడికల్ కాలేజి ఎదురు రోడ్లో 330 చ||గ|| G+4 నార్త్ ఈస్ట్ కార్నర్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 93472 52488.

VJA పెదపులిపాక రోడ్డు యనమలకుదురులో 96 గ||లలో 2B/R న్యూ G+1 బిల్డింగ్ గృహప్రవేశానికి సిద్ధంగా గలది అమ్మబడును. ✆ 92471 78887.

వినాయక్‌నగర్, యనమలకుదురు నందు 104 చ||గ|| (G+1) 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకము. 65 లక్షలు (6 Yrs. Old). ✆ 98857 03515.

VJA రమేష్ హాస్పిటల్ దగ్గర, LIC కాలనీ గ్రూప్‌హౌస్‌లో 1100 S.Ft. E/F, 45 గజాలు అమ్మకం. లోను సదుపాయం. 62 లక్షలు ✆ 78423 88856.

107.5 చ.గ.లలో గల 2BHK గ్రౌండ్ ఫ్లోర్ RCC ఇల్లు దేవినగర్ 6వ లైనులో అమ్మకానికి కలదు. కొనుగోలుదారులు మాత్రమే సంప్ర|| ✆ 90300 27833

250గ||లలో డాబాఇల్లు 2 పోర్షన్స్ క్రింద. పైన 1 పోర్షన్ రేకులషెడ్ గజం 25వేలు మచిలీపట్నం నేషనల్ కాలేజి దగ్గర అమ్మకం ✆ 89785 42665

CURRENCY NAGAR

VJA, Ramavarappadu Ring: E/F G+1+1 House in 214 Sq. Yards & 190 Sq. Yards Open Plot for Sale. ✆ 98800 79199, 97406 05740.

SATYANARAYANAPURAM

W/F G+2 Indp. House 172 Sq.yds @ Mutyalampadu, Teacher's Colony, 3rd Ln Govt. Press. Vijayawada ✆ 9281442425/ 9440455760.

LAND FOR SALE

15 Acres Agricultural Road side Land (Vari Polam) for sale at Vinnakota of Krishna Dist. Call: 9985558821

గుడివాడ మండలం, కొమరవోలు శివారు తటివర్రు గ్రామము నందు 20 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. సంప్ర: 93462 81147, 83676 38755.

కృష్ణా, NTR జిల్లా విస్సన్నపేట దగ్గర లోని తారు రోడ్డు ఫేస్ చుట్టూ ఫెన్సింగ్ బోర్ సౌకర్యంతో య1-50 సెంట్లు డ్రాగన్ తోట అమ్మకము ✆ 96189 70292

కంకిపాడు ప్రొద్దుటూరు గాయత్రి విహార్ రోడ్డులో PRL గార్డెన్స్ ఎదురుగా 1 ఎకరం Land అమ్మబడును. ✆ 90003 33366.

450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

విజయవాడ- Hyd హైవే ప్రక్కల కంచికచర్ల, పరిటాల, నందిగామ, జగ్గయ్యపేట, అమరావతిలో 10, 30, 50 ఎకరముల పొలాల బిట్లు అమ్మకం. 8121714569.

RAMAVARAPPADU

రామవరప్పాడు ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర లేఅవుట్లకు అనుకూలమైన ఎకరం భూమి అమ్మకానికి కలదు. కాల్ : 7288861234.

PLOT FOR SALE

Gunadala, Near Prime Avenue Jewel City, HP Petrol Bunk, Layout East & West 200, 400 Sq. Yards Plots. ✆ 88825 79999.

పోరంకి to నిడమానూరు రోడ్డుకి 2వ బిట్టు నార్త్‌ఫేస్ 850చ||గ||లు సౌత్‌ఫేస్ రోడ్డులో E/F 195 చ||గ||లు అమ్మకం. ✆ 99859 34555.

బందరు రోడ్డుకి 1KM గంగూరు బిగ్‌బాస్కెట్ ఎదురు ఇంటి నిర్మాణమునకు అనువైన W/F 278 చ||గ||లు అమ్మకం. ✆ 93476 00733.

గన్నవరంలో పాలిటెక్నిక్ నుండి హైవేకి వెళ్లే ఉత్తరం రోడ్డులో 5 ప్లాట్ల తరువాత 3 సెంట్స్ అమ్మకమునకు కలదు. ✆ 73829 02887, 96404 41792

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

ఓపెన్ ప్లాట్ 169 గ|| మంచి ప్రైమ్ లొకేషన్, రామలింగేశ్వరనగర్, బెంజ్‌సర్కిల్ దగ్గర, తక్కువ ధరకే, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 91778 57001.

పొట్టిపాడు టోల్‌గేట్‌కి 1/2km లో తారురోడ్డు ప్రక్కన సెంటు 2,60,000/- & ఇళ్ళ ప్రక్కన 1,65,000/- 10, 20 సెంట్లు కలవు. ✆ 78933 89194.

రాజధాని అమరావతి అనంతవరంలో 300 చదరపు గజముల రెసిడెన్షియల్ స్థలము అమ్మకమునకు కలదు. (డైరెక్ట్ పార్టీస్) ✆ 73968 40626.

Guntur to Vijayawada Nagarjuna University Highway 3rd Bit 550 Sq.Yds. Sekhar Babu ✆ 9440337476, 9948862363.

స్థలము అమ్మకం
పామర్రు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ దగ్గర, అనిత గార్డెన్స్ ఎదురుగా ఉన్న ఎ.1.37 సెంట్లు విస్తీర్ణం గల నివాస స్థలము యొక్క కనీసపు ధర రూ. 1,11,30,000/-గా నిర్ణయించి బ్యాంకు వేలము నందు అమ్మబడును.
98496 36969
83309 52080

Baghamberpet PRIME Location Plot 120 Sq.yard/ 1080 Sqft Contact: 9884758983

VJA భారతినగర్ 4వ రోడ్డులో W/F 45x55 కొ||తో 275చ||గ||ల ఖాళీ స్థలం అమ్మకం. నోబ్రోకర్స్ ✆ 99081 88188, 99490 59900.

CRDA ఓపెన్‌ప్లాట్స్ ఇండిపెండెంట్ హౌసెస్, విల్లాస్ ఔటర్ రింగ్ వెస్ట్ బైపాస్ గన్నవరం ఎయిర్‌పోర్ట్ దగ్గరలో బ్యాంక్ లోన్‌తో సేల్. ✆ 98490 79557.

బందరురోడ్డు, పోరంకి, ఈడుపుగల్లు, ఆకునూరు, పామర్రు (హైవేఫేస్) ఏలూరు రోడ్డు, గూడవల్లిలో ఓపెన్ ప్లాట్స్, విల్లాలు అమ్మకానికి కలవు ✆ 97012 84449.

బందరురోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్ సైడ్ కంకిపాడు దగ్గరలో 450 చ||గ|| ప్లాట్ అమ్మకమునకు కలదు సంప్ర : 98483 43355.

హరివిల్లు వారి మెగా గేటెడ్ కమ్యూనిటీ గండిగుంట, ఆగిరిపల్లి, పరిటాల, మచిలీపట్నం వెంచర్లో కంపెనీ డైరెక్ట్ సేల్. ✆ 70368 25555.

విజయవాడ మధురానగర్ పప్పులమిల్లు ఎదురు రోడ్డులో 140 గజాల రేకులషెడ్ ఉత్తరం రోడ్డు21×60 కొలతలు గల స్థలం అమ్మకం.సంప్ర ✆ 9866121779

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CCరోడ్లతో విల్లాస్ & విల్లాప్లాట్స్ పెనమలూరు, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లి, పరిటాలలో. ✆ 92473 90000.

పాత పొన్నూరు వీరాంజనేయనగర్ అప్రూవ్డ్ లేఅవుట్ LP.No: 144/87 W/F, 325+255= 580గ|| అమ్మకం ✆ 94409 47645, 82478 25050.

విజయవాడ సూర్యారావుపేట, చలసాని వెంకట కృష్ణయ్య వీధిలో N/E ఈశాన్యం 140 చ||గ||లు అమ్మకం. ✆ 90009 00559, 99596 48467.

విజయవాడ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీలో, తూర్పుఫేస్ (38x68 కొ.) 287 గ. ఖాళీ స్థలం అమ్మబడును. (నో బ్రోకర్స్) ✆ 99517 90136.

పోరంకి బందరురోడ్డు శివాలయం సమీపంలో వెస్ట్ ఫేస్ 940 చ||గ||లు అమ్మకం. చ||గ|| 36000/- . ✆ 90003 33366

ప్రసాదంపాడు విజయవాడ ఆయుష్ హాస్పిటల్ నుండి నందమూరి ప్రసాద్ రోడ్ 2KM ఉత్తరం- తూర్పుఫేస్ 1230చ||గ|| (2రోడ్లు) గజం: 75K. ✆ 88866 08888.

VJA, పెనమలూరు CRDA LP No.104/25 ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

మచిలీపట్నం ఆటోనగర్ ప్రక్కన పోతేపల్లిలో మెయిన్‌రోడ్ ప్రక్కన రైల్వేగేటుకు దగ్గరలో తూర్పు ఉత్తరం ఫేసింగ్‌తో 440చ||గ|| స్థలం అమ్మబడును. ✆ 90301 62444

కంచికచర్ల మండలం, పరిటాల గ్రామంలో, ఇళ్లకు మధ్యలో 15 సెంట్లు & 25 సెంట్లు స్థలములు సెంటు 4 లక్షలు మాత్రమే. ✆ 86105 36141.

VJA పోరంకి 40 అ.రోడ్స్ CRDA గేటెడ్‌కమ్యూనిటీలో 174, 220, 330, 500గ. ప్లాట్లు చ.గ.28,500/- స్పాట్ Reg. బ్యాంక్‌లోన్‌తో ✆ 98498 65959

అమరావతి రాజధానిలో 200 అ. ORRకి దగ్గరగా మరియు హరివిల్లువారి అన్ని CRDA వెంచర్లలో 200, 300, 400 గ. డైరెక్ట్‌సేల్. ✆ 92464 73929

GANNAVARAM

గన్నవరం ఎయిర్‌పోర్ట్ 9KM రైల్వేస్టేషన్ 6KM పరిధిలో, పోలవరంకాల్వ ప్రక్కన, 100 అ.రోడ్డు, 10, 12, 15సెం. ప్లాట్లు. సెం. 2.5ల ✆ 99636 43786

NUNNA ROAD

256 చ||గ|| స్థలం తూర్పు (East) సింగ్‌నగర్ మెయిన్ రోడ్డుకి 130 మీటర్ల దూరంలో విజయవాడ NTR. Ph: 9063781000, 9154542000.

MANGALAGIRI

మంగళగిరి Delight దాబా ప్రక్కన సందులో 221చ||గ||, నార్త్‌ఫేస్ ఖాళీ స్థలము అమ్మకం. ఇల్లు/గోడౌన్కు అనుకూలము. 79894 27931, 98490 73671.

COMMERCIAL SPACE FOR SALE

నందిగామ, చందాపురం బైపాస్ రోడ్‌కి కమర్షియల్ బిట్ 1000 చ||గ|| అమ్మకానికి లేదా డెవలప్‌మెంట్‌కు కలదు. సంప్ర|| ✆ 9849546408.

Above 10,000 S.Ft. Plus House Built in 428 Sq. Y in Commercial Area Close to Bundar Rd & Pantakaluva Rd, P&T Colony-3 Suitable for Commercial Purpose. ✆ 94915 44908

విజయవాడ గొల్లపూడి మార్కెట్ యార్డ్ దగ్గర నూతనముగా నిర్మించిన కమర్షియల్ షాప్స్ 35 లక్షలకే అమ్మకం. Ready to Occupy. ✆ 99851 51976.

గన్నవరం దగ్గర వీరపనేనిగూడెంలో 1ఎకరం 33 సెంట్లు స్థలంలో గల ఇండస్ట్రియల్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 93472 52458.

VJA వన్‌టౌన్ శివాలయంవీధి విజయభాను కాంప్లెక్స్ 1st ఫ్లోరునందు షాపునెం: 21 & 22 మొత్తం 258 SF.t గల షాపులు అమ్మకం/అద్దెకు ✆ 96526 91177

WANTED

సత్యనారాయణపురం లేదా దగ్గర ఏరియాలో ఇల్లు లేదా స్థలం కావలెను కాంటాక్ట్ శర్మ, తెనాలి ✆ 9940128400.

PROPERTY FOR SALE

New RTC colony, Vijayawada: (Autonagar Bus stand ku eduru road lo) - Housing plot 147 gajalu amma kaniki kaladu : contact @9949563175.

LEASE/ SALE

A.P. స్టేట్‌లో ఫస్ట్ గేమ్‌జోన్ 5ఏళ్ల విశ్వాసంతో చిలకలూరిపేటలో బాగా నడుస్తున్న గేమ్‌జోన్ మంచి లాభాలతో సేల్/ లీజుకి అందుబాటులో ఉంది. ✆ 92478 65416.

చిట్టినగర్ వైశ్యా కాలనీలో 3 అంతస్తుల బిల్డింగ్‌లో 3 పోర్షన్లుగా అమ్మకు లేదా అద్దెకు. కృష్ణలంక శంకరమఠంవీధిలో గ్రౌండ్ & ఫస్ట్‌ఫ్లోర్లు అద్దెకు ✆ 98481 10301, 9246375420

TO LET

VJA MG రోడ్డు, D అడ్రస్ మాల్ ప్రక్క సందు మారుతి సుజుకి సర్వీస్ సెంటర్ దగ్గర కమర్షియల్ బిల్డింగ్ ఫ్లోర్‌కి 2300 S.Ft.తో 3 ఫ్లోర్లు అద్దెకు కలదు. Ph: 63051 06597.

2 BHK Independent House 2nd Floor for Rent. Near Nalanda School, Beside Trendset Mall, Benz Circle, VJA. ✆ 99497 76210.

విజయవాడ PVP రోడ్డు, మొగల్‌రాజపురంలో 3 BHK ఫ్లాట్ రెసిడెన్స్/ ఆఫీస్/గోడౌన్స్‌కు అద్దెకు
88858 89922
92993 58470

VJA వెటరనరీ కాలనీ రోడ్ 3లో 2 BHK ఫస్ట్ ఫ్లోర్ మార్బుల్ ఫ్లోరింగ్ కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 98669 11607

3BHK, 4th Fl, E facing గంగా, Dolphin Estates, Good Ventilation, కామయ్యతోపు బందర్ రోడ్ contact: 98482 36907

3BHK 1600SFt డీసెంట్ ఫ్లాట్ 2nd ఫ్లోర్, W/F, స్పేషియస్ కార్ పార్కింగ్ అన్నివసతులతో లక్ష్మీ రెసిడెన్సి, M.R.పురం వద్ద అద్దెకు ✆ 98854 42812.

గుణదల 3 వంతెనల సెంటర్, షిర్డిసాయినగర్ 2వ లైన్‌లో ఈస్ట్‌ఫేస్ 1stఫ్లోర్ 2 BHK ఇండివిడ్యువల్ హౌస్, కార్‌పార్కింగ్‌తో అద్దెకు ✆ 99484 20818

COMMERCIAL

600 Sq.ft G/F Semi Furnished Commercial Office Space For Rent at Old PNT Colony, Beside Nirmala Convent. ✆ 70368 82222

South facing G+3 Commercial building with 2 lifts Close to all transport hubs & one town Wholesale market for rent. Bhavanipuram, Vijayawada. Cont no: 92471 41718.

వన్‌టౌన్ శ్రీను హోటల్ ప్రక్కసందులో, లిఫ్ట్ బిల్డింగ్ ఎదురు, 12x22 కొ.గల షాపు ఫుల్లీ ఫర్నిచర్, రెడీమేడ్, ఫ్యాన్సీ, బొటిక్, టైలరింగ్, స్టీల్, హోమ్ అప్లయన్స్‌కు అనువుగా ఉన్న షాపు అద్దెకు కలదు. ✆ 93481 81920.

VJA, భారతీనగర్ దగ్గర ఆయుష్ హాస్పిటల్ రోడ్డులో 1750 S.Ft. కార్పెట్ ఏరియా కలిగిన కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును.
✆ 94917 13123

చిట్టినగర్ సెంటర్, ఓల్డ్ పోస్టాఫీస్ బిల్డింగ్‌లో 170గ|| 1st ఫ్లోర్ ఆఫీస్/ ఫైనాన్స్ సంస్థలు/ C&F ఏజన్సీలు, ఇతర కమర్షియల్స్‌కు అద్దెకు. ✆ 80084 17110.

విజయవాడ రామవరప్పాడు NH ఫేసింగ్ GF 2300 S.Ft, FF 2500 S.Ft, సెల్లార్ పార్కింగ్‌తో కమర్షియల్‌గా అద్దెకు కలదు. ✆ 94937 94159.

VJA పటమట పంటకాలువ రోడ్డు 3600 S.Ft. గల G+2 కమర్షియల్ బిల్డింగ్, SBI ప్రక్కన 3rd ఫ్లోర్ 1600 S.Ft. అద్దెకు. ✆ 81433 23334

నున్నలో 3 ఫ్లోర్స్ బిల్డింగ్ అద్దెకు
నున్న D Mart దగ్గర 3 ఫ్లోర్స్ బిల్డింగ్ Each ఫ్లోర్ 2 Flats, Each Flat 1300 అ|| కమర్షియల్ పర్పస్, ఆఫీసులకు, హాస్టల్స్‌కు, లాడ్జిలకు అద్దెకు
✆ 88865 85558
Whatsapp: +61420 488854

VJA లబ్బీపేటలో 9000 sft కాలేజీలకు బ్యాంక్స్, గోడౌన్స్, గోల్డ్‌షాపులు,హాస్టల్స్‌కు అద్దెకు / లీజుకు ఇవ్వబడును ✆ 77939 29255, 77027 99355

పాయకాపురం, రాజీవ్‌నగర్‌లో 1,2&3 అంతస్తుల బిల్డింగు ప్రతి ఫ్లోర్ 1100 sft మొత్తంగా/ విడివిడిగా లిఫ్ట్, పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 96424 61965.

Tolet
వినాయక్ థియేటర్, సెంటిని హాస్పిటల్ ప్రక్కన, రోడ్ ఫేసింగ్ గ్రౌండ్, 1st ఫ్లోర్ మొత్తం 3200 చ. అ. బిల్డింగ్, కమర్షియల్‌కు, ఆఫీసులకు అద్దెకు
93936 40662
Whatsapp

కొత్తపేట బ్రాహ్మణవీధి నందు మెయిన్ రోడ్డులో సుమారు 1000 చ.అ. విస్తీర్ణముగల బిల్డింగ్ గ్రౌండ్‌ఫ్లోర్ ఆఫీస్/గోడౌన్ కొరకు అద్దెకు కలదు. ✆ 94495 99028.

విజయవాడ, బీసెంట్‌రోడ్డు సమీపాన ఏలూరురోడ్డు సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌కు అతిదగ్గర్లో 5 షాపులు అద్దెకు కలవు సంప్రదించండి. ✆ 63003 49570.

COMMERCIAL SPACE FOR RENT
Opp: KIA Service Center, 100 Ft.Mahanadu Road, VJAYAWADA
✣ 100% Vastu
✣ 100 Ft. Road Facing
✣ Ground Floor 5000 Sft
✣ Ready to Occupy
✣ Suitable for Banks, Show Rooms, Office Space Etc.,
S V PRIDE
✆: 93999 31323

విజయవాడ సింగ్‌నగర్ YSR రింగురోడ్ దగ్గర కమర్షియల్ న్యూ బిల్డింగ్ 1వ & 4వ ఫ్లోర్లు (ఫ్లోర్ 5000 sft) అద్దెకు కలవు. ✆ 92464 75133.

బందరు రోడ్ ఫార్చ్యూన్ మురళీపార్క్ ప్రక్కన వెంకటేశ్వర కాంప్లెక్స్ గ్రౌండ్‌ఫ్లోర్ & రెండవ అంతస్తులో అద్దెకు కలవు. ✆ 99492 10888, 98854 33858

గొల్లపూడి అయ్యప్పస్వామి గుడి దగ్గరలో (2 రోడ్లు) హైవేఫేసింగ్ 4800 Sft. 3 ఫ్లోర్లు అద్దెకు కలవు. ఆఫీసులకు ప్రాధాన్యత. సంప్రదించండి ✆ 70131 08383.

SECOND SALE

టిఫిన్ సెంటర్‌కి సంబంధించిన పొయ్యిలు, కళాయిలు, గిన్నెలు, గ్రైండర్ మొ|| & ఎలక్ట్రికల్ చెరుకు మిషన్ అమ్మకానికి కలవు ✆ 70320 72432

JOBS

Wanted Real Estate Marketing Executives and Female Telecallers. LIC Colony, Vijayawada. ✆ 94324 54545.

Wanted Immediately Primary Maths Teacher & High School English Teacher in 1Town, VJA. ✆ 77024 41807/ 98495 78303.

Wanted Telecallers & Marketing Agents on Commission basis for well reputed Real Estate Company. ✆ 81848 96999.

100 లీలాండ్ లారీలు ఉన్న ట్రాన్స్‌పోర్ట్ కం.కి వెహికల్ మెకానికల్ ఫోర్‌మెన్ కొరకు 10 సం. అనుభవం సూపర్‌వైజర్స్ కావ||, వ. 30-40లోపు. ✆ 80190 11178

VJAలోని ప్రముఖ సూపర్‌మార్కెట్‌లో పనిచేయుటకు సిస్టమ్ ఆపరేటర్లు, సేల్స్‌గర్ల్స్, మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు కావలెను. సంప్ర ✆ 95779 23333.

స్వగృహఫుడ్స్‌లో పని చేయుటకు సేల్స్ బాయ్స్, సేల్స్‌గరల్స్ కావలెను. అర్హత 10th, పార్ట్‌టైం/ఫుల్‌టైం. 20 సం. -35సం.లోపు. MG రోడ్ VJA ✆ 81425 45000

ప్రముఖ నిర్మాణ సంస్థ నందు పనిచేయుటకు 0-5 సం.ల అనుభవంగల సివిల్ (Civil) ఇంజినీర్స్ మరియు సూపర్‌వైజర్స్ కావలెను. చిరునామా-తుళ్ళూరు(v), గుంటూరు(D) అమరావతి. ✆ 80741 48454/ 90001 23286

VJA బెంజిసర్కిల్ జ్యోతి కన్వెన్షన్ వెనుక హోటల్ భవాని విలాస్‌లో పనిచేయుటకు స్టాల్ బాయ్స్ 1 గర్ల్స్ కిచెన్ హెల్పర్స్ క్యాషియర్ కావలెను. ✆ 90004 95555

ప్రముఖ డిజిటల్ ప్రెస్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. Q:10th, ఇంటర్, ఏలూరు రోడ్డు రామమందిరం ఎదురు, VJA ✆ 93934 35363

Furniture Showroom Requires Male Helpers Q: 10th / Inter (25-45). Alankar Steel Products, Museum Road, VJA . ✆ 70325 78687

Practical Training in Tally, Prime, GST, TDS & TCS Returns. Contact : Veda Computers, VJA-10. ✆ 98485 82191.

Wanted Male/ Female Candidates For Data Entry & Marketing Executive. Good Salary For The Right Candidates @ Elite Grains, MG Complex, Gollapudi, Vijayawada. Contact: 97955 35352.

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

Wanted Primary Social Teacher (3 to 6 Classes). Salary 12k. To work in Private School Patamata VJA. Ph: 90300 07495/96.

Wanted Male Office Clerk for 17 Yr. Old Pharma Company at Vijayawada Inter/Degree with 1Yr. Computer exp. ✆ 76590 13180/ 93910 82207.

Wanted female telecallers & Data Entry Operators to work in Sri Medha Junior College, Labbipet. Age: 25-40. Qual: Any Degree. Pay upto 13k+incentives. ✆ 63024 84206.

Required Marketing Sales Executives for Aluminium Glass Railing & Windows. Salary + Incentive + Allowance C: 8500050777.

Wanted Female Video Editor (Fresher / Experienced) at Arun Tattoo Studio, Benz Circle, Vijayawada. ✆ 95057 60918.

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th అపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్సు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు,పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబికేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18వేలు ✆ 95420 47788, 82475 00574

ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (లేడీస్) మరియు రిసెప్షనిస్టులు కావలెను. ✆ 94907 55383, 99083 87799.

బెంగుళూరులో తెలుగు డాక్టర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు:30 నుండి 45 సం. జీతం 20 వేలు+భోజనం+వసతి. ఫోన్: 8106335414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో + వ + జీతం. ✆ 96764 91122.

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+ వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 01122, 96769 01122.

భవానీపురం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నందు పార్ట్ టైం/ ఫుల్ టైం పనిచేయుటకు పంపు బాయ్స్ కావలెను. ✆ 92464 00563, 90305 51555.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

MORE CLASSIFIEDS ON PAGES 8

(c) eenadu

ప్రకృతి అందాలు ఆకట్టుకున్నాయ్

ఉత్సాహంగా ఈనాడు ప్రతిభాపాటవ పోటీలు

మైలవరం, న్యూస్‌టుడే: పోటీ పరీక్షల్లో విద్యార్థులు అంద మైన చిత్రాలు గీసి సత్తాచాటి బహుమతులు అందుకున్నారు. ప్రకృతి అందాలను ఆకర్షణీయంగా మలిచి ఆకట్టుకున్నారు. 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా 'ప్రకృతి అందాలు' అంశంపై శనివారం స్థానిక మీనాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో ద్వితీయ ఒకేషనల్ కోర్సు విద్యార్థి బి.రామచంద్ర, ద్వితీయ ఎంపీసీ చదువుతున్న వి.సంతోష్‌రెడ్డి, ప్రథమ ఒకేషనల్ విద్యార్థిని ఎస్.స్నేహ వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. వారిని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బి.హైమావతి, అధ్యాపకులు ఎలిజబెత్, సుమ, అన్వేష్ శ్వేతలు అభినందించారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

విజేతలతో శ్రీశ్రీ విద్యాసంస్థల ప్రతినిధులు

ప్రతిభ చూపి.. బహుమతి సాధించి

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేట శ్రీ శ్రీని వాస జూనియర్ కళాశాలలో శనివారం ఈనాడు ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'మీకు ఇష్టమైన పండగ' విషయ అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో కొన్నె వర్షిణి, బాణావత్ పవన్ కుమార్, గండం పావనిలు ప్రతిభ చూపి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. ఈ సంద ర్భంగా కళాశాల డైరెక్టర్ ఎం.పూర్ణచంద్రారెడ్డి వారికి బహుమతులు అందజేసి అభినందించారు. ప్రిన్సిపల్ సి.హెచ్.రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు బి.హరి, డి. వేణుబాబు, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

తిరువూరు

• తిరువూరు • మైలవరం

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక

మైలవరం, న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన పోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏడుగురు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఇక్బాల్ తెలిపారు. మహిళలు, పురుషుల విభాగాల్లో హారిక, లీలావరప్రసాద్, హరిబాబు, సాంబశివరావు, దుర్గాప్రసాద్ (బీఏస్సీ), సీతయ్య, వెంకటరత్నం (బీఏ) ఎంపికైనట్లు చెప్పారు. నవంబరు 2 నుంచి 10వ తేదీ వరకు అమృతసర్‌లోని గురునానక్‌దేవ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించే అఖిల భారత విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని వ్యాయామోపాధ్యాయుడు మన్నేస్వామి, ఎపీఎస్ ఎంఈవో వెంకయ్యలను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్, పీడీ, అధ్యాపకులు

వాగు దాటలేక.. పైరు చూడలేక

వంతెన నిర్మాణానికి కూటమి ప్రభుత్వంపై అన్నదాతల ఆశలు

ఇబ్రహీంపట్నం గ్రామీణం (గుంటుపల్లి), న్యూస్‌టుడే

ఇబ్రహీంపట్నం గ్రామీణ మండల పరిధిలోని వాగులపై వంతెనల నిర్మాణం కూటమి ప్రభుత్వంలో చేపడతారన్న ఆశతో అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. వ్యవసాయ కార్మికులు పనుల కోసం, ముంపునకు గురైన పైరులను చూసుకునేందుకు రైతులు వాగులు దాటేందుకు అవస్థలు పడుతున్నారు. మొంథా తుపానుతో పాటు ఇటీవల కురుస్తున్న వర్షాలకు నదీ వరదలు తోడవడంతో ఇబ్రహీంపట్నం గ్రామీణ మూలపాడు వద్ద ఉబ్బడి వాగు, జూపూడి వద్ద ఇబ్బడివాగు, చిలుకూరు, కొటికలపూడి గ్రామాల వద్ద ఏనుగుగడ్డ వాగులు ఉధృతంగా ప్రవహించాయి. ఈ క్రమంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు పంట పొలాలను వెళ్లేందుకు నానా అవస్థలు పడ్డారు. చెక్‌డ్యాం, వంతెనలు నిర్మిస్తే వారి కష్టాలు తీరతాయని గత వైకాపా ప్రభుత్వ హయాంలో కార్యరూపం దాల్చలేదని ఇప్పుడైనా సమస్య తీర్చాలని కర్షకులు కోరుతున్నారు.

జూపూడి చప్టాపై పొంగిపొర్లుతున్న వాగు

అంచనాలకు మోక్షం లేదు

★ మూలపాడు శివారు ఉబ్బడివాగు వద్ద వంతెన నిర్మాణానికి అంచనాలు రూపొందించి నిధులకు సమర్పించినా ఆమోదం లభించలేదు.

★ జూపూడి వద్ద ఇబ్బడివాగు అవతల సాగు చేస్తున్న దాదాపు రెండు వందల ఎకరాల్లోని పైరును చూడటానికి వర్షాకాలంలో రైతులు, కూలీలు వాగు ఉధృతికి ఇబ్బందులు పడుతున్నారు. గత తెదేపా పాలనలో ఎన్టీటీపీఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంత అభివృద్ధి నిధులతో జూపూడి వద్ద ఈ వాగుపై వంతెన నిర్మాణానికి ఎన్టీటీపీఎస్ సీఎస్ఆర్ నిధులను కేటాయించేందుకు ముందుకు వచ్చింది. అది కార్యరూపంలోకి వచ్చే ముందు ప్రభుత్వం మారడంతో ప్రతిపాదన అటకెక్కింది. ★ చిలుకూరు వద్ద ఏనుగుగడ్డ వాగుపై ఉన్న లోలెవెల్ వంతెన స్థానంలో చెక్‌డ్యాంతో కూడిన హై లెవెల్ వంతెన నిర్మిస్తే వాగు పరివాహక పంట పొలాలకు ముంపు తప్పి ఏడాది పొడవునా వాగు పరివాహక ఆయకట్టుకు సాగునీరు, నాలుగు గ్రామాలకు మార్గం ఏర్పడుతుంది. ఈ విషయాలను వివరిస్తూ గ్రామ సర్పంచి జి.సురేష్ అధికారులకు సమర్పించిన వినతిపత్రాలు బుట్టదాఖలయ్యాయి. ఈ వాగుపై కొటికలపూడి వద్ద గతంలో నిర్మించిన చెక్‌డ్యాంతో పాటు ఎత్తిపోతల పథకాన్ని పునర్నిర్మిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని అన్నదాతలు వాపోతున్నారు.

ఇలా చేస్తే.. ప్రయోజనం

చిన్నలంక, పెద్దలంక గ్రామాలు జూపూడి డొంక మధ్య కృష్ణానదిపై కనీసం లోలెవెల్ వంతెన కడితే లంకపొలాలకు వరదల సమయాల్లో ప్రమాదకరమైన పడవ ప్రయాణాలు తప్పుతాయి. ఎన్టీటీపీఎస్ కాలుష్య ప్రభావిత మైన ఈ గ్రామాలకు ఎన్టీటీపీఎస్ నుంచి ఏటా వచ్చే సీఎస్ఆర్ నిధులతో వీటిని చేపడితే ప్రభుత్వం ప్రత్యేక నిధుల కేటాయింపులు చేసే అవసరం కూడా ఉండదని ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళం

గిరిజాబులు మొక్క అందిస్తున్న ఎంఈవో శంకర్రావు, సిబ్బంది

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మండలంలోని విద్యాశాఖ అభివృద్ధికి తనవంతు సాయం చేస్తానని కలగర లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎన్నార్ఐ వల్లభనేని గిరిబాబు పేర్కొన్నారు. శనివారం విస్సన్నపేట మండల విద్యాశాఖ అధికారి కె.శంకరరావు ఆయనను మర్యాదపూర్వకంగా కలవగా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు రూ.లక్ష విరాళం ఇచ్చారు. ఈ మేరకు చెక్కును ఎంఈవోకి అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? మైలవరం భవానీనగర్‌లో ప్రధాన రహదారిపై ఏర్పడిన గోతుల వల్ల కనీసం నడవలేకపోతున్నాం గ్రావెల్‌తోనైనా దారిని బాగుచేయాలి - కోటేశ్వరరావు, మైలవరం

✔ ప్రధాన రహదారి అభివృద్ధిపై చర్చిస్తున్నాం. నిధులు కేటాయిస్తే సీసీ రహదారి వేసేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. - న్యూస్‌టుడే, మైలవరం

? సున్నంపాడు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెంది అవస్థలు పడుతున్నాం. - సీహెచ్ రమేష్, (గ్రామస్థుడు)

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. సిబ్బందితో కాలువల్లో పూడిక తీయించి దోమల నివారణకు పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. - హారికృష్ణ, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, జి.కొండూరు

★ పట్టణంలోని 14వ వార్డులోని కాలువల్లో చెత్త వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడం లేదని ఇబ్బందిగా ఉందని స్థానికుడు వెంకటేశ్వరావు మేమున్నాం మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదుపై శనివారం అధికారి సంతోష్ స్పందించారు. సిబ్బంది దిని పనులు శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

స్పందనకు వందనం

స్పందించారు..సంపు సమస్య తీర్చారు

గుర్రాజుపాలెం గ్రామంలో కృష్ణా జలాల సంపుపై మూత లేకపోవడంతో అపరిశుభ్రంగా తయారై అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామస్థులు న్యూస్‌టుడే దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై పలుమార్లు ఈనాడులో కథనాలు ప్రచురింతమవగా పంచాయతీ కార్యదర్శి బసవ లింగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ సహాయక ఇంజినీర్ నవీనకుమార్‌లు స్పందించారు. సంపుపై మూత ఏర్పాటు చేయించారు. దీంతో తాత్కాలికంగా సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

– న్యూస్‌టుడే, జి.కొండూరు

ఈనాడు స్పందన

తెదేపా కార్యాలయ నిర్మాణానికి వితరణ

విస్సన్నపేట, న్యూస్‌టుడే: తిరువూరు తెదేపా సమన్వయ కమిటీ మాజీ సభ్యుడు పెండెం శ్రీనివాస మల్లయ్య విస్సన్నపేటలో నూతనంగా నిర్మిస్తున్న తెదేపా కార్యాలయానికి రూ.25,000 వితరణ చేశారు. శనివారం నగదును మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావుకి అందజేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతకు పలువురు అభినందనలు తెలిపారు.

పింఛన్లతో పేదలకు భరోసా

మైలవరంలో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

తిరువూరులో ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తెదేపా నాయకులు

మైలవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్లతో పేదలకు భరోసా అని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మైలవరంలోని జానీనగర్‌లో పలువురు లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 42 వేల మందికి రూ.18.18 కోట్లు అందజేస్తున్నట్లు వివరించారు. మొంథా తుపానును ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు వివరించారు. ఎంపీడీవో అనురాధ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, విస్సన్నపేట, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను శనివారం తిరువూరు నియోజకవర్గంలో 92 శాతం మంది లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. తిరువూరులోని పలు వార్డుల్లో శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, పురపాలక చైర్‌పర్సన్ కె.నిర్మల, తెదేపా వార్డు కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొని అందజేశారు.

సంక్షేమ పథకాల అమలులో ప్రథమ స్థానం

గొల్లపూడి, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని కార్యాలయంలో పింఛనుదారులతో ఆయన మాట్లాడారు.

లారీని ఢీకొట్టిన బస్సు

త్రుటిలో తప్పిన ప్రమాదం

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి పారిశ్రామికవాడ జాతీయ రహదారిపై పెనుప్రమాదం తప్పింది. విజయవాడ నుంచి మైలవరం వెళుతున్న రూట్ నంబర్-350 బస్ డ్రైవర్ కొండపల్లి పారిశ్రామికవాడ వద్దకు రాగానే అక్కడ యూటర్న్ తీసుకుంటున్న ఖాళీ సిలిండర్ల లారీని గమనించకుండా వేగంగా తీసుకెళ్లాడు. ఈ సమయంలో బస్సు ఎడమ భాగం లారీ కుడి భాగాన్ని బలంగా ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో వాహనాల ముందు భాగాలు ధ్వంసమయ్యాయి. అయితే బస్సు ఎడమ భాగంలో ప్రయాణికులు లేకపోవడంతో ఎవరికీ గాయాలు కాలేదు. దీంతో కాసేపు రహదారిపై ఉండడంతో ట్రాఫిక్ నిలిచిపోవడంతో జనసేన నాయకుడు శ్రీకాంత్, ఫైర్ సిబ్బంది సమీపంలోని క్రేన్ సాయంతో వాటిని తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

క్రేన్ సాయంతో వాహనాలను పక్కకు తీస్తున్న పారిశ్రామికవాడ కార్మికులు

అవినీతి నిర్మూలనకు కృషిచేయాలి

పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులతో ప్రతిజ్ఞ

మైలవరం, న్యూస్‌టుడే: సమాజంలో పేరుకుపోయిన అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.శివహరిప్రసాద్ పేర్కొన్నారు. విజిలెన్స్ అవేర్నెస్ వీక్‌ను పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన, పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులతో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అవినీతి నిరోధక చట్టాలు, అమలుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

శ్రీ షేక్ ఆలీ సాహిద్, తండ్రి: జానీ, నివాసం: డోర్ నెం. 261/1, కొత్తూరు కాలనీ, చీమలపాడు గ్రామము, ఏ-కొండూరు మండలం, యన్.టి.ఆర్. జిల్లా వారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని షేక్ జహీరా బీ, భర్త: షేక్ జానీ వద్ద నుండి ది. 21-01-2012వ తేదీన బిల్మక్తాగా రూ.1,40,000/- (అక్షరాలా ఒక లక్షా నలబది వేల రూపాయలు) క్రయము పొంది, అగ్రిమెంటు పొందియున్నారు. జహీరా బీ గారు నా క్లయింటు పేరు మీద, రిజిస్ట్రేషన్ చేయక నిరాకరించుట వలన, నా క్లయింటు శ్రీ తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో ఓ.యస్. నెం.86/2025గా జహీరా బీ మరియు వారి కుమార్తె అయిన షేక్ ముంతాజ్ బేగం వారిపై దావా దాఖలు చేసియున్నారు. యిట్టి స్థితిలో షేక్ జహీరా బీ గారు ఇటీవల చనిపోయినారని తెలిసినది. ఈ సమయంలో జహీరా బీ కుమార్తెలు అయినటువంటి షేక్ ముంతాజ్ బేగం మరియు షేక్ ఖాసిం బీ ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని మోసపూరితముగా ఇతరులకు అమ్మదలచినారని తెలియవచ్చినది.

కావున ఈ ప్రకటన ద్వారా యావన్మందికీ ఈ దిగువ షెడ్యూలు ఆస్తి అమ్ముటకు పై తెల్పిన వారికి హక్కు లేదని, తెలియక ఎవరైనా క్రయం పొందినచో నా క్లయింటు కోర్టు ద్వారా తీసుకునే చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయుచున్నాము.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, మైలవరం సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, ఏ-కొండూరు మండలం, కృష్ణారావుపాలెం గ్రామ పంచాయితీ ఏరియాలోని చీమలపాడు రెవెన్యూ గ్రామములో వున్నటువంటి కృష్ణారావుపాలెం గ్రామ కంఠం దాఖలా 1వ వార్డులో గల చ.గ.121లు నివేశన స్థలము అందులోగల చ.అ. 260 ప్లింత్ ఏరియా గల రెండు గదుల ఆర్.సి.సి. డాబా ఇల్లు అసెస్మెంటు నెం.66, ఆర్.ఎస్.260 దాఖలా, డోర్ నెం.6-54ఎ స్థిరాస్తి స్థలము అందుగల యావత్ కట్టడములు ఆస్తికి **హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** షేక్ ఉద్దండు సాహెబ్ గారి స్థలము, **పడమర:** గ్రామ పంచాయితీ తాలూకు స్థలము, **ఉత్తరం:** రోడ్డు.

కె.వి. రాఘవరావు, అడ్వకేట్
సత్యనారాయణపురం, విజయవాడ
సెల్: 98482 58876
విజయవాడ, తేది: 01-11-2025

సేవలకు ప్రశంసలు

సీఎం చంద్రబాబు నుంచి ప్రశంసాపత్రం అందుకున్న తహసీల్దార్ రాజకుమారి

గంపలగూడెం, న్యూస్‌టుడే: మొంథా తుపాన్ నేపథ్యంలో అత్యుత్తమ సేవలు అందించిన గంపలగూడెం తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి సీఎం చంద్రబాబు నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. తుపాను కదలికల ఆరంభం నుంచి తీరం దాటే వరకు ఆమె అప్రమత్తంగా ఉంటూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు రెవెన్యూ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. తోటమూల, ఊటుకూరు, ఆర్లపాడులో పల్లపు ప్రదేశాల్లో నివసించే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. 57 కుటుంబాలకు అల్పాహారం, భోజన వసతి, వైద్య సదుపాయం, నిద్రించేందుకు చాపలు ఏర్పాటు చేశారు. ప్రతి కుటుంబానికి ఆర్థికసాయం, బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు.

వైభవం..దీపోత్సవం

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: కార్తికమాసం శనివారం ఏకాదశి సందర్భంగా గంపలగూడెంలో శ్రీరామభజన మందిరంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్, కె.నాగేశ్వరరావు సేవా ఫౌండేషన్ భక్త బృందం ఆధ్వర్యంలో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు సహస్రనామ పారాయణం, రామాయణ పఠనం చేశారు. పాత తిరువూరు వేంకటాచలస్వామి గుడిలోనూ మహిళలు దీపోత్సవం చేశారు.

గంపలగూడెం శ్రీరామభజన మందిరంలో..

తిరువూరు వేంకటాచలస్వామి గుడిలో మహిళల పూజలు

పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శం

జి.కొండూరు, న్యూస్‌టుడే: ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని చెవుటూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎ.రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెవుటూరు పాఠశాలలో...

తిరువూరు: నివాళులర్పించిన ఎమ్మెల్యే కొలికపూడి

కొండపల్లి: ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని కొండపల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద స్థానిక వైకాపా నాయకులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పెనుగొలను: ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో

తిరువూరు, గంపలగూడెం, తిరువూరు టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తిరువూరులో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, పురపాలిక ఛైర్‌పర్సన్ కె.నిర్మల, కూటమి నాయకుల ఆధ్వర్యంలో, గంపలగూడెం మండలంలోని తోటమూల, పెనుగొలను, గోసవీడు గ్రామాల్లో ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన మహాత్ముడు పొట్టి శ్రీరాములు అని.. అతని త్యాగస్ఫూర్తిని ప్రజలు ఇప్పటికీ స్మరించుకుంటున్నారని ఆయన సేవలను కొనియాడారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

కాలువల్లో జమ్ము తొలగింపు

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి శివారు తారకరామా ఎత్తిపోతల పథక ప్రాంగణంలో జంగిల్ క్లియరెన్స్ పనులను శనివారం నిర్వహించారు. పథక కాలువతో పాటు ఆ ప్రాంతంలో కొంత కాలం నుంచి జమ్ము పేరుకుపోయింది. దీంతె ఆ ప్రాంత రైతులు పొలాలకు నీరందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పురపాలిక పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. పనులను ఛైర్మన్ చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ శ్రీను పర్యవేక్షించారు.

అవీ ఇవీ

ఇన్వర్టర్ వితరణ

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేట మండల ఎంఆర్సీ కార్యాలయానికి స్థానిక ఎంపీపీఎస్ మెయిన్ స్కూల్ ఉపాధ్యాయిని వైకుంఠపు వరలక్ష్మి ఆమె భర్త గుడిపూడి దుర్గారావు జ్ఞాపకార్థం ఇన్వర్టర్, బ్యాటరీలను ఎంఈవో కె శంకరరావుకి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను ఎంఈవో అభినందించారు. ఎస్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

జి.కొండూరు, న్యూస్‌టుడే: జి.కొండూరు మండల డిప్యూటీ ఎంపీడీవోగా వీ.కృపాకుమార్ పదోన్నతి తీసుకుని శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో బసవలింగేశ్వరరావు, మురళి, రామచంద్రరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో వర్తక సంఘం 73వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెండా రావి చెట్టు ఉన్న వర్తక సంఘం భవనంలో దేవతా విగ్రహాలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్.వెంకటసుబ్బారావు, ఉపాధ్యక్షుడు కె.రామమధుబాబు, కార్యదర్శి ఎస్.నరేంద్రరావు, కోశాధికారి బి.మురళీకృష్ణ, కార్యవర్గ సభ్యులు పాల్గొని మిఠాయిలు పంపిణీ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

గంపలగూడెం, తిరువూరు: కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. తిరువూరులోని తన కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలో పలు గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు రూ.9,43,458 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 18 విడతలుగా రూ.4.63కోట్లు విలువైన చెక్కులను పేదలకు వైద్య సదుపాయం కోసం అందించినట్లు తెలిపారు.

3న సత్యనారాయణస్వామి వ్రతం

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా మండలంలోని నెమలి వేణుగోపాలస్వామి గుడిలో సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సంధ్య తెలిపారు. పాల్గొనదలిచిన భక్తులు రూ.516 చెల్లించాలన్నారు. ఉదయం 10 గంటలకు అర్చకులు యాగశాలలో వ్రతం ప్రారంభిస్తారన్నారు.

ముగ్గురు నిందితుల బైండోవర్

మైలవరం: ఎక్సైజ్ మైలవరం సర్కిల్ పరిధిలో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న జి కొండూరుకు చెందిన జి. శిరీష, మైలవరానికి చెందిన దుర్గారావు, ఎల్లమ్మలను తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నేల ఆరోగ్యంపై అవగాహన పెంచుకోండి

విద్యార్థినులకు భూసార పరీక్షల గురించి వివరిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: విద్యార్థులు నేల ఆరోగ్యం, సూక్ష్మ, స్థూల పోషకాలపై అవగాహన కలిగి ఉండాలని గొల్లపూడి భూసార పరీక్షా కేంద్రం సహాయ సంచాలకులు బి.పద్మజ అన్నారు. పాఠశాల స్థాయిలో భూసార పరిరక్షణ పథకంలో భాగంగా శనివారం రంగాపురం గ్రామంలోని బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో గొల్లపూడి భూసార పరీక్షా కేంద్రం అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం ద్వారా పాఠశాల స్థాయిలో మినీ సాయిల్ లాబొరేటరీని ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులు రైతుల నుంచి మట్టి నమూనాలు సేకరించి విశ్లేషణ చేసి నేలలో పోషకాలు స్థాయిని వివరించి ఎరువులను సిఫార్సు చేయాలని సూచించారు. అధికారులు సువర్ణ, ప్రియాంక, సురేష్ మండల వ్యవసాయాధికారి డి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ తబిత, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బుడమేరు గండ్లకు శాశ్వత పరిష్కారం చూపాల్సిందే..

హెడ్ రెగ్యులేటర్‌ను వద్ద సీపీఎం నాయకులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: గతేడాది వరద ముంపునకు గురై బుడమేరు కాలువకు పడిన గండ్లకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ బాబురావు సూచించారు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్‌ను ఆయన శనివారం సీపీఎం జిల్లా కార్యదర్శి డీవీ.కృష్ణ, పీవీ.ఆంజనేయులు, కోటా కల్యాణ్‌తో కలిసి సందర్శించి మాట్లాడారు. హెడ్ రెగ్యులేటర్‌కు నెలల తరబడి మైనర్ మరమ్మతులు, రంగులు వేయడం తప్పా శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. రూ.40 కోట్లతో శాంతినగర్ సమీపంలో రిటైనింగ్ వాల్ తప్ప ఎటువంటి అభివృద్ధి పనులు జరగకపోవడం విస్మయానికి గురి చేస్తుందన్నారు. వెలగలేరుకు ఎగువన మరికొన్ని రిజర్వాయర్లు, విజయవాడ వరకు సమాంతర కాలువ, కృష్ణానదిలో కలిసే బుడమేరు డైవర్షన్ ఛానెల్ లోతు, ఎత్తు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీఎం నాయకులు మహేష్, విఠల్‌రావు తదితరులున్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-2 (ఆర్ఎసిపిసి-2), డోర్ నెం: 59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520008

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్ఎసిపిసి-21017, డోర్ నెం.59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మొత్తము బకాయి **ది.11-08-2025** నాటికి **రూ.32,06,235.00 (అక్షరాల ముప్పైరెండులక్షల ఆరువేల రెండువందల ముప్పైఐదు రూపాయిలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీతలు: శ్రీమతి విత్తనాల మహేశ్వరి,** భర్త: వెంకట శ్రీనివాస్, డోర్ నెం: 21-10/2-257/16, 3వ లైన్, దేవుని మండపం రోడ్, మధురా నగర్, విజయవాడ-520 003, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు **శ్రీమతి విత్తనాల మహేశ్వరి,** భర్త: వెంకట శ్రీనివాస్, డోర్ నెం.82-14-41, 3వ వీధి, రామాలయం దగ్గర, బుర్మా కాలని, రాజమండ్రి-533 124, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీమతి విత్తనాల మహేశ్వరి,** భర్త: వెంకట శ్రీనివాస్, సమీప డోర్ నెం.2-78, 'సిరి ఐకానిక్ టవర్స్', ఎ-బ్లాక్, ఫ్లాట్ నెం.7 (పశ్చిమ ఫేస్) (307), 2వ అంతస్థు, గొల్లపూడి, విజయవాడ-521 225, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **అకౌంట్ నెం. 39939530625-హోమ్ లోన్, 39954523948-సురక్ష లోన్, 41292455947-ఇన్‌స్టా టాప్‌అప్ లోన్** వీరిని కోరుతూ **ది:11-08-2025** వ డిమాండ్ నోటీసు మరియు ది:22-08-2025 న పత్రికా ప్రకటన జారీ చేసి మరియు మీకు రిజిష్టర్ పోస్టు ద్వారా జారీచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్థిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది:30-10-2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్థితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి **ది.11-08-2025** నాటికి మొత్తము బకాయి **రూ.32,06,235.00 (అక్షరాల ముప్పైరెండులక్షల ఆరువేల రెండువందల ముప్పైఐదు రూపాయిలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత/హామీదారులు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్థిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఎ:- కృష్ణా జిల్లా, జిల్లా రిజిష్టార్ పరిధి, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు, గొల్లపూడి గ్రామ పంచాయితి పరిధి, గొల్లపూడి గ్రామం, గొల్లపూడి గ్రామ రీ సర్వే నెం.30, సమీప డోర్ నెం.2-78, విస్తీర్ణం 3504.24 చ॥గ॥లు లేక 2930 చ॥మీ॥ల స్థలమునకు **హద్దులు: తూర్పు:** పంచాయితి రోడ్డు, **దక్షిణం:** సర్వే నెం.30 యొక్క ఆస్థి, **పడమర:** పంచాయితి రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల ఆస్థి. ఈ నాలుగు హద్దుల మధ్యగల విస్తీర్ణం 3504.24 చ॥గ॥లు 2930 చ॥మీ॥ల స్థలములోని అవిభాజ్యపు మరియు అనిర్థిష్టపు భాగము 43 చ॥గ॥లు లేక 35.95 చ॥మీ॥లతోపాటు అన్ని హక్కులు.

షెడ్యూల్ బి:- షెడ్యూల్ ఎ లోని "సిరి ఐకానిక్ టవర్స్", ఫ్లాట్ నెం.7 (పడమర వైపు), 2వ అంతస్థు, ఎ బ్లాక్ నకు **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** లిఫ్ట్, ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి వరండా, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. ఈ హద్దుల మధ్యగల రెండవ అంతస్థు, ఎ బ్లాక్, ఫ్లాట్ నెం.7 (పడమర వైపు), ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియా 951 చ॥అడుగులు, కారు పార్కింగ్ 100 చ॥అడుగులు **శ్రీమతి విత్తనాల మహేశ్వరి,** భర్త: వెంకట శ్రీనివాస్ గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.1396/2021, తేది:27-02-2021, ఇబ్రహీంపట్నం జెయస్ఆర్ఒ.

తేది : 30-10-2025
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

విజయవాడ తూర్పు

సెలవులు ఒకే విధంగా ప్రకటించాలి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : వివిధ ప్రభుత్వ శాఖలు ప్రకటిస్తున్న సెలవుల వల్ల వ్యాపార సంస్థలు, పరిశ్రమలకు ఇబ్బందులు వస్తున్నాయని, అన్నింటికి ఒకే విధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు శనివారం విజ్ఞాపన పత్రాన్ని పంపినట్లు పేర్కొన్నారు. కార్మిక శాఖ, పరిశ్రమల చట్టం, సాధారణ పరిపాలన శాఖ, ఆర్‌బీఐ విభాగాలు వేర్వేరుగా సెలవులు ఇస్తున్నాయని, తద్వారా వ్యాపార నిర్వహణకు ఆటంకం కలుగుతోందని, పని రోజులు తగ్గిపోతాయని, ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈ, సేవా రంగాల్లో ఉత్పాదకత నష్టం జరుగుతోందని ఆయన చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సమస్యలు తెలపాల్సిన ఫోన్ నంబరు : 80085 74652

★ 4వ డివిజన్ గురునానక్ కాలనీ, కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి శ్రీకాంత్ 'మేమున్నాం... మీకు తోడుగా' ద్వారా ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్ర సాయంతో పూడిక తీయించారు. ★ మూడో డివిజన్ కామినేని నగర్ పక్కా కాలువలో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి దుర్గా ప్రసాద్ మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల మందు చల్లించారు. ★ 12వ డివిజన్ అయ్యప్పనగర్ 12-52/101 విద్యుత్తు స్తంభం వద్ద వీధి దీపం వెలగడం లేదని స్థానిక నివాసి నాంచారయ్య ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. **-న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

పూడిక తీస్తున్న సిబ్బంది

చెత్త మేటలు తొలగింపు

స్పందనకు వందనం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : మూడో డివిజన్ కరెన్సీనగర్ బాయిన బాబూజీ రహదారి దాసాంజనేయ ఆలయం రోడ్డు కలిసే ప్రాంతంలో చెత్త మేటలతో ఇబ్బందిగా ఉందని 'చెత్త నిల్వలు.. విష పురుగుల బెడద' శీర్షికన అక్టోబరు 31న 'ఈనాడు'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ప్రత్యేక సిబ్బంది సాయంతో చెత్త తొలగించారు. మళ్లీ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

చెత్త తొలగిస్తున్న సిబ్బంది

నీరు పోయే దారేది?

మూడో డివిజన్ కరెన్సీనగర్ హైటెన్షన్ రోడ్డు బాయిన బాబూజీ రహదారి నుంచి సర్వీస్ రోడ్డుకు వెళ్లే మార్గంలో వర్షపు నీరు పోయే దారి లేక రాకపోకలు కష్టతరంగా ఉన్నాయి. వారం రోజులుగా ఇదే పరిస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. నిల్వ ఉన్న వర్షపునీటి నుంచి దుర్గంధం వస్తోందని పాదచారులు ఆరోపిస్తున్నారు. అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. **-కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

పనులు ఆపారు.. పాట్లు మిగిల్చారు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

నగరంలోని ఎనిమిదో డివిజన్‌లోని ఐదో నంబరురోడ్, కలగర నాగబాబు వీధి, ఎస్‌బీఐ కాలనీలో గృహాలు, అపార్టుమెంట్లలో సుమారు 25 వేల మంది నివసిస్తున్నారు. వీరంతా వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఐదో నంబరు రూట్‌లో ఇరువైపులా కొంత వరకు మాత్రమే పక్కా కాలువ ఉంది. మిగిలిన ప్రాంతాల్లో కచ్చా కాలువలు ఉన్నాయి. కొన్ని చోట్ల అవి పూడి.. చిన్నపాటి వర్షం కురిసినా సమీపంలోని మొగల్రాజపురం కొండ పై నుంచి వర్షపునీరు రాగా కాలువలు పొంగి పొర్లుతున్నాయి. తరచూ మ్యాన్‌హోల్స్ నుంచి మురుగు రహదారి పైకి వస్తోంది. దీంతో ఈ ప్రాంతంలో మురుగు, ముంపు సమస్యతో ప్రజలు బాధపడుతున్నారు.

* ఐదో నంబరు రూట్‌లోకి వెళ్లే ప్రధాన రహదారిలోకి వెళ్లే కాలువపై కల్వర్టు నిర్మాణానికి తవ్వి పనులు చేయకుండా నిలిపివేశారు. దీంతో రాకపోకలకు అసౌకర్యంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో వైపు కలగర నాగబాబు వీధి, ఎస్‌బీఐ కాలనీ రహదారి మార్జిన్లో పేవర్ బ్రిక్స్ వేసేందుకు మార్జిన్ తవ్వారు. కొద్ది రోజుల నుంచి పనులు నిలిపివేశారు. ఇవి ప్రమాదకరంగా మారాయి. మరోవైపు దెబ్బతిన్న రహదారిని అభివృద్ధి చేయాల్సి ఉంది.

నిలిచిన కల్వర్టు నిర్మాణం

మురుగు సమస్య పరిష్కరిస్తాం..
వర్షాల వల్ల గుత్తేదారులు పనులు చేయలేదు. ఇకపై పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. మురుగు సమస్య పరిష్కరిస్తాం. **-సామ్రాజ్యం, నగరపాలక సంస్థ ఈఈ**

పక్కా కాలువలు నిర్మించాలి

ఐదో నంబరు రూట్‌లో పూర్తిస్థాయిలో కాలువలు లేక మురుగు సమస్య తలెత్తుతోంది. పలుమార్లు అధికారులకు సమస్య వివరించినా స్పందన రాలేదు. అత్యధిక మంది నివసించే ప్రాంతాల్లోనూ నిర్లక్ష్యం చేస్తున్నారు. దీని ఫలితంగా మురుగు, ముంపు సమస్య తలెత్తుతోంది. దోమలు పెరుగుతున్నాయి. **-మనోహర్ ప్రసాద్**

పనులు త్వరగా పూర్తి చేయండి

కల్వర్టు నిర్మాణం మంచిదే.. ఎక్కువ రోజులు జాప్యం చేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. త్వరగా పనులు పూర్తి చేయాలి. ఐదో నంబరు రూట్‌లో తరచూ మ్యాన్‌హోల్స్ పొంగి మురుగు సమస్య ఏర్పడుతోంది. శాశ్వత పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. **-వి.నాగేశ్వరరావు, విశ్రాంత అసిస్టెంట్ ఇంజినీర్**

స్ఫూర్తి కలిగించేలా ఎన్టీఆర్ సర్కిళ్ల ఏర్పాటు

పనులు చూస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎంపీ కేశినేని శివనాథ్

పటమట, న్యూస్‌టుడే : భావితరాలకు స్ఫూర్తి కలిగేలా ఎన్టీఆర్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఎన్టీఆర్ సర్కిళ్లను ఏర్పాటు చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. శనివారం పటమటలోని ఎన్టీఆర్ సర్కిల్ ఆధునికీకరణ పనులను ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎన్టీఆర్ సర్కిల్ ఆధునికీకరణకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కొన్ని సూచనలు చేశారని, వాటికి అనుగుణంగా మార్పులు చేసి అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎన్టీఆర్ సర్కిల్ ఏర్పాటుకు సన్నాహాలు మొదలైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహానికి మరిన్ని హంగులు తెచ్చేందుకు.. ఎటు వైపు నుంచి చూసినా విగ్రహం కనిపించేలా పనులు చేపట్టినట్లు వెల్లడించారు. తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు బొప్పన భవకుమార్, చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, కుమ్మరి కార్పొరేషన్ ఛైర్మన్ పేరెపి ఈశ్వర్, నాయకులు గల్లా రవి, సంజయ్ వర్మ, కోనేరు రాజేష్, కరీముల్లా, వేదవ్యాస్ పడాల గంగాధర్ పాల్గొన్నారు.

రుచిగా మధ్యాహ్న భోజనం

ఆహారాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉషారాణి

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మధ్యాహ్న భోజనం పథకానికి సన్నటి బియ్యాన్ని సరఫరా చేయడం వల్ల ఆహారం నాణ్యంగా ఉంటోందని, దీని వల్ల విద్యార్థులు భోజనం చేయడానికి ఆసక్తి చూపుతున్నారని 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి అన్నారు. మొగల్రాజపురంలోని బోయపాటి శివరామకృష్ణయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ఆమె పరిశీలించారు. విద్యార్థులను అడుగగా.. భోజనం రుచిగా ఉందని చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో 4 వీలర్ టెక్నీషియన్ కోర్సు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని స్కిల్ హబ్‌లో మూడు నెలల ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపల్ ఎం.విజయ సారథి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హత ఉన్న అభ్యర్థులకు శిక్షణ అనంతరం ధ్రువపత్రం, ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈనెల 9లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కోర్సులో చేరే అభ్యర్థులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు తమ ఆధార్, విద్యార్హత పత్రాలను తీసుకు రావాలని, వివరాలకు 99857-59304, 83282-52829లో సంప్రదించవచ్చని చెప్పారు.

ప్లాస్టిక్ సంచుల వాడకంతో కాలుష్యం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ కాటన్ సంచులు వాడి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ అధ్యక్షుడు, ఐటీ విజయవాడ డ్రాఫ్టర్ సభ్యుడు సుంకర నాగభూషణం అన్నారు. కెనరా బ్యాంక్ సిద్ధార్థ నగర్ బ్రాంచిలో పర్యావరణంపై అవగాహన కల్పించి బ్యాంక్ అధికారులు, ఖాతాదారులకు కాటన్ సంచులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ ఒకసారి వినియోగించి పారవేసే ప్లాస్టిక్ సంచుల వల్ల కాలుష్యం పెరుగుతుందని.. వీటి వినియోగాన్ని నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఎం.సౌమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సంచులను ప్రదర్శిస్తున్న నాగభూషణం, బ్యాంక్ అధికారులు, ఖాతాదారులు

వివిధ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా లబ్బీపేట సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలలో శనివారం సూరేపల్లి రాములమ్మ ఉమెన్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు- విద్యార్థులపై ప్రభావం, సైబర్ నేరాలు, గ్రంథాలయాలు- వ్యక్తిత్వ వికాసం అంశాలపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపల్ ఎస్.పద్మజ, ట్రస్ట్ అధ్యక్షుడు ఎస్.రవికుమార్, మల్లెతీగ ఎడిటర్ కలిమిశ్రీ బహుమతులు అందజేశారు.

ప్రతిభ చూపిన వారితో అతిథులు

ఉత్పాదకత పెంపులో ఆధునిక సాంకేతికత కీలకం

సుభాష్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ రమేశ్, రవికిరణ్ తదితరులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నేటి డిజిటల్ యుగంలో సృజనాత్మకత, ఉత్పాదకతను పెంపొందించడంలో ఆధునిక సాంకేతికత, ఆవిష్కరణలు కీలకపాత్ర పోషిస్తున్నాయని బెంగళూరుకు చెందిన కాగ్నిజెంట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ సుభాష్ జె.వి అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజినీరింగ్ అంశాలపై కార్యశాల శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సుభాష్ మాట్లాడుతూ ప్రపంచాన్ని కంప్యూటర్ ప్రోగ్రామింగ్ శాసిస్తోందని, ప్రాంప్ట్ ఇంజినీరింగ్ దీన్ని శక్తిమంతం చేస్తోందని తెలిపారు. జనరేటివ్ ఏఐ.. సమాచార విశ్లేషణ, వ్యాపార లావాదేవీలు, నూతన ఔషధాలు, రసాయనాల రూపకల్పనలో ఉపయోగపడుతుందని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేశ్, డైరెక్టర్ వేమూరి బాబురావు, ఐక్యూ ఏసీ కో- ఆర్డినేటర్ ఎస్‌బీ రాజేంద్రప్రసాద్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి టి.ఎస్.రవికిరణ్, కోనేరు శ్రీధర్, కాపూరి శ్రీధర్, సామ్రాట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథిని సత్కరించారు.

వరద బాధితులకు చెక్కు అందజేత

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : మొంథా వరదలో నష్టపోయిన రైతులకు బాసటగా నిలవాలనే తలంపుతో మూడో డివిజన్ తెదేపా అధ్యక్షుడు గద్దె రమేష్ కుమార్ రూ.10,116 చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం రాత్రి శ్రీరామచంద్రనగర్‌కు వచ్చిన సమయంలో చెక్కును అందివ్వగా రమేష్‌ను సీఎం అభినందించారు.

ఎంపీని కలసిన ఆలయ కమిటీ ఛైర్మన్లు

పటమట, న్యూస్‌టుడే : తిరువూరులోని రామలింగేశ్వరస్వామి దేవాలయం, వెంకటచల స్వామి దేవస్థానం ఛైర్మన్లుగా నియమితులైన జంగాల మురళీ, పర్వతం శ్రీనివాస్, డైరెక్టర్లు శనివారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ శివనాథ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వారిని సన్మానించి, అభినందించారు. ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తిరువూరు నియోజకవర్గ నాయకులు మల్లెల శ్రీనివాస్, సీతా రామలింగేశ్వరరావు, నాళ్ల సురేంద్ర, మెరుగు వెంకటేశ్వరరావు, కిలారు శివరామకృష్ణ, రఘు ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎల్వోసీ పత్రాల అందజేత

పటమట, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని పేదలు ఆరోగ్య విషయంలో ఇబ్బందులు పడకూడదనే సీఎం చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా వారిని ఆదుకుంటున్నారని ఎంపీ శివనాథ్ అన్నారు. శనివారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.5 లక్షల విలువైన ఎల్వోసీ పత్రాలను ఇద్దరు లబ్ధిదారులకు ఆయన అందజేశారు. నాయకులు అలవాల రమేష్‌రెడ్డి, గొర్లా రమేష్‌రెడ్డి, చిల్లపల్లి కృష్ణ, జవ్వాది రాంబాబు, పొన్నెబోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి చీఫ్ ఇంజినీర్ సేవలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రస్తుతం చీఫ్ ఇంజినీర్‌గా ఉద్యోగ విరమణ చేసిన శ్రీనాథ్‌రెడ్డి నగరాభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర కొనియాడారు. ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన్ను కమిషనర్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరానికి అవసరమైన ప్రణాళికల తయారీలో ఆయన విశేష కృషి చేశారని అన్నారు. దసరా ఉత్సవాలు, భవానీ దీక్షల విరమణ, వరదలు, తుపాను వంటి సమయాల్లో ఆయన సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా విభాగాధిపతులు ఆయన్ను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో అధికారులు రవీంద్రరావు, అర్జునరావు, సంజయ్ రత్నకుమార్, సృజన, సత్యకుమారి, లత, చంద్రశేఖర్, శ్రీధర్, సత్యనారాయణమూర్తి, మాల్యాద్రి, వెంకటనారాయణ, శ్రీనివాసరెడ్డి, సామ్రాజ్యం, సురేఖ, ప్రభాకర్ పాల్గొన్నారు.

స్టెల్లా కళాశాల ప్రిన్సిపల్‌గా ఇన్యాసమ్మ

పటమట, న్యూస్‌టుడే : మారిస్ స్టెల్లా కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా సిస్టర్ ఇన్యాసమ్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వహించిన సిస్టర్ జసింత క్యాడ్రస్ ఉద్యోగ కాలం అక్టోబర్ 31తో ముగిసింది.

పేదలకు అండగా నిలవాలన్నదే సంకల్పం

కృష్ణలంక, న్యూస్‌టుడే : తుపాను వేళ పేదలకు అండగా ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నెల మొదటి తేదీనే పింఛన్ల పంపిణీ చేపట్టడం అభినందనీయమని తెదేపా నాయకులు అన్నారు. రాణిగారితోట 18వ డివిజన్‌లో శనివారం స్థానిక నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ల మొత్తాలను పంపిణీ చేశారు. డివిజన్ తెదేపా అధ్యక్షుడు వేముల దుర్గారావు, దేవళ్ల శ్రీను, వేల్పుల విజయ్, కాశయ్య, వెంకటరమణ, వెంకటేశ్వరరెడ్డి, సచివాలయాల కార్యదర్శులు, ఆర్పీలు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పింఛన్.. చేతికందెన్
లబ్ధిదారులకు రూ. 27.10 కోట్లు పంపిణీ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్మును నగరపాలక సంస్థ అధికారులు శనివారం 3 నియోజకవర్గాల్లోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సాయంత్రం వరకు మొత్తం రూ.27.10 కోట్లు అందించారు. నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, యూసీడీ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందించారు.

● నగరంలో మొత్తం 66,222 మంది లబ్ధిదారులు ఉండగా, మొదటిరోజు 62,238 మందికి అందజేశారు. ప్రభుత్వం పింఛన్ల కింద రూ.28.99 కోట్లు విడుదల చేయగా రూ.27.10 కోట్లు పంపిణీ చేశారు. ఒక్కరోజులో 93.50 శాతం పూర్తి చేశారు. ఇంకా 3,984 మంది మిగిలిపోగా, వారికి రూ.1.89 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. వారికి రెండ్రోజుల్లో పంపిణీ చేస్తారు. ఇంకా మిగిలితే తదుపరి నెలలో అందిస్తారు.

మూడు నియోజకవర్గాల్లో..

- పశ్చిమంలో 20,256 మంది లబ్ధిదారులు ఉండగా, 19,136 మందికి రూ.8.34 కోట్లు పంపిణీ చేశారు.
- మధ్యలో 25,706 మంది లబ్ధిదారులకు గాను 24,111 మందికి రూ.10.48 కోట్లు చెల్లించారు.
- తూర్పులో 20,260 మంది లబ్ధిదారులు ఉండగా, 18,991 మందికి రూ.8.28 కోట్లు అందించారు.

విధి నిర్వహణలో అలక్ష్యం చూపొద్దు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను లబ్ధిదారులకు ప్రతినెలా తప్పకుండా ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. పటమట, వివేకానంద కాలనీ, తూర్పులోని పలు ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించి లబ్ధిదారులకు నేరుగా పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా 1న ఉదయం 6 గంటల కల్లా పింఛన్ల పంపిణీని ప్రారంభించి సాయంత్రానికి పూర్తి చేయాలని తెలిపారు. పింఛన్ల పంపిణీలో సిబ్బంది అలక్ష్యం చూపొద్దని, ప్రతి లబ్ధిదారు ఇంటికి వెళ్లి సొమ్ము ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా వివేకానందకాలనీ పార్కును పరిశీలించి, సకాలంలో తెరవక పోవడాన్ని గుర్తించి బాధ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపై పటమట అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ప్రత్యేక అధికారులకు పలు సూచనలు చేశారు. తాగునీరు, వాడుకనీరు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు షమ్మీ, ఉమా మహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

నగదు అందిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

అవినీతిని సమూలంగా నిర్మూలించాల్సిందే

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : రాష్ట్ర, దేశ ప్రగతికి అవరోధంగా ఉన్న అవినీతిని సమూలంగా నియంత్రించడంలో అందరూ భాగస్వాములు కావాలని ఏసీబీ డీఎస్పీ వి.వి. సుబ్బారావు అన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వివిధ విభాగాల సిబ్బందికి అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి వల్ల ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం తగ్గుతుందని, ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుందని తెలిపారు. ఎంతో కష్టపడి చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించి.. ప్రభుత్వ ఉద్యోగులుగా, అధికారులుగా ఎంపికవుతారని చెప్పారు. సమర్థంగా బాధ్యతలు నిర్వహించడం వల్ల ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం, అధికారులు, ఉద్యోగుల పట్ల ప్రజలకు గౌరవం పెరుగుతుందని సూచించారు. కార్యక్రమంలో ఏసీబీ సీఐలు జీవీవీ సత్యనారాయణ, ఎంవీఎస్ నాగరాజు, ఎస్సై పూర్ణిమ, సిద్ధార్థ ఫార్మసీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఘంటా విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ సుబ్బారావు

అన్నదానం మహాదానం

పటమట, న్యూస్‌టుడే : అన్నదానం.. మహాదానమని.. దీన్ని మించిన మరో దానం లేదని తెదేపా నాయకుడు గద్దె క్రాంతికుమార్ పేర్కొన్నారు. శనివారం అయ్యప్పనగర్‌లో స్వామి అయ్యప్పనగర్ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానానికి ఆయన హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరేళ్లుగా భక్త బృందం నిరంతరంగా స్వాములకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. శాయన బుజ్జి, డోకిపర్తి ఉమా, యుగంధర్, మొగళి లక్ష్మినారాయణ, జక్కుల సుబ్బారావు, కామినేని రవి, జోగి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువత భాగస్వాములవ్వాలి

మాట్లాడుతున్న రామన్న, చిత్రంలో సమితి నేతలు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : యువతలో దేశభక్తిని పెంపొందించి.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలనేది లక్ష్యమని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) 46వ ఆవిర్భావ దినోత్సవం సున్నపుబట్టీల కూడలిలోని రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆయన ఆవిష్కరించారు. రామన్న మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, శ్రద్ధగా చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ప్రసన్నకుమార్, నగర నాయకులు ఎస్.కృష్ణ, బసవ సురేశ్, అంబేడ్కర్, కుమార స్వామి, మాధవ్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఆర్చరీ రికర్వ్ రౌండ్ విజేతలు వీరే..

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో శనివారం ప్రారంభమైన 42వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ (అండర్- 18) బాల, బాలికల విలువిద్య ఛాంపియన్ షిప్‌లో తొలి రోజైన శనివారం జరిగిన రికర్వ్ రౌండ్‌లో 36 మంది బాలురు, 28 మంది బాలికలు పోటీ పడ్డారు. డబుల్ సిక్స్టీ (60+60) 72 యారోస్‌తో జరిగిన ర్యాంకింగ్ రౌండ్‌లో పలువురు ఆర్చర్లు సత్తా చాటారు. వీరిలో 16 మంది బాలురు, 8 మంది బాలికలను వ్యక్తిగత ఒలింపిక్ రౌండ్‌కు ఎంపిక చేసి, అనంతరం వీరికి పోటీ నిర్వహించారు. బాలికల విభాగంలో కె.యుక్తశ్రీ, టి.భువన రాజేశ్వరి, టి.వైష్ణవి, సీహెచ్ డాలీ శివానీ, బాలుర విభాగంలో పి.రాజేష్, ఎ.శ్రీకృష్ణ హస్తిక్, కె.తరుణ్ జత్య, ఎ.కల్యాణ్ వరుసగా తొలి నాలుగు స్థానాల్లో నిలిచి వ్యక్తిగత పతకాలు గెలుపొందారు. వీరిని రాష్ట్ర బాల, బాలికల జట్లకు ఎంపిక చేశామని రాష్ట్ర విలువిద్య సంఘ కార్యదర్శి బెవర వెంకటరమణ తెలిపారు. వీరంతా 22 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో నిర్వహించే 42వ జాతీయ సబ్ జూనియర్ ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో రాష్ట్ర బాల, బాలికల జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర విలువిద్య సంఘ ఛైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, కోశాధికారి చెరుకూరి కృష్ణకుమారి, ఉపాధ్యక్షుడు బొమ్మదేవర శ్రావణ్‌కుమార్ శనివారం అతిథులుగా హాజరై విజేతలకు పతకాలు బహూకరించారు.

విజేతలతో అతిథులు శ్రావణ్‌కుమార్, వెంకటరమణ, సత్యనారాయణ, కృష్ణకుమారి

క్రీడా నగదు ప్రోత్సాహక పథకానికి దరఖాస్తులు ఆహ్వానం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను గుర్తించి.. ప్రోత్సహించే లక్ష్యంతో నగదు ప్రోత్సాహక పథకానికి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె.కోటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాల ప్రకారం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన అథ్లెట్ల నుంచి శాప్ క్రీడా యాప్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో అర్హత కలిగిన క్రీడాకారులు 4న రాత్రి 11.59 లోపు ఆన్‌లైన్‌లో సమర్పించాలని ఆయన సూచించారు.

జ్యూట్ బ్యాగుల తయారీపై ఉచిత శిక్షణ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : మహిళలు స్వయంఉపాధి సాధించాలనే లక్ష్యంతో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ ఛాంబర్స్) ఆధ్వర్యంలో అపర్ణ జ్యూట్ క్రియేషన్స్ సహకారంతో ఉచితంగా జ్యూట్ బ్యాగుల తయారీపై శిక్షణ ఇస్తున్నట్లు ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు ఓ ప్రకటనలో తెలిపారు. 3 నుంచి ప్రారంభమై 21 రోజుల పాటు కొనసాగుతాయని, ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి గల మహిళలు 94908 80172 నంబరుకు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

సంతాన ప్రాప్తిరస్తు చిత్ర బృందం సందడి

మాట్లాడుతున్న హీరో విక్రాంత్, చిత్రంలో హీరోయిన్ చాందిని చౌదరి, దర్శకుడు సంజీవరెడ్డి

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నగరంలో సంతాన ప్రాప్తిరస్తు చిత్ర బృందం శనివారం సందడి చేసింది. ఎంజీరోడ్డులోని ఓ హోటల్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో హీరో విక్రాంత్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువజంట ఎదుర్కొంటున్న ఓ తీవ్రమైన సమస్య నేపథ్యంలో చిత్రీకరించిన సినిమా సంతాన ప్రాప్తిరస్తు అని తెలిపారు. చక్కని ప్రేమకథతో పాటు పెళ్లి తర్వాత భార్యాభర్తల మధ్య పిల్లల విషయంలో వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాయని చెప్పారు. 14న విడుదలయ్యే ఈ చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరారు. దర్శకుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు స్పందన వచ్చిందని పేర్కొన్నారు. హీరోయిన్ చాందిని మాట్లాడుతూ హీరో పడే పాట్లను ఈ చిత్రంలో వినోదభరితంగా చిత్రీకరించారని తెలిపారు.

తమ్మిశెట్టి పెద్ద వెంకటేశ్వర్లు మృతి తీరనిలోటు

చుట్టుగుంట, న్యూస్‌టుడే : తమ్మిశెట్టి పెద్ద వెంకటేశ్వర్లు (73) మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సమాఖ్య ఛైర్మన్ తమ్మిశెట్టి చక్రవర్తి తండ్రి పెద్ద వెంకటేశ్వర్లు ప్రజా కళాకారుడని పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో వెంకటేశ్వర్లు మృతి చెందగా.. ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దోనేపూడి శంకర్‌తో పాటు కృష్ణా జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, నగర పార్టీ సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రనాయక్ చుట్టుగుంటలోని ఆయన నివాసానికి చేరుకొని భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి నివాళి అర్పించారు. నగర కార్యవర్గ సభ్యులు ప్రజా నాట్య మండలి బాధ్యులు ఎస్కే నజీర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME
I, DEVANABOINA INDIRA (With Old Surname) W/o Sri Ranga Srinivasa Rao Thota resident of D.No.72-1-8/1, Koneru Vari Street, Patamata, Vijayawada (Urban), N.T.R. District-520010. I Have changed my Surname as **DEVANABOYINA INDIRA** (With New Surname) W/o Sri Ranga Srinivasa Rao Thota, Here after my name is known as **DEVANABOYINA INDIRA** (With New Surname) for all future purposes.

(c) eenadu

నందిగామ

●నందిగామ ●జగ్గయ్యపేట

సీపీ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న ఏఎస్ఐ మంగ్యానాయక్

ఏఎస్ఐకు అభినందన

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: మొంథా తుపాను నేపథ్యంలో చేపట్టిన సహాయక చర్యల్లో ఉత్తమమైన సేవలకు గాను సీఎం చంద్రబాబు నుంచి ప్రశంసలు పొందిన చిల్లకల్లు ఏఎస్ఐ మంగ్యానాయక్‌ను విజయవాడ సీపీ రాజశేఖరబాబు, అడ్మిన్ డీసీపీ సరిత, రూరల్ డీసీపీ ఉమామహేశ్వరరావులు తమతమ కార్యాలయాల్లో అభినందించారు.

ఘనంగా వెంకటకృష్ణశాస్త్రి జయంతి

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలోని గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం, కవి దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు, రచయిత దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి చిత్రపటాలకు గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రంథాలయాధికారి, విద్యార్థులు

చిత్రాలతో మెరిసి.. ప్రశంసలు అందుకుని..

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పట్టణం విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్న జి.మణిచందు, కె.అనన్య, ఆర్.పావనీలకు పాఠశాల డైరెక్టర్ తన్నీరు సుధారాణి, ఉపాధ్యాయుడు జి.విజయ్ జోసఫ్‌లు బహుమతులు అందించి అభినందించారు.

విజేతలకు బహుమతులు అందించిన పాఠశాల డైరెక్టర్ సుధారాణి

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాఘవాపురం కొండ వద్ద కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య శనివారం పరిశీలించారు. దీనిపై ఆర్డీవో కె.బాలకృష్ణ, తహసీల్దారు సురేష్‌బాబును వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అవుట్‌పోస్టు ఏర్పాటు, రహదారి అభివృద్ధి వంటి పనులు చేయించాలని ఆర్డీవో వివరించారు.

ఆర్డీవో బాలకృష్ణతో మాట్లాడుతున్న ఎంపీ శివనాథ్

★ కమ్మవారిపాలెన్ని ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా చేయాలని రైతులు ఎంపీ శివనాథ్‌ను కోరారు. రాఘవాపురంలో కలిసి ఉండటం వల్ల ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. దీనిపై నివేదికను పంపాలని ఆర్డీవోను ఎంపీ ఆదేశించారు. ★ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో వివాదంపై విలేకరులు ప్రశ్నించగా.. ఆ విషయాన్ని పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని బదులిచ్చారు.

మొక్కల పెంపకం సామాజిక బాధ్యత

మొక్కలు నాటుతున్న విద్యార్థులు

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: మొక్కల పెంపకం సామాజిక బాధ్యత అని ఇండోఫిల్ డీజీఈ (డిమాండ్ జనరేషన్ ఎగ్జిక్యూటివ్) శ్రీమన్నారాయణరెడ్డి అన్నారు. ఇండోఫిల్ కంపెనీ ఆధ్వర్యంలో జుజ్జూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో శనివారం మొక్కలు నాటించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, ఇండోఫిల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమం.. కూటమి ప్రభుత్వ ధ్యేయం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. శనివారం మండలంలోని పల్లగిరి, కమ్మవారిపాలెం, రాఘవాపురం, చందాపురం, తక్కెళ్లపాడు గ్రామాల్లో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్ములు పంపిణీ చేశారు. ఎంపీ మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషిచేస్తున్నారని చెప్పారు. ఆర్డీవో బాలకృష్ణ, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మండవ కృష్ణకుమారి, తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు బత్తుల సుబ్రహ్మణ్యం, నాయకులు పాల్గొన్నారు.

రాఘవాపురంలో వృద్ధురాలికి పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీ శివనాథ్, విప్ సౌమ్య

★ పల్లగిరిలో ఐసీడీఎస్ జిల్లా పీడీ రుక్సానా సుల్తానా బేగం, నందిగామ సీడీపీవో లక్ష్మీభార్గవి, సూపర్‌వైజర్ తారాబీ పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో ప్రసాదరావు, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి పింఛను సొమ్ములు పంపిణీ చేశారు. పాతతంగెడల్లో తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు.

క్రిష్టియన్‌పేటలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య.. తదితరులు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని 25వ వార్డు క్రిష్టియన్ పేటలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పింఛన్ల పంపిణీ చేశారు. కమిషనర్ తులసి రామకృష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పల్లగిరిలో ఐసీడీఎస్ జిల్లా పీడీ రుక్సానా సుల్తానా బేగం..

పంట పొలాల పరిశీలన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పల్లగిరి, కమ్మవారిపాలెం గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న పత్తి, మొక్కజొన్న పంటలను గరికపాడు కేవీకే శాస్త్రవేత్తలు పరిశీలించారు. కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.రవికిశోర్, శాస్త్రవేత్తలు డాక్టర్ పీఎన్ శివప్రసాద్, డాక్టర్ ఎన్.రాజశేఖర్ రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయశాఖ నందిగామ ఏడీఏ ఐకే శ్రీనివాస్, ఏవో గింజుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పత్తిపంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

వైభవం.. దీపోత్సవం

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: కార్తికమాసం శనివారం ఏకాదశి సందర్భంగా గంపలగూడెంలో శ్రీరామభజన మందిరంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్, కె.నాగేశ్వరరావు సేవా ఫౌండేషన్ భక్త బృందం ఆధ్వర్యంలో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు సహస్రనామ పారాయణం, రామాయణ పఠనం చేశారు. పాత తిరువూరు వేంకటాచలస్వామి గుడిలోనూ మహిళలు దీపోత్సవం చేశారు.

గంపలగూడెం శ్రీరామభజన మందిరంలో..

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో ఇటీవల మృతి చెందిన రైతు చిట్టిమళ్ల నరసింహారావు కుటుంబానికి సొసైటీ అధ్యక్షుడు వెంకటనారాయణ ఆర్థిక సాయం చేశారు. స్థానిక సహకార సంఘంలో మృతుడు సభ్యుడు కావడంతో సొసైటీ నుంచి మట్టి ఖర్చులకు రూ.10 వేలు మంజూరు చేశారు. శనివారం ఈ మొత్తాన్ని ఆయన కుమారుడికి అందించారు. సంఘ సీఈవో శివరాంబొట్ల కొండలు శర్మ పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: తుపానుకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ డిమాండ్ చేశారు. శనివారం మాగల్లులో మునేటి వరదకు మునిగిన వరి పంటను నందిగామ మాజీ ఎమ్మెల్యే ఎం.జగన్మోహనరావుతో కలిసి పరిశీలించారు. వరి పంటకు ఎకరానికి రూ.50 వేలు పరిహారం ఇవ్వాలని కోరారు. వత్సవాయి మండలం పోలంపల్లి వద్ద మైసమ్మ గండిని పూడ్చక పోవడంతో వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల్లో మునేరు, కూచివాగు ఆయకట్టులో పంట నష్టం ఏర్పడిందన్నారు. గండ్లు పూడ్చాలని డిమాండు చేశారు. ★ మాగల్లులో వైకాపా జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

వరద బీభత్సం.. రహదారులు ధ్వంసం

పెనుగంచిప్రోలు, నందిగామ(న్యూస్‌టుడే)

మునేరుకు భారీగా వరద రావడంతో గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు ధ్వంసమయ్యాయి. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలకు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మునేరు వరద తువ్వ కాలువ గండ్ల నుంచి పొలాల మీదుగా.. రహదారుల మీదుగా ప్రవహించింది. దీంతో పెనుగంచిప్రోలు నుంచి పాత వేమవరం మీదుగా వత్సవాయి వెళ్లే రోడ్డు దెబ్బ తింది. పాత వేమవరం గ్రామం రహదారిపై గుంతలు పడ్డాయి. తారు పూర్తిగా లేచిపోయి కంకర రాళ్లు పైకి లేచాయి.

ముచ్చింతాల దారిపై ప్రమాదకరంగా ప్రయాణం..

స్వరూపం కోల్పోయి..

పెనుగంచిప్రోలు నుంచి ముచ్చింతాల వైపు వెళ్లే రోడ్డుకు పెద్ద గండ్లు పడ్డాయి. ముచ్చింతాలలో రోడ్డు కొట్టుకుపోయింది. అర కిలోమీటరు పొడవున స్వరూపం కోల్పోయింది. దీంతో ఇటు వైపు రాకపోకలు నిలిచిపోవడంతో పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా పెనుగంచిప్రోలు నుంచి అనిగండ్లపాడు మీదుగా మధిర వెళ్లే రోడ్డుపై కూచి వాగు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుంది. అనిగండ్లపాడు గ్రామ సమీపంలో చప్టాపై వాగు వరద ఉద్ధృతికి రోడ్డు కోతకు గురైంది. ఈ మూడు రహదారుల మీదుగా రెండు మండలాలకు చెందిన ప్రజలతో పాటు తెలంగాణలోని మధిర, బోనకల్లు తదితర ప్రాంతాలకు చెందిన వారు, పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మ ఆలయానికి, ఇతర పనులపై రాకపోకలు సాగిస్తుంటారు. వెంటనే రహదారులకు మరమ్మతులు చేయించి రాకపోకలు పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

దెబ్బతిన్న పాతవేమవరం రోడ్డు..

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రామిరెడ్డిపల్లిలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య శనివారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఏటిపట్టు గ్రామాలకు చెందిన 21 మంది అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరికి మంజూరైన రూ.11,49,174 విలువైన చెక్కులను అందజేశారు. సీఎం సహాయనిధి మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కనకదుర్గమ్మ దేవాలయ పాలకవర్గ సభ్యురాలు మన్నె కళావతి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, సొసైటీ అధ్యక్షులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

అయ్యప్ప దీక్షాధారులకు అన్నప్రసాద వితరణ

పూజలు చేస్తున్న వంశీధర్, గురుస్వాములు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ సాయి అయ్యప్ప దేవాలయంలో శనివారం అయ్యప్ప దీక్షాధారులకు అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. ముందుగా అయ్యప్ప స్వామికి ఆలయ ఛైర్మన్ శాఖమూరు వంశీధర్, గురుస్వాములు పూజలు నిర్వహించారు. దాతల సౌజన్యంతో 350 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పంట బీమా పరిహారం అందించాలి

నందిగామ: తుపాను ప్రభావంతో పత్తి, మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని జిల్లా రైతు కూలీ సంఘం అధ్యక్షుడు రాంబాబు తెలిపారు. ప్రభుత్వం వెంటనే రైతులకు పంటల బీమా పరిహారాన్ని అందించి ఆదుకోవాలని శనివారం ఒక ప్రకటనలో కోరారు. తడిసిన పత్తి నాణ్యత కోల్పోతుందని క్వింటా రూ.9 వేలకు ఎవ్వరూ కొనుగోలు చేయరన్నారు. అదే విధంగా మిర్చి పైర్లకు నష్టం వాటిల్లిందని చెప్పారు. పంట రుణాలు రద్దు చేసి మళ్లీ ఇవ్వాలన్నారు. సంఘ ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో వసతుల పరిశీలన

కంచికచర్ల, న్యూస్‌టుడే: పదో తరగతి ప్రతిపాదిత పరీక్షా కేంద్రాల్లో వసతులను నందిగామ డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి ఏ.శ్యామ్ సుందర్, ఏపీవోఎస్ఎస్ కో ఆర్డినేటర్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్.రాంబాబు శనివారం పరిశీలించారు. పరీక్షల నిర్వహణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూడాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు

పాఠశాల ప్రాంగణంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు

వీరులపాడు: పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు అవసరమైన మౌలిక వసతులు ఉన్న పాఠశాలలనే పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేయనున్నట్లు నందిగామ డివిజన్ ఉప విద్యాధికారి ఏ.శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని 2026లో ప్రతిపాదిత పదో తరగతి పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ ఉన్నతాధికారులు శనివారం సందర్శించారు. మండల పరిధిలోని జమ్మవరం, వీరులపాడు, జయంతి, అల్లూరు, జుజ్జూరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్తు సరఫరా, మరుగుదొడ్లు, రక్షణ తదితర మౌలిక సదుపాయాలు ఉన్నాయా ? లేదా? అనే అంశాలను పరిశీలించారు. జిల్లా ఏపీవోఎస్ఎస్ కో-ఆర్డినేటర్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్ రాంబాబు, మండల విద్యాశాఖ అధికారి-1 వెంకయ్య, మండల విద్యాధికారి-2 పాల్ కెనడీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: కార్తిక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకొని పట్టణంలోని పలు ఆలయాల్లో విశేష కార్యక్రమాలు నిర్వహించారు. రంగనాయకస్వామి ఆలయం సహా పట్టణంలోని సంతానవేణుగోపాలస్వామి ఆలయం, వరదరాజస్వామి, చెన్నకేశవాలయం, రామాలయం, వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో విశేష పూజలు చేశారు. స్వామివార్లకు అభిషేకాలు తులసి అర్చన చేశారు. ఆనందసాయి ఆలయంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.

ఆనందసాయి దేవస్థానంలో..

నేడు విశేష కార్యక్రమాలు: పట్టణంలోని మఠం శివాలయంలో ఆదివారం రుద్రహోమం, చండీహోమం, అభిషేకాలు, లక్ష బిల్వార్చన అన్న సమారాధన నిర్వహించనున్నారు. చంద్రమౌళీశ్వరాలయంలో లక్ష బిల్వార్చన జరగనుంది. ఆనందసాయి ఆలయంలో పూర్ణాహుతి, అన్నసమారాధన నిర్వహించనున్నారు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివారి జయంతి ఉత్సవంలో భాగంగా విశేష కార్యక్రమాలు జరగనున్నాయి.

రంగనాయకస్వామి ఆలయంలో..

నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రతిభ

గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయిలో విజేతలకు నియోజకవర్గ స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వి.అరవింద్ (కోనాయపాలెం జడ్పీ) ప్రథమ, ఎస్.సాయిఉత్తేజ్ (దొడ్డదేవరపాడు జడ్పీ) ద్వితీయ, ముప్పాళ్ల గురుకుల పాఠశాల విద్యార్థిని మూడో స్థానంలో నిలిచారు. విజేతలు రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీలో పాల్గొననున్నట్లు డీవైఈవో కార్యాలయం తెలిపింది.

వత్సవాయి: మండలానికి చెందిన ఎన్.వెంకటేశ్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి మాక్ అసెంబ్లీకి వెళ్లేందుకు అర్హత సాధించాడు. తహసీల్దార్ వెంకటేశ్వరావు, ఎంఈవో నాగరాజు, పాఠశాల ప్రిన్సిపల్ కరుణాకర్ అతన్ని అభినందించారు.

ఉమ్మడి కృష్ణాజిల్లా పోటీలకు..

వెల్లంకి(వీరులపాడు), న్యూస్‌టుడే: అండర్-14 యోగా విభాగంలో మండల పరిధి వెల్లంకి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం చంద్రశేఖర్, అఖిల్‌లు నందిగామ డివిజన్ తరుపున ఉమ్మడి కృష్ణాజిల్లా పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు చింతల నాగమల్లేశ్వరరావు తెలిపారు. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు.

వీరులపాడు ఎస్సైగా అభిమన్యు



వీరులపాడు, న్యూస్‌టుడే: వీరులపాడు మండల ఎస్సైగా అభిమన్యు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నందిగామ పోలీస్ స్టేషన్ రెండవ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వీరులపాడు వచ్చారు. అదే స్టేషన్‌లో హెచ్‌సీగా విధులు నిర్వర్తిస్తున్న జి.కృష్ణయ్యను వీఆర్‌కు పంపారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన అనిల్‌ను విజయవాడ పరిధిలోని సూర్యారావుపేట స్టేషన్‌కు బదిలీ చేశారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో ప్రమాదవశాత్తు చెరువు కాలువలో పడి వ్యక్తి మృతి చెందాడు. గ్రామానికి చెందిన తేజావత్ ధనమూర్తి(57) తిరుపతమ్మ ఆలయంలో ఎన్ఎమ్ఆర్‌గా 30 ఏళ్లుగా పని చేస్తున్నాడు. ఆదివారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు స్థానిక చెరువు కాలువ వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. శిక్షణ ఎస్సై గిరిసాయి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కమ్మ సంఘం సర్వసభ్య సమావేశం నేడు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో కమ్మ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ ప్రతినిధులు తెలిపారు. స్థానిక కమ్మ కల్యాణ మండపం ప్రాంగణంలో సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం ప్రారంభమౌతుందన్నారు. నిరుపేద కమ్మ విద్యార్థులకు సాయం, కార్తిక వనసమారాధన, కమ్మ కల్యాణ మండపానికి సంబంధించి గత నెల వరకు జమా, ఖర్చుల గురించి చర్చించనున్నట్లు తెలిపారు.

రేషన్ దుకాణంలో అదనపు నిల్వలు

పెండ్యాల(కంచికచర్ల), న్యూస్‌టుడే: పెండ్యాలలోని రేషన్ షాపుల్లో అధికారులు శనివారం తనిఖీలు చేశారు. షాపు నంబరు 35లో సరకులు అదనంగా నిల్వ ఉన్నట్లు గుర్తించి 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 113 పంచదార ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారులు కాంతారావు, రాజు పాల్గొన్నారు.

ఈతల పోటీల్లో సత్తా

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: విజయవాడలో శనివారం నిర్వహించిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఈతల పోటీల్లో బూదవాడ ఆదిత్య బిర్లా పాఠశాలకు చెందిన విద్యార్థిని సామినేని కీర్తిక అండర్ 17 విభాగంలో విజేతగా నిలిచి పలు పతకాలు సాధించింది. 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో ద్వితీయస్థానం సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికైంది. కోచ్ సందీప్, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది కీర్తికను అభినందించారు.

మునేరుకు పూర్తిగా తగ్గిన వరద

పెనుగంచిప్రోలు: మునేరు వరద ప్రవాహం పూర్తిగా తగ్గిపోయింది. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో 10,343 క్యూసెక్కుల వరద ప్రవహించింది. పలు గ్రామాలకు వెళ్లే రహదారులు దెబ్బతినడంతో రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. నీరు తగ్గడంతో అధికారులు పంట నష్టం అంచనాలు తయారు చేస్తున్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. శనివారం సాయంత్రం రామిరెడ్డిపల్లిలో తుపానుకు నష్టపోయిన పత్తి చేలను ఆయన పరిశీలించారు. తోట నాగమల్లేశ్వరరావు, మన్నేపల్లి వినయ్, కోరంపల్లి నాగేశ్వరరావు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలపై అవగాహన

మిరప పంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి

చందర్లపాడు, న్యూస్‌టుడే: కొడవటికల్లులో తుపాను ప్రభావానికి గురైన పంటలను జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజి శనివారం పరిశీలించారు. మిరప, కంద పైర్లను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. మిర్చి, కంద పంటల్లో తక్షణం చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలని చెప్పారు. గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగామ్ కోఆర్డినేటర్ ఎం.రవికిశోర్, శాస్త్రవేత్తలు శివప్రసాద్, రాజశేఖర్, మండల ఉద్యాన అధికారిణి వర్ధిని, పరమేశ్వర్‌రెడ్డి, నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కాన్‌క్లేవ్‌కు ఆహ్వానం

జగ్గయ్యపేట: దిల్లీలో ఈ నెల 8, 9 తేదీల్లో జరిగే జాతీయ పట్టణాభివృద్ధి సదస్సుల్లో ప్రసంగించేందుకు జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రకు ఆహ్వానం అందింది. రాష్ట్ర పురపాలక సంచాలకుల నుంచి అందిన ఉత్తర్వుల మేరకు రాఘవేంద్ర దిల్లీలో జరిగే సదస్సులో పాల్గొని ప్రసంగించనున్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్న వాసిరెడ్డి

చందర్లపాడు, న్యూస్‌టుడే: కోనాయపాలెంలో ఎస్సీ మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అందజేసిన నిత్యావసర సరకుల కిట్లను వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, సర్పంచి మార్కపూడి వెంకట్రావమ్మ శనివారం పంపిణీ చేశారు. ఏఎస్ఐ డేవిడ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

జగ్గయ్యపేట: చేగు విద్యాలయంలో..

నందిగామ,న్యూస్‌టుడే: రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఆర్యవైశ్య సంఘ నాయకులు నివాళులర్పించారు. నందిగామ వాసవీ మార్కెట్‌లో శనివారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల ఆర్యవైశ్య సంఘ నాయకుడు పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ.. పెనుగొండను వాసవీ పెనుగొండగా నామకరణం చేయడానికి సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు లోకేశ్, సవితకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ నాయకులు పబ్బతి జనార్ధనరావు, ఈశ్వరయ్య, వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: జగ్గయ్యపేటలోని పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, తదితర సంస్థల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రాపటానికి నివాళులు అర్పించారు.

నిరసన ర్యాలీకి తరలిన నాయకులు

హైదరాబాద్‌లో చేపట్టిన ఆత్మగౌరవ నిరసన ర్యాలీకి చందర్లపాడు మండలం ముప్పాళ్ల, చందర్లపాడు, బొబ్బెళ్లపాడు తదితర గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. - న్యూస్‌టుడే, చందర్లపాడు,

(c) eenadu

విజయవాడ పశ్చిమ

చిత్రాలు గీసి.. బహుమతులు సాధించి..

విజేతలతో శివరామకృష్ణ, భరద్వాజ్ తదితరులు

హాజరైన విద్యార్థులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీలోని ది క్లాత్ మార్చంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పండగల విశిష్టతలు తెలిపే విధంగా చిత్రాలు వేశారు. పోటీల్లో ప్రథమ బహుమతి ఎం. ఆశ్రీత(9 తరగతి), ద్వితీయ బహుమతి ఖుషి కుమారి(10వ తరగతి), తృతీయ బహుమతి భాను ప్రియ(8వ తరగతి) సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ బి.శివరామకృష్ణ, ఉపాధ్యాయుడు బి.భరద్వాజ్ బహుమతులు అందించారు.

ఆర్చరీ క్రీడాకారిణికి ప్రోత్సాహం

భవానీపురం, న్యూస్‌టుడే: ఆర్చరీలో ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారిణికి బుద్దే షణ్ముఖిని పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి అభినందించి సుజనా ఫౌండేషన్ తరఫున ఆమెకు రూ. 25 వేల పురస్కారం ప్రకటించారు. ఆ నగదును శనివారం భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, తెదేపా నాయకుడు ఎం.ఎస్. బేగ్, కార్యాలయ కార్యదర్శి శ్రీధర్ శనివారం అందజేశారు. భవిష్యత్తు మరింత చక్కగా రాణించి దేశానికి పేరు తీసుకు రావాలని సూచించారు.

షణ్ముఖికి ప్రశంసాపత్రం అందజేస్తున్న నాయకులు

కొత్తపేట సీఐకి 'సైక్లోన్ మొంథా ఫైటర్ అవార్డు'

చిన కొండలరావు

చిట్టినగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం సైక్లోన్ మొంథా ఫైటర్ అవార్డు ఇచ్చి సత్కరించినట్లు కొత్తపేట పోలీస్‌స్టేషన్ సీఐ ఎస్ చిన కొండలరావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా క్యాంపు కార్యాలయంలో శనివారం అవార్డు అందుకున్నట్లు చెప్పారు. గతేడాది సెప్టెంబరులో బుడమేరు వరదల సమయంలో, ఇటీవల మొంథా తుపాను సంభవించిన సమయంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాలు అమలు చేయడంలో సీఐ కృషి చేశారు. ఈ నేపథ్యంలో వరదలో, తుపాను సమయంలో చినకొండలరావు అందించిన సేవలను గుర్తించిన పోలీస్ కమిషనర్ అవార్డుకు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. తమ స్టేషన్ పరిధిలో 3 కొండలు ఉన్నాయని.. వాటి పైభాగంలో 82 ఇళ్లు ప్రమాదం అంచున ఉన్నట్లు సర్వే చేసినట్లు తెలిపారు. వారందరికీ వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి విపత్తులు సంభవించినప్పుడు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని వారికి అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. అందుకు పోలీస్ కమిషనర్ కూడా అంగీకరించినట్లు సీఐ తెలిపారు.

దుర్గగుడి పాలకమండలి సభ్యులకు సన్మానం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: తెదేపాలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు తప్పక గౌరవం లభిస్తుందని దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ(గాంధీ), దుర్గగుడి పాలకవర్గ సభ్యురాలు సుకాశి సరిత పేర్కొన్నారు. తెదేపా ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఫతావుల్లా సారథ్యంలో పాతబస్తీలోని ఆయన కార్యాలయం ఆవరణలో వారిని సన్మానించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, పాలా మాధవ్, ఆశ, జాహీద్, ప్రభుదాస్, సూర్యదుర్గ తదితరులు పాల్గొన్నారు.


రాధాకృష్ణ, సరితలను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

అవినీతిని నిర్మూలిస్తేనే దేశాభివృద్ధి

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు, హాజరైన విద్యార్థులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్క విద్యార్థి నిజాయతీతో మెలగాలని.. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఏపీ సర్కిల్ అసిస్టెంట్ పోస్టు మాస్టర్ జనరల్ కె.ఎస్ వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా పోస్టల్ శాఖ అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అక్రమాలను రూపుమాపాలంటే యువత వల్లనే సాధ్యమని అన్నారు. యువత తలచుకుంటే సమాజాన్ని జాగృతం చేయవచ్చని అన్నారు. అవినీతి లేని దేశంగా ప్రపంచంలోనే నిలిచే విధంగా అందరం సమష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కొన్ని ప్రభుత్వ సంస్థల్లో పేరుకు పోయిన అవినీతిని అంతం చేయాలి. పారదర్శకంగా న్యాయబద్ధంగా పనిచేసేందుకు చక్కటి వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరు విజిలెన్స్‌కు సహకారం అందించాలని కోరారు. సదస్సులో పోస్టల్ విభాగం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎస్.వి.ఎస్.మూర్తి, పబ్లిక్ రిలేషన్ ఇన్‌స్పెక్టర్ డి.వి. సాంబశివరావు, కార్యాలయం సహాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఈఎంఎస్ పునరుద్ధరణపై హర్షం

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ స్కీం (ఆర్ఈఎంఎస్) గత ప్రభుత్వం రద్దు చేసిందని ఈయూ జోనల్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు తెలిపారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ కృషి మేరకు ప్రభుత్వం తిరిగి ఆ స్కీంను పునరుద్ధరణ చేయడంతో ఈయూ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అనంతరం విశ్రాంత ఉద్యోగులకు 2020కు ముందు విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన ఉద్యోగులు రిటైర్మెంట్ సమయంలో రూ. 25 వేలు, సూపర్ వైజర్లు అధికారులు రూ. 27 వేలు చెల్లించి సభ్యులైన వారికి జీవితకాల వైద్య సదుపాయాలు, రిఫరల్ ఆసుపత్రుల ద్వారా భార్యాభర్తలకు రూ. 4 లక్షల వరకు వైద్య సదుపాయం అందించేవారని చెప్పారు. ఈ స్కీమ్ వల్ల 2020 తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగులు రూ. 38,572, సూపర్‌వైజర్, పై స్థాయి అధికారులు రూ. 51,429 చెల్లిస్తే భార్యాభర్తలకు ఈహెచ్ఎస్ వైద్య సదుపాయాలతోపాటు ఆర్టీసీ ఆసుపత్రులు, డిస్పెన్సరీల్లో చికిత్స, ఓపీ సౌకర్యాలు అందుతాయని పేర్కొన్నారు.

శబరిమలకు పాదయాత్ర

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: విజయవాడ కొత్తపేట ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయుడు అప్పాజీ బృంద సభ్యులు శబరిమల ఆలయానికి మహాపాదయాత్రగా తరలివెళ్లారు. శ్రీకాకుళం జిల్లా కాలువమ్మిలాడ ప్రాంతానికి చెందిన సేతయ్య, విజయవాడకు చెందిన శ్రీధర్, విశాఖపట్నానికి చెందిన శ్రీనులతో కలిసి మొత్తం నలుగురు బృంద సభ్యులు 30 రోజుల్లో శబరిమలకు చేరుకునేందుకు బయలుదేరారని అప్పాజీ తెలిపారు. వీరికి కొత్తపేట ప్రాంతానికి చెందిన బాయన శివకుమార్ రూ.16,116 ఆర్థిక సాయం అందజేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

★ భవానీపురం ఐరన్‌యార్డులో రాత్రుల్లో మందుబాబులు గొడవలు చేస్తున్నారని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన భవానీపురం పోలీసులు వారిని పట్టుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. ★ పున్నమిఘాట్ పక్కనే ఉన్న లోటస్ అపార్టుమెంట్ల వద్ద రోడ్డుపై చెత్త దర్శనమిస్తోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తరలించారు. ★ చిట్టినగర్ సంతోషిమాత ఆలయం రోడ్డు నుంచి టీచర్స్ పాఠశాల మార్గంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు కుక్కలను పట్టుకున్నారు.

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? కేఎల్‌రావు నగర్‌లోని పలు వీధుల్లో కుక్కల బెడద అధికంగా ఉంది. - రామకృష్ణ, స్థానికుడు. ✔ పరిశీలించి వాటిని పట్టడాం. - సోమశేఖర్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్.

? టీచర్స్‌పేట అడ్డరోడ్డులో రాత్రుళ్లు మందుబాబుల ఆగడాలు పెరుగుతున్నాయి. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - శంకర్‌రావు, స్థానికుడు. ✔ తగిన చర్యలు తీసుకుంటాం. - చిన కొండలరావు, సీఐ, 2వ పట్టణ పోలీస్ స్టేషన్.

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

సమస్యల వలయంలో లేబరు కాలనీ

★ అభివృద్ధికి నోచుకోని పార్కులు ★ కుంటు పడిన మురుగు వ్యవస్థ

విద్యాధరపురం, న్యూస్‌టుడే

లేబరుకాలనీకి నాలుగు దశాబ్దాల కిందట భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ ఉండేది. కాలక్రమంలో కాలనీ అభివృద్ధి జరుగుతున్న క్రమంలో డ్రెయినేజీ వ్యవస్థను పట్టించుకోవడం మానేశారు. ఆర్టీసీ ట్రైనింగ్ సెంటరు, డిపో, వర్క్‌షాపులో పనిచేసే కార్మికులతో పాటు ఇతర పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులు ఇక్కడ నివసిస్తున్నారు. నిత్యం కార్మికులతో కళకళలాడే కాలనీ కాలక్రమంలో కార్మికుల కంటే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు అధికం కావడంతో 420 ఇళ్లు నివాసాలు.. ప్రస్తుతం 560 నివాసాలుగా మారాయి.

నిలిచిన పార్కు ప్రహరీ పనులు

ధ్వంసమైన కాలువ మధ్యలో కొమ్మలు పెట్టి..

భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ నామమాత్రంగా మిగిలింది. ఇటీవల కాలనీలో నిలిచిపోతున్న వర్షపు నీటిని తరలించేందుకు డ్రెయిన్ ఏర్పాటు చేసిన ప్రయోజనం లేదు. దీంతో చిన్నపాటి వర్షం కురిస్తే మురుగు నీరు ఆవాసాల్లోకి వచ్చే పరిస్థితి. బుడమేరు వరద సమయంలో పది రోజుల పాటు మురుగు నీరు నిలిచిపోయి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నాలుగు దశాబ్దాల కిందట వేసిన పైపులైన్లు ప్రస్తుతం తుప్పుపట్టి పోయి తరచు తాగునీరు కలుషితం అవుతుందని స్థానికులు వాపోతున్నారు. అప్పటి భూగర్భ డ్రెయినేజీ నీటి వ్యవస్థపైనే కాలనీ వాసులు ఆధార పడడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఉన్న పార్కులు జీర్ణావస్థకు చేరినా పట్టించుకునే వారే లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని రెండు పార్కుల్లో ఒకటి మాత్రమే అభివృద్ధి చేశారు. రెండో పార్కు అభివృద్ధి ప్రహరీ గోడ వద్దే నిలిచిపోయింది. దాన్ని పట్టించుకోకపోవడంతో అధ్వాన స్థితిలో చేరుతుందని చెబుతున్నారు.

★ లేబరుకాలనీ దుస్థితిపై స్థానిక కార్పొరేటర్ రత్నకుమారిని సంప్రదించగా.. నాలుగేళ్లలో ఒక పార్కు అభివృద్ధి చేశామన్నారు. మరో పార్కు అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. ప్రహరీ గోడ నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో కాలనీలో చిన్నపాటి వర్షానికే రోడ్లపైన నీరు నిలిచిపోతోంది.

★ జనాభా: సుమారు 4000
★ వీధులు : 8-10

పింఛన్.. చేతికందెన్

లబ్ధిదారులకు రూ.27.10 కోట్ల పంపిణీ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్మును నగరపాలక సంస్థ అధికారులు శనివారం 3 నియోజకవర్గాల్లోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సాయంత్రం వరకు మొత్తం రూ. 27.10 కోట్లు అందించారు. నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, యూసీడీ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందించారు. ★ నగరంలో మొత్తం 66,222 మంది లబ్ధిదారులు ఉండగా, మొదటి రోజు 62,238 మందికి అందజేశారు. ప్రభుత్వం పింఛన్ల కింద రూ. 28.99 కోట్లు విడుదల చేయగా రూ. 27.10 కోట్లు పంపిణీ చేశారు. ఒక్క రోజులో 93.50 శాతం పూర్తి చేశారు. ఇంకా 3,984 మంది మిగిలిపోగా, రూ. 1.89 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. వారికి రెండ్రోజుల్లో పంపిణీ చేస్తారు. పశ్చిమంలో 20,256 మంది లబ్ధిదారులు ఉండగా, 19,136 మందికి రూ. 8.34 కోట్లు పంపిణీ చేశారు.

యోధుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

ఎన్టీఆర్ కలెక్టరేట్: భావితరాలకు స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు అందించాలనే మహోన్నత లక్ష్యంతో ఎందరో యోధులు గొప్ప పోరాటాలు చేశారని, వారి త్యాగాలు స్ఫూర్తిదాయకం అని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఈనెల 15న గిరిజన జాతీయ గౌరవ దినోత్సవం. ఈ సందర్భంగా గిరిజన స్వాభిమాన ఉత్సవాలను నగరంలోని కలెక్టరేట్‌లో శనివారం ప్రారంభించారు. వీటిని ఈనెల 15 వరకు నిర్వహిస్తారు. బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాం గంటం దొర తదితర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఎ.కొండూరు తండాల్లో గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్య, నైపుణ్యాభివృద్ధికి బాల భవన్ చేస్తున్న కృషిని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోసెఫ్ తంబి తెలియజేశారు. ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి, స్వాతంత్ర్య సమరయోధుడిగా గుర్తింపు పొందిన భగవాన్ బిర్సా ముండా పోరాట పటిమను, ఆయన ఆశయాలను బి.జ్యోతిలాల్ నాయక్ వివరించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు దాతలు రూ. 2,03,116 విరాళాన్ని శనివారం అందజేశారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్‌కు చెందిన కె. రామారావు రూ. 1,00,116, పోరంకికి చెందిన బండి మౌనిక రూ. 1,03,000 విరాళాలను వేర్వేరుగా అందజేశారు. దాతల కుటుంబాలకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వారికి దేవస్థానం సూపరింటెండెంట్ జగదీష్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ★ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే దంపతులు శనివారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. సూపరింటెండెంట్ జగదీష్ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత రామారావుకు, కాంతిలాల్ దండే దంపతులకు అమ్మవారి చిత్రపటం ఇస్తున్న ఆలయ సూపరింటెండెంట్ జగదీష్

దాత మౌనికకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న అర్చకుడు

రామలింగేశ్వర స్వామికి విశేష పూజలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాల ఫ్యాక్టరీ సమీపంలోని విజయదుర్గా రామలింగేశ్వర, పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానంలో కార్తికమాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. రామలింగేశ్వర స్వామివారికి వివిధ పండ్ల రసాలతో పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

ప్రత్యేక అలంకారంలో స్వామివారు

నగరాభివృద్ధికి చీఫ్ ఇంజినీర్ సేవలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రస్తుతం చీఫ్ ఇంజినీర్‌గా ఉద్యోగ విరమణ చేసిన శ్రీనాథ్‌రెడ్డి నగరాభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర కొనియాడారు. ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన్ను కమిషనర్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరానికి అవసరమైన ప్రణాళికల తయారీలో ఆయన విశేష కృషి చేశారని అన్నారు. దసరా ఉత్సవాలు, భవానీ దీక్షల విరమణలు, వరదలు, తుపాను వంటి సమయాల్లో ఆయన సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా విభాగాధిపతులు ఆయన్ను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో అధికారులు రవీంద్రరావు, అర్జునరావు, సంజయ్ రత్నకుమార్, సృజన, సత్యకుమారి, లత, చంద్రశేఖర్, శ్రీధర్, సత్యనారాయణమూర్తి, మాల్యాద్రి, వెంకటనారాయణ, శ్రీనివాసరెడ్డి, సామ్రాజ్యం, సురేఖ, ప్రభాకర్ పాల్గొన్నారు.

శ్రీనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు

అర్హులకు సంక్షేమ పథకాలు

భవానీపురం, న్యూస్‌టుడే: సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని భవానీపురం, హెచ్‌బీకాలనీ ప్రాంతాల్లో సచివాలయ సిబ్బంది, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు శనివారం పింఛనుదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. పింఛనుదారులు సంతోషం వ్యక్తం చేశారు.

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కూటమి పాలనలో అర్హులందరికీ పెంచిన పింఛన్లు అందిస్తున్నామని తెదేపా 39వ డివిజను అధ్యక్షుడు కప్పగంతుల శివకుమార్ అన్నారు. గట్టువెనక ప్రాంతంలోని 116, 117, 118 సచివాలయాల పరిధిలో వృద్ధులు, వితంతు మహిళలకు, దివ్యాంగులకు శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు ఏలూరు వెంకన్న విజయ్, సాంబ శివయ్య, సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

భవానీపురంలో పింఛన్లను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

వృద్ధురాలికి నగదు ఇస్తున్న నాయకులు

చట్టాలపై అవగాహన తప్పనిసరి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే రాజ్యాంగం, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల విద్యా శాఖాధికారి సోమశేఖర్ నాయక్ అన్నారు. పాతబస్తీలోని గాంధీజీ మున్సిపల్ స్కూల్ ప్రాంగణంలో పదో తరగతి విద్యార్థులకు విద్యా శాఖ ఆదేశాల మేరకు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'రాజ్యాంగ నిర్మాణం' అనే అంశంపై నియోజకవర్గ స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను శనివారం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం ఎంఈవో సోమశేఖర్ నాయక్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సామాజిక పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో విజేతలుగా బి.ఇనన్య వర్ధిని(పిఎస్ఎం స్కూల్), ఎండి అగీలా ఫర్విన్(ఎస్‌టీబీ ఇంగ్లీష్ మీడియం స్కూల్), ఎస్.జాహ్నవి(ఎస్‌టీ ఆంథోని స్కూల్), ఎస్.గురు సందీప్(జిఎంసీ హెచ్ స్కూల్) నిలిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యాయులు నిర్మలాకుమారి, జయశ్రీ, మేరీ, షాహీదా బేగం తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ఎంఈవో సోమశేఖర్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరెడ్డి తదితరులు

మేనేజరును కడతేర్చిన ఉద్యోగి

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : చిన్న విషయంలో జరిగిన గొడవలో చిత్రదుర్గకు చెందిన భీమేశ్ బాబు (41) అనే మేనేజర్‌ను సోమల వంశీ (24) అనే ఉద్యోగి శుక్రవారం అర్ధరాత్రి హత్య చేశాడు. బెంగళూరులోని గోవిందరాజనగర ఠాణా పోలీసుల ముందు నిందితుడు శనివారం వేకువజామున లొంగిపోయాడు. విజయవాడకు చెందిన నిందితుడు నాయండహళ్లిలో కొందరు సహోద్యోగులతో కలిసి గదిని అద్దెకు తీసుకుని సరస్వతినగరలోని సంబంధిత కార్యాలయంలో పని చేసేవాడు. వేర్వేరు ప్రాంతాల్లో చిత్రీకరించిన సినిమా వీడియోలు, ఫొటోలను వీరు ఎడిట్ చేసి నిర్మాతలకు అందించేవారు. శుక్రవారం రాత్రి అందరూ విధులు ముగించుకుని ఇంటికి వెళ్లినా వంశీ అర్ధరాత్రి దాటిన అనంతరం 1.30 వరకు పని చేస్తూ ఉన్నాడు. ఇంటికి వెళ్లేందుకు లైట్లు ఆఫ్ చేస్తూ, ఏదో గుర్తుకు వచ్చి మళ్లీ ఆన్ చేశాడు. ఎందుకు అలా చేస్తున్నావని అక్కడే ఉన్న భీమేశ్ బాబు ప్రశ్నించడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం మొదలైంది. వాదన అనంతరం బాబు కార్యాలయానికి పక్కనే ఉన్న తన ఇంటికి వెళ్లగా.. నిందితుడు అతన్ని వెంబడించి వెళ్లాడు. కారం పొడి తీసుకుని భీమేశ్ బాబుపై చల్లి, డంబెల్స్‌తో కొట్టడంతో అతను రక్తం మడుగులో పడిపోయాడు. కంగారు పడిన నిందితుడు తన గదిలో ఉంటున్న స్నేహితులకు ఫోన్ చేసి పిలిపించుకున్నాడు. వారు అక్కడకు వచ్చి, అంబులెన్సుకు ఫోన్ చేశారు. వైద్యేతర సిబ్బంది అక్కడకు వచ్చి భీమేశ్ బాబు మరణించాడని చెప్పడంతో నిందితుడు నేరుగా ఠాణాకు వెళ్లి లొంగిపోయాడు.

వైద్యం వికటించి విద్యార్థి మృతి

గాంధీనగర్: జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీకి చెందిన జి.గణేష్ (21) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కడుపునొప్పి రావడంతో గత నెల 18వ తేదీన కుటుంబ సభ్యులు.. బీఆర్‌టీఎస్ రోడ్డులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పేగుకు రంధ్రం పడిందని వెంటనే శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు సూచించారు. 19వ తేదీన ఆపరేషన్ చేయగా.. ఈ నెల 30న తిరిగి కడుపునొప్పి వచ్చింది. చికిత్స పొందుతూ 31వ తేదీ అర్ధరాత్రి యువకుడు మృతి చెందాడు.

క్రమం తప్పకుండా పింఛన్లు అందించాలి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను లబ్ధిదారులకు ప్రతినెలా తప్పకుండా ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. పటమట, వివేకానంద కాలనీ, తూర్పులోని పలు ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించి లబ్ధిదారులకు నేరుగా పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా 1న ఉదయం 6 గంటల కల్లా పింఛన్ల పంపిణీని ప్రారంభించి సాయంత్రానికి పూర్తి చేయాలని తెలిపారు. పింఛన్ల పంపిణీలో సిబ్బంది అలక్ష్యం చూపొద్దని, ప్రతి లబ్ధిదారు ఇంటికి వెళ్లి సొమ్ము ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా వివేకానందకాలనీ పార్కును పరిశీలించి, సకాలంలో తెరవక పోవడాన్ని గుర్తించి బాధ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపై పటమట అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ప్రత్యేక అధికారులకు పలు సూచనలు చేశారు. తాగునీరు, వాడుకనీరు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్న క్యాంటీన్లను నిత్యం పరిశీలించి లోపాలు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని తెలిపారు. అధికారులు షమ్మీ, ఉమా మహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారుకు నగదు అందిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-2 (ఆర్ఏసిపిసి-2), డోర్ నెం: 59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520008

స్వాధీనత ప్రకటన
APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్ఏసిపిసి-21017, డోర్ నెం.59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మొత్తము బకాయి **ది.11-08-2025** నాటికి **రూ.21,87,473.00 (అక్షరాల ఇరవైఒక్కలక్ష ఎనభైఏడువేల నాలుగువందల డెబ్బైమూడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీతలు:** శ్రీమతి గొడవర్తి జాస్మిన్, భర్త: గొడవర్తి రవి కుమార్, యంఐజి-178/4, హెచ్‌బి కాలని, భవానిపురం, ట్రయాంగిల్ పార్క్, విజయవాడ-520012, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. అకౌంట్ నెం: **41260374734-హోమ్ లోన్, 41381747270-సురక్ష లోన్** వీరిని కోరుతూ **ది:11-08-2025** వ డిమాండ్ నోటీసు మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు జారీచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్థిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది:30-10-2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్థితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి **ది.11-08-2025** నాటికి మొత్తము బకాయి **రూ.21,87,473.00 (అక్షరాల ఇరవైఒక్కలక్ష ఎనభైఏడువేల నాలుగువందల డెబ్బైమూడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత/హామీదారులు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్థిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఏ: కృష్ణా జిల్లా, ప్రస్తుతం యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు పరిధి, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, భవానిపురం ఏరియా, ఎపి హౌసింగ్ బోర్డు కాలని, భవానిపురం, ఆర్‌యస్ నెం.57, యల్‌పి నెం.44/82, 2వ అంతస్తు, యంఐజి, ఫ్లాట్ నెం.4, బ్లాక్ నెం.178, యండబ్ల్యు నెం.3ఎ, పాత అసెస్‌మెంట్ నెం.32514, సబ్ సీక్వెంట్ అసెస్‌మెంట్ నెం.82179, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.1073034915, డోర్ నెం.76-1-178/4 లోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 51.22 చ॥గు॥లు లేక 42.826 చ॥మీ॥లు కలిగిన ఆస్తి **శ్రీమతి గొడవర్తి జాస్మిన్,** భర్త: శ్రీ గొడవర్తి రవి కుమార్ గారికి చెందిన రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.11654/2022, తేది:20-09-2022, విజయవాడ జెయస్ఆర్‌ఓ. **హద్దులు: తూర్పు:** యంఐజి బ్లాక్ నెం.179 యొక్క ఆస్తి, **దక్షిణం:** 60 అడుగుల వెడల్పుగల రోడ్డు, **పడమర:** నడక దారి, **ఉత్తరం:** యంఐజి బ్లాక్ నెం.178/యఫ్ 3 యొక్క ఆస్తి. ఈ నాలుగు హద్దుల మధ్యగల యంఐజి ఫ్లాట్ నెం.4, బ్లాక్ నెం.178, 2వ అంతస్తు, ప్లింత్ ఏరియా 534.33 చ॥అడుగులు కలిగిన ఆర్‌సిసి స్ట్రక్చర్, అన్ని ఫిట్టింగ్స్ మరియు ఫిక్సర్స్, అన్ని హక్కులు.

తేది : 30-10-2025
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

విజయవాడ మధ్య

కల్యాణ మండపం అభివృద్ధికి కృషి

పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా, రమణారావు తదిరులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : న్యూరాజరాజేశ్వరిపేటలో నాగవంశ కల్యాణ మండపం అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం న్యూరాజరాజేశ్వరిపేటలో నిర్మిస్తున్న మండప పనులను ఆయన పరిశీలించారు. రాష్ట్ర నాగవంశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు, స్థానిక నాయకులు జీ+1గా నిర్మించాలని ఎమ్మెల్యేని కోరారు. ఉమా మాట్లాడుతూ.. నాగవంశీయుల కోసం కల్యాణ మండపాన్ని నిర్మిస్తామని గతంలోనే హామీ ఇచ్చామని గుర్తు చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని.. పనులు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులతో మాట్లాడి.. మంత్రితో చర్చించి జీ+1 నిర్మించేలా చూస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో రూ.350కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేశామని ఆయన వెల్లడించారు. అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో నాగవంశ నాయకులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

సేవలకు ప్రశంసలు

సీఎం చంద్రబాబు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఈఈ శ్రీరామజనార్దన్

విజయవాడ (ఎన్టీఆర్ కలెక్టరేట్), న్యూస్‌టుడే : మొంథా తుపాను నేపథ్యంలో విశేష సేవలు అందించిన కాకినాడ జిల్లా ఏలేశ్వరంలోని ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు (జలవనరుల శాఖ) డీఈఈ కూరపాటి శ్రీరామజనార్దన్‌కు ప్రశంసాపత్రం లభించింది. గుంటూరు జిల్లా ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం 'తుపాను మొంథా ఫైటర్'ల పేరిట అప్రెసియేషన్ సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ క్రమంలో జనార్దన్‌కు ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. తుపాను సమయంలో ఏలేరు రిజర్వాయర్ నుంచి నీటిని సమర్థంగా నియంత్రించగలిగారు. దిగువ ప్రాంతాల వారికి ముప్పు తప్పింది. జనార్దన్ గతంలో కృష్ణా జిల్లాలోని పులిగడ్డ, పోలవరం కుడి ప్రధాన కాలువ ఏఈఈగా పని చేశారు. ఇటీవల డీఈఈగా పదోన్నతి పొంది ఏలేరుకు బదిలీ అయ్యారు.

వెండి తెరపై ఘంటసాల గాన గాథ

జ్యోతిర్మయికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న వెంకటేశ్వరరెడ్డి తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : నగరంలో బెంజిసర్కిల్‌లోని ట్రెండ్‌సెట్ మాల్‌లో నవంబరు 2న 'ఘంటసాల ది గ్రేట్' సినిమాను ప్రదర్శించనున్నట్లు దర్శక, నిర్మాతలు వెల్లడించారు. సి.హెచ్.రామారావు దర్శకత్వం వహించారు. అన్యుక్త్ రామ్ పిక్చర్స్ బ్యానర్‌పై సి.హెచ్.ఫణి నిర్మించారు. ఊరూరా జన విజ్ఞానం, నవ్యాంధ్ర చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరెడ్డి, చింతకాయల చిట్టిబాబు, రామాంజనేయులు తదితరులు శనివారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి తదితరులను ఆహ్వానించారు. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలపాటు తన గానంతో తెలుగు చిత్రసీమను మంత్రముగ్ధులను చేసిన ఘంటసాల జీవితాన్ని తెరకెక్కించినట్లు చెప్పారు. సుమన్ ముఖ్యపాత్రలో నటించగా.. గాయకుడు కృష్ణ చైతన్య ఘంటసాల పాత్ర పోషించారు. మృదుల పాత్రలో సావిత్రమ్మ నటించారని వివరించారు.

పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ

పతకంతో హేమశ్రీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో గత నెల 31వ తేదీన నిర్వహించిన ఎన్టీఆర్ స్మారక ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలో నగరానికి చెందిన ఎం.హేమశ్రీ పసిడి పతకం కైవసం చేసుకుందని కోచ్ బి.సందీప్ తెలిపారు. రైల్వే ఇనిస్టిట్యూట్‌లోని వ్యాయామశాలలో ఆమె సాధన చేస్తుందని పేర్కొన్నారు. మహిళల 52 కేజీల కేటగిరీలో తలపడి.. స్క్వాట్‌లో 75 కేజీలు, బెంచ్ ప్రెస్‌లో 30 కేజీలు, డెడ్ లిఫ్ట్‌లో 100 కేజీలతో మొత్తం 205 కేజీల బరువెత్తి ప్రథమ స్థానంలో నిలిచిందని వివరించారు. విజేతను రైల్వే ఇనిస్టిట్యూట్ కార్యదర్శి ఆకుల వెంకట రాఘవేంద్రరావు అభినందించారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : ముత్యాలంపాడులోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్తిక మాసం ఏకాదశి పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన ఈ మాసంలో.. శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ అందాలని మందిర కమిటీ గౌరవాధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నియంత్రికలు.. ప్రమాద ఘంటికలు..

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

గవర్నర్‌పేట గోపాలకృష్ణయ్య వీధిలో విద్యుత్తు నియంత్రిక నిర్వహణ సక్రమంగా లేదు. స్వాతంత్ర్య సమరయోధుల భవనం నుంచి పాత పోలీస్ కంట్రోల్‌రూం వైపునకు వెళ్లే మార్గంలో పలు చోట్ల విద్యుత్తు నియంత్రికలు ఉన్నాయి. ఈ వీధిలో హోటళ్లు అధికంగా ఉండటంతో.. ప్రతి వీధికి ఎదురుగా నియంత్రికలు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణను గాలికి వదిలేశారు. దీంతో ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది.

ట్రాన్స్‌ఫార్మర్ చెంతనే వ్యర్థాలు..

మొక్కలు పెరుగుతూ...

ఈ వీధిలో ఒక నియంత్రిక వద్ద పచ్చని మొక్కలు పెరిగిపోయాయి. దీనికి కంచె లేదు. మేకలు, ఆవులు వంటివి లోనికి వెళితే విద్యుదాఘాతానికి గురై.. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇది స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇదే వీధిలో మరో నియంత్రిక వద్ద పనికి రాని చెత్తను కుప్పలుగా పోశారు.

పక్కనే ఆర్టీసీ డిపో

గోపాలకృష్ణయ్య వీధిలో గవర్నర్‌పేట ఆర్టీసీ డిపో ఉంది. ఇందులో ఆర్టీసీ బస్సులను నిలుపుతుంటారు. విద్యుత్తు నియంత్రిక వద్ద మంటలు చెలరేగితే.. పక్కనే ఉన్న డిపో వరకు వ్యాపించే అవకాశం ఉంది. ఇది జరిగితే పెను ప్రమాదం వాటిల్లుతుంది. ప్రతి రోజూ దాదాపు 30 నుంచి 40 బస్సులను ఈ డిపోలో నిలుపుతారు. అలాగే.. ఇదే వీధిలో ట్రాన్స్‌పోర్ట్ లారీలు సరకు దిగుమతి చేస్తుంటాయి. ఇంతటి కీలకమైన రహదారిలో విద్యుత్తు నియంత్రికలను పట్టించుకోకపోవడంపై స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే నియంత్రికలకు కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గోపాలకృష్ణయ్య వీధిలో పెరుగుతున్న పిచ్చిమొక్కలు

శుభ్రం చేయిస్తాం

విద్యుత్తు నియంత్రికల వద్ద చెత్త వేస్తున్నారు. వాటిని తొలగించమని నగరపాలక సంస్థ సిబ్బందికి తరచూ లేఖలు రాస్తున్నాం. అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకునేలా చేస్తాం. పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేయిస్తాం.
- సురేష్, గవర్నర్‌పేట విద్యుత్తు సెక్షన్ ఏఈ

చిరస్మరణీయులు.. పొట్టి శ్రీరాములు

విజయవాడ సాంస్కృతికం : అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం నిరాహార దీక్ష చేసి, ఆత్మార్పణ చేసి చిరస్మరణీయుడిగా నిలిచారని తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో సమైక్య భారతి, తెలుగు భాషా పరిరక్షణ సమితి సౌజన్యంతో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. తెలుగు కళావాహిని, జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీకళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. నిర్మాత రఘురాం నిర్మించిన అమరజీవి పొట్టిశ్రీరాములు తెలుగు ఫిల్మ్‌ను ప్రదర్శించారు. వివిధ కళా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

వేదికపై పలు సంస్థల నిర్వాహకులు

విద్యతోనే సమాజాభివృద్ధి

గాంధీనగర్ : విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని విజయ కృష్ణా సూపర్‌బజార్ ఛైర్మన్ వెలగా సురేష్ అన్నారు. ఆలిండియా కాపు ఫెడరేషన్ ఐదో వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం ప్రెస్ క్లబ్‌లో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల, మతాలకతీతంగా అట్టడుగు వర్గాలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. తెదేపా ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ.. ఫెడరేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు ఆల తారకరామారావు, నవనీతం సాంబశివరావు, విక్రమ్ నాగు, కె.రాణి, రత్నకుమారి, భానుకుమారి పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ అజిత్ సింగ్ నగర్‌కు చెందిన కె.రామారావు రూ.1,00,116 విరాళం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వారికి సూపరింటెండెంట్ జగదీష్ వారికి విరాళం రశీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత రామారావు దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న సూపరింటెండెంట్ జగదీష్

'సంపూర్ణ ఆరోగ్యం ఆక్యుపంక్చర్‌తోనే సాధ్యం'

గాంధీనగర్, న్యూస్‌టుడే : ప్రజల ఆరోగ్య జీవితం.. ఆక్యుపంక్చర్‌తోనే సాధ్యమని యోగా శక్తి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మాకాల సత్యనారాయణ తెలిపారు. వరల్డ్ ఆక్యుపంక్చర్ డే ఉత్సవాలను నవంబరు ఒకటో తేదీ నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబ్ల్యూహెచ్‌వో ఆక్యుపంక్చర్‌ను సమర్థవంతమైన చికిత్సగా గుర్తించిందని చెప్పారు. భారత ప్రభుత్వం స్వతంత్ర ప్రతిపత్తి చికిత్స విధానంగా గుర్తింపునిచ్చిందని తెలిపారు. మందు రహిత రుగ్మతులు, సర్జరీలను నివారించే వైద్యంగా గుర్తించిందని.. దీని వల్ల ప్రజలకు చక్కని ఆరోగ్యం లభిస్తుందని, ఖర్చు తగ్గుతుందని వివరించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలల్లో అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉదయ్‌కుమార్, కె.సుమతి తదితరులు పాల్గొన్నారు.

ఆకాంక్షిత మండలాలపై సమీక్ష

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఆకాంక్షిత మండలాలు (బ్లాకులు) దోహదం చేస్తాయని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఆకాంక్షిత బ్లాకులైన పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాలకు సంబంధించి నగరంలోని కలెక్టరేట్‌లో శనివారం జిల్లా అధికారులతో సమీక్షించారు. ఆరోగ్య సూచికల్లో పురోగతి ఉండాలన్నారు. చిన్నారులు, వయసుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు విషయమై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోషకాహారంపై సూచనలు చేశారు. విద్యార్థుల ఉత్తీర్ణతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. వ్యవసాయ భూముల మట్టి నమూనాలను సేకరించి, వాటి ఆధారంగా ఎరువుల వినియోగం ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సీపీవో వై.శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, డీఈవో యు.వి.సుబ్బారావు, డీపీవో విజయకుమారి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల అందజేత

సత్యనారాయణపురం(గాంధీనగర్) : 32వ డివిజన్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. విజయకృష్ణా సూపర్‌బజార్ ఛైర్మన్ వెలగా సురేష్, డివిజన్ అధ్యక్షుడు బొల్లిశెట్టి శేషుబాబు, రామ్మోహన్, నవీన్, బాబూరావు, దామోదరరావు పాల్గొన్నారు.

'అధికారుల జోక్యం సరికాదు'

సత్యనారాయణపురం(గాంధీనగర్): పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠాధిపతి నిర్ణయం విషయంలో అధికారుల జోక్యం సరికాదని త్రైతసిద్ధాంత భగవద్గీత పీఠాధిపతి శివస్వామి అన్నారు. శనివారం విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దీనిపై ఈ నెల 28వ తేదీన నిర్వహించిన అభిప్రాయ సేకరణ పారదర్శకంగా జరగలేదని, దీన్ని పరిగణనలోకి తీసుకోవడానికి వీలులేదని పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ తిరస్కరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ధర్మాచార్యుల కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలిపారు.

'తొక్కిసలాట ఘటన బాధాకరం'

అజిత్‌సింగ్‌నగర్ : కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటలో భక్తులు మృతి చెందిన ఘటన బాధాకరమని మాజీ ఎమ్మెల్యే మలాది విష్ణు పేర్కొన్నారు. భక్తులకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు.

పింఛను.. చేతికందెను

లబ్ధిదారులకు రూ.27.10 కోట్ల పంపిణీ

లబ్ధిదారుకు సొమ్ము అందిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్మును నగరపాలక సంస్థ అధికారులు శనివారం 3 నియోజకవర్గాల్లోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సాయంత్రం వరకు మొత్తం రూ.27.10 కోట్లు అందించారు. నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, యూసీడీ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందించారు.

★ నగరంలో మొత్తం 66,222 మంది లబ్ధిదారులు ఉండగా, మొదటిరోజు 62,238 మందికి అందజేశారు. ప్రభుత్వం పింఛన్ల కింద రూ.28.99 కోట్లు విడుదల చేయగా రూ.27.10 కోట్లు పంపిణీ చేశారు. ఒక్కరోజులో 93.50 శాతం పూర్తి చేశారు. ఇంకా 3,984 మంది మిగిలిపోగా, వారికి రూ.1.89 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. వారికి రెండ్రోజుల్లో పంపిణీ చేస్తారు. ఇంకా మిగిలితే తదుపరి నెలలో అందిస్తారు.

మూడు నియోజకవర్గాల్లో..

★ పశ్చిమంలో 20,256 మంది లబ్ధిదారులు ఉండగా, 19,136 మందికి రూ.8.34 కోట్లు పంపిణీ చేశారు. ★ మధ్యలో 25,706 మంది లబ్ధిదారులకు గాను 24,111 మందికి రూ.10.48 కోట్లు చెల్లించారు. ★ తూర్పులో 20,260 మంది లబ్ధిదారులు ఉండగా, 18,991 మందికి రూ.8.28 కోట్లు అందించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు

గవర్నర్‌పేటలో పింఛన్లు అందిస్తున్న ఫ్లోర్ లీడర్ బాలస్వామి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : నిరుపేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తోందని తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం గవర్నర్‌పేట దున్నావారివీధిలో పింఛనుదారుల ఇంటికి వెళ్లి నగదు అందించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛను అందిస్తున్నామని చెప్పారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారితో దరఖాస్తు చేయించి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పింఛన్లు ఇప్పిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో 23వ డివిజన్ ప్రత్యేక అధికారి గిరి, తెదేపా డివిజన్ అధ్యక్షుడు చింతా దుర్గారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాయకాపురం, న్యూస్‌టుడే : ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛను రూ.నాలుగు వేలు ఇస్తున్నామని, వికలాంగుల పింఛను కూడా సకాలంలో అందజేస్తున్నామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం 62వ డివిజన్, ఎల్బీఎస్ నగర్‌లో వార్డు సచివాలయ సిబ్బంది, తెదేపా నాయకులతో కలిసి ఆయన నగదు అందజేశారు. గత ప్రభుత్వం వృద్ధులను వికలాంగులను మోసం చేసిందని దుయ్యబట్టారు. మాట ఇచ్చి మడమ తిప్పిన ఏకైక వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ, తెదేపా నాయకులు బత్తుల కొండ, పైడి తులసి, సేవతోటి నాగరాజు, వైకుంఠం, రాజా తదితరులు పాల్గొన్నారు.

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది శనివారం ఉదయమే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఇంటి వద్దకే వచ్చి నగదు అందిస్తుండడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

యోధుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : భావితరాలకు స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు అందించాలనే మహోన్నత లక్ష్యంతో ఎందరో యోధులు గొప్ప పోరాటాలు చేశారని, వారి త్యాగాలు స్ఫూర్తిదాయకం అని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఈనెల 15న గిరిజన జాతీయ గౌరవ దినోత్సవం. ఈ సందర్భంగా గిరిజన స్వాభిమాన ఉత్సవాలను నగరంలోని కలెక్టరేట్‌లో శనివారం ప్రారంభించారు. వీటిని ఈనెల 15 వరకు నిర్వహిస్తారు. బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాం గంటం దొర తదితర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఎ.కొండూరు తండాల్లో గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. విద్య, నైపుణ్యాభివృద్ధికి బాల భవన్ చేస్తున్న కృషిని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోసెఫ్ తంబి తెలియజేశారు. ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి, స్వాతంత్ర్య సమరయోధుడిగా గుర్తింపు పొందిన భగవాన్ బిర్సా ముండా పోరాట పటిమను, ఆయన ఆశయాలను బి.జ్యోతిలాల్ నాయక్ వివరించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, గిరిజనులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలక్ష్యం చూపొద్దు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను లబ్ధిదారులకు ప్రతినెలా తప్పకుండా ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. పటమట, వివేకానంద కాలనీ, తూర్పులోని పలు ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించి లబ్ధిదారులకు నేరుగా పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా 1న ఉదయం 6 గంటల కల్లా పింఛన్ల పంపిణీని ప్రారంభించి సాయంత్రానికి పూర్తి చేయాలని తెలిపారు. పింఛన్ల పంపిణీలో సిబ్బంది అలక్ష్యం చూపొద్దని, ప్రతి లబ్ధిదారు ఇంటికి వెళ్లి సొమ్ము ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా వివేకానందకాలనీ పార్కును పరిశీలించి, సకాలంలో తెరవక పోవడాన్ని గుర్తించి బాధ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపై పటమట అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ప్రత్యేక అధికారులకు పలు సూచనలు చేశారు. తాగునీరు, వాడుక నీరు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్న క్యాంటీన్లను నిత్యం పరిశీలించి లోపాలు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని తెలిపారు. అధికారులు షమ్మీ, ఉమా మహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుబజారుల్లో కూరగాయల ధరలు

వంకాయలు-46/50, టమాటా-26, బెండ-44, పచ్చిమిర్చి-24, కాకర-40, బీర-42/46, క్యాలీ ఫ్లవర్-20, క్యాబేజి-28, క్యారెట్-56/72, దొండ-34, బంగాళదుంప-32, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-44, దోస-22, సొర-25, పొట్ల-28/25, అరటికాయ-5/6, చామదుంప-28, అల్లం-80, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-4/10, కంద-46, బీట్‌రూట్-50, కీరదోస-38, బీన్స్-85/95, క్యాప్సికమ్-78, కొత్తిమీర-13/26, (నిన్నటివి). **ఎన్టీఆర్ కలెక్టరేట్**

వైద్యం వికటించి విద్యార్థి మృతి

గణేష్ (పాత చిత్రం)

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : వైద్యం వికటించి ఓ విద్యార్థి మృతి చెందడంతో ఆసుపత్రి వద్ద బంధువులు ఆందోళనకు దిగిన ఘటన శనివారం చోటు చేసుకుంది. జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీకి చెందిన జి.గణేష్ (21) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కడుపునొప్పి రావడంతో గత నెల 18వ తేదీన కుటుంబ సభ్యులు.. బీఆర్‌టీఎస్ రోడ్డులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పేగుకు రంధ్రం పడిందని వెంటనే శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారు. 19వ తేదీన ఆపరేషన్ చేయగా.. ఈ నెల 30న తిరిగి కడుపునొప్పి వచ్చింది. చికిత్స పొందుతూ 31వ తేదీ అర్ధరాత్రి యువకుడు మృతి చెందాడు. తమ కుమారుడికి వైద్యం చేస్తున్నట్లు చెప్పి.. రూ.లక్షలు వసూలు చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. శనివారం ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. తమ కొడుకు చనిపోవడానికి కారణమైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

మద్యం తాగొద్దని మందలించిన భార్య

కోపంతో వెళ్లిపోయిన భర్త

బాలాజీ

మధురానగర్, న్యూస్‌టుడే : మద్యం తాగి ఆరోగ్యం పాడుచేసుకోవద్దని మందలించిన భార్యపై ఆగ్రహం వ్యక్తం చేసిన భర్త.. ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. డాబాకొట్లు సెంటరు వడ్డెర కాలనీకి చెందిన వేముల బాలాజీ (23) మట్టి పని చేస్తుంటారు. రోజూ మద్యం తాగి ఇంటికి వస్తున్నాడు. గత నెల 26న రాత్రి సమయంలో ఇదే విధంగా రాగా భార్య ఉమాదేవి.. ఆరోగ్యం ఎందుకు పాడుచేసుకుంటావంటూ మందలించింది. అతడు కోపగించుకుని భార్యను కొట్టి, అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఆ రోజు నుంచి ఇంటికి రాకపోవటంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికారు. ఎక్కడా కనిపించకపోవటంతో అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేశారు.

లారీ బ్యాటరీలు మాయం

మధురానగర్, న్యూస్‌టుడే : గుణదల పైవంతెన వద్ద నిలిపిన లారీలో నుంచి రెండు బ్యాటరీలను దొంగలు చోరీ చేసినట్లు గుణదల పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. గుణదలకు చెందిన పడమటి లంక రాఘవకు లారీ ఉంది. గత నెల 30వ తేదీ రాత్రి గుణదల వంతెన దిగువన లారీ నిలిపి, ఇంటికి వెళ్లారు. తిరిగి శనివారం ఉదయం 5 గంటలకు వచ్చి చూడగా. . దాని బ్యాటరీలు కనిపించలేదు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు. పోలీసులు దొంగని గుర్తించి.. అతడి కోసం గాలిస్తున్నారు.

స్మృతివనం కార్మికుల రిలే దీక్షలు

కార్మికులు, సీఐటీయూ, కేవీపీఎస్ నాయకుల నిరసన

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతివనం ఒప్పంద కార్మికులకు 9 నెలల జీతాలు ఇవ్వాలని సీఐటీయూ, కేవీపీఎస్ డిమాండ్ చేశాయి. ఈ విషయమై శనివారం స్మృతివనం ప్రాంగణంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. నెల రోజుల నుంచి జీతాలు కోసం సమ్మె చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ సెంట్రల్ అధ్యక్షుడు కె.దుర్గారావు, నాయకులు ఎం.బాబూరావు, వై.సుబ్బారావు, కార్మికులు సునీత, విజయకుమారి, మేరీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

టైమ్ బ్యాంకులో యువత భాగస్వామ్యం

ఎన్టీఆర్ కలెక్టరేట్: టైమ్ బ్యాంకులో యువకులు భాగస్వాములు కావాలని కలెక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఇప్పటికే దీనిని ప్రయోగాత్మకంగా చేపట్టామన్నారు. లోటుపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తామన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నాలుగు వారాల ప్రయోగాత్మక ప్రాజెక్టుగా 46 మంది విద్యార్థులు కొత్త ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండు, రైల్వే స్టేషన్లలో 446 గంటల సమయాన్ని వెచ్చించారు. వీరి ద్వారా 312 మంది 5 నిమిషాలు మొదలు, గరిష్ఠంగా 30 నిమిషాల మేర సహాయం పొందినట్టు వివరించారు. లగేజీని బయట వరకు తీసుకెళ్లడం, రైలు ఎక్కించడం, ప్లాట్‌ఫాం వద్దకు చేర్చడం వంటి సేవలు అందించారు. ఆసుపత్రిలో రోగులను వార్డులకు తరలించడం, అవసరమైన వారిని చక్రాల కుర్చీలపై తీసుకెళ్లడం వంటి సేవలను అందించినట్టు వివరించారు. ఈ సేవలను విస్తృతం చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి.కీర్తి, ప్రాజెక్టు డైరెక్టర్ రామానుజయ్య, పర్యవేక్షకులు హృదయరాజు, సునీత, ఎన్.ఆర్.ఐ. ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆగిరిపల్లి) ప్రొఫెసర్లు నాగసుధారాణి, శ్రీలత, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

EENADU Classifieds

JOBS

SS సోలార్ సిస్టమ్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను యూనియన్ బ్యాంక్ ప్రక్కన, పోరంకి, విజయవాడ. ✆ 80191 51577.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

కావలెను: మా పట్టు చీరల షోరూమ్‌నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. మేనేజర్, ఫ్లోర్ సూపర్‌వైజర్స్, సేల్స్‌మెన్, సేల్స్‌ఉమెన్, క్యాషియర్స్, రిసీవర్స్, షోల్డర్స్, హెల్పర్స్, ప్యాకింగ్, హౌస్‌కీపర్స్, ఎలక్ట్రీషియన్, డ్రైవర్స్. ★ అర్హత, అనుభవంబట్టి జీతం ★ PF, ESI సౌకర్యం ★ కొత్తవారికి అవకాశం. కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్ ✆ 9014216820

ఒక సామాజిక, ఆధ్యాత్మిక సంస్థకు యువ పట్టభద్రుడు/ రిటైర్డ్ పట్టభద్రుడు అవసరం, బహు బాషలలో ప్రావీణ్యం కలిగిన సమర్థుడు, ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవలపై ఆసక్తి వున్నవారు సంప్రదించగలరు svot23@gmail.com సంప్రదించండి ✆ 95505 28188, 91829 47105.

తెలంగాణ రాష్ట్రం నల్గొండలో వర్క్ సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు కావలెను. అర్హత: ఇంటర్, డిగ్రీ. జీతం: 18,000/-. సంప్ర ✆ 83286 81139.

రాయ్‌పూర్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక హోటల్/ రెస్టారెంట్ కోసం అనుభవజ్ఞుడైన సౌత్ ఇండియన్ వంట మాస్టర్ టిఫిన్స్, కాఫీ, టీ మొ|| చేయుటకు కావలెను. మంచి జీతం కలదు. ఉచిత నివాసం, భోజన వసతి & వారి పిల్లలకు ఉచిత విద్య కలదు ✆: 9425296305, 9329027580

Exp. **నర్సులు/** ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ రంగంలో అనుభవం కల్గిన "మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను&డెలివరీ బాయ్స్ కావలెను. ✆ 87902 33667.

ఐశ్వర్య గోల్డ్ కంపెనీలో పనిచేయుటకు MBA అర్హత గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిష్టు కావలెను. విజయవాడ, గాంధీనగర్. Ph: 99495 63945.

VJA **శ్రీరామయ్య** మెస్‌లో పని చేయడానికి కూరగాయల కట్టింగ్ మాస్టర్స్, (6am -6Pm 17,500 Rs.) సప్లయర్లు జెంట్స్ (10am - 6Pm , 11,500 Rs.) కావలెను. ✆ 98844 94628, 92464 01797

కీర్తి ఫైనాన్స్ బావాజీపేట, 1వ లైన్, విజయవాడలో పనిచేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్ (M), ★ **కంప్యూటర్ నాలెడ్జ్** 2 వీలర్ ఉన్న లేడీ అడ్మినిస్ట్రేటర్ కావలెను. ✆ 92469 22778.

వర్కర్స్ పోస్టుకు పురుషులు మరియు మహిళలు కావలెను. 10వ తరగతి పాసైన వారు. మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంటవారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడలో సంప్రదించండి. ఫోన్: 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని) సా||5 గం.లకు

అలంకార్ థియేటర్ దగ్గర సైట్‌కి సెగ్యూర్స్, 12 గం. డ్యూటీ, జీతం: 15K & తుళ్ళూరులో సె|| సూ.వైజర్స్-3 (ఎకామిడేషన్ ఫ్రీ) కావలెను. ✆ 93911 11702.

R.K **ఇంజినీరింగ్** కాలేజీ నందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం+భోజనం+ఉచిత వసతి కల్పించబడును. కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ, 97014 73399.

ఫ్యామిలీ కావలెను. కంకిపాడు దగ్గర PRL గార్డెన్స్ ఫంక్షన్‌హాలులో పనిచేయుటకు ఫ్యామిలీ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 90003 33366.

విజయవాడ సూర్యారావుపేట నందు 4 మరియు 5 తరగతుల ఇంగ్లీష్ మీడియం పిల్లలకు, 10వ తరగతి గణితం సబ్జెక్ట్ చెప్పుటకు మాస్టారు కావలెను. 94941 41919, 94941 55234

ఫార్చ్యూన్ మురళీ పార్క్ అనుబంధ సంస్థ వారికి విజయవాడలో పనిచేయుటకు FMCG సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. కనీసం 5సం||లు అనుభవం గలవారు సంప్ర. ✆ 90103 94000.

ప్రముఖ ఇంజినీరింగ్ సంస్థకు సివిల్ ఆటోక్యాడ్ అనుభవం కలిగినవారు వెంటనే సంప్రదించండి (1-4 years exp) విజయవాడ. ✆ 94917 55456

గన్నవరం దగ్గరలోని హాస్పిటల్‌లో చేయుటకు Lady Gynecologist కావలెను. వివరాలకు సంప్రదించండి. ✆ 94903 39898.

Vallhabha
VALLHABHA MILK require
Sales Executives (Milk & Milk Products)
Location
Vijayawada, Guntur, Ponnur, Tenali, Mangalagiri, Kurnool and Gadwal.
Graduates with good communication skills, Freshers or 2-3 years experienced candidates in FMCG / Dairy sector for selling Milk and Dairy products. MBA Freshers are aslo eligible. Salary Negotiable for Deserving Candidates. Interested Candidates may contact immediatly.
Cell : 9030111497
email : hr@vallhabhamilk.com

ప్రముఖ జ్యూట్‌బ్యాగ్ తయారీ సంస్థకు టైలర్లు కావలెను. Sal 8K-12K, పీస్ వర్క్ కూడా ఇవ్వబడును. రామవరప్పాడు / ప్రసాదంపాడు / గుణదల ప్రాంతస్థులకు ప్రాధాన్యం. ✆ 94908 80172, 79957 54525.

1గ్రామ్ జ్యూయలరీ షాపులో పూసల దండలు తయారు చేయుటకు లేడీస్ కావలెను. శాలరీ:10వేలు. వ:18-30Y, 10Am-7Pm (దండల తయారీ నేర్పబడును. అనుభవం అవసరంలేదు. సాయి శ్రీనివాస పెరల్స్, స్వర్ణలోక్ కాంప్లెక్స్, VJA 93937 79999

వెజ్ పచ్చళ్ళు, నాన్ వెజ్ పచ్చళ్ళు తయారీలో మంచి అనుభవంగల వారు కావలెను. ✆ 63015 78945, 79952 82854.

గాంధీ నగర్‌లో మెడికల్ C&F నందు పనిచేయుటకు హెల్పర్స్ Boys కావలెను. హోల్‌సేల్ మెడికల్‌లో చేసిన వారికి ప్రాధాన్యత. ✆ 62816 21081.

Castrol **ఆయిల్** డిస్ట్రిబ్యూటర్ విజయవాడకు వ్యాన్‌తో వెళ్లి స్టాక్ లోడింగ్/ అన్ లోడింగ్ చేయుటకు చురుకైన యువకులు కావలెను. ✆ 94939 39411.

విజయవాడ, పటమట ఆడిట్ ఆఫీసులో పనిచేయుటకు ఆఫీసు అసిస్టెంట్ Tally వచ్చిన యువతీయువకులు కావలెను. సంప్ర ✆ 89780 45020.

FACULTY/ TEACHERS

Wanted Teachers: Eng, Maths, Physics, Chemistry, Biology, Social, Hindi, Pri-Primary- Sri Vidhathri World School. ✆ 8019676724.

Wanted Teachers to Teach 6 to10 Class Science, Hindi Walk in at Sri Bhashitha School- Mopidevi ✆ 9440727560, 7729953754.

మచిలీపట్నంలోని ప్రముఖ ప్లే స్కూల్ నందు Female Teachers (Min Degree) కావలెను. Contact: 63093 39500

DRIVERS

విజయవాడ ఏలూరు రోడ్డులో వ్యాలెట్ పార్కింగ్ నందు పని చేయుటకు డ్రైవర్స్ కావలెను. ✆ 98486 11113 / 96183 82562

SECURITY GUARDS

విజయవాడ పోరంకి 100 Ft రోడ్డులోని ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ జీ: 18,000/-, గార్డులు జీ: 15,300/-, 12గం||ల డ్యూటీ EPF+ESI. ✆ 92477 65076

సెక్యూరిటీ గార్డులు కావలెను. పిన్నమనేని పాలీ క్లినిక్ ఏరియాలో ప్రముఖ జ్యూయలరీ మాల్‌కు. జీతము: 15,000/- + ఫుడ్, PF, ESI ఫెసిలిటి కలదు. ✆ 8099444758, 9640148367.

Book your 5 lines Classified Colour Rs.1200/- 3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/- 3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

దారిలో గణగణ.. గుండెలో దడదడ

ప్రసాదంపాడు వద్ద రహదారి అంతా గుంతలమయం

రామవరప్పాడు సమీపంలో రహదారి మధ్యలో గుంతలు

గుంతలతో ఉన్న ఈ రోడ్డును ఇదేదో... మారుమూల గ్రామంలో కచ్చారోడ్డు అనుకుంటే పొరపాటే. కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి ఇది. విజయవాడ నగర సమీపంలోని రామవరప్పాడు నుంచి గన్నవరం వరకు ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి అంతా గుంతలమయంగా మారింది. నిత్యం సాధారణ ప్రజల రాకపోకలతో పాటు, సీఎం, ప్రజాప్రతినిధులు, అధికారులు అంతా గన్నవరం విమానాశ్రయానికి ఇటు నుంచే ప్రయాణం సాగిస్తుంటారు. గుంతలతో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. వాహనదారుల గుండెలు అదురుతున్నాయి. శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. - ఈనాడు, అమరావతి

ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు భారీ తెరలు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే : ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఆధ్వర్యంలో మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు ఆదివారం స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో భారీ ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించాలని విజయవాడలో ఈ ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఆదివారం నవీ ముంబయి వేదికగా జరిగే ఫైనల్ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుందని, తెరలపై వీక్షించేందుకు నగర వాసులందరూ ఆహ్వానితులేనని తెలిపారు. ఏసీఏకి చెందిన ప్రతిభావంతురాలు శ్రీచరణి మ్యాచ్‌లో ఆడటం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు.

జగన్మాత సేవలో న్యాయమూర్తులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ శనివారం దర్శించుకున్నారు. వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. కార్తిక మాసం సందర్భంగా మల్లేశ్వరాలయంలో నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. పశ్చిమ ఏసీపీ దుర్గారావు, సీఐ గురుప్రకాష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్‌తో ఆలయ కమిటీ ఛైర్మన్ రాధాకృష్ణ

ఆత్మీయ సన్మానం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఏపీ విట్ యూనివర్సిటీ వార్షికోత్సవానికి విచ్చేసిన సుప్రీం కోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణను బీజేపీ అధ్యక్షుడు ఎ.కె.బాషా, ఉపాధ్యక్షుడు పిల్లా శ్రీనివాసరావు తదితరులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయస్థానాల సముదాయం ముందు ప్రజాశిక్షణార్థం ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్లానింగ్ గురించి ఆయనకు వివరించారు. బీజేపీ అభివృద్ధి పనులకు ఎంపీ కేశినేని శివనాథ్.. ఎంపీ నిధుల నుంచి రూ.30లక్షలు మంజూరు చేశారని, రెండో విడతలో మరో రూ.90లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వివరించారు. దీనిపై జస్టిస్ ఎన్.వి.రమణ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సభ్యులు పూర్వ సీజేఐ రమణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.జగదీష్, జాన్ విక్టర్, ముద్దాడ సత్యనారాయణ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జస్టిస్ ఎన్.వి.రమణకు శాలువాకప్పి జ్ఞాపిక ఇచ్చి సత్కరిస్తున్న బీజేపీ సభ్యులు

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు సువర్ణావకాశం
నేడు, రేపు అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (2 & 3 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.
మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

అమరావతి నాకెప్పుడూ ప్రత్యేకమే

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, తుళ్లూరు : అమరావతిలో ఉండడం నాకెప్పుడూ ప్రత్యేకమే. ఇక్కడి నేల, గాలి, నీరు.. ఇవే నన్ను విద్యార్థి నాయకుడిగా, న్యాయవాదిగా తీర్చిదిద్దాయి. ఆ రోజుల్లో కృష్ణా నదిలో ఈత కొట్టాం.. శివాలయానికి వెళ్లేవాళ్లం. ఈ ప్రాంతంలోని ప్రతీ అంగుళం నాకు తెలిసినట్టే ఉంటుందన్నారు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ. శనివారం అమరావతిలోని విట్ ఏపీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఐదో స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. క్లాస్ ఆఫ్ 2025కు చెందిన 3,117 మంది పట్టభద్రులకు డిగ్రీ పట్టాలు, 28 మందికి బంగారు పతకాలు అందించారు.

స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న జస్టిస్ ఎన్వీ రమణ

ఫార్మారంగంలో పరిశ్రమ స్థాపించాలని

ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో బంగారుపతకం సాధించడం సంతోషంగా ఉంది. కోర్సు చేస్తుండగానే హైదరాబాద్‌లోని ఓ సంస్థలో ఏడాదికి రూ.4 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం వచ్చింది. భవిష్యత్తులో ఫార్మారంగంలో రాణించి పరిశ్రమ స్థాపించాలన్నది నా లక్ష్యం. - మేఘన, విజయవాడ

‘అధైర్యపడొద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుంది’

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని.. ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. శనివారం పల్లగిరి, కమ్మవారిపాలెం, రాఘవాపురం, చందాపురం, కేతవీరునిపాడు గ్రామాల్లో నష్టపోయిన పత్తి, మొక్కజొన్న, వరి తదితర పంటలను ప్రభుత్వ విప్ సౌమ్యతో కలిసి పరిశీలించారు. ఎంపీ మాట్లాడుతూ.. తుపాను తీవ్రతకు పత్తి పంట ఎక్కువగా దెబ్బతిందని తెలిపారు. సీసీఐ నిబంధనలను సడలించి పత్తిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి నందిగామలో ఈ నెల 3న సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని తెరవాలని కోరారు. విప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 20 వేల ఎకరాల్లో పత్తిపంట దెబ్బతిందని చెప్పారు. రైతులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని తెలిపారు. వ్యవసాయశాఖ ఏడీఏ ఐకే శ్రీనివాస్, ఏవో జి.నాగేశ్వరరావు పంట నష్టం గురించి వివరించారు.

పల్లగిరిలో పత్తి చేనును పరిశీలిస్తున్న ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే సౌమ్య

☛ వాగులపై చప్టాలు, రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఎంపీ శివనాథ్ తెలిపారు. కమ్మవారిపాలెం గ్రామం వద్ద మంగలి వాగును పరిశీలించారు. వాగు వద్దకు కార్లలో వెళ్లడానికి వీలుపడకపోవడంతో ఎంపీ, ప్రభుత్వ విప్ సౌమ్య స్కూటీ, ద్విచక్రవాహనంపై వెళ్లి పరిశీలించారు. ఆర్డీవో కె. బాలకృష్ణ, తహసీల్దారు సురేష్‌బాబు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు బచ్చుల సుబ్రహ్మణ్యం, వీరంకి వీరాస్వామి, తోట నాగమల్లేశ్వరరావు, మన్నే కళావతి, సజ్జా అజయ్, గర్మిడి సురేష్, ఆశాలత, రావెళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అనంతబాబు హల్‌చల్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఎమ్మెల్సీ అనంతబాబు దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ కార్యాలయంలోకి అనుమతి లేకుండా వెళ్లడం శనివారం చర్చనీయాంశమైంది. గత నెల 31న దుర్గమ్మ దర్శనానికి వచ్చిన అనంతబాబును దేవస్థానం సిబ్బంది ఛైర్మన్ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఆ సమయంలో ఛైర్మన్ కార్యాలయంలో అందుబాటులో లేరు. తన అనుమతి లేకుండా ఎమ్మెల్సీని తీసుకొచ్చిన సిబ్బందిపై ఛైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఈవో దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం దర్శనం చేసుకొని ఎమ్మెల్సీ అనంతబాబు వెళ్లిపోయారు. ప్రొటోకాల్ ఉన్న వ్యక్తులు ఎక్కడ వేచి ఉండేందుకు గది లేకపోవడంతో దుర్గగుడిలో తరుచూ వివాదాలు జరుగుతున్నాయని భక్తులు పేర్కొంటున్నారు.

మంచినీళ్లనుకుని ఇంజిన్ ఆయిల్ తాగాడు

చికిత్స పొందుతూ ఆటోడ్రైవర్ మృతి

మధురానగర్, న్యూస్‌టుడే : మంచినీళ్లనుకుని ఇంజిన్ ఆయిల్ తాగిన వ్యక్తి.. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. అజిత్‌సింగ్‌నగర్ పోలీసుల వివరాల మేరకు.. అజిత్‌సింగ్‌నగర్ రామానగర్‌కాలనీకి చెందిన పగడాల వీర వెంకట సత్యనారాయణమూర్తి (48) ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారు. ఈయనకు లంగ్ ఇన్‌ఫెక్షన్ ఉంది. విపరీతంగా దగ్గుతుండటంతో గత నెల 28వ తేదీ రాత్రి అజిత్‌సింగ్‌నగర్‌లోని ప్రశాంతి ఆసుపత్రికి ఆటోలో తీసుకువెళ్లారు. అక్కడ బయట కూర్చుని ఉండగా.. విపరీతమైన దాహం వేస్తోందని చెప్పడంతో మంచి నీళ్లు తెచ్చేందుకు భార్య శివపార్వతి ఆసుపత్రి లోపలకు వెళ్లారు. ఈలోగా ఆటోలో సీసాలో ఉన్నవి మంచినీళ్లనుకుని ఇంజి ఆయిల్ తాగేశాడు. దీంతో ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ ఖర్చు ఎక్కువ అవుతుండడంతో.. అక్టోబరు 31న విజయవాడలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత చనిపోయినట్లు భార్య శివపార్వతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేవాలయాల్లో పరిశీలన కమిటీల ఏర్పాటు

భక్తుల భద్రతే ప్రధానం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : భక్తుల భద్రతే ప్రధానంగా ప్రతి దేవాలయంలో సదుపాయాల పరిశీలన కమిటీలు ఏర్పాటు చేసి, వారికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించనున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దేవాదాయశాఖ పరిధిలో ఉన్న వాటితో పాటు, ప్రైవేటు దేవాలయాల్లోనూ భద్రత కల్పించే విషయమై నగరంలోని కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, ఏసీపీలు, దేవాదాయ శాఖ అధికారులతో శనివారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి మండలంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎస్.ఐ., పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖల ఏఈలు, ఈవో/దేవస్థానం ధర్మకర్త (ట్రస్టీ)/ ఇన్‌స్పెక్టర్, అగ్నిమాపక శాఖ అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. క్యూ లైన్లు, తాగునీరు, పార్కింగ్, సీసీటీవీలు, సైన్ బోర్డులు వంటివి సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేసి, నివేదికలు సమర్పించాలన్నారు. గతంలో ఆయా దేవాలయాలకు వచ్చిన భక్తుల సంఖ్య, ప్రత్యేక పర్వదినాల్లో భక్తుల తాకిడి ఉండే వివరాలు తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రతి దేవాలయంలో అత్యవసర మార్గం (ఎమర్జెన్సీ ఎగ్జిట్) ఏర్పాటు చేయాలని, అత్యవసర నంబర్‌ను తెలుపుతూ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాదాలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి, వాటి నివారణకు తగు సూచనలు చేయాలన్నారు. కార్తిక పౌర్ణమి రోజు నిర్వహించే జ్వాలాతోరణం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎన్.షణ్ముఖం, డీసీపీ సరిత తదితరులు పాల్గొన్నారు.

వైద్యవిద్యకు నాంది.. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం, న్యూస్‌టుడే : మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు ఆధునిక వైద్యం అందుబాటులోకి తీసుకురావడం శుభ పరిణామమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి అన్నారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం 39వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వైద్య విద్యాసంస్థలను ఒకే గూటికి చేర్చి.. మొదటి ఆరోగ్య విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిరస్మరణీయుడని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో వైద్య కళాశాల రావడంతో సేవలు సామాన్యులకు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సును యువత అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని సూచించారు. డైరెక్టర్ ఫర్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) జి.రఘునందన్ మాట్లాడుతూ వైద్య విద్యలో యూజీ, పీజీ సీట్లు పెరగడం సంతోషమని, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయానికి వెన్నుదన్నుగా ఉంటామని చెప్పారు.



మాజీ ఉద్యోగులతో వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి

☛ విశ్వ విద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ 1986 నవంబరు ఒకటిన ఎన్టీఆర్ యూహెచ్ఎస్ అధికారికంగా ఆవిర్భవించినట్లు చెప్పారు. ప్రస్తుతం విశ్వ విద్యాలయ పరిధిలోని పలు వైద్య విద్య కళాశాలలు పని చేస్తున్నాయని, పరిశోధనలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది 40 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళి అర్పించారు. విశ్వ విద్యాలయంలో పనిచేసిన మాజీ ఉద్యోగులకు శీతలీకరణ గదిని ప్రారంభించారు. రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, మానసిక వైద్య నిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి, చక్రధరరావు మాట్లాడారు. ప్రభుత్వ దంత వైద్య కళాశాల వైద్యులు, వర్సిటీ ఉద్యోగులు పాల్గొన్నారు. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

స్వదేశానికి వస్తామని.. తిరిగిరాని లోకాలకు..

గోకరాజుపల్లి(వీరులపాడు), న్యూస్‌టుడే: అమెరికాలో స్థిరపడిన కుమారుడి కుటుంబంతో సరదాగా గడిపేందుకు వెళ్లారు ఆ దంపతులు. త్వరలోనే ఇండియాకు వస్తున్నాం అంటూ బంధువులకు సమాచారం అందించారు. ఇంతలోనే జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం అందరినీ కంటతడి పెట్టించింది. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం గోకరాజుపల్లికు చెందిన పంచుమర్తి శేషగిరిరావు, అనసూయ దంపతులు. అమెరికాలోని అరిజోవా రాష్ట్రం ఫినిక్స్ సిటీలో స్థిరపడిన కుమారుడు శ్రీనివాస్ కుటుంబంతో సరదాగా గడిపేందుకు ఈ ఏడాది జూన్‌లో వెళ్లారు. అక్టోబరు 04న స్థానికంగా ఉంటున్న బంధువుల ఇంటికి వెళ్లేందుకు కోడలు మౌనిక, మనుమడు దేవాన్ష్‌లతో శేషగిరిరావు, అనసూయ దంపతులు కారులో బయలుదేరారు. మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో శేషగిరిరావు దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ అక్టోబరు 19న మృతిచెందారు. డిసెంబరు 05న స్వదేశానికి వస్తామని తమ బంధుమిత్రులకు ఫోన్ చేసిన శేషగిరిరావు దంపతులు.. అమెరికా నుంచి శనివారం గోకరాజుపల్లికి విగతజీవులుగా రావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శేషగిరిరావు కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం పరామర్శించారు.

శేషగిరిరావు, అనసూయ (పాతచిత్రం)

అంత్యక్రియలకు వెళ్లి.. మృత్యు ఒడికి చేరి..

నందిగామ, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖకు సంబంధం లేకుండా ప్రైవేట్ వ్యక్తి హిందూ శ్మశానవాటికలో చెట్లు నరుకుతుండగా ఘోర ప్రమాదం జరిగింది. కొమ్మలు నరకొద్దని కేకలు వేస్తున్నా వినకుండా అదే పనిగా చేయడంతో ప్రమాదం సంభవించింది. బంధువు అంత్యక్రియలకు శ్మశానవాటికకు వచ్చిన వారిపై విద్యుత్తు స్తంభం పడడంతో ఒకరు మృతి చెందారు. నలుగురు మహిళలకు గాయాలయ్యాయి. నందిగామ బీసీ కాలనీకి చెందిన గుంజి వెంకటస్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఆయన అంత్యక్రియలకు బంధువులు స్థానిక హిందూ శ్మశాన వాటిక వద్దకు వచ్చారు. వీరంతా శ్మశానవాటికలో సిమెంట్ రోడ్డు పక్కన ఉన్న దిమ్మెపై కూర్చున్నారు. ఈ సమయంలో ఓ వ్యక్తి అక్కడే చెట్ల కొమ్మలు నరుకుతున్నాడు. కూర్చున్న వారు నరకొద్దని అతనితో వారించినా.. వినకుండా పెద్ద కొమ్మను నరకడంతో అది పక్కనున్న విద్యుత్తు స్తంభంపై పడింది. దీంతో స్తంభం కింద భాగంలో విరిగి అక్కడే కూర్చున్న వారిపై పడటంతో స్థానిక బీసీ కాలనీకి చెందిన తమ్మిశెట్టి రాజు(55), కాంచన, చంద్రిక, రాజమ్మ, తిరుపతమ్మలకు గాయాలయ్యాయి. వెంటనే స్థానిక హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ రాజు మృతి చెందాడు. మరో ఇద్దరు మహిళల పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యుత్తు ఏడీఈ స్టాలిన్ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హ్యాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

జనవరి 9,10,11 తేదీల్లో క్రెడాయ్ ప్రాపర్టీ షో



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న రెరా ఛైర్మన్ శివారెడ్డి తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేట్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) విజయవాడ ఆధ్వర్యంలో 11వ ప్రాపర్టీ షో నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది జనవరి 9, 10, 11 తేదీల్లో చేపట్టే ఈ షోలో 50 పైగా ప్రాజెక్టులు బిల్డర్స్, డెవలపర్స్‌తో ఏర్పాటు చేయనున్నారని క్రెడాయ్ విజయవాడ చాప్టర్ ఛైర్మన్ సి.సతీష్ బాబు పేర్కొన్నారు. నగరంలోని నోవోటెల్ హోటల్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రాపర్టీ షో గోడపత్రికలను ఆంధ్రప్రదేశ్ రెరా ఛైర్మన్ ఆరే శివారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జి.ఎస్.ఆర్. మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి కె.రఘురామ్, కోశాధికారి జి.ఎస్.సాయిరామ్, ఆర్.స్వామి, సభ్యులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో సత్తా

విజయవాడ క్రీడలు : మంగుళూరులో గత నెల 28 నుంచి నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ మంగుళూర్ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్- 2025లో నగరానికి చెందిన తమిరి సూర్య చరిష్మ బ్యాడ్మింటన్‌లో సత్తా చాటి కాంస్య పతకం సాధించింది. భారత మహిళా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆమె శనివారం సెమీ ఫైనల్‌లో అస్మిత చలీహ (ఇండియా) చేతిలో ఓడి తృతీయ స్థానంలో నిలిచిందని శాప్ కోచ్ కె. భాస్కర్ తెలిపారు.

ట్రోఫీ, పతకంతో సూర్య చరిష్మ

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ వారి ప్రకటన

ఆర్.నెం. 2187/2014/M1 తేది: 1-11-2025

వేలం నోటీసు

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ ఆధీనములోని రేవు "ఇబ్రహీంపట్నం ఫెర్రీ నుండి గుంటూరు జిల్లా, రాయపూడి ఫెర్రీ వరకు కృష్ణా నదిపై లాంచి తిప్పుకొనుటకు 2025-2026 సం.మునకు (అనగా ది. 15-11-2025 నుండి ది. 14-11-2026 వరకు) రూ. 22,55,000/-లుగా నిర్ణయించబడిన అప్ సెట్ ధరకు లాంచి తిప్పుకొని, సుంకము వసూలు చేసుకొనుటకు గాను ది. 11-11-2025న సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, మచిలీపట్టణం నందు నిర్వహించబడును. వేలంలో పాల్గొనువారు ఉదయము గం.11.00లు నుండి మధ్యాహ్నం గం. 1.00లు లోపు సీల్డ్ టెండర్ వేయుటకు, మరియు బహిరంగ వేలము మధ్యాహ్నం గం.3.00లకు నిర్వహించబడును. జిల్లా ప్రజా పరిషత్ వారు నిర్దేశించిన షరతులకు లోబడి వేలం నిర్వహించుటకు గాను ముందుగా పాటదారులు (సీల్డ్ టెండర్‌దారులు మరియు బహిరంగ వేలములో పాల్గొనువారు) చెల్లించవలసిన ధరావతు రూ.5,64,000/- లు డిమాండ్ డ్రాఫ్టుతో సంబంధిత ధ్రువపత్రములు ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం వారి పేరున తీసుకొని వేలంలో పాల్గొనవలెను. ఇతర వివరములకు/షరతులకు కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందలి M సెక్షన్ మరియు ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయపు పనివేళలందు సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం

(c) eenadu

హరిహర క్షేత్రం.. కోటి లింగాల సంకల్పం..!

జగ్గయ్యపేట మండలం ముక్త్యాల సమీపంలో కోటిలింగ హరిహర క్షేత్రం.. కోటి లింగాల ప్రతిష్ఠ సంకల్పంతో కొనసాగుతోంది. ముక్త్యాల పద్మనాభం, పక్షుల కష్టమ్మ పరమశ్య, పంచముఖ స్వామి దర్శనంతో అక్కడికి వచ్చిన భక్తులు చక్కటి ఆధ్యాత్మిక అనుభూతి పొందుతున్నారు. కంచికచర్లకు చెందిన గద్దె ప్రసాద్ ఆలోచనతో రెండు దశాబ్దాల కిందట క్షేత్రం ఏర్పాటైంది. ఐదు అవతారాల్లో

(పంచముఖ అమృత లింగేశ్వరస్వామి) శివుడు దర్శనమిస్తున్నారు. ప్రధాన ఆలయానికి నాలుగువైపులా నాలుగు ద్వారాలు, సంఠిశ్వరులు, ధ్వజ స్తంభాలు ఉండటం ఇక్కడి విశేషం. పంచముఖేశ్వరాలయం ప్రతితో కొలువుదీరిన శివాలయం, కోనేటి రాయుడి పేరుతో పూజలు అందుకునే వేంకటేశ్వరస్వామి ఆలయం ఇక్కడ ప్రధాన ఆలయాలు. ఇక్కడ ఎవరైనా స్వహస్తాలతో లింగ ప్రతిష్ఠ చేసుకునే అవకాశం ఉంది. దాతల సహకారంతో ప్రధాన ఆలయం చుట్టూ 108 ఉపాలయాలు నిర్మించారు. ఇప్పటికే 3 లక్షలకు పైగా లింగాల ప్రతిష్ఠ పూర్తయింది. ఈ క్షేత్రం విజయవాడకు 90 కి.మీ.లు, జగ్గయ్యపేటకు 10 కి.మీ.లు దూరంలో ఉంది. కార్తికంలో వన సమారాధనలకు భక్తులు, సందర్శకులు ఆలయానికి పోటెత్తుతున్నారు.

ఈనాడు, అమరావతి- న్యూస్‌టుడే, జగ్గయ్యపేట

మేధను మలిచి.. మేటిగా నిలిపి!



విద్యాధరపురం నుంచి చిట్టినగర్ ప్రాంతానికి రాకపోకలు సాగించాలంటే కబేళా సెంటర్, పాల ఫ్యాక్టరీ మీదుగా తిరిగి నగరానికి రావాల్సి వచ్చేది. పాదచారులు అయితే వాగు నుంచి కొండపైకి ఎక్కి నాలుగు స్తంభాల సెంటర్‌కు చేరుకునేవారు. ప్రజల సమస్యలను తెలుసుకున్న ప్రముఖ ఇంజినీర్ కె.ఎల్.రావు తన మదిలో మెదిలిన ఆలోచనకు శ్రీకారం చుట్టారు. సొరంగ మార్గం ఏర్పాటు చేస్తే అటు ఇటు ప్రజల రాకపోకలకు సునాయాసంగా ఉంటుందని గ్రహించారు. భవిష్యత్తులో హైదరాబాద్ నుంచి నగరంలోకి కూడా వచ్చేందుకు బైపాస్ రోడ్డుగా ఉపయోగపడుతుందని భావించారు. 1964లో చిట్టినగర్ వద్ద కొండను తవ్వి సొరంగ పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక కార్మికులతో పాటు కేరళ నుంచి ప్రత్యేకంగా కార్మికులను రప్పించి పనులు ప్రారంభించారు. పూర్తి కావడానికి రెండున్నర ఏళ్ల సమయం పట్టింది. ఇప్పుడు వేల సంఖ్యలో ప్రజలు ఆ మార్గం ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం దాని నిర్వహణను అధికారులు పట్టించుకోవాలని నగర పౌరులు కోరుతున్నారు.

– ఈనాడు అమరావతి, న్యూస్‌టుడే, చిట్టినగర్

ఆదమరువకు.. అవకాశం ఇవ్వకు..!

సామాజిక మాధ్యమాలతో తస్మాత్ జాగ్రత్త

ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థిని చిత్రం ఇటీవల ఓ అశ్లీల వెబ్‌సైట్‌లో ప్రత్యక్షమైంది. స్నేహితుల ద్వారా తెలుసుకున్న ఆ యువతి.. వెబ్‌సైట్ చూసి షాక్ తింది. ఫొటో కింద ఆమె ఫోన్ నంబరు కూడా ఉండడంతో దానికి విపరీతంగా ఫోన్లు రావడం మొదలైంది. ఫోన్లు చేస్తున్న వారు అసభ్యంగా మాట్లాడటం మొదలు పెట్టడంతో భరించలేకపోయింది. తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. విచారణలో ఆమె సహ విద్యార్థి దీనికి ఒడిగట్టాడని బయటపడింది.

– ఈనాడు అమరావతి

స్నేహితులతో పార్టీ.. పండగలు, పబ్బాల నాడు.. కొత్త దుస్తుల్లో దిగిన ఫొటోలు.. కాలేజ్ ట్రిప్‌లో సరదా వీడియోలు.. చివరకు దైవ సన్నిధిలో గడిపిన ఆధ్యాత్మిక సమయం.. సందర్భం ఏదైనా.. తీసిన సెల్ఫీలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం డిజిటల్ యుగంలో సర్వసాధారణమైంది. తమ భావాలను ఇతరులతో పంచుకునేందుకు వీటిని వేదికలుగా వాడుకుంటున్నారు. సమస్త సోషల్ మీడియా వేదికలపై నలుగురితో పంచుకుంటున్నారు. తమ స్టేటస్‌ను తరచూ అప్‌డేట్ చేస్తున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, వాట్సాప్, స్నాప్‌చాట్.. తదితర సోషల్ మీడియా వేదికలను ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

మోసగాళ్లకు అడ్డా...

సోషల్ మీడియా ఖాతాల్లోని ఫొటోలను తీసుకుని నేరగాళ్లు వాటిని మార్ఫింగ్ చేస్తూ బాధితుల స్నేహితులు, బంధువులకు షేర్ చేస్తున్నారు. వాటిని అడ్డుపెట్టుకుని నగ్నంగా వీడియో కాల్స్ చేయమని, ఫొటోలు పంపమని మోసగాళ్లు ఒత్తిడి చేస్తున్నారు. సమస్య అంతటితో పరిష్కారం అవుతుందని, ఆ వ్యక్తి చెప్పినట్లే చేస్తున్నారు. ఆ తర్వాత కూడా వేధింపులు ఆగడం లేదు. ఫొటోలను సేకరించి వాటిని డేటింగ్, పోర్న్ సైట్లలో పోస్ట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

ఇలా ఎదుర్కొందాం..

☛ మార్ఫింగ్ ఫొటోలు, మీ అనుమతి లేకుండా సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతున్న వాటిని గుర్తించి, తొలగించేందుకు StopNCII.org ఆన్‌లైన్ టూల్‌ను సమర్థంగా ఉపయోగించుకోవచ్చు. చిత్రాలు అప్‌లోడ్ చేయకుండానే తొలగించేందుకు అవకాశం ఉంది.

1. తొలుత ఈ వెబ్‌సైట్‌లోకి వెళ్లి.. మీ మొబైల్‌లోని చిత్రం లేదా వీడియోను సెలెక్ట్ చేయాలి.
2. మీ పరికరంలోని సంబంధిత చిత్రం లేదా వీడియోకు సంబంధించి డిజిటల్ ఫింగర్ ప్రింట్ (హ్యాష్)ను రూపొందిస్తుంది. మీ పరికరం నుంచి హ్యాష్ మాత్రమే వెళ్తుంది. ఎలాంటి ఫొటో కానీ వీడియో కానీ షేర్ కాదు.
3. మీ కేస్ రిజిస్టర్ అయ్యాక మీకు నెంబరు వస్తుంది. దీని ద్వారా పిన్‌ను ఉపయోగించి స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చు.
4. వివిధ సామాజిక మాధ్యమ వేదికలపై ఆ హ్యాష్‌తో సరిపోలే వాటి కోసం శోధించి, వాటిని తొలగిస్తుంది.
5. ఈ వెబ్‌సైట్ తరచుగా మన హ్యాష్‌లకు మ్యాచ్ అయ్యే వాటి కోసం తనిఖీ చేస్తుంది.

పూజకు పవిత్రం.. సువాసన భరితం!



ఈనాడు, అమరావతి

గులాబీ.. తెలుపు.. పసుపు వర్ణంతో ఆకట్టుకుంటున్న ఈ పుష్పాన్ని.. నాగలింగం, శివలింగం అని పిలుస్తుంటారు. నాగుపాము పడగ నీడలో శివలింగం ఉన్నట్లుగా సహజసిద్ధంగా పూసే ఈ పూలను కార్తిక మాసంలో శివపూజకు ఎంతో పవిత్రమైనవిగా భావిస్తారు. ఈ చెట్టుకు మరో విశిష్టత కూడా ఉంది. కొమ్మలకు కాకుండా, నేరుగా కాండానికి పూలు పూస్తాయి. ఎంతో సువాసన వెదజల్లుతాయి. వీటితో పూజ చేస్తే మోక్షం కలుగుతుందని భక్తుల నమ్మకం. సదరు చెట్టును ఆంగ్లంలో కానన్‌బాల్ అని పిలుస్తారు. కాయలు గుండ్రంగా సోపా పరిమాణంలో ఉండటమే కారణం. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో భారీ నాగలింగం వృక్షానికి పూసిన పూలివి.

కలంకారికి జీఐ ఉంది తెలుసా!

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కలంకారీ పరిశ్రమ జిల్లాలోని పెడనలో విస్తరించింది. ఈ హస్తకళకు కేంద్ర ప్రభుత్వం జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్(జీఐ) జారీ చేసింది. భారతదేశంలో మరెక్కడా ఈ తరహా హస్తకళలు లేవని జీఐ ద్వారా స్పష్టమైంది. చెన్నైలోని జీఐ కార్యాలయం ద్వారా పెడన కలంకారీకి జీఐ జారీ అయింది. అలాగే కొంతమంది ఉత్పత్తిదారులు కూడా దీన్ని వ్యక్తిగతంగా పొందారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ నిర్వహించే ఎగ్జిబిషన్లలో పాల్గొంటున్నారు. కృష్ణా జిల్లాలో ఓ చిన్న పట్టణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం విశేషం.

– న్యూస్‌టుడే, పెడన

ఎంత లోతో ఎవరికెరుక ?

కొండపల్లి కోటపై ఉన్న ఈ కోనేళ్ల లోతు ఇప్పటికీ ఎవరికీ తెలియదు. ఎప్పుడో 13వ శతాబ్దంలో కొండపల్లి కొండపై రెడ్డిరాజులు కోట నిర్మించుకున్నారు. అప్పటికే ఈ కోనేరు ఉందని చరిత్ర చెబుతోంది...అయితే రాచరికపు రోజులు కనుమరుగైన అనంతరం కాలగమనంలో ఇద్దరు ఆత్మకలహులు ఆ కోనేళ్లలో పడి చనిపోవడంతో వాటికి ఆ పేరు వచ్చిందని పూర్వీకులు చెబుతున్నారు. ఎగువ భాగాన కొండపై పడిన వర్షం నీరు ఇందులోకి చేరడంతో ఇప్పటి వరకు ఎండిపోయిన దాఖలాలు లేవు.. సముద్ర మట్టానికి 1100 అడుగుల ఎత్తులో కొండ ఉండడంతో ఇవి దాదాపు అంతే లోతు ఉంటాయని అంచనా. . బ్రిటీషర్లు సైతం కోనేళ్ల లోతు గురించి అధ్యయనం చేసినా ప్రయోజనం లేదని చరిత్ర చెబుతోంది. కోట సందర్శనకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఇవి ఎంతో ఆహ్లాదం కలిగిస్తున్నా.. అత్యంత ప్రమాదకరమైనవి కావడంతో గతంలో వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు పెట్టారు. అయితే ప్రస్తుతం అవి పనిచేయకపోగా ఫెన్సింగ్ కూడా పూర్తిగా ధ్వంసమైంది.

– న్యూస్‌టుడే, కొండపల్లి

క్రికెట్ రాణులు.. భావితారలు..!

విజయవాడ క్రీడలు, అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే

ప్రపంచ మహిళా క్రికెట్ వేదికపై భారత జట్టు ఆదివారం దక్షిణాఫ్రికాతో ఫైనల్‌లో తలపడనుంది. భారత జట్టులోని హర్మన్ ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, జెమిమాతో పాటు రాష్ట్రానికి చెందిన శ్రీచరణి వంటి మేటి క్రికెటర్లను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో ఎంతో మంది యువతులు సాధన బాట పట్టారు. భారత జట్టులో స్థానమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

పిన్న వయసులోనే ప్రతిభ..

గాయత్రీ నగర్‌కు చెందిన వడ్డె ఆంజనేయులు, అనితల కుమార్తె అక్షయ. క్రికెట్‌పై మక్కువతో ఐదేళ్లుగా మెలకువలు నేర్చుకుంటోంది. ప్రస్తుతం 8వ తరగతి చదువుతోంది. 2019లో వేసవి శిక్షణ శిబిరంలో తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. 2020లో కోచ్ కె.శ్రీనివాస్ వద్ద శిక్షణ పొందింది. నిరంతర కృషితో ఆల్‌రౌండర్‌గా సాధన చేసి రాణించింది. 2024లో ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-15 క్రికెట్ టోర్నీలో 74 పరుగులు చేసి.. జట్టును సెమీ ఫైనల్‌కు తీసుకువెళ్లింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా రూ.10వేల చెక్కు అందుకుంది. ఇటీవల రాష్ట్ర స్థాయి ఆహ్వానపు అండర్-19 క్రికెట్ టోర్నీలోనూ మెరుగైన ప్రతిభను ప్రదర్శించింది. భారత జట్టులో స్థానం సాధించే దిశగా సాధన చేస్తోంది.

తల్లి ప్రోత్సాహంతో సాగుతూ..

అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన మాలకొండ శివకుమార్, జ్యోతి దంపతుల పుత్రిక పూజిత. ఏసీఏ క్రికెట్ కోచ్ కె.శ్రీనివాస్ వద్ద గత ఏడేళ్లుగా క్రికెట్ సాధన చేస్తోంది. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతోంది. 2018లో జిల్లా అండర్-16 జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. 2019లో ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-16 టోర్నీలో స్పిన్ బౌలర్‌గా రాణించింది. సెంట్రల్ జోన్ జట్టులో స్థానం సాధించింది. ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నీలోనూ తలపడింది. 2022లో మంగళగిరిలో జరిగిన ఏసీఏ ఇంటర్ జోనల్ అండర్-19 టీ20, వన్డే టోర్నీల్లో సత్తా చాటింది. చెన్నైలో.. బీసీసీఐ ఆలిండియా అండర్-19 టీ20 క్రికెట్ టోర్నీలో తలపడగా.. జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. 2023లో ముంబయిలో బీసీసీఐ ఆలిండియా టీ20 క్రికెట్ టోర్నీలో తలపడి రన్నరప్ ట్రోఫీ సొంతం చేసుకోవడానికి దోహదపడింది. అత్యధిక వికెట్లు (16) సాధించిన బౌలర్‌గా రికార్డు సృష్టించింది. మూలపాడులోని ఇంటర్ జోనల్ అండర్-23, సీనియర్స్ (మహిళల)టోర్నీల్లో పాల్గొని రాణించింది. ఏసీఏ సీనియర్స్ టీ20 క్రికెట్ జట్టులో స్టాండ్ బైగా నిలిచింది. ఏసీఏ అండర్-23 టీ20 జట్టులో స్థానం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేస్తోంది పూజిత.

తండ్రి కల నెరవేర్చేందుకు..

ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లికి చెందిన పోపూరి హరిబాబు, స్వప్నల పెద్ద కూమార్తె లక్ష్మీ అపర్ణ. కోచ్ కేకే ప్రసాద్ పర్యవేక్షణలో గత అయిదేళ్లుగా సాధన చేస్తోంది. ప్రస్తుతం ఇంటర్ చదువుతోంది. మంగళగిరిలో.. ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-15 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో తలపడి జట్టు విన్నర్ ట్రోఫీ సాధించడానికి దోహదపడింది. లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్‌గా ప్రతిభ చాటుతోంది. ఏసీఏ అండర్-15 జట్టులో కూడా స్థానం సాధించింది. 2023లో బరోడాలో బీసీసీఐ ఆలిండియా క్రికెట్ టోర్నీ, 2024లో రాజస్థాన్‌లో అండర్-19 క్రికెట్ టోర్నీలో జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' టైటిల్ అందుకుంది. అండర్-19 జట్టులో స్టాండ్ బైగా ఎంపికైంది. ఇటీవల విశాఖలో ఉమెన్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్ టీ20 టోర్నీలోనూ రాణించింది.

మునేరు, పాలేరు.. వైవిధ్య సెలయేరు...

కృష్ణా నదిలో కలిసే మునేరు, పాలేరు నదుల(ఏరుల) పుట్టుక తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్నాయి. 195 కిలోమీటర్ల పొడవు గల మునేరు పుట్టుక వరంగల్ జిల్లా పాకాల సరస్సు నుంచి ఆరంభం అవుతుంది. ఇది ఖమ్మం జిల్లా మీదుగా ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ, కంచికచర్ల, వీరులపాడు మండలాల మీదుగా ప్రవహించి చందర్లపాడు మండలం ఏటూరు గ్రామం వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. మునేరుకు కూచివాగు, దూళ్ల(డొల్ల) వాగు, నల్లవాగు, ఇసుకవాగు ఉప నదులుగా ఉన్నాయి. మరో నది పాలేరు పుట్టుక వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం కురచపల్లి వద్ద ప్రారంభమవుతుంది. ఇది 104 కిలోమీటర్లు ప్రయాణించి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం రావిరాల వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది.

– ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే

సైబర్ క్రైమ్స్ డీసీపీగా కృష్ణప్రసన్న

పలువురు ఐపీఎస్‌ల నియామకం

ఈనాడు , అమరావతి: విజయవాడ సైబర్ క్రైమ్ స్టేషన్‌ను ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. తొలిసారిగా ఈ విభాగానికి ఇన్‌ఛార్జిగా ఐపీఎస్ అధికారికి పోస్టింగ్ ఇచ్చింది. శనివారం రాత్రి చేసిన ఐపీఎస్ అధికారుల బదిలీల్లో సైబర్ క్రైమ్స్ డీసీపీగా కృష్ణప్రసన్న రానున్నారు. ప్రస్తుతం సీఐడీ ఎస్పీగా ఉన్నారు. మద్యం కేసులో ఏర్పాటైన సిట్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటి వరకు సైబర్‌కు ఏసీపీ ఇన్‌ఛార్జిగా వ్యవహరించేవారు. ★ గ్రామీణ డీసీపీగా పనిచేస్తున్న మహేశ్వరరాజు ఈగల్ ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో లక్ష్మీనారాయణ రానున్నారు.

★ విశాఖపట్నం లా అండ్ ఆర్డర్ డీసీపీ-1 గా పనిచేస్తున్న కృష్ణకాంత్ పటేల్.. విజయవాడ డీసీపీ-1గా బదిలీ అయ్యారు. రెండేళ్ల కిందట ఆయన విజయవాడలో నెల రోజులు పనిచేశారు. ఇక్కడి నుంచి తిరుపతి ఎస్పీగా వెళ్లారు.

★ వక్ఫ్ సర్వే కమిషనర్‌గా ఉన్న షేక్ ష్రీన్ బేగం.. విజయవాడ ట్రాఫిక్ డీసీపీగా బదిలీ అయ్యారు.

ప్రకృతి ఒడిలో.. పరవశ జడి..!

ఈనాడు, అమరావతి

విజయవాడ నగరంలో.. వారాంతాలు, సెలవు రోజుల్లో అతిపెద్ద వినోదం సినిమా. ఇది తప్పితే.. ఉన్న మరో ఏకైక మార్గం. సరదాగా కుటుంబాలతో కలిసి హోటళ్లకు వెళ్లి రావడమే. దీంతో అవి కిక్కిరిసిపోతుంటాయి. దశాబ్దాలుగా ఈ రెండింటితోనే అధికంగా కాలక్షేపం చేస్తున్న నగర వాసులు.. ప్రస్తుతం చుట్టుపక్కల ఉన్న పర్యాటక ప్రదేశాలపైనా దృష్టి సారిస్తున్నారు. చిన్నాపెద్దా కలిసి వెళ్లి సేదదీరి వచ్చేందుకు అనేక ప్రదేశాలు విజయవాడ చుట్టుపక్కలున్నాయి.

సినిమాలకున్న క్రేజే వేరు.. నగరంలోని సాధారణ థియేటర్లలో ఒక్కో దానిలో 600 నుంచి 700, మల్టీప్లెక్స్‌లలో 200-350 వరకూ సీటింగ్ ఉంది. ఆదివారం వస్తే మొత్తం 70 థియేటర్లలో ఒక్కో ఆటకు కనీసం 30వేల మంది చొప్పున సినిమాలు చూస్తుంటారు. నాలుగు ఆటలకు కలిపి 1.20 లక్షల మంది ఉంటారు.

కృష్ణా తీరంలోకి పయనం.. విజయవాడకు ఉన్న అతిపెద్ద వరం కృష్ణా నది. నదీ తీరం, ప్రకాశం బ్యారేజీ, ఘాట్లకు వెళ్లి కాసేపు కూర్చుని సేదదీరి రావొచ్చు.

✪ దేశంలోనే మంచినీటి సరస్సుల మధ్యలో ఉన్న అరుదైన వాటిలో ఒకటైన భవానీద్వీపం ఉంది. పున్నమిఘాట్ నుంచి బోటు ద్వారా ద్వీపానికి వెళ్లి సేదదీరొచ్చు.

✪ ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం,

కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లోని మూలపాడుకు కుటుంబాలతో కలిసి వారాంతాల్లో వెళ్లి సేదదీరుతున్నారిలా..

విజయవాడలోని గాంధీకొండ, అమరావతి రాజధాని ప్రాంతం, ఉండవల్లి గుహలు, కొండవీడు, కొండపల్లి కోటలు, మచిలీపట్నం, బాపట్ల బీచ్‌లకు వారాంతాల్లో సరదాగా పిల్లలతో కలిసి ఉదయం వెళితే సాయంత్రం వరకూ గడిపి వచ్చేందుకు అవకాశం ఉంది. ఆయా ప్రాంతాలన్నింటికీ బస్సులు విజయవాడ, గుంటూరు వైపు నుంచి పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి.

పిల్లలకు ప్రత్యేకం..

ఆదివారం ఇంట్లో ఉండమంటే పిల్లలు ఊరుకోరు. కాలనీల్లో ఆడుకుందామంటే.. సరైన పార్కులు లేవు, ఆట స్థలాలు కానరావు. అందుకే.. విజయవాడలో అందరికీ అందుబాటులో ఉండేది రాజీవ్‌గాంధీ పార్కు. దీన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారు. ఇక్కడ పిల్లలకు ఆట పరికరాలు, అమ్యూజ్‌మెంట్ పార్కు, ప్రైవేటు సంస్థల గేమ్ జోన్లు అందుబాటులో ఉన్నాయి.

వాకింగ్, ట్రెక్కింగ్..

ఆదివారం వస్తే.. స్థానికంగా ఉండే క్లబ్‌లు, సంఘాల ఆధ్వర్యంలో వాకింగ్, ట్రెక్కింగ్, రన్నింగ్ కార్యక్రమాలు ఉదయాన్నే ఏర్పాటు చేస్తున్నారు. అమరావతి వాకర్స్ అండ్ రన్నర్స్(అవారా) ఆధ్వర్యంలో కృష్ణా నది తీరం పరిరక్షణలో పాల్గొనొచ్చు. ✤ కృష్ణా నది ఇసుకలో వారధి వద్ద నడిచి రావొచ్చు. ✤ విజయవాడ అడ్వెంచర్స్ క్లబ్(వీఏసీ) ఆధ్వర్యంలో వారాంతాల్లో ప్రకృతితో మమేకమయ్యేలా అనేక కార్యక్రమాలను గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్నారు.

ఆదర్శం... అనుసరణీయం

పర్యావరణ హితం కోసం కృష్ణా జిల్లా కలెక్టరేట్ అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ బాలాజీ కొన్ని వారాలుగా ప్రతి శనివారం సైకిల్‌పై విధులకు హాజరవుతున్నారు. 'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా సైకిల్‌పై మచిలీపట్నంలోని వీధుల్లో తిరుగుతూ పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తూ కార్యాలయాల శుభ్రత కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. శబ్ద, వాయు కాలుష్య నివారణ కోసం సాధ్యం కాదన్న పనిని ఆయన చేసి చూపిస్తూ.. జిల్లాలోని అధికారులు, ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కలెక్టరేట్ ఆవరణలోకి ప్రతి శనివారం సైకిల్, కాలినడకన కానీ విధులకు రావాలని సిబ్బందికి సూచించారు. ఆయన ఆచరించి చూపిస్తున్న ప్రయత్నానికి మేము సైతం అంటూ జేసీ నవీన్, డీఆర్వో చంద్రశేఖరరావు, పలువురు అధికారులు సైకిళ్లపై విధులకు హాజరుకాగా..కలెక్టరేట్ ఏవో రాధిక, మిగిలిన వారంతా కాలినడకన వచ్చారు.

– ఈనాడు డిజిటల్, మచిలీపట్నం–న్యూస్‌టుడే, కలెక్టరేట్

అభిమాన సంద్రం

అశ్వారావుపాలెం జడ్పీ ఉన్న పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేసి అక్టోబరు 31న ఉద్యోగ విరమణ చేసిన కోసూరు సముద్రాలును విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్థులు శనివారం ఘనంగా సత్కరించారు. సముద్రాలు దంపతులను ఎడ్లబండిపై కూర్చోబెట్టి శిష్యులే భుజాలపై మోస్తూ, మేళతాళాలు, మంగళవాయిద్యాలతో ఊరేగించారు. ప్రధానోపాధ్యాయుడు

రవికిరణ్ అధ్యక్షతన సముద్రాలు దంపతులను ఘనంగా సన్మానించారు. సముద్రాలు అంకితభావంతో విధులు నిర్వహించారని, ఆయన పనిచేసిన ప్రతి పాఠశాల నందనవనంగా తీర్చిదిద్దారని ఎంఈవో ఎన్.శివశంకరరావు తెలిపారు. సర్పంచి లంకమ్మప్రసాద్, ఉప సర్పంచి నాగరాజు, విశ్రాంత తెలుగు పండితులు డాక్టర్ గుడిసేవ విష్ణుప్రసాద్, కడవకొల్లు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

– అవనిగడ్డ (గ్రామీణం), న్యూస్‌టుడే

(c) eenadu

దీపం శివం.. ప్రకాశం శుభం

మహిళల సామూహిక దీపారాధనతో శోభాయమానంగా కళాశాల ప్రాంగణం

జ్యోతి వెలిగిస్తున్న అయ్యన్న దంపతులు, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే పీలా తదితరులు

వైభవంగా 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' కార్తిక దీపోత్సవం

వ్యాఖ్యాత

ఈనాడు డిజిటల్, అనకాపల్లి
న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

దీపకాంతులతో నర్సీపట్నం బాలికల కళాశాల మైదానం దగదగా వెలిగిపోయింది. ప్రముఖ నాదస్వరమైన పరమశివుడిని స్మరిస్తూ ప్రతి ఒక్కరినోటా ఓంకారనాదం ప్రతిధ్వనించింది. మార్మోగిన వేదమంత్రోచ్ఛారణతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆతిథ్యంలో శనివారం సాయంత్రం నర్సీపట్నంలో 'కార్తిక దీపోత్సవం' అంగరంగ వైభవంగా జరిగింది. వందలాది మంది మహిళలు, యువతులు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణతో కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు. కార్తిక దీపోత్సవానికి ఎలాంటి విఘ్నాలు కలగకుండా అర్చకులు పవనకుమార్‌శర్మ నేతృత్వంలో తొలుత గణపతి పూజ నిర్వహించారు. జ్యోతిష్య, ఆధ్యాత్మిక వేత్త నిట్టల ఫణిభాస్కరశర్మ ప్రవచనం చేశారు. కార్తిక మాస విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం సామూహికంగా మహిళలతో దీపోత్సవ పూజ జరిపించారు. సుమారు మూడువేల మంది మహిళలు, చిన్నారులు, యువతులు రెండు గంటలపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. దీపాలు వెలిగించి, కైలాసనాథుడిని ప్రార్థించారు. మహా హారతితో కార్యక్రమం ముగిసింది. మైదానం పూర్తిగా భక్తులతో నిండిపోయింది. ఆకట్టుకునేలా బ్యారికేడ్లు బయటనుంచే దీపారాధనను వీక్షించారు.

✦ దీపోత్సవాన్ని సభాపతి అయ్యన్నపాత్రుడు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆయన సతీమణి పద్మావతి, కుమారులు విజయ్, రాజేష్, కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, తాతయ్యబాబు, ఈటీవీ న్యూస్ డిప్యూటీ కోఆర్డినేటర్ జి.అమరేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం అతిథులతో వేదపండితులు ఆశీర్వాదం చేయించారు. కార్యక్రమానికి సహకరించిన శివ ఫౌండేషన్ కమిటీ సభ్యులను సభాపతి జ్ఞాపికలతో సత్కరించారు.

✦ 'కార్తిక మాసంలో దీపం వెలిగించడం అంటే.. కేవలం చీకటిని తొలగించడమే కాదు. మన మనసులోని అజ్ఞానాన్ని, అహంకారాన్ని తొలగించడం' అని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఇటువంటి పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించిన ఈటీవీకి కృతజ్ఞతలు తెలిపారు.

పూజలు చేయిస్తున్న అర్చకులు

శివ ఫౌండేషన్ సభ్యులతో సభాపతి అయ్యన్న

గట్టి మాటలు కట్టిపెట్టాలి.. 'గట్టు' మేలు తలపెట్టాలి!

రాపేటివారి కల్లాల వద్ద కోతకు గురైన గట్టు

మొంథా తుపాను రైతులపాలిట శాపంగా మారింది. పొలాలకు రాకపోకలు సాగించే గట్టు కోతకు గురికావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. భోగాపురం గ్రామ శివారు రాపేటివారి కల్లాల వద్ద ఉన్న తగరంపూడి చెక్‌డ్యాం సైడ్‌వాల్ వరదనీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. మాడుగుల, కోనాం జలాశయాల నుంచి వరదనీరు ఉద్ధృతంగా ప్రవహించడంతో గట్టు దాదాపుగా కోతకు గురైంది. పొలాలకు జలవనరులశాఖ అధికారులు వచ్చి తూతూమంత్రంగా పరిశీలించి వెళ్లారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరదలు వచ్చినప్పుడల్లా భోగాపురంతోపాటు పి.ఎస్.పేట, జన్నవరం, రాజుపల్లి గ్రామాలకు చెందిన రైతులకు అవస్థలు తప్పడం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించాలని కోరుతున్నారు.
– చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

రావికమతం, న్యూస్‌టుడే: మరుపాక ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి బంటు చైతన్య రాష్ట్రస్థాయి అండర్-17 వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి అండర్-17 వాలీబాల్ పోటీలు ఇటీవల జరిగాయి. ఇందులో రాణించిన చైతన్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కొవ్వూరులో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటాడని ఎస్జీఎఫ్ మండల సమన్వయకర్త దనుంజయరావు తెలిపారు. విద్యార్థి, వ్యాయామ ఉపాధ్యాయుడు నరేష్‌ను ప్రిన్సిపల్ కె.సత్య సునీల్, కె.రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

చైతన్యను అభినందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

నిర్వహణ గాలికి.. నీళ్లకు వీధుల్లోకి!

పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లపై నిర్లక్ష్యం

పాయకరావుపేట మండలం అంకంపేటలోని మండల పరిషత్ పాఠశాలలో స్కూల్లో 60 మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాలకు మంజూరైన శుద్ధజల పరికరాలు ఇప్పటివరకు బిగించలేదు. దీంతో విద్యార్థులు వెంటతెచ్చుకున్న నీరు సాయంత్రం వరకు సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అనకాపల్లి పట్టణం భీమునిగుమ్మం అంబేడ్కర్ ప్రభుత్వ పాఠశాలలో 200 మందిపైగా విద్యార్థులు చదువుతున్నారు. ప్రతి తరగతికి చెందిన విద్యార్థులు రోజూ సమీపంలోని ప్రైవేటు వాటర్ ప్లాంట్ నుంచి మంచినీటిని క్యాన్‌తో మోసుకెళ్తారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి.

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

నాడు-నేడు పథకంలో ప్రభుత్వ బడులను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతామని గొప్పలు చెప్పిన గత వైకాపా ప్రభుత్వం నాసిరకం పనులతో చేతులు దులుపుకొంది. రూ. లక్షలు ఖర్చుచేసినా.. విద్యార్థులకు ఆశించిన మేరకు ప్రయోజనాలు సమకూరలేదు. ఇందుకు నిదర్శనమే పాఠశాలల్లో ఏర్పాటు చేసిన శుద్ధజల ప్లాంట్లు. ఏర్పాటు చేసిన పరికరాలు అన్నీ నాసిరకమైనవి కావడంతో తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. దీంతో ఉపాధ్యాయులకు భారంగా మారుతోంది. విద్యార్థులకు తాగునీరు కరవవుతోంది.

అనకాపల్లి జిల్లాలో గత ప్రభుత్వంలో 344 పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు పెట్టాలని నిర్ణయించగా.. 248 ప్లాంట్లు మంజూరయ్యాయి. ఇందులో 160పైగా పాఠశాలల్లో ప్లాంట్లు ఇప్పటికీ అమర్చలేదు. వాటిని బిగించాలని ఎన్నిసార్లు కోరినా స్పందన లేకుండా పోయిందని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే చందాలు వేసుకుని ఏర్పాటుచేసినా.. కొన్నాళ్లకే పాడవడంతో మూలకు చేర్చారు.

అంకంపేటలో పనిచేయని వాటర్‌ప్లాంట్

భారీ మొత్తంలో వ్యయం.. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 100 మంది విద్యార్థులు ఉన్నచోట ప్లాంట్ ఏర్పాటుకు రూ. 24 వేల నుంచి రూ. 70 వేల వరకు వెచ్చించారు. 300 మంది విద్యార్థుల లోపు ఉండే ఉన్నత పాఠశాలలకు టైప్-3 కింద రూ. 1.84 లక్షలు, 300-500 మంది ఉన్న పాఠశాలలకు టైప్-4 కింద రూ. 4.8 లక్షల విలువ చేసే యంత్రాలను సరఫరా చేశారు. ఇందులో చాలావరకు ఇప్పటికీ బిగించనే లేదు.

అనకాపల్లిలో బయట నుంచి నీరు తెస్తున్న బాలలు

మరమ్మతులకు వసూలు.. ఆర్వో ప్లాంట్లు మరమ్మతులకు గురైతే.. ప్రధానోపాధ్యాయులు ఫిర్యాదు చేసిన వారంలో బాగు చేయాలి. నిర్వాహకులు ఉచితంగానే మరమ్మతులు చేయించాల్సి ఉంది. అయితే కొన్నిచోట్ల పాడైన వాటి నిర్వహణకు డబ్బులు వసూలు చేస్తున్నారు. మరమ్మతులు చేసేందుకు వచ్చినవారు డబ్బులు వసూలు చేస్తున్నట్లు పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు. యంత్రాల లోపల సామగ్రి దెబ్బతిందని, దూరం నుంచి వచ్చామంటూ డబ్బులు అడుగుతున్నారు. తరచూ ప్లాంట్ పాడైపోతుండటంతో సొంతంగా ఖర్చు చేయలేక వదిలేశామని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్య పరిష్కరిస్తాం... పాఠశాలలకు సరఫరా చేసిన శుద్ధజల యంత్రాల్లో కొన్ని ఇప్పటికీ బిగించని మాట వాస్తవమే. యంత్రాలు పనిచేయని వాటిని ఇప్పటికే గుర్తించాం. సంబంధిత కంపెనీకి చెప్పాం. యంత్రాలు అమర్చినప్పటి నుంచి ఐదేళ్ల వరకు ఆ కంపెనీలే వాటి నిర్వహణ బాధ్యత తీసుకోవాలి. ఈ సమస్యపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించాం. త్వరలో సమస్య పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకుంటాం.
– జయప్రకాశ్, ఏపీసీ, సమగ్రశిక్ష, అనకాపల్లి

తమలపాకు పరిహారానికి చిక్కులెన్నో..

పాయకరావుపేట, న్యూస్‌టుడే

తమలపాకు రైతులకు నష్ట పరిహారం చెల్లింపుల్లో నిబంధనలు అడ్డంకిగా మారుతున్నాయి. మొంథా తుపాను కారణంగా పాయకరావుపేట మండలం సత్యవరం, మాసాహెబ్‌పేట, కొత్తూరు, మంగవరం, అరట్లకోట, గోపాలపట్నం తదితర గ్రామాల్లో తోటలు నేలవాలాయి. మొక్కతోటలకు పెద్దగా ఇబ్బంది లేకున్నా ఏపుగా ఎదిగి ఆకులు దిగుబడి బాగున్న తోటలు గాలులకు నేలకొరిగాయి. గాలులకు కొన్ని తోటల పాదు మొదళ్లు కదిలిపోయాయి. దీనివల్ల ఆకు దిగుబడి తగ్గుతుందని అన్నదాతలు పేర్కొంటున్నారు. దీంతోపాటు తోటల్లో రెండు రోజులపాటు నీరు నిల్వ ఉంటే పాదులు కుళ్లిపోయి తోట ఎండిపోతోందని వాపోతున్నారు.

✦ నిబంధనల మేరకు ఎకరా విస్తీర్ణంలో 33 శాతానికి మించి తోట పడిపోతేనే ఉద్యానాధికారులు పంట నష్టం నమోదు చేస్తున్నారు. ప్రస్తుతానికి తోటలు బాగానే కనిపించినా తుపాను ప్రభావం కారణంగా వచ్చే నష్టం ఎక్కువగా ఉంటుందని రైతులు చెబుతున్నారు.

మాసాహెబ్‌పేటలో నేలవాలిన తమలపాకు

✦ ఇదేవిధంగా అరటి, వరి తదితర పంటలకు ఈ నిబంధనే వర్తిస్తోంది. దీంతో అన్నదాతలు నిరాశకు లోనవుతున్నారు.

కౌలు రైతులకు సాయం

వాస్తవానికి ఈ గ్రామాల్లో తమలపాకు సాగు ఎక్కువగా కౌలు రైతులే చేస్తుంటారు. భూములు కౌలుకు తీసుకుని ఎకరా విస్తీర్ణంలో ఇద్దరు లేదా ముగ్గురు విస్తీర్ణంలో సాగు చేస్తున్నవారే అధికంగా ఉంటారు. వీరంతా నోటిమాట ద్వారానే రైతుకు సొమ్ము చెల్లించి తమలపాకు పండిస్తున్నారు.

✦ ఎకరా పంట నష్టానికి రూ. 30 వేలు ప్రభుత్వ సాయం అందనుంది. ఈ పరిహారం నేరుగా భూమి యజమాని ఖాతాలో జమ కానుంది. ఇది కౌలు చేస్తున్న రైతుకు దక్కుతుందా అనేది ప్రశ్నార్థకమే.

✦ దీనిపై ఉద్యానాధికారి సాయిప్రియ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పంట నష్టం నమోదు చేస్తున్నామని వివరించారు. ప్రత్యేక యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు.

నిర్లక్ష్యం తగదు.. భద్రత మరవొద్దు!

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొన్ని ప్రాంతాలు ఇప్పుడే వరద తాలూకూ నష్టం నుంచి కోలుకుంటున్నాయి. ఈ సమయంలో వరద ప్రభావిత ప్రాంత ప్రజలు భద్రత విషయంలో ఇంకాస్త జాగ్రత్త తీసుకోవాల్సి ఉంది. అనూహ్యమైన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని విద్యుత్తు, వైద్య అధికారులు సూచిస్తున్నారు.

● వరదలో నానిన ఇళ్ల స్థితిగతులను పరిశీలించుకోవాలి. గోడలు చెమ్మగిల్లినా, స్లాబ్‌పై నీరు నిలిచి ఉన్నా.. ఇంటి లోపలకు వర్షం వచ్చి పునాదులు నానిపోయినా వెంటనే గుర్తించి బాగుచేయించుకోవాలి.

▌వరదల కారణంగా విద్యుత్తు స్తంభాలు వాలిపోవడం, తీగలు తెగిపోవడం, స్టే వైర్‌కు విద్యుత్తు ప్రసారం కావడం, విద్యుత్తు తీగలపై చెట్టుకొమ్మలు, కొబ్బరి కొమ్మలు పడి తీగల నుంచి మంటలు వ్యాపించి అవి తెగిపోవడం వంటివి సంభవించాయి. పునరావాసం నుంచి ఇళ్లలోకి అడుగు పెడుతున్న వారు ఇళ్ల విద్యుత్తు వైరింగ్ ఒకసారి పరిశీలించుకోవాలి. బోర్డుల్లోకి నీటిచెమ్మ చేరడం వల్ల గోడల ద్వారా విద్యుత్తు ప్రసారమయ్యే ప్రమాదం ఉంది. తడిచేతులతో ఎట్టి పరిస్థితుల్లోనూ స్విచ్‌బోర్డులు తాకకూడదు. ఇంటి సర్వీస్‌వైరు బాగుందా.. లేదా అన్నది తనిఖీ చేసుకోవాలి. దెబ్బతిందని భావిస్తే విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. తెగిపడిన విద్యుత్తు తీగలు గమనిస్తే వాటిని తాకే ప్రయత్నం చేయకూడదు.

▌పాములు నివాసం ఉండే ప్రాంతాల్లో వర్షపునీరు చేరితే అవి సురక్షిత ప్రాంతాలను వెతుక్కుంటూ జనాలు ఉండే ఇళ్లు, ప్రదేశాల్లోకి వచ్చేస్తాయి. ఈమధ్యకాలంలో పాయకరావుపేటలోని కానిస్టేబుల్ ద్విచక్రవాహనంలో నాగుపాము దూరింది. పిల్లల స్కూల్ బూట్లలో విషపురుగులు దూరే ప్రమాదం ఉంటుంది. ప్రస్తుత కాలంలో గడ్డివాముల్లో పాములు దాక్కుని ఉంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని పొలాలకు వెళ్లే రైతులు తప్పకుండా చేతికర్రను, కాళ్లకు పొడవాటి బూట్లను ధరించి, టార్చ్‌లైట్ పట్టుకుని పొలాల్లోకి వెళ్లాలి.

▌వరదలు తగ్గాక అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుంది. దోమల సంతతి ఎక్కువై డెంగీ, మలేరియా గన్యా వంటి వ్యాధులబారిన పడే ఆస్కారం ఉంది. తాగునీరు కలుషితమైతే టైఫాయిడ్ వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రమైన ఆహారం, కాచిచల్లార్చిన నీటిని తీసుకోవాలి. దోమలు రాకుండా సాయంత్రం 4 గంటల తరువాత కిటికీలు, తలుపులు మూసివేయడం లేదా మెష్‌లు ఏర్పాటు చేసుకోవడం మంచిది.

ఇబ్బందులకు తావులేకుండా పింఛన్లు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అనకాపల్లి మండలం శంకరంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా కలెక్టర్ విజయకృష్ణన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను నగదు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ శతశాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు రాకూడదన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్లు అందుకుంటున్న మద్దిరాల మరియమ్మ, వంకర అప్పలనర్సమ్మ, గూనూరు చిన అప్పారావు ఇళ్లకు కలెక్టర్ వెళ్లి స్వయంగా పింఛను నగదు అందజేసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పంపిణీ విధానంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర శచీదేవి, ఎంపీడీఓ ఆశాజ్యోతి, పంచాయతీ కార్యదర్శి సంతోషి పాల్గొన్నారు.

వృద్ధుడికి పింఛను అందిస్తున్న కలెక్టర్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు కమ్మ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✤ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతోంది.

✤ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(ఆదివారం, నవంబరు 2న), రేపు(సోమవారం, నవంబరు 3న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✤ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.
– న్యూస్‌టుడే, విశాఖపట్నం

అన్ని జిల్లా కేంద్రాల్లో పుస్తక ప్రదర్శన

అనకాపల్లి, న్యూస్‌టుడే: ప్రతి జిల్లా కేంద్రంలో పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు విజయవాడ పుస్తక మహోత్సవ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కె.లక్ష్మయ్య, కన్వీనర్ బి.ఉమామహేశ్వరరావు, సొసైటీ ముఖ్య సలహాదారుడు షేక్ రహిమాన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ త్రిమూర్తిరెడ్డి తెలిపారు. శనివారం అనకాపల్లి ఎన్టీఆర్ ఆటస్థలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీటికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ముందుగా అనకాపల్లి జిల్లా నుంచి ప్రారంభించామని.. తర్వాత శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, పాడేరు, విశాఖలో నిర్వహిస్తామని చెప్పారు. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి అల్లూరి సీతారామరాజుగా నామకరణం చేశామని, సాహితీ వేదికకు వడ్డాది పాపయ్య పేరు పెట్టామన్నారు. కేజీ నుంచి పీజీ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, బాల సాహిత్యం నుంచి భారతం, రామాయణం వరకు అన్నిరకాల పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. రోజూ మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 గంటల వరకు సాహిత్య, సాంస్కృతిక ప్రదర్శనలు, వ్యక్తిత్వ వికాస సదస్సులు, కవి సమ్మేళనం, కథారచనపై చర్చలు ఉంటాయని వివరించారు. చిన్నపిల్లలకు బృంద గానం, బృంద నృత్యం, జానపద, దేశభక్తి గీతాలు, డాన్స్, చిత్రలేఖనం, వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.


పుస్తకాలు చూస్తున్న పాఠకులు

WANTED FACULTY
BALAJEE POLYTECHNIC
Marupalli, Gajapathinagaram, VZM Dist - 535270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	M.TECH / B.TECH
	CSE (COMPUTERS)	M.TECH / B.TECH / MCA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (Male/Female)	D.P.ED, B.P.ED
	LAB ASSISTANTS (DEEE,DME,DCE,DECE,DCME)	DIPLOMA RELEVANT BRANCH

✤ Please send your resumes to E-mail :- balajee.edu@gmail.com
✤ 2024/25 Appearing candidates are also eligible.
Mobile No's :- 8331865609, 8008083353, 7799772299

ఆసుపత్రిలో అస్తవ్యస్తం

మూలన పడేసిన మూడు చక్రాల బళ్లు, స్ట్రెచ్చర్స్

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం సామాజిక ఆరోగ్య కేంద్రం సామగ్రికి సరైన రక్షణ లేకుండా పడేశారు. మూడు చక్రాల బళ్లు, స్ట్రెచ్చర్స్‌ను మెట్ల మార్గం వద్ద మూలన ఉంచారు. పనికిరాని సామగ్రి అయినపుడు వీటిని వేలం వేయడం ద్వారా అమ్మేయాలి. కానీ వీటిని దాయడంతో ఆ ప్రదేశమంతా ఇబ్బందిగా కనిపిస్తోంది. శనివారం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజు వీటిని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని తీసేయ్యండంటూ సిబ్బందిని ఆదేశించారు. వారం రోజుల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రితో ఆసుపత్రి భవనాలకు భూమి పూజ జరిపించే సమయంలో.. వీటిని ఇలా ఉంచడమేంటని ప్రశ్నించారు.

స్లాబ్‌పై పడేసిన ఇనుప మంచాలు

యుద్ధప్రాతిపదికన గండి పూడ్చివేత

రాంబిల్లి, న్యూస్‌టుడే: మేజర్ శారదా నది గండి పూడ్చివేత పనులు యుద్ధప్రాతిపదికపై జోరుగా సాగుతున్నాయి. వై.లోవ-రజాల గ్రామాల మధ్య సుమారు 200 మీటర్ల దూరంలో పడిన గండిని పూడ్చేందుకు 25 వేల ఇసుక బస్తాలు, 240 సరుగుడు కర్రలను వినియోగిస్తున్నారు. ఏడు అడుగుల వెడల్పుతో ఇసుక బస్తాలు పేర్చుతున్నారు. ఎమ్మెల్యే విజయకుమార్ ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. జలనవరులశాఖ ఈఈ బాలసూర్యం, డీఈ సాయిప్రశాంతి పనులు చేయిస్తున్నారు. జనరేటర్లు ఏర్పాటు చేసి హైమాస్టు దీపాల వెలుగులో రాత్రివేళ కూడా పనులు కొనసాగిస్తున్నారు. తహసీల్దారు శ్రీనివాసరావు, ఎంపీడీఓ జయమాధవి శనివారం గండి పనులను పరిశీలించారు. రెండు రోజుల్లో గండిని పూర్తిగా పూడ్చివేస్తామని ఈఈ చెప్పారు.

★ నారాయణపురం వద్ద కెనరాబ్యాంకు సమీపాన మైనర్ శారదా నది వరద గట్టుకు పడిన గండి పూడ్చే పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ గండిని పూడ్చేందుకు రెండువేల ఇసుక బస్తాలను సిద్ధం చేశారు. ఆదివారం సాయంత్రానికి ఈ గండి పూర్తిగా పూడుస్తామని ఏఈ చెప్పారు.

మేజర్ శారదా నది గండి పూడ్చేందుకు వేస్తున్న ఇసుక బస్తాలు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

అందరి కృషితో తుపాను నష్టాల తగ్గింపు: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్, హాజరైన అధికారులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: మొంథా తుపానులో ఎదుర్కొన్న అనుభవాలతో భవిష్యత్తులో విపత్తు సహాయక చర్యలకు సంబంధించి మరింత సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం జిల్లా, మండల ప్రత్యేక అధికారులతో తుపాను సమయంలో తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యలు, ఎదుర్కొన్న ఇబ్బందులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

❖ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారుల సమష్టి కృషి ఫలితంగా ప్రాణనష్టం జరగకుండా తుపానును ఎదుర్కొన్నామన్నారు. అన్ని శాఖల అధికారులు అహర్నిశలు శ్రమించారని అభినందించారు. విద్యుత్తు సంస్థ ముందుగానే సిద్ధం చేసుకున్న స్తంభాలు, పరికరాలతో సరఫరాలో అంతరాయం లేకుండా పనిచేశారన్నారు. వైద్యఆరోగ్యశాఖ అధికారులు ముందుగానే గర్భిణులను ఆసుపత్రులకు తరలించి సుఖప్రసవం జరిగేలా కృషి చేశారని పేర్కొన్నారు. జలవనరుల శాఖ అధికారులు రిజర్వాయర్లు, కాలువలు తనిఖీలు చేసి అవసరమైన చోట ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. ఇలా అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పనిచేశారన్నారు. గాలివానకు తట్టుకునే మొక్కలు నాటాలన్నారు.

❖ నదులు, కాలువల గట్లు పటిష్ఠం చేయాలని సూచించారు. ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షం నీరు పారే మార్గాల్లో పూడికతీత, ఆక్రమణలు లేకుండా చూడాలని ఆదేశించారు. పోక్లెయిన్ల వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ అతిపెద్ద సమస్యగా ఉందని, దీనివల్ల కాలువలు మూసుకుపోతున్నాయన్నారు. నివారణకు చర్యలు తీసుకోవడంతపాటు వస్త్ర, నారసంచుల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్నారుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. శంకరం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎనీమియా బారినపడకుండా పోషకాహారం అందించాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు.

పరుగుతో మమేకం.. ఉపయోగాలు అనేకం!!

ఆదివారం ప్రత్యేకం

★ 'వైజాగ్ రన్నర్స్' కృషికి ఫలితం
★ మారథాన్ నిర్వహణకు ఏర్పాట్లు

ఈనాడు, విశాఖపట్నం: కొందరి ఆలోచన.. ఎందరికో ప్రేరణగా మారింది. అదే 'వైజాగ్ రన్నర్స్'గా ఏర్పడింది. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహనకు ఏటా చక్కటి కార్యక్రమాలు చేపడుతున్నారు. నిర్వహించే 'మారథాన్'లో వేల మంది భాగస్వాములవుతున్నారు.

ఏడాది	మారథాన్‌లో భాగస్వాములు
2025	అంచనా 10,000
2024	సుమారు 8000
2023	6000
2022	4000

★ పదేళ్ల క్రితం... బాలకృష్ణ (బిజినెస్), భరత్ చౌహాన్ (విశ్రాంత నౌకాదళ కెప్టెన్), కె.శ్రీనివాస్ (బిల్డర్), వైద్యులు డా.రాధిక, డా.గాయత్రి.. ఇలా కొందరు కలిసి అలవాటుగా బీచ్‌లో నడక సాగించేవారు. పలు మారథాన్లలో పాల్గొనేవారు. పరుగుపై ఆసక్తి ఉన్న ఇంకొందరు వీరికి జతయ్యారు. అందమైన బీచ్ రోడ్డునే వేదికగా చేసుకొని 'మారథాన్'లు నిర్వహించాలని భావించారు. 'వైజాగ్ రన్నర్స్' పేరుతో 2021లో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేశారు.

★ 2022 నుంచి ఇప్పటివరకు మూడుసార్లు మారథాన్ నిర్వహించగా ఈ నెల 30న నాలుగోసారి చేపట్టనున్నారు. పరుగుకు వచ్చే వారికి తగిన సౌకర్యాలు కల్పించాలంటే ఆర్థిక సహకారం అవసరం. ఈ సంస్థకు మొదటి నుంచి సంధ్య మెరైన్స్ సంస్థ సహకరిస్తోంది. మరికొందరు విరాళాలు అందిస్తున్నారు.

పోటీ ఇలా..

32 కి.మీ.: 'ఎంజీఎం' గ్రౌండ్ నుంచి కురుసురా జలాంతర్గామి, ఆర్‌కేబీచ్, సీహారియర్ మ్యూజియం, కైలాసగిరి, జూ, సాగర్‌నగర్, ఇస్కాన్ టెంపుల్, పెద్ద రుషికొండ, రామానాయుడు స్టూడియో మీదుగా వెళ్లి ఫిల్మ్‌నగర్ క్లబ్ వద్ద మలుపు తీసుకొని మళ్లీ ఎంజీఎం గ్రౌండ్‌కు చేరుకోవాలి.

21 కి.మీ.: ఎంజీఎం గ్రౌండ్స్ వద్ద ప్రారంభమై బీచ్ రోడ్డు మీదుగా కైలాసగిరి, ఇస్కాన్ టెంపుల్, రాడిసన్‌బ్లూ వద్ద మలుపు తీసుకొని తెన్నేటిపార్క్ మీదుగా ఎంజీఎంకు రావాలి.

10 కి.మీ.: ఎంజీఎం గ్రౌండ్ వద్ద ప్రారంభమై బీచ్ రోడ్డు మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద మలుపు తీసుకొని రోప్ వే వరకు వెళ్లి అక్కడ మలుపు తీసుకొని ఎంజీఎంకు చేరుకోవాలి.

5 కి.మీ.: ఎంజీఎం పార్క్ వద్ద ఆరంభించి ఎన్టీఆర్ విగ్రహం వద్ద మలుపు తీసుకొని వైఎంసీఏ వరకు.

మూడు విభాగాల్లో విజేతలకు బహుమతి (రూ.లలో)

కి.మీ.	32	21	10
విన్నర్	45,000	40,000	15,000
మొదటి రన్నర్	35,000	30,000	10,000
రెండో రన్నర్	25,000	20,000	7,500



నమోదు ఇలా: వైజాగ్ రన్నర్స్, వైజాగ్ మారథాన్ వెబ్‌సైట్ల ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చు.

కేటగిరీలు

★ ఓపెన్‌తో పాటు వయసుల వారీగా ప్రైజ్‌మనీ అందిస్తారు.

★ ప్రతి విభాగంలో పురుషులు, మహిళలకు వేర్వేరుగా విన్నర్‌తో పాటు ఇద్దరు రన్నర్లకు నగదు ప్రోత్సాహకాలుంటాయి.

★ ఓపెన్ కేటగిరీతో పాటు 45-54 వయసుల మధ్య ఒక కేటగిరీ, 55-64 మధ్య ఇంకో కేటగిరీ, అలాగే 65ప్లస్ కేటగిరీ ఉంటాయి.

అన్ని రకాల సౌకర్యాలతో: సరదాగా పరిగెట్టే మేము ఇప్పుడు మారథాన్ నిర్వహిస్తున్నాం. ఆరంభించినప్పటి నుంచి మంచి స్పందన వస్తోంది. పాల్గొనే వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం. ఎక్కడికక్కడ తాగునీటి సదుపాయం, వైద్య సహకారం ఏర్పాటు చేస్తాం. అథ్లెట్లను ప్రోత్సహించేందుకు ఇదో అవకాశం. నగర ప్రజలకు ఆరోగ్యంపై అవగాహనకూ దోహదపడుతుంది' అని వైజాగ్ రన్నర్స్ సభ్యులు భరత్ చౌహాన్ పేర్కొన్నారు.

హక్కులతోపాటు బాధ్యతలూ ముఖ్యమే

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలు వారి హక్కులను సాధించుకోవడం ఎంత ముఖ్యమో, బాధ్యతలు తెలుసుకోవాల్సిన అవశ్యకత కూడా ఉందని 10వ అదనపు జిల్లా జడ్జి వి.నరేష్ అన్నారు. అనకాపల్లిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు విజిలెన్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించేలా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. వీటిపై అవగాహన కల్పించుకుని సేవలు పొందాలన్నారు. హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకుంటే చాలావరకు సమస్యలు తలెత్తవన్నారు. అవినీతిరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాలన్నారు. అదనపు సివిల్ జడ్జి జి.రామకృష్ణ, ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి జి.ధర్మారావు, ఒకటో అదనపు సివిల్ జడ్జి ఎ.రమేష్, మూడో అదనపు సివిల్ జడ్జి నికితా సెంగర్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ సతీష్ చంద్ర, విజిలెన్స్ అధికారి రామిరెడ్డి పాల్గొన్నారు. జాగ్రత్తగా ఉండండి అవినీతి రహిత భారతాన్ని నిర్మిద్దామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

మాట్లాడుతున్న పదో అదనపు జిల్లా జడ్జి వి.నరేష్

రేపు నర్సీపట్నంలో శ్రీనివాస కల్యాణం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈ నెల 3న తితిదే ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం జరగనుంది. ఈ విషయాన్ని సభాపతి అయ్యన్నపాత్రుడు శనివారం ఆయన వెల్లడించారు. స్వామివారి కల్యాణానికి భక్తులం దరూ తరలించాలని కోరారు. తిరుమలలో వేంకటేశ్వరస్వామి కల్యాణం జరిగినట్లే ఇక్కడా తితిదే వేదపండితులు కల్యాణం నిర్వహిస్తారని చెప్పారు.

8న రెడ్‌క్రాస్ సొసైటీ సాధారణ సమావేశం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో ఈనెల 8న రెడ్‌క్రాస్ సొసైటీ సాధారణ సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా శాఖ అధ్యక్షులు, కలెక్టర్ విజయకృష్ణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. మూడేళ్ల కాలపరిమితితో నూతన కమిటీ ఎన్నిక నిర్వహిస్తామన్నారు.

మత్స్యకారుల పోరాటానికి అండగా ఉంటాం

మత్స్యకారులకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా నక్కపల్లి మండలం రాజయ్యపేట మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామని సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, బి.ఈశ్వరయ్య ప్రకటించారు. ధర్నా శిబిరం వద్దకు వామపక్ష ముఖ్య నాయకులు శనివారం వచ్చి సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి పేరిట ప్రభుత్వం రసాయన పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకోవడం సరికాదన్నారు. ఇప్పటికే ఇక్కడున్న హెటెరో కంపెనీ కారణంగా అనేకమంది మరణించారని, మిగిలిన వారు చేపల వేట లేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఈ పార్కును ఏర్పాటు చేయడం ప్రజల నెత్తిన కుంపటేనని అన్నారు. ప్రజలు కోరుకునే అభివృద్ధిని ప్రభుత్వాలు చేయాలే తప్ప, వ్యతిరేకించేవి కావన్నారు. ఇక్కడ బల్క్‌డ్రగ్ పార్కుకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. పోలీసు నిర్బంధాల నడుమే ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందన్నారు. హోం మంత్రి అనిత ఇలాకాలో సుమారు 50 రోజులుగా ప్రజలు పోరాడుతున్నా మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కార్పొరేట్ కంపెనీలను అభివృద్ధి చేయడమేనా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అంటూ విమర్శించారు. ప్రజలకు మద్దతు తెలిపేందుకు వస్తున్న వారిని పోలీసులు అడ్డగించడం, భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం ఇదేం ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ఎంపీ సీఎం రమేశ్ స్పందించి దీని ఏర్పాటును రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. అనంతరం ముఖ్య నాయకులు పి.ఈశ్వరరావు, ఎం.నాగరాజు, గోవిందరాజులు, కె.లోకనాథం, ప్రభాకర్, ఎం.అప్పలరాజు, విమల తదితరులు మాట్లాడారు.

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పోలీసుల నిర్బంధాలకు భయపడొద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అప్పలరాజుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం భరోసా ఇచ్చారు. పోలీసులు గృహనిర్బంధం చేసిన అప్పలరాజును ధర్మవరం-అగ్రహారంలోని ఆయన ఇంటి వెళ్లి పరామర్శించారు.

నేడు మంత్రి రవీంద్ర రాక

చోడవరం, న్యూస్‌టుడే: జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం చోడవరం మండలంలో పర్యటిస్తారని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. రాయపురాజుపేట గ్రామంలో భూలోకమ్మను దర్శించుకుని పండగలో పాల్గొంటారు. గ్రామంలో ఏర్పి గెడ్డ, ఊట గెడ్డలపై వంతెనల నిర్మాణానికి పరిశీలిస్తారని పేర్కొన్నారు. భోగాపురం, గవరవరం గ్రామాల్లోని వంతెనలను పరిశీలిస్తారని చెప్పారు.

బ్యాంకు ఉద్యోగుల రక్తదానం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బ్యాంకు సిబ్బందితో పాటు స్థానికులు 50 మంది వరకు రక్తదానం చేశారు. బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ సతీష్ చంద్ర మాట్లాడుతూ రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చన్నారు. రక్తదానానికి అంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

రక్తదానం చేస్తున్న సిబ్బంది

నగదు, నగల అపహరణ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పరుశురామపేటకు చెందిన వృద్ధురాలు మద్దాల పాపమ్మ (60)కు చెందిన నాలుగు తులాల బంగారు వస్తువులు, రూ.17,500 నగదు అపహరణకు గురయ్యాయి. తన ఇంట్లో రాధ అనే మహిళ అద్దెకు ఉంటోందని, గతనెల 26న ఆమె శీతల పానీయం ఇచ్చిందన్నారు. ఇది తాగిన తరవాత నిద్రపోగా నగలు.. నగదు ఆమె కాజేసినట్లు అనుమానం ఉందన్నారు. బాధితురాలు శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు.

చికిత్స పొందుతూ తాపీమేస్త్రి మృతి

నక్కపల్లి, న్యూస్‌టుడే: భవనం నిర్మాణంలో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న ఓ తాపీమేస్త్రి మృతిచెందినట్లు ఎస్సై కె.సన్నిబాబు శనివారం తెలిపారు. చినరామభద్రపురానికి చెందిన అన్నం చిరంజీవి (45) గతనెల 23న గ్రామంలో భవనంపై భాగంలో నిర్మాణం చేస్తూ ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయారు. దీంతో ఇతనికి తీవ్రగాయాలు కాగా, కుటుంబసభ్యులు తొలుత తుని అక్కడి నుంచి కాకినాడకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు చెప్పారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుపై సీఐ జె.మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో 2,40,878 మందికి పింఛన్ల పంపిణీ

కలెక్టరేట్ న్యూస్‌టుడే: జిల్లాలో శనివారం 2,40,878 మంది పింఛను లబ్ధిదారులకు రూ.100 కోట్లు మేర పింఛన్లు పంపిణీ పూర్తి చేశామని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ శచీదేవి పేర్కొన్నారు. అత్యధికంగా సబ్బవరం మండలంలో 96.24 శాతం, అత్యల్పంగా పాయకరావుపేటలో 88.19 శాతం పంపిణీ చేశామన్నారు. మిగిలిన 15,942 మందికి సోమవారం సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి నగదు అందజేస్తారన్నారు.

ఆసుపత్రిలో పింఛన్ అందిస్తున్న ఏఎన్ఎం

ఆసుపత్రికి వెళ్లి..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: సచివాలయ ఉద్యోగులు, క్షేత్రస్థాయిలో పనిచేసే వివిధశాఖల ఉద్యోగులు ఒక్కరోజులోనే పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని 99 శాతం పూర్తిచేస్తున్నారు. అచ్యుతాపురం మండలం కొండకర్లకు చెందిన 85 ఏళ్ల వృద్ధురాలు గీసాల వెంకయ్యమ్మ విశాఖలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం ఏఎన్ఎం అక్కడికి వెళ్లి పింఛన్ అందించి కుటుంబసభ్యుల నుంచి అభినందనలు పొందారు.

తహసీల్దారుకు మొంథా ఫైటర్ పురస్కారం

ముఖ్యమంత్రి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంటున్న తహసీల్దారు మహేశ్వరరావు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తుపాను సమయంలో సమర్థంగా సేవలందించిన పేట తహసీల్దారు మహేశ్వరరావు మొంథా ఫైటర్ పురస్కారం అందుకున్నారు. అత్యుత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందిని, అధికారులను శనివారం ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రశంసాపత్రం, పురస్కారం అందుకున్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

నర్సింహమూర్తిని సత్కరిస్తున్న నిర్వాహకులు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు జాతి కోసం చేసిన ప్రాణ త్యాగం వృథా పోలేదని, ఆయన జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారని ఆర్టీసీ అనకాపల్లి డిపో మేనేజర్ హనుమక్క అన్నారు. అనకాపల్లిలో ప్రధాన కూడలిలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద సిద్ధార్థ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ముందుగా శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేటి యువత అటువంటి త్యాగధనుల జీవితాలను తెలుసుకోవాలన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా నాగ భూషణం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములుపై ప్రభుత్వం మరింత ప్రచారం నిర్వహించాలన్నారు. పొట్టి శ్రీరాములు భవనం నిర్వాహకుడు పి.ఎం.ఎల్.నర్సింహమూర్తిని సత్కరించారు. కార్యదర్శి వినకోట నీలేష్ గుప్తా, రొబ్బి మల్లేశ్వరరావు, బొడ్డు సోమరాజు, వెంకటరమణమూర్తి, నాగేశ్వరరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

స్త్రితు యాప్ రూపకల్పన

యాప్‌ను తయారుచేసిన విద్యార్థులతో అధ్యాపకులు, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: స్త్రీలు, కౌమారదశలో ఉండే బాలికలు రుతుక్రమ సమస్యలతో పడే ఇబ్బందులకు పరిష్కారంగా అచ్యుతాపురం ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు ప్రత్యేక మొబైల్ యాప్ రూపొందించారు. స్త్రితు మొబైల్ యాప్ పేరుతో విద్యార్థులు తయారుచేసిన ఈ యాప్ ఈనెల 15న ఒడిశా రాజధాని భువనేశ్వర్ ఐఐటీలో జరిగే హ్యాకథాన్-2025లో ప్రదర్శించాలని ఆహ్వానం అందింది. యునిసెఫ్, ఐఐటీకి చెందిన నిపుణుల సమక్షంలో ఈ యాప్ ఆవిష్కరించనున్నారని కళాశాల ఛైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. కళాశాలకు చెందిన సైన్స్ అధ్యాపకుడు పవన్‌కుమార్ నల్లారి ఆధ్వర్యంలో దీనిని రూపొందించారని చెప్పారు. ఈ విద్యార్థులను ఛైర్మన్, అధ్యాపకులు అభినందించారు.

తుపాను ప్రభావంతో జిల్లాకు పెను నష్టం

నీట మునిగిన వరి చేనును పరిశీలిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: తుపాన్‌తో జిల్లాలో పెను నష్టం సంభవించిందని, పెద్ద ఎత్తున రైతులు నష్టపోయారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. అనకాపల్లి మండలంలో శనివారం ఆయన పర్యటించారు. నీట మునిగిన పంటలను పరిశీలించారు. రైతులను మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో పూర్తిస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి వీలైనంత త్వరగా రైతులకు పరిహారం అందజేయాలన్నారు. లేని పక్షంలో రైతులు సాగుకు సన్నద్ధం కాలేరన్నారు. ఇంతవరకూ గ్రామాల్లో వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ పంట నష్టాన్ని కూడా అంచనా వేయకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నష్టాన్ని అంచనా వేయకుండా నమోదు చేయడంలో తాత్సారం చేస్తున్నారన్నారు. గ్రామాలు చెరువులను తలపిస్తున్నాయన్నారు. వెదుళ్లగెడ్డతో నష్టం సంభవించిందన్నారు. కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, డి.వెంకన్న, గంటా శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

బండరాళ్లకు బడాబాబులే అండ

సామర్థ్యంలేని టిప్పర్ లారీలో ప్రమాదకరంగా వెళ్తున్న బండరాళ్లు

లారీల నుంచి బండరాళ్లు జారి పోతున్నా.. సామర్థ్యం లేని లారీల్లో వీటిని రవాణా చేస్తున్నా.. అడిగేవారే కరవయ్యారు. ఈ రవాణా వెనుక బడాబాబుల అండదండలు ఉండటంతో వీటిని పట్టుకొని అపరాధ రుసుం విధించడానికి, తనిఖీలు చేయడానికి అధికారులు సైతం ధైర్యం చేయలేక పోతున్నారు. అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణ పనులతో అస్తవ్యస్తంగా మారింది. ఇటువంటి రోడ్డులో సామర్థ్యంలేని టిప్పర్‌లో బండరాళ్లను ప్రమాదకరంగా రవాణా చేస్తున్నారు.

– అచ్యుతాపురం, న్యూస్‌టుడే

ఆరోగ్య భాగ్యం.. ఆనంద యోగం..

యోగా సాధన చేస్తున్న అభ్యాసకులు

ఇతర వ్యాయామాల కంటే యోగాసనాల పట్ల పలువురు విశ్రాంత ఉద్యోగులు ఆకర్షితులవుతున్నారు. నరాల బలహీనత, మోకాళ్ల నొప్పులు, మలబద్ధకం తగ్గించే ఆసనాలు చేయడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటున్నామని చెబుతున్నారు సెక్టార్-8 హరిత పార్కు యోగాభ్యాసకులు.. 65 నుంచి 90 ఏళ్ల వయసువారు ఇందులో సభ్యులుగా ఉన్నారు. మలి వయసులో మోకాళ్లు, భుజాలు నొప్పులు లేకుండా ఉన్నామంటే ఈ ఆసనాలే కారణమంటున్నారు. ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ప్రతిరోజూ ఇక్కడకు వచ్చి ఆసనాలు వేస్తూ ఆనందంగా ఉంటున్నామని చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

బిర్సాముండా పోరాటం ఎనలేనిది

కలెక్టరేట్, న్యూస్‌టుడే: బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శనివారం బిర్సా ముండా, గిరిజన నాయకుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా 22 ఏళ్ల వయసులోనే అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. ఆయన జయంతిని భారత ప్రభుత్వం జన జాతీయ గౌరవ్ దివాస్‌గా ఏటా నిర్వహిస్తుందన్నారు. ఈనెల 15 వరకు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. 15న జిల్లా స్థాయి కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు. ఇన్‌ఛార్జి డీఆర్వో సుబ్బలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖాధికారిణి మంగవేణి, ఏవో విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫోర్జరీ కేసులో నిందితుడికి ఏడాది జైలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఫోర్జరీ కేసులో ఒకరికి ఎలమంచిలి న్యాయస్థానం ఏడాది జైలు శిక్ష విధించినట్లు ఎస్సై కె.సన్నిబాబు శనివారం తెలిపారు. న్యాయంపూడికి చెందిన కొప్పినీడు వెంకటరమణ ఫోర్జరీ, మోసానికి పాల్పడినట్లు 2015లో అప్పటి తహసీల్దారు పి.సుందరరావు ఫిర్యాదు చేశారు. ఈ కేసును అప్పటి ఎస్సై లొడ్డ రామకృష్ణ దర్యాప్తు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి ఏడాది జైలు, రూ. 9 వేల జరిమానా ఏజేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి విధించినట్లు ఆయన వెల్లడించారు.

తప్పుడు డాక్యుమెంట్లు ఇచ్చిన ఇద్దరిపై కేసు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులకు బెయిల్ ఇవ్వడానికి కోర్టుకు తప్పుడు డాక్యుమెంట్లు ఇచ్చిన ఇద్దరిపై పట్టణ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. కోర్టు సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. న్యాయస్థానం, పోలీసులను తప్పుదోవ పట్టించేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'వందేభారత్' రీషెడ్యూల్

విశాఖపట్నం: లింక్ రైళ్లు అందుబాటులో లేక పలు రైళ్లను రీషెడ్యూల్ చేసినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం పవన్‌కుమార్ తెలిపారు. శనివారం రాత్రి 10 గంటలకు బయలుదేరాల్సిన విశాఖ- న్యూదిల్లీ (20805) ఏపీ ఎక్స్‌ప్రెస్ ఆదివారం ఉ. 8 గంటలకు, ఆదివారం ఉ. 5.45 గంటలకు బయలుదేరాల్సిన విశాఖ- సికింద్రాబాద్ (20833) వందేభారత్ ఉ. 11.30 గంటలకు బయలుదేరేలా మార్పు చేశామన్నారు.

కమాండ్ సీఎస్‌గా వైస్‌అడ్మిరల్ సుశీల్‌మీనన్

విశాఖపట్నం: తూర్పు నౌకాదళ కమాండ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా వైస్‌అడ్మిరల్ సుశీల్‌మీనన్ నియమితులయ్యారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీలో విద్యాభ్యాసం చేసిన ఆయన 1992లో నేవీలో చేరారు. క్షిపణుల విభాగం, ఆపరేషన్స్, శిక్షణ, స్టాఫ్ నియామకాల్లో పనిచేశారు. ఐఎన్ఎస్ రణవిజయ్, తల్వార్, ముంబయి నౌకలో కార్యనిర్వహణ అధికారిగా చేసిన ఆయనకు 2023లో రియర్ అడ్మిరల్‌గా పదోన్నతి లభించింది. ఇప్పుడు ఈఎన్‌సీకి పదోన్నతిపై వచ్చారు.

వ్యాపారాభివృద్ధికి సాంకేతికతపై అవగాహన తప్పనిసరి

రాంబిల్లి, న్యూస్‌టుడే: స్థానిక వనరులను ఉపయోగించుకుంటూ మహిళలు, యువత వ్యాపార అభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కోరారు. హరిపురం భాగవతుల ఛారిటబుల్ ట్రస్ట్ (బీసీటీ) ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్రామీణ ఇంక్యుబేషన్ విస్తరణ కేంద్రాన్ని సేవియర్ ఫెయిర్ కంపెనీ వ్యవస్థాపకురాలు గుల్లపల్లి లత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, రైతులు, యువత, దివ్యాంగులకు సూక్ష్మ వ్యాపారాభివృద్ధిలో శిక్షణ అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. బీసీటీ కార్యదర్శి బి.శ్రీరామూర్తి మాట్లాడుతూ రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రం ద్వారా పదివేల మందికి శిక్షణ ఇస్తామన్నారు. బీసీటీలో వెటర్నరీ జినామిక్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూగజీవాల ఆరోగ్య పరీక్షల గదిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం సమన్వయకర్త కె.ప్రభావతి, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డా.కె.శైలజ పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన మహిళలు

రోడ్డు ప్రమాదంలో టైపిస్టుకు గాయాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న నరేంద్ర శనివారం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. సాయంత్రం విధులు ముగించుకుని బైక్‌పై బుచ్చెయ్యపేట నుంచి చోడవరం వెళ్తున్నాడు. పోలేపల్లి సమీపంలో మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొట్టడంతో నరేంద్ర కిందపడిపోయాడు. ఆయన కాలు, తలపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చూసి వెంటనే 108 వాహనానికి ఫోన్ చేశారు. వాహనం జాడలేకపోవడంతో క్షతగాత్రుడు సుమారు గంటసేపు వరకు సంఘటనా స్థలంలో ఉండి అవస్థలు పడ్డాడు. ఎంపీడీఓ శివప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స చేయించారు. ఎంతసేపు చూసినా 108 వాహనం రాకపోవడంతో ప్రైవేటు అంబులెన్స్‌ను రప్పించి అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు.

గాయపడిన నరేంద్ర

ఆటో డ్రైవర్‌కు..

తీవ్రంగా గాయపడిన రాజేశ్

నక్కపల్లి, న్యూస్‌టుడే: వేంపాడు వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవరు తీవ్రంగా గాయపడినట్లు ఎస్సై కె.సన్నిబాబు శనివారం తెలిపారు. పాయకరావుపేట మండలం పెదరామభద్రపురానికి చెందిన కె.రాజేశ్ ఆటోలో శీతలపానీయాల లోడుతో వేంపాడు కూడలిలో మలుపు తిరుగుతుండగా, తుని నుంచి విశాఖ వైపు వెళుతున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇతనికి బలమైన గాయాలు కాగా తుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

భర్తపై ఫిర్యాదు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: నీలకంఠరావువీధిలో ఉంటున్న భర్త రాము తనను వేధిస్తున్నాడని భార్య మాధవి శనివారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ఆర్.లత తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	116	110
లైవ్	143	130
డ్రెస్డ్	207	230
స్కిన్‌లెస్	236	240

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

అనకాపల్లిలో చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు

బహుమతులు పొందిన వారితో ఉపాధ్యాయులు

సృజన చాటి.. ప్రతిభ చూపి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై విద్యార్థులు గీసిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. 'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా అనకాపల్లిలోని జీవీఎంసీ ప్రధాన ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు పోటీలు జరిగాయి. పోటీలో ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. విద్యార్థులు గీసిన చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీరిలో ఎంఎల్‌డీకేవీ కుమార్ (తొమ్మిదోతరగతి), యు. కౌశిక్ వినయ్ (10వ తరగతి), కేఎంవీ దుర్గాప్రసాద్ (8వ తరగతి) ప్రతిభ చూపారు. విజేతలకు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రాము, డ్రాయింగ్ ఉపాధ్యాయిని జి. మాధవి, సోషల్ ఉపాధ్యాయులు ఎం. బాబూరావు చేతుల మీదగా బహుమతులు అందజేశారు.

చిత్రాలే దర్పణం

పాయకరావుపేట: ప్రతిభతో చక్కటి చిత్రాలను గీసి విద్యార్థులు సత్తా చాటారు. ఆకట్టుకునే బొమ్మలతో వైవిధ్యం చూపి తిరుగులేదని నిరూపించుకున్నారు. 'ఈనాడు'-'ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వీరిలో టి. శ్రీవైభవ్, కె. భవ్యశ్రీ, కె. హనీ సత్యశుభశ్రీ బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు డి.వి. శ్రీనివాస్, పి. సతీష్ కుమార్, ఆర్. రూపకుమారి, ఎల్.ఎస్. నాయుడు, పి. భాగ్యజ్యోతి బహుమతులు అందించారు.

బొమ్మలు గీస్తున్న బాలలు

బహుమతులు అందుకున్న విజేతలతో ఉపాధ్యాయులు

అర్హులకు త్వరలో కొత్త పింఛన్లు

కలెక్టరేట్, కశింకోట, న్యూస్‌టుడే: అర్హులకు త్వరలో కొత్త పింఛన్లు అందిస్తామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. విజయరామరాజుపేట, రేబాక, కొత్తపల్లి, బుచ్చెయ్యపేట గ్రామాలలో శనివారం వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. సర్పంచి మార్టూరు సన్యాసమ్మ పాల్గొన్నారు. గవరపాలెం నిదానందొడ్డిలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు, నూతనగుంట పాలెంలో తెదేపా నాయకుడు దాడి రత్నాకర్ పింఛన్లు పంపిణీ చేశారు. తెదేపా మండల అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, సిదిరెడ్డి శ్రీనివాసరావు, వేగి గోపీకృష్ణ పాల్గొన్నారు.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు తిమ్మరాజుపేటలో పింఛన్లు పంపిణీ చేశారు. నాయకులు పీలా తులసీరామ్, కాండ్రేగుల అప్పారావు, కర్రి ఆదిబాబు, సర్పంచి భాగ్యలక్ష్మి, నాగార్జున పాల్గొన్నారు.

పాయకరావుపేట, కోటవురట్ల, నక్కపల్లి, న్యూస్‌టుడే: పేటలో ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియంకేరీ వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు అందజేశారు. జల్లూరు, బీకే.పల్లి, పాములవాక, యండపల్లిలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, దేవవరం, డీఎల్ పురం, ఉపమాకల్లో మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవర సత్యనారాయణ, మండలశాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు పింఛన్లు పంపిణీ చేశారు.

తిమ్మరాజుపేటలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రగడ

విజయరామరాజుపేటలో పీలా..

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: మాస్ జాతర, సత్యనారాయణ (స్క్రీన్-2): డ్యూడ్, పరిసాయి: కె-ర్యాంప్, పిక్చర్‌సాయి: బైసన్, రామచంద్ర: కర్మణ్యే వాధికారస్తే, సత్యనారాయణ స్క్రీన్-1: బాహుబలి, వెంకటేశ్వర: కాంతార చాప్టర్-1. అచ్యుతాపురం: ఎస్‌టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 బాహుబలి స్క్రీన్-2: మాస్ జాతర

ఘనంగా ఏబీవీపీ వ్యవస్థాపక దినోత్సవం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఏబీవీపీ వ్యవస్థాపక దినోత్సవం శనివారం అనకాపల్లి జిల్లా, పట్టణ కార్యాలయాల్లో వేడుకగా నిర్వహించారు. ఏబీవీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెంటకోట సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు వై.ఎస్. భద్రం, విత్నాల పోతురాజు, విద్యార్థి సంఘ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సమితి సభ్యుడు కోన లక్ష్మణ, పలు సంఘాల ప్రతినిధులు పెదిరెడ్డి నాగేశ్వరరావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

మన్యం విద్యార్థులకు అభ్యసన సామగ్రి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లాలోని విద్యార్థుల కోసం ఎస్.రాయవరం పీఆర్టీయూ నాయకులు చేపట్టిన అభ్యసన సామగ్రి సేకరణ పూర్తి విద్యార్థులు పుస్తకాలు, పెన్నులు అందించారు. ధర్మవరం-అగ్రహారానికి చెందిన గన్నెం నవీన్, భార్గవ్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. వీరు తమవంతుగా రూ. 6 వేల విలువ చేసే 700 పెన్నులు, స్టేషనరీ కిట్లను శనివారం అందించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షుడు భద్రరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సమన్వయకర్త సత్యనారాయణ దాతలను అభినందించారు.

బైక్‌లో దూరిన తాచుపాము

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పాయకరావుపేట పాత పంచాయతీ కార్యాలయం ఎదురుగా నిత్యం జనంతో రద్దీగా ఉండే ప్రాంతంలో ద్విచక్ర వాహనంలో తాచుపాము దూరి కలకలం రేపింది. శుక్రవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. పార్కింగ్ చేసి ఉంచిన బైక్‌లో జనాలు చూస్తుండగానే పాము చేరింది. దీంతో స్థానికులు ధైర్యం చేసి ముందు చక్రం వైపు దూరిన పామును బయటకు రప్పించారు. అనంతరం కర్రలతో కొట్టి హతమార్చారు.

అనకాపల్లి- 80085 74722
ఎలమంచిలి- 80085 74726
పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి పట్టణం: ?: అనకాపల్లి గౌరీకాలనీలో కాలువ లేక వర్షం నీరు నిలిచిపోతోంది. – వై.శ్రీరాం శంకర్, అనకాపల్లి. ✓: కాలువలు నిర్మిస్తాం. – చక్రవర్తి, జోనల్ కమిషనర్

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: గుంటపల్లి కాలనీలోని రోడ్డుపై మురుగునీటితో నడవలేకపోతున్నాం. విద్యార్థులు, పిల్లలు రాకపోకలు సాగించలేకపోతున్నారు. – రాజు, పాయకరావుపేట. ✓: మురుగు పోయేందుకు ఏర్పాట్లు చేస్తాం. – కె.డేవిడ్, ఈవో

వెంకన్న ఆలయానికి రూ. లక్ష విరాళం

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాకలో చేపట్టిన వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఈ గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పెంటకోట సత్యనారాయణ, లక్ష్మి దంపతులు రూ. లక్ష విరాళం ప్రకటించారు. ఈ చెక్కును శనివారం కమిటీ సభ్యులకు అందజేశారు. ★ మునగపాక పడమటి మాంబ ఆలయ ప్రాంగణంలో వడ్డెర కులసంఘం ఆధ్వర్యంలో గ్రామదేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆలయాన్ని నిర్మించారు. వాడ్రాపల్లి పెదరామస్వామి ఆలయంలో షిర్డీసాయిబాబా విగ్రహానికి ఆర్‌ఈసీఎస్ మాజీ ఛైర్మన్ బొడ్డేడ ప్రసాదు రూ.12 వేలతో తయారుచేయించిన ఇత్తడి మకర తోరణాన్ని అందజేశారు.

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మారేడిపూడి కాలనీలో శ్రీకృష్ణ ఆలయానికి శనివారం రూ. 30 వేల విలువ చేసే వెండి పిల్లన గ్రోవిని ఈ గ్రామానికి చెందిన ఈగల రమణ, దేముడమ్మ దంపతులు అందజేశారు.

పాఠశాలే దేవాలయం

మునగపాక, న్యూస్‌టుడే: విద్యాలయం దేవాలయం వంటిదని ఎంఈఓ బుద్ధ శివనాయుడు అన్నారు. తోటాడ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో కశింకోటకు చెందిన కొడుకుల విజయకుమార్, అనూష దంపతులు సరస్వతి విగ్రహాన్ని, దొడ్డి బాలాజీ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఎంపీటీసీ సభ్యులు కాండ్రేగుల వెంకట లక్ష్మి, దొడ్డి కోటేశ్వరరావు, హెచ్‌ఎం రామలక్ష్మి, శివరామప్రసాదు, వరలక్ష్మి, రెడ్డి నారాయణరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తోటాడ ప్రాథమిక పాఠశాలలో సరస్వతిదేవి, గాంధీ విగ్రహాలను ప్రతిష్ఠించిన దాతలు

పరిశుభ్రత పాటిస్తే పురస్కారం.. లేకుంటే జరిమానా

అనకాపల్లిలో పరిశుభ్రతపై జీవీఎంసీ ప్రత్యేక దృష్టి సారించింది. తడి, పొడిచెత్తను వేరుచేస్తూ ప్రతి ఇంటి నుంచి సేకరణ చేపడుతున్నారు. దీంతో పాటు దుకాణాల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతపై దృష్టి సారించారు. చాలా మంది దుకాణ నిర్వాహకులు చెత్తను రోడ్డుపై వెదజల్లుతూ పరిశుభ్రతను పాటించడం లేదు. వాస్తవంగా ప్రతి దుకాణం వద్ద బుట్టలో చెత్తను వేసి బయట పెట్టాలి. దీన్ని జీవీఎంసీ సిబ్బంది వాహనాల్లో తరలిస్తారు. చాలావరకు దుకాణదారుల ఈ నిబంధన పాటించడం లేదు. చెత్తను బుట్టలో వేయని కారణంగా అపరిశుభ్రత నెలకొంటోంది. పట్టణంలో పరిశుభ్రతను పాటించని చిన్న దుకాణాలకు రూ. 500, పెద్ద వాటికి రూ.1000 జరిమానా విధిస్తున్నారు. – న్యూస్‌టుడే, అనకాపల్లి పట్టణం

అనకాపల్లిలో దుకాణ యజమాని ప్లాస్టిక్ గ్లాసులు, ఇతర వ్యర్థాలను రోడ్డుపై పడేస్తున్నాడు. జీవీఎంసీ సిబ్బంది తనిఖీలో గుర్తించి జరిమానా విధించారు.

ప్రధాన రహదారిలోని జ్యూయలరీ దుకాణ నిర్వాహకుడు చెత్తను బుట్టలో వేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ఇతనిని అభినందిస్తూ పుష్పాన్ని అందజేశారు.

దుకాణ యజమానిని అభినందిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

▼ రెండువేలకు పైగా దుకాణాల్లో ట్రేడ్ లైసెన్సులు సమగ్రంగా లేవు. ప్రతి జోన్‌కు అసిస్టెంట్ మెడికల్ హెల్త్ అధికారి ఉండాలి. ఈ పోస్టు ఖాళీగా ఉండడంతో దుకాణాల నిర్వహణ లైసెన్సులు, పారిశుద్ధ్యంపై పట్టించుకునే వారే కరవయ్యారు.

● అనకాపల్లిలోని వార్డు సచివాలయాల్లో 26 మంది శానిటరీ సెక్రటరీలు ఉన్నారు. వీరి పరిధిలో ఎన్ని దుకాణాలు ఉన్నాయి. వీటికి లైసెన్సులు, పునరుద్ధరణ తదితర వివరాలపై నివేదిక ఇవ్వాలని జోనల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేయడం సిబ్బంది పరుగులు తీస్తున్నారు.

● అనకాపల్లిలో రెండురోజులుగా ముమ్మరంగా తనిఖీలు చేశారు. ఇప్పటివరకు 12 దుకాణదారులకు జరిమానాలు విధించారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగించి నిబంధనలు పాటిస్తున్న దుకాణ యజమానులకు పూలు అందిస్తూ అభినందిస్తామని జీవీఎంసీ సిబ్బంది చెబుతున్నారు.

పరిశుభ్రతకు సహకరించాలి

అనకాపల్లిని పరిశుభ్రంగా ఉంచాలని చర్యలు తీసుకుంటున్నాం. దీనికి అంతా సహకరించాలి. ప్లాస్టిక్ కవర్ల నిషేధం అమలు చేసి పర్యావరణాన్ని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నాం. నిబంధనలు పాటించిన యజమానులను అభినందిస్తున్నాం. పాటించని వారికి జరిమానా విధిస్తాం. – చక్రవర్తి, జోనల్ కమిషనర్

న్యాప్‌కిన్ కిట్ల పంపిణీ

కొత్తూరు (అనకాపల్లి): బాలికల శానిటరీ న్యాప్‌కిన్ కిట్ల పంపిణీని అనకాపల్లి ఎంఈఓ ఎస్. కోటేశ్వరరావు ప్రారంభించారు. విద్యా సంస్థల్లోని బాలికలందరికీ ఉచితంగా అందజేస్తారన్నారు. మహిళా వైద్యులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందితో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

రూ. 48 వేల జరిమానా

అనకాపల్లి పట్టణం: అధిక లోడ్‌తో వెళ్తున్న క్వారీ లారీకి రూ. 48 వేలు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ తెలిపారు. అనకాపల్లిలో శనివారం రెండు వ్యాన్లను తనిఖీ చేయగా అధిక లోడ్‌తో వెళ్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశామన్నారు.

CHANGE OF NAME
I, SHAIK AMEER SHAJID S/o SHAIK AMIR SAHIB H.No 3-30 New sbi employees colony, Yelamanchili (Vi)&(MD) Anakapalli Dist. Changing my father name from SHAIK AMEER SAHEB (Old name) to SHAIK AMIR SAHIB (New name) Shall hence from i am being called as SHAIK AMIR SAHIB (New Name) Forall purposes.

CHANGE OF NAME
I, SHAIK AMEER SALEEM S/o SHAIK AMIR SAHIB H.No 1-50 Durganagar, Thallapalem (Vi) Kasamkota (MD) Anakapalli Dist. Changing my father name from SHAIK AMEER SAHEB (Old name) to SHAIK AMIR SAHIB (New name) Shall hence from i am being called as SHAIK AMIR SAHIB (New Name) For all purposes.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

పాయకరావుపేట, ఎలమంచిలి, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాముల త్యాగం చిరస్మరణీయమని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ పెదిరెడ్డి ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని శనివారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, తోట నగేష్, పల్లా విలియంకేరీ, యాళ్ల వరహాలబాబు, పెదిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

✦ ఎలమంచిలిలో పొట్టి శ్రీరాముల విగ్రహానికి మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆరెపు గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బండారు సత్యంబాబు గారుశెట్టి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘ నాయకులు కట్టా శ్రీను, బసవ రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది రానివ్వొద్దు

అనకాపల్లి, న్యూస్‌టుడే: భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నూకాలమ్మ దేవస్థానం నూతన పాలకవర్గాన్ని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కోరారు. అనకాపల్లి తెదేపా కార్యాలయంలో పీలాను శనివారం నూకాలమ్మ దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను, పాలకవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా పీలా మాట్లాడుతూ ఆలయానికి రోజు వేలాది మంది భక్తులు వస్తున్నారని, నూతన ఆలయాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLI
E.P 66/2022 IN O.S 1783/2019
Erothi Bangarraju ....DHR.
VS
Kancharana Hari Priya ..... JDR.
వేలం ప్రకటన
పై నెంబరు అమలులో DHRకు చెల్లించవలసిన అమలు బాకీ చెల్లించకపోవుటచే, JDR యొక్క ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని 20-11-2025 వ తేదీని వేలం వేయుటకు పై కోర్టు వారు నిర్ణయించారు. కావున వేలం పాటలో పాల్గొనేవారు 20-11-2025వ తేదీని ఉదయం 10:30 నిమిషములకు పై కోర్టులో హాజరై కోర్టు వారి షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొనవలెను.
SCHEDULE
Anakapalli District, Anakapalli sub - Registery, Anakapalli Village and Anakapalli Municipal Bapath,R.S ward, Present Greater Visakhapatnam Muncipal Corporation Visakhapatnam Revenue Division and District. Present Anakapalli Revenue Division and District, Covered Under Survey No 1591/2P of Anakapalli Wet land an extent of Ac 0.10 cents. Within the limits of Greater Visakhapatnam Muncipal Corporation. Bounded by:
East: Land of Malla Sanyasi Naidu.
South: Land of Budda Appalanaidu.
West: Land of Koilada Satya Anand.
Nort: Land of Kandregula Apparao.
DHR Value: Rs 8,00,000/-
Amin Value: Rs 10,00,000/-
Market Value: Rs 12,00,000/-
ఎస్.తమ్మయ్యరెడ్డి
DHR తరపు అడ్వకేట్, విశాఖపట్నం.
CELL:- 6281751056

గోకులనందన గోవిందా!

అనకాపల్లి దేవునిగుమ్మం ఆలయంలో..

అనకాపల్లి పట్టణం, గ్రామీణం, కొత్తూరు, కశింకోట, నెహ్రూచౌక్, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి పురస్కరించుకుని శనివారం ఆధ్యాత్మిక శోభతో ఆలయాలు అలరించాయి. అనకాపల్లి దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభం వద్ద భక్తులు దీపాలు వెలిగించారు. కశింకోట శ్రీవేంకటేశ్వర ధ్యానమందిరంలో స్వామి వారికి 200 కేజీల చందనాన్ని సమర్పించారు.

ఎస్.రాయవరంలో..

కశింకోటలో..

అంజయ్యకాలనీలోని వేంకటేశ్వరస్వామిని వజ్ర కవచాలతో అలంకరించారు. శ్రీగౌరీపంచాయతన దేవాలయంలో గౌరీ పరమేశ్వరులు, లక్ష్మీనారాయణుల కల్యాణం వైభవంగా నిర్వహించారు.

శ్రీగౌరీపంచాయతన దేవాలయంలో కల్యాణం

నక్కపల్లి, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న ఆలయం భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది. ధ్వజస్తంభం వద్ద మహిళలు దీపారాధన చేశారు. ఎస్. రాయవరం, వమ్మవరం వేంకటేశ్వరస్వామి, శివాలయాల్లో పూజలు నిర్వహించారు.

పంచదార్లలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

ఉమారామలింగేశ్వరుల ఊరేగింపు

ఉపమాకలో..

బాధితులకు భరోసా

మునగపాక, న్యూస్‌టుడే: అనకాపల్లి ఆవకాలువ ఉద్ధృతితో ముంపునకు గురైన మునగపాక సంతబయల, చెట్టిబలిజపేట, ఎస్సీకాలనీ, పేదల కాలనీ ప్రాంతాల్లో శనివారం ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పర్యటించారు. సంతబయల రెగ్యులేటరు వద్ద ఆవకాలువ ఉద్ధృతిని పరిశీలించారు. నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న చెత్త, తూములను పొక్లెయిన్‌తో తొలగించాలని అధికారులకు సూచించారు. కాలనీ వాసులను పరామర్శించారు. పునరావాస కేంద్రం ద్వారా కాలనీ వాసులకు, శెట్టిబలిజపేట వాసులకు ఆహారం అందజేయాలని సూచించారు. ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. చెట్టిబలిజపేటలో దివ్యాంగులు, వృద్ధులకు పింఛను నగదును ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీడీఓ ఉషారాణి, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ ఉల్లూరి నూకనరసింగరావు, నాయకులు దాడి ముసిలినాయుడు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురామ్, డొక్కానాగభూషణం పాల్గొన్నారు.

ఆవకాలువ ఉద్ధృతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డులో కొండకర్ల వద్ద విస్తరణ పనులతో వాహనాలు నిలిచిపోయాయి. మునగపాక నుంచి వస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఇక్కడ పరిస్థితి చూసి వెంటనే వాహనం నుంచి దిగి ట్రాఫిక్ పోలీసు అవతారం ఎత్తారు. వచ్చీపోయే వాహనాలను క్రమబద్ధీకరించి ట్రాఫిక్ సరిచేశారు. మండుటెండల్లో ఆయన చొరవను పలువురు అభినందించారు.

బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

నక్కపల్లి, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త కొప్పిశెట్టి వెంకటేష్, మండలశాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు అన్నారు. అమలాపురం, నెల్లిపూడిలో మత్స్యకారులు, చేనేత కార్మికుల కుటుంబాలకు తుపాను సాయం కింద నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. రేవుపోలవరం, కొత్త రేవుపోలవరంలో మత్స్యకార కుటుంబాలకు నాయకులు కోడా లోవరాజు, బంగారి, అప్పన్న, రమణ నిత్యావసరకులు అందించారు.

ఎలమంచిలి గ్రామీణం, రాంబిల్లి, మునగపాక, న్యూస్‌టుడే: సోమలింగపాలెంలో బాధితులకు నాయకులు కర్రి యూన్సీ, యల్లపు గోపి, శ్రీను నిత్యావసర సరకులు అందచేశారు. నాగులాపల్లిలోని బాధితులకు మండల భాజపా అధ్యక్షుడు మళ్ల కాళేశ్వరరావు తదితరులు నిత్యావసర సరకులు అందించారు.

నెల్లిపూడిలో నిత్యావసరాలు అందజేస్తున్న నాయకులు

రైతులకు రుణాల పంపిణీ

నక్కపల్లి, న్యూస్‌టుడే: గొడిచెర్ల పీఏసీఎస్ పరిధిలోని పలువురు రైతులకు శనివారం రుణాలు పంపిణీ చేశారు. సంఘం పరిధిలోని సుమారు 20 మంది రైతులకు వ్యవసాయ, వ్యక్తిగత, బంగారు ఆభరణాలపై రూ. 33 లక్షల రుణాలను అధ్యక్షుడు దార్ల కృష్ణ అందించారు.

WANTED TUTORS
SPICE COACHING CENTRE, ANAKAPALLI
is a Competitive Exams Coaching Centre requires TUTORS to teach
❖ARITHMETIC & REASONING
❖GENERAL ENGLISH
❖GK & CURRENT AFFAIRS
Candidates with Degree and experience in Teaching / Self preparation of above subjects may apply to:
spiceakp@gmail.com
CALL: 8341672348

తేరుకుంటున్న ముంపు ప్రాంతాలు

అనకాపల్లి గ్రామీణం, కొత్తూరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావం నుంచి గ్రామాలు క్రమేపీ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. శంకరం, రేబాక, కోడూరు, చింతనిప్పుల అగ్రహారం, గోపాలపురం, కొండుపాలెం గ్రామాల్లో కూలిపోయిన చెట్లు, పూడికపోయిన కాలువలు, రహదారులపై పేరుకు పోయిన చెత్తను తొలగించారు. వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ జల్లుతున్నారు. ముందస్తుగా వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలో వుడా కాలనీ, కొత్తూరులలో పారిశుద్ధ్య పనులు శనివారం ప్రారంభమయ్యాయి. పొక్లెయిన్‌తో ఉద్యానాన్ని శుభ్రం చేయించారు.

నక్కపల్లి: తుపాను తీరం దాటినా అలజడి మాత్రం తీర గ్రామాల్లో కొనసాగుతోంది. రాజయ్యపేట, డీఎల్ పురం, బంగారమ్మపేట, పెదతీనార్ల తదితర ప్రాంతాల్లో అలలు ఎగిసిపడుతున్నాయి. ఈ కారణంగా చేపల వేటకు పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లలేకపోయారు.

వై.లోవలో తెరుచుకున్న పాఠశాల

రాంబిల్లి, న్యూస్‌టుడే: మేజర్ శారదానదిలో వరద నీరు పోటెత్తడంతో ఈ పాఠశాల భవనంతోపాటు మరో 60 నివాసాలు వరదనీటిలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి బాధితులను తరలించారు. శుక్రవారానికి వరద నీరు తగ్గుముఖం పట్టడంతో వీరిని ఇళ్లకు పంపించారు. పాఠశాల భవనం చుట్టూ బురద పేరుకుపోవడంతో పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం తరగతులు నిర్వహించారు. గ్రామస్థులు, నాయకులు చుట్టూ పేరుకుపోయిన బురదను తొలగించి పాఠశాల భవనాన్ని శుభ్రం చేయడంతో శనివారం ఈ పాఠశాల భవనంలోనే తరగతులు నిర్వహించారు. ఈ గ్రామంలో 20 మంది విద్యార్థులు ఉన్నారు.

ముంపులో మునగపాక కాలనీ

కోడూరులో బ్లీచింగ్ జల్లుతున్న కార్మికురాలు

అనకాపల్లి పార్కులో పునరుద్ధరణ పనులు

332.5 ఎకరాల్లో ఆక్వా సాగుకు నష్టం

వరదల కారణంగా ఆక్వా సాగుకు 332.5 ఎకరాల్లో నష్టం జరిగిందని జిల్లా మత్స్యశాఖ అధికారిణి విజయ చెప్పారు. మేజర్ శారదానదికి వై.లోవ వద్ద వరదనీరు ఆక్వా చెరువులు, వరి పొలాలను ముంచెత్తింది. వై.లోవ, కేజీపాలెం గ్రామాల్లో 245 ఎకరాల్లో, మర్రిపాలెంలో 86 ఎకరాల్లో ఆక్వాసాగుకు నష్టం జరిగింది.

మునగపాక, న్యూస్‌టుడే: అనకాపల్లి ఆవకాలువను ఆనుకొని ఏర్పాటు చేసిన మునగపాక కాలనీ శనివారం నాటికి ముంపు నుంచి తేరుకోలేదు. శనివారం తహసీల్దార్ సత్యనారాయణ కాలనీని సందర్శించి అన్నివిధాల ఆదుకుంటామని తెలిపారు. పెదయాదగిరిపాలెం ప్రాథమిక పాఠశాలను శనివారం తెరిచారు. పాఠశాల ప్రాంగణాన్ని పంచాయతీ పాలకవర్గం శుభ్రం చేయించింది.

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పట్టణంలోని బావుల్లో క్లోరినేషన్ చేసే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. సోమలింగపాలెం, కట్టుపాలెం ప్రాంతాల్లో రైతులకు భారీ నష్టం జరిగింది. పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. వరితో పాటు కూరగాయల పంటలకు తీవ్ర నష్టం జరిగింది. కొబ్బరితోటల్లో నీరు నిలిచిపోయింది.

7వ వర్ధంతి
మంచికి, మమతానురాగాలకు ప్రతిరూపం అయిన మహా మనిషి, మీరు మానుండి దూరమై 7 వసంతాలు పూర్తయిననూ మీ మేలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని సదా భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ లాలం పైడిరెడ్డి (బుల్లబ్బాయి) గారు
అనకాపల్లి
జననం: 26-7-1960 మరణం: 2-11-2018
భార్య: లాలం భవాని
కుమారులు - కోడలు
లాలం సతీష్ - శ్రీ పవిత్ర
లాలం నరేష్ - పూజిత
కుమార్తె - అల్లుడు
నిరుజోగి తులసి - ప్రభాకర్
మనుమలు, మనుమరాండ్రు మరియు బంధుమిత్రులు
లాలం బుల్లబ్బాయి అభిమానులు - SEZ కాలనీ (దిబ్బపాలెం) అచ్యుతాపురం మం॥

NOTICE U/S 13 (ia) (ib) of H.M Act.
IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT: CHODAVARAM
H.M.O.P No 28/2025
Between:
ALLAM LOVA .....Petitioner
And
ALLAM RAMESH .....Respondent
To
Respondent:
Allam Ramesh S/o late Adhinarayana, age 35 years, R/o C/O Gorle Modinaidu, Ramalayam Backside Thummapala Village, Anakapalli Mandal, Anakapalli District. Pin- 531032
Please take Notice that the petitioner filed the above H.M.OP against you U/S 13 (ia) (ib) of H.M Act for Divorce, in the said H.M.O.P notice order to you U/S 13 (ia) (ib) of H.M Act, the said H.M.O.P is stands posted to 21-11-2025 at 10-30 A.M for your appearance. On that day you may appear personally or through Advocate attend before the Honourable Court at 10-30 A.M failing which the H.M.O.P will be heard and determined in your absence ex-parte as per law.
(By Order of the Court)
B. DEMUDU NAIDU, Advocate for the petitioner
Chodavaram-531036, Visakhapatnam (District), Ph: 9395367700

(c) eenadu

EENADU eClassifieds

AGRI BUSINESS

ప్రముఖ కంపెనీ యొక్క శ్రీగంధం ఎర్రచందనం మహాగని టేకు, కొబ్బరి, జామ, సీతాఫలం లభించును. 2 సం॥ సర్వీస్ & రిప్లేస్మెంట్. Ph: 8185037777.

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

టాటా హారియర్ కారు అమ్మకం
2024 మోడల్, టాటా హారియర్, డీజిల్, ABS6 P2 D FKLK + LUNWT NCT BCK, 5 IN ALL, 21978 KMS RUNS, వేలం ధరకు అమ్మకం.
92466 11933
91003 49279

BUSINESS SERVICES

GK గోల్డ్లోన్స్ బ్యాంకు/ప్రైవేటు తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ ధరకు కొనబడును/ అధిక రుణం ఇప్పించబడును. 8897731257.

BUSINESS OFFER

Invest once our running Business, Get a steady monthly income from your investment. ✆ 7794982606

Caravan Sales : Suitable for Farm House, Resorts & Staying, 13 to 18 Lakhs. for Details Kommadi Metro Beside. ✆ 76759 50509

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

పెన్నింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్లోగాని, మీ పొలంలోగాని వేయబడును. అన్ని రకాల మొక్కలు 3Years Warrantyతో వేయబడును. C: 8074323184.

Wanted business partner for existing ice cubes plant (for bars, clubs, caterers) Contact: 9110708408.

BUILDING CONSTRUCTION

LRS FRESH APPLICATIONS BPS AWARENESS
LICENSED CIVIL ENGINEER N. SAMPATH REDDY (Regd.)
✆ 9908613579 9989966440

RRNV Constructions we Takeup Civil Works with Material Contract Per sft 1500/- to 1900/- ✆ 7207831395, 9866746418.

For Construction of Foundations & Compound Walls for your Open Plots in & around Vizag. Contact: 9666967549.

VIZAG TDR BPS
Contact for BPS PLAN APPROVALS
PILLA BRAHMAJI RAO
Rtd. BUILDING INSPECTOR
GVMC PRESENT LICENSED SURVEYOR
92904 41348

మంచి క్వాలిటీ మెటీరియల్స్తో మీకు నచ్చినట్లుగా ఇల్లు, డూప్లెక్స్, విల్లాలు, గ్రూప్హౌస్, అపార్ట్మెంట్స్ నిర్మించి ఇవ్వగలము. పాత ఇంటిని రీమోడల్ చేయదలిచిన సంప్ర॥ డెవలప్మెంట్కి సైట్స్ కావలెను. 9966222349.

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

No కన్సల్టింగ్ ఫీజు, తక్కువ ఖర్చుతో వాల్ క్రాక్స్, స్లాబ్,బాత్రూమ్, వాటర్ట్యాంక్ లీకేజీలు, పెస్ట్ కంట్రోల్, స్లాబ్ డిస్మెండిల్, వెల్డింగ్ వర్క్స్. సింహాద్రి వాటర్ ప్రూఫింగ్ వర్క్స్. ✆ 97046 21648.

27 సం॥ Exp తో పాత, కొత్త వాల్క్రాక్స్ చెమ్మలు, స్లాబ్, బాత్రూమ్, టెర్రస్, లీకేజీలు, ఫ్లోర్ గ్రౌటింగ్, చెదలు, బొద్దింకలు, పెస్ట్ కంట్రోల్, గ్యారంటీతో ✆ 9676276693.

వన్టైమ్ ట్రీట్మెంట్ - బైట్రైస్ సెలెబ్సెంట్ అన్ని రకాల స్లాబ్లు, బాత్రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకేజి బ్రేక్ డ్రైన్ గ్యారంటీ కాలంలో 33 సంవత్సరాల అనుభవం గల మా సంస్థచే బిల్డింగ్ దగ్గర దగ్గర అన్ని స్వెచ్ కెమికల్ పాలీయూరేత్ ట్రీట్మెంట్ చేయించుకోండి ✆ 9393900900.

శ్రీసాయి వాటర్ ప్రూఫ్ వర్క్స్ గ్యారంటీతో మీ బాత్రూం లీక్స్, వాటర్ ట్యాంక్ లీక్స్, వాల్ క్రాక్స్, స్లాబ్ లీక్స్, వర్క్ పెయింట్ అందుబాటు ధరలో వాడక. ✆ 9701107676.

EDUCATION

TUITIONS

International Math's Olympiad (IMO) & Math's Academic & Competitive Coaching- Marripalem Vuda layout. ✆ 9182463908

Engineering Tuitions BE, B.Tech, Polytechnic, CA, Inter, ICSE, CBSE (4th-12th) Spoken English, Hindi, C, JAVA. ✆ 9347046459.

HOME TUITIONS

Elite Home Tuitions CBSE/ICSE/State 1std to10th, Inter +1,+2 All Subjects& Polytechnic best faculty is Provided ✆ 9490769067

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ ✆ 73862 01191

లోన్మేళా అన్నిరకాల బ్యాంక్లోన్స్ OD లోన్స్ తక్కువ వడ్డీకి టేక్ఓవర్ & టాపాప్ చేయబడును. బిల్డర్స్ సైట్ కొనడానికి కనస్ట్రక్షన్స్కి లోన్స్ చేయబడును. వర్క్ ఫ్రం హోమ్, పార్ట్టైం జాబ్స్ కలవు. ✆ 9133036645.

బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీ నుండి గృహ, విద్య, వైద్యం, వ్యాపార, వాణిజ్య భవనాలపై కొనుగోలు/ తనఖా రుణాలు తక్కువ వడ్డీ, ఫీజు లేదు. ✆ 9494835691.

SB లోన్స్లో Govt.Rtd ఎంప్లాయిస్కి 2 రో॥ పర్సనల్ లోన్స్. కొత్త వ్యాపారానికి ముద్ర లోన్స్, హౌసింగ్, మార్టిగేజ్ లోన్స్. ✆ 7780172539, 7207410495

LOAN MELA
◆ Home Loan @ 7.35% pa
90% of Property value 100% on Old Property Purchase
EMI START FROM @ 689/- PM PER LAC
(PMAY Subsidy upto 1.80 Lacs)
Loan for Self Construction
Loan for Site purchase
75% of Market Value
WE DO CASH SALARY
GROUP HOUSES
3 FEET ROADS ALSO
◆ HOME LOAN TAKE OVER & Top up @ 7.35%
LOAN FOR EDUCATION CENTRE
PROJECT LOANS TO BUILDERS
PERSONAL LOANS for Self Employed & Salary Employed
Upto 30 Lacs @ 10.55% to 13.5%
BUSINESS LOANS
NO PROCESSING FEE
NO HIDDEN CHARGES
Loans from All Govt. Banks Pvt. Bank and NBFC
SRINIDHI
99633 04466
99498 91166

FOOD

CATERING SERVICES

కనకమహాలక్ష్మి కేటరింగ్ (వైజాగ్) వివాహాది శుభకార్యములకు, ఇతర ఫంక్షన్లకు క్వాలిటీ ఫుడ్, క్యాటరింగ్ కొరకు కె.ఎస్.ప్రసాద్, మద్దిలపాలెం ✆ 9346304680.

HEALTH & CARE

AYURVEDIC

యోగా & ప్రకృతిచికిత్స కేంద్రము 15 సం॥ పిల్లలకు ఉచితంగా, వృద్ధులకు 50% డిస్కౌంట్తో యోగా నేర్పబడును. అన్ని ఆరోగ్యసమస్యలకు మందులు లేకుండానే చికిత్సలు చేయబడును. PCOD/ ఒబెసిటీ-సంతానలేమితో బాధపడుతున్నవారికి ఆస్తమా, ఎలర్జీలకు, Autism పిల్లలకు గ్యారంటీతో ప్రత్యేక ప్రక్షాలనా చికిత్స. ADD Health, MVP Colony. 7569902073

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution, Safe & Genuine (Govt. Licenced) SPL. in Termite & Cockroach. Coastal Pest Control. ✆ 7416532121, 8121219307.

Are you worried about termite in your house or office? One stop pest solution for cockroaches, bedbugs Call now 9331970561.

INTERIOR DECORATORS

RRNV Interiors & Constructions Interior starting per Sft from Rs.500/- 72078 31395, 98667 47418.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

భారతదేశంలోనే మొదటిసారిగా/ పరిశ్రమల రంగంలో ప్రత్యేక ప్రకటనలు/ ఏదైనా ఉత్పత్తుల అమ్మకం/ కొనుగోలు కొరకు సంప్ర॥ amaravati.hyd26@gmail.com ✆ 94403 78266.

MACHINERY FOR SALE

MEDICAL LAB INSTRUMENTS FOR SALE
1. UNICORN 230 FULLY AUTOMATIC BIOCHEMISTRY ANALYZER. MFG : VECTOR
2. TMT WITH SOFTWARE MFG : VECTOR
3. 100MA X-RAY PLANT MFG : CARESTREAM
4. 12 CH ECG MACHINE WITH REPORT. MFG : CONTEC
✆ 98496 36969

INDUSTRIAL SHED

FACTORY SHED FOR SALE
Size 160x52 Ft
Price Rs.80 per Sqft (Negotiable)
Location : ANANDAPURAM
8977636919

PROFESSIONAL SERVICES

ASTROLOGY

Sree Nithya Astrology & Vastu Consultation, corrections & remedies for all problems 7995805015.

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సీ' వ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9248445591

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసి రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్. 8919106992, 9059595022

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

REAL ESTATE

GENERAL

Are you a layout owner looking to boost sales? Partner with us. We specilaze in promoting layouts across in vizag. ✆ 9908973321

VMRDA APPROVED PLOTS FOR SALE
2000 sq.yds in Gated community Villa project, 80ft Road, DORATHOTA ROAD, BHEEMILI
260 Sq. yds at DABBANDA, Near SIMHACHALAM
FLAT FOR SALE
2BHK 1125 sft East facing with all amenities Beside CID OFFICE, PINAPLECOLONY
Contact direct owner LORVEN INFRA
✆ 9849999852

WANTED
VMRDA & RERA APPROVED LAYOUT FOR MARKETING
32 years experience, having qualified team and wide customer base.
OWNERS MAY CONTACT DIRECTLY
ASR ESTATES AND CONSTRUCTIONS.
✆ 888 555 6575

కోహినూర్ హిల్స్ లేఅవుట్ కొత్తవలసలో 1200 గ॥ ప్లాటు (90x120) అపార్ట్మెంట్ కన్స్ట్రక్షన్ కొరకు డెవలప్మెంట్కు ఇవ్వబడును. ఆసక్తిగల బిల్డర్స్ సంప్ర॥ 8885611779.

వైజాగ్ సిటీ పరిధిలో (గూగుల్ డేటా సెంటర్) గజం 15000/- హైవే రోడ్డు ప్రక్కన గ॥ 7 వేలు, ఇండిపెండెంట్ ఇల్లు 40L ✆ 7661973283, 8374482518

వైజాగ్, భీమిలి, ఆనందపురం, తగరపువలస, భోగాపురం ఏరియాల్లో ఉడా అప్రూవ్డ్ ప్లాట్లు అమ్మాలన్నా కొనాలన్నా వెంటనే సంప్రదించండి. ✆ 9715971579.

విశాఖలో ఫ్లాట్స్/ప్లాట్ కొనాలనుకుంటున్నారా లేదా అమ్ముకోవాలనుకుంటున్నారా &కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలనుకుంటున్నారా సంప్ర॥ APRERA ఏజెంట్. 9948477979

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

AKKAYYAPALEM

2 BHK (W/F) with Cupboards in Sri Ram Enclave at Akkayyapalem Abidnagar Coastal Bank Bldg. No Brokers. 9848020990.

FLATS FOR SALE
AKKAYYAPALEM (VIDYUT NAGAR)
(4 Months to occupy)
3 BHK FLATS East Facing 1680 Sft 3rd & 5th Floor.
✆ 9885677206, 8977897777

980 Sft W/F 2 BHK Lift, Car Parking, Kailasapuram, 560 E/F, Allipuram 1 BHK E/F Thatichetlapalem. Contact: 9121538353.

1350, 1450, 1662 Sft. North & West facing Flats in Seethammadhara & Akkayyapalem. Contact: 8885926926, 9553894444.

ANAKAPALLI

2&3 BHK Deluxe Flats Car Parking, Lift, Generator @ New Colony, SR Hotel Backside, Anakapalli. Booking. 9885657999.

3BHK Dlx 100 Ft. Road Facing Flat Car Park, Lift, Gen. @ Ring Road Nr. Rly. Station, Anakapalli. Work in Progress. 9885657999.

BEACH ROAD

NEW FLAT for SALE
3 BHK Flat - 1850 sft.
Second floor, Sea View, Greenery, Total interior work done, All amenities,
READY TO OCCUPY
Car Parking, walkable distance to beach, Official area,
MAHARANIPETA, Visakhapatnam.
Ph: 99635 96589

FLATS FOR SALE
Ready to Occupy 2000 Sft 3 BHK
Chinna Waltair, Near Vuda Park, Beach Road
Cont: 8008153335

5520 sft Fully Furnished Luxurious N/F 4 B/R Duplex Flat with Sea View 4 & 5th floors Total VRV A/C (incl.washrooms) Home Theater, Office, Servant Room with 3 Cars Parking is for Sale at Kirlampudi Layout Con: 9849688299

3BHK Flat Sale at Chinawaltair, 1880 Sft Group House, 2 Car Parkings with Furniture. ✆ 7981593694.

Sea View Flat R.K. Beach 1)3BHK S/F 1450 Sft. 1.35 Cr., 2)2200 Sft. E/F 3BHK Sft.: 11000 Negotiable. Con.: 9395111133.

FLAT FOR SALE
EAST POINT COLONY
4100 Sft 4BHK DUPLEX FLAT
3 Car Parkings
9849279035

CHODAVARAM

చోడవరం జంక్షన్ కోఆపరేటివ్ కోలనీలో 2 BHK 1156 Sft. E/F 5th ఫ్లోర్ అమ్మకానికి కలదు. @ 23 లక్షలు మాత్రమే. ✆ 9885215580.

DWARAKANAGAR

2BHK 1228 Sft. Premium Flats North Facing Ready to occupy (No GST) Nr. BVK College, Dwarakanagar. Ph.: 9542794669/ 9492458777

GAJUWAKA

Celest 3BHK East Facing 1650sft Flat for Sale. Gated community in Gajuwaka. Call : 9494019000

FLATS FOR SALE
గాజువాకలో
3 బెడ్రూం ఫ్లాట్స్
కేవలం 38.99 లక్షలకే
(ఉచిత క్లబ్హౌస్ సదుపాయాలు, జనరేటర్, విద్యుత్ మరియు అన్ని సౌకర్యాలు కలిపి)
కొన్ని ఫ్లాట్లు మాత్రమే
గృహ ప్రవేశానికి సిద్ధంగా కలవు
✆ 77939 31000 70938 14153

DELUX FLATS FOR SALE
ALL FLATS AS PER VASTU
3 BHK - 1330 Sft
2 BHK - 1135 Sft
@ Pantulu Gari Meda GAJUWAKA-Nr. NH Road
Work in Progress
91210 37765
89196 10262

E/F 1000Sft 2BHK Near by Park, Timpany School Main Road Side Flats VUDA Colony Ready to Occupy, Gajuwaka. ✆ 9603626627.

3BHK 1350 Sft. F/F & 3rd Flr. W/F Car Parking @ Sri Vardhini Heights 1 Matrusri Nagar, Duvvada Sale. 8438137506, 9701161045.

Flats for Sale Sramikanagar 2&3 BHK 1400 SFt. with Car Parking East & West Facing. Gajuwaka 9948700138, 8143251873.

2BHK Ready to Occupy N/S/Facing 1050 Sft. Lift, Generator, CCTV, Car Park @ VUDA Phase-II, Gandhinagar, GWK. ✆ 8333871177.

3 BHK IN GAJUWAKA
READY TO MOVE
CHINNAGANTYADA
NEAR CMR CENTRAL
✆ 8977999861

JAGADAMBA

Group House Flat for Sale (1100 Sft) G/F AVN College Down Left Side 6th Building Opp. To Dilip Sweets Shop Main Road Near Purna Market. 9391155009/ 9393100456.

KOTHAVALASA

2BHK 850 Sft. Flat for Sale. Fully Furnished 100% Vastu East Facing at Kothavalasa UDS 30 Sq.Yds. 8008785134, 7893501869.

KOMMADI

E/F 3BHK Flat 3230 Sft. @ Kommadi NH Gated Community 5th Floor with beautiful view and ventilation. 9392959008.

2Bed Room Flat for Sale West Face Shivashakti Nagar Blue City Kommadi Jn., Vizag. Ph: 9246616299.

FLATS FOR SALE
2 BHK - 1078 Sft.
East Facing 5th Floor in SQUARE ONE APARTMENTS
@ Annam Raju Layout, KOMMADI
Opp. Gayatri Womens College
✆ 7801002502

Ready to occupy 3BHK West Facing Flats for Sale. AU Teachers Layout, Kommadi ✆ 9866546660, 7989983359.

2bhk flat for resale near kommadi raithu bazaar. east facing 954 sft. With car parking. Contact: +91 8374923532

855+60 Sft 2BHK, 4 years Old Flat 4th Floor, E/F Nr. NH-5 Teachers Layout Kommadi Road Contact: 9492959596, 9618427958.

NEW 2 BHK FLATS FOR SALE
1134 sft. W/E facing Flats with car parking, lift & Generator. Ready to occupy.
Carpenter colony, near IOC Petrol bunk.
KOMMADI
✆ 81218 31666

KURMANNAPALEM

3BHK Aganampudi 1500 Sft. East/ West Facing only Top 2 Flats Under Construction. Steelplant Road, Srinivasanagar. 8008843568, 9000804070.

3 BHK 2000 Sft N/F 2nd Floor Lakeview Near Gayatrimatha Temple Nr. Kurmannapalem Ready to Occupy. Ph: 8332960355.

3 BHK 1223 Sft S/W Facing with Cupboards Lift Car Parking 3 Yrs old Vadlapudi Nr. Sivalayam VEPZ Road. ✆ 9949701827.

FLATS FOR SALE
READY TO OCCUPY
NO GST
2 BHK-1065 sft
35,99,999/- (North Facing)
3 BHK-1425 sft
50,99,999/- (East facing)
AGANAMPUDI
Duvvada Rly. Station Road
✆ 78937 67622

MADHURAWADA

3BHK 1580 Sft East & 2 BHK 1220 Sft West Flats for sale. Facing 60 Ft Rd., 2nd Bit from 100 ft Rd., Opp. SBI Saipriya Layout. ✆ 9966671599.

2 & 3 BHK Brand New Flats for sale at 100 Feet Road Nagarampalem Madhurawada. No GST. Contact : 7993134477.

P.M. Palem, Gayatri Nagar Rd No 4, Brand New Deluxe Luxury Flat For Sale. 3BHK 2000 Sft. 1 Flat Per Floor. 1st Floor Available. Gen, Lift, Car Parking, CCTV Facilities. Ph: 8977982709

2&3 BHK New Flats at PM Palem 2nd Bus Stop E&S/F @ 43L & N/F @ 62L. 1050 Sft E/F @ 4800/- Sft. 1st Bus Stop. ✆ 9494432404.

FLATS FOR SALE
MADHURAWADA
near RTC Colony
2 BHK 1050 sft north & south facing with Premium Specifications
PRIME ELEGANCE
READY TO OCCUPY. @3,999/sft
77023 23749
93908 68878

NEW FLATS FOR SALE
MIDHILAPURI VUDA COLONY, ROAD OPPOSITE TO ICICI BANK
MADHURAWADA.
3 BHK - 1420 TO 1515 SQ.FT.
NORTH / EAST / SOUTH FACINGS
NO GST - READY TO OCCUPY
OC ISSUED BY GVMC
LAST FEW FLATS
8822882828, 7075425471

FLAT FOR SALE
3BHK 2000 Sft Flats
Ready to Occupy, Very Nr. to Highway Road @ MPR Residency, Srivalli Nagar Madhurawada Behind GVMC Zonal Office (Cost 75Lakhs)
Only 1Flat Available
PH: 8985079692

Flats for sale, 3 Bhk E F 1400 sft, W.F. 2 in, Avk Sri Krishna Towers, P.M. Palem Madhurawada, Contact, Dr. Ramesh: 9581410100.

Visakhapatnam, Madurawada: 3BHK E/F, 1360 sft, interiors, amenities at Revallapalem for sale. 54L, Near Srinivasa School, adj. Gayathri Engg. college. ✆ 9490755489, 8247754600

Ready to Occupy 2,3 BHK Deluxe Flats for Sale. Putty, Car Parking, Generator. P.M.Palem Nr. 1st Bus Stop No GST. 8106696666.

2BHK 960 Sft. E/F Flat 4th Flr. with Lift, Car Parking, 3rd Bus Stop Main Road PM Palem. Contact: 9182650432.

2BHK 1000Sft+ 80Sft C.P. G/F 10Yrs. Old, N/F at P.M.Palem, 2nd Bus Stop. Close to Main Rd. Lift, CC Cameras, Generator 7702270515.

Ready to Occupy 1750+80 Sft 3BHK Flat E/F Nr. NH-5 Midhilapuri VUDA Colony, Madhurawada. Contact: 9492959596, 9618427958.

1050 Sft. 2BHK Furnished S/F 5th Flr (2 Yrs Old) @ 59 Lakhs *1560 Sft 3BHK E/F, 3 Yrs Old. 5th Flr, 79 L, PM Palem. ✆ 9246643439

1850 Sft 3BHK Deluxe flats For Sale Mithilapuri VUDA Colony Each Floor 1 flat 100% Vasthu Nr. Main Raod. ✆ 8977391434.

P.M.Palem Flat For Sale. 3BHK 1500 Sft. Near Sanketika Engg College. Car Parking, Gen, Lift, CCTV. Ph: 7842189511

3-1/2 yrs old Flat +interiors- 1050 S.Ft.- North face, 5th Fl. (top)+Car Park., Near Sankethika College, P.M.Palem, Visakha- Cost Rs.50 Lakhs. Cont: 8330981053 or 9866134847.

Madhurawada RTC Colony 3 Floors. Ready to move New Building each Floor 1850 Sft. 4600 Sft. East Flat Sale. 7989132561.

2 BHK 900 Sft E/F 5th Flr Flat, Car Parking Ravellapalem Abutting 100 Ft Bakkannapalem Road 10 Yrs. Old. ✆ 7842171212.

FLATS FOR SALE
◆ MADHURAWADA ◆ KOMMADI ◆ P.M. PALEM
◆ 2 BHK-1050 Sft. E/F
◆ 2 BHK-1240 Sft. E/F
◆ 2 BHK-1075 Sft. E/F
◆ 3 BHK-1615 Sft. S/F
◆ 2 BHK-1100 Sft. N/F
Handover Shortly
Direct Owner / Builder
✆ 6305272331

FLAT for SALE
MADHURAWADA
(Near Sub-Registrar Office)
2BHK - 925 SFT. W/F
FLAT in MVV OZONE, Gated Community, UDS: 23 sq.yards, 8 Years Old with Car Parking / LIFT / Generator. Cost Rs. 35.99 Lakhs
Ph: 90638 01556

మధురవాడ ద్రోణంరాజు కళ్యాణమండపం దగ్గర 2BHK 1100 Sft., W/F, 7 Yrs. ఓల్డ్, 5th ఫ్లోర్ @ 47L. UDS 40 గ॥. కార్ పార్కింగ్ ఫర్ సేల్. ✆ 8309887784.

2బెడ్ న్యూ సౌత్ ఫేస్ ఫ్లాట్ ఫుల్ ఇంటీరియర్ వర్క్తో అమ్మకం. లిఫ్ట్,జనరేటర్,కార్పార్క్, ఫుల్ గ్రౌండ్ వాటర్ P.Mపాలెం లాస్ట్ బస్స్టాప్ దగ్గర. 9704991797.

MVP COLONY

3925 sft East face 1flat per floor. 2car parking, N-E 2 road corner, Prime location Lawsonbay Colony. ✆ 8978763496

Pedawaltair 3 BHK (1270 Sft. & 1490 Sft.) 4 BHK 3000 Sft. Nr. Visakha Eye Hospital and MVP Colony 3 BHK 1295 Sft. Flats for Sale. No GST, Ready to Occupy @MVP Sector-1. ✆ 9888859333.

3BHK 2025 Sft E/F DLX Flats 5 Floors Each Floor One Flat @ MVP colony Sec-6 Hand over in 3 Months 7999/- Sft. ✆ 9505026333, 9246671272.

Lansum SQUARE
FLATS FOR SALE
Opp. MVP DOUBLE Rd.
Premium, Spacious
East & West Facing
CITY & SEA VIEW
READY TO OCCUPY
3BHK-2165 sft - 2965 sft
OXYGEN TOWERS
F No. 3207, 2685 sft
CONTACT
93460 38244
77939 44443

FLATS FOR SALE
READY TO OCCUPY
MVP COLONY
3 BHK each Flr. single Flat
2300sft Luxury New Flats north facing like Individual House (Flats) with Premium Specifications @ sec-11, MVP Colony, VIZAG
9000922731
9866122731

FLATS FOR SALE
2100 Sft North East corner Flats For Sale in 60 feet Road, Opp. AUTOBAHN, Lawsons Bay Colony, Near Nandi Temple, Visakhapatnam.
Ph: 80080 14447

2BHK 1000 Sft. E/F Flat with Lift. Only Scooter Park, 4 Yrs. Old. Beside Ramalakshmi Appt. Pedawaltair 52 Lac. ✆ 9848492948

Ready to Occupy. New 3Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph: 9949292699

2BHK 840 Sft. N/F Old Flat with Car Parking. Cup Boards, as Vastu Nr. Ushodaya Jn., Pedawaltair. Sale. Ph.: 7382921849.

Continued on Page No's 16 & 17

SRI SURYA CONSTRUCTIONS
GATED COMMUNITY
@ CHINNAMUSHIDIWADA, VISAKHAPATNAM
2 BHK & 3 BHK FLATS
Ready to Occupy
3699/- PER SFT.
✆ 9652 33 4448 | 8358 88 5999

Your Choice, Your Price ~~5999/-~~
Premium Corner Units ₹ 5499/- sft
Special Selective Units ₹ 4999/- sft
HURRY! Avail Limited Flats only
Premium Gated Community
MVV GREEN FIELD
LIVE THE PRIME LIFE
YENDADA
5 ACRES, 4 BLOCKS
2&3 BHK, 550 UNITS
1250 TO 2479 SFT
G+5 Floors Club House with Top Class Amenities
READY TO MOVE
NO GST
✆ 95179 91799

3 BHK FLAT@YENDADA FOR THE PRICE OF 2 BHK@YENDADA
MVV & MV SUNRISE
Nearest to all upcoming IT companies, Malls, Star Hotels & Metro stations
SPECIAL OFFER ~~4999~~ ₹ 3999/- sft
READY TO OCCUPY
NO GST
Limited period offer! hurry
HURRY! LAST FEW FLATS AVAILABLE
3 BHK FLATS 1595 to 2258 Sft.
RTC Colony, MADHURAWADA
✆ 99486 61600

From the makers of Prestigious MVV City
MVV BUILDERS
MVV GV THE GRAND
Just Pay 10%* to BOOK
Company will pay your interest for 24 Months*
Andhra's Mega Luxurious Gated Community
Resort style Lifestyle
~~5999/-~~ ₹5499/- sft Block: 2,3,4,5 for Limited Flats Only!
~~6999/-~~ ₹6499/- sft ICONIC Block-1 for Limited Flats Only!
✆ 99486 61600 / 98489 16600
NEAR CRICKET STADIUM, MADHURAWADA
9.5 Acres | 5 Blocks | Clubhouse 75000 sft | 2&3 BHK | 1390 sft to 2090 sft | 285 mtrs away from NH | 100 ft & 80 ft Road approach

Avinash PROPERTIES
Handpicked property with real values
PREMIUM PLOTS AT PRIME LOCATIONS
R. TALLAVALASA Commercial VMRDA Approved Plotwith 80" ft road facing, behind SASI College 266 sq. yds
TAGARAPUVALASA Y Jn, Commercial VMRDA Approved Plots, NH-5 facing 183 & 366 sq. yds.
SRI CHAKRA SAI MEADOWS at DAKAMARRI Close to Highway & Educational Institutions 80, 180, 240 sq. yds
Ph: 9989773031, 9866844433

FLATS FOR SALE
READY TO OCCUPY
3 BHK 1272 Sft.
2 BHK 1069 Sft.
NO GST
100% Vasthu Complaint
Excellent Car Parking
Very near to CMR Central, D-Mart, Renowned Schools
@ GAJUWAKA
Contact: 9908734267, 9949618495

Ready to move in
1950 sft. 3 BHK EAST FACING
SAI SREE'S SAROVEER APARTMENTS
A New Home for A new begining
100% Vaasthu
All 3 BHK Flats
Sai Sree CONSTRUCTIONS
Cont.: 7799245679
Sector-12, Near Ushodaya Junction, MVP Colony

LUXURY DUPLEX VILLAS READY TO MOVE
CHINAMUSHIDIWADA, PULAGALIPALEM
110 Lakhs
Upcoming Vepagunta to Juttada 80 ft. Road adjacent
Upcoming Google Data Centres tarluwada and adivivaram 10 min drive
North, South, East Facing available
The best Quality and Location
Total 40 Villas + Club House + Park
3 BHK & 4 BHK Luxurious Villas
100% VAASTU
YATI COLONY VINAYAKA ESTATES
SCHEDULE A VISIT
✆ 98855 40776, 95506 40776, 89787 57073

Vaibhav Aavaas
@ Atchuthapuram
Behind HP Petrol Bunk, Duppituru Village, Vizag.
Sri Vaibhava Sai Homes Pvt Ltd.
Flat Sizes: 790 Sft to 1000 sft
2 BHK Flats Starting from 24 lakhs
Including
Air Conditioner
Geyser
Chimney
Wood work
Modular Kitchen
Rental Guarantee from the day of Registration
For Details Contact Ph: 89889 62777, 81423 45687

EENADU Classifieds

FLAT FOR SALE

MADDILAPALEM

3 BHK East 1500 Sft. UDS 60 Sq.yds, 2nd Floor, Corner Flat, At Maddilapalem, Opp. Krishna college ✆ 9652236857, 9030036857.

3BHK 1450 Sft 2nd Flr Fully Furnished 1 Car Parking & Bike Parking Nr. Krishna Clg. HB Colony Road. Cell: 9866223374.

1000 Sft. 2BHK E/F 2nd Floor 65L, 1300 Sft. 3BHK W/F 3rd Floor 85L. Lift. Car Parking 7Years Krishna College. ✆ 9553311004.

Sivajipalem Premium Flat Sale. 2 BHK 920 Sft North Facing. Opp. Sivajipark Road. Cont: 9866122731, 9000922731.

New 3BHK with extraordinary Interior for Sale Opp: Krishna College Main Gate Maddilapalem Ph: 7702892529.

MURALINAGAR

3 BHK S/F 1601 Sft. NGGO's Colony, Kapparada Ready to Occupy Lift, Carparking Generator, Fully Furnished. ✆ 9492708989.

FLAT for SALE
975 Sft - 2BHK, 3rd floor, North east facing, with single bathroom, deluxe flat with modern interior at VS PLAZA, with car parking - Nr Vuda Community Hall, MADHAVADHARA.
✆ 85689 66666, 98661 92229

N A D

2BHK 1050 Sft Flat For sale with High Quality Interior Woodwork, Marble Flooring, 2nd Floor, Lift & Carpark at APSEB Colony, near Saibaba Temple, NAD Jn. No Brokers Pls. ✆ 9182957597.

PENDURTHI

2 BHK 1000 Sft & 3 BHK 1260 Sft, Near Police Station, Pendurthi Centre, Zudio Backside. Contact: 8886216096, 9393108858.

NEW 2 BHK FLAT FOR SALE
900 sft. S/F 3rd floor Flat with car parking, lift & Generator. Ready to occupy, near Sarada Peetham CHINAMUSHIDIWADA
✆ 87909 29190

RAMNAGAR

75 Lakhs Jail Road Jn. East Facing Flat 1050 Sft.+ Car Parking 80 Sft. 4 Yrs. Old Fully Furnished work. Ph: 7893017191.

3BHK premium NRI flat. Nowroji Rd.Urgent Sale. City Center.1900sft, S/E Entrance, 100% vastu. Ph: 6302481714, 9666635454.

RUSHIKONDA

2625 Sft, E/F, 3 BHK, Each Floor Single Flat, Opp. Radison Blue Hotel, Beach Road, Rushikonda. Cont: 8977810236.

FLATS FOR SALE
2 BHK-1150 & 3 BHK-1570 SFT
READY TO OCCUPY
NO GST
Available 2 BHK only
BRINDAVANAM
Beside ISKCON TEMPLE, SAGARNAGAR
Lansum Properties LLP
✆ 98488 55569

SIRIPURAM

FLAT FOR SALE
2BHK 1057 SFT. South Facing 5th Floor Flat (30Yrs old) A BLOCK SEASHELLS Nr.NAVY HOUSE, back-side WALTAIR CLUB
PH :73495 72001

COMMERCIAL FLAT FOR SALE
2985 SFT LUXURIOUS COMMERCIAL FLAT FOR SALE at Siripuram with Ready Rental Income from Reputed Tenant
✆9849188822

2 BHK, 1370 Sft- 60 Sq.yds UDS, N/F flat @ Facor Layout, Sampath Vinayak temple road. Call: 9885597645, 9515285952. www.hanureddyrealty.com

SEETHAMMADHARA

Sale - 1320 Sft. E/F 4th Flr. Flat @ Sri Sampath Castle, S-Dhara, Nr. Ganesh Babu Child Hospital, Car Park, Lift. ✆ 8919698728.

1975 sft, 3BHK, S/F, 4th flr, 5 yrs old, UDS: 70yrd, Cozy interiors, nr TPT colony, Setamdhara, nr. Laddu Gopal, Rate: 1.8 Cr., fix Ct: 9866323041

FLATS FOR SALE
Ready to Occupy 1240 Sft. New 2 BHK East Facing Flats For Sale
Opp. Kashtriya Kalyana mandapam Seethammadhara, Visakhapatnam
Contact: 91007 58261

FLATS FOR SALE
Ready to Occupy 1150 Sft. New 2 BHK North & South Facing Flats For Sale
Behind Volo office, Nr. Children park Seethammadhara, Visakhapatnam
Contact: 70930 52225

PREMIUM FLATS FOR SALE
3 BHK 2,100 SFT. EAST FACING FLATS
Ready to Occupy
MBC CONSTRUCTIONS NRI HOSPITAL ROAD, SEETHAMMADHARA, VSP
9030309030, 9666669890

DELUX FLATS FOR SALE
ALL FLATS AS PER VASTU
All 3 BHK Premium Flats
2200 Sft & 1850 Sft
@ Seethammadhara North Extension Layout
Work in Progress
91210 37765
89196 10262

2B/R 1060Sft, S, 1100, 2 B/R, E 1400, 3 B/R S @Seetammadara, 1500, 3 B/R Akkayyapalem, 1100 2B/R Yendada. ✆ 7674909589, 8688926789.

1750 Sft 3Bedroom Flat 2Yrs. Old Fully Furnished Flat for sale at Seethammadhara, Doctors Colony, 9985125184, 8247470346

Rs.6999/Sft Luxury 3BHK 2450 Sft New Flat. North East Facing. 100% Vastu, Lift, Generator, 2 Parkings. Ph: 7893126804

1150 Sft, 2 BHK, E/F - 60 Lakhs. Flat @ KRM Colony, Vizag. Call: 9908909298, 9154358777, www.hanureddyrealty.com

2BHK Flat for Sale. 35 Years Old UDS 40 Sq.Yds. at Seethammadhara North Extension. Contact: 9492623355.

2BHK Flat Sale. 840 Sft. UDS 44.4 (Sq.Ys.), F-4, Ground Flr., Carpark. Aradhana Appts. BLS Layout, Loan available. ✆ 9052130778.

2 BHK & 3 BHK flats for sale in Seethammadhara and PM Palem. Contact: 7993833919.

Seetamdhara, Balayya Sastry Layout, On Port Stadium Backside Double Road, 2 Bhk, 950 Sft For Sale, Contact: 9100038869.

SUJATHANAGAR

FLATS FOR SALE
3 BHK 1500 Sft. E/W/Facing, Premium Specification, VUDA Site, Lift, Generator, Car Parking, 60 Feet Road, SUJATHANAGAR. Walkble distance from BRTS Road.
9989077663, 9441935055

42L&75L 3 BHK W/F Ready to Occupy & E/F Under Construction in Krishnarayapuram just 400 Mts BRTS ✆ 9912120077, 9866116165

2 BHK 1200 Sft W/F 3rd Flr 4 Yrs old, Fully Furnished Techno Heights. Loan Avail. Sujathanagar ✆ 9989077663, 9441935055.

New 2BHK Premium Luxury West Facing 1100 Sft. Flats Sale @ Sft. 3000/- Nr. Jogulamba Bus Stop, Chinamusidiwada. 8143872529.

2BHK, 3BHK Deluxe Flats with car parking near BRTS Main road, Purusotapuram. Work in Progress. Bank loans. ✆ 9052222246.

SHEELANAGAR

విశాఖపట్నం: షీలానగర్, వెంకటేశ్వర కాలనీ, రోడ్ నెం.5 1st ఫ్లోర్ 2BHK ఫ్లాట్ అమ్మబడును. Cell: 89889 89222, 98482 12612.

TAGARAPUVALASA

1120Sft., East/West Facing 2BHK with Puja Room & Car Parking Royal Abode Nr. Basara Degree College, Tagarapuvalasa Jn. Ph: 9908612333

Tallavalasa near Tirumala School, Close to Highway 950sft North & South Facing New Flats for Sale. ✆ 7569397533.

YENDADA

Yendad Spark Gvr Enclave 2 BHK 1150 sft Fully Furnished Flat For Sale Call: 9885110815.

FLATS FOR SALE
Ready to Occupy 1750 Sft. New 3 BHK North Facing Flats For Sale Near Soma Restaurant Behind Petrol Bunk
Yendada, Visakhapatnam
Contact: 70930 52225

FLAT FOR SALE
GATED COMMUNITY, 2 BHK, 1110 SFT., NEW FLAT, 1ST FLOOR EAST FACING
VAISAKHI SKYLINE, YANDADA, VIZAG
✆ 8184815118
✆ 8520957200

MK ONE
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS APARTMENT
Gated Communitiy
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

LUXURIOUS FLATS FOR SALE
Luxurious
3 BHK NEW FLATS @ YENDADA EAST & WEST FACING, AREA 2876 Sft, CLEAR TITLE; RERA APPROVED; No GST
9393740888

Yendada Valley Front Apartment 1730 Sq.Ft. N/F Daspalla Layout, Senora Beach Resort Road. 7 Yrs Old. ✆ 9100956099.

3BHK (S/F) 1300 Sft. Fullcup Boards, Car Parking, Lift, No Mediators, Yendada Petrol Bunk Back, Vivekanandanagar. 9908402668

3 BHK New N/F with Pooja Room 1625 Sft Canara Bank Backside Nr. SkyPark Yendada No Brokers Pls. 9848419417, 9866546660.

Flat for sale 2325Sft, carparking 150Sft, Flat No.401, Entire 3rd Floor, E/F Undivided Share 85 Sq.yds @ Vivekananda Nagar, Yendada, Vizag (Direct parties only): 9246620037

GENERAL

2790 Sft 3BHK 3rd Floor East Facing Maharanipeta Ocean View Apartment 2 Car Parking. Ph: 9177795837.

2BHK Flat for sale. 1128 sq.ft. near Sampath Vinayaka Temple, Asilmetta. Full city view, great ventilation. ✆ 9963941888

2BHK 1125 Sft East & West Facing Flats for sale at Pineapple Colony Arilova, with Car park. ✆ 9866909622, 7396663627.

NEW 2 BHK PREMIUM FLATS FOR SALE
1062 sft. N/S facing Flats with car parking, lift & Generator. Ready to occupy at AU OUT GATE
✆81218 31666

FLATS FOR SALE
2 BHK, 1200 Sft., E/W FACING at RUSHIKONDA.
3 BHK 1800 Sft., N/F at MITHILAPURI COLONY
SIRI BUILDERS
✆9397667799
8464912345

ఫ్లాట్ అమ్మకం
బీచ్ వాకింగ్ దూరం పద్మ 2 BHK, 4వ అంతస్తు, 1080 చ.అడుగులు, ఇంటి రిజిస్ట్రేషన్, U/S 35 చ.గజాలు, కార్ పార్కింగ్ ఫ్లాట్ వెంటనే అమ్మకం.
92466 11933
91003 49279

ఫ్లాట్ అమ్మకం
గాజువాక, గ్రీన్ సిటీ జోన్ నందు మూడవ అంతస్తులో 1100 చ.అ.లలో, ఫ్యాన్సీ పార్కింగ్ తో గల ఫ్లాట్ నెం.D2-406 యొక్క రిజిస్ట్రేషన్ ధర రూ.32,76,000/- గా నిర్ణయించడమైనది.
98496 36969

3 BHK సీతమ్మధార TPT కాలనీ, సింహపురి అపార్ట్‌మెంట్, NAD కొత్తరోడ్ ఏరియాలలో కొత్త ఫ్లాట్స్ సేల్. ✆ 9948446705.

ఫ్లాట్, పెందుర్తి, BRTS రోడ్, 2BHK Flat 850+80cp సౌత్ S/F లిఫ్ట్ కార్ పార్కింగ్ (6years old) వున్నదానిని ఇస్తాం రేటులో. 32 లక్షలు అమ్మకము ✆ 70755 53377

విశాఖపట్నం సీతమ్మపేట బాలాజీ నగర్, మధురానగర్ పాండురంగ పక్క అమృత ఎస్టేట్ గ్రౌండ్‌ఫ్లోర్ 2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 62815 56902.

HOUSE FOR SALE

ANAKAPALLI

ఇల్లు అమ్మకమునకు కలదు
అనకాపల్లి, గాంధీనగరం నందు 3,500స్క్వేర్ ఫీట్స్ ఇండిపెండెంట్ ఇల్లు (4.28 సెంటుల స్థలము) గుణముగల స్థలము నందు) అమ్మకమునకు కలదు. అంచనా విలువ 1 కోటి 99 లక్షలు ఆసక్తి గలవారు సంప్రదించగలరు.
9398149909

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+G+1) in 121 SqYds can get 24K Rent Excellent Property at Atpm. ✆ 9885824528.

BEACH ROAD

Villa for Sale 4000 Sft. Individual Villa, 4BHK 2 Car Park, Prime Location, near Novotel. ✆ 9550131313.

BHEEMILI

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. Ph: 9989831259

భీమిలి నేరెళ్లవలసలో 220 గజాలలో S/E కార్నర్ ఇల్లు, 182x81=1638 గజాలు S/F స్థలం అమ్మకం. ✆ 7981188649, 9490375968.

BHOGAPURAM

Premium Triplex/ Duplex Villas @ 6000/ Sft. onwards 200- 400 Sq.Yds./ City Luxury at Bhogapuram Prices ✆ 9121142835/ 33

DWARAKANAGAR

HOUSE FOR SALE
Independent 3 Floor House for Sale
@ DWARAKANAGAR 1st Lane extension 80x48=426 Sq.yds. North facing. Getting Rents> 1.5 Lakhs/M.
Ph: 7981324370

GAJUWAKA

311 Sq.yds with Old House North Facing for Sale at VUDA Phase-II, Gandhi Nagar, Nr Jug Jn. ✆ 9949798988, 8309853494.

గాజువాక శ్రీనగర్ దరిదాపు 100 చ.గజాలలో 3 Floors బిల్డింగ్ అమ్మబడును కలదు. Contact: 9394521999.

JAGADAMBA

Property for sale in SBI Colony, 300SY with house. NW corner. No Agents. ✆ 9000537306, 9922965404

KOTHAVALASA

పెందుర్తి దరి దేవరాపల్లిపాలెం వద్ద 124 గజాల న్యూ ఇండిపెండెంట్ G+1 హౌస్ అమ్మకం కలదు. లోన్ సౌకర్యం కలదు. ✆ 8790698889.

KURMANNAPALEM

Vuda phase-1 267Sq.yd S/F 40ftRd 3Store semi-commercial building For Sale Cellar+G+2 Each flr 2200sft. Ph: 7330767171

KAPULUPPADA

3BHK, Luxury Individual Villa, Fully Finished, 150 Sq.Yds, East, Chepaluppada, Gated Community. ✆ 9652236857, 9030036857.

MADHURAWADA

Individual House 66 Sq.Yds. W/F LIG Housing Board Colony, Near Ramalayam, P.M.Palem 2nd Bus Stop. Contact: 7702270515.

MVP COLONY

Independent House for Sale – MVP Colony, Sector 2, Prime Areal 2 BHK x 2 (Back-to-Back), 280 Sq.Yds, North Facing, 5th House from Main Road, Near More Supermarket, Sector 11. Price Rs.1,45,000/Sq.Yd - negotiable. Ph: 99868 27897, 98801 56834.

MURALINAGAR

3000 Sqyards G+1 Building for sale near Ramalayam Temple Two Road corner at Muralinagar. Contact: 9704012866, 7760232232.

MARRIPALEM

House for sale at Marripalem Jyothi nagar, area 240 sqyds, G +2 floor buildg, no brokers. ✆ 9618476777, 9989199630

104 ఏరియా గాయత్రీమాత గుడి దగ్గర 3 పోర్షన్లు ఇండిపెండెంట్ హౌస్ మేడ మీద షెడ్స్ అమ్మకం. గజం ధర:9400/- వేయబడిన సౌలభ్యం కలదు.8978280133

N A D

Old House 100 Sqyds (15x60) S/F 15 Ft Rd 100 Mts to Main Rd Opp. Gopalapatnam CMR 75L, Negotiable. ✆ 8309494629, 9966633166

PENDURTHI

Pendurthi - Juthada G+1 & Dplx. Indp. House, N/F, E/N, N/W, W/F, W/S in 160, 100, 111, 85 Syd's Loans availble. ✆ 9440165171, 9398796679.

N/E కార్నర్ 92 Sq.Yds. 1800 Sft. 3BHK డూప్లెక్స్ ఇల్లు దేవరాపల్లిపాలెం BRTS రోడ్డు నుండి 200 మీ 48 లక్షలు రెడీ. 8121359688.

36 లక్షలలో ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి ఉంది (120 చ.గ) అనకాపల్లిలో ఇల్లు పెందుర్తి బాలాజీనగర్ కాలనీ విలువైన గుడి దగ్గరలో వీరలక్ష్మనగర్ BC కాలనీ 6301815854.

సినిమాకి, పెందుర్తి, రాంపురంలో ఇంటి ఇళ్ళస్థలాలు అమ్మబడును. కొనబడును. పెందుర్తి సైట్ దగ్గరలో ఇళ్ళస్థలాలు కలవు. ✆7794988238, 6304405253.

SEETHAMMADHARA

233 Sqyds North Facing 7 Bed Rooms, 4 Bath Rooms Independent 2 Stored House at Seethammadhara. Cont: 7207134455.

SUJATHANAGAR

East Facing G+2 Floorwise east individual House North East VUDA Sites (Nearby Rd.) Sujatha Nagar & PDT. 9985522599, 9966584548

SHEELANAGAR

2 Floor Individual Building for Sale 338 Sq.yards Measurment 40x76 BHPV Employee Layout MIG Sheelanagar ✆ 9848456658

GENERAL

BUILDING FOR SALE @ LANKELAPALEM, RK LAYOUT
200 Sq.yds Stilt + Ground + 2 floors building, Each floor Two flats (Total 6 flats) Total building given for rent. Rental income from the day of registration. Present rent 45,000/- per building.
Ph: 94917 65335

For sale on plot 426sq.yards with duplex house, F/N Dasapallahills, Vizag only genuine buyers. cont: 7674838202

One Town - Kanchara Veedhi near to Beach Road 65 Sq.yds, 2 Floor House for Sale Contact: 9246154216.

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

120 చ.గజాలు 3 పోర్షన్స్ ఇల్లు 1 BHK పోర్షన్ / GVMC వాటర్ కనెక్షన్ కాలనీ Sec-4, ఆరిలోవ 40 Ft రోడ్డు అమ్మకం. ✆ 8074674442.

వేపగుంట 2KM దూరం సాయిబాబానగర్ లో 30' రోడ్డు N/F 142 గజాలలో G+1 (2ఇల్లు) ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. 9885624423, 8142332603.

ఆరిలోవ శ్రీకాంత్ నగర్ డబుల్ బెడ్ రూమ్ & సుపర్ ఫ్లోర్ ప్రాపర్టీ సేల్ కేతుపడును. నెల 22,000/- రెంట్. 8019301264, 8019501264.

శ్రీకాకుళం పట్టణం రైతుబజార్ ఇంటర్ జగన్నాథస్వామి వారి ఆలయం ఆవరణ వద్ద ఫ్లాట్స్ 60 అడుగుల రోడ్డు 150 చ.గజాలు ఇల్లు మరియు ఖాళీ స్థలం అమ్మకం కలదు. ✆ 8985008926, 7075480260.

పెందుర్తి - పోలీస్ స్టేషన్ దాటి 800 మీటర్లలో N/F, 150 గజాల్లో G+1, 3BHK ఇల్లు లోన్ సదుపాయం కలదు 96 లక్షలు నిర్ణయించిన ధర. 7842848977

VZM దాసన్నపేట రింగ్ రోడ్ కు 2KM లో పరిశ్రమలకు అనువైన 2BHK ఇండిపెండెంట్ హౌస్ & 2BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలదు. సం: 9393237788.

HOUSE FOR SALE
Visakhapatnam mid of the city for Sale Beautiful Duplex Villa at Pedawaltair, Near Visakha Eye Hospital, Vizag Good Location. Ready to Move constructed in 197 Square Yards 3000 Square feet North Facing Near to Park.
Ph: 85005 34442

LAND FOR SALE

ANANDAPURAM

ఆనందపురం- తర్లువాడ గూగుల్ డేటా సెంటర్‌కు వెళ్ళే రోడ్ ఫేసింగ్ లో 576 గజాల అమ్మకం. గజం ధర:9400/- ✆ 98666 23569, 99856 84795.

BHOGAPURAM

Bhogapuram mandal, gum city road, Ravi valasa-2 adj sites of 32 & 31cents Each. ✆ 9849124749

GAJUWAKA

8Acres of @ Gangavaram Village, Pedagantyada Mandal Nr.Gangavaram Port, Suitable for Industries or Warehouse. Ph: 7731946661

YELAMANCHILI

7.80సెం.వ్యవసాయభూమి యలమంచిలి- అచ్యుతాపురం వెళ్లే NH-16రోడ్ దారి రాంబిల్లి మండలంలో గొల్లలపాలెం వెళ్లే (NH-16నుండి1KM) 30ft రోడ్డు సమీపంలో సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుకు అమ్మకము కలదు.నక్కపల్లి దగ్గర. 9177310510.

GENERAL

66 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. జాతీయ రహదారి సమీపంలో అరకులోయ గ్రామం. అల్లూరి సీతారామరాజు జిల్లా. సంప్రదించవలెను 7799229993.

హైవే రోడ్ నుండి మారుమూల వెళ్ళే రోడ్ లో 2K.M. దూరం లో మెయిన్‌రోడ్డును ఆనుకొని 70 సెంట్లు భూమి అమ్మకం. ✆ 7207345777, 9640352090.

PLOT FOR SALE

CHIKKADPALLY

Baghamberpet PRIME Location Plot 120 Sq.yard/ 1080 Sqft Contact: 9884758983

ANANDAPURAM

Vuda Approved PLOTS FOR SALE
167 & 200 Sq. Yds at "TARLUVADA"
Anandapuram Mandal, Visakhapatnam.
✆ 9848322201

Google Data Center, Nr. VMRDA Plots Anandapuram, Tagarapuvalasa & Bhogapuram Highway facing with Loan. ✆ 9494794937.

Google Data Center @ Tarluvada (IT-HUB) Premium Plots 40 & 60ft Roads Meni-Rest & Swimming Pool Bank Loan. ✆ 8309646918.

642 Sq.Y. LRS approved Site for Sale with Compound Wall, Vellanki Very Near to Dorathota Main Road. Int.: 9246613788.

240 Sqyds E/F & W/F at Anandapuram & 500 Sqyds W/F, at Revidi @ 12,999/- * 3436 Sqyds Bhogapuram. @ 2,999/-. ✆ 9246643439.

Google Data centre near by VMRDA layout 167, 267, 400, 500, 1000, sq.yds for sale. ✆ 9966311167.

166 Sqyds & 174 Sqyds E/F VUDA Nr. Tarluwada, Anandapuram & Savaravilli, Bhogapuram for Sale. Cont: 6301125247.

Anandapuram Jn., Palavalasa 740 Sq.Y. E/F Registered Land after Tollgate near NH5 toward Anandapuram ✆ 9490177389.

PLOTS FOR URGENT SALE
VIZAG 'G TARLUWADA GOOGLE DATA CENTER / IT HUB
VMRDA LP NO: 38/24
BANK LOAN FACILITY
SPOT REGISTRATION
OWNER PLOTS - 200, 400, 800 Sq.yds with 60, 40 Ft. Roads
@ BAKURUPALEM 150 Ft Road., Nr. Petrol Bunk & BUS Stop.
✆9346516388

ఆనందపురం గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో VMRDA, RERA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మబడును బ్యాంకు లోన్ స్పాట్ రిజిస్ట్రేషన్ @13999/- గజం. ✆ 7702867555, 7337584639.

ఆనందపురం రామలింగాపురంలో హైవే 1KM దూరంలో హౌస్ కట్టుకోవడానికి వీలుగా 167 (30x50) గజాలు ఇమ్మీడియట్ స్పాట్ అమ్మకం కలదు. 9951889119.

ఆనందపురం నందు ఆది గూగుల్ డేటా సెంటర్ కేవలం 5KM దూరంలో VUDA అప్రూవ్డ్ స్థలం బ్యాంకు లోన్ సౌకర్యంతో అమ్మకం. 9951611123.

ఆనందపురం Subhagruha NVR Estatesలో 167 చ.గ VMRDA Approved అంధర్‌గ్రౌండ్ డ్రైనేజీ స్థలం అమ్మకానికి కలదు. ✆ 9701155599

ANAKAPALLI

200 Sqyard Plot for sale at Anakapalli, Kasimkota, VMRDA, RERA, NH Facing. Contact: 9000562466, 6300043281.

అనకాపల్లి మరేడుపూడి గ్రామం GPR లే అవుట్ గ్రీన్ యూనిట్ ఫ్లాట్లో 500 చ.గ (75x60) WF ప్లాట్ అమ్మకు Wattsapp. 8500492109

ARAKU/PADERU

గోవిందా చిరుగాడి & AP అర్బన్ రాణువగ్రేస్ అనువైన్సత్స్ చెందుతున్న వైజాగ్-అరకులోయలో VMRDA, DTCP & పామ్‌లాండ్ ప్లాట్స్ అందుబాటులో 6302626576.

ATCHYUTAPURAM

220 SY North 40 Ft Rd DTCP Aprvd Ganesh Tship Layout Somavaram 2km Before Atchutapuram. ✆ 9398490701, 9032456235

అచ్యుతాపురం, రాంబిల్లి మండలం, హరిపురం గ్రామంలో సువర్ణభూమి వెంచర్‌లో 244.44 గజముల స్థలము అమ్మకమునకు గలదు. సంప్రదించవలెను. K.M.G. శర్మ ✆ 9849297148.

BEACH ROAD

167, 183, 200 SqYds E/F in New Layout -VUDA Approved the Golden Beach Phase-II, Very near to Beach Road. ✆ 7989142262.

BHEEMILI

From Beach Road 500 Mtrs. Excellent Venture VUDA/ RERA/ approved Layout Villa Plots Sale Bank Loan Avail. 8897956418.

Bheemili. Excellent Seaview for Resorts/ Guest House (600 Sq.Yds./ 1200 Sq.Yds.) connected to upcoming Bhogapuram Int. Airport & Google Data Centre Price 39,000/- Sq.Yd. Ph. 8074507091, 8886012727.

Bheemili, Kapuluppada VUDA Layout Plots 167, 267, 534, 600, 800, 1150 2nd plot from beach road Sale. ✆ 9866883434.

Dorathota Bheemili 200Syd's VUDA Plot for Sale, North Facing ✆ 9989458845.

VUDA approved 180 Sq.Yds. (30x55) E/F Near INS Kalinga Bheemili is for Sale. Contact 8367233999, 7997170011.

BHOGAPURAM

333.33 Sqyds N/E Corner VUDA Plot at Bantupalli(Vi) 2KM from Highway Nr. Bhogapuram Airport Res/ Comm. Use ✆9441571553.

Bhogapuram Airport, Near Highway VMRDA Plots for Sale. Bank Loan Available. Contact: 7995145324.

VMRDA Approved Luxury Villa Plots with All Amenities are for Sale. Near Bhogapuram Highway. Contact: 9394143777.

Plot for sale 1179.39 sq.yds. with guest house near Bogapuram International Airport. Call/WhatsApp: 9550444850.

534 Sq.Yds. VUDA approved 3 Roads Corner Plot in Raja Infra Layout @ Akkivaram Near Bhogapuram. Genuine Buyers only. Ph.: 7032871499.

200 Sq.Yds. at Srikakulam Dist. Dharmavaram (Vill) VMRDA & RERA Gated Project Beach view Facing. 6300043281, 9000562466.

Special Offer - VUDA Plots Sq.Yd 11999 /- Only. Near NH-16, Bhogapuram. Ph: 8309227118, 9291656288

Bhogapuram Nr. Airport Gated Community VMRDA Plots & Villas with Swimming Pool, 100 Ft. Rd. Face 70% Bank Loan 8499911449.

VMRDA అప్రూవ్డ్ Plots భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర & VSP-VZM రోడ్ దగ్గర జేఆర్ దగ్గర కొనిపెడుతుంది. బ్యాంకు లోన్ స్పాట్ రిజిస్ట్రేషన్ / ఫెసిలిటీ కలదు. ✆ 7995105369.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో ప్రీమియమ్ ఫ్లాట్, ప్లాటెడ్ డెవలప్‌మెంట్ హౌస్ సదుపాయంతో VUDA అప్రూవ్డ్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.

Rs.16000/- Per Sq.Yard భోగాపురం ఎయిర్‌పోర్ట్ కు దగ్గరలో గల ఖరీదైన 335 గజాలు N/W కార్నర్, అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకం. ఫోన్: 9603434344

భోగాపురం ఎయిర్‌పోర్ట్ 15కి NH-16 హైవేకి దగ్గరలో 190 చ.గ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ లో ఎంట్రెన్స్ ప్లాట్స్ 311+311=622చ.గ W/F గ.చ 9999/- బ్యాంకు లోన్ కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. 9502191141.

KOTHAVALASA

Kothavalasa, Desipatripalem VUDA Approved 352 Sqyds West facing 40ft road Plot for Sale. Ph: 8247823928, 8074124006

3 Bits each 180 sq.yds Rate: 4500/-(neg), Kothavalasa, Nr Mushiram Jn. Vuda Layout & LRS bits. contact: 7736565869.

కొత్తవలస దేవరాపల్లి హైవే S. అనంతపురం దగ్గరలో 12D, 68D ఇన్నోవేటర్లు దగ్గరలో నార్త్/ ఈస్ట్ ఫేసింగ్ 400 చ.గ దుప్లా ఫెన్సింగ్, మూడువి మొక్కలుతో అమ్మకము. గ.చ 5,500/- డైరెక్ట్ పార్టీస్. 9502191141.

KURMANNAPALEM

VUDA Phase-3, 166.67 Sq.Yds East Facing, 33Ft. Road, MIG, Rajeevnagar, Kurmannapalem, VSP. Ph: 9963028242, 8374910679.

కూర్మన్నపాలెం ఉడా ఫేజ్ 2 గ్రీనరీ స్కూల్ వెనక E/F 120S/Y 32x34 హైవే టెన్డ్ పార్క్ ఆవ్‌కార్డు దగ్గర. ✆ 8977282848, 9848496317

దువ్వాడ రైల్వే స్టేషన్‌కి ఆటోనగర్‌లోని విజ్ఞాన్ యూనివర్సిటీ అనుకోనివున్న మెయిన్‌రోడ్డుకు కార్నర్ 311 చ.గ స్థలం W/ఫేస్ అమ్మకమునకు కలదు. 8978890079.

నేషనల్ హైవే దువ్వాడ అగనంపూడి, దువ్వాడ రైల్వేస్టేషన్‌కి వెళ్ళే రోడ్డు పక్కన 311 చ.గ స్థలము మెయిన్ ఫేసింగ్ లో అమ్మకం. ✆ 9063437194.

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Nr. Blue Marino Villas 400 & 534 VUDA, Nidigattu Harbcity Layout Nr. 500&580 Pvt. ✆ 8822909999.

167, 200, 267 Sq.Yds. Plots for Sale at Kapuluppada Near Beach & Near TCS. 75% Bank Loan available. 9494794937.

Kapuluppada VUDA Satellite Layout 600, 1200 Yard Site for Sale. Contact: 7993756689.

MADHURAWADA

VUDA Approved North facing 267 Sqyds at Madhurawada, Ayodyanagar. ✆ 9985003759, 7989123906.

SITE FOR SALE
P.M.PALEM - I.T.PARK CENTERలో 1100 గజాలు అమ్మకమునకు కలదు.
Con: 8074219582
BOYIPALEMలో 1500 గజాలు అమ్మకమునకు కలదు.

Site for Sale (North East Corner) Siddardhanagar Baba College Road P.M.Palem. Contact: 9177561099, 9440354886.

Midhilapuri Colony 33 Feet Road to 10 Feet Road 133 Sq.Y. (30x40). 80 Lacs. Semi Commercial 55 Sq.Y. 35 Lacs ✆ 8978941242.

Madhurawada Revenue Layout 200 Sq.d Commercial Site (Midhilapuri VUDA Colony 200, 217 Sq.d) P.M.Palem Cricket Stadium Opp 200 Sq.d VUDA Approved. ✆ 8179369758.

Madhurawada N/F 440 Sq.Yds VUDA very near to Highway, Sitanagar Adj. JNNURM Colony, No Brokers. Contact: 9100109397.

Madhurawada Max Back side Road 650 Sq. Vuda 40 Ft Road. P.M. Palem 2nd Bus Stop 167 E/F 133 N/F. Rushikonda Nr. Siluer Oaks School 580 Sq. Contact: 6302379709.

SITE FOR SALE
Running A+ Car wash Business on highway opposite Cricket Stadium with Site
Madhurawada Visakhapatnam
✆95816 58074

VUDA PLOT FOR SALE
NORTH EAST CORNER
383 SQ.YDS
LAKE VIEW LAYOUT @MADHURAWADA, Near Registrar Office
✆9948333303

మధురవాడ RTC కాలనీ & మిధిలాపురి వుడా కాలనీ మధ్యలో ఉన్న టౌన్‌ప్లానింగ్ లేఅవుట్‌లో 133 చ.గ (40x30) స్థలం అమ్మకం. 9885950512

300 చ.గజాలు నార్త్ ఫేసింగ్ స్థలం మధురవాడ ఆయోధ్యనగర్ మెడికల్ కాలేజీ లేఅవుట్ నందు అమ్మకం. ✆ 9182828978, 9848709850.

*మధురవాడ 267 గ, 534 గ, *బోయపాలెం హైవే దగ్గర 200 గ, *మారికవలస హైవే 167 గ, *భీమిలి రోడ్ 289 గ. 9440556711, 9502521529

మధురవాడ బోయపాలెం (హైవే 200 మీటర్ల దూరంలో Opp: వైజాగ్ కాలేజ్ రోడ్ 369 చ.గ. ఉడా బిట్ వోర్స్ ఈస్ట్ సౌత్ ఫేసింగ్ 30' రోడ్‌తో గజం: 32 వేలు ✆ 9000602381

MURALINAGAR

150 Sq.Yds Site for Sale. S/F at Madhavadhara VUDA Layout, VSP. Cont: Ratnam Properties Management ✆ 7780737339.

N A D

240 Sq.Yds Plot (5 Cents) with 20 Feet Road Near by Naiduthota Padmanabhanagar Vepagunta. 9154535558, 9381716545.

PENDURTHI

Pendurthi Gullepalli 150' Road 40 Acrs VMRDA Gated Comm Resi. Layout 150, 183, 201, 333 Sqy. Loan 75% & Spot Reg. 8099455556.

పెందుర్తి దగ్గరలో బస్ రూట్ కి ఆనుకొని అన్ని సదుపాయాలతో 100 చ.గ కేవలం 14,00,000/- మాత్రమే. సంప్రదించండి 7386337633.

పెందుర్తి గోరపల్లి వుడా LP No.: 8/2004, ఈస్ట్‌నగర్ లేఅవుట్ 400 గజ నార్త్ ఫేసింగ్ వుడా సైట్ అమ్మకమునకు కలదు. Ct.: 9603608999.

పెందుర్తి జగన్నాథస్వామి సాయినాగర్ VUDA లేఅవుట్‌లో 2 ప్లాట్స్ పక్క పక్క బిట్స్ (240+240Sq.Yards 36x60)W/F అమ్మకం Wattsapp. 8500492109.

పెందుర్తి దగ్గర గురువులుపాలెం లో 2 ప్లాట్స్ అమ్మకానికి కలదు. *363 చ.గ (46x71) *312చ.గ (40x70) W/F Wattsapp. 8500492109.

పెందుర్తి దరి క్రాంతినగర్‌లో గల ఉడా అప్రూవ్డ్ సైట్. 180 గజాల కార్నర్ బిట్ అమ్మకమునకు కలదు. ఫోన్: 99511 71696

RLY. NEW COLONY

Commercial Site 327Sq.Yds 95x31 Railway New Colony Main Road Visakhapatnam for Sale Wattsapp. 9490817394.

RUSHIKONDA

Rushikonda 700 Sq.d Radisson Blu Resort Opp. (Pedda Rushikonda 278, 578 Sq.d Nr. Sai Priya Resorts Opp) (Tarakarama VUDA Layout 167, 180 Sq.d) VUDA. ✆ 8179369758.

PLOT FOR SALE
OUT RIGHT
1280 Sq.Yards
Two side Roads, N/W, Near SAGAR NAGAR Beach. No Mediators
✆9866672512
✆9705614488

SABBAVARAM

సబ్బవరం 'ఆ' యూనివర్సిటీ దగ్గర NADకి 23కి.మీ. పంచాయితీ అప్రూవ్డ్ ల్యాండ్ కన్వర్షన్ బిట్లు E&W/F స్పాట్ రీ.ఇ.ఆ స్పెషల్ ఆఫర్‌తో 9550666109.

SEETHAMMADHARA

PLOT FOR SALE
Plot No.101, 267 sq yrds, NORTH FACING, Opp. NRI HOSPITAL SEETHAMMADHARA Visakhapatnam
Direct Parties Only
Contact:
90000 14105

VUDA Plot 269 Yds (39x62) West Facing 50 Ft Rd Padmavathinagar 100 Mts to BRTS Main Road. ✆ 8309494629, 9966633166.

SUJATHANAGAR

పెందుర్తి సుజాతనగర్ ప్లాట్స్ ఎదురుగా ఇల్లు (172.22 చ.గ) అమ్మకమునకు కలదు. బిల్డింగుకు వద్దు. కొయగోలు చేయువారు మాత్రమే what's app 9490817394

సుజాతనగర్ కు 2KM దూరంలో ఉడా లేఅవుట్ లో ప్లాట్స్ @ 16,500/- East/West/South Facing లో కలవు. ✆ 9014227230.

SIMHACHALAM

గోపాలపట్నం, సుజాతనగర్‌లో, భగవాన్ నగర్ Port లేఅవుట్, W/F, 267 చ.గ (40x60) ఫోన్. ✆ 93932 63812/ 86882 85543.

TAGARAPUVALASA

Sale 400 SqY, 770 SqY (VUDA approved), 3865 SqY Surrounded by Residential Area Near Tagarapuvalasa. Mob: 9848426532.

Annavaram Beach Rd. before very Nr. to Airport Road VUDA/ RERA Venture 183 Sq.Yd. 29L Bank Loan 20 L arranged. 8897956418.

288 Sq.Yds. East Facing VUDA Plot for Sale @ Near Tallavalasa Highway, VSP. Residential Area. Ct.: 7386588111.

Tagarapuvalasa Revidi (Vill) 440 Sq.Y S/E Corner & VZM Highway Lendi College back Entrance 60 Ft. Road Facing 624 Sqy S&East West 40 Ft. Rd. 4 Plots 800Sqy. 9849626454

తగరపువలస NH-16 1Km పరిధిలో Oakridge ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, W/F, 302 చ.గ(గ)లు VUDA ప్లాట్ అమ్మకం. ✆ 91603 12999

రాజుల తాళ్లవలస ఏషియా హాసిని ఫేజ్- 1 & 2 లేఅవుట్‌లో 180, 267, 303 గజ ఈస్ట్, వెస్ట్, నార్త్ ఫేసింగ్ ఉడా ప్లాట్లు ఫర్ సేల్. ✆ 9246694411.

VZM ROAD

విజయనగరంకి అతికొద్దిలో 3 కిలోమీటర్ జంక్షన్‌లో సెమికమర్షియల్ 500 గజాల అమ్మకానికి కలదు. గజం కేవలం 10,000/- మాత్రమే. 9951889119.

TUNI

తుని, D-మార్ట్ ఎదురుగా 75 సెంట్లు స్థలము తుని డిగ్రీ కాలేజ్ దగ్గరలో 1.16 సెంట్ల స్థలము అమ్మబడును. ✆ 9848582586, 92474 69099.

GENERAL

584 Sq. Yds Site Main Road Facing (East Facing) Padmanabham mandalam Visakhapatnam. 9440210525, 8919005758.

267 Sqyds (40x60) East facing VUDA Plot Desapatrunipalem. Price Per Sqyard 18000. Near Steel Plant. ✆ 9133337676.

174 Sq.yrds site for Sale at kakaninagar, 37x42, Near Bus Stop, contact: 8074723237

VUDA Plots for Sale. 300SqYd. Sontyam Anandapuram Per SqYd.11999/- *400 SqYd. Bhogapuram PerSqYd.12500/- B Srinivas 9059917267

350 Sq.yds Sontyam Layout Direct VMRDA Nearest Google Data Center More Details. Contact: 9246627196.

Sun Shine City, Opp. Korukonda Sainik School, Phase-2 1 Plots of 200 sq.yds each-Vizianagaram- 98491 24749

Opp. NH; Bhoomatha: Prasanth Vihar Lyt (VUDA Appr) : Plot-183 Sq.Yds.: 40ft. Rd - Dev: 8309148445 (M&WAp)

PLOTS FOR SALE
ATCHUTAPURAM MADUTHURU JN. Proposed 180ft 4 lane Road, Near Google Data Center and Industrial Hub
Rs.9,999/-
✆9441122447
✆9849122447

ఖాళీ స్థలం అమ్మకం
భీమిలి, సంగివలస, ఇండస్ట్రియల్ కారిడార్ వద్ద 1694 చ.గజాల ఖాళీ స్థలం యొక్క రిజిస్ట్రేషన్ ధర రూ.94,67,000/-గా నిర్ణయించబడింది.
98496 36969

PLOT FOR SALE
233 sq yards. Vuda Approved Plot. at Phool Bagh Road Near Maruthi Jnanamandiram Vizianagaram.
99895 47573

భోగాపురం ఎయిర్‌పోర్ట్ 672 చ.గ S/F & పూసపాటిరేగ హైవే 53 సెంట్లు E/F స్థలం అమ్మకం డైరెక్ట్ పార్టీస్ Ph.: 7660923334.

ఎండాడ, కొమ్మాది, మధురవాడ, బోయపాలెం, ఆనందపురం ఏరియాలలో ముడిసరుకులు & సబ్‌డివిజన్ ప్లాట్స్ కలవు. వుడా LP & ప్రైవేట్ ప్లాట్స్ ✆ 9948446705.

హైదరాబాద్ మకానికి, ఐస్క్రీమ్, హిరాన్ సాఫ్ట్‌వేర్, రామోజీఫిల్మ్‌సిటీ, ఎల్‌బీనగర్, ఈసీఐఎల్ మాస్టర్‌ప్లాన్, కొత్తూరు ప్లాట్లు అమ్మబడును సం: 8555863999.

విజయనగరం ప్రదీప్‌నగర్‌లో మరియు విసనపాలెం దగ్గరలో ఇల్లు ఉడా లేఅవుట్‌లో స్థలాలు అమ్మబడును. సంప్ర: 9440139666, 9440305444.

HOUSE PLOTS FOR SALE
10 KM to BHOGAPURAM AIRPORT 15 KM Tarluvada GOOGLE AI HUB. 2 KM to Jonnada Ring Road Sq.yd Rs.7000/- with Registration.
(Direct Owner Sale)
✆ 9151318111
8919189884

దసపల్లా అపార్ట్మెంట్, విశాఖపట్నం, గుర్తింపు దగ్గర 80 గజాల అంతస్తు స్థలం 5 ఒక్క 60 వేలకే స్వంతం చేసుకోండి. 8179735533.

నేవీ మెటీరియల్ చీఫ్‌గా వైస్‌అడ్మిరల్ శివకుమార్

చీఫ్ ఆఫ్ మెటీరియల్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న వైస్‌అడ్మిరల్ బి.శివకుమార్ (కుడివైపు ఉన్న వ్యక్తి)

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళానికి చెందిన 'చీఫ్ ఆఫ్ మెటీరియల్'గా వైస్ అడ్మిరల్ బి.శివకుమార్ బాధ్యతలు తీసుకున్నట్లు శనివారం నేవీ వర్గాలు తెలిపాయి. ఆయన నౌకాదళంలో 1987 జులై ఒకటిన చేరి.. పలు విభాగాల్లో కీలక పదవులు చేపట్టారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చెన్నై ఐఐటీలో, ఎంటెక్ మద్రాస్ ఐఐటీలో చేశారు. వైస్ అడ్మిరల్ కిరణ్ దేశ్‌ముఖ్ నుంచి ఆయన బాధ్యతలు చేపట్టారు.

'రాకాసి అల'... లాక్కెళ్లిపోయింది..

తీరంలో పదో తరగతి విద్యార్థి గల్లంతు

భానుప్రసాద్ (పాతచిత్రం)

పరవాడ, న్యూస్‌టుడే: పాఠశాలకు వెళ్లకుండా ముత్యాలమ్మపాలెం తీరంలో సరదాగా ఈతకొట్టేందుకు వెళ్లిన విద్యార్థి గల్లంతయ్యాడు. పరవాడ సీఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాలిలా.. రావికమతం మండలం తోటకూరపాలెం గ్రామానికి చెందిన ఎస్.భానుప్రసాద్(15) తానాం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో ఉంటూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం 8.40 గంటలకు వసతి గృహంలో అల్పాహారం తిని, పాఠశాలకు వెళ్తుండగా మరో నలుగురు విద్యార్థులతో కలిసి ఆటోలో తీరానికి వెళ్లారు. సుమారు ఉదయం 10 గంటల సమయంలో అయిదుగురు విద్యార్థులు కలిసి ఈత కొడుతుండగా... బలమైన కెరటం రావడంతో వారంతా లోపలకు కొట్టుకుపోయారు. వెంటనే స్థానిక మత్స్యకారులు స్పందించి.. నలుగురు విద్యార్థులను రక్షించి ఒడ్డుకు చేర్చారు. ఈ ప్రమాదంలో భానుప్రసాద్ గల్లంతయ్యాడు. సీఐతో పాటు, అనకాపల్లి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, తానాం వసతిగృహం వార్డెన్ నారాయణరావు తదితరులు తీరానికి చేరుకున్నారు. గల్లంతైన బాలుడి ఆచూకీ కోసం పోలీసులు డ్రోన్లు, మత్స్యకార బోట్ల సాయంతో రాత్రి వరకు గాలించినా, ఆచూకీ లభ్యం కాలేదు. భానుప్రసాద్ తండ్రి పెంటయ్య కూలిపనులు చేస్తుండగా, తల్లి ఇప్పటికే మృతి చెందారు. వసతి గృహం వార్డెన్ నారాయణరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు. ★ భానుప్రసాద్ గల్లంతైన ఘటనపై బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ఆందోళన వ్యక్తం చేశారు. బాలుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారుల్ని ఆదేశించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్‌తో సవిత ఫోన్‌లో మాట్లాడారు.

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

అందుబాటులో ఏపీఈపీడీసీఎల్ యాప్

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఈపీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ వినియోగదారులు 'ప్లేస్టోర్' ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరిస్తారు.

–న్యూస్‌టుడే, గురుద్వారా

జిల్లా	ఉమ్మడి విశాఖ
కనెక్షన్లు	1702206
ప్రతినెలా బిల్లు (రూ. కోట్లు)	రూ.818 కోట్లు

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్లో ఉన్న సర్వీసు నంబరు, వరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

సప్లయి పొజిషన్: వినియోగదారుడు సర్వీసుకు సంబంధించి విద్యుత్తు సరఫరా తీరును ఎప్పటికప్పుడు లైవ్‌లో చూసుకునే సదుపాయం కలదు.

మొబైల్ లింకింగ్: విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించిన చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్: ఏ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ జోన్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపర్చొచ్చు. అందిన సర్వీసు వివరాలు, ఆసవరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

లింక్ ఆధార్: వినియోగదారులు విద్యుత్తు సర్వీసుకు ఆధార్ వివరాలను ఇక్కడ చేసుకోవచ్చు.

కన్జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు, చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

లాడ్జ్ కంప్లయింట్: విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు వంటి ఫిర్యాదులను వినియోగదారుడు నేరుగా ఫిర్యాదు చేయడమే గాక కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్య పరిష్కారం ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసి నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు: వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్: వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్ పే: సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడి నుంచి బిల్లు చెల్లించొచ్చు.

పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే రాష్ట్ర ఆవిర్భావం

విజేతలుగా నిలిచిన విద్యార్థులతో కళాభారతి నిర్వాహకులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ-కళాభారతి, పైడా కౌశిక్ మెమోరియల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. కళాభారతి అధ్యక్షుడు ఎం.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన ఆయన గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. అనంతరం పొట్టిశ్రీరాములు జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. నగరంలోని 13 కళాశాలలు, 22 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ★ పాఠశాల స్థాయి. . వక్తృత్వ పోటీల్లో భవిష్యశ్రీ, లినిషా (ప్రియాంక విద్యోదయ స్కూల్), రోహిణి (పోలాక్ స్కూల్) వరుస స్థానాల్లో నిలిచారు. కళాశాల స్థాయిలో.. ఆరుద్ర (బి.వి.కె కళాశాల), శ్రావ్య (పైడా కళాశాల), ధనుష్ యాదవ్(ఆదిత్య కళాశాల) విజేతలుగా నిలిచారు. ★ వ్యాసరచన పోటీలు.. కళాశాల స్థాయిలో ప్రీతి (ఆళ్వార్‌దాస్ కళాశాల), భార్గవి (గాయత్రి కళాశాల), వర్షిత (సాయి ప్రిజమ్ కళాశాల) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల స్థాయిలో బి.అనూష (విజ్ఞాన్ విహార్‌స్కూల్), శుభం వర్మ(విశాఖ వాలీ స్కూల్), పృథ్వి (భాష్యం స్కూల్) వరుస స్థానాల్లో నిలిచారు. కళాభారతి నిర్వాహకులు డాక్టర్ రాంబాబు, సీఎస్.ఎన్ రాజు, పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, డాక్టర్ డి.సరోజ్, సుసర్ల రాంగోపాల్ తదితరులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

భాగస్వామ్య సదస్సుకు త్వరితగతిన ఏర్పాట్లు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. శనివారం ఆయన అధికారులతో కలిసి సదస్సుకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. దేశ విదేశాల నుంచి సుమారు 3వేల మంది ప్రతినిధులు, అతిథులు నగరానికి రానున్నారన్నారు. వారికి సౌకర్యాల కల్పనలో లోటుపాట్లు రాకుండా చూడాలన్నారు. మైదానం చదును, వీఐపీల పార్కింగ్ ప్రాంతం, సదస్సు జరిగే ప్రాంగణంలో అంతర్గత రహదారులు ఎప్పటికి పూర్తవుతాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సదస్సు జరిగే ప్రాంతాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని డీడీహెచ్ దామోదరరావును ఆదేశించారు. పర్యవేక్షక ఇంజినీర్లు శాంతిరాజు, శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజినీరు గంగాధరరావు, ఏపీ అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

లక్ష్మణరావును అభినందిస్తున్న సీఎం చంద్రబాబు

ఉత్తమ సేవలకు గుర్తింపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మొంథా తుపాను నేపథ్యంలో చేపట్టిన సహాయక చర్యలకు గుర్తింపుగా విశాఖ జిల్లా మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. శనివారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మణరావుకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించారు.

PLOT FOR SALE

GENERAL

ఉడా నార్త్ ఈస్ట్ కార్నర్ బిట్, 167 చదరపు గజాలు, రావాడ విలేజ్, పరవాడ మండలం @ 7,000 Rs. Contact: 8179261983

హైవే ప్లాట్ అమ్మకానికి 94 చదరపు గజాలు / 846 చదరపు అడుగులు, కోష్ట గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా. NH-16 వైజాగ్ – శ్రీకాకుళం హైవే పక్కన. Call: 9993097999

3999/- గజం ధర, DTCP అప్రూవల్ ఇండ్ల స్థలంలు నల్లబిల్లి దగ్గరలో అమ్మకానికి కలవు. నో బ్రోకర్స్ ఫోన్: 9348388699.

పినగాడికి 6KM దూరంలో చంద్రయ్యపేట ఊరిలో ఇల్లు స్థలాలు అతి తక్కువ ధరలో లభించును. చుగు 5,999/- మాత్రమే. Contact: 8465960148.

పెందుర్తి ప్రశాంతినగర్ పోర్ట్ కళ్యాణ మండపం దగ్గర E/F ఉడా 267 గు, వరుణ్ మోటార్స్ మరిడిమాంబదగ్గర E/F 150 గు అమ్మకం 8688056659

కొత్తవలస సిటీలో ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు 142 చ.గ. సైట్ అమ్మకంనకు కలదు. సం: 9133043555, 9704369399.

బోయపాలెం 200 గజాలు (30x60) నార్త్ ఫేసింగ్ 40 ఫీట్ రోడ్డులో వుడా స్థలము అమ్మకమునకు కలదు. Ph: 9177066935, 8367678786.

☛ Nr. తగరపువలస, పోలిపల్లి హైవే ఫేస్, ఆనందపురం, భోగాపురం హైవే ఫేస్, పూసపాటిరేగ హైవే ఫేస్, రణస్థలం హైవే ఫేస్ ☛ చ.గు 6,000/- నుండి 12,500/- & 13,000/- నుండి 20,000 వరకు ఉడా ప్లాట్లు కలవు. గేటెడ్ కమ్యూనిటీ అన్ని డవలప్‌మెంట్స్ పూర్తిచేసి, 90% బ్యాంకు లోన్‌తో.. స్పాట్ రిజిస్ట్రేషన్ L.P. నెంబర్‌తో.. 96177 96999 92474 57590

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Commercial Space for Sale. 6750 Sft. each 1350 Sft. 5 Floors on 100' Rd. Suit for Hospitals & Showrooms. P.M.Palem. 9121088807.

5000 చ॥గ॥ కమర్షియల్ బిట్ అమ్మకము 200ft మెయిన్ రోడ్డు ఫేసింగ్ విజయనగరం బైపాస్ రింగ్ రోడ్డు నందు. C:9848155578.

COMMERCIAL LAND SALE N/F, 1400 Sq.Yards & 1500 S.Ft. Flat Sale, E/F, Near Traffic Police Station PM PALEM ✆ 80740 05775

LEASE

GENERAL

Commercial Space 2200 Sft for Lease KIMS Hospital Opposite Seethammadara, Vizag. ✆ 9030309030.

Long Lease Dasapalla Hills 10,000 Sft., Sheelanagar 33,000 Sft., Yendada 1,00,000 Sft., Health City 1,00,000 Sft., Marikavalasa 1,20,000 Sft. Con.: 9395111133.

LEASE/ RENT

GENERAL

Rent/Lease @ MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

N/F Two Flrs. 2nd & 3rd Commercial Space Approx 3000 Sft. P/Flr. Rent/ Lease. Suitable Banks, Offices, Schools etc., Nr. Petrol Bunk, Akkayyapalem Main Road, VSKP-16. ✆ 9052269992, 9848642877.

N/F 400 Sq.yds. 3000 Sft. Industrial Shed Rent/ Lease Suitable Small Scale Industries, Warehouses, Retail Outlets, Offices etc., Nr. Sangam Office, Akkayyapalem, VSP-16. Cont: 9052269992.

COMMERCIAL SPACE FOR RENT & FUNCTION HALL LONG LEASE 2nd and 3rd floors each floor 1800 sft with Central A/C, 80 Ft. Road Facing, Opp: Vijetha Super Market, P.M. Palem Very near to Car Shed Jn., DVR GRAND A/C Function Hall and A/C Rooms. LONG LEASE కి ఇవ్వబడును. Cont: 8885578333

WANTED

GENERAL

Wanted Immediately Site/ Building for Corporate College/ Hospital out rate or Development, Vizag City or Kurmannapalem to Tagarapuvalasa or Dwarakanagar Area. Cont.: 9395111133.

Require 2000 Sft Warehouse in Vizag City for Rent/ Lease for Food Products Business. Contact: 9167906206

కొనటానికి/ Development అర్జెంటుగా ల్యాండ్ కావలెను. భీమిలి నుండి తగరపువలస, ఆనందపురం హైవే నుండి నీళ్ల కుండీలు, ఆనందపురం పరిసర ప్రాంతాల్లో 9395111133.

TO LET

ANAKAPALLI

అనకాపల్లి శారదా గ్రంథాలయం వీధిలో శ్రీలక్ష్మీగణపతి వైన్ & జనరల్ స్టోర్స్, 1st ఫ్లోర్ (15x35) గల హాలు అద్దెకు కలదు. Cont: 9247139691.

BEACH ROAD

Rent: 4 B/R with attached bathrooms, sea view, 3,100 sft apt with 3 car parkings at Pandurangapuram. Ph: 9246675860.

3 BHK Flat for Rent at Beside SBI Beach Road Lane RK Beach Furniture with Interiors. Cont: 9032522661

Semi - Furnished flat, 1200 Sft, 100 meters distance from beach. Kirlampudi Layout Contact: 7330798990

DWARAKANAGAR

Tolet 3BHK Flat 1350 Sft. South Facing 1st Floor, Car Parking at Rajendranagar, Seethammapeta, Vizag. ✆ 9573658780.

GAJUWAKA

Srinagar, GWK, Indp F/F 4 Rooms Hall Kitchen Open Space for Office Bachelors Hostales GDWN. Cont: 9247212449.

JAGADAMBA

3BHK, F.No:304, VishnuSurya Prabha Paradise KGH UpRoad, Nr. Jagadamba Mosque, Vizag. Residence Purpose. 9849544287, 9908035477

MADHURAWADA

3 BHK Individual S/F 2nd Flr around Balcony, Pooja @ PM Palem NH-5, Hostel, Guest House/Resi/Office. Ph: 9989992051.

MVP COLONY

Gadiraju Empire, MVP Colony 3BHK premium Flat In Gated Community, Full Woodwork, Modular Kitchen with Chimney, Geysers, ACs in All Rooms & Hall. ✆ 9618630772

To-let: 2 B/R Flat, Sree Complex, C Block, Near Venkojipalem Petrol Bunk, Side of Medicover Hospital. Ph: 9440958086

NARSIPATNAM

నర్సీపట్నం కృష్ణాబజార్ మెయిన్‌రోడ్డులో 1600 Sft. షాపు అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 9849457575, 8790302929.

SEETHAMMADHARA

1600Sft. 3BHK Flat, Lift, CP, Cupboards, asper Vastu, CCCameras, 24Hrs. Wtr, Power @ Main Rd, Sitammadara. 8897693208, 9290663125

1600 Sft. 3BHK Flat Furnished at TPT Colony Seethammadhara & 3000 Sft. Open Floor at Subbalakshmi Nagar. ✆ 9849116584.

Tolet for Office/ Commercial/ Residence Independent 1st Floor 2B/R at B.S. Layout with all amenities. Ph.: 9951542667.

2600 Sq Ft. 3BHK Luxurious South Facing Flat for rent in North Extension Layout, Seethammadhara: Call: 89787 35577.

3B/R Dlx 1500 Sft. Flat Semi Furnished with Car Park, 2nd Floor HB Colony Main Road. Cont.: 9849280106, 8897543659.

GENERAL

To-let- 1200 Sq. feet 2 BHK Flat Peda Waltair beside Visakha Eye Hospital. ✆ 8106918505.

To-let- 2400 Sq. feet 3BHK Flat, Siripuram Jn., Beside Life Styles. ✆ 8106918505.

Doctor Chambers for Rent @ Nowroji Road, Visakhapanam. Prime Location. Suitable for Consultants. ✆ 7997592222.

Ramnagar Near Care Hospital 1900 Sft 3B/R Furnished with Fall Ceiling 1st & 3rd FLR @36000/- ✆ 9246212671/ 9866735212.

COMMERCIAL

AKKAYYAPALEM

1000 Sft. Commercial Space To-Let at Akkayyapalem Opp. Maharani Parlour for Offices Fully Furnished. Cont: 9542323000.

AUTONAGAR

Ground- Floor 7500 Sft Opp: S.S. Parlour beside K.K.Towers Appt. & Part 2600 Sft– 1400 sft Total: 4000 Sft Ground Floor at 'B'- Block, Autonagar nearby pydithallimma temple for Rent. Contact: 9704012866, 7760232232.

BEACH ROAD

TO-LET COMMERCIAL 5th FLOOR, 3500 SFT Ready to Occupation Prefer for MNC Company, Office or any Commercial Purpose at East Point Colony Near Sai Baba Park 9848193359

DWARAKANAGAR

2800Sft Commercial Space 2nd Flr Pavan Towers Road Facing Opp: Budhil Park Hotel Dwarakanagar. ✆ 9440305360.

2,600 sft plug-n-play for software office ACs & 33 KVA genset Nr Sampath Vinayaka Temple Vizag. ✆ 98482 85415

JAGADAMBA

Vizag-1 Town- Sea Horse Jn., Opp. Port Entrance Garuda Mansions- Comml. Space 1800 Sft. each on 1st. & 2nd Fls. Furnished & A.Cs for Bank/ Software/ Shipping Co.+ 10 x 12 Ft. Shop on Gr. Fl. suitable for ATM/Shop. Ph: 9849317915/0891-2567409.

KURMANNAPALEM

Commercial 2 Floors G+1 2200 Sft. Each For Rent Near Dama Convention Phase-7, VUDA Colony, Kurmannapalem. ✆ 7702232229.

MADHURAWADA

3200 sft commercial space for rent in Ground & 1st floor in prime locality near NH16 Highway of P M Palem 80 feet road with lift and parking. Preferred for Office or Corporates Call or msg: 9059209162

RLY. NEW COLONY

Commercial Space for Rent 2000 Sft. N/F 1st Flr. S.S.Towers Srikanya Rd, Sharing/ IT, Offices Ph: 9177747003, 9490184140.

RUSHIKONDA

4BHK duplex house, 3000sft, 3 floors suitable for guest house, office etc. at Sagar nagar Mob: 8121335699

SANKARAMATHAM

New Commercial 2000 Sft 1st floor, S/F at Shankaramatham Road for Warehouse/Godown/Office. ✆ 9866727774, 8985649078.

SEETHAMMADHARA

Commercial Offices 2200 & 1200 Sft. for Rent Seethammadhara B.S.Layout, Behind 4th Town P.S ✆ 9963324242, 9848199077.

YENDADA

Visalakshinagar. Highway facing building. Ground floor 1600 sft. 2nd, 4th and 5th floors, each 3200 sft. Rent For Banks, Offices, Hotel, Doctor Clinics, Showrooms. Ph: 9652474621

GENERAL

Gopalapatnam, Ground Floor, Mainroad, 2000 Sft commercial space for Long Lease, Contact: 9948705849.

A Budget Economy Lodge (Dabagardens) (* 4.2 Rated) in full running condition for lease C: 8897955558, 9652222447.

Tolet Waltair main road, Prakasaraopeta, opp. Sitharam Temple, D.No:12-4-28, 1 st flr. & II nd flr. 650sft each for rent commercial use Cont: 9849874013 / 9000270913.

Large open land with boundary wall for Lease/Rent in Kanithi, Gajuwaka. For Details, Call : 8978877880.

4600 sft Commercial Property for Long Lease Ground and First Floors (2300 sft Carpet Area each Floor) Opposite 3 Town PS, Peda Waltair Main Road. Con: 9849688299

WANTED

GENERAL

Require lodge/guest house/function hall in Vizag for long term lease, call 7064140007

AGENTS

MADHURAWADA

3BHK Flat 1800 Sft E/F for Rent Sailakshmi Gardens Madhurawada near MVV City Cupboards, Car parking. ✆ 9490489655.

SECOND SALE

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891-2798616, 2563759

మిదున్ ఏజన్సీ, కొనబడును: పాత A/Cలు, సెంట్రల్ A/Cలు, ఇన్వర్టర్, బ్యాటరీలు, ఫ్రిజ్, వాషింగ్‌మిషన్స్, ఫర్నిచర్, ఆన్‌లైన్ UPSలు కొనబడును. Cont:6309745364

JOBS

Wanted Accounts Manager(M) Having Knowledge in Tally (People who Mailed before need not apply). E-Mail: info@premcoals.in

Wanted Telecallers *Marketing Executives *Accountants 2 Yrs Exp. Madhurawada, VSP. 9618009775, 7382621806.

Wanted Civil site Engineers (B.Tech/ Dip) with Min. 2 years experience.work Location: Visakhapatnam. Ph: 7702975666

Wanted Delivery boys (Part Time) for Dental Lab Service. Contact Ph: 9490123845 Visakhapatnam.

Wanted Technicians (Field Job) Qua: 10th + ITI. Ph: 9246613966.

Draughtsman (Civil) with Auto CAD & PDCR- B.Arch, B.Tech., Diploma (Civil)- Experienced Preferred. Contact: 9848159212

Wanted Experience Pest Control Operator for Visakhapatnam. Contact: 9331970561.

Wanted Staff. Shridurga Enterprises. Exclusive Ayurvedic Showroom, Hotel Green Park Rd., Jagadamba Jn. ✆ 9440513448.

Teacher to Teach 7th-10th Maths (Morning) & Evening 10th Maths Tuitions. Gayathri School, Poornamarket, VSP. 9642996222.

Wanted Female Accountant with Experience in Tally Prime & Stock Reports. Salary Rs. 15,000/- Contact ✆ 9908811119.

Wanted Experienced (M/F) Receptionist for a Luxury Hotel in Bheemili. Who can Handle Front Desk, Booking Apps and Customer Calls. Salary: 25K-40K. 8074507091.

Wanted Tiffin & Biryani Masters, Chinese Chefs, Supervisor, Cashier, Room Service Boys for Hotel Industry. ✆9110753936.

Engineering/ MBA Graduates Required for Electrical Equipment sales & Tendering. Excellent Knowledge in MS Excel & Office Mandatory Candidates With 2 Years Exp. Preferred hr@wsinsulators.in ✆ 97016 67103

Architect (Fresher/ Exper) Diploma/ B.Arch & Civil Engr.) Architect Office Back Ground. Diploma/ B.Tech. ✆ 9440032022/ 7981078853. bdtbhaskar@gmail.com

Telecallers Female with or without Experience, good speaking and digital marketing preferred. Call: 9440857985

WANTED BTAH, Gajuwaka, Vizag. 1. ELECTRATION DC Experience : 5 years 2. KAMANI MESTRY Experience : 5 years 3. MECHANICS Experience : 5 years for dumpers 4. MECHANICS Experience : 5 years For Wheel Loaders & Excavators 5. WORK SHOP (Incharge) For Dumpers Experience : 5 years 6. SUPERVISORS Experience : 3 years 7. OPERATION INCHARGE Experience : 5 years 8. STORE INCHARGE Experience : 5 years 9966228132

WANTED COMPUTER OPERATORS (FEMALE ONLY) Qualification: Any Degree Interview Date : 02-11-2025 (Sunday) Timings: 9.30 AM to 6.00 PM Salary : Rs.18,000/- @ WELCARE PHARMA, D.No. 39-26-5/7, 1st Floor, Rajeev Nagar, Near NAD Junction, Marripalem, Vizag. 88978 57239 96189 84239

WANTED SALES EXECUTIVES FOR A TECHNOLOGY PRODUCTS DISTRIBUTOR. Any Graduate with 0-2 yrs Exp. Contact us on the below for Interview LAPIS TECHNOLOGIES LALITHA NAGAR, VIZAG vsp@lapistechnologies.in ✆7075766469, 7075766465

RECRUITMENT DRIVE HANU REDDY REALTY (MNC) REAL ESTATE AGENTS 8th November 2025 SATURDAY TIME: 4 PM VENUE : # 9-14-11, VIP Road, Vizag. Age: 25+, (M/F) * Training Provided * High-Earning Potential 90007 30302 93945 47007 www.hanureddyrealty.com

WANTED A Reputed Engg. College Requires ✦ PHYSICAL DIRECTORS (M/F) ✦ MBA-MARKETING & HR ✦ JR. ACCOUNTANT ✦ DTP OPERATORS ✦ TECHNICIANS ✦ BUS DRIVER ✦ BUS MECHANIC & SUPERVISOR ✦ HOSTEL WARDEN (M/F) ✦ SECURITY OFFICER & SECURITY GUARDS with relevant experience. SVVS EDUCATIONAL SOCIETY VISAKHAPATNAM e-mail: svvses2025@gmail.com Ph: 98858 24167, 96661 40562

WALK IN INTERVIEW On 2nd, 3rd & 4th at 9am-6pm AutoCAD / ArcGIS Experts (0–1 Year Experience) Note: Immediate joiners are preferred. Geosis Technologies Pvt. Ltd. Muralinagar, Visakhapatnam Contact: 7702777399 8247661711, 9963413125

WALK-IN-INTERVIEW A multi crore org. No.1 position in AP & TG as per job calender Fin. Year 2025-26 , 2nd Half appoint below positions in Vizag Region & Branches. ❖REGIONAL MANAGERS: 5 POSTS Qlf: Retd. Grade-1 officers for State / Central in any Dept. Yearly Package: 20 Lakhs (Salary + Allowances) ❖CHIEF ADMINISTRATIVE OFFICERS: 15 POSTS Qlf: Working / Retd. in any Public / Pvt. Co's Yearly Package: 12 Lakhs (Salary + Allowances) NOTE: (1) Appoint immediately after selections (2) Training period: 1 Month (3) Attend with full Bio-Data (4) Interviews @ Office Premises Interviews on 2nd & 3rd Nov. 2025 Con: M.B.N. SATYANARAYANA DOCTORS COLONY, VSP PH:9573222999

WANTED ACCOUNTANT who got experience in construction field. ARK INFRA, Seethammadhara ✆90106 25757

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F హౌస్‌వైవ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం +Incen కలదు. 9550097707

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్, స్టాఫ్ కావలెను. సంప్రదించండి. ✆ 9246234599.

Wanted Helpers: కార్పెంటర్ హెల్పర్స్, ఫిట్టర్స్, ప్లంబింగ్ హెల్పర్స్ కావలెను. 10th/ ITI/ చదువుతో ప్రమేయంలేదు. మద్దిలపాలెం, VSP. 8885161888/ 8886655592.

ఇంట్లో అన్ని పనులు చేయుటకు సీతమ్మధార దగ్గరలో ఉన్న 25 సం.లోపు పనిమనిషి కావలెను. టైమింగ్స్: ఉ.10.00 - సా: 6:30. ఫోన్: 8977574803.

వైజాగ్, VZM, శ్రీకాకుళం జిల్లాల్లో Govt సంస్థల్లో రెవెన్యూ, రైల్వేస్, స్కూల్స్, హాస్పిటల్స్, ఇరిగేషన్, GVMCలలో కాంట్రాక్ట్/ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో రికార్డ్&జూ॥అసిస్టెంట్స్, సూపర్‌వైజర్స్, బుకింగ్ క్లర్క్స్, కంప్యూటర్ & డేటాఎంట్రీ ఆపరేటర్స్, కమర్షియల్ క్లర్క్స్, అటెండర్స్, MNO, FNO, స్టాఫ్‌నర్స్, ల్యాబ్‌టెక్నీషియన్స్, ANM, GNM. 10th, ఇంటర్, ఏనీ డిగ్రీ, బీటెక్, P.Gవారు Age:18to42 జీ:19to55K ఇంటర్వ్యూ: 3, 4,5 10to5PM ✆ 7036613444.

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు,పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. బో+వ+ జీతం 16-18వేలు ✆ 92814 52838, 92814 52845.

33KV లైసెన్స్ ఉన్న డిప్లొమో, బీ.టెక్ అభ్యర్థులు 2 సం॥ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నందు అనుభవం ఉన్నవారు HPCL నందు కావలెను. ✆ 9676618389.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. బో+వ+ జీతం. ✆ 95025 91122

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. బో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 91122, 99490 21122.

ఫార్మా డిస్ట్రిబ్యూటర్ వద్ద పనిచేయుటకు ఇంటర్ పాసైన యువకులు డెలివరీ కమ్ కలెక్షన్ బాయ్స్‌గా కావలెను. శాలరీ: 15,000/- రైల్వేన్యూకాలనీ పరిసరాలవారికి ప్రాధాన్యత. ✆ 9985860303.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

"MR సమోసా" కంపెనీ కంచరపాలెం నందు వర్క్ చేయుటకు అకౌంటెంట్ & మార్కెటింగ్ పర్సన్స్ కావలెను ఇంటర్వ్యూ:శనివారం & ఆదివారం ఉ: 11గం to 4pm. Cont:7989548665.

ప్రముఖ కేటరింగ్ సంస్థలో పనిచేయుటకు అనుభవంగల వంట మాస్టర్లు సూపర్‌వైజర్స్ హెల్పర్స్ కావలెను. ✆ 9110520370, 8179869428.

Marvellous Detective Agency, దొండపర్తిలో చేయుటకు Investigators (M), ఫ్రెషర్స్‌కు జీ॥ 10K+TA-DA, Driving must.

ప్లంబింగ్ వర్క్స్, RO వర్క్స్, వాటర్ సాఫ్ట్‌నర్ వర్క్స్ తెలిసిన అభ్యర్థులు కావలెను. శాలరీ up to 20K సంప్రదించండి. 7675873076.

స్టేట్‌బ్యాంక్ లైఫ్‌లో సీతమ్మధారలో అడ్వైజర్స్ నియామకం అర్హత 10th, 30సం॥ ఆపైన రిటైర్డ్ ఎంప్లాయిస్ చిట్‌ఫండ్స్ గృహిణులు రియల్ ఎస్టేట్ ఏజెంట్స్‌కు అవకాశం. 7989349476.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు రికవరీ & ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, సిస్టమ్ ఆపరేటర్స్ M/F కావలెను. మంచి జీతం +ఇన్సెంటివ్స్. 8019250190, 8885066228

ఫైనాన్స్ రంగంలో అనుభవం గల వైజాగ్ బ్రాంచ్ కొరకు వైజాగ్‌సిటీ, అనకాపల్లి, గాజువాక, చోడవరం, నర్సీపట్నం ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ స్టాఫ్ కంప్యూటర్ నాలెడ్జ్ కావలెను. ఆకర్షనీయమైన జీతం+ ఇన్సెంటివ్స్+TA. రాఘవ ఆటో ఫైనాన్సియర్స్, దొండపర్తి. 7680880513, 9100902198, 9100980842.

రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు పనిచేయుటకు టెలీకాలర్స్ మార్కెటింగ్ సిబ్బంది మరియు వంట మనిషి కావలెను. ✆ 6305751591, 6302153169.

వైజాగ్‌లోని బ్యూటీ సెలూన్‌లో పనిచేయుటకు 30 సం॥లోపు ఫిమేల్ హెల్పర్స్ కావలెను. Qlf: Inter, జీతం: 20,000/-, వసతి సౌకర్యం కలదు. ✆6309573535

ప్రముఖ చిట్‌ఫండ్ కంపెనీలో పనిచేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. విద్యార్హత ఇంటర్ ఆపైన ఆకర్షణీయమైన జీతం+ పెట్రోల్ అలవెన్స్+ కమీషన్. సెల్. 9949302302.

అచ్యుతాపురం ప్రముఖ ఇండస్ట్రీలో పనిచేయుటకు ITI, DIP & B.Tech Electrical & Instrumention 2-5 yrs అనుభవం గల (M) కావలెను. 8143119966

SHPL Pvt Ltd ఆయుర్వేద ప్రొడక్ట్ డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు బోయ్స్/గర్ల్స్ కావలెను. నెలకు 30 వేలు వరకు సంపాదించగలరు. ఇంటర్వ్యూ Nov- 3rd. ✆9392443999

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. M/F జీతం మరియు ఇన్సెంటివ్. ఇంటర్, డిగ్రీ Ph: 8520921898, 9704362161.

వాంటెడ్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్స్-10 M/F, DTP/ Tally ఫ్యాకల్టీ-1 M/F, ఎగ్జిక్యూటివ్స్-5 cmsvizag.com@gmail.com ✆ 8465870102.

కళాసీలు కావలెను. భువనేశ్వర్ పెయింట్స్ & హార్డ్వేర్, మర్రిపాలెం, పెందుర్తి, వైజాగ్. Ph: 9703009555.

ICICI, HDFC, Axis, IDFC, Kotak బ్యాంక్‌లో Asst. మేనేజర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్) Age: 30లోపు Q: డిగ్రీ, బీటెక్, MBA ✆ 8179805919.

ఒక భాషలో ప్రావీణ్యత ఉండి ఏదైనా ఒక కళలో ఆసక్తి కల్గి 35లోపు ఉన్న స్త్రీలు మా పాఠశాలకు కావలెను. జీ.18 వేలు వరకు గాజువాక 9299256838.

వైజాగ్ రెస్టారెంట్‌లో పనిచేయడానికి యువకులు కావలెను (వెయిటర్‌లు), భోజనం & వసతి కల్పించబడును. అనుభవం అవసరం లేదు. ✆ 9856993993.

లారీ మెకానిక్స్ *మెకానిక్ హెల్పర్స్ *లారీ ఎలక్ట్రిషియన్స్ *రిసెప్షనిస్ట్ *సూపర్‌వైజర్స్. 3-4సం॥ Exp టాటామోటార్స్ కమర్షియల్ వెహికల్ వర్క్‌షాప్ ఆనందపురం. 8977112399, 8121443704

మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ & కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న లేడి టెలికాలర్స్ మరియు గ్రీటింగ్ & గిఫ్ట్ షాప్‌లో పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. ✆ 9177491548.

ఉదయ్ ఆక్వా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్. B.Sc./ M.Sc/ B.F.Sc./ M.F.Sc. (ఫిషరీస్) అర్హత కలిగిన అభ్యర్థులు అవసరం. ఫిషరీస్ ఫీల్డ్ పనిలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. జాబ్ స్థలం: మూలపాలెం, శ్రీకాకుళం జిల్లా. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ వివరాలు పంపవచ్చు: info@udayaquaconnects.com

FACULTY/ TEACHERS

Wanted Maths Teacher for Classes IV to VIII (EM) and 1 Std. Mother Teacher. Salary: 10K to 15K. Cont: Sri Gayatri Vidyanilayam, Sec-3, MVP Colony. 9246645789, 9246612798.

Wanted Teachers 1st -5th Maths,1st-10th Assistant Teachers (Female) 6th-10th Tutors (4.30-7.30 PM) Geethanjali School, Pedawaltair, Nr. Polmamba Temple. 9704115882, 8639915658

Wanted Exp. & Qulfd. Teachers 6th to 10th Maths, Physics. (Full/ Part Time) Salary 20 to 25,000/- & 3rd to 5th Hindi & LKG Teacher. Salary Negotiable. Sri Krishna School, Maddilapalem. 8106321819.

Tutors required for Engineering Maths M1, M2, M3 & Tutors for Mechanical, Civil, ECE, EEE & Inter Maths Call: 8500711637.

DRIVERS

Wanted Travel Experienced Car Driver. Contact: 7008284510.

అర్జెంటుగా ఊబర్ / ఓలా నడుపుట కొరకు డ్రైవర్స్ కావలెను. మధురవాడ, కొమ్మాది ప్రాంతం వారికి ప్రాధాన్యత. సంప్ర: 9505036363.

సీతమ్మధార బాలయ్యశాస్త్రీ లేఅవుట్‌లో డ్రైవింగ్ చేయుటకు అనుభవం ఉన్న కారు డ్రైవర్ కావలెను. ✆ 9703492601, 8106499542.

ACCOUNTING

మీరు డిగ్రీ చదువుతున్నారా? అకౌంటెంట్‌గా ఉద్యోగం చేయాలనుకుంటున్నారా? అయితే అకౌంటెంట్ ఉద్యోగంలో చేయవలసిన పనులను నేర్చుకోండి. ✆ 9292959527

HUMAN RESOURCES

Wanted Billing Boys, Sales Girls, Helpers, (Surrounding people preferable) Daliraju Supermarket, Akkayyapalem Main road, Vizag - 16. Ph: 98482 98705, 9948448459

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ ఆఫీసర్స్ కావలెను. (Male / Female గాజువాక & వైజాగ్ సిటీ) మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 9396333199.

స్కూల్‌లో పనిచేయుటకు అనుభవంకల్గిన సెక్యూరిటీగార్డు, ఆయా కావలెను. వీరు భార్యాభర్త అయి ఉండవలెను. సెక్యూరిటీగార్డుకి 10,000/- ఆయాకి 6,500/- ఉచిత రూం ఇవ్వబడును. శ్రీకృష్ణా స్కూల్, మద్దిలపాలెం. ✆ 8106321819

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: బాహుబలి, **ఆడి2:** మాస్ జాతర **ఆడి3:** డ్యూడ్ బంగార్రాజు: మాస్ జాతర, **రాజు:** బాహుబలి
చోడవరం: శ్రీసాయిలక్ష్మి: కె.రాంప్ సాయిలక్ష్మి: బాహుబలి, పూర్ణ: మాస్ జాతర

5న ఉప కేంద్రాలు ప్రారంభం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చౌడువాడ, కింతలిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉప కేంద్రాలు ఈ నెల 5న ప్రారంభంకానున్నాయి. విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చెప్పారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. సర్పంచి ఎరుకునాయుడు, నాయకులు మహేశ్, సూర్యనారాయణ, గంగాధర్ వెంట ఉన్నారు.

ఉపాధి పనుల గుర్తింపుపై గ్రామసభ

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: జమ్మాదేవిపేటలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులను గుర్తించేందుకు శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఏపీవో మురళీకృష్ణ, ఎంపీపీ రాజారామ్ మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు ఎక్కువ రోజులు పని కల్పించేలా పనులను గుర్తించాలని సూచించారు. సర్పంచి కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

శత జయంతి వేడుకలకు ఆహ్వానం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో ఈనెల 23న నిర్వహించనున్న సత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు హాజరుకావాలని పలువురికి ఆహ్వాన పత్రికలు వచ్చాయి. వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్‌కు స్థానిక సత్యసాయి సేవా సంస్థల జిల్లా కన్వీనరు కశిరెడ్డి అప్పలనాయుడు ఆహ్వానం అందజేశారు. జిల్లాకు చెందిన 50 మంది ప్రముఖులకు అందజేసినట్లు ఆయన చెప్పారు.

నిరుపేదలకు పింఛన్లతో భరోసా

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్లు నిరుపేదలకు ఆసరాగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఆర్లిలో శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, డైరెక్టర్ రొంగలి మహేశ్, నాయకులు సూర్యనారాయణ, బుల్లిదొర, రాము, రామునాయుడు, ఎంపీడీవో సాంబశివరావు పాల్గొన్నారు.

మాడుగుల గ్రామీణం: జమ్మాదేవిపేట, ఎల్.గదవీధి, ఒంద్రువీధి, ఎల్.గవరవరం గ్రామాల్లో పింఛన్ల పంపిణీని ఎంపీడీవో అప్పారావు, ఎంపీపీ రాజారామ్ పరిశీలించారు. మాడుగుల మండలంలో 11,529 మంది పింఛనుదారులు ఉండగా.. రూ 5.14 కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు.

చోడవరం: చోడవరం పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు పాల్గొని మాట్లాడారు. ఒకటో తేదీ వచ్చిందంటే లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ఎంపీడీవో ఆంజనేయులు, కార్యదర్శి శ్రీనివాసరావు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు పాల్గొన్నారు.

ఆర్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, కూటమి నాయకులు

పొదుపు మహిళలకు 'మన మిత్ర'

నర్సీపట్నం, న్యూస్‌టుడే

స్వయం సహాయక సంఘాలకు సంబంధించి సమాచారం పొదుపు మహిళలు సులభంగా తెలుసుకోవచ్చు. మున్సిపాలిటీల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులకు 'మన మిత్ర' ద్వారా ప్రభుత్వం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రతి సభ్యురాలు తన పొదుపు వివరాలు, వ్యాపార స్థితిగతులు, ఇతర ప్రభుత్వ సంస్థల్లోని సేవలకు సంబంధించిన సమాచారం క్షణాల్లో తెలుసుకునే అవకాశముంది.

▮ నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీల్లోని 2,600 పొదుపు సంఘాల్లో 28 వేల మంది సభ్యులు ఉన్నారు. వీరందరికీ మన మిత్ర సేవలపై అవగాహన కల్పిస్తూ ఇప్పటి వరకు 80 శాతం మంది సెల్ నంబరు, ఆధార్ వివరాలు నమోదు చేయించారు. ఈ బాధ్యతలను రిసోర్స్ పర్సన్లకు అప్పగించారు.

▮ ఇకపై సభ్యులు ఎవరూ పొదుపు, రుణ వివరాలు తెలుసుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఉన్న చోట నుంచే కదలకుండా సమాచారం పొందవచ్చు. వాట్సాప్‌లో మన మిత్రకు హాయ్ అని మెసేజ్ పెడితే సమాచారమంతా సెల్‌ఫోన్ తెరపై కనిపిస్తుంది. ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్, జెడ్‌యూఎస్, ఆఫీస్ బేరర్ల వివరాలు, రుణాలు, ఆడిట్, విడుదలైన నిధులు తదితర వివరాలన్నీ తెలుసుకోవచ్చు.

స్మార్ట్ ఫోనుంటే చేతిలోనే సమస్త సమాచారం

ఫోన్లు చూపుతున్న పొదుపు మహిళలు

▮ వాట్సాప్ నుంచి 95523 00009 నంబరుకు Hi అని మెసేజ్ చేయడం ద్వారా తొమ్మిది ప్రభుత్వ సంస్థల నుంచి కావాల్సిన సమాచారం పొందవచ్చు. రవాణా సేవలకు సంబంధించి ఎవరైనా ఆర్టీసీకి పార్సిల్ బుక్ చేస్తే దాని నంబరు నమోదు చేసిన వెంటనే పూర్తి వివరాలు ప్రత్యక్షమవుతాయి. తిరుమల తిరుపతి దేవస్థానం సమాచారం కోసం క్లిక్ చేస్తే దర్శనం టికెట్ల వివరాలు కనిపిస్తాయి. పారదర్శకతకు పెద్దపీట వేసే మన మిత్ర సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ సరోజిని సూచిస్తున్నారు.

అన్నదాతను ముంచిన 'మొంథా'

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలతో పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. బుచ్చెయ్యపేటలో బొప్పాయి తోటలు నేలకొరిగాయి. పాతాళ బాలబాబు రెండెకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని బొప్పాయి పండ్ల సాగు చేశాడు. చేతికందొచ్చిన సమయంలో పంటంతా నేలపాలైంది. నిండుగా కాయలతో ఉన్న చెట్లన్నీ నేలకొరిగాయి. రూ. 2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పలు గ్రామాల్లో వరిచేలు నీటమునిగాయి. వర్షాలు తగ్గినా పొలాల్లో ముంపునీరు తగ్గకపోవడంతో పంటలకు నష్టం తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

బుచ్చెయ్యపేటలో దెబ్బతిన్న బొప్పాయితోట

సాగుకు అనుసంధానం చేయాలి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని సాగుకు అనుసంధానం చేయాలని రైతు సంఘం జిల్లా కన్వీనరు వేచలపు కాసుబాబు కోరారు. కె.కోటపాడులో శనివారం రైతులతో సమావేశమయ్యారు. తుపానుకు దెబ్బతిన్న వరి, చెరకు రైతులకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గోవాడ సుగర్ కర్మాగారం రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అప్పలనాయుడు, చినరమణ, దేముడుబాబు పాల్గొన్నారు.

పెద్దేరుకు కొనసాగుతున్న వరద

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల నుంచి పెద్దేరు జలాశయానికి వరద పోటెత్తుతోంది. 613 క్యూసెక్కుల నీరు వస్తుండగా, స్పిల్‌వే గేటు నుంచి 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పర్యవేక్షణాధికారి సుధాకర్‌రెడ్డి చెప్పారు.

దారమఠం రోడ్డు అభివృద్ధికి నిధులు

గొలుగొండ, న్యూస్‌టుడే: దారమఠం దారమల్లేశ్వరస్వామి క్షేత్రానికి వెళ్లే రహదారి అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. సభాపతి అయ్యన్న చొరవతో రూ.90 లక్షలు మంజూరయ్యాయని పాతమల్లంపేట సర్పంచి ఆదిలక్ష్మి చెప్పారు.

ఆరో రోజుకు దీక్షలు

చోడవరం, న్యూస్‌టుడే: బీఎన్ రహదారిని అభివృద్ధి చేయాలంటూ ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు కొణతాల హరినాథ్‌బాబు, అల్లూరి జిల్లా అధ్యక్షుడు ఎస్.గంగరాజు, చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త వేగి మహాలక్ష్మినాయుడు, ఎ.త్రినాథ్, మహిళా నాయకులు మువ్వ నాగమ్మ, రూడీ రమణమ్మ పాల్గొన్నారు. రహదారుల అభివృద్ధిని కూటమి నేతలు పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: దిబ్బిడి జడ్పీ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు శనివారం మైక్‌సెట్ వితరణగా అందించారు. 2006-07 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు దీన్ని ఉపాధ్యాయులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు సత్యారావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

నాతవరం, న్యూస్‌టుడే: జనసేన కార్యాలయంలో ఆ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జి సూర్యచంద్ర శనివారం పేదలకు దుప్పట్లు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. పి.శ్రీను పాల్గొన్నారు.

జాలర్లకు నిత్యావసర సరకులు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో చేపల వేటకు వెళ్లకుండా ఇళ్లకే పరిమితమైన జాలర్ల కుటుంబాలకు సర్పంచి పెంటమ్మ శనివారం నిత్యావసర సరకులు అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, విద్యా కమిటీ ఛైర్మన్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కింతాడ, జోగన్నపాలెం గ్రామాల్లో అయ్యన్న డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) శిబిరాలు నిర్వహించారు. విశ్రాంత వీసీ ముర్రు ముత్యాలనాయుడు జెండా ఊపి శిబిరాన్ని ప్రారంభించారు. అయ్యన్న విద్యాసంస్థల అధినేత ఖాసిం, ఉప సర్పంచి బండారు ముత్యాలనాయుడు, అప్పలనాయుడు, నర్సింహనాయుడు, అప్పారావు, రమణ పాల్గొన్నారు.

సొంత నిధులతో తుప్పల తొలగింపు

నాతవరం, న్యూస్‌టుడే: యర్రవరం నుంచి జిల్లేడిపూడి వరకు రోడ్డుకు ఇరువైపులా తుప్పలను తొలగించి ప్రమాదాలు నివారణకు తెదేపా నాయకుడు వెంకటేష్ చర్యలు చేపట్టారు. సొంత ఖర్చుతో పొక్లెయిన్ ఏర్పాటు చేసి తుప్పలను తొలగించారు. జిల్లేడిపూడి సర్పంచి రమణ, తాండవ కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ, తెదేపా మండల అధ్యక్షుడు రమణ పాల్గొన్నారు.

గొలుగొండ: గింజర్తి - కొత్తమల్లంపేట గ్రామాల మధ్య మలుపుల్లో ప్రమాదకరంగా ఉన్న తుప్పల తొలగింపునకు చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆరు నెలల్లో ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఢీకొని పలువురు క్షతగాత్రులయ్యారు. ఇక్కడ కల్వర్టు మధ్యలో గోతులను పూడ్చాల్సిన అవసరముంది.

మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం ప్రాంత ప్రజలకు మెరుగైన, అధునాతన వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. రూ.అయిదు కోట్లతో కార్పొరేట్ స్థాయిలో అధునాతన భవనాల నిర్మాణ పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం కొత్తగా ఏర్పాటు చేసిన ఎక్స్‌రే ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకల స్థాయికి పెంచనున్నట్లు తెలిపారు. ఎంపీడీవో అంజనేయులు, ప్రభుత్వ వైద్యుడు దినేష్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దేవరపల్లి వెంకటఅప్పారావు, సర్పంచి బండి నూకాలమ్మ, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, పప్పు శ్రీను, బొబ్బిలి ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కొట్టప్పు రూపాదేవి తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం గదిని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఎక్స్‌రే ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజు, పక్కన మల్లునాయుడు, వైద్యులు

ఉత్సవాల వైభవం.. చిత్రాల్లో ప్రతిబింబం

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: తెలుగు ఉత్సవాల వైభవం కళ్ల ముందు కదలాడేలా విద్యార్థులు గీసిన చిత్రాలు అబ్బురపరిచాయి. స్థానిక అమరావతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో ఏడు నుంచి పదో తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై ఆకట్టుకునేలా బొమ్మలు గీశారు. పాఠశాల ఇన్‌ఛార్జి ఎం.రామకృష్ణ పర్యవేక్షణలో పీఈటీ సురేష్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎస్.కౌశిక్, కె.హిమబిందు, పి.పల్లవికి పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ కోటేశ్వరరావు

చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న బాలికలు

పండగలంటే భలే పసందు

చోడవరం, న్యూస్‌టుడే: పండగ అంటే విందు, భక్తి కాదు.. మనలో ద్విగుణీకృతమైన అంశాలన్నీ తెలిపే వినూత్న సంప్రదాయ వేడుక అంటూ బాలికలు తమ చిత్రాలతో చాటిచెప్పారు. ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు స్థానిక బాలికోన్నత పాఠశాలలో జరిగాయి. మీకు ఇష్టమైన పండగ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో 7, 8, 9 తరగతులకు చెందిన బాలికలు పాల్గొన్నారు. బాలికల చేతిలో జాలువారిన చిత్రాలు పండగలను ప్రతిబింబించాయి. విశ్వేశ్వరస్వామి బాలికలు వివిధ చిత్రాలు గీశారు. పదో తరగతి విద్యార్థిని వై.జయశ్రీ, ఏడో తరగతి విద్యార్థిని జి.సాహిత, తొమ్మిదో తరగతి విద్యార్థిని టి.మనీషాదేవి ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. వీరికి బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి బహుమతులతోపాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు బీమరాజు, ఉపాధ్యాయులు వరప్రసాద్, రామయ్యరెడ్డి, నరసింహమూర్తి, భవాని సహకరించారు.

బహుమతులు అందజేస్తున్న బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి

కనులపండువగా శివపార్వతుల కల్యాణం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: శివపార్వతుల కల్యాణం బలిఘట్టంలో భక్తిశ్రద్ధలతో జరిగింది. బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి రామాలయంలో ఏర్పాటు చేసిన సమవాదం, తిరువీధి ఉత్సవం నిర్వహించారు. అనంతరం త్రైవాసు సంప్రదాయంలో కల్యాణం జరిపించారు.

దేవరాపల్లి, మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేవరాపల్లిలో ఉమామహేశ్వరదేవి, తిమిరాంలో ఉమామహేశ్వర స్వామి ఆలయాల్లో ఉదయం 11 గంటల వరకు రద్దీ కొనసాగింది. ఆలయ ప్రాంగణం, ధ్వజస్తంభాల వద్ద కార్తిక దీపాలు వెలిగించారు. నాగయ్యపేటలో శుక్రవారం రాత్రి అయ్యప్ప అంబలం పూజ కనులపండువగా జరిగింది. అయ్యప్ప, హనుమాన్, శివ స్వాములు భక్తిపాటలు ఆలపిస్తూ భజనలు చేశారు. చిననందిపల్లికి చెందిన శ్రీను

బలిఘట్టంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పంతులు బృందం పూజా కార్యక్రమాలు నిర్వహించింది. ఒమ్మలిలో ముఖలింగేశ్వరాలయం, కేజేపురంలో కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు జరిగాయి.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి సందర్భంగా శనివారం వడ్డాది వెంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. గిరిజాలంగిరిపై కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి పరిసర గ్రామాల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్చకులు శ్రీరామాచార్యులు, రాధాకృష్ణ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రావికమతం, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఏకాదశి సందర్భంగా శనివారం కొత్తకోటలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో నగర సంకీర్తన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. గ్రామంలోని మహిళా భజన మండలి ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రత్యేక పల్లకీలో ఊరేగించారు. గాంధీనగర్‌లో వెంకటేశ్వరా మహిళా భజన మండలి ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది. రావికమతంలోనూ ఏకాదశి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఉమామహేశ్వర స్వామికి అభిషేకం

నాగయ్యపేటలో అంబలం పూజలో అయ్యప్ప స్వాములు

వేకువజామున తిమిరాం శివాలయంలో భక్తులు

నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక

రావికమతం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం కొత్తకోట జడ్పీ హైస్కూల్లో మండలస్థాయి వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. కొత్తకోట హైస్కూల్ విద్యార్థులు కొత్తూరు పావని, మద్దల జ్యోతిక్, దనిమాల జడ్పీ హైస్కూల్ విద్యార్థిని పి.వైష్ణవి విజేతలుగా నిలిచారు. త్వరలో నియోజకవర్గస్థాయిలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారని కొత్తకోట జడ్పీ హైస్కూల్ హెచ్.ఎం జె.జె రాజకుమార్ చెప్పారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు వెంకునాయుడు ఈ పోటీలకు ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. ఎంఈవో-2 బ్రహ్మాజీ, ఉపాధ్యాయులు జీ.పి.ఎస్. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో హెచ్.ఎం ఉపాధ్యాయులు

ఘనంగా గణపతి ఆలయ ప్రతిష్ఠ

ఆలయ ప్రతిష్ఠలో భక్తులు

చోడవరం గ్రామీణం, రావికమతం, న్యూస్‌టుడే: లక్ష్మీపురం గ్రామంలో శనివారం సిద్ధిబుద్ధి సమేత సంతాన గణపతి ఆలయ ప్రతిష్ఠ కనులపండువగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా వేదపండితుల ఆధ్వర్యంలో హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ప్రతిష్ఠతోపాటు శిఖరావిష్కరణ జరిగింది. పరిసరప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది. కార్తిక ఏకాదశి కావడంతో దుర్గాదేవి, వేంకటేశ్వరుడు, స్వయంభూ విఘ్నేశ్వరుడు, గౌరీశ్వరాలయాలు భక్తులతో రద్దీగా మారాయి. మరుపాక శివారు గొల్లలపాలెంలో శనివారం నాగేంద్ర స్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన చంద్రాన శివకోటి దంపతులు, గ్రామస్థుల విరాళాలతో నూతనంగా ఈ ఆలయం నిర్మించారు. కార్తిక ఏకాదశి పర్వదినం కావడంతో వేదపండితులపూజా కార్యక్రమాలతో ఈ ఆలయాన్ని ప్రతిష్ఠించారు. ఎంపీటీసీ సభ్యుడు ముచ్చా సూర్యనారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: విజయరామరాజుపేట గ్రామంలో శనివారం షిర్డీసాయినాథుని ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. సాయిబాబాకు పూలమాలలతో విశేష అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం తిరువీధి ఉత్సవం జరిపారు. అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ వ్యవస్థాపకులు డీవీఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న భక్తులు

ఉప్పొంగిన దేశభక్తి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దేశభక్తి గీతాల పోటీలు అలరించాయి. ఏడు మండలాల నుంచి 30 విద్యార్థి బృందాలు పోటీల్లో పాల్గొన్నాయి. సంప్రదాయ దుస్తుల్లో కొందరు, భరతమాత, దేశనాయకుల వేషధారణలో కొందరు ఆకట్టుకున్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీజీనాథ్ పోటీలను ప్రారంభించారు. ఉపాధ్యాయినులు శాంతిలక్ష్మి, వరలక్ష్మి, సంఘమిత్ర న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

దేశభక్తి గీతాన్ని ఆలపిస్తున్న విద్యార్థినులు

పైకప్పు పెంకులు పడి మహిళకు గాయాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాదిలో ఇంటి పైకప్పు పెంకులు రాలిపడి మహిళకు గాయాలయ్యాయి. స్థానిక కొత్తూరు వీధిలో వర్రి దేముడుబాబు కుటుంబం పాత పెంకుటింట్లో నివాసం ఉంటోంది. తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు ఇంటిగోడలు, పైకప్పు నానిపోయాయి. శుక్రవారం రాత్రి ఇంట్లో వారు నిద్రిస్తున్న సమయంలో పెంకులు రాలిపడ్డాయి. దేముడుబాబు భార్య సత్యవతికి తల, చేతిపై బలమైన గాయాలయ్యాయి. ఇంట్లో ఉన్న టీవీ, ఇతర వస్తువులు ధ్వంసమయ్యాయి. తెదేపా గ్రామ అధ్యక్షుడు దొండా నరేష్ బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రమాదంపై రెవెన్యూ అధికారులకు సమాచారం అందించడంతో ఆర్ఐ శ్రీనివాస్, వీఆర్వో పావని సంఘటనాస్థలానికి చేరుకుని దెబ్బతిన్న ఇంటిని పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1
మాస్ జాతర

స్క్రీన్-2
కె ర్యాంప్

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం ఆలయానికి విచ్చేశారు. వీరికి డిప్యూటీ ఈవో సింగం రాధ, అర్చకులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. డిప్యూటీ ఈవో స్వామివారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: పురుషోత్తపురం ఎన్ఏడీ కాలనీకి వెళ్లే రహదారిలో గోతులు ఏర్పడడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – ముత్యాలరావు
✓: నిధులు మంజూరైన వెంటనే మరమ్మతులు చేయిస్తాం. –శంకర్రావు, జడ్పీ, జోన్–8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం కలపాక పంచాయతీలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. – శ్రీను. ✓: సిబ్బందిని పంపి, కుక్కల్ని పట్టి తరలిస్తాం. –మురళీధర్ పట్నాయక్, ఈవోపీఆర్డీ, పరవాడ

పొదలు తొలగించారు

స్పందనకు వందనం

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట నుంచి మేహాద్రి రిజర్వాయర్‌కు వెళ్లే మార్గంలోని అప్పలనర్సయ్య కాలనీ ముఖద్వారానికి ఎదురుగా ఉన్న విద్యుత్తు స్తంభంపై పొదలు అల్లుకుపోయాయి. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. విద్యుత్తు ఏఈ సురేష్ స్పందించి, తమ సిబ్బందితో తుప్పల్ని తొలగించారు.

అన్నదాన ప్రభువే.. శరణమయ్యప్ప

అయ్యప్ప ఆలయాల్లో మాలధారణ భక్తులకు అన్నదానం

అయ్యప్ప స్వామి

పెందుర్తి, న్యూస్‌టుడే: హరిహర సుతుడు అయ్యప్ప స్వామిని భక్తజనం అన్నదాన ప్రభువుగా కీర్తిస్తారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన మాలధారులకు భిక్ష(అన్నదానం) అందించిన వారిపై మణికంఠుడి అనుగ్రహం ఉంటుందని విశ్వసిస్తారు. ఇంతటి పవిత్రమైన కార్యాన్ని నిత్యం వందలాది మందికి అందించాలన్న లక్ష్యంతో పలు దేవాలయాలు, పీఠాలు అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు మండలం రోజులు నిత్యాన్నదానం చేస్తున్నారు.

భక్తుల సహకారంతో నిర్వహణ..

అయ్యప్ప దీక్ష స్వీకరించిన భక్తులు వివిధ కారణాలతో ఇళ్ల వద్ద భోజనం చేయలేని పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే భక్తులైన దాతల సహకారంతో ఆలయాలు, పీఠాలు మాలధారణ భక్తులకు అసౌకర్యం లేకుండా ఈ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. నిత్యం వేలాది మందికి ఆహారం తయారు చేసి పెట్టడంలో పీఠాల కుటుంబ సభ్యులు, ఆలయ భక్త బృందాల సభ్యులు భక్తి శ్రద్ధలతో శ్రమిస్తున్నారు.

★ పెందుర్తిలోని ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గత నెల 26 నుంచి నిత్యాన్నదానం ప్రారంభించారు. డిసెంబర్ 6వ తేదీ వరకు ప్రతి రోజు భక్తులకు అన్నదానం చేయనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. మాలధారులతో పాటు వారితో వచ్చిన కుటుంబ సభ్యులకు కూడా భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ★ సుజాతనగర్‌లోని శ్రీపూర్ణ పుష్కల సమేత ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ నెల 27వ తేదీ వరకు భక్తుల సహకారంతో రోజుకు 150 మందికి అన్నదానం చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త వాకా చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ★ వేపగుంట కూడలి సమీపంలోని శివాలయం కొండపై ఉన్న అయ్యప్ప స్వామి సన్నిధిలో డిసెంబర్ 1వ తేదీ వరకు 200 మంది దీక్షాధారులకు ప్రతిరోజు భిక్ష అందజేయనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ★ 98వ వార్డు అప్పన్నపాలెం దరి శ్రీకృష్ణాలయం సమీపంలో శ్రీధర్మశాస్తా ద్రవిడ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ వరకు అయ్యప్ప మాలధారులకు భిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు సుమారు 600 మంది ఇక్కడ అన్నదానం చేస్తున్నారు. ★ వేపగుంట దరి కృష్ణానగర్ అయ్యప్ప స్వామి, 93వ వార్డు ప్రహ్లాదపురంలోని నూకాంబిక ఆలయాల్లో కార్తిక మాసం నెల రోజులు కొనసాగనున్నాయి.

భిక్ష స్వీకరిస్తున్న అయ్యప్ప మాలధారణ భక్తులు

చిత్రాలతో మెప్పించి.. విజేతలుగా నిలిచి..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

వేపగుంట, న్యూస్‌టుడే: చిత్రలేఖనం పోటీలు విద్యార్థుల సృజనాత్మకతకు పదును పెడతాయని ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల కో-ఆర్డినేటర్ జీవీపీ ఎస్.భగవాన్ అన్నారు. శనివారం గోపాలపట్నం సమీప ఆర్ఆర్ వెంకటాపురం ఆళ్వార్‌దాస్ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగలు' అనే అంశంపై జరిగిన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఎల్.హానీశ్రీ ప్రథమ, వై.రక్షిత ద్వితీయ, డి.దీక్షిత తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మత్స్యకార కుటుంబాలకు నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పరవాడ, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. తుపాను నేపథ్యంలో ముత్యాలమ్మపాలెం పంచాయతీలో మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం సమకూర్చిన 50 కిలోల బియ్యం, కిలో చొప్పున ఉల్లిపాయలు, పప్పు, పంచదార, నూనె, బంగాళదుంపలను శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం పంచాయతీల్లో 1801 కుటుంబాలకు, మూలస్వయంభూరం గ్రామంలో 15 కుటుంబాలకు చేయూత అందిస్తున్నామన్నారు. అనంతరం తుపాను సమయంలో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రత్యేకాధికారిణి అనిత, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రమేశ్‌నాయుడు, సర్పంచి చింతకాయల సుజాత, మాజీ సర్పంచి ముత్యాలు, ఎంపీటీసీ సభ్యురాలు దేవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నీటి నమూనాల సేకరణ

స్పందనకు వందనం

మొల్లోడు గెడ్డవాగులో నీటి నమూనాలు సేకరిస్తున్న పీసీబీ సిబ్బంది

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడలోని పెద్దచెరువు, మొల్లోడు గెడ్డ తదితర ప్రాంతాలను శనివారం కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు పరిశీలించారు. ఫార్మా రసాయనాలు చెరువులోకి చేరడంతో దుర్వాసన వస్తున్న నేపథ్యంలో 'పెద్ద చెరువుకు జల గండం' శీర్షికతో గతనెల 31న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పీసీబీ ఈఈ ముకుందరావు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది పెద్దచెరువు, మొల్లోడు గెడ్డలోని నీటి నమూనాలను సేకరించి తీసుకెళ్లారు. ల్యాబ్‌లో పరీక్షలు చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఈఈ తెలిపారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన లారీ

పరవాడ, న్యూస్‌టుడే: రహదారి డివైడర్‌పైకి ఓ లారీ దూసుకెళ్లిన ఘటన లంకెలపాలెం-పరవాడ మార్గంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. లంకెలపాలెం నుంచి పరవాడ వెళ్తున్న లారీ రాంకీ ఫైర్‌స్టేషన్ వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న కారును తప్పించే క్రమంలో అదుపుతప్పి డివైడర్ పైకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో లారీ ముందు చక్రాలకు చెందిన పరికరాలు దెబ్బతిన్నాయి. డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. నిత్యం రద్దీగా ఉండే రహదారిలో ఆ సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

చెరువులో వృద్ధుడి మృతదేహం గుర్తింపు

సబ్బవరం, న్యూస్‌టుడే : ఆవులను మేతకు తీసుకువెళ్లిన ఓ వృద్ధుడు, చెరువులో మృతదేహమై తేలిన ఘటన సబ్బవరం మండలం బాటజంగాలపాలెం బంజరులో చోటు చేసుకుంది. శనివారం బాధిత కుటుంబ సభ్యులు, సీఐ రామచంద్రరావు తెలిపిన వివరాలివి. గ్రామానికి చెందిన **ఇందుకూరి వెంకట రమణ రాజు** (60) శుక్రవారం మధ్యాహ్నం ఆవులను మేతకు తీసుకెళ్లి, సాయంత్రమైనా ఇంటికి తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టగా, శనివారం ఉదయం చిక్కాల చెరువులో వెంకట రమణరాజు మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

అభివృద్ధికి అవినీతే ఆటంకం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అభివృద్ధికి అవినీతి పెద్ద ఆటంకంగా మారిందని, ప్రతి ఒక్కరు నిజాయతీగా ఉన్ననాడే అభివృద్ధి సాధ్యమని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ అన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా శనివారం ఏయూలోని డాక్టర్ వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా నిలిచి దేశాభివృద్ధిలో భాగం కావాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, వివిధ విభాగాల ప్రిన్సిపాళ్లు, డీన్‌లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

వాడచీపురుపల్లిలో వృద్ధురాలికి నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

పరవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం పెందుర్తి నియోజకవర్గంలో విజయవంతంగా జరిగింది. పరవాడ మండలంలోని నాయుడుపాలెం, వాడచీపురుపల్లి గ్రామాల్లో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని పలువురి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్‌నాయుడు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, కూటమి నాయకులు కన్నూరు వెంకటరమణ, కూండ్రపు శ్రీరామ్మూర్తి, సన్ని, బుగిడి గోవింద, లాలం ఈశ్వరరావు, కూండ్రపు శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే : సబ్బవరం మండలంలో 97 శాతం పింఛన్ల పంపిణీ చేశామని ఎంపీడీవో పి.పద్మజ తెలిపారు. శనివారం ఆమె మండలంలోని బల్జిపాలెం, నారపాడు, బాటజంగాలపాలెం, నల్లరేగులపాలెం, గాలిభీమవరం గ్రామాల్లో పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.

బల్జిపాలెంలో నగదు అందిస్తున్న ఎంపీడీవో పద్మజ

పెందుర్తిలో 94.37శాతం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలోని తొమ్మిది గ్రామ సచివాలయాల పరిధిలో 94.37శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీవో గుండు అప్పలరాజు తెలిపారు. మండలంలో 4,193మందికి గాను 3,957మందికి రూ.1,68,26,000 నగదు పంపిణీ చేసినట్లు వివరించారు. మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు.

వాలిమెరకలో పింఛన్ల పంపిణీని పర్యవేక్షిస్తున్న పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు

రాష్ట్రస్థాయి పోటీలకు సబ్బవరం విద్యార్థులు

సబ్బవరం, న్యూస్‌టుడే: అంతర్ జిల్లాల జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక శనివారం సబ్బవరం అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈనెల 7 నుంచి బాపట్ల జిల్లా చీరాలలో ఈ పోటీలు జరగనున్నాయి. సబ్బవరం గురుకులం నుంచి పి.సాగర్, పుప్పాటి అవినాష్, పి.ప్రవీణ్ కుమార్, ఏఎంఎల్ కళాశాల నుంచి జి.ఆశ్లేష్‌కుమార్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ కేశవరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, సూర్యనారాయణ, ఏపీ టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ నెల 26 నుంచి 30 వరకు జమ్ముకశ్మీర్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు, పీఈటీలు

జాతీయ థాంగ్‌టా క్రీడలో ప్రతిభ

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలానికి చెందిన విద్యార్థి కేకేఎస్.సాత్విక్ గతనెల 28 నుంచి 30 వరకు గోవాలో నిర్వహించిన 31వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ థాంగ్‌టా ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో ఏపీ రాష్ట్రం తరపున పాల్గొని 41 కేజీల విభాగంలో వెండి పతకం సాధించినట్లు కోచ్ గొర్లె పుష్పారావు శనివారం తెలిపారు. ఈ మేరకు వాడచీపురుపల్లిలో జరిగిన కార్యక్రమంలో విజేత సాత్విక్‌ను మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు తదితరులు అభినందించారు. కార్యక్రమంలో ఎం.తులసీరావు, కూండ్రపు శ్రీను, ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

'గానప్రియ' ప్రతిభకు ప్రశంసలు

గానప్రియను సత్కరిస్తున్న నారాయణరావు, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే : పార్లమెంట్‌లో ప్రసంగించిన పెందుర్తి మండలం రాంపురం గ్రామానికి చెందిన ఎం.గానప్రియను శనివారం పలువురు అభినందించారు. దిల్లీ నుంచి తిరిగొచ్చిన ఆమెను జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, విశ్రాంత ఎంఈవో బి.సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో గానప్రియ తల్లిదండ్రులు శ్రీను, భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులు నాగు, త్రినాథ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ★ ఏపీ ఆయిల్ సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, ఏపీపీఎస్సీ మాజీ ఛైర్మన్ గొల్లు సూర్యనారాయణ ఫోన్‌లో గానప్రియకు అభినందనలు తెలిపారు.

ప్రమాదకరంగా ఉన్న చెట్టును పరిశీలిస్తున్న కార్పొరేటరు బల్ల శ్రీనివాసరావు, తదితరులు

పాఠశాల సమస్యలపై సమీక్ష

వేపగుంట, న్యూస్‌టుడే : వేపగుంట జడ్పీ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటరు బల్ల శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన పాఠశాలను సందర్శించి, వివిధ అంశాలపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల వర్షాలకు పాఠశాల ప్రాంగణంలోని భారీ వృక్షం పక్కకు ఒరగడంతో, వెంటనే జీవీఎంసీ సిబ్బందితో తొలగిస్తామని కార్పొరేటర్ తెలిపారు. పాఠశాల గదులతో పాటు, మరుగుదొడ్ల వద్ద పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు.

దారంతా గుంతలు.. తప్పని అవస్థలు

ఫోకస్

సబ్బవరం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా సబ్బవరం మండలం అసకపల్లి-లంకెలపాలెం రహదారి అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు చేరి రహదారి చెరువును తలపిస్తోంది. ఏడేళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. ఈ రహదారి సుమారు 12కి.మీ. పొడవు ఉంటుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లంకెలపాలెం నుంచి సుమారు 7కి.మీ పొడవున మరమ్మతులు చేపట్టింది. మిగిలిన 5 కి.మీ పొడవున కంకర వేసి గుంతలు పూడ్చింది. ప్రస్తుత వర్షాలకు కంకర తేలిపోతుంది. గుంతలు పెద్దవవుతున్నాయి. దీంతో ఫార్మాసిటీకి, ఎన్టీపీసీకి వెళ్లే ఉద్యోగులు, సుమారు పది గ్రామాల ప్రజలు ఈ మార్గం ద్వారా ప్రయాణం సాగించడానికి అవస్థలు పడుతున్నారు. గుంతల కారణంగా అదుపుతప్పి పడిపోతున్నామని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి మిగిలిన రహదారికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

బురద రంగు.. నీచు వాసన

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-8 పరిధిలో సరఫరా అవుతున్న మంచినీరు రంగు మారడంతో పాటు నీచు వాసన వస్తోందని పలు కాలనీల ప్రజలు వాపోయారు. ఇటీవల కురిసిన వర్షాలతో తాటిపూడి జలాశయం నుంచి సరఫరా అవుతున్న నీరు ఎర్రగా వస్తోంది. దీనికి తోడు దుర్వాసన వస్తోందని పలువురు చెబుతున్నారు. మూడు రోజులుగా చినముషిడివాడ గణేశ్‌నగర్‌లో రంగుమారిన నీటితో ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసి చంద్రశేఖర్ తెలిపారు. దీనిపై జోన్-8 నీటి సరఫరా విభాగ ఏఈ రాజశేఖర్ మాట్లాడుతూ నీటిని శుద్ధి చేసే చర్యలు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. దుర్వాసన రాకుండా ట్యాంకులు శుభ్రం చేయిస్తామన్నారు.

సింహాద్రినాథుడికి వైభవంగా స్వర్ణ తులసీదళార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాద్రినాథుడికి శనివారం స్వర్ణ తులసీదళార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు.

'అయోడిన్' లోపం.. రుగ్మతలకు మూలం

సబ్బవరం, న్యూస్‌టుడే : మానవ శరీరంలో అయోడిన్ లోపిస్తే అనేక రుగ్మతలు వస్తాయని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.హైమావతి అన్నారు. ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సబ్బవరం మండలం ఆరిపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అయోడిన్ లోపంతో వచ్చే రుగ్మతలపై విద్యార్థులకు వివరించారు. జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎస్‌సీడీ ఎస్తేర్ రాణి, సబ్బవరం పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ చక్రవర్తి, సీహెచ్‌వో స్వర్ణలత, ప్రధానోపాధ్యాయుడు ఎంజే రవీంద్రబాబు పలు సూచనలు చేశారు.

మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి హైమావతి

పరవాడలో ధ్యాన మందిరం ప్రారంభం

పరవాడలో ర్యాలీ చేస్తున్న పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రతినిధులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడలో నూతనంగా నిర్మించిన పృథ్వీ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని శనివారం సీనియర్ పిరమిడ్ మాస్టర్ శివగణేశ్వరరావు వనిత దంపతులు ప్రారంభించారు. పరవాడకు చెందిన సత్యనారాయణ, వెంకటలక్ష్మీ దంపతులు ఈ ధ్యాన మందిరాన్ని నిర్మించారు. ధ్యానం సంపూర్ణ ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, బుద్ధికుశలతకు, ఆనందంగా జీవించడానికి ఎంతో దోహదపడుతుందని శివగణేశ్వరరావు అన్నారు. అనంతరం పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రతినిధులు ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని గ్రామంలో శాకాహార సద్భావన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రామునాయుడు, బాల మేడమ్, మూర్తి, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవస్థలపై అవగాహన అవసరం

ప్రసంగిస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శంకర్

సబ్బవరం, న్యూస్‌టుడే: సమాజంలో అన్ని వ్యవస్థలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శంకర్ అన్నారు. నిఘా వారోత్సవాల్లో భాగంగా శనివారం కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.... ప్రభుత్వ సంస్థల్లో ఎక్కడైనా అవినీతి, అక్రమాలు జరిగితే విద్యార్థులు ప్రశ్నించాలని, ఆయా ఘటనలపై అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్.సత్యనారాయణ, అధ్యాపకులు రజిని, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకాదశి పూజలు.. పోటెత్తిన భక్తులు..

వేంకటాద్రిపై స్వామికి అలంకరణ

సుజాతనగర్ హరిహర క్షేత్రంలో..

రవినగర్ శేషాద్రి శిఖరంపై..

రాంపురంలో సత్యనారాయణ స్వామి

పెందుర్తి, న్యూస్‌టుడే: కార్తిక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని వివిధ దేవాలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివెళ్లడంతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ★ పెందుర్తి వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యుల నేతృత్వంలో అర్చకులు విశేష అర్చనలు చేశారు. శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత బస్సు రవాణా, అన్నదానం సదుపాయం కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు రామానుజాచార్యులు తెలిపారు. పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్, ట్రాఫిక్ ఎస్సై నరసింగ రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. ★ సుజాతనగర్ హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామికి విశేషపూజలు జరిపారు. కేదారేశ్వరుడికి విశేష అలంకరణ చేసి అర్చనలు చేశారు. ★ వేంకటాద్రి ఘాట్‌రోడ్డులోని శ్రీమహాకామేశ్వరీ సహిత ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో, రాంపురం సాధూమఠం దరి శ్రీరమా సత్యనారాయణ స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. **వేపగుంట, న్యూస్‌టుడే:** నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో ఏకాహం పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో అఖండ దీపారాధన ఏర్పాటు చేశారు. నాయుడుతోట వెంకటసాయినగర్, వేపగుంట మెట్టపైనున్న శివాలయాల్లో, ముత్యమాంబ, కృష్ణానగర్ దుర్గామల్లేశ్వర సహిత అయ్యప్పస్వామి ఆలయంలో, ప్రహ్లాదపురం, సింహపురి కాలనీ, శనాతివానిపాలెం, లక్ష్మీపురం, నరవ ఉమానాగలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ కొండపై కొలువైన శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

వేంకటాద్రిపై శ్రీవారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో..

ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ కొండపై..

(c) eenadu

జలకాలాటలో.. ఏం హాయిలే..

ఈ చిత్రంలో కనిపిస్తున్న నీటిని చూస్తున్నారుగా.. అందులో సేద తీరుతున్న గేదెలను గమనించవచ్చు.. ఇది చెరువు మాదిరి కనిపిస్తుంది కదూ...! ఎంత మాత్రం కాదండోయ్.. ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం. వర్షం కురిసినప్పుడు అక్కడికి సమీప శివరామిరెడ్డి కాలనీ నుంచి నీరు వచ్చి చేరుతోంది. కళాశాల ప్రాంగణం నుంచి బయటికి వెళ్లే మార్గం లేకపోవడంతో అక్కడే నిల్వ ఉంటుంది. అటుగా మేతకు వచ్చిన గేదెలు ఇందులో ఎంచక్కా సేద తీరుతున్నాయి. నీటి నిల్వతో విద్యార్థులు, అధ్యాపకులకు అవస్థలు తప్పడం లేదు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఉరవకొండ

పారిశ్రామిక హబ్‌గా మారుస్తాం

పెద్దన్నవారిపల్లి ప్రజావేదికలో సీఎం చంద్రబాబు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు, చిత్రంలో మంత్రులు సత్యప్రసాద్, సవిత, ఎంపీ బీకే, ఎమ్మెల్యే కందికుంట తదితరులు

గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరిస్తున్న సీఎం

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే బృందం: రానున్నరోజుల్లో శ్రీసత్యసాయి జిల్లా అగ్రగామిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తలుపుల మండలం పెద్దన్నవారిపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉంటుంది. జిల్లాకు సమీపాన ఉన్న బెంగళూరు ఎయిర్‌పోర్టు ఓ వరం. లేపాక్షి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. హిందూపురానికి మరిన్ని పెట్టుబడులు తీసుకొస్తాం. డిఫెన్స్ కారిడార్ కింద పరిశ్రమలు ఏర్పాటు అవుతాయి. పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తిని పెంచుతామన్నారు. జిల్లాలో 2.64 లక్షల మందికి పింఛన్ల కోసం రూ.116 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో భర్త చనిపోతే భార్యకు పింఛను ఇచ్చేవారు కాదు. ఇప్పుడు వెంటనే ఇచ్చేలా చూస్తున్నాం. మాకు డబ్బు ముఖ్యం కాదు ప్రజలను ఆదుకోవడమే ప్రధాన కర్తవ్యం. వైకాపా హయాంలో 2.50 లక్షల మంది వాలంటీర్లను పింఛన్లు ఇవ్వడానికి పెట్టారు. ప్రస్తుతం గతం కంటే మెరుగ్గా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు.

● కదిరిలో అడిషనల్ జిల్లా కోర్టు ఏర్పాటు చేస్తాం. మైనార్టీలకు 6 నుంచి 12 వరకు చదువుకునేందుకు పాఠశాల మంజూరు. ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఒక దివ్యక్షేత్రంగా మారుస్తాం. రెండు డిగ్రీ కళాశాలలు, రూ.7 కోట్లతో మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు.

రోడ్డు నిర్మించాలని.. ముప్పు తప్పించాలని..

● చంద్రబాబు ప్రసంగిస్తుండగా వడ్డిపల్లెకు రోడ్డు కావాలంటూ కొందరు యువకులు అరిచారు. సీఎం స్పందించి రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

● యురేనియం పనులతో పులివెందుల వాసులకు ముప్పుతప్పేలా చర్యలు చేపట్టాలని అక్కడి ప్రజలు ప్రజావేదిక వద్ద ఫ్లెక్సీలు ప్రదర్శించారు.

కొండకు అటువైపు జగన్.. ఇటువైపు మేం

సభలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ మారుమూల పల్లెలో సీఎం పర్యటన ఎందుకు పెట్టారని అందరూ అనుకుంటారు. దీనికి ఒక ప్రత్యేకత ఉంది. ఈ గ్రామంలో కొండకు అటువైపు జగన్.. ఇటువైపు మేమున్నాం. కదిరికి వైకాపాతో మేలు జరుగుతుందని నమ్మబలికాడు. ఇక్కడ గొడ్డలి కొనుగోలుచేసి బాబాయ్‌ను చంపి.. ఈ ప్రాంతానికి అప్రతిష్ఠ తీసుకొచ్చారని విమర్శించారు. జగన్ రక్తం పారించిన గడ్డకు కూటమి ప్రభుత్వంలో సాగు, తాగునీరు అందించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ మరో 20 ఏళ్లు అధికారంలో కొనసాగితే దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడుతుందన్నారు.

ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు పరిటాల సునీత, సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి

ఎంతో ఆనందంగా ఉంది

- రెడ్డెమ్మ, టీ దుకాణం నిర్వాహకురాలు

ముఖ్యమంత్రి చేతుల మీదుగా పింఛన్ తీసుకోవడం ఆనందంగా ఉంది. ఇక్కడ టీ తాగి, నా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భర్త కరోనా కాలంలో చనిపోయారు. ఇద్దరు కుమార్తెల వివాహానికి రూ.6 లక్షల వరకు అప్పు చేసినట్లు చెప్పడంతో.. ఆదుకునేలా కలెక్టరును సీఎం ఆదేశించారు.

ఇద్దరు మహిళల దత్తత

తలుపుల, న్యూస్‌టుడే: ప్రజావేదికలో పీ-4 కార్యక్రమంలో భాగంగా ఇద్దరు మహిళలను దాతలు దత్తత తీసుకున్నారు. వారిని ఎలా అభివృద్ధి చేస్తారు.. మీ ఆదాయ వనరులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి దాతలను ప్రశ్నించారు. అనంతరం వారిని సన్మానించారు.

● మహేశ్వరి విన్నప్ర ప్రతిభావంతురాలు. ఇంటర్ చదువుతుంది. పింఛన్ సొమ్ముతో తల్లిదండ్రులను పోషిస్తుంది. ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరింది. ఇందుకు గ్రామీణ రూరల్ ఫ్రెండ్స్ సంస్థ అధ్యక్షుడు మనస్పూర్ ముందుకొచ్చి దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఆయన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. వేతనంలో 30 శాతం సేవ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగ అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

● చైతన్య అనే మహిళకు చెందిన ముగ్గురు పిల్లలను దత్తత తీసుకుంటున్నట్లు వేమనానిపేటకు చెందిన తెదేపా నాయకుడు బాబురెడ్డి అలియాస్ బాబు ప్రకటించారు. పిల్లలను చదివించడానికి, ఆరోగ్యపరంగా మెరుగైన వైద్యం చేయించడానికి దత్తత తీసుకున్నారు. ప్రభుత్వం పరంగా ఆమెకు పక్కా గృహం మంజూరు చేయాలని జిల్లా కలెక్టరును ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ-పంట నమోదుకు గడువు పొడిగింపు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఈ-పంట నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. రెండోసారి గడువు పొడిగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారని జేడీఏ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 9,67,081 సర్వే నంబర్లకు గాను 9,26,517 సర్వే నంబర్లలో ఈ-పంట నమోదు చేయడం జరిగిందన్నారు. మొత్తం 19,01,538 ఎకరాలకు గాను 17,40,276 ఎకరాల్లో నమోదు చేశామని తెలిపారు. పూర్తి స్థాయిలో ఈ-పంట నమోదు చేసేందుకు ఈ నెల 12 వరకు గడువు పొడిగించారన్నారు. ఈనెల 8 నాటికి పూర్తి చేయాలన్నారు. 9 నుంచి 12 వరకు రైతు సేవా కేంద్రాల్లో ఈ-పంట నమోదు జాబితాను ప్రదర్శించడం జరుగుతుందని, సామాజిక తనిఖీలో భాగంగా ఈ-పంట నమోదులో రైతులకు ఏమైనా సమస్యలుంటే ఆర్ఎస్‌కేల్లో వినతులు తీసుకుని పరిష్కరించనున్నట్లు తెలిపారు. 13న తుది జాబితాను ప్రదర్శిస్తామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జేడీఏ విజ్ఞప్తి చేశారు.

పగలు తవ్వకం..రాత్రి అమ్మకం

ఇసుకాసురుల బరి తెగింపు

చీలేపల్లి వాగులో పగలే హిటాచీతో తవ్వి వేసిన ఇసుకకుప్పలు

శింగనమల (బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గంలో ఇసుకాసురులు బరి తెగిస్తున్నారు. తరచు పోలీసులు, రెవెన్యూ అధికారులు ఇసుక వాహనాలపై దాడులు చేస్తున్నా అక్రమ రవాణా ఆగడం లేదు. పగటి పూట పోలీసులు, రెవెన్యూ అధికారులు రహదారులపై నిఘా వేస్తుండటంతో అక్రమార్కులు వారిని తప్పుదోవ పట్టించేందుకు పథకం పన్నారు. ఇందులో భాగంగా పగలంతా చీలేపల్లి సమీప వాగులో హిటాచీలు, జేసీబీ యంత్రాలతో ఇసుక తవ్వి కుప్పలుగా వేసుకుంటున్నారు. అర్ధరాత్రి వేళల్లో తవ్విన ఇసుకను టిప్పర్లకు నింపుకొని అనంతపురం నగరం, ఇతర పట్టణాలకు తరలించి, అమ్మేసుకొని సొమ్ము చేసుకుంటున్నారు.

రోజుకు 15 టిప్పర్లపైనే...

ప్రతి రోజూ రాత్రుల్లో వాగు నుంచి 15 టిప్పర్లపైనే ఇసుక తరలిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఒక్కో టిప్పరు ఇసుక రూ.12వేలు నుంచి రూ.15వేలు పలుకుతోందని, విలువ దాదాపు రూ.2 లక్షలపైనే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో అధికారుల, పోలీసుల నిఘా ఉండదన్న ధైర్యంతో అక్రమార్కులు ఈ పంథా ఎంచుకున్నారని, గ్రామీణ రోడ్లపై టిప్పర్లు వేగంగా దూసుకెళుతుండటంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయమేస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా పోలీసులు, రెవెన్యూ అధికారులు రాత్రి వేళల్లో గస్తీ పెంచి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై న్యూస్‌టుడే తహసీల్దారు శేషారెడ్డిని వివరణ కోరగా స్పందించారు. రాత్రిపూట వాగు సమీప గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణా అరికడతామని వెల్లడించారు.

అనంత జలకళ

అనంతపురం (శ్రీనివాస్ నగర్), న్యూస్‌టుడే: మునుపెన్నడూ లేనివిధంగా ఉమ్మడి అనంత జిల్లా జలకళ సంతరించుకుంది. సాధారణ వర్షపాతం నమోదైనా నీటికి కొదవలేదు. నదులు, చెరువులు, కుంటలు, జలాశయాలు, కాలువలు.. కళకళలాడుతున్నాయి. భూగర్భంలోనూ ఆశించిన మేర ఉండటం విశేషం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల వనరులను కలిపితే 106.908 టీఎంసీలు నిల్వ ఉండటం శుభపరిణామం. హెచ్చెల్సీ, హంద్రీనీవా ప్రధాన, ఉప కాలువల్లో ప్రవహిస్తున్న నీరు అదనం. గతంలో తాగునీటికే గగనంగా మారేది. ఇప్పుడు పంటలు సైతం సాగు చేస్తున్నారు. ప్రధానంగా వరి, వేరుసెనగ మాత్రమే కాదు.. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు.. ఆరుతడి పంటలు సాగు చేశారు.

అనంత గ్రామీణ మండలంలోని ఆలమూరు చెరువు

సాధారణ వర్ష పాతమే..

ఇరు జిల్లాల్లో జూన్ నుంచి అక్టోబరు ఆఖరు దాకా సాధారణ వర్షపాతం నమోదైంది. అనంత జిల్లాలో 423.4 మి.మీ. కురవాల్సి ఉండగా.. 442.2 మి.మీ నమోదైంది. శ్రీసత్యసాయి జిల్లాలో 478.4 మి.మీ.లకు గాను 483.3 మి.మీ వర్షం కురిసింది. మొత్తంగా పడిన వానలో 9 నుంచి 12 శాతం భూమిలోకి ఇంకుతుంది. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలో 84 టీఎంసీలు భూగర్భంలో అందుబాటులో ఉన్నట్లే.

నిండుగా..

ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా 14 రకాల జలాశయాలు ఉన్నాయి. భైరవాని తిప్ప, యోగివేమన, పేరూరు, పీఏబీఆర్, ఎమ్పీఆర్, కణేకల్లు, చాగల్లు, పెండేకల్లు, సుబ్బరాయసాగర్, ముచ్చుకోటతోపాటు హంద్రీనీవా ప్రధాన కాలువ కింద జీడిపల్లి, గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి ఉన్నాయి. ఇవన్నీ దాదాపు నిండాయి.

● పీఏబీఆర్, చాగల్లు, బీటీపీ, యోగివేమన ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేసిన సంగతి తెలిసిందే. అటు చిత్రావతి గేట్లను ఎత్తారు.

● ఇప్పటికే హెచ్చెల్సీకి 16.25 టీఎంసీలు దాకా జిల్లాకు చేరాయి. హంద్రీనీవా కింద 20 టీఎంసీలకుపైగా సరఫరా అయ్యాయి.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

జలవనరులు	సంఖ్య	నిల్వ (టీఎంసీలు)
చెరువులు	1484	4.891
ప్రాజెక్టులు	14	18.017
భూగర్భజలం		84.000

చువ్వలు.. ప్రమాద ఘంటికలు

చెన్నేకొత్తపల్లి మండలం ఎన్ఎస్ గేట్ సమీపంలో 44వ జాతీయ రహదారి వంతెన ప్రభుత్వ నర్సరీ వద్ద ఇనుప చువ్వల దిమ్మె ప్రమాదకరంగా ఉంది. వాహనాలు అదుపు తప్పి రహదారి పక్కకు దూసుకెళ్లకుండా దారి పక్కన దిమ్మెలు ఏర్పాటు చేశారు. ఒక దిమ్మెను గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో కాంక్రీట్ తొలగి ఇలా ఇనుప చువ్వలు బయటకు వచ్చాయి. అదుపు తప్పిన వాహనం వాటిపై పడితే పెనుముప్పు వాటిల్లే ఆస్కారం ఉంది.

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

95 శాతం పింఛన్ల పంపిణీ

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: పింఛన్ల పంపిణీ ప్రక్రియ మధ్యాహ్నం వరకు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో అనంతపురం జిల్లా నిలిచింది. తర్వాత ఇతర జిల్లాల్లో వేగం పుంజుకోవడంతో చివరకు 95.09 శాతం మందికి పింఛన్ సొమ్ము పంపిణీ చేసి నాలుగో స్థానంలో ఉంది. ఆయా ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ ప్రక్రియలో భాగస్వామ్యం అయ్యారు. 2,79,363 మంది లబ్ధిదారులకు రూ.118.34 కోట్లు అందజేశారు. శనివారం సొమ్ము తీసుకోని వారికి సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సమీప సచివాలయాల్లో అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

మెరుగైన విద్యుత్తు సరఫరా

గుంతకల్లు, న్యూస్‌టుడే: కొత్త విద్యుత్తు ఉపకేంద్రంతో లోఓల్టేజీ సమస్య పరిష్కారమైనట్లేనని ఎమ్మెల్యే జయరాం అన్నారు. ప్రభుత్వం రూ.2 కోట్ల వ్యయంతో సత్యనారాయణపేటలో నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. విద్యుత్తు లోఓల్టేజీతో పట్టణంలోని కొన్ని కాలనీలకు సక్రమంగా విద్యుత్తు సరఫరా జరగక ఇబ్బందులు పడేవారన్నారు. ఇప్పుడు నాలుగు ఉప కేంద్రాలున్నాయని, వాటిని సమర్థంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. 23 ఏళ్లుగా కసాపురం ఆలయాభివృద్ధికి అప్పటి ఎమ్మెల్యేలు కృషి చేయలేదని, కనీసం గోపురాలకు కలశాలు ఏర్పాటు చేయలేదని గుర్తుచేశారు. తన హయాంలో ఆ లోటు తీరడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో గుత్తి ఈఈ పద్మనాభ పిళ్లై, ఏడీఈలు నాగేంద్ర, రంగస్వామి, లైన్ ఇన్‌స్పెక్టర్ రామ్‌దాస్, కౌన్సిలర్ మెహరున్నీసా, తెదేపా నాయకులు యుగంధర్, గుణశేఖర్, రామన్నచౌదరి, అంజి తదితరులు పాల్గొన్నారు.

మహిళల నవ చైతన్యం.. మనమిత్రతో సొంతం!

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళలకు సరికొత్త నైపుణ్యాలు అందివ్వడానికి ప్రజ్ఞా వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ కృత్రిమ మేధ ఆధారిత ఈ లెర్నింగ్ అందుబాటులోకి తీసుకొచ్చింది. కోరుకున్న సేవలు అరచేతిలో చూసుకుంటున్నారు. సంఘంలో సభ్యులు అయి ఉండి ఆండ్రాయిడ్ ఫోను ఉంటే చాలు నైపుణ్యాల పెంపు, విజ్ఞానవేదికగా వాడుకొనే వెసులుబాటు కల్పించారు. ఆయా ప్రాంతాల్లో శిక్షణలు ఇవ్వడంతో మనమిత్ర యాప్ ద్వారా 9రకాల వాట్సప్ సేవలు విరివిగా ఉపయోగించుకుంటున్నారు.

అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో..

నగర, పురపాలికలు:	12
మెప్మా ఫెడరేషన్లు:	628
సంఘాలు:	20,322
సభ్యులు:	2,03,220
రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు:	3700

వాట్సప్ సేవలపై అవగాహన పొందుతున్న మహిళలు

ఏం చేయాలి

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలో సభ్యులు అయి ఉండాలి. వాట్సప్ నంబరు 95523 00009కు సభ్యుల వాట్సప్ నుంచి హాయ్ అని మెసెజ్ చేయాలి. ప్రభుత్వానికి సంబంధించిన పలురకాల సేవలు అందులో కన్పిస్తాయి. కేవలం మెప్మాకు సంబంధించిన మనమిత్ర ప్లాట్‌ఫాం మీద క్లిక్ చేస్తే 9రకాల సేవల్లో కావాల్సిన అంశం వివరాలు పొందొచ్చు.

- ★ స్వయం సహాయక సంఘం, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్, జడ్‌యూఎస్ వివరాలు
- ★ పొదుపునకు సంబంధించిన అంశాలు చూసుకోవచ్చు
- ★ తీసుకున్న రుణం, చెల్లించిన వివరాలు, నిల్వ ఉన్న అప్పు
- ★ సంఘానికి సంబంధించిన ఆడిట్ నివేదిక దిగుమతి చేసుకోవచ్చు
- ★ ప్రజా వర్చువల్ ట్రైనింగ్ అకాడమీలో పేర్లు నమోదు చేసుకోవచ్చు.

కొత్త అంశాలు నేర్చుకున్నా.. - రమాదేవి, రాణినగర్

నేను కేవలం 10వ తరగతి మాత్రమే చదివా. వాట్సప్ సేవల ద్వారా కంప్యూటర్ ఇంజినీరింగ్ చదివిన తరహాలో అవగాహన పొందొచ్చు. వీడియో చూసి కొత్త అంశాలను నేర్చుకున్నా..

ప్రతి సభ్యురాలికి చేరువ - విశ్వజ్యోతి, మెప్మా పీడీ

మనమిత్ర వాట్సప్ సేవలు ప్రతి సభ్యురాలికి చేరువ చేస్తాం. నగర, పురపాలికల్లో శిక్షణలు ఇస్తున్నాం. వర్చువల్ తరగతులు వినేవారి వివరాలు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేస్తున్నాం.

శిక్షణతోపాటు ధ్రువపత్రం..

మనమిత్ర వాట్సప్ సేవల్లో భాగంగా ప్రజ్ఞా వర్చువల్ ట్రైనింగ్ అకాడమీలో నమోదు చేసుకొనే అవకాశం ఉంది. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు మీద అవగాహన పొందవచ్చు. డిజిటల్, ఫైనాన్షియల్ లిటరసీ వంటి 12 రకాల కోర్సులను వీలును బట్టి ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్‌లో నేర్చుకోవచ్చు. పలు వీడియోల ద్వారా విన్న వివరాలను ఏ మేరకు అవగాహన ఉందో ప్రశ్నలు అందులో ఉంటాయి. వాటిని పూర్తి చేసి ధ్రువపత్రం దిగుమతి చేసుకొనే అవకాశం ఉంది.

జ్యోతి వెలిగించి శిబిరాన్ని ప్రారంభిస్తున్న ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్

అంతర్జాతీయ వైద్యశిబిరం ప్రారంభం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శనివారం అంతర్జాతీయ వైద్యాశిబిరాన్ని ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ ప్రారంభించారు. శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ నుంచి 67 మంది, సత్యసాయి సేవా సంస్థలకు చెందిన 145 మంది వైద్యులు, 70 మంది పారా మెడికల్ సిబ్బంది, 70 మంది అనుబంధ ఆరోగ్య సంరక్షణ నిపుణులు జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, గైనకాలజీ, నేత్ర వైద్యం, ఈఎన్‌టీ, డెర్మటాలజీ, సైకియాట్రీ తదితర వైద్య సేవలు అందించనున్నారు. రోగులకు ఉచితంగా మందులు ఇవ్వనున్నారు. ఈ నెల 30 వరకు నిర్వహించే ఈ శిబిరంలో రోజూ ఉదయం 9 నుంచి రాత్రి 7గంటల వరకు రోగులకు వైద్యసేవలందిస్తారు.

(c) eenadu

చెస్‌లో విద్యార్థికి అంతర్జాతీయ రేటింగ్

సాయి సారిక్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు పట్టణంలోని మండీ బజారులో ఉంటున్న వంకదారు వీరేంద్ర, సౌమ్య దంపతుల కుమారుడు సాయి సారిక్ చదరంగంలో అంతర్జాతీయ రేటింగ్ మరోసారి సాధించారు. రోటరీ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న సారిక్ కర్నూలులో గత నెలలో జరిగిన అంతర్జాతీయ చదరంగం టోర్నీలో ర్యాపిడ్ విభాగంలో 1440, బ్లిట్జ్‌లో 1651 రేటింగ్ దక్కించుకున్నట్లు శిక్షకుడు అనిల్ వెల్లడించారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు శ్రీసాయిదీప్తి

రాయదుర్గం పట్టణం: రాయదుర్గం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రీసాయిదీప్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ అండర్-17 పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం జయప్రద శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థినితోపాటు శిక్షణ ఇచ్చిన పీడీలు గౌతమి, లత, ప్రబలిలను పలువురు అభినందించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

అన్నికులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగుస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరంపరలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 02న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

పేరుకే కాలనీలు.. అసౌకర్యాలు కోకొల్లలు!

గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి, న్యూస్‌టుడే: జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన పేరుతో గత ప్రభుత్వ హయాం లబ్ధిదారులను వంచించింది. అధికారులు పెద్ద ఎత్తున నిధుల వినియోగించి కట్టినవన్నీ వృథా అయ్యాయి. ప్రధానంగా గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి పురపాలికల్లో రూ.కోట్లు పక్కదారిపట్టాయి. కాలనీలకు తాగునీటి పథకాలు, రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయగా అధికారులు, గుత్తేదారులు అరకొర సౌకర్యాలు కల్పించి రూ.కోట్లు కాజేశారు.

రూ.కోట్లు గుమ్మరించారంతే..

గుంతకల్లులోని దోనిముక్కల కాలనీలో రూ.2 కోట్లతో తాగునీటి ట్యాంకులు నిర్మించారు. ఇవి ఎక్కడా పని చేయడం లేదు. బోర్లు వేయించి చిన్న చిన్న ట్యాంకులను ఏర్పాటు చేసి చేతులు దులిపేసుకున్నారు. ట్యాంకులు అలంకారప్రాయంగా ఉన్నాయి.

● ప్రస్తుతం పురపాలిక అధికారులు ట్యాంకర్లతో ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. కాలనీలో ఏర్పాటు చేసిన నీటి పథకాలు మూలనపడ్డాయి. ఇక్కడ భారీగా నిధులను కాజేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

● తాడిపత్రిలోని ఎర్రగుంటపల్లి జగనన్నకాలనీలో ఎలాంటి సౌకర్యాలు, మౌలిక వసతులులేవు. రూ.లక్షలతో చేపట్టిన పనులన్నీ మధ్యనే ఆపేశారు. కాలనీ పట్టణానికి దూరంగా ఉండటం అధికారులు ఎవరూ పట్టించుకోలేదు. తాగునీటి పథకాలు, రోడ్లు, తదితర నిర్మాణాలేవీ చేపట్టలేదు. నిధులేమో స్వాహా అయ్యాయన్న ఆరోపణలు ఉన్నాయి.

● గుత్తిలో నాలుగు కాలనీలు ఉన్నాయి. నేమితాబాదు గ్రామానికి వెళ్లేదారిలో ఉన్న కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నేమితాబాదు రోడ్డులోని కాలనీలో బోర్లు వేసి నీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. అవేవీ పని చేయడం లేదు. జనం నివాసం ఉంటున్నా మౌలిక సదుపాయాలను కల్పించ లేదు. లచ్చానుపల్లి రోడ్డులోని కాలనీలో ఉప్పునీటి కుళాయిలు ఉన్నాయి. ఇక్కడ తాగునీటిని ప్రైవేట్ ప్లాంట్లలో కొనాల్సి వస్తోంది. చెట్నేపల్లి కాలనీ, కొత్తపేట లేఅవుట్‌లోనూ ఇదే పరిస్థితి ఉంది.

గుత్తిలోని జగనన్న కాలనీ దుస్థితి

నిధులు వెనక్కువెళ్లాయి

గుత్తిలోని కాలనీలకు ప్రభుత్వం రూ.11కోట్లు ఇచ్చింది. పక్కా గృహాలు పూర్తికాకపోవడంతో అవన్నీ వెనక్కువెళ్లాయి. ప్రస్తుతం రూ.243 కోట్లతో గార్లదిన్నె ఎంపీఆర్ డ్యామ్ పథకం పనులు పూర్తయితే కాలనీలకు తాగునీటి పైపులైన్లను ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పిస్తాం. కొత్తపేట లేఅవుట్ గ్రామీణంలో ఉండటంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి సౌకర్యం కల్పించాల్సి ఉంది.

- కేతన్, డీఈఈ, ప్రజారోగ్య విభాగం,గుంతకల్లు

పింఛన్ ఇప్పించండయ్యా..

సురేశ్‌కు అన్నం తినిపిస్తున్న తల్లి వెంకటలక్ష్మి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కల్లూరుకు చెందిన వెంకటలక్ష్మి, చిన్న నారాయణ దంపతుల కుమారుడు సురేష్ దివ్యాంగుడు. పుట్టుకతోనే కదలలేని స్థితిలో ఉన్నాడు. తల్లే అన్నం తినిపించడంతో పాటు ఇతర సేవలు చేస్తోంది. వైకాపా ప్రభుత్వ హయాంలో విద్యుత్తు బిల్లు అధికంగా వచ్చిందనే కారణంతో పింఛను నిలిపివేశారని తల్లి బోరుమంది. తర్వాత విద్యుత్తు బిల్లు సరిచేసినా, పింఛన్ కోసం ఎన్నిమార్లు దరఖాస్తు చేసినా పట్టించుకోలేదని రోదించారు. ఎంపీడీవో యోగానందరెడ్డిని వివరణ కోరగా.. ఆన్‌లైన్‌లో సురేష్ పేరుందని, వచ్చే కొత్త జాబితాలో మంజూరవుతుందని తెలిపారు.

సమాజానికి మార్గదర్శకుడు వాల్మీకి మహర్షి

వాల్మీకి విగ్రహావిష్కరణలో మంత్రి పయ్యావుల, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తదితరులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: రామాయణ గ్రంథాన్ని రచించి, ధర్మ మార్గాన్ని సూచించిన వాల్మీకి మహర్షి సమాజానికి మార్గదర్శకుడని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉరవకొండ మండలం ఆమిద్యాలలో మహర్షి విగ్రహాన్ని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబుతో కలిసి శనివారం ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒక వ్యక్తి మారగలడు అనడానికి వాల్మీకి జీవితమే నిదర్శనమన్నారు. నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుకోవాలన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలనే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి మార్పుకు సంకేతమని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదర్శంగా ఎలా జీవించాలో ఆయన చూపించారని తెలియజేశారన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలన్నది దశాబ్దాలనాటి కల అని, దానిని నెరవేర్చడానికి డబుల్ ఇంజిన్ సర్కారు దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కోరారు. మంత్రి సారథ్యంలో ఉరవకొండ ప్రాంతం అభివృద్ధి వైపు దూసుకెళ్తోందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు సుంకరత్నమ్మ, ప్రతాప్‌నాయుడు, మాజీ ఏఎంసీ ఛైర్మన్‌లు రేగటి నాగరాజు, మారెన్న, జడ్పీటీసీ మాజీ సభ్యుడు గుర్రం సుధాకర్, వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ కమిటీ ప్రతినిధులు రామాంజనేయులు, శ్రీరాములు, ఆదెప్ప, ఎర్రిస్వామి, సుంకన్న, వన్నూరుస్వామి, ఓబులేసు పాల్గొన్నారు.

వంతెన ఛిద్రం.. జర భద్రం

పెనుకొండ-మడకశిర వెళ్లే ప్రధాన రహదారిలో పెద్దమంతూరు వద్ద పెన్నానదిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. ఈ వంతెనకు ఇరువైపులా రక్షణ దిమ్మెలు పూర్తిగా ఛిద్రమయ్యాయి. పదుల సంఖ్యలో గుంతలు ఏర్పడి ప్రమాద స్థితికి చేరినా ఎవరికీ పట్టడం లేదు. రహదారులు, భవనాలశాఖ ఏఈ వెంకటేశ్వర్లుతో మాట్లాడగా మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. - న్యూస్‌టుడే, రొద్దం

పత్తి పంటకు సస్యరక్షణ తప్పనిసరి

పెరవలిలో పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు చిత్రంలో రైతులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను కాపాడుకోవడానికి రైతులు తక్షణ సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని రెడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త కిషోర్‌రెడ్డి సూచించారు. ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మజతో కలిసి ఆయన పోతురాజుకాల్వ, పెరవలి, బండమీదపల్లి తదితర గ్రామాల్లోని పత్తి పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. వర్షానికి దెబ్బతిన్న పంటకు పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు, బోరాన్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. ఆత్మ పీడీ పద్మజ మాట్లాడుతూ పత్తి పైరులో రసం పీల్చు పురుగుల ఉద్ధృతి అధికంగా ఉంది. సమస్య అధిగమించడానికి ప్రోఫెనోఫాస్ అనే మందును 60 గ్రాములు చొప్పున పిచికారీ చేసుకోవడంతో పాటు ఎకరాకు 15 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం అధికారి రూమన, రైతులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

EDUCATION

DMLT 2 సం॥ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏగ్రూపైనా) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

ముదిగుబ్బ మం॥ రాళ్ళఅనంతపురంలో హైవేకు ఆనుకొని ఉన్న 75 సెంట్ల స్థలం, ATP టౌన్ అనంతటౌన్ షిప్ నందుకల డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, ఈనాడు ఆఫీసు దగ్గరకల 4 సెంట్ల స్థలము వెంటనే అమ్మబడును. Cont: 9912733883

HOUSE FOR SALE

ATP **టౌన్, విద్యుత్‌నగర్-2,** హమాలీకాలని దగ్గర, ప్లాటు నెం.88, D.No:12-5-243 సందుకల గ్రౌండ్ మరియు 1వ ఫ్లోరుతో నిర్మితమై, బోర్ మరియు మున్సిపల్ వాటర్ కనెక్షన్ కల్గిన ఇల్లు అమ్మబడును. Cell: 9441078762.

PLOT FOR SALE

ATPటౌన్, సవేరా హాస్పిటల్, అయ్యప్పస్వామి గుడి వెనుక, 8.4 సెంట్ల AHUDA అప్రూవల్ కార్నర్ ప్లాట్ సేలుకి కలదు. (నోబ్రోకర్స్) Cell: 9494981688.

TO LET

అనంతపురం, వేణుగోపాల్‌నగర్, సాయిబాబా గుడి వెనుకవీధి, పెంట్‌హౌస్ (2nd Floor, 1BHK) ఈస్ట్ ఫేసింగ్ బాడుగకు కలదు. సంప్రదించండి. ✆ 9493832318.

JOBS

WANTED FACULTY Reputed Coaching Centre. 1. General English, 2. General Studies, 3. Mathes for SSC CGL work @ Anantapuram. Ph.No: 83329 12328.

Wanted: Telecallers, Custodians (Ladies) Montessori Elite EM School, Gollapalli, Rapthadu, ATP. Call: 8886654850, 9100281294.

అనంతపూర్‌లో డెంటల్ ల్యాబ్‌లో పనిచేయుటకు Executives కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ & బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ Local Only. Contact. 9866770040, 9959599665.

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు ✆ 92814 52843, 82475 00792

రామకృష్ణగ్రూప్ (AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 96764 91122, 95736 91122.

మహీంద్రా ట్రాక్టర్ షోరూం (వినాయకమోటార్స్) అనంతపురం నందు వర్క్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.ఆత్మకూరు, CKపల్లి, గార్లదిన్నె, సింగనమల, బుక్కరాయసముద్రం, పెనుగొండ, పరిగి మరియు సోమందేపల్లి మండలాల వారికి ప్రాధాన్యత.ఆసక్తి కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వీరికి శాలరీతో పాటు మంచి ఇన్సెంటీవ్‌లు ఇవ్వబడును. అనుభవం కలవారికి ప్రాధాన్యత. మీ బయోడేటాను ఈ మెయిల్ చేయగలరు. mail ID: vinayakamotors.atp@gmail.com 9603347448/ 9603347441

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

UTCL, **పెట్నికోట,** కొలిమిగుండాల సైట్ కొరకు AP లైసెన్స్ హోల్డర్లు అయిన ఎలక్ట్రీషియన్, మెకానికల్/ BE- గల ఇంజనీర్లు, డిప్లొమా ITI ఫిట్టర్లు మరియు డ్రైవర్ కావలెను. సంప్ర: 9573049515, 9342042576.

ప్రముఖ **కంపెనీలో** స్కానింగ్ కోసం అభ్యర్థులు అవసరం. అర్హత: ఇంటర్/ ఏదైనా, డిగ్రీ, ధర్మవరం. Ph: 7639430742.

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. ✆ 9666242777

పోలార్‌బేర్ ఐస్ క్రీమ్ సన్షే జోన్, ATP నందు పనిచేయుటకు గెస్ట్ సర్వీస్ అసోసియేట్స్ కావలెను. 10+2 లేదా ఆపైన అర్హులు. జీతం 10K నుండి 12K కాంటాక్ట్ Cell: 9440514348.

అనంతపురం పట్టణం నందు ప్రముఖ Company నందు టెలికాలర్స్‌గా పనిచేయుటకు ఆసక్తిగల తెలుగు, కన్నడ యువతులు కావలెను. జీతం: 9,000-12,000. ఇన్సెంటివ్స్ సెల్: 9398063479

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి రీజినల్ మేనేజర్ (Regional Manager) అవసరం. అర్హత: B.Sc/ M.Sc. ఫిషరీస్, స్థానం: శ్రీసత్యసాయి జిల్లా, బయోడేటా పంపగలరు: info@udayaquaconnects.com

తిరుపతిలోని పావని కన్‌స్ట్రక్షన్ నందు పనిచేయుటకు సైట్ ఇంజనీర్స్ కావలెను. Qual: బీటెక్/ డిప్లొమా/ సివిల్. Sal: 25k to 35k. ✆ 9441886594.

FACULTY/ TEACHERS

Wanted Experienced Female Staff for Science and English Subject (3 to 5 Classes) to Work in Blossoms School, Aravind Nagar, ATP. Mob: 9030777676

WANTED Teachers: English, Mahths Subjects For 6 to10th EM Classes. Cont: Vignan EM High School, Somandepalli, SSS (Dist) 8309913221, 9347986668

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్స్, ASOలు ధర్మవరం, హైదరాబాద్‌లో పనిచేయుటకు కావలెను. జీతం: 15,000- 20,000/. రూం & భోజనం ఫ్రీ.సంప్ర: 6302549622, 9573095856

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఎస్కేయూ గ్రూప్-ఎ పోటీల్లో ఆర్ట్స్ కళాశాలదే హవా

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ అనుబంధ అంతర్ కళాశాలల గ్రూప్-ఎ క్రీడా పోటీల్లో అనంతపురం ఆర్ట్స్ కళాశాల జట్లు ఆధిపత్యం చాటాయి. పలు క్రీడాంశాల్లో ఆ కళాశాల జట్లు అద్భుతంగా ఆడి ట్రోఫీలు అందుకున్నాయి. వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, చదరంగం పోటీల్లో ఆర్ట్స్ కళాశాల జట్లు ఛాంపియన్లుగా నిలిచాయి. టేబుల్ టెన్నిస్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో రన్నరప్ ట్రోఫీలను అందుకున్నాయి. ఎస్వీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలు ముగిశాయి. విజేత జట్లకు ఎస్కేయూ క్రీడా మండలి కార్యదర్శి బి.జెస్సీ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పి.పద్మశ్రీ, వ్యాయామ అధ్యాపకులు ఎ.శ్రీరామ్, శతృఘ్న, నగేష్‌నాయక్‌లు ట్రోఫీ అందజేశారు. గ్రూప్-ఎ పోటీలు ముగిశాయి. ఇక ఈ పోటీల్లో ప్రతిభ పాటవాలు చూపిన క్రీడాకారులను అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపిక చేస్తారు. ఎస్కేయూ వ్యాయామ విద్యావిభాగం అధికారులు నియమించిన సెలెక్షన్ కమిటీ సభ్యులు జట్లను ఎంపిక చేస్తారు.

బాల్‌బ్యాడ్మింటన్ విజేతగా ఆర్ట్స్ కళాశాల జట్టు

ర్యాగింగ్ జోలికెళ్తే భవిష్యత్తు నాశనం

మాట్లాడుతున్న మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యవాణి

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ర్యాగింగ్ జోలికి వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యవాణి తెలిపారు. శనివారం అనంతపురం ప్రభుత్వ వైద్యకళాశాలలో ర్యాగింగ్ నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కష్టపడి ఎంబీబీఎస్ సీటు సాధించి ఉంటారని, మిమ్మల్ని చదివించేందుకు తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఎన్నో ఇబ్బందులు పడుతుంటారని వారిని దృష్టిలో ఉంచుకుని ఆశలను నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ, డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులు సీనియర్లు, జూనియర్లు అనే ఇగోలకు పోకుండా స్నేహభావంతో మెలగాలన్నారు. ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉంటాయని ఒకసారి కేసులో ఇరుక్కుంటే బయటకు వచ్చే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు రెగ్యులర్‌గా కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఫోరెన్సిక్ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ శంకర్‌నాయక్‌తోపాటు వైద్యులు, వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.

ఐక్యతే అభివృద్ధికి మార్గం

గోరంట్ల, న్యూస్‌టుడే: రాజకీయ పార్టీలను పక్కనపెట్టి ఐక్యంగా నడుం బిగిస్తే అదే అభివృద్ధికి మార్గం అవుతుందని రెడ్డి సంఘం నాయకులు పేర్కొన్నారు. గోరంట్లలో వేమన విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో శనివారం భూమిపూజ చేశారు. అనంతరం మహాత్మాగాంధీ కూడలి నుంచి ఎస్‌ఎల్‌ఎన్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ వేమన చిత్రపటానికి పూలమాలలువేసి సమావేశం కొనసాగించారు. నాయకులు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికలకే పరిమితం చేసుకోవాలని సూచించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పేద పిల్లలకు ఆర్థికసాయం అందించి చదువుకు ప్రోత్సహించాలని కోరారు.

ర్యాలీగా వస్తున్న రెడ్డి సామాజిక వర్గీయులు

తల్లీబిడ్డ మృతి చెందితే వైద్యులదే బాధ్యత

కలెక్టర్ ఆనంద్ హెచ్చరిక

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: తల్లి జన్మనిస్తూ.. బిడ్డ జన్మిస్తూ మృతి చెందితే సంబంధిత వైద్యులదే పూర్తి బాధ్యత అని కలెక్టర్ ఆనంద్ హెచ్చరించారు. గర్భిణి, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ మినీ కాన్ఫరెన్సు హాలులో మాతా, శిశు మరణాలపై సమీక్ష జరిపారు. అనంత గ్రామీణ మండలం కురుకుంట-2, యాడికి, రాయదుర్గం, కొర్రపాడు పీహెచ్‌సీల పరిధిలో ఒక్కొక్కరు చొప్పున తల్లులు చనిపోయిన ఘటనలపై కలెక్టర్ ఆరా తీశారు. ఒక మహిళ గర్భం దాల్చిన నాటి నుంచే వైద్య సేవలు మొదలు కావాలని కలెక్టర్ అన్నారు. మొదటి నుంచి ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణ ఉంటే వారు ఎలా చనిపోతారని ప్రశ్నించారు. ఆశా, ఏఎన్‌ఎం, సూపర్‌వైజర్, పీహెచ్‌సీ వైద్యుల పర్యవేక్షణ విధిగా ఉండాలని సూచించారు. ప్రతి గర్భిణితోనూ విధిగా పది నిమిషాలు మాట్లాడాలన్నారు. వారి ఆరోగ్య సేవలు, అంగన్‌వాడీ కేంద్రం అందించే పౌష్టికాహారంపై ఆరా తీయాలన్నారు. 12వ వారంలో నమోదు చేసుకుని.. ప్రసవం పొందిన ఆరు మాసాలు దాకా వారిపై నిఘా ఉంచాలని కలెక్టర్ అన్నారు.

ఆర్ఎంపీపై క్రిమినల్ కేసు

ఈమాతృ మరణాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొర్రపాడు పీహెచ్‌సీ పరిధిలోని చెదళ్లకు చెందిన రాధమ్మ మృతికి కారణమైన ఆశా కార్యకర్తను ఉద్యోగం నుంచి తొలగించి, పోలీసు కేసు నమోదు చేయాలన్నారు. యాడికి మండలం వీరన్నపల్లిలో హరిత మాతృ మరణానికి మూలమైన ఆర్ఎంపీపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్కడి వైద్యాధికారికి తాఖీదు జారీ చేయాలి. ఆశా, ఏఎన్ఎంపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కురుకుంటలో మృదుల మరణానికి కారణమైన వైద్యాధికారి, సంబంధిత సిబ్బందికి మెమోలు జారీ చేయాలన్నారు.

వైద్యులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ఆనంద్

రెడ్‌క్రాస్ సేవల విస్తరణ

జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. రక్తకేంద్రాల్లో నిల్వలు పుష్కలంగా ఉండేలా శిబిరాలు ఎక్కువగా నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సీఎస్ఆర్ నిధుల సమకూర్చడానికి సహకారం అందిస్తామన్నారు. కుష్ఠు వ్యాధి నిర్మూలనపై ఈనెల 17 నుంచి 30 దాకా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డీఎంహెచ్ఓ డాక్టర్ ఈబీదేవి, ఎయిడ్స్-టీబీ వైద్యాధికారి జయలక్ష్మి, సర్వజన ఆస్పత్రి వైద్యులు షంషాద్ బేగం పాల్గొన్నారు.

అమ్మకు అన్నం తీసుకెళ్తూ.. కాలువలోపడి విద్యార్థి విషాదాంతం

పృథ్వీరాజ్

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని బుర్నాకుంటకు చెందిన పృథ్వీరాజ్(15) అనే విద్యార్థి శనివారం యాడికిలో కాలువలో జారిపడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలో ఉంటున్న భీమలింగ, శశికళ దంపతులకు ఇద్దరు పిల్లలు. మొదటి సంతానం కుమార్తె, రెండోవాడు పృథ్వీరాజ్. లక్షుంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. బంధువుల పెళ్లి నేపథ్యంలో రెండు రోజులుగా పాఠశాలకు వెళ్లలేదు. శనివారం పొలంలో పని చేస్తున్న తన తల్లికి భోజనం తీసుకెళుతూ, యాడికి కాలువపైనున్న వంతెన దాటే క్రమంలో ఆకస్మాత్తుగా అందులో పడిపోయాడు. అటు వైపుగా వెళ్తున్న కొందరు రక్షించే ప్రయత్నం చేశారు. బాలుడిని కాలువ నుంచి బయటికి తీసుకుని పెద్దవడుగూరు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించడంతో తల్లి శశికళ కుమారుడి మృతదేహంపై పడి బిగ్గరగా రోదించడం అక్కడివారిని కలచివేసింది. ఏడాది క్రితం భర్త, ఇప్పుడు కొడుకు దూరమవడంతో ఆమెను ఓదార్చడం ఎవరితరం కాలేదు.

మారెమ్మ ఆలయంలో చోరీ

దుండగుల దుశ్చర్య

ఆలయంలో చెల్లాచెదురుగా పడేసిన సామగ్రి, మద్యం సీసా

నార్పల, న్యూస్‌టుడే: నార్పల మేజర్ పంచాయతీలోని మారెమ్మ ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చొరబడి హుండీ చోరీ చేయడమే కాకుండా అమ్మవారి విగ్రహం ముక్కును ధ్వంసం చేశారు. ఆలయంలోనే మద్యం తాగి అక్కడ సీసా పడేసి వెళ్లిపోయారు. శనివారం ఉదయాన్నే ఆలయానికి వచ్చిన అర్చకులు చోరీ జరిగిన ఆనవాళ్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు క్లూస్ టీంతో అక్కడికి చేరుకొని ఆధారాలు సేకరించారు. అమ్మవారి ముక్కుపుడక కోసం విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృత్యువాత

తండ్రి పరిస్థితి విషయం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: సంతోషంగా నాన్నమ్మ ఇంటి నుంచి నాన్నతో కలిసి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వస్తుండగా స్కార్పియో వాహనం మృత్యువై దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో ప్రజ్వల్(6) మృత్యువాత పడగా ఆయన తండ్రి తీవ్ర గాయాలతో ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతున్న ఘటన శనివారం కళ్యాణదుర్గం గొల్ల గ్రామ సమీపంలో చోటుచేకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. గొల్లకు చెందిన ఎర్రిస్వామి తన కుమారుడు ప్రజ్వల్‌తో కలిసి పాతచెరువులో నాన్నమ్మ ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యారు. ప్రధాన రోడ్డులోకి రాగానే అనంతపురం నుంచి కళ్యాణదుర్గం వైపు వేగంగా వస్తున్న స్కార్పియో వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. రెండు వాహనాలు పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లాయి. ప్రమాదంలో ఎర్రిస్వామి, ప్రజ్వల్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని 108లో అనంతపురంలోని సవేరా ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. చికిత్స పొందుతూ చిన్నారి మృతిచెందాడు. తండ్రి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఎర్రిస్వామి- కళావతి దంపతులకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ప్రజ్వల్. కూలి పనులు చేసుకొంటూ పిల్లలను పోషించుకొనే వారు. ఒక్కగానొక్క కుమారుడంటే అందరికి అంతులేని ప్రేమ. క్షణాల్లో రోడ్డు ప్రమాదం బాలుడిని కబళించడంతో ఆ తల్లి కన్నీరుమున్నీరుగా విలపించింది. సంఘటనా స్థలానికి గ్రామీణ పోలీసులు చేరుకొని పరిస్థితిని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజ్వల్

స్వామి దర్శనం.. రూ.6లక్షలు మాయం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద శనివారం చోరీ జరిగింది. పట్టణంలోని బీసీకాలనీకి చెందిన ఓబులేసురెడ్డి తన పొలం అమ్మగా వచ్చిన డబ్బు రూ.6లక్షలతో అప్పులు కట్టాలని భావించాడు. తన భార్యతో కలిసి ఎస్‌బీఐ నుంచి డబ్బు డ్రా చేసుకొని, ఇంటికి వెళుతూ మార్గమధ్యలో అయప్పస్వామి ఆలయానికి వెళ్లారు. తన స్కూటీ డిక్కీలో నగదు ఉంచి స్వామిని దర్శించుకునేందుకు ఆలయంలోకి వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా డిక్కీలో ఉంచిన డబ్బు కనిపించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై సురేశ్‌బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

పీఏబీఆర్ నుంచి దిగువకు నీటి నిలిపివేత

నీటి నిల్వను పరిశీలిస్తున్న ఎస్ఈ సుధాకర్‌రావు తదితరులు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: పీఏబీఆర్ నుంచి గేట్ల ద్వారా దిగువ పెన్నానదికి నీటిని శనివారం జలాశయం అధికారులు నిలిపివేశారు. వారం రోజులుగా రెండు గేట్ల ద్వారా నీరు విడుదల అవుతున్న విషయం తెలిసిందే. ఇన్‌ఫ్లో స్థిరంగా ఉండడంతోపాటు జల విద్యుత్తు కొనసాగుతుండడంతో నీటి విడుదల నిలిపినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం పీఏబీఆర్‌లో 5.2 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు ఎస్ఈ సుధాకర్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలాశయం ఈఈ శేఖర్, డీఈఈ వెంకటరమణ ఉన్నారు.

అభివృద్ధి ఘనత కూటమిదే

వృద్ధురాలికి పింఛను అందిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం గ్రామీణం: సంక్షేమ పథకాల పంపిణీ ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం రాచప్పబావి వీధిలో ఆర్డీవో వసంత్‌బాబు, పలు శాఖల అధికారులతో కలిసి పింఛన్లు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 8న కనకదాస విగ్రహ ప్రారంభోత్సవానికి మంత్రి నారా లోకేష్ వస్తున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ✦ కార్మికురాలితో కలిసి చీర నేస్తూ ఎమ్మెల్యే వారి సమస్యలు తెలుసుకున్నారు. రాచప్పబావి కాలనీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ కుటుంబానికి తక్షణం రూ.50 వేలు అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం (గ్రామీణం): 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: గుమ్మఘట్ట మండలంలో గోనబావి నూతన కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో వీధులు బురదగా మారుతున్నాయి. - దుర్గేష్, గోనబావి

సమాధానం: సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. -జయరాములు, ఎంపీడీవో

సమస్య: బీటీ ప్రాజెక్టు గ్రామంలోని తాగునీటి ట్యాంకర్ వెళ్లే దారి అధ్వానంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా చెత్తకుప్పలు ఉండడంతో అపరిశుభ్రంగా మారింది. - రవి, బీటీ ప్రాజెక్టు

సమాధానం: పల్లెల్లో శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి చెత్తకుప్పలు లేకుండా చూస్తాం. - జయరాములు ఎంపీడీవో

- న్యూస్‌టుడే, గుమ్మఘట్ట

సమస్య: బ్రహ్మసముద్రం మండలం పిల్లలపల్లిలోని బీసీ కాలనీలో రోడ్లు మురుగుతో అపరిశుభ్రంగా మారింది. స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. - వెంకటేష్, పిల్లలపల్లి

సమాధానం: మురుగు తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. -నందిని, పంచాయతీ కార్యదర్శి

సమస్య: పాలవెంకటాపురం గ్రామంలోని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రుళ్లు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - లింగారెడ్డి, పాలవెంకటాపురం

సమాధానం: వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. -చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో

సమస్య: సంతేకొండాపురంలో సమీప నుంచి ఊరు చివరి వరకు రోడ్డుపై గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. సీసీ నిర్మాణం చేపట్టాలి. - శ్రీరాములు, సంతేకొండాపురం

సమాధానం: సీసీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. -విజయకృష్ణ, ఏఈ

- న్యూస్‌టుడే, బ్రహ్మసముద్రం

శ్రమదానం.. పరిసరాలు శుభ్రం

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవాభావం

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

విద్యార్థులు చదువుతోపాటు సేవాతత్వాన్ని అలవర్చుకునేలా కళ్యాణదుర్గం ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు శ్రీధర్, రవిశంకర్ కృషి చేస్తున్నారు. మండలంలోని గోళ్ల, శీబాయి గ్రామాల్లో వారంపాటు ప్రత్యేక శిబిరం నిర్వహించి పలు శాఖల అధికారులతో ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతోపాటు సేవను అలవర్చుకునేలా తీర్చిదిద్దుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కో విధంగా సమావేశాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు.

గోళ్లలో పరిసరాల పరిశుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ప్రజల్లో మార్పు తీసుకొచ్చాం

- విజయలక్ష్మి, అక్షయ, బీఎస్సీ, రెండో సంవత్సరం

శిబిరంలో నాయకత్వ లక్షణాలు పెంపొందాయి. జీఎస్టీ 2.0 మార్పులపై పేద, మధ్య తరగతి ప్రజలకు 99 రకాల వస్తువులపై పన్ను లేని విషయాన్ని వివరించాం. ప్రజలతో మిళితమై వారి సమస్యలు తెలుసుకుని వారిలో మార్పులు తీసుకొచ్చాం.

పథకాలు విడమరిచి చెప్పాం

- శిరీష, చిన్నమ్మ, సౌగర్, జీవ, రెండు, మూడు సంవత్సరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేశాం. పథకాలకు అర్హులా? కాదానని వివరించి, వాటికి ఎలా దరఖాస్తు చేసుకోవాలనేది అవగాహన కల్పించాం. వ్యక్తిగతంగా పొదుపు చేసుకునే విధానాన్ని తెలియజేశాం. ఉద్యోగాలు వస్తే ప్రజలకు ఏ విధంగా సేవలు అందించవచ్చో నేర్చుకున్నాం.

అక్షరాలు నేర్పడం సంతృప్తినిచ్చింది

- శ్రీధర్, జీవ, మూడో సంవత్సరం

గ్రామీణ ప్రాంతాల్లో చదువు రాక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఇంటింటికి వెళ్లి కొందరికి అక్షరాలు దిద్దించి సంతకం నేర్పాం. గ్రామంలో ప్రజల అవసరాలు, ఆరోగ్య ఇబ్బందులు తెలియజేస్తూ మా వంతుగా కృషిచేశాం. పెద్దలకు చదువు చెప్పడంతో ఆత్మసంతృప్తిని ఇచ్చింది.

సేవాభావాన్ని అలవర్చుకొన్నాం

- గంగమ్మ, బీకాం, దివ్యశ్రీ, బీఎస్సీ

ఎన్ఎస్ఎస్‌తో గ్రామాల్లో సేవతో ప్రజలకు దగ్గరై వారి ఇబ్బందులు, ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నాం. అధికారులతో కలిసి వారిలో చైతన్యం తీసుకొచ్చేలా కృషి చేశాం. ప్రభుత్వ పథకాలు వివరించాం. వయోజన విద్యాగీతాల ద్వారా నిరక్షరాస్యత వల్ల కలిగే అనర్థాలు తెలియజేశాం.

కలలు నిజం చేస్తున్న ప్రభుత్వం: కాలవ

భూమి పూజలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, పక్కన పుర ఛైర్‌పర్సన్ శిల్ప

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అభివృద్ధికి బాటలు వేస్తోందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మల్లాపురంలో శనివారం పింఛన్లు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. రాయదుర్గం నియోజకవర్గంలో 36,851 మందికి రూ.16.8 కోట్ల పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం రూ.2 లక్షలతో నిర్మిస్తున్న గోకులం షెడ్డుకు భూమి పూజచేశారు. తెదేపా మండల కన్వీనర్ ఎంఆర్‌ఎఫ్ హనుమంతు, మండల నాయకులు కాటా వెంకటేశులు, వీరేష్ స్వామి, సోమశేఖర్, ఆర్‌ఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డిపల్లి హనుమంతు పాల్గొన్నారు.

సీసీ కాలువ నిర్మాణానికి భూమి పూజ: ప్రజల కలలను కూటమి ప్రభుత్వం నిజం చేస్తోందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. 17వ వార్డులో వేంకటేశ్వర కాలనీ, 4వ వార్డులో ప్రభుత్వ ఆస్పత్రి వెనుక సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి శనివారం భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షలతో వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాసులరెడ్డి, శారదాదేవి, ప్రశాంతి, గోవిందరాజులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కనకదాస జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు

ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తూ..

కుందుర్పి, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం పట్టణంలో ఈనెల 8న కురుబల ఆరాధ్యదైవం శ్రీభక్త కనకదాస జయంతి, కాంస్య విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం కనకదాస జయంతోత్సవాల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు కామక్కపల్లి నాగరాజు, నాయకులు డీకే రామాంజినేయులు, శివణ్ణ కురుగౌడ తదితరులు నాయకులు రమేష్, రామకృష్ణ, పరశురామ, రామాంజినేయులు పాల్గొన్నారు.

ఉరుసు ఉత్సవాలకు సహకరించండి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: దర్గాహొన్నూరులో ఈనెల 7 నుంచి 11 వరకు నిర్వహించే దర్గా హొన్నూరు ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని శిక్షణ ఎస్సై నవీన్ కుమార్ కోరారు. శనివారం దర్గా కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మట్లాడారు. ప్రజలు, దర్గా కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరేంద్ర, కార్యదర్శి పల్లవి, సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు ముక్కన్న, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

బహుమతులు అందుకున్న విజేతలతో ఎస్‌వో, సిబ్బంది

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సృజన్మాకతను పెంపొందించుకోవాలని ఎస్‌వో వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం పట్టణంలోని వాల్మీకి నగర్‌లోని కేజీబీవీలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 'నీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు జరగగా విద్యార్థినులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని చెప్పారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో డి.హర్షిత (7వ తరగతి), ద్వితీయ స్థానంలో కె.జనని (8వ తరగతి), తృతీయ స్థానంలో డి.అనన్య (9వ తరగతి) నిలవగా..విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు రమ్య, శ్వేత, శ్రీరేఖ, సరోజ, రాధ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురికి గాయాలు

ఉరవకొండ: బళ్లారికి చెందిన వెంకటేశ్ తన పిల్లలు ఆదిత్య, సుదర్శన్‌తో కలిసి శనివారం ద్విచక్ర వాహనంపై అనంతపురం వెళ్తున్న క్రమంలో ఉరవకొండ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. ప్రాథమిక చికిత్స అనంతరం వీరిని అనంతపురం తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు వివరాలు సేకరించారు.

విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండల వ్యాప్తంగా రైతులు ప్రభుత్వం రాయితీపై ఇచ్చే పప్పుసెనగ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ మధుకర్ పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

తాగునీటి లీకేజీ పట్టదా?

శెట్టూరు చెరువుకట్ట కింద శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం పైప్‌లైన్ పదిహేనే రోజుల కిందట పగిలినా.. పట్టించుకునే వారే కరవయ్యారు. వృథా అయిన తాగునీరు మడుగు కట్టడంతో పందులు, పశువులు పొర్లుతున్నాయి. తదుపరి ఆ నీరే మళ్లీ పైపుల్లోకి వెళ్తుంది. ఈ పైప్‌లైన్ ద్వారా శెట్టూరు, చింతర్లపల్లి, కరిడిపల్లి, మాకొడికి తదితర గ్రామాల్లోని ట్యాంకులకు నీరు సరఫరా అవుతుంది. దీంతో ప్రజలు వ్యాధులబారిన పడే ప్రమాదం ఉంది. ఈ సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరు సురేంద్ర 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ మరమ్మతులు చేయించి లీకేజీ అరికడతామన్నారు. - న్యూస్‌టుడే, శెట్టూరు

అపరిశుభ్రత తొలగించరూ

రాయదుర్గం పట్టణంలోని కణేకల్లు రోడ్డు భగత్‌సింగ్ నగర్‌లో పాఠశాలకు ఆనుకుని ప్రమాదకరంగా గుంత ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. తాగునీటి పైపుల లీకేజీలను అరికట్టేందుకు గతంలో తీసిన గుంతను అలాగే వదిలేశారు. ప్రస్తుతం ఇందులో నీళ్లు చేరడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గుంతలో పొదలు పెరిగాయి. వెంటనే దీనిని పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

నీటితొట్టిని వినియోగంలోకి తేరూ

వజ్రకరూరు మండలం వీసీ ప్యాపిలీ సచివాలయం సమీపంలో రోడ్డు పక్కన నిర్మించిన నీటి తొట్టి అపరిశుభ్రంగా మారింది. ఇందులో నీటిని నింపకుండా కట్టెలు, వ్యర్థాలు వేశారు. దీనిని వినియోగంలోకి తెచ్చి నీటిని నింపితే పశువుల దప్పిక తీరుతుందని కాపర్లు కోరుతున్నారు. ఈ విషయంగా కార్యదర్శి రవికుమార్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ నీటి తొట్టెకు మరమ్మతులు చేయించి నీటిని నింపుతామని పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, వజ్రకరూరు

ఆధునికీకరణ పనులు మరిచారు

విడపనకల్లు మండలం పాల్తూరు నుంచి కరకముక్కల గ్రామానికి వెళ్లే దారి శిథిలమైంది. పాల్తూరు నుంచి కరకముక్కల వరకు 4.5 కిలోమీటర్ల దారిలో గుత్తేదారు 2 కిలో మీటర్ల వరకు కంకర వేసి వదిలేయగా. . మిగతా 2.5 కిలోమీటర్లు అస్తవ్యస్తంగా మారింది. ఈ దారిలో విడపనకల్లు మండల కేంద్రాన్ని నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును అధునికీకరించే దిశగా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు, వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విడపనకల్లు

సాగు చేయకుండా అడ్డుకున్నారని ఫిర్యాదు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: పొలంలో విత్తనం సాగు చేస్తుండగా అడ్డుకోవడంతోపాటు దుర్భాషలాడారని తగ్గుపర్తి గ్రామానికి చెందిన మహిళ రైతు లక్ష్మీదేవి దొడగట్ట గ్రామానికి చెందిన పుష్పతోపాటు ఆమె తమ్ముళ్లపై పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

డబ్బులు అడిగితే బెదిరిస్తున్నారని...

బెళుగుప్ప:నక్కలపల్లికి చెందిన వెంకటరామిరెడ్డితోపాటు కొందరు రైతులు బెళుగుప్పకు చెందిన శెనిగల వ్యాపారి రామూర్తికి రూ.15 లక్షల పప్పుసెనగల విక్రయించారు. ఆ డబ్బులు ఇవ్వమని అడిగితే ఆ వ్యాపారుల కుటుంబ సభ్యులు బెదిరిస్తున్నాడని రైతులు శనివారం పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ పేర్కొన్నారు.

గిట్టుబాటు ధరలు కల్పించండి

కళ్యాణదుర్గం గ్రామీణం: పంటల దిగుబడులకు గిట్టుబాటు ధర లేక రైతన్నలు తల్లడిల్లుతున్నారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతరాయుడు వాపోయారు. శనివారం బళ్లారి రోడ్డులో రైతులు, కార్మికులతో చేపట్టిన ప్రదర్శనలో వారు మాట్లాడారు. రైతు సంఘం మండల నూతన కమిటీని ఎన్నికున్నారు. అధ్యక్షుడిగా చితప్ప, ప్రధాన కార్యదర్శిగా రమేష్, సభ్యులు మారెన్న, వన్నూరస్వామి, తిప్పయ్య, అల్లాబకాష్, అనిల్, ఎర్రిస్వామిలు ఎన్నికయ్యారు.

మంచి మార్కులతో ఉత్తీర్ణులవ్వాలి

రాయదుర్గం పట్టణం: పదోతరగతి విద్యార్థినులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని డిప్యూటీ డీఈవో మల్లారెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని కేజీబీవీని తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కణేకల్లు ఎంఈవో లక్ష్మన్న, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శంకరయ్య, ఎస్‌వో వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

విద్యార్థిని చదువుకు చేయూత

కళ్యాణదుర్గం: ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దొడగట్టకు చెందిన విద్యార్థి బేరీల చరితకు యూబీఐ ఉద్యోగి లోకేష్ రూ.15 వేలు, ఉపాధ్యాయుడు సాయిరాం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఉపాధ్యాయులు మంజునాథ్, నరహరి, హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ఎంతో గొప్పది

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ఎంతో గొప్పదని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వైద్యాధికారిణి ప్రసన్నభారతి హాజరై ప్రారంభించారు. స్వచ్ఛందంగా 61 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో దుర్గం రక్తదాతలు, లయన్స్‌క్లబ్ సభ్యులు కంబాల తిమ్మారెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, గౌని ప్రభాకర్‌రెడ్డి, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు రవిచంద్ర, నాగభూషణం, ప్రదీప్‌స్వామి, రఘు, హరీష్ హాజరయ్యారు.

కార్మికులపై వేధింపులు తగవు

కళ్యాణదుర్గం గ్రామీణం: శ్రీరామిరెడ్డి నీటి పథకం కార్మికులను గుత్తేదార్లు వేధింపులకు గురిచేయడం సరికాదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాయుడు, రంగనాథ్, ఎర్రిస్వామి, వన్నూరస్వామి, రాము, బాషా, తిమ్మప్ప పాల్గొన్నారు.

ఉక్కు మనిషి పటేల్

కళ్యాణదుర్గం: దేశ సమైక్యత, సమగ్రతకు పోరాడిన ఉక్కు మనిషి పటేల్ అని ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హర్షలత పేర్కొన్నారు. శనివారం కళాశాలలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైస్‌ప్రిన్సిపల్ శేషయ్య, అధ్యాపకులు రాధాకృష్ణ, చక్రవర్తి, ఈశ్వర్‌రెడ్డి, గణేష్, శ్రీధర్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

కణేకల్లు: మండలంలోని ఓ బాలిక(17) ఇంటి నుంచి అదశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులు కర్ణాటకలో జీవనం సాగిస్తుండగా ఈమె అవ్వతాతల వద్ద ఉంటోంది. రెండు రోజులుగా ఫోన్‌కు స్పందించకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగమధు వివరించారు.

తాగునీటి సమస్య తీర్చండి

కుందుర్పి: జానంపల్లిలో ఎనిమిది నెలలుగా శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా ఆగిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు గ్రామస్థులు శనివారం ఎంపీడీఓ మాధవికి వినతిపత్రం అందజేశారు. శ్రీరామిరెడ్డి పథకం నీరు ఎనిమిది నెలలుగా సరఫరా కాకపోవడంతో బోరుబావుల వద్దకు వెళ్లాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేడుకగా కార్తిక మాస పూజలు

ప్రత్యేకాంకరణలో నేమకల్లు ఆంజనేయుడు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: నేమకల్లులో సుప్రసిద్ధ నేమకల్లు ఆంజనేయస్వామికి శనివారం కార్తిక మాసపు పూజలు వైభవంగా జరిగినట్లు ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్ చార్యులు పేర్కొన్నారు. ఆలయ ధర్మకర్త శ్రీనాథ్, పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: మున్సిపల్ కార్యాలయ సమీపంలోని ఆలయంలో శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామికి ప్రజలు విశేష పూజలు చేశారు. వివిధ రకాల పూలతో అలంకరించారు. భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

కల్లేశ్వరస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

కణేకల్లు: మాల్యం గ్రామ కల్లేశ్వరస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఆదివారం వేదవతి హగరిలో గంగపూజ అనంతరం హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు ఉంటాయని తెలిపారు.

విశేష అలంకరణలో శ్రీవారు

భక్తిశ్రద్ధలతో పూర్ణానంద స్వామి జయంతి వేడుకలు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: దొడగట్ట రోడ్డులోని ఆశ్రమంలో పూర్ణానందస్వామి జయంతి వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి వారి విగ్రహాన్ని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఉరవకొండ: భువనేశ్వరిదేవి ఆలయంలో శనివారం మహద్గురు పూర్ణానందస్వామి జయంతిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంతో పాటు ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆయల కమిటీ ఛైర్మన్ గవ్వల సోమశేఖర్, సభ్యులు నాగభూషణం, రమేశ్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

జ్ఞాపిక అందిస్తున్న సనోవర్ బాష, షాజిదా భేగం

డి.హీరేహాళ్, రాయదుర్గం గ్రామీణం: రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, 17 క్రీడా పోటీల్లో డి.హీరేహాళ్ మహాత్మ గాంధీ జ్యోతిబాపులే గురుకుల పాఠశాల విద్యార్థులు నలుగురు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ షాజీదా భేగం పేర్కొన్నారు. అండర్-17 యోగా, బ్యాడ్మింటన్, హైజంప్ పోటీల్లో వి.ఉష, కె.మాన్విత, అండర్-14 యోగాలో సి.పవిత్ర, ఎం.కుందన మొదటి స్థానంలో నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంఈవో-2 సనోవర్ భాష, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను సన్మానించారు.

ఘనంగా కబడ్డీ పోటీలు: అండర్ 14- 17 బాలబాలికలు కబడ్డీ క్రీడాపోటీలు శనివారం ఘనంగా సాగాయి. డివిజన్ లెవెల్ కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లోని అన్ని మండలాల పాఠశాల విద్యార్థుల కబడ్డీ పోటీలను అనంతపురం డిప్యూటీ డీఈవో మల్లారెడ్డి ప్రారంభించారు. రాయదుర్గం, కణేకల్లు మండలాల ఎంఈఓలు వెంకట రమేష్, లక్ష్మణ్ణ, ఆవులదట్ల, రాయదుర్గం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు విజయభారతి, శంక్రన్న, డివిజన్ లెవెల్ కో-ఆర్డినేటర్ గోపాల్‌రెడ్డి, పీడీలు శివ శరణ్, ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట: పయ్యావుల

ఉరవకొండ: కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం ఉరవకొండ మండలం ఆమిద్యాలలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి పింఛన్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. లబ్ధిదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి: గుంతకల్లు రహదారి నుంచి జాతీయ రహదారి వైపునకు సాగుతున్న దారి నిర్మాణంలో నాణ్యత పాటించాలని మంత్రి పయ్యావుల అధికారులకు సూచించారు. శనివారం హోతూరు వద్ద పనులు పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. తదుపరి ఉరవకొండ మండలంలో జరుగుతున్న అభివృద్ధిపై అధికారులతో సమీక్షించారు.

ఇంటింటా పింఛన్ల పంపిణీ

విడపనకల్లు, వజ్రకరూరు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలంలో ఇప్పటి వరకు 6343 పింఛన్లు లబ్ధిదారులకు అందజేసినట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీఓ సత్యబాబు పేర్కొన్నారు. ఏఓ భాస్కర్‌బాబు, ఈఓ మహేష్ లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశారు.

● వజ్రకరూరు మండల వ్యాప్తంగా 6531 పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ శివాజీరెడ్డి పేర్కొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: బొమ్మనహాళ్ తహసీల్దారు కార్యాలయంలో శనివారం ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ మునివేలు, ఆర్ఐ బాలకృష్ణ, సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్, వార్డు సభ్యుడు నిరంజన్‌గౌడ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, KALYANADURG.
O.S. 165/2011

Between:
V.Lakshminarayana Reddy ..Plaintiff
And
1. A.Yallamma (died by LRs D3&D4
2. V.Laxmidevamma.
3. Anam Jayaram
4. Anam Bhaskar ...Defendants

సమను

పై దావాలోని 3 మరియు 4వ ప్రతివాదులకు తెలియజేయడం ఏమనగా, ముదిగల్లు పొలము సర్వేనంబరు 70-2 విస్తీర్ణము AC.2-60 భూమికి సంబంధించి వాది వేసిన పై దావాలో ఆనం యల్లమ్మ వారసులుగా మిమ్మల్ని చేర్చడం జరిగినది. పై దావాలో వాది డిక్రీ పొందుటకు మీకు ఎలాంటి అభ్యంతరము ఉన్నా 06-11-2025వ తేది ఉదయము 10.30 గంటలకు పై కోర్టు యందు మీరు ఖుద్దున గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ అభ్యంతరము తెలియజేయవలయును. మీరు పై తేదీలో హాజరు గాని యెడల మీకు పరోక్షముగా కోర్టువారు తీర్పు ఇవ్వబడును.
వాయిదా: 06-11-2025

M.A.Sankaraiah,
B.Ravikumar, Advocates for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, ANANTAPURAMU
E.P. No. 55/2019 in O.S. No. 674/2017

Between:
Sake Ramakrishna S/o S.Linganna Residing at Yellamma Gudi, Near T.V. Tower, Anantapur Town. ...Petitioner/D.Hr
And
T.Rathnamma (Died by Lr's J.Dr.2)
D.Rafi S/o Late Rahamthullah Residing at New D.No: 82-80, HSC No: 2032, Old. D.No: 9-3-773/2, Plot No: 2, Ambedkar Nagar Street, Uravakonda (Vi & Md), Anantapur (Dist). ...Respondents/J.Drs

వేలము ప్రకటన

అర్జీదారుడు ఇ.పి.మొత్తమును రాబట్టుటకు J.Drకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచిన వారు 21-11-2025 వ తేదీ ఉదయం 10.30 గం॥లకు కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

Property situated within RD and SRD of Uravakonda town within the Municipality area of Anantapur Dist, within the following description. Situated at old D.No: 9-3-773/2, L.P.No: 303/85 Plot.No: 2. New D.No: 82-82, HSC. No: 2032, Ambedkar Nagar Street, Uravakonda.

Govt.Dry: Sy.No: 525-B1, AC: 2.70, Plot No: 2, House: Old D.No: 9-3-773/2, Sq. Feet 194, L.P.No: 303/85, New D.No: 82-82, HSC.No: 2032, Ambedkar Nagar Street, Uravakonda. **Measurements: East-West:** 38 feet 8 Inch or 11.64 Mtrs. **North-South:** 45 feet or 13.50 mtrs. Boundaries by: **East:** Plot No: 3, **West:** Open space & House, **North:** Plot No.17, **South:** Road.

Ameena Value Rs: **30,00,000/-**
D.Hr value Rs: **15,00,000/-**
Market Value Rs: **28,96,420/-**
(By order of the Court)

D.V.Vali, Advocate,
Ananthapuramu. Cell:9550615141.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

కసాపురం ఆలయాభివృద్ధి అభినందనీయం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం ఆలయాభివృద్ధి అభినందనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జగదీశ్ అన్నారు. ఆయన శనివారం ఆలయాన్ని సందర్శించి విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రావడం, ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు పర్యవేక్షణలో దేవాలయ ప్రగతి పనులు వేగంగా జరగడం భక్తులతో పాటు తమకు సంతోషాన్ని కలగజేస్తోందన్నారు. దాతలు రూ.10కోట్ల విరాళాలు ఇచ్చారని ఆలయ అధికారులు చెప్పారని, ఎమ్మెల్యే జయరాం ఆ మొత్తాన్ని సద్వినియోగమయ్యేలా చూడాలన్నారు. కసాపురం రోడ్డులో రైల్వే ట్రాక్ వద్ద వెడల్పు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజును కసాపురం గ్రామస్థులు ఘనంగా సత్కరించారు.

ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలి

తాడిపత్రి ఎంపీడీవో పోజిల్‌పై శాఖాపర చర్యలు తీసుకోవాలంటూ హిందూ ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నిరసన తెలిపి మాట్లాడారు. కార్యాలయంలో ఓ మతాన్ని ప్రతిబింబించేలా బోర్డు ఏర్పాటు చేయడం దారుణమన్నారు ఎంపీడీవో అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది బోర్డుపై నల్లరంగు పూయడంతో ఆందోళనకారులు శాంతించారు. నిరసన తెలిపిన వారిలో హిందూ ఐక్యవేదిక సభ్యులు గంగాధర్‌యాదవ్, నారాయణ స్వామి, హనుమంతరెడ్డి ఓబిరెడ్డి తదితరులు ఉన్నారు. -న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

మేమెప్పుడొస్తే.. అప్పుడే వైద్యం!

◆ అవస్థలు పడుతున్న రోగులు ◆ గుంతకల్లు ప్రభుత్వాసుపత్రి తీరు ఇలా..

వైద్యుల కోసం పడిగాపులు కాస్తున్న చిన్నపిల్లల తల్లులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యుల దయ రోగుల ప్రాప్తమన్నట్లుగా వైద్య సేవలందుతున్నాయి. అధిక శాతం వైద్యులు సమయపాలన పాటించకపోవడమే దీనికి కారణం. ఉదయం 10 గంటలు దాటిన తర్వాత రావడం, మధ్యాహ్నం ఒంటిగంట కాకముందే వెళ్లిపోవడం. ఫలితంగా రోగులకు గంటలకొద్దీ నిరీక్షణ తప్పడం లేదు. ఇది వంద పడకల ప్రభుత్వాసుపత్రి కావడంతో పట్టణంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచే కాకుండా కర్నూలు జిల్లా సరిహద్దు మండలాలు మద్దికెర, చిప్పగిరి నుంచి పెద్ద సంఖ్యలో రోగులు వైద్యం కోసం వస్తుంటారు. రోజూ ఓపీ 700 నుంచి 750 వరకు ఉండటం గమనార్హం. మరోవైపు రాత్రివేళల్లో చికిత్స, ప్రసవాలకని గర్భిణులు వస్తే, వైద్యులు లేరంటూ సిబ్బంది వెనక్కు పంపిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

ఓపీ వేళలు ఇవే...: ఈ ప్రాంతీయ ఆసుపత్రిలో ఓపీ వేళలు ఉదయం 9 నుంచి ఒంటిగంట వరకు ఉంటుంది. వైద్యులు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రోగులకు అందుబాటులో ఉండాలి. వైద్యులేమో మధ్యాహ్నం ఒంటిగంటకే వెళ్లిపోతున్నారని, తాము క్యాజువాలిటీలో చూపించుకోవాల్సి వస్తోందని, అక్కడ ఒక్క డ్యూటీ డాక్టర్ మాత్రమే ఉంటున్నారని రోగులు బాధపడుతున్నారు.

పర్యవేక్షణ లోపంతో ఎదురవుతున్న అవస్థలు...

- వజ్రకరూరు మండలం గడేహోతూరుకు చెందిన గర్భిణి కవిత పురిటినొప్పులతో గత నెల 29న సాయంత్రం ఆసుపత్రికి వచ్చింది. ఆమెకు రాత్రికి సిస్టర్స్ సహజ కాన్పు చేశారు. ప్రసవం అనంతరం రక్తస్రావం ఎక్కువ కావడంతో వైద్యులు బాలింతను ఓ ప్రైవేటు అంబులెన్సులో అనంతపురానికి రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఇక్కడి ఆసుపత్రికి ముగ్గురు మహిళా వైద్యనిపుణులు సీఎస్ఎస్, డీసీఎస్, సీఏఎస్‌ను కేటాయించారు. వారు రాత్రి అందుబాటులో లేకపోవడంతో గర్భిణి కవితకు సిస్టర్స్ ప్రసవం చేశారని ఆమె బంధువులు తెలిపారు. ఆ వైద్యులే రాత్రి ఉండి ఉంటే తమ బిడ్డ ప్రాణాలు పోయేవి కాదని బాధితులు విలపించడం బాధాకరం.
- ప్రైవేటు అంబులెన్సులో అనంతపురం ఆసుపత్రికి వెళ్లాలంటే డ్రైవరుకు రూ.5వేలు ఇవ్వాలి. కర్నూలు ఆసుపత్రికైతే రూ.6వేలు అవుతుంది. ఇది పేద రోగులకు భారమే. ప్రభుత్వ 108 వాహనం సకాలంలో రాకపోతుండటంతో పేద రోగులు నానా తిప్పలు పడుతున్నారు. ఒక్కోసారి ప్రాణాలు పోవాల్సిందే.
- ఆసుపత్రి ఆవరణలోకి పశువులు వస్తుండటంతో రోగులు అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుండటంతో 108 వాహనాల రాకపోకలకు ఇబ్బందవడమే కాకుండా అత్యవసర వేళల్లో రోగుల ప్రాణాలపైకి వస్తోంది.

మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం

గర్భిణికి సాధారణ ప్రసవం జరిగింది. ప్రసవం అనంతరం గర్భసంచిలో సమస్యతో రక్తస్రావం జరిగింది. ప్రైవేటు అంబులెన్సులో అర్ధరాత్రి ఇక్కడి నుంచి అనంతపురం జీజీహెచ్‌కు పంపించాం. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం.

-డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి, సూపరింటెండెంట్, ప్రాంతీయ ఆసుపత్రి, గుంతకల్లు

పంచముఖ మారుతికి వెండి కిరీటం

పామిడి పట్టణంలో కొలువుదీరిన పంచముఖ ఆంజనేయ స్వామికి శనివారం గుత్తి పట్టణానికి చెందిన విశ్వనాథ్‌రెడ్డి తన కుమార్తె చార్వి రెడ్డి చేతుల మీదుగా రూ.42,500 విలువచేసే వెండి కిరీటాన్ని ఆలయ అర్చకుడు తరుణ్ తేజకు బహూకరించారు. అర్చకుడు ప్రత్యేక పూజలు నిర్వహించి దాత కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారు. -న్యూస్‌టుడే, పామిడి

వీధి దీపం ఏర్పాటు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో రోటరీ స్కూల్‌కి వెళ్లేదారిలో మూడో వీధిలోని స్తంభానికి ఉన్న ఎల్ఈడీ దీపం వెలగటం లేదని గత నెల 31తేదీన 'మేమున్నాం...మీకు తోడుగా'లో కింద 'ఈనాడు'లో ఇచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. మున్సిపల్ ఏఈ హరికృష్ణ స్పందిస్తూ సిబ్బందిని పంపి విద్యుత్తు స్తంభానికి ఉన్న ఎల్ఈడీ దీపానికి మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడు**తో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

శింగనమల, నార్పల

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 03-11-2025 తేదీన (సోమవారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కావాలి.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్

C/o ఈనాడు కార్యాలయం, బెంగుళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

కాగితరహిత విధులపై అవగాహన

గుంతకల్లు, న్యూస్‌టుడే: కాగితాలు అవసరం లేకుండా సిబ్బంది విధులు నిర్వహించడం నేర్చుకోవాలని ఈ-కార్యాలయ శిక్షకుడు అవినాశ్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం డీఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో గుంతకల్లు రైల్వే ఎస్పీ కార్యాలయ, పోలీస్ సబ్‌డివిజన్ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో పాల్గొని పలు సూచనలు చేశారు. కాగితాల వినియోగం ఖర్చుతో కూడుకున్నదే కాకుండా ఎక్కువ శ్రమ ఉంటుందన్నారు. కంప్యూటర్లలో పూర్తిస్థాయిలో వాడుతూ కార్యాలయ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పంపడంతో పని వేగంగా పూర్తవుతుందన్నారు. సమాచారాన్ని కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తే అవసరమైనప్పుడు పొందవచ్చని గుర్తుచేశారు. సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. రైల్వే డీఎస్పీ శ్రీనివాసాచారి, సీఐలు ఇజ్రాయేల్ మార్, హరూన్‌బాషా, పే సెక్షన్ అధికారి సర్వస్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న శిక్షకుడు అవినాశ్‌రెడ్డి

'గైనకాలజిస్ట్‌లు అందుబాటులో ఉండాల్సిందే'

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు ఆసుపత్రిలో స్త్రీ వైద్య నిపులు (గైనకాలజిస్ట్‌లు) అందుబాటులో ఉండాలని ఐద్వా మహిళా సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. వారు శనివారం సంఘం పట్టణ కార్యదర్శి రంగమ్మ, అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో ప్రాంతీయ ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపి మాట్లాడారు. వంద పడకల ఆసుపత్రి కావడంతో చుట్టుపక్కల గ్రామాలు, ఇతర మండలాల నుంచి గర్భిణులు వేకువ వేళలో వస్తారని, వారికి ఉత్తమ వైద్యసేవలందించడానికి గైనకాలజిస్ట్‌లు అందుబాటులో లేకపోతే ఎలాగని ప్రశ్నించారు. ప్రసవం తర్వాత ఓ బాలింతకు సరైన వైద్యం అందించలేక అనంతపురం ఆసుపత్రికి పంపారని, అక్కడ ఆమె చనిపోవడం బాధాకరమన్నారు. ఈ సమయంలో ఇక్కడ వైద్యనిపుణులు ఉండింటే బతికి ఉండేదన్నారు. ఇలాంటి పరిస్థితి తిరిగి రాకుండా చూడాలంటూ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.

ఆసుపత్రి ముందు నినాదాలు చేస్తున్న ఐద్వా సంఘం సభ్యులు

విద్యార్థులకు సేవాభావం అవసరం

గుంతకల్లు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎన్ఎస్ఎస్‌ను ఏర్పాటు చేసిందని స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు లక్ష్మయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి నారాయణ అన్నారు. కసాపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో వారం రోజులు నిర్వహించనున్న ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని వారు శనివారం ప్రారంభించి మాట్లాడారు. ఇతరుల మంచి కోసం ఏదైనా పనిచేసినా సేవ కార్యక్రమమే అవుతుందన్నారు. నడిచే దారిలో మేకులు, ముళ్లు కనిపిస్తే వెంటనే పక్కకు తీయాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి, పచ్చదనాన్ని పెంచడానికి, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి వలంటీర్లు పాటుపడాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గడ్డి, పిచ్చిమొక్కలు తొలగించారు. ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్‌రెడ్డి, అధ్యాపకులు జమీలాబీబీ, ఉపాధ్యాయులు శిబిరాన్ని పర్యవేక్షించారు.

పాఠశాల ఆవరణలోని పిచ్చిమొక్కలు తొలగిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

కంపచెట్లను తొలగించండి

క్రిష్ణిపాడులోకి ప్రవేశించే ప్రారంభంలో ఉండే కాలనీకి వెళ్లే రోడ్డు కంపచెట్లు, ముళ్లపొదలతో మూసుకుపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రూ.లక్షలు వెచ్చించి సీసీరోడ్డు ఏర్పాటు చేసినా ఇక్కడి పరిస్థితి కారణంగా ఎవరూ వినియోగించడం లేదు. మూసుకుపోయిన రోడ్డును బాగుచేసి రాకపోకలు సాగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పెద్దవడుగూరు

అర్హులందరికీ పింఛన్ అందజేత

గార్లదిన్నె: పింఛన్ సొమ్ము పంపిణీ చేస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తదితరులు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం పింఛన్ ఇస్తుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. మండలంలోని పాతకల్లూరులో శనివారం ఏర్పాటు చేసిన శిబిరంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి మాట్లాడారు. ప్రతి నెలా 1వ తేదీనే తమ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తోందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. రెవెన్యూ సమస్యలను అధికారులు పరిష్కరించడం లేదని ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తేగా, స్పందించిన వారు వెంటనే వాటిపై దృష్టి సారించాలని తహసీల్దార్ ఈరమ్మను ఆదేశించారు. మాజీ ఎంపీపీ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాండు, సామల మధు, ఆదిలక్ష్మి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పామిడిలో: పామిడి పట్టణంలోని 8, 9 వార్డుల్లో తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు.

గుంతకల్లులో: పట్టణంలోని వివిధ కాలనీల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ నయాజ్ అహమ్మద్ లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. టీబీ పల్లేపల్లి కాలనీలో ఎమ్మెల్యే జయరాం పింఛన్లు అందజేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.

బుక్కరాయసముద్రం, శింగనమల: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగులకు పెంచిన పింఛను సొమ్ము ఇస్తోందని తెదేపా నాయకులు చంద్రమోహన్, ఎర్రిస్వామి తెలిపారు. వారు శింగనమలలో అధికారులతో కలసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము పంచారు.

పని చేయని బోరు

గుత్తి మండలంలోని దర్శాపురం గ్రామంలో గత నెల రోజుల నుంచి తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. నీటి బోరు మరమ్మతులకు గురై దాదాపు నెల రోజులు అవుతోందని ఎస్సీ కాలనీ ప్రజలు చెబుతున్నారు. దీంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. దాదాపు 50 కుటుంబాలకు తాగునీరు లేదని చెబుతున్నారు. అధికారులు స్పందించి బోరుకు మరమ్మతులు చేయాలని వారు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

పంట కోత ప్రయోగం పరిశీలన

పెద్దవడుగూరు: పత్తి పంట రైతులకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తుందని వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఆమె శనివారం మండలంలోని అప్పేచెర్లలో అల్లావలి, రామకృష్ణ అనే రైతుల పొలాల్లో సాగు చేసిన కొర్రపంటలో పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కర్షకులు పత్తి కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారని ఆమెను ప్రశ్నించారు. తాడిపత్రి, గుత్తి ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, పత్తి రైతులు ఆయా కేంద్రాల్లో పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని చెప్పారు. సీసీఐ ద్వారా గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. అనంతరం రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి పలు దస్త్రాలను తనిఖీ చేశారు. ఆమె వెంట గుత్తి ఏడీఏ వెంకటరాముడు, వ్యవసాయ విస్తరణాధికారి సునీత, వీఏఏ మహేంద్ర, వీఆర్పీ మద్దిలేటి తదితరులున్నారు.

నీటమునిగిన పంటల పరిశీలన

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని క్రిష్టిపాడులో రాయలచెరువు పొంగి ముంపునకు గురైన పంటపొలాలను శనివారం తహసీల్దారు ఉషారాణి, వీఆర్వోలు సుదర్శనరెడ్డి, రామాంజనేయులు పరిశీలించారు. ఇక్కడి భూములను రికార్డుల్లో పరిశీలించగా ముంపు ప్రాంతంగా ఉన్నట్లు రైతులకు తెలిపారు. ప్రాజెక్టులో నీరున్నప్పుడే చెరువులకు సరఫరా చేస్తున్నారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతోనే నీటి సరఫరా చేశామని, పంటలు మునగడంతో విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. నష్టానికి గురైన రైతుల పేర్లు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎంపీడీఓకు సమస్యలపై నివేదన

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామంలో మురుగు సమస్య దారుణంగా ఉందని, వెంటనే పరిష్కరించాలని గ్రామస్థులు ఎంపీడీఓ ప్రభాకర్ నాయక్‌ను కోరారు. ఆయన శనివారం గుత్తి మండలం లచ్చానిపల్లిలో పర్యటించి పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధిదీపాలను పరిశీలించి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మురుగునీటి సమస్యను పరిష్కరించి బ్లీచింగ్ పౌడి చల్లిస్తామని గ్రామస్థులకు హామీ హామీ ఇచ్చారు.

సుంకులమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

మొక్కు తీర్చుకునేందుకు వచ్చిన మహిళా భక్తులు

గుత్తి గ్రామీణం: గుత్తి మండలం శ్రీపురంలో వెలసిన సుంకులమ్మ, అక్కదేవతల ఆలయాల వార్షికోత్సవ పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో మహిళా భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. సంతాన ప్రాప్తి కోసం మహిళలు ఆలయ ఆవరణలో ఒడి బియ్యం పోసుకున్నారు. ప్రతి ఏడాది కార్తిక మాసం రెండో శనివారం వార్షికోత్సవ పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందేనని గ్రామపెద్దలు గుర్తు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

గార్లదిన్నె గ్రామీణం: మండలంలోని పాత కల్లూరు అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఎంపీడీఓ యోగానంద రెడ్డి, ఈవోఆర్డీ దామోదరమ్మ, మండల ఇంజినీరు శ్రీనివాసులు సందర్శించారు. కేంద్రం పైకప్పు నుంచి నీరు లీకేజీ అవుతోందని, మరమ్మతులు చేయాలని, పక్కన ప్రైవేటు వ్యక్తుల గృహాలకు సంబంధించిన పాడుబడిన గోడలు కూల్చి వేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

అమరజీవికి ఘన నివాళి

గుత్తి: పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పెన్షనర్లు

గుత్తి: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని శనివారం స్థానిక పెన్షనర్ల కార్యాలయంలో గుత్తి పట్టణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సంఘం కోశాధికారి కుళ్లాయిబాబు అధ్వర్యంలో అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన త్యాగంతోనే ఆంధ్రప్రదేశ్ అవతరించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు నారాయణరెడ్డి, రామమోహన్, దేవదాసు, నారాయణ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి: పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి తెదేపా కౌన్సిలర్లు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించి తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.

గుంతకల్లు పట్టణం: గుంతకల్లు పట్టణంలో అవోపా సభ్యులు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు రాము, కార్యదర్శి జయంతివెంకట్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి దరఖాస్తులు

గుత్తి: గుత్తిలోని ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపల్ స్వాతి తెలిపారు. గణితం, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల అవసరం ఉందని, ఎమ్మెస్సీ (ఫిజిక్స్), గణితంలో బీఈడీ చేసిన వారు అర్హులన్నారు. తాత్కాలిక ప్రాతిపాదికన పోస్టులు భర్తీ చేస్తున్నామని, అర్హులైన నిరుద్యోగులు తమకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

ఓటీపీ ద్వారానే ఎరువుల విక్రయం

పామిడి, న్యూస్‌టుడే: ఓటీపీ ఆధారంగానే రైతులకు రాయితీ ఎరువులు అమ్మాలని ఎంఏ విజయ్‌కుమార్ సూచించారు. శనివారం తన కార్యాలయంలో మండలంలోని ఎరువుల దుకాణాల డీలర్లు, రైతు సేవా కేంద్ర సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. కొత్తగా వచ్చిన డీబీటీ ఆప్షన్ విధానంపై అవగాహన కల్పించారు.

పైపులైను గొడవ పరిష్కారం

పెద్దవడుగూరు: మండలంలోని రాంపురంలో మూడేళ్ల క్రితం తాగునీటి పైపులైను విషయంగా రెండు వర్గాల మధ్య తలెత్తిన సమస్య పరిష్కారమైంది. పైపులైను కోసం శంకరరెడ్డి, సుధాకరరెడ్డి, రామిరెడ్డి వర్గంతో సోము రెడ్డి, గోపాల్‌రెడ్డి వర్గం గొడవపడింది. పోలీసుస్టేషన్‌లో కేసుల వరకు వెళ్లారు. ఈ నేపథ్యంలో తెదేపా మండల నాయకులు దివాకరరెడ్డి, శరభారెడ్డి అనంతపురంలో పంచాయతీ రాజ్ నీటిపారుదల శాఖ కార్యాలయంలో అధికారుల సమక్షంలో ఇరువర్గాలను సమావేశపరిచి రాజీ చేశారు. ఇక నుంచి ఎవరూ ఎలాంటి గొడవలకు వెళ్లకుండా చర్యలు తీసుకున్నట్లు తెదేపా నాయకులు తెలిపారు.

విచ్చలవిడిగా బోర్ల తవ్వకం

అడుగంటుతున్న భూగర్భజలం

నార్పలలో వేస్తున్న ఓ అక్రమ బోరు

నార్పల, న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గంలోని మేజర్ పంచాయతీ నార్పలలో కొందరు అనధికారికంగా బోర్లు విచ్చలవిడిగా వేస్తున్నారు. ఫలితంగా పంచాయతీ బోర్లలో భూగర్భజలం అడుగంటి తాగునీటి ఎద్దడి తలెత్తుతోంది. పంచాయతీలో దాదాపు 8 వేలకు పైగా కుటుంబాలు ఉంటున్నాయి. గ్రామస్థుల తాగునీటి అవసరాలకు పంచాయతీ బోర్లలోని నీరే ప్రధాన ఆధారం. పంచాయతీ పరిధిలో బోర్లు వేసుకోవాలంటే కచ్చితంగా రెవెన్యూ, పంచాయతీ అధికారుల అనుమతులు తీసుకోవాలి. కొందరు నిబంధనలను పాటించడం లేదు. వాల్టా చట్టాన్ని అతిక్రమించి మరీ ఎక్కడపడితే అక్కడ బోర్లు వేస్తున్నారు. రోజూ ఎక్కడో ఒకచోట బోర్ల యంత్రాల శబ్దం హోరెత్తుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. డబ్బున్న వారు అనుమతులు తీసుకోకుండా బోర్లు వేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. పేద రైతులు ఎవరైనా అనుమతుల కోసం వస్తే లక్ష కొర్రీలు పెడతారని ఆవేదన చెందుతున్నారు. అక్రమ బోర్ల తవ్వకంతో పంచాయతీ బోర్లలో నీటిమట్టం తగ్గి తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ, రెవెన్యూ అధికారులు చొరవ తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై న్యూస్‌టుడే పంచాయతీ కార్యదర్శి శ్యామలను వివరణ కోరగా, అనుమతులు లేకుండా బోర్లు తవ్వితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు.

క్రైమ్.. కార్నర్

ఆటో బోల్తాపడి ఒకరి మృతి

ముగ్గురికి తీవ్ర గాయాలు

పృథ్వీరాజ్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కూలి పనులకు వెళ్లి ఆటోలో వస్తుండగా బోల్తాపడి ఒకరు చనిపోగా, ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు, క్షతగాత్రులు తెలిపిన వివరాల మేరకు.. గుంతకల్లు మండలం దంచర్ల గ్రామానికి చెందిన కొందరు వ్యవసాయ కూలీలు దోనిముక్కల గ్రామ సమీప కరివేపాకు తోటలో శనివారం ఉదయం పనులకు వెళ్లారు. పనుల ముగించుకుని ఆటోలో మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో స్వగ్రామానికి బయలుదేరారు. తిమ్మాపురం గ్రామం వద్దకు చేరుతుంగా, ఎదురుగా వచ్చిన గొర్రెలమందను ఆటో చోదకుడు తప్పించబోగా వాహనం అదుపుతప్పి రోడ్డు పక్క గుంతలో బోల్తాపడింది. ఆటోలో ఉన్న పెద్దపుల్లన్న (45) తీవ్ర గాయాలతో చనిపోగా, రామాంజినేయులు, ఎల్లప్ప, రంగస్వామి అనే కూలీలకు పెద్ద దెబ్బలు తగిలాయి. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. సమాచారం అందుకున్న గ్రామీణ ఎస్సై రాఘవేంద్రప్ప, ఎస్సై గాయత్రి ఘటనా స్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

అదుపుతప్పిన ఆటో.. ఇద్దరికి ..

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని కొట్టాలపల్లి గ్రామ సమీపంలో శనివారం ప్రయాణికులతో వెళ్తున్న ఆటో వరి మడిలోకి పల్టీ కొట్టడంతో ఇద్దరు గాయపడ్డారు. కమలాపురం నుంచి గార్లదిన్నెకు ఆటోలో ఆరుగురు ప్రయాణికులతో వస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. సునీత, మహబూబ్‌పీరా అనే ప్రయాణికులు గాయపడగా, చికిత్స నిమిత్తంఅనంతపురం ఆసుపత్రికి తరలించారు.

ద్విచక్రవాహనం పైనుంచి పడి మహిళకు..

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో శనివారం అనుష్ అనే మహిళ ద్విచక్రవాహనం పైనుంచి కిందపడి గాయాలపాలైంది. పామిడి మండలం పాళ్యం గ్రామానికి చెందిన దంపతుల అనుష్, చిరంజీవి కసాపురంలో బంధువుల ఇంటిలో నిశ్చితార్థం కార్యక్రమానికి వచ్చారు. తిరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రామలింగప్ప కాంప్లెక్ వేగనిరోధకం దగ్గర జారి కింద పడటంతో గాయాలయ్యాయి. ఆమెను భర్త ఆసుపత్రిలో చేర్పించారు.

ఒకరి ఆత్మహత్యాయత్నం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని కండ్లగూడూరుకు చెందిన ప్రభాకరరెడ్డి అనే వ్యక్తి శనివారం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. అరటి పొలంలో పురుగు మందు తాగి అపస్మారక స్థితిలో ఉన్న ప్రభాకర్‌రెడ్డిని బంధువులు గుర్తించి చికిత్స నిమిత్తం పామిడి ఆసుపత్రికి తరలించారని చెప్పారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారన్నారు. కుటుంబ సమస్యలతో ఆత్మహత్యకు యత్నించినట్లు తెలుస్తోందని పోలీసులు వెల్లడించారు.

యువకుడిపై పోక్సో కేసు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను నమ్మించి గర్భవతిని చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో పామిడి మండలం పాళ్యం తండాకు చెందిన సురేష్ నాయక్‌ను నిందితుడిగా గుర్తించి పోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

ఇసుక టిప్పర్ల జప్తు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నె సమీపంలో జాతీయ రహదారిపై శనివారం ఇసుక టిప్పర్లతో పాటు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలిపారు. పెన్నా నది నుంచి ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారంతో దాడిచేసి మూడు టిప్పర్లు, నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని భూగర్భ జలశాఖకు అప్పగించినట్లు ఆయన వెల్లడించారు.

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P. No. 46/2023 and O.S. No. 192/2021

జి.వెంకట సుబ్బారెడ్డి, తండ్రి నారాయణరెడ్డి, డి.నెం. 8-10, కొత్తపేట గ్రామం, ప్రొద్దుటూరు మండలం, కడప జిల్లా. **..పిటిషనరు / D.Hr.**

ఎదిరి

పి.కులశేఖర్‌రెడ్డి, తండ్రి నారాయణరెడ్డి, డి.నెం. 9-19ఎ, క్రిష్ణాపురం గ్రామము, యల్లనూరు మండలం, అనంతపురం జిల్లా. రెస్పాండెంటు **/ J.Dr.**

వేలము ప్రకటన

పై E.P. లో డిక్రీ హోల్డరు తనకు రావలసిన డిక్రీ మొత్తమును రాబట్టుకొను నిమిత్తము J.Dr. యొక్క అనుభవము, హక్కు కలిగిన క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలమునకు తెచ్చియున్నాడు. వేలంలో పాల్గొనదలచినవారు కోర్టు షరతుల మేరకు 17-11-2025వ తేదీన ఉదయం 10.30 ని॥ల నుండి సాయంత్రము 5.00 గం॥ల లోపు వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

అనంతపురము ఆర్.డి., తాడిపత్రి ఎస్.ఆర్.డి.లో చేరిన యల్లనూరు మండలం, యల్లనూరు గ్రామ పొలములోని భూమికి వివరములు.

సర్వే నెంబరు: 1534, **య.శె.:** 12-40, **Nature:** Govt. Dry, **హెక్॥:** 5.010

చెక్కుబంది: తూర్పు: పి.శ్రీనివాసులరెడ్డి భూమి, **పడమర:** పి.అమర్‌నాథ్‌రెడ్డి భూమి మరియు శారద సర్వే నెం. 1532 భూమి, **ఉత్తరం:** ఎ.పెద్దపుల్లయ్య, సర్వే నెం. 1458 భూమి, **దక్షిణం:** కె.రాజశేఖర్‌రెడ్డి సర్వే నెం. 1537, 1533 & 1532 భూమి.

D.Hr. విలువ రూ. 15,00,000/-లు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో.

అమీన విలువ: రూ. 60,00,000/-లు,

సబ్ రిజిష్టరు ఆఫీసు విలువ రూ. 16,12,000/-లు.

గమనిక: పై భూమిని యల్లనూరు ఆంధ్ర బ్యాంకు నందు రూ. 10,00,000/-లకు తనఖా కలదు.

"కోర్టు వారి ఉత్తర్వుల మేరకు"

సి.రమేష్‌నాథరెడ్డి, కె.శంకరరెడ్డి, D.Hr. తరపు న్యాయవాదులు, తాడిపత్రి

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

పారదర్శకంగా ప్రజలకు సేవలు అందిద్దాం

అనంతపురం (విద్యుత్తు): అవినీతికి తావు లేకుండా ప్రజలకు పారదర్శకంగా విద్యుత్తు ఉద్యోగులు సేవలు అందించాలని విద్యుత్తుశాఖ ఎస్‌ఈ శేషాద్రిశేఖర్ తెలిపారు. శనివారం విజిలెన్స్ అవగాహన వారోత్సవం సందర్భంగా అనంతపురంలోని పాతూరు విద్యుత్తు కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. మొదటగా వారితో 'నిజాయతీ ప్రమాణం' చేయించారు. ప్రతి ఉద్యోగి తమకు అప్పగించిన బాధ్యతలను నిజాయతీగా నిర్వహిస్తే అవినీతిని నిర్మూలించవచ్చునని తెలిపారు. ఈఈ జె.వి.రమేష్, విజిలెన్స్ సీఐ విశ్వనాథ్‌చౌదరి, డీఈఈ రామకృష్ణ, ఏఈలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక శనివార పూజలు

అనంత సాంస్కృతికం: నగరంలో శనివారం పలు ఆలయాల్లో వివిధ రకాల పూజలు ఘనంగా జరిగాయి. కార్తిక రెండో శనివారం కావడంతో ప్రతి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. హౌసింగ్‌బోర్డు, రాంనగర్, అర్వింద్ రోడ్డు, వేణుగోపాల్‌నగర్ వెంకటేశ్వరాలయాలు, హెచ్‌ఎల్సీ కాలనీలోని ఆంజనేయస్వామి, కోర్టు రోడ్డులోని వరదాంజనేయస్వామి ఆలయం, శారదామఠం తదితర ఆలయాల్లో గోవిందనామ స్మరణలు మిన్నంటాయి.

అలంకరణలో రెవెన్యూకాలనీ భక్తాంజనేయస్వామి

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్ : 8008573011
రాంనగర్: 8008573001
కమలానగర్: 7032975446

సమస్య: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో కాలువలు నిండి మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. - **రమేష్, ఆత్మకూరు**

సమస్య: ఇందిరమ్మ కాలనీలో ఎంతో మంది ప్రజలు గృహాలు నిర్మించుకొని స్థానికంగా ఉంటున్నారు. సీసీ రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. - **సురేష్, ఆత్మకూరు**

సమాధానం: కార్మికులను పంపి మురుగు కాలువలను శుభ్రం చేయిస్తాం. నిధులు రాగానే రోడ్ల నిర్మాణాలు చేపడతాం. - **సాదిక్ వలి, పంచాయతీ కార్యదర్శి, ఆత్మకూరు** - **న్యూస్‌టుడే, ఆత్మకూరు**

సమస్య: రాప్తాడు పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా బీసీ కాలనీలో కాలువల్లో మురుగు తొలగించలేదు. - **శీను, రాప్తాడు, బీసీకాలనీ.**

సమాధానం: కార్మికులను పంపి కాలువల్లో మురుగు తొలగిస్తాం. - **పంచాయతీ కార్యదర్శి, రాప్తాడు** - **న్యూస్‌టుడే, రాప్తాడు**

సమస్య: సాయినగర్‌లోని కనకదుర్గ దేవాలయం వీధిలో 4 రోజులుగా మట్టి కుప్పలు ఎత్తడం లేదు. - **మహేష్**

సమాధానం: వెంటనే పారిశుద్ధ్య సిబ్బంది పంపి మట్టిని ఎత్తిస్తాం.

సమస్య: ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోడ్డులో అగ్నిమాపక కేంద్రం వద్ద రోడ్డు మీదే రాళ్లు అడ్డంగా పడేశారు. - **శ్రేష్ఠ కుమార్**

సమాధానం: రోడ్డు మీద రాళ్లు లేకుండా తొలగిస్తాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలు ఇచ్చారు.) - న్యూస్‌టుడే, అశోక్‌నగర్

నాణ్యతలేని మిఠాయిలు కాలం చెల్లిన పరోటాలు

తనిఖీలు.. తాఖీదులు

సగ్గురామ్ స్వీట్స్ 1962- బెంగళూరు బేకరీ, స్వీట్స్ నిర్వాహకులు మిఠాయిలు తయారు చేసే వంట గదిలో శుచి, శుభ్రత పాటించడం లేదు. కార్మికులు మహిళలు, పురుషులు తలకు, చేతులకు గ్లౌస్ వేసుకోకుండా చేయడం, నేలమీద కూర్చుని మిఠాయిలు తయారు చేయడం, శుభ్రమైన ట్రేలలో నిల్వ చేయకపోవడం, దుమ్ము ధూళి పడి కలుషితం కావడం వంటి లోపాలను గమనించాం. ఇలాంటి మిఠాయిలు తింటే ప్రజలు అనారోగ్యం పాలవుతారు. నిబంధనలు పాటించని నిర్వాహకులకు తాఖీదులు జారీ చేశాం.

❖ అనంతపురం నగరంలోని నిరుగంటి వీధిలో ఎస్కేకే వాటర్ ప్లాంట్‌లో యజమాని కాలం చెల్లిన తందూరి ఆటతో గోధుమలతో చేసిన పరోటాలు తయారు చేసి విక్రయిస్తున్న తీరు గుర్తించి కేసు నమోదు చేశాం. ఇదే ప్లాంటులో మంచినీళ్ల ప్యాకెట్లపై తప్పుడు చిరునామాతో ముద్రించి విక్రయిస్తున్న తీరుపైనా కేసు నమోదు చేశాం. ప్యాకేజీ కమాడిటీ చట్టం, ఫుడ్ సేఫ్టీ నిబంధనలను ఖాతరు చేయని నిర్వాహకులపై ఇకపై కఠిన చర్యలు తీసుకుంటాం - **తస్లీమ్, ఫుడ్ సేఫ్టీ తనిఖీ అధికారిణి**

❖ ఆకస్మిక తనిఖీల్లో వెలుగులోకి..

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: పాలకోవా, గులాబ్ జామ్, రసగుల్లా, లడ్డు, ఏదో ఒక రకం మిఠాయిలను అతిథులకు పంచి ఆనందాలు పండగ చేసుకోవాలని కోరిక ఎవరికైనా ఉంటుంది. కానీ మిఠాయి తయారు చేస్తున్న తీరు చూస్తే బేజారవుతుంది. సాయంత్రం వేళ తినాలనిపించే పానీపూరీ, చపాతీ, పరోటా వంటి ఆహార పదార్థాల నాణ్యతలోనూ ఎన్నో సందేహాలు వస్తున్నాయి. ఇటీవల నగరంలో కొన్ని మిఠాయి దుకాణాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు జరిపిన ఆకస్మిక తనిఖీలో వెల్లడైన విషయాలు చూస్తే ఆ సందేహాలు నిజమేనన్న భావన వ్యక్తం అవుతోంది.

నిబంధనలివీ..

మిఠాయి తయారు చేయడానికి వినియోగించే వంట గది శుభ్రంగా, గాలి వెలుతురు ఉండాలి. నేలమీద కూర్చుని తయారు చేయకూడదు. ఆహార భద్రత, నాణ్యత ప్రమాణాలు అమలు శాఖ గుర్తింపు కలిగిన సరకులను మాత్రమే కొనుగోలు చేసి వండి వార్చాలి. శుభ్రమైన ట్రేలలో, గాజు, లేదా స్టీలు పాత్రల్లో నిల్వచేసి, ఆపై మూత పెట్టాలి. ఏ రోజు తయారు చేశారనే వివరాలు ముద్రించిన లేబుల్ ఆయా ట్రేలపై అతికించాలి. షో కేసులను రోజూ తుడవాలి. ఆహార పదార్థాల తయారుదారు చిరునామా, పదార్థం కాలపరిమితి, పరిమాణం వంటి వివరాలు స్పష్టంగా ప్యాకెట్‌పై ఉండాలి.

పరోటాలు తయారీ కేంద్రంలో తనిఖీ చేస్తున్న ఫుడ్‌సేఫ్టీ తనిఖీ అధికారిణి తస్లీమ్

చిత్రలేఖనంతో సృజన వికాసం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలు సృజనాత్మకతకు వారధులని లక్ష్మి ఆంగ్లమాధ్యమ పాఠశాల ప్రిన్సిపల్ ప్రార్థనారెడ్డి పేర్కొన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో శనివారం నీరుగంటి వీధిలోని లక్ష్మి ఆంగ్లమాధ్యమ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు 'నీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు జరిగాయి. 9వ తరగతి విద్యార్థిని తేజస్విని ప్రథమ 8వ తరగతి విద్యార్థిని నదియా ద్వితీయ, 7వ తరగతి విద్యార్థిని సఫియా తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

లక్ష్మీ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ ప్రార్థనారెడ్డి

తలుపు తట్టి పింఛన్ ఇస్తున్న ప్రభుత్వం: సునీత

రామగిరి, న్యూస్‌టుడే: ప్రతి నెల ఒకటో తేది ఉదయాన్నే తలుపు తట్టి లబ్ధిదారులకు పింఛను అందిస్తున్న ప్రభుత్వం మనదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం రామగిరి మండలం నసనకోటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ.. ప్రతి నెల ఇంటికే పింఛన్ అందిస్తున్నారా, ఎవరైనా పింఛన్లకు డబ్బు తీసుకుంటున్నారా? అని అడిగారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమతో ఎవరూ డబ్బులు తీసుకోలేదని, పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల పింఛన్ అందిస్తున్నారని లబ్ధిదారులు పేర్కొన్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం రూ.వెయ్యి పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ గంగావతి, తెదేపా నాయకులు రామ్మూర్తి నాయుడు, స్థానిక సర్పంచి లలితమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు పరంధామ యాదవ్, శ్రీధర్ నాయుడు, మారుతీ ప్రసాద్, ఆవుల ముత్యాలప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు ముత్యాలప్ప, మాజీ ఎంపీటీసీ దుర్గప్ప, రామాంజనేయులు పాల్గొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సునీత పిలుపునిచ్చారు. శనివారం రామగిరి మండలం దుర్గాంబ ఆలయ ప్రాంగణంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నసనకోటలో పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే

రూ.60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

రుద్రంపేట: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలు మేరకు శ్రీనగర్ కాలనీ కిమ్స్ సవీరా ఆసుపత్రి సమీపంలో రూ.60 లక్షలు రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు శనివారం పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా, సచివాలయ ఇంజినీర్లు ప్రారంభించారు. కార్యదర్శి మాట్లాడుతూ.. శ్రీనగర్ కాలనీలో రహదారులు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని అక్కడ ప్రజలు అర్జీలు పెట్టడం జరిగిందన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా, సచివాలయ ఇంజినీర్లు

రాజకీయ పలుకుబడితో ఆస్తుల సంపాదనా?

● అనంతపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శ

అనంత నగరపాలక: వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి రాజకీయాన్నే వ్యాపారంగా మార్చుకొని 450 ఎకరాల ఆస్తి సంపాదించారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. శనివారం అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వెంకట్రామిరెడ్డి నామీద అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు. 16నెలల్లో ఒక్క సెంటు భూమి మా పేరు మీద, మా బంధువుల పేరుమీద కొన్నామేమో చూపించాలని సవాల్ విసిరారు. 40 ఏళ్లుగా రాజకీయంలో ఉన్న ఆయన వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ లేకున్నా కేవలం రాజకీయమే వ్యాపారంగా మార్చుకొని అనంతపురం పరిసర ప్రాంతాల్లో ఆస్తులు సంపాదించారన్నారు. అనంతపురం హమాలీ కాలనీలో సయ్యద్, ఆయన ఇద్దరు కుమారులు, ఇద్దరు కోడళ్లు, మనవడు అందరూ మూగవారు కావడంతో ఆరుగురికి నెలకు రూ.36 వేలు పింఛన్ అందుతోందని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

హమాలీ కాలనీలో పింఛన్ సొమ్ము అందజేస్తున్న దగ్గుపాటి ప్రసాద్

రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం

అనంతనగరపాలక: వడ్డేవారి కాలనీ, హమాలీ కాలనీ ప్రాంతాల్లో సిమెంటు రోడ్డు నిర్మాణాలకు కమిషనరుతో కలిసి భూమి పూజ చేశారు. డివిజన్లలో చూస్తే వైకాపా వారికి అభివృద్ధి తెలుస్తుందన్నారు.

ఎన్టీఆర్ మార్గ్ రోశయ్య కూడలి వద్ద రోడ్డు మరమ్మతులు చేయిస్తున్న డీఈ వెంకటసుబ్బయ్య

నగరదారులకు మరమ్మతులు

అనంత నగరపాలక: వర్షం తర్వాత నగరంలోని రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారడంతో మరమ్మతు పనులు ప్రారంభించారు. గత నెల 26న నగరదారుల్లో నరకం శీర్షికన కథనం ప్రచురించిన విషయం విదితమే. నగరంలో ఎక్కడెక్కడ రోడ్లు గుంతలు పడ్డాయో వివరించడంతో నగర కమిషనరు బాలస్వామి స్పందించి మరమ్మతు పనులు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో గుంతల్లో కంకర, వెట్‌మిక్స్ వేసి గుంతలు పూడ్చే ప్రక్రియను ప్రారంభించారు. ఎన్టీఆర్ మార్గ్‌లో భారీగా గుంతలు పడటంతో పలు ప్రాంతాల్లో వెట్‌మిక్స్ వేసి సమస్య తీర్చారు.

కాయగూరల ధరలు

అరవిందనగర్ : (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండోరకం15, ఉల్లిగడ్డలు 25, రెండోరకం 20, బంగాళాదుంపలు 40, మిరపకాయలు 25, బెండకాయలు 35, వంకాయలు 60, ముల్లంగి 40, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళేకాయలు 35, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 35, క్యారెట్ 60, బీన్స్ 60, క్యాబేజీ 30, మునగకాయలు 120, నిమ్మకాయలు (వంద) 300.

'86 ఎకరాల కన్నా ఎక్కువ ఉంటే మీరే తీసుకోండి'

అనంత నగరపాలక: అనంత వెంకట్రామిరెడ్డి కుటుంబానికి సంబంధించి 3 తరాలుగా 86 ఎకరాల భూమి ఉందని అంతకంటే ఎక్కువ ఉంటే మీరు తీసుకోవచ్చని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీసుకోవచ్చని మేయర్ వసీం వ్యాఖ్యానించారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. 450 ఎకరాల ఆస్తులు ఉన్నాయంటూ అసత్యపు మాటలు మాట్లాడి బురద జల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. 4 దశాబ్దాల పాటు మచ్చలేని నేతగా గుర్తింపు పొందారన్నారు. ఎమ్మెల్యే దౌర్జన్యాలు, అక్రమాలు, అవినీతిని ప్రశ్నిస్తున్నందునే ఎదురుదాడికి దిగారన్నారు.

పొట్టిశ్రీరాములు త్యాగం మరువలేం

ఎస్కేయూ, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టిశ్రీరాములు రాష్ట్రం కోసం చేసిన ప్రాణత్యాగం మరువలేనిదని ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అనిత పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎస్కేయూలోని ఫార్మసీ కళాశాలలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ రమేష్‌బాబు, ప్రిన్సిపల్ ఆంజనేయులు, పరీక్షల విభాగం సంచాలకులు జీవీ రమణ, శ్రీరాములునాయక్, సోమశేఖర్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ అనిత, రిజిస్ట్రార్ రమేష్‌బాబు తదితరులు

అర్హులందరికీ పింఛన్ అందుతోంది

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులందరికీ పింఛన్ అందుతోందని తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని పి.యాలేరులో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు. గత వైకాపా హయాంలో ఎంతో మంది తెదేపా సానుభూతిపరుల పింఛన్లను తొలగించారని అన్నారు. నేడు కక్షలకు వెళ్లకుండా అర్హులందరికీ ప్రతి నెలా 1న పింఛన్ అందిస్తున్నామని వివరించారు. ఎంపీడీవో లక్ష్మీనరసింహ, తెదేపా నాయకులు శశాంక్ చౌదరి, నాగేంద్ర, హనుమప్ప చౌదరి, ఓబుళపతి, లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

చదువులతోపాటు క్రీడలూ ముఖ్యమే

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ సీఐ శేఖర్ పేర్కొన్నారు. కళ్యాణదుర్గం రోడ్డులోని నారాయణ పాఠశాలలో వార్షిక క్రీడాసంబరాలు నిర్వహించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, చదరంగం, క్యారమ్స్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

చికిత్స పొందుతూ మృతి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణంలో ఆరు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి శనివారం మృతి చెందాడు. నందమూరి నగర్‌కు చెందిన భార్యాభర్తలు పార్వతి, గుర్రప్ప (57) ఈ నెల 26న నగరంలోకి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. కళ్యాణదుర్గంలోని ఓ మటన్ దుకాణం వద్దకు రాగానే వాహనాన్ని నడుపుతున్న గుర్రప్పకు కళ్లు తిరగడంతో అదుపు చేయలేక కిందపడ్డారు. అతని తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించి చనిపోయాడు. మృతురాలి భార్య ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్

అరవిందనగర్: కోటక్ మహీంద్రా బ్యాంకులో ఉద్యోగ విరమణ చేసిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం జిల్లా అధ్యక్షుడు రుష్యేంద్రబాబు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం నగరం, గాయత్రి ఫంక్షన్ హాలులో జరిగిన కోటక్ మహీంద్రా పెన్షనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ బ్యాంకులు కొన్ని ఆయా బ్యాంకుల్లో ఉద్యోగం చేసి, పదవీ విరమణ చేసిన అనంతరం వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తోంది. కోటక్ మహీంద్రా బ్యాంకు 1616-1684 డీఏ మొత్తాన్ని ఇప్పటి దాకా ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదన్నారు.

బ్యాటరీ బైకా.. బాగుందే!

కొత్త ఎలక్ట్రికల్ ద్విచక్రవాహనాన్ని కొనాలంటే వాటి కిలోమీటర్ల వేగాన్ని బట్టి ధరలు రకరకాలుగా ఉన్నాయి. కనీస ధర రూ.80 వేల నుంచి రూ.2 లక్షల వరకు కొత్త ద్విచక్ర వాహనాలు ధరలు ఉన్నాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకున్న ఓ కానిస్టేబుల్ తన పాత ద్విచక్ర వాహనానికి బ్యాటరీ ఏర్పాటు చేసుకొని ఛార్జింగ్ చేసుకునేలా ఏర్పాటు చేసుకున్నారు. టక్కున చూస్తే టీవీఎస్ అపాచీ ద్విచక్ర వాహనానికి బాక్సులా అమర్చారు. పోలీసు కార్యాలయంలో దీన్ని చూసిన కొంతమంది పెట్రోల్ దొంగతనం చేయకుండా బాక్సు ఏర్పాటు చేసుకున్నారేమో. . అంటూ దగ్గరకు వచ్చారు.. తీరా చూస్తే బ్యాటరీ ఏర్పాటు చేసినట్లు తెలిసి. . బాగుందే అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. - **న్యూస్‌టుడే, కమలానగర్**

అల్లుకుంది.. అంధకారం నెలకొంది

పాతూరు చెరువు కట్ట కింద విద్యుత్తు స్తంభానికి ఏర్పాటు చేసిన వీధి దీపం చుట్టూ తీగ జాతి మొక్క చుట్టేడయం వలన రాత్రిళ్ల దీపం వెలుగుతున్నా అంధకారంగా ఉంటోందని స్థానికులు తెలిపారు.

- **న్యూస్‌టుడే, రుద్రంపేట**

కూలే స్థితిలో నియంత్రిక దిమ్మె

కోవూరునగర్, నారాయణ పాఠశాల సమీపాన విద్యుత్తు నియంత్రిక కొంత ఎత్తులో అమర్చడానికి నిర్మించిన దిమ్మె బీటలు వారి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ఇదే జరిగితే విద్యుత్తు సరఫరా ఆగిపోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారిలో స్థానికులు తిరుగుతుంటారు. చిన్న పిల్లలు ఆటలాడుకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. ప్రమాదం జరుగకముందే సిమెంటు దిమ్మెకు మరమ్మతు చేయించాలని, లేదా కొత్తగా దిమ్మె నిర్మించి, ప్రమాదం జరుగకుండా ఆపాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, అరవిందనగర్**

భూ దందాలు ఆగలేదు.. ముంపు భయం వీడలేదు!

రాప్తాడు, న్యూస్‌టుడే: గత ఏడాది కురిసిన వర్షాలకు పండమేరును వరద ముంచెత్తింది. వందలాది మంది నిరాశ్రయులయ్యారు. ఆగమేఘాల మీద అధికారులు పర్యటించి ఆ ప్రాంతాలను ఖాళీ చేయండి అని చెప్పారు. తర్వాత మూడో రోజు నుంచి అటువైపు కన్నెత్తి చూసింది లేదు. మళ్లీ వరదలు రావడం ఆ ప్రాంతాలు మునగడం మామూలైపోయింది.

● గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు ఉపాధి కోసం వచ్చిన వారిని లక్ష్యంగా చేసుకొని కొంతమంది నగరానికి దగ్గరలో స్థలాలు ఇప్పిస్తామని చెప్పి పండమేరు వంకకు సమీపంలోని పోరంబోకు స్థలం చూపి డబ్బులు దండుకొని వెళ్లిపోతున్నారు. వరదలు వచ్చిన సమయంలో నీరు ఇళ్లలోకి వచ్చి మునిగి బాధితులు లబోదిబోమంటున్నారు. కొన్న స్థలం వదిలి వెళ్లలేక అక్కడే ఉంటూ ఏటా నష్టపోతున్నారు.

● మొంథా తుపాను సమయంలో వరద ముంచెత్తుతుందని అనంతపురం రూరల్ ఉప్పరపల్లి పంచాయతీ గురుదాస్‌కాలనీ వాసులు బిక్కుబిక్కుమంటూ గడిపారు. గత వైకాపా ప్రభుత్వంలో పండమేరు పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి పేదలతో గుడిసెలు వేయించారు. వాటికి ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని వారి నుంచి లక్షల్లో దండుకున్నారు.

ఉప్పరపల్లి గురుదాస్ కాలనీ వంక భూమిలో గుడిసెలు

వంక వెంబడి ప్రమాదకరంగా ఉన్న ఇళ్లు

మళ్లీ బేరాలు.. ఏరీ అధికారులు?

● వరద ముంచెత్తడంతో కలెక్టర్, జేసీ, ఎమ్మెల్యే సునీత పర్యటించి అప్పట్లో ఖాళీ చేయమని సూచించడంతో అందరూ వెళ్లిపోయారు. అదే సమయంలో స్థానిక నాయకులు దందా మొదలు పెట్టి మళ్లీ అదే ప్రాంతంలోనే గుడిసెలు ఏర్పాటు చేయించి స్థలాలు ఇస్తామంటూ బేరాలు పెట్టారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

● ప్రసన్నాయపల్లి పంచాయతీ పండమేరు వంక వెంబడి వంకకు ఆనుకొని నిర్మాణాలు చేపట్టారు. చిన్నవర్షం కురిసినా కాలనీల్లోకి వరద ప్రవేశిస్తుంది. వంకను ఆక్రమించి నిర్మాణాలు నిర్మించడంతో వరద మొత్తం కళాకారుల కాలనీ, సునీతమ్మ కాలనీ, టిడ్కో ఇళ్లను ముంచేస్తుండటంతో ప్రజలు నష్టపోయారు

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి

రాంనగర్ : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని మరువలేమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం అనంతపురం నగరంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూలదండ వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసి, ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహా వ్యక్తి అని కొనియాడారు.

రవి కుటుంబాన్ని ఆదుకోండి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : పశుసంవర్ధక శాఖలో ఆసుపత్రి అటెండెంట్‌గా పనిచేస్తున్న రవి గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు శనివారం జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో జేడీఏహెచ్ డాక్టర్ ప్రేమచంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జీతభత్యాలపై రవి కుటుంబం ఆధారపడి జీవనం సాగించారని, రవి మరణంతో కుటుంబానికి ఎలాంటి ఆధారం లేదన్నారు. కారుణ్య నియామకం కింద భార్యకు ఉద్యోగం కల్పించాలని నాయకులు కోరారు.

తన్మయం.. పాండురంగడి పాదస్పర్శ దర్శనం

అనంత సాంస్కృతికం: నగరంలోని రాంనగర్ పాండురంగ స్వామి ఆలయంలో శనివారం భక్తులు మూలమూర్తుల పాద స్పర్శ దర్శనం చేసుకుని పులకించారు. ఏటా కార్తిక ఏకాదశి రోజున భక్తులను గర్భగుడిలోకి అనుమతించి పాద స్పర్శ దర్శనం చేయించడం ఆనవాయితీ. అనంతరం మూలమూర్తులకు పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి భక్తులను గర్భగుడిలోకి అనుమతించారు.

అలంకరణలో రుక్మిణి సమేత పాండురంగస్వామి

మౌఖిక పరీక్షలు నిర్వహించాలి

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాల్లో అకడమిక్ కన్సల్టెంట్ ఉద్యోగాలకు మౌఖిక పరీక్షలు నిర్వహించాలని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు డిమాండ్ చేశారు. ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ అనిత, రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబులకు ఆ విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు.

అనంతపురంలో రూ.9.61 కోట్లు పంపిణీ

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని 74 సచివాలయాల పరిధిలో రూ.9.61 కోట్లు పింఛన్ సొమ్ము లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శనివారం పింఛన్ల పంపిణీ ప్రక్రియలో భాగంగా ఉదయం 7 గంటలకే ప్రారంభించారు. అనంతపురంలో 22,502 పింఛన్లు ఉన్నాయి. మొదటి రోజే 95.63 మందికి పింఛన్ సొమ్ము అందజేశారు.

అనంతలో గిరిజన స్వాభిమాన ర్యాలీ

అనంత సంక్షేమం: కార్నివాల్ గిరిజన స్వాభిమాన ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. అనంతపురంలోని నవోదయ కాలనీలో ఉన్న గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు ప్రారంభించారు. విద్యార్థులు, అధికారులు, గిరిజన సంఘాల నేతలతో స్వాభిమాన ర్యాలీ నిర్వహించారు.

ఉత్తరాల ద్వారా రచన పోటీలు

అరవిందనగర్: విద్యార్థులు, యువత ప్రజల్లో ఉత్తరాలలో రచనలు రాయడంపై ఆసక్తి పెంచడమే లక్ష్యంగా తపాలాశాఖ ప్రతి ఏటా లెటర్ రైటింగ్ పోటీలను నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం 'లెటర్ టు మై రోల్ మోడల్' అంశంపై పోటీలు నిర్వహిస్తోందని తపాలాశాఖ అనంతపురం డివిజన్ ఎస్పీ అమర్‌నాథ్ తెలిపారు. 18 ఏళ్ల లోపు, 18 ఏళ్లు పైబడిన వారు (రెండు విభాగాల్లో) ఉత్తర రచనలో పోటీలు జరుగుతాయన్నారు. ఇన్‌ల్యాండ్ లెటర్ కార్డు కేటగిరీలో 500 పదాలకు లోపు, ఎన్వలప్ కవర్ కేటగిరీలో వెయ్యి పదాలకు మించకుండా రాయాలన్నారు. రచనలు తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో, డిసెంబరు 8 లోపు, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్, అనంతపురం డివిజన్, (515001) చిరునామాకు రచనలు పంపించాలన్నారు.

రద్దీదారిలో గుంతలు

ఎస్కేయూ: సూర్యానగర్‌లో కూడలిలో ఏర్పడిన గుంత ఇది. ఈ మార్గంలో నిత్యం చిన్న వాహనాలే కాకుండా బస్సులు ఇతర భారీ వాహనాలు ప్రయాణిస్తుంటాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో గుంతలతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా యొక్క క్లైయింట్ **సాదినేని సరిత** W/o S.నరేంద్ర R/o డోర్ నెం.4-59, పేరూరు గ్రామం, రామగిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా వాసిగా ఉంటూ ఆలమూరు రెవెన్యూ గ్రామం & పంచాయతీ, అనంతపురము మండలం, అనంతపురము జిల్లా సర్వే నెం: 160/4, విస్తీర్ణం A.C. 2-88 పైకి A.C. 2.73 పైకి A.C. 1.62 ఈపైకి A.C. 0.03, **ప్లాట్ నెం.4** కలిగిన ఆస్తికి 5451/2015 నెంబర్ గల సేల్ డీడ్ మరియు దానికి లింక్ పత్రము **నెంబర్: 12063/2005** ద్వారా సర్వహక్కులు పొందివున్నారు.

సదరి లింక్ పత్రము నెంబర్: 12063/2005 15-09-2025వ తేదీన మధ్యాహ్నం 12.30 గం॥ల సమయమున పేరూరు నుండి రామగిరికి ప్రయాణించు చుండగా పోగొట్టుకోవడమైనది. సదరి డాక్యుమెంట్ ఎవరికైన దొరికిన యెడల నా యొక్క క్లైయింట్ (సెల్ నెం: 9441418555)కి గానీ, నాకు గానీ అందజేయగలరు.

మైలవరం మల్లా రెడ్డి
అడ్వకేట్ & నోటరీ, అనంతపురం
సెల్ నెం: 9440944495

CHANGE OF SURNAME

I, Sivaramanjula Reddy Beduduri (Old Name) S/o. Bedudhuri Ramakrishna Reddy, Resident of D.No. 6-2-776, Ram Nagar, Ananthapuramu City, Ananthapuramu District. A.P. I have changed my surname (My Surname Wrongly Mentioned in my Wife Passport No : Y4101152) from Sivaramanjula Reddy Beduduri (Old Name) to **BEDUDHURI SIVARAMANJULA REDDY** (New Name). Heance forth only name being Called as **BEDUDHURI SIVARAMANJULA REDDY** for all purpose

పారిశ్రామికానికి ప్రోత్సాహం

ఔత్సాహికులకు అందనున్న రాయితీలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఒక పరిశ్రమ ఏర్పాటైతే చదువుకున్న పిల్లలకు వేలల్లో ఉద్యోగాలొస్తాయి. పరిసరాల్లో చిన్నాచితకా వ్యాపారాలు పెరిగి పలువురి జీవితాలు బాగుపడతాయి. పన్నుల రాబడి అధికమై ఆదాయం వస్తుంది. తద్వారా అభివృద్ధి వేగవంతమవుతుంది. ఈ విషయాన్ని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. అందులో భాగంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు పారిశ్రామిక ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. ఈ రాయితీ మొత్తం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తోంది.

ఊబిలోకి నెట్టిన వైకాపా

వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి చూపే వాటిలో పారిశ్రామిక రంగం ఒకటి. ఎంతో ప్రాధాన్యమున్న ఈ రంగాన్ని గత ప్రభుత్వం ఏలుబడిలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. దీనికితోడు ఎస్సీ, ఎస్టీలను కోటీశ్వరులను చేస్తామంటూ ఆర్భాటంగా చేపట్టిన వైఎస్సార్ జగనన్న బడుగు వికాస పథకం పేదలను మరింత దిగజార్చి.. వారిని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేసింది.

ఆసరాగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం

గతంలో ప్రోత్సాహకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న పారిశ్రామికవేత్తలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈ పరిశ్రమలను ప్రోత్సహించాలని రాయితీలు అందిస్తోంది. నాడు జగన్ ప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని నిర్లక్ష్యం చేసి పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలను ఇవ్వకుండా మోసం చేయగా.. కూటమి ప్రభుత్వం వారిని ఆదుకునే దిశగా చర్యలు చేపట్టింది.

ఖాతాలకు జమ కానున్న సొమ్ములు

వైఎస్సార్ కడప జిల్లాలో 2004 యూనిట్లకు గాను రూ. 156.51 కోట్లు విడుదలయ్యాయి. అన్నమయ్య జిల్లాలో 704 యూనిట్లకు గాను రూ. 47.13 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్‌ఫోర్ట్ వెహికల్స్ రాయితీలు కూడా ఉన్నాయి జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన 650 ట్రాన్స్‌ఫోర్ట్ వెహికల్స్‌కు రాయితీలు అందనున్నాయి. బస్సులను ఏర్పాటు చేసుకున్న ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం రాయితీ ఖాతాల్లో పడనుండగా... ఇతర ట్రాన్స్‌ఫోర్ట్ వెహికల్స్ లబ్ధిదారులకు 20 శాతం వరకు జమ కానుంది.

ఆర్టీసీకి కార్గో ఆదాయం

జిల్లాలోని ఐదు ఆర్టీసీ డిపోల్లో అక్టోబరు నెలకు సంబంధించి కార్గో ఆదాయం రూ. 35,40,723 సమకూరింది. డిపోల వారీగా పరిశీలిస్తే.. మదనపల్లె-1కు రూ. 3,86,820, మదనపల్లె-2 రూ. 19,56,042, పీలేరు రూ. 2,38,771, రాజంపేట రూ. 3,36,927, రాయచోటి రూ. 6,22,163 సాధించాయి. **- న్యూస్‌టుడే, పీలేరు**

గుమ్మం వద్దకే సామాజిక భద్రత

చిన్నమండెం మండలం రాజీవ్ కాలనీలో వృద్ధురాలికి నగదు అందిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ నిశాంత్‌కుమార్ పాల్గొన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామం రాజీవ్ కాలనీలో లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి నగదు అందజేశారు. పింఛను ఇంటి దగ్గరే అందుతుందా? ఏ రోజు, ఏ సమయానికి ఇస్తున్నారు అని లబ్ధిదారులను అడిగి తెలుసుకొన్నారు. ఇదే కాలనీలో ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో ప్రారంభించనున్న పక్కా గృహాలను పరిశీలించారు. ● పింఛన్ల పంపిణీలో నిమ్మనపల్లె మండలం ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలో అన్నిరకాల పింఛన్లకు రూ. 93,91,29,000 నగదు మంజూరవ్వగా రూ. 86,88,47,000 లబ్ధిదారులకు తొలిరోజే పంపిణీ చేశారు.

అపర బ్రహ్మల అపరంజి బొమ్మలు

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా కడప నగరం సమీపంలోని వైవీయూలో శనివారం ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. విద్యార్థుల కుంచె నుంచి జాలువారిన చిత్రాలను ఇక్కడ ప్రదర్శించారు. సహజత్వం ఉట్టి పడేలా ఉన్న ఈ చిత్రాలను పలువురు తిలకించి ఆశ్చర్య చకితులయ్యారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తిలకించి చిత్రకారులను అభినందించారు.

ప్రదర్శనను తిలకిస్తున్న వెంకయ్య నాయుడు

నువ్వే బొమ్మా..: చిత్రంతో విద్యార్థిని

నాట్య రూపాల మయూరి

ఎంత చక్కగున్నదో: చిత్రాన్ని ఆసక్తిగా తిలకిస్తూ...

బొమ్మలు స్నేహానికి గుర్తులు: చిత్రాల వద్ద సెల్ఫీ తీసుకుంటూ యువతుల సందడి

- ఈనాడు, కడప- న్యూస్‌టుడే, మారుతీనగర్(కడప)

దేవుడి తోడు.. మనదే కప్పు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: భారత మహిళల క్రికెట్ జట్టు ఉమెన్స్ వరల్డ్ కప్ సాధించాలని కోరుతూ కడప నగరంలోని దేవుని కడప ఆలయంలో పలువురు శనివారం పూజలు చేశారు. ఆదివారం నాటి మ్యాచ్‌లో భారత జట్టు గెలిచేలా చూడు దేవుడా అంటూ కలియుగ దైవం వేంకటేశ్వరుని మహిళా క్రికెటర్లు వేడుకున్నారు. కడప క్రీడాకారిణి నల్లపురెడ్డి శ్రీచరణి అద్భుతంగా రాణించాలని కోరుకున్నారు. మహిళా క్రికెటర్లు శ్రీవల్లి, హసిఫా, హరిణి, రేష్మా, కుశాల, లాస్య, చరిత, అయిషు, మౌనిక తదితరులు పూజలు చేసిన వారిలో ఉన్నారు.

జయంతి ఉత్సవం..
రేపటి పౌరుల ఉత్సాహం

కార్నివాల్‌లో పాల్గొన్న గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినులు

రాయచోటి, న్యూస్‌టుడే: గిరిజన స్వాతంత్ర్య సమర యోధుడు ధర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను రాయచోటిలోని కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 15వ తేదీ వరకు జిల్లా, మండల స్థాయిల్లో వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్ర గిరిజనుల అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలు, సేవా కార్యక్రమాలపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలను అన్ని గిరిజన పాఠశాలల్లో నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాల నుంచి కలెక్టరేట్ వరకు కార్నివాల్(ర్యాలీ) నిర్వహించారు. ఉత్సవాలకు సంబంధించిన ప్రచార గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి తేజస్విని, మున్సిపల్ కమిషనర్ జి.రవి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏటా మూడు ఉర్దూ బడుల మూత

చిత్రంలో కనిపిస్తున్నది మండలంలోని ఖాదర్‌పల్లె ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల. నాలుగేళ్ల క్రితం వరకు ఇక్కడ 90 మంది విద్యార్థులుండేవారు. గత ప్రభుత్వం నాడు- నేడు కింద రూ. 40 లక్షలతో ఇక్కడ ఆధునికీకరణ పనులు చేసింది. అయితే ఉపాధ్యాయులను నియమించడం మరిచింది. దీంతో ఇక్కడ చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపలేదు. ఫలితంగా ఆ సంఖ్య ప్రస్తుతం 12 మందికి పడిపోయింది. దీంతో ఖర్చు చేసిన రూ. లక్షల ప్రజాధనం నిరుపయోగంగా మారినట్లైంది. **- న్యూస్‌టుడే, చాపాడు**

● 1997లో ప్రభుత్వం ప్రత్యేక ఉర్దూ డీఎస్సీ నిర్వహించి ఎక్కడా ఖాళీల్లేకుండా పోస్టులు భర్తీ చేసింది. ● రోషిణి పథకం కింద 2000లో 400 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటుచేసింది. ● ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 262 ఉర్దూ మాధ్యమం పాఠశాలలున్నాయి. ● వైకాపా ప్రభుత్వం తన పాలనా కాలంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. ● ఫలితంగా ఆయా పాఠశాలల్లో వందకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ● ఈ పరిణామంతో గ్రామీణ ప్రాంతాల్లో ఏటా మూడు నుంచి నాలుగు ఉర్దూ బడులు జిల్లా వ్యాప్తంగా మూతపడుతున్నాయి. ● ఖాళీలున్న చోట్ల వాలంటీర్ల నియామకానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని కడప డీఈవో షంషుద్దీన్ తెలిపారు.

ఇల్లు కట్టబోతే శాసనం లభ్యం



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ సినీ హబ్ థియేటర్ వెనుక ఓ ఇంటి నిర్మాణం కోసం తీస్తున్న తవ్వకాల్లో శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి శిలాశాసనం బయల్పడింది. ఈ విషయమై భారత పురావస్తు పరిశోధన శాఖ డైరెక్టర్ మునిరత్నంరెడ్డి మాట్లాడుతూ.. క్రీస్తు శకం 1523 జనవరి 24న శాసనం వేయించినట్లు ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయలు తిరుమలదేవి పుణ్యం కోసం కావులూరు గ్రామంలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయం ప్రాకారం, కోడి(ఆలయం శిఖరం) కట్టించినట్లు అందులో పేర్కొన్నారన్నారు. ఈ ప్రాంతంలోని తిప్పారెడ్డిపల్లి, గ్రామనపల్లెల నుంచి వచ్చే పన్నును ఆలయానికి ఇచ్చే వారని శాసనంలో పొందుపర్చినట్లు వివరించారు.

- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు, ప్రొద్దుటూరు పట్టణం

పిన్ కోడ్‌తో వాతావరణ సమాచారం

ముక్కోసం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పిన్ కోడ్ ఆధారంగా గ్రామస్థాయిలో వాతావరణ సమాచారం తెలుసుకునందుకు వాతావరణ శాఖ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇందుకుగాను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎంఏఎస్ఏఎం.జిఆర్ఏఎం.ఐఎండీ.జీవోవి.ఐఎన్ లో ప్రాంతం పిన్ కోడ్, పంచాయతీ పేరు ఎంపిక చేస్తే చాలు. ఏ సమయానికి ఏ స్థాయిలో వర్షం కురిసే అవకాశం ఉంది.. ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు.. గాలి వేగం, తేమ శాతం తదితర వివరాలు తెలుసుకోవచ్చు.

● **హెచ్చరించే రంగులు:** ఐఎండీకి చెందిన వెబ్‌సైట్ ద్వారా వాతావరణ హెచ్చరికలతో పాటూ నౌకాస్ట్ విభాగంలో సబ్ డివిజన్ జిల్లాల వారీ సమాచారాన్నీ తెలుసుకోవచ్చు. పిడుగులు, వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉంటే హెచ్చరికలు కనిపిస్తాయి. రేఖాపటంపై నిర్ణీత ప్రాంతంలో పచ్చ రంగు ఉంటే సాధారణ వాతావరణం ఉన్నట్లు, పసుపు రంగు అయితే అప్రమత్తంగా ఉండాలని, ఆరెంజ్ అయితే భారీ వర్షాలు, ఎరుపు రంగు ఉంటే అతిభారీ వర్షాలు కురిసే ఆస్కారం ఉందని అర్థం.

● **పిడుగుల సమాచారమూ తెలుసుకోవచ్చు:** డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.డీఈఎస్‌డబ్ల్యూఈఏటీహెచ్ఈఆర్.ఏపీ.జీవోవీ.ఐఎన్ వెబ్‌సైట్‌పై క్లిక్ చేసి రాబోయే 24, 48 గంటల్లో వాతావరణ పరిస్థితిని తెలుసుకోవచ్చు. ఇందులో గత 24 గంటల్లో కురిసిన వర్షపాతం నమోదైన ఉష్ణోగ్రతలు కూడా తెలుస్తాయి. దామిని యాప్‌తో 20 నుంచి 40 కిలో మీటర్ల పరిధిలో పిడుగులు పడే ప్రాంతాల సమాచారాన్నీ తెలుసుకోవచ్చు.

కుమ్మక్కై అక్రమానికి వంత పాడారు

ఈనాడు, కడప: మదనపల్లె పురపాలక సంఘంలో దినసరి మార్కెట్ నుంచి రోజుకు రూ. లక్ష, వారపు సంత నుంచి రూ. 1.25 లక్షల వరకు వసూలవుతుంటుంది. ఈ విషయంపై అక్రమార్కుల కన్ను పడింది. సొమ్ము పురపాలకానికి చేరకుండా జేబులు నింపుకొనేందుకు కుయుక్తులు పన్నారు. మార్కెట్ నుంచి రోజుకు రూ. 35 వేలు, మంగళవారం నాటి వారపు సంతకు రూ. 60 వేలు చెల్లించేలా ఎత్తులు వేశారు. పురపాలకానికి నామమాత్రంగా చెల్లించి మిగిలిన మొత్తం మింగేందుకు ముగ్గురు వ్యక్తులు చేతులు కలిపారు. తమ దోపిడీ పర్వంపై ప్రశ్నించకుండా కొందరికి నెలవారీ వాటాలిస్తున్నారు.

మదనపల్లె మార్కెట్లలో నిలువు దోపిడీ

కూరగాయల మార్కెట్

● **వసూళ్ల బాధ్యత వీధుల వారీగా విక్రయం:** డైలీ మార్కెట్, వారపు సంతలో ఏడాది పాటు వసూళ్లకు ఏటా మార్చిలో టెండరు వేలం నిర్వహించడం ఆనవాయితీ. మార్చిలో వేలం నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు అత్యధికానికి పాడుకున్నారు. మార్చి నాటి పురపాలక సమావేశంలో ఆమోదించాల్సి ఉండగా వ్యూహాత్మకంగా వాయిదా వేశారు. మే నెలలో టెండరు ఆమోదించినట్లు పోస్టు ద్వారా పాటదారులకు సమాచారం ఇచ్చారు. సాధారణంగా మదనపల్లెలో ఏప్రిల్, మే మాసం సీజన్‌లో వ్యాపారాలు ముమ్మరంగా సాగుతాయి. ఆ తర్వాత తగ్గుముఖం పడుతుంది. ఈ రెండు మాసాల్లో వసూళ్లకు అవకాశం లేకపోవడంతో పాటదారులు తిరస్కరించారు. దీంతో పాత పాటదారులు చక్రం తిప్పారు. ఓ కీలక నేత, అధికారిణి, వైకాపా నుంచి చక్రం తిప్పే వ్యక్తిని కలుసుకుని వైకాపా కౌన్సిలర్ భర్తకు వసూళ్ల బాధ్యత అప్పగించారు. పట్టణానికి ఆరేడు మందిని ఎంపిక చేసి వారికి వీధుల వారీగా వసూళ్ల వ్యవహారాన్ని విక్రయానికి పెట్టారు.

● **అంటకాగిన వారి కొనసాగింపుపై..!:** గత వైకాపా ప్రభుత్వ హయాంలో మదనపల్లెలో దోపిడీ ఇష్టారాజ్యంగా సాగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ పరిస్థితులు మారలేదు. ఇంకా వైకాపా పెత్తనమే సాగుతోంది. ప్రతిపక్ష నేతలతో అధికార పార్టీ నాయకులు కొందరు లోపాయికారీ ఒప్పందాలు కొనసాగిస్తున్నారు. పురపాలక కమిషనర్ వ్యవహార తీరు పైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రామయ్య క్షేత్రంలో భక్తజన సందోహం

పవిత్ర కార్తిక మాసంలోని ఏకాదశిని పురస్కరించుకుని ఒంటిమిట్ట కోదండ రామాలయం భక్తులతో శనివారం కిటకిటలాడింది. తెలుగు రాష్ట్రాల నుంచి సందర్శకులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఇష్టదైవం శ్రీరామచంద్రమూర్తిని దర్శించుకున్నారు. సీతమ్మ ఎదుర్కోలు మండపం, ధ్వజస్తంభం, బలిపీఠం, రామలింగేశ్వస్వామి ఆలయం వద్ద అతివలు భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు. పుట్ట వద్ద నాగేంద్రుడికి పూజలు చేశారు. తితిదే అన్నదానంలో భోజనం చేసేందుకు యాత్రికులు చాలామంది తరలిరావడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. తితిదే ఉన్నతాధికారులు స్పందించి అన్నదాన కేంద్రం నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాల్సి ఉంది. **- ఒంటిమిట్ట, న్యూస్‌టుడే**

శ్రీకారం చుట్టుకున్న మహోత్సవం

పూజలు చేస్తున్న వీరబ్రహ్మేంద్ర స్వామి పూర్వపు మఠాధిపతి కుటుంబ సభ్యులు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి మహోత్సవాలు బి.మఠంలోని స్వామి వారి మఠప్రాంగణంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత సుప్రభాత స్తోత్ర పారాయణం, వేదస్వస్తి, ఉపనిషత్తు పారాయణం, అనుజ్ఞ, మహా గణాధిపతి, గోపూజలు, పంచగవ్య పాశనం, కలశ స్థాపన నిర్వహించారు. రాత్రి హరికథా కాలక్షేపం ఏర్పాటు చేశారు. కార్తిక శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని ఆదివారం 417 కలశాలతో మాడ వీధులగుండా ఊరేగింపు నిర్వహిస్తారు.

హీలియోస్ హాస్పిటల్స్
కొత్త భవనంలోకి
మార్చబడినది
పాత భవనంలో సేవలు పూర్తిగా నిలిపివేయబడ్డాయి
గమనిక : మాకు ఇతర బ్రాంచ్‌లు లేవు
డోర్ నెం.1-11, చెన్నాయగుంట,
ఎస్.వి.ఇంజినీరింగ్ కాలేజ్ (SVCE) ప్రక్కన
కరకంబాడి మెయిన్‌రోడ్డు, తిరుపతి - 517507
Scan for New Location
☎ : 0877-2223636/39,
✆ : 7331123637/38

ఎగిరి దూకితే పతకమందెను

పోల్‌వాల్ట్ క్రీడలో సాధన...

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఆ ఇద్దరూ పేదింటి బిడ్డలు. అయితేనేం క్రీడల్లో మెరికలు. పెండ్లిమర్రి మండలం గంగనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నారు. చదువుతో పాటు ఆటలన్నా ఆసక్తి ఎక్కువ. ఈ విషయాన్ని గమనించిన ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శివశంకర్‌రెడ్డి.. ప్రతి రోజూ పాఠశాల ముగిశాక పోల్‌వాల్ట్‌లో శిక్షణ ఇచ్చారు. దీంతో అనతికాలంలోనే ఆ ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 26 నుంచి 30 వరకు హరియాణాలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు.

● **బంగారు ఫౌజియా:** పెండ్లిమర్రి మండలం వడ్లవాండ్లపల్లెకు చెందిన ఖాదర్, ఫరిదాల కుమార్తె సుహానా ఫౌజియా. పోల్‌వాల్ట్‌లో రాణిస్తోంది. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయి పోటీల్లో మూడుసార్లు బంగారు పతకాలు సాధించింది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ ఏడాది జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించాలనే లక్ష్యంతో శ్రమిస్తోంది.

● **వెండి పతక మోసిన:** పెండ్లిమర్రి మండలం వడ్లవాండ్ల పల్లెకు చెందిన రహీం బాషా, మహబీ దంపతుల కుమార్తె మోసిన. ఈమె ఇప్పటి వరకు మూడుసార్లు రాష్ట్రస్థాయి పోల్‌వాల్ట్ క్రీడలో పాల్గొని రెండు వెండి, ఒక కాంస్య పతకం సాధించింది. ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో సాగిన స్కూల్ గేమ్స్‌లో 1.65 మీటర్ల ఎత్తు ఎగిరి వెండి పతకం అందుకుని జాతీయ స్థాయి పోటీలకు మరోసారి అర్హత సాధించింది. క్రీడా కోటా కింద పోలీస్ శాఖలో ఉన్నత ఉద్యోగం సాధిస్తానని నమ్మకంగా చెబుతోంది.

టమాట.. ధరల్లో లేదు నిలకడ

చిన్నమండెం, న్యూస్‌టుడే: టమాట ధరలు నిలకడగా ఉండకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అసలే వర్షాలతో తెగుళ్లతో దిగుబడులు దెబ్బతిన్నాయి. ఈ తరుణంలో ధరలు అంతంతమాత్రంగానే ఉండడంతో పెట్టుబడులన్నా వస్తే చాలని రైతులు ఆశిస్తున్నారు. వర్షాలతో కాయలకు మచ్చలు రావడంతో కోసిన దిగుబడుల్లో సగానికి పైగా పడేయాల్సి వస్తోంది. కనీసం రూ. 500 తగ్గకుండా ధరలు పలికితేనే పెట్టుబడులు దక్కే అవకాశం ఉంటుంది. అదే మార్కెట్లకు తరలిస్తే రవాణా, కమీషన్, కూలీల ఖర్చు, జాక్‌పాట్‌తో ప్రస్తుత ధరల ప్రకారం మిగిలేది ఉండదు. దీంతో రైతులు తోటల దగ్గరే విక్రయిస్తున్నారు.

కాయల గ్రేడింగ్ చేస్తున్న రైతులు

● చిన్నమండెం మండలంలో తోటల వద్ద 30 కిలోల పెట్టె శనివారం రూ. 450 మాత్రమే పలికింది. ● అక్టోబరు 1న ఈ ధర రూ. 300గా ఉంది. ● అదే నెలలో 21 తేదీ వరకు రూ. 470గా విక్రయమైంది. ● 22న ఒక్కసారిగా ధర పెరిగి రూ. 800 పలికింది. ● 23న రూ. 620, 24న రూ. 500, 26న రూ. 740, 27న రూ. 680, 28, 29తేదీల్లో రూ. 520, 30న రూ. 440, 31న రూ. 430 ధర పలికింది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : కడప : 99899 97626
మదనపల్లి : 80080 01768

సమైక్యత.. సంస్కృతి సంరక్షణలో యువత కీలకం

● మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఈనాడు, కడప; న్యూస్‌టుడే, యోవేవి: దేశ సమైక్యత, సంస్కృతి, విలువలను కాపాడటంలో యువత కీలకపాత్ర పోషించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం ఆయన కడప వచ్చారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి వేడుకల్లో పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. మన కట్టుబొట్టు, సంస్కృతీ సంప్రదాయాలు, వేషభాషలు, యాసను కాపాడుకోవాలన్నారు. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులకు కొంత సమయాన్ని తప్పక కేటాయించాలని సూచించారు. దేశం బలోపేతం కావాలంటే యువత తమ శక్తి, సామర్థ్యాలను గుర్తించి, సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి యోగి వేమన బోధనలు మార్గదర్శకమన్నారు. మాతృభాషకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అనంతరం వర్సిటీ చిత్రకళా విభాగం విద్యార్థులు గీసిన ఛాయాచిత్రాలను వెంకయ్యనాయుడు పరిశీలించి, వారిని అభినందించారు. కార్యక్రమంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, వీసీ బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ పద్మ, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వల్లభ్ భాయ్ పటేల్ చిత్రాన్ని పరిశీలిస్తున్న వెంకయ్యనాయుడు తదితరులు

కుక్కలున్నాయ్.. పిక్కలు జాగ్రత్త

పట్టణాల్లో పెరిగిపోతున్న శునకాల జనాభా

రోడ్లపై సంచారంతో పెరుగుతున్న ప్రమాదాలు

రాయచోటి, న్యూస్‌టుడే: ఏముందిలే వీధి కుక్కే కదా అని వదిలేశారు.. వాటి సంతతి విచ్చలవిడిగా పెరిగిపోతోంది. కట్టడి చేసే వారు లేక, వాటికి అవసరమైన ఆహారం లభించక వీధుల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. పాదచారులు, వాహన చోదకులపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి. ఇళ్ల వద్ద చెత్తకుండీల నుంచి ప్లాస్టిక్ కవర్లను ఎత్తుకొచ్చి అంతటా అపరిశుభ్రం చేస్తున్నాయి. పసికందులున్న వీధుల్లో బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. రాయచోటి, మదనపల్లె, రాజంపేట, పీలేరు, రైల్వేకోడూరు ఏ పట్టణం చేసినా ఇదే పరిస్థితి.

★ పట్టణాల్లో కుక్కల బారి నుంచి తప్పించుకోడానికి వాహనదారులు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. కుక్కల సంతాన్ని నియంత్రించేందుకు పురపాలక, నగర పంచాయతీల అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యమనే చెప్పవచ్చు. జిల్లాలో కుక్కలకు కుని శస్త్ర చికిత్సలు చేసే కేంద్రం లేకపోవడంతో వాటి గురించి పట్టించుకొనే వారు కరవయ్యారు. జిల్లాలో పట్టుకునే శునకాలను వైఎస్‌ఆర్ కడప, ఉమ్మడి చిత్తూరు జిల్లాలకు తీసుకెళ్లి అక్కడ శస్త్ర చికిత్సల అనంతరం మళ్లీ అదే ప్రాంతాల్లో వదలాల్సిన పరిస్థితి నెలకొంది. గత ఆరు నెలలుగా జిల్లాలో శస్త్ర చికిత్సలు లేకపోవడంతో వాటి సంతతి పెరుగుతోంది.

మదనపల్లె రోడ్డులో విచ్చలవిడిగా రోడ్డుపై సంచరిస్తున్న కుక్కలు

మాంసం దుకాణాల వల్లనే గుంపులు

శునకాలకు పట్టణాల్లో ఆహారం ప్రత్యేకంగా లభించడం లేదు. వీధి కుక్కలు కావడంతో హోటళ్లు, మాంసం, చేపలు విక్రయ కేంద్రాల వద్ద ఎక్కువగా గుంపులు చేరుతున్నాయి. ఆ ప్రదేశాల్లోని రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ రాకపోకలు సాగించే వారిపై దాడి చేస్తున్నాయి.

★ రాయచోటి పట్టణంలోని నేతాజీ కూడలి నుంచి శివాలయం కూడలి, మదనపల్లె రోడ్డు, చిత్తూరు రోడ్డులోని పెద్దతూములు, మాసాపేట, కొత్తపేట రోడ్డు ప్రాంతాల్లో యథేచ్ఛగా తిరుగుతున్నాయి. రాత్రివేళ రోడ్లపైనే గుంపులుగా పడుకొంటున్నాయి. అటువైపు వచ్చే వాహనదారులు ఏమాత్రం వేగంగా వచ్చినా వారి వెంట పడుతున్నాయి.

★ పెంపుడు కుక్కలకు తప్ప వీధి కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయించడం లేదు. దీంతో కుక్కకాటుకు గురయ్యే ఆందోళనకు గురవుతున్నారు. ఆందోళనతో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించే వారి జేబులకు చిల్లులు పడుతున్నాయి.

ఇటీవల ఉదంతాలివి

★ మదనపల్లె రోడ్డులో కుక్కలు వెంబడించడంతో ఓ పిల్లాడు వారం రోజుల కిందట కుక్క కాటుకు గురయ్యారు. సాయంత్రం 7 గంటలు దాటితే పాఠశాలలు, ట్యూషన్లకు వెళ్లిన పిల్లలు ఇళ్లకు రావాలంటే భయపడుతుండడంతో తల్లిదండ్రులు వెళ్లి తీసుకురావాల్సి వస్తోంది.

★ ఆటోలో వెళ్తున్న ప్రయాణికులను చూసి ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో ఓ కుక్క వెంటపడడంతో వేగంగా వెళ్లిన ఆటో బోల్తా పడింది. దీంతో పలువురు గాయాలపాలయ్యారు.

★ రాయచోటి శివారులోని మాండవ్య నది, చిత్తూరు రోడ్డులోని పెద్దతూముల వద్ద కుళ్లిన పదార్థాలు, జంతు కళేబరాలు పడేస్తున్నారు. వాటి కోసం కుక్కల గుంపు గాలివీడు రోడ్డు, చిత్తూరు రోడ్లలో రాత్రి వేళ విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి.

జిల్లాలోని పురపాలికలు	: 3
2011 గణన ప్రకారం కుక్కల సంఖ్య	: 5,865
అనధికారికంగా సంచరిస్తున్నవి	: 3 వేలు
జిల్లాలో ప్రస్తుతం ఉన్న శునకాలు	: 18 వేలకు పైమాటే
ఏడాదిలో కుక్కకాటుకు గురైన వారు	: 52 మంది

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబర్ 02న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.



మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకి సన్మానం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుని శనివారం కడప అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు శ్రీశైలం ఆలయ ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీశైలం ఆలయ స్వామి వారి ప్రసాదం, స్వామి పట్టువస్త్రాలు అందజేసినట్లు తెలిపారు. ఛైర్మన్‌గా ఆలయ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు ఆయన సలహాలను కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాజపా నాయకులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో ఐదో స్థానంలో జిల్లా

చిన్నమండెం, న్యూస్‌టుడే: జిల్లాలో శనివారం జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిచింది. గ్రామ, వార్డుల సచివాలయాల సిబ్బంది ఉదయం ఏడు గంటలకే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. రాత్రి 7.40 గంటల వరకు పంపిణీ వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని 30 మండలాల్లో 2,17,285 పింఛన్లుండగా 2,06,563 పింఛన్లను పంపిణీ చేసి 95.07 శాతం పూర్తిచేసింది.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model. 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

India Student.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L / Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

ఏరియావైజ్ ఫ్రాంచైజ్ అవకాశము కలదు. కొద్దిమందికి మాత్రమే. ఎటువంటి ఇన్వెస్ట్‌మెంట్ లేదు. 200 ట్యాక్స్ సర్వీసులు నెలకు పదివేల పైన. 9059102066, Hyd

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT (CT/MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏదీ గ్రూప్). Cell : 7416623777, 7416523777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ: 10-11-2025.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజి & ఐవిఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770 కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స. కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు. యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్. Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

AYURVEDIC

ఆయుర్వేద చికిత్స, దగ్గు ఆయాసం, గస, జలుబు, తుమ్ములు, పిల్లికూతలు, ముక్కులోంచి నీరు కారడం, ఊపిరితిత్తుల్లో నిమ్ము, ఇస్నోఫీలియ సైనసైటిస్, బ్రొంకైటిస్, డస్ట్, ఫుడ్ ఎలర్జీ, శ్వాసకోశ ఎలర్జీ వ్యాధిగ్రస్తులు తక్షణ ఉపశాంతి, సత్వర నివారణ కొరకు ఈ క్రింది తేదీలలో డాక్టర్ గారిని సంప్రదించండి సమయం: ఉ. 9 గం|| సా.6 గం|| ★3వ తేది: తిరుపతి, దామోదర్ లాడ్జీ ★4వ తేది: మదనపల్లి గణేష్ లాడ్జీ ★5వ తేది: కడప సిటీ లాడ్జీ ★6వ తేది: పులివెందుల సప్తగిరి లాడ్జీ, DR. M.V.V సత్యనారాయణ సాయి ఆయుర్వేద నిలయం, బావాజీపేట VJA-3 ✆ 79895 55017

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్ డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు 0877-2222606 7337556382

CARDIOLOGY

డా॥ సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజి) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D & కలర్ డాప్లర్, పీడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, వెంటిలేటర్ సదుపాయం. 24 గంటలు ఇంటెన్సివ్ కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా॥ ఆర్. నిరుపమ, MBBS, D.G.O. (24 గం॥లు ఎమర్జెన్సీ, ICU, Cathlab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Type of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర॥ వెంకటరమణ హార్ట్ మరియు మెటర్నిటి హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877 - 2258183, 94901 09100.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st క్రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్ ★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి ★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి ★ నరములు, కండరముల జబ్బులు ★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్ ★ తల, కాళ్లు చేతులు వణుకుట ★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు 10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 99517 51166, 9505276677

కె.శె.సరోజమ్మడీలక్స్ ఓల్డేజ్ హోంలో భార్య/భర్త/ ఇంటిలో వుండుటకు వీలులేని ఏ వయస్సు స్త్రీ పురుషులైన చేరవచ్చును. AC రూంలు కలవు. తిరుపతి. 91823 07077.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు. 93999 55545.

FLAT FOR SALE

2 BHK 1010 Sft. with Car Parking For Sale At Lakshmi Sai Apartment Flat No. 506 Gopavaram Panchayat Proddutur Kadapa District. Ph: 9561976668

Flat For Sale No 411, - 2 BHK, Sri Vijaya Durga Apartments, Sri Vijaya Durga Colony, Near Sri Vijaya Durga Temple, Built-Up, Kadapa. Ph: 9502471396

TO LET

COMMERCIAL

కడప, 13/110, B.K.M. వీధి, నార్త్ ఫేసింగ్, 51X10, ఏజెన్సీలకు షోరూంలకు అనువైనది. సంప్రదించండి. ✆ 965250 5783.

JOBS

Wanted Experienced Drivers and Security persons for a Reputed Educational Institution in Rayachoty. Contact: 8217200025, 7093473533.

Wanted Accountant in our Madanapalli Branch. Qul: Any Degree with GST Tally Experience. Email: cjnhitechmotorsho@gmail.com Con: 88855 26899.

చిరంజీవ I.M.F ప్రై॥లి॥లో లోన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ & చిట్ ఫండ్ బిజినెస్ మార్కెటింగ్ చేయుటకు "బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఆఫీసర్స్, ఫ్రాంచైజ్"లు మండలాల వారిగా కావలెను. ✆ 72868 74417 & 78935 61565.

దియాన్ నాన్‌సర్జికల్ స్లిమ్మింగ్ & న్యూట్రీషన్ క్లినిక్ నందు పని చేయుటకు Receptionists మరియు ఫిజియోథెరపిస్ట్‌లు కావలెను. Qualification : Receptionist- Degree / Inter, Physiotherapist - BPT. Ph: 7981794397, Address: సంధ్య సర్కిల్, కడప.

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబికేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు ✆ 92814 52843, 82475 00792

రామకృష్ణగ్రూప్ (AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 96764 91122, 95736 91122.

తిరుపతి, సేవా సంస్థ నందు పనిచేయుటకు రిసెప్షనిస్టు, వంట మనుషులు, నైట్ డ్యూటీ చేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్ M/F కావలెను. Cont: 98492 96456.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

UTCL, పెట్నికోట, కొలిమిగుండాల సైట్ కొరకు AP లైసెన్స్ హోల్డరు అయిన ఎలక్ట్రీషియన్స్, మెకానికల్/ BE- గల ఇంజనీర్లు, డిప్లొమా ITI ఫిట్టర్లు మరియు డ్రైవర్ కావలెను. సంప్ర: 9573049515, 93420 42576.

కడప ఆర్కీ ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు ఫిజిక్స్, బయాలజీ ప్రైమరీ పిల్లలకు బోధించుటకు టీచర్లు & PET (మహిళ) కావలెను. సంప్ర॥ 9493371898, 8331951098.

కేంద్ర ప్రభుత్వం తరపున నిర్వహించే సర్వోదయ డ్రగ్ డి అడిక్షన్ సెంటర్, మదనపల్లిలో ట్రైనర్ కమ్ సూపర్‌వైజర్స్-4 (Rs.15000 నెలకు)- గ్రాడ్యుయేషన్, కౌన్సిలర్/ సోషల్ వర్కర్స్-2 (17,500 నెలకు) M.S.W/సైకాలజీ-2, నర్స్-2 (GNW / ANW-15000 నెలకు) పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాను ✆ 6303054138 వాట్సాప్‌కు పంపగలరు.

అరుణాచలం ఆశ్రమంలో పని చేయుటకు మేనేజర్ (చురుకుగా అందరితో మాట్లాడే తత్వం) మరియు వంట మనుషులు కావలెను. వసతి కలదు. T: 98483 36088, 7601030217

ప్రొద్దుటూరులో పార్ట్‌టైం జాబ్ కలదు. కేవలం యువకులకు మాత్రమే అవకాశం. వివరాలకు: శివ శంకర్. సెల్: 9160854887.

బెంగుళూరులోని స్టీల్ కంపెనీలో పనిచేయుటకు 2 పోస్టులు Male/Female కావలెను. జీతం :12500/-, ఇల్లు ఇవ్వబడును. ✆9845088333, 9010559955

FACULTY/ TEACHERS

Wanted Teachers: Nursery, L.K.G. & Hindi Lady Teachers Nur to V Class. Cell: 7989909584, 8688394447. Ramanjaneyapuram, Kadapa.

Wanted Teachers: Pre-Primary & Primary (All Subjects). Qua: Any Degree. Receptionist (Lady), Driver. 80748 75926, 8074511299.

HOSPITALITY

కడప నగరం, హిమాలయ ఆసుపత్రి నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్, వార్డుబాయిలు, ఆయమ్మలు కావలెను. సెల్: 9100745905.

HUMAN RESOURCES

నెల్లూరు పొలంలో గెస్ట్‌హౌస్‌లో పనిచేయడానికి భార్యాభర్తలు, పనివాళ్లు కావలెను. contact : 8886611147

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SAVE TIME AND MONEY BY BOOKING EENADU CLASSIFIED

రైలు ప్రయాణికులకు మెరుగైన సేవలు

సీటీఎం(మదనపల్లె గ్రామీణ), న్యూస్‌టుడే: రైలు ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు చేపట్టామని రైల్వేశాఖ చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ అతిశయ పేర్కొన్నారు. శనివారం మదనపల్లె రోడ్డు (సీటీఎం రైల్వేస్టేషన్)లోని ప్రయాణికుల విడిది గదిలో అమృత్ సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2047 నాటికి దేశాభివృద్ధికి అవసరమైన చర్యలపై, రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అవసరమైన సేవలపై, అమలు చేస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌సీ ఇంజినీరు అజైతెందూల్కర్, స్టేషన్ సూపరింటెండెంట్ జాబీర్‌బాషా, అధికారులు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైల్వేశాఖ చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ అతిశయ, చిత్రంలో అధికారులు

తపాలా కార్యాలయ నిర్మాణ స్థలం పరిశీలన

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన రాయచోటిలో నిర్మించ తలపెట్టిన జిల్లా తపాలా కార్యాలయ భవన నిర్మాణ స్థలాన్ని కర్నూలు పోస్ట్ మాస్టర్ జనరల్ వి. ఉపేంద్ర శనివారం పరిశీలించారు. పట్టణంలోని రెవెన్యూ కార్యాలయ సముదాయంలో 20 ఏళ్ల కిందట కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. భవన నిర్మాణానికి అనువైన ప్రదేశం కావడంతో వెంటనే నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా కేంద్రంలో తపాలా కార్యాలయాలు అన్ని అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. జిల్లా తపాలా కార్యాలయానికి సొంత భవనం నిర్మించాల్సి ఉందన్నారు. గతంలో వచ్చిన ప్రతిపాదనల మేరకు రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించారని త్వరలోనే భవన నిర్మాణానికి చర్యలు తీసుకొంటామని తెలిపారు. నిధులు మంజూరు కావడంతో అత్యాధునిక వసతులతో నూతన కార్యాలయం నిర్మిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పోస్టల్ ఏఎస్పీ రెడ్డి బాషా, స్థానిక తపాలా శాఖ అధికారులు పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న పీజీఎం ఉపేంద్ర

పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : పదోతరగతిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ కొండూరు శ్రీనివాసరాజు అన్నారు. శనివారం ఆయన మదనపల్లెలోని పలు పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాలల్లో ఉన్న వసతులు, తాగునీటి సౌకర్యం, డెస్కులు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు పరిశీలించారు. పదోతరగతి పరీక్షలు నిర్వహించే అన్ని పాఠశాలల్లో వసతులు ఉండేలా చూడాలన్నారు. పట్టణంలోని ఉర్దూ మున్సిపల్, ప్రభుత్వ బాలికల, నెహ్రూ మున్సిపల్ ఉన్నత, ఆరోగ్యమాత, మదర్ మీరా పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రభాకర్‌రెడ్డి, డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ రవి, ప్రధానోపాధ్యాయులు పఠాన్ మహమ్మద్‌ఖాన్, సుబ్బారెడ్డి, షాజహాన్, రఘు తదితరులున్నారు.

ఉర్దూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పరిశీలిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ కొండూరు శ్రీనివాసరాజు తదితరులు

సమర్థ పాలనకు ఏఎన్‌ఎం-విస్తా అప్లికేషన్

సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

రాయచోటి, న్యూస్‌టుడే: సమర్థవంతమైన పరిపాలన అందించడం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఏఎన్‌ఎం-విస్తా మొబైల్ అప్లికేషన్‌ను అధికారులు వినియోగించుకోవాలని సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. మొబైల్ అప్లికేషన్ ద్వారా జిల్లా అధికారులకు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలకు నిర్దేశించబడిన దరఖాస్తులు, వాటి స్టేటస్ చూసుకోవచ్చన్నారు. అనంతరం మొబైల్ అప్లికేషన్ తయారు చేసిన అమరావతి సాఫ్ట్‌వేర్ మేనేజ్‌మెంట్ వారు వినియోగించే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆలయాల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురి అరెస్ట్

ధర్మవరం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలంలోని చిగిచెర్ల, గొట్లూరు, రాంపురం గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. శనివారం గ్రామీణ పోలీసుస్టేషనులో ఎస్ఐ కేసు వివరాలు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట ఎన్టీఆర్ కాలనీకి చెందిన గురునాథం అంజయ్య, గురునాథం ఆంజనేయులు, కర్ణాటక రాష్ట్రం తుముకూరు జిల్లా పావగడ తాలూకా ఎగువపల్లికి చెందిన వెంకటేశ్వర్లు ఆలయాల్లో చోరీలకు పాల్పడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని 340 గ్రాముల బరువైన 30 వెండి గొడుగులు, 3 గ్రాముల బంగారు తాళి బొట్టు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా రిమాండుకు ఆదేశించినట్లు ఎస్ఐ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

రాజీవ్ కాలనీలో పర్యటించిన జేసీ

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దేవగుడిపల్లె గ్రామం రాజీవ్ కాలనీలో శనివారం సాయంత్రం జాయింట్ కలెక్టరు ఆదర్శ రాజేంద్రన్, ఆర్డీవో శ్రీనివాసులు పర్యటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించనున్న రెండిళ్లను పరిశీలించారు. కడప-బెంగళూరు ప్రధాన రోడ్డు నుంచి కాలనీకి రోడ్డు ఏర్పాటు, ఇళ్ల దగ్గర ర్యాంప్ నిర్మాణం, పారిశుద్ధ్య పనులపై సంబంధిత అధికారులకు జేసీ సూచనలు చేశారు. వీరి వెంట గృహనిర్మాణశాఖ పీడీ రమేష్‌రెడ్డి, తహసీల్దారు నరసింహులు, ఎంపీడీవో సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి

రాయచోటి, న్యూస్‌టుడే: మూప్పై ఏళ్లుగా బోధనలో ఉన్న ఉపాధ్యాయులు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టెట్ రాయాలని విద్యాశాఖ చెప్పడం భావ్యం కాదని ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ ఎస్. జాబీర్ తెలిపారు. శనివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ఏవో నాగభూషణంకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి చట్టపరమైన మార్పులు చేయడం ద్వారా ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు. ఫ్యాప్టో ఇప్పటికే చట్టపరమైన చర్యలు ప్రారంభించిందన్నారు. ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థకు వెన్నెముక అని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని టెట్ నుంచి ఉపాధ్యాయులకు మినహాయించాలని ఆయన డిమాండు చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గఫార్‌ఖాన్, కో-ఛైర్మన్ శివారెడ్డి, సిబాతుర్ రెహమాన్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ హరిబాబు, కోశాధికారి జఫరుద్దీన్, రాష్ట్ర బాధ్యులు రవీంద్రారెడ్డి, అంజాద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

వీరబల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ పోటీలకు మట్లి జడ్పీ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం జయన్న, వ్యాయామ సంచాలకులు జగదీశ్వరయ్య తెలిపారు. జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో ప్రతిభ చూపడంతో సుమారు 16 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. వారిలో అండర్-17 విభాగం సాఫ్ట్‌బాల్ పోటీలకు పి. పవన్, వి. హర్షవర్ధన్ (పదో తరగతి), జి. రూప (9వ తరగతి), అండర్-14 విభాగంలో యు. రెడ్డిగీత, సి. హేమ, సి. గజదీష్ (9వ తరగతి), సి. సిసింద్రి, యు. సుబ్రమణ్యం (9వ తరగతి), అండర్-17 బేస్‌బాల్‌లో జి. రూప, వి. హర్షవర్ధన్, పి. పవన్, అండర్-14 బేస్‌బాల్‌కు ఆర్. విష్ణువర్ధన్, సి. జగదీస్, సి. సిసింద్రి, సుబ్రమణ్యం, యు. రెడ్డి గాయత్రి ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికకు కృషి చేసిన వ్యాయామోపాధ్యాయిని అభినందనలు తెలిపారు.

వీరబల్లి : రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

సుండుపల్లి: మండలంలోని మడితాడు ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జరిగే సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం అబీదుల్లా తెలిపారు. అండర్-17 సాఫ్ట్‌బాల్ విభాగంలో షేక్ ఇర్ఫాన్ పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ నెల 20, 21, 22న జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. బేస్‌బాల్ అండర్-17 విభాగంలో షేక్ ఇర్ఫాన్ నంద్యాల జిల్లా అహోబిళంలో 27, 28, 29 తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. షేక్ ఇషాన్ సాఫ్ట్‌బాల్ అండర్-14లో పోటీలకు ఎంపిక కాగా పులివెందుల ధ్యాన్‌చంద్ మైదానంలో 22, 23, 24వ తేదీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు ఆరీపుల్లా పాఠశాల పీడీ శివాజి నాయక్ పాల్గొన్నారు.

సుండుపల్లి: విద్యార్థులతో ఉపాధ్యాయులు

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

మట్టి అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలంలో మట్టి అక్రమ తవ్వకాలపై శనివారం రెవెన్యూ అధికారులు, పోలీసులకు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. పోతబోలు పంచాయతీ కురవపల్లె వద్ద ప్రభుత్వ గుట్టలో కొందరు రెండు రోజులుగా యంత్రాలతో అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టారు. ట్రాక్టర్లతో మట్టి తరలిస్తూ పొలాలకు వెళ్లే మార్గాన్ని ధ్వంసం చేస్తున్నారు. దీనిపై రైతులు ఫిర్యాదు చేయడంతో వీఆర్ కళా వెంకటరమణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై తహసీల్దారు కిశోర్ కుమార్ మాట్లాడుతూ.. వీఆర్వో నారాయణ క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు. సంబంధిత భూమికి పట్టా ఉందని వారు చెబుతున్నారు, ఇందుకు సంబంధించి దస్త్రాలు తీసుకురావాలని సూచించామన్నారు. విచారించి పట్టా లేకుండా అక్రమంగా పాల్పడుతున్నట్లు తేలితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కాలువ గట్టు పూడ్చివేత పనులు ప్రారంభం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట పట్టణ శివారులోని హంద్రీనీవా కాలువ గట్టు గండి పూడ్చివేత పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కానగలకుంటచెరువులో నీటి మట్టం పెరిగిపోవడంతో వెనుకన ఉన్న కాలువగట్టు గత నెల 25న తెగిపోయింది. ఈ నేపథ్యంలో అధికారులు రంగంలోకి దిగి కాలువ గట్టు మరమ్మతులను చేపట్టినట్లు డీఈ వెంకటప్రతాప్ తెలిపారు.

బి.కొత్తకోట శివారులో కొనసాగుతున్న హంద్రీనీవా కాలువ గట్టు మరమ్మతు పనులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రామసముద్రం: వాల్మీకస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

పీలేరు, రామసముద్రం, గుర్రంకొండ, న్యూస్‌టుడే: కార్తిక శనివారం సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పీలేరు కాశీవిశ్వేశ్వరాలయంలో నోములు పండుగ ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆలయంలో కాశీవిశ్వేశ్వర, పార్వతీదేవిని దర్శించుకున్నారు. రామసముద్రంలో చంద్రశేఖరస్వామి, వాల్మీకస్వామి, చెంబకూరులోని కాశీవిశ్వేశ్వర స్వామి, లోకనాథస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గుర్రంకొండ మండలం చెర్లోపల్లె రెడ్డెమ్మదేవతకు శనివారం విశ్రాంత అధికారి రెడ్డెప్ప రూ.44వేల విలువైన వెండి గిన్నె అందజేశారు.

చిట్టెంవారిపల్లెలో పోలీస్ పికెటింగ్

రామసముద్రం: అరికెల గ్రామపంచాయతీ చిట్టెంవారిపల్లెలో గత రెండు రోజులుగా పోలీసు పికెటింగ్ కొనసాగుతోంది. గ్రామంలోని రామాలయంలో పూజల నిర్వహణపై రెండు వర్గాల మధ్య వివాదాలు తలెత్తాయి. ఈ విషయంపై పోలీసులు, రెవెన్యూ అధికారులు గ్రామస్థులతో చర్చలు జరిపారు. ముందస్తు జాగ్రత్తగా శనివారం గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

రహదారుల్లేవు.. నిర్మాణాలు సాగవు

పీలేరు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న కాలనీల్లో రోడ్లు, నీటి సౌకర్యం, మౌలిక సదుపాయాలు లేకుండా ఇళ్ల నిర్మాణాలు మందకొడిగా సాగుతున్నాయి. పేదలకు పట్టాలిచ్చామని గొప్పలు చెప్పుకున్న ఆ పార్టీ నాయకులు సదుపాయాలు కల్పించలేదు. దీంతో లబ్ధిదారులు నిర్మాణాలు చేసేందుకు ముందుకు రావడం లేదు.

- పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో గత ప్రభుత్వం 11,446 ఇళ్లు మంజూరు చేసి పట్టాలు పంపిణీ చేసింది. అందులో ఇప్పటి వరకు 62.85 శాతం ఇళ్ల నిర్మాణాలు జరిగాయి. కాలనీల్లో రహదారులు ఏర్పాటు చేయకపోవడంతో సామగ్రి తరలింపునకు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు.
- పీలేరు మండలంలో ఎక్కువ మందికి ఇళ్లు మంజూరైనా నిర్మాణాలు మాత్రం జరగలేదు. తిరుపతి మార్గంలోని నూనె విత్తుల కర్మాగారం లేఅవుట్, కంకర ఫ్యాక్టరీ లేఅవుట్, ఏపీఐఐసీ-1, ఏపీఐఐసీ-2 లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. కాలనీల్లో ప్రాథమికంగా విద్యుత్తు, నీటి సౌకర్యం కోసం కుళాయిలు, రహదారులు ఏర్పాటు చేయలేదు. ఆటోల్లో ప్రజలు వెళ్లాలంటే భయపడుతున్నారు. రహదారుల అభివృద్ధికి గత వైకాపా ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు.

ఏపీఐఐసీ లేఅవుట్-1లో అధ్వానంగా రహదారి

కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలోని కాలనీల్లో రోడ్లు, నీటి సౌకర్యం కల్పించేందుకు ప్రతిపాదనలు పంపి ఆరు నెలలవుతున్నా ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదు. అధికారులు చర్యలు తీసుకుని మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

మౌలిక వసతులు లేకపోవడంతో లబ్ధిదారులకు అవస్థలు

ఏపీఐఐసీ లేఅవుట్-2లో అసంపూర్తి నిర్మాణాలు

నియోజకవర్గంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ వివరాలు

మండలం	మంజూరైనవి	పూర్తయినవి
పీలేరు	4716	2055
వాల్మీకిపురం	1839	1413
కలికిరి	1627	1096
కంభంవారిపల్లె	1323	1079
కలకడ	1027	807
గుర్రంకొండ	914	744
మొత్తం	11,446	7194

ప్రభుత్వానికి నివేదించాం

పీలేరు నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ చేస్తున్నాం. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. నీరు, రహదారుల అభివృద్ధికి రూ.4 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. వందశాతం నిర్మాణాలు పూర్తి చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నాం.
- రమణయ్య, గృహనిర్మాణశాఖ డీఈ, పీలేరు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
మదనపల్లె : 8008574611
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 7989663199

?: కందుకూరు కన్యకాపరమేశ్వరి ఆలయం వెనుక మురుగునీటి కాలువ శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. దోమలతో ఇబ్బంది పడుతున్నారు. - పీర్‌బాషా, కందుకూరు

✓: వారం రోజుల్లో సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. - నరసింహారెడ్డి, ఇన్‌ఛార్జి కార్యదర్శి, కందుకూరు

?: బూర్లపల్లి పంచాయతీ కొత్తపల్లిలో నెల రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. - సురేంద్ర, స్థానికుడు

✓: రెండు రోజుల్లో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - రంగారెడ్డి, ఇన్‌ఛార్జి కార్యదర్శి, బూర్లపల్లి

?: రంగసముద్రం గ్రామంలో నిర్మించిన పంచాయతీ భవన సముదాయం ఏళ్లుగా నిరుపయోగంగా ఉంది. అద్దెకు ఇస్తే పంచాయతీకి ఆదాయం సమకూరుతుంది. - నాగరాజు, స్థానికుడు

✓: భవన సముదాయాలను త్వరలో వినియోగంలోకి తెస్తాం. అద్దెకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. - రంగారెడ్డి, కార్యదర్శి, రంగసముద్రం - న్యూస్‌టుడే, పెద్దతిప్పసముద్రం

విద్యుత్తు స్తంభానికి మరమ్మతులు

స్పందనకు స్పందనం

కొత్తపల్లె పంచాయతీలోని విద్యుత్తు స్తంభానికి అధికారులు మరమ్మతులు చేశారు. చెంబుకూరు రహదారిలోని విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా వాలిపోయి ఉండటంతో దీనిపై గత నెల 30న 'ఈనాడు'లో 'ప్రమాదకరంగా స్తంభం' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. దీంతో విద్యుత్తుశాఖ ఈఈ గంగాధర్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు విద్యుత్తుశాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి వాలిపోయిన స్తంభాన్ని తిరిగి నిలబెట్టే చర్యలు చేపట్టారు. - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

చౌకదుకాణంలో పింఛను నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ములకలచెరువులో పింఛను పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. శనివారం సైదాపేట్‌లో నూతనంగా అద్దెభవనంలో ఏర్పాటు చేసిన చౌకదుకాణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పింఛన్ల పంపిణీ చేశారు. రేషన్‌దుకాణం దూరంగా ఉండటంతో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అదే విధంగా శుద్ధినీటి జల కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించామని, త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ ప్రమీల, పౌరసరఫరాల శాఖ డీటీ ఫిరోజ్‌ఖాన్, నాయకులు నవీన్, దాదాపీర్‌ఖాన్, ఇక్బాల్, డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఖాసీమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ములకలచెరువు, న్యూస్‌టుడే: పేదల కళ్లలో ఆనందం చూడడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెదేపా నాయకుడు కట్టా దొరస్వామినాయుడు, మండల కన్వీనర్ పాలగిరి సిద్ద అన్నారు. శనివారం ములకలచెరువులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తంబళ్లపల్లెలో తెదేపా గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరినారాయణ, నాయకులు తోట గిరిధర్, వెంకటస్వామి, చెన్నకృష్ణ, శివన్న, సోముశేఖర్, రెడ్డెప్ప పాల్గొన్నారు.

మాలలపై దాడులు అరికట్టాలని డిమాండ్

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మాలమహానాడు నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మాలలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శన్ అన్నారు. నవంబర్ 16న మదనపల్లెలో జరిగే మాలమహానాడు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, హరి, గుండామనోహర్, శివయ్య, ఎం.మోహన్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

ముదివేడు ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : కురబలకోట మండలం ముదివేడు స్టేషన్ ఎస్ఐగా మధురామచంద్రుడు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న దిలీప్‌కుమార్ బదిలీపై వెళ్లారు.

వేలూరుకు బస్సు సర్వీసు ప్రారంభం

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : మదనపల్లె నుంచి తమిళనాడులోని వేలూరుకు కొత్త బస్సు సర్వీసును ప్రారంభించామని 1వ డిపో మేనేజరు ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ బస్సు ఉదయం 5.45కు, మధ్యాహ్నం 1.10 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరుతుందన్నారు. వేలూరులో ఉదయం 9.30 గంటలకు, సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరుతుందన్నారు.

క్షేత్రస్థాయి పరిశోధనలపై అవగాహన

విద్యార్థులకు సూచనలిస్తున్న బీఎం ఫిక్రాత్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : క్షేత్రస్థాయి పరిశోధనపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మిట్స్ పూర్వ విద్యార్థి బీఎం ఫిక్రాత్ అన్నారు. శనివారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో సివిల్ విభాగం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు రెండో సంవత్సరం నుంచే క్షేత్ర పరిశోధనపై అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే నిర్మాణ రంగాల్లో నూతన పద్ధతులు, సాంకేతికతను సద్వినియోగం చేసుకునే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంలోనే కాకుండా సివిల్ ఇంజినీరింగ్ రంగంలోనూ అద్భుతమైన అవకాశాలున్నాయని స్పష్టం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డీన్ దీపాంకర్‌రాయ్, విభాగాధిపతి ఎన్.విజయకుమార్, కో-కన్వీనర్ ఆర్.కిరణ్‌కుమార్, సమన్వయకర్త కె.అనిత, వై.సుధీర్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మూగజీవాలకు ఏళ్లుగా సేవలు

గతంలో పనిచేసిన వైద్యులు, సిబ్బందితో సహాయ సంచాలకులు విశ్వేశ్వరరెడ్డి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : వాల్మీకిపురంలో 1955 అక్టోబరు16వ తేదీ ప్రారంభించిన పశు వైద్యశాల ఏళ్లుగా సేవలందించిందని పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి అన్నారు. 1985లో ప్రాంతీయ పశు వైద్యశాలగా అభివృద్ధి చెందిందన్నారు. దాదాపు 70ఏళ్లుగా మూగ జీవాలకు వైద్య సేవలు అందించిందన్నారు. ఈ సందర్భంగా శనివారం వేడుకలు నిర్వహించారు. సమావేశంలో గతంలో పని చేసిన పశు వైద్యులు లక్ష్మిరెడ్డి, హసన్ సాహెబ్, సిబ్బందిని శాలువ, పూలమాలలతో సత్కరించారు. పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

సత్తా చాటిన విద్యార్థులతో ఎంఈవోలు, హెచ్ఎంలు

మదనపల్లె విద్య: భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కురబలకోట మండలం అంగళ్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మీ అన్నారు. శనివారం పాఠశాలలో నియోజకవర్గ స్థాయి రాజ్యాంగ దినోత్సవ వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. డి.పవన్‌సాయి (జడ్పీహెచ్‌ఎస్, రంగసముద్రం, పెద్దతిప్పసముద్రం), ఎస్.సుహానా, ఏపీ మోడల్ స్కూల్, తంబళ్లపల్లె), జె.అనీల్‌కుమార్ (జడ్పీహెచ్ఎస్, బి.కొత్తకోట) సత్తా చాటారు. విద్యార్థులను ఎంఈవోలు ఆర్.రెడ్డిశేఖర్, ఎస్.నారాయణ, ఎం.శ్రీనివాసులు, సి.ఆర్.నాగసుబ్బరాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళి

మదనపల్లె విద్య, పీలేరు, పీలేరు గ్రామీణ, కలికిరి, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని శనివారం మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టిశ్రీరాములుకు నివాళులు అర్పించారు. మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కృష్ణవేణి ఆధ్వర్యంలో విద్యార్థులు పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పీలేరు వారపుసంత మార్గంలోని అమరజీవి విగ్రహానికి ఉత్తమ ఉపాధ్యాయులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాచపల్లె శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. పీలేరు మండలం వేపులబైలు జంగంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాటిపర్తి గంగాధర్ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని విద్యార్థులకు వివరించారు. కలికిరి బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సోమశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి చింతపర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డప్పరెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని సుప్రియను అభినందించారు.

మదనపల్లె మహిళా డిగ్రీ కళాశాలలో పొట్టిశ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

పీలేరు గ్రామీణ: జంగంపల్లెలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు

కలికిరి గురుకుల పాఠశాల విద్యార్థిని సుప్రియకు ప్రశంసాపత్రం అందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

రక్షణ కల్పించాలని వినతి

మదనపల్లె విద్య: ఆస్తికోసం తమను చంపేందుకు యత్నిస్తున్నారని.. ప్రాణహాని ఉందని నీరుగట్టువారిపల్లెకు చెందిన మంజుల, ఆమె ముగ్గురు కుమార్తెలు ఆరోపించారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. తమకు తెట్టు గ్రామం గుంతపల్లె వంక వద్ద కొంత భూమి, బి.కొత్తకోట మండలం కురవపల్లెలో కొంత భూమి, నీరుగట్టువారిపల్లెలో ఇల్లు, రామిరెడ్డిలేఅవుట్‌లో దుకాణ సముదాయం, ఇంటి స్థలాలున్నాయని వివరించారు. తన భర్త సురేష్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందడంతో అత్తమామలు ఆస్తి కాజేసేందుకు కుట్ర పన్నుతున్నారని.. ఇందుకు తమను చంపేందుకు యత్నిస్తున్నారని రక్షణ కల్పించాలని వారు కోరారు. దీనిపై పోలీసులు విచారిస్తున్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

మదనపల్లె పట్టణం, స్థానిక అవెన్యూ రోడ్డు నందు 1996 సంవత్సరంలో వరదలు వచ్చినప్పుడు మా ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్స్ 1730/29.3-1975, ఎం.మోహన్, 2229/13.5-1981 శ్రీ మతి ఎం.జయమ్మ పేర్లు పైన ఉన్న డాక్యుమెంట్స్ వరదల సమయంలో దారిపోయినవి. సదరు డాక్యుమెంట్స్ దొరికి యెడల క్రింది చిరునామాకి అందజేయగలరని కోరుకుంటున్నాము

ఎం.రెడ్డి శ్రీనివాసులు
మదనపల్లె 9000470048

పోరాటాలతోనే బంజారాల అభివృద్ధి సాధ్యం

పాల్గొన్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : పోరాటాలతోనే బంజారాల అభివృద్ధి సాధ్యమని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నాగూనాయక్ అన్నారు. కొత్త కమిటీల ఏర్పాటులో భాగంగా శనివారం మదనపల్లెలో పర్యటించి సమావేశం నిర్వహించారు. బంజారాలు విద్య, వైద్య రంగాలతో పాటు రాజకీయంగా చైతన్యం కావాలన్నారు. ప్రభుత్వం బంజారాల అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకారం అందించాలన్నారు. సమావేశంలో నాగరాజు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శంకరనాయక్, ఎం.మనోజ్‌కుమార్‌నాయక్, హీరానాయక్, దేశానాయక్, నరసింహులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు నిమ్మనపల్లె మండలం ఆదర్శ పాఠశాల విద్యార్థి విక్రాంత్ ఎంపికయ్యారు. గత నెలలో కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో ప్రతిభ చాటాడు. దీంతో ఈ నెల 7న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగే జాతీయ షూటింగ్ బాల్ జూనియర్స్ విభాగంలో విక్రాంత్ ఆడనున్నారు. ప్రిన్సిపల్ అమృతా ప్రియదర్శిని, వ్యాయామ ఉపాధ్యాయులు మణి, షూటింగ్‌బాల్ జిల్లా కార్యదర్శి గౌతమి, జిల్లా క్రీడాభారతి కార్యదర్శి నరేశ్‌బాబు విద్యార్థిని అభినందించారు.

ఆటో బోల్తా.. విద్యార్థులకు గాయాలు

ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శిస్తున్న ఎంఈవో త్యాగరాజు

ములకలచెరువు, న్యూస్‌టుడే: ఆటో బోల్తా పడడంతో ముగ్గురు విద్యార్థులు గాయపడిన ఘటన తంబళ్లపల్లె మండలంలో జరిగింది. మండలంలోని రామిగానిపల్లి, కురవపల్లి, పెండేరివారిపల్లికు చెందిన పలువురు విద్యార్థులు రోజూ ఆటోలో తంబళ్లపల్లె మోడల్ స్కూల్‌కు వెళ్లి వస్తుంటారు. ఈ క్రమంలో శనివారం ఉదయం 12 మంది విద్యార్థులు ఆటోలో పాఠశాలకు వెళ్తుండగా హైస్కూల్‌కు సమీపంలో రోడ్డుపై కుక్కలు అడ్డు రావడంతో ప్రమాదవశాత్తు వాహనం బోల్తా పడింది. ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు స్వామి, శృతి, వెన్నెలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎంఈవో త్యాగరాజు, ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్‌లు ఆసుపత్రికి చేరుకుని గాయపడిన విద్యార్థులను పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి..

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన మదనపల్లె మండలంలో శనివారం జరిగింది. మండలంలోని కొత్తవారిపల్లె పంచాయతీ రెడ్డివారిపల్లెకు చెందిన నరసింహులు సొంతపనిపై సీటీఎం క్రాస్‌రోడ్డుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి పడ్డాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన్ను స్థానికులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

రామసముద్రం, న్యూస్‌టుడే: యువతి అదృశ్యంపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. రామసముద్రం మండల పరిధిలోని ఓ యువతి(20) గత నెల 30వ తేదీ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల ఇళ్లు, బంధువులు, గ్రామాల్లో గాలించినా ఆచూకీ లేకపోవడంతో కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉరేసుకుని టైలర్ ఆత్మహత్య

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : కుటుంబ సమస్యలతో టైలర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మదనపల్లె పట్టణంలో శనివారం రాత్రి జరిగింది. పట్టణంలోని ప్రశాంత్‌నగర్ 3వ క్రాస్‌కు చెందిన వెంకటరమణ (62) టైలర్‌గా పనిచేస్తాడు. భార్య, కుమారుడు భవననిర్మాణ కార్మికులుగా పనిచేస్తారు. తల్లీకుమారుడు పనికి వెళ్లి తిరిగి వచ్చే సరికి వెంకటరమణ ఇంట్లో గడియ పెట్టుకుని ఉరి వేసుకుని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రెండోపట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మహారాజశ్రీ రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No.503/2024 / I.A. No.504/2024
I.A. No.505/2024 / I.A. No.213/2022
O.S.No.51/2016

రాచపల్లె సునీల్‌కుమార్, తండ్రి సుబ్బరాజు, 45 సం॥రాలు, సాకిన్ టి.సుండుపల్లె గ్రామం & మండలం. - పిటీషనరు (ప్రతివాది)

Vs

1.మూగచింతల రెడ్డెప్ప చనిపోయినందున వారసులు నెం.2 2.మూగచింతల వెంకటసుబ్బమ్మ చనిపోయినందున వారసులు నెం.3, 3.మూగచింతల రెడ్డెమ్మ, తండ్రి రెడ్డెప్ప, సాకిన్ కాలేజీ రోడ్డు, కలికిరి (మం), చిత్తూరు జిల్లా. - రెస్పాండెంటు (వాది)

నోటీసు ప్రకటన

పై నెంబరు దావాలో 2వ రెస్పాండెంటు అయిన ఎం.వెంకటసుబ్బమ్మ చనిపోయినందున 3వ రెస్పాండెంటు అయిన ఎం.రెడ్డెమ్మను వారసురాలుగా చేర్చమని I.A. No.503/24, limitation Petition I.A. No.504/24 abatement Petition మరియు I.A. No.505/24 LR Petitionని దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్లలో మీరు 05.11.2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు ఖుద్దున గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు : శ్రీ పి.రెడ్డెయ్య, M.A., LL.B., పిటీషనరు పరం అడ్వకేట్, రాయచోటి.

రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక

కొత్త మంచూరు పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

కలకడ: నడిమిచెర్ల పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వెంకటవిశ్వసాయి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : కొత్తమంచూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి నెట్‌బాల్ ఎంపికల్లో మదనపల్లెకు చెందిన వెంకటవిశ్వసాయి ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి అండర్-17 నెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. పురపాలకసంఘంలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్న శివప్రసాద్ కుమారుడు వెంకట విశ్వసాయి పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు.

కలకడ : రాష్ట్ర స్థాయి పోటీలకు మండలంలోని నడిమిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటాద్రి తెలిపారు. ఇటీవల అండర్-17 నెట్‌బాల్ పోటీల్లో బాలుర విభాగంలో తొమ్మిదో తరగతికి చెందిన భానుప్రసాద్, బాలికల విభాగంలో తొమ్మిదో తరగతికి చెందిన జ్ఞానప్రియ ఎంపికైనట్లు పేర్కొన్నారు.

వాల్మీకిపురం : అండర్-17 రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఇద్దరు విద్యార్థినులు ఎంపికైనట్లు హెచ్ఎం ప్రకాష్, పీడీ రెడ్డి వరప్రసాద్‌లు తెలిపారు. మండలంలోని కొత్త మంచూరు జడ్పీ ఉన్నతపాఠశాలకు చెందిన పావని, మునికుమారిలు జిల్లా స్థాయి అండర్-17 నెట్‌బాల్ పోటీల్లో సత్తాచాటి ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు వారు తెలిపారు.

అవకాశాలు అందిపుచ్చుకోండి

మాట్లాడుతున్న అసోసియేట్ ప్రొఫెసర్ జీఎన్ వివేకానందన్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : విద్యార్థుల భవితకు సాంకేతికత ఎంతో అవసరమని విట్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జీఎన్ వివేకానందన్ అన్నారు. శనివారం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఇందుకు ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన మాట్లాడారు. విద్యార్థులు అవకాశాల గురించి సమగ్రంగా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ పి.రాయుడు, విభాగాధిపతి టి.అమర్‌నాథ్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

ఆలయానికి కలశం అందజేత

ఆలయానికి కలశం అందిస్తున్న హరికృష్ణ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పవిత్ర పుణ్యక్షేత్రం హత్యరాల త్రేతేశ్వరస్వామి ఆలయానికి డీపీఎస్‌పల్లె గ్రామానికి చెందిన మేడికొండ హరికృష్ణ కుటుంబ సభ్యులు శనివారం కలశాన్ని వితరణగా అందజేశారు. ఆలయ ఛైర్మన్ నాగమణి, మాజీ ఆలయ ఛైర్మన్లు సుబ్రహ్మణ్యం నాయుడు, పూల నరసింహులు చేతులు మీదుగా ఆలయ గోపురంపై ప్రతిష్ఠించారు.

దిన్నెపాడు చెరువుకు పూజలు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దిన్నెపాడు పెద్దచెరువుకు శనివారం నీటి సంఘం ఛైర్మన్ మోహన్‌రెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు యనమల మదన్‌మోహన్ తదితరులు పసుపు కుంకుమ, కర్పూర హారతులతో పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చొరవతో లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాల్లో అన్ని చెరువులకు వెలిగల్లు ద్వారా నీరు కాలువలకు వస్తోందన్నారు. పెద్ద చెరువులు నిండిన తర్వాత చిన్న చెరువులకు నీటిని నింపుతామని మంత్రి చెప్పారన్నారు. ఇప్పటికే రెండు మండలాల్లోని రైతులు వ్యవసాయానికి సన్నద్ధమయ్యారన్నారు.

చెరువుకు పూజలు చేస్తున్న తెదేపా నాయకులు

ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే దక్కుతుందని రాజంపేట తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, రాజంపేట మార్కెట్ యార్డు ఛైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు తెలిపారు. శుక్రవారం రాజంపేట పట్టణం నూనెవారిపల్లె గ్రామంలోని వృద్ధులకు ప్రభుత్వం ఇచ్చే పింఛన్ డబ్బులు అందించారు. మండల పరిధిలో తెదేపా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్ తెదేపా నాయకుడు డాక్టర్ నవీన్, మండల అధ్యక్షుడు మేడికొండ రవికుమార్‌నాయుడు టీడీపీ, పోతపల్లి, రైల్వే స్టేషన్ రోడ్డు, నారాయణ పాలెం, ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అక్షర స్కూల్ అధినేత ధొంతం శివ, క్లస్టర్ ఇన్‌చార్జి కొల్లి రెడ్డయ్య నాయుడు, రాజంపేట క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు నాయుడు, వరదయ్యగారిపల్లి సర్పంచ్ హరి పాల్గొన్నారు.

పింఛన్ డబ్బులు పంపిణీ చేస్తున్న తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, కూటమి నేతలు

నేడు రక్తదాన శిబిరం

సుండుపల్లి: సుండుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని సంఘ సేవకుడు డాక్టర్ సయ్యద్ అహమ్మద్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే ఈ శిబిరంలో యువత పాల్గొని రక్తమిచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నకిలీ పత్రాల జారీపై కేసు నమోదు

సుండుపల్లి: సుండుపల్లి తహసీల్దారు కార్యాలయ టైపిస్టు ప్రశాంత్ నాయక్‌పై పోలీసు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. తహసీల్దారు మహబూబ్‌చాంద్ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టామన్నారు. ఇటీవల తమ దృష్టికి తేకుండా టైపిస్టు ప్రశాంత్ నాయక్ నకిలీ ఇంటి నివేశన అనుభవ పత్రాలు జారీ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలా 27 మందికి నకిలీ ఇంటి నివేశన అనుభవ పత్రాలు జారీ చేశారని చెప్పారు.

బాలలు వాహనాలు నడిపితే జరిమానా

రాయచోటి, న్యూస్‌టుడే: మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ కుళాయప్ప తెలిపారు. పట్టణంలోని పలు రహదారులపై వాహనాలను శనివారం తనిఖీ చేశారు. పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే ఎలాంటి ప్రమాదం జరిగినా వారిపైనే చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. పట్టణంలో తరచూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. తొలిసారి కౌన్సెలింగ్ ఇస్తున్నామని రెండోసారి పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడే వారికి భారీ జరిమానాతో పాటు శిక్ష విధించే అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు.

కోటి సంతకాల ఉద్యమం

గాలివీడు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్యం ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా చేపట్టిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ ఉద్యమంగా ముందుకు వెళ్తుందని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గాలివీడు మండలంలో శనివారం కార్యక్రమం నిర్వహించారు. కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. వెలిగల్లు, తూముకుంట, అరవీడు, గోరాన్‌చెరువు గ్రామాల్లో సంతకాల సేకరణ చేపట్టారు. వైకాపా లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా సుదర్శన్‌రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లె యధుభూషణ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషణ్‌రెడ్డి, మండల పరిషత్తు మాజీ ఉపాధ్యాక్షుడు కె.రమేష్‌కుమార్‌రెడ్డి, మైనార్టీ నాయుకుడు ఖాదర్‌మొహిద్దీన్, నాయకులు నాగేశ్వరమ్మ, కుడుముల ఆంజనేయులురెడ్డి పాల్గొన్నారు.

అడవి పందులతో పంట నష్టం

సుండుపల్లి, న్యూస్‌టుడే: అడవి పందులు వరి పొలాలపై మందలుగా వచ్చి పడుతూ తొక్కి నష్టం చేస్తున్నాయని మాచిరెడ్డిగారిపల్లికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా పంచాయతీ పరిధిలోని పలు పల్లెల్లో 10 మందికి చెందిన పదెకరాల విస్తీర్ణంలో వరి పంట అడవి పందుల కారణంగా నాశనం అయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మిట్టబిడికికి చెందిన నాగరాజు నాయక్, రామాంజులు నాయక్, నల్లగుట్టపల్లికి చెందిన చంద్రశేఖర్, అయ్యలవాండ్లపల్లికి చెందిన సుబ్బరామయ్య, సుబ్బనాయుడు, మద్దిలేటి నాయుడు, నరసప్ప నాయుడు, గోవిందు శ్రీరాములు, మాచిరెడ్డిగారిపల్లికి చెందిన జగన్నాథం తదితరుల పొలాల్లో గత మూడు రోజులు అడవి పందులు తీవ్ర నష్టం కలుగజేశాయని అధికార యంత్రాగం పరిశీలించి ఆదుకోవడంతో పాటు అడవి పందుల బారి నుంచి పంట పొలాలకు అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

ప్రభుత్వమే మొక్కలు పంపిణీ చేయాలి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రైతులకు అవసరమైన బొప్పాయి విత్తనాలను, మొక్కలను ప్రభుత్వమే 25 శాతం రాయితీతో పంపిణీ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ చంద్రశేఖర్, ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలో బొప్పాయి మొలకలను ఉత్పత్తి చేస్తున్న ప్రైవేటు నర్సరీలను శనివారం వారు పరిశీలించారు. విత్తనాలు విక్రయించే లైసెన్సులున్న డీలర్లు నేరుగా రైతులకు విక్రయించకుండా బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారని, వాటిని నర్సరీల యజమానులకు విక్రయించి మొలకలపై అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారాలపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలన్నారు. అనంతరం ఉద్యానశాఖ అధికారి భాస్కర్‌కు వినతి పత్రం సమర్పించారు. నాయకులు మణి, ఆదినారాయణ, అంకయ్య పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

యమ కంకరులు

* వైకాపా హయాంలో సగం వరకే దారులు
* అధ్వానంగా ఉన్న పల్లెల్లో ప్రధాన వీధులు

బెస్తపల్లె, కొత్తపల్లె మీదు తిమ్మసముద్రం-గుండ్లపల్లె రోడ్డు వరకు కంకర పరిచి వదిలేశారిలా..

సుండుపల్లె, ఓబులవారిపల్లె, పుల్లంపేట, న్యూస్‌టుడే : జిల్లాలోని పలు మండలాల్లో రోడ్లు వేయడానికి కంకర పరిచారు.. బిల్లులు రావన్న అనుమానంతో తారు వేయకుండా వదిలేశారు. అలా వదిలేసిన దారులన్నీ కంకరతో లేదా ఇటీవల కురిసన వర్షాలకు కొన్నిచోట్ల కంకర తేలిపోయి గుంతలతో భయానకంగా మారాయి. ఇలా గ్రామీణ రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ప్రధాన దారులు ఆనవాళ్లు కోల్పోయాయి. గుంతలతో దెబ్బతిన్నాయి. రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు.

❖ పలు గ్రామాల్లో రహదారులు దయనీయంగా మారాయి. తారు తుడిచిపెట్టుకుపోయి కంకర తేలింది. గుంతల్లో వరద చేరి కుంటలను తలపిస్తోంది. వరద నీటి కారణంగా ఎక్కడ గుంత ఉందో గుర్తించలేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గతుకుల దారుల్లో ప్రయాణం ప్రయాసలకు గురిచేస్తోంది. నిత్యం రాకపోకలు సాగించే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేస్తే రాకపోకలకు సౌలభ్యంగా మారుతుందంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు రహదారుల బాగుకు కృషి చేయాలని కోరుతున్నారు.

దెబ్బతిన్న రహదారులు ఇలా..

❖ సుండుపల్లె మండలంలోని బెస్తపల్లె, చెంద్రారాజుగారిపల్లె, కురవపల్లె, బాలిరెడ్డిగారిపల్లె, కొత్తపల్లె మీదుగా తిమ్మసముద్రం-గుండ్లపల్లె రోడ్డు వరకు కంకర పరిచి వదిలేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.3.71 కోట్లు నిధులు కేటాయించారు. నిబంధనల ప్రకారం ఈ ఏడాది మార్చి నాటికి పనులు పూర్తి కావాల్సి ఉంది. అధికారులు నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు పూర్తి కాక ప్రజలు అవస్థలు పడుతున్నారు.

❖ ఓబులవారిపల్లె మండలంలోని కొర్లకుంట క్రాస్ నుంచి యల్లాయపల్లెకు వెళ్లేదారి అధ్వానంగా ఉంది. అయిదేళ్లగా ఈ రోడ్డుకు మోక్షం కలగలేదు. మట్టితో గుంతలను పూడ్చినా వర్షానికి మళ్లీ గుంతలు ఏర్పడుతున్నాయి. ఈ రోడ్డు మరమ్మతులకు రూ.2 కోట్లు నిధులు మంజూరయ్యాయి. పలుమార్లు గుంతలపై కంకర వేశారు. వర్షాలకు కంకర తేలిపోయి గుంతలు ఏర్పడాయి. ఈ మార్గంలో చాలా గ్రామాలున్నాయి. వేల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

కొర్లకుంట నుంచి యల్లాయపల్లెకు వెళ్లే దారిపై కంకర పరిచారు... వర్షాలకు గుంతలు మాత్రమే మిగిలాయి

❖ చిన్నంపల్లె నుంచి గొబ్బూరువారిపల్లెకు వెళ్లే రహదారిలో గుంతలు అధికంగా ఉన్నాయి. వర్షా కాలంలో ఈ దారిన పోవాలంటే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది.

❖ మంగళంపల్లె నుంచి కడియాలపల్లెకు వచ్చే మార్గంలో రోడ్డు గుంతలు గుంతలుగా ఉంది.

❖ పుల్లంపేట మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ వద్ద ఉన్న రోడ్డుకు తారు లేచిపోవడంతో గుంతలు ఏర్పడ్డాయి. ఏడాది నుంచి గుంతలున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. నిత్యం పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి, ప్రజలు వస్తుంటారు. అదే మార్గంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉంది. వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అయినా ఈ రహదారికి మోక్షం కలగడం లేదు.

అన్ని రోడ్లు బాగు చేస్తాం

నియోజకవర్గంలోని పల్లె రహదారులన్నీ బాగు చేస్తాం. అధ్వానంగా ఉన్న రోడ్లను గుర్తించాం. ప్రధాన రోడ్లకు మరమ్మతులు చేశాం. గ్రామీణ ప్రాంతాల్లోని పల్లె రోడ్లకు మరమ్మతులు చేయాల్సి ఉంది. క్రాస్ కొర్లకుంట వద్ద రోడ్డుకు రూ.2 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే నూతన రోడ్డు ఏర్పాటు చేస్తాం. పుల్లంపేట మండలంలోని ప్రధాన రోడ్డుకు కూడా నిధులు మంజూరయ్యాయి. గుత్తేదారులతో పనులు త్వరగా చేస్తాం. పల్లె రోడ్లను బాగు చేసిన ప్రజల ఇబ్బందులను తీరుస్తాం.

- జయప్రకాష్, డీఈ, ఆర్ అండ్ బీ, రైల్వేకోడూరు

స్పందనకు వందనం

చెత్త నిల్వల తొలగింపు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పురపాలిక శివారులోని రాయుడు కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. చెత్తను వారాల తరబడి తరలించకపోవడంతో చెత్త కుండీ నిండి దాని పరిసర ప్రాంతాలు మొత్తం అపరిశుభ్రంగా మారింది. 'పారిశుద్ధ్యం.. అంతంతే' శీర్షికన శుక్రవారం చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు చెత్త నిల్వలు తొలగించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యుత్తు నియంత్రిక ఎత్తు పెంపు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఓ విద్యుత్తు నియంత్రిక చాలా తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా ఉంది. రక్షణ కంచె ఏర్పాటు చేయలేదు. అధికారులు స్పందించి నియంత్రిక ఎత్తు పెంచి, రక్షణ కంచె ఏర్పాటు చేయాలంటూ.. గత నెల 15న 'అప్రమత్తంగా లేకుంటే ప్రమాదమే' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు శుక్రవారం విద్యుత్తు నియంత్రిక ఎత్తు పెంచారు. కంచె ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వంతెన ధ్వంసం చేసిన వారిపై చర్యలు



రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: జల వనరులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఈ నాగలక్ష్మి, ఏఈ పురుషోత్తం హెచ్చరించారు. ఈనాడులో 'చూడరులే పూడ్చేయ్.. అడగరులే కంచెయ్' శీర్షికన శుక్రవారం కథనం ప్రచురితం కావడంతో నీటి పారుదలశాఖ అధికారులు రాజంపేట మండలంలోని పారా వారి కుంటను పరిశీలించారు. ఈ కుంటకు కొండల ప్రాంతాలు నుంచి నీరు వచ్చేలా కాలువ ఏర్పాటు చేసి వంతెన నిర్మించగా దానిని ధ్వంసం చేసి కబ్జా చేశారు. ధ్వంసం చేసిన వాటిని తిరిగి నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ప్రతిభకు పట్టం

విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరామిరెడ్డి

రాయచోటి గ్రామీణ: రాయచోటి పట్టణంలోని భారతీ విద్యా మందిర్ హైస్కూల్‌లో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై శనివారం ప్రతిభా పాటవ పోటీలు (చిత్రలేఖనం) నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో సుస్మిత (పదో తరగతి), సాయి కీర్తన (తొమ్మిదో తరగతి) దీపిక (ఎనిమిదో తరగతి) విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరామిరెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉషా పాల్గొన్నారు.

పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న పాఠశాల ఇన్‌ఛార్జి ఫాతిమా

రాయచోటి గ్రామీణ: రాయచోటి పట్టణంలోని రాజు హైస్కూల్ నందు ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై శనివారం ప్రతిభా పాటవ పోటీలు (చిత్రలేఖనం) నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఏడో తరగతికి చెందిన విద్యార్థులు పూజిత, దక్ష, నిధిశ్రీ విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ఇన్‌ఛార్జి ఫాతిమా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్రం

రాజంపేట : పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్యవైశ్య యువత

పొట్టి శ్రీరాములు త్యాగఫలమే తెలుగు వారితో పాటు దేశవ్యాప్తంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సాధ్యమైందని వక్తలు కొనియాడారు. శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో పొట్టి శ్రీరాములు వేషధారణలతో పలుచోట్ల విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉపాధ్యాయులు తెలుగు మాట్లాడే వారికోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేయడం ద్వారా అమరజీవిగా మారారని కొనియాడారు. నేటి యువత ఆయన దీక్ష, దక్షతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల చిత్రాలివి.

- న్యూస్‌టుడే, రాయచోటి క్లస్టర్ బృందం

రాజంపేట గ్రామీణ: ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని రాజంపేట ఆర్యవైశ్య యూత్ సభ్యులు తెలిపారు. రాజంపేట పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమరజీవి పొట్టి శ్రీరాములు కృషితో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నిలిచిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాజంపేట పురపాలక కౌన్సిలర్ సనిశెట్టి నవీన్‌కుమార్, రాజంపేట ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాజేష్ గుప్త, కార్యదర్శి సనిశెట్టి నరేంద్ర, సహాయ కార్యదర్శి రాజా శ్రీనివాస్, సీనియర్ నాయకులు అన్నపూర్ణ హోటల్ మురళి, సభ్యులు కార్తీక్, రమేష్, పచ్చిపులుసు హరి తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, నాయకులు

పుల్లంపేట మండలం కొత్తపేట ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో పొట్టి శ్రీరాములు వేషధారణలో విద్యార్థులు

ఆలయానికి వాటర్ ప్లాంట్ వితరణ

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మన్నూరు సీఐ రమణ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులు, మాలధారులకు మంచి నీటిని అందించేందుకు శ్రీకృష్ణ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఇవ్వగా శనివారం మన్నూరు సీఐ రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మాట్లాడుతూ. . శ్రీకృష్ణ అన్నదాన ట్రస్ట్ అధ్యక్షుడు వజ్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రామకృష్ణమరాజు, కార్యదర్శులు నాగేశ్వరరావు, రమణయ్య వాటర్ ప్లాంట్‌ను ఇవ్వడానికి ముందుకురావడం సంతోషంగా ఉందని, అయ్యప్ప భక్తులకు ఉపయోగమని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్రశర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపెంట ప్రకాష్, కోశాధికారి వెంకటేశ్వరరెడ్డి, కమిటీ సభ్యులు దాము ఆచారి, సుధాకర్, పులి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న వీసీ సాయిబాబారెడ్డి

సాంకేతిక పోటీల్లో విద్యార్థుల సత్తా

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నమాచార్య విశ్వవిద్యాలయం విద్యార్థులు జాతీయ స్థాయి సాంకేతిక పోటీల్లో ప్రతిభ ప్రదర్శించినట్లు వీసీ సాయిబాబారెడ్డి శనివారం తెలిపారు. తిరుపతి ప్రాంతానికి చెందిన మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో సినాప్స్-2కే25 హ్యాకథాన్ జాతీయ స్థాయి సాంకేతిక పోటీలు నిర్వహించారని చెప్పారు. కళాశాలకు చెందిన సీవీ జగదీశ్వర్, ఏసీవీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంవీ రవితేజ, కె.సార్థక్‌రాయ్ రూపొందించిన పత్రాలు టాప్-10లో నిలిచాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఏఐ, డీఎస్ విభాగపు అధిపతి ఫణీంద్రకుమార్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు

కష్టపడే వారికే ప్రజల్లో గుర్తింపు

రాయచోటి, న్యూస్‌టుడే: కష్టపడి పనిచేసే వారికి ప్రజల్లో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు సూచించారు. శనివారం తితిదే బోర్డు మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు కడపకు విచ్చేసిన ఎం.వెంకయ్య నాయుడును స్టేట్‌గెస్ట్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ దివంగత సుగవాసి పాలకొండ్రాయుడిని వెంకయ్య నాయుడు గుర్తు చేసుకుని తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం రాజకీయ, ఇతర అంశాలపై ప్రసాద్‌బాబును అడిగి తెలుసుకున్నారు. కష్టపడి పనిచేస్తే ప్రజలు ఆదరిస్తారని రాజకీయ భవిష్యత్తు బాగుంటుందని ప్రసాద్‌బాబుకు తెలియజేశారు.

మాజీ ఉప రాష్ట్రపతి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రసాద్‌బాబు

వేంకటేశ్వరునికి ఏకాదశి పూజలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: కార్తిక శనివారం, ఏకాదశి సందర్భంగా పట్టణంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో శోభిల్లింది. ఆలయ ధర్మకర్త బండాత్మకూరు సుదర్శనశర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు, మహిళలు విశేషంగా హాజరవగా వారికి అన్నదానం చేపట్టారు.

రాజంపేట గ్రామీణ: తిరుమల తిరుపతి దేవస్థానం కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా రాజంపేట తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకున్నారు.

శ్రీవారి ఆలయంలో ప్రత్యేక హోమాలు

రాజంపేట గ్రామీణ : బోయనపల్లి అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీవారి ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా తితిదే అధికారులు, వేద పండితులు శనివారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో తదితరులు పాల్గొన్నారు.

పుష్పాలంకారంలో వేంకటేశ్వరస్వామి

అన్నదానం చేస్తున్న కార్యనిర్వాహకులు

శ్రీవారి ఆలయం వద్ద జలాధివాసంలో మూల విగ్రహాలు

భక్తి శ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తున్న గ్రామస్థులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లి భైరాం గుట్టపై ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం వద్ద రాతి ధ్వజ స్తంభాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. గతంలో ఉన్న కొయ్య ధ్వజ స్తంభం పాడై పోవడంతో సుండుపల్లిలో నివాసం ఉంటున్న నాగశివయ్య అనే అయ్యప్ప స్వామి భక్తుడు లక్షకు పైగా వ్యయంతో రాతి ధ్వజ స్తంభాన్ని తెప్పించి సంప్రదాయ పూజల మధ్య ప్రతిష్ఠింపజేశారు. కార్యక్రమంలో పలువురు అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు.

అంత్యక్రియలు

మంచికి మారుపేరుగా
మా అందరి హృదయాలలో
చెరగని ముద్రవేసుకొన్న
మా నాన్న
శ్రీ బోనంశెట్టి
తిమ్మయ్య గారు
01.11.2025వ తేదీ
శనివారం స్వర్గస్తులైనారు.
తదుపరి 02.11.2025వ
తేదీ ఆదివారం ఉదయం
11.00 గం॥కు రాయచోటి
పట్టణం, మాసాపేట నుండి
వీరి అంతిమయాత్ర కలదు.
కావున మా బంధుమిత్రులకు
శ్రేయోభిలాషులకు
తెలియజేయడమైనది.
కీ॥శే॥ బోనంశెట్టి తిమ్మయ్య గారు
D.No.2/32A, వీరబల్లి రోడ్,
మాసాపేట, రాయచోటి.
జననం : 01.01.1958 మరణం : 01.11.2025
ఇట్లు : బోనంశెట్టి మహేష్ మరియు కుటుంబసభ్యులు
మాసాపేట, రాయచోటి, సెల్ : 9008688991.

(c) eenadu

నడవలేని దారిద్ర్యం

పంట పొలాలకు వాహనాలూ వెళ్లలేని దుస్థితి

న్యూస్‌టుడే, బాపట్ల

మురుకుండపాడు-కుంకలమఱ్ఱు లింకు రోడ్డు ఇలా..

పంట పొలాలకు వెళ్లే లింకు రహదారులు అధ్వానంగా ఉన్నాయి. వాహనం నడపడానికి కాదు కదా కనీసం నడవడానికి అవస్థలు తప్పడం లేదు. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీవర్షాలకు కొన్నిచోట్ల రోడ్లు కోతకు గురయ్యాయి. జిల్లాలో నల్లరేగడి భూముల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. చెరుకుపల్లి మండలం గుళ్లపల్లి, పొన్నపల్లి డొంక దారుణంగా దెబ్బతింది. 470 ఎకరాల ఆయకట్టులో అన్నదాతలు వరి సాగు చేశారు. పొలాలకు వెళ్లటానికి ఏకైక మార్గం ఇదే. రెండు నెలలుగా పంటకు ఎరువులు వేయటానికి ట్రాక్టర్లు సైతం వెళ్లే పరిస్థితి లేదు. నడిచి వెళ్లే అవకాశం కూడా లేకపోవటంతో పంటలు వదిలేసినట్లు రైతు మోహనరావు ఆవేదన వ్యక్తం చేశారు. కర్లపాలెం మండలం గణపవరం మురుగు కాలువకు సమాంతరంగా రెండు వేల ఎకరాలకు వెళ్లే లింకు రోడ్లు ఉన్నాయి. చింతాయపాలెం, గణపవరం మీదుగా రైతులు పొలాలకు రాకపోకలు సాగిస్తున్నారు. భారీవర్షాలకు కాలువ కట్టలు కోతకు గురయ్యాయి. లింకు రహదారులు కొట్టుకుపోయాయి. ఈ ప్రాంతంలోనే ఆక్వా చెరువులు సైతం ఉన్నాయి. పొలాల్లో నుంచి నీటిని బయటకు పంపిన తర్వాత పైపాటున యూరియా, పొటాష్ చల్లాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు సూచించారు. పొలాల వద్దకు ఎరువులు తరలించలేక సాగుదారులు ఆందోళనలో ఉన్నారు.

బాపట్ల మండలం మురుకుండపాడు రెవెన్యూ పరిధిలో 12 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. పొలాలకు వెళ్లే మురుకుండపాడు-కుంకలమఱ్ఱు డొంక రోడ్డు బురదతో ఉండి రైతులు అడుగేస్తే జారి పడుతున్నారు. ట్రాక్టర్లలో ఎరువులు తరలించటానికి ప్రయత్నిస్తే బురదలో ఇరుక్కుపోతున్నాయి. వేమూరు, కొల్లూరు, చుండూరు ప్రాంతాల్లో మరో 20 రోజుల్లో వరి కోతలు ప్రారంభమవుతాయి. నూర్పిడి చేయటానికి యంత్రాలు వెళ్లేందుకు వీలుగా రోడ్లు లేవు. ధాన్యాన్ని నూర్పిడి చేసిన కల్లాల నుంచి మార్కెట్టుకు తరలించటానికి ఇబ్బందులు పడాల్సిందే. లింకు రోడ్లలో గ్రావెల్, మెటల్ చిప్స్ పోయించి బాగు చేయాలని రైతులు కోరుతున్నారు.

రొయ్యలు తరలించటానికి అవస్థలే

తీర మండలాలు బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం, నగరం, నిజాంపట్నం, రేపల్లె, చీరాల, వేటపాలెం, చినగంజాంలో ఆక్వా సాగు విస్తరించి ఉంది. తుపాను వల్ల ఏర్పడిన ప్రతికూల పరిస్థితులతో సాగుదారులు రొయ్యలు పడుతున్నారు. లింకు రోడ్లు దారుణంగా దెబ్బతినటం వల్ల చెరువుల నుంచి రొయ్యలను వాహనాల్లో తరలించలేని దుస్థితి నెలకొంది. అదనంగా కూలీలను నియమించి కి.మీ. పైగా మోయించాల్సి వస్తోంది. దీని వల్ల ఎకరాకు అదనంగా రూ.10 వేల నుంచి 15 వేలు ఖర్చవుతోందని సాగుదారులు వాపోతున్నారు.

పంటలు సంరక్షించుకుందాం

ఈనాడు మీతోడు | వీసీతో ఫోన్‌ఇన్ రేపు

గుంటూరు: మొంథా తుపానుకు జిల్లాలో పంటలు దెబ్బతిన్నాయి. వరి, పత్తి నేలవాలాయి. మిర్చి, అపరాలు, కూరగాయలు, ఉద్యాన పంటలు నీటిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'ఈనాడు' ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి, శాస్త్రవేత్తలు పంటల సంరక్షణకు సూచనలు తెలియజేయనున్నారు. రైతులు చేయాల్సిందల్లా కింది నంబరుకు ఫోన్ చేసి సందేహాలు తెలియజేయడమే.

సమయం: ఉదయం 10 నుంచి 11 వరకు

98491 76527

తేదీ: సోమవారం (03.11.2025)

ముందుచూపు.. ముప్పును ఆపు!

ఆలయాల్లో భద్రత చర్యలు అవసరం

బాపట్ల, రేపల్లె అర్బన్

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాటతో భక్తులు మృతి చెందిన ఘటన అందరిని కలచివేసింది. ఆలయాల్లో ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను, భద్రత చర్యల అవసరాన్ని తెలియజేసింది.

ప్రజల్లో భక్తిభావం పెరుగుతోంది. పండగలు, ఉత్సవాలు, ప్రత్యేక సందర్భాల్లో ఆలయాలకు భక్తులు ఊహించనంతగా వస్తున్నారు. అలాంటప్పుడు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా కాశీబుగ్గ లాంటి ఘటనలు జరిగే అవకాశముంది. ముందుజాగ్రతలేరక్షగా నిలుస్తాయి. కాశీబుగ్గ ఘటన నుంచి పాఠం నేర్చుకోవడం ద్వారా ప్రమాద రహిత ఆధ్యాత్మికతకు అవకాశం ఉంటుంది.

అమరావతిలో రథోత్సవానికి వేలాది మంది హాజరవుతారు. రథం లాగేటప్పుడు తొక్కిసలాట జరిగి పలువురు గాయాల పాలవుతున్నారు. మాచర్లలో చెన్నకేశవస్వామి, పిడుగురాళ్లలో ఆంజనేయస్వామి రథోత్సవాలకూ భక్తులు అధికంగా వస్తుంటారు.

శివరాత్రి రోజు కోటప్పకొండకు లక్షల్లో భక్తులు వస్తారు. క్యూలైన్లతో పాటు మెట్ల మార్గం, ప్రభల వద్ద తొక్కిసలాటకు అవకాశం ఉంటుంది. అమరావతి, ద్వైద, సత్రశాల, చేజర్లకు అధికసంఖ్యలో వస్తుంటారు.

భావనారాయణ స్వామి రథోత్సవంలో భక్తులు

ప్రధాన క్షేత్రాలు: బాపట్ల, మోర్తోట, సింగరకొండ, అమరావతి, కోటప్పకొండ,

దేవాదాయ శాఖ పరిధిలోనివి : 1040 (వీటిలో 328కి ఈవోలు ఉన్నారు)

దేవాదాయ శాఖ పరిధిలో లేనివి: సుమారు 3500

అప్రమత్తతే భక్తులకు రక్ష

● మహాశివరాత్రికి గోవాడ బాలకోటేశ్వరస్వామి ఆలయానికి వేల మంది భక్తులు తరలివస్తారు. తిరునాళ్ల అట్టహాసంగా జరుగుతుంది. మోర్తోట, అరవపల్లి తిరునాళ్లలో భక్తులు కిటకిటలాడతారు. ● అద్దంకి సమీపంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల భారీఎత్తున నిర్వహిస్తారు. వేల మంది భక్తులు స్వామి దర్శనానికి వస్తుంటారు. ● ఏటా మే నెలలో బాపట్ల భావనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. రథోత్సవంలో వేల మంది భక్తులు పాల్గొంటారు.

వేగంగా తుపాను నష్ట నివారణ చర్యలు: మంత్రి

వివరాలు తెలుసుకుంటున్న మంత్రి గొట్టిపాటి, ఎంపీ కృష్ణప్రసాద్

మోదేపల్లి (అద్దంకి): మొంథా తుపానుతో రాష్ట్రం అతలాకుతలమైందని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని మోదేపల్లి వద్ద దెబ్బతిన్న వాగుకు పడిన గండిని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌తో కలిసి శనివారం పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా గుండ్లకమ్మలో 1.50 లక్షల క్యూసెక్కుల నీరు సముద్రానికి విడుదల చేశామన్నారు. రాష్ట్రం మొత్తం మీద 15 వేల విద్యుత్తు స్తంభాలు, మూడు వేల నియంత్రికలు, మూడు వేల కి.మీ. పొడవున విద్యుత్తు తీగ నష్టం జరిగిందన్నారు. 98 శాతం విద్యుత్తు మరమ్మతులు పూర్తయ్యాయని చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు మచిలీపట్నం, బాపట్ల, చీరాల, పర్చూరు తదితర నియోజకవర్గాల్లో బాగా నష్టం సంభవించిందన్నారు. పర్చూరు ప్రాంత రైతుల ఇళ్లలో ఉన్న పత్తి, పొగాకు మొత్తం తడిసిపోయినట్లు వివరించారు. చిలకలేరు, దోర్నపువాగు వంతెనల మరమ్మతులకు సుమారు రూ.25 లక్షల ఖర్చు అవుతుందని అంచనా వేశామన్నారు. ర.భ.శాఖ ఎస్‌ఈ అందుబాటులో లేకపోవడంతో మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. చీరాల ఆర్డీవో టి.చంద్రశేఖర్‌నాయుడు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి పాపులూరి బాలాజీ, తహసీల్దార్ జె.శ్రీచరణ్, పంచాయతీరాజ్ ఏఈ ఎల్.వెంకటేశ్వర్లు, వ్యవసాయ మిషన్ సభ్యుడు నాగినేని రామకృష్ణ పాల్గొన్నారు.

కోతకు గురైన చిలకలేరు వాగు రహదారి

అయ్యారే.. మాయాబజార్

మాయాబజార్... గుంటూరులోనే కాదు.. దేశవ్యాప్తంగా పేరొందిన ప్రాంతం.. నగరంలో ఎవరిని అడిగినా ఠక్కున చెప్పే ఏకైక ప్రదేశం... ఇంతకీ ఈ పేరు వెనుక కథేమిటో చూద్దామా...

మాయాబజార్ ప్రాంతం

70 ఏళ్ల కిందటి సంగతి.. గుంటూరు నగర నడిబొడ్డున లారీలు, చిన్నకార్ల వంటి వాహనాలను విడదీసి విడిభాగాలను తక్కువ ధరకు విక్రయించేవారు. దేశంలో ఎవరూ మరమ్మతులు చేయలేని వాహనాలను యజమానులు ఇక్కడికి తెచ్చేవారు. ఆటోమొబైల్ టెక్నాలజీ అందుబాటులో లేని ఆ రోజుల్లోనే ఇక్కడి మెకానిక్‌లు వాటికో కొత్త రూపు తెచ్చేవారు. ప్రతీ విడిభాగం ఇక్కడ దొరికేది. అదే సమయంలో ద్విచక్రవాహన చోరులు వాటిని ఇక్కడ అమ్మేవారు. ఇక్కడి పనివారు వాటి విడిభాగాలను క్షణాల్లో విడదీసి తక్కువ ధరలకే విక్రయించేవారు. అప్పట్లో జిల్లాలో ఎక్కడ వాహనం చోరీకి గురైనా పోలీసులు ఇక్కడికే వచ్చి విచారణ చేసేవారు. 1960 ప్రాంతంలో ఈ మార్కెట్‌కు మాయాబజార్ అనే పేరు వచ్చిందని పెద్దలు చెబుతున్నారు. 1965లో అప్పటి ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి, నాటి కాంగ్రెస్ అగ్రనేత కామరాజ్‌నాడార్ గుంటూరుకు వచ్చినప్పుడు మాయాబజారు గురించి స్థానిక పెద్దలు చెప్పగా.. వారు ఆ ప్రాంతంలో పర్యటించారు. అదే సమయంలో ఆ బజార్‌కు లాల్ బహదూర్ ఓల్డ్ మోటార్ పార్ట్స్ మార్కెట్ (ఎల్‌బీ మార్కెట్)గా పెద్దలు నామకరణం చేశారు. అయినా మాయాబజార్‌గానే పేరుగాంచింది. దిల్లీ, ఒడిశా, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి చాలామంది కార్లు, బస్సుల యజమానులు ఇక్కడికొచ్చి మరమ్మతులు చేయించుకుని వెళ్లేవారు. మూలన పడేద్దాం అనుకున్న బుల్లెట్ బండ్లు.. బస్సులకు మెకానిక్‌లు మరమ్మతులు చేసేవారు. 1983లో ఇక్కడి నుంచి కొంతమంది మెకానిక్‌లు ఆటోనగర్‌కు తరలివెళ్లారు. ప్రస్తుతం 200కు పైగా దుకాణాలు ఉండగా.. వాటిపై ఆధారపడి 660పైగా కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. **– న్యూస్‌టుడే, పట్నంబజారు**

550 ఇళ్లు.. 280 మంది ఉద్యోగులు

గండిగనుమల గ్రామం

వినుకొండ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లాలో మారుమూల బొల్లాపల్లి మండలంలోని నల్లమల అటవీ ప్రాంతం అంచున ఉన్న గిరిజన తండా గండిగనుమల ఉద్యోగుల ఖిల్లాగా పేరొందింది. గ్రామ ప్రజలు వ్యవసాయాధారంగా జీవించేవారు. సుమారు 50 ఏళ్ల కిందట ఓ క్రైస్తవ మిషనరీ సంస్థ సాయంతో ఇద్దరు చదువుకుని స్థిరపడటంతో వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలినవారు ఆ దిశగా అడుగులు వేశారు. ఇప్పుడు అక్కడ 550 ఇళ్లు ఉండగా 280 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులున్నారు. వారిలో సివిల్ సర్వీసెస్‌కు ఎంపికైన కె.సురేష్‌నాయక్ ఐఏఎస్ అధికారిగా దిల్లీ క్యాడర్‌లో పని చేస్తుండగా.. కోటేశ్వరరావునాయక్ ఐపీఎస్ అధికారిగా పశ్చిమ బెంగాల్‌లో ఉన్నారు. గ్రామానికి చెందిన నాగేశ్వరరావు నాయక్ మన రాష్ట్రంలో న్యాయాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. వీరితో పాటు 50 మంది వైద్యులు, 20 మంది ఉపాధ్యాయులు.. మరికొంతమంది ఆర్టీసీ, రైల్వే, ఆరోగ్య, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, సచివాలయాలు, ఇతర శాఖల్లో కొలువులు నిర్వహిస్తున్నారు. గ్రామాభివృద్ధికి ఉద్యోగుల సంఘం రిజిస్ట్రేషన్ చేయించినా పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చలేదని గ్రామ పంచాయతీ మాజీ సర్పంచి కోటనాయక్ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

బాపట్ల, న్యూస్‌టుడే: వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాచిచల్లార్చిన నీటిని తాగాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిత్యం చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని తోడి బయటకు తరలించాలని కోరారు.

సీసాల అలికిడికి ఎలుక భయపడేలా..

కోమలి మార్గంలో చెట్టుకు కట్టిన సీసాలు, డబ్బాలు

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: వరి సాగులో ఎలుకల నిర్మూలన రైతులకు కత్తి మీద సాములా మారింది. వివిధ మార్గాల్లో వీటిని అరికట్టేందుకు ప్రయత్నించినా ఫలితం ఉండటం లేదు. దీంతో రైతులు పొలాల్లో ఖాళీ బీరు సీసాలు, శీతల పానీయం డబ్బాలు వేలాడ దీసి వాటిని నియంత్రిస్తున్నారు. ఎలుకలు ధ్వంసం చేసిన ప్రదేశాన్ని గుర్తించి అక్కడ కర్రలకు, దగ్గరలోని చెట్లకు ఇనుప మేకులు కట్టిన డబ్బాలు.. సీసాలు వేలాడదీస్తారు. గాలి వీచినపుడు డబ్బాలకు కట్టిన ఇనుప ముక్కలు సీసాలకు తగిలినప్పుడు వచ్చే శబ్దంతో ఎలుకలు అటువైపు రావడం లేదని రైతులు తెలిపారు. కోమలి నుంచి ఖాజీపాలెం వెళ్లే మార్గంలో పలు పంట పొలాల్లో ఈ దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. ఎటువంటి ఖర్చు లేకుండా రైతులు ఈ పద్ధతిలో ఎలుకల బారి నుంచి తమ పంట పొలాలను కాపాడుకుంటున్నారు.

ఆయన మార్కెట్‌కు వెళ్లరు!

పెరట్లో కూరగాయలు పండిస్తున్న విశ్రాంత ఆచార్యుడు

న్యూస్‌టుడే, బాపట్ల


పెరట్లో పెంచుతున్న పండ్లు, కూరగాయల మొక్కలు

ఆయన గత 16 ఏళ్లుగా కూరగాయల మార్కెట్‌కు వెళ్లడం లేదు. ఇంటి ఆవరణలో పండించే కూరగాయలు, ఆకుకూరలనే వినియోగిస్తున్నారు. ఆయనే బాపట్లకు చెందిన విశ్రాంత ఆచార్యుడు వెంపరాల హనుమంతరావు. ఇంటి ఆవరణలో, డాబాపై కుండీలు, తొట్టెల్లో ఏకంగా 15 రకాల కూరగాయలు, ఆకుకూరలు, 10 రకాల పండ్లు పూర్తి సేంద్రియ పద్ధతుల్లో పండిస్తున్నారు. పేద రైతు కుటుంబం నుంచి వచ్చిన హనుమంతరావు కష్టపడి ఏజీ బీఎస్సీ, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ చేశారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఆచార్యునిగా, విజయనగరం, దర్శి కృషి విజ్ఞాన కేంద్రాల్లో శాస్త్రవేత్తగా 34 ఏళ్ల సేవలందించారు. 2009లో సేద్య విభాగం ఆచార్యుని హోదాలో ఉద్యోగ విరమణ చేశారు. అప్పటినుంచి పెరటి, మిద్దె సాగుకు శ్రీకారం చుట్టారు. రోజూ ఉదయం, సాయంత్రం కొంత సమయం కేటాయించి మొక్కలకు నీరు పెట్టి, సస్య రక్షణ చర్యలు చేపడుతున్నారు. అమెరికా నుంచి విత్తనాలు తెప్పించి వంకాయ రంగు చిక్కుడు పండిస్తున్నారు. బెండ, బీర, దొండ, దోస, వంకాయ, టమాటా, పొట్ల, సొర, కాకర, పచ్చిమిర్చి, మునగ, కరివేపాకు, తోటకూర, గోంగూర, చుక్క కూర, పాలకూర, పుదీనా, కొత్తిమీర, నిమ్మ, నారింజ, బత్తాయి, అరటి, డ్రాగెన్, సపోటా, బొప్పాయి, సీతాఫలం తదితరాలు పండిస్తున్నారు. పండించిన ఉత్పత్తుల్లో ఐదు శాతమే ఆయన ఇంట్లో వినియోగిస్తున్నారు. మిగిలిన 95 శాతం బంధువులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారికి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

ఉత్పత్తులతో హనుమంతరావు

నేతన్నకు సాయం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలోని భట్టిప్రోలు, పేటేరు, చీరాల, ఈపూరుపాలెం, కొణిజేటి చేనేతపురి తదితర ప్రాంతాల్లో ఉన్న చేనేత కార్మికుల మగ్గాల గుంతల్లోకి వర్షపు నీరు చేరింది. కొన్ని ప్రాంతాల్లో ఈ వర్షాల ధాటికి కనీసం పదిరోజులపైనే కార్మికులు ఉపాధి కోల్పోవాల్సి వచ్చింది. దీంతో వీరిని ఆదుకునేందుకు 8567 మగ్గాలున్న ఒక్కొక్క కుటుంబానికి తక్షణ సాయం కింద ప్రభుత్వం 50 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, పంచదార, లీటరు పామోలిన్ అందించేందుకు శ్రీకారం చుట్టింది. వీటి పంపిణీని ప్రారంభించినట్లు చేనేత జౌళిశాఖ అధికారులు పేర్కొంటున్నారు. సర్వేలో చేనేత అధికారులు: తుపాను ప్రభావంతో మగ్గాల గుంతల్లోకి వర్షపు నీరు చేరడంతో పాటు నూలు పనికి రాకుండా పోయింది. వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు చేనేత అధికారులు కార్మికుల ఇళ్ల వెళ్లి పరిశీలిస్తున్నారు. ఈ నివేదిక ఆధారంగా నష్టపోయిన నేతన్నలను ప్రభుత్వం ఆదుకోనుంది. కార్మికులూ తమ వద్దకు వచ్చే అధికారులకు పూర్తి వివరాలు అందజేయాలని జిల్లా అధికారులు కోరుతున్నారు.

7న లాం చలపతి కళాశాలలో ఉద్యోగ మేళా

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 7న లాంలోని చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం కలెక్టరు కార్యాలయంలో ఉద్యోగ మేళా పోస్టర్లను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. సుమారు 30కి పైగా కంపెనీల ప్రతినిధులు మేళాకు హాజరై అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేసుకుంటారన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి దుర్గాబాయి పాల్గొన్నారు.

ఇక రాజధానికి రయ్..రయ్

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే

కృష్ణా పశ్చిమ డెల్టా కాలువపై స్టీల్ వంతెన నిర్మాణం

వంతెన కోసం పిల్లర్ నిర్మాణ పనులు

అమరావతి రాజధానికి వెళ్లే సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పుంజుకుంది. ఈ-3 రోడ్డును పాత జాతీయ రహదారికి అనుసంధానం చేసేందుకు కేఎల్‌రావు కాలనీ వద్ద కృష్ణా పశ్చిమ డెల్టా ప్రధాన కాలువపై స్టీల్ వంతెన నిర్మించేందుకు సీఆర్డీఏ రూ.70 కోట్లతో పనులు ప్రారంభించింది. 128 మీటర్ల పొడవున నాలుగు లైన్లుగా డెల్టా కాలువపై నిర్మించే స్టీల్ వంతెన ప్రకాశం బ్యారేజీ నుంచి ఉండవల్లి సెంటర్‌కు వెళ్లే మార్గంలో కేఎల్‌రావు కాలనీ వద్ద రోడ్డుకు అనుసంధానిస్తారు. పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలని సంకల్పించినట్లు సీఆర్డీఏ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. రాజధానికి వెళ్లే వాహనాలు కరకట్ట మీద కాకుండా నేరుగా స్టీల్ వంతెన మీదుగా సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి వెళ్లిపోయేలా నిర్మాణం ప్రారంభించారు. పీడబ్ల్యూడీ వర్క్‌షాప్ వద్ద వంతెనకు సంబంధించి పిల్లర్ నిర్మాణ పనులు చేపట్టారు.

మరో పైవంతెనకు సన్నాహం.. ఉండవల్లి సెంటర్‌లోని కేఎల్‌రావు కాలనీ వద్ద నుంచి 16వ నంబర్ జాతీయ రహదారిని అనుసంధానిస్తూ మరో పైవంతెన నిర్మించేందుకు సంకల్పించారు. కేఎల్‌రావు కాలనీ నుంచి జాతీయ రహదారిని కలవాలంటే రోడ్డు మార్గంలో చెన్నై-కోల్‌కతా రైలు మార్గంతోపాటు డెల్టా కాలువ ఉంది. వీటిపై నుంచి మరో వంతెన నిర్మాణానికి ప్రతిపాదించారు.

వేగంగా సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనులు...

రాజధాని అమరావతిని కలిపే సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. పెనుమాక, ఉండవల్లి రైతులు రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూములు ఇవ్వడంతో పనుల్లో వేగం పుంజుకున్నాయి. ఉండవల్లిలో ఇటీవల 12.40 ఎకరాలు రోడ్డు నిర్మాణానికి రైతులు తమ భూములు ఇచ్చేందుకు అంగీకార పత్రాలను అందజేశారు. మరో 5.6 ఎకరాలు రైతుల నుంచి భూ సమీకరణ కింద తీసుకోవాల్సి ఉంది. వారితో కూడా సీఆర్డీఏ అధికారులు చర్చిస్తున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి అమరావతి రాజధానికి వెళ్లేవారు డెల్టా కాలువపై నిర్మించే స్టీల్ వంతెన మీదుగా నేరుగా చేరుకునే వెసులుబాటు కలుగుతుంది.

విదేశాల్లో ఉద్యోగావకాశాలకు ఊతం

● కళాశాలల్లో విద్యార్థులు విదేశీ భాషల అభ్యసనం

న్యూస్‌టుడే - ఏఎన్‌యూ: విదేశాల్లో ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేలా యువతను తీర్చిదిద్దడం కోసం చేపట్టిన 'వసుధ' ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం మరింత విస్తరించనుంది. ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న 60 మంది భాషా పండితులకు మంత్రి లోకేశ్ సూచనల మేరకు జపనీస్, ఇటాలియన్, కొరియన్, జర్మన్ భాషల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నారు. వచ్చే ఏడాది నుంచి మొదలయ్యే ఈ శిక్షణ ఏడాదిపాటు సాగుతుంది. శిక్షణ పొందిన భాషాపండితులు కళాశాలల్లోని విద్యార్థులకు ఆ భాషల్లో తర్ఫీదు ఇస్తారు. అలాగే సాంఘిక, గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో ఉంటున్న 150 మంది విద్యార్థులకు జర్మన్ భాష నేర్పిస్తున్నారు. తర్వాత వారికి కొరియన్, జపనీస్, ఇటాలియన్ భాషలను కూడా నేర్పించనున్నారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 13 నర్సింగ్ కళాశాలల్లోని 2,329 మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషపై శిక్షణ ఇస్తున్నారు. అక్కడ ఒక్కో ఉద్యోగానికి నెలవారీ కనీస వేతనం రూ.2.30 లక్షలు. బీ2 (డిగ్రీ) లెవెల్ వరకు ఆ భాష నేర్చుకుంటే ఉద్యోగం కచ్చితంగా వస్తుందని అధికారులు వెల్లడించారు. తాజాగా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు ఏఎన్‌యూ రెక్టార్ ఆచార్య రామినేని శివరామ్‌ప్రసాద్‌తో సమావేశమయ్యారు. ఇంజినీరింగ్, ఎంబీఏ విద్యార్థులకు కూడా విదేశీ భాషలను నేర్పించాలని రెక్టార్ సూచించగా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.

ముంపు పొలాల్లో నీరు బయటకు వెళ్లేలా చేయండి

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మండలంలోని కడవకుదురు, చింతగుంపల, గొనసపూడి, చినగంజాం గ్రామాల పరిధిలో నాలుగు రోజులుగా వరద నీటిలోనే ఉన్న వరి పొలాలను కలెక్టర్ వినోద్‌కుమార్ శనివారం సాయంత్రం పరిశీలించారు. పొలాల్లోని నీటిని రొంపేరు కాలువ త్వరగా వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, ప్రత్యేకాధికారి ప్రశాంత్, తహసీల్దార్ ప్రభాకరరావును ఆదేశించారు. కడవకుదురు పొలాల వద్ద ఉన్న రొంపేరు కాలువను, గొనసపూడి వద్ద కొమ్మమూరు పక్కన ఉన్న ఆలేరు కాలువను పరిశీలించారు. ఆ ప్రాంతంలో పొలాలు మునిగి సముద్రంలా ఉన్న ప్రాంతాన్ని కలెక్టర్ చూశారు. పొలాల్లో నీరు బయటకు వెళ్లే పరిస్థితులపై స్థానిక అధికారులతో మాట్లాడారు. మ్యాపు ద్వారా ముంపు పరిస్థితిని తెలుసుకున్నారు. కొమ్మమూరు కాలువకు తూర్పు వైపు నీరంతా బయటకు వెళ్లగా పడమరగా ఉన్న భూముల్లో నీరెందుకు ఉందని తెదేపా మండల అధ్యక్షుడు పొద వీరయ్య, చింతగుంపల పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ బత్తుల శ్రీనివాసరావు, రైతులు తిరుపతిరావు, శ్రీనివాసరావులను అడిగారు. రొంపేరు కాలువకు కొంచెం దూరంగా ముంపు పొలాలు ఉన్నాయని, కొంత ఆలస్యంగా వెళతాయని వారు వివరించారు. భూముల్లో వరద నీరు ఎప్పుడూ ఇలాగే ఉంటుందాని కలెక్టర్ అడిగారు. పదేళ్లుగా లేదని, ఈసారి ఈ పరిస్థితి నెలకొందని చెప్పారు. నష్టపరిహారం నమోదు గడువు పెంచాలని రైతులు సుబ్బారావు, శ్రీనివాసరావు అడిగారు. మరో రెండు రోజులు పెంచామని, రైతులందరి వివరాలు నమోదు చేయాలని వ్యవసాయాధికారులను కలెక్టర్ ఆదేశించారు.

గొనసపూడి వంతెన వద్ద మునిగిన వరి పొలాలు పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

రాకపోకలకు ఇబ్బంది ఉండొద్దు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారులు సత్వరమే మరమ్మతులు చేపట్టాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నిత్యావసరాలు, ఆర్థిక సాయం చేయాలన్నారు. మత్స్యకారులు, చేనేత కార్మికులకు 60 కేజీల బియ్యం, కేజీ ఉల్లిపాయలు, కందిపప్పు, పామాయిల్, పంచదార పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మురుగు కాలువల నుంచి నీరు సముద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. తుపాను నష్ట అంచనాలను తయారు చేయాలని ఆదేశించారు. డీఆర్వో గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80085 10541

(c) eenadu

మొంథా విధ్వంసం

వరద నీటిలోనే ట్రాక్టర్

అద్దంకి, న్యూస్‌టుడే: మొంథా తుపాను అనంతర పరిణామాల్లో నష్టాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. గుండ్లకమ్మ నది పరీవాహకాన్ని ఆక్రమించుకుని సాగు చేసిన పశు గ్రాసం, వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్, సోలార్ పలకలు ధ్వంసమయ్యాయి. సుమారు 50 ఎకరాల్లో సాగు చేసిన వరి పొలాలు 24 గంటల పాటు నీటిలోనే ఉండిపోయాయి. అద్దంకి మండలం మోదేపల్లి సమీపంలోని చిలకలేరు, పేరాయపాలెం సమీపంలోని దోర్నపువాగుల వంతెనలకు అనుగుణంగా ఉన్న అప్రోచ్ రహదారులు ధ్వంసమయ్యాయి. ఈ విషయమై ర.భ.శాఖ ఏఈ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ నీటి ప్రవాహ ఉద్ధృతి తగ్గిన తరువాత వంతెన సామర్థ్యాన్ని పరీక్షించిన అనంతరమే మరమ్మతులు ప్రారంభిస్తామని చెప్పారు.

పేరాయపాలెం వద్ద అప్రోచ్ రహదారి దుస్థితి

సోలార్ పలకలు, స్టాండ్ పరిస్థితి

గిరిజనుల అభ్యున్నతికి కృషి

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో గిరిజనుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సాముండా జయంతి సందర్భంగా కలెక్టరేట్లో శనివారం నిర్వహించిన జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన స్వాతంత్ర సమరయోధులు బిర్సాముండా, అల్లూరి సీతారామరాజు, గాము ఘంటదొర, మల్లందొర, పండుపడాల్, పెద్ద బయ్యన్న, హనుమంతప్ప, తమ్మనదొరలను అందరూ స్మరించుకునేలా 15 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీటీవో ప్రకాష్, డీపీవో ప్రభాకర్, డీఎంహెచ్‌వో విజయమ్మ, డీఈవో పురుషోత్తం, డీఎస్‌డబ్ల్యూవో రాజాదిబోరా, డ్వామా పీడీ విజయలక్ష్మి, ఏడీ అన్నపూర్ణ పాల్గొన్నారు.

బిర్సాముండా చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, అధికారులు, విద్యార్థులు

పది పరీక్ష కేంద్రాలపై దృష్టి

మాట్లాడుతున్న శివకుమార్

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష కేంద్రాల్లోని సౌకర్యాలపై దృష్టి సారించినట్లు జిల్లా పరీక్షల విభాగం సహాయ సంచాలకుడు శివకుమార్ పేర్కొన్నారు. చీరాల మండలం వాడరేవు జడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం పరిశీలించారు. బడిలో గదులు, గేట్లు, బెంచీలు ఇతర అంశాలు చూశారు. చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. విద్యార్థులను నాలుగు రకాలుగా విభజించి, అందరూ ఉత్తీర్ణులయ్యేలా కృషి చేయాలన్నారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు కౌతరపు శ్రీనివాసరావు, విషయ నిపుణుడు మీర్జాన్ ఉన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని యువకుడి మృతి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: సుమారు 35 ఏళ్ల వయసు కలిగిన అయిదడుగుల ఆరంగుళాల పొడవు ఉన్న ఎరుపు రంగు కలిగిన యువకుడు శనివారం తెల్లవారుజామున స్టూవార్టుపురం-బాపట్ల స్టేషన్ల మధ్య రైలు ఢీకొనడంతో మృతిచెందాడు. మృతుడి ఒంటిపై తెలుపు లైట్ క్రీమ్ కలరు నిండు చేతుల చొక్కా, బ్లూ కలరు లోయర్ ఉంది. కుడిచేతికి ఆకుపచ్చదారంతో పాటు మామ్ డాడీ, నేహ అనే పేర్లు పచ్చబొట్టుతో ఉన్నాయి. కుడికాలుకు నలుపు రంగు దారం కలదు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఆచూకి తెలిసిన వారు జీఆర్పీ పోలీసులను సంప్రదించాలని ఎస్సై సీహెచ్ కొండయ్య తెలిపారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062.

రాజమండ్రిలో ప్రముఖ సంస్థకు కాంట్రాక్టుకు తిరిగిన 2022 Sept మోడల్, కండీషన్‌లో గల Bolero-Neo (నియో), N4 వెహికల్స్ 20 మొత్తంగా/ విడివిడిగా అమ్మబడును. సం.ప్ర: 96761 44027.

గుంటూరు జెకెసి కాలేజీ క్యాంపస్ నందు 2008 చార్వలేట్ టవేరా కారు డీజిల్ అమ్మబడును.: 96000/- Last Date: 15/11/2025. 91338 86604.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464.

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

BUILDING CONSTRUCTION

MARBLES & GRANITES

కోటి గ్రానైట్స్: న్యూస్టాక్, ఎక్స్‌పోర్ట్ పినిష్, బల్క్ స్టాక్ గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక డిస్కౌంట్ సాయిబాబా రోడ్, గుంటూరు. 94402 49796.

WATER PROOFING

బాత్‌రూమ్‌లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

EDUCATION

SPOKEN ENGLISH

ఛాలెంజ్! ఇంగ్లీషు 26రోజులలో 26గళ్ల ద్వారా మాట్లాడండి. రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు వాట్సప్ ద్వారా హాజరుకండి. ప్రామాణిక, 10/4అరండల్‌పేట, గుంటూరు. ✆: 94405 39029.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కబోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEST CONTROL

చెదపురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటి ISOసంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆ 9030509880, 7702127789.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil - type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

రైస్ మిల్లు అమ్మబడును

పిడుగురాళ్ళ పోలీస్ స్టేషన్ దగ్గరలో పిల్లుట్ల మెయిన్ రోడ్డు తూర్పుఫేస్‌లో వున్న 6 సెంట్లలో కట్టుబడి చేసిన నాయుడు గారు రైస్‌మిల్లు అమ్మబడును. (50 ఇయర్స్ ఓల్డ్) రైస్ మిల్లు డిమాలిష్ చేసుకొని కమర్షియల్ కాంప్లెక్స్ గాని హాస్పిటల్ గాని కట్టుకొనుటకు అనుకూలం. ఫోన్ నెం: 9440820434 మరియు 9492768117

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677.

REAL ESTATE

GENERAL

CRDA అప్రూవ్డ్‌తో గుంటూరు అమరావతి, విజయవాడ గేటెడ్ కమ్యూనిటి ఓపెన్ ప్లాట్స్, ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంక్‌లోన్ కలదు. ✆ 83176 90776.

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర॥ 8919562183.

FLAT FOR SALE

BAPATLA

బాపట్ల, నరాలశెట్టివారిపాలెం; కొత్త అపార్ట్‌మెంట్ అమ్మకం - 2వ ఫ్లోర్; కార్పెట్ ఏరియా-900 Sft, కార్ పార్కింగ్; ఈస్ట్ పేసింగ్. ✆ 94415 03970.

BRODIPET

గుంటూరు, 6/18బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ నార్త్‌ఫేస్ 100%వాస్తు ప్రతి ఫ్లోర్ 2000sft ఫుల్లీ ఫర్నిచర్డ్ 1st & 5th ఫ్లోర్స్ అమ్మబడును. సంప్ర. 9396272999, 9248713999.

INNER RING ROAD

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు, YSR బొమ్మదగ్గర ఇండస్ హార్మోని, 5వ ఫ్లోర్, 502, 3BHK, 1500Sft, వెస్ట్‌ఫేస్, ఫ్లాట్ అమ్మకానికి కలదు. 6304046369.

GENERAL

Sathya Classic Apartment, FlatNo:101, East Facing, 3BHK, (1345Sq Feet Around), 6/19 Brodipeta, Guntur. Land mark Near Raghavendra Swamy Temple. ✆:97422 58945, 94404 34223.

విజయవాడ పోరంకిలో బందరురోడ్‌కి 100మీ॥ న్యూ అపార్ట్‌మెంట్ పార్కింగ్ + 5Nos 3BHK ఫ్లాట్స్ మొత్తం బిల్డింగ్ అమ్మకం ✆ 98851 56973.

గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ ఆక్యూపై 3BHK 2300Sft డ్యూప్లెక్స్ ఈస్ట్ ఫేసింగ్ అమ్మకం. సంప్ర: 94909 60449.

గుంటూరు మల్లికార్జునపురం హరిహర ఎంక్లేవ్ నందు 3BHK (2900 Sft) నార్త్ ఫేస్, ఫుల్ ఫినిష్డ్, 5 ఫ్లోర్స్, 5 ఫ్లాట్స్ అమ్మకం. ✆ 93915 11135.

గుంటూరు, ఉద్యోగనగర్, మెయిన్ రోడ్డుకి దగ్గర బృందావన్ ఫార్చ్యూన్, 3 ఫ్లోర్, 2 BHK, 1200 S.Ft., వెస్ట్‌ఫేస్, కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 8465986377.

గుంటూరు స్తంభాలగరువు Licకాలనీ 2లైన్ శ్రీ రాధాకృష్ణటవర్స్ 2BHK Sft1250 ఈస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. 9491942233.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ గోరంట్ల సాయిసౌదా అపార్ట్మెంట్ రోడ్డు 1400 sft 2bhk 215చ॥గ॥ 2కార్ల పార్కింగ్ బ్యాంక్ లోన్ గృహప్రవేశానికి సిద్ధం. 98495 10021.

గుంటూరు, అమరావతిరోడ్, హిందూ పార్మసీ కాలేజీవెనుక, కొండయ్య కాలనీ, 2వ లైనులో 60 చ.గ.లోని 1BHK ఇండిపెండెంట్ హౌస్. అమ్మబడును. 9849920533.

ARUNDELPETA

గుంటూరు, 16/2 అరండల్‌పేట, మెయిన్ రోడ్డుకి దగ్గరలో నార్త్‌ఫేస్ 123చ॥గ॥ (60'X18.3) ఇళ్లు అమ్మకం సుమారు Rs.2.10 Lakhs. 98661 21632.

CHUTTUGUNTA

గుంటూరు, చుట్టుగుంట, లక్ష్మీనగర్ 3వ లైన్‌లో 102 చ॥గ॥, 3 పోర్షన్స్, డాబా, ఈస్ట్ ఫేస్ ఇల్లు అమ్మకానికి కలదు. 85198 97706.

KOTHAPETA

కొత్తపేట, కుగ్లర్ హాస్పిటల్ రోడ్డు, లీలా కార్తికేయ ఎదురు 180 చ॥గ॥, నార్త్ ఈస్ట్ ఫేస్, పాత ఇల్లు అమ్మకం. 98669 10045, 92811 82204.

INNER RING ROAD

NANDURI's Infrra Triplex Villas for sale at 4th line ESR Nagar, Inner Ring Road, Guntur. Contact: 9090919126, 8520001199.

TENALI

తెనాలి ఐతానగర్ గొలిడొంక వాటర్ ప్లాంట్ రోడ్‌లో 147 గ॥లోని ఇండిపెండెంట్ హౌసెస్-2 అమ్మకం. ఉత్తరం ఫేసు, 100% వాస్తు. ✆ 91333 91224.

తెనాలి బోస్‌రోడ్ పెమ్మసాని థియేటర్ ఎదురుగా 97 గజాలలోని G+3 కమర్షియల్ హౌస్ (2కోట్లు) అమ్మబడును. రెంట్స్ వస్తున్నాయి. ✆ 88857 78194.

GENERAL

SVN colony 8th lane, Guntur D-64 North face Indipendent House (70x50) for sale. 99893 00250, 93475 36222.

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

గుంటూరు, మారుతీనగర్ ఆర్ నుండి వెళ్లే మె రోడ్డులో రింగ్‌రోడ్డు దగ్గరగా, 24k అద్దె వచ్చు సొంత ఇల్లు 40'x80'=355 చ.గ. (గ॥ 75000) 94402 08170.

గుంటూరు, నెహ్రూనగర్, 2వ లైన్, 160 చ॥గ॥, నార్త్ ఫేస్, G+1, నెలకి 20 వేలు అద్దె వచ్చుచున్న ఇల్లు అమ్మకం. నో బ్రోకర్స్. 83175 83065.

వెంగళాయపాలెంలో సాయిబాబా గుడి వెనుక 203 చదరపు గజములలో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 99660 27658, 80967 00746.

గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ నందు నూతనంగా నిర్మిస్తున్న 3 అంతస్థుల విల్లాస్ అమ్మకంనకు కలవు. సం॥ 90909 19126.

పొన్నూరు రోడ్డు, ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్‌కు 200 మీ॥ దూరంలో ఈస్ట్‌ఫేస్ 100 అ॥ రోడ్డుతో 272 గ॥ల, 2 ఫ్లోర్ ఇల్లు అమ్మకం. అద్దె 45000 వచ్చును. 63027 27534.

గుంటూరు పండరీపురం 4వ లైన్‌లో 30 వేలు అద్దె వచ్చు మూడంతస్తుల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకంనకు కలదు. వివరాలకు సం॥ సెల్. 89852 97643.

గుంటూరు లక్ష్మీపురం 3వలైన్ UBI దగ్గర 236 చ॥గ॥ 5ఫ్లోర్ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్1856 చ॥అ॥ 3BHK) ఫ్లోర్ వైజ్ / పూర్తి బిల్డింగ్ అమ్మకము. ✆ 88866 77515.

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ॥గ॥, RCC G+F బిల్డింగ్ అమ్మబడును. బ్యాంకు లోన్ వచ్చును. అద్దెలు రూ:25,000/-. 63018 95461, 89787 51714.

వెంగళాయపాలెంలో సాయిబాబాగుడి వెనుక 203 చదరపు గజములలో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు ✆ 99660 27658, 80967 00746.

గుంటూరు సిటీ పొన్నూరు రోడ్ కరెంట్ ఆఫీసు ఎదురు బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్ ప్రక్కన 2BHK G+1, ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మబడును. 97040 49199.

గుంటూరు సిటీ SVNకాలనీ నందనవనంలో 466గ॥ ఇల్లు పడమర, దక్షిణం రోడ్లతో అమ్మకానికి కలదు. నోబ్రోకర్స్, డైరెక్ట్ 9849502430, 8341342696.

LAND FOR SALE

GENERAL

వినుకొండలో సెంటు 40వేలు, 55వేలు. 2 1/2సెంట్లు (133చ॥గ) లక్షమాత్రమే. 11సెంట్లు 38అవకాడ మొక్కలతో 6 లక్షలు. క్లబ్ హౌస్ రిసార్ట్సతో. 9032063116.

450 ఎకరాల్లో ★అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6లక్షలకే ★5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455.

6.4 ఎకరాలు అమ్మకం. సంతగుడిపాడు, రొంపిచర్ల మండలం. ఎకరం 16 లక్షలు. Contact: 87903 01586 / 63009 92445.

For sale of 40x60 rectangular 267 Sq Yards west facing cornor bit with South Road also at Venkataramana Colony, Guntur ✆ 9440074770.

గుంటూరు, సిద్ధార్థనగర్, శుభమ్ ఎదురు లైన్ ప్రైమ్ ఏరియా, క్లియర్ టైటిల్, నార్త్ ఫేస్ 41'x62' =280 చ॥గ॥ రూ.1 లక్ష/గ॥. 94402 08170.

సత్తెనపల్లి టౌన్ పరిధిలో నరసరావుపేట రోడ్ ఆనుకొని బైపాస్‌రోడ్ ప్రక్కన పడమర, ఉత్తరంలో 18x63 అ || కమర్షియల్ కాంప్లెక్స్‌కు అనువైన స్థలం అమ్మబడును ✆ 94405 76271.

చీరాల ILTD కాలనీ, 148 చ॥గ॥ ప్లాట్, కళ్యాణ మండపం రోడ్డులో అమ్మకంనకు కలదు. పూర్తి వివరాల కొరకు సంప్రదించండి. మూర్తి ✆ 99592 26383.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

గుంటూరు వికాస్‌నగర్ 1వ లైనులో 330 చ॥గ॥ ఇండ్ల స్థలం (పడమర ఫేసింగ్) అమ్మకమునకు కలదు. ఆసక్తిగలవారు సంప్రదించగరు. ✆98855 55888.

గుంటూరు మహాత్మాగాంధి ఇన్నర్ రింగ్‌రోడ్ ఫేస్-1 ఏరియాలో ఇండ్ల మధ్యలో 121 గజాలు స్థలం అమ్మకంనకు కలదు. సం॥ సెల్: 94949 64459.

పాత పొన్నూరు వీరాంజనేయ నగర్ అప్రూవ్డ్ లేఅవుట్ LP. No: 144/87 W/F, 325 + 255= 580గ॥ అమ్మకం ✆ 94409 47645, 82478 25050.

గుంటూరు జిల్లా పేరేచర్ల జంక్షన్ దగ్గర సుభాస్‌చంద్రబోస్ కళ్యాణ మండపం రోడ్డు 460 చ॥గజాల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: ✆: 62815 56902.

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామంలో 33 అడుగుల R&B రోడ్, పడమర ఫేసింగ్‌తో 19సెంట్ల స్థలము అమ్మకం. సెంటు 9 లక్షలు. ✆ 82475 88099.

అమరావతి AP రాజధానిలో శాఖమూరు ప్లాటు 250 గజాలు పడమర ప్లాటు నెం. 15-133-582 -1273-29-B1 అమ్మబడును. Ph: 90567 89919.

PLOT FOR SALE

ARAKU/PADERU

గ్లోబల్ డేటాహబ్ & AP ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న వైజాగ్-అరకురోడ్డులో VMRDA, DTCP & ఫామ్‌ల్యాండ్ ప్లాట్లు అందుబాటు ధరలో 9676049978.

BRODIPET

165చ॥గ॥ తూర్పు ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. బ్రాడీపేట 1/19 వలైన్, గుంటూరు. Cont: 94402 41440.

MANGALAGIRI

మంగళగిరి Delight దాబా ప్రక్కన సందులో 221చ॥గ॥, నార్త్‌ఫేస్ ఖాళీ స్థలము అమ్మకం. ఇల్లు/గోడౌన్కు అనుకూలము. 79894 27931, 98490 73671.

REPALLE

10 సెంట్లు మరియు 05 సెంట్లు స్థలం అమ్మబడును
(45x96) తూర్పు ఫేసింగ్, 18 అడుగుల రోడ్, రేపల్లె రుచులు హోటల్ ప్రక్కన, రేపల్లెపట్నం నుంచి పెనుమూడి వెళ్ళే రోడ్డు.
✆ 9505885993 9393107955

GENERAL

Guntur to Vijayawada Nagarjuna University Highway 3rd Bit 550 Sq.Yds. Sekhar Babu ✆ 9440337476, 9948862363.

GUNTUR Pattabhipuram 2nd lane, east facing 3Bhk full finished flat read to Occupy. ✆ 9666618459, 9440652119.

SHOP FOR SALE

GENERAL

గుంటూరు బస్‌స్టాండ్ దగ్గర మంగళగిరి రోడ్డులో పద్మజ పెట్రోలు బంకు ఎదురుగా అన్నపూర్ణ హోల్‌సేల్ క్లాత్ మార్కెట్‌లో 148 నంబరు షాప్ అమ్మబడును. ✆ 82475 88099.

LEASE/ RENT

GENERAL

అద్దంకి Prime Location లో 10,000 Sft RCC Building Rent/Lease కలదు. కావలసినవారు సంప్ర. ✆: 98481 50402.

PROPERTY FOR SALE

GENERAL

1)గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్‌లో 968చ.గ.ల ఖాళీస్థలము తూర్పు ఫేసింగ్‌తో 2) గుంటూరుసిటి బొంతపాడు సర్వీస్‌రోడ్‌లో 1795 చ॥గ॥లలో నిర్మించివున్న గోడౌన్ స్థలముతో కలిపి పైరెండు ఆస్తులు Bank వేలంద్వారా అమ్మకమునకు కలవు. ✆ 9866613606.

LEASE/ SALE

GENERAL

A.P.స్టేట్‌లో ఫస్ట్ గేమ్‌జోన్ 5ఏళ్ల విశ్వాసంతో చిలకలూరిపేటలో బాగా నడుస్తున్న గేమ్‌జోన్ మంచి లాభాలతో సేల్/లీజుకి అందు బాటులో ఉంది. ✆ 92478 65416.

TO LET

3 BHK House (1st) for Office/ Family(s) for Rent. 2/8 Sivalayam, Brodiepet, Guntur. Call: Lakshmi 9000235533.

నగరంపాలెం; వికాస్ హాస్పిటల్ ప్రక్క వీధిలో డబుల్ బెడ్‌రూం +అటాచ్; 1వ అంతస్థులో నార్త్ ఫేసింగ్ ఇల్లు అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆ 92467 60466.

మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగ్ రోడ్ ఫేస్-1లో (2రోడ్ కార్నర్ బిట్) 1st ఫ్లోర్ 2షాప్స్ అద్దెకు ఇవ్వబడును. Just bake (ఫైన) గోరంట్ల. 86393 56174.

గుంటూరు కోరిటపాడు చైతన్యపురి కాలనీ 3 వీధిలో చైతన్య హోమ్స్‌లో 2nd ఫ్లోర్ 3 BHK ఫ్లాట్ (SF1) సెమీ ఫర్నిష్డ్ ఫ్లాట్ రెంట్‌కి కలదు ✆ 9866532817.

COMMERCIAL

బాపట్ల జిల్లా, నగరం నందు శ్రీకృష్ణ మందిరం దగ్గర వ్యాపార సంస్థలకు దక్షిణముఖ 229చ॥గ॥లో 2స్టేర్ హౌస్ (1300Sft) అద్దెకు. ✆ 94908 48822.

అరండల్‌పేట మెయిన్‌రోడ్, 9వ లైను ఫేసింగ్ 1 గ్రౌండ్‌ఫ్లోర్ 1500 Sft, 1st ఫ్లోర్ 1800Sft బ్యాంకులకు, షాపులకు, ఆఫీసులకు అద్దెకు. 98857 73311.

ఏటుకూరు బైపాస్ నుంచి 2 KM దూరం అనంతవరప్పాడు తారురోడ్ ప్రక్కన ఈస్ట్ ఫేస్ 296 చ॥గ॥ (33.9X79 కొ॥) ఖాళీస్థలం / కన్స్ట్రక్షన్ చేసి గాని అద్దెకు కలదు. 83095 45094.

గుంటూరు, శ్రీనగర్ 7/5 లైన్ మసీద్ దగ్గర, 1600, 1100, 600 చ॥అ॥ రేకుల షెడ్ గొడౌన్స్ మొత్తముగా/ విడివిడిగా అద్దెకు కలవు. 99489 59888.

గుంటూరు RTC ఆ బస్టాండ్ ఎదురు, 40అ॥లు రోడ్‌లో 6 ఫ్లోర్స్ గల బిల్డింగు 17,000 Sft, సెల్లార్ పార్కింగ్ సౌకర్యముతో ఫ్లోర్ వైజ్‌గా లేదా మొత్తముగా అద్దెకు ఇవ్వబడును. బ్యాంక్/ హాస్పిటల్స్/ కార్పొరేట్ ఆఫీసులకు/ స్కూల్స్/ ఈ కామర్స్ సంస్థలకు అనుకూలం. ఫైర్ NOC, Pollution NOC కలదు. 85199 93945.

గుంటూరు జిన్నాటవర్ సెంటర్ ఛాంబర్ బిల్డింగ్ సందులో ఉషా మెషిన్స్ షాపు 1stఫ్లోర్లో 500 చ॥అ॥ విస్తీర్ణంతో ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. 9966237138.

JOBS

Wanted Male / Female Sales Executives For Promoting Ayurvedic, Products Guntur & Krishna Dist. ✆ 92465 94888.

Wanted English Teacher to teach up to VIII Class for a reputed School at Pattabhipuram, Guntur. ✆ 9948989979.

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

LIC Required Part/ Full Time Employees. Earn upto 50k per month. Qualification S.S.C. Ph: 91770 43914.

Wanted Accountant to work in Guntur with Tally knowledge. 99599 86689.

WANTED Teachers qual: B.Sc, B.A, Hindi, B.E.D, D.E.D Sal: 10k to 15k NTR U.R Vidya mission Guntur. Ph: 99859 96591, 96423 94248.

Wanted female nurse for home patient. Exp: BSc nursing & food and Nutrition. Timings: morning 6am to 6pm pls send ur Biodata with photo to following mail ID (staffbala5@gmail.com)

100 లీలాండ్ లారీలు ఉన్న ట్రాన్స్‌పోర్ట్ కం.కి వెహికల్ మెకానికల్ ఫోర్‌మెన్ కొరకు 10 సం. అనుభవం సూపర్‌వైజర్స్ కావ॥, వ. 30-40లోపు. 8019011178.

M.S.ఆఫీస్ వర్క్ తెలిసిన ఆఫీస్ అసిస్టెంట్ (F) కావలెను. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత; సంప్ర॥ 16/2 అరండల్‌పేట; గుంటూరు. ✆ 63038 55979.

గుంటూరు అరండల్‌పేట నందు ప్రముఖ హోటల్లో వర్క్ చేయుటకు టిఫిన్ మాస్టర్, హెల్పర్స్, వెయిటర్స్, కెప్టెన్, హోటల్ బాయ్స్ కావలెను. 99009 61963.

గుంటూరు నగరంలో, హెర్బల్ ప్రొడక్ట్స్ సేల్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. 18-30 సం॥లోపు కాంటాక్ట్: 90302 70222.

Vivardha గ్లోబల్ ప్రై.లి, గుంటూరులో ట్యాలీ, MSOffice, GST ఫైలింగ్‌లో min 5 సం॥ అనుభవమున్న అకౌంటెంట్-1 కావలెను. 9989770055.

ప్రముఖ నిర్మాణ సంస్థ నందు పనిచేయుటకు 0-5 సం.ల అనుభవంగల సివిల్ (Civil) ఇంజినీర్స్ మరియు సూపర్‌వైజర్స్ కావలెను. చిరునామా-తుళ్ళూరు(v), గుంటూరు(D) అమరావతి. ✆ 80741 48454/ 90001 23286.

గుంటూరు జిల్లాలోని ప్రముఖ హాస్పిటల్‌కు క్రింది పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు PROలు కావలెను. పర్చూరు, అద్దంకి, చీరాల, బాపట్ల, వేమూరు, రేపల్లె, నరసరావుపేట, వినుకొండ, మాచర్ల, సత్తెనపల్లి, గురజాల, పెద్దకూరపాడు, చిలకలూరిపేట పరిసర ప్రాంతాల్లో కావలెను. సంప్ర: 77968 66666.

దుగ్గిరాల ఆఫీసులో పనిచేయుటకు డిగ్రీ చదివి ఇంగ్లీషు, హిందీలో అనర్గళంగా మాట్లాడి , కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన లేడీ కావలెను. ✆ 73966 46787.

గుంటూరులో ఇన్సూరెన్స్ కంపెనీ మహిళా బ్రాంచ్ కస్టమర్ సర్వీస్ ఛానల్‌లో పనిచేయుటకు వివాహిత మహిళలకు ఉద్యోగ అవకాశం. Qly: డిగ్రీ Age: 21-45సం. జీ: 12 వేలు ఇన్సెంటివ్ 7,500/- ✆ 93979 79111.

గుంటూరు ITC Hotel దగ్గరలోగల ఆఫీస్ నందు కారు, టూవీలర్, ఆఫీస్ కంప్యూటర్ మూడింటిలో అనుభవంకలిగిన వారికి ఉద్యోగం కలదు. ✆ 6305044677, 8886222222.

WANTED
HDFC BANK కొరకు
గుంటూరు & ప్రకాశంజిల్లాలో పనిచేయుటకు
కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
DRA సర్టిఫికెట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి.
లలితా ఫైనాన్స్ లింక్స్
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ.
✆ 9951001348

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబికేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18వేలు. ✆ 95420 47788, 82475 00574.

ఆఫీస్ అసిస్టెంట్ కం మేనేజర్ కంప్యూటర్ నాలెడ్జ్ తో. జీతం నెగోషియబుల్. A.P. కాటన్ అసోసియేషన్, లక్ష్మీపురం, గుంటూరు. పార్వర్డ్ రెజ్యూం. apcottonassociation@gmail.com

వాచ్ మెన్, ఆయా కావలెను. హాస్పటల్ నందు భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. యుర్రాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. 80195 59657, 9949125425, 91334 30333.

బెంగుళూరులో తెలుగు డాక్టర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు: 20 నుండి 45 సం. జీతం 20 వేలు+ భోజనం+ వసతి. ఫోన్: 8106335414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+జీతం. ✆ 96764 91122.

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+ వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 01122, 96769 01122.

Tally అనుభవం సేల్ డేటా ఎంట్రీతో పాటు గుమస్తా వర్క్ చేయుటకు & 10 చదివిన షాప్‌లో డెలివరీ బాయ్స్ కావలెను. 8142842888, 8639348580.

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్, నర్సెస్ (MPHW) వాచ్‌మెన్స్ కావలెను. కొత్తవారికి కూడ ప్రాధాన్యత. అహల్యా నర్సింగ్‌హోమ్, శివాలయంవెనుక, కొత్తపేట, గుంటూరు. 9246427459.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

7 HILLS ఆఫీస్ నందు కంప్యూటర్ ఆపరేటర్-1, Tally అకౌంటెంట్-1, స్టాఫ్(Female) కావలెను. 35 సం॥లోపు. భారత్‌పేట, గుంటూరు. 7288877785.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

రేపల్లె-సజ్జావారిపాలెం భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాలవారు కావలెను. మంచి జీతం+వసతి+ పని నేర్పించబడును. సెల్: 92461 64672.

చైతన్య సాయి పేపర్‌మిల్స్ గుంటూరు ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవమున్న సీనియర్ అకౌంటెంట్ మరియు యడపల్లి నందు సెక్యూరిటీ గార్డ్సు కావలెను. 90595 14555.

సెక్యూరిటీ గార్డులు చందోలులో పనిచేయుటకు కావలెను వ॥ 40Y, చదువు: 10th, డ్యూటి : 12 గం॥, జీతం: 16,800/-. ✆ 95506 06916.

ఒబెన్ ఎలక్ట్రిక్‌బైక్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★టెక్నీషియన్స్ కావలెను. అనుభవం గలవారు సంప్రదించండి. ✆ 99516 66619.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

పబ్లికేషన్స్ బుక్‌వర్క్‌లో 2 సం॥ల పైబడి అనుభవం కల్గిన పేజ్‌మేకర్, ఇన్ డిజైన్ వచ్చిన "ఆపరేటర్లు" కావలెను. ఆ॥జీతం. ✆ 74169 52459.

తెలంగాణ రాష్ట్రం నల్గొండలో వర్క్ సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు కావలెను. అర్హత: ఇంటర్, డిగ్రీ. జీతం: 18,000/-. సంప్ర ✆ 83286 81139.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ రంగంలో అనుభవం కల్గిన "మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను & డెలివరీ బాయ్స్ కావలెను. ✆ 87902 33667.

శ్రీ శివ డిజిటల్స్ నందు పనిచేయుటకు ఫోటోషాపు, DTP వచ్చిన సీనియర్స్ Male/Female కావలెను. ఉప్పుబజారు, తెనాలి. ✆: 9618171384, 9849620254.

గుంటూరు, చుట్టుగుంట దగ్గర, మిర్చి ఎక్స్‌పోర్ట్స్ నందు పని చేయుటకు గుమస్తా కావలెను. శాలరీ: 10-12k. 97057 15211.

రియల్ ఎస్టేట్ నందు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఫ్రెషర్స్/ ఎక్స్‌పీరియన్స్. ఆకర్షణీయమైన రాబడి+ ఇన్సెంటివ్స్ కలవు. ✆: 83416 56190.

కొరిటెపాడు క్రొత్త టీ షాప్‌లో పనిచేయుటకు టీ మాస్టర్ (స్త్రీ/పు), హెల్పర్స్ (స్త్రీ/పు) కావలెను. క్రొత్తవారికి ట్రైనింగ్ ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం. స్త్రీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. ✆ : 88976 57999.

కాకానిలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్సు & సూపర్‌వైజర్ కావలెను. 12 Hrs. DUTY. ఆసక్తిగలవారు సంప్ర: శ్రీనివాస్: 8830536175, రవి: 8099941234.

స్టాఫ్ కావలెను. ఆటోమొబైల్స్ రంగంలో పనిచేయుటకు గుంటూరు లోకల్ (M) వ్యక్తులు. MSఏజెన్సీస్ ఆటోనగర్, ఉ॥ 9.30-8.00 PM, వ:20-30 సం॥ జీ:11వేలు-12వేలు డైరెక్ట్. 9394154995.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు స్త్రీ పు కావలెను. సంప్ర॥ 63029 61665.

గుంటూరు నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు Sanskrit (PGT/TGT) టీచర్ కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. ✆ 99085 20110.

గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం ఉన్న కార్ డ్రైవర్ కావలెను. అనుభవమునుబట్టి జీతం ఇవ్వబడును. 9985237668.

R.K ఇంజనీరింగ్ కాలేజీ నందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం+ భోజనం +ఉచిత వసతి కల్పించబడును. కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ, 97014 73399.

గుంటూరు, కృష్ణనగర్‌లో మా ఇంట్లో వుండుటకు ఏ బాదరా బంధీలేని ఆడమనిషి కావలెను. ✆ 93933 33444, 91212 91913.

గుంటూరు, కొత్తపేట, నవీన్ హాస్పిటల్ నందు నర్సింగ్ స్టాఫ్, క్యాషియర్, ఫార్మసిస్ట్ పోస్టులకు వేకెన్సీలు కలవు. సంప్రదించగలరు. ✆ 94934 38552.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్ లో పనిచేయుటకు స్టోర్‌కీపర్, ఫ్లోర్ సూపర్‌వైజర్, కిచెన్ సూపర్‌వైజర్, టి & కాఫీ మాస్టర్, స్టాల్ మరియు మౌరి, క్లీనింగ్ పనివారు కావలెను. ✆ 63050 54647.

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. ✆ 9666242777.

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి జూనియర్ ఇంజనీర్స్ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్) Junior Engineers (Electronics and Instrumentation) అవసరం. అర్హత: B.Tech/ M.Tech Engineers స్థానం: బాపట్ల, బయోడేటా పంపగలరు: info@udayaquaconnects.com

WANTED DUTY DOCTORS
Eligibility: MBBS / Allied sciences
For Krishna Children's Hospital at Bose centre, Kothapet, Guntur. Ph: 0863-2221461.
WhatsApp: 98486 60848
Mail: krishnachildrenshospital.1990@gmail.com

కావలెను
SALES Executive / Promoter / Consultant
SERVICE Executive / Promoter / Consultant
APPLY WITH RESUME
SIVA MEDICAL SYSTEMS
13-2-70/A, 2nd Lane, Gunturivari Thota, Kothapeta, Guntur - 522 001.
Cell: +91 - 707 777 6550. hr@sivamedicalsystems.in / sivamedicalsystems@gmail.com
WANTED

Vallhabha
VALLHABHA MILK require
Sales Executives (Milk & Milk Products)
Location: Vijayawada, Guntur, Ponnur, Tenali, Mangalagiri, Kurnool and Gadwal.
Graduates with good communication skills, Freshers or 2-3 years experienced candidates in FMCG / Dairy sector for selling Milk and Dairy products. MBA Freshers are aslo eligible. Salary Negotiable for Deserving Candidates. Interested Candidates may contact immediatly.
Cell: 9030111497
email: hr@vallhabhamilk.com

FACULTY/ TEACHERS

Wanted Teachers: Eng, Maths, Physics, Chemistry, Biology, Social, Hindi, Pri-Primary- Sri Vidhathri World School. ✆ 8019676724.

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 99489 89979.

డ్రైవర్ కావలెను: హెవి వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన గుంటూరు లోకల్ డ్రైవర్ కన్న స్కూల్ వ్యాను నడుపుటకు కావలెను. ✆ 94406 44248.

ENGINEERING

Engineer for consulting firm in Guntur specializing in designing of R.C.C and Steel Structures. Civil B. tech / Diploma holders with proficiency in Auto Cad may please send their resume to: silparupamguntur@gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

బాపట్ల
•బాపట్ల •రేపల్లె •వేమూరు

కోర్టులో శిక్షలు పడేలా కృషి

బాపట్ల, న్యూస్‌టుడే: హత్యలు, పోక్సో, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, ఎన్డీపీఎస్ కేసుల విచారణ కోర్టుల్లో సత్వరమే పూర్తయి శిక్షలు పడేలా పోలీసు అధికారులు కృషి చేయాలని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోర్టు ట్రయల్ సమయంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించటంపై అవగాహన కల్పించారు. కోర్టుల్లో కేసుల ఛార్జిషీట్లు సకాలంలో దాఖలు చేయాలన్నారు. సమన్లు సకాలంలో అందజేసి వాయిదాలకు సాక్షులు హాజరయ్యేలా చూడాలన్నారు. డీసీఆర్బీ డీఎస్పీ బాలమురళీకృష్ణ, ఎస్బీ సీఐ నారాయణ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

వెండి సామగ్రి అందజేత

అర్చకులకు అందజేస్తున్న దాత

కూచిపూడి, (అమృతలూరు), న్యూస్‌టుడే: కూచిపూడి రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి రూ.1.55 లక్షల విలువైన వెండి చఠారి, పళ్లెం, గంధపు గిన్నెలను శనివారం గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగులు దాసరి వెంకట్రావు, శివకుమారి దంపతులు దేవస్థానం ఈవో శివరామకృష్ణ ప్రసాద్ సమక్షంలో అర్చకులు కోఠర్, శ్రీనివాసరావులకు అందించారు. ఈవో దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
బాపట్ల: 80085 73141, రేపల్లె: 80085 73136, వేమూరు: 91107 83738

? ఖాజీపాలెం ప్రధాన రహదారి నుంచి నాంచారమ్మ ఆలయానికి వెళ్లే సీసీ రోడ్డుపై నీరు నిల్వటంతో ఇబ్బందిగా ఉంది. - **నాగేంద్రబాబు, ఖాజీపాలెం**

✓ సిబ్బందితో వెంటనే నీరు తొలగించి సమస్య పరిష్కరిస్తాం. - **శివకుమార్, కార్యదర్శి, ఖాజీపాలెం**

-న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

వృక్షాలు తొలగించారు
స్పందనకు వందనం

కర్లపాలెం, న్యూస్‌టుడే: కర్లపాలెం-బాపట్ల జిల్లా కేంద్రానికి పోతానవారి పాలెం వెళ్లే రోడ్డు సమీపంలో చెత్త, వృక్షాలు వేస్తున్నారని ఈనాడులో ఈనెల 1న మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు పరిశీలించి సిబ్బందిని పంపి రహదారి పక్కన వేసిన చెత్త, వృక్షాలు తొలగింపజేశారు.

20 వీధిదీపాలు ఏర్పాటు

రేపల్లె అర్బన్: రేపల్లె 18వ వార్డు శివారు ఎన్టీఆర్ నగర్‌లో పలుచోట్ల వీధిదీపాలు వెలగడం లేదు. సమస్యను ఈనెల 1న మేమున్నాం.. మీకు తోడుగా శీర్షిక ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన ఏఈ శామ్యూల్ శనివారం కార్మికులను పంపి 20 వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.

మెరుగైన సదుపాయాల కల్పనే లక్ష్యం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని కమిషనర్ కార్ల సాంబశివరావు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఈనాడు ఆధ్వర్యంలో మేమున్నాం..మీకు తోడుగా వేదికగా ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణవాసులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అన్నింటికీ సానుకూలంగా స్పందించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి దృష్టి సారించారన్నారు. సాధారణ, 15వ ఆర్థిక సంఘం, బీపీఎస్, మున్సిపల్ నిధులు రూ.6 కోట్లతో సిమెంటు రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులు చేస్తున్నామని తెలిపారు. మూడు పార్కుల అభివృద్ధితో పాటు ఓపెన్ ఎయిర్ జిమ్ ఏర్పాటు చేయడమని, ప్రణాళిక ప్రకారం మరింత అభివృద్ధి చెందేలా దృష్టి సారించామని తెలిపారు.

? రేపల్లె 12వ వార్డు కల్యాణ మండపం సమీపం నుంచి ఉప్పుడి రోడ్డు వరకు రోడ్డు నిర్మించాలి. **-లక్ష్మీసాంబశివరావు**

✓ ప్రతిపాదనలు సిద్ధం చేశాం. త్వరలో పనులు ప్రారంభించేలా సన్నాహాలు చేస్తున్నాం.

? రేపల్లె 15వ వార్డు ప్రసాదం వారి వీధిలో మురుగునీటి సదుపాయం కల్పించాలి. **-ఆదిత్య**

✓ పరిశీలించి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

సమస్య వింటున్న కమిషనర్ సాంబశివరావు

ఈనాడు మీతోడు

? పెదకూరగాయల మార్కెట్ పక్కనున్న ఖాళీ స్థలంలో వ్యర్థాలు వేయడంతో పరిసరాలు దుర్గంధ వస్తున్నాయి. **-నాగేశ్వరరావు, రాంబాబు**

✓ ఖాళీస్థలంలో మొక్కలు నాటించి చుట్టూ ఫెన్సింగ్ వేయించేలా సన్నాహాలు చేస్తున్నాం. వ్యర్థాలు వేసేందుకు డంపర్లు ఏర్పాటు చేస్తున్నాం.

? 10వ వార్డు సింగం బసవ పున్నయ్యవీధి శివారు రోడ్డు లోతట్టుగా ఉండి వర్షం వస్తే నీరు నిలుస్తున్నాయి. **-రామారావు, స్థానికుడు**

✓ రూ.8 లక్షలతో రోడ్డు నిర్మిస్తాం.

? రేపల్లె 28వ వార్డు శివారులో మూడు చేతిపంపులు పాడయ్యాయి. **-రామయ్య**

✓ చేతిపంపులకు మరమ్మతులు చేయిస్తాం.

? తుపాను నేపథ్యంలో కురిసిన భారీ వర్షాలకు ఎన్టీఆర్ నగర్‌లో నీరు నిలిచి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **-వెంకటేశ్వరరావు, జానీ, నాంచారయ్య**

✓ మోటార్లు ఏర్పాటు చేయించి ఇప్పటికే నీరు తోడిస్తున్నాం.

? వర్షం కురిస్తే రేపల్లె ఓపెన్ థియేటర్ ప్రాంగణంలో నీరు నిలిచి చిత్తడిగా మారుతోంది. ప్రాథమిక పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. **-సాంబశివరావు**

✓ ప్రాంగణాన్ని మెరక చేసేలా చర్యలు తీసుకుంటాం.

సృజన చాటారు.. బహుమతులు గెలిచారు

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ బ్రిజేష్

బాపట్ల: ఈనాడు ఆధ్వర్యంలో బాపట్ల ప్రోడిజీ విద్యాలయంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం పోటీల్లో 8,9,10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులు హనీషా దుర్గ, మోక్షిత సాయి, లీజా ఆలివ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ బ్రిజేష్ బహుమతులు అందజేశారు.

జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం పర్యటన

అమృతలూరు, న్యూస్‌టుడే: జిల్లా వైద్య విభాగం టాస్క్‌ఫోర్స్ బృందం శనివారం అమృతలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించింది. నివేదాయలు-1 పరిధిలో ఆరోగ్య ఉపకేంద్ర దస్త్రాలను పరిశీలించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలతో సమావేశం నిర్వహించి పోషకాహారం, చేతుల శుభ్రత, రోగనిరోధక శక్తి తదితర అంశాలను వివరించారు. వీరికి రక్తపరీక్షలు నిర్వహించారు. బృందంలో లక్ష్మణ్, మల్లికార్జున ఉన్నారు.

పేదలకు ఆర్థిక భరోసా

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, న్యూస్‌టుడే: పేదల సేవ కార్యక్రమం ద్వారా సమాజంలో అట్టడుగు వర్గాలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించిందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని జెస్సీపేటలో లబ్ధిదారులకు ఆయన శనివారం పింఛన్ల సొమ్ము పంపిణీ చేశారు. పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి, తెదేపా నేతలు పాల్గొన్నారు.

చెరుకుపల్లి, బాపట్ల టౌన్: చెరుకుపల్లి మండలం, బాపట్ల మండలం ఎంపీడీవోలు షేక్ మహబూబ్ సుభానీ, బి. బాబూరావు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

దాతతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రక్తదానం ప్రాణదానంతో సమానమని రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తమిచ్చిన వారు ప్రాణదాతలవుతారన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన 20 మందిని అభినందించారు. సీఐ మల్లికార్జునరావు, ఎస్సై రాజశేఖర్, రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె శాఖ చైర్మన్ వసంతం వీరరాఘవయ్య, సూపరింటెండెంట్ పృథ్వీగణేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె సీడీపీవోకు ఉత్తమ పురస్కారం

సీఎం చంద్రబాబు నుంచి పురస్కారం అందుకుంటున్న సుచిత్ర

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో ఉత్తమ సేవలు అందించిన రేపల్లె సీడీపీవో సుచిత్ర శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి పురస్కారం అందుకున్నారు. విపత్తు తీవ్రంగా ఉన్న వేళలో రేపల్లె పట్టణం, మండలంలోని 15 మంది గర్భిణులు, 18 మంది బాలింతలను తన వాహనంలో పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టారు. వారం రోజుల్లో డెలివరీ అయ్యే గర్భిణులను ప్రభుత్వ వైద్యశాలల్లో చేర్పించారు. విధినిర్వహణలో అంకిత భావం, సమన్వయం, నాయకత్వానికి గాను ఈ పురస్కారానికి ఎంపిక చేశారని సుచిత్ర తెలిపారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

చెరుకుపల్లి: విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య మహిళలు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని ఎంపీపీ దావులూరి వెంకట లలితకుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో ఎస్.వి.రమణ, డిప్యూటీ ఎంపీడీవో విజయబాబు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: చెరుకుపల్లి మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షురాలు బచ్చు నాగమహాలక్ష్మి ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంగా సంత బజారులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి అర్పించారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

చుండూరు, కొల్లూరు, న్యూస్‌టుడే: కొల్లూరుకు చెందిన సునీత, చుండూరు మండలం దుండిపాలెనికి చెందిన డి.ఫణీంద్రరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ప్రైవేటు వైద్యశాలలో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. వీరు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వారికి వరసగా రూ. 2.25లక్షలు, రూ. 50వేల సాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే ఆనందబాబు గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు.

పాడి రైతులకు అండగా ప్రభుత్వం

దాణా అందజేస్తున్న తెదేపా నేత అనగాని శివప్రసాద్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: తుపాను కారణంగా నష్టానికి గురైన పాడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెదేపా నేత అనగాని శివప్రసాద్ అన్నారు. రేపల్లె ఏరియా పశు వైద్యశాలలో శనివారం తుపాను ప్రభావిత గ్రామాలు గంగడిపాలెం, రాజుకాల్వ, లంకెవానిదిబ్బ, కొత్తపాలెం, దిండి పాడి రైతులకు ప్రభుత్వం సరఫరా చేసిన 20 టన్నుల దాణా ఒక్కో రైతుకు 50 కేజీల బస్తా పంపిణీ చేశారు. దెబ్బతిన్న పశువుల చావిడికి రూ.5 వేలు, మేకలు, గొర్రెలు మృతి చెందితే రూ.7500, ఆవులు, గేదలకు రూ.50 వేల చొప్పున పరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.

ది కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్

Karur Vysya Bank

బుద్ధం బ్రాంచ్, 216-సైనె వెల్లటూరు రోడ్, పెట్రోల్ పాస్పిటల్ ప్రక్కన, బుద్ధం గ్రామం, కర్లపాలెం మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522111

ముందస్తు అమ్మకపు నోటీసు

[illegible]

క్ర.సం.	ఋణ సౌకర్యం	అకౌంట్ నెంబర్	తే.05.10.2025 నాటికి బకాయి మొత్తం
1	వర్కింగ్ లోన్ సెక్యూర్డ్	4851926000000027	రూ.33,08,349.00

[illegible]

గమనిక : ఒకవేళ మీరు ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు మొత్తం బకాయిలను అన్ని ఖర్చులు మరియు ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి భవిష్యత్ వడ్డీని చెల్లించడంలో విఫలమైతే, ఆస్తి రిజర్వుడ ధర, వేలం తేదీ మొ॥ పూర్తి వివరాలతో కూడిన ప్రత్యేకమైన వేలం/అమ్మకం ప్రకటింపబడుతుంది.

ప్రదేశం : బుద్ధం
తేది : 01.11.2025

సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

ఇలా ఉంటే పంటలు మునగాల్సిందే!

మండలంలోని చింతాయపాలెం, పెదగొల్లపాలెం, పేరలి, పేరలిపాడు, నర్రావారిపాలెం పంచాయతీల పరిధిలోని పొలాల్లో మురుగు పోయేందుకు ఏర్పాటు చేసిన పేరలిపాడు డ్రెయిన్ అధ్వానంగా మారింది. కాలువ పలుచోట్ల పూడిపోవడంతో పాటు గుర్రపుడెక్క, తూటికాడతో నిండి ఉండటంతో మురుగు ప్రవహించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుపాను ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నీట మునిగాయని, కాలువ అధ్వానంగా ఉండటంతో నీరు బయటకు పోయే మార్గం లేదని వారు వాపోతున్నారు. ఈ విషయంపై డ్రైనేజీ ఏఈ భరద్వాజ మాట్లాడుతూ.. గుర్రపుడెక్క, తూటికాడ వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. **-న్యూస్‌టుడే, కర్లపాలెం**

శిథిల భవనంతో ఇబ్బందులు

మండలంలోని అప్పికట్లలో ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో శిథిలావస్థకు చేరిన భవనం ఉంది. గతంలో ఆ భవనంలో పాఠశాల నిర్వహించారు. కొంతకాలం గ్రంథాలయంగా కూడా ఉపయోగించారు. ప్రస్తుతం వినియోగించడం లేదు. దానిపై చెట్లు మొలిచి కూలేందుకు సిద్ధంగా ఉంది. పాఠశాల ప్రాంగణంలో ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. వెంటనే దానిని కూల్చాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, బాపట్ల టౌన్**

నాడు గుంతలుగా.. నేడు సాఫీగా

వేమూరు నుంచి చావలి వెళ్లే రహదారి ఆరు కిలోమీటర్ల మేర ఉంది. ఇది అయిదేళ్ల క్రితం అధ్వానంగా మారింది. వైకాపా పాలనలో రహదారి గురించి పట్టించుకున్న నాథులు లేరు. దీంతో రోడ్డుపై రెండడుగులలోతున గుంతలు పడ్డాయి. ఈ మార్గం గుండా చావలితోపాటు పెరవలి, పెరవలిపాలెం, కోడుపర్రు గ్రామాలకు చెందిన వారు వేమూరు వస్తారు. ఇంత ప్రాధాన్యత కలిగిన రహదారి సంగతి గత పాలకులకు పట్టలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత ఈ రహదారిని అభివృద్ధి చేశారు. ప్రజలకు వెతలు తీరాయి.

-న్యూస్‌టుడే, వేమూరు

అవీ ఇవీ

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె సబ్‌స్టేషన్లో విద్యుత్తు మరమ్మతుల దృష్ట్యా రేపల్లె పట్టణం, రేపల్లె, నగరం, నిజాంపట్నం మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సరఫరా ఉండదని ఈఈ భాస్కరరావు తెలిపారు. వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

తుపాను బాధితుల్లో సంతోషం నింపిన ప్రభుత్వం

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : తుపాను పరిస్థితులను ముందుగా అంచనా వేసి పార్టీలకు అతీతంగా పునరావాస కేంద్రాలకు తరలించి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చేసి, నిత్యావసర సరకులు, నగదు అందజేయడంతో తుపాను బాధితులు సంతోషంగా ఉన్నారని మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గ్లోరి యానెట్ అన్నారు. మండలంలోని సంగుపాలెం, పిట్టలవానిపాలెంలో శనివారం తుపాను బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేశారు.

నిత్యావసర సరకుల అందజేత

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : మండలంలోని అప్పికట్ల గ్రామంలో తహసీల్దారు సలీమా తుపాను బాధితులకు శనివారం నిత్యావసర సరకులు అందించారు. 25 కిలోల బియ్యం, కందిపప్పు, పంచదార, ఉల్లి, బంగాళాదుంపలు కిలో చొప్పున, వీటిలో పాటు కిలో నూనె అందజేశారు.

15న వన సమారాధన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె గరువు రోడ్డు మాగంటివారి తోటలో ఈనెల 15న కాకతీయ కమ్మ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన సమారాధన నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి కమ్మ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారని, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లోని కమ్మ సోదర, సోదరీమణులు తప్పకుండా వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

గృహాలను చుట్టుముట్టిన నీటిని తొలగించండి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పల్లపు ప్రాంతాల్లో గృహాలను చుట్టుముట్టిన నీటిని తొలగించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మురుగుడు సత్యనారాయణ కోరారు. భట్టిప్రోలు, అద్దేపల్లిలోని లోతట్టు ప్రాంతాల్లో సీపీఎం బృందం శనివారం పర్యటించింది. అధికారులు వెంటనే మోటార్ల ద్వారా నీటిని తొలగించి ఆ ప్రాంత వాసులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆదుకుని నిత్యావసర సరకులు అందజేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా కార్తిక శుద్ధ ఏకాదశి పూజలు

పాండు రంగస్వామి ఆలయంలో..

మూడు నామాల రూపం

కార్తిక శుద్ధ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శనివారం రేపల్లె, బాపట్ల, వేమూరు నియోజకవర్గాల్లోని శివాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో ఉదయం 5 గంటలకే స్వామివార్లకు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో రాత్రి వేళ ఆలయంలో రెండు కోట్ల ఒత్తులతో దీపోత్సవం, 75 కిలోల కర్పూర హారతి నిర్వహించారు. బాపట్ల పట్టణంలోని చీలురోడ్డు పాండురంగ స్వామి, ఉమామహేశ్వర, ఆంజనేయస్వామి, పోలేరమ్మ ఆలయాల్లో త్రిశూల, శివలింగం, ఓం, పద్మం, శంఖు చక్రాలు, మూడు నామాలు, నాగుపాము రూపంలో భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు. **-న్యూస్‌టుడే బృందం**

దీపోత్సవంలో భక్తులు

ప్రత్యేక పూజల్లో మహిళలు

డ్రోన్‌తో నిఘా పక్కా

డీఎస్పీ రామాంజనేయులుకు డ్రోన్ అందజేస్తున్న ప్రతినిధి నరేంద్ర

బాపట్ల, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి ఉత్సవం సందర్భంగా సూర్యలంక సముద్ర తీరంలో భక్తుల భద్రత కోసం డ్రోన్లతో పక్కాగా నిఘా నిర్వహించనున్నట్లు డీఎస్పీ రామాంజనేయులు అన్నారు. సతీష్ ఫుడ్‌పార్క్ అధినేత, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పోలీసు శాఖకు డ్రోన్ పరికరాన్ని అందించారు. డీఎస్పీకి సంస్థ ప్రతినిధి నరేంద్ర డ్రోన్‌ను అందజేశారు. పోలీసు శాఖకు దాతల సహకారంతో డ్రోన్లు సమకూర్చుతున్నట్లు డీఎస్పీ తెలిపారు.

పైర్లపై పడిన చెట్లు తొలగించరూ..

ఇటీవల వచ్చిన మొంథా తుపానుకు హైదరపేట నుంచి సమ్మెటవారిపాలెం వరకు ఉన్న భారీ గానుగ చెట్లు రోడ్డు వెంబడి నేలకూలాయి. అధికారులు రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి వాహనాల ప్రయాణానికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. కానీ పంట పొలాల్లోని వరి పైర్లపై పడిన చెట్లను వదిలేశారు. పొలాల్లో చిన్న చెట్లు, కూలిన కొమ్మలను స్థానిక రైతులు తొలగించుకున్నారు. సమ్మెటవారిపాలెంలో పిట్టు శివన్నారాయణ రెడ్డి, హైదరపేట సమీపంలో మరో రైతు పొలంలో నేలకూలిన రెండు భారీ చెట్లను అలాగే పైర్లపై వదిలేశారు. అధికారులు వెంటనే వాటిని తొలగించాలని రైతులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, బాపట్ల టౌన్**

మల్లేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన

అలంకరణలో మల్లేశ్వరస్వామి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : శ్రావణమాసం పురస్కరించుకొని స్థానిక భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో దేవస్థానం ట్రస్టీ కొడాలి శంకరరావు ఆధ్వర్యంలో శనివారం స్వామికి లక్ష బిల్వార్చన పూజా మహోత్సవం నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో మారేడు దళాలతో పూజలు జరిపారు. పద్మశాలీయ సంఘీయులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా అభయాంజనేయుని విగ్రహ ప్రతిష్ఠ

అభయాంజనేయుని ఏక శిలా విగ్రహం

నగరం, న్యూస్‌టుడే: నగరం శ్రీరామ మందిరంలో అభయాంజనేయ స్వామి ఏకశిలా విగ్రహ ప్రతిష్ఠ శనివారం ఉదయం 10 గంటల 51 నిమిషాలకు పండితుల వేద మంత్రోచ్చారణలు, వేలాది మంది భక్తుల మధ్య వైభవంగా జరిగింది. నగరం ప్రధాన కూడలిలో సుమారు 13 అడుగుల ఏకశిల విగ్రహానికి వేద పండితులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి ఘనంగా ప్రతిష్ఠించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తెదేపా నేత అనగాని శివప్రసాద్ ప్రతిష్ఠ మహోత్సవం తిలకించి అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు రూ.50 వేలు విరాళం అందించారు.

ప్రకటన

మా క్లయింట్, రూరల్ ఎన్విరాన్మెంటల్ ఏక్షన్ ఫర్ కమ్యూనిటీ హెల్త్ (రీచ్) Regd. Society No.594/1982 హైదరాబాద్, జనరల్ సెక్రటరీ శ్రీ ఎల్చూరి పాపారావు, తండ్రి లేట్ లూకా గారి తరపున ఈ ప్రకటన జారీ చేయడమయినది.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి మా క్లయింట్ సొసైటీకి చెందినది. ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి నందు అనిర్దిష్టం, అవిభాజ్యం సగ భాగం ఆస్తిని లేటు కుసుమపాల్ గారి యొక్క వారసులు మా క్లయింట్ సొసైటీకి రిజిష్టరు దాన పట్టా ద్వారా సర్వ హక్కులతో చెందజేసి స్వాధీనం చేసినారు. మిగిలిన అనిర్దిష్టం, అవిభాజ్యం సగ భాగం ఆస్తిని లేటు గోన ఎబినైజర్ శామ్యూల్ గారు ది.21-12-2021 తేదీన వ్రాసి ఇచ్చిన వీలునామా ద్వారా సదరు గోన ఎబినైజర్ శామ్యూల్ గారి మరణానంతరం మా క్లయింట్ సొసైటీకి సర్వ హక్కులతో దఖలు పడినది. కావున పైన చూపబడిన రెండు దస్తావేజుల ద్వారా మా క్లయింట్ సొసైటీకి ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి సర్వ హక్కులతో దఖలు పడినది.

అయితే, సదరు గోన ఎబినైజర్ శామ్యూల్ గారి మరణానంతరం, వారి భార్య అయిన గోన మాధవి గారు, గోన ఎబినైజర్ శామ్యూల్ గారి వీలునామా ద్వారా దఖలు పడిన సదరు అనిర్దిష్టం, అవిభాజ్యం సగ భాగం ఆస్తిని మా క్లయింట్ సొసైటీకి స్వాధీనం చేయకుండా కాలయాపన చేయడం వలన మా క్లయింట్ సొసైటీ సదరు గోన మాధవి మరియు వారి సంతతి పైన గౌరవ బాపట్ల ఆరవ జిల్లా కోర్టులో O.S.No.85/2025 నెంబర్ దావా వేసినారు. ఆ దావా ప్రస్తుతం విచారణలో ఉన్నది.

అయితే ఇటీవల సదరు **గోన మాధవి** గారు ఈ షెడ్యూల్ ఆస్తిపై ఎలాంటి హక్కులు లేకుండా, తప్పుడుగా ప్రజలను మోసం చేస్తూ, ఈ షెడ్యూల్ ఆస్తిని అమ్మేందుకు మరియు ఇతరులకు అద్దెకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు మా క్లయింటుకు సమాచారం అందినది.

కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా.... ఎవరైననూ ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి నందు అక్రమముగా ప్రవేశించినను మరియు సదరు గోన మాధవితో ఈ షెడ్యూల్ ఆస్తిపై ఏమయినా లావాదేవీలు (Transactions) జరిపిననూ, అవి చట్టపరంగా చెల్లవు. మరియు మా క్లయింటును ఏ విధంగానూ బైండ్ చేయవు. కావున అటువంటి వారిపై, మా క్లయింట్ సొసైటీ చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. కావున తెలియజేయడమయినది.

SCHEDULE

Bapatla District - Bapatla Registration District - Bapatla (R.O) (Previously Guntur District, Narasaraopet Registration Districts Bapatla Sub-District) Bapatla Municipality, Old Ward No.6; New ward No.11, Old S.No.664/2C2, R.S.NO.664-2AI, 5th Locality, nearest Door No. 5-2-1/5,

Item No.1: an extent of 278.3 Square Yards of site together with R.C.C. Ground floor Building therein situated within the following boundaries :

East: Land of Chenchayya - 77 Links **South:** Karlapalem Road -72 Links **West:** Land of Subba Rao - 74 Links **North:** Item No.2 to some extent, site of others to some extent- 79 Links

Within the above boundaries an extent of 278.3 Square Yards of site together with R.C.C.Ground floor Building therein with all kinds of easementary rights.

Item No.2: an extent of 435.6 Square Yards of site together with Building therein, bounded by:

East: Land of Vysyas-141 Links **South:** Item No.1 to some extent, site of others to some extent-64 Links **West:** Site of Ramanand-141 Links **North:** Site of Addanki Subbarao - 64 Links.

Within the above boundaries an extent of 435.6 Square Yards site together with RCC Ground Floor Building therein with all kinds of easementary rights.

Within the above boundaries total two item comes to an extent of 713.9 Square Yards site together total 5896 Square Feet R.C.C. Ground floor Building therein with all kinds of easementary rights.

GVL NARASIMHAM
B. RAMALINGA SARMA
K.Rohan
ADVOCATES, KAKINADA. Ph: 9848073538
B. KAMAL KUMAR
ADVOCATE, BAPATLA

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

ఏకాదశి పూజలు

యద్దనపూడి, చిన గంజాం, పర్చూరు, సంతమాగులూరు న్యూస్‌టుడే: యద్దనపూడి మండలం చింతపల్లిపాడులోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో కార్తిక మాస శుక్ల ఏకాదశి ప్రత్యేక పూజలను శనివారం ఘనంగా నిర్వహించారు. చినగంజాం భావనారాయణస్వామి ఆలయంలో శ్రీవారికి లక్ష తులసి దళాలు సమర్పించి, పూజలు చేశారు. పర్చూరు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి సమేత శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతమాగులూరు మండలం వెల్లలచెరువు కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో మూలవిరాట్‌ను విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెల్లలచెరువు కల్యాణ వేంకటేశ్వరుడు

నేడు విద్యుత్తు నిలిపివేత

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలోని దామావారిపాలెం, హోండా షోరూం, ఏఎస్ రాజీ పెట్రోల్ బంక్, భవానీ సెంటర్, కాకాని పాలెం రోడ్డుకు తూర్పు వైపు ఆదివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ ఎం.దామోదర్ తెలిపారు.

ఛార్జీల తగ్గింపు అమలు

నవంబరు నుంచి విద్యుత్తు ఛార్జీల తగ్గింపు(ట్రూ డౌన్ ఛార్జీస్) అమలు చేస్తున్నట్లు అద్దంకి విద్యుత్తు శాఖ అధికారులు శనివారం తెలిపారు.

వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం పునరావాస కేంద్రంలోని 35 మంది బాధితులకు ఆరు రకాల నిత్యావసరాలను శనివారం అందజేసినట్లు తహసీల్దార్ ప్రభాకరరావు తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు పొద వీరయ్య, సర్పంచి రాయని ఆత్మారావు, ఎంపీడీవో ధనలక్ష్మి, ప్రత్యేకాధికారి ప్రశాంత్, ఏపీఎం పెదసుబ్బారావు, ఏఈ దాసు, డీటీ సురేష్, ఆర్ఐ దానియేలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ విద్యే ధ్యేయం

మేదరమెట్ల: సమాజంలో ప్రతి ఒక్కరికీ విద్యను అందించడమే ఉల్లాస్ పథకం ప్రధాన ఉద్దేశమని పథకం జిల్లా సమన్వయకర్త టి.శ్రీనివాసరావు అన్నారు. కొరిశపాడు వెలుగు కార్యాలయంలో శనివారం కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటి వరకు మండలంలో ఎంతమందికి శిక్షణ అందించారో వివరాలు తెలుసుకున్నారు.

పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం

చక్రాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే: పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని చక్రాయపాలెం ఎస్సీ కాలనీలో పింఛన్ల పంపిణీకి శనివారం ఆయన హాజరయ్యారు. మంత్రికి తెదేపా మండల కార్యదర్శి గోగునమూడి రాజశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నరేంద్ర ఆధ్వర్యంలో మహిళలు హారతి ఇచ్చి, స్వాగతం పలికారు. ఓ వృద్ధురాలి సూచన మేరకు విద్యుత్తు తీగల ఎత్తు పెంచనున్నట్లు మంత్రి తెలిపారు. కాలనీకి చెందిన కె.హనుమంతరావు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు స్థితిని గమనించిన మంత్రి గొట్టిపాటి చలించారు. తక్షణం ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించాలని, అందుకు అయ్యే ఖర్చును తాను భరించనున్నట్లు వివరించారు.

జె.పంగులూరు: మండలంలో 7827 పింఛన్లకు ఉండగా 7400 మందికి పంపిణీ చేసినట్లు ఎంపీడీవో కె.స్వరూపరాణి తెలిపారు. ముప్పవరంలో తెదేపా అద్దంకి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు గరిమిడి జగన్మోహనరావు పింఛన్లు అందజేశారు.

బల్లికురవ: మండలంలోని వైదనలో లబ్ధిదారులకు ఎంపీడీవో కుసుమకుమారి పింఛన్లు పంపిణీ చేశారు. నేత పోగుల చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు పాల్గొన్నారు.



చక్రాయపాలెం వద్ద పింఛను నగదు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి

చీరాల, న్యూస్‌టుడే: పింఛన్లు వృద్ధులలో భరోసానిస్తున్నాయని వారి వ్యక్తిగత అవసరాలకు తోడ్పాటునిస్తున్నాయని మున్సిపల్ ఛైర్మన్ ఎం. సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం లబ్ధిదారులకు పింఛన్ల నగదు పంపిణీ చేశారు.

విజయనగర్‌కాలనీ(మార్టూరు), న్యూస్‌టుడే: అభివృద్ధి సంక్షేమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. శనివారం మార్టూరు మండలం విజయనగర్ కాలనీలో పింఛన్ల పంపిణీ నిర్వహించారు. ● కారంచేడులో పింఛన్లను నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్. లవన్న పంపిణీ చేశారు.

నేల వంతెనలు.. జలగండాలు

మార్టూరు, యద్దనపూడి, ఇంకొల్లు, పర్చూరు, న్యూస్‌టుడే

దశాబ్దాల నాడు వాగులపై నిర్మించిన నేల వంతెనలు, చప్టాలు ప్రమాదకరంగా మారాయి. సాధారణ పరిస్థితుల్లో రాకపోకలు సాగించేందుకు వీలుగా ఇవి ఉన్నా.. చినుకురాలితే వరద నీరు చేరి ప్రమాదాలకు నెలవుగా నిలుస్తున్నాయి. ఫలితంగా నాలుగైదు రోజులు ఆయా గ్రామాల మధ్య రాకపోకలు స్తంభిస్తున్నాయి. పాలకులు, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తిచేస్తున్నారు.

పోలూరు వద్ద వరద నీటి ఉద్ధృతికి వంతెన, పొలాలు, రోడ్డు ఏకమై ఇలా..

మార్టూరు, యద్దనపూడి మండలాల్లో..

వర్షాల సమయంలో మార్టూరు వాగు, పర్చూరు వాగు, తొండి వాగు, ఉప్పాగు ప్రవాహ ఉద్ధృతికి రాజుగారిపాలెం- మార్టూరు, డేగరమూడి- జాతీయ రహదారి, యద్దనపూడి- చిలుకూరివారిపాలెం, చిలుకూరివారిపాలెం- వింజనంపాడు, పోలూరు- జాగర్లమూడి రోడ్డు, తనుబొద్దివారిపాలెం- చిమటావారిపాలెం, పూనూరు- చింతగుంట పాలెం, యనమదల- అనంతవరం గ్రామాలకు రాకపోకలు నిలిచినట్టే. నేల వంతెనల పైకి 15-20 అడుగుల ఎత్తుమేర ఎగువ నుంచి వరదనీరు చేరుతోంది. గతంలో పోలూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు పోలూరు వంతెనపై వరద నీటిలో గల్లంతై శవాలుగా తేలారు. యనమదల సమీపంలో ద్విచక్ర వాహనదారుడు నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడంతో స్థానికులు తాళ్ల సాయంతో రక్షించారు. డేగరమూడి వాగులో పర్చూరు ప్రాంత వ్యక్తి కొట్టుకుపోయి ముళ్లపొదలను పట్టుకుని కేకలు వేయగా సమీపంలోని గ్రానైట్ కార్మికులు నిచ్చెన, తాడు సాయంతో రక్షించారు.

ఇంకొల్లు, కారంచేడు ప్రాంతాల్లో..

కారంచేడు మండలం తిమిడితపాడు- స్వర్ణ, స్వర్ణ- దగ్గుబాడు, ఇంకొల్లు మండలంలో దుద్దుకూరు- ఇంకొల్లు, వంకాయలపాడు- దగ్గుబాడు మధ్య పాతమద్రాసు ట్రంక్ రోడ్డుపై వరద నీరు భారీగా చేరడంతో గుంటూరు- ఒంగోలు మధ్య పలు ప్రాంతాల్లో రాకపోకలు స్తంభిస్తున్నాయి. అత్యవసర పనులపై వెళ్లేవారు వరద నీటిని దాటేందుకు యత్నించి ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. ఈ ఏడాది పర్చూరు మండలంలో గర్నెపూడి- అన్నంబొట్లవారిపాలెం మధ్య తొండివాగు ఉగ్రరూపం దాల్చింది. పర్చూరు వాగు వద్ద ప్రవాహంలో ఓ వ్యక్తి గల్లంతవడంతో డ్రోన్ సాయంతో పోలీసులు అతడిని రక్షించారు.

హైలెవల్ వంతెనల నిర్మాణంతోనే..

నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు మెరుగైన రాకపోకలు సాగించడమే కాక, ప్రాణనష్టం వాటిల్లకుండా ఆయా ప్రాంతాల్లో చప్టాలు, లోలెవల్ వంతెనల స్థానంలో హైలెవల్ వంతెనలు నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తిచేస్తున్నారు. వర్షాల సమయంలో వాగులు పొంగినా రాకపోకలు సజావుగా సాగుతాయని, అత్యవసర పనులపై ప్రయాణించే వారికి మేలు చేకూరుతుందని కోరుతున్నారు.

మురుగు నీటి సమస్యకు మోక్షం లేదా?

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని కొప్పెరపాడు ఎస్సీ కాలనీలో సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచని మురుగు సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ మురుగు నీరు నామ్ రహదారిపై గల కల్వర్టు కింద నుంచి వెళ్లి, రోడ్డు అవతలి వైపు ఉన్న మురుగు కాలువలో కలిసేది. కాలక్రమేణా కాలువ ఆక్రమణకు గురికాగా మురుగు ముందుకు కదలడంలేదు. దీంతో కాలనీ ప్రజలు ఈ సమస్యకు పరిష్కారం చూపేవారు లేరా అంటూ వాపోతున్నారు.

కల్వర్టు వద్ద నిలిచిన నీరు

నిలిచిన సిగ్నల్స్.. ప్రజల ఇబ్బందులు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముప్పవరంలో ఓ ప్రైవేట్ కంపెనీ మొబైల్ టవర్ వద్ద తుపాను నేపథ్యంలో కురిసిన వర్షంతో నీరు నిలిచిపోవడంతో కింద గల పరికరాలు దెబ్బతిన్నాయి. దీనికి మండలంలోని పంగులూరు, రేణింగవరం, కొండమంజులూరులో ఉన్న టవర్లు అనుసంధానమై ఉన్నాయి. దీంతో ఆ కంపెనీ సెల్ వినియోగదారులకు సిగ్నల్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ బ్యాంకు దీనిపై ఆధారపడటంతో కార్యకలాపాలూ కొనసాగక వినియోగదారులను తరువాత రమ్మని పంపుతున్నారు. సిగ్నల్స్‌ను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

గాలులకు కూలిన నియంత్రిక

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో వీచిన గాలులకు విద్యుత్తు స్తంభాలు దెబ్బతినడమే కాక దిమ్మెలపై అమర్చిన నియంత్రికలు కూలి, నేలమీద పడ్డాయి. కొండమూరు- ముప్పవరం రహదారి మధ్యలో వ్యవసాయ కనెక్షన్ నియంత్రిక ఇలా కూలింది. దీన్ని తిరిగి పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.

ఆలోచనాశక్తికి ప్రేరణ 'చిత్రలేఖనం'

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న పాఠశాల ప్రతినిధులు

అద్దంకి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆలోచనాశక్తికి ప్రేరణ చిత్రలేఖనం అని కాకానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్‌సీ. హెచ్. గురవయ్య అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో 'మీకు నచ్చిన పండుగ'పై చిత్రలేఖనం పోటీలు శనివారం నిర్వహించారు. దీనిలో ఎం. అజయ్‌కుమార్, కత్తి మహేష్, జి.శ్రావ్యలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' అందించిన బహుమతులు పంపిణీ చేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, ఉపాధ్యాయులు కామేశ్వరశర్మ, విష్ణుప్రసాద్, వాణి, విజయలక్ష్మి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పంటల నమోదు ప్రక్రియ

కుంకుబాడు(అద్దంకి), న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా మొక్కజొన్న, మినుము పంటలకు ఎక్కువగా నష్టం జరిగినట్లు రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని కుంకుబాడు వద్ద రైతు సాగు చేసిన లేత మొక్కజొన్న ఈదురు గాలులకు నేలకొరిగింది. దీనికి గింజ పూర్తిస్థాయిలో రాదని, బూజు పడుతుందని మంత్రి, ఎంపీ దృష్టికి రైతు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంటల నమోదు ప్రక్రియను పారదర్శకంగా జరిపించాలని ఏడీఏ ఎఫ్రాయింకు సూచించారు.

కాలువ ఒడ్డునూ వదలని అక్రమార్కులు

ఎన్.టి.ఆర్. నగర్(అద్దంకి), న్యూస్‌టుడే: పట్టణంలో ఆక్రమణలు కాదేదీ అనర్హం అన్న రీతిలో సాగుతున్నాయి. ఎన్టీఆర్ నగర్‌కు ఉత్తరం దిక్కులో ఇతరులెవరూ ఆక్రమించకుండా, ఊర చెరువుకు మురుగునీరు పారుదల అయ్యేలా కాలువ తవ్వారు. కాలువ ఒడ్డునే గుర్తు తెలియని అక్రమార్కులు ఏకంగా సిమెంటు ఇటుకలతో నిర్మాణం జరిపేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ విషయమై తహసీల్దార్ జి.శ్రీచరణ్ మాట్లాడుతూ తక్షణం ఆక్రమణను తొలగిస్తామన్నారు.

సిద్ధం చేసిన సిమెంటు రాళ్లు

దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు

మార్టూరు, పర్చూరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుదని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. శనివారం మార్టూరులోని విజయనగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి, వంట గదిని ప్రారంభించారు. పర్చూరు మండలంలోని నాగులపాలెం, ఉప్పుటూరు, వీరన్నపాలెం, పోతుకట్ల, కొమర్నేనివారిపాలెం గ్రామాల్లో ముంపునకు గురైన పొలాలను, దెబ్బతిన్న ఇళ్లను, కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ నియోజకవర్గంలో వరి, పత్తి, మినుము, పెసర, మొక్కజొన్న, జూట్ పంటలకు నష్టం జరిగిందన్నారు. పాడైన రహదారులకు వెంటనే మరమ్మతులు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు.

● ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్టూరు క్యాంపు కార్యాలయంలో, పర్చూరులోని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి, విగ్రహానికి ఎమ్మెల్యే ఏలూరి నివాళులర్పించారు. ● ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బొల్లాపల్లి గ్రామానికి చెందిన ఎం.హర్షవర్ధన్‌కు రూ.లక్ష, ఇంకొల్లుకు చెందిన ఎల్.శ్రీకాంత్‌కు రూ.2 లక్షల ముందస్తు పత్రాలు అందించారు. ● రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఉప్పుటూరుకు చెందిన రాఘవయ్య, సింగమ్మ దంపతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పోతుకట్ల-వీరన్నపాలెం మధ్య కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

మేదరమెట్ల, న్యూస్‌టుడే: ? మేదరమెట్ల మిద్దెలడొంక రోడ్డులో మురుగునీరు రోడ్డుపై పారుతోంది. నడిచేందుకు ఇబ్బందిగా ఉంది. సమస్యను పరిష్కరించగలరు. - స్థానికులు
✔ మిద్దెల డొంకలో మురుగు కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. త్వరలోనే మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేందుకు కృషి చేస్తాం.
- లక్ష్మీకాంత్, పంచాయతీ కార్యదర్శి, మేదరమెట్ల

సంతమాగులూరు, న్యూస్‌టుడే: ? సజ్జాపురం నుంచి ఏల్చూరు వెళ్లే మార్గంలో ఊరి చివర చప్టా కాలువలో పిచ్చి మొక్కలు పెరిగి, పూడిక చేరింది. వర్షం కురిసినప్పుడు నీరు నిలిచి, రోడ్డు కోసుకుపోతోంది. కాలువ పూడికతీత పనులు చేపట్టాలి. - స్థానికులు ✔ స్థానిక కాలువల స్థితిగతులపై అధికారులకు నివేదించాం. తాజాగా గ్రామస్థులు తెలిపిన సమస్యను పరిశీలించి, పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం. - వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి, సజ్జాపురం

సంతమాగులూరు, న్యూస్‌టుడే: ? స్థానిక మాబునగర్ బీసీ కాలనీలో రెండు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. పంచాయతీ అధికారులు స్పందించి వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలి. - స్థానికులు, ఏల్చూరు ✔ తక్షణం పరిశీలిస్తాం. వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తాం.
- పూర్ణచంద్, పంచాయతీ కార్యదర్శి, ఏల్చూరు

వెలిగిన వీధి లైటు

స్పందనకు వందనం

వేటపాలెం, న్యూస్‌టుడే: గ్రంథాలయం వీధిలో ఉన్న మహాలక్ష్మమ్మ చెట్టు ఎదురుగా ఉన్న ఎల్ఈడీ పెద్ద లైటు వెలగడంలేదని గతనెల 27న ఆ ప్రాంతవాసులు 'మేమున్నాం...మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి సురేంద్ర అక్కడ లైటు బాగుచేయించారు

తెలుగువారి ఆత్మగౌరవం చాటిన శ్రీరాములు

చీరాల, న్యూస్‌టుడే: తన ప్రాణ త్యాగంతో తెలుగువారి ఆత్మగౌరవాన్ని, త్యాగాన్ని దేశవ్యాప్తంగా చాటి ప్రత్యేక రాష్ట్రం సాధించిన అమరజీవి పొట్టిశ్రీరాములని ఛైర్మన్ ఎం.సాంబశివరావు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పురపాలక సంఘం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కమిషనర్ రషీద్, డీఈ రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు.

❑ భాజపా నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎంవీ రమణారావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల వెంకటేశ్వరరావు, సుబ్బారావు, శరత్‌కుమార్, వేముల వెంకటేష్ పాల్గొన్నారు. ❑ జనసేన నాయకులు గూడూరి శివరామప్రసాద్, ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నివాళులు అర్పిస్తున్న భాజపా నాయకులు

వేటపాలెం, న్యూస్‌టుడే: వేటపాలెం యూనియన్ బ్యాంకు వద్ద ఉన్న శ్రీరాములు విగ్రహానికి రావూరిపేట ఫ్రెండ్స్ అసోసియేషన్, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. విగ్రహం ఆధునికీకరణ పనులకు తెలుగు యువత అధ్యక్షుడు దొగుపర్తి బాలకృష్ణ భూమి పూజ చేశారు. మంచికంటి వెంకటేశ్వరరావు, కొత్త శ్రీనివాసరావు, మాజేటి వెంకట సుబ్బారావు, ఊటుకూరి శ్రీనివాసరావు, పొన్నూరు శ్రీనివాసరావు, శ్రీరాం తేజ, పేర్ల సుమన్, చుండూరు నాగాంజనేయులు పాల్గొన్నారు.

అద్దంకి, న్యూస్‌టుడే: రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో పాతబస్టాండ్ కూడలి వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పించారు. బాచిన శివధర పూర్ణచంద్రరావు, అళహరి హరిప్రసాద్, తమ్మన శ్రీనివాసరావు, ఊటుకూరి రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇడుపులపాడు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: ఇంకొల్లు మండలం ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరాములు చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు పేరిరెడ్డి నివాళులర్పించారు.

విద్యుత్తు శాఖకు రూ.6.50 లక్షలకు పైగా నష్టం

సంతమాగులూరు, న్యూస్‌టుడే: తుపాను కారణంగా సంతమాగులూరు మండలంలో విద్యుత్తు శాఖకు రూ.6.50 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు ఏఈ దీపక్‌రెడ్డి శనివారం తెలిపారు. మండలంలో 80కి పైగా స్తంభాలు పడిపోయినట్లు చెప్పారు. కుందుర్రు చెరువు పొలాల్లో మినహా మిగతా గ్రామాల్లో పడిపోయిన స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

విశేష సేవలకు అవార్డులు

పర్చూరు, న్యూస్‌టుడే: తుపాను వరదలో చిక్కుకున్న 20 మందిని, ప్రమాదవశాత్తూ వాగులో పడిన ఓ వ్యక్తిని సకాలంలో స్పందించి ప్రాణాలతో సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన పర్చూరు పోలీసులకు ప్రత్యేక సేవా అవార్డు దక్కినట్లు ఎస్సై జీవీ చౌదరి తెలిపారు. శనివారం రాత్రి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, తనతో పాటు పోలీస్‌స్టేషన్ సిబ్బందికి ప్రశంసాపత్రాన్ని, రివార్డును అందజేసినట్లు చెప్పారు.

❑ పర్చూరు పంచాయతీ కార్యదర్శి ఎ.మస్తానరావు, నూతలపాడు సచివాలయం-1 డిజిటల్ అసిస్టెంట్ పి.గోపిలు శనివారం సీఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా సేవా అవార్డులు పొందారు. ఎ.మస్తానరావును, గోపిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందించారు. మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

ఎస్పీతో పర్చూరు పోలీస్ సిబ్బంది

సామాజిక సేవకులకు సత్కారం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావంతో పాటు సామాజిక సేవలో పాలు పంచుకున్న ప్రతినిధులను ఇంకొల్లు రోటరీ క్లబ్ సత్కరించింది. ఇంకొల్లు ఎస్సై గుడిపల్లి సురేష్, ఆదర్శ పాఠశాల టీచర్ అనంతలక్ష్మి, దగ్గుబాడుకు చెందిన చుండి చినమస్తాన్‌రావు (సామాజిక కార్యకర్త), యూనియన్ బ్యాంకు మేనేజర్ వలేరు రవిబాబులను సన్మానించారు. కట్టావారిపాలేనికి చెందిన కీర్తి పురిటి నొప్పులతో బాధపడుతున్న సమయంలో తన వాహనంలో వైద్యశాలకు తరలించి, కీర్తిని ఆమెకు జన్మించిన కవల పిల్లల ప్రాణాలు కాపాడిన ఎస్సై సురేష్‌ను రోటరీ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. నాగభైరు శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సన్మానితులతో రోటరీ ప్రతినిధులు

ప్రమాదకర మలుపు

వేటపాలెం, న్యూస్‌టుడే: వేటపాలెం మండలం నాయునిపల్లి వద్ద 216 జాతీయ రహదారిలో ప్రమాదకర మలుపు ఉంది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు దీనిపై రాకపోకలు సాగిస్తుంటాయి. తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా అధికారులు ఈ ప్రాంతాల్లో కనీసం హెచ్చరిక బోర్డులు పెట్టలేదు. ఇకనైనా స్పందించి ఇటువంటి మలుపుల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని వాహన చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గండిని పూడ్చరూ..

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో కురిసిన వర్షాలకు మండలంలోని చందలూరు-గంగవరం మధ్య రోడ్డుకు గండి పడింది. చందలూరు నుంచి గంగవరం మీదుగా ఇంకొల్లు వెళ్లడానికి రైతులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణం అధికారులు స్పందించి గండిని పూడ్చి, రాకపోకలు పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

వేటపాలెం, న్యూస్‌టుడే: స్థానిక బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కె. గాయత్రి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఉమ్మిటి వేణుగోపాలరావు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఒంగోలులోని డీఆర్ఆర్ఎం ఉన్నత పాఠశాలలో అండర్-17 రాష్ట్రస్థాయి వాలీబాల్ ఎంపికల్లో ప్రతిభ చూపి, అర్హత సాధించినట్లు చెప్పారు. బాలికను వ్యాయామోపాధ్యాయులు దేవభిక్షం, శ్రావణి, ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడాకారిణితో ఉపాధ్యాయులు

రైతులు అధైర్యపడొద్దు

పర్చూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్. లవన్న చెప్పారు. శనివారం మండలంలోని నూతలపాడు గ్రామంలో పంట పొలాలను ఏవో కె.భాస్కరరావుతో కలిసి ఆయన పరిశీలించారు. జరిగిన పత్తి, వరి, మొక్కజొన్న పొలాలను పరిశీలించి, ఈ-క్రాప్ ఆధారంగా నష్టపరిహారం నివేదికలు తయారు చేయాలని మండల వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు. వేమవరంలో నష్టపోయిన పత్తి పంటను ఏవో శనివారం పరిశీలించారు.

రైతులతో కలిసి పొలాలు పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్ లవన్న

❑ ఉప్పుటూరులో పునరావాస కేంద్రాల్లోని ప్రజలకు శనివారం నిత్యావసర సరకులను డిప్యూటీ కలెక్టర్ ఎస్.లవన్న, తహసీల్దార్ పి.బ్రహ్మయ్యలు పంపిణీ చేశారు.

❑ కారంచేడు మండలం స్వర్ణలో ముంపునకు గురైన పొలాలను ఏడీఏ ప్రవీణ, ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ తిరుమలశెట్టి శ్రీహరి పరిశీలించారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మిరప పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా పంటలను కాపాడుకోవచ్చని ఉద్యాన శాఖాధికారి దీప్తి అన్నారు. మండలంలోని బూధవాడ, జనకవరం గ్రామాల్లో దెబ్బతిన్న మిరప, మినుము పంటలను మండల ప్రత్యేకాధికారి ఎం. అనంతరాజు, ఎంపీడీవో కె.స్వరూపరాణితో కలిసి దీప్తి పరిశీలించారు.

నివేదికలు త్వరగా పూర్తి చేయండి

బల్లికురవ, న్యూస్‌టుడే: పంట నష్టం

సమస్యల పరిష్కారానికే తొలిప్రాధాన్యం

అద్దంకి, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చక్రాయపాలెం, కొటికలపూడి, కుంకుబాడు, మోదేపల్లి గ్రామస్థులతో ఆయన మాట్లాడారు. విద్యుత్తు సమస్యతో ఇబ్బంది పడుతున్న చక్రాయపాలెం గ్రామస్థుల విషయమై గ్రామీణ ఏఈ ఆర్‌వీ.ఎస్.శివ ప్రసాద్‌తో మాట్లాడారు.

తూటుకాడ తొలగింపు

కారంచేడు: కారంచేడు-చీరాల మధ్య రొంపేరు కుడి కాలువలో వరద నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకంగా మారిన తూటుకాడ, గుర్రపుడెక్క తొలగింపు పనులు శుక్ర, శనివారాల్లో నిర్వహించారు. పొక్లెయిన్‌తో వీటిని తొలగించారు. కృష్ణా పశ్చిమడెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధర్ ఆధ్వర్యంలో పనులు సాగాయి.

తక్షణమే ఆదుకోండి

పర్చూరు: మొంథా తుపానుతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త గాదె మధుసూదనరెడ్డి కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. పొలాలు, గృహాల్లో నిలిచిన నీటిని బయటకు పంపేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

జొన్నతాళిలో అయ్యప్ప నామస్మరణ

మార్టూరు: జొన్నతాళిలో శనివారం రాత్రి గ్రామస్థుడు గురుస్వామి అంబటి సాంబశివరావు 26వ పడిని పురస్కరించుకుని బొడ్డురాయి కూడలిలో భారీ ఎత్తున అరటి ఓడెలతో మూడు మండపాల పడిని ఏర్పాటు చేశారు. దీక్షాపరులు భజనలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెట్ ఉచిత శిక్షణ ప్రారంభం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల యూటీఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయులకు ఉచిత టెట్ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు భాషా సాహిత్యంపై భిక్షాలబాబు అవగాహన కల్పించారు. వారం రోజుల పాటు ఇదే అంశంపై రాత్రి 7.30 నుంచి 8.30 వరకు తరగతులు ఉంటాయని, అనంతరం సైకాలజీ, ఆంగ్లంపై శిక్షణ ఉంటుందని శిక్షకులు శ్రీరాం శ్రీనివాస్, మీర్జాన్ తెలిపారు.

డిప్యూటీ డీఈవో గంగాధర్ తనిఖీ

బల్లికురవ, న్యూస్‌టుడే: బల్లికురవలో విద్యా వనరుల కార్యాలయాన్ని శనివారం చీరాల డిప్యూటీ డీఈవో డి.గంగాధర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పాఠశాల్లో బోధన ప్రగతిని, మధ్యాహ్న భోజన పథకం అంశాలు పరిశీలించారు. వీటిపై పలు వివరాలను ఎంఈవో-2 కె.రమేష్‌బాబును అడిగి తెలుసుకున్నారు.

రహదారుల అభివృద్ధికి కృషి చేస్తా

పర్చూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా అడుసుమల్లికి చెందిన కారుమంచి కృష్ణ నియమితులయ్యారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మార్టూరు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు.

ఇద్దరు విద్యార్థుల అదృశ్యంపై ఫిర్యాదు

అద్దంకి, న్యూస్‌టుడే: వసతి గృహం నుంచి పాఠశాలకు వెళ్లాల్సిన ఇద్దరు పదో తరగతి విద్యార్థుల కనిపించడం లేదు. ఈ సంఘటన శనివారం అద్దంకిలో చోటుచేసుకుంది. పట్టణంలోని ఓ వసతి గృహం నుంచి ఉన్నత పాఠశాలకు విద్యార్థులు వెళ్లారు. ఇద్దరు మాత్రం అటు బడికి వెళ్లలేదు, ఇటు వసతి గృహానికి రాలేదు. మధ్యాహ్నం భోజన సమయంలో ఈ విషయాన్ని గుర్తించిన వసతి గృహ వార్డెన్ వాకబు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. రాత్రి తొమ్మిది గంటల వరకు ఎలాంటి ఆచూకీ తెలియరాలేదు. ఆ మేరకు వసతి గృహ వార్డెన్ అద్దంకి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రూ.50 వేల విలువైన వస్తువులు చోరీ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: వన్‌గ్రామ్ దుకాణంలో చోరీపై యజమాని ఒకటో పట్టణ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... రాజస్థాన్‌కి చెందిన మంగళారామ్ దర్బార్ రోడ్డులో ఉన్న స్టేట్ బ్యాంకుకు సమీపంలో వన్‌గ్రామ్ దుకాణం నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి పది మంది మహిళలు వచ్చి పలు రకాల వస్తువులు అడగడంతో వాటిని చూపించారు. ఈ సమయంలో దాదాపు రూ.50 వేలు విలువ చేసే హారాలు, చైన్లు వారు తస్కరించారు. మహిళలు వెళ్లిన తరువాత సీసీ కెమెరా చూడగా అందులో వారు వస్తువులు చోరీ దృశ్యాలు నమోదయ్యాయి. దీంతో బాధితుడు సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయడంతో మహిళా ఎస్సై జి. రాజ్యలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

(c) eenadu

aha@eenadu.in

ఆహా!

క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ ఇలా!

చెఫ్ స్పెషల్

పిల్లలు కుకీస్‌ను చాలా ఇష్టపడతారు. అందులోనూ క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ అయితే.. చూసేందుకు ఆకర్షణీయంగా, రుచిలో అద్భుతంగా ఉండి మరింత నచ్చేస్తాయి. వాటిని సులువైన పద్ధతిలో ఇలా చేసి చూడండి.

కావలసినవి: అన్‌సాల్టెడ్ బటర్ - కప్పు, పంచదార పొడి - ముప్పావు కప్పు, వెనిలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూన్, మైదాపిండి - 2 కప్పులు, ఉప్పు - చిటికెడు, పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలు (ఆన్‌లైన్‌లో దొరుకుతాయి) - అర కప్పు చొప్పున, వైట్ చాక్లెట్ - అలంకరించేందుకు

తయారీ: క్రాన్‌బెర్రీలను ముక్కలుగా కోసి ఉంచాలి. వెడల్పాటి పాత్రలో వెన్న, పంచదార పొడి, వెనిలా ఎక్స్‌ట్రాక్ట్, ఉప్పు వేసి ఎలక్ట్రిక్ మిక్సర్‌తో నాలుగు నిమిషాల పాటు బాగా కలపాలి. అందులో కొంచెం కొంచెం మైదా వేస్తూ బీట్ చేయాలి. మొత్తం కలిసిపోయి, మెత్తటి పిండి తయారయ్యిందని అనుకున్నాక.. పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలను జోడించాలి. ఆ పిండిని రెండు భాగాలు చేసి పాలిథిన్ కాగితంలో చుట్టి రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. రెండు గంటల తర్వాత పిండిని బయటకు తీసి.. పావు అంగుళం మందం ఉండేలా గుండ్రంగా లేదా, చతురస్రంగా కుకీస్ చేసుకోవాలి. వాటిని బేకింగ్ షీట్ మీద ఒకదానికొకటి తగలకుండా పరిచినట్లు అమర్చాలి. అవెన్‌ను 160 డిగ్రీల సెల్సియస్ వద్ద ప్రీహీట్ చేసి.. 12 నిమిషాలు బేక్ చేయాలి. చల్లారాక.. వైట్ చాక్లెట్‌ను చిలకరించాలి. అంతే.. రుచికరమైన కుకీస్ రెడీ.

‘వాసూ! నీకు రెండ్రోజులు తిండి పెట్టకుండా మాడ్చాలిరా’ అన్నాను.
‘పర్లేదు, మిల్క్‌షేక్‌లు తాగి బతికేస్తాగానీ.. నాకెందుకురా శిక్ష? అసలు నువ్వు వంట చేసినందుకేగా ఇంత ప్రస్తావన!’ అన్నాడు వాసు.
‘నువ్వు డిస్టర్బ్ చేయడం వల్ల.. ఉప్పు రెండుసార్లు వేశాను’ ఉక్రోషంగా అన్నాను.
‘ఆడటం తెలిసేపోతే తబలా సరిగ్గా లేదన్నారట. నేను కంగారెట్టిన్నావ్ ‘నువ్వు మరీ అండర్‌ఎస్టిమేట్ చేయకు. మాస్టర్‌షెఫ్‌ని కావాల్సినంతైతే’
‘వాల్లేగానీ.. ఇంతకీ కూర పనికొస్తుందా?’
‘రవిస్తే పస్తే! ఇవాళ టీ మానేయ్! ఈ పాలు కూరలో పోస్తే ఉప్పు బ్యాలెన్సయిపోతుంది’
‘లేదు తలనొప్పిగా ఉంది, టీ కావాల్సిందే’
‘సరే.. పెరుగుందా?’
‘పెరుగూ లేదు, పనీరూ లేదు’
‘పోనీ.. పాల ప్యాకెట్ తీసుకురా ఫ్రీజ్’
‘నాకు మీటింగ్ ఉందని చెప్పాగా! కావాలంటే నువ్వే తెచ్చుకో’ అనేసి వాసు స్నానానికి వెళ్లిపోయాడు.

ఇక లాభంలేదని కొంచెం కారం వేశా. ఊహూ ఉప్పు తగ్గలేదు. చింతపండు జోడించా. లాభం లేకపోయింది. కరివేపాకు కారం కనిపిస్తే వేశా.. అయినా బాగాలేదు. శనగపిండి కోసం వెతికా.. ఊహూ మా అమ్మ పంపిన ఎంచక్కా సరుకులన్నీ డబ్బాల్లో వరుసగా సర్దుతుంది. మేం బ్రహ్మచారులం.. శతమర్కటాల్లా.. ఎప్పుడూ దూకుళ్లే తప్ప.. కుదురుగా, నిదానంగా ఉండటం మాకెక్కడ వీలవుతుంది? ఏది కావాలన్నా ప్యాకెట్ తెచ్చుకోవడం, అవసరమైనంత ఉపయోగించి, మిగిలిందాన్ని అలాగే ఉంచేస్తాం. దాంతో వంటింటి గట్టుమీద, కింద గోడ పొడుగునా బియ్యం, పప్పులు, ఉప్పు, పసుపు, గరంమసాలా, కూరగాయలు.. ఇలా డజన్ల కొద్దీ పొట్లాలూ, కవర్లూ. ఒక్కోటి విప్పి చూడటం, లేదని పక్కన విసిరేయడం.. మొత్తానికి శనగపిండి కాదు గానీ బియ్యప్పిండి దొరికింది. ఓ గుప్పెడు వేశా.. ఉడుకు కవతే చిరాకేసి గ్లాసుడు నీళ్ల పోశా. తీరా ఉప్పూ లేదూ, కారం లేదూ.. కనీసం కూరలా కూడా లేదు.. నీళ్లచారులా తయారైంది. విరక్తిగా స్టవ్ ఆఫ్ చేశాను. ఆకలితో సరిపెట్టేసుకోవాలని వాసుని బుజ్జగించాను. డబ్బాల్లో అన్నం, ఆవకాయ పచ్చడి వేసుకుని ఆఫీసుకు బయల్దేరాను- ‘ఈ ఆడోళ్లు ఎళ్ల తరబడి పద్ధతిగా వంటెలా చేస్తారో?!’ అనుకుంటూ.

– రతన్‌బాబు గుమ్మడి, హైదరాబాద్

వనంలో విందు

కార్తికమాసంలో పూజలు, పెళ్లిళ్ల కోలాహలంతో పాటు ఊరూ వాడా వనభోజనాల సందడి కనిపిస్తుంది. మనసుకు నచ్చిన ఆత్మీయులతో కలిసి పచ్చటి చెట్ల మధ్య పంచభక్ష్య పరమాన్నాలు తింటుంటే.. అంతకంటే ఆనందం ఇంకేముంటుంది! మీ వనభోజనంలో వీటిని చేర్చుకుని చూడండి...

అలసంద వడలు

కావలసినవి: అలసందలు - కప్పు, బియ్యప్పిండి - 4 స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు - పావు స్పూన్, మొక్కజొన్న పిండి - ఒకటిన్నర టేబుల్ స్పూన్, అల్లం ముద్ద, జీలకర్ర - స్పూన్ చొప్పున, ఉల్లిపాయ - 1, పచ్చిమిర్చి - 2, కొత్తిమీర తరుగు - పావు కప్పు, నూనె - వేయించేందుకు సరిపడా

తయారీ: అలసందలను కడిగి, నానబెట్టాలి. నాలుగు గంటల తర్వాత ఉప్పు చేర్చి.. గ్రైండ్ చేయాలి. పిండిని వెడల్పాటి పాత్రలోకి తీసి.. పసుపు, అల్లం ముద్ద, జీలకర్ర, సన్నగా తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో గారెలు చేసి.. కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని టిష్యూ కాగితం మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చుకుంటుంది. కరకరలాడే అలసంద వడలు కొబ్బరి లేదా పల్లీ పచ్చడితో తింటే వహ్వా అనిపిస్తాయి.

క్యారెట్ గులాబ్‌జామ్

కావలసినవి: పంచదార - 250 గ్రాములు, పాలు - 200 ఎం.ఎల్, యాలకులు - 4, క్యారెట్లు - 600 గ్రా, మిల్క్ పౌడర్ - 100 గ్రా, నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు, ఉప్మారవ్వ - 5 టేబుల్ స్పూన్లు, నూనె - వేయించేందుకు సరిపడా, పిస్తా పలుకులు - 2 స్పూన్లు



తయారీ: పంచదారలో 200 ఎం.ఎల్ నీళ్లు, యాలకులు చేర్చి సన్న సెగ మీద కలియతిప్పుతుండాలి. కొంచెం చిక్కగా అయ్యాక దించేసి పక్కనుంచాలి. క్యారెట్లను కడిగి.. పీల్ చేసి.. గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. క్యారెట్ ముద్దను వేయించాలి. అది వేగిన తర్వాత పాలు, రవ్వ జతచేసి.. కలియబెడుతుండాలి. పాలన్నీ ఇగిరిపోయి.. పొడిపొడిలాడుతున్నప్పుడు మిల్క్ పౌడర్ జోడించి.. ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. దగ్గరగా అయ్యాక సెగ తీసేసి.. ఆరేడు నిమిషాల పాటు చల్లారనివ్వాలి. ఈ మిశ్రమంతో చిన్న బాల్స్‌లా చేసి కాగుతున్న నూనెలో దోరగా వేయించాలి. వాటిని పంచదార సిరప్‌లో వేసి, పిస్తా పలుకులు చల్లాలి. అవి ఓ గంట నానితే చాలు.. నోరూరించే క్యారెట్ గులాబ్‌జామ్ రెడీ.

పనస పులావ్



కావలసినవి: బాస్మతి బియ్యం - 2 కప్పులు, పనసకాయ ముక్కలు - 3 కప్పులు, పెరుగు - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, నెయ్యి - టేబుల్ స్పూన్, ఉల్లిపాయలు - పెద్దవి 2, టొమాటో - 1, పుదీనా, కొత్తిమీర తరుగు - గుప్పెడు చొప్పున, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒకటిన్నర స్పూన్, పచ్చిమిర్చి - 4, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర, కచ్చాపచ్చా దంచిన మిరియాలు, పులావ్ పౌడర్ - స్పూన్ చొప్పున, పసుపు - అర స్పూన్, యాలకులు - 3, లవంగాలు - 5, దాల్చినచెక్క - అంగుళం ముక్క, స్టార్‌మొగ్గ - 1, జాపత్రి - కొద్దిగా, బిర్యానీ ఆకులు - 2, జీడిపప్పులు - 10, నిమ్మరసం - పావు స్పూన్

తయారీ: పనసకాయ ముక్కలను నీళ్లలో వేసి ఉంచాలి. బియ్యం కడిగి ఓ పావుగంట నానబెట్టాలి. కుక్కర్‌లో నూనె, నెయ్యి వేడిచేసి.. బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క, స్టార్‌మొగ్గ, యాలకులు, లవంగాలు, జాపత్రి, జీలకర్ర, మిరియాలు, జీడిపప్పులు, వేయాలి. అవి వేగాక పుదీనా, ఉల్లి తరుగు, టొమాటో, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు, పనసకాయ ముక్కలు జతచేసి.. కలియతిప్పుతుండాలి. అవి కాస్త వేగాక.. ధనియాల పొడి, గరంమసాలా, పసుపు, ఉప్పు, పులావ్ పౌడర్, పెరుగు వేసి కలపాలి. నిమిషం తర్వాత బియ్యం, తగినన్ని నీళ్లు జోడించి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. కుక్కర్ మూత తీసి.. కొత్తిమీర తరుగు, నిమ్మరసం చల్లితే పనస పులావ్ పూర్తయినట్లే. ఇందులోకి కీరదోస రైతా సూపర్‌గా ఉంటుంది. ఈ లెక్కల ప్రకారం అవసరం మైనంత మోతాదులో చేసుకోవాలి.

కీళ్లనొప్పులను తగ్గిస్తాయివి!

ఆహారం ఆరోగ్యం

అనేక పదార్థాల్లో నువ్వులు ఉపయోగిస్తాం. ఇవి రుచిలోనే కాదు.. పోషకవిలువలు అందించడంలోనూ అదుర్స్! ● నువ్వులను మన ఆహారంలో చేర్చుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ● ఎముకలకు పటుత్వం వస్తుంది. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ● ఆయుర్వేద వైద్యంలో వీటిని మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు. ● రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తంలో చక్కెర స్థాయి క్రమద్దంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. ● ముఖానికి మెరుపు వస్తుంది. చర్మం ముడతలు పడకుండా అరికడతాయి కాబట్టి వయసు మీదపడినట్లుండదు. ● నువ్వుల్లో ప్రొటీన్లు, విటమిన్లు, విస్తారంగా ఉంటాయి. ● వేయించిన నువ్వుల కంటే నానబెట్టిన లేదా మొలకెత్తినవి మరీ మంచివి.

బ్రెడ్డు బంగాళదుంపలతో చిరుతిండి

పాకకవంట

మనందరికీ సాయంత్రమయ్యేసరికి ఏవో చిరుతిళ్లు కావాలనిపిస్తుంది. అలాంటప్పుడు మిర్చిబజ్జీ, సమోసా, పకోడీల్లాంటివి చేస్తాం లేదా తెప్పించుకుంటాం. ఎప్పుడూ అవేనా అనిపించకుండా కొంచెం ప్రత్యేకమైన స్నాక్స్ కావాలంటే ‘ఆలూ ట్రయాంగిల్స్’ బాగుంటాయి.

ఈ చిరుతిండి కోసం.. బంగాళదుంపలు - 4, బ్రెడ్ స్లైసులు - 6, ఉప్పు - రుచికి తగినంత, అల్లం పచ్చిమిర్చి ముద్ద - స్పూన్, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ - అర స్పూన్ చొప్పున, బియ్యప్పిండి - 2 టేబుల్ స్పూన్లు, మొక్కజొన్న పిండి - టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు - గుప్పెడు, నూనె - వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో నీళ్లలో ముంచి తీసిన బ్రెడ్ స్లైసులను, ఉప్పు, అల్లం పచ్చిమిర్చి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ జతచేసి కలపాలి. ఇప్పుడు బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి కూడా వేసి ఉండలు కట్టకుండా మరోసారి కలపాలి. ఈ మిశ్రమంతో కాస్త మందమైన రొట్టెలు చేసి.. త్రిభుజాల్లా కట్ చేయాలి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే.. కరకరలాడే చిరుతిండి సిద్ధమైపోతుంది. ఈ ‘ఆలూ ట్రయాంగిల్స్’ పల్లీ లేదా పుదీనా పచ్చడితో తింటే సూపర్‌గా ఉంటాయి. ఒకసారి ప్రయత్నించి చూడండి.. ఇంట్లో అందరికీ నచ్చేస్తాయి.

– వి.రోహిత, హైదరాబాద్

ఉత్తమ సేవలకు పురస్కారాలు

సీఎం నుంచి జ్ఞాపిక అందుకుంటున్న ఎమ్మెల్యే కొండయ్య, అద్దంకి సీఐ సుబ్బరాజు, ఎంవీఐ రంగారావు, డీఈ ధనలక్ష్మి

చీరాల, బాపట్ల, అద్దంకి, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో తక్షణం స్పందిస్తూ సహాయ చర్యలు చేపట్టి నష్టాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు అండగా ఉండి భరోసానిచ్చినందుకు చీరాల ఎమ్మెల్యే కొండయ్య, ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుపాను సమయంలో కలెక్టర్, ఎస్పీ సూచనలతో నియోజకవర్గ అధికారులు చిత్తశుద్ధితో పనిచేశారన్నారు. తనతోపాటు నాయకులూ రెండు రోజుల పాటు కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. అలాగే బాపట్ల రవాణా శాఖ ఎంవీఐ బీవీ రంగారావు, మురుగునీటి పారుదల డీఈ ధనలక్ష్మి, అద్దంకి సీఐ ఎ.సుబ్బరాజులు సీఎం నుంచి పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. పురస్కార గ్రహీతలను కలెక్టర్ వినోద్‌కుమార్ అభినందించారు.

ఆధునిక బోధన పద్ధతులపై పట్టు అవసరం

మాట్లాడుతున్న డీఈవో పురుషోత్తం

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు ఆధునిక బోధనా పద్ధతులను అవలంబించి బోధించాలని డీఈవో పురుషోత్తం అన్నారు. ఎస్ఎంజీ పాఠశాలలో టీచ్ టూల్ తరగతి పరిశీలన బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు రెండ్రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులకు ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో బోధనపై పట్టు ఉండాలన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (2 & 3 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda 118 Trust Empowered by Innovation

సత్తెనపల్లి బ్రాంచ్, డి.నెం.9-8-27, గ్రౌండ్ ఫ్లోర్, పాత బస్టాండ్ దగ్గర, వడ్డవల్లి, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, ఆం.ప్ర-522403.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన అనుబంధం-4-ఎ (రూల్స్ 6(2) & 8(6) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్సెమెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏది ఎక్కడ ఉంటే అలానే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఇ-వేలం తేది & సమయం: 05-12-2025 మ॥ 02:00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు
ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం తేది : 29.11.2025 నుండి 03.12.2025 ఉ॥ 11:00 గం॥ల నుండి సా॥ 04:00 గం॥ల వరకు (ముందస్తు అనుమతితో మాత్రమే)

ఋణగ్రహీతలు : 1) M/s ప్రవహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు, శ్రీవిన్ కోల్డ్ స్టోరేజ్ సర్వే నెం.54-బి, 55-1, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 2) M/s. ప్రవాహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, CIN U15122AP2016PTC103983, ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ AP-04-0004740 ఫ్లాట్ నెం.టీక్-116, రెయిన్ ట్రీ పార్క్, నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, నంబూరు పోస్ట్, గుంటూరు-522508. ఆంధ్రప్రదేశ్. 3) శ్రీమతి చింతపల్లి ప్రణుతి, డైరెక్టర్ ఆఫ్ M/s. ప్రవాహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి॥మీ॥ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 4) శ్రీమతి తేళ్ల నళిని, డైరెక్టర్ ఆఫ్ M/s ప్రవాహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.44, LILAC, L&T సెరీన్ కౌంటీ, ఉర్దూ విశ్వవిద్యాలయం దగ్గర, టెలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032. హామీదారులు : 1) శ్రీ చింతపల్లి ప్రదీప్ చక్రవర్తి, డోర్ నెం.44, LILAC, L&T సెరీన్ కౌంటీ, ఉర్దూ యూనివర్సిటీ దగ్గర, టెలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032. 2) శ్రీ విపిన్ ధౌండియాల్, డోర్ నెం. 4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి॥మీ॥ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 3) శ్రీమతి చింతపల్లి జయశ్రీ, డోర్ నెం. 4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి॥మీ॥ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 4) శ్రీ చింతపల్లి ప్రవీణ్ చక్రవర్తి, డోర్ నెం.26-1-72, చక్రవర్తి నిలయం, నగరంపాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ (ప్రాతినిధ్యం వహిస్తున్న జీపీఏ హోల్డర్ శ్రీమతి చింతపల్లి జయశ్రీ). 5) శ్రీమతి చింతపల్లి ప్రణుతి, డోర్ నెం.4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి.మీ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 6) శ్రీమతి తేళ్ల నళిని, డోర్ నెం.44, LILAC, L&T సెరీన్ కౌంటీ, ఉర్దూ యూనివర్సిటీ దగ్గర, టెలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032.

బకాయి మొత్తం: తేది 10.05.2025 నాటికి రూ.7,31,47,795.15 (అక్షరాల ఏడు కోట్ల ముప్పై ఒక్క లక్షల నలభై ఏడు వేల ఏడు వందల తొంభై ఐదు రూపాయల పదిహేను పైసలు మాత్రమే) తేది 11.05.2025 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు, ఏవైనా ఉంటే, వాటితో సహా, రియలైజేషన్ వరకు.

స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం / భౌతికం : నిర్మాణాత్మకంగా

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్ డిస్ట్రిక్ట్, రాజుపాలెం గ్రామపంచాయతీ లిమిట్స్, రాజుపాలెం, డి నెం.54/బి - ఎకరా 2.50 సెంట్లు, డి నెం:55/1 - ఎకరా 3.08 సెంట్లు, మొత్తం ఎకరా 5.58 సెంట్లులోని ఇందులో ఎకరా 5.05 సెంట్లులోని ఫ్యాక్టరీ భూమి మరియు భవనం 21.03.2006 తేదీ (డాక్యుమెంట్ నెం:1215/2006) తేదీ 12.10.2009 తేదీ (డాక్యుమెంట్ నెం:6861/2009) తేదీ 12.10.2009 తేదీ (డాక్యుమెంట్ నెం:6861/2009) ద్వారా ఆస్తి యజమానులు ఎకరా 1.50 సెంట్ల భూమిని విక్రయించినారు, అది ఇక్కడ మినహాయించబడింది మరియు ఎకరా 5.05 - ఎకరా 1.50 = ఎకరా 3.55 సెంట్లు వ్యవసాయేతర భూమి. హద్దులు : తూర్పు : పసపెడ కోటయ్య ఇతరులు యొక్క భూమి, దక్షిణం : రోడ్డు, గుంటూరు, హైదరాబాద్ హైవే, పడమర : రాయవరపూర్ బ్రహ్మయ్య ఇతరులు యొక్క భూమి, ఉత్తరం : రైల్వే భూమి. పై హద్దుల యందు విస్తీర్ణం 3.55 ఎకరాలులోని స్థలం.

రిజర్వు ధర: రూ.4,01,41,000/- ధరావత్తు సొమ్ము: రూ.40,14,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-

ఆస్తి నెం.2 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్ జిల్లా, రాజుపాలెం మండలం, రెడ్డిగూడెం గ్రామ డి నెం.23-1A1 నందు విస్తీర్ణం ఎకరా 12.64 లోని ఎకరా 1.06 సెంట్లులోని విస్తీర్ణం ఎకరా 0.50 సెంట్లు రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ తేది.18.11.2010 (డాక్యుమెంట్ నెం.10376/2010) వ్యవసాయేతర భూమి మరియు ఆర్‌సిసి భవనం కలదు. హద్దులు : తూర్పు : శ్రీవిన్ ఫుడ్ ప్రోడక్ట్స్ యొక్క స్థలం, దక్షిణం : రోడ్డు, గుంటూరు, హైదరాబాద్ హైవే, పడమర : శివరాత్రి కోటయ్య గారి స్థలం, ఉత్తరం : చింతపల్లి ప్రభాకర రావు గారి స్థలం.

రిజర్వు ధర: రూ.86,31,000/- ధరావత్తు సొమ్ము: రూ.8,63,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.3 : షెడ్యూల్ ఎ : గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం యొక్క సబ్ రిజిస్ట్రార్ యొక్క పరిధి, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.214/1లోని ఎకరా 7-30 సెంట్లు, ఆర్ ఎస్ నెం.217లోని ఎకరా 2-68 సెంట్లు, ఆర్ ఎస్ నెం.216/2 లోని ఎకరా 9-34 సెంట్లు, ఆర్.ఎస్ నెం.213/1ఎ లోని ఎకరా 0-77 సెంట్లు మరియు ఆర్ ఎస్ నెం.213/బి1 లోని ఎకరా 1-02 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 21-11 సెంట్లు లేదా 102172.4 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ స్థలం ఒకే ముక్కగా ఏర్పడిన రెసిడెన్షియల్ ఫ్లాట్. హద్దులు : ఉత్తరం : ఆస్తి కొంతవరకు మొదటి భాగం యొక్క పార్టీ నంబర్ 2 కి చెందినది, దక్షిణం : ఆస్తి కొంతవరకు మొదటి భాగంలోని పార్టీ నెం.2 కి చెందినది, కొంతవరకు జాతీయ రహదారికి చెందినది మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్ కు చెందిన స్థలం, తూర్పు : శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్‌కి చెందిన ఇతరుల భూమి, పడమర : కొంతవరకు కంతేరు రోడ్డు, కొంతవరకు ఇతరుల భూమి, కొంతవరకు మొదటి భాగం లోని పార్టీ నెం.2 కి చెందిన ఆస్తి.

షెడ్యూల్ బి : గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం యొక్క సబ్ రిజిస్ట్రార్ యొక్క పరిధి, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.213/1 మరియు ఆర్ ఎస్ నెం.213/బి1, 214/1, 217 మరియు 216/2 నందు ఎకరా 21.11 సెంట్లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 116-00 చ॥గ॥లు భూమి నందు టీక్ బ్లాక్, మొదటి అంతస్తులోని బిల్టప్ ఏరియా 1744 చ॥అ॥లుతో అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.0116 మరియు పార్కింగ్ ఏరియా 134 చ॥అ॥లుతో పార్కింగ్ స్పేస్ నెం.MPTW STILT REGULAR No.1342 తో కలదు. హద్దులు : ఉత్తరం : యూనిట్ నెం.0115 తరువాత ఓపెన్ టు స్కై, దక్షిణం : యూనిట్ నెం.0117 తరువాత ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్, పడమర : ఓపెన టు స్కై.

షెడ్యూల్ ఎ భూమి నందు విస్తీర్ణం 116.00 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని ఉమ్మడి వాటాతో ఉన్న భూమితో పాటు షెడ్యూల్ బి లోని షెడ్యూల్ ఎ భూమితో చెప్పబడిన టీక్ బ్లాక్ 1వ అంతస్తులోని బిల్టప్ ఏరియా 1744 చ॥అ॥లుతో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.0116 తో కలదు.

రిజర్వు ధర: రూ.50,78,000/- ధరావత్తు సొమ్ము: రూ.5,07,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.4 : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు గ్రామం యొక్క డి నెం.457 వద్ద లే-అవుట్ ఆమోదిత ప్లాన్ వైడ్ నెం.35/55 ప్రకారం విభజించబడిన ప్లాట్ కొంత ఆస్తి నందు ప్లాట్ నెం.100 నందు విస్తీర్ణం 133 1/3 చ॥గ॥లు స్థలం నందు భూమి & భవనం కలదు. హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.99 లోని ఆస్తి - 40'-00", దక్షిణం : 20 అ॥ల రోడ్డు - 30'-00", పడమర: ప్లాట్ నెం.101 లోని ఆస్తి - 40'-00", ఉత్తరం: ప్లాట్ నెం.89 లోని ఆస్తి - 30'-00". పై హద్దుల యందు విస్తీర్ణం 133 1/3 చ॥గ॥లు లోని స్థలం.

రిజర్వు ధర: రూ.47,99,000/- ధరావత్తు సొమ్ము: రూ.4,79,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్: https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్ లైన్ ఆక్షన్ పోర్టల్ https://Baanknet.com లింక్ను చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి, టెలిఫోన్ నెం. : 08641-233599, మొబైల్ నెం.: 89775 13917 నందు సంప్రదించగలరు.

తేది : 30.10.2025, ప్రదేశం: సత్తెనపల్లి | సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

విద్యార్థులు మరిన్ని జాగ్రత్తలు పాటించాలి

సైకిళ్లు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి

చక్రాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే: ఉన్నత పాఠశాలకు వచ్చే విద్యార్థులు మరింత జాగ్రత్తగా ఉండాలని, తల్లిదండ్రులు బాధ్యతగా మెలగాలని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చక్రాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద శనివారం 125 సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పాఠశాలకు నెడ్‌క్యాప్, అసిస్ట్ సహకారంతో సైకిళ్లు సమకూర్చారని చెప్పారు. విద్యాలయానికి ఏడు గ్రామాల నుంచి విద్యార్థులు వస్తుండటాన్ని గుర్తించి ప్రధానోపాధ్యాయుడు/ఎంఈవో-2 కేవీ శ్రీనివాసరావును అభినందించారు. 75 శాతం మార్కులుపైగా, నూరుశాతం ఫలితాలను పదో తరగతిలో చూడాలన్నారు. రాష్ట్రీయ రహదారి ఒడ్డునే పాఠశాల ఉన్నందున మరింత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఉపాధ్యాయుల కోరిక మేరకు మండల పరిషత్ నుంచి చేతి పంపు, జడ్పీ నుంచి అసంపూర్తిగా ఉన్న గదులకు తుదిరూపం, అసిస్ట్ ద్వారా శుద్ధజల కేంద్రం మంజూరు చేయించనున్నట్లు హామీ ఇచ్చారు.

నాసిరకం విత్తనాల వరి పంట పరిశీలన

కొల్లూరు మండలం అనంతవరంలో పంటను చూస్తున్న శాస్త్రవేత్తలతో రైతులు

కొల్లూరు, న్యూస్‌టుడే: నాసిరకం వరి విత్తనాల వల్ల తమ పంట దెబ్బతిందని గత నెలలో మండలంలోని అనంతవరం రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖకు చెందిన ఇద్దరు శాస్త్రవేత్తలు శనివారం వరి పంటను రైతులతో కలిసి పరిశీలించారు. కంకులు, దుబ్బులను సేకరించారు. ఈ నమూనాల ఆధారంగా ప్రయోగశాలలో వరి విత్తనాల నిగ్గు తేల్చి ఈ నెల 10 లోగా నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. ఈ నివేదిక ఆధారంగానే పరిహారానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ ఖరీఫ్‌లో ఓ కంపెనీకి చెందిన బీపీటీ- 5204 రకం వరి విత్తనాన్ని తమ గ్రామ పరిధిలో సుమారు వెయ్యి ఎకరాల్లో విత్తామని తెలిపారు. పంట ఈనే దశలో ఈ విత్తనాలు కల్తీవని తేలడంతో వ్యవసాయశాఖాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. విషయం తెలుసుకున్న కంపెనీ ప్రతినిధులు పంటను పరిశీలించి తాము సరఫరా చేసిన విత్తనాల్లో లోపం ఉందని, తగిన పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఆ తరువాత మాట మార్చి మీ ఇష్టం వచ్చింది చేసుకోండి అన్నట్టుగా వారు వ్యవహరిస్తున్నారంటూ వాపోయారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన కంపెనీ ప్రతినిధులపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో పంటగా మొక్కజొన్న విత్తుకునే సమయానికి పరిహారం అందేలా చూడాలని వారు కోరారు. శాస్త్రవేత్తలు కృష్ణవేణి, అచ్యుతరాజు, ఏడీఏ లక్ష్మి, ఎంఏవో నరేంద్రబాబు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
# హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, రిటైల్ ధర - 148, చికెన్ విత్‌స్కిన్ - 215, చికెన్ స్కిన్‌లెస్ - 244.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ వారి ప్రకటన

ఆర్.నెం. 2187/2014/M1 | తేది: 1-11-2025

వేలం నోటీసు

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ ఆధీనములోని రేవు "ఇబ్రహీంపట్నం ఫెర్రీ నుండి గుంటూరు జిల్లా, రాయపూడి ఫెర్రీ వరకు కృష్ణా నదిపై లాంచి తిప్పుకొనుటకు 2025-2026 సం.మునకు (అనగా ది. 15-11-2025 నుండి ది. 14-11-2026 వరకు) రూ. 22,55,000/-లుగా నిర్ణయించబడిన అప్ సెట్ ధరకు లాంచి తిప్పుకొని, సుంకము వసూలు చేసుకొనుటకు గాను ది. 11-11-2025న సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, మచిలీపట్టణం నందు నిర్వహించబడును. వేలంలో పాల్గొనువారు ఉదయము గం.11.00లు నుండి మధ్యాహ్నం గం. 1.00లు లోపు సీల్డ్ టెండర్ వేయుటకు, మరియు బహిరంగ వేలము మధ్యాహ్నం గం.3.00లకు నిర్వహించబడును. జిల్లా ప్రజా పరిషత్ వారు నిర్దేశించిన షరతులకు లోబడి వేలం నిర్వహించుటకు గాను ముందుగా పాటదారులు (సీల్డ్ టెండర్‌దారులు మరియు బహిరంగ వేలములో పాల్గొనువారు) చెల్లించవలసిన ధరావతు రూ.5,64,000/- లు డిమాండ్ డ్రాఫ్ట్‌తో సంబంధిత ధ్రువపత్రములు ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం వారి పేరున తీసుకొని వేలంలో పాల్గొనవలెను. ఇతర వివరములకు/షరతులకు కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందలి M సెక్షన్ మరియు ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయపు పనివేళలందు సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం

(c) eenadu

ఆబాలగోపాలం.. ఆనంద పరవశం

తిరుపతిలో ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన నాల్గవ బాలోత్సవం ఆబాలగోపాలాన్ని అలరించింది. చిన్నారుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహపర్చాయి.

- న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)

నమోదు కానివి 5.93 లక్షల సర్వే నంబర్లు

చిత్తూరు (వ్యవసాయం): ఈ-పంట నమోదు గడువు ఈ నెల ఎనిమిదో తేదీ వరకు పొడిగించారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ శనివారం తెలిపారు. జిల్లాలో 10,84,163 సర్వే నంబర్లు ఈ-పంట నమోదుకు గాను.. ఇప్పటివరకు 9,28,156 నంబర్లు నమోదు చేసి 86 శాతం పూర్తిచేశామన్నారు. ఇంకా 5.93 లక్షల సర్వే నంబర్ల వివరాలు నమోదు చేయాల్సి ఉందన్నారు. రైతులు సహకరించాలని తెలిపారు.

తొలిరోజే రూ.108.73 కోట్లు పంపిణీ

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పింఛన్ల పంపిణీలో భాగంగా శనివారం సాయంత్రానికి 95 శాతం లబ్ధిదారులకు అందజేశారు. నవంబరు నెలకు జిల్లాలో 2,68,066 మందికి రూ. 114.46 కోట్లు మంజూరు కాగా, తొలిరోజే 2,54,663 మందికి రూ. 108.73 కోట్లు పంపిణీ చేశారు.

3 నుంచి గుజ్జు పరిశ్రమల వద్ద ఆత్మీయ సమావేశాలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: 'నా మామిడి-నా ధర-నా జీవితం' పేరుతో మామిడి గుజ్జు పరిశ్రమల వద్ద ఈ నెల మూడో తేదీ నుంచి పరిశ్రమల యజమానుల ప్రతినిధులు-రైతుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నామని మామిడి రైతుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిబాబుచౌదరి, ఆనందనాయుడు శనివారం తెలిపారు. మూడో తేదీన గుడిపాల మండలంలోని తాసా పరిశ్రమ వద్ద, 5న గంగాధరనెల్లూరు మండలం జైన్ పరిశ్రమ-1, 7న బంగారుపాళ్యం మండలంలోని సన్‌గోల్డ్ పరిశ్రమ వద్ద ఆత్మీయ సమావేశాలు ఉంటాయన్నారు. గుజ్జు పరిశ్రమలు కిలోకు రూ.8 చెల్లించకుండా జాప్యం చేస్తున్నాయని, ఇప్పటికే వాటికి విన్నవించామని, తాజాగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించి పరిశ్రమలపై ఒత్తిడి చేయనున్నామని వారు పేర్కొన్నారు.

మూగ రోదన.. మృత్యుఘోష

- జూలో వరుస మరణాలతో కలవరం
- అందుబాటులో లేని ఆధునిక వైద్యం

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో పునరావాసం పొందుతున్న వన్యప్రాణుల మృత్యు ఘోష కలవరపెడుతోంది. ఏడాది కాలంగా వరుసగా వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. జూ అధికారులు చెబుతున్నట్టు వివిధ రకాల అనారోగ్య కారణాలతో ఎక్కువ శాతం జంతువులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇది చాలదన్నట్టు ప్రమాదాలు, వృద్ధాప్యం రూపంలోనూ మృత్యువు కబళిస్తోంది.



మృతి చెందిన మగ జాగ్వార్ కుశ (పాతచిత్రం)

లెక్కల్లో గందరగోళం

పోస్టుమార్టం నివేదికల్లో జంతువులు వివిధ వ్యాధులతోనే చనిపోతున్నట్టు స్పష్టమవుతోంది. వయసు మీరి చనిపోతున్న జంతువుల వయసులోనూ అధికారుల లెక్కలు వేరేలా ఉన్నాయి. 11 నుంచి 23 ఏళ్ల వయసు వరకు చనిపోతున్న జంతువుల మరణాలనూ వృద్ధాప్య మరణాలేనని తేల్చుతున్నారు. అడవుల్లో జీవించే వాటి కంటే జూ పార్కుల్లో అన్ని సదుపాయాల మధ్య రక్షింపబడే వన్యప్రాణులు ఐదు నుంచి పదేళ్లు ఎక్కువకాలం జీవిస్తుంటాయి. జూలో ఆధునిక వైద్య విధానాలు, పరికరాల సమస్యతో సరైన వైద్యం అందడం లేదనే విమర్శలున్నాయి. అధికారులు మాత్రం సీజనల్ వ్యాధులు, నిరవధికంగా కురిసే వర్షాలతో పుట్టుకొచ్చే బ్యాక్టీరియా కూడా వాటిని కోలుకోలేని దెబ్బతీశాయంటున్నారు.

- 2024 నవంబరు నుంచి 2025 అక్టోబరు వరకు జూపార్కులో రాయల్ బెంగాల్ టైగర్లు, తెల్లపులులు, జాగ్వార్, సింహాలు, ఇప్పుడు వాలబీ లాంటి అరుదుగా చెప్పుకొనే 7 వన్యప్రాణులు మృత్యువాత పడ్డాయి.
- ఆగస్టు నుంచి అక్టోబరు వరకు ఐదు వన్యప్రాణులు చనిపోయాయి.

సీజనల్ వ్యాధులతోనే ఇబ్బంది..

జూపార్కులో భద్రత, సదుపాయాల మధ్య వన్యప్రాణులను కాపాడుతుంటాం. ఇతర ప్రాంతాల నుంచి తెచ్చే జంతువులు సీజనల్ జబ్బులను తట్టుకోలేకపోతున్నాయి. అన్ని పార్కుల్లోనూ ఇలాంటి పరిస్థితులుంటాయి. త్వరలో మరిన్ని తుపాన్లు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. - సి.సెల్వం, క్యూరేటర్

అమ్మ మాటలే ఐఏఎస్‌ను చేశాయి

- ఇంటి నుంచే సివిల్స్‌కి సన్నద్ధత..!
- అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ

మొదటి అడుగులోనే విఫలం.. రెండోది ఇంటర్వ్యూ.. చతికిలపడ్డారు.. మూడోది ప్రిలిమ్స్ ముందు బోల్తాపడ్డారు.. ఈ వరుస వైఫల్యాలు ఎంతో వేదనకు గురిచేశాయి. అయినా ఆగిపోలేదు.. అలిసిపోలేదు.. నా వల్ల కాదని పుస్తకం వదల్లేదు సందీప్ రఘువాన్షీ. ఓటమి పాఠాల స్ఫూర్తితో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించారు. తిరుపతికి అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనింగ్)గా వచ్చారు. ఈ స్థాయికి చేరుకునేందుకు చేసిన అలుపెరుగని పోరాటాన్ని 'ఈనాడు'తో పంచుకున్నారు..

- తిరుపతి, ఈనాడు డిజిటల్

మధ్యప్రదేశ్‌లోని మారుమూల గ్రామం అమ్రోడ్ మాది. నాన్న మహేంద్ర రైతు.. అమ్మ జానకీ టీచర్.

అమ్మ కల..

నేను నిరాశపడిన ప్రతిసారీ అమ్మ భరోసా ఇచ్చేది. కలెక్టర్ తలుచుకుంటే జిల్లా రూపురేఖలు పూర్తిగా మార్చొచ్చని.. ఐఏఎస్‌ల స్ఫూర్తి ప్రస్థానాన్ని చెప్పేది.. అలా వెన్నుతట్టి ప్రోత్సహించింది.

కంపెనీలో నష్టపోయా

రైతు బిడ్డగా.. మారుమూల గ్రామీణుల జీవన స్థితిగతులు దగ్గర నుంచి చూస్తూ పెరిగా. ఉన్నతంగా చదువుకుంటే అందరి తలరాతలు మార్చొచ్చని అమ్మ తరచూ చెప్పేది. ఆ స్ఫూర్తి పాఠాలు ఐఏఎస్‌ని కావాలనే లక్ష్యాన్ని బలపరిచాయి. ఐఐటీ దిల్లీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలిగా.. కానీ పైచదువులకు ఆర్థిక స్థోమత లేదు. ఇంట్లో అడగలేక ఓ ప్రైవేటు కంపెనీలో మార్కెటింగ్ ఉద్యోగంలో చేరా. కొన్నాళ్లు చేశాక 2018లో సొంతంగా రూ.60 లక్షలతో కంపెనీ పెట్టా. కానీ కొవిడ్‌తో నష్టం రావడంతో మూసేశాం.

గ్రామాల రూపు రేఖలు మార్చాలి..

తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం. జిల్లాకు 50 శాతం జీడీపీ పరిశ్రమల నుంచి వస్తోంది. ఈ రెండింటిని సమన్వయం చేసుకుని పని చేయాలంటే కత్తిమీద సామే. ప్రధానంగా మారుమూల గ్రామీణులు, రైతుల జీవన స్థితిగతులను మార్చేందుకు పరిశీలించా. ఇక్కడ రిస్క్ తీసుకునేందుకు చాలా వ్యాపార సంస్థలు సిద్ధంగా ఉన్నాయి. వాటిని ప్రోత్సహిస్తే ఎక్కువ మందికి ఉపాధి కల్పించొచ్చు.



అభిరుచులు

ఈత కొడతా.. స్నేహితులతో క్రికెట్ ఆడటమంటే ఇష్టం.. కానీ స్విమ్మింగ్ చేద్దామంటే చాలు.. వెళ్లిపోతా.

ఆహారం శాకాహారం, దాల్‌బటి.

పుస్తకాలు.. స్వాతంత్ర్య సమరయోధులవి, అత్యంత పేద గ్రామాల్లోనూ ప్రాజెక్టులు, వాటి పనితీరు ఎలా ఉండాలో చెప్పిన 'ఎవ్రీబడి లవ్స్ ఏ గుడ్ డ్రాట్' పుస్తకం చాలా ఇష్టం.

యువపారిశ్రామికవేత్తల ప్రస్థానంతో మ్యాగజైన్

ఇటీవల ప్రారంభించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను దగ్గరుండి చూసుకున్నా. 800 స్టార్టప్ కంపెనీల ఏర్పాటుకు ఆలోచనలొస్తే 215 ఎంపిక చేశాం. ప్రారంభోత్సవంలో 60 మంది ప్రదర్శనలిచ్చారు. ఉత్తమ ఆలోచనలున్న 30 మంది పారిశ్రామికవేత్తల స్ఫూర్తిదాయక ప్రయాణాలను ఒక మ్యాగజైన్‌లా ముద్రించి.. ఎయిర్‌పోర్టు, తిరుపతి.. తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనే ఆలోచనను ఉన్నతాధికారులతో పంచుకున్నా.. త్వరలో కార్యరూపం దాల్చనుంది.

ఉచిత ఆన్‌లైన్ క్లాసులే..

పైసా.. పైసా కూడబెట్టిందంతా నష్టపోయా. దీంతో సివిల్స్ వైపు దృష్టి సారించా. ఇంట్లోనే ఆన్‌లైన్‌లో ఉచితంగా క్లాసులు వింటూ సెల్‌లోనే రాసుకునేవాడ్ని. మాక్ టెస్టులు రాస్తూ సన్నద్ధమయ్యా. అయినా మూడుసార్లు వరుస వైఫల్యాలే. బాధలో నుంచి బయటకొచ్చేందుకు కొన్ని నెలలుపట్టింది. నాలుగోసారి ప్రయత్నించా.. ఊహించిన విధంగా 967 మార్కులతో యూపీఎస్సీ 277వ ర్యాంకు వచ్చింది.

పట్టణాలపై కాసుల వర్షం

- 15వ ఆర్థిక సంఘం నిధుల జమ

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పుర, నగర పాలక సంఘాల ఖాతాలకు 2024-25 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘ తొలి విడత నిధులు జమయ్యాయి. ఈ నిధులను ఇంటింటికి రక్షిత మంచినీరు, అంతర్గత రోడ్లు, మురుగు పారుదల మెరుగు, వరద కాలువల నిర్మాణం, మురుగు శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు, ఘన వ్యర్థాల నిర్వహణ, శ్మశాన వాటికల అభివృద్ధికి వినియోగించాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కౌన్సిల్ ఎన్నికలు జరగకపోవడంతో శ్రీకాళహస్తి, గూడూరు పురలకు నిధులు మంజూరు కాలేదు.

మంజూరైన నిధులు (రూ.కోట్లలో)

పట్టణాలు	టైడ్	అన్‌టైడ్
చిత్తూరు	4.24	2.83
పుత్తూరు	1.23	0.83
పుంగనూరు	1.19	0.79
పలమనేరు	1.10	0.74
నగరి	1.40	0.93
కుప్పం	1.10	0.74

హీలియోస్ హాస్పిటల్స్

కొత్త భవనంలోకి మార్చబడినది

పాత భవనంలో సేవలు పూర్తిగా నిలిపివేయబడ్డాయి

గమనిక : మాకు ఇతర బ్రాంచ్‌లు లేవు

డోర్ నెం.1-11, చెన్నాయగుంట, ఎస్.వి.ఇంజినీరింగ్ కాలేజ్ (SVCE) ప్రక్కన కరకంబాడి మెయిన్‌రోడ్డు, తిరుపతి - 517507

Scan for New Location

☎ : 0877-2223636/39, ✆ : 7331123637/38

ముఖ్యమంత్రి మెచ్చారు.. కానీ..!

- ఆలన కరవైన అధునాతన వ్యర్థాల నిర్వహణ కేంద్రం
- పూర్తిస్థాయిలో వినియోగిస్తే ప్రయోజనాలు

"తిరుపతిలో ఇంత పెద్ద ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఉందా.. దీన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలి. - స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు తిరుపతి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలివీ.."

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు మెచ్చుకున్న ఈ ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం రేణిగుంట మండలం తూకివాకంలో ఉంది. రూ.120 కోట్లతో తెదేపా హయాంలో నిర్మించిన కేంద్రం నిర్వహణ వైకాపా హయాంలో నీరుగారింది. తిరుపతి నగరంలో ఉత్పత్తి అయ్యే ప్రతి కిలో వ్యర్థాన్ని నిర్వహించి జీరో వేస్టేజ్ నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పని చేయాల్సి ఉండగా.. లక్ష్యానికి సుదూరంగా పయనిస్తోంది.

భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్: నగరంలో నిత్యం 25 టన్నులకు పైగా భవన నిర్మాణ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటాయి. రోజుకు 80 టన్నుల సామర్థ్యం గల ఈ ప్లాంట్ వ్యర్థాలతో ఫుట్‌పాత్‌లకు వినియోగించే పేవర్ బ్లాక్స్, పార్కింగ్ టైల్స్ తయారు చేయొచ్చు.

ప్రస్తుతం: భవన నిర్మాణ వ్యర్థాల్ని ప్లాంట్‌కు చేర్చడంలో నగరపాలిక విఫలం కావడంతో ఇది పని చేయడం లేదు.

తూకివాకంలోని మురుగునీటి శుద్ధి కుంటలు

- నగర జనాభా: 4.73 లక్షలు
- తిరుపతి నగర విస్తీర్ణం: 30.44 చ.కి.మీ.
- ఉత్పత్తయ్యే తడి, పొడి వ్యర్థాలు: 252 టన్నులు
- వర్షపు, మురుగు కాలువల నిడివి: 890 కి.మీ.
- పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య: 1,091
- ద్రవ వ్యర్థాలు: 55 ఎంఎల్‌డీలు
- ఇంటింటి చెత్త సేకరణ వాహనాల సంఖ్య: 105

మురుగు నీటిశుద్ధి ప్లాంట్

నగరంలో నిత్యం 55 ఎంఎల్‌డీల మురుగు నీరు ఉత్పత్తి అవుతోంది. ప్లాంట్‌లో 32 ఎంఎల్‌డీల నీటిని శుద్ధి చేయొచ్చు. ఓ సిమెంట్ కర్మాగారానికి నిత్యం 5 ఎంఎల్‌డీల శుద్ధి చేసిన నీటిని విక్రయిస్తూ నెలకు రూ.15 లక్షల ఆదాయం పొందుతున్నారు. రోజూ 18 ఎంఎల్‌డీల నీటిని స్థానిక రైతుల అవసరాలకు సరఫరా చేస్తున్నారు. మరో 25 ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధి కోసం రూ.47 కోట్ల ప్లాంట్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి.

బయో మిథనైజేషన్ ప్లాంట్



హోటళ్లు, మార్కెట్లు, వసతిగృహాల్లోని తడి, ఆహార వ్యర్థాలతో సీఎన్‌జీ ఉత్పత్తికి ప్లాంట్ ఏర్పాటు చేశారు. రోజుకు 50 టన్నుల వ్యర్థాలు కావాల్సి ఉండగా.. 20 టన్నులకు మించి రావడం లేదు. దీంతో 700 కిలోల బయోగ్యాస్ ఉత్పత్తి అవుతోంది. దీన్ని కిలో రూ.76కు విక్రయిస్తున్నారు.

పొడి వ్యర్థాల నిర్వహణ .. రోజుకు వంద టన్నుల ప్లాస్టిక్, కాగితపు, గాజు, ఇతర పొడి వ్యర్థాలు నిర్వహించగల ప్లాంట్‌లో 40 టన్నుల వ్యర్థాల్నే ప్రాసెస్ చేస్తున్నారు. ఓ ప్రైవేటు సంస్థ బేళ్లు, కట్టలుగా తయారు చేసిన వ్యర్థాల్ని కర్మాగారాలకు కిలో రూ.40 చొప్పున విక్రయిస్తుండగా.. అందులో రూ.2 నగరపాలికకు చెల్లిస్తోంది.

తడివ్యర్థాల... తడి వ్యర్థాల్ని సేంద్రియ ఎరువుగా మార్చి రైతులకు, నగరపాలిక అవసరాలకు వినియోగించే లక్ష్యంతో రూ.3 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్ పెట్టారు. రోజుకు వంద టన్నుల వ్యర్థాల్ని నిర్వహించవచ్చు. ప్రస్తుతం మూతపడింది.

మా వైద్య నిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై ఆర్థోపెడిక్ & స్పైన్ క్లినిక్@ అరగొండ

Apollo HOSPITALS CHENNAI

పరిస్థితులు/ లక్షణాలు:

- భుజంలో నొప్పి
- వెన్నెముక, మోకాలు & తుంటి కీలు నొప్పి
- ఆస్థియోఆర్థరైటిస్
- బిగుసుకుపోయిన & వంగని భుజం
- స్పాండిలైటిస్
- రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఫ్రాక్చర్లు
- లిగమెంట్ సమస్యలు
- టెన్నిస్ ఎల్బో & దీర్ఘకాలిక భుజం సమస్యలతో బాధపడుతున్నవారు
- మోకాలు & తుంటి మార్పిడులు

డా. విజయ్ కిషోర్ కొండ్రెడ్డి

DNB (Ortho), D.Ortho, M.Ch (Ortho), FIA (Germany), FIAS (Australia)

హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్ సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ అపోలో హాస్పిటల్, చెన్నై

శనివారం, 08 నవంబర్ 2025 | ఉ.9.00 గం. - మ.2.00 గం. వరకు

అపోలో హాస్పిటల్స్ అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జిల్లా)

EHS సదుపాయం కలదు

అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 91006 81066 / 99854 15915

మూడోసారీ

నగరి సమీపంలోని కుశస్థలి నదిపై ఉన్న రోడ్డు నెలలోనే మూడుసార్లు కొట్టుకుపోయింది. ఇటీవల వర్షాలతో కృష్ణాపురం జలాశయం గేట్లు ఎత్తివేయడంతో వరద పెరిగింది. ఇటీవల పాడవడంతో రెండు రోజుల క్రితమే బాగు చేశారు. శనివారం మరోసారి ఛిద్రమవగా ఈమార్గంలో తమిళనాడు వైపు వెళ్లే వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. బస్సులను జాతీయ రహదారి వైపు మళ్లించారు. ద్విచక్ర వాహనాలను నిషేధించారు. - న్యూస్‌టుడే, నగరి

అప్పు అడగడానికి వచ్చి.. అంతమొందించి

- భార్యతో కలిసి పినతల్లి హత్య

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలో సంచలనం రేకెత్తించిన ఒంటరి మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. మృతురాలి బావ కొడుకు, అతని భార్యతో కలసి దురాగతానికి పాల్పడినట్లు సీఐ మురళీనాయుడు శనివారం వివరాలు వెల్లడించారు. నాగలాపురం బీసీకాలనీకి చెందిన మునిలక్ష్మి(55)కి 33 ఏళ్ల కిందట భర్త మరణించడంతో తల్లిదండ్రుల చెంతకు చేరింది. చేతిమగ్గం నేసుకుంటూ ఒంటరిగా జీవిస్తోంది. గత నెల 24న ఆమె భర్త అన్న మునస్వామి కుమారుడు నీలి దుర్వాసులు(55), అతని భార్య మునీశ్వరి(46)లు నాగలాపురం వచ్చారు. పినతల్లి ఇంట్లో భార్యతో ఒక రోజు ఉన్న దుర్వాసులు మునిలక్ష్మిని హత్య చేసి.. 25న తెల్లవారుజామున వెళ్లిపోయారు.

అక్కడే పడుకొని.. మునిలక్ష్మి ఇంటికి వచ్చిన నిందితులు తొలుత ఆమెను రూ.30 వేలు అప్పుగా అడిగారు. ఇవ్వక పోవడంతో రాత్రి అక్కడే పడుకున్నారు. ఉదయం మూడు గంటలకు మునిలక్ష్మి కాళ్లను మునీశ్వరి పట్టుకోగా.. ముఖంపై దిండుపెట్టి దుర్వాసులు నులిమి చంపాడు. అనంతరం ఆమె వద్ద ఉన్న రెండు బంగారు చైన్లతో పాటు కమ్మలు, మాటీలు, రెండు ఉంగరాలతో 4 గంటల సమయంలో ఇంటిని విడిచి పరారయ్యారు. జాగిలాలు గుర్తు పట్టకుండా కారంపొడి చల్లారు.

సీసీ కెమెరాల ఆధారంగా గుర్తింపు

స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఆసరాతో అనుమానితుల చిత్రాలను సేకరించారు. వారం వ్యవధిలో హంతకులను తిరుపతి సమీపంలోని మంగళంలో పట్టుకుని శనివారం కోర్టులో హాజరుపరిచారు.

104 FM Tirupati

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

165 హెక్టార్లలో దెబ్బతిన్న పంటలు

చిత్తూరు(వ్యవసాయం): తుపాను కారణంగా జిల్లాలో వరి 155 హెక్టార్లు, వేరుసెనగ 10 హెక్టార్లలో మొత్తం 165 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ శనివారం తెలిపారు. పంట నష్టంపై యాదమరి, గుడిపాల, తవణంపల్లె, పెనుమూరు, బంగారుపాళ్యం, పూతలపట్టు, ఐరాల, వెదురుకుప్పం, సోమల, ఎస్‌ఆర్‌పురం, గంగాధరనెల్లూరు, పాలసముద్రం తదితర మండలాల్లో పరిశీలించి రైతుల వివరాలు నమోదు చేశామన్నారు. 410 మంది రైతులకు చెందిన పంట దెబ్బతిందని, హెక్టారుకు రూ.25 వేలు చొప్పున రూ.41 లక్షలు నష్టం వాటిల్లిందని చెప్పారు. సమగ్ర నివేదిక కలెక్టర్ ఆమోదంతో త్వరలో ప్రభుత్వానికి పంపుతామని ఆయన పేర్కొన్నారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతిజ(తితిదే): శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. శుక్రవారం శ్రీవారిని 63,539 మంది దర్శించుకున్నారు. రూ.3.76 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

18 వేల టోకెన్ల జారీ

శ్రీవారి సర్వదర్శనానికి తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారం 18 వేల టోకెన్లు జారీ చేశారు. వీరికి ఆదివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరుగనుంది.

మా వైద్యులను సంప్రదించండి - అపోలో చెన్నై న్యూరో క్లినిక్ @ తిరుపతి & అరగొండ

Apollo HOSPITALS CHENNAI

వ్యాధి లక్షణాలు/ పరిస్థితులు

- మూర్ఛ
- మెదడులో కణుతులు
- సెరిబ్రల్ స్ట్రోక్
- వెన్నునొప్పి
- మెడనొప్పి
- ముఖ భాగంలో నొప్పి
- వంగని వెన్నుపూస & ఇతర నాడీ సంబంధ సమస్యలు

డా. ఎం. బాలమురుగన్

DNB (న్యూరో సర్జరీ), FNS (జపాన్) FNS (ఆస్ట్రేలియా), FAANS (USA)

సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్

శనివారం, 08 నవంబర్ 2025 — సా.5.00 గం. - రా.8.00 గం. వరకు — అపోలో క్లినిక్ 29 ఓల్డ్ తిరుచానూర్ రోడ్, లక్ష్మీపురం సర్కిల్, తిరుపతి - 517501

ఆదివారం, 9 నవంబర్ 2025 — ఉ.10.00 గం. - ఉ.11.30 గం. వరకు — అపోలో హాస్పిటల్స్ అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జి)

ఆర్థ్రోస్కోపీ, మొత్తం తుంటి మార్పిడి మరియు వెన్నుముక శస్త్రచికిత్సలకు ఆరోగ్యశ్రీ పథకం కలదు

తిరుపతి అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 9491139025 / 9985422583

అరగొండ అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 9100681066 / 9985415915

(c) eenadu

నీవా ఉద్ధృతి.. మారిన ఆకృతి



ఇటీవల వర్షాలతో చిత్తూరు నగరంలోని నీవానది పొంగి పొర్లుతోంది. పరివాహక కాలనీల్లోకి నీరు చేరాయి. నీటి ఉద్ధృతికి కైలాసపురంలో నది ఒడ్డున నిర్మించిన వినాయక ఆలయం పునాదులు కోతకు గురయ్యాయి. రాళ్లు కొట్టుకుపోవడంతో సిమెంటు రోడ్డు సైతం పాడై ప్రమాదకరంగా మారింది. - ఈనాడు, చిత్తూరు

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : కుప్పం

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: కుప్పం**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) హెచ్.జగన్, తండ్రి హనుమంత్, నివాసం: క్రిష్ణాపురం గ్రామం, కంగుంది పోస్ట్, కుప్పంమండలం, చిత్తూరు జిల్లా - 517425, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 9908828988
2) ఎం.శివ తండ్రి మునెప్ప, నివాసం: యమగానిపల్లె గ్రామం మరియు పోస్ట్, గుడుపల్లి మండలం, చిత్తూరు జిల్లా - 517425,
3) టి.బాలసుబ్రమణ్యం:, తండ్రి తిమ్మప్ప, నివాసం: బిజ్జిగానిపల్లి విలేజ్, సొన్నరసానపల్లి పోస్ట్, గుడుపల్లి మండలం, చిత్తూరు జిల్లా - 517425

ఎన్‌పిఏ తేది: 31.03.2020 డిమాండ్ నోటీసు తేది: 18.09.2025
ఋణ మొత్తం రూ.10,00,000 (పది లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: KUPPMTF1903180001
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 39,80,432/- (ముప్పై తొమ్మిది లక్షల ఎనభై వేల నాలుగు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

[illegible]

స్థలం: కుప్పం సం/- అధీకృత అధికారి,
తేది: 01.11.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : చిత్తూరు

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

[illegible]

స్థలం: చిత్తూరు సం/- అధీకృత అధికారి,
తేది: 01.11.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కాణిపాకం ఆలయంలో అంతర్గత బదిలీలు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ఏఈవోలను అంతర్గత బదిలీ చేస్తూ ఈవో పెంచల కిషోర్ ఉత్తర్వులు జారీచేశారు. వసతి, కల్యాణకట్ట, విశ్రాంతి భవనాలు, అన్నదాన విభాగాన్ని పర్యవేక్షిస్తున్న ఎస్వీ కృష్ణారెడ్డిని అకౌంట్స్, సెక్యూరిటీ పర్యవేక్షణ, టికెట్ల విక్రయ కేంద్రాల తనిఖీ పర్యవేక్షణకు బదిలీ చేశారు. ఏఈవో, జే1 సెక్యూరిటీని పర్యవేక్షిస్తున్న రవీంద్రబాబుకు అదనంగా గోశాల, డోనర్ సెల్, ధర్మప్రచార విభాగాలు కేటాయించారు. అకౌంట్స్, లడ్డూ పోటును పర్యవేక్షిస్తున్న హరిమాధవరెడ్డిని వసతి, కల్యాణకట్ట, విశ్రాంతి భవనాలు, కల్యాణమండపాలు, ఆలయ సేవకుల, అన్నదాన పర్యవేక్షణకు బదిలీ చేశారు. పడితరం గిడ్డంగితో పాటు ప్రసాద్‌కు అదనంగా పరిపాలనా విభాగం అప్పగించారు. గోశాల, పారిశుద్ధ్య విభాగాన్ని పర్యవేక్షిస్తున్న వి.ధనుంజయను లీగల్, లీజులు, భూములు, సహచట్టం, టెండర్ల నిర్వహణ పర్యవేక్షణకు మార్పు చేశారు. ధనపాల్.. ఆలయ పీఆర్వో, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు సమాచారం అందించడం, భక్తుల నుంచి సమాచార సేకరణ బాధ్యతలు అప్పగించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (2 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

గిరిజన యోధుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

గిరిజనులు ఆర్థికంగా ఎదగాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గిరిజన యోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. గిరిజన యోధులు బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాము ఘంటందొర, మల్లుదొర, బోనంగి పాండు పడల్, కుడుముల పెద్దబయ్యన్న, హనుమంతప్ప చిత్రపటాలకు కలెక్టర్ సుమిత్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల దోపిడీపై పోరాడిన ధీశాలి బిర్సా ముండా అని కొనియాడారు. ఈ నెల 15 వరకు గిరిజన స్వాభిమాన ఉత్సవాలు నిర్వహించాలన్నారు. గిరిజనులు చదువుకుని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. డీవీఎంసీ సభ్యులు రాజ్‌కుమార్, దేవరాజులు, శంకర్, ధనశేఖర్, శేషాద్రి, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది విద్యుత్తు ఉప కేంద్రాలకు ప్రతిపాదనలు

చిత్తూరు(మిట్టూరు): అంతరాయం లేని విద్యుత్తు సరఫరా, లో వోల్టేజీ సమస్యకు అడ్డుకట్ట వేసేందుకు త్వరలో జిల్లాకు తొమ్మిది 33 కేవీ విద్యుత్తు ఉప-కేంద్రాలు మంజూరు కానున్నాయి. చిత్తూరు, జీడీనెల్లూరు, పూతలపట్టు నియోజకవర్గాలకు రెండు చొప్పున, పలమనేరు నియోజకవర్గానికి మూడు చొప్పున మంజూరు చేయాలని రాష్ట్ర ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ శనివారం తెలిపారు. వీటి నిర్మాణానికి స్థలాలు గుర్తించామని, నూతన కేంద్రాలు ఏర్పాటైతే ముమ్మందు సరఫరాలో సమస్యలు తలెత్తవన్నారు. నిధులు రాగానే టెండర్లు ఆహ్వానించి పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

రూ.కోటి కాజేసిన ఆర్‌పీ నౌహీర

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఐపోస్ట్ పల్సర్ నౌహీర రూ.కోటి కాజేసిందని తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపారు. [illegible]

మట్టి కరిగింది.. ప్రమాదం పొంచింది

[illegible] - ఈనాడు, తిరుపతి

తితిదే ఏఈఎస్‌వో కళావతి బదిలీ

తిరుపతి (తితిదే): వైకాపా ప్రభుత్వంలో తితిదే ఏవీఎస్‌వోగా బదిలీపై వచ్చిన కళావతిని ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం శనివారం మాతృసంస్థకు బదిలీ చేసింది. ఆమె స్థానంలో శివకుమార్ బాధ్యతలు చేపట్టారు.

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

ఏరియావైజ్ ఫ్రాంచైజ్ అవకాశము కలదు. కొద్దిమందికి మాత్రమే. ఎటువంటి ఇన్వెస్ట్‌మెంట్ లేదు. 200 ట్యాక్స్ సర్వీసులు నెలకు పదివేల పైన. 9059102066, Hyd

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, SURAPARAJU MANJULA, W/o Suraparaju Subramanyam, Residing at D No. 12-313, Vasundhara Nagar, Thukivakam, (Post, Panchayat), Renigunta (MO), Tirupati (Dist.), A.P. 517520. Henceforth be known as Suraparaju Manjula (New Name) wife of Suraparaju Subramanyam instead of Manjula (Old Name) Wife of Suraparaju Subramanayam.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

కె.శే.సరోజమ్మడీలక్స్ ఓల్డేజ్ హోంలో భార్య/భర్త/ ఇంటిలో వుండుటకు వీలులేని ఏ వయస్సు స్త్రీ, పు॥లైన చేరవచ్చును. AC రూంలు కలవు. తిరుపతి. 91823 07077.

REAL ESTATE

GENERAL

సిరి కన్‌స్ట్రక్షన్ వారు తిరుపతి పరిసర ప్రాంతాలలో ప్లాట్స్ అమ్మబడును. కొనబడును. ఇల్లు కట్టి ఇవ్వబడును. ✆ 99639 86270, 88972 07066.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

తిరుపతి పట్టణ & పరిసర ప్రాంతాల్లో ఇంటి స్థలాలు అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు ఖాళీ సైట్లు అమ్మాలన్నా, కొనాలన్నా సం: 97030 50098, 78932 33230.

FLAT FOR SALE

GENERAL

NEW East/ West 3BHK Flats 1450 Sft SALE at Hathiramji Colony, Near Annamaiah Circle, TPTY. Cont: ✆ 98852 75099.

Ready to Occupy New 3 BHK, 2 BHK High Quality Flats. Postal Colony, 2nd Lane, 60 Meters to Main Road. ✆ 77020 86871.

Rs. 55 LAKHS, 2 BHK, East Face Postal Colony, Tirupati (Wood Work + GST+ Registration Extra) ✆ 96422 99369, 70957 01056.

FLAT FOR SALE: Ready to occupy near Taj Hotel 1020 sft Rs. 4400/- sft Contact: 94904 18752.

తిరుపతి, తిరుచానూరు రోడ్డులోని పద్మావతిపురంలో టెంపుల్ వ్యూ రెసిడెన్సీలో ఫ్లాట్ నెం:102, 1600 sqft 3BHKని అమ్మబడును. ధర: 60 లక్షలు, Negotiable డా॥ నారాయణ రాజు, కోడూరు. 90521 60690, వాచ్‌మెన్ 63095 85533.

తిరుపతి సదరన్ స్పైస్ రెస్టారెంట్ దగ్గర నూతనముగా నిర్మించిన Serenity 7Apartmentలో 3BHK ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 76740 81507, 90590 90909.

LAND FOR SALE

GENERAL

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 km, చెన్నై రోడ్. 9840037133, 9444174822, 7904825478

తిరుపతి జిల్లా, నాయుడుపేట ముందు NH హైవేరోడ్డుకు ఆనుకొని వీస్తీర్ణం: 0.38సెంట్లు, కన్వర్షన్‌భూమి అం॥ 228,12x6=72 sft 36,000/-. 98483 15763.

PLOT FOR SALE

TIRUCHANOOR

తిరుచానూరు రోడ్డు తాజ్ హోటల్‌కు 1.5 Km దగ్గర్లో తనపల్లి రోడ్డులో తుడా అనుమతి పొందిన "టెంపుల్ బెల్స్" గేటెడ్ లేఔట్ నందు "తూర్పు ముఖం" 40 ft రోడ్, 33x60 = 55 అంక॥ జాగా Rs.1,49,000 ఒక అంక, అన్ని సౌకర్యాలతో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువుగా. Ph: 9849263261

GENERAL

INVESTMENT PLOTS/ Farm House Plots/ Villa Plots for Sale: Lucky Ventures (India's No-1 Real Estate Company). ✆ 91145 61456.

చంద్రగిరి రోడ్, కాలూరు క్రాస్‌లో సాయిలక్ష్మి లే-అవుట్, ఇండ్లనడుమ, పడమర వీధిపోటు, 49.5 అం॥ వెస్ట్‌ఫేస్ తుడా అప్రూవ్డ్ ప్లాటు అమ్మకం. ✆ 91548 41821.

తడలో నేషనల్ హైవేకి ఆనుకొని పద్మావతి గ్రీన్‌సిటీ లేఅవుట్ నందు ఒక్కొక్కటి 25 అంకనాలు గల 3 ప్లాట్స్ W/F లో అమ్మకం. సంప్ర॥ 8978890079.

తిరుపతి టు చెర్లోపల్లిరోడ్డు తాటితోపు, విద్యానగర్, తిరుపతి టు రాయల్ చెరువు రోడ్డు, MM, డాలర్స్ మొ॥ తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకంకు కలవు. ✆ 92471 52500.

తిరుపతి, తాటితోపు L.N.నగర్, తుడాఅప్రూవ్డ్, 40'X60' కమర్షియల్ కొరకు మెయిన్‌రోడ్డుకి 3వప్లాట్, బిల్డింగ్ కట్టుకోవడానికి అనువైన ప్లాట్‌అమ్మకానికి కలదు ✆ 94919 31250, 63051 72489

శ్రీకాళహస్తి, తొండమనాడు దగ్గర తుడ అప్రూవల్ ప్లాట్లు పూర్తి డెవలప్‌మెంట్‌తో అన్ని డాక్యుమెంట్లతో అమ్మకానికి కలవు. ✆ 95027 76981.

WANTED

GENERAL

తిరుపతి టౌన్ పరిధిలో రవాణా సౌకర్యం ఉన్న రోడ్డులో 3000 Sqft గల స్థలం దీర్ఘకాలిక లీజుకు కావలెను. 9885811909 కు సంప్రదించగలరు.

TO LET

2 BHK, 1st Floor, Bhavani Nagar, Near Swetha Hospital Road, Office Purpose, or Agencies. Cont: ✆ 90142 26257.

తిరుపతి, రేణిగుంట రోడ్డు, ఆటోనగర్, నారాయణాద్రి హాస్పిటల్‌కు దగ్గర నిత్య హోమ్స్ అపార్ట్‌మెంట్‌లో 2100 Sft, 3 బెడ్ రూమ్స్ D1 డూప్లెక్స్ ఫ్లాట్ బాడుగకు ఇవ్వబడును. 2 కార్ పార్కింగ్ సౌకర్యం. ✆ 94412 00243, 99859 80193.

తిరుపతి, M.R.పల్లి, శాంతినగర్‌లో సింగిల్ బెడ్‌రూమ్, కిచెన్, హాలు అన్ని సౌకర్యములతో బ్యాచ్‌లర్స్‌కు, ఆఫీసు పర్పస్‌కు బాడుగకు ఇవ్వబడును. ✆ 99634 57272.

JOBS

చిరంజీవ I.M.F.ప్రై॥లి॥లో లోన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ & చిట్‌ఫండ్ బిజినెస్ మార్కెటింగ్ చేయుటకు "బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఆఫీసర్స్, ఫ్రాంచైజ్"లు మండలాల వారిగా కావలెను. ✆ 72868 74417 & 78935 61565.

బ్రాహ్మణ/ ఆర్యవైశ్య శాఖాహార మహిళా వంట మనుషులు, పని మనుషులు వెంటనే కావలెను. ఉచిత వసతి, భోజనము కలదు. మంచి జీతం, బోనస్ ఇవ్వబడును. (తిరుపతి). ✆ 63001 25349.

Wanted Female Telecallers for Banking Process Qlf: Any Degree. Sal: 12 to 15K + Incentives, R.C. Road, Tirupati. ✆9701995550

TELE CALLERS Female Qua: Any Degree & Basic System Knowledge. N. Sreenatha Reddy Recovery Agency, Bairagipatteda, Tirupati. ✆ 90328 01545.

DATA ENTRY Technician Required with Good Typing Speed, Computer Knowledge for a Reputed ITES Company in Tirupati. Any Graduate. ✆75695 10341.

PART TIME Jobs for Teachers with Experience and Fresher Wisdom Academy, SV Nagar, Tirupati. ✆ 98660 87500, 83415 54014.

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబికేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు ✆ 92814 52843, 82475 00792

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 96764 91122, 95736 91122.

తిరుపతి నందు మా ఆఫీసులో పనిచేయుటకు మార్కెటింగ్ టీమ్ కావలెను. 25 Yrs. పైబడిన యువతీ యువకులు. Q. Inter above. ✆ 90320 99199.

తిరుపతి, శ్రీనివాసపురం రామిరెడ్డి రాయలసీమ స్కూల్ దగ్గర మాదాలం హోమ్ స్టేలో పనిచేయడానికి భార్యభర్త కావలెను. ఉచిత వసతి కలదు. Con: 94926 73654, 94410 64822.

ప్రముఖ మెడికల్ షాపు నందు పాకాల & మంగళం పేటలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన యువతీ, యువకులు కావలెను. ✆ 91004 16121, 76708 86602.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

తిరుపతి వరదరాజస్వామి గుడి వద్దనున్న IOC పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. ✆ 94922 35378, 98662 33003.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

తిరుపతి బస్టాండ్ సమీపంలో విద్యార్థులకు ఫోన్ ద్వారా కౌన్సిలింగ్ చేయగల మహిళా ఎడ్యుకేషన్ టెలి కౌన్సిలర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. ✆ 90327 88662.

కేంద్ర ప్రభుత్వం తరపున నిర్వహించే సర్వోదయ డ్రగ్ డి అడిక్షన్ సెంటర్, మదనపల్లిలో ట్రైనర్ కమ్ సూపర్‌వైజర్స్-4 (Rs.15000 నెలకు)- గ్రాడ్యుయేషన్, కౌన్సిలర్/ సోషల్ వర్కర్స్-2 (17,500 నెలకు) M.S.W/ సైకాలజీ-2, నర్స్-2 (GNW/ ANW- 15000 నెలకు) పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాను ✆ 6303054138 వాట్సాప్‌కు పంపగలరు.

అరుణాచలం ఆశ్రమంలో పనిచేయుటకు మేనేజర్ (చురుకుగా అందరితో మాట్లాడే తత్వం) మరియు వంట మనుషులు కావలెను. వసతి కలదు. T: 98483 36088, 7601030217

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. ✆ 9666242777

బెంగుళూరులోని స్టీల్ కంపెనీలో పనిచేయుటకు 2 పోస్టులు Male/ Female కావలెను. జీతం :12500/-, ఇల్లు ఇవ్వబడును. ✆98450 88333, 90105 59955

MARKETING/ SALES

Hyderabad based Tissue MFG Company Needs Sales Marketing Teams 9 No.s Includes PDM/ SE/ SO. M: 7997409995, mahesh@peaceforever.in

FACULTY/ TEACHERS

WANTED TEACHERS Reputed School in Renigunta Seeking Passionate & Dedicated Teachers for Primary & High School (Subjects : Maths, Social & Computers). ✆ 73862 43267.

DRIVERS

తిరుపతి, శ్రీదేవి కాంప్లెక్స్ ఎజె న్యూస్ ఛానల్ & దినపత్రిక కార్యాలయంకు 4 సం.ల Exp. కారు డ్రైవర్ కావలెను. సం॥ ✆ 89859 89977.

HUMAN RESOURCES

నెల్లూరు పొలంలో గెస్ట్ హౌస్‌లో పనిచేయడానికి భార్యాభర్తలు, పనివాళ్లు కావలెను. contact : 8886611147

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HEALTH & CARE
ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
[illegible]

CARDIOLOGY
వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
[illegible]

NEURO
సుధాకర్ న్యూరో కేర్
[illegible]

AYURVEDIC
[illegible]

CHEST PHYSICIAN
[illegible]

GYNAECOLOGY
[illegible]

PAEDIATRIC
[illegible]
6303553359

HAIR CARE
[illegible]

PSYCHIATRIST
[illegible]

చిత్తూరు

•చిత్తూరు •పూతలపట్టు •గంగాధరనెల్లూరు •నగరి

డిసెంబరు 13న జాతీయ లోక్‌అదాలత్

పుత్తూరు, న్యూస్‌టుడే: స్థానిక సబ్‌కోర్టు ఆవరణలో డిసెంబరు 13న జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని మండల న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షుడు, సీనియర్ సివిల్ జడ్జి రామచంద్ర కోరారు. రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకుంటే సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు.

పక్కాగా పింఛన్ల పంపిణీ

చిత్తూరు(జిల్లా పంచాయతీ): కూటమి ప్రభుత్వ పాలనలో ఒకటో తేదీనే పక్కాగా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎంకు, కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.

విద్యార్థులకు దుస్తుల వితరణ

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: ముంగరమడుగు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు.. ఉపాధ్యాయులు హరి, నరేష్, జాన్సన్, రాజేష్, రామస్వామి, ప్రభాకర్, మునిరత్నం.. దుస్తులు, విద్యా సామగ్రి శనివారం వితరణగా అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, తవణంపల్లె: సమస్య: గల్లావాళ్లపూరులో పగలు వెలుగుతున్న వీధి దీపాలకు స్విచ్‌లు ఏర్పాటుచేసి విద్యుత్తు వృథా అరికట్టాలి. – స్థానికులు

సమాధానం: పంచాయతీ అధికారులతో మాట్లాడి స్విచ్‌లు ఏర్పాటు చేయిస్తాం. –హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో

న్యూస్‌టుడే, పూతలపట్టు: సమస్య: చిత్తూరు-తిరుపతి హైవేపై రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంతో చవటపల్లెలోకి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నాం. –స్థానికులు

సమాధానం: సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో పరిష్కరిస్తాం. –రమేష్‌బాబు, తహసీల్దార్

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: సమస్య: ఏఎంపురం పంచాయతీ రామరాజపురంలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. –గ్రామస్థులు

సమాధానం: రాత్రి వేళల్లో మాత్రమే వెలిగేలా చూస్తాం. –రాజ్‌కుమార్, ఇన్‌ఛార్జి కార్యదర్శి

సమస్య: పుల్లూరు ఎస్టీకాలనీ వద్ద రోడ్డుపై గుంత పడి వర్షం నీరు నిలిచి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. –జానకిరామయ్య, మాజీ సర్పంచి

సమాధానం: నీరు నిల్వ లేకుండా చర్యలు చేపడతాం. –వనజ, ఎంపీడీవో

తవణంపల్లె, న్యూస్‌టుడే: సమస్య: కృష్ణాపురంలో వీధి రోడ్లు గుంతలుగా మారాయి. –స్థానికులు

సమాధానం: అధికారులతో మాట్లాడి సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడతాం. – హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో

పేదల సంక్షేమమే సీఎం ధ్యేయం

పింఛను పంపిణీ అనంతరం లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. తగ్గువారిపల్లెలో శనివారం ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అర్హులందరికీ పింఛన్లు ప్రతి నెలా ఒకటో తేదీన పంపిణీ చేస్తోందన్నారు. పింఛన్లు అందనివారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. బంగారుపాళ్యం వారపు సంతలో.. ఎమ్మెల్యే మురళీమోహన్ తన ఇంటికి అవసరమైన కూరగాయలు కొనుగోలు చేశారు. దుకాణదారులతో ఆప్యాయంగా మాట్లాడారు. వ్యాపార లావాదేవీలు, గిట్టుబాటు ధర అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ మేరకు సరకులు విక్రయించాలని వ్యాపారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, తెదేపా మండల కార్యదర్శి జనార్దన్, సింగిల్ విండో ఛైర్మన్ హేమచంద్ర నాయుడు, తెలుగుయువత మాజీ అధ్యక్షుడు శివ, గిరిబాబు, బంగారుపాళ్యం ఉప సర్పంచి లోకనాథ నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు పురపాలికలో వైకాపా పాలకవర్గం అభివృద్ధిని అడ్డుకుంటోందని పుర మాజీ ఉపాధ్యక్షుడు ఆనంద్ అన్నారు. 27 వార్డుల్లో రూ.2 కోట్లతో చేపట్టాల్సిన సీసీరోడ్లు, కాలువులు, తాగునీటి పైపులైన్లు, బోర్లు, విద్యుదీపాల పనులకు ఆమోదం తెలపకపోవడం సరికాదన్నారు. ఎమ్మెల్యే భానుప్రకాశ్‌కు మంచిపేరు రాకుండా మాజీ మంత్రి ఇలా చేయించారని ఆరోపించారు. అవగాహనారాహిత్యంతో ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, పాలకవర్గం తీర్మానాలను తిరస్కరించారన్నారు.

నాడు చేతకాక.. నేడు అడ్డంకులు

- రూ.4 కోట్ల పనులకు లభించని మోక్షం
- పురపాలికల్లో వైకాపా పాలకుల తీరుపై అసంతృప్తి

పుత్తూరు విద్యానగర్ కాలనీలో మట్టిరోడ్డు

మున్సిపాలిటీ	పుత్తూరు
వార్డులు	27
జనాభా	65 వేలు
పాలకవర్గం	వైకాపా
వచ్చిన నిధులు	రూ.2 కోట్లు

మున్సిపాలిటీ	నగరి
వార్డులు	29
జనాభా	74 వేలు
పాలకవర్గం	వైకాపా
వచ్చిన నిధులు	రూ.2 కోట్లు

న్యూస్‌టుడే, పుత్తూరు, నగరి

పుత్తూరు, నగరి పురపాలికల్లో అభివృద్ధి పనులకు వైకాపా పాలకవర్గాలు అడ్డుగా నిలుస్తున్నాయి. ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి రూ.4 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. వీటితో పట్టణాల్లో రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, తాగునీటి పైపులు, కొత్త బోర్లు ఏర్పాటు చేయాలి. కానీ పాలకవర్గ సమావేశాల్లో ఆయా పనులకు ఆమోదం లభించకపోవడంతో ప్రజలు పెదవి విరుస్తున్నారు. వైకాపా సభ్యులు కావాలనే అడ్డు పడుతున్నారని విమర్శిస్తున్నారు.

ఆమోదం లభించినా..

పుత్తూరు పురపాలికలో పనులకు పరిపాలన ఆమోదం లభించింది. టెండర్లు పిలిచారు. పనులు చేసేందుకు మరోసారి కౌన్సిల్ ఆమోదానికి పెట్టారు. ఇక్కడ రూ.2 కోట్లతో చేపట్టాల్సిన పనులకు తీర్మానాన్ని పాలకవర్గం తిరస్కరించింది.

సెక్షన్ 63లో ఇలా..

1965 పుర చట్టంలోని సెక్షన్ 63 ప్రకారం. పురపాలికల్లో అభివృద్ధి పనులకు తీర్మానం లభించకపోతే ప్రభుత్వమే ఆ పనులు చేసేలా ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది. టెండర్లలో లోటుపాట్లు ఉంటే తప్ప వాటిని తిరస్కరించకూడదు. కానీ పుత్తూరు, నగరిలో నిబంధనలకు విరుద్ధంగా తిరస్కరించారని కూటమి నాయకులు చెబుతున్నారు. విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

వినియోగించకపోతే వెనక్కి..

నగరిలో కనీసం పరిపాలన ఆమోదం లభించలేదు. మాజీ మంత్రి రోజా కనుసన్నల్లో పనులకు అడ్డు పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పురాధ్యక్షుడి ద్వారా ఆమోదించకుండా చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. 2026 మార్చి 31లోపు నిధులు ఖర్చు చేయకపోతే వెనక్కి మళ్లే అవకాశం ఉంది.

కలెక్టర్‌కు పంపుతున్నాం..

పుత్తూరు పురపాలికలో రూ.2 కోట్ల పనులకు సంబంధించి కౌన్సిల్‌లో తిరస్కరించారు. ఆయా దస్త్రాలను తిరుపతి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నాం. ఆయన ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం.

-మంజునాథగౌడ్, మున్సిపల్ కమిషనర్, పుత్తూరు

ఏకరూప వస్త్రాల సంచులతో డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి, ప్రిన్సిపల్, అధ్యాపకులు

విద్యతోనే సంస్కారం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విద్యతోనే జ్ఞానం, సంస్కారం సాధ్యమవుతాయని డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి పేర్కొన్నారు. కళాశాలలో శనివారం డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీడీ మాట్లాడుతూ విద్యార్థినులు తమ నైపుణ్యాలు ప్రదర్శించి చక్కటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తాసా ఫుడ్స్ ఎండీ అర్షద్ హుసేన్.. తమ కంపెనీ తరపున కళాశాలకు కంప్యూటర్, ప్రింటర్, విద్యార్థినులకు ఏకరూప వస్త్రాలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ మనోహర్, వైస్ ప్రిన్సిపల్ ఉషారాణి, తాసా ఫుడ్స్ మేనేజరు సుమీర్ అహ్మద్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నగరి ఆసుపత్రిలో తనిఖీలు

నగరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో సీఆర్ఎం రాష్ట్ర బృంద సభ్యులు శనివారం తనిఖీ చేపట్టారు. రోగులకు అందుతున్న సేవలు, వైద్యులు, సిబ్బంది స్పందన, మందుల పంపిణీ, చికిత్సలు, సిఫార్సులు తదితరాలపై ఆరా తీశారు. సోమవారం కేంద్ర బృందం రానున్న నేపథ్యంలో ముందస్తుగా పరిశీలించినట్లు అధికారులు చెప్పారు.

అలజడి సృష్టిస్తే కేసులు.. పాలసముద్రం: గంజాయి మత్తులో గ్రామాల్లో అలజడి సృష్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై రాజశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఏటుగూరిపల్లెలో తమిళనాడు యువకులు గంజాయి మత్తులో వీరంగం సృష్టిస్తున్నారని తెలుసుకొని గ్రామంలో పర్యటించారు. వారిని అదుపులోకి తీసుకుంటామని చెప్పారు.

విజేతలతో శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సాగరిక ● విజేతలతో ఆర్‌కేవిద్యాలయం హెచ్‌ఎం హేమలత, ఉపాధ్యాయులు

చిత్రలేఖనం పోటీ.. విజ్ఞాన దివిటీ

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: చదువుతో పాటు చిత్రకళపై విద్యార్థులు దృష్టి సారించాలని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సాగరిక తెలిపారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలో భాగంగా స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు శనివారం 'మీకు ఇష్టమైన పండుగ' అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కె.సాత్విక, ఎస్.లోహిత్, హిమాన్షు గుప్తా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ● నగరంలోని ఆర్‌కే విద్యాలయంలో నిర్వహించిన పోటీలో టీఎన్‌ధాత్రి, ఎం.హరిణి, ఎ.రుచిత తొలి మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరికి హెచ్‌ఎం హేమలత బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యా బోధనకు కృషి

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేలా కూటమి ప్రభుత్వం త్వరలో చర్యలు చేపట్టనుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే థామస్ పేర్కొన్నారు. శనివారం మండలంలో పర్యటించారు. చెంచుగుడి గ్రామంలో పింఛను పంపిణీ చేశారు. వెదురుకుప్పం ఉన్నత పాఠశాలలో అదనపు భవనాన్ని ప్రారంభించారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టరు యుగంధర్, ఎంపీడీవో పురుషోత్తం, తహసీల్దారు బాబు, ఎంఈవో దామోదరం, తెదేపా మండల అధ్యక్షులు లోకనాథ రెడ్డి, నరసింహయాదవ్, నాయకులు పాల్గొన్నారు.

పింఛను నగదు ఇస్తున్న ఎమ్మెల్యే థామస్

విద్యార్థులకు సామగ్రి అందజేస్తున్న మురళి

చదువుకు విలువలు జోడించాలి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: చదువు జీవితాలను మారుస్తుందని, విలువలను చదువుకు జోడించడం ద్వారా ఆనందమయ జీవితాన్ని అనుభవించవచ్చని శతావధాని ఆముదాల మురళి తెలిపారు. దొడ్డిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం అమృత భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివేకానందుని జీవితం-సందేశం పుస్తకాలు, పర్యావరణ పరిరక్షణకు సీడ్‌బాల్స్, విద్యా సామగ్రి ఉచితంగా అందజేశారు. హెచ్‌ఎం సోమశేఖర్‌రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలి గాలులకు.. రాళ్లే అడ్డు

పెనుమూరులోని ఎస్సీ బాలుర వసతిగృహంలో విద్యార్థులు చలికి వణుకుతున్నారు. కిటికీల తలుపులు పాడయ్యాయి. కొన్నింటి తలుపులు పూర్తిగా ఊడిపోయాయి. దీంతో పెద్ద పెద్ద రాళ్లు అడ్డుగా పెడుతున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్నారు. దీంతోపాటు విషకీటకాలు లోపలకు వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు. -న్యూస్‌టుడే, పెనుమూరు

చినుకు పడితే.. చిత్తడే

శ్రీరంగంపల్లె ఎస్సీ కాలనీ నుంచి పేయనపల్లెకు వెళ్లే రోడ్డు చినుకు పడితే చిత్తడిగా మారుతోంది. ఈ మార్గంలో నిత్యం పాఠశాలలు, కళాశాలల బస్సులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటాయి. వర్షం కురిస్తే రోడ్డు పూర్తిగా బురదమయమై ద్విచక్ర వాహనదారులు వాహనాలు అదుపు చేయలేక నానా అవస్థలు పడుతున్నారు. కొద్దిదూరంలో రోడ్డు ఒకవైపు కోసుకుపోయి అక్కడకు రాగానే బస్సులు సహా ఇతర వాహనాలు పక్కకు ఒరుగుతుండటంతో విద్యార్థులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. -న్యూస్‌టుడే, గుడిపాల

ఇది తాగునీటి ట్యాంకే.. తెలుసా..?

కావూరివారిపల్లె పంచాయతీ కొత్తరోడ్డు ఇండ్లు వద్ద తాగునీటి ట్యాంకు పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. ఇక్కడ బోరు వేసి జీఎస్ఎల్ఆర్ ట్యాంకు నిర్మించారు. నీరు సరఫరా చేసే సమయంలో ట్యాంకు నిండిపోవడంతో పరిసరాలు బురదగా మారుతున్నాయి. మురుగులా మారి దోమలు విజృంభిస్తున్నాయని పలువురు చెబుతున్నారు. శుభ్రత చర్యలు పాటిస్తామని ఇన్‌ఛార్జి కార్యదర్శి జ్యోతీశ్వరన్ తెలిపారు. -న్యూస్‌టుడే, పెనుమూరు

ఆదమరిస్తే ప్రమాదమే

చిత్తూరు-బలిజకండ్రిగ మార్గంలో ఎల్ఎన్‌పురం సమీపంలో రోడ్డు ఇటీవల వర్షాలకు కోతకు గురైంది. దీంతో రాళ్లు, గ్రామాన్ని సూచించే సూచికను అడ్డంగా పెట్టారు. గుంత పూడ్చకుండా ఇలాంటివి ఏర్పాటు చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని పలువురు వాహన చోదకులు వాపోతున్నారు. రోడ్డు బాగుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పాలసముద్రం

సర్దార్ పటేల్ సేవలు ఎనలేనివి

ర్యాలీ ప్రారంభిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

పుత్తూరు, న్యూస్‌టుడే: జాతీయ సమైక్యత కోసం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఎనలేని కృషి చేశారని పిల్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వీకుమార్ పేర్కొన్నారు. పటేల్ జయంతి పురస్కరించుకుని శనివారం ర్యాలీ నిర్వహించారు. ఆయన సేవలు కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సాగర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సృజనతో నైపుణ్యం

- రాణిస్తున్న చిన్నారులు
- రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాల సాధన

న్యూస్‌టుడే, చిత్తూరు(క్రీడలు)

సృజనాత్మక పోటీల్లో బాలలు శెభాష్ అనిపిస్తున్నారు. సిప్ అబాకస్ శిక్షణతో గణిత మేధ పోటీల్లో సత్తా చాటారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించి మెప్పించారు చిత్తూరు నగరానికి చెందిన బాలలు.

శెభాష్ వకుళ్..

వకుళ్.. చిత్తూరు నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. గణిత మేధ పోటీల్లో ఐదు లెవల్స్‌లో ఉత్తీర్ణత సాధించాడు. రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సునాయాసంగా గెలిచాడు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావడం తన లక్ష్యమని అంటున్నాడు.

భళా పునీత్..

ఐదో తరగతి చదువుతున్న పునీత్ చిత్రలేఖనంలో దిట్ట. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శిక్షణలో చేరిన ఈ బాలుడు అద్భుత ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీల్లో రజత పతకం సాధించి అందరి ప్రశంసలు అందుకున్నాడు. ఆంగ్ల భాష ప్రోగ్రాంలోనూ శిక్షణ పొందుతూ భవిష్యత్ పోటీలకు సన్నద్ధమవుతున్నాడు.

దీక్షిత ప్రతిభ..

దీక్షిత ఏడో తరగతి విద్యార్థిని. సహ పాఠ్యాంశాల్లో ప్రావీణ్యం సాధించింది. సిప్ అబాకస్ గణిత పోటీల్లో ఐదు నిమిషాల్లో వంద ప్రశ్నల్లో 90 సమస్యల్ని అవలీలగా పూర్తి చేసి స్వర్ణ పతకం గెలిచింది. ఇంజినీర్ కావడం తన ఆశయం అంటోంది.

నైపుణ్య హర్షితం..



హర్షిత ఏడో తరగతి విద్యార్థిని. వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో ప్రావీణ్యం కనబరుస్తోంది. గణితంలో పట్టు సాధించాలనే సంకల్పంతో గణిత శిక్షణలో చేరిన తను.. ఐదు నిమిషాల్లో 80కి పైగా ప్రశ్నలు పూర్తిచేసి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.

కారును ఢీకొన్న బస్సు

నగరి, న్యూస్‌టుడే: క్రీడా పోటీలకు వెళ్లివస్తున్న విద్యార్థులున్న కారును తమిళనాడు బస్సు ఢీకొనడంతో పలువురు గాయాలపాలయ్యారు. నగరి క్రీడా వికాస కేంద్రంలో జరిగిన డివిజన్ స్థాయి క్రీడలకు కార్వేటినగరం నుంచి విద్యార్థులు కారులో వెళ్లారు. తిరిగి ఇళ్లకు వెళ్తుండగా పట్టణంలో మలుపు వద్ద లారీ ఎదురుగా రావడంతో కారు ఆపారు. ఈ సమయంలో వేగంగా వచ్చిన బస్సు ఢీకొంది. కారులో ఎయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఇద్దరు క్రీడాకారులు, పీఈటీకి గాయాలవగా నగరి ప్రాంతీయాసుపత్రికి తరలించారు.

● **మరో ప్రమాదంలో ఇద్దరికి.. :** వీకేఆర్‌పురం వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు అదుపు తప్పి పడిపోయారు. తమిళనాడు తిరువళ్లూరుకు చెందిన సతీష్‌కుమార్, మహేష్‌కు గాయాలు కావడంతో నగరి ప్రాంతీయాసుపత్రికి తరలించారు.

మహిళ అదృశ్యం.. కార్వేటినగరం: మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ అదృశ్యమైనట్లు ఏఎస్సై గోవిందస్వామి తెలిపారు. బుధవారం రాత్రి దుకాణానికి వెళ్లి తిరిగి రాలేదని, రెండ్రోజులు వెతికినా ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


సాంబ శివాచారి

కార్వేటినగరం: ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఆర్‌కే వీబీపేటకు చెందిన మోహన్‌దాస్, సాంబశివాచారి (48) ద్విచక్ర వాహనంపై శనివారం రాత్రి కార్వేటినగరం వెళ్తున్నారు. అంకాలమ్మ గుడి వద్ద అదుపుతప్పి ఆగి వున్న ట్రాక్టర్‌ను ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలవగా కార్వేటినగరం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాంబశివాచారి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

అవినీతిని అడ్డుకోవాలి

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: కళాశాల విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండి సమాజంలో జరిగే ప్రతి అవినీతిని అడ్డుకోవాలని రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయ సీఐ నిరంజన్‌కుమార్ తెలిపారు. పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీసీ వసతిగృహం-2లో శనివారం విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఎస్సై వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

త్యాగానికి చిహ్నం.. ఆంధ్రరాష్ట్ర అవతరణ

పుత్తూరు: బాషా ప్రాతిపదికన ఏర్పడిన రాష్ట్రాల్లో ఆంధ్ర రాష్ట్రం మొదటిదని, తెలుగు ప్రజల ఐక్యత, త్యాగం, ఆత్మ గౌరవానికి చిహ్నమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపల్ నరసింహులు, అధ్యాపకురాలు సావిత్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య .. బంగారుపాళ్యం: పెద్దపంజాణి మండలం రాయల్‌పేటకు చెందిన అరుణకుమార్, సుమతి(30) ఐదేళ్ల క్రితం కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆమె భర్త ఎలక్ట్రీషియన్. వీరికి ఇద్దరు పిల్లలు. కొద్దికాలంగా భార్యాభర్తల మధ్య కలహాలు ఉన్నాయి. జీవితంపై విరక్తి చెందిన ఆమె శుక్రవారం రాత్రి ఇంట్లోని పడక గదిలోని కొక్కేనికి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లిదండ్రులు శాంతమ్మ, సుబ్రహ్మణ్యం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ శ్రీనివాసులు తెలిపారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు.. ఐరాల: నాగంవాండ్లపల్లెలో ప్రహరీ నిర్మాణ సమయంలో అదే గ్రామానికి చెందిన పృథ్వీపై దాడి చేసి గాయపరిచిన అక్కిపల్లి శివ, సూరిమాని శివ, సూరిమాని సంతోష్‌ను శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని కల్లూరు సీఐ జయరామయ్య తెలిపారు. న్యాయమూర్తి వీరికి 14 రోజులు రిమాండ్ విధించారని చెప్పారు.

డ్రైవర్‌కు గాయాలు.. యాదమరి: చిత్తూరు-గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారిలో సంతగేటు వద్ద శనివారం టాటాఏస్ వాహనాన్ని ట్యాంకర్ ఢీకొనడంతో టాటా ఏస్ ముందు భాగం దెబ్బతిని దాని డ్రైవర్ 18.గొల్లపల్లికి చెందిన యువరాజ్(45) గాయపడ్డాడు. అతడికి పీహెచ్‌సీలో చికిత్స చేశారు. కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

తప్పిన పెనుప్రమాదం.. బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: చిత్తూరు-పలమనేరు హైవేలోని కాటప్పగారిపల్లె వద్ద పెనుప్రమాదం తప్పిందని సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు. బెంగళూరు నుంచి చెన్నైకి టమాటా తరలిస్తున్న లారీ టైరు పగిలి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో వాహనదారులు సురక్షితంగా బయటపడ్డారు. ఆ సమయంలో ముందు, వెనుక వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని పేర్కొన్నారు.

ధర్నా చేస్తున్న బాధితురాలి తల్లి దండ్రులు

న్యాయం చేయాలని కళాశాల వద్ద ధర్నా

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుల కారణంగానే తమ కుమార్తె మూడంతస్తులపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, తమ బిడ్డకు చికిత్స అందించి, న్యాయం చేయాలని బాధితురాలి తల్లిదండ్రులు, బంధుమిత్రులు డిమాండ్ చేశారు. చిత్తూరు నగరం మురకంబట్టులోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాల ఎదుట వారు శనివారం బైఠాయించి ధర్నా చేశారు. బాధితురాలి తల్లిదండ్రులు తులసిరెడ్డి, దీప్తి మాట్లాడుతూ రికార్డు సమర్పించలేదని తమ కుమార్తె నందినిని.. అధ్యాపకులు బయట నిలుచోబెట్టడంతోనే తను ఇలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డ ఆస్పత్రిలో ప్రాణాపాయస్థితిలో ఉన్నా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. తమ బిడ్డ చికిత్స ఖర్చులు కళాశాల యాజమాన్యమే భరించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం శిక్షణ కలెక్టర్ నరేంద్ర పాడల్, పోలీసు అధికారులు బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కళాశాల యాజమాన్యం చర్చించడంతో ధర్నా విరమించారు.

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గత 11 సంవత్సరములుగా మమ్మల్ని ఆదరిస్తున్న మా వినియోగదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు వార్షికోత్సవ సందర్భంగా కృతజ్ఞతలు

NSK CONSTRUCTIONS
DESIGN ❖ BUILD ❖ MAINTAIN

Shop No: 17, Pooja Complex, Officers Lane, Gurunagar Colony, K.R.Palli, Chittoor. Cell: 95814 14000, 96761 05770

- Building Plans
- Municipal Approvals
- Layouts Plans for DTCP Approvals
- Industrial Plans for DIC
- Building Contracts

Civil Engineering Consultant, Builder and Municipal Corporation and CHUDA Licensed Engineer

ఎన్.సతీష్‌కుమార్
B.Tech, M.Sc (Rev), MIE, C.Engineer (India) Chartered Engineer, Consulting Civil Engineer & Licensed Engineer

(c) eenadu

పలమనేరు
•పలమనేరు •కుప్పం •పుంగనూరు

ఘనంగా రాష్ట్రావతరణ

పుంగనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పట్టణంలో కూటమి నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇందిరా కూడలిలోని తెలుగుతల్లి, జ్యోతిబాపూలే, వాల్మీకి విగ్రహాలకు పూజలు చేశారు.

నడుంగడిదేశిలో తాగునీటి సమస్య

పుంగనూరు (గ్రామీణ): పాలెంపల్లె పంచాయతీ నడుంగడిదేశి గ్రామంలో 50 కుటుంబాలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాయి. గ్రామ సమీపంలోని ఎర్రమాలకుంట చెరువులో రక్షిత మంచినీటి బోరు మరమ్మతుకు గురికావడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. పదిహేను రోజులుగా నీటి కోసం వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చందనను వివరణ కోరగా.. పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఏఎంసీ ఛైర్మన్ డైరెక్టర్లకు సత్కారం

పలమనేరు, న్యూస్‌టుడే: మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజన్న, డైరెక్టర్ శంకరప్పలను వాల్మీకి సంఘం నాయకులు శనివారం సత్కరించారు. గంగవరం మండలం ఆలకుప్పలో శాలువ కప్పి అభినందించారు. వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకుడు భాస్కర్, నాయకులు శ్రీనివాసులు, బాలకృష్ణ, బాలాజీ, నరసింహులు పాల్గొన్నారు.

రాజన్న, శంకరప్పలను సత్కరిస్తున్న నాయకులు

మా కష్టం తీర్చడం మీ వంతెనయ్యా..!

- ✦ శాశ్వత నిర్మాణాలకు చొరవ చూపని అధికారులు
- ✦ ఇబ్బందుల్లో ప్రజలు

సోమల: పెద్దఉప్పరపల్లె-బసవపల్లె మార్గం..

పలమనేరు, సోమల, న్యూస్‌టుడే: కొన్ని గ్రామాల ప్రజలు వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలకు కష్టాలు మొదలవుతాయి. ఇటీవల వర్షాలకు నదులు, చెక్‌డ్యాంలు ఉద్ధృతంగా ప్రవహించడంతో పలుచోట్ల కల్వర్టులు, రోడ్లు కోతకు గురయ్యాయి. మరి కొన్ని చోట్ల వంతెనలు నిర్మించకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

సోమల: పెద్దఉప్పరపల్లె-బోనమంద మార్గం..

పలమనేరులో..

పలమనేరులోని కౌండిన్య నది మీద గంగవరం మండలం జీడిమాకులపల్లె వద్ద రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి తాళ్లతో వంతెన నిర్మించుకుని నది దాటాల్సిన పరిస్థితి. వంతెన, చెక్‌డ్యామ్ నిర్మించినా ప్రయోజనం ఉంటుందని గ్రామస్థులు కోరుతున్నారు. * పలమనేరు మండలం బోడిరెడ్డిపల్లె వద్ద కౌండిన్య నది దాటడానికి రైతులు, ప్రజలు ఇనుప కమ్మీని అవతలి వైపు చెట్టుకు కట్టి దానిపై రాకపోకలు సాగిస్తున్నారు.

సోమల మండలంలో..

మండలంలోని పెద్దఉప్పరపల్లె-బసవపల్లె మార్గం, పెద్దఉప్పరపల్లె-బోనమంద మార్గం చిన్నకమ్మపల్లె వద్ద, పెద్దఉప్పరపల్లె-రెడ్డివారిపల్లె మార్గంలో గార్గేయనదిపై వంతెనలు నిర్మించాల్సి ఉంది. ఇటీవల వర్షాలకు ఈ మార్గాల్లోని రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. నంజంపేట-సోమల మార్గంలో జీడిరేవులబండపై శాశ్వత వంతెన, నంజంపేట-సూరయ్యగారిపల్లె మార్గంలో దేవాచి చెరువు కట్టవద్దను బాగు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. పెద్దఉప్పరపల్లె-చాడేపల్లె మార్గంలో దేవులకుప్పంవద్ద నీతమ్మ చెరువు వంకపై వంతెన నిర్మించాల్సి ఉంది.

పలమనేరు మండలం ఏటిగడ్డిండ్లు గ్రామస్థులు నదిని దాటాలంటే మరో దారి లేక ప్రమాదకరంగా అడవిలో నిర్మించిన చెక్‌డ్యామ్ గట్టుమీద ప్రయాణం చేస్తున్నారు. నదిని దాటకూడదు అనుకుంటే 8 కి.మీ దూరం సముద్రపల్లె మీదుగా పలమనేరుకు చేరాల్సి ఉంటుంది.

చెక్‌డ్యామ్‌పై నడుస్తున్న ఏటిగడ్డిండ్ల ప్రజలు

ప్రతిపాదనలు పంపాం

కౌండిన్య నదిమీద చెక్‌డ్యామ్‌ల మరమ్మతు, నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. మొత్తం 11 కొత్త నిర్మాణం, అవసరమున్న చెక్‌డ్యామ్‌ల మరమ్మతుల కోసం కూడా ప్రతిపాదనల్లో పేర్కొన్నాం. **- చోట్లానాయక్, డీఈ, ఇరిగేషన్‌శాఖ, పలమనేరు**

రూ.కోట్ల విలువ స్థలం.. ఆక్రమణకు యత్నం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణ నడిబొడ్డున ఉన్న స్థలాల విలువ అమాంతం పెరిగింది. దీంతో ఆక్రమణదారుల కన్ను ప్రభుత్వ స్థలాల మీద పడింది. పట్టణంలోని మదనపల్లె రోడ్డులో ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి కొందరు యత్నిస్తున్నారు. ఆ స్థలాన్ని బీసీ భవన్ కోసం గతంలో తెదేపా ప్రభుత్వం కేటాయించింది. గతంలోనూ ఆక్రమణకు యత్నిస్తే అప్పట్లో అధికారులు అడ్డుకున్నారు. ప్రస్తుతం దాని పక్కనే ఉన్న భూమిని చదును చేస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఈ స్థలం రూ.కోటి పైగా పలుకుతోంది. దీనిపై శనివారం రాష్ట్ర సంచార జాతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రవి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పలమనేరు తహసీల్దారు ఇన్బనాథన్ మాట్లాడుతూ... వెంటనే సిబ్బందిని పంపి ఆక్రమణలు అడ్డుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పుంగనూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: సమస్య: జువ్వలదిన్నెతండాలో కాలువలు లేక మురుగునీరు వీధుల్లో నిలుస్తోంది. **- రమన్న, జువ్వలదిన్నె**

సమాధానం: గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **- అబ్బాజీ, ఎంపీడీవో, పుంగనూరు**

పుంగనూరు, న్యూస్‌టుడే: సమస్య: పురపాలక పరిధిలోని బీసీ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. **- రామకృష్ణ, ఎన్‌ఎస్‌పేట**

సమాధానం: వీధిదీపాలు మరమ్మతు చేయిస్తాం. **- మహేష్, డీఈఈ**

సోమల, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని కందూరు బస్టాండు ప్రాంతంలో విద్యుత్తు స్తంభాలు నాటే సమయంలో పైపులు దెబ్బతిన్నాయి. దీంతో నీరు వృథాగా వెళ్తోంది. **- స్థానికులు**

సమాధానం: పైపులు బాగు చేయిస్తాం. **- జయశంకర్, కార్యదర్శి**

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని ప్రకాశం రోడ్డులో పూర్తిస్థాయిలో మురుగు కాలువలు నిర్మించకపోవడంతో రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తోంది. **- శ్రీనాథ్, కుప్పం**

సమాధానం: కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, కమిషనర్**

గుడుపల్లె, న్యూస్‌టుడే: సమస్య: కాడేపల్లెలో పెద్దపులి గంగమ్మ ఆలయం పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. **- నారాయణప్ప, పూజారి**

సమాధానం: పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు తీసుకుంటాం. **- చంద్రప్ప, కార్యదర్శి**

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని తాలూకా కార్యాలయంలో దోమలు విపరీతంగా ఉన్నాయి. కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్గంధం వస్తోంది. **- శంకర, పలమనేరు**

సమాధానం: సిబ్బందిని పంపి ఫాగింగ్ చేయిస్తాం. **- ఎన్వీరమణారెడ్డి, కమిషనర్**

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: సమస్య: బైరెడ్డిపల్లెలో పుంగనూరు రహదారిపై ప్రతి శనివారం వారపు సంత నిర్వహిస్తారు. సంతకు వచ్చిన వారు రోడ్డుపైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. **- స్థానికులు**

సమాధానం: ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడతాం. **- జయశ్రీ, శిక్షణ ఎస్సై, బైరెడ్డిపల్లె**

తీరిన నీటి సమస్య

స్పందనకు వందనం

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని 81.చిన్నఉప్పరపల్లెలో బోరు మరమ్మతుకు గురికావడంతో నీటి సమస్య ఏర్పడింది. సమస్యపై మేమున్నాం మీకుతోడుగాలో వార్త ప్రచురితమైంది. కార్యదర్శి జయశంకర్ స్పందించి బోరు మరమ్మతుకు చొరవ తీసుకొన్నారు. ✦ పార్వతీనగర్ గ్రామంలో సర్పంచి రెడ్డెప్ప బోరు మోటారు మరమ్మతుకు చొరవ తీసుకున్నారు. **పుంగనూరు:** చౌడేపల్లె రోడ్డులో పారిశుద్ధ్య కార్మికులు శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. మేమున్నాం మీకు తోడుగాలో గత నెల 30, ఈ నెల 1న ఎంఎస్ఆర్ వీధి, నక్కబండలో వీధి దీపాలు వెలగడం లేదని వార్తలు వచ్చాయి. స్పందించిన అధికారులు పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

కాకతోపులో ఫాగింగ్

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కాకాతోపులో మున్సిపల్ సిబ్బంది ఫాగింగ్ చేశారు. దోమలు విపరీతంగా ఉన్నాయని 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త రావడంతో అధికారులు స్పందించారు.

చెరువులు ఆక్రమిస్తే చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

చౌడేపల్లె, న్యూస్‌టుడే: చెరువులు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు పార్వతి హెచ్చరించారు. 'చెరువులనూ వదల్లేదు' శీర్షికతో 'ఈనాడు'లో చిత్ర వార్త ప్రచురితమైంది. స్పందించిన తహసీల్దారు ఆక్రమణకు గురైన స్థల వివరాలు ఆరా తీశారు. ఆక్రమిత స్థలంలోని మామిడి, టెంకాయ చెట్లను తొలగించారు

పుంగనూరు: ప్రత్యేకాలంకారంలో కేదారగౌరీ దేవి

ఏకాదశితో ఆలయాలు కిటకిట

పుంగనూరు, న్యూస్‌టుడే: ఏకాదశి సందర్భంగా శనివారం పట్టణంలోని ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. స్థానిక భోగనంజుండేశ్వర స్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాల్లో కేదారగౌరీ దేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజించారు. **రొంపిచెర్ల:** స్థానిక కట్టకిందశివాలయంలో మహిళలు ఏకాదశి నోములు నిర్వహించారు.

ఆధ్యాత్మికం

చౌడేపల్లెలోని అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో శనివారం కార్తిక ఏకాదశిని పురస్కరించుకుని నోములు వ్రతం చేశారు. అర్చకులు రాజశేఖర్ దీక్షితులు వ్రత ప్రాధాన్యతను భక్తులకు వివరించారు.
- న్యూస్‌టుడే, చౌడేపల్లె

బహుమతులు అందుకున్న విద్యార్థులు

బొమ్మల పోటీలు.. బహుమతులతో విద్యార్థులు

పలమనేరు, న్యూస్‌టుడే: గంగవరం మండలంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ప్రకృతి అందాలపై నిర్వహించిన చిత్రలేఖన పోటీలో ఇంటర్ ద్వితీయ ఏడాది చదువుతున్న దీపిక, శ్రవంత్ ప్రథమ, తృతీయ బహుమతులు పొందారు. మొదటి ఏడాది చదువుతున్న ఇందు ద్వితీయ బహుమతి అందుకున్నారు. ప్రిన్సిపల్ లక్ష్మీసుధ బహుమతులు పంపిణీ చేశారు.

నెట్‌బాల్ పోటీల్లో సోమల విద్యార్థి ప్రతిభ

సోమల, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీలు కొత్తమంచూరు ఉన్నత పాఠశాలలో గురువారం జరిగాయి. ఈ పోటీల్లో అండర్-17 విభాగంలో నెట్‌బాల్‌లో సోమల ఉన్నత పాఠశాలకు చెందిన అయ్యప్ప చరణ్‌తేజ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు హేమసుధాకర్, పీడీ కరుణానిధి శనివారం తెలిపారు.

జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

కల్లూరు, న్యూస్‌టుడే: క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యంతో పాటు సమస్యలను ఎదుర్కొనే వ్యక్తిత్వం పెంచుతాయని ఎంఈవోలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, కల్లూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్రీవాణి సూచించారు. శనివారం కల్లూరు హైస్కూల్‌లో జిల్లాస్థాయి కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. అండర్-17, అండర్-14లో బాలురు, బాలికల విభాగాల్లో జిల్లాస్థాయి జట్టుకు పది మండలాల నుంచి 48 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రెడ్డిప్రవీణ, రాజశేఖర్, వాణి, లోకేశ్, పవిత్ర పాల్గొన్నారు.

జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎమ్మెల్యేకు వినతి

పుంగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం మండల పర్యటన చేశారు. రైతులు నియంత్రికలు, వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతులు పింఛన్ల మంజూరుకు వినతిపత్రాలు అందజేశారు. మాజీ ఎంపీ రెడ్డెప్ప, నాయకులు నాగభూషణం, వెంకటరెడ్డి యాదవ్, అలీంబాషా తదితరులు పాల్గొన్నారు.

స్పందించి కాలువ పూడ్చాలి..!

పలమనేరు సమీప నాగమంగళం బైపాస్ రోడ్డు పిల్లర్ ప్రమాదకరంగా మారింది. ఇటీవల వర్షాలకు రోడ్డు మీద నిలిచిన వర్షపు నీటిని తొలగించడానికి పిల్లర్ పక్కనే కాలువ తీశారు. ఈ కాలువ కారణంగా పిల్లర్ బలహీన పడుతోంది. కాలువలో నీటి ప్రవాహం కారణంగా పిల్లరు పక్కనున్న మట్టి కోతకు గురవుతోంది. అధికారులు స్పందించి కాలువ పూడ్చాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, పలమనేరు**

వీరి తీరు మారదంతే..!

పండించిన పంటలను రోడ్లపై ఆరబెట్టడం ద్వారా గతంలో వాహనదారులు ప్రమాదాలబారిన పడిన ఘటనలు చూశాం. అయినా కొందరి తీరులో మార్పు రావడం లేదు. పలమనేరు-తిరుపతి రహదారిలో వావిలాలతోట సర్కిల్ వద్ద జాతీయ రహదారి బైపాస్ కింద సర్వీసు రోడ్డుపై వేరుసెనగ మొక్కలను ఆరబెట్టారు. ఇది సగం రోడ్డును ఆక్రమించడంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.
- న్యూస్‌టుడే, పలమనేరు

దారి.. అధ్వానంగా మారి..!

పుంగనూరు పురపాలక పరిధిలోని నక్కబండలో కాలువలు లేక రోడ్లపైనే మురుగు పారుతోంది. ఇళ్ల నుంచి వాడుక నీరు వెళ్లే మార్గం కూడా లేదు. దీనికి తోడు ఇటీవల నిర్మించిన రోడ్డును అనుసంధానం చేయకపోవడంతో ఆ ప్రాంతమంతా బురదగా మారుతోంది. సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, పుంగనూరు

నడవలేం.. వాహనాల్లో వెళ్లలేం..!

జాతీయ రహదారుల పక్కన వేసిన సర్వీసు రోడ్లు అధ్వానంగా మారాయి. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో మడుగులను తలపిస్తున్నాయి. గంగవరంలో మదనపల్లె-చిత్తూరు దారిలో పెద్ద పెద్ద గోతులు ఉండటంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం ఆటోల్లో కూడా వెళ్లలేని పరిస్థితి ఉంటోంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లు బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గంగవరం

పరవళ్లుతొక్కుతున్న కౌండిన్య

గంగవరం మండలంలోని కౌండిన్య పరవళ్లుతొక్కుతోంది. ఇటీవల వర్షాలకు నది ఉద్ధృతంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా వర్షాలు కురవడంతో కౌండిన్య నది కళకళలాడుతుంది. నదిలో నీరు ఎక్కువగా ఉండటంతో తల్లిదండ్రులు పిల్లలను నది వద్దకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. **– న్యూస్‌టుడే, గంగవరం**

గజరాజుల బీభత్సం

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పాళెం పంచాయతీ కోటపల్లెకు చెందిన రైతు దామోదర్‌నాయుడు పొలంలో ఏనుగులు విధ్వంసం సృష్టించాయి. గురువారం రాత్రి జరిగిన ఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెండు రోజులుగా పొలంలో ఏనుగులు సంచరించడంతో రైతు దామోదర్‌నాయుడు పొలంలోకి వెళ్లలేదు. శనివారం వెళ్లి చూడగా 50 మామిడి చెట్లను పూర్తిగా విరిచేశాయని వాపోయారు. విషయం తెలుసుకున్న తూర్పు విభాగం రేంజర్ థామస్‌కుమార్ మాట్లాడుతూ. . సిబ్బంది పంట నష్టాన్ని పరిశీలించారని, రైతుకు పరిహారం మంజూరు చేస్తామన్నారు.

ధ్వంసమైన చెట్లను చూపుతున్న రైతు

వ్యక్తికి గాయాలు

పలమనేరు, న్యూస్‌టుడే: ఒంటరి ఏనుగు దాడిలో వ్యక్తి గాయపడిన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. గాంధీనగర్ అటవీ సమీపంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రోడ్డు నిర్మాణ కార్మికుడు గణేశ్‌యాదవ్ పని చేసుకుంటుండగా. . పొదల్లో నుంచి వచ్చిన ఏనుగు దాడి చేసింది. గాయపడిన వ్యక్తిని సహచర కూలీలు పలమనేరు ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఘటనపై అటవీ శాఖ అధికారులను వివరణ కోరగా.. సమాచారం లేదని తెలిపారు.

విద్యార్థులకు దుస్తుల వితరణ

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే:: ముంగరమడుగు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు.. ఉపాధ్యాయులు హరి, నరేష్, జాన్‌సన్, రాజేష్, రామస్వామి, ప్రభాకర్, మునిరత్నం.. దుస్తులు, విద్యా సామగ్రి శనివారం వితరణగా అందజేశారు.

తప్పిన పెనుప్రమాదం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: చిత్తూరు-పలమనేరు హైవేలోని కాటప్పగారిపల్లె వద్ద పెనుప్రమాదం తప్పిందని సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు. బెంగళూరు నుంచి చెన్నైకి టమాటా తరలిస్తున్న లారీ టైరు పగిలి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో వాహనదారులు సురక్షితంగా బయటపడ్డారు. ఆ సమయంలో ముందు, వెనుక వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని పేర్కొన్నారు.

కుప్పంలో 96 శాతం..

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని 29 పంచాయతీల్లో 9,974 మంది పింఛనుదారులు ఉండగా... శనివారం 96 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. చెక్కునత్తం పంచాయతీ డోలుగుట్టలో తితిదే బోర్డు సభ్యుడు శాంతారాం, నాయకులు మణి, సంతోష్, బీరప్ప, రాము బాలు, వెంకటాచలం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. **పుంగనూరు, న్యూస్‌టుడే:** పురపాలక, మండల పరిధిలో శనివారం 96.09శాతం పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో ఏఎంసీ ఛైర్మన్ సమీపతి యాదవ్ పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. **పలమనేరు:** మున్సిపల్ పరిధిలో 4,517 మందికి 4,356 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసినట్లు కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి తెలిపారు. **బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే:** తీర్థం గ్రామంలో శనివారం పింఛను లబ్ధిదారులకు తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు పింఛను సొమ్మును అందజేశారు. నాయకులు గోవిందస్వామి, శ్రీనివాసమూర్తి, రమేష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న శాంతారాం

పింఛను అందజేస్తున్న నాయకులు

విద్యతోనే సంస్కారం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విద్యతోనే జ్ఞానం, సంస్కారం సాధ్యమవుతాయని డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి పేర్కొన్నారు. కళాశాలలో శనివారం డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీడీ మాట్లాడుతూ విద్యార్థినులు తమ నైపుణ్యాలు ప్రదర్శించి చక్కటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తాసా ఫుడ్స్ ఎండీ అర్షద్ హుసేన్.. తమ కంపెనీ తరఫున కళాశాలకు కంప్యూటర్, ప్రింటర్, విద్యార్థినులకు ఏకరూప వస్త్రాలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ మనోహర్, వైస్ ప్రిన్సిపల్ ఉషారాణి, తాసా ఫుడ్స్ మేనేజరు సుమీర్ అహ్మద్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మృతి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని గడ్దూరుకు చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, సీనియర్ తెదేపా నాయకుడు బుడ్డారెడ్డి(87) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన మృతికి తెదేపా మండల అధ్యక్షుడు కిశోర్‌గౌడు, నాయకులు చంద్రారెడ్డి, భువనచంద్రగౌడు, గోవిందస్వామి, రమేష్, శ్రీనివాసమూర్తి, మంజునాథరెడ్డి, కృష్ణమూర్తి, ఎంపీపీ రెడ్డెప్ప, సర్పంచి దేవేంద్రరెడ్డి సంతాపం తెలిపారు.

బుడ్డారెడ్డి (పాతచిత్రం)

టెంపో చోరీ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: దాసార్లపల్లెలో బాలాజీబాబుకు చెందిన టెంపో చోరీకి గురైన ఘటనపై శనివారం కేసు నమోదు చేసినట్లు శిక్షణ ఎస్సై జయశ్రీ తెలిపారు. మునిపల్లె క్రాస్‌లోని కోళ్ల పరిశ్రమ వద్ద ఆపిన టెంపోను గత నెల 30న గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకెళ్లినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వారపు సంత.. అసౌకర్యాల చెంత..!

✦ రూ.లక్షలొస్తున్నా దశ మారని మార్కెట్లు

పుంగనూరు, పలమనేరు, కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: రైతు బజార్లు లేకపోవడంతో రోడ్ల పక్కన, ఆయా కూడళ్లలో వ్యాపారులు, రైతులు కూరగాయల మార్కెట్లు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల మార్కెట్‌లు ఉన్నా.. అనుకూలమైన చోట లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని చోట్ల కనీస సదుపాయాలు కరవు. పలమనేరులో రైతుబజారు ఉండగా.. కుప్పం, పుంగనూరులో వాటి ఊసే లేదు.

పురపాలక కేంద్రాలైన ఈ పట్టణాల్లో పురపాలిక ఆధ్వర్యంలో వారపు సంత నిర్వహిస్తున్నారు. వీటి ద్వారా పురపాలికలకు రూ.లక్షల్లో ఆదాయం వస్తున్నా వారపు సంతలో మాత్రం కనీస వసతులు కల్పించడం లేదు. షెడ్లు ఏర్పాటు చేయాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పుంగనూరులో సోమవారం, పలమనేరు, కుప్పంలో శుక్రవారం వారపు సంతలు నిర్వహిస్తున్నారు. ఈ సంతల్లో కూరగాయలు, ఇతర సరకులు, వస్తువులు విక్రయించుకునే వ్యాపారుల గేటు పేరుతో పురపాలికలకు రూ.లక్షల ఆదాయం వస్తోంది. అయినా వసతులు కల్పించలేకపోతున్నారని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పుంగనూరులో పట్టల నీడన వారపు సంత

వివరాలిలా..

పు	పుంగనూరు	పలమనేరు	కుప్పం
జ	60 వేలు	55	59
రై	0	1	0
గే	8.52 లక్షలు	15	20
వ్యా	250 మంది	300	200

పు-పురపాలక జ-జనాభా రై-రైతు బజారు గే-గేటు ఆదాయం వ్యా-వ్యాపారులు

ప్రతిపాదనలు పంపుతాం

పుంగనూరు, పలమనేరు వారపు సంతల్లో మౌలిక వసతుల కల్పనకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతాం. కుప్పంలో వారపు సంత గేటు వసూలు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. **- మధుసూదనరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసరావు, పుంగనూరు, పలమనేరు, కుప్పం కమిషనర్లు**

ఎస్సై తీరుపై గ్రామస్థుల ఆందోళన

చౌడేపల్లె, న్యూస్‌టుడే: చౌడేపల్లి ఎస్సై నాగేశ్వరరావు తీరు సక్రమంగా లేదని మండలంలోని బూరగపల్లె గ్రామస్థులు శనివారం ఆందోళన చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బాలికను ఓ యువకుడు నమ్మించి తీసుకెళ్లిపోయాడని ఆమె తండ్రి గత నెల 29న స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆచూకీ చెప్పాలని నాలుగు రోజులుగా కోరుతున్నా ఎస్సై నిర్లక్ష్యంగా వ్యవహరించారని, దీనిపై ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తించాడని, గ్రామస్థులు ఠాణాకు రాగా, వారినీ అసభ్యకర పదజాలంతో దూషించారని బాధితుడు ఆరోపించారు. దీంతో వారంతా గంటపాటు అక్కడే ఆందోళన చేపట్టారు. ఆదివారం ఉదయం మాట్లాడి న్యాయం చేస్తానని సీఐ రాంభూపాల్ చెప్పడంతో వెనుదిరిగారు.

అత్తింటి వేధింపులు.. ఆరుగురిపై కేసు

రామకుప్పం, న్యూస్‌టుడే: అదనపు కట్నం తేవాలని అత్తింటివారు వేధిస్తున్నారంటూ మండల పరిధిలోని ఓ మహిళ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆరుగురిపై గృహ హింస కేసు నమోదు చేశారు. వివరాల మేరకు... మండల పరిధిలోని బగళనత్తంకు చెందిన శిల్పకు.. కర్ణాటకలోని నంగిలి సమీప వెంకటాపురానికి చెందిన గణేశ్‌రెడ్డితో ఎనిమిదేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఓ కుమార్తె ఉంది. ఏమైందో ఏమో గణేశ్.. బగళనత్తంలోని అత్తారింట్లో భార్య, బిడ్డను వదిలి వెళ్లిపోయాడు. రోజులు గడిచినా తీసుకెళ్లడానికి రాకపోవడంతో ఆమె స్థానిక పెద్దలను ఆశ్రయించారు. అదనపు కట్నం కావాలని చెప్పడంతో.. భర్త, అత్తామామలతో పాటు, కుటుంబ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE CHITTOOR
TR O.P NO.92 OF 2024
Sangandram Shoba Rani ...Petitioner
Vs.
Gokapai Venkata Rajesh ..Respondent
NOTICE TO THE RESPONDENT.
To
Gokapai Venkata Rajesh,
S/o G.Ramu,
Resident of Door No.4/291/1,
B.C.Colony, Baireddipalli village, post and Mandal, Chittoor District.AP
Sir,
Please take notice that the above petition is filed by the Petitioner requesting the Hon'ble Court to Transfer the Case i.e **H.M.O.P. No.56 of 2020** from Prl.Civil Judge(Senior Division) Court, Chittoor to Senior Civil Judge (Senior Division)Court,Palamaner and same is posted for your appearance to **21-11-2025** before the above court. Please appear in person or through an Advocate on that day at about **10.30 A.M.**, and file your objections if any, failing which the matter will be decided against you exparte.
Sd/-**E.J.RAJA,**
Advocate for Petitioner

(c) eenadu

ఉత్సవం.. ఉరిమిన ఉత్సాహం

విద్యార్థినుల నృత్యప్రదర్శన

ఫ్రెంచి పరిపాలన నుంచి పుదుచ్చేరి విముక్తి పొంది భారత్‌లో విలీనమైన సందర్భంగా శనివారం యానాంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు అలరించాయి. -న్యూస్‌టుడే, యానాం

షోరూం కాదు.. చోరీ సొత్తు

చరవాణులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

మసీదు సెంటర్ (కాకినాడ): బాధితులు పోగొట్టుకున్న సుమారు రూ.1,36,00,000 విలువజేసే 800 సెల్‌ఫోన్లను కాకినాడ జిల్లా పోలీసులు రికవరీ చేశారు. వాటిని శనివారం కాకినాడలో సంబంధిత వ్యక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2023 ఫిబ్రవరి నుంచి నిర్వహిస్తున్న మొబైల్ ట్రాకర్ విశేష స్పందన వస్తుందన్నారు. ఆధునాతన డిజిటల్ ఫోరెన్సిక్, జీపీఎస్ ట్రాకింగ్, ఐఎంఈఐ ట్రేసింగ్, సైబర్ నిఘా టూల్స్‌తో ఆపరేషన్ మొబైల్ ట్రాక్ ఆపరేషన్ విజయవంతమైందన్నారు. ఇప్పటి వరకు 10 విడతల్లో రూ.5,37,77,000 విలువజేసే 3351 ఫోన్లను బాధితులకు అందజేశామని తెలిపారు.

భద్రంగా నిలవాలి.. భక్తితీరా కొలవాలి

ఉమ్మడి జిల్లాలోని ఆలయాల వద్ద మరిన్ని రక్షణ చర్యలు అవసరం

ఈనాడు పరిశీలన

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వర ఆలయం వద్ద శనివారం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిదిమంది భక్తులు చనిపోవడం అందరినీ కలచివేసింది. ఈ నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే ఆలయాల వద్ద భద్రత పరిస్థితి చర్చకు వస్తోంది. లోపాలున్నచోట సరిదిద్దడం ద్వారా ఇటువంటివాటికి ఆస్కారం లేకుండా చేయొచ్చు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రాశస్త్యమైన ఆలయాలు అనేకం. ఆయాచోట్ల పరిస్థితి, తక్షణం సమస్యలు ఉన్నచోట సరిచేయాల్సిన పరిస్థితిని పరిశీలిస్తే..

అన్నవరం.. క్యూలైన్లు మెరుగుపర్చాలి

అన్నవరం: సత్యదేవుని ఆలయం వద్ద క్యూలైన్ల వ్యవస్థ సరిగా లేదు. ఈనెల 5న గిరిప్రదక్షిణ, పౌర్ణమి సందర్భంగా లక్షలాది మంది వస్తారు. వృద్ధులు, దివ్యాంగులు, చిన్నపిల్లల తల్లులకు ప్రత్యేక క్యూలైన్లు అవసరం. పశ్చిమ రాజగోపురం వద్ద హోల్డింగ్ పాయింట్ ఉన్నా ఇందులోకి వచ్చే సమయంలో తోపులాటకు ఆస్కారం ఉంది. రూ.1,500 వ్రతం నిర్వహించే అనివేటి మండపంలో ఇక్కట్లున్నాయి. రూ.300 టికెట్ వ్రత మండపాల వద్ద జాగ్రత్తలు అవసరం. ● తూర్పురాజగోపురం వద్ద, రావిచెట్టు దీపారాధన వెలిగించే సమయంలో భక్తులు కిక్కిరిసి ఉంటున్నారు. ● 5న మధ్యాహ్నం 2 గంటలకు తొలిపావంచా వద్ద గిరిప్రదక్షిణ ప్రారంభ సమయంలో రథం వద్ద వేలాది భక్తులు ఉంటారు. ఇక్కడ రద్దీ ఎక్కువ. రథం ఎక్కువసేపు ఇక్కడ నిలపకుండా అప్రమత్తంగా ఉండాలి.

ఆలయ ప్రాకారంలో కిక్కిరిసి...

అయినవిల్లి.. పర్వదినాల్లో పాట్లు

పండగలు, పర్వదినాల్లో రాష్ట్రం నలుమూలల నుంచి సిద్ధివినాయకస్వామి దర్శనానికి పెద్దఎత్తున భక్తులు తరలివస్తుంటారు. ● ఆలయానికి అనుకుని ముక్తేశ్వరం-ముక్తేశ్వరం ప్రధాన రహదారి ఉండటంతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతుంటాయి. దర్శనానికి వెళ్లేటప్పుడు, బయటకు వచ్చే ప్రధాన ద్వారాల వద్ద భక్తులు తోసుకుంటూ రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ● అన్నదానం క్యూలైన్లలోనూ ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఇరుకుగా ఉండటంతో తోపులాట జరిగితే తప్పించుకోవడం సాధ్యం కాదు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

భోజనాల వద్ద భక్తుల రద్దీ (పాత చిత్రం)

వాడపల్లి.. ఈ సమస్యలు పరిష్కరిస్తే..

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం, ఇతర పర్వదిన రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఒడిశా, కర్ణాటక, తమిళనాడు నుంచి రద్దీ ఎక్కువ. గతంలో తోపులాటలు, క్యూలైన్లలో స్పృహ తప్పి పడిపోవడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి.
● క్యూలైన్ల వ్యవస్థ సక్రమంగా లేదు. ప్రతి శనివారం ఏదో ఒక మార్పు పరిపాటైంది. ● కంపార్ట్‌మెంట్లు లేక నిలువు కాళ్లమీదనే ఉండాలి. ● మాడ వీధులు ఇరుకుగా ఉండి ఏడు ప్రదక్షిణలకు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి తోపులాటలు చోటుచేసుకుంటున్నాయి. అక్కడ మజిలీలు తొలగించి విస్తరణ చేపట్టాలి. ● వకుళమాత నిత్యాన్నదాన సత్రం పనులు నత్తనడకే. భోజనాలు చేసేందుకు జనం రద్దీ ఎక్కువ. ● స్వామి దర్శనం అనంతరం బయటకు వెళ్లేందుకు ప్రస్తుతం ఉన్న మార్గం సరిపోవడం లేదు. మరో మార్గం అవసరం. ● ఈవో చక్రధరరావు స్పందిస్తూ దశలవారీగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

ఆలయం లోపల శనివారం కిక్కిరిసిన భక్తజనం

ద్రాక్షారామ.. సోమవారాల్లో తీవ్ర రద్దీ

ద్రాక్షారామ: ద్రాక్షారామ భీమేశ్వరాలయానికి కార్తిక మాసం మూడు, నాలుగు సోమవారాల్లో రద్దీ తీవ్రం. క్యూలైన్లు నిండిపోయి జనం రోడ్లపై నిలబడే పరిస్థితి. ● ఆది, సోమ సాయంత్రాల్లో పంచారామ యాత్ర బస్సులు వందల సంఖ్యలో చేరుకుంటాయి. రాత్రి పొద్దుపోయేవరకు ద్వారం నుంచి లోనికి వెళ్లేందుకు ఇబ్బందులే. ● ఈ ఏడాది ఉచిత దర్శనాలకు ఆలయం వెలుపల నుంచి తూర్పు ద్వారం ద్వారా మార్గం ఏర్పాటుచేశారు. కొంత రద్దీ తగ్గే అవకాశం ఉన్నా మరింత పకడ్బందీ ఏర్పాట్లు అవసరం.

గతేడాది సోమవారం రోజున క్యూలైన్లు నిండిపోయి ఆలయం బయట రహదారిపై నిలుచున్న భక్తులు

తొలిరోజు 93శాతం పింఛన్ల పంపిణీ

అల్లవరం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగ ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా తొలి రోజు 93 శాతం మేర పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లాకు నవంబరు నెలకు 2,36,284 మందికి రూ.101.86 కోట్లు విడుదల చేశారు. వీరిలో మొదటి రోజు 2,18,611 మందికి రూ.93.59 కోట్లు అందజేసినట్లు అధికారులు తెలిపారు. సోమవారం మిగిలిన పింఛన్ల పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

పేదలకు నగదు అందిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

రుచులు.. అభిరుచులు

ఆదివారం ప్రత్యేకం

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

కోనసీమలో ఘుమఘుమలాడే రుచికరమైన బిర్యానీ తినాలంటే ఎక్కడి కెళ్లాలి.? స్నేహితులకు కలిసి సరదాగా కాసేపు కబుర్లు చెబుతూ పసందైన భోజనం చేయడానికి ఏ హోటల్ అనుకూలం.? కరకరలాడే జిలేబీ ఎక్కడ దొరుకుతుంది.? కట్టెల పొయ్యిపై కాల్చే దిబ్బ రొట్టె తినాలంటే ఎంత దూరం వెళ్లాలి.? ఇలాంటి సమాచారం అందరికీ చేరవేయడం కొందరు అభిరుచిగా మార్చుకున్నారు. కోనసీమ, అమలాపురం పేర్లతో కొందరు ఫుడ్ బ్లాగ్‌లను నిర్వహిస్తున్నారు. ఒకప్పుడు పెద్దపెద్ద నగరాలకే పరిమితమైన ఈ సంస్కృతి ఇప్పుడు కోనసీమలో విస్తరిస్తోంది.

వినియోగదారులకు అవగాహన కల్పించేలా ..

సృజనాత్మకతను మలుచుకోవడానికి ఫుడ్ బ్లాగింగ్ ఒక గొప్ప వేదికగా నిలుస్తోంది. ఇష్టమైన వంటకాలు, రెస్టారెంట్‌లు, హోటళ్లు తినడానికి ప్రత్యేక స్థలాలు వంటి వాటి నుంచి ఇందులో పోస్టు చేస్తున్నారు. ఇది ఆహార ప్రియులకు, నిర్వాహకులకు మధ్య అనుసంధానంగా ఉపయోగపడుతోంది.

ఈ ప్రాంత యువకులు..

కోనసీమకు చెందిన పలువురు యువతీయువకులే ఫుడ్ బ్లాగర్స్‌గా ఉన్నారు. కొందరు సొంత పేర్లతో రకరకాల రుచులను పరిచయం చేస్తుంటే. మరికొందరు మాత్రం కోనసీమ, అమలాపురం పేర్లను జోడించి ఆయా ఊర్లలో ఉండే ప్రత్యేక వంటకాల గురించి వివరిస్తున్నారు. ప్రధానంగా అమలాపురం, అంబాజీపేట, కొత్తపేట, రావులపాలెం, పరిసర ప్రాంతాలతోపాటు ముమ్మిడివరం, రాజోలు, పి.గన్నవరానికి చెందిన పలువురు యువతీయువకులు ఇందులో గుర్తింపు పొందారు.

ఇన్‌స్టాలో కొన్ని పేజీలు
- కోనసీమ భోజనాలు
- కోనసీమ క్లిక్స్
- కోనసీమ వీడియోస్
- కోనసీమ నేచురల్ వైబ్స్
- కోనసీమ ఫుడ్ వ్యాగ్స్
- డార్లింగ్ ఫుడ్డీ
- ఫుడ్‌విత్‌చిన్నా
- అమలాపురం ఆఫీషియల్స్
- అమలాపురం అమ్మాయిశ్రీ
- అమలాపురం నేచర్‌షీవెన్
- అమలాపురం బుల్లోడు

కొత్తదనం కోసం.. కుర్రకారు తపన

కొందరు ఫుడ్ బ్లాగర్స్ చిరు వ్యాపారులు తయారు చేసిన ఆహార పదార్థాలకు ప్రచారం కల్పించి బాసటగా నిలుస్తుంటే.. మరికొందరు బ్లాగింగ్‌ను సంపాదనగా మలుచుకుంటున్నారు. వందకు పైగా వీడియోలు, మూడు వందలకు పైగా పోస్టులు పెట్టినవారు సైతం ఉన్నారు.

విశిష్టతలు వివరిస్తూ..

ఫుడ్ బ్లాగర్స్‌లో కొందరు కేవలం రుచులనే పరిచయం చేస్తున్నారు. మరికొందరైతే కోనసీమలోని వివిధ గ్రామాల్లోని ప్రత్యేకతలను, దేవాలయాల విశిష్టతలను కోనసీమ యాసలో వివరిస్తున్నారు. పచ్చటి కొబ్బరి చెట్ల మధ్య దాగుంటే రిసార్టుల కోసమూ ప్రత్యేక వీడియోలను చేస్తూ వీక్షకులకు మంత్రముగ్ధులను చేస్తున్నారు.

మొండెపులంక కాలువ పరిశీలన

కాలువల్లో చెట్లు తొలగిస్తాం

ఈనాడు కథనానికి స్పందన

పి.గన్నవరం: తుపాను కారణంగా పంట కాలువల్లో పడిపోయిన చెట్లను తొలగించేందుకు ప్రతిపాదనలు పంపించినట్లు గోదావరి మధ్యడెల్టా ఈఈ కె.వెంకటేశ్వరరావు వెల్లడించారు. 'కాలువల్లో చెట్లు.. ఏం చేద్దాం' శీర్షికన శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. జేఈ బి.రమేష్, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, సాగునీటి సంఘాల అధ్యక్షులు చొల్లంగి సత్యనారాయణమూర్తి, సత్యనారాయణరాజుతో కలిసి గన్నవరం ప్రధాన పంట కాలువను పరిశీలించారు.

వెన్ను.. మన్నుపాలు

ఏటా విపత్తులతో అన్నదాత చిత్తు

తుపాను ప్రభావంతో ముంపునకు గురైన చేలను పరిశీలిస్తున్న అధికారులు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే వేళ ప్రకృతి విపత్తుల రూపంలో మట్టిలో కలుస్తోంది. 2022లో మాండోస్, 2023లో మిగ్‌జాం, 2023లో మిచౌంగ్, 2024లో ఫెయింజల్, తాజాగా మొంథా తుపాను.. ఇలా ఏటా అన్నదాత నోట్లో మట్టికొడుతున్నాయి. పెట్టుబడి నీటపాలై, పూర్తిస్థాయిలో పరిహారం అందక రైతులు గగ్గోలు పెడుతున్నారు.

చివరికి కన్నీళ్లే..

జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి ఏటా పంట చేతికొచ్చే సమయంలో వరదలు, తుపాన్లు సర్వసాధారణంగా మారాయి. ఈ-పంట నమోదులో సిబ్బంది అలసత్వం వహిస్తుండటం, రైతులకు అవగాహన కొరవడటంతో ఈకేవైసీ ప్రక్రియ పూర్తి కావడం లేదు. దీని కారణంగా పరిహారం అందడం లేదు. ఒక సర్వే నంబరు పరిధిలోని పంట మొత్తంలో 33 శాతం దెబ్బ తింటేనే పరిహారం అందిస్తారు. లేకుంటే పరిహారం అందదు. ఎకరాకు రూ.6వేల నుంచి రూ.8వేలు మాత్రమే ఇస్తున్నారు.

2023లో కడగండ్లే..

అన్నదాతలకు 2023 తీవ్ర కడగండ్లను మిగిల్చింది. ఆ ఏడాది ఖరీఫ్ పంట చేతికొస్తుందనుకున్న సమయంలో అకాల వర్షాలు విరుచుకుపడ్డాయి. రబీ సీజన్‌కు సంబంధించి జులైలో గోదావరి వరదల కారణంగా నారుమళ్లు ముంపునకు గురయ్యాయి. కష్టపడి సాగుచేయగా.. డిసెంబరులో మిచౌంగ్ తుపాను వల్ల తీవ్రంగా నష్ట పోయారు.

సర్వే చేస్తున్నాం

మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో సంభవించిన నష్టంపై అంచనాలు రూపొందిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక యాప్‌లో క్షేత్రస్థాయిలో సిబ్బంది వివరాలను నమోదు చేస్తున్నారు. తుది వివరాల తర్వాత గ్రామాలవారీగా పరిహారాన్ని ప్రకటించే అవకాశం ఉంది.
-బోసుబాబు, జిల్లా వ్యవసాయాధికారి

గత నాలుగేళ్ల వివరాలు (ఏడాది / విపత్తులు / నష్టపోయిన రైతులు)

ఏడాది	విపత్తులు	నష్టపోయిన రైతులు
2019	భారీ వర్షాలు	8916
2020	నివర్ తుపాను	30,701
2021	భారీ వర్షాలు	60,948
2022	మాండూస్ తుపాను	483
2023	నాలుగు తుపాన్లు	20,648
2024	ఫెయింజల్ తుపాను	1503

గతమంతా నేరచరిత్ర

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మండలంలో ఆరో తరగతి బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు సత్యవెంకటకృష్ణను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను అమలాపురం డీఎస్పీ టీఎస్ ఆర్‌కే ప్రసాద్ వెల్లడించారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించినట్లు చెప్పారు. అతడిపై 2001, 2002లో ఐ.పోలవరం పోలీస్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులు, 2005లో రాజానగరం పోలీస్ స్టేషన్‌లో దొంగనోట్ల మార్పిడి కేసులు ఉన్నాయన్నారు. గతంలో సస్పెక్టెడ్ షీట్ నమోదైందన్నారు. బాలికను విచారించగా.. సాయంత్రం సమయంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనంతో పాటు నిందితుడి ఇంట్లో ఆరుసార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు బాలిక చెప్పిందన్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం టి.కొత్తపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. మరో బాలికపై సైతం అతడు అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిసినా, సంబంధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్

విద్యాకమిటీలో చోటు కల్పించడమా!

ముమ్మిడివరం: పిల్లల బాగోగులు చూసే కీలకమైన పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ)లో నిందితుడికి చోటు కల్పించడం చర్చనీయాంశమైంది. కమిటీలో స్థానాన్ని ఆసరాగా విద్యార్థులపై కన్నేసి అఘాయిత్యానికి పాల్పడటం గమనార్హం. ఐ.పోలవరంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన రాయపురెడ్డి సత్య వెంకటకృష్ణ ఐ.పోలవరం జడ్పీ ఉన్నత పాఠశాల నిర్వహణ కమిటీలో కో-ఆప్షన్ సభ్యుడిగా ఉన్నాడు. పాఠశాల నిర్వహణ కమిటీ ఏర్పాటు సమయంలో ఆయన నేర చరిత్రను పరిగణనలోకి తీసుకోకుండా కమిటీలో చోటు కల్పించడం వల్లే ఈ ఘటన జరిగిందనే వాదన ఉంది. దీనిపై జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషాను వివరణ కోరగా.. ఎస్ఎంసీ కమిటీలు పాఠశాలల పరిధిలోని తల్లి దండ్రులు, పెద్దల సమక్షంలో ఏర్పాటవుతాయన్నారు. తీవ్ర నేరాలు ఉన్న సత్య వెంకటకృష్ణ లాంటి వ్యక్తులకు చోటు కల్పించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. నేరారోపణలు, కేసులు ఉన్నవారికి ఎస్ఎంసీలో చోటు కల్పించకుండా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

నష్ట అంచనాపై ఉపగ్రహ చిత్రాల ధ్రువీకరణ

రాయవరం, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు శాటిలైట్ ఇమేజ్ వెరిఫికేషన్(నష్ట అంచనాపై ఉపగ్రహ చిత్రాల ధ్రువీకరణ) ద్వారా పారదర్శకంగా అంచనా వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌లను అమలు చేయనుంది. శనివారం రాయవరం మండల వ్యవసాయాధికారి కేవీఎన్ రమేష్‌కుమార్ మాట్లాడుతూ బాపట్ల, పల్నాడుతోపాటు జిల్లాలో రాయవరం మండలాన్ని శాటిలైట్ ఇమేజ్ వెరిఫికేషన్‌కు పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశారన్నారు.

WANTED @KAKINADA @RAJAHMUNDRY
We invite experienced and dedicated professionals to join our CORPORATE team
Operations Managers - M/F EXP: 1-4 Years
Business Development Manager - M EXP: 2-6 Years
Office Admin - (Female) EXP: 1-4 Years
send your resume to: sriveerenk@gmail.com
WhatsApp to: 961 388 2255 (NO PHONE CALLS)
B-HUB, Beside: Desidrool, Ramaraopet, Kakinada

కనబడుటలేదు

వయస్సు 62 సం॥లు
ది.12-04-2025 నుండి కనబడుటలేదు.
ఆచూకి తెలిసినవారు ఈ క్రింది నంబర్స్‌ను సంప్రదించండి.
తగిన పారితోషికం ఇవ్వబడును.
ద్విభాష్యం శ్రీనివాస్
94919 00609
94913 33606

URGENT REQUIREMENT
Position: Accounts Executive
Qualification - CA Inter/ B.Com/ M.Com, 6+ years experience with good communication skills
Shift: US Timings (Night Shift)
Walk In Drive On: 3rd November'25 at 10 AM
HALLMARK GLOBAL TECHNOLOGIES Ltd.,
D.No. 2-27-2, 3rd Floor, Gokul Street, Srinagar Colony, Opp. Union Bank, Kakinada -3.
Email ID: sai.swaroop@nimbleaccounting.com
Mobile: 91601 44717

ఈనాడు, కాకినాడ:

కాకినాడలో వీధి దీపాలు సాధారణమైనవి కావండోయ్.. ఎంతలా అంటే ఏ తుపానో కుదిపేసిందనుకోండి ఒక్కో దీపానికి ఏకంగా రూ.16,600 నష్టం వచ్చేస్తోంది. అలా ఆశ్చర్యపోకండి. ఇంజినీరింగ్ అధికారుల లెక్కలు అవే చెబుతున్నాయి.

మొంథా తుపాను నష్టాల అంచనాల్లో పురపాలకశాఖ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు కాకిలెక్కలతో కనికట్టు ప్రదర్శించారు. వీధి దీపాల నుంచి కాలువల మరమ్మతుల వరకు అంచనాలు ఓ స్థాయిలో వేసిపడేశారు. ఒకే తరహా నష్టానికి రాజమహేంద్రవరంలో ఒకలా.. కాకినాడ, అమలాపురంలో వేరేలా లెక్కకట్టారు. వీధి దీపాల మధ్య కాంతి ఎంత తేడాగా ఉన్నా నష్టాల అంచనాల్లో ఏకంగా 50 నుంచి 100 శాతం తేడా చూపించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

కనికట్టు లెక్కలు.. కళ్లకు గంతలు

తుపాను నష్టాల అంచనాల్లో ఎంత వ్యత్యాసమో

అమలాపురంలో ఈ వీధి దీపాల లెక్కల్లో తేడాలు చూపించారు..

దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో..

● కాకినాడలో తుపాను దెబ్బకు 300 వీధి దీపాలు పాడవగా పునరుద్ధరించేశారంట. రూ.50 లక్షలు ఖర్చవుతుందని చూపించారు. అంటే ఒక్కో దానికి రూ.16,600 నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ● రాజమహేంద్రవరంలో 767 దీపాలు దెబ్బతినగా బాగుశామని.. రూ.22.36 లక్షలు అవసరమని చూపారు. కాకినాడతో పోల్చితే దీపాలు రెట్టింపు. వాటి బాగు ఖర్చు అంచనా 50 శాతం తక్కువే చూపించారు. ● అమలాపురంలో 2,215 వీధి దీపాలు మరమ్మతులకు గురవగా శుక్రవారం నాటికి ఒక్కటీ బాగుచేయలేదు. ఈ నష్టం అంచనా రూ.24 లక్షలుగా చూపారు.

తేడా వంద శాతం పైనే..

● కాకినాడలో 900 మీటర్ల మేర తాగునీటి పైప్‌లైన్ దెబ్బతినగా రూ.1.50 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఏలేశ్వరంలో 1.6 కి.మీ మేర పైప్‌లైన్ దెబ్బతింటే రూ.22 లక్షలు..అమలాపురం పురపాలక పరిధిలో 4.1 కి.మీ మేర పైప్‌లైన్ బాగుకు రూ.1.97 కోట్లు అవసరమని లెక్కించారు. మూడుచోట్ల దెబ్బతిన్న పరిమాణానికి, అంచనా విలువలకు తేడా వంద శాతంపైనే ఉంది.● అమలాపురం పరిధిలో 9.25 కి.మీ మేర రోడ్లు పాడవగా బాగుకు రూ.7.25 కోట్లు అంచనా వేశారు. మండపేట పరిధిలో 11.5 కి.మీ రోడ్లు దెబ్బతింటే రూ.6 కోట్లు చాలని లెక్కించారు. కాకినాడకు వచ్చేసరికి 5 కి.మీ రోడ్లకు రూ.6 కోట్లు కావాలట. కాకినాడ ఇన్‌ఛార్జి కమిషనర్ సుధాకర్ వద్ద ప్రస్తావించగా ఇంజినీరింగ్ అధికారులు ఇచ్చిన అంచనా విలువలే పంపించామని.. ప్రభుత్వం ఇంకా డబ్బులు విడుదల చేయలేదన్నారు. ఇది ప్రాథమిక అంచనాయే అని.. వాటిలో మార్పులు చేర్పులుంటాయి' అని అన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

4న మహాశాంతి హోమం

అంతర్వేది, న్యూస్‌టుడే: మొంథా తుపాను అంతర్వేదిలో తీరం దాటినా లక్ష్మీనరసింహస్వామి కటాక్షంతో ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా తప్పిందన్న విశ్వాసంతో ఈ నెల 4న ఆలయ ఆవరణలో మహాశాంతి హోమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కూటమి శ్రేణులు, దేవాదాయశాఖ సంయుక్తంగా మహాశాంతి హోమాన్ని తలపెట్టాయి. శనివారం ఆలయ ఏసీ నాగవరప్రసాద్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ పెదకాపు సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామం నుంచి కొందరిని వాలంటీర్లుగా ఎంపిక చేసి కమిటీలను వేశారు. హోమాన్ని వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఆదివారం క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా స్వామివారికి తెప్పోత్సవం జరగనున్న నేపథ్యంలో పల్లిపాలెం అగ్నికులక్షత్రియులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.

సమావేశంలో ఆలయ ఏసీ వరప్రసాద్, కూటమి శ్రేణులు

APEX HOSPITALS
అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు
హెర్నియా గాల్‌బ్లాడర్ గర్భాశయం బేరియాట్రిక్
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
సంప్రదించండి
Dr. Nitin Rimmalapudi, M.S
Robotic & Advanced Laparoscopic Surgeon
ప్రకాష్ నగర్, రాజమండ్రి. 93922 92200

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tanker Lorriers for Sale Ashok Leyland 14 Tyre 2018, 2019 Model 4 No's 34KL Explosive MS Tanker Lorries with Good Running Condition. Contact: 9848281345.

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

GK గోల్డ్‌లోన్స్ బ్యాంకు/ప్రైవేటు తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదే రోజు మార్కెట్ ధరకు కొనబడును/ అధిక రుణం ఇప్పించబడును. 8897731257.

శ్రీ శ్రీనివాస గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏబ్యాంక్, ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆరోజు మార్కెట్ రేటుకే కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 94933 38823

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

Private Finance on Buildings, Agriculture Lands, Layouts, 100% Housing Mortgage Take over + Extra amount. Fish ponds Industry Loans. ✆ 70324 93394.

ప్రముఖ బ్యాంకు ద్వారా రూ.20 వేలు జీతం/చిరు వ్యాపారులకు హోమ్‌లోన్స్ & మార్టిగేజ్ లోన్స్, ITR, బిల్డింగ్ ప్లాన్ అక్కర్లేదు. సింగిల్ డాక్యుమెంట్ 3 అడుగుల సందు, 30 గ||లు రేకుల షెడ్, అగ్రిల్యాండ్ & ఖాళీస్థలంపైన లోన్ చేయబడును. @ AP/TG అన్నిచోట్ల T&C apply. ✆ 85005 58766

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

INDUSTRY TOLET
రాజమండ్రి దగ్గరలో భూపాలపట్నం నుండి G.యర్రంపాలెం రోడ్డులో రన్నింగ్ కండిషన్ గల జీడిపిక్కల ఫ్యాక్టరీ మొత్తం మిషనరీతో అద్దెకు మరియు ఎదుట ఖాళీ స్థలం అద్దెకు.
99087 35470
99082 65273

PEOPLE CARE

మాతృశ్రీ హోమ్‌కేర్: మంచంపై ఉన్న వృద్ధులకు, పేషెంట్లకు, బేబీకేర్, ఇంటి/ వంటపనికి ఆయాలు, అటెండర్స్, నర్సులు 24 గం|| పంపగలం. ✆ 9989558736, 8317601335.

OLD AGE HOME

పవిత్ర గోదావరి తీరంలో వృద్ధుల ప్రశాంత జీవనం కోసం అన్ని వర్గాల వారికి అందుబాటులో
శబరి వృద్ధాశ్రమం
ప్రారంభించబడింది.
విజయేశ్వరీ కాలనీ, ఫారెస్ట్ అకాడమి వెనుక, హౌసింగ్ బోర్డు ఎదురుగా, స్వతంత్ర వేబ్రిడ్జి లోపలికి, లాలాచెరువు, రాజమండ్రి. సెల్: 63053 28919

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను బారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

షాపింగ్ కాంప్లెక్స్ & హౌస్ అమ్మకమునకు కలవు
పెద్దాపురం మండలం, దివిలి మెయిన్ రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును
98660 22884

శ్రీవిజయంతి రియల్ఎస్టేట్. మావద్ద ఇండ్లస్థలాలు, న్యూ బిల్డింగ్స్, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ లోన్ సౌకర్యంతో కాకినాడ, రాజమండ్రి, వైజాగ్ పరిసర ప్రాంతాలలో లభించును. ✆ 99122 93239, 98484 49193.

EENADU
for Advertisement Contact:
8008597607

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.6, 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9లో 3 BHK ఫ్లాట్స్ అమ్మకం, (రెడీటు ఆక్యుపై). ✆ 89853 22233, 93973 22233.

రెడీటు ఆక్యుపై: KKD, మధురానగర్, గోకులం దగ్గరలో న్యూ 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ 1430 Sft. (రేరా) 65L, లోన్ సౌకర్యం. ✆ 99890 95505, 86886 50420.

Kkd, APSP, 2nd గేట్ ఎదురుగా, బాలాజీనగర్‌లో 3BHK & 2BHK N&S ఫేసింగ్ ఫ్లాట్స్ కార్ పార్కింగ్, లిఫ్ట్ మొ|| సౌకర్యములతో అమ్మకం. ✆ 98482 66054

కాకినాడ, విద్యుత్తునగర్ చెర్రీ రాజేశ్వరినగర్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 బెడ్రూమ్ తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మకం. ✆ 81067 06066.

కాకినాడ "APSP" లో 2BHK New Flats. Sft. 4200/- ఈస్ట్ & వెస్ట్ ఫేసింగ్, 1170Sft. Gen. లిఫ్ట్, C.P. 80% బ్యాంక్ లోన్. 9063385043

రెడీ టు ఆక్యుపై కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్‌స్ట్రీట్ 1800sft E&S ఫేసింగ్, సెమీ డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకం. ✆ 99890 32029, 96403 29999

ALPHA ENCLAVE

❖ Deluxe Flats For Sale
❖ 1472 SFT, 3BHK
❖ E/F, 100% Vaastu
❖ Park View
❖ RERA Registered
GST FREE
Ramanayya Peta, Durga Vidyut Nagar, Road No.2, Kakinada.
Cell: 91777 32888

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్ బంక్ దగ్గర, వరలక్ష్మి రెసిడెన్సీలో 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్నిసౌకర్యాలతో, అందుబాటు ధరల్లో RERA అప్రూవ్డ్ రెడీ టు ఆక్యుపై. ✆ 77320 09999.

RAJAMAHENDRAVARAM CITY

2BHK, 1100Sft, East Facing Flat For sale. Lift, CarParking, Beside GSL Medical College, Close to Highway @ 35L. Ph: 9441467091.

Rjy, దానవాయిపేట, కిపి హాస్పిటల్ వీధిలో కొత్తగా నిర్మిస్తున్న రాగ బాస్కర సౌధ డీలక్స్ Apt. నందు 3 BHK E/F, W/F (1405 sft) అమ్మకం. 9246776650.

Rjy, దానవాయిపేట, కిపి హాస్పిటల్ వీధిలో కొత్తగా నిర్మిస్తున్న లక్ష్మీసౌధ డీలక్స్ అపార్ట్‌మెంట్ 3 BHK N/F (1534 sft) అమ్మకం. ✆ 9246776650.

3BHK ఫర్నిష్డ్, 1240Sft ఫ్లాట్, 3rd ఫ్లోర్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. RJY మోరంపూడి జంక్షన్, భవ్య ట్రినిటి అపార్ట్‌మెంట్. ✆ 8639916991, 9154989444.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి ఈస్ట్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న రాయల్ మైండ్స్ అపార్ట్‌మెంట్‌లో 3 బెడ్‌రూమ్ వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ C-305, ఫ్యాన్స్ లైట్స్, స్టీల్ కబోర్డ్స్ తో అమ్మకం. కాంటాక్ట్: 98997 20205.

GENERAL

కాకినాడ అచ్చంపేట జంక్షన్ హంసవాహిని స్కూల్ దగ్గరలో నిర్మాణంలో అపార్ట్‌మెంట్ 1000 Sftలో 2 BHK Flatలు అమ్మకానికి కలవు. (ధర 32 లక్షలు) ✆ 99898 28100, 95054 07533.

కాకినాడ ప్రైమ్‌ఏరియా JNTU బ్యాక్‌సైడ్ సిద్ధార్థనగర్-2 నందు నిర్మాణంలో గ్రూప్ హౌస్ నందు Flatలు అమ్మకానికి కలదు. (2500 Sft ఫ్లోర్‌కి 1 Flat మాత్రమే) ✆ 99898 28100, 95054 07533.

రాజమండ్రి విద్యానగర్ మోర్ సూపర్‌మార్కెట్ వద్ద E/F 1st ఫ్లోర్ 3B/R లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అమ్మకం, నో బ్రోకర్స్ ✆ 9581708659 & 8333879455

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ ప్రముఖ బ్యాంకులో మరియు Govt. వారు ఆమోదించిన రాజీవ్ గృహకల్ప ఇల్లులు వేలంలో ఉన్నవి అమ్మకం, కొనుగోలు చేయువారికి లోన్స్ ఇవ్వబడును. ✆ 92488 36525.

KAKINADA RURAL

కాకినాడ రామేశ్వరం టిపాకాయల లేఅవుట్ నందు దక్షిణ ఫేసింగ్ 104చ||గ||లో డూప్లెక్స్ హౌస్ అమ్మకానికి కలదు. Contact: Cell: 9848484843.

Kkd(R), కొవ్వాడ సెంటర్ దగ్గర 115చ||గ|| N/F & 135చ||గ|| E/Fలో మరియు 60 చ||గ||లలో ఇల్లులు అమ్మకానికి కలవు. 9849015134, 9059471096.

PRATHIPADU

ఏలేశ్వరంలో 3 సెంట్లు స్థలంలో రెండు పోర్షన్ల ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 97045 65759, 86393 97051.

RAJAMAHENDRAVARAM CITY

బొమ్మూరు, నేతాజీనగర్‌లో పంచాయితీ లేఅవుట్‌లో 20 అడుగుల రోడ్డులో 671 చ||గ||ల స్థలం + బిల్డింగ్ N/S ఫేసింగ్ అమ్మకమునకు కలదు. Contact Cell: 99510 33964.

మన రాజమండ్రి - ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ RUDA
లేఅవుట్ 145 చ||గ||లో
2 BHK ఇండిపెండెంట్ హౌస్
కేవలం 29 లక్షలకు మాత్రమే
★ 90% బ్యాంక్ రుణం అందుబాటులో
81435 51444

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి, కొంతమూరు ప్రకాశం ఎంప్లాయీస్ కాలనీ ఫేజ్-2 నందు 233 చ||గ||లో 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. ✆ 97017 10577, 86885 66888.

రాజమండ్రి, కొంతమూరు-కాతేరుకు వెళ్ళే రోడ్‌లో S/F, మెయిన్ డోర్స్ E/F డూప్లెక్స్ విల్లా G+2 అమ్మకం. క్రింద 2 పోర్షన్లు అద్దె వస్తాయి. ✆ 9701892256 నోబ్రోకర్స్.

ధవళేశ్వరం లక్ష్మీనరసింహనగర్ అఫీషియల్ కాలనీలో 183 చ||గ||ల్లో 2BHK ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. నో బ్రోకర్స్ Contact Cell: 89197 30724

GENERAL

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

రాజమండ్రి JN రోడ్ సోనోవిజన్ ప్రక్కన 5 ఫ్లాట్స్‌గల సాయిశ్రీ నిలయం గ్రూప్‌హౌస్‌లో 2nd ఫ్లోర్ నార్త్, ఈస్ట్ 1000 sft 2 bhk ఫ్లాట్ అమ్మకం. 94901 68844

RJY రూరల్, ధవళేశ్వరంలో E/F, W/F, క్రొత్త ఇళ్ళు అందుబాటు ధరల్లో అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సెల్: 98491 95596.

LAND FOR SALE

KAKINADA RURAL

కరప మం, వేములవాడలో మెయిన్‌రోడ్‌కు చేర్చి 9 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును. రియల్ఎస్టేట్స్‌కు, పరిశ్రమలకు అనువైనది. ✆ 94937 90031, 92434 66952.

1.15ఎ|| కాకినాడ, కరప, వేములవాడలో రామచంద్రపురం హైవేకు, లేఅవుట్‌నకు, ఇళ్లకు అనుకుని గల పొలం అమ్మకం నో బ్రోకర్స్ ✆ 93999 34499.

KOTHAPETA

పలివెల పరిధి ఖండ్రిగలో స.నెం.747/6, 748/10, 749/9 1.62 ఎ||లు, 749/5, 749/6లో 0.34 మాగాణి భూమి పూర్తి డాక్యుమెంట్‌తో అమ్మకం. ✆ 98482 80204

PRATHIPADU

ప్రత్తిపాడు బస్‌స్టాండ్‌కి అరకిలోమీటరు దూరంలో వేలంక వెళ్ళే రోడ్డులో జగన్ కాలనీకి ఎదురుగా 2 ఎకరముల పొలము విడిగా/ మొత్తంగా అమ్మకం. 19 లక్షలకే ఇల్లు కట్టించబడును. ✆ 92488 36525.

GENERAL

3 Cents East Facing Land in Housing board colony near Erra Vanthena, Amalapuram. Contact: 7993833919

రాజమండ్రి విద్యుత్ కాలనీలో దక్షిణ పడమర రోడ్డు ఫేసింగ్ తో (S/W) 250 చదరపు గజాల స్థలం అమ్మబడును. ✆ 89775 39668.

కాత్రావులపల్లి—తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/హౌస్ సైట్‌కి అనుకూలం మరియు పెద్దాపురం—జగ్గంపేట రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 9620474470

పుణ్యక్షేత్రం దగ్గర, జి.ఎర్రపాలెం గ్రామంలో, ద్వారపూడికి వెళ్ళే రోడ్డు దగ్గరలో నర్సరీకి ఎదురుగా 2 ఎకరం 30 సెంట్లు గ్రామంలో పొలం. అమ్మబడును. సెల్: 81216 00573

450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

PLOT FOR SALE

AMALAPURAM

అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ వారిచే అప్రూవ్ అయిన లేఅవుట్‌లో కమర్షియల్ 6 సెంట్లు & 4 సెంట్లు ప్లాట్స్ నల్లవంతెనకు 5 కిలోమీటర్ల విలసలో తారు రోడ్‌కు చేర్చి అమ్మకమునకు కలదు. Contact Cell: 98498 09856.

KAKINADA CITY

321sq.yds 40x70 W/F Commercial property for Hospitals, Shops, Offices. Pratap Nagar, Kkd for Sale. No Brokers 93999 34499.

కాకినాడకు అతిచేరువలో, సవర ఊరికి చేర్చి మెయిన్‌రోడ్ పక్కన అప్రూవ్ లేఅవుట్‌లో 145 చ||గ|| స్థలం 9 లక్షల 90 వేలు మాత్రమే. ఆల్ డెవలప్‌మెంట్స్, రిజిస్ట్రేషన్ ఫ్రీ 5 మినిట్స్ మెడికల్ హాస్పిటల్, ADB రోడ్. ఫ్రీ విజిట్కై: 96767 17778.

KAKINADA RURAL

కాకినాడ, రామేశ్వరం-మాధవపట్నం రోడ్‌లో లక్ష్మీదుర్గ గుడి వెనుక లేఔట్‌లో 2వ లైన్లో ప్లాట్ No.26, ఈస్ట్ ఫేసింగ్ 27x60 కొలతలతో 180 గ|| LRS కాబడిన సైట్ అమ్మకమునకు కలదు. ✆ 98487 33343.

RAJAMAHENDRAVARAM CITY

RJY, J.N.Road Facing Commercial South facing 200 Syds Site for Sale. Direct Parties Only. ✆ 99510 15578.

రాజమండ్రి TOWN మరియు రాజమండ్రి చుట్టుప్రక్కల గ్రామాలలో గల లేఅవుట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్. ✆ 94407 68182.

రాజమండ్రి కోరుకొండ రోడ్ P&T కాలని పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626 చ||గ|| స్థలం & లక్ష్మీవరపు పేటలో 3 BHK ఫ్లాట్ 1460 Sft అమ్మకము.Cont: 94942 33889

RAJAMAHENDRAVARAM RURAL

ధవళేశ్వరం, ఎర్రకొండ డబ్బా ట్యాంకు దగ్గర, దుర్గమ్మ గుడి ఎదురు వీధిలో 155 చ||గ|| S/F స్థలం తక్కువ రేటుకే అమ్మబడును. Cont: 99895 87240, 9440289171

తూర్పు ఫేసింగ్ 300 గజాల స్థలం శ్రీరామ్‌నగర్ కాలనీ, కొత్త బొమ్మూరు, రాజమండ్రి అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 94400 83080, 96039 11129.

రాజమండ్రి గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబందంలో 384 చ||గ||ల స్థలం అమ్మకమునకు కలదు. చ||గ|| రూ.10,500/-, నో బ్రోకర్స్. Contact Cell: 98483 14211.

కొంతమూరులో 1200 గజాల స్థలం (LRS కట్టిన లేఅవుట్‌లో) మొత్తంగా కాని, విడిగా గానీ అమ్మబడును. ✆ 94404 25412, 77300 41628.

స్థలములు అమ్మకం
శ్రీ సూర్య విజయనగర్
రాజమండ్రి, దివాన్‌చెరువు, గుడారి శ్రీనివాసరావు హాస్పిటల్ దగ్గర, వికాస్ ఫార్మసీ కాలేజ్ Opp., గుడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో తూర్పు, పడమర ఫేసింగ్ 200 చ||గ||ల స్థలములు అమ్మబడును. 40ft CC రోడ్లు, కరెంట్, డ్రైనేజ్ సదుపాయాలతో..
93478 49499
83283 12834

TUNI

తుని, D-మార్ట్ ఎదురుగా 75 సెంట్లు స్థలము తుని డిగ్రీ కాలేజ్ దగ్గరలో 1ఎ.16 సెంట్ల స్థలము అమ్మబడును. ✆ 9848582586, 92474 69099.

GENERAL

★★★ Rajahmundry, Lalacheruvu Housing board colony old E/F MIG House sale 35 x 68 = 265 yards 27000/- Sq. yard rate Con: 90301 00536.

Adarsh Nagar, Rjy. East Railway Station Road 30x65 =214 Sqy, 30x60 = 200 Sqy. East or West Facing DTCP Bits for Sale. ✆ 91772 76989.

PLOT అమ్మకం
కాకినాడ, సంతోష్ నగర్, వాకలపూడి, అంజనీ వీధి, సాయిబాబా గుడి దగ్గరగా ఉన్న ఏప్రుడ్ లే అవుట్ ఎల్‌పి నెం. 14/1984 నందు గల 462.5 చ||గ||ల ప్లాట్ నెం.7 గజము కనీసపు ధర రూ.21,622/- గా నిర్ణయించి అమ్మబడును.
98496 36969

స్థలం అమ్మకం
కోనసీమ జిల్లా, అల్లవరం గ్రామం, దేవగుప్తం రోడ్డు, 3726.80 చ||గ||లు మరియు 5033.6 చ||గ||ల స్థలాలు వేలం ద్వారా అమ్మకం
98482 49289
91609 49910

RJY, లాలాచెరువు హౌసింగ్‌బోర్డ్ (MIG). వినాయకుడి గుడి ఆటోస్టాండ్‌కు దగ్గరలో 266 చ||గజముల (40x60) S/F స్థలం అమ్మబడును. Contact: 99510 20883.

Rjy, లాలాచెరువు పంచాయతీ హౌసింగ్ బోర్డ్ MIG-65 (SFS). 262.79 చ||గ||. ప్లింత్ ఏరియా 594 Sft. తూర్పుఫేసింగ్, స్థలం-బిల్డింగ్ కలిపి అమ్మబడును. ✆ 94901 78410

రామేశ్వరం పేట ADB రోడ్‌కు అతి చేరువలో మరియు GSL మెడికల్ కాలేజ్ రాజమండ్రికి దగ్గరలో GUDA DTCP & AP RERA అప్రూవల్స్ కలిగిన ఇళ్ల స్థలాలు అందుబాటు ధరలలో కలవు. Ph: 8143637878, 9355558899.

విజయవాడ చుట్టుప్రక్కల, గొల్లపూడి మరియు బందరు రోడ్డులో అన్ని Layout & Non Layout మార్కెట్ ధరకే అమ్మిపెట్టబడును. ✆ 98484 32502.

కాకినాడ సర్పవరం జం||లో 315 గ||లు వెస్ట్ ఫేసింగ్ ఇల్లు కట్టుకొనుటకు & సెమీ కమర్షియల్ పర్పస్ ఉపయోగపడుతుంది. Ph.: 6303838351.

120 గజాలు E/F స్థలం అమ్మకం. కాకినాడ ఇంద్రపాలెం నేరేలమ్మ గుడివెనుక లైన్ యూనియన్ బ్యాంక్ దగ్గర. 80193 01264, 80195 01264, 70133 01264.

విశాఖలో VMRDA అప్రూవ్డ్ ప్లాట్లు NH16 ఫేసింగ్ భోగాపురం & తర్లువాడ గూగుల్ డేటాసెంటర్ దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్‌తో. ✆9949135149

స్థలము అమ్మబడును
రాజమండ్రి, జాంపేట, దానవాయిపేటరోడ్‌లో ఆనంద్ రీజెన్సీ హోటల్ పక్కన 2691.35 స్క్వేర్‌యార్డ్స్ స్థలము అమ్మకమునకు కలదు. కమర్షియల్ కాంప్లెక్స్, రెసిడెన్షియల్ కాంప్లెక్స్, హాస్పిటల్స్, హోటల్స్‌కు అనువైన స్థలము అమ్మబడును.
సంప్రదించండి:
98494 89958
80084 61919

ఖాళీ స్థలము అమ్మకం: పెద్దాపురం పట్టణంలో TTD కళ్యాణమండపం రోడ్‌లో వరహాలయ్యపేటలో 192చ||గ|| స్థలం అమ్మబడును. ✆ 83283 10691, 91773 11445

దోసకాయలపల్లి, హైస్కూల్ రోడ్, చెరువు ఎదురుగా, రైస్‌మిల్లు ప్రక్కన 46 సెంట్ల W/F స్థలం అమ్మబడును. Cell: 99488 08959

తూ||గో|| జిల్లా, తాళ్ళపూడి మండలం, ప్రక్కిలంక గ్రామంలో మెయిన్‌రోడ్డుని అనుకొని 308 చ||గ||లు E/F స్థలం అమ్మకం. Cont: 97049 20412, 97019 41083.

కాకినాడ, రాజారామ్మోహన్‌నగర్ రోడ్ No.9లో న్యూ లైఫ్ పబ్లిక్ స్కూల్ దగ్గర N/F 200 చ||గ||లు ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. Contact ✆ 98484 47789.

ఆర్థిక రాజధాని వైజాగ్ గూగుల్ వంటి కంపెనీలకు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దగ్గర VMRDA అప్రూవ్ వెంచర్స్ 70% లోన్ స్థలములు కలవు. ✆ 8328077728, 7780541116.

రాజధాని అమరావతిలో ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. APCRDA అప్రూవ్ 70% లోన్ 133గ|| నుండి ప్రారంభం. ✆ 8328077728, 7780541116

మారేడుబాకలో స్థలం అమ్మబడును
మారేడుబాక (మండపేట ప్రక్కన) సాయినగర్ 1st రోడ్‌లో ప్లాటు నెంబర్-35 గల స్థలము అమ్మబడును.
98492 11115

LEASE/ RENT

GENERAL

కాకినాడ పనసపాడు లలితనగర్ డిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గరలో వెస్ట్ ఫేసింగ్ 700 చ||గ|| స్థలం అద్దెకు, లీజుకు ఇవ్వబడును ✆ 8919807835, 8185952087

TO LET

KKD, Karanamgari Jn., Near Andhra Bank ATM, Behind Food Court, D.No.66-5-21, 3 BHK + Car parking, Ground Floor, 2 BHK 2nd Floor. ✆ 99637 54093.

కాకినాడ బాలాత్రిపురసుందరి గుడి దగ్గర, ఆకాష్ డిజిటల్ పైన 2BHK ఫ్లాట్, కబోర్డ్స్, 3ACలు, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు (కార్ పార్కింగ్ లేదు) సెల్: 98499 66177, 98487 12333.

రాజమండ్రి JNరోడ్ వాకర్స్‌రోడ్ 1st వీధి JMK రెసిడెన్సీలో అద్దెకు. 3BHK లగ్జరీ ఫ్లాట్, పూజగది, లిఫ్ట్, జనరేటర్ మున్సిపల్ వాటర్ ✆ 93955 32032.

అమలాపురం, గణపతి స్వీట్స్‌పైన 1st floor 1000sft, 2nd floor 1000sft & సినిమారోడ్, లలితా థియేటర్ ప్రక్కన, అమ్మ హాస్పిటల్ 1st floor 3000sft హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అద్దెకు. ✆ 94402 22810, 94928 34670.

కాకినాడ, భానుగుడి, శ్రీరామ్‌నగర్ పోస్టాఫీసు ప్రక్కన శ్రీసూర్య అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ అద్దెకు కలదు. వెజిటేరియన్స్‌కు మాత్రమే. ✆ 86880 77994.

COMMERCIAL

TO-LET
Commercial space
3000 SFT (CARPET AREA)
3RD FLOOR
15 PASSENGER LIFT
PARKING AVAILABLE
PERRAJUPETA
SRINAGAR, KKD
Suitable for hospital and offices
PH:- 9059567888

కాకినాడ-శ్రీనగర్ మెయిన్‌రోడ్డు సురేష్ చికెన్ ఎదురుగా సందులో కళ్యాణి అపార్ట్‌మెంట్ క్రింద 2 షాపులు అద్దెకు కలవు. ✆ 96402 04008, 94404 39535.

TO-LET COMMERCIAL
కాకినాడలో త్రిపురసుందరి గుడి దగ్గర్లో జవహర్ వీధిలో సౌత్ వెస్ట్ కార్నర్ కమర్షియల్ బిల్డింగ్ G+3 (1300 x 3-5200 Sft) అందు 2 ఫ్లోర్లు కాంక్రీట్ వాల్స్ కలవు. లిఫ్ట్, విశాలమైన పార్కింగ్ సదుపాయాలతో అద్దెకు కలదు.
Cell: 98499 66177
98487 12333

రాజమండ్రి లలితానగర్, L.B.శాస్త్రి రోడ్‌లో 2 అంతస్తుల ఇండివిడ్యువల్ బిల్డింగ్, ఆఫీస్‌లు, డెంటల్ హాస్పిటల్, ప్రీ స్కూల్, కోచింగ్ సెంటర్లకు అనువైనది విశాల పార్కింగ్‌తో అద్దెకు. ✆ 7382981111.

JOBS

Dew Foams Pvt. Ltd, Mandapeta Invites applications for the Post of General Manager (GM) Minimum Exp: 8-10Years is a must. Experience in the manufacturing industry will be an added advantage. Email: hodewfoams@gmail.com. Contact: 78913 18373.

WANTED COMPUTER Operator, Female (MS Office, MS Excel) with speed typing in English at Amalapuram. Salary upto 18K. ✆ 96184 66665.

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

Wanted Field Service Technicians - Visit Customer Places for Installation & Demo of Vacuum Cleaner & Air Purifier (Training Provided). 2 Wheeler Must & Driving License, 100% Willing to travel daily, ★ Sal.+ Inc.+ TA+ DA+ Accommodation. Job Location: HYD. Contact: 92810 93875.

WANTED Fluent English Speaking Rtd. Eng. Lecturer to Coach Fluent English Speaking to a elder person Kakinada well known English. ✆ 99122 56111.

Wanted Teacher to teach 6-10th Classes Telugu. Attractive Salary. Talent EM School, Narendrapuram, Rajanagaram. Cell: 91601 23546.

Required Marketing Sales Executives for Aluminium Glass Railing & Windows. Salary + Incentive + Allowance C: 8500050777.

Req. Marketing Executive Salary 15K+ allowance 2 Wheeler must, Inter/ Degree min 1 year exp. Annapurna Medical Agency, Kkd. 98494 71587.

స్టేట్‌బ్యాంక్ లైఫ్‌లో అడ్వైజర్స్ నియామకం. అర్హత: 10th ఆపైన. వ: 30 సం|| ఆపైన, రిటైర్డ్ ఎంప్లాయిస్, టీచర్స్, గృహిణులు, రియల్‌ఎస్టేట్ ఏజెంట్స్‌కు అవకాశం. ✆ 94905 94545.

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ. VJA, ✆ 95736 91122.

రామకృష్ణగ్రూప్, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+ వ+, జీతం: 16-18 వేలు ✆ 92814 52838, 92814 52845

ప్రింటింగ్ ఫీల్డ్‌తో పాటు ఫొటోషాప్, పేజ్‌మేకర్ డిజైనింగ్‌లో అనుభవం గల డిటిపి ఆపరేటర్ కావలెను. శ్రీ సాయిలక్ష్మి స్కాన్స్, కాకినాడ-1, Cont: 94401 77637.

బెంగుళూరులో తెలుగు డాక్టర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు: 20 నుండి 45 సం. జీతం 20 వేలు+ భోజనం+ వసతి. ఫోన్: 81063 35414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటి చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 95025 91122

రామకృష్ణ గ్రూప్(AP No.1), Hyd VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA, ✆ 95025 91122, 99490 21122.

Kkd: Reputed Banksలో Managersగా Salary, Incentive, రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. ✆ 98487 90024.

రామకృష్ణ గ్రూప్, HYD,VJAకు అనుభవం కల్గిన బైక్ మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122.

రాజమండ్రిలో ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్ హోమ్ కంఫర్ట్స్ నందు పని చేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ గోడౌన్ సూపర్‌వైజర్స్ ★ నైట్ వాచ్‌మెన్ ★ హౌస్ కీపింగ్ లేడీస్ ★ గూడ్స్ ఆటో డ్రైవర్ కావలెను. 93470 23002.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+ జీతం: 16-18K ✆ 9704051122, 9010680011.

రాజమండ్రిలో కాంట్రాక్టర్ వద్ద పని చేయుటకు B.Tech., కంప్యూటర్‌లో అనుభవం కలిగి హిందీ, ఇంగ్లీష్ మాట్లాడ గలిగే యువకులు కావలెను. ✆ 78935 97577.

అకడమిక్ ఇన్‌ఛార్జ్ కావలెను. నిడదవోలు ఒక ప్రముఖ పాఠశాలలో పనిచేయుటకు అనుభవజ్ఞులైనవారు కావలెను. ✆ 63009 53243, కాల్ టైమింగ్స్: 9 am to 7 pm.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp. గల లేడీ ఇంచార్జ్, నర్సు, ఆయాలు, లేడీ కుక్ కావలెను. వసతి+ భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. ✆ 85006 03028.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 63025 32832, 80191 17633.

రాజమండ్రిలో ప్రముఖ ఎలక్ట్రికల్ కంపెనీ గోడౌన్ నందు పని చేయుటకు గోడౌన్ సూపర్‌వైజర్ కావలెను. Qua: డిగ్రీ, Cont. Cell: 98495 99582.

రాజమండ్రి టూవీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు ఆఫీస్ వర్క్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్‌వారు మాత్రమే. ✆8125976176, 9966005533.

East Godvari, Konaseema జిల్లాలో క్రెడిట్ కార్డ్ సేల్స్ చేయడానికి ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్ & ఆండ్రాయిడ్ ఫోన్ తప్పనిసరి. జీతం: 15,000/+ PF+ ESI ఇన్సెంటివ్స్. ✆ 8099959966.

మారేడుమిల్లిలో రిసార్ట్సునందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్, క్లీనింగ్, కుకింగ్, సూపర్‌వైజింగ్ సిబ్బంది కావలెను. భోజనం వసతి కలదు. సంప్ర: 8878123999.

వాటర్‌వాష్ బాయిస్ & హెల్పర్లు కావలెను. జీతం: రూ.15,000/-. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. ✆ 94909 98888.

మార్కెటింగ్ కొరకు మంచి వాక్చాతుర్యం గల అభ్యర్థులు & మార్కెటింగ్ మేనేజర్ కావలెను. నిజాయితీ గలవారు మాత్రమే. Contact: 73961 10551.

అరుణాచలం ఆశ్రమంలో పని చేయుటకు మేనేజర్ (చురుకుగా అందరితో మాట్లాడే తత్వం) మరియు వంట మనుషులు కావలెను. వసతి కలదు. T: 98483 36088, 7601030217

ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. Contact Cell: 96662 42777.

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి రీజనల్ మేనేజర్ (Regional Manager), జూనియర్ ఇంజినీర్స్ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్) Junior Engineers (Electronics and Instrumentation) అవసరం. అర్హత: B.Sc/ M.Sc. ఫిషరీస్, స్థానం: కాకినాడ జిల్లా, బయోడేటా పంపగలరు: Mail: info@udayaquaconnects.com

ప్రముఖ టెలికామ్ సంస్థనందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ (Male) కావలెను. అర్హత: ITI, Diploma. ✆ Contact: Cell: 9676203181.

రాజమండ్రిలో ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీనందు పనిచేయుటకు కలెక్షన్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ మరియు టీం లీడర్స్ కావలెను. Contact: ✆ 9963407777.

రాజమండ్రి మార్కెట్‌యార్డ్ దగ్గరలో నివసిస్తున్న వారికి ప్యాసింజర్ కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. మార్కెట్‌యార్డ్ దగ్గరలో ఉన్న డ్రైవర్స్ సంప్ర ✆ 95335 92194

హైదరాబాద్‌లో వృద్ధులు, పేషెంట్లకు, సేవ, ఇంటి, వంటపనులు చేయుటకు స్త్రీలు/ఆయాలు/నర్సులు, కేర్ టేకర్స్ కావలెను. జీతం: 15-20వేలు+ రూం+భోజనం ఫ్రీ. ✆9346705231.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వివిధ విభాగాల్లో వర్క్ చేయుటకు B.Tech., MBA M/F అభ్యర్థులు కావలెను. Salary start from 2.5 Lakh LPA ✆ 9494123636.

Lab Technician
B.Sc. MLT/MLT/DMLT చదివిన వారు కావలెను. పారా మెడికల్ బోర్డ్ రిజిస్టర్డ్ సర్టిఫికేట్ ఉన్నవారు సంప్రదించండి.
నయన ఐ కేర్
శ్రీనగర్, భానుగుడి, కాకినాడ-3
ఇంటర్వ్యూ
03-11-2025 (సోమవారం)
మ|| 12 గం|| నుండి 4 గం|| వరకు

మీ ఆలోచనే మీ సంపాదన జత కలవండి అద్భుతాలు సృష్టించండి. మినిమం upto 50K per month. ఈ అవకాశం మహిళలకు మాత్రమే. Cont: పద్మ, ✆ 7993836655.

కాకినాడ, అశోక్‌నగర్‌లో ఫంక్షన్ హాల్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ మరియు వాచ్‌మెన్ ఫ్యామిలీ కావలెను. Contact Cell: 96429 20999.

WANTED
Civil Engineer Freshers and Experienced
Diploma / B.Tech.
Substation / Switch yard Experience required.
Job Location: AP/ Karnataka / Maharashtra
Salary: Based on Experience
Nanditha Constructions
Surya rise Apartment Hukumpeta
Cont: 91600 76899

FACULTY/ TEACHERS

Immediate Openings for Maths & Hindi Teacher Positions in the Cherukuri Vidyalayam, Located in Korukonda. Qly: B.Sc B.Ed. Call: 91333 53992, E-mail: hr@cherukurigroup.org.

SECURITY GUARDS

తుని, పాయకరావుపేట దగ్గర కాలేజ్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: 13,500. Contact సెల్: 96522 44848

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ఫ్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-80 పైౖ
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముల‌తో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి డబ్బు వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

దివ్యదర్శనం.. భక్తపావనం

పుష్పాలంకరణలో వేంకటేశ్వరుడు

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: శ్రీమన్నారాయణుడు దివ్యాలంకార శోభితుడై భక్తులకు దివ్యమనోహరంగా దర్శనమిచ్చారు. శనివారం కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరుని దివ్యక్షేత్రం అశేష భక్తజనంతో కిక్కిరిసింది. భక్తులు ఏడు ప్రదక్షిణలతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేకువజామున 3 గంటలకు సుప్రభాతసేవ, తొలిహారతి నుంచి రాత్రి పవళింపు సేవ వరకు 50 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. వేలాది మందికి అన్నసంతర్పణ చేశారు. రాష్ట్రంలోని సుదూర ప్రాంతాల నుంచి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక సర్వీసులు నడిపారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి(డీసీ) నల్లం సూర్యచక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వివిధ రుసుముల ద్వారా రూ.62,53,527 ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు.

క్రీడలతో ఉజ్వల భవితకు బాటలు

కొవ్వూరులో అంతర్ జిల్లాల ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలు ప్రారంభం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి బాటలు వేస్తాయని.. ఇష్టమైన ఆటలో రాణించి ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. 69వ ఆంధ్రప్రదేశ్ అండర్ 17 అంతర్ జిల్లాల ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు కొవ్వూరులోని అల్లూరి వెంకటేశ్వరరావు క్రీడా మైదానంలో శనివారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే, అతిథిగా ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, పాఠశాల విద్య, క్రీడల అధికారులు హాజరై మార్చ్‌ఫాస్ట్, క్రీడా ప్రతిజ్ఞ, క్రీడా జ్యోతి ప్రదర్శన తిలకించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే క్రీడా కోటాలో మంచి ఉపాధి పొందవచ్చన్నారు. రీజియన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టర్ మెహబూబ్‌బాషా, గౌతమి వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పరిమి హరిచరణ్, సూరపనేని చిన్ని, అంతర్జాతీయ క్రీడాకారుడు కృష్ణంరాజు మాట్లాడారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఏవీడీ ప్రసాద్, జిల్లా వ్యాయామోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.సురేష్, వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి కొయ్యల ప్రసాద్, నాయకులు బేతిన నారాయణ, బీవీ ముత్యాలరావు, రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల పరిధి క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే ముప్పిడి, చిత్రంలో ఛైర్‌పర్సన్ రత్నకుమారి, నాయకులు

పంట నష్టాలపై ఉన్నతాధికారులకు నివేదిక

బాలాంత్రంలో పంట నష్టాలను సేకరిస్తున్న కేంద్ర బృందం అధికారులు, స్థానిక ప్రతినిధులు

పామర్రు, న్యూస్‌టుడే: మొంథా తుపాను వల్ల నష్టపోయిన పంటలను చూశామని, రైతుల నుంచి వివరాలను సేకరించి, నష్టాలను పూర్తిస్థాయిలో అంచనా వేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని కేంద్ర భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి శాస్త్రవేత్తల బృంద సభ్యులు తెలిపారు. డా.అభినాష్ దాల్లై, ప్రకాష్ నాయక్ తదితరులు శనివారం కె.గంగవరం మండలం బాలాంత్రంలోని క్షేత్రస్థాయిలో పర్యటించారు. రైతులతో మాట్లాడి వివరాలను నమోదు చేసుకున్నారు. వారి వెంట మండల వ్యవసాయాధికారి ఎ.సద్గురుమూర్తి, మండల తెదేపా అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛ కమిషన్ రాష్ట్ర డైరెక్టర్ సలాది రమేష్, యర్రపోతవరం నీటి పంపిణీ సంఘం అధ్యక్షుడు నిడదవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు, రామచంద్రపురం ఏడీఏ నాగకుమార్ ఉన్నారు.

ఆర్టీసీ డీఎంగా శర్మ

అమలాపురం గ్రామీణం: అమలాపురం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా డి.ఎల్.ఎన్.శర్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన విజయవాడలోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్‌గా పనిచేసి ఉద్యోగోన్నతిపై అమలాపురం వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌ఛార్జి డీఎంగా రావులపాలెం డీఎం వై.వి.ఎన్.కుమార్ పనిచేశారు. ఈ సందర్భంగా నూతన డిపో మేనేజర్ శర్మ గ్యారేజీ, డిపోతోపాటు బస్టాండ్‌ను సందర్శించి ఉద్యోగులతో మాట్లాడారు. డిపోను అభివృద్ధి పథంలో నడిపేందుకు సిబ్బంది సహకారం అవసరమన్నారు.

3 నుంచి సుస్థిరాభివృద్ధిపై శిక్షణ

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోటలోని విస్తరణ శిక్షణ కేంద్రంలో డిప్యూటీ ఎంపీడీవోలకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ఈ నెల 3 నుంచి శిక్షణ ఇస్తామని ఈటీసీ ప్రిన్సిపల్ ప్రసాదరావు శనివారం తెలిపారు. ఒక్కో బ్యాచ్‌కు రెండు రోజుల చొప్పున నాలుగు బ్యాచ్‌లకు ఈ నెల 13 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పంచాయతీరాజ్‌లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులకు నాలుగో బ్యాచ్ ప్రాథమిక శిక్షణ సోమవారం నుంచి ప్రారంభమవుతుందన్నారు.

సోంపల్లి రీచ్‌లో నిలిచిన ఇసుక తవ్వకాలు

సఖినేటిపల్లి, దిండిలో ఆగని దందా

ఈనాడు కథనానికి స్పందన

రాజోలు, మామిడికుదురు, న్యూస్‌టుడే: రాజోలు మండలం సోంపల్లి రీచ్‌లో ఇసుక అక్రమ తవ్వకాలకు శనివారం బ్రేక్ పడింది. ఇక్కడ జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై 'తీరం.. ఇసుకాసురుల పరం' శీర్షికన శనివారం 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావడంతో అక్రమార్కులు రీచ్ నుంచి తప్పుకొన్నారు. సంబంధిత అధికారులు మాత్రం అక్కడి పరిస్థితులను పరిశీలించడానికి రాకపోవడంపై స్థానికంగా విమర్శలు రేగుతున్నాయి. మలికిపురం మండలం దిండి, సఖినేటిపల్లి రీచ్‌ల్లో మాత్రం అక్రమార్కులు ఎవరినీ లెక్కచేయకుండా ఇసుక అక్రమ తరలింపులను శనివారం యథేచ్ఛగా కొనసాగించారు. ఆయా మండలాల్లో అధికారులు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేని రీచ్‌ల్లో నిరాటంకంగా సాగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నిందితులను తక్షణం అరెస్టు చేయాలి

మృతుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ఆందోళన

మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కంచిపల్లి శ్రీనివాస్‌ను దారుణంగా హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని అతని కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేశారు. శనివారం అమలాపురం కొంకాపల్లి ప్రధాన రహదారిలో శ్రీనివాస్ భార్య లక్ష్మి, తమ్ముడు అంజి, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుకు అడ్డంగా శ్రీనివాస్ ఫ్లెక్సీలను పెట్టి ఆందోళన చేశారు. రాజకీయ నాయకుల అండదండలతో గంగుమళ్ల కాసుబాబు, అడబాల శంకర్ రెచ్చిపోతున్నారని, వారిని ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. అక్కడకు వచ్చిన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు వారితో మాట్లాడారు. అనంతరం డీఎస్పీ ప్రసాద్, పట్టణ సీఐ వీరబాబులు వారితో మాట్లాడుతూ నిందితులను అరెస్టు చేస్తామని అభయం ఇవ్వడంతో ఆందోళన విరమించారు. సుమారు గంటసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోస్టుమార్టం రిపోర్టు ఆదివారం వస్తుందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పట్టణ సీఐ వీరబాబు తెలిపారు.

కొంకాపల్లి రహదారిపై నిరసన తెలుపుతున్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు

క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ ఇలా!

చెఫ్ స్పెషల్

పిల్లలు కుకీసను చాలా ఇష్టపడతారు. అందులోనూ క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ అయితే.. చూసేందుకు ఆకర్షణీయంగా, రుచిలో అద్భుతంగా ఉండి మరింత నచ్చేస్తాయి. వాటిని సులువైన పద్ధతిలో ఇలా చేసి చూడండి.

కావలసినవి: అన్‌సాల్టెడ్ బటర్ - కప్పు, పంచదార పొడి - ముప్పావు కప్పు, వెనిలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూన్, మైదాపిండి - 2 కప్పులు, ఉప్పు - చిటికెడు, పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలు (ఆన్‌లైన్‌లో దొరుకుతాయి) - అర కప్పు చొప్పున, వైట్ చాక్లెట్ - అలంకరించేందుకు

తయారీ: క్రాన్‌బెర్రీలను ముక్కలుగా కోసి ఉంచాలి. వెడల్పాటి పాత్రలో వెన్న, పంచదార పొడి, వెనిలా ఎక్స్‌ట్రాక్ట్, ఉప్పు వేసి ఎలక్ట్రిక్ మిక్సర్‌తో నాలుగు నిమిషాల పాటు బాగా కలపాలి. అందులో కొంచెం కొంచెం మైదా వేస్తూ బీట్ చేయాలి. మొత్తం కలిసిపోయి, మెత్తటి పిండి తయారయ్యింది- అనుకున్నాక.. పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలను జోడించాలి. అవి ఒక దగ్గర కాకుండా పిండి అంతటా సమంగా ఉండేలా కలపాలి. ఈ పిండిని రెండు భాగాలు చేసి పాలిథిన్ కాగితంతో చుట్టి.. రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. రెండు గంటల తర్వాత పిండిని బయటకు తీసి.. పావు అంగుళం మందం ఉండేలా గుండ్రంగా లేదా, చతురస్రంగా కుకీస్ చేసుకోవాలి. వాటిని బేకింగ్ షీట్ మీద ఒకదానికొకటి తగలకుండా పరిచినట్లు అమర్చాలి. అవెన్‌ను 160 డిగ్రీల సెల్సియస్ వద్ద ప్రీహీట్ చేసి.. 12 నిమిషాలు బేక్ చేయాలి. చల్లారాక.. వైట్ చాక్లెట్‌ను చిలకరించాలి. అంతే.. రుచికరమైన కుకీస్ రెడీ.

'వాసూ! నీకు రెండ్రోజులు తిండి పెట్టకుండా మాడ్చాలిరా' అన్నాను.

'పర్లేదు, మిల్క్‌షేక్‌లు తాగి బతికేస్తాగానీ.. నాకెందుకురా శిక్ష? నువ్వు వంట చేసినంతలో ఇంత ఫ్రస్ట్రేషనా?' అన్నాడు వాసు.

'నువ్వు డిస్టర్బ్ చేయడం వల్ల.. ఉప్పు రెండుసార్లు వేశాను' ఉక్రోషంగా అన్నాను.

'ఆడటం తెలీకపోతే తబలా సరిగ్గా లేదన్నారట. నీకు కంగారెక్కువ'

'నన్ను మరీ అండరెస్టిమేట్ చేయకు.. మాస్టర్‌షెఫ్‌ని కావాల్సినవాణ్ణి'

'చాల్లేగానీ.. ఇంతకీ కూర పనికొస్తుందా?'

'రిపేర్ చేస్తా! ఇవాళ టీ మానేయ్! ఈ పాలు కూరలో పోస్తే ఉప్పు బ్యాలెన్సయిపోతుంది'

'లేదు తలనొప్పిగా ఉంది, టీ కావాల్సిందే'

'సరే.. పెరుగుందా?'

'పెరుగూ లేదు, పనీరూ లేదు'

'పోనీ.. పాల ప్యాకెట్ తీసుకురా ప్లీజ్'

'నాకు మీటింగ్ ఉందని చెప్పాగా! కావాలంటే నువ్వే తెచ్చుకో' అనేసి వాసు స్నానానికి వెళ్లిపోయాడు.

ఇక లాభంలేదని కొంచెం కారం వేశా. ఉహూ ఉప్పు తగ్గలేదు. చింతపండు జోడించా. లాభం లేకపోయింది. కరివేపాకు కారం కనిపిస్తే వేశా.. అయినా బాగవలేదు. శనగపిండి కోసం వెతికా.. ఊళ్లో మా అమ్మ అయితే ఎంచక్కా సరుకులన్నీ డబ్బాల్లో వరుసగా సర్దుతుంది. మేం బ్రహ్మచారులం.. శతమర్కటాల్లా.. ఎప్పుడూ దూకుళ్లే తప్ప.. కుదురుగా, నిదానంగా ఉండటం మాకెక్కడ వీలవుతుంది? ఏది కావాలన్నా ప్యాకెట్ తెచ్చుకోవడం, అవసరమైనంత ఉపయోగించి, మిగిలిందాన్ని అలాగే ఉంచేస్తాం. దాంతో వంటింటి గట్టుమీద, కింద గోడ పొడుగునా బియ్యం, పప్పులు, ఉప్పు, పసుపు, గరంమసాలా, కూరగాయలు.. ఇలా డజన్ల కొద్దీ పొట్లాలూ, కవర్లూను. ఒక్కోటి విప్పి చూడటం, అది కాదని విసిరేయడం.. మొత్తానికి శనగపిండి కాదు గానీ బియ్యప్పిండి దొరికింది. ఓ గుప్పెడు వేసేశా.. ఉండలు కడితే చిరాకేసి గ్లాసుడు నీళ్లు చేర్చా. తీరా ఉప్పూ లేదూ, కారం లేదూ.. కనీసం కూరలా కూడా లేదు.. నీళ్లచారులా తయారైంది. విరక్తిగా స్టవ్వు ఆఫ్ చేశాను. ఇవాళ్టికి సరిపెట్టేసుకోమని వాసుని బుజ్జగించాను. డబ్బాలో అన్నం, ఆవకాయ పచ్చడి వేసుకుని ఆఫీసుకు బయల్దేరాను- 'ఈ ఆడోళ్లు ఏళ్ల తరబడి పద్ధతిగా వంటెలా చేస్తారో?!' అనుకుంటూ.

– రతన్‌బాబు గుమ్మడి, హైదరాబాద్

వనంలో విందు

కార్తికమాసంలో పూజలు, పెళ్లిళ్ల కోలాహలంతో పాటు ఊరూ వాడా వనభోజనాల సందడి కనిపిస్తుంది. మనసుకు నచ్చిన ఆత్మీయులతో కలిసి పచ్చటి చెట్ల మధ్య పంచభక్ష్య పరమాన్నాలు తింటుంటే.. అంతకంటే ఆనందం ఇంకేముంటుంది! మీ వనభోజనంలో వీటిని చేర్చుకుని చూడండి...

అలసంద వడలు

కావలసినవి: అలసందలు - కప్పు, బియ్యప్పిండి - 4 స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు - పావు స్పూన్, మొక్కజొన్న పిండి - ఒకటిన్నర టేబుల్ స్పూన్, అల్లం ముద్ద, జీలకర్ర - స్పూన్ చొప్పున, ఉల్లిపాయ - 1, పచ్చిమిర్చి - 2, కొత్తిమీర తరుగు - పావు కప్పు, నూనె - వేయించేందుకు సరిపడా

తయారీ: అలసందలను కడిగి, నానబెట్టాలి. నాలుగు గంటల తర్వాత ఉప్పు చేర్చి.. గ్రైండ్ చేయాలి. పిండిని వెడల్పాటి పాత్రలోకి తీసి.. పసుపు, అల్లం ముద్ద, జీలకర్ర, సన్నగా తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో గారెలు చేసి.. కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని టిష్యూ కాగితం మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. కరకరలాడే అలసంద వడలు కొబ్బరి లేదా పల్లీ పచ్చడితో తింటే వహ్వా అనిపిస్తాయి.

క్యారెట్ గులాబ్‌జామ్

కావలసినవి: పంచదార - 250 గ్రాములు, పాలు - 200 ఎం.ఎల్, యాలకులు - 4, క్యారెట్లు - 600 గ్రా, మిల్క్ పౌడర్ - 100 గ్రా, నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు, ఉప్మారవ్వ - 5 టేబుల్ స్పూన్లు, నూనె - వేయించేందుకు సరిపడా, పిస్తా పలుకులు - 2 స్పూన్లు

తయారీ: పంచదారలో 200 ఎం.ఎల్ నీళ్లు, యాలకులు చేర్చి సన్న సెగ మీద కలియతిప్పుతుండాలి. కొంచెం చిక్కగా అయ్యాక దించేసి పక్కనుంచాలి. క్యారెట్లు కడిగి.. పీల్ చేసి.. గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. క్యారెట్ ముద్దను వేయించాలి. అది వేగిన తర్వాత పాలు, రవ్వ జతచేసి.. కలియబెడుతుండాలి. పాలన్నీ ఇగిరిపోయి.. పొడిపొడిలాడుతున్నప్పుడు మిల్క్ పౌడర్ జోడించి.. ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. దగ్గరగా అయ్యాక సెగ తీసేసి.. ఆరేడు నిమిషాల పాటు చల్లారనివ్వాలి. ఈ మిశ్రమంతో చిన్న బాల్స్‌లా చేసి కాగుతున్న నూనెలో దోరగా వేయించాలి. వాటిని పంచదార సిరప్‌లో వేసి, పిస్తా పలుకులు చల్లాలి. అవి ఓ గంట నానితే చాలు.. నోరూరించే క్యారెట్ గులాబ్‌జామ్ రెడీ.

పనస పులావ్

కావలసినవి: బాస్మతి బియ్యం - 2 కప్పులు, పనసకాయ ముక్కలు - 3 కప్పులు, పెరుగు - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, నెయ్యి - టేబుల్ స్పూన్, ఉల్లిపాయలు - పెద్దవి 2, టొమాటో - 1, పుదీనా, కొత్తిమీర తరుగు - గుప్పెడు చొప్పున, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒకటిన్నర స్పూన్, పచ్చిమిర్చి - 4, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర, కచ్చాపచ్చా దంచిన మిరియాలు, పులావ్ పౌడర్ - స్పూన్ చొప్పున, పసుపు - అర స్పూన్, యాలకులు - 3, లవంగాలు - 5, దాల్చినచెక్క - అంగుళం ముక్క, స్టార్‌మొగ్గ - 1, జాపత్రి - కొద్దిగా, బిర్యానీ ఆకులు - 2, జీడిపప్పులు - 10, నిమ్మరసం - పావు స్పూన్

తయారీ: పనసకాయ ముక్కలను నీళ్లలో వేసి ఉంచాలి. బియ్యం కడిగి ఓ పావుగంట నానబెట్టాలి. కుక్కర్‌లో నూనె, నెయ్యి వేడిచేసి.. బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క, స్టార్‌మొగ్గ, యాలకులు, లవంగాలు, జాపత్రి, జీలకర్ర, మిరియాలు, జీడిపప్పులు, వేయాలి. అవి వేగాక పుదీనా, ఉల్లి తరుగు, టొమాటో, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు, పనసకాయ ముక్కలు జతచేసి.. కలియతిప్పుతుండాలి. అవి కాస్త వేగాక... ధనియాల పొడి, గరంమసాలా, పసుపు, ఉప్పు, పులావ్ పౌడర్, పెరుగు వేసి కలపాలి. నిమిషం తర్వాత బియ్యం, తగినన్ని నీళ్లు జోడించి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. కుక్కర్ మూత తీసి.. కొత్తిమీర తరుగు, నిమ్మరసం చల్లితే పనస పులావ్ పూర్తయినట్లే. ఇందులోకి కీరదోస రైతా సూపర్‌గా ఉంటుంది. ఈ లెక్కల ప్రకారం అవసరమైనంత మోతాదులో చేసుకోవాలి.

కీళ్లనొప్పులను తగ్గిస్తాయివి!

ఆహారం ఆరోగ్యం



అనేక పదార్థాల్లో నువ్వులు ఉపయోగిస్తాం. ఇవి రుచిలోనే కాదు.. పోషకవిలువలు అందించడంలోనూ అదుర్స్! ● నువ్వులను మన ఆహారంలో చేర్చుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ● ఎముకలకు పటుత్వం వస్తుంది. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ● ఆయుర్వేద వైద్యంలో వీటిని మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు. ● రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తంలో చక్కెర స్థాయి క్రమద్ధంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. ● ముఖానికి మెరుపు వస్తుంది. చర్మం ముడతలు పడకుండా అరికడతాయి కాబట్టి వయసు మీదపడినట్లుండదు. ● నువ్వుల్లో ప్రొటీన్లు, విటమిన్లు, విస్తారంగా ఉంటాయి. ● వేయించిన నువ్వుల కంటే నానబెట్టిన లేదా మొలకెత్తినవి మరీ మంచిది.

aha@eenadu.in

ఆహా!

బ్రెడ్డు బంగాళదుంపలతో చిరుతిండి

పాకవంట

మనందరికీ సాయంత్రమయ్యేసరికి ఏవో చిరుతిళ్లు కావాలనిపిస్తుంది. అలాంటప్పుడు మిర్చిబజ్జీ, సమోసా, పకోడీల్లాంటివి చేస్తాం లేదా తెప్పించుకుంటాం. ఎప్పుడూ అవేనా అనిపించకుండా కొంచెం ప్రత్యేకమైన స్నాక్స్ కావాలంటే 'ఆలూ ట్రయాంగిల్స్' బాగుంటాయి.

ఈ చిరుతిండి కోసం.. బంగాళదుంపలు - 4, బ్రెడ్ స్లైసులు - 6, ఉప్పు - రుచికి తగినంత, అల్లం పచ్చిమిర్చి ముద్ద - స్పూన్, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ - అర స్పూన్ చొప్పున, బియ్యప్పిండి - 2 టేబుల్ స్పూన్లు, మొక్కజొన్న పిండి - టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు - గుప్పెడు, నూనె - వేయించేందుకు సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో నీళ్లలో ముంచి తీసిన బ్రెడ్ స్లైసులు, ఉప్పు, అల్లం పచ్చిమిర్చి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ జతచేసి కలపాలి. ఇప్పుడు బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి కూడా వేసి ఉండలు కట్టకుండా మరోసారి కలపాలి. ఈ మిశ్రమంతో కాస్త మందమైన రొట్టెలు చేసి.. త్రిభుజాల్లా కట్ చేయాలి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే.. కరకరలాడే చిరుతిండి సిద్ధమైపోతుంది. ఈ 'ఆలూ ట్రయాంగిల్స్' పల్లీ లేదా పుదీనా పచ్చడితో తింటే సూపర్‌గా ఉంటాయి. ఒకసారి ప్రయత్నించి చూడండి.. ఇంట్లో అందరికీ నచ్చేస్తాయి.

– వి.రోహిత, హైదరాబాద్

3న సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పురుషుల సాఫ్ట్‌బాల్ జట్టు ఎంపికలు ఈ నెల 3న ఐ.పోలవరం మండలం జి.వేమవరంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అడ్డగళ్ల నాగరాంప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో పాల్గొనదల్చిన క్రీడాకారులు ఆధార్ కార్డు, 4 పాస్‌పోర్టు సైజు ఫొటోలు, అసోసియేషన్ ఐడీ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం తీసుకురావాలన్నారు. ఇక్కడ ఎంపికైన జట్టు ఈ నెల 8,9 తేదీల్లో గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో జరిగే స్టేట్ మీట్‌లో పాల్గొంటుందని చెప్పారు.

పాపికొండల యాత్రకు పచ్చజెండా

దేవీపట్నం, న్యూస్‌టుడే: పాపికొండల విహారయాత్రకు జలవనరుల శాఖ అధికారులు పచ్చజెండా ఊపారు. మొంథా తుపాను నేపథ్యంలో గత నెల 26 నుంచి పర్యాటక బోట్లను నిలిపివేశారు. వారం రోజుల అనంతరం అనుమతించడంతో ఆన్‌లైన్‌లో టికెట్ల బుకింగ్ మొదలైంది. గండిపోశమ్మ ఆలయం నుంచి ఆదివారం రెండు బోట్లు పాపికొండల పర్యాటకానికి బయలుదేరుతాయని జలవనరులశాఖ ఏఈ భాస్కర్ చెప్పారు.

డైట్‌లో అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తు గడువు పెంపు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో గల జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)లో డిప్యుటేషన్ పద్ధతిలో అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 3వ తేదీ వరకు పెంచినట్లు డీఈవో పిల్లి రమేష్ తెలిపారు. స్కూల్ అసిస్టెంట్లుగా కనీసం అయిదేళ్ల అనుభవం, 58 ఏళ్ల లోపు వయస్సు కలిగిన ఉపాధ్యాయులు తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోల ద్వారా దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

సీఎం చంద్రబాబు చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న ఎంపీ హరీష్, ఎమ్మెల్యేలు గిడ్డి సత్యనారాయణ, బండారు సత్యానందరావు, దేవ వరప్రసాద్, ఆర్డీవో కె.మాధవి, జీఎస్‌డబ్ల్యూ జిల్లా సమన్వయకర్త విజయ్, ట్రాన్స్‌కో ఎస్ఈ రాజేశ్వరి, రాజోలు సీఐ నరేష్‌కుమార్

సేవలకు గుర్తింపు.. పురస్కారం వర్తింపు

మొంథా తుపాను వేళ.. వర్షాలు, ఈదురుగాలులకు జిల్లాలోని జనం అల్లాడిపోయారు. కూటమి ప్రభుత్వం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యటించాలని, బాధితులకు ధైర్యం చెప్పాలని సూచించింది. ఆ మేరకు ఎమ్మెల్యేలు తదితరులు నిత్యం ప్రభావిత ప్రాంతాల్లోనే ఉంటూ సేవలందించారు. విపత్తును ముందస్తు చర్యలతో ఎదుర్కోవడం, పునరావాస కేంద్రాల్లోని వారికి ఆహారం తదితర సౌకర్యాలు కల్పించడం, నిత్యావసరాల కిట్లు పంపిణీ వంటి చర్యలతో జనం హర్షం వ్యక్తం చేశారు. అందించిన సేవలకు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అమరావతిలో శనివారం తుపాను ఫైటర్ పురస్కారం అందుకున్నారు. ఆ చిత్రాలే ఇవి. **- న్యూస్‌టుడే బృందం**

గౌడ/శెట్టిబలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం



నేడు, రేపు గౌడ/ శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/ శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (02 నవంబర్ 2025, ఆదివారం), రేపు (03 నవంబర్ 2025, సోమవారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అమలాపురం అంబేద్కర్ కమ్యూనిటీభవన్‌లో దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు అందిస్తున్న న్యాయమూర్తి

చట్టాలపై అవగాహన అవసరం

అమలాపురం పట్టణం న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చట్టాలు, న్యాయవ్యవస్థ పట్ల అవగాహన పెంచుకోవాలని సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి పి.రమణారెడ్డి అన్నారు. కలెక్టరేట్ ఎదురుగా అంబేద్కర్ కమ్యూనిటీ భవన్‌లో శనివారం ప్రత్యేక న్యాయ సేవల కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చట్టాలు, న్యాయసేవలపై ప్రజలకు వక్తం చేసిన సందేహాలను నివృత్తి చేశారు. అదనపు సివిల్ జడ్జి ఎస్. రేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు పలు పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. తొలుత జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, కార్మిక శాఖ, ఐసీడీఎస్ స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం కార్మికులకు ఈ శ్రమ కార్డులు, పోషకాహార కిట్లు, వికలాంగులకు త్రిచక్ర వాహనాలను అందజేశారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎండీ రహమతుల్లా, విశాలాంగుల సంక్షేమశాఖ ఏడీ వై.శ్రీనివాస్, ఐసీడీఎస్ పీడీ నాగమణి, డీఆర్డీఏ పీడీ గాంధి తదితరులు పాల్గొన్నారు.

మురమళ్లలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న డీఈవో సలీంబాషా

వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా సూచించారు. ఐ.పోలవరం మండలం మురమళ్ల, ఐ.పోలవరం, టి.కొత్తపల్లి, వడ్డి చెరువు జడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం డీఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల రాత పుస్తకాలు, వర్క్‌బుక్‌లను తనిఖీ చేసి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. డీఈఓ వెంట సీఆర్ ఎంటీ సురేష్ ఉన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda

ROSARB - రాజమండ్రి. 5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102.

ఈ వేలం ద్వారా వాహనము అమ్మకం https://baanknet.com

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీత బకాయి చెల్లింపు నందు విఫలమగుటచే బ్యాంక్ వారు ఋణగ్రహీత మరియు హామీదారులచే అమలు చేయబడిన తనఖా ఒప్పందము క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ వారి వద్ద తనఖా ఉంచిన దిగువ తెలిపిన వాహనమును తిరిగి స్వాధీనత/జప్తు చేసికొని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" & "ఏది ఉందో అది అలాగే" అను ప్రాతిపదికన వేలం ద్వారా విక్రయం జరుపుచున్నారు. మరియు వేలం నోటీసు నందు సవివరముగా చెప్పిన నియమములు & నిబంధనలకు లోబడి మాత్రమే అమ్మకం జరుపబడును.

వ. నెం.	ఋణగ్రహీత / హామీదారు పేరు & చిరునామా	హైపోథికేటెడ్ చరాస్తులు / మెషినరీ తయారీ - మోడల్ మొ॥లగు యొక్క నిల్వలు వివరములు	బకాయి మొత్తం
1	శ్రీ మండపల్లి రాజు, #3-54, యస్‌సి పేట, ఆలమూరు మడికి, కోనసీమ, ఆంధ్రప్రదేశ్-533126.	వాహనం నెం. : AP 39 VB 9888 తయారీ సం॥ : 2023 తయారీ : Mahindra & Mahindra Limited మోడల్ : Blazo 28 TP BS6 42 BG 16B కలర్ : C1ARTCWHIT	రూ.42,44,422/- (అక్షరాల నలభై రెండు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) (07-09-2025 వరకు + ఇతర ఛార్జీలు మాత్రమే)
రిజర్వుధర: రూ.18,45,000/- (అక్షరాల పద్దెనిమిది లక్షల నలభై ఐదు వేల రూపాయలు మాత్రమే) + వర్తించే GST ధరావత్తు: రూ.1,84,500/- (అక్షరాల ఒక లక్ష ఎనభై నాలుగు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)			
2	శ్రీ ఇందుగుల శ్రీనివాసరావు, తండ్రి: సూర్యనారాయణ, డోర్ నెం. 2-166, ఇందుగుల వారి వీధి, జి.వేమవరం, గుత్తెందీవి, అమలాపురం, ఆంధ్రప్రదేశ్-533201.	వాహనం నెం. : AP 05 EK 1212 తయారీ సం॥ : 2018 తయారీ : FORD INDIA PVT LTD మోడల్ : FORD ENDEAVOUR 2.2 L TITANIUM 4	రూ.34,73,738.76 పై + తేది.21-07-2025 నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి
రిజర్వుధర: రూ.14,40,000/- (అక్షరాల పద్నాలుగు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే) + వర్తించే GST ధరావత్తు: రూ.1,44,000/- (అక్షరాల ఒక లక్ష నలభై నాలుగు వేల రూపాయలు మాత్రమే)			

వేలం యొక్క తేది: 17.11.2025, సమయం: మ॥ 02.00 గం॥ల నుండి సా. 6.00 గం.ల వరకు. బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

వేలం తేది: 17.11.2025, సమయం: మ॥ 02.00 గం॥ల నుండి సా. 6.00 గం.ల వరకు. (ప్రతి 10 నిలకు అపరిమిత పొడిగింపుతో). బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- ఆసక్తి గల కొనుగోలుదారులు / బిడ్డర్లు ఈ తనఖా ఉంచిన చరాస్తులను తేది: 07.11.2025 న (ఈ తేదీ లోపు) ఉదయం గం. 10.30 ల నుండి సాయంత్రం గం. 4.00 ల వరకు తనిఖీ చేసుకొనవచ్చును. పూర్తి వివరముల వేలం నోటీసు & టెండరు దరఖాస్తు https://baanknet.com సందు అప్లోడ్ చేయబడినది. ఇతర ఏమైనా సమాచారము కొరకు బ్రాంచ్ సెల్: 7569961199 నందు సంప్రదించగలరు. ఇ-మెయిల్ ఐడి: support.BAANKNET@psballiance.com. వాహనం రిజిస్ట్రేషన్ (FRC) బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనం ఇవ్వబడును. గమనిక: గోడౌన్ అద్దెను విజయవంతమైన బిడ్డరు చెల్లించవలెను.

తేది: 01-11-2025, ప్రదేశము: రాజమండ్రి సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

రైలు నుంచి జారిపడి ప్రయాణికుడి మృతి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని ప్రయాణికుడు మృతి చెందాడు. ద్వారపూడి రైల్వేస్టేషన్ వద్ద శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజమహేంద్రవరం జీఆర్పీ హెచ్‌సీ విజయభాస్కర రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులోని జనరల్ బోగిలో ప్రయాణిస్తున్న 43 ఏళ్ల వ్యక్తి రైలు ద్వారపూడి రైల్వేస్టేషన్ వద్దకు వచ్చేసరికి ప్రమాదవశాత్తు జారి కింద పట్టాలపై పడ్డాడు. తీవ్రగాయాల పాలైన అతడిని అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. అతడి జేబులో సామర్లకోట నుంచి సికింద్రాబాద్‌కు, సికింద్రాబాద్ నుంచి అనపర్తి వరకు తీసుకున్న జనరల్ టికెట్లు ఉన్నాయి. మృతుడు ఎవరు? ఏప్రాంతం వాడనేది ఇంకా తెలియలేదు. ఒంటిపై నీలం జీన్ ప్యాంట్, లేతనీలం రంగు చొక్కా ధరించి ఉన్నాడు. వివరాలు తెలిసినవారు 0883-2442821, 9959763463 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని హెచ్‌సీ కోరారు.

పంటల పరిశోధన ఫలితాలపై సమీక్ష

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ(నిర్కా)లో ఇనిస్టిట్యూట్ రీసెర్చ్ కౌన్సిల్(ఐఆర్‌సీ) సమావేశాలు శనివారం కొనసాగాయి. నిర్కా డైరెక్టర్ శేషుమాధవ్ అధ్యక్షతన జరిగిన రెండో రోజు సమావేశంలో పొగాకు, పసుపు, మిరప, అశ్వగంధ పంటలపై పరిశోధనల పురోగతి, ఫలితాలపై సమీక్షించారు. శాస్త్రవేత్తలు కస్తూరి కృష్ణ, కుమారేశన్, కృష్ణారెడ్డి, కిరణ్‌కుమార్, రాజశేఖరరావు, రామకృష్ణన్, పూర్ణబిందు, వెంకటేశ్వర్లు, శైలజ, వెంకటేశన్, మహేశా, దామ్ తదితరులు తమ పరిశోధన ఫలితాలను ప్రదర్శించారు. రైతుల లాభదాయకత, ఉత్పాదకతను పెంపొందించే మార్గాలను సూచించారు. నిపుణులు సి.చంద్రశేఖర్ రావు, యు.శ్రీధర్ శాస్త్రవేత్తలకు సూచనలు, సలహాలు అందించారు. సమావేశంలో నిర్కా, దాని పరిశోధన కేంద్రాల విభాగాధిపతులు, శాస్త్రవేత్తలు, సాంకేతిక అధికారుల, సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ సిలెండర్ పేలి హోటల్ దగ్ధం

పామర్రు, న్యూస్‌టుడే: కోటిపల్లి రేవులో వల్లెం భాస్కరరావుకు చెందిన బోసు హోటలు శనివారం అగ్నిప్రమాదంలో చిక్కుకుని దగ్ధమైంది. స్థానికుల వివరాల ప్రకారం.. హోటల్‌లో మహిళ టీపెట్టడానికి గ్యాస్ స్టవ్ వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తు సిలెండర్ పేలిపోయి మంటలు వ్యాపించాయి. బయట ఉన్న ఇద్దరు యువకులు అప్రమత్తమై మహిళను, మరో ఇద్దరిని రక్షించి బయటకు తీసుకొచ్చారు. రామచంద్రపురం నుంచి అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చింది. పోలీసులు, రెవెన్యూ శాఖాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రమాద స్థలాన్ని సందర్శించారు.

కోటిపల్లి రేవులో మంటల్లో హోటల్

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	22,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

92.7 FM Rajamahendravaram

92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

మానసికోల్లాసానికి దోహదం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యంతోపాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రామచంద్రపురం ఆర్డీవో డి.అఖిల అన్నారు. రామచంద్రపురంలో డివిజన్‌స్థాయి అండర్-14, 15, 16, 17 బాల బాలికల షటిల్ యోగ, చెస్ ఎంపిక పోటీలు జరిగాయి. రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ఇండోర్ స్టేడియంలో జరిగిన సభలో ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి పి.రామలక్ష్మణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సభలో మున్సిపల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, శ్రీధర్ మండల అధ్యక్షులు అంబటి భవాని మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ సలాది వెంకప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న సన్నిధిలో మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

రాజేంద్రప్రసాద్‌కు స్వామి చిత్రపటం అందజేస్తున్న దేవస్థానం ప్రతినిధి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్ శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేషవస్త్రాలు కప్పి ఆశీర్వచనం గావించారు. స్వామివారి చిత్రపటాన్ని దేవస్థానం ప్రతినిధి శ్రీనివాస్ అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

పరిసరాలు శుభ్రం

స్పందనకు వందనం

రావులపాలెం పట్టణం: మండలంలోని కొమరాజులంకలో రోడ్డు చెంతన చెత్త పేరుకుపోవడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

దోమల నివారణకు చర్యలు

మలికిపురం: వర్షాలకు రామరాజులంకలో పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచి దోమల బెడద అధికమై ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న సమస్యను పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి తాడి ఏసుబాబు దృష్టికి తీసుకువెళ్లగా రహదారులు, కాలువగట్ల పక్కన బ్లీచింగ్ చల్లించి పారిశుద్ధ్య చర్యలు తీసుకున్నారు.

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం లక్ష్మీపోలవరంలోని కాలనీలో డ్రైయిన్లు సరిగాలేక మురుగు నిలిచిపోయి దోమలు పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి సబిత దృష్టికి తీసుకువెళ్లగా దోమల నివారణకు మందులను చల్లించారు.

తుప్పలు తొలగించారు..

కొత్తపేట, న్యూస్‌టుడే: పలివెల వంతెన నుంచి అల్లపల్లివారిపాలెం వెళ్లే దారిలో తుప్పలు పెరిగిపోవడంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారని 'తుప్పలు.. రాకపోకలకు తిప్పలు' శీర్షికన అక్టోబరు 23న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఖండ్రిగ పంచాయతీ కార్యదర్శి సి.హెచ్.శాంతి స్పందించారు. రోడ్డుకు రెండు వైపులా పెరిగిపోయిన తుప్పలు, పొదలను సిబ్బందితో తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు.

ఈనాడు స్పందన

ఆట స్థలాలు.. వర్షమొస్తే చెరువులు!

ముంపుతో క్రీడాకారులకు అగచాట్లు

న్యూస్‌టుడే, రాజోలు, అంబాజీపేట

పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఎత్తుపల్లాలుగా ఉండటంతో వర్షం వస్తే నీరు చేరి తటాకాలను తలపిస్తున్నాయి. చాలా రోజులుగా నీరు నిల్వ ఉండిపోతోంది. గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగి మైదానాల స్వరూపం మారిపోతోంది. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాస్కెట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, తైక్వాండో విభాగాల్లో పోటీలు నిర్వహించగా మైదానాలు సక్రమంగా లేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇటువంటి క్రీడా ప్రాంగణాల్లోనే క్రీడాకారులు సాధన చేసి రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధిస్తున్నారు.

వర్షం నీటితో రాజోలు జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం

నిధులేవీ..?

రాజోలు మండలం చింతలపల్లి, వేగివారిపాలెం, తాటిపాక, రాజోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, మామిడికుదురు మండలం మొగలికుదురు, మలికిపురం మండలం ఇరుసుమండ, కేశనపల్లి, సఖినేటిపల్లి మండలం అప్పనరామునిలంక, కేశవదాసుపాలెం, అంతర్వేది పల్లిపాలెం ఉన్నత పాఠశాలల్లో మైదానాలు తేలిక పాటి వర్షానికే జలమయం అవుతున్నాయి. పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలంలోని అంబాజీపేట, ముక్కామల, తొండవరం, అయినవిల్లి మండలం నేదునూరు, మామిడికుదురు మండలం నగరం, లూటుకుర్రు, పి.గన్నవరం మండలంలో పి.గన్నవరం, ముంగండ, మానేపల్లి ఉన్నత పాఠశాలల్లోనూ ఆటస్థలాలు ముంపునకు గురవుతున్నాయి. క్రీడా మైదానాలను మెరక చేసేందుకు గతంలో ఉపాధి హామీ పథకంలో నిధులు కేటాయించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవటంతో పంచాయతీ రాజ్ శాఖ, సర్వశిక్షా నిధులతో అభివృద్ధి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మెరక చేయించాలి..

ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు క్రీడల సాధనకు వీలుగా మైదానాలు ఉండాలి. ఇందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసి ఆట స్థలాలను అభివృద్ధి చేయాలి. ఈ సమస్యను ఆయా నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తాం.

- సీహెచ్‌జీవీఎస్.ప్రసాద్, అధ్యక్షుడు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం

క్రీడా పోటీల్లో ప్రతిభ

ఉపాధ్యాయులతో కౌశిక్

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అనపర్తిలో జరిగిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు అండర్ 19 విభాగంలో ఆత్రేయపురం మహర్షి విద్యానికేతన్‌కు చెందిన మిరియాల కౌశిక్ ప్రతిభ చూపాడని పాఠశాల డైరెక్టర్ ఎన్వీ రామరాజు తెలిపారు. కొవ్వూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరఫున పాల్గొంటాడన్నారు. విద్యార్థిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఎంఈవో పీవీ ప్రసాదరావు అభినందించారు.

ఆత్రేయపురం: కొత్తపేట సబ్‌డివిజన్ స్థాయిలో జరిగిన అండర్-17 విభాగం చదరంగం పోటీల్లో మెర్లపాలెం గ్రామానికి చెందిన పదోతరగతి విద్యార్థిని మెర్ల సత్యసాయిరామ ప్రతిభ చూపింది. కాకినాడలో త్వరలో జరగనున్న జిల్లాస్థాయి పోటీల్లో తలపడనుంది. ప్రధానోపాధ్యాయుడు ఎస్.కిశోర్ అభినందించారు.

ఆలమూరు (రావులపాలెం గ్రామీణం): ఆలమూరులోని బొబ్బా జయశ్రీ జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పసుపులేటి లక్ష్మీ శ్రీవిద్య డివిజన్‌స్థాయి స్కూల్‌గేమ్స్‌లో యోగా పోటీల్లో ప్రతిభ కనబర్చింది. ఆమెను ప్రధానోపాధ్యాయిని కె.ఉమ, పీడీ ప్రసన్నకుమారి అభినందించారు.

డిప్యూటీ ఎంపీడీవోగా రాజు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం డిప్యూటీ ఎంపీడీవోగా పీవీ ఆర్‌కే రాజు నియమితులయ్యారు. ఈయన మామిడికుదురు మండలం ఈదరాడ గ్రామ పంచాయతీ గ్రేడ్ 1 కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై శనివారం ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అవినీతిపై పోరాటం చేద్దాం

మామిడికుదురు, న్యూస్‌టుడే: అవినీతికి వ్యతిరేకంగా పోరాటానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని, అందరినీ చైతన్యవంతం చేయాలని గెయిల్ తాటిపాక సీనియర్ మేనేజర్ సుధీర్‌కుమార్, రామకృష్ణ అన్నారు. విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా పాశర్లపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు నాగోజీరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరుడికి భస్మాభిషేకం

భువనేశ్వరీ సమేత విశ్వేశ్వరస్వామికి భస్మాభిషేకం

అంబాజీపేట: కోరివారిఅగ్రహారంలోని భువనేశ్వరీ సమేత విశ్వేశ్వరస్వామికి భస్మాభిషేకం నిర్వహించారు.

ఆలయాలకు విరాళాలు: కొత్తపేట: మందపల్లిలో మందేశ్వరస్వామికి తైలాభిషేకాల ద్వారా రూ. 1,00,495, అన్నప్రసాదం విరాళాలు రూ.14,589 ఆదాయం వచ్చినట్లు ఈవో దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు.

● మందపల్లిలో బ్రహ్మేశ్వరస్వామికి 2.5 కేజీల వెండితో పానమట్టం చేయించేందుకు మాచిరెడ్డి వెంకటేశ్వరరావు 60 గ్రాముల వెండి నిమిత్తం రూ.10,800, చిలకమర్తి అనంతలక్ష్మి శ్రీనివాస్ రూ.10,116 విరాళాలు అందించారని ఈవో చెప్పారు. ● అయినవిల్లి సిద్ధివినాయక ఆలయానికి వివిధ రుసుముల ద్వారా రూ.2,51,135 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

కలశాలతో అయ్యప్ప మాలధారులు

వైభవంగా అయ్యప్పస్వామి కలశపూజ: అంబాజీపేట: గంగలకుర్రు అగ్రహారం ముషిణివారిపాలెంలో రాయుడు సుబ్బారావుస్వామి ఇంటి వద్ద శనివారం రాత్రి కొన గురుస్వామి ఆధ్వర్యంలో 54 కలశాలకు స్వాములు పూజలు చేశారు. స్వాములు రాయుడు సాయిప్రసాద్, మనీష్, మాలధారులు పాల్గొన్నారు.

తుపాను బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నష్టపోయిన, పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన వారితోపాటు మత్స్యకార కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నియోజకవర్గంలోని పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి మండలాల్లో చెందిన 2,484 కుటుంబాలకు ఆర్థిక సహాయంతోపాటు 25 కిలోల బియ్యం, పంచదార, కందిపప్పు, టమాటా, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు కిలో చొప్పున, లీటరు పామాయిల్ అందించారు. మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సహాయం లేకుండా 50 కిలోల బియ్యంతోపాటు నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్నారు.

అంబాజీపేట: తుపాను బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు అరిగెల సూరిబాబు అన్నారు. మాచవరంలో తుపాన్ బాధితులకు శనివారం బియ్యం పంపిణీ చేశారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ బి.చినబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

కొత్తపేట, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగంతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి.రమాదేవి అన్నారు. శనివారం స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

మలికిపురం: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మలికిపురం గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు నల్లి సంగీత్ గీసిన చిత్రం ఆకట్టుకుంటోంది. రాష్ట్ర అవతరణకు నిరాహార దీక్ష చేపట్టి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్, పిడికిలి బిగించిన చేతులు, యువతతో రాష్ట్రాభివృద్ధికి సంకేతంగా ఉన్న ఈ చిత్రాన్ని సునయన ఆర్ట్స్ గ్యాలరీలో ఆవిష్కరించారు.

కృష్ణశాస్త్రికి నివాళి..: కొత్తపేట: ఆధునిక తెలుగు సాహిత్యంలోని భావ కవిత్వంలో దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి నూతన ఒరవడి సృష్టించారని అధ్యాపకుడు డీసీహెచ్ పాపారావు అన్నారు. శనివారం కృష్ణశాస్త్రి జయంతిని పురస్కరించుకుని కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.



నల్లి సంగీత్ గీసిన చిత్రం

పర్యావరణహితంగా ఉత్పత్తులు ఉండాలి

ఎల్ఈడీ బల్బుల తయారీ విధానాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎల్ఈడీ బల్బులు తయారీలో పర్యావరణానికి హాని కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. లక్ష్మీపోలవరంలో ఎల్.ఇ.డి. బల్బులు తయారీ పరిశ్రమను శనివారం ఆయన పరిశీలించారు. బల్బుల తయారీ, మార్కెటింగ్ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. తయారీలో నీటి కాలుష్యం నివారించాలని, ప్రతి కార్మికుడికి భద్రతపై అవగాహన కల్పించాలని, విద్యుత్తు, కార్మిక, పరిశ్రమ శాఖల నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

పట్టు తప్పితే ప్రమాదమే..!

బొబ్బర్లంక మార్గంలో ఆర్టీసీ బస్సుల్లో ఉదయం వేళ ప్రయాణానికి విద్యార్థులు యాతన పడుతున్నారు. రాజవరం, వేరవరం, వద్దిపర్రు, పులిదిండి నుంచి విద్యార్థులు రద్దీగా ఉన్న బస్సుల్లో వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. సరిపడా బస్సులు లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఈ రూటులో కాలం చెల్లిన బస్సులను నడుపుతుండటంతో మార్గమధ్యంలో తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. ఆర్టీసీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ఇలాగైతే బస్సులు నిలిపేదెలా..?

రావులపాలెం బస్టాండులో బొబ్బర్లంక, వాడపల్లి వెళ్లే బస్సులు నిలిపే ప్రదేశంతో ఆర్టీసీ కార్గోకు సంబంధించిన వస్తువులను వేస్తుండటంతో ప్రయాణికులు నిలుచునేందుకు వీల్లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆకుకూరల బస్తాలతోపాటు ఇతర ప్రాంతాలకు రవాణా చేసే సామగ్రిని బస్సులను నిలిపే ప్రదేశంలో వేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రావులపాలెం

ప్రమాదకరంగా గుంతలు

మేడిచర్లపాలెం-భూపతివారిపాలెం మధ్య గన్నవరం ప్రధాన కాలువగట్టు రహదారిపై ఉన్న పెద్దగుంత ప్రమాదకరంగా ఉంది. మూడేళ్ల క్రితం పీఎంజీఎస్‌వై ఫేజ్ 3లో రూ.4.48 కోట్లతో సుమారు 6 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసిన ఈ రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ప్రయాణికులు రాత్రి వేళల్లో ప్రమాదాలకు గురవుతున్నారని స్థానిక యువకుడు ప్రవీణ్ చెప్పారు. పంచాయతీరాజ్ ఏఈ ఎం.రవికుమార్‌ను వివరణ కోరగా పరిశీలించి సరిచేసే చర్యలు తీసుకుంటామని చెప్పారు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

అడ్డంకులు.. మురుగుతో ఇబ్బందులు

ఆత్రేయపురం బులిపేటలోని డ్రెయిన్లలో కొంతమంది అడ్డుకట్టలు వేసి మురుగు ముందుకు సాగకుండా చేస్తుండటంతో పలువురు ఇబ్బంది పడుతున్నారు. దోమలు పెరిగిపోవడంతోపాటు దుర్వాసన వెదజల్లుతోందని వాపోతున్నారు. అడ్డుకట్టలు తొలగించి మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి శివప్రసాద్ వద్ద ప్రస్తావించగా అడ్డుకట్టలు తొలగించి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పంట కాలువలో పూడికలు

మాగంలోని పోతుకుర్రు పంట కాలువలో పూడిక, గుర్రపుడెక్క పేరుకుపోవడంతో సాగునీటి పారుదల నిలిచిపోయిందని దిగువ ప్రాంత రైతులు గగ్గోలు పెడుతున్నారు. జలవనరుల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి భవాని దృష్టికి తీసుకువెళ్లగా అధికారులకు తెలియజేసి పంట కాలువను బాగుచేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

ఘనంగా మరియతల్లి ఊరేగింపు

పుల్లేటికుర్రులో నిర్వహిస్తున్న ఊరేగింపు

అంబాజీపేట, న్యూస్‌టుడే: మరియతల్లి పూజిత మాసం సందర్భంగా వివిధ గ్రామాల్లో జపమాల కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం మరియతల్లి ఊరేగింపు పుల్లేటికుర్రు నల్లావారిపేట నుంచి ప్రారంభమై స్థానిక కూడలి మీదుగా ఇరుసుమండ వరకు సాగింది. అనంతరం విచారణ దేవాలయంలో రెవ.ఫాదర్ వినయ్‌సాగర్ ఆధ్వర్యంలో దివ్యబలిపూజ నిర్వహించారు. ఫాదర్ హోహన్‌రాజేష్, సర్పంచి జల్లి బాలరాజు, సంఘం పెద్దలు పాల్గొన్నారు.

క్రైస్తవ పుస్తక ప్రదర్శన ప్రారంభం

మలికిపురం: స్థానిక భూపతివారిపేట ఎత్తు వంతెన సమీపంలో ఎల్ఈఎఫ్ చర్చి ప్రాంగణంలో చెన్నైకి చెందిన బ్యూటిఫుల్ బుక్స్ ఆధ్వర్యంలో క్రైస్తవ పుస్తక ప్రదర్శనను శనివారం ప్రారంభించారు. 9వ తేదీ వరకు ఈ ప్రదర్శన ఉంటుందని, క్రైస్తవులంతా ప్రదర్శనను తిలకించాలని కోరారు. పాస్టర్లు పి.సామ్యూల్, కె.విజయం, పొలమూరి సామ్యూల్, ఎం.కరుణాకర్, నల్లి సుభాకర్, ఆంధ్రా సురేష్, డాక్టర్ సజీవరావు, చెవ్వాకుల విల్సన్, వై.శ్రీవన్‌కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రాజోలు, న్యూస్‌టుడే: ఇటీవల తుపాను సమయంలో మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతంతో లైన్‌మేన్ సహాయకుడు యడ్ల శంకర్ మృతి చెందగా, కడలిలో ఆయన కుటుంబ సభ్యులను నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య శనివారం పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోనిపాటి రాజు, తాటిపాక సర్పంచి కోటిపల్లి రత్నమాల తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

పురుగుమందు తాగిన వ్యక్తి మృతి

ఆత్రేయపురం: అప్పుల బాధతో గత నెల 30న పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన రాజవరానికి చెందిన రాజవరానికి చెందిన తిరుమలనాథుని రాముడు (50) రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చరవాణి చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకన్న ఆలయం వద్ద శనివారం ప్రదక్షిణలు చేస్తున్న ఒక వ్యక్తి సెల్‌ఫోన్‌ను ఇద్దరు వ్యక్తులు దొంగలించి పారిపోతుండగా స్థానికులు పట్టుకుని ఆత్రేయపురం పోలీసులకు అప్పగించారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

హృద్రోగికి ఆర్థిక సహాయం

నగదు అందిస్తున్న వక్కలంక సర్పంచి, సంస్థ సభ్యులు

కొత్తపేట, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవా సంస్థ మానవత్వం చాటుకుంటోందని వక్కలంక సర్పంచి వాసంశెట్టి పెదబాబు అన్నారు. వానపల్లి శివారు కొప్పిశెట్టి వారిపాలేనికి ముషిణి శ్రీనివాస్ హృద్రోగంతో బాధపడుతుండటంతో ఆయన కుటుంబానికి సంస్థ ప్రతినిధులు శనివారం రూ.70 వేలు ఆర్థిక సహాయం అందించారు. బొక్కా ప్రసాద్, గుబ్బల శ్రీనివాస్, కుడిపూడి రాంబాబు, కోట నాగరాజు, బైరిశెట్టి వెంకటరమణ, పిల్లి రమేష్, పిల్లి సూరిబాబు, పితాని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు శిరస్త్రాణాలు అందజేత

మామిడికుదురు, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమం పురస్కరించుకుని మామిడికుదురు మండలం పాశర్లపూడికి చెందిన దాత విశ్రాంత ఎంఈవో చిక్కం సత్యప్రసాద్ సమకూర్చిన శిరస్త్రాణాలను నగరం ఎస్సై చైతన్యకుమార్ స్టేషన్‌లో పోలీసులకు శనివారం అందజేశారు. దాతను పోలీసులు అభినందించారు. పలువురు వాహనచోదకులకు, పేద విద్యార్థులకు కూడా శిరస్త్రాణాలు అందజేస్తానని సత్యప్రసాద్ తెలిపారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా గ్రామాల్లో వ్యాధులు వ్యాపించకుండా పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులతోపాటు మరికొందరిని తీసుకొచ్చి ఈ పనులు చేయిస్తున్నారు. సూపర్ శానిటేషన్ పేరుతో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి నిమ్మకాయల సత్యనారాయణ తెలిపారు.

పింఛన్ల పంపిణీ

కొత్తపేటలో పింఛను పంపిణీలో కూటమి నాయకులు

కొత్తపేట, న్యూస్‌టుడే: ప్రతినెల 1వ తేదీనే పింఛను అందించడం కూటమి ప్రభుత్వ పరిపాలనకు నిలువుటద్దం అని కొత్తపేట సర్పంచి బూసి జయలక్ష్మి అన్నారు. శనివారం కొత్తపేట మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు, సిబ్బందితో కలిసి కూటమి నాయకులు వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు.

గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు

మామిడికుదురు, మలికిపురం: మామిడికుదురు దీప్తి డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు మాకనపాలెం, కొమరాడలో శనివారం పరిసరాలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. విద్యాసంస్థల ఛైర్మన్ డి.వి.వి.సత్యనారాయణ, ప్రిన్సిపల్ ఎం.రంగారావు, అధ్యాపకులు పాల్గొన్నారు. ● లక్కవరం ఎస్‌ఏవీఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు 50 మంది రక్తదానం చేశారు. కరస్పాండెంట్ ఎం.వి.సత్యప్రసాద్, అకడమిక్ డైరెక్టరు ఎ.బి.నాయుడు, ప్రిన్సిపల్ కె.రాంబాబు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ఆందోళన

అంబాజీపేట, న్యూస్‌టుడే: బోధనేతర పనులను బహిష్కరిస్తూ ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు అంబాజీపేటలో ఉపాధ్యాయ సంఘాల నేతలు శనివారం స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద ఆందోళన చేసి ఎంఈవోలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఎస్టీయూ రాష్ట్ర కన్వీనర్ బోనం గంగాధర్, మండలశాఖ అధ్యక్షుడు కుంపట్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ఎండీ షరీఫ్, యూటీఎఫ్ అధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పి.విశ్వప్రసాద్, పి.నారాయణమూర్తి పాల్గొన్నారు.

కూరగాయల ధరలకు రెక్కలు

• పంటలు దెబ్బతినడంతో తగ్గిన ఉత్పత్తి

న్యూస్‌టుడే, మలికిపురం, సఖినేటిపల్లి

మార్కెట్‌లో కూరగాయల ధరలు మండుతున్నాయి. కొనలేక వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. గత మూడు వారాలుగా కురుస్తున్న వర్షాలతో స్థానిక పంటలు దెబ్బతినడంతో ఉత్పత్తులు తగ్గిపోయాయి. రాజోలు నియోజకవర్గంలో కేశనపల్లి, పడమటిపాలెం, గుడిమెళ్లంక, మట్టపర్రు, శివకోటి, రామరాజులంక, మేడిచర్లపాలెం తదితర గ్రామాల్లో కూరగాయల పంటలు నీట మునిగి పాడయ్యాయి. ప్రస్తుత కార్తిక మాసంలో నెల రోజుల పాటు అయ్యప్ప, శివ మాలధారులు దీక్షలో ఉండడం ఇతర భక్తులు మాంసాహారానికి దూరంగా ఉండటం వల్ల కూరగాయల వినియోగం అధికం కావడం కూడా ధరలు పెరగడానికి ఒక కారణంగా చెబుతున్నారు.

రెట్టింపు పెరిగాయి..

రెండు రోజుల కిందటి వరకు కిలో రూ.40, రూ.50 ఉన్న కూరగాయల ధరలు ఇప్పుడు రెట్టింపయ్యాయి. మలికిపురం, సఖినేటిపల్లి, రాజోలు, మామిడికుదురు మండలాల్లో స్థానికంగా పండే కూరగాయ లేకాక పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతం, తాడేపల్లిగూడెం వంటి ప్రాంతాల్లో హోల్‌సేల్ మార్కెట్ల నుంచి కూరగాయలు, ఉల్లిపాయలు తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. దిగుమతి చేసుకునే కూరగాయలకు రవాణా ఛార్జీలు కూడా ధరల పెరుగుదలపై ప్రభావం చూపుతున్నాయని వ్యాపారులు అంటున్నారు.

కూరగాయలు	ధరలు కిలోల్లో (రూ.ల్లో)
వంకాయలు	100
బెండకాయలు	100
చిక్కుడుకాయలు	160
బీరకాయలు	80
టమాటాలు	50
దొండకాయలు	60
క్యారెట్	70
మిర్చి	50
ఉల్లిపాయలు	30
ఆకు కూరలు కట్ట	20

మలికిపురంలో విక్రయాలు

కొనలేకపోతున్నాం..

పెరిగిన ధరలతో కూరగాయలు కొనలేని పరిస్థితి ఉంది. ఈ ధరలు ఎంతకాలం ఉంటాయో తెలియడం లేదు. - సీహెచ్ భవాని, అంతర్వేది

నెలవారీ బడ్జెట్‌లో ఖర్చు పెరిగింది

ఇంటి నిర్వహణ నెలవారీ బడ్జెట్‌లో కూరగాయల ఖర్చు బాగా పెరిగిపోయింది. ఇతర ఖర్చులు తగ్గించుకుంటేనే నెల గడుస్తుంది. - ఎం.సూర్యావతి, గుడిమెళ్లంక

అక్షరాంధ్ర ఉల్లాస్ శిక్షణ తరగతులు

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు మండల మహిళా సమైక్య కార్యాలయంలో వాలంటీర్లకు శనివారం అక్షరాంధ్ర ఉల్లాస్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపీపీ కడలి శ్రీదుర్గ మాట్లాడుతూ తరగతులను సద్వినియోగం చేసుకుని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. వాలంటీర్లకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. అక్షరాస్యత పుస్తకాలను అందజేశారు. నోడల్ అధికారి జి.విజయభాస్కర్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీఎం భూపతివర్మ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

డా॥ B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం, అడవిపాలెం గ్రామం, D.No.2-23కి చెందిన కటికిరెడ్డి రాజేష్, S/o వెంకన్నబాబు అను నా యొక్క T8553939 నెంబరు గల ఒరిజినల్ పాస్‌పోర్ట్ జిరాక్స్ నిమిత్తం ఇంటి దగ్గర నుండి లక్కవరం సెంటర్‌కి వెళ్లివస్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది సెల్ నెంబర్‌కు తెలియజేయగలరు.

సెల్: 70320 20432

(c) eenadu

వేతన సంఘ సిఫార్సుల అమలు గడువు సవరణ

యానాం: పుదుచ్చేరి స్వపరిపాలనశాఖలో పని చేస్తున్న మున్సిపల్ ఉద్యోగులకు ఏడో వేతన సంఘం సిఫార్సుల అమలు తేదీలను సవరించినట్లు ఆ శాఖ అధికారి ఎస్.బాలసుందరి తెలిపారు. వేతన సంఘ సిఫార్సులు 2018 అక్టోబరు 2 నుంచి ఇప్పటికే అమల్లో ఉన్నాయన్నారు. ఇక నుంచి 2016 జనవరి ఒకటి నుంచి చెల్లించే వేతనంపై సిఫార్సులు అమలు చేస్తామన్నారు. డీఏ - 2016 జులై ఒకటి నుంచి, ఇంటి అద్దె భత్యం, ట్రావెలింగ్ అలవెన్సు - 2017, జులై 1, పింఛను రివిజన్ 2016 జనవరి 1 నుంచి అమలు జరుగుతాయన్నారు. సిఫార్సులు సవరించి అమలు చేయడానికి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు చేసిన ప్రయత్నాలే కారణమని యానాం మున్సిపల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చెల్లి గోపీనాథ్ పేర్కొన్నారు.

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

ఎన్టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రత

అమలాపురం గ్రామీణం: ఎన్టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రత లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. అమలాపురం మండలం ఈదరపల్లిలోని సచివాలయం-2 పరిధిలో సామాజిక భద్రతా పింఛన్లను శనివారం పంపిణీ చేశారు. పేద ప్రజల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్‌కుమార్ లబ్ధిదారులతో మాట్లాడి పింఛను పంపిణీ తీరును అడిగి తెలుసుకున్నారు. అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. తహసీల్దార్ వి.ఎస్.దివాకర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శాస్త్రి, డీపీఎం అన్నపూర్ణ, కార్యదర్శి కోదారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోటీలతో సృజన వెలికితీత

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పోటీలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనను వెలికి తీయవచ్చని వక్తలు పేర్కొన్నారు. అమలాపురం పట్టణం భూపయ్య అగ్రహారం ఏఎస్ఎన్ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. 'ప్రకృతి అందాలు'లో పర్వతాలు, నదులు, చెట్లు, జంతువులు, పక్షులు అనే అంశంపై విద్యార్థులు చిత్రాలు గీశారు. డి.సౌజన్యసోని, ఎ.అఖిల, ఎం.ఉమ మహేశ్వరి వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను కళాశాల ప్రిన్సిపల్ గంటి కమల, అధ్యాపకురాలు భైరవభట్ల ధన్వంతరి అందజేశారు.

ఏఎస్ఎన్ కళాశాలలో చిత్రాలు గీస్తున్న విద్యార్థినులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ కమల, అధ్యాపకురాలు ధన్వంతరి

అంతా గుంతలు.. పట్టని పాలకులు..!

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

అమలాపురం పట్టణం పరిధిలోని పలు రహదారులు గుంతలతో అధ్వానంగా మారాయి. రాకపోకలు సాగించే క్రమంలో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల ఎదుట రహదారులు మరమ్మతులకు గురై అధికారులకు, పాలకులకు ఏమాత్రం పట్టడం లేదు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వారికి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని జనం వాపోతున్నారు.

ఈదరపల్లి వంతెన సమీపంలో రహదారిపై గుంతలో నిలిచిన ముంపునీరు

జిల్లా కేంద్రమైనా..

అమలాపురం జిల్లా కేంద్రంగా మారినా ఆ స్థాయికి సౌకర్యాలు మాత్రం కనిపించడం లేదు. ప్రధాన రహదారులు పాడయ్యాయి. అధిక వర్షాలకు ముంపు నీరు, డ్రెయిన్లు పొంగి మురుగు రహదారులపై నిలిచి పోవడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

ఈ ప్రాంతాల్లో..

★ అమలాపురం నడిబొడ్డున గడియార స్తంభం కూడలి వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం ఎదురుగా గత కొన్నాళ్లుగా గుంత ఉంది. రోజూ ఇటువైపుగా ప్రజాప్రతినిధులు, అధికారులు, పాలక వర్గ సభ్యులు నిత్యం ప్రయాణం చేస్తుంటారు. ఇప్పటి వరకు ఆ గుంతను పూడ్చే చర్యలు మాత్రం తీసుకోలేదు. ★ బస్‌స్టాండ్ దాటిన తర్వాత రిలయన్స్ పెట్రోలు బంకు ఎదురుగా ఉన్న గుంతలో కాలాలతో సంబంధం లేకుండా నిత్యం మురుగు నిలిచి పోతుంది. అధికారులు నివారణ చర్యలు మాత్రం తీసుకోలేదు. ★ గడియారస్తంభం నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా ఉంది. కనీస మరమ్మతులు చేపట్టడం లేదు. ★ ఎర్రవంతెనపై నుంచి ఆర్డీవో కార్యాలయం వైపునకు దిగే మార్గంలో పెద్ద గుంత ఏర్పడి నెలలు గడుస్తున్నాయి. భారీ వాహనాలు, ద్విచక్ర వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ★ కొంకాపల్లి పోస్టాఫీసు వద్ద నుంచి భూపయ్య అగ్రహారం, కరసపాలెం వీధికి వెళ్లే ప్రధాన రహదారిపై పెద్దగుంత ఏర్పడింది. కొన్నాళ్ల క్రితం పురపాలిక నిధుల నుంచి మరమ్మతులు చేసినా అవి నాసిరకంగా ఉండటంతో ప్రజలు ఇక్కట్లు తప్పడం లేదు.

లోపించిన సమన్వయం

పురపాలిక పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు కొన్ని ర.భ శాఖ పరిధిలో మరికొన్ని పురపాలిక పరిధిలో ఉన్నాయి. దీంతో ఇరుశాఖల అధికారులు వదిలేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు రహదారుల సమస్యపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం

పురపాలిక పరిధిలోని గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం పెట్టి తీర్మానం చేశాం. ర.భ శాఖ అధికారులను సమన్వయం చేసుకుని ప్రజలకు ఇక్కట్లు లేకుండా చేస్తాం. -నిర్మల్ కుమార్, కమిషనర్

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
అమలాపురం పట్టణం: 79939 35995, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: అమలాపురం గాంధీనగర్ శివారు మురుగుకాలువలో ప్లాస్టిక్‌వ్యర్థాలతో నిండిపోవడంతో దోమలు పెరిగి ఇబ్బందులు పడుతున్నాం. -సత్యనారాయణ, స్థానికుడు

సమస్య: అశోక్‌నగర్ మురుగుకాలువపై చెట్లకొమ్మలు పెరిగిపోవడంతో పూడికలు పేరుకుపోయి మురుగు ముందుకు కదలక అవస్థలు పడుతున్నాం. -భార్గవ్, వ్యాపారి

సమస్య: గ్రామీణ బైపాస్‌రోడ్డులో పిచ్చిమొక్కలు నిండిపోవడంతో అటుగా వెళ్లే వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నాం. - రాయుడు, స్థానికుడు

పరిష్కారం: గాంధీనగర్ శివారు మురుగు కాలువలు, అశోక్‌నగర్, గొల్లగూడెం బైపాస్‌రోడ్డులో సమస్యలు తెలుపగా ఆయా వార్డుల సచివాలయ కార్యదర్శులు స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగింపజేశారు. -న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

సేవలకు పురస్కారం

ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తం మండల ఇంజినీరింగ్ అధికారి వి.రాధాకృష్ణ సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మొంథా తుపాను సమయంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు ఆయనకు శనివారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో పురస్కారం అందజేశారు. ఐ.పోలవరం: మొంథా తుపాను సమయంలో చేసిన సేవలకు ముమ్మిడివరం పంచాయతీరాజ్ డీఈఈ పీవీ శ్రీనివాసరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా మొంథా ఫైటర్ అవార్డును అందుకున్నారు. అమరావతిలో శనివారం డీఈఈకు ఈ అవార్డును అందజేశారు.

చంద్రబాబు నుంచి అవార్డు అందుకుంటున్న రాధాకృష్ణ, డీఈఈ శ్రీనివాసరావు

శబరిమలకు సైకిల్‌యాత్ర

యానాం, న్యూస్‌టుడే: శబరిమల కొండకు యానాం నుంచి ఏడుగురు భక్తులు శనివారం సైకిళ్లపై బయలుదేరారు. స్థానిక ఫెర్రీరోడ్డులోని శ్రీదత్త మణికంఠ పూజామందిరం నుంచి పెమ్మాడి గంగాధి, పెమ్మాడి భైరవ స్వామి, కాలాడి శ్రీను, సంగాడి రాంబాబు, బలగాడి శ్రీను, చింతా గోవింద, నాగి శ్రీను విజయవాడ, తిరుపతి, అరుణాచలం, పళని మీదుగా 20 రోజుల్లో శబరిమలకు చేరుకునేలా యాత్ర చేపట్టారు. పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు వీరికి సైకిళ్లను, రూ.50వేల నగదు సమకూర్చారు. ఆయన సతీమణి ఉదయలక్ష్మి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.

వీడ్కోలు పలుకుతున్న సన్నిహితులు, కుటుంబసభ్యులు

పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

రాష్ట్ర అవతరణ దినోత్సవంలో వక్తలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగం చేసి రాష్ట్ర అవతరణకు మూలపురుషుడయ్యారని వైశ్య సంఘ నాయకులు కొనియాడారు. పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు పొట్టిశ్రీరాములు త్యాగాన్ని వివరించారు. మున్సిపల్ సత్యర్నార్ బజార్‌లో, పళ్లగొల్ల జనార్దనరావు కళ్యాణ మండపంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి వైశ్య సంఘ అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో సంఘ నాయకులు పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ మనోహర్ ఆధ్వర్యంలో విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

అమరజీవి విగ్రహం వద్ద వైశ్య సంఘ నాయకులు

పోలీసు విధులపై అవగాహన

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా చెయ్యేరు జడ్పీపాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కాట్రేనికోన ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో పోలీసు విధులపై అవగాహన కల్పించారు. పోలీసు విధులు, ర్యాంక్స్, పోలీసు విధులు, ఆయుధ వినియోగం తదితర అంశాలపై వివరించారు. వెంకటేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పండగ

అమలాపురం పట్టణం: నిరుపేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛను పథకం నిలుస్తోందని అమదా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు పేర్కొన్నారు. అమలాపురం పట్టణంలో మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పండగ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా, జనసేన పార్టీ కౌన్సిలర్లు, భాజపా నాయకులు, సచివాలయ కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు, వికలాంగులకు, వృద్ధులకు పింఛన్లు అందజేశారు.

ఎన్టీఆర్ భరోసాను అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్

గిరిజనుల అభ్యున్నతికి చర్యలు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: గిరిజనుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారిణి ఎం.నాగశిరీష పేర్కొన్నారు. జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం కాట్రేనికోనలోని చెందుగురువాడలో జనజాతీయ గౌరవ దినోత్సవ కార్యక్రమం సర్పంచి గంటి సుదర్శ అధ్యక్షతన నిర్వహించారు.

గిరిజన నాయకులకు నివాళి అర్పిస్తున్న అధికారులు

ఏక్తా దివస్ పెరేడ్‌లో యానాం యువకుడు

యానాం: సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా గుజరాత్ రాష్ట్రంలో శుక్రవారం నిర్వహించిన ఏక్తా దివస్ వేడుకల్లో పుదుచ్చేరి పోలీసుశాఖ తరఫున యానాం యువకుడు కానిస్టేబుల్ తలాటం నగేష్ పాల్గొన్నాడు.

అవగాహనతో బాల్య వివాహాలకు అడ్డుకట్ట

ముమ్మిడివరం: బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వాటికి అడ్డుకట్ట వేయడానికి అంతా కృషి చేయాలని అలర్ట్ స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి వై.ఎల్.జయరాజ్ అన్నారు. ముమ్మిడివరంలోని సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జడ్పీ బాలికోన్నత పాఠశాల, గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. కన్వీనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి చక్రాల కుర్చీలు బహూకరణ

ఐ.పోలవరం: జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయానికి రెండు చక్రాల కుర్చీలను అందజేశారు. ఆ శాఖ సహాయ సంచాలకులు అయ్యల సోమయాజుల శ్రీనివాస్ వీటిని ఆలయ సిబ్బందికి అందజేశారు. ఆలయ ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

అప్రమత్తతే శ్రీరామ రక్ష

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ఐ.పోలవరం మండలం మురమళ్లలోని శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉంది. స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణంతో శోభాయమానంగా వెలిగే ఈ ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ప్రధానంగా మహాశివరాత్రి సమయంలో స్వామివారి దర్శనానికి గంటల కొద్దీ సమయం పడుతుంది. కార్తిక మాసంలోని సోమవారం, ఇతర పర్వదినాల్లోనూ ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. స్వామి వారి ఆలయం ప్రాకారం లోపల కొంత ఇరుకుగా ఉండడం.. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే క్రమంలో కొంత ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఆలయం వెలుపల భక్తులకు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయం చుట్టూ గృహాలు. ఇతర నిర్మాణాలు ఉండడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తే రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. వాహనాలను నిలపడానికి సైతం ఇక్కడ ఉన్న స్థలంలోనే ఏర్పాటు చేయడం వంటి పరిస్థితుల్లో భక్తులకు ఇబ్బందులు ఎదురౌతున్నాయి.

కాట్రేనికోన: కాట్రేనికోన మండలం కుండలేశ్వరాలయానికి వచ్చే భక్తుల సంఖ్య కొన్నాళ్లుగా పెరుగుతోంది. కార్తిక మాసంలో నిత్యం రెండు నుంచి అయిదు వేల మంది దర్శించుకుంటున్నారు. ఇతర ప్రత్యేక రోజుల్లో సుమారు 15వేల మంది వరకు వస్తుంటారు. ఆలయం లోపల ఇనుప ఊచలతో క్యూలైన్లను ఏర్పాటు చేశారు. రద్దీ సమయాల్లో బయట 100 నుంచి 150 మీటర్ల మేర బారులుదీరుతున్నారు. బయట బారికేడ్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. రద్దీ సమయాల్లో ఎక్కువ మంది నియమించాల్సి ఉంది. పుష్కరఘాట్ వద్ద రద్దీవేళ గత ఈతగాళ్లను ఏర్పాటు చేయాలి.

మురమళ్లలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

శనివారం ఉదయం 7.45 గంటలకు
అమలాపురం వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఇలా..

ఆలయంపై మంచు తెర

కార్తిక మాసం వచ్చిందంటే చలి, మంచు ప్రారంభమవుతాయి. అల్పపీడనం, తుపాను ప్రభావంతో కోనసీమలో ఇప్పటివరకు చలి, మంచు కనిపించలేదు. శనివారం ఉదయం అమలాపురం పరిసరాల్లో మంచు కమ్మేసింది. ఉదయం 8 గంటలు దటిన తర్వాత సైతం దారి కనిపించలేదు. స్థానిక వేంకటేశ్వర స్వామి గుడి పరిసరాల్లో తెల్లవారుజామున రెండు గంటల నుంచి మంచు కురిసింది. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు మంచులో దీపాలు వెలిగిస్తూ కనిపించారు. –న్యూస్‌టుడే, కోనసీమ

ఆధ్యాత్మిక సందడి

అమలాపురం పట్టణం: ఏకాదశి శనివారం సందర్భంగా కోనసీమ పెళ్లిళ్ల వెంకన్న అమలాపురం వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పోటెత్తారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి పీవీవీ సత్యకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ముమ్మిడివరం: కార్తిక శనివారం ఏకాదశి కావడంతో ముమ్మిడివరం మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెంలోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ, ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్, పితాని బాలకృష్ణలు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కమిటీ ఛైర్మన్ పెన్మత్స చిట్టిరాజు స్వామి వారి చిత్రపటాలను అందజేశారు.

కాట్రేనికోన: కార్తిక ఏకాదశిని పురస్కరించుకుని పార్వతీసమేత కుండలేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే పుష్కరఘాట్ వద్ద పుణ్యస్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని విశేషంగా అలంకరించారు. ★ బలుసుతిప్పలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయానికి గ్రామానికి చెందిన మల్లాడి సముద్రుడు, లక్ష్మి దంపతులు రూ.10వేల విలువైన విద్యుత్తు డమరుకం అందించారు.

అమలాపురం
శ్రీవేంకటేశ్వరస్వామి

కుండలేశ్వరుడు

పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న అంకిత్‌కుమార్

ఘనంగా పుదుచ్చేరి విమోచన దినోత్సవం

యానాం, న్యూస్‌టుడే: ఫ్రెంచి పాలన నుంచి పుదుచ్చేరి విముక్తి పొంది అధికారికంగా భారతదేశంలో విలీనమైన సందర్భాన్ని పురస్కరించుకుని నవంబరు 1న పుదుచ్చేరి విమోచన దినోత్సవాన్ని నాలుగు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహిస్తారు. యానంలోని జీఎంసీ బాలయోగి క్రీడాప్రాంగణంలో శనివారం ఉదయం 9.05 గంటలకు పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం యానాం పోలీసులు, రిజర్వ్ బెటాలియన్, హోంగార్డుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఎస్పీ వరదరాజన్‌లతో కలిసి పావురాలు, మువ్వన్నెల బుడగలు ఎగురవేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సందేశాత్మక నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఆకట్టుకున్న విద్యార్థినుల ప్రదర్శన

త్వరలో ముమ్మిడివరం బస్టాండ్ ప్రారంభం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: త్వరలోనే ముమ్మిడివరం బస్టాండు పునఃప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు అమలాపురం ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజరు డీఎల్ఎన్ శర్మ తెలిపారు. ముమ్మిడివరం బస్టాండ్‌ను శనివారం ఆయన పరిశీలించారు. బస్టాండ్‌లోకి బస్సులు రాక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అవసరమైన రహదారి, బస్టాండ్ భవనం అభివృద్ధి పనులను చేపడతామన్నారు. బస్టాండ్‌లో సౌకర్యాలకు సంబంధించి ఇంజినీరింగ్ అధికారులతో అంచనాలు సిద్ధం చేసి పనులు ప్రారంభానికి చర్యలు చేపట్టామన్నారు. డీఎం వెంట ఆర్టీసీ అధికారి వరాలబాబు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం బస్టాండ్ రోడ్డును
పరిశీలిస్తున్న ఆర్టీసీ డీఎం శర్మ

రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు

యానాం, న్యూస్‌టుడే: కేంద్ర పర్యాటకశాఖ అమలుచేసే స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్టిమెంట్(ఎస్ఏఎస్‌సీఐ) పథకం నుంచి 216 జాతీయ రహదారి నుంచి యానాంలోని మూడు తూములు వరకు రహదారుల అభివృద్ధికి రూ.9.25 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రకటనలో తెలిపారు. ప్రజాపనులశాఖ కొత్త ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వచ్చాక టెండర్ ప్రక్రియ మొదలవుతుందని ఆయన తెలిపారు.

నిందితుడిని అరెస్టు చేయాలి

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ఐ.పోలవరంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ ముమ్మిడివరం నియోజకవర్గ అధ్యక్షుడు బడుగు భీమేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.

బండారులంకలో అగ్నిప్రమాదం

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: బండారులంకలోని వల్లూరివారిపేటలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ తాటాకిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఉప్పుగంటి దత్తాత్రేయుడికి చెందిన తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. పక్కనే ఉన్న లంకారి నాగబాబుకు చెందిన రేకుల షెడ్డు పాక్షికంగా దెబ్బతింది. ప్రమాద విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.3 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు అమలాపురం అగ్నిమాపక అధికారి ఎం.రాజా తెలిపారు.

మంటలను అదుపు చేస్తున్న సిబ్బంది

చేపలు చెరువు నందు చేపలు పెంచుకొను లైసెన్సుహక్కునకు /షాపు లైసెన్సుహక్కునకు బహిరంగ వేలం ప్రకటన

Dr. BR అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం మరియు గ్రామంలో గల శ్రీ కార్నేషన్ సత్రం సంపూర్ణ హక్కు భుక్తంలో ఉప్పలగుప్తం మండలం, N.కొత్తపల్లి గ్రామంలో గల సర్వే నెంబర్.438లో య. 08.34 సెంట్లులో గల చేపల చెరువు నందు చేపలు పెంచుకుని తీసుకొనే హక్కునకు మరియు ముమ్మిడివరం గ్రామం & మండలంలో గల సత్రం హెడ్ రూమ్‌ను అప్పగించిన తేదీ నుండి 3 (మూడు) సంవత్సరములకు గాను ది.14-11-2025 శుక్రవారం మధ్యాహ్నం 1.00 గంటలకు శ్రీ సత్రం వద్ద మరియు మధ్యాహ్నం 3.00 గంటలకు N.కొత్తపల్లి గ్రామ సచివాలయం వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో బహిరంగ వేలంపాట పెట్టబడును. ఆసక్తి గలవారు షాపుకు రూ.5000/- చేపల చెరువుకు రూ.25000/-లు ధరావత్తు చెల్లించి, ఆధార్‌కార్డ్ జిరాక్స్, సాల్వెన్సీ సర్టిఫికేట్ సమర్పించి పాటలో పాల్గొనవలెను. మిగిలిన పాట షరతులు పాట కాలమందు తెలియపరచబడును.

ముమ్మిడివరం, కార్యనిర్వహణాధికారి
తేది:31-10-2025. 95053 61544, 99891 54745

షాపులు లైసెన్సు హక్కునకు బహిరంగ వేలం ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం మరియు గ్రామంలో గల శ్రీ కేశవస్వామి ఆలయం, ముమ్మిడివరం గ్రామములో గల షాపింగ్ కాంప్లెక్స్-1 నందు షాప్ నెం.1, 2, 3, 5, 6, 7 షాపింగ్ కాంప్లెక్స్-3 నందు షాప్ నెం.3 మరియు ఓపెన్ షెడ్ నెం.2ను అప్పగించిన తేదీ నుండి 3 (మూడు) సంవత్సరముల కాలపరిమితికి లైసెన్సు హక్కునకు ఇచ్చు నిమిత్తము ది.14-11-2025 శుక్రవారం ఉదయం 10-00 గంటలకు శ్రీ స్వామివారి ఆలయము వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో లైసెన్సు హక్కునకు బహిరంగ వేలంపాట పెట్టబడును. ఆసక్తి గలవారు రూ.10000/- ధరావత్తు చెల్లించి, ఆధార్ కార్డ్ జిరాక్స్, సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించి పాటలో పాల్గొనవలెను. మిగిలిన పాట షరతులు పాట కాలమందు తెలియపరచబడును.

ముమ్మిడివరం, కార్యనిర్వహణాధికారి
తేది:31-10-2025. 95053 61544, 99891 54745

భూములు కౌలుహక్కునకు బహిరంగ వేలం ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం మరియు గ్రామంలో గల శ్రీ సూరేశ్వర స్వామి ఆలయం సంపూర్ణ హక్కుభుక్తంలో ముమ్మిడివరం గ్రామములో గల రి.స.నెం.440/1లో గల య.00.40 సెంట్లు మెరక భూములను 2025-26వ సం॥రం నుండి 2027-28వ సంవత్సరం వరకు అనగా 3 సం.ల కాలమునకు కౌలు హక్కుకు ఇచ్చు నిమిత్తము ది.14-11-2025 శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటలకు సత్రం కార్యాలయము వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో కౌలుకు బహిరంగ వేలంపాట పెట్టబడును. ఆసక్తి గలవారు రూ.5000/- ధరావత్తు చెల్లించి, ఆధార్ కార్డ్ జిరాక్స్ సమర్పించి పాటలో పాల్గొనవలెను. మిగిలిన పాట షరతులు పాట కాలమందు తెలియపరచబడును.

ముమ్మిడివరం. కార్యనిర్వహణాధికారి
తేది:31-10-2025. 95053 61544, 99891 54745

షాపులు లైసెన్స్ హక్కు (లీజు)నకు బహిరంగ వేలం ప్రకటన

దేవదాయ - ధర్మదాయశాఖ, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం మరియు పట్టణంలో (గోఖలే సెంటర్) గల శ్రీ కొక్కొండ కృష్ణ భాయమ్మ సత్రంనకు చెందిన 34X26 చదరపు అడుగులు కొలతలు గల షాప్ నెం.1ను ది. 05-11-2025 తేదీ బుధవారం ఉదయం 11.00లకు శ్రీ జిల్లా దేవదాయశాఖ అధికారి/సహాయ కమిషనర్, దేవదాయ - ధర్మదాయశాఖ, అమలాపురం వారి కార్యాలయము వద్ద దేవదాయశాఖ అధికారుల సమక్షమున షాపు అప్పగించిన తేదీ నుండి 3 సం॥రంలు కాలపరిమితికి లైసెన్స్ హక్కు (లీజు)నకు బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును. ఆసక్తికలవారు దరావత్తులు సొమ్ము రూ.50 వేలు, మరియు రూ.5,00,000/- విలువగల సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు ఆధార్ కార్డ్ నకలు తీసుకొని పాటలో పాల్గొనవలసినదిగాను మరియు మిగిలిన వివరములు కార్యాలయం పనిచేయు సమయములందు తెలుసుకోవలసినదిగా కోరుచున్నాను.

అమలాపురం, 01-11-2025. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

మండపేట
•మండపేట •రామచంద్రపురం

తెప్పోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

మండపేట, న్యూస్‌టుడే: స్థానిక బురగుంట చెరువు వద్ద ఆదివారం సాయంత్రం నిర్వహించే శ్రీదేవి భూదేవి సమేత జనార్దన స్వామి తెప్పోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఖాళీ డ్రమ్ములపై కర్రలు కట్టి దానిపై మండపాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి కామేశ్వరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పురమిత్ర యాప్ వినియోగించుకోవాలి

మండపేట, న్యూస్‌టుడే: పురమిత్ర యాప్ ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన సిబ్బందితో పురమిత్ర యాప్‌పై సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీలో ఎదుర్కొంటున్న సమస్యలు ఈ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతోపాటు పన్నుల చెల్లింపు ఎంతో సులభతరమవుతాయన్నారు. కార్యాలయానికి రావలసిన అవసరం ఉండదని పేర్కొన్నారు. పట్టణ ప్రజలంతా ఈ యాప్‌ను తమ స్మార్ట్‌ఫోనులో డౌన్‌లోడు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. మున్సిపల్ మేనేజరు బి.రవికిరణ్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంతటా.. ఆధ్యాత్మిక సందడి

కె.గంగవరంలో పూజలు చేస్తున్న మహిళలు

పామర్రు, న్యూస్‌టుడే: కార్తిక మాసం, ప్రబోధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఎక్కడికక్కడ పూజలు జరిగాయి. కె.గంగవరంలో అన్నపూర్ణాసమేత విశ్వేశ్వరస్వామి వారికి లక్షబిల్వార్చన కార్యక్రమాన్ని వెలవలపల్లి సోమేశ్వరశర్మ బ్రహ్మత్వంలో స్థానిక కమిటీవారు నిర్వహింపచేశారు. సుమారు 300 మంది మహిళలు, పలువురు భక్తులు పాల్గొన్నారు. స్వామి వారికి అభిషేకాలు, అమ్మవారికి సామూహిక కుంకుమపూజలు చేశారు.

ఆలయాల్లో కార్తిక ఏకాదశి పూజలు

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలంలోని అంగర, టేకి, కోరుమిల్లి, మాచర గ్రామాల్లోని వేంకటేశ్వరస్వామి ఆలయాలకు శనివారం భక్తులు పోటెత్తారు. కార్తిక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి సహస్ర తులసి నామార్చనలు, పంచామృతాభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు.

అలంకరణలో అంగర వేంకటేశ్వరస్వామి

దీపాలు వెలగవు.. చీకట్లు తొలగవు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణంలో పలు ప్రాంతాల్లో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. దీంతో రాత్రుళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు సందర్భాల్లో వీధుల్లోకి విషసర్పాలు వస్తున్నాయని భయాందోళన చెందుతున్నారు.

వైఎస్సార్‌నగర్‌కు వెళ్లే రైల్వేస్టేషన్ రోడ్డంతా చీకటే..

కౌన్సిలర్లు ప్రశ్నిస్తున్నా..

వీధి దీపాలు వెలగడం లేదని ఫిర్యాదు చేస్తున్నా అధికారులు స్పందించడం లేదని, మరమ్మతుల గురించి పట్టించుకోవడం లేదని ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు ఏకరువు పెట్టారు. పట్టణంలో మొత్తం కొత్త లేఅవుట్లతో కలిపి 2,750 వీధి దీపాలున్నాయి. వాటిలో 2 వేలు మాత్రమే వెలుగుతున్నాయి. మిగిలినవి వెలగడం లేదని ఆయా ప్రాంతంవారు వాపోతున్నారు. ఇందులో 600 దీపాలు ఎప్పుడూ సమస్యాత్మకంగానే ఉంటున్నాయి. వాటికి వైర్లు వేయాల్సి ఉంది. ఇక సూర్యానగర్, లలితానగర్, అఫీషియల్ కాలనీ, బ్రాడీపేట తోటవారి వీధి, చప్పిడివారి సావరం గుబ్బలవారిపేట తదితర ప్రాంతాల్లో వీధి దీపాలు వివిధ కారణాలతో మాడిపోయాయి. వీటికి మరమ్మతులు చేపట్టడం లేదు. వైఎస్సార్ నగర్ 12, 14, 16 వీధుల్లో దీపాలు ఎప్పుడూ సమస్యాత్మకంగానే ఉంటాయి. రైల్వేస్టేషన్ రోడ్డంతా రాత్రి వేళల్లో నిత్యం చీకటిమయం అవుతోంది. వీటికి తోడు ఫ్యూజ్ బాక్సులు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. ఒక్కొక్క బాక్సు పరిధిలో సుమారు 20 నుంచి 25 దీపాలు ఉంటాయి. ఇవి వెలగక ఆ ప్రాంతమంతా అంధకారంగానే ఉంటుంది. విద్యుత్తు శాఖ కార్మికుల సమ్మె ముగిసిన కారణంగా ఇకనుంచైనా చీకట్లు తొలగేలా మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పట్టణంలో వార్డులు	28
వార్డు సచివాలయాలు	12
జనాభా	45,365
మొత్తం వీధి దీపాలు	2,750
సమస్యాత్మకంగా ఉన్నవి	600

సమస్యలను పరిష్కరిస్తున్నాం..

పట్టణంలో విద్యుత్తు వీధి దీపాల సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నాం. రైల్వేస్టేషన్ రోడ్డు, సూర్యానగర్, తదితర ప్రాంతాల సమస్యలు మా దృష్టికి వచ్చాయి. బాక్సులు మరమ్మతులకు సిబ్బందిని ఆదేశించాం.

– సునీల్, మున్సిపల్ ఏఈ, రామచంద్రపురం

షటిల్ ఆడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి, ఆర్డీవో అఖిల

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యంతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రామచంద్రపురం ఆర్డీవో డి.అఖిల అన్నారు. రామచంద్రపురంలో డివిజన్‌స్థాయి అండర్-14, 15, 16, 17 బాల బాలికల షటిల్ యోగ, చెస్ ఎంపిక పోటీలు జరిగాయి. రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ఇండోర్ స్టేడియంలో జరిగిన సభలో ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి పి.రామలక్ష్మణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సభలో మున్సిపల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, శ్రీధర్ మండల అధ్యక్షులు అంబటి భవాని మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ సలాది వెంకప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో, కబడ్డీ జట్ల ఎంపిక

ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు

మండపేట, న్యూస్‌టుడే: త్వరలో డివిజన్ స్థాయి క్రీడల పోటీలో పాల్గొనేందుకు అండర్-14, 17 విభాగంలో ఖోఖో, కబడ్డీ జట్ల ఎంపిక శనివారం స్థానిక ఎస్‌వీఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించారు. మండపేట మండలంలో 15 పాఠశాలల నుంచి 240 మంది విద్యార్థులు, 15 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

పారిశ్రామిక పర్యటనతో నైపుణ్యాలు వృద్ధి

పామర్రు, న్యూస్‌టుడే: క్షేత్ర స్థాయి పారిశ్రామిక పర్యటనలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని రామచంద్రపురం ఆర్టీసీ డిపో మేనేజర్ పి.బాపిరెడ్డి అన్నారు. కె.గంగవరం మండలం దంగేరు ఉన్నత పాఠశాల విద్యార్థులు వృత్తి విద్య శిక్షణలో భాగంగా శనివారం రామచంద్రపురం ఆర్టీసీ డిపోను సందర్శించారు. బస్సులు నడిపే తీరు, వాటి భాగాలు, విడి భాగాల మరమ్మతులను డిపో సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయుడు గుబ్బల శ్రీనివాసరావు, వృత్తి విద్య శిక్షకుడు సిహెచ్.తేజ, ఉపాధ్యాయులు రెడ్డి గంగరాజు, రాయుడు సాంబశివరావు పాల్గొన్నారు.

రామచంద్రపురం ఆర్టీసీ డిపోలో వృత్తి విద్య శిక్షణకు హాజరైన విద్యార్థులు

పండగలకు చిత్రరూపం


అన్నపూర్ణ హైస్కూల్లో చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ కుమారి

'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

మండపేట: 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం స్థానిక అన్నపూర్ణ హైస్కూల్లో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలో 7, 8, 9, 10 తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రాలు గీసి ఆకట్టుకున్నారు. ఆదిల్ అహ్మద్‌బాషా(7వ తరగతి), పాలపర్తి లిపిక(8వ తరగతి) సారిక ఇందూరాణి(9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ ఎంజీవీ కుమారి, ఈనాడు సమన్వయకర్త బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శంకర్, రమేష్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ● ఎస్‌వీఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలో 7,8,9,10 తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎ.అను(9వ తరగతి) కె.పూజిత(7వ తరగతి) సీహెచ్ వైష్ణవి(8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ఈనాడు సమకూర్చిన బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.నాగమూర్తి అందజేశారు. ఓవీ ఎస్ శ్రీనివాస్, జీవీవీ సుబ్బారావు, ఎవీఎస్ఎస్ ప్రసాద్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

ఎస్‌వీఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

అన్నదాతలను ప్రభుత్వం ఆదుకుంటుంది

మాచవరంలో దెబ్బతిన్న వరిచేలను పరిశీలిస్తున్న వేగుళ్ల

రాయవరం: మొంథా తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శనివారం మాచవరం, వెంటూరు గ్రామాల్లో నీటమునిగిన పంటపొలాలను ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని 43 గ్రామాల్లో 90 శాతం పంటచేలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. కేంద్ర బృందం పంటనష్టాన్ని అంచనావేసి రెండు రోజుల్లో నివేదికను అందించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎమ్మెల్యే వెంట మాచవరం, వెల్లూరు సహకార సంఘాల అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి, దేవగుప్తపు వెంకట్రావు, రాయవరం గ్రామ కమిటీ ఛైర్మన్ పుండవల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

1029 కుటుంబాలకు నగదు అందజేత

అంగర, రాయవరం: తుపాను బాధిత ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శనివారం కపిలేశ్వరపురం, వల్లూరు గ్రామాల్లో తుపాను బాధితులకు నగదు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 613 కుటుంబాలకు రూ.3,000 చొప్పున, 476 మందికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున పంపిణీ చేయనున్నారు. వాటితో పాటు 25 కిలోల బియ్యం, వంటనూనె, నిత్యావసర సరకులు అందజేశామన్నారు. వేటకు దూరంగా ఉన్న 651 మత్స్యకార కుటుంబాలకు మరో 25 కిలోల బియ్యం అదనంగా పంపిణీ చేశారన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో పద్మ, సర్పంచి శ్రీనివాస్, మండల తెదేపా అధ్యక్షుడు సత్తిబాబు పాల్గొన్నారు. ● రాయవరం మండలంలోని వెంటూరు, మాచవరం గ్రామాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నగదు, నిత్యావసర సరకులను ఎమ్మెల్యే వేగుళ్ల అందజేశారు.

పింఛన్ల పంపిణీ

మండపేట, మండపేట గ్రామీణం: పేదలకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మారేడుబాకలో శనివారం ఆయన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ● మండలంలోని 12 పంచాయతీ గ్రామాల్లో 11,728 మంది పింఛన్‌దారులు ఉండగా 10645 మందికి 90.77 శాతం పంపిణీ పూర్తయిందని మండల అభివృద్ధి అధికారి కె.సత్యనారాయణమూర్తి తెలిపారు.

వెంకన్న సన్నిధిలో ఏపీఐడీసీ ఛైర్మన్

అంగర, ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామిని రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, అనిత దంపతులు శనివారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేషవస్త్రాలు కప్పి ఆశీర్వచనం గావించారు. స్వామివారి చిత్రపటాన్ని ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు బహూకరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
ద్రాక్షారామ: 80085 74192 ద్వారపూడి: 91543 96553

వ్యర్థాలు తొలగించారు

సమస్య: మండపేట మండలం ఇప్పనపాడు లింగరాజుపేట వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు పోస్తున్నారు. దీంతో దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉంది.

- ఎం.వీరబాబు, స్థానికుడు

పరిష్కారం: రహదారి పక్కన వ్యర్థాల సమస్యపై పంచాయతీ కార్యదర్శి ఎస్వీ సుబ్బారావుకు తెలియజేయగా స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి తొలగింపజేశారు.

- న్యూస్‌టుడే, ద్వారపూడి

ఆసుపత్రి ముంగిట మురుగు తొలగదా..?

ద్రాక్షారామలో ప్రభుత్వ ఆసుపత్రి ఆనుకుని డ్రెయినేజీ వ్యవస్థ లేక వర్షపు నీరు మురుగుగా నిలిచిపోతోంది. రోడ్డుకు ఇరువైపులా కాలువ ఉన్నా ఆ నీటిని మళ్లించే అవకాశం లేదు. నీరు రోజుల తరబడి నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వస్తోందని ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు వాపోతున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా రోడ్డు నిర్మాణ సమయంలో లోపం వల్ల నీరు ఇలా నిలుస్తోందన్నారు. ప్రస్తుతం మురుగు పోయేలా తాత్కాలిక చర్యలు చేపడతామని, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ద్రాక్షారామ

స్నానాల రేవు అపరిశుభ్రం

మండపేట మండలం ద్వారపూడిలో అయ్యప్ప స్వామి దేవాలయం ఎదురుగా స్వాములు, భక్తులు స్నానాలు చేసే రేవు వ్యర్థాలతో నిండిపోయింది. ఇక్కడ భక్తులు రోజూ అధిక సంఖ్యలో వచ్చి స్నానాలు ఆచరిస్తారు. మాలధారణ పూర్తి చేసుకున్న స్వాములు వస్త్రాలు రేవులోనే వదిలేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై పంచాయతీ కార్యదర్శి రమణను వివరణ కోరగా ఆలయ నిర్వాహకులకు తెలిపి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ద్వారపూడి

అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం: సుభాష్

పామర్రు, న్యూస్‌టుడే: కోటిపల్లి రేవులో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాద విషయాన్ని స్థానికులు అమరావతిలో ఉన్న మంత్రికి చరవాణిలో తెలియజేశారు. ఆయన అక్కడి నుంచి బయలుదేరి కోటిపల్లి రేవుకు చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును అడిగితెలుసుకున్నారు. హోటల్లో చిక్కుకున్న వారిని రక్షించిన యువకులను అభినందించారు. బాధితకుటుంబానికి తన సొంత నిధుల నుంచి రూ.20 వేలుతోపాటు నిత్యావసర వస్తువులు అందజేశారు. స్థానిక కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు నగదు, నిత్యావసరాలు అందిస్తున్న మంత్రి సుభాష్

పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు

ద్వారపూడి: నివాళులర్పిస్తున్న భాజాపా నాయకులు, విద్యార్థులు

మండపేట గ్రామీణం, అంగర: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని ద్వారపూడి ఎంపీపీ పాఠశాలలో భాజాపా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని నాయకులు కొనియాడారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు మురళీకృష్ణ, శివప్రసాద్, టి.సత్యనారాయణ, జి.సత్యనారాయణ, హెచ్ఎం సూర్యనారాయణ పాల్గొన్నారు. ● వల్లూరు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి వెంకట శ్రీధర్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం అభినందనీయం

శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న మండల విద్యాశాఖ అధికారులు

మండపేట గ్రామీణం: మండపేట మండలం ఏడిద జడ్పీ ప్లస్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వేదుల శ్రీనివాస్‌ను శనివారం సత్కరించారు. హెచ్ఎం చింతా జయలక్ష్మి అధ్యక్షతన పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు నాయుడు రామచంద్రరావు, చింతా సోమిరెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు విలువలు నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో దేవళ్ల సత్యనారాయణ, గంటి వీర్రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్తు శాఖ సేవలు భేష్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: తుపాను రోజుల్లో విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది చేసిన సేవలు అభినందనీయమని నాయకులు లయన్ గుణ్ణం రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ విశ్వతేజ తదితరులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈఈ కె.రత్నాలరావు, డీఈఈ ఎస్.శ్రీనివాస్, ఏఈ ఎం.వి.రమణ ఎల్.ఎం ఎన్.అనిల్ కుమార్‌లకు సత్కరించారు.

డిప్యూటీ ఎంపీడీవోగా వరప్రసాద్

అంగర: కపిలేశ్వరపురం డిప్యూటీ ఎంపీడీవోగా బూసి వరప్రసాద్ శనివారం బాధ్యతలు చేపట్టారు. మండపేట మండలం మారేడుబాక పంచాయతీలో గ్రేడ్-1 సెక్రటరీగా పనిచేసిన ఆయన పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఆయనకు ఎంపీడీవో భానోజీ, పరిపాలన అధికారి రాజేంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

అంగర, ద్రాక్షారామ: నల్లూరు, కాలేరు వడ్లమూరు, అచ్యుతాపురం, నిడసనమెట్ట, వెదురుమూడి, వల్లూరు గ్రామాల్లో తుపాను ప్రభావానికి నేలవాలిన వరిచేలను రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు పరిశీలించారు. ప్రభుత్వం ఉచిత బీమా పథకం ప్రీమియం చెల్లించకపోవడం వల్ల రైతులు, కౌలురైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ● రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నియోజకవర్గ వైకాపా కోఆర్డినేటరు పిల్లి సూర్యప్రకాష్ కోరారు. తాడిపల్లి, నరసాపురపుపేట, ఓదూరు, చోడవరం, కందులపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు.

పేదలకు దుప్పట్లు, అన్నదానం

మండపేట: వైకాపా యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు చోడే శ్రీకృష్ణ పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక ఆదర్శహెల్పింగ్ హ్యాండ్స్ నిత్యాన్నదాన శిబిరం, డొక్కా సీతమ్మ అన్నదాన శిబిరాల్లో అన్నదానం నిర్వహించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కోసి పంచారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలకు సరకులు

ద్వారపూడిలో సాయం అందిస్తున్న కూటమి నాయకులు

మండపేట గ్రామీణం: మొంథా తుపాను కారణంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు నగదు, నిత్యావసర సరకుల పంపిణీ కార్యక్రమం ద్వారపూడి 30వ నంబరు రేషన్‌దుకాణం వద్ద శనివారం నిర్వహించారు. నాయకులు బుల్లబ్బు, బాబు, మురళీకృష్ణ, గోవిందు, లక్ష్మణ్, రాజు, వెంకటేశ్వరరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలంలో ..

అంగర: కపిలేశ్వరపురం మండలంలోని అద్దంకివారి లంక, నారాయణలంక, కేదార్లంక, వీధివారిలంక గ్రామాలకు చెందిన 75 కుటుంబాలకు రూ.3,000 చొప్పున పరిహారం, నిత్యావసరాలను రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ అందించారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో..

ద్రాక్షారామ: పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన కుటుంబాలకు వ్యవసాయ మార్కెట్టు కమిటీ ద్వారా బంగాళదుంపలు, ఉల్లిపాయలను పంపిణీ చేశారు. ద్రాక్షారామ వ్యవసాయ మార్కెట్టు కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్ మాట్లాడుతూ కమిటీ ద్వారా ఒక్కో కుటుంబానికి కిలో బంగాళాదుంపలు, కిలో ఉల్లిపాయలు అందజేస్తున్నట్టు తెలిపారు. గంగవరం, రామచంద్రపురం మండలాలకు కలిపి 2712 కిలోల ఉల్లి, బంగాళాదుంపలు వచ్చాయన్నారు. వీటిని రెండురోజులుగా ఆయా కేంద్రాలకు తరలించామన్నారు. వైస్ ఛైర్మన్ నాగేశ్వరి, నారపరెడ్డి బలరాం, జక్కంపూడి బాబులు, సలాది పుష్పవతి పాల్గొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి
మా అందరికీ ప్రేమ, ఆప్యాయతలను పంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన ఆదర్శమూర్తి
కీ॥శే॥ శ్రీ కొమ్ము లక్ష్మణరావు గారి
మరణమునకు చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: శ్రీమతి పార్వతి
కుమారుడు : కొమ్ము శ్రీనివాస్ కోడలు: అశ్విని
కుమార్తెలు: యారబాటి జ్యోతి అల్లుళ్లు: రామయ్య
కలిశెట్టి సత్యవేణి - జనార్ధన్
మనుమరాండ్రు: రిషితశ్రీ రాజేశ్వరి, లలితాశ్రీ, కావ్యవర్షిత
మనుమలు: పవన్‌కళ్యాణ్, సందీప్, మణికంఠ
కీ॥శే॥ శ్రీ కొమ్ము లక్ష్మణరావు గారు
ప్రొ: జ్యోతి జ్యూయలర్స్
జననం: 1960, మరణం: 22-10-2025
మండపేట
పెద్దకార్యం: ది.2-11-2025 ఆదివారం మండపేటలో మా స్వగృహము నందు జరుగును.
మాకు అత్యంత ఆప్తులు, మిత్రులు, శ్రేయోభిలాషి అయిన శ్రీ జ్యోతి జ్యూయలర్స్ ప్రొ: కీ॥శే॥ శ్రీ కొమ్ము లక్ష్మణరావు గారి మరణమునకు చింతిస్తూ, వారి కుమారుడు కొమ్ము శ్రీనివాస్ గార్కి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

శ్రీ లక్ష్మీప్రసన్న జ్యూయలర్స్, K.P. రోడ్, మండపేట, P.అబ్బు, నూని హరిబాబు, సెల్: 9000233066	గడి సత్యవతి రాంబాబు, రాష్ట్ర తూర్పుకాపు సంఘం డైరెక్టర్, మండపేట	ఓం జ్యూయలర్స్, మండపేట
పి.కృష్ణారెడ్డి, మండపేట, సెల్: 98492 32288	తిరుమల జ్యూయలర్స్, మహంతి అసిరి నాయుడు, మహంతి సతీష్, మండపేట	మహంతి రమణ, శ్రీ జ్యూయలరి, ముక్కా పెద్దబ్బు, Ex. కౌన్సిలర్, మండపేట, సెల్: 98490 95801
రౌతు తౌడియ్య గారి సన్స్, రౌతు రాజు, రౌతు అయ్యప్పస్వామి, మండపేట	రావులపాలెం ఓం జ్యూయలర్స్, ప్రొ: కొమ్ము శ్రీనివాసరావు, సెల్: 94906 47152	కొమ్ము శివకేశవరావు, కొమ్ము వెంకటేష్, మండపేట
సురేష్ జ్యూయలర్స్ A/c, త్రిమూర్తులు, కపిలేశ్వరపురం రోడ్, మండపేట, సెల్: 73966 68778	శ్రీశ్రీశ్రీ రాజులమ్మ జ్యూయలర్స్, కొమ్ము రాజశేఖర్, శ్రీ కార్తికేయ జ్యూయలర్స్, A.స్వామి, శ్రీ సూర్యచంద్ర డైమండ్ హాల్, సూరపురెడ్డి బాబి, మండపేట	
మజ్జి సత్యనారాయణ, ద్రావకం కొట్టు, మహంతి కృష్ణ జ్యూయలర్స్ షాపు, మండపేట	పిట్లా నరేష్, ద్రావకం కొట్టు, ముల్లు తమ్ముడు, జ్యూయలర్ షాపు, మండపేట	పేరపు భాస్కరరావు, పేరపు శ్రీనివాసరావు, డేగల అప్పాజీ, డేగల శ్రీనివాసరావు, మండపేట
మహంతి చిన్నమనాయుడు, దుగ్గిరాల అయ్యప్ప, మండపేట	కీర్తి స్వామి, తాడి చింతాలు, మండపేట	M.శంకర్, K.అప్పలనాయుడు, ద్రావకం కొట్టు, మండపేట
గడి చినరాంబాబు, గడి జగన్, గడి శ్రీను, మండపేట	దన్నాన లక్ష్మణరావు, శ్రీ కాలభైరవస్వామి ఎలక్ట్రానిక్స్ ధర్మకాటా, దన్నాన వెంకటరమణ, ధనలక్ష్మి జ్యూయలరీ, మండపేట	శ్రీ లక్ష్మీ జ్యూయలర్స్, జొన్నల శ్రీరామకృష్ణ, శ్రీ రాజా జ్యూయలర్స్, సలాది రాజా, మండపేట

(c) eenadu

రేపు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ దీపోత్సవంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. ఎంట్రీ పాసులు ఒక రోజు ముందుగా అంటే ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో రాజమహేంద్రవరం మున్సిపల్ స్టేడియంలో పంపిణీ చేస్తారు. పరిమిత సంఖ్యలోనే పాసులు ఉంటాయి. చిన్నపిల్లలకు అనుమతిలేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. –ఈనాడు, రాజమహేంద్రవరం

నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

సమయం: ఈ నెల 3న (సోమవారం) సాయంత్రం 5 గంటలకు

స్థలం: మున్సిపల్ స్టేడియం, రాజమహేంద్రవరం

ETV ఆంధ్ర ప్రదేశ్ | ETV తెలంగాణ | ETV Life

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 3న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

పాపికొండల యాత్రకు పచ్చజెండా

దేవీపట్నం: పాపికొండల విహారయాత్రకు జలవనరుల శాఖ అధికారులు పచ్చజెండా ఊపారు. మొంథా తుపాను నేపథ్యంలో గత నెల 26 నుంచి పర్యాటక బోట్లను నిలిపివేశారు. వారం రోజుల అనంతరం అనుమతించడంతో ఆన్‌లైన్‌లో టికెట్ల బుకింగ్ మొదలైంది.

భద్రంగా నిలవాలి.. భక్తితీరా కొలవాలి

ఉమ్మడి జిల్లాలోని ఆలయాల వద్ద మరిన్ని రక్షణ చర్యలు అవసరం

ఈనాడు పరిశీలన

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వర ఆలయం వద్ద శనివారం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిదిమంది భక్తులు చనిపోవడం అందరినీ కలచివేసింది. ఈ నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే ఆలయాల వద్ద భద్రత పరిస్థితి చర్చకు వస్తోంది. లోపాలున్నచోట సరిదిద్దడం ద్వారా ఇటువంటివాటికి ఆస్కారం లేకుండా చేయొచ్చు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రాశస్త్యమైన ఆలయాలు అనేకం. ఆయాచోట్ల పరిస్థితి, తక్షణం సమస్యలు ఉన్నచోట సరిచేయాల్సిన పరిస్థితిని పరిశీలిస్తే..

అన్నవరం.. క్యూలైన్లు మెరుగుపర్చాలి

అన్నవరం: సత్యదేవుని ఆలయం వద్ద క్యూలైన్ల వ్యవస్థ సరిగా లేదు. ఈనెల 5న గిరిప్రదక్షిణ, పౌర్ణమి సందర్భంగా లక్షలాది మంది వస్తారు. వృద్ధులు, దివ్యాంగులు, చిన్నపిల్లల తల్లులకు ప్రత్యేక క్యూలైన్లు అవసరం. పశ్చిమ రాజగోపురం వద్ద హోల్డింగ్ పాయింట్ ఉన్నా ఇందులోకి వచ్చే సమయంలో తోపులాటకు ఆస్కారం ఉంది. రూ.1,500 వ్రతం నిర్వహించే అనివేటి మండపంలో క్యూలైన్లు.. రూ.2వేలు, రూ.300 టిక్కెట్ వ్రత మండపాల వద్ద జాగ్రత్తలు అవసరం.

● తూర్పురాజగోపురం వద్ద, రావిచెట్టు దీపారాధన వెలిగించే సమయంలో భక్తులు కిక్కిరిసి ఉంటున్నారు. ● 5న మధ్యాహ్నం 2 గంటలకు తొలిపావంచాల వద్ద గిరిప్రదక్షిణ ప్రారంభ సమయంలో రథం వద్ద వేలాదిగా భక్తులు ఉంటారు. ఇక్కడ రోడ్డు ఇరుకు. రథం ఎక్కువ సేపు ఇక్కడ నిలపకుండా అప్రమత్తంగా ఉండాలి.

ఆలయ ప్రాకారంలో కిక్కిరిసి...

అయినవిల్లి.. పర్వదినాల్లో పాట్లు

పండగలు, పర్వదినాల్లో రాష్ట్రం నలుమూలల నుంచి సిద్ధివినాయకస్వామి దర్శనానికి పెద్దఎత్తున భక్తులు తరలివస్తుంటారు. ● ఆలయానికి ఆనుకుని ముక్తేశ్వరం -ముక్తేశ్వరం ప్రధాన రహదారి ఉండటంతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతుంటాయి. దర్శనానికి వెళ్లేటప్పుడు, బయటకు వచ్చే ప్రధాన ద్వారాల వద్ద భక్తులు తోసుకుంటూ రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ● అన్నదానం క్యూలైన్లలోనూ ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఇరుకుగా ఉండటంతో తోపులాట జరిగితే తప్పించుకోవడం సాధ్యం కాదు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

భోజనాల వద్ద భక్తుల రద్దీ (పాత చిత్రం)

చిన్నకాశీరేవు.. రక్షణ వలయం ఎక్కడ?

నిడదవోలు: నిడదవోలు పట్టణంలోని చిన్న కాశీరేవు ఆధ్యాత్మికతకు నిలయం. ఇక్కడ 30 నుంచి 35 వరకు ఆలయాలు ఒకేచోట ఉన్నాయి. పండగలు, ఈ కార్తికమాసం నెల రోజులు తెల్లవారుజాము నుంచే వేలాది భక్తులు స్నానాలు ఆచరిస్తారు. అందులో అయ్యప్ప భక్తులు అధికం. ● కాలువ మెట్ల వద్ద రక్షణ వలయం నిర్వహణ సరిగాలేదు. ● పట్టణంలోని గోలింగేశ్వరస్వామి, సోమేశ్వరస్వామి ఆలయాలకు కార్తికమాసం పొడవునా వచ్చే భక్తుల కోసం బారికేడ్లు లేవు.

నిడదవోలు గోలింగేశ్వరస్వామి ఆలయంలో బారులు తీరిన భక్తులు

వాడపల్లి.. ఈ సమస్యలు పరిష్కరిస్తే..

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం, ఇతర పర్వదిన రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఒడిశా, కర్ణాటక, తమిళనాడు నుంచి రద్దీ ఎక్కువ. గతంలో తోపులాటలు, క్యూలైన్లలో స్పృహ తప్పి పడిపోవడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి.

● క్యూలైన్ల వ్యవస్థ సక్రమంగా లేదు. ప్రతి శనివారం ఏదో ఒక మార్పు పరిపాటైంది. ● ఏడు ప్రదక్షిణలకు ఆపసోపాలు పడుతున్నారు. ఒక్కోసారి తోపులాటలు చోటుచేసుకుంటున్నాయి. ఆక్రమణలు తొలగించి విస్తరణ చేపట్టాలి. ● వకుళమాత నిత్యాన్నదాన సత్రం పనులు నత్తనడకే. భోజనాలు చేసేందుకు జనం రద్దీ ఎక్కువ. ● స్వామి దర్శనం అనంతరం బయటకు వెళ్లేందుకు కంపార్టుమెంట్లు లేక నిలువు కాళ్లమీదనే ఉండాలి. ● మాడ వీధులు ఇరుకుగా ఉండి ప్రస్తుతం ఉన్న మార్గం సరిపోవడం లేదు. మరో మార్గం అవసరం. ● ఈవో చక్రధరరావు స్పందిస్తు దశలవారీగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

ఆలయం లోపల శనివారం కిక్కిరిసిన భక్తజనం

పింఛన్ల పంపిణీ 94.03 శాతం పూర్తి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), కోరుకొండ, న్యూస్‌టుడే: ప్రస్తుత నెలకు సంబంధించి జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ 94 శాతం పూర్తయింది. వివిధ కేటగిరిల కింద జిల్లాలో మొత్తం 2,35,060 మంది పింఛను లబ్ధిదారులకు రూ.103.27 కోట్లు విడుదల కాగా శనివారం ఉదయం నుంచి ఆయా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. రాత్రి 8.50 గంటల సమయానికి 2,21,029 మంది లబ్ధిదారులకు రూ.96.73 కోట్ల మేర పంపిణీ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, డీఆర్‌డీఏ పీడీ మూర్తి తెలిపారు.

వృద్ధుడితో ముచ్చటిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

ఇంటికి తెచ్చి ఇస్తున్నారా

పింఛను ఇంటికి తెచ్చి ఇస్తున్నారా, ప్రతి నెలా ఎంత ఇస్తున్నారంటూ ఓ వృద్ధుడిని కలెక్టర్ కీర్తి చేకూరి పలకరించారు. శనివారం కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలోని 82 ఏళ్ల రేలంగి తాతారావు ఇంటికి స్వయంగా వెళ్లి పింఛను అందజేశారు. తక్కువ ఇస్తున్నారా, ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అని వివరాలు ఆరా తీశారు. అనంతరం ఆయన కుటుంబం, వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. పింఛన్ల పంపిణీలో సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని సిబ్బందిని అడిగితే అంతా బాగానే ఉందని డీఆర్‌డీఏ పీడీ మూర్తి సమాధానమిచ్చారు.

ఉపాధ్యాయులకు ఆటవిడుపు

రాజానగరం, న్యూస్‌టుడే: నేటి బాలలను రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం. విద్యా బోధనలో నిత్యం తలమునకలై ఉండే ఉపాధ్యాయులకు ఆట విడుపుగా క్రీడాపోటీల నిర్వహణకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. పిల్లలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు నిర్వహిస్తున్నట్లే ఉపాధ్యాయులకు సైతం పోటీలు నిర్వహించాలని నిర్ణయించింది. మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో పోటీలు నిర్వహించేలా షెడ్యూలును పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు తాజాగా విడుదల చేశారు. ఉపాధ్యాయులకు క్రికెట్, ఉపాధ్యాయినులకు త్రోబాల్ నిర్వహించనున్నారు. శారీరక ఆరోగ్యం, ఒత్తిడి అధిగమించేందుకు, బృంద స్ఫూర్తికి ఇవి ఉపయోగపడతాయన్నారు.

ఎంపిక ఇలా..

● మండల స్థాయిలో జట్లను కమిటీ ఎంపిక చేస్తుంది. క్రికెట్ జట్టులో ఒక ఎంఈవో లేదా ప్రధానోపాధ్యాయుడు ఉంటారు. ముగ్గురు పాఠశాల సహాయకులు(లాంగ్వేజ్), నలుగురు స్కూలు అసిస్టెంట్లు (నాన్ లాంగ్వేజ్), పీడీ లేదా పీఈటీ, ఏడుగురు ఎస్జీటీలు మొత్తంగా 16 మంది ఉంటారు.

● త్రోబాల్‌లో ఎంఈవో లేదా ప్రధానోపాధ్యాయిని, ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు(లాంగ్వేజ్), ముగ్గురు స్కూల్ అసిస్టెంట్లు(నాన్ లాంగ్వేజ్), ఒక పీడీ లేదా పీఈటీ, అయిదుగురు ఎస్జీటీలతో మొత్తం 12 మంది ఉంటారు.

వీరికి బాధ్యతలు

మండల స్థాయి పోటీల బాధ్యత మండల క్రీడా కోఆర్డినేటర్‌కు అప్పగించారు. ఎంఈవో-1, 2 నిర్వహణ అధికారులుగా వ్యవహరిస్తారు. డివిజన్ స్థాయిలో డివిజన్ కోఆర్డినేటర్, డీవైఈవో, జిల్లాస్థాయిలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి, ఏడీ, జేడీ (కోఆర్డినేషన్), జేడీ(ఎస్ఈఆర్-1,2) పర్యవేక్షిస్తారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ, అధ్యాపకులు

అమరజీవి త్యాగ ఫలితమే రాష్ట్ర అవతరణ

బొమ్మూరు(కడియం): తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రసాధనకు అమరుడైన పొట్టి శ్రీరాములు ఆరాధ్యదైవంగా నిలిచారని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డి.మునిరత్నం నాయుడు (ఇన్‌ఛార్జ్) కొనియాడారు. బొమ్మూరులోని విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ అవతరణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆ మహనీయుడి త్యాగాన్ని స్మరించుకుంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1996 అక్టోబర్ 17న తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును అధికారికంగా ప్రకటించిందన్నారు. రాబోయే రోజులను ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను విశ్వవిద్యాలయం తరపున అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. విశ్రాంత ఉద్యోగి పి.పార్థసారథి, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా నగదు ప్రోత్సాహకాలకు దరఖాస్తులు ఆహ్వానం

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే : జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) నగదు ప్రోత్సాహకాలను ప్రకటించినట్లు డీఎస్‌డీఓ డి.శేషగిరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన క్రీడాకారులు ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి 12 గంటలలోపు .sports.ap.gov.inegistration వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వారసత్వ సంపద
ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం.. సంస్కృతాంధ్రానికి మకుటం

భారతీయ స్వాభిమానం.. వందేమాతర ఉద్యమ ప్రేరణతో నెలకొల్పిన ఆంధ్రగీర్వాణ విద్యాపీఠం సత్సాంప్రదాయాల వేదికగా విలసిల్లుతోంది. విద్యార్థుల ప్రతిభా పాటవాలు, వ్యక్తిత్వాన్ని సానబెట్టిన శిల్పాచార్య నిలయం. విశ్వవిద్యాలయ కులపతులు, వ్యాకరణ వేత్తలు, రచయితలు, బహుముఖ ప్రజ్ఞాశీలురు, దేశ, విదేశాల్లో స్థిరపడినా విద్యాపీఠంతో అనుబంధాన్ని మదిలో పదిలం చేసుకుంటూనే ఉన్నారు. దేశంలో భాష, సంస్కృతి, సాహిత్యం, విద్యా సంస్కరణలకు సంబంధించి ఏ సదస్సు జరిగినా అతిథుల్లో ఒక్కరైనా పీఠంతో విద్యా బంధం ఉన్నవారు ఉంటారు. భారతీయ సంస్కృతి తరంగాలు పుణ్యగోదావరి కెరటాల్లా ఉవ్వెత్తున ఎగసిపడేలా ఎందరో మహామహుల అవిశ్రాంత సేవల ఫలమే ఈనాటి విద్యాపీఠ వైభవం. సంస్కృతాంధ్ర భాషాభివృద్ధి ద్వారా జాతీయభావాన్ని పెంపొందించాలన్న సత్సంకల్పంతో 1912లో ఉభయ భాషా పండితులు తల్లాప్రగడ సూర్యనారాయణ పంతులు పవిత్ర గోదావరి తీరమైన కొవ్వూరులో నెలకొల్పారు. కాలక్రమంలో శ్రీమావులేటి సోమరాజు సంస్కృతోన్నత పాఠశాల, సంగీత కళాశాల ఏర్పాటై అభివృద్ధి చెందాయి. పీఠం అధ్యక్షులు, పాలక వర్గం, ఆచార్య బృందం, పూర్వవిద్యార్థి సమితి, అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరూ విద్యాపీఠాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. – న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

కొవ్వూరులోని విద్యాపీఠం

వ్యవస్థాపకులు తల్లాప్రగడ సూర్యనారాయణ పంతులు విగ్రహం

అవిశ్రాంత బోధకులు..

విద్యార్థిగా ఎక్కడెక్కడి నుంచో ఇక్కడికి వచ్చి సంస్కృతం, తెలుగు భాషలను నేర్చున్నారు. వేర్వేరు ప్రాంతాల్లో అధ్యాపకులు, ఉపాధ్యాయులుగా పని చేసి తాము చదివిన విద్యాలయంలో పని చేస్తున్న వారు, ఉద్యోగరీత్యా ఇక్కడికి వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకుని ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఉచితంగా బోధనకు సహకరించే వారు మరి కొందరు ఉన్నారు. ఈ విధంగా సుమారు 8 మంది విద్యాపీఠానికి సేవలందిస్తున్నారు.

మైనర్ల చేతిలో బండి.. నేరం పెద్దలదేనండి!

బొమ్మూరుకు చెందిన ఇద్దరు మైనర్లు గతేడాది జాతీయ రహదారిపై వెళుతూ నగరంలోని మోరంపూడి వద్ద మరో ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు.

శ్యామలానగర్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి సోదరుడి ద్విచక్రవాహనం తీసుకుని ఓ రోజు రాత్రి బయటికెళ్లాడు. నగరంలోని ఆర్టీసీ బస్టాండు నుంచి తాడితోట వైపు వేగంగా వెళ్తూ అదుపు చేయలేక మరో ద్విచక్ర వాహనదారుడిని ఢీకొన్నాడు. ఘటనలో అవతలి వ్యక్తి తీవ్రంగా గాయపడి నెల రోజులు ఆసుపత్రిపాలయ్యాడు.

జిల్లాలో వాహన ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మైనర్ల డ్రైవింగ్ కూడా ఒక కారణంగా కనిపిస్తోంది. పిల్లలు గొడవ పెడుతున్నారని తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలు కొనిస్తున్నారు. వారు నిబంధనలకు విరుద్ధంగా దూసుకెళుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో లైకుల కోసం విచిత్రమైన విన్యాసాలు చేస్తూ వీడియోలు తీస్తున్నారు. కొన్నిసార్లు తమతోపాటు ఇతరులనూ ప్రమాదాలపాలు చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కంబాలచెరువు(రాజమహేంద్రవరం)

పిల్లలు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ సీఐ అబ్దుల్ నబీ

జిల్లాలోని కళాశాలలు, పాఠశాలలకు పలువురు విద్యార్థులు ద్విచక్రవాహనాలపైనే వస్తున్నారు. 18 ఏళ్లు నిండకుండా ద్విచక్ర వాహనం నడపడం చట్టరీత్యా నేరం. ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకొస్తున్నా తల్లిదండ్రులు బాధ్యతగా ఉండట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తమ పిల్లలు బండి నడిపేస్తున్నారంటూ వారు సంబరపడుతున్నారే తప్ప ప్రమాదాలు జరిగితే పరిస్థితి ఏమిటనే విషయం ఆలోచించడం లేదు.

మైనర్ల డ్రైవింగ్‌కు సంబంధించి కేసులు ఇలా..

ఏడాది	2024	2025
కేసులు	908	385
జరిమానాలు (రూ.లక్షల్లో)	4.54	2.15

ప్రమాదం జరిగితే శిక్షలు కఠినం

గేర్లులేని వాహనాలైతే..

● 16 నుంచి 18 ఏళ్లలోపు వారు గేర్లు లేని ద్విచక్రవాహనం నడపొచ్చు. 18 ఏళ్లు నిండిన తరువాతే బైకు, కారు లైసెన్సు తీసుకుని నడపాలి.

తల్లిదండ్రులదే నేరం..

● మైనర్లు వాహనం నడిపుతూ పోలీసు తనిఖీల్లో పట్టుబడితే ఆ వాహనాన్ని సీజ్ చేస్తారు. అంతేకాకుండా రూ.5 వేల నుంచి 10 వేల వరకు జరిమానా విధిస్తారు. ● మైనరు ద్విచక్రవాహనం నడుపుతూ ప్రమాదానికి కారణమైతే తల్లిదండ్రులు లేదా సంరక్షకుడికి జైలు శిక్ష విధించడంతోపాటు వారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తారు. ● వాహనాలతో విన్యాసాలు చేయడమే కాదు వాటి రూపురేఖలు మార్చి నంబరు ప్లేట్లు, సైలెన్సర్లు తొలగించడం నేరం.

నెల రోజులు ప్రత్యేక డ్రైవ్..

మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదు. డీజీపీ ఉత్తర్వుల మేరకు ఈ నెల మొత్తం ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం. మైనర్లు ద్విచక్రవాహనాలతో ప్రమాదాలకు కారణమైతే బండి ఇచ్చిన వారికి కూడా శిక్ష తప్పదు. ఒత్తిడి తెచ్చినా వారికి వాహనాలు ఇవ్వకూడదు. ప్రమాదాల తీవ్రత, కేసుల్లో ఇరుక్కుంటే కలిగే ఇబ్బందులను వివరించాలి. - డి.నరసింహకిషోర్, జిల్లా ఎస్పీ

పంటల పరిశోధన ఫలితాలపై సమీక్ష

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ(నిర్కా)లో ఇనిస్టిట్యూట్ రీసెర్చ్ కౌన్సిల్(ఐఆర్‌సీ) సమావేశాలు శనివారం కొనసాగాయి. నిర్కా డైరెక్టర్ శేషుమాధవ్ అధ్యక్షతన జరిగిన రెండో రోజు సమావేశంలో పొగాకు, పసుపు, మిరప, అశ్వగంధ పంటలపై పరిశోధనల పురోగతి, ఫలితాలపై సమీక్షించారు. శాస్త్రవేత్తలు కస్తూరి కృష్ణ, కుమారేశన్, కృష్ణారెడ్డి, కిరణ్‌కుమార్, రాజశేఖరరావు, రామకృష్ణన్, పూర్ణబిందు, వెంకటేశ్వర్లు, శైలజ, వెంకటేశన్, మహేశా, దామ్ తదితరులు తమ పరిశోధన ఫలితాలను ప్రదర్శించారు.

WANTED @ KAKINADA @ RAJAHMUNDRY
We invite experienced and dedicated professionals to join our CORPORATE team
Operations Managers - M/F EXP: 1–4 Years
Business Development Manager -M EXP: 2–6 Years
Office Admin - (Female) EXP: 1–4 Years
send your resume to: sriveerenk@gmail.com
WhatsApp to: 961 388 2255
B-HUB, Beside: Desidrool, Ramaraopet, Kakinada

కనబడుటలేదు
వయస్సు 62 సం॥లు
ది.12-04-2025 నుండి కనబడుటలేదు.
ఆచూకి తెలిసినవారు
ఈ క్రింది నంబర్స్‌ను సంప్రదించండి.
తగిన పారితోషికం ఇవ్వబడును.

ద్విభాష్యం శ్రీనివాస్
94919 00609
94913 33606

URGENT REQUIREMENT
Position: Accounts Executive
Qualification - CA Inter/ B.Com/ M.Com, 6+ years experience with good communication skills
Shift: US Timings (Night Shift)
Walk In Drive On: 3rd November'25 at 10 AM
HALLMARK GLOBAL TECHNOLOGIES Ltd.,
D.No. 2-27-2, 3rd Floor, Gokul Street, Srinagar Colony, Opp. Union Bank, Kakinada -3.
Email ID: sai.swaroop@nimbleaccounting.com
Mobile: 91601 44717

రేలారే రేలా.. ఉత్తేజం ఉరకలెత్తేలా.!

గిరిజన హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా 150వ జయంతి, జన జాతీయ గౌరవ దినోత్సవాన్ని పురస్కరించుకుని గిరిజన స్వాభిమాన ఉత్సవాలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని గిరిజన బాలికల వసతిగృహం వద్ద ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో విద్యార్థినులు ప్రదర్శించిన గిరిజన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. – న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

నేడు నరసన్న తెప్పోత్సవం

కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి తెప్పోత్సవం ఆదివారం నిర్వహించనున్నారు. స్థానిక దేవుని కోనేరులో రాత్రి 7 గంటల నుంచి స్వామివారిని హంస వాహనంపై ఊరేగించనున్నారు. తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివస్తారు. అంతకుముందు సాయంత్రం 5 గంటల నుంచి స్వామివారిని పల్లకీలో ఉంచి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తారు. – న్యూస్‌టుడే, కోరుకొండ

బడి పిల్లలే.. బాధ్యతగల పౌరులై..

వారంతా బడి పిల్లలు.. శనివారం ఉదయాన్నే పాఠశాలకు వచ్చారు. ఓటేసేందుకు బుద్ధిగా వరుసలో నిల్చున్నారు. ఆధార్ కార్డు చూపించి ఓటేశారు. అలా వేసిన విద్యార్థుల వేళ్లకు సిరా గుర్తులు సైతం వేశారు. ఆపై రౌండ్ వారీగా ఓట్లను లెక్కించి విజేతలను ప్రకటించారు. ఎన్నికలను తలపించేలా రంగంపేట మండలం వడిశలేరులోని పోతుల పద్మరాజు, సీతమ్మ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మాక్ ఎన్నిక నిర్వహించారు. సుమారు 170 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇందులో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులను ఎన్నుకునే తీరుపై అవగాహన కల్పించేందుకు నిర్వహించామని ప్రధానోపాధ్యాయురాలు అరుణ తెలిపారు. ఇలాంటి వాటితో విద్యార్థి దశలోనే సామాజిక బాధ్యత పెరుగుతుందన్నారు. – న్యూస్‌టుడే, రంగంపేట



ఓటేసేందుకు వరుసలో నిల్చున్న విద్యార్థినులు

బ్యాలెట్ పెట్టెలో ఓటేస్తున్న విద్యార్థిని

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

APEX HOSPITALS
అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు
హెర్నియా | గాల్‌బ్లాడర్ | గర్భాశయం | బేరియాట్రిక్
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
సంప్రదించండి
Dr. Nitin Rimmalapudi, M.S
Robotic & Advanced Laparoscopic Surgeon
ప్రకాష్ నగర్, రాజమండ్రి. 93922 92200

(c) eenadu

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tanker Lorriers for Sale Ashok Leyland 14 Tyre 2018, 2019 Model 4 No's 34KL Explosive MS Tanker Lorries with Good Running Condition. Contact: 9848281345.

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

GK గోల్డ్‌లోన్స్ బ్యాంకు/ప్రైవేటు తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ ధరకు కొనబడును/ అధిక రుణం ఇప్పించబడును. 8897731257.

శ్రీ శ్రీనివాస గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏబ్యాంక్, ప్రైవేట్ సంస్థల నుండి అయిన విడిపించి ఆరోజు మార్కెట్ రేటుకే కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 94933 38823

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

Private Finance on Buildings, Agriculture Lands, Layouts, 100% Housing Mortgage Take over + Extra amount. Fish ponds Industry Loans. ✆ 70324 93394.

ప్రముఖ బ్యాంకు ద్వారా రూ.20 వేలు జీతం/చిరు వ్యాపారులకు హోమ్‌లోన్స్ & మార్టిగేజ్ లోన్స్, ITR, బిల్డింగ్ ప్లాన్ అక్కర్లేదు. సింగిల్ డాక్యుమెంట్ 3 అడుగుల సందు, 30 గ||లు రేకుల షెడ్, అగ్రిల్యాండ్ & ఖాళీస్థలంపైన లోన్ చేయబడును. @ AP/TG అన్నిచోట్ల T&C apply. ✆ 85005 58766

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

INDUSTRY TOLET
రాజమండ్రి దగ్గరలో భూపాలపట్నం నుండి G.యర్రంపాలెం రోడ్డులో రన్నింగ్ కండిషన్ గల జీడిపిక్కల ఫ్యాక్టరీ మొత్తం మిషనరీతో అద్దెకు మరియు ఎదుట ఖాళీ స్థలం అద్దెకు.
99087 35470
99082 65273

PEOPLE CARE

మాతృశ్రీ హోమ్‌కేర్: మంచంపై ఉన్న వృద్ధులకు, పేషెంట్లకు, బేబీకేర్, ఇంటి/ వంటపనికి ఆయాలు, అటెండర్స్, నర్సులు 24 గం|| పంపగలం. ✆ 9989558736, 8317601335.

OLD AGE HOME

పవిత్ర గోదావరి తీరంలో వృద్ధుల ప్రశాంత జీవనం కోసం అన్ని వర్గాల వారికి అందుబాటులో
శబరి వృద్ధాశ్రమం
ప్రారంభించబడింది.
విజయేశ్వరీ కాలనీ, ఫారెస్ట్ అకాడమి వెనుక, హౌసింగ్ బోర్డు ఎదురుగా, స్వతంత్ర వేబ్రిడ్జి లోపలికి, లాలాచెరువు, రాజమండ్రి, సెల్: 63053 28919

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

షాపింగ్ కాంప్లెక్స్ & హౌస్ అమ్మకమునకు కలవు
పెద్దాపురం మండలం, దివిలి మెయిన్ రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును
98660 22884

శ్రీవైజయంతి రియల్‌ఎస్టేట్. మావద్ద ఇండ్లస్థలాలు, న్యూ బిల్డింగ్స్, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ లోన్ సౌకర్యంతో కాకినాడ, రాజమండ్రి, వైజాగ్ పరిసర ప్రాంతాలలో లభించును. ✆ 99122 93239, 98484 49193.

EENADU for Advertisement Contact: 8008597607

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.6, 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9లో 3 BHK ఫ్లాట్స్ అమ్మకం, (రెడీటు ఆక్యుపై). ✆ 89853 22233, 93973 22233.

రెడీటు ఆక్యుపై: KKD, మధురానగర్, గోకులం దగ్గరలో న్యూ 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ 1430 Sft. (రెరా) 65L, లోన్ సౌకర్యం. ✆ 99890 95505, 86886 50420.

Kkd, APSP, 2nd గేట్ ఎదురుగా, బాలాజీనగర్‌లో 3BHK & 2BHK N&S ఫేసింగ్ ఫ్లాట్స్ కార్ పార్కింగ్, లిఫ్ట్ మొ|| సౌకర్యములతో అమ్మకం. ✆ 98482 66054

కాకినాడ, విద్యుత్తునగర్ చేర్చి రాజేశ్వరినగర్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 బెడ్రూమ్ తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మకం. ✆ 81067 06066.

కాకినాడ "APSP" లో 2BHK New Flats. Sft. 4200/- ఈస్ట్ & వెస్ట్ ఫేసింగ్, 1170Sft. Gen. లిఫ్ట్, C.P. 80% బ్యాంక్ లోన్. 9063385043

రెడీ టు ఆక్యుపే కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్‌స్ట్రీట్ 1800sft E&S ఫేసింగ్, సెమీ డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకం. ✆ 99890 32029, 96403 29999

ALPHA ENCLAVE

- Deluxe Flats For Sale
- 1472 SFT, 3BHK
- E/F, 100% Vaastu
- Park View
- RERA Registered

GST FREE
Ramanayya Peta, Durga Vidyut Nagar, Road No.2, Kakinada.
Cell: 91777 32888

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్ బంక్ దగ్గర, వరలక్ష్మి రెసిడెన్సీలో 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్నిసౌకర్యాలతో, అందుబాటు ధరల్లో, RERA అప్రూవ్డ్, రెడీ టు ఆక్యుపై. ✆ 77320 09999.

RAJAMAHENDRAVARAM CITY

2BHK, 1100Sft, East Facing Flat For sale. Lift, CarParking, Beside GSL Medical College, Close to Highway @ 35L. Ph: 9441467091.

Rjy, దానవాయిపేట, కిమ్ హాస్పిటల్ వీధిలో కొత్తగా నిర్మిస్తున్న రాగ భాస్కర సౌధ డీలక్స్ Apt. నందు 3 BHK E/F, W/F (1405 sft) అమ్మకం. 9246776650.

Rjy, దానవాయిపేట, కిమ్ హాస్పిటల్ వీధిలో కొత్తగా నిర్మిస్తున్న లక్ష్మీసౌధ డీలక్స్ అపార్ట్‌మెంట్ 3 BHK N/F (1534 sft) అమ్మకం. ✆ 9246776650.

3BHK ఫర్నిష్‌డ్, 1240Sft ఫ్లాట్, 3rd ఫ్లోర్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. RJY మోరంపూడి జంక్షన్, జవ్వ ట్రినిటి అపార్ట్‌మెంట్. ✆ 8639916991, 9154989444.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి ఈస్ట్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న రాయల్ మైండ్స్ అపార్ట్‌మెంట్‌లో 3 బెడ్‌రూమ్ వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ C-305, ఫ్యాన్స్, లైట్స్, స్టీల్ కబోర్డ్స్ తో అమ్మకం. కాంటాక్ట్: 98997 20205.

GENERAL

కాకినాడ అచ్చంపేట జంక్షన్ హంసవాహిని స్కూల్ దగ్గరలో నిర్మాణంలో అపార్ట్‌మెంట్ 1000 sftలో 2 BHK Flatలు అమ్మకానికి కలవు. (ధర 32 లక్షలు) ✆ 99898 28100, 95054 07533.

కాకినాడ సైమ్‌ఏరియా JNTU బ్యాక్‌సైడ్ సిద్ధార్థనగర్-2 నందు నిర్మాణంలో గ్రూప్ హౌస్ నందు Flatలు అమ్మకానికి కలదు. (2500 Sft ఫ్లోర్‌కి 1 Flat మాత్రమే) ✆ 99898 28100, 95054 07533.

రాజమండ్రి విద్యానగర్ మోర్ సూపర్‌మార్కెట్ వద్ద E/F 1st ఫ్లోర్ 3B/R లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అమ్మకం, నో బ్రోకర్స్ ✆ 9581708659 & 8333879455

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ ప్రముఖ బ్యాంకులో మరియు Govt. వారు ఆమోదించిన రాజీవ్ గృహకల్ప ఇల్లులు వేలంలో ఉన్నవి అమ్మకం, కొనుగోలు చేయువారికి లోన్స్ ఇవ్వబడును. ✆ 92488 36525.

KAKINADA RURAL

కాకినాడ రామేశ్వరం టపాకాయల లేఅవుట్ నందు దక్షిణ ఫేసింగ్ 104చ||గ||లో డూప్లెక్స్ హౌస్ అమ్మకానికి కలదు. Contact: Cell: 9848484843.

Kkd(R), కొవ్వాడ సెంటర్ దగ్గర 115చ||గ|| N/F & 135చ||గ|| E/ Fలో మరియు 60 చ||గ||లలో ఇల్లులు అమ్మకానికి కలవు. 9849015134, 9059471096.

PRATHIPADU

ఏలేశ్వరంలో 3 సెంట్లు స్థలంలో రెండు పోర్షన్ల ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకంనకు కలదు. ✆ 97045 65759, 86393 97051.

RAJAMAHENDRAVARAM CITY

బొమ్మూరు, నేతాజీనగర్‌లో పంచాయితీ లేఅవుట్‌లో 20 అడుగుల రోడ్డులో 671 చ||గ||ల స్థలం + బిల్డింగ్ N/S ఫేసింగ్ అమ్మకమునకు కలదు. Contact Cell: 99510 33964.

మన రాజమండ్రి - ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ RUDA లేఅవుట్ 145 చ||గ||ల్లో 2 BHK ఇండిపెండెంట్ హౌస్
కేవలం 29 లక్షలకు మాత్రమే
★ 90% బ్యాంక్ రుణం అందుబాటులో
81435 51444

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి కొంతమూరు ప్రకాశం ఎంప్లాయిస్ కాలనీ ఫేజ్-2 నందు 233 చ||గ||లో 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. ✆ 97017 10577, 86885 66888.

రాజమండ్రి కొంతమూరు-కాతేరుకు వెళ్ళే రోడ్‌లో S/F, మెయిన్ డోర్స్ E/F డూప్లెక్స్ విల్లా G+2 అమ్మకం. క్రింద 2 పోర్షన్లు అద్దె వస్తాయి. ✆ 9701892256 నోబ్రోకర్స్.

ధవళేశ్వరం లక్ష్మీనరసింహనగర్ ఆఫీషియల్ కాలనీలో 183 చ||గ||ల్లో 2BHK ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. నో బ్రోకర్స్ Contact Cell: 89197 30724

GENERAL

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

రాజమండ్రి JN రోడ్ సోనోవిజన్ ప్రక్కన 5 ఫ్లాట్స్‌గల సాయిశ్రీ నిలయం గ్రూప్‌హౌస్‌లో 2nd ఫ్లోర్ నార్త్, ఈస్ట్ 1000 sft 2 bhk ఫ్లాట్ అమ్మకం. 94901 68844

RJY రూరల్, ధవళేశ్వరంలో E/F, W/F, క్రొత్త ఇళ్ళు అందుబాటు ధరల్లో అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సెల్: 98491 95596.

LAND FOR SALE

KAKINADA RURAL

కరప మం, వేములవాడలో మెయిన్‌రోడ్‌కు చేర్చి 9 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును. రియల్‌ఎస్టేట్స్‌కు, పరిశ్రమలకు అనువైనది. ✆ 94937 90031, 92434 66952.

1.15ఎ|| కాకినాడ, కరప, వేములవాడలో రామచంద్రపురం హైవేకు, లేఅవుట్‌నకు, ఇళ్లకు అనుకుని గల పొలం అమ్మకం నో బ్రోకర్స్ ✆ 93999 34499.

KOTHAPETA

పలివెల పరిధి ఖండ్రిగలో స.నెం.747/6, 748/10, 749/9 1.62 ఎ||లు, 749/5, 749/6లో 0.34 మాగాణి భూమి పూర్తి డాక్యుమెంట్‌తో అమ్మకం. ✆ 98482 80204

PRATHIPADU

ప్రత్తిపాడు బస్టాండ్‌కి అరకిలోమీటరు దూరంలో వేలంక వెళ్ళే రోడ్డులో జగన్ కాలనీకి ఎదురుగా 2 ఎకరముల పొలము విడిగా/ మొత్తంగా అమ్మకం. 19 లక్షలకే ఇల్లు కట్టించబడును. ✆ 92488 36525.

GENERAL

3 Cents East Facing Land in Housing board colony near Erra Vanthena, Amalapuram. Contact: 7993833919

రాజమండ్రి విద్యుత్ కాలనీలో దక్షిణ పడమర రోడ్డు ఫేసింగ్ తో (S/W) 250 చదరపు గజాల స్థలం అమ్మబడును. ✆ 89775 39668.

కాట్రావులపల్లి—తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/హౌస్ సైట్‌కి అనుకూలం మరియు పెద్దాపురం—జగ్గంపేట రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 9620474470

పుణ్యక్షేత్రం దగ్గర, జి.ఎర్రమపాలెం గ్రామంలో, ద్వారపూడికి వెళ్ళే రోడ్డు దగ్గరలో నర్సరీకి ఎదురుగా 2 ఎకరం 30 సెంట్లు గ్రామంలో పొలం అమ్మబడును. సెల్: 81216 00573

450 ఎకరాల్లో ★ అవకాడో ★ పామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

PLOT FOR SALE

AMALAPURAM

అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ వారిచే అప్రూవ్ అయిన లేఅవుట్‌లో కమర్షియల్ 6 సెంట్లు & 4 సెంట్లు ప్లాట్స్ నల్లవంతెనకు 5 కిలోమీటర్ల, విలసలో తారు రోడ్‌కు చేర్చి అమ్మకమునకు కలదు. Contact Cell: 98498 09856.

KAKINADA CITY

321sq.yds 40x70 W/F Commercial property for Hospitals, Shops, Offices. Pratap Nagar, Kkd for Sale. No Brokers 93999 34499.

కాకినాడకు అతిచేరువలో, నవర ఊరికి చేర్చి మెయిన్‌రోడ్ పక్కన అప్రూవ్ లేఅవుట్‌లో 145 చ||గ|| స్థలం 9 లక్షల 90 వేలు మాత్రమే. ఆల్ డెవలప్‌మెంట్స్, రిజిస్ట్రేషన్ ఫ్రీ.5 మినిట్స్ మెడికల్ హాస్పిటల్, ADB రోడ్. ఫ్రీ విజిట్‌కై: 96767 17778.

KAKINADA RURAL

కాకినాడ, రామేశ్వరం-మాధవపట్నం రోడ్‌లో లక్ష్మీదుర్గ గుడి వెనుక లేఔట్‌లో 2వ లైన్లో ప్లాట్ No.26, ఈస్ట్ ఫేసింగ్ 27x60 కొలతలతో 180 గ|| LRS కాబడిన సైట్ అమ్మకమునకు కలదు. ✆ 98487 33343.

RAJAMAHENDRAVARAM CITY

RJY, J.N.Road Facing Commercial South facing 200 Syds Site for Sale. Direct Parties Only. ✆ 99510 15578.

రాజమండ్రి TOWN మరియు రాజమండ్రి చుట్టుప్రక్కల గ్రామాలలో గల లేఅవుట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్. ✆ 94407 68182.

రాజమండ్రి కోరుకొండ రోడ్ P&T కాలని పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626 చ||గ|| స్థలం & లక్ష్మీవరపు పేటలో 3 BHK ఫ్లాట్ 1460 Sft అమ్మకము.Cont: 94942 33889

RAJAMAHENDRAVARAM RURAL

ధవళేశ్వరం, ఎర్రకొండ డబ్బా ట్యాంకు దగ్గర, దుర్గమ్మ గుడి ఎదురు వీధిలో 155 చ||గ|| S/F స్థలం తక్కువ రేటుకే అమ్మబడును. Cont: 99895 87240, 9440289171

తూర్పు ఫేసింగ్ 300 గజాల స్థలం శ్రీరామ్‌నగర్ కాలనీ, కొత్త బొమ్మూరు, రాజమండ్రి అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 94400 83080, 96039 11129.

రాజమండ్రి గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబంధంలో 384 చ||గ||ల స్థలం అమ్మకమునకు కలదు. చ||గ|| రూ.10,500/-, నో బ్రోకర్స్. Contact Cell: 98483 14211.

కొంతమూరులో 1200 గజాల స్థలం (LRS కట్టిన లేఅవుట్‌లో) మొత్తంగా కాని, విడిగా గానీ అమ్మబడును. ✆ 94404 25412, 77300 41628.

స్థలములు అమ్మకం
శ్రీ సూర్య విజయనగర్
రాజమండ్రి, దివాన్‌చెరువు, గుడూరి శ్రీనివాసరావు హాస్పిటల్ దగ్గర, వికాస్ ఫార్మసీ కాలేజ్ Opp., గుడా అప్రూవ్ లేఅవుట్‌లో తూర్పు, పడమర ఫేసింగ్ 200 చ||గ||ల స్థలములు అమ్మబడును. 40ft CC రోడ్లు, కరెంట్, డ్రైనేజీ సదుపాయాలతో..
93478 49499
83283 12834

TUNI

తుని, D-మార్ట్ ఎదురుగా 75 సెంట్లు స్థలము తుని డిగ్రీ కాలేజ్ దగ్గరలో 1ఎ.16 సెంట్ల స్థలము అమ్మబడును. ✆ 9848582586, 92474 69099.

GENERAL

★★★ Rajahmundry, Lalacheruvu Housing board colony old E/F MIG House sale 35 x 68 = 265 yards 27000/- Sq. yard rate Con: 90301 00536.

Adarsh Nagar, Rjy. East Railway Station Road 30x65 =214 Sqy, 30x60 = 200 Sqy. East or West Facing DTCP Bits for Sale. ✆ 91772 76989.

PLOT అమ్మకం
కాకినాడ, సంతోష్ నగర్, వాకలపూడి, అంజనీ వీధి, సాయిబాబా గుడి దగ్గరగా ఉన్న ఏప్రుడ్ లే అవుట్ ఎల్‌పి నెం. 14/1984 నందు గల 462.5 చ||గ||ల ప్లాట్ నెం.7 గజము కనీసపు ధర రూ.21,622/- గా నిర్ణయించి అమ్మబడును.
98496 36969

స్థలం అమ్మకం
కోనసీమ జిల్లా, అల్లవరం గ్రామం, దేవగుప్తం రోడ్డు, 3726.80 చ||గ||లు మరియు 5033.6 చ||గ||ల స్థలాలు వేలం ద్వారా అమ్మకం
98482 49289
91609 49910

RJY, లాలాచెరువు హౌసింగ్‌బోర్డ్ (MIG). వినాయకుడి గుడి ఆటోస్టాండ్‌కు దగ్గరలో 266 చ||గజముల (40x60) S/F స్థలం అమ్మబడును. Contact: 99510 20883.

Rjy, లాలాచెరువు పంచాయితీ హౌసింగ్ బోర్డ్ MIG-65 (SFS), 262.79 చ||గ||, ప్లింత్ ఏరియా 594 Sft. తూర్పుఫేసింగ్, స్థలం+బిల్డింగ్ కలిపి అమ్మబడును. ✆ 94901 78410

రామేశ్వరం పేట ADB రోడ్‌కు అతి చేరువలో మరియు GSL మెడికల్ కాలేజ్ రాజమండ్రికి దగ్గరలో GUDA DTCP & AP RERA అప్రూవల్స్ కలిగిన ఇళ్ల స్థలాలు అందుబాటు ధరలలో కలవు. Ph: 8143637878, 9355558899.

విజయవాడ చుట్టుప్రక్కల, గొల్లపూడి మరియు బందరు రోడ్డులో అన్ని Layout & Non Layout మార్కెట్ ధరకే అమ్మిపెట్టబడును. ✆ 98484 32502.

కాకినాడ సర్పవరం జం||లో 315 గజాలు వెస్ట్ ఫేసింగ్ ఇల్లు కట్టుకొనుటకు & సెమీ కమర్షియల్ పర్పస్ ఉపయోగపడుతుంది. Ph.: 6303838351.

120 గజాలు E/F స్థలం అమ్మకం. కాకినాడ ఇంద్రపాలెం నేరేలమ్మ గుడివెనుక లైన్ యూనియన్ బ్యాంక్ దగ్గర. 80193 01264, 80195 01264, 70133 01264.

విశాఖలో VMRDA అప్రూవ్ ప్లాట్లు NH16 ఫేసింగ్ భోగాపురం & తర్లువాడ గూగుల్ డేటాసెంటర్ దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్‌తో. ✆9949135149

స్థలము అమ్మబడును
రాజమండ్రి, జాంపేట, దానవాయిపేటరోడ్‌లో ఆనంద్ రీజెన్సీ హోటల్ పక్కన 2691.35 స్క్వేర్‌యార్డ్స్ స్థలము అమ్మకమునకు కలదు. కమర్షియల్ కాంప్లెక్స్, రెసిడెన్షియల్ కాంప్లెక్స్, హాస్పిటల్స్, హోటల్స్‌కు అనువైన స్థలము అమ్మబడును.
సంప్రదించండి:
98494 89958
80084 61919

ఖాళీ స్థలము అమ్మకం: పెద్దాపురం పట్టణంలో TTD కళ్యాణమండపం రోడ్‌లో వరహాలయ్యపేటలో 192చ||గ|| స్థలం అమ్మబడును. ✆ 83283 10691, 91773 11445

దోసకాయలపల్లి, హైస్కూల్ రోడ్, చెరువు ఎదురుగా, రైస్‌మిల్లు ప్రక్కన 46 సెంట్ల W/F స్థలం అమ్మబడును. Cell: 99488 08959

తూ||గో|| జిల్లా, తాళ్ళపూడి మండలం, ప్రక్కిలంక గ్రామంలో మెయిన్‌రోడ్డుని ఆనుకొని 308 చ||గ||లు E/F స్థలం అమ్మకం. Cont: 97049 20412, 97019 41083.

కాకినాడ, రాజారామ్‌మోహన్‌నగర్ రోడ్ No.9లో న్యూ లైఫ్ పబ్లిక్ స్కూల్ దగ్గర N/F 200 చ||గ||లు ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. Contact ✆ 98484 47789.

ఆర్థిక రాజధాని వైజాగ్ గూగుల్ వంటి కంపెనీలకు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దగ్గర VMRDA అప్రూవ్ వెంచర్స్ 70% లోన్ స్థలములు కలవు. ✆ 8328077728, 7780541116.

రాజధాని అమరావతిలో ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. APCRDA అప్రూవ్ 70% లోన్ 133గ|| నుండి ప్రారంభం. ✆ 8328077728, 7780541116

మారేడుబాకలో స్థలం అమ్మబడును
మారేడుబాక (మండపేట ప్రక్కన) సాయినగర్ 1st రోడ్‌లో ప్లాటు నెంబర్-35 గల స్థలము అమ్మబడును.
98492 11115

LEASE/ RENT

GENERAL

కాకినాడ పనసపాడు లలితనగర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గరలో వెస్ట్ ఫేసింగ్ 700 చ||గ|| స్థలం అద్దెకు, లీజుకు ఇవ్వబడును. ✆ 8919807835, 8185952087

TO LET

KKD, Karanamgari Jn., Near Andhra Bank ATM, Behind Food Court, D.No.66-5-21, 3 BHK + Car parking, Ground Floor, 2 BHK 2nd Floor. ✆ 99637 54093.

కాకినాడ బాలాత్రిపురసుందరి గుడి దగ్గర, ఆకాష్ డిజిటల్ పైన 2BHK ఫ్లాట్, కబోర్డ్స్, 3ACలు, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు (కార్ పార్కింగ్ లేదు) సెల్: 98499 66177, 98487 12333.

రాజమండ్రి JNరోడ్ వాకర్స్‌రోడ్ 1st వీధి JMK రెసిడెన్సీలో అద్దెకు. 3BHK లగ్జరీ ఫ్లాట్, పూజగది, లిఫ్ట్, జనరేటర్ మున్సిపల్ వాటర్ ✆ 93955 32032.

అమలాపురం, గణపతి స్వీట్స్‌పైన 1st floor 1000sft, 2nd floor 1000sft & సినిమారోడ్, లలితా థియేటర్ ప్రక్కన, అమ్మ హాస్పిటల్ 1st floor 3000sft హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అద్దెకు. ✆ 94402 22810, 94928 34670.

కాకినాడ, భానుగుడి, శ్రీరామ్‌నగర్ పోస్టాఫీసు ప్రక్కన శ్రీసూర్య అపార్ట్‌మెంటు 2nd ఫ్లోర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ అద్దెకు కలదు. వెజిటేరియన్స్‌కు మాత్రమే. ✆ 86880 77994.

COMMERCIAL

TO-LET
Commercial space
3000 SFT (CARPET AREA)
3RD FLOOR
15 PASSENGER LIFT
PARKING AVAILABLE
PERRAJUPETA
SRINAGAR, KKD
Suitable for hospital and offices
PH:- 9059567888

కాకినాడ-శ్రీనగర్ మెయిన్‌రోడ్డు సురేష్ చికెన్ ఎదురుగా సందులో కళ్యాణి అపార్ట్‌మెంట్ క్రింద 2 షాపులు అద్దెకు కలవు. ✆ 96402 04008, 94404 39535.

TO-LET COMMERCIAL
కాకినాడలో త్రిపురసుందరి గుడి దగ్గర్లో జవహర్ వీధిలో సౌత్ వెస్ట్ కార్నర్ కమర్షియల్ బిల్డింగ్ G+3 (1300 x 3-5200 Sft) అందు 2 ఫ్లోర్లు కాంక్రీట్ వాల్స్ కలవు. లిఫ్ట్, విశాలమైన పార్కింగ్ సదుపాయాలతో అద్దెకు కలదు.
Cell: 98499 66177
98487 12333

రాజమండ్రి లలితానగర్, L.B.శాస్త్రి రోడ్‌లో 2 అంతస్తుల ఇండివిడ్యువల్ బిల్డింగ్, ఆఫీసులు, డెంటల్ హాస్పిటల్, ప్రీ స్కూల్, కోచింగ్ సెంటర్లకు అనువైనది విశాల పార్కింగ్‌తో అద్దెకు. ✆ 7382981111.

JOBS

Dew Foams Pvt. Ltd, Mandapeta Invites applications for the Post of General Manager (GM) Minimum Exp: 8-10Years is a must. Experience in the manufacturing industry will be an added advantage. Email: hodewfoams@gmail.com. Contact: 78913 18373.

WANTED COMPUTER Operator, Female (MS Office, MS Excel) with speed typing in English at Amalapuram. Salary upto 18K. ✆ 96184 66665.

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666. E-mail: hr@cherukurigroup.org.

Wanted Field Service Technicians - Visit Customer Places for Installation & Demo of Vacuum Cleaner & Air Purifier (Training Provided). 2 Wheeler Must & Driving License, 100% Willing to travel daily, ★ Sal.+ Inc.+ TA+ DA+ Accommodation. Job Location: HYD. Contact: 92810 93875.

WANTED Fluent English Speaking Rtd. Eng. Lecturer to Coach Fluent English Speaking to a elder person Kakinada well known English. ✆ 99122 56111.

Wanted Teacher to teach 6-10th Classes Telugu. Attractive Salary. Talent EM School, Narendrapuram, Rajanagaram. Cell: 91601 23546.

Required Marketing Sales Executives for Aluminium Glass Railing & Windows. Salary + Incentive + Allowance C: 8500050777.

Req. Marketing Executive Salary 15K+ allowance 2 Wheeler must, Inter/ Degree min 1 year exp. Annapurna Medical Agency, Kkd. 98494 71587.

స్టేట్‌బ్యాంక్ లైఫ్‌లో అడ్వైజర్స్ నియామకం. అర్హత: 10th ఆపైన, వ: 30 సం|| ఆపైన, రిటైర్డ్ ఎంప్లాయిస్, చిట్‌ఫండ్స్, గృహిణులు, రియల్‌ఎస్టేట్ ఏజెంట్స్‌కు అవకాశం. ✆ 94905 94545.

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ. VJA, ✆ 95736 91122.

రామకృష్ణగ్రూప్, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+ వ+, జీతం: 16-18 వేలు ✆ 92814 52838, 92814 52845

ప్రింటింగ్ ఫీల్డ్‌తో పాటు ఫొటోషాప్, పేజిమేకర్ డిజైనింగ్‌లో అనుభవం గల డిటిపి ఆపరేటర్ కావలెను. శ్రీ సాయిలక్ష్మి స్క్రీన్స్. కాకినాడ-1, Cont: 94401 77637.

బెంగుళూరులో తెలుగు డాక్టర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు: 20 నుండి 45 సం. జీతం 20 వేలు+ భోజనం+ వసతి. ఫోన్: 81063 35414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 95025 91122

రామకృష్ణ గ్రూప్(AP No.1), Hyd VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA, ✆ 95025 91122, 99490 21122.

Kkd: Reputed Banksలో Managersగా Salary, Incentive, రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. ✆ 98487 90024.

రామకృష్ణ గ్రూప్, HYD,VJAకు అనుభవం కల్గిన బైక్ మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122.

రాజమండ్రిలో ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్ హోమ్ కంఫర్ట్స్ నందు పని చేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ గోడౌన్ సూపర్‌వైజర్స్ ★ నైట్ వాచ్‌మెన్ ★ హౌస్ కీపింగ్ లేడీస్ ★ గూడ్స్ ఆటో డ్రైవర్ కావలెను. 93470 23002.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+ జీతం: 16-18K ✆ 9704051122, 9010680011.

రాజమండ్రిలో కాంట్రాక్టర్ వద్ద పని చేయుటకు B.Tech., కంప్యూటర్ లో అనుభవం కలిగి హిందీ, ఇంగ్లీష్ మాట్లాడ గలిగే యువకులు కావలెను. ✆ 78935 97577.

అకడమిక్ ఇన్‌ఛార్జ్ కావలెను. నిడదవోలు ఒక ప్రముఖ పాఠశాలలో పనిచేయుటకు అనుభవజ్ఞులైనవారు కావలెను. ✆ 63009 53243, కాల్ టైమింగ్స్: 9 am to 7 pm.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp. గల లేడీ ఇంచార్జ్, నర్సు, ఆయాలు, లేడీ కుక్ కావలెను. వసతి+ భోజనం ఫ్రీ. పసస్థలిపురం, గుర్రంగూడ, Hyd. ✆ 85006 03028.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 63025 32832, 80191 17633.

రాజమండ్రిలో ప్రముఖ ఎలక్ట్రికల్ కంపెనీ గోడౌన్ నందు పని చేయుటకు సూపర్‌వైజర్ కావలెను. Qua: డిగ్రీ, Cont. Cell: 98495 99582.

రాజమండ్రి టూవీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు ఆఫీస్ వర్క్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్‌వారు మాత్రమే. ✆8125976176, 9966005533.

East Godvari, Konaseema జిల్లాలో క్రెడిట్ కార్డ్స్ సేల్స్ చేయడానికి ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్ & ఆండ్రాయిడ్ ఫోన్ తప్పనిసరి. జీతం: 15,000/+ PF+ ESI ఇన్సెంటివ్స్. ✆ 8099959966.

మారేడుమిల్లిలో రిసార్ట్సునందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్, క్లీనింగ్, కుకింగ్, సూపర్‌వైజింగ్ సిబ్బంది కావలెను. భోజనం వసతి కలదు. సంప్ర: 8878123999.

వాటర్‌వాష్ బాయిస్ & హెల్పర్లు కావలెను. జీతం: రూ.15,000/-. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. ✆ 94909 98888.

మార్కెటింగ్ కొరకు మంచి వాక్చాతుర్యం గల అభ్యర్థులు & మార్కెటింగ్ మేనేజర్ కావలెను. నిజాయితీ గలవారు మాత్రమే. Contact: 73961 10551.

అరుణాచలం ఆశ్రమంలో పని చేయుటకు మేనేజర్ (చురుకుగా అందరితో మాట్లాడే తత్వం) మరియు వంట మనుషులు కావలెను. వసతి కలదు. T: 98483 36088, 7601030217

ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. Contact Cell: 96662 42777.

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి రీజనల్ మేనేజర్ (Regional Manager), జూనియర్ ఇంజినీర్స్ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్) Junior Engineers (Electronics and Instrumentation) అవసరం. అర్హత: B.Sc/ M.Sc. ఫిషరీస్, స్థానం: కాకినాడ జిల్లా, బయోడేటా పంపగలరు: Mail: info@udayaquaconnects.com

ప్రముఖ టెలికామ్ సంస్థనందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ (Male) కావలెను. అర్హత: ITI, Diploma. ✆ Contact: Cell: 9676203181.

రాజమండ్రిలో ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీనందు పనిచేయుటకు కలెక్షన్ & రికవరి ఎగ్జిక్యూటివ్స్ మరియు టీం లీడర్స్ కావలెను. Contact: ✆ 9963407777.

రాజమండ్రి మార్కెట్‌యార్డ్ దగ్గరలో నివసిస్తున్న వారికి పార్ట్యూనర్ కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. మార్కెట్‌యార్డ్ దగ్గరలో ఉన్న డ్రైవర్స్ సంప్ర ✆ 95335 92194

హైదరాబాద్‌లో వృద్ధులు, పేషెంట్లు, సేవ, ఇంటి, వంటపనులు చేయుటకు స్త్రీలు/ఆయాలు/నర్సులు, కేర్ టేకర్స్ కావలెను. జీతం: 15-20వేలు+ రూం+భోజనం ఫ్రీ. ✆9346705231.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వివిధ విభాగాల్లో వర్క్ చేయుటకు B.Tech., MBA M/F అభ్యర్థులు కావలెను. Salary start from 2.5 Lakh LPA ✆ 9494123636.

Lab Technician
B.Sc. MLT/MLT/DMLT
చదివిన వారు కావలెను. పారా మెడికల్ బోర్డ్ రిజిస్టర్డ్ సర్టిఫికేట్ ఉన్నవారు సంప్రదించండి.
నయన ఐ కేర్
శ్రీనగర్, భానుగుడి, కాకినాడ-3
ఇంటర్వ్యూ:
03-11-2025 (సోమవారం)
మ|| 12 గం|| నుండి 4 గం|| వరకు

మీ ఆలోచనే మీ సంపాదన జత కలవండి అద్భుతాలు సృష్టించండి. మినిమం upto 50K per month. ఈ అవకాశం మహిళలకు మాత్రమే. Cont: పద్మ, ✆ 7993836655.

కాకినాడ, అశోక్‌నగర్‌లో ఫంక్షన్ హాల్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ మరియు వాచ్‌మెన్ ఫ్యామిలీ కావలెను. Contact Cell: 96429 20999.

WANTED
Civil Engineer Freshers and Experienced
Diploma / B.Tech.
Substation / Switch yard Experience required.
Job Location: AP/ Karnataka / Maharashtra
Salary: Based on Experience
Nanditha Constructions
Surya rise Apartment Hukumpeta
Cont: 91600 76899

FACULTY/ TEACHERS

Immediate Openings for Maths & Hindi Teacher Positions in the Cherukuri Vidyalayam, Located in Korukonda. Qly: B.Sc B.Ed. Call: 91333 53992. E-mail: hr@cherukurigroup.org.

SECURITY GUARDS

తుని, పాయకరావుపేట దగ్గర కాలేజీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: 13,500. Contact సెల్: 96522 44848

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-80 పై
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెప్పుకున్న లేదా చేసుకుంటున్న క్లెయిముల‌తో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుంచి డబ్బు వసూలు చేసినా, డబ్బు వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

క్రీడలతో ఉజ్వల భవితకు బాటలు

కొవ్వూరులో అంతర్ జిల్లాల ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలు ప్రారంభం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి బాటలు వేస్తాయని.. ఇష్టమైన ఆటలో రాణించి ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. 69వ ఆంధ్రప్రదేశ్ అండర్ 17 అంతర్ జిల్లాల ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు కొవ్వూరులోని అల్లూరి వెంకటేశ్వరరావు క్రీడా మైదానంలో శనివారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే, అతిథిగా ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, పాఠశాల విద్య, క్రీడల అధికారులు హాజరై మార్చ్‌ఫాస్ట్, క్రీడా ప్రతిజ్ఞ, క్రీడా జ్యోతి ప్రదర్శన తిలకించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే క్రీడా కోటాలో మంచి ఉపాధి పొందవచ్చన్నారు. రీజియన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టర్ మెహబూబ్‌బాషా, గౌతమి వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పరిమి హరిచరణ్, సూరపనేని చిన్ని, అంతర్జాతీయ క్రీడాకారుడు కృష్ణంరాజు మాట్లాడారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఏవీడీ ప్రసాద్, జిల్లా వ్యాయామోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.సురేష్, వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి కొయ్యల ప్రసాద్, నాయకులు బేతిన నారాయణ, బీవీ ముత్యాలరావు, రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల పరిధి క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే ముప్పిడి, చిత్రంలో ఛైర్‌పర్సన్ రత్నకుమారి, నాయకులు

డైట్‌లో పోస్టుల దరఖాస్తులకు గడువు పొడిగింపు

నల్లజర్ల, న్యూస్‌టుడే: జిల్లా విద్యా శిక్షణ సంస్థ, దూబచర్లలో డిప్యూటేషన్ దరఖాస్తుల గడువు ఈ నెల 3 వరకు పొడిగించినట్టు ప్రిన్సిపల్ యం.కమలకుమారి తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గల అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్తు, మున్సిపల్ యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు నుంచి ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ(దూబచర్ల)లో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 4 సీనియర్ లెక్చరర్లు మరియు 9 లెక్చరర్ల పోస్టులు రాత పరీక్ష మరియు ముఖాముఖి ద్వారా నియామకాలు చేసే విధంగా డిప్యూటేషన్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (అమరావతి) ఆదేశాలు జారీ చేసిందన్నారు. వివరాలకు సీనియర్ లెక్చరర్ లక్ష్మీనారాయణ చరవాణీ నంబరు 9912277177కు సంప్రదించాలని కమలకుమారి తెలిపారు.

స్ఫూర్తిదాయకం.. పోరాట యోధుల జీవితం

గిరిజన స్వాభిమాన ఉత్సవాలు ప్రారంభం

ర్యాలీలో పాల్గొన్న జేసీ మేఘస్వరూప్, తదితరులు

వి.ఎల్.పురం: గిరిజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు భగవాన్ బిర్సా ముండా అని జిల్లా సంయుక్త కలెక్టర్ మేఘ స్వరూప్ కొనియాడారు. బిర్సా ముండా 150 జయంతి, జన జాతీయ గౌరవ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిధిలో నిర్వహించే గిరిజన స్వాభిమాన ఉత్సవాలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని గిరిజన బాలికల వసతిగృహం వద్ద ప్రారంభమయ్యాయి. జేసీ ఉత్సవాలను ప్రారంభించారు. బిర్సా ముండా, ఇతర గిరిజన పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గిరిజన సంప్రదాయ నృత్యాల నడుమ స్థానిక వై.జంక్షన్ వరకు విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. జేసీ మాట్లాడుతూ బిర్సా ముండా వంటి పోరాట యోధులు తమ ధైర్యసాహసాలతో గిరిజన సమాజానికి గౌరవం తీసుకొచ్చారని, వారి జీవితం స్ఫూరిదాయకమని అన్నారు. గిరిజన చరిత్ర, సంస్కృతి, వారసత్వంపై గౌరవభావాన్ని పెంపొందించేలా గిరిజన స్వాభిమాన ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇందులో భాగంగా ఈ నెల 15 వరకు జిల్లాలో గిరిజన అక్షరాస్యత, క్రీడా, సాంస్కృతిక అవగాహన కార్యక్రమాలు, గిరిజన విద్యార్థులకు వివిధ పోటీలు వంటి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రరావు మాట్లాడుతూ గిరిజన మహనుభావుల ఆశయాలను యువతకు చేరవేయడం, గిరిజన సంస్కృతిని సమాజానికి పరిచయం చేయడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి కె.ఎన్.జ్యోతి, బీసీ సంక్షేమ అధికారి శశాంక, పలువురు నాయకులు, గిరిజన వసతిగృహాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి సుస్థిరాభివృద్ధిపై శిక్షణ

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోటలోని విస్తరణ శిక్షణ కేంద్రంలో డిప్యూటీ ఎంపీడీవోలకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ఈ నెల 3 నుంచి శిక్షణ ఇస్తామని ఈటీసీ ప్రిన్సిపల్ ప్రసాదరావు శనివారం తెలిపారు. ఒక్కో బ్యాచ్‌కు రెండు రోజుల చొప్పున నాలుగు బ్యాచ్‌లకు ఈ నెల 13 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పంచాయతీ రాజ్‌లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులకు నాలుగో బ్యాచ్ ప్రాథమిక శిక్షణ సోమవారం నుంచి ప్రారంభమవుతుందన్నారు.

MUNICIPAL CORPORATION :: RAJAMAHENDRAVARAM
E-PROCUREMENT TENDER NOTICE
dt.30-10-2025
Tender Notice No.182, 205, 218, 222, 237 & 244/MCR/General/2025-26 with total EC Value of Rs.1,04,69,338/-

Name of the Scheme	General Funds (Short Tender)	General Funds	General Fund
No of Works	3 Works	2 Works	1Work
Bid Document download starting date	30-10-2025 at 02.00 P.M	25-10-2025 at 10.00 P.M	29-10-2025 at 08.00 P.M
Bid Document download end date	06-11-2025 at 2.00 P.M	10-11-2025 at 2.00 P.M	13-11-2025 at 2.00 P.M
Last date and Time for receipt of Bids	06-11-2025 at 2.30 P.M	10-11-2025 at 2.30 P.M	13-11-2025 at 2.30 P.M
Commercial Bid Opening Date	06-11-2025 at 3.00 P.M	10-11-2025 at 3.00 P.M	13-11-2025 at 3.00 P.M

Name & Address of the Concerned Officer Commissioner, Municipal Corporation, Rajamahendravaram.
Further details can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in
Sd/- Rahul Meena, IAS.,
Commissioner, Municipal Corporation, Rajamahendravaram.



క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ ఇలా!

షెఫ్ స్పెషల్

పిల్లలు కుకీస్‌ను చాలా ఇష్టపడతారు. అందులోనూ క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ అయితే.. చూసేందుకు ఆకర్షణీయంగా, రుచిలో అద్భుతంగా ఉండి మరింత నచ్చేస్తాయి. వాటిని సులువైన పద్ధతిలో ఇలా చేసి చూడండి.

కావలసినవి: అన్‌సాల్టెడ్ బటర్ - కప్పు, పంచదార పొడి - ముప్పావు కప్పు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూన్, మైదాపిండి - 2 కప్పులు, ఉప్పు - చిటికెడు, పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలు (ఆన్‌లైన్‌లో దొరుకుతాయి) - అర కప్పు చొప్పున, వైట్ చాక్లెట్ - అలంకరించేందుకు

తయారీ: క్రాన్‌బెర్రీలను ముక్కలుగా కోసి ఉంచాలి. వెడల్పాటి పాత్రలో వెన్న, పంచదార పొడి, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, ఉప్పు వేసి ఎలక్ట్రిక్ మిక్సర్‌తో నాలుగు నిమిషాల పాటు బాగా కలపాలి. అందులో కొంచెం కొంచెం మైదా వేస్తూ బీట్ చేయాలి. మొత్తం కలిసిపోయి, మెత్తటి పిండి తయారయ్యింది- అనుకున్నాక.. పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలను జోడించాలి. అవి ఒకే దగ్గర కాకుండా పిండి అంతటా సమంగా ఉండేలా కలపాలి. ఈ పిండిని రెండు భాగాలు చేసి పాలిథిన్ కాగితంతో చుట్టి.. రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. రెండు గంటల తర్వాత పిండిని బయటకు తీసి.. పావు అంగుళం మందం ఉండేలా గుండ్రంగా లేదా, చతురస్రంగా కుకీస్ చేసుకోవాలి. వాటిని బేకింగ్ షీట్ మీద ఒకదానికొకటి తగలకుండా పరిచినట్లు అమర్చాలి. అవెన్‌ను 160 డిగ్రీల సెల్సియస్ వద్ద ప్రీహీట్ చేసి.. 12 నిమిషాలు బేక్ చేయాలి. చల్లారాక.. వైట్ చాక్లెట్‌ను చిలకరించాలి. అంతే.. రుచికరమైన కుకీస్ రెడీ.

కూర.. చారైంది!

'వాసూ! నీకు రెండ్రోజులు తిండి పెట్టకుండా మాడ్చాలిరా' అన్నాను. 'పర్లేదు, మిల్క్‌షేక్‌లు తాగి బతికేస్తాగానీ.. నాకెందుకురా శిక్ష? నువ్వు వంట చేసినంతలో ఇంత ప్రస్టేషనా' అన్నాడు వాసు. 'నువ్వు డిస్టర్బ్ చేయడం వల్ల.. ఉప్పు రెండుసార్లు వేశాను' ఉక్రోషంగా అన్నాను. 'ఉడటం తెలిసొచ్చేది తాళం సరిగ్గా లేదన్నారు. నీకు కంగారెక్కువ' 'నువ్వు మరీ అంతర్జాతీయమేట్ చేయకు.. మాస్టర్‌షెఫ్‌ని కావాల్సినవాణ్ని' 'చాల్లేగానీ.. ఇంతకీ కూర పనికొస్తుందా?' 'రేపటి దేస్తా! ఇవాళ్టి టీ మానేయ్ ఈ పాలు కూరలో పోస్తే ఉప్పు బ్యాలెన్సయిపోతుంది' 'లేదు తలాస్కొని గాణం కెళ్లి, టీ కావాల్సిందే' 'సరే.. పెరుగుందా?' 'పెరుగు లేదు, పరుగు లేదు' 'పోనీ.. పాల ప్యాకెట్ తీసుకురా ఫ్రీజ్' 'నాకు మీటింగ్ ఉందని చెప్పాగా! కావాలంటే నువ్వే తెచ్చుకో' అనేసి వాసు స్నానానికి వెళ్లిపోయాడు.

ఇక లాభంలేదని కొంచెం కారం వేశా. ఊహూ ఉప్పు తగ్గలేదు. చింతపండు జోడించా. లాభం లేకపోయింది. కరివేపాకు కారం కలిపేస్తే వేశా.. అయినా బాగుపడలేదు. ఉప్పు తగ్గించడం కోసం వెతికా.. ఊళ్లో మా అమ్మ అయితే ఎంచక్కా సరుకులన్నీ డబ్బాల్లో వరుసగా సర్దుతుంది. మేం బ్రహ్మచారులం.. శతమర్కటాల్లా.. ఎప్పుడూ దూకుళ్లే తప్ప.. కుదురుగా, నిదానంగా ఉండటం మాకెక్కడ వీలవుతుంది? ఏది కావాలన్నా ప్యాకెట్ తెప్పుకోవడం, అవసరమైనంత ఉపయోగించి, మిగిలిందాన్ని అలాగే ఉంచేస్తాం. దాంతో వంటింటి గట్టుమీద, కింద గోడ పొడుగునా బియ్యం, పప్పులు, ఉప్పు, పసుపు, గరంమసాలా, కారంగాయలు.. ఇలా డజన్ల కొద్దీ పొట్లాలు, కవర్లున్నా. ఒక్కోటి విప్పి చూడటం, అది కాకుండా విసిరేయడం.. మొత్తానికి శనగపిండి కాదు గానీ బియ్యప్పిండి దొరికింది. ఓ గుప్పెడు వేసేశా.. ఉండలు కడితే చిరాకేసి గ్లాసుడు నీళ్లు చేర్చా. తీరా ఉప్పు లేదు, కారం లేదు.. కనీసం కూరలా కూడా లేదు.. నీళ్లచారులా తయారైంది. విరక్తిగా స్టవ్ ఆఫ్ చేశాను. ఇవాళ్టికి స్విగ్గీలేకపోయిన వాసుని బుజ్జగించాను. డబ్బాలో అన్నం, అవకాయ పచ్చడి వేసుకుని ఆఫీసుకు బయల్దేరాను- 'ఈ ఆరోళ్ల ఎక్క తరబడి పద్ధతి వంటెలా చేస్తారో?!' అనుకుంటూ.

– రతన్‌బాబు గుమ్మడి, హైదరాబాద్

వనంలో విందు

కార్తికమాసంలో పూజలు, పెళ్లిళ్ల కోలాహలంతో పాటు ఊరూ వాడా వనభోజనాల సందడి కనిపిస్తుంది. మనసుకు నచ్చిన ఆత్మీయులతో కలిసి పచ్చటి చెట్ల మధ్య పంచభక్ష్య పరమాన్నాలు తింటుంటే.. అంతకంటే ఆనందం ఇంకేముంటుంది! మీ వనభోజనంలో వీటిని చేర్చుకుని చూడండి...

అలసంద వడలు

కావలసినవి: అలసందలు - కప్పు, బియ్యప్పిండి - 4 స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు - పావు స్పూన్, మొక్కజొన్న పిండి - ఒకటిన్నర టేబుల్ స్పూన్, అల్లం ముద్ద, జీలకర్ర - స్పూన్ చొప్పున, ఉల్లిపాయ - 1, పచ్చిమిర్చి - 2, కొత్తిమీర తరుగు - పావు కప్పు, నూనె - వేయించేందుకు సరిపడా

తయారీ: అలసందలను కడిగి, నానబెట్టాలి. నాలుగు గంటల తర్వాత ఉప్పు చేర్చి.. గ్రైండ్ చేయాలి. పిండిని వెడల్పాటి పాత్రలోకి తీసి.. పసుపు, అల్లం ముద్ద, జీలకర్ర, సన్నగా తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో గారెలు చేసి.. కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని టిష్యూ కాగితం మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. కరకరలాడే అలసంద వడలు కొబ్బరి లేదా పల్లీ పచ్చడితో తింటే వహ్వా అనిపిస్తాయి.

క్యారెట్ గులాబ్‌జామ్

కావలసినవి: పంచదార - 250 గ్రాములు, పాలు - 200 ఎం.ఎల్, యాలకులు - 4, క్యారెట్లు - 600 గ్రా, మిల్క్ పౌడర్ - 100 గ్రా, నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు, ఉప్మారవ్వ - 5 టేబుల్ స్పూన్లు, నూనె - వేయించేందుకు సరిపడా, పిస్తా పలుకులు - 2 స్పూన్లు

తయారీ: పంచదారలో 200 ఎం.ఎల్ నీళ్లు, యాలకులు చేర్చి సన్న సెగ మీద కలియతిప్పుతుండాలి. కొంచెం చిక్కగా అయ్యాక దించేసి పక్కనుంచాలి. క్యారెట్లు కడిగి.. పీల్ చేసి.. గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. క్యారెట్ ముద్దను వేయించాలి. అది వేగిన తర్వాత పాలు, రవ్వ జతచేసి.. కలియబెడుతుండాలి. పాలన్నీ ఇగిరిపోయి.. పొడిపొడిలాడుతున్నప్పుడు మిల్క్ పౌడర్ జోడించి.. ఉండలు కట్టకుండా కలపుతుండాలి. దగ్గరగా అయ్యాక సెగ తీసేసి.. ఆరేడు నిమిషాల పాటు చల్లారనివ్వాలి. ఈ మిశ్రమంతో చిన్న బాల్స్‌లా చేసి కాగుతున్న నూనెలో దోరగా వేయించాలి. వాటిని పంచదార సిరప్‌లో వేసి, పిస్తా పలుకులు చల్లాలి. అవి ఓ గంట నానితే చాలు.. నోరూరించే క్యారెట్ గులాబ్‌జామ్ రెడీ.

పనస పులావ్

కావలసినవి: బాస్మతి బియ్యం - 2 కప్పులు, పనసకాయ ముక్కలు - 3 కప్పులు, పెరుగు - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, నెయ్యి - టేబుల్ స్పూన్, ఉల్లిపాయలు - పెద్దవి 2, టొమాటో - 1, పుదీనా, కొత్తిమీర తరుగు - గుప్పెడు చొప్పున, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒకటిన్నర స్పూన్, పచ్చిమిర్చి - 4, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర, కచ్చాపచ్చా దంచిన మిరియాలు, పులావ్ పౌడర్ - స్పూన్ చొప్పున, పసుపు - అర స్పూన్, యాలకులు - 3, లవంగాలు - 5, దాల్చినచెక్క - అంగుళం ముక్క, స్టార్‌మొగ్గ - 1, జాపత్రి - కొద్దిగా, బిర్యానీ ఆకులు - 2, జీడిపప్పులు - 10, నిమ్మరసం - పావు స్పూన్

తయారీ: పనసకాయ ముక్కలను నీళ్లలో వేసి ఉంచాలి. బియ్యం కడిగి ఓ పావుగంట నానబెట్టాలి. కుక్కర్‌లో నూనె, నెయ్యి వేడిచేసి.. బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క, స్టార్‌మొగ్గ, యాలకులు, లవంగాలు, జాపత్రి, జీలకర్ర, మిరియాలు, జీడిపప్పులు, వేయాలి. అవి వేగాక పుదీనా, ఉల్లి తరుగు, టొమాటో, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు, పనసకాయ ముక్కలు జతచేసి.. కలియతిప్పుతుండాలి. అవి కాస్త వేగాక.. ధనియాల పొడి, గరంమసాలా, పసుపు, ఉప్పు, పులావ్ పౌడర్, పెరుగు వేసి కలపాలి. నిమిషం తర్వాత బియ్యం, తగినన్ని నీళ్లు జోడించి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. కుక్కర్ మూత తీసి.. కొత్తిమీర తరుగు, నిమ్మరసం చల్లితే పనస పులావ్ పూర్తయినట్టే. ఇందులోకి కీరదోస రైతా సూపర్‌గా ఉంటుంది. ఈ లెక్కల ప్రకారం అవసరమైనంత మోతాదులో చేసుకోవాలి.

కీళ్లనొప్పులను తగ్గిస్తాయివి!

ఆహారం ఆరోగ్యం

అనేక పదార్థాల్లో నువ్వులు ఉపయోగిస్తాం. ఇవి రుచిలోనే కాదు.. పోషకవిలువల పరంగానూ ఉంటాయి. అవేంటే.. ● నువ్వులను మన ఆహారంలో చేర్చుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ● ఎముకలకు పటుత్వం వస్తుంది. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ● ఆయుర్వేద వైద్యంలో వీటిని మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు. ● రక్త కణాల వృద్ధి చెందుతాయి. రక్తంలో చక్కెర స్థాయి క్రమంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. ● ముఖానికి మెరుపు వస్తుంది. చర్మం ముడతలు పడకుండా అరికడతాయి కాబట్టి వయసు మీదపడినట్టుకుండదు. ● నువ్వుల్లో ప్రొటీన్లు, విటమిన్లు, విస్తారంగా ఉంటాయి. ● వేయించిన నువ్వుల కంటే నానబెట్టిన లేదా మొలకెత్తినవి మరీ మంచిది.

ఆహా!

aha@eenadu.in

బ్రెడ్డు బంగాళదుంపలతో చిరుతిండి

పొరకవంట

మనందరికీ సాయంత్రమయ్యేసరికి ఏవో చిరుతిళ్లు కావాలనిపిస్తుంది. అలాంటప్పుడు మిర్చిబజ్జీ, సమోసా, పకోడీల్లాంటివి చేస్తాం లేదా తెప్పించుకుంటాం. ఎప్పుడూ అవేనా అనిపించకుండా కొంచెం ప్రత్యేకమైన స్నాక్స్ కావాలంటే 'ఆలూ ట్రయాంగిల్స్' బాగుంటాయి.

ఈ చిరుతిండి కోసం.. బంగాళదుంపలు - 4, బ్రెడ్ స్లైసులు - 6, ఉప్పు - రుచికి తగినంత, అల్లం పచ్చిమిర్చి ముద్ద - స్పూన్, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ - అర స్పూన్ చొప్పున, బియ్యప్పిండి - 2 టేబుల్ స్పూన్లు, మొక్కజొన్న పిండి - టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు - గుప్పెడు, నూనె - వేయించేందుకు సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో నీళ్లలో ముంచి తీసిన బ్రెడ్ స్లైసులను, ఉప్పు, అల్లం పచ్చిమిర్చి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ జతచేసి కలపాలి. ఇప్పుడు బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి కూడా వేసి ఉండలు కట్టకుండా ముద్దలా కలపాలి. ఈ మిశ్రమంతో కాస్త మందమైన రొట్టెలు చేసి.. త్రిభుజాల్లా కట్ చేయాలి. అన్నీ ఇలాగే చేశాక.. కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే.. కరకరలాడే చిరుతిండి సిద్ధమైపోతుంది. ఈ 'ఆలూ ట్రయాంగిల్స్' పల్లీ లేదా పుదీనా పచ్చడితో తింటే సూపర్‌గా ఉంటాయి. ఒకసారి ప్రయత్నించి చూడండి.. ఇంట్లో అందరికీ నచ్చేస్తాయి.

– వి.రోహిత, హైదరాబాద్

గౌడ/శెట్టిబలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/ శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/ శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (02 నవంబర్ 2025, ఆదివారం), రేపు (03 నవంబర్ 2025, సోమవారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ఎమ్మెల్యేలు ముప్పిడి వెంకటేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, బత్తుల బలరామకృష్ణ, డీపీవో మాధవరావు, ఏపీఈపీడీసీఎల్ కన్‌స్ట్రక్షన్ విభాగం ఏడీఈ టీవీఎస్ రామకృష్ణ

సేవలకు గుర్తింపు.. పురస్కారం వర్తింపు

మొంథా తుపాను వేళ.. వర్షాలు, ఈదురుగాలులకు జిల్లాలోని జనం అల్లాడిపోయారు. కూటమి ప్రభుత్వం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యటించాలని, బాధితులకు ధైర్యం చెప్పాలని సూచించింది. ఆ మేరకు ఎమ్మెల్యేలు తదితరులు నిత్యం ప్రభావిత ప్రాంతాల్లోనే ఉంటూ సేవలందించారు. విపత్తును ముందస్తు చర్యలతో ఎదుర్కోవడం, పునరావాస కేంద్రాల్లోని వారికి ఆహారం తదితర సౌకర్యాలు కల్పించడం, నిత్యావసరాల కిట్లు పంపిణీ వంటి చర్యలతో జనం హర్షం వ్యక్తం చేశారు. అందించిన సేవలకు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అమరావతిలో శనివారం తుపాను ఫైటర్ పురస్కారం అందుకున్నారు. ఆ చిత్రాలే ఇవి.

– న్యూస్‌టుడే బృందం

ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. జగన్ ప్యాలెస్‌లో కూర్చున్నారు: దుర్గేష్

మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్, పక్కన శేషారావు

నిడదవోలు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను పూర్తిగా ఖాళీ చేసి వెళ్లిందని, అయినా కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని శనివారం నిడదవోలు రంగా సుబ్బారావు, సత్యవతి కాపు కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సీఎం చంద్రబాబు వారి మధ్య ఉండి వారికి అండగా ఉంటే, వైకాపా అధినేత జగన్ మాత్రం బెంగుళూరు ప్యాలెస్‌లో కూర్చున్నారన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు మాట్లాడారు. పాలకవర్గ గౌరవాధ్యక్షుడిగా మంత్రి దుర్గేష్, అధ్యక్షుడిగా గాలింకి జిన్నాబాబు, ఉపాధ్యక్షురాలిగా పువ్వుల రతీదేవి, సభ్యులుగా కోరశిఖ వెంకటేశ్వరరావు, మారిశెట్టి మీనాక్షి, నల్లూరి అరుణ, పోతబత్తుల శ్రీనివాసరావు, వాకా సత్యనారాయణ, కడలి హేమలత, దిద్దే అరుణకుమారి, దాసం సూర్యసుబ్రహ్మణ్యం, సంగీత పార్వతిదేవి, కాసగాని సతీష్, దేవళ్ల సత్యశైలజ, కారుమూరి శేషుబాబు, హనుమంతు వెంకన్న, వాకా సురేష్‌లు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, పట్టణ తెదేపా, జనసేన, భాజపా అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్, మోర్త ప్రమోద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

పుష్కరిణి ప్రారంభానికి సిద్ధం

గోకవరం, న్యూస్‌టుడే: గుమ్మళ్లదొడ్డి శ్రీరామగిరి దిగువన నూతనంగా నిర్మించిన పుష్కరిణి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అహోబిల రామానుజజీయర్ స్వామి వారి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు.

మాతృభాషపై పట్టు సాధిస్తేనే నైపుణ్యం

మాతృభాషపై పట్టుసాధించినప్పుడే ఆంగ్లభాషా నైపుణ్యం పెరుగుతుందని రచయిత పరస రాధాకృష్ణ తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని శనివారం తాళ్లపూడిలోని సెయింట్ యూజిన్ పాఠశాలలో తెలుగుభాషా ప్రావీణ్యంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. భాషకు ఎనలేని సేవలు చేసిన ప్రముఖులు, చిన్నారులకు అర్థమయ్యే కవితలు, కథలను వివరించారు. చిన్నారులు చేసిన ప్రసంగాలు, వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.

– న్యూస్‌టుడే, తాళ్లపూడి

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

రాజ్యలక్ష్మి కళాశాలలో ఉద్యోగమేళా

రాజమహేంద్రవరం సాంస్కృతికం : కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఉద్యోగమేళా నిర్వహించారు. ప్రిన్సిపల్ రాఘవ కుమారి నిర్వహణ, ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్ నీరజ పర్యవేక్షణలో అనుదీప్ ఫౌండేషన్ సహకారంతో జరిగిన కార్యక్రమంలో ఎంబీ కెరీర్ సొల్యూషన్స్, టాటా ఎలక్ట్రానిక్స్, సీపీఐ డేటా సర్వీసెస్ తదితర సంస్థల హెచ్‌ఆర్‌లు హాజరై అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. 260 మంది విద్యార్థులు హాజరైన ఉద్యోగమేళాలో ఎంపికైన వారి జాబితా సోమవారం విడుదల చేస్తామని ప్రిన్సిపల్ తెలిపారు.

రూ.30 లక్షల హాష్ ఆయిల్ స్వాధీనం

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.30 లక్షల విలువైన 2,350 గ్రాముల హాష్ ఆయిల్ (గంజాయి నూనె), కారు స్వాధీనం చేసుకున్నామని ఖమ్మం జిల్లా రఘునాథపాలెం ఇన్‌స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. ఖమ్మం-ఇల్లెందు ప్రధాన రహదారిలోని యాపిల్ సెంటర్‌లో శనివారం వాహన తనిఖీలు చేపట్టామన్నారు. ఈక్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన కారులోని ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా 2,350 గ్రాముల హాష్ ఆయిల్ లభించిందన్నారు. దీని ధర బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.30 లక్షలు ఉంటుందన్నారు. కారులోని రాజమహేంద్రవరానికి చెందిన జానకిరాములు(జాని), ఖమ్మం నగర శివారు వైఎస్ఆర్ కాలనీకి చెందిన కొత్త రాములను అదుపులోకి తీసుకొని, హాష్ ఆయిల్‌తో పాటు కారు స్వాధీనం చేసుకొని న్యాయస్థానంలో హాజరు పరిచామని ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. రెండు రోజుల క్రితమే వీరి నుంచి ఆయిల్ కొనుగోలు చేసి సేవించేందుకు ప్రయత్నిస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

జిల్లా విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి మహాలక్ష్మిరావు మృతి



గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా వినియోగదారుల ఫోరం తొలి అధ్యక్షుడు, అనంతపురం జిల్లా విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి కాండ్రేగుల మహాలక్ష్మిరావు గుంటూరులో మృతి చెందారు. బాధ్యతల నుంచి విరమణ పొందాక ఆయన రాజమహేంద్రవరంలో స్థిరపడ్డారు. గుంటూరు జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షుడిగా మంచి గుర్తింపు పొందారు. వృద్ధాప్య సమస్యలతో అస్వస్థతకు గురైన ఆయన గుంటూరులో అదనపు జిల్లా జడ్జిగా విధులు నిర్వహిస్తున్న తన కుమార్తె నీలిమ వద్దకు వచ్చారు. నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం వేకువజామున మృతి చెందారు. అదనపు జిల్లా జడ్జిలు వీఏఎల్ సత్యవతి, ఆర్.శరత్‌బాబు, షమ్మి, ఫర్మీన్ సుల్తానాబేగం, కుముదిని తదితరులు నివాళులర్పించారు. అనంతరం రాజమహేంద్రవరానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. అక్కడి అదనపు జిల్లా జడ్జిలు ఎల్.వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

కాలువలో ఫార్మసీ విద్యార్థి మృతదేహం

గోకవరం, న్యూస్‌టుడే: రాత్రి సమయంలో ఇంటి నుంచి బయలుదేరిన యువకుడు పోలవరం కాలువలో శవమై కనిపించాడు. వివరాలివీ.. గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చెందిన కామిశెట్టి పుష్పభగవాన్(22) డీ.ఫార్మసీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం రాత్రి శివాలయానికి వెళ్లివస్తానని ఇంటి నుంచి బయలుదేరాడు. అర్ధరాత్రి దాటినా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు గాలింపు ప్రారంభించారు. అదే సమయంలో గ్రామశివారున పోలవరం కాలువ గట్టుపై ద్విచక్రవాహనంతో పాటు అతడి చరవాణిని గుర్తించారు. దీంతో కాలువలో గాలించగా శనివారం ఉదయం యువకుడి మృతదేహం బయటపడింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రేమ వ్యవహారం కారణంగా ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు. ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని విచారణ చేస్తున్నారు. మృతుడికి తల్లిదండ్రులు, సోదరుడు ఉన్నారు.

బస్సు కింద పడి ప్రయాణికుడి దుర్మరణం

గోకవరం, న్యూస్‌టుడే: బస్సు ఎక్కబోయి ప్రమాదవశాత్తు అదే బస్సు కింద పడి ప్రయాణికుడు మృతి చెందాడు. వివరాలివీ.. అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం జడేరు గ్రామానికి చెందిన షేక్ సాయిబాబా(55) గోకవరంలో అల్లుడి ఇంటికి వచ్చాడు. తన ఇంటికి వెళ్లేందుకు శనివారం తిరుగు ప్రయాణమైన సాయిబాబా తూర్పుగోదావరి జిల్లా గోకవరం డిపోలో అడ్డతీగల వెళ్లే బస్సు ఎక్కాడు. కొత్తపల్లిలో బస్టాండు వద్ద బస్సు ఆగగా కిందకు దిగాడు. మరలా తిరిగి బస్సు ఎక్కే సమయంలో కాలు జారి పడిపోయాడు. డ్రైవర్ గమనించక కొంత దూరం ఈడ్చుకుపోవడంతో వెనక టైరు కింద పడి కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. వెంటనే స్థానికులు 108 కు సమాచారం అందించగా వారు వచ్చే లోపే మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రైలు నుంచి జారిపడి మృతి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని ప్రయాణికుడు మృతి చెందాడు. ద్వారపూడి రైల్వేస్టేషన్ వద్ద శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజమహేంద్రవరం జీఆర్పీ హెచ్‌సీ విజయభాస్కరరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులోని వెను జనరల్ బోగీలో ప్రయాణిస్తున్న 43 ఏళ్ల వ్యక్తి రైలు ద్వారపూడి రైల్వేస్టేషన్ వద్దకు వచ్చేసరికి ప్రమాదవశాత్తు జారి కింద పట్టాలపై పడ్డాడు. తీవ్రగాయాల పాలైన అతడిని అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. అతడి జేబులో సామర్లకోట నుంచి సికింద్రాబాద్‌కు, సికింద్రాబాద్ నుంచి అనపర్తి వరకు తీసుకున్న జనరల్ టికెట్లు ఉన్నాయి. మృతుడు ఎవరు? ఏప్రాంతం వాడనేది ఇంకా తెలియలేదు. ఒంటిపై నీలం జీన్ ప్యాంట్, లేతనీలం రంగు చొక్కా ధరించి ఉన్నాడు. వివరాలు తెలిసినవారు 0883-2442821, 9959763463 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని హెచ్‌సీ కోరారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

రాజమహేంద్రవరం

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో) దేవీచౌక్: టమాట-22, వంకాయలు నలుపు-32/ గులాబీ-58/ తెలుపు-38/దొమ్మేరు-60, బెండ-46, కాకర-28, బీర పందిరి-42, దొండ-36, క్యారెట్-56, బీట్‌రూట్-50, గోరు చిక్కుళ్లు-42, దోస-30.

అంతర్జాతీయ విద్యా అవకాశాలపై కార్యశాల

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వాణిజ్యశాస్త్రం, మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ విద్యా అవకాశాలపై కార్యశాల నిర్వహించారు. రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన ఎస్‌బీఏ విశ్వవిద్యాలయం డిప్యూటీ మేనేజర్ సందీప్ సమల వ్యాపార రంగంలోని మార్పులు, అంతర్జాతీయ కెరీర్‌కు సిద్ధం కావడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే గ్లోబల్ లెర్నింగ్ అవకాశాలను అన్వేషించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ మీవీ సత్యనారాయణ, డాక్టర్ ఎ.ఎ.అన్నపూర్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

కంబాలచెరువు, న్యూస్‌టుడే: విధుల్లో ఉన్నప్పుడు చేసిన సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ పేర్కొన్నారు. ఏఆర్ హెచ్‌సీగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ముఖలింగం దంపతులను జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు ఎన్‌బీఎం మురళీకృష్ణ, ఎవీ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

కాతేరులో ఉచిత వైద్య శిబిరం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కాతేరులో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవ శిబిరంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి, శ్రీసాయి దంత వైద్యశాల, డాక్టర్ నీరజ డయాబెటిక్ ఆసుపత్రి వైద్యులు పాల్గొని సుమారు వంద మంది గ్రామస్థులకు దంత, కంటి, షుగర్, బీపీ పరీక్షలు చేశారు. తెదేపా నాయకులు నున్న కృష్ణ, గంగిన హనుమంతరావు, గంగిన వెంకయ్య చౌదరి తదితరులు హాజరై విద్యార్థులను అభినందించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు ఎం.కన్నారావు, కె.వీరలక్ష్మి, వెంకయమ్మ, దుర్గాప్రసాద్, రాఘవ్ తదితరులు పర్యవేక్షించారు.

తాగునీటి సరఫరాలో అవాంతరాలు అధిగమించాలి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: నగరంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందుల విషయంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. శనివారం పుష్కర ఘాట్ వద్ద హెడ్ వాటర్ వర్క్స్‌ను పరిశీలించారు. నీటిని శుద్ధీకరణ విధానాలను పరిశీలించారు. ల్యాబ్‌లో నీటి పరీక్షలు, క్లోరినేషన్ పరిమాణాలను తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాలో అవాంతరాలను అధిగమించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ మాధవి, డీఈ సత్యనారాయణ, ఏఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వీనుల విందుగా శివపద గానామృతం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరానికి చెందిన గాయకుడు దేవులపల్లి గోపీకిశోర్ శివపద సంకీర్తన వీనుల విందుగా ఆలపించి శ్రోతలను అలరించారు. శనివారం సాయంత్రం గోదావరి గట్టున ఉన్న శ్రీత్యాగరాజ నారాయణదాసు సేవా సమితి ప్రాంగణంలో శ్రీసద్గురు సన్నిధి నెలవారీ శాస్త్రీయ సంగీత, నృత్య సంస్థ ఆధ్వర్యంలో శివపద గానామృతం జరిగింది. తితిదే కళాకారులు కె.శంకర్ వేమూరి, బి.కె.భరద్వాజ కిషోర్, పి.పాండురంగారావు తబలాపై వాయిద్య సహకారం అందించారు.

కృష్ణశాస్త్రి కవిత్వం అపురూపం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: కృష్ణశాస్త్రి రాసిన భావ కవిత్వ గీతాల్లోని లాలిత్యం అపురూపమని ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం అన్నారు. శనివారం కళాశాల తెలుగుశాఖ, కళాగౌతమి సంయుక్త ఆధ్వర్యంలో దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి సంజీవరావు, వైస్ ప్రిన్సిపల్ స్వర్ణశ్రీ, అధ్యాపకులు రాజేశ్‌కుమార్, పల్లి సుధ, జె.సుగుణ తదితరులు కృష్ణశాస్త్రి చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.

శెట్టిబలిజ సంఘ నాయకుల సమావేశం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాష్ట్ర శెట్టిబలిజ సంక్షేమ సంఘం నాయకులు శనివారం నగరంలోని తిలక్‌రోడ్డులో సమావేశమయ్యారు. సంఘ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. గత నెల 26న నగర శివారులోని చెరుకూరి తోటలో నిర్వహించిన శెట్టిబలిజ కార్తిక వనమహోత్సవం, సంఘీయుల ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమాల విజయవంతానికి కృషి చేసిన నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఆటో మేళా కాదండి..!

ఇదేదో ఆటో మేళా అనుకుంటే పొరపాటే. వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి ప్రతి శనివారం వెంకన్న దర్శనానికొచ్చే భక్తులను వాడపల్లి తీసుకెళ్లేందుకు ఇక్కడ స్టేషన్ బయట ఇలా సుమారు యాభై వరకు కిరాయి ఆటోలు సిద్ధంగా ఉంటున్నాయి. గవర్నమెంట్ రైల్వే పోలీసు స్టేషన్ నుంచి పాత ఆర్.ఎం.ఎస్ కార్యాలయం వరకు ఒకదాని వెనుక ఒకటి వరుసలో నిలుపుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

పక్కకెళితే ప్రమాదమే

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రెండో గేటు వద్ద డ్రెయినేజీపై పలకలు లేక ప్రమాదకరంగా ఉంది. గతంలో చుట్టూ కట్టిన తెర వర్షాలు, గాలులకు అది తొలగిపోయింది. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాలు, విద్యార్థులతో రద్దీగా ఉంటుంది. ఏమరపాటుగా పక్కకు వెళితే కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. మరమ్మతులు చేపట్టాలని నగర వాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

తాకితే షాకే

స్థానిక అప్సర థియేటర్ రోడ్డులోని సోమాలమ్మగుడి వీధిలో విద్యుత్తు స్తంభానికి ఏర్పాటు చేసిన ఫ్యూజు బాక్స్ మూత లేకుండా ప్రమాదకరంగా ఉంది. తెలియక ఎవరైనా తాకితే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూత ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, దేవీచౌక్

పోటీల్లో పాల్గొన్న అక్షర శ్రీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు

విజేతలతో పాఠశాల యాజమాన్యం

చిత్రాలు గీసి.. బహుమతులు సాధించి..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక తిలక్ రోడ్డులోని అక్షర శ్రీ విద్యానికేతన్ స్కూల్లో శనివారం చిత్రలేఖన పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ టి.నాగరత్నం మాట్లాడుతూ పోటీలతో విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీయవచ్చన్నారు. పిల్లల్లో దాగున్న ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ఈ పోటీల్లో ఎస్.వనజాక్షియ (8వ తరగతి), సీహెచ్.తేజశ్రీ (9వ తరగతి), టి.ఉదయశ్రీ (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల డైరెక్టర్ టి.నాగరత్నం, ప్రిన్సిపల్ ఎస్.లావణ్య చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ పోటీలకు టి.భారతి, ఎస్.శాంతి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జరిగిన చిత్రలేఖన పోటీల్లో కె.దివ్య (బైపీసీ, ద్వితీయ సంవత్సరం), పి.యశ్వంత్ (ఎంపీసీ, ప్రథమ సంవత్సరం), షేక్ రీమా (ఏఐ, ప్రథమ సంవత్సరం) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ఆర్ఐఓ, కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్‌వీఎల్ నరసింహం, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పి.త్రినాథరాజా చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా మంజువేణి, వి.సత్యవాణి వ్యవహరించారు.

విజేతలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

అమరజీవికి నివాళి

ఏవీఏ రోడ్డు, రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా స్థానిక మెయిన్‌రోడ్‌లోని కందుకూరి వీరేశలింగం పురమందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జూబ్లీ గ్రంథాలయ కార్యదర్శి ఆకుల వీర్రాజు, టౌన్ హాల్ కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, లంక సత్యనారాయణ భరద్వాజ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ★ మెయిన్‌రోడ్డులోని అమరజీవి విగ్రహానికి విద్యార్థులతో కలిసి రాజమహేంద్రి విద్యాసంస్థల ఛైర్మన్ టి.కె.విశ్వేశ్వరరెడ్డి పూలమాలవేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపల్ ప్రసాద్, దంటు వీరవెంకటరావు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి

WANTED STAFF
● Wanted Full Time Teacher, Those who Can Handle 9th & 10th Physical Science & Maths Subjects (Both).
● High School N.S. Teacher
St. Don Bosco's E.M. High School
Kondaguntur, Kesavaram Road, Bommuru, Rajahmundry Rural
86882 14757
95026 90900

అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి

టి.నగర్, న్యూస్‌టుడే: అవినీతి నిర్మూలనకు ఉద్యోగులు కృషి చేయాలని ఏసీబీ డీఎస్పీ ఎం.కిషోర్ కుమార్ తెలిపారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆర్టీఓ కార్యాలయంలో అవినీతి నిరోధక చట్టాలు, ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతలపై ఒక్కరోజు కార్యశాల నిర్వహించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెవెన్యూ, ట్రెజరీ, పోలీసు, పౌర సరఫరాలు, ట్రాన్స్‌పోర్టు తదితర శాఖల్లో ప్రజా సేవలు అందించాలన్నారు. అవినీతి లేని పరిపాలన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు ఎన్.వి.భాస్కర రావు, వాసు కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానదాయకంగా క్విజ్ పోటీలు

విజేతలతో డీఎస్పీ విద్య, శేషారావు తదితరులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం నామవరం రోడ్డులోని ఆదిత్య టెక్ ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం సాయంత్రం 'విజ్ కిడ్ క్విజ్' పోటీలు నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి, ప్రిన్సిపల్ లిసామార్క్ బర్డన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు ముఖ్య అతిథిగా ఈస్ట్ జోన్ డీఎస్పీ బి.విద్య హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 20 పాఠశాలల నుంచి హాజరైన 350 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో బృందాల వారీగా జరిగిన పోటీలకు ఆజయ్ పూనియా క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించారు. ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయన్నారు. డీఎస్పీ బి.విద్య మాట్లాడుతూ విజ్ఞానం, వినోదం, ఆనందం మేళవించిన పంచే విధంగా క్విజ్ పోటీలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. అతిథి చేతుల మీదుగా విజేతలకు రూ. 3 లక్షల విలువైన ల్యాప్‌టాప్స్, సైకిళ్లు, నగదు బహుమతులను ప్రదానం చేశారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ఎంచుకున్న రంగంలో రాణించాలని ఈగల్ టీం సీఐ సూర్యమోహన్ సూచించారు. శనివారం తాడితోటలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ యువత దేశ భవితకు రథసారథులన్నారు. రేపటి తరం కోసం గంజాయి రహిత సమాజం, మన గ్రామం మాదకద్రవ్య రహిత గ్రామం తదితర ప్లకార్డులు ఆవిష్కరించారు. ఈగల్ టీం ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్, జి.వి.ఎస్.నాగేశ్వరరావు, బి.విమల, దయానందబాబు పాల్గొన్నారు.

బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

సరకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

టి.నగర్, న్యూస్‌టుడే: విపత్తుల సమయంలో కూటమి ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శనివారం ఆల్కట్ గార్డెన్స్ వద్ద తుపాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి విపత్తు సమయంలో సమయస్ఫూర్తిగా వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాపారావు, పౌరసరఫరాల డీటీ నాగలక్ష్మి, రొంపిచర్ల ఆంటోనీ, రమేష్, ప్రసాద్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

దేవీచౌక్: అత్యవసర మరమ్మతుల నిమిత్తం ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పుష్కరాలరేవు, గోదావరి గట్టు, హెడ్ వాటర్‌వర్క్స్, ఈపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం, ఉల్లితోట వీధి, టి.నగర్, అజ్జరపువారి వీధి, బారువారి వీధి, ఇస్కాన్ గుడి ప్రాంతం, రంభ, ఊర్వశి థియేటర్ల దిగువ ప్రాంతం, కంచుమర్తివారి వీధి, గొల్లవీధి, కృష్ణుడిగుడి వీధి, మంగళవారపుపేట, ట్రైనింగ్ కళాశాల వెనుక భాగం, జెట్టి కాంప్లెక్స్, కుమ్మరి వీధి, శ్యామలాంబ రోడ్డు, భావనరుషి గుడి వీధి ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

నిత్యాన్నదానానికి నవ దంపతులు రూ.1.80 లక్షల వితరణ

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి నవదంపతులు రూ.1.80 లక్షలు విరాళాన్ని శనివారం అందించారు. రాజమహేంద్రవరానికి చెందిన రామ్, మాణిక్యలు ఈ విరాళాన్ని ఇచ్చారు. దాతకు నిత్యాన్నదాన పత్రాన్ని ఛైర్మన్ ఐ.వి. రోహిత్ అందించి సత్యదేవుని ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి స్వామి ప్రసాదం అందించారు.

దాతలకు నిత్యాన్నదాన పత్రాన్ని అందిస్తున్న ఛైర్మన్ రోహిత్

విద్యార్థినుల క్షేత్ర పర్యటన

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వృక్షశాస్త్ర విభాగం సేంద్రియ వ్యవసాయశాఖ విద్యార్థులు శనివారం కలవలపల్లి తాడిమళ్లలోని గొల్లపూడి మురళీకృష్ణ పామ్ అండ్ నర్సరీ, కొవ్వూరులోని అరటి పరిశోధన కేంద్రాలను సందర్శించారు. అక్కడ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకున్నారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థులు స్వయం వ్యవస్థాపకులుగా ఎదిగేందుకు దోహదపడతాయన్నారు.

ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడిపై కేసు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరంలోని ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఓ బాలికను ప్రేమ పేరుతో ఓ డిగ్రీ చదువుతున్న యువకుడు వేధిస్తున్నాడు. దీనిపై బాలిక, ఆమె తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించడంతో శనివారం కేసు నమోదు చేశారు.

రైతులకు ఉచిత పంట బీమా అమలుచేయాలి

దేవీచౌక్ : మొంథా తుపాన్ కారణంగా నష్టపోయిన రాష్ట్రంలోని రైతులకు ఉచిత పంట బీమా అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరాన్ని పుష్కరాల నాటికి బెగ్గర్స్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మార్టిన్ లూథర్, జేటీ రామారావు, బిల్డర్ బాబి, బత్తిన చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు పురస్కారాలు

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పీజీ సెట్-2025లో ఒకటి నుంచి 100 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శనివారం బంగారు ప్రశంసా పతకాలు పురస్కారాలు అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ అవార్డులు పొందిన విద్యార్థులు మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ నెల 18న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా కళాశాలలో నూతన భవనాలను ప్రారంభిస్తామన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ముఖ్య మాధవ్ మాట్లాడారు. తొలుత బంగారు ప్రశంసా పతకాల దాతలుగా నిలిచిన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మూర్తి, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు గద్దె సుధాకర్, ఎస్ఎస్ఆర్ భార్గవ్, ఎస్.విజయలక్ష్మి, కె.వరప్రసాద్, వై.విజయలక్ష్మి, సత్య శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ★ 24వ డివిజన్‌లో అర్హులకు ఎమ్మెల్యే శ్రీనివాస్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే శ్రీనివాస్, ప్రిన్సిపల్, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు

పార్టీ పదవులకు రాధాకృష్ణ రాజీనామా

టి.నగర్, న్యూస్‌టుడే: పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు నగర తెదేపా ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధాకృష్ణ ప్రకటించారు. ఈ మేరకు శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఆయన 21, 22, 23, 24, 25 డివిజన్ల క్లస్టర్ ఇన్‌ఛార్జిగా కూడా వ్యవహరిస్తున్నారు. వ్యక్తిగత కారణాలు వల్ల పదవులకు న్యాయం చేయలేకపోతున్నట్లు పేర్కొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపినవారికి జైలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందిపై రాజమహేంద్రవరం ట్రాఫిక్ సీఐ మహ్మద్ అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో కేసులు నమోదు చేశారు. నిందితులను మూడో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా ఎనిమిది మందికి రూ.10 వేలు చొప్పున జరిమానా, ముగ్గురికి ఒక రోజు, ఒకరికి రెండు రోజులు, ఇంకొకరికి రోజులు జైలు శిక్ష విధించినట్లు జిల్లా పోలీసు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

DCA
DIPLOMA IN COMPUTER APPLICATIONS
Fundamentals of Computers: Introduction to computer systems & operations.
Operating System: Knowledge on Operating system
MS Office Applications: Word, Excel & PowerPoint.
Internet Applications: Based of web browsing and online tools.
Duration: 45 Days
Eligibility: 10th Pass/Inter Pass/Fail
PRA PATIENT RELATIONS ASSOCIATE Duration: 90 Days Eligibility: Degree
PA PHARMACY ASSISTANT Duration: 60 Days Eligibility: Intermediate (Science Group)
Bollineni Medskills (A Unit of Aditya Educational Society)

ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు డిప్లమా పారామెడికల్ కోర్సులలో అడ్మిషన్లు జరుగుచున్నవి
Bollineni Hospital Campus RAJAMAHENDRAVARAM-533103
Visit our Website : www.bollinenimedskills.in
7337362530, 7337555290

అమృతమూర్తికి అశ్రునివాళి



జననం: 19-07-1946 మరణం: 23-10-2025
కీ॥శే॥ శ్రీ బొలిశెట్టి సత్యనారాయణమూర్తి గారు
వ్యవస్థాపక అధ్యక్షులు: శ్రీ వాసవి వైశ్య దీపిక (R)
రాజమహేంద్రవరం
బొలిశెట్టి వారి ఇంట భోళా శంకరునిగా జన్మించి, చెరగని చిరునవ్వే ఆభరణంగా, బంధుమిత్రుల ఎడ అపరిమితమైన ప్రేమ, అభిమానాలను చూపించే మంచి వ్యక్తిగా, లక్ష్మీదేవి ప్రతిరూపమైన వరలక్ష్మి గారిని అర్ధాంగిగా చేపట్టి, ఆణిముత్యాలు వంటి ఇద్దరు అబ్బాయిలకు, ఇద్దరు అమ్మాయిలకు జన్మనిచ్చి, నవరత్నాల వంటి తొమ్మిదిమంది మనుమలు, మనుమరాళ్లుతో మరియు మునిమనుమలుతో ఆనందకర జీవనం గడిపిన ధన్యజీవి మీరు..! అంగుష్ట మాత్రుడుగా వ్యాపారాన్ని ప్రారంభించి, వామనుడిలా వ్యాపారాన్ని దశదిశలా వ్యాపింపచేసి, ఎందరికో ఆదర్శప్రాయుడు అయ్యారు..!
వాసవిమాత ఎడల అపారమైన భక్తి భావంతో, అందరినీ ఒప్పించి, రాజమండ్రి నగరాన భవ్యమైన వాసవీమాత ఆలయాన్ని నిర్మించి, నగరంలో వాసవీమాతపై భక్తి ప్రాచుర్యం పెంచిన ఘనులు మీరు..!
ఎనిమిది పదుల ఆనందకర జీవితాన్ని గడిపి, వాసవి మాత కృపతో అతి సునాయాసంగా అమ్మవారి సన్నిధికి చేరిన ధన్యులు మీరు..!
సదా మీ ఆశయాలతో నడిచే...
కుమారులు: బొలిశెట్టి శ్రీనివాసు - కోడళ్లు: శ్రీదేవి
బొలిశెట్టి త్రినాథ వెంకట శ్రీరామమూర్తి (చిట్టిబాబు) - లక్ష్మీకృష్ణకుమారి
కుమార్తెలు: గ్రంధి భాగ్యలక్ష్మి - అల్లుళ్లు: గ్రంధి పోలయ్య
చొప్పెర్ల బాలత్రిపుర సుందరి - చొప్పెర్ల నారాయణ
మనుమలు: బొలిశెట్టి సాయిసందీప్, బొలిశెట్టి సాయి సత్యస్వరూప్ మనుమరాండ్రు: రాఘు శ్రీహిత, హారిక శ్రీలక్ష్మి అండాల్
మనుమరాలు: వసంత లక్ష్మీ ప్రియ, వాసవి కన్యకాపరమేశ్వరి మనుమలు: తమ్మన పాండురంగ అఖిలేష్, వృద్దగిరి కల్కి సత్యసాయి ప్రవీణ్
మునిమనుమలు: తక్షణ వాసవి రాణి, జోషిత్ నందా, శ్రీవాసవి సియెరా
పెద్దకర్మ: ది.2-11-2025 ఆదివారం, రాజమండ్రి, ఇన్నీసుపేటలో మా స్వగృహమునందు జరుగును.

15వ వర్ధంతి

మా అభివృద్ధికి అహర్నిశలూ కృషిచేసిన దైవ సమానులు, పూజ్యులు శ్రీ నూలి ఉదయ భాస్కరరావు గారు మమ్ము వీడి 15 సంవత్సరముల కాలమైనను వారి జ్ఞాపకాలే మాకు స్ఫూర్తి. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ శ్రీ నూలి ఉదయ భాస్కరరావు గారు
వ్యవస్థాపకులు: శ్రీ ప్రసాద్ గ్యాస్ కంపెనీ రాజమండ్రి
కుటుంబసభ్యులు

అమృతమూర్తికి అశ్రునివాళి

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలుకరిస్తూ, మా కుటుంబ శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమించిన శ్రీ మాశిన వీర్రాజు గారి మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రీ మాశిన వీర్రాజు (బాబ్జి) గారు
జననం: 15-05-1949 మరణం: 26-10-2025
రాజమహేంద్రవరం
భార్య : మాశిన లక్ష్మి
కుమారులు: మాశిన సతీష్, మాశిన రాజేష్ - కోడళ్లు: నూతన్, శాలిని - మనుమలు: అమృత, ఆర్యన్, ఇషా, దియ
అన్నయ్య: మాశిన బాలాజీరావు - వదిన: కళ్యాణి
తమ్ముడు: మాశిన రంగారావు - మరదలు: శారద
చెల్లెలు: చావలాల సరస్వతి - బావ: శ్రీరామచంద్రరావు (లేటు)
మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు
పెద్దకర్మ: తేది. 05-11-2025 బుధవారం లీలా పెవిలియన్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం నందు జరుగును. 98666 25999

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

రాజానగరం: ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న వారికి శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులు అందరికీ మేలు జరిగేలా సర్కారు కృషి చేస్తోందన్నారు. సుమారు రూ.4.67 లక్షలు విలువైన చెక్కులు అందించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల అందజేత

బిక్కవోలు: నూతనంగా మంజూరైన స్పౌజ్ పింఛన్లను తెదేపా యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. బలభద్రపురం రెండో సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అందించారు. మండలంలో మొత్తం 12 మందికి కొత్తగా మంజూరు అయ్యాయన్నారు. ఎంపీపీ తేతలి సుమ, సర్పంచి రామారావు, సొసైటీ అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. తుపాను బాధితులైన 24 కుటుంబాలకు 25 కిలోల బియ్యం, నూనె, కందిపప్పు చొప్పున అందించారు.

రామవరం వెళ్లి అందజేత

మోరంపూడి: పిడింగొయ్యి పంచాయతీ కవలగొయ్యికి చెందిన నీలపాల సూర్యనారాయణ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స నిమిత్తం జగ్గంపేట నియోజకవర్గం రామవరంలోని కుమార్తె ఇంటికి వెళ్లారు. ఈ క్రమంలో సిబ్బంది షేక్ కరీముల్లా రామవరం వెళ్లి పింఛను అందజేశారు. లబ్ధిదారుడు, కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

కష్టం కరిగింది.. కన్నీరే మిగిలింది..

బిక్కవోలు, న్యూస్‌టుడే: మొంథా తుపాను రైతుల్ని తీవ్రంగా దెబ్బతీసింది. పెద్దగా వర్షాలు లేకపోయినా ఈదురుగాలులు, చిరుజల్లులకు వరి తడిసి నేలవాలింది. బిక్కవోలు, పెదపూడి, రంగంపేట, అనపర్తి మండలాల్లో సుమారు 31,449 ఎకరాల్లో వరి వేశారు. అందులో 25,000 ఎకరాలు స్వర్ణ రకమే పండిస్తున్నారు. ఇవి త్వరగా నేలవాలగా, మిగిలిన వాటి మీద సైతం ప్రభావం ఉంది. అనపర్తి నియోజకవర్గంలో ప్రాథమికంగా అంచనా వేస్తుండగా మిగిలిన ప్రాంతాల్లోనూ గణన చేస్తున్నారు.

పంట విస్తీర్ణం ఇలా

మండలం	ఎకరాల్లో
బిక్కవోలు	15,041
కోరుకొండ	14,351
సీతానగరం	14,048
రాజానగరం	11,046
అనపర్తి	8,900
రంగంపేట	7,508
కడియం	5,005
రా.గ్రామీణం	3,501

ఎకరాకు పది బస్తాల నష్టం..

అనపర్తి నియోజకవర్గంలో నేలవాలిన వరిలో ఎకరానికి పది బస్తాల చొప్పున నష్టం వాటిల్లుతుందని రైతులు, వ్యవసాయశాఖ చెబుతోంది. సాధారణంగా ఎకరాకు 35 బస్తాల దిగుబడి వస్తుంది. ఎకరాకు 10 బస్తాల చొప్పున 31,449 ఎకరాల నుంచి 3,14,490 బస్తాల దిగుబడి కోల్పోయారు. 75 కిలోల బస్తాకు ప్రభుత్వ ధరగా రూ.1,776.75 నిర్ణయించారు. ఈ లెక్కన రూ.55.77 కోట్లు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. కొన్నిచోట్ల పంట మొలకలు వచ్చి దెబ్బతింది. ఇది కోసేందుకు సైతం పనికి రాదు. దీంతో నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది.

బిక్కవోలులో నేలవాలిన వరిచేను

అదనంగా రూ.15వేల ఖర్చు..

సాధారణంగా యంత్రాల సాయంతో పంట కోస్తారు. దీనికి రూ.4,500 ఖర్చు అవుతుంది. వరి నేలవాలిన తర్వాత యంత్రాలతో కోత సాధ్యం కాదు. కూలీలతో చేయించాల్సిందే. ఎకరాకు 15 మంది అవసరం అవుతారు. ఈ లెక్కన సుమారు రూ.10,500 ఖర్చు అవుతుంది. మాసూళ్లకు అదనంగా రూ.4,500 అవసరం. ఈ లెక్కన రూ.15వేలు అవసరం. 31,449 ఎకరాలకు రూ.33 కోట్లు భరించాల్సిందే. ఇది మరింత పెరుగుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి.

పంట కొంటారో లేదో..

నాలుగు ఎకరాల్లో సాగు చేస్తున్నా. వరి నేలవాలి గింజ మొలకెత్తింది. కోసిన తర్వాత పంట కొంటారో లేదో తెలియని పరిస్థితి. మొంథా తుపాను మాపై మోయలేని భారం మోపింది.

- గంగుమళ్ల శ్రీను, మెల్లూరు

పూర్తిగా నష్టపోయాను..

వాలిన చేనులో గింజ పండిపోవటంతో చాలావరకు రాలి పోయింది. మరి కొంత మొలకెత్తింది. ఇదే అవకాశంగా మిల్లర్లు తమకు నచ్చిన ధర చెబుతారు. పెట్టుబడి కూడా రాదు. పూర్తిగా నష్టపోయాను.

- వెంకటరెడ్డి, కొప్పవరం

ఆర్థిక ప్రణాళికపై అవగాహన

రాజానగరం, న్యూస్‌టుడే: ఆర్థిక ప్రణాళికపై అవగాహన కలిగి ఉండాలని ఎల్‌ఐసీ రాజమహేంద్రవరం గ్రామీణం బ్రాంచ్ మేనేజర్ రఘుకుమార్ పేర్కొన్నారు. ప్రజలు ఆర్థిక భద్రతతో పాటు పెట్టుబడులపై మంచి వృద్ధిని అందిస్తున్న సంస్థగా ఎల్‌ఐసీ ప్రథమస్థానంలో ఉందన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా రాజానగరం జడ్పీ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జీవిత బీమా కార్యకలాపాలలో పారదర్శకత పెంచేందుకు, అవినీతి నివారణకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏబీఎం అబ్రహం, డెవలప్‌మెంట్ అధికారి వై.కోటేశ్వరప్రసాద్, సాయిబాబా, పి.నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

WANTED STAFF
● Wanted Full Time Teacher, Those who Can Handle 9th & 10th Physical Science & Maths Subjects (Both).
● High School N.S. Teacher
St. Don Bosco's E.M. High School
Kondaguntur, Kesavaram Road, Bommuru, Rajahmundry Rural
86882 14757
95026 90900

పంట పొలాల పరిశీలన

అనపర్తి గ్రామీణం: మొంథా తుపాను కారణంగా పులగుర్తలో నేలకొరిగిన పంట పొలాలను తెదేపా నేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ● మహేంద్రవాడ పునరావాస కేంద్రంలో 52 కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశారు.

కిరాణా దుకాణం దగ్ధం

కోరుకొండ: నిడిగట్లలో నాగేశ్వరరావుకు చెందిన కిరాణా దుకాణం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతైంది. నాగేశ్వరరావు తండ్రి అనారోగ్యంతో కాకినాడలో చికిత్స పొందుతున్నారు. కుటుంబం మొత్తం అక్కడే ఉంది. నాగేశ్వరరావు శనివారం వచ్చి చూసుకునేసరికి దుకాణం మొత్తం కాలిపోయింది.

భవనంపై నుంచి పడి ఒకరి మృతి

ధవళేశ్వరం: ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కింద పడి వ్యక్తి మృతి చెందడంపై బొమ్మూరు పోలీసులు కేసునమోదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు హుకుంపేట సావిత్రినగర్‌లో నివాసం ఉంటున్న బొబ్బర శ్రీనివాస్(42) శుక్రవారం సాయంత్రం 2.45 సమయంలో తాను నివాసం ఉంటున్న భవనంపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి సత్యవతి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

విపత్తును సమర్థంగా ఎదుర్కొన్నాం

కడియం, మోరంపూడి: సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేతృత్వంలో మొంథా తుపానును సమర్థంగా ఎదుర్కొన్నామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన 28 కుటుంబాలకు శనివారం అల్కట్‌గార్డెన్స్ వద్ద నిత్యావసరాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు పొందేందుకు మత్స్యకారులు తప్పనిసరిగా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. రాయితీలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దారు పాపారావు, డీటీ నాగలక్ష్మి, ఆంటోని, రమేశ్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి నిత్యావసరాలు అందిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ కీర్తి చేకూరి

ముంపు నివారణకు చర్యలు

కోరుకొండ, సీతానగరం: కోరుకొండ, సీతానగరం మండలాల్లోని ముంపు ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టరు కీర్తి చేకూరి శనివారం పర్యటించారు. కోరుకొండ మండలంలోని శ్రీరంగపట్నం, మునగాల, సీతానగరం మండలం రాపాక గ్రామాల్లో ఆమె పర్యటించి రైతులతో మాట్లాడారు. శ్రీరంగపట్నం వరద ముంపు నివారణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులను, గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. బురద కాలువ పోటెత్తితే కలిగే నష్టాలను స్థానికులు వివరించారు. రాపాక, మునగాల గ్రామాల పరిధిలోని దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నష్టం నివారణ చర్యలపై రైతుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తొర్రిగెడ్డ, కూనవరం డ్రెయిన్లను వెడల్పు చేసే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు అధికారులు ఆమెకు విన్నవించారు. ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్, ఇరిగేషను డీఈ పి.పురుషోత్తం పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

రాజానగరం: ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అర్హులకు పథకాలు అందేలా చూస్తున్నామని రుడా ఛైర్మన్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీవీఆర్ చౌదరి పేర్కొన్నారు. దివాన్‌చెరువులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పాలన సాగిస్తున్నారన్నారు. కూటమి పార్టీల నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారుకు పింఛను అందిస్తున్న బీవీఆర్ చౌదరి

సీసీ రహదారి పనులు ప్రారంభం

రంగంపేట: ఏడీబీ రోడ్డు నుంచి వడిశలేరులోకి వెళ్లే రోడ్డుని రూ.కోటి అంచనాతో సీసీ రహదారిగా మార్చే పనులు శనివారం ప్రారంభమయ్యాయి. జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవిందు, ఏఎంసీ కమిటీ సభ్యుడు ఉప్పలపాటి బుల్లిదొర తదితరులు పర్యవేక్షించారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి శతజయంతి వేడుకల్లో భాగంగా ధవళేశ్వరంలో శ్రీసత్యసాయి గురుకులంలో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గురుకులం కరస్పాండెంట్ ఏ.శ్యాంసుందర్ మాట్లాడారు. ప్రిన్సిపల్ కె.గురయ్య మాట్లాడుతూ 1988 నుంచి చదువుకున్న విద్యార్థులు, అధ్యాపకులు ఇందులో పాల్గొన్నారన్నారు.

డివిజన్ జట్ల ఎంపిక

అనపర్తి గ్రామీణం: అనపర్తి శ్రీరామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో అండర్-14, 17 విభాగాల్లో శనివారం పోటీలు నిర్వహించారు. యోగా, చదరంగం, బ్యాడ్మింటన్ క్రీడల్లో ప్రతిభ చూపిన వారితో రాజమహేంద్రవరం డివిజన్ జట్టును ఎంపిక చేశారు. డివిజన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎంపికల్లో 700 మంది క్రీడాకారులు, 70 ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● అనపర్తి పాతవూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన సిరదేవి ఎంపికైనట్లు ఎంఈవో సత్తిరెడ్డి తెలిపారు. మండలానికి ముగ్గురు ఎంపికయ్యారన్నారు. నవంబరు 26న జరిగే అమరావతిలో పాల్గొంటారన్నారు.

ఉదయమైనా.. వీడని మంచుతెర

శీతాకాలం ఇప్పుడిప్పుడే మొదలవుతోంది. ఇప్పటివరకు పెద్దగా మంచు లేకపోయినా శనివారం ఉదయం విపరీతమైన మంచు పడింది. దివాన్‌చెరువు, రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలో ఉదయం 7.45 గంటలకు సైతం మంచుతెరలు వీడలేదు. జాతీయ రహదారిపై వాహనాలు కనిపించక కొంత ఇబ్బంది పడ్డారు.

– న్యూస్‌టుడే, రాజానగరం

వారాహి ఆలయానికి భూమిపూజ

బిక్కవోలు: బలభద్రపురంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వారాహి అమ్మవారి దేవాలయానికి శనివారం భూమిపూజ చేశారు. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త కొవ్వూరి సతీష్‌రెడ్డి, శ్రీదేవి దంపతులు భూమిపూజ చేశారు. ● బలభద్రపురంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి సందర్భంగా కల్యాణం నిర్వహించారు.

రాజానగరం: కార్తికమాసం ఏకాదశి సందర్భంగా శనివారం దివాన్‌చెరువులో రావి, మారేడు చెట్లకు మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. విష్ణుసహస్రనామ పారాయణం చేశారు.

దస్తావేజులు పోయినవి

నేను కోనే సత్తిబాబు, డోర్ నెం. 1-34, రామాలయం వీధి, పాత తుంగపాడు గ్రామం, రాజానగరం మండలం నివాసి. 06.10.2025న పాత తుంగపాడు నుండి రాజానగరానికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా నా భూమికి సంబంధించిన అసలు లింక్ పత్రాలు డాక్. నం. 1770/2002 (22.02.2002) మరియు డాక్.నం.1358/2002 (27.04.2002) సర్వే నం. 723/4, 0.50 ఎకరాలు, పాత తుంగపాడు గ్రామం, రాజానగరం మండలం వద్ద గల భూమికి సంబంధించినవి పడిపోయాయి. చాలా చోట్ల వెతికినప్పటికీ దొరకలేదు. ఈ పత్రాలు ఎటువంటి బ్యాంకు లేదా వ్యక్తిగత రుణాల కోసం ఉపయోగించలేదు. కనుక ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి పై చిరునామాకు లేదా రాజానగరం పోలీస్ స్టేషన్‌కు అందజేయగలరు.

కోనే సత్తిబాబు
ఫోన్ నంబర్: 95732 17538

3న కడియపులంకలో కోటి దీపోత్సవం

కడియం, న్యూస్‌టుడే: కడియపులంకలో కొలువైన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఈనెల 3న కోటి దీపోత్సవం నిర్వహించనున్నారు. ఆలయంలో జన్మనక్షత్ర పూజలతో పాటు పార్వతీపరమేశ్వరుల శాంతి కల్యాణం తదనంతరం కోటి దీపోత్సవం ఉంటుందన్నారు. ● వేమగిరి జాతీయ రహదారి సమీపంలో కొలువైన అభయాంజనేయస్వామి ఆలయ 5వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది.

గౌరీదేవికి ప్రత్యేకపూజలు

శోభాయమానంగా అలంకరణ

విద్యుత్తు ధగధగలు..

డోలపల్లిలో రెండేళ్లకు నిర్వహించే గౌరీదేవి సంబరం ఈ ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నారు. 26 రోజులుగా వివిధ పూజా కార్యక్రమాలు చేశారు. ఆదివారం సంబరానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామంలో పెదగొరమ్మ, చినగొరమ్మ అని రెండు చోట్లా నిర్వహిస్తారు. ఆ రెండు దేవాలయాల వద్ద పెద్ద పందిళ్లు వేసి, విద్యుత్తు దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

– న్యూస్‌టుడే, బిక్కవోలు

బ్యాంక్ ఆఫ్ బరోడా (బ్యాంక్ ఆఫ్ బడౌదా / Bank of Baroda)

ROSARB - రాజమండ్రి. 5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102.

ఈ వేలం ద్వారా వాహనము అమ్మకం https://baanknet.com

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీత బకాయి చెల్లింపు నందు విఫలమగుటచే బ్యాంక్ వారు ఋణగ్రహీత మరియు హామీదారులచే అమలు చేయబడిన తనఖా ఒప్పందము క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ వారి వద్ద తనఖా ఉంచిన దిగువ తెలిపిన వాహనమును తిరిగి స్వాధీనత/జప్తు చేసికొని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" & "ఏది ఉందో అది అలాగే" అను ప్రాతిపదికన వేలం ద్వారా విక్రయం జరుపుచున్నారు. మరియు వేలం నోటీసు నందు సవివరముగా చెప్పిన నియమములు & నిబంధనలకు లోబడి మాత్రమే అమ్మకం జరుపబడును.

వ. నెం.	ఋణగ్రహీత / హామీదారు పేరు & చిరునామా	హైపోథికేటెడ్ చరాస్తులు / మెషినరీ తయారీ - మోడల్ మొ॥లగు యొక్క నిల్వలు వివరములు	బకాయి మొత్తం
1	శ్రీ మండ రవి, #2-50/1, అరుంధతి పేట, రంగంపేట, వడిసలేరు, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533294.	వాహనం నెం. : AP 39 VB 9918; తయారీ సం॥ : 2023; తయారీ : Mahindra & Mahindra Limited; మోడల్ : Blazo 28 TP BS6 42 BG 16B; కలర్ : C1ARTCWHIT	రూ.46,67,518.87 (అక్షరాల నలభై ఆరు లక్షల అరవై ఏడు వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు మరియు ఎనభై ఏడు పైసలు మాత్రమే) (07-09-2025 వరకు + ఇతర ఛార్జీలు మాత్రమే)

రిజర్వుధర: రూ.18,45,000/- (అక్షరాల పద్దెనిమిది లక్షల నలభై ఐదు వేల రూపాయలు మాత్రమే) + వర్తించే GST
ధరావత్తు: రూ.1,84,500/- (అక్షరాల ఒక లక్ష ఎనభై నాలుగు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)

వేలం యొక్క తేది: 17.11.2025, సమయం: మ॥ 02.00 గం॥ల నుండి సా. 6.00 గం.ల వరకు.
బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

వేలం తేది: 17.11.2025, సమయం: మ॥ 02.00 గం॥ల నుండి సా. 6.00 గం.ల వరకు. (ప్రతి 10 ని॥కు అపరిమిత పొడిగింపుతో). బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- ఆసక్తి గల కొనుగోలుదారులు / బిడ్డర్లు ఈ తనఖా ఉంచిన చరాస్తులను తేది: 07.11.2025 న (ఈ తేదీ లోపు) ఉదయం గం. 10.30 ల నుండి సాయంత్రం గం. 4.00 ల వరకు తనిఖీ చేసుకొనవచ్చును. పూర్తి వివరముల వేలం నోటీసు & టెండరు దరఖాస్తు https://baanknet.com నందు అప్లోడ్ చేయబడినది. ఇతర ఏమైనా సమాచారము కొరకు బ్రాంచ్ సెల్: 7569961199 నందు సంప్రదించగలరు. ఇ-మెయిల్ ఐడి: support.BAANKNET@psballiance.com. వాహనం రిజిస్ట్రేషన్ (FRC) బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనం ఇవ్వబడును. గమనిక: గోడౌన్ అద్దెను విజయవంతమైన బిడ్డరు చెల్లించవలెను.

తేది: 01-11-2025, ప్రదేశము: రాజమండ్రి — సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

అమరజీవి త్యాగం యువతకు ఆదర్శం

రాజానగరం: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాజానగరంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన త్యాగాన్ని అందరూ గుర్తించుకోవాలన్నారు. ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర కార్యదర్శి మండ విల్లి వెంకన్నబాబు, మండల శాఖ అధ్యక్షుడు టి.వీరవెంకట సత్యనారాయణ, సంఘ ప్రతినిధులు చవ్వ చరణ్‌గుప్త, సముద్రాల రాంబాబు, కంకటాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం: అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాన్ని గుర్తు చేసుకుంటూ రాష్ట్రాభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని నన్నయ వీసీ ఎస్.ప్రసన్నశ్రీ పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయంలో పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. విద్యార్థులు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల, రాష్ట్ర రాజకీయ, వ్యవసాయ, సంక్షేమ, అభివృద్ధి రంగాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రదర్శించారు. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, ప్రిన్సిపల్ డి.జ్యోతిర్మయి, విభాగ సహాయ ఆచార్యులు కె.జోసెఫ్ స్టీఫెన్, ఎం.నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజానగరంలో..

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వీసీ

అమృతమూర్తికి అశ్రునివాళి



జననం: 19-07-1946 మరణం: 23-10-2025

కీ॥శే॥ శ్రీ బొలిశెట్టి సత్యనారాయణమూర్తి గారు
వ్యవస్థాపక అధ్యక్షులు: శ్రీ వాసవి వైశ్య దీపిక (రి)
రాజమహేంద్రవరం

బొలిశెట్టి వారి ఇంట భోళా శంకరునిగా జన్మించి, చెరగని చిరునవ్వే ఆభరణంగా, బంధుమిత్రుల ఎడ అపరిమితమైన ప్రేమ, అభిమానాలను చూపించే మంచి వ్యక్తిగా, లక్ష్మీదేవి ప్రతిరూపమైన వరలక్ష్మి గారిని అర్ధాంగిగా చేపట్టి, ఆణిముత్యాలు వంటి ఇద్దరు అబ్బాయిలకు, ఇద్దరు అమ్మాయిలకు జన్మనిచ్చి, నవరత్నాల వంటి తొమ్మిదిమంది మనుమలు, మనుమరాళ్లుతో మరియు మునిమనుమలుతో ఆనందకర జీవనం గడిపిన ధన్యజీవి మీరు..! అంగుష్ట మాత్రుడుగా వ్యాపారాన్ని ప్రారంభించి, వామనుడిలా వ్యాపారాన్ని దశదిశలా వ్యాపింపచేసి, ఎందరికో ఆదర్శప్రాయుడు అయ్యారు..!

వాసవిమాత ఎడల అపారమైన భక్తి భావంతో, అందరినీ ఒప్పించి, రాజమండ్రి నగరాన భవ్యమైన వాసవీమాత ఆలయాన్ని నిర్మించి, నగరంలో వాసవీమాతపై భక్తి ప్రాచుర్యం పెంచిన ఘనులు మీరు..!

ఎనిమిది పదుల ఆనందకర జీవితాన్ని గడిపి, వాసవి మాత కృపతో అతి సునాయాసంగా అమ్మవారి సన్నిధికి చేరిన ధన్యులు మీరు..!

సదా మీ ఆశయాలతో నడిచే...

కుమారులు: బొలిశెట్టి శ్రీనివాసు - కోడళ్లు: శ్రీదేవి
బొలిశెట్టి త్రినాథ వెంకట శ్రీరామమూర్తి (చిట్టిబాబు) - లక్ష్మీకృష్ణకుమారి
కుమార్తెలు: గ్రంధి భాగ్యలక్ష్మి - అల్లుళ్లు: గ్రంధి పోలయ్య
చొప్పర్ల బాలత్రిపుర సుందరి - చొప్పర్ల నారాయణ
మనుమలు: బొలిశెట్టి సాయిసందీప్, బొలిశెట్టి సాయి సత్యస్వరూప్
మనుమరాండ్రు: రాఘు శ్రీహిత, హారిక శ్రీలక్ష్మి ఆండాళ్
మనుమరాలు: వంసంత లక్ష్మీ ప్రియ, వాసవి కన్యకాపరమేశ్వరి
మనుమలు: తమ్మన పాండురంగ అఖిలేష్, వృద్దిగిరి కల్కి సత్యసాయి ప్రదీప్
మునిమనుమలు: తీక్షణ వాసవి రాణి, జోషిత్ నందా, శ్రీవాసవి సియరా

పెద్దకార్యం: ది.2-11-2025 ఆదివారం, రాజమండ్రి, ఇన్నీసుపేటలో మా స్వగృహమునందు జరుగును.

15వ వర్ధంతి

కీ॥శే॥ శ్రీ నూలి ఉదయ భాస్కరరావు గారు
వ్యవస్థాపకులు: శ్రీ ప్రసాద్ గ్యాస్ కంపెనీ
రాజమండ్రి

మా అభివృద్ధికి అహర్నిశలూ కృషిచేసిన దైవ సమానులు, పూజ్యులు శ్రీ నూలి ఉదయ భాస్కరరావు గారు మమ్ము వీడి 15 సంవత్సరముల కాలమైననూ వారి జ్ఞాపకాలే మాకు స్ఫూర్తి. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుటుంబసభ్యులు

అమృతమూర్తికి అశ్రునివాళి



మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలుకరిస్తూ, మా కుటుంబ శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమించిన శ్రీ మాశిన వీర్రాజు గారి మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ మాశిన వీర్రాజు (బాబ్జి) గారు
జననం: 15-05-1949 మరణం: 26-10-2025
రాజమహేంద్రవరం

భార్య: మాశిన లక్ష్మి

కుమారులు	కోడళ్లు	మనుమలు
మాశిన సతీష్	నూతన్	అమృత, ఆర్యన్
మాశిన రాజేష్	శాలిని	ఇషా, దియ

అన్నయ్య: మాశిన బాలాజీరావు - వదిన: కళ్యాణి
తమ్ముడు: మాశిన రంగారావు - మరదలు: శారద
చెల్లెలు: చాపరాల సరస్వతి - బావ: శ్రీరామచంద్రరావు (లేటు)
మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

పెద్దకార్యం: తేది. 05-11-2025 బుధవారం లీలా పవిలియన్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం నందు జరుగును. ✆98666 25999

(c) eenadu

మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దుర్గారావు

దేవరపల్లి: మండల అభివృద్ధికి అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపీపీ దుర్గారావు తెలిపారు. మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. దుర్గారావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు పారదర్శకంగా పనిచేయాలన్నారు. ప్రతీ గ్రామంలో డ్రెయిన్ పూడికతీతలు, తాగునీటి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగార్జున, ఎంఈవో తిరుమలదాసు, జడ్పీటీసీ సభ్యురాలు స్వర్ణలత, ఉప ఎంపీపీ సుబ్బారావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

పెరవలి, న్యూస్‌టుడే: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్‌నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు, ఫ్యాప్టో చైర్మన్ ఎల్ సాయిశ్రీనివాస్ పేర్కొన్నారు. పెరవలి మండలం కాకరపర్రులోని అనిశెట్టి వెంకటేశ్వర్లు జిల్లాపరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు వెంకట్రావు ఉద్యోగవిరమణలో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా మండలంలోని కానూరు, పెరవలి, కాకరపర్రు, ఖండవల్లి, మల్లేశ్వరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల్లో ఆయన శనివారం పర్యటించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్వీస్ రూల్స్ పరిష్కరించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డేనియల్, బాబు లక్ష్మణ్, అధ్యక్షుడు శ్రీనివాస్‌బాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498
ఉ॥ 10 - మ॥ 1 ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

సమస్య: దుబ్బచర్ల ప్రధానరహదారి పక్క డ్రెయిన్‌లో మురుగు ముందుకు పారకపోవడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తోంది. - స్థానికులు

సమాధానం: డ్రెయిన్ మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. - ఆకా లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, నల్లజర్ల

సమస్య: సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ప్రధాన రహదారికి వెళ్లే మలుపులో మురుగునీరు నిల్వ ఉంది. అందులోంచి రాకపోకలు సాగించాలంటే పలు ఇబ్బందులు పడుతున్నాం. - స్థానికులు

సమాధానం: రాకపోకలు సాగించేవారికి ఇబ్బందులు లేకుండా పనులు చేయిస్తాం. - సతీష్, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి, వేగేశ్వరపురం

- న్యూస్‌టుడే, తాళ్లపూడి

పైపులైన్ లీకును సరిచేశారు

స్పందనకు సందేశం

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రక్కిలంకలోని బూరుగులంకలో పైపులైన్ లీకై నీరంతా వృథాగా పోతోంది. అక్కడి పరిసరాలు అధ్వానంగా మారాయి. మేమున్నాం...మీకుతోడుగా వచ్చిన సమస్యను పంచాయతీ కార్యదర్శి సందీరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. గొట్టాన్ని తవ్వి పైపులైన్ లీకును సరిచేశారు. దీంతో వృథా నీటిని అరికట్టారు.

రిజర్వు స్థలాలు జాస్తి.. వినియోగం నాస్తి..

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రకృతి సిద్ధంగా పచ్చని వాతావరణం.. పురాణ ప్రాశస్త్యంతో ఆధ్యాత్మిక వైభవం.. గోదావరి తీరాన అందంగా ఆకట్టుకునే పట్టణం కొవ్వూరు. రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న ఈ పట్టణంలో చిన్నపాటి వ్యాయామాలు, ఆటలు, నడక, యోగాసనాలకు అనుకూలమైన ప్రదేశాలున్నాయి. అయితే అవన్నీ అడుగు పెట్టలేని స్థితిలో ఉంటున్నాయి. కేవలం ఒకటిరెండుచోట్ల అభివృద్ధికి నోచుకున్నా మిగిలిన ప్రదేశాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. నిత్యం ఏదో ఒక ఒత్తిడికి లోనయ్యే వారంతా ఆరోగ్యం, మానసికోల్లాసం కోసం రోజూ ఉదయం, సాయంత్రం నడక, వ్యాయామాలకు సమయం కేటాయించాల్సి వస్తోంది. అలా చేయడానికి పురపాలక ఖాళీ స్థలాల్లో ఏ టువంటి ప్రణాళిక పట్టాలెక్కడం లేదు.

క్రమంగా చిట్టడవులుగా మారి..

✦ కొవ్వూరు పట్టణం పరిధిలో 72 చోట్ల పురపాలక రిజర్వు స్థలాలు ఉన్నాయి. వీటిలో 36 చోట్ల స్థలాలకు ప్రహరీలు ఉన్నాయి. ✦ ఆరు చోట్ల ఉద్యానాలుగా తీర్చిదిద్దినా ప్రయోజనం మూన్నాళ్ల ముచ్చటే. 14 చోట్ల స్థలాల్లో సామాజిక భవనాలు, పాఠశాలలు నిర్మించారు. ✦ కొత్తగా రెండు చోట్ల ఉద్యానవనాలుగా మార్చేందుకు ప్రతిపాదనలు చేశారు. ✦ కొన్నిచోట్ల వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేసినా వినియోగించుకునే పరిస్థితి కన్పించడం లేదు.

నడక, క్రీడలు, వ్యాయామాలకు అవస్థలు

కొవ్వూరు రాజీవ్‌కాలనీలో రిజర్వు స్థలం

పట్టణ విస్తీర్ణం	16.947 చ.కి.మీ
23 వార్డుల పరిధిలో ఇళ్లు	11,983
జనాభా	సుమారు 43 వేలు
ఖాళీ స్థలాలు	1588
ప్రభుత్వ భూములు (వివిధ శాఖలు)	500 (సుమారుగా)
లేఅవుట్ రిజర్వు స్థలాలు (పార్కులు, స్థలాలు)	72

కనీసం ఇక్కడైనా తీర్చిదిద్దితే..

రిజర్వు స్థలాల్లో హరిత వనాల ఏర్పాటుకు దశాబ్దాల కాలంగా అడుగు పడటం లేదు. ప్రధానంగా రాజీవ్‌కాలనీ, బ్రిడ్జిపేట, సత్యవతినగర్, శ్రీరామాకాలనీ, రిజర్వు స్థలాల్లో అడుగు పెట్టడం అగ్ని పరీక్షలా మారింది.

నడిచేది ఆ రెండుచోట్లే..

✦ కొవ్వూరు పట్టణంలో 1978లో అప్పటి జనాభాకు అనుగుణంగా శివానంద మహర్షి ఉద్యానాన్ని తీర్చిదిద్దారు. నడక మార్గాన్ని విస్తరించడంతో రోజూ 200 మంది వరకు ఇక్కడికి వస్తున్నారు.

✦ ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలోన్ని రిజర్వు స్థలంలో నడక మార్గం, క్రీడలకు వీలుగా ఏర్పాటు చేశారు.

ప్రత్యేక శ్రద్ధ చూపుతాం..

రిజర్వు స్థలాల సంరక్షణ, ఆహ్లాదకరంగా మార్చే ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ చూపనున్నాం. స్థలాల చుట్టూ గోడలు నిర్మించి స్థానిక అవసరాలకు అనుగుణంగా వీటిని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం.

– సీహెచ్ వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్, కొవ్వూరు

అండర్ పాస్ వద్ద పారిశుద్ధ్య పనులు

ఉండ్రాజవరం: తుపాను కారణంగా కాల్దరి రైల్వే అండర్ పాస్ ప్రాంతంలో బురద, మురుగునీరు ఉండటంతో పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు శనివారం నిర్వహించారు. సుమారు అరకిలోమీటరు మేర శుభ్రం చేశారు. వాహనాల రాకపోకలకు అనుకూలత ఏర్పడింది.

పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

కొవ్వూరు పట్టణం: విద్యార్థి దశలో పట్టుదలతో లక్ష్య సాధనకు కృషి చేస్తే భవిష్యత్తు బాగుంటుందని 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఎం.అనురాధ అన్నారు. జిల్లా న్యాయస్థానం ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాసంస్థల ఆధ్వర్యంలో కొవ్వూరులోని బీసీ బాలికల వసతిగృహాన్ని శనివారం సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, వసతి సదుపాయం, తాగునీటి సౌకర్యాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. సంరక్షణాధికారి పాల్గొన్నారు.

సృజన చూపించి.. బహుమతి సాధించి

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు పట్టణంలోని శ్రీసద్గురు ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలను శనివారం నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు ఏర్పాటుచేశారు. 7, 8, 9, 10 తరగతి విద్యార్థులు పాల్గొని అందమైన చిత్రాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఎండీ నాజిమ్ (7వ తరగతి), ఎస్‌ఎల్‌ఎన్ ఆశ్రిత్ (8వ తరగతి), జి.గుణమాధురి (8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ పాలెపువెంటి వెంకటరత్నం, ప్రిన్సిపల్ కంఠమణి కీర్తిశ్రీ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో సద్గురు పాఠశాల కరస్పాండెంట్ వెంకటరత్నం, ప్రిన్సిపల్ కీర్తిశ్రీ

ఇరు పక్షాల ఒప్పందంతో కేసుల పరిష్కారం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ఇరుపక్షాల ఒప్పందంతో కేసుల సత్వర పరిష్కారానికి లోక్అదాలత్ వేదికగా నిలుస్తుందని కొవ్వూరు 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఎం.అనురాధ అన్నారు. డిసెంబరు 13న నిర్వహించనున్న జాతీయ లోక్అదాలత్ నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు, ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో శనివారం వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. పెండింగులో ఉన్న కేసులు, రాజీ చేయదగ్గవి ఎన్ని, వాటి ప్రగతిని తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జరిగే లోక్అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరించాల్సి ఉందన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి జి.సాయికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వర్రే నాగమురళి, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారులకు సూచనలిస్తున్న 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఎం.అనురాధ

ఇంటింటా జ్వరాల సర్వే

నల్లజర్ల: మొంథా తుపాను నేపథ్యంలో ఇంటింటా జ్వరాల సర్వే చేపట్టినట్లు పోతవరం పీహెచ్‌సీ వైద్యాధికారి శైలజ తెలిపారు. శనివారం పోతవరం గ్రామంలో సర్వే నిర్వహించారు. నీటి ద్వారా వ్యాపించే టైఫాయిడ్, వాంతులు, డయేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా ఇంటింటికి క్లోరిన్ మాత్రలు అందజేసి, బిందె నీళ్లలో ఆ మాత్ర అరగంట ఉన్న తర్వాత తాగడం వల్ల ఎలాంటి వ్యాధులు దరిచేరవని ఆమె తెలిపారు. జయప్రకాష్, గౌతమి, శ్యామ్, గణపతి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతుంది

నల్లజర్ల: రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతుందని హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరాసాహెబ్ పేర్కొన్నారు. శనివారం ఆవపాడులో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు అచ్యుత వెంకటేశ్వరరావు, మధుసూదనరావు, పారేపల్లి పెదరామాచార్యులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి, గోపాలపురం: రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని పలువురు వక్తలు కొనియాడారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిడదవోలు ప్రధాన రహదారిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మిన వెంకటేశ్వరరావు, తిరుపతి సత్యనారాయణ,, మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. ✦ ఉండ్రాజవరం, వేలివెన్ను తదితర గ్రామాల్లో పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ✦ మహనీయుడు పొట్టిశ్రీరాములకు పెరవలి మండలం ముక్కామలలోని యినపకోళ్లరాఘవరావు గ్రంథాయంలోనూ, పెరవలి, తీపర్రు గ్రంథాలయాల్లో ఆయన చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళి అర్పించారు.

నిడదవోలులో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద శేషారావుతో పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు

శాస్త్రోక్తంగా అన్నాభిషేకం

దేవరపల్లి: దేవరపల్లి మండలం గౌరిపట్నంలో కొలువైన గౌరీ సమేత మహాలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తిక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. ఉదయం స్వామివారికి అన్నాభిషేక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

సమర్థంగా తుపాను ఎదుర్కొన్నాం: ముప్పిడి

కొవ్వూరు పట్టణం: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మొంథా తుపాను విపత్తును యంత్రాంగం సమర్థంగా ఎదుర్కొందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు మండల పరిషత్తు కార్యాలయంలో ప్రభుత్వ శాఖల అధికారులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ అధ్యక్షత వహించగా కొవ్వూరు మండల పరిధిలో తుపాను ప్రభావం, ఆస్తి, పంట నష్టాలపై సమీక్షించారు. తహసీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, ఎంపీడీవో టీబీవీ రమణ మాట్లాడగా నాయకులు బేతిన నారాయణ, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు పంగిడి గ్రామంలో పింఛన్లు పంచారు.

ఎంఈవోలతో ఎమ్మెల్యే సమావేశం..

నల్లజర్ల: ప్రకాశరావుపాలెం పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల విద్యాశాఖాధికారులతో ఎమ్మెల్యే వెంకటరాజు సమావేశం అయ్యారు. గోపాలపురంలో గ్రామీణ బాలోత్సవం అనే కార్యక్రమాన్ని నవంబరు 28న దేవరపల్లి మండలంలో ఏర్పాటు చేశామని.. 6 నుంచి 10 తరగతి చదివే విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

వ్యర్థాలతో ఇక్కట్లు

దేవరపల్లి పంచాయతీ పరిధిలోని అచ్చియ్యపాలెం, బుచ్చియ్యపాలెం గ్రామాలకు వెళ్లే రహదారిలో పేరం చెరువు సమీపంలో వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోవడంతో రైతులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. చెత్తచెదారాలు రహదారిపైకి రావడంతో ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ కార్యదర్శికి రెండు నెలల క్రితమే ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వార్డు సభ్యులు కరుటూరి బాలాజీ, రైతులు వాపోతున్నారు. దీనిపై ఈవోపీఆర్డీ రాజారావును సంప్రదించగా పరిశీలించి, ప్రజల ఫిర్యాదు చేస్తే కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

నిరాశ్రయులకు నిత్యావసర సరకులు పంపిణీ

ఉండ్రాజవరం: మొంథా తుపాను ప్రభావంతో నిరాశ్రయులైన మండలంలోని ఆయా గ్రామాల్లో 40 కుటుంబాలకు సరకులను శనివారం కూటమి నాయకులు వెలగదుర్రు తెదేపా గ్రామ అధ్యక్షుడు ముదునూరి రవీంద్రరాజు, జనసేన గ్రామ అధ్యక్షుడు పిండి సీతారామయ్య, తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాదు, వీఆర్వోలు అందజేశారు.

గోపాలపురంలో 58 కుటుంబాలకు..

గోపాలపురం: గోపాలపురం మండల పరిధిలో ఆయా గ్రామాల్లో ఇబ్బంది పడిన 58 కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా వచ్చిన నిత్యావసర సరకుల కిట్లను శనివారం అందించామని తహసీల్దార్ సాయిప్రసాద్ తెలిపారు. కూటమి నేతలు, రెవెన్యూ సిబ్బందితో ఇంటింటికి వెళ్లి బాధిత కుటుంబాలకు అందజేశామన్నారు.

గోపాలపురం: బాధిత కుటుంబాలకు సరకుల కిట్లు అందిస్తున్న నేతలు

న్యాయం జరిగేలా పోరాడుతాం

నిడదవోలు: మొంథా తుపాను కారణంగా సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు నిడదవోలు మండలం కలవచర్లలో కాంగ్రెస్ పార్టీ తరపున శనివారం బియ్యం, కూరగాయలు, పాలు, పెరుగు అందించారు. నియోజకవర్గ సమన్వయకర్త మేడవరపు భద్రం దొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సత్వరమే బాధిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, నాయకులు బండి అభిషేకుడు పాల్గొన్నారు.

నల్లజర్లలో 15మంది బాధితులకు..

నల్లజర్ల: నల్లజర్ల పునరావాస కేంద్రంలో ఉన్న 15 మంది తుపాను బాధితులకు బియ్యం, కంది పప్పు, పంచదార, వంటనూనె, బంగాలదుంపలు నిత్యావసర సరకులు శనివారం పంపిణీ చేసినట్టు నల్లజర్ల సొసైటీ ఛైర్మన్ రావూరి వెంకటరమణ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు బాధితులకు తామంతా అండగా నిలిచామన్నారు. వీఆర్వో చంద్రబాబు, తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు బేతిన దుర్గారావు, మార్ని దుర్గారావు, చింతా చైతన్య, సవలం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రహదారి అధ్వానం

పెరవలి మండలం నడుపల్లికోటలో స్థానిక ఎస్సీ కాలనీ వద్ద డ్రెయినేజి నీరు ర.భ.శాఖ రోడ్డుపైకి వదిలేయడంతో రోడ్డు పూర్తిగా పాడైపోతోంది. దీని వల్ల రోడ్డుపై నుంచి ప్రయాణించే ప్రయాణికులు పలు ప్రమాదాల బారిన పడుతున్నారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన రోడ్డు పాడవుతుండటంతోపాటు అక్కడ పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈవిషయాన్ని పంచాయతీ కార్యదర్శి మర్రి రవిరాజు దృష్టికి తీసుకువెళ్లగా సమస్యను పరిష్కరిస్తానన్నారు. – న్యూస్‌టుడే, పెరవలి

మెరుగైన వైద్య సేవలందించాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావం ముగిసిన తరుణంలో కాలానుగుణ వ్యాధుల వ్యాప్తి ఉంటుందని, ప్రతి కుటుంబం వ్యక్తిగత, పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు అన్నారు. దొమ్మేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి శనివారం ఆయన వచ్చారు. వైద్య సేవల తీరు, ప్రసవాలు, ఔషధాలు, శుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. దస్త్రాలను తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలో ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు వైద్యాధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు.

దొమ్మేరు పీహెచ్‌సీలో దస్త్రాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కె.వెంకటేశ్వరరావు

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

ఉండ్రాజవరం: వేలివెన్ను అన్నపూర్ణ విద్యాసంస్థలో ఆర్ట్స్ గ్యాలరీ, ఫుడ్ ఫెస్ట్ శనివారం నిర్వహించారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులు వివిధ రకాల ఆర్ట్స్, పెయింటింగ్స్, ప్రయోగాలు, వివిధ రకాల నిర్మాణాలు తయారు చేసి ప్రదర్శించారు. రోబోటిక్ టీచర్స్, ఎంఆర్ఐ స్కానింగ్, ఆటోమేటిక్ వీధిలైట్లు సిస్టమ్, రైన్ డిటెక్టర్ హౌస్, ఇండియన్ పార్లమెంట్, అయోధ్య రామమందిరం, జంతు ప్రదర్శన శాలలు అందర్నీ ఆకట్టుకున్నాయి. వీటిని విద్యార్థులు, తల్లిదండ్రులు తిలకించారు. అన్నపూర్ణ విద్యాసంస్థల అధినేత భాస్కరరామయ్య, కరస్పాండెంట్ సీతారామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేలివెన్నులో ఆర్ట్ గ్యాలరీ పరిశీలిస్తున్న భాస్కరరామయ్య తదితరులు

వరినాట్లు వేసే సమయాలను మార్చుకోవాలి

దేవరపల్లి: తుపాను నష్టాలను అధిగమించడానికి వరినాట్లు వేసే సమయాలను మార్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఆచార్య రంగా యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ పాలడుగుల సత్యనారాయణ తెలిపారు. యర్నగూడెంలో మొంథా తుపాను ధాటికి దెబ్బతిన్న వరిపొలాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో 70 శాతం పంట నష్టం జరిగిందని, 33 శాతం కంటే ఎక్కువగా పంట నష్టం జరిగితే ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం అందుతుందన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి కమల్‌రాజ్, సోముశెట్టి శ్రీనివాస్, చల్లమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేలకొరిగిన వరిపంటను పరిశీలిస్తున్న అధికారులు

కొవ్వూరు మండల పరిధిలో పలు గ్రామాల్లో నీట మునిగిన వరి పొలాలను వ్యవసాయాధికారి గంగాధర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి చేలల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.

పంట నష్ట వివరాల నమోదు

కొవ్వూరు పట్టణం: మొంథా తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతులు ఆ వివరాలను నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ ఎం.దుర్గాప్రసాద్ అన్నారు.

ఉద్యాన పంటల పరిశీలన..

ఉండ్రాజవరం: అధిక వర్షాలతో అరటి తదితర తోటలు దెబ్బతిన్నాయని వాటిని కాపాడుకోవాలని ఉద్యానశాఖాధికారులు రైతులకు సూచించారు. మండలంలోని తాడిపర్రు, వెలగదుర్రు, చివటం, ఉండ్రాజవరం తదితర గ్రామాల్లో బృందంగా శనివారం పరిశీలించారు. పంట నష్టం వివరాలు నమోదు చేశారు. మండల వ్యవసాయాధికారి బి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసీ ఛైర్మన్ బ్రహ్మరాజు

ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొంటుంది

గోపాలపురం: చిట్యాల సచివాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, కొవ్వూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ ఛైర్మన్ మాట్లాడుతూ తుపాన్ కారణంగా దెబ్బతిన్న ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. సొసైటీ అధ్యక్షుడు గద్దే హరిబాబు, మండల వ్యవసాయాధికారి ఏసుబాబు, కూటమి నేతలు నూతంగి దొరబాబు, రత్నాజీ చౌదరి పాల్గొన్నారు.

దేవరపల్లి: యర్నగూడెంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గోపాలపురం ఏఎంసీ ఛైర్మన్ యద్ధనపూడి బ్రహ్మరాజు ప్రారంభించారు. కొవ్వూరు ఏడీఏ శ్రీనివాసరావు పాల్గొన్నారు

అనారోగ్య కారణాలతో యువకుడి ఆత్మహత్య


అనిల్‌కుమార్ (పాత చిత్రం)

కొవ్వూరు పట్టణం: అనారోగ్యం బారిన పడి మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం ఉదయం కొవ్వూరులో వెలుగులోకి వచ్చింది. భార్య ఫిర్యాదు, స్థానికుల వివరాల ప్రకారం.. కొవ్వూరు పట్టణ పరిధి 4వ వార్డు క్రిస్టియన్‌పేటలో దొంతంశెట్టి అనిల్‌కుమార్ (28) కుటుంబం నివసిస్తోంది. రెండు వాటాల ఇంట్లో ఒక భాగంలో ఉంటూ రాడ్ బెండింగ్ పనులు చేస్తూ జీవిస్తున్నారు. అయితే ఆరు నెలల నుంచి భార్య రాజ్యలక్ష్మి, పాపతో కలసి ఆరికిరేవులలో కాపురం ఉంటున్నారు. అక్టోబరు 31న (శుక్రవారం) ఉదయం అనిల్‌కుమార్ కొవ్వూరు వెళుతున్నానని చెప్పి రాత్రి పట్టణంలోని సొంతింట్లో ఉండిపోయారు. ఉదయం లేచి బయటకు రాకపోవడంతో పక్క వాటాలో ఉండే అతని సోదరుడు కిటికీలోంచి చూడగా చీరతో ఫ్యానుకు ఉరి వేసుకుని అనిల్‌కుమార్ కనిపించారు. వెంటనే భార్య రాజ్యలక్ష్మి, బంధువులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పట్టణ ఎస్‌ఐ విజయ్‌కుమార్ సిబ్బందితో అక్కడికి వచ్చి మృతదేహాన్ని కిందికి దింపి కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాజ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మద్యం తాగే అలవాటు ఉన్న తన భర్త కడుపు నొప్పి, ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్నారని, ఆసుపత్రిలో చూపించుకుని మందులు వాడుతున్నారని, ఆ నేపథ్యంలోనే ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పేర్కొన్నారు. హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎందుకిచ్చారో.. ఎక్కడున్నాయో?

- డిజిటల్ విద్య పేరుతో ట్యాబ్‌ల పంపిణీ
- అనాలోచిత నిర్ణయంతో కోట్ల రూపాయలు వృథా..

గోపాలపురం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం, సాంకేతిక విద్య పేరుతో అమలు చేసిన విద్యావిధానాలు అనేక ఇబ్బందులు తీసుకొచ్చాయి. డిజిటల్ విద్య పేరుతో బైజూస్ లాంటి కొన్ని కంపెనీలకు మేలు చేసేలా ఒప్పందం చేసుకుని విద్యార్థులకు అప్పట్లో ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వాటిపై సరైన అవగాహన లేకుండా, సక్రమంగా శిక్షణ ఇవ్వకుండా విద్యార్థులకు అందించారు. ట్యాబ్‌లను బడుల్లోని డిజిటల్ తెరలకు అనుసంధానం చేసే చర్యలు చేపట్టలేదు. ఎంతో ప్రచారం చేసి రూ.కోట్ల వ్యయంతో విద్యార్థులకు అందించిన ఆ ట్యాబ్‌లు ప్రస్తుతం ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి.

నెరవేరని లక్ష్యం..

వైకాపా ప్రభుత్వం 2022-23, 23-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు, వారికి బోధించే ఉపాధ్యాయులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేసింది. నిబంధనల ప్రకారం అన్ని సబ్జెక్టులు దానిలో అప్‌లోడ్ చేయాల్సి ఉన్నా కొన్నే చేశారు. నిక్షిప్తం చేసిన వాటిలో చాలా అంశాలు పొందుపరచలేదు. తెలుగు, హిందీ వంటి సబ్జెక్టులు పూర్తిగా ట్యాబ్‌లో లేవు. ఆయా కారణాలతో డిజిటల్ బోధన అనుకున్న లక్ష్యం నెరవేరలేదు. కొన్నాళ్లకు అవి పనిచేయకపోవడంతో అవి కాస్తా అటకెక్కించారు. పాఠశాల నుంచి వచ్చాక విద్యార్థులు పుస్తకాలు పక్కన పెట్టి ఆ ట్యాబ్‌ల్లో వీడియో గేమ్స్, సినిమాలు చూస్తూ సమయాన్ని దుర్వినియోగం చేసుకున్నారు. డివిజన్ పరిధిలోని సుమారు రెండు విడతల్లో కలిపి సుమారు 9 వేల మంది విద్యార్థులు, వెయ్యి మంది ఉపాధ్యాయులకు వీటిని పంపిణీ చేశారు.

అప్పట్లో విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్

వినియోగంలోకి తీసుకొచ్చే ప్రయత్నం

డిజిటల్ బోధనకు ఉపయోగపడేలా వాటిని సద్వినియోగం చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. కొన్ని ఉపాధ్యాయుల వద్ద, మరి కొన్ని విద్యార్థుల వద్ద ఉన్న వాటిని తీసుకుని ఇప్పటి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చేయాలని ఆలోచనలో ఉన్నాం.

- శ్రీనివాసరావు, ఎంఈవో, గోపాలపురం

మహిళ అదృశ్యంపై కేసు

టి.నరసాపురం: మహిళ అదృశ్యంపై ఏలూరు జిల్లాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. కొవ్వూరు మండలం పెనకమెట్ట గ్రామానికి చెందిన పసలపూడి కుమారి తన తండ్రిని చూసేందుకు గత నెల 11న టి.నరసాపురం మండలం అప్పలరాజుగూడెం వచ్చారు. తన తండ్రి మృతి చెందడంతో కార్యక్రమాలు ముగించుకుని అదే నెల 30న తిరిగి ఇంటికి పయనమయ్యారు. కానీ ఇంటికి చేరలేదు. చరవాణి కూడా పని చేయడం లేదు. ఆచూకీ కోసం వెతికినా.. ఫలితం లేకపోవడంతో.. శనివారం ఆమె సోదరుడు విజయరాజు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.జయబాబు తెలిపారు.

(c) eenadu

ఈనాడు డిజిటల్, భీమవరం, న్యూస్‌టుడే, నరసాపురం

లక్ష్యాన్ని ఛేదించటానికి తపనతో పాటు సాధన అవసరం. ఈ క్రమంలో కొన్నిసార్లు విఫలమైనా విశ్రమించొద్దు. ముఖ్యంగా మహిళలు తమను తాము తక్కువ చేసుకోవద్దు. ఒకతల్లిగా భావిభారత పౌరులను తీర్చిదిద్దుతున్నాం... సమాజాన్ని అదే విధంగా చూడాలి' అని చెబుతున్నారు నరసాపురం డీఎస్పీ శ్రీవేద. తల్లిగా... వైద్యురాలిగా... పోలీసు అధికారిగా తమదైన ముద్రవేసిన ఆమె సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని గుజరాత్‌లోని కెవాడియాలో నిర్వహించిన ఏక్తా దివాస్ కవాతులో రాష్ట్ర పోలీసు బృందానికి నాయకత్వం వహించారు.

బహుమతిగా భావిస్తున్నా.. జాతీయస్థాయిలో ప్రధాని ముందు ప్రదర్శనలో పాల్గొంటున్న రాష్ట్ర జట్టుకు నేతృత్వ బాధ్యతలను అప్పగించడం ప్రభుత్వం నాకు ఇచ్చిన బహుమతిగా భావిస్తున్నా. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన నా తోటి అధికారులతో కలిసి ఇక్కడ పనిచేయడం భవిష్యత్తు విధి నిర్వహణకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

విఫలమైనా విశ్రమించొద్దు

మహిళలు తక్కువని అనుకోవద్దు

నరసాపురం డీఎస్పీ శ్రీవేద

కుటుంబ నేపథ్యమిది.. మాది శ్రీకాకుళం జిల్లా. నాన్న సూర్యప్రకాశరావు తీర ప్రాంత ఐజీ హోదాలో పదవీ విరమణ చేశారు. అమ్మ సుప్రియరాణి గృహిణి. మేం ముగ్గురం ఆడపిల్లలమే. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో వివిధ రంగాల్లో స్థిరపడ్డాం. పెద్దక్క వ్యాపారవేత్తగా, చిన్నక్క న్యాయవాద వృత్తిలో స్థిరపడ్డారు. భర్త అరవింద్ హైకోర్టులో న్యాయవాది. మాకు ఒక పాప.

గోల్డ్ మెడలిస్ట్.. విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో దంత వైద్య కోర్సు పూర్తిచేశాను. ఔట్ స్టాండింగ్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికై బంగారు పతకం సాధించాను. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీడియాట్రిక్ కంటెస్ట్‌లో మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీ పూర్తయింది. దంత వైద్యురాలిగా ఒక ఏడాది సేవలందించా.

భర్త ప్రోత్సాహం.. ప్రజలకు మరింత దగ్గరగా ఎందుకు సేవ చేయకూడదని నన్ను నేను ప్రశ్నించుకున్నా. గ్రూప్స్‌కు సిద్ధమవుతానని ఇంట్లో చెప్పా. నన్ను స్ఫూర్తితో పోలీసు రంగంలోకి వెళ్తానని చెప్పగా అవసరమైన సూచనలు సలహాలు భర్త అరవింద్ చెప్పారు. వారి ప్రోత్సాహంతో విజయం సాధించా.

తొలి ప్రయత్నంలోనే.. గ్రూపు-1 కోసం ప్రత్యేకంగా కోచింగ్ ఏమీ తీసుకోలేదు. రోజూ క్రమం తప్పకుండా పత్రికలు చదివేదాన్ని. అవసరమైన సమాచారాన్ని సొంతంగా నోట్స్ రాసుకున్నా. మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసునేదాన్ని. ఇంటర్వ్యూకు హాజరయ్యే ముందు హైదరాబాద్‌లో కొంత శిక్షణ తీసుకున్నాను. తొలి ప్రయత్నంలోనే 2022లో డీఎస్పీగా ఎంపికయ్యాను.

ప్రత్యేక శిక్షణతో.. కవాతులో పాల్గొనేందుకు ముందు 23 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా 11 రాష్ట్రాలకు చెందిన 16 కంటింజెంట్లు పాల్గొన్నారు.

మాణిక్యాలరావు ఆశయాలు ముందుకు తీసుకెళ్దాం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాజకీయాల్లో డబ్బు ఒక్కటే ప్రధానం కాదు.. సేవాభావం, మంచి ఆలోచనా విధానం కొలమానమని నిరూపించిన గొప్ప వ్యక్తి దివంగత నేత, మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దామన్నారు. తాడేపల్లిగూడెం హౌసింగ్‌బోర్డు కాలనీ కూడలిలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన మాణిక్యాలరావు విగ్రహావిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్యే శ్రీనివాస్, మాణిక్యాలరావు కుమార్తె గట్టిం సింధుతో కలిసి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తాడేపల్లిగూడెనికి గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఏపీ నిట్‌ను గూడేనికి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, నిట్ ప్రాంగణంలో ఆయన విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.

విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే శ్రీనివాస్. చిత్రంలో మాణిక్యాలరావు కుమార్తె సింధు

రూ.వెయ్యి కోట్ల.. పరిహారం వేడుక

ముంపు మండలాల్లో పండగ వాతావరణం

నిర్వాసితుల మోముల్లో సంతోషం

వేలేరుపాడు, వేలేరుపాడు గ్రామీణ, కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితులకు పునరావాస పరిహారం రూ. వెయ్యి కోట్లు జమ చేయడంతో ముంపు మండలాల్లో శనివారం పండగ వాతావరణం నెలకొంది. వేలేరుపాడులో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన చెక్కుల పంపిణీకి వేలాది మంది తరలివచ్చారు. అంతకు ముందు మంత్రి నిమ్మల, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, శిరీషాదేవి, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీలకు రాష్ట్ర సరిహద్దు గ్రామం మేడేపల్లి వద్ద కూటమి నాయకులు, నిర్వాసితులు ఘన స్వాగతం పలికారు. సభా ప్రాంగణం వరకు ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వేదికపై వేలాది మంది కరతాళ ధ్వనుల మధ్య ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జేసీ అభిషేక్‌గౌడ, జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ, కేఆర్‌పురం ఐటీడీఏ పీవో రాములునాయక్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

టోల్‌ఫ్రీ నంబరులో సంప్రదించండి

41.15 కాంటూరు పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాస కాలనీల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించాం. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే కాలనీలకు తరలిస్తాం. నిర్వాసితుల కోసం టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు చేస్తున్నామని, ఎవరికైనా పరిహారం అందకపోతే ఫోన్ చేయవచ్చు. **- వెట్రిసెల్వి, కలెక్టర్**

18 ఏళ్ల ఎదురుచూపులకు తెర

అదిగో.. ఇదిగో అనడమే తప్ప 18 ఏళ్లుగా పరిహారం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2025 జనవరిలో వ్యక్తిగత ప్యాకేజీ ఇచ్చారు. ఇప్పుడు 41.15 కాంటూరులో ఉన్న మా ఇంటికి రూ.5.20 లక్షలు వచ్చాయి. **- నక్కా సావిత్రి, దామరచర్ల, కుక్కునూరు మండలం**

ఆనందంగా ఉంది.. ముంపునకు గురయ్యే గ్రామంలో ఎదుగూబొదుగూ లేని జీవనం సాగిస్తున్నాం. ఈ ఏడాది జనవరిలో వ్యక్తిగత పరిహారం జమ కాగా.. ఇప్పుడు ఇంటికి రూ.4 లక్షలు పడ్డాయి. చాలా ఆనందంగా ఉంది. **- గోలి ఇస్మాయిల్, దామరచర్ల**

గత ప్రభుత్వం పట్టించుకోలేదు.. గత ప్రభుత్వం నిర్వాసితులను కనీసం పట్టించుకోలేదు. 2022 జులైలో గోదావరి వరదల కారణంగా ముంపునకు గురైన వేలేరుపాడు, చింతూరు మండలాల్లో పర్యటించిన మాజీ సీఎం జగన్ కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరలోనే రెండు దఫాలుగా పరిహారం ఇచ్చాం. **- బాలరాజు, ఎమ్మెల్యే**

Your SB A/c *5270
Credited for
Rs:713982.00 on
01-11-2025 16:28:16
by EAI Avl Bal

అంగడాల కొండయ్య ఖాతాకు జమైనట్లు వచ్చిన సంక్షిప్త సందేశం

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

సంక్షోభంలోనూ సంక్షేమం

గత ఐదేళ్ల పాలనలో సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన ఘనత సీఎం చంద్రబాబుదే. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారు. ముంపు మండలాల్లో 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు పరిహారం అందించేందుకు కృషి చేస్తా. **- మిరియాల శిరీషాదేవి, రంపచోడవరం ఎమ్మెల్యే**

గౌడ/శెట్టిబలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **గౌడ/శెట్టిబలిజ కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (02 నవంబరు 2025, ఆదివారం), రేపు (03 నవంబరు 2025, సోమవారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

బయటపెడుతోంది.. అక్రమార్కుల రంగు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం అక్రమార్కుల కడుపు నింపుతోంది. ప్రతి నెలా ప్రజల నుంచి టన్నుల కొద్దీ అడ్డదారిలో కొని జేబులు నింపుకొంటున్నారు. దీని అడ్డుకట్టకు ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా సాధ్యం కావడం లేదు.

కూటమి ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, పౌర సరఫరాల శాఖ ఉప తహసీల్దార్లకు రసాయనాలతో కూడిన ర్యాపిడో కిట్లు అందిస్తోంది. దీని ద్వారా పట్టుబడిన బియ్యం రేషన్‌లో ఇచ్చినవా.. కాదా అనేది తేలిపోతుంది. అక్రమార్కుల రంగు బయటపెడుతుంది.

గుర్తింపు ఇలా.. జిల్లాలోని సంబంధిత అధికారులకు 20 కిట్లు ఇస్తున్నారు. వీటి సాయంతో పట్టుకున్న ప్రాంతంలోనే బియ్యం పరీక్షిస్తారు. రేషన్‌వి అయితే ఎరుపు రంగులోకి మారతాయి.

మెట్ట.. అక్రమ రవాణాకు అడ్డా.. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు మెట్ట మండలాలు అడ్డాగా మారాయి. చింతలపూడి, టి.నరసాపురం, నూజివీడు, జంగారెడ్డిగూడెం, లింగపాలెం, కామవరపుకోట, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, కొయ్యలగూడెం, పెదవేగిలో విచ్చలవిడిగా కొంటున్నారు. వాటిని శివారు ప్రాంతాల్లోని గోదాముల్లో నిల్వ చేసి రాత్రి వేళల్లో లారీల్లో సరిహద్దులు దాటిస్తున్నారు. ర్యాపిడో కిట్లు వల్ల బియ్యం అక్రమ రవాణాను నిరోధించవచ్చని జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి విలియమ్స్ తెలిపారు.

చౌక డిపోలు	1,123
రేషన్ కార్డులు	6,14,879
ప్రతి నెలా బియ్యం కేటాయింపు	8 వేల టన్నులు
గతేడాది నమోదు చేసిన 6ఏ కేసులు	120
పట్టుకున్న బియ్యం	180 టన్నులు

జంగారెడ్డిగూడెం ఏఎస్పీగా సుస్మిత

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా జంగారెడ్డిగూడేనికి అదనపు ఎస్పీగా ఐపీఎస్ అధికారిణి ఆర్.సుస్మితను నియమించింది. ప్రస్తుతం ఈమె గ్రేహౌండ్స్‌లో కమాండర్‌గా పనిచేస్తున్నారు. 2023 ఐపీఎస్ బ్యాచ్ అధికారిణి. ప్రస్తుతం డీఎస్పీగా ఉన్న యు.రవిచంద్రను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనకు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది.

నేడు తెప్పోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీనివాసుడు హంస ఆకృతిలో ఉన్న తెప్పపై స్థానిక నృసింహసాగర్(పుష్కరిణి)లో జల విహారం చేసేందుకు ఆలయాధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 2న రాత్రి 8 గంటలకు ఈ వేడుక నేత్రపర్వంగా జరగనుంది. ఉత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

వేరే దారి లేదండి.. పక్క నుంచే వెళ్లండి

గోదావరి వరదలకు తూర్పుమెట్ట రహదారి ముంపునకు గురవడంతో ఇలా నడవడానికి సైతం వీలు లేకుండా మారింది. మారుమూల గ్రామం కావడంతో వేరే ఊళ్లకు ముప్పుతిప్పలు పడి చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరద నుంచి వచ్చిన బురద ఎక్కువగా పేరుకుపోవడంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయని చోదకులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ**

బతికిస్తే.. బతికిస్తాయి

ఉద్యానపంటల్లో సస్యరక్షణ చర్యలు ఇవే

ఉండి, మార్టేరు, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో ఉభయ జిల్లాల్లో కురిసిన అధిక వర్షాలు ఉద్యాన పంటలకు తీవ్ర నష్టాలే మిగిల్చాయి. 888.42 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అదే సమయంలో పంటల సంరక్షణకు రైతులు తక్షణం చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు, ఉద్యాన శాస్త్రవేత్త ఆర్.బిందుప్రవీణ సూచించారు.

కూరగాయలు.. పొలంలో నిలిచిన నీటిని బయటకు తోడించాలి. వర్షాలు తగ్గిన వెంటనే 19:19:19/13:0:45/యూరియా వంటి పోషకాలు చల్లాలి.

జీరపాదులు

అరటి.. మూడు నెలల కంటే చిన్న వయసున్న మొక్కలు 4-5 రోజులు 2-3 అడుగుల నీటిలో మునిగితే వేరు వ్యవస్థ పూర్తిగా కుళ్లిపోతోంది. నీరు తగ్గిన వెంటనే ఆ మొక్కలు తీసేయాలి. భూమి ఆరిన తర్వాత తేలికపాటి దుక్కి దున్ని సిఫార్సు చేసిన దూరంలో సూది పిలకలు మరోసారి నాటుకోవాలి.

- అయిదారు నెలల వయసు, గెలలు వేసే దశల్లో మొక్కలు దెబ్బతింటే నేల ఆరిన తర్వాత అంతర సేద్యం చేయాలి. మొక్కకు 100 గ్రాముల యూరియా+80 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 20-25 రోజుల వ్యవధిలో రెండు మూడు దఫాలు చల్లుకోవాలి.
- దుంపలు కుళ్లిపోకుండా కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొక్క చుట్టూ తడిసేలా చల్లాలి.

బొప్పాయి.. కొత్తగా మొక్కలు నాటిన చోట్ల అవి పసుపు రంగులోకి మారతాయి. కాండం కుళ్లు తెగులు లక్షణాలు కనిపిస్తే రెడోమిల్ 2 గ్రాములు/ఎలైట్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొదళ్లు తడిసేలా చల్లాలి.

- కాయ కోత దశలో పండు ఈగ ఉద్ధృతి అధికమవుతోంది. ఇటువంటి చోట్ల మిథైల్ యుజనాల్ ఎరలు ఎకరానికి 10-15 ఏర్పాటు చేసుకోవాలి.

కొబ్బరి.. అయిదేళ్లలోపు మొక్కలు వారం కంటే ఎక్కువ రోజులు నీటిలో ఉంటే ఆకులు పసుపుగా మారి, ఎదుగుదల తగ్గి, మొవ్వు కుళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. తోటలు సాధారణ స్థితికి వచ్చిన వెంటనే 500 గ్రాములు యూరియా + కిలో ఎస్ఎస్‌పీ + 1.5 కిలోలు ఎంఓపీ (అయిదేళ్ల పైబడిన ప్రతి చెట్టుకు) చొప్పున అందించాలి.

కోకో.. ముంపునకు గురైన ఈ తోటల్లో భూమి నుంచి వ్యాప్తి చెందే శిలీంధ్ర తెగుళ్ల నివారణకు ఒక శాతం బోర్డో మిశ్రమం/0.3 శాతం కాపర్ ఆక్సీక్లోరైడ్ ద్రావణం చెట్టుకు 3 లీటర్ల చొప్పున మొదళ్లు, నేల తడిసేలా చేయాలి.

- పిందెలు పడిపోకుండా, కాయ కుళ్లు తెగులు రాకుండా ఒక శాతం బోర్డో మిశ్రమాన్ని పిచికారీ చేయాలి.
- సాధారణ స్థితిలోకి మొక్కలొచ్చిన వెంటనే సిఫార్సు కంటే ఎక్కువగా ఎరువులు అందించాలి. మొక్కకు నత్రజని 100, భాస్వరం 40, గంధకం 140 గ్రాముల చొప్పున చల్లుకోవాలి.

GAMAYA
CHILD DEVELOPMENT CENTER, ELURU
We are Hiring
Master's in Physiotherapist (MPT)
Job Requirements
- Min. 2 years of experience in pediatric physiotherapy
- Experience in working with children with developmental and behavioural concerns

send your CV
gamayaoperations29@gmail.com
or call us at **70 7349 7349**

నీడనిచ్చి.. గోడు తీర్చి!

- తుపాను బాధితులకు ఆపన్న హస్తం
- వెయ్యి కుటుంబాలకు పైగా సాయం అందజేత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: 'మొంథా' తుపానును రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొంది. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రాణనష్టం వాటిల్లకుండా చూసింది. బాధితులకూ అండగా నిలిచింది. జిల్లాలో 1,211 కుటుంబాలకు చెందిన 3,748 మందికి నగదు, నిత్యావసర సరకులు అందజేయాలని నిర్ణయించింది. అందులో వెయ్యి కుటుంబాలకు ఇప్పటికే సాయం అందజేసింది. మిగతా 211 కుటుంబాలకు ఒకట్రెండు రోజుల్లో సరకులు పంపిణీ చేయనుంది.

ఏలూరులో బాధితురాలికి నిత్యావసరాలు అందిస్తున్న ఎమ్మెల్యే చంటి

గరిష్ఠంగా రూ.3 వేలు.. బాధితులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం రూ.32.22 లక్షలు మంజూరు చేసింది. నష్టపోయిన ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున కుటుంబానికి గరిష్ఠంగా రూ.3 వేల చొప్పున అందజేస్తారు. నగదు పంపిణీ ప్రక్రియ కొనసాగుతోంది. దీంతోపాటు 25 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, కూరగాయలు, లీటరు పామాయిల్ అందజేశారు.

5,082 హెక్టార్లలో దెబ్బతిన్న వరి

దెందులూరు, ఏలూరు గ్రామీణ- న్యూస్‌టుడే: తుపాను కారణంగా జిల్లాలోని 25 మండలాల్లో 5,082 హెక్టార్లలో 8,441 మంది రైతులకు చెందిన వరి దెబ్బతిన్నట్లు గుర్తించారు. అత్యధికంగా ముదినేపల్లి మండలంలో 700 ఎకరాలు, ఉంగుటూరు 650, పోలవరం 550, దెందులూరు 502, మండవల్లి 432, పెదపాడు 297, పెదవేగి 247, ఆగిరిపల్లి 238, భీమడోలు 222 ఎకరాలు ఉంది. మిగతా 16 మండలాల్లో 200 ఎకరాల్లోపు పంట దెబ్బతిన్నట్లు లెక్కించారు. ఉద్యాన పంటలకు సంబంధించి 8 మండలాల్లో 42 మంది రైతులకు చెందిన 17.63 ఎకరాల్లో పంటలు నష్టపోయాయి.

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

మా అందరికీ ప్రేమ,
ఆప్యాయతానురాగాలు
పంచి మా ఉన్నతికై అహర్నిశలు
శ్రమించిన ఆదర్శమూర్తి
కీ॥శే॥ డా॥ బూసి అంజయ్య గారి
మరణానికి చింతిస్తూ..
వారి పవిత్ర
ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ డా॥ బూసి అంజయ్య గారు, MBBS
జాయింట్ డైరెక్టర్ (రిటైర్డ్) మెడికల్ హెల్త్ సర్వీసెస్, ఆంధ్రప్రదేశ్
జననం: 15-12-1939 మరణం 24-10-2025, ఏలూరు

భార్య
శ్రీమతి బూసి కస్తూరి, BA

కుమారుడు: బూసి సురేంద్ర, బూసి సుచింద్ర
కోడలు: శారద, భార్గవి
కుమార్తె: కోండ్రు సునీత
అల్లుడు: కోండ్రు తులసీదాస్
మనుమలు: ప్రసేన్, అనీష్, కార్తీక్
మనుమరాలు: వర్షిత, ఆరాధ్య
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

పెదకార్యం: ది. 3-11-2025 సోమవారం ఉదయం 11 గం॥లకు ఏలూరు చింతలపూడి రోడ్, ఖండ్రికగూడెంలో శుభలేఖ (సుఖీభవ) కన్వెన్షన్స్ నందు జరుపబడును.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

గురువులకు ఆటవిడుపు!

15 నుంచి పోటీలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: నిత్యం బోధన, పాఠాలు, పరీక్షలు అంటూ తలమునకలయ్యే గురువులకు ఆటవిడుపు కోసం తొలిసారి ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఆటలతో శారీరక దృఢత్వం, ఆరోగ్యం, ఒత్తిడి నియంత్రణ కలుగుతుంది. క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాల పెంపు, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయి. ఈ క్రమంలో ఒత్తిడిని జయించి ఉల్లాసంగా గడిపేలా ఆటల పోటీలు దోహదపడతాయని యంత్రాంగం భావిస్తోంది.

● స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి వివిధ స్థాయిల్లో పోటీలు జరగనున్నాయి. గురువుల్లో పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలను కేటాయించారు. మండల స్థాయిలో ఉపాధ్యాయుల నుంచి జట్ల ఎంపిక ఉంటుంది. మండల స్థాయిలో జరిగిన పోటీల్లో విజేత జట్లకు క్రమంగా డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు ఉంటాయని స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి అలివేలు మంగ తెలిపారు.

షెడ్యూలు ఇలా..

మండల స్థాయిలో: నవంబరు 15, 16 తేదీల్లో..
డివిజన్: నవంబరు 22, 23
జిల్లా: నవంబరు 28, 29, 30
రాష్ట్ర: డిసెంబరు 6, 7 లేదా 13, 14, 15 తేదీల్లో..

ఉమ్మడి జిల్లాలో..

గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు	392
స్కూల్ అసిస్టెంట్లు	
భాషోపాధ్యాయులు	2,208
భాషేతర ఉపాధ్యాయులు	3,509
ఎస్జీటీలు	5,242

ప్రదర్శనలో అనిశా అధికారులు

అవినీతికి పాల్పడితే చర్యలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని అనిశా డీఎస్పీ సుబ్బరాజు హెచ్చరించారు. అనిశా విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా నగరంలో ఆ శాఖ అధికారులు, సిబ్బంది ప్రదర్శన చేపట్టారు. సుబ్బరాజు మాట్లాడుతూ.. ఎవరైనా అవినీతికి పాల్పడినా, లంచం అడిగినా అనిశా దృష్టికి తేవాలన్నారు. టోల్‌ఫ్రీ నంబరు 1064 లేదా 94404 46157, 94404 46158 నంబర్లకు ఫోన్ చేయొచ్చని ఆయన పేర్కొన్నారు.

(c) eenadu

కబడ్డీ జట్ల ఎంపికలు రేపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జి.నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 3న మధ్యాహ్నం జూనియర్ బాలబాలికలకు కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం కార్యదర్శి కె.రంగారావు తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే బాలురు 60, బాలికలు 55 కిలోల్లోపు బరువు ఉండాలన్నారు. 2009 డిసెంబరు 1 తర్వాత జన్మించి ఉండాలని.. మరిన్ని వివరాలకు 99519 31133 నంబరును సంప్రదించాలని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tanker Lorriers for Sale Ashok Leyland 14 Tyre 2018, 2019 Model 4 No's 34KL Explosive MS Tanker Lorries with Good Running Condition. Contact: 9848281345.

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

BUILDING CONSTRUCTION

మీసొంత స్థలములో అనుకున్న బడ్జెట్లో అనుకున్న సమయానికి ఇంజనీరింగ్ వాస్తు, నాణ్యత ప్రమాణాలతో ఇల్లు నిర్మించి ఇవ్వబడును. SP కన్‌స్ట్రక్షన్స్. ✆ 99488 47689.

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజ్ వర్క్స్ ★25 సం||ల అనుభవం ★5 సం||ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజికి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ కంట్రోల్ ★25 సం|| అనుభవం, 5 సం|| గ్యారంటీతో ★వాసనలేని ★మరకలు పడని బేయర్ కెమికల్స్ తో ★ చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

ఏలూరు విజయ వృద్ధుల ఆశ్రమం. వృద్ధులు, పేషెంట్స్, మంచంపై ఉన్నవారిని ఆశ్రమంలో చేర్చుకోబడును. వైద్య సదుపాయం కలదు. సంప్ర|| 96033 38054.

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండ లోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

ప||గో||జిల్లా తణుకులో DTCP అప్రూవుడు లేఅవుట్‌లో Individual Buildings కట్టించి ఇవ్వబడును. సంప్ర|| ✆ 98662 92016.

FLAT FOR SALE

ఏలూరుఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీమెన్షన్లో 2BHK 1300SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. ✆ 94401 88188, 95539 66666

2 BedRoom 1250 Sft One flat per Floor కార్ పార్కింగ్ చినఅమిరం, భీమవరం. Per Sft 2400. ✆ 94414 58357.

ప||గో||జిల్లా భీమవరంలో సుబ్బారాయుడి గుడి దగ్గరలో వెస్ట్ ఫేసింగ్ గల 2BHK Flat అమ్మకం. సంప్ర|| ✆ 98662 92016.

తణుకు-కమ్మ కల్యాణ మండపం శ్రీసాధ హైట్స్ 3rd ఫ్లోర్‌లో 2BHK ఫుల్లీ ఫర్నిష్డ్ తూ.ఫే. ఫ్లాట్ (1000 SFT) కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 96904 88888.

తణుకు నరేంద్ర సెంటర్ (నియర్ శ్రీదేవి హోటల్) ఆలమూరు వారి స్ట్రీట్‌లో ఆలమూరి కాంప్లెక్స్‌నందు ఫ్లాట్స్ & షాప్స్ అమ్మకమునకు కలవు. Cont: 98482 02556, 90008 55496.

ఏలూరు ఆశ్రంహాస్పటల్ దగ్గర పిచ్చుకలనాగేశ్వరరావు వెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 9440188188, 9553966666

తాడేపల్లిగూడెం గొల్లగూడెం సెంటర్ FCI కాలనీ 1వ వీధి సాయిస్వరూప అపార్ట్‌మెంట్ 3rd ఫ్లోర్ 201 ఫ్లాట్ అమ్మబడును. ✆ 79890 02053, 94944 50225.

ఏలూరు తంగెళ్ళమూడి మెయిన్ రోడ్‌కి 2వ బిట్ గ్రూప్ హౌస్‌లో 1 ఫ్లాట్ 900 sft, 13 అ|| పార్కింగ్‌ది అమ్మకం. ✆ 79818 89431, 93999 15529.

HOUSE FOR SALE

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

భవనం అమ్మకం
ఏలూరు, పుష్పలీల నగర్, ఆంజనేయస్వామి గుడి దగ్గర, 339.20 చ||గ||లలో గల భవనం వేలం ద్వారా అమ్మకం
98482 49289
91609 49910

భవనం అమ్మకం
పాలకొల్లు, సుబ్బారాయుడి గుడి దగ్గర, 252.07 చ||గ||లలోని గ్రౌండ్ + మొదటి + రెండవ అంతస్తులతో గల ఆర్.సి.సి భవనం వేలం ద్వారా అమ్మకం
98482 49289
91609 49910

కమర్షియల్ భవనం అమ్మకం
తణుకు, రాష్ట్రపతి రోడ్డు, ఎస్. ఎమ్. వి.ఎమ్. పాలిటెక్నిక్ కాలేజ్ ఎదురుగా గల 1255 చ||గ||లలో ఉన్న రెండు అంతస్తుల కమర్షియల్ భవనం అమ్మబడును.
98496 36969

ఏలూరు కొత్తపేట అడపావారి వీధిలో ఈస్ట్, వెస్ట్ ఫేస్ 125 గ||ల్లో RCC బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 81850 62325.

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతిసమీపంలో నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ E, W ఫే. ✆ 95535 11126

ఖండవల్లి గ్రామంలో కాముళ్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం పైన షాపు గలది అమ్మకమునకు కలదు. సంప్ర|| సెల్: 93921 22526.

LAND FOR SALE

3 Cents East Facing Land in Housing board colony near Erra Vanthena, Amalapuram. Contact: 7993833919

ఏలూరు జిల్లా పెదపాడు మండలం, కొత్తముప్పర్రు గ్రామంలో 3 ఎకరాల 12 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. Cell: 99664 54552.

తణుకు, పైడిపర్రు జం., NH రోడ్ సమీపం 41 సెం. (2000 గ||) అమ్మకం. ఫ్యాక్టరీలు, గొడౌన్స్, హాస్పిటల్స్, చర్చి, హోటల్స్, ఇండోర్ స్టేడియం, కల్యాణ మండపాలకు అనువైనది. ✆ 94403 37281, 90145 26077

450 ఎకరాల్లో ★అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6లక్షలకే ★5వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

PLOT FOR SALE

ప్లాటు/స్థలం అమ్మకం
1) ఏలూరు, కత్తెపు వీధిలో 170 చ||గ||ల ఖాళీ స్థలం.
2) ఏలూరు, స్వర్ణాంధ్రనగర్, వెంకటాపురం పంచాయితీ, ప్లాటు నెం.57తో గల 286 చ||గ||ల స్థలం వేలం ద్వారా అమ్మకం.
98482 49289
91609 49910

ఏలూరు తంగెళ్ళమూడి లూనానిగర్‌లో తూర్పు 220 చ.గ., వెస్ట్ 266 చ.గ. DTCP స్థలములు అమ్మకము. ✆ 99856 49535, 96182 66166.

ఏలూరు కొత్తపేట పవరుపేట దాసరి వారి వీధిలో 158 గ|| ఈస్ట్ ఫేస్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 63093 70495, 77939 74822.

పాలకొల్లు చినగోపురం వీధిలో 18-3-5B నెంబర్ గల సుమారు 900 చ||గ|| స్థలం ఏకమొత్తంగా కాని విడివిడిగా కాని అమ్మకమునకు కలదు. కావల్సిన వారు సంప్ర|| ✆ 99121 56789.

ఏలూరు వైవేకు ఆనుకొని, రామచంద్ర కాలేజ్ ఎదురు వెంచర్‌లో మా స్వంత & కార్నర్ ప్లాట్స్ 180 చ||గజాలు అమ్మబడును. ✆ 98858 97799.

విజయవాడ చుట్టుప్రక్కల, గొల్లపూడి మరియు బందరు రోడ్డులో అన్ని Layout & Non Layout మార్కెట్ ధరకే అమ్మిపెట్టబడును. ✆ 98484 32502

ఏలూరు చాటపర్రు రోడ్ మెయిన్ రోడ్‌కు ఆనుకొని 205 గ||ల స్థలం అన్నివసతులు గలది అమ్మకమునకు కలదు. ✆ 94407 73420, 94911 45496.

తాడేపల్లిగూడెం కరకట్ట, వార్డ్ నెం: 12నందు, 1200 చ.గ. హాస్పిటల్స్, స్కూల్స్, కాలేజ్‌లకు అనువైన ఖాళీస్థలం అమ్మబడును. ✆ 99497 46789.

ఏలూరు శ్రీరామ్‌నగర్ 11వ రోడ్డు చివర సారథి ఫంక్షన్‌హాలు ప్రక్క HYD లేఅవుట్‌లో 327 చ.గ. దక్షిణ ఫేస్ స్థలము అమ్మకము. ✆ 83744 78308.

ఏలూరులో సోమవారపాడు చెరువు దగ్గర పామాయిల్ తోట ప్రక్కన (215+215) మొత్తం 430 చ||గ|| వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకం. ✆ 94938 02187

భీమవరం భారతి విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ||గ|| స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సంప్ర|| సెల్: 93921 22526.

ఏలూరు మినీ బైపాస్ రోడ్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న KK రాజు గ్రీన్‌సిటీలో 160 గ|| తూర్పు, 150 గ|| వెస్ట్ ఫేస్ ప్లాట్స్ అమ్మకం. ✆ 90009 13457

తణుకు- చివటం ముళ్ళపూడి వెంకటరాయుడు నగర్‌లో 400 చ||గ|| దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మకంనకు కలదు. ✆ 94935 44444, 96904 88888.

T.P. గూడెం ఐషర్ షోరూమ్ ప్రక్కన DTCP చే అప్రూవ్ చేయబడిన తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన వెస్ట్‌ఫేస్ స్థలములు అమ్మకం. ✆ 79974 18959.

భీమవరం, కొవ్వాడపుంత తూర్పు 35X50 అడుగులు మరియు పడమర 30X63 కొలతలు గల రెండు స్థలములు అమ్మబడును. ఫోన్: 92475 86889.

రాజధాని అమరావతిలో ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. APCRDA అప్రూవ్ 70% లోన్ 133గ|| నుండి ప్రారంభం. ✆ 8328077728, 7780541116

ఏలూరు, విజయలక్ష్మి థియేటర్ ప్రక్కలైన్, నాగేంద్ర కాలనీ, గవర్నమెంట్ స్కూల్ ప్రక్కన 310 చ||గ|| తూర్పు, పడమర ఫేసింగ్ స్థలం అమ్మకం. ✆ 93947 71115.

ఏలూరు శాంతినగర్ 4వ రోడ్డు ఆంధ్రాబ్యాంక్ కాలనీ ఎదురుగా 280 చ||గ|| ఉత్తరం ఫేసింగ్ ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. ✆ 98854 43551.

TO LET

భీమవరం ఆదివారం బజారు G.V.R. కాంప్లెక్స్‌లో 2BHK ఫ్లాట్స్ (రెసిడెన్సియల్/ కమర్షియల్) అద్దెకి ఇవ్వబడును. Cont: 98491 33995.

ఏలూరు పవర్‌పేట రైల్వేస్టేషన్స్, ఓల్డ్ బస్టాండ్, కాలేజీలకు దగ్గరలో కొత్తపేట, సబ్బవరపువారి వీధిలో 3BHK ఫ్లాట్స్ అద్దె 15 వేలు. ✆ 7386936789.

జంగారెడ్డిగూడెం బస్టాండ్ దగ్గర చందన బ్రదర్స్ ఎదురుగా C+1 బిల్డింగ్ (1800 sft) అద్దెకు ఇవ్వబడును. సం|| 94403 44343.

COMMERCIAL

ఏలూరు R.R. పేట మెయిన్ రోడ్‌లో బట్టల షాప్స్, రెడీమేడ్ షాప్స్‌కు, సెల్‌ఫోన్ షాప్స్‌కు అనువైనది. 1000 చ||అ||ల విస్తీర్ణం గల షాపును ఏకంగా/ విడిగా గానీ అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 98485 50449.

ఏలూరు చాటపర్రు రోడ్డు ఎంట్రన్స్, Opp: పెట్రోల్ బంకు, గూడూరి రాజు గొడౌన్ పెద్దు అద్దెకు ఇవ్వబడును. 76 పో||, 36 వె||. సంప్ర|| ✆ 99489 58612.

పెంటపాడు గేయంకాలేజ్ దగ్గర్లో 200 గజాలు డ్యూప్లెక్స్ ఇల్లు బ్యాంక్స్ హాస్పటల్స్ స్కూల్స్, ఫ్యామిలీ పర్పస్‌కి లాంగ్‌టెర్మ్ రెంట్‌కు ఇవ్వబడును. ✆ 73060 02000

తణుకు పట్టణం వైపు ఉన్న రైల్వేగేటు వద్ద గల సురక్షా హాస్పటల్ ఎదురుగా వున్న భవనంలోని మొదటి అంతస్తులో గల 24 వందల SFT విస్తీర్ణం అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, ఆసుపత్రులకు, ఇతర వ్యాపార కార్యాలయాలకు ఉపయోగపడును. Cont: 88863 44499.

భీమవరం గుండువారి కాంప్లెక్స్‌లో C బ్లాక్ ఫస్ట్‌ఫ్లోర్ నందు 10X24 షాపులు అద్దెకు ఇవ్వబడును. Cont No: 99122 43953.

ఏలూరు ఆంధ్ర హాస్పటల్ రోడ్డులో విజయబార్ ఎదురు (మ్యాంగో ఐస్‌క్రీమ్స్‌పైన) 1000 చ.గ. విస్తీర్ణం గల 1వ, 2వ ఫ్లోర్లు షాపులకు/ ఆఫీసులకు అద్దే/ లీజుకు లిఫ్ట్‌తో కలదు. 99596 21166

TO-LET
భీమవరం J.P. రోడ్‌లో సుమారు 600 Sq.Feet కలిగిన మొదటి అంతస్తు హోట్‌లైన్స్ బేకరీ ఎదురుగా షాపులకు గానీ, డెంటల్ హాస్పటల్‌కు అనుకూలమైనది అద్దెకు ఇవ్వబడును.
Cont:
94410 36777
80087 00191

SECOND SALE

వాషింగ్‌మిషన్స్, LED TV లు, ఫ్రిజ్‌లు, ఇన్వర్టర్స్, AC లు లేటెస్ట్ మోడల్స్ తక్కువ వాడి ఫుల్ కండిషన్‌తో తక్కువ ధరలో అమ్మకము. ✆ 87121 68544.

JOBS

Wanted Primary Teachers Salary 10k. High School Teachers all Subjects. Salary 15k. Q: B.Ed/P.G. ✆ 83097 09043, Veeravasaram

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

వామకుంట గ్రామం తిరువూరు (M) ఖమ్మం దగ్గర DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. లేడీస్ & జెంట్స్. 9642223242.

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు,పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబికేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18వేలు ✆ 92814 52838, 92814 52845.

బెంగుళూరులో తెలుగు డాక్టర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు:20 నుండి 45 సం. జీతం 20 వేలు+భోజనం+వసతి. ఫోన్: 8106335414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+ జీతం. ✆ 95025 91122

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 91122, 99490 21122.

ఏలూరులో వంశీ కాంప్లెక్స్‌లో వర్క్ చేయుటకు DTP ఆపరేటర్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్ ✆ 94401 88143, 88865 59155.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కలిగిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

రామ్‌రాజ్ కాటన్ షోరూమ్, భీమవరం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, బాయ్స్ కావలెను. మరియు క్లాత్ కౌంటర్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. Age: 18 to 35. Ph: 99635 34374.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం: 16-18K ✆ 9704051122, 9010680011.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp. గల లేడి ఇంచార్జ్ నర్సు, ఆయాలు, లేడి కుక్ కావలెను. వసతి+భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. ✆ 8500603028

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ఏలూరు అశోక్‌నగర్‌లో HP పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు గుమస్తా కావలెను. అర్హత: 10 ఆపైన. సంప్ర: ✆ 93980 11674.

ఏలూరులోని ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు పని చేయుటకు కలెక్షన్ ఏజెంట్ కావలెను. లోకల్ వార్కి మాత్రమే. సంప్ర|| 81791 84361.

భీమవరంలోని ప్రముఖ హోటల్ నందు పని చేయుటకు ఫ్రంట్ ఆఫీస్ స్టాఫ్ కావలెను. Cont: 84988 44844.

ప్రముఖ విద్యా సంస్థలో బస్సుల నిర్వహణ కోసం ఇన్‌చార్జి మరియు రిసెప్షన్ ఆఫీసర్స్ (PROs) కావలెను అనుభవం అర్హతను బట్టి జీతం. సంప్రదించండి సెల్: 88977 30230, ఏలూరు.

అరుణాచలం ఆశ్రమంలో పనిచేయుటకు మేనేజర్ (చురుకుగా అందరితో మాట్లాడే తత్వం) మరియు వంట మనుషులు కావలెను. వసతి కలదు. T: 98483 36088, 7601030217

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. ✆ 9666242777

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి రీజినల్ మేనేజర్ (Regional Manager), జూనియర్ ఇంజనీర్స్ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్) Junior Engineers (Electronics and Instrumentation) అవసరం. అర్హత: B.Sc/ M.Sc. ఫిషరీస్, స్థానం: కాకినాడ జిల్లా, బయోడేటా పంపగలరు: info@udayaquaconnects.com

FACULTY/ TEACHERS

అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ ఇంగ్లీష్ బోధించుటకు పార్ట్‌టైమ్ లెక్చరర్స్ కావలెను. రత్నం కోచింగ్ సెంటర్, భీమవరం-2. ✆ 98482 33141

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.80 పై||
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
THE EENADU WAY CLASSIFIEDS

సమష్టి కృషితో తుపానును ఎదుర్కొన్నాం : మంత్రి

చాట్రాయి, న్యూస్‌టుడే: మొంథా తుపానును సమష్టి కృషితోనే ఎదుర్కొని రాష్ట్ర వ్యాప్తంగా పంటలను కాపాడుకుని, ప్రాణ నష్టాలను నివారించామని, నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. చాట్రాయి మండలం నరసింహారావుపాలెంలో శనివారం ఆయన పింఛన్ల నగదు పంపిణీ చేస్తూ.. వారి కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందిస్తూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్య 'భరోసా' కల్పించేలా చేస్తున్నామన్నారు. జిల్లాలో రూ. 113.72 కోట్ల పింఛన్ల పంపిణీ చేస్తున్నామని, ప్రతి నెలలో మొదటి రోజునే నగదు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే దక్కుతుందని తెలిపారు.

నరసింహారావుపాలెంలో పింఛను పంపిణీ చేస్తున్న పార్థసారథి

మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరుకుల అందజేత.. గొర్రెల పెంపకందారులకు సత్వర రుణాల మంజూరుపై బ్యాంకర్లతో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు పెట్టుబడిదారులంతా ముందుకు వస్తున్నారని, జగన్ హయాంలో రాష్ట్రం నుంచి పరారయ్యారని, ఇప్పుడు జిల్లాల వారీగా పెట్టుబడులు పునరాగమనం కావడానికే ప్రజలు సమ్మతించారని, కార్యక్రమంలో మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పార్థసారథి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు, ... దద్దుల జగ్గారావు, త్రిసభ్య కమిటీ చైర్మన్ ... నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గోదావరికి మళ్లీ వరద

కుక్కునూరు, న్యూస్‌టుడే: గోదావరికి మళ్లీ వరద పోటెత్తింది. రెండు రోజుల కిందట భద్రాచలం వద్ద 16 అడుగుల కనిష్ఠ స్థాయిలో ఉన్న నీటి మట్టం శనివారం మధ్యాహ్నం 3 గంటలకు 28.20 అడుగులకు చేరింది. మొంథా తుపాను ఏపీలో తీరం దాటాక ఉత్తర ఛత్తీస్‌గఢ్ వైపు పయనించడంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురిశాయి. ఆ ప్రభావంతో వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. ఈ వరదంతా గోదావరిలోకి వచ్చి చేరడంతో మళ్లీ నీటిమట్టం పెరిగింది. 25 అడుగులకు చేరి, తగ్గుముఖం పడుతుందని సీడబ్ల్యూసీ వేసిన అంచనాలను పటాపంచలు చేస్తూ 28 అడుగులకు పైగా ప్రవహిస్తోంది. ఇంకా పెరిగే సూచనలు కనిపిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఇప్పటికే వరదలతో భారీ నష్టం వాటిల్లి, మళ్లీ వస్తే నష్టం మరింత ఉంటుందని వాపోతున్నారు. సీడబ్ల్యూసీ మాత్రం భయపడాల్సిన పనిలేదని, కొద్దిగంటల్లోనే తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయని చెబుతోంది.

ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద.. పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద శనివారం సాయంత్రానికి నీటిమట్టం 29.10 మీటర్లకు పెరిగింది. 48 గేట్ల ద్వారా 3.42 లక్షల క్యూసెక్కుల దిగువకు వెళ్తోంది. మరో లక్ష క్యూసెక్కుల వరకు పెరిగే అవకాశం ఉందని జలవనరుల శాఖాధికారులు తెలిపారు.

చెరువు కాదండోయ్.. శ్మశాన వాటిక

కైకలూరు, న్యూస్‌టుడే: ఏంటీ సముద్రం నీరుంది.. చేపల చెరువు అనుకుంటున్నారా.. అలా అనుకుంటే మీరు నీటిలో కాలేసినట్లే. ఇది ముమ్మాటికీ శ్మశాన వాటిక అంటే నమ్మగలరా.. అవునండి కైకలూరు మండలం సీతనపల్లి ఎస్సీ కాలనీలో ఉంది ఈ శ్మశాన వాటిక.

ఇటీవల జిల్లాపై ప్రభావం చూపిన మొంథా తుపాను నేపథ్యంలో కురిసిన వర్షాలకు ఇలా మారిపోయింది. శ్మశానానికి వెళ్లే ప్రధాన రహదారి కూడా ఉన్న ఎటువంటి రక్షణ లేకుండా బహిరంగంగా ఉంటుంది. రోడ్డు కంటే దిగువన ఉండటంతో మోస్తరు వర్షం పడినా ఇందులో నీరు తిష్ఠ వేస్తుంది. ఇక ఇటు నుంచి పొలాలు ఎక్కువగా చేరే మార్గం పల్లంగా మారడంతో తరచూ ముంపు బారిన పడుతుంది. వారం రోజులుగా నీరు నిలిచి ఉన్నా పంచాయతీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. శ్మశానానికి కూత వేటు దూరంలోనే పుల్లూరు మొదలు కాలువ ఉంది. పంచాయతీ అధికారులు కాస్త దృష్టి సారించి ఇంజన్లు ఏర్పాటు చేసి అర గంటలోనే నీటిని తోడి కాలువలోకి పంపే అవకాశం ఉంది. ఈ ముంపు నీరు పక్కనే ఉన్న కాలనీలోకి కొందరు నివాసాల చెంతకు చేరి స్థానికులు అవస్థలు పడుతున్నారు. పరిసరాలంతా బురదమయంగా మారడంతో అంటు రోగాల బారిన పడతామని ఆవేదన చెందుతున్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

వివాహిత దుర్మరణం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: లారీ ఢీకొని వివాహిత మృతి చెందిన ఘటన నగరంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఏలూరు మండలం మహేశ్వరపురంలోని చేపల చెరువులకు మద్దాల నాగేంద్రబాబు కాపలా ఉంటున్నారు. తన భార్య ఝాన్సీ(25), తమ ముగ్గురు పిల్లలతో శనివారం ద్విచక్ర వాహనంపై ఏలూరు వస్తున్నారు. మార్గం మధ్యలోని మాదేపల్లి రోడ్డు చాకలిదిబ్బ వద్దకొచ్చేసరికి వెనుక నుంచి లారీ ఢీకొంది. ఈ ఘటనలో ఝాన్సీ వాహనం పైనుంచి కిందపడిపోయారు. లారీ చక్రాలు ఆమె తల పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. గ్రామీణ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు. గ్రామీణ ఎస్సై నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ|| 5 - ఉ|| 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ|| 7 - ఉ|| 9
రాశివాసి	ఉ|| 9 - ఉ|| 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ|| 10 - మ|| 2
ఈవారం అతిథి	మ|| 2 - సా|| 5
టెస్ట్ డ్రైవ్	సా|| 5 - సా|| 7
హ్యాష్ ట్యాగ్	సా|| 7 - రా|| 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా|| 9 - ఉ|| 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ఈహెచ్‌ఎస్ వర్తింపుపై హర్షం.. ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ వర్తింపుపై ఏపీఎన్జీవోల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రెగ్యులర్ ఉద్యోగుల తరహాలో ఆర్టీసీ సిబ్బందికి పథకం వర్తింపజేయడం ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు.

MUNICIPAL CORPORATION, ELURU
e-PROCUREMENT TENDER NOTICE No: 172-185/General & SCC/2025-26, DATED: 31-10-2025

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Providing BT Pot Holes, Construction of Compound Wall, Supply and Delivery of RCC NP3 Pipes and Construction of CC Roads at Various Places in Municipal Corporation, Eluru"** Total No. of works is 14 with an amount of Rs. **168.71** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 03-11-2025. Last date of receipt of tenders is 10-11-2025. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax: 08812 - 245990).

Sd/- **Commissioner**
Municipal Corporation, Eluru

జిల్లా పౌరసరఫరాల మేనేజర్ కార్యాలయము
ఏలూరు జిల్లా :: ఏలూరు

టెండరు ప్రకటన
(క్రొత్త మరియు పాత గోనె సంచుల రవాణా (ఎగుమతి & దిగుమతి ఛార్జీలు కలిపి)

టెండర్ నోటీసు నెం. P.admin 69/Paddy Proc/Genny Tender/2025-26 తేదీ: 01.11.2025.

నిర్దేశించిన పాత మరియు క్రొత్త ఖాళీ గోనె సంచుల బేళ్ళు, రైల్వే గూడ్స్ షెడ్ నుండి జిల్లాలోని వివిధ గోదాములకు, వివిధ గోదాములలో నిల్వ చేసిన ఖాళీ గోనె సంచులు (క్రొత్త మరియు పాత)ను గుర్తింపబడిన రైస్ మిల్లులకు / ధాన్యం కొనుగోలు కేంద్రాలకు / రైతు సేవ కేంద్రాలు, జిల్లాలోని ఇతర గోదాములకు, నిర్దేశించిన ప్రదేశములకు మరియు రైస్ మిల్లుల నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు / రైతు సేవ కేంద్రాలు వరకు, నిర్దేశించిన ప్రదేశములకు రవాణా మరియు ఎగుమతి & దిగుమతి ఛార్జీలు చేయడానికి (హ్యాండ్లింగ్ ఛార్జీలతో సహా) ఆసక్తి కలిగిన సంస్థలు / వ్యక్తుల నుండి సీల్డు టెండర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వారిచే కోరబడుచున్నవి. దరఖాస్తు రుసుము రూ. 10,000/- + (18%) GST రూ. 1,800/- = 11,800/-లు టెండర్ షెడ్యూల్, షరతులు మరియు విధివిధానములు మొదలగు వివరములను ఏలూరు జిల్లా అధికారిక వెబ్‌సైట్ అయిన https://eluru.ap.gov.in/notice_category/tenders/ నందు పొందగలరు.

Sd/- యం.జె.అభిషేక్ గౌడ, IAS.
జాయింట్ కలెక్టర్ & ఇ.ఒ.ఈ.డి.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, ఏలూరు జిల్లా

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు

"మొంథా" తుఫాను విపత్తు వేళ ఏలూరు జిల్లా విద్యుత్ వినియోగదారులకు విశిష్ట సేవలు అందించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారి చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్న శ్రీ పి.సాల్మన్‌రాజు గారు, సూపరింటెండెంట్ ఇంజనీర్ APEPDCL, ఆపరేషన్ సర్కిల్ ఏలూరు వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.

ప్రెసిడెంట్: జాన కృష్ణచైతన్య
సత్యదేవ ఎలక్ట్రికల్ వర్క్స్, జంగారెడ్డిగూడెం

సెక్రటరీ: A.రవికుమార్
అయ్యప్ప ఎలక్ట్రికల్ వర్క్స్, రాఘవాపురం

జంగారెడ్డిగూడెం డివిజన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ మరియు సభ్యులు మరియు డివిజన్ కాంట్రాక్టర్స్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
జేవియర్ (Xavier) నగర్ బ్రాంచ్ (కోడ్ నెం.1547), ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 534007. ఫోన్: 08812-231009 / 231009. Email id: iob1547@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, జేవియర్ నగర్ బ్రాంచి వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేదీ: **29-10-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.**35,53,023/-** (అక్షరాల ముప్పై ఐదు లక్షల యాభై మూడు వేల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, జేవియర్ నగర్** బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే **లాంఛనాత్మక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై **తేది.19-11-2025**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ **https://baanknet.com** నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. శ్రీ కాళీపట్నపు సాయి అఖిల్ (ఋణగ్రహీత), తండ్రి : శ్రీ కాళీపట్నపు విజయ్ కుమార్, ఫ్లాట్ నెం.106, ఆర్ కె ఎన్‌క్లేవ్, 7వ రోడ్డు, శాంతి నగర్, ఏలూరు – 534 007. **2. శ్రీ కాళీపట్నపు విజయ్ కుమార్ (ఋణగ్రహీత/తనఖాదారు),** తండ్రి : శ్రీ కాళీపట్నపు దుర్గా ప్రసాద్, ఫ్లాట్ నెం.106, ఆర్ కె ఎన్‌క్లేవ్, 7వ రోడ్డు, శాంతి నగర్, ఏలూరు – 534 007. **3. శ్రీమతి కాళీపట్నపు పావని పద్మ రాజశ్రీ (హామీదారు/తనఖాదారు),,** భర్త: శ్రీ కాళీపట్నపు విజయ్ కుమార్, ఫ్లాట్ నెం.106, ఆర్ కె ఎన్‌క్లేవ్, 7వ రోడ్డు, శాంతి నగర్, ఏలూరు – 534 007.

NPA తేది. 31-10-2019 - లోన్ నెం. 154703951400007 & తేది.30.04.2018 - లోన్ నెం. 154703401000011

డిమాండ్ నోటీసు తేది : **29-02-2020**

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : **తేది.29-02-2020** నాటికి **రూ.20,38,122.90** పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: **09-02-2021**

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: **తేది.09-02-2021** నాటికి **రూ.23,19,569.90** పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తుల వివరములు: ఆంధ్రప్రదేశ్, ఏలూరు జిల్లా, ఏలూరు – 534007, శాంతి నగర్, 7వ రోడ్డు వద్ద ఆర్.ఎస్.నెం.87/6, 89/6, 87/5 మరియు 89/5 లోని 1203 చ||గ||ల మొత్తం ఫ్లాట్ ఏరియాలో 29.34 చ||గ||ల అవిభాజ్యపు వాటాతో "ఆర్ కె ఎన్‌క్లేవ్" మొదటి అంతస్తు నందు 1000 చ||అ||ల ప్లింత్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం.106 యావత్తు ఆస్తి ఋణగ్రహీత అయిన శ్రీ కాళీపట్నపు విజయ్ కుమార్ మరియు శ్రీమతి కాళీపట్నపు పావని పద్మ రాజశ్రీ గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.12078/2007, తేది.19.12.2007). **హద్దులు (మొత్తం ప్లాట్ ఆస్తికి): తూర్పు** : కె. భారతీ దేవి గారికి చెందిన ప్రహరీ గోడ, **దక్షిణం** : వి. సుబ్బారావు & కె. రాజా రామమోహన రావు గార్లకు చెందిన ప్రహరీ గోడ, **పడమర** : గుట్టా రాధిక గారి స్థలం, **ఉత్తరం** : మున్సిపల్ రోడ్డు. **ఫ్లాట్ హద్దులు: తూర్పు**: ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై & ఫ్లాట్ నెం.107, **పడమర** : కామన్ కారిడార్, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

రిజర్వుధర: రూ.16,34,000/- ధరావత్తు ధర : రూ.1,63,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

* రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ బిడ్‌తో విజయవంతమైనచో టిడిఎస్ @ 0.75% వసూలు చేయబడును.

వేలం తేది మరియు సమయం: తేది.19-11-2025, మ|| 12.00 గం||ల నుండి మ|| 02.00 గం||ల వరకు మరియు **https://baanknet.com** ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని||లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి **https://baanknet.com** పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని **19-11-2025, మధ్యాహ్నం 12.00** గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-	బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఇంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది.30.10.2025 నుండి ఉ|| 10.00 గం||ల నుండి సా|| 4.00 గం.ల వరకు

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది.30.10.2025, ఉ|| 10.00 గం||ల నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.19-11-2025, మ|| 12.00 గం||ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : **https://baanknet.com** లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : **www.iob.in** మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, జేవియర్ నగర్ బ్రాంచ్ (కోడ్ నెం.1547), ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 534007. ఫోన్: 08812-231009 / 231009, 8925951547, Email id: iob1547@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్: M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.baanknet @psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ|| 8.00 గం||ల నుండి రా|| 8.00 గం||ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 29-10-2025, ప్రదేశం : ఏలూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

(c) eenadu

క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ ఇలా!

చెఫ్ స్పెషల్

పిల్లలు కుకీస్‌ను చాలా ఇష్టపడతారు. అందులోనూ క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ అయితే.. చూసేందుకు ఆకర్షణీయంగా, రుచిలో అద్భుతంగా ఉండి మరింత నచ్చేస్తాయి. వాటిని సులువైన పద్ధతిలో ఇలా చేసి చూడండి.

కావలసినవి: అన్‌సాల్టెడ్ బటర్ - కప్పు, పంచదార పొడి - ముప్పావు కప్పు, వెనిలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూన్, మైదాపిండి - 2 కప్పులు, ఉప్పు - చిటికెడు, పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలు (ఆన్‌లైన్‌లో దొరుకుతాయి) - అర కప్పు చొప్పున, వైట్ చాక్లెట్ - అలంకరించేందుకు

తయారీ: క్రాన్‌బెర్రీలను ముక్కలుగా కోసి ఉంచాలి. వెడల్పాటి పాత్రలో వెన్న, పంచదార పొడి, వెనిలా ఎక్స్‌ట్రాక్ట్, ఉప్పు వేసి ఎలక్ట్రిక్ మిక్సర్‌తో నాలుగు నిమిషాల పాటు బాగా కలపాలి. అందులో కొంచెం కొంచెం మైదా వేస్తూ బీట్ చేయాలి. మొత్తం కలిసిపోయి, మెత్తటి పిండి తయారయ్యేంత వరకు కలపాలి. అనుకున్నాక.. పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలను జోడించాలి. అవి ఒకే దగ్గర కాకుండా పిండి అంతటా సమంగా ఉండేలా కలపాలి. ఈ పిండిని రెండు భాగాలు చేసి పాలిథిన్ కాగితంతో చుట్టి.. రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. రెండు గంటల తర్వాత పిండిని బయటకు తీసి.. పావు అంగుళం మందం ఉండేలా గుండ్రంగా లేదా, చతురస్రంగా కుకీస్ చేసుకోవాలి. వాటిని బేకింగ్ షీట్ మీద ఒకదానికొకటి తగలకుండా పరిచిపెట్టి అమర్చాలి. అవెన్‌ను 160 డిగ్రీల సెల్సియస్ వద్ద ప్రీహీట్ చేసి.. 12 నిమిషాల పాటు బేక్ చేయాలి. చల్లారాక.. వైట్ చాక్లెట్‌ను చిలకరించాలి. అంతే.. రుచికరమైన కుకీస్ రెడీ.

'వాసూ! నీవు రెండ్రోజులు తిండి పెట్టకుండా మాడ్చాలిరా' అన్నాను.
'ఏడ్డెండ్రు, మిల్క్‌షేకు తాగి బతికేస్తాగానీ.. నాకేదయినా క్షీర నువ్వు వంట చేసినంతలో ఇంత ప్రస్తనేనా' అన్నాడు వాసు.
'నువ్వు డిస్టర్బ్ చేయడం వల్ల.. ఉప్పు రెండుసార్లు వేశాను' ఉక్రోషంగా అన్నాను.
'ఆడటం తెలిపోతే తలా సరిగ్గా లేదన్నారట. నీవు కంగారెక్కువ'
'నన్ను మరీ అండర్‌ఎస్టిమేట్ చేయకు.. మాస్టర్‌షెఫ్ కావాల్సినవాణ్ణి'
'చాల్లేగానీ.. ఇంతకీ కూర పనికొస్తుందా?'
'రేపో చేస్తా! ఐనా టీ వాచాలే? ఈ పాలు కూరలో పోస్తే ఉప్పు బ్యాలెన్సయిపోతుంది'
'లేదు తలనొప్పిగా ఉంది, టీ కావాల్సిందే'
'సరే.. పెరుగుందా?'
'పెరుగు లేదు, వదీరా లేదు'
'పోనీ.. పాల ప్యాకెట్ తీసుకురా ఫ్లీజ్'
'నాకు మీటింగ్ ఉందని చెప్పాగా! కావాలంటే నువ్వే తెచ్చుకో' అనేసి వాసు స్నానానికి వెళ్లిపోయాడు.

ఇక లాభంలేదని కొంచెం కారం వేశా. ఉహూ ఉప్పు తగ్గలేదు. చింతపండు జోడించా. లాభం లేకపోయింది. కరివేపాకు కారం కలిపేస్తే వేశా.. అయినా బాగుపడలేదు. శనగపిండి కోసం వెతికా.. ఊహూ మా అమ్మ అయితే ఎంచక్కా సరుకులన్నీ డబ్బాల్లో వరుసగా సర్దుతుంది. మేం బ్రహ్మచారులం.. శతమర్కటాల్లా.. ఎప్పుడూ దూకుళ్లే తప్ప.. కుదురుగా, నిదానంగా ఉండటం మాకెప్పుడు వీలవుతుంది? ఏది కావాలన్నా ప్యాకెట్ తెచ్చుకోవడం, అవసరమైనంత ఉపయోగించి, మిగిలిందాన్ని అలాగే ఉంచేస్తాం. దాంతో వంటింటి గట్టుమీద, కింద గోడ పొడుగునా బియ్యం, పప్పులు, ఉప్పు, పసుపు, గరంమసాలా, కారాలూ.. ఇలా డజన్ల కొద్దీ పొట్లాలు, కవర్లు. ఒక్కోటి విప్పి చూడటం, అది కాదని విసిరేయడం.. మొత్తానికి శనగపిండి కాదు గానీ బియ్యప్పిండి దొరికింది. ఓ గుప్పెడు వేసేశా.. ఉండలు కడితే చిరాకేసి గ్లాసుడు నీళ్లు చేర్చా. తీరా ఉప్పూ లేదూ, కారం లేదూ.. కనీసం కూరలా కూడా లేదు. నీళ్లచారులా తయారైంది. విరక్తిగా స్టవ్ ఆఫ్ చేశాను. ఇవాళ్టికి సంపెట్టేసుకోమని వాసుని బుజ్జగించా. డబ్బాల్లో అన్నం, ఆవకాయ పచ్చడి వేసుకుని ఆఫీసుకు బయల్దేరాను- 'ఈ ఆడోళ్లు ఏళ్ల తరబడి పద్ధతిగా వంటెలా చేస్తారో?!' అనుకుంటూ.

– రతన్‌బాబు గుమ్మడి, హైదరాబాద్

వనంలో విందు

కార్తికమాసంలో పూజలు, పిల్లల కోలాహలంతో పాటు ఊరూ వాడా వనభోజనాల సందడి కనిపిస్తుంది. మనసుకు నచ్చిన ఆత్మీయులతో కలిసి పచ్చటి చెట్ల మధ్య పంచభక్ష్య పరమాన్నాలు తింటుంటే.. అంతకంటే ఆనందం ఇంకేముంటుంది! మీ వనభోజనాల్లో వీటిని చేర్చుకుని చూడండి...

అలసంద వడలు

కావలసినవి: అలసందలు - కప్పు, బియ్యప్పిండి - 4 స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు - పావు స్పూన్, మొక్కజొన్న పిండి - ఒకటిన్నర టేబుల్ స్పూన్, అల్లం ముద్ద, జీలకర్ర - స్పూన్ చొప్పున, ఉల్లిపాయ - 1, పచ్చిమిర్చి - 2, కొత్తిమీర తరుగు - పావు కప్పు, నూనె - వేయించేందుకు సరిపడా

తయారీ: అలసందలను కడిగి, నానబెట్టాలి. నాలుగు గంటల తర్వాత ఉప్పు చేర్చి.. గ్రైండ్ చేయాలి. పిండిని వెడల్పాటి పాత్రలోకి తీసి.. పసుపు, అల్లం ముద్ద, జీలకర్ర, సన్నగా తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో గారెలు చేసి.. కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని టిష్యూ కాగితం మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. కరకరలాడే అలసంద వడలు కొబ్బరి లేదా పల్లీ పచ్చడితో తింటే వహ్వా అనిపిస్తాయి.

క్యారెట్ గులాబ్‌జామ్

కావలసినవి: పంచదార - 250 గ్రాములు, పాలు - 200 ఎం.ఎల్, యాలకులు - 4, క్యారెట్లు - 600 గ్రా, మిల్క్ పౌడర్ - 100 గ్రా, నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు, ఉప్మారవ్వ - 5 టేబుల్ స్పూన్లు, నూనె - వేయించేందుకు సరిపడా, పిస్తా పలుకులు - 2 స్పూన్లు

తయారీ: పంచదారలో 200 ఎం.ఎల్ నీళ్లు, యాలకులు చేర్చి సన్న సెగ మీద కరిగించుకోవాలి. కొంచెం చిక్కగా అయ్యాక దించేసి పక్కనుంచాలి. క్యారెట్లు కడిగి.. పీల్ చేసి.. గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. క్యారెట్ ముద్దను వేయించాలి. అది వేగిన తర్వాత పాలు, రవ్వ జతచేసి.. కలియబెడుతుండాలి. పాలన్నీ ఇగిరిపోయి, పొడిపొడిలాడుతున్నప్పుడు మిల్క్ పౌడర్ జోడించి.. ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. దగ్గరగా అయ్యాక సెగ తీసేసి.. ఆరేడు నిమిషాల పాటు చల్లారనివ్వాలి. ఈ మిశ్రమంతో చిన్న బాల్స్‌లా చేసి కాగుతున్న నూనెలో దోరగా వేయించాలి. వాటిని పంచదార సిరప్‌లో వేసి, పిస్తా పలుకులు చల్లాలి. అవి ఓ గంట నానితే చాలు.. నోరూరించే క్యారెట్ గులాబ్‌జామ్ రెడీ.

పనస పులావ్

కావలసినవి: బాస్మతి బియ్యం - 2 కప్పులు, పనసకాయ ముక్కలు - 3 కప్పులు, పెరుగు - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, నెయ్యి - టేబుల్ స్పూన్, ఉల్లిపాయలు - పెద్దవి 2, టొమాటో - 1, పుదీనా, కొత్తిమీర తరుగు - గుప్పెడు చొప్పున, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒకటిన్నర స్పూన్, పచ్చిమిర్చి - 4, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర, కస్తూరిమేథీ, దంచిన మిరియాలు, పులావ్ పౌడర్ - స్పూన్ చొప్పున, పసుపు - అర స్పూన్, యాలకులు - 3, లవంగాలు - 5, దాల్చినచెక్క - అంగుళం ముక్క, స్టార్‌మొగ్గ - 1, జాపత్రి - కొద్దిగా, బిర్యానీ ఆకులు - 2, జీడిపప్పులు - 10, నిమ్మరసం - పావు స్పూన్

తయారీ: పనసకాయ ముక్కలను నీళ్లలో వేసి ఉంచాలి. బియ్యం కడిగి ఓ పావుగంట నానబెట్టాలి. కుక్కర్‌లో నూనె, నెయ్యి వేడిచేసి.. బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క, స్టార్‌మొగ్గ, యాలకులు, లవంగాలు, జాపత్రి, జీలకర్ర, మిరియాలు, జీడిపప్పులు, వేయాలి. అవి వేగాక పుదీనా, ఉల్లి తరుగు, టొమాటో, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు, పనసకాయ ముక్కలు జతచేసి.. కలియతిప్పుతుండాలి. అవి కాస్త వేగాక... ధనియాల పొడి, గరంమసాలా, పసుపు, ఉప్పు, పులావ్ పౌడర్, పెరుగు వేసి కలపాలి. నిమిషం తర్వాత బియ్యం, తగినన్ని నీళ్లు జోడించి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. కుక్కర్ మూత తీసి.. కొత్తిమీర తరుగు, నిమ్మరసం చల్లితే పనస పులావ్ పూర్తయినట్లే. ఇందులోకి కీరదోస రైతా సూపర్‌గా ఉంటుంది. ఈ లెక్కల ప్రకారం అవసరమైనంత మోతాదులో చేసుకోవాలి.

కీళ్లనొప్పులను తగ్గిస్తాయివి!

ఆహారం ఆరోగ్యం

అనేక పదార్థాల్లో నువ్వులు ఉపయోగిస్తాం. ఇవి రుచిలోనే కాదు.. పోషకవిలువలు అందించడంలోనూ అదుర్స్! ● నువ్వులను మన ఆహారంలో చేర్చుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ● ఎముకలకు పటుత్వం వస్తుంది. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ● ఆయుర్వేద వైద్యంలో వీటిని మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు. ● రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తంలో చక్కెర స్థాయి క్రమద్ధంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. ● ముఖానికి మెరుపు వస్తుంది. చర్మం ముడతలు పడకుండా అరికడతాయి కాబట్టి వయసు మీదపడినట్లుండదు. ● నువ్వుల్లో ప్రొటీన్లు, విటమిన్లు, విస్తారంగా ఉంటాయి. ● వేయించిన నువ్వుల కంటే నానబెట్టిన లేదా మొలకెత్తినవి మరీ మంచిది.

aha@eenadu.in

ఆహా!

బ్రెడ్డు బంగాళదుంపలతో చిరుతిండి

పాకవంట

మనందరికీ సాయంత్రమయ్యేసరికి ఏవో చిరుతిళ్లు కావాలనిపిస్తుంది. అలాంటప్పుడు మిర్చిబజ్జీ, సమోసా, పకోడీల్లాంటివి చేస్తాం లేదా తెప్పించుకుంటాం. ఎప్పుడూ అవేనా అనిపించకుండా కొంచెం ప్రత్యేకమైన స్నాక్స్ కావాలంటే 'ఆలూ ట్రయాంగిల్స్' బాగుంటాయి.

ఈ చిరుతిండి కోసం.. బంగాళదుంపలు - 4, బ్రెడ్ స్లైసులు - 6, ఉప్పు - రుచికి తగినంత, అల్లం పచ్చిమిర్చి ముద్ద - స్పూన్, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ - అర స్పూన్ చొప్పున, బియ్యప్పిండి - 2 టేబుల్ స్పూన్లు, మొక్కజొన్న పిండి - టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు - గుప్పెడు, నూనె - వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో నీళ్లలో ముంచి తీసిన బ్రెడ్ స్లైసులను, ఉప్పు, అల్లం పచ్చిమిర్చి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ జతచేసి కలపాలి. ఇప్పుడు బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి కూడా వేసి ఉండలు కట్టకుండా మరోసారి కలపాలి. ఈ మిశ్రమంతో కాస్త మందమైన రొట్టెలు చేసి.. త్రిభుజాల్లా కట్ చేయాలి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే.. కరకరలాడే చిరుతిండి సిద్ధమైపోతుంది. ఈ 'ఆలూ ట్రయాంగిల్స్' పల్లీ లేదా పుదీనా పచ్చడితో తింటే సూపర్‌గా ఉంటాయి. ఒకసారి ప్రయత్నించి చూడండి.. ఇంట్లో అందరికీ నచ్చేస్తాయి.

– వి.రోహిత, హైదరాబాద్

చంద్రబాబు నుంచి అవార్డు తీసుకుంటున్న సాల్మన్‌రాజు

ఆపత్కాలంలో అద్వితీయ సేవలు

విద్యుత్తు ఎస్‌ఈకి ముఖ్యమంత్రి కితాబు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో వినియోగదారులకు అద్వితీయ సేవలందించారని.. జిల్లాలో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా పటిష్ఠ చర్యలు తీసుకున్నారని ఎస్‌ఈ సాల్మన్‌రాజును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. తుపాను వేళ ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు అమరావతిలో శనివారం ముఖ్యమంత్రి అవార్డులు అందజేశారు. జ్ఞాపిక అందుకున్న ఎస్‌ఈ సాల్మన్‌రాజుకు విద్యుత్తు ఐకాస నాయకులు తురగా రామకృష్ణ, బూక్యా నాగేశ్వరరావు, సాయిబాబా, రమేశ్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

దక్షిణ కాశీ.. పాతాళ భోగేశ్వరాలయం

కలిదిండి, న్యూస్‌టుడే : ఏలూరు జిల్లా కలిదిండి శివారు భోగేశ్వరంలోని పార్వతీ సమేత పాతాళ భోగేశ్వర స్వామి వారి దేవస్థానం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందింది. ఏటా మహాశివ రాత్రి ఉత్సవాల సమయంలో 2 లక్షలకుపైగా భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. కార్తిక మాసంలో విశేష పూజలు జరుగుతుంటాయి.

శ్రీపాతాళ భోగేశ్వరస్వామివారు

విశిష్టత.. 11వ శతాబ్దంలో వేంగీ రాజు రాజరాజ చోళుడి కుమారుడు రాజరాజ నరేంద్రుడి పాలనలో నిర్మించినట్లు స్థల పురాణం చెబుతోంది. కలిదిండికి తూర్పు ఆగ్నేయాన భోగేశ్వర లంకలో ఓరోజు ఒక రైతు నాగలితో పొలం దున్నుతుండగా.. భూమి లోపల నుంచి నెత్తురు చిమ్మిందట. ఆ ప్రదేశంలో లోతుగా తవ్వి చూడగా.. స్వయంభూ లింగం దర్శనమిచ్చిందట. నాగలి కర్రు తగిలి ఆ భూలింగం నుంచి రక్తం స్రవించడంతో విరిగిన భాగాన్ని అతికించారట. నేటికీ అతికించిన భాగంలో చెమ్మరిస్తున్నట్లుగా గోచరిస్తుంది.

పంచ బుగ్గలు కోనేరు స్వామివారి ఆలయ ప్రాంగణంలోని పంచ బుగ్గల కోనేరుకు ఓ ప్రత్యేకత ఉంది. కోనేరులో దిగి.. 'హరహరా' అంటే 'బుడ బుడ' అంటూ నీరు పైకి వస్తుందని భక్తులు నేటికీ నమ్ముతారు.

పాదాల గుర్తులు ఓ రోజు స్వామివారు ఆలయం వద్ద ఉన్న ధ్వజస్తంభం ఎక్కి అర్చకుల కోసం ఎదురు చూస్తున్నారట. ఆకస్మికంగా అలికిడి రావడంతో స్వామివారు పైనుంచి కిందకు దూకేశారట. ఆనాటి స్వామివారి పాదాలు గుర్తులను ధ్వజస్తంభం ఎదుట నేటికీ ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.

దర్శన సమయాలు.. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు దర్శనానికి అవకాశం ఉంటుంది.

మార్గం ఇలా.. ఏలూరు నుంచి 44 కి.మీ., భీమవరం నుంచి 30 కి.మీ. గుడివాడ నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది. ఏలూరు నుంచి కైకలూరు మీదుగా. . భీమవరం నుంచి జువ్వలపాలెం మీదుగా.. గుడివాడ నుంచి ముదినేపల్లి మీదుగా ఆలయానికి బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోల్లో నేరుగా చేరుకోవచ్చు.

పంచాయతీ కార్మికుల విధుల బహిష్కరణ

తెదేపా, వైకాపా మధ్య మాటల యుద్ధం

కైకలూరు, న్యూస్‌టుడే: జీతాలు చెల్లించనిదే విధులు నిర్వహించేది లేదని కైకలూరు గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా ఇతర పనులు నిలిపేసి స్థానిక తాగునీటి రక్షిత ట్యాంకుల సముదాయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం నుంచి గ్రామంలోని 20 వార్డుల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి, తాగునీరు రాక పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఘర్షణ పడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, తెదేపా నాయకులు

ఇరు పార్టీ నేతల వాగ్వాదం.. కార్మికులు నిరసన చేస్తున్న విషయం తెలుసుకున్న మండల తెదేపా అధ్యక్షుడు పి.త్రినాథరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టరు పీజేఎస్ మల్యాద్రి, మహిళా నేత పి.లక్ష్మీరాణి, ఎండీ జానీ, పట్టణ అధ్యక్షుడు వాసు ఇతర నాయకులు కార్మికుల వద్దకు చేరుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో, ఇతర అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఇదే సమయంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పలువురు వైకాపా శ్రేణులతో కలిసి కార్మికులను కలిసేందుకు వచ్చారు. ఇరువర్గాలు వేర్వేరుగా కార్మికుల ఇబ్బందులను తెలుసుకుంటున్న సమయంలో నాయకుల మధ్య మాటల యుద్ధం జరిగింది. వైకాపా పాలనలోనే గ్రామ పంచాయతీలో భారీ అవినీతి జరిగిందని, ఇప్పుడు కార్మికుల కష్టాలు కనిపించాయా అని తెదేపా నేత జానీ ప్రశ్నించారు. దీంతో ఒక్కసారిగా వైకాపా నేతలు తెదేపా నాయకులపైకి దూసుకువచ్చారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోగా ఇరు పార్టీల్లోని కొందరు నాయకులు సర్ది చెప్పారు. తాము గొడవలు పడేందుకు రాలేదని, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని కార్మికుల జీతాలు తక్షణం చెల్లించేలా చూడాలని దూలం నాగేశ్వరరావు ఈవోను కోరి అక్కడ నుంచి వెళ్లిపోయారు. అనంతరం తెదేపా నాయకులు కార్మికులకు నచ్చజెప్పారు. పది రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీతో కార్మికులు తిరిగి విధులకు వచ్చారు.

ప్రతిజ్ఞ చేస్తున్న సూర్యచక్రవేణి తదితరులు

బాలల దత్తతకు ముందుకు రండి: డీసీపీవో

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రత్యేకావసరాలున్న బాలలను దత్తత తీసుకునేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని జిల్లా బాలల సంరక్షణాధికారిణి సీహెచ్ సూర్యచక్రవేణి సూచించారు. శనివారపుపేట ప్రభుత్వ బాలల వసతి గృహ ప్రాంగణంలోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులతో శనివారం ఆమె సమావేశమయ్యారు. జిల్లాలోని వివిధ వసతి గృహాల్లో ఆశ్రయం పొందుతున్న బాలల్లో దత్తతనిచ్చేందుకు ఎంత మంది అర్హులున్నారన్న విషయమై సమీక్షించారు. సీడబ్ల్యూసీ ఇన్‌ఛార్జి పుచ్చల వెంకటేశ్వరరావు, శిశు గృహ మేనేజర్ భార్గవి, సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత నిర్బంధంపై కేసు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: వివాహితను నిర్బంధించి వేధింపులకు గురిచేసిన ఘటనపై పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి కేసు నమోదు చేశారు. ఎస్సై జబీర్ కథనం మేరకు.. పోలవరం గ్రామానికి చెందిన అమృతవల్లికి జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన చిన్ని రంజిత్‌కుమార్‌తో రెండేళ్ల కిందట వివాహం కాగా.. వీరికి ఏడాది వయసున్న బాబు ఉన్నాడు. అయితే భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈనెల 16న అమృతవల్లిని ఆమె తల్లి.. జంగారెడ్డిగూడెంలోని అత్తింటికి తీసుకొచ్చి దింపారు. అయితే అమృతవల్లితో పాటు ఆమె కుమారుడ్ని ఇంట్లోని ఓ గదిలో పెట్టి.. ఇంట్లోని వారంతా బయటకు వెళ్లి ఈనెల 22న తిరిగి వచ్చారు. అప్పటి వరకూ బాధితురాలితో పాటు ఆమె బిడ్డకు ఆహారం పెట్టకుండా, బయటకు రానివ్వకుండా గేటుకు తాళం వేసి నిర్బంధించారు. అయితే ఆహారం కావాలంటే తన భర్తకు సోదరుడైన ప్రవీణ్‌కుమార్ తనతో పిల్లలను కనాలని వేధింపులకు గురిచేస్తున్నట్లు అమృతవల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై భర్త రంజిత్‌కుమార్, అత్తమామలు నాగేశ్వరరావు, చంద్రకళ, భర్త సోదరుడు ప్రవీణ్‌కుమార్, తోటికోడలు హరిప్రియలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కూలికొచ్చి.. విద్యుదాఘాతానికి గురై మృతి

ఆదినారాయణ

పోలవరం, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం అన్నదమ్ములు చెట్లు కోత పనులకు వచ్చారు. చెట్ల మధ్య ఉన్న విద్యుత్తు తీగను చేతితో పైకి లేపే యత్నంలో విద్యుదాఘాతానికి గురై తమ్ముడు మృతి చెందిన ఘటన ఇది. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ఎల్ఎన్డీపేట గ్రామానికి చెందిన కుక్క ఆదినారాయణ (28) అన్నతో కలిసి శనివారం ఉదయం పట్టిసీమలోని కల్యాణ మండపంలో చెట్లు కోసే పనుల కోసం వచ్చారు. ఆదినారాయణ రంపంతో చెట్టు కోస్తుండగా.. మోటారు కనెక్షన్ కోసం వేసిన సర్వీస్ తీగ అడ్డు వచ్చింది. దానిని ఎడమ చేతితో పైకి లేపుతుండగా.. విద్యుదాఘాతానికి గురయ్యారు. వెంటనే 108 వాహనంలో పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి భార్య దుర్గాభవాని ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ జె.భీమాశేఖర్ తెలిపారు.

పురపాలికల్లో సమ్మె తాత్కాలిక వాయిదా

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 3 నుంచి నిర్వహించ తలపెట్టిన పురపాలక ఉద్యోగులు, కార్మికుల సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక స్ఫూర్తి భవనంలో శనివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఇప్పటికే పలు పురపాలక సంఘాల్లో దశలవారీ ఆందోళనలు చేపట్టామన్నారు. మొంథా తుపాను తదనంతర సేవలు అందించాల్సిన నేపథ్యంలో సమ్మె తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు. సీపీఐ నగర కార్యదర్శి హేమశంకర్, ఏఐటీయూసీ నాయకులు పి.కిశోర్, వరప్రసాద్, ఇందిరా, నాగబాబు, సతీశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాస్

స్మృతులు పంచుకొని.. ఆత్మీయత పెంచుకొని!

45 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

దెందులూరు, న్యూస్‌టుడే: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1981-82లో వ్యాయామ విద్యనభ్యసించి.. ఆచార్యులు, ప్రధానాచార్యులు, పోలీసు క్రీడా ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడిన వారంతా తరలివచ్చారు. నాటి మధుర స్మృతులు జ్ఞప్తికి తెచ్చుకుని.. ఆటపాటలతో రోజంతా ఆనందంగా గడిపారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. చిన్నారుల కూచిపూడి నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి, ఆంధ్రా విశ్వవిద్యాలయ ఆచార్యుడు డాక్టర్ పి.ఆర్.నారాయణ స్వామి రూ.లక్ష చెక్కును ప్రధానాచార్యుడు నతానియేలుకు అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం పేరిట బ్యాంకు ఖాతా తెరచి తమ వంతు ఆర్థిక సాయాన్ని జమ చేయాలని, ఆ మొత్తాన్ని కళాశాల ప్రగతికి వెచ్చించాలని నిర్ణయించారు.

జిల్లాకు ఖ్యాతి తీసుకురండి: ఘంటా

క్రీడాకారులతో జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ తదితరులు

ఏలూరు నగరం, గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆకాంక్షించారు. స్థానిక శనివారపుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యాన అండర్-17 బాలబాలికల తైక్వాండో అంతర్ జిల్లాల పోటీల ఎంపికలను శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. తద్వారా క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంచుకోవచ్చని పేర్కొన్నారు. డీఈవో వెంకట లక్ష్మమ్మ, ఎస్జీఎఫ్ ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు

శ్రామిక రాజ్యాన్ని స్థాపిద్దాం

మాట్లాడుతున్న ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సకల మానవాళి శ్రేయస్సును కాంక్షించే శ్రామిక రాజ్యాన్ని స్థాపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ(ఇఫ్టూ) జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రసాద్, కె.పోలారి పిలుపునిచ్చారు. స్థానిక మర్చంట్ ఛాంబర్ కల్యాణ మండపంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర రాజకీయ తరగతులు, రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. వారు మాట్లాడుతూ. . శ్రామిక దోపిడీని అరికట్టేందుకు ఇఫ్టూ శ్రేణులు సన్నద్ధం కావాలన్నారు. తదనుగుణంగా రాజకీయ చైతన్య తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు కర్తవ్యాలు'పై సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. నాయకులు మోహన్, కేవీ రమణ, ఎర్రా శ్రీనివాసరావు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

4న సాఫ్ట్‌బాల్, నెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4న అండర్ 14, 17 బాల బాలికల సాఫ్ట్ బాల్, నెట్ బాల్ జిల్లా జట్ల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ కార్యదర్శులు కె.అలివేలుమంగ, డి.సునీత, పీఎస్ఎన్.మల్లేశ్వరరావు, దుర్గాప్రసాద్‌లు శనివారం ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు వేదిక వద్దకు ఉదయం 9 గంటలకు వచ్చి రిపోర్ట్ చేయాలన్నారు. వివరాలకు 80741 53923 నంబరును సంప్రదించాలన్నారు.

క్రీడాంశం	వేదిక
సాఫ్ట్‌బాల్	పెదవేగి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల
నెట్‌బాల్	గొరగనమూడి జడ్పీ ఉన్నత పాఠశాల (పాలకోడేరు మండలం)

(c) eenadu

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు: ఏఎస్పీ

వైద్య పరీక్ష చేయించుకుంటున్న సూర్యచంద్రరావు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: పోలీసులు తమ ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు సూచించారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక అమీనాపేటలోని పోలీసు కల్యాణ మండపంలో పోలీసులు, వారి కుటుంబ సభ్యులకు శనివారం ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. వీటిని ఏఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే మెరుగైన సేవలందించగలరని చెప్పారు. సమాజంలోని ఆరోగ్యవంతులంతా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఆయన కోరారు.

బాధితులకు సర్కారు చేయూత

ఆర్థికసాయం చేస్తున్న వీరాంజనేయులు

భీమడోలు, న్యూస్‌టుడే: తుపాను బాధితులకు రాష్ట్ర సర్కారు తక్షణ చేయూతనిస్తోందని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. తుపాను సమయంలో పలు గ్రామాల్లోని పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న పలువురికి శనివారం రూ.వెయ్యి చొప్పున ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. తహసీల్దారు బి.రమాదేవి మాట్లాడుతూ మండలంలో 72 మంది బాధితులకు నగదు అందజేసినట్లు చెప్పారు.

సమర్థ సేవలందించండి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కోర్టు మోనిటరింగ్ సభ్యులు సమర్థ సేవలందించి, నిందితులకు త్వరితంగా శిక్ష పడేలా చూడాలని ఏఎస్పీ సూర్యచంద్రరావు ఆదేశించారు. స్థానిక పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో కోర్టు మోనిటరింగ్ సభ్యులతో శనివారం ఆయన సమీక్షించి మాట్లాడారు. ఈ సెల్ ఏర్పాటయ్యాక 37 కేసుల్లో తక్షణం సాక్ష్యులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టడం ద్వారా న్యాయమూర్తులు శిక్షలు విధించారని పేర్కొన్నారు.

బడుగుల సంక్షేమమే లక్ష్యం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక 46వ డివిజన్‌లోని లబ్ధిదారులకు శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛను సొమ్ము పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తొలి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. నాయకులు రామ్‌లక్ష్మణ్, శివప్రసాద్ తదితరులున్నారు.

లబ్ధిదారుకు సొమ్ము అందజేస్తున్న చంటి

నిర్వహణ మరిచి.. నీరుగార్చి!

- శిథిలావస్థలో తుపాను రక్షణ కేంద్రాలు
- విపత్తులొస్తే ప్రత్యామ్నాయమే గతి

భీమడోలు, న్యూస్‌టుడే

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు.. ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వాలు పునరావాస కేంద్రాలు నిర్మించాయి. వాటి పరిరక్షణలో అధికార యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరించడంతో.. భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ప్రధానంగా తుపాను వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి బస ఏర్పాట్లు చేస్తుంటారు. వారిని పక్కా భవనాల్లో ఉంచి పరిస్థితులు సద్దుమణిగేంత వరకూ ఆహారం, వసతి అందిస్తారు.

భీమడోలు మండలం మల్లవరంలో తుపాను పునరావాస కేంద్రం శిథిలమైన దృశ్యమిది. భవనంపై మొక్కలు మొలిచి. . ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. స్థానికులు అటువైపు వెళ్లేందుకూ భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

తీర ప్రాంతాల్లో నిర్మించి.. మూడు దశాబ్దాల క్రితం తుపాన్, ఇతర ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రజలకు రక్షణగా, తాత్కాలిక పునరావాసం కల్పించేందుకు సముద్ర తీర ప్రాంతాలు, కొల్లేరు లంక గ్రామాల్లో ప్రభుత్వం తుపాన్ షెల్టర్ల పేరిట పక్కా భవనాలు నిర్మించింది. కాలక్రమంలో వాటి ఆలనాపాలనా పట్టించుకోకపోవడంతో భవనాలు శిథిలమయ్యాయి. మరికొన్ని చోట్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. వాటికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాల్సిన అధికార యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది.

కూలేందుకు సిద్ధంగా.. భీమడోలు మండలం మల్లవరం, చెట్టున్నపాడు, ఆగడాల లంక, కోరుకొల్లు గ్రామాల్లోని తుపాన్ షెల్టర్లు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. తాజాగా మొంథా తుపాన్ హడలెత్తించిన నేపథ్యంలో.. ఆయా ప్రాంతాల్లోని పాఠశాలలకు సెలవులు ప్రకటించి లోతట్టు ప్రాంతాలు, పూరిగుడిసెల్లోని ప్రజలకు అందులో పునరావాసం కల్పించారు. తుపాన్ షెల్టర్లు అందుబాటులో ఉంటే బాధితులకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుండేది. 'తుపాను షెల్టర్లు శిథిలమైన విషయం వాస్తవమే. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించాం' అని తహసీల్దారు బి.రమాదేవి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? స్థానిక ఏఎస్ఆర్ స్టేడియం రోడ్డులో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంటోంది. వర్షం కురిస్తే మురుగు రోడ్డుపైకి వచ్చేస్తోంది. **- రామకృష్ణ**

✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువలను శుభ్రం చేయిస్తాం. మురుగు రోడ్డుపైకి చేరకుండా చూస్తాం. **- శివారెడ్డి, ఉప కమిషనర్**

దెందులూరు, న్యూస్‌టుడే: ? దెందులూరు ఎస్ఎంఆర్ కాలనీ సమీపంలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోతున్నాయి. ఇక్కడ మద్యం దుకాణం ఉండటంతో ఇష్టానుసారంగా వ్యర్థాలు పడేస్తున్నారు. **- కిరణ్, స్థానికుడు**

✔ సిబ్బందితో చెత్తాచెదారం తొలగిస్తాం. దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లిస్తాం. **- స్టానిష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

వెల్లి విరిసిన ప్రతిభ

ఈనాడు ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

విజేతలతో ఉపాధ్యాయులు ★బహుమతులు అందుకున్న విద్యార్థినులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యాన శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. మీకు ఇష్టమైన పండగపై చిత్రలేఖనం పోటీలు జరగ్గా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రేవతి, కుసుమ, ఎస్కే మాసియా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ప్రధానోపాధ్యాయిని త్రిపురసుందరీదేవి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి, సుధాకర్ పర్యవేక్షించారు. ★ స్థానిక ప్రభుత్వ బాలికల హైస్కూల్ ప్లస్ విద్యార్థినులకు ప్రకృతి అందాలపై చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. నిర్మల, మౌలిక, అబ్దుల్ అస్మబేగం తొలి మూడు స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు. అధ్యాపకులు లక్ష్మీసుధ, సత్యనారాయణ పర్యవేక్షించారు.

పేదలకు అండగా ప్రభుత్వం

వృద్ధురాలికి సొమ్ము ఇస్తున్న చింతమనేని

పెదపాడు, పెదవేగి, న్యూస్‌టుడే: రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నా.. కూటమి ప్రభుత్వం మాత్రం పేదలకు అండగా ఉంటోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదపాడు మండలం కలపర్రు, పెదవేగి మండలం దుగ్గిరాలలో శనివారం కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛను సొమ్ము అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. పింఛను నగదును ఒక్కసారిగా రూ.వెయ్యి పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. నియోజకవర్గంలో తొలి రోజే 35,571 మందికి రూ.15.82 కోట్ల పింఛను నగదు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎట్టకేలకు శుభ్రం.. నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పెదనిండ్రకొలను ఎస్సీ కాలనీలో రోజుల తరబడి నిలిచిపోయిన మురుగు నీటిని ఎట్టకేలకు శుభ్రం చేశారు. 'నీరు నిలిచిపోయి.. రంగు మారిపోయి' శీర్షికన గత నెల 31న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి ఎంపీడీవో విజయకుమారి స్పందించారు. ఆమె ఆదేశానుసారం పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు ఇంజిన్ సాయంతో మురుగు నీటిని బయటకు పంపి, పరిసరాలు శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లించారు.

ఈనాడు కథనాలకు స్పందన

ఏలూరు నగరం: ఒకటో పట్టణం మెయిన్ బజారులో ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు కాలువలను శుభ్రం చేశారు. 'మురుగు పారదు.. వ్యధ తీరదు' శీర్షికన గత నెల 31న 'ఈనాడు'లో ప్రచురించిన చిత్ర కథనానికి నగరపాలక సంస్థ అధికారులు స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో చెత్తాచెదారం తొలగింపజేశారు.

స్తంభం ఒరిగి.. ఆందోళన పెరిగి

గణపవరం మండలం సరిపల్లె శివారు కొత్తపల్లి మార్గంలో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. అక్కా చెరువుల వద్ద కట్ల పొలాలు, కాలువల వెంబడి తీగలు వేలాడుతున్నాయి. ఎప్పుడు తీగలు తెగిపోతాయోనని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు తీగలను సరిచేయిస్తామని విద్యుత్తు ఏఈ పరమేశ్వర రావు తెలిపారు. **- న్యూస్‌టుడే, గణపవరం**

కుర్చీల్లేక.. భవనం వాడక!

నిడమర్రు మండలం అడవికొలనులో సుమారు రూ.23 లక్షలతో గ్రామ సచివాలయ భవనం నిర్మించారు. గత ఎన్నికల సమయంలో వైకాపా హడావుడిగా భవనాన్ని ప్రారంభించింది. మరుసటి రోజు నుంచే తలుపులు తెరుచుకోలేదు. కుర్చీలు, బల్లలు ఏర్పాటు చేయకపోవడంతో భవనాన్ని నిరుపయోగంగా వదిలేశారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

నిర్లక్ష్యం కమ్ముకొని.. తీగలు అల్లుకొని!

ఏలూరు గవరవరం నుంచి న్యూహెలాపూరి లయన్స్ క్లబ్ వెళ్లే మార్గంలో.. రహదారి పక్కన విద్యుత్తు పరివర్తకం ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. దాని చుట్టూ పిచ్చిమొక్కలు అల్లుకుపోవడంతో చిట్టడవిని తలపిస్తోంది. చిన్నపాటి వర్షం కురిసినా, గాలి వీచినా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు**

రాళ్ల గుట్ట.. రాకపోకలెట్టా?

ఏలూరు గ్రామీణ మండలం దొండపాడు కెళ్లే రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. ఈ గోతులు పూడ్చేందుకు కొందరు శిథిల భవనాల వ్యర్థాలు తీసుకొచ్చి గుట్టగా పోసేశారు. వాటిని సరిచేయకపోవడంతో.. ఈ మార్గంలో రాకపోకలు సాగించే విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ**

తాగేసి.. సీసాలు వదిలేసి!

ఏలూరు నగరంలోని పోలీసు అవుట్ పోస్టులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. 2007లో పవరుపేట, తంగెళ్లమూడి, కండ్రికగూడెం కూడళ్లలో అవుట్ పోస్టులు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణను గాలికి వదిలేయడంతో.. కొందరు ఆకతాయిలు రాత్రివేళ ఇక్కడే మద్యం తాగి సీసాలు వదిలేస్తున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు**

దారిపై గోతులు.. అంచున చెట్లు

భీమడోలులోని రాజులవీధి నుంచి గొలుసుల గేటు వరకున్న ర.భ.శా. రహదారి అధ్వానంగా తయారైంది. రోడ్డుపై అడుగడుగునా గోతులు ఏర్పడ్డాయి. అంచున పిచ్చిమొక్కలు, ముళ్ల చెట్లు ఏపుగా పెరిగిపోయి వాహనదారులు నరకం చూస్తున్నారు. రహదారి మరమ్మతులు చేపట్టి ముళ్ల చెట్లు తొలగిస్తామని ర.భ.శా. ఏఈ భాస్కర రావు తెలిపారు. **- న్యూస్‌టుడే, భీమడోలు**

పూర్వ విద్యార్థుల దాతృత్వం

విజయరాయి(పెదవేగి), న్యూస్‌టుడే: విజయరాయి ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం బల్లల ఏర్పాటుకు పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.వెంకటరమణకు 1995-96లో పదో తరగతి అభ్యసించిన విద్యార్థులు శనివారం రూ.43,500 అందజేశారు. దాతల సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదవాలని వెంకట రమణ సూచించారు.

నిరంకుశ వైఖరి తగదు: వ్య.కా.సం.

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పేదలు, దళితులపై నిరంకుశంగా వ్యవహరిస్తోందని వ్య.కా.సం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. స్థానిక అన్నే భవనంలో అసైన్డ్ భూముల ఫ్రీహోల్డ్ చేయడం, 9/77 చట్టం నిర్వీర్యానికి వ్యతిరేకంగా శనివారం రాష్ట్ర స్థాయి చర్చా వేదిక నిర్వహించారు. జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దళితులకు ఉపయోగపడే అసైన్డ్ భూములను అభివృద్ధి పేరిట బలవంతంగా లాక్కోవడం దారుణమన్నారు. వివిధ రాజకీయ, సంఘాల నాయకులు సంతోశ్‌కుమార్, రామ్మోహనరావు, ఎ.రవి, పి.ఆదిశేషు, ఎ.శ్యామలరాణి, ఎం.జీవరత్నం పాల్గొన్నారు.

వేడుకగా చర్చి వార్షికోత్సవం

ప్రార్థన చేస్తున్న బిషప్ జాన్ ఎస్డీ రాజు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక అంతర్జాతీయ కార్యాలయ ప్రాంగణంలోని ఆల్ సెయింట్స్ ఐసీఎం చర్చి కథెడ్రల్‌లో ఇండియా క్రిస్టియన్ మిషన్ చర్చి వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఐసీఎం అగ్ర పీఠాధిపతి బిషప్ జాన్ ఎస్డీ రాజు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రీస్తు సందేశాన్ని వినిపించారు. సండే స్కూల్, యూత్ కమిటీ నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

"మొంథా" తుఫాను విపత్తు వేళ ఏలూరు జిల్లా విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించి విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు స్వీకరించిన విద్యుత్ శాఖ SE శ్రీ పి.సాల్మన్‌రాజు గార్కి మా హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు.

K.M. అంబేద్కర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్స్

L.V. శ్రీనివాసరావు DEE, ఆపరేషన్స్, దెందులూరు	K. శివశంకరం AE, ఆపరేషన్స్, పెదపాడు
B. నరసయ్య AEE, ఆపరేషన్స్, చాటపర్రు	M. రామస్వామి AEE, ఆపరేషన్స్, మాదేపల్లి
T. శ్రీనివాస్ AEE, ఆపరేషన్స్, తంగెళ్ళమూడి	P. శ్రీనివాస్ I/c AEE, ఆపరేషన్స్, దెందులూరు

ఆలయాల్లో కార్తిక శోభ

వసంతవాడలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పెదపాడు, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా వసంతవాడ సుగ్రీవలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం సహస్ర దీపాలతో ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి దీపారాధన చేశారు. అంతకుముందు స్వామివారికి ప్రత్యేకాభిషేకాలు, అర్చనలు, పూజలు చేసి విశేషంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

పెదవేగి: స్థానిక పురాతన శివాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

అలంకరణలో స్వామివారు

చేబ్రోలు(ఉంగుటూరు): చేబ్రోలులోని రుక్మిణి సమేత పాండురంగస్వామి ఆలయంలో కార్తిక మాసోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. శనివారం 108 కలశాలతో స్వామివారికి జలాభిషేకాలు చేశారు. ఆలయ సన్నిధిలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం నేత్రపర్వంగా చేపట్టారు. రాత్రి భక్తులు భక్తిశ్రద్ధలతో నిప్పుల గుండం తొక్కారు.

సమస్యలు పరిష్కరించుకోండి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్ ఆవరణలో శనివారం జిల్లా స్థాయి కస్టమర్ ఔట్రీచ్ నిర్వహించారు. డీఎఫ్ఎస్, ఎస్ఎల్‌బీసీ సూచనల మేరకు అన్ని బ్యాంకులు, బీమా కంపెనీల భాగస్వామ్యంతో కార్యక్రమం ఏర్పాటు చేశారు. డీఆర్వో విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ.. పౌరులకు బ్యాంకు డిపాజిట్లు, బీమా ఆదాయం, మ్యూచ్‌వల్ ఫండ్‌లు, డివిడెండ్, షేర్లు క్లెయిమ్ చేయని ఆర్థిక సమస్యలు వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ సత్యనారాయణరెడ్డి, ఎల్డీఎం నీలాద్రి, ఎల్ఐసీ అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ సాంబశివరావు, ఎల్ఐసీ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక వైఎంహెచ్ఏ హాలులో హిందూ యువజన సంఘం ఆధ్వర్యాన శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేసి మా తెలుగు తల్లికి మల్లె పూదండ గీతాలాపన చేశారు. ఆంధ్ర రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. హాలు గౌరవాధ్యక్షుడు అంబికా రాజా, వేణుగోపాల్ లునాని, మేనేజ్‌మెంట్ కమిటీ ఉపాధ్యక్షులు కె.కె.గుప్తా, ఎంవీవీఎస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంపీడీవో రాజ్‌మనోజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఈవో-1 రవీంద్రభారతి, సూపరింటెండెంట్ ఆంజనేయబాబు, సీఆర్పీ నారాయణ పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి పోటీల్లో సత్తా

ఉంగుటూరు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా.. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు హాజరయ్యారు. నాలుగు మండలాల నుంచి మొత్తం 12 మంది పోటీ పడగా.. నిడమర్రు మండలం పెదనిండ్రకొలను పాఠశాల విద్యార్థులు జీజీఎన్ఎస్ ప్రసాద్(ప్రథమ), జి.కీర్తన(ద్వితీయ), కైకరం పాఠశాల విద్యార్థిని కె.ఖ్యాతి(తృతీయ) స్థానాల్లో నిలిచారు. మొదటి స్థానం సొంతం చేసుకున్న ప్రసాద్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. జీసీడీవో బి.నవీన పర్యవేక్షించారు. ఎంఈవోలు రవీంద్రభారతి, సాయిబాబు, ప్రధానోపాధ్యాయుడు రాజా రవీంద్ర పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

అనధికారిక మద్యం విక్రయిస్తే చర్యలు.. ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ లైసెన్స్ పొందిన దుకాణాల వద్ద మాత్రమే వినియోగదారులు మద్యం కొనుగోలు చేయాలని, ఎవరైనా అనధికారికంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ కృష్ణ ధన రాజు హెచ్చరించారు. ఆయన శనివారమిక్కడ మాట్లాడుతూ.. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మాత్రమే నాణ్యమైన సరకు లభిస్తుందన్నారు. కొనుగోలుదారులు సురక్షా యాప్ ద్వారా క్యూఆర్ ఆర్‌కోడ్ స్కాన్ చేసి మద్యం నాణ్యతను తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ పాఠశాలల సందర్శన.. పెదవేగి, న్యూస్‌టుడే: మండలంలోని పలు ఉన్నత పాఠశాలలను ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఆయన వెంట యూటీఎఫ్ నాయకులు ప్రభాకర్, వెంకటరమణ, లక్ష్మీనారాయణ, లక్ష్మణరావు, త్రినాథ్, బాష, రవిరాజు తదితరులు ఉన్నారు.

తపాలా సేవలపై అవగాహన.. ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలో తపాలా శాఖ ఆధ్వర్యాన కేంద్ర ప్రభుత్వ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఏలూరు డివిజన్ పర్యవేక్షకుడు ఎస్.శ్రీకరబాబు పాల్గొని తపాలా సేవలపై అవగాహన కల్పించారు.

అన్నదాతలను ఆదుకోవాలి.. ఉంగుటూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాన్ ప్రభావంతో నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు డిమాండ్ చేశారు. కాగుపాడులో తుపానుకు నేలకొరిగిన వరి చేలను శనివారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

యువతి అదృశ్యం.. ఏలూరు నేర వార్తలు, న్యూస్‌టుడే: శనివారపేటకు చెందిన యువతి గత నెల 27న ఇంటి నుంచి బయటకెళ్లారు. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గాలించారు. ఫలితం లేకపోవడంతో శనివారం రాత్రి మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శిలాఫలకానికి అయిదున్నరేళ్లు.. నిర్మాణానికెన్నేళ్లు!

అభివృద్ధికి నోచుకోని అంతర్గత రహదారులు

న్యూస్‌టుడే, పెదవేగి: పెదవేగి మండలంలో అంతర్గత రహదారులు అభివృద్ధికి నోచుకోవడం లేదు. పలు గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలకు గత ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు హడావుడిగా భూమి పూజలు చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. పనులు మాత్రం ప్రారంభించలేకపోయారు. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల రోడ్లు గుంతలు పడి ఛిద్రంగా మారాయి. ఈ దారుల్లో ప్రయాణం నరకప్రాయంగా మారిందని చోదకులు వాపోతున్నారు.

పెదవేగి మండలం జగన్నాథపురంలో రోడ్ల అభివృద్ధికి 2020 జనవరి 12న అప్పటి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. అయిదున్నరేళ్లుగా పనులు పూర్తవకపోవడంతో.. శిలాఫలకం వెక్కిరిస్తోంది.

ఆయా గ్రామాలకు వెళ్లాలంటే.. మండల కేంద్రం పెదవేగి, జానంపేట, విజయరాయి గ్రామాలకు వెళ్లే అంతర్గత రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు మరింత దెబ్బతిన్నాయి. అధికారులు స్పందించి అర్ధాంతరంగా నిలిచిన రోడ్ల అభివృద్ధి పనులను పునఃప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. 'వివిధ కారణాలతో నిర్మాణాలను ఆగిపోయిన రహదారులను పరిశీలిస్తాం. సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం' అని ఎంపీడీవో రవికుమార్ తెలిపారు.

జగన్నాథపురంలో అంతర్గత రహదారి గుంతలు తేలిన దృశ్యమిది. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరైనట్లు అప్పటి ప్రజాప్రతినిధులు ప్రకటించగా.. పనులు మాత్రం ప్రారంభించలేదు.

అమృతమూర్తికి అశ్రునివాళి

కీ॥శే॥ శ్రీమతి కడియాల అనంతలక్ష్మి గారు
కాగుపాడు, మరణం: 24-10-2025

ఆప్యాయతానురాగాలు మాకు పంచి ఇచ్చి, మా కుటుంబ ఉన్నతికి నిరంతరం శ్రమించిన మా ఇంటి ఇలవేల్పు శ్రీమతి కడియాల అనంతలక్ష్మి గారి మరణం మా కుటుంబానికి తీరని లోటు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త: కడియాల నారాయణరావు

కుమారుడు: కడియాల బాల గోపాల్ USA | కోడలు: సత్యవాణి USA | మనుమడు, మనుమరాండ్రు: అహాన్‌రామ్, పూజితసాయి
కుమార్తె: రాటకొండ సత్యభవాని USA | సునీల్‌కుమార్ USA | అనన్య, అన్విత
మరిది గారు: కడియాల సుబ్బారావు | తోటి కోడలు: బుల్లిరాణి
ఆడపడుచు: చెన్నుపాటి అనంతలక్ష్మి - కీ॥శే॥ శంకర్‌బాబు
మేనల్లుడు: వెంకట్ సతీష్, జనరల్ సెక్రటరీ, TPCC, సనత్ నగర్

పెదకార్యం: ది. 05-11-2025 బుధవారం ఉంగుటూరు మండలం, కాగుపాడు గ్రామంలో మా స్వగృహమందు జరుపబడును. సెల్: 99085 97738.

(c) eenadu

పోలవరం
• పోలవరం • చింతలపూడి

పారిజాతగిరికి పోటెత్తిన భక్తులు

కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి సందర్భంగా జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి వెంకటేశ్వరస్వామి ఆలయ పర్వతం చుట్టూ శనివారం వేలాది మంది భక్తులు ప్రదక్షిణలు చేశారు. శ్రీనివాసుడికి విశేష పూజలు జరిగాయి. మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. పట్టణానికి చెందిన కర్పూరం నాగరాజు కుటుంబ సభ్యులు ... అన్నదానానికి ... చెందిన ఆక్వేటి వెంకట రామకృష్ణ ఏసీని ఆలయానికి అందజేశారు.

వేతనాలు పెంచాలని వినతి

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: వేతనాలు పెంచాలని మంత్రి నిమ్మల రామానాయుడును వెలుగు పథకం సీపీలు కోరారు. బయ్యనగూడెంలో మంత్రిని శనివారం వారు కలిసి సన్మానించారు. ఎప్పటినుంచో తమకు రూ.8వేల చొప్పున వేతనం ఇస్తున్నారని, దాన్ని రూ.15వేలకు పెంచాలని కోరారు.

సమస్యలపై ఆరా

కొయ్యలగూడెం గ్రామీణ: మండలంలో చిన్న నీటి వనరులకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై మంత్రి నిమ్మల రామానాయుడు రైతులను అడిగి తెలుసుకున్నారు. పోలవరంలో పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి బయ్యనగూడెంలో తెదేపా సీనియర్ నేత పారేపల్లి రామారావు నివాసం వద్ద మండలానికి చెందిన నాయకులతో శనివారం సమావేశమయ్యారు.

హనుమకు పంచామృతాభిషేకాలు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజాదికాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.4,01,881 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.

మద్ది క్షేత్రానికి పాదయాత్ర.. కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని కన్నాపురం అభయాంజనేయస్వామి ఆలయం నుంచి గురవాయిగూడెంలోని మద్ది క్షేత్రానికి సుమారు 35 కిలోమీటర్ల మేర భక్తులు శనివారం మహా పాదయాత్రను నిర్వహించారు. సుమారు 150 మందికి పైగా పాల్గొన్న యాత్రలో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. శ్రీరామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఏటా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలిపారు.

నిధులొచ్చాయి.. పనులెప్పుడో..?

బుట్టాయగూడెం, కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మన్యంలోని పలు గ్రామాల రహదారుల్లో ఆదివాసీలు రాకపోకలకు ఆటంకంగా మారిన కొండవాగుల వద్ద కల్వర్టులు, వంతెనలు లేక వారు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావు. గత ప్రభుత్వం ఆ మార్గాలను తీవ్ర నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం పలు చోట్ల కొండవాగుల వద్ద వంతెనలు, కల్వర్టులను నిర్మించేందుకు ట్రైకార్ నిధులు మంజూరు చేసింది. గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షణలో పనులు చేపట్టనున్నట్లు చెబుతున్నారు.

కొయ్యలగూడెం మండలం కన్నాపురం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి దగ్గర ఎర్రాయిగూడెం మార్గాన తూర్పు కాలువపై పైపు కల్వర్టు భారీ వర్షాలకు కొట్టుకుపోయి దెబ్బతింది. బుట్టాయగూడెం మండలానికి చెందిన గిరిజన గ్రామమైన ఎర్రాయిగూడెం ప్రజలు తమ అవసరాల కోసం నిత్యం ఈ కల్వర్టు మీదుగానే కన్నాపురం రాకపోకలు సాగించాల్సి ఉంది. విద్యార్థులు, వైద్యానికి ఆసుపత్రులకు, ఇతర పనుల నిమిత్తం వచ్చే వారంతా చుట్టూ తిరిగి మంగపతిదేవిపేట మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. లేదంటే కేఆర్‌పురం ఐటీడీఏ మీదుగా కన్నాపురం చేరుకుంటున్నారు. కల్వర్టు స్థానంలో వంతెన నిర్మాణానికి ఇటీవల ట్రైకార్ నిధులు రూ.40 లక్షలు మంజూరైనట్లు ఉన్నతాధికారులు ప్రకటించడంతో స్థానికులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

కొండ వాగులపై ఆదివాసీల అవస్థలు

బుట్టాయగూడెం మండలం గుురుమిల్లి నుంచి రెడ్డిబోడేరు వెళ్లే మార్గంలో కొండవాగు వద్ద రహదారిపై వంతెన లేక రాకపోకలకు ఆదివాసీలు అవస్థలు పడుతున్నారు. రెడ్డిబోడేరు వాసులకు ఇదే ప్రధాన మార్గం. ఇక్కడ వంతెన నిర్మాణానికి రూ.50 లక్షల ట్రైకార్ నిధులు కేటాయించారు. పోలవరం మండలం మెట్టప్పకోట రహదారిలో వాగు వద్ద కల్వర్టు నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేశారు. ఈ పనులను సత్వరమే చేపట్టి పూర్తి చేసి తమ అవస్థలు రూపుమాపాలని ఆయా గ్రామాల గిరిజనులు కోరుతున్నారు. అన్ని అనుమతులు రాగానే పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తామని గిరిజన సంక్షేమ శాఖ కేఆర్‌పురం డీఈఈ ఎం.శ్రీనివాసు తెలిపారు.

క్యాన్సర్‌పై అవగాహన కల్పించడమే లక్ష్యం

పరీక్షిస్తున్న వైద్యుడు రవిశంకర్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించడమే బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రధాన లక్ష్యమని క్యాన్సర్ వైద్య నిపుణుడు రవిశంకర్ అన్నారు. జంగారెడ్డిగూడెం విద్యావికాస్ విద్యా సంస్థలు, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక విద్యావికాస్ కళాశాలలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ.. శుక్ర, శనివారాల్లో జంగారెడ్డిగూడెంలో 450 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించామన్నారు. ప్రధానంగా ఇక్కడ థైరాయిడ్, ఎలర్జిక్ బ్రాంకైటిస్, ప్యాటీ లివర్ గ్రేడ్ 1, 2 కేసులు ఎక్కువగా కనిపించాయన్నారు. క్యాన్సర్ పూర్తి నిర్ధారణకు సంబంధించి ప్యాప్‌స్మీర్ పరీక్షలు నిర్వహిస్తామని, వీటి ఫలితాలకు మరో 20 రోజులు పడుతుందన్నారు. అయితే జంగారెడ్డిగూడెంలో ఇటువంటి అనుమానిత కేసులు ఏమీ లేవన్నారు. మహిళా వైద్యులు శ్రావణకుమారి, రేణుక, ప్రవల్లిక, విద్యావికాస్ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దాసరి శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ అమ్మవారికి స్వర్ణ ప్రతిమ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలోని అమ్మవారికి రూ.2.50 లక్షల విలువైన 20 గ్రాముల అమ్మవారి స్వర్ణ ప్రతిమను దేవస్థానం పూర్వపు కార్యదర్శి సొలస నాగకృష్ణ, తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి సమర్పించారు. పూజలనంతరం కమిటీ సభ్యులకు ప్రతిమను భక్తులు అందజేశారు.

కేశవుడిగా శివుడు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఏకాదశి సందర్భంగా అంకాలగూడెం శివాలయంలో ఉమా సమేత భోగలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామిని వేంకటేశ్వరస్వామిగా అలంకరించారు. తెల్లవారుజాము ప్రత్యేక అభిషేకం అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ముక్కులను తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కల్యాణం.. కమనీయం

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం మండలం గుంజవరం సమీపంలోని ఉమా సహిత భోగలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శనివారం రాత్రి స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఏకాదశి పర్వదినం కావడంతో స్వామి కల్యాణంలో పెద్ద సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు.

మంత్రి నిమ్మలకు ఘన స్వాగతం

రామానాయుడు, గన్నికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే బాలరాజు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: వేలేరుపాడు పర్యటనకు విచ్చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు, గన్ని వీరాంజనేయులు జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడులో శుక్రవారం ఉదయం కొద్ది సేపు ఆగారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి కూటమి నేతలతో పలు అంశాలపై ముచ్చటించి, అల్పాహారం స్వీకరించారు.

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలానికి వెళ్తూ.. జంగారెడ్డిగూడెం విచ్చేసిన మంత్రి నిమ్మల రామానాయుడుకు తెదేపా సీనియర్ నేత పరిమి సత్యనారాయణ ఘనస్వాగతం పలికారు. రామచంద్రపురంలోని ఆయన ఇంటికి మంత్రి వెళ్లారు. అనంతరం మంత్రి నిమ్మల స్థానిక నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు.

అన్ని వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం

నగదు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ద్వారకాతిరుమలలో శనివారం ఆయన లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. అనంతరం ద్వారకాతిరుమలలో నూతనంగా నిర్మించిన అభయ గణపతి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

పింఛన్లతో వృద్ధుల మోములో ఆనందం

రేచర్ల: సొమ్ము ఇస్తున్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్

చింతలపూడి, న్యూస్‌టుడే: ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లు అందజేస్తుంటే వృద్ధుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. రేచర్లలో ఏఎంసీ ఛైర్మన్ చీదరాల దుర్గాపార్వతితో కలిసి ఎమ్మెల్యే శనివారం పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పింఛన్‌ను కేవలం ఒక్క రోజులోనే పంపిణీ చేయడంలో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు.

లింగపాలెం : ధర్మాజీగూడెం, కె.గోకవరం గ్రామాల్లో ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ శనివారం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కె.గోకవరంలో ఇటీవల మృతి చెందిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున స్థానిక కూటమి నాయకులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ధర్మాజీగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సాయిరాజు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు.

ఆలయానికి వితరణ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయానికి ఓ దాత చక్రాల కుర్చీలను అందజేశారు. ఏలూరు ఆంధ్ర ఆసుపత్రి డైరెక్టర్ జి.రవిచంద్ర ఐదు కుర్చీలను శ్రీవారి ప్రథమ చికిత్సా కేంద్రం వైద్యుడు ఆర్.రాజేంద్ర, దేవస్థానం చీఫ్ సెక్యూరిటీ అధికారి పైడేశ్వరరావుకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు దాతను ప్రత్యేకంగా అభినందించారు. శ్రీవారి క్షేత్రానికి వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం వీటిని ఉపయోగించాలని దాత కోరారు.

ప్రత్యేక జిల్లాగా ప్రకటించండి

కుక్కునూరు, న్యూస్‌టుడే: పూర్తి గిరిజన ప్రాంతమైన పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) కోరింది. ఆ సంఘం సమావేశం శనివారం కుక్కునూరులో జరిగింది. సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కూరం సంజీవరావు మాట్లాడుతూ. . ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు పూరెం సింగరాజుదొర పేరు పెట్టాలని సూచించారు. సమావేశంలో నాయకులు ప్రసాదరావు, చిన్నబాబు, బొర్రయ్య, ధర్మ, ముత్తయ్య, రఘుబాబు, శివలింగయ్య పాల్గొన్నారు.

పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు

గిరిజన స్వాభిమాన ఉత్సవాలు ప్రారంభం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఈ నెల 15న గిరిజన స్వాతంత్ర్య సమర యోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద గిరిజన స్వాభిమాన ఉత్సవాలను (జన జాతీయ గౌరవ్ దివస్) శనివారం ఘనంగా ప్రారంభించారు. గిరిజన సంక్షేమ శాఖ ఈఈ లత జ్యోతి వెలిగించి ప్రారంభించారు. బిర్సా ముండా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన ప్రభుత్వ పాఠశాలల్లో కోయభారతి బోధించే ఉపాధ్యాయులకు కార్యక్రమంలో పాఠ్య పుస్తకాలు అందజేశారు.

పాఠశాల సందర్శన

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: భూదేవిపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం కలెక్టర్ వెట్రిసెల్వి సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడారు. పాఠశాల గదులను పరిశీలించారు. స్వచ్ఛ పాఠశాలగా ఎంపిక అవడంతో ఉపాధ్యాయులను అభినందించారు. వారికి పలు సూచనలు ఇచ్చారు.

అత్యవసరమైనా.. అడుగు పడదు

దారి అధ్వానంగా ఉండటంతో ఊరి బయటే నిలిపిన వాహనాలు

మండలంలోని గిరిజన గ్రామమైన తూర్పుమెట్టకు చేరుకునే రహదారి అధ్వానంగా మారడంతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. నెల కిందట గోదావరి వరద రహదారిని ముంచెత్తడంతో ఆ మార్గంలో ఒండ్రు మట్టి ఏర్పడింది. దీంతో రహదారి ఛిద్రమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు గ్రామానికి కిలోమీటర్ అవతల ఉంచి కాలినడకన గ్రామానికి చేరుకుంటున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ రాలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. దారిని బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ**

దర్శనం సులువే.. ఫోన్ భద్రపరచడమే కష్టం

ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో సెల్ ఫోన్లు భద్రపరిచే కౌంటర్ల వద్ద భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. సెల్ ఫోన్లు భద్రపరచడానికి, మళ్లీ తిరిగి తీసుకోవడానికి గంటల తరబడి క్యూలో నిల్చోవాల్సి వస్తోందని వాపోతున్నారు. శని, ఆదివారాల్లో సమస్య తీవ్రంగా ఉందని చెబుతున్నారు. స్వామిని దర్శించుకోవడం కంటే సెల్ ఫోన్లు భద్రపరచడం, తిరిగి తీసుకోవడమే కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ద్వారకాతిరుమల

అదనపు ఖర్చు.. అయినా ముంపు

ఇటీవల కురిసిన కుండపోత వర్షానికి పోలవరం బీసీ కాలనీని అనుకుని ఉన్న చెరువు నిండి ఇళ్ల ముందు రెండు అడుగుల ఎత్తున నీరు చేరింది. చెరువులోని నీరు వెళ్లేందుకు పక్కా డ్రెయిన్ ఉన్నా.. అవరోధం ఏర్పడటంతో స్థానికులు ముంపుతో ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ వారు మోటారు ఏర్పాటు చేసి డ్రెయిన్‌లోకి నీరు తోడుతున్నారే తప్ప అడ్డు తీయడం లేదని వారు వాపోతున్నారు. డ్రెయిన్ ముందు ఉన్న అవరోధం తొలగిస్తే నేరుగా నీరు వెళ్లిపోతుందని.. ఆ పని చేయకుండా అదనపు భారం పడే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడ్రోజులుగా నీరు తోడుతున్నా.. ఉపయోగం లేదని చెబుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వై.కొండలరావు మాట్లాడుతూ.. డ్రెయిన్‌లో అడ్డుకట్ట ఉండటంతో మోటారు ఏర్పాటు చేశామన్నారు. శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, పోలవరం**

అంచున ప్రమాదం

ఏలూరు- జంగారెడ్డిగూడెం రహదారిలో స్థానిక రహదారి బంగ్లా సమీపంలో భారీ గొయ్యి ఏర్పడింది. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు ఈ గొయ్యి కారణంగా ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానికులు కర్రకు తెల్లని గోనె సంచి ఏర్పాటు చేసి.. వాహనదారులను అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికైనా.. గొయ్యి పూడ్చి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కామవరపుకోట**

చెరువులా మరుభూమి..!

కన్నాపురంలో బుట్టాయగూడెం రహదారిలోని హిందూ శ్మశానవాటికలో వర్షపు నీరు చేరి చెరువును తలపిస్తోంది. మురుగునీటి నిల్వలతో పరిసరాలు అపరిశుభ్రంగా తయారయ్యాయి. అంతిమ సంస్కారాలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి జగదీశ్ విశ్వనాథ్ మాట్లాడుతూ శ్మశానవాటికలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, కొయ్యలగూడెం గ్రామీణ

మహిళ అదృశ్యం

టి.నరసాపురం, న్యూస్‌టుడే: మహిళ అదృశ్యంపై కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. కొవ్వూరు మండలం పెనకమెట్ట గ్రామానికి చెందిన పసలపూడి కుమారి తన తండ్రిని చూసేందుకు గత నెల 11న టి.నరసాపురం మండలం అప్పలరాజుగూడెం వచ్చారు. తన తండ్రి మృతి చెందడంతో కార్యక్రమాలు ముగించుకుని అదే నెల 30న తిరిగి ఇంటికి పయనమయ్యారు. కానీ ఇంటికి చేరలేదు. చరవాణి కూడా పని చేయడం లేదు. ఆచూకీ కోసం వెతికినా.. ఫలితం లేకపోవడంతో.. శనివారం ఆమె సోదరుడు విజయరాజు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.జయబాబు తెలిపారు.

ప్రమాదంలో భక్తురాలికి గాయాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ భక్తురాలికి తీవ్ర గాయాలయ్యాయి. చల్లపల్లి మండలం లంకతోటకు చెందిన కమతం వీరమ్మ కుటుంబ సభ్యులతో కలిసి చినవెంకన్న దర్శనానికి వచ్చారు. దర్శనానంతరం తిరిగి స్వగ్రామం వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కడానికి వారు గుడి సెంటర్‌కు వచ్చారు. ద్వారకాతిరుమల నుంచి ఏలూరు వెళ్తున్న బస్సును గుడి సెంటర్ వద్ద ఎక్కారు. వీరమ్మ మాత్రం బస్సు డోర్ దగ్గర నిల్చున్నారు. బస్సు కొంత దూరం వెళ్లే సరికి వీరమ్మ కాలు జారి కింద పడిపోయారు. ఆమె కాళ్లు బస్సు చక్రం కింద పడిపోవడంతో ఒక కాలు పూర్తిగా విరిగిపోయింది. స్థానిక విర్డ్ ఆసుపత్రికి తరలించారు.

ఘర్షణలో విద్యార్థికి.. చింతలపూడి, న్యూస్‌టుడే: విద్యార్థుల పరస్పర ఘర్షణలో ఒక విద్యార్థి చెయ్యి విరిగిన ఘటన చింతలపూడిలోని సుబ్బరాజు ఉన్నత పాఠశాలలో శనివారం చోటుచేసుకుంది. ప్రధానోపాధ్యాయురాలు విజయభారతి కథనం ప్రకారం.. పాఠశాలలో తొమ్మిది, ఎనిమిది తరగతులకు చెందిన ఇద్దరు విద్యార్థులు పరస్పరం ఘర్షణకు దిగారు. ఇందులో ఓ విద్యార్థి చేతికి తీవ్ర గాయమైంది. ఉపాధ్యాయులు వెంటనే స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా.. పరీక్షించిన వైద్యులు చెయ్యి విరిగినట్లు ధ్రువీకరించారు.

స్నేహితుడిపై దాడి: కేసు నమోదు

పోలవరం, న్యూస్‌టుడే: ఇద్దరు స్నేహితులు పాత గొడవలు మనస్సులో పెట్టుకుని గత నెల 25న జరిగిన పెండ్లి వేడుక వద్ద గొడవ పడ్డారు. అందులో ఒకరి తలకు గాయమైంది. పోలవరం పంచాయతీ పరిధి కమ్మరగూడేనికి చెందిన దేశబత్తుల బాలు, ఇసుకపాటి సురేష్ స్నేహితులు. పెండ్లి వేడుక వద్ద జరిగిన ఘర్షణలో సురేష్ పట్టిమంచం కర్రతో బాలు తలపై కొట్టడంతో పాటు చంపుతానని బెదిరించాడు. పెద్దలు ఇద్దరిని మందలించి సరిచేసినా.. సురేష్ పదే పదే గొడవకు రావడంతో బాలు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

ముగ్గురిపై.. చింతలపూడి, న్యూస్‌టుడే: శివాపురంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గ్రామానికి చెందిన ముగ్గురు శుక్రవారం రాత్రి శివాపురంలో అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. స్థానికులు వీరిని పట్టుకుని శనివారం ఉదయం పోలీసులకు అప్పగించారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాల్‌లో ఈ నెల 8, 9 తేదీల్లో జరిగే ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మైసన్నగూడెంలో శనివారం కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు రాంబాబు, సిరిబత్తుల సీతారామయ్య, రైతులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: భాజపా, బుట్టాయగూడెం విద్యారోహిణి డిజిటల్ స్కూల్, జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక విద్యారోహిణి పాఠశాల ఆవరణలో ఆదివారం క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు భాజపా నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ తెలిపారు. బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (హైదరాబాద్) వైద్య బృందం పరీక్షలు చేస్తారన్నారు.

స్తంభాలు.. నాణ్యత లోపాలు

బయ్యనగూడెం ప్రధాన కూడలిలో 516డీ జాతీయ రహదారి పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభమిది. కాంక్రీటు పునాదిపై స్క్రూలతో బిగించి స్తంభాన్ని నిలబెట్టాల్సి ఉండగా.. కాంక్రీటు లేకుండానే కేవలం ఊచలపై బిగించి వదిలేయడం పనుల నాణ్యత లోపానికి అద్దం పడుతోంది.

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం, బయ్యనగూడెం గ్రామాల్లో జాతీయ రహదారి 516డీ వెంబడి విద్యుత్తు స్తంభాల ఏర్పాటు పనుల్లో నాణ్యతలో డొల్లతనం బయటపడుతోంది. స్తంభాలను నిలబెట్టడంలో నిబంధనలను గాలికొదిలేయడంతో పలుచోట్ల కొద్దిపాటి గాలికే వాలిపోతూ ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ విషయమై ర.భ.శాఖ(జాతీయ రహదారుల విభాగం) డీఈ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

వంతెనపై రాకపోకల నిలిపివేత

కామవరపుకోట, న్యూస్‌టుడే: కళ్లచెరువు సమీప గుండేరు వాగు వంతెనపై నుంచి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వాగు తగ్గినప్పటికి వంతెన కూలిపోవడానికి సిద్ధంగా ఉందని, సదరు వంతెనపై వాహన రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ర.భ.శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ సుందరరావు తెలిపారు. శనివారం ఈ మేరకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఆదేశాల మేరకు వంతెన నిర్మాణానికి రూ.6 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు.

మాట్లాడుతున్న రాజు

'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి తగదు'

టి.నరసాపురం, న్యూస్‌టుడే: కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరి తగదని ఏఐటీయూసీ చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షుడు టీవీఎస్ రాజు అన్నారు. మక్కినవారిగూడెంలో ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం కార్పొరేటు సంస్థలకు కట్టబెడుతోందన్నారు. నాయకులు సత్యనారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బోర్డులో ఉన్నారు.. విధుల్లోనే లేరు
సామాజిక ఆరోగ్య కేంద్రం దుస్థితి

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి నానాటికీ దయనీయంగా మారుతోంది. ఏడుగురు వైద్యులకు.. మొన్నటి వరకు ఆరుగురు ఉండగా.. ప్రస్తుతం నాలుగురు మాత్రమే మిగిలారు. అందులో ఒకరు దంత వైద్యుడు. 24 గంటల ఆసుపత్రి కావడంతో రెండు రోజులుగా ఒక వైద్యుడు ఉదయం తొమ్మిది గంటలకు బాధ్యతలు తీసుకుంటే.. మరుసటి రోజు ఉదయం మరొక వైద్యుడు వచ్చే వరకు సేవలందించాల్సి వస్తోంది. ఆ మధ్య గర్భిణీ మృతితో ఒప్పంద పద్ధతిలో పనిచేసే ప్రసూతి వైద్యురాలిని విధుల నుంచి తొలగించారు. డ్యూటీ వైద్యుడ్ని సస్పెండ్ చేశారు. మొన్నటి వరకు పనిచేసిన ఒప్పంద జనరల్ వైద్యుడు రాజీనామా చేశారు. మరో జనరల్ సర్జన్ పోస్టు ఖాళీగా ఉంది. ప్రస్తుతం మత్తు, చిన్నపిల్లల వైద్యుడు, ఎంబీబీఎస్ వైద్యుడు మాత్రమే ఉన్నారు. ఈ ముగ్గురిపై పనిభారం పెరిగింది.

బోర్డుపై వైద్యుల పేర్లు

కేసులూ ఎక్కువే...

నిత్యం పాయిజన్, పాము కాటు, ప్రమాదాల్లో గాయపడిన కేసులు ఎక్కువగా వస్తున్నాయి. ఇవిగాక ప్రాజెక్టులో పనిచేసే కార్మికులను సామాజిక ఆరోగ్య కేంద్రానికే తీసుకు వస్తున్నారు. ఎంఎల్‌సీ సెంటర్ కావడంతో ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే పోస్టుమార్టమ్ ఎవరూ ఉంటే వారే చేయాల్సిందే. మరో మార్గం లేదు. నిత్యం ఓపీ చూస్తే వంద మందిపైబడి వస్తున్నారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ పి.రాంబాబుదొర మాట్లాడుతూ.. పీజీ కోర్సు పూర్తి చేసిన వైద్యుల నియామకం జరుగుతుందని, అందులో కొద్ది మందిని ఇక్కడ వేస్తారని ఎదురు చూస్తున్నామన్నారు.

పురమిత్ర యాప్‌పై అవగాహన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పురపాలక కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండానే పురమిత్ర యాప్ ద్వారా పట్టణ ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని కమిషనర్ కేవీ మరణ అన్నారు. పట్టణంలో శనివారం యాప్ డౌన్‌లోడ్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టారు. సుమారు వేయి మందితో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. ఈ యాప్‌లో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం ఉంటుందని, దీనిని పట్టణ వాసులు ఉపయోగించుకోవాలని కోరారు.

ఎంఈఎఫ్‌లో చేరిక

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం కార్మికులు సుమారు 100 మంది ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) సంఘంలో శనివారం చేరినట్లు కార్మిక నాయకుడు పామర్తుల విగ్నేష్ తెలిపారు. స్థానిక గౌడ సంఘం భవనంలో జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రవికుమార్ తదితరుల సమక్షంలో కార్మికులు ఎంఈఎఫ్‌లో చేరారు.

(c) eenadu

నూజివీడు

● నూజివీడు ● కైకలూరు

కిశోర బాలికల సాధికారత అందరి బాధ్యత

గోడపత్రికలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు, సిబ్బంది

ముసునూరు, న్యూస్‌టుడే: కిశోర బాలికల సాధికారత అందరి బాధ్యత అని సీడీపీవో విజయకుమారి అన్నారు. ముసునూరు మండలం చెక్కపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అల్లాబక్షు ఆధ్వర్యంలో కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ.. కిశోర బాలికలు పోషకాహారం తీసుకుని, చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ఎంపీడీవో ఏసుబాబు, సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పెద్దింట్లమ్మ మాలధారణ ప్రారంభం

కైకలూరు, న్యూస్‌టుడే: మత్స్యకారుల ఆరాధ్యదైవం కొల్లేటికోట పెద్దింట్లమ్మ అమ్మవారి మాలధారణ ప్రారంభమైంది. శనివారం వేకువజాము నుంచే కొల్లేరు లంక గ్రామాలకు చెందిన పలువురు భక్తులు తరలిరాగా.. దేవస్థాన ప్రధాన అర్చకులు పేటేటి పరమేశ్వర శర్మ ఆధ్వర్యంలో 46 మంది భక్తులు మాల ధరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించి పూజా కార్యక్రమాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను ఈవో కూచిపూడి శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ నెల 15 వరకు మాల స్వీకరించొచ్చని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు :80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు :93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు :73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి :90594 84862	ముదినేపల్లి: 8008574693

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ? పోతురెడ్డిపల్లి నుంచి ముసునూరు వెళ్లే రహదారి మార్జిన్‌లోనే పశువుల ఎరువు కుప్ప వేస్తున్నారు. కనీసం వాహనదారులు గోతుల రహదారిలో మార్జిన్ దిగే సౌకర్యం లేకుండా ఉంది. - శ్రీనివాసరావు, ముసునూరు

✔ కార్యదర్శికి తెలిపి పశువుల ఎరువుల కుప్పను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. - చెన్నా రాఘవేంద్రనాథ్, ఎంపీడీవో

రక్తదానంపై అవగాహన అవసరం

శిబిరంలో డీఎస్పీ ప్రసాద్, ఎస్ఐ తదితరులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని శనివారం నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్ ప్రసాద్ పర్యవేక్షణలో ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. డీఎస్పీ స్వయంగా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తులకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. యువత రక్తదానం పైన అవగాహన పెంపొందించుకుని ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం లభించక రోగులు పడుతున్న ఇబ్బందులు గుర్తెరిగి రక్తదానం చేయాలని కోరారు. సీఐ సత్యశ్రీనివాస్ పట్టణ, రూరల్ ఎస్ఐలు నాగేశ్వరరావు, జ్యోతిబాసు, మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, రెడ్‌క్రాస్ సిబ్బంది, ఆస్పత్రి ఆర్‌ఎంవో డా.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

16,416 మంది దూరం!

ఈకేవైసీ పట్టని ఉపాధి హామీ వేతనదారులు

నూజివీడు, న్యూస్‌టుడే: ఉపాధి శ్రామికులు వలస వెళ్లకుండా స్థానికంగానే పనులు చేయడానికి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది. ఇందులో లోటుపాట్లు ఆసరాగా తీసుకుని కొందరు సిబ్బంది దొంగ మస్టర్లు వేసి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. దీన్ని నివారించడంతో పాటు పథకాన్ని మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ఈకేవైసీని అమల్లోకి తీసుకొచ్చింది. నూజివీడు నియోజకవర్గంలో 16,416 మంది దీనికి దూరంగా ఉండటం గమనార్హం.

స్పందన అంతంత మాత్రమే.. నియోజకవర్గంలో ఈకేవైసీ మొదలు పెట్టిన నాటి నుంచి స్పందన అంతంతమాత్రంగానే ఉంది. పథకం సిబ్బంది జాబ్ కార్డుదారులకు విన్నవిస్తున్నా పట్టించుకొని పరిస్థితి. కొంత మంది సిబ్బంది ఓ అడుగు ముందుకేసి ఇంటికెళ్లి మరీ ఈకేవైసీ చేయిస్తున్నారు. వంద శాతం లక్ష్యానికి చేరుకోవాలని ఉన్నతాధికారులు ఒత్తిడి చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వేతనదారుల సహకారం లేక పోవడంతో అనుకున్న లక్ష్యానికి చేరుకోలేక పోతున్నారు. మొత్తం 79,653 మందికి గాను ఇప్పటి వరకు 63,237 మంది పూర్తి చేసుకున్నారు.

వివరాలు ఇలా..

మండలం	శ్రామికులు	ఈకేవైసీ పూర్తి
నూజివీడు	19,502	13,221
ఆగిరిపల్లి	17,929	15,343
ముసునూరు	23,167	19,761
చాట్రాయి	19,055	14,912

సకాలంలో నగదు పడాలంటే.. సకాలంలో నగదు పడాలంటే ఈకేవైసీ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి. నియోజకవర్గంలో ఇంకా 16,416 మంది దూరంగా ఉన్నారు. వీరందరికీ అవగాహన కల్పించి నమోదు చేయించాలని ఇప్పటికే సిబ్బందికి సూచనలు చేశాం. - పి.శ్రీనివాసరావు, ఏపీడీ, నూజివీడు.

మున్సిపల్ కమిషనర్‌గా పీరయ్య

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పురపాలక సంఘానికి నూతన కమిషనర్‌గా కొర్రపాటి పీరయ్యను నియమిస్తూ మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ఇప్పటివరకు నెల్లూరు టిడ్కోలో ముఖ్య కార్యదర్శి వ్యక్తిగత కార్యదర్శిగా పని చేస్తున్నారు. బుధవారం నూజివీడు పురపాలక సంఘంలో కమిషనర్‌గా బాధ్యతలు చేపడతానని 'న్యూస్‌టుడే'కు ఫోన్‌లో తెలిపారు. ఇక్కడ పని చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్రామిరెడ్డిని పురపాలకశాఖ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని సూచించినట్లు సమాచారం.

వేంకటేశ్వరుడి ఆలయానికి భక్తుల తాకిడి

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం వలసపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తుల రాకతో ఆలయం కిటకిటలాడింది. అర్చకులు అనంత సాయి, సాయిబాబు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

షష్ఠి ఉత్సవాల రాట ప్రతిష్ఠ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటరులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 25 నుంచి 12రోజుల పాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించే షష్ఠి మహోత్సవాల పనుల ప్రారంభోత్సవానికి శనివారం రాట ప్రతిష్ఠ నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, సర్పంచి పరసా విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వ అండ

పంటను పరిశీలిస్తున్న కోటప్రోలు, నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: తుపాన్ వల్ల నష్టపోయిన రైతులకు అండగా కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా నిలుస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ అన్నారు. ముదినేపల్లిలోని పలు గ్రామాల్లో నీట మునిగిన వరి పైరును శనివారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. పొట్ట దశలో ఉండటంతో దిగుబడి అంతా తప్పాలు వస్తుందని, వాటిని పరిగణలోకి తీసుకుని పంట నష్టం అంచనాలు రూపొందించాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడామన్నారు. నష్టపోయిన ప్రతి రైతు, కౌలు రైతుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. నాయకులు మొవ్వా ఫణీంద్ర, సత్యనారాయణ, సత్యవోలు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సందడిగా పింఛన్ల పంపిణీ

నగదు అందజేస్తున్న తెదేపా నాయకులు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం అంతటా గురువారం సామాజిక పింఛన్ల పంపిణీ సందడిగా సాగింది. తెల్లవారి జాము నుంచే అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి పింఛన్లు అందించారు. ఏ ఆసరా లేని వితంతు, వృద్ధులు, వికలాంగులకు సామాజిక పింఛన్లే ఆధారమని నాయకులు తెలిపారు. నెలవారీగా పంపిణీ చేసే పింఛనుతోనే కొన్ని కుటుంబాలు ముందుకు వెళ్తున్నాయని వివరించారు. 90 శాతానికి పైగా గురువారం పింఛన్ దారులకు నగదు అందించినట్లు ఎంపీడీవో నాగలింగాచారి పేర్కొన్నారు.

వారు ఇద్దరు.. వారికోసం ఇద్దరు..

ఉప్పరగూడెం పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గినా ఇద్దరు, ముగ్గురితో వాటిని నిర్వహిస్తున్నారు. మరో పక్క విద్యార్థులు ఉన్నా ఉపాధ్యాయులు సరిపడా లేరు. అయినా కాంప్లెక్సు ఉపాధ్యాయులను కనీసం డిప్యుటేషన్‌పై సైతం అక్కడకు పంపించడం లేదు. దీంతో విద్యా వ్యవస్థ గాడితప్పుతోంది. పెదగొన్నూరు శివారు ఉప్పరగూడెం ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. వారి కోసం ఒక ఉపాధ్యాయురాలు, స్కావెంజరు అక్కడ విధులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్న భోజనం నిర్వాహకులు భోజనం అందిస్తున్నారు. దీనిపై ఉపాధ్యాయురాలు శిరీష దేవి మాట్లాడుతూ గతేడాది తొమ్మిది మంది ఉన్నారని, ప్రస్తుతం వారంతా ఉన్నత పాఠశాలకు వెళ్లిపోయారని ప్రస్తుతం ఇద్దరు ఉన్నారని వివరించారు.

స్వచ్ఛ పురస్కారాలకు పంచాయతీలు పోటీ పడాలి

కార్యదర్శులకు సూచనలిస్తున్న ఎంపీడీవో రాఘవేంద్రనాథ్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే స్వచ్ఛ పురస్కారాలకు పంచాయతీ పాలకవర్గాలు పోటీ పడాలని నూజివీడు ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్ తెలిపారు. శనివారం ఆయన మండలంలోని కార్యదర్శులతో ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలతో పాటు ప్రజల సంతృప్తి స్థాయిలు ఇందులో భాగంగా ఉంటాయన్నారు. మొదటి విడతలో మండలంలోని బత్తులవారిగూడెం, ఓగిరాల తండా, రావిచర్ల గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం వంటి పనులు నిలిపేయాలని కోరారు. విధిగా చెత్త సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి పంచాయతీ వర్మీ కంపోస్టు తయారీ చేసి రైతులకు విక్రయించి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మండలంలోని యనమదల పంచాయతీలో మొట్ట మొదటిసారిగా రూ.5వేలకు పైగా పంచాయతీకి ఆదాయం లభించిందని కార్యదర్శి షహనాజ్ బేగంను ప్రత్యేకంగా అభినందించారు. సచివాలయాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడం విధిగా చేయాలని కోరారు. తనిఖీల సమయంలో గమనిస్తే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ ఏఈ విజయ గోపాల్‌లు పాల్గొన్నారు.

'కూటమి'తో పేదలకు భరోసా

కైకలూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి, ఆర్థిక భరోసాతో కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టరు పీజేఎస్ మాల్యాద్రి, జిల్లా తెదేపా కార్యనిర్వహణ కార్యదర్శి పి.లక్ష్మీరాణి అన్నారు. శనివారం కైకలూరు పట్టణంలోని పలు వార్డుల్లో తెదేపా శ్రేణులు, సచివాలయ సిబ్బందితో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదును అందించారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక అవస్థలు పడుతున్న వితంతు మహిళలకు జీవిత భాగస్వామ్య పింఛనును అందిస్తూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందన్నారు. మండల తెదేపా ప్రధానకార్యదర్శి పి.రాధాకృష్ణ, పట్టణ అధ్యక్షుడు పటమట వాసు, ఎండీ జానీ, ఎల్ఆర్ మోహన్, బ్రహ్మాజీ, పూర్ణ, కాశీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చొరవతోనే చకచకా నిధులు ..

మంత్రి కొలుసు పార్థసారథి చొరవ తోనే గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యాయని ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్ తెలిపారు. కొన్ని పూర్తి అయ్యాయని మరి కొన్ని జరుగుతున్నాయని చెప్పారు.

కనులపండువగా పాండురంగడి కల్యాణం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కోమర్రులోని పాండురంగ స్వామి కార్తికమాస వార్షిక కల్యాణం శనివారం కనుల పండువగా నిర్వహించారు. అర్చకులు అయిలూరి చంద్రశేఖర్‌శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలోని గంగా అన్నపూర్ణ సమేత శివాలయంలో, దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి శివాలయంలో కార్తిక మాస శుక్ల ఏకాదశి సందర్భంగా శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

శోభనాచలుడి బ్రహ్మోత్సవాలు..

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహస్వామివార్షిక బ్రహ్మోత్సవాలు, కృత్తిక దీపోత్సవ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం కార్తిక శుద్ధ ఏకాదశి సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ అష్టోత్తర శత తులసి దళార్చన, నిత్య హోమం, ధ్వజారోహణ, నీరాజన మంత్ర పుష్పం, దైవహోమం నిర్వహించారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

కలిదిండి, న్యూస్‌టుడే: భర్త అదృశ్యమైన సంఘటనపై భార్య ఇచ్చిన ఫిర్యాదుతో కలిదిండి పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని సానారుద్రవరం గ్రామానికి చెందిన నున్న ఏసుబాబు(49) అక్టోబరు 12 సాయంత్రం శ్రీశైలం వెళ్తున్నట్లు చెప్పి తన చరవాణిని ఇంటి వద్ద వదిలి వెళ్లాడు. గతంలో శ్రీశైలం వెళ్లిన ఏసుబాబు సుమారు నాలుగైదు రోజుల అక్కడే ఉండి తిరిగి ఇంటికి వస్తుండేవారు. ఈ సారి ఎన్ని రోజులైనా ఇంటికి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల నివాసాలు, పలు గ్రామాల్లో గాలించారు. దీంతో ఏసుబాబు సతీమణి నాగజ్యోతి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

నెడితేనే.. నడిచేది!

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీకి తగ్గట్టు సామర్థ్యంగల బస్సులు నడపక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా భీమవరం డిపో బస్సులు తరచూ మొరాయిస్తున్నాయి. విజయవాడ, మచిలీపట్నం వెళ్లే బస్సులు ఎక్కడపడితే అక్కడ ఆగుతున్నాయి. శనివారం సాయంత్రం మచిలీపట్నం వెళ్లే బస్సు ముదినేపల్లి బస్టాండులో ఆగిపోయింది. దీంతో ప్రయాణికులను, బాలింతలను సైతం దింపేశారు. వారంతా కలిసి తోస్తేనే బస్సు తిరిగి స్టార్ట్ అయింది. దీంతో ప్రయాణం కొనసాగింది.

కిలో మీటరు దారి.. ఏడిపిస్తోంది!

చిన్నంపేటలో రహదారి దుస్థితి

చాట్రాయి, న్యూస్‌టుడే: కోటపాడు రహదారిలో ప్రయాణం నరకంగా మారింది. కిలో మీటరు దూరం రహదారిపై గోతులు ఏర్పడ్డాయి. వాటిలో నీరు చేరి లోతు తెలియక వాహనదారుల అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డులో కోటపాడు, చీపురుగూడెం, మంగపేట గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారి మరింత అధ్వానంగా మారింది. గోతుల వద్ద పక్కకు తప్పుకొనే అవకాశం కూడా లేదు. రోడ్డు మరమ్మతులు త్వరలోనే చేయిస్తామని ర.భ.శాఖ డీఈ బాబూరావు తెలిపారు.

వదలని మురుగు.. అనారోగ్యంతో చిన్నారులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి పశ్చిమ పాఠశాలను మురుగు సమస్య వదలడం లేదు. చినుకు పడితే చాలు పాఠశాల తటాకాన్ని తలపిస్తోంది. రోజుల తరబడి ఆ మురుగు అలానే ఉంటుంది. దీంతో పాఠశాల విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారు. పాఠశాల ఆవరణ మెరక చేయాలని అధికారులకు అనేక సార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదు. తరచూ పలువురు విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్నారు. దీనిపై హెచ్.ఎం. రజితను సంప్రదించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని, ఆవరణ మెరక చేయాలని కోరామన్నారు.

ముదినేపల్లి పాఠశాల ఆవరణలో ఇలా..

డబ్బానే ప్రమాద హెచ్చరిక

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు-కొరుకొల్లు ప్రధాన మార్గం వింజరం గ్రామంలో సాయిబాబా ఆలయం ఎదుట రోడ్డు కుంగి భారీ గుంత ఏర్పడింది. తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు గుంతలో నీరు చేరి ప్రమాదకరంగా మారింది. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు నీటితో నిండిన గుంతను గమనించక అందులో దిగి అదుపు తప్పి పడిపోతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. సుమారు 20 రోజుల నుంచి ఉన్న గుంతను పూడ్చేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టలేదు. స్థానికులు వెదురు కర్రకు ఎర్రటి వస్త్రం కట్టి, ప్లాస్టిక్ డబ్బాలో పెట్టి ప్రమాద సూచికగా ఏర్పాటు చేశారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి

గెలుపొందిన విద్యార్థులతో ఎంఈవోలు, ఉపాధ్యాయులు

కైకలూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పోటీతత్వం, క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు డి.రామారావు, వి.శ్రీనివాసరావు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నాలుగు మండలాల్లో ఇటీవల నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం ఆటపాక ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో మండవల్లి మండలం లింగాల జడ్పీ పాఠశాల విద్యార్థి బి.అమిత సాయి, కలిదిండి జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.వంశీ, అబ్దుల్ అస్మా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.

పొట్టి శ్రీరాములు ఆశయాలు ఆదర్శం

ఆగిరిపల్లి:చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ముసునూరు, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి అందించిన సేవలు ఎనలేనివని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎంఈవో బీవీఎస్ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు పసుమర్తి రామకృష్ణారావు అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా ముసునూరు మండలం రమణక్కపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు కొండయ్య, సురేశ్, వెంకటేశ్వరరావు, దుర్గ పాల్గొన్నారు.

కైకలూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర సాధనకోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెదేపా నియోజకవర్గ కోకన్వీనర్ బొమ్మనబోయిన విజయలక్ష్మి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కేకే బాబు అన్నారు. స్థానిక గాంధీ బొమ్మ కూడలిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని శనివారం ఆగిరిపల్లి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తన ప్రాణత్యాగం చేసిన మహనీయుడని అన్నారు. సంఘ అధ్యక్షుడు చలవాది వెంకటరత్నం, ఎం.శివరామమూర్తి, కె.శ్రీనివాసరావు, వై.రాంబాబు, జె.కోటేశ్వరరావు, వై.చంద్రశేఖర్, వై.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: తెలుగువారి ఆత్మగౌరవం కోసం అలుపెరుగని పోరాటం చేసిన పొట్టి శ్రీరాములు అమరజీవి అని పలువురు పేర్కొన్నారు. వీహెచ్‌పీ, భాజపా, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ వేడుకలు నిర్వహించారు. కొత్తూరు సుబ్బారావు, పూర్ణచంద్రరావు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, చలపతి పాల్గొన్నారు.

పాము కాటు మృతిపై వైద్యాధికారికి షోకాజ్ నోటీసులు?

కలిదిండి, న్యూస్‌టుడే : ఇందిరాకాలనీకి చెందిన సిద్దాబత్తుల విజయ రెండ్రోజుల కిందట పాము కాటుకు గురై మృతి చెందిన ఘటనలో కలిదిండి పీహెచ్‌సీ వైద్యాధికారిణి జాహ్నవి, స్టాఫ్ నర్సు వెంకటలక్ష్మికి డీఎంహెచ్‌వో అమృతం ఆదేశాలతో షోకాజ్ నోటీసులు జారీ అయినట్లు తెలిసింది. దీనిపై జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నరేంద్ర ఆధ్వర్యంలో విచారణ నిర్వహించినట్లు సమాచారం. పాము కాటుకు గురైన మహిళకు సరైన వైద్యం అందలేదనే ఆరోపణలపై ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. దీనిపై వైద్యాధికారిణి, స్టాఫ్ నర్సు ఇచ్చిన వివరణ, ఉన్నతాధికారుల విచారణలో వెల్లడైన అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

తహసీల్దారుకు మొంథా ఫైటర్ పురస్కారం

చంద్రబాబు చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న లతీఫ్ పాషా

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా ఆస్తి, ప్రాణనష్టం లేకుండా ఉత్తమ సేవలందించినందుకు ముదినేపల్లి తహసీల్దారు లతీఫ్ పాషా సైక్లోన్ మొంథా ఫైటర్‌గా సర్టిఫికెట్, జ్ఞాపిక అందుకున్నారు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆయన వీటిని తీసుకున్నారు.

పాల దిగుబడి పెంపొందించుకోవాలి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పశు పోషణను పెంపొందించేందుకు విజయా డెయిరీ ఆధ్వర్యంలో పశు పోషకులకు పలు ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు బోర్వంచ పాల కేంద్రం అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం తెలిపారు. శనివారం పాలకేంద్రం ఆవరణలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 500 విలువ చేసే పశువుల చూడి ఇంజక్షన్ రూ.50కు అందిస్తున్నామన్నారు. పెళ్లి కానుక కింద రూ.20 వేల విలువైన బంగారు నాణెం ఇస్తున్నట్లు చెప్పారు. రూ.250 విలువైన మినరల్ మిక్చర్‌ను రూ.100కు అందిస్తున్నామన్నారు. కాల్షియం 5 లీటర్ల క్యాన్ రూ.550కు అందిస్తున్నామన్నారు. పలు రకాల మందులు ఉచితంగా ఇస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశు వైద్యుడు కె.సందీప్‌రాజు పాల్గొని పశు పోషకులకు పలు సూచనలు చేశారు. సూపర్‌వైజర్ పి.వీరాంజనేయులు, కార్యదర్శులు కోటేశ్వరరావు, నాగరాజులు పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం.. **అడవినెక్కలం(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే:** ఆగిరిపల్లి మండలం అడవినెక్కలంలోని 'సుదీక్షణ్' ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షురాలు చిగురుపాటి విమల తెలిపారు. నేత్ర పరీక్షలు చేసి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, కళ్లజోళ్లు ఉచితంగా అందజేస్తారని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తుపాను బాధితులకు సాయం అందజేత.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తామని, ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దారు పీఎన్వీ ప్రసాద్, ఎంపీడీవో బి.భార్గవి తెలిపారు. మొంథా తుపాను ప్రభావ బాధితులకు కుటుంబంలో ఒకరు ఉంటే రూ.వెయ్యి, ముగ్గురు.. అంతకన్నా ఎక్కువ మంది ఉంటే రూ.3 వేలు చొప్పున ఆగిరిపల్లి, సగ్గూరు, కొత్త ఈదర గ్రామాలకు చెందిన బాధితులకు శనివారం అందజేశారు.

మద్యం దుకాణదారులు క్యూఆర్ కోడ్ వినియోగించాలి.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** మద్యం దుకాణదారులు సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్ ను వినియోగించి విక్రయించాలని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ.మస్తానయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నూజివీడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అన్ని దుకాణాల్లో ఎక్సైజ్ సురక్ష యాప్ ఇన్‌స్టలేషన్ పూర్తి అయిందన్నారు.

ఉజ్వల పథకాన్ని దరఖాస్తుల ఆహ్వానం.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** ఉజ్వల 3.0 పథకంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు తహసీల్దారు పీఎన్వీ ప్రసాద్, భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ ప్రతినిధి పి.వి.శ్రీనివాస్‌లు తెలిపారు. ఆగిరిపల్లి తహసీల్దారు కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దరఖాస్తుతో పాటు, తెల్ల రేషన్ కార్డు, రేషన్ కార్డులోని అందరి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులోని మహిళా పెద్ద బ్యాంకు ఖాతా నకళ్లు, రెండు పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో గ్యాస్ కంపెనీలో బయో మెట్రిక్ విధానం ద్వారా ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రాకపోకల పునరుద్ధరణ.. **కలిదిండి, న్యూస్‌టుడే:** కలిదిండిలోని లాల్వ కాలువపై నుంచి వాహనాల రాకపోకలు పునరుద్ధరించారు. ఈ కాలువపైనున్న వారధి ఇటీవల కూలిపోయిన విషయం విదితమే. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చొరవతో ఆర్‌అండ్‌బీ డీఈ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో రెండ్రోజులు మరమ్మతులు నిర్వహించారు. కాలువలో తూములు పెట్టి.. పైన రోడ్డు పోశారు. ప్రస్తుతం అన్ని వాహనాలు తిరిగేందుకు అనువుగా ఉంది.

న్యాయమూర్తిపై దాడి యత్నం హేయం.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై జరిగిన దాడి యత్నం హేయమైన చర్య అని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఆగిరిపల్లి నుంచి ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ఎస్ శ్రేణులు శనివారం హైదరాబాద్‌కు తరలివెళ్లాయి. దాడికి యత్నించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని ఎన్ఆర్ఐ ఛైర్మన్ డా.రావి వెంకటరావు, నెక్స్ట్‌వేవ్ ప్లేస్ మెంట్స్ హెడ్ గిరీశ్, హెచ్‌సీఎల్ డైరెక్టర్ రామకృష్ణలు తెలిపారు. ఓపెన్ ఏఐ భాగస్వామ్యంతో ప్రముఖ టెక్ ఎడ్యుకేషన్ సంస్థ నెక్స్ట్ వేవ్, ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల సంయుక్తంగా 'బిల్డ్‌థాన్-2025'ను ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ, తెలంగాణకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొని తమ వినూత్న ఆలోచనలను సాంకేతిక పరిజ్ఞానంతో ప్రదర్శించారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు.. **ముసునూరు, న్యూస్‌టుడే:** ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఎంఈవో బీవీఎస్ సుబ్బారావు అన్నారు. శనివారం ముసునూరు మండలం రమణక్కపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం రుచిగా ఉండాలన్నారు. విద్యార్థులందరూ సంతృప్తికరంగా భోజనం చేసే విధంగా ఆహారం పదార్థాలు తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థుల అభ్యసన, ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను పరిశీలించారు.

ఆహారం తనిఖీ చేస్తున్న సుబ్బారావు

మండల ప్రజా పరిషత్ కార్యాలయము, మండల ప్రజా పరిషత్, నూజివీడు.

వేలం నోటీస్ తేది : 31-10-2025

మండల ప్రజా పరిషత్ కార్యాలయము, నూజివీడు వద్ద ఉన్న టేకు మరియు ఇతర మిశ్రమ చెక్కలు (Misc. species) కు సంబంధించిన చెక్కల వేలం నిర్వహించబడును. ఫారెస్ట్ శాఖ అనుమతితో సర్వే చేయించి కనీస ధర వేయించి బహిరంగ అమ్మకం నూజివీడు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణములో నిర్వహించబడును.

వేలం తేదీ & సమయం : ది.06-11-2025 తేదిన, ఉదయం 11.00 గంటలకు
వేలం స్థలం : మండల ప్రజా పరిషత్ కార్యాలయం, నూజివీడు
వేలం చేయబడే చెక్కల వివరాలు:

క్ర.సం.	జాతి (Species)	చెక్క పరిమాణం	అంచనా విలువ (రూ.)
1	టేకు (Teak)	1.151 Cmt.	Rs. 1,17,099/-
2	మిశ్రమ చెక్కలు (Misc. species - Subabul, Neem, Pongamia, Mango, Tamarind)	సుమారు 20 టన్నులు	Rs. 43,199/-

కనీస ప్రారంభ ధర రూ.1,61,123/- అక్షరాల లక్ష అరవై ఒక్కవేల నూట ఇరవై మూడు

వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వ్యక్తులు లేదా సంస్థలు ది:05.11.2025 తేదిన తమ ఆసక్తి తెలియజేసి, నిర్ణయించిన ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) రూ.20,000 ను మండల అడ్మినిస్ట్రేటివ్ అధికారి (AO) ఫోన్ నెంబర్ 8500280331 గారి వద్ద జమ చేసి రసీదు పొందవలసినదిగా తెలియజేయబడుచున్నది.

నియమాలు మరియు షరతులు: (1) ఎంట్రీ ఫీజు జమ చేసి రసీదు పొందిన వారు వేలం ప్రారంభానికి 15 నిమిషాల ముందు హాజరు కావలెను. (2) వేలంలో విజేతగా నిలిచిన వ్యక్తి/సంస్థ 2 రోజుల్లో కొమ్మలు, మొద్దులు తరలించవలెను. తరలింపు, లోడింగ్, ట్రాన్స్‌పోర్ట్ మొత్తం ఖర్చు కొనుగోలుదారునిదే. (3) వేలంలో విజేతగా నిలిచిన వ్యక్తి/సంస్థ కొమ్మలు, మొద్దులు ట్రాన్స్‌పోర్ట్ చేయుటకు Forest Department వారు ఇచ్చిన అనుమతి పత్రములు ఇవ్వబడును. (4) ఏ బిడ్డునైనా అంగీకరించు / తిరస్కరించు హక్కును మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారు స్వంతంగా కలిగి ఉంటారు. (5) డిపాజిట్ మొత్తాన్ని మూడు రోజుల్లో తిరిగి ఇవ్వబడును. (6) వేలం ప్రక్రియ పూర్తిగా Forest Department నియమావళి ప్రకారం నిర్వహించబడుతుంది.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, నూజివీడు

(c) eenadu

ఈనాడు కాకినాడ

ఆదివారం నవంబరు 2, 2025 5

గత ఏడాది గిరిప్రదక్షిణకు పోటెత్తిన భక్తులు

పాదగయ క్షేత్రంలో అన్నదానానికి వెళ్లే క్యూలైన్లు

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వర ఆలయం వద్ద శనివారం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిదిమంది భక్తులు చనిపోవడం అందరిని కలచివేసింది. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే ఆలయాల వద్ద భద్రత ఎలా ఉండాలో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో లోపాలున్నచోట సరిదిద్దడం ద్వారా ఇటువంటివాటికి ఆస్కారం లేకుండా చేయొచ్చు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రాశస్త్యమైన ఆలయాలు అనేకం. ఆయాచోట్ల ఉన్న పరిస్థితి, తక్షణం సమస్యలున్న చోట సరిచేయాల్సిన పరిస్థితి తిని పరిశీలిస్తే..

మెరుగుపడాలి.. మనసారా కొలవాలి

ఆలయాల వద్ద మరిన్ని భద్రత చర్యలు అవసరం

పరిశీలన

అన్నవరం.. క్యూలైన్లు మెరుగుపర్చాలి

అన్నవరం: సత్యదేవుని ఆలయం వద్ద క్యూలైన్ల వ్యవస్థ సరిగా లేదు. ఈనెల 5న గిరిప్రదక్షిణ, పౌర్ణమి సందర్భంగా లక్షలాది మంది వస్తారు. వృద్ధులు, దివ్యాంగులు, చిన్నపిల్లల తల్లులకు ప్రత్యేక క్యూలైన్లు అవసరం. పశ్చిమ రాజగోపురం వద్ద హోల్డింగ్ పాయింట్ ఉన్నా ఇందులోకి వచ్చే సమయంలో తోపులాటకు ఆస్కారం ఉంది. అనివేటి మండపంలో క్యూలైన్లు.. రూ.200, రూ.300 టిక్కెట్ ప్రత మండపాల వద్ద జాగ్రత్తలు అవసరం. ● తూర్పురాజ గోపురం వద్ద, రావిచెట్టు ఉపాలయాల వెలిగించే సమయంలో భక్తులు కిక్కిరిసి ఉంటున్నారు. ● తెల్లవారుజాముల వద్ద గిరిప్రదక్షిణ ప్రారంభ సమయంలో వేలాది భక్తులు ఉంటారు. ఇక్కడ రథం ఎక్కు వస్తే నిలుపకుండ అప్రమత్తంగా ఉండాలి.

పాదగయ.. దారులు ఇరుకు

పిఠాపురం: పాదగయకు శివరాత్రి, శ్రావణం, కార్తిక మాసంలో రద్దీ ఎక్కువ. ప్రత్యేక దినాల్లో 25-50 వేల మంది వస్తారు. ● శ్రీపాద వల్లభుడి ఆలయ ప్రాంగణం ఇరుకు. క్యూలైన్ల వద్ద రెయిలింగ్ బాగోలేదు. అన్నదాన కేంద్రం నుంచి ఆలయానికి వచ్చే ప్రాంతం, వసతిగృహాలకు వెళ్లేదారి ఇరుకే. దర్శనాలకు అధిక సమయం పడుతోంది. ఆలయ ప్రధాన రహదారిపై నిత్యం ట్రాఫిక్ ఇక్కట్లే. పాదగయ పుష్కరిణి వద్ద ఆధునికీకరణ పనులు అవసరం. నిత్యాన్నదాన కేంద్రం విస్తరించాలి. భక్తులకు పటిష్ఠ క్యూలైన్లు సిద్ధం చేయాలి. పిండప్రదానాలు జరిగే ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి. ప్రతిపాదనలు పంపామని ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్ తెలిపారు.

వాడపల్లి.. ఈ సమస్యలు పరిష్కరిస్తే..

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం, ఇతర పర్వదిన రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, కర్ణాటక, తమిళనాడు నుంచి రద్దీ ఎక్కువ. గతంలో తోపులాటలు, క్యూలైన్లలో స్పృహ తప్పి పడిపోవడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. ● క్యూలైన్ల వ్యవస్థ సక్రమంగా లేదు. ప్రతి శనివారం ఏదో ఒక మార్పు పరిపాటైంది. ● కంపార్టుమెంట్‌లు లేక నిలువు కాళ్లమీదనే ఉండాలి. ● మాడ వీధులు ఇరుకుగా ఉండి ఏడు ప్రదక్షిణలు ఆపసోపాలు పడుతున్నారు. తోపులాటలు చోటుచేసుకుంటున్నాయి. ● ఆక్రమణలు తొలగించి విస్తరణ చేపట్టాలి. ● వకుళమాత నిత్యాన్నదాన సత్రం పనులు నత్తనడక. ● భోజనాలు చేసేందుకు జనం రద్దీ ఎక్కువ. ● స్వామి దర్శనం అనంతరం బయటకు వెళ్లేందుకు ప్రస్తుతం ఉన్న మార్గం సరిపోవడం లేదు. మరో మార్గం అవసరం.

ఆలయం లోపల శనివారం కిక్కిరిసిన భక్తజనం

ద్రాక్షారామ.. సోమవారాల్లో తీవ్ర రద్దీ

ద్రాక్షారామ: ద్రాక్షారామ భీమేశ్వరాలయానికి కార్తిక మాసం సోమవారాల్లో రద్దీ ఎక్కువ. క్యూలైన్లు నిండిపోయి జనం రోడ్డుపై నిలబడే పరిస్థితి. ● ఆది, సోమవారాల్లో పంచారామ యాత్ర బస్సులు వందల సంఖ్యలో చేరుకుంటాయి. రాత్రి పొద్దుపోయేవరకు ద్వారం నుంచి లోనికి వెళ్లేందుకు ఇబ్బందులే. ● ఈ ఏడాది ఉచిత దర్శనాలకు ఆలయం వెలుపల నుంచి ఏర్పాటుచేశారు. కొంత రద్దీ తగ్గే అవకాశం ఉన్నా మరింత పకడ్బందీ ఏర్పాట్లు అవసరం.

గతేడాది క్యూలైన్లు నిండిపోయి ఆలయం బయట నిలబడిన భక్తులు

91.95 శాతం పింఛన్ల పంపిణీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం కింద 91.95 శాతం మంది లబ్ధిదారులకు సొమ్ములు అందజేసినట్లు డీఆర్‌డీఏ పీడీ జె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెలకుగాను 2,71,628 మందికి రూ.118.01 కోట్లు విడుదల కాగా శనివారం 2,49,750 మందికి రూ.107.84 కోట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మిగతా వారికి సోమవారం అందజేస్తామని చెప్పారు.

లెక్కలు కట్టేద్దాం.. 'తుపాను'లో కలిపేద్దాం

☛ నష్టాల అంచనాల్లో ఎంత వ్యత్యాసమో

☛ పురపాలక శాఖ ఇంజినీరింగ్ అధికారుల వింత తీరు

ఈనాడు, కాకినాడ: కాకినాడలో వీధి దీపాలు సాధారణమైనవి కావంటోంది.. ఎంతలా అంటే ఏ తుపానో కుదిపేసిందనుకోండి ఒక్కో దీపానికి ఏకంగా రూ.16,600 నష్టం వచ్చేస్తోంది. అలా ఆశ్చర్యపోకండి. ఇంజినీరింగ్ అధికారుల లెక్కలు అవే చెబుతున్నాయి. మొంథా తుపాను నష్టాల అంచనాల్లో పురపాలకశాఖ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు కాకినాడలో కనికట్టు ప్రదర్శించారు. వీధి దీపాల నుంచి కాలువల మరమ్మతుల వరకు అంచనాలు ఓ స్థాయిలో వేసేశారు. ఒకే తరహా నష్టానికి రాజమహేంద్రవరంలో ఒకలా.. కాకినాడ, అమలాపురంలో వేరేలా లెక్కకట్టారు. వీధి దీపాల మధ్య కాంతి ఎంత తేడాగా ఉన్నా నష్టాల అంచనాల్లో ఏకంగా 50 నుంచి 100 శాతం తేడా చూపించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరముంది.

ఈ వీధి దీపాల లెక్కల్లోనే కనికట్టు చూపారు

దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో..

● కాకినాడలో తుపాను దెబ్బకు 300 వీధి దీపాలు పాడవగా పునరుద్ధరించేశారంట. రూ.50 లక్షలు ఖర్చవుతుందని చూపించారు. అంటే ఒక్కోదానికి రూ.16,600 నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.

● రాజమహేంద్రవరంలో 767 దీపాలు దెబ్బతినగా బాగుశామని.. రూ.22.36 లక్షలు అవసరమని చూపారు. కాకినాడతో పోల్చితే దీపాలు రెట్టింపు. వాటి బాగు ఖర్చు అంచనా 50 శాతం తక్కువే చూపించారు.

● అమలాపురంలో 2,215 వీధి దీపాలు మరమ్మతులకు గురవగా శుక్రవారం నాటికి ఒక్కటీ బాగుచేయలేదు. ఈ నష్టం అంచనా రూ.24 లక్షలుగా చూపారు.

తేడా వంద శాతం పైనే..

● కాకినాడలో 900 మీటర్ల మేర తాగునీటి పైప్‌లైన్ దెబ్బతినగా రూ.1.50 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఏలేశ్వరంలో 1.6 కి.మీ మేర పైప్‌లైన్ దెబ్బతింటే రూ.22 లక్షలు. అమలాపురం పురపాలక పరిధిలో 4.1 కి.మీ మేర పైప్‌లైన్ బాగుకు రూ.1.97 కోట్లు అవసరమని లెక్కించారు. మూడు చోట్ల దెబ్బతిన్న పరిమాణానికి, అంచనా విలువలకు తేడా వంద శాతంపైనే ఉంది. ● అమలాపురం పరిధిలో 9.25 కి.మీ. మేర రోడ్లు పాడవగా బాగుకు రూ.7.25 కోట్లు అంచనా వేశారు. మండపేట పరిధిలో 11.5 కి.మీ రోడ్లు దెబ్బతింటే రూ.6 కోట్లు చాలని లెక్కించారు. కాకినాడ వచ్చేసరికి 5 కి.మీ రోడ్లకు రూ.6 కోట్లు కావాలట. కాకినాడ ఇన్‌ఛార్జి కమిషనర్ సుధాకర్ వద్ద ప్రస్తావించగా ఇంజినీరింగ్ అధికారులు ఇచ్చిన అంచనా విలువలే పంపించామని.. ప్రభుత్వం ఇంకా డబ్బులు విడుదల చేయలేదన్నారు. ఇది ప్రాథమిక అంచనాయే అని..వాటిలో మార్పులు చేర్పులుంటాయి' అని అన్నారు.

WANTED @ KAKINADA @ RAJAHMUNDRY
We invite experienced and dedicated professionals to join our CORPORATE team
Operations Managers - M/F EXP: 1-4 Years
Business Development Manager -M EXP: 2-6 Years
Office Admin - (Female) EXP: 1-4 Years
send your resume to: sriveerenk@gmail.com
WhatsApp to: 961 388 2255
B-HUB, Beside: Desidrool, Ramaraopet, Kakinada

కాస్త నిలిచి చూడు కనిపించు నరేంద్రుడు

మీకు ? తెలుసా

రహదారిని ఆనుకుని గ్రామానికి చేరువగా ఉన్న ఈ కొండపై 56 అడుగుల ఎత్తైన వివేకానంద విగ్రహం ఉంది. మూడు దశాబ్దాల కిందట వివేకానంద పరిషత్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన చెలంకూరి సుబ్బయ్య తాత ఇచ్చిన స్థలంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదేశాన్ని నరేంద్ర గిరిగానూ పిలుస్తారు. ధ్యానమందిరం, కాళీమాత కొలువుదీరాయి. ఇదే కొండపై శ్రీరామనామ దివ్యస్తూపాన్ని నిర్మించారు.. భారీ వ్యయంతో రామ మందిరం నిర్మాణంలో ఉంది. కొండ చుట్టూ పొలాలు.. హైవే.. ఊరచెరువు హైవేపై వెళ్లే వారి దృష్టి ఈ ప్రదేశంపై పడుతుంది. ఆధ్యాత్మిక, పర్యాటక, వ్యక్తి వికాస కేంద్రంగా నిలపాలనే కృషి జరుగుతోంది. నియోజకవర్గం అంతటా తూర్పు కనుమలు విస్తరించినా ప్రత్తిపాడుకు మాత్రం ఈ కొండ భౌగోళిక గుర్తింపు! పదహారో నంబరు జాతీయ

- న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

పట్టుకుంటే కళాశాలకు.. పడిపోతే వైద్యశాలకే..

యు.కొత్తపల్లి మండలంలోని అద్దరిపేట నుంచి కాకినాడకు రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులో విద్యార్థులు నిత్యం ప్రమాదకరంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. ఉదయం, సాయంత్ర సర్వీసుల్లో తొండంగి, యు.కొత్తపల్లి మండలాల నుంచి విద్యార్థులు కాకినాడలోని కళాశాలలకు వెళ్లివస్తుంటారు. ఆయా సమయాల్లో ఒకటే సర్వీసు ఉన్నందున ఇలా వేలాడాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు. విద్యార్థులు తమ అవసరం మేర అదనపు సర్వీసు నడపాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కొత్తపల్లి

ద్విమూర్తి దివ్యధాత్రి

రాచపల్లి శ్రీరమణ సేవాశ్రమంలోని ఆంధ్రా అరుణాచలంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా విష్ణురూపంలో శనివారం దర్శనమిచ్చారు. అరుణాచలేశ్వరునికి పంచామృత, రుద్రాభిషేకాల అనంతరం సింహాచల నృసింహుని అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. వివిధ హారతులతో భక్తులు నీరాజనాలర్పించారు. ఉపాలయాల్లోని దేవతామూర్తులకు విశేష పూజలు జరిగాయి. గంగామాత హారతి కనుల పండువ అయింది. హరి హరుల ఆరాధనలో భేదం ఉండదని ఈ పరమార్థాన్ని కేశవరూపంలో శివుని దర్శనం చాటిచెపుతుందని ఆలయ వ్యవస్థాపకులు స్వామి రామానంద భక్తులకు ఉపదేశించారు.

- న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

కనబడుటలేదు
వయస్సు 62 సం॥లు
ది.12-04-2025 నుండి కనబడుటలేదు.
ఆచూకి తెలిసినవారు
ఈ క్రింది నంబర్స్‌ను సంప్రదించండి.
తగిన పారితోషికం ఇవ్వబడును.
94919 00609
94913 33606
ద్విభాష్యం శ్రీనివాస్

URGENT REQUIREMENT
Position: Accounts Executive
Qualification - CA Inter/ B.Com/ M.Com, 6+ years experience with good communication skills
Shift: US Timings (Night Shift)
Walk In Drive On: 3rd November'25 at 10 AM
HALLMARK GLOBAL TECHNOLOGIES Ltd.
D.No. 2-27-2, 3rd Floor, Gokul Street, Srinagar Colony, Opp. Union Bank, Kakinada -3.
Email ID: sai.swaroop@nimbleaccounting.com
Mobile: 91601 44717

లీజుకు ఇవ్వబడును
కాకినాడ మెయిన్‌రోడ్ నుండి 400 మీటర్లు దూరంలో గల ఇండస్ట్రియల్ ఏరియాలో ఒక ఎకరం స్థలం లీజుకు ఇవ్వబడును.
9246877222

TO-LET
కాకినాడ, జయేంద్ర నగర్, డి-మార్ట్ ఎదురుగా బిల్డింగ్, 2వ అంతస్తు, 3వ అంతస్థులో 4000 SFT కమర్షియల్ ఏరియా ఆఫీస్ / జిమ్ / బ్యాంక్‌ల కొరకు అద్దెకు ఇవ్వబడును.
9246877222

రూ.1.36 కోట్ల విలువైన 800 సెల్‌ఫోన్ల రికవరీ

బాధితులకు అందజేసిన కాకినాడ పోలీసులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: బాధితులు పోగొట్టుకున్న సుమారు రూ.1,36,00,000 విలువజేసే 800 సెల్‌ఫోన్లను కాకినాడ జిల్లా పోలీసులు రికవరీ చేశారు. వాటిని శనివారం కాకినాడలో సంబంధిత వ్యక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2023 ఫిబ్రవరి నుంచి నిర్వహిస్తున్న 'మొబి ట్రాక్'కు విశేష స్పందన వస్తుందన్నారు. అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్స్, జీపీఎస్ ట్రాకింగ్, ఐఎంఈఐ ట్రేసింగ్‌తో తమ ఐటీకోర్ టీం ఫిర్యాదుల పరిష్కారంలో మంచి ఫలితాలను సాధిస్తుందని చెప్పారు. ఇప్పటివరకూ మొత్తం 10 విడతల్లో రూ.5,37,77,000 విలువజేసే 3351 ఫోన్లను బాధితులకు అందజేశామని తెలిపారు. ఎవరైనా ఫోన్ పోతే 94906 17852 నంబర్ వాట్సాప్‌కు హాయ్ లేదా హలో అని ఏదైనా మెసేజ్ ఇస్తే, తాము లింకు పంపుతామని, దానిలో వివరాలు నమోదు చేయాలన్నారు. సమావేశంలో ఎస్పీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, ఐటీకోర్ సీఐ దుర్గాశేఖర్‌రెడ్డి, డీసీఆర్‌బీ సీఐ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చరవాణిలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

తుపాను బాధితులకు నగదు పంపిణీపై తర్జనభర్జన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో తుపాను బాధిత కుటుంబాలకు నగదు పంపిణీపై అధికార యంత్రాంగం తర్జనభర్జన పడుతోంది. అర్హుల జాబితాను ఇంకా ప్రభుత్వానికి పంపలేదు. ఇళ్లు ఖాళీ చేసి, పునరావాస కేంద్రంలో తలదాచుకుని, అక్కడే అహారం, ఇతర సౌకర్యాలు పొంది, సాధారణ పరిస్థితులు నెలకొన్న అనంతరం తిరిగి గృహాలకు చేరే బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.3వేలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో పరిస్థితి పరిశీలిస్తే.. పునరావాస కేంద్రాల్లో సమకూర్చిన ఆహారం, ఇతర సౌకర్యాలు పొంది.. ప్రతిరోజూ తిరిగి ఇళ్లకు వెళ్లిపోయినవారి సంఖ్య అధికంగా ఉన్నట్లు నిర్ధారించారు. వీరికి ఆర్థిక సాయం వర్తించదనే వాదనను అధికార యంత్రాంగం వినిపిస్తోంది. జిల్లాలో 41,932 బాధిత కుటుంబాలకు బియ్యం, పంచదార, కందిపప్పు, వంట నూనె, బంగాళాదుంపలు, టమోటా పంపిణీ ప్రక్రియ ప్రస్తుతం నడుస్తోంది. వీరందరికీ ఆర్థిక సాయం అందించే పరిస్థితి లేదని, నిబంధనలు వర్తించవని చెబుతున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూశాఖలో ఒక అధికారి వద్ద ప్రస్తావించగా.. ప్రస్తుతానికి సాయం పంపిణీకి జాబితాను తయారు చేసే ప్రక్రియ వాయిదా పడిందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులతో అధికారులు చర్చించినట్లు సమాచారం. ఒక నియోజకవర్గం ప్రజాప్రతినిధి మినహా మిగతా వారంతా ఆర్థిక సాయం పంపిణీ చిక్కులు తెచ్చిపెడతాయని చెప్పినట్లు తెలిసింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

కార్తికం ఒక్కరోజులో విహరిద్దాం

కాకినాడ సమీపంలో పలు పర్యాటక ప్రాంతాలు

ఆదివారం ప్రత్యేకం

కార్తిక మాసం.. అంటే భక్తితో పాటు ఇటు విహారానికి ప్రజలు ప్రాధాన్యమిస్తుంటారు. ఆలయాల సందర్శనతో పాటు వనభోజనాలు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లడానికి అందరూ ఆసక్తిచూపుతుంటారు. కాకినాడ చుట్టుపక్కల అలాంటి ఎన్నో ప్రదేశాలు ఉన్నాయి. ఈ మాసంలో ఒక్కరోజులో వెళ్లి రావొచ్చు. కాకినాడ నుంచి ఉదయం బయలుదేరితే సాయంత్రానికి చుట్టి రావొచ్చు.

న్యూస్‌టుడే, గాంధీనగర్

ప్రకృతి సోయగం.. కొత్త అనుభవం

▼ ప్రాంతం: కోరింగ

● **విశేషాలు:** కాకినాడ సమీపంలో కోరింగ అభయారణ్యం, వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. దేశంలోని అతిపెద్ద మడ అడవుల్లో ఇది ఒకటి. అనేక రకాల పక్షి జాతులు, జంతుజాలాన్ని చూడొచ్చు. బోటు షికారుతో మడ అడవుల్లో ప్రయాణించడం కొత్త అనుభూతిని ఇస్తుంది.

■ **కాకినాడ నుంచి దూరం, సమయం:** 15 కి.మీ., అరగంట

❖ **ప్రయాణమిలా:** ఇక్కడి నుంచి ఆటోలు, బస్సులు అందుబాటులో ఉన్నాయి.

రాష్ట్రం మారి... సంస్కృతి చూసి..

▼ యానాం

● కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం ప్రస్తుతం పుదుచ్చేరిలో భాగంగా ఉంటుంది. ఇక్కడ యూరోపియన్ శైలిలో చర్చిలు, ఫ్రెంచి కాలనీ నాటి చరిత్రకు సాక్షిగా ఉన్నాయి. పెద్ద శివలింగం, ఈఫిల్ టవర్ నమూనా ఆకట్టుకుంటాయి.

■ 33 కిలోమీటర్లు, గంట

❖ బస్సులు, ఆటోలు, ఇతర రవాణా సౌకర్యాలు ఉన్నాయి.

సముద్రపు అలలు... ఆనందపు విరులు

▼ ఎన్టీఆర్ బీచ్

● పొడవైన సముద్ర తీరం, సుందరమైన ఇసుక తిన్నెలతో ఈప్రాంతం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది. ఇక్కడ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణ. రెస్టారెంట్లు, ప్రత్యేక క్రీడలు, వినోదాలను ఏర్పాటు చేశారు

■ 10 కిలోమీటర్లు, 20 నిమిషాలు

❖ కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్సు, సాంబమూర్తినగర్ ఫ్లైఓవర్ నుంచి నుంచి ఆర్టీసీ బస్సులు, ఆటోలు ఉన్నాయి.

ఆహ్లాద ప్రయాణం.. ద్వీప అనుభవం

▼ హోప్ ఐలాండ్

● కాకినాడ తీరాన్ని సముద్ర అలల నుంచి రక్షించే సహజ సిద్ధమైన ద్వీపమే హోప్ ఐలాండ్. ఇది సముద్రంలో ఆహ్లాదపు ప్రయాణానుభూతిని ఇస్తుంది. ఇక్కడ ఇసుక బీచ్‌ను చూస్తుంటే విదేశాల్లో ఉన్న అనుభూతి కలుగుతుంది.

■ తీరం నుంచి 16 కిలోమీటర్లు, గంట

❖ దీనికి పోర్టు అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలి. తర్వాత బోటు మాట్లాడుకుని వెళ్లి రావొచ్చు.

గోదావరి అందం.. చూసొద్దాం

▼ పాపి కొండలు

● గోదావరిలో బోటుపై విహరిస్తూ ప్రకృతి అందాలు చూడడం ఓ మరిచిపోలేని అనుభూతి. గండి పోశమ్మ దర్శనంతో ప్రారంభమయ్యే ఈ యాత్ర పేరంటాలపల్లి వద్ద ముగుస్తుంది.

■ బస్సు లేదా రైలులో 70 కి.మీ. దూరంలోని రాజమహేంద్రవరానికి చేరుకోవాలి.

❖ ఇక్కడి నుంచి ఏపీ టూరిజం బస్సుల్లో గండిపోశమ్మ ఆలయం వద్దకు తీసుకెళ్లి బోటు ఎక్కిస్తారు. సాయంత్రం తిరిగి రాజమహేంద్రవరం తీసుకొస్తారు.

పుష్కర.. ఆశలు నెరవేర

రూ.38.87 కోట్లతో పైపులైన్ మార్పు పనులు

ఈనాడు, కాకినాడ; న్యూస్‌టుడే, గండేపల్లి: గత వైకాపా పాలకుల నిర్లక్ష్యంతో మూలకు చేరిన పుష్కర ఎత్తిపోతల పథకం మరో ఆరు నెలల్లో వినియోగంలోకి రాబోతుంది. అవసరమైన పనులు పట్టాలెక్కించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సుమారు 31 వేల ఎకరాల మెట్ట భూములకు మేలు చేకూర్చే ఈ ప్రాజెక్టు పునరుద్ధరణకు రెండు నెలల క్రితం మంత్రిమండలి ఆమోదం తెలిపింది. తాజాగా రూ.38.87 కోట్లతో పైప్‌లైన్ మార్చేందుకు టెండర్లను ఆహ్వానించారు. ఆరు నెలల్లో పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాల్సి ఉంది.

పుష్కర ఎత్తిపోతల పథకం..

ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే..

గండేపల్లి మండలం తాళ్లూరు శివారు పోలవరం కాలువ గట్టుపై ఉన్న తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం పైపులైన్లు పాడైపోవడంతో గత నాలుగు ఖరీఫ్ సీజన్లలో రైతులకు చుక్క నీరు అందించలేకపోయారు. ఈ ప్రాజెక్టు దుస్థితిని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో రూ.52 కోట్లు కేటాయించారు. అందులో రూ.38 కోట్లతో పైప్‌లైన్ పనులకు త్వరితగతంగా టెండర్లు పిలిచేలా చేయగలిగారు.

వాటి స్థానంలో..

పుష్కర ఎత్తిపోతలకు గండేపల్లి, జగ్గంపేట మండలాల పరిధిలో సుమారు 3.56 కి.మీ మేర మూడు వరుసల్లో సిమెంటు పైపులున్నాయి. నీటిని విడిచిపెట్టేటప్పుడు ఒత్తిడికి ఈ పైపులకు ఎక్కడికక్కడ పగుళ్లు ఏర్పడ్డాయి. లీకేజితో నీరంతా వృథాగా పోయి శివారు భూములకు చేరడంలేదు. తాజాగా ఈ పైపులైన్ల స్థానంలో నీటి ప్రవాహ ఒత్తిడి తట్టుకునే పైపులను వేయనున్నారు. రైతులకు సాగునీటి భరోసా కల్పించనున్నారు.

నష్టాల పరిశీలనకు రెండు రోజుల్లో జిల్లాకు కేంద్ర బృందం

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటల పరిశీలనకు రెండు రోజుల్లో కేంద్ర బృందం రానుంది. ఈ మేరకు కలెక్టరేట్‌కు ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందింది. అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సోమవారం ఈ బృందం జిల్లాలో పర్యటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

రేపు యథావిధిగా పీజీఆర్ఎస్

కాకినాడ కలెక్టరేట్: కలెక్టరేట్‌లో సోమవారం యథావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు చెప్పారు. కలెక్టరేట్‌కు రాలేనివారు meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదులు నమోదు చేయవచ్చని సూచించారు.

APEX HOSPITALS
అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు
హెర్నియా గాల్‌బ్లాడర్ గర్భాశయం బేరియాట్రిక్
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
సంప్రదించండి
Dr. Nitin Rimmalapudi, M.S
Robotic & Advanced Laparoscopic Surgeon
ప్రకాష్ నగర్, రాజమండ్రి. 93922 92200

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tanker Lorriers for Sale Ashok Leyland 14 Tyre 2018, 2019 Model 4 No's 34KL Explosive MS Tanker Lorries with Good Running Condition. Contact: 9848281345.

For Sale Volvo Buses Seater(45) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under ESRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

GK గోల్డ్‌లోన్స్ [illegible] 8897731257.

శ్రీనివాస [illegible] 91933 38823

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: ₹ 5L/Dist & We need Investment 5L-5Cr. Good Returns. ✆ 9908981464

[illegible] 6309572064, 7386275652.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

Private Finance on Buildings, Agriculture Lands, Layouts, 100% Housing Mortgage Take over + Extra amount. Fish ponds Industry Loans. ✆ 70324 93394.

ప్రముఖ బ్యాంకు [illegible] @ AP/TG [illegible] T&C apply. ✆ 85005 58766

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

INDUSTRY TOLET

రాజమండ్రి [illegible] నుండి G.ఉయ్యూరువాలెం రోడ్డులో రన్నింగ్ కండిషన్ గల జీడిపిక్కల ఫ్యాక్టరీ మొత్తం మిషనరీతో అద్దెకు మరియు ఎదుట ఖాళీ స్థలం అద్దెకు.
99087 35470
99082 65273

PEOPLE CARE

మాతృశ్రీ హోమ్‌కేర్: మంచంపై ఉన్న వృద్ధులకు, పేషెంట్లకు, బేబీకేర్, ఇంటి/ వంటపనికి ఆయాలు, అటెండర్స్, నర్సులు 24 గం॥ పంపగలం. ✆ 9989558736, 8317601335.

OLD AGE HOME

పవిత్ర గోదావరి తీరంలో వృద్ధుల ప్రశాంత జీవనం కోసం అన్ని వర్గాల వారికి అందుబాటులో
శబరి వృద్ధాశ్రమం
ప్రారంభించబడింది.
విజయేశ్వరీ కాలనీ, ఫారెస్ట్ అకాడమి వెనుక, హౌసింగ్ బోర్డు ఎదురుగా, స్వతంత్ర వేబ్రిడ్జి లోపలికి, లాలాచెరువు, రాజమండ్రి, సెల్: 63053 28919

విశ్వశాంతి గ్రూప్ VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

షాపింగ్ కాంప్లెక్స్ & హౌస్ అమ్మకమునకు కలవు
పెద్దాపురం మండలం, దివిలి మెయిన్ రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును
98660 22884

శ్రీవైజయంతి రియల్ఎస్టేట్. మావద్ద ఇండ్లస్థలాలు, న్యూ బిల్డింగ్స్, అపార్టుమెంట్ ఫ్లాట్స్ లోన్ సౌకర్యంతో కాకినాడ, రాజమండ్రి, వైజాగ్ పరిసర ప్రాంతాలలో లభించును. ✆ 99122 93239, 98484 49193.

EENADU for Advertisement Contact: 8008597607

గుంటూరుజిల్లా [illegible] 93999 55545.

FLAT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.6, [illegible] 3 BHK ఫ్లాట్స్ [illegible] 89693 22233, 93973 22233.

రేచర్ల పేట [illegible] KKD [illegible] 3 BHK [illegible] 1430 Sft. [illegible] ✆ 99890 95505, 86886 50420.

Kkd, APSP, 2nd గేట్ ఎదురుగా, [illegible] 3BHK & 2BHK [illegible] ✆ 98482 66054

కాకినాడ, విద్యుత్‌నగర్ [illegible] ✆ 81067 06066.

కాకినాడ "APSP" లో 2BHK New Flats. Sft. 4200/- [illegible] 1170Sft. Gen. లిఫ్ట్ C.P. 80% బ్యాంక్ లోన్. 9063385043

[illegible] 1800sft [illegible] ✆ 99890 32029, 96403 29999

ALPHA ENCLAVE
- Deluxe Flats For Sale
- 1472 SFT, 3BHK
- E/F, 100% Vaastu
- Park View
- RERA Registered

GST FREE
Ramanayya Peta, Durga Vidyut Nagar, Road No.2, Kakinada.
Cell: 91777 32888

KAKINADA RURAL

[illegible] 2 BHK [illegible] RERA [illegible] ✆ 77320 09999

RAJAMAHENDRAVARAM CITY

2BHK, 1100Sft, East Facing Flat For sale, Lift, CarParking, Beside GSL Medical College, Close to Highway @ 35L. Ph: 9441467091.

Rjy, దానవాయిపేట, [illegible] 3 BHK E/F W/F (1405 sft) [illegible] 9246776650.

Rjy, దానవాయిపేట, [illegible] 3 BHK N/F (1534 sft) [illegible] 9246776650.

3BHK ఫ్లాట్స్, 1240Sft ప్లాట్, 3rd ఫ్లోర్, కార్ పార్కింగ్‌తో అమ్మకం. RJY మోరంపూడి జంక్షన్, బప్ప ట్రినిటీ అపార్ట్‌మెంట్. ✆ 8639916991, 9154989444.

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి ఈస్ట్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న రాయల్ మైండ్స్ అపార్టుమెంట్‌లో 3 బెడ్‌రూమ్ వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ C-305, ఫ్యాన్స్, లైట్స్, స్టీల్ కబోర్డ్స్ తో అమ్మకం. కాంటాక్ట్: 98997 20205.

GENERAL

కాకినాడ అచ్చంపేట జంక్షన్ హంసవాహిని స్కూల్ దగ్గరలో నిర్మాణంలో అపార్ట్‌మెంట్ 1000 sftలో 2 BHK Flatలు అమ్మకానికి కలవు. (ధర 32 లక్షలు) ✆ 99898 28100, 95054 07533.

కాకినాడ ప్రైమ్‌ఏరియా JNTU బ్యాక్‌సైడ్ సిద్దార్థనగర్-2 నందు నిర్మాణంలో గ్రూప్ హౌస్ నందు Flatలు అమ్మకానికి కలదు. (2500 Sft ఫ్లోర్‌కి 1 Flat మాత్రమే) ✆ 99898 28100, 95054 07533.

రాజమండ్రి విద్యానగర్ మోర్ సూపర్‌మార్కెట్ వద్ద E/F 1st ఫ్లోర్ 3B/R లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అమ్మకం, నో బ్రోకర్స్ ✆ 9581708659 & 8333879455

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ ప్రముఖ బ్యాంకులో మరియు Govt. వారు ఆమోదించిన రాజీవ్ గృహకల్ప ఇల్లులు వేలంలో ఉన్నవి అమ్మకం, కొనుగోలు చేయువారికి లోన్స్ ఇవ్వబడును. ✆ 92488 36525.

KAKINADA RURAL

కాకినాడ రామేశ్వరం టపాకాయల లేఅవుట్ నందు దక్షిణ ఫేసింగ్ 104చ॥గ॥లో డూప్లెక్స్ హౌస్ అమ్మకానికి కలదు. Contact: Cell: 9848484843.

Kkd(R), కొవ్వాడ సెంటర్ దగ్గర 115చ॥గ॥ N/F & 135చ॥గ॥ E/Fలో మరియు 60 చ॥గ॥లలో ఇల్లులు అమ్మకానికి కలవు. 9849015134, 9059471096.

PRATHIPADU

ఏలేశ్వరంలో 3 సెంట్లు స్థలంలో రెండు పోర్షన్ల ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 97045 65759, 86393 97051.

RAJAMAHENDRAVARAM CITY

బొమ్మూరు, నేతాజీనగర్‌లో పంచాయితీ లేఅవుట్‌లో 20 అడుగుల రోడ్డులో 671 చ॥గ॥ల స్థలం + బిల్డింగ్ N/S ఫేసింగ్ అమ్మకమునకు కలదు. Contact Cell: 99510 33964.

మన రాజమండ్రి - ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ RUDA లేఅవుట్ 145 చ॥గ॥ల్లో 2 BHK ఇండిపెండెంట్ హౌస్
కేవలం 29 లక్షలకు మాత్రమే
★ 90% బ్యాంక్ రుణం అందుబాటులో
81435 51444

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి కొంతమూరు ప్రకాశం ఎంప్లాయీస్ కాలనీ ఫేజ్-2 నందు 233 చ॥గ॥లో 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. ✆ 97017 10577, 86885 66888.

రాజమండ్రి కొంతమూరు-కాతేరుకు వెళ్ళే రోడ్‌లో S/F, మెయిన్ డోర్స్ E/F డూప్లెక్స్ విల్లా G+2 అమ్మకం. క్రింద 2 పోర్షన్లు అద్దె వస్తాయి. ✆ 9701892256 నోబ్రోకర్స్.

ధవళేశ్వరం లక్ష్మీనరసింహనగర్ అఫీషియల్ కాలనీలో 183 చ॥గ॥ల్లో 2BHK ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. నో బ్రోకర్స్ Contact Cell: 89197 30724

GENERAL

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

రాజమండ్రి JN రోడ్ సోనోవిజన్ ప్రక్కన 5 ఫ్లాట్స్‌గల సాయిశ్రీ నిలయం గ్రూప్‌హౌస్‌లో 2nd ఫ్లోర్ నార్త్, ఈస్ట్ 1000 sft 2 bhk ఫ్లాట్ అమ్మకం. 94901 68844

RJY రూరల్, ధవళేశ్వరంలో E/F, W/F, క్రొత్త ఇళ్ళు అందుబాటు ధరల్లో అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సెల్: 98491 95596.

LAND FOR SALE

KAKINADA RURAL

కరప మం, వేములవాడలో మెయిన్‌రోడ్‌కు చేర్చి 9 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును. రియల్ఎస్టేట్స్‌కు, పరిశ్రమలకు అనువైనది. ✆ 94937 90031, 92434 66952.

1.15ఎ॥ కాకినాడ, కరప, వేములవాడలో రామచంద్రపురం హైవేకు, లేఅవుట్‌నకు, ఇళ్లకు ఆనుకుని గల పొలం అమ్మకం నో బ్రోకర్స్ ✆ 93999 34499.

KOTHAPETA

పలివెల పరిధి ఇంద్రిగ్‌లో స.నెం.747/6, 748/10, 749/9 1.62 ఎ॥లు, 749/5, 749/6లో 0.34 మాగాణి భూమి పూర్తి డాక్యుమెంట్‌తో అమ్మకం. ✆ 98482 80204

PRATHIPADU

ప్రత్తిపాడు బస్‌స్టాండ్‌కి అరకిలోమీటరు దూరంలో వేలంక వెళ్ళే రోడ్డులో జగన్ కాలనీకి ఎదురుగా 2 ఎకరముల పొలం విడిగా/ మొత్తంగా అమ్మకం. 19 లక్షలకే ఇల్లు కట్టించబడును. ✆ 92488 36525.

GENERAL

3 Cents East Facing Land in Housing board colony near Erra Vanthena, Amalapuram. Contact: 7993833919

రాజమండ్రి విద్యుత్ కాలనీలో దక్షిణ పడమర రోడ్డు ఫేసింగ్ తో (S/W) 250 చదరపు గజాల స్థలం అమ్మబడును. ✆ 89775 39668.

కాట్రావులపల్లె-తిమ్మాపురం 2.5 ఎకరాలు, లేఅవుట్/హౌస్ సైట్‌కి అనుకూలం మరియు పెద్దాపురం-జగ్గంపేట రోడ్డుపై 1 ఎకరా గోడౌన్/కమర్షియల్ ఉపయోగాలకు సరైన భూమి, ఫోన్: 9620474470

పుణ్యక్షేత్రం దగ్గర, జి.ఎర్రమపాలెం గ్రామంలో, ద్వారపూడికి వెళ్లే రోడ్డు దగ్గరలో నర్సరీకి ఎదురుగా 2 ఎకరం 30 సెంట్లు గ్రామంలో పొలం. అమ్మబడును. సెల్: 81216 00573

450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

PLOT FOR SALE

AMALAPURAM

అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ వారిచే అప్రూవ్ అయిన లేఅవుట్‌లో కమర్షియల్ 6 సెంట్లు & 4 సెంట్లు ప్లాట్స్ నల్లవంతెనకు 5 కిలోమీటర్లు, విలసలో తారు రోడ్‌కు చేర్చి అమ్మకమునకు కలదు. Contact Cell: 98498 09856.

KAKINADA CITY

321sq.yds 40x70 W/F Commercial property for Hospitals, Shops, Offices. Pratap Nagar, Kkd for Sale. No Brokers 93999 34499.

కాకినాడకు అతిచేరువలో, నవర ఊరికి చేర్చి మెయిన్‌రోడ్ పక్కన అప్రూవ్ లేఅవుట్‌లో 145 చ॥గ॥ స్థలం 9 లక్షల 90 వేలు మాత్రమే. ఆల్ డెవలప్‌మెంట్స్, రిజిస్ట్రేషన్ ఫ్రీ.5 మినిట్స్ మెడికల్ హాస్పిటల్, ADB రోడ్, ఫ్రీ విజిట్‌కై: 96767 17778.

KAKINADA RURAL

కాకినాడ, రామేశ్వరం-మాధవపట్నం రోడ్‌లో లక్ష్మీదుర్గ గుడి వెనుక లేఅవుట్‌లో 2వ లైన్లో ప్లాట్ No.26, ఈస్ట్ ఫేసింగ్ 27x60 కొలతలతో 180 గ॥ LRS కాబడిన సైట్ అమ్మకమునకు కలదు. ✆ 98487 33343.

RAJAMAHENDRAVARAM CITY

RJY, J.N.Road Facing Commercial South facing 200 Syds Site for Sale. Direct Parties Only. ✆ 99510 15578.

రాజమండ్రి TOWN మరియు రాజమండ్రి చుట్టుప్రక్కల గ్రామాలలో గల లేఅవుట్స్‌లో గల స్థలాలు అమ్మబడును. వెంటనే కొనబడును. D.శేఖర్. ✆ 94407 68182.

రాజమండ్రి కోరుకొండ రోడ్ P&T కాలని పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626 చ॥గ॥ స్థలం & లక్ష్మీవరపు పేటలో 3 BHK ఫ్లాట్ 1460 Sft అమ్మకము. Cont: 94942 33889

RAJAMAHENDRAVARAM RURAL

ధవళేశ్వరం, ఎర్రకొండ డబ్బా ట్యాంకు దగ్గర, దుర్గమ్మ గుడి ఎదురు వీధిలో 155 చ॥గ॥ S/F స్థలం తక్కువ రేటుకే అమ్మబడును. Cont: 99895 87240, 9440289171

తూర్పు ఫేసింగ్ 300 గజాల స్థలం శ్రీరామ్‌నగర్ కాలనీ, కొత్త బొమ్మూరు, రాజమండ్రి అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 94400 83080, 96039 11129.

రాజమండ్రి గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబంధంలో 384 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. చ॥గ॥ రూ.10,500/-, నో బ్రోకర్స్. Contact Cell: 98483 14211.

కొంతమూరులో 1200 గజాల స్థలం (LRS కట్టిన లేఅవుట్‌లో) మొత్తంగా కాని, విడిగా గాని అమ్మబడును. ✆ 94404 25412, 77300 41628.

స్థలములు అమ్మకం
శ్రీ సూర్య విజయనగర్
రాజమండ్రి, దివాన్‌చెరువు, గూడూరి శ్రీనివాసరావు హాస్పిటల్ దగ్గర, వికాస్ ఫార్మసి కాలేజ్ Opp., గుడా అప్రూవ్ లేఅవుట్‌లో తూర్పు, పడమర ఫేసింగ్ 200 చ॥గ॥ల స్థలములు అమ్మబడును. 40ft CC రోడ్లు, కరెంట్, డ్రైనేజీ సదుపాయాలతో..
93478 49499
83283 12834

TUNI

తుని, D-మార్ట్ ఎదురుగా 75 సెంట్లు స్థలము తుని డిగ్రీ కాలేజ్ దగ్గరలో 1ఎ.16 సెంట్ల స్థలము అమ్మబడును. ✆ 9848582586, 92474 69099.

GENERAL

★★★ Rajahmundry, Lalacheruvu Housing board colony old E/F MIG House sale 35 x 68 = 265 yards 27000/- Sq. yard rate Con: 90301 00536.

Adarsh Nagar, Rjy. East Railway Station Road 30x65 =214 Sqy. 30x60 = 200 Sqy. East or West Facing DTCP Bits for Sale. ✆ 91772 76989.

PLOT అమ్మకం
కాకినాడ, సంతోష్ నగర్, వాకలపూడి, అంజనీ వీధి, సాయిబాబా గుడి దగ్గరగా ఉన్న ఏప్రూవ్డ్ లే అవుట్ ఎల్‌పి నెం. 14/1984 నందు గల 462.5 చ॥గ॥ల ప్లాట్ నెం.7 గజము కనీసపు ధర రూ.21,622/- గా నిర్ణయించి అమ్మబడును.
98496 36969

స్థలం అమ్మకం
కోనసీమ జిల్లా, అల్లవరం గ్రామం, దేవగుప్తం రోడ్డు, 3726.80 చ॥గ॥లు మరియు 5033.6 చ॥గ॥ల స్థలాలు వేలం ద్వారా అమ్మకం
98482 49289
91609 49910

RJY, లాలాచెరువు హౌసింగ్‌బోర్డ్ (MIG), వినాయకుడి గుడి ఆటోస్టాండ్‌కు దగ్గరలో 266 చ॥గజముల (40x60) S/F స్థలం అమ్మబడును. Contact: 99510 20883.

Rjy, లాలాచెరువు పంచాయతీ హౌసింగ్ బోర్డ్ MIG-65 (SFS), 262.79 చ॥గ॥. ప్లింత్ ఏరియా 594 Sft. తూర్పుఫేసింగ్, స్థలం+బిల్డింగ్ కలిపి అమ్మబడును. ✆ 94901 78410

రామేశ్వరం పేట ADB రోడ్‌కు అతి చేరువలో మరియు GSL మెడికల్ కాలేజ్ రాజమండ్రికి దగ్గరలో GUDA DTCP & AP RERA అప్రూవల్స్ కలిగిన ఇళ్ళ స్థలాలు అందుబాటు ధరలలో కలవు. Ph: 8143637878, 9355558899.

విజయవాడ చుట్టుప్రక్కల, గొల్లపూడి మరియు బందరు రోడ్డులో అన్ని Layout & Non Layout మార్కెట్ ధరకే అమ్మిపెట్టబడును. ✆ 98484 32502.

కాకినాడ సర్పవరం జం॥లో 315 గ॥లు వెస్ట్ ఫేసింగ్ ఇల్లు కట్టుకొనుటకు & సెమీ కమర్షియల్ పర్పస్ ఉపయోగపడుతుంది. Ph.: 6303838351.

120 గజాలు E/F స్థలం అమ్మకం. కాకినాడ ఇంద్రపాలెం నేరేలమ్మ గుడివెనుక లైన్ యూనియన్ బ్యాంక్ దగ్గర. 80193 01264, 80195 01264, 70133 01264.

విశాఖలో VMRDA అప్రూవ్డ్ ప్లాట్లు NH16 ఫేసింగ్ భోగాపురం & తర్లువాడ గూగుల్ డేటాసెంటర్ దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్‌తో. ✆9949135149

స్థలము అమ్మబడును
రాజమండ్రి, జాంపేట, దానవాయిపేటరోడ్‌లో ఆనంద్ రీజెన్సీ హోటల్ పక్కన 2691.35 స్క్వేర్‌యార్డ్స్ స్థలము అమ్మకమునకు కలదు. కమర్షియల్ కాంప్లెక్స్, రెసిడెన్షియల్ కాంప్లెక్స్, హాస్పిటల్స్, హోటల్స్‌కు అనువైన స్థలము అమ్మబడును.
సంప్రదించండి:
98494 89958
80084 61919

ఖాళీ స్థలము అమ్మకం: పెద్దాపురం పట్టణంలో TTD కల్యాణమండపం రోడ్‌లో వరహాలయ్యపేటలో 192చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 83283 10691, 91773 11445

దొనకాయలపల్లి, హైస్కూల్ రోడ్, చెరువు ఎదురుగా, రైస్‌మిల్లు ప్రక్కన 46 సెంట్ల W/F స్థలం అమ్మబడును. Cell: 99488 08959

తూ॥గో॥ జిల్లా, తాళ్ళపూడి మండలం, ప్రక్కిలంక గ్రామంలో మెయిన్‌రోడ్డుని అనుకొని 308 చ॥గ॥లు E/F స్థలం అమ్మకం. Cont: 97049 20412, 97019 41083.

కాకినాడ, రాజారాంమోహన్‌నగర్ రోడ్ No.9లో న్యూ లైఫ్ పబ్లిక్ స్కూల్ దగ్గర N/F 200 చ॥గ॥లు ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. Contact ✆ 98484 47789.

ఆర్థిక రాజధాని వైజాగ్ గూగుల్ వంటి కంపెనీలకు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దగ్గర VMRDA అప్రూవ్డ్ వెంచర్స్ 70% లోన్ స్థలములు కలవు. ✆ 8328077728, 7780541116.

రాజధాని అమరావతిలో ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. APCRDA అప్రూవ్ 70% లోన్ 133గ॥ నుండి ప్రారంభం. ✆ 8328077728, 7780541116

మారేడుబాకలో స్థలం అమ్మబడును
మారేడుబాక (మండపేట ప్రక్కన) సాయినగర్ 1st రోడ్‌లో ప్లాటు నెంబర్-35 గల స్థలము అమ్మబడును.
98492 11115

LEASE/ RENT

GENERAL

కాకినాడ పనసపాడు లలితనగర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గరలో వెస్ట్ ఫేసింగ్ 700 చ॥గ॥ స్థలం అద్దెకు, లీజుకు ఇవ్వబడును ✆ 8919807835, 8185952087

TO LET

KKD, Karanamgari Jn., Near Andhra Bank ATM, Behind Food Court, D.No.66-5-21, 3 BHK + Car parking, Ground Floor, 2 BHK 2nd Floor. ✆ 99637 54093.

కాకినాడ బాలాత్రిపురసుందరి గుడి దగ్గర, ఆకాష్ డిజిటల్ పైన 2BHK ఫ్లాట్, కబోర్డ్స్, 3ACలు, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు (కార్ పార్కింగ్ లేదు) సెల్: 98499 66177, 98487 12333.

రాజమండ్రి JNరోడ్ వాకర్స్‌రోడ్ 1st వీధి JMK రెసిడెన్సీలో అద్దెకు. 3BHK లగ్జరీ ఫ్లాట్, పూజగది, లిఫ్ట్, జనరేటర్ మున్సిపల్ వాటర్ ✆ 93955 32032.

అమలాపురం, గణపతి స్వీట్స్‌పైన 1st floor 1000sft, 2nd floor 1000sft & సినిమారోడ్, లలితా థియేటర్ ప్రక్కన, అమ్మ హాస్పిటల్ 1st floor 3000sft హాస్పిటల్‌కు, ఆఫీసులకు అద్దెకు. ✆ 94402 22810, 94928 34670.

కాకినాడ, భానుగుడి, శ్రీరామ్‌నగర్ పోస్టాఫీసు ప్రక్కన శ్రీసూర్య అపార్ట్‌మెంటు 2nd ఫ్లోర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ అద్దెకు కలదు. వెజిటేరియన్స్‌కు మాత్రమే. ✆ 86880 77994.

COMMERCIAL

TO-LET
Commercial space
3000 SFT (CARPET AREA)
3RD FLOOR
15 PASSENGER LIFT
PARKING AVAILABLE
PERRAJUPETA
SRINAGAR, KKD
Suitable for hospital and offices
PH:- 9059567888

కాకినాడ-శ్రీనగర్ మెయిన్‌రోడ్డు సురేష్ చికెన్ ఎదురుగా సందులో కళ్యాణి అపార్ట్‌మెంట్ క్రింద 2 షాపులు అద్దెకు కలవు. ✆ 96402 04008, 94404 39535.

TO-LET COMMERCIAL
కాకినాడలో త్రిపురసుందరి గుడి దగ్గర్లో జవహర్ వీధిలో సౌత్ వెస్ట్ కార్నర్ కమర్షియల్ బిల్డింగ్ G+3 (1300 x 3-5200 Sft) అందు 2 ఫ్లోర్లు కాంక్రీట్ వాల్స్ కలవు. లిఫ్ట్, విశాలమైన పార్కింగ్ సదుపాయాలతో అద్దెకు కలదు.
Cell: 98499 66177
98487 12333

రాజమండ్రి లలితానగర్, L.B.శాస్త్రి రోడ్‌లో 2 అంతస్తుల ఇండివిడ్యువల్ బిల్డింగ్, ఆఫీస్‌లు, డెంటల్ హాస్పిటల్, ప్రీ స్కూల్, కోచింగ్ సెంటర్లకు అనువైనది విశాల పార్కింగ్‌తో అద్దెకు. ✆ 7382981111.

JOBS

Dew Foams Pvt. Ltd, Mandapeta Invites applications for the Post of General Manager (GM) Minimum Exp: 8-10Years is a must. Experience in the manufacturing industry will be an added advantage. Email: hodewfoams@gmail.com. Contact: 78913 18373.

WANTED COMPUTER Operator, Female (MS Office, MS Excel) with speed typing in English at Amalapuram. Salary upto 18K. ✆ 96184 66665.

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

Wanted Field Service Technicians - Visit Customer Places for Installation & Demo of Vacuum Cleaner & Air Purifier (Training Provided). 2 Wheeler Must & Driving License, 100% Willing to travel daily, ★ Sal.+ Inc.+ TA+ DA+ Accommodation. Job Location: HYD. Contact: 92810 93875.

WANTED Fluent English Speaking Rtd. Eng. Lecturer to Coach Fluent English Speaking to a elder person Kakinada well known English. ✆ 99122 56111.

Wanted Teacher to teach 6-10th Classes Telugu. Attractive Salary. Talent EM School, Narendrapuram, Rajanagaram. Cell: 91601 23546.

Required Marketing Sales Executives for Aluminium Glass Railing & Windows. Salary + Incentive + Allowance C: 8500050777.

Req. Marketing Executive Salary 15K+ allowance 2 Wheeler must, Inter/ Degree min 1 year exp. Annapurna Medical Agency, Kkd. 98494 71587.

స్టేట్‌బ్యాంక్ లైఫ్‌లో అడ్వైజర్స్ నియామకం. అర్హత: 10th ఆపైన, వ: 30 సం॥ ఆపైన, రిటైర్డ్ ఎంప్లాయీస్, నిరుద్యోగులు, గృహిణులు, రియల్ఎస్టేట్ ఏజెంట్స్‌కు అవకాశం. ✆ 94905 94545.

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ. VJA, ✆ 95736 91122.

రామకృష్ణగ్రూప్, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+ వ+, జీతం: 16-18 వేలు ✆ 92814 52838, 92814 52845

ప్రింటింగ్ ఫీల్డ్‌లో పాటు ఫొటోషాప్, పేజిమేకర్ డిజైనింగ్‌లో అనుభవం గల డిటిపి ఆపరేటర్ కావలెను. శ్రీ సాయిలక్ష్మీ స్కీన్స్, కాకినాడ-1, Cont: 94401 77637.

బెంగుళూరులో తెలుగు డాక్టర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు: 20 నుండి 45 సం. జీతం 20 వేలు+ భోజనం+ వసతి. ఫోన్: 81063 35414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 95025 91122

రామకృష్ణ గ్రూప్(AP No.1), Hyd VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA, ✆ 95025 91122, 99490 21122.

Kkd: Reputed Banksలో Managersగా Salary, Incentive, రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. ✆ 98487 90024.

రామకృష్ణ గ్రూప్, HYD,VJAకు అనుభవం కలిగిన బైక్ మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122.

రాజమండ్రిలో ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్ హోమ్ కంఫర్ట్స్ నందు పని చేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ గొడౌన్ సూపర్‌వైజర్స్ ★ నైట్ వాచ్‌మెన్ ★ హౌస్ కీపింగ్ లేడీస్ ★ గూడ్స్ ఆటో డ్రైవర్ కావలెను. 93470 23002.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యుయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

రామకృష్ణ గ్రూప్, Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+ జీతం: 16-18K ✆ 9704051122, 9010680011.

రాజమండ్రిలో కాంట్రాక్టర్ వద్ద పని చేయుటకు B.Tech., కంప్యూటర్‌లో అనుభవం కలిగి హిందీ, ఇంగ్లీష్ మాట్లాడ గలిగే యువకులు కావలెను. ✆ 78935 97577.

ఆకడమిక్ ఇన్‌ఛార్జ్ కావలెను. నిడదవోలు ఒక ప్రముఖ పాఠశాలలో పనిచేయుటకు అనుభవజ్ఞులైనవారు కావలెను. ✆ 63009 53243, కాల్ టైమింగ్స్: 9 am to 7 pm.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp. గల లేడీ ఇంఛార్జ్, నర్సు, ఆయాలు, లేడీ కుక్ కావలెను. వసతి+ భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. ✆ 85006 03028.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 63025 32832, 80191 17633.

రాజమండ్రిలో ప్రముఖ ఎలక్ట్రికల్ కంపెనీ గొడౌన్ నందు పని చేయుటకు గొడౌన్ సూపర్‌వైజర్ కావలెను. Qua: డిగ్రీ, Cont. Cell: 98495 99582.

రాజమండ్రి టూవీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు ఆఫీస్ వర్క్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్‌వారు మాత్రమే. ✆8125976176, 9966005533.

East Godvari, Konaseema జిల్లాల్లో క్రెడిట్ కార్డ్ సేల్స్ చేయడానికి ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్ & ఆండ్రాయిడ్ ఫోన్ తప్పనిసరి. జీతం: 15,000/+ PF+ ESI ఇన్సెంటివ్స్. ✆ 8099959966.

మారేడుమిల్లిలో రిసార్ట్సునందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్, క్లీనింగ్, కుకింగ్, సూపర్‌వైజింగ్ సిబ్బంది కావలెను. భోజనం వసతి కలదు. సంప్ర: 8878123999.

వాటర్‌వాష్ బాయిస్ & హెల్పర్లు కావలెను. జీతం: రూ.15,000/-. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. ✆ 94909 98888.

మార్కెటింగ్ కొరకు మంచి వాక్చాతుర్యం గల అభ్యర్థులు & మార్కెటింగ్ మేనేజర్ కావలెను. నిజాయితీ గలవారు మాత్రమే. Contact: 73961 10551.

అరుణాచలం ఆశ్రమంలో పని చేయుటకు మేనేజర్ (చురుకుగా అందరితో మాట్లాడే తత్వం) మరియు వంట మనుషులు కావలెను. వసతి కలదు. T: 98483 36088, 7601030217

ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. Contact Cell: 96662 42777.

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి రీజనల్ మేనేజర్ (Regional Manager), జూనియర్ ఇంజినీర్స్ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్) Junior Engineers (Electronics and Instrumentation) అవసరం. అర్హత: B.Sc/ M.Sc. ఫిషరీస్, స్థానం: కాకినాడ జిల్లా, బయోడేటా పంపగలరు: Mail: info@udayaquaconnects.com

ప్రముఖ టెలికామ్ సంస్థనందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ (Male) కావలెను. అర్హత: ITI, Diploma. ✆ Contact: Cell: 9676203181.

రాజమండ్రిలో ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీనందు పనిచేయుటకు కలెక్షన్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ మరియు టీం లీడర్స్ కావలెను. Contact: ✆ 9963407777.

రాజమండ్రి మార్కెట్‌యార్డ్ దగ్గరలో నివసిస్తున్న వారికి పార్ట్‌టైమ్ కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. మార్కెట్‌యార్డ్ దగ్గరలో ఉన్న డ్రైవర్స్ సంప్ర ✆ 95335 92194

హైదరాబాద్‌లో వృద్ధులు, పేషెంట్లకు, సేవ, ఇంటి, వంటపనులు చేయుటకు స్త్రీలు/ఆయాలు/నర్సులు, కేర్ టేకర్స్ కావలెను. జీతం: 15-20వేలు+ రూం+భోజనం ఫ్రీ. ✆9346705231.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వివిధ విభాగాల్లో వర్క్ చేయుటకు B.Tech., MBA M/F అభ్యర్థులు కావలెను. Salary start from 2.5 Lakh LPA ✆ 9494123636.

Lab Technician
B.Sc. MLT/MLT/DMLT
చదివిన వారు కావలెను. పారా మెడికల్ బోర్డ్ రిజిస్టర్డ్ సర్టిఫికేట్ ఉన్నవారు సంప్రదించండి.
నయన ఐ కేర్
శ్రీనగర్, భానుగుడి, కాకినాడ-3
ఇంటర్వ్యూ:
03-11-2025 (సోమవారం)
మ॥ 12 గం॥ నుండి 4 గం॥ వరకు

మీ ఆలోచనే మీ సంపాదన జత కలపండి అద్భుతాలు సృష్టించండి. మినిమం upto 50K per month. ఈ అవకాశం మహిళలకు మాత్రమే. Cont: పద్మ, ✆ 7993836655.

కాకినాడ, అశోక్‌నగర్‌లో ఫంక్షన్ హాల్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ మరియు వాచ్‌మెన్ ఫ్యామిలీ కావలెను. Contact Cell: 96429 20999.

WANTED
Civil Engineer Freshers and Experienced
Diploma / B.Tech.
Substation / Switch yard Experience required.
Job Location: AP/ Karnataka / Maharashtra
Salary: Based on Experience
Nanditha Constructions
Surya rise Apartment Hukumpeta
Cont: 91600 76899

FACULTY/ TEACHERS

Immediate Openings for Maths & Hindi Teacher Positions in the Cherukuri Vidyalayam, Located in Korukonda. Qly: B.Sc B.Ed. Call: 91333 53992, E-mail: hr@cherukurigroup.org.

SECURITY GUARDS

తుని, పాయకరావుపేట దగ్గర కాలేజీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: 13,500. Contact సెల్: 96522 44848

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-80** పైసలు
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముల తో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఏలేరుకు వరద

ఏలేశ్వరం: మెట్ట బాంధవి ఏలేరుకు ఇంకా వరద ప్రవాహం వస్తూనే ఉంది. ఏలేశ్వరంలోని ప్రాజెక్టుకు శనివారం ఎగువ ప్రాంతం నుంచి 6175 క్యూసెక్కుల వంతున జలాలు చేరుతున్నాయి. తుపాను ప్రభావం తగ్గినా.. ఇన్‌ఫ్లో రావడంపై అధికారులు అప్రమత్తమయ్యారు. డీఈ, ఏఈలతో కూడిన బృందం రిజర్వాయర్‌ను పరిశీలించి, పరివాహక ప్రాంతం నుంచి వచ్చే నీటిపై అంచనా వేస్తున్నారు. ఏలేరు పూర్తి స్థాయి నీటి మట్టం 86.56 మీటర్లు (24.11 టీఎంసీలు). సాయంత్రానికి 85.71 మీటర్ల స్థాయిలో 22.38 టీఎంసీల జలాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. దిగువ ప్రాంతానికి 6 వేల క్యూసెక్కుల వంతున నీటిని తరలిస్తున్నామన్నారు. ఎడమ ప్రధాన కాలువ ద్వారా విశాఖ అవసరాలకు 175 క్యూసెక్కుల వంతున నీటిని సరఫరా చేస్తున్నారు.

గంజాయి స్వాధీనం..

నలుగురి అరెస్టు

సర్పవరం: చెడు వ్యసనాలకు అలవాటు పడిన ఇద్దరు బాలురు, మరో ఇద్దరు యువకులు స్నేహితులుగా మారి గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు చేస్తున్నారు. శనివారం సర్పవరం పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని 24 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సర్పవరం సీఐ పెద్దిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. పాత నేరస్థులైన కాకినాడ గ్రామీణం రమణయ్యపేట వాసి బులిపే అజయ్‌కుమార్, ఇంద్రపాలేనికి చెందిన అనపర్తి శివశంకర్‌లతో పాటు వలసపాకల, గొల్లలమామిడాడకు చెందిన 17 ఏళ్ల ఇద్దరు బాలురు గంజాయి విక్రయాలు సాగిస్తున్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో కేజీ రూ.2 వేలకు గంజాయి కొని తెచ్చి కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. ఎస్సై శ్రీనివాసకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా ఇద్దరికి రిమాండ్‌కు, బాలురను రాజమహేంద్రవరంలోని జువైనల్ జస్టిస్ బోర్డుకు తరలించారు.

ఇండియన్ బ్యాంక్ / Indian Bank — ALLAHABAD

కాకినాడ శాఖ
37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX - IV-A" (రూలు 8 (6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) నిబంధనతో చదవబడిన ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.

దిగువ వివరించిన స్తిరాస్తి తనఖాగా/ఛార్జ్ చేయబడిన సురక్షిత రుణదాత, భౌతిక/నిర్మాణాత్మక (సింబాలిక్) (ఏది వర్తిస్తుందో అది) స్వాధీనం అని సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది. ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా తీసుకోబడిన వాటిలో రికవరి కోసం **19.11.2025** న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై విక్రయించబడుతుంది. ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటర్ ఇ-వేలం మోడ్ ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. **రూ. 69,70,616/- (అక్షరాల అరవై తొమ్మిది లక్షల డబ్బై వేల ఆరు వందల పదహారు రూపాయలు మాత్రమే) 26.10.2025** నాటికి. **1. శ్రీ ఆకుల రవి కృష్ణ (దరఖాస్తుదారు), తండ్రి: ఆకుల సత్యనారాయణ,** ఫ్లాట్ నెం. జి5, రవిచంద్ర ఎన్‌క్లేవ్, తోట సుబ్బారావు నగర్, నాగమల్లి తోట జంక్షన్, కాకినాడ-533003. **2. శ్రీమతి ఆకుల దేవి శ్రీ (హామీదారు), భర్త: ఆకుల రవి కృష్ణ,** ఫ్లాట్ నెం. జి5, రవిచంద్ర ఎన్‌క్లేవ్, తోట సుబ్బారావు నగర్, నాగమల్లి తోట జంక్షన్, కాకినాడ-533003.

ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

ఆస్థియొక్క వివరణాత్మక వివరణ

ఆస్తి నెం.1: ప్లాట్ నెం. 39 పార్ట్: ప్లాట్ నెం. 39 భాగం, ప్లాట్ నెం 39 లోని 201.66 చ.గ.లో 100.83 చ.మీ. విస్తీర్ణం, ఆర్ఎస్ ఎం. 124/2, డిటిసిపి హైదరాబాద్ ఎల్‌పి నెం. 53/1998, తిమ్మాపురం గ్రామం, తిమ్మాపురం గ్రామ పంచాయితీ, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ జిల్లా. సరిహద్దులు: **తూర్పు:** 55 అడుగులు - 16.76 మీ.ఈ ప్లాట్‌లో మిగిలిన స్థలం, **పడమర:** 55 అడుగులు- 16.76 మీ. ప్లాట్ నెం. 40కు చెందిన స్థలం, **ఉత్తరం:** 16.6 అడుగులు- 5.03 మీ. - ప్లాట్ నెం. 30కి చెందిన స్థలం, **దక్షిణం:** 16.6 అడుగులు- 5.3 మీ - 33 అడుగులు వెడల్పు రోడ్డు.
ఏదైనా ఉంటే ఆస్తిపై భారం: NIL, **రిజర్వు ధర : Rs. 9,00,000/-, EMD: Rs.90,000/-బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం:** Rs.10,000/-. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ప్లాట్‌ఫారమ్‌లో ఇ-వేలం తేదీ మరియు సమయం **https://www.ebkray.in : తేదీ : 19.11.2025,** ఇ-వేలం కోసం సమయం : **10 AM TO 4PM,** ఆస్తి ID నెం.: IDIB06768709033A

QR కొడ్స్ ఆస్తి నెం.1: ప్లాట్ నెం. 39 పార్ట్: IDIB06768709033A

Bank Website: www.indianbank.in | E-auction website
Property Location | Video of property | Photos of Property

ఆస్తి నెం.2: ప్లాట్ నెం. 40: ప్లాట్ నెం. 40, 201.66 చ.గ. విస్తీర్ణంలో ఆర్ఎస్ ఎం. 124/2, డిటిసిపి హైదరాబాద్ ఎల్‌పి నెం. 53/1998, తిమ్మాపురం గ్రామం, తిమ్మాపురం గ్రామ పంచాయితీ, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ జిల్లా. సరిహద్దులు: **తూర్పు:** 55 అడుగులు - 16.76 మీ. ప్లాట్ నెం. 39కి చెందిన స్థలం, **పడమర:** 55 అడుగులు- 16.76 మీ. ప్లాట్ నెం. 41కు చెందిన స్థలం, **ఉత్తరం:** 33 అడుగులు- 10.06 మీ. - ప్లాట్ నెం. 29 కి చెందిన స్థలం, **దక్షిణం:** 33 అడుగులు- 10.06 మీ - 33 అడుగులు వెడల్పు రోడ్డు.
ఏదైనా ఉంటే ఆస్తిపై భారం: NIL, **రిజర్వు ధర : Rs. 18,00,000/-, EMD: Rs. 1,80,000/- బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం:** Rs.10,000/-. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ప్లాట్‌ఫారమ్‌లో ఇ-వేలం తేదీ మరియు సమయం **https://www.ebkray.in : తేదీ : 19.11.2025;** ఇ-వేలం కోసం సమయం : **10 AM TO 4PM,** ఆస్తి ID నెం.: IDIB06768709033B

QR కొడ్స్, ఆస్తి నెం.2: ప్లాట్ నెం. 40 : IDIB06768709033B

Bank Website: www.indianbank.in | E-auction website
Property Location | Video of property | Photos of Property

ఆస్తి నెం.3: ప్లాట్ నెం. 41: ప్లాట్ నెం. 41, 201.66 చ.గ. విస్తీర్ణంలో ఆర్ఎస్ ఎం. 124/2, డిటిసిపి హైదరాబాద్ ఎల్‌పి నెం. 53/1998, తిమ్మాపురం గ్రామం, తిమ్మాపురం గ్రామ పంచాయితీ, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ జిల్లా. సరిహద్దులు: **తూర్పు:** 55 అడుగులు - 16.76 మీ. ప్లాట్ నెం. 40కి చెందిన స్థలం, **పడమర:** 55 అడుగులు- 16.76 మీ. ప్లాట్ నెం. 42కు చెందిన స్థలం, **ఉత్తరం:** 33 అడుగులు- 10.06 మీ. - ప్లాట్ నెం. 28 కి చెందిన స్థలం, **దక్షిణం:** 33 అడుగులు- 10.06 మీ - 33 అడుగులు వెడల్పు రోడ్డు.
ఏదైనా ఉంటే ఆస్తిపై భారం: NIL, **రిజర్వు ధర : Rs. 18,00,000/-, EMD: Rs.1,80,000/- బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం:** Rs.10,000/-. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ప్లాట్‌ఫారమ్‌లో ఇ-వేలం తేదీ మరియు సమయం **https://www.ebkray.in : తేదీ : 19.11.2025;** , ఇ-వేలం కోసం సమయం : **10 AM TO 4PM,** ఆస్తి ID నెం.: IDIB06768709033C

QR కొడ్స్ ఆస్తి నెం.3: ప్లాట్ నెం. 41: IDIB06768709033C

Bank Website: www.indianbank.in | E-auction website
Property Location | Video of property | Photos of Property

ఆస్తి నెం.4: ప్లాట్ నెం. 42: ప్లాట్ నెం. 42, 201.66 చ.గ. విస్తీర్ణంలో ఆర్ఎస్ ఎం. 124/2, డిటిసిపి హైదరాబాద్ ఎల్‌పి నెం. 53/1998, తిమ్మాపురం గ్రామం, తిమ్మాపురం గ్రామ పంచాయితీ, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ జిల్లా. సరిహద్దులు: **తూర్పు:** 55 అడుగులు - 16.76 మీ. ప్లాట్ నెం. 41కి చెందిన స్థలం, **పడమర:** 55 అడుగులు- 16.76 మీ. ప్లాట్ నెం. 43కు చెందిన స్థలం, **ఉత్తరం:** 33 అడుగులు- 10.06 మీ. - ప్లాట్ నెం. 27 కి చెందిన స్థలం, **దక్షిణం:** 33 అడుగులు- 10.06 మీ - 33 అడుగులు వెడల్పు రోడ్డు.
ఏదైనా ఉంటే ఆస్తిపై భారం: NIL, **రిజర్వు ధర : Rs. 18,00,000/-, EMD: Rs.1,80,000/- బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం:** Rs.10,000/-. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ప్లాట్‌ఫారమ్‌లో ఇ-వేలం తేదీ మరియు సమయం **https://www.ebkray.in : తేదీ : 19.11.2025,** ఇ-వేలం కోసం సమయం : **10 AM TO 4PM,** ఆస్తి ID నెం.: IDIB06768709033D

QR కొడ్స్ ఆస్తి నెం.4: ప్లాట్ నెం. 42: IDIB06768709033D

Bank Website: www.indianbank.in | E-auction website
Property Location | Video of property | Photos of Property

ఆస్తి నెం.5: ప్లాట్ నెం. 43: ప్లాట్ నెం. 43, 201.66 చ.గ. విస్తీర్ణంలో, ప్లాట్ నెం. 39 భాగం, 40, 41, 42 మరియు 43లో ఉంది. ఆర్ఎస్ ఎం. 124/2, డిటిసిపి హైదరాబాద్ ఎల్‌పి నెం. 53/1998, తిమ్మాపురం గ్రామం, తిమ్మాపురం గ్రామ పంచాయితీ, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ జిల్లా. సరిహద్దులు: **తూర్పు:** 55 అడుగులు - 16.76 మీ. ప్లాట్ నెం. 42కి చెందిన స్థలం, **పడమర:** 55 అడుగులు- 16.76 మీ. ప్లాట్ నెం. 44కు చెందిన స్థలం, **ఉత్తరం:** 33 అడుగులు- 10.06 మీ. - ప్లాట్ నెం. 26 కి చెందిన స్థలం, **దక్షిణం:** 33 అడుగులు- 10.06 మీ - 33 అడుగులు వెడల్పు రోడ్డు.
ఏదైనా ఉంటే ఆస్తిపై భారం: NIL, **రిజర్వు ధర : Rs. 18,00,000/-, EMD: Rs.1,80,000/- బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం:** Rs.10,000/-. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ప్లాట్‌ఫారమ్‌లో ఇ-వేలం తేదీ మరియు సమయం **https://www.ebkray.in : తేదీ : 19.11.2025,** ఇ-వేలం కోసం సమయం : **10 AM TO 4PM,** ఆస్తి ID నెం.: IDIB06768709033E

QR కొడ్స్ ఆస్తి నెం.5: ప్లాట్ నెం. 43:

Bank Website: www.indianbank.in | E-auction website
Property Location | Video of property | Photos of Property

బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ (**https://www.ebkray.in**) ని సందర్శించాలని సూచించారు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి సాంకేతిక సహాయం కోసం దయచేసి **8291220220** కి కాల్ చేయండి. నమోదు స్థితి మరియు ఇఎండి స్థితి కోసం దయచేసి **support.ebkray@psballiance.com** కు ఇమెయిల్ చేయండి.
ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ యొక్క ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సందర్శించండి: **https://www.ebkray.in** మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి **పిఎస్‌బి రిలయన్స్ అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను** సంప్రదించు నెం. **8291220220.**
https://www.ebkray.in తో వెబ్‌సైట్‌లో ఆస్తికోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లు సూచించబడ్డారు.

ప్రదేశం: కాకినాడ, తేదీ: 27.10.2025. **Sd/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్**
సంప్రదించండి: 1. కె. శంకరరావు - 9705021291, 2. డి. రాజేష్ - 9908124506

క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ ఇలా!

షెఫ్ స్పెషల్

పిల్లలు కుకీస్‌ను చాలా ఇష్టపడతారు. అందులోనూ క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ అయితే.. చూసేందుకు ఆకర్షణీయంగా, రుచిలో అద్భుతంగా ఉండి మరింత నచ్చేస్తాయి. వాటిని సులువైన పద్ధతిలో ఇలా చేసి చూడండి.

కావలసినవి: అన్‌సాల్టెడ్ బటర్ - కప్పు, పంచదార పొడి - ముప్పావు కప్పు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూన్, మైదాపిండి - 2 కప్పులు, ఉప్పు - చిటికెడు, పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలు (ఆన్‌లైన్‌లో దొరుకుతాయి) - అర కప్పు చొప్పున, వైట్ చాక్లెట్ - అలంకరించేందుకు

తయారీ: క్రాన్‌బెర్రీలను ముక్కలుగా కోసి ఉంచాలి. వెడల్పాటి పాత్రలో వెన్న, పంచదార పొడి, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, ఉప్పు వేసి ఎలక్ట్రిక్ మిక్సర్‌తో నాలుగు నిమిషాల పాటు బాగా కలపాలి. అందులో కొంచెం కొంచెం మైదా వేస్తూ బీట్ చేయాలి. మొత్తం కలిసిపోయి, మెత్తటి పిండి తయారయ్యింది- అనుకున్నాక.. పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలను జోడించాలి. అవి ఒకే దగ్గర కాకుండా పిండి అంతటా సమంగా ఉండేలా కలపాలి. ఈ పిండిని రెండు భాగాలు చేసి పాలిథిన్ కాగితంతో చుట్టి.. రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. రెండు గంటల తర్వాత పిండిని బయటకు తీసి.. పావు అంగుళం మందం ఉండేలా గుండ్రంగా లేదా, చతురస్రంగా కుకీస్ చేసుకోవాలి. వాటిని బేకింగ్ షీట్ మీద ఒకదానికొకటి తగలకుండా పరిచినట్లు అమర్చాలి. అవెన్‌ను 160 డిగ్రీల సెల్సియస్ వద్ద ప్రీహీట్ చేసి.. 12 నిమిషాలు బేక్ చేయాలి. చల్లారాక.. వైట్ చాక్లెట్‌ను చిలకరించాలి. అంతే.. రుచికరమైన కుకీస్ రెడీ.

కూర.. చారైంది!

బ్యాచ్‌లర్స్ కిచెన్

'వాసూ! నీకు రెండ్రోజులు తిండి పెట్టకుండా మాడ్చాలిరా' అన్నాను.
'పర్లేదు, మిల్క్ షేక్‌లు తాగి బతికేస్తాగానీ.. నాకెందుకురా శిక్ష? నువ్వు వంట చేసినంతలో ఇంత ఫ్రస్ట్రేషనా?' అన్నాడు వాసు.
'నువ్వు డిస్టర్బ్ చేయడం వల్ల.. ఉప్పు రెండుసార్లు వేశాను' ఉక్రోషంగా అన్నాను.
'ఆడటం తెలీకపోతే తబలా సరిగ్గా లేదన్నారట. నీకు కంగారెక్కువ'
'నన్ను మరీ అండరెస్టిమేట్ చేయకు.. మాస్టర్‌షెఫ్‌ని కావాల్సినవాణ్ని'
'చాల్లేగానీ.. ఇంతకీ కూర పనికొస్తుందా?'
'రిపేర్ చేస్తా! ఇవాళ టీ మానేయ్! ఈ పాలు కూరలో పోస్తే ఉప్పు బ్యాలెన్సయిపోతుంది'
'లేదు తలనొప్పిగా ఉంది, టీ కావాల్సిందే'
'సరే.. పెరుగుందా?'
'పెరుగూ లేదు, పనీరూ లేదు'
'పోనీ.. పాల ప్యాకెట్ తీసుకురా ప్లీజ్'
'నాకు మీటింగ్ ఉందని చెప్పాగా! కావాలంటే నువ్వే తెచ్చుకో' అనేసి వాసు స్నానానికి వెళ్లిపోయాడు.

ఇక లాభంలేదని కొంచెం కారం వేశా. ఉహూ ఉప్పు తగ్గలేదు. చింతపండు జోడించా. లాభం లేకపోయింది. కరివేపాకు కారం కనిపిస్తే వేశా.. అయినా బాగవలేదు. శనగపిండి కోసం వెతికా.. ఊళ్లో మా అమ్మ అయితే ఎంచక్కా సరుకులన్నీ డబ్బాల్లో వరుసగా సర్దుతుంది. మేం బ్రహ్మచారులం.. శతమర్కటాల్లా.. ఎప్పుడూ దూకుళ్లే తప్ప.. కుదురుగా, నిదానంగా ఉండటం మాకెక్కడ వీలవుతుంది? ఏది కావాలన్నా ప్యాకెట్ తెచ్చుకోవడం, అవసరమైనంత ఉపయోగించి, మిగిలిందాన్ని అలాగే ఉంచేస్తాం. దాంతో వంటింటి గట్టుమీద, కింద గోడ పొడుగునా బియ్యం, పప్పులు, ఉప్పు, పసుపు, గరంమసాలా, కూరగాయలు.. ఇలా డజన్ల కొద్దీ పొట్లాలూ, కవర్లూను. ఒక్కోటి విప్పి చూడటం, అది కాదని విసిరేయడం.. మొత్తానికి శనగపిండి కాదు గానీ బియ్యప్పిండి దొరికింది. ఓ గుప్పెడు వేసేశా.. ఉండలు కడితే చిరాకేసి గ్లాసుడు నీళ్లు చేర్చా. తీరా ఉప్పూ లేదూ, కారం లేదూ.. కనీసం కూరలా కూడా లేదు.. నీళ్లచారులా తయారైంది. విరక్తిగా స్టవ్వు ఆఫ్ చేశాను. ఇవాళ్టికి సరిపెట్టేసుకోమని వాసుని బుజ్జగించాను. డబ్బాలో అన్నం, ఆవకాయ పచ్చడి వేసుకుని ఆఫీసుకు బయల్దేరాను- 'ఈ ఆడోళ్లు ఏళ్ల తరబడి పద్ధతిగా వంటెలా చేస్తారో?!' అనుకుంటూ.

– రతన్‌బాబు గుమ్మడి, హైదరాబాద్

వనంలో విందు

కార్తికమాసంలో పూజలు, పెళ్లిళ్ల కోలాహలంతో పాటు ఊరూ వాడా వనభోజనాల సందడి కనిపిస్తుంది. మనసుకు నచ్చిన ఆత్మీయులతో కలిసి పచ్చటి చెట్ల మధ్య పంచభక్ష్య పరమాన్నాలు తింటుంటే.. అంతకంటే ఆనందం ఇంకేముంటుంది! మీ వనభోజనంలో వీటిని చేర్చుకుని చూడండి...

అలసంద వడలు

కావలసినవి: అలసందలు - కప్పు, బియ్యప్పిండి - 4 స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు - పావు స్పూన్, మొక్కజొన్న పిండి - ఒకటిన్నర టేబుల్ స్పూన్, అల్లం ముద్ద, జీలకర్ర - స్పూన్ చొప్పున, ఉల్లిపాయ - 1, పచ్చిమిర్చి - 2, కొత్తిమీర తరుగు - పావు కప్పు, నూనె - వేయించేందుకు సరిపడా

తయారీ: అలసందలను కడిగి, నానబెట్టాలి. నాలుగు గంటల తర్వాత ఉప్పు చేర్చి.. గ్రైండ్ చేయాలి. పిండిని వెడల్పాటి పాత్రలోకి తీసి.. పసుపు, అల్లం ముద్ద, జీలకర్ర, సన్నగా తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో గారెలు చేసి.. కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని టిష్యూ కాగితం మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. కరకరలాడే అలసంద వడలు కొబ్బరి లేదా పల్లీ పచ్చడితో తింటే వహ్వా అనిపిస్తాయి.

క్యారెట్ గులాబ్‌జామ్

కావలసినవి: పంచదార - 250 గ్రాములు, పాలు - 200 ఎం.ఎల్, యాలకులు - 4, క్యారెట్లు - 600 గ్రా, మిల్క్ పౌడర్ - 100 గ్రా, నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు, ఉప్మారవ్వ - 5 టేబుల్ స్పూన్లు, నూనె - వేయించేందుకు సరిపడా, పిస్తా పలుకులు - 2 స్పూన్లు

తయారీ: పంచదారలో 200 ఎం.ఎల్ నీళ్లు, యాలకులు చేర్చి సన్న సెగ మీద కలియతిప్పుతుండాలి. కొంచెం చిక్కగా అయ్యాక దించేసి పక్కనుంచాలి. క్యారెట్లు కడిగి.. పీల్ చేసి.. గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. క్యారెట్ ముద్దను వేయించాలి. అది వేగిన తర్వాత పాలు, రవ్వ జతచేసి.. కలియబెడుతుండాలి. పాలన్నీ ఇగిరిపోయి.. పొడిపొడిలాడుతున్నప్పుడు మిల్క్ పౌడర్ జోడించి.. ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. దగ్గరగా అయ్యాక సెగ తీసేసి.. ఆరేడు నిమిషాల పాటు చల్లారనివ్వాలి. ఈ మిశ్రమంతో చిన్న బాల్స్‌లా చేసి కాగుతున్న నూనెలో దోరగా వేయించాలి. వాటిని పంచదార సిరప్‌లో వేసి, పిస్తా పలుకులు చల్లాలి. అవి ఓ గంట నానితే చాలు.. నోరూరించే క్యారెట్ గులాబ్‌జామ్ రెడీ.

పనస పులావ్

కావలసినవి: బాస్మతి బియ్యం - 2 కప్పులు, పనసకాయ ముక్కలు - 3 కప్పులు, పెరుగు - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, నెయ్యి - టేబుల్ స్పూన్, ఉల్లిపాయలు - పెద్దవి 2, టొమాటో - 1, పుదీనా, కొత్తిమీర తరుగు - గుప్పెడు చొప్పున, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒకటిన్నర స్పూన్, పచ్చిమిర్చి - 4, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర, కచ్చాపచ్చా దంచిన మిరియాలు, పులావ్ పౌడర్ - స్పూన్ చొప్పున, పసుపు - అర స్పూన్, యాలకులు - 3, లవంగాలు - 5, దాల్చినచెక్క - అంగుళం ముక్క, స్టార్‌మొగ్గ - 1, జాపత్రి - కొద్దిగా, బిర్యానీ ఆకులు - 2, జీడిపప్పులు - 10, నిమ్మరసం - పావు స్పూన్

తయారీ: పనసకాయ ముక్కలను నీళ్లలో వేసి ఉంచాలి. బియ్యం కడిగి ఓ పావుగంట నానబెట్టాలి. కుక్కర్‌లో నూనె, నెయ్యి వేడిచేసి.. బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క, స్టార్‌మొగ్గ, యాలకులు, లవంగాలు, జాపత్రి, జీలకర్ర, మిరియాలు, జీడిపప్పులు, వేయాలి. అవి వేగాక పుదీనా, ఉల్లి తరుగు, టొమాటో, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు, పనసకాయ ముక్కలు జతచేసి.. కలియతిప్పుతుండాలి. అవి కాస్త వేగాక... ధనియాల పొడి, గరంమసాలా, పసుపు, ఉప్పు, పులావ్ పౌడర్, పెరుగు వేసి కలపాలి. నిమిషం తర్వాత బియ్యం, తగినన్ని నీళ్లు జోడించి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. కుక్కర్ మూత తీసి.. కొత్తిమీర తరుగు, నిమ్మరసం చల్లితే పనస పులావ్ పూర్తయినట్లే. ఇందులోకి కీరదోస రైతా సూపర్‌గా ఉంటుంది. ఈ లెక్కల ప్రకారం అవసరమైనంత మోతాదులో చేసుకోవాలి.

కీళ్లనొప్పులను తగ్గిస్తాయివి!

ఆహారం ఆరోగ్యం

అనేక పదార్థాల్లో నువ్వులు ఉపయోగిస్తాం. ఇవి రుచిలోనే కాదు.. పోషకవిలువలు అందించడంలోనూ అదుర్స్!
● నువ్వులను మన ఆహారంలో చేర్చుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ● ఎముకలకు పటుత్వం వస్తుంది. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ● ఆయుర్వేద వైద్యంలో వీటిని మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు. ● రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తంలో చక్కెర స్థాయి క్రమద్ధంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. ● ముఖానికి మెరుపు వస్తుంది. చర్మం ముడతలు పడకుండా అరికడతాయి కాబట్టి వయసు మీదపడినట్లుండదు. ● నువ్వుల్లో ప్రొటీన్లు, విటమిన్లు, విస్తారంగా ఉంటాయి. ● వేయించిన నువ్వుల కంటే నానబెట్టిన లేదా మొలకెత్తినవి మరీ మంచిది.

ఆహా!

aha@eenadu.in

బ్రెడ్డు బంగాళదుంపలతో చిరుతిండి

పాఠకవంట

మనందరికీ సాయంత్రమయ్యేసరికి ఏవో చిరుతిళ్లు కావాలనిపిస్తుంది. అలాంటప్పుడు మిర్చిబజ్జీ, సమోసా, పకోడీల్లాంటివి చేస్తాం లేదా తెప్పించుకుంటాం. ఎప్పుడూ అవేనా అనిపించకుండా కొంచెం ప్రత్యేకమైన స్నాక్స్ కావాలంటే 'ఆలూ ట్రయాంగిల్స్' బాగుంటాయి.

ఈ చిరుతిండి కోసం.. బంగాళదుంపలు - 4, బ్రెడ్ స్లైసులు - 6, ఉప్పు - రుచికి తగినంత, అల్లం పచ్చిమిర్చి ముద్ద - స్పూన్, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ - అర స్పూన్ చొప్పున, బియ్యప్పిండి - 2 టేబుల్ స్పూన్లు, మొక్కజొన్న పిండి - టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు - గుప్పెడు, నూనె - వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో నీళ్లలో ముంచి తీసిన బ్రెడ్ స్లైసులను, ఉప్పు, అల్లం పచ్చిమిర్చి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ జతచేసి కలపాలి. ఇప్పుడు బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి కూడా వేసి ఉండలు కట్టకుండా మరోసారి కలపాలి. ఈ మిశ్రమంతో కాస్త మందమైన రొట్టెలు చేసి.. త్రిభుజాల్లా కట్ చేయాలి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే.. కరకరలాడే చిరుతిండి సిద్ధమైపోతుంది. ఈ 'ఆలూ ట్రయాంగిల్స్' పల్లీ లేదా పుదీనా పచ్చడితో తింటే సూపర్‌గా ఉంటాయి. ఒకసారి ప్రయత్నించి చూడండి.. ఇంట్లో అందరికీ నచ్చేస్తాయి.

– వి.రోహిత, హైదరాబాద్

గౌడ/శెట్టిబలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం



నేడు, రేపు గౌడ/ శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/ శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (02 నవంబర్ 2025, ఆదివారం), రేపు (03 నవంబర్ 2025, సోమవారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

క్రీడా ప్రోత్సాహకాలకు దరఖాస్తులు

మసీదు సెంటర్ (కాకినాడ): జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన క్రీడాకారుల నుంచి క్రీడా ప్రోత్సాహకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎస్‌డీవో సతీష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగదు ప్రోత్సాహక పథకం కింద అర్హులైన వారికి పారితోషికం అందించనున్నట్లు చెప్పారు. ఈ నెల 4 లోపు తమ దరఖాస్తులను sports.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సీఎం చంద్రబాబు నుంచి జ్ఞాపిక అందుకుంటున్న ఎంపీ సతీష్‌బాబు, కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యే వర్మ, ఏలేరు డీఈఈ శ్రీరామజనార్దన్, మత్స్యశాఖ జేడీ కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి వీరలక్ష్మి

సేవలకు గుర్తింపు.. పురస్కారం వర్తింపు

మొంథా తుపాను వేళ.. వర్షాలు, ఈదురుగాలులకు జిల్లాలోని జనం అల్లాడిపోయారు. కూటమి ప్రభుత్వం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా క్షేత్ర స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యటించాలని, బాధితులకు అండగా నిలవాలని సూచించింది. ఆ మేరకు ఎమ్మెల్యేలు తదితరులు నిత్యం ప్రభావిత ప్రాంతాల్లోనే ఉంటూ సేవలందించారు. వెరసి తీవ్ర విపత్తును ముందస్తు చర్యలతో ఎదుర్కోవడం, పునరావాస కేంద్రాల్లోని బాధితులకు వారికి ఆహారం తదితర సౌకర్యాలు కల్పించడం, అనంతరం నిత్యావసరాల కిట్ల పంపిణీ వంటి చర్యలతో జనం హర్షం వ్యక్తం చేశారు. అందించిన సేవలకు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అమరావతిలో శనివారం తుపాను ఫైటర్ పురస్కారాలు అందుకున్నారు.

–న్యూస్‌టుడే బృందం

వైద్యానికొస్తే ఆయువు తీశారు..!

ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం: వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి వెళితే ఊపిరి తీశారని.. నడుచుకుంటూ ఆసుపత్రికి వెళ్లిన వ్యక్తి ఇంతలోనే మృతి చెందడం ఏమిటని మృతుడి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలివీ.. పి.నాయకంపల్లి గ్రామానికి చెందిన కంటే వెంకట్రావు(70) కాలికి పుండు ఏర్పడిందని జగ్గంపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి నెలరోజుల నుంచి వెళుతున్నారు. కాలికి శస్త్రచికిత్స చేయగా రెండ్రోజులకు ఒకసారి ఆసుపత్రికి వచ్చి గాయానికి కట్టు మార్చుకుని వెళుతున్నారు. శనివారం ఆసుపత్రికి వచ్చారు. కడుపు ఉబ్బరంగా ఉందని వైద్యుడికి చెప్పడంతో అర కి.మీ. దూరంలో ఉన్న స్కానింగ్ సెంటర్‌కు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారన్నారు. స్కానింగ్ చేయించుకుని వచ్చారు. ప్రధాన వైద్యుడు లేకుండా సిబ్బంది చికిత్స చేయడంతో మృతిచెందాడని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యుడికి ఫోన్‌చేసి రోగి చనిపోయాడని చెప్పినా రాకపోవడంతో బంధువులు ఆగ్రహానికి గురయ్యారు. ఆసుపత్రి ఎదుట టెంటు వేసి మృతదేహంతో నిరసన వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

కంటే వెంకట్రావు

'బీసీ రక్షణ చట్టం హామీ నెరవేర్చలేదు'

మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

ప్రత్తిపాడు: ఎన్నికలప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో 50 శాతం పైబడి ఉన్న బీసీల హక్కులు కాపాడటంతో పాటు రక్షణ చట్టం తెస్తానని ఇచ్చిన హామీని విస్మరించారని బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ విమర్శించారు. చినశంకర్లపూడిలో ఆంజనేయ విగ్రహ పునఃప్రతిష్ఠకు విచ్చేసిన ఆయన బీసీ సంఘర్షణ సమితి కన్వీనరు ఏపూరి శ్రీను నివాసంవద్ద విలేకరులతో మాట్లాడారు.

డైట్‌లో అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తు గడువు పెంపు

కాకినాడ నగరం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో గల డైట్‌లో డిప్యుటేషన్ పద్ధతిలో అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 3 వరకు పెంచినట్లు డీఈవో పిల్లి రమేష్ తెలిపారు. స్కూల్ అసిస్టెంట్లుగా కనీసం ఐదేళ్ల అనుభవం, 58 ఏళ్ల లోపు వయస్సు కలిగిన ఉపాధ్యాయులు తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోల ద్వారా దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

సహిత విద్య సమన్వయకర్తగా గిరిప్రసాద్

గిరిప్రసాద్

కాకినాడ నగరం: జిల్లా సమగ్ర శిక్షాలో సహిత విద్య విభాగం జిల్లా సమన్వయకర్తగా పి.గిరిప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గొల్లప్రోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ప్రత్యేక విద్య)గా పనిచేస్తున్న ఆయనను ఫారిన్ సర్వీసెస్ కింద ఈ పోస్టులో నియమించారు. అంతకు ముందు ఏపీసీ వేణుగోపాలరావును గిరిప్రసాద్ కలిశారు.

ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్తగా రాంబాబు

సమగ్ర శిక్షాలో ప్రత్యామ్నాయ పాఠశాలల విద్యా (ఏఎల్ఎస్ఈ) జిల్లా సమన్వయకర్తగా యన్నన రాంబాబు శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈయన ప్రస్తుతం కొవ్వాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో డీఐజీ తనిఖీలు

గాంధీనగర్: జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఉమ్మడి జిల్లా డీఐజీ జానకీదేవి శనివారం తనిఖీ చేశారు. జిల్లా రిజిస్ట్రార్ జయలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఫైళ్ల నిర్వహణను పరిశీలించి సబ్ రిజిస్ట్రార్లు రామారావు, వీరభద్రరావులకు సూచనలు చేశారు. కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటూ, కక్షిదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. చిన్నపాటి వర్షానికే కార్యాలయమంతా లీకేజీలతో ఇబ్బందులు పడుతున్నామని, వర్షం కురిసే సమయంలో ఉద్యోగ విధులకు ఇబ్బందిగా మారిందని ఉద్యోగులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరించేలా చూస్తానన్నారు.

కార్యాలయంలో లీకేజీలను పరిశీలిస్తున్న డీఐజీ జానకీదేవి తదితరులు

3 నుంచి ఈటీసీలో శిక్షణ

సామర్లకోట: సామర్లకోటలోని విస్తరణ శిక్షణ కేంద్రంలో డిప్యూటీ ఎంపీడీవోలకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ఈ నెల 3 నుంచి శిక్షణ ఇస్తామని ఈటీసీ ప్రిన్సిపల్ ప్రసాదరావు శనివారం తెలిపారు. నాలుగు బ్యాచ్‌లకు ఈ నెల 13 వరకు తరగతులు ఉంటాయన్నారు. పంచాయతీరాజ్‌లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులకు నాలుగో బ్యాచ్ శిక్షణ సోమవారం నుంచి ప్రారంభమవుతుందన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	22,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank
APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
[illegible]
ఇ-వేలం తేదీ & సమయం: 28.11.2025, మ. 12.00 గం.ల నుండి సా. 5.00 గం.ల వరకు
[illegible]
https://baanknet.com
[illegible]
తేది: 28.10.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ బరోడా
రమణయ్యపేట బ్రాంచ్, పిఠాపురం రోడ్డు, కాకినాడ.
ఫోన్: 0884-2375442, 2375446. email: rampet@bankofbaroda.com
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)
[illegible]
తేది : 01-11-2025 సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
ప్రదేశం : రమణయ్యపేట బ్యాంక్ ఆఫ్ బరోడా

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 20, వంకాయలు- 40, 52, 55, బెండకాయలు- 56, పచ్చిమిర్చి- 24, 30, 34, కాకరకాయ- 38, బీర- 40, 52, కాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 34, క్యారెట్- 60, దొండకాయలు- 40, బంగాళాదుంపలు- 23, 27, ఉల్లి- 22, 28, గోరుచిక్కుడు- 36, దోసకాయలు- 35, చిక్కుడు- 110, చేమదుంపలు- 32, 38, బీట్‌రూట్- 52, కీరదోస- 30, బీన్స్‌కాయలు- 80, అల్లం- 72, క్యాప్సికం- 76, బొబ్బర్లు- 50, చిలకడదుంపలు- 40, ఒకటి ఆనపకాయ- 30, 35, పొట్లకాయ- 18, 20, అరటికాయ- 6, 8, మునగకాడ- 6, 8, మామిడికాయ- 12, 16, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4ప్లెక్స్- బాహుబలి ది ఎపిక్, కె.ర్యాంప్, మాస్ జాతర, బైసన్, దేవీ మల్టీప్లెక్స్ 4ప్లెక్స్- మాస్ జాతర, బైసన్, థామా, లక్ష్మీ- బాహుబలి దిఎపిక్, సత్యగౌరి - మాస్ జాతర, తిరుమల - డ్యూడ్, సీఅండ్‌సీ 1- మాస్ జాతర, సీఅండ్‌సీ 2- కె.ర్యాంప్, శ్రీప్రియ - మాస్ జాతర, పద్మప్రియ- బాహుబలి దిఎపిక్, సూర్య1(వాకలపూడి) - మాస్ జాతర, సూర్య 2 - మాస్ జాతర.

సంబరం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు న్యాక్ బి++ గ్రేడ్ లభించింది. ఈసందర్భంగా శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. విద్యార్థినులు ప్రాంగణంలో టపాసులు, చిచ్చుబుడ్లు, మతాబులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.సువర్చల, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం.వసంత లక్ష్మి, పీడీ ప్రమీలారాణి అధ్యాపకులు పాల్గొన్నారు.

నాటికల ప్రదర్శన

గాంధీనగర్, న్యూస్‌టుడే: దంటు కళాక్షేత్రంలో ఎస్వీ రంగారావు కళాస్రవంతి ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలను శనివారం కాకినాడ పోర్టు స్టీమరేజంట్స్ అసోసియేషన్ ఛైర్మన్ తలారి రామచంద్రరావు ప్రారంభించారు. వాసిరెడ్డి ఏసుదాసు, కర్రి అచ్యుతరామారెడ్డి, చిన్నిబిల్లి రవి ఆనంద్, కళాస్రవంతి అధ్యక్షుడు పీజే చంటిరెడ్డి, పి.వెంకన్నబాబు పేపకాయల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. నాన్న, వేదాంతం, తితిక్ష నాటికలు ప్రదర్శించారు.

అవినీతిని అంతమొందిద్దాం

గాంధీనగర్: విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా శనివారం యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ బి.జి.ఆర్.నాయుడు, డిప్యూటీ రీజనల్ హెడ్ కృష్ణమాచారి, సునీతావృష్టి, విజిలెన్స్ ఆఫీసర్ వెంకటరమణారావు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల జోరు.. పట్టించుకోరు

న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్(కాకినాడ)

కాకినాడ 20, 21వ డివిజన్ల పరిధిలోని జగన్నాథపురం ప్రాంతంలో జె.రామారావుపేట, మహాలక్ష్మీనగర్, గోలీలపేట వాసులు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 12 వేలకుపైగా జనాభా నివాసం ఉంటున్నారు. ఇక్కడ పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ప్రధాన కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. పూడికతీత చర్యలు చేపట్టకపోవడంతో ఎప్పుడూ మురుగు నిండిపోయి ఉంటోంది. వర్షం పడితే పొంగి మొత్తం రోడ్డుపైకి చేరుతోంది. కాలనీ వీధుల్లో సైతం కాలువలు పూడిపోయాయి. దోమలతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో రహదారులు ఆక్రమణలతో కుంచించుకుపోయాయి. మహాలక్ష్మీనగర్ సబ్‌స్టేషన్ రహదారిలో స్తంభాలు రోడ్డుపై వదిలేయడంతో రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అక్కడున్న కల్వర్టు శిథిలమై నెలలు గడుస్తున్నా ఇంతవరకు చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక గోలీలపేట యాళ్ల సూర్యారావునగర్‌లోనూ కల్వర్టు దెబ్బతింది. వ్యర్థాలతో రహదారి మూసుకుపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిలో డివైడర్ రాళ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఉద్యానం పిచ్చిమొక్కలు, గడ్డితో నిండి ఉంది. పాములు సంచరిస్తుండడంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

సబ్‌స్టేషన్ రహదారిలో అడ్డుగా విద్యుత్తు స్తంభాలు

యాళ్ల సూర్యారావునగర్‌లో అధ్వానంగా పారిశుద్ధ్యం

ప్రమాదకరంగా ఉన్నాయి..

ఈ ప్రాంతంలో ప్రధాన కాలువలు ప్రమాదకరంగా ఉన్నాయి. పూడికలు తీయకపోవడంతో మురుగు పైకి ప్రవహిస్తోంది. స్లాబు రాళ్లు ఏర్పాటు చేయాల్సిన ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఎప్పటికప్పుడు రోడ్డుపై ఉన్న వ్యర్థాలను తొలగించకపోవడంతో దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

- ఎన్.నాగేశ్వరరావు, జె.రామారావుపేట

బిర్సా ముండా గొప్ప యోధుడు

మొక్కలు నాటిన అసిస్టెంట్‌కలెక్టర్ మనీషా, అధికారులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజనుల హక్కులకు పోరాడిన గొప్పయోధుడు బిర్సా ముండా అని అసిస్టెంట్ కలెక్టర్ మనీషా కొనియాడారు. శనివారం బిర్సా ముండా జయంతిని గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గాంధీజీ విగ్రహం సమీపంలో మొక్కలు నాటారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎన్.నాగమల్లేశ్వరరావు, కేఆర్‌సీ ఎస్‌డీసీ జి.రత్నమణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి సాధనాల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పీఎంఏవై2.0 ఇళ్లకు కొత్త మార్గదర్శకాలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్‌యోజన -2.0(అర్బన్)కు కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ పథకం కింద పట్టణ ప్రాంతాల్లో నిర్మించనున్న ఇళ్ల వివరాలను నిర్దేశిత యాప్‌ల్లో పొందుపర్చాలని ఉత్తర్వులిచ్చారు. దీనిపై శనివారం స్థానిక గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో పథక సంచాలకుడు ఎన్‌వీవీ సత్యనారాయణ హౌసింగ్ ఈఈ, డీఈ, ఏఈ, వార్డు కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పీఎంఏవై-2.0(అర్బన్) యాప్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ యాప్‌ల ద్వారా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈఈ ఎల్.శ్రీనివాసరావు, డీఈలు కె.సత్యనారాయణరెడ్డి, వి.శ్రీనివాసరావు, సువర్ణరాజు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

WANTED
HOSPITAL STAFF
For Triveni Super Speciality Dental Hospital, Kakinada
1) Computer Operator-1 Experience in MS Office & Photoshop
2) GNM Nurse-2 : Min.2 Yrs. Exp.
3) PRO: Any Degree/ PG MBA
TRIVENI Super Speciality Dental Hospital & Implant Centre
Venkat Nagar, KAKINADA
91770 87777

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు

ప్రతిభ చాటి.. బహుమతులు పట్టి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: జగన్నాథపురం అన్నమ్మ ట్యాంక్ సమీపంలోని జీఎంసీ బాలయోగి నగరపాలకోన్నత పాఠశాల పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఎం.ప్రవల్లిక(7వ తరగతి) ప్రథమ, ఎస్.వీరవేణి(9వ తరగతి) ద్వితీయ, ఎస్‌కే ఆఫ్రిన్ అమీనా(9వ తరగతి) తృతీయ బహుమతి సాధించారు. ప్రధానోపాధ్యాయుడు వై.శ్రీనివాసు, ఉపాధ్యాయులు జి.సురేష్‌కుమార్, కె.సన్యాసిరావు, బి.నూకరాజు, ఎన్.నూకరాజు, ఎస్.సుజాత, డి.కృష్ణప్రియ, పి.భాస్కర్, ఎస్‌కే షాహినా పాల్గొన్నారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్ కవిత తదితరులు

చిత్రాలు గీసి.. సృజనతో మెరిసి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ లక్ష్మీనారాయణనగర్‌లోని ఈ-టెక్నో పాఠశాలలో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో వి.ప్రభుదేవ(9వ తరగతి) ప్రథమ, పి.ధనుశ్రీ(8వ తరగతి) ద్వితీయ, వి.ప్రశాంత్(8వ తరగతి) తృతీయ బహుమతులు సాధించారు. ఏజీఎం రాఘవేంద్రరావు, ప్రిన్సిపల్ కవిత, అకడమిక్ డీన్ బి.హారిక, ఒలింపియాడ్ ఇన్‌ఛార్జి బి.సందీప్, ఉపాధ్యాయులు రంగారావు, అన్నపూర్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చలో దిల్లీని జయప్రదం చేయాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 25న దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేపట్టనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్ర మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధాంతుల కొండబాబు తెలిపారు. శనివారం కలెక్టరేట్ వద్ద 'హలో మాల.. చలో దిల్లీ' కరపత్రాన్ని ఆవిష్కరించారు. టి.చెంగలరావు, బచ్చుల కామేశ్వరరావు, ఏనుగుపల్లి కృష్ణ, కుంచే రఘు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని విడుదల చేస్తున్న మాలమహానాడు నాయకులు

మృతుని కుటుంబానికి పరామర్శ

కాకినాడ నగరం: ఇటీవల ప్రమాదవశాత్తూ సముద్రంలో పడి మృతిచెందిన మత్స్యకార కార్మికుడు గద్దేపల్లి సాయిరామ్ కుటుంబాన్ని బీసీవై రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ శనివారం పరామర్శించారు. దుమ్ములపేటలోని మృతుడి నివాసానికి వెళ్లి సాయిరామ్ చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. గద్దేపల్లి దాసు, స్థానిక బీసీ నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ, సూర్యారావుపేట, మెయిన్ రోడ్డు, డోర్.నెం.5-1-70/1రు కాపురస్తులు పడాల లక్ష్మణ గణేష్‌బాబు గారి భార్య శ్రీమతి నాగం సుబ్బలక్ష్మి అను వారు ఇచ్చిన నంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

మా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కాకినాడ కాపురస్తులు కడియపు రాజేశ్వరి గారి నుండి క్రయం పొందుటకు ఒప్పందం చేసుకొని క్రయ అగ్రిమెంటు చేసుకొనియున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన మొదలుకొని వారం (7) రోజులలో ఈ దిగువ అడ్రస్సుకు లిఖితపూర్వకంగా తెలియజేయవలెను. లేని యెడల షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద నిష్పక్ష ఆస్తిగా పరిగణించి తదుపరి వ్యవహారములు మా క్లయింటు జరిపించుకోగలరని తెలియజేయడమైనది, తదుపరి వచ్చె ఎట్టి క్లయిములు మా క్లయింటును బైండు జేయజాలవు అని తెలియజేయడమైనది.

షెడ్యూలు: కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ రిజిస్ట్రారులో చేరిన, కాకినాడ మున్సిపలు కార్పొరేషన్, కాకినాడ సూర్యారావుపేట శివారు పేర్రాజుపేట ఏరియా, వార్డు నెం.6రు, బ్లాకు నెం.2రులో చేరిన కాకినాడ మున్సిపలు కార్పొరేషన్ టౌన్ సర్వేయరు గారు ఇచ్చిన సర్వే రిపోర్టు ప్రకారం సర్వే వార్డు నెం.2రు, సర్వే బ్లాకు నెం.14రు, టౌన్ సర్వే నెం.159 పార్టు దాఖలా, ప్రస్తుత కొలతల ప్రకారం భుక్త ప్రకారం చ.గ.163.88లు లేక 137.02 చ.మీ.లు స్థలం, అందుల పాత అసెస్‌మెంటు నెం.2142, ప్రస్తుత అసెస్‌మెంటు నెం.1060004902రు, డోరు.నెం.2-1-73రు గల గ్రౌండు మరియు ఫస్టు ఫ్లోర్లు గల ఆర్.సి.సి.రూఫు, సెకండ్ ఫ్లోరు ఎ.సి.సి.రేకుల షెడ్డు గల ఆర్.సి.సి.రూఫు అప్‌స్టెయిర్ బిల్డింగుకు కొలతలు, హద్దులు వివరం: తూర్పు: అ.25.0లు లేక 7.62 మీ॥లు - పూర్వం చిట్టిబాబు అనే పెరుమాళ్ళయ్య గారి ఇంటి గోడ, ప్రస్తుతం మజ్జి ఫ్రణీత్‌కుమార్ గారి డోరు.నెం. 2-37-11రు బిల్డింగు. పడమర అ.25.0లు లేక 7.62 మీ॥లు - రోడ్డు. ఉత్తరం: అ.59.0లు లేక 17.98 మీ॥లు - పూర్వం మొగద సత్యనారాయణ గారి ఆస్తి, ప్రస్తుతం దువ్వూరి సూర్యకాంతం గారి డోరు.నెం.2-36-12/3రు బిల్డింగు. దక్షిణం: అ.59.0లు లేక 17.98 మీ॥లు-పూర్వం వేరెళ్ళ అప్పన్న గారి బిల్డింగు, ప్రస్తుతం వరిమి శ్రీ వీర వెంకట భాస్కర రంగసత్య గారి డోరు.నెం.2-1-73/4రు బిల్డింగు. అందలి సమస్త యీజిమెంటు హక్కులతో సహా..

G. M. BASHA
K.R.V.BHADRA RAJU
CH.S.V.V. SESHAVATARAM,
Advocates, D.NO.14-1-17, Opp Ananda Bharathi, Cinema Road, Kakinada Cell: 9866947670

పంచారు.. మిగిలినవి వదిలేశారు

తుపాను పునరావాస కేంద్రాల్లో బాధిత కుటుంబాలకు పంపిణీ చేసేందుకు వాటర్ ప్యాకెట్లు తెచ్చారు. మిగిలినవి పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఇలా పడి ఉన్నాయి. కొన్నిరోజులు గడిస్తే ఇవి వినియోగానికి పనికిరావు. కార్మికులకైనా ఇస్తే ప్రయోజనం ఉంటుంది. తుపాను ఖర్చులకు లెక్కలుండవు అనటానికి ఇది నిదర్శనంగా ఉంది.

– న్యూస్‌టుడే, బాలాజీచెరువు

సిబ్బంది లేక ఇబ్బంది

అనారోగ్యంతో కాకినాడ జీజీహెచ్‌కు ఆటోలో నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధుడిని ఆస్పత్రికి తీసుకొచ్చారు. సిబ్బంది లేకపోవడంతో బంధువులే వీల్‌ఛైర్‌పై ఎక్కించుకుని వార్డుకు తరలించారు. అత్యవసర విభాగం వద్ద గట్టు ఎక్కించడం రాకపోవడంతో ఇక్కట్లు పడ్డారు. ఆయా వార్డులు వద్ద సిబ్బందిని పెంచాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

స్వచ్ఛతే ధ్యేయం

శశికాంత్‌నగర్‌లోని వీఎస్ లక్ష్మీ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. శశికాంత్‌నగర్, వలసపాకల తదితర ప్రాంతాల్లో వీధులు, పాఠశాలలు, దేవాలయ ప్రాంగణాలను శుభ్రం చేసి చెత్తను తొలగించారు. అనంతరం 'శుభ్రతే సేవ-పరిశుభ్రమైన గ్రామం మన లక్ష్యం' అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

క్రీడోత్సాహం

డీఎస్ఏలో కాకినాడ డివిజన్‌స్థాయి క్రీడా పోటీలు శనివారం నిర్వహించారు. అండర్-14, 17 బాలబాలికలకు చదరంగం, షటిల్, యోగా తదితర క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. సుమారు 300 మంది క్రీడాకారులు హాజరవగా, సుమారు 50 మందిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశామని కాకినాడ డివిజన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ లంకా జార్జి తెలిపారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

ఎస్పీకి అభినందన

మసీదు సెంటర్ (కాకినాడ): మొంథా తుపాను నేపథ్యంలో జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అత్యుత్తమ సేవలు అందించారని రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ సభ్యులు గట్టి సత్యనారాయణ, బీజేపీ నాయకులు కొనియాడారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. పైడా వెంకటనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ కొండేటి గంగాధర్, కర్రి రాజు, మధుసూదనరావు, నూకరాజు, శ్రవణ్‌కుమార్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు వైద్య పరీక్షలు

కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ పద్మశ్రీ, సిబ్బంది

కలెక్టరేట్, కాకినాడ నగరం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సఖి సురక్ష కార్యక్రమం ద్వారా డ్వాక్రామహిళలకు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ప్రారంభించారు. స్థానిక భానుగుడి కూడలిలోని పాత మీ-సేవ కేంద్రం, అన్నమ్మఘాటీ వద్ద ఉన్న సామాజిక భవనంలో తొలిరోజు 700 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో 2,729 మంది మహిళలకు వీటిని నిర్వహించాలని లక్ష్యంగా చేసుకున్నారు. ఆది, సోమవారాల్లో పాత మీ-సేవా కేంద్రంతో పాటు పర్లోపేటలోని సామాజిక భవనంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని మెప్మా పీడీ బి.ప్రియంవద తెలిపారు. టీపీఆర్వో శైలజ, సిటీ మిషన్ మేజనేరు డేగల వెంకటరాజు, జీవనోపాధుల అధికారి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మలేరియా ఇన్‌ఛార్జి అధికారిగా ప్రభాకర్

ప్రభాకర్‌కు మొక్కను అందజేస్తున్న సబ్ యూనిట్ అధికారులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లా మలేరియా ఇన్‌ఛార్జి అధికారిగా డా.ఇంజేటి ప్రభాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఇక్కడ పనిచేసిన డా.విల్సన్ కాకినాడ పోర్టు వైద్యాధికారిగా నియమితులయ్యారు. ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో పారిశుద్ధ్య చర్యలు, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా అమలు చేయాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అవహన కల్పిస్తామని పేర్కొన్నారు. సబ్ యూనిట్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్బన్ ఎంఈవో-Iగా సుబ్బారావు

కాకినాడ నగరం: కాకినాడ అర్బన్ మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో)-1గా తాడి సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు. పిఠాపురం ప్రభుత్వ బీఎంఆర్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంటుగా పనిచేస్తున్న ఆయనను ఎంఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయనను పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు కలిసి అభినందించారు.

వైభవంగా క్షీరాబ్ది ఏకాదశి పూజలు

గాంధీనగర్: కార్తికమాసం క్షీరాబ్ది ఏకాదశి పర్వదినం సందర్భంగా నగరంలో వైష్ణవ ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. జగన్నాథపురం, గాంధీనగర్, వేంకట్‌నగర్, టూటౌన్, గొడారిగుంట మూడుగుళ్ల సెంటర్‌లోని తదితర ప్రాంతాల్లోని వేంకటేశ్వరస్వామి ఆలయాలు, మెయిన్‌రోడ్డులోని రామాలయంలో స్వామివారికి లక్ష తులసీ అర్చనలు జరిగాయి. దేవాలయం వీధిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఈనెల 17వరకూ నిర్వహించే చిన్న రజిత దశావతార అలంకరణలు ప్రారంభమయ్యాయి. స్వామి శనివారం మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

గొడారిగుంటలో భూసమేత వేంకటేశ్వరస్వామి

టూటౌన్ కల్యాణ వేంకటేశ్వరుని లక్ష తులసీ పూజలు

మత్స్యావతారంలో వేణుగోపాలస్వామి

శ్రీయువసేన సహాయనిధికి ఎంపీ రూ.లక్ష విరాళం

గాంధీనగర్, న్యూస్‌టుడే: శ్రీయువసేన సహాయ నిధి ద్వారా పేద విద్యార్థుల చదువు కోసం ఉపయోగించాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. తన కార్యాలయ సిబ్బంది నున్న దొరబాబు, చక్రిల చేతుల మీదుగా శనివారం సంస్థ వ్యవస్థాపకుడు సతీష్, అంబికా రెస్టారెంట్ నిర్వాహకులు కోన సతీష్, ప్రశాంతిలకు అందజేశారు. సభ్యులు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న ఎంపీ కార్యాలయ ప్రతినిధులు

క్రీడా పోటీలు ప్రారంభం

కాకినాడ నగరం: గాంధీనగర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల క్రీడ (స్కూల్ గేమ్స్)పోటీలను ప్రధానోపాధ్యాయుడు పీవీ సత్యనారాయణరాజు, విద్యా కమిటీ ఛైర్మన్ ఏ.శ్రీనివాస్ ప్రారంభించారు.

విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: విద్యార్థులు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని కాకినాడ ట్రాఫిక్ సీఐ ఎన్.రమేష్ అన్నారు. శనివారం కాకినాడ, వెంకట్‌నగర్, ప్రగతి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం, ఈవ్‌టీజింగ్‌పై డిజిటల్ తరగతుల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు, బంధువులకు తెలియజేయాలన్నారు. చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడపరాదని చెప్పారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్, మద్యం తాగి నడపటం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎస్సై శంకర్‌రావు, ట్రాఫిక్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పార్కుల ప్రైవేటీకరణ తగదు

నిరసన తెలుపుతున్న గాంధీనగర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ప్రజలకు ఆహ్లాదాన్ని ఇస్తూ నిత్యం వాకింగ్, వ్యాయామాలు, యోగా వంటి వాటికి ఉపయోగించే పార్కులను ప్రైవేటీకరించడం తగదని గాంధీనగర్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం గాంధీనగర్ పార్కు వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్, యోగా సభ్యులు నిరసన తెలియజేశారు. సురేష్‌కుమార్ మాట్లాడుతూ పబ్లిక్ పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే సామాన్య, మధ్య తరగతి ప్రజలకు వాటిని దూరం చేయడమేనన్నారు. వెంటనే అధికారులు తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, గోడి వెంకట, వైస్ ప్రెసిడెంట్ తోకల ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

క్షీరాబ్ది ద్వాదశి శుభాకాంక్షలతో...
శ్రీసాయి చేనేత కాటన్ & సిల్క్ ఎక్స్‌పో
(ప్రదర్శన మరియు అమ్మకము)
కస్టమర్ల ఆదరణ మేరకు నవంబరు 10 (2025) వరకు పొడిగించడమైనది.
SRMT మాల్ ఎదురుగా ఓపెన్ గ్రౌండ్, సర్పవరం జంక్షన్, కాకినాడ
10 to 30% Discount
గద్వాల్ పట్టు శారీస్ • బెనారస్ పట్టు చీరలు • వెంకటగిరి పట్టు చీరలు • భాగల్‌పూర్ శారీస్ • పోచంపల్లి శారీస్ డ్రస్ మెటీరియల్స్ & టాప్స్ • చందేరి సిల్క్ శారీస్ • కాంత వర్క్ శారీస్ • ఉప్పాడ పట్టు శారీస్ • గద్వాల్ కాటన్ శారీస్ • నారాయణపేట శారీస్ • మంగళగిరి శారీస్ • జైపూర్ బెడ్‌షీట్స్ • టవల్స్, లుంగీలు • కలంకారి శారీస్ • మంగళగిరి కాటన్ • 1 గ్రా. జ్యువెలరీ • హైదరాబాద్ పెర్ల్స్ జ్యువెలరీ
పలు రాష్ట్రాల నుండి తయారుచేసిన చేనేత వస్త్రాల తయారీ ధరలకే అమ్మకాలు
మా వద్ద పాత పట్టు చీరలు, జరీ చీరలు కొనబడును

స్వచ్ఛంద పదవీ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ లకనం మూర్తి గారు, M.Com.
G.S.T.O (ST), A.C.T.O. (Gazetted)
మరియు రచయిత, జోక్స్, కథలు-కాకినాడ
33 సం॥లుగా వాణిజ్య పన్నుల శాఖలో విధి నిర్వహణలో విశిష్ట సేవలందించి అందరి మన్ననలను పొంది ది.31-10-2025 న మా తండ్రి గారైన
శ్రీ లకనం మూర్తి గారు
స్వచ్ఛంద పదవీ విరమణ సందర్భముగా హృదయపూర్వక శుభాకాంక్షలు
భార్య: లకనం రామలక్ష్మి, B.A.
కుమారులు:
లకనం తిరు వెంకటేశ్వర్లు, M.Tech (Software)
లకనం లలితాద్రిత్య వెంకటేశ్వర్లు, B.Tech (Software)

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

మా ఊరి సమస్య: మళ్లీ జనావాసాలపై నల్లబూడిద

పెద్దాపురం, న్యూస్‌టుడే: శీతాకాలం వస్తుందంటే పెద్దాపురం పట్టణవాసులు హడలిపోతుంటారు. ఈ సీజన్‌లో గాలి వీచినప్పుడల్లా ఇళ్లు, మొక్కలపై నల్లటి బూడిద రేణువులు పడుతుంటాయి. ద్విచక్ర వాహనదారుల కళ్లలో పడి యాతన పడుతుంటారు. వస్త్రాలు, ఇళ్లను పదేపదే శుభ్రం చేసుకోవాలి. దాంతో వ్యయప్రయాస తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. పెద్దాపురం నుంచి వడ్లమూరు వెళ్లే దారిలోని రెండు పరిశ్రమలకు చెందినవారు ఊక, ఆయిల్‌పామ్ వ్యర్థాలను బాయిలర్లు మండించడానికి వినియోగిస్తారు. ఆ నల్లటి బూడిదను నిర్వహించకుండా.. బయటకు వదిలేయడంతో సమస్య నెలకొంటోంది. చర్యలు తీసుకుంటామని ఆర్డీవో శ్రీరమణి తెలిపారు.

శివలింగ దర్శనం

గొల్లప్రోలు: గొల్లప్రోలు గాంధీనగర్‌లోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శాఖలో ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి 25 అడుగుల దివ్య శివలింగ దర్శనం ప్రారంభమవుతుందని కాకినాడ జోన్ ఇన్‌ఛార్జి రజని తెలిపారు.

సమాచారం: 3న విద్యుత్తు ఉండదు..

పెద్దాపురం: పట్టణంలోని ఉపకేంద్రంలో ఈ నెల 3న వార్షిక మరమ్మతులతో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు ఉండదని ఈఈ ప్రభాకర్ శనివారం తెలిపారు. పాతపెద్దాపురం, దర్గాసెంటర్, చేపలవీధి, తాడితోట, కుమ్మరవీధి, నాగేశ్వరరావువీధి, పాతబస్టాండ్, వర్జులవారివీధి, మెయిన్‌రోడ్డు, కొత్తపేట, సత్తిరెడ్డిపేట, నువ్వులగుంట, గోలివారివీధి, మరిడమ్మ, అంకయ్యపేట, సుబ్బయమ్మపేటవాసులు గమనించాలన్నారు.

ముంపు కట్టడి..

పిఠాపురం: పిఠాపురంలోని జగ్గయ్యచెరువు ప్రాంతంలో వర్షాలకు ఇటీవల ముంపు ఏర్పడింది. దాంతో నివారణ చర్యలు చేపట్టారు. సమస్యను జనసేన నాయకులు బాలిపల్లి రాంబాబు, పోలిశెట్టి శేఖర్, కావడి పోశయ్య, బండి రవి తదితరులు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దాంతో పొక్లెయిన్లతో కాలువలు శుభ్రం చేశారు.

రక్షణ చర్యలు

గొల్లప్రోలు: ఏలేరు వరద తగ్గిన వెంటనే రక్షణ చర్యలు చేపడతారని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఏలేరు కాలువలకు పడిన గండ్లు, మునిగిన పొలాలను నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. గొర్రిఖండి పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. రాపర్తిలో రైతులతో మాట్లాడారు. నానిబాబు, ప్రసన్నకుమార్ వెంట ఉన్నారు.

పనుల పరిశీలన

గొల్లప్రోలు: గొల్లప్రోలులో త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపడుతున్నట్లు నగర పంచాయతీ ఇన్‌ఛార్జి కమిషనర్ అలీషా తెలిపారు. దేవునిగుడి రామాలయం పక్కన సిమెంటురోడ్డు నిర్మాణాన్ని శనివారం పరిశీలించారు. రూ.కోటితో 27 పనులు మంజూరుకాగా ఇప్పటికి 14 పూర్తి చేసినట్లు తెలిపారు. నాయకులు సుబ్బారావు, మాణిక్యం పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

పెద్దాపురం: పట్టణంలోని మూడో వార్డులో శనివారం పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఎమ్మెల్యే చినరాజప్ప ముఖ్యఅతిథిగా పలువురికి అందించారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. పురపాలిక కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రాజాసూరి బాబురాజు, సత్యనారాయణ, వీరబాబు, ఆరిఫ్ ఆలీ, సతీష్, శ్రీను, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సేవలకు ప్రశంస

తాళ్లరేవు: తాళ్లరేవు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని క్లబ్ జిల్లా గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు అన్నారు. తాళ్లరేవులో నిర్వహించిన వల్లీబాబు జయంతి వేడుకలకు జిల్లా గవర్నర్ దంపతులు హాజరయ్యారు. క్లబ్‌కు ఉత్తమ సేవా పురస్కారానికి అందించారు. అనంతరం సభ్యులు వారిని సత్కరించారు. పేరయ్యరాజు మాజీ మంత్రి చిక్కాల తదితరులు పాల్గొన్నారు.

తీరిక.. క్షేమమే కోరిక..

ఆదివారం ప్రత్యేకం

✦ పిఠాపురం మండలం మల్లాంలో నెల క్రితం గ్యాస్ లీకై అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులు వెంటనే 108లో ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాలతో బయటపడ్డారు.

మల్లాంలో గ్యాస్ ప్రమాదానికి గురైన బాధితుడు

✦ కుమారపురంలో ఇటీవల విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో తెల్లవారుజామున ఇంట్లో మంటలు వ్యాపించాయి. ఉపకరణాలు కాలిపోయాయి. కొద్దిలో పెను ప్రమాదం తప్పింది.

● కాకినాడ గ్రామీణం తిమ్మాపురంలోని మారుతి నగర్‌లో నెల క్రితం విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో 50 ఇళ్లలో ఉపకరణాలు కాలిపోయి ప్రమాదం జరిగింది.

● సామర్లకోటలోని చిన్న వీధిలో ఓ మహిళ గ్యాస్ పొయ్యిపై వంట చేస్తూ ప్రమాదానికి గురవ్వగా శరీరం కాలిపోయింది.

- ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు ప్రతి ఇంటిలోనూ పొంచి ఉంటాయి. ఆదివారం కాస్త తీరిక దొరుకుతుంది. ఆ సమయాన్ని వెచ్చించి ఇంటిలో ప్రమాదకర పరిస్థితులను చక్కదిద్దుకుంటే అందరూ క్షేమంగా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణ నియోజకవర్గాల్లో ఆదివారం ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతోపాటు సాధారణ కూలీలు కూడా అధిక శాతం సెలవు తీసుకుంటారు. ఈ రోజున కాస్త ఇంటి గురించి పట్టించుకుంటే బాగుంటుంది. కాస్త వ్యాయామం, ఇంటి ఆవరణ శుభ్రం, వంట గది సర్దుకోవడం, గ్యాస్, విద్యుత్తు ఉపకరణాలు ఏ స్థితిలో ఉన్నాయో పరిశీలించుకుని, తగిన జాగ్రత్తలు తీసుకుంటే కుటుంబమంతా ఆనందంగా ఉండవచ్చు.

ఘటనలకు ఆస్కారం ఇలా..

- ✦ వర్షాల నేపథ్యంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం అధికం.
- ✦ గాలులకు సర్వీసు విద్యుత్తు వైర్ల వద్ద రాపిడికి మంటలు ఏర్పడవచ్చు.
- ✦ సంవత్సరాల క్రితం రీవైండింగ్ చేసిన ఫ్యాన్లు మిక్సీలతో జాగ్రత్తగా ఉండాలి.
- ✦ చెమ్మగా ఉన్న గోడల్లోని తీగలతో విద్యుత్తు ప్రసరించవచ్చు.
- ✦ సిలిండర్, రెగ్యులేటర్, పొయ్యి వద్ద గ్యాస్ లీకయ్యే పరిస్థితులు ఉంటాయి.

వివరాలు ఇవీ..

నియోజకవర్గం	గ్యాస్ కనెక్షన్లు	విద్యుత్తు సర్వీసులు
పిఠాపురం	1,42,603	94,464
పెద్దాపురం	1,10,000	88,531
కాకినాడగ్రామీణం	1,22,300	85,000

వర్షాకాలంలో ప్రమాదాలు

ప్రస్తుతం శీతాకాలంలోకి వచ్చినా వర్షాలు ఉంటున్నాయి. ఇళ్లలో విద్యుత్తు స్విచ్ బోర్డులు, వైరింగ్, సర్వీసు వైరు ఏ విధంగా ఉన్నాయో సరిచూసుకోవాలి. ఇస్త్రీ పెట్టె బాలేకుంటే విద్యుదాఘాతం తప్పదు. రూ.లక్షలు ఖర్చుచేసి ఇల్లు కట్టుకునేవారు నాసిరకం విద్యుత్తు, గ్యాస్ ఉపకరణాలు వాడకపోవడం మంచిది.

- ఆర్.ఆర్.శ్రీనివాస్, డీఈ, పిఠాపురం

బాగోకపోతే మార్చేయండి..

గ్యాస్ స్టౌ రెగ్యులేటర్, పైపు బాగోకపోతే మార్చాలి, వంట అయిపోగానే రెగ్యులేటర్ ఆపేయాలి. గ్యాస్ లీకైనప్పుడు గదిలో ఫ్యాన్లు, స్విచ్‌లు వెయ్యకూడదు, ఆపకూడదు. పొయ్యి దగ్గర అగ్గిపెట్టెలు, బాణసంచా తదితర పేలుడు సామగ్రి ఉంచొద్దు. తలుపులు, కిటికీలు మూసేసిన ఇంటిలో వంట శ్రేయస్కరం కాదు. ఒక వేళ గ్యాస్ లీకైనా బయటకు వెళ్లేలా వెంటిలేషన్ ఉండాలి.

- డి.రామకృష్ణరాజు, ఎస్ఎఫ్‌వో

పొట్టి శ్రీరాములుకు నివాళి

గొల్లప్రోలులో చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రతినిధులు

గొల్లప్రోలు: ఆంధ్ర రాష్ట్రం కోసం అమరణ దీక్షతో ప్రాణార్పణ చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని వాసవీ క్లబ్ ప్రతినిధులు, మండల ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లప్రోలులో శనివారం శ్రీరాములుకు నివాళి అర్పించారు. నానాజీ, గోపాలకృష్ణ, సుబ్బారావు, శివగణేష్, సూర్యనారాయణ, కృష్ణ, కామేశ్వరరావు, సూర్యనారాయణ, చంటిబాబు, వీరరాఘవులు, లచ్చన్న, సురేష్ పాల్గొన్నారు. ✦ సర్పవరం: తిమ్మాపురం అక్నూ కాకినాడ పీజీ క్యాంపస్‌లో శనివారం ప్రిన్సిపల్ ప్రశాంతిశ్రీ తదితరులు నివాళి అర్పించారు. ✦ సామర్లకోట: పట్టణంలోని మఠం సెంటర్ పార్కులోని విగ్రహానికి ఎమ్మెల్యే చినరాజప్ప పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పింఛన్లు పంచారు. మణికుమారి, శ్రీకాంత్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణశాస్త్రి ఊరిలో వేడుక

సామర్లకోట గ్రామీణం: భావ కవితా చక్రవర్తి దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి వేడుకలు చంద్రంపాలెంలో శనివారం నిర్వహించారు. కృష్ణశాస్త్రి ఛారిటబుల్ ట్రస్టు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. దేవులపల్లి స్వగ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

కార్తికం.. ఆధ్యాత్మిక పరవశం

కొత్త కోరింగలో వేణుగోపాలస్వామి

పుష్పాలంకరణలో భావనారాయణస్వామి

పిఠాపురం: పిఠాపురంలోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక కల్యాణోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం ఉదయం మహిళా భక్త సమాజ బృందం ఆధ్వర్యంలో కల్యాణ అలంకరణ, పసుపు దంచే కార్యక్రమం, గ్రామోత్సవం, మండపారాధన, మహాసంకల్పం పూజలు నిర్వహించారు. ఈవో శ్రీరాములు, ఆలయ అభివృద్ధి సేవాసమితి సభ్యులు కల్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించారు. ● పిఠాపురం: పాదగయ క్షేత్రంలో కార్తిక శుద్ధ ఏకాదశి పూజలు జరిగాయి. ఈవో కాట్నం జగన్మోహన్‌శ్రీనివాస్ పర్యవేక్షించారు. ● తాళ్లరేవు: కేశవపురం, పాత, కొత్త కోరింగలలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ● పెదపూడి: సంపరలోని వేంకటేశ్వరస్వామికి కల్యాణం, గ్రామోత్సవం నిర్వహించారు. ● జి.మామిడాడలో మణికంఠస్వామి పేటతుళ్లి మహోత్సవం నిర్వహించారు. ● సామర్లకోట: భీమేశ్వరాలయంలో తూర్పుగోదావరి జిల్లా డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు, కాణిపాకం వినాయకస్వామి ఈవో కిషోర్‌లు కుటుంబ సభ్యులతో వచ్చి పూజలు చేశారు. ● సర్పవరం: సర్పవరం భావనారాయణస్వామి, తూరంగా తూరంగేశ్వరస్వామి తదితర ఆలయాల్లో ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. ● గొల్లప్రోలు: గొల్లప్రోలు, దుర్గాడ, చేబ్రోలు శివాలయాల్లో నిర్వహించారు. దుర్గాడ శివాలయంలో 27వ సప్తాహ మహోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి.

పసుపు దంచుతున్న మహిళలు

ఎంపీడీవోగా శ్రీనివాస్ బాధ్యతలు

కరప: కరప మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జె.శ్రీనివాస్ శనివారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

తొక్కిసలాట విషాదకరం

పిఠాపురం: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో భక్తుల మృతి ఘటన విషాదకరమని విశ్వహైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, మణికుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

యాప్‌తో పరిష్కారం

సామర్లకోట: పట్టణ పరిధిలోని ప్రజలు మరిన్ని సేవలు పొందేందుకు, సమస్యల పరిష్కారం నిమిత్తం రూపొందించిన పురమిత్ర యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని పురపాలిక కమిషనర్ శ్రీవిద్య శనివారం పేర్కొన్నారు.

తగ్గని వరద.. తప్పని బాధ

గొల్లప్రోలు: ఏలేరు కాలువకు పడిన గండి

ఉప్పాడలో మత్స్యకార మహిళలతో మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

గొల్లప్రోలు, పిఠాపురం, కొత్తపల్లి, కరప: ఏలేరు రిజర్వాయర్ నుంచి విడుదలయ్యే అదనపు నీటితో గొల్లప్రోలులో కాలువలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. గట్లకు పడిన గండ్ల నుంచి నీరు పంట పొలాల్లోకి ప్రవహిస్తోంది. గొల్లప్రోలు శివారు గొర్రిఖండి దగ్గర గట్టు కోతకు గురైంది. సూరంపేట మార్గంలో వరద ఉంది. తాటిపర్తి పుంతరోడ్డుపై వాహనాల రాకపోకలు నిలిపివేశారు. ✤ పిఠాపురం పరిధిలోని గొర్రిఖండి కాలువకు పలుచోట్ల గండ్లు పడ్డాయి. నీరంతా పొలాల్లో చేరుతోంది. మాధవపురం, ఇల్లింద్రాడ ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ✤ మత్స్యకారులకు అండగా భారతీయ చైతన్య యువజన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత రామచంద్రయాదవ్ అన్నారు. తుపాను బాధిత ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల్లో ఆయన పర్యటించారు. మత్స్యకారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మత్స్యకార గ్రామాల్లో తుపాను బాధితులకు బీసీవై పార్టీనుంచి ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం అందిస్తామన్నారు. ✤ తుపాను, వరదల కారణంగా నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైకాపా ఇన్‌ఛార్జి వంగా గీత కోరారు. శనివారం పిఠాపురం మండలంలోని మాధవపురం, ఇల్లింద్రాడలో మునిగిన పొలాలను ఆమె పరిశీలించారు. ✤ కాజులూరు: రైతులకు పరిహారం వెంటనే అందించాలని కాకినాడ జిల్లా కౌలురైతు సంఘం కార్యదర్శి వల్లు రాజుబాబు డిమాండ్ చేశారు. శనివారం చేదువాడ, గొల్లపాలెం, శీల తదితర గ్రామాల్లో పర్యటించారు. ✤ పంటలు దెబ్బతిన్న రైతులను కూటమి ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని తెదేపా నాయకుడు వెంకట ప్రభాకర్ తెలిపారు. శనివారం కరప మండలం అరట్లకట్ల, గొడ్డడిపాలెం, కొరిపల్లె, జడ్.భావవరం తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రకాష్‌గౌడ్, సతీష్, శ్రీనివాస్, ముత్యాలరావు, గోపాలకృష్ణ, సత్తిబాబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంట నగదు సంతోషం

తాళ్లరేవు: మండలంలోని 17 పంచాయతీల్లో శనివారం మధ్యాహ్నానికి 10,407 మందికి పింఛన్లు అందించామని ఎంపీడీవో లక్ష్మణరావు తెలిపారు. నాయకులు వెంకటరమణ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు. ● కాజులూరు: తెదేపా నేత వాసంశెట్టి సత్యం కోలంక, కుయ్యేరు గ్రామాల్లో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

బహిరంగంగా మద్యం తాగొద్దు

పెద్దాపురం: పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో ఆకతాయిలు మద్యం తాగితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై మౌనిక హెచ్చరించారు. రాత్రుళ్లు గస్తీ ఉంటుందన్నారు.

WANTED
HOSPITAL STAFF
For Triveni Super Speciality Dental Hospital, Kakinada
1) Computer Operator-1
Experience in MS Office & Photoshop
2) GNM Nurse-2 : Min.2 Yrs. Exp.
3) PRO: Any Degree/ PG MBA
TRIVENI Super Speciality Dental Hospital & Implant Centre
Venkat Nagar, KAKINADA
91770 87777

కరపత్రాల ఆవిష్కరణ

తాళ్లరేవు: ప్రభుత్వ వైద్య కళాశాలల పీపీపీ విధానం సరికాదని వైకాపా నేతలు పొన్నాడ సతీష్ కుమార్, పితాని బాలకృష్ణ అన్నారు. చొల్లంగిలో శనివారం జరిగిన సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: ఉప్పాడ పాత మార్కెట్ సెంటర్‌లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - సుబ్బలక్ష్మి

పరిష్కారం: కార్యదర్శి శ్రీనివాసరావు సిబ్బందిని పంపి చెత్తను తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: పిఠాపురంలోని జగ్గయ్యచెరువులో డ్రెయిన్లు అధ్వానంగా ఉన్నాయి. దుర్వాసన భరించలేకపోతున్నాం. - రాంబాబు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ కార్మికులతో ఆ ప్రాంతంలో కాలువలు శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: స్థానిక యానాదుల గూడెం కాలనీకి వెళ్లే దారిలో చెత్త కుప్పలు తొలగించలేదు. దుర్వాసన వస్తోంది. -రాజు, పెద్దాపురం

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా తొలగింపు చర్యలు తీసుకున్నారు.

– న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: సర్పవరం పంచాయతీ గాంధీనగర్‌లోని మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - ప్రకాశరావు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, సర్పవరం

సమస్య: చేబ్రోలు చల్లావారివీధిలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి రాజుకు చెప్పగా వెంటనే సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

తీరంలో గుర్తుతెలియని మృతదేహం

కొత్తపల్లి: యు.కొత్తపల్లి మండలం కోనపాపపేట వద్ద సముద్ర తీరానికి గుర్తుపట్టలేని స్థితికి చేరిన కుళ్లిపోయిన పురుషుడి మృతదేహం కొట్టుకొచ్చింది. శనివారం ఉదయం రాళ్లలో ఇరుక్కుని ఉన్న మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి పంచనామా నిర్వహించి ఖననం చేశారు. తుపానుకు కొట్టుకొచ్చినట్టు ప్రాథమిక విచారణలో గుర్తించారు. కేసు నమోదు చేశామని ఎస్సై వెంకటేష్ తెలిపారు.

రైలు ఢీకొని 30 గొర్రెల మృతి

గొల్లప్రోలు: గొల్లప్రోలు శివారున శనివారం సాయంత్రం విశాఖ వైపు వెళ్లే రైలు ఢీకొని పొలాల నుంచి వస్తున్న మందలో 30 గొర్రెలు మృతి చెందాయి. మరో పది తీవ్రంగా గాయపడ్డాయి. వాటికి బీమా లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయానని, ప్రభుత్వం ఆదుకోవాలని వాటి పోషకుడు గొర్ల వెంకటరమణ కోరుతున్నారు.

పుంత.. సౌకర్యమే అంతా..!

పిఠాపురం మండలం నరసింగపురంలో పుంతదారులు అభివృద్ధి చెందాయి. ముఖ్యంగా జగనన్నకాలనీకి వెళ్లే మార్గంలో రూ.13.20 లక్షలు, ఆ పక్కనే శ్మశానవాటికకు వెళ్లేందుకు రూ.14 లక్షలతో రోడ్లు నిర్మించారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో సౌకర్యం కలగడంపై ప్రజలు సంతోషిస్తున్నారు. బెర్మ్‌లు వేయాల్సి ఉందని ఏఈ నూకరాజు అన్నారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

రహదారి పక్కన చెత్త తొలగింపు

స్పందనకు వందనం

గొల్లప్రోలు శివారున రహదారుల పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ మినీ జేసీబీతో నిర్వహించారు. దారి పక్కన భారీగా చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తున్న సమస్యపై ఈ నెల 29న 'ఈనాడు'లో చెత్త.. ఇలా పేరుకుపోయింది. శీర్షికతో ప్రచురితమైన చిత్ర కథనానికి స్పందించారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

విద్యార్థుల ప్రతిభ

పిఠాపురం: పిఠాపురంలో 8 నుంచి పదో తరగతి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు శనివారం నిర్వహించారు. బి.మానస(నాగులాపల్లి), కె.అమూల్య(చేబ్రోలు), కె.భవ్యశ్రీ(గొల్లప్రోలు) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. మల్లాం పాఠశాల విద్యార్థిని లోహితసత్యశ్రీ వక్తృత్వంలో గెలవగా ఎంఈవోలు శ్యాంబాబు, నారాయణదాసు, హెచ్ఎం మురళి అభినందించారు.

శ్రీ మండేశ్వర & శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల దేవస్థానం
ఇంద్రపాలెం గ్రామం, కాకినాడ రూరల్ (మ), కాకినాడ జిల్లా

టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్(మ), ఇంద్రపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మండేశ్వర & శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల దేవస్థానం సంబంధించిన ఈ దిగువ తెలిపిన షాపులకు 01-12-2025 నుండి 30-11-2028 వరకు అనగా 3 సంవత్సరముల కాలపరిమితికి నెల ఒక్కింటికి లైసెన్సు హక్కునకు ది.13-11-2025 ఉదయం గం.10.30 లకు శ్రీ స్వామివారి దేవస్థానం వద్ద శ్రీ తనిఖీదారు, దేవదాయ శాఖ, కాకినాడ వారి సమక్షమున టెండర్ కమ్ బహిరంగ వేలం జరుపబడును.

వివరములు

వ. నెం.	షాపు నెం.	డోర్ నెం.	విస్తీర్ణం	గది స్వభావం	ప్రథమ ధరావతు రూ.లు
01	షాపు1	1-1-13	8.6'x7' అడుగులు	పై కప్పు	
02	షాపు2	1-1-13	8.6'x7' అడుగులు	సిమెంట్	రూ.10,000/-
03	షాపు3	1-1-13	8.6'x7' అడుగులు	రేకులతో	
04	షాపు4	1-1-13	8.6'x7' అడుగులు	నిర్మాణం	

బహిరంగ వేలంపాట షరతులు
1) ఈ బహిరంగ వేలం దేవదాయ ధర్మాదాయశాఖ అధికారుల సమక్షములో దేవదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల ఆమోదమునకు లోబడి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే నిర్వహించబడును. 2) సదరు బహిరంగ వేలం దేవదాయ ధర్మాదాయ శాఖ చట్టం 30/87 ద్వారా ప్రకారం జరుపబడుచున్నవి. 3) దేవస్థానంతో ఏవిధమైన లావాదేవీలు గానీ, ఏవిధమైన బకాయిలు ఉన్నవారు గానీ పాటలో పాల్గొనుటకు అర్హులు కారు. 4) మిగిలిన పాట షరతులు ఆఫీసు పనిచేయు కాలములో అడిగి తెలుసుకొనవచ్చును.
ఇంద్రపాలెం, జోగా సత్యనారాయణ
తేది: 31-10-2025. కార్యనిర్వహణాధికారి

ప్రకటన

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి మండలం, ఉప్పాడ గ్రామం, మెయిన్‌రోడ్డు, డో.నెం.11-78/1రు కాపురస్తులు (లేటు) పిల్లి రాజారావు గారి కుమారుడు పిల్లి ప్రవీణ్ కుమార్ గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని అనగా పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామ కాపురస్తులు బస్వా కొండబాబు గారికి కాకినాడ అర్బన్ మండలం, శాంతినగర్ కాపురస్తులు చెలికాని విజయ్ కుమార్ గారు ది.28-09-2024వ సం॥రం తేదీన స్వాధీన క్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం.4937/2024 (SRO సర్పవరం) ద్వారా వ్రాయించి యిచ్చిన దస్తావేజు ద్వారా బస్వా కొండబాబు మరియు చెలికాని విజయ్ కుమార్ గార్లు సదరు ఆస్తిని అమ్మజూపగా నా క్లయింటు కొనుగోలు చేయుటకు ఒక క్రయ అగ్రిమెంటు ఒప్పందం కుదుర్చుకొనియున్నారు. సదరు ఆస్తికి సంబంధించి లింక్ దస్తావేజు అయిన ది.03-05-1991తేదీగల క్రయ దస్తావేజు నెం.2133/1991 (SRO కాకినాడ) గల ఒరిజినల్ దస్తావేజు పోయినదని, సదరు విషయంపై చెలికాని విజయ్ కుమార్ గారు పిఠాపురం పట్టణం పోలీసు వారికి కంప్లయింట్ చేయగా, వారు దొరకలేదని 05-08-2024వ తేదీన నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్ కూడా ఇచ్చియున్నారు. కాగా నా క్లయింటు ఇప్పుడు సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని కుదువపెట్టి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC, కాకినాడ వారి వద్ద నుండి రుణము తీసుకొనుటకు నిర్ణయించుకొనియున్నారు.

కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోపు ఈ క్రింది అడ్రసుకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. లేనియెడల తదుపరి వచ్చు క్లయిములు నా క్లయింటును బైండు చేయజాలవు అని తెలియజేయడమైనది.

షెడ్యూలు: కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం సబ్-రిజిస్ట్రారులో చేరిన రమణయ్యపేట గ్రామ పంచాయితీకి చెందిన రమణయ్యపేట గ్రామం తాలూకు సర్వే నెం.12/2రు దాఖలా భూమిని ది గోదావరి ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ నెం.సి-766రు వారిచే ఎల్.పి. నెం.10/89రుగా డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే అప్రూవల్ కాబడిన లే-అవుటు ప్లాను దాఖలా ప్లాట్లులో ప్లాటు నెం.31రు తాలూకు 266.66 చ॥గ॥లు స్థలములో పడమర వైపు 173.33 చ॥గ॥లు లేక 144.92 చ॥మీ॥ల నివేశన స్థలము అందుల నూతనంగా నిర్మించిన ఇంకనూ డోరు నెంబరు ఎలాట్ కాని డో.నెం.1-219/18రు గల ఇంటికి సమీపంలో గల ఆర్.సి.సి. రూఫ్ డాబా ఇంటికి హద్దులు, కొలతలు: తూర్పు: అ.60.0లు లేక 18.28 మీ. - యీ ప్లాటు నెంబరులో బస్వా సింహాచలం మరియు బస్వా సత్య తేజస్వి గార్ల తాలూకు స్థలం, పడమర: అ.60.0లు లేక 18.28 మీ. - ప్లాటు నెం.30రు స్థలం, ఉత్తరం: అ.26.0లు లేక 7.92మీ. - ప్లాట్ నెం.23రు స్థలం, దక్షిణం: అ.26.0లు లేక 7.92మీ. - రోడ్డు. సదరు హద్దుల మధ్యస్థమైన 173.33 చ॥గ॥లు లేక 144.92 చ॥మీ॥ల నివేశన స్థలము అందుల ఇంకనూ డోరు నెంబరు ఎలాట్ కాని ఆర్.సి.సి. రూఫ్ డాబా ఇల్లు యావత్తు యీజిమెంటు హక్కులతో సర్వం సహా.

కాకినాడ K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
ది.01-11-2025 అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

నిర్మాణ దశలోనే నిలిచింది..

పిఠాపురం మండలం భోగాపురంలో దాదాపు అయిదేళ్లుగా ఆర్ఎస్‌కే(రైతు సేవా కేంద్రం) నిర్మాణ దశలోనే నిలిచిపోయింది. దాంతో రైతులకు ఎరువులు, విత్తనాలు, ఇతర సామగ్రి అందుబాటులో ఉండడం లేదు. సిబ్బంది కూడా వేరే చోట నుంచి విధులు నిర్వహిస్తున్నారు. ఏడీఏ స్వాతి ఆర్ఎస్‌కే పూర్తిచేయాలని ఉన్నతాధికారులకు తెలిపామన్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

శుభ్రతకు నోచుకోలేకుంది..

గొల్లప్రోలు శివారున బైపాస్ రోడ్డుపై వంతెన ఉన్న చోట ఫుట్‌పాత్ నిర్మించినా మురుగు నీటితో ఉండడంతో రాకపోకలు సాగించలేకపోతున్నామని పాదచారులు వాపోతున్నారు. వంతెనలపై ఫుట్‌పాత్‌లను వెంటనే శుభ్రపరచాలని పలువురు కోరుతున్నారు. ఈ మేరకు చర్యలు చేపడతామని ఎన్‌హెచ్ అధికారులు తెలిపారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

పరిసరం.. అధ్వానం

కాకినాడ గ్రామీణం నేమాంలో రహదారులకు ఇరువైపులా కలుపు మొక్కలు పెరిగిపోయి రాకపోకలకు గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మత్స్యకారకాలనీ నుంచి బీచ్ రోడ్డు పక్కన ముళ్ల కంపలు తగిలి వాహనదారులు గాయాలపాలవుతున్నారు. జేఈ గణేష్ మాట్లాడుతూ మొక్కలు తొలగించే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, సర్పవరం

అల్లుకుంది.. అపాయం

పెద్దాపురం పట్టణంలోని పాతబస్టాండ్(కృష్ణుడి గుడి ఎదురుగా) 11 కేవీ విద్యుత్తు స్తంభాన్ని పాదు అల్లుకుపోయింది. ఎంతగా అంటే విద్యుత్తు తీగెలు కనిపించనంతగా సమస్య నెలకొంది. అధికారులు తొలగింపు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. ఏఈ సుబ్బారావు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

దారి తీరు.. జారిపోరూ..!

గొల్లప్రోలు కొత్తకాలనీలో రోడ్లు తుపానుకు బురదమయంగా మారి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఈ కాలనీలో 2,100 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించగా, 600 మంది ఇళ్లు కట్టుకుని ఉంటున్నారు. కనీసం గ్రావెల్ రోడ్డయినా నిర్మించి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు. చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జి కమిషనర్ అలీషా తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

సిద్ధమవుతున్న హంస వాహనం

నేడు అన్నవరం సత్యదేవుని తెప్పోత్సవం

అన్నవరం: అన్నవరం సత్యనారాయణ స్వామి తెప్పోత్సవం ఆదివారం రాత్రి కొండ దిగువన పంపా సరోవరం వద్ద జరగనుంది. ఉదయం 8 గంటలకు గ్రామంలో సుబ్బరాయపురం సాక్షిగణపతి ఆలయం నుంచి సత్యజ్యోతిని ఊరేగింపుగా కొండపైకి తెస్తారు. సాయంత్రం 5.45 గంటల నుంచి 6.30 గంటల వరకు తులసీధాత్రి పూజ జరుగుతుంది. రాత్రి 7 గంటలకు స్వామి, అమ్మవార్లను హంస వాహనంపై ఉంచి పంపా రిజర్వాయర్‌లో మూడుసార్లు ఊరేగిస్తారు.

రైతుల నష్టాన్ని యాప్‌లో నమోదుచేయాలి

టి.రాయవరంలో వరి చేను పరిశీలిస్తున్న డీఏవో విజయ్‌కుమార్

ప్రత్తిపాడు: పంట నష్టపోయిన ప్రతి రైతు వివరాలను ఏపీఏఐఎమ్స్ యాప్‌లో నమోదు చేయాలని క్షేత్ర సిబ్బందిని జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ ఆదేశించారు. టి.రాయవరంలో పంటలను శనివారం పరిశీలించారు. తుపానుకు చాపల్లా పరుచుకున్న వరి చేనును చూశారు. నష్టాలను నమోదు చేయడంతో పాటు పంట రక్షణ చర్యల్లో రైతులకు చేదోడుగా నిలవాలని స్పష్టంచేశారు. మండల వ్యవసాయాధికారి జోకా అమృత జేడీ వెంట ఉన్నారు.

అన్నవరం.. భక్తజనం

అన్నవరం: అన్నవరం దేవస్థానం శనివారం భక్తులతో పోటెత్తింది. ఆలయ ప్రాంగణాలు, వ్రత మండపాలు, క్యూలైన్లు కిక్కిరిశాయి. మధ్యాహ్నం వరకు రద్దీ కొనసాగింది. కార్తిక ఏకాదశి పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి శుక్రవారం రాత్రికే కొండపైకి పెద్దసంఖ్యలో భక్తులు చేరుకున్నారు. తెల్లవారుజాము నుంచే వ్రతాలు, సర్వదర్శనాలు ప్రారంభించారు. ఉదయం 9 తర్వాత రద్దీ మరింత పెరిగింది. పశ్చిమరాజగోపురం, ఆలయ ప్రాంగణాలు, ప్రధానాలయం క్యూలైన్లు, వ్రతమండపాలను ఛైర్మన్ ఐ.వి.రోహిత్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇబ్బందులు లేకుండా అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈవో సుబ్బారావు కమాండ్ కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ, ఆలయ ప్రాంగణాల్లో పరిశీలించారు. అధికసంఖ్యలో 8 వేల వ్రతాలు జరిగాయి. ఆది, సోమవారాల్లో కూడా రద్దీ అధికంగా ఉంటుందని అంచనా వేస్తూ దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. బీ అన్నవరం సత్యనారాయణ స్వామిని దేవాదాయశాఖ ఆర్జేసీ వి.త్రినాథరావు శనివారం దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు మర్యాద పూర్వకంగా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. వ్రతమాచరించి, స్వామిని దర్శించుకున్న అనంతరం వేదపండితులు ఆశీర్వచనం గావించారు.

ఘనంగా సత్యదేవుని రథ సేవ

అన్నవరం: అన్నవరం సత్యదేవుని రథ సేవ శనివారం ఘనంగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను తిరుచ్చీపై ఆశీనులను చేసి ఊరేగించారు. వ్రతపురోహితుడు కోటమర్తి సత్యనారాయణ దంపతులు నిత్యాన్నదానానికి రూ.50 వేలు విరాళాన్ని ఈవో సుబ్బారావుకు అందించారు.

అన్నవరం: నిత్యాన్నదాన పథకానికి రాజమహేంద్రవరానికి చెందిన రామ్, మాణిక్యులు రూ.1.80 లక్షలు విరాళాన్ని శనివారం అందించారు.

రౌతులపూడి: రౌతులపూడిలో శ్రీఉమారామలింగేశ్వరస్వామి ఆలయం, నందనవనంలో శ్రీఉమావర్థిని నాగలింగేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో శనివారం భక్తులు పాల్గొన్నారు. ● ఎస్.పైడిపాల గ్రామంలో గౌరీ దేవి ఉత్సవాల్లో భాగంగా వేసిన వేషాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

గండేపల్లి: నాయకంపల్లి శివాలయంలో లక్షదీపార్చన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. శివలింగం, ఓం ఆకారాల్లో దీపాలు వెలిగించారు. వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు.

కిర్లంపూడి: ఏకాదశి పర్వదినం శనివారం రోజు రావడంతో విష్ణాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిల్లంగిలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామివారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు.

వైభవంగా అభయాంజనేయ విగ్రహ పునఃప్రతిష్ఠ

ప్రత్తిపాడు: చినశంకర్లపూడి గ్రామం వాయుపుత్రుని నామస్మరణతో మార్మోగింది. గ్రామస్థుల సమష్టిగా నిర్మించిన ఆలయంలో అభయాంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. టీడీపీ నాయకుడు ఏపూరి శ్రీను దంపతులు పండితులు పూజలు చేయించారు. ఎమ్మెల్యే సత్యప్రభ టీడీపీ పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్, జనసేన నాయకులు క్రాంతి, వైకాపా నాయకులు ముద్రగడ గిరిబాబు, ముదునూరి మురళీకృష్ణంరాజు ఆంజనేయుని దర్శించారు. పలువురు భూరి విరాళాలు అందజేశారు.

చినశంకర్లపూడిలో స్వామిని దర్శించిన రామచంద్రయాదవ్, క్రాంతి

ఎన్‌హెచ్ ఇలా.. రాకపోకలెలా..!!

అధికారుల్లో స్పందన కరవాయె..

గండేపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ప్రయాణం అంటే ప్రయాణికులు, వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రయాణం అంటే సాఫీగా, సులభతరం అనుకుంటే పొరపాటే. పెద్ద పెద్ద గుంతలు, తారు పెచ్చులూడి, ఇసుక, కంకర ఉండి జారుడుగా తయారై ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వీటి వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయని హైవే నిర్వాహకులు, పోలీసులకు తెలిసినా పట్టించుకోని పరిస్థితి. దీనిపై ప్రజాప్రతినిధులే అసహనం వ్యక్తం చేస్తూ ఆరోపణలు చేస్తున్నా తీరు మారడం లేదు.

జాతీయ రహదారిపై ప్రమాదకర పరిస్థితి ఇలా..

మండలం	కి.మీ.	కూడళ్లు
గండేపల్లి	16	8
జగ్గంపేట	3	2
కిర్లంపూడి	5	3
ఏలేశ్వరం	6	3
ప్రత్తిపాడు	7	4

రహదారిపై ప్రమాదకరంగా గుంతలు

నిర్వహణ అస్తవ్యస్తం..

గండేపల్లి మండలం మురారి నుంచి తుని వరకు 78 కి.మీ. మేర రహదారి నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. ప్రమాదకర కూడళ్లు 58కి పైగా ఉన్నా వీటి వద్ద హైవే నిర్వాహకులు, పోలీసుల మధ్య సమన్వయం కొరవడి తరచూ ప్రమాద ఘంటికలు మోగుతూనే ఉంటున్నాయి. ఐదేళ్లకోసారి కొత్తగా లేయర్ వేయాల్సి ఉన్నా లోపాలున్న చోట్ల తూతూమంత్రంగా మరమ్మతులతో మమ అనిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. లారీలు, ఇసుక ట్రాక్టర్లలో తరలించే కంకర, ఇసుక రహదారిపై ప్రమాదకరంగా జారిపడిపోతుంది. వాహనదారులు జారిపడుతున్నారు.

ఆర్నెళ్లకోసారి సర్వే..

గుంతలు పడినచోట్ల మరమ్మతులు చేస్తున్నాం. ఆర్నెళ్లకోసారి సర్వేచేసి అవసరమైనచోట్ల రోడ్డు వేస్తున్నాం. రహదారిపై కంకర, ఇసుక ఉన్నచోట సమాచారం అందిస్తే వచ్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాస్, ఇన్‌ఛార్జి మేనేజర్, రోడ్డు నిర్వహణ

సృజనకు పదును.. ప్రతిభకు పట్టం

'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో పోటీలు

చిత్రాలు వేస్తున్న విద్యార్థులు

తుని, న్యూస్‌టుడే: తుని పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో శనివారం 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. 'ప్రకృతి అందాలు' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొండలు, నదులు, పక్షులు, జంతువులతో అందమైన రంగుల చిత్రాలు వేశారు. కళాశాల అధ్యాపకులే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో ఎం.విమల (ప్రథమ), యు.అన్న జ్యోతి (ద్వితీయ), వి.అనూష (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ ఎం.రామకృష్ణ, అధ్యాపకులు ఎ.అమర్‌బాబు, బి.కుమార్‌రాజు, జి.తులసీ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్న విజేతలు

'ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు వైకాపాకు లేదు'

సూరంపాలెంలో పింఛన్లు అందిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

కోటనందూరు: టీజే నగరంలో పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దివ్య

రాచపల్లిలో పింఛను ఇస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

గండేపల్లి, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమం దిశగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు వైకాపాకు లేదని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. సూరంపాలెం గ్రామంలో శనివారం పింఛన్లు ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు కుంచే రాజా, క.చిట్టిబాబు, ఎంపీడీవో హరిక్రష్ణ, పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: రాచపల్లిలో ఎమ్మెల్యే సత్యప్రభ పింఛన్లు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు బుద్ధరాజు గోపీరాజు, అమరాది వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. మండలంలో 92 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయిందని ఎంపీడీవో కుమారబాబు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం దిశగా..

తుని గ్రామీణం: అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లని ఆ దిశగా ప్రభుత్వం పేదల ఆర్థిక అవసరాలు తీర్చడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించింది నట్లు ఎమ్మెల్యే దివ్య తెలిపారు. కోటనందూరు మండలం టీజే నగరంలో పింఛన్లు అందజేశారు.

కాకినాడ వెళ్లి దివ్యాంగుడికి అందజేత

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరం సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ కందా బుచ్చిరాజు మానవత్వాన్ని ప్రదర్శించారు. పట్టణానికి చెందిన గోర్సు వీర వెంకట ప్రసాద్ దివ్యాంగుడు. వారం కిందట రోడ్డు ప్రమాదంలో ప్రసాద్ గాయపడ్డాడు. కాకినాడ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దివ్యాంగుడికి వెల్ఫేర్ అసిస్టెంట్ బుచ్చిరాజు స్వయంగా వెళ్లి పింఛన్ సొమ్ము రూ.ఆరు వేలను అందించారు.

కాకినాడలో దివ్యాంగుడికి పింఛను అందిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి: డీఎస్పీ

గండేపల్లి: దేశాన్ని పేదరికం వైపు నడిపిస్తున్న అవినీతిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని డీఎస్పీ శ్రీహరిరాజు అన్నారు. సూరంపాలెం పవర్‌గ్రిడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజిలెన్స్ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మొక్కలు నాటారు. డీజీఎం పవన్‌కుమార్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలి

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషుబాబ్జీ డిమాండ్ చేశారు. గోకవరం రోడ్డులోని కాపు కల్యాణమండపంలో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా రెండో మహాసభ శనివారం నిర్వహించారు. ముందుగా సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. నాయకులు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ 20న కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించాలని కార్మిక సంఘాల నాయకత్వానికి పిలుపునిచ్చారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ.. కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మీరు తెలిపిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్

జిల్లా నూతన కమిటీ..: అనంతరం నూతన జిల్లా గౌరవ అధ్యక్షుడిగా గడిగొట్ల సత్తిబాబు, సంఘం అధ్యక్షుడిగా కరణం విశ్వనాధం, జిల్లా అధ్యక్షుడిగా నిట్ల శ్రీను, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చెక్కల రాజకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రొంగల ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ సహాయ కార్యదర్శులుగా సత్తిబాబు, వీరబాబులను ఎన్నుకున్నారు.

ఏలేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

కిర్లంపూడి: ఏలేరు వరదలు వల్ల ఏటా రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి, దాట్ల కృష్ణవర్మ అన్నారు. రాజుపాలెం, ముక్కొల్లు, రామకృష్ణాపురం గ్రామాలలో కాలువ గట్లు, దెబ్బతిన్న పంటలను భాజపా నాయకులు శనివారం పరిశీలించారు. నాయకులు అల్లు శివరామకృష్ణ, శరకణం రాజబాబు, కంఠా కాశీవిశ్వనాధం, దొడ్డా అప్పారావు ఉన్నారు.

ముక్కొల్లు రెగ్యులేటరు వద్ద గండిని పరిశీలిస్తున్న భాజపా నాయకులు

సర్పంచి సేవలు ప్రశంసనీయం

కిర్లంపూడి: తామరాడ గ్రామానికి మెరుగైన సేవలను సర్పంచి తోట అయ్యన్న అందించారని తెదేపా నాయకుడు గోకాడ రాంబాబు అన్నారు. ఐదేళ్లుగా సర్పంచిగా గ్రామాభివృద్ధికి కృషిచేసిన తోట అయ్యన్నను గ్రామంలోని బిందుఆశ్రమంలో గ్రామస్థులు శనివారం సత్కరించారు. ముందుగా గ్రామస్థులు ఆశ్రమపీఠాధిపతులు తాతాచార్యులు, పద్మనాభుని సత్యనారాయణాచార్యులు వారి శిష్యులు ఊరేగింపు నిర్వహించారు. ఆశ్రమ అభివృద్ధి కమిటీ సభ్యుడు అనుకుల శ్రీకాంత్, నాయకులు గోకాడ సత్యనారాయణ, పంచాది నానాజీ సత్కరించారు. నాయకులు అల్లు శివరామకృష్ణ, అడబాల సుబ్బారాయుడు, బండారు ప్రసాద్, గోకాడ రాజా పాల్గొన్నారు.

సర్పంచి అయ్యన్నను సత్కరిస్తున్న నాయకులు, గ్రామస్థులు

పరిశుభ్రమైన ఆహారాన్నే పెట్టాలి: డీఈవో

గండేపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారాన్ని వండి పెట్టాలని డీఈవో పిల్లి రమేష్ అన్నారు. గండేపల్లి జడ్పీ పాఠశాలను శనివారం ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయుల హ్యాండ్‌బుక్, మార్కుల పుస్తకాలను తనిఖీ చేశారు.. డీవైఈవో ప్రభాకర్ శర్మ, ఎంఈవో నాయక్ ఉన్నారు.

విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కారు ఢీకొని ద్విచక్రవాహనదారుడు మృతి

గండేపల్లి, న్యూస్‌టుడే: బతుకుదెరువు కోసం రాష్ట్రం దాటి వచ్చి పని చేసుకుంటున్న వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కారు ఢీ కొన్న ప్రమాదంలో మృతి చెందారు. మృతుడికి స్థానికంగా ఎవరూ లేరు. ఫిర్యాదు చేసేవారు లేకపోవడంతో కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు. హైవే పోలీసులు రమణ, గిరి, హైవే నిర్వహణ సిబ్బంది తెలిపిన వివరాలివీ.. మధ్యప్రదేశ్ బద్వానీ జిల్లా చాంద్వా గ్రామానికి చెందిన సంజయ్‌జాట్ (30) తాళ్లూరు ఎన్‌హెచ్ పక్కన వాహనాల్లో ఉపయోగించే డీఈఎఫ్ నీటిని విక్రయించడం, వరి కోత యంత్రంపై డ్రైవర్‌గా పనిచేస్తుంటారు. జగ్గంపేట నుంచి నీలాద్రిరావుపేట వైపుగా ద్విచక్రవాహనంపై అపసవ్య మార్గంలో వస్తున్నారు. ఆ సమయంలో రాజమహేంద్రవరం వైపు నుంచి జగ్గంపేట వైపుగా వేగంగా వస్తున్న కారు నీలాద్రిరావుపేట చక్రవర్తినగర్ వద్దకు వచ్చేసరికి ద్విచక్రవాహనదారుడ్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహం జడ్.రాగంపేట మార్చురీలో ఉంచినట్లు సమాచారం.

ప్రమాదం జరిగితేగాని స్పందించరా..!

తుని గ్రామీణ మండలంలోని తిమ్మాపురం ఎన్‌హెచ్ కూడలి నుంచి తిమ్మాపురం గ్రామానికి వెళ్లే మార్గం పక్కనే మూడు విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయి ఉన్నాయి. దీంతో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతుండటంతో పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లే రైతులు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తుని గ్రామీణం

గుంతల మార్గం.. ఎలా వెళ్లడం..?

నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే అన్నవరం గ్రామంలోని ప్రధాన రహదారి గుంతలు పడి ప్రమాదకరంగా ఉంది. కొత్తపేట ప్రాంతం వద్ద కొంత భాగం రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. బోర్డులు ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డు మరింత ధ్వంసమైంది. అయినా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. వెంటనే రోడ్డు మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, అన్నవరం

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

ఉ॥ 10 - మ॥ 1

వీధి దీపాలు ఏర్పాటుచేయాలి.

సమస్య : మర్రివీడు శివారు పరిమితడకలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నాం. **- రాజారావు, పరిమితడక.**

సమాధానం : వీధి దీపాలు అవసరమైన ప్రాంతాల్లో ఏర్పాటుచేయిస్తాం.

- రామరాజు వర్మ, డిప్యూటీ ఎంపీడీవో, ఏలేశ్వరం.

– న్యూస్‌టుడే, ఏలేశ్వరం,

రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు విద్యార్థుల ఎంపిక

జగ్గంపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ విభాగాల్లో మండల పరిధిలో పోటీలు నిర్వహించారు. ఒక్కో మండలం నుంచి ముగ్గురుని ఎంపిక చేసి శనివారం నియోజకవర్గ స్థాయి పోటీలు జగ్గంపేటలో నిర్వహించినట్లు ఎంఈవో ఆర్.స్వామి తెలిపారు. డి.రామాంజనేయులు ప్రథమ, అంకం కనకలక్ష్మి ద్వితీయ, తిప్పాని కీర్తిప్రియ తృతీయస్థానంలో నిలిచారు. ఎంఈవో2 సుబ్రహ్మణ్యేశ్వరరావు, గెజిటెడ్ ఉపాధ్యాయులు పోటీలను పర్యవేక్షించారు.

విజేతలతో ఎంఈవో, హెచ్‌ఎం

అమరజీవికి నివాళి

తుని పట్టణం, ఏలేశ్వరం, న్యూస్‌టుడే : నాడు పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఏలేశ్వరం తెదేపా కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఏలేశ్వరంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కర్రోతు గాంధీ తదితరులతో కలిసి పూలమాలలు వేశారు. పట్టణ వైకాపా అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కౌన్సిలర్ బదిరెడ్డి గోవిందు, నాయకులు సామంతుల సూర్యకుమార్, సుంకర రాంబాబు అమరజీవికి నివాళి అర్పించారు. ● ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘనంగా శనివారం నివాళి అర్పించారు. పట్టణంలోని బెల్లపువీధి, ఇతర ప్రాంతాల్లో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నార్ల రత్నాజీ, మణికొండ కుమార్, కుసుమంచి వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో నివాళి అర్పిస్తున్న కౌన్సిలర్లు

సేవలకు సత్కారం

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి మండలంలో తుపాను సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలు చేపట్టిన యంత్రాంగాన్ని శనివారం తెదేపా నాయకులు సత్కరించారు. నాయకులు ఇటంశెట్టి భాస్కరబాబు, తమరాల సత్యనారాయణ, ఇటంశెట్టి అశోక్ తదితరులు తహసీల్దారు ఎస్వీనరేష్, ఎంపీడీవో శివరామకృష్ణయ్య, ఎస్సై వెంకటేశ్వరరావు, ప్రత్యేకాధికారి శివలను సత్కరించారు.

తహసీల్దార్ ఎస్వీనరేష్‌ను సత్కరిస్తున్న నాయకులు

అవీ ఇవీ అన్నీ

మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

తుని: మహిళలు తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని పురపాలక కమిషనర్ ఎ.వెంకట్రావు సూచించారు. గాంధీసత్రంలో శనివారం మెప్మా ఆధ్వర్యంలో 'సఖి సురక్ష' కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యులు వి.వినీల, సురేందర్ రెడ్డి, థైరాయిడ్, రక్తపోటు, మధుమేహం వంటి 16 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. నాయకులు కుసుమంచి శోభారాణి, కర్రి శ్రీదేవి, పూడి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర పనులు బహిష్కరిస్తాం

తొండంగి: బోధనేతర పనులు బహిష్కరిస్తామంటూ మండల యూటీఎఫ్ నాయకులు సత్తిబాబు, ఆకాసపు సత్యన్నారాయణ, శ్రీనివాస్, నాయుడు తదితరులు డిమాండ్ చేశారు. వారు శనివారం ఎంఈవో షేక్ బాబ్జికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.

10న ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ ఎన్నికలు

తుని గ్రామీణం: ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ తుని తాలూకా ఎన్నికలు10న నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా అధ్యక్షుడు జి.రామ్మోహనరావు తెలిపారు. ఆయన ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. 3న నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. 10న ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో వ్యాఖ్యలపై ఫిర్యాదు

తొండంగి: సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై స్పందన మీడియా అనే సామాజిక మాధ్యమం ద్వారా పైడికొండ గ్రామానికి చెందిన పెండ్యాల పాపారావు, మాగాబత్తుల కృష్ణార్జునలు అనుచిత వ్యాఖ్యలు ప్రచారం చేస్తున్నారు. దీంతో గ్రామానికి చెందిన తెదేపా నాయకులు జాగు గోవిందు, నరిసే వీరాస్వామి తదితరులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్‌రావు తెలిపారు.

బాలికలకు ఆత్మరక్షణ విద్యపై శిక్షణ

జగ్గంపేట గ్రామీణం: బాలికలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరు ఆత్మరక్షణ విద్యను తప్పనిసరిగా నేర్చుకోవాలని జిమ్ జూడో కోచ్ తాండ్రోతు వెంకటరమణ తెలిపారు. సర్వశిక్షాభియాన్ ద్వారా నవంబరు 1నుంచి డిసెంబరు 31వరకు జిల్లాలో అన్నిపాఠశాలల్లో ఆత్మరక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాట్రావులపల్లి, రామవరం, గొల్లలగుంట, గుర్రంపాలెం, కాండ్రేగుల జడ్పీ హైస్కూల్, గురుకుల పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా గిరిజన గౌరవ దినోత్సవం

శంఖవరం: పెదమల్లాపురం గిరిజన గ్రామంలో శనివారం గిరిజన గౌరవ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులు బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు నివాళి అర్పించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల ఆవరణ నుంచి సీతారామరాజు విగ్రహం సెంటర్ వరకు గిరిజన సాంప్రదాయ వేషధారణలతో నృత్యాలు చేస్తూ ప్రదర్శనగా ర్యాలీ చేశారు. 15 వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఏటీడబ్ల్యూవో నాగమల్లేశ్వరరావు, నాయకులు జర్తా ముసలయ్య, బాలరాజు, హెచ్‌ఎం రామారావు పాల్గొన్నారు.

పెదమల్లాపురంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

జిల్లాస్థాయి పోటీలకు బాలికల ఎంపిక

శంఖవరం: కత్తిపూడి భాష్యం స్కూల్‌కి చెందిన ఇరువురు బాలికలు పోటీల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని అన్నపూర్ణ పెద్దాపురం ఎంఆర్ కళాశాలలో జరిగిన అండర్ - 14 చదరంగం, బ్యాడ్మింటన్‌లో జి.నిహారిక జిల్లా స్థాయిలో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు.

అన్నపూర్ణ, నిహారికలతో ఉపాధ్యాయులు

కలుషిత నీటి వృథాను అరికట్టారు..

ఈనాడు కథనానికి స్పందన

తొండంగి, న్యూస్‌టుడే: రావికంపాడు గ్రామస్థులకు సరఫరా అయ్యే తాగునీరు ఎరుపురంగులో వస్తుంది. ఈ సమస్యపై ఈనాడులో శనివారం 'నీరు ఇలా తాగేదెలా' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ శ్యాంప్రసాద్, కార్యదర్శి రామారావు స్పందించారు. సిబ్బందితో పైపులైను లీకులు లేకుండా చేశారు. దీంతో తాగునీరు యథావిధిగా రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

డాక్యుమెంట్ పోయినది

కాకినాడ, రమణయ్యపేట కాపురస్తులు పడాల వి.వి.సూర్యప్రసాద్, S/o తాతబ్బాయి అను నాకు సంబంధించిన కాకినాడ జిల్లా, ఏలేశ్వరం పరిధిలో గల య.2-30 సెంట్లు భూమికి సంబంధించిన డాక్యుమెంట్ నెం. 2271/2004 గలది జిరాక్స్ నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యంలో పడిపోయినది. కావున దొరికినవారు పై అడ్రస్‌కు తెలియజేయగలరు. సెల్: 73311 23044

(c) eenadu

ఈనాడు కర్ణాటక

కృత్రిమమేధతో కన్నడ ఢంకా!

❖ భాషాభివృద్ధి బాధ్యత యువతదే
❖ రాజ్యోత్సవ వేడుకల్లో సిద్ధరామయ్య

బెంగళూరు : వేడుకల్లో గౌరవ వందనం స్వీకరిస్తున్న సిద్ధరామయ్య, డీకే శివకుమార్ తదితరులు

ఈనాడు, బెంగళూరు : కృత్రిమమేధ సాయంతో కన్నడభాషను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. ఆయన శనివారం కంఠీరవ క్రీడా మైదానంలో రాష్ట్ర విద్యాశాఖ నేతృత్వంలో నిర్వహించిన 70వ కన్నడ రాజ్యోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కృత్రిమమేధ వంటి ఆధునిక సాంకేతికత కారణంగా కన్నడిగులు ఉపాధి కోల్పోకుండా భాషను ఉన్నతీకరిస్తామన్నారు. సమాచార సాంకేతిక (ఐటీ) పరిజ్ఞానం నేడు కృత్రిమమేధ(ఏఐ)గా రూపాంతరం చెందిందని వివరించారు. ఈ డిజిటల్ యుగంలో కన్నడిగులు వెనుకబడకుండా సర్కారు పరిరక్షిస్తుందన్నారు. అన్ని డిజిటల్ సాఫ్ట్‌వేర్లలో కన్నడ భాష ఉండేలా చూస్తామన్నారు. కన్నడిగుల ఉపాధికి, మాతృభాష రక్షణకు మేధావులు, సాంకేతిక నిపుణులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

✦ ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా కన్నడ భాషను తీర్చిదిద్దేందుకు సర్కారు చర్యలు తీసుకుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో కన్నడ తప్పనిసరి చేయటం, వందేళ్ల చరిత్ర కలిగిన మూడు వేల కన్నడ పాఠశాలలను విస్తరించడం లక్ష్యమన్నారు. వంద మదరసాలను కేపీఎస్‌లుగా మార్చేందుకు రూ.480 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

కేంద్రం.. నిర్లక్ష్యం: కేంద్ర ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థలో భాగమైన రాష్ట్రాల విషయంలో, మాతృభాషల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఆరోపించారు. రాష్ట్రం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో రూ.50 వేల కోట్లను రాబట్టి దేశ ఎఫ్‌డీఐలో 50 శాతం, తలసరి ఆదాయంలో గత దశాబ్దంలో 101 శాతం ప్రగతి, జాతీయ నిరుద్యోగ ప్రమాణాలతో పోలిస్తే మెరుగైన స్థానం (2.7శాతం)లో ఉన్నా కేంద్రం నుంచి సహకారం అంతంత మాత్రమేనని ఆరోపించారు. శాస్త్రీయ హోదా కలిగిన కన్నడ రక్షణకు కేంద్రం ప్రత్యేక నిధులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో రాష్ట్ర భాష, సంస్కృతిని భావితరాలకు అందించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అందరికీ ఆశ్రయం

కన్నడనాడు భాష, ప్రాంతీయత, కులమతాలను చూడకుండా అందరికీ ఆశ్రయం కల్గించే గడ్డ అంటూ ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇదే సందర్భంగా అన్నారు. రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన కన్నడను కాపాడేందుకు ఇటీవల నామఫలకాల్లో 60 శాతం కన్నడ పదాలుండేలా చట్టాన్ని తెచ్చామని గుర్తు చేశారు. కన్నడ కేవలం భాష కాదు.. అదో సంస్కృతి, ఏడు జ్ఞానపీఠ పురస్కారాలు అందించిన కన్నడనాడుకు ఇటీవల బుకర్ పురస్కారం కూడా దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప, ఈ శాఖ ప్రధాన కార్యదర్శి వి.రశ్మి మహేష్, విధానపరిషత్తు సభాపతి బసవరాజ హొరట్టి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు

ఈనాడు, బెంగళూరు : కన్నడ రాజ్యోత్సవం సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు కన్నడిగులకు శుభాకాంక్షలు తెలిపారు. వీరు తమ సామాజిక మాధ్యమ వేదికల ద్వారా రాష్ట్ర ఆవిర్భావం, ఇక్కడి సంస్కృతులను ప్రత్యేకంగా కొనియాడారు. కర్ణాటక ఆవిర్భావ సందర్భాన్ని రాష్ట్రపతి ప్రస్తావిస్తూ దేశ ప్రగతిలో కన్నడిగుల భాగస్వామ్యాన్ని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కన్నడలోనే శుభాకాంక్షలు తెలుపుతూ రాజ్యోత్సవాన్ని పారిశ్రామిక ప్రగతి, విశిష్టతలతో పాటు సంస్కృతి, సాహిత్యం, కళలు, సంగీత వైవిధ్యతలు, వాటి సాధనలను కూడా ఆచరించే సందర్భంగా కొనియాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కన్నడ భాషలోనే శుభాకాంక్షలు ప్రకటించారు. కర్ణాటక కళలు, నవ్యాలోచనలు, నైపుణ్యాలు దేశ ప్రగతికి అమూల్యమైన భాగస్వామ్యాన్ని అందించినట్లు చెప్పారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, భారీ పరిశ్రమల మంత్రి కుమారస్వామి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ధార్వాడ : పసుపు- ఎరుపు పతాకాలతో వినూత్న ప్రదర్శనల జోరు

కోలారులో భువనేశ్వరీ మాతను గజరాజుపై ఊరేగిస్తున్న కన్నడ సంఘాల కార్యకర్తలు

బెంగళూరు విధానసౌధ ముంగిట ఆటోవాలాలు, కన్నడ అభిమానుల పతాక సందడి

కుందానగరి.. తుళ్లింత!

బెళగావి, న్యూస్‌టుడే : కుందానగరిలో కన్నడ రాజ్యోత్సవ వేడుకలు శుక్రవారం అర్ధరాత్రి దాటాక ప్రారంభమై.. పొద్దుపోయేంత వరకు కొనసాగాయి. భువనేశ్వరి దేవి, రాణి చెన్నమ్మ, సంగొళ్లి రాయణ్ణ, బెళగావి నగరానికి మద్దతుగా కన్నడ సంఘాల కార్యకర్తలు, కన్నడాభిమానులు నినాదాలు చేశారు. వీధుల్లో ఎరుపు-పసుపు బావుటాలు ఎగురవేశారు. ఆ రెండు రంగుల కండువాలను భుజాలపై వేసుకుని అభినందనలు చెప్పుకొన్నారు. చెన్నమ్మ మైదానంలో నిర్వహించిన కచేరీలో 'హుట్టిదరె కన్నడనాడల్లి హుట్టబేకు', 'నమ్మ అవ్వ కణో కన్నడ', 'కరునాడే' తదితర పాటలతో గాయకులు అలరించగా, మరోసారి పాడాలంటూ ప్రేక్షకులు మరీ మరీ అడిగి పాడించుకున్నారు.

బెళగావి చెన్నమ్మ కూడలిలో అర్ధరాత్రి వేళ.. వేడుకలకు హాజరైన కన్నడాభిమానులు

బెళగావికి నజరానా!

బెళగావి: మహారాష్ట్రకు సరిహద్దు జిల్లా బెళగావిలో కన్నడ రాజ్యోత్సవాలను ఆచరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.50 లక్షలు విడుదల చేసింది. జిల్లాకు ఇలా ప్రత్యేకంగా నిధులు విడుదల చేయడం 70 ఏళ్లలో ఇదే మొదటిసారి. కన్నడ సంఘాల డిమాండ్‌ను మంత్రి హెచ్‌కే పాటిల్ పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నిధులు విడుదల కావడంతో కన్నడ సంఘాల క్రియా సమితి అధ్యక్షుడు అశోక్ చందరగి హర్షాన్ని వ్యక్తం చేశారు. జిల్లా వ్యవహారాల బాధ్యుడు జార్ఖిహొళి జిల్లా క్రీడామైదానంలో గౌరవ వందనాన్ని స్వీకరించేందుకు వెళుతున్న సమయంలో ఆయన ప్రయాణిస్తున్న జీపు నుంచి ఇంధనం లీకైంది. మంటలు అంటుకోకుండా అగ్నిమాపకదళ సిబ్బంది ఫైర్ కంట్రోల్ గ్యాసును వదిలారు. తోసుకుంటూ, జీపును మైదానం నుంచి బయటకు తీసుకువెళ్లారు. ధ్వజారోహణకు ముందస్తుగా భువనేశ్వరి మాత విగ్రహానికి చేసిన పూజలో సతీశ్ జార్ఖిహొళి, ఎమ్మెల్యే ఆసిఫ్ సేఠ్, జిల్లాధికారి మహ్మద్ రోషన్, జిల్లా పంచాయతీ సీఈఓ రాహుల్ సిందే, పోలీసు కొత్వాలు భూషణ్ బోర్సె పాల్గొన్నారు.

మేమిద్దరం ఒక్కటే!

● డీకే స్పష్టీకరణ

భువనేశ్వరి వైభవం : కన్నడ తాయి.. భువనేశ్వరి మాత విగ్రహాన్ని బెంగళూరు విధానసౌధ ముంగిట శనివారం ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకేశివకుమార్, విధానపరిషత్తు అధ్యక్షుడు బసవరాజ హొరట్టి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం..
- న్యూస్‌టుడే, యశ్వంతపుర

ఈనాడు, బెంగళూరు : ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో నాకు ఎలాంటి విభేదాలు లేవని, మేమంతా ఒక్కటిగానే ఉన్నామని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. నాయకత్వ మార్పుపై ఆయన శనివారం బెంగళూరులో స్పందిస్తూ నవంబరు మార్పు, కొత్త నాయకత్వం వంటి అంశాలపై ముఖ్యమంత్రి లేదా నేను మాత్రమే మాట్లాడతామని, మిగిలిన వారు ఏం మాట్లాడినా అది అప్రస్తుతమేనన్నారు. ఇదే సందర్భంగా పార్టీలో ఐక్యత కారణంగానే 136 స్థానాల్లో గెలిచామని గుర్తుచేశారు. ఆ సంఖ్యను ప్రస్తుతం 140కి చేర్చామన్నారు. ప్రస్తుతం మా దృష్టంతా పాలన, అభివృద్ధిపైనేనని వివరించారు. మాకు వేరే విషయాలపై ఆలోచించేంత సమయం లేదంటూ నాయకత్వ మార్పులపై వచ్చే వదంతులను తోసిపుచ్చారు. ఈనెల 21న ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని వస్తున్న కథనాలపై ముఖ్యమంత్రి స్పందించిన విషయం తెలిసిందే. డీకే ప్రమాణ స్వీకారోత్సవానికి మీకు ఆహ్వానం ఉందా? అంటూ పాత్రికేయులపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. ఊహాగానాల ఆధారంగా అడిగే ప్రశ్నలకు బదులివ్వనని శుక్రవారం ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

'నవంబరు మార్పు'పై మంత్రులంతా తలోమాట మాట్లాడారని, నవంబరులో ఎలాంటి మార్పు లేదని ప్రజా పనుల మంత్రి హెచ్.సి.మహదేవప్ప మైసూరులో స్పష్టం చేశారు. ప్రస్తుతం సీఎం కుర్చీలో సిద్ధరామయ్య ఉన్నారని గుర్తుచేశారు. మంత్రివర్గంలో చేరాలని కొత్తవారికి ఆసక్తి ఉండటంలో తప్పేమీ లేదన్నారు. ఎవరికి అవకాశం ఇవ్వాలో అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. ఒకరిద్దరు మాధ్యమాలతో మాట్లాడగానే ముఖ్యమంత్రిని మార్చరని ఇదే అంశంపై మరో మంత్రి కేజే జార్జి వ్యాఖ్యానించారు.

కంఠీరవ క్రీడాప్రాంగణంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

రేవ్ పార్టీ కలకలం

రామనగర, న్యూస్‌టుడే : బెంగళూరు నగరానికి చేరువలో, రామనగర శివార్లలోని కగ్గలిపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక హోంస్టేపై కేంద్ర నేర నియంత్రణ దళం (సీసీబీ) పోలీసులు శనివారం వేకువ జామున మూడు గంటల సమయంలో దాడి చేశారు. ఆ సమయంలో అక్కడున్న మొత్తం 135 మంది యువతీ, యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో 35 మంది యువతులే ఉన్నారు. వీరిలో 102 మంది మాదక ద్రవ్యాలు, మద్యం తాగి వేడుక చేసుకుంటున్నట్లు గుర్తించారు. వీరందరినీ రామనగర జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. వారి వివరాలను తీసుకుని, విచారణకు పిలిచిన సమయంలో హాజరు కావాలని సూచించి, పంపించారు. వీరిలో కొందరు ప్రముఖ ప్రభుత్వేతర సంస్థల్లో ఉద్యోగులుగా గుర్తించారు. ఈ హోం స్టే సుహాస్ గౌడ అనే వ్యక్తికి చెందినదని కగ్గలిపుర ఠాణా పోలీసులు తెలిపారు.

ఆరోగ్య రక్షకు మహాదీక్ష

కశ్మీర్ నుంచి కన్యాకుమారికి చైతన్యదండు సైకిల్‌యాత్ర

మైసూరు, బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : శారీరక ఆరోగ్యం, నోటి సంరక్షణపై మైసూరుకు చెందిన రాయల్ రైడర్ బృందం సభ్యులు కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్రను విజయవంతంగా ముగించారు. రాయల్ రైడర్స్ ఆఫ్ మైసూరు ముఖ్యుడు వినయ్‌సింగ్ నేతృత్వంలో 'వన్ నేషన్- వన్ రైడ్' పేరిట పదకొండు మంది సభ్యులు సెప్టెంబరు 22న జమ్మూ-కశ్మీర్‌లోని లాల్‌చౌక్ నుంచి సైకిల్ పర్యటనను ప్రారంభించారు. 22 రోజుల పాటు 3,650 కిలోమీటర్లు సాగి కన్యాకుమారికి చేరుకున్నారు. జమ్మూకశ్మీర్, పంజాబ్, హరియాణా, దిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మీదుగా తమిళనాడులోని కన్యాకుమారి వరకు యాత్ర సాగింది. యాత్రలో నిత్యం 10 గంటల పాటు సైకిల్ తొక్కేవారు. పదకొండు మంది సభ్యుల్లో 55 సంవత్సరాల వయసు వారూ పాల్గొనడం విశేషం. వైద్యులు, వ్యాపారవేత్తలు, గృహిణులు ఇందులో ఉన్నారు. డాక్టర్ బృంద సుహాస్‌గోడీ, డాక్టర్ ఎం.సుమన్, ఎం.భైరే గౌడ, సందీప్, వీణా, అశోక్, జితేంద్ర, చందన, అనితబార్టీ, ఎల్.సోలంకి, హరికిరణ్, పూజాహరీశ్ ఈ జాగృతిలో పాల్గొన్నారు. సైకిల్ యాత్రపై దంత వైద్యులు బృందా సుహాస్‌గోడీ తన అనుభవాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు. యాత్రకు ముందు ఎనిమిది నెలల నుంచి అభ్యాసం చేశామని, ఇది చక్కని అనుభవాన్ని మిగిల్చిందన్నారు. మార్గ మధ్యంలో పలు రాష్ట్రాల భాష, సంస్కృతి, ఆహార పద్ధతులు, వాతావరణాన్ని పరిశీలించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలకు వెళ్లి నోటి క్యాన్సర్‌పై జాగృతి కల్పించామన్నారు. రహదారుల్లో వాహనాల డ్రైవర్లు, దాబాల్లోనూ ఆరోగ్య సంరక్షణపై జాగ్రత్తలు తెలియజేసినట్లు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారించాలని, నేటి యువత సమాజాన్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని ఆమె అభిప్రాయపడ్డారు.

బెంగళూరు విధానసౌధ ముంగిట మైసూరు రాయల్ రైడర్స్ బృందం

కన్యాకుమారి వద్ద సముద్రతీరంలో బృందా సుహాస్‌గోడీ

బిడ్డల గొంతుకోసి కడతేరిన తల్లి

మైసూరు, న్యూస్‌టుడే : మైసూరు జిల్లాలో ఓ ఘోర ఘటన ప్రజలను కలచివేసింది. పిరియాపట్టణ తాలూకా బెట్టదపుర 'ముస్లిం బ్లాక్' ప్రాంతంలో ఇద్దరు బిడ్డలను హత్య చేసిన సంతాన అయిబియా (22) అనే గృహిణి.. చివరికి బలవన్మరణానికి పాల్పడింది. పది రోజుల వయసున్న ఆడబిడ్డ, మూడేళ్ల వయసున్న పాప గొంతు కోసి, తానూ అదే కత్తితో గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకుంది. బెట్టదపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలతోనే ఆమె ఇలా దుడుకు నిర్ణయాన్ని తీసుకుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమె భర్త ముబీన్ బెంగళూరులో పని చేస్తూ భార్యాబిడ్డలను బెట్టదపురలో ఉంచారు. శనివారం ఉదయం తొమ్మిది గంటలైనా ఆమె తలుపు తీయకపోవడంతో ఇరుగుపొరుగు వారు అనుమానం వ్యక్తం చేస్తూ ఈ మరణ వెలుగులోకి వచ్చింది. పది రోజుల కిందట పిరియాపట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో అయిబియా ఆడబిడ్డకు జన్మనిచ్చిందని ఆమె తండ్రి జమృత్ పాషా గుర్తు చేసుకుని విలపించారు.

ఉద్యోగి చేతిలో మేనేజరు హత్య

రాజాజీనగర, న్యూస్‌టుడే : చిన్న విషయంలో జరిగిన గొడవలో చిత్రదుర్గకు చెందిన భీమేశ్ బాబు (41) అనే మేనేజర్‌ను సోమల వంశీ (24) అనే ఉద్యోగి శుక్రవారం అర్ధరాత్రి హత్య చేశాడు. బెంగళూరులోని గోవిందరాజనగర ఠాణా పోలీసుల ముందు నిందితుడు శనివారం వేకువజామున లొంగిపోయాడు. విజయవాడకు చెందిన నిందితుడు నాయండహళ్లిలో కొందరు సహోద్యోగులతో కలిసి గదిని అద్దెకు తీసుకుని సరస్వతినగరలోని సంబంధిత కార్యాలయంలో పని చేసేవాడు. వేర్వేరు ప్రాంతాల్లో చిత్రీకరించిన సినిమా వీడియోలు, ఫొటోలను వీరు ఎడిట్ చేసి నిర్మాతలకు అందించేవారు. శుక్రవారం రాత్రి అందరూ విధులు ముగించుకుని ఇంటికి వెళ్లినా వంశీ అర్ధరాత్రి దాటిన అనంతరం 1.30 వరకు పని చేస్తూ ఉన్నాడు. ఇంటికి వెళ్లేందుకు లైట్లు ఆఫ్ చేస్తూ, ఏదో గుర్తుకు వచ్చి మళ్లీ ఆన్ చేశాడు. ఎందుకు అలా చేస్తున్నావని అక్కడే ఉన్న భీమేశ్ బాబు ప్రశ్నించడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం మొదలైంది. వాదన అనంతరం బాబు కార్యాలయానికి పక్కనే ఉన్న తన ఇంటికి వెళ్లగా.. నిందితుడు అతన్ని వెంబడించి వెళ్లాడు. కారం పొడి తీసుకుని భీమేశ్ బాబుపై చల్లి, డంబెల్స్‌తో కొట్టడంతో అతను రక్తం మడుగులో పడి చనిపోవడంతో నిందితుడు నేరుగా ఠాణాకు వెళ్లి లొంగిపోయాడు.

పురస్కారగ్రహీతల సందడి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కన్నడరాజ్యోత్సవ పురస్కారాలకు ఎంపికైన 70 మంది ప్రముఖులకు శనివారం సాయంత్రం విధానసౌధ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేనీటి విందు ఇచ్చారు. పురస్కారగ్రహీతల యోగక్షేమాలను ఆయన విచారించారు. సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు. పురస్కారానికి ఎంపిక చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సినీరంగానికి తాను చేస్తున్న సేవలను ప్రభుత్వం ఇప్పటికి గుర్తించిందని నటి విజయలక్ష్మీసింగ్ సంతృప్తి వ్యక్తం చేశారు. సాహితీవేత్తలు, కళాకారులు, వైద్యులు నృత్యకారులను సీఎంతో పాటు మంత్రి శివరాజ్ తంగడగి పలుకరించారు.

సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌తో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కరచాలనం

చిరస్మరణీయ త్యాగాల పర్వం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కర్ణాటక ఏకీకరణ, ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చేందుకు త్యాగాలు చేసిన వారందరూ ప్రాతఃస్మరణీయులని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె పేర్కొన్నారు. భాజపా ప్రధాన కార్యాలయం 'జగన్నాథ భవన్'లో కన్నడ పతాకాన్ని ఆవిష్కరించి, భువనేశ్వరి మాత చిత్రపటం వద్ద పూజ చేసి ఆమె మాట్లాడారు. ప్రాచీన హోదా దక్కిన అనంతరం భాషాభివృద్ధికి సాహితీవేత్తలు చేస్తున్న సేవలను గౌరవించుకోవలసిన అవసరం ఉందన్నారు. కువెంపు రాసిన గీతాన్ని 'నాడగీత'గా గౌరవించుకుంటున్నామని గుర్తు చేశారు. విధాన పరిషత్తులో విపక్ష నాయకుడు చలవాది నారాయణ స్వామి, ఎమ్మెల్సీ ఎన్ రవి కుమార్, పార్టీ నాయకులు లోకేశ్ అంబెకల్లు, జగదీశ్ హిరేమని తదితరులు రాజ్యోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భువనేశ్వరి మాతకు పూజ చేస్తున్న శోభ, నారాయణస్వామి తదితరులు

వివాదం రేపిన సీఐ సెల్ఫీ

బెళగావి, న్యూస్‌టుడే : కన్నడ రాజ్యోత్సవాలను వ్యతిరేకిస్తూ వచ్చిన మహారాష్ట్ర ఏకీకరణ సమితి కార్యకర్తలతో మాళమారుతి ఠాణా ఇన్‌స్పెక్టర్ జేఎం కాలెమిర్చి స్వీయ చిత్రాలు తీసుకోవడం వివాదస్పదమైంది. ఎంఈఎస్ నాయకుడు శుభం సెళకెతో సెల్ఫీలు తీసుకుంటున్న ఫొటోలు సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారాయి. బెళగావి చెన్నమ్మ కూడలి వద్ద రాజ్యోత్సవాలను ఆచరిస్తున్న సమయంలో ధర్మవీర సంభాజీ మైదానం నుంచి ఎంఈఎస్ కార్యకర్తలు నల్ల దుస్తులు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఊరేగారు. బాతకాండె నగర, పోర్ట్ రోడు, పాటిల్ వీధి, మరాఠ మంగల కార్యాలయం వరకు జాతా కొనసాగింది. ఈ సమయంలో ఇన్‌స్పెక్టర్ స్వీయచిత్రాలు తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్‌కు తాఖీదులు జారీ చేసి ఆయనపై చర్యలు తీసుకుంటామని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ హెచ్చరించారు. నిర్బంధం ఉన్నప్పటికీ జాతాకు ఎలా అనుమతించారో నివేదిక ఇవ్వాలని జిల్లా ఎస్పీకి సూచించామని చెప్పారు. బెళగావిలో నల్ల దుస్తుల్లో జాతా నిర్వహించడాన్ని కర్ణాటక రక్షణ వేదికె ఖండించింది. జీవర్గి, సంకేశ్వర మార్గంలో కార్యకర్తలు కొంత సమయం రోడ్డురోకో నిర్వహించారు. శివసేన, ఎంఈఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎంఈఎస్ కార్యకర్తలు తమ చిల్లర పనులు మానకపోతే ముంబయిని కర్ణాటకలో చేర్చాలని తాము డిమాండ్ చేస్తామంటూ మాజీ మంత్రి, అథణి ఎమ్మెల్యే లక్ష్మణ సవది హెచ్చరించారు.

● చిక్కోడి సమీపంలోని కొంగనహళ్లి సమీపంలో శివసేన కార్యకర్తలతో కలిసి వస్తున్న ఎంఈఎస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన కొల్లాపుర జిల్లా అధ్యక్షుడు సంజయ్ పవార్, విజయ దేవనె నేతృత్వంలోని 50 మంది కార్యకర్తలను అడ్డుకుని వెనక్కు పంపించారు.

పౌరుల ఆగ్రహం

విజయపుర : రాజ్యోత్సవాలను పురస్కరించుకుని సింధగి తాలూకా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని తారుమారుగా ఎగురవేశారు. నిర్లక్ష్యంగా పతకాన్ని ఎగురవేశారంటూ స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

స్వీయ చిత్రం తీసుకుంటున్న ఇన్‌స్పెక్టర్ జేఎం కాలెమిర్చి

ప్రియుడి మోజులో మహానేరం

చామరాజనగర, న్యూస్‌టుడే : హనూరు తాలూకా గుండిమాళ గ్రామానికి చెందిన రాజశేఖర్ అనే వ్యక్తిని హత్య చేసిన అతని భార్య నందిని, ఆమె ప్రియుడు దినకర్‌కు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ అదనపు జిల్లా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు శనివారం తీర్పు ప్రకటించింది. ప్రియునితో కలిసి ఆమె సరససల్లాపాల్లో మునిగితేలుతున్న సమయంలో 2021 జూన్ 23న రాజశేఖర్ ఇంటికి రావడంతో వారిద్దరి గుట్టు రట్టయింది. ఇద్దరూ కలిసి అతని కంట్లో కారం పొడి చల్లి, ఇనుప ఊచతో కొట్టడంతో రాజశేఖర్ మరణించారు. ఇంట్లో మరుగుదొడ్డి గుంతలో మృతదేహాన్ని పడేసి, మూత పెట్టేశారు. రెండు రోజుల అనంతరం ఆ గుంతలో మట్టివేసి పూడ్చించారు. రాజశేఖర్ ఎక్కడ అని అడిగిన వారికి కొత్త పని వెతుక్కునేందుకు వెళ్లారంటూ ఆమె నమ్మిస్తూ వచ్చింది. రాజశేఖర్ తల్లిదండ్రుల ఫిర్యాదుతో హనూరు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నందినిని అదుపులోకి తీసుకుని విచారించగా నోరు విప్పింది. గుంతను తవ్వి మహజరు, విచారణ అనంతరం పోలీసులు న్యాయస్థానంలో అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి టీసీ శ్రీకాంత్ వారిద్దరికీ జీవిత ఖైదు శిక్ష, తలా రూ.50 వేల జరిమానా విధించారు.

నందిని, దివాకర్

మళ్లీ కంపించిన భూమి

కలబురగి, బీదర్, విజయనగర, న్యూస్‌టుడే : కలబురగి, విజయపుర జిల్లాల్లో ఒకే రోజు నాలుగు సార్లు భూమి కంపించింది. చించోళి తాలూకా ఐనాపుర, గడినిందహళ్లి, సొంతపట గ్రామాల్లో శనివారం నాలుగుసార్లు భూమి కంపించింది. విజయపుర తాలూకా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం మరోసారి భూమి కంపించింది. విజయపురలో గత రెండు నెలల్లో 12 సార్లు భూమి కంపించింది. బీదర్ జిల్లా హుమ్నాబాద్ తాలూకా ముద్నాళ్ గ్రామం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో శుక్రవారం భూమి కంపించింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

కన్నడ మాతకు విశ్వ కీర్తి

సాంస్కృతిక ప్రదర్శనల మెరుపులు!

వాటాళ్ నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవంలో జ్యోతి వెలిగిస్తున్న సిద్ధరామయ్య

విధాన వీధిలో కన్నడ అక్షరం 'క'ను ప్రదర్శిస్తున్న కన్నడ సంఘాల ప్రతినిధులు

విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ ప్రదర్శనలో బాల, బాలికలు

'కంఠీరవ'లో సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన బాలికల చేతుల్లో పతాకాలు

కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే చిత్రాలను వీక్షిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరాజు, ఇతర అధికారులు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : కర్ణాటక అవతరణను పురస్కరించుకుని నిర్వహించిన 70వ రాజ్యోత్సవ వేడుకలు.. ఉద్యాననగరికి కొత్త సొబగులు తెచ్చిపెట్టాయి. అన్ని వీధుల్లో మనసైన వేడుకలు ఆవరించాయి. వివిధ కూడళ్లలోని ధ్వజ స్తంభాల వద్ద కన్నడ పతాకాలను ఎగురవేశారు. కంఠీరవ స్టేడియంలో విద్యాశాఖ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసంగా గడిచింది. పాత మైసూరు బ్యాంకు కూడలికి సమీపంలోని బసప్ప పార్కులో కన్నడ పోరాట నాయకుడు వాటాళ్ నాగరాజ్ నిర్వహించిన రాజ్యోత్సవాలను ముఖ్య మంత్రి సిద్ధరామయ్య ప్రారంభించారు. విధానసౌధ ముందు కన్నడ సంఘాల ప్రతినిధులు కన్నడ అక్షరం 'క'ను ప్రదర్శించారు. బస్సులు, ఆటోల డ్రైవర్లు కన్నడ పతాకాలను కట్టుకున్నారు. మైదానాల్లో రాజ్యోత్సవ వేడుకలను ఆచరించుకున్న వివిధ సంఘాల ప్రతినిధులు బైక్ జాతాలు నిర్వహించారు. కంఠీరవ స్టూడియో ఆవరణలో డాక్టర్ రాజ్ కుమార్ సమాధి వద్ద కొందరు అభిమానులు కచేరీ నిర్వహించి, కన్నడ పాటలను ఆలపించారు.

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కన్నడ భాషోన్నతికి రాష్ట్రవాసులు శపథం పూనారు. కన్నడనాట శనివారం నిర్వహించిన రాజ్యోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. ఇటు బెంగళూరు, అటు బెళగావిలో ఈ వేడుకలు పతాక స్థాయిని చేరాయి. బెంగళూరు కంఠీరవ స్టేడియంలో ప్రాథమిక విద్యాశాఖ ఏర్పాటు చేసిన 70వ రాజ్యోత్సవ వేడుకను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేస్తామని ఇదే వేదికపై కేంద్రాన్ని హెచ్చరించారు. కన్నడ ఉన్నతికి ప్రత్యేక బేల విద్య వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని నిపుణులు సూచించారు. రాష్ట్రంలో 800 కన్నడ ప్రత్యేక పాఠశాలలు, వంద ఉర్దూ పాఠశాలలు ఉండగా వాటిని కర్ణాటక పబ్లిక్ స్కూల్స్‌గా మార్చుతున్నామని ప్రకటించారు. మదరసాల్లోనూ కన్నడ భాష బోధిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో వందేళ్ల పూర్తి చేసిన మూడు వేల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికీ చర్యలు చేపట్టామన్నారు. వీటిలో మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.2500 కోట్లు వ్యయం చేస్తామన్నారు. విద్య వ్యవస్థ బలోపేతానికి బడ్జెట్లో రూ. 65 వేల కోట్లు వెచ్చించిన విషయాన్ని గుర్తుచేశారు. త్వరలో 18 వేల మంది ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ద్విభాషా వీధిక బాలలకు ప్రత్యేక వసతి పాఠశాలలూ ప్రారంభిస్తామన్నారు. ఆచార్య సుఖదేవ్ తోరట్ అధ్యక్షతన ఏర్పడిన రాష్ట్ర విద్యావిధాన కమిషన్ నివేదిక అందజేసిందని, దాన్ని పరిశీలించి అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు మధుబంగారప్ప, డాక్టర్ సుధాకర్, విధానపరిషత్ అధ్యక్షుడు బసవరాజ హొరట్టి తదితరులు పాల్గొన్నారు.

కంఠీరవ వేదికపై ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి డీకే, విద్యాశాఖ మంత్రి మధుబంగారప్ప తదితరులు

ప్రారంభ జ్యోతి వెలిగిస్తున్న సిద్ధరామయ్య

చందన పతాక రెపరెపలు

బార్టన్ సెంటర్ వద్ద ఎగురవేసిన కన్నడ పతాకం వద్ద కన్నడ సంఘాల నేతలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : అన్ని లేఅవుట్లలో కన్నడ భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే, బీడీఏ అధ్యక్షుడు ఎన్ఏ హ్యారిస్ తెలిపారు. విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ నగరానికి వచ్చిన వారికి కన్నడ భాషను బోధించేందుకు, కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలను బోధించేందుకు, కార్యక్రమాలను నిర్వహించేందుకు ఈ కన్నడ భవనాల సేవలను వినియోగించుకుంటామని చెప్పారు.

జయ కర్ణాటక జనపర వేదికె తమ ఐదో వార్షికోత్సవం, 70వ కన్నడ రాజ్యోత్సవాలను ఎంజీ రోడ్డు బార్టన్ సెంటర్ వద్ద శనివారం నిర్వహించింది. ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడుతూ, తన శాంతినగర నియోజకవర్గంలో ఇప్పటికే కన్నడ భవనాన్ని నిర్మించడంతో పాటు కన్నడేతరులకు భాషను బోధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎంజీ రోడ్డు నుంచి చర్చి వీధి వరకు కన్నడ భాష, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కళా బృందాలు నిర్వహించిన జాతాకు స్థానికుల నుంచి చక్కని స్పందన లభించింది. వేదికె సంస్థాపక అధ్యక్షుడు బెళ్లిప్పాడి గుణరంజన్ శెట్టి, రాష్ట్ర అధ్యక్షుడు జె శ్రీనివాస్, కార్యదర్శి రాజణ్ణ, డీసీపీ రామచంద్రప్ప, లోకాయుక్త ఇన్‌స్పెక్టర్ రాజేశ్, మాజీ మేయరు గౌతమ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బెంగళూరు వీధుల్లో.. అమ్మవారి వేషధారణలో కళాకారిణి

పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న కుమారస్వామి, డాక్టర్ సుధామూర్తి తదితరులు

పుస్తకానికి పూర్వవైభవం

బెంగళూరు (న్యూతిప్పసంద్ర), న్యూస్‌టుడే : ఆధునిక సమాజంలో పుస్తకాలు చదివే వారి సంఖ్య పెంచడానికి అవసరమైన చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర మంత్రి కుమారస్వామి పిలుపునిచ్చారు. కంప్యూటర్ల, చరవాణి, ల్యాప్‌టాప్‌లో మునిగిపోయిన నేటి యువత.. పుస్తకాల వైపు తొంగి చూడటం లేదని- ఈ పరిస్థితిలో మార్పు రావాలన్నారు. నిపుణులు రంగంలోకి దిగి అవసరమైన కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. కన్నడ రాజ్యోత్సవం సందర్భంగా శనివారం బెంగళూరులోని స్వప్న పుస్తకశాల ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయనతో పాటు రాజ్యసభ సభ్యురాలు డాక్టర్ సుధామూర్తి ప్రారంభించారు. సాహిత్య పుస్తకాలు చదివితే విజ్ఞానం ఎంతో పెరుగుతుందని కుమార వివరించారు. విద్యారంగానికి స్వప్న బుక్ హౌస్ చేస్తున్న సేవలను డాక్టర్ సుధామూర్తి ప్రస్తుతించారు. పుస్తకానికి పూర్వవైభవం తీసుకురావడానికి అన్ని వర్గాలూ ప్రాధాన్యమివ్వాలన్నారు.

ఆచార్య మైలారప్పకు బెయిలు

బెంగళూరు (కృష్ణరాజపుర), న్యూస్‌టుడే : ఒక మహిళ (37)పై లైంగిక దౌర్జన్యానికి పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొని, అరెస్టైన బెంగళూరు విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యుడు బీసీ మైలారప్పకు న్యాయస్థానం బెయిలు మంజూరు చేసింది. పోలీసులు తనను అరెస్టు చేస్తారన్న ఉద్దేశంతో మైలారప్ప తరపు న్యాయవాది ముందస్తు బెయిలుకు అర్జీ వేసుకున్నారు. శుక్రవారం ఉదయం ఆయనను అరెస్టు చేయగా.. సాయంత్రానికి బెయిలు రావడంతో పోలీసులు ఆయనను విడిచి పెట్టారు.

టెకీ నివాసంలో దొంగలుపడ్డారు

మైసూరు, న్యూస్‌టుడే : కుటుంబ సభ్యులతో చిక్కమగళూరుకు వెళ్లి వచ్చేసరికి తమ నివాసంలో దొంగతనమైందని సాఫ్ట్‌వేర్ ఇంజినీరు వినయ్ కుమార్ స్థానిక సరస్వతీపురం ఠాణాలో శనివారం ఫిర్యాదు చేశారు. ఇంట్లో 700 గ్రాముల ఆభరణాలు, 3 కిలోల వెండి వస్తువులు దొంగతనం అయ్యాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. చుట్టు పక్కల ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితుల కోసం పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

'రోడ్ రేజ్'లతో హడల్

బెంగళూరు (కృష్ణరాజపుర), న్యూస్‌టుడే : రహదారులపై వాహన రద్దీతో జనం సహనాన్ని కోల్పోతున్నారు. ఈ సమయంలో వాహనదారులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, దూషణలకు పాల్పడుతున్న ఘటనలు ఎక్కువయ్యాయి. తమ కారు సైడ్ మిర్రర్‌ను బైకు తాకిందని ఇద్దరు దంపతులు ఒక యువకుడ్ని కారుతో ఢీకొట్టించి హత్య చేసిన విషయం ఇటీవలే వెలుగులోకి వచ్చింది. టిన్ ఫ్యాక్టరీ సమీపంలో సైడ్ ఇవ్వలేదని ఒక ద్విచక్ర వాహనదారుడ్ని వెనుకగా వచ్చిన క్యాబ్ డ్రైవరు ఢీకొట్టి కింద పడేలా చేసి గొడవకు దిగాడు. ఈ ఘటనను స్థానికులు తమ చరవాణుల్లో రికార్డు చేసుకుని సామాజిక మాధ్యమాల్లో ఉంచారు. వైరల్‌గా అయిన ఈ వీడియోలోని చిత్రాల ఆధారంగా కృష్ణరాజపురం ఠాణా పోలీసులు స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వెంటాడుతున్న తోడేళ్లు

బీదర్, న్యూస్‌టుడే : ఔరాద్ తాలూకా ఆలూరు (బి), జీర్గా (బి), జోజనా గ్రామాల్లో తోడేళ్ల దాడులు ఎక్కువయ్యాయి. రుక్మిణీ బాయి విఠల మేత్ర, మంగళా శరణయ్య స్వామి, రేవప్ప ప్రభు బంబూళగె (15), లాలమ్మ తుకారాం కాంబ్లె అనే వ్యక్తులు తోడేళ్ల దాడిలో గాయపడ్డారు. వీరు తమ ఇళ్ల ఆవరణ, పొలాల వద్ద పని చేసుకుంటున్న సమయంలో తోడేళ్లు దాడి చేసి వెళ్లాయి. బాధితులను బీదర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. స్థానిక గ్రామస్థుల ఫిర్యాదుతో తోడేళ్ల కోసం అటవీశాఖ సిబ్బంది గాలింపు చేపట్టారు.

విషం తాగి గృహిణి మృతి

శివమొగ్గ, న్యూస్‌టుడే : కుటుంబ కలహాలతో ఆవేదనకు గురైన పూజ (27) అనే గృహిణి విషం తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఆమె మరణించిన విషయాన్ని గుర్తించి రెండున్నరేళ్ల కుమారుడ్ని ఇంట్లో వదలి ఆమె భర్త శరత్, అతని తల్లిదండ్రులు, సోదరి ఇంటి నుంచి పరారయ్యారు. తీర్థహళ్లి తాలూకా కోణందూరుకు చెందిన పూజకు మూడేళ్ల కిందట ఎన్ ఆర్‌పుర తాలూకా మావినకెరె సమీపంలోని శెట్టికొప్ప గ్రామ నివాసి శరత్‌తో వివాహమైంది. నాటి నుంచి అదనపు కట్నం కోసం ఆమెను శారీరకంగా, మానసికంగా వేధిస్తూ వచ్చారు. విషం తాగిన ఆమెను ఇరుగుపొరుగుల సహకారంతో శివమొగ్గలోని ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ మరణించింది. పరారీలో ఉన్న నిందితుల కోసం తీర్థహళ్లి గ్రామీణ ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

అలరించిన రాష్ట్రావతరణోత్సవం

ఊరేగింపును ప్రారంభించిన జిల్లా పాలనాధికారి వెంకటేశ్, ఎస్పీ రంజత్ కుమార్ బండారు తదితరులు

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: 70వ రాష్ట్రావతరణ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కన్నడ మాత భువనేశ్వరి చిత్రపటం ఊరేగింపు, వివిధ పాఠశాలల విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శనివారం ఉదయం నీలకంఠేశ్వర స్వామి దేవాలయం వద్ద జిల్లా పాలనాధికారి వెంకటేశ్ భువనేశ్వరి చిత్రపటం ఊరేగింపును ప్రారంభించారు. ఉద్యానవనాల అభివృద్ధి శాఖ రూపొందించిన మధువన (తేనెటీగల పెంపకం), రవాణాశాఖ రూపొందించిన వాహనాల జనజాగృతి శకటాలు ఆకట్టుకొన్నాయి. జానపద కళాకారులు, లంబాడీల నృత్యం, జానపద వాయిద్యాలు ఊరేగింపునకు వన్నె తెచ్చాయి. ఆ తర్వాత పోలీసు కవాతు మైదానంలో వివిధ పాఠశాలల వందల మంది విద్యార్థినులు చీరకట్టుతో దేశ భక్తి గీతాలకు చేసిన సామూహిక నృత్యం ఆకట్టుకొన్నాయి.

చెళ్లకెర: కన్నడ నాట అందరూ అమ్మభాష, సంస్కృతి పట్ల అభిమానం పెంచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర చిన్న పరిశ్రమల అభివృద్ధి మండలి అధ్యక్షుడు టి. రఘుమూర్తి పేర్కొన్నారు.

వివిధ పాఠశాలల బాలికల సామూహిక నృత్యం

హిజ్రాపై దుశ్చర్య

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : బొమ్మనహళ్లిలో ఉంటున్న సుకన్య అనే హిజ్రాపై ఆమె సహచరులే దాడి చేశారు. ఆమెకు గుండు చేయించి, దాడి చేసిన వీడియో వైరల్‌కావడంతో పోలీసులు స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసులో ఏడుగురు హిజ్రాలను అరెస్టు చేశామని పోలీసులు శనివారం వెల్లడించారు. బొమ్మనహళ్లిలోని హిజ్రాలతో కలిసి ఆమె భిక్షాటన చేసేది. కొద్ది రోజుల కిందట వారిని కాదని, కృష్ణరాజపురంలోని బృందంతో కలిసి పనిచేయడం ప్రారంభించింది. ఇదే కారణంతో ఆమెను ఆటోలో అపహరించి, అవమానించి పంపించారు. ఫిర్యాదు రాకపోయినా ఆడుగోడి ఠాణా పోలీసుల స్వయం ప్రేరితంగా దర్యాప్తు పూర్తి చేసి ఏడుగురిని అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

పంచాయతీ అధికారికి ఊరట

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : రాయచూరు జిల్లా లింగసుగూరులో ఆర్ఎస్ఎస్ కవాతులో పాల్గొన్న పంచాయతీ అభివృద్ధి అధికారి ప్రవీణ్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులిచ్చిన సస్పెన్షన్ ఉత్తర్వులకు ఇక్కట్లు ఎదురయ్యాయి. ప్రభుత్వ ఆదేశాలను ప్రశ్నిస్తూ ప్రవీణ్ కర్ణాటక అప్పిలేట్ ట్రైబ్యునల్‌లో దావా వేశారు. ఆయన తరపున లోక్‌సభ సభ్యుడు తేజస్వి సూర్య బృందంలోని న్యాయవాదులు వాదనలు వినిపించారు. వాదనలను ఆలకించిన అనంతరం సస్పెన్షన్‌పై కేఏటీ స్టే ఇచ్చింది.

కన్నేరి మఠాధిపతిపై కేసు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : లింగాయత మఠాలు, మఠాధిపతులను అవహేళన చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న కన్నేరి మఠాధిపతి అదృశ్య కాడ సిద్ధేశ్వర స్వామిపై సిటీ సివిల్ న్యాయస్థానంలో కేసు నమోదైంది. మఠాధిపతి నుంచి పరువు నష్టం కింద రూ. కోటి ఇప్పించాలని లింగాయత మఠాధిపతుల సమాఖ్య తమ దావాలో కోరింది. విచారణ వచ్చే వారం ఉంటుందని సమాఖ్య ప్రతినిధులు తెలిపారు.

సునంద.. సాహితీ సుమగంధం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : నారీమణి హృదయ సూక్ష్మ సంవేదనలను అర్థం చేసుకున్న రచయిత్రిగా ప్రత్యేక గుర్తింపు పొందారు ఆచార్య ఆర్. సునందమ్మ! ఆమె కథలు, కావ్యాలు, నవలలు, పరిశోధనా పత్రాలు, విశ్లేషణ రచనలు.. కన్నడ సాహిత్య ప్రపంచానికి సుపరిచితమే. ఆమె సాధనలకు ప్రతిగా 2025వ సంవత్సర రాజ్యోత్సవ పురస్కారం దక్కింది. రాష్ట్ర అక్కమహాదేవి మహిళా విశ్వ విద్యాలయంలో 2003లో కార్యక్రమ అధికారిగా ఆమె విధుల్లో చేశారు. ఆపై ఉపన్యాసకురాలిగా, రీడర్‌గా, సహ ఆచార్యులుగా, ఆచార్యులుగా, మహిళా అధ్యయన విభాగ ముఖ్యులుగా, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల రూపకర్తగా, విద్యార్థి సంక్షేమ విభాగ సంచాలకులుగా, కనకదాస అధ్యయన పీఠ సంచాలకులుగా, మహిళావిశ్వవిద్యాలయ వస్తుసంగ్రహాలయ ప్రథమ మహిళా వ్యవస్థాపకులుగా, రిజిస్ట్రార్‌గా విశేష సేవలందించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల తరపున 11 పరిశోధన కార్యక్రమాల్లో ఆమె భాగస్వామిగా రాణించి, ఆ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేశారు. 1960లో చిక్కబళాపుర జిల్లా వెంకటాపురంలో రామయ్య, నారాయణమ్మ దంపతులకు ఈ సరస్వతీ పుత్రిక జన్మించారు. ప్రాథమిక విద్యను సొంత ఊరిలోనే పూర్తిచేసి విజయపురలో హైస్కూల్ విద్య, బెంగళూరు మహారాణి విజ్ఞాన కళాశాలలో బీఎస్సీ పట్టా అందుకున్నారు. బెంగుళూరు విశ్వవిద్యాలయంలో కన్నడ అధ్యయన విభాగం నుంచి స్నాతకోత్తర డిగ్రీ, అనంతరం విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) ఉపకారవేతనం పొందుతూ మైసూరు విశ్వవిద్యాలయంలో దాస సాహిత్యం, జానపద రచనలపై పరిశోధక పట్టా అందుకున్నారు. అక్కడి నుంచి ఆమె సాహిత్య ప్రస్థానం కొత్త పుంతలు తొక్కింది. వివిధ పత్రికల్లో ఆచార్య సునందమ్మ రచనలు లెక్కలేనన్ని ప్రచురితమయ్యాయి.

ఓ సత్కార వేదికపై సునందమ్మ

● ఆచార్య సునందమ్మ ఆధ్వర్యంలో 16 మంది విద్యార్థులు పరిశోధక (పీహెచ్‌డీ) పట్టాలు అందుకున్నారు. 2001లో ఆమె రాసిన 'పరివర్తన' అనే కథకు, 2005లో 'దిత్య' అనే నవలకు కర్ణాటక సాహిత్య అకాడెమీ పురస్కారం, 2010లో అత్యుత్తమ ఎన్ఎస్ఎస్ కార్యక్రమ రూపకర్తగా అవార్డు అందుకున్నారు. 2012లో ఇందిరాగాంధీ అవార్డు, 2017లో సమాజ సేవారంగంలో సువర్ణ ముఖి పురస్కారం, 2015లో దళిత సాహిత్య పరిషత్ నుంచి సావిత్రిబాయి ఫులే అవార్డు సొంతం చేసుకున్నారు.

'బ్రెయిలీ కిట్'కు దక్కని అవకాశం

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : దృష్టిలోపం ఉన్న అభ్యర్థులు ల్యాప్‌టాప్, బ్రెయిలీ కిట్ పొందే పథకంలో అర్జీ వేసుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన గడువు పొడిగించాలని కోరుతూ దాఖలైన అర్జీని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన విద్యా సంస్థల్లో చదువుకుంటున్న దృష్టిలోపం ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో మరో 60 రోజుల పాటు దరఖాస్తు చేసుకునేందుకు అనుమతించాలని న్యాయవాది ఎన్. శ్రేయస్ ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. శ్రేయస్ కూడా పాక్షికంగా దృష్టి లోప సమస్యలను ఎదుర్కొంటున్నారు. సేవా సింధు పోర్టల్ ద్వారా ప్రభుత్వం ఈ ఏడాదికి ఇచ్చిన అవకాశం ముగిసిందని, వచ్చే ఏడాది మళ్లీ పథకం కొనసాగిస్తే దరఖాస్తుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వ న్యాయవాది ఇచ్చిన వివరణలో ప్రజాహిత వ్యాజ్యాన్ని జస్టిస్ విభు బక్రు, జస్టిస్ సీఎం పుణచ్ఛ తోసిపుచ్చారు.

శృంగేరిలో కార్తిక వైభవం

చిక్కమగళూరు : కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శృంగేరి శ్రీభవాని మలహానికరేశ్వర స్వామి ఆలయంలో శనివారం నుంచి నవంబరు ఐదో తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. సోమవారం సోమ ప్రదోశ, భస్మార్చన, బుధవారం కార్తిక పౌర్ణమి రోజు మధ్యాహ్నం మహారుద్రయాగం పూర్ణాహుతి, సాయంత్రం నాలుగు గంటలకు లక్ష బిల్వార్చన, సాయంత్రం 6.30కు మహా మంగళహారతి, రాత్రి 7.30కు జ్వాలాతోరణం- లక్ష దీపోత్సవం, రాత్రి 9.30కి తుంగా నదిలో తెప్పోత్సవాన్ని నిర్వహించనున్నారు. దీపోత్సవాలు, రుద్రాభిషేకం, భస్మార్చన, బిల్వార్చన తదితర పూజలు, కార్యక్రమాలకు భక్తుల నుంచి విరాళాలు స్వీకరిస్తామని ఆలయం ప్రతినిధులు తెలిపారు.

ఘటనా స్థలంలో ఆగిపోయిన కార్లు

ఎస్కార్ట్ వాహనాలకు ప్రమాదం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కుణిగల్ సమీపం హోం మంత్రి డాక్టర్ జి. పరమేశ్వర్‌కు ఎస్కార్ట్‌గా వస్తున్న వాహనాలు ఒకదాన్ని మరొకటి వెనుక నుంచి ఢీకొన్నాయి. నీటిపారుదల ప్రాజెక్టును పరిశీలించేందుకు యడియూరుకు వెళ్లి అక్కడి నుంచి మార్గమధ్యంలో అగ్రహార వద్ద కాఫీ తాగేందుకు కార్లు నిలుపుతున్న సమయంలో తహసీల్దారు కారుతో కలిపి ఐదు కార్లు ఒకదాన్ని మరొకటి ఢీకొన్నాయి. ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని కుణిగల్ ఠాణా పోలీసులు తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

అన్నికులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 02న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52 Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 8Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invsmnt 5L-5Cr. Good Returns. ✆ 9909981464

కృ/ప. విద్యుత్తులకు... 6309572064, 7386275652.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గృహ VJA, వృద్ధులకు, ... 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుజిల్లాలో, ... 93999 55545.

FLAT FOR SALE

KR మార్కెట్‌కు దగ్గరలోని ... 1230 Sqft. ... Cell: 81791 42938.

PLOT FOR SALE

2454 sft plot is on sale in Kranthi nagar society layout, Sarjapur. Genuine buyers can contact: 79896 97569.

JOBS

బెంగళూరు, ... ✆ 6281037879.

UTCL, ... 9573049515, 9342042576.

... 9666242777

... 9441886594.

గమనిక

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి: నగర జెస్కాం ఉప విభాగం-1 పరిధిలోని 110/11కె.వి సౌత్ విద్యుత్తు సరఫరా కేంద్రంలో మరమ్మతు పనుల కారణంగా ఈ నెల 2 ఆదివారం ఉదయం 9.30 నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని జెస్కాం అధికారి తెలిపారు. ఈ పరిధిలోకి వచ్చే ఆర్.కె.మిల్లు, బాపూజీనగర, రాణితోట, కణేకల్ బస్సు ప్రాంగణం, దొడ్డ మార్కెట్, సణ్ణ మార్కెట్, కాకర్లతోట, సాయి కాలనీ, మరిస్వామి మఠం, పారిశ్రామిక ప్రాంతం తదితర చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో కోత ఉంటుందని తెలిపారు. ఉపవిభాగం-2 పరిధిలోకి వచ్చే నెహ్రూకాలనీ, సత్యనారాయణపేట, శంకర్ కాలనీ, డి.ఎ.ఆర్ మైదానం, కోలాచలం కాలనీ, రాయల్ కాలనీ, గాంధీభవనం, నగర పాలికె. పాత తాలూకా కార్యాలయం, రైల్వే స్టేషన్, తదితర చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు .

'నవంబరులో అధికార మార్పిడి ఉండదు'

బళ్లారి, న్యూస్‌టుడే: తనకు ఉన్న సమాచారం ప్రకారం నవంబరులో అధికార మార్పిడి ఉండదని మంత్రి రహీంఖాన్ తెలిపారు. 70వ రాజ్యోత్సవం వేడుకల్లో పాల్గొన్న మంత్రి రహీంఖాన్ విలేకరులతో మాట్లాడారు. పార్టీ అధిష్ఠానం బిహార్ ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా ఉంది. మంత్రి వర్గంలో మార్పులు, ముఖ్యమంత్రి మార్పుపై నేటి వరకు ఎలాంటి చర్చ జరగలేదన్నారు. మంత్రి సతీశ్ జార్కిహొళి ఇచ్చిన విందులో ఏమి మాట్లాడారనే దానిపై తనకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు. దానికి జార్కిహొళినే సమాధానం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలు గురించి మంత్రి వివరించారు. సమావేశంలో మేయర్ తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయ పనుల నాణ్యతలో రాజీపడొద్దు

పనులను పరిశీలిస్తున్న మంత్రి శరణ ప్రకాశ్, తదితరులు

రాయచూరు, (మాన్వి) : రాయచూరు సమీపంలో నిర్మిస్తున్న విమానాశ్రయం పనులను జిల్లా బాధ్యమంత్రి డాక్టర్ శరణప్రకాశ్‌పాటిల్, ఎంపీ కుమార్‌నాయక్, ఎమ్మెల్యేలు బసనగౌడ దద్దల్, శివరాజ్ పాటిల్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతం చేయటంతో పాటు నిర్మాణాల్లో రాజీపడొద్దని మంత్రి సూచించారు. కుమార్‌నాయక్ మాట్లాడుతూ పనులను మరింత వేగంగా చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి కావాలన్నారు. ఎమ్మెల్సీ ఎ.వసంతకుమార్, జిల్లా పాలనాధికారి నితీశ్, జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్, సహాయ అధికారి గజానన బాళె, పాలిక కమిషనర్ జుబిన్, ప్రజాపనుల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని పోరాటం

105వ రోజు నిరవధిక సత్యాగ్రహంలో పాల్గొన్న రైతులు

బళ్లారి, న్యూస్‌టుడే: కుడతిని భూ పోరాట సమితి చేస్తున్న నిరవధిక సత్యాగ్రహం శనివారానికి 1051వ రోజుకు చేరుకుంది. కుడతిని, వేణివీరాపురం, జానెకుంటె, హగరినడోణి, కొళగల్లు, యరంగలి, సిద్ధమ్మనహళ్లి గ్రామాలకు చెందిన రైతులతో పాటు, వివిధ స్వచ్ఛంద సంఘాల సభ్యులు ఆందోళనలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ప్రోత్సాహ ధనానికి దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: విద్యార్థులకు ప్రోత్సాహధనం అందజేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిరుగుప్ప మున్సిపల్ ముఖ్య అధికారి తెలిపారు. సిరుగుప్పలోని దళిత, గిరిజన వర్గాల విద్యార్థులు, పదో తరగతి, పీయూసీ, ఐ.టి.ఐ, మెడికల్, ప్యారా మెడికల్, డి.ఇ.డి, డిప్లొమా, సీపీఈడీ, బీఏ, బీఎస్సీ, బి.కాం, బీసీఏ కోర్సుల్లో విద్యాభ్యాసం చేస్తున్నవారు ప్రోత్సాహధనాన్ని పొందడానికి అర్హులు. పూర్తి వివరాలతో దరఖాస్తులను నిర్దిష్ట సమయంలోపు పంపాలని కోరారు.

కె-సెట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

బళ్లారి, న్యూస్‌టుడే: నగరంలో 20 పరీక్ష కేంద్రాల్లో ఈ నెల 2 ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కె-సెట్-2025 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కేంద్రాల చుట్టు 200 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్ తెలిపారు. పరీక్ష కేంద్రాలు సమీపంలో ఉన్న కంప్యూటర్ కేంద్రాలు, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు.

సాహస పురస్కారానికి అర్హుల ఎంపిక

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మక్కళ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవంలో ప్రతి ఏడాది బాలురకు అందజేసే హొయ్సళ, చెన్నమ్మ శౌర్య పురస్కారాలకు అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 6 నుంచి 18 ఏళ్ల లోపు బాలురు ప్రాణాలకు తెగించి కాపాడిన వారికి పురస్కారంతో పాటు రూ.10వేలు నగదు అందజేస్తున్నామన్నారు. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఈ నెల 4లోపు పంపాలన్నారు. మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలన్నారు.

ఘనంగా విజయదాసుల ఆరాధనోత్సవం

విజయదాసుల విగ్రహాలంకరణ

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని చికల్‌పర్వి తుంగభద్ర నది తీరంలో ఉన్న విజయదాసుల కట్ట వద్ద దాసుల ఆరాధనా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దాసశ్రేష్ఠుడు విజయదాసుల విగ్రహం, కట్టకు పుష్పాలంకరణ చేశారు. మంత్రాలయం మఠం ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రవచన, భజనలు చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో దాసుల రథోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి దాసుల సన్నిహితులు, భక్తులు హాజరయ్యారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న మంత్రి తదితరులు

ప్రముఖులకు సన్మానం

శ్రీనంద పాఠశాలలో రాజ్యోత్సవంలో విద్యార్థులకు పురస్కారాలు

సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు తదితరులు

అంగరంగ వైభవంగా రాజ్యోత్సవం

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రతి అడుగులోనూ కన్నడ ఉనికిని ప్రతిబింబించేలా రాబోయే రోజుల్లో అందరం కన్నడ భాషను పరిరక్షించుకుందామని మున్సిపల్ పరిపాలన, హజ్ మంత్రి రహీమ్‌ఖాన్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ప్రభుత్వ మున్సిపల్ పదవీ పూర్వ కళాశాల క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన 70వ కర్ణాటక రాజ్యోత్సవంలో భాగంగా జెండాను ఎగురవేసి తాయి భువనేశ్వరిదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కన్నడ మన ఊపిరి, కన్నతల్లితో సమానమన్నారు. కన్నడ భాషకు దాని సొంత గుర్తింపు ఉంది. 2500 సంవత్సరాలు చరిత్ర ఉందన్నారు. విశ్వగురువు బసవణ్ణతో పాటు అనేమంది వచనకారులు, సాధువులు కన్నడలో తమ రచనలు సాగించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కన్నడ ప్రజలు కులం, మతం, ఎటువంటి వివక్ష లేకుండా కలిసిమెలిసి జీవనం సాగిస్తున్నారని మంత్రి ప్రశంసించారు.

కన్నడనాడులో రెపరెపలాడిన జెండా

పలువురికి సన్మానం

బుర్రకథ జంబక్క, బయలాట కళాకారుడు మారెప్ప, పగటి వేషగాడు శంకరప్ప, కన్నడసేవ హేమంత్‌రాజ్ సంగనకల్లు, శిక్షణ క్షేత్రంలో సి.ఎం.శిగ్గావి, పురుషోత్తమ, వైద్యరంగంలో డా.మధుసూధన్ కారిగనూరు, సాహిత్యంలో బంగి దొడ్డ మంజునాథ, దమ్మూరు మల్లికార్జున, పత్రిక రంగంలో గంగాధరగౌడ, చిత్రకళ రంగంలో మహ్మద్ రఫీలను సన్మానించి అభినందించారు. రాజ్యోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఎం.నయన (ప్రథమ), ఐశ్వర్య (ద్వితీయ), దివ్యజ్యోతి (తృతీయ) క్విజ్‌లో కావేరి (ప్రథమ), సహన (ద్వితీయ), లక్ష్మి (తృతీయ) పదవీ పూర్వ కళాశాల విభాగం క్విజ్‌లో మహంతేశ్(ప్రథమ), పవన్ (ద్వితీయ), శివప్ప (తృతీయ),ఉపన్యాసపోటీల్లో భావన (ప్రథమ), దీపిక (ద్వితీయ), ప్రదీప్ (తృతీయ) వరుస స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో మేయర్ ముల్లంగి నందీష్, గ్యారంటీ పథకాలు అమలు అథారిటీ అధ్యక్షుడు చిదానందప్ప, బళ్లారి పోలీసు విభాగం ఐజీ వర్తికా కటియార్, జిల్లా పాలనాధికారి నాగేంద్రప్రసాద్, జిల్లా ఎస్పీశోభారాణి, జడ్పీ సీఈవో హ్యారీష్ సుమైర, ఏడీసీ ఝుబేర, పాలికె కమిషనర్ మంజునాథ పాల్గొన్నారు.

వేడుకలో పాల్గొన్న తహసీల్దార్ నరసప్ప, పురసభ అధ్యక్షుడు టి.శేఖణ్ణ తదితరులు

కురుగోడు (బళ్లారి): కురుగోడు తాలూకా యంత్రాంగం, వివిధ స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ నరసప్ప, పురసభ అధ్యక్షుడు టి.శేఖణ్ణ, ఉపాధ్యక్షుడు చెన్నపట్టణం మల్లికార్జున ఉప తహసీల్దార్ మల్లేశప్ప, తాలూకా సీఈవో నిర్మల తదితరులు పాల్గొన్నారు.

వివిధ వేషధారణల్లో విద్యార్థులు, హాజరైన ప్రతినిదులు, అధికారులు

సిరుగుప్ప: మహనీయుల పోరాటాలు, త్యాగాలతోనే రాష్ట్రావతరణ సాధ్యపడిందని తహసీల్దార్ గౌసియాబేగం పేర్కొన్నారు. తాలూకా క్రీడామైదానంలో ఏర్పాటైన కార్యాక్రమంలో ఆమె మాట్లాడారు. నగర సభ అధ్యక్షురాలు రేణుకమ్మ, ఉపాధ్యక్షురాలు యశోదమూర్తి, నగర సభ సభ్యులు, మాజీ అధ్యక్షుడు బి.ఎం.సతీష్ పాల్గొన్నారు.

ప్రతిభావంతుల్ని సన్మానిస్తున్న జిల్లా యంత్రాంగం

హొసపేటె: మాతృభాషపై ప్రతి ఒక్కరూ మమకారం చూపాలని, కన్నడలోనే మాట్లాడాలని జిల్లా బాధ్యమంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. జిల్లా క్రీడా మైదానంలో ఏర్పాటైన రాజ్యోత్సవంలో ఆయన మాట్లాడారు. జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి, ఎస్పీ జాహ్నవి, జడ్పీ సీఈవో మొహ్మదలి అక్రమ్ షా పాల్గొన్నారు.

భువనేశ్వరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హంపయ్యనాయక్

మాన్వి: కన్నడ భాష మాత్రమే కాదని, అది కన్నడిగుల సంస్కృతి అని ఎమ్మెల్యే హంపయ్యనాయక్ పేర్కొన్నారు. తాలూకా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మాతృభాషను ప్రేమించాలన్నారు. మాన్వి, సిరివార, లింగసుగూరు తాలూకాల్లో రాజ్యోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కన్నడాంబ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులను వేదికలపై ఘనంగా సత్కరించారు. ఆయా తాలూకా తహసీల్దార్లు ధ్వజారోహణ చేశారు. ముడా అధ్యక్షుడు గఫూర్‌సాబ్, పంచగ్యారంటీల అధ్యక్షులు అమరేశప్ప, బ్రిజేష్ పాటిల్ సిరివార తదితరులు పాల్గొన్నారు.

గంగావతి: కొప్పళలో విద్యార్థుల కళా ప్రదర్శన

గంగావతి: గంగావతిలో శాసనసభ్యుడు గాలి జనార్దన్‌రెడ్డి భువనేశ్వరీ దేవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మాజీ ఎమ్మెల్యే పరణ్ణ, సిద్ధరామస్వామి, వీరభద్రప్పనాయక్, మనోహరగౌడ, హన్మంతప్ప నాయక్ పాల్గొన్నారు.

కొప్పళలో.. కన్నడలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కన్నడ, సాంస్కృతికశాఖ మంత్రి శివరాజ్ తంగడిగి తెలిపారు. ఆయన కొప్పళలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ సభ్యుడు రాజశేఖర్ హిట్నాళ, శాసనసభ్యుడు రాఘవేంద్ర హిట్నాళ, పాలనాధికారి సురేశ్ ఇట్నాళ, ఎస్పీ రామ్ అరసిద్ధి, జడ్పీ సీఈఓ వర్ణిత్ నేగి పాల్గొన్నారు.

కంప్లి: కన్నడ మాత భువనేశ్వరి ఊరేగింపును ప్రారంభిస్తున్న తహసీల్దార్ మంజు నాయక్

కంప్లి, న్యూస్‌టుడే: తమ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ మంజు నాయక్ ధ్వజారోహణ చేశారు. పదో తరగతి, పీయూసీలో కన్నడలో వందకు వంద మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు.

శ్రీరామనగర్: శ్రీరామనగర్‌లోని గ్రామ పంచాయతీ తదితర ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వామి వివేకానంద పాఠశాలలో విద్యార్థులు మానవ హారంగా ఏర్పడి కర్ణాటక రాష్ట్ర చిత్రాన్ని ఆవిష్కరించారు.

కారటగి: మర్లానహళ్లి, బేవినాళ ప్రభుత్వ పాఠశాలల్లో రాజ్యోత్సవ వేడుకలు జరిగాయి. పోటీల్లో విజేతలను అభినందించారు. కన్నడ మాత భువనేశ్వరి చిత్రపటాలకు పూజలు నిర్వహించారు.

శ్రీరామనగర్: స్వామి వివేకానంద పాఠశాలలో మానవహారంగా రాష్ట్రాన్ని ఆవిష్కరించిన విద్యార్థులు

అవతరణోత్సవంలో ఉత్సాహం ఏదీ?

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక ఏకీకరణ పోరాటంలో రంజాన్‌సాబ్ ముందు వరసలో నిలిచిపోతారు. బళ్లారిని కర్ణాటకలో కలపాలని ఏకీకరణ పోరాటంలో పాల్గొన్న ఆయన చివరకు ప్రాణాలు కూడా వదిలారు. ఇలాంటి గడ్డపై శనివారం నిర్వహించిన 70వ రాజ్యోత్సవంలో ప్రజాప్రతినిధులు, ప్రజల్లో ఉత్సాహం కొరవడింది. స్థానిక డాక్టర్ రాజ్ కుమార్ రహదారిలోని ప్రభుత్వ మున్సిపల్ క్రీడామైదానంలో జిల్లా యంత్రాంగం వేడుకను నిర్వహించింది. ఐదు అసెంబ్లీ క్షేత్రాల ఎమ్మెల్యేలు, లోక్‌సభ, రాజ్యసభ, ఎమ్మెల్సీలు ఎవరూ కనిపించలేదు. ప్రజాప్రతినిధులు పేర్లను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలో ముద్రించారు. ప్రజలు కూడా రాజ్యోత్సవాన్ని పెద్దగా పట్టించుకోలేదు. జిల్లాలో స్థానిక ప్రజాప్రతినిధుల ప్రైవేట్ కార్యక్రమాలకు తరలివచ్చి, స్తంభాలకు ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టినా ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో రాజ్యోత్సవంలో కనిపించలేదు. జిల్లా యంత్రాంగం ముందు జాగ్రత్తగా సమీపంలో ఉన్న కళాశాల, పాఠశాల విద్యార్థులను వేడుకలకు తీసుకురావడంతో వేడుకకు కొంతైనా కళ వచ్చింది. ప్రజలు, ప్రజాప్రతినిధులు వైఖరి ఈ విధంగా ఉంటే.. జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది కూడా ఉదాసీనంగా వ్యవహరించారు. ప్రధాన వేదిక పక్కన, అధికారులు, సిబ్బందికి సీట్లు ఏర్పాటు చేశారు. అక్కడ కూడా సగం సీట్లు మాత్రమే నిండాయి. జిల్లా యంత్రాంగం శాఖల వారీగా స్తబ్ధచిత్రాలను ఏర్పాటు చేసి, నగరంలో ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశించింది. ఆ స్తబ్ద చిత్రాలు కూడా అనుకున్న స్థాయిలో సిద్ధం చేయలేదని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పెద్ద పెద్ద వాహనాలు, లారీ, బస్సుల్లో శబ్ద చిత్రాలను సిద్ధం చేసే పంపేవారు. ఈ ఏడాది చాలా తక్కువ స్థాయిలోనే వీటిని సిద్ధం చేసినట్లుగా కనిపించింది.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

రామాంజనేయులు

బళ్లారి, న్యూస్‌టుడే: నగరంలోని ద్వారక లాడ్జిలో సప్లయర్‌గా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలం నివాసి రామాంజనేయులు (50) అదృశ్యమైనట్లు బళ్లారి ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 5 అడుగల ఎత్తు, గుండ్రని ముఖం, గోధుమ రంగు, సాధారణ శరీరాకృతి తదితర గుర్తులు పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఉద్భవ ఆంజనేయస్వామికి కార్తిక పూజలు

కూరగాయలతో అలంకరణలో ఆంజనేయస్వామి

విశేషాలంకరణలో సీతారామచంద్రులు

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని ఏపీఎంసీ యార్డులో ఉన్న ఉద్భవ ఆంజనేయ స్వామికి కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేశారు. పట్టణ భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరక స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ సేవా సమితి ఏర్పాట్లు చేసింది.

క్యాంపుల్లో..: పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు వివిధ క్యాంపుల్లోని ఆలయాల్లో కార్తిక శుద్ధ ఏకాదశి పర్వదిన పూజలను భక్తులు ఘనంగా నిర్వహించారు. రామనాథ్‌క్యాంపులోని కోదండరామాలయంలో సీతారామచంద్ర స్వామికి పంచామృతాభిషేకం, విశేష సహస్ర నామార్చన తదితర పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. ఆలయ అర్చకులు కృష్ణమాచార్యుల సాన్నిధ్యంలో విగ్రహాలకు విశేష పుష్పాలంకరణలు చేశారు.

నేడు వన భోజనాలు

కారటగి, న్యూస్‌టుడే: తాలూకాలోని సాలుంచిమర క్యాంపు శిర్డీ సాయిబాబా ఆలయ ఆవరణలో ఆదివారం కార్తిక వన భోజనాలు జరగనున్నాయి. ఉదయం మహాన్యాస పూర్వక పంచామృత అభిషేకం, సత్యనారాయణ స్వామి వ్రతం, భజన అనంతరం వన భోజనాలు ఉంటాయని ఆలయ సమితి ప్రతినిధులు తెలిపారు.

3న కుష్టురోగ నిర్మూలనపై సమీక్ష

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, జిల్లా ఆసుపత్రి, సమాచారశాఖ, బళ్లారి నగర పాలికె, జిల్లా కుష్టురోగ నిర్మూలన సంయుక్తంగా ఈ నెల 3న ఉదయం 10లకు మిల్లర్‌పేటలోని 13వ వార్డులోని జాతీయ కుష్టురోగ నిర్మూలనపై (నవంబరు 3 నుంచి 14 వరకు) సమీక్ష నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఇంద్రాణి తెలిపారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ ఇబ్రహీంబాబు పాల్గొని ప్రారంభిస్తారు. డి.హెచ్.ఓ డాక్టర్ యల్లా రమేశ్‌బాబు, డా.వీరేంద్రకుమార్ పాల్గొనున్నారు.

పంచ గ్యారంటీలతో రాష్ట్రంలో సుస్థిర ప్రగతి

ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న అధ్యక్షుడు రేవణ్ణ, మంత్రి జమీర్, అధికారులు

హొసపేటె, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రెండున్నరేళ్ల క్రితం అమలులోకి తీసుకొచ్చిన పంచ గ్యారంటీలతో సుస్థిర ప్రగతి సాధ్యమైందని ప్రాధికార రాష్ట్రాధ్యక్షుడు హెచ్.ఎం.రేవణ్ణ పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం ఇక్కడ ఏర్పాటు చేసిన పంచ గ్యారంటీల ఉత్సవంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర స్థూలో త్పత్తి (ఎస్జీడీపీ)లో కూడా పెరుగుదల కనిపిస్తోందని, సగటు మనిషి తలాదాయం రూ.1.4లక్షలకు చేరుకుందని వివరించారు. రాష్ట్రాభివృద్ధికి నిధుల కొరత లేదన్నారు. అన్నీ జిల్లాల్లో గ్యారంటీలు విజయవంతంగా అమలవుతున్నట్లు చెప్పారు. కుటుంబంలోని ఓ వ్యక్తికి గ్యారంటీల ద్వారా నెలకు రూ.7వేలు అందుతుంది, ఆ మొత్తం మధ్యతరగతి, పేద కుటుంబాల నిర్వహణకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్, గ్యారంటీల జారి ప్రాధికార ఉపాధ్యక్షుడు పుష్పా అమర్‌నాథ్, మెహరోజ్ ఖాన్, డీసీ కవితా మన్నికేరి, ఎస్పీ జాహ్నవి తదితరులు పాల్గొన్నారు. పంచ గ్యారంటీల అవగాహన కోసం రూపుదిద్దిన వస్తు ప్రదర్శన ఆకట్టుకుంది.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

01-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1626.06	1632.00
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	12,771	11,860
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	12,361	11,620
నీటి నిల్వ (టి.ఎం.సి)	80.003	101.773

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

వైభవంగా అడ్డపల్లకి మహోత్సవం

జగద్గురువును పల్లకిపై ఊరేగిస్తున్న స్వామీజీలు, భక్తులు

మాన్వి: తాలూకాలోని కరేగుడ్డ మహాంతేశ్వర మఠం మహాంతలింగ శివాచార్య మహాస్వామీజీ రజత మహోత్సవం సందర్భంగా అడ్డపల్లకి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రంభాపురి జగద్గురు ప్రసన్న రేణుక డాక్టర్ రాజదేశికేంద్ర శివాచార్యను పల్లకిపై ఉంచి గ్రామంలో పల్లకి ఉత్సవం నిర్వహించారు. తాలూకాలోని వివిధ గ్రామాలు, క్యాంపుల నుంచి భక్తులు కుంభ కలశాలతో ఊరేగింపుగా వచ్చారు. సంగనబసవదేవరు, నిరంజనదేవరు, చంద్రశేఖర్ దేవరు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మాజీ ఎమ్మెల్యేలు బసనగౌడ బ్యాగవాట్, రాజా వెంకటప్పనాయక్, యువకాంగ్రెస్ నాయకుడు రవిబోసురాజు, ముడా అధ్యక్షుడు గఫూర్‌సాబ్, తిమ్మారెడ్డి భోగావతి, స్థానిక ప్రముఖులు, వివిధ మఠాల నిర్వాహకులు పాల్గొన్నారు.

(c) eenadu

కన్నడ మాతకు విశ్వ కీర్తి

సాంస్కృతిక ప్రదర్శనల మెరుపులు!

వాటాళ్ నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవంలో జ్యోతి వెలిగిస్తున్న సిద్ధరామయ్య

విధాన వీధిలో కన్నడ అక్షరం 'క'ను ప్రదర్శిస్తున్న కన్నడ సంఘాల ప్రతినిధులు

విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ ప్రదర్శనలో బాల, బాలికలు

'కంఠీరవ'లో సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన బాలికల చేతుల్లో పతాకాలు

కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే చిత్రాలను వీక్షిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరాజు, ఇతర అధికారులు

బెంగళూరు (రాజాజినగర), న్యూస్‌టుడే : కర్ణాటక అవతరణను పురస్కరించుకుని నిర్వహించిన 70వ రాజ్యోత్సవ వేడుకలు.. ఉద్యాననగరికి కొత్త సొబగులను తెచ్చిపెట్టాయి. అన్ని వీధుల్లో వసంత వేడుకలు ఆచరించారు. వివిధ కూడళ్లలోని ధ్వజ స్తంభాల వద్ద కన్నడ పతాకలను ఎగురవేశారు. కంఠీరవ స్టేడియంలో విద్యాశాఖ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసంగా గడిచింది. పాత మైసూరు బ్యాంకు కూడలికి సమీపంలోని బసప్ప పార్కులో కన్నడ పోరాట నాయకుడు వాటాళ్ నాగరాజ్ నిర్వహించిన రాజ్యోత్సవాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభించారు. విధానసౌధ ముందు కన్నడ సంఘాల ప్రతినిధులు కన్నడ అక్షరం 'క'ను ప్రదర్శించారు. బస్సులు, ఆటోలకు డ్రైవర్లు కన్నడ పతాకలను కట్టుకున్నారు. మైదానాల్లో రాజ్యోత్సవ వేడుకలను ఆచరించుకున్నారు. వివిధ సంఘాల ప్రతినిధులు బైకు జాతాలు నిర్వహించారు. కంఠీరవ స్టూడియో ఆవరణలో డాక్టర్ రాజ్ కుమార్ సమాధి వద్ద కొందరు అభిమానులు కచేరీ నిర్వహించి, కన్నడ పాటలను ఆలపించారు.

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కన్నడ భాషోత్సవానికి రాష్ట్రవాసులు శంఖం పూరించారు. కన్నడనాట శనివారం నిర్వహించిన రాజ్యోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. ఇటు బెంగళూరు.. అటు బెళగావిలో ఈ వేడుకలు పతాక స్థాయిని చేరాయి. బెంగళూరు కంఠీరవ స్టేడియంలో ప్రాథమిక విద్యాశాఖ ఏర్పాటు చేసిన 70వ రాజ్యోత్సవ వేడుకను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేస్తామని ఇదే వేదికపై కేంద్రాన్ని హెచ్చరించారు. కన్నడ ఉన్నతికి ప్రత్యేకించేలా విద్య వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని నిపుణులను సూచించారు. రాష్ట్రంలో 800 కన్నడ ప్రత్యేక పాఠశాలలు, వంద ఉర్దూ పాఠశాలలు ఉండగా వాటిని కర్ణాటక పబ్లిక్ స్కూల్స్‌గా మార్చుతున్నామని ప్రకటించారు. మదరసాల్లోనూ కన్నడ భాష బోధిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో వందేళ్లు పూర్తి చేసిన మూడు వేల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నారు. వీటిలో మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.2500 కోట్లు వ్యయం చేస్తామన్నారు. విద్య వ్యవస్థ బలోపేతానికి బడ్జెట్లో రూ. 65 వేల కోట్లు వెచ్చించిన విషయాన్ని గుర్తుచేశారు. త్వరలోనే 18 వేల మంది ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. క్యాన్సర్ పీడిత బాలలకు ప్రత్యేక వసతి పాఠశాలలూ ప్రారంభిస్తామన్నారు. ఆచార్య సుఖదేవ్ తోరటె అధ్యక్షతన ఏర్పడిన రాష్ట్ర విద్యావిధానం కమిషనర్ నివేదిక అందజేసిందని, దాన్ని పరిశీలించి అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు మధుబంగారప్ప, డాక్టర్ సుధాకర్, విధానపరిషత్ అధ్యక్షుడు బసవరాజ హొరట్టి తదితరులు పాల్గొన్నారు.

కంఠీరవ వేదికపై ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి డీకే, విద్యాశాఖ మంత్రి మధుబంగారప్ప తదితరులు

ప్రారంభ జ్యోతి వెలిగిస్తున్న సిద్ధరామయ్య

చందన పతాక రెపరెపలు

బార్టన్ సెంటర్ వద్ద ఎగురవేసిన కన్నడ పతాకం వద్ద కన్నడ సంఘాల నేతలు

జయ కర్ణాటక జనపర వేదికె తమ ఐదో వార్షికోత్సవం, 70వ కన్నడ రాజ్యోత్సవాలను ఎంజీ రోడ్డు బార్టన్ సెంటర్ వద్ద శనివారం నిర్వహించింది. ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడుతూ, తన శాంతినగర నియోజకవర్గంలో ఇప్పటికే కన్నడ భవనాన్ని నిర్మించడంతో పాటు కన్నడేతరులకు భాషను బోధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎంజీ రోడ్డు నుంచి చర్చి వీధి వరకు కన్నడ భాష, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కళా బృందాలు నిర్వహించిన జాతాకు స్థానికుల నుంచి చక్కని స్పందన లభించింది. వేదికె సంస్థాపక అధ్యక్షుడు బెళ్లిప్పాడి గుణరంజన్ శెట్టి, రాష్ట్ర అధ్యక్షుడు జె శ్రీనివాస్, కార్యదర్శి రాజణ్ణ, డీసీపీ రామచంద్రప్ప, లోకాయుక్త ఇన్‌స్పెక్టర్ రాజేశ్, మాజీ మేయరు గౌతమ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : అన్ని లేఅవుట్లలో కన్నడ భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే, బీడీఏ అధ్యక్షుడు ఎన్‌ఏ హ్యారిస్ తెలిపారు. విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ నగరానికి వచ్చిన వారికి కన్నడ భాషను బోధించేందుకు, కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలను బోధించేందుకు, కార్యక్రమాలను నిర్వహించేందుకు ఈ కన్నడ భవనాల సేవలను వినియోగించుకుంటామని చెప్పారు.

బెంగళూరు వీధుల్లో.. అమ్మవారి వేషధారణలో కళాకారిణి

పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న కుమారస్వామి, డాక్టర్ సుధామూర్తి తదితరులు

పుస్తకానికి పూర్వవైభవం

బెంగళూరు (న్యూతిప్పసంద్ర), న్యూస్‌టుడే : ఆధునిక సమాజంలో పుస్తకాలు చదివే వారి సంఖ్య పెంచడానికి అవసరమైన చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర మంత్రి కుమారస్వామి పిలుపునిచ్చారు. కంప్యూటర్లు, చరవాణి, ల్యాప్‌టాప్‌లో మునిగిపోయిన నేటి యువత.. పుస్తకాల వైపు తొంగి చూడటం లేదని- ఈ పరిస్థితిలో మార్పు రావాలన్నారు. నిపుణులు రంగంలోకి దిగి అవసరమైన కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. కన్నడ రాజ్యోత్సవం సందర్భంగా శనివారం బెంగళూరులోని సప్న పుస్తకశాల ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయనతో పాటు రాజ్యసభ సభ్యురాలు డాక్టర్ సుధామూర్తి ప్రారంభించారు. సాహిత్య పుస్తకాలు చదివితే విజ్ఞానం ఎంతో పెరుగుతుందని కుమార వివరించారు. విద్యారంగానికి స్వప్న బుక్ హౌస్ చేస్తున్న సేవలను డాక్టర్ సుధామూర్తి ప్రస్తుతించారు. పుస్తకానికి పూర్వవైభవం తీసుకురావడానికి అన్ని వర్గాలూ ప్రాధాన్యమివ్వాలన్నారు.

ఆచార్య మైలారప్పకు బెయిలు

బెంగళూరు (కృష్ణరాజపుర), న్యూస్‌టుడే : ఒక మహిళ (37)పై లైంగిక దౌర్జన్యానికి పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొని, అరెస్టైన బెంగళూరు విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యుడు బీసీ మైలారప్పకు న్యాయస్థానం బెయిలు మంజూరు చేసింది. పోలీసులు తనను అరెస్టు చేస్తారన్న ఉద్దేశంతో మైలారప్ప తరపు న్యాయవాది ముందస్తు బెయిలుకు అర్జీ వేసుకున్నారు. శుక్రవారం ఉదయం ఆయనను అరెస్టు చేయగా.. సాయంత్రానికి బెయిలు రావడంతో పోలీసులు ఆయనను విడిచి పెట్టారు.

టెకీ నివాసంలో దొంగలుపడ్డారు

మైసూరు, న్యూస్‌టుడే : కుటుంబ సభ్యులతో చిక్కమగళూరుకు వెళ్లి వచ్చేసరికి తమ నివాసంలో దొంగతనమైందని సాఫ్ట్‌వేర్ ఇంజినీరు వినయ్ కుమార్ స్థానిక సరస్వతీపురం ఠాణాలో శనివారం ఫిర్యాదు చేశారు. ఇంట్లో 700 గ్రాముల ఆభరణాలు, 3 కిలోల వెండి వస్తువులు దొంగతనం అయ్యాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితుల కోసం పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

'రోడ్ రేజ్'లతో హడల్

బెంగళూరు (కృష్ణరాజపుర), న్యూస్‌టుడే : రహదారులపై వాహన రద్దీతో జనం సహనాన్ని కోల్పోతున్నారు. ఈ సమయంలో వాహనదారులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, దూషణలకు పాల్పడుతున్న ఘటనలు ఎక్కువయ్యాయి. తమ కారు సైడ్ మిర్రర్‌ను బైకు తాకిందని ఇద్దరు దంపతులు ఒక యువకుడ్ని కారుతో ఢీకొట్టించి హత్య చేసిన విషయం ఇటీవలే వెలుగులోకి వచ్చింది. టిన్ ఫ్యాక్టరీ సమీపంలో సైడ్ ఇవ్వలేదని ఒక ద్విచక్ర వాహనదారుడ్ని వెనుకగా వచ్చిన క్యాబ్ డ్రైవరు ఢీకొట్టి కింద పడేలా చేసి గొడవకు దిగాడు. ఈ ఘటనను స్థానికులు తమ చరవాణుల్లో రికార్డు చేసుకుని సామాజిక మాధ్యమాల్లో ఉంచారు. వైరల్‌గా అయిన ఈ వీడియోలోని చిత్రాల ఆధారంగా కృష్ణరాజపురం ఠాణా పోలీసులు స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వెంటాడుతున్న తోడేళ్లు

బీదర్, న్యూస్‌టుడే : ఔరాద్ తాలూకా ఆలూరు (బి), జీర్గా (బి), జోజనా గ్రామాల్లో తోడేళ్ల దాడులు ఎక్కువయ్యాయి. రుక్మిణీ బాయి విఠల మేత్ర, మంగళా శరణయ్యా స్వామి, రేవప్ప ప్రభు బంబూళగె (15), లాలమ్మ తుకారాం కాంబ్లె అనే వ్యక్తులు తోడేళ్ల దాడిలో గాయపడ్డారు. వీరు తమ ఇళ్ల ఆవరణ, పొలాల వద్ద పని చేసుకుంటున్న సమయంలో తోడేళ్లు దాడి చేసి వెళ్లాయి. బాధితులను బీదర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. స్థానిక గ్రామస్థుల ఫిర్యాదుతో తోడేళ్ల కోసం అటవీశాఖ సిబ్బంది గాలింపు చేపట్టారు.

విషం తాగి గృహిణి మృతి

శివమొగ్గ, న్యూస్‌టుడే : కుటుంబ కలహాలతో ఆవేదనకు గురైన పూజ (27) అనే గృహిణి విషం తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఆమె మరణించిన విషయాన్ని గుర్తించి రెండున్నరేళ్ల కుమారుడ్ని ఇంట్లో వదలి ఆమె భర్త శరత్, అతని తల్లిదండ్రులు, సోదరి ఇంటి నుంచి పరారయ్యారు. తీర్థహళ్లి తాలూకా కోణందూరుకు చెందిన పూజకు మూడేళ్ల కిందట ఎన్ ఆర్‌పుర తాలూకా మావినకెరె సమీపంలోని శెట్టికొప్ప గ్రామ నివాసి శరత్‌తో వివాహమైంది. నాటి నుంచి అదనపు కట్నం కోసం ఆమెను శారీరకంగా, మానసికంగా వేధిస్తూ వచ్చారు. విషం తాగిన ఆమెను ఇరుగుపొరుగుల సహకారంతో శివమొగ్గలోని ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ మరణించింది. పరారీలో ఉన్న నిందితుల కోసం తీర్థహళ్లి గ్రామీణ ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

FLAT FOR SALE

KR మార్కెట్‌కు దగ్గరలోని సీగేహళ్లిలో 1230 Sqft, వెస్ట్ ఫేసింగ్, ఉడ్ వర్క్, కార్ పార్కింగ్‌తో DB ఫ్లాట్ అమ్మబడును. Cell: 81791 42938.

PLOT FOR SALE

2454 sft plot is on sale in Kranthi nagar society layout, Sarjapur. Genuine buyers can contact: 79896 97569.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

JOBS

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

UTCL, పెట్నికోట, కొలిమిగుండాల సైట్ కొరకు AP లైసెన్స్ హోల్డర్లు అయిన ఎలక్ట్రీషియన్, మెకానికల్ / BE- గల ఇంజనీర్లు, డిప్లొమా ITI ఫిట్టర్లు మరియు డ్రైవర్ కావలెను. సంప్ర: 9573049515, 9342042576.

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయుటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. ✆ 9666242777

తిరుపతిలోని పావని కన్‌స్ట్రక్షన్ నందు పనిచేయుటకు సైట్ ఇంజినీర్స్ కావలెను. Qual: బీటెక్/డిప్లొమా/సివిల్. Sal: 25k to 35k. ✆ 9441886594.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గుత్తేదారుకు తాత్కాలిక ఊరట

బెంగళూరు (జేపీనగర): ఆళంద నియోజకవర్గంలో ఓట్ల చోరీకి సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న భాజపా మాజీ ఎమ్మెల్యే సుభాష్ గుత్తేదారుకు సీసీహెచ్ 82వ (చట్టసభ ప్రతినిధులకు ప్రత్యేకించిన) న్యాయస్థానం న్యాయమూర్తి సంతోశ్ గజానన భట్ ముందస్తు బెయిలు మంజూరు చేశారు. తన బార్‌లో నిందితులు కుట్రకు రూపకల్పన చేశారని ప్రత్యేక దర్యాప్తు దళం (సిట్) ఆరోపణలు చేసి, తనను బంధించేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తనకు ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ వేసుకున్న అర్జీని న్యాయమూర్తి పరిగణనలోకి తీసుకున్నారు.

హిజ్రాపై దుశ్చర్య

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : బొమ్మనహళ్లిలో ఉంటున్న సుకన్య అనే హిజ్రాపై ఆమె సహచరులే దాడి చేశారు. ఆమెకు గుండు చేయించి, దాడి చేసిన వీడియో వైరల్‌కావడంతో పోలీసులు స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసులో ఏడుగురు హిజ్రాలను అరెస్టు చేశామని పోలీసులు శనివారం వెల్లడించారు. బొమ్మనహళ్లిలోని హిజ్రాలతో కలిసి ఆమె భిక్షాటన చేసేది. కొద్ది రోజుల కిందట వారిని కాదని, కృష్ణరాజపురంలోని బృందంతో కలిసి పనిచేయడం ప్రారంభించింది. ఇదే కారణంతో ఆమెను ఆటోలో అపహరించి, అవమానించి పంపించారు. ఫిర్యాదు రాకపోయినా ఆడుగోడి ఠాణా పోలీసుల స్వయం ప్రేరితంగా దర్యాప్తు పూర్తి చేసి ఏడుగురిని అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

పంచాయతీ అధికారికి ఊరట

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : రాయచూరు జిల్లా లింగసుగూరులో ఆర్‌ఎస్‌ఎస్ కవాతులో పాల్గొన్న పంచాయతీ అభివృద్ధి అధికారి ప్రవీణ్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులిచ్చిన సస్పెన్షన్ ఉత్తర్వులకు ఇక్కట్లు ఎదురయ్యాయి. ప్రభుత్వ ఆదేశాలను ప్రశ్నిస్తూ ప్రవీణ్ కర్ణాటక అప్పిలేట్ ట్రైబ్యునల్‌లో దావా వేశారు. ఆయన తరపున లోక్‌సభ సభ్యుడు తేజస్వీ సూర్య బృందంలోని న్యాయవాదులు వాదనలు వినిపించారు. వాదనలను ఆలకించిన అనంతరం సస్పెన్షన్‌పై కేఏటీ స్టే ఇచ్చింది.

కన్నేరి మఠాధిపతిపై కేసు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : లింగాయత మఠాలు, మఠాధిపతులను అవహేళన చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న కన్నేరి మఠాధిపతి అదృశ్య కాడ సిద్ధేశ్వర స్వామిపై సిటీ సివిల్ న్యాయస్థానంలో కేసు నమోదైంది. మఠాధిపతి నుంచి పరువు నష్టం కింద రూ.కోటి ఇప్పించాలని లింగాయత మఠాధిపతుల సమాఖ్య తమ దావాలో కోరింది. విచారణ వచ్చే వారం ఉంటుందని సమాఖ్య ప్రతినిధులు తెలిపారు.

యువకుడి హత్యకేసులో ఇద్దరికి జీవిత ఖైదు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : సిద్ధార్థ కౌశల్ అనే యువకుడ్ని హత్య చేసిన గిరీశ్ (27), మహేశ్ (25)లకు 59వ సెషన్స్ న్యాయస్థానం జీవిత ఖైదు, తలా రూ.10 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి బాలచంద్ర ఎన్. భట్ ఆదేశాలు జారీ చేశారు. జరిమానాను మృతుని తండ్రికి అందించాలని ఆదేశించారు. కారులో వెళుతున్న సిద్ధార్థ కౌశల్‌ను నిందితులు 2018 జూన్ 26న ఉదయం గొడవ పెట్టుకుని హత్య చేసి పరారయ్యారు. మైకో లేఅవుట్ ఠాణా పోలీసులు కేసు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితులకు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

సమీర్ పిటిషన్‌పై విచారణ

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : బెళ్తంగడిలో విద్యార్థిని సౌజన్య హత్యాచారానికి సంబంధించి, యూట్యూబ్‌లో వీడియోలు చేసి ధర్మస్థల ప్రతిష్ఠను దెబ్బతీసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న యూట్యూబర్ ఎండీ సమీర్‌పై బళ్లారి కౌల్‌బజార్ ఠాణాలో కేసు నమోదైంది. తనపై 2025 మార్చిలో బళ్లారి ఠాణాలో నమోదైన కేసును కొట్టివేయాలని సమీర్ వేసుకున్న అర్జీని జస్టిస్ మహ్మద్ నవాజ్ పీఠం విచారణ చేపట్టింది. ఈ కేసు బళ్లారిలో నమోదై ఉండడంతో బెంగళూరులో విచారణ కొనసాగించవచ్చా లేదా ధార్వాడ పీఠంలో కొనసాగాలా వివరణ ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రారు జనరల్‌కు న్యాయమూర్తి సూచన చేసి తదుపరి విచారణను నవంబరు 10కి వాయిదా వేశారు.

సునంద.. సాహితీ సుమగంధం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : నారీమణి హృదయ సూక్ష్మ సంవేదనలను అర్థం చేసుకున్న రచయిత్రిగా ప్రత్యేక గుర్తింపు పొందారు ఆచార్య ఆర్.సునందమ్మ! ఆమె కథలు, కావ్యాలు, నవలలు, పరిశోధనా పత్రాలు, విశ్లేషణ రచనలు.. కన్నడ సాహిత్య ప్రపంచానికి సుపరిచితమే. ఆమె సాధనలకు ప్రతిగా 2025వ సంవత్సర రాజ్యోత్సవ పురస్కారం దక్కింది. రాష్ట్ర అక్కమహాదేవి మహిళా విశ్వ విద్యాలయంలో 2003లో కార్యక్రమ అధికారిగా ఆమె విధుల్లో చేశారు. ఆపై ఉపన్యాసకురాలిగా, రీడర్‌గా, సహ ఆచార్యులుగా, ఆచార్యులుగా, మహిళా అధ్యయన విభాగ ముఖ్యులుగా, ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల రూపకర్తగా, విద్యార్థి సంక్షేమ విభాగ సంచాలకులుగా, కనకదాస అధ్యయన పీట సంచాలకులుగా, మహిళావిశ్వవిద్యాలయ వస్తుసంగ్రహాలయ ప్రథమ మహిళా వ్యవస్థాపకులుగా, రిజిస్ట్రార్‌గా విశేష సేవలందించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల తరపున 11 పరిశోధన కార్యక్రమాల్లో ఆమె భాగస్వామిగా రాణించి, ఆ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేశారు. 1960లో చిక్కబళాపుర జిల్లా వెంకటాపురంలో రామయ్య, నారాయణమ్మ దంపతులకు ఈ సరస్వతీ పుత్రిక జన్మించారు. ప్రాథమిక విద్యను సొంత ఊరిలోనే పూర్తిచేసి విజయపురలో హైస్కూల్ విద్య, బెంగుళూరు మహారాణి విజ్ఞాన కళాశాలలో బీఎస్సీ పట్టా అందుకున్నారు. బెంగుళూరు విశ్వవిద్యాలయంలో కన్నడ అధ్యయన విభాగం నుంచి స్నాతకోత్తర డిగ్రీ, అనంతరం విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) ఉపకారవేతనం పొందుతూ మైసూరు విశ్వవిద్యాలయంలో దాస సాహిత్యం, జానపద రచనలపై పరిశోధక పట్టా అందుకున్నారు. అక్కడి నుంచి ఆమె సాహిత్య ప్రస్థానం కొత్త పుంతలు తొక్కింది. వివిధ పత్రికల్లో ఆచార్య సునందమ్మ రచనలు లెక్కలేనన్ని ప్రచురితమయ్యాయి.

ఓ సత్కార వేదికపై సునందమ్మ

● ఆచార్య సునందమ్మ ఆధ్వర్యంలో 16 మంది విద్యార్థులు పరిశోధక (పీహెచ్‌డీ) పట్టాలు అందుకున్నారు. 2001లో ఆమె రాసిన 'పరివర్తన' అనే కథకు, 2005లో 'దిత్వ' అనే నవలకు కర్ణాటక సాహిత్య అకాడమీ పురస్కారం, 2010లో అత్యుత్తమ ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ రూపకర్తగా అవార్డు అందుకున్నారు. 2012లో ఇందిరాగాంధీ అవార్డు, 2017లో సమాజ సేవారంగంలో సువర్ణముఖి పురస్కారం, 2015లో దళిత సాహిత్య పరిషత్ నుంచి సావిత్రి బాయి పులే అవార్డు సొంతం చేసుకున్నారు.

ఘటనా స్థలంలో ఆగిపోయిన కార్లు

ఎస్కార్ట్ వాహనాలకు ప్రమాదం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కుణిగల్ సమీపం హోం మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్‌కు ఎస్కార్ట్‌గా వస్తున్న వాహనాలు ఒకదాన్ని మరొకటి వెనుక నుంచి ఢీకొన్నాయి. నీటిపారుదల ప్రాజెక్టును పరిశీలించేందుకు యడియూరుకు వెళ్లి అక్కడి నుంచి మార్గమధ్యంలో అగ్రహార వద్ద కాఫీ తాగేందుకు కార్లు నిలుపుతున్న సమయంలో తహసీల్దారు కారుతో కలిపి ఐదు కార్లు ఒకదాన్ని మరొకటి ఢీకొన్నాయి. ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని కుణిగల్ ఠాణా పోలీసులు తెలిపారు.

'బ్రెయిలీ కిట్'కు దక్కని అవకాశం

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : దృష్టిలోపం ఉన్న అభ్యర్థులు ల్యాప్‌టాప్, బ్రెయిలీ కిట్ పొందే పథకంలో అర్జీ వేసుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన గడువు పొడిగించాలని కోరుతూ దాఖలైన అర్జీని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన విద్యా సంస్థల్లో చదువుకుంటున్న దృష్టిలోపం ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో మరో 60 రోజుల పాటు దరఖాస్తు చేసుకునేందుకు అనుమతించాలని న్యాయవాది ఎన్.శ్రేయస్ ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. శ్రేయస్ కూడా పాక్షికంగా దృష్టి లోప సమస్యలను ఎదుర్కొంటున్నారు. సేవా సింధు పోర్టల్ ద్వారా ప్రభుత్వం ఈ ఏడాదికి ఇచ్చిన అవకాశం ముగిసిందని, వచ్చే ఏడాది మళ్లీ పథకం కొనసాగిస్తే దరఖాస్తుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వ న్యాయవాది ఇచ్చిన వివరణలో ప్రజాహిత వ్యాజ్యాన్ని జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సీఎం పుణచ్చ తోసిపుచ్చారు.

శృంగేరిలో కార్తిక వైభవం

చిక్కమగళూరు : కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శృంగేరి శ్రీభవాని మలహానికరేశ్వర స్వామి ఆలయంలో శనివారం నుంచి నవంబరు ఐదో తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. సోమవారం సోమ ప్రదోశ, భస్మార్చన, బుధవారం కార్తిక పౌర్ణమి రోజు మధ్యాహ్నం మహా రుద్రయాగం పూర్ణాహుతి, సాయంత్రం నాలుగు గంటలకు లక్ష బిల్వార్చన, సాయంత్రం 6.30కు మహా మంగళహారతి, రాత్రి 7.30కు జ్వాలాతోరణం- లక్ష దీపోత్సవం, రాత్రి 9.30కి తుంగా నదిలో తెప్పోత్సవాన్ని నిర్వహించనున్నారు. దీపోత్సవాలు, రుద్రాభిషేకం, భస్మార్చన, బిల్వార్చన తదితర పూజలు, కార్యక్రమాలకు భక్తుల నుంచి సహకారం పొందుతామని ఆలయం ప్రతినిధులు తెలిపారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	65
క్యారెట్-	70
బీరకాయలు-	50
క్యాబేజి-	25
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	20
సొరకాయ-	40
దొండకాయలు-	35
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	165
కాకర కాయలు-	50
టమాటా(సాధారణ)-	25
టమాటా-	20
గుమ్మడి-	25
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	150
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	45
వంకాయలు-	60
బెండకాయలు-	35
ముల్లంగి-	55
నిమ్మకాయ-	180

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	375
సిమ్లా ఆపిల్-	125
గ్రీన్ ఆపిల్-	315
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	55
బొప్పాయి-	35
ఆరంజి-	65
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

సిద్ధుకు వినతిపత్రం అందిస్తున్న సాహిత్యవేత్తలు

'ద్విభాషా విధానం అమలు చేయాలి'

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కర్ణాటకలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి తప్పనిసరిగా ద్విభాషా విధానం అమలు చేయాలని కన్నడ ఉద్యమకారులు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. శనివారం కన్నడ సంఘాల ఉద్యమకారులు, సాహితీవేత్తలు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి 12 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఉద్యమకారుడు జాణగెరె వెంకటరామయ్య, రవికృష్ణారెడ్డి తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

బాలుడికి శివకుమార్ నామకరణం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కుడాలి ఎమ్మెల్యే మహేంద్రతిమ్మణ్ణ కుమారుడికి 'శివకుమార్' అని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ నామకరణం చేశారు. కన్నడరాజ్యోత్సవం సందర్భంగా సదాశివనగరలో ఎమ్మెల్యే మహేంద్ర తిమ్మణ్ణ తన తొమ్మిది నెలలు బిడ్డతో ఉపముఖ్యమంత్రి డీకేశివకుమార్‌ను కలిశారు. తన కుమారుడికి పేరు పెట్టాలని కోరగా అందుకు డీసీఎం స్పందించి శివకుమార్ అని చిన్నారిని దీవించారు.

మహేంద్ర తిమ్మణ్ణ కుమారుడికి నామకరణం చేస్తున్న డీకే శివకుమార్

హోసూరు కబుర్లు

విద్యుత్తు ఉప కేంద్రం ప్రారంభం

డెంకణీకోట, న్యూస్‌టుడే : డెంకణీకోట, అంచెట్టి, తళి, జవళగిరి, కెలమంగలం, రాయకోట, ఉద్దనపల్లి ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలను పరిష్కారం లభించింది. ప్రజల కోరిక మేరకు చాలా రోజులుగా ఎదురు చూస్తున్న విద్యుత్తు ఉప కేంద్రాన్ని శనివారం తళి ఎమ్మెల్యే రామచంద్రన్ ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యుత్తు శాఖ పర్యవేక్షకుడు కణ్ణన్, మండల అధికారులు పళని, కవిత, పట్టణ పంచాయతీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ కలాం, ఉప ఇంజినీర్లు మణివణ్ణన్, బాలసుబ్రమణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామచంద్రన్, నాయకులు

లక్ష్మీపురంలో ప్రశాంతంగా గ్రామసభ

కెలమంగలం (డెంకనీకోట) న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా 333 గ్రామ పంచాయతీల్లో శనివారం ప్రత్యేక గ్రామసభలు జరిగాయి. కెలమంగలం శివారు బొమ్మతాతనూరు పంచాయతీ లక్ష్మీపురంలో జరిగిన గ్రామసభలో కెలమంగలం బీడీవో శ్రీనివాసమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు, తాగునీరు, రహదారుల విస్తరణ వంటి సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో పంచాయతీ మాజీ అధ్యక్షుడు కృష్ణప్ప, కార్యదర్శి రాజ, ఉపాధి కార్మికులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీడీవో శ్రీనివాసమూర్తి

అబ్బిగిరి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి: అబ్బిగిరిలోని ప్రసిద్ధి చెందిన వేంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలకు గ్రామపెద్దలు తమ ఇళ్ల నుంచి కలశాలను తీసుకెళ్లారు. నూతనంగా నిర్మించిన దేవాలయాన్ని వేదపండితుల సమక్షంలో ప్రారంభిస్తామని ధర్మకర్తలు విద్యాసమితి మాజీ అధ్యక్షుడు కె.నాగభూషణం, రాజణ్ణ తెలిపారు. ఐదు రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఆలయ ధర్మకర్తలు విశ్వనాథ్, మంజునాథ్, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కలశాలను తీసుకెళుతున్న ధర్మకర్తలు, భక్తులు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రొళ్ల, న్యూస్‌టుడే : శ్రీసత్యసాయి జిల్లా రొళ్ల మండలంలోని బాజయ్యనపాళ్యం గ్రామ సమీపంలో మలుపు వద్ద ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొని కర్ణాటక వాసి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా.. కర్ణాటక రాష్ట్రం మధుగిరి తాలుకా కంబదనహళ్లి గ్రామానికి చెందిన గోవిందరాజు(35) గ్రామాల్లో చింతపండు, ఇతర వస్తువులు కొనుగోలు చేసేందుకు ద్విచక్ర వాహనంలో వచ్చి సాయంత్రం తిరుగు ప్రయాణం అయ్యాడు. రత్నగిరి గ్రామానికి చెందిన శివరాజు అతివేగంగా ఆటోను నడుపుతూ మలుపులో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గోవిందరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై హిదయతుల్లా తెలిపారు.

జానపద కళాకారులతో ఉప ముఖ్యమంత్రి డీకే

ధ్వజారోహణలో మహేశ్వరరావు, హుచ్చప్ప తదితరులు

ముళబాగిలు : ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సమృద్ధి మంజునాథ్

కార్యక్రమంలో పాల్గొన్న విపక్షనేత అశోక్, ప్రముఖులు

మాసపత్రిక ఆవిష్కరిస్తున్న పూర్ణిమ, రమేశ్ తదితరులు

భువనేశ్వరిదేవికి పూలమాల వేస్తున్న చీఫ్ కమిషనర్, తదితరులు

కన్నడ బావుటా ఎగుర వేయాలి

బెంగళూరు (యశ్వంతపుర) : ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో తప్పనిసరిగా కన్నడ బావుటా ఎగురవేయాలని రానున్న మంత్రి వర్గ సమావేశంలో చర్చించి తీర్మానిస్తామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. శనివారం ఇక్కడ డాక్టర్ రాజ్‌కుమార్ రహదారిలో కన్నడ సంఘాలు ఏర్పాటు చేసిన కన్నడ రాజ్యోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కన్నడ భాషకు రెండు వందల ఏళ్ల చరిత్ర ఉందని, దాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

బెంగళూరు (సాంస్కృతికం) : కన్నడ రాజ్యోత్సవ వేడుకలు పద్మనాభనగర్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ప్రతిపక్ష నాయకుడు ఆర్. అశోక్ రాజ్యోత్సవ ధ్వజాన్ని ఎగురవేసి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా వార్డుల్లోని ప్రముఖులు, భాజపా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెంగళూరు (కెంగేరి) : గ్రేటర్ బెంగళూరు ప్రాధికార, పాలికెల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవ వేడుకల్లో కన్నడ ధ్వజారోహణ చేశారు. మాజీ మేయర్ కె.హుచ్చప్ప, కమిషనర్ రాజేంద్రచోళన్, సంఘం అధ్యక్షుడు అమృత్‌రాజ్, జీబీఏ అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముళబాగిలు : కోలారు జిల్లా వ్యాప్తంగా కన్నడ రాజ్యోత్సవాలను ఉత్సాహంగా జరుపుకొన్నారు. ఎమ్మెల్యే సమృద్ధి మంజునాథ్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి ప్రారంభించారు. మాలూరులో ఎమ్మెల్యే నంజేగౌడ ఆధ్వర్యంలో ఊరేగింపు కొనసాగింది. కోలారు నగరంలో ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ్ ఉత్సవాలను ప్రారంభించారు.

బెంగళూరు (కెంగేరి) : బెంగళూరు నగర విశ్వవిద్యాలయంలో ఉపకులపతి బి. రమేశ్, రిజిస్ట్రార్ నవీన్‌జోసెఫ్, సీనియర్ రచయిత ఆర్. పూర్ణిమ తదితరులు భువనేశ్వరిమాతకు పూలహారం వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విత్తాధికారిణి విజయలక్ష్మి, సిండికేట్ సభ్యులు పాల్గొన్నారు.

బెంగళూరు (క్రీడలు): మూడబిదిరే మిజారిలోని ఆళ్వాస్ ఇంజినీరింగ్ మహావిద్యాలయంలో జరిగిన కన్నడ రాజ్యోత్సవం వేడుకల్లో మంత్రి దినేశ్‌గుండూరావు పాల్గొన్నారు. కేపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్, ప్రతిష్టాన ట్రస్టీ వివేక్‌ఆళ్వా ప్రముఖులు పాల్గొన్నారు.

పావగడ, న్యూస్‌టుడే : పట్టణంలోని మహాత్మా గాంధీ స్టేడియంలో నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవాల్లో ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్ జాతీయ పతాకం, కన్నడ ధ్వజారోహణ చేశారు. తహసీల్దార్ వై.రవి, ఈవో ఉత్తమ్, పురసభ అధ్యక్షుడు సుదేశ్‌బాబు, బీఈవో రేణుకమ్మ, ముద్దవీరప్ప, అధికారులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు ఎంజీ స్టేడియంలో జరిగిన కన్నడ రాజ్యోత్సవంలో మంత్రి జి.పరమేశ్వర్ జెండా వందనం చేసి, వివిధ రంగాల్లో సేవ లందించిన 70 మందికి రాజ్యోత్సవ పురస్కారాలు ప్రదానం చేశారు. ఎమ్మెల్యేలు జ్యోతిగణేశ్, సురేష్‌గౌడ, జిల్లాధికారి శుభాకల్యాణ్, సీఈవో ప్రభు, అదనపు జిల్లాధికారి తిప్పేస్వామి, ఎస్పీ అశోక్, కమిషనర్ అశ్విజ, తహసీల్దార్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు (జాలహళ్లి) : కన్నడ భాషాభ్యున్నతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రాజరాజేశ్వర నగర ఎమ్మెల్యే మునిరత్న పేర్కొన్నారు. భువనేశ్వరి దేవికి పూజలు చేసి పేదలకు అన్నదానం చేశారు.

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : రాష్ట్రావతరణ ఉత్సవాల సందర్భంగా మంత్రి డి.సుధాకర్ జాతీయ పతాకావిష్కరణ చేసి వందనం స్వీకరించారు. 26 మంది సాధకులను సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్పీ గోవింద కారజోళ, ఎమ్మెల్సీ నవీన్, జిల్లా పాలనాధికారి వెంకటేశ్, ఎస్పీ రంజిత్ కుమార్ బండారు, జడ్పీ సీఈవో అకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మూడబిదిరెలో ఉత్సవాలు ప్రారంభిస్తున్న మంత్రి దినేశ్‌గుండూరావు

పావగడ : ఉత్సవాల్లో ఎమ్మెల్యే వెంకటేశ్, ప్రముఖులు

తుమకూరు : జెండా వందనంలో మంత్రి పరమేశ్వర్, ఎమ్మెల్యే జ్యోతిగణేశ్ తదితరులు

పతాకం ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మునిరత్న, నిర్వాహకులు

చిత్రదుర్గం: పాల్గొన్న మంత్రి సుధాకర్, నాయకులు, అధికారులు

దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సోమశేఖర్

నేరాల నియంత్రణకు చర్యలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ప్రజల రక్షణ, నేరాల నియంత్రణకు దయానందసాగర వార్డులో 70 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఎస్.సురేశ్‌కుమార్ తెలిపారు. శనివారం శ్రీరామపుర పోలీస్‌స్టేషన్‌లో నిఘా కెమెరాల వ్యవస్థలను ఆయన ప్రారంభించారు. శ్రీరామపుర, బ్రహ్మపుర, దయానందసాగర వంటి ప్రముఖ రోడ్లలో నిఘా కెమెరాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో కంట్రోల్‌రూమ్ ఉన్నదని, ఇంకా కొన్ని రోడ్లకు కెమెరాలు ఏర్పాటు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఎన్.ఎం.పూణచ్చ, పాలికె మాజీ సభ్యుడు ఎం.మునిరాజు, మండల అధ్యక్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గిరీష్‌గౌడ, భాజపా యువ నాయకుడు యశస్, వార్డు, స్థానిక భాజపా ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిఘా కెమెరాలను వీక్షిస్తున్న సురేష్‌కుమార్, తదితరులు

రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులు

తుమకూరు, న్యూస్‌టుడే : జిల్లాలో రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు హోంమంత్రి పరమేశ్వర్ తెలిపారు. తుమకూరు ఎం.జి.స్టేడియంలో కన్నడ రాజ్యోత్సవాల్లో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో గ్యారంటీ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామని, అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కన్నడ నేల, జల, సంరక్షణ ప్రభుత్వ కర్తవ్యమన్నారు. తుమకూరు విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్ జ్ఞానసిరిని ఈ నెల 7న గవర్నర్ ప్రారంభిస్తాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారన్నారు. జిల్లా ఆసుపత్రి ఆవరణలో రూ.66 కోట్లతో వంద పడకల క్యాన్సర్ ఆసుపత్రి, రూ.22 కోట్లతో తల్లీబిడ్డల ఆసుపత్రి, రూ.42 కోట్లతో అత్యవసర విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పాత ఆసుపత్రిని రూ.130 కోట్లతో పునరుద్ధరిస్తామన్నారు. బీమసంద్రం వద్ద తాగునీటి కేంద్రం, మహాత్మాగాంధీ నగర వికాస పథకం కింద రూ.169 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో చేపట్టే పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని మంత్రి పరమేశ్వర్ వివరించారు.

విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి పరమేశ్వర్

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE:HINDUPUR

H.M.O.P.No: 159/2024

Between:
S.NARASIMHA MURTHY ..PETITIONER
And
SAVITHA H.R. ...RESPONDENT

SUMMON TO THE RESPONDENT

To:
SAVITHA H.R. D/o LATE RAMAKRISHNAIAH W/o S.NARASIMHA MURTHY RESIDING AT RAGHUNATHAPURA VILLAGE, DODDABALLAPURA TALUK, BANGALORE RURAL, KARNATAKA.

Please take notice that the above matter stands for your appearance and hence you are requested to attend either in person or throgh your advocate on the date 25-11-2025 at 10.30 A.M before the said court, failing which the matter will be decided as exparte.

By order of the court

K.Mallikarjuna, Advocate, Hindupur. 9441091706



(c) eenadu

బళ్లారి

• బళ్లారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

భక్తిశ్రద్ధలతో ఏకాదశి వ్రతాలు

అలంకరణలో సీతారామచంద్రులు

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు వివిధ క్యాంపుల్లోని ఆలయాల్లో కార్తిక శుద్ధ ఏకాదశి పర్వదిన పూజలను భక్తులు ఘనంగా నిర్వహించారు. రామానుజ లీలాపురంలోని కోదండరామాలయంలో సీతారామచంద్ర స్వామికి పంచామృతాభిషేకం, విశేష సహస్ర నామార్చన తదితర పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. ఆలయ అర్చకులు కృష్ణమాచార్యుల సన్నిధ్యంలో విగ్రహాలకు విశేష పుష్పాలంకరణలు చేశారు.

ఉద్భవ ఆంజనేయస్వామికి కార్తిక పూజలు

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని ఏపీఎంసీ యార్డులో ఉన్న ఉద్భవ ఆంజనేయ స్వామికి కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేశారు. పట్టణ భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ సేవా సమితి ఏర్పాట్లు చేసింది.

కూరగాయల అలంకరణలో ఆంజనేయస్వామి

కన్నడ కీర్తి.. విశ్వ విఖ్యాతి!

బెంగళూరు కంఠీరవ స్టేడియంలో రాజ్యోత్సవ వేడుకల ప్రారంభ జ్యోతి వెలిగిస్తున్న సిద్ధరామయ్య

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కన్నడ భాషా స్ఫూర్తికి రాష్ట్రవాసులు శంఖం పూరించారు. కన్నడనాట శనివారం నిర్వహించిన రాజ్యోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. జయ బెంగళూరు.. జయ జెగౌని ఈ వేడుకలు పతాక స్థాయిని చేరాయి. బెంగళూరు కంఠీరవ స్టేడియంలో ప్రాథమిక విద్యాశాఖ ఏర్పాటు చేసిన 70వ రాజ్యోత్సవ వేడుకను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేస్తామని ఇదే వేదికపై కేంద్రాన్ని హెచ్చరించారు. కన్నడ ఉన్నతికి ప్రత్యేకించేలా విద్య వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని నిపుణులకు సూచించారు. రాష్ట్రంలో 800 కన్నడ ప్రత్యేక పాఠశాలలు, వంద ఉర్దూ పాఠశాలలు ఉండగా వాటిని కర్ణాటక పబ్లిక్ స్కూల్స్‌గా మార్చుతున్నామని ప్రకటించారు. మదరసాల్లోనూ కన్నడ భాష బోధిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో వందేళ్ల పూర్తి చేసిన మూడు వేల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. వీటిలో మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.2500 కోట్లు వ్యయం చేస్తామన్నారు. విద్య వ్యవస్థ బలోపేతానికి బడ్జెట్లో రూ.65 వేల కోట్లు వెచ్చించిన విషయాన్ని గుర్తుచేశారు. త్వరలో 18 వేల మంది ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. క్యాన్సర్ పీడిత బాలలకు ప్రత్యేక వసతి పాఠశాలలూ ప్రారంభిస్తామన్నారు. ఆచార్య సుఖదేవ్ తోరట్ అధ్యక్షతన ఏర్పడిన రాష్ట్ర విద్యావిధాన కమిషన్ నివేదిక అందజేసిందని, దాన్ని పరిశీలించి అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు మధుబంగారప్ప, డాక్టర్ సుధాకర్, విధానపరిషత్ అధ్యక్షుడు బసవరాజ హొరట్టి తదితరులు పాల్గొన్నారు.

రాజధానికి చందన గంధం

బెంగళూరు (రాజాజీనగర): కర్ణాటక అవతరణను పురస్కరించుకుని నిర్వహించిన 70వ రాజ్యోత్సవ వేడుకలు.. ఉద్యాననగరికి కొత్త సొబగులు తెచ్చిపెట్టాయి. అన్ని వీధుల్లో ఘనంగా వేడుకలు ఆచరించారు. వివిధ కూడళ్లలో ధ్వజ స్తంభాల వద్ద కన్నడ పతాకాలను ఎగురవేశారు. కంఠీరవ స్టేడియంలో విద్యాశాఖ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాత మైసూరు బ్యాంకు కూడలికి సమీపంలోని బసవప్ప మైదానంలో కన్నడ పోరాట నాయకుడు వాటాళ్ నాగరాజ్ నిర్వహించిన రాజ్యోత్సవాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభించారు. విధానవీధిలో విధానసౌధ ముందు కన్నడ సంఘాల ప్రతినిధులు కన్నడ అక్షరం 'క'ను ప్రదర్శించారు. బస్సులు, ఆటోలకు డ్రైవర్లు కన్నడ పతాకాలను కట్టుకున్నారు. మైదానాల్లో రాజ్యోత్సవ వేడుకలను ఆచరించుకున్న వివిధ సంఘాల ప్రతినిధులు బైకు జాతాలు నిర్వహించారు. కంఠీరవ స్టూడియో ఆవరణలో డాక్టర్ రాజ్ కుమార్ సమాధి వద్ద కొందరు అభిమానులు కచేరీ నిర్వహించి, కన్నడ పాటలను ఆలపించారు.

వాటాళ్ నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవంలో జ్యోతి వెలిగిస్తున్న సిద్ధరామయ్య

'కంఠీరవ'లో సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన బాలికల చేతుల్లో పతాకాలు

రాష్ట్రంలో జనరంజక పాలన


ప్రసంగిస్తున్న మంత్రి

రాయచూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రజారంజకమైన పాలన అందిస్తున్నట్లు వైద్య, విద్యాశాఖ, జిల్లా బాధ్యమంత్రి డాక్టర్ శరణ ప్రకాష్ పాటిల్ తెలిపారు. రాయచూరు నగరంలోని మహాత్మా గాంధీ మైదానంలో రాజ్యోత్సవం సందర్భంగా శనివారం పతాకావిష్కరణ చేసి వివిధ దళాల గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. అతివృష్టితో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు పరిహారం ప్రకటించినట్లు తెలిపారు. కల్యాణ కర్ణాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కల్యాణ కర్ణాటక మండలికి ఏడాదికి రూ.5 వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాయచూరులో విమానాశ్రయం, క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురికి పురస్కారాలు ఇచ్చి సత్కరించారు. ఎమ్మెల్యేలు శివరాజ్ పటేల్, బసణ్ణగౌడ దద్దల్, ఎంపీ కుమార నాయక్, ఎమ్మెల్సీ వసంత కుమార్, జిల్లా పాలనాధికారి నితీశ్, జడ్పీ సీఈవో ఈశ్వర కుమార్, ఎస్పీ పుట్టమాదయ్య, నగర పాలక అధ్యక్షురాలు నరసమ్మ, కమిషనర్ జుబిన్, తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాలు స్వీకరించిన ప్రముఖులు

సాధకులకు సత్కారం

రాయచూరు, (మాన్వి) : సాహిత్యం, వైద్యం, కళలు, వ్యవసాయం, సేవా తదితర రంగాల్లో విశేష సేవలందించిన వారిని జిల్లా అధికారం యంత్రాంగం ఘనంగా సత్కరించింది. స్థానిక మహాత్మా గాంధీ క్రీడాప్రాంగణంలో నిర్వహించిన రాజ్యోత్సవ వేడుకల్లో సాధకులకు ఘన సత్కారం జరిగింది. బాబు బండారిగల్, శివమూర్తి హిరేమఠ, డాక్టర్ రమేష్ సి సాగర్, చంద్రశేఖర్‌పాటిల్, నారాయణప్ప మాడశిరివార, హనుమరెడ్డిలను సన్మానించారు. ఎమ్మెల్యేలు బసనగౌడ దద్దల్, డాక్టర్ శివరాజ్ పాటిల్, ఎమ్మెల్సీ వసంతకుమార్, మహానగర పాలిక అధ్యక్షురాలు నరసమ్మ, ఏపీఎంసీ అధ్యక్షుడు మల్లికార్జున గౌడ, పట్టణాభివృద్ధి ప్రాధికార అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లాపాలనాధికారి నితీశ్, జెడ్పీ సీఈవో ఈశ్వర్‌కుమార్ కాందూ, ఎస్పీ పుట్టమాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల గౌరవ వందనం

రాయచూరు: జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో పతాకావిష్కరణ చేశారు. కన్నడ సేన సంఘాలు జెండాలను ఎగుర వేశాయి. వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయంలో జరిగిన వేడుకల్లో ఉప కులపతి హనుమంతప్ప, మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయంలో ఉప కులపతి శివానంద పాల్గొన్నారు. ఉదయం 7.30 గంటలకు కర్ణాటక సంఘ భవనం వద్ద భువనేశ్వరి చిత్రం ఊరేగింపును నగర పాలక సంస్థ అధ్యక్షురాలు నరసమ్మ ప్రారంభించారు. ప్రముఖ వీధుల గుండా సాగిన ఊరేగింపు 8.30 గంటలకు మహాత్మాగాంధీ మైదానానికి చేరింది. అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్

రాయచూరు విశ్వవిద్యాలయంలో జెండా ఎగురవేసిన ఉప కులపతి

మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయంలో శివానంద, తదితరులు

మాన్వి, న్యూస్‌టుడే : కన్నడ భాష మాత్రమే కాదని, అది ప్రజల సంస్కృతి అని ఎమ్మెల్యే హంపయ్యానాయక్ పేర్కొన్నారు. తాలూకా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో అనేక భాషా సంస్కృతుల మధ్య మన కన్నడ భాషను, సంస్కృతిని పరిరంక్షించుకోవాల్సిన అనివార్యం ఏర్పడిందన్నారు. ప్రతి ఒక్కరూ మాతృభాషను ప్రేమించాలన్నారు. ఆచార వ్యవహారాల్లో కన్నడతనం ఉట్టిపడేలా ఐక్యతను చాటాలన్నారు. మాన్వి, సిరివార, లింగసుగూరు తాలూకాల్లో రాజ్యోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కన్నడాంబ చిత్రపటానికి పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులను వేదికలపై ఘనంగా సత్కరించారు. ఆయా తాలూకాల తహసీల్దార్లు ధ్వజారోహణ చేశారు. ముడా అధ్యక్షుడు గఫూర్ సాబ్, పంచగ్యారంటీల అధ్యక్షులు అమరేశప్ప, బ్రిజేష్ పాటిల్ సిరివార, పురపాలక సంఘం మాజీ అధ్యక్షురాలు లక్ష్మీదేవినాయక్, కసాప అధ్యక్షుడు శరణబసవ నీర్‌మాన్వి, పురపాలక సంఘం సభ్యులు, వివధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిరివారలో ఊరేగిస్తున్న దృశ్యం

భువనేశ్వరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హంపయ్యనాయక్

రాయచూరులో పథ సంచలనం

ఆర్ఎస్ఎస్ శతమాన ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం సాయంత్రం రాయచూరు పట్టణంలో పథ సంచలనం నిర్వహించారు. సాయంత్రం మున్నూరు కాపు వీరాంజనేయ కల్యాణ మంపటం నుంచి కవాతు ప్రారంభమైంది. అక్కడి నుంచి ప్రధాన వీధుల మీదుగా వాల్‌కాట్ మైదానానికి చేరింది. ఆర్ఎస్ఎస్ ప్రచారకులు, కార్యకర్తలు, భాజపా ప్రముఖులు సమవస్త్రాలు ధరించి తలపై టోపీలు పెట్టుకుని నడిచారు. దారి పొడువునా ప్రజలు ఘన స్వాగతం పలికారు.

- న్యూస్‌టుడే, రాయచూరు

శ్రీవారి సేవ

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల- తిరుపతి శ్రీవారిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎస్.ముద్గల్ శనివారం ఉదయం బ్రేక్‌లో దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. ఆలయం ముంగి జస్టిస్ ముద్గల్, ఆయన కుటుంబ సభ్యులు

(న్యూస్‌టుడే, తిరుమల)

పుస్తకానికి పూర్వవైభవం

బెంగళూరు (న్యూతిప్పసంద్ర), న్యూస్‌టుడే : ఆధునిక సమాజంలో పుస్తకాలు చదివే వారి సంఖ్య పెంచడానికి అవసరమైన చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర మంత్రి కుమారస్వామి పిలుపునిచ్చారు. కంప్యూటర్ల, చరవాణి, ల్యాప్‌టాప్‌లో మునిగిపోయిన నేటి యువత. . పుస్తకాల వైపు తొంగి చూడటం లేదని- ఈ పరిస్థితిలో మార్పు రావాలన్నారు. నిపుణులు రంగంలోకి దిగి అవసరమైన కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. కన్నడ రాజ్యోత్సవం సందర్భంగా శనివారం బెంగళూరులోని స్వప్న పుస్తకశాల ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయనతో పాటు రాజ్యసభ సభ్యురాలు డాక్టర్ సుధామూర్తి ప్రారంభించారు. సాహిత్య పుస్తకాలు చదివితే విజ్ఞానం ఎంతో పెరుగుతుందని కుమార వివరించారు. విద్యారంగానికి సప్న బుక్ హౌస్ చేస్తున్న సేవలను డాక్టర్ సుధామూర్తి ప్రస్తుతించారు. పుస్తకానికి పూర్వవైభవం తీసుకురావడానికి అన్ని వర్గాలూ ప్రాధాన్యమివ్వాలన్నారు.

పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న కుమారస్వామి, డాక్టర్ సుధామూర్తి తదితరులు

ఘనంగా విజయదాసుల ఆరాధనోత్సవం

విజయదాసుల విగ్రహాలంకరణ

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని చికల్‌పర్వి తుంగభద్ర నది తీరంలో ఉన్న విజయదాసుల కట్ట వద్ద దాసుల ఆరాధనా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దాసశ్రేష్ఠుడు విజయదాసుల విగ్రహం, కట్టకు పుష్పాలంకరణ చేశారు. మంత్రాలయం మఠం ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రవచన, భజనలు చేశారు. లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో దాసుల రథోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి దాసుల సన్నిహితులు, భక్తులు హాజరయ్యారు.

వైభవంగా అడ్డపల్లకి మహోత్సవం

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని కరేగుడ్డ మహాంతేశ్వర మఠం మహాంతలింగ శివాచార్య మహాస్వామీజీ రజత మహోత్సవం సందర్భంగా అడ్డపల్లకి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రంభాపురి జగద్గురు ప్రసన్న రేణుక డాక్టర్ రాజదేశికేంద్ర శివాచార్యను పల్లకిపై ఉంచి గ్రామంలో ఉత్సవం నిర్వహించారు. తాలూకాలోని వివిధ గ్రామాలు, క్యాంపుల నుంచి భక్తులు కుంభ కలశాలతో ఊరేగింపుగా వచ్చారు. సంగనబసవదేవరు, నిరంజనదేవరు, చంద్రశేఖర్ దేవరు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మాజీ ఎమ్మెల్యేలు బసనగౌడ బ్యాగవాట్, రాజా వెంకటప్పనాయక్, యువకాంగ్రెస్ నాయకుడు రవిబోసురాజు, ముడా అధ్యక్షుడు గఫూర్‌సాబ్, తిమ్మారెడ్డి భోగావతి, స్థానిక ప్రముఖులు, వివిధ మఠాల నిర్వాహకులు పాల్గొన్నారు.

జగద్గురువును పల్లకిపై ఊరేగిస్తున్న స్వామీజీలు, భక్తులు

విమానాశ్రయ పనుల నాణ్యతలో రాజీపడొద్దు

రాయచూరు, (మాన్వి) : రాయచూరు సమీపంలో నిర్మిస్తున్న విమానాశ్రయ పనులను జిల్లా బాధ్యమంత్రి డాక్టర్ శరణప్రకాష్ పాటిల్, ఎంపీ కుమార్‌నాయక్, ఎమ్మెల్యేలు బసనగౌడ దద్దల్, శివరాజ్‌పాటిల్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతం చేయటంతో పాటు నిర్మాణాల్లో రాజీపడొద్దని మంత్రి సూచించారు. ఎమ్మెల్సీ ఎ.వసంతకుమార్, జిల్లా పాలనాధికారి నితీశ్, జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్, సహాయ అధికారి గజానన బాళె, పాలిక కమిషనర్ జుబిన్, ప్రజాపనుల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న మంత్రి శరణ ప్రకాశ్, తదితరులు

సునంద.. సాహితీ సుమగంధం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : నారీమణి హృదయ సూక్ష్మ సంవేదనలను అర్థం చేసుకున్న రచయిత్రిగా ప్రత్యేక గుర్తింపు పొందారు ఆచార్య ఆర్. సునందమ్మ! ఆమె కథలు, కావ్యాలు, నవలలు, పరిశోధనా పత్రాలు, విశ్లేషణ రచనలు.. కన్నడ సాహిత్య ప్రపంచానికి సుపరిచితమే. ఆమె సాధనలకు ప్రతిగా 2025వ సంవత్సర రాజ్యోత్సవ పురస్కారం దక్కింది. రాష్ట్ర అక్కమహాదేవి మహిళా విశ్వ విద్యాలయంలో 2003లో కార్యక్రమ అధికారిగా ఆమె విధుల్లో చేశారు. ఆపై ఉపన్యాసకురాలిగా, రీడర్‌గా, సహ ఆచార్యులుగా, ఆచార్యులుగా, మహిళా అధ్యయన విభాగ ముఖ్యులుగా, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల రూపకర్తగా, విద్యార్థి సంక్షేమ విభాగ సంచాలకులుగా, కనకదాస అధ్యయన పీట సంచాలకులుగా, మహిళావిశ్వవిద్యాలయ వస్తుసంగ్రహాలయ ప్రథమ మహిళా వ్యవస్థాపకులుగా, రిజిస్ట్రార్‌గా విశేష సేవలందించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల తరపున 11 పరిశోధన కార్యక్రమాల్లో ఆమె భాగస్వామిగా రాణించి, ఆ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేశారు. 1960లో చిక్కబళాపుర జిల్లా వెంకటాపురంలో రామయ్య, నారాయణమ్మ దంపతులకు ఈ సరస్వతీ పుత్రిక జన్మించారు. ప్రాథమిక విద్యను సొంత ఊరిలోనే పూర్తిచేసి విజయపురలో హైస్కూల్ విద్య, బెంగుళూరు మహారాణి విజ్ఞాన కళాశాలలో బీఎస్సీ పట్టా అందుకున్నారు. బెంగుళూరు విశ్వవిద్యాలయంలో కన్నడ అధ్యయన విభాగం నుంచి స్నాతకోత్తర డిగ్రీ, అనంతరం విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) ఉపకారవేతనం పొందుతూ మైసూరు విశ్వవిద్యాలయంలో దాస సాహిత్యం, జానపద రచనలపై పరిశోధక పట్టా అందుకున్నారు. అక్కడి నుంచి ఆమె సాహిత్య ప్రస్థానం కొత్త పుంతలు తొక్కింది. వివిధ పత్రికల్లో ఆచార్య సునందమ్మ రచనలు లెక్కలేనన్ని ప్రచురితమయ్యాయి.

ఓ సత్కార వేదికపై సునందమ్మ

● ఆచార్య సునందమ్మ ఆధ్వర్యంలో 16 మంది విద్యార్థులు పరిశోధక (పీహెచ్‌డీ) పట్టాలు అందుకున్నారు. 2001లో ఆమె రాసిన 'పరివర్తన' అనే కథకు, 2005లో 'దిత్వ' అనే నవలకు కర్ణాటక సాహిత్య అకాడమీ పురస్కారం, 2010లో అత్యుత్తమ ఎన్ఎస్ఎస్ కార్యక్రమ రూపకర్తగా అవార్డు అందుకున్నారు. 2012లో ఇందిరాగాంధీ అవార్డు, 2017లో సమాజ సేవారంగంలో సువర్ణముఖి పురస్కారం, 2015లో దళిత సాహిత్య పరిషత్ నుంచి సావిత్రిబాయి పులే అవార్డు సొంతం చేసుకున్నారు.

మళ్లీ కంపించిన భూమి

కలబురగి, బీదర్, విజయనగర, న్యూస్‌టుడే : కలబురగి, విజయపుర జిల్లాల్లో ఒకే రోజు నాలుగు సార్లు భూమి కంపించింది. చించోళి తాలూకా ఐనాపుర, గడినిందహళ్లి, సొంతపట గ్రామాల్లో శనివారం నాలుసార్లు భూమి కంపించింది. విజయపుర తాలూకా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం మరోసారి భూమి కంపించింది. విజయపురలో గత రెండు నెలల్లో 12 సార్లు భూమి కంపించింది. బీదర్ జిల్లా హుమ్నాబాద్ తాలూకా ముద్నాళ్ గ్రామం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో శుక్రవారం భూమి కంపించింది. తాలూకాలోని ఇటగా గ్రామం నుంచి 5.1 కి.మీ. పశ్చిమంలో, చిటగుప్పె తాలూకా కొడంబల్ గ్రామం నుంచి 7.3 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం ఉందని గుర్తించారు. రిక్టరు మాపనంపై 3గా నమోదైందని విపత్తు నిర్వహణ దళం అధికారులు తెలిపారు. వరుసగా భూమి కంపించేందుకు ఇప్పటి వరకు అధికారులు ప్రకటించకపోవడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు.

(c) eenadu

సేవా లోపాలపై ఫిర్యాదు చేయండి

వైద్యం, విద్య, పారిశుద్ధ్యం, సంక్షేమ వసతిగృహాలు, సమగ్ర శిశు అభివృద్ధి శాఖల పనితీరును మెరుగుపర్చేందుకు జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24 గంటల పాటు అందుబాటులో ఉంటారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు సరిగా అందకపోయినా.. పారిశుద్ధ్య సమస్య వేధిస్తున్నా.. ఇతర సమస్యలుంటే ప్రజలు టోల్‌ఫ్రీ నంబరు 1800-4254299కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు.

మీ కోసం

– న్యూస్‌టుడే, కర్నూలు సంక్షేమం

దరఖాస్తుల ఆహ్వానం

సార్వత్రిక విద్యలో భాగంగా పది, ఇంటర్‌లో చేరేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో శామ్యూల్‌పాల్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రవేశ రుసుము చెల్లింపు సమయాన్ని ఈనెల 8వ తేదీ వరకు పొడిగించినట్లు చెప్పారు. వివరాలకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉన్న పరీక్షల విభాగాన్ని సంప్రదించాలన్నారు.

–న్యూస్‌టుడే, కర్నూలు విద్య

ప్రజా సమస్యల పరిష్కార వేదిక రేపు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఈనెల 3వ తేదీన సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా.ఎ.సిరి శనివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు.

భువికొచ్చిన అందాల మేఘమాల!

చిత్రకారుడి కుంచె నుంచి వెలువడిన చిత్తరువులా.. చూడగానే కనులు తిప్పుకోలేనంత అందంగా ఉంది కదా ఈ దృశ్యం. ఆకాశాన్ని తనలో దాచిపెట్టినట్లుగా కనువిందు చేస్తున్న ఈ ప్రతిబింబం వెల్దుర్తి మండలంలోని పులికుంట చెరువులో ఆవిష్కృతమైంది. సూర్యోదయ సమయంలో నీటిలో కొండలు, మేఘాల ప్రతిబింబాలు పడి ఆకట్టుకుంటోంది.

– న్యూస్‌టుడే, వెల్దుర్తి

జాగా ఇచ్చారు.. జాగరణ చేస్తున్నారు

■ ఇండస్ట్రియల్ హబ్ బాధితుల గోడు

గ్రామాలు	13
సేకరించాల్సిన భూమి	10,921.45
ఏపీఐఐసీకి ఇచ్చింది	7,214.87
ప్రభుత్వ	5,140.64
డీకేటీ భూములు	2074.23

ఓర్వకల్లు మండలంలో 'మెగా ఇండస్ట్రియల్ హబ్' నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు పరిహారం కోసం మూడేళ్లుగా ఎదురు చూస్తున్నారు. 11 గ్రామాల పరిధిలో సుమారు 2,500 ఎకరాల ప్రైవేటు భూములు తీసుకొన్నారు. పట్టా భూములకు ఎకరాకు రూ.18 లక్షలు, సాగులోని డీపట్టా భూములకు ఎకరాకు రూ.8 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయించారు. గత తెదేపా ప్రభుత్వంలో కొంత మందికి పరిహారం ఇచ్చింది. ప్రైవేటు భూములు ఇచ్చిన వారిలో కొందరికి, డీపట్టా సాగుదారుల్లో చాలామందికి గత వైకాపా ప్రభుత్వం చెక్కులు అందలేదు. మూడేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, ఓర్వకల్లు

కోర్టుకెళ్లామని కోత పెట్టారు

– దస్తగిరి, గుట్టపాడు

గుట్టపాడులోని సర్వే నంబరు 274లో నా భార్య పేరిట రెండెకరాల డీపట్టా భూమి ఉంది. దానికి పరిహారం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించాం. ప్రభుత్వ విలువ ఆధారంగా పరిహారం చెల్లించాలని న్యాయస్థానం తీర్పునిచ్చింది. వాస్తవానికి అప్పటి ప్రభుత్వం డీపట్టా భూములకు ఎకరాకు రూ.8 లక్షలు ఇచ్చింది. నాతో పాటు మరో 20 మంది న్యాయస్థానాన్ని ఆశ్రయించామన్న కోపంతో మాకు న్యాయస్థానం సూచించినట్లుగా ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఎకరం రూ.4.30 లక్షలు మాత్రమే కావడంతో అంతే చెల్లించారు.

చెక్కులను వెనక్కి పంపేశారు

– చిన్న సుంకన్న, గుట్టపాడు

మా గ్రామంలో నాతో పాటు మరికొందరు రైతులు భూములు కోల్పోయారు. వైకాపా హయాంలో పరిహారం చెక్కులు తీసుకోవడానికి నన్ను, మహ్మద్, సుగుణమ్మ, ప్రభాకర్, సుబ్బరాయుడు తదితరులను పిలిచారు. మేము సర్పంచి ఎన్నికల్లో తెదేపాకు అనుకూలంగా పనిచేశామని ఆ చెక్కులు ఇవ్వకుండా తీసుకెళ్లిపోయారు. నేటి వరకు నాకు పరిహారం అందలేదు.

ఇష్టానుసారం పరిహారం నిర్ణయం

▸▸ పరిహారం అంచనాల తయారీలో భారీఎత్తున అక్రమాలు జరిగాయి. భూముల్లో చెట్లు, బావులు, ఇతర నిర్మాణాలకు పరిహారాన్ని నిర్ణయించి చెల్లించాలి. ఆయా నిర్మాణాలు, చెట్లు, బావులను అసలు పరిగణనలోకే తీసుకోలేదు.

▸▸ భూమి విస్తీర్ణం తక్కువగా ఉందని పరిహారానికి కోతపెట్టారు. గుట్టపాడుకు చెందిన మహబూబ్‌బాషాకు 2.50 ఎకరాలు ఉండగా 2.31 ఎకరాలే ఉన్నట్లు చూపారు. ఇతనికి రూ.36 లక్షలకు పైగా పరిహారం అందాల్సి ఉంది. మూడేళ్లుగా ఆ మొత్తం చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఇదే గ్రామానికి చెందిన మహ్మద్‌కు రూ.12 లక్షలు రావాల్సి ఉంది.

▸▸ గత వైకాపా ప్రభుత్వ హయాంలో చెక్కుల పంపిణీ జరిగింది. ఆ సమయంలో కొందరు తెదేపా వారన్న ఉద్దేశంతో వారికి ఇవ్వాల్సిన చెక్కులను వెనక్కి పంపేశారని బాధితులు కంటతడి పెడుతున్నారు. కొందరికి మాత్రమే పరిహారం ఇవ్వాల్సి ఉందని, వారికి కూడా త్వరలోనే అందజేస్తామని రెవెన్యూ, ఏపీఐఐసీ అధికారులు చెబుతున్నారు.

ఆళ్లగడ్డ శిల్పుల నిర్మాణం

ఆళ్లగడ్డ శిల్పుల ఘనత ఖండాంతరాలకు వ్యాపించింది. అమెరికాలోని అట్లాంటా నగరంలో రూపుదిద్దుకుంటున్న రామాలయం ఆళ్లగడ్డ శిల్పుల ఖ్యాతికి మరింత వన్నె తేబోతోంది. ఈ ఆలయ నిర్మాణానికి కావాల్సిన విగ్రహాలు, శిల్పాల పనులు పూర్తయ్యాయి. పట్టణానికి చెందిన దురుగడ్డ బాలసుబ్రహ్మణ్యం ఆచారి ఆధ్వర్యంలో 60 మంది గత 16 నెలలుగా శ్రమిస్తున్నారు.

- అట్లాంటా నగరంలో 30 ఎకరాల్లో రామాలయం 'కొలువు'దీరబోతోంది. ఇందుకు 280 టన్నుల రాయి వినియోగిస్తున్నారు. 200 టన్నుల బరువున్న ఆకృతులను ఆళ్లగడ్డలో తయారు చేస్తున్నారు. కోవెల నిర్మాణానికి పూర్తిగా కృష్ణశిల (బ్లాక్ స్టోన్) వినియోగించారు. ఆయా ఆకృతులు చెక్క పెట్టెల్లో భద్రపరిచి కంటెయినర్ల ద్వారా అక్కడికి తరలించనున్నారు.
- వైష్ణవ సంప్రదాయాలను పాటిస్తూ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ తదితర విగ్రహాలను రూపొందించారు. 12 అడుగుల హనుమంతుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. విష్ణు దశావతారాలు, వైష్ణవ పరివార దేవతామూర్తులు, భద్ర మహర్షి, శ్రీరామానుజాచార్యులు, సూర్య విగ్రహాలు ఆళ్లగడ్డ స్థపతుల చేతుల్లో రూపుదిద్దుకున్నాయి. ఆలయ నిర్మాణంలో ప్రధాన వ్యక్తి అయిన శ్రీవైష్ణవగురు ఆళ్లగడ్డకు వచ్చి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

సంఘటిత హలదారి

■ నాడు ఇసుక మేటలు
■ నేడు లాభాల మాగాణి

"ఒక్కరు చేయలేని పనిని పది మంది చేయగలరు.. పది మందితో కానిది వంద మందితో సాధ్యమవుతుంది.. రైతులంతా సంఘటితమై సాగులో సవాళ్లు అధిగమించారు. తుంగభద్ర తీరాన్ని 2009 సెప్టెంబరులో వరద ముంచెత్తింది. పచ్చని పొలాలను ఇసుక మేటలు కప్పేశాయి. బెంగ పడుతున్న సి.బెళగల్ రైతులకు ప్రభుత్వం అండగా నిలిచింది.. సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ (సీఎస్‌ఏ) సహకారంతో ఇసుక మేటలు తొలగించారు. సంఘటితమై హల'దారి' లాభాల బాటలో సాగుతున్నారు. పదహారేళ్ల కిందట ఇసుక మేటలు నిండిన ఆ పొలాలు మాగాణులుగా మార్చారు. నిస్సారమైన ఆ భూములు ఇప్పుడు లాభాలు 'వరి'స్తున్నాయి."

– న్యూస్‌టుడే, కర్నూలు వ్యవసాయం

కొత్త రకాల సాగు

- నవర బియ్యంలో ఔషధ గుణాలెక్కువ. కొత్తకోటకు చెందిన ఇద్దరు రైతులు 30 సెంట్లలో సాగు చేస్తున్నారు. ఈ బియ్యం ఎర్రగా ఉంటుంది. ఇందులో ప్రొటీన్లు, ఫైబర్ ఎక్కువగా లభిస్తుంది.
- చిన్న ముత్యాలు బియ్యం చిన్నగా, సువాసనతో ఉంటుంది. పులావ్, బిర్యానీ వంటి వాటికి ఉపయోగిస్తారు. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ నేపథ్యంలో మధుమేహం బాధితులు వినియోగిస్తారు. సంగాలలో ఓ రైతు సాగు చేస్తున్నారు.

స్ఫూర్తి నింపిన నాలుగు గ్రామాలు

- కొండాపురం (రంగాపురం), సంగాల గ్రామాల్లో రైతులంతా సంఘటితమై తుంగభద్ర సేంద్రియ వ్యవసాయ ధాన్య, విత్తన రైతుల పరస్పర సహాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు.
- 160 మంది రైతులతో ఏర్పాటైన ఆ సంఘంలో ప్రస్తుతం 1,100 మంది వరకు ఉన్నారు. నాలుగు గ్రామాల్లో 700 ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో వరి, కూరగాయలు, ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు.
- ఆయా గ్రామాలను స్ఫూర్తిగా తీసుకొని కొత్తకోట, కె.సింగవరం, గుండ్రేవుల, సంగాల, తిమ్మందొడ్డి, ఎనగండ్ల రైతులు పంటలు సాగు చేస్తున్నారు.

బియ్యంగా మార్చి.. లాభాలు ఆర్జించి

సేంద్రియ పద్ధతిలో ఎకరా సాగుకు రూ.30 వేలకుపైగా ఖర్చవుతుంది. సాధారణ దిగుబడులతో పోలిస్తే ఎకరాకు 16-17 క్వింటాళ్లు మాత్రమే వస్తుంది. ధాన్యాన్ని బియ్యంగా మార్చితే మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. క్వింటా బియ్యం రూ.6,500 నుంచి రూ.7 వేల వరకు పలుకుతోంది. పలువురు రైతులు బియ్యంగా మార్చి అమ్ముకుంటూ అధిక లాభాలు ఆర్జిస్తున్నారు.

నాణ్యతకు గుర్తింపు

- 2023-24లో సి.బెళగల్ మండలం కొండాపురం, గుండ్రేవుల గ్రామాల్లో గ్యాప్ పద్ధతులు పాటిస్తూ బీపీటీ 5204 రకం వరి సాగు చేశారు. ఈ పద్ధతికి కేంద్ర ప్రభుత్వ సంస్థ.. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇండ్ గ్యాప్ ధ్రువపత్రం అందిస్తుంది.
- సాధారణంగా వరి సాగు చేసే రైతులు క్వింటా బియ్యాన్ని రూ.5,500కు విక్రయిస్తే.. ఇండ్ గ్యాప్ పత్రం పొందిన సహకార సంఘం ద్వారా మధుసూదన్ రెడ్డి అనే రైతు క్వింటా బియ్యాన్ని రూ.7,500కు అమ్ముకోవడం విశేషం.

ఐఏఎస్‌ల పల్లెబాట

15 మంది ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐసీఏఎస్, ఐఎస్ఎస్ (అఖిల భారత సర్వీసుల అధికారులు) బృందం జిల్లాకొచ్చింది. వారు కల్లూరు మండలం పెద్దటేకూరు, ఓర్వకల్లు మండలం హుసేనాపురం, కర్నూలు రూరల్ మండలం గార్గేయపురం, కర్నూలు నగరపాలక సంస్థలో కార్యకలాపాలు పరిశీలించనున్నారు. ఈ నెల 8వ తేదీ వరకు వివిధ అంశాలపై అవగాహన పొందనున్నారు. ఈ సందర్భంగా శనివారం వారు కలెక్టరేట్‌లో కలెక్టర్ డా.ఎ.సిరితో సమావేశమయ్యారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

బరువు తెచ్చిన బంగారు బహుమతి

బాకలి శివశంకర్ బంగారు దుకాణంలో గుమాస్తా.. బోయ సురేంద్ర డిగ్రీ కుర్రాడు.. జాఫర్ సాదిక్ గోల్డ్ స్మిత్.. బి.వెంకటేశు హమాలీ.. వీరంతా జిమ్‌లో కలిశారు.. అక్కడే స్నేహితులుగా మారారు.. తమ ఆలోచనలు పంచుకొన్నారు.. బరువులెత్తడంలో భళా అనిపించుకొంటున్నారు. వీరిని కోచ్ సాకరే శ్రీనివాసులు తీర్చిదిద్దుతున్నారు.

- అనంతపురంలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 55 కిలోల విభాగంలో డెడ్ లిఫ్ట్‌లో 140 కిలోలు, స్క్వాడ్‌లో 130 కిలోలు, బెంచ్ ప్రెస్‌లో 80 కిలోలు (మూడు విభాగాల్లో) ఎత్తి శివశంకర్ బంగారు పతకం కైవసం చేసుకున్నారు.
- గత నెలలో బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో 72 కిలోల విభాగంలో బోయ సురేంద్ర పాల్గొన్నారు. డెడ్ లిఫ్ట్‌లో 175 కిలోలు, స్క్వాడ్‌లో 175 కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 95 కిలోల బరువులు ఎత్తి రెండో స్థానం కైవసం చేసుకున్నారు.
- అనంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో (83 కిలోల విభాగం) పాల్గొని డెడ్ లిఫ్ట్ 190 కిలోలు, స్క్వాడ్ 180 కిలోలు, బెంచ్ ప్రెస్‌లో 90 కిలోలు (మొత్తం 460 కిలోలు) ఎత్తి బి.వెంకటేశు బంగారు పతకం కైవసం చేసుకున్నారు.
- బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లోనూ జాఫర్ సాదిక్ రెండో స్థానం సాధించి శెభాష్ అనిపించుకున్నారు. –న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

కూలిన బతుకుబండి

■ ఆటో బోల్తా.. ఇద్దరి దుర్మరణం
■ 12 మందికి గాయాలు

సరస్వతి (పాత చిత్రం) రంగవేణి (పాత చిత్రం)

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తి తీత పనులను వెళ్తున్న ఆటోను మరో వాహనం ఢీకొట్టడంతో నాగలక్ష్మి(24), రంగవేణి(15) దుర్మరణం చెందారు.. మరో 12 మంది గాయపడ్డారు. ఆదోని మండలం కపటికి చెందిన వ్యవసాయ కూలీలు శనివారం ఆటోలో పత్తితీత పనులకు మంత్రాలయం మండలం కల్లుదేవకుంటకు బయలుదేరారు. జాతీయ రహదారిపై కోటేకల్ వద్ద మంత్రాలయానికి వెళ్తున్న టెంపో ట్రావెల్స్ వాహనం వెనక నుంచి ఢీకొట్టింది. దీంతో ఆటోలోని వారు చెల్లాచెదురుగా పడ్డారు. రంగవేణి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన సరస్వతి, కన్నయ్యను కర్నూలు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సరస్వతి మృతి చెందారు. మిగిలిన క్షతగాత్రులను చికిత్స కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామీణ ఎస్సై శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జింకల గంతులు.. పర్యాటకుల నవ్వులు

మిడుతూరు మండల పరిధిలోని రోళ్లపాడు అభయారణ్యం పర్యాటకులను ఆకర్షిస్తోంది. 975 హెక్టార్లలో పచ్చిక మైదానంతో విస్తరించి ఉంది. వేకువజామునే మంచు తెరల నడుమ పచ్చిక మైదానాల మధ్యలో విహరిస్తున్న జింకలను చూసేందుకు పర్యాటకులు పెద్దఎత్తున వస్తున్నారు. కార్తిక మాసం కావడంతో పర్యాటకుల సందడి నెలకొంది.

– ఈనాడు, కర్నూలు, –న్యూస్‌టుడే, మిడుతూరు

వారధి కట్టాలంటే వానర దండు రావాలేమో

ఉమ్మడి జిల్లాలో వంతెనలు వాహనదారులను వణికిస్తున్నాయి.. దశాబ్దాల కిందట నిర్మించడంతో శిథిలావస్థకు చేరాయి. గత ఐదేళ్ల వైకాపా హయాంలో నిర్వహణ చేపట్టలేదు. ఫలితంగా శిథిలావస్థకు చేరాయి.. ఎప్పుడు కూలిపోతాయే తెలియని పరిస్థితి నెలకొంది. లోలెవెల్ వంతెనల వద్ద చిన్నపాటి వర్షాలకే వరద ముంచెత్తుతోంది.. రాకపోకలు ఆగిపోతున్నాయి. ఇవి పూర్తవ్వాలంటే రామసేతును నిర్మించిన వానర దండు రావాలేమోనని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, కోవెలకుంట్ల

నిధులు కావాలండోయ్

జిల్లాలో 33 వంతెనల నిర్మాణాలకుగాను ఆర్అండ్‌బీ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఎండీఆర్ పథకం కింద ఐదు పెద్ద, 14 చిన్న వంతెనలున్నాయి. స్టేట్ హైవే కింద మేజర్ వంతెనతో పాటు 13 చిన్న వారధులున్నాయి. మొత్తం 19 పెద్ద వంతెనలకు రూ.60.50 కోట్లు, 14 చిన్న వంతెనల నిర్మాణానికి రూ.47.26 కోట్లతో ప్రతిపాదించారు.

నియోజకవర్గం	శిథిలావస్థకు చేరినవి	పాక్షికంగా పాడైనవి
పత్తికొండ	3	2
ఆలూరు	1	2
ఎమ్మిగనూరు	1	2
కోడుమూరు	1	1
పాణ్యం	--	2
డోన్	3	--
నంద్యాల	1	1

కోడుమూరు, పత్తికొండ నియోజకవర్గాలను అనుసంధానించే వంతెన ఆగిపోయింది. హంద్రీ నదిలో రూ.20 కోట్లకుపైగా నిధులతో పనులు ప్రారంభించారు. గుత్తేదారుడు రూ.3 కోట్ల విలువైన పనులు చేశారు. బిల్లులు రాకపోవడంతో మధ్యలోనే ఆపేశారు.

ప్రతిపాదనలు బుట్టదాఖలు

- గరిగెట్ల-చెన్నంపల్లి రోడ్డుపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకుంది. కొన్నిచోట్ల కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. దీనికి తోడు ఇటీవల వర్షాలకు మరింత దెబ్బతినడంతో రాకపోకలు ఆపేశారు. 21 మీటర్ల పొడవైన ఈ వంతెన నిర్మాణానికి రూ.1.80 కోట్లు ఖర్చవుతుందని అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు.
- 1971లో మద్దికెర-పత్తికొండ-దేవనకొండ రహదారిలో నిర్మించిన వంతెన దెబ్బతిని నాలుగేళ్ల కిందట కూలిపోయింది.
- 1981లో గుంతకల్లు-తుంగభద్ర రోడ్డుపై నిర్మించిన వారధి పూర్తిగా ధ్వంసమైంది. ఇటీవల కురిసిన వర్షాలకు వంతెన పైనుంచి నీళ్లు ప్రవహించడంతో మరింత దెబ్బతింది.

వణికిస్తున్నాయి..

నాగులాపురం - జి.శింగవరం రహదారిపై ఉన్న వంతెనతోపాటు దీనికి సమీపంలో మరొకటి దెబ్బతింది.

కర్నూలు-బళ్లారి రహదారిపై 36-8 కి.మీ. వద్ద నున్న వంతెనకు తరచూ మరమ్మతులు చేస్తున్నా ప్రయోజనం శూన్యమే.

దొడ్డిమేకల-హెచ్.మురవణి రహదారి, ఎమ్మిగనూరు మాలపల్లి-కోసిగి రహదారి, కల్లుదేవకుంట-మహదేవపురం వయా పాత చక్కెర పరిశ్రమ వద్ద నున్న వంతెన, గుత్తి-పత్తికొండ-ఆదోని రహదారి, దీనికి సమీపంలోనే మరోటి దెబ్బతింది.

తాత తోడు.. అక్కడ పాలమ్మరు

పాడిపరిశ్రమ రైతుకు అదనపు ఆదాయం.. గోనెగండ్ల మండలం గంజహళ్లిలో ఆవులు-772, గేదెలు-285 వరకు ఉన్నాయి.. నిత్యం 1,344 లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుంది. కానీ ఏ ఒక్కరూ అక్కడ పాలు అమ్మరు.. ఎవరైనా అడిగితే ఉచితంగా పోస్తారు. పాలు అమ్మిన ఇల్లు పాడవుతుందన్న బడే సాహెబ్ తాత మాటకు కట్టుబడి ఈ ఆచారాన్ని నేటికీ పాటిస్తున్నారు. ఏళ్ల కిందట బడే సాహెబ్‌స్వామి గ్రామంలో గురు బోధన చేసేవారు. గ్రామస్థులంతా ఆయన మాటకు కట్టుబడేవారు. గురు బోధన నిమిత్తం పాలు తీసుకురావాలని ఓసారి తన కుమారుడిని ఆదేశించారు. అయితే గ్రామంలో పశువులన్నీ వ్యాధులతో మృత్యువాత పడుతున్నాయి.. ఎక్కడా దొరకడం లేదని కుమారుడు సమాధానం ఇచ్చారు.. ఫలానా రైతు ఇంట్లో గోవు ఉంది పాలు తీసుకురమ్మని మరోమారు కుమారుడికి సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న గోవు నుంచే పాలు తీసుకొచ్చారట.. ఆ రోజు పాల కోసం పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇక నుంచి గ్రామంలో ఎవరూ పాలు అమ్మవద్దు.. గోవధ నిషేధిస్తున్నట్లు ఆ స్వామి ఆజ్ఞ చేశారని గ్రామ పెద్దలు చెబుతారు. ఆ స్వామిని గ్రామస్థులు తాతగా పిలుస్తుంటారు.. గ్రామంలో దొంగతనాలు జరిగినా, అనుమానాలు తలెత్తితే దర్గాలో తాత తోడు అంటూ ఒట్టు వేయించడం గ్రామ ఆనవాయితీగా కొనసాగుతోంది. – న్యూస్‌టుడే, గోనెగండ్ల



కర్ణాటక రాష్ట్ర రాజ్యోత్సవం నేపథ్యంలో శనివారం సెలవు కావడంతో మంత్రాలయంలో భక్తుల రద్దీ పెరిగింది. మూడు రాష్ట్రాల నుంచి భక్తులు శనివారం రాఘవుడి దర్శనార్థం మంత్రాలయం బాట పట్టారు.

కళకళ

కర్నూలు 'ఉత్సవ్' ప్రారంభమైంది.. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్ నుంచి టీజీవీ కళాక్షేత్రం వరకు కళాకారులు స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలో, దేశనాయకుల చిత్రపటాలు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.

కార్తిక ప్రయాణం

ప్రాతఃకాల నదీస్నానం.. హరిహరాదుల ఆలయాల్లో దీపారాధన.. దీపదానం.. కార్తిక మాసాల్లో ప్రత్యేకతలు.. భక్తులు శివాలయాల సందర్శనకు వెళ్తుంటారు.. ఈ నేపథ్యంలో భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీలు ప్రవేశపెట్టింది. నంద్యాల, కర్నూలు జిల్లాలోని ఆర్టీసీ డిపోల్లో అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం ఉందని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు వివరించారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

పంచారామాల క్షేత్రదర్శిని

- కార్తిక మాసంలో భక్తులు పంచారామాలకు వెళ్లడానికి ఆసక్తి కనబరుస్తారు.. ఈ నేపథ్యంలో ఈ నెల 4, 7, 8, 15 తేదీల్లో కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాల నుంచి ప్రత్యేక బస్సు నడిపిస్తున్నారు.
- ఆయా తేదీల్లో కర్నూలులో మధ్యాహ్నం 2 గంటలకు, నంద్యాలలో నుంచి సాయంత్రం 7 గంటలకు బస్సులు బయలుదేరుతుంది.
- అమరారామం, సోమేశ్వరరామం, క్షీరారామం, భీమేశ్వరామం, కొమరారామం, విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయానికి తీసుకెళ్తారు.
- సూపర్ లగ్జరీలో 35 మందికి చోటు ఉంటుంది. ఒక్కరికి రూ.2,500 (నంద్యాల), రూ.2,600 (కర్నూలు) వసూలు చేస్తారు.

అరుణాచలం

- ఈ నెల 4వ తేదీన కర్నూలు, నంద్యాల నుంచి అరుణాచలానికి బస్సులు బయలుదేరుతాయి. ఆ రోజు ఉదయం ఏడు గంటలకు ప్రయాణం ప్రారంభమవుతుంది.
- సూపర్ లగ్జరీ బస్సులో 36 మందిని స్వర్ణ దేవాలయం, కాణిపాకం, అరుణాచలం తీసుకెళ్తారు.
- కర్నూలులో బస్సు ఎక్కితే ఒక్కరు రూ.2,000, నంద్యాలలో అయితే రూ.1,750 చెల్లించాల్సి ఉంటుంది.

ఉమ్మడి జిల్లాలో..

- ఉమ్మడి జిల్లాలోని కాల్వబుగ్గ, యాగంటి, భోగేశ్వరం, ఓంకారం, మహానంది ఆలయాలకు ప్రతి ఆది, సోమవారాల్లో బస్సు అందుబాటులో ఉంటుంది.
- అల్ట్రా డీలక్స్ బస్సు కర్నూలులో ఉదయం 6 గంటలకు బయలుదేరుతుంది. ఒక్కరికి రూ.650 ఛార్జి వసూలు చేస్తారు.
- మరిన్ని వివరాలకు ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్ నంబరు 80965 99000 సంప్రదించొచ్చు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

అన్ని కులాల(సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల(సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల(సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబరు 2న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099 & 91547 72006

చేతికొచ్చిన పంట.. చేనులో ఎండిపోయి

వరి రైతుకు కష్టకాలం ఎదురైంది. ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటను చీడపీడలు ఆశించాయి. వరి పంటను సుడిదోమ ఆశించడంతో పొలంలో పైరు ఎండిపోతోంది. సాగుకు ఎకరానికి రూ.20-25 వేల పెట్టుబడి పెట్టారు. పంట సాగు చేసి మూడు నెలలు కావస్తోంది. ప్రస్తుతం కంకి దశలో ఉంది. పంట చేతికొచ్చే సమయంలో తెగులు సోకడంతో నాశమవుతోంది. -న్యూస్‌టుడే, పెద్దకడబూరు

రహదారిపై సర్కస్ ఫీట్లు

◆ ఆటోవాలాకు రూ.10 వేల జరిమానా

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఓ ఆటోడ్రైవరు తన ఆటోతో రహదారిపై సర్కస్ ఫీట్లు వేస్తూ వీడియో తీసి సామాజిక మాధ్యమంలో పోస్టు చేశాడు. ఈ వీడియో కాస్తా వైరల్‌గా మారి పోలీసుల దృష్టికెళ్లింది. దీంతో ట్రాఫిక్ సీఐ గౌస్ సదరు ఆటోడ్రైవరును ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించి రహదారిపై నిర్లక్ష్యంగా ఆటో నడిపినందుకు ఆయనకు రూ.10 వేలు జరిమానా విధించారు. మరోసారి ఇలా చేస్తే కేసులు నమోదు చేసి ఆటో సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఓ వైపు రహదారి ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ కృషి చేస్తోంటే.. ప్రధాన రహదారిపై ఇలా విన్యాసాలు చేయడం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు.

పట్టణంలో ప్రధాన రహదారిపై ఆటోతో విన్యాసాలు

డ్రగ్ ఏడీగా రమేష్‌రెడ్డి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: జిల్లా డ్రగ్ ఏడీగా రమేష్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు జిల్లా డ్రగ్ ఏడీగా పనిచేస్తున్న ఈయన్ను ఇక్కడికి బదిలీ చేశారు. ఇక్కడ ఏడీగా పనిచేస్తున్న విజయలక్ష్మిని పదోన్నతిపై ఏలూరుకు బదిలీ చేశారు.

చిరుతలా పరుగు.. చిచ్చర పిడుగులు

☛ హాకీలో రాణిస్తున్న తిమ్మాపురం విద్యార్థినులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: హాకీ బ్యాట్‌పడితే గోల్స్ సాధించాల్సిందే. మైదానంలో చిచ్చర పిడుగులా పరుగులు తీస్తూ.. విజయాల కోసం శ్రమిస్తారు. ఆటలో ఏకాగ్రత, కఠోర సాధన లక్ష్యం ఆత్మవిశ్వాసంలుగా నిలిచారు. పల్లెటూరి పేదింటి బిడ్డలు హాకీలో జిల్లా, రాష్ట్రస్థాయి ప్రదర్శనలో సత్తా చాటారు. ఎమ్మిగనూరు మండల పరిధిలోని కె.తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలు రెండేళ్లుగా సాధన చేసి పతకాలు సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో క్రీడాకారులపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనం.

రెండేళ్లుగా సాధన - కవిత, 8వ తరగతి

హాకీ పోటీల్లో రాణించాలనే తపనతో రెండేళ్లుగా మైదానంలో సాధన చేస్తున్నా. అమ్మానాన్నలు తిమ్మప్ప, మునెమ్మ కూలీ పనులు చేస్తున్నారు. పాఠశాలలో చదువుతూనే రోజూ నాలుగు గంటల పాటు శిక్షణ తీసుకుంటున్నా. బంతిని ఎదుటి వ్యక్తి నుంచి తప్పించి ఎలా గోల్ సాధించాలనే దానిపై సాధన చేస్తున్నా. బ్యాట్‌తో నేరుగా గోల్ చేయడం కోసం ఎదుటి క్రీడాకారిణి ఎడమ వైపు చూపించి కుడివైపు బ్యాట్‌తో బంతిని గోల్స్ తీసుకెళ్తా. అండర్-14 విభాగంలో ఎమ్మిగనూరు, కర్నూలులో జరిగిన పోటీల్లో డివిజన్, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాను. నవంబర్ 22న తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మన జిల్లా జట్టు తరపున పాల్గొంటున్నా. ఇందుకు రోజూ మైదానంలో ఉదయం ఐదు గంటలకు సాధన చేస్తున్నాం. హాకీలో జాతీయ స్థాయి పోటీలే లక్ష్యంగా సాధన చేస్తున్నా.

ఆఫ్‌లాంగ్‌లో ప్రతిభ - రామలక్ష్మి, 8వ తరగతి

అమ్మానాన్నలు శ్రీనివాసులు, పార్వతి కూలీ పనులు చేస్తూ చదివించి క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారు. ప్రతి రోజూ మైదానంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఇచ్చే శిక్షణతో రాణిస్తున్నా. రెండేళ్ల కల సాధించా. హాకీలో ఆఫ్‌లాంగ్ బ్యాట్‌తో బంతిని కొడితే గోల్స్‌లోకి చేరాలి. ఆఫ్‌లాంగ్ పోటీలో కీలక పాత్ర పోషిస్తున్నా. అండర్-14 విభాగంలో కర్నూలులో జరిగిన ప్రతిభ పోటీల్లో ఎంపిక చేశారు. గతంలో రెండు సార్లు ప్రైవేటు టోర్నమెంట్‌లో రాణించా. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కావాలనే లక్ష్యంతో సాధన చేశాను. వచ్చే నెల చంద్రగిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి జాతీయ స్థాయికి ఎంపిక కావడమే లక్ష్యం. భవిష్యత్తులో హాకీలో రాణించడం కోసం రోజూ ఆరు గంటల పాటు సాధన చేస్తున్నా.

పేదింటి బిడ్డలు

మండల పరిధి కె.తిమ్మాపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలు హాకీ క్రీడలో ప్రత్యేకంగా సాధన చేపట్టారు. రోజూ మైదానంలో నాలుగు గంటల పాటు సాధన చేస్తూ విజయాలు సొంతం చేసుకుంటున్నారు. కర్నూలులో జరిగిన జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ పురస్కారాలు సాధించి రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. గత ఏడాది డివిజన్ స్థాయిలో ప్రతిభ సాధించిన క్రీడాకారులు ఈ ఏడాది ఏకంగా రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. అండర్-14, 17 విభాగంలో బాలికలు సాధన చేసి జాతీయ స్థాయి పోటీలే లక్ష్యంగా శ్రమిస్తున్నారు.

ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలు చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా అమయ్యేలా చూడాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. 91 శాఖల అధికారులతో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మూడోరోజు నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, విద్య, వైద్య, ఆరోగ్యం, వాణిజ్య పన్నులశాఖ, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులతో ముఖాముఖి నిర్వహించారు. జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ శాఖల పరిధిలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని, ఐవీఆర్‌ఎస్ ద్వారా వచ్చే ప్రజాభిప్రాయ సేకరణ సానుకూలంగా ఉండేలా కృషి చేయాలని చెప్పారు. సమావేశంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, సీపీవో భారతి, హౌసింగ్ పీడీ చిరంజీవి, అదనపు డీఎంహెచ్‌వో డా.భాస్కర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పీడీ విజయ, వాణిజ్య పన్నులశాఖ జేసీ నీరజ, డీఈవో శామ్యూల్‌పాల్, ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

2.37 లక్షల మందికి పింఛన్ల పంపిణీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద నవంబరు నెలలో జిల్లాలో అర్హులైన 2,37,904 మంది పింఛనుదారులకు రూ.103.82 కోట్ల నగదు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ డా.ఎ.సిరి తెలిపారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కలెక్టర్ డా.ఎ.సిరి శనివారం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛను సొమ్ము పంపిణీ చేశారు.

విశ్వశాంతి మహాయాగం ప్రారంభం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: 87వ విశ్వశాంతి మహాయాగాన్ని కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి ప్రారంభించారు. పట్టణంలో వీవర్స్‌కాలనీ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శనివారం గణపతి పూజ నిర్వహించి యాగశాలలో హోమానికి శ్రీకారం చుట్టారు. స్వామిజీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 86 యజ్ఞాలు నిర్వహించినట్లు వివరించారు. ఎమ్మిగనూరులో ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. విశ్వశాంతి యాగాన్ని ఎమ్మిగనూరులో జరపడం ఆనందంగా ఉందన్నారు. అతిరుద్ర యాగాన్ని ప్రజలు విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. అతిరుద్ర యాగానికి పది రాష్ట్రాలకు చెందిన 600 మంది పండితులు తరలివచ్చారు. నిత్యం ఉదయం, సాయంత్రం హోమాలు, పూజలు నిర్వహిస్తారు. శనివారం సత్యనారాయణ స్వామి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా జరిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రత్యేక భోజనాలు ఏర్పాటు చేశారు. మరోవైపు విశ్వశాంతి మహాయాగానికి రావాలని కలెక్టర్ డాక్టర్ సిరికి తెదేపా నాయకులు ఆహ్వానించారు. కర్నూలులో శనివారం కలెక్టర్‌ను బుడిగె నాగరాజు, మహేంద్రబాబు కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ మల్లయ్య, తెదేపా పట్టణ అధ్యక్షుడు మహేష్, నాయకులు శేఖర్, బుడిగె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హోమం నిర్వహిస్తున్న భక్తులు

వైకాపాలో ముసలం

❍ ఎమ్మిగనూరు సమన్వయకర్తగా రాజీవ్‌రెడ్డి నియామకంపై అసంతృప్తి

❍ నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల సమావేశం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్తగా మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనవడు రాజీవ్‌రెడ్డిని నియమించడంతో ఆ పార్టీలో ముసలం పుట్టింది. శనివారం పట్టణంలో ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాలకు చెందిన మాజీ ఎంపీ బుట్టా రేణుక మద్దతుదారులైన ముఖ్య నాయకులు సమావేశం కావడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అల్లుడు మాజీ మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి, వైఎస్ ఛైర్మన్ నజీర్‌అహ్మద్, శివప్పగౌడ్, విరుపాక్షిరెడ్డి, రామకోటిరెడ్డి, నల్లారెడ్డి, రంగారెడ్డితో పాటు కొందరు మాజీ ప్రజాప్రతినిధులు సమావేశమై రాజకీయ భవిష్యత్తుపై చర్చించినట్లు తెలిసింది. ఈ సమావేశం గురించి తెలిసి.. మాట్లాడుదాం రమ్మని మాజీ ఎమ్మెల్యే పిలిచినా అసంతృప్తితో ఉన్న నాయకులు సమావేశం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ముందు సిట్టింగ్ ఎమ్మెల్యేని కాదని బీసీలకు ఇవ్వాలని వైకాపా అధిష్ఠానం మాజీ ఎంపీ బుట్టా రేణుకకు టికెట్ ఇచ్చింది. కూటమి గాలిలో ఓటమి చెందింది. తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తూ కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని.. ఉన్నట్లుండి సమన్వయకర్తను మార్చడంపై తమ రాజకీయ భవిష్యత్తు ఏంటని కొందరు నాయకులు పేర్కొంటున్నారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడికి కాదని మూడో తరానికి చెందిన, నియోజకవర్గంలో పెద్దగా పరిచయం లేని ఆయన మనవడికి పదవి ఇవ్వడం ఏమిటని సమావేశమైన నాయకులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోవైపు ప్రజలకు మేలు చేయాలని రాజకీయాల్లోకి వచ్చానని వైకాపా సమన్వయకర్త రాజీవ్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

ఆదోనిని జిల్లా చేయాల్సిందే

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం కౌన్సిల్ హాల్‌లో శనివారం ఎమ్మెల్యే డా.పార్థసారథి అధ్యక్షతన నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో అత్యధిక మంది ఆదోనిని జిల్లాగా చేయాలని కోరారు. ఆదోని సివిక్ సొసైటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించగా ఎక్కువ మంది ప్రత్యేక జిల్లా కావాలని కోరారు. దీంతో పాటు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి వన్ వే ఏర్పాటు, రహదారుల విస్తరణ, బైపాస్ నిర్మాణంతో పాటు మూసివేసిన నల్ల రైల్వే గేటుకు ప్రత్యామ్నాయంగా భూగర్భ రహదారి నిర్మించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి వసతులు కల్పించి రహదారులు బాగు చేయాలన్నారు. కొన్నింటికి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే సమాధానం చెప్పించారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ లోకేశ్వరి, వైస్ ఛైర్మన్లు మహమ్మద్‌గౌస్, నరసింహులు, కురవ, రజక కార్పొరేషన్ ఛైర్మన్లు దేవేంద్రప్ప, సావిత్రి, తెదేపా రాష్ట్ర నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణమ్మ, భూపాల్‌చౌదరి పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయాలను వింటున్న ఎమ్మెల్యే, అధికారులు

కళాకారులకు అండగా కూటమి ప్రభుత్వం

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం కళారంగానికి ప్రాధాన్యం ఇస్తూ.. పేద కళాకారులకు అండగా నిలుస్తోందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. కళాకారులకు ఇళ్ల స్థలాలు, పింఛన్లు అందించేందుకు, ఇతర సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని చెప్పారు. నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో శనివారం రాత్రి మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్యతో కలిసి ఎంపీ కర్నూలు ఉత్సవ్‌ను ప్రారంభించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ.. కర్నూలులో సంగీత, నృత్య, నాటక రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలుగా నాటక అకాడమీ ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. నాటక అకాడమీ తరపున కర్నూలుకు శిక్షణ కేంద్రం మంజూరు చేయిస్తానని చెప్పారు. వారం రోజుల పాటు కర్నూలు ఉత్సవాలు నిర్వహించనుండటం అభినందనీయమని అన్నారు. ఎంపీ బస్తిపాటి నాగరాజును, వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులను అతిథులు సత్కరించారు. మధ్యాహ్నం మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, జేసీ నూరుల్ ఖమర్, తెలంగాణ విశ్రాంత డీజీపీ శ్రీనివాసరెడ్డి, కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తదితరులు కలెక్టరేట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి, పొట్టి శ్రీరాములు, తెలుగుతల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త బీవీరెడ్డి, కళాక్షేత్రం సభ్యులు సంగా ఆంజనేయులు, మహ్మద్‌మియ్యా, యాగంటీశ్వరప్ప, గాండ్ల లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు. నారాయణస్వామి, వెంకటరమణ శిష్య బృందం ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శన నిర్వహించారు.



ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, నాటక అకాడమీ ఛైర్మన్ గోపాలకృష్ణ, పత్తి ఓబులయ్య

పెద్దహరివాణాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని నిరసన

గ్రామంలో ప్రధాన రహదారిపై బైఠాయించిన గ్రామస్థులు, విద్యార్థులు

పెద్దహరివాణం(ఆదోని ఎస్కేడీ కాలనీ), న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని డిమాండు చేస్తూ గ్రామస్థులు శనివారం పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. మండలాల పునర్విభజనలో భాగంగా తమ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలంటూ పెద్దహరివాణం మండల సాధన సమితి ఆధ్వర్యంలో గ్రామంలో సంపూర్ణ బంద్ చేపట్టారు. గ్రామస్థులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి వేసి మద్దతు తెలిపారు. అనంతరం గ్రామస్థులు, విద్యార్థులు పెద్దఎత్తున ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాధన సమితి నాయకులు ఆదినారాయణరెడ్డి, మెడికల్ నాగరాజు, కర్రెన్న తదితరులు మాట్లాడుతూ తమ గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. నిరసన కారణంగా ఆ మార్గంలో ఎక్కడిక్కడ వాహనాలు నిలిచిపోయాయి. తాలుకా సీఐ నల్లప్ప ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్థులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. మండలంగా ప్రకటించేంత వరకు తమ ఆందోళన కొనసాగుతోందని వారు పేర్కొన్నారు.

ఆత్మహత్య చేసుకుంది వృద్ధ దంపతులే

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలోని నగరూరు రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం గూడ్స్ రైలు కింద పడి విబో శంకరన్, నాగలక్ష్మి అనే వృద్ధులు ఆత్మహత్య చేసుకున్న సంగతి విదితమే. కాగా.. వీరిద్దరూ భార్యభర్తలని రైల్వే పోలీసుల విచారణలో తేలింది. పోలీసులు సమాచారం మేరకు.. తమిళనాడు రాష్ట్రం మధురైకు చెందిన విబో శంకరన్, నాగలక్ష్మి దంపతులకు అరుణ్ కుమార్ అనే కుమారుడు ఉన్నాడు. విబో శంకరన్ దంపతులు మొదటి నుంచి తాము ఎవరికి భారం కాబోమని అంటుండేవారని.. ఈ క్రమంలోనే గత నెల 27న తన ఫోన్ రిపేరుకు ఇస్తున్నానని శంకరన్ తన కుమారుడికి మెసేజ్ పంపించారన్నారు. అప్పటి నుంచి తన తండ్రి నుంచి ఫోన్ రాలేదని కుమారుడు పోలీసులతో పేర్కొన్నారు. ఆ తర్వాత ఈ వృద్ధ దంపతులు ఆదోనికి వచ్చి నగరూరు వద్ద రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డారు.

దుష్ప్రచారం కేసులో నిందితులకు నోటీసులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కల్లూరు మండలం చెట్లమల్లాపురం బస్సు ప్రమాద ఘటనపై అవాస్తవాలను జోడించి దుష్ప్రచారం చేశారన్న కేసులో నిందితులకు కర్నూలు పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారు. కర్నూలు తాలూకా పోలీసు స్టేషన్‌లో వైకాపా మహిళా ప్రతినిధి ఆరె శ్యామల, సీవీరెడ్డి, కందూరి గోపీకృష్ణ, వైఎస్సార్‌సీపీ అఫిషియల్ ఎక్స్ పేజీ నిర్వాహకులతో సహా 27 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఉన్నతాధికారులు కేసు విచారణ బాధ్యతలను కర్నూలు డీఎస్పీ బాబాప్రసాద్‌కు అప్పగించారు. ఈ కేసులో నిందితులు విచారణకు హాజరయ్యేలా పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాల పోలీసు అధికారులు వేర్వేరు రాష్ట్రాలు, జిల్లాల్లోని నిందితుల ఇళ్లను సందర్శించి నోటీసులు అందజేస్తున్నారు. హైదరాబాద్‌లోని గండిపేటలో ఉన్న సినీ నటి, వైకాపా మహిళా ప్రతినిధి ఆరె శ్యామలకు కర్నూలు సీసీఎస్ సీఐ రమేష్‌బాబు నోటీసులు ఇచ్చారు. మూడురోజుల్లో విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. ఈమెతో పాటు మరో ఆరుగురికి నోటీసులు అందజేసినట్లు తెలిసింది. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన నిందితుల చిరునామాలను గుర్తించి నోటీసులు ఇవ్వడం పోలీసులకు కష్టంగా మారింది.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well - Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 98102 99062

KNL/3665 AP39LI0824 Honda Shine Drum 2021, KNL/4084 AP39QP9094 Bajaj Pulsar 150 CC 2022, KNL/4832 AP40DM3534 TVS XL 100 2024, KNL/4861 AP21CH2445 Maruti Baleno Delta BS IV 2018, KNL/4893 AP39SE5586 JCB 3DX Puls-2WD 2023, MKP/1474 AP40BC7317 Honda Shine Drum 2023, MKP/1546 AP40BZ5398 Honda Dio 2024, MKP/1576 AP40CN2163 Honda Shine Drum 2024, MKP/1580 AP39UH2551 Ashok Leyland Bada Dost 14TNDD 2022, KANAKADURGA FINANCE, KURNOOL BRANCH. ✆ 89770 32939.

BUSINESS SERVICES

7 Seater Eeco Ac Car Available for Lease. CNG/ Petrol Engine. Suitable for Office, College, Hospital. ✆ 99593 94930.

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్న పెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT-(CT/MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏదీ గ్రూప్). Cell : 74166 23777, 74165 23777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ: 10-11-2025.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

కర్నూలు బాలాజీ నగర్ లో ద్వారకమ్మాయి ఫ్లైట్స్ అపార్ట్‌మెంట్ నందు ఫ్లాట్ నెం. 203 B బ్లాక్ (1075 Sft) తూర్పు ముఖము అమ్మబడును. సంప్ర: 9393393474, 9494048445.

HOUSE FOR SALE

In 2.0 Cents West Face Shop & North Face House. Ready to Sale. @ B-Thandrapadu, KNL. Rate: 60L, Rent: 25K PM. ✆ 99593 94930.

LAND FOR SALE

పొలం అమ్మబడును

ఎమ్మిగనూరు తాలూకా ఎర్రకోట గ్రామం దగ్గరలో 16 ఎకరాల అగ్రికల్చర్ పొలం అమ్మకమునకు కలదు.

సంప్రదించండి 96631 21848 91089 46529

PLOT FOR SALE

Plots for Sale 17 Cents (60x125) 3 Bits Sri Venkateshwara Nagar, Kallur Ideal for House / Investment Amar: 8074280611

DHONE Venkatampally Road East Face Plot No.294, Size:350 Sq.Yd. For Sale. Contact: 88976 66933, 80084 89369.

కమర్షియల్ సైట్, గాయత్రి ఎస్టేట్స్‌కు అతి సమీపంలో అధిక రాబడి పొందే అవకాశం గల 6.7 సెంట్లు (40x73) స్థలం అమ్మకం. ✆ 94402 90344.

కర్నూలు వెంకటరమణ కాలనీలో పడమర ముఖం గల 4 సెంట్ల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 94402 08838, 85550 90681.

LEASE

కర్నూలు వాల్‌మార్ట్ పక్కన జగదీష్ మాల్ నందు 4th ఫ్లోర్‌లో 2100 Sft. కమర్షియల్ షాప్ నెం.401 లీజుకు ఇవ్వబడును. ✆ 94402 44704.

TO LET

Kurnool 2 BHK House 100% Vastu Cupboards for Hindu Familys Only Medum Compound, Park Road, Beside Lalitha Jewellary, Kurnool. ✆ 95420 46868.

కర్నూలులో నంద్యాల చెక్ పోస్ట్ దగ్గర విశ్వసాయి రెసిడెన్సి ఎ-బ్లాక్ లో ఆధునిక వసతులతో 3 BHK ఫ్లాట్ బాడుగకు కలదు. సంప్ర: 9440292702.

VR కాలనీలో రూమ్ & ఉల్చాల రోడ్డు రేడియోస్టేషన్ వెనుక మీసేవ ఎదురుగా ఉన్న రోడ్డుకు అంగడి అన్ని వసతులతో బాడుగకు ఇవ్వబడును. ✆ 94406 01114.

కర్నూలు- అశోక్ నగర్ H.No.45/24-25-D8-6, శ్రీకృష్ణ కాలనీ ఉత్తరం గేటు లైను 2BHK ఇండిపెండెంట్ హౌస్, కారు పార్కింగ్ సౌకర్యంతో కలదు. Cell: 75692 80930.

COMMERCIAL

To-Let Commercial Ground Floor 1800 Sq.ft & Ist Floor 1800 Sq.ft Venkata Ramana Colony Main Road, Opp. Haritha Hotel, Kurnool. Contact : 94417 38578, 98490 93924

JOBS

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబికేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో + వ + జీతం 16-18 వేలు ✆ 92814 52843, 82475 00792

కర్నూలు టౌన్ కేశవ్ గ్రాండ్ లాడ్జ్ నేషనల్ హైవే 44, సన్య మోటార్స్ ప్రక్కన నందు పనిచేయుటకు హిందీ బాష తెలిసి టూవీలర్ ఉన్న రూమ్ బాయ్స్ కావలెను. సంప్ర: 91333 96666.

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 96764 91122, 95736 91122.

కర్నూలులో కీర్తి సోలార్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర॥ Cell: 84668 87348.

కర్నూలు నందు కన్‌స్ట్రక్షన్ వర్క్ చేయుటకు డిప్లొమా ఇన్ సివిల్ చేసి కన్‌స్ట్రక్షన్ నందు 2 సం॥ అనుభవం గల వారు కావలెను. ✆ 98858 88313.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

వాంటెడ్ సిస్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, డ్యూటీ డాక్టర్స్, ఫార్మసిస్ట్, హాస్పిటల్ మేనేజర్, రిసెప్షనిస్టు కావలెను. శ్రీ గాయత్రి హాస్పిటల్స్, కొత్తబస్టాండు దగ్గర, కర్నూలు. ✆ 08518-256664.

WANTED A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES AREA MANAGER FOR SELLING MOTOR INSURANCE CTC Rs.3.5-4.5 LACS/ANNUM PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE. LOCATION KURNOOL & ADONI send your RESUME to resume@skiretail.in ✆ 9840335849 Ski Retail Capital limited No.1, Sambandam Street, T Nagar Chennai-600017.

FACULTY/ TEACHERS

Wanted Trained Teachers (For E/M High School) Physics, Maths, (For Primary) Maths, English. Salary: Negotiable. Ramannapet, (Dist) Yadadri Bhongiri. Cell: 96525 31679.

Wanted Science & Computer Science Teachers with B.Ed. Qualification for well known Upper Primary School. English Fluency is Must. ✆ 83095 95455, 96662 84139. Kurnool.

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DENTAL

రేడియంటల్ డెంటల్ క్లినిక్ అన్నిరకాల దంత సమస్యలకు అత్యుత్తమ చికిత్స. EHS ద్వారా క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ కలదు. NR పేట: 73869 44217, గాయత్రి ఎస్టేట్స్: 86886 61622, చెన్నమ్మ సర్కిల్: 85002 26655, కర్నూలు.

PHYSICIAN

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen.Med, IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్‌లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874

డా॥ G.కుశల్‌ప్రసాద్, M.D., Gen. ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణస్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 99669 25324.

DIABETES

డా॥ బి.శ్రీదివ్య రెడ్డి, MD,DM., ఎండోక్రైనాలజిస్ట్, షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్. Add: విజయా డయగ్నోస్టిక్ సెంటర్ లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 83046 88799, 97049 15534.

ENT

డా॥ M.కృష్ణచైతన్య, M.S, ENT, చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీ చైతన్య ENT కేర్ సెంటర్, Opp:ఇన్ కమ్ ట్యాక్స్ ఆఫీస్, N.R.పేట, కర్నూలు. ✆ 99595 84877.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు ✆ 88970 87874

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

●ఆదోని ●ఆలూరు ●పత్తికొండ

బాలల చిత్రం.. అపురూపం

■ ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, ఉపాధ్యాయులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక పోటీల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున అన్నారు. ఆదోని పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ఏడు నుంచి పది తరగతి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో కె.రాహుల్, ద్వితీయ స్థానంలో బి.కల్యాణ్‌కుమార్, తృతీయ స్థానంలో జె.అక్షిత విజేతలుగా నిలిచారు. విజేతలకు పాఠశాల నిర్వాహకులు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, కల్యాణి, శకుంతలమ్మ, రాధా, శ్యామల, రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

పోటీలతో సృజనాత్మకత వెలికితీత

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ హరిణి తదితరులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను బయటకు తీసేందుకు చిత్రలేఖనం పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని పత్తికొండ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ హరిణి అన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చి విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థినులు రుతిక, రాధిక, సలోమికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ నారాయణ, ఉపాధ్యాయినులు విద్యారాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిత్రాలు గీస్తున్న విద్యార్థినులు

నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి

పత్తికొండ గ్రామీణం: లే అవుట్లలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని గృహనిర్మాణ శాఖ డీఈ ఆదినారాయణ, ఎంపీడీవో కవిత సూచించారు. మండల పరిధిలోని లబ్ధిదారులను కలిసి ఇళ్ల నిర్మాణాలపై సూచనలు చేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని కోరారు. వారి వెంట గృహనిర్మాణ వర్క్ ఇన్‌స్పెక్టర్ అలీ తదితరులు ఉన్నారు.

మసకబారిన నిఘానేత్రాలు

☛ పని చేయని సీసీ కెమెరాలు ☛ అధికమవుతున్న చోరీలు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో నిఘానేత్రాలు నిద్రపోతున్నాయి. నేరాల నివారణలో కీలకంగా వ్యవహరించే సీసీ కెమెరాలు మూలకు చేరాయి. నేరాలు, రోడ్డు ప్రమాదాలు, అత్యవసర సమయంలో నిందితులను పట్టుకోవడంలో ఇవి ఎంత కీలకంగా పనిచేస్తాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాంటి నిఘా నేత్రాల నిర్వహణలో పోలీసు, పురపాలక అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలున్నాయి.

● పట్టణంలో చోరీలు అరికట్టేందుకు, అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచేందుకు 2017లో పోలీసు శాఖ సీసీ కెమెరాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.

సీసీ కెమెరాల దృశ్యాలను టీవీలో పరిశీలిస్తున్న పోలీసు కంట్రోల్ రూమ్ సిబ్బంది

అప్పటి డీఎస్పీ కొల్లి శ్రీనివాసరావు, పురపాలక సంఘం సహకారంతో పురపాలక సాధారణ నిధులు రూ.30 లక్షలతో ప్రధాన కూడళ్లు, రహదారులతో పాటు 60 ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. వీటిని పరిశీలించేందుకు పోలీసు కంట్రోల్ రూమ్‌లో రెండు పెద్ద టీవీలు ఏర్పాటు చేసి వాటి పర్యవేక్షణకు సిబ్బందిని సైతం నియమించారు. గతేడాది పూర్తిగా పాడవ్వడంతో ప్రస్తుత డీఎస్పీ మర్రిపాటి హేమలత పురపాలక సంఘం సహకారంతో మరమ్మతులు చేయించి పునరుద్ధరించారు.

మళ్లీ మొరాయింపు

పట్టణంలో ప్రస్తుతం 75 శాతం కెమెరాలు పని చేయడం లేదు. ఉన్న వాటిలో 6 సీసీ కెమెరాలు పూర్తిగా పాడైపోగా.. 54 మిగిలి ఉన్నాయి. వాటిలోనూ 40 కెమెరాలు గత నెల నుంచి పని చేయడం లేదు. అందులోనూ ప్రధాన కూడళ్ల వద్ద ఉన్నవి మొరాయిస్తున్నాయి. ఇందుకు సరైన నిర్వహణ లేకపోవడంతోనే మళ్లీ మళ్లీ మరమ్మతులకు గురవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు పట్టణంలో దొంగతనాలు సైతం అధికమయ్యాయి.

వరుస ఘటనలు

గత నెలలో విక్టోరియాపేటలో ఓ రైతు బ్యాంకు నుంచి నగదు తీసుకుని వెళుతుండగా దుండగులు ఆ నగదును ఎత్తుకెళ్లిపోయారు. అలాగే గత వారం పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్న అంజనేయులు అనే వ్యక్తి ఇంట్లో పట్టపగలు దొంగలు చొరబడి బీరువాలో ఉన్న 24 తులాల బంగారు ఆభరణాలు, రూ.1.20 లక్షల నగదును దోచుకెళ్లారు. సీసీ కెమెరాలు అన్ని ప్రాంతాల్లో పని చేస్తే దొంగతనాలు జరిగిన సమయంలో అవి కీలకంగా మారుతాయి. అవి పనిచేయక నిందితులను పట్టుకునే అవకాశాలు ఉండటం లేదు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి పట్టణంలో నిఘా నేత్రాలకు మరమ్మతులు చేయించి పని చేసేలా చూడాలని పురవాసులు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: చిప్పగిరి వద్ద ఉన్న మద్దికెర ఎస్ఎస్ ట్యాంకు నుంచి సరఫరా చేసే నీరు దుర్వాసన వస్తున్నాయి. నీటిని శుద్ధి చేసి విడుదల చేయాలి.
– నారాయణస్వామి, దౌల్తాపురం

✔: తాగునీటిని పరిశీలించి శుద్ధి చేసి అందించే విధంగా చర్యలు తీసుకుంటాం. - మల్లికార్జునరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, చిప్పగిరి

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని నాగులబావి వద్ద వ్యర్థాలు పేరుకుపోయి రాకపోకలకు అడ్డుగా మారాయి. – వెంకటరాముడు, మద్దికెర

✔: పరిశీలించి వెంటనే వ్యర్థాలను తొలగింపజేస్తాం.
– శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని మాంసం వ్యాపారులు శుభ్రత చర్యలు పాటించడం లేదు. బహిరంగంగా విక్రయిస్తుండటంతో వాటిపై దుమ్ము, ధూళి పడుతోంది. – నసీరుద్దీన్‌పటేల్, ఆదోని

✔: క్షేత్రస్థాయిలో పర్యటించి, నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటాం.
– కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: గ్రామంలోని వడ్డెగేరి వీధిలో ఇళ్ల మధ్య మురుగు పేరుకుపోయింది.
– రాజు, స్థానికుడు

✔: ఇటీవల వర్షాల కారణంగా కొంత బురదమయంగా మారింది. మురుగునీరు వీధిలో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం.
– మునిస్వామి, పంచాయతీ కార్యదర్శి

వ్యవసాయ మార్కెట్ యార్డు ధరలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం పలికిన వివిధ పంట దిగుబడుల ధరలు. పత్తి క్వింటాలు కనిష్ఠంగా రూ. 4019, గరిష్ఠంగా రూ. 7639, మధ్య ధర రూ. 7369. వేరుశనగ రూ. 3364-6334-5899, ఆముదాలు రూ. 5566-5988-5970 పలికాయి.

వంతెన నిర్మించేదెన్నడో!

మండలంలోని చిప్పగిరి-మద్దికెర మధ్య మార్గం అధ్వానంగా మారింది. ఈ మార్గంలో నంచెర్ల రైల్వే స్టేషన్, మద్దికెరకు వెళ్లే ప్రయాణికులు అష్టకష్టాలు పడుతున్నారు. దారికి ఇరువైపులా చిల్లచెట్లు పెరిగిపోయాయి. ఈ రెండు గ్రామాలకు చెందిన ఐదు వేల ఎకరాల పంట పొలాలు ఉన్నాయి. ప్రతి రోజు వందలాది మంది రైతులు ఈ మార్గంలో ప్రయాణిస్తారు. అధికారులు స్పందించి రహదారికి ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగించి, ఈ మార్గంలో ఉన్న వాగుపై వంతెనలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చిప్పగిరి

కూలీల వలసబాట

మండలంలోని బిలేహాల్ గ్రామంలో వ్యవసాయ పనులు ముగియడంతో స్థానికంగా పనులు సైతం లేకపోవడంతో గ్రామస్థులు వలస బాట పట్టారు. శనివారం గ్రామం నుంచి సుమారు 25 కుటుంబాలు ప్రత్యేక వాహనంలో యాదగిరికి బయలుదేరి వెళ్లారు. ఈ ఏడాది ప్రకృతి సహకరించకపోవడంతో సాగు కోసం పెట్టిన పెట్టుబడులు సైతం రాకపోవడంతో అప్పులు పాలయ్యామని వాపోతున్నారు. ఉపాధి పథకంలో పనులు చేపట్టినా వేతనాలు ఎప్పుడు వస్తాయో? తెలియని పరిస్థితి ఉండటంతో ఇతర ప్రాంతాలకు వెళ్లక తప్పడం లేదని గ్రామస్థులు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

గుంత తవ్వారు.. పూడ్చడం మరిచారు

ఆస్పరి నుంచి ఆదోనికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే పైపు పగలిపోవడంతో మరమ్మతులు చేయడానికి గుంత తవ్వి మరమ్మతులు చేశారు. దానిని అలాగే వదిలేయడంతో ప్రమాదం పొంచి ఉంది. ఈ రహదారిలో నిత్యం వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఎవరైనా గమనించుకోకుంటే ఆసుపత్రి పాలు కావాల్సిందే. తక్షణం సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆస్పరి

కామినహాల్ గ్రామానికి బస్సు

హాలహర్వి: హాలహర్వి మండలం కామినహాల్ గ్రామానికి ఆదోని డిపో నుంచి బస్సు సర్వీసును శనివారం ప్రారంభించారు. గత నెల 10వ తేదీన ఈనాడులో 'పశ్చిమాన సాగని ప్రయాణం' అనే శీర్షికన కథనం ప్రచురితమవగా ఉన్నతాధికారులు స్పందించి మల్లికార్జునపల్లి నుంచి ఆలూరుకు వెళ్తున్న బస్సును కామినహాల్ గ్రామంలోకి వచ్చేలా ఏర్పాటు చేశారు.

గూళ్యానికి అదనపు బస్సు

హాలహర్వి మండలం గూళ్యం, బాపురం గ్రామాలకు చెందిన ప్రయాణికులు మధ్యాహ్నం సమయంలో ఆదోని, ఆలూరు నుంచి వచ్చేందుకు పడుతున్న ఇబ్బందులపై గత నెలలో ఈనాడులో వరుసగా చిత్ర కథనాలు రావడంతో అధికారులు స్పందించారు. ప్రతి రోజు మధ్యాహ్నం ఆదోని నుంచి గూళ్యం గ్రామానికి అదనంగా బస్సు నడుపుతున్నట్లు ఆదోని డిపో ట్రాఫిక్ అధికారి మల్లికార్జున తెలిపారు.

విద్యార్థులను సురక్షితంగా ఇళ్లకు చేర్చాలి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు వారి బస్సుల్లో విద్యార్థులను సురక్షితంగా ఇళ్లకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఆదోని మోటర్ వెహికల్ అధికారిణి శిశిరదీప్తి అన్నారు. ఆదోని ఆర్టీవో కార్యాలయంలో శనివారం ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు, ప్రైవేటు బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. బస్సులో విద్యార్థులు ఎక్కే సమయంలో.. దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎంవీఐ ఆవేజ్‌ఖాన్ పాల్గొన్నారు.

శివారు రహదారుల నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు

తాత్కాలికంగా చేపట్టిన రహదారి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారు రహదారుల నిర్మాణానికి రూ.3 కోట్లు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే డా.పార్థసారథి అన్నారు. శనివారం శివారులోని మాధవరం, పత్తికొండ వైపు రహదారుల్లో ఏర్పడిన గుంతలకు చేపట్టిన తాత్కాలిక పూడ్చివేత పనులను ఎమ్మెల్యే పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం విస్తారంగా కురుస్తున్న వర్షాలతో పనులకు ఆటంకం కలుగుతోందన్నారు. దీంతో తాత్కాలికంగా పూడ్చివేత పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. దీంతో పాటు హొళగుంద రహదారికి రూ.5 కోట్లతో ప్రతిపాదనలు పంపామని, త్వరలో విడుదలైతే పనులు చేపడతామన్నారు. ఈఈ పద్మనాభరెడ్డి, డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ సాయిసురేష్, కూటమి నాయకులు నాగరాజుగౌడ్, ఉపేంద్ర, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో ఆవోపా, వామ్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. పురపాలక రహదారిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం శంకర్‌నగర్‌లోని పురపాలక పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్‌గుప్తా, కార్యదర్శి రఘు, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ప్రతాప్ ఈరన్నశెట్టి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు, సభ్యులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

ఆదోని నేరవార్తలు: పట్టణంలోని బండిమెట్ట ప్రాంతంలో శనివారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో బండారి వీరేశ్, చిట్టెమ్మ దంపతుల రేకుల ఇల్లు దగ్ధమైంది. వీరేశ్ కుటుంబ సభ్యులు పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. రన్నారు. ఈ క్రమంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో నుంచి పెద్దఎత్తున మంటలు రావడంతో గుర్తించిన స్థానికులు వీరేశ్‌కు సమాచారం అందించగా మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా అదుపు చేశారు. ప్రమాదంలో నగదు, బంగారు ఆభరణాలు, సామగ్రి మొత్తం దాదాపు రూ.8 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఆదోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున తదితరులు

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు కర్నూలులో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆదోని మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నవ్య, దుర్గ ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున తెలిపారు. విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణ, రోజాబి, సీనియర్ ఉపాధ్యాయులు సుధాకర్, ప్రసాద్ వారిని అభినందించారు. అలాగే జీఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శ్రీనివాసరెడ్డి రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. అలాగే యోగా పోటీల్లో భాష్యం పాఠశాల-1 విద్యార్థులు శ్రీలౌక్య, హరిప్రియ, ధాన్వి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సురేంద్రబాబు తెలిపారు.

తుగ్గలి, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలకు తుగ్గలి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ చందూనాయక్ తెలిపారు. అండర్- 17 కబడ్డీ పోటీలకు అరుణ్, రంజిత్, రామ్మోహన్, పవన్, ప్రకాష్‌రెడ్డి బాలికల విభాగంలో పవిత్ర, లక్ష్మి, సమీరా, శిరీష ఎంపికయ్యారన్నారు. అండర్- 14 ఖోఖో పోటీలకు మానస, మహాలక్ష్మి, వర్షిణి ఎంపికయ్యారన్నారు. అథ్లెటిక్స్ పోటీలకు రాధిక, రేణుక ఎంపికయ్యారన్నారు. ఎంపికైన బాల, బాలికలను పాఠశాల హెచ్ఎం అగస్టీన్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరు ప్రభుత్వ రెండో ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్టోబరు 22న కర్నూలులో జరిగిన జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎం.వెంకటేష్, తరుణ్‌తేజ ప్రతిభ చూపడంతో రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారని ప్రధానోపాధ్యాయిని ప్రశాంతి, పీడీ రజియాభాను శనివారం తెలిపారు. ఇదే విధంగా పత్తికొండలో జరిగిన డివిజన్ స్థాయి చెస్ పోటీల్లో నిశాంత్, కబడ్డీ పోటీల్లో రమేష్ సత్తా చాటి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు వివరించారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో ఈ నెల ఆది, సోమవారాల్లో జరగనున్న జాతీయ స్థాయి జూనియర్ డాడ్జిబాల్ పోటీలకు రాష్ట్ర జట్టు ఆదోని నుంచి అహ్మదాబాద్‌కు బయల్దేరినట్లు డాడ్జిబాల్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు కమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సాబీర్‌అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ చేశారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరచి విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి వెంకటేశు, వ్యాయామ ఉపాధ్యాయులు రామన్న, నరసింహరాజు, సత్యనారాయణ, కల్యాణ్, షాషావలి పాల్గొన్నారు.

తాగు నీటి కోసం మహిళల ఆందోళన

ఆలూరు: తమ ప్రాంతానికి 18 రోజులుగా తాగునీటి సరఫరా లేదని, తాగు నీరందించి సమస్య పరిష్కరించాలని ఆలూరు కోయనగర్ కాలనీ మహిళలు ఆందోళన చేపట్టారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. ప్రస్తుతం వానలు కురుస్తున్నా 15 నుంచి 20 రోజులకు ఒకసారి నీటి సరఫరా కొనసాగిస్తున్నారని వాపోయారు. వారి ధర్నాకు సీపీఎం, ఐద్వా నాయకులు హనుమంతు, నారాయణస్వామి, శేఖన్‌బీ మద్దతు తెలిపి మాట్లాడుతూ.. సమస్యను పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఎంపీడీవోకు వినతిపత్రమిచ్చారు.

డీఎల్‌పీవో విచారణ

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద మండలం పెద్దగోనేహాళు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గతంలో విధులను నిర్వర్తించిన షఫి, సర్పంచి పంచాయతీ నిధులను రూ.లక్షల్లో స్వాహా చేసినట్లు ఉప సర్పంచి భర్త వెంకటరాముడు ఎంపీడీవో కార్యాలయంలో ఆరోపణలు చేశారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం స్థానిక సచివాలయంలో డీఎల్‌పీవో విచారణ చేపట్టారు. గ్రామంలో ఎంతవరకు పనులను చేపట్టారు. ఎంత మొత్తంలో నిధులను డ్రా చేసినట్లు వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి షఫి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

పింఛను అందించి ఆదుకోండి

హనుమంతు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: 'పుట్టుకతోనే పోలియోతో కుడికాలు పని చేయడం లేదు. పింఛను ఆధారంగా జీవనం సాగిస్తున్నాను. దాన్ని అధికారులు రద్దు చేశారు. నన్ను ఆదుకోండి' అంటూ ఆదోని పట్టణ శివారు పర్వతాపురం ప్రాంతానికి చెందిన దివ్యాంగుడు హనుమంతు కోరారు. శనివారం పురపాలక కార్యాలయంలో ఎమ్మెల్యే డా.పార్థసారథి అధ్యక్షతన జరిగిన ప్రజా వేదిక కార్యక్రమానికి వచ్చిన కనిపించిన ప్రజాప్రతినిధి, అధికారిని కలిసి తన గోడు వెలబోసుకున్నాడు. తనకు ఇద్దరు పిల్లలున్నారని.. భార్య తెచ్చే కూలి డబ్బులే ఆధారమని వాపోయారు.

గ్రామ సచివాలయంలో పింఛన్ల పంపిణీ

❍ ఉద్యోగికి నోటీసులు

వెల్దుర్తి: కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కేంద్రంలోని రెండో సచివాలయ పరిధిలో సచివాలయ ఉద్యోగి పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం ప్రదర్శించారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందించాల్సి ఉండగా తమను కార్యాలయానికి పిలిపిస్తున్నారని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంచానికి పరిమితమైన వారు సైతం పింఛను కోసం కార్యాలయానికి వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోందని 4వ వార్డుకు చెందిన లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ విషయంపై వెల్దుర్తి ఈవో లక్ష్మీనాథ్ రెండో సచివాలయానికి వెళ్లి విచారణ చేపట్టారు. తనిఖీ సమయంలో సైతం సదరు ఉద్యోగి కార్యాలయంలోనే పింఛను అందిస్తుండటాన్ని గుర్తించారు. ఆయన ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా నోటీసులు జారీ చేశారు.

ఈవో లక్ష్మీనాథ్ తనిఖీ సమయంలో కార్యాలయంలో పంపిణీ చేస్తున్న పింఛన్లు చేస్తున్న ఉద్యోగి

ప్రపంచ శాంతికి హోమాలు

చిప్పగిరి, న్యూస్‌టుడే: స్థానిక విజయదాసు ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం ప్రపంచ శాంతికి హోమం నిర్వహించారు. విజయదాసు కట్ట నుంచి గ్రామంలోని భోగేశ్వర దేవాలయం వరకు విజయదాసు చిత్ర పటాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా వంశీయులు సీహెచ్ వెంకోబదాసు, సీహెచ్ జగన్నాథ్‌దాసు, సీహెచ్ గురు రాజ్‌దాసు మాట్లాడుతూ విజయదాసు లక్షలాది భక్తిపాటల రచించి ప్రజలను భక్తి మార్గం వైపు ఆహ్వానించారన్నారు. వెండి కవచంతో అలంకరించిన విజయదాసు బృందావనాన్ని దర్శించుకొని భక్తులు పరవశించారు.

అస్తవ్యస్త రోడ్లు.. తప్పని అవస్థలు

❍ ఇష్టారాజ్యంగా నిర్మించడంతో ప్రజల ఇక్కట్లు

అసంపూర్తిగా నిర్మించిన సిమెంటు రోడ్డు

మద్దికెర, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశారు. సీసీ రహదారులు నిర్మించారు. వాటి నిర్మాణంలో అధికారులు పట్టించుకోకపోవడంతో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారు. ఆదాయమే లక్ష్యంగా పనులు సాగాయి. వెరసి ప్రజలకు సౌకర్యంగా ఉండాల్సిన పనులు ఆటంకంగా మారాయి. అవసరమైన చోట కాల్వలు నిర్మించలేదు. మరికొన్ని చోట్ల అడుగు ఎత్తులో రోడ్డు వేశారు. ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానికులు ఈ విషయమై పులుమార్లు అధికారులకు విన్నవించారు. ఎవరూ పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి మండలంలో రూ.2 కోట్లతో పనులు

నియోజకవర్గంలోని మద్దికెర, తుగ్గలి, పత్తికొండ, వెల్దుర్తి, కృష్ణగిరి మండలాల పరిధిలో ఉపాధిహామీ నిధులతో పలు వీధుల్లో సీసీ రహదారులు నిర్మించారు. మద్దికెరలోని సాయినగర్, రామనగర్, చిన్నప్పబావి కాలనీల్లో రూ.కోటి వెచ్చించి సీసీ రోడ్లు నిర్మించారు. పలు చోట్ల కాలువలు లేవు. రోడ్డు చివర్లో రాకపోకలకు ర్యాంపులు ఏర్పాటు చేయలేదు. దాంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండలానికి రూ.2 కోట్ల చొప్పున నిధులు విడుదల చేసింది. అయినా సమస్య అలాగే ఉంది.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

– వెంకటేశ్వర్లు, ఏఈ, మద్దికెర

గ్రామాల్లో పర్యటించి రహదారులను పరిశీలిస్తాం. ఇబ్బందులు ఉన్న చోట చర్యలు తీసుకుంటాం. సమస్యలు లేకుండా చూస్తాం.

ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి

గుడెంపాడు (కృష్ణగిరి), న్యూస్‌టుడే: ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పుట్లూరు- గుడెంపాడు గ్రామాల మధ్య శనివారం చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణమూర్తి తెలిపిన వివరాల మేరకు.. గుడెంపాడుకు చెందిన రేమట సోమేశ్వర రెడ్డి(49) తన భార్య సోమేశ్వరమ్మతో కలిసి తన సొంత పనులపై వెల్దుర్తి వెళ్లి ఆటోలో వస్తున్నారు. ఈ క్రమంలో పుట్లూరు- గుడెంపాడు గ్రామాల మధ్య ఎదురుగా వస్తున్న ట్రాక్టరును తప్పించబోయి వెనుక భాగంలో ఢీకొట్టి ఆటో బోల్తా పడింది. సోమేశ్వర రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో కర్నూలుకు తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అసభ్య ప్రవర్తనపై కేసు నమోదు

ఆదోని నేరవార్తలు: మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహితను అసభ్యకరంగా ప్రవర్తించిన రాజు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తాలుకా పోలీసులు తెలిపారు. తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని మహిళ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సంక్షిప్త సమాచారం

వెల్దుర్తి: వెల్దుర్తి ఎస్సైగా నరేష్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై అశోక్ గుడూరు పోలీసుస్టేషన్‌కు బదిలీ అయ్యారు.

హొళగుంద: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దగదని, ఆ విధానాన్ని రద్దు చేసేంతవరకు పార్టీలకు అతీతంగా పోరాడుతామని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. శనివారం హొళగుంద మండల పరిధిలోని హెబ్బటం, పెద్దగోనేహాళ్, ఇంగళదహాళ్ గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి రచ్చబండ చేపట్టారు.

కంబాలపాడు(కృష్ణగిరి): మండలంలోని కంబాలపాడుకు చెందిన తెదేపా సీనియర్ నాయకురాలు వెంకటరామమ్మ(74) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు కేఈ జయన్న ఆమె మృతదేహానికి నివాళి అర్పించారు.

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు మండలం కోటేకల్లు సమీపంలో జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను, క్షతగాత్రులను శనివారం ఆదోని తెదేపా సీనియర్ నాయకులు బూపాల్‌చౌదరి, కురవ కార్పొరేషన్ ఛైర్మన దేవేంద్రప్ప, నాయకులు మారుతినాయుడు, రామస్వామి, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప, జిందే శంకర్, వెంకటేశుచౌదరి తదితరులు పరామర్శించారు.

తుగ్గలి, న్యూస్‌టుడే: మండల పరిషత్ నిధులు రూ.1.30 లక్షలతో తుగ్గలి గ్రామంలో ప్రధాన రహదారి నుంచి ఎస్సీ కాలనీకి వేసిన గ్రావెల్ రోడ్డును శనివారం పరిశీలించినట్లు ఎంపీడీవో విశ్వమోహన్ తెలిపారు.

"స్కంధాన్ని" ఆదోని వారి ద్వారా బ్యాంకులు, NBFCల లోన్లకై సంప్రదించండి.
బ్యాంకులు, NBFCల TIE UPలతో IFLS ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో హౌసింగ్ లోన్లు, అపార్ట్‌మెంట్‌లలో ఫ్లాట్‌ల కొనుగోలు, మార్ట్‌గేజ్ లోన్లు, క్రొత్తకారు/ సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు మరియు తదితర లోన్లు పొందుటకై గైడెన్స్ మరియు సహకారానికై, సరైన పత్రాలతో ప్రక్క అడ్రస్‌లో సంప్రదించండి. ▶
★ పై లోన్‌లకు ఆయా సంస్థల షరతులు వర్తిస్తాయి.

D.Sunil Kumar
Rtd. LIC Development Officer

ధరణి సునీల్ కుమార్
స్కంధాన్ని ఫైనాన్షియల్ & ఇన్స్యూరెన్స్ కన్సల్టెంట్స్
పిరమిడ్ ఎదురుగా, అశ్రిత్ అపార్ట్‌మెంట్స్, 4 వ రోడ్డు, యస్.కె.డి. కాలనీ
ఆదోని - 518 301. కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
Cell No: 89 85 00 00 00

(c) eenadu

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

జనహారతి ఇస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన తర్వాత వెనుకబడిన రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం కుమ్మరి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం హంద్రీనీవా కాల్వ ద్వారా నిండిన చెరువుకు గంగమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కుమ్మరి చెరువు శాశ్వతంగా నీటి నిల్వలు జరిగేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే తెదేపా పాలనలోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తిరుపతయ్య, రఘునాథరెడ్డి, మల్లయ్య, రామాంజినేయులు, తిమ్మారెడ్డి, బేతాలబసవ, సత్యం స్వామి, మహబూబ్‌బాషా, గుడిసె చంద్ర, రామలింగన్న పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

మాధవరం(మంత్రాలయం), కోసిగి, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని తెదేపా బాధ్యుడు రాఘవేంద్ర రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ రామకృష్ణారెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరంలోని ఆయన నివాసంలో వివిధ గ్రామాలకు చెందిన 42 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. 17 కోసిగి,

చెక్కులు పంపిణీ చేస్తున్న రాఘవేంద్ర రెడ్డి, రామకృష్ణారెడ్డి

3 కౌతాళం, 9 పెద్దకడబూరు, 13 మంత్రాలయం మండలంలోని గ్రామాల లబ్ధిదారులకు మొత్తం రూ. 16,95,938 అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మాజీ సర్పంచి రఘునాథ్ రెడ్డి, అడ్వకేట్ విజయకుమార్, గోపాల్ రెడ్డి, చావిడి వెంకటేష్, లక్ష్మయ్య, నాలుగు మండలాల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించలేదని ఎమ్మెల్యే అసంతృప్తి

గూడూరు, న్యూస్‌టుడే: కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని కర్నూలు గ్రామీణ మండలం పంచలింగాల గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, ఎంపీ బస్తిపాడు నాగరాజుతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించకపోవడంతో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి జిల్లా ఉన్నతాధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ప్రొటోకాల్ ఉల్లంఘన అవుతుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పరిమితి మించితే చర్యలు

నందవరం, న్యూస్‌టుడే: ఆటోలు, ఇతర వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే సీజ్ చేస్తామని ఎస్సై శివ్వారెడ్డి సూచించారు. శనివారం నందవరం పోలీస్‌స్టేషన్ ఎదుట వాహనాలు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓవర్ లోడింగ్, బీమా లేని 7 ఆటోలను సీజ్ చేశారు.

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

కార్మికుల హక్కులకు ఉద్యమాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను రద్దు చేయడం దారుణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు పేర్కొన్నారు. పట్టణంలో సీఐటీయూ కార్మికుల సమావేశం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. సమావేశంలో నాయకులు గోవింద, రాముడు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు (గ్రామీణం) 80085 73794 కోసిగి 9550434095

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: జడ్పీ బాలికల ఉన్నత ఆవరణలో మురుగు ఎక్కువగా ఉంది. సిబ్బంది ద్వారా మురుగును తొలగించాలి. -మధు, విద్యార్థి తండ్రి

✔: సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. - వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: కాలువలో తాగునీరు సక్రమంగా రావడం లేదు. రోజు రెండు బిందెల నీరే వస్తోంది. -ముంతాజ్, ముగతిపేట

✔: సమస్యను పరిష్కరిస్తాం. -గంగిరెడ్డి, కమిషనర్

?: మల్లారెడ్డిలో రహదారులు తవ్వి వదిలేశారు. గుంతలుపడిన దారితో రోజూ కిందపడి గాయపడుతున్నాం. - వీరేష్, కాలనీవాసి

✔: ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. - నీరజ, డీఈ

నందవరం, న్యూస్‌టుడే: ?: గురజాల గ్రామంలో తాగునీటి పైపులైన్ లీకేజీ అవుతోంది. మరమ్మతులు చేపట్టండి. - అశోక్, గురజాల గ్రామం

సమాధానం: సమస్యను సంబంధిత అధికారులకు తెలియజేసి, పైపులైన్ మరమ్మతులు చేయిస్తాం. -పుల్లయ్య, ఎంపీడీవో, నందవరం మండలం

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగి మండల కేంద్రం స్థానిక దుర్గనగర్ కాలనీలో పంచాయతీకి సంబంధించిన పెద్ద కాలువ నిర్మాణ పనుల్లో జాప్యం వల్ల ప్రజలకు తీవ్ర దుర్వాసన వస్తోంది. -వెంకటేష్, స్థానికుడు

✔: స్థలాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. -చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి, కోసిగి

అక్రమ నిర్మాణాలు.. అదుపులేని నియంత్రణ

గత వైకాపా హయాంలో పట్టుదప్పిన పట్టణ ప్రణాళిక

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: భవన నిర్మాణాలకు అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మించారు. అనుమతి లేని కట్టడాలతో అంతస్తులు వెలిశాయి. పట్టణ ప్రణాళిక అనుమతులు లేకున్నా వైకాపా హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ వెంచర్లలో పుట్టగొడుగుల్లా ఆక్రమణలు జరిగాయి. భవన అంతస్తులు, దుకాణాలు, ఇతర అనుమతి లేని కట్టడాలతో మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి కొట్టారు. ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిపై పరిశోధన కథనం.

భారీగా ఆదాయం కోల్పోయి

ఎమ్మిగనూరు పట్టణ ప్రణాళిక విభాగంలో వైకాపా ఐదేళ్ల పాలనలో దాదాపు 65 ఎకరాల విస్తీర్ణంలో 18 అక్రమ లేఅవుట్లు వేశారు. వీటి పరిధిలో ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీలు 5శాతం, 30శాతం ఖాళీ స్థలాలు, రోడ్లు, డ్రైనేజీలు, ఇతర వసతులు లేకుండా నిర్మించారు. 2019-2024 వరకు 11598గాను 1590 అనుమతులు ఇచ్చారు. అంతేకాక అక్రమ లేఅవుట్లలో 200కు పైగానే నిర్మాణాలు చేపట్టడంతో దాదాపు రూ.3కోట్లకు పైగానే నష్టం వాటిల్లింది. మైనారిటీ కాలనీకి వెళ్లే దారిలో 26, తేరు బజార్ సమీపంలో 7, ఎస్ఎంటీ కాలనీ పరిధిలో 30కి పైగానే, జీఎం పెట్రోల్ బంకు వంకలో 10, మిలటరీ కాలనీకి వెళ్లే దారిలో, మంత్రాలయం రోడ్డు, వెంకటాపురం, గుడేకల్లు రహదారిలో ఏడు ఎకరాల విస్తీర్ణంలో వేసిన వాటిలో, చెరువు కింద, గూడూరు రహదారి, మునెప్పనగర్, కోసిగి రహదారిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. అనధికార నిర్మాణాలు చేపట్టిన వాటిపై అసలు చర్యలు చేపట్టలేదు. దీంతో మున్సిపాలిటీ భారీగా ఆదాయం కోల్పోయింది.

వెంకటాపురంలో అనుమతి లేని ఇళ్లు..

నోటీసుల జారీతో

పట్టణంలో వెంకటాపురం రహదారిలో సర్వే నంబరు 599-2, 600, 601-2బి, 601-సీ కింద 5.89 ఎకరాల విస్తీర్ణంలో 119 అక్రమ లేఅవుట్లు వేశారు. వీటిలో దాదాపు 15కు పైగానే ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ముందు భాగంలో దుకాణాల కోసం టాపు వేసి వదిలేశారు. ప్రధాన రహదారిలో అనుమతి లేని నిర్మాణాలు చేపట్టడంతో అధికారులు వీటిని నిలిపి వేశారు. అలాగే ఎల్ఆర్ఎస్ కింద నమోదు చేసుకోవాలని అధికారులు సూచించినా.. బీపీఎస్ వస్తుందనే ఆశతో ఉలుకు పలుకు లేకుండా పోయింది. రూ.కోట్ల ఆదాయం వచ్చే వాటిని విస్మరించారు. తేరుబజార్‌లో జరిపిన నోటీసులు జారీ చేయడంతో వారు ఎల్ఆర్ఎస్ చేసుకోవడంతో మున్సిపాలిటీకి దాదాపు రూ.17లక్షల ఆదాయం సమకూరింది. గతంలో ఆక్రమణ నిర్మించిన వాటిని సర్వే చేసి జరిమానా కింద దాదాపు రూ. 3.82 కోట్లకు పైగానే రావాల్సి ఉందని అధికారులు నోటీసులు పంపించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిపై జరిమానా విధింపుపై ఇంకా పూర్తిగా కొలిక్కిరాలేదు.

సర్వే చేసి సమస్యల పరిష్కారం

- రాజేష్, టీపీఎస్ ఎమ్మిగనూరు

అక్రమంగా నిర్మించిన భవన యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. ఎమ్మిగనూరు పట్టణంలో దాదాపు ప్లాన్ ప్రకారం కట్టుకున్నారు. అయిన దీనిపై సర్వేలు చేసి సమస్యను పరిష్కరిస్తాం.

సంక్షిప్త సమాచారం

మంత్రాలయం: ఏకాదశి పురస్కరించుకొని రాఘవేంద్రస్వామి నిజ బృందావన రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో రద్దీ ఎక్కువగా ఉంటుందని నిత్య పూజలు నిర్వహించడం లేదని మఠం నిర్వాహకులు తెలిపారు.

గూడూరు (గ్రామీణం): పట్టణంలోని వీరభద్రస్వామి, నీలకంఠేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం ఏకాదశి పురస్కరించుకొని మహిళలు ప్రత్యేక పూజలు చేసి.. కార్తిక దీపాలు వెలిగించారు.

కృష్ణదొడ్డి(సి.బెళగల్): మండలంలోని కృష్ణదొడ్డిలో కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పురోహితుడు ఎర్రన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు కొండపై చేరుకొని స్వామిని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

గొల్లలదొడ్డి(సి.బెళగల్): మండలంలోని గొల్లలదొడ్డి గ్రామంలో శనివారం రైతు కుర్వ సోమన్న కల్లందొడ్డిలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 2 గడ్డివాములు దగ్ధం అయ్యాయి. బాధితుడు సోమన్న అగ్నిమాపక సిబ్బందికి పిలిచి మంటలు ఆర్పారు. రూ. 80వేల నష్టం జరిగినట్లు అంచనా వేశారు.

కౌతాళం, న్యూస్‌టుడే: స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయాభివృద్ధికి మండల వైకాపా అధ్యక్షుడు దేశాయి ప్రహ్లాదాచారి రూ.75 వేలు విరాళంగా అందజేశారు. ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులకు విరాళాలను నగదు అందజేశారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో సచివాలయ సిబ్బంది పర్యటించి పింఛన్లు 93.28శాతం సాధించినట్లు ఎంపీడీవో రామ్మ శనివారం తెలిపారు. మండలంలో మొత్తం పింఛన్లు 7045లో 6569 మందికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

పొన్నకల్లు(గూడూరు (గ్రామీణం)),న్యూస్‌టుడే: మండలంలోని పొన్నకల్లు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ జె.సురేష్ పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రాజేష్, రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకడబూరు: మండలంలోని కంబదహాళు గ్రామంలో లోకాయుక్త ఆదేశాలతో గ్రామ కంఠం సర్వే నంబరు 128లోని ఆక్రమణలను తహసీల్దారు గీతా ప్రియదర్శిని, ఎంపీడీవో ప్రభావతిదేవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జర్మియా, ఎస్ఐ నిరంజన్‌రెడ్డి సహకారంతో శనివారం పొక్లెయిన్‌తో తొలగించారు.

చలో అమరావతి పాదయాత్రకు మద్దతు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: డోన్ పట్టణంలో న్యాయవాదులు చేపట్టిన చలో అమరావతి పాదయాత్రకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మిగనూరు న్యాయవాదుల జనరల్ సెక్రటరీ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో న్యాయవాదుల హక్కుల కోసం తాము పోరాటాలు చేస్తామన్నారు. న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ నాయుడు, సల్మాన్, ఏసేపు, తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న న్యాయవాదులు

అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై అమరవీరులు స్ఫూర్తితో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ నాయకులు రాజు పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో అమరవీరుల చిత్రపటానికి శనివారం నివాళి అర్పించి ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలను విస్మరించాయని, వాటికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. కార్మికుల చట్టాలను రద్దు చేసి పేదల కడుపుకొట్టారన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మహేంద్రబాబు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, ఏసేపు, ఇజ్వేల్, జయరాజు పాల్గొన్నారు.

చిత్రపటానికి పూలమాల వేసి నినాదాలు చేస్తున్న నాయకులు

18 కి.మీ.. 100కు పైగా గుంతలు

నందవరం మండలంలోని ముగతి నుంచి నాగలదిన్నెకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతింది. 18 కి.మీ..మేర 100కు పైగా గుంతలు ఉన్నాయి. ఈ మార్గంపై తెలంగాణ రాష్ట్రం గద్వాల్, మహబూబ్ నగర్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు ప్రతిరోజూ వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. పెద్ద సంఖ్యలో గుంతలు పడటంతో అర గంటలో చేరుకోవాల్సింది.. గంటన్నరకు పైగా సమయం పడుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. మూడు నెలల క్రితం రూ.15 లక్షలతో గుంతలకు మరమ్మతులు చేపట్టారు. పనులు నాసిరకంగా చేయడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది.

– న్యూస్‌టుడే, నందవరం

నిధులు లేక.. నిర్మాణం సాగక

మండలంలోని గవిగట్టు గ్రామంలో ఊరి బయట నిర్మిస్తున్న సంపద సృష్టి కేంద్రం నిధులు లేక ప్రారంభంలోనే నిలిచిపోయింది. గత వైకాపా పాలనలో ప్రారంభించిన కేంద్రం పనులు పురోగతి సాధించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం చెత్త నుంచి సంపదను సృష్టించి వచ్చే ఆదాయంతో పంచాయతీలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. కానీ నిధుల లేమితో లక్ష్యం నీరుగారి పోతోంది. కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి కేంద్ర నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెద్దకడబూరు

ప్రమాదమని తెలిసినా.. పట్టదా!

ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణం ప్రమాదమని తెలిసినా ప్రజల్లో ఎలాంటి మార్పు రావటం లేదు. గూడూరు పట్టణంలో ఆటోల్లో ప్రయాణికులతో కిక్కిరిసి వెళ్తున్నాయి. పత్తి తీతకు కూలీల డిమాండ్ ఉండడంతో తల్లిదండ్రులతో పాటు పిల్లలను తమ వెంట తీసుకెళ్తున్నారు. అంతే కాకుండా ఆటోకు ఇరువైపులా పలువురు వేలాడుతూ ప్రమాదకర ప్రయాణం సాగిస్తున్నారు. ఆటో ఏ చిన్న కుదుపునకు గురైనా ప్రాణాలకే ప్రమాదం. సంబంధిత అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి, చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

తప్పని ట్రాఫిక్ ఇబ్బందులు

సెలవు రోజుల్లో అధిక సంఖ్యలో వస్తున్న వాహనాలతో మంత్రాలయంలో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదు. వాహనదారులకు, భక్తులకు, స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. శనివారం కర్ణాటక రాజ్యోత్సవం సెలవు కావడంతో వేలాది వాహనాలు ఒక్కసారిగా తరలి రావడంతో మంత్రాలయంలో 167 జాతీయ రహదారి వాహనాలతో బారులు తీరాయి. దీంతో రాఘవేంద్ర కూడలిలో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడింది. ఉన్నతాధికారులు స్పందించి కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తే కొంత వరకు సమస్య పరిష్కారమవుతుందని భక్తులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మంత్రాలయం

హత్య కేసు నిందితుల అరెస్టు

కోడుమూరు, న్యూస్‌టుడే: భర్తను సొంత భార్య, ఆమె సోదరులే హత్య చేసినట్లు కోడుమూరు సీఐ తబ్రేజ్ తెలిపారు. కోడుమూరు పోలీసుస్టేషన్ పరిధిలోని ప్యాలకుర్తి సమీపంలోని కర్నూలు-బళ్లారి ప్రధాన రహదారి వద్ద గత నెల 27న కమ్మరి దస్తగిరి మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే. హత్యకు కారణమైన నిందితులను శనివారం పట్టుకున్నారు. సీఐ మాట్లాడుతూ.. దస్తగిరిని ఆయన భార్య వరలక్ష్మీ, ఆమె సోదరులు శేఖర్, వీరేష్‌లు హత్య చేశారని

వివరాలు వెల్లడిస్తున్న సీఐ తబ్రేజ్

తెలిపారు. దస్తగిరి, వరలక్ష్మీ మధ్య నిత్యం గొడవలు జరుగుతుండేవని, పెద్దల సమక్షంలోనూ పంచాయితీలు జరిగాయని అన్నారు. వరలక్ష్మీ కర్నూలు పట్టణానికి సమీపంలో ఓ ఇంటిలో నివాసం ఉంటుండగా, డ్రైవరుగా పనిచేసే దస్తగిరి బళ్లారిలో ఉండేవాడు. గత నెల ఇంటికి వచ్చిన దస్తగిరిని వరలక్ష్మీ, సోదరులు కలిసి ఆటోలో ఎక్కించుకొని మద్యం తాగించి తమ గ్రామమైన పి.కోటకొండకు వెళ్దామని నమ్మించి కర్రలతో కొట్టి దాడిచేశారు. మార్గం మధ్యలో పాలకుర్తి సమీపంలో దస్తగిరి గొంతుకు టవల్‌తో ఉరేసి హత్య చేశారు. శనివారం వరలక్ష్మీ, సోదరులు కమ్మరి శేఖర్, కమ్మరి వీరేష్‌లను అరెస్టు చేసి రిమాండు పంపుతున్నట్లు సీఐ తెలిపారు. స్థానిక ఎస్సై డీవై స్వామి ఉన్నారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులు

కర్నూలు, న్యూస్‌టుడే: కోసిగి మండలం దొడ్డి గ్రామంలో శనివారం మంత్రాలయం నియోజకవర్గ తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి, ఎంపీడీవో ఈశ్వరయ్య స్వామి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి మాల పద్మమ్మను ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వానించకుండా అవమానించారని కోసిగి ఎంపీటీసీ సభ్యుడు రాజు అధికారులపై మండిపడ్డారు. రాఘవేంద్రరెడ్డి గ్రామంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న తరుణంలో పద్మమ్మ, భర్త తెదేపా నాయకుడు రాముడు వెళ్లి సర్పంచ్‌ను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. పక్కనే ఉన్న అనుచరులు పిలిచామని ఒకరు పిలవలేదని మరొకరు వాగ్వాదం చేసుకున్నారు. సీఐ మంజునాథ్, శిక్షణ ఎస్సై ఈశ్వరరావు వెళ్లి వారికి సర్దిచెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యుడు రాజు, పక్కన సర్పంచి పద్మమ్మ

సర్పంచ్ పద్మమ్మతో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు రాజు అన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వీరారెడ్డి, మహదేవ, జయన్న, మారేష్, నరసింహులు, రాజు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను అక్షరాస్యులను చేయండి

సి.బెళగల్, న్యూస్‌టుడే: నేటి సమాజంలో చదువురాని మహిళలకు చదువులు చెప్పేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లు అంకిత భావంతో విధులు నిర్వహించాలని వయోజన విద్యాధికారి ప్రతాప్ పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాప్ తదితరులు

సి. బెళగల్‌లో ఏపీఎం రమేష్ అధ్యక్షతన నిర్వహించిన శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. వాలంటీర్లు ఎంపిక చేసుకున్న వారికి నిత్యం శిక్షణ ఇచ్చి అక్షరాస్యులుగా చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎంపికైన 150 వాలంటీర్లు 3000 మహిళలను అక్షరాస్యులుగా మార్చి లక్ష్యాన్ని సాధించాలన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయంలో గత వారం రోజులుగా హెలీప్యాడ్ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఎమ్మిగనూరు, మంత్రాలయం జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. వాటికి గ్రామ సర్పంచి భీమయ్య బహుమతులు అందజేశారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో మారెప్ప, నిర్వాహకుడు బాలరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రైవేటు వాహనాల తనిఖీల్లో నిర్లక్ష్యం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రైవేటు వాహనాలను తనిఖీలు చేయాల్సిన ఆర్టీవో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని సీపీఐ నాయకులు రంగన్న ఆరోపించారు. కోటేకల్లు వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన వారిని శనివారం ఎమ్మిగనూరు ఆసుపత్రిలో చికిత్స అందించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను సీపీఐ నాయకులు పరామర్శించారు. అనంతరం రంగన్న మాట్లాడుతూ కూలీ కోసం వెళుతున్న ఇద్దరు మహిళలు మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 20లక్షల పరిహారం చెల్లించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు విరూపాక్షి తదితరులు పాల్గొన్నారు.

గురువును గౌరవించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: గురువును భక్తితో గౌరవిస్తే భవిష్యత్తులో మంచి జరుగుతుందని జీనియస్ గ్లోబల్ పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఉప్పర కల్యాణ మండపంలో శనివారం ఆ పాఠశాల ఆధ్వర్యంలో గురువుకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే శక్తి గురువుకు సాధ్యమన్నారు. మంత్రాలయంకు చెందిన ధనలక్ష్మి బృందం ప్రత్యేకంగా నాట్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో ధనలక్ష్మి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకాలపై అవగాహన

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు రుణాలు మంజూరు చేసి ప్రోత్సాహిస్తామని కెనరా బ్యాంకు ఏజీఎం సుశాంత్ పేర్కొన్నారు. మండలంలోని వర్కూర్ గ్రామంలోని కెనరా బ్యాంకులో శనివారం ప్రభుత్వం బీమా పథకాలపై వ్యవసాయదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు ఏజీఎం సుశాంత్, కెనరా బ్యాంకు మేనేజర్ సతీష్ కుమార్ హాజరై మాట్లాడారు.

కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

మంత్రాలయం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని ఎస్‌బీఐ మేనేజర్ రాజశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని రచ్చుమర్రి గ్రామ శివారులోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు శనివారం మంత్రాలయం ఎస్‌బీఐ బ్రాంచ్‌ను సందర్శించారు. కంప్యూటర్ యంత్రాల పనితీరు, వాటి పరిజ్ఞానాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వృత్తి విద్యా శిక్షకులు పంపయ్య, అధ్యాపకులు మైముదా, షరీఫ్ వలీ, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

మంత్రాలయం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని టెంపో ట్రావెలర్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. మాధవరం పోలీసులు తెలిపిన వివరాలు.. కర్ణాటక రాష్ట్రం రాయచూరు తాలూకా గట్టుబిచ్చాలి గ్రామానికి చెందిన భీమారావు(45) శనివారం పెద్దకడబూరు మండలం ముచ్చుమర్రి గ్రామానికి వెళ్తున్నాడు. మాధవరం, రచ్చుమర్రి గ్రామాల మధ్య ద్విచక్ర వాహనాన్ని టెంపో ట్రావెలర్ ఢీకొట్టింది. ప్రమాదంలో భీమారావు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతనికి భార్య, ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య అంబిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ వీరేశ్ తెలిపారు.

పండిన పంట.. ఇంటికి చేరక

☛ కూలీల కొరతతో పొలాల్లోనే నేలరాలుతున్న పత్తి

కోసిగి, నందవరం, న్యూస్‌టుడే: భారీ వర్షాలతో తెల్ల బంగారం దిగుబడులు తగ్గిపోగా, మరోవైపు కూలీల కొరత రైతులను ఇబ్బందులకు గురి చేస్తోంది. కూలీ రేట్లు అధికంగా పెరిగి పత్తి రైతుకు ఆర్థికంగా పెను భారమైంది. రైతులు పత్తి ఏరించేందుకు దూర ప్రాంతాల నుంచి ఎక్కువ కూలీ చెల్లిస్తూ ఉదయం వాహనంలో తీసుకొచ్చి సాయంత్రం తిరిగి పంపిస్తున్నారు. ఈసారి తెల్ల బంగారం సిరులు కురిపిస్తుందన్న ఆశతో ఎక్కువ మంది రైతులు పత్తి సాగు చేశారు.

నందవరంలో కూలీలు లేక పొలంలో వదిలేసిన పత్తి

పనులు పూర్తిగా నిలిచిపోయి..

ఎడతెరిపి లేని వానలతో పూత, కాయ రాలిపోగా.. కనీసం ఎరువులు వేసే పరిస్థితి లేకపోవడంతో పంట దిగుబడి తగ్గింది. గత ఏడాది కిలో పత్తి తీతకు కేవలం రూ.7 నుంచి 8 ఇస్తే సరిపోయేది. కానీ ఈ ఏడాది కూలీల కొరతతో రూ.15 నుంచి రూ. 20 వరకు పెంచారు. దాదాపు రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగినా కూలీలు దొరక్క పత్తి తీత పనులు పూర్తిగా నిలిచిపోయాయి. పంటకు భారీగా పెట్టుబడి పెట్టి.. పెరిగిన కూలీ రేటుతో సతమతమవుతున్న రైతులను వాతావరణం మరింత భయపెడుతోంది. పత్తి పంట తీయడానికి మనుషులు దొరక్క చేతికొచ్చిన పంట కళ్ల ముందే నాశనమవుతుందేమోనని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. రోజులు గడిచిన కొద్దీ పొలంలో దూది నేలరాలి పోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే అప్పులు చేసి రూ.లక్షలు వెచ్చించి పండించిన పంటను నేలకే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడితే.. తమ బతుకులు రోడ్డున పడతాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వాహన ఛార్జీలే ఎక్కువ - శ్రీరాములు, పోనకలదిన్నె

ఈ ఏడాది 10 ఎకరాల్లో పత్తి సాగు చేశా. పత్తి తీయాల్సి ఉన్నా.. కూలీల కొరతతో ఇంకా తీయలేదు. గతేడాది కూలీలను తీసుకువచ్చే వాహన ఛార్జీలే రూ.30 వేలు చెల్లించాను. రవాణా ఖర్చులు భరించడం భారంగా మారింది.

సొంతంగా తీసుకుంటున్నాం

-జాలవాడి అయ్యమ్మ, సజ్జలగూడెం, కోసిగి మండలం

కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కిలో పత్తి తీస్తే రూ.16 ఇస్తుండటంతో వలస వెళ్లిపోయారు. స్థానికంగా రూ.350-450 కూలీ ఇస్తామన్నా దొరకడం లేదు. గ్రామ శివారున 3ఎకరాలు కౌలుకు తీసుకున్నాం. రూ.1.50లక్షల పెట్టుబడి పెట్టాం. అధిక వర్షాలతో పత్తిలో సామర్థ్యం తగ్గింది. ఉన్న పత్తిని తీసుకుందామంటే కూలీలు దొరకడం లేదు. చేసేదేమి లేక పత్తి నేలరాలుతున్న తరుణంలో మేనకోడలు రోజాతో కలిసి 6 రోజులుగా పత్తి తీస్తున్నాం. కిలో రూ.16 ఇస్తే.. ఒక కూలీ సాయంత్రం కల్లా 100 కిలోల పత్తి తీస్తే రూ.1600 అవుతుంది. ఇంత ఖర్చు భరించలేం.

చెంతనే నీరున్నా తాగు, సాగుకు కరవు

కౌతాళం, న్యూస్‌టుడే: మండలంలో తుంగభద్ర నది ప్రవహిస్తోంది. ఆ నీటిని తాగు, సాగుకు ఉపయోగించుకోలేని దుస్థితి పశ్చిమ ప్రాంత ప్రజలదని సీపీఎం నాయకులు బి.ఈరన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మల్లయ్య పేర్కొన్నారు. కౌతాళంలో శనివారం సదస్సును నిర్వహించారు. నది జలాలను సద్వినియోగం కోసం సీపీఎం పోరాడుతుందన్నారు. మండలంలో నది నుంచి మేళిగనూరు వద్ద వరద కాల్వ, కుంబళనూరు వద్ద బ్రిడ్జి కమ్ బ్యారేజి నిర్మాణం చేపట్టాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు వీరేష్, రామలింగ, హనుమంతు, వన్నూరప్ప, రామ్‌దాస్, నాగరాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

నోటీస్

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడము ఏమనగా నా క్లయింట్ అయిన పఠాన్ ఖాజా మిసల్ల హుస్సేన్, ఎమ్మిగనూరు వారు Ch.భాస్కర్ S/o దానియేలు, ఎమ్మిగనూరు అను వారి నుంచి షెడ్యూల్ ఆస్తిని కొనడలచి ఒక అగ్రిమెంట్ చేసుకున్నారు. సదరు విక్రయదారు Ch.భాస్కర్ S/o దానియేలు, ఎమ్మిగనూరు అను వారు మాదుగుండ నాగప్ప అను వారి నుంచి 04/12/1982 తేదీన దస్తావేజు సంఖ్య 3162/1982 ద్వారా షెడ్యూల్ ఆస్తిని కొన్నారు. సదరు దస్తావేజును పోగొట్టుకొన్నాను అని తెలిపి దస్తావేజును అందజేయలేదు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు కాని హక్కులు కాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల క్రింది అడ్రస్‌కు తెలపగలరు. లేని యెడల ఎవరికి, ఎటువంటి ఆక్షేపణలు అభ్యంతరములు మరియు హక్కులు లేవని భావించబడును.

షెడ్యూల్

కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు సబ్ జిల్లా, ఎమ్మిగనూరు మున్సిపల్ లోని సర్వే నం: 280A/1B లోని ఇంటి నంబరు:1/1648 **ప్లాటు నం:** 12, **విస్తీర్ణం:** 150 చదరపు గజములు **చెక్కుబందీ: తూర్పు:** ప్లాటు నంబరు 13, **పడమర:** ప్లాటు నంబరు 11 **ఉత్తరం:** BK పంపన్న గౌడ్ స్థలం, **దక్షిణం:** రోడ్.

ఇట్లు,

M.Jagadiswara Goud,
Advocate, #18/370 , court road,
Yemmiganur. Mobile:94403 46080, 70135 47388

కర్నూలు
• కర్నూలు • పాణ్యం

చిత్రలేఖనం పోటీలతో సృజనకు పదును

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : చిత్రలేఖనం పోటీలు విద్యార్థుల సృజనాత్మకతకు పదును పెడతాయని ప్రిన్సిపల్ సరళ పేర్కొన్నారు. నగరంలోని బి.క్యాంపులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శనివారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు జరిగాయి. ప్రసాద్, అస్మా, విజయలక్ష్మి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

విజేతలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు

బహుమతులు అందుకున్న ఒకేషనల్ కళాశాల విద్యార్థినులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : పోటీల్లో పాల్గొంటే ప్రతిభ వెలుగులోకి వస్తుందని డీఎస్పీ మహబూబ్‌బాషా పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం ప్రకృతి అందాలు అన్న అంశంపై చిత్రలేఖన పోటీలు జరిగాయి. సుజాత, శకుంతల, అనిత మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్ నాగస్వామి నాయక్, అధ్యాపకులు ప్రసన్నకుమార్, మల్లికార్జున బహుమతులు అందజేశారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాలలో శనివారం చిత్రలేఖనం పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చిత్రాలు గీశారు. కె.రిత్విశ్రీ (ఎనిమిదో తరగతి), ఐ.మోక్షజ్ఞ (ఏడో తరగతి), జె.రుహిత (ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ ఎస్.జయశ్రీ, కె.రాణి బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకున్న కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు

రోడ్డు ప్రమాదాల నివారణపై సదస్సులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టే లక్ష్యంతో ప్రతి శనివారం వాహనచోదకులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించినట్లు కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనచోదకులు రహదారి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడవద్దని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ?: లెక్చరర్స్ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. - **స్థానికులు**
?: నిర్మల్‌నగర్‌లో మురుగు కాలువలు పూడిపోయాయి. శుభ్రం చేయాలి. - **శ్రీనివాస్**
✔: కాలువలు శుభ్రం చేయిస్తాం. వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - **నగరపాలక అధికారులు**

ఆసుపత్రులకు చికిత్స ప్రారంభం

☛ సర్వజన వైద్యశాల, పీహెచ్‌సీల పనితీరుపై కలెక్టర్ పర్యవేక్షణ
☛ వైద్యులు సమయపాలన పాటించేలా చర్యలు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను గాడిలో పెట్టేందుకు కలెక్టర్ చర్యలు చేపట్టారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించేలా పర్యవేక్షించేందుకు కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడి సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24 గంటల పాటు పనిచేస్తారు. వీరు వైద్యశాలల్లో సిబ్బంది ముఖ హాజరు (ఎఫ్ఆర్ఎస్)ను పర్యవేక్షిస్తారు. సర్వజన వైద్యశాలతో పాటు పీహెచ్‌సీ వైద్యులకు పని వేళల్లో వీడియోకాల్ చేసి మాట్లాడతారు. సిబ్బంది అందరూ విధుల్లో ఉన్నారా లేదా పరిశీలిస్తారు. మొదటిసారి ఫోన్ ఎత్తకపోతే రెండోసారి చేస్తారు. అప్పుడూ ఫోన్ ఎత్తని వారి వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తారు. వారిని సంజాయిషీ కోరుతారు. వారి సమాధానం సహేతుకంగా లేకపోతే మొదట హెచ్చరిస్తారు. తర్వాత చర్యలకు ఉపక్రమించనున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

శుశ్రుత భవన్‌లో మరుగుదొడ్లకు తలుపులు అమర్చుతున్న సిబ్బంది

హడావుడిగా పనులు

సర్వజన వైద్యశాలను కలెక్టర్ డా.సిరి శుక్రవారం తనిఖీ చేశారు. ఇక్కడి యూరాలజీ, న్యూరో సర్జరీ ఆపరేషన్ థియేటర్ల మరమ్మతులు ఎనిమిది నెలల నుంచి అసంపూర్తిగా ఉండటంపై ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ, గుత్తేదారును పిలిపించి ప్రశ్నించారు. నవంబరు 20వ తేదీలోగా పూర్తి చేస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ ఎండీకి ఫోన్‌చేసి గుత్తేదారుకు బిల్లులు చెల్లించాలని చెప్పారు.

■ శుశ్రుత భవన్‌లోని వార్డులు, మరుగుదొడ్లకు తలుపులు లేవని, వెంటనే ఏర్పాటు చేయాలని ఏపీఎంఎస్ఐడీసీ అధికారులను ఆదేశించింది. సాయంత్రానికల్లా మరుగుదొడ్లకు తలుపులు అమర్చారు.

సిబ్బందిని దారికి తెచ్చేందుకు..

చాలా పీహెచ్‌సీల్లో వైద్యులు సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించకుండానే ఎఫ్ఆర్ఎస్ వేసుకుని విజిట్ రాసుకుని వెళ్లిపోతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. కొన్ని పీహెచ్‌సీల్లో ప్రసవాలు జరగడం లేదు. రాత్రి వేళ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదు. కొందరు వైద్యులు హాజరు వేసి వెళ్లిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇకనుంచి వీరి పనితీరును నిత్యం పర్యవేక్షించనున్నారు.

■ కర్నూలు డివిజన్‌లోని ఒక పీహెచ్‌సీ వైద్యుడు, సిబ్బంది మధ్యాహ్నానికే ఇళ్లకు వెళ్లిపోయేందుకు బయల్దేరారు. అదే సమయంలో కలెక్టరేట్ నుంచి వైద్యుడికి వీడియో కాల్ వెళ్లింది. మీరు, సిబ్బంది విధుల్లో ఉన్నారా.. ఒక్కసారి అందరినీ చూపించండని అడిగారు. దీంతో వెళ్లిపోవాలనుకున్న వారంతా సాయంత్రం 4 గంటల వరకు ఉండి వెళ్లారు.

సర్వజనపై నజర్

సర్వజన వైద్యశాలలో కొందరు వైద్యులు సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రాత్రి సమయంలో అత్యవసర విభాగంలో వైద్యులు విధులు నిర్వర్తించడం లేదు. దీంతో రోగులకు వైద్య పరీక్షలు, చికిత్సలు సరిగా అందడం లేదు. నాలుగో తరగతి సిబ్బంది, కార్యాలయ స్టాఫ్ సమయపాలన పాటించడం లేదనే ఫిర్యాదులున్నాయి. పారిశుద్ధ్యం, సెక్యూరిటీ నిర్వహణ కూడా సరిగా లేదన్న విమర్శలున్నాయి.

■ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ వేస్తున్నారో లేదో కలెక్టరేట్ నుంచి పర్యవేక్షించాలని కలెక్టర్ సిబ్బందికి ఆదేశించారు. దీంతో వైద్య కళాశాలలోని వైద్యుల ఎఫ్ఆర్ఎస్ డేటాను కలెక్టర్ కార్యాలయానికి అనుసంధానం చేయనున్నారు.

విద్యార్థులకు పోషకాహారం అందించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు. పంచలింగాల గ్రామంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులు, ఇతరులు ఎవరూ లేకుండా విద్యార్థులను మాత్రమే ప్రత్యేకంగా ఓ గదిలోకి తీసుకెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని బాగా చదువుకోవాలని సూచించారు. పాఠశాలలోని సమస్యల గురించి ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారం కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ డీఈవోను ఆదేశించారు.

పత్తి రైతులకు మద్దతు ధర కల్పించండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పత్తి రైతులు నష్టపోకుండా మద్దతు ధర కల్పించాలని కలెక్టర్ డా.ఎ.సిరి జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, సీసీఐ అధికారులను కోరారు. పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిపించేందుకు వీలుగా శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్సు హాల్‌లో జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సీసీఐ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి, మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణమూర్తి, సీసీఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ దళాల కుటుంబాలకు రూ.3 లక్షల విరాళం


కలెక్టర్‌కు మెగాచెక్ అందజేస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న సాయుధ దళాల కుటుంబాల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి విరివిగా విరాళాలు అందజేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని మహిళా సంఘాలు సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్‌కు అందజేసిన రూ.3 లక్షల విరాళానికి సంబంధించిన మెగా చెక్‌ను శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకుని విరాళాలను అందజేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ వై.పి.రమణారెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి రత్నరూత్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.సీతాబాయి, కార్యదర్శి బి.ఎ.భాగ్యలక్ష్మి, కోశాధికారి జి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు పొట్టిశ్రీరాములు

పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేస్తున్న అదనపు ఎస్పీ హుసేన్‌పీరా

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు చిరస్మరణీయులని అదనపు ఎస్పీ హుసేన్‌పీరా, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్ పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో వారు అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

కర్నూలు బి.క్యాంపు : బాలాజీనగర్‌లోని కోడుమూరు అసెంబ్లీ భాజపా కార్యాలయంలో శనివారం రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నాయకులు వెల్దుర్తి గోపాల్, బొజ్జ ఈరన్న, రామాచారి, రవికుమార్, దాశరి లక్ష్మి, వెంకటేశ్వరమ్మ తదితరులు నివాళి అర్పించారు.

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక కార్యాలయంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు తదితరులు నివాళులర్పించారు.

పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి

బాధ్యతలు స్వీకరించిన జేడీ డా.హేమంత్‌కుమార్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తామని పశుసంవర్ధకశాఖ ఇన్‌ఛార్జి జేడీ డా.హేమంత్‌కుమార్ చెప్పారు. కలెక్టరేట్‌లోని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ కార్యాలయంలో శనివారం ఆయన జిల్లా ఇన్‌ఛార్జి జేడీగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆ శాఖ అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఫ్యాప్టో నాయకులు

ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఫ్యాప్టో ఛైర్మన్ సేవాలాల్‌నాయక్ కోరారు. ఈమేరకు శనివారం కలెక్టర్ డాక్టర్ ఎ.సిరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2010 కంటే ముందు ఉపాధ్యాయ కొలువు సాధించిన వారిని టెట్ పరీక్ష రాయమనడం సబబు కాదన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. కార్యక్రమంలో ఆప్టా సెక్రెటరీ జనరల్ భాస్కర్, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శి జనార్దన్, తులసిరెడ్డి పాల్గొన్నారు.

పౌరులు బాధ్యతగా మెలగాలి

మాట్లాడుతున్న డీఎస్పీ సోమన్న

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : పౌరులందరూ బాధ్యతగా మెలగినప్పుడే ఆదర్శవంతమైన సమాజం ఏర్పడుతుందని అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ సోమన్న పేర్కొన్నారు. పాతబస్తీలోని ఉస్మానియా కళాశాలలో విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. క్రమశిక్షణతోనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించిన ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ సమీవుద్దీన్ ముజమ్మిల్, విశ్రాంత డీఎస్పీ తేజేశ్వరరావు, తెలుగుశాఖ అధ్యక్షుడు మండి అన్వర్‌హుస్సైన్, హిందీశాఖ అధ్యక్షుడు సలీం బాషా పాల్గొన్నారు.

బుగ్గరామేశ్వరున్ని దర్శించుకున్న కంచి పీఠాధిపతి

పీఠాధిపతి ఆశీస్సులు పొందుతున్న భక్తులు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని కాల్వబుగ్గ బుగ్గ రామేశ్వరస్వామి ఆలయాన్ని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి శనివారం దర్శించుకున్నారు. భ్రమరాంబ సమేత బుగ్గ రామేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని చిన్న, పెద్ద పుష్కరిణులను పరిశీలించారు. పుష్కరిణుల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, తెదేపా సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. తెదేపా మండల కన్వీనర్ గోవిందరెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణ, మాజీ ఛైర్మన్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక ఏకాదశి పూజలు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కార్తిక ఏకాదశిని పురస్కరించుకుని నగరంలోని ప్రధాన ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. వైష్ణవాలయాల్లో అర్చనలు, శివాలయాల్లో రుద్రాభిషేకం, లింగాష్టకంతో పూజలు చేశారు. సాయంత్రం మహిళలు దీపాలు వెలిగించారు. మణికంఠ అయ్యప్ప, సూర్యనారాయణస్వామి, గణేశ్‌నగర్ సీతారామాంజనేయస్వామి ఆలయం, పాతబస్తీలోని లలితాపీఠం, వేంకటేశ్వర ఆలయాలను పెద్ద సంఖ్యలో భక్తులు సందర్శించారు.

13 అడుగుల శ్రీరాముని విగ్రహం ఆవిష్కరణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని మెయిన్ బజార్‌లో ఉన్న మీనాక్షి సుందరేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన 13 అడుగుల శ్రీరాముని విగ్రహాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీరాముని విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి టీజీ భరత్, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

అనంతరం వారు మాట్లాడుతూ 13 అడుగుల శ్రీరాముని విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శ్రీరామచంద్రుడిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరు మంచి వ్యక్తిత్వంతో జీవించాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, కరవేన సత్రం కార్యదర్శి డా.వేణుగోపాల్, లలితా పీఠం పీఠాధిపతి గురు సుబ్రహ్మణ్యస్వామి, మాంటిస్సోరి విద్యా సంస్థల డైరెక్టర్ రాజశేఖర్, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, మాలిగి భానుప్రకాష్, సత్యప్రియ, ప్రసాద్ పాల్గొన్నారు.

తిరుమల పాదయాత్ర ప్రారంభం

జెండా ఊపి రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కమిటీ సభ్యులు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : భక్తి చైతన్య పాదయాత్ర కమిటీ ఆధ్వర్యంలో తిరుమల పాదయాత్ర శనివారం ప్రారంభమైంది. స్థానిక పాతబస్తీలోని చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద యాత్ర రథాన్ని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి శనివారం జెండా ఊపి ప్రారంభించారు. కమిటీ అధ్యక్షుడు పాలూరు సాంబయ్య, కార్యదర్శి మాదన్న, సభ్యులు పి.కృష్ణ, రమణారెడ్డి, ధనవిజయుడు, రామాంజనేయులు, శ్రీరాములు, గురువయ్య లక్ష్మయ్య, శ్రీశైలం ట్రస్టు బోర్డు సభ్యురాలు శివమ్మ తదితరులు రథం వెంట ఉన్నారు. కర్నూలు నగర శివారు వరకు మంగళవాయిద్యాలు, చెక్కభజన, కోలాటం తదితర ప్రదర్శనలతో యాత్ర సాగింది.

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగితే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని కర్నూలు జిల్లా ప్రైవేటు విద్యా సంస్థల అధ్యక్షుడు, ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ వాసుదేవయ్య పేర్కొన్నారు. పాతబస్తీలోని కేవీఆర్ పాఠశాలలో శనివారం ఎస్ఎల్‌సీ కార్యక్రమం నిర్వహించారు. కరస్పాండెంట్ సాదు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మురుగు ముంచెత్తడం ఖాయం

☛ నగరంలో అస్తవ్యస్తంగా కాలువల నిర్వహణ
☛ వర్షం పడితే మునుగుతున్న లోతట్టు ప్రాంతాలు

కర్నూలు నగరపాలకసంస్థ, సచివాలయం, న్యూస్‌టుడే : నగర పరిధిలో మురుగు కాలువల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పూడిక తీత పనులు సక్రమంగా జరగడం లేదు. ప్రతి రోజు కాలువలను శుభ్రం చేయాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు కరవయ్యాయి. పలు కాలనీల్లో కాలువల్లో పూడిక పేరుకుపోయింది. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో కాలువలు పూడిపోయాయి. మురుగునీరు నిల్వచేరి దుర్వాసన వెదజల్లుతోంది. చిన్న వర్షం కురిసినా మురుగునీరంతా రహదారులపై పారుతోంది. దీంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వాన కురిస్తే అవస్థే..

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని 52 వార్డుల్లో 630 కి.మీల వరకు మురుగు కాలువలు ఉన్నాయి. పలు వీధుల్లో కాలువలు చెత్త, వ్యర్థాలతో పూడిపోయాయి. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులపై మురుగునీరు ప్రవహిస్తోంది.

● నగరంలో ఓ మోస్తరు వర్షం కురిసినా రాజ్ విహార్ నుంచి గాంధీనగర్ వరకు ప్రధాన రహదారులు మురుగు వాగులను తలపిస్తాయి. కిసాన్ ఘాట్ ప్రాంతం, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారిపై నీరు నిలుస్తోంది. ఆర్ఎస్ కూడలి, చెన్నమ్మ కూడలి, కల్లూరు, ముజఫర్‌నగర్, కృష్ణానగర్, సంతోష్‌నగర్, జొహరాపురం, ఎ.క్యాంపు, లక్ష్మీనగర్‌లో కాలువలు పూడిపోయాయి.

● పాత నగరంలోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉంది. ఇరుకు వీధుల్లోని కాలువల్లో నెలల తరబడి పూడిక తొలగించడం లేదని స్థానికులు వాపోతున్నారు. బుధవారపేటలో సైతం సమస్య తీవ్రంగా ఉంది. వర్షం కురిసిన ప్రతిసారి ఈ ప్రాంతాల్లోని రహదారులు, జనావాసాల్లో మోకాలి లోతు నీరు నిలుస్తోంది. వారాల తరబడి దుర్వాసన, దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సూర్యనారాయణ స్వామి ఆలయం సమీపంలోని బాలాజీనగర్‌లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు

బాబా బృందావన్ నగర్ ఎదురుగా.. బళ్లారి రోడ్డు హనుమాన్ వేబ్రిడ్జి సమీపంలో

పర్యవేక్షణ లోపమే శాపం

నగరంలోని 17 డివిజన్లలో 17 మంది పారిశుద్ధ్య తనిఖీదారులు ఉన్నారు. 1069 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు వార్డుల్లో ఏ మేర పనిచేస్తున్నారో పర్యవేక్షించాల్సిన బాధ్యత తనిఖీదారులపై ఉంది. కార్మికులు విధులకు హాజరవుతున్నారా లేదా.. పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా తనిఖీ చేయాలి. కార్మికులు ఉదయం ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాల్సి ఉంటుంది. మధ్యాహ్నం నుంచి కాలనీల్లో కాలువలు శుభ్రం చేయాలి. ఉదయం ముఖ హాజరు వేసుకున్న తర్వాత చాలామంది కార్మికులు పనులకు రావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన తనిఖీదారులు పట్టించుకోకపోవడంతో నగరంలో మెరుగైన పారిశుద్ధ్యం కలగానే మిగిలిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడకు ఇంటర్‌సిటీ రైలు నడపాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : కర్నూలు, నంద్యాల, తదితర ప్రాంతాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని కర్నూలు నుంచి విజయవాడకు ఇంటర్‌సిటీ రైలు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని సీపీఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే గఫూర్ డిమాండ్ చేశారు. కర్నూలు నుంచి విజయవాడకు రైళ్లను నడపాలని డిమాండ్ చేస్తూ.. సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు రోజుల నిరసన దీక్షలను శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి సీపీఎం నగర కమిటీ నాయకుడు ఎం.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, మహిళా నాయకురాలు శ్యామల, బంగి పద్మ, అబ్దుల్లా, ఆనంద్‌బాబు, ఖాజాపాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల పాలనపై అవగాహన

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : భారత సివిల్ సర్వీసుల శిక్షణ అధికారులతో కూడిన బృందం శనివారం జిల్లా పరిషత్ ఛైర్మన్ పాపిరెడ్డిని కలిశారు. జిల్లా, మండల పరిషత్, పంచాయతీల్లో పాలనా వ్యవహారాలను సీఈవో నాసరరెడ్డి వారికి వివరించారు. శిక్షణ అధికారులు క్షేత్రస్థాయి అవగాహన కోసం మూడు బృందాలుగా గార్గేయపురం, హుసేనాపురం, పెద్దటేకూరు పంచాయతీలకు వెళ్లనున్నారు.

జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డితో సమావేశమైన సివిల్ సర్వీసుల శిక్షణ అధికారులు

బ్యాంక్ ఆఫ్ బరోడా (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)
కర్నూలు బ్రాంచ్, 43-138, మానస క్లినిక్ ఎదురుగా, NR పేట, కర్నూలు-518004, మొబైల్: 91542 85314

వాహనము ఇ-వేలము సంక్షిప్త ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా బ్యాంకు ద్వారా జప్తు చేయబడిన/స్వాధీనం చేసుకోబడిన హైపోథికేటెడ్ మోటారు వాహనాన్ని పార్టీల మధ్య కుదిరిన హైపోథికేషన్/లోన్ ఒప్పందం కింద ఉన్న అధికారాలను ఉపయోగించి బ్యాంక్ స్వాధీనం చేసుకుందని/జప్తు చేసిందని, మరియు ఈ వాహనం క్రింద పేర్కొన్న ఖాతా/ల నుండి బకాయిలను తిరిగి పొందేందుకు "ఉన్నది ఉన్నట్లు", "ఏది ఉన్నదో అది", మరియు "ఏదైతే ఉన్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఈ ద్వారా నోటీసు ఇవ్వబడింది. రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/వాహనం/మొత్తం బకాయిలు/రిజర్వ్ ధర/ఇ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపు మొత్తం వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.

ఋణగ్రహీత/లు/ హామీదారులు పేరు & చిరునామా	శ్రీ అవుల అయ్యస్వామి, తండ్రి:నారాయణ, ఇంటి నెం. 3-68ఎ-1-2, వడ్డెల ఉప్పలపాడు, కర్నూలు, ఆం.ప్ర.-518002 A/c No.24210600005528, 24210600005529 CIF ID : EC8065196
మొత్తం బకాయిలు	తేది.26-10-2025 నాటికి ఖాతా నెం.24210600005528 : రూ.45,36,431/- 24210600005529 : రూ.51,87,516/-
వాహనం రకం & మోడల్ ఆర్‌టీఓ రిజిష్టర్డ్ నెం.	Maker : Ashok Leyland Ltd. Maker's Class : VK2011.4TR6R Class of Vehicle : Stage Carriages Type of body : SALOON Colour : Blue - White Fuel : Diesel
	Reg No. : AP39 UQ 7582 Year of registration : 07/2023 Chassis No. : MB1PBEHD5PELK5357 Engine No. : PMEZ405856 Odometer Reading : 238279 km Tax paid upto : 30-09-2023
	Reg No. : AP39 UQ 7583 Year of registration : 07/2023 Chassis No. : MB1PBEHD5PELK5360 Engine No. : PMEZ405859 Odometer Reading : 198157 km Tax paid upto : 30-09-2023
ఇ-వేలం తేది, సమయం, ప్రారంభ సమయం, ముగింపు సమయం	తేది.18-11-2025 మధ్యాహ్నం గం.02.00 నుండి సాయంత్రం గం.05.00 వరకు
బిడ్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయం	తేది.18-11-2025, ఉదయం గం.11.00 లలోపు
రిజర్వు ధర	రూ.24,30,000/-
ధరావతు (ఇఎమ్‌డి)	రూ.2,43,000/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇఎమ్‌డి డిపాజిట్ ఖాతా నెం.: ఐఎఫ్‌యస్‌సి కోడ్ : బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ :	A/c # 24210015181869 IFSC: BARB0KURNUL KURNUL BRANCH, AP
వాహనం / చరాస్తి తనిఖీ తేది & సమయం	ది.03-11-2025 ఉదయం గం.10.30 ని.ల నుండి ది.17-11-2025 సాయంత్రం గం.04.30 గం.ల వరకు
వాహనం / చరాస్తి పార్కింగ్ ప్రదేశం:	Parked at Rayalaseema Enterprises Vehicle Parking Yard, Sy.No.131-1, Opp.Electrical Sub-Station, Kalyanadurgam Road, Kurugunta Village, Anantapur District, AP-515 751

గమనిక: వాహనం పార్కింగ్ యార్డ్ నుండి విడుదలయ్యే తేదీ వరకు వాహన పార్కింగ్ ఛార్జీలు మరియు ఆర్‌టిఒ సంబంధిత ఛార్జీలు బిడ్డర్ భరించాలి.

పైన పేర్కొన్న క్రమ సంఖ్య కోసం బ్యాంక్‌నెట్ ఆస్తి ID & వేలం ID వివరాలు కింద ఇవ్వబడ్డాయి:

క్రమ సంఖ్య	BAANKNET Property ID	Auction ID
1	BARB0EC806519601	
2	BARB0EC806519602	

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://baanknet.com వెబ్‌సైట్ లింక్‌ను చూడండి/సందర్శించండి. బిడ్డింగ్‌లో పాల్గొనేవారు శ్రీ ఉమేష నాయక గారిని మొబైల్: 9945536115లో సంప్రదించగలరు.

తేది: 29-10-2025
ప్రదేశం: కర్నూలు
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

మూగజీవాల.. అభయారణ్యం

మిడుతూరు మండల పరిధిలోని రోళ్లపాడు అభయారణ్యం పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఈ ప్రాంతం 975 హెక్టార్లలో పచ్చిక మైదానంతో విస్తరించి ఉంది. వేసవికాలమైనా మండు టెండల సమయంలో పచ్చిక మైదానాల మధ్యలో విహరిస్తున్న జింకలను చూసేందుకు పర్యాటకులు పెద్దఎత్తున వస్తున్నారు. ఈ ప్రాంతాన్నంతా చుట్టి వచ్చేందుకు ప్రత్యేక పర్యాటక వాహనం ఉంది. ఇక్కడ ఏర్పాటుచేసిన వాచ్ టవర్ల పైకెక్కి పచ్చిక మైదానాల అందాలను వీక్షించొచ్చు. కార్తిక మాసం కావడంతో పర్యాటకుల సందడి నెలకొంది. – ఈనాడు, కర్నూలు, – న్యూస్‌టుడే, మిడుతూరు

పోలీసు సిబ్బంది సంక్షేమమే లక్ష్యం

రక్తదానం చేస్తున్న ఎస్పీలు మంద జావళి, యుగంధర్‌బాబు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: పోలీసులు వారి కుటుంబాల సంక్షేమం కోసం ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ఏఎస్పీ మంద జావళి పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆర్కే ఫంక్షన్ హాల్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 32మంది పోలీసు అధికారులు, సిబ్బందితోపాటు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రక్తదానం చేసినట్లు చెప్పారు. ఏఎస్పీ యుగంధర్‌బాబు, ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు జీవనగంగనాథ్‌బాబు, ఈశ్వరయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

సాధన చేస్తున్న విద్యార్థులు

ఆటకు అండ

● జిల్లాకు రూ.1.33 కోట్ల విలువైన పరికరాలు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వం క్రీడలపై చిన్నచూపు చూసింది. క్రీడా పరికరాలు పంపిణీకి పక్కన పెట్టేసింది. పిల్లలు ఆటలకు దూరమవడంతో మైదానాలు బోసిపోయాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చాక ఓవైపు విద్యావ్యవస్థలో కృషి చేస్తూనే క్రీడలను ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా పీఈటీ క్రీడా సామగ్రిని అన్ని పాఠశాలకు కేటాయిస్తూ గత నెల 28వ తేదీన విద్యా శాఖ ఆదేశాలిచ్చింది.

27 క్రీడలు.. 67 రకాల సామగ్రి

మొత్తం 27 రకాల క్రీడలను అధికారులు ఎంపిక చేశారు. వాటికి సంబంధించి 67 రకాల పరికరాలను అమరావతిలోని ఏపీ సమగ్రశిక్షా విభాగం మంజూరు చేసింది. వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్, ఫెన్సింగ్, టేబుల్ టెన్నిస్, బాక్సింగ్, ఆర్చరీ తదితర క్రీడలను సంబంధించిన పరికరాలను ప్రభుత్వం అందజేస్తోంది. ఇవి త్వరలోనే ఆయా స్పోర్ట్స్ స్కూల్ కాంప్లెక్స్‌లకు చేరుకుంటాయి. అక్కడి నుంచి పాఠశాలలకు చేరవేస్తారు. నంద్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు రూ.1,33,70,000 విలువైన సామగ్రి రానుంది.

నల్లమలలో పుష్ప

● శ్రీగంధం చెట్లపై.. గొడ్డలి పోటు

చాగలమర్రి మండలం ముత్యాలపాడు అటవీ ప్రాంతంలో పెరుగుతున్న శ్రీగంధం చెట్లు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : నల్లమల అడవుల్లో అరుదుగా లభించే శ్రీగంధం అక్రమార్కులకు వరంగా మారింది. ఒకప్పుడు వేలాది హెక్టార్లలో విస్తరించిన ఈ చెట్లు ప్రస్తుతం పదుల హెక్టార్లలోనూ కనిపించడం లేదు. స్మగ్లర్ల రంపపు కోతకు ఇవి నేలకొరుగుతున్నాయి. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో పెద్దఎత్తున శ్రీగంధం చెక్కలను పట్టుకోవడం కలకలం రేపింది. జిల్లాలో నల్లమల అడవి నుంచే అక్కడికి రవాణా అయినట్లు సమాచారం. దీనిని పరిశీలిస్తే జిల్లా నుంచి యథేచ్ఛగా సరిహద్దులు దాటుతోందని అర్థమవుతోంది.

దాచిపెట్టి.. తరలించి

స్మగ్లర్లు శ్రీగంధం చెట్లను నరికిన కొంత కాలానికి యంత్రాల సాయంతో కోయిస్తారు. అనంతరం చిన్న చిన్న ముక్కలుగా చేసి అనుకూలమైన ప్రాంతాల్లో దాచి పెడతారు. ఆ తర్వాత వాటిని అవసరాన్ని బట్టి తరలిస్తారు.

కిలో రూ.5 వేలకుపైగానే..

శ్రీగంధం చెట్లలో వివిధ రకాలున్నాయి. గంధం, సరి గంధం, చందనం తదితర పేర్లతో వీటిని పిలుస్తారు. బహిరంగ విపణిలో వీటి విలువ కిలో రూ.5 వేల నుంచి రూ.8 వేల వరకు ఉంది. పరిమళ ద్రవ్యాలు, అత్తరు, అగర్‌బత్తి, సబ్బులు, కొన్నిరకాల ఔషధాల తయారీలో వీటిని ఉపయోగిస్తారు.

100 హెక్టార్లలో విస్తరణ

ఆత్మకూరు, ఆళ్లగడ్డ అటవీ డివిజన్ల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో శ్రీగంధం చెట్లు విస్తరించి ఉన్నాయి. మహానంది, శిరివెళ్ల, చాగలమర్రి, ఆత్మకూరు, రుద్రవరం, బండిఆత్మకూరు, వెలుగోడు మండలాల పరిధిలో సుమారు 100 హెక్టార్లలో అక్కడక్కడా ఉన్నాయి. కొందరు స్మగ్లర్లు వీటిని నరికేసి ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారు.

ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలింపు

● జిల్లాలోని అటవీ ప్రాంతంలో 15 ఏళ్ల కిందటే స్మగ్లర్లు శ్రీగంధం చెట్లను నరికి చెక్కలుగా మార్చి బెంగళూరు, మంగళూరు, చిత్రదుర్గ, చెన్నై, కోయంబత్తూరు, కన్యాకుమారి తదితర ప్రాంతాలకు అక్రమంగా తరలించేవారు. ఆ తర్వాత అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం.. జైలుశిక్షలు పడటంతో అక్రమ రవాణాకు తాత్కాలికంగా తెరపడింది.

● ప్రస్తుతం గుట్టుచప్పుడు కాకుండా చెట్లు కొట్టేసి ముక్కలు చేసి గిరిజనుల సాయంతో బయటకు తీసుకొచ్చి వాహనాల ద్వారా పొరుగు రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ప్రత్యేకించి పచ్చర్ల, బసాపురం, చాగలమర్రి, ముత్యాలపాడు, ఆత్మకూరు ప్రాంతాలకు చెందిన కొందరు ఇప్పటికీ శ్రీగంధపు చెక్కలను అక్రమంగా రవాణా చేస్తున్నారు.

● అక్రమ రవాణాలో పెద్దలు ఉంటుండగా.. చెట్ల నరికివేతలో మాత్రం అమాయక గిరిజనులు కొంతమంది ఉంటున్నారు. వీరేకాక చిత్తూరు, చెన్నై తదితర ప్రాంతాలకు చెందిన కూలీలు సైతం శ్రీగంధం చెట్లను ఇష్టానుసారంగా నరికేస్తున్నారు.

ఆళ్లగడ్డ శిల్పుల నిర్మాణం

ఆళ్లగడ్డ శిల్పుల ఘనత ఖండాంతరాలకు వ్యాపించింది. అమెరికాలోని అట్లాంటా నగరంలో రూపుదిద్దుకుంటున్న రామాలయం ఆళ్లగడ్డ శిల్పుల ఖ్యాతికి మరింత వన్నె తేబోతోంది. ఈ ఆలయ నిర్మాణానికి కావాల్సిన విగ్రహాలు, శిల్పాల పనులు పూర్తయ్యాయి. పట్టణానికి చెందిన దురుగడ్డ బాలసుబ్రహ్మణ్యం ఆచారి ఆధ్వర్యంలో 60 మంది గత 16 నెలలుగా శ్రమిస్తున్నారు.

● అట్లాంటా నగరంలో 30 ఎకరాల్లో రామాలయం 'కొలువు'దీరబోతోంది. ఇందుకు 280 టన్నుల రాయి వినియోగిస్తున్నారు. 200 టన్నుల బరువున్న ఆకృతులను ఆళ్లగడ్డలో తయారు చేస్తున్నారు. కోవెల నిర్మాణానికి పూర్తిగా కృష్ణశిల (బ్లాక్ స్టోన్) వినియోగించారు. ఆయా ఆకృతులు చెక్క పెట్టెల్లో భద్రపరిచి కంటెయినర్ల ద్వారా అక్కడికి తరలించనున్నారు.

● వైష్ణవ సంప్రదాయాలను పాటిస్తూ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ తదితర విగ్రహాలను రూపొందించారు. 12 అడుగుల హనుమంతుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. విష్ణు దశావతారాలు, వైష్ణవ పరివార దేవతామూర్తులు, భద్ర మహర్షి, శ్రీరామానుజాచార్యులు, సూర్య విగ్రహాలు ఆళ్లగడ్డ స్థపతుల చేతుల్లో రూపుదిద్దుకున్నాయి. ఆలయ నిర్మాణంలో ప్రధాన వ్యక్తి అయిన శ్రీవైష్ణవగురు ఆళ్లగడ్డకు వచ్చి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

సంఘటిత హలదారి

■ నాడు ఇసుక మేటలు

■ నేడు లాభాల మాగాణి

"ఒక్కరు చేయలేని పనిని పది మంది చేయగలరు.. పది మందితో కానిది వంద మందితో సాధ్యమవుతుంది.. రైతులంతా సంఘటితమై సాగులో సవాళ్లు అధిగమించారు. తుంగభద్ర తీరాన్ని 2009 సెప్టెంబరులో వరద ముంచెత్తింది. పచ్చని పొలాలను ఇసుక మేటలు కప్పేశాయి. బెంగ పడుతున్న సి.బెళగల్ రైతులకు ప్రభుత్వం అండగా నిలిచింది.. సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ (సీఎస్ఏ) సహకారంతో ఇసుక మేటలు తొలగించారు. సంఘటితమై హల'దారి' లాభాల బాటలో సాగుతున్నారు. పదహారేళ్ల కిందట ఇసుక మేటలు నిండిన ఆ పొలాలు మాగాణులుగా మార్చారు. నిస్సారమైన ఆ భూములు ఇప్పుడు లాభాలు 'వరి'స్తున్నాయి."

– న్యూస్‌టుడే, కర్నూలు వ్యవసాయం

కొత్త రకాల సాగు

● నవర బియ్యంలో ఔషధ గుణాలెక్కువ. కొత్తకోటకు చెందిన ఇద్దరు రైతులు 30 సెంట్లలో సాగు చేస్తున్నారు. ఈ బియ్యం ఎర్రగా ఉంటుంది. ఇందులో ప్రొటీన్లు, ఫైబర్ ఎక్కువగా లభిస్తుంది.

● చిన్న ముత్యాలు బియ్యం చిన్నగా, సువాసనతో ఉంటుంది. పులావ్, బిర్యానీ వంటి వాటికి ఉపయోగిస్తారు. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ నేపథ్యంలో మధుమేహం బాధితులు వినియోగిస్తారు. సంగాలలో ఓ రైతు సాగు చేస్తున్నారు.

స్ఫూర్తి నింపిన నాలుగు గ్రామాలు

● కొండాపురం (రంగాపురం), సంగాల గ్రామాల్లో రైతులంతా సంఘటితమై తుంగభద్ర సేంద్రియ వ్యవసాయ ధాన్య, విత్తన రైతుల పరస్పర సహాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు.

● 160 మంది రైతులతో ఏర్పాటైన ఆ సంఘంలో ప్రస్తుతం 1,100 మంది వరకు ఉన్నారు. నాలుగు గ్రామాల్లో 700 ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో వరి, కూరగాయలు, ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు.

● ఆయా గ్రామాలను స్ఫూర్తిగా తీసుకొని కొత్తకోట, కె.సింగవరం, గుండ్రేవుల, సంగాల, తిమ్మందొడ్డి, యనగండ్ల రైతులు పంటలు సాగు చేస్తున్నారు.

బియ్యంగా మార్చి.. లాభాలు ఆర్జించి

సేంద్రియ పద్ధతిలో ఎకరా సాగుకు రూ.30 వేలకుపైగా ఖర్చవుతుంది. సాధారణ దిగుబడులతో పోలిస్తే ఎకరాకు 16-17 క్వింటాళ్లు మాత్రమే వస్తుంది. ధాన్యాన్ని బియ్యంగా మార్చితే మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. క్వింటా బియ్యం రూ.6,500 నుంచి రూ.7 వేల వరకు పలుకుతోంది. పలువురు రైతులు బియ్యంగా మార్చి అమ్ముకుంటూ అధిక లాభాలు ఆర్జిస్తున్నారు.

నాణ్యతకు గుర్తింపు

● 2023-24లో సి.బెళగల్ మండలం కొండాపురం, గుండ్రేవుల గ్రామాల్లో గ్యాప్ పద్ధతులు పాటిస్తూ బీపీటీ 5204 రకం వరి సాగు చేశారు. ఈ పద్ధతికి కేంద్ర ప్రభుత్వ సంస్థ.. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇండ్ గ్యాప్ ధ్రువపత్రం అందిస్తుంది.

● సాధారణంగా వరి సాగు చేసే రైతులు క్వింటా బియ్యాన్ని రూ.5,500కు విక్రయిస్తే. . ఇండ్ గ్యాప్ పత్రం పొందిన సహకార సంఘం ద్వారా మధుసూదన్‌రెడ్డి అనే రైతు క్వింటా బియ్యాన్ని సుమారు రూ.7,500కు అమ్ముకోవడం విశేషం.

కళాకారులకు ప్రభుత్వం అండ

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం కళారంగానికి ప్రాధాన్యం ఇస్తూ.. పేద కళాకారులకు అండగా నిలుస్తోందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో శనివారం రాత్రి మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్యతో కలిసి కర్నూలు ఉత్సవ్‌ను ప్రారంభించారు. మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ మాట్లాడుతూ. . కర్నూలులో సంగీత, నృత్య, నాటక రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలుగా నాటక అకాడమీ ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

బరువు తెచ్చిన బంగారు బహుమతి

చాకలి శివశంకర్ బంగారు దుకాణంలో గుమాస్తా.. బోయ సురేంద్ర డిగ్రీ కుర్రాడు. . జాఫర్ సాదిక్ గోల్డ్ స్మిత్. . బి.వెంకటేశు హమాలీ.. వీరంతా జిమ్‌లో కలిశారు.. అక్కడే స్నేహితులుగా మారారు.. తమ ఆలోచనలు పంచుకొన్నారు.. బరువులెత్తడంలో భళా అనిపించుకొంటున్నారు. వీరిని కోచ్ సాకరే శ్రీనివాసులు తీర్చిదిద్దుతున్నారు.

● అనంతపురంలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 55 కిలోల విభాగంలో డెడ్ లిఫ్ట్‌లో 140 కిలోలు, స్క్వాడ్‌లో 130 కిలోలు, బెంచ్ ప్రెస్‌లో 80 కిలోలు (మూడు విభాగాల్లో) ఎత్తి శివశంకర్ బంగారు పతకం కైవసం చేసుకున్నారు.

● గత నెలలో బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో 72 కిలోల విభాగంలో బోయ సురేంద్ర పాల్గొన్నారు. డెడ్ లిఫ్ట్‌లో 175 కిలోలు, స్క్వాడ్‌లో 175 కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 95 కిలోల బరువులు ఎత్తి రెండో స్థానం కైవసం చేసుకున్నారు.

● అనంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో (83 కిలోల విభాగం) పాల్గొని డెడ్ లిఫ్ట్ 190 కిలోలు, స్క్వాడ్ 180 కిలోలు, బెంచ్ ప్రెస్‌లో 90 కిలోలు (మొత్తం 460 కిలోలు) ఎత్తి బి.వెంకటేశు బంగారు పతకం కైవసం చేసుకున్నారు.

● బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లోనూ జాఫర్ సాదిక్ రెండో స్థానం సాధించి శెభాష్ అనిపించుకున్నారు. –న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

సమావేశంలో మంత్రులు ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి, కలెక్టర్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన ప్రతి రైతుకు, బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మొంథా తుపానుతో నష్టపోయిన పంట పొలాలు, నష్ట ప్రభావిత ప్రాంతాలపై కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, అధికారులతో కలెక్టరేట్‌లో శనివారం వారు సమీక్షించారు.

● వ్యవసాయ అధికారులు నిష్పక్షపాతంగా క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనాలు లెక్కించి నివేదికలు సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు.

● రివర్స్ స్ట్రాటజీ ద్వారా నీటిని మళ్లించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని కలెక్టర్ సమన్వయంతో నిర్వహించడంతో ప్రజలను సురక్షితంగా కాపాడగలిగామన్నారు. మొత్తం పరిస్థితిని ముఖ్యమంత్రికి నివేదిస్తామని తెలిపారు.

● 48 గంటల పాటు పంట మునిగితేనే నష్టపరిహారం అందజేస్తామన్న అధికారుల నిర్ణయాన్ని పునఃసమీక్షించి రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. రహదారుల మరమ్మతు పనులు తక్షణం చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు.

● 27 మండలాలు వరద ప్రభావానికి గురై 244 గ్రామాలు వర్షాలతో నష్టపోయినట్లు వెల్లడించారు. 36,948 హెక్టార్లలో పంటలు నష్టపోయాయన్నారు.

● మత్స్యశాఖకు సంబంధించి 25 పడవలు, 34 చేప వలలు, ఆర్ అండ్‌బీ రోడ్లు 27, పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఆరు రోడ్లు, మైనర్ ఇరిగేషన్ చెరువులు 17 దెబ్బతిన్నట్లు వివరించారు.

● వ్యవసాయం, ఉద్యానవనం మినహా మొత్తం నష్టం రూ.16.86 కోట్లుగా అంచనా వేసినట్లు చెప్పారు.

అహోబిలంలో భక్తుల సందడి

పారదర్శకంగా విధులు నిర్వహించాలి 6లో

నృసింహ రూపం.. అభయ ప్రదానం

నృసింహ స్వామిని స్తుతిస్తూ పలువురు కళాకారులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అహోబిలం లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో దేశవ్యాప్తంగా పేరొందిన 250 మంది కళాకారులు శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నృత్య ప్రదర్శనలు చేశారు. కేంద్ర సాంస్కృతిక, రాష్ట్ర భాష, సాంస్కృతికశాఖ సహకారంతో శ్రీసాయి నాట్యాంజలి ఫైన్ ఆర్ట్స్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. –న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

వారధి కట్టాలంటే వానర దండు రావాలేమో

ఉమ్మడి జిల్లాలో వంతెనలు వాహనదారులను వణికిస్తున్నాయి.. దశాబ్దాల కిందట నిర్మించడంతో శిథిలావస్థకు చేరాయి. గత ఐదేళ్ల వైకాపా హయాంలో నిర్వహణ చేపట్టలేదు. ఫలితంగా శిథిలావస్థకు చేరాయి.. ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. లోలెవెల్ వంతెనల వద్ద చిన్నపాటి వర్షాలకే వరద ముంచెత్తుతోంది.. రాకపోకలు ఆగిపోతున్నాయి. ఇవి పూర్తవ్వాలంటే రామసేతును నిర్మించిన వానర దండు రావాలేమోనని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, కోవెలకుంట్ల

నియోజకవర్గం	శిథిలావస్థకు చేరినవి	దెబ్బతిన్న కాజ్‌వేలు
ఆళ్లగడ్డ	6	9
పాణ్యం	3	8
బనగానపల్లి	6	13
నందికొట్కూరు	8	--
శ్రీశైలం	3	6
డోన్	3	--
నంద్యాల	1	1

నిధులు కావాలండోయ్

జిల్లాలో 33 వంతెనల నిర్మాణాలకుగాను ఆర్అండ్‌బీ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఎండీఆర్ పథకం కింద ఐదు పెద్ద, 14 చిన్న వంతెనలున్నాయి. స్టేట్ హైవే కింద మేజర్ వంతెనతో పాటు 13 చిన్న వారధులున్నాయి. మొత్తం 19 పెద్ద వంతెనలకు రూ.60.50 కోట్లు, 14 చిన్న వంతెనల నిర్మాణానికి రూ.47.26 కోట్లతో ప్రతిపాదించారు.

ఇక్కడ మరమ్మతులు అవసరం

● ఇటీవల కురిసిన వర్షాలకు ఆళ్లగడ్డ-మాయలూరు, కోవెలకుంట్ల-లింగాల, పాణ్యం-బనగానపల్లి, కోవెలకుంట్ల-జమ్మలమడుగు రహదారిలో.. గుళ్లదుర్తి సమీపంలోని వంతెనలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

● కోవెలకుంట్ల-నంద్యాల మార్గంలో పెద్దకొప్పెర్ల, చిన్నకొప్పెర్ల గ్రామాల మధ్య కైప వాగుపై ఉన్న లోలెవెల్ వంతెన శిథిలావస్థకు చేరింది. మూడేళ్ల వరద ధాటికి వంతెన కుంగి పెద్ద రంధ్రం ఏర్పడగా కాంక్రీటు వేసి గుంతను పూడ్చారు. దీనికి రక్షణ గోడలు లేవు.

● లింగాల, గుండుపాపల గ్రామాల మధ్య పాలేరు వాగుపై ఏళ్ల కిందట నిర్మించిన వంతెన వరద ఉద్ధృతికి కోతకు గురవుతూ ప్రమాదకరంగా మారింది.

ఇవి రూపు కోల్పోయాయి

● ఆళ్లగడ్డ-మాయలూరు మార్గంలోని వంతెన శిథిలావస్థకు చేరింది. 26.20 మీటర్ల పొడవు ఉండగా.. నెర్రెలిచ్చింది. రోడ్డు గుంతలమయంగా మారింది.

● కోవెలకుంట్ల-గుండుపాపల మధ్య ఉన్న వారధి రూపు కోల్పోయింది. నంద్యాల-జమ్మలమడుగు ప్రధాన రహదారిలో ఇది ఉంది. దీనిపై వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి.

● 30 మీటర్ల పొడవునా ఉన్న సంజామల-మాయలూరు వంతెన కుంగిపోవడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

తాత తోడు.. అక్కడ పాలమ్మరు

పాడిపరిశ్రమ రైతుకు అదనపు ఆదాయం.. గోనెగండ్ల మండలం గంజహళ్లిలో ఆవులు-772, గేదెలు-285 వరకు ఉన్నాయి.. నిత్యం 1,344 లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుంది. కానీ ఏ ఒక్కరూ అక్కడ పాలు అమ్మరు. . ఎవరైనా అడిగితే ఉచితంగా పోస్తారు. పాలు అమ్మిన ఇల్లు పాడవుతుందన్న బడే సాహెబ్ తాత మాటకు కట్టుబడి ఈ ఆచారాన్ని నేటికీ పాటిస్తున్నారు. ఏళ్ల కిందట బడే సాహెబ్‌స్వామి గ్రామంలో గురు బోధన చేసేవారు. గ్రామస్థులంతా ఆయన మాటకు కట్టుబడేవారు. గురు బోధన నిమిత్తం పాలు తీసుకురావాలని ఓసారి తన కుమారుడిని ఆదేశించారు. అయితే గ్రామంలో పశువులన్నీ వ్యాధులతో మృత్యువాత పడుతున్నాయి.. ఎక్కడా దొరకడం లేదని కుమారుడు సమాధానం ఇచ్చారు.. ఫలానా రైతు ఇంట్లో గోవు ఉంది పాలు తీసుకురమ్మని మరోమారు కుమారుడికి సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న గోవు నుంచే పాలు తీసుకొచ్చారట.. ఆ రోజు పాల కోసం పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇక నుంచి గ్రామంలో ఎవరూ పాలు అమ్మవద్దు.. గోవధ నిషేధిస్తున్నట్లు ఆ స్వామి ఆజ్ఞ చేశారని గ్రామ పెద్దలు చెబుతారు. ఆ స్వామిని గ్రామస్థులు తాతగా పిలుస్తుంటారు.. గ్రామంలో దొంగతనాలు జరిగినా, అనుమానాలు తలెత్తితే దర్గాలో తాత తోడు అంటూ ఒట్టు వేయించడం గ్రామ ఆనవాయితీగా కొనసాగుతోంది. – న్యూస్‌టుడే, గోనెగండ్ల

జిల్లాలోనే శ్రీశైలం ఉంటుంది : మంత్రి బీసీ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లాలోనే శ్రీశైలం క్షేత్రం ఉంటుందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శనివారం స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లాలో శ్రీశైలం కలిసేది లేదని, నంద్యాల జిల్లాలో గిద్దలూరు కలిసేది లేదన్నారు. శ్రీశైలం క్షేత్రాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతున్నట్లు వస్తున్న వార్తలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. జిల్లాల పునర్విభజన కమిటీలో సభ్యుడినైన తన దృష్టికి ఈ విషయం రాలేదన్నారు.

ప్రాతఃకాల నదీ స్నానం.. హరిహరాదుల ఆలయాల్లో దీపారాధన.. దీపదానం.. కార్తిక మాసాల్లో ప్రత్యేకతలు.. భక్తులు శివాలయాల సందర్శనకు వెళ్తుంటారు.. ఈ నేపథ్యంలో భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీలు ప్రవేశపెట్టింది. నంద్యాల, కర్నూలు జిల్లాలోని ఆర్టీసీ డిపోల్లో అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం ఉందని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు వివరించారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

పంచారామాల క్షేత్రదర్శిని

● కార్తిక మాసంలో భక్తులు పంచారామాలకు వెళ్లడానికి ఆసక్తి కనబరుస్తారు.. ఈ నేపథ్యంలో ఈ నెల 4, 7, 8, 15 తేదీల్లో కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాల నుంచి ప్రత్యేక బస్సు నడిపిస్తున్నారు.

● ఆయా తేదీల్లో కర్నూలులో మధ్యాహ్నం 2 గంటలకు, నంద్యాలలో నుంచి సాయంత్రం 7 గంటలకు బస్సులు బయలుదేరుతుంది.

● అమరారామం, సోమేశ్వరరామం, క్షీరారామం, భీమేశ్వరామం, కొమరారామం, విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయానికి తీసుకెళ్తారు.

● సూపర్ లగ్జరీలో 35 మందికి చోటు ఉంటుంది. ఒక్కరికి రూ.2,500 (నంద్యాల), రూ.2,600 (కర్నూలు) వసూలు చేస్తారు.

అరుణాచలం

● ఈ నెల 4వ తేదీన కర్నూలు, నంద్యాల నుంచి అరుణాచలానికి బస్సులు బయలుదేరుతాయి. ఆ రోజు ఉదయం ఏడు గంటలకు ప్రయాణం ప్రారంభమవుతుంది.

● సూపర్ లగ్జరీ బస్సులో 36 మందిని స్వర్ణ దేవాలయం, కాణిపాకం, అరుణాచలం తీసుకెళ్తారు.

● కర్నూలులో బస్సు ఎక్కితే ఒక్కరు రూ.2,000, నంద్యాలలో అయితే రూ.1,750 చెల్లించాల్సి ఉంటుంది.

ఉమ్మడి జిల్లాలో..

● ఉమ్మడి జిల్లాలోని కాల్వబుగ్గ, యాగంటి, భోగేశ్వరం, ఓంకారం, మహానంది ఆలయాలకు ప్రతి ఆది, సోమవారాల్లో బస్సు అందుబాటులో ఉంటుంది.

● అల్ట్రా డీలక్స్ బస్సు కర్నూలులో ఉదయం 6 గంటలకు బయలుదేరుతుంది. ఒక్కరికి రూ.650 ఛార్జి వసూలు చేస్తారు.

● మరిన్ని వివరాలకు ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్ నంబరు 80965 99000 సంప్రదించొచ్చు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97628

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 13479

(c) eenadu

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

నంద్యాల బ్రాంచ్, బస్టాండ్ రోడ్, MSR కాంప్లెక్స్, నంద్యాల-518501, మొబైల్ : 91542 85321

వాహనము ఇ-వేలము సంక్షిప్త ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా బ్యాంకు ద్వారా జప్తు చేయబడిన/స్వాధీనం చేసుకోబడిన హైపోథికేటెడ్ మోటారు వాహనాన్ని, పార్టీల మధ్య కుదిరిన హైపోథికేషన్/లోన్ ఒప్పందం కింద ఉన్న అధికారాలను ఉపయోగించి బ్యాంక్ స్వాధీనం చేసుకుందని/జప్తు చేసిందని, మరియు ఈ వాహనం క్రింద పేర్కొన్న ఖాతా/ల నుండి బకాయిలను తిరిగి పొందేందుకు "ఉన్నది ఉన్నట్లు", "ఏది ఉన్నదో అది", మరియు "ఏదైతే ఉన్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఈ ద్వారా నోటీసు ఇవ్వబడింది. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/వాహనం/మొత్తం బకాయిలు/రిజర్వ్ ధర/ఇ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపు మొత్తం వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.

ఋణగ్రహీత/లు/ హామీదారులు పేరు & చిరునామా	శ్రీ అయ్యాల సుధాకర్, తండ్రి : పుల్లయ్య నివాసం: ఇంటి నెం.1-2-372/4, రామలక్ష్మి కొట్టాల, ఆళ్లగడ్డ, కర్నూలు జిల్లా-518543 A/c No.31450600026867 31450600026868 CIF ID : JZC078249
మొత్తం బకాయిలు	తేది.29-10-2025 నాటికి ఖాతా నెం.31450600026867 : రూ.46,29,136/- 31450600026868 : రూ.46,29,136/- + వర్తించని వడ్డీతో కలిపి + జమచేయని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
వాహనం రకం & మోడల్ ఆర్‌టిఓ రిజిస్టర్డ్ నెం.	Vehicle: EICHER Pro 6028T G BB BSVI Body Type : TIPPER / BOX BODY Reg no.: AP 39 UY 4653 Date of registration: 27-09-2024 Chassis No: MC2BAGRC0RA106462 Engine No: VEDX8*650824*K6*P Color: LEMON YELLOW MFG Year: 2024 Seating Capacity: 2 in all Invoice Price : Rs.54,12,590/- Dealer Name : M/s. MGB Motors, Kurnool
	Vehicle: EICHER Pro 6028T G BB BSVI Body Type : TIPPER / BOX BODY Reg no: AP 39 UY 4654 Date of registration: 27-09-2024 Chassis No: MC2BAGRC0RA106458 Engine No: VEDX8*650462*K6*P Color: LEMON YELLOW MFG Year: 2024 Seating Capacity: 2 in all Invoice Price : Rs.54,12,590/- Dealer Name : M/s. MGB Motors, Kurnool
ఇ-వేలం తేది, సమయం, ప్రారంభ సమయం, ముగింపు సమయం	తేది.18-11-2025 మధ్యాహ్నం గం.02.00 నుండి సాయంత్రం గం.05.00 వరకు
బిడ్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయం	తేది.18-11-2025, ఉదయం గం.11.00 లలోపు
రిజర్వు ధర	రూ.29,70,000/-
ధరావతు (ఇఎమ్‌డి)	రూ.2,97,000/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇఎమ్‌డి డిపాజిట్ ఖాతా నెం.: ఐఎఫ్‌యస్‌సి కోడ్ : బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ :	A/c # 31450015181869 IFSC : BARB0NANDYA NANDYAL, AP
వాహనం / చరాస్తి తనిఖీ తేది & సమయం	ది.03-11-2025 ఉదయం గం.10.30 ని.ల నుండి ది.17-11-2025 సాయంత్రం గం.04.30 గం.ల వరకు
వాహనం / చరాస్తి పార్కింగ్ ప్రదేశం:	Parked at ANR Parking Yard, D.No.36/726-1, Delhi Public School Road, Chinna Chowk, Kadapa Twon, Cell : 9848550109, 9052334109

గమనిక: వాహనం పార్కింగ్ యార్డ్ నుండి విడుదలయ్యే తేదీ వరకు వాహన పార్కింగ్ ఛార్జీలు మరియు ఆర్‌టిఓ సంబంధిత ఛార్జీలు బిడ్డర్ భరించాలి.

పైన పేర్కొన్న క్రమ సంఖ్య కోసం బ్యాంక్‌నెట్ ఆస్తి ID & వేలం ID వివరాలు కింద ఇవ్వబడ్డాయి:

క్రమ సంఖ్య	BAANKNET Property ID	Auction ID
1	BARBJZC07824901	
2	BARBJZC07824902	

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://baanknet.com వెబ్‌సైట్ లింక్‌ను చూడండి/సందర్శించండి.
బిడ్డింగ్‌లో పాల్గొనేవారు శ్రీ సిహెచ్. శివకృష్ణ గారిని మొబైల్ నెం.96524 33961 నందులో సంప్రదించగలరు.

తేది: 29-10-2025 ప్రదేశం: నంద్యాల
సం/- అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ బరోడా

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

అన్ని కులాల(సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులా(సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల(సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నాం. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబరు 2న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తోందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. కోవెలకుంట్లలోని సంతపేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కాలనీలో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో హామీ ఇచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఏపీలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న ఘనత కూటమిదేనన్నారు. ప్రతిపక్షపార్టీ నాయకులకు మాట్లాడే అర్హత లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే పనిచేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గువ్వల సుబ్బారెడ్డి, మురళీ, గడ్డం అమర్నాథ్‌రెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, దునుంజయుడు, సాయి పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

విశ్వశాంతి మహాయాగం ప్రారంభం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: 87వ విశ్వశాంతి మహాయాగాన్ని కృష్ణాశ్రీ స్వరూపానంద స్వామి ప్రారంభించారు. పట్టణంలోని వీవర్స్‌కాలనీ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శనివారం గణపతి పూజ నిర్వహించి యాగశాలల్లో హోమానికి శ్రీకారం చుట్టారు. స్వామీజీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 86 యజ్ఞాలు నిర్వహించామన్నారు. ఎమ్మిగనూరులో ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే బుడ్డాకు సీఎం అభినందన

ఆత్మకూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో మొంథా తుపాను విపత్తుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులకు సూచనలిస్తూ.. నాయకులను అప్రమత్తం చేస్తూ.. ప్రజా సేవలో ముందున్నందుకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యేను సత్కరించి, ప్రశంసాపత్రం అందజేశారు.

ప్రశంసాపత్రం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అహోబిలంలో భక్తుల సందడి

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయానికి శనివారం భక్తులతో కిక్కిరిసింది. కార్తీక మాసం కావడంతో దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎగువ, దిగువ ఆలయాలతో పాటు నల్లమల అటవీ ప్రాంతంలోని మాలోల, వరాహ, జ్వాలా, పావన నృసింహస్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. కారంజ ఆలయం నుంచి ఎగువకు ఉచిత బస్సు ఒక్కటే ఉండటంతో చాలా మంది భక్తులు కాలినడకన ఎగువ అహోబిలం చేరుకున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది.

దర్శనానికి బారులు తీరిన భక్తులు

ఉపాధి బాట.. మృత్యువేట

■ వేర్వేరు ప్రమాదాల్లో నలుగురి మృతి.. 19 మందికి గాయాలు

పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్తున్న వారు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. శనివారం వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన మూడు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. మొత్తం 19 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. 12 మంది గాయపడ్డారు. మహానంది సమీపంలో ఒకరు దుర్మరణం చెందగా.. ఏడుగురికి గాయాలయ్యాయి. కృష్ణగిరి మండలంలో ఒకరు మృతి చెందారు.

ఆటోను ఢీకొట్టడంతో ఇద్దరి దుర్మరణం

☛ మరో 12 మందికి గాయాలు

ఎమ్మిగనూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: పత్తి తీత పనులకు వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో ఇద్దరు కూలీలు మృత్యువాతపడగా 12 మంది గాయపడ్డారు. ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జాతీయ రహదారిపై వెళ్తున్న ఆటోను వెనక నుంచి దూసుకొచ్చిన టెంపో ట్రావెల్ వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో సరస్వతి అయ్యస్ నాగలక్ష్మి(24), రంగవేణి(15) మృతి చెందారు. ఆటో డ్రైవర్ కన్నయ్య, కూలీలు అంజనమ్మ, శాంతి, శిరీషతో పాటు మరో ఎనిమిది మంది గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదోని మండలం కపటికి చెందిన వ్యవసాయ కూలీలు ఆటోలో పత్తితీత పనులకు మంత్రాలయం మండలం కల్లుదేవకుంటకు వెళ్తున్నారు. కోటేకల్ వద్ద జాతీయ రహదారిపై ఆటోను బెంగళూరు నుంచి మంత్రాలయానికి వెళ్తున్న టెంపో ట్రావెల్స్ వాహనం వెనక నుంచి ఢీకొట్టింది. దీంతో ఆటోలోని వారు చెల్లాచెదురుగా పడ్డారు. రంగవేణి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. క్షతగాత్రులను చికిత్స కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన సరస్వతి పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. సరస్వతి చికిత్స పొందుతూ మృతి చెందింది. సరస్వతి, వీరేష్ వ్యవసాయ కూలీలు. వీరికి ఇద్దరు సంతానం. గోపాల్ దంపతులకు ఆరుగురు కూతుర్లు, కుమారుడు. నాల్గో కూతురు రంగవేణి కూలీ పనులకు వెళ్తూ మృత్యువాతపడింది. గ్రామీణ ఎస్సై శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సరస్వతి, రంగవేణి (పాత చిత్రాలు)

బొలేరో బోల్తా పడి..

గాజులపల్లె(మహానంది): కూలీ పనులకు వెళ్తుండగా.. బొలేరో బోల్తా పడడంతో ఒకరు దుర్మరణం చెంది, మరో ఏడుగురికి గాయాలైన ఘటన మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మహానంది మండలం గాజులపల్లె, గోపవరం గ్రామస్థులు శనివారం ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె, వెంకటాపురం గ్రామాల పరిసరాల్లోని అరటి తోటల్లో గెలల కోతకు కూలీలుగా వెళ్లారు. పని పూర్తి చేసుకుని, బొలేరో వాహనంలో తిరుగు ప్రయాణమయ్యారు. నల్లమల అడవిలోని నంద్యాల-గిద్దలూరు ప్రధాన రహదారిలో ఉన్న దద్దాలబండర్ దర్గా వద్ద మలుపులో కల్వర్టును ఢీకొన్న బొలేరో బోల్తా పడింది. గాజులపల్లెకు చెందిన షేక్ మహబూబ్‌పురం షేక్ అబ్దుల్‌మజీద్(48) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఏడుగురికి గాయాలయ్యాయి. డ్రైవర్ భయంతో పరారయ్యారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ట్రాక్టర్‌ను తప్పించబోయి..

గుడెంపాడు (కృష్ణగిరి): ఆటో బోల్తాపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పుట్టపాశం - గుడెంపాడు గ్రామాల మధ్య శనివారం చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణమూర్తి తెలిపిన వివరాల మేరకు.. గుడెంపాడుకు చెందిన రేమట సోమేశ్వర రెడ్డి(49) తన భార్య సోమేశ్వరమ్మతో కలిసి తన సొంత పనులపై వెల్దుర్తి వెళ్లి ఆటోలో వస్తున్నారు. ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయే క్రమంలో వెనుక భాగంలో కూర్చున్న ఆటో బోల్తా పడింది. సోమేశ్వర రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో కర్నూలుకు తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

వెంకయ్య నాయుడిని కలిసిన ఛైర్మన్

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల దేవస్థానం ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు శనివారం కడపలోని ప్రభుత్వ అతిథిగృహంలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీస్వామిఅమ్మవార్ల ప్రసాదం, శేషవస్త్రాలు బహూకరించారు. శ్రీశైలం దర్శనానికి రావాలని వెంకయ్య నాయుడిని ఆహ్వానించినట్లు ఛైర్మన్ తెలిపారు.



వెంకయ్యనాయుడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఛైర్మన్ రమేష్‌నాయుడు

జిల్లా వాటర్ బులెటిన్ ఆవిష్కరణ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా వాటర్ బులెటిన్‌ను ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, కలెక్టర్ రాజకుమారి ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నవంబరు నెల బులెటిన్‌ను వారు విడుదల చేశారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, తెలుగుగంగ ఎస్ఈ ప్రతాప్, మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, కలెక్టర్ రాజకుమారి, అధికారులు

అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ అధికారులు తమ విధులను పారదర్శకంగా నిర్వహించి అవినీతి నిర్మూలనలో భాగస్వాములు కావాలని కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన 2025 విజిలెన్స్ వారోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం 122 శాఖల్లో ఏసీబీ కూడా ముఖ్యమైన విభాగమన్నారు. తప్పుడు మార్గంలో నడుస్తున్న వారిని సరైన మార్గంలో నడిపించడంలో ఏసీబీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్టర్ ప్రదర్శించి ప్రజలకు అందించే ప్రతి సేవకు అవసరమైన సమయం, విధానం స్పష్టంగా చూపించాలన్నారు. ప్రతి ఉద్యోగి తమ వార్షిక రహస్య నివేదికలు, ఆదాయ వివరాలను సమయానికి సమర్పించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్వో రామునాయక్, ఏసీబీ అధికారులు కృష్ణయ్య, శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

మామూళ్లు వసూలు చేస్తున్నారు

ఈనాడు, నంద్యాల: ఆళ్లగడ్డలో ఇసుక ట్రాక్టర్ల నుంచి కొందరు మామూళ్లు వసూలు చేస్తున్నారని, అంతేకాక వారు ఎక్కడ చెబితే అక్కడే ఇసుకను వదలాలని బెదిరిస్తున్నారని ఓ ట్రాక్టర్ డ్రైవరు ఫేస్‌బుక్‌లో వీడియో విడుదల చేశాడు. శనివారం అతడు విడుదల చేసిన వీడియోలో పోలీసులపైనా ఆరోపణలు చేశాడు. ఇసుక ట్రాక్టరు నుంచి రూ. 2800 వసూలు చేస్తున్నారని, పోలీసులు సైతం తమను బెదిరిస్తున్నారన్నాడు. ఆళ్లగడ్డకు చెందిన కొందరు చెప్పిన చోట ఇసుక వదలకుంటే పోలీసులు, ఆర్టీవో అధికారులకు చెప్పి జరిమానా పడేలా చేస్తామని చెప్పినట్లు డ్రైవర్ వాపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌లు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ✆ 7901626759

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 18.11.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 18.11.2025, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 17.11.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

1 ఋణగ్రహీత(లు): M/s R K ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్స్ : శ్రీ సులం రామ కృష్ణుడు మరియు శ్రీమతి సులం రామకుల్లాయమ్మ, సర్వే నెం.540/1, అహోబిలం బై-పాస్ రోడ్, పడకండ్ల గ్రామం, ఆళ్లగడ్డ-518543, సంద్యాల జిల్లా. హామీదారులు : 1) శ్రీమతి సులం రామకుల్లాయమ్మ, భర్త : సులం రామ కృష్ణుడు, హెచ్ నెం.5-112, పడకండ్ల గ్రామం, ఆళ్లగడ్డ-518543, నంద్యాల జిల్లా. 2) శ్రీ సులం రామ కృష్ణుడు, తండ్రి : సులం కర్రె గంగన్న, హెచ్ నెం.5-112, పడకండ్ల గ్రామం, ఆళ్లగడ్డ-518543, నంద్యాల జిల్లా. 3) శ్రీ సులం వెంకట కృష్ణయ్య, తండ్రి : ఎస్ కె గంగన్న, హెచ్ నెం.5-112, పడకండ్ల గ్రామం, ఆళ్లగడ్డ-518543, నంద్యాల జిల్లా.
బకాయి మొత్తం: రూ.13,85,52,339/- తేది. 30.09.2025 నాటికి + తేది. 01.10.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

ఆస్తి-1 : సంద్యాల (జిల్లా) మండలం మరియు ఆళ్లగడ్డ నగర పంచాయితీ వద్ద పడకండ్ల గ్రామ పొలాలు, అహోబిలం బైపాస్ రోడ్డు, సర్వే నెం.540/1 నందు విస్తీర్ణం ఎ. 3.15 సెంట్లులోని మెస్సర్స్ ఆర్ కె ఎలక్ట్రికల్స్ ఇండస్ట్రియల్ భూమితో పాటు ఇండస్ట్రియల్ షెడ్ (ప్లింత్ ఏరియా 77550 చ॥అ॥లు) శ్రీ ఎస్. కృష్ణుడు గారి పేరున కలదు, సేల్ డీడ్ నెం.299/2013. హద్దులు: ఉత్తరం : వీరభద్ర స్వామి దేవస్థానం భూమి, దక్షిణం : రోడ్డు, తూర్పు : ప్రస్తుతం ఆర్ కె ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్-II, పడమర : కె. బాలయ్య గారి స్థలం.

రిజర్వు ధర: రూ. 3,46,06,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 34,60,600/-

ఆస్తి-2 : I) సంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ యొక్క మున్సిపల్ పరిధి, పడకండ్ల గ్రామం యొక్క సర్వే నెం.540/1, నందు కమర్షియల్ & ఇండస్ట్రియల్ భూమి విస్తీర్ణం 1.60 ఎకరాలు లేదా 1.275 హెక్టార్లు భూమి నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్లింత్ ఏరియా 39985 చ॥అ॥లుతో ఇండస్ట్రియల్ షెడ్ మరియు నిర్మాణాలతో కలదు & M/s. ఆర్‌కె ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్-2 అను పేరు & స్టైల్‌తో నిర్మించబడిన మొదటి & రెండవ అంతస్తులతో ఆఫీస్ & స్టోర్ నిర్మాణంతో కలదు. హద్దులు (MODTD 5776/2013 తేది.06/12/2013 ప్రకారం): పడమర : దరఖాస్తుదారు, ఎస్. రామకృష్ణుడు గారి భూమి, తూర్పు : మొబ్బు నాగేషుడు గారి భూమి, ఉత్తరం : వీరభద్ర స్వామి గుడి యొక్క భూమి, దక్షిణం : అహోబిలం బైపాస్ రోడ్డు.
II) సంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ యొక్క మున్సిపల్ పరిధి, పడకండ్ల గ్రామం యొక్క సర్వే నెం.540/3, నందు కమర్షియల్ & ఇండస్ట్రియల్ భూమి విస్తీర్ణం 0.21 సెంట్లు లేదా 0.085 హెక్టార్లులోని స్టాఫ్ క్వార్టర్స్. హద్దులు (MODTD 5776/2013 తేది.06/12/2013 ప్రకారం) : పడమర : దరఖాస్తుదారు, ఎస్. రామకృష్ణుడు గారి భూమి, తూర్పు : మొబ్బు నాగేషుడు గారి భూమి, ఉత్తరం : వీరభద్ర స్వామి గుడి యొక్క భూమి, దక్షిణం : అహోబిలం బైపాస్ రోడ్డు.
III) సంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ యొక్క మున్సిపల్ పరిధి, పడకండ్ల గ్రామం యొక్క సర్వే నెం.540/3, నందు కమర్షియల్ & ఇండస్ట్రియల్ భూమి విస్తీర్ణం 0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లులోని స్టాఫ్ క్వార్టర్స్. హద్దులు (MODTD 5776/2013 తేది.06/12/2013 ప్రకారం) : తూర్పు : బత్తుల నరసింహుడు గారి భూమి, పడమర : కొనుగోలుదారు దరఖాస్తుదారు యొక్క భూమి, ఉత్తరం : అహోబిలం బైపాస్ రోడ్డు, దక్షిణం : దరఖాస్తుదారుని యొక్క భూమి.

రిజర్వు ధర: రూ. 58,58,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 5,85,800/-

ఆస్తి-3 : సంద్యాల (జిల్లా) మండలం మరియు ఆళ్లగడ్డ నగర పంచాయితీ వద్ద పడకండ్ల గ్రామ పొలాలు, అహోబిలం బైపాస్ రోడ్డు, సర్వే నెం.538/2 & 540/3 వద్ద జిఐ షీట్‌తో M/s. ఆర్ కె రూరల్ ఫార్మర్స్ వేర్‌హౌస్ గోడౌన్ యొక్క కమర్షియల్ బిల్డింగ్ శ్రీ ఎస్. కృష్ణుడు గారి పేరున కలదు, సేల్ డీడ్ నెం.113/2012. సర్వే నెం.538/2 లోని విస్తీర్ణం ఎకరా 3.06 సెంట్లు. సేల్ డీడ్ నెం.3758/2010. సర్వే నెం.540/3 లోని విస్తీర్ణం ఎకరా 0.0482 సెంట్లు మొత్తం : ఎకరా 3.1082 సెంట్లు.

రిజర్వు ధర: రూ. 2,89,37,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 28,93,700/-

ఆస్తి-4 : కర్నూలు జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ మరియు నంద్యాల యొక్క మున్సిపల్ పరిధి, మూలసాగరం, నంద్యాల, పద్మావతి నగర్, టిటిడి కళ్యాణ మండపం దగ్గర, టిటిడి రోడ్డు, సమీప డోర్ నెం.25-682-C-2, సర్వే నెం.717/4 నందు విస్తీర్ణం 13.22 సెంట్లు లేదా 640 చ॥గ॥లులోని భూమి. సేల్ డీడ్ నెం.7182/2012. హద్దులు : తూర్పు : దరఖాస్తుదారు యొక్క కొనుగోలుదారుని స్థలం, అసగా శ్రీ మోమిన్ ఎస్. అబ్దుల్ నబీ & ఇతరులు, పడమర : ఎమ్. శ్రీనివాస రెడ్డి గారి ఓపెన్ స్థలం, ఉత్తరం : రాస్తా, దక్షిణం : దివాకర్ బాబు గారి ఓపెన్ స్థలం.

రిజర్వు ధర: రూ. 2,88,00,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 28,80,000/-

ఆస్తి-5 : సర్వే నెం.1 వద్ద M/s. ఆర్ కె ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ యొక్క ప్రాంగణంలోని మెషినరీ.
గమనిక: మెషినరీ కొనుగోలుదారు ఉన్నట్లయితే మాత్రమే పైన ఉన్న సీరియల్ నంబర్ 1 ఆస్తి అమ్మబడుతుంది. అదే బిడ్డర్ విడిగా బిడ్డింగ్ చేసి మెషినరీను కొనుగోలు చేయవచ్చు, లేకుంటే మెషినరీకు విడిగా వెల్లుబాటు అయ్యే బిడ్డర్ / కొనుగోలుదారు ఉండాలి. మెషినరీను అమ్మకుండా పైన ఉన్న సీరియల్ నంబర్ 1 వద్ద ఉన్న భూమి & భవనాన్ని అమ్మడం / కొనుగోలు చేయడం జరగదు.

రిజర్వు ధర: రూ. 33,54,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 3,35,400/-

2 ఋణగ్రహీత(లు): 1. M/s శ్రీ ఆర్ కె రూరల్ ఫార్మర్స్ వేర్ హౌస్, ప్రొప్రయిటర్: ఎస్. చిన్న సుబ్బ లక్ష్మమ్మ, సర్వే నెం. 528, అహోబిలం బైపాస్ రోడ్డు, పడకండ్ల గ్రామం, ఆళ్లగడ్డ మండలం, నంద్యాల జిల్లా-518543. 2. ఎస్. చిన్న సుబ్బ లక్ష్మమ్మ, భర్త: ఎస్ కె గంగన్న, హెచ్ నెం.5-112, పడకండ్ల గ్రామం, ఆళ్లగడ్డ మండలం, నంద్యాల జిల్లా-518543. హామీదారులు: 1. ఎస్ రామకృష్ణుడు, తండ్రి: ఎస్ కర్రె గంగన్న, హెచ్ నెం.5-112, పడకండ్ల గ్రామం, ఆళ్లగడ్డ మండలం, నంద్యాల జిల్లా-518543. 2. బి నాగయ్య, తండ్రి: బి నడిపి నాగన్న, హెచ్ నెం.5-112, పడకండ్ల గ్రామం, ఆళ్లగడ్డ మండలం, నంద్యాల జిల్లా-518543.
బకాయి మొత్తం: రూ.15,12,59,171.92/- తేది. 30.09.2025 నాటికి + తేది. 01.10.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

ఆస్తి-1 : నంద్యాల జిల్లా-518543, ఆళ్లగడ్డ మండలం మరియు నగర పంచాయితీ, పడకండ్ల గ్రామం, అహోబిలం బైపాస్ రోడ్డు, సర్వే నెం.528 పైకి నందు మొత్తం ఎ. 2.29 సెంట్లు M/s శ్రీ ఆర్‌కె రూరల్ ఫార్మర్స్ వేర్ హౌస్ జి.ఐ. షీట్ రూఫ్ కలిగిన గోడౌన్ శ్రీమతి చిన్న సుబ్బలక్ష్మమ్మ పేరుసగలదు. హద్దులు: తూర్పు: ఎస్. రామకృష్ణుడు భూమి, పడమర: పి మద్దిలేటి భూమి, ఉత్తరం: అహోబిలం రోడ్డు, దక్షిణం: వై ఎమ్. నారాయణ మరియు ఇతరుల భూమి.

రిజర్వు ధర: రూ. 2,36,60,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 23,66,000/-

ఆస్తి-2 : నంద్యాల జిల్లా-518501, నంద్యాల మున్సిపాలిటీ, ఎస్‌బిఐ కాలనీ, సర్వే నెం.2307/3 పైకి నందు ఎస్. రామకృష్ణుడు పేరుసగల సేల్ డీడ్ నెం.1950/2014 ప్రకారం ఎ. 0.12 సెంట్లు రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: దరఖాస్తుదారుని యొక్క ఖాళీ స్థలం, పడమర: పి. దేవదానం గారి ఇల్లు, ఉత్తరం: SBI కాలనీ రోడ్డు, దక్షిణం: కె వీరయ్య గారి ఇల్లు & రామచంద్ర గారి ఇల్లు.

రిజర్వు ధర: రూ. 2,05,75,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 20,57,500/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో పర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 01.11.2025, ప్రదేశం: తిరుపతి
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well - Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 98102 99062

KNL/3665 AP39LI0824 Honda Shine Drum 2021, KNL/4084 AP39QP9094 Bajaj Pulsar 150 CC 2022, KNL/4832 AP40DM3534 TVS XL 100 2024, KNL/4861 AP21CH2445 Maruti Baleno Delta BS IV 2018, KNL/4893 AP39SE5586 JCB 3DX Puls-2WD 2023, MKP/1474 AP40BC7317 Honda Shine Drum 2023, MKP/1546 AP40BZ5398 Honda Dio 2024, MKP/1576 AP40CN2163 Honda Shine Drum 2024, MKP/1580 AP39UH2551 Ashok Leyland Bada Dost 14TNDD 2022, KANAKADURGA FINANCE, KURNOOL BRANCH. ✆ 89770 32939.

BUSINESS SERVICES

7 Seater Eeco Ac Car Available for Lease. CNG/ Petrol Engine. Suitable for Office, College, Hosiptal. ✆ 99593 94930.

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్న పెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT-(CT/MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏదీ గ్రూప్). Cell : 74166 23777, 74165 23777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీః 10-11-2025.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

కర్నూలు బాలాజీ నగర్ లో ద్వారకమైయి హైట్స్ అపార్ట్‌మెంట్ నందు ఫ్లాట్ నెం. 203 B బ్లాక్ (1075 Sft) తూర్పు ముఖము అమ్మబడును. సంప్ర: 9393393474, 9494048445.

HOUSE FOR SALE

In 2.0 Cents West Face Shop & North Face House. Ready to Sale. @ B-Thandrapadu, KNL. Rate: 60L, Rent: 25K PM. ✆ 99593 94930.

LAND FOR SALE

పొలం అమ్మబడును
ఎమ్మిగనూరు తాలూకా ఎర్రకోట గ్రామం దగ్గరలో 16 ఎకరాల అగ్రికల్చర్ పొలం అమ్మకమునకు కలదు.
సంప్రదించండి 96631 21848 91089 46529

PLOT FOR SALE

Plots for Sale 17 Cents (60x125) 3 Bits Sri Venkateshwara Nagar, Kallur Ideal for House / Investment Amar: 8074280611

DHONE Venkatampally Road East Face Plot No.294, Size:350 Sq.Yd. For Sale. Contact: 88976 66933, 80084 89369.

కమర్షియల్ సైట్, గాయత్రి ఎస్టేట్స్‌కు అతి సమీపంలో అధిక రాబడి పొందే అవకాశం గల 6.7 సెంట్లు (40x73) స్థలం అమ్మకం. ✆ 94402 90344.

కర్నూలు వెంకటరమణ కాలనీలో పడమర ముఖం గల 4 సెంట్ల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 94402 08838, 85550 90681.

LEASE

కర్నూలు వాల్‌మార్ట్ పక్కన జగదీష్ మాల్ నందు 4th ఫ్లోర్‌లో 2100 Sft. కమర్షియల్ షాప్ నెం.401 లీజుకు ఇవ్వబడును. ✆ 94402 44704.

TO LET

Kurnool 2 BHK House 100% Vastu Cupboards for Hindu Familys Only Medum Compound, Park Road, Beside Lalitha Jewellary, Kurnool. ✆ 95420 46868.

కర్నూలులో నంద్యాల చెక్ పోస్ట్ దగ్గర విశ్వసాయి రెసిడెన్సి ఎ-బ్లాక్ లో ఆధునిక వసతులతో 3 BHK ఫ్లాట్ బాడుగకు కలదు. సంప్ర: 9440292702.

VR కాలనీలో రూమ్ & ఉల్పాల రోడ్డు రేడియోస్టేషన్ వెనుక మీసేవ ఎదురుగా ఉన్న రోడ్డుకు అంగడి అన్ని వసతులతో బాడుగకు ఇవ్వబడును. ✆ 94406 01114.

కర్నూలు- అశోక్ నగర్ H.No.45/24-25-D8-6, శ్రీకృష్ణ కాలనీ ఉత్తరం గేటు లైను 2BHK ఇండిపెండెంట్ హౌస్, కారు పార్కింగ్ సౌకర్యంతో కలదు. Cell: 75692 80930.

COMMERCIAL

To-Let Commercial Ground Floor 1800 Sq.ft & Ist Floor 1800 Sq.ft Venkata Ramana Colony Main Road, Opp. Haritha Hotel, Kurnool. Contact : 94417 38578, 98490 93924

JOBS

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో + వ + జీతం 16-18 వేలు ✆ 92814 52843, 82475 00792

కర్నూలు టౌన్ కేశవ్ గ్రాండ్ లాడ్జ్ నేషనల్ హైవే 44, సన్య మోటార్స్ ప్రక్కన నందు పనిచేయుటకు హిందీ బాష తెలిసి టూవీలర్ ఉన్న రూమ్ బాయ్స్ కావలెను. సంప్ర: 91333 96666.

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 96764 91122, 95736 91122.

కర్నూలులో కీర్తి సోలార్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర॥ Cell: 84668 87348.

కర్నూలు నందు కన్‌స్ట్రక్షన్ వర్క్ చేయుటకు డిప్లొమా ఇన్ సివిల్ చేసి కన్‌స్ట్రక్షన్ నందు 2 సం॥ అనుభవం గల వారు కావలెను. ✆ 98858 88313.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

వాంటెడ్ సిస్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, డ్యూటీ డాక్టర్స్, ఫార్మసిస్ట్, హాస్పిటల్ మేనేజర్, రిసెప్షనిస్టు కావలెను. శ్రీ గాయత్రి హాస్పిటల్స్, కొత్తబస్టాండు దగ్గర, కర్నూలు. ✆ 08518-256664.

WANTED A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES AREA MANAGER FOR SELLING MOTOR INSURANCE CTC Rs.3.5-4.5 LACS/ANNUM PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE. LOCATION KURNOOL & ADONI send your RESUME to ✉ resume@skiretail.in ✆ 9840335849 Ski Retail Capital limited No.1, Sambandam Street, T Nagar Chennai-600017.

FACULTY/ TEACHERS

Wanted Trained Teachers (For E/M High School) Physics, Maths, (For Primary) Maths, English. Salary: Negotiable. Ramannapet, (Dist) Yadadri Bhongiri. Cell: 96525 31679.

Wanted Science & Computer Science Teachers with B.Ed. Qualification for well known Upper Primary School. English Fluency is Must. ✆ 83095 95455, 96662 84139. Kurnool.

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DENTAL

రేడియంటల్ డెంటల్ క్లీనిక్ అన్నిరకాల దంత సమస్యలకు అత్యుత్తమ చికిత్స. EHS ద్వారా క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ కలదు. NR పేట: 73869 44217, గాయత్రి ఎస్టేట్స్: 86886 61622, చెన్నమ్మ సర్కిల్: 85002 26655, కర్నూలు.

PHYSICIAN

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen.Med, IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్‌లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874

డా॥ G.కుశల్‌ప్రసాద్, M.D., Gen. ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్ సత్యనారాయణస్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 99669 25324.

DIABETES

డా॥ బి.శ్రీదివ్య రెడ్డి, MD,DM., ఎండోక్రైనాలజిస్ట్, షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్. Add: విజయా డయగ్నోస్టిక్ సెంటర్ లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 83046 88799, 97049 15534.

ENT

డా॥ M.కృష్ణచైతన్య, M.S, ENT, చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీ చైతన్య ENT కేర్ సెంటర్, Opp:ఇన్ కమ్ ట్యాక్స్ ఆఫీస్, N.R.పేట, కర్నూలు. ✆ 99595 84877.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు ✆ 88970 87874

THE EENADU CLASSIFIEDS
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

ఆత్మకూరు అర్బన్ సీఐకి సీఎం ప్రశంసలు

ముఖ్యమంత్రి చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకుంటున్న రాము

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం.. వాగులు, వంకల వద్ద సహాయక చర్యలు చేపట్టడం, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటంలో చురుగ్గా వ్యవహరించిన ఆత్మకూరు అర్బన్ సీఐ రామును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా సీఐ రాము ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. సీఐ మాట్లాడుతూ.. విధినిర్వహణలో తనకు సహకరించిన సిబ్బంది, డీఎస్పీ రామాంజినాయక్, ఎస్పీ సునీల్ షొరాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికలపై అవగాహన

పాణ్యం గ్రామీణం: పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6, 7, 8 తరగతి విద్యార్థులకు నమూనా ఎన్నికలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఒక్కో తరగతి నుంచి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని ఎన్నుకున్నట్లు ప్రధానోపాధ్యాయుడు రాములునాయక్ తెలిపారు. ఉపాధ్యాయులు ఇమామ్‌బాషా, విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు: 94403 67129
ఆత్మకూరు: 90149 09024
నంద్యాల: 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ, బైపాస్ వీధిలో కుక్కల బెడద అధికమైంది. - సుస్మిత, రత్నమ్మ, స్థానికులు.

?: పట్టణంలోని సరస్వతీనగర్, వీధుల్లో కాల్వలు శుభ్రం చేయడం లేదు. - మున్నా, రాఘవ, స్థానికులు

✔: కుక్కలు పట్టిస్తాం. కాల్వలు శుభ్రం చేయిస్తాం. - లక్ష్మీనారాయణరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మిడుతూరులో పలు కాలనీలకు రెండు రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదు. - రమేష్, మిడుతూరు.

?: మిడుతూరు గ్రామ శివార్లలో చికెన్ వ్యర్థాలు రహదారి పక్కనే వేస్తున్నారు. - రామకృష్ణ, మిడుతూరు.

✔: సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం. - కల్యాణ్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి

గడివేముల, న్యూస్‌టుడే: ?: కొర్రపోలూరు గ్రామంలోని గడివేముల రహదారి పక్కనే ఉన్న కేసీ కాల్వలో పూడిక పేరుకుపోయింది. - వెంకటేశ్వర్లు (గ్రామస్థుడు)

✔: కాల్వను శుభ్రం చేసి సమస్యను పరిష్కరిస్తాం. - హర్షవర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మండలంలోని ఎస్ కొత్తూరు గ్రామ పరిధిలోని పొలాలకు వెళ్లే దారులు సరిగా లేవు. - రంగస్వామి, స్థానికుడు

✔: ఉపాధి పనుల ద్వారా ప్రణాళికలు సిద్ధం చేశాం. చర్యలు తీసుకుంటాం. - శేషన్న, ఏపీవో, పాణ్యం

బొమ్మలు గీశారు.. విజేతలుగా నిలిచారు

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలతో ఉపాధ్యాయులు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికి తీయడానికి పోటీ పరీక్షలు తోడ్పడతాయని పాఠశాల ఏజీఎం సురేష్, అరవ కోటయ్యచౌదరి, ప్రిన్సిపల్ కవితారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రైతు బజార్ సమీపంలో ఉన్న శ్రీచైతన్య ఎస్ 2 బ్రాంచ్ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మనోజ్ఞ, స్వాతిక ప్రియదర్శిని, ముజమిల్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ రాధమ్మ, డీన్ దస్తగిరి బహుమతులు అందజేశారు.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పోటీ పరీక్షల్లో విద్యార్థుల్లో ప్రతిభ మెరుగుపడుతుందని పాఠశాల కరస్పాండెంట్ చలపతి, విజ్ఞాన డిస్కవరీ డీఈవో సుమతి పేర్కొన్నారు. పట్టణంలోని నలంద పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. రామచంద్ర నాయక్, రక్షిత, సాయి వరుణ్‌లు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల సిబ్బంది వెంకమ్మ, సద్దాం హుస్సేన్, రాజేష్ బాబు బహుమతులు అందజేశారు.

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

గెలుపొందిన వారితో ఉపాధ్యాయ బృందం

కాల్వ ఆక్రమణ.. కాలనీల మునక

☛ గుండ్లకమ్మ కాల్వపైనే అక్రమంగా నిర్మాణాలు

ఆక్రమణకు గురైన వాగు

ఆత్మకూరు, ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలకలో కాలనీలను ఆక్రమణలే ముంచేస్తున్నాయి. ఏటా వర్షాకాలంలో దాదాపు తొమ్మిది కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. ఆర్డీటీ కాలనీతోపాటు పలు కాలనీల్లో ఇళ్లు, ఖాళీ స్థలాల్లో వరద నీరు చేరి, నిల్వ ఉంటుంది. ఆ కాలనీలను ఆనుకుని గుండ్లకమ్మ కాల్వ ఉంది. కొంతమంది దాన్ని ఆక్రమించి, ఎంచక్కా నిర్మాణాలు చేపట్టారు. ఫలితంగా కాలనీలను వరద ముంచెత్తుతోంది. వరదల సమయంలో పాలకులు ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పార్టీల్లో వారే ఉండడం గమనార్హం.

ఎక్కడెక్కడ ఎలాగంటే..

● గుండ్లకమ్మ కాల్వ ప్రారంభంలోని రహ్మత్‌నగర్‌లో కల్వర్టు సమీపంలో పలువురు గృహాలు నిర్మించుకున్నారు. కొన్ని కాల్వ ప్రహరీ పైనే నిర్మించారు.

● అక్కిరాజుకాలనీ ప్రారంభంలో కొంతమంది కాల్వ గట్టును ఆక్రమించేశారు. 60 అడుగుల కాల్వ ఇరవై అడుగులకు చేరింది. ఫలితంగా వరద నీరు వీధిలో ప్రవహిస్తోంది.

● ఏకలవ్యనగర్ కాలనీలో కాల్వ ఆక్రమణలకు గురైంది. దాంతో దాని విస్తీర్ణం తగ్గి నీరంతా లోతట్టు ఇళ్లను ముంచెత్తుతుంది.

● సాయిబాబానగర్‌లో కాల్వపై వంతెనలు, సిమెంటు దిమ్మెలు నిర్మించారు. దాంతో కాల్వ లోతు తగ్గింది. నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది.

● పాత చెక్‌పోస్టు వద్ద కాల్వపై ప్రహరీ, మురుగుదొడ్లు చేపట్టారు. కాల్వను ఆనుకుని గుడిసె కట్టుకున్నారు. దాంతో నీరు ఇళ్లల్లోకి ప్రవహిస్తోంది.

● సాయిబాబానగర్ రోడ్డుపై ప్రవహించే నీరంతా మార్కెట్ యార్డు నుంచి ఇందిరానగర్, స్వరాజ్‌నగర్‌లోకి ప్రవహిస్తోంది. ఇందిరానగర్ లోతట్టు ప్రాంతం కావటంతో మోకాళ్ల లోతులో నీళ్లు ప్రవహిస్తున్నాయి. స్వరాజ్ నగర్‌లోని ఖాళీ ప్రాంతాల్లో నెలల తరబడి నీరు నిలుస్తుంది.

● మార్కెట్‌యార్డు నుంచి వేంకటేశ్వరస్వామి దేవాలయం, గరీబ్‌నగర్‌లోకి నీరు అధికంగా ప్రవహిస్తోంది. గరీబ్‌నగర్‌లో వర్షపు నీరు వెళ్లటానికి కాల్వలు లేవు. ఇళ్లల్లోకి నీరు చేరుతుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

● గుండ్లకమ్మకాల్వ ప్రవాహంలో ఆర్డీటీకాలనీ సమీపంలో వెంచరుకు దారి కోసం సిమెంటు పైపులు వేశారు. దీంతో నీళ్లన్నీ గరీబ్‌నగర్, ఎరుకల కాలనీల్లోకి ప్రవేశిస్తుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం
- రమేష్‌బాబు, కమిషనరు

ఆత్మకూరు పురపాలక సంఘంలోని వాగులు, కాల్వలపై నిర్మించిన ఆక్రమణలపై చర్యలు తీసుకుంటాం. సచివాలయం సిబ్బందితో వాగులపై నిర్మించిన ఆక్రమణలను వెంటనే గుర్తించి నోటీసులు జారీ చేస్తాం. కాల్వలను ఆక్రమించి, ప్రహరీ గోడలు, మెట్లు నిర్మించడంతో వాటి విస్తీర్ణం తగ్గిపోయి వర్షపు నీళ్లు ఇళ్లు, రోడ్లపైకి చేరుతున్నాయి. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు.

భక్తిశ్రద్ధలతో ఏకాదశి పూజలు

ప్రత్యేక అలంకరణలో స్వామి

నంద్యాల గాంధీ చౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని చిత్తులూరి వారి వీధిలో ఉన్న శ్రీకృష్ణ భజన మందిరంలో ఏకాదశిని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాలకృష్ణ స్వామికి తెల్లవారుజామునే పంచామృతాభిషేకాలు, అర్చనలు, విశేషమైన పూజలు చేశారు. భక్తులు విష్ణు సహస్ర నామ పారాయణ చేశారు.

మైదానంలో మురుగు.. ఆటలు కనుమరుగు

గడివేముల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మైదానం మురుగుమయంగా మారింది. పాఠశాలకు పక్కనే మురుగు కాల్వ ఉంది. మురుగు ప్రహరీ గోడ ద్వారా పాఠశాల ఆవరణలోకి చేరుతుంది. ఫలితంగా ఆటలు ఆడలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వ్యాయామానికి గ్రామస్థులు వస్తుంటారు. ఆవరణలో నడకకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మైదానంలోకి మురుగు రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, గడివేముల

మలుపులు ప్రమాదాలకు పిలుపులు

మండల పరిధిలోని నందికొట్కూరు నుంచి లక్ష్మాపురం, ప్రాతకోట, ఘణపురం గ్రామాలకు వెళ్లే రహదారుల్లో మలుపులు ప్రమాదకరంగా మారాయి. ముఖ్యంగా లక్ష్మాపురం అంచె సమీపంలోని రహదారిలో మూడుచోట్ల మలుపులు ఉన్నాయి. వాటి వద్ద సూచిక బోర్డులు లేవు. ఆ మార్గంలో ఎదురుగా వస్తున్న వాహనాలను కానరాక ప్రమాదాలకు గురవుతున్నారు. కొంతమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, పగిడ్యాల

అల్లుకున్న ప్రమాదం



నంద్యాల పట్టణం బర్మశాల నుంచి నౌమాన్‌నగర్‌కు వెళ్లే దారి పక్కన విద్యుత్తు స్తంభంపైకి పిచ్చి మొక్కలు పాకాయి. దీంతో ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. గాలి వాన వచ్చినప్పుడు వీటితో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు చెబుతున్నారు. వెంటనే పిచ్చిమొక్కలను తొలగించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ఉల్లి కుళ్లి.. పొలంలోనే వదిలేసి

ఆత్మకూరు మండలంలోని బాపనంతాపురం గ్రామానికి చెందిన రైతు శివకరివేనలో పదెకరాల పొలం కౌలుకు తీసుకుని ఉల్లిగడ్డ సాగు చేశారు. రెండు వారాల క్రితం పంటను భూమి నుంచి వెలికి తీశారు. ఉల్లిగడ్డలను కోయాలనుకునేలోగా భారీగా వర్షం కురిసింది. ఉల్లిగడ్డలు నీరు, బురదలో తడిసి కుళ్లిపోయాయి. నాణ్యత తగ్గటంతో మార్కెట్‌లో ధర పూర్తిగా పడిపోయింది. పదెకరాల్లో ఉల్లిగడ్డలను కోయడానికి కూలీలకు రూ.లక్షలు వెచ్చించాల్సి వస్తుందని, వాటిని అమ్మినా కూలీలు గిట్టుబాటుకావని పొలంలోనే వదిలేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు పొలంలోకి వెళ్లి ఉల్లిగడ్డలను బస్తాల్లో తీసుకువెళ్లారు. ఆవులు, గొర్రెలను ఆ పొలంలోకి వదిలారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

వంతెన నిర్మాణంపై విచారణ జరపాలి

బొల్లవరం(మహానంది), న్యూస్‌టుడే: వంతెన నిర్మాణంపై విచారణ చేపట్టాలని సీపీఎం జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్ డిమాండ్ చేశారు. నంద్యాల-మహానంది క్షేత్రం మధ్యలోని గల బొల్లవరం మెట్ట - సుగాలిమెట్ట గ్రామాల మధ్యనున్న రాళ్లవాగుపై నిర్మించిన వంతెనలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. వంతెనను శనివారం పరిశీలించి, మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం

జిళ్లెళ్ల(గోస్పాడు): దాన ధర్మా ట్రస్టు నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరెడ్డి మండలంలోని జిళ్లెళ్ల, సత్యనారాయణపురం, యాళ్లూరులో మారెమ్మతల్లి ఆలయాలకు పూజ సామగ్రిని అందజేశారు.

పాణ్యం గ్రామీణం: మండలంలోని తమ్మరాజుపల్లె గ్రామ శివారులోని పెట్రోల్ బంక్‌లో కల్తీ పెట్రోల్ విక్రయిస్తున్నారని స్థానికులు తహసీల్దారు నరేంద్రనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

పాణ్యం గ్రామీణం: మండలంలోని తమ్మరాజుపల్లె గ్రామ శివారులో జాతీయ రహదారిపై నిలిచి ఉన్న కారును వెనుక నుంచి మరో కారు ఢీ కొట్టింది. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు.

పాణ్యం గ్రామీణం: విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగి వారి ఆలోచనలు ఆవిష్కరణల వైపు ఉండాలని ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ జయచంద్రప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్జీఎం కళాశాలను జిల్లా పరిధిలో 60 పాఠశాలలకు మెంటర్ ఇన్స్టిట్యూట్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆత్మకూరు, నందికొట్కూరు, డోన్ డివిజన్ పాఠశాలల్లో శనివారం అధ్యాపకుడు గోపికృష్ణారావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించామన్నారు.

పాణ్యం గ్రామీణం: మండలంలోని నెరవాడ గ్రామంలో పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఇంటింటి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్‌ను అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అమరసింహారెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు, న్యూస్‌టుడే: మిడుతూరు మండలంలోని చెరుకుచెర్ల బాట వద్ద భక్తిశ్రద్ధలతో శనివారం బాలాంజనేయ విగ్రహ ప్రతిష్ఠ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సోమవారం ఉదయం 10 గంటలకు విగ్రహ ప్రతిష్ఠ గావించనున్నట్లు గ్రామస్థులు వెల్లడించారు.

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని నంద్యాల ఎంఈవో శివరామప్రసాద్ పేర్కొన్నారు. నంద్యాల డివిజన్‌స్థాయి యోగా, షటిల్ బ్యాడ్మింటన్, చదరంగం పోటీలను శనివారం ఎంఈవో శివరామప్రసాద్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆశాజ్యోతిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ సమన్వయకర్త శివకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్, నాగశేషులు, ప్రతాప్, రాణెమ్మ, చంద్రావతి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: చాపిరేవులకు చెందిన పవన్‌కుమార్ అండర్-17 స్విమ్మింగ్ పోటీలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థిని శనివారం పాఠశాలలో అభినందించారు. పాఠశాల పీడీ రవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెదేపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాల్, అబ్దుల్లాపురం బాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డివిజనల్ కోఆర్డినేటర్ దేవానంద్, నందికొట్కూరు డివిజన్ కో ఆర్డినేటర్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ బాలురోన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం అండర్ -14, 17 విభాగాల్లో డివిజన్ స్థాయి కబడ్డీ, ఖోఖో ఇతర పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి భోజన సదుపాయం కల్పించారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్‌బాబు, తాలూకా కార్యదర్శి ప్రతాప్, రైతు సంఘం నాయకులు రాజేష్ పేర్కొన్నారు. బాపణంతాపురం గ్రామంలో తడిసిన మొక్కజొన్న ధాన్యాన్ని శనివారం పరిశీలించారు.

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండను వాసవీ పెనుగొండగా కూటమి ప్రభుత్వం పేరు మార్చడం హర్షణీయమని శ్రీశైలం మండల భాజపా నాయకులు సోమిశెట్టి మల్లికార్జున పేర్కొన్నారు.

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: సున్నిపెంటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. పద్మ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. మద్రాస్ నుంచి ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన విధానాన్ని అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరవలేనిది

నివాళి అర్పిస్తున్న గ్రంథాలయ అధికారులు

వెలుగోడు, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరవలేనిదని గ్రంథాలయ అధికారిణి సుమలత పేర్కొన్నారు. గ్రంథాలయంలో శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు 56 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలర్పించారన్నారు. ఆయన దీక్షతో తీవ్రస్థాయికి చేరిన ఉద్యమం.. ఆయన మృతిచెందిన తర్వాతనే సఫలీకృతమైందన్నారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

'ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని విస్మరించడం తగదు'

మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: కర్నూలు చారిత్రక, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాన్ని నవంబరు 1వ తేదీన నిర్వహించడం ఆవేదన కల్గించిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. కర్నూలు ఉత్సవ-2025 పేరుతో ఉమ్మడి జిల్లా చారిత్రక, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాన్ని టీజీవీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నామని.. కానీ, ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ప్రకటించడం బాధాకరంగా ఉందని తెలిపారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో శనివారం బొజ్జా మాట్లాడారు. చారిత్రక, సాంస్కృతిక, సాంకేతికంగా తెలుగు రాష్ట్ర అవతరణ అక్టోబరు 1వ తేదీనే జరిగిందన్నారు. ఈ నిజాన్ని విస్మరించి నవంబరు 1న నిర్వహించడం చరిత్రను వక్రీకరించే చర్య అని విమర్శించారు. సమితి ఉపాధ్యక్షుడు వైఎన్.రెడ్డి, ఏర్వ రామచంద్రారెడ్డి, కార్యదర్శి మహేశ్వరరెడ్డి, కోశాధికారి చెరుకూరి వెంకటేశ్వర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఐఎంఏ కార్యదర్శి

ఎన్ఎండీ ఫరూక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఐఎంఏ కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన డా.మహ్మద్ రఫీ శనివారం మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ..ఐఎంఏకి ప్రభుత్వం, తన తరపున సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డా.మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

సామాజిక పింఛన్లతో ఆనందం

నందికొట్కూరు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన అందిస్తుండటంతో సామాజిక పింఛను లబ్ధిదారుల్లో ఆనందాన్ని నింపుతుందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. జూపాడుబంగ్లా మండలం మండ్లెమ్ గ్రామంలో శనివారం సామాజిక పింఛన్ల కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ వీరం ప్రసాదరెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు, యూనిట్ ఇన్‌ఛార్జి గిరీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

అమ్మవారికి పీఠాధిపతి పూజలు

పూజలు చేస్తున్న పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి స్వామి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: కొలనుభారతి అమ్మవారికి కాకనూరు పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి స్వామి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి పర్యవేక్షణలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి, వనభోజనం చేశారు

అక్షరాస్యతను పెంచడం అందరి బాధ్యత

బుక్కాపురం(మహానంది), న్యూస్‌టుడే: అక్షరాస్యతా శాతాన్ని పెంచడం మనందరి బాధ్యతని ఎంపీడీవో మహబూబ్‌దౌల పేర్కొన్నారు. మండలంలోని బుక్కాపురంలో మండల ఐక్య పొదుపు భవనంలో శనివారం ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల వయోజన విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ ఫయాజ్‌ల ఆధ్వర్యంలో ఉపాధిహామీ శ్రామికులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి వాలంటీర్లకు అక్షర ఆంధ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధిహామీ ఏపీవో మల్లికార్జున, ఈసీ సోమశేఖరుడు, సాంకేతిక సహాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పుస్తకాలను చూపుతున్న ఎంపీడీవో, వాలంటీర్లు

శక్తియాప్‌పై అవగాహన

గాజులపల్లె(మహానంది), న్యూస్‌టుడే: మహిళలు, బాలికలు, చిన్నారులు శక్తియాప్‌పై అవగాహన పెంచుకోవాలని నంద్యాల శక్తి బృందం హెడ్ కానిస్టేబుళ్లు డీఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని గాజులపల్లె గ్రామంలో శివరామకృష్ణ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ మల్లెల శ్రీను ఆధ్వర్యంలో శనివారం శక్తియాప్ ఉపయోగాలు, డౌన్‌లోడ్ ప్రక్రియ నిర్వహించారు. హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

శక్తియాప్ గురించి వివరిస్తున్న పోలీసులు

అన్నదాన పథకానికి విరాళం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు వేంకటేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన పథకానికి కీ.శే పర్వతాల చిన్నయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రూ.లక్ష ఇస్తామన్నారు. రూ.50 వేలు శనివారం అందజేశారని అన్నదాన కమిటీ అధ్యక్షుడు ఎన్.పి.రామయ్య, కోశాధికారి జెక్కామురళి తెలిపారు. మిగిలిన మొత్తం త్వరలో అందజేస్తామని తెలిపారు.

దాతలను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

మునగ పంట పరిశీలన

నందికొట్కూరు, న్యూస్‌టుడే: కొత్తపల్లి మండలం ముసలిమడుగు, పెద్ద గుమ్మడాపురం గ్రామం పరిధిలో మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న మునగ పంటను శనివారం ఉద్యాన అధికారిని చందన పరిశీలించారు. నీటి నిల్వల కారణంగా కుల్లుడు రోగం రాకుండా రిడోమిల్ గోల్డ్ 1ఎంఎల్‌ను లీటరు నీటిలో కలిపి మొక్క మొదలు వద్ద పోయాలన్నారు. 500 గ్రాములు యూరియా వేసుకోవాలని, 19.19.19 5 గ్రాములు, మెగ్నీషియం సల్ఫేట్ 2గ్రాముల చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఎంపీఈవో గౌరమ్మ, గుమ్మడాపురం వీహెచ్ఏ స్వాతి, రైతులు పాల్గొన్నారు.

రైతులకు జాగ్రత్తలు వివరించాలి

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: వర్షాలతో ముంపునకు గురైన పంటల్లో నష్టం ఏర్పడకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఏడీఆర్ జాన్సన్ పేర్కొన్నారు. నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో శనివారం ఉమ్మడి జిల్లాల వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలతో శిక్షణ, సందర్శన సమావేశం నిర్వహించారు. వరి, మొక్కజొన్న, మినుము, జొన్న తదితర పంటల్లో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. జిల్లా వ్యవసాయాధికారి మద్దిలేటి, శాస్త్రవేత్తలు మల్లీశ్వరరెడ్డి, శివరామకృష్ణ, రమాదేవి, ఇషాపర్వీన్, రవిప్రకాశ్‌రెడ్డి, చైతన్య, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీఆర్ జాన్సన్

నాపరాయి గనులు.. భయపెడుతున్న గుంతలు

★ ప్రమాదకరంగా నందికొట్కూరు-బిజినవేముల రహదారి

గుంతల్లో పడిపోయిన లారీ

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు నుంచి బిజినవేమల వరకు సుమారు 10కి.మీ మేర రహదారికి ఇరువైపులా ఉన్న నాపరాతి గనులు ప్రమాదకరంగా తయారయ్యాయి. వాహనాలు అదుపు తప్పితే గుంతలో పడిపోవాల్సిందే. ఆర్అండ్‌బీ రహదారికి ఇరువైపులా ఉన్న గనులు సుమారు 10 నుంచి 20 అడుగుల మేర తవ్వకాలు జరపడంతో గుంతలుగా మారాయి.

అదుపు తప్పితే అంతే..

నందికొట్కూరు నుంచి కొణిదేల, నెహ్రూనగర్, బిజినవేముల, ముచ్చుమర్రి గ్రామాలకు వెళ్లే వాహనాలు ఈ రహదారి గుండా వెళ్లాల్సిందే. ఈ గ్రామాల్లో సుమారు 60వేల జనాభా ఉంటుంది. రైతులు తమ పొలాలకు రాకపోకలు ఈ రహదారి మీదుగానే సాగిస్తారు. ఎద్దులు, వాహనాలు అదుపు తప్పి రహదారికి పక్కనే ఉన్న నాపరాతి గని గుంతల్లో పడిపోయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతంలో మాత్రం ఆర్అండ్‌బీ అధికారులు సుమారు 5 మీటర్ల వెడల్పుతో రక్షణ గోడ నిర్మించారు. దానికి ఇరువైపులా పెద్ద గుంతలు ఉన్నాయి. ఈ దారిని రెండు వరసల రహదారిగా మార్చారు. అప్పటి నుంచి ప్రమాదాలు తగ్గుముఖం పట్టినా మళ్లీ సంఘటనలు పెరిగాయి. ఇలాంటి ప్రదేశాల్లో ప్రమాదకరమన్న హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. గోడ రాయిని పేడ్చి దానికి సున్నం వేసి వదిలేశారు. ప్రస్తుతం ఆ రాళ్లు కూడా కనిపించడం లేదు. రక్షణ గోడ నిర్మాణం పూర్తి చేసేందుకు ఆర్అండ్‌బీ శాఖకు ఐదు సంవత్సరాలు పట్టింది.

రక్షణ అవసరం

నందికొట్కూరు నుంచి బిజినవేముల వరకు ఉన్న నాపరాతి గుంతల్లో రెండు రోజుల క్రితం మొక్కజొన్నల లోడుతో ఉన్న లారీ అదుపు తప్పి అందులో పడిపోయింది. గతంలో బొలెరో, ద్విచక్ర వాహనాలు, ఆటోలు అదుపు తప్పి పడిపోయాయి. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రహదారికి ఆనుకుని ఉన్న నాపరాయి గనుల గుంతల వద్ద రక్షణ గోడ ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం

అవుకు, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. అవుకులో నూతనంగా చేపట్టిన మురుగు కాల్వల నిర్మాణానికి ఆయన శనివారం భూమిపూజ చేశారు. గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా తెరు కూడలి నుంచి మండపం వరకు రూ.కోటితో భూగర్భ మురుగు కాల్వలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ.10 కోట్లు ఖర్చుచేసి అన్ని ప్రధాన వీధుల్లో సీసీ రహదారులు నిర్మించామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవుకులో పలు ప్రధాన సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. రహదారులు భవనాల శాఖ పరిధిలోని అన్ని రోడ్లను మరమ్మతులు చేయనున్నామన్నారు. అవుకులోని వారం సంత సముదాయాన్ని పరిశీలించి సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు ఐవీ పక్కీరారెడ్డి, చల్లా విజయభాస్కరరెడ్డి, ఉగ్రసేనారెడ్డి, యస్.వెంకటరమణానాయక్, అరుణ్ నాయక్, ఆకుల నాగిరెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

మురుగు కాల్వ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి

గౌడ సంఘం అభివృద్ధికి కృషి

బనగానపల్లి, కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: గౌడ సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అవుకునకు చెందిన గౌడ సంఘం నాయకులు మంత్రి బీసీని కలిసి తమ సమస్యలను తెలిపారు. కోవెలకుంట్లను నంద్యాల రెవెన్యూ డివిజన్‌లోకి మార్చాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని ప్రజాసంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందించారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

సిద్ధనగట్టు(ప్యాపిలి), న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సిద్ధనగట్టు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన కోసం వివిధ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణయాదవ్, ఖాజాపీర్, మెట్టుపల్లి సుదర్శన్, కొంగణపల్లె మధు పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: పేదలకు నిత్యావసర వస్తువులు సక్రమంగా అందించాలని ఎమ్మెల్యే కోట్లసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని టీచర్స్‌కాలనీలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ చౌకదుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్డుదారులకు నిత్యావసర వస్తువులు అందజేశారు. నిత్యావసరాలు లబ్ధిదారులకు సక్రమంగా అందించేలా కృషిచేయాలన్నారు.

లబ్ధిదారులకు పింఛను అందిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

పట్టణ కేంద్రం.. పట్టని ఆరోగ్యం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసింది. బేతంచెర్ల పట్టణంలో మూడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు)ను మంజూరు చేసింది. ఇందు కోసం రూ.2.40 కోట్ల నిధులను వెచ్చించింది. ఈ కేంద్రాల్లో అవసర సౌకర్యాలు కల్పించకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు గురవుతున్నారు. ఫలితంగా ఆ కేంద్రాల్లో వైద్య సేవలు అందడం లేదు. ఆసుపత్రుల్లో మంచాలకు పరుపులు, త్రీఫేజ్ విద్యుత్తు సౌకర్యం, సంపు, ప్రహరీ నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

పరుపుల్లేని మంచాలున్న ఒకటో పట్టణ ఆరోగ్య కేంద్రం

అవస్థలు పడుతున్న రోగులు

బేతంచెర్ల పట్టణంలోని ఒకటో పట్టణ ఆరోగ్య కేంద్రానికి రోజు 50 నుంచి 60 మంది ఓపీ వస్తుంది. రోగులకు అవసరమైన మంచాలు ప్రభుత్వం మంజూరు చేసినా వాటిపైన పరుపులు, బెడ్లు ఇవ్వకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఐదు మంచాలపై బెడ్లు, దిండ్లు, పరుపులు, ప్రహరీ, సంపు నిర్మాణం చేపట్టక పోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రహరీ లేకపోవడంతో పందుల సంచారం అధికంగా ఉందని, దీంతో రోగాలు వచ్చే అవకాశం ఉందని ఆసుపత్రికి వచ్చే రోగులు పేర్కొంటున్నారు. ఆసుపత్రికి వచ్చేందుకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోయింది. రోడ్డు సౌకర్యం కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రహరీ లేని వైనం

బుగ్గానపల్లె గ్రామంలోని ఆరోగ్య కేంద్రానికి రోజు 60 నుంచి 80 వరకు ఓపీ వస్తుంది. ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం ఐదు మంచాలు ఉన్నా వాటిపైన బెడ్లు రెండింటికి మాత్రమే ఉన్నాయి. ఆసుపత్రిని శుభ్రం చేసేందుకు శానిటేషన్ వర్కర్ లేకపోవడంతో ఇబ్బంది పడాల్సి వస్తోంది. నెలకు రూ.3 వేలు ఇచ్చి పనిమనిషిని పెట్టుకోవాల్సి వచ్చింది. ఆసుపత్రి చుట్టూ ప్రహరీ నిర్మాణం, త్రీఫేజ్ విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో తాత్కాలికంగా విద్యుత్తును వినియోగిస్తున్నామని వెల్లడించారు. అధికారులు స్పందించి త్రీఫేజ్ విద్యుత్తు సౌకర్యం, ప్రహరీ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

త్వరలో సౌకర్యాలు కల్పిస్తాం

- డా.అంకిరెడ్డి, డీపీఎంవో, నంద్యాల

ఆసుపత్రి అభివృద్ధి నిధులతో వారం పది రోజుల్లో బెడ్లు ఏర్పాటు చేస్తాం. ప్రహరీ నిర్మాణం విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ప్యాపిలి, న్యూస్‌టుడే: విద్యుత్తు మరమ్మతుల కారణంగా రాచర్ల, మామిళ్లపల్లి, రాంపురం గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ విజయ్ తెలిపారు. రైతులకు ఇచ్చే త్రీఫేజ్ విద్యుత్తు తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు సరఫరా ఉంటుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లె: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: రాజనగరం జడ్పీ పాఠశాల ప్రధానగేటు వద్ద ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. - ధరణికుమార్.

✔: ముళ్లపొదలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - రవిశంకర్, పంచాయతీ కార్యదర్శి, గంగ్రమాన్‌దిన్నె.

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: కొత్తపల్లె గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానస్థితికి చేరింది. - నరసింహుడు, కొత్తపల్లె.

✔: రహదారి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాం. - కొండారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ?: ఆర్.కృష్ణాపురం గ్రామంలోని తిప్పనపల్లె రస్తా వద్ద నీటి కుళాయి లీకేజీతో అపరిశుభ్ర నీరు వస్తోంది. - షరీఫ్, ఆర్.కృష్ణాపురం.

✔: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. - నూరహాన్, ఎంపీడీవో, ఆళ్లగడ్డ.

బనగానపల్లి, న్యూస్‌టుడే: ?: బనగానపల్లి పట్టణంలోని యాగంటిపల్లె రహదారి దెబ్బతింది. - రమణారెడ్డి, ప్రయాణికుడు.

✔: మరమ్మతులు చేయిస్తాం. - హుసేన్, ఆర్అండ్‌బీ ఏఈ.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: కొలుములపల్లె గ్రామంలో శ్మశానవాటిక సమీపంలో రోడ్డుపక్కన అపరిశుభ్రత నెలకొంది. - గ్రామస్థులు.

✔: పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తాం. - మల్లికార్జున, ఈవోఆర్డీ.

?: పట్టణంలోని అల్లాబకష్‌నగర్ వెళ్లే దారిలో కాలువపై ముళ్లపొదలు పెరిగిపోయాయి. - కాలనీవాసులు.

✔: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. - మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: మన దేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని నంద్యాల భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కిరణ్‌లు పేర్కొన్నారు. ప్రతి వినియోగదారుడు స్వదేశీ వస్తువులను వినియోగించాలని కోరారు. 'ప్రతి ఇంటా స్వదేశీ. . ఇంటింటా స్వదేశీ' అనే నినాదంతో పార్టీ పట్టణ అధ్యక్షుడు బద్రి సుధాకర్ అధ్యక్షతన శనివారం పాతబస్టాండు, మాకం వీధి వంటి పలు ప్రాంతాల్లో స్వదేశీ వస్తువుల వినియోగంపై కరపత్రాలను పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు రవికుమార్, సుబ్రహ్మణ్యం, ఆలా శివప్రకాష్, రాజశేఖర్, విజయ్ పాల్గొన్నారు.

కరపత్రాలు అందిస్తూ అవగాహన కల్పిస్తున్న భాజపా నాయకులు

గొడవలతో జీవితం నాశనం చేసుకోవద్దు

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: చిన్నచిన్న సమస్యలకు గొడవలకు వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని పట్టణ సీఐ ఇంతియాజ్‌బాషా తెలిపారు. శనివారం ఉడుములపాడు గ్రామంలో డోన్ సబ్ డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో చోరీలు, డ్రగ్స్, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆత్మహత్యలు, బాల్యవివాహాల పట్ల కలిగే అనర్థాలను వివరించారు. గ్రామంలో అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.

ఒప్పంద ఉద్యోగుల కమిటీ ఎన్నిక

చాగలమర్రి, న్యూస్‌టుడే: ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కమిటీ పాటుపడుతుందని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు హబీబున్నీసా, అసోసియేటెడ్ అధ్యక్షులు స్వప్నకుమారి తెలియజేశారు. చాగలమర్రి మండల ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల అసోసియేషన్ జేఏసీ పిలుపు మేరకు మండల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా కమిటీ సభ్యులంతా ఎంఈవో అనురాధను కలిసి నూతన కమిటీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి గైబువలి, కోశాధికారి హుసేన్, షబ్బీర్ పాల్గొన్నారు.

ఎంఈవోకు పత్రాన్ని అందజేస్తున్న ఒప్పంద ఉద్యోగులు

ఆలయం చెంత.. అపరిశుభ్రత చింత

ప్రముఖ పుణ్యక్షేత్రం ఎగువ అహోబిలం ఆలయ పరిసరాల్లో అపరిశుభ్రత నెలకొంది. ఆలయ తిరువీధిలో చెత్త కుండీ ఏర్పాటు చేసినప్పటికీ ఆహార వ్యర్థాలు, ప్లాస్టిక్ ప్లేట్లు బయట పడేశారు. స్థానికంగా ఉన్న కుళాయిల వద్ద భక్తులు స్నానాలు ఆచరిస్తుండటంతో మురుగు నీరు సైతం అక్కడే నిల్వ ఉంటోంది. ఫలితంగా పరిసరాలు దుర్భరంగా మారి పారిశుద్ధ్య సమస్య ఏర్పడుతోంది. ఆలయ నిర్వాహకులు దృష్టి సారించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని భక్తులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

నీటి వృథా.. తప్పని వ్యథ

డోన్ పురపాలక పరిధిలోని పలు వీధుల్లో నీటి వాల్వులు లీకేజీకి గురవుతున్నాయి. శ్రీరామానగర్ నుంచి వైఎస్సార్ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన వాల్వు లీకేజీకి గురై నీరు వృథా అవుతోంది. ఇదే కాదు పట్టణంలోని పలు చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. వాల్వుల్లో, గుంతల్లో చెత్తా చెదారం, వ్యర్థాలు చేరి నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పుర ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

ఆగిన ఆరోగ్య కేంద్ర నిర్మాణం

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు గత వైకాపా ప్రభుత్వం రూ.17.50 లక్షల నిధులతో గొర్లగుట్ట గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) నిర్మాణాన్ని ప్రారంభించింది. నిధుల మంజూరులో జాప్యం కారణంగా పనులు నిలిచిపోయాయి. చుట్టూ ముళ్లపొదలు పెరిగిపోయాయి. ప్లాస్టింగ్, విద్యుత్తు, బండపరుపు, కిటికీలు, తలుపుల ఏర్పాటు పనులు చేయాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం స్పందించి పనులు పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గొర్లగుట్ట(బేతంచెర్ల)

క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ రాజారెడ్డి

బనగానపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు సాధించవచ్చని మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాల జీవితం ఎంతో విలువైందన్నారు. డిగ్రీ విద్య అనేది జీవితంలో ఉన్నత స్థానాలు చేరుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యతోనే పేదరికం దూరమవుతుందన్నారు.

సంక్షిప్త సమాచారం

కామినేనిపల్లె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: కామినేనిపల్లె, కోటపాడు తదితర గ్రామాల్లోని పలు ఆలయాలకు దానధర్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా దూపదీప సామగ్రిని పంపిణీ చేసినట్లు నంద్యాల జిల్లా సంబంధిత ట్రస్ట్ అధ్యక్షులు నాగమల్లేశ్వరరెడ్డి శనివారం తెలిపారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎస్ఎస్ యూనిట్ కన్వీనర్ డా.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మానసిక వైద్య నిపుణులు డా.శరత్‌చంద్ర మానసిక సమస్యలు, నివారణపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.

గొట్లూరు(చాగలమర్రి), న్యూస్‌టుడే: గొట్లూరు గ్రామంలో కూలిన మూడు మట్టిమిద్దెలను తహసీల్దారు విజయ్‌కుమార్ శనివారం పరిశీలించారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: కొలుములపల్లెలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విరాళంగా 12 కుర్చీలను ఉపాధ్యాయుడు మహబూబ్‌బాషా ప్రధానోపాధ్యాయుడికి శనివారం అందజేశారు.

ఆర్ఎస్ రంగాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో నిర్వహించే దళితుల ఆత్మ గౌరవ నిరసన సభకు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మజిల్, మహేష్, రాజు, మధు, చిన్నతిమ్మయ్య, లాజర్ పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: కోరుమానుపల్లె గ్రామ సమీపంలో గుండం ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మట్టి రోడ్డు పనులు శనివారం ప్రారంభించారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు రహదారి వేస్తున్నట్లు గ్రామస్థులు చెప్పారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: కోటపాడు గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్‌బాబు శనివారం చెప్పారు. ద్విచక్రవాహనం నిలిపే విషయంలో సునీల్, వెంకటరాముడు, ముద్దులయ్యలు దాడి చేసి నరేంద్రను గాయపరిచారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్తమసీదు పరిధిలో శనివారం రాత్రి పిచ్చికుక్క దాడిలో పది మంది గాయపడ్డారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రుద్రవరం మండలం బి.నాగిరెడ్డిపల్లె శివారులో ఎరువుల దుకాణంలో చోరీ జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

సంజామల, న్యూస్‌టుడే: ముదిగేడు ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వర్షపునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామని తహసీల్దారు అనిల్‌కుమార్ చెప్పారు.

డోన్, న్యూస్‌టుడే: క్రైస్తవుల సమాధుల తోటలో జాన ప్రభాకర్ సొంత నిధులతో రేకుల షెడ్డు ఏర్పాటు చేయించారు.

విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి

ప్యాపిలి, న్యూస్‌టుడే: చిగురుమానుమిట్ట సర్కిల్ వద్ద విద్యుదాఘాతానికి గురై ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. డోన్ మండలంలోని కొచ్చెరువు గ్రామానికి చెందిన నీలప్ప కుమారుడు మంజునాథ(17) పాలిటెక్నిక్ ప్రథమ సంవత్సరం అభ్యసిస్తున్నారు. చిగురుమాను సర్కిల్ వద్దనున్న చికెన్ దుకాణంలో యంత్రాన్ని ఆన్ చేసే సమయంలో విద్యుత్తు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసినట్లు జలదుర్గం ఎస్సై నాగార్జున తెలిపారు.

ఆధ్యాత్మికం

డోన్: పాతబుగ్గ ఆలయంలో దీపోత్సవం

ఆలయాల్లో కార్తిక పూజలు

డోన్, న్యూస్‌టుడే: కార్తికమాసం ఏకాదశి కావటంతో పాతబుగ్గ శివాలయంలో ఆలయ నిర్వాహకులు బైసాని రాజు ఆధ్వర్యంలో దాత రామాంజనేయులు సహకారంతో లక్ష దీపోత్సవం నిర్వహించారు. భక్తులు అభిషేకాలు, కుంకుమార్చనలు చేపట్టారు.

ఆర్ఎస్ రంగాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: ఆర్ఎస్ రంగాపురం సమీపంలోని మద్దిలేటి స్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. కార్తిక మాసం కావడంతో దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: స్థానిక వాసాపురం వెంకటేశ్వరస్వామికి శనివారం వైభవంగా పూజలు జరిగాయి. వేదపండితుడు గోపీశర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం వచ్చిన భక్తులతో కుంకుమార్చన చేయించారు. అల్పాహారం అందించారు.

ఆళ్లగడ్డ, ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ శివాలయంలో కార్తిక మాసం, ఏకాదశి పురస్కరించుకుని అమృతలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్తిక దీపాలు వెలిగించారు. ఆర్.జమ్మలదిన్నెలో సీతారామ, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు పూజలు నిర్వహించారు.

ఆళ్లగడ్డ: కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

యాగంటి (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు సోదరి సునీత కుటుంబ సభ్యులతో కలిసి శనివారం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాధికారి పాండురంగారెడ్డి, అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాగంటిపల్లి మౌళీశ్వరరెడ్డి తదితరులున్నారు.

డోన్, న్యూస్‌టుడే: ఉడుములపాడు గ్రామ సమీపంలో ఆదివారం శనీశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు విహారిస్వామి తెలిపారు.

పర్యాటక ప్రదేశంగా గుర్తించాలి

పలుకూరు (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణ శివారులోని రవ్వలకొండను పర్యాటక ప్రదేశంగా ప్రభుత్వం గుర్తించాలని జేకేఆర్ సేవా సంస్థ అధ్యక్షుడు బ్రహ్మానందచారి పేర్కొన్నారు. పలుకూరు గ్రామంలోని రామాలయంలో ఆయన ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి రచించిన కాలజ్ఞానంపై గ్రామస్థులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. కాలజ్ఞానం ప్రపంచానికి ఆదర్శమన్నారు.

స్వామి చిత్రపటానికి పూలమాల వేస్తున్న భక్తులు

రక్షణ చట్టం కోరుతూ పాదయాత్ర

డోన్, న్యూస్‌టుడే: న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని న్యాయవాదులు కృష్ణప్రసాదు, ఈశ్వరయ్యలు అన్నారు. శనివారం స్థానిక కోర్టు వద్ద నుంచి న్యాయవాదుల రక్షణ చట్టం కోసం డోన్ నుంచి విజయవాడకు పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమానికి పలువురు న్యాయవాదులు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజలకు న్యాయం అందించేందుకు కృషిచేస్తున్న న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని, ఈ దాడులు అరికట్టి, దాడులు చేసేవారికి కఠిన శిక్షలు అమలు చేసేలా ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయవాదుల కోసం చేపట్టిన యాత్రను విజయవంతం చేస్తామన్నారు.

పాదయాత్రగా విజయవాడకు బయలుదేరి వెళ్తున్న న్యాయవాదులు

రైతుల సంక్షేమమే నాబార్డు లక్ష్యం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే నాబార్డు లక్ష్యమని మండల సింగిల్ విండో అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో మండల సీఈవో ఓబులేసు అధ్యక్షతన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతల సంక్షేమమే వ్యవసాయ సంఘం ప్రధాన ఉద్దేశమని, రైతులకు ఉత్పత్తి, ప్రాసెసింగ్ అవసరాల కోసం రాయితీలు, రుణాలు, ఆర్థిక సహాయం కల్పిస్తుందన్నారు. చిన్న, మధ్య తరహా రైతుల అభివృద్ధి ఆర్థిక సాయం, వ్యాపారులను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. బ్యాంకుల్లో ముద్ర రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాబార్డు ప్రతినిధి కొమ్ముపాలెం శ్రీనివాస్, ఆర్గనైజర్ అమర్, డైరెక్టర్లు హనుమంతరెడ్డి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉన్నం చంద్రశేఖర్

అన్నదాతలకు న్యాయం చేస్తాం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పవన విద్యుత్తు కింద భూములను కోల్పోతున్న అర్హులైన రైతులకు నష్టపరిహారం మంజూరుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నాగమణి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ముద్దవరం, ఎం.పెండేకల్లు, బేతంచెర్ల, కొలుములపల్లె, ఆర్ఎస్ రంగాపురం గ్రామాల్లో ఎకోరన్ సంస్థ ఆధ్వర్యంలో పవన విద్యుత్తు ఏర్పాటు చేసే ప్రభుత్వ భూములను తహసీల్దార్ నాగమణి, జిల్లా సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీరామ మోహన్, మండల సర్వే ఉప తహసీల్దార్ మహేశ్వరరెడ్డి పరిశీలించారు

చెంచుల అభివృద్ధికి కృషి

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: చెంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐటీడీఏ పీవో శివప్రసాద్ పేర్కొన్నారు. అహోబిలం గ్రామంలో గిరిజన స్వాభిమాన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి విద్యార్థులు కొత్తకొట్టాల చెంచుగూడెం వరకు ర్యాలీ చేశారు. ఏర్పాటైన సమావేశంలో ఐటీడీఏ పీవో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న శివప్రసాద్

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం

చాగలమర్రి, న్యూస్‌టుడే: సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా ప్రభుత్వం డీఎన్‌డీప ఉల్లాస్ కార్యక్రమాన్ని చేపట్టిందని వయోజన విద్య సూపర్‌వైజర్ ఆదినరసింహ తెలియజేశారు. పట్టణంలోని ఐకేపీ కేంద్రంలో ఏపీఎం నాగమ్మ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలంటీర్ టీచర్లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సూపర్‌వైజర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా చదువురాని వారిని గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు.

క్షేత్ర సందర్శనతో విజ్ఞానం

రుద్రవరం, న్యూస్‌టుడే: క్షేత్ర సందర్శనతో విద్యార్థుల్లో విజ్ఞానం పెరుగుతుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం ఆయన విద్యార్థులను క్షేత్రసందర్శనలో భాగంగా నరసాపురంలోని వ్యవసాయ క్షేత్రాలకు, పర్యావరణ సంబంధిత కేంద్రాలకు తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్ర సందర్శనతో విద్యార్థులు తమ పాఠ్యవిషయాలకు అనుసంధానంగా వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందుతారన్నారు.

ఘనంగా రాష్ట్రావతరణ దినోత్సవం

బేతంచెర్ల పట్టణంలో..

రాష్ట్రావతరణ దినోత్సవం పురస్కరించుకుని వివిధ సేవా సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. - ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, బేతంచెర్ల, బనగానపల్లి, చాగలమర్రి, కోవెలకుంట్ల, ప్యాపిలి.

ఆళ్లగడ్డ: పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పుర ప్రజలు

బనగానపల్లి పట్టణంలో..

రాళ్ల వ్యర్థాలు.. రవాణా కష్టాలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పరిసరాల్లో నాపరాతి గనుల యజమానులు తవ్వి వదిలేసిన వ్యర్థాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. రాళ్ల వ్యర్థాలు రోడ్లపై వేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1,150 హెక్టార్లలో నాపరాతి గనులు ఉంటే ఒక్క బనగానపల్లి నియోజకవర్గంలోనే వెయ్యి హెక్టార్లలో విస్తరించి ఉన్నాయి.

ఇక్కడే గనులెక్కువ

బనగానపల్లి నియోజకవర్గంలో పలుకూరు, రామకృష్ణాపురం, చెర్లోపల్లె, రామాపురం, బెలుం, బెలుం శింగవరం, కొలిమిగుండ్ల, అంకిరెడ్డిపల్లె, కనకాద్రిపల్లె, ఇటిక్యాల, బందర్లపల్లె గ్రామాల్లో నాపరాతి గనులు ఉన్నాయి. ఆయా గనుల్లో నాపరాయిని తీయగా మిగిలిన వ్యర్థాలు పనికిరాకుండా పోతాయి. వాటిని ఎక్కడ వేయాలో తెలియక యజమానులు ట్రాక్టర్ల ద్వారా రోడ్డుకు ఇరువైపులా, వాగులు, వంకల పక్కల వదులుతున్నారు.

నిబంధనలు బేఖాతరు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాపరాతి యజమానులు గనుల వ్యర్థాలు పక్కనే గుంతను తవ్వి అందులో వేసుకోవాలి. లీజులు పొందే సమయంలో ఈ నిబంధనల ఉంటుంది. నాపరాళ్లు వెలికి తీసే సమయంలోనే ఓ గుంతను ఏర్పాటు చేసుకోవాలి. నిబంధనలు బేఖాతరు చేస్తూ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యర్థాలు వదిలేస్తున్నారు. రోడ్ల పక్కనే కొండలుగా మారిపోయాయి. వాహనాల డ్రైవర్లు ఏమాత్రం ఏమరపాటుకు గురైనా ప్రమాదాలు చోటు చేసుకుంటాయి.

నాపరాళ్ల వ్యర్థాలతో కుచించుకుపోయిన రహదారి

నోటీసులు జారీ చేస్తాం

- రాజగోపాల్, గనులశాఖ ఏడీ

నాపరాతి గనుల యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. గతంలో చాలా మంది యజమానులకు చెప్పాం. రోడ్లను పరిశీలించి అవసరాన్ని బట్టి యజమానుల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాం. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

వాహనదారుల అవస్థలు

◆ పలుకూరు నుంచి పలుకూరు క్రాస్ రోడ్డు వరకు వ్యర్థాలు కుప్పలుగా కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల తెల్లటి కొండల్లాగా మారిపోయాయి. పలుకూరు నుంచి రామకృష్ణాపురం వెళ్లే రోడ్డు పరిస్థితి మరింత అధ్వానంగా మారిపోయింది. ప్రధాన రహదారి ఎన్‌హెచ్ 544డి రోడ్డు దుస్థితి ఇలాగే ఉంది.

◆ కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లె మొదలుకొని అవుకు మండలం రామాపురం వరకు 25 కి.మీ. రోడ్డు ఇలాగే ఉంటుంది. బెంగళూరు, అనంతపురం, అమరావతి వెళ్లే ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు ప్రమాదాల అంచునే ప్రయాణం సాగిస్తున్నాయి.

◆ కొలిమిగుండ్ల నుంచి మీర్జాపురం, నాయినిపల్లె, పెట్నికోట, బందర్లపల్లె, బెలుం, బెలుం శింగవరం ఇలా చాలా గ్రామాలకు వెళ్లే రహదారుల వెంట రాళ్ల వ్యర్థాలు కనిపిస్తున్నాయి.

(c) eenadu

ఈనాడు ఒడిశా
ఆదివారం నవంబరు 2, 2025

అమ్మా.. ఒంటరివాడ్ని చేసేశావా?

గ్రామానికి చేరుకున్న రూప మృతదేహం

పార్థివదేహం వద్ద విలపిస్తున్న బంధుమిత్రులు

ఆంధ్రాలో తొక్కిసలాటలో గుడిపాదర యువతి మృతి

గుండెలవిసేలా విలపించిన తండ్రి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే

అమ్మా... ఎంతపని జరిగిందమ్మా... నన్ను ఒంటరివాడ్ని చేసి వెళ్లిపోయావా తల్లీ.. ఆ దేవుడ్ని దర్శించుకొని వస్తానని వెళ్లి ఆయన దగ్గరకే వెళ్లిపోయావా? మీ అమ్మ దగ్గరికే నీవూ చేరిపోయావా.. నేనెవరి కోసం బతకాలి...ఎలా బతకాలి.. దేవుడా... నన్ను కూడా తీసుకుపో..

అంటూ ఆ కన్నతండ్రి గుండెలవిసేలా రోదించడం అక్కడున్నవారిని కలచివేసింది. అందరి కళ్లల్లో కన్నీరు పొంగింది. గొంతులు మూగవోయాయి. తమ కళ్లముందే చురుగ్గా తిరిగిన యువతి ఇలా ఆకస్మికంగా మృతిచెందడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. ఘటన పూర్వపరాల్లోకి వెళితే... ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో గంజాం జిల్లా పాత్రపురం సమితిలోని గుడిపాదర (గుడ్డిపద్ర) గ్రామంలోని మధ్య వీధికి చెందిన రంగాల రూప (21) అనే యువతి కన్నుమూసింది. గ్రామస్థులకు ఈ విషయం తెలియడంతో అంతటా శోకఛాయలు అలముకున్నాయి. సమితి అధ్యక్షురాలి ప్రతినిధి వై.మోహన్‌రావు పలాస చేరుకుని శవపరీక్ష అనంతరం రూప మృతదేహంతో గ్రామానికి చేరుకోగానే, ఒక్కసారిగా ఆమె బంధువుల రోదనలు మిన్నంటాయి.

ఆశలు ఆవిరైన వేళ..

నర్సుగా రోగులకు సేవ చేద్దామనుకున్న రూప ఆశలు అర్ధాంతరంగా ఆవిరయ్యాయి. మాటేసిన మృత్యువు తొక్కిసలాట రూపంలో ఆమెను కబళించింది. గ్రామానికి చెందిన రైతు రంగాల డిల్లేశు దంపతుల ఏకైక కుమార్తె రూప. ఆమె తల్లి రెండేళ్ల కిందట మృతి చెందడంతో తండ్రి, కుమార్తెలు గ్రామంలో ఉంటున్నారని సమితి ప్రతినిధి మోహన్‌రావు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. ఇంటర్ తర్వాత నర్సింగ్ కోర్సులో శిక్షణ పొందుతున్న ఆమె అకాల మరణం తండ్రి డిల్లేశును ఒంటరివాడ్ని చేసిందని మోహనరావు గద్గద స్వరంతో తెలిపారు. వారి పొరిగింట్లో ఉన్న రోహిణి అనే మహిళతో రూప కార్తిక శుద్ధ ఏకాదశి రోజున కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లిందని ఆయన పేర్కొన్నారు. ఆమె కన్నుమూయగా, గాయపడ్డ రోహిణి కోలుకుంది.

ప్రజల వద్దకు పాలన మా ధ్యేయం: సీఎం

కార్యక్రమం ప్రారంభిస్తున్న సీఎం మోహన్. చిత్రంలో మంత్రి సురేష్, సీఎస్ మనోజ్, ఇతర అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రజల వద్దకు పాలనా ఫలాలు చేర్చడమే ధ్యేయంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, 16 నెలల డబుల్ ఇంజిన్ పాలనలో వికసిత్ ఒడిశా నిర్మాణాలు ముందంజలో ఉన్నాయని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. శనివారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 44 తహసీల్దారు కార్యాలయాల్లో భూముల క్రయవిక్రయాలకు వీలుకల్పించే కార్యక్రమాన్ని సీఎం రిమోట్‌తో శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూములు, ఆస్తుల కొనుగోలు, విక్రయాలు ఇకపై తహసీల్దారు కార్యాలయాల్లోనూ జరుగుతాయని, త్వరలో రాష్ట్రంలోని మరో 273 కార్యాలయాల్లో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ ద్వారా క్రయవిక్రయాలు సాధ్యమవుతాయని, లంచాలకు తావుండదని, అంతా పారదర్శకంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, విపత్తు నివారణ శాఖల మంత్రి సురేష్ పూజారి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహుజా, రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవ్‌రంజన్‌కుమార్ సింగ్, వీసీ ద్వారా ఆయా జిల్లాల పాలనాధికారులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

బ్రహ్మపుర ఎస్పీకి హైకోర్టు శ్రీముఖం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం.కు హైకోర్టు శ్రీముఖం జారీ చేసింది. భాజపా నేత, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు పితబాస పండా హత్య కేసు నిందితుల అరెస్టు నేపథ్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టులో విచారణలో ఉన్న ఓ ఎన్నికల పిటిషన్ వ్యవహారాన్ని ప్రస్తావించారు. సంబంధిత కేసు వాదిస్తున్న న్యాయవాదులు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో న్యాయస్థానం స్పందించింది. విచారణలో ఉన్న అంశాన్ని ఓ ఐపీఎస్ అధికారి ఎలా బహిరంగంగా ప్రస్తావిస్తారని, దీన్ని కోర్టు ధిక్కరణగా ఎందుకు పరిగణించరాదో తెలియజేయాలని జస్టిస్ శశికాంత్ మిశ్రతో కూడిన బెంచ్ పేర్కొంది. నవంబరు 7వ తేదీలోగా దీనిపై వివరణ ఇవ్వాలని బ్రహ్మపుర ఎస్పీని శుక్రవారం ఆదేశించింది. పితబాస హత్య కేసులో కుట్రదారులుగా అరెస్టయిన వారిలో ఒకరైన బ్రహ్మపుర పురపాలక సంఘం మాజీ మేయరు శివశంకర దాస్ అలియాస్ పింటు దాస్ తన వద్ద పనిచేసే వ్యక్తి ద్వారా బ్రహ్మపుర సిట్టింగ్ ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్‌పై హైకోర్టులో ఎన్నికల పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనికి న్యాయవాదుల ఫీజు, ఇతర ఖర్చంతా మరో కుట్రదారుగా అరెస్టయిన బ్రహ్మపుర మాజీ ఎమ్మెల్యే బిక్రంకుమార్ పండా భరించినట్లు ఎస్పీ ఆ విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఐటీ, సెమీకండక్టర్ హబ్‌గా భువనేశ్వర్

ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి

సెమీకండక్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సీఎం మోహన్. పక్కన మంత్రి మహాలింగ, ఇతర అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఐటీ, సెమీ కండక్టర్ హబ్‌గా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ అవతరించిందని, ఉపాధి అవకాశాలకు తలుపులు తెరుచుకున్నాయని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. శనివారం భువనేశ్వర్ చేరువలోని ఇన్ఫోసిటీ ప్రాంగణంలో కాంపౌండ్ సెమీ కండక్టర్ కేంద్రం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కేంద్ర ఐటీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దిల్లీ నుంచి వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ... కేంద్ర కేబినెట్ ఇటీవల దేశంలో నాలుగు సెమీకండక్టర్ నిర్మాణాలకు ఆమోదముద్ర వేసిందని, ఇందులో రెండు ఒడిశాకు కేటాయించిన సంగతి గుర్తు చేశారు. వికసిత్ భారత్ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా శాస్త్ర, సాంకేతిక, ఖగోళ, పారిశ్రామిక రంగాల్లో దేశం అగ్రగామి కావాలన్న సంకల్పంతో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఒడిశాకు ప్రాధాన్యమిచ్చారన్నారు. తూర్పు భారత్‌లో ఈ రాష్ట్రం ప్రస్తుతం అన్ని రంగాల్లో ముందంజ వేస్తోందని, పారిశ్రామికాభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. కేంద్ర మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ... రూ.2,067 కోట్ల వ్యయంతో భువనేశ్వర్‌లో తొలి సెమీకండక్టర్ నిర్మాణానికి శంకుస్థాపన జరగ్గా, త్వరలో రెండో కేంద్రం పనులు ప్రారంభంకానున్నాయన్నారు. డిజిటల్, మొబైల్ విత్ స్పేస్, నావికా దళం, రక్షణ శాఖకు సంబంధించిన కీలక నిర్మాణాలకు సెమీకండక్టర్లు అవసరమని, ఇంతవరకు విదేశాల నుంచి దిగుమతి జరిగేదని, త్వరలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. భువనేశ్వర్‌లో నిర్మాణం కానున్న కేంద్రంలో 5 వేల మంది యువతీ యువకులకు ఉపాధి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహాలింగ, జట్నీ ఎమ్మెల్యే బిభూతి బల్యంతరాయ్, ఇతర ఉన్నతాధికారులు, ఐటీ రంగం నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నెల రోజులపాటు

అందుబాటులో 'సుభద్ర' పోర్టల్

ప్రభాతి పరిడ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: 'సుభద్ర' పోర్టల్ శనివారం ప్రారంభం కాగా, ఇది నెల రోజుల వరకు తెరిచే ఉంటుందని, అవసరమైతే మరో నెల పొడిగిస్తామని ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ చెప్పారు. భువనేశ్వర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ... 21 ఏళ్లు నిండిన యువతులంతా పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నాటికి 21 ఏళ్లు నిండిన వారు దరఖాస్తులు చేస్తే, 2026 మార్చి 8న (అంతర్జాతీయ మహిళా దినోత్సవం) ఒకేసారి రెండు వాయిదాలు రూ.10 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమవుతుందన్నారు. నవంబరు 1 నాటికి 21 ఏళ్లు నిండిన వారికి ఒక వాయిదా రూ.5 వేలు అందుతాయన్నారు. ఇది వరకు దరఖాస్తులు తిరస్కరణకు గురైనవారు మరోసారి ప్రయత్నించొచ్చన్నారు. రాష్ట్రేతర ప్రాంతాల్లో ఉండిపోయినవారు, అనివార్య కారణాల వల్ల దరఖాస్తు చేయనివారికి ఈసారి అవకాశం కల్పిస్తున్నామని, వెంటనే దరఖాస్తులు చేసుకుని లబ్ధిపొందాలన్నారు. సుభద్ర పథకం కింద ప్రభుత్వం ఏడాదికి రూ.10 వేలు (రెండు వాయిదాలు) మహిళల ఖాతాల్లో జమచేస్తున్న సంగతి తెలిసిందే. 60 ఏళ్లలోపు వారంతా ఈ పథకానికి అర్హులు.

కటక్ బలిజాత్రకు విస్తృత ఏర్పాట్లు

మహానదిలో అనూగార్గ్, ఇతర అధికారుల నౌకా విహారం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్‌లో చారిత్రక బలిజాత్ర కార్తిక పౌర్ణమి (ఈ నెల 5న) నుంచి ప్రారంభం కానుంది. వారం రోజులపాటు వేడుకలు కొనసాగనున్నాయి. బుధవారం రాత్రి ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ఉత్సవాలు ప్రారంభించనున్నారు. మహానది తీరంలో విశాలమైన ఆవరణలో రెండు వేదికలపై బలిజాత్ర జరుగుతుంది. సాంస్కృతిక వేదికలో వివిధ ప్రదర్శనలు, మరో వేదికలో స్టాళ్లు ఏర్పాటు కానున్నాయి. కటక్ జిల్లా యంత్రాంగం ఈ ఉత్సవాల ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ ఉత్సవాల్లో భాగంగా తొలుత మహానదిలో 'బొయితొబొందొణ' జరుగుతుంది. దీనికోసం అలంకరించిన పడవ సిద్ధం చేశారు. దీనికి 'కళింగ తరంగిణి'గా నామకరణం జరిగింది. శనివారం రాష్ట్ర అభివృద్ధి కమిషనర్ అనూగార్గ్ అధికారులతో కలిసి నౌకా విహారం చేశారు. ఏర్పాట్లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో కటక్ పాలనాధికారి సిద్ధార్థ బావుసాహెబ్ శిందే పాల్గొన్నారు.

కుమారుడి చికిత్సకు రేషన్‌కార్డు తనఖా

చికిత్స పొందుతున్న కుమారుడి వద్ద విలపిస్తున్న పద్మిని

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కుమారుని చికిత్స కోసం జీవనాధారంగా ఉన్న రేషన్ కార్డును ఓ తల్లి తనఖా పెట్టిన ఘటన పలువురిని కలచివేసింది. గ్రామీణ పేదరికానికి నిలువెత్తు నిదర్శనంగా మారిన ఈ ఘటన సోన్‌పూర్ జిల్లాలో వెలుగుచూసింది. డుంగురుపల్లి సమితి ఇచ్ఛాపూర్ పాఠశాలలో జిల్లాస్థాయి పరుగుపందెం పోటీలు జరిగాయి. ఇందులో సింధురాపూర్ నోడల్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి కృష్ణనాయక్ పాల్గొని పరుగెడుతూ అదుపు తప్పి కింద పడిపోయాడు. దీంతో ఉపాధ్యాయులు వెంటనే డుంగురుపల్లి ఆసుపత్రికి తరలించారు. బాలుడి పరిస్థితి మెరుగు కాకపోవడంతో జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. చికిత్స సమయంలో రూ.4,500 అత్యవసరం కాగా, బాలుడి తల్లి పద్మిని నాయక్ స్థానిక ఓ వడ్డీ వ్యాపారిని ఆశ్రయించారు. నగదు కోసం ఆమె తమ రేషన్ కార్డును తనఖా పెట్టారు. ఇది వైరల్ కావడంతో కలెక్టర్ నృపరాజ్ సాహు ఆసుపత్రిని సందర్శించి, చికిత్స కోసం అయ్యే ఖర్చును యంత్రాంగం భరిస్తుందని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాయామ విద్యాధికారి జ్యోతికాంత్ భోయిని సస్పెండ్ చేసి విచారణకు ఆదేశించారు. దీనిపై జిల్లా అదనపు ముఖ్య వైద్యాధికారి దుర్గాదత్తదాస్ మాట్లాడుతూ ప్రస్తుతానికి కృష్ణ కోలుకుంటున్నాడని, ఎలాంటి ప్రమాదం లేదన్నారు.

సాగర జలాల్లో చేపల వేటపై నిషేధం

విదేశీ అతిథులు 'ఆలివ్ రిడ్లే'ల రాక నేపథ్యంలో ఉత్తర్వులు

రుషికుల్యా ముఖద్వారం సమీపాన తీరాన సామూహికంగా గుడ్లు పెడుతున్న రిడ్లీలు (పాత చిత్రం)

పడవలో సాగరంలో గస్తీని ప్రారంభించి పాల్గొన్న బ్రహ్మపుర డీఎఫ్ఓ సన్నీ ఖొఖర్. చిత్రంలో ఇతర అధికారులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలోని రుషికుల్యా ముఖద్వారం సమీపాన తీరం విదేశీ అతిథులు 'ఆలివ్ రిడ్లే' (సముద్ర తాబేళ్ల) పునరుత్పత్తికి ప్రధాన కేంద్రం. ఈ తీరానికి లక్షలాది రిడ్లీలు సామూహికంగా గుడ్లు పెట్టేందుకు వస్తుంటాయి. దీంతో వీటి సంరక్షణకు బ్రహ్మపుర అటవీ డివిజన్ ఏటా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. సాగర జలాల్లో త్వరలో రిడ్లీల రాక, వాటి సంగమ ప్రక్రియ జరగనుంది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ గంజాం జిల్లాలో రిడ్లీల పునరుత్పత్తికి ప్రధానమైన సాగర జలాల్లో ట్రాలర్లు, నిషేధిత వలలతో చేపల వేటపై శనివారం నిషేధం విధించింది. సాగరంలో గస్తీకి బ్రహ్మపుర అటవీ డివిజన్ ఉదయం పడవల్ని ప్రారంభించింది. అటవీ అధికారి (డీఎఫ్ఓ) సన్నీ ఖొఖర్ వీటిని ప్రారంభించి, పడవలో సాగరంలో జరిగిన గస్తీలో పాల్గొన్నారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ వచ్చే ఏడాది మే 31వ తేదీ వరకూ చేపల వేటపై నిషేధం అమల్లో ఉంటుందని చెప్పారు. ఏడు నెలలపాటు జిల్లాలోని ప్రయాగి నుంచి బహుదాపల్లి వరకూ సాగరంలో ఇరవై కిలోమీటర్ల లోపల వరకూ ట్రాలర్లు, నిషేధిత వలలతో వేటాడకూడదన్నారు. రెండు స్పీడ్ బోట్లు, మరో రెండు తమ శాఖ పడవల్లో సిబ్బంది సాగరంలో గస్తీ జరుపుతూ వేటాడేవారిపై నిఘా పెడతారని ఆయన పేర్కొన్నారు. 2022-23లో రుషికుల్యా ముఖద్వారం సమీపాన తీరాన 6.34 లక్షల రిడ్లీలు సామూహికంగా గుడ్లు పెట్టాయి. 2023-24లో సామూహిక గుడ్ల ప్రక్రియ జరగకపోవడం గమనార్హం. 2024-25లో రికార్డు స్థాయిలో 9.04 లక్షల రిడ్లీలు ఈ తీరాన సామూహికంగా గుడ్లు పెట్టిన సంగతి తెలిసిందే.

యువ, ఛాత్ర బిజద ఆందోళన

ప్లకార్డులతో యువ, ఛాత్ర నేతల ర్యాలీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నువాపడ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో అధికారంలో ఉన్న భాజపా దుర్వినియోగానికి పాల్పడుతోందని, అధికారులు ఆ పార్టీకి అనుకూలంగా పనులు చేస్తున్నారని ఆరోపిస్తూ యువ, ఛాత్ర బిజద నేతలు శనివారం నువాపడలో ప్లకార్డులు, బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. మరోవైపు బిజద అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే అరుణ్‌కుమార్ సాహు విలేకరులతో మాట్లాడుతూ... భాజపా దుర్వినియోగం, అధికారుల సహకారంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

రేపు మూడు జిల్లాలకు ప్రభుత్వ సెలవు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కార్మిక మాసం ఆఖరి సోమవారాన్ని పురస్కరించుకుని ఈ నెల 3న గంజాం, గజపతి, మల్కాన్‌గిరి జిల్లాలకు దక్షిణ మండల ఆర్డీసీ సెలవు ప్రకటించారు. దీనికి సంబంధించి శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొంధమాల్ జిల్లాలోని బలిగుడ సబ్ డివిజన్ ప్రాంతానికీ సెలవు వర్తిస్తుందని ప్రకటించారు.

నేటి నుంచి శ్రీక్షేత్రంలో 'పొంచుక' వ్రతాలు

లక్షల మంది భక్తులు వస్తారని అంచనా

విభిన్న అవతారాల స్వామి పురుషోత్తముడు

పొంచుక వ్రతాల నేపథ్యంలో శ్రీక్షేత్రానికి అలంకరణ

గోపాలపూర్, న్యూస్‌టుడే: విశ్వప్రసిద్ధ పూరీ శ్రీక్షేత్రంలో ఆదివారం (2వ తేదీ) నుంచి బుధవారం (5) వరకు 'పొంచుక' వ్రతాలు నిర్వహించనున్నారు. లక్షలాదిమంది వచ్చే అవకాశం ఉంది. శనివారం నాటికే సందర్శకులతో పూరీ రద్దీగా మారింది. ఈ ఏడాది తిథి, వార, లగ్న, నక్షత్రాల మేరకు పొంచుక నాలుగు రోజులకు పరిమితంగా ఉంటుందని శ్రీక్షేత్ర ముక్తి మండపం పండిత సభ తీర్మానించింది. ఈ నేపథ్యంలో 2న లక్ష్మీనారాయణ, 3న త్రివిక్రమ, 4న లక్ష్మీ నృసింహ, కార్తిక పౌర్ణమినాడు 5న రాజరాజేశ్వర (సున్నాబెషో) అవతారాలతో స్వామి భక్తులకు దర్శనమిస్తాడు. పూరీలో నెల రోజులుండి రాధా దామోదర వ్రతాలు నిర్వహించిన హబిషార్థులు (దీక్షాధారులు) కార్తిక పౌర్ణమినాడు దీక్షలకు పూర్ణాహుతి ఇస్తారు. బుధవారం సున్నాబెషో తిలకించడానికి 7 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నారు. ఈ నాలుగు రోజుల్లో 15 లక్షల మంది జగన్నాథుని సన్నిధికి వస్తారన్న అంచనాతో యంత్రాంగం ఆలయం లోపల, వెలుపల భద్రత కట్టుదిట్టం చేసింది. ఈ నాలుగు రోజులు సింహ (ప్రధాన ద్వారం మీదుగా ఆలయ ప్రవేశం చేసే భక్తులు మరో మూడు ద్వారాల మీదుగా వెలుపలకు వస్తారని పాలనాధికారి అరవింద పాడి శనివారం విలేకరులకు చెప్పారు. భక్తులందరికీ ఒబడా (మహాప్రసాదం) పంపిణీ అయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు. తొక్కిసలాటకు తావీయకుండా ఆయాచోట్ల జవానులను నియమిస్తున్నట్లు తెలిపారు.

వేకువనే స్వామి దర్శనానికి వరుసలు కట్టిన భక్తులు, వృద్ధులు, దివ్యాంగులు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన కుర్చీలు

పుష్పాలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి

వేంకటేశ్వరుని

నిజపాద దర్శన సేవ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని పురాతన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం, పరిసరాలు శనివారం గోవింద నామ స్మరణతో మార్మోగాయి. దేవస్థానంలో ఉదయం స్వామివారి నిజ పాద దర్శన సేవ ప్రారంభమైంది. ఉదయం 5.30 గంటల నుంచి 7.25 గంటల వరకూ వేలాదిమంది భక్తులు స్వామి పాదాలు దర్శించుకుని పులకించిపోయారు. ఈ సందర్భంగా శ్రీభూ సమేత శ్రీవేంకటేశ్వరస్వామిని పుష్పాలతో దివ్యంగా అలంకరించారు. దేవస్థానం ఆధ్వర్యంలో వంద మందికిపైగా స్వచ్ఛంద కార్యకర్తలు భక్తుల రద్దీ నియంత్రణకు సహకరించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం నిర్వాహకులు శీఘ్ర దర్శనానికి ఏర్పాట్లు చేయడంతోపాటు వారు కూర్చునేందుకు కుర్చీలు కూడా వేశారు. ఈ నెల 5న కార్తిక పౌర్ణమి వరకూ ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకూ స్వామివారి పాద దర్శన సేవ జరుగుతుందని దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త ఆత్మకూరి అప్పల నరసయ్య శ్రేష్ఠి తెలిపారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కార్తిక శుద్ధ ఏకాదశి సందర్భంగా బ్రహ్మపురలోని పురాతన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఐదు విడతల్లో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి. బ్రహ్మపురతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది దంపతులు పూజల్లో పాల్గొన్నారు. తెలుగు బ్రాహ్మణ సేవా సంఘం (బ్రహ్మపుర) ఆధ్వర్యంలో స్థానిక నీలకంఠనగర్ హౌసింగు బోర్డులో వేద మాత గాయత్రీ మందిరం ఆవరణలోని వేద భవనంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి.

శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో సామూహిక వ్రతాలు చేయిస్తున్న వేద పండితుడు

మరణించి.. మరికొందరికి జీవితానిచ్చి...

● రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి ● అవయవ దానానికి కుటుంబ సభ్యుల అంగీకారం

మృతదేహం వద్ద పోలీసులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఓ అవివాహిత మహిళ మరణించి అవయవదానంతో ఎందరో అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపారు. వివరాల్లోకి వెళ్తే.. గజపతి జిల్లా మోహన ఠాణా పరిధిలోని ఖరిగుమా గ్రామానికి చెందిన అమలాపాల్ (54) గత ఆదివారం ఆర్ ఉదయగిరి ఠాణా పరిధిలోని చెలిగడ గ్రామానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్న సమయంలో రోడ్డుపై నిలబడి ఉండగా ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చంద్రగిరి ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యానికి బ్రహ్మపురానికి తరలించి చికిత్స అందించారు. భువనేశ్వర్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుది శ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులకు అవయవ దానంపై వైద్యులు అవగాహన కల్పించారు. వారు అంగీకరించి అవయవదానం చేశారు. శనివారం మృతదేహాన్ని గ్రామానికి తీసుకుని వచ్చి ప్రభుత్వ లాంఛనాలతో అమలాపాల్ పార్థివదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఠాణా అధికారి బసంత్ పండా, సిబ్బంది పాల్గొన్నారు.

వాతావరణంలో మార్పులు.. తగ్గిన దిగుబడులు

పక్క జ్వాలాలో బంగాళదుంప పంట

నష్టాల పాలయ్యామని రైతుల ఆవేదన

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో గత మూడేళ్లుగా బంగాళాదుంప పంట అనుకూలంగా ఉండి రైతులకు కాసుల పంట కురిపించింది. ఈ ఏడాది పంట దిగుబడి తగ్గడంతో రైతులు నష్టాలపాలయ్యామని వాపోతున్నారు. ఈ ఏడాది వ్యవసాయ, ఉద్యాన శాఖ ద్వారా రైతులకు ప్రోత్సహించి 3,410 హెక్టార్ల భూమిలో బంగాళాదుంపల సాగు ప్రారంభించారు. ఉద్యాన శాఖ సుమారు 30,000 మెట్రిక్ టన్నుల దుంపలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర విత్తన సంస్థ ధ్రువీకరించిన విత్తనాలను రైతులకు సబ్సిడీ ధరలో అందజేశారు. జాతీయస్థాయి స్వచ్ఛంద సంస్థ 336 హెక్టార్ల భూమిలో సాగు చేసింది. ఆ సంస్థ ఆ విత్తనాలను రైతులకు అందించింది. వారి సూచనల మేరకు రైతులు శ్రమించి పండించారు. అధిక దిగుబడులు వస్తాయని ఆశించిన రైతులు ఫలితాలు చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అకాల వర్షాలతో తగ్గిన పంట దిగుబడి

ఈ సంవత్సరం అధిక వర్షపాతం, వాతావరణ మార్పులు బంగాళాదుంప సాగును ప్రభావితం చేశాయి. కొన్నిచోట్ల పంట సమయంలో కుళ్లిపోగా, మరికొన్నిచోట్ల తక్కువ ఉత్పత్తి అయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంగాళాదుంప ఉత్పత్తి ఇప్పుడు ప్రారంభమైంది. పంట దిగుబడి చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం ఉద్యాన శాఖ దృష్టికి వెళ్లగా నష్టపోయిన రైతుల జాబితాను అందించమని స్వచ్ఛంద సంస్థను అధికారులు అడిగారు. కానీ ఆ జాబితా ఇంకా అందించలేదని అధికారులు తెలిపారు.

పంట వివరాలు..

సమితి..	హెక్టార్లు
బందుగాం	92.89
బొయిపరిగుడ	284.36
బొరిగుమ్మ	284.36
దశమంత్‌పూర్	284.36
జయపురం	132.7
కొరాపుట్	303.32
కొట్పాడ్	113.75
కుంద్రా	38
లమతాపుట్	273
లక్ష్మీపూర్	322.28
నందపూర్	511.86
నారాయణ పట్టణం	57
పొట్టంగి	322.28
సిమిలిగుడ	392.43

దశమంత్‌పూర్ సమితిలో రైతుల వేదన

(c) eenadu

సముద్ర ముఖద్వారంలో చేపల పడవ బోల్తా

బోల్తా కొట్టిన పడవను తీరానికి లొక్కొచ్చి తిప్పుతున్న మత్స్యకారులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా సున్నాపురం సమీపంలో సాగర ముఖద్వారం వద్ద శుక్రవారం ఓ మత్స్యకారుల పడవ బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మత్స్యకారులు పి.పురుషోత్తం, డి.కామయ్య స్వల్పంగా గాయపడ్డారు. పాటిసున్నాపురం, అనంతరాయపూర్ గ్రామాలకు చెందిన పురుషోత్తం, కామయ్యలు మరో పది మంది (మొత్తం పన్నెండు మంది) మత్స్యకారులు సంప్రదాయ పడవలో సాగరంలో చేపల వేటకు వెళ్లి సాయంత్రం తిరిగి వస్తున్న సమయంలో ముఖద్వారం సమీపాన అలల తాకిడికి వారి పడవ బోల్తా కొట్టింది. దీంతో సముద్రంలో పడ్డ మత్స్యకారులు కేకలు వేయడంతో సమీపంలోని తీరాన ఉన్న తోటి మత్స్యకారులు రెండు పడవల్లో హుటాహుటిన అక్కడికి చేరుకుని పన్నెండు మంది మత్స్యకారుల్ని కాపాడి తీరానికి తీసుకువచ్చారు. బోల్తా పడ్డ పడవకు తాళ్లు కట్టి తీరం వరకూ లొకొచ్చారు. సమాచారం అందుకున్న సున్నాపురం మెరైన్ ఠాణా అధికారులు తీరానికి చేరుకుని వివరాలు సేకరించారు.

ఒడిశా చోదకుడికి జపాన్‌లో అవకాశం

రాకేష్‌ను అభినందిస్తున్న కంపెనీ ప్రతినిధి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రానికి చెందిన ఓ చోదకుడికి జపాన్‌లోని ప్రముఖ కంపెనీలో కొలువు దక్కింది. కేంఝర్‌కు చెందిన రాకేష్ కుమార్ దాస్ రాష్ట్ర సర్కారు అందిస్తున్న డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఆ తరువాత జపాన్‌కు చెందిన ఓ కంపెనీలో చోదకుడిగా అవకాశం దక్కించుకున్నారు. ఈ విషయమై రాకేష్ స్పందిస్తూ జపాన్‌లోని మారుతీ కంపెనీలో కొలువు లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇందుకు తోడ్పాటు అందించిన ఒడిశా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రాకేష్ నియామకంపై రవాణా శాఖ మంత్రి బిభూతి భూషన్ జెనా, ప్రిన్సిపల్ కార్యదర్శి ఉషా పాఢి స్పందిస్తూ అభినందించారు.

నువాపడ ప్రచారంలో ఎంపీ, ఎమ్మెల్యేలు

ప్రచారంలో పాల్గొన్న ఎంపీ సప్తగిరి, ఎమ్మెల్యేలు కడం, పవిత్రలు

సిమిలిగుడ, కొరాపుట్, న్యూస్‌టుడే: నువాపడ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నిక భాజపా, బిజద, కాంగ్రెస్ పార్టీలకు సవాలుగా నిలిచింది. అక్కడ గెలుపు అన్ని రాజకీయ పార్టీలు వారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారు. ప్రస్తుతం ప్రచారాలు జోరుగా జరుగుతున్న నేపథ్యంలో ప్రచారాల్లో కొరాపుట్ ఎమ్మెల్యేలు, నేతలు కార్యకర్తలు పాల్గొంటున్నారు. కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉలక ఇటీవల ప్రచారాలు చేయడం కనిపించింది. ఆయనతోపాటు పొట్టంగి ఎమ్మెల్యే రామ్ చంద్ర కడం, లక్ష్మీపూర్ ఎమ్మెల్యే పవిత్ర శాంత, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రూపక్ తురుక్‌తో పాటు నేతలు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థి ఘసిరామ్ మాఝిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు అక్కడే తిష్ఠ వేశారు. బిజద అభ్యర్థి కోసం జిల్లా అధ్యక్షులు జీను హికాక నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యేలు రఘురామ్ పడల్, కేసీసీ బ్యాంక్ అధ్యక్షులు ఈశ్వర్ పాణిగ్రహి, నేతలు కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు.

కార్తిక ఏకాదశి.. భక్తుల సందడి

పర్లాఖెముండి: మత్స్యవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి

రాయగడలో వ్రతంలో పాల్గొన్న భక్తులు

కార్తిక శుక్లపక్ష ఏకాదశి పర్వదినాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. శనివారం ఉదయం నుంచే పలు ఆలయాల వద్ద బారులు తీరారు. వేకువ జాము నుంచి మందిరాలకు చేరుకొని ప్రత్యేక పూజలు జరిపారు. దీంతో ఆలయాల్లో భక్తుల రద్దీ ఏర్పడి సందడి వాతావరణం నెలకొంది.

– న్యూస్‌టుడే బృందం

పర్లాఖెముండిలో ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

జయపురం: ఆలయంలో పూజలందుకున్న జగన్నాథుడు, బలభద్ర, సుభద్ర

ఖరగ్‌పూర్‌లో కొత్త కోళీ రామాలయంలో...

భువనేశ్వర్‌లో ధవళేశ్వర లింగం

గంజాం స్మాష్ ప్రీమియర్ లీగ్ పోటీలు

డబుల్స్ మ్యాచులో క్రీడాకారుల ఆట

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక అంద పసర రోడ్డులో ఉన్న సత్య అన్నపూర్ణ బ్యాడ్మింటన్ అకాడమీ (సాబా)లో గంజాం స్మాష్ ప్రీమియర్ లీగ్ బ్యాడ్మింటన్ పోటీలు- 2025 శుక్రవారం రాత్రి ప్రారంభమయ్యాయి.

పులుల లెక్కింపుపై శిక్షణ శిబిరం

శిబిరంలో పాల్గొన్న అటవీ శాఖ అధికారులు, సిబ్బంది

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర అటవీ డివిజన్ ఆధ్వర్యంలో పులుల లెక్కింపుపై ప్రాంతీయ ముఖ్య కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ఆర్‌సీసీఎఫ్, బ్రహ్మపుర) కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణ శిబిరం జరిగింది. ఆర్‌సీసీఎఫ్ విశ్వనాథ్ ఎన్. ముఖ్య అతిథిగా పాల్గొనగా, బ్రహ్మపుర అటవీ అధికారి (డీఎఫ్ఓ) సన్నీ ఖొఖర్, ఏసీఎఫ్ శశ్మితా బిశ్వాళ్ అతిథులుగా పాల్గొన్నారు. సామంతియాపల్లి అటవీ రేంజ్ అధికారి మనోజ్ పాత్ర్ శిబిరంలో పాల్గొన్న వారికి పులుల లెక్కింపు ఎలా జరపాలన్న దానిపై శిక్షణ ఇచ్చారు. బ్రహ్మపుర, సామంతియాపల్లి, దిగపొహండి, ఖల్లికోట అటవీ రేంజ్‌ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి గేటు బయట కొండ చిలువ

కాపాడిన కొండ చిలువతో అటవీ శాఖ సిబ్బంది, స్నేక్ హెల్ప్‌లైన్ ప్రతినిధులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక గుసానినువాగాం ఓం విహార్‌లోని సాయి మందిరం సమీపాన శుక్రవారం రాత్రి ప్రమోద్ బెహర అనే వ్యక్తి ఇంటి గ్రిల్ గేటు బయట కొండ చిలువను వీధి ప్రజలు గుర్తించారు. సమాచారం అందుకున్న స్నేక్ హెల్ప్‌లైన్ ప్రతినిధి త్రిలోచన నాయక్ హుటాహుటిన చేరుకుని సుమారు పది అడుగుల పామును ఒడుపుగా పట్టుకుని, బ్రహ్మపుర అటవీ రేంజ్ కార్యాలయం అధికారులకు అప్పగించారు. శనివారం కొండ చిలువను అటవీ సిబ్బంది అడవుల్లో సురక్షితంగా విడిచిపెట్టారని స్నేక్ హెల్ప్‌లైన్ సమన్వయకర్త స్వాధీన్ కుమార్ సాహు మధ్యాహ్నం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

గంజాం జిల్లా, సెషన్స్ జడ్జికి స్వాగతం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా, సెషన్స్ జడ్జిగా అసాంత కుమార్ దాస్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గంజాం న్యాయవాదుల సంఘం (జీబీఏ) ప్రతినిధులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించారు. పలువురు జడ్జీలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేశారు.

నూతన జిల్లా జడ్జి అసాంత కుమార్ దాస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జీబీఏ ప్రతినిధులు

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు

ఉదయం 5 గంటలకు తొలిపూజ ధూప దీప నివేదన, హారతి. 5.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అమ్మవారి సర్వ దర్శనం. 12.30 నుంచి 1.30 వరకు మహా నైవేద్యం ఆలయం మూత. 1.30 నుంచి రాత్రి 9.00 గంటల వరకు సర్వ దర్శనం. సాయంత్రం 6.30 గంటలకు సంధ్యాహారతి.

– న్యూస్‌టుడే, రాయగడ

మార్షల్ ఆర్ట్స్‌లో జిల్లాకు 7 పతకాలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్‌లో కొరాపుట్ జిల్లాకు 7 పతకాలు లభించాయి. భువనేశ్వర్‌లో గురు, శుక్రవారాల్లో జరిగిన 20వ రాష్ట్రస్థాయి సై మార్షల్ ఆర్ట్స్ పోటీలో కొరాపుట్ జిల్లా నుంచి నలుగురు క్రీడాకారులు పాల్గొని, సత్తాచాటారు. కండ మజ్జికి స్వర్ణం, రజతం, యోగేశ్వర్ బెహెర స్వర్ణ, కృష్ణ చంద్ర నాయక్‌కు రెండు రజత, ఏకలవ్య హియాల్‌కు రెండు రజత పతకాలు సాధించారు. హనుమాన్ స్పోర్ట్స్ అండ్ అకాడమీ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ కార్యదర్శి ఎఫ్రాహిం బెహెర, పోటీల నిర్వాహకులు సుశాంత్ గుప్తా చేతుల మీదుగా విజేతలు బహుమతులు గెలుచుకున్నారు.

పతకాలు సాధించిన క్రీడాకారులు

ముగిసిన విజిలెన్స్ చైతన్య వారోత్సవాలు

బ్రహ్మపుర విజిలెన్స్ డివిజన్ ఆధ్వర్యంలో వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన అతిథులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర విజిలెన్స్ (నిమా) డివిజన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ చైతన్య వారోత్సవాలు-2025 ముగింపు సమావేశం శనివారం బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఎంసీ) మండలి సమావేశ మందిరంలో జరిగింది. అతిథులుగా దక్షిణ మండల ఐజీ నితి శేఖర్, బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం., బీఎంసీ కమిషనర్ ప్రదీప్త అరవింద్ రాజేష్, నిర్మాణ డివిజన్ ఎస్పీ ప్రదీప్ కుమార్ ప్రధాన్, ఖల్లికోట వర్సిటీ జియాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మనోజ్ కుమార్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్సును సందర్శించిన ట్రైనీ ఓఏఎస్ అధికారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: గోపబంధు అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌కు చెందిన ట్రైనీ ఓఏఎస్ అధికారులు భువనేశ్వర్‌లోని కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్సును సందర్శించారు. శుక్రవారం వీరంతా కళింగ మైదానం, హాకీ మైదానం, స్విమ్మింగ్‌పూల్, ఇండోర్ హాల్, వివిధ శిక్షణ కేంద్రాలు, షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, శిక్షణ అకాడమీ, జిమ్నాస్టిక్స్ తదితర కేంద్రాలను సందర్శించి ఆయా చోట్ల ఉన్న సౌకర్యాలు, శిక్షణ తీరు, సాధనసంపత్తి, ఇతరాలు పరిశీలించి శిక్షకులను అడిగి తెలుసుకున్నారు.

పాదయాత్రల కోసం ఉక్కు సంకల్పం

వేదికపై నవీన్, కలెక్టర్ కులకర్ణి తదితరులు

రాయగడ, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి వేడుకల్లో భాగంగా జిల్లాలో చేపట్టనున్న పాదయాత్రలు విజయవంతం చేసేందుకు అందరం ఉక్కు సంకల్పంతో కదిలిరావాలని కలెక్టర్ అశుతోష్ కులకర్ణి అన్నారు. శనివారం కలెక్టరేట్ సద్భావన సమావేశ గృహంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 8న రాయగడ, 15న గుణుపురంలో సమైక్యత పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ నవీన్ చంద్ర నాయక్, బసంత్ కుమార్ ప్రధాన్ పాల్గొన్నారు. ● ప్రతిఒక్కరిలో చైతన్యం ఉంటేనే అవినీతి నిర్మూలించగలమని కలెక్టర్ అశుతోష్ కులకర్ణి అన్నారు. శనివారం జిల్లా పరిషత్తు సమావేశ భవనంలో అవినీతి నిర్మూలన వారోత్సవాల ముగింపు సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

రహదారి మరమ్మతులు చేయించండి

ఇంజినీర్‌తో మాట్లాడుతున్న కౌన్సిలర్ విష్ణు తదితరులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం ఎంజీ రహదారి తీవ్రంగా మరమ్మతులకు గురైంది. పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని శనివారం కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో స్థానిక వ్యాపారులు శాఖ ఇంజినీర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మరో 15 రోజుల్లో రహదారులు మరమ్మతులు చేయకుంటే కార్యాలయం బయట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

ఆంధ్రా స్కూల్లో ..

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ ఆంధ్ర ఉన్నత మాధ్యమిక పాఠశాలలో శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక విశిష్ట అతిథులుగా ఆంధ్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి వి.శేషగిరి రావు. పాఠశాల టీచర్ ఇన్‌ఛార్జి డాక్టర్ కర్రి తారకేశ్వర రావు. ఆంధ్ర యువజన సంఘం ప్రముఖులు ఎం కాళిదాస్ తదితరులు హాజరై అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సైబర్ నేరాలపై చైతన్య ర్యాలీ

సైబర్ మోసాలపై చైతన్యం కలిగిస్తున్న పోలీసులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ ఠాణా ఆధ్వర్యంలో శనివారం సైబర్ నేరాలపై చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఠాణా అధికారిని మమతా పండా నేతృత్వంలో ఎస్‌డీపీఓ దేవేంద్ర మల్లిక్ తదితరులు పాల్గొన్నారు. బస్టాండ్ నుంచి అంత సమితి కార్యాలయం వరకు విద్యార్థులు, సంఘ సేవకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా కొన్ని బొమ్మల ద్వారా సైబర్ మోసాలపై చైతన్యం కలిగించారు.

డిసెంబర్ 12 నుంచి మండేయి

జయపురం, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లాలో డిసెంబర్ 12 - 14 వరకు మూడు రోజుల పాటు జిల్లా సాంస్కృతిక మహోత్సవం మండేయి ఉత్సవాలు జరగనున్నాయి. జిల్లా సాంస్కృతిక కమిటీ తరపున అదనపు పాలనాధికారి తపన్ కుమార్ ఖుంటియా అధ్యక్షతన ఉత్సవానికి సంబంధించి సమీక్షా సమావేశం జరిగింది. అన్ని శాఖల సిబ్బంది సహకరించాలని అదనపు పాలనాధికారి కోరారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

సృజనాత్మకతను గుర్తించేందుకు

వేదికపై సందీప్, చంద్రశేఖర్, లలిత్ తదితరులు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను గుర్తించేందుకు టెక్ ఫెస్ట్‌లు ఉపయోగపడతాయని పుణెలోని కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అసోసియేట్ డీన్ సందీప్ అన్నారు. శుక్రవారం గుణుపురం జీఐఈఎస్టీ వర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగం వారు ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. వర్సిటీ ఉపాధ్యక్షుడు చంద్ర ధ్వజ్ పండా, వీసీ లలిత్ మోహన్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నువాపడలో ఎమ్మెల్యే ప్రచారం

నువాపడ అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్ పాల్గొన్నారు. భాజపా అభ్యర్థిని గెలిపించాలంటూ శనివారం ఆయన నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. –న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

ఇంటింటా ప్రచారం జరుపుతున్న బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుమార్

EENADU Classifieds

AUTO | BUSINESS SERVICES | REAL ESTATE

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer @ 6L/Dist & We need Investment 5L-5Cr. Good Returns. ✆ 9908981464

PLOT FOR SALE

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94977 94677, 76608 86583.

JOBS

PEOPLE CARE

OLD AGE HOME | HUMAN RESOURCES

గమనిక

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

వర్చువల్ మాధ్యమంలో పాల్గొన్న కలెక్టర్

ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వీక్షిస్తున్న కలెక్టర్ మధుమిత, జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నూతన తహసీల్దారు కార్యాలయాలను ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి వర్చువల్ మాధ్యమంలో శనివారం ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయంలో పాలనాధికారి మధుమిత అధ్యక్షతన ఏర్పాటుచేసిన వర్చువల్ కార్యాలయాల ప్రారంభోత్సవానికి జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు, ఎమ్మెల్యే దాశరథి గమాంగ్ పాల్గొన్నారు. ● మొంథా తుపాను కారణంగా మూసివేసిన పర్యాటక కేంద్రాలకు శనివారం నుంచి అనుమతిస్తున్నామని కలెక్టర్ మధుమిత తెలిపారు.

దమన్‌జోడిలో హాకీ పోటీలు

పోటీలు ప్రారంభిస్తున్న అతిథులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దమన్‌జోడికి చెందిన నాల్కో స్పోర్ట్సు సెల్, నాల్కో సామాజిక కేంద్రాలు సంయుక్తంగా హాకీ పోటీలు నిర్వహిస్తున్నారు. అంబేడ్కర్ స్టేడియంలో ఈ పోటీలను నాల్కో కార్యనిర్వాహక సంచాలకులు నిరంజన్ సామల్ ప్రారంభించారు. జనరల్ మేనేజర్లు సంజయ్ కుమార్ పట్నాయక్, ఆనంద్ బాసు, చంద్రమోహన్ మహంతో పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ

ప్రమాణం చేస్తున్న విద్యార్థులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం విక్రమ్‌దేవ్ విశ్వవిద్యాలయంలో అధ్యాపకుల అధ్యక్షతన విద్యార్థులు శనివారం అవినీతి నిర్మూలిస్తామని ప్రమాణం చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. వర్సిటీ డైరెక్టర్, ప్రొఫెసర్ దేవీ ప్రసాద్ మిశ్ర, విజిలెన్స్ అదనపు ఎస్పీ అనంత్ ప్రసాద్ మాలిక్, న్యాయవాది శశిధర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..అన్నీ

● ఫుట్‌పాత్‌పై ఆక్రమణల తొలగింపు.. జయపురం: పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. శనివారం పోలీసులు, పురపాలిక సిబ్బంది వాటిని తొలగించారు.

● రక్తదాన శిబిరం.. సిమిలిగుడ: కొరాపుట్ సమితి దూరుగుడలో ఎలిమ్ మహావిద్యాలయంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 38 మంది రక్తదానం చేశారు.

● మూడో సెమిస్టర్ ఫలితాలు విడుదల.. ఖరగ్‌పూర్: పశ్చిమబెంగాల్ హయ్యర్ సెకండరీ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ శుక్రవారం 12వ తరగతి పరీక్షల మూడో సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసింది. విద్యార్థులు రికార్డు స్థాయిలో 93.72 శాతం ఉత్తీర్ణత సాధించారని కౌన్సిల్ ప్రకటించింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

నేటి నుంచి న్యాయవాది సంఘాల టీ 20 పోటీలు

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో స్థానిక స్టేడియంలో రాష్ట్ర స్థాయి న్యాయవాదుల టీ20 పోటీలు నవంబర్ 2 నుంచి 8 వరకు జరుగుతాయని కొరాపుట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాత కుమార్ మహాపాత్ర్ తెలిపారు. 16 జిల్లాల బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొంటారు.

కాలువలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

బీమా మండల్ (పాత చిత్రం)

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా రాయగడ సమితి జోల్లంగో పంచాయతీ పరిధిలోని బలియా సాహి గ్రామంలో కాలువ దాటుతూ వ్యక్తి గల్లంతైన విషయం తెలిసిందే. ఓడ్రాఫ్ బృందం సహాయక చర్యలు చేపట్టి, గ్రామస్థుల సహకారంతో శనివారం గ్రామానికి కిలోమీటరు దూరంలో మృతదేహాన్ని గుర్తించారు. గ్రామానికి చెందిన బీమా మండల్(46) అనే వ్యక్తి .. ఇంటి కోసం సరకులు తెచ్చేందుకు కాలువ దాటి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తూ కాలువలో తాడు సహాయంతో ఏరు దాటుతూ... ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి గల్లంతయ్యారు. ఠాణా పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పరీక్ష నిమిత్తం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు ఠాణా అధికారి కమలా చౌదరి తెలిపారు.

భార్య హత్యకేసులో ఏడేళ్ల జైలుశిక్ష

బప్పీ బింధానీ

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: భార్యను హత్య చేసిన కేసులో నిందితుడికి ఏడేళ్ల కారాగార శిక్షను బరిపద అదనపు జిల్లా, సెషన్స్ న్యాయస్థానం ఖరారు చేసింది. శుక్రవారం వెల్లడించిన తుది తీర్పునకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. బెటనటి పోలీస్‌స్టేషన్ పరిధి సితుండి గ్రామంలో మీనా కిస్కు అనే మహిళ ఫిబ్రవరి 8న హత్యకు గురయ్యారు. దీనిపై ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మీనా భర్త బప్పీ బింధాని(35)ని అరెస్టు చేశారు. వీరి మధ్య గత కొంత కాలంగా కుటుంబ కలహాలు నడుస్తున్న నేపథ్యంలో ఓ రోజు తీవ్రమైన తలనొప్పితో బాధపడిన మీనా మందులు తీసుకురావాల్సిందిగా భర్తను కోరింది. దీంతో బప్పీ ఆమెపై తీవ్రంగా దాడి చేయడంతో మృతిచెందింది. దీనికి సంబంధించి దర్యాప్తు నివేదిక పరిశీలించి, సాక్షులను విచారించిన న్యాయమూర్తి సుమాన్‌కుమార్ మిశ్ర ఈ మేరకు తీర్పునిచ్చినట్లు న్యాయస్థాన వర్గాలు వెల్లడించాయి.

పాముకాటుతో బాలికకు అస్వస్థత

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పాముకాటు వేయడంతో బాలిక అస్వస్థతకు గురైన ఘటన గజపతి జిల్లా గుసాని సమితి గురండి ఠాణా పరిధిలోని తాటిపెట్టి గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ఎస్.పూజిత(8) కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ ప్రాంతంలో ఉన్న శివాలయానికి వెళ్తున్న సమయంలో పాము కాటుకు గురైంది. కుటుంబ సభ్యులు హుటాహుటిన గురండి ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకువచ్చారు. బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

మూడు మందిరాల్లో చోరీలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లాలో ఒకే రోజు రాత్రి మూడు మందిరాల్లో దుండగులు చోరీకి పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న వీటికి సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... ఖొయిరా పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ చోట్ల ఈ దొంగతనాలు జరిగాయి. రఘుమత్‌పూర్‌లోని జగన్నాథ మందిరంలోకి చొరబడిన దుండగులు కిరీటాలను దొంగిలించారు. లక్ష్మీనారాయణ మందిరంలో రెండు బంగారం, వెండి కిరీటాలను ఎత్తుకెళ్లారు. వీటితో పాటు గందువా గ్రామంలో శివ మందిరంలో హుండీని దొంగిలించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో స్థానికులు, భక్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. వీటిపై కేసులు నమోదయ్యాయని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రిజర్వు అడవుల్లో మగ ఏనుగు కళేబరం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా ఉత్తర ఘుముసుర అటవీ డివిజన్ ఆధీనంలోని ముజాగడ అటవీ రేంజ్ పరిధిలో బాయిబలి రిజర్వు అడవుల్లో శనివారం ఉదయం ఓ మగ ఏనుగు కళేబరం కనిపించింది. సమాచారం అందుకున్న అటవీ శాఖ ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. బహుశా రెండు రోజుల కిందట ఏనుగు మృతిచెంది ఉంటుందని అనుమానిస్తున్నారు.

గంజాయి మొక్కలు సాగుచేస్తున్న ఒకరి అరెస్టు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితి కుందేయి ఠాణా పరిధిలో సమలపూర్ గ్రామంలో తన పొలంలో అక్రమంగా గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తిని ఆబ్కారీ అధికారులు శనివారం అరెస్టు చేసి, 220 మొక్కలను ధ్వంసం చేశారు. గ్రామానికి చెందిన లెమకుమార్ గండ్ సాగు చేస్తున్నట్లు సమాచారం అందుకున్న అధికారులు దాడి చేసి మొక్కలను ధ్వంసం చేసి, గండ్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.

(c) eenadu

గండం తప్పిన వేళ.. దాటొద్దు రక్షణ రేఖ..!



మొంథా తుపాను గండం గట్టెక్కింది. అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. పంట పొలాల్లో రైతులు, ఇళ్ల వద్ద మహిళలు, బడికెళ్లే పిల్లలు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటిస్తే సురక్షితంగా ఉండొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి.. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్, కలెక్టరేట్

కరెంట్‌తో ఆటలొద్దు..

భారీ వర్షాలు, ఈదురుగాలుల ప్రభావంతో జిల్లాలోని విద్యుత్తు వ్యవస్థ అతలాకుతలమైంది. ఈపీడీసీఎల్ అధికారులు తక్షణమే స్పందించి.. సరఫరా పునరుద్ధరించారు. అయినప్పటికీ వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పర్యవేక్షక ఇంజినీరు(ఎస్‌ఈ) నాగిరెడ్డి కృష్ణమూర్తి సూచించారు.

★ మహిళలు ఉతికిన దుస్తులు ఆరబెట్టేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్తు తీగలకు దూరంగా ఆరబెట్టేలా తాడు అమర్చుకోవాలి.

★ రహదారి పక్కన, పొలాల్లోని తడిసి ఉన్న విద్యుత్తు, ఇనుప స్తంభాలను తాకొద్దు. విద్యుత్తు తీగల కింద ఉన్న చెట్లనూ తాకొద్దు. విద్యుత్తు తీగలపై కొమ్మలు పడినా, చెట్లు తగులుతున్నా వెంటనే సమాచారమివ్వండి.

★ ఇంట్లోని స్విచ్ బోర్డులను తడి చేతులతో పట్టుకోవద్దు. ఫ్రిజ్, వాటర్ హీటర్, మిక్సీ గ్రైండరు వంటి విద్యుత్తు ఉపకరణాల వాడకంలో జాగ్రత్తలు అవసరం. స్విచ్ ఆపినా కొన్నిసార్లు వాటికి కరెంట్ సరఫరా అవుతుంది. అలాంటివి చూసుకోవాలి.

పొలాల్లో తెగిపడిన తీగల జోలికి పోవద్దు. సర్వీసు వైర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ పట్టుకోవద్దు. ఎక్కడైనా తీగలు పడిపోయి కనిపిస్తే వెంటనే విద్యుత్తు సిబ్బందికి తెలియజేయండి.

★ ఉరుములు, మెరుపులతో వర్షం పడుతున్నప్పుడు విద్యుత్తు ఉపకరణాలను కనెక్షన్ తీసేయాలి. లేకుంటే షార్టు సర్క్యూట్ జరిగే ప్రమాదముంది. ఒకవేళ ఎక్కడైనా సర్వీసు వైరు దెబ్బతిన్నా సమీపంలోని సిబ్బంది దృష్టికి తీసుకెళ్లండి. ఇంట్లో ఎర్త్ వైరు కచ్చితంగా ఉండేలా చూసుకోండి.

బడి దగ్గర భద్రంగా..

పాఠశాలలు మళ్లీ పునఃప్రారంభమయ్యాయి. ఈ సమయంలో యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యాశాఖ ఇప్పటికే సూచనలు చేసింది.

★ వర్షాల కారణంగా తరగతి గదుల్లోని బల్లల్లో పాములు, తేళ్లు, ఇతర కీటకాలు ఉండే అవకాశం ఉంటుంది. క్షుణ్ణంగా పరిశీలించాకే విద్యార్థులను గదుల్లోకి పంపాలి. ★ బడి ఆవరణలో శిథిల నిర్మాణాలుంటే పిల్లలు అటు వైపు వెళ్లకుండా చూడాలి. ★ స్కూల్ ఆవరణలో భవన నిర్మాణాలు జరుగుతుంటే అక్కడ తవ్విన గోతుల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి. పిల్లలు అటువైపు వెళ్లకుండా చూడాలి. కుదిరితే వాటిని పూడ్చేయాలి.

★ పాఠశాల ఆవరణలో విద్యుత్తు స్తంభాలు, తీగలు, ఇతర పరికరాలంటే పిల్లలు తాకకుండా జాగ్రత్తలు పాటించాలి. గదుల్లోనూ వేలాడుతున్న తీగలు, స్విచ్ బోర్డులను వెంటనే సరి చేయాలి.

★ మధ్యాహ్న భోజన సమయంలో స్కూల్లో కాచి వడబోసిన నీరందించాలి. పరిసరాల్లో స్థానిక సంస్థల సహకారంతో బ్లీచింగ్, దోమల మందు పిచికారీ చేసేలా చర్యలు తీసుకోవాలి.

★ బడికెళ్లాల్సిన మార్గంలో విద్యార్థులు నదులు, కాలువలు, చెరువులు దాటాల్సి ఉంటే ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వారి రాకపోకలను యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులు గమనిస్తుండాలి.

డబ్బులు వేరే నంబరుకు పంపారా..?

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

గతంలో అన్నీ నగదు చెల్లింపులే జరిగేవి. ఏ పనికైనా జేబులో సొమ్ము పెట్టుకుని వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అంతా డిజిటల్ చెల్లింపులే జరుగుతున్నాయి. మన దగ్గర డబ్బులు లేకపోయినా బ్యాంకు ఖాతాకు అనుసంధానంగా ఉన్న చరవాణి ఉంటే చాలు.. చకచకా చెల్లింపులు చేసేయొచ్చు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యూపీఐ) యాప్‌ల ద్వారా నగదు బట్వాడా జరిగిపోతోంది. ఇక్కడే చిక్కులే మొదలయ్యాయి.

★ యూపీఐ యాప్ ద్వారా పరిష్కారం కాకుంటే సంబంధిత బ్యాంకు ఖాతాదారుల సేవా కేంద్రం (కస్టమర్ సర్వీస్ సెంటర్) నంబరుకు ఫోన్ చేసి, వారికి వివరాలు అందజేయాలి. బ్యాంకు స్పందించి, తప్పుగా సొమ్ములు బదలాయింపు జరిగిన ఖాతాదారుడికి సందేశాన్ని పంపిస్తుంది.

★ అన్నింటికన్నా ముఖ్యంగా సొమ్ము బదిలీ సమయంలో బట్వాడా చేయాల్సిన ఖాతా, చరవాణి నంబర్లను ఒకటికి రెండు సార్లు సరి చూసుకోవడం ముఖ్యం.

★ టోల్ ఫ్రీ నంబరు 1930తో పాటు సైబర్ స్టేఫ్టీ యాప్, https://www.npci.org.in వెబ్‌సైట్‌లో కూడా ఫిర్యాదు చేయొచ్చు.

ఆందోళన వద్దు.. ఇలా చేద్దాం...

★ కొన్ని సార్లు పంపాల్సిన వారికి కాకుండా, వేరేవారికి సొమ్ము పంపేస్తున్నారు. ఆ సమయంలో సొమ్ము తిరిగి ఎలా రప్పించుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఆ నగదు తిరిగి పొందేందుకు అవకాశం ఉంది. అది ఎలా అంటే.. ముందుగా ఏ నంబరుకు నగదు పంపారో ఆ వివరాలు సరి చూసుకోవాలి. వాటిని నమోదు చేసుకుని, యూపీఐ యాప్ కస్టమర్ సర్వీస్ సెంటర్‌కు ఫోన్ చేసి, ఫిర్యాదు చేయాలి. తప్పుగా పంపిన వారి ఐడీ వివరాలను ఫిర్యాదుతోపాటు అందజేయాలి. వారు నగదు ఉపసంహరణ జరిగిన బ్యాంకును సంప్రదించి, సొమ్ములు తిరిగి పొందేలా సహాయం చేస్తారు.

భజగోవిందం.. జగదానందం

ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

బాలికల కోలాటం

తోటపల్లి దేవస్థానం శనివారం గోవింద నామస్మరణతో పులకించింది. కార్తిక ఏకాదశి సందర్భంగా వెంకన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఎంఆర్ నగరం పాఠశాల విద్యార్థుల కోలాటం అలరించింది. అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాన్నదానం జరిగింది. ఎస్సై పక్ర్ధీన్, సిబ్బంది భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. – న్యూస్‌టుడే, గరుగుబిల్లి

జగతిలో బాధితులను పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

కవిటి గ్రామీణం, సోంపేట, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. శనివారం ఆయన కవిటి మండలం జగతిలో గోడకూలిన ఇంటిని పరిశీలించి బాధితులను పరామర్శించారు. అనంతరం బొరివంకలో కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ● సోంపేట మండలం బెంకిలిలో పలాస ఘటనలో మరణించిన లొట్ల అఖిల్ కుటుంబాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శనివారం రాత్రి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు మరణించడం బాధాకరమని, బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. ఆయన వెంట జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు తదితరులు ఉన్నారు.

కుయ్యో..రొయ్యో..!

న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఆక్వా రంగంపై మొంథా దెబ్బ

ఆక్వా రంగానికి గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే గిట్టుబాటు ధర లేక సాగుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రొయ్యల చెరువుల్లో ఉప్పు నీటి శాతం తగ్గిపోయింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో చలిగాలులు వీస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి. చెరువుల్లోని పిల్లలు ఒత్తిడికి గురై మేత తీసుకోవడం లేదని.. నిరంతరాయంగా ఏరియేటర్లు తిప్పాల్సి వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ధరలు తగ్గుముఖం

● జిల్లాలో 3,592 ఎకరాల్లో రొయ్యల చెరువులు ఉన్నాయి. సుంకాల బాదుడుతో అమెరికా సహా వివిధ దేశాలకు ఎగుమతులు అంతగా లేక మార్కెట్‌లో ధరలు తగ్గాయి.

● ఇటీవల భారీ వర్షాలతో రొయ్యలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఆ ప్రభావం పిల్లల ఎదుగుదలపైనా పడింది. నాణ్యత లేకపోవడం.. వాతావరణ మార్పులను తట్టుకోలేక సగానికి పైగా చనిపోతున్నాయి.

● వ్యాధుల కారణంగా 10 నుంచి 15 గ్రాముల మధ్యలోనే రొయ్య ఎదుగుదల ఆగిపోతోంది.

● ఎకరాకు రూ.4 లక్షల వరకు పెట్టుబడి అవుతోందని.. రాబడి రాకపోగా నష్టాలు ఎదుర్కొంటున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిరంతరాయంగా ఏరియేటర్లు వాడాలి .. రొయ్యలు తెగుళ్ల బారిన పడకుండా ఉండాలంటే నిరంతరాయంగా ఏరియేటర్లు పని చేయాలి. భారీ వర్షాలతో చెరువుల్లో తగ్గిన ఉప్పు ద్రావణాన్ని పెంచుకోవడానికి తగిన జాగ్రత్తలు అవసరం. డీవో స్థాయి పెంచుకునేందుకు మాత్రలు వినియోగిస్తే మేలు. – వై.సత్యనారాయణ, మత్స్యశాఖ డీడీ, శ్రీకాకుళం

పనులు కావు.. పాట్లు తప్పవు

కాశీబుగ్గ - వజ్రపుకొత్తూరు రహదారి దుస్థితి

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

కాశీబుగ్గ నుంచి అక్కుపల్లి మీదుగా వజ్రపుకొత్తూరు వరకు రహదారి పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దారి పొడవునా గోతులు ఏర్పడటంతో వర్షం పడితే రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. గత ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. కూటమి ప్రభుత్వమైనా రహదారి పూర్తి చేసి తమకు మోక్షం కలిగిస్తుందేమోనని ఈ ప్రాంతీయులు ఎదురుచూస్తున్నారు.

కాశీబుగ్గ నుంచి తాళభద్ర వెళ్లే మార్గం

❖ ఎండ సమయాల్లో దుమ్ము ఎగురుతుందని, వర్షం పడితే గోతుల్లో నీరు నిలిచి రాకపోకలకు అవస్థలు పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో ప్రమాదాలకు గురవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా కాశీబుగ్గ నుంచి తాళభద్ర వరకు ఉన్న దారి పూర్తిగా పాడైంది. గోతుల్లో వర్షం నీరు నిల్వ ఉండటంతో రెండు రోజుల కిందట ఓ భారీ లారీ దిగబడి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు కూడా అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు.

ఐదేళ్లుగా నరకం..

కాశీబుగ్గ నుంచి వజ్రపుకొత్తూరు వరకు 16 కిలోమీటర్ల రహదారిని రెండు లైన్ల మార్గంగా మార్చేందుకు 2020లో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డీబీ) నిధులు రూ.18కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించి దారి పొడవునా క్రషర్, చిప్స్ వేసి పలు చోట్ల తారు వేశారు. ఎక్కువ శాతం తారు లేయర్ వేయకపోవడంతో ఆయా ప్రాంతాలు గోతులుగా తయారయ్యాయి.

చర్యలు తీసుకుంటాం

కాశీబుగ్గ-వజ్రపుకొత్తూరు రహదారి పనులు గతంలో బిల్లులు చెల్లించనందున నిలిచిపోయాయి. ఈ విషయంపై ఇప్పటికే పలాస ఎమ్మెల్యే శిరీషతో చర్చించాం. పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం.
- డి.విక్రమ్, ఇన్‌ఛార్జి జేఈ, రహదారులు, భవనాల శాఖ, పలాస

ఆహ్లాదం.. అడగొద్దు

● తీరంలో వన భోజనాలకు వచ్చే వారికి ఇక్కట్లే

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

కార్తిక మాసం సందర్భంగా వన భోజనాలకు వచ్చే వారితో తీర ప్రాంతాల్లో సందడి నెలకొంటుంది. సందర్శకులు, పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తులతో కిటకిటలాడతాయి. ఆదివారాల్లో విద్యార్థులు, యువత, పిల్లలు పెద్దఎత్తున తరలివస్తారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలిస్తే ఈసారి వారికి కష్టాలు తప్పేలా లేవు. ఇటీవల ఏర్పడిన అల్పపీడనం, మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో వరద పోటెత్తింది. ఎక్కడ చూసినా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు భారీగా పేరుకుపోయాయి. అపరిశుభ్రత పరిసరాలు అధ్వానంగా మారడంతో కాసేపు సేద తీరే అవకాశం లేదు.

బారువ బీచ్‌లో పేరుకుపోయిన చెత్త

రద్దీగా ఉండే బీచ్‌లు

వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి వద్ద శివసాగర తీరం, సోంపేట మండలం బారువ, సంతబొమ్మాళి మండలం భావనపాడు, గార మండలం కళింగపట్నం, మొగదాలపాడు, మందస మండలం రట్టి బీచ్‌లకు సమీపంలో ఎక్కువగా వన భోజనాలకు వస్తారు. సమీపంలోని గ్రామాలు, ఒడిశా ప్రాంతాల నుంచి వచ్చే సందర్శకులతో రద్దీగా ఉంటాయి.

ప్రమాద సూచికలు ఏవీ?

● సముద్ర స్నానాలకు వెళ్లే వారు లోతైన ప్రాంతాలను గుర్తించేలా సూచికలు ఏర్పాటు చేయలేదు.

● గజ ఈతగాళ్లు, రక్షణ సామగ్రి, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన సహాయక నంబర్లతో బోర్డులు అందుబాటులో లేవు.

● నిఘా కొరవడటంతో పర్యాటకుల భద్రతకు ముప్పు పొంచి ఉంది.

ఎక్కడ చూసినా చెత్తే..

● అక్కుపల్లి శివసాగర తీరం అస్తవ్యస్తంగా తయారైంది. ఇటీవల భారీ వరద సముద్రంలో కలవడంతో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు కొట్టుకొచ్చాయి. అడుగు వేయడానికి వీలు లేకుండా ఉంది.

● గతంలో తెదేపా ప్రభుత్వం సుమారు రూ.కోటి వ్యయంతో విశ్రాంతి శాలలు, రెస్టారెంట్, మరుగుదొడ్లు, పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేసింది. వైకాపా పాలనలో పట్టించుకోకపోవడంతో పూర్తిగా పాడయ్యాయి. వన భోజనాల సందర్భంగా ముందే శుభ్రత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

డీపీవో దృష్టికి తీసుకెళ్తాం.. జిల్లావ్యాప్తంగా పర్యాటకాభివృద్ధికి చర్యలు చేపట్టాం. తీర ప్రాంతాల్లో వసతుల కల్పనకు సంబంధించిన నివేదికను కలెక్టర్‌కు అందజేస్తాం. పరిసరాల అపరిశుభ్రత అంశాన్ని డీపీవో దృష్టికి తీసుకెళ్తాం. – **నారాయణరావు, జిల్లా మేనేజర్, పర్యాటక శాఖ**

మురుగు దారి తప్పింది..

మంచినీళ్లపేటలో పలు వీధుల్లో కాలువలు లేకపోవడంతో ప్రధాన రహదారులపైనే మురుగునీరు ప్రవహిస్తోంది. దీంతో పరిసరాలు అధ్వానంగా మారి దోమలకు ఆవాసాలుగా మారాయి. పలు సీసీ రోడ్లు ధ్వంసమయ్యాయి. ఈ విషయమై ఎంపీడీవో రమేశ్‌నాయుడిని వివరణ కోరగా కాలువలు, రోడ్లను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వినియోగంలోకి వచ్చేదెప్పుడో...

డీజీపురం సచివాలయ పరిధిలో ఉన్న విలేజ్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించినా నిరుపయోగంగానే ఉంది. గతంలో ఈ కేంద్రంలో సేవలందినా.. సరైన సౌకర్యాలు లేకపోవడంతో సిబ్బంది వేరే దగ్గర సేవలందిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రస్వామిని వివరణ కోరగా రూ. 4లక్షలకు సంబంధించిన బిల్లులు గుత్తేదారుకు జమకాలేదని, సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ఒరుగుతున్నా పట్టదా..?

కవిటి మండలం పుక్కళ్లపాలెం రోడ్డులో విద్యుత్తు స్తంభం కూలేందుకు సిద్ధంగా ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు మరింత ప్రమాదకరంగా మారింది. రైతులు, విద్యుత్తుశాఖ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాసరావును వివరణ కోరగా సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

గండి పూడ్చరూ..

మందస మండలం మకరజోల పరిధిలోని సంకుజోడు చెరువు ఫీడరు ఛానల్ ఇది. క్యాచ్‌మెంటు ఏరియా వర్షపు నీరు ఈ ఛానల్ ద్వారా చెరువులోకి చేరుతుంది. మొంథా తుపాను దెబ్బకు భారీ గండి పడటంతో వర్షపు నీరు చెరువులోకి చేరని పరిస్థితి నెలకొంది. దీనిపై జలవనరుల శాఖ జేఈ శ్రీనివాసరావును వివరణ కోరగా ప్రతిపాదన పంపించామని, నిధులు రాగానే తాత్కాలిక మరమ్మతులు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

రోడ్డంతా బురద... ప్రమాదం జరగదా!

సున్నాడకు వెళ్లే దారి దారుణంగా ఉంది. కేటీ రోడ్డు నుంచి సున్నాడకు వెళ్లే మార్గంలో సుమారు 100 మీటర్ల మేర గుంతలమయంగా తయారైంది. చిన్నపాటి వర్షం పడినా బురదమయమవ్వడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ డీఈఈ రవిబాబును వివరణ కోరగా గుత్తేదారుతో మాట్లాడామని, త్వరలోనే రోడ్డు నిర్మిస్తామని చెప్పారని తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

రాష్ట్రస్థాయి ఈత పోటీలకు పయనం

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళంలో గతనెల జరిగిన జిల్లా స్థాయి ఈత పోటీల్లో సత్యసాయి పాఠశాల విద్యార్థులు సత్తాచాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 3, 4 తేదీల్లో ఆంధ్రాలోని పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని డైరెక్టర్ విక్కి తెలిపారు. ఈమేరకు ఆరుగురు విద్యార్థులు శనివారం పయనమయ్యారు. ఎంపీటీసీ సభ్యుడు కె.గోపి, కోచ్ రామారావు పాల్గొన్నారు.

పల్లె అడుగుతోంది.. పండగ ఎప్పుడని..?

కొలిక్కిరాని రోడ్ల పనులు

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

బూర్జ మండలం కొల్లివలస నుంచి గుత్తావల్లి ఐదు కి.మీ. మేర రోడ్డు నిర్మాణానికి గతేడాది రూ.2.80 కోట్లకు పైగా మంజూరు చేశారు. కంకర పోసి వదిలేయడంతో వర్షాలకు రాళ్లు తేలి అడుగడుగునా గుంతలతో ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో 30 నుంచి 40 గ్రామాలకు పైగా ప్రజలు రాకపోకలు సాగిస్తారు.

● పాతపట్నం నుంచి సరాలి గ్రామానికి ఆరు కి.మీ. మేర రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేశారు. ఈ దారిలో 8 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తారు. ఏడాది గడిచినా అసంపూర్తిగా వదిలేశారు.

వైకాపా పాలనలో ఐదేళ్ల పాటు రోడ్లపై గుంతలు పూడ్చడానికి పైసా ఖర్చు చేయలేదు. ప్రజలు ప్రయాణ సమయంలో నరకం చూశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే 'పల్లె పండగ' పేరిట రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రారంభంలో వేగవంతంగా పనులు జరిగాయి. చాలావరకు పూర్తి చేసినప్పటికీ కొన్ని ఏడాది గడిచినా అసంపూర్తిగా వదిలేశారు. ఫలితంగా ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేవారు అవస్థలు పడుతున్నారు.

రాళ్లు తేలాయ్..

● జిల్లాలో రూ.488.35 కోట్ల విలువైన 1,899 రోడ్లు అసంపూర్తిగా వివిధ దశల్లో వదిలేశారు. పదుల సంఖ్యలో గ్రామాలను కలిపే అనుసంధాన మార్గాలు ఎక్కువగా ఉన్నాయి.

● గతేడాది ప్రారంభించిన పనులు పూర్తి చేయకుండా వదిలేయడంతో ఎక్కడికక్కడ రాళ్లు తేలాయి. రాకపోకలకు నరకం చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనాలు కుదుపులకు లోనై మరమ్మతులకు గురవుతున్నాయని చోదకులు వాపోతున్నారు.

రూ.106 కోట్ల మేర బకాయిలు

● చేపట్టిన పనులకు సంబంధించి రూ.300 కోట్ల వరకు బిల్లులు నమోదు చేయగా రూ.194 కోట్లకు పైగా చెల్లించారు. ● సుమారు రూ.106 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి. కొందరు చదును చేసి మట్టి, కంకర పోసి వెంటనే బిల్లులు ఆశిస్తున్నారు. ● సొమ్ము వచ్చే వరకు పనులు పూర్తి చేయడం లేదు. ఏడాది పాటు అలాగే వదిలేశారు.

ప్రారంభం కానివి 3,908 రోడ్లు

● జిల్లాలో 8,951 రహదారుల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నుంచి రూ.1,357.25 కోట్లు మంజూరు చేశారు.
● పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, సమగ్రశిక్షా, జలవనరులు, గిరిజన సంక్షేమ శాఖలకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ● రూ.237.60 కోట్లు ఖర్చు చేసి 3,087 రోడ్లు పూర్తి చేశారు. ● ఇటీవల ప్రతిపాదించిన వాటిలో పనులు ప్రారంభించనివి 3,908 రోడ్లు ఉన్నాయి.

త్వరగా పూర్తి చేస్తాం.. పల్లెపండగ కింద రోడ్ల నిర్మాణానికి సంబంధించి నిధులు ఖర్చు చేయడంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచాం. అసంపూర్తిగా వదిలేసిన నిర్మాణాలపై దృష్టి సారించి వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం.
– స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కలెక్టర్

ఈ స్వేచ్ఛ బిర్సాముండా త్యాగ ఫలితమే

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి, ఐటీడీఏ పీఓ తదితరులు

మన్యం కేఫ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర, పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి

పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: గిరిజనుల స్వేచ్ఛా స్వతంత్రాలు బిర్సాముండా పోరాట ఫలితమేనని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఈనెల 1వ తేదీ నుంచి 15 రోజుల పాటు నిర్వహిస్తున్న జన్ జాతీయ గౌరవ దినోత్సవాల్లో భాగంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన బిర్సాముండా జయంతిని శనివారం నిర్వహించారు. పార్వతీపురం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ప్రతి మండలంలోనూ ఆయన జయంతి వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. యువత బిర్సాముండాను స్ఫూర్తిగా తీసుకోవాలని, పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర, ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి కోరారు. అంతకు ముందు పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. గిరిజన సంఘ నాయకులు, గిరిజనులు, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

నాణ్యతకు ప్రామాణికం మన్యం ఉత్పత్తులు: గిరిజన ప్రాంతంలో పండే ప్రతి పంట, లభించే ప్రతి ఉత్పత్తి నాణ్యతకు ప్రామాణికంగా నిలబడతాయని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. శనివారం ఐటీడీఏ పెట్రోల్ బంకు ఆవరణలో 'మన్యం కేఫ్'ను ప్రారంభించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యలు దీన్ని నిర్వహించనున్నాయి.

అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీల్లో సెమీఫైనల్స్‌కు తన్విపత్రి

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: మంగళూరులో జరుగుతున్న మంగళూరు ఇండియా అంతర్జాతీయ ఛాలెంజ్ - 2025 బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారిణి తన్విపత్రి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచులో ఇషికా జైశ్వాల్ (యూఎస్‌ఏ)తో తన్వి తలపడనున్నట్లు రాష్ట్ర క్రీడాశాఖ శనివారం 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఉత్తమ ఆటతో సెమీఫైనల్‌కు ప్రవేశించిన తన్విని శాఖ అభినందిస్తూ.. ఫైనల్‌కు చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపింది.

తన్విపత్రి

కావలెను
సెక్యూరిటీ గార్డ్స్ : 50 No's
(నెల్లూరు ప్రముఖ హాస్పిటల్ లో పనిచేయుటకు)
జీతం:14,000+ ఉచిత వసతి
PF, ESI కలదు (డ్యూటీ 12 గం.)
గౌరి, అయ్యప్ప సొసైటీ, నెల్లూరు.
ఫోన్: 95026 86907
8247036280, 7386665282

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

ఈనాడు
పల్నాడు
ఆదివారం నవంబరు 2, 2025 5

ఫిర్యాదులొస్తే ఊరుకోం

పింఛను నగదు అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: జిల్లాలో ఎక్కడా పింఛన్లు లేకుండా సామాజిక భద్రత పింఛన్లను ఉద్యోగులు పంపిణీ చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. ఫిర్యాదులు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మండలంలోని ఐరుకాలువలో శనివారం ఇంటింటికి వెళ్లి పింఛన్ల నగదును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకటో తేదీ ఉదయం 10 గంటల్లోపే పింఛనుదారుల ఇళ్లకు సచివాలయ ఉద్యోగులు వెళ్లి నగదు అందజేయాలన్నారు. సచివాలయాలకు పిలిపిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. గత నెల పింఛన్ల పంపిణీపై వచ్చిన ఫిర్యాదులతో ఒకరిని సస్పెండ్ చేశామని, 70 మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు.

● రామాలయానికి చెందిన భూమిని వైకాపా నాయకుడు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, దాన్ని రద్దు చేయాలని.. ఎస్సీలకు ముంపునకు కారణమవుతున్న కాలువ ఆక్రమణలు తొలగించాలని గ్రామస్థులు కోరగా.. తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి, ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

తుపానుకు దెబ్బతిన్న పంటల్ని సంరక్షించుకుందాం

ఈనాడు మీతోడు

వీసీతో ఫోన్‌ఇన్ నేడు

మొంథా తుపానుకు జిల్లాలో పంటలు దెబ్బతిన్నాయి. వరి, పత్తి నేలవాలాయి. మిర్చి, అపరాలు, కూరగాయలు, ఉద్యాన పంటలు నీటిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'ఈనాడు' ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆర్.శారద జయలక్ష్మీదేవి, శాస్త్రవేత్తలు పంటల సంరక్షణకు సూచనలు తెలియజేయనున్నారు. రైతులు చేయాల్సిందల్లా కింది నంబరుకు ఫోన్ చేయడమే.

– న్యూస్‌టుడే, గుంటూరు

సమయం: ఉదయం 10 నుంచి 11 వరకు

98491 76527

తేదీ: సోమవారం (03.11.2025)

ముందుచూపు.. ముప్పును ఆపు!

దేవాలయాల్లో భద్రత చర్యలు అవసరం

నరసరావుపేట, న్యూస్‌టుడే

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాటతో భక్తులు మృతి చెందిన ఘటన అందరిని కలచివేసింది. ఆలయాల్లో ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను, భద్రత చర్యల అవసరాన్ని తెలియజేసింది. ప్రజల్లో భక్తిభావం పెరుగుతోంది. జిల్లాలో పండగలు, ఉత్సవాలు, ప్రత్యేక సందర్భాల్లో ఆలయాలకు భక్తులు ఊహించనంతగా వస్తున్నారు. అలాంటప్పుడు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా కాశీబుగ్గ లాంటి ఘటనలు జరిగే అవకాశముంది. ముందుజాగ్రత్తలే రక్షగా నిలుస్తాయి. కాశీబుగ్గ ఘటన నుంచి పాఠం నేర్చుకోవడం ద్వారా ప్రమాద రహిత ఆధ్యాత్మికతకు అవకాశం ఉంటుంది.

అమరావతిలో ఏటా నిర్వహించే రథోత్సవానికి వేలాది మంది హాజరవుతుంటారు. రథం లాగడానికి పోటీ పడుతుంటారు. మాచర్లలో చెన్నకేశవస్వామి, పిడుగురాళ్లలో ఆంజనేయస్వామి రథోత్సవాలకు భక్తులు భారీగా వస్తుంటారు.

తొలి ఏకాదశికి వినుకొండలోని కొండపై పూజలు నిర్వహించేందుకు భక్తులు భారీగా వస్తుంటారు. కొండపైకి వెళ్లే మార్గంతో పాటు ఆలయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రధాన ఆలయాలు: కోటప్పకొండ, అమరావతి, వైద, చేజర్ల, సత్రశాల

దేవాదాయ శాఖ పరిధిలోనివి: 960 (వీటిలో 440కి ఈవోలు ఉన్నారు)

దేవాదాయ శాఖ పరిధిలో లేనివి: సుమారు 4 వేలు

క్యూలైన్లో భక్తుల రద్దీ

అమరావతిలో అవస్థలే

అమరావతి: అమరేశ్వరాలయానికి కార్తిక మాసం సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు వస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే స్వామి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరుతున్నారు. ఫ్యాన్లు, తాగునీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు కృష్ణా నదిలో పుణ్య స్నానాలు చేస్తుంటారు. వరద వస్తున్నా.. ఇక్కడి పుష్కర ఘాట్ల వద్ద కనీస భద్రతా చర్యలు తీసుకోవడం లేదు. హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయలేదు. గజ ఈతగాళ్లు అందుబాటులో లేరు.

● మహాశివరాత్రి పండగకు కోటప్పకొండకు లక్షల సంఖ్యలో భక్తులు వస్తారు. కొండపైకి వెళ్లే ఘాట్ మార్గం, మెట్ల మార్గం, ప్రధాన ఆలయం వద్ద తొక్కిసలాటకు అవకాశం ఉంటుంది. అమరావతి, వైద, సత్రశాల, చేజర్ల ఆలయాలకు భక్తులు లక్షల సంఖ్యలో హాజరవుతారు.

● రాజుపాలెం మండలం దేవరంపాడులోని నేతివెంకన్నస్వామి ఆలయానికి శనివారాలు భక్తులు పోటెత్తుతారు. ఇరుకుగా ఉండే అటవీ మార్గంతో పాటు ఆలయం వద్ద తొక్కిసలాటకు అవకాశముంది. పల్నాటి పౌరుషాన్ని ప్రతిబింబించే వీరుల పండగ సందర్భంగానూ ఇదే పరిస్థితి ఉంటుంది.

ఉపాధ్యాయులు జట్టు కట్టాల్సిందే..

15 నుంచి క్రీడా పోటీల నిర్వహణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మానసిక, శారీరక దృఢత్వం, ఆరోగ్యం, ఒత్తిడిని అధిగమించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లే గురువులకూ మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో పోటీలు నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన షెడ్యూలును పాఠశాల విద్యా శాఖ విడుదల చేసింది.

వీరికే నిర్వహణ బాధ్యత.. పోటీల నిర్వహణ బాధ్యతను మండల స్థాయిలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్, ఎంఈవో-1, 2లకు అప్పగించారు. డివిజన్ స్థాయిలో డివిజన్ కోఆర్డినేటర్, డిప్యూటీ డీఈవో, జిల్లా స్థాయిలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి, డీఈవో.. రాష్ట్రస్థాయిలో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఏడీ, జేడీ (కోఆర్డినేషన్), జేడీ(ఎస్ఈఆర్-1, 2)లకు బాధ్యతలు నిర్వహిస్తారు.

ఎప్పుడంటే..
- మండల స్థాయి : ఈ నెల 15, 16 తేదీల్లో
- డివిజన్.. : 22, 23
- జిల్లా.. : 28, 29, 30
- రాష్ట్ర.. : డిసెంబరు 6, 7 లేదా 13, 14, 15

జిల్లాలో పాఠశాలలు
- ప్రాథమిక : 1215
- ప్రాథమికోన్నత : 54
- ఉన్నత : 298
- ఉపాధ్యాయుల సంఖ్య : 6,223

550 ఇళ్లు.. 280 మంది ఉద్యోగులు

వినుకొండ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లాలో మారుమూల బొల్లాపల్లి మండలంలోని నల్లమల అటవీ ప్రాంతం అంచున ఉన్న గిరిజన తండా గండిగనుమల ఉద్యోగుల ఖిల్లాగా పేరొందింది. గ్రామ ప్రజలు వ్యవసాయాధారంగా జీవించేవారు. సుమారు 50 ఏళ్ల కిందట ఓ క్రైస్తవ మిషనరీ సంస్థ సాయంతో ఇద్దరు చదువుకుని స్థిరపడటంతో వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలినవారు ఆ దిశగా అడుగులు వేశారు. ఇప్పుడు అక్కడ 550 ఇళ్లు ఉండగా 280 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులున్నారు. వారిలో సివిల్ సర్వీసెస్‌కు ఎంపికైన కె.సురేష్‌నాయక్ ఐఏఎస్ అధికారిగా దిల్లీ క్యాడర్‌లో పని చేస్తుండగా.. కోటేశ్వరరావునాయక్ ఐపీఎస్ అధికారిగా పశ్చిమ బెంగాల్‌లో ఉన్నారు. గ్రామానికి చెందిన నాగేశ్వరరావు నాయక్ మన రాష్ట్రంలో న్యాయాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. వీరితో పాటు 50 మంది వైద్యులు, 20 మంది ఉపాధ్యాయులు.. మరికొంత మంది ఆర్టీసీ, రైల్వే, ఆరోగ్య, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, సచివాలయాలు, ఇతర శాఖల్లో కొలువులు నిర్వహిస్తున్నారు. గ్రామాభివృద్ధికి ఉద్యోగుల సంఘం రిజిస్ట్రేషన్ చేయించినా పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చలేదని గ్రామ పంచాయతీ మాజీ సర్పంచి కోటనాయక్ తెలిపారు.

గండిగనుమల గ్రామం

ఇక రాజధానికి రయ్..రయ్

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే

అమరావతి రాజధానికి వెళ్లే సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పుంజుకుంది. ఈ-3 రోడ్డును పాత జాతీయ రహదారికి అనుసంధానం చేసేందుకు కేఎల్‌రావు కాలనీ వద్ద కృష్ణా పశ్చిమ డెల్టా ప్రధాన కాలువపై స్టీల్ వంతెన నిర్మించేందుకు సీఆర్‌డీఏ రూ.70 కోట్లతో పనులు ప్రారంభించింది. 128 మీటర్ల పొడవున నాలుగు లైన్లుగా డెల్టా కాలువపై నిర్మించే స్టీల్ వంతెన ప్రకాశం బ్యారేజీ నుంచి ఉండవల్లి సెంటర్‌కు వెళ్లే మార్గంలో కేఎల్‌రావు కాలనీ వద్ద రోడ్డుకు అనుసంధానం చేస్తారు. దీని పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలని సంకల్పించినట్లు సీఆర్‌డీఏ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. రాజధాని అమరావతికి వెళ్లే వాహనాలు కృష్ణా కరకట్ట మీద కాకుండా నేరుగా స్టీల్ వంతెన మీదుగా సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి వెళ్లిపోయే విధంగా వంతెన నిర్మాణం ప్రారంభించారు. ఇందుకుగాను పీడబ్ల్యూడీ వర్క్‌షాప్ వద్ద వంతెనకు సంబంధించి పిల్లర్ నిర్మాణ పనులు చేపట్టారు.

మూడు నెలల్లో పూర్తి చేయాలని సంకల్పం

డెల్టా కాలువ పక్కనే వంతెన కోసం పిల్లర్ నిర్మాణ పనులు

మరో పైవంతెనకు సన్నాహం.. ఉండవల్లి సెంటర్‌లోని కేఎల్‌రావు కాలనీ వద్ద నుంచి 16వ నంబర్ జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ మరో పైవంతెన నిర్మించేందుకు సంకల్పించారు. కేఎల్‌రావు కాలనీ నుంచి జాతీయ రహదారిని కలవాలంటే రోడ్డు మార్గంలో చెన్నై కలకత్తా రైలు మార్గంతోపాటు డెల్టా కాలువ ఉంది. వీటిపై నుంచి మరో వంతెన నిర్మాణానికి ప్రతిపాదించారు. త్వరలోనే దీని నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించనున్నట్లు సీఆర్‌డీఏ అధికారులు తెలిపారు.

వేగంగా సీడ్ యాక్సెస్ రోడ్డు పనులు

రాజధాని అమరావతిని కలిపే సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. పెనుమాక, ఉండవల్లి రైతులు రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూములు ఇవ్వడంతో పనుల్లో వేగం పుంజుకున్నాయి. ఉండవల్లిలో ఇటీవల 12.40 ఎకరాలు రోడ్డు నిర్మాణానికి రైతులు తమ భూములు ఇచ్చేందుకు అంగీకార పత్రాలను అందజేశారు. మరో 5.6 ఎకరాలు రైతుల నుంచి భూ సమీకరణ కింద తీసుకోవాల్సి ఉంది. వారితో కూడా సీఆర్‌డీఏ అధికారులు చర్చిస్తున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి అమరావతి రాజధానికి వెళ్లేవారు డెల్టా కాలువపై నిర్మించే స్టీల్ వంతెన మీదుగా నేరుగా చేరుకునే వెసులుబాటు కలుగుతుంది.

తప్పులు.. రైతులకు తిప్పలు

పెండింగులో 16,268 దరఖాస్తులు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: రైతులు అర్హత ఉండీ అన్నదాత సుఖీభవ పథకాన్ని అందుకోలేకపోయారు. కొన్ని తప్పులతో వారు ప్రభుత్వ సాయం పొందలేకపోయారు. ఈ నేపథ్యంలో కర్షకుల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. వాటిని సరిచేసి ఉన్నతాధికారులకు పంపించలేదు. దీనిపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే పెండింగ్ ఫైళ్లను సరిచేసి అన్నదాత సొమ్ము జమచేయడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. జిల్లాలో తహసీల్దార్ల లాగిన్‌లో 16,268 దరఖాస్తులు పెండింగులో ఉన్నట్లు రెవెన్యూ శాఖ తెలిపింది. పట్టాదారు పాస్ పుస్తకాలకు ఆధార్ లింక్ చేసుకోకపోవడం, వెబ్‌ల్యాండ్‌లో తప్పులు, ఆధార్ సీడింగ్ తదితర సమస్యలతో చాలా మందికి అన్నదాత సుఖీభవ నిధులు జమ కాలేదు. వీటిని త్వరగా సరిచేసి పంపించాలని ఆ శాఖ సూచించింది.

పుర కార్మికులకు ఆర్థిక భరోసా

వినుకొండ, సత్తెనపల్లి, న్యూస్‌టుడే: తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పట్టణాలను పరిశుభ్రంగా మార్చే పారిశుద్ధ్య కార్మికులకు భరోసా కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఆప్కాస్ పరిధిలోని ఒప్పంద, పొరుగు సేవల కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు యాక్సిస్ బ్యాంకు ముందుకు రావడంతో ప్రభుత్వం సమ్మతించింది.

➻ పురపాలక శాఖ యాక్సిస్ బ్యాంకుతో ఎంవోయూ కుదుర్చుకోవడంతో కార్మికుల కార్మికుల జీతభత్యాలను ఆ బ్యాంకు నుంచే చెల్లిస్తున్నారు. ఇప్పటివరకు వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాల్ని ఇందులోకి మార్చారు. దీనిపై ఆయా పురపాలక సంఘాల కార్యాలయాల్లో కార్మికులకు అధికారులు, బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించారు.

విధుల్లో పారిశుద్ధ్య కార్మికులు

ప్రయోజనాలు ఇలా..

❖ కార్మికులకు రూ.4 లక్షల వరకు బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తారు. ❖ కార్మికులు సహజ మరణానికి పురపాలిక రూ.2 లక్షలు ఇస్తుండగా.. ఇప్పుడు బ్యాంకు మరో రూ.2 లక్షలు ఇవ్వనుంది. ❖ ఉద్యోగం చేస్తూ చనిపోతే.. ఆ కుటుంబాల్లోని పిల్లల చదువుకు ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున ఇద్దరికి రూ.8 లక్షలు అందిస్తారు. ❖ ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.20 లక్షల పరిహారం అందజేస్తారు.

పట్టణం	నరసరావుపేట	చిలకలూరిపేట	వినుకొండ	సత్తెనపల్లి	మాచర్ల	పిడుగురాళ్ల
కార్మికులు	303	300	250	136	98	96

కొండవీడు ఘాట్‌రోడ్డు మూసివేత

యడ్లపాడు, న్యూస్‌టుడే: జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణప్రియ శనివారం కొండవీడును సందర్శించారు. తుపాను ప్రభావంతో ఇటీవల ఘాట్‌రోడ్డులో పడ్డ కొండచరియల తొలగింపు పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండలపై నుంచి ఘాట్‌రోడ్డులోకి ఊటనీరుతో బండరాళ్లు జారిపడే ప్రమాదం పొంచి ఉందన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఆది, సోమవారాల్లో ఘాట్‌రోడ్డును మూసివేస్తున్నట్లు తెలిపారు. అప్పటి వరకు పర్యాటకులు కొండవీడు సందర్శనకు రావద్దని కోరారు.

జ్వరాల విజృంభణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పారిశుద్ధ్యం క్షీణించడం, దోమల బెడద పెరగడం, వాతావరణ మార్పులతో జ్వరాలు విజృంభిస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరంతో పలువురు ఆసుపత్రులకు వస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు జ్వర పీడితుల తాకిడి ఎక్కువైంది. కాలానుగుణ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

● సత్తెనపల్లి ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు రోజూ 450 నుంచి 500 మంది వరకు వస్తుంటారు. మొన్నటి వరకు జ్వరాల కేసులు తక్కువగా ఉండేవి. ఇప్పుడు 80 నుంచి 110 మంది వరకు జ్వర పీడితులు వస్తున్నారు. చిలకలూరిపేట, నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ 30 నుంచి 40 శాతం మంది బాధితులు పెరిగారు. పీహెచ్‌సీల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఆర్ఎంపీల వద్ద పలువురు చికిత్స పొందుతున్నారు.

వర్షాలతో క్షీణించిన పారిశుద్ధ్యం

సత్తెనపల్లి వైద్యశాలలో జ్వర పీడితులు

ఇంట్లో ఒకరికి జలుబు, దగ్గు, జ్వరం వస్తే అందరికీ వ్యాప్తి చెందుతోంది. ఇలా ఒక్కో ఇంట్లో ఇద్దరు, ముగ్గురు బాధపడుతున్నారు. చిన్నారులు, గర్భిణుల్లోనూ జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉంది. ● ఈ ఏడాది ఇప్పటివరకు 39 డెంగీ కేసులు నమోదయ్యాయి. వర్షాలతో డెంగీ కేసులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

● వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం, సమతుల ఆహారం తీసుకోవడం, జ్వర లక్షణాలు కనిపించగానే పరీక్ష చేయించుకుని చికిత్స పొందడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ రవి సూచించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలను సమన్వయం చేసుకుని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తామని తెలిపారు.

డెలివరీ బాయ్.. మెరిశాడోయ్

అండర్-19 ఆసియన్ క్రీడల కబడ్డీ విజేత

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: ఖర్చుల కోసం పార్ట్‌టైం డెలివరీ బాయ్‌గా చేస్తూ అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్నాడు గద్దె హరీశ్. అక్టోబరు 19 నుంచి 23వ తేదీ వరకు బహ్రెయిన్లో జరిగిన ఆసియా క్రీడల్లో అండర్-19 కబడ్డీ భారత్ జట్టు తరఫున ఆడి బంగారు పతకం సాధించాడు. ప్రకాశం జిల్లా త్రిపురాంతకానికి చెందిన ఇతను నరసరావుపేటలోని కళాశాలలో దూరవిద్య ఇంటర్ చదువుతున్నారు. జట్టులో చోటు సాధించడం వెనుక ఎంతో కృషి దాగి ఉందని చెబుతున్నాడు.

గద్దె హరీశ్

ఇలా మొదలైంది.. ఏడో తరగతి చదువుతున్నప్పుడు కబడ్డీ జట్టులో ఒకరు తక్కువయ్యారని.. ఎవరైనా రావాలని శిక్షకుడు అనడంతో మొదటిసారిగా కూత మొదలు పెట్టాడు. కబడ్డీ బాగా ఆడుతున్నాడని గుర్తించిన శిక్షకుడు తొమ్మిదో తరగతి పూర్తయ్యాక విజయవాడ శిక్షణ కేంద్రంలో చేర్పించడంతో దశ మారింది. పలు రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నీల్లో ఆడటం ద్వారా అండర్-19 కబడ్డీ జట్టులో చోటు కోసం హరియాణాలో జరిగిన ఎంపిక పోటీల్లో రాణించాడు. అమ్మానాన్నలు వ్యవసాయం చేస్తుంటాడు. కబడ్డీ కోసం చదువు ఆపేసి దూరవిద్యలో పది చదువుతానని చెబితే తల్లిదండ్రులు అంగీకరించారు. ఖర్చుల కోసం అమ్మానాన్నలపై ఆధారపడకుండా గుంటూరులో ఉంటూ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. 2016 నుంచి నాలుగు జాతీయస్థాయి, ఖేలో ఇండియా పోటీల్లో ఆడి పలు పతకాలు సాధించాడు. మొదటిసారిగా ఆసియన్ క్రీడల్లో మెరిశాడు. 'నాలో ప్రతిభను మొదట గుర్తించింది కోచ్ సురేశ్‌కుమార్ అని, తర్వాత ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీకాంత్ సహకారంతో ఆసియన్ క్రీడల్లో ఆడగలిగానని.. జూనియర్ వరల్డ్ కప్‌లో చోటు సాధించడం లక్ష్యంగా అడుగులు వేస్తున్నాను' అని హరీశ్ చెబుతున్నాడు.

10 క్రస్టుగేట్లు ఎత్తివేత

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: ఎగువ కృష్ణా పరీవాహక ప్రాంతం నుంచి వరద చేరిక పెరగడంతో శనివారం సాగర్ 10 క్రస్టుగేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. శ్రీశైలం నుంచి 1,17,860 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దిగువకు 80,790 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 33,982, కుడి కాలువకు 3088 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయ నీటిమట్టం 589.80 అడుగులకు చేరింది. ఇది 311.4474 టీఎంసీలకు సమానం.

యాప్‌లో నమోదుకండి.. మద్దతు ధర పొందండి

సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయాలకు అవకాశం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

భారత పత్తి సంస్థ (సీసీఐ) ఆధ్వర్యంలో నడిచే కొనుగోలు కేంద్రాల్లో దళారులు, వ్యాపారుల హవా ఎక్కువగా ఉంటుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు సీసీఐ కేంద్రాలను అక్రమాలకు అడ్డాలుగా మార్చారు. దళారులతో రైతులకు అన్యాయం జరుగుతున్నట్లు గుర్తించిన సీసీఐ.. వారిని నియంత్రించేందుకు కపాస్ కిసాన్ యాప్‌ను రూపొందించింది. కనీస మద్దతు ధరకు సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయించేందుకు రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో వివరాలు నమోదుచేయించుకోవాల్సి ఉంటుంది. అవగాహన లేని రైతులకు రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే) సిబ్బంది సహాయం చేస్తారు.

జిల్లాలో సాగు విస్తీర్ణం : 2.27 లక్షల ఎకరాలు

కనీస మద్దతు ధరలు క్వింటాకు.. పొడవు పింజ : రూ.8,110; మధ్యస్థ పింజ : రూ.7,710

రైతుల సందేహాల నివృత్తికి కాల్ సెంటర్ నంబరు 76599 54529

కపాస్ కిసాన్ యాప్‌లో వివరాల నమోదుపై పత్తి రైతులకు అవగాహన కల్పించే చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు తెలిపారు.

నమోదు ఇలా.. ❖ జిల్లాలో పత్తి పండించిన రైతులందరూ కపాస్ కిసాన్ యాప్‌ను చరవాణిలో డౌన్‌లోడ్ చేసుకోవాలి. ❖ అధికారుల వద్ద పంట నమోదు సమయంలో ఇచ్చిన చరవాణి నంబరు ఆధారంగా ఓటీపీతో లాగిన్ అవ్వాలి. ❖ ఆ తర్వాత రైతు పేరు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, పట్టాదారు పాస్ పుస్తకం నంబరు, పత్తి సాగు చేసిన విస్తీర్ణం తదితర వివరాలు నమోదు చేయాలి. ❖ ఏ కేంద్రంలో, ఎప్పుడు విక్రయిస్తారో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి.

రాయితీ సిలిండర్ పక్కదారి

వాణిజ్య అవసరాలకు వినియోగం

నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

గృహావసరాలకు వినియోగించాల్సిన రాయితీ గ్యాస్ సిలిండర్లు నల్లబజారుకు తరలుతున్నాయి. సరఫరాదారులు, డెలివరీ బాయ్‌లతో దుకాణదారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. వీటి దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన అధికారులు మామూళ్లు తీసుకుని పట్టించుకోనందున ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది.

❖ కొందరు సరఫరాదారులుమూడు నెలల పైబడి ఒకే సిలిండర్ వినియోగించే కుటుంబాల వివరాలు సేకరించి వారి పేరిట బుక్ చేసి అడ్డదారిలో రూ.250 నుంచి రూ.350కి అదనంగా విక్రయిస్తున్నారు.

➻ వంట గ్యాస్ సిలిండర్ తాను బుక్ చేయకపోయినా చేసినట్లు చరవాణికి సంక్షిప్త సందేశం వచ్చిందని.. దీనిపై సరఫరాదారును ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని పిడుగురాళ్ల, నరసరావుపేట, మాచవరంలో పలువురు అధికారులకు ఫిర్యాదు చేశారు.

➻ సత్తెనపల్లిలో ఎనిమిది నెలల్లో రెండు హోటళ్లు, ఒక రెస్టారెంట్‌లో గృహావసరాలకు వినియోగించే సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు విజిలెన్స్, పౌరసరఫరాల శాఖల అధికారులు గుర్తించి పట్టుకున్నారు. 6-ఏ కేసులు నమోదు చేశారు. చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, క్రోసూరులోనూ అక్రమంగా వినియోగిస్తున్న సిలిండర్లను అధికారులు పట్టుకున్నారు.

జిల్లాలో ఇలా..
- సాధారణ కనెక్షన్లు : 6,74,858
- దీపం : 1,85,316
- ఉజ్వల : 19,363
- సీఎస్ఆర్ : 23,907
- గ్యాస్ ఏజెన్సీలు : 51
- ప్రతినెలా వినియోగం : సుమారు 2.75 లక్షల సిలిండర్లు

ధరల్లో తేడాతోనే..

గృహావసరాలకు వినియోగించే 14.2 కేజీల సిలిండర్లను ప్రభుత్వం రాయితీపై రూ.877.50కి అందజేస్తుంది. ఇంటి వద్దకు డెలివరీ చేస్తే అదనంగా కొంత నగదు తీసుకుంటున్నారు. 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధర రూ.1780 వరకు ఉంటుంది. కేవలం ఐదు కేజీల వ్యత్యాసానికి అదనంగా రూ.900 నుంచి రూ.వెయ్యి వరకు ఖర్చు చేయాల్సి ఉండటంతో దుకాణదారులు గృహావసరాల సిలిండర్లను అక్రమ మార్గంలో పొంది వినియోగిస్తున్నారు.

పట్టుకున్న వంట గ్యాస్ సిలిండర్లతో అధికారులు

➻ గృహావసరాలకు వినియోగించాల్సిన రాయితీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రసాద్ తెలిపారు. దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి అక్రమాలకు కళ్లెం వేస్తామని వివరించారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80085 10541

గుమ్మనంపాడు సర్పంచి చెక్‌పవర్ రద్దు

బొల్లాపల్లి, వినుకొండ, న్యూస్‌టుడే: బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడు సర్పంచి నిమ్మల వెంకాయమ్మ చెక్‌పవర్ మూడు నెలలపాటు రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి యస్‌వీ నాగేశ్వర్‌నాయక్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు ఆరికట్ల వాసుదేవరరెడ్డి పంచాయతీ నిధులు సుమారు రూ.1.14కోట్లు దుర్వినియోగం అయినట్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. విచారణలో సర్పంచ్ తన పాలనలో సుమారు రూ.50.16 లక్షలు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారించి వచ్చే ఏడాది జనవరి 31 వరకు చెక్‌పవర్ నిలుపుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. సర్పంచ్ స్థానంలో ఆ బాధ్యతలను ఉపసర్పంచికి అప్పగించారు. దీనిపై ఏడు రోజుల్లో జిల్లా కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని సర్పంచ్‌కి అవకాశం కల్పించారు.

91.9 FM Vijayawada
ఈఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాణి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా చీజ్	ఉ. 10 - మ. 2
ఈనాడు అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

బాలికలకు కంప్యూటర్ కోర్సులు నేర్పించండి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: గిరిజన వసతిగృహాల్లో విద్యార్థినులకు నైపుణ్య శిక్షణలో భాగంగా కంప్యూటర్ కోర్సులు నేర్పించాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. బిర్సాముండా జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన కలెక్టర్ వసతిగృహాన్ని పరిశీలించారు. మెస్, ఆర్వోప్లాంట్, వంటగదిని తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులకు వసతితో పాటు, పోటీ ప్రపంచంలో రాణించి ఉద్యోగాలు సాధించేలా నైపుణ్యశిక్షణ ఇవ్వాలన్నారు. బాల్యవివాహాలు చేసుకోకుండా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని ఎదగాలన్నారు.

రైతుకు అభయం.. ప్రకృతి వ్యవసాయం

మాట్లాడుతున్న డీఏవో జగ్గారావు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించి రైతులు సాగు చేసిన పత్తి, వరి పొలాలు తుపాను ప్రభావానికి చాలా మేర తట్టుకుని నిలబడ్డాయని జిల్లా వ్యవసాయాధికారి ఎం. జగ్గారావు తెలిపారు. పట్టణంలోని జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో శనివారం పంట సాగుపై ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. డీఏవో మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావంతో పెదకూరపాడు, చిలకలూరిపేట, అమరావతి మండలాల్లో ఎక్కువగా ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయన్నారు. జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ మధుమోహన్ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరిస్తే ఖర్చు తగ్గి లాభాలు పెరుగుతాయన్నారు. ఈ విధానంలో సాగు చేసే రైతుల వివరాలను ఉర్వియాప్‌లో అప్‌లోడ్ చేయాలని, తద్వారా రైతులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రాజెక్టు మేనేజరు కె.అమలకుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన వనరులు ప్రతి మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజరు ప్రేమ్‌రాజ్, సైదయ్య, నందనకుమార్, సౌజన్య, మేరీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధువరులకు సువర్ణావకాశం
నేడు, రేపు అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధువరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవివాహిత వధువరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (2 & 3 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధువరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.
మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062.

రాజమండ్రిలో ప్రముఖ సంస్థకు కాంట్రాక్టుకు తిరిగిన 2022 Sept మోడల్, కండీషన్‌లో గల Bolero-Neo (నియో), N4 వెహికల్స్ 20 మొత్తంగా/ విడివిడిగా అమ్మబడును. సం.ప్ర: 96761 44027.

గుంటూరు జెకెసి కాలేజీ క్యాంపస్ నందు 2008 చార్వలేట్ టవేరా కారు డీజిల్ అమ్మబడును.: 96000/- Last Date: 15/11/2025. 91338 86604.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464.

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

BUILDING CONSTRUCTION

MARBLES & GRANITES

కోటి గ్రానైట్స్: న్యూస్టాక్, ఎక్స్‌పోర్ట్ ఫినిష్, బల్క్ స్టాక్ గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక డిస్కౌంట్ సాయిబాబా రోడ్, గుంటూరు. 94402 49796.

WATER PROOFING

బాత్‌రూమ్‌లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజినైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

EDUCATION

SPOKEN ENGLISH

చాలెంజ్! ఇంగ్లీషు 26రోజులలో 26గల్ల ద్వారా మాట్లాడండి. రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు వాట్సప్ ద్వారా హాజరుకండి. ప్రామాణిక, 10/4అరండల్‌పేట, గుంటూరు. ✆: 94405 39029.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కబోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEST CONTROL

చెదపురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ ISOసంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆ 9030509880, 7702127789.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil - type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

రైస్ మిల్లు అమ్మబడును

పిడుగురాళ్ళ పోలీస్ స్టేషన్ దగ్గరలో పిల్లుట్ల మెయిన్ రోడ్డు తూర్పుఫేస్‌లో వున్న 6 సెంట్లలో కట్టుబడి చేసిన నాయుడు గారు రైస్‌మిల్లు అమ్మబడును. (50 ఇయర్స్ ఓల్డ్) రైస్ మిల్లు డిమాలిష్ చేసుకొని కమర్షియల్ కాంప్లెక్స్ గాని హాస్పిటల్ గాని కట్టుకొనుటకు అనుకూలం.
ఫోన్ నెం: 9440820434 మరియు 9492768117

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677.

REAL ESTATE

GENERAL

CRDA అప్రూవ్డ్‌తో గుంటూరు అమరావతి, విజయవాడ గేటెడ్ కమ్యూనిటి ఓపెన్ ప్లాట్స్, ఇండిపెండెంట్ హౌసెస్ బ్యాంక్‌లోన్ కలదు. ✆ 83176 90776.

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర॥ 8919562183.

FLAT FOR SALE

BAPATLA

బాపట్ల, నరాలశెట్టివారిపాలెం; కొత్త అపార్ట్‌మెంట్ అమ్మకం - 2వ ఫ్లోర్; కార్పెట్ ఏరియా-900 Sft, కార్ పార్కింగ్; ఈస్ట్ ఫేసింగ్. ✆ 94415 03970.

BRODIPET

గుంటూరు, 6/18బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ నార్త్‌ఫేస్ 100%వాస్తు ప్రతి ఫ్లోర్ 2000sft పుల్లీ ఫర్నిచర్డ్ 1st & 5th ఫ్లోర్స్ అమ్మబడును. సంప్ర. 9396272999, 9248713999.

INNER RING ROAD

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు, YSR బొమ్మదగ్గర ఇండస్ హార్మోని, 5వ ఫ్లోర్, 502, 3BHK, 1500Sft, వెస్ట్‌ఫేస్, ఫ్లాట్ అమ్మకానికి కలదు. 6304046369.

GENERAL

Sathya Classic Apartment, FlatNo:101, East Facing, 3BHK, (1345Sq Feet Around), 6/19 Brodipeta, Guntur. Land mark Near Ragha vendra Swamy Temple. ✆:97422 58945, 94404 34223.

విజయవాడ పోరంకిలో బందరురోడ్‌కి 100మీ॥ న్యూ అపార్ట్‌మెంట్ పార్కింగ్ + 5Nos 3BHK ఫ్లాట్స్ మొత్తం బిల్డింగ్ అమ్మకం ✆ 98851 56973.

గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ ఆక్యూపై 3BHK 2300Sft డ్యూప్లెక్స్ ఈస్ట్ ఫేసింగ్ అమ్మకం. సంప్ర: 94909 60449.

గుంటూరు మల్లికార్జునపురం హరిహర ఎంక్లేవ్ నందు 3BHK (2900 Sft) నార్త్ ఫేస్, ఫుల్ ఫినిష్డ్, 5 ఫ్లోర్స్, 5 ఫ్లాట్స్ అమ్మకం. ✆ 93915 11135.

గుంటూరు, ఉద్యోగనగర్, మెయిన్ రోడ్డుకి దగ్గర బృందావన్ ఫార్చ్యూన్, 3 ఫ్లోర్, 2 BHK, 1200 S.Ft., వెస్ట్‌ఫేస్, కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 8465986377.

గుంటూరు స్తంభాలగరువు Licకాలనీ 2లైన్ శ్రీ రాధాకృష్ణటవర్స్ 2BHK Sft1250 ఈస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. 9491942233.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ గోరంట్ల సాయిసౌదా అపార్ట్‌మెంట్ రోడ్డు 1400 sft 2bhk 215చ॥గ॥ 2కార్ల పార్కింగ్ బ్యాంక్ లోన్ గృహప్రవేశానికి సిద్ధం. 98495 10021.

గుంటూరు, అమరావతిరోడ్, హిందూ ఫార్మసీ కాలేజీవెనుక, కొండయ్య కాలనీ, 2వ లైనులో 60 చ.గ.లోని 1BHK ఇండిపెండెంట్ హౌస్. అమ్మబడును. 9849920533.

ARUNDELPETA

గుంటూరు, 16/2 అరండల్‌పేట, మెయిన్ రోడ్డుకి దగ్గరలో నార్త్‌ఫేస్ 123చ॥గ॥ (60'X18.3) ఇల్లు అమ్మకం సుమారు Rs.2.10 Lakhs. 98661 21632.

CHUTTUGUNTA

గుంటూరు, చుట్టుగుంట, లక్ష్మీనగర్ 3వ లైన్‌లో 102 చ॥గ॥, 3 పోర్షన్స్, డాబా, ఈస్ట్ ఫేస్ ఇల్లు అమ్మకానికి కలదు. 85198 97706.

KOTHAPETA

కొత్తపేట, కుర్గర్ హాస్పిటల్ రోడ్డు, లీలా కార్తికేయ ఎదురు 180 చ॥గ॥, నార్త్ ఈస్ట్ ఫేస్, పాత ఇల్లు అమ్మకం. 98669 10045, 92811 82204.

INNER RING ROAD

NANDURI's Infrra Triplex Villas for sale at 4th line ESR Nagar, Inner Ring Road, Guntur. Contact: 9090919126, 8520001199.

TENALI

తెనాలి ఐతానగర్ గొలిడొంక వాటర్ ప్లాంట్ రోడ్‌లో 147 గ॥లోని ఇండిపెండెంట్ హౌసెస్-2 అమ్మకం. ఉత్తరం ఫేసు, 100% వాస్తు. ✆ 91333 91224.

తెనాలి బోస్‌రోడ్ పెమ్మసాని థియేటర్ ఎదురుగా 97 గజాలలోని G+3 కమర్షియల్ హౌస్ (2కోట్లు) అమ్మబడును. రెంట్స్ వస్తున్నాయి. ✆ 88857 78194.

GENERAL

SVN colony 8th lane, Guntur D-64 North face Indipendent House (70x50) for sale. 99893 00250, 93475 36222.

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

గుంటూరు, మారుతీనగర్ ఆర్చ్ నుండి వెళ్లే మె రోడ్డులో రింగ్‌రోడ్డు దగ్గరగా, 24k అద్దె వచ్చు సౌత్ ఇల్లు 40'x80'=355 చ.గ. (గ॥ 75000) 94402 08170.

గుంటూరు, నెహ్రూనగర్, 2వ లైన్, 160 చ॥గ॥, నార్త్ ఫేస్, G+1, నెలకి 20 వేలు అద్దె వచ్చుచున్న ఇల్లు అమ్మకం. నో బ్రోకర్స్. 83175 83065.

వెంగళాయపాలెంలో సాయిబాబా గుడి వెనుక 203 చదరపు గజములలో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 99660 27658, 80967 00746.

గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ నందు నూతనంగా నిర్మిస్తున్న 3 అంతస్థుల విల్లాస్ అమ్మకంనకు కలవు. సం॥ 90909 19126.

పొన్నూరు రోడ్డు, ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్‌కు 200 మీ॥ దూరంలో ఈస్ట్‌ఫేస్ 100 అ॥ రోడ్డుతో 272 గ॥ల, 2 ఫ్లోర్ ఇల్లు అమ్మకం. అద్దె 45000 వచ్చును. 63027 27534.

గుంటూరు పండరీపురం 4వ లైన్‌లో 30 వేలు అద్దె వచ్చు మూడంతస్థుల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకంనకు కలదు. వివరాలకు సం॥ సెల్. 89852 97643.

గుంటూరు లక్ష్మీపురం 3వలైన్ UBI దగ్గర 236 చ॥గ॥ 5ఫ్లోర్‌ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్5185 చ॥అ॥ 3BHK) ఫ్లోర్ వైజ్ / పూర్తి బిల్డింగ్ అమ్మకము. ✆ 88866 77515.

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ॥గ॥, RCC G+F బిల్డింగ్ అమ్మబడును. బ్యాంకు లోన్ వచ్చును. అద్దెలు రూ:25,000/-. 63018 95461, 89787 51714.

వెంగళాయపాలెంలో సాయిబాబాగుడి వెనుక 203 చదరపు గజములలో ఉన్న ఇల్లు అమ్మకమునకు కలదు ✆ 99660 27658, 80967 00746.

గుంటూరు సిటీ పొన్నూరు రోడ్ కరెంట్ ఆఫీసు ఎదురు బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్ ప్రక్కన 2BHK G+1, ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మబడును. 97040 49199.

గుంటూరు సిటీ SVNకాలనీ నందన వనంలో 466గ॥ ఇల్లు పడమర, దక్షిణం రోడ్లతో అమ్మకానికి కలదు. నోబ్రోకర్స్, డైరెక్ట్ 9849502430, 8341342696.

LAND FOR SALE

GENERAL

వినుకొండలో సెంటు 40వేలు, 55వేలు. 2 1/2సెంట్లు (133చ॥గ) లక్షమాత్రమే. 11సెంట్లు 38లకాడ మొక్కలతో 6 లక్షలు. క్లబ్ హౌస్ రిసార్ట్స్‌తో. 9032063116.

450 ఎకరాల్లో ★అవకాడో ★ పామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6లక్షలకే ★5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455.

6.4 ఎకరాలు అమ్మకం. సంతగుడిపాడు, రొంపిచర్ల మండలం. ఎకరం 16 లక్షలు. Contact: 87903 01586 / 63009 92445.

For sale of 40x60 rectangular 267 Sq Yards west facing cornor bit with South Road also at Venkataramana Colony, Guntur ✆ 9440074770.

గుంటూరు, సిద్ధార్థనగర్, శుభమ్ ఎదురు లైన్ ప్రైమ్ ఏరియా, క్లియర్ టైటిల్, నార్త్ ఫేస్ 41'x62' =280 చ॥గ॥ రూ.1 లక్ష/గ॥. 94402 08170.

సత్తెనపల్లి టౌన్ పరిధిలో నరసరావుపేట రోడ్ ఆనుకొని బైపాస్‌రోడ్ ప్రక్కన పడమర, ఉత్తరంలో 18x63 అ॥ కమర్షియల్ కాంప్లెక్స్‌కు అనువైన స్థలం అమ్మబడును ✆ 94405 76271.

చీరాల ILTD కాలనీ, 148 చ॥గ॥ ప్లాట్, కళ్యాణ మండపం రోడ్డులో అమ్మకంనకు కలదు. పూర్తి వివరాల కొరకు సంప్రదించండి. మూర్తి ✆ 99592 26383.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

గుంటూరు వికాస్‌నగర్ 1వ లైనులో 330 చ॥గ॥ ఇండ్ల స్థలం (పడమర పేసింగ్) అమ్మకమునకు కలదు. ఆసక్తిగలవారు సంప్రదించగరు. ✆98855 55888.

గుంటూరు మహాత్మాగాంధి ఇన్నర్ రింగ్‌రోడ్ ఫేస్-1 ఏరియాలో ఇండ్ల మధ్యలో 121 గజాలు స్థలం అమ్మకంనకు కలదు. సం॥ సెల్: 94949 64459.

పాత పొన్నూరు వీరాంజనేయ నగర్ అప్రూవ్డ్ లేఅవుట్ LP. No: 144/87 W/F, 325 + 255= 580గ॥ అమ్మకం ✆ 94409 47645, 82478 25050.

గుంటూరు జిల్లా పేరేచర్ల జంక్షన్ దగ్గర సుభాష్‌చంద్రబోస్ కళ్యాణ మండపం రోడ్డు 460 చ॥గజాల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: ✆: 62815 56902.

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామంలో 33 అడుగుల R&B రోడ్, పడమర పేసింగ్‌తో 19సెంట్ల స్థలము అమ్మకం. సెంటు 9 లక్షలు. ✆ 82475 88099.

అమరావతి AP రాజధానిలో శాఖమూరు ప్లాటు 250 గజాలు పడమర ప్లాటు నెం. 15-133-582 -1273-29-B1 అమ్మబడును. Ph: 90567 89919.

PLOT FOR SALE

ARAKU/PADERU

గ్లోబల్ డేటాహబ్ & AP ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న వైజాగ్-అరకురోడ్డులో VMRDA, DTCP & ఫామ్‌ల్యాండ్ ప్లాట్లు అందుబాటు ధరలో 9676049978.

BRODIPET

165చ॥గ॥ తూర్పు ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. బ్రాడీపేట 1/19 వలైన్, గుంటూరు. Cont: 94402 41440.

MANGALAGIRI

మంగళగిరి Delight దాబా ప్రక్కన సందులో 221చ॥గ॥, నార్త్‌ఫేస్ ఖాళీ స్థలము అమ్మకం. ఇల్లు/గోడౌన్స్కు అనుకూలము. 79894 27931, 98490 73671.

REPALLE

10 సెంట్లు మరియు 05 సెంట్లు స్థలం అమ్మబడును
(45x96) తూర్పు ఫేసింగ్, 18 అడుగుల రోడ్, రేపల్లె రుచులు హోటల్ ప్రక్కన, రేపల్లెపట్నం నుంచి పెనుమూడి వెళ్ళే రోడ్డు.
✆ 9505885993 9393107955

GENERAL

Guntur to Vijayawada Nagarjuna University Highway 3rd Bit 550 Sq.Yds. Sekhar Babu ✆ 9440337476, 9948862363.

GUNTUR Pattabhipuram 2nd lane, east facing 3Bhk full finished flat read to Occupy. ✆ 9666618459, 9440652119.

SHOP FOR SALE

GENERAL

గుంటూరు బస్‌స్టాండ్ దగ్గర మంగళగిరి రోడ్డులో పద్మజ పెట్రోలు బంకు ఎదురుగా అన్నపూర్ణ హోల్‌సేల్ క్లాత్ మార్కెట్‌లో 148 నంబరు షాప్ అమ్మబడును. ✆ 82475 88099.

LEASE/ RENT

GENERAL

అద్దంకి Prime Location లో 10,000 Sft RCC Building Rent/Lease కలదు. కావలసినవారు సంప్ర. ✆: 98481 50402.

PROPERTY FOR SALE

GENERAL

1)గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్‌లో 968చ.గ.ల ఖాళీస్థలము తూర్పు ఫేసింగ్‌తో 2) గుంటూరుసిటి బొంతపాడు సర్వీస్‌రోడ్‌లో 1795 చ॥గ॥లలో నిర్మించివున్న గోడౌన్ స్థలముతో కలిపి పైరెండు ఆస్తులు Bank వేలంద్వారా అమ్మకమునకు కలవు. ✆ 9866613606.

LEASE/ SALE

GENERAL

A.P.స్టేట్‌లో ఫస్ట్ గేమ్‌జోన్ 5ఏళ్ల విశ్వాసంతో చిలకలూరిపేటలో బాగా నడుస్తున్న గేమ్‌జోన్ మంచి లాభాలతో సేల్/లీజుకి అందు బాటులో ఉంది. ✆ 92478 65416.

TO LET

3 BHK House (1st) for Office/ Family(s) for Rent. 2/8 Sivalayam, Brodiepet, Guntur. Call: Lakshmi 9000235533.

నగరంపాలెం; వికాస్ హాస్పిటల్ ప్రక్క వీధిలో డబుల్ బెడ్‌రూం +అటాచ్డ్; 1వ అంతస్థులో నార్త్ ఫేసింగ్ ఇల్లు అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆ 92467 60466.

మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగ్ రోడ్ ఫేస్-1లో (2రోడ్ కార్నర్ బిట్) 1st ఫ్లోర్ 2షాప్స్ అద్దెకు ఇవ్వబడును. Just bake (పైన) గోరంట్ల. 86393 56174.

గుంటూరు కోరిటపాడు చైతన్యపురి కాలనీ 3 వీధిలో చైతన్య హోమ్స్‌లో 2nd ఫ్లోర్ 3 BHK ఫ్లాట్ (SF1) సెమీ ఫర్నిష్డ్ ఫ్లాట్ రెంట్‌కి కలదు ✆ 9866532817.

COMMERCIAL

బాపట్ల జిల్లా, నగరం నందు శ్రీకృష్ణ మందిరం దగ్గర వ్యాపార సంస్థలకు దక్షిణముఖ 229చ॥గ॥లో 2స్టేర్ హౌస్ (1300Sft) అద్దెకు. ✆ 94908 48822.

అరండల్‌పేట మెయిన్‌రోడ్, 9వ లైను ఫేసింగ్ 1 గ్రౌండ్‌ఫ్లోర్ 1500 Sft, 1st ఫ్లోర్ 1800Sft బ్యాంకులకు, షాపులకు, ఆఫీసులకు అద్దెకు. 98857 73311.

ఏటుకూరు బైపాస్ నుంచి 2 KM దూరం అనంతవరప్పాడు తారురోడ్ ప్రక్కన ఈస్ట్ ఫేస్ 296 చ॥గ॥ (33.9X79 కొ॥) ఖాళీస్థలం / కన్‌స్ట్రక్షన్ చేసి గాని అద్దెకు కలదు. 83095 45094.

గుంటూరు, శ్రీనగర్ 7/5 లైన్ మసీద్ దగ్గర, 1600, 1100, 600 చ॥అ॥ రేకుల షెడ్ గొడౌన్స్ మొత్తముగా/ విడివిడిగా అద్దెకు కలవు. 99489 59888.

గుంటూరు RTC ఆ బస్టాండ్ ఎదురు, 40అ॥లు రోడ్‌లో 6 ఫ్లోర్స్ గల బిల్డింగు 17,000 Sft, సెల్లార్ పార్కింగ్ సౌకర్యముతో ఫ్లోర్ వైజ్‌గా లేదా మొత్తముగా అద్దెకు ఇవ్వబడును. బ్యాంక్/ హాస్పిటల్స్/ కార్పొరేట్ ఆఫీసులకు/ స్కూల్స్/ ఈ కామర్స్ సంస్థలకు అనుకూలం. ఫైర్ NOC, Pollution NOC కలదు. 85199 93945.

గుంటూరు జిన్నాటవర్ సెంటర్ ఛాంబర్ బిల్డింగ్ సందులో ఉషా మెషిన్స్ షాపు 1stఫ్లోర్లో 500 చ॥అ॥ విస్తీర్ణంతో ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. 9966237138.

JOBS

Wanted Male / Female Sales Executives For Promoting Ayurvedic, Products Guntur & Krishna Dist. ✆ 92465 94888.

Wanted English Teacher to teach up to VIII Class for a reputed School at Pattabhipuram, Guntur. ✆ 9948989979.

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

LIC Required Part/ Full Time Employees. Earn upto 50k per month. Qualification S.S.C. Ph: 91770 43914.

Wanted Accountant to work in Guntur with Tally knowledge. 99599 86689.

WANTED Teachers qual: B.Sc, B.A, Hindi, B.E.D, D.E.D Sal: 10k to 15k NTR U.R Vidya mission Guntur. Ph: 99859 96591, 96423 94248.

Wanted female nurse for home patient. Exp: BSc nursing & food and Nutrition. Timings: morning 6am to 6pm pls send ur Biodata with photo to following mail ID (staffbala5@gmail.com)

100 లీలాండ్ లారీలు ఉన్న ట్రాన్స్‌పోర్ట్ కం.కి వెహికల్ మెకానికల్ ఫోర్‌మెన్ కొరకు 10 సం. అనుభవం సూపర్‌వైజర్స్ కావ॥, వ. 30-40లోపు. 8019011178.

M.S.ఆఫీస్ వర్క్ తెలిసిన ఆఫీస్ అసిస్టెంట్ (F) కావలెను. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత; సంప్ర॥ 16/2 అరండల్‌పేట; గుంటూరు. ✆ 63038 55979.

గుంటూరు అరండల్‌పేట నందు ప్రముఖ హోటల్లో వర్క్ చేయుటకు టిఫిన్ మాస్టర్, హెల్పర్స్, వెయిటర్స్, కొప్లెన్, హోటల్ బాయ్స్ కావలెను. 99009 61963.

గుంటూరు నగరంలో, హెర్బల్ ప్రొడక్ట్స్ సేల్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. 18-30 సం॥లోపు కాంటాక్ట్: 90302 70222.

Vivardha గ్లోబల్ ప్రై.లి, గుంటూరులో ట్యాలీ, MSOffice, GST ఫైలింగ్‌లో min 5 సం॥ అనుభవమున్న అకౌంటెంట్-1 కావలెను. 9989770055.

ప్రముఖ నిర్మాణ సంస్థ నందు పనిచేయుటకు 0-5 సం.ల అనుభవంగల సివిల్ (Civil) ఇంజనీర్స్ మరియు సూపర్‌వైజర్స్ కావలెను. చిరునామా-తుళ్ళూరు(v), గుంటూరు(D) అమరావతి. ✆ 80741 48454/ 90001 23286.

గుంటూరు జిల్లాలోని ప్రముఖ హాస్పిటల్‌కు క్రింది పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు PROలు కావలెను. పర్చూరు, అద్దంకి, చీరాల, బాపట్ల, వేమూరు, రేపల్లె, నరసరావుపేట, వినుకొండ, మాచర్ల, సత్తెనపల్లి, గురజాల, పెద్దకూరపాడు, చిలకలూరిపేట పరిసర ప్రాంతాల్లో కావలెను. సంప్ర: 77968 66666.

దుగ్గిరాల ఆఫీసులో పనిచేయుటకు డిగ్రీ చదివి ఇంగ్లీషు, హిందీలో అనర్గళంగా మాట్లాడి , కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన లేడీ కావలెను. ✆ 73966 46787.

గుంటూరులో ఇన్సూరెన్స్ కంపెనీ మహిళా బ్రాంచ్ కస్టమర్ సర్వీస్ చానల్‌లో పనిచేయుటకు వివాహిత మహిళలకు ఉద్యోగ అవకాశం. Qly: డిగ్రీ Age: 21-45సం. జీ: 12 వేలు ఇన్సెంటివ్ 7,500/- ✆ 93979 79111.

గుంటూరు ITC Hotel దగ్గరలోగల ఆఫీస్ నందు కారు, టూవీలర్, ఆఫీస్ కంప్యూటర్ మూడింటిలో అనుభవంకలిగిన వారికి ఉద్యోగం కలదు. ✆ 6305044677, 8886222222.

WANTED
HDFC BANK కొరకు
గుంటూరు & ప్రకాశంజిల్లాల్లో పనిచేయుటకు
కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
DRA సర్టిఫికేట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి.
లలితా ఫైనాన్స్ లింక్స్
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ.
✆9951001348

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను. బో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబికేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. బో+వ+ జీతం 16-18వేలు. ✆ 95420 47788, 82475 00574.

ఆఫీస్ అసిస్టెంట్ కం మేనేజర్ కంప్యూటర్ నాలెడ్జ్ తో. జీతం నెగోషియబుల్. A.P. కాటన్ అసోసియేషన్, లక్ష్మీపురం, గుంటూరు. ఫార్వర్డ్ రెజ్యూం. apcottonassociation@gmail.com

వాచ్ మెన్, ఆయా కావలెను. హాస్పటల్ నందు భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. యర్రాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. 80195 59657, 9949125425, 91334 30333.

బెంగుళూరులో తెలుగు డాక్టర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు: 20 నుండి 45 సం. జీతం 20 వేలు+ భోజనం+ వసతి. ఫోన్: 8106335414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. బో+ వ+జీతం. ✆ 96764 91122.

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. బో+ వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 01122, 96769 01122.

Tally అనుభవం సేల్ డేటా ఎంట్రీతో పాటు గుమస్తా వర్క్ చేయుటకు & 10 చదివిన షాప్‌లో డెలివరీ బాయ్స్ కావలెను. 8142842888, 8639348580.

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్స్, నర్సెస్ (MPHW) వాచ్‌మెన్స్ కావలెను. కొత్తవారికి కూడ ప్రాధాన్యత. అహల్యా నర్సింగ్‌హోమ్, శివాలయంవెనుక, కొత్తపేట, గుంటూరు. 9246427459.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

7 HILLS ఆఫీస్ నందు కంప్యూటర్ ఆపరేటర్-1, Tally అకౌంటెంట్-1, స్టాఫ్(Female) కావలెను. 35 సం॥లోపు. భారత్‌పేట, గుంటూరు. 7288877785.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

రేపల్లె-సజ్జావారిపాలెం భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాలవారు కావలెను. మంచి జీతం+వసతి+ పని నేర్పించబడును. సెల్: 92461 64672.

చైతన్య సాయి పేపర్‌మిల్స్ గుంటూరు ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవమున్న సీనియర్ అకౌంటెంట్ మరియు యడవల్లి నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 90595 14555.

సెక్యూరిటీ గార్డులు చందోలులో పనిచేయుటకు కావలెను వ॥ 40Y, చదువు: 10th, డ్యూటి : 12 గం॥, జీతం: 16,800/-. ✆ 95506 06916.

ఒబెన్ ఎలక్ట్రిక్‌బైక్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★టెక్నీషియన్స్ కావలెను. అనుభవం గలవారు సంప్రదించండి. ✆ 99516 66619.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

పబ్లికేషన్స్ బుక్‌వర్క్‌లో 2 సం॥ల పైబడి అనుభవం కల్గిన పేజ్‌మేకర్, ఇన్ డిజైన్ వచ్చిన "ఆపరేటర్లు" కావలెను. ఆ॥జీతం. ✆ 74169 52459.

తెలంగాణ రాష్ట్రం నల్గొండలో వర్క్ సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు కావలెను. అర్హత: ఇంటర్, డిగ్రీ. జీతం: 18,000/-. సంప్ర ✆ 83286 81139.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ రంగంలో అనుభవం కల్గిన "మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను & డెలివరీ బాయ్స్ కావలెను. ✆ 87902 33667.

శ్రీ శివ డిజిటల్స్ నందు పనిచేయుటకు ఫోటోషాపు, DTP వచ్చిన సీనియర్స్ Male/Female కావలెను. ఉప్పుబజారు, తెనాలి. ✆: 9618171384, 9849620254.

గుంటూరు, చుట్టుగుంట దగ్గర, మిర్చి ఎక్స్‌పోర్ట్స్ నందు పని చేయుటకు గుమస్తా కావలెను. శాలరీ 10-12k. 97057 15211.

రియల్ ఎస్టేట్ నందు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఫ్రెషర్స్/ ఎక్స్‌పీరియన్స్. ఆకర్షణీయమైన రాబడి+ ఇన్సెంటివ్స్ కలవు. ✆: 83416 56190.

కొరిటెపాడు క్రొత్త టీ షాప్‌లో పనిచేయుటకు టీ మాస్టర్ (స్త్రీ/పు), హెల్పర్స్ (స్త్రీ/పు) కావలెను. క్రొత్తవారికి ట్రైనింగ్ ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం. స్త్రీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. ✆ : 88976 57999.

కాకానిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్ కావలెను. 12 Hrs. DUTY. ఆసక్తిగలవారు సంప్ర: శ్రీనివాస్: 8830536175, రవి: 8099941234.

స్టాఫ్ కావలెను. ఆటోమొబైల్స్ రంగంలో పనిచేయుటకు గుంటూరు లోకల్ (M) వ్యక్తులు. MSఏజెన్సీస్ ఆటోనగర్, ఉ॥ 9.30-8.00 PM, వ:20-30 సం॥ జీ:11వేలు-12వేలు డైరెక్ట్. 9394154995.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు స్త్రీ పు కావలెను. సంప్ర॥ 63029 61665.

గుంటూరు నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు Sanskrit (PGT/TGT) టీచర్ కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. ✆ 99085 20110.

గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం ఉన్న కార్ డ్రైవర్ కావలెను. అనుభవమునుబట్టి జీతం ఇవ్వబడును. 9985237668.

R.K ఇంజనీరింగ్ కాలేజీ నందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం+ భోజనం +ఉచిత వసతి కల్పించబడును. కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ, 97014 73399.

గుంటూరు, కృష్ణనగర్‌లో మా ఇంట్లో వుండుటకు ఏ బాదరా బందీలేని ఆడమనిషి కావలెను. ✆ 93933 33444, 91212 91913.

గుంటూరు, కొత్తపేట, నవీన్ హాస్పిటల్ నందు నర్సింగ్ స్టాఫ్, క్యాషియర్, ఫార్మసిస్ట్ పోస్టులకు వేకెన్సీలు కలవు. సంప్రదించగలరు. ✆ 94934 38552.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్ లో పనిచేయుటకు స్టోర్‌కీపర్, ఫ్లోర్ సూపర్‌వైజర్, కిచెన్ సూపర్‌వైజర్, టీ & కాఫీ మాస్టర్, స్టాల్ మరియు మౌరి, క్లీనింగ్ పనివారు కావలెను. ✆ 63050 54647.

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. ✆ 9666242777.

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి జూనియర్ ఇంజనీర్స్ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్) Junior Engineers (Electronics and Instrumentation) అవసరం. అర్హత: B.Tech/ M.Tech Engineers స్థానం: బాపట్ల, బయోడేటా పంపగలరు: info@udayaquaconnects.com

WANTED DUTY DOCTORS
Eligibility: MBBS / Allied sciences
For Krishna Children's Hospital at Bose centre, Kothapet, Guntur. Ph: 0863-2221461.
WhatsApp: 98486 60848
Mail: krishnachildrenshospital.1990@gmail.com

కావలెను
WANTED
SALES Executive / Promoter / Consultant
SERVICE Executive / Promoter / Consultant
APPLY WITH RESUME
SIVA MEDICAL SYSTEMS
13-2-70/A, 2nd Lane, Gunturivari Thota, Kothapeta, Guntur - 522 001.
Cell: +91-707 777 6560, hr@sivamedicalsystems.in / sivamedicalsystems@gmail.com

Vallhabha
VALLHABHA MILK require
Sales Executives (Milk & Milk Products)
Location
Vijayawada, Guntur, Ponnur, Tenali, Mangalagiri, Kurnool and Gadwal.
Graduates with good communication skills, Freshers or 2-3 years experienced candidates in FMCG / Dairy sector for selling Milk and Dairy products. MBA Freshers are aslo eligible. Salary Negotiable for Deserving Candidates. Interested Candidates may contact immediatly.
Cell : 9030111497
email : hr@vallhabhamilk.com

FACULTY/ TEACHERS

Wanted Teachers: Eng, Maths, Physics, Chemistry, Biology, Social, Hindi, Pri-Primary- Sri Vidhathri World School. ✆ 8019676724.

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 99489 89979.

డ్రైవర్ కావలెను: హెవి వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన గుంటూరు లోకల్ డ్రైవర్ కన్న స్కూల్ వ్యాను నడుపుటకు కావలెను. ✆ 94406 44248.

ENGINEERING

Engineer for consulting firm in Guntur specializing in designing of R.C.C and Steel Structures. Civil B. tech / Diploma holders with proficiency in Auto Cad may please send their resume to: silparupamguntur@gmail.com

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

నరసరావుపేట
•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

సాతులూరులో కార్డన్ సెర్చ్

సాతులూరు (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు హెచ్చరించారు. నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ సీఐలతో పాటు ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు మొత్తం 120 మంది విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. 8 కోడిపుంజులు, 6 గడ్డ పలుగులు, 5 గొడ్డళ్లు, పత్రాలు లేని 28 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ హనుమంతరావు మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించినా, రవాణా చేసినా చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. గ్రామీణ సీఐ సుబ్బానాయుడు మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు.

అమరజీవి త్యాగం మరువలేనిది

నరసరావుపేట అర్బన్, నరసరావుపేట వ్యవసాయం, చిలకలూరిపేట పట్టణం: తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అమరజీవి ఆత్మబలిదానం చేశారని ఎమ్మెల్యే అరవిందబాబు పేర్కొన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు సేవాసమితి, జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న అరవిందబాబు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలోని పల్నాడు రోడ్డులోని ఏరియా వైద్యశాల వద్ద చిరు వ్యాపారులు రోడ్డుకు అడ్డంగా దుకాణాలు ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలోకి వెళ్లేందుగా ఇబ్బందిగా ఉంది. అంబులెన్స్‌ల రాకపోకలకు కష్టమవుతోంది. సమస్యను పరిష్కరించండి. **-శ్రీనివాసరావు**

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి అడ్డుగా ఉన్న దుకాణాలను వెనక్కి జరిపించేందుకు చర్యలు చేపడుతాం. **-సాంబయ్య, పట్టణ ప్రణాళికా విభాగం అధికారి** – న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

? చిలకలూరిపేట పట్టణంలోని రూత్‌డైక్‌మెన్ కాలనీకి వెళ్లే మూల మలుపు వద్ద కల్వర్టు పగిలిపోయి ప్రమాదకరంగా మారింది. **- రామకృష్ణ**

✔ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **-మణికుమార్, పురపాలకసంఘ ఏఈ** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

వినుకొండ, న్యూస్‌టుడే: తుపానుకు దెబ్బతిన్న విద్యుత్తు లైన్ల మరమ్మతుల కోసం ఆదివారం వినుకొండ పట్టణం, గ్రామీణ మండలం, నూజండ్ల మండలంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్తుశాఖ డీఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

అమృత్ పథకంతో నీటి సమస్యకు పరిష్కారం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: అమృత్ పథకం 20లో రూ.116కోట్లు నిధులు మంజూరు అయ్యాయని, ఈ నిధులతో చిలకలూరిపేట పట్టణ ప్రజలకు శాశ్వతంగా నీటి ఇబ్బంది తొలుగుతుందని పురపాలకసంఘ ఛైర్మన్ ఎస్కే రఫాని తెలిపారు. శనివారం ఛైర్మన్ ఛాంబర్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నిధులు మంజూరు కావడానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కృషి చేశారన్నారు. ఈ నిధుల్లో మున్సిపాలిటీ వాటాగా 13 శాతం ఉందన్నారు. గతంలో ఇది 61 శాతం ఉండేదని చెప్పారు. వీటితో 3,500 కుళాయిలు ఏర్పాటు, 30 కి.మీ. పైపులైన్ నిర్మాణం, చెరువుకు కాంపౌండ్‌వాల్ నిర్మాణం చేపడతారన్నారు. వీటితో పాటు పండరీపురంలో 1000 గృహాలకు 24 గంటల నీరు ఇచ్చే మోడల్ ప్రాజెక్టు కూడా చేపట్టారని వివరించారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఏఈ ఆచారి, ఏఈ మణికుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ ఎస్కే రఫాని, పక్కన డీఈ, ఏఈలు

వేరు కదిలింది.. గుండె పగిలింది

మిరప, పత్తిని దెబ్బతీసిన తుపాను
నేలవాలి నీళ్లలో నానుతున్న వరి

న్యూస్‌టుడే, నరసరావుపేట వ్యవసాయం, రొంపిచర్ల

ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతును ప్రకృతి విపత్తులు వెంటాడుతున్నాయి. అతివృష్టి, అనావృష్టి పరిస్థితులతో రైతులు పంట నష్టాలు చవిచూస్తున్నారు. పల్నాడు జిల్లాలో రైతులను మొంథా తుపాను ముంచేసింది. చేతికి వచ్చే దశలో నేలవాలిన వరిపంటను చూసి రైతుల కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి. పంట బాగా పండింది, దిగుబడి బాగా వస్తుందనుకున్న అన్నదాత ఆశలను వర్షాలు ఆవిరి చేశాయి. మిరప మొక్కలు వేళ్లతోపాటు ఊడి పడి వాడుముఖం పట్టాయి. కొన్నిచోట్ల నేలవాలిన పంటను రైతులు రక్షించుకునే పనిలో ఉన్నారు. పత్తి రైతులు సైతం కాయలు నల్లబారి, పొలాల్లో నీరు ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. పల్నాడు జిల్లాలో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మిరప పంటలు నీట మునిగి దెబ్బతిన్న స్థితిలో ఉన్నాయి. రొంపిచర్ల తదితర ప్రాంతాల్లో మిరప మొక్క తల్లివేరు కదిలి పోవడంతో వాడిపోతున్నాయి. మొక్క బతికే పరిస్థితి లేదన్న ఆందోళన రైతుల్లో కనిపిస్తోంది. కొందరు రైతులు రక్షించుకునే పనిలో ఉన్నారు. రబీలో మొక్కజొన్న విత్తనాలు నాటిన రైతులకు తుపాను నష్టాలు మిగిల్చింది. పంట పొలాల్లో నీరు నిలిచి విత్తనాలు మొలకెత్తలేదు. మరోసారి సాగు చేయాలంటే ఆమేరకు అదనపు ఖర్చు అవుతుందని ఆవేదన చెందుతున్నారు. నరసరావుపేట డివిజన్ పరిధిలో వరి 2,101, మిరప 219, మొక్కజొన్న 366 హెక్టార్లలో నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పత్తి, ఇతర వాణిజ్య పంటలు సైతం దెబ్బతిన్నాయి. ఒకటి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో పంటనష్టాలు వెల్లడి కానున్నాయి. రెండు రోజులుగా వర్షాలు లేకపోవడంతో, పంటపొలాల్లో ఉన్న నీటిని రైతులు బయటకు పంపుతున్నారు. పంట నష్టం తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

వాన నీటిలో మిరప తోట

రొంపిచర్లలో నేలవాలిన వరి

పైరు ఉరకెత్తింది

నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని మిరప సాగుచేశా. వర్షాలకు మిరప మొక్కలు పడిపోయాయి. కొన్ని మొక్కలకు తల్లివేరు కదిలిపోయింది. పొలంలో నీరు చేరి పైరు ఉరకెత్తింది. ఇప్పటికే పెట్టుబడి ఖర్చు ఎక్కువ అయ్యింది. మొక్కను కాపాడుకోవాలన్నా, మళ్లీ సాగు చేయాలన్నా అప్పులు చేసుకోవాల్సిన పరిస్థితి. ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకోవాలి. **-పి. శివ, రొంపిచర్ల.**

నిలబెట్టినా నమ్మకం లేదు

ఐదు ఎకరాలు మిరప సాగుచేశా. రూ.లక్షకుపైగా పెట్టుబడి పెట్టా. తుపాను ప్రభావంతో మొక్కలు నేలవాలాయి. వాటిని నిలబెట్టడానికి ఎకరాకు రూ. 3వేల చొప్పున అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. నిలబెట్టిన మొక్కలు బతుకుతాయో లేదో తెలియదు. గతంతో పోల్చుకుంటే సాగు ఖర్చు బాగా పెరిగింది. **- డి.బ్రహ్మారెడ్డి, రొంపిచర్ల**

పింఛన్ నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి, పక్కన అధికారులు, నాయకులు

పేదలకు భరోసా.. పంపిణీలో ఘనత

చిలకలూరిపేట (గ్రామీణ, పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని, అందుకు నిదర్శనం 20 నెలల్లో రూ.55 వేల కోట్లు పింఛన్ల రూపంలో పేద ప్రజలకు అందించిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. చిలకలూరిపేట పట్టణంలోని 37, 38 వార్డులతో పాటు మండలంలోని లింగంగుంట్ల, నాదెండ్ల మండలంలోని అప్పాపురం, యడ్లపాడు మండలం దింతెనపాడులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదు పంపిణీ కార్యక్రమంలో శనివారం పాల్గొని మాట్లాడారు. రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరిగితే వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి భరించలేకపోతున్నారు, అందుకే కూటమి ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఐక్యత చాటుతున్న ఏఐఎస్ఎఫ్ నేతలు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ చేపట్టిన రాష్ట్రవ్యాప్త బస్సు జాతా శనివారం నరసరావుపేటకు చేరుకుంది. ఈసందర్భంగా నిర్వహించిన సదస్సులో నేతలు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రానికి గూగుల్‌ను తెచ్చామని చెబుతూ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు తాగునీరు ఇవ్వలేని పరిస్థితి ఉందని విమర్శించారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని, వైద్యకళాశాలలు పీపీపీ విధానంలో కాకుండా పూర్తిగా ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వలరాజు, నాసర్‌జీ, రాష్ట్రసహాయ కార్యదర్శులు కుల్లాయిస్వామి, ఫణీంద్ర నాగభూషణ్, ఉపాధ్యక్షురాలు బాలన వృత్రీ, జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు సీపీఐ నేతలు కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలపై అవగాహన

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని సొలసలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న మిర్చి పంటచేలను గుంటూరు లాంఫామ్ వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ జి. క్రాంతిరేఖ, డాక్టర్ రాధిక రమ్య, చిలకలూరిపేట ఉద్యాన అధికారి ఆర్. శ్రీలక్ష్మి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంటచేల సంరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. తోటల నుంచి నీటిని పూర్తిగా బయటకు పంపాలన్నారు. వాలిన మొక్కలను జాగ్రత్తగా నెలబెట్టి చుట్టూ మట్టి ఎగవేయాలన్నారు. మొక్కలు ఉరకెత్తి తలలు వాల్చితే లీటరు నీటికి 10 గ్రాముల యూరియా కలిపి పిచికారీ చేయాలన్నారు. పంటల స్థితిని బట్టి చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు.

యడ్లపాడు: మిరపతోట పరిశీలించి సూచనలు చేస్తున్న గుంటూరు లాంఫామ్ వ్యవసాయ శాస్త్రవేత్తలు

అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ లంచగొండితనానికి వ్యతిరేకంగా పోరాడాలని పవర్‌గ్రిడ్ సంస్థ మేనేజరు మస్తాన్‌రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పిలుపులో భాగంగా నేషనల్ విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాల్లో భాగంగా శనివారం అన్నవరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, పంచాయతీ అధికారులు, గ్రామపెద్దలు పాల్గొని అవినీతికి వ్యతిరేకంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమన్నారు. అవినీతి నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచి టి. భుజంగరావు, పీఎఫ్ కోటేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు

ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పవర్‌గ్రిడ్ సంస్థ అధికారులు

తవ్వేసి.. ఇలా వదిలేసి..!

పట్టణంలో పలు ప్రైవేటు సంస్థల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మరమ్మతుల పేరిట చక్కని సీసీ రోడ్లకు గుంతలు పెట్టి సరిగా పూడ్చకుండా వదిలేస్తున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేట చెక్‌పోస్ట్ వీధిలో ఓ ప్రైవేటు సంస్థ వారు నాలుగు చోట్ల గుంతలు తవ్వారు. చిన్న గుంతల్లో కంకర రాళ్లతో సర్ది, పెద్ద గుంతల్లో రాళ్లు వేసి వదిలేశారు. రాత్రిళ్లు రాళ్లు కనబడక ప్రమాదాలు జరిగే అవకాశముందని వాపోతున్నారు. దీనిపై మున్సిపల్ ఏఈ జ్యోతిని వివరణ అడగ్గా గుంతలు సరిచేయిస్తానని తెలిపారు. **- న్యూస్‌టుడే మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)**

2 కిలోమీటర్లు.. 80 గుంతలు..!

పట్టణంలోని పల్నాడ్‌రోడ్డు గుంతలమయంగా మారింది. ఆరు నెలల క్రితం చిన్నపాటి మరమ్మతులు చేశారు. తాజా వర్షాలకు రోడ్డుపై తారు, కంకర లేచిపోయింది. గుంతల్లో నీరు చేరి దారి కనిపించక వాహనాలు అదుపుతప్పుతున్నాయి. స్తూపం సెంటర్ నుంచి చెక్కవాగు వరకు 2కిలోమీటర్ల దూరంలో 80కి పైగా గుంతలు దర్శనమిస్తున్నాయి. విద్యాసంస్థలు, ఆర్టీసీ బస్టాండ్, అపార్ట్‌మెంట్లు ఉన్న మార్గంలో వాహన రద్దీ ఎక్కువ. సమస్యను ఆర్‌అండ్‌బీ డీఈఈ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా రెండు, మూడు రోజుల్లో గుంతలు పూడుస్తామన్నారు. రోడ్డుపై తారు వేసేందుకు రూ.2.50 కోట్లకు ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరు కాగానే పనులు చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, స్తూపం సెంటర్ (వినుకొండ)**

పాఠశాల చుట్టూ నీరు

తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు మండలంలోని తాతపూడి గ్రామంలో ప్రాథమిక పాఠశాల చుట్టూ నీరు నిలిచింది. పల్లంగా ఉండడంతో వర్షం కురిసిన ప్రతిసారీ ఇదే పరిస్థితి ఉంటోంది. దీంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సమస్యపై ఏఈ వెంకటేశ్వరరావును సంప్రదించగా మట్టితో చదును చేయించి నీరు నిలవకుండా చూస్తామన్నారు. **- న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ**

పొలం దారి.. బురదగా మారి

మండలంలో కమ్మవారిపాలెం వద్ద సుబాబుల్ తోట మధ్య నుంచి పొలాలకు వెళ్లే దారి భారీ వర్షాలకు అధ్వానంగా మారింది. కనీసం రైతులు నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గ్రావెల్‌తో రోడ్డును బాగు చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యను పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

విద్యార్థులతో చైతన్య జూనియర్ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్

బొమ్మలు గీచి.. బహుమతులు పట్టి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట చైతన్య జూనియర్ కళాశాలలో శనివారం ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ప్రకృతి అందాలు(పర్వతాలు, నదులు, చెట్లు, జంతువులు) అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో విద్యార్థులు పోటీపడి సృజనకు పదునుపెట్టారు. పోటీలో విజేతలైన విద్యార్థులు ఎ.మోహన్ వినయ్, కె.సుధారాణి, ఎన్. యూన్సీరాణి వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. వీరికి బహుమతులను కళాశాల డైరెక్టర్ వలేటి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ఎస్కే అబ్దుల్ రజాక్, ఇన్‌ఛార్జి పీఎస్‌వీ ప్రసాద్‌లు అందజేశారు.

ఉమ్మడి జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక

రొంపిచర్ల, న్యూస్‌టుడే: జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా సాఫ్ట్‌బాల్ అండర్-14, 17 బాల, బాలికల జట్ల ఎంపిక పోటీలు శనివారం రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలను స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి ఎన్.సురేష్‌కుమార్, పాఠశాల హెచ్ఎం సుభానిలు ప్రారంభించారు. ఈ జట్ల ఎంపిక పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేశారు. అండర్-17 బాల, బాలికల జిల్లా జట్లు ఈనెల 20 నుంచి 22వరకు పశ్చిమగోదావరిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, అండర్-14 బాలబాలికల జట్లు ఈనెల 22నుంచి 25వరకు కడపజిల్లా పులివెందులలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా తరుపున పాల్గొంటారని పీడీ సైదయ్య వివరించారు.

గాయపడిన కార్యదర్శికి ఎంఈవో తోడ్పాటు

నూజండ్ల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన పంచాయతీ కార్యదర్శికి ఎంఈవో తోడ్పాటు ఇచ్చి వైద్యశాలలో చేర్పించి చికిత్స చేయించారు. శనివారం ఐనవోలు కార్యదర్శి వెంకట్రావు పింఛన్లు పంపిణీ చేయడానికి వినుకొండ నుంచి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా కుక్క అడ్డంగా రావడంతో వాహనం అదుపుతప్పి గాయపడ్డారు. ఎంఈవో సత్యనారాయణ గుర్తించి కార్యదర్శిని తన వాహనంలో వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు.

క్రమశిక్షణతో సత్ఫలితాలు

నరసరావుపేట అర్బన్: విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ పరిజ్ఞానం పెంచుకోవాలని, నైపుణ్యాలు పెంచుకుంటే ఉన్నత స్థానాలకు వెళ్లవచ్చని జిల్లా రవాణా అధికారి సంజీవకుమార్ పేర్కొన్నారు. నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్వాగతదినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా డీటీవో మాట్లాడుతూ క్రమశిక్షణ, ఆసక్తితో చేసే అధ్యయనం ఎక్కువ సత్ఫలితాలిస్తుందన్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

పోగొట్టుకున్న సొమ్ము అప్పగింత

వినుకొండ రూరల్: వినుకొండలోని ఓ దుకాణంలో వస్త్రాలు కొనుగోలు చేసి ఆటోలో వెళ్తూ బ్యాగును మరిచిపోయిన బాధితులకు పోలీసులు బ్యాగును అప్పగించారు. కర్ణాటక రాష్ట్రం బెల్గాం ప్రాంతానికి చెందిన దంపతులు వినుకొండలోని స్వీపర్ కాలనీలో బంధువుల ఇంటికి వచ్చారు. శుక్రవారం రాత్రి దుకాణంలో వస్త్రాలు కొనుగోలు చేసి ఆటోలో ఇంటికెళ్లారు. ఒక బ్యాగును ఆటోలో మరచిపోయి పోలీసులను ఆశ్రయించారు. పట్టణ సీఐ ప్రభాకర్ ఆదేశాల మేరకు ఎస్సై ఉదయలక్ష్మి బస్టాండ్ వద్ద సీసీ ఫుటేజీలో ఆటోను గుర్తించారు. వెన్నపూస కాలనీకి వెళ్లి బ్యాగును స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు.

ద్విచక్ర వాహనం చోరీ

శావల్యాపురం,న్యూస్‌టుడే: ఇంటి ముందు తాళం వేసి ఉన్న ద్విచక్రవాహనం చోరీకి గురైంది. శావల్యాపురంలో శుక్రవారం రాత్రి పోలేరమ్మ దేవాలయం వీధిలో నివసిస్తున్న వీరయ్య ద్విచక్రవాహనం ఉంచారు. ఉదయం వాహనం చోరీకి గురైందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మద్యం కేసులో ముగ్గురిపై బైండోవర్

రొంపిచర్ల: ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం కేసుల్లో ఉన్న ముగ్గురిని బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై కె.శ్రీనివాసరావు తెలిపారు. సంతగుడిపాడుకు చెందిన ముగ్గురిని రొంపిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు చెప్పారు. అలాగే రొంపిచర్ల, ఆరేపల్లి ముప్పాళ్ల పరిధిలోని మద్యం దుకాణాలను తనిఖీ చేశారు. సర్కిల్ పరిధిలో సారా, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలు వంటి వాటిపై ఎలాంటి సమాచారం ఉన్నా తెలియజేయాలని కోరారు.

లారీ ఢీకొని యువతి మృతి

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: ఇస్సపాలెం-ములకలూరు గ్రామాల మధ్య శుక్రవారం అర్ధరాత్రి లారీ ఢీకొని మహిళ మృతి చెందారు. హైదరాబాదుకు చెందిన నిషా(25), మల్లిక నృత్య ప్రదర్శనలు ఇస్తూ నరసరావుపేటలో ఉంటున్నారు. నరసరావుపేటకు వస్తుండగా సత్తెనపల్లి నుంచి వస్తున్న ఓ లారీ ఢీకొట్టింది. నిషా అక్కడికక్కడే మృతి చెందగా మల్లికకు తీవ్రగాయాలయ్యాయి. మృతురాలి తండ్రి రాణా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిషోర్ తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

రొంపిచర్ల: అద్దంకి- నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై శనివారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరికి గాయాలయ్యాయి. పిడుగురాళ్ల నుంచి కారు ఒంగోలు వైపు వెళుతూ రొంపిచర్ల వద్ద రాష్ట్రీయ రహదారిని దాటుతున్న క్రమంలో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంతో కారులోని బెలూన్స్ తెరుచుకోవటంతో అందులో ఉన్నవారు సురక్షితంగా ఉన్నారు. గాయపడిన వారిని 108 ద్వారా పట్టణంలోని వైద్యశాలకు తరలించారు. గాయపడిన వారిది గుంటూరు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సంతగుడిపాడు(రొంపిచర్ల): మొంథా తుపాను ప్రభావంతో వందలాది ఎకరాల్లో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజా సంఘాలనేతలు అన్నారు. మండలంలోని సంతగుడిపాడులో శనివారం దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. పీడీఎం నేతలు వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కోటనాయక్ మాట్లాడుతూ అధికారులు ఇంతవరకు పంట పొలాలను పరిశీలించలేదన్నారు.

రోజూ నడకతో ఆరోగ్యం

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): ప్రస్తుత సమాజంలో ప్రతి నిత్యం గంటసేపు నడక నడిస్తే ఆరోగ్యానికి ఎంతో మంచిదని తపాలాశాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఫాతిమా అన్నారు. స్థానిక కార్యాలయం నుంచి పల్నాడు రోడ్డులోని చెక్‌పోస్టు వరకు 'ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌పీ(ఆర్) ఐనవోలు శివరామకృష్ణ, తపాలాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీఎన్జీజీవో అధ్యక్షుడిగా రామారావు

ఈపూరు: ఏపీఎన్జీజీవో ఈపూరు తాలూకా అసోసియేషన్ అధ్యక్షుడిగా సూరాబోయిన రామారావు ఎన్నికయ్యారు. ఈపూరు, బొల్లాపల్లి, శావల్యాపురం మండలాల పరిధిలోని ఈపూరు తాలూకా అసోసియేషన్ ఎన్నికలు శనివారం ఈపూరులో జరిగాయి. 11మంది పాలకవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏవీ కోటేశ్వరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

సాంకేతికత పెంపునకే డ్రోన్ల వినియోగం

నూజండ్ల, నరసరావుపేటసెంట్రల్, వినుకొండ: వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక జోడించడానికే డ్రోన్లు వినియోగం ప్రభుత్వం పెంచుతోందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం నూజండ్లలో డ్రోన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ✦ శాలివాహనగర్‌లో పింఛను పంపిణీలో పాల్గొన్నారు. జేడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావుతోపాటు ఓమహిళకు నగదు చేతికి ఇచ్చి సెల్ఫీదిగారు. ✦పట్టణంలోని లబ్ధిదారులకు నగదు అందజేశారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

నూరుశాతం ఫలితాలే లక్ష్యం

నూజండ్ల: పదో తరగతిలో నూరు శాతం ఫలితాలు లక్ష్యంగా పనిచేయాలని జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమాధికారి కె. శ్రీనివాసులు అన్నారు. నూజండ్లలోని బీసీ వసతిగృహాన్ని ఆయన శనివారం తనిఖీ చేశారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది కొరత ఉందని వసతిగృహ నిర్వాహకులు ప్రభాకర రెడ్డి ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం: కలెక్టర్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: గిరిజనుల భూముల కోసం, హక్కుల కోసం బ్రిటీష్‌వారిపై పోరాటం చేసిన మహనీయులను స్మరించుకోవాలని కలెక్టర్ కృతికాశుక్లా పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని గిరిజన సంక్షేమ వసతిగృహంలో జన్‌జాతి గౌరవ దివస్ నిర్వహించారు. ఈసందర్భంగా బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 15వతేదీ వరకు గిరిజన స్వాభిమాన్ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిర్సాముండా నమ్మకాన్ని, ఆత్మస్థైర్యాన్ని ఆయుధాలుగా చేసుకుని పోరాడి దర్తీబాబాగా పేరు పొందారని వివరించారు. ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం జాతీయ గౌరవదివస్‌గా ముండా జయంతిని నిర్వహిస్తోందన్నారు. ఈసందర్భంగా వసతిగృహంలో మొక్కలు నాటారు. గిరిజన సంక్షేమ అధికారి సుబ్బయ్య, గిరిజన నేతలు ఉన్నారు.

కొబ్బరి మొక్క నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, విద్యార్థినులు

Karur Vysya Bank Smart way to bank
ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

గుంటూరు పట్టాభిపురం బ్రాంచ్
ఇంటి నెం.3-14-59, IOC పెట్రోల్ బంక్ మొదటి వీధి ప్రక్కన, మీసేవా సెంటర్ దగ్గర, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006

ముందస్తు అమ్మకపు నోటీసు

ఋణగ్రహీత (01) : రాజ్ ఆటోమొబైల్స్, ప్రాతినిధ్యం వహించు ఏకైక ప్రొప్రయిటర్ : శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, ప్లాట్ నెం.62, ఎన్‌హెచ్-16, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522001.
ప్రత్యామ్నాయంగా: శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, తండ్రి: శ్రీ ఇంటూరి శ్రీనివాసరావు, ఇంటి నెం.3-10, చందవరం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522549.
హామీదారు (02): శ్రీమతి ఇంటూరి శ్రీనివాసరావు, తండ్రి : శ్రీ ఇంటూరి శ్రీ హరి, ఇంటి నెం.3-10, చందవరం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522549.
ప్రత్యామ్నాయంగా: శ్రీ ఇంటూరి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ ఇంటూరి శ్రీ హరి, ఇంటి నెం.18-4-233, 5వ లైన్, కొరిటిపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007.
హామీదారు కమ్ టైటిల్ హోల్డర్ (03): శ్రీమతి శ్వేతా పెద్ది, భర్త: శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, ఫ్లాట్ నెం.402, శ్రీదేవి హోమ్స్, కొరిటిపాడు, 1వ లైన్, హనుమయ్య నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006
ప్రత్యామ్నాయంగా: శ్రీమతి శ్వేతా పెద్ది, భర్త: శ్రీ ఇంటూరి శ్రీ సాయి చందు, ఇంటి నెం.3-10, చందావరం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522549.

విషయం : మెస్సర్స్ రాజ్ ఆటో మొబైల్స్ - సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) క్రింద బ్యాంకు వద్ద ఉన్న స్థిరాస్తుల అమ్మకం కొరకు నోటీసు - సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల రిడంప్షన్ హక్కు గురించి ముందస్తు అమ్మకం ప్రకటన

క్రింది సంతకందారుడు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు పట్టాభిపురం బ్రాంచ్ కు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం) లోని సెక్షన్ 13 (12) క్రింద లభించిన అధికారాలు వినియోగించుకొని **తేది.11.08.2025** న పై ఋణగ్రస్తులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. సదరు ఋణగ్రహీతలు తీసుకున్న ఋణ బకాయిలు నిమిత్తం నోటీసులో వివరించిన బకాయి **రూ.63,83,652.15 పై (అక్షరాలా అరవై మూడు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల యాభై రెండు రూపాయల పదిహేను పైసలు మాత్రమే)** తో పాటుగా వర్తించే వడ్డీ మరియు దానిపై అయిన సంబంధిత ఖర్చులు, ఛార్జీలు మరియు కాస్ట్స్ మొత్తాన్ని మీరు సదరు నోటీసు చేరిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా, సెక్షన్ 13 (2) (నిబంధనలు) క్రింద కోరడమైనది. పైన వివరించిన బకాయి మొత్తాలను మీరు చెల్లించనందున క్రింది సంతకందారుడు సర్ఫేసి చట్టం 2002 నందు సెక్షన్ 13(4) లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్ 6/8 నిబంధనల క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని షెడ్యూలులో వివరించిన ఆస్తిని **తేది.21.10.2025** న దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకొని మరియు **తేది.22.10.2025** న ఈనాడు మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించడం జరిగింది.

సెక్యూర్డ్ స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత క్రింది సంతకందారుడు వాటిని అమ్ముటకు నిర్ణయించారు. తదనుగుణంగా 2002 సర్ఫేసి చట్టంలోని నిబంధనలు 6(1) మరియు 8(5) ప్రకారం దిగువ వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని అమ్ముటకు దిగువ వివరించిన ఏ ఒక్క పద్ధతినైనా పాటిస్తూ అమ్ముటకు నిశ్చయించుటక జరిగింది.

స్థిరాస్తిని తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసి చట్టం 2002 లోని సెక్షన్ 13 నందు సెక్షన్ (8) నిబంధనల ప్రకారం దిగువ సంతకందారుడు మీకు రూల్ 6(2) మరియు 8(6) క్రింద 30 రోజుల నోటీసును పంపబడుతుంది. ఈ సెక్షన్ యొక్క నిబంధన మీ తక్షణ సూచన కొరకు క్రింద జతచేయబడినది.

పైన పేర్కొన్న వాటి దృష్ట్యా, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు భవిష్యత్ వడ్డీ, అన్ని ఖర్చులు మరియు ఛార్జీలతో పాటు క్రింద పేర్కొన్న మొత్తం బకాయిలను చెల్లించవలెను. అటుల చెల్లించుటలో విఫలమైనచో దిగువ సంతకందారు సదరు చరాస్తులు/స్థిరాస్తులను పైన తెలిపిన ఏదైనా పద్ధతి ద్వారా విక్రయించుటకు చర్యలు తీసుకొనగలరు. అన్ని సంబంధిత పక్షాల ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన పద్ధతులను అనుసరించవచ్చు.

చెల్లించవలసిన బకాయిల వివరములు :

క్ర.సం.	ఋణ సౌకర్యం	అకౌంట్ నెంబర్	తేది.31.10.2025 నాటికి బకాయి మొత్తం
1	ఓపెన్ క్యాష్ క్రెడిట్	4896223000000042	రూ.64,93,566.15 పై

షెడ్యూల్ చరాస్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : శ్రీమతి శ్వేత పెద్ది గారి పేరున గల తనఖా ఆస్తి : ఆంధ్రప్రదేశ్, గుంటూరు, పెదకాకాని మండలం, రామాలయం గుడి దగ్గర, తక్కెళ్లపాడు, అసెస్‌మెంట్ నెం.254, 255, పంచాయతీ డి.నెం. 2-106, 2-106ఎ, మండల సర్వేయర్, తహసిల్దార్ కార్యాలయం మరియు ప్రత్యేక రిజిస్టర్ 59/2023 ద్వారా ఇవ్వబడిన ఎండార్స్‌మెంట్, డి.నెం.71/ఎ,బి లోని 432 చదరపు గజాల విస్తీర్ణంలో గల నివాస భూమి.
హద్దులు: తూర్పు: అప్పసాని ప్రసాద్, ఎన్.కోటేశ్వరరావు గార్ల ఇంటి ప్రహరీ గోడ, పడమర: యర్రం నాగేశ్వరరావు గారి ఇంటి స్థలం, ఉత్తరం: గుప్తా జయప్రకాష్ గారి ఇంటి స్థలం, దక్షిణం: చిగురుపాటి నాగేశ్వరరావు గారి ఇంటి స్థలం, మళ్ళీ పడమర: గుప్తా జయప్రకాష్ గారి ఇంటి స్థలం, మళ్ళీ ఉత్తరం: పంచాయతీ బజార్.
దయచేసి ఈ నోటీసును సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) ప్రకారం నోటీసుగా పరిగణించబడింది.
గమనిక : ఒకవేళ మీరు ఈ నోటీసును అందిన తేదీ నుండి 30 రోజులలోపు మొత్తం బకాయిలను అన్ని ఖర్చులు మరియు ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి భవిష్యత్ వడ్డీని చెల్లించడంలో విఫలమైతే, ఆస్తి రిజర్వుడ ధర, వేలం తేది మొ॥ పూర్తి వివరాలతో కూడిన ప్రత్యేకమైన వేలం/అమ్మకం ప్రకటనపబడుతుంది.

ప్రదేశం : గుంటూరు పట్టాభిపురం
తేది : 01.11.2025
సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

పట్టణ ఆరోగ్య కేంద్రం తనిఖీ

వైద్య సేవలపై ఆరా తీస్తున్న కేంద్ర బృందం సభ్యులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఎన్‌క్వాస్ ధ్రువీకరణకు పట్టణంలోని వెంగళరెడ్డినగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం కేంద్ర బృందం తనిఖీ చేసింది. ఓపీ, వైద్య సదుపాయాలు పరిశీలించారు. రోగులతోనూ మాట్లాడారు. జాతీయ ఆరోగ్య ప్రమాణాల సూచి (ఎన్‌క్వాస్) గుర్తింపు ఇచ్చేందుకు ఆసుపత్రికి అర్హత ఉందా లేదా అని అన్ని అంశాలను కేంద్ర బృంద సభ్యులు డాక్టర్ కాళిదాసన్, డాక్టర్ మిథున్ ఘన్‌శ్యామ్ కెర్దే పరిశీలించారు.

కంపెనీల పేరు చెప్పి.. నకిలీలు అంటగట్టి!

గురజాల, న్యూస్‌టుడే: పేరు ఒకటే.. డిజైన్ కూడా గుర్తు పట్టలేం. వాడితేగాని అసలు విషయం తెలియదు. నిత్యం మనం వాడే పేస్టులు, సబ్బులు, బాత్‌రూమ్, ఇంటి శుభ్రతకు వాడే రసాయనాలు తదితరాలు నకిలీలు వచ్చేశాయి. కంపెనీల పేరు చెప్పి వాటిని కిరాణా దుకాణాల్లో అమ్ముతున్నారు. జటావల కారంపూడి రోడ్డులోని ఓ దుకాణంలో కొనుగోలు చేసిన క్లీనర్ పనిచేయకపోవడంతో వినియోగదారుడు వెనక్కి ఇచ్చి వెళ్లిపోయారు. అలాగే లక్ష్మీటాకీసు సెంటరులో ఉండే ఓ మహిళ ఫ్లోరింగును శుభ్రపరిచే క్లీనర్‌ను తీసుకెళ్లగా.. అది పనిచేయక తిరిగి ఇచ్చిన ఘటన జరిగింది. ఏది అసలు...ఏది నకిలీవో అర్థం కావడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. బాగా అమ్ముడుపోయే, ప్రముఖ కంపెనీల పేర్లతో నకిలీలు సృష్టిస్తున్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

స్పందనకు వందనం

? అత్తలూరులోని బయ్యవరం రోడ్డులో ఊరి చివర చెత్త రోడ్డుపైనే పడేస్తున్నారు. ఎస్సీ కాలనీలోకి దుర్గంధం వ్యాపిస్తోంది. - **సుబ్బారావు** ✔ సిబ్బందిని పంపి చెత్తను తొలగిస్తాం. చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. - **నాగరాజు, కార్యదర్శి - న్యూస్‌టుడే, అమరావతి**

? పెదకూరపాడు శివాలయం వీధిలో మురుగు కాలువలు పూడిపోయాయి. మురుగు నీరు రోడ్డుపై చేరుతోంది. - **హుస్సేన్, స్థానికుడు** ✔ మురుగు కాలువల్లో పూడిక తీయిస్తాం. - **శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి - న్యూస్‌టుడే, పెదకూరపాడు**

ఆపద తప్పించి.. సేవలతో మెప్పించి

పెదకూరపాడు, అమరావతి, అచ్చంపేట, న్యూస్‌టుడే

పునరావాస కేంద్రంలో నిత్యావసరాలు అందిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

మొంథా తుపానుతో ముంపునకు గురయ్యే ప్రాంతాలను అధికారులు, నాయకులు ముందస్తుగానే గుర్తించారు. లోతట్టు ప్రాంత వాసులను సత్వరం పునరావాస కేంద్రాలకు తరలించారు. ఆయా కేంద్రాల్లో మౌలిక వసతులతో పాటు వైద్య సేవలు అందించారు. ఆపద తప్పించి.. చక్కటి సేవలతో అందరినీ మెప్పించడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పెదకూరపాడు నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలైన పెదమద్దూరు, మల్లాది, అమరావతి, కోగంటివారిపాలెం, రుద్రవరం, దొడ్లేరు గ్రామాల్లోని 105 కుటుంబాలకు చెందిన 290 మందిని ప్రభుత్వ పాఠశాలలు, సత్రాలు, కల్యాణ మండపాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నిత్యం పర్యవేక్షిస్తూ.. బాధితులకు తాగునీరు, ఆహారం, మందులతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించారు. తుపాను, వరద తగ్గిన తర్వాత స్థానిక కూటమి నాయకులు నిత్యావసర కిట్లు అందించి, సొంతూరికి పంపించారు.

చక్కటి భోజనం పెట్టారు

వాగులు పొంగి పెదమద్దూరు గ్రామంలోకి నీరు ప్రవేశించింది. ప్రమాదకర ప్రాంతాల్లో ఉన్న మమ్మల్ని పునరావాస కేంద్రాలకు తరలించి, మూడు పూటలా వేడివేడిగా టిఫిన్, మంచి భోజనం పెట్టారు. గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచినా, పునరావాస కేంద్రంలో మాత్రం ఇబ్బందులు లేకుండా చూశారు.
- **నాగరాజు, పెద్దమద్దూరు**

బాగా చూసుకున్నారు.

నాకు తెలిసి అనేక తుపాన్లు వచ్చాయి. ఆ సమయంలో అందరూ వచ్చి చూసి వెళ్లిపోవడం తప్ప, ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు అధికారులు దగ్గరుండి సొంత బిడ్డల్లా సహాయ సహకారాలు అందించారు. ఇలాంటి సేవలు ఎన్నడూ చూడలేదు. నిత్యావసరాలు, నగదు సహాయం అందించారు.
- **శివయ్య, కోగంటివారిపాలెం**

భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

సత్రశాల ఘాట్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో మురళీకృష్ణ తదితరులు

రెంటచింతల, న్యూస్‌టుడే: సత్రశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని గురజాల ఆర్డీవో మురళీకృష్ణ ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రమాద ఘటన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు అప్రమత్తం అయ్యారు. కృష్ణానది ఉద్ధృతంగా ప్రవహిస్తున్నందున శనివారం ఆయన గత ఈతగాళ్లను, పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఈవో రామిరెడ్డి తెలిపారు. నదిలోకి భక్తులు దిగకుండా చర్యలు చేపట్టామన్నారు. ఒంగోలు పోలీసు కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ చాందానాయక్ దంపతులు మల్లయ్య, భ్రమరాంబ దేవాలయానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గుండా శివయ్య, తహసీల్దార్ మేరి కనకం, ఈవో రామిరెడ్డి పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

అచ్చంపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని మండల తెదేపా అధ్యక్షుడు ఆశీర్వాదం కోరారు. శనివారం ఆయన తెదేపా గ్రామ కమిటీ నూతన అధ్యక్షుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నిరుపేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 8వ వార్డులో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల నగదును ఆయన లబ్ధిదారులకు అందజేశారు. తొలుత స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిషనర్ ఆనంద్‌కుమార్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

దుర్గి, న్యూస్‌టుడే: దుర్గి జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ శుక్రవారం పదవీ విరమణ చేసిన పి.కోటేశ్వరమ్మ దంపతులను శనివారం ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు సత్కరించారు. ఆమె పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలు పలువురు కొనియాడారు. ఎంఈవో బెంజిమెన్, ఇన్‌ఛార్జి హెచ్ఎం హనుమంతరావు, ఎస్టీయూ నాయకులు అనంతరామయ్య, అప్పారావు, ఎస్ఎంసీ ఛైర్మన్ గాలయ్య పాల్గొన్నారు.

పోలీసుల సేవలు అమోఘం

రెంటచింతల, న్యూస్‌టుడే: పోలీసుల సేవలు వెలకట్టలేనివని స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల హెచ్ఎం దుర్గాప్రసాద్ అన్నారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా స్థానిక ఎస్టీ హైస్కూలులో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ప్రోత్సాహకాలు అందజేశారు. విజేతలు చల్లా శ్రీవల్లి, పుష్పలత, డేగల దీపికలను అభినందించారు.

రంగనాథ స్వామికి పూజలు

జంగమహేశ్వరపురం (గురజాల గ్రామీణ): కార్తిక ఏకాదశి పురస్కరించుకుని పల్నాడు యాదాద్రి నరసింహస్వామి ఆలయంలో రంగనాథస్వామికి అష్టాదళ పాదపద్మారాధన పూజలు నిర్వహించారు. మహిళలు లక్ష దీపార్చన చేశారు.

ఆసుపత్రిలో బంధించి డ్రైవర్‌పై దాడి!

నకరికల్లు: తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఓ డ్రైవర్‌ను బంధించి, ప్రైవేటు ఆసుపత్రి సిబ్బంది దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి వివరాల ప్రకారం.. గత నెల 27వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో చెన్నై నుంచి హైదరాబాద్‌కు టాటా ఏస్ వాహనంలో మెడిసిన్ బాక్సులు వేసుకుని డ్రైవర్ బయలుదేరాడు. నకరికల్లు మండలంలోకి చేరుకోగా.. ఓ కారు ఎదురుగా రావడంతో ప్రమాదవశాత్తు ఢీకొంది. ఈ ఘటనలో కారు ముందు భాగం దెబ్బతింది. కారు యజమాని అయిన ప్రైవేటు వైద్యుడు టాటా ఏస్ వాహన డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగారు. అనంతరం రాజీ పడినట్లు నమ్మించిన వైద్యుడు తన కారు పాడైందని, రెండు బాక్సులను దాచేపల్లిలోని ఓ ఆసుపత్రిలో ఇవ్వాలని డ్రైవర్‌కు చెప్పి పంపాడు. అక్కడి ఆసుపత్రికి వెళ్లిన వెంటనే సిబ్బంది డ్రైవర్‌పై దాడి చేసి, ఫోన్ లాక్కొని ఓ గదిలో బంధించారు. రాత్రివేళ గది తలుపు పగులగొట్టి డ్రైవర్ తన స్వగ్రామానికి పారిపోయాడు. ఆ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి దాచేపల్లి స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేయకుండా రాజీ యత్నం చేసినట్లు తెలిసింది.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

మాచర్ల (కారంపూడి): గొర్రెల కాపరి సాయిని రాళ్లతో కొట్టిన చంపిన కేసులో నిందితుడు బుడ్డానాయక్‌ను శిక్షించడంతోపాటు బాధిత కుటుంబానికి రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలని గొర్రెల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రావ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో సాయి మృతదేహాన్ని పరిశీలించి నివాళులర్పించారు.

పొందుగలలో నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

లబ్ధిదారులకు పింఛను అందిస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్

అంకితభావంతో పనిచేస్తున్నాం

దాచేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదల పట్ల అంకితభావంతో పనిచేస్తోందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం పొందుగల గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదు అందజేశారు. అనంతరం సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలిసి దాచేపల్లిలో ఓ ప్రైవేటు ఆసుపత్రిని ప్రారంభించారు. వారిద్దరూ కలిసి ఆర్ అండ్‌బి బంగ్లాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. తుపాను సమయంలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నిరంతరం పర్యవేక్షించి నష్టాన్ని తగ్గించగలిగారని చెప్పారు. వైకాపా మాత్రం అవాస్తవ ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మండిపడ్డారు. స్థానిక రంగనాయకస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాముల సద్ది కార్యక్రమంలో యరపతినేని పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల తెదేపా కన్వీనర్లు నారాయణ, అహ్మద్ షరీఫ్, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ భారతి, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరుల పాల్గొన్నారు.

అమరావతి, న్యూస్‌టుడే: జిల్లా తెదేపా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ శనివారం పొందుగలలో పింఛను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల బాగోగులు తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబు చేసిన మేలు ఎన్నటికీ మరువవద్దన్నారు. తెదేపా నాయకులు రాజ, వెంకటేశ్వరరావు, సదాశివరావు, వసంతరావు, శేషగిరి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బొమ్మలు గీసి.. బహుమతులు పట్టి

విజేతలకు బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయుడు

మాచర్లలో బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని కామినేని స్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. మీకు ఇష్టమైన పండగ అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రథమ ఎన్.లక్ష్మీగోపికరెడ్డి, ద్వితీయ జి.మునివెన్నెల, తృతీయ బహుమతి పి.హేమవర్షిత సాధించారు. విజేతలకు ఉపాధ్యాయుడు కనిష్ బాషా బహుమతులు అందజేశారు.

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్ల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అక్షయ, మహేష్, అఖిర తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్ హనుమంతరావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రాజు, స్వరూప బహుమతులు ప్రదానం చేశారు.

పిచ్చిమొక్కలు.. చెత్త కుప్పలు

అడిగొప్పల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పక్కన ఎస్టీ కాలనీకి వెళ్లే రోడ్డును ఆనుకుని పిచ్చి, కంప చెట్లు పెరిగాయి. ఆ ప్రాంతం విషపురుగులకు నిలయంగా మారింది. స్థానికులు చెత్త వేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దుర్వాసనతో పాటు, విషపురుగులు తరగతి గదుల్లోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే వీధిలో విద్యుత్తు స్తంభం రహదారికి మధ్యలో ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, దుర్గి**

పునాదుల దశ దాటలేదు

సత్తెనపల్లి మండలం మారుతీనగర్‌లో గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్ల నిర్మాణాల దుస్థితికి ఈ చిత్రమే నిదర్శనం. పట్టణానికి చెందిన సుమారు 400 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేశారు. నిధుల విడుదలలో జాప్యం, ఇతర కారణాలతో నిర్మాణాలు సాగలేదు. కొన్ని స్థలాలు ముళ్లకంపతో నిండగా, మరికొన్ని పునాదుల దశను దాటలేదు. సగంపైగా నిర్మాణాలు అర్ధంతరంగా నిలిచాయి. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని నిర్మాణాలు పూర్తయ్యేందుకు తోడ్పడాలని లబ్ధిదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సత్తెనపల్లి గ్రామీణ.**

మురుగు, వర్షపు నీటితో చింత

పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదు. రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీటికితోడు మురుగు నిలిచింది. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు పూడ్చి, మురుగు నీటి కాలువల నిర్మాణంపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. **- సత్తెనపల్లి, న్యూస్‌టుడే**

బ్రాహ్మణ యువతకు జాబ్‌మేళా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని బ్రాహ్మణ నిరుద్యోగ యువతకు డిసెంబరు 13న గుంటూరులోని హిందూ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగారావు తెలిపారు. స్థానిక సత్యధ్యాన మందిరంలో శనివారం జాబ్‌మేళా గోడపత్రికలను ఆవిష్కరించారు.

కంటి వైద్య శిబిరం నేడు

ఆకులగణపవరం(రాజుపాలెం), న్యూస్‌టుడే: వడ్డెంపూడి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆకులగణపవరంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు పవన్‌కుమార్ తెలిపారు. ఎంపీఆర్‌ఏ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే శిబిరాన్ని మండల వాసులు వినియోగించుకోవాలని కోరారు.

తుపాను బాధితులకు ఆర్థిక సాయం

అచ్చంపేట, న్యూస్‌టుడే: మండలంలోని కోగంటివారిపాలెం, రుద్రవరం గ్రామాల్లోని తుపాను పునరావాస కేంద్రాల్లో ఉన్న వలస కూలీల 46 కుటుంబాలకు శనివారం రూ.1,09,000 అందజేసినట్లు ఆర్ఐ నాగేశ్వరరావు తెలిపారు. తెదేపా నాయకులు సాంబిరెడ్డి, సీతారామయ్య చేతుల మీదుగా అందజేశారు. వీఆర్వోలు దావూద్, ఇబ్రహీం, సర్పంచి నాగిరెడ్డి, కార్యదర్శి గోపి, కృష్ణారావు పాల్గొన్నారు.

విజయపురిసౌత్: విజయపురిసౌత్‌లో తుపాను కారణంగా నిరాశ్రయులైన మూడు కుటుంబాలకు తహసీల్దారు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు శనివారం పంపిణీ చేశారు. కూరగాయలు, 25 కిలోల బియ్యం, కంది పప్పు, నూనె, పంచదార, ఇతర సరకులు అందజేశారు. వీఆర్వో రవికుమార్, వీఆర్ఏలు రవి, మణికుమార్ పాల్గొన్నారు.

అమరజీవి త్యాగం అజరామరం

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తదితరులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని గాంధీచౌక్‌లో శనివారం నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గురజాల: ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం పురస్కరించుకుని గాంధీబొమ్మ సెంటరులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచి శ్రీనివాసరావు, కౌన్సిలరు కె.శ్రీనివాసరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు హనుమంతరావు, ఆదినారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గి: దుర్గిలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్టాండు కూడలి, గాంధీ కూడలిలో పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. నాయకులు సుబ్బారావు, రత్తయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ముందంజ

ఇన్నర్ రింగ్‌రోడ్డు గురించి తహసీల్దార్‌కు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం మాచర్లలోని 1, 15వ వార్డుల్లో పర్యటించిన ఆయన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అవ్వాతాతలను పలకరిస్తూ, వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని ముంపు ప్రాంతాల్లో పర్యటించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ముంపువాసులకు నిత్యావసర సరకులు, నగదు అందజేశారు. ఆజాద్‌నగర్‌లో చంద్రవంక వాగుపై దెబ్బతిన్న లోలెవల్ చప్టాను పరిశీలించారు. నియోజకవర్గంలో 100 ఎకరాల్లో మిర్చి, పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని, రైతులను ఆదుకుంటామని ఆయన తెలిపారు.

ఆక్రమణలతో కుంటుపడిన అభివృద్ధి.. రెండు దశాబ్దాలుగా మాచర్ల పట్టణంలో జరిగిన ఆక్రమణలతో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే అన్నారు. నూతనంగా నిర్మించనున్న ఇన్నర్ రింగ్‌రోడ్డు, కేంద్రీయ విద్యాలయం, వంద పడకల ప్రభుత్వాసుపత్రి, చిల్డ్రన్స్ పార్క్, టిడ్కో ఇళ్ల నిర్మాణాలపై తహసీల్దారు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. మున్సిపల్ ఛైర్మన్ మదార్‌సాహెబ్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, కమిషనర్ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల (కారంపూడి): తెదేపా సభ్యత్వాలు తీసుకున్న కార్యకర్తల కుటుంబాలకు పార్టీ వెన్నుదన్నుగా నిలుస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు అన్నెబోయిన అమరలింగం, షేక్ జిల్లానీ బాషా కుటుంబ సభ్యులకు మంజూరైన రూ.5 లక్షల బీమా చెక్కులను అందించారు. 37 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.26.80 లక్షల చెక్కులను పంపిణీ చేశారు.

మహారాజశ్రీ నరసరావుపేట 13వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు నందు ఈపి 165/2018 ఆర్బిట్రేషన్ కేసు నెంబర్ ఏఎస్వి/ఎస్ఎఫ్/167/2015

బిట్వీన్
మెస్సర్స్ సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, విజయవాడ, ప్రస్తుతం నరసరావుపేట, పల్నాడు డిస్ట్రిక్ట్ ...డి హెచ్ ఆర్
అండ్
డి.రామకృష్ణ అండ్ అనదర్ ...జె డి ఆర్
టు
జెడిఆర్ 1 : డి.రామకృష్ణ, తండ్రి డి.వెంకటేశ్వర్లు, డోర్ నెంబర్ 8-217, శివాపురం తండా, నకరికల్లు గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా
పై నెంబర్ ఈపీలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసికొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం ఈ పేపర్ ప్రకటనకు ఆర్డర్ వేసినారు. వాయిదా తేది 04-11-2025న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు కానీ మీ తరపున అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా ది. 04-11-2025
ఇట్లు : ఎం.చంద్రశేఖర్, డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది

రెండు ట్రాలీ ఆటోలు ఢీ

మాచవరం, న్యూస్‌టుడే: తురకపాలెం సమీపంలో శనివారం ఎదురెదురుగా వస్తున్న రెండు ట్రాలీ ఆటోలు ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. తెలంగాణ రాష్ట్రం మేళ్లచెరువు నుంచి నకరికల్లుకు, కొత్తగణేశునిపాడు నుంచి వేమవరం వైపు ఆటోలు వెళుతూ మూలమలుపు వద్ద ఢీకొన్నాయి. ఈ ఘటనలో రెండు వాహనాల్లో కూలీ పనులకు వెళుతున్న ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో, క్షతగాత్రులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు.

రేడియేషన్‌తో క్యాన్సర్ కణాలను నశింపజేయవచ్చు

పిడుగురాళ్ల: అధికశక్తి గల రేడియేషన్ ద్వారా క్యాన్సర్ కణాలను నశింపచేయవచ్చని ఓమెగా ఆసుపత్రి అంకాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ చెప్పారు. పట్టణంలోని పిడుగురాళ్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో నిరంతర వైద్య విద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ చికిత్సలో వచ్చిన ఆధునిక రేడియేషన్ పద్ధతులు వివరించారు. ఐఎంఏ అధ్యక్షుడు ధూళిపాళ్ల భరత్‌కుమార్, కార్యదర్శి రామప్రసాద్, ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్, కోశాధికారి సాంబశివరావు పాల్గొన్నారు.

పెద్దింటమ్మ గుడిలో చోరీ

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతిలోని పెద్దింటమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీ పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. అర్ధరాత్రి సమయంలో గేట్లకు ఉన్న తాళాలను కట్ చేసి ఆలయంలోకి ప్రవేశించారు. బీరువాను తెరిచారు. అనంతరం హుండీలోని నగదును అపహరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

జూద స్థావరంపై దాడి

పెదకూరపాడు: పెదకూరపాడు రైల్వేస్టేషన్ రోడ్డులోని జగనన్న కాలనీలో జూదం కేంద్రంపై శనివారం ఎస్సై గిరిబాబు దాడిచేశారు. ఐదుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.10,100 స్వాధీనం చేసుకున్నారు.

సరికొత్తగా పల్లెపాలన

ప్రారంభానికి సిద్ధమైన డీఎల్‌డీవో కార్యాలయాలు

సత్తెనపల్లిలో డీఎల్‌డీవో ఛాంబర్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పల్లె పాలనను సరికొత్తగా మార్చేందుకు ఉద్దేశించిన డీఎల్‌డీవో కార్యాలయాలు ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో డీఎల్‌డీవో వ్యవస్థను తీవ్ర నిర్లక్ష్యం చేశారు. ఫలితంగా వారు ఎక్కడ ఉన్నారో.. ఏం చేస్తున్నారో కూడా ప్రజలకు తెలియని పరిస్థితి ఏర్పడింది. డీఎల్‌డీవో (డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్)ల పర్యవేక్షణలో గ్రామాల్ని అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో డీఎల్‌డీవోలకు నూతనంగా కార్యాలయాల్ని ఏర్పాటు చేశారు.

★ గత నెల 2న తొలుత కార్యాలయాల్ని ప్రారంభించాలని భావించారు. పనులు పూర్తవ్వకపోవడంతో జాప్యం జరిగింది. నవంబరు 1న ప్రారంభించాలని ప్రాథమికంగా నిర్ణయించినా.. మొంథా తుపాను నేపథ్యంలో మళ్లీ వాయిదా వేశారు.

★ డీఎల్‌డీవో కార్యాలయాల్లో వారితోపాటు డీఎల్‌పీవో(డివిజనల్ పంచాయతి అధికారి), డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్(ఏపీడీ) ఉండనున్నారు. మూడు విభాగాల సేవలు ఒకేచోట ఉండనున్నాయి. దీంతో గ్రామాల అభివృద్ధికి పకడ్బందీగా ప్రణాళికలు రూపకల్పన చేసి, అమలు చేసేందుకు అవకాశం ఏర్పడనుంది.

★ సత్తెనపల్లిలో పీఆర్ అతిథి గృహం, గురజాలలో పాత పీఆర్ భవనం, నరసరావుపేటలో కలెక్టరేట్ ప్రాంగణంలోని భవనాలను డీఎల్‌డీవో కార్యాలయాలుగా మార్చారు. వీటిలో అభివృద్ధి పనులకు రూ.39.50 లక్షల నిధులు వెచ్చించారు. పూర్తిస్థాయిలో వీటి సేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయని జడ్పీ సీఈవో జ్యోతిబసు తెలిపారు.

మాలధారులకు మహాప్రసాదం

75త్యాళ్లూరు(పెదకూరపాడు), న్యూస్‌టుడే: అయ్యప్ప మాలధారులకు 75త్యాళ్లూరు కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శనివారం నుంచి మహాప్రసాదాన్ని అందిస్తున్నారు. దాతల తోడ్పాటుతో ఆలయ కమిటీ సభ్యులు ఏటా శివ, అయ్యప్ప, భవానీ మాలధారుల ఆకలి తీర్చేందుకు భిక్ష అందిస్తున్నారు.

దుర్గి: అడిగొప్పలలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. స్వామికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం చేశారు. భక్తుల భజనలు ఆకట్టుకున్నాయి.

అడిగొప్పలలో అయ్యప్ప పడిపూజ

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సత్తెనపల్లి బ్రాంచ్ (00915), పల్నాడు జిల్లా.

ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని "యధాతథ స్థితి" లో వాహనము లోన్ తాలూకు అసలు బకాయి సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఆన్‌లైన్ వేలమును ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత పేరు & ఖాతా నెం.	వాహనము మోడల్	వాహనము నెం.	రిజర్వు ధర & ధరావత్తు
రాజేశ్వరి ట్రావెల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీమతి. మేలు రాజేశ్వరి, భర్త: కిరణ్ కుమార్, రఘురాంనగర్, సత్తెనపల్లి. అకౌంట్ నెం. 41793430412	MARUTHI SUZUKI MOTOR CAB (LPV) PETROL/ HYBRID-2023	AP 39 US 8363	రూ. 8,00,000/- రూ. 80,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 26.11.2025
సమయం ఉ 12.00 గం.ల నుండి మధ్యాహ్నం గం.01.00 వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం: 25.11.2025, సా 04.00 గం.ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ. 10,000/- లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు: (1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర ఏడు రోజులలోపు చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) తేది 03.11.2025 నుండి 25.11.2025 వరకు ఉ. 10 గం.ల నుండి సా॥ 4 గం.ల వరకు వాహనము తనిఖీ చేసుకోగలరు. వాహన తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు, చీఫ్ మేనేజర్ : 98496 43739 & రికవరీ ఏజెంట్ : 99663 93649. (5) ఇతర వివరములకు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సత్తెనపల్లి బ్రాంచ్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా నందు మరియు ఇ-వేలం కొరకు M/s PSB Alliance, https://www.baanknet.com. హెల్ప్‌లైన్ నెం. 8291220220 నందు సంప్రదించవచ్చును. EMD (ధరావత్తు) సొమ్మును Demand Draft ద్వారా చీఫ్ మేనేజర్, భారతీయ స్టేట్ బ్యాంక్, సత్తెనపల్లి బ్రాంచ్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా పేరున చెల్లుబాటు అయ్యే విధంగా జమచేయవలెను.

తేది : 01.11.2025
స్థలం : సత్తెనపల్లి
సం/- అధీకృత అధికారి,
SBI, సత్తెనపల్లి బ్రాంచ్

(c) eenadu

క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ ఇలా!

షెఫ్ స్పెషల్

పిల్లలు కుకీస్‌ను చాలా ఇష్టపడతారు. అందులోనూ క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ అయితే.. చూసేందుకు ఆకర్షణీయంగా, రుచిలో అద్భుతంగా ఉండి మరింత నచ్చేస్తాయి. వాటిని సులువైన పద్ధతిలో ఇలా చేసి చూడండి.

కావలసినవి: అన్‌సాల్టెడ్ బటర్ - కప్పు, పంచదార పొడి - ముప్పావు కప్పు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూన్, మైదాపిండి - 2 కప్పులు, ఉప్పు - చిటికెడు, పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలు (ఆన్‌లైన్‌లో దొరుకుతాయి) - అర కప్పు చొప్పున, వైట్ చాక్లెట్ - అలంకరించేందుకు

తయారీ: క్రాన్‌బెర్రీలను ముక్కలుగా కోసి ఉంచాలి. వెడల్పాటి పాత్రలో వెన్న, పంచదార పొడి, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, ఉప్పు వేసి ఎలక్ట్రిక్ మిక్సర్‌తో నాలుగు నిమిషాల పాటు బాగా కలపాలి. అందులో కొంచెం కొంచెం మైదా వేస్తూ బీట్ చేయాలి. మొత్తం కలిసిపోయి, మెత్తటి పిండి తయారయ్యింది-అనుకున్నాక.. పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలను జోడించాలి. అవి ఒకే దగ్గర కాకుండా పిండి అంతటా సమంగా ఉండేలా కలపాలి. ఈ పిండిని రెండు భాగాలు చేసి పాలిథిన్ కాగితంతో చుట్టి.. రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. రెండు గంటల తర్వాత పిండిని బయటకు తీసి.. పావు అంగుళం మందం ఉండేలా గుండ్రంగా లేదా, చతురస్రంగా కుకీస్ చేసుకోవాలి. వాటిని బేకింగ్ షీట్ మీద ఒకదానికొకటి తగలకుండా పరిచినట్లు అమర్చాలి. అవెన్‌ను 160 డిగ్రీల సెల్సియస్ వద్ద ప్రీహీట్ చేసి.. 12 నిమిషాలు బేక్ చేయాలి. చల్లారాక.. వైట్ చాక్లెట్‌ను చిలకరించాలి. అంతే.. రుచికరమైన కుకీస్ రెడీ.

'వాసూ! నీకు రెండ్రోజులు తిండి పెట్టకుండా మాడ్చాలిరా' అన్నాను. 'పర్లేదు, మిల్క్‌షేక్‌లు తాగి బతికేస్తాగానీ.. నాకెందుకురా శిక్ష? నువ్వు వంట చేసినంతలో ఇంత ఫ్రస్టేషనా?' అన్నాడు వాసు.

'నువ్వు డిస్టర్బ్ చేయడం వల్ల.. ఉప్పు రెండుసార్లు వేశాను' ఉక్రోషంగా అన్నాను. 'ఆడటం తెలీకపోతే తబలా సరిగ్గా లేదన్నారట. నీకు కంగారెక్కువ' 'నువ్వు మరీ అండర్‌ఎస్టిమేట్ చేయకు.. మాస్టర్‌షెఫ్ కావాల్సినవాణ్ణి' 'చాల్లేగానీ.. ఇంతకీ కూర పనికొస్తుందా?' 'రివర్స్ చేస్తా! ఇవాళ టీ మానేయ్. ఈ పాలు కూరలో పోస్తే ఉప్పు బ్యాలెన్సయిపోతుంది' 'లేదు తలనొప్పిగా ఉంది, టీ కావాల్సిందే' 'సరే.. పెరుగుందా?' 'పెరుగూ లేదు, పరిదూ లేదు' 'పోనీ.. పాల ప్యాకెట్ తీసుకురా ప్లీజ్' 'నాకు మీటింగ్ ఉందని చెప్పాగా! కావాలంటే నువ్వే తెచ్చుకో' అనేసి వాసు స్నానానికి వెళ్లిపోయాడు.

ఇక లాభంలేదని కొంచెం కారం వేశా. ఊహూ ఉప్పు తగ్గలేదు. చింతపండు జోడించా. లాభం లేకపోయింది. కరివేపాకు కారం కనిపిస్తే వేశా.. అయినా బాగుపడలేదు. శనగపిండి కోసం వెతికా.. ఊహూ మా అమ్మ ఎంచక్కా సరుకులన్నీ డబ్బాల్లో వరుసగా సర్దుతుంది. మేం బ్రహ్మచారులం.. శతమర్కటాల్లా.. ఎప్పుడూ దూకుళ్లే తప్ప.. కుదురుగా, నిదానంగా ఉండటం మాకెక్కడ వీలవుతుంది? ఏది కావాలన్నా ప్యాకెట్ తెచ్చుకోవడం, అవసరమైనంత ఉపయోగించి, మిగిలిందాన్ని అలాగే ఉంచేస్తాం. దాంతో వంటింటి గట్టుమీద, కింద గోడ పొడుగునా బియ్యం, పప్పులు, ఉప్పు, పసుపు, గరంమసాలా, కూరగాయలు... ఇలా డజన్ల కొద్దీ పొట్లాలు, కవర్లూ. ఒక్కోటి విప్పి చూడటం, అవసరం లేదని విసిరేయడం.. మొత్తానికి శనగపిండి కాదు గానీ బియ్యప్పిండి దొరికింది. ఓ గుప్పెడు వేసేశా.. ఉండలు కడితే చిరాకేసి గ్లాసుడు నీళ్లు పోశా. తీరా ఉప్పు లేదూ, కారం లేదూ.. కనీసం కూరలా కూడా లేదు.. నీళ్లచారులా తయారైంది. విరక్తిగా స్టవ్ ఆఫ్ చేశాను. ఇక్కడే సరిపెట్టేసుకోమని వాసుని బుజ్జగించా. డబ్బాలో అన్నం, ఆవకాయ పచ్చడి వేసుకుని ఆఫీసుకు బయల్దేరాను- 'ఈ ఆడోళ్లు ఏళ్ల తరబడి పద్ధతిగా వంటెలా చేస్తారో?!' అనుకుంటూ.

– రతన్‌బాబు గుమ్మడి, హైదరాబాద్

వనంలో విందు

కార్తికమాసంలో పూజలు, పెళ్లిళ్ల కోలాహలంతో పాటు ఊరూ వాడా వనభోజనాల సందడి కనిపిస్తుంది. మనసుకు నచ్చిన ఆత్మీయులతో కలిసి పచ్చటి చెట్ల మధ్య పంచభక్ష్య పరమాన్నాలు తింటుంటే.. అంతకంటే ఆనందం ఇంకేముంటుంది! మీ వనభోజనంలో వీటిని చేర్చుకుని చూడండి...

అలసంద వడలు

కావలసినవి: అలసందలు - కప్పు, బియ్యప్పిండి - 4 స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు - పావు స్పూన్, మొక్కజొన్న పిండి - ఒకటిన్నర టేబుల్ స్పూన్, అల్లం ముద్ద, జీలకర్ర - స్పూన్ చొప్పున, ఉల్లిపాయ - 1, పచ్చిమిర్చి - 2, కొత్తిమీర తరుగు - పావు కప్పు, నూనె - వేయించేందుకు సరిపడా

తయారీ: అలసందలను కడిగి, నానబెట్టాలి. నాలుగు గంటల తర్వాత ఉప్పు చేర్చి.. గ్రైండ్ చేయాలి. పిండిని వెడల్పాటి పాత్రలోకి తీసి.. పసుపు, అల్లం ముద్ద, జీలకర్ర, సన్నగా తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో గారెలు చేసి.. కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని టిష్యూ కాగితం మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. కరకరలాడే అలసంద వడలు కొబ్బరి లేదా పల్లీ పచ్చడితో తింటే వహ్వా అనిపిస్తాయి.

క్యారెట్ గులాబ్‌జామ్

కావలసినవి: పంచదార - 250 గ్రాములు, పాలు - 200 ఎం.ఎల్, యాలకులు - 4, క్యారెట్లు - 600 గ్రా, మిల్క్ పౌడర్ - 100 గ్రా, నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు, ఉప్మారవ్వ - 5 టేబుల్ స్పూన్లు, నూనె - వేయించేందుకు సరిపడా, పిస్తా పలుకులు - 2 స్పూన్లు

తయారీ: పంచదారలో 200 ఎం.ఎల్ నీళ్లు, యాలకులు చేర్చి సన్న సెగ మీద కలియతిప్పుతుండాలి. కొంచెం చిక్కగా అయ్యాక దించేసి పక్కనుంచాలి. క్యారెట్లు కడిగి.. పీల్ చేసి.. గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. క్యారెట్ ముద్దను వేయించాలి. అది వేగిన తర్వాత పాలు, రవ్వ జతచేసి.. కలియబెడుతుండాలి. పాలన్నీ ఇగిరిపోయి.. పొడిపొడిలాడుతున్నప్పుడు మిల్క్ పౌడర్ జోడించి.. ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. దగ్గరగా అయ్యాక సెగ తీసేసి.. ఆరేడు నిమిషాల పాటు చల్లారనివ్వాలి. ఈ మిశ్రమంతో చిన్న బాల్స్‌లా చేసి కాగుతున్న నూనెలో దోరగా వేయించాలి. వాటిని పంచదార సిరప్‌లో వేసి, పిస్తా పలుకులు చల్లాలి. అవి ఓ గంట నానితే చాలు.. నోరూరించే క్యారెట్ గులాబ్‌జామ్ రెడీ.

పనస పులావ్

కావలసినవి: బాస్మతి బియ్యం - 2 కప్పులు, పనసకాయ ముక్కలు - 3 కప్పులు, పెరుగు - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, నెయ్యి - టేబుల్ స్పూన్, ఉల్లిపాయలు - పెద్దవి 2, టొమాటో - 1, పుదీనా, కొత్తిమీర తరుగు - గుప్పెడు చొప్పున, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒకటిన్నర స్పూన్, పచ్చిమిర్చి - 4, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర, కచ్చాపచ్చా దంచిన మిరియాలు, పులావ్ పౌడర్ - స్పూన్ చొప్పున, పసుపు - అర స్పూన్, యాలకులు - 3, లవంగాలు - 5, దాల్చినచెక్క - అంగుళం ముక్క, స్టార్‌మొగ్గ - 1, జాపత్రి - కొద్దిగా, బిర్యానీ ఆకులు - 2, జీడిపప్పులు - 10, నిమ్మరసం - పావు స్పూన్

తయారీ: పనసకాయ ముక్కలను నీళ్లలో వేసి ఉంచాలి. బియ్యం కడిగి ఓ పావుగంట నానబెట్టాలి. కుక్కర్‌లో నూనె, నెయ్యి వేడిచేసి.. బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క స్టార్‌మొగ్గ, యాలకులు, లవంగాలు, జాపత్రి, జీలకర్ర, మిరియాలు, జీడిపప్పులు, వేయాలి. అవి వేగాక పుదీనా, ఉల్లి తరుగు, టొమాటో, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు, పనసకాయ ముక్కలు జతచేసి.. కలియతిప్పుతుండాలి. అవి కాస్త వేగాక... ధనియాల పొడి, గరంమసాలా, పసుపు, ఉప్పు, పులావ్ పౌడర్, పెరుగు వేసి కలపాలి. నిమిషం తర్వాత బియ్యం, తగినన్ని నీళ్లు జోడించి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. కుక్కర్ మూత తీసి.. కొత్తిమీర తరుగు, నిమ్మరసం చల్లితే పనస పులావ్ పూర్తయినట్లే. ఇందులోకి కీరదోస రైతా సూపర్‌గా ఉంటుంది. ఈ లెక్కల ప్రకారం అవసర మైనంత మోతాదులో చేసుకోవాలి.

కీళ్లనొప్పులను తగ్గిస్తాయివి!

ఆహారం ఆరోగ్యం

అనేక పదార్థాల్లో నువ్వులు ఉపయోగిస్తాం. ఇవి రుచిలోనే కాదు.. పోషకవిలువలు అందించడంలోనూ అదుర్స్! ● నువ్వులను మన ఆహారంలో చేర్చుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ● ఎముకలకు పటుత్వం వస్తుంది. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ● ఆయుర్వేద వైద్యంలో వీటిని మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు. ● రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తంలో చక్కెర స్థాయి క్రమద్ధంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. ● ముఖానికి మెరుపు వస్తుంది. చర్మం ముడతలు పడకుండా అరికడతాయి కాబట్టి వయసు మీదపడినట్లుండదు. ● నువ్వుల్లో ప్రొటీన్లు, విటమిన్లు, విస్తారంగా ఉంటాయి. ● వేయించిన నువ్వుల కంటే నానబెట్టిన లేదా మొలకెత్తినవి మరీ మంచిది.

aha@eenadu.in

ఆహా!

బ్రెడ్డు బంగాళదుంపలతో చిరుతిండి

పాఠకవంట

మనందరికీ సాయంత్రమయ్యేసరికి ఏవో చిరుతిళ్లు కావాలనిపిస్తుంది. అలాంటప్పుడు మిర్చిబజ్జీ, సమోసా, పకోడీల్లాంటివి చేస్తాం లేదా తెప్పించుకుంటాం. ఎప్పుడూ అవేనా అనిపించకుండా కొంచెం ప్రత్యేకమైన స్నాక్స్ కావాలంటే 'ఆలూ ట్రయాంగిల్స్' బాగుంటాయి.

ఈ చిరుతిండి కోసం.. బంగాళదుంపలు - 4, బ్రెడ్ స్లైసులు - 6, ఉప్పు - రుచికి తగినంత, అల్లం పచ్చిమిర్చి ముద్ద - స్పూన్, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ - అర స్పూన్ చొప్పున, బియ్యప్పిండి - 2 టేబుల్ స్పూన్లు, మొక్కజొన్న పిండి - టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు - గుప్పెడు, నూనె - వేయించేందుకు సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో నీళ్లలో ముంచి తీసిన బ్రెడ్ స్లైసులను, ఉప్పు, అల్లం పచ్చిమిర్చి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ జతచేసి కలపాలి. ఇప్పుడు బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి కూడా వేసి ఉండలు కట్టకుండా మరోసారి కలపాలి. ఈ మిశ్రమంతో కాస్త మందమైన రొట్టెలు చేసి.. త్రిభుజాల్లా కట్ చేయాలి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే.. కరకరలాడే చిరుతిండి సిద్ధమైపోతుంది. ఈ 'ఆలూ ట్రయాంగిల్స్' పల్లీ లేదా పుదీనా పచ్చడితో తింటే సూపర్‌గా ఉంటాయి. ఒకసారి ప్రయత్నించి చూడండి.. ఇంట్లో అందరికీ నచ్చేస్తాయి.

– వి.రోహిత, హైదరాబాద్

బాధిత కుటుంబానికి రూ.5 లక్షల సాయం

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: కార్యకర్తల సంక్షేమ కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ఇటీవల పాలడుగు నాగేశ్వరరావు విద్యుత్తు తీగలు తగిలి మృతి చెందాడు. పార్టీ సభ్యత్వం ఉన్న ఆయన కుటుంబానికి బీమా నగదు వచ్చింది. శనివారం సాయంత్రం పార్టీ నాయకులతో కలసి మూగచింతలపాలెం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి రూ. 5లక్షల విలువైన చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హనుమా నాయక్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న జీవీ ఆంజనేయులు

గ్రానైట్ యజమానుల ఆందోళన

చిలకలూరిపేట గ్రామీణ: గ్రానైట్ పరిశ్రమను నిర్వీర్యం చేస్తున్న ఏఎంఆర్ సంస్థను రద్దు చేయాలంటూ పల్నాడు జిల్లా గ్రానైట్ పరిశ్రమ, క్రషర్ యజమానులు, కార్మికుల అసోసియేషన్ సభ్యులు శనివారం ఆందోళన చేపట్టారు. చిలకలూరిపేట మండలం యడవల్లి నుంచి తాతపూడి వరకు నిరసన ప్రదర్శన చేశారు. మార్గమధ్యలో ఉన్న సంస్థ చెక్‌పోస్టులను మూసివేయించారు. అసోసియేషన్ నాయకులు ఒంటిపులి ఆంజనేయులు, కిరణ్‌కుమార్, చైతన్య, వెంకటేశ్వర్లు, శంకర్‌రెడ్డి, సుబ్బారావు, రాధాకృష్ణ, జీవన్‌రెడ్డిలు మాట్లాడుతూ మైనింగ్ రాయల్టీ వసూలు బాధ్యతలను చూస్తున్న ఏఎంఆర్ సంస్థ తీరువల్ల పరిశ్రమకు నష్టం కలుగుతోందని, పరిశ్రమలు మూతపడటంతో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. రాయల్టీ వసూలు బాధ్యతలు చేపట్టిన సదరు సంస్థ ఆరంభంలోనే చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి అనధికారిక వసూళ్లకు తెరలేపిందని, దీనిపై పరిశ్రమ యజమానులు, సంస్థ ప్రతినిధులు చర్చల ద్వారా ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. గడువు ముగిశాక మళ్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గ్రానైట్ రాయల్టీ వసూలు బాధ్యతలు ఏఎంఆర్ సంస్థకు అప్పగించారన్నారు. దీనివల్ల పరిశ్రమకు తీరని నష్టం జరుగుతోందన్నారు. పరిశ్రమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నిరసన ర్యాలీలో గ్రానైట్ పరిశ్రమ యజమానులు

వరికపూడిశెల నిర్మాణం దిశగా అడుగులు

ఈనాడు - అమరావతి: వరికపూడిశెల ఎత్తిపోతల పథకం నిర్మాణానికి కేంద్రం నుంచి అవసరమైన పర్యావరణ అనుమతులు పొందడానికి కన్సల్టెన్సీ సంస్థ ఎంపికకు జలవనరుల శాఖ టెండర్లు పిలిచింది. పథకాన్ని 84,500 ఎకరాలకు సాగునీరు అందించేలా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కన్సల్టెన్సీ సంస్థ ఎంపికకు శనివారం జలవనరుల శాఖాధికారులు టెండర్లు పిలిచారు. పద్నాలుగు రోజుల వ్యవధి విధించారు. ఎంపికైన సంస్థ సర్వేచేసి నివేదిక తయారు చేసి కేంద్రానికి పంపి ఆమోదం పొందితే పర్యావరణ అనుమతులు లభిస్తాయి. అనంతరం పనులు ప్రారంభించనున్నారు.

ఉద్యోగిని దూషించిన వైకాపా కార్యకర్తపై కేసు

యడ్లపాడు: మండలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేట సచివాలయ మహిళా ఉద్యోగిని వేధించిన అదే గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త బశల వెంకటేశ్వర్లుపై పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం సదరు ఉద్యోగిని విధి నిర్వహణలో భాగంగా వెల్‌ఫేర్ అసిస్టెంట్‌తోపాటు పంట పొలాల పరిశీలనకు వెళ్లారు. అక్కడికి వెళ్లిన వెంకటేశ్వర్లు గ్రామస్థుల ముందు తనను దూషిస్తూ అవమానకరంగా మాట్లాడారని, గ్రామస్థులు మందలించటంతో అక్కడి నుంచి వెళ్లిపోయారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విధి నిర్వహణలో జోక్యం చేసుకుంటూ ఉన్నతాధికారులకు తప్పుడు ఆరోపణలు చేయడమేకాకుండా, వైకాపా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆడియోలు పోస్టు చేసి తన పరువుకు భంగం కలిగించారని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
సత్తెనపల్లి బ్రాంచ్, డి.నెం.9-8-27, గ్రౌండ్ ఫ్లోర్, పాత బస్టాండ్ దగ్గర, వడ్డవల్లి, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, ఆం.ప్ర-522403.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన అనుబంధం-4-ఎ (రూల్స్ 6(2) & 8(6) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏది ఎక్కడ ఉంటే అలానే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఇ-వేలం తేది & సమయం: 05-12-2025 మ॥ 02:00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు
ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం తేది : 29.11.2025 నుండి 03.12.2025 ఉ॥ 11:00 గం॥ల నుండి సా॥ 04:00 గం॥ల వరకు (ముందస్తు అనుమతితో మాత్రమే)

ఋణగ్రహీతలు : 1) M/s ప్రవహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు, శ్రీవిన్ కోల్డ్ స్టోరేజ్ సర్వే నెం.54-బి, 55-1, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 2) M/s. ప్రవహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, CIN U15122AP2016PTC103983, ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ AP-04-0004740 ఫ్లాట్ నెం.టీక్-116, రెయిన్ ట్రీ పార్క్, నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, నంబూరు పోస్ట్, గుంటూరు-522508. ఆంధ్రప్రదేశ్. 3) శ్రీమతి చింతపల్లి ప్రణుతి, డైరెక్టర్ ఆఫ్ M/s. ప్రవహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి॥మీ॥ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 4) శ్రీమతి తేళ్ల నళిని, డైరెక్టర్ ఆఫ్ M/s ప్రవహ చిల్లీ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.44, LILAC, L&T సెరీన్ కౌంటీ, ఉర్దూ విశ్వవిద్యాలయం దగ్గర, టెలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032. హామీదారులు : 1) శ్రీ చింతపల్లి ప్రదీప్ చక్రవర్తి, డోర్ నెం.44, LILAC, L&T సెరీన్ కౌంటీ, ఉర్దూ యూనివర్సిటీ దగ్గర, టెలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032. 2) శ్రీ విపిన్ ధౌండియాల్, డోర్ నెం. 4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి॥మీ॥ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 3) శ్రీమతి చింతపల్లి జయశ్రీ, డోర్ నెం. 4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి॥మీ॥ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 4) శ్రీ చింతపల్లి ప్రవీణ్ చక్రవర్తి, డోర్ నెం.26-1-72, చక్రవర్తి నిలయం, నగరంపాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ (ప్రాతినిధ్యం వహిస్తున్న జిపిఏ హోల్డర్ శ్రీమతి చింతపల్లి జయశ్రీ). 5) శ్రీమతి చింతపల్లి ప్రణుతి, డోర్ నెం.4-139, శ్రీవిన్ గ్రీన్స్, 13/16 కి.మీ మైలురాయి, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. 6) శ్రీమతి తేళ్ల నళిని, డోర్ నెం.44, LILAC, L&T సెరీన్ కౌంటీ, ఉర్దూ యూనివర్సిటీ దగ్గర, టెలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032.

బకాయి మొత్తం: తేది 10.05.2025 నాటికి రూ.7,31,47,795.15 (అక్షరాల ఏడు కోట్ల ముప్పై ఒక్క లక్షల నలభై ఏడు వేల ఏడు వందల తొంభై ఐదు రూపాయల పదిహేను పైసలు మాత్రమే) తేది 11.05.2025 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు, ఏవైనా ఉంటే, వాటితో సహా, రియలైజేషన్ వరకు.

స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం / భౌతికం : నిర్మాణాత్మకంగా

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్ డిస్ట్రిక్ట్, రాజుపాలెం గ్రామపంచాయతీ లిమిట్స్, రాజుపాలెం, డి నెం.54/బి - ఎకరా 2.50 సెంట్లు, డి నెం:55/1 - ఎకరా 3.08 సెంట్లు, మొత్తం ఎకరా 5.58 సెంట్లులోని ఇందులో ఎకరా 5.05 సెంట్లులోని ఫ్యాక్టరీ భూమి మరియు భవనం 21.03.2006 తేదీ (డాక్యుమెంట్ నెం:1215/2006) తేదీ 12.10.2009 తేదీ (డాక్యుమెంట్ నెం:6861/2009) తేదీ 12.10.2009 తేదీ (డాక్యుమెంట్ నెం:6861/2009) ద్వారా ఆస్తి యజమానులు ఎకరా 1.50 సెంట్ల భూమిని విక్రయించినారు, అది ఇక్కడ మినహాయించబడింది మరియు ఎకరా 5.05 - ఎకరా 1.50 = ఎకరా 3.55 సెంట్లు వ్యవసాయేతర భూమి. హద్దులు : తూర్పు : వనపెడ కోటయ్య ఇతరులు యొక్క భూమి, దక్షిణం : రోడ్డు, గుంటూరు, హైదరాబాద్ హైవే, పడమర : రాయవరపూర్ బ్రహ్మయ్య ఇతరులు యొక్క భూమి, ఉత్తరం : రైల్వే భూమి. పై హద్దుల యందు విస్తీర్ణం 3.55 ఎకరాలులోని స్థలం.

రిజర్వు ధర: రూ.4,01,41,000/- ధరావత్తు సొమ్ము: రూ.40,14,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-

ఆస్తి నెం.2 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్ జిల్లా, రాజుపాలెం మండలం, రెడ్డిగూడెం గ్రామ డి నెం.23-1A1 నందు విస్తీర్ణం ఎకరా 12.64 లోని ఎకరా 1.06 సెంట్లులోని విస్తీర్ణం ఎకరా 0.50 సెంట్లు రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ తేది.18.11.2010 (డాక్యుమెంట్ నెం.10376/2010) వ్యవసాయేతర భూమి మరియు ఆర్‌సిసి భవనం కలదు. హద్దులు : తూర్పు : శ్రీవిన్ ఫుడ్ ప్రోడక్ట్స్ యొక్క స్థలం, దక్షిణం : రోడ్డు, గుంటూరు, హైదరాబాద్ హైవే, పడమర : శివరాత్రి కోటయ్య గారి స్థలం, ఉత్తరం : చింతపల్లి ప్రభాకర రావు గారి స్థలం.

రిజర్వు ధర: రూ.86,31,000/- ధరావత్తు సొమ్ము: రూ.8,63,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.3 : షెడ్యూల్ ఎ : గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం యొక్క సబ్ రిజిస్ట్రార్ యొక్క పరిధి, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.214/1లోని ఎకరా 7-30 సెంట్లు, ఆర్ ఎస్ నెం.217లోని ఎకరా 2-68 సెంట్లు, ఆర్ ఎస్ నెం.216/2 లోని ఎకరా 9-34 సెంట్లు, ఆర్.ఎస్ నెం.213/1ఎ లోని ఎకరా 0-77 సెంట్లు మరియు ఆర్ ఎస్ నెం.213/బి1 లోని ఎకరా 1-02 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 21-11 సెంట్లు లేదా 102172.4 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ స్థలం ఒకే ముక్కగా ఏర్పడిన రెసిడెన్షియల్ ఫ్లాట్. హద్దులు : ఉత్తరం : ఆస్తి కొంతవరకు మొదటి భాగం యొక్క పార్టీ నంబర్ 2 కి చెందినది, దక్షిణం : ఆస్తి కొంతవరకు మొదటి భాగంలోని పార్టీ నెం.2 కి చెందినది, కొంతవరకు జాతీయ రహదారికి చెందినది మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్ కు చెందిన స్థలం, తూర్పు : శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్‌కి చెందిన ఇతరుల భూమి, పడమర : కొంతవరకు కంతేరు రోడ్డు, కొంతవరకు ఇతరుల భూమి, కొంతవరకు మొదటి భాగం లోని పార్టీ నెం.2 కి చెందిన ఆస్తి.

షెడ్యూల్ బి : గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం యొక్క సబ్ రిజిస్ట్రార్ యొక్క పరిధి, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.213/1 మరియు ఆర్ ఎస్ నెం.213/బి1, 214/1, 217 మరియు 216/2 నందు ఎకరా 21.11 సెంట్లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 116-00 చ॥గ॥లు భూమి నందు టీక్ బ్లాక్, మొదటి అంతస్తులోని బిల్టప్ ఏరియా 1744 చ॥అ॥లుతో అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.0116 మరియు పార్కింగ్ ఏరియా 134 చ॥అ॥లుతో పార్కింగ్ స్పేస్ నెం.MPTW STILT REGULAR No.1342 తో కలదు. హద్దులు : ఉత్తరం : యూనిట్ నెం.0115 తరువాత ఓపెన్ టు స్కై, దక్షిణం : యూనిట్ నెం.0117 తరువాత ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్, పడమర : ఓపెన టు స్కై.

షెడ్యూల్ ఎ భూమి నందు విస్తీర్ణం 116.00 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని ఉమ్మడి వాటాతో ఉన్న భూమితో పాటు షెడ్యూల్ బి లోని షెడ్యూల్ ఎ భూమితో చెప్పబడిన టీక్ బ్లాక్ 1వ అంతస్తులోని బిల్టప్ ఏరియా 1744 చ॥అ॥లుతో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.0116 తో కలదు.

రిజర్వు ధర: రూ.50,78,000/- ధరావత్తు సొమ్ము: రూ.5,07,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.4 : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు గ్రామం యొక్క డి నెం.457 వద్ద లే-అవుట్ ఆమోదిత ప్లాన్ వైడ్ నెం.35/55 ప్రకారం విభజించబడిన ఫ్లాట్ కొంత ఆస్తి నందు ఫ్లాట్ నెం.100 నందు విస్తీర్ణం 133 1/3 చ॥గ॥లు స్థలం నందు భూమి & భవనం కలదు. హద్దులు : తూర్పు: ఫ్లాట్ నెం.99 లోని ఆస్తి - 40'-00", దక్షిణం : 20 అ॥ల రోడ్డు - 30'-00", పడమర: ఫ్లాట్ నెం.101 లోని ఆస్తి - 40'-00", ఉత్తరం: ఫ్లాట్ నెం.89 లోని ఆస్తి - 30'-00". పై హద్దుల యందు విస్తీర్ణం 133 1/3 చ॥గ॥లు లోని స్థలం.

రిజర్వు ధర: రూ.47,99,000/- ధరావత్తు సొమ్ము: రూ.4,79,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్: https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్ లైన్ ఆక్షన్ పోర్టల్ https://Baanknet.com లింక్ను చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి, టెలిఫోన్ నెం. : 08641-233599, మొబైల్ నెం.: 89775 13917 నందు సంప్రదించగలరు.

తేది : 30.10.2025, ప్రదేశం: సత్తెనపల్లి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

హాకీ జిల్లా జట్ల ఎంపిక వాయిదా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: తుపానుతో కురిసిన వర్షాలతో మైదానాలు అనుకూలంగా లేనందున ఈనెల 3న పట్టణంలోని విద్యాకేంద్రం జూనియర్ కళాశాల, నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న అండర్-19 హాకీ జిల్లా జట్ల ఎంపికను వాయిదా వేశారు. ఈనెల 10న ఎంపిక పోటీలు ఉంటాయని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహారావు తెలిపారు.

ఆర్టీసీ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్‌పై దాడి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: విజిల్స్ వేస్తూ ద్విచక్ర వాహనాలతో ఆర్టీసీ బస్టాండ్ చుట్టూ చక్కర్లు కొడుతున్న ఆకతాయిల్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన ఆర్టీసీ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాసరావుపై దాడి చేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఇద్దరు యువకులు రెండు రేసు బైకులతో బస్టాండ్‌లో ప్రయాణికుల్ని ఇబ్బందులకు గురిచేసేలా వ్యవహరిస్తుండటాన్ని హెడ్‌కానిస్టేబుల్ గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో యువకులు ఆయనతో గొడవ పడి, బైకుతో ఢీకొని అక్కడి నుంచి ఉడాయించారు. కింద పడటంతో తలకు గాయాలైన శ్రీనివాసరావు స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో చేరారు. ఘటనపై ఆర్టీసీ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

గాయపడిన శ్రీనివాసరావు

బ్యాంకు మేనేజరు వేధిస్తున్నారంటూ ఆందోళన

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ బ్యాంకులో పనిచేసిన గోల్డ్ అప్రైజరు అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు శనివారం ఆందోళన చేశారు. స్థానిక ఓ బ్యాంకులో నరసరావుపేటకు చెందిన నాగేంద్రచారి గోల్డ్ అప్రైజర్‌గా చాలాకాలం నుంచి పనిచేస్తున్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన మేనేజరుతో అతడికి విభేదాలు తలెత్తాయి. దీంతో అతడిని విధుల నుంచి తప్పించారు. పలుమార్లు మేనేజరు, ఉన్నతాధికారులను కలిసి విన్నవించుకున్నా ఫలితం లేదు. దీంతో శనివారం ఉదయం ఓ లేఖరాసి, చరవాణి ఇంటిలోనే వదిలేసి కనిపించకుండా వెళ్లిపోయారు. ఆ లేఖలో మేనేజరు మానసికంగా, ఆర్థికంగా హింసించారని పేర్కొన్నారు. అతడి భార్య రాధిక ఆ లేఖను చూసి పిల్లలు, బంధువులతో బ్యాంకు వద్దకు చేరుకుని ఆందోళన చేశారు. సమాచారం తెలుసుకున్న విజయవాడ జోనల్ మేనేజరు పట్టణానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులు, మేనేజర్‌తో మాట్లాడారు.

ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు

బ్రాయిలర్ ధరలు (కిలో ॥కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, రిటైల్ ధర - 148, చికెన్ విత్‌స్కిన్ - 215, చికెన్ స్కిన్‌లెస్ - 244.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

మహిళపై కత్తితో దాడి: నిందితుడి అరెస్టు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: వితంతు మహిళకు మాయమాటలు చెప్పి, ఆమె ద్వారా ఆర్థికంగా లబ్ధిపొంది తిరిగి ఆమెనే కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన మాచర్ల మండలం చింతలతండా గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం చింతలతండాకు చెందిన రమావత్ రాణితో అదే గ్రామానికి చెందిన చందర్‌నాయక్‌కు పరిచయం ఉంది. ఆమె ద్వారా కొంతమంది నుంచి డబ్బులు తీసుకున్నాడు. సొమ్ము తిరిగి ఇవ్వాలని గత నెల 13న అతడిపై ఒత్తిడి తెచ్చింది. దీంతో ఆగ్రహానికి గురైన అతను కత్తితో రాణిపై దాడి చేశాడు. సమాచారం అందుకున్న విజయపురిసౌత్ ఎస్సై అశోక్ ఘటనా స్థలానికి చేరుకుని, రక్తపు మడుగులో ఉన్న ఆమెను మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. నిందితుడు చందర్‌నాయక్‌ను అరెస్టు చేసి, జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ముప్పాళ్ల: పాఠశాల విద్యకు పునాది లాంటి పూర్వ ప్రాథమిక విద్యను పకడ్బందీగా బోధించాలని డీఈవో చంద్రకళ అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ఇరుకుపాలెం అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం డీఈవో తనిఖీ చేశారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి, విద్య బోధన తీరును పరిశీలించారు.

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ వారి ప్రకటన

ఆర్.నెం. 2187/2014/M1 తేది: 1-11-2025

వేలం నోటీసు

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ ఆధీనములోని రేవు "ఇబ్రహీంపట్నం ఫెర్రీ నుండి గుంటూరు జిల్లా, రాయపూడి ఫెర్రీ వరకు కృష్ణా నదిపై లాంచి తిప్పుకొనుటకు 2025-2026 సం.మునకు (అనగా ది. 15-11-2025 నుండి ది. 14-11-2026 వరకు) రూ. 22,55,000/-లుగా నిర్ణయించబడిన అప్ సెట్ ధరకు లాంచి తిప్పుకొని, సుంకము వసూలు చేసుకొనుటకు గాను ది. 11-11-2025న సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, మచిలీపట్టణం నందు నిర్వహించబడును. వేలంలో పాల్గొనువారు ఉదయము గం.11.00లు నుండి మధ్యాహ్నం గం. 1.00లు లోపు సీల్డ్ టెండర్ వేయుటకు, మరియు బహిరంగ వేలము మధ్యాహ్నం గం.3.00లకు నిర్వహించబడును. జిల్లా ప్రజా పరిషత్ వారు నిర్దేశించిన షరతులకు లోబడి వేలం నిర్వహించుటకు గాను ముందుగా పాటదారులు (సీల్డ్ టెండర్‌దారులు మరియు బహిరంగ వేలములో పాల్గొనువారు) చెల్లించవలసిన ధరావతు రూ.5,64,000/- లు డిమాండ్ డ్రాఫ్టుతో సంబంధిత ధ్రువపత్రములు ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం వారి పేరున తీసుకొని వేలంలో పాల్గొనవలెను. ఇతర వివరములకు/షరతులకు కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందలి M సెక్షన్ మరియు ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయపు పనివేళలందు సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్టణం

ఈనాడు
పార్వతీపురం మన్యం
ఆదివారం నవంబరు 2, 2025

ఉత్సవ పిలుపు వినిపించేలా..

హాట్ ఎయిర్ బెలూన్ క్రీడ ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులు, అధికారులు

డప్పు కొట్టి బాలికలను ఉత్సాహపరుస్తున్న మంత్రి సంధ్యారాణి

సీతంపేట, న్యూస్‌టుడే: మన్యం జిల్లా పర్యాటక అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చెప్పారు. సీతంపేట ఎడ్వెంచర్ సాహస ఉద్యాన పార్కులో శనివారం వసంతో ఉత్సవం(పార్వతీపురంలో టూరిజం సీజన్ స్టార్ట్స్) కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, కలెక్టర్ ఎన్. ప్రభాకర్‌రెడ్డి, జేసీ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. మెట్టుగూడ జలపాతం వద్ద ఫొటో సెషన్‌ను ప్రారంభించి మొక్కలు నాటారు. జన జాతీయ గౌరవ దివస్ కార్నివాల్‌లో పాల్గొని విద్యార్థులతో కలిసి నృత్యం చేశారు. డప్పుకొట్టి వారిని ఉత్సాహపరిచారు. హాట్ ఎయిర్ బెలూన్ ప్రారంభించి ఎమ్మెల్యేతో కలిసి కొంతదూరం అందులో వెళ్లారు. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

వనానికి వెళ్దాం.. విందారగిద్దాం

ఆహ్వానం పలుకుతున్న పిక్నిక్ స్పాట్లు

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, తాటిపూడి (గంట్యాడ)

ఎత్తైన కొండలు.. చేతికందేటట్లు మేఘాలు.. కనుచూపుమేరలో గోస్తనీ నది.. నదిలో దూసుకుపోయే బోట్లు.. ఇది ఉమ్మడి జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో మనసుకు ఆహ్లాదం పంచే వాతావరణం. కార్తీకమాసం నేపథ్యంలో వనవిహారానికి సందర్శకులను ఆహ్వానిస్తున్నాయి.

గిరిపై వెంకన్న ఆలయం

అడవిలో ఉన్న అనుభూతి

నెల్లిమర్ల మండలం సారిపల్లిలో 150 ఎకరాల్లో నగరవనం ఆకట్టుకుంటుంది. ఇందులో పది ఎకరాలు ఆహ్లాదంగా తీర్చిదిద్దారు. పిల్లలను ఆకట్టుకునేలా వివిధ రకాల జంతువుల బొమ్మలు ప్రదర్శనగా పెట్టారు. వనంలో విశ్రాంత గదులు, యోగా మందిరం, వ్యాయామశాల, పిల్లల పార్కులు ఉన్నాయి. సుమారు 500 మీటర్ల మేర ట్రెక్కింగ్‌కు అవకాశం ఉందని రేంజ్ అధికారి బి.రామ్ నరేష్ చెబుతున్నారు. ప్రవేశానికి పెద్దలకు రూ.20, పిల్లలకు రూ.10 రుసుము పెట్టారు. శుభకార్యాలు, పార్టీలు, ప్రీ వెడ్డింగ్ షూట్‌లకు అవకాశం కల్పిస్తారు. విజయనగరం నుంచి రవాణా సౌకర్యం అందుబాటులో ఉంది.

వైకుంఠగిరి.. ఆహ్లాదసిరి

గంట్యాడ మండలం ఎగువ కొండపర్తి గిరిజన గ్రామం సముద్రమట్టానికి 3360 అడుగుల ఎత్తులో ఉంది. అనంత వేంకటేశ్వరుడు కొలువుదీరి ఉండడంతో వైకుంఠగిరిగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడకు వెళ్లాలంటే అనంతగిరి మండలం కాశీపట్నం నుంచి 18 కిలోమీటర్ల ఘాట్‌రోడ్డుపై ప్రయాణించాలి. మధ్యలో ఎస్‌ఆర్ పురం జలపాతం ప్రకృతి ప్రేమికులను అబ్బురపరుస్తోంది. విజయనగరం నుంచి 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాటిపూడికి గంటకో బస్సు ఉంది. ఆటోలూ అందుబాటులో ఉన్నాయి.

వెదురుతో నిర్మించిన బెంచ్

తాటిపూడి.. మన్యం అందాలకు ముఖద్వారం

ప్రసిద్ధి చెందిన అరకు, అనంతగిరి, బొర్రా, లంబసింగి, వంజంగి, చింతపల్లి ప్రాంతాలకు తాటిపూడి కొండలు ముఖద్వారంగా ఉన్నాయి. ఇక్కడ బోటు షికారు మరచిపోలేని అనుభూతినిస్తుంది. జలాశయానికి అవతల కొండపై అటవీశాఖ ఆధ్వర్యంలో ఎకో టూరిజం కేంద్రం ఉంది. పది కాటేజీలు అద్దెకు అందుబాటులో ఉన్నాయి. ఆహార పదార్థాలూ అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం బోట్లు తాటిపూడిలోనే తిరుగుతున్నాయి.

సందర్శకుల బోటు షికారు

జలపాతం దరి వెదురు సోయగం

సాలూరు గ్రామీణం: శిఖపరువు జలపాతం వద్ద పర్యాటకులను ఆకట్టుకునేందుకు అధికారులు స్థానికుల సహకారంతో వెదురుతో నిర్మాణాలు చేపట్టి కొత్త అందాలను తీసుకొస్తున్నారు. రాళ్ల మధ్య వెదురు కర్రలతో చేసిన చిన్నపాటి వంతెనలు.. వ్యూపాయింటు, కుర్చీలు, బల్లలు, ఆర్చీలు, దుస్తులు మార్చుకునే గది ఆకర్షిస్తున్నాయి. దుకాణాలూ ఏర్పాటు చేశారు

విదేశాల్లో ఉద్యోగ కల్పనకు చర్యలు

సీతంపేట: బీటెక్, డిప్లొమా విద్యార్హత కలిగిన యువతకు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ పర్యవేక్షణలో జర్మనీ, ఇతర దేశాల్లో కొలువులు కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయి శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల ఆరో తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు సీతంపేట వైటీసీలో, వైటీసీ మేనేజర్ 70320 60773 నంబరును సంప్రదించాలన్నారు.

రూ. 5 లక్షలతో
మీ సొంత ఇంటిని ప్రారంభించండి
బొబ్బిలికి 1 కి.మీ. దూరంలో

మిగతా సొమ్మును 50 సులభ వాయిదా పద్ధతిలో కట్టండి
K. Raghunath
Project Manager
Cell: 94408 42425

ప్రత్యర్థికి చెక్‌పెట్టారు..

మెదడుకు పదును పెట్టారు.. ఎత్తుకు పైఎత్తు వేశారు.. ప్రత్యర్థిని చిత్తు చేసి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు. శనివారం పార్వతీపురంలోని ఆర్సీఎం పాఠశాల వద్ద జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ చదరంగం పోటీలు ఉత్సాహంగా జరిగాయి. 150 మంది విద్యార్థులు హాజరయ్యారు. అండర్-14, 17 విభాగాల్లో అయిదుగురు చొప్పున 20 మందిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. వీరు ఈనెల 7, 8, 9వ తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని స్కూల్ గేమ్స్ కార్యదర్శులు ఎస్.మురళి, నాగమణి తెలిపారు. - న్యూస్‌టుడే,పార్వతీపురం పట్టణం

వనితలారా.. విజయీభవ!

మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్లో భారత్ అడుగుపెట్టింది. ఆదివారం సౌత్ ఆఫ్రికాతో తలపడుతున్న మహిళా క్రికెటర్లకు బలిజిపేట మండలం వెంగాపురం శ్రీభారతి పబ్లిక్ స్కూలు విద్యార్థులు ఇలా 'ఆల్ ది బెస్ట్ ఉమెన్ ఇన్ బ్లూ' ఆంగ్ల అక్షరాల ఆకృతిలో కూర్చొని అభినందనలు తెలిపారు.

- న్యూస్‌టుడే, బలిజిపేట

శ్రద్ధాంజలి



మంచికి మారుపేరుగా నిలిచి
అందరి హృదయాలలో చెరగని
ముద్రవేసి, కుటుంబ ఉన్నతికి
అహర్నిశలు శ్రమించిన మీరు
స్వర్గస్తులైనందుకు
మిక్కిలి చింతిస్తూ... మీ పవిత్ర
ఆత్మకు శాంతి కలగాలని
ఆ భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ శ్రీ వడిసేపు గౌరీశంకర్‌రావు గారు
Teacher, GTWAH, స్కూల్, రావికోన,
పార్వతీపురం మండలం
జననం: 14-01-1971, మరణం: 23-10-2025

భార్య: పుష్పలత
కుమారులు: సాయిచరణ్, ఢిల్లీష్ (మణి)

పెద్దకర్మ: తే 02-11-2025దీన ఆదివారం నాడు కొమరాడ మండలం, కంబవలస గ్రామ పంచాయతీ, లక్ష్మీపేట గ్రామంలో మా స్వగృహమునందు జరుగును.

అమృతమూర్తికి అశ్రునివాళి

విధి నిర్వహణలో విశిష్ట సేవలందించి, మంచికి మారుపేరుగా నిలిచి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, అందరి మన్ననలు పొందిన మీరు మా నుండి దూరమైనందుకు మిక్కిలి చింతిస్తూ.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ.శే. [illegible] రామలక్ష్మి గారు M.Lib.Sc., B.Ed.
లైబ్రరీ అధ్యాపకురాలు
జననం: 08-07-1972 మరణం: 25-10-2025

భర్త: [illegible] రామకృష్ణారావు కుమారులు: సాయిస్వరూప్, ధీరజ్
అక్కా చెల్లెళ్లు: చిన్నమ్మలు, విజయలక్ష్మి - చిన్నారావు, సుగుణ
మరియు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు

పెద్దకర్మ & సంతాప సభ: తే 02-11-2025 ది ఆదివారం నాడు సీతానగరం మండలం, బక్కుపేట గ్రామంలో మా స్వగృహము నందు జరుగును.

భజగోవిందం.. జగదానందం

ఆలయ ప్రాంగణంలో బాలికల కోలాటం

తోటపల్లి దేవస్థానం శనివారం గోవింద నామస్మరణతో పులకించింది. కార్తిక ఏకాదశి సందర్భంగా వెంకన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఎంఆర్ నగరం పాఠశాల విద్యార్థుల కోలాటం అలరించింది. అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాన్నదానం జరిగింది. ఎస్సై ఫకృద్దీన్, సిబ్బంది భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

- న్యూస్‌టుడే, గరుగుబిల్లి

అలంకరణలో వేంకటేశ్వరస్వామి

ముస్తాబవుతున్నాం..

తరగతి గదికి వెళ్లేముందు దువ్వుకుంటున్న బాలిక

విద్యార్థుల ఆరోగ్యం కోసం కలెక్టరు ప్రభాకరరెడ్డి జిల్లాలో శనివారం నుంచి 'ముస్తాబు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పాఠశాల, గురుకులం, వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద సబ్బు, అద్దం, దువ్వెన తదితర సామగ్రి సిద్ధమయ్యాయి. భోజనం చేసే ముందు విద్యార్థులు సబ్బుతో చేతులు శుభ్రం చేసుకుంటున్నారు. ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో తరగతి గది వద్ద ఏర్పాటు చేసిన అద్దం, దువ్వెన, గోళ్లు కత్తిరించే పరికరం వినియోగిస్తున్నారు. వ్యాధుల నివారణకు కార్యక్రమం దోహదపడుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. - న్యూస్‌టుడే,పార్వతీపురం పట్టణం

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

కన్నకొడుకే కాలయముడు

కిరాతకంగా తండ్రి హత్య

పోలీసుల అదుపులో నిందితుడు రాము

బాడంగి, బొబ్బిలి, న్యూస్‌టుడే: కొడుకే కాలయముడిగా మారి తండ్రిని కడతేర్చాడు. ఈ ఘటన బాడంగి మండలం గొల్లాది గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. తాగిన మైకంలో నిందితుడు ఘాతుకానికి పాల్పడ్డాడు. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు... గ్రామానికి చెందిన మామిడి రాము.. తండ్రి సత్యం(62)ను హతమార్చాడు. పక్షవాతంతో కొన్నాళ్లుగా మంచానికే పరిమితమైన తండ్రే తనకు భారమయ్యాడని భావించాడు. ఇంట్లో కుటుంబ సభ్యులు లేని సమయంలో కత్తితో తండ్రి తల, మొండాన్ని వేరు చేశాడు. తలను ఇనుప బేసిన్‌లో ఉంచి సచివాలయం వెనుక దాచాడు. స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి, సీఐ నారాయణరావు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

పలకుంటే ఫలము

ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సౌర విద్యుత్తు

న్యూస్‌టుడే, వీరఘట్టం

సౌర విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాల్లో ప్రతి కుటుంబానికి ఆర్థిక ఆసరా కలిగిస్తూ ఆదాయం పొందేలా చేస్తున్నాయి. ఇళ్లపై సౌర విద్యుత్తు పలకలు అమర్చి గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. దీనికోసం నెలకు రూ.200 అద్దె చెల్లిస్తారు. వాటి ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్తు ఉచితంగా వినియోగించుకోవచ్చు. మిగిలినది గ్రిడ్‌కు చేరుతుంది. అదనపు విద్యుత్తుకు యూనిట్ల లెక్కన నగదు జమ చేస్తారు. 25 ఏళ్ల వరకు ఈ లబ్ధి పొందవచ్చని అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో పరిస్థితి పరిశీలిస్తే..

విద్యుత్తు కనెక్షన్లు	3,09,764
ఎస్సీ వినియోగదారులు	23,211
ఎస్టీ వినియోగదారులు	51200
అంగీకార పత్రాలు ఇచ్చినది	10,000

అవగాహన కల్పిస్తున్నాం: ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వినియోగం, ఉచితంగా సౌర పలకలు ఏర్పాటు చేసి నెలకు రూ.200 అద్దె చెల్లిస్తున్నాం. దీనిపై విద్యుత్తు శాఖ ఉద్యోగులు గ్రామాలకు వెళ్లి వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారు. సద్వినియోగం చేసుకోవాలి. - మల్లికార్జునరావు, ఏఈ

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన విజయనగరం ఫ్లాట్ నెం-S4, సాయి అమృత రైన్‌బో టవర్స్, నాయుడు కాలనీ, తోటపాలెం, రొంగలి దేముడు (లేటు) గారి కుమారుడు రొంగలి శ్రీనివాసరావు మాకు ఇచ్చిన భోగట్టాపై జారీచేసిన బహిరంగ ప్రకటన.

ఈ దిగువ షెడ్యూల్‌లో తెలిపిన యావత్ ఆస్తులు మా క్లయింట్ తన స్వార్జితపు ద్రవ్యంతో కొనుగోలు చేసి వాటిని అభివృద్ధి పరిచి సదరు ఆస్తుల నుంచి నెలసరి ఆదాయం వచ్చే విధంగా అభివృద్ధి చేసియున్న సదరు ఆస్తులన్నీ మా క్లయింట్‌కు పూర్తిగా చెందవల్సియున్నవి. కాని, తన భార్య అయిన రొంగలి భవాని సదరు ఆస్తులను దురుద్దేశపూర్వకంగా అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నిస్తూ మరియు సదరు ఆస్తులపై వచ్చే నెలసరి ఆదాయానికి సరి అగు లెక్కలు చూపకుండా దుర్వినియోగం చేస్తున్నందున మా క్లయింట్ విజయనగరం నాల్గవ అదనపు జిల్లా కోర్టులో O.S. 64/2025 దావా వేసి సదరు తేలేవరకు షెడ్యూల్ దాఖలా ఆస్తులు విషయమై ఎటువంటి లావాదేవీలు జరపకుండా రొంగలి భవానిపై I.A. 740/2025 నెంబరుతో మధ్యంతర ఉత్తర్వులు పొందియున్నారు. మరియు సదరు ఆస్తులపై రావాల్సిన నెలసరి ఆదాయాన్ని కోర్టువారు నియమించిన అధికారి ద్వారా వసూలు చేయు నిమిత్తం I.A. 791/2025 నెంబరు గల పిటిషన్ కూడా దాఖలు చేసియున్నారు. పై విషయములను మభ్యపరచి సదరు రొంగలి భవాని గారు షెడ్యూలు దాఖల ఆస్తుల విషయమై లావాదేవీలు జరుపుతున్నట్లుగా తెలియవచ్చినది. షెడ్యూల్ దాఖల ఆస్తుల విషయమై ఎవరైనా రొంగలి భవాని గారితో గాని ఆమె అనుమతి పొందిన వారితో గాని ఏమైనా లావాదేవీలు జరిపించినచో వారు వారి సొమ్ము నష్టపోవుటమే కాక నా క్లయింట్ హక్కులకు ఎట్టి భంగం కలగదని యావన్మందికి ఈ పత్రికాముఖ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడం అయినది.

షెడ్యూలు

ఐటం నం.1. ప్లాటు నం.80 కామాక్షినగర్ లేఅవుట్, విజయనగరంలో గల ఎస్.నం.39లో 300 చ.గజాల విస్తీర్ణంతో 7 రెసిడెన్షియల్ ప్లాట్లు గలది. బిల్డప్ ఏరియా 2645 చ.అడుగులు ప్రతి ఒక్కంటికి అనగా గ్రౌండ్, 1వ , 2వ అంతస్తులు మరియు 531 చ.అడుగుల రూఫ్ గల నిర్మాణంతో మార్కెట్ విలువ: రూ.1,48,23,150 అనగా చ.గజం ఒక్కంటికి రూ.10,000/- + స్ట్రక్చర్ ధర రూ.1,18,23,150. హద్దులు: తూర్పు: ప్లాటు నం.81. దక్షిణం: లే అవుట్ రోడ్. పడమర: ప్లాటు నం.79, ఉత్తరం: ప్లాటు నం.52. ప్లాటు కొలతలు: తూర్పు నుంచి పడమర: 45 అడుగులు (13.72 మీటర్లు) ఉత్తరం నుంచి దక్షిణం 60 అడుగులు (18.30 మీటర్లు)

ఐటం నం.2. ప్లాటు నం. 81 కామాక్షినగర్ లేఅవుట్, కణపాక విజయనగరంలో గల సర్వే నం.39లో 300 చ.గజాల విస్తీర్ణంలో 6 రెసిడెన్షియల్ ఫ్లాట్లు గల బిల్డప్ ఏరియా 300 చ.అడుగులు గ్రౌండ్‌లో, 2645 చ.అడుగుల 1వ మరియు 2వ అంతస్తుల్లో నిర్మాణంతో మార్కెట్ విలువ: రూ.83,73,313 అనగా చ.గజం ఒక్కంటికి రూ.10,000/-. + స్ట్రక్చర్ ధర రూ.53,73,313/-. హద్దులు: తూర్పు: ప్లాటు నం.81, దక్షిణం: లే అవుట్ రోడ్. పడమర: ప్లాటు నం.79. ఉత్తరం: ప్లాటు నం.52. ప్లాటు కొలతలు: తూర్పు నుంచి పడమర: 45 అడుగులు (13.72 మీటర్లు) ఉత్తరం నుంచి దక్షిణం: 60 అడుగులు (18.30 మీటర్లు).

ఐటం నం.3. ప్లాటు నం. 184, 184ఎ, కామాక్షినగర్ లేఅవుట్ విజయనగరంలో సర్వే నం.41/1లో 466.66 చ.గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్, 1వ మరియు 2వ అంతస్తులు ప్రతిది 1850 చ.అడుగులు. నిర్మాణంతో మార్కెట్ విలువ: రూ.1,29,36,100 అనగా చ.గజం ఒక్కంటికి రూ.10,000/- + స్ట్రక్చర్ ధర: రూ.82,69,500/-. హద్దులు: తూర్పు: లే అవుట్. దక్షిణం: ప్లాటు నం.221 మరియు 221ఎ ఖాళీ స్థలాలు. పడమర: ప్లాటు నం.183 ఖాళీ స్థలం. ఉత్తరం: లే అవుట్ రోడ్. ప్లాటు కొలతలు: తూర్పు నుంచి పడమర: 70 అడుగులు (21.35 మీటర్లు) ఉత్తరం నుంచి దక్షిణం: 60 అడుగులు (18.30 మీటర్లు).

ఐటం నం.4. విజయనగరం, కణపాక రెవిన్యూ, కామాక్షినగర్ లేఅవుట్, సర్వేనం.4/1, విస్తీర్ణం 1000 చ.గజాలు విజయనగరంలో గ్రౌండ్ ఫ్లోర్, 1వ అంతస్తు, 2వ అంతస్తు, 3 వ మరియు 4 అంతస్తులలో ప్రతిది 6305 చ.అడుగులు స్టిల్ట్ సహా. మార్కెట్ విలువ: రూ.5,75,39,700 అనగా చ.గజానికి రూ.10,000/-. స్ట్రక్చర్ ధర: రూ.4,75,39,700/-. హద్దులు: తూర్పు: మొహమ్మద్ బారి ఇల్లు. దక్షిణం: విజయనగరం నుంచి బొడ్డవరంకు రోడ్డు. పడమర: రుమా బేగం ఖాళీ స్థలం. ఉత్తరం: ఎలగడ శాంతమ్మ ఇల్లు. ప్లాటు కొలతలు: తూర్పు నుంచి పడమర: 100 అడుగులు (30.48 మీటర్లు). ఉత్తరం నుంచి దక్షిణం: 90 అడుగులు (27.43 మీటర్లు).

ఐటం నం.5. కరకవలస గ్రామం, రామవరం పంచాయితీ, గంట్యాడ మండలం, విజయనగరం జిల్లాలో సర్వే నెం.32/6ఎ మరియు ఎ. 0.20 ½ సెంట్ల విస్తీర్ణం గల మెట్ట భూమిలో నయారా ఎనర్జీ పెట్రోలు బంకు గలదు. మార్కెట్ విలువ రూ.1,14,90,000/- చ.గజానికి రూ.10000/-., స్ట్రక్చర్ ధర రూ.14,90,000/-. హద్దులు: తూర్పు: గేదెల వెంకటరావు మొదలగువారి మామిడి తోట. దక్షిణం: వానపల్లి వెంకటరావు మామిడి తోట. పడమర: గూడబండి విజయ్ ప్రతాప్ మెట్ట భూమి. ఉత్తరం: ఎస్.కోట నుంచి విజయనగరంకు రోడ్డు.

ఐటం నం.6. ఎ) ప్లాటు నం.లు 14. కణపాక, విజయనగరంలో గల కొత్త సర్వే నం. 83/1 పాత సర్వే నం. 67/1 మరియు 67/2లో 629.36 చ.గజాల విస్తీర్ణం. ఖాళీ నివేసిత స్థలం మార్కెట్ విలువ రూ.1,84,08,500/- అనగా చ.గజం ఒక్కంటికి రూ.10000/-. హద్దులు: తూర్పు: ప్రతివాది పేరిట కొన్న ప్లాటు నం.15 . దక్షిణం: మొండి వెంకట శ్రీనివాసరావు ఖాళీ సలం. పడమర: ప్రతివాది పేరిట కొన్న ప్లాటు నం.13. ఉత్తరం: విజయనగరం నుంచి ఎస్.కోటకు పోవు రోడ్డు. ప్లాటు కొలతలు: ఉత్తరం వైపు తూర్పు నుంచి పడమర: 34 3/4 అడుగులు (10.59 మీ.లు) దక్షిణంవైపు తూర్పు నుంచి పడమర: 34 3/4 అడుగులు (10.59 మీ.లు) తూర్పు వైపు ఉత్తరం నుంచి దక్షిణం: 161 అడుగులు (49.10 మీ.లు) . పడమరవైపు ఉత్తరం నుంచి దక్షిణం 165 అడుగులు (50.32 మీలు.)
(బి) ప్లాటు నం.లు. 13 కణపాక, విజయనగరంలో, కొత్త సర్వే నం. 83/1 పాత సర్వే నం.67/1 మరియు 672/2లో 635.52 చ.గజాలు విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ప్రతివాది పేరిట కొన్న ప్లాటు నం.14. దక్షిణం: మొండి వెంకట శ్రీనివాసరావు ఖాళీ స్థలం. పడమర: ప్లాటు నం.12లో ఖాళీ స్థలం. ఉత్తరం: విజయనగరం నుంచి ఎస్.కోట పోవు రోడ్డు. ప్లాటు కొలతలు: ఉత్తరంవైపు తూర్పు నుంచి పడమర: 34 1/4 అడుగులు (10.43 మీ.లు) దక్షిణం వైపు తూర్పు నుంచి పడమర: 34 1/4 అడుగులు (10.43 మీ.లు). తూర్పువైపు ఉత్తరం నుంచి దక్షిణం: 165 అడుగులు (50.32 మీ.లు) పడమరవైపు ఉత్తరం నుంచి దక్షిణం: 169 అడుగులు (51.54 మీ.లు)
(సి) ప్లాటు నం.15 కణపాక, విజయనగరంలో కొత్త సర్వే నం. 83/1, పాత సర్వే నం.67/1 మరియు 67/2, 575.97 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: 40 అడుగులు రోడ్డు. దక్షిణం: ప్లాటు నం.15 దక్షిణ భాగం. పడమర: ప్రతివాది పేరిట కొన్న ప్లాటు నం.14. ఉత్తరం: విజయనగరం నుంచి ఎస్.కోట పోవు రోడ్డు. ప్లాటు కొలతలు: ఉత్తరం వైపు తూర్పు నుంచి పడమర: 29 అడుగులు (8.84 మీ.లు) దక్షిణంవైపు తూర్పు నుంచి పడమర: 36 అడుగులు (10.98 మీలు). తూర్పువైపు ఉత్తరం నుంచి దక్షిణం: 158 అడుగులు (48.19 మీ.లు). పడమర వైపు ఉత్తరం నుంచి దక్షిణం: 161 అడుగులు (49.10 మీ.లు)

ఐటం నం.7. ఎ) పార్వతీపురం మునిసిపాలిటీలోని సుందర నారాయణపురం రెవిన్యూ పరిధిలో గల సర్వే నం. 599/5లో గల ఎ.0.40 సెంట్లు,. 650 చ.అడుగుల స్టిల్ట్, గ్రౌండ్ ఫ్లోర్, 1వ అంతస్తు, 2వ అంతస్తులలో 9531 చ.అడుగుల ప్రతి అంతస్థులో గల నిర్మాణంతో మార్కెట్ విలువ: రూ.9,94,25,040/- చ.గజం ఒక్కొంటికి రూ.26,500/-. స్ట్రక్చర్ ధర: రూ.2,50,34,240/-.హద్దులు: తూర్పు: నడిమింటి లక్ష్మ, బుదరాయవలస చిన్న మొదలగువారి మాగాణి భూములు. దక్షిణం: కోన పాపయ్యమ్మ మాగాణి భూమి. పడమర: బూరాడ గుంప స్వామి మాగాణి భూమి. ఉత్తరం: కోన పాపయ్యమ్మ మరియు బూరాడ గుంప స్వామి అమ్మిన భూమి.
(బి) పార్వతీపురం మునిసిపాలిటి సుందర నారాయణపురం రెవిన్యూ పరిధిలో గల సర్వేనం. 601/10ఎ లో ఎ. 0.09 సెంట్లు మరియు సర్వే నం.601/10 బి2 లో ఎ.0.09 సెంట్లు మొత్తం ఎ.0.18 సెంట్ల భూమి. హద్దులు: తూర్పు: జమ్ము జనార్దన రావు మొదలగువారి మాగాణి భూమి. దక్షిణం: జమ్ము సత్తిబాబు మాగాణి భూమి. పడమర: కొన్న కుసుమ కుమారి మాగాణి భూమి. ఉత్తరం: ఐటం నం.9 (ఎ)లోని భూమి.

ఐటం నం.8. ఎ) పార్వతీపురం మునిసిపాలిటీలోని సుందర నారాయణపురం రెవిన్యూ పరిధిలో గల సర్వే నం.601/10 బి1 లో ఎ.0.10 సెంట్ల మాగాణి భూమి. మార్కెట్ విలువ: రూ. 22,08,000/- అనగా ఎకరానికి రూ. 46,00,000/-. హద్దులు: తూర్పు: ఎస్.నం.601/11లో భూమి. దక్షిణం: ఎస్.నం.601/9లో భూమి. పడమర: ఎస్.నం.600/9లో భూమి. ఉత్తరం: ఎస్.నం.599/4ఎ మరియు 599/5బిలో భూమి.
బి) సర్వే నం.599/5 ఎ-1లో ఎ.0.13 సెంట్లు, సర్వే నం.599/5 ఎ-2 లో ఎ.0.13 మరియు ఎస్.నం.599/5ఎ 2బి భాగంలో ఎ.0.13 సెంట్లు, సుందర నారాయణపురం రెవెన్యూ పార్వతీపురం మునిసిపాలిటీలో గలది. మార్కెట్ విలువ రూ.17,94,000/- ఎకరానికి రూ.46,00,000/-. హద్దులు: తూర్పు: ఎస్.నం.598లో భూమి. దక్షిణం: 599/5బిలో భూమి. పడమర: 599/4బిలో భూమి. ఉత్తరం: ఎస్.నం.599/3 ఎ, 599/3 బిలో భూమి.

సి.హెచ్. రాంబాబు, బి.రామలక్ష్మి
న్యాయవాదులు,
విజయనగరం. సెల్: 90001 93501

(c) eenadu

మన ఆలయాలు ఎంత భద్రం!

కాశీబుగ్గ ఘటనతో అధికారుల అప్రమత్తం

ఈనాడు, విజయనగరం

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో భక్తుల తొక్కిసలాట ఘటనతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆదేశాల మేరకు డీఆర్వో శ్రీనివాసమూర్తి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, జిల్లా దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారులతో మాట్లాడారు. ప్రైవేటు ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు.

● వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు దేవాలయాలు ఎన్ని ఉన్నాయి.. భక్తులు ఎంత మంది ఏఏ సందర్భాల్లో దర్శించుకుంటారు.. ఆయా దేవాలయాల్లో కల్పించిన భద్రత ఏర్పాట్లు.. సమగ్ర సమాచారం వెంటనే అందజేయాలని ఆదేశించారు.

● కార్తిక మాసంలో వైష్ణవ, శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తే అవకాశం ఉన్నందున అక్కడి తాజా పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు దృష్టిసారించారు. జిల్లా వ్యాప్తంగా చిన్నా, పెద్దా 80 వరకు ఆలయాలున్నాయి. ఇందులో 50 వరకు శివాలయాలున్నాయి.

ఇదీ భక్తుల రద్దీ..

● ఏటా కార్తిక శుద్ధ ఏకాదశి నాడు బొబ్బిలిలోని వేణుగోపాలస్వామి ఆలయానికి పది వేల మంది, పుణ్యగిరికి 5వేల మంది, రాజాంలోని వేంకటేశ్వర ఆలయానికి 27 వేల మంది, సంగంలోని సంగమేశ్వరాలయానికి 5 వేల మంది వస్తుంటారు.

● సంతకవిటి మండలం సిరిపురంలోని ఆలయానికి మహా శివరాత్రికి 3వేల మంది, గుళ్లసీతారామపురంలోని ఆలయానికి శ్రీరామనవమి రోజు 4 వేల మంది, చీపురుపల్లి కనకమహాలక్ష్మి ఆలయానికి ఏటా జరిగే ఉత్సవానికి 3 లక్షల మంది హాజరవుతుంటారు.

● నెల్లిమర్ల మండలం రామతీర్థంలో ఏప్రిల్‌లో జరిగే శ్రీరామనవమికి 20 వేల మంది.. ఇదే ఆలయానికి మహాశివరాత్రి నాడు 50 వేల మంది భక్తులు దర్శించుకుంటారు.

● మెరకముడిదాం మండలం కొండలవేరు గ్రామంలోని కంచమ్మతల్లి ఆలయానికి నాగులచవితి నాడు 12 వేల మంది.. ఎల్.కోట మండలం తలారిలో అచ్చమాంబ పేరంటాలు తీర్థానికి ఎనిమిది వేలమంది, బాడంగి మండలం పాల్తేరు, కోడూరు గ్రామాల్లో గంగా హారతి, కోడూరు మాత పండగకు పది వేల మంది చొప్పున భక్తులు సందర్శిస్తారు.

● ఇంతవరకు జిల్లాలో ఏ ఆలయంలోనూ దుర్ఘటనలు జరగకపోయినా.. ప్రత్యేక ఉత్సవ వేళ ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కాపు/ తెలగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (02 నవంబరు 2025, ఆదివారం), రేపు (03 నవంబరు 2025 సోమవారం) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయో డేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

2.25 లక్షల మూగజీవాలకు టీకాలు

పశువులకు టీకా వేస్తున్న డీఏహెచ్‌వో

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను వర్షాల ప్రభావంతో పశువులకు వచ్చే వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మన్మథరావు అన్నారు. జిల్లాలోని సరిహద్దు మండలాల్లో న్యుమోనియా, జబ్బ వాపు, గాలికుంటు వ్యాధులు అధికంగా వ్యాపిస్తున్నాయి. పార్వతీపురం, కొమరాడ, జీఎల్‌పురం, భామిని, సీతంపేట, సాలూరు, పాచిపెంట మండలాల ఆసుపత్రులు, పశువైద్య కేంద్రాల్లో ప్రత్యేక బృందాలతో 231 ఆరోగ్య శిబిరాలు నిర్వహించి, 29,751 పశువులకు వైద్యం అందించామన్నారు. జిల్లాలో ఆలజాతి పశువులు 2,28,651, గేదెలు 46,047, గొర్రెలు 2,07,421, మేకలు 1,73,080 ఉన్నాయని, అక్టోబరులో 2.20 లక్షల పశువులు లక్ష్యంగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం ప్రారంభించామని చెప్పారు. పోషకులు జాగ్రత్తలు పాటించాలని డీఏహెచ్‌వో కోరారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆందోళన ఉద్రిక్తం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: నగరంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల వద్ద శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్‌ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకుల ఆందోళనతో ఉద్రిక్తత నెలకొంది. కళాశాల అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ నాయకులు నిరసన తెలిపారు. నిర్వాహకులు జరుగుతున్న భవనంలో తరగతులు నిర్వహించడాన్ని వ్యతిరేకించారు. కళాశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు పోలీసులు 13 మంది విద్యార్థి సంఘ నాయకులను అరెస్ట్ చేసి, ఒకటోపట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.రాము, వెంకటేష్ మాట్లాడుతూ వేరొకరి పేరుతో అనుమతి తీసుకుని, కాకినాడ బ్రాండ్ పేరుతో నడుపుతున్నారని, రుసుములు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. క్యాంపస్ నియామకాల పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్నారని తెలిపారు. దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చినబాబు పాల్గొన్నారు.

పింఛను కాల్‌సెంటర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాం సుందర్‌రెడ్డి

పింఛన్ల పంపిణీలో విజయనగరం ప్రథమం

విజయనగరం మయూరి కూడలి, కొత్తవలస, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శనివారం వేగవంతం చేసినట్లు కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న పింఛను కాల్‌సెంటర్‌ను ఆయన పరిశీలించారు. మండలాల వారీగా పంపిణీ తీరును పరిశీలించారు. ఉదయం నుంచి సచివాలయాల సిబ్బంది నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించారన్నారు. ఈ నెల వీటి పంపిణీలో విజయనగరం జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. విజయనగరంలో 2,58,895 మందికి రూ.110.01 కోట్లు పంపిణీ చేసి 94.81 శాతంతో ప్రథమ, మన్యం జిల్లాలో 1,29,853 మందికి రూ.55.37 కోట్లు పంపిణీ చేసి 92.84 శాతంలో 8వ స్థానంలో ఉన్నట్లు డీఆర్డీఏ పీడీలు శ్రీనివాస్, సంధ్యారాణి తెలిపారు.

16 మంది కార్యదర్శులకు ప్రొబేషన్ ఖరారు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో 16 మంది గ్రేడ్-4 గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రొబెషన్‌ను ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఏపీపీఎస్సీ ద్వారా నియమితులైన వీరంతా 2014-20 మధ్య కాలంలో ఉద్యోగంలో చేరారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

చీపురుపల్లి స్టేషన్‌కు..

అమృత్ భారత్ వెలుగులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: అమృత్ భారత్ పథకం పనులతో చీపురుపల్లి రైల్వేస్టేషన్‌కు నూతన శోభ సంతరించుకుంది. చీపురుపల్లి, రాజాం, పాలకొండ నియోజకవర్గాలతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు ఈ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. దశాబ్దాల కాలంగా స్టేషన్ అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎట్టకేలకు అమృత్ భారత్ పథకంలో భాగంగా ప్రధాని మోదీ సార్వత్రిక ఎన్నికల ముందు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మొదట్లో పనులు నత్తనడకన సాగినా.. ప్రస్తుతం చురుగ్గా జరుగుతున్నాయి. తుది దశకు చేరుకున్నాయి.

నిర్మించిన పాదచారుల వంతెన

● స్టేషన్‌లో 1, 2, 3 ప్లాట్‌ఫారాలను చివరివరకు పొడిగించి షెడ్లు ఏర్పాటు చేసి, గచ్చులు వేశారు. స్టేషన్‌కు వచ్చే రైళ్ల బోగీల నంబర్లు ముందుగా తెలిసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. స్టేషన్‌లో పాదచారుల వంతెన పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ప్లాట్‌ఫారాలపై పాత గచ్చులు తొలగించి, కొత్తగా నిర్మించారు. కొద్ది నెలల కిందట నిలిచిపోయిన నూతన భవన నిర్మాణ పనులు పునఃప్రారంభమయ్యాయి.

ఒకటో నంబర్ ప్లాట్‌ఫారంలో కొత్తగా ఏర్పాటు చేసిన షెడ్లు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయినటువంటి వంజరాపు ప్రసన్న కుమార్ తండ్రి లేటు వంజరాపు సత్యన్నారాయణ, నీలమ్మకాలనీ, 3వ లైను, పాలకొండ, మన్యం జిల్లా వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం, నా క్లయింట్ తల్లిదండ్రులైన వంజరాపు సత్యనారాయణ, బెవర సుగుణాంబకు గర్భవాసమున 3గురు పిల్లలు కలిగి మొదటి సంతానము నెల్లి జ్యోతిర్మయి భర్త లేటు తవిటినాయుడు, ఈమెకు ఇదివరకే నా క్లయింట్ తల్లిదండ్రులు వీలునామా ద్వారా కొంత ఆస్తిని దఖలు పరిచినారు. తదనంతరం నా క్లయింట్ రెండవ సంతానముగాను, వంజరాపు శ్రీకాంత్ మూడవ సంతానము అను వారలు ఇంతవరకు మిగిలియున్న స్థిరాస్తుల విషయములలో ఎటువంటి పంపకములు జరుపుకొనలేదు. కావున నా క్లయింట్ తమ్ముడైన వంజరాపు శ్రీకాంత్ కొన్ని స్థిరాస్తులను నా క్లయింటీనకు తెలియకుండా అమ్మకము జరిపియున్నారని తెలియవచ్చినది. అటువంటి అమ్మకాలు చట్టరీత్యా చెల్లనేరవనియు మరియు క్రింది తెలియపరిచిన స్థిరాస్తులుపై ఏ విధమైన క్రయ విక్రయాలుగానీ, మార్పులు చేర్పులు గానీ, మరియు ఎట్టి లావాదేవీలు ఎవరైన జరిపినచో అట్టి వ్యవహారములు చట్టరీత్యా చెల్లనేరవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. కావున ఎవరైనా నా క్లయింటుకు తెలియకుండా నా క్లయింట్ తమ్ముడుతో జరిపిన ఆస్థి వ్యవహారములకు నా క్లయింటుకు ఎటువంటి సంబంధము లేదు. అట్టి వారిపై న్యాయపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు గైకొనబడునని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ఈ ఆస్తులకు సంబంధించిన పత్రాలు నా క్లయింట్ తమ్ముని దగ్గర ఉన్న కారణముగా ఆస్తులు కలిగివున్న ప్రదేశాలు మాత్రమే తెలియజేయడమైనది.

ఆస్తుల వివరములు :

1. పాలకొండలో గల నీలమ్మ కాలనీలో ఇల్లు, మురళీమోహన్ నగర్‌లో ఇంటిస్థలం మరియు నాగవంశపు వీధిలో గల కృష్ణసాయి డిగ్రీ కళాశాలలో గల 10 శాతము వాటా. 2. విశాఖపట్నంలోగల కొమ్మాదిలో గల ఇంటి ప్లాట్ 3. శ్రీకాకుళం నందు పెద్దపాడులోగల ఇంటిస్థలం.
4. వీరఘట్టం మండలంలోగల వాటపాగు గ్రామ పరిధిలో పంటపొలాలు మరియు నీలానగరములోగల పాత ఇల్లు మరియు పంట భూములు, తెట్టంగిలో గల పంట భూములు.
5. రాజాంలో గల అంతకపల్లిలో గల 8 ఇంటిస్థలాలు. (8 ప్లాట్సు).

P.S.Gandhi, Advocate
1-4-56, Adivaram Peta, BALAGA, Srikakulam Cell: 9848063543

ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ

12 తులాల బంగారు ఆభరణాల అపహరణ

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని వెలమవారివీధి సన్‌రే అపార్టుమెంట్ మూడో అంతస్తులోని ఉపాధ్యాయుడు బెవర రామకృష్ణ ఇంట్లో భారీ చోరీ జరిగింది. బీరువాలోని 12 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. ఎస్సై రమేష్ వివరాల ప్రకారం.. అనంతపురంలో చదువుతున్న కుమార్తె జాహ్నవి వద్దకు రెండ్రోజుల కిందట రామకృష్ణ వెళ్లారు. భార్య రాధ శుక్రవారం స్వగ్రామం సీతానగరం మండలం బగ్గందొరవలస వెళ్లారు. శనివారం సాయంత్రం ఇంటికొచ్చి చూసేసరికి తలుపులు, బీరువా తెరిచి ఉన్నాయి. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో డీఎస్పీ భవ్యారెడ్డి, ఎస్సై రమేష్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. అపార్టుమెంటులోని సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఆభరణాలు చోరీకి గురైన బీరువాలోని లాకరులో రూ.7.80 లక్షలు భద్రంగా ఉంది. బీరువాలో 15 తులాల ఆభరణాల్లో 12 తులాలు కనిపించడం లేదని, మిగిలినవి ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. రామకృష్ణ ప్లాటు కొనుగోలు చేసిన సమయంలో బంగారం కుదవపెట్టి బ్యాంకులో రుణం తీసుకున్నారు. ఇటీవల వ్యక్తిగత రుణం వాడుకుని ఆభరణాలను విడిపించారు. ఇది తెలిసిన వ్యక్తులే ఇలా చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

WANTED FACULTY

BALAJEE POLYTECHNIC

Marupalli, Gajapathinagaram, VZM Dist - 535270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	M.TECH / B.TECH
	CSE (COMPUTERS)	M.TECH / B.TECH / MCA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (Male/Female)	D.P.ED, B.P.ED
	LAB ASSISTANTS (DEEE,DME,DCE,DECE,DCME)	DIPLOMA RELEVANT BRANCH

❖ Please send your resumes to E-mail :- balajee.edu@gmail.com
❖ 2024/25 Appearing candidates are also eligible.
Mobile No's :- 8331865609, 8008083353, 7799772299

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	125	220	230

విద్యార్థులూ.. చిక్కుకుంటే చిక్కులే!

● జిల్లాలో ఏటా పదుల సంఖ్యలో పోలీసు కేసులు

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

● పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్సులో పేలుళ్ల ఘటనలో బాంబుల విక్రయాలకు సంబంధించి పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. అందులో ఒకరు డిగ్రీ చదువుతున్న విద్యార్థి.

● కొద్దిరోజుల కిందట రాత్రి 10 గంటల సమయంలో పశువులను అక్రమ రవాణా చేసేందుకు వాహనంలోకి ఎక్కిస్తున్న ఇద్దరు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

● కొన్నాళ్ల కిందట వైకేఎంనగర్‌తో పాటు మరో రెండు చోట్ల రాత్రివేళ దుకాణాల తాళాలు పగులగొట్టి, చోరీలకు పాల్పడిన ఇద్దరు యువకులను స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వీరు వీరఘట్టానికి చెందిన విద్యార్థులు.

ఈ మూడే కాదు.. జిల్లాలో చోటుచేసుకుంటున్న పలు సంఘటనలపై తరచూ పోలీసుస్టేషన్లలో నమోదవుతున్న కేసుల్లో విద్యార్థులు, మైనర్లు ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ కేసుల్లో చిక్కుకున్న వారిలో ఎక్కువ మంది జల్సాలు, చెడు వ్యసనాలకు అలవాటు పడినవారే. ఉన్నత పాఠశాలల్లో చదువుతున్నవారు, వసతి గృహ విద్యార్థులు పట్టుమని 15 ఏళ్లు కూడా లేని వారు మద్యం, గంజాయి వంటి వాటికి అలవాటు పడుతున్నారు. ఉపాధ్యాయులు, వార్డెన్లు గుర్తించి ప్రశ్నిస్తున్నా.. వారిపై దాడులకు తెగబడుతున్నారు. దీంతో కొందరు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు పోతుందన్న మానవీయ కోణంతో పోలీసులు కొంతమందికి కౌన్సెలింగ్ ఇచ్చి విడిచిపెడుతున్నారు.

చెడు అలవాట్లు వద్దని అవగాహన

మత్తు పదార్థాల వినియోగం, మద్యం తాగడం వల్ల అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. విద్యాలయాలు, వసతి గృహాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నాం. తల్లిదండ్రులు పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలి. – మురళీధర్, సీఐ, పార్వతీపురం

మంచీచెడు వివరించాలి

ఉమ్మడి కుటుంబ వ్యవస్థలేక పిల్లలను గమనించే వారు కరవవుతున్నారు. తల్లిదండ్రులు ఉద్యోగాలు, వృత్తి పనుల్లో పడి పిల్లలను పట్టించుకోవడం లేదు. వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలి. లేకుంటే విద్యార్థుల విలువైన భవిష్యత్తు నాశనమవుతుంది. – చంద్రశేఖర్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

రాంబాబు (పాత చిత్రం)

గుర్ల, న్యూస్‌టుడే: పెళ్లి కావడంలేదనే మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గుర్ల మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. . గుజ్జంగివలస గ్రామానికి చెందిన బద్రి రాంబాబు (30) వెల్డింగ్ పనులు చేస్తూ.. తల్లి అప్పయ్యమ్మతో కలిసి నివసిస్తున్నాడు. మద్యానికి బానిసయ్యాడు. ఎవరూ పెళ్లి చేసుకునేందుకు అమ్మాయిని ఇవ్వడంలేదనే కారణంతోనే మనస్తాపానికి గురయ్యాడు. గతనెల 30న తల్లి అప్పయ్యమ్మ జరజాపుపేటలోని తన కుమార్తె ఇంటికి వెళ్లగా.. అదే రోజు ఇంట్లో పంకాకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం అప్పయ్యమ్మకు పింఛను ఇచ్చేందుకు సచివాలయ సిబ్బంది వచ్చారు. దుర్వాసన రావడం తలుపు తీసి చూసేసరికి ఉరివేసుకొని ఉన్నాడు. తల్లి ఫిర్యాదు మేరకు హెచ్‌సీ త్రినాథరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

AGRI BUSINESS

ప్రముఖ కంపెనీ యొక్క శ్రీగంధం ఎర్రచందనం మహాగని టేకు, కొబ్బరి, జామ, సీతాఫలం లభించును. 2 సం॥ సర్వీస్ & రిప్లేస్‌మెంట్. Ph: 8185037777.

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్సడ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

పెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లోగాని, మీ పొలంలోగాని వేయబడును. అన్ని రకాల మొక్కలు 3Years Warrantyతో వేయబడును. C: 8074323184.

FINANCIAL SERVICES

SB లోన్స్‌లో Govt.Rtd ఎంప్లాయిస్‌కి 2 రో॥ పర్సనల్ లోన్స్. కొత్త వ్యాపారానికి ముద్ర లోన్స్ హౌసింగ్, మార్టిగేజ్ లోన్స్. ✆ 7780172539, 7207410495

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

EDUCATION

HOME TUITIONS

8th క్లాస్ స్టూడెంట్‌కు అన్ని Subjects క్లాసు చెప్పుటకు విజయనగరం ఉడా కాలనీ నందు హోమ్ ట్యూటర్ (M/F) కావలెను. C: 7207307421.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HEALTH & CARE

RHEUMATOLOGY

విశాఖ డాక్టర్స్ ప్లాజా
రుమటాలజి క్లినిక్
డా॥ మావిడి సునీల్ కుమార్
M.D (AIIMS), D.M
Rheumotologist & Immunologist
9246667726, 6304421420

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu
FOR APPOINTMENT : 63054 71147

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

వైజాగ్ సిటీ పరిధిలో (గూగుల్ డేటా సెంటర్) గజం 15000/- హైవే రోడ్డు ప్రక్కన గ॥ 7 వేలు, ఇండిపెండెంట్ ఇల్లు 40L ✆ 7661973283, 8374482518

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

2&3 BHK New Flats at PM Palem 2nd Bus Stop E&S/F @ 43L & N/F @ 62L. 1050 Sft E/F @ 4800/- Sft. 1st Bus Stop. ✆ 9494432404.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

Invest once our running Business, Get a steady monthly income from your investment. ✆ 7794982606

3BHK Flat for sale G2, 1st floor E/F, 1380sft, Bhagyalakshmi enclave easy buy showroom backside, Ring Rd. VZM. ✆9182650432.

Tallavalasa near Tirumala School, Close to Highway 950sft North & South Facing New Flats for Sale. ✆ 7569397533.

HOUSE FOR SALE

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. Ph: 9989831259

House Sale, Rent 2BHK N/F VUDA Approved 222 Sy Site Sale, 267 Sy N/F & 267 S/F VT Agraharam VZM. Ph: 8897096792

LAND FOR SALE

Bhogapuram mandal, gun city road, Ravi valasa-2 adj sites of 32 & 31cents each. ✆ 9849124749

66 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. జాతీయ రహదారి సమీపంలో ఆరికతోట గ్రామం, విజయనగరం జిల్లా. సంప్రదించండి: 7799229993.

PLOT FOR SALE

అయ్యన్నపేటలో 200 గ॥ పంచాయతీ సైట్ & భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గరలో 191 గ॥ VUDA అప్రూవ్ సైట్అమ్మకం. 9396867788, 8978073335

విజయనగరం-ఐనాడ జం॥ 5th బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీ 200 గ॥ E/F హాస్‌సైట్ పర్‌సేల్. ✆ 9462555999.

విజయనగరం ప్రదీప్‌నగర్‌లో మరియు వసంత్ విహార్ వుడా అప్రూవ్ లే-అవుట్‌లో స్థలాలు అమ్మకమునకు కలవు. సంప్ర : 9440139666, 9440305444.

Bheemili. Excellent Seaview for Resorts/ Guest House (600 Sq.Yds./ 1200 Sq.Yds.) connected to upcoming Bhogapuram Int. Airport & Google Data Centre Price 39,000/- Sq.Yd. Ph.: 8074507091, 8886012727.

Sun Shine City. Opp. Korukonda Sainik School, Phase-2. 4 plots of 200 sq.yds each- Vizianagaram- 98491 24749

Opp. NH; Bhoomatha: Prasanth Vihar Lyt (VUDA Appr) : Plot-183 Sq.Yds.; 40ft. Rd - Dev: 8309148445 (M&WAp)

SITE FOR SALE

Running A+ Car wash Business on highway opposite Cricket Stadium with Site
Madhurawada Visakhapatnam
✆95816 58074

PLOT FOR SALE

233 sq yards. Vuda Approved Plot. at Phool Bagh Road Near Maruthi Jnanamandiram Vizianagaram.
97010 84143
99895 47573

హైవే ప్లాట్ అమ్మకానికి 94 చదరపు గజాలు / 846 చదరపు అడుగులు, కొప్ల గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా. NH-16 వైజాగ్ – శ్రీకాకుళం హైవే పక్కన. Call: 9993097999

VZM టౌన్ జమ్ము శ్రీవెంకటేశ్వర గార్డెన్ ఉడా లే-అవుట్ (KVR) 30x65 W/F 217 చ.గ. స్థలం గజం: 14,500/- అమ్మకానికి కలదు. ✆ 9441306168.

COMMERCIAL SPACE FOR SALE

1350 Sft. Commercial 3rd&4th Flr Space 100Ft Rd, P.M.Palem, Vizag, 2nd Bus Stop, SBI Bank. Suit for Offices,Clinics. 9121088807

WANTED

Wanted 200- 400 Sq.Y. Site development based Ayyanapeta, Kamakshi Nagar, Vizianagaram & Visakhapatnam ✆ 9052451919.

LEASE/ SALE

విజయనగరంలో PWD మార్కెట్లో మొదటి అంతస్తులో గల 2BHK ఇల్లు అమ్మకానికి కలదు. ఏరియా 1078 Sq.ft కార్నర్ హౌస్. Ph: 8500783836

TO LET

COMMERCIAL

2500 Sq.Ft. Commercial Space for Office & Bank, Very Good Environment, near PWI Market, Upper Tank Bund Road, Vizianagaram. Ph: 9493888222.

JOBS

Wanted marketing executives degree, MBA marketing 2years experience in hospital field Chetan Gastro&Liver Centre VZM 9441430888, 08922-22872.

వైజాగ్, VZM, శ్రీకాకుళం జిల్లాల్లో Govt సంస్థలో రెవెన్యూ, రైల్వే, స్కూల్స్, హాస్పిటల్స్, ఇరిగేషన్, GVMCలలో కాంట్రాక్ట్/ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో రికార్డ్&జూ॥అసిస్టెంట్స్, సూపర్‌వైజర్స్, బుకింగ్ క్లర్క్స్, కంప్యూటర్ & డేటాఎంట్రీ ఆపరేటర్స్, కమర్షియల్ క్లర్క్స్, అటెండర్స్, MNO, FNO, స్టాఫ్‌నర్స్, ల్యాబ్‌టెక్నీషియన్స్, ANM, GNM. 10th, ఇంటర్, ఏదైనా డిగ్రీ, బీటెక్, P.G.వారు Age:18to42 జీ:19to55K ఇంటర్వ్యూ: 3, 4,5 10to5PM ✆ 7036613444.

Mining Foreman or Supervisor with 10 Years Experience Required. Email: nriwellbeing@gmail.com ✆ 7036636670.

కావలెను

సెక్యూరిటీ గార్డ్స్ : 50 No's
(నెల్లూరు ప్రముఖ హాస్పిటల్ లో పనిచేయుటకు)
జీతం:14,000+ ఉచిత వసతి
PF, ESI కలదు (డ్యూటీ 12 గం.)
గౌరి, అయ్యప్ప సొసైటీ, నెల్లూరు.
ఫోన్: 95026 86907
8247036280, 7386665282

WANTED

A Reputed Engg. College Requires
+ PHYSICAL DIRECTORS (M/F)
+ MBA-MARKETING & HR
+ JR. ACCOUNTANT
+ DTP OPERATORS
+ TECHNICIANS
+ BUS DRIVER
+ BUS MECHANIC & SUPERVISOR
+ HOSTEL WARDEN (M/F)
+ SECURITY OFFICER & SECURITY GUARDS with relevant experience.
SVVS EDUCATIONAL SOCIETY VISAKHAPATNAM
e-mail: svvses2025@gmail.com
Ph: 98858 24167, 96661 40562

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు,పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18వేలు ✆ 92814 52838, 92814 52845.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+ జీతం. ✆ 95025 91122

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 91122, 99490 21122.

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

VZMలో చికెన్ షాపులో అనుభవం కలిగిన కటింగ్ మాస్టర్ & హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 8317641940.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

పైడిభీమవరం పరవాడ అచ్యుతాపురం Hyd ఫార్మాకంపెనీలో 10th, డిగ్రీ, MSc కెమిస్ట్రీ, బిటెక్, డిప్లొమా, ITI, MBA (Fin/ HR) సూపర్‌వైజర్స్, స్టోర్, సిస్టమ్ ఆపరేటర్, హెల్పర్స్ 8341177761, 8019647888

ప్రముఖ- Autonagar Plastic కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. 10th pass, I.T.I, Fitter, Ph: 9298800774.

వైజాగ్ ఎక్స్‌ప్రెస్ డైలీ న్యూస్ పేపరుకి మండలాలు వారిగా విలేకరులు కావలెను. ✆ 8500459713, 8897469303.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

గజపతినగరం శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ అనుభవం కలిగిన యువతి,యువకులు కావలెను. C:7659990665, 9492218996

సేవ్/ ఏపీ శాక్సు సహకారంతో శ్రీకాకుళం కేంద్రంగా యూత్ క్లబ్- బెజ్జిపురం నిర్వహిస్తున్న టార్గెట్ ఇంటర్ వెన్షన్ (కోర్ కాంపోజిట్) ప్రాజెక్టులో ప్రాజెక్టు మేనేజరుగా పనిచేయుటకు ఎం.ఎ సోషల్ వర్కు/ సోషియాలజీ/ సైకాలజీ విద్యార్హత: కంప్యూటర్ నాలెడ్జితోపాటు 3సం||లు (కనీసం) సంబంధిత ప్రాజెక్టుల్లో అనుభవం కలవారు ఈ నెల 8వ తేదీలోగా దిగువ మెయిల్ ఐడి:ycbtiproject@gmail.com కి గాని మొబైల్ నెం.9346744523కి గాని దరఖాస్తు పంపించవచ్చు. తే 10-11-2025 దిన వైసీబీ ఆఫీసులో ఇంటర్వ్యూ నిర్వహించబడును.

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (Male/ Female, లీడర్స్, LIC, అగ్రిగోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం 25K C: 9281073690.

ICICI, HDFC, Axis, IDFC, Kotak బ్యాంక్‌లో Asst. మేనేజర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్) Age: 30లోపు Q: డిగ్రీ, బీటెక్, MBA ✆ 8179805919.

Solar Companyలో పనిచేయుటకు M/F Accountant కావలెను. Tally Compulsary రావలెను. C: 9492731212, 9494703452.

ఉదయ్ ఆక్వా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్. B.Sc./ M.Sc/ B.F.Sc./ M.F.Sc. (ఫిషరీస్) అర్హత కలిగిన అభ్యర్థులు అవసరం. ఫిషరీస్ ఫీల్డ్ పనిలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. జాబ్ స్థలం: మూలపొలం, శ్రీకాకుళం జిల్లా. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ వివరాలు పంపవచ్చు: info@udayaquaconnects.com

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి జూనియర్ ఇంజినీర్స్ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్) Junior Engineers (Electronics and Instrumentation) అవసరం. అర్హత: B.Tech/ M.Tech Engineers స్థానం: శ్రీకాకుళం, బయోడేటా పంపగలరు: info@udayaquaconnects.com

WANTED

విజయనగరం ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు PHARMACIST కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు.
వెంకటపద్మ హాస్పిటల్ మూడు లాంతర్ల జం॥, VZM
✆ 7995666692

FACULTY/ TEACHERS

Wanted Teachers to teach Maths for the classes VI to IX (Part/FullTime) PEN School, Viziangaram. ✆ 9701416999, 9515127277.

A Private School is seeking applications from Qual., & Exp., candidates for the positions of Teacher and H.M ✆ 9391446385

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

(c) eenadu

పెచ్చులూడుతున్నాయి.. భయపెడుతున్నాయి



సాలూరు మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మరమ్మతులు చేపట్టక పెచ్చులూడుతున్నాయి. వర్షం పడితే కారుతున్నాయి. ఎప్పుడు ఎవరి మీద పడతాయోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. వేరే దిక్కులేక అక్కడే బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు. దీనిపై ఎంఈవో-2 వెంకటరమణ మాట్లాడుతూ కొత్త భవన నిర్మాణాలకు ప్రతిపాదించామని, నిధులు మంజూరైతే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

నిధులున్నా.. పనులు చేయరే?

పార్వతీపురం మండలం బందలుప్పి ఆర్.అండ్.బి రోడ్డు నుంచి పులిగుమ్మి మీదుగా సీతానగరం మండలానికి వెళ్లే మార్గంలో భారీ గోతులు ఏర్పడ్డాయి. దీనికితోడు ఇరువైపులా తుప్పలు పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోంది. దీంతో పార్వతీపురం, సీతానగరం, మక్కువ మండలాలకు చెందిన 50 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరైనట్లు చెబుతున్నా.. పనులు చేపట్టడం లేదు. త్వరలో పనులు ప్రారంభం అవుతాయని డీఈఈ నాగేశ్వరరావు చెప్పారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

వంతెన నిర్మించరూ..

మండలంలోని జనిమి సమీపంలో ప్రధాన రహదారిపై వంతెన నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. వాగు నీరు రహదారిపై ప్రవహిస్తుండటం, వర్షాల కారణంగా ఈ గెడ్డ పొంగితే జనిమి, శంబాం, ముత్యాలు, కడగండి తదితర ప్రాంతాల్లోని సుమారు 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మిస్తే సమస్య పరిష్కారమవుతుందని ఆ దిశగా పాలకులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సీతంపేట

నిరుపయోగం.. పరులపరం

సాలూరు మండలం నార్లవలస పంచాయతీ కేంద్రంలోని చేతి బోరు నిరుపయోగంగా మారింది. దీంతో పక్కనే ఉన్న ఓ వ్యక్తి దానికి మోటారు అమర్చుకున్నారు. లోపలి పైపులైన్ ద్వారా ఇంటికి నీరు పట్టుకుంటున్నారు. మరోపక్క స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అనుమతి లేకుండా ప్రభుత్వానికి చెందిన బోరు ఏళ్లుగా ఇలా వాడుకుంటున్నా చర్యలు తీసుకోలేదు. దీనిపై ఎంపీడీవో పార్వతిని వివరణ కోరగా, నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

నమ్మండి.. ఇది రహదారే!

కురుపాం మండలం కిచ్చాడ పంచాయతీ కేంద్రంలో పాఠశాలకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. శివారు రహదారి, కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. చెత్త చెదారం పడేయడంతో మార్గం మూసుకుపోయింది. ఏళ్లుగా కాలువలో పూడిక తీయలేదని స్థానికులు చెబుతున్నారు. దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో జి.ఉమామహేశ్వరి అన్నారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

అమరజీవి.. అందుకో నివాళి

సాలూరు, న్యూస్‌టుడే: భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం తన ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని గిరిజన శాఖ మంత్రి జి.సంధ్యారాణి అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఆమె నివాళులర్పించారు.

తెదేపాలో 50 కుటుంబాల చేరిక

పార్వతీపురం పట్టణం, గ్రామీణం, బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపా తీర్థం పుచ్చుకున్నాయి. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయచంద్ర వీరికి కండువాలు వేసి ఆహ్వానించారు. అరకు పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు రామ్మోహనరావు ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీలు ఎం.శ్రీరామ్మూర్తినాయుడు, అజయ్‌కుమార్, కంఠం నాయుడుతో పాటు మరిన్ని కుటుంబాలు చేరాయి.

పర్యాటక తీరం.. అసౌకర్యాల నిలయం

నిర్వహణ లేక వెలవెలబోతున్న అడ్వెంచర్ పార్కు

పర్యాటకుల సందడితో కళకళలాడాల్సిన ఉద్యాన కేంద్రం వెలవెలబోతోంది. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అధ్వానంగా తయారైంది. పర్యాటకులకు కనువిందు చేయాల్సిన కేంద్రం పనికిరాని మొక్కలతో దర్శనమిస్తోంది. దీంతో ఆకర్షణ వస్తున్న పర్యాటకులు సైతం అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

నాచుతో నిండిన బోటు షికారు చెరువు

ఇదీ దుస్థితి

గిరిజన ప్రాంతంలో పర్యాటక వెలుగులు నింపాలన్న ఉద్దేశంతో గుమ్మలక్ష్మీపురం మండలం నవరకోటపాడు ఉద్యాన కేంద్రాన్ని ఐటీడీఏ అడ్వెంచర్ పార్కుగా తయారు చేశారు. సుమారు రూ.60 లక్షలతో సిమెంటు రహదారులు, వ్యాపార సముదాయాలు, మరుగుదొడ్లు వంటివి నిర్మించారు. పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని మన్యం ప్రజలు సంబరపడ్డారు. కానీ సరైన నిర్వహణ లేకపోవడం, అధికారులు మారుతుండడంతో అభివృద్ధి ముందుకు సాగక వెలవెలబోతుంది. బోటు షికారు చేసే చెరువు నాచు పట్టింది. దీంతో ఎవరూ ఆసక్తి కనబర్చడం లేదు. సందర్శకులు సేద తీరేందుకు వేసిన బెంచీలు తుప్పల్లో ఉన్నాయి. అందమైన విగ్రహాల చుట్టూ గడ్డి పెరిగి విషసర్పాలకు నిలయంగా మారింది.

నిరుపయోగంగా భవనాలు

పర్యాటక కేంద్రం అభివృద్ధిలో భాగంగా నిర్మించిన వ్యాపార సముదాయాలు, క్యాంటీన్, మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. మరుగుదొడ్ల చుట్టూ తుప్పలు పేరుకుపోవడంతో కనీసం వెళ్లేందుకు దారి కరవైంది. కేంద్రానికి రోజుకు కనీసం పది మంది వరకు సందర్శకులు రావడం కష్టతరంగా మారింది. అభివృద్ధిపై దృష్టి సారించి భవనాలు వినియోగంలోకి తీసుకొస్తే యువతకు ఉపాధి లభిస్తుంది.

తరలుతున్న పరికరాలు

మూలిగే నక్కపైన తాటికాయ పడినట్లు ఇప్పటికే ఆదరణ కరవై కళావిహీనంగా మారుతున్న ఐటీడీఏ అడ్వెంచర్ పార్కులో విన్యాసాల ఆటలకు ఏర్పాటు చేసిన పలు రకాల వస్తువులు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయి. ఉన్న రెండు బోట్లలో ఒకటి తీసుకెళ్లారు. మరోటి కొన్నాళ్ల క్రితం మరమ్మతుకు గురై.. మూలన చేరింది.

అభివృద్ధికి చర్యలు

నవరకోటపాడు ఉద్యాన కేంద్రం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. ఐటీడీఏ అధికారులతో మాట్లాడి ఆట వస్తువులు ఏర్పాటు, చెరువులు, ఆవరణ శుభ్రం చేయిస్తాం. వ్యాపార సముదాయాలు ప్రారంభించాలని సూచిస్తాం. – జగదీశ్వరి, ప్రభుత్వ విప్

తుప్పల నడుమ మరుగుదొడ్లు

ఈ స్వేచ్ఛ బిర్సాముండా త్యాగ ఫలితమే

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి, ఐటీడీఏ పీవో తదితరులు

పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: గిరిజనుల స్వేచ్ఛ, స్వతంత్రాలు బిర్సాముండా పోరాట ఫలితమేనని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఈనెల 1వ తేదీ నుంచి 15 రోజులపాటు నిర్వహిస్తున్న జన్ జాతీయ గౌరవ దినోత్సవాల్లో భాగంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన బిర్సాముండా జయంతిని శనివారం నిర్వహించారు. పార్వతీపురం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ప్రతి మండలంలోనూ జయంతి వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. యువత బిర్సాముండాను స్ఫూర్తిగా తీసుకోవాలని పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర, ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి సూచించారు. అంతకు ముందు పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. గిరిజన సంఘ నాయకులు, గిరిజనులు, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

మన్యం కేఫ్ ప్రారంభం

పార్వతీపురం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో పండే ప్రతి పంట, లభించే ప్రతి ఉత్పత్తి నాణ్యతకు ప్రామాణికంగా నిలబడతాయని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. శనివారం ఐటీడీఏ పెట్రోల్ బంకు ఆవరణలో 'మన్యం కేఫ్'ను ప్రారంభించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యలు దీన్ని నిర్వహించనున్నాయి. పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి పాల్గొన్నారు.

వంశధారలో మహిళ గల్లంతు

గౌడు జడ్డి (పాతచిత్రం)

భామిని, న్యూస్‌టుడే: కార్తిక స్నానం చేసేందుకు వెళ్లిన ఓ మహిళ వంశధార నదిలో గల్లంతైన ఘటన మండలంలో కాట్రగాడ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గౌడు జడ్డి(64) శనివారం పుణ్యస్నానం చేసేందుకు నది వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి గల్లంతైంది. తహసీల్దార్ శివనారాయణ, ఎస్సై అప్పారావు, ఆర్ఐ మణిప్రభాకర్ చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు గాలించినా జాడ కనిపించలేదు. జడ్డి తండ్రి జగ్గీ వివరాల మేరకు ఆరా తీస్తున్నామని, గాలింపు జరుగుతోందని పోలీసులు చెప్పారు.

అనారోగ్యంతో ఎస్సై మృతి

సింహాచలం (పాత చిత్రం)

సీతంపేట, న్యూస్‌టుడే: దేవనాపురం(స్వగ్రామం జిల్లేడుపాడు)కు చెందిన ఎస్సై ఆరిక సింహాచలం(60) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందారు. ఆమదాలవలస పోలీసు స్టేషన్ ఎస్సై-2గా పనిచేస్తున్న ఈయన కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ శ్రీకాకుళంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

విద్యార్థులూ భళా

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. మీకు నచ్చిన పండగ అనే అంశంపై జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాలకొండ సురేష్ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో వి.యజ్ఞశ్రీ (తొమ్మిదో తరగతి), జి.హర్షిత(ఎనిమిదో తరగతి), తనుశ్రీ(ఏడో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల హెచ్‌ఎం ఆర్.

రవికిరణ్ వీరికి బహుమతులు అందజేశారు. సాలూరు పట్టణంలోని వేదసమాజం ఉన్నత పాఠశాలలో ఎన్.రేవతి (పదోతరగతి), జి.మేఘన(పదో తరగతి) జె.చైతన్య (ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ

స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయుడు టి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించి అభినందించారు.
– న్యూస్‌టుడే, పాలకొండ, సాలూరు

పర్యాటకాభివృద్ధికి సహకరిస్తాం

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు జిల్లా పాలనా యంత్రాంగం సమష్టిగా కృషి చేస్తోందని మంత్రి **గుమ్మిడి సంధ్యారాణి** అన్నారు. శనివారం సాయంత్రం వనంతో ఉత్సవం కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఇందులో పాల్గొన్న ఆమె మాట్లాడారు. మన్యంలో మినీ హోటళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. పార్కు వద్ద వెడ్డింగ్ ఫొటో షూట్‌కు మరింత అనుకూలంగా ఉండేలా తయారు చేయనున్నామన్నారు. ఫ్లవర్ జోన్‌గా తీర్చిదిద్ది సినిమా షూటింగ్‌లు జరిగేలా చూడడానికి ప్రణాళికలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. వైకాపా పాలనలో ఐటీడీఏలను నిర్వీర్యం చేశారని, 16 పథకాలను రద్దు చేశారన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఐటీడీఏలకు ఐఏఎస్‌లను పీవోలుగా వేశామని, పలు పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఉత్సవం చివర్లో బాణసంచా కాల్చడానికి నిర్ణయించినా.. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ సంఘటన నేపథ్యంలో దాన్ని రద్దు చేయాలని మంత్రి సూచించారు. ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల్ని ఆదుకుంటామని చెప్పారు.

❖ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా తయారు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. వేడుకల నేపథ్యంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తెదేపా పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి, ఏఎంసీ అధ్యక్షురాలు బి.సంధ్యారాణి, ఏపీవో గణేష్, డీడీ అన్నాదొర, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, ఏవో సునీల్, క్రీడా అధికారి జాకోబ్‌దయానందం తదితరులు పాల్గొన్నారు.

పార్కులో విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా

పార్వతీపురం గ్రామీణం, సాలూరు, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా వరం లాంటిదని ఎమ్మెల్యే బి.విజయచంద్ర అన్నారు. శనివారం పెదమరికి పంచాయతీ చినమరికి గ్రామంలో కలెక్టరు ప్రభాకర్‌రెడ్డితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. డీఆర్డీఏ పీడీ సుధారాణి, సర్పంచి గంగమ్మ, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ నాయుడు, చంటి, చంద్రమౌళి, ఎంపీడీవో సత్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ❖ కురుపాం గ్రామీణం: ప్రజల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బియ్యాలవలసలో పింఛను పంపిణీ చేసి, మాట్లాడారు. ఏఎంసీ ఛైర్మన్ కళావతి, కె.కొండయ్య, పి.లావణ్య, ఎంపీడీవో ఉమామహేశ్వరి, నాయకులు పాల్గొన్నారు. సాలూరు పట్టణంలోని 17వ వార్డులో మంత్రి జి.సంధ్యారాణి పింఛన్లు పంపిణీ చేశారు. కమిషనర్ రత్నకుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

చినమరికిలో వికలాంగునికి పింఛను అందిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టరు

ధ్యానం.. ఓ యోగం

ఉరుకుల పరుగుల జీవన విధానంలో మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు చాలా మంది నడక, వ్యాయామాలు, యోగా, ధ్యానం చేస్తుంటారు. పాలకొండ వాసులు ధ్యానం, యోగా చేసేందుకు రుషి, పిరమిడ్ ధ్యానమందిరం స్వాగతం పలుకుతోంది. పట్టణ శివారున పల్లా బాబ్జీనగర్‌లో నాలుగేళ్ల కిందట దీన్ని నిర్మించారు. పలువురు ఉద్యోగులు, వ్యాపారులు, మహిళలు ఇక్కడ ప్రతిరోజూ ధ్యానం, యోగాసనాలు చేస్తున్నారు.
–న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

గడువు పెంపు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: సార్వత్రిక విద్య(ఓపెన్ స్కూల్) ప్రవేశాలకు ఈనెల 8 వరకు గడువు పెంచినట్లు డీఈవో రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతిలో పాత సిలబస్‌లో అనుత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఇచ్చట.. మద్యం మాన్పించబడును

జిల్లాలో ఏఏ గ్రూపు నిస్వార్థ సేవలు

– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం, పాలకొండ

మద్యం మానాలన్న ఆలోచన ఉన్న వారికి అండగా నిలుస్తోంది ఆల్కహాలిక్స్ అనానిమస్ (ఏఏ) గ్రూపు. మందుబాబులు సంస్థలో చేరితే చాలు. మద్యం వల్ల కలిగే నష్టాలు వివరిస్తూ క్రమేణా ఆ అలవాటు మాన్పించేలా ఈ సంస్థ సభ్యులు కృషి చేస్తారు. ఈ సంస్థలో ప్రస్తుతం క్రియాశీలకంగా ఉన్న వారు కూడా ఒక్కప్పుడు మద్యానికి బానిసలైన వారు కావడం గమనార్హం.

కొండాపురంలోని ఏఏ గ్రూపు కార్యాలయం

గత పదేళ్లుగా..

జిల్లాలో పాలకొండలో గత పదేళ్లుగా సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తూ 60 మందితో మద్యం మాన్పించారు. పాలకొండ మండలంలో నవగాంలో 20 మంది, ఎం.సింగుపురంలో 15 మంది, బడ్డుమాసింగిలో ముగ్గురు, బుక్కూరులో అయిదుగురు, ఎన్‌కేరాజపురం, పెదమేరంగిలో చెరో 10 మంది, సాలూరులో 50 మందిని మార్చారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో స్ఫూర్తిదాయక సేవలు అందిస్తున్నారు.

వారి క్షేమమే మా లక్ష్యం

మద్యానికి బానిసైన వారిని మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పాలకొండకు చెందిన ఏఏ గ్రూపు క్రియాశీల సభ్యుడు తెలిపారు. సంవత్సరం పాటు మద్యానికి దూరంగా ఉన్నవారి కుటుంబ సభ్యులు, సంస్థ సభ్యుల భాగస్వామ్యంతో ఏటా వార్షికోత్సవ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అమెరికాలో ప్రారంభమైన ఈ సంస్థ సేవలు ఉత్తరాంధ్రకు చేరాయని, విశాఖ నుంచి తమకు సూచనలు, సలహాలు అందుతాయన్నారు.

అనాథ రక్షకా.. ఆపద్బాంధవా

– న్యూస్‌టుడే, పార్వతీపురం, సాలూరు, కురుపాం, పాలకొండ బృందాలు

కార్తిక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పార్వతీపురం పట్టణంలోని శ్రీ సత్యనారాయణస్వామి ఆలయం గర్భగుడి నుంచి బైపాస్ రహదారి మలుపు వరకు భక్తులు ఎండలో వేచి ఉన్నారు. కొమరాడ మండలం కోటిపాం సత్యనారాయణస్వామి, బలిజిపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి, చిలకలపల్లి వేణుగోపాలుడిని పుష్పాలు, తులసీదళాలతో అలంకరించారు. సాలూరులోని కన్యకాపరమేశ్వరి, వేణుగోపాలస్వామి, పాచిపెంట వేంకటేశ్వరస్వామి, కురుపాం మండలం శివ్వన్నపేట జగన్నాథస్వామి, పార్వతీపురం మండలం ఎమ్మార్‌నగరం, అడ్డాపుశీల సత్యానారాయణ, పాలకొండ కోటదుర్గమ్మ మందిరాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సీతానగరం వేణుగోపాల, లచ్చయ్యపేట, సీతంపేట వేంకటేశ్వర ఆలయాలు కిటకిటలాడాయి. మక్కువ మండలం వెంకటభైరిపురంలో 108 మంది దంపతులు సామూహిక సత్యనారాయణ వ్రతం చేశారు. ఎంఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు 400 మందికి చీరలు పంపిణీ చేశారు.

పాలకొండ: ప్రత్యేక అలంకరణలో నారాయణస్వామి

సీతానగరం వేణుగోపాలస్వామి



బలిజిపేటలో పూజలు అందుకున్న వెంకన్న

పార్వతీపురం సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

పాచిపెంట మల్లికార్జున ఆలయ వద్ద దీపోత్సవం

బాధితుడికి సొమ్ము అప్పగింత

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో ప్రయాణికుడు విడిచిపెట్టిన డబ్బు సంచిని అధికారులు తిరిగి అందజేశారు. గర్భాం గ్రామానికి చెందిన సునీల్‌కుమార్ చేతిలోని సంచిని బస్సులో వదిలేసి, రామభద్రపురంలో దిగారు. దీన్ని గమనించిన ఓ ప్రయాణికుడు బస్సు కండక్టర్‌కు దాన్ని అప్పగించారు. ఆర్టీసీ ఉన్నతాధికారుల ద్వారా అందులోని చిరునామా ఆధారంగా సదరు వ్యక్తికి సమాచారం ఇచ్చి, రప్పించారు. శనివారం అందులోని రూ.36 వేలు, సంచి ప్రజా రవాణాధికారి వెంకటేశ్వరరావు అందజేశారు. సిబ్బంది నిజాయతీని అభినందించారు. డీఎం లక్ష్మణరావు ఉన్నారు.

మాక్ అసెంబ్లీకి ఎంపిక

సాలూరు, పార్వతీపురం పట్టణం, గ్రామీణం, కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: అమరావతిలో ఈనెల 26న జరగనున్న మాక్ అసెంబ్లీలో పాల్గొనేందుకు పార్వతీపురం మండలంలోని ములగ ఉన్నత పాఠశాల విద్యార్థిని బంకపల్లి భార్గవి ఎంపికైంది. సాలూరు నియోజకవర్గానికి సంబంధించి ఎంపికల్లో భాగంగా డబ్బివీధి కేహెచ్ స్కూల్‌లో పోటీలు జరిగాయి. కొల్లి నందిని, కె.తనూజ, లెంక సౌమ్య ప్రతిభ చూపారు. వీరిలో ఒకరిని ఎంపిక చేసి.. పంపుతామని కమిటీ సభ్యులు తెలిపారు. కురుపాం నియోజకవర్గ పోటీల్లో డి.దినేష్‌కుమార్, ఎమ్.లీలాగౌతం, సీహెచ్ నిహారిక ప్రతిభ చూపారు. స్క్రీనింగ్ పరీక్ష అనంతరం ఒకరిని అసెంబ్లీకి పంపనున్నట్లు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు.

గండి పూడ్చివేత

ఈనాడు కథనానికి స్పందన

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు వట్టిగెడ్డ జలాశయం ఎడమ కాలువ 4.21 కి.మీ వద్ద ఉన్న పాత రక్షణ గోడ వద్ద గండి పడింది. దీనిపై గత నెల 15న ఈనాడులో వచ్చిన వార్తకు కురుపాం నీటి పారుదల ఉప విభాగం డీఈఈ డి.రవికుమార్ స్పందించారు. సిబ్బందిని పంపించి ఇసుక బస్తాలతో తాత్కాలికంగా గండిని పూడ్చారు.

దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

పార్వతీపురం పట్టణం, పురపాలక, న్యూస్‌టుడే: దాడిలో వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన శనివారం పార్వతీపురంలో చోటుచేసుకుంది. వివేకానంద కాలనీకి చెందిన పి.తవిటినాయుడు తన ద్విచక్ర వాహనాన్ని గౌరి వద్ద రూ.500కు తాకట్టు పెట్టాడు. ఆపై గౌరి వేరొక వ్యక్తికి డబ్బులు ఇచ్చి బండి తీసుకెళ్లాడు. దీంతో తనకు చెప్పకుండా ఎలా తీసుకెళ్తావని తవిటినాయుడు దాడి చేయడంతో గాయాలయ్యాయి. బాధితుడు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అవుట్ పోస్టు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

పంటకోత ప్రయోగం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: పంటకోత ప్రయోగంతో దిగుబడి అంచనా వేయొచ్చని రస్తా కుంటుబాయి కేవీకే సమన్వయకర్త ఎస్.ధ్రువ అన్నారు. డి.ములగ గ్రామంలో రైతు టి.రామకృష్ణ పండించిన బ్లాక్ రైస్(బి.పి.టి.2841 రకం) వరి పంటకోత ప్రయోగం, క్షేత్ర దినోత్సవం శనివారం చేపట్టారు. ఎకరా పొలానికి 2.25 టన్నుల దిగుబడి రైతుకి వస్తుందని, కోత సమయంలో మొక్క పొడవు 126 సెం.మీ.గా ఉండి, ఒక దుబ్బుకి 12.15 పిలకలు ఉన్నట్లు తెలిపారు. అధిక పోషకాలు కలిగిన ఈ విత్తనాలను కేవీకే ద్వారా రైతులకు ఉచితంగా అందించినట్లు చెప్పారు. శాస్త్రవేత్తలు అనంతవిహారి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ సరికాదు

మాట్లాడుతున్న పుష్పశ్రీవాణి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం సరికాదని మాజీ ఉపముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి అన్నారు. పుట్టజమ్ములో శనివారం కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. పేద ప్రజలకు వైద్య విద్య, ఉచిత వైద్యం అందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేమంటూ ప్రైవేటుపరం చేసేందుకు పీపీపీ విధానం తీసుకురావడం అన్యాయమన్నారు. ఎంపీపీ దీనమయ్య, జడ్పీటీసీ సభ్యురాలు రాధిక, శేఖర్, లక్ష్మణరావు, గిరిబాబు తదితరులు ఉన్నారు.

భామినిలో వర్షానికి పాడైన పత్తి పంట

రాలిన ఆశలు.. తేలిన మొలకలు

భామిని, పార్వతీపురం గ్రామీణం, బలిజిపేట, న్యూస్‌టుడే: పత్తి చేతికందే సమయానికి వర్షాలు పడి పంట పాడై రైతులు కంటతడి పెడుతున్నారు. కాయ నాణ్యత చెడి, తేమకు దూదిలో గింజ మొలకెత్తడంతో వాపోతున్నారు. భామిని మండలంలో 2,200 ఎకరాల్లో పత్తి సాగు చేయగా వర్షాలు, తెగుళ్లతో దిగుబడి పడిపోయింది. గతేడాది ఎకరాకు 8 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, ఈసారి 2 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఎకరాకు రూ.35 వేలు పెట్టుబడి పెట్టి నష్టపోయామని, అధికారులు స్పందించి నష్ట పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిశీలించి జిల్లా అధికారులకు నివేదిస్తామని ఏవో తిలక్ తెలిపారు. పార్వతీపురం మండలం డోకిశీల పంచాయతీ పరిధిలో మొక్కజొన్న పంట పూర్తిగా పాడైంది. బలిజిపేట మండలం గళావల్లి, గంగాడ గ్రామాల్లో వరి పంటకు అపార నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. చెరువుల సమీపంలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పొలం నీరు చేరి, వరి పనలు కుళ్లిపోయాయి.

డోకిశీలలో దెబ్బతిన్న మొక్కజొన్న

(c) eenadu

లెక్క ప్రకారం మీ వ్యాపారంలో ఇంత మొత్తం సమర్పించండి.. లేకుంటే తెలుసుగా అధికారులు క్వారీల్లోకి దిగుతారు. అప్పుడు పరిస్థితి మరోలా ఉంటుంది.. గ్రానైట్ యాజమానులకు ఓ ప్రజాప్రతినిధి హుకుం జారీచేయడమే తరువాయి వెనువెంటనే క్వారీల్లోకి అధికారులు అడుగుపెట్టేశారు. అధికారికంగా క్వారీల్లో ఎలాంటి లోపాలు వెల్లడి చేయకున్నా ఆ ప్రజాప్రతినిధి తన సత్తా ఏమిటో చూపించాడు.. అసలే తాము నష్టాల్లో ఉండగా ఈ వసూళ్ల గోలేంటని గ్రానైట్ క్వారీల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. -ఈనాడు, ఒంగోలు

మరి నాకేం లేదా?

▶ డబ్బులివ్వాలంటూ గ్రానైట్ క్వారీల యజమానులకు ఓ ప్రజాప్రతినిధి హుకుం

▶ జిల్లాలోని గ్రానైట్ క్వారీల నుంచి కొంత వసూళ్లు రాబట్టవచ్చునని ఓ ప్రజాప్రతినిధి పథకం వేశాడు. ఈ మేరకు సంబంధిత సంఘం పెద్దలను పిలిపించి, చేస్తున్న వ్యాపారంలో కొంత పర్సంటేజీ నిర్ణయించి ఇవ్వాల్సిందిగా కోరాడు. గతంలో పెద్దలకు ఇచ్చిన మాదిరి మీరే నిర్ణయించుకుని కప్పం కట్టాల్సిందిగా హుకుం జారీ చేశాడు. ఇప్పటికే తాము కష్టాల్లో ఉన్నామని, తామెలా చెల్లించేదని క్వారీల యజమానులు సమాధానమిచ్చారు.. అంతే నా మాటలు బేఖాతరు చేస్తారా.. అంటూ సదరు ప్రజాప్రతినిధి హుటాహుటిన అధికారులను రంగంలోకి దించారు.

▶ క్వారీల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు క్వారీల యజమానులు పిలిపించి మాట్లాడారు. ఓవైపు క్వారీల్లో రాయికి సీనరేజీ వసూలు బాధ్యత ప్రైవేటు సంస్థకు అప్పగించడంతో గ్రానైట్ క్వారీల యజమానులు ఇప్పటికే ఆందోళనలో ఉన్నారు. ఇప్పుడు అధికారులను తీసుకొచ్చి తనిఖీల పేరిట ఇబ్బందులు పెడుతూ ముడుపులు ఇవ్వాల్సిందేనని డిమాండు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదని వాపోతున్నారు. విదేశాలకు ఎగుమతులు నిలిచిపోయాయని, గ్రానైట్ రంగం సంక్షోభంలో ఉందని పెద్దలుగా చేయూతనివ్వాల్సిందిపోయి మానసిక క్షోభకు గురిచేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు.

▶ నిబంధనల అస్త్రాన్ని ప్రయోగించి గత వైకాపా ప్రభుత్వంలో కొందరు పెద్దలు క్వారీల యజమానుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడేవారు. మాట విననివారిని తమ చెప్పుచేతల్లోకి తీసుకునేవారు. ప్రస్తుతం ఆ తరహాలో వసూళ్లు చేపట్టేందుకు సదరు ప్రజాప్రతినిధి తెరలేపాడు. ఎందుకు ఇవ్వారనే ధోరణిలో బెదిరింపులకు దిగుతున్నారు. వసూళ్లు చూసుకుంటున్నారే గానీ నిబంధనల ఉల్లంఘన పేరుతో ప్రభుత్వ ఖజనాకు చిల్లు పడుతున్నా, కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా పెద్దలకు పట్టకపోవడం గమనార్హం.

పోలీసు అమరవీరులకు ఘన నివాళి

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఒంగోలు నగరంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని అమరవీరుల స్మారకస్థూపం వద్ద నుంచి కర్నూలు రోడ్డు కూడలి వరకు ర్యాలీగా వెళ్లి తిరిగి స్థూపం వరకు వచ్చి అక్కడ కొవ్వొత్తులు ఉంచి అమరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీసు కార్యాలయం నుంచి అద్దంకి బస్టాండు వరకు బ్యాండ్ షో నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, పెద్దసంఖ్యలో సీఐలు, ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

ఉపాధి పేరిట ఊడ్చేశారు!

▶ వైకాపా హయాంలో డ్వామా పీడీ శీనారెడ్డి అక్రమాలు

▶ సంజాయిషీ తాఖీదులిచ్చిన కూటమి ప్రభుత్వం

ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, కలెక్టరేట్



గత వైకాపా ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, నేతల అండదండలతో అప్పటి డ్వామా పీడీగా పనిచేసిన కె.శీనారెడ్డి చెలరేగిపోయారు. అయిదేళ్లపాటు తాను చెప్పిందే చట్టం అన్నట్లు ఇష్టానుసారంగా రూ.కోట్లలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఈయనపై పెద్దఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తడంతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం శీనారెడ్డి అవినీతి లీలలు వెలుగులోకి రావడంతో సంజాయిషీ తాఖీదులు జారీ చేసింది.

▶ ఉపాధిహామీ పనులు, సామాజిక తనిఖీలు, ఉద్యోగుల బదిలీలు, డిప్యుటేషన్లు, ఉద్యోగోన్నతులు ఒకటేమిటి డ్వామా పీడీ హోదాలో శీనారెడ్డి చేసిన అక్రమాలపై భారీ ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో అకమాలపై ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో త్రిసభ్య కమిటీ విచారణ చేపట్టింది. ఆరోపణలు ఎదుర్కొన్న డ్వామా పూర్వ పీడీ కె.శీనారెడ్డితోపాటు ఫిర్యాదుదారులు, ఉద్యోగులను విచారించారు.

▶ శీనారెడ్డిపై చర్యల నిమిత్తం 110 పేజీలతోపాటు నిధులు, విధుల దుర్వినియోగానికి చెందిన మరో 2,193 పేజీల నివేదికను అప్పటి కలెక్టర్ తమీమ్ అన్సారియాకు సమర్పించారు. సుమారు రూ.7 కోట్ల మేర నిధులు దుర్వినియోగమైనట్లు కమిటీ సభ్యులు గుర్తించారు. ఆయనపై క్రమశిక్షణా చర్యల నిమిత్తం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు నివేదిక పంపారు.

త్రిసభ్య కమిటీ విచారణలో తేలిన అంశాలు

▶ దొర్నాల మండలంలో ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించకుండానే రూ.1.84 కోట్లు నిధులు డ్రా చేశారు. పెద్దారవీడు, కొండపి మండలాల్లో రూ.21.65 కోట్ల నిధుల దుర్వినియోగానికి కారణమయ్యారు. ▶ త్రిపురాంతకం మండలంలో రూ.3.86 కోట్లు నిధులు దుర్వినియోగంపై బాధ్యులైన 12 మంది ఉద్యోగులను అప్పట్లో సస్పెండ్ చేశారు. వారం రోజులు తిరగక ముందే కలెక్టర్ అనుమతి లేకుండానే అక్రమాలకు పాల్పడిన ఉద్యోగులకు తిరిగి పోస్టింగులు కట్టబెట్టారు. ▶ శీనారెడ్డి తన భార్య పద్మావతి పేరిట కారు కొనుగోలు చేసి నెలవారీ అద్దె ప్రాతిపదికన డ్వామా కార్యాలయానికి పెట్టారు. నిబంధనల ప్రకారం నెలకు కారు అద్దె రూ.45 వేలు చొప్పున డ్రా చేయాల్సి ఉండగా, 12 నెలలకు రూ.60 వేలు చొప్పున డ్రా చేశారు. ▶ క్షేత్రస్థాయి ఉద్యోగులకు శిక్షణ తరగతుల ఖర్చుల పేరిట ఎలాంటి అనుమతులు లేకుండా బ్యాంకు నుంచి రూ.14 లక్షల మేర నిధులు డ్రా చేశారు. కొన్ని రోజులు తర్వాత ఫోర్జరీ సంతకాలు వెలుగులోకి వచ్చాయి.

నయన మనోహరం.. వేంకటేశుడికి అభిషేకం

గిద్దలూరులో శనివారం వేంకటేశ్వరస్వామి అభిషేక మహోత్సవం వైభవంగా జరిగింది. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

మొంథా.. మొత్తం ముంచేసింది!

న్యూస్‌టుడే, కలెక్టరేట్

మొంథా తుపాను నేపథ్యంలో గత నెల 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకు కురిసిన కుండపోత వర్షాలు జిల్లాకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. వివిధ రకాల పంటలు దెబ్బతినడంతోపాటు పలు గ్రామాల మధ్య వాగులు, నదులు ఉద్ధృతితో పీఆర్, ఆర్‌అండ్‌బీ రహదారులు కోతకు గురయ్యాయి. విద్యుత్తు స్తంభాలు, పరివర్తకాలు నేలకొరిగాయి. క్షేత్రస్థాయిలో శాఖల వారీగా నష్టం అంచనా వివరాలను కలెక్టరేట్‌కు నివేదించారు. జిల్లాలోని పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోని 12 వంతెనలతోపాటు కిలోమీటర్ల మేర రహదారులు కోతకు గురయ్యాయి. గ్రామాల మధ్య అనుసంధాన రహదారులు గుంతలమయంగా మారాయి. రక్షిత తాగునీటి పథకాల విద్యుత్తు మోటార్లు, పైపులైన్లు మరమ్మతులకు గురయ్యాయి. రహదారులు, భవనాలశాఖ పరిధిలో సుమారు 500 కిలోమీటర్ల మేర కోతకు గురయ్యాయి. వాగు, నదుల వరద ఉద్ధృతికి పలుచోట్ల వంతెనలు నేలమట్టం కావడంతోపాటు కాజ్‌వేలు కొట్టుకుపోయాయి. జిల్లాలోని అయిదు డివిజన్ల ఉపకేంద్రాల్లో వరదనీరు చేరడంతో పవర్‌ఫ్యూజులు దెబ్బతిన్నాయి, తీగలు తెగిపోవడంతోపాటు స్తంభాలు నేలకొరిగాయి.



టంగుటూరు మండలం కొణిజేడు వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిలో కోతకు గురైన కల్వర్టు

అన్నదాతలకు ఆపన్న హస్తం

▶ పెట్టుబడి రాయితీ మంజూరుకు చర్యలు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం, తాళ్లూరు

మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో జరిగిన పంట నష్టాలకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ) ఎంత విడుదల చేస్తారనే వివరాలతో ప్రభుత్వం మార్గదర్శకాలిచ్చింది. ఈ ఏడాది జనవరిలో ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ సంస్థ విడుదల చేసిన జీవో ప్రకారం నష్టం అంచనా జరుగుతోంది. సాగు చేసిన విస్తీర్ణంలో ఎంత దెబ్బతిన్నదో కమిటీ గుర్తించి పరిహారం ఎంతనేది లెక్కిస్తే ప్రభుత్వానికి నివేదిక పంపాల్సి ఉంటుంది. తుపాను వీడిన వెంటనే రైతుల వారీగా నష్టాలు అంచనా వేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా అధికార బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నాయి. వ్యవసాయశాఖకు సంబంధించి 25 మండలాల పరిధిలోని 178 గ్రామాల్లోని 12,418 మంది రైతులకు చెందిన 23 వేల హెక్టార్లలో జొన్న, సజ్జ, మొక్కజొన్న, పత్తి, వేరుసెనగ, వరి, మినుము, పెసర, ఆముదంతో పాటు కూరగాయలు, ఆకుకూరల పంటలు దెబ్బతిన్నాయి. మరో 870 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. జిల్లాలో మొత్తం 799 సాగునీటి చెరువులుండగా, 105 చెరువులు పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్నాయి. రెండు రోజులు ఎండలు కాసినందున ప్రాథమిక అంచనాల్లో 20 నుంచి 30 శాతం విస్తీర్ణం తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. 33 శాతం కన్నా ఎక్కువ దెబ్బ తిన్న పంటలనే నష్టపరిహారం మంజూరుకు నమోదు చేస్తున్నారు.

కేపీపాలెంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త రమేష్

ఏ పంటకు ఎంతంటే (హెక్టారుకు రూ.వేలల్లో)

రూ.వేలల్లో	పంటలు
35	మిర్చి, అరటి
25	వేరుసెనగ, వరి, పత్తి, ఉల్లి, బొప్పాయి, పూలు, కూరగాయలు
15	మొక్కజొన్న, పొగాకు, పప్పుధాన్యాలు, సజ్జ, జొన్న, ఆముదం, రాగి
18	ఇసుక మేటలు

తొలిరోజు 91.90 శాతం పింఛన్ల పంపిణీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నవంబరుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 91.90 శాతం మంది లబ్ధిదారులకు శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. జిల్లాలో మొత్తం 2,83,811 మంది లబ్ధిదారులుండగా, రూ.125.39 కోట్లు విడుదలైంది. రాత్రి 8 గంటల సమయానికి 2,60,814 మందికి రూ.114.57 కోట్లు పంపిణీ చేశారు. మిగిలినవారికి సోమవారం పంపిణీ చేయనున్నారు.

కుయ్యో... రొయ్యో...

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రొయ్యల చెరువులు మునిగిపోయాయి. కొత్తపట్నం ప్రాంతంలో సముద్రతీరానికి సాగుచేస్తున్న రొయ్యల చెరువుల్లోకి వరదనీరుతోపాటు బకింగ్‌హాం కాలువ నీరు చేరడంతో రైతులు లబోదిబోమంటున్నారు. చెరువుల్లోని నీటిని మోటార్లతో తోడేస్తూ కొట్టుకుపోగా మిగిలిన సైజుకు రాని రొయ్యలను ఇలా వలలతో పట్టి తక్కువ ధరలకే వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారంతా కోరుతున్నారు. -ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, కొత్తపట్నం

ఇదో ఏకేయూ మార్కు నిర్లక్ష్యం!

▶ పత్తాలేని డిగ్రీ సెమిస్టర్ జాబితాలు

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం (ఏకేయూ) పరిధిలోని 2023 డిగ్రీ మొదటి బ్యాచ్ సెమిస్టర్ మార్కుల జాబితాలు పత్తా లేవు. పరీక్షలు నిర్వహించి ఫలితాలు విడుదల చేసిన 15 రోజులకు వివరాలు డిజీలాకర్‌లో ఉంచి, విద్యార్థులకు హార్డ్‌కాపీలు అందజేయాలి. గతేడాది మార్చిలో నిర్వహించిన సెమిస్టర్ పరీక్షకు సంబంధించిన మార్కుల జాబితాలు ఇప్పటి వరకు కళాశాలలకు రాలేదు. ఇతర విశ్వవిద్యాలయాల్లో అన్ని సెమిస్టర్ల మార్కుల పత్రాలు పంపిణీ చేసినా ఏకేయూ పరీక్షల విభాగం తీరు మాత్రం మారడం లేదు. పరీక్షల విభాగంలో అవసరమైన సంస్కరణలు చేపట్టినా ఎలాంటి ఫలితాలివ్వడం లేదు. తగినంతమంది సిబ్బంది ఉన్నా సకాలంలో పనులు జరగడంలేదు. -న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

▶ ఏకేయూ పరిధిలో 87 డిగ్రీ కళాశాలలుండగా, 2023 బ్యాచ్‌లో 6 వేల మందికి పైగా చదువుతున్నారు. మొదటి సెమిస్టర్ పరీక్షల సంబంధించిన మార్కుల జాబితా మాత్రమే విద్యార్థి చేతికందింది. రెండో సెమిస్టర్ గతేడాది మార్చిలో, మూడో సెమిస్టర్ నవంబరులో, నాలుగో సెమిస్టర్ ఈ ఏడాది మార్చిలో నిర్వహించారు. ఈ మూడు సెమిస్టర్ల మార్కుల మెమోలు ఇంతవరకు వెలుగుచూడలేదు.

▶ ఈ నెల 10వతేదీ నుంచి అయిదో సెమిస్టర్ పరీక్షల నిర్వహణకు షెడ్యూలు ప్రకటించారు. విద్యార్థులు పైచదువుల కోసం మార్కుల వివరాలుండాలి. కనీసం డిజీలాకర్‌లో కూడా ఉంచలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మొదటి సెమిస్టర్ మార్కుల వివరాలు మినహా మిగిలినవి వెబ్‌సైట్‌లో లభ్యం కావడంలేదని వాపోతున్నారు. రెండో ఏడాది పూర్తయ్యాక మూడో ఏడాదిలో ఇతర జిల్లాలోని కళాశాల మారాలనుకునేవారికి మార్కుల జాబితాలు ఇవ్వకపోవడం సమస్యగా మారింది. ఈ విషయమైవీసీ డాక్టర్ డీవీఆర్ మూర్తి మాట్లాడుతూ రెండో సెమిస్టర్ మార్కుల మెమోల ముద్రణ జరుగుతోందని, త్వరలో మిగిలినవి కూడా ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

కళల రాజకుమారి

▶ మలి వయసులోనూ విభిన్న విభాగాల్లో రాణిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయిని

ఈనాడు, ఒంగోలు

అర్ధ శతాబ్దం పాటు ఉపాధ్యాయినిగా పనిశారు. నా అన్నవారు లేక గత పదేళ్లుగా వృద్ధాశ్రమంలో కాలం వెల్లదీస్తున్నా ఏ మాత్రం నైరాశ్యం చెందలేదు. తనకిష్టమైన కళలను నిత్యం సాధన చేస్తూ ఆనందంగా గడుపుతున్నారు. బహుముఖ ప్రజ్ఞాశీలిగా రాణించడంతో గౌరవ డాక్టరేట్ సైతం అందుకున్నారు. ఆమే విశ్రాంత ఉపాధ్యాయిని డా. ఆరేపాటి గోపాలన్ రాజకుమారి. 1969లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన ఆమె 2001లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. సుమారు 37 ఏళ్ల పాటు ప్రభుత్వ ఉపాధ్యాయిని పనిచేసిన ఆమె ఉద్యోగ విరమణ అనంతరం మరో 15 ఏళ్ల పాటు ప్రైవేటు విద్యాసంస్థల్లో సేవలందించారు. నా అన్నవారు లేక గత పదేళ్లుగా ఒంగోలు నగరంలోని కాకతీయ సేవా సమితి వృద్ధాశ్రమంలో గడుపుతున్నారు. వృద్ధాశ్రమంలోని తనకు కేటాయించిన గదిలోనే సామాజిక అంశాలపై బొమ్మలు గీయడం, కొబ్బరి చిప్పలతో కళాకృతులు చేయడం వంటివి చేస్తున్నారు. కదల్లేని వయసులోనూ కుంచె పట్టుకుని రకరకాల కళాఖండాలకు రంగులద్దుతున్నారు. ఎక్కడైనా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తే తాను రూపొందించిన కళాకృతులను, బొమ్మలను ప్రదర్శిస్తున్నారు. ఏడు పదుల వయసులోనూ బహుముఖంగా రాణించిన ఆమెకు అమెరికాకు చెందిన డేస్ప్రింగ్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ అందజేసింది. పలు రచనలతోపాటు పత్రికలకు వ్యాసాలు రాయడంతోపాటు దూరదర్శన్‌లో బాలల కార్యక్రమాలకు సహకారం అందించారు. శాస్త్రీయ నృత్యం, గాయనిగానూ పురస్కారాలు అందుకున్నారు. చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలనే కోరిక ఉండేదని, పరీక్షకు అర్హత సాధించకపోవడంతో కాలేకపోయాయని, గౌరవ డాక్టరేట్‌తో తన పేరుకు ముందు డాక్టర్ చేరిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విశ్రాంత జీవనం, వృద్ధాప్యం ప్రతి మనిషి ఎదుర్కోవాల్సిందేనని, మనకిష్టమైన దానిపై దృష్టి కేంద్రీకరిస్తే అది ఎంత మాత్రం సమస్య కాదని ఆమె చెబుతున్నారు.

డాక్టరేట్ పట్టా, తాను గీసిన బొమ్మలు, తయారుచేసిన క్రాఫ్ట్స్‌తో డా.ఆరేపాటి గోపాలన్ రాజకుమారి

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.349

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో శనివారం 3,859 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 6,198 బేళ్లు రాగా 1,815, ఎస్‌ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,225 బేళ్లు రాగా 2,044 బేళ్లు తిరస్కరించారు. పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.349 చొప్పున పలికింది.

ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో సేవలు పునఃప్రారంభం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో సుమారు 15 రోజుల సమ్మె అనంతరం నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద సేవలు పునఃప్రారంభమయ్యాయి. ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రులకు రావాల్సిన బకాయిలు చెల్లించనందుకు అసోసియేషన్ పిలుపు మేరకు సేవలు నిలిపివేశారు. ఇటీవల ప్రభుత్వంతో జరిగిన చర్చలు అనంతరం కొంత నిధులు విడుదల చేయడంతోపాటు మరికొన్ని నిర్ణయాలు తీసుకోవడంతో సమ్మె విరమించారు.

అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చి... ప్రమాదంలో తనువు చాలించి..!

వైద్యసేవల నిమిత్తం వచ్చిన ఓ రోగి జారిపడి మృతిచెందిన సంఘటన ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శనివారం చోటుచేసుకుంది. యర్రగొండపాలెం మండలం గోళ్లవిడిపికి చెందిన ముండ్ల నిరీక్షణ్‌బాబు (55) కడుపు నొప్పితో బాధపడుతుండటంతో ఆయన భార్య రత్నకుమారి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్యుల సూచన మేరకు రక్తపరీక్షలకు తీసుకెళుతుండగా నిరీక్షణ్‌బాబు కాలుజారి వెనక్కు పడడంతో తీవ్రంగా గాయపడి మృతిచెందారు. రత్నకుమారి ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ సీఐ వై.నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. -న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

తమ కష్టం కరిగిపోకూడదని

మొంథా తుపాను ఉప్పు రైతుల పాలిట శాపంగా మారింది. భారీ వర్షాలు కురవడంతో నీరంతా ఉప్పు నిల్వల్లోకి చేరింది. వరద నీటిలో జనరేటర్లు మునిగిపోగా, నియంత్రికలు కాలిపోయాయి. వరద ప్రవాహంలో తడిసిపోయిన ఉప్పు నిల్వలను ఇలా కూలీలతో మళ్లీ ఆరబెట్టే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. -ఈనాడు, ఒంగోలు

ఉత్తమ సేవలకు పురస్కారం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 'మొంథా' తుపాను నేపథ్యంలో వరద బాధితులకు విశేష సేవలు అందించినందుకు మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్.విజయకుమార్, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఉత్తమ సేవా పురస్కారాలకు ఎంపికయ్యారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

రామతీర్థం.. మనసుకెంతో ఆహ్లాదం

ఇరువైపులా సహజ సిద్ధంగా ఉన్న నల్ల, ఎర్ర కొండల నడమ పాపికొండలను తలపించే రీతిలో పాయలుగా కనిపిస్తున్న రామతీర్థం జలాశయం ఆహ్లాదాన్ని పంచుతోంది. పడమర వైపు కట్ట దిగువన కోనసీమను తలపించే రీతిలో పరచుకున్న పచ్చదనం, గిరుల మధ్య రారమన్నట్లుగా స్వాగతం పలుకుతున్న రామతీర్థం జలాశయాన్ని వీక్షించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా వాసులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, చీమకుర్తి

పేరులో జాతీయం.. పనుల్లో జాప్యం!

న్యూస్‌టుడే, కొనకనమిట్ల

శ్రీకాళహస్తి- హైదరాబాద్-565 రహదారి అధ్వానంగా తయారైంది. సుమారు 8 ఏళ్ల కిందట నిర్మించిన ఈ రహదారి నిర్వహణను ఎన్‌హెచ్ఏఐ గాలికొదిలేసింది. సూచిక బోర్డులు, విద్యుత్తు దీపాల ఏర్పాటును పూర్తిగా విస్మరించింది. రహదారి అంచులపై పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కొనకనమిట్ల తహసీల్దార కార్యాలయం నుంచి బస్టాండు కూడలి వరకు ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలు అయిదేళ్లుగా వెలగకపోవడంతో ప్రమాదాలు జరిగి పలువురు మృతిచెందారు. కొనకనమిట్ల బస్టాండు కూడలి నుంచి భారత్ పెట్రోలుబంకు వరకు రెండు వందల మీటర్ల రహదారి పనులు చేయకుండా వదిలేశారు. రెండేళ్ల కిందట అర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో నామమాత్రంగా ఒక వరుస పనులు చేసి వదిలేయడంతో వాహనచోదకులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క జాతీయ రహదారుల నిర్మాణ సంస్థ నిర్వహణ పేరిట వాహనాల సామర్థ్యాన్ని బట్టి టోల్ వసూలు చేస్తోంది. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ జేఈ నవీన్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై గుంతలు పూడ్చడంతోపాటు విద్యుత్తు దీపాల ఏర్పాటు తదితర పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు.

కొనకనమిట్ల వద్ద అసంపూర్తిగా జాతీయ రహదారి-565

సైకాలజి మాల్యాద్రిరెడ్డి సార్ గారి పర్యవేక్షణలో
ఇన్‌సర్వీస్ టీచర్స్‌కు TET అవగాహన సదస్సు
ఆదివారం నవంబర్-2 ఉ.11 గం.
అందరూ... ఆహ్వానితులే
టీచర్స్ అకాడమి కనిగిరి 9848661318

(c) eenadu

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

• అందుబాటులో ఏపీఎస్పీడీసీఎల్ యాప్

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ చరవాణుల్లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరిస్తారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

జిల్లాలోని విద్యుత్తు కనెక్షన్లు 11,02,932
ప్రతి నెలా వచ్చే బిల్లు రూ.133.68 కోట్లు

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్‌పే ద్వారా సర్వీసు నంబరు, చరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

నూతన కనెక్షన్ : నూతన కనెక్షన్ కోసం సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు.

మొబైల్ లింకింగ్ : విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించి చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్ : ఏప ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సప్లై వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

ఫీడ్ బ్యాక్: విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు పంచుకోవచ్చు.

కన్‌జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

పేమెంట్ హిస్టరీ : వినియోగదారులు నెలవారీగా చెల్లించిన విద్యుత్తు బిల్లుల సమాచారం ఇందులో ఉంటుంది.

ఎనర్జీ సేవింగ్స్ టిప్స్ : విద్యుత్తు ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆచరించాల్సిన పొదుపు సూచనలు విపులంగా ఉంటాయి.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసుకుని నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు : వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్ : వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే : సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడినుంచి బిల్లు చెల్లించొచ్చు.

నికరంపల్లిలో దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

'నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది'

మార్కాపురం, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లాలో వచ్చిన మొంథా తుపానును అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సమర్థంగా ఎదుర్కొన్నట్లు జిల్లా కలెక్టర్ రాజాబాబు తెలిపారు. ఆగాలి దెబ్బతిన్న రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. శనివారం కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు అంతా కలిసి పశ్చిమ ప్రకాశంలోని కంభం, బేస్తవారిపేట, దోర్నాల, మార్కాపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మార్కాపురం మండలంలోని నికరంపల్లి గ్రామంలో తుపాన్ దాటికి దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. మార్కాపురం- ఒంగోలు రహదారిలో ఉన్న పెద్దచెరువును పరిశీలించారు. తర్వాత సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పశ్చిమంలో దెబ్బతిన్న అన్ని రకాల రహదారుల మరమ్మతులు చేయడానికి ప్రభుత్వానికి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్ వెంకట శివ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, ఏడీఏ బాలాజీనాయక్, జల వనరుల శాఖ, వెలిగొండ ప్రాజెక్టు ఎస్ఈలు వరలక్ష్మి, అబూత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని ఫ్యాప్టో ప్రతినిధులు డీఆర్వో ఓబులేసుకు శనివారం వినతిపత్రం అందజేశారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు కూడా టెట్ తప్పనిసరని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో... ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ కె.ఎల్లయ్య, సంఘ నాయకులు అబ్దుల్, డి.శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, జయరావు, ఎస్.రవి, వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

డీఆర్వో ఓబులేసుకు వినతిపత్రం అందజేస్తున్న ఫ్యాప్టో ప్రతినిధులు

మరమ్మతులు ముఖ్యం.. నీటి నిల్వకు ఉపయుక్తం

న్యూస్‌టుడే, మద్దిపాడు

జిల్లాలో పేరెన్నికగన్న జలాశయం.. గుండ్లకమ్మ జలాశయం. ప్రజల తాగు, సాగునీటి అవసరాలు తీరుస్తూ ఆసరాగా నిలుస్తున్న ఈ ప్రాజెక్టుకు 12 గేట్ల మరమ్మతులు పూర్తయ్యాయి. మిగిలింది 13వ గేటు మాత్రమే. దీనికి సకాలంలో మరమ్మతులు చేపడితే ప్రాజెక్టు నీటి నిల్వకు, సద్వినియోగానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

❖ 13వ నంబర్ గేటుపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి

స్టాప్‌లాక్‌తో వినియోగిస్తున్న 13వ నంబర్ గేటు

2008లో 3.8 టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణం

మద్దిపాడు మండల పరిధిలో ఉన్న గుండ్లకమ్మ జలాశయాన్ని 2008లో 3.8 టీఎంసీల సామర్థ్యంతో 15 గేట్లతో నిర్మించారు. దీని ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతోంది. గత వైసీపీ నిర్లక్ష్యం కారణంగా 2, 3వ నంబర్ల గేట్లు కొట్టుకుపోయి నీరు నిలిచే పరిస్థితి లేకుండా పోయింది. రెండు సంవత్సరాల పాటు జలాశయం ఎడారిలా మారి ప్రజలు సాగు, తాగునీరు లేక ఇబ్బంది పడ్డారు.

మరో 12 గేట్లు నిర్మించిన కూటమి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం రాకతో గేట్ల నిర్మాణం, కాలువ మరమ్మతులు పూర్తయి జలాశయం నిండి రైతుల మోముల్లో ఆనందం కనిపించింది. 2, 3 నంబర్ల గేట్ల నిర్మాణంతో పాటు మరో 12 గేట్ల నిర్మాణం చేసి 13వ గేటు మాత్రం ఆకాల వర్షాలు, సాంకేతిక సమస్యలతో ఆపాల్సి వచ్చింది. తాజాగా మొంథా తుపాను సమయంలో ఈ గేట్ల ద్వారా నీరు విడుదల చేయకుండా స్టాప్‌లాక్‌తో స్టాండ్ బైగా వినియోగించారు. గతంలో స్టాండ్ బైగా వినియోగించిన 15వ గేట్ ద్వారా నీటిని విడుదల చేశారు. జలాశయం చరిత్రలో రికార్డు స్థాయిలో లక్షా యాభై వేల క్యూసెక్కుల నీటిని కిందకు వదిలారు.

❖ జలవనరుల అధికారులను ఈ విషయమై వివరణ అడగగా 13వ నంబర్ గేటు మరమ్మతులతో పాటు జలాశయ నిర్వహణ పనుల నిమిత్తం రిజిస్టర్ అంచనాలను ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. మంజూరు కాగానే పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

డైట్ పోస్టుల దరఖాస్తుకు రేపటి వరకు అవకాశం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మైనంపాడు డైట్‌లో డిప్యుటేషన్‌పై నియమిస్తున్న నాలుగు అధ్యాపక పోస్టులకు ఈ నెల 3లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో ఎ.కిరణ్‌కుమార్ తెలిపారు. ఇన్ సర్వీస్ స్కూల్ అసిస్టెంట్ కేడర్ ఉపాధ్యాయులతో వీటిని భర్తీ చేస్తున్నామని... త్రీమెన్ కమిటీ ఆధ్వర్యంలో రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఉంటాయని చెప్పారు. లీప్‌యాప్ ద్వారా దరఖాస్తు చేయవచ్చని వివరించారు.

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

[illegible]

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 121, రిటైల్ లైవ్ - 148, చికెన్ విత్ స్కిన్ - 215, చికెన్ స్కిన్‌లెస్- 244

ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఈ వెంకటేశ్వర్లు

పారదర్శక సేవలే లక్ష్యం

ఒంగోలు గ్రామీణం: అవినీతి రహిత సమాజ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లా విద్యుత్తు భవన్‌లో శనివారం నిర్వహించిన విజిలెన్స్ వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, సిబ్బంది వినియోగదారులకు పారదర్శకంగా సత్వర సేవలందించాలని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. విజిలెన్స్ సీఐ బీటీ నాయక్, ఈఈలు మాకినేని హరిబాబు, హైమావతి, నాగేశ్వరరావు, పాపారావు, ఎస్ఏవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

4న గ్రేడ్-6 కార్యదర్శులకు కౌన్సెలింగ్

ఒంగోలు గ్రామీణం: ఉమ్మడి ప్రకాశంలోని గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న 54 మంది గ్రేడ్-6 పంచాయతీ కార్యదర్శులకు సీనియారిటీ ప్రాతిపదికన గ్రేడ్-5గా ఉద్యోగోన్నతి కల్పించనున్నట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 4న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని జిల్లా పంచాయతీ కార్యాలయంలో వారికి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

41 బస్తాల చౌక బియ్యం పట్టివేత

టంగుటూరు: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. టంగుటూరులోని పలు రేషన్ దుకాణాల నుంచి పీడీఎస్ బియ్యాన్ని సేకరించి మినీ వ్యాను ద్వారా కావలికి తరలిస్తున్నారు. పోలీసులు తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మాటు వేసి వాహనాన్ని తనిఖీ చేయగా.. అందులో 50 కేజీల రేషన్ బియ్యం బస్తాలు 41 ఉన్నట్లు గుర్తించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి తెప్పోత్సవానికి భారీ బందోబస్తు

మార్కాపురం: మార్కాపురంలో ఈనెల 2వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించే లక్ష్మీ చెన్నకేశవ స్వామి తెప్పోత్సవానికి భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ యు.నాగరాజు తెలిపారు. శనివారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

జాతీయస్థాయి టెన్నిస్ పోటీల విజేత యశ్వర్ధన్ రెడ్డి

గిద్దలూరు పట్టణం: గిద్దలూరుకు చెందిన శిరిపి రెడ్డి యశ్వర్ధన్ రెడ్డి హైదరాబాద్ శామీర్‌పేటలోని ఆశా టెన్నిస్ అకాడమీలో గత నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ స్థాయి టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-12 విభాగంలో విజేతగా నిలిచాడు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన అవి అగర్వాల్‌పై యశ్వర్ధన్‌రెడ్డి 7-5, 6.-3 స్కోరుతో గెలుపొందాడు. గిద్దలూరుకు చెందిన ఇతను తల్లిదండ్రులతో హైదరాబాద్ మణికొండలో నివాసముంటూ 5వ తరగతి చదువుతున్నాడు. నిత్యం కోచ్ వద్ద 3గంటల పాటు టెన్నిస్ శిక్షణ పొందుతున్నాడు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల (All Caste) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (02 నవంబర్ 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ఉత్సాహంగా స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు

స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన వారితో ప్రతినిధులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజీవ్‌నగర్‌లోని ఏఎంబీ స్పోర్ట్స్ అకాడమీలో శనివారం... ఈత పోటీలు నిర్వహించి జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఉమ్మడి ప్రకాశంలోని వివిధ పాఠశాలల నుంచి దాదాపు 150 మంది హాజరయ్యారు. ఆయా విభాగాల్లో ఎంపికైన వారు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని స్కూల్ గేమ్స్ కార్యదర్శి చక్కా వెంకటేశ్వర్లు, ఎ.శిరీష తెలిపారు. ఏఎంబీ స్పోర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్లు కె.రఘురామ్, పీవీ హరిబాబు పర్యవేక్షించారు.

రగ్బీ బాలికల జట్లు...: కొత్తపట్నం, న్యూస్‌టుడే: అండర్-14, 17 బాలికల రగ్బీ జిల్లా జట్ల ఎంపిక పోటీలు ఈతముక్కల జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం సందడిగా సాగాయి. వివిధ ప్రాంతాల నుంచి 200 మందికి పైగా విద్యార్థినులు పాల్గొని ప్రతిభ చాటారు. ఒక్కో స్థాయికి 15 మందిని చొప్పున ఎంపిక చేశారు. డీఈవో కిరణ్‌కుమార్ శిబిరాన్ని సందర్శించి క్రీడాకారిణులను అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం... పాఠశాలలో మధ్యాహ్న భోజనం, పీఎం శ్రీ నిధులతో చేపడుతున్న గ్రంథాలయ భవనం పనులను పరిశీలించారు. రగ్బీ సంఘం జిల్లా కార్యదర్శి చంద్ర, ప్రధానోపాధ్యాయుడు చెంచు పున్నయ్య, ఉపాధ్యాయుడు శివయ్య తదితరులు పర్యవేక్షించారు.

హ్యాండ్‌బాల్ ...: మద్దిపాడు, న్యూస్‌టుడే: కారుమూడివారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో అండర్-14 బాలబాలికలు, అండర్-17 బాలికల హ్యాండ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మంది విద్యార్థుల హాజరయ్యారు. ప్రతిభ ఆధారంగా జట్లను చేపట్టారు. ప్రధానోపాధ్యాయుడు మండవ ప్రభాకర్, పీడీ విజయ్, మాధవీలత పర్యవేక్షించారు. ఎంఈవోలు ఆంజనేయులు, శ్రీనివాస్ పరిశీలించారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

ఒంగోలు బ్రాంచ్, పి.బి.నెం. 54, డిస్ట్రిక్ట్ లైబ్రరీ ఎదురుగా, పాత గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. Mail: ongole@bankofbaroda.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 6 (2) & 8 (6)])

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూల చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు/హామీదారులు/ తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
ఋణగ్రహీతలు: శ్రీ షేక్ మునీర్ బాషా, తండ్రి: శ్రీ షేక్ అబ్దుల్ నుఖుకూర్, ప్లాట్ నెం.12-457-ఎ290, పీర్లమణ్యం, 12వ లైన్, జెండా చెట్టు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523002 మరియు **శ్రీమతి షేక్ మస్తాన్‌బీ**, భర్త: శ్రీ షేక్ మునీర్ బాషా, ప్లాట్ నెం.12-457-ఎ290, పీర్లమణ్యం, 12వ లైన్, జెండా చెట్టు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523002	ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు ఎస్ఆర్ఓ, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పేర్నమిట్ట గ్రామం, సర్వే నెం.147, ప్లాట్ నెం.11 పడమర భాగం మరియు ప్లాట్ నెం.10 తూర్పు భాగం, విస్తీర్ణం 114.46 చ॥గ॥లు స్థలం మరియు రెండు ప్లాట్లు మొత్తం విస్తీర్ణం 119.98 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం అందు డి.నెం.12-894తో గల ఆర్‌సిసి రూఫ్ క్రింది అంతస్తుతో కూడిన నివాస భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.11, **దక్షిణం** : 25 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : దూదేకుల షకీలా గారికి చెందిన ప్లాట్ నెం.10 లోని మిగిలిన స్థలం, **ఉత్తరం** : ప్లాట్ నెం.23 మరియు 24. పైన తెలిపిన హద్దులలోని ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, సంతనూతలపాడు మండలం, పేర్నమిట్ట గ్రామం, సర్వే నెం.147 లోని ప్లాట్ నెం.10 తూర్పు భాగం మరియు ప్లాట్ నెం.11 పడమర భాగం లోని 114.46 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం మరియు అందు గల ఆర్‌సిసి రూఫ్ క్రింది అంతస్తుతో కూడిన భవనం. స్వాధీనత స్వభావం : నిర్మాణాత్మక	తేది.01.11.2025 నాటికి రూ.41,87,648.63 పై (అక్షరాల నలభై ఒక్క లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల నలభై ఎనిమిది రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే) + వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.	05-12-2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) ఆస్తులను తేది.01-12-2025 నుండి తేది.03-12-2025 వరకు, ఉ॥11.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు. (ముందస్తు అనుమతితో)	రిజర్వు ధర : రూ.54,40,000/- ధరావతు: రూ.5,44,000/- బిడ్ పెంపుదల రూ.20,000/-

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ : https://bankofbaroda.bank.in సందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ నెం.(08592)- 232775, మొబైల్ నెం. 8977513908 ను సంప్రదించగలరు.

తేది : 01-11-2025, ప్రదేశం : ఒంగోలు

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI Ed-Tech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

ఏరియావైజ్ ఫ్రాంచైజ్ అవకాశము కలదు. కొద్దిమందికి మాత్రమే. ఎటువంటి ఇన్వెస్ట్‌మెంట్ లేదు. 200 ట్యాక్స్ సర్వీసులు నెలకు పదివేల పైన. 9059102066, Hyd

BUILDING CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్‌లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటన కర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర॥ 8919562183.

FLAT FOR SALE

ఒంగోలు లాయర్‌పేటలో SBI ఎదురుగా నూతనంగా నిర్మించిన అపార్ట్‌మెంట్ 2BHK (1225 sq.ft) ఫ్లాట్ అమ్మకానికి కలదు. Ph: 91215 85925

HOUSE FOR SALE

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

గుంటూరు లక్ష్మీపురం 3వలైన్ UBI దగ్గర 236 చ॥గ॥ 5ఫ్లోర్‌ల కమర్షియల్/ రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్1856 చ॥అ॥ 3BHK) ఫ్లోర్ వైజ్ / పూర్తి బిల్డింగ్ అమ్మకము ✆ 88866 77515

LAND FOR SALE

వినుకొండలో సెంటు 40వేలు, 55వేలు. 2 1/2సెంట్లు (133చ॥గ) లక్షమాత్రమే. 11సెంట్లు 38అవకాడ మొక్కలతో 6 లక్షలు. క్లబ్ హౌస్ రిసార్ట్స్‌తో. 9032063116.

450 ఎకరాల్లో ★అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6లక్షలకే ★6వ సంవత్సరం నుండి సంవత్సరానికి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

PLOT FOR SALE

చీరాల ILTD కాలనీ, 148 చ॥గ॥ ప్లాట్, కళ్యాణ మండపం రోడ్డులో అమ్మకంనకు కలదు. పూర్తి వివరాల కొరకు సంప్రదించండి. మూర్తి ✆ 9959226383.

ఒంగోలు సిటీ కర్నూలురోడ్డు, మారుతినగర్ 1వలైన్ SBI కాలనీలో 364 గజాలు తూర్పు ఫేస్ ఇంటి స్థలం అమ్మబడును. ✆ 8328505374, 9848234997.

ఉచిత ప్లాట్! ప్రకాశం జిల్లా చిన్నారికట్ల దగ్గరలో మా ఫాంల్యాండ్ లో 100గలలో 10శ్రీగంధం చెట్లు ఉన్నాయి.20 లక్షల ఆదాయం వస్తుంది. ✆ 88859 99038

అమరావతి AP రాజధానిలో శాఖమూరు ప్లాటు 250 గజాలు పడమర ప్లాటు నెం. 15-582-1275-29-B1 అమ్మబడును. Ph: 9056789919.

LEASE/ RENT

అద్దంకి Prime Location లో 10,000 Sft RCC Building Rent/Lease కలదు. కావలసినవారు సంప్ర. ✆: 98481 50402.

WANTED

చీమకుర్తి మండలములో ఒకటి లేదా రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మదలచిన రైతులు (బ్రోకర్లు వద్దు) మాత్రమే సంప్రదించగలరు: 9490314714

LEASE/ SALE

A.P.స్టేట్‌లో ఫస్ట్ గేమ్‌జోన్ 5ఏళ్ల విశ్వాసంతో చిలకలూరిపేటలో బాగా నడుస్తున్న గేమ్‌జోన్ మంచి లాభాలతో సేల్/ లీజుకి అందుబాటు లో ఉంది. ✆ 92478 65416.

TO LET

ఒంగోలు, కొండయ్యబంకులైను, యూనివర్సల్ బ్యాగ్ షాపు ఎదురు గ్రౌండ్‌ఫ్లోరు-1BHK, IInd ఫ్లోర్-2BHK ఇల్లులు అద్దెకు ఇవ్వబడును. (బ్రాహ్మణులు/ వైశ్యులకు) లిఫ్ట్ సౌకర్యం కలదు. ✆ 9182347505

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

JOBS

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రకాశం జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు, దర్శి బ్రాంచులు మరియు నెల్లూరు జిల్లాలోని కందుకూరు బ్రాంచిల్లో రికవరీ విభాగంలో పనిచేయుటకు డిగ్రీ పూర్తయిన 30 సంవత్సరాలలోపు అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర. ✆ 99122 06812, 99634 60490.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్స్, క్లర్క్స్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆: 8297675825

VEEDOL ENGINE OIL కంపెనీకి ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్ అయిన శ్రీ ఆటోమోటివ్స్‌లో ఒంగోలు ఆఫీసునందు పనిచేయుటకు లేడీ అకౌంటెంట్ కావలెను. ✆ 93346 69999.

గుంటూరు జిల్లాలోని ప్రముఖ హాస్పిటల్‌కు క్రింది పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు PROలు కావలెను. ఒంగోలు, గిద్దలూరు, దర్శి, పొదిలి, కనిగిరి. సంప్ర: 7796866666.

WANTED
HDFC BANK కొరకు
గుంటూరు & ప్రకాశంజిల్లాలో పనిచేయుటకు
కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
DRA సర్టిఫికేట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి.
లలితా ఫైనాన్స్ లింక్స్
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ.
✆9951001348

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్సు కావలెను. బో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు,పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. బో+వ+ జీతం 16-18వేలు ✆ 95420 47788, 82475 00574

బెంగుళూరులో తెలుగు డాక్టర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు: 20 నుండి 45 సం. జీతం 20 వేలు+ భోజనం +వసతి. ఫోన్: 8106335414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. బో+వ+జీతం. ✆ 96764 91122.

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. బో+ వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 01122, 96769 01122.

కీర్తి మెడికల్ స్టోర్స్‌లో కనిగిరిలో పనిచేయుటకు మేనేజర్ కావలెను. అనుభవం కలవారికి ప్రాధన్యత కలదు. జీతం: 15K to 30K Cell: 91545 69446, 91609 50947.

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

సురక్ష హాస్పిటల్ కందుకూరు నందు PROగా పనిచేయుటకు Degree, Any Qualification Persons కావలెను. సంప్ర. ✆ 93476 41395

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

ప్రముఖ క్యాపి బ్యాంక్ ఒంగోలు బ్రాంచ్ నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం రూ. 8000 to 28,000 సంప్ర. ✆ 7075034267

సెక్యూరిటీ గార్డులు చందోలులో పనిచేయుటకు కావలెను వ॥ 40Y, చదువు: 10th, డ్యూటీ : 12 గం॥, జీతం: 16,800/-. ✆ 95506 06916.

పొదిలిలోని BITS కాలేజిలో పనిచేయుటకు ఫార్మసీ టీచర్స్, స్టాఫ్ కావలెను. అర్హత ఎం. ఫార్మసీ, బి. ఫార్మసీ, ఫ్రెషర్స్ కూడా సంప్ర. సెల్: 99484 38441, 88868 68344.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

ఏ బాదరా బందీలేని ఒంటరి మహిళ వంట మనిషి కావలెను. వసతి మరియు ఆకర్షణీయమైన జీతం కలదు. Cell: 99596 56999.

తెలంగాణ రాష్ట్రం నల్గొండలో వర్క్ సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు కావలెను. అర్హత: ఇంటర్, డిగ్రీ. జీతం: 18,000/-. సంప్ర ✆ 83286 81139.

క్వినోవా & మిల్లెట్స్ మార్కెటింగ్ చేయుటకు అర్హత: డిగ్రీ. యువతీ, యువకులు కావలెను. నెలకు 30 వేలు. సంప్ర: రాజేష్: 91548 40175.

ఒంగోలులోని ప్రముఖ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు ఏదైనా డిగ్రీ కలిగిన అన్‌మ్యారీడ్ లేడీ టెలీకాలర్స్ కావలెను. ✆ 98499 83684.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ఒంగోలులోని ప్రముఖ కాలేజిలో పనిచేయుటకు స్వీపర్స్, అటెండర్, ప్లంబర్/ ఎలక్ట్రీషియన్, తోటమాలి కావలెను. సం: 9676605108, 9136345345.

కావలెను
WANTED
SALES Executive / Promoter / Consultant
SERVICE Executive / Promoter / Consultant
APPLY WITH RESUME
SIVA MEDICAL SYSTEMS
13-2-70/A, 2nd Lane, Gunturivari Thota, Kothapeta, Guntur - 522 001.
Cell: +91 - 707 777 6580, hr@sivamedicalsystems.in / sivamedicalsystems@gmail.com

మార్కాపురం
•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

ప్రభుత్వ పింఛన్లతో పేదలకు ఆర్థిక భరోసా

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి, అధికారులు

మార్కాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఆర్థికంగా భరోసా ఇస్తాయని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం పట్టణంలోని గొగ్గిరెడ్డి ఏరియాలో పేదలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ రూ.నాలుగు వేలు ఏ రాష్ట్రంలో లేదన్నారు. పింఛన్ దారులు ఇబ్బందులు పడకుండా వారి వద్దకే వెళ్లి ఇవ్వడంతో పాటు వారికి ఒక భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, తెదేపా నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ ఫలాలు

రాచర్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనుములవీడు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేసి ప్రభుత్వ పథకాలు పేదలకు చేరేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్య ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ కటికె యోగానంద్, సొసైటీ బ్యాంకు ఛైర్మన్ జీనసిరెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ బాలయ్య, నాయకులు శ్రీనివాసరెడ్డి, సంజయ్, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, వితంతువులకు పింఛన్ల పంపిణీ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వై. పాలెం, పుల్లలచెరువు మండలాల్లో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు తెదేపా నాయకులు చేకూరి సుబ్బారావు, వెంగళ్‌రెడ్డి, యండ్రపల్లె గ్రామ నాయకులు జీవయ్యతో కలిసి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండు నిర్మించండి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: దోర్నాల మండలంలో శనివారం పర్యటించిన జిల్లా కలెక్టర్ రాజాబాబుకు ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి వినతులు అందజేశారు. గిరిజన గూడాల్లోకి వెళ్లేందుకు రహదారులు వేయాలని, త్రీఫేస్ విద్యుత్తు ఇవ్వాలని చెంచు గిరిజనుల సంక్షేమ సంఘం నాయకుడు భూమని మంతన్న వినతి పత్రం అందించారు. పెద్దదోర్నాలలో ఆర్టీసీ బస్టాండు నిర్మించాలని మాజీ ఎంపీపీ ప్రభాకర్, సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డిలు ఆయనను కోరారు. కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

కంభం, న్యూస్‌టుడే: మండలంలోని హజరత్‌గూడెం ఉన్నత పాఠశాలను ఎంఈవో అబ్దుల్ సత్తార్ శనివారం తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పలు రకాల దస్త్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ షబ్బీర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ◗ రాచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని అనుములవీడు ప్రాథమిక పాఠశాలలను ఎంఈవోలు మొయినుద్దీన్, గిరిధరశర్మ శనివారం తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

చీతిరాల కతువు పరిశీలన

బేస్తవారపేట, న్యూస్‌టుడే: మండలంలోని చింతలపాలెం సమీపంలోని చీతిరాల కతువును జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కంభం చెరువు అలుగు నుంచి కతువుకు వస్తున్న వరద ఉధృతిని అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు.

కట్ట కట్టు(..) నీరు నిలబెట్టు

న్యూస్‌టుడే, యర్రగొండపాలెం: వ్యవసాయ రంగంలో కీలకమైన చిన్న, మధ్యతరహా సాగునీటి చెరువులను గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసింది. ఐదేళ్ల పాటు ఒక్క చెరువుకూ మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. ఫలితంగా నేడు అన్ని చెరువులు మరమ్మతులకు గురయ్యాయి. కూటమి ప్రభుత్వం వర్షాల ఇటీవల నియోజకవర్గానికి రూ.25లక్షల చొప్పున కేటాయించింది. వీటితో ముఖ్యమైన చెరువులకు కట్ట పనులు, గట్టిపరచడం, అలుగు మరమ్మతులు వంటి పనులు చేస్తున్నారు.

◗ అటవీశాఖ అభ్యంతరాలు: ప్రధానమైన చెరువులు అటవీశాఖ పరిధిలోని ప్రాంతంలో ఉండడంతో చిన్నచిన్న మరమ్మతులు చేసేందుకూ ఆశాఖ అధికారులు మోకాలడ్డుతున్నారు. వై.పాలెం మండలం గండిచెరువు మరమ్మతులకు ఆగస్టులో రూ.10లక్షలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన పనులు చేస్తుండగా.. అటవీ అధికారులు అడ్డుకున్నారు. దీంతో పనులు నిలిచిపోయాయి.

మండలం	చెరువులు	నిల్వ సామర్థ్యం (ఎం.సి.ఎఫ్.టి)
వై.పాలెం	28	563.71
పుల్లలచెరువు	33	571
త్రిపురాంతకం	17	312
పెద్దదోర్నాల	18	1,986.31
పెద్దారవీడు	19	161.98

పెద్దబొమ్మలాపురం రిజర్వాయర్ కట్ట లీకేజీలు అడ్డుకునేందుకు ఇటీవల మట్టి గోతాలు వేసిన రైతులు

◗ బొమ్మలాపురం రిజర్వాయర్‌కు రెండుచోట్ల లీకేజీలు: దాదాపు 4,500 ఎకరాల ఆయకట్టు ఉన్న బొమ్మలాపురం రిజర్వాయర్ ఈసారి ఖరీఫ్ మొదట్లోనే నిండింది. దశాబ్దాలక్రితం వేసిన కట్ట రాతికట్టడం(రివిట్‌మెంట్) దెబ్బతినడంతో రెండుచోట్ల లీకేజీలు ఏర్పడ్డాయి. ఇరిగేషన్‌శాఖ అధికారులు వీటిని మట్టి బస్తాలతో తాత్కాలికంగా నివారించారు. ◗ వై.పాలెం మండలం గండిచెరువుకు 1,200ఎకరాల ఆయకట్టు ఉంది. దీనికున్న అలుగు గోడలు దెబ్బతిన్నాయి. తూము నుంచి చాలా నీరు వృథాగా పోతోంది. ◗ పుల్లలచెరువులోని చిన్నకండ్లేరు చెరువు మూడేళ్లక్రితం కట్ట కుంగిపోయి భారీగా లీకేజీ ఏర్పడింది. నేటికీ దీనికి మరమ్మతులు చేయలేదు.

ప్రతిపాదనలు పంపించాం : చెరువుల మరమ్మతులకు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక పంపించాం. బొమ్మలాపురం చెరువుకు రూ.5కోట్లకు ప్రతిపాదనలు ఇచ్చాం. ప్రస్తుతం చెరువు కట్టలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేదు.
–రాంబాబు, వై.పాలెం ఇరిగేషన్ డీఈ

దేశ క్షేమం కోసం పాదయాత్ర

కంభం, న్యూస్‌టుడే: విశ్వశాంతి, దేశ క్షేమం కోరుతూ ఉత్తర ప్రదేశ్‌కు చెందిన శంకర్ మహరాజ్ పాదయాత్ర చేస్తున్నారు. జాతీయ జెండా, శివుని పటంతో వెళ్తూ శనివారం పట్టణంలోని జాతీయ రహదారిపై నడక సాగించారు. దేశంలోని 12 జ్యోతిర్లింగాలను సందర్శించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నాలుగు పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నట్లు చెప్పారు. 4 వేల కిలోమీటర్లు నడిచినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీశైలం నుంచి తమిళనాడులోని రామేశ్వరం వెళ్తున్నట్లు వివరించారు. ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ దర్శనంతో తన యాత్ర పూర్తి అవుతుందని చెప్పారు.

శనగ విత్తనాల పంపిణీ

రాచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని అనుములపల్లి గ్రామ రైతులకు శనివారం రాయితీ శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ముందుగా రిజిస్టర్ చేయించుకొని నగదు చెల్లించిన వారికి సర్పంచి రమేష్, తెదేపా నాయకులు భూపని కాశయ్య, వెంకటపతి, శ్రీనివాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకురాలు హర్షవర్ధని తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 11 మంది విద్యార్థులు యోగా, చదరంగం పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు శ్యామ్ ప్రసన్నతాంజలి శనివారం తెలిపారు. అండర్-17 కేటగిరీలో పి.వీరాంజనేయులు, పి.చరణ్, ఎం.స్వాతిలు యోగా పోటీలకు, వంశీమాధవ్, నిశాంత్ చదరంగం పోటీలకు, అండర్-14 విభాగంలో గణేష్, శివకాశి, కృష్ణవేణిబాయి, అభినయశ్రీ, లావణ్య యోగా పోటీలకు, రిహాన్‌బేగ్ చదరంగం పోటీలకు ఎంపికయ్యారు.

త్రిపురాంతకం గ్రామీణం: గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు జిల్లా స్థాయి చదరంగం పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు జె.ఆనందరావు తెలిపారు. అండర్-17 విభాగంలో పి.కృష్ణవంశీ, ఎ.సుధలు డివిజన్ స్థాయి చదరంగం పోటీల్లో రాణించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

చదరంగం పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు

పెద్దదోర్నాలలో ఆసనాలు వేస్తున్న యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మార్కాపురం గ్రామీణం: యోగా, చదరంగం పోటీలకు ఎంపికైన విద్యార్థులతో దరిమడుగు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్‌ఎం. తిరుపతిరెడ్డి

నివేదికల తయారీలో నిర్లక్ష్యం వద్దు: కలెక్టర్

మార్కాపురం, న్యూస్‌టుడే: తుపాన్ నేపథ్యంలో దెబ్బతిన్న పంటల పరిస్థితిని అంచనా వేయడంలో అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వొద్దని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. అధికారులు నిర్లక్ష్యంగా పంట నష్టం అంచనాలు తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

కంభం చెరువు అలుగు పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

పర్యాటకంగా కంభం చెరువు అభివృద్ధి చేస్తాం

కంభం: తుపాను ప్రభావంతో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని కలెక్టర్ రాజాబాబు అన్నారు. కంభం చెరువు అలుగును, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు. కంభం చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ నష్టపోయిన వారికి త్వరగా పరిహారం వచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వెలిగొండ అతిథి గృహంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, కంభం చెరువు ఆయకట్టు ఛైర్మన్ పార్శ ఆదినారాయణ, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజాబాబు అన్నారు. ఆయన శనివారం గంటవానిపల్లె తీగలేరు వాగుపై జరుగుతున్న చప్టా పునరుద్ధరణ పనులను పరిశీలించి మాట్లాడారు. అనంతరం కటకానిపల్లెలో పర్యటించారు. కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవస్వామి శాంతి కల్యాణం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రముఖ శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో స్వామి వారి శాంతి కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ఉభయదాతలుగా టి.బాలమూర్తి, ఎ.సాయికుమార్,డి.సాయికుమార్‌రెడ్డి తదితరులు వ్యవహరించారు. అలాగే మార్కండేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన మార్కండేశ్వర స్వామి

వైభవంగా కార్తిక దీపోత్సవం : పొదిలి: కార్తిక మాసం సందర్భంగా పొదిలి శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో శనివారం రాత్రి లక్ష దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు పురపాలకంలోని గిద్దలూరు- ఒంగోలు రహదారిలో వేంకటేశ్వర స్వామి అభిషేక మహోత్సవం వైభవంగా జరిగింది. గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి చెందిన కోటిలింగాల దేవస్థానం నాగసాధువులు నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి దంపతులు హాజరై తిలకించారు.

వెలిగొండ వెంకన్నకు కార్తిక పూజలు : .కొనకనమిట్ల: ప్రసిద్ధ పుణక్షేత్రం వెలిగొండ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపైన కొలువుదీరిన లక్ష్మమ్మ ఆలయంలో పూజాదికాలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
మార్కాపురం : 8008631313
గిదలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: వై.పాలెం పట్టణంలోని మూడు రహదారుల కొలుకుల బస్టాండ్ కూడలిలో గుంట ఏర్పడి నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. – మోహన్‌రావు, స్థానికుడు

✓: త్వరలో సమస్యను పరిష్కరిస్తాం. – రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి

అంతర్గత దారి.. బురదగా మారి..

చిత్రంలో కనిపిస్తున్నది పుల్లలచెరువు మండలం కుందంపల్లె గ్రామంలోని అంతర్గత రహదారి. కొమరోలు పంచాయతీలోని ఈగ్రామ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. చిన్నపాటి వానొచ్చినా బురదమయం అవుతున్నాయి. కనీసం నడిచేందుకూ వీల్లేకుండా ఉన్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. పాలకులు, అధికారులు కనీసం ఇప్పుడైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

చిల్ల చెట్లు.. వెళ్లాలంటే పాట్లు

మండలంలోని తురిమెళ్ల చెరువు కట్టపై రెండు వైపులా ముళ్లచెట్లు ఏపుగా పెరిగిపోయాయి. దాంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీని పరిధిలో సుమారు 550 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రస్తుతం మాగాణిలో వరి పంట సాగు చేశారు. మరో నెల రోజుల్లో కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ట్రాక్టర్లు, పలు వాహనాలు రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులతో మాట్లాడి కట్టపై ముళ్లచెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని నీటి పారుదల శాఖ జేఈ శ్రీనునాయక్ తెలిపారు. – న్యూస్‌టుడే, కంభం

ఒరిగిన స్తంభాలు.. సరిచేస్తే మేలు

మార్కాపురం నుంచి జిల్లా కేంద్రం ఒంగోలుకు వెళ్లే రహదారిలో చెరువుకట్టపై విద్యుత్తు స్తంభాలు ఓ వైపు ఒరిగాయి. ప్రస్తుత వర్షాల నేపథ్యంలో అధిక గాలులు వీస్తున్నాయి. ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండటంతో అటువైపు ప్రయాణాలు సాగించే వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే స్పందించి ఒరిగిన స్తంభాలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

చప్టాకు తూట్లు... ప్రయాణానికి పాట్లు

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాల్లో తీగలేరు ఉద్ధృతంగా ప్రవహించింది. చిన్నదోర్నాల సమీపంలో పెద్దదోర్నాల-మార్కాపురం రహదారిలోని వాగు చప్టాపై ఐదు రోజుల పాటు వరద నీరు ప్రవహించి రాకపోకలు నిలిచిపోయాయి. వరద నీటితో చప్టా గుంతలమయంగా మారి ఎదురెదురు వాహనాలు ఒకేసారి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. చప్టా స్థానంలో వంతెన నిర్మించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

శ్మశాన వాటికల్లో మౌలిక వసతులు కల్పించాలి

తర్లుపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన తర్లుపాడు, నాయుడిపల్లె కాలనీలోని హిందూ శ్మశాన వాటికల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. శ్మశాన వాటికల్లో ముళ్లచెట్లు పెరిగాయని, ప్రహరీ నిర్మాణంతోపాటు నడక బాట, ఆర్చి ఏర్పాటు చేయాలంటూ జనసేన, తెదేపా నాయకులతో కలిసి గ్రామస్థులు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని డీఏఓ రవీంద్రా రెడ్డికి ఫిర్యాదు చేశారు.

పాకల ఆర్టీసీ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోండి

పొదిలి, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా పొదిలి ఆర్టీసీ డిపో నుంచి ప్రతి ఆదివారం పాకల బీచ్‌కు బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజరు ఎం.శంకరరావు చెప్పారు. ఆదివారం ఉదయం 7.15, 8.15, 9.15. 10.15 గంటలకు పొదిలి నుంచి బస్సులు బయలుదేరుతాయన్నారు. మధ్యాహ్నం పాకాలలో 1.45, 2.45 గంటలకు అటు నుంచి వచ్చే ప్రయాణికుల కోసం సర్వీసులు నడుపుతున్నట్లు చెప్పారు. పట్టణంలో ఆర్టీసీ మురా కార్మికులు బ్యానర్‌తో వీధుల్లో తిరిగి ప్రచారం చేశారు.

ఎల్ఐసీ ఏజెంట్ల నూతన కార్యవర్గం ఎన్నిక

కంభం: లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సాధారణ సమావేశం స్థానిక కందులాపురం కూడలిలో శనివారం నిర్వహించారు. ఎల్ఐసీ ఏజెంట్ల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కంభం యూనిట్ అధ్యక్షునిగా వై. భాస్కర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీగా కటికల భాస్కరరావు, కోశాధికారిగా ఎం.రసూల్‌బేగ్, కార్యవర్గ సభ్యులుగా కె.లక్ష్మన్న, పి.వెంకటేశ్వర్లు, ఎన్.శ్రీనివాసులు, వై.వెంకటేశ్వర్లు, సీహెచ్ సూర్యనారాయణ, శ్రీనివాసరెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి నెల్లూరు డివిజన్ కౌన్సిల్ గౌరవ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, కోశాధికారి వీరాస్వామి, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ప్రసన్నరాజు, తిరుపతిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

భయపెడుతున్నాయి.. మీదపడుతున్నాయి

◗ గిద్దలూరు మున్సిపాలిటీలో.. వామ్మో.. భౌభౌ..

న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

గిద్దలూరు పురపాలకంలో కుక్కల బెడద రోజురోజుకు అధికమవుతోంది. పట్టణంలోని పలు వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుడంతో చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడిపోతున్నారు. వాటి సంతతిని కట్టడి చేయాల్సిన పురపాలకశాఖ అధికారులు దృష్టి సారించడంలేదని వాపోతున్నారు. గిద్దలూరు పురపాలకంలోని కశెట్టివారివీధి, గణేష్‌నగర్, పొట్టి శ్రీరాములు విగ్రహం, రాచర్ల రహదారి, ఏబీఎం పాలెం తదితర ప్రాంతాల్లో కుక్కలు గుంపులుగా రాత్రి వేళ తిరుగుతున్నాయి. రాత్రి వేళ బస్సులు, రైళ్లలో దిగి ఇంటికి వెళుతున్న స్థానికుల వెంట కుక్కలు వెంట పడుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చొరవ తీసుకొని కుక్కల కట్టడికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కశెట్టివారివీధిలో రాత్రి వేళ సంచరిస్తున్న కుక్కలు

వరద బాధితులకు తక్షణ సాయం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలతో నిరాశ్రయులైన చెంచు గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం సాయమందించింది. స్థానిక వీవీఎస్‌నగర్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు వారికి నిత్యావసర సరకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం బాధితులకు తక్షణ సాయమందించిదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, సర్పంచి చిత్తూరి హారిక, మండల తెదేపా అధ్యక్షుడు షేక్ మాబు, నాయకులు కాశయ్య, మల్లికార్జునరెడ్డి, సుబ్బారెడ్డి, శేషాద్రి, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసర సరకులు అందిస్తున్న ఎరిక్షన్‌బాబు

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

రాచర్ల, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించారు. చిన్న సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలోని పొట్టి శ్రీరాములు, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.ఎల్.రామానాయక్, ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ప్రధానోపాధ్యాయుడు రామానాయక్, శ్రీకాంత్

నవజాత శిశువులకు అందుబాటులో మందులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రంలోని మినీ నవజాత శిశు సంరక్షణశాలను ఐటీడీఏ ప్రోగ్రామ్ అధికారి బి.పరమేశ్వర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కార్పొరేట్ వైద్యశాల తరహాలో నవజాత శిశువులకు అవసరమైన 134 రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. చెంచు గిరిజనుల కోసం ఐటీడీఏ ప్రత్యేకంగా అంబులెన్స్ ఏర్పాటు చేసిందన్నారు. గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆయన సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ నాగమహేశ్వరి తదితరులు ఉన్నారు.

వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న ఐటీడీఏ ప్రోగ్రామ్ అధికారి పరమేశ్వర్

ఘనంగా మతోద్ధరణ పండగ

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక అంబేడ్కర్ కాలనీలోని పరిశుద్ధ తోమా లూథరన్ దేవాలయంలో శుక్రవారం రాత్రి మతోద్ధరణ పండుగ నిర్వహించారు. సంఘ పాస్టర్ ఎమ్.రవికిరణ్ పండుగ ఉద్దేశం గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు.

శిథిలం.. కూలితే ప్రమాదం

◗ పాఠశాలల భవనాలను పట్టించుకుంటే మంచిది

న్యూస్‌టుడే, కంభం:

సంవత్సరాలుగా మరమ్మతులు లేకపోవడంతో కంభం మండలం రావిపాడు గ్రామంలోని ఎయిడెడ్ పాఠశాల భవనం ఇటీవల కురిసిన వరుస వర్షాలకు బాగా నాని కూలిపోయింది. పాఠశాలలకు సెలవు కావడంతో పెను ప్రమాదం తప్పింది. తరగతులు జరుగుతున్న సమయంలో భవనం కూలితే విద్యార్థుల పరిస్థితి ఏమిటని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా నియోజకవర్గంలోని పలు పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నా పట్టించుకునే వారు లేకపోయారు. వాటిలో తరగతులు నిర్వహణ ఆందోళనకు గురిచేస్తోంది. ఆరు మండలాల పరిధిలో సుమారు 40 వరకూ దెబ్బతిన్న భవనాలు ఉంటాయి. వానలకు భవనాల పైకప్పులు, గోడలు బాగా నానిపోయి ఉన్నాయి. వాటిల్లో కూర్చోబెట్టడం, వాటి వద్దకు చిన్నారులు వెళ్లడం శ్రేయస్కరం కాదు.

అక్కపల్లి ప్రాథమిక పాఠశాల భవనం లోపలి భాగం

◗ దెబ్బతిన్న బడులు ఇవే..: కంభం మండలంలోని దేవనగరం, లింగాపురం, తురిమెళ్ల, ఔరంగాబాద్, నడింపల్లి, సూరేపల్లి ప్రాథమిక పాఠశాలలు జంగంగుంట్ల హైస్కూల్‌లోని ఓ గది దెబ్బతిని ఉన్నాయి. బేస్తవారపేట మండలంలె నారువానిపల్లి, బార్లకుంట, చింతలపాలెం, బాలీశ్వరాపురం, చింతలపాలెం, ఆర్. కొత్తపల్లి, ఒందుట్ల తదితర గ్రామాల్లోని భవనాలు పాడైపోయాయి.

◗ అర్థవీడు మండలంలో వెలగలపాయ, రంగాపురం, పోతురాజు టూరు, పెద్దకందుకూరు (ఎస్టీ), అర్థవీడు హైస్కూల్, అచ్చంపేట (యూపీ), రాచర్ల మండలంలోని యడవల్లి ఉన్నత పాఠశాల, అక్కపల్లి తదితర పాఠశాలల గదులు శిథిలావస్థకు చేరాయి. ◗ కంభం మండల ఎంఈవో కార్యాలయం సైతం చిన్నపాటి వర్షానికి కారుతోంది. ప్రమాదాలు జరగకముందే ఉన్నతాధికారులు స్పందించి బాగు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పాడైపోయిన భవనాలపై ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు.

ఆత్మరక్షణ విద్యతో ఎన్నో ప్రయోజనాలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: ఆత్మరక్షణ విద్యతో విద్యార్థినులకు పలు ప్రయోజనాలున్నాయని ఆత్మ రక్షణ శిక్షకురాలు జ్యోతి పేర్కొన్నారు. బేస్తవారపేటలోని స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఆత్మ రక్షణ శిక్షణ తరగతులను నిర్వహించారు. విద్యార్థినులకు బాక్సింగ్, కరాటేలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

CHANGE OF DATE OF BIRTH

I, Ex No. 1373283K NK **SHAIK KASIM VALI** (Retd) Formerly of MEG, Bangalore Declare that the Date of Birth of my Wife Smt. **Shaik Rahimbe** has been wrongly mentioned as 23-10-1980 in Military Records. Her correct Date of Birth is 01-01-1967 as per her Aadhar, PAN and Other Civil documents. This is for kind information and Record correction for all purpose.

(c) eenadu

కనిగిరి

•కనిగిరి • దర్శి • కొండపి

బహుమతులు అందజేస్తున్న కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవి, ఉపాధ్యాయులు

బహుమతులు అందుకున్న తూర్పువెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

బొమ్మ వేసి.. బహుమతి పట్టి

పాకల జడ్పీ ఉన్నత పాఠశాలలో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగలు' అనే అంశంపై విద్యార్థులు ఉత్సాహంగా చిత్రాలు గీశారు. జె.అబ్రహం, కె. రవితేజ, బి.శివమణి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు జి.సంజీవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్లా వెంకటరత్నం, నరసింహారావు, బాల చందర్, రవి, ఓబులరెడ్డి, భోగేశ్వరరావు, కోటిరెడ్డి పాల్గొన్నారు. ▶ దర్శి: మండలంలోని తూర్పువెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలోనూ పోటీలు జరిగాయి. 7 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తమకు ఇష్టమైన పండగల గురించి అందంగా బొమ్మలు వేశారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన ఎ.యువలక్ష్మి, జేవీఎల్.నర్మద, జి.గణేష్‌లకు హెచ్‌ఎం ప్రకాశరావు చేతులమీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణరావు, మల్లికార్జున, పిచ్చయ్య, రామకృష్ణారెడ్డి, ప్రసాదరావు పాల్గొన్నారు.

▶ సింగరాయకొండ గ్రామీణం: మండలంలోని పాకల జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ప్రకృతి అందాలతో పాటు, ఇష్టమైన పండగలు అనే అంశంపై బాలబాలికలు అందమైన బొమ్మలు గీశారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన కె.శ్రీలలిత, ఎన్.శరణ్య, ఎస్.కీర్తనలకు ప్రధానోపాధ్యాయుడు డీవీఎస్ ప్రసాదు, ఉపాధ్యాయులు విజయానంద్, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

మన రాజ్యాంగమే అత్యున్నత చట్టం

సి.ఎస్.పురం: భారత రాజ్యాంగం మన దేశ అత్యున్నత చట్టం అని ఎంఈవో జగన్నాథం ప్రసాదరావు తెలిపారు. ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు జరిగాయి. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయికి ఎంపికయ్యారు. వీరిని ఎంఈవో, ప్రధానోపాధ్యాయిని ఎస్‌కే.ఖాదరున్నీసా బేగంలు అభినందించారు.

నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

టంగుటూరు: పదో తరగతి విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఒంగోలు డీఈవో చంద్రమోహన్ సూచించారు. కందులూరు, ఎం.నిడమానూరు జడ్పీ ఉన్నత పాఠశాలలను శనివారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు కనీస చదవడం, రాయడం వంటి సామర్థ్యాలు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.

మొంథా ఉగ్రం.. మొత్తం ఛిద్రం

తుపాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు కనిగిరి, దర్శి నియోజకవర్గాల్లోని పలు రహదారులు ఛిద్రమయ్యాయి. గత ప్రభుత్వ నిర్వాకంతో అంతంతమాత్రంగా ఉన్న రోడ్లు మొంథా ధాటికి రూపురేఖలు కోల్పోయాయి. ప్రధాన రోడ్లతోపాటు, పొలాలకు వెళ్లే మార్గాలు సైతం గండ్లుపడి ప్రజలు, రైతుల రాకపోకలకు అవస్థలు మిగిల్చాయి. - న్యూస్‌టుడే, కనిగిరి, తాళ్లూరు

దెబ్బతిన్న కనిగిరి - పొదిలి ఆర్‌అండ్‌బీ రహదారి

తారు కొట్టుకుపోయి.. గుంతలు ఏర్పడి..

కనిగిరి పట్టణంలో వివిధ ప్రాంతాలకు వెళ్లే రహదారులు దెబ్బతిన్నాయి. ప్రధానంగా కనిగిరి-కందుకూరు రోడ్డు తారు, కంకరలేచి గుంతలు ఏర్పడ్డాయి. కనిగిరి-పొదిలి ఆర్‌అండ్‌బీ రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడి రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీలోని దేవాంగ్‌నగర్ నుంచి కొత్తూరు వరకు నిర్మించిన 565 జాతీయ రహదారి మధ్యలో పగుళ్లిచ్చింది. కనిగిరి- గుడిపాడు రోడ్డు పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ ఫిరోజ్‌ను వివరణ కోరగా.. వర్షాలు పూర్తిగా తగ్గగానే మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

కొత్తపాలెం పొలాలకు వెళ్లే రహదారికి గండి

రాకపోకలకు ఇక్కట్లు

● తాళ్లూరు-ముండ్లమూరు ప్రధాన రహదారి నుంచి కొత్తపాలెం పొలాలకు వెళ్లే రోడ్డులో పెద్ద గండి పడింది. ఆ వైపుగా పొలాల్లో సేద్యం పనుల కోసం వెళ్లేందుకు, వివిధ పనులపై రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు.

● తాళ్లూరు మండలం తూర్పుగంగవరం శివారున ఎస్సెస్సీ కాలనీ రహదారి అధ్వానంగా తయారైంది. పూర్తిగా గోతులమయమైంది. వీటిలో తుపాను కారణంగా కురిసిన వర్షం నీరు నిలిచిపోయింది. దీంతో ఇటువైపు రాకపోకలు సాగించేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారుల విషయమై పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లును వివరణ కోరగా.. వెంటనే పరిశీలించి త్వరితగతిన మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

పామూరు సీఐగా శ్రీనివాసరావు



పామూరు: పామూరు సీఐగా ఎం.శ్రీనివాసరావు శనివారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. బాపట్ల డీసీఆర్‌బీ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతుంటే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడంతో పాటు సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కాగా, ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన సీఐ భీమానాయక్‌ను వీఆర్‌కు పంపినట్లు సమాచారం.

సులభతర బోధనకు ఊతం

తాళ్లూరు: విద్యార్థులకు సులభతర బోధన అందించేందుకు గతంలోనే పెద్ద టీవీలను ఏర్పాటు చేశారు. తాజాగా వాటికి అంతర్జాల సౌకర్యం కల్పించేందుకు అవసరమైన జియో రౌటర్లు, సిమ్‌లను కూటమి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసింది. మండల పరిధిలోని 31 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు వీటిని శనివారం సరఫరా చేశారు. రోజుకు రెండు జీబీ వంతున డేటా ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంది. దీనిని సద్వినియోగం చేసుకొని పిల్లలకు మెరుగైన బోధన చేయాలని ఎంఈవోలు జీవీ.సుబ్బయ్య, ఎల్.సుధాకరరావులు తెలియజేశారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

పామూరులో నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు, ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు

కనిగిరి, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని తెదేపా పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక అమరావతి మైదానంలో అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు వి.వి.మనోహరరావు, ఆర్.శ్రీనివాసరెడ్డి, ఐ.వి.నారాయణ పాల్గొన్నారు.

▶ పామూరు: పామూరులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి కూటమి నాయకులు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ▶ పీసీపల్లి: అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని ఎంపీడీవో జీవీ.కృష్ణారావు తెలిపారు. పడమటపల్లిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈవోలు సంజీవ్, శ్రీనివాసులు, తెదేపా నాయకులు ప్రతాప్‌రెడ్డి, వెంగయ్య, సత్తిరెడ్డి, ఎబినేజర్, తిరుపతయ్య పాల్గొన్నారు.

▶ దర్శి: పట్టణంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ సమీపంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పాపారావు, మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ మహేష్ పాల్గొన్నారు.

అపహరించి దాడి చేశారని ఫిర్యాదు

పులివెందుల: కనిగిరికి చెందిన యల్లారెడ్డితో పాటు పలువురు తనను అపహరించి దాడి చేసి గాయపరిచారని హైదరాబాద్‌కు చెందిన ప్రియాంత్‌రావు ఫిర్యాదు చేసినట్లు పులివెందుల పోలీసులు తెలిపారు. యల్లారెడ్డికి రూ.88 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ప్రియాంత్‌రావు మూడు చెక్కులు ఇచ్చారు. ఆయన బ్యాంకు వద్దకు వెళ్లగా అవి చెల్లనివని తేలింది. దీంతో పులివెందుల, కనిగిరి, అనంతపురం పోలీస్ స్టేషన్లలో ఇతరుల సాయంతో చెల్లని చెక్కులు ఇచ్చారంటూ కేసులు నమోదు చేయించారు. ఈ క్రమంలో ప్రియాంత్‌రావు పులివెందుల కోర్టుకు వాయిదా నిమిత్తం శనివారం వచ్చారు. అనంతరం తిరిగి కడపకు కారులో వెళ్తుండగా యల్లారెడ్డితో పాటు మరో ఆరుగురు మార్గం మధ్యలో వాహనాన్ని అపహరించి సమీపంలోని పొలాల వద్దకు తీసుకెళ్లి దాడి చేశారని బాధితుడు వాపోయారు. అనంతరం వారి నుంచి తప్పించుకుని పులివెందుల పోలీస్ స్టేషన్‌లో పోలీసులను ఆశ్రయించగా అపహరణ కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్‌ఛార్జి సీఐ హాజీవల్లీ తెలిపారు.

విపత్తులు వచ్చినా సంక్షేమ పథకాలు ఆగవు

తూర్పునాయుడుపాలెంలో లబ్ధిదారుకు పింఛను అందజేస్తున్న మంత్రి స్వామి

టంగుటూరు, న్యూస్‌టుడే: ఎన్ని విపత్తులొచ్చినా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాల్లో జాప్యం జరగకూడదన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆలోచనని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. మండలంలోని తూర్పు నాయుడుపాలెంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరదలు వచ్చినా ఒకటో తేదీనే పింఛను ఇవ్వాలనేది సీఎం ఆలోచనన్నారు. అనంతరం లబ్ధిదారులకు నగదు అందించారు. ఆయన వెంట సర్పంచి తలపనేని రవికుమార్, డీడీ లక్ష్మానాయక్, ఎంపీడీవో దేవసేన కుమారి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు..

నందనమారెళ్లలో నగదు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, న్యూస్‌టుడే: దేశంలో పింఛను నగదు పెంచిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నందనమారెళ్లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేస్తామని తెలిపారు. మండలంలోని బల్లిపల్లిలో ట్రిపుల్ ఐటీ కళాశాల నిర్మాణానికి కేటాయించిన స్థలం పక్కనే ఉన్న కొండను ఆధ్యాత్మిక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. ట్రిపుల్ ఐటీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు. ▶ దర్శి: మున్సిపల్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, కమిషనర్ మహేష్ తదితరులు పింఛన్లు పంపిణీ చేశారు.

▶ తాళ్లూరు: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మండలంలో తొలి రోజు 91.60 శాతం మేరకు పంపిణీ చేశారు. ఎంపీడీవో పి.అజిత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల ఉద్యోగులు ఉదయం నుంచే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: కనిగిరి మున్సిపాలిటీలోని కాశిరెడ్డినగర్‌లో వీధిలైట్లు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొండ ప్రాంతం కావడంతో చీకటి పడితే విష జంతువులు గృహాల్లోకి వస్తున్నాయి. –ప్రసాద్, కాలనీవాసి

✓: వెంటనే మా సిబ్బందిని పంపించి వీధి లైట్లు ఏర్పాటు చేయిస్తాం. –కోటేశ్వరరావు, మున్సిపల్ ఏఈ కనిగిరి

?: మండల కేంద్రమైన జరుగుమల్లిలో సచివాలయం పక్కనే సీసీ రోడ్డుపైకి మురుగు నీరు వస్తుంది. దీంతో స్థానికులు అటుగా నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. –రామారావు, స్థానికుడు

✓: త్వరలో రోడ్డుపైకి మురుగు నీరు రాకుండా ఏర్పాట్లు చేస్తాం. –విద్యులత, పంచాయతీ కార్యదర్శి

?: మర్రిపూడి మండలంలోని పన్నూరు ఎస్సీ కాలనీలో బోరు మరమ్మతులకు గురికావడంతో నీటికి ఇబ్బందిగా ఉంది. –కొండయ్య, స్థానికుడు

✓: మెకానిక్‌ను పంపించి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. –నాగూర్‌వలీ, డిప్యూటీ ఎంపీడీవో

?: సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని గోపాలనగర్‌లో పది రోజులుగా వీధిదీపాలు వెలగక పోవడంతో రాత్రుల సమయంలో అంధకారం నెలకొంది. వృద్ధులు, చిన్నారులు రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. –మాలకొండయ్య, స్థానికుడు

✓: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వీధిదీపాలు కాలిపోయాయి. వెంటనే మరమ్మతులు చేయిస్తాం. –జగదీష్, పంచాయతీ కార్యదర్శి

-న్యూస్‌టుడే, కనిగిరి, జరుగుమల్లి, మర్రిపూడి, సింగరాయకొండ గ్రామీణం

నిల్వ నీరు.. దోమలు చేరు

దర్శి పట్టణంలోని పలు కాలనీల్లో గృహాల మధ్య నీరు నిలిచిపోయి స్థానికులు తరచూ వ్యాధుల బారిన పడుతున్నారు. అద్దంకి రోడ్డులో సాయిబాబా ఆలయ సమీపం, కురిచేడు రోడ్డులోని పుట్టబజారు ప్రాంతం, 5వ లైనులో నివాసాల మధ్య వర్షపునీరు చేరి మురుగు కుంటల్లా మారాయి. దుర్వాసనతో ఇళ్లలో ఉండలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. దోమలకు నిలయంగా మారడంతో వ్యాధులు వస్తున్నాయని, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. సాయిబాబా ఆలయ ప్రాంతంలోని ఇళ్ల మధ్య పరిస్థితి ఇది. దీనిపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా.. నిల్వ నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. –న్యూస్‌టుడే, దర్శి

బోర్డు కానరాక.. దారి తెలియక

కనిగిరి పట్టణంలోని కమ్యూనిటీ వైద్యశాల ప్రాంగణంలో ఉన్న డయాలసిస్ కేంద్రానికి దారి తెలియక కిడ్నీ వ్యాధిగ్రస్థులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం నాలుగు షిఫ్టుల్లో 40 నుంచి 50 మంది వరకు ఇక్కడ డయాలసిస్ చేయించుకుంటారు. నెల్లూరు జిల్లాలోని కొన్ని గ్రామాల నుంచి కూడా ఇక్కడికే వస్తుంటారు. డయాలసిస్ కేంద్రం అనే బోర్డు కనిపించక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వేయించిన ఫ్లెక్సీపై అక్షరాలు కనిపించడం లేదు. ఈ విషయమై సీహెచ్‌సీ సూపరింటెండెంట్ సుబ్బయ్యను వివరణ కోరగా.. బోర్డు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, కనిగిరి

చేతిపంపు.. మొరాయింపు

తాళ్లూరు మండలం బొద్దికూరపాడులోని పోలంరెడ్డి వారి బజారులో చేతిపంపు పాడైంది. విద్యుత్తు సరఫరా లేని సమయంలో మంచినీరు పట్టుకునేందుకు ఇది ఉపయోగపడేది. ఇటీవల కాలంలో పనిచేయనందువల్ల నీటి కొరతతో ఆ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చేతిపంపును బాగుచేయించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో మల్లీశ్వరిని సంప్రదించగా వెంటనే మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, తాళ్లూరు

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక

జరుగుమల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల కొత్తపట్నం మండలం గవండ్లపాలెం పాఠశాలలో జరిగిన అండర్-17 విభాగంలో ఎం.పౌల్రాజ్, కె.పవన్‌కుమార్, విజయకుమార్, బాలచందర్, పి.సాయి జగదీష్‌లు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు నర్రా కోటేశ్వరరావు తెలిపారు. వీరు ఈ నెల 4 నుంచి 6 వరకు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయురాలు అనూరాధ చెప్పారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఎస్ఎంసీ ఛైర్మన్ పూర్ణచంద్రరావు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

సీఐటీయూ మహాసభల విజయవంతానికి వినతి

దర్శి: ఈ నెల 7, 8, 9 తేదీల్లో దర్శిలో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభల్లో భాగంగా 8న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు కొండారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం మహాసభలకు సంబంధించిన ప్రచార సామగ్రిని ఆవిష్కరించారు.

ఆలయం వద్ద ఏర్పాటు చేస్తున్న ధ్వజస్తంభం

ప్రతిష్ఠించిన సీతారామలక్ష్మణుల విగ్రహాలు

వైభవంగా రామాలయ ప్రారంభోత్సవం

హనుమంతునిపాడు: మండల కేంద్రం హెచ్‌ఎంపాడులో నూతన రామాలయ ప్రారంభోత్సవంలో భాగంగా మూడు రోజులుగా ప్రత్యేక పూజలు జరిగాయి. శనివారం వేదమంత్రాలతో సీతారామలక్ష్మణుల విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు గ్రామానికి తరలివచ్చి వేడుక తిలకించారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, స్థానిక ప్రముఖులు గంటా సుబ్బారెడ్డి, ఉడుముల సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, జొన్నలగడ్డ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కురిచేడు: కురిచేడులో ఆదివారం మరమ్మతుల నిమిత్తం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తుశాఖ ఏఈ రామకృష్ణ శనివారం తెలిపారు.

పొగాకు నారును సంరక్షించుకోవాలి

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న పొగాకు నర్సరీల్లో బోర్డు సూచనలు పాటిస్తూ నారును సంరక్షించుకోవాలని ఒంగోలు బోర్డు ఇన్‌ఛార్జి రీజనల్ మేనేజర్ రామారావు సూచించారు. శనివారం కొండపి వేలం కేంద్రాన్ని సందర్శించారు. ముందుగా వేలం ప్రక్రియలో పాల్గొని ఏ రకం ఎంత ధర పడుతుందో తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు దారులు, రైతులతో మాట్లాడారు. బోర్డు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేలం నిర్వహణాధికారి కె.రాజ్‌గోపాల్ పాల్గొన్నారు.

నీట మునిగి గేదెల మృతి

తాళ్లూరు, న్యూస్‌టుడే: వాగులో మునిగిపోయి గేదెలు మృతి చెందిన సంఘటన శనివారం రజానగరం సమీపాన చోటు చేసుకుంది. బాధిత కుటుంబీకుల కథనం మేరకు. . కొర్రపాటివారిపాలేనికి చెందిన రైతు గోనుగుంట బాబూరావు గేదెలను తోలుకొని రజానగరం వైపున్న పొలానికి వెళ్లారు. దాహార్తి తీర్చుకునేందుకు అవి సమీపాన ఉన్న దొర్నపు వాగులోకి వెళ్లాయి. నీటి ఉద్ధృతి కారణంగా మునిగిపోయి మృత్యువాత పడ్డాయి. దీంతో తాము జీవనాధారం కోల్పోయామని రైతు లబోదిబోమన్నారు.

బంగారు గొలుసు చోరీ

ముండ్లమూరు: మండలంలోని పెదఉల్లగల్లు పంచాయతీ లక్ష్మీనగర్‌లో శుక్రవారం రాత్రి వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును దుండగులు చోరీ చేశారు. గ్రామానికి చెందిన చెంచులక్ష్మి తన ఇంటి వరండాలో నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో దోమతెర తొలగించి మెడలో ఉన్న మూడు సవర్ల బంగారు గొలుసును లాక్కొనిపోయారు. దీనిపై శనివారం ఆమె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై హనుమంతరావు తెలిపారు.

రాయితీపై దాణా అందజేత

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాడిరైతులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజేష్ సూచించారు. సింగరాయకొండ పశువైద్యశాల వద్ద శనివారం వైద్యాధికారి హజరత్ ఆధ్వర్యంలో మండలంలోని పాడి రైతులకు రాయితీపై మిశ్రమ దాణాను పంపిణీ చేశారు.

రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురికి గాయాలు

పీసీపల్లి, న్యూస్‌టుడే: ట్రాక్టర్ ఢీకొనడంతో ద్విచక్రవాహనంపై వెళుతున్న ముగ్గురికి గాయాలైన సంఘటన మండలంలోని పెదఅలవలపాడు సమీపంలో శనివారం జరిగింది. పెదఅలవలపాడు నుంచి పీసీపల్లి వైపునకు మురుగమ్మికి చెందిన ముగ్గురు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని ట్రాక్టర్ వారిని ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు గమనించి క్షతగాత్రులను 108 అంబులెన్సులో చికిత్స కోసం కనిగిరి తరలించారు. ▶ టంగుటూరు: ముందు వెళ్తున్న కారుని ఢీకొని ముగ్గురు వ్యక్తులకు స్వల్పగాయాలైన సంఘటన మండలంలోని సూరారెడ్డిపాలెం సమీపంలోని 16వ జాతీయ రహదారిపై శనివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు మార్గంలో వెళ్తున్న ఓ కారుని వెనుక నుంచి ద్విచక్ర వాహనంతో ఢీకొట్టారు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు వారిని ఒంగోలు పంపించారు.

కూలిన గోడ

దర్శి: తుపాను ప్రభావంతో నాలుగు రోజులపాటు కురిసిన వర్షాలకు పట్టణంలో పొదిలి రోడ్డులో ఆదెయ్య అనే వ్యక్తికి చెందిన ఇంటి ప్రహరీ కూలింది. అధికంగా కురిసిన వర్షాలకు తడిసి బలహీన పడిన గోడ శుక్రవారం రాత్రి పడిపోయింది. ఆ సమయంలో ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది.

దర్శిలో వరద బాధితులకు నగదు, సరకులు అందజేస్తున్న గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాపారావు తదితరులు

తుపాను బాధితులకు ఉదారంగా సాయం

దర్శి, న్యూస్‌టుడే: పట్టణంలో ఏర్పాటు చేసిన తుపాను పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులు శనివారం ఇళ్లకు తిరిగి వెళ్లారు. దర్శితోపాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 57 మందికి ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని అందించి ఇళ్లకు పంపారు. రూ. 3 వేల నగదు, 25 కిలోల బియ్యం, లీటరు నూనె, కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, పంచదార కిలో చొప్పున ఒక్కొక్క కుటుంబానికి తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాపారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాధాకృష్ణ, మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, చిన్నా, శోభారాణి తదితరులు పాల్గొన్నారు. ▶ కురిచేడు: మండలంలోని పలు గ్రామాల్లో గొట్టిపాటి లక్ష్మి పర్యటించారు. కురిచేడులో పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పడమర వీరాయపాలెం రహదారిని పరిశీలించారు. రోడ్డు అభివృద్ధికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అనంతరం దేకనకొండలో వృద్ధులకు పింఛన్లను అందజేశారు. అదే గ్రామంలో తుపాను ప్రభావంతో నష్టపోయిన పత్తి రైతులను కలిసి వారికి భరోసా కల్పించారు. నాయకులు నెమలయ్య, నాగరాజు, బాలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

▶ తాళ్లూరు: మండలంలోని గుంటిగంగ వద్ద తుపాను బాధితులకు నగదుతోపాటు నిత్యావసర సరకులను తహసీల్దారు బీవీ. రమణారావు పంపిణీ చేశారు. 93 బాధిత కుటుంబీకులకు వీటిని అందజేశారు. మండల తెదేపా అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరెడ్డి, బి.ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తక్షణం పారిశుద్ధ్య పనులు

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరులో వరదనీరు నిలిచిన లోతట్టు ప్రాంతాలను ఒంగోలు డీఎల్‌పీవో ఆర్.పద్మ శనివారం పర్యటించారు. స్థానిక పురం సెంటర్‌లోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంతో పాటు ఇతర కాలనీల్లో పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ఓహెచ్ ఆర్ ట్యాంకు పరిశీలించి రక్షిత నీరు తప్పనిసరిగా సూపర్ క్లోరినేషన్ చేయించాలని పీఎస్ హరిబాబు, ఈఓలకు సూచనలు చేశారు. దోమల నివారణకు తక్షణమే ఫాగింగ్ చేయాలన్నారు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

లబ్ధిదారుకు పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే జనార్దన్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. త్రోవగుంటలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. తుపాను ప్రభావంతో పలు ఇబ్బందులు ఎదురైనా... ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాచరణ రూపొందించారన్నారు. అన్నదాతలు ఇబ్బంది పడకూడదన్న ఏకైక లక్ష్యంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తెదేపా నగర అధ్యక్షుడు బండారు మదన్, పీడీసీసీ బ్యాంక్ మాజీ ఛైర్మన్ కండె శ్రీనివాసులు పాల్గొన్నారు. * మద్దిపాడు: సీతారామపురంలో ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు పాటిబండ్ల వెంకయ్య మృతి చెందడంతో... ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వరద బాధితులకు నగదు, నిత్యావసరాలు

సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్, జేసీ గోపాలకృష్ణ

మద్దిపాడు, న్యూస్‌టుడే: తుపాను బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే విజయ్‌కుమార్, జేసీ గోపాలకృష్ణ తెలిపారు. మద్దిపాడు ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరి సమన్వయంతో ముప్పును సమర్థంగా ఎదుర్కొన్నట్లు తెలిపారు. వరద బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, పంచదార, నూనె; వారం రోజులకు సరిపడా కూరగాయలు అందజేశారు. ఒక్కరున్న కుటుంబానికి రూ.వెయ్యి, ఇద్దరు సభ్యులుంటే రూ.2 వేలు, అంతకు మించితే రూ.3 వేలు చొప్పున నగదు సాయం పంపిణీ చేశారు. ఎంపీడీఓ జ్యోతి, తహసీల్దార్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాదుడు తప్పింది... బిల్లు తగ్గింది

• ఈ నెల నుంచే ట్రూ డౌన్ ప్రయోజనం
• విద్యుత్తు వినియోగదారులకు రూ.6 కోట్ల మేర లబ్ధి

విద్యుత్తు బిల్లులు పెంచబోమని... అవసరమైతే తగ్గిస్తామని సార్వత్రిక ఎన్నికల వేళ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. అన్నట్లుగానే గత వైకాపా ప్రభుత్వ హయాంలో 'ట్రూ అప్' పేరిట పెంచిన భారాన్ని తగ్గిస్తూ వినియోగదారులకు ఊరట కల్పించారు. ఇప్పటివరకు బాదుడే తప్ప కలలోనూ తగ్గింపు ఆలోచన రాని వారు తొలిసారిగా 'ట్రూ డౌన్' ఫలాలు అందుకోబోతున్నారు. నవంబరు నెల బిల్లులు నుంచే వీటిని సర్దుబాటు చేస్తున్నారు. శనివారం నుంచే బిల్లింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా... తగ్గింపు ప్రయోజనాలను అందులో పొందుపరుస్తున్నారు. - న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ఏడాది కాలం కొనసాగింపు...

వ్యవసాయ కనెక్షన్లకు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. ఇవి కాకుండా ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల పరిధిలో ఇతర సర్వీసులు 2.50 లక్షల మేర ఉన్నాయి. వీటి ద్వారా 2024-25 సంవత్సరానికి సుమారు 425 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగింది. విద్యుత్తు కొనుగోళ్లు, సరఫరా, పంపిణీ నష్టాలు, ఇతర వ్యయాలు కలిపి ఏపీఎస్పీడీసీఎల్ కింద ట్రూ అప్ పేరిట యూనిట్‌కు అదనంగా 40 పైసలు చొప్పున వసూలు చేస్తున్నారు. ఈ విషయమై కూటమి ప్రభుత్వం గత ఏడాది సమీక్షించి... వాస్తవ లెక్కలు సరిచూసి అదనంగా వసూలు చేసిన మొత్తంలో కొంత వినియోగదారులకు తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. గత ఆర్థిక సంవత్సరం జరిగిన వినియోగం ఆధారంగా యూనిట్‌కు 13 పైసలు చొప్పున తగ్గించారు. నవంబరు నుంచి బిల్లులు ఇవ్వనున్నారు. ఏడాది పాటు అంటే అక్టోబర్ 2026 వరకు ఈ 'ట్రూ డౌన్' అమలు కానుంది. తద్వారా వినియోగదారులకు రూ.6 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది.



తగ్గిన మొత్తం చూపుతూ ఒంగోలు నగరంలో జారీ చేసిన బిల్లు

ప్రాంతం	సర్వీసులు
ఒంగోలు నగరం	1,07,304
ఒంగోలు గ్రామీణం	24,605
చీమకుర్తి	26,500
నాగులుప్పలపాడు	25,065
కొత్తపట్నం	23,995
సంతనూతలపాడు	23,601
మద్దిపాడు	19,738

వైద్యసేవల పునఃప్రారంభంపై ఈయూ హర్షం

ఒంగోలు అంజయ్యరోడ్డు: ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం తరువాత నిలిపేసిన విశ్రాంత ఉద్యోగుల మెడికల్ స్కీమ్ పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై ఈయూ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. 2020కి ముందు పనిచేసి ఉద్యోగ విరమణ సమయంలో నిర్దేశిత మొత్తం చెల్లించిన వారికి... రిఫరల్ ఆసుపత్రుల ద్వారా భార్యాభర్తలకు రూ.4 లక్షల మేర వైద్య సాయం పొందే వీలుండేది. విలీనం తరువాత ఈ సౌకర్యం నిలిపేశారు. ఈ నేపథ్యంలో పథకం పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యానికి ఈయూ రాష్ట్ర కమిటీ తరఫున విన్నవించగా... జనవరి నుంచి పునరుద్ధరణకు ప్రభుత్వం అంగీకరించింది. సంబంధిత విధివిధానాలను సైతం విడుదల చేయడంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి సీహెచ్ స్వరూపారాణి, జోనల్ అధ్యక్షుడు వాకా రమేష్, సంయుక్త కార్యదర్శి బెజవాడ రవి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిరివెళ్ల వెంకటేశ్వరరెడ్డి, శ్రీరామమోహన్‌రావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సర్వీసు క్రమబద్ధీకరణకు ఒప్పంద అధ్యాపకుల వినతి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరుతూ ఐకాస ఆధ్వర్యంలో ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఐకాస ఛైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో ఛైర్మన్ కల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... క్రమబద్ధీకరణ జీవో ఇచ్చి రెండేళ్లయిందన్నారు. ఎన్నికల కోడ్‌తో నిలిచిపోయిన ప్రక్రియను తిరిగి ప్రారంభించాలని, వేతన బకాయిలు చెల్లించాలని కోరినట్లు తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

మహాసభల జయప్రదానికి విజ్ఞప్తి

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఈ నెల 8, 9 తేదీల్లో దర్శిలో నిర్వహించనున్న సీఐటీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సంఘం నాయకుడు పల్లాపల్లి ఆంజనేయులు కోరారు. ఈ మేరకు చీమకుర్తిలోని గోడౌన్ల వద్ద శనివారం ప్రచారం నిర్వహించారు. కార్మికులంతా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. బి.ఆంజనేయులు, నాగరాజు, వెంకయ్య, మాణిక్యం, బ్రహ్మయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

బాధితులకు నగదు ఇస్తున్న అధికారులు

మత్స్యకారులకు అండ

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కొత్తపట్నం మండలంలో మత్స్యకారులకు 50 కిలోలు, వరద బాధితులకు 25 కిలోల చొప్పున బియ్యంతో పాటు నూనె, కందిపప్పు, కూరగాయలు, ఇతర నిత్యావసరాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ శాంతి, తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, రాఘవరెడ్డి, వీఆర్వో శివకుమార్ పాల్గొన్నారు.

రూ.2.87 లక్షల పంపిణీ

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: క్విస్ పాఠశాలలో ఆశ్రయం పొందిన 109 మందికి... ప్రభుత్వం సమకూర్చిన రూ.2.87 లక్షల నగదు సాయంతో పాటు బియ్యం, కందిపప్పు, నూనె, ఉల్లిపాయలు, ఇతర నిత్యాసరాలు పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి పి.శ్రీహరి, తహసీల్దార్ నారాయణరెడ్డి, జనసేన నియోజకవర్గ కన్వీనర్ బాబు, ఆరికట్ల సుమతి, కొల్లా మహేష్, కార్పొరేటర్ మలగా రమేష్, నూకతోటి మస్తానమ్మ ఈశ్వరరావు, వివరం గోవింద్, కరిచేటి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న తహసీల్దార్ శాంతి, నాయకులు

అధికార యంత్రాంగం సేవలు భేష్

జలాశయ పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపీ కృష్ణప్రసాద్

మద్దిపాడు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో ఉగ్రరూపం దాల్చిన గుండ్లకమ్మ జలాశయాన్ని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ శనివారం పరిశీలించారు. గేట్లను పరిశీలించి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో, నిల్వ వివరాలు తెలుసుకున్నారు. జలాశయం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 1.52 లక్షల క్యూసెక్కులు విడుదల చేసినా దిగువ ప్రాంతాలకు ఎటువంటి నష్టం లేకపోవడం... ముందుచూపుతో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలే కారణమన్నారు. ఈ క్రతువులో భాగస్వాములైన అధికారులు, నాయకులను అభినందించారు. ఏపీ పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్య ఛైర్మన్ జయంత్‌బాబు, పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మల్లవరం ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ మార్నేని రాఘవ, శివకృష్ణ, మండవ గోపి, ప్రభాకర్, రాంబాబు పాల్గొన్నారు.

ఉత్సాహంగా చిత్రలేఖనం పోటీలు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో పాఠశాల ప్రతినిధులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ఒంగోలులోని మాంటిస్సోరి హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలు సందడిగా సాగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని... 'మీకు నచ్చిన పండగ' అన్న అంశంపై సృజనకు పదును పెడుతూ బొమ్మలు గీశారు. ఎనిమిదో తరగతి విద్యార్థి జి.చందన ప్రియ.. ప్రథమ; తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎ.హేమఅక్షయ.. ద్వితీయ; ఎన్.గిరీష్.. తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ నూరుద్దీన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ప్రతిజ్ఞ చేస్తున్న రైజ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది

అవినీతి వద్దు.. అభివృద్ధే ముద్దు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య దేశంలో అవినీతి సమాజాభివృద్ధికి అడ్డంకిగా మారుతుందని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య డీవీఆర్ మూర్తి పేర్కొన్నారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. అవినీతి వల్ల ప్రభుత్వ లక్ష్యాలు దెబ్బతినడంతో పాటు.. ప్రగతి కుంటుపడుతుందని వివరించారు. ప్రతి పౌరుడు అవినీతి వ్యతిరేక పోరాటంలో భాగస్వామి కావాలని రిజిస్ట్రార్ హరిబాబు పేర్కొన్నారు. ప్రిన్సిపల్ నిర్మలామణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి హర్షప్రీతమ్, రాజమోహన్, సోమశేఖర తదితరులు పాల్గొన్నారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. * రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో శిద్దా హనుమంతరావు, విజిలెన్స్ అధికారులు ఎన్ఎస్ఎస్ అపర్ణ, సీహెచ్ రవిబాబు పాల్గొన్నారు. విద్యార్థులు అవినీతిని ఎలా ఎదుర్కోవాలి, ఎలా గుర్తించాలన్నది తెలియజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ భాస్కరరావు, గౌరవ ఛైర్మన్ రంగమన్నార్, శిద్దా ప్రవల్లిక పాల్గొన్నారు.

790 ఎకరాల్లో పంట నష్టం

నీట మునిగిన చామగడ్డ పంటను చూపుతున్న రైతులు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కొత్తపట్నం మండలంలో చామగడ్డ, వరి, పచ్చిమిరప, గనిసెగెడ్డ, కూరగాయల పంటలతో పాటు పూల తోటలకు తీరని నష్టం వాటిల్లింది. రంగాయపాలెం, రాజుపాలెం, పాదర్తి, కొత్తపట్నం, గమళ్లపాలెం, ఈతముక్కల తదితర ప్రాంతాలలో తీవ్రత ఎక్కువగా ఉంది. మొత్తం 790 ఎకరాల్లో వేసిన పంటలు దెబ్బతిని 366 మంది రైతులు నష్టపోయారు. ● గంగమ్మ కాలనీలో నిలిచిన నీటిని తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మోటార్లు ఏర్పాటు చేసి తరలిస్తున్నారు. పునరావాస కేంద్రాల్లోని వారికి భోజన సదుపాయం కొనసాగిస్తున్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

న్యూస్‌టుడే బృందం : రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందుకోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకుంటూ... ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద అంజలి ఘటించారు. ● ఒంగోలు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీవీఎన్ రీడింగ్ రూమ్ కూడలిలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పబ్బిశెట్టి భాస్కర్, పవన్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.● చీమకుర్తిలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు శిద్దా సుధాకర్ విద్యార్థులకు పెన్నులు బహుకరించారు. ● జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణతో పాటు దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. నరసరం గౌరవ అధ్యక్షురాలు తేళ్ల అరుణ మహనీయుల త్యాగాలను కొనియాడారు. గ్రంథాలయ సంస్థ ప్రతినిధులు సంపూర్ణ, నాగేశ్వరరెడ్డి, చల్లా నాగేశ్వరమ్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఒంగోలులో అమరజీవి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **ఒంగోలు నగరం:** రాజీవ్ గృహకల్ప కాలనీ ఆరోలైన్ చివర... చిన్న పైపులతో వేసిన కల్వర్టు సామర్థ్యం చాలక పరిసర వీధుల నుంచి వచ్చే మురుగు పోవడంలేదు. చప్టా నిర్మాణం లేదంటే పెద్ద పైపులు వేయాలి. **- అశోక్**

✓: త్వరలోనే అక్కడి సమస్య పరిష్కరిస్తాం. **- ఐసయ్య, మున్సిపల్ ఇంజినీర్**

?: అంకమ్మపాలెం తాతా కల్యాణమండపం ఎదుట వీధిలో రోడ్డుకు అడ్డంగా బండ్లు పెట్టడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- స్థానికులు**

✓: పట్టణ ప్రణాళిక సిబ్బందిని పంపి తగిన చర్యలు తీసుకుంటాం. **- కె.వెంకటేశ్వరరావు, కమిషనర్**

?: **మద్దిపాడు:** వెల్లంపల్లి పంచాయతీ ముదిరాజ్ కాలనీలో కాలువలు లేక మురుగంతా ఇళ్ల ముందు నిలిచిపోయి అవస్థలు పడుతున్నాం. **- రామాంజనేయులు, పండ్లవ్యాపారి**

✓: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి సమస్య లేకుండా చూస్తాం. **- అనిల్‌కుమార్, సర్పంచి**

14న నాయీబ్రాహ్మణుల కార్తిక వన సమారాధన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు నగర క్షౌరశాలల సంఘం ఆధ్వర్యంలో యరజర్ల సమీపంలోని వీఆర్ఎన్‌కే గ్రీన్‌సిటీ ఆవరణలో ఈ నెల 14న నాయీబ్రాహ్మణ కార్తిక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యుడు కొణిజేటి రామకృష్ణ తెలిపారు. సంబంధిత కరపత్రాలను కేశవస్వామిపేటలోని శివాలయంలో శనివారం ఆవిష్కరించారు. సభ్యులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. సభ్యులు వల్లూరి వెంకటరామయ్య, నాదెళ్ల రాఘవ, గుంటూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సత్యదేవుని వ్రతాలు

సంతపేట సాయిబాబా మందిరంలో వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కార్తిక మాసం చిలుక ఏకాదశి సందర్భంగా శనివారం.. కొత్తపట్నం బస్టాండ్ కూడలిలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం, సంతపేట సాయిబాబా మందిరంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు కలశస్థాపనతో అంకురార్పణ చేసి శాస్త్రోక్తంగా వ్రతాలు చేయించారు. పెద్ద సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు. అన్న ప్రసాదం అందజేశారు. ఆలయ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఓం ఆధ్యాత్మికం

భక్తిశ్రద్ధలతో మల్లవరం గిరి ప్రదక్షిణ

గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మల్లవరంలోని శ్రీవారి క్షేత్రం గోవిందనామ స్మరణతో మారుమోగింది. చిలుక ఏకాదశి సందర్భంగా శ్రీవారి వనం కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గిరి ప్రదక్షిణలో వందలాదిగా భక్తులు పాల్గొన్నారు. గోవింద నామ బృందం సభ్యులు బోయపాటి సుబ్బారావు, కనపర్తి శారద ఆధ్వర్యంలో స్వామి నామం జపిస్తూ భక్తులు ముందుకు సాగారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నెలా ఏకాదశి రోజున గిరిప్రదక్షిణ ఉంటుందని అందరూ పాల్గొనవచ్చని వనం అధ్యక్ష కార్యదర్శులు మార్నేని కృష్ణారావు, బోయపాటి రవి తెలిపారు. సభ్యులు మన్నం శ్రీనివాస్, బసవయ్య, ఆళ్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

5న శ్రీగిరిలో కలశాభిషేకం

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీగిరి వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ నెల 4, 5 తేదీల్లో కార్తిక మాస ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తల మండలి ఛైరపర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి తెలిపారు. 4న సాయంత్రం అంకురార్పణ, ఉక్తహోమం, 5న ఉదయం కుంభపూజ, పూర్ణాహుతి, 9.30 గంటలకు శ్రీవారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం, సాయంత్రం ఆరు గంటలకు కార్తిక దీపోత్సవం ఉంటాయని వివరించారు. భక్తులంతా పాల్గొని వేడుకను విజయవంతం చేయాలని కోరారు.

మాలధారులకు భిక్ష ప్రారంభం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: త్రిపురాంతకస్వామి దేవాలయంలో మాలధారణ భక్తులకు శనివారం నుంచి అన్న ప్రసాద వితరణ ప్రారంభమైంది. 41 రోజుల పాటు ఇది కొనసాగుతుందని గురుస్వామి కొత్తపల్లి శ్రీనివాసరావు తెలిపారు. దాతల సహకారంతో చేపడుతున్న కార్యక్రమాన్ని అయ్యప్ప, భవానీ, శివ తదితర మాలధారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ, భక్తులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారులు, విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణతోనే జీవకోటి మనుగడ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జీజీహెచ్ వైద్య కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్, ఇండియన్ కౌన్సిల్ మెడికల్ రీసెర్చి విభాగాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ బి.శిరీషాదేవి మాట్లాడుతూ... పర్యావరణం, ఆరోగ్యం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలని తెలిపారు. మానవాళి, జంతు, జీవకోటి మనుగడ దీని పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ర్యాలీలో వైద్య, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. జంతువులను ప్రేమించండి, పర్యావరణాన్ని కాపాడండి, ప్లాస్టిక్ వినియోగం తగ్గించండంటూ నినాదాలు చేశారు. డాక్టర్ బి.తిరుమలరావు, వివిధ విభాగాల ఆచార్యులు, సహాయ ఆచార్యులు కె.భాస్కర్, వినీల ప్రియాంక, దివ్య, స్పందన, అశ్విన్ పాల్గొన్నారు.

సందడిగా విద్యార్థుల పోటీలు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఏపీ గురుకులంలో నియోజకవర్గ స్థాయిలో శనివారం నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు సందడిగా సాగాయి. ఎంపికైన వారు 24, 25, 26 తేదీల్లో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గననున్నారు. సంతనూతలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని **నాగప్రియాంక** క్విజ్, వ్యాసరచనలో ప్రతిభచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఆమెను ఉపాధ్యాయులు అభినందించారు. న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు సామంతుల సుబ్బారావు, జీవి సుబ్బారావు వ్యవహరించారు. గురుకులం ప్రిన్సిపల్ అనంతయ్య, సీఆర్పీలు పాల్గొన్నారు.

కారుమంచి పునరుద్ధరణకు అడుగులు

చీమకుర్తి శివారు గ్రానైట్ గనుల ప్రాంతంలో కూలిపోయిన కారుమంచి మేజర్ కాలువ కట్ట పునరుద్ధరణ విషయంలో కదలిక వచ్చింది. ఇక్కడి సాంకేతిక అంశాలు పరిశీలించి నివేదిక ఇవ్వాలని జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ఐఐటీ చెన్నై వారిని కోరిన నేపథ్యంలో... నాలుగు రోజుల క్రితం వారు వచ్చి స్థానిక పరిస్థితులను అధ్యయనం చేశారు. **- న్యూస్‌టుడే - చీమకుర్తి**

• కాలువను పరిశీలించిన ఐఐటీ చెన్నై బృందం

కూలిన కట్ట ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఐఐటీ చెన్నై ప్రతినిధులు, స్థానిక అధికారులు

గత ప్రభుత్వ నిర్లక్ష్యం...

కాలువను ఆనుకొని తవ్వకాలు చేపడుతున్న మధుకాన్ గ్రానైట్స్ ప్రాంతంలో కట్ట కోతకు గురై క్వారీలోకి పడిపోయింది. 2022 జనవరిలో ఈ ఘటన చోటుచేసుకున్నా పునరుద్ధరణ దిశగా నాటి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. దిగువ రైతుల ఆందోళనతో ప్రత్యామ్నాయంగా చిన్న కాలువ తవ్వినా పెద్దగా ప్రయోజనం లేకపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించి డీఎంఎఫ్ నిధులు రూ.2.60 కోట్లు మంజూరు చేసింది. సాంకేతిక పరమైన అనుమతుల కోసం ఒంగోలు ఎస్ఈ కార్యాలయం నుంచి గుంటూరు సీఈ కార్యాలయానికి ప్రతిపాదనలు వెళ్లినా అనుమతుల్లో జాప్యం చోటుచేసుకుంది. కట్టను ఆనుకొని క్వారీయింగ్ చేస్తున్న మధుకాన్ సంస్థ వారు... వేరే ప్రాంతంలో భూమి చూపితే నూతనంగా కాలువ నిర్మిస్తామని లేఖ రాసిన నేపథ్యంలోనే అనుమతులకు బ్రేకులు పడ్డాయన్న విమర్శలు వెల్లువెత్తాయి.

నివేదిక ఆధారంగా కార్యాచరణ...

ఈ విషయమై **'కారుమంచి... రైతులకేదీ మంచి!'** శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. సదరు కథనాన్ని కె.వి.పాలేనికి చెందిన ప్రవాస భారతీయుడు నల్లూరి వెంకటేశయ్య సీఎం పేషీకి పంపడం... వారు వివరాలు కోరడంతో యంత్రాంగంలో కదలిక వచ్చింది. మరోవైపు ఆయకట్టు రైతులూ కలెక్టరేట్ వద్ద ధర్నా చేయడంతో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఎస్ఈ కార్యాలయానికి ఆదేశాలు వచ్చాయి. ఆ మేరకు జలవనరుల శాఖ అధికారులు, రెవెన్యూ సర్వే విభాగం వారు ముందుగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి వివరాలు సిద్ధం చేశారు. ఉన్నతాధికారుల విజ్ఞప్తి మేరకు ఐఐటీ చెన్నైకి చెందిన నిపుణులు నాయుడు, నగేష్ నాలుగు రోజుల క్రితం కూలిన కట్ట ప్రాంతాన్ని పరిశీలించారు. వీరు ఇంకా నివేదిక అందజేయాల్సి ఉంది. దీని ఆధారంగా తదుపరి పనులు చేపట్టే అవకాశం ఉంది.

545 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎస్సై రజియా సుల్తానా శనివారం తెల్లవారుజామున పట్టుకొన్నారు. చీరాల వైపు నుంచి నాలుగు లారీల్లో బియ్యం తరలిస్తున్నారన్న సమాచారంతో 216వ జాతీయ రహదారిపై సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. మొత్తం నాలుగు వాహనాల్లో తరలిస్తున్న 545 బస్తాల బియ్యం పట్టుకున్నారు. సరకుతో సహా లారీలను జప్తు చేసి ఎఫ్‌సీఐ గోదాముకు తరలించారు. చోదకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జప్తు చేసిన బియ్యం వాహనాలతో ఎస్సై రజియా సుల్తానా, సిబ్బంది

స్త్రీశక్తితో ఆర్టీసీ మరింత బలోపేతం

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: స్త్రీశక్తి పథకంతో ప్రకాశం రీజియన్ పరిధిలో ఆర్టీసీ బలోపేతం కావడంతో పాటు సంస్థకు నష్టాలు తగ్గాయని జిల్లా ప్రజా రవాణాధికారి జి.సత్యనారాయణ తెలిపారు. ఆర్ఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరంలో రీజియన్‌కు రూ.18 కోట్ల నష్టం వాటిల్లిందని... ఈ ఏడాది రూ.10 కోట్లు తగ్గి రూ.8 కోట్లకు పరిమితమైందని వెల్లడించారు. స్త్రీ శక్తి పథకం కారణంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రోజూ 68 లక్షల ప్రయాణాలు చేస్తున్నారని తెలిపారు. తద్వారా రూ.38 కోట్లకు పైగా రాయితీని ప్రభుత్వం అందించిందన్నారు. ఉద్యోగోన్నతులకు ప్రభుత్వం అంగీకరించడం వల్ల రీజియన్‌లో 400 మందికి పైగా సిబ్బందికి ప్రయోజనం చేకూరిందన్నారు.

ఈలపాట ఆనందరావు కన్నుమూత

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఈలపాట కళాకారుడు రాయపాటి ఆనందరావు (77) శనివారం కన్నుమూశారు. సంజయ్‌గాంధీ నగర్‌కు చెందిన ఆయన... ఏకధాటిగా మూడు గంటల పాటు ఈలపాటతో అలరిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఐసీఈడీఎస్ విభాగంలో అటెండర్‌గా ఉద్యోగ విరమణ చేశారు. పలువురు ప్రజా సంఘాల నాయకులు సంతాపం తెలిపారు. ఆయన కుమారుడు, విద్యార్థి ఐకాస రాష్ట్ర అధ్యక్షుడైన జగదీష్‌ను పరామర్శించారు.

మావేలే.. మావేలే.. విజయాలు మావేలే! ...6

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

పేరుకు పూర్తి.. తీరని దాహార్తి

జేజేఎం పనులను వెన్నాడుతున్న వైకాపా ప్రభుత్వ పాపాలు

వలేటివారిపాలెంలో జల్‌జీవన్ మిషన్(జేజేఎం) నిధులు సుమారు రూ. 60 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు, పైప్ లైన్ల నిర్మాణానికి టెండరు పిలిచారు. దాన్ని దక్కించుకున్న గుత్తేదారు.. ట్యాంకు నిర్మాణం పూర్తి చేశారు. నాటి వైకాపా ప్రభుత్వం దాదాపు రెండేళ్లపాటు బిల్లులు చెల్లించకపోవడంతో పనులను అర్ధాంతరంగా ఆపేశారు. దాంతో ఎప్పటిలాగే ఆర్.ఆర్. పథకం ద్వారా వచ్చే నీరే దిక్కయింది. ఇటీవల ఈ పథకం మరమ్మతుల నేపథ్యంలో 20 రోజులు నీటిసరఫరా జరగలేదు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

కందుకూరు నియోజకవర్గంలో 2024 ఏప్రిల్ నాటికి 43 పనులు నిధుల సమస్యతో ప్రారంభమే కాలేదు. 'కూటమి' అధికారంలోకి వచ్చాక.. అందులో 20 పనులు అవసరమని ప్రభుత్వం నుంచి అనుమతులు పొందారు. వాటిలో ఆరు పనులకు టెండర్లు పిలవగా.. ఇటీవల ఒక్కటి ప్రారంభమైంది. జేజేఎం పనుల తీరుకు ఇవి అద్దం పడుతున్నాయి.

న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

ఇంటింటికి మంచినీరు అందించాలన్న లక్ష్యంతో కేంద్రం తీసుకొచ్చిన జల్‌జీవన్ మిషన్ పథకానికి గత వైకాపా ప్రభుత్వం తూట్లు పొడిచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టగా- నాటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిధులు ఇవ్వలేదు. ఫలితంగా పలు గ్రామాల్లో అర్ధాంతరంగా నిలిచిపోగా.. పూర్తయినట్లు చెబుతున్న చోట్లా చుక్కనీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

1226 పూర్తి..

జేజేఎం కింద జిల్లాలోని 37 మండలాల్లో 3060 పనులు మంజూరు కాగా- వీటన్నింటిని 2024 మార్చినాటికి పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్‌కు అప్పగించారు. మొదట్లో వేగంగానే జరిగినా.. బిల్లుల చెల్లింపు జరగకపోవడంతో గుత్తేదారులు అర్ధాంతరంగా ఆపేశారు. రాష్ట్ర వాటా నిధులు చెల్లించకపోవడంతో.. బిల్లుల సమస్య ఏర్పడింది. అనేకచోట్ల కనీసం పనులను ప్రారంభించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రారంభంకాని 1335 పనులను రద్దు చేసింది. వివిధ దశల్లో ఉన్న 1725ను 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యం విధించారు. వీటిలో ఇప్పటికే 1226 పూర్తయ్యాయని, 282 వివిధ దశల్లో ఉన్నాయని, 217 ప్రారంభం కానివని గుర్తించారు. కాగా పూర్తయినట్లు చూపుతున్న వాటిలో 50 శాతం కూడా వినియోగంలో లేవు. ట్యాంకులు నిర్మించినా పైప్‌లైన్లు, కుళాయి కనెక్షన్లు ఇవ్వకపోవడంతో ప్రజలకు చుక్కనీరు అందడం లేదు. మరోవైపు వాటర్ గ్రిడ్ పనులపై ఆశలు పెట్టుకున్నారు. సోమశిల, కండలేరు నుంచి నీటిని సరఫరా చేయాలని నిర్ణయించినా.. ఇందుకు సంబంధించి ఇంకా తుది డ్రాఫ్ట్ ఖరారు కాలేదని సమాచారం.

వలేటివారి పాలెంలో నిలిచిపోయిన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం

చెల్లింపులు జరుగుతున్నాయి

ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రూ. 20 కోట్ల బిల్లులు చెల్లించారు. మరో రూ. 34 కోట్లు చెల్లించేందుకు సిద్ధం చేశారు. 2026 మార్చి నాటికి పూర్తి చేయాలన్నది లక్ష్యం. టెండర్ పూర్తయినవి త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

– జి.రెడ్డయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ

నా ఉనికి మా అమ్మ.. లాలించ రావమ్మా!

అమ్మ అపురూప ముద్దుతో లోకాన్ని చూడాల్సిన శిశువు
నాన్న ఆత్మీయ స్పర్శతో.. అనుబంధాల ఒడిలో ఓలలాడాల్సిన పసికందు

ముక్కు పచ్చలారకుండానే
ముళ్ల పొదల్లో అనాథగా మారింది!

చురుక్కుమనే సూర్యుడి ఎండ
లేలేత చర్మాన్ని చీరుస్తున్న ముళ్లు

భావాలే తెలియని..
బాధనే తెలుపలేని..
నిస్సహాయ స్థితిలో..

గుక్క తిప్పుకోలేని ఏడుపుతోనే
తన ఉనికిని ఈ లోకానికి చాటింది.

కోవూరు జాతీయ రహదారి పక్కన.. సాయిబాబా గుడి సమీపంలో.. ఆర్టీసీ బస్టాండ్ వెనుక ముళ్ల పొదల్లో శనివారం ఉదయం ఓ నవజాత శిశువు ఏడుపు వినిపించింది. ఆ సమయంలో అటుగా వెళుతున్న ఓ లారీ డ్రైవరు గుర్తించారు. దగ్గరకెళ్లి చూస్తే ముక్కు పచ్చలారని పసికందు. వెంటనే స్థానికులకు, పోలీసులకు సమాచారమిచ్చారు. సీఐ సుధాకర్‌రెడ్డి అక్కడికి చేరుకుని శిశువును స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు ఆరోగ్యం నిలకడగా ఉందని తెలపడంతో నెల్లూరుకు తీసుకువెళ్లారు. ఐసీడీఎస్ సీడీపీవో శారద, డీసీపీవో సురేష్ ఆసుపత్రికి చేరుకుని పాప ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో కాన్పు కాగానే.. తీసుకొచ్చి పడేసి ఉంటారని వైద్యులు భావిస్తున్నారు. శిక్షణ ఎస్సై అనూష శిశువుకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు.

కోవూరు ఆసుపత్రిలో పసికందును చూస్తున్న మహిళా అధికారిణులు

– న్యూస్‌టుడే, కోవూరు

(c) eenadu

మావేలే.. మావేలే.. విజయాలు మావేలే!

సింహపురి వనితల క్రికెట్ పయనం

న్యూస్‌టుడే, నెల్లూరు(క్రీడా విభాగం), లింగసముద్రం: మహిళల వరల్డ్ కప్ సెమీ ఫైనల్స్‌లో మన జట్టు అద్భుతమే చేసింది. ఆస్ట్రేలియాను మట్టి కరిపించిన ఆ మ్యాచ్‌తో అమ్మాయిల క్రికెట్ క్రేజ్ అమాంతం పెరిగింది. నేడు దక్షిణాఫ్రికా జట్టుతో ఫైనల్స్‌లో తలపడనుంది. ఈ నేపథ్యంలో కప్ మనదే కావాలన్న ఆకాంక్షతో పాటు జిల్లాలోని మహిళా క్రికెటర్ల ప్రతిభపైనా ఆసక్తికర చర్చ నడుస్తోంది. అందుకు అనుగుణంగానే సుహానా, జెస్సికా, సజ్జా సాయిలక్ష్మి రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ భళా అనిపించుకుంటున్నారు. వారి క్రీడా ప్రస్థానంపై కథనం.

ఏడో తరగతి నుంచే...

సుహానాకు చిన్నతనం నుంచే క్రికెట్ అంటే ఇష్టం. తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడవడంతో ఏడో తరగతి నుంచే ఆటపై దృష్టిపెట్టారు. ప్రస్తుతం డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న ఈమె- 2018లో జిల్లా స్థాయి తొలిపోటీ ఆడారు. 2018లో సౌత్ జోన్ పోటీల్లో పాల్గొన్నారు. 2020-21లో మహారాష్ట్ర రాయ్‌పూర్‌లో జరిగిన అండర్-15 రాష్ట్రస్థాయి పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచారు. 2024లో అండర్-19 ట్వంటీ-ట్వంటీ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. 2025లో మంగళగిరిలో జరిగిన సీనియర్స్ మహిళల పోటీల్లోనూ భళా అనిపించుకున్నారు. ఇప్పటి వరకు ఆడిన మ్యాచ్‌ల్లో అత్యధికం 155 పరుగులు చేశారు.

హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ

ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన కె.జెస్సికా.. 2017లో క్రికెట్‌లో ప్రవేశం పొందారు. తల్లిదండ్రులు సుకుమార్, వాణిలు ఆమె అభిరుచికి తగినట్లు శిక్షణ ఇప్పించారు. మెలకువలు ఒడిసిపట్టిన ఆమె- అండర్-15 రాష్ట్రస్థాయి పోటీలు వరుసగా రెండేళ్లు ఆడారు. కోల్‌కతాలో జరిగిన అండర్-19, అనంతరం విజయనగరంలో జరిగిన సెమీ ఫైనల్స్‌లో చక్కటి ఆటతీరు కనబరిచారు. గత ఏడాది జరిగిన అండర్-19 సీనియర్స్ పోటీల్లో 102 పరుగులతో నాటౌట్‌గా నిలిచి.. ఔరా అనిపించుకున్నారు. ఇప్పటి వరకు అయిదు సార్లు ఉమెన్ ఆఫ్ ది మ్యాచ్‌లు సొంతం చేసుకోవడంతో పాటు 2023 నుంచి ఇప్పటి వరకు వరుసగా మూడుసార్లు ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో స్థానం సాధించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు.

గాయమైనా.. వెనుకాడలేదు

సజ్జా సాయిలక్ష్మి.. తిరుపతిలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఈ క్రీడాకారిణి.. తన అభిరుచికి తగినట్లు చిన్నప్పటి నుంచే క్రికెట్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. 7వ తరగతిలోనే మెలకువలు ఒడిసిపట్టారు. అండర్-16 విభాగంలో మూడుసార్లు రాష్ట్ర స్థాయి జట్టుకు ప్రాతినిధ్యం వహించడంతోపాటు ఒక మ్యాచ్‌కు కెప్టెన్సీ చేశారు. అండర్-19 విభాగంలో జైపూర్, రాజ్‌కోట్, ముంబయిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. రాజ్‌కోట్‌లో జరిగిన అండర్-19 ట్వంటీ-ట్వంటీ పోటీల్లో ఉత్తమ బౌలర్‌గా కితాబు అందుకున్నారు. బౌలింగ్ శిక్షణ తీసుకుంటుండగా- లోయర్ బ్యాక్‌కు గాయమైనా వెనుకాడలేదు. బ్యాటింగ్‌పైనా శ్రద్ధ వహించారు. ప్రస్తుతం ఆల్ రౌండర్‌గా వ్యవహరిస్తున్నారు. 2019లో గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అయిదు వికెట్లు తీసి రికార్డు సాధించగా, జిల్లా స్థాయి పోటీల్లో 154 పరుగులు చేసి గుర్తింపు తెచ్చుకున్నారు.

సీట్లు సరే... భర్తీ ఏదీ?

వీఎస్‌యూలో మిగిలిపోతున్న వైనం

పూర్తిస్థాయిలో మౌలిక వసతులు.. ఆచార్యులు.. విద్యార్థులకు వసతిగృహాలు.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులు.. విస్తృత పరిశోధనలు.. ప్రత్యేక నైపుణ్య శిక్షణలు.. వెరసి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం(వీఎస్‌యూ) న్యాక్ ఏ గ్రేడ్ సాధించింది. అయినప్పటికీ ఆశించిన మేర విద్యార్థుల చేరిక ఉండటం లేదు. మొత్తం సీట్లలో 40 శాతం కూడా భర్తీ కాలేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే విశ్వవిద్యాలయంలో కొన్ని కోర్సులు తొలగించాల్సిన ప్రమాదం తప్పదన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

వెంకటాచలం, న్యూస్‌టుడే

వీఎస్‌యూ కళాశాలలో ఆంగ్లం, వ్యాయామ విద్య, మెరైన్ బయాలజీ, మైక్రో బయాలజీ, ఫుడ్ టెక్నాలజీ, బయో టెక్నాలజీ, పొలిటికల్ సైన్స్, సోషల్ వర్క్, తెలుగు, స్టాటిస్టిక్స్, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎంబీఏ, ఎంసీఏ తదితర 19 కోర్సులు నిర్వహిస్తున్నారు. వీటిల్లో 854 సీట్లు అందుబాటులో ఉండగా- ప్రస్తుతం 306 మాత్రమే భర్తీ అయ్యాయి. అంటే.. సుమారు 60 సీట్లు అలాగే ఉండటం గమనార్హం.

పీజీ కోర్సులు	19
మొత్తం సీట్లు	854
భర్తీ అయినవి	306
డిగ్రీ కోర్సులు	7
మొత్తం సీట్లు	341
భర్తీ అయినవి	134

ఆర్ట్స్ గ్రూపులపై అనాసక్తి

తొలినాళ్లలో ఆర్ట్స్ గ్రూపులకు గిరాకీ ఉండగా- క్రమంగా సైన్స్ గ్రూపులకు ఆదరణ పెరిగింది. ప్రస్తుతం ఎక్కువగా భర్తీ అయింది వీటిల్లోనే.. 19 కోర్సుల్లో.. ఎంబీఏ, ఎంసీఏతో పాటు మైక్రో బయాలజీ, బయోటెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగాల్లో మాత్రమే సగానికిపైగా భర్తీ అయ్యాయి. ఒక్కో విభాగంలో 39 నుంచి 50 సీట్ల వరకు ఉండగా.. ఆంగ్లం, తెలుగు, పొలిటికల్ సైన్స్, ఎం.కాం., వ్యాయామ విద్య, స్టాటిస్టిక్స్ విభాగాల్లో 2 నుంచి 5 లోపు మాత్రమే భర్తీ అయ్యాయి. మిగిలిన విభాగాల్లోనూ 20 శాతానికి లోపే చేరారు.

డిగ్రీలోనూ అంతే..

ప్రస్తుతం డిగ్రీ హానర్స్ కోర్సులైన బీఎస్సీ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, బీకాం కంప్యూటర్స్, బీఏ పొలిటికల్ సైన్స్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ కోర్సులు మొత్తం ఏడు నిర్వహిస్తుండగా.. బీకాం కంప్యూటర్స్‌లో 66కు 64, స్టాటిస్టిక్స్‌లో 55కు 48 మంది చేరారు. మిగిలిన వాటిలో పది మంది లోపే చేరారు. పీజీ, డిగ్రీల్లోని రెండు విభాగాల్లో ఒక్కరు కూడా చేరలేదు. ఈ మొత్తం పరిస్థితులు ఇటు ఆచార్యులు, అధ్యాపకులు, అటు విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

పాల వ్యాపారి ఖాతా.. బంగారం వ్యాపారి తీత

రూ.15కోట్ల మేర లావాదేవీలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆయనో పోస్టల్ ఏజెంట్.. బంగారం వ్యాపారంపై పట్టు ఉంది. పాల వ్యాపారం చేసే వ్యక్తితో ఏర్పడిన పరిచయం బాగా ఉపయోగపడింది. అతనితో బ్యాంకు ఖాతా తెరిపించి సదరు వ్యక్తి ఖాతాలో లావాదేవీలు చేశారు. అనుమానం వచ్చిన బ్యాంకు అధికారులు ఖాతాను నిలిపారు. ఈ ఘటన కందుకూరు పట్టణంలో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. పట్టణానికి చెందిన జి.రమణయ్య పాల వ్యాపారం చేస్తారు. ఆయనకు పోస్టల్ ఏజెంట్‌గా ఉన్న సాంబశివరావుతో కొన్నాళ్లుగా పరిచయం ఉంది. దీంతో రమణయ్య ఆధార్, పాన్ వివరాలతో ఓ ప్రభుత్వ బ్యాంకులో అకౌంట్ తెరిచారు. సాంబశివరావు బంగారం వ్యాపారం చేస్తూ దాని ద్వారా లావాదేవీలు చేసేవారు. ఏడాదిలో సుమారు రూ.15కోట్ల ట్రాన్సాక్షన్ చేసినట్లు బ్యాంకు అధికారులు గుర్తించి సదరు ఖాతాదారుడిని పిలిచి మాట్లాడారు. సంబంధిత లావాదేవీలకు జీఎస్టీ రిటర్న్స్, కొనుగోలు రిటర్న్స్ చూపించాలని కోరగా సదరు వ్యక్తులు చూపించలేదు. దీంతో ఖాతాలో ఉన్న రూ.6లక్షలు నగదును పోను ఖాతాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు.

ఎవరీ బంగారు?

వైకాపా హయాంలో డీజీపీ కార్యాలయం వద్ద కలిశానన్న ఫిర్యాది..

పోలీసు శాఖలో ఉద్యోగా? అరుణ నియమించుకున్న ఏజెంటా?

జైలులో ఉన్నా.. ఓ ఎస్సై ద్వారా సమాచారం వస్తుందని బెదిరింపు

ఈనాడు - అమరావతి

“వైకాపా హయాంలో పోలీసు శాఖలో తిష్ట వేసి అనేక వ్యవహారాలు చక్కబెట్టుకున్న నిడిగుంట అరుణ అరాచకాలు విజయవాడలోనూ సాగాయి. ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యవహారంలో సూర్యారావుపేట స్టేషన్‌లో రమేష్‌బాబు అనే వృద్ధుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈమెపై కేసు నమోదు చేశారు. శుక్రవారం పీటీ వారెంట్‌పై నిందితురాలిని విజయవాడలోని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో తిరిగి నెల్లూరు కారాగారానికి తరలించారు.”

“ఈమె చేతిలో మోసపోయిన పలువురు బాధితులు ఉన్నారని భావిస్తున్నారు. ప్రస్తుతానికి ఒక్కరే ఫిర్యాదు చేశారు. 2021లో తాను డీజీపీ కార్యాలయం బయట బంగారు అలియాస్ రజనీకాంత్‌ను కలిసి.. తెలిసిన వారికి ఉద్యోగాలు కావాలని అడిగినట్లు ఫిర్యాదుదారుడు చెబుతున్నారు. బంగారు అనే వ్యక్తి పోలీసు శాఖలో ఉద్యోగా? లేక అప్పట్లో డీజీపీ కార్యాలయంలో అరుణ ఏర్పాటు చేసుకున్న వ్యక్తా? అనేది బయటకు రాలేదు. ఈ కేసుపై పోలీసులు గోప్యత పాటిస్తున్నారు. అరుణను కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు రాబట్టే యోచనలో ఉన్నారు.”

జైల్లో ఉన్నా.. మారని తీరు

ప్రస్తుతం అరుణ.. నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంది. అయినా ఆమె వ్యవహార శైలి ఏమాత్రం మారలేదు. విజయవాడలో కోర్టుకు తెచ్చిన సందర్భంలోనూ ఫిర్యాదుదారుడి పట్ల దురుసుగా ప్రవర్తించింది. నేను బయటకు వచ్చాక నీ అంతు చూస్తా.. నిన్ను నాశనం చేస్తా అని విరుచుకుపడింది. తాను జైలులో ఉన్నా.. ఓ ఎస్సై ద్వారా తనకు అన్నీ తెలుస్తుంటాయని హెచ్చరించింది. గూడూరుకు చెందిన బుల్లెట్‌బాబు అలియాస్ ఉదయభాస్కర్‌పై అక్కడ పలు కేసులున్నాయి. ఇతనితో కలసి ఈ కేసులో అరుణ డబ్బులు వసూలు చేసింది.

భయపడి నాలుగున్నరేళ్ల తర్వాత ఫిర్యాదు

ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలకు అరుణ, ఆమె అనుచరుడు బుల్లెట్‌బాబు.. విజయవాడలో విడతల వారీగా రూ.24.50 లక్షలు తీసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పించమని తనను ఆశ్రయించిన వీరులపాడు వారి నుంచి డబ్బు తీసుకుని అరుణ ముఠాకు రమేష్‌బాబు ఇచ్చినట్లు తెలిసింది. వైకాపా హయాంలో నెల్లూరు జిల్లాలో ఆమె హవా నడుస్తుండడంతో రమేష్‌బాబు.. ఆమెకు వ్యతిరేకంగా ఫిర్యాదు ఇచ్చేందుకూ సాహసించలేదు. ఇందుకు వీరి బెదిరింపులే కారణం. రెండేళ్ల కిందట డబ్బులు వెనక్కి ఇవ్వమని అడగడంతో. నెల్లూరు పిలిపించి.. వృద్ధుడిని తీవ్రంగా బెదిరించి పంపారు. ఇటీవల అరుణ అరెస్టు తర్వాత.. నెల్లూరు పోలీసులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఫిర్యాదుదారుడు రమేష్‌బాబు కలిశారు. వారి సూచన మేరకు విజయవాడలో ఫిర్యాదు చేశారు.

వీఓఐపీ ద్వారా కాల్స్....

తాము ఏ నెంబరు నుంచి ఫోన్ చేస్తున్నామో తెలియకుండా ఉండేందుకు అరుణ అనుచరులు ప్రాక్సీ సర్వర్, వీఓఐపీ (వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రొటోకాల్) ద్వారా మాట్లాడేవారు. ఎక్కడా మొబైళ్లను వాడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. డబ్బులు తీసుకునేందుకు ఈ గ్యాంగ్ విజయవాడ వచ్చినప్పుడు రమేష్‌బాబు ఫోన్ తీసుకుని అందులో వివరాలను క్షుణ్ణంగా పరిశీలించేవారు. ఫోన్ రికార్డింగ్ చేస్తున్నారా? ఏమైనా కీలక ఆధారాలు ఉన్నాయా? అని పరిశీలించాకే ఇచ్చేవారు. తీసుకున్న డబ్బులు కానీ, ఉద్యోగాలు కానీ ఇవ్వకపోవడంతో... రూ.24.50 లక్షలు రమేష్‌బాబు వీరులపాడు వారికి అందజేశారు.

సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందుకుంటున్న నెల్లూరు నగరం, కావలి, కందుకూరు కమిషనర్లు నందన్, శ్రావణ్‌కుమార్, అనూష

ఉత్తమ సేవలకు ప్రశంసలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), కావలి, కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో అందించిన ఉత్తమ సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెల్లూరు నగరపాలకసంస్థ, కావలి, కందుకూరు పట్టణ కమిషనర్లు వైవో నందన్, శ్రావణ్‌కుమార్, అనూషను ప్రత్యేకంగా అభినందించారు. శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో 'సైక్లోన్ మొంథా ఫైటర్'గా సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో హోం మంత్రి అనిత తదితరులు పాల్గొన్నారు. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి సౌకర్యాలు కల్పించారు. కాలనీల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటూ.. ఇంజినీరింగ్, పారిశుద్ధ్య అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుని ఎలాంటి నష్టం జరగకుండా సేవలు అందించినందుకు గుర్తింపు లభించింది.

ఇల్లు కట్టిస్తామని.. నిలువ నీడ లేకుండా చేశారయ్యా

ఎమ్మెల్యే సోమిరెడ్డితో సమస్య చెబుతున్న కోనమ్మ

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరుకు చెందిన యాటగిరి కోనమ్మ ఒంటరిగా ఉంటోంది... కుటుంబ సభ్యులు జీవనోపాధికి వేరే ప్రాంతాలకు వెళ్లారు. . ప్రస్తుతం ఆమె ఒక్కరే నివసిస్తున్నారు.. ఉన్న కొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలని గత వైకాపా పాలనలో దరఖాస్తు చేయడంతో మంజూరైంది... సొంతగా నిర్మించుకునే స్థోమత లేక స్థానికంగా ఒక వైకాపా నాయకుడు కట్టిస్తానని ముందుకొచ్చారు.. పునాది వరకు కట్టి వదిలేశారు. ఇంటి నిర్మాణం పూర్తి కాకుండానే బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 70 వేలు తీసుకున్నారు.. దీంతో నిలువ నీడ లేకుండా పోయిందని సదరు వృద్ధురాలు.. పింఛన్ల పంపిణీకి శనివారం ఇంటికొచ్చిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎదుట వాపోయింది. ఎమ్మెల్యే ఒక్కసారిగా అధికారులు, స్థానిక తెదేపా నాయకులపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే నగదు తిరిగి ఇప్పించాలని లేకుంటే కేసు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. నిరుపేదల సొమ్ములు తీసుకోవడం పాపమనిపించలేదా అని ఆగ్రహం వెలిబుచ్చారు.

పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

నెల్లూరు(కలెక్టరేట్), మర్రిపాడు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ పండగ వాతావరణంలో నిర్వహించారు. శనివారం ఉదయం ఏడు గంటల నుంచి సచివాలయాల ఉద్యోగులు, నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదును అందించారు. జిల్లా వ్యాప్తంగా 3,04,749 మందికి గాను మొదటి రోజు 2,84,214 మందికి అందజేశారు. మరో 20,535 మందికి పింఛను నగదును పంపిణీ చేయాల్సి ఉంది. కలెక్టర్ హిమాన్షు శుక్లా మర్రిపాడు మండలం డీసీపల్లిలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా కలుగుతోందని తెలిపారు. మొంథా తుపాను సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జిల్లా యంత్రాంగం సమర్థంగా పనిచేసిందంటూ ప్రశంసించారు. డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి బుచ్చిరెడ్డిపాలెం మండలం దామరమడుగులో లబ్ధిదారులకు పింఛను నగదు అందించారు.

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

నిర్వహణ లోపించి.. గేటు మొరాయించి

సంగం, న్యూస్‌టుడే: సంగం బ్యారేజీని ప్రారంభించి పట్టుమని నాలుగేళ్లు కాలేదు. నిర్వహణ లేకపోవడంతో గేట్లు మొరాయిస్తున్నాయి. ప్రస్తుతం 13వ నంబరు గేటు నియంత్రణ కోల్పోయింది. పెన్నానదికి వరద ప్రవాహం ఉద్ధృతంగా సాగుతున్న వేళ ఈ పరిణామం ఆందోళనకరంగా కనిపిస్తోంది. కొద్దిరోజుల క్రితం సాంకేతిక లోపంతో 28వ నంబరు గేటు కూడా కిందకు దిగింది. ఇదే దుస్థితి మరికొన్ని గేట్ల వద్ద ఉంది.

పడవను తొలగించేందుకు

బ్యారేజీకి 79 గేట్లు ఉన్నాయి. 12.5 నుంచి 18.5 టన్నుల బరువుతో ఉండే వీటిని విద్యుత్తు శక్తితో నియంత్రించాల్సి ఉంది. కాగా ఇటీవల వరద ప్రవాహానికి కొట్టుకు వచ్చి బ్యారేజీకి ఎగువ భాగంలో ఇరుక్కున్న పడవను తొలగించేందుకు పలుసార్లు గేట్లను నియంత్రించారు. ఆ సందర్భంలో 13వ నంబరు గేటు మొరాయించింది. కిందకు దిగేటప్పుడు స్తంభానికున్న గోడను రాచుకుంటూ ఆగింది.

హడావుడిగా..

2022లో బ్యారేజీని ప్రారంభించేందుకు హడావుడిగా గేట్లను ఏర్పాటు చేశారు. ఒక్కసారి కూడా పూర్తిస్థాయిలో వాటి పనితీరును పరీక్షించలేదు. దాంతో నీటిని విడుదల చేసినప్పుడు నియంత్రణలో సమస్యలు ఎదురవుతున్నాయి. సాంకేతిక సిబ్బంది నియామకం లేకపోవడంతో గ్రీజు పెట్టడం, ఆయిల్ వేయడంలో నిర్లక్ష్యం జరుగుతోంది. తెలుగుగంగ.. ఈఈ మేకల అనీల్‌కుమార్‌రెడ్డితో మాట్లాడగా.. 13వ నంబరుగేటు వద్ద స్టాప్‌లాగ్ గేటు అడ్డుగా పెడతామన్నారు. గుత్తేదారుడితో మరమ్మతులు చేయిస్తామన్నారు.

ఓ వైపు ఒరిగిన 13వ నంబరు గేటు

ఆత్మకూరు నుంచి అరుణాచలంకు ప్రత్యేక బస్సు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా నవంబరు 4వ తేదీ ఉదయం 8 గంటలకు ఆత్మకూరు నుంచి అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ శివకేశవ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సిరిపురం గోల్డెన్ టెంపుల్, అరుణాచలం గిరి ప్రదర్శన, దర్శనానికి ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



“యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువ గలది”

18వ వర్ధంతి

ఉత్తమ ఉపాధ్యాయునిగా, అలుపెరగని సుహృద్భావ స్నేహశీలిగా, సంఘ కాపరుల శ్రేయోభిలాషిగా సమాజ సేవయే దేవుని సేవగా నడిచిన మీరు పరలోకమునకు అరుదెంచి 18 సంవత్సరాలు గడిచినా మరువలేని మీ జ్ఞాపకాలను తలచుకుంటూ...

కీ॥శే॥ కల్లూరు ఆనందం గారు
M.A., B.Ed., H.M. Ex. G.C.Member
సింగపేట, అల్లూరు (మండలం)
మరణం: 02-11-2007

మీ భార్య
కల్లూరు విమలమ్మ

పురపాలక పరిపాలన శాఖ - ఆత్మకూరు పురపాలక సంఘము
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం.337/A1/2019 తేదీ: 31-10-2025

బహిరంగ వేలం ప్రకటన (2వ పిలుపు)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పురపాలక సంఘమునకు చెందిన పురపాలక సంఘ షాపులు చికెన్ / మత్స్య / కూరగాయల మార్కెట్టులోని షాపురూములు / శ్రీ YSR మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ రూములకు లీజుకు ఇచ్చుటకు తేది: 11-11-2025న ఉదయం 11.00 గంటలకు పురపాలక సంఘము నందు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. సాల్వెన్సీ, ధరావతు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళల యందు రెవెన్యూ విభాగం నందు సంప్రదించవలెను.

ముఖ్య గమనిక: 1. వేలం జరుగు తేదిన ప్రభుత్వము వారు అనివార్య కారణముల వలన సెలవు దినముగా ప్రకటించినచో మరుసటి కార్యాలయము పనిచేయు దినమున బహిరంగ వేలం నిర్వహించబడును.
2. వేలంను పాక్షికముగా గాని పూర్తిగా కాని వాయిదా వేయుటకు కమీషనరు గారికి / కౌన్సిల్ వారికి అధికారము కలదు.

సం/- కమీషనరు, ఆత్మకూరు పురపాలక సంఘము,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

వాట్సప్ గ్రూపు అడ్మిన్లకు నోటీసులు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ వాట్సప్ గ్రూపుల అడ్మిన్లకు పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల దుర్వినియోగాన్ని నివారించేందుకు, శాంతి భద్రతలను కాపాడేందుకు బీఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 168 ప్రకారం సూచనలను పాటించాలని అందులో పేర్కొన్నారు. అడ్మిన్లు, గ్రూపు పేరు, మొబైల్ నంబర్లు, సభ్యుల సంఖ్య, గ్రూపు ఏర్పాటు ఉద్దేశం తదితర వివరాలను పోలీసు స్టేషన్లలో అందజేయాలన్నారు. గ్రూపులో షేర్ చేసిన పోస్టులు లేదా సమాచారం వల్ల కలిగే పరిణామాలకు అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులో స్పష్టం చేశారు.

అమరజీవి త్యాగం మహోన్నతం

వెంకటాచలం, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు తెలిపారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం విశ్వవిద్యాలయంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి, చిత్రపటానికి వీసీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ సునీత, ఎన్ఎస్ఎస్ అధికారి ఉదయ్ శంకర్ పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ, ఆచార్యులు

కార్మికులకు పని అప్పగిస్తూ హాజరు వేస్తున్న సిబ్బంది

ఉపాధిలో నిధుల మేత!

వెలుగు చూస్తున్న అక్రమాలు
192 మందిపై చర్యలు

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

వలసలు నివారించి కూలీలకు ఉపాధి చూపాలనే లక్ష్యంతో చేపట్టిన ఉపాధి హామీ పథకంలో అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. నిధులు అవినీతిపరుల జేబుల్లోకి చేరుతున్నాయి. గత వైకాపా పాలనలో సాగిన దోపిడీని వెలుగులోకి తెచ్చేందుకు జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు ప్రయత్నిస్తున్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సాగుతున్న అవినీతి లీలలపై రాష్ట్ర స్థాయి అధికారులు స్వయంగా జోక్యం చేసుకునే స్థితికి చేరుకుంది. నిధుల దుర్వినియోగంపై తొలిసారిగా పోలీసు కేసు నమోదు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి. ఇటీవల జిల్లా వ్యాప్తంగా వరుస ఘటనలతో రూ.3.61 కోట్ల అవినీతి బయటపడింది. ఈ మొత్తాన్ని తిరిగి వసూలు చేసేందుకు డ్వామా అధికారులు సిద్ధమవుతున్నారు.

అడ్డుకట్ట వేస్తున్నాం..

ఉపాధిలో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నాం. పనులపై పూర్తిగా నిఘా పెడతాం. ప్రతి విషయంలో అప్రమత్తం అవుతాం. ఇంకా వేగంగా చర్యలు తీసుకుంటాం.

– గంగాభవానీ, పీడీ, డ్వామా..

వందల మందిపై వేటు

ఇటీవల కాలంలో అక్రమార్కులపై వేగంగా చర్యలు తీసుకుంటున్నారు. గత వైకాపా పాలనలో ఎలాంటి చర్యలు తీసుకోకపోగా.. ప్రస్తుతం పలువురు ఉద్యోగులపై వేటు పడుతోంది. దాదాపు 192 మందిపై చర్యలు తీసుకున్నారు. ఇంతమంది సిబ్బందిపై చర్యలు తీసుకోవడం గతంలో లేదని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ 192 మందిలో క్షేత్రసహాయకులే 105 మంది ఉండటం గమనార్హం. వీరుకాక టీఏలు, ఈసీలు, ఏపీవోలు, బీఎఫ్‌టీలు 56 మంది ఉన్నారు. మరో 31 మందిని పూర్తిస్థాయిలో ఉద్యోగాల నుంచి తొలగించారు.

ప్రజావేదికలో ఆశ్చర్యపోయే అంశాలు

ఇటీవల జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆశ్చర్యపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. సీతారామపురంలో దాదాపు రూ. 60 లక్షల రికవరీకి జిల్లా అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఇక్కడ ఏపీవో, ఈసీ, టీఏలపై కూడా చర్యలు తీసుకున్నారు. బీనామీల పేరుతో లెక్కలు రాయడం, కొలతల్లో తేడా చూపి దోచుకోవడం ఇలా.. స్వాహాల పర్వం బయటపడింది. అందులో ప్రధానంగా కొండాపురం, పొదలకూరు, రాపూరు, కలువాయి, ఉదయగిరి తదితర మండలాల్లో బయటపడిన అక్రమాలు ఆ శాఖలో చర్చనీయాంశంగా మారాయి. కలువాయి మండలం చిన్నగోపవరం పంచాయతీలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారీ ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఇటీవలకాలంలోనే ఆ సిబ్బందిపై వేటుపడగా.. పోలీసు కేసు కూడా నమోదు చేయాలంటూ స్వయంగా రాష్ట్రస్థాయి అధికారులే జోక్యం చేసుకోవాల్సి వచ్చింది.

పొగాకు వేలం.. రూ. 226 కోట్ల వ్యాపారం

డీసీపల్లి కేంద్రంలో ముగిసిన ప్రక్రియ

మర్రిపాడు, న్యూస్‌టుడే: డీసీపల్లి వేలం కేంద్రంలో శనివారంతో పొగాకు విక్రయాలు ముగిశాయి. ఈ ఏడాది మార్చి 19న కొనుగోళ్లు ప్రారంభమవగా.. ఆద్యంతం ఆశించిన ధరలు దక్కలేదు. దాంతో సాగుదారులు అధిక నష్టం చవిచూడాల్సి వచ్చింది. 2024-25 పంట కాలానికి కేంద్రం పరిధిలో 2081 మంది రైతులు.. 1738 బ్యారన్లలో.. 5861 హెక్టార్లలో 7.47 మి.కిలోలు పండించేందుకు బోర్డు అనుమతిచ్చింది. గత రెండేళ్లుగా మంచి ధరలు ఉండటంతో రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. 11 మి.కిలోల వరకు దిగుబడి వచ్చింది. కానీ, వ్యాపారులు సిండికేట్ కావడం, విక్రయాల్లో జాప్యం తదితరాలతో పొగాకు నాణ్యత, తూకం తగ్గడం సమస్యలతో బ్యారన్‌కు రూ. 1.50 లక్షల వరకు నష్టం వచ్చినట్లు సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ సారి పెట్టుబడులు సైతం పెరిగినట్లు చెబుతున్నారు.

అధిక పంట ఉత్పత్తితో నష్టం..

బోర్డు అనుమతి మేరకే పండించాలి. అధిక ఉత్పత్తితో గిరాకీ తగ్గి నష్టాలు వచ్చే అవకాశం ఉంది. వచ్చే పంట కాలానికి బ్యారన్‌కు 3665 కిలోలే పండించాలని వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలిపారు.

ఇదీ పరిస్థితి

వేలానికి వచ్చిన బేళ్లు	1,21,790
కొనుగోలు	82,995
తిరస్కరణ	38,795
పాల్గొన్న వ్యాపారులు	25 మంది
కొనుగోలు చేసిన పొగాకు	10.27 మి.కి.
మొత్తం విలువ	రూ. 226 కోట్లు

(c) eenadu

కావలి

• కావలి • ఉదయగిరి • కందుకూరు

క్రీడలతో మానసిక ఉల్లాసం

కావలి, న్యూస్‌టుడే: క్రీడలతో శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని ఆర్డీవో ఎం.వంశీ కృష్ణ అన్నారు. శనివారం జవహర్ భారతి క్రీడా ప్రాంగణంలో క్రీడా పోటీలను ప్రారంభించారు. విశ్వోదయ సంస్థల డైరెక్టర్ దొడ్ల వినయకుమార్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కూనం తారెడ్డి, ఆర్.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

బడి బస్సుల్లోనూ అగ్నిమాపక చర్యలుండాలి

కావలి, న్యూస్‌టుడే: పాఠశాల బస్సుల్లోనూ అగ్ని ప్రమాదాలు తలెత్తినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్టీవో మురళీధర్, ఎంవీఐ సుందరరావు అవగాహన కల్పించారు. శనివారం ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులతో సమావేశమయ్యారు. బస్సుల్లో ప్రమాదాలు జరగకుండా నిబంధనలు, నియమాలు పాటించాలన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కలిగిరి: కలిగిరిలో శివాలయ జీర్ణోద్ధరణ కార్యక్రమంలో భాగంగా శనివారం బాలాలయ నిర్మాణానికి దర్శకులు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులు, పెద్దలు మాట్లాడుతూ త్వరగా పనులు పూర్తి చేస్తామన్నారు.

జిల్లా జట్లకు విద్యార్థుల ఎంపిక

ఉలవపాడు, న్యూస్‌టుడే: అండర్ 17 స్కూల్ గేమ్స్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు చేవూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు జనార్దన్ తెలిపారు. అక్టోబరు 29న ఒంగోలులోని డీఆర్ఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. పదో తరగతికి చెందిన వి.మహేష్, పి.రాజేష్‌లు వాలీబాల్, ఎస్.గోపీచంద్ హ్యాండ్‌బాల్ జిల్లా జట్లకు ఎంపిక చేశారన్నారు. పీడీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!
(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు: 70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: కావలి పట్టణం ముసునూరు వద్ద ట్రంక్ రోడ్డు దెబ్బతింది. – వీరయ్య
సమాధానం: త్వరలో చర్యలు తీసుకుంటాం. – సుండల భరత్‌కుమార్‌రెడ్డి, ఏఈ, కావలి
? పట్టణంలోని బాలాజీనగర్‌లో రాత్రివేళల్లో వీధి దీపాలు వెలగటం లేదు. – వెంకటేశ్వర్లు
✓ వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – కరీముల్లా, పంచాయతీ ఈవో – ఉదయగిరి

కూటమిలో వివక్ష తగదు

కావలి: కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యమైనా తమ పట్ల వివక్ష తగదని భాజపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందుకూరి సత్యనారాయణ అన్నారు. శనివారంపట్టణం(సముద్రం)లో తుపాను బాధితులను పరామర్శించారు. ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.

వింజమూరు: ఉదయగిరి తెదేపాలో ఎలాంటి వర్గాలు లేవని అంతా ఒకటేనని మండల తెదేపా కన్వీనర్ గూడా నరసారెడ్డి అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు వెంకటేశ్వర్లు,సుబ్బారెడ్డి,వాసు తదితరులున్నారు.

ఏళ్లుగా ఎదురు చూస్తున్నా.. ఏదీ వంతెన!

వర్షాకాలంలో ఉప్పొంగుతోన్న వాగులు స్తంభిస్తున్న రాకపోకలు

న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

వానొచ్చే.. వరదొచ్చే.. ఏటా అవస్థలు తెచ్చే.. అన్న చందాన కందుకూరు నియోజకవర్గంలో పరిస్థితి ఉంది. భారీ వర్షాలు, తుపానుల సమయంలో గ్రామాల నుంచి మండల కేంద్రాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఏ మార్గంలోనైనా నియోజకవర్గ కేంద్రానికి వెళ్లాలంటే వాగులు అడ్డువస్తున్నాయి. ప్రజలకు ఇక్కట్లు తెచ్చిపెడుతున్నాయి. మొంథా తుపాను సమయంలో ప్రజలు రెండు రోజులు నివాసాలుదాటి ఏటా వెళ్లలేని పరిస్థితులు చవిచూశారు. గత ప్రభుత్వం మన్నేరుపై వంతెన నిర్మాణం చేపడుతున్నామంటూనే ఐదేళ్లు మభ్యపెట్టింది. మన్నేరుపై మూడు ఎత్తు వంతెనలు, ఉప్పుటేరుపై రెండు, ఎర్రవాగు ప్రవహించే మార్గాల్లో మూడు, మోపాడు చెరువు అలుగు వాగుపై చిన్నపాటి ఎత్తువంతెన చొప్పున, రాళ్లవాగుపై వంతెన నిర్మాణం చేపడితే ఎంతటి వర్షాలు వచ్చినా ఇబ్బందులు ఉండవని ఆ మేరకు చర్యలు తీసుకువాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి

- ఉప్పుటేరు వస్తుందంటే గుడ్లూరు ఉసిరిడిపాలెం మధ్యలో రాకపోకలు నిలిచిపోతున్నాయి. చిన్నపావని, పెద్దపావని మధ్యలో ఇదే విధంగా ఉంది.
- రాళ్లపాడు జలాశయం నుంచి మన్నేరుకు నీటిని వదిలితే కేజీటీ రహదారిలో మాచవరం, మన్నేటికోట ఆత్మకూరు మధ్యన ఉలవపాడు మార్గంలో, మాచవరం బద్దిపూడి మార్గాల్లో జనజీవనం స్తంభిస్తోంది.
- చిన్నపాటి వర్షం వచ్చినా ఎర్రవాగు ఉప్పొంగుతూ మారుతోంది. కందుకూరు నుంచి కొండముడుసుపాలెం మీదుగా గుడ్లూరు మండలంలోని లింగసముద్రం మండలంలోని కొన్ని గ్రామాలకు, కందుకూరు మండలంలోని ఐదు గ్రామాలకు వెళ్లాలంటే అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తోంది. కందుకూరు నుంచి ఆనందపురం, చుట్టుగుంట గ్రామాలకు వెళ్లే మార్గాల్లో వాహనాలు నిలిచిపోతున్నాయి.
- రాళ్లవాగు పొంగితే కేజీటీ రహదారిలో ఇబ్బందిగా ఉంటోంది. గుడ్లూరు నుంచి చిన లాటరపి మార్గంలో అలుగు నుంచి వచ్చే నీటితో రాకపోకలు స్తంభిస్తున్నాయి.
- మోపాడు చెరువు నీటిని విడుదల చేస్తే ఎర్రవాగు పక్కనే ఉన్న అలుగువాగు పొంగి ప్రవహిస్తుంది. దీంతో రోడ్డుపైన రెండు అడుగుల మేర నీరు ప్రవహిస్తోంది.

గుడ్లూరు–తెట్టు కేజీటీ రహదారిలో రాళ్లవాగు

మంత్రుల దృష్టికి తీసుకువెళ్తాం
: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

వంతెనల నిర్మాణంపై ఆయాశాఖల మంత్రుల దృష్టికి తీసుకువెళ్తాం. నిర్మాణాలు చేపట్టేందుకు కృషి చేస్తాం. ఇప్పటికే చుట్టుగుంట రోడ్డులో వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. మిగిలిన వాటిపైనే దృష్టిసారిస్తాం. ఇబ్బందులు లేకుండా చూస్తాం.

పరిహారం పెంచాలంటూ నిరసన

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 167బి విస్తరణకు భూముల సేకరణలో ఇస్తామంటున్న పరిహారం క్షేత్రస్థాయిలో ఉన్న ధరలకు పొంతన లేకుండా ఉందని ఓగూరు, పలుకూరు గ్రామాలకు చెందిన రైతులు అన్నారు. శనివారం ఓగూరు సచివాలయం ముందు, జాతీయ రహదారిపై ప్లకార్డులు పట్టుకుని శాంతి యుత నిరసన తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ఎకరా రెండు కోట్లు ఉన్న భూములకు ప్రభుత్వం కేవలం రూ.8.24 లక్షలు ఇస్తామనటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు.

మాలకొండలో అన్నదానానికి రూ.లక్ష వితరణ

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రమైన మాలకొండ జ్వాలా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అన్నదాన వితరణకు కందుకూరుకు చెందిన దంపతులు మామిడాల మాల్యాద్రినాయుడు, లక్ష్మీకాంతమ్మలు రూ.లక్ష అందజేశారు. శనివారం ఆ మొత్తాన్ని ఆలయ ఉప కమిషనర్ చంద్రశేఖర్ అందించారు. కాగా వివిధ రూపాల్లో రూ.10,83,617లు ఆదాయం సమకూరింది. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వామి వారిని దర్శించుకున్నారు.

ఉపకమిషనర్‌కు నగదు అందించిన మాల్యాద్రి నాయుడు దంపతులు

రెవెన్యూ డివిజన్ చేయాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని తాలుకా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఇన్‌ఛార్జి తహసీల్దారు షాజియాకు వినతి పత్రం అందజేశారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

మాలేపాటి కుటుంబానికి తెదేపా అండ

దగదర్తి, న్యూస్‌టుడే: మాలేపాటి కుటుంబ సభ్యులకు తెదేపా అండగా ఉంటుందని రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు ఛైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసుల రెడ్డి అన్నారు. శనివారం మాలేపాటి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు అభినందనలు

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, గౌ॥ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న కావలి మునిసిపల్ కమిషనర్ శ్రీ జి. శ్రావణ్‌కుమార్ గారు

మొంథా తుఫాను సమయములో ఉత్తమ సేవలందించినందులకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న కావలి మునిసిపల్ కమిషనర్ శ్రీ జి. శ్రావణ్‌కుమార్ గారికి మా హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ... అభినందనలతో...

పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది
కావలి మునిసిపాలిటి

గుంతల దారిలో ఇక్కట్లే మరి

సంగం - కలిగిరి ప్రధాన రహదారి పలు చోట్ల ధ్వంసమై అధ్వానంగా ఉంది. గుంతలతో ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ఈ మార్గంలో నిత్యం భారీ లోడు గల ఇసుక లారీలు వెళ్తుండటంతో ఈ పరిస్థితి నెలకొందని వాహన చోదకులు చెబుతున్నారు. పలువురు అదుపుతప్పి గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కలిగిరి

ఆకాశ చంద్ర దీపం

స్థానిక దుర్గాభవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఆకాశంలో చంద్రుడు ఆలయ ధ్వజ స్తంభానికి ఆనుకుని వెలిగే దీపంలా దర్శనమిచ్చాడు. కార్తిక మాసం కావడంతో దేవస్థానంలో ప్రతి రోజూ రాత్రి ఆకాశ దీపోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దృశ్యాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించారు. దీనిని 'న్యూస్‌టుడే' కెమెరాలో బంధించింది. – న్యూస్‌టుడే, దగదర్తి

పొట్టి శ్రీరాములు సేవలు ఎనలేనివి

కావలిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆర్యవైశ్యులు

కావలి, న్యూస్‌టుడే: భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో అమరజీవి పొట్టి శ్రీరాములు కృషి ఎనలేనివని ఆర్యవైశ్య సంఘ కావలి అధ్యక్షులు తటవర్తి రమేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని పెండెం కూడలి వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు, రామకృష్ణ, నాగరాజు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు. **గుడ్లూరు:** ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండు కూడలిలో శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీఐ మంగారావు అన్నారు.. సంఘం బాధ్యులు అమరా మాల్యాద్రి, భాజపా బాధ్యులు ఇన్నమూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వరికుంటపాడు: ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరు గాయపడ్డారు. శనివారం ఈ సంఘటన జడదేవి బస్టాండు కడలి వద్ద 565 జాతీయ రహదారిపై జరిగింది. ఎస్సై రఘునాథ్ వివరాల మేరకు మర్రిపాడు మండలం వెంకటాపురానికి చెందిన నల్లూరి తిరుపతయ్య, కొండమ్మ దంపతులు పామూరు మండలం ఇర్లపాడులో పొలం కౌలుకు తీసుకొని మేకలు మేపుకొంటున్నారు. పెన్షన్ తీసుకునేందుకు స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై బయల్దేరారు. ఆ క్రమంలో బైకుపై వరికుంటపాడుకు చెందిన చిన జాలయ్య వస్తుండగా రెండు వాహనాలు దంపతులకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స పొందుతున్నారు.

రామాలయంలో చోరీ

వరికుంటపాడు: అశోక్‌నగర్ రామాలయంలో గుర్తు తెలియని దుండగులు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో చోరీకి పాల్పడ్డారు. సీతమ్మ తల్లి మెడలోని రెండు తాళిబొట్లుతో పాటు హుండీని ఎత్తుకెళ్లారు. గ్రామస్థులు శనివారం ఆలయం తలుపులు తెరిచినట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.

41 బస్తాల చౌక బియ్యం పట్టివేత

టంగుటూరు: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు వివరాల మేరకు.. టంగుటూరులోని బియ్యాన్ని సేకరించి వ్యానులో కావలికి తరలిస్తున్నారు. తనిఖీ చేయగా.. 50 కేజీల బస్తాలు 41 ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

ఆర్థిక సాయం అందజేత

కొండాపురం: మూత్రపిండాల సమస్యతో ఇబ్బంది పడుతున్న పదర్ల హజరత్తుకు కాకర్ల ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 20 వేలు ఆర్థిక సాయాన్ని తెదేపా నాయకుడు పోలినేని చంద్రబాబు శనివారం అందించారు.

బైపాస్ ఏర్పాటుకు వినతి

కలిగిరి: జాతీయ రహదారి కలిగిరి పట్టణం నుంచి వెళ్తే దుకాణాలన్నీ రోడ్డు విస్తరణలో పోతాయని, బైపాస్ ఏర్పాటు చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని వ్యాపారస్థులు కోరారు. శనివారం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు.

చిత్రాలు గీసి.. ప్రతిభ చాటి

కావలి, కందుకూరు పట్టణాలల్లో పాఠశాల, కళాశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులకు ప్రకృతి అందాలు, పాఠశాల విద్యార్థులకు మీకు ఇష్టమైన పండగ అనే అంశాలపై చిత్రలేఖనం పోటీలు జరగగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ చాటారు. – న్యూస్‌టుడే, కావలి, కందుకూరు పట్టణం

విజేతలకు బహుమతులిస్తున్న శ్రీ ప్రతిభ కళాశాల అధ్యాపకులు

కందుకూరు పట్టణంలోని ఓవీరోడ్డులో ఉన్న శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాలలో పోటీలు నిర్వహించగా.. సీహెచ్.ఎల్.ధృతి, కె.దివ్యసాహితి, వి.కౌశల్య విజేతలుగా నిలిచారు. వీరికి కళాశాల సీఈవో జయప్రకాశ్‌నారాయణ్, ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి ఎన్.శ్రీదేవి బహుమతులు అందజేశారు.

కందుకూరు పట్టణంలోని నాగార్జున జూనియర్ కళాశాలలో నిర్వహించన పోటీలో తోట మనస్వి, డబ్బుగొట్టు పూజిత, నాగిశెట్టి భార్గవినాయుడు గెలుపొందారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసులు, ఏవో సురేష్‌బాబు, అధ్యాపకుడు లక్ష్మీనారాయణ బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులిస్తున్న అధ్యాపకులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళుగోళమ్మపేట ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు

కావలి పట్టణంలోని కళుగోళమ్మపేట పురపాలకోన్నత పాఠశాలలో జరిగిన పోటీలో టీ.అమృతవర్షిణి, బీ.వైష్ణవి, సీహెచ్.కీర్తిలు విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు బహుమతులు ప్రదానం చేశారు.

నిస్సహాయులకు కూటమి ప్రభుత్వం భరోసా

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: సమాజంలో నిస్సహాయలైన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్‌లను పంపిణీ చేస్తూ భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం అయ్యవారిపల్లె పంచాయతీలో లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేశారు.

తుపాను నష్టం వివరాలివ్వండి: ఎమ్మెల్యే

కావలి, న్యూస్‌టుడే: తుపాను వల్ల కలిగిన నష్టాలకు సంబంధించిన నివేదికల తయారీలో సాగునీటి సంఘాల ప్రతినిధులంతా అప్రమత్తంగా వ్యవహరించాలని కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో జలవనరులశాఖ అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు అభినందనలు

AP రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న కందుకూరు మునిసిపల్ కమిషనర్ శ్రీమతి అనూష గారు

తుఫాను సమయములో కందుకూరు మునిసిపాలిటిలో బాధితులకు మొంథా తుఫానులో ఉత్తమ సేవలందించినందులకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ద్వారా ఉత్తమ అవార్డు అందుకున్న కందుకూరు మునిసిపల్ కమిషనర్ శ్రీమతి కె. అనూష గారికి మా హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ...

పురపాలక సంఘ సిబ్బంది - కందుకూరు

కార్తిక ఏకాదశి పూజలు

గుడ్లూరు, బిట్రగుంట, కలిగిరి, న్యూస్‌టుడే: కార్తీక ఏకాదశి సందర్భంగా శనివారం మండలంలోని విష్ణాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడ్లూరు వేణుగోపాలస్వామి, తెట్టు లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో దీపాలు వెలిగించారు. బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట ప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. రాత్రి సహస్ర దీపాలంకరణ మండపంలో స్వామికి శాస్త్రోక్తంగా ఊంజల్‌సేవ జరిగింది. కలిగిరిలోని కొత్తూరులో గతేడాది నిర్మించిన సీతాలక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామస్వామి ఆలయంలో ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.

దుకాణదారుడి నిజాయతీ

కావలి: కలిగిరి మండలం సిద్ధనకొండూరుకు చెందిన పైడి కిషోర్ శనివారం బస్టాండ్‌లో పర్సు పోగొట్టుకున్నారు. ఈ విషయాన్ని విచారణ కేంద్రంలో, పోలీసులకు తెలియజేశారు. కాగా పర్సును భాస్కర్ అనే దుకాణదారుడు అప్పగించటంతో అందులో ఉన్న రూ.23వేల నగదు, బంగారు ఉంగరం వివరాలు సరిపోల్చుకున్నారు. అనంతరం డీఎం ఆదినారాయణ బాధితుడికి పర్సును అందజేశారు.

దుకాణ సముదాయానికి విద్యుత్తు సరఫరా నిలిపివేత

కందుకూరు పట్టణం: స్థానిక తపాలాశాఖ కార్యాలయం పక్కనే ఉన్న దుకాణ సముదాయానికి శనివారం విద్యుత్తుశాఖ అధికారులు సరఫరా నిలిపేశారు. వివరాల్లోకి వెళితే..బీఎస్ఎన్ఎల్ సంస్థకు ఉన్న కార్యాలయ భవనాలను అద్దె ప్రాతిపదికన లీజుకిచ్చేందుకు 2022లో టెండరు పిలిచింది. అప్పటి అధికార వైకాపాకు చెందిన నాయకుడు టెండరు దక్కించుకుని మరో నాయకుడికి అప్పగించారు. కాగా అక్కడ ఎలాంటి అక్రమ కట్టడాలు చేపట్టకూడదని బీఎస్ఎన్ఎల్ సంస్థ నిబంధనలు విధించినా వాటిని ఉల్లంఘించి దుకాణ సముదాయం ఏర్పాటుచేసి అద్దెకు ఇచ్చుకున్నారు. ఈ విషయం తీవ్ర విమర్శలకు దారి తీసింది. భవనాలను ఖాళీ చేయాలని ఇప్పటికే పలుమార్లు ఆ సంస్థ, మున్సిపల్ శాఖ నోటీసులిచ్చాయి. తాజాగా బీఎస్ఎన్ఎల్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినందున లీజు అగ్రిమెంట్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆ మేరకు విద్యుత్తుశాఖ అధికారులకు లేఖ పంపింది. దీంతో శనివారం విద్యుత్తు సరఫరా నిలిపేసి మీటర్లు తొలగించినట్లు ఆశాఖ డీఈ వీరయ్య తెలిపారు.

ఖాళీ స్థలాలు.. మురుగు కూపాలు

న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

పట్టణంలోని ప్రధాన కాలనీల్లోని.. ఖాళీ స్థలాల్లో కొద్దిపాటి వర్షం కురిసినా నీరు నిలుస్తుండటంతో మురుగు కూపాలుగా మారుతున్నాయి. క్రమంగా దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. మరోపక్క ఆ స్థలాలకు పన్ను విధించడంలో మున్సిపల్ అధికారులు ఉదాసీనంగా వ్యవహిస్తున్నారనే విమర్శలున్నాయి. ఫలితంగా స్థానికులు ఇబ్బందులు పడుతుండగా మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండి పడితోంది.

భారీస్థాయిలో..

దశాబ్దకాలంగా కందుకూరు పట్టణ పరిధి పెరిగిపోతోంది. పలు ప్రాంతాల్లో అనధికార లేఅవుట్లు వెలిశాయి. గ్రామాల నుంచి పట్టణాలకు ప్రజల వలసలూ పెరిగాయి. దీంతో ఆయా లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేసి ఇంటి నిర్మాణాలు చేస్తున్న వారి సంఖ్య అధికమవుతోంది. వీటికి తోడు ఖాళీ స్థలాలు ఎక్కువగానే ఉన్నాయి. ప్రధానంగా సాయినగర్, కోవూరు రోడ్డు, ఐ.ఎస్.రావునగర్, విక్కిరాలపేట రోడ్డు, కోటారెడ్డినగర్, వాణీనగర్, సంతోష్‌నగర్, మధురానగర్, బిలాల్‌నగర్, కేసరగుంట కాలనీ వంటి ప్రధాన కాలనీల్లో దాదాపు 6 నుంచి 7వేల వరకు ఉన్నట్లు అంచనా.

పన్ను విధింపేదీ?

పట్టణంలోని 30 వార్డుల్లో 897 ఖాళీ స్థలాలకు మాత్రమే వీఎల్‌టీ పన్ను విధించారు. వాటి ద్వారా ఏడాదికి సుమారు రూ.14లక్షలు డిమాండ్ ఉండగా, అందులో 60 శాతం కూడా వసూలు కావడం లేదు. ప్రస్తుతం రూ.28 లక్షలు బకాయిలున్నాయి. ఇంటి నిర్మాణానికి గాను ప్లాన్ అనుమతి కోసం వెళ్లినప్పుడు మాత్రమే మూడేళ్లకు వీఎల్‌టీ విధించి వసూలు చేస్తున్నారు. ప్రధాన కాలనీల్లో ఎన్ఆర్ఐలు, ధనవంతులు స్థలాలు కొనుగోలు చేసి స్థిరాస్తులుగా ఉంచుకుని ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారు. దీంతో ఆయా స్థలాల గురించి పట్టించుకునే వారు కరవై చిల్లచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి వర్షాకాలంలో ఇబ్బందిగా తయారవుతున్నాయి. అధికారులు ఖాళీ స్థలాలపై దృష్టిపెడితే మున్సిపాలిటీకి భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

పామూరు రోడ్డు వద్ద ఖాళీ స్థలంలో నిలిచిన నీరు

చర్యలు చేపడతాం
కె.అనూష, మున్సిపల్ కమిషనర్

పట్టణంలోని కొన్ని కాలనీల్లో ఖాళీ స్థలాల యజమానులను గుర్తించడం కష్టమవుతోంది. త్వరలోనే మున్సిపాలిటీలో స్థలాల ఆటోమ్యుటేషన్ విధానం అమల్లోకి వస్తుంది. ప్రస్తుతం మున్సిపల్ రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం. పన్నులు విధించేలా చర్యలు తీసుకుంటాం.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
కావలి మెయిన్ బ్రాంచి
రైల్వే రోడ్డు, కావలి - 524201

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, కావలి బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీ కొల్లా సురేష్‌బాబు,** తండ్రి : లేటు మాలకొండయ్య, ఫ్లాట్ నెం. 301, 3వ అంతస్తు, జి.కె. టవర్స్ అపార్ట్‌మెంట్, 11వ వార్డు, వెంగళరావు నగర్, కావలి, బిట్-2, కావలి టౌన్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524201 వారు ది. 31-07-2025 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 6,65,611.14/- (అక్షరాలా ఆరు లక్షల అరవై ఐదు వేల ఆరు వందల పదకొండు రూపాయల పధ్నాలుగు పైసలు మాత్రమే)** + ది. 01-08-2025 నుండి వర్తించని వడ్డీ + ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. **04-08-2025** న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత మరియు తనఖాదారు బకాయి సొమ్మును తిగిరి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకం దారు సదరు చట్టములోని సెక్షన్ 13 (4) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8 ప్రకారము **తేది. 29-10-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకముగా ఋణగ్రహీత / తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ది. 31-07-2025 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 6,65,611.14/- (అక్షరాలా ఆరు లక్షల అరవై ఐదు వేల ఆరు వందల పదకొండు రూపాయల పధ్నాలుగు పైసలు మాత్రమే)** + ది. 01-08-2025 నుండి వర్తించని వడ్డీ + ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి, బ్యాంక్ ఆఫ్ బరోడా, కావలి వారి ఛార్జీలకు లోబడి వుందునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత మరియు తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించు కోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కావలి సబ్ రిజిస్ట్రేషన్, కావలి మున్సిపాలిటీ ఏరియా, కావలి టౌన్, 11వ వార్డు, వెంగళరావు నగర్, సమీప డి.నెం. 11-33-921/ఇ1, 11-33-989/బి, బిట్-2, ఎస్.నెం. 2048/బి, ఫ్లాట్ నెం. 1017 వద్ద 36 1/2 అంకణాలు, ఫ్లాట్ నెం. 1018 వద్ద 36 అంకణాలు మొత్తం కలుపగా 72 1/4 అంకణాలు లేదా 578 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి **హద్దులు : తూర్పు :** రోడ్డు, **పడమర :** ఫ్లాట్ నెం. 1013 లో కొంత వరకు సర్వేశ్వరరావు గారి ఇల్లు మరియు స్థలము, మరియు ఫ్లాట్ నెం. 1014లో కొంత వరకు నారా మాలకొండయ్య గారి ఇల్లు మరియు స్థలము, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 1016లో కొంత వరకు మండపల్లి మాల్యాద్రి గారి ఇల్లు మరియు స్థలము, **దక్షిణం :** ఐత వెంకటేశ్వర్లుకి సంబంధించిన ఫ్లాట్ నెం. 1019. పై సరిహద్దుల మధ్య 72 1/4 అంకణాలు లేదా 578 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి అందలి అవిభక్త మరియు పేర్కొనబడని స్థలము 23 చ॥గ॥లు.

షెడ్యూల్-బి : శ్రీ కొల్లా సురేష్‌బాబు గారికి చెందిన పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి నందు నిర్మించిన జి.కె. టవర్స్ అపార్ట్‌మెంట్ నందు కామన్ ఏరియాతో కలిపి ప్లింత్ ఏరియా 999 చ॥గ॥లు విస్తీర్ణంతో మూడవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 301కి చెందిన డబుల్ బెడ్‌రూమ్ రెసిడెన్షియల్ ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర :** ఖాళీ స్థలము, **ఉత్తరం :** ఖాళీ స్థలము, **దక్షిణం :** ఖాళీ స్థలము. పై సరిహద్దుల మధ్య 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301 మరియు కార్ పార్కింగ్, కామన్ కారిడార్ & సౌకర్యాలు మొ॥

తేది : 29-10-2025 చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
ప్రదేశం : కావలి బ్యాంక్ ఆఫ్ బరోడా

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హెచ్‌యల్‌సి కందుకూర్ బ్రాంచి-64471, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, కందుకూర్, యస్‌పియస్ఆర్ నెల్లూరు-జిల్లా

ముందస్తు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (5) మరియు (6) ప్రకారము ఫైనాన్షియల్ అస్సెట్స్ యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ప్రకారం విక్రయానికి సంబంధించిన నోటీసు

శ్రీ దామా విజయ భాస్కర్, తండ్రి: వెంకట రమణయ్య, డోర్ నెం. 2-1536, మాచవరం పోస్టు & గ్రామం, కందుకూర్ మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-523105. **యన్‌పిఎ అకౌంట్ నెంబర్లు: హోమ్ లోన్: 37440470482, సురక్ష: 37440493488,** అగ్రియాసెస్ బ్యాక్డ్ లోన్: **38158709163.**

మీరు హెచ్‌యల్‌సి కందుకూర్ బ్రాంచి-64471, కందుకూరు పోస్టు & మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో హోమ్ లోన్ సౌకర్యాన్ని పొందియున్నారు. ఖాతా నియమ నిబంధనల ప్రకారం లేనందున షెడ్యూల్‌లోని ఆస్తిని తనఖా చేయబడినది.

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం-2002 ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ది.07-04-2025 నాటికి బకాయి రూ.13,78,037.71/- (అక్షరాల పదమూడులక్షల డెబ్బైఎనిమిదివేల ముప్పైఏడు రూపాయల డెబ్బైఒక్క పైసలు మాత్రమే)** మరియు వడ్డీ, ఖర్చులతో సహా. మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనందున సెక్షన్ 13(4) రూల్ 8(1) ప్రకారం స్వాధీనత చేసుకొనబడినది. స్వాధీనత ప్రకటన **(ఈనాడు తేది:30-09-2025 న మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ది:30-09-2025 న)** పత్రికా ప్రకటన ద్వారా ప్రమరించడమైనది.

ది:07-04-2025 తేది నోటీసులో డిమాండ్ చేసిన విధంగా బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధిలో తిరిగి చెల్లించకుంటే దిగువ వివరించిన విధంగా బ్యాంకుకు తనఖా వుంచబడిన ఆస్తిని ప్రజల నుండి టెండర్లను / కొటేషన్లను ఆహ్వానించటం ద్వారా ఈ-వేలం / పబ్లిక్ ఆక్షన్‌లో విక్రయించబడుతుందని తెలియజేయటమైనది. విక్రయమునకు సంబంధించిన ఆస్థి వివరములు దిగువ పొందుపరచబడినవి.

షెడ్యూల్ 'బి' లో పేర్కొన్న టైటిల్ డీడ్ డిపాజిట్‌కు సంబంధించి బ్యాంక్ కు తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరము

(ఈ ఆస్థి యొక్క డాక్యుమెంట్ నెం.4473/2017, తేదీ: 04.10.2017)

ప్రకాశం జిల్లా, కందుకూర్ సబ్ రిజిస్ట్రేషన్, కందుకూర్ మండలం, మాచవరం గ్రామ పంచాయితీ, మాచవరం గ్రామం, గ్రామ కంఠం సర్వే నెం.82/ఏ, కొత్త డోర్ నెం.2-1536, పాత డోర్ నెం.1-105, అసెస్‌మెంట్ నెం.623, మొత్తం విస్తీర్ణం 1988 చ॥అడుగులు లేక 27 గదులు, 44 చ॥అడుగులు లేక 220 8/9 చ॥గ॥లు లేక 184.691 చ॥మీ॥లలోని 75.41 చ॥మీ॥లలోని గ్రౌండ్ ఫ్లోర్ మరియు 109.26 చ॥మీ॥ల ఖాళీ స్థలం శ్రీ దామా విజయ భాస్కర్, తండ్రి: వెంకట రమణయ్య గారికి చెందిన ఆస్తికి **హద్దులు:** తూర్పు: ఈ ఆస్తి ప్రహరి గోడ ప్రక్క సూరం ఆదినారాయణ రెడ్డి గారి స్థలం-27'3 అడుగులు, దక్షిణం: కొంత విస్తీర్ణములోని దారి మరియు సెటిలర్స్ యొక్క మిగిలిన రూమ్ వాల్-68 అడుగులు, పడమర: రోడ్డు ప్రహరి గోడ ప్రక్కన పంచాయితి రోడ్డు-27'6 అడుగులు, ఉత్తరం: ఈ ఆస్తి ప్రహరి గోడ ప్రక్కన సూరం ఆదినారాయణ రెడ్డి ఇంటి ఆస్థి-77'6 అడుగులు.

ప్రదేశం: కందుకూరు అధీకృత అధికారి
తేది : 31-10-2025 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

విద్యార్థుల ప్రతిభ భేష్

ఆత్మకూరు, పొదలకూరు, వెంకటాచలం, మనుబోలు, న్యూస్‌టుడే: ఆత్మకూరు, పొదలకూరులో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు జరిగాయి. పాఠశాలల విద్యార్థులకు 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వెంకటాచలం జూనియర్ కళాశాలలో 'ప్రకృతి అందాలు' అంశంపై నిర్వహించగా పలువురు ప్రతిభ చూపారు.

❖ ఆత్మకూరు పట్టణ పరిధిలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో సబీరా(ప్రథమ), చరిష్మ(ద్వితీయ), సహనాగ్రాసె(తృతీయ) విజేతలుగా నిలిచారు. ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరమ్మ, రవికుమారి, నిహారిక బహుమతులు అందజేశారు.

ప్రతిభ చూపిన వారితో ప్రధానోపాధ్యాయులు

❖ వెంకటాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో వెంకటలక్ష్మి(ప్రథమ), సుశాంత్(ద్వితీయ), బి.ప్రమీల(తృతీయ) స్థానాల్లో నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాదరావు విజేతలను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్ వరప్రసాదరావు

❖ పొదలకూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో దీపక్ దేవ్(ప్రథమ), శ్రీనివాసులు(ద్వితీయ), అజీమ్(తృతీయ) స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పొదలకూరు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం సురేష్

❖ ఆత్మకూరులోని శ్రీనివాసా ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో మణిదైత్ర(ప్రథమ), వర్ష(ద్వితీయ), ఆసియా(తృతీయ) ప్రతిభ చూపారు. వారికి కరస్పాండెంట్ సురేష్‌బాబు, డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎండీ మస్తాన్ షరీఫ్, నెహేమియా, ప్రసన్న, ప్రవీణ్‌లు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో కరస్పాండెంట్, డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు

నేత్రదానం

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరుకు చెందిన రైతు నాయకుడు మాతూరు శ్రీనివాసులురెడ్డి(65) శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మన సేవా సంస్థ సహకారంతో ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు నెల్లూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు దానం చేశారు. ఎల్వీ ప్రసాద్ ఐ టెక్నీషియన్ సునీల్ శనివారం సేకరించారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం!

న్యూస్‌టుడే, ఇందుకూరుపేట, కోవూరు: చోరీలపై నిఘా పెట్టి అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యలు, జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలపై 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో ఆయన పలు విషయాలపై మాట్లాడారు.

▶ తమిళనాడు, మధ్యప్రదేశ్ నుంచి వస్తున్న దొంగలు గృహాల్లో చోరీలకు పాల్పడుతున్నారు. ప్రత్యేకంగా నిఘా పెట్టి తమిళనాడు, మధ్యప్రదేశ్ వాసులను 11 మందిని పట్టుకుని అరెస్టు చేశాం. కోవూరు పరిధిలో 50 శాతం.. ఇందుకూరుపేటలో 80 శాతం నగదు రికవరీ చేశాం.

▶ రోడ్డు విస్తీర్ణం తక్కువగా ఉన్నప్పటికీ దుకాణాలు అధికంగా ఉన్నాయి. కోవూరు మండలంలో ప్రతి బుధ, సామగ్రి ఈ ప్రాంతంలో అధికంగా ఉంది. సమస్య తీవ్రంగా ఉంది. బజారు కూడలిలో ఉదయం 8 నుంచి 11 వరకు సాయంత్రం 5 నుంచి 8 వరకు ఇద్దరు కానిస్టేబుళ్లు ఉండేలా ఏర్పాట్లు చేశాం. దుకాణాల ఎదుట వాహనాలు పెడితే చర్యలు తీసుకుంటాం.

▶ ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టింది. అనుమతి ఉన్న చోట ఇసుక తవ్వకాలు జరపాలి. బయట ప్రాంతాలకు అనుమతులు ఉంటేనే రవాణా చేయాలి. అక్రమ ఇసుక తవ్వకాలపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. ▶ మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వడం, తాగి వాహనాలు నడపడంతో సమస్యలు వస్తున్నాయి. వీరి వల్ల పక్క వారి ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది.

❖ లేడీ డాన్ అరుణపై మొత్తం ఎనిమిది కేసులు నమోదు చేసి విచారించాం. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచాం. ఆమె వ్యవహారాలు కోవూరులో తక్కువగా ఉన్నాయి. బయటి ప్రాంతాల్లో ఎక్కువగా జరిగాయి. ఎవరైనా బాధితులు ఫిర్యాదు చేస్తే విచారిస్తాం. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదు.

❖ డ్రోన్ ద్వారా నిఘా పెట్టి ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలను అదుపు చేస్తున్నాం. నిఘా నేత్రాలు పెట్టేందుకు ఏర్పాట్లు చేశాం. ఆరు బయట మద్యం తాగడం, గంజాయి రవాణా తదితర నేరాలపై నిఘా బలోపేతం చేశాం.

❖ బీచ్‌లో ప్రమాదాల నివారణకు సెలవు రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నాం. తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తున్నాం. బోటు పోస్టులో సిబ్బంది కొరత పూర్తిస్థాయిలో పెట్టబోతున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: చేజర్ల మండలం ఆదూరుపల్లి-పెంచలకోన రహదారిలో భారీ గోతులు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. గతంలో గోతుల్లో నింపిన మట్టి బురదగా మారి వాహనాలు కూరుకుపోతున్నాయి. **- సాయికుమార్**

సమాధానం: మరమ్మతులు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తాం. **- అన్వేష్, ర.భ.శాఖ ఏఈ**

? పొదలకూరు బిట్రగుంట పల్లి నుంచి అక్రమంగా గ్రావెల్ తరలించుకొని వెళుతున్నారు. ఇప్పుడు కాలనీ ఇళ్ల నిర్మాణంలో చెప్పినా పట్టించుకోకుండా తరలించుకుపోతున్నారు. **- చంద్రశేఖర్**

✓ పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం. **- మహేష్, హౌసింగ్ ఏఈ**

? అనంతసాగరం మండల పరిధిలోని సోమశిలలోని హెల్ కాలనీలో మురుగు కాలువలు సకాలంలో శుభ్రం చేయడం లేదు. మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో పాటు దుర్వాసన వస్తోంది. **- స్థానికులు**

✓ సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రం చేయిస్తాం. **- తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి**

? బుచ్చిరెడ్డిపాళెం పురపాలక పరిధిలోని 20వ వార్డు ఒకటో, మూడో వీధిలో కొన్ని రోజులుగా దీపాలు వెలగడం లేదు. **- రాజేష్, స్థానికుడు**

✓ సమస్య పరిశీలించి వీధి దీపం వెయించేలా కృషి చేస్తాం. **- బాలకృష్ణ, పురపాలక కమిషనర్**

? కొడవలూరు మండల పరిధిలోని చంద్రశేఖరపురం నాలుగో వీధిలో కొన్ని రోజులుగా దీపాలు వెలగడం లేదు. **- రమేష్, స్థానికుడు**

✓ సమస్య పరిశీలించి వీధి దీపం వేయిస్తాం. **- వెంకటసుబ్బారావు, ఎంపీడీవో**

? తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెంలో రోడ్ల పక్కన పారిశుద్ధ్య పనులు చేయడం లేదు. సమస్యలు తలెత్తుతున్నాయి. **- రామకృష్ణ, స్థానికుడు**

✓ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తాం. **- లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో**

? తోటపల్లిగూడూరు మండలం మల్లికార్జునపురం వద్ద పొలాల కాలువలో పిచ్చి మొక్కలు పెరిగాయి. వర్షాలు కురిసిన సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. **- పరమేశ్**

✓ కాలువలో పిచ్చిమొక్కలు తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- అలీ, నీటిపారుదలశాఖ ఏఈ**

? సంగం మండలం జెండాదిబ్బ పంచాయతీ పరిధిలోని యాకసిరి మఠం ప్రాంతంలో మురుగు కాలువలు లేక సిమెంట్ రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉంది. కాలువలు నిర్మిస్తే నిల్వ ఉండదు. **- ఏడుకొండలు, జండాదిబ్బ**

✓ పరిశీలించి, మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు చేపడతాం. **- షాలెట్, ఎంపీడీవో**

మినగల్లులో ఆందోళన

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మినగల్లులో తాగునీటి సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు శనివారం నిరసన వ్యక్తంచేశారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో కనీస వసతుల్లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు పట్టణంలోని పడుగుపాడు బండారుమాన్యంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పింఛన్లు అందజేశారు. పెన్నా కరకట్ట మరమ్మతులకు నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

కోవూరులో పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

❑ కూరగాయల మార్కెట్, పురపాలక భవనం తదితర నిర్మాణాల నాణ్యతలో రాజీ పడొద్దని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. బుచ్చిలో సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. స్థానిక కూరగాయల దుకాణాల వ్యాపారులు, దుకాణాల నిర్వాహకుల సమస్యలు తెలుసుకున్నారు. ❑ బుచ్చి పురపాలక కార్యాలయంలో ఛైర్‌పర్సన్ సుప్రజ పింఛన్లు పంపిణీ చేశారు.

రైతులకు సమృద్ధిగా యూరియా

కొడవలూరు, న్యూస్‌టుడే: రైతులకు సమృద్ధిగా యూరియా వస్తుందని పౌరసరఫరాలశాఖ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలో గండవరం పీఏసీఎస్‌లో రైతులకు యూరియా, ఎరువులు శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కేవలం రూ.8 కోట్లు ఉన్న టర్నోవర్ ఉండగా నేడు రూ.8 కోట్లకు చేరిందన్నారు. ఆరు గ్రామాల పీఏసీఎస్ ద్వారా సేవలందుతున్నాయన్నారు. హౌసింగ్ రుణాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సీజన్‌కు ముందుగానే 72 టన్నుల యూరియా తీసుకొచ్చి రైతులకు అందిస్తున్నామన్నారు. ఏడీఏ అనిత ఎరువుల గురించి వివరించారు. ఏవో విజయలక్ష్మీ, రైతు నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుకు కార్డు అందిస్తున్న పట్టాభిరామిరెడ్డి

గృహ నిర్మాణాల్లో నాణ్యత పరిశీలన

పొదలకూరు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో జగనన్న కాలనీల్లో నిర్మించిన పక్కా గృహాల నిర్మాణాల్లో నాణ్యతపై శనివారం ఈఈ మోహన్‌రావు ఆధ్వర్యంలో థర్డ్ పార్టీ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. మండలంలోని చిట్టేపల్లి, పులికల్లు, నేదురుపల్లి, ఎలికంటిపాళెం మహ్మదాపురం గ్రామాల్లో 726 గృహాలు, చిట్టేపల్లి తిప్పపై 1600 మందికి కేటాయించారు. ఆప్షన్-3 కింద పనులు చేపట్టారు. కొందరు వైకాపా నాయకులు నిధులు కాజేసేలా నిర్మాణ సంస్థలతో కుమ్మక్కయ్యారు. సుమారు రూ.3.55 కోట్లకుపైగా నగదు, సిమెంటు, స్టీలు అందించినా ఒక్క ఇల్లు పూర్తిచేయలేదు. లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేయలేదని ఫిర్యాదు చేయడంతో పలుమార్లు విజిలెన్సు అధికారులు తనిఖీలు చేశారు. తాజాగా హైదరాబాద్‌కు చెందిన ఇంజినీరింగ్ సిబ్బందితో అధునాతనమైన పరికరాలతో పరిశీలిస్తున్నారు. ఈఈ మోహన్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు 15 మంది సభ్యులతో కూడిన బృందం పరిశీలించిందని, దీనిపై ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. దాని ఆధారంగా గుత్తేదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. పొదలకూరు గృహ నిర్మాణశాఖ ఏఈ మహేశ్, సిబ్బంది ఉన్నారు.

యంత్రాలతో పరిశీలిస్తున్న అధికారులు, సిబ్బంది

మాతూరు మృతి పార్టీకి తీరని లోటు

విడవలూరు, న్యూస్‌టుడే: రైతులు, ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో చివరి దశ నుంచే పోరాడే వ్యక్తి మాతూరు శ్రీనివాసులురెడ్డి హఠాన్మరణం తెదేపాకు తీరని లోటని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. విడవలూరులో మృతదేహం వద్ద శనివారం నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అచ్యుత్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, సత్యంరెడ్డి తదితరులు ఉన్నారు. పార్టీలకతీతంగా తెదేపా, సీపీఎం, వైకాపా నాయకులు నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

మర్రిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని కంపసముద్రం, బూదవాడ గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛ నీరందించేందుకు మేకపాటి కుటుంబం సొంత నిధులతో శుద్ధజల కేంద్రాలను నిర్మించారు. శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి వీటిని ప్రారంభించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజలు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

శుద్ధజల కేంద్రం ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ మేకపాటి

అమరజీవికి నివాళి

విడవలూరు, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా విడవలూరు మండలం వావిళ్ల జడ్పీ హైస్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శ్రీపొట్టిశ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి ప్రధానోపాధ్యాయుడు చెంచురామయ్య నివాళులర్పించారు.

విడవలూరు మండలం వావిళ్లలో..

కట్రపుల్లే కొళాయి

తోటపల్లిగూడూరు మండలంలోని చిన్న చెరుకూరు ఎస్సీ కాలనీలో కొళాయికి ట్యాప్ లేకపోవడంతో నీరు వృథాగా పోతోంది. పలు చోట్ల కొళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో పంచాయతీ, సచివాలయ సిబ్బందికి చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. మండల అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని పలువురు విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు**

శిథిలం.. కూలితే ప్రమాదం

కోవూరు పట్టణంలోని పడుగుపాడు బండారుమాన్యంలో సచివాలయం-3 ఆవరణలో ఉన్న తాగు నీటి ట్యాంకుపై పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అధ్వానంగా ఉంది. ట్యాంకు లీకై నీరు కారుతుండటంతో చుట్టూ పాచి పట్టి అపరిశుభ్రంగా ఉంది. నిత్యం అధికారులు చూస్తూనే ఉన్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కోవూరు**

బురదమయం

కొడవలూరు మండలం నాయుడుపాళెం-గముళ్లపాళెం వద్ద రోడ్డు దారుణంగా ఉంది. గతంలో ఉన్న సిమెంట్ రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఆ దారిలో వెళ్లాలంటేనే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు వేయించాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కొడవలూరు**

పెచ్చు ఊడితే ప్రాణాంతకం

ఏఎస్‌పేటలోని గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరింది. పైకప్పు పెచ్చులూడి ఇనుప కమ్ములు బయటకు కనిపిస్తున్నాయి. గోడలు నెర్రెలిచ్చి బీటలు వారాయి. ఎప్పుడైనా కూలేందుకు సిద్ధంగా ఉంది. కాలం చెల్లిన భవనాలు తొలగించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రంథపాలకుడు శ్రీనివాసరాజు మాట్లాడుతూ నూతన భవన నిర్మాణానికి జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. **- న్యూస్‌టుడే, ఏఎస్‌పేట**

పట్టించుకునేదెవరు?

నిత్యం వందలాది మంది రోగులు వచ్చే కోవూరు సీహెచ్‌సీ పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. ఖాళీ స్థలాల్లో గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా ఉన్నాయి. వర్షం పడితే ఆసుపత్రికి రావాలంటే అవస్థలు తప్పడం లేదు. వెనుక ప్రాంతంలో విషసర్పాలు సంచరిస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా డీసీహెచ్‌ఎస్, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కోవూరు**

పింఛన్ల పంపిణీలో మనదే అగ్రస్థానం

తోటపల్లిగూడూరు, ఆత్మకూరు, సైదాపురం, న్యూస్‌టుడే: ఏ రాష్ట్రంతో పోల్చుకున్నా పింఛన్ల పంపిణీలో మన రాష్ట్రానిదే అగ్రస్థానమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. తోటపల్లిగూడూరులో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షులు రఘుబాబు, తెదేపా నాయకులు మన్నెం మధుసూదన్, మన్నెం జితేంద్రగౌడ్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసీల్దారు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

● ఆత్మకూరు పురపాలక పరిధిలోని వెంకట్రావుపల్లి గిరిజన కాలనీలో ఆర్డీవో పావని శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. ● సైదాపురం మండలంలో శనివారం 95 శాతం సామాజిక పింఛన్లను పంపిణీ చేశామని ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. 6949 మంది వివిధ రకాల పింఛన్లను పొందుతున్నట్లు వారు పేర్కొన్నారు.

కోదండ రామాలయంలో కుంభాభిషేకం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు మండలం దేపూరులో కోదండరామస్వామి ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠ కుంభాభిషేక కార్యక్రమం చేపట్టారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయ స్వాముల విగ్రహాలు ప్రతిష్ఠించనున్నారు. కార్యక్రమంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న భక్తులు

సమాన హక్కులపై అవగాహన

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉంటాయని, వీటిపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ గోపికృష్ణ అన్నారు. మండలంలోని ముదివర్తిలో శనివారం పౌర హక్కుల దినం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు న్యాయం జరిగినపుడే అది నిజమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమన్నారు. డీటీ శివప్రసాద్, హౌసింగ్ ఏఈ సుబ్రహ్మణ్యం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

ఆత్మకూరు : శ్రీసాంబశివా చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమాల్లో ప్రసాద్‌రెడ్డి, నరసింహారెడ్డి, కౌన్సిలర్ వేణు, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కోనలో కల్యాణం

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెంచల కోనలో శనివారం కల్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. తిరుచ్చి ఉత్సవంతో పాటు సహస్ర దీపాలంకార సేవ భక్తుల గోవింద నామ స్మరణల మధ్య జరిపారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ❖ నిత్యాన్నదాన పథకం నిర్వహణకు కడప జిల్లా మాధవరానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి దంపతులు శనివారం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ ఉప కమిషనర్ శ్రీనివాసులురెడ్డికి అందజేశారు.

ఆలయ ప్రాంగణంలో స్వామి వారి ఊరేగింపు

నాలుగు రోజులుగా దాహం కేకలు

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు మండలం ఊచపల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా తాగునీరందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కండలేరు జలాశయం నుంచి పైపుల ద్వారా గ్రామానికి మంచి నీటిని సరఫరా చేస్తుంటారు. ఇటీవల కండలేరు జలాశయం 60 టీఎంసీలకు చేరువ కావడంతో స్పిల్‌వే నుంచి వాగుకు నీరు మళ్లించేందుకు యంత్రాలతో కాలువ తవ్వకంలో పైపులు ధ్వంసమయ్యాయి. గ్రామానికి నీరు రాక ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. మొగుళ్లూరు, పొదలకూరు నుంచి వస్తున్న డబ్బానీరు కొనుగోలు చేసి తాగుతున్నామని, వెంటనే పైపులు మరమ్మతులు చేసి నీరందించాలని కోరుతున్నారు. గతంలో ఈ గ్రామంలో నీరు కలుషితంగా మారి చాలా మంది అనారోగ్యం బారిన పడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

ఊచపల్లిలో ఖాళీ బిందెలతో మహిళలు

భర్త కళ్లెదుటే దుర్మరణం

కొడవలూరు, న్యూస్‌టుడే: కొడవలూరు మండలం నార్తురాజుపాళెం టపాతోపు జాతీయరహదారి క్రాసింగ్ వద్ద రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందింది.. పోలీసుల సమాచారం మేరకు.. దగదర్తి మండలం ప్యాడ్సన్ పేట గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం, భార్య రమణమ్మ (58) కోవూరుకు వెళ్లి కుమార్తెను చూసి ద్విచక్రవాహనంపై తిరుగు పయనమయ్యారు. టపాతోపు వద్ద ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో కిందపడ్డారు. ఒక్కసారిగా వెనుక వస్తున్న వాహనం రమణమ్మపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఎస్సై కోటిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గాయాలపాలైన సుబ్రహ్మణ్యంను 108 సహాయంతో నెల్లూరుకు తరలించి కేసునమోదు చేశారు. ప్రతి నెలా ఈ ప్రాంతంలో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నా, ప్రమాదాల నివారణ, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

రైలు నుంచి జారిపడి యువకుడి మృతి

మనుబోలు, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు రైల్లో నుంచి జారిపడి యువకుడు దుర్మరణం చెందిన ఘటన మనుబోలు-కొమ్మలపూడి రైల్వేస్టేషన్ల పరిధిలో శనివారం జరిగింది. రైల్వే పోలీసుల వివరాల మేరకు.. సుమారు 30 సంవత్సరాల వయసు ఉన్న గుర్తు తెలియని యువకుడు విజయవాడ నుంచి గూడూరు వైపు వెళుతున్న రైలు నుంచి జారిపడటంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై హరిచందన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

అనంతసాగరం, న్యూస్‌టుడే: గేదెను ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి కాలు విరిగి గాయాలైన ఘటన పాతాళపల్లి జాతీయ రహదారిపై శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాసులురెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మైదుకూరు మండలం జీవీ సత్రం గ్రామానికి చెందిన హుస్సేన్, రామచంద్రారెడ్డిలు తిరుపతి జిల్లా గూడూరులోని ఒక కళాశాలలో ఇంటర్వ్యూకు హాజరయ్యారు. మార్గ మధ్యలో పెంచలకోన క్షేత్రాన్ని దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో పాతాళ్లపల్లి జాతీయ రహదారిపై గేదె ఒక్కసారిగా వాహనానికి అడ్డుగా వచ్చింది. ప్రమాదవశాత్తు గేదెను ఢీకొట్టడంతో వారిద్దరు కింద పడిపోయారు. వెనుక కూర్చున్న హుస్సేన్ ఎడమ కాలు విరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 ద్వారా ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

మందు బాబుల ఆగడాలు అరికట్టలేరా..?

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు, కోవూరు

నిత్యం పోటీ ప్రపంచంలో జీవిస్తున్న వారంతా సెలవు రోజుల్లో సరదాగా సముద్ర తీర ప్రాంతంలోని బీచ్‌లకు సందర్శకులు వస్తుంటారు. వివిధ ప్రాంతాల నుంచి సరదాగా వెళ్లి సేద తీరుతుం

▼ తోటపల్లిగూడూరు మండలం కోడూరు, ఇందుకూరుపేటలో మైపాడు బీచ్‌కు చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు జిల్లాలోని నలు మూలల నుంచి పర్యాటకులు కుటుంబ సభ్యులు వస్తుంటారు. ఆదివారం సందర్శకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. సముద్రం పక్కనే మందుబాబుల హల్‌చల్ ఎక్కువైంది. తీరం ఒడ్డునే దుకాణాల్లో మద్యం తాగేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొందరు బహిరంగంగా తాగి సరదాగా స్నానం చేసేందుకు వచ్చిన మహిళలు, పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తుండడంతో వారి ఆగడాలు తాళలేక, ఎవరికి చెప్పాలో తెలియక వెనుదిరుగుతున్నారు. మద్యం సీసాలు పగల గొట్టడంతో అవి పర్యాటకుల పాదాల్లో గుచ్చుకొని గాయాలవుతున్నాయి.

కోడూరు తీరంలో బహిరంగంగా మద్యం తాగుతున్న యువకులు

టారు.. చిన్న పిల్లలతో కలిసి ఆహ్లాదంగా గడుపుతూ, సముద్ర స్నానాలు చేస్తూ సందడి చేస్తారు.

▼ తీరంలోనే మద్యం విక్రయిస్తుండటంతో కొందరు మద్యం తాగి సముద్ర స్నానాలకు దిగి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.. తీరంలో విక్రయించొద్దని నిబంధనలున్నా వీరిని అడ్డుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి.

▼ మైపాడులో పోలీసు అవుట్‌పోస్ట్ కేంద్రం ఉన్నా అక్కడ ఎవరూ ఉండటం లేదు. ఎదురుగానే మద్యం తాగుతూ.. సీసాలు పట్టుకుని తిరుగుతున్నా తమకు సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు. ఇలా కొందరు సముద్రంలో స్నానాలు చేస్తూ పలువురు మృత్యువాత పడిన ఘటనలు గతంలో జరిగినా అధికారులు అప్రమత్తం కావడం లేదు. వేలాది మంది వచ్చే బీచ్‌ల వద్ద పోలీసులు డ్రోన్ నిఘాతో పాటు మందుబాబులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

▼ ఇప్పటికైనా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి నిత్యం పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మెరుగైన వైద్యసేలందించండి

మర్రిపాడు, న్యూస్‌టుడే : మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, సిబ్బంది హాజరు రికార్డులు, కాన్పుల గదిని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని వైద్యాధికారి గోపినాథ్‌కు సూచించారు. మందుల దుకాణాన్ని పరిశీలించి, రోగులకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారిణి సుజాత

కాకాణి అసత్య ఆరోపణలు మానుకోవాలి

వెంకటాచలం, ముత్తుకూరు, న్యూస్‌టుడే: అయిదేళ్ల వైకాపా పాలనలో ఇష్టారీతిలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అసత్య ఆరోపణలు మానుకోవాలని తెదేపా నాయకులు హితవు పలికారు. వెంకటాచలం, ముత్తుకూరు మండలాల్లో ఆపార్టీ నాయకులు రాధాకృష్ణయ్య, మల్లికార్జున్, రమేశ్‌లు శనివారం వేర్వేరుగా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అక్రమాలకు పాల్పడడంతో వెంకటాచలం సర్పంచిని అధికారులు సస్పెండ్ చేశారని, ఇందులో కక్ష సాధింపు లేదన్నారు.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతి

డీఈవోకు వినతి పత్రం ఇస్తున్న ఫ్యాప్టో నాయకులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ కంచర్ల మధుసూదన్‌రావు పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో శనివారం డీఈవోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెట్ నిబంధన చట్టంలో మార్పు చేయాలని, ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం టెట్‌లో పాస్ కావడం వల్ల బోధనలో వచ్చే మార్పు ఉండదని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ షేక్ జావీద్, సీహెచ్ కృష్ణారెడ్డి, కె.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరసింహకొండలో పవిత్రోత్సవాలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై రెండో రోజైన శనివారం పవిత్రోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అమ్మత శంకర్ రెడ్డి, ఈవో గోపి పాల్గొన్నారు.

స్వామి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహిస్తున్న వేద పండితులు

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: కొండాయపాలెం గేటు రోడ్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గుంపులుగా తిరుగుతూ పట్టపగలే ప్రజలపై దాడులు చేస్తున్నాయి. – శ్రీనివాసులు, స్థానికుడు

? వేదాయపాలెం జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కుక్కల సమస్య అధికంగా ఉంది. రాత్రివేళ ద్విచక్ర వాహనాలకు అడ్డుగా వస్తున్నాయి.
– మాధవన్, స్థానికుడు

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? మనుమసిద్ధినగర్‌లో దోమల బెడద ఎక్కువగా ఉంది. వర్షాలకు దోమలు ఎక్కువ కావడంతో ఇళ్లలో ఉండలేకున్నాం. చిన్నారులు, వృద్ధులు వ్యాధుల బారిన పడుతున్నారు. -సునీత

✓ దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం.
– డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి
– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

డీఎస్‌డీవో బాధ్యతల స్వీకరణ

నూతన డీఎస్‌డీవోను అభినందిస్తున్న యతిరాజ్

నెల్లూరు (క్రీడా విభాగం): జిల్లా క్రీడాభివృద్ధి అధికారిగా ఫుట్‌బాల్ కోచ్ ఎం.పాండు రంగారావు బాధ్యతలు చేపట్టారు. ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని డీఎస్‌డీవో ఛాంబర్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో విశ్రాంత డీఎస్‌డీవో ఆర్‌కే యతిరాజ్ నుంచి బాధ్యతలు స్వీకరించారు.

ఇష్టారీతి.. అక్రమ భవంతి

నిబంధనలు విస్మరించి నగరంలో గాలి మేడలు..

న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

నెల్లూరు నగరంలో ఎటు చూసినా ఆకాశాన్ని తాకే ఎత్తులో భవనాలు నిర్మిస్తున్నారు. వాటిలో నిబంధనలు పాటించని వాటి వెనుక కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఇటీవల కాలంలో అనుమతులు లేని భవనాల జాబితాలో అత్యధికం రాజకీయ నాయకులు, అధికారులు, వారి బంధువులకు చెందినవే ఉన్నాయి. వాటివైపు కన్నెత్తి చూసేలోగా చరవాణి మోగడంతో అధికారులు, సిబ్బంది వెనుదిరుగుతున్నారు. కౌన్సిల్ సమావేశాల్లో కొందరు ప్రజాప్రతినిధులు అధికారులపై విమర్శలు గుప్పిస్తారు.. మరో సమావేశంలో వారే పొగడ్తలతో ముంచెత్తుతారు. దీని వెనుక అక్రమ భవన నిర్మాణాలే కారణమని తెలుస్తోంది.

లోపాలే వారికి ఆయుధం..

1996లో భవన క్రమబద్ధీకరణ పథకాన్ని(బీపీఎస్) ప్రారంభించారు. పథకం ప్రారంభానికి ముందు అక్రమ భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని అధికారులు ఆదేశించారు. అలా మొదలైన బీపీఎస్ 2007 వరకు పొడిగించుకుంటూ వచ్చారు. 2010 నవంబరు నాటికి పథకాన్ని పూర్తి చేశారు. మళ్లీ 2015 జులై నుంచి పథకాన్ని వినియోగించుకునేందుకు మరో అవకాశం ఇచ్చారు. అప్పటి నుంచి పలు దఫాలుగా పొడిగించుకుంటూ వస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో అవకాశం కల్పించింది. 1985 జనవరి ఒకటి నుంచి 2025 ఆగస్టు 31లోపు లోపు నిర్మించిన అనధికార, అనుమతి పొందని, నిబంధనలకు అతిక్రమించి నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పించారు. చట్టంలోని లోపాలను అడ్డుపెట్టుకుని నిబంధనలు పాటించకుండా ఇష్టమొచ్చిన రీతిలో భవంతులు నిర్మిస్తున్నారు. బీపీఎస్ పథకం ప్రారంభ సమయంలో నగరంలో అక్రమ నిర్మిత భవనాలు 50 కూడా లేకపోగా ప్రస్తుతం వేల సంఖ్యలో ఉన్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

మరోసారి బీపీఎస్‌కు అవకాశం : క్రమబద్ధీకరణకు అక్టోబర్ 27తో గడువు ముగిసింది. ప్రభుత్వం మరో మూడునెలలు పొడిగించింది. బీపీఎస్.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో యూజర్ ఐడీ తయారు చేసుకుని సంబంధిత ఇంటి నిర్మాణ వివరాలు నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

దీనిపై కమిషనర్ **వైవో నందన్** మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబంధనల మేరకు భవనాల నిర్మాణం చేపట్టాలి. అనుమతులు లేకుండా.. నిబంధనలు పాటించకుండా కట్టిన భవనాలను గుర్తించి చర్యలు చేపడతామన్నారు. బీపీఎస్ పథకానికి గడువు పొడిగించారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా బిర్సా ముండా జయంతి

ర్యాలీని ప్రారంభిస్తున్న మేయర్ స్రవంతి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని గిరిజన భవన్‌లో శనివారం ఐటీడీఏ ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన నగర మేయర్ స్రవంతి జెండా ఊపి విద్యార్థుల ర్యాలీని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ 15 రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గిరిజనులు చేసిన పలు నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మల్లికార్జునరెడ్డి, ట్రైబల్ డైరెక్టర్ అనూరాధ, గిరిజన నాయకులు పులి వెంకయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

రజకులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రజక వృత్తిదారులను ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య కోరారు. శనివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రజకుల చైతన్య శిక్షణ తరగతులను చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రజకుల సామాజిక చట్టం ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు చేయకపోవడం దారుణమన్నారు. వారి సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి అవసరమైన ఆధునిక పరికరాలు అందించాలని కోరారు. రజకుల సంక్షేమం కోసం త్వరలో ఉద్యమాన్ని పోరాటాలతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంకయ్య, విశ్రాంత ఉద్యోగి గురుమూర్తి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సుబ్బారావు, వెంకటరత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాస్కరయ్య

అండర్-19 యోగా ఎంపికలు నేడు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఆదివారం జిల్లా అండర్- 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యోగా ఎంపికలు ఉంటాయని స్కూల్ గేమ్స్ సెక్రటరీ వేణుగోపాల్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు క్రీడాకారులు హాజరుకావాలన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరం 34 డివిజన్ పరిధిలో సింహపురి కాలనీ, కిసాన్‌నగర్‌లో లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న 118 మంది తుపాను బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. 69 మందికి రూ.62 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఆయన మాట్లాడుతూ నగరంలో కాలువలపై ఉన్న ఆక్రమణల వల్ల ముంపు సమస్య వస్తోందని వాటిని తొలగిస్తామన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

నెల్లూరు(విద్య): కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం, జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ ఛైర్మన్ కుమ్మరకుంట సురేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిలిచిన కాంట్రాక్టు అధ్యాపకుల పునరుద్ధరణను తిరిగి ప్రారంభించాలని కోరారు. 12 నెలల జీతాలు ఇవ్వాలని 2018లో చంద్రబాబు కాంట్రాక్టు లెక్చరర్స్‌కు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ కో ఛైర్మన్ కల్లూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాలల ఆత్మీయ సమావేశం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని ఏనుగు సుందర రామిరెడ్డి కల్యాణమండపంలో ఆదివారం ఉదయం 11 గంటలకు మాలల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బల్లి వెంకయ్య ప్రకటనలో తెలిపారు. సమావేశంలో మాలలపై జరుగుతున్న దాడులు, సామాజిక, రాజకీయ పరిస్థితులపై జాతీయ నాయకులు చర్చించి నిర్ణయాలు తీసుకుంటారన్నారు.

అనధికార నిర్మాణాల తొలగింపు

నగరంలోని ఎన్జీవో కాలనీలో అనధికారికంగా నిర్మిస్తున్న మూడో అంతస్తును, 41వ డివిజన్ ఫుట్‌పాత్ ఎస్టేట్‌లో నిర్మాణాలను శనివారం తొలగించారు. ఈ సందర్భంగా నగరపాలకసంస్థ సిటీప్లానర్ హిమబిందు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను ఆర్‌టీజీఎస్, జీఐఎస్ సాంకేతికత ద్వారా గుర్తించి కూల్చివేస్తామని హెచ్చరించారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

ఆహారం కోసం రోడ్డెక్కిన వానరాలు

అడవిలో ఉండాల్సిన వానరాలు ఆహారం కోసం రోడ్డెక్కాయి. నెల్లూరు నగర శివారు ప్రాంతమైన కొత్తూరు నుంచి ఆమంచర్లకు వెళ్లే పొదలకూరు రోడ్డుపై వందల సంఖ్యలో కోతులు ఆహారం కోసం వస్తున్నాయి. అటుగా వెళ్లే వాహనదారులు అరటిపండ్లు, ఇతర తినుబండారాలను అందిస్తున్నారు.
–న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

ఇళ్ల మధ్యే నీటి నిల్వలు

నగరంలోని చంద్రబాబునగర్‌లో ఇళ్ల మధ్య అపరిశుభ్రత తాండవిస్తోంది. భారీగా నీరు చేరి పచ్చగా మారి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. నిరుపేదల ఇళ్లు కూడా నీటిలోనే నానుతున్నాయి. రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు.
–న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

రహదారి గుంతలమయం

నగరంలోని రామకోటయ్య నగర్ వద్ద రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ రోడ్డు నుంచి వాహనదారులు నిత్యం బుజబుజపాలెం, కుమ్మరిగుంటకు వెళుతుంటారు. మూడు చోట్ల పెద్ద ఎత్తున గుంతలు పడటంతో రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. అధికారులు గుంతలకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

నెల్లూరు హాస్యనటుడికి పురస్కారం

నెల్లూరు(జడ్పీ): హైదరాబాద్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో నగరానికి చెందిన సినీ హాస్యనటుడు దొర్నాల హరిబాబుకు విశ్వకవి సంస్థ ఉత్తమ హాస్యనటుడు పురస్కారం అందజేసింది. సినీ హాస్యనటుడు గౌతమ్‌రాజు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

పింఛన్ల పంపిణీ

నెల్లూరుగ్రామీణం: కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్నారు. రూరల్ మండలం కాకుపల్లిలో తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

వేడుకగా కార్తీక ఏకాదశి

ఆదిదంపతుల ఊరేగింపులో భక్తులు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: మూలాపేటలోని మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం కార్తీక ఏకాదశిని వైభవంగా నిర్వహించారు. రాత్రికి ఆది దంపతులకు పల్లకీ ఉత్సవం జరిగింది. మూలాపేటలో శ్రీ వేణుగోపాలస్వామి, రంగనాయకస్వామి, మాగుంట లేవుట్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో, శబరి శ్రీరామ క్షేత్రం, కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలాపేటలోని రాజాగారివీధి, చెమ్మండివారితోటలోని మహాలక్ష్మి ఆలయాల్లో అమ్మవారికి పూజలు జరిగాయి.

ఉద్యోగులకు అండగా ఉంటాం

నెల్లూరు(రవాణా), న్యూస్‌టుడే: విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటామని ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్ రెడ్డి అన్నారు. నెల్లూరు రీజియన్ పరిధిలో విధి నిర్వహణలో నెల్లూరు-2 డిపో డ్రైవర్ వెంకయ్య (59), నెల్లూరు-1 డిపో కండక్టర్ రాఘవయ్య విధి నిర్వహణలో ఉంటూ చనిపోయారు. వారి భౌతికకాయాలకు ఆయన నివాళులు అర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ.25వేల చొప్పున అందజేశారు. జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి షేక్ షమీమ్, 1, 2 డిపోల మేనేజర్లు జి.వెంకటేశ్వర్లు, షేక్ కరిమున్నీసా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే సీఎం ధ్యేయం

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ మండలం కొత్త, పాత వెల్లంటి గ్రామాలకు చెందిన వైకాపాకు చెందిన కీలక నాయకులు రాపూరు అంజయ్య, పలగాని శివకుమార్‌రెడ్డి శనివారం ఆ పార్టీకి రాజీనామా చేసి తెదేపాలో చేరారు. నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో తెదేపాలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
● నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి 19వ డివిజన్ ముత్యాలపాలెంలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు ఎమ్మెల్యే పింఛను నగదును అందజేశారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని లేక్ వ్యూ కాలనీకి చెందిన సునీల్(31), సుశీల దంపతులు. వారి మధ్య మనస్పర్థల నేపథ్యంలో భార్య పుట్టింటికి వెళ్లింది. కాపురానికి రావాలని సునీల్ పలుమార్లు ఆమెను కోరినా రాలేదు. మనస్తాపానికి గురైన ఆయన శుక్రవారం రాత్రి ఇంట్లోని ఫ్యానుకు చీరతో ఉరేసుకుని మృతి చెందారు. మృతుని తండ్రి వెంకట శేషగిరి శనివారం దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత..: నెల్లూరు(వేదాయపాలెం): ప్రకాశం జిల్లా టంగుటూరు మండలానికి చెందిన లావణ్య(21)కు నెల్లూరు నాలుగో మైలుకు చెందిన వినోద్‌తో 2023లో వివాహమైంది. ప్రస్తుతం వారు నగరంలోని మల్లెతోటలో నివాసం ఉంటున్నారు. ఇటీవల వారి మధ్య మనస్పర్థలు చోటుచేసుకున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి వినోద్ పని నిమిత్తం తిరుపతికి వెళ్లారు. 'నేను చనిపోతున్నాను' అని శనివారం ఉదయం లావణ్య తన అక్క కీర్తికి, భర్తకు మెసేజ్ చేసింది. బంధువులు వెంటనే వచ్చి చూడగా.. చీరతో ఫ్యానుకు ఉరేసుకుని వేలాడుతూ కనిపించింది. ఆమె తండ్రి నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొండముచ్చులను బంధిస్తున్న నలుగురి అరెస్టు

నరసాపురం, అత్తిలి: కొండముచ్చులను బంధిస్తున్న నలుగురిని శనివారం అరెస్టు చేసినట్లు పశ్చిమగోదావరి జిల్లా అటవీ రేంజర్ ఎం.కరుణాకర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నెల్లూరుకు చెందిన నక్కల చిరంజీవి, బాలకృష్ణ, డబ్బా సురేశ్, పవర్ బాలకృష్ణలు కొద్దికాలం కిందట గణపవరం వచ్చి తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరు శనివారం అత్తిలి మండలం లక్ష్మీ నారాయణపురంలో కొండముచ్చు(లంగోర్)లను పట్టుకుని బంధిస్తుండగా స్థానికులు అడ్డుకుని అటవీశాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. వన్యప్రాణులైన కొండముచ్చులను బంధించడం, వధించడం నేరమని.. దీనికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని కరుణాకర్ చెప్పారు. ప్రత్యేక పరిస్థితుల్లో వాటిని బంధించాల్సి వస్తే ముఖ్య వన్యప్రాణి సంరక్షణాధికారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

అదనపు కట్నం కోసం ఒత్తిడి.. కేసుల నమోదు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని నవాబుపేటకు చెందిన రవితేజ, వరలక్ష్మి దంపతులు. వీరిది ప్రేమ వివాహం. కొంతకాలంగా భర్త, అత్తింటి వారు ఆమెను అదనపు కట్నం కోసం వేధిస్తున్నారు. వారి వేధింపులు తట్టుకోలేక సుబేదారుపేటలోని పుట్టింటికి వచ్చింది. వారి తీరులో మార్పు రాలేదు. బాధితురాలు శనివారం సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై సుల్తాన్ బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరు(నేర విభాగం): నెల్లూరు గ్రామీణ మండలం పెద్ద చెరుకూరులో ఉంటున్న వినయ్‌కుమార్, కృపా సంధ్యలకు ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. భర్త, అత్త సూర్యప్రభ, మామ రఘురామయ్య అదనపు కట్నం తీసుకురావాలని మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లగొట్టారు. బాధితురాలు నెల్లూరుగ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థినికి వేధింపులు.. పోక్సో కేసు నమోదు

నెల్లూరు(నేర విభాగం): ప్రేమించాలంటూ విద్యార్థినిని వేధింపులకు గురిచేస్తున్న యువకుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. వారి కథనం మేరకు.. నగరానికి చెందిన ఓ విద్యార్థిని డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతోంది. ఆమె ఇంటి పక్కనే సాయి నివాసం ఉంటున్నాడు. కొంతకాలంగా ప్రేమించాలంటూ బాలిక వెంటపడి వేధించసాగాడు. శుక్రవారం రాత్రి ఆమె ఇంటికి వెళ్లి చేయి పట్టుకుని ప్రేమించమని ఒత్తిడి చేశాడు. బాలిక తల్లి అడ్డుపోగా దుర్భాషలాడాడు. బాధితురాలి తల్లి శనివారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

కార్తిక వనభోజనం

నెల్లూరు(జడ్పీ): కార్తికమాసం సందర్భంగా ఆదివారం వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సేవా సంఘ ప్రతినిధులు ప్రకటించారు. పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో విరాట్‌నగర్‌లోని స్వామివారి దేవాలయం వద్ద కార్యక్రమం జరుగుతుందన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు అభినందనలు

AP రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న నెల్లూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ Y.O. నందన్ గారు

తుఫాను సమయములో నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో బాధితులకు మొంథా తుఫానులో ఉత్తమ సేవలందించినందులకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ద్వారా ఉత్తమ అవార్డు అందుకున్న నెల్లూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ Y.O. నందన్ గారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ...

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీమంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం వైకాపా జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు అందించాల్సిన సాయంపై మాట మాత్రమైనా ప్రకటన చేయని చంద్రబాబు.. తుపాన్ అంతా బాగా చేశానని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు.

సంతకాల సేకరణ కార్యక్రమానికి స్పందన

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నగరంలోని ప్రతి డివిజన్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన వస్తోందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని గాంధీబొమ్మ సెంటరులో కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

మలుపుల్లో ప్రమాదకర ప్రయాణం

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

నెల్లూరు చెరువు రోడ్డు మలుపులో గుంత..

నెల్లూరు నగరం, గ్రామీణ పరిధిలోని పలు రోడ్ల వద్ద మలుపులు ప్రమాదకరంగా మారాయి. కార్పొరేషన్ అధికారులు గానీ, ర.భ శాఖ అధికారులు గానీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించి శాశ్వత చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

నెల్లూరు, గ్రామీణ ప్రాంతంలో అయ్యప్పస్వామి గుడి మీదగా జాతీయ రహదారి వెళ్లే మార్గం, గాంధీనగర్ మలుపు వద్ద, నెల్లూరు చెరువు గేట్ సెంటర్ల వద్ద ఉన్న మలుపులు ప్రమాదకరంగా ఉన్నా.. సమీపంలో ఎలాంటి వేగనిరోధకాలు ఏర్పాటు చేయలేదు. ఏడాది కాలంగా అక్కడి రోడ్ల వద్ద శాశ్వత చర్యలు తీసుకోకుండా మట్టిపోసి చేతులు దులుపుకొంటున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. పోసిన మట్టి కూడా కేవలం 15 రోజుల్లోనే రూపురేఖలు కోల్పోతోందని స్థానికులు చెబుతున్నారు. అలాగే నగరం వ్యాప్తంగా పలు వీధుల్లో మలుపుల వద్ద జాగ్రత్తలు తీసుకునేందుకు చర్యలు లేవు. మూలాపేట రాజాగారి వీధి కునివద్ద, పాతజైలు సమీపాన, సరస్వతి నగర్ వద్ద, టక్కేమిట్ట ప్రధాన రోడ్డు నుంచి లోపలకు వెళ్లే మార్గం ఇలా 25 ప్రాంతాల పరిధిలో ఎలాంటి చర్యలు లేకపోవడంతో ప్రమాదాలకు ఆస్కారం ఉందని అక్కడి ప్రజలు తెలిపారు. కనీసం వేగనిరోధకం ఏర్పాటు చేయడం, రెడ్‌మార్క్ సూచికలు పెట్టడం, మలుపులు ఉన్నట్లు బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
● ఈ విషయాన్ని నెల్లూరు కార్పొరేషన్, ర.భ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్థానిక అధికారులను అప్రమత్తం చేసి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.

రెండోరోజూ ఉద్యోగుల నిరసన

నెల్లూరు(జడ్పీ): ర.భ ఎస్‌ఈ కార్యాలయం వద్ద ఆ శాఖ ఉద్యోగులు శనివారం రెండో రోజు కూడా నిరసన చేపట్టారు. భోజన విరామ సమయంలో చేపట్టిన నిరసనలో జేఏసీ నాయకులు శరత్‌బాబు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహ ఏర్పాటు పేరుతో చందాలు వసూలు చేశారని ఆరోపించారు. దివ్యాంగురాలైన అరుణకు ఉద్యోగోన్నతి కల్పించాలని, మహిళా వాచ్‌మెన్‌కు రాత్రి విధులు కేటాయించవద్దని కోరారు. కార్యక్రమంలో సురేశ్, రత్నం, మస్తానయ్య, రాము, షబ్బీర్ పాల్గొన్నారు.

इंडियन बैंक Indian Bank ALLAHABAD **ఇండియన్ బ్యాంక్** నాయుడుపేట బ్రాంచ్

ఓఆర్ఆర్ కాంప్లెక్స్, పాత జియన్‌టి రోడ్డు, నాయుడుపేట - 524126. ఫోన్ : 97019 44997

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన [illegible]

ఋణగ్రహీతలు : 1. వి.శేఖర్ రెడ్డి (ఋణగ్రహీత) ... చంద్ర శేఖర్ రెడ్డి ... నెల్లూరు-524002 [illegible]

బకాయి మొత్తం: తే.దీ. 30-10-2025 నాటికి రూ.19,65,951/- [illegible]

స్థిరాస్తి వివరాలు: [illegible]

రిజర్వు ధర : రూ.18,72,000/- ధరావతు : రూ.1,87,200/- బిడ్ పెంపుదల మొత్తం రూ.20,000/- ఆస్తి ఐడి నెం.: IDIB6694853783

ఆస్తి పై ఋణభారములు : లేవు

ఇ-వేలం తేదీ & సమయం : 19-11-2025 ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు

బిడ్డర్లు ... PSB Alliance Pvt. Ltd ... https://baanknet.com ... 82912 20220 ... support.BAANKNET@psballiance.com ... https://baanknet.com [illegible]

తేది: 31.10.2025, ప్రదేశం : నాయుడుపేట సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ ఇలా!

షెఫ్ స్పెషల్

పిల్లలు కుకీస్‌ను చాలా ఇష్టపడతారు. అందులోనూ క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ అయితే.. చూసేందుకు ఆకర్షణీయంగా, రుచిలో అద్భుతంగా ఉండి మరింత నచ్చేస్తాయి. వాటిని సులువైన పద్ధతిలో ఇలా చేసి చూడండి.

కావలసినవి: అన్‌సాల్టెడ్ బటర్ - కప్పు, పంచదార పొడి - ముప్పావు కప్పు, వెనిలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూన్, మైదాపిండి - 2 కప్పులు, ఉప్పు - చిటికెడు, పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలు (ఆన్‌లైన్‌లో దొరుకుతాయి) - అర కప్పు చొప్పున, వైట్ చాక్లెట్ - అలంకరించేందుకు

తయారీ: క్రాన్‌బెర్రీలను ముక్కలుగా కోసి ఉంచాలి. వెడల్పాటి పాత్రలో వెన్న, పంచదార పొడి, వెనిలా ఎక్స్‌ట్రాక్ట్, ఉప్పు వేసి ఎలక్ట్రిక్ మిక్సర్‌తో నాలుగు నిమిషాల పాటు బాగా కలపాలి. అందులో కొంచెం కొంచెం మైదా వేస్తూ బీట్ చేయాలి. మొత్తం కలిసిపోయి, మెత్తటి పిండి తయారయ్యింది- అనుకున్నాక.. పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలను జోడించాలి. అవి ఒకే దగ్గర కాకుండా పిండి అంతటా సమంగా ఉండేలా కలపాలి. ఈ పిండిని రెండు భాగాలు చేసి పాలిథిన్ కాగితంతో చుట్టి.. రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. రెండు గంటల తర్వాత పిండిని బయటకు తీసి.. పావు అంగుళం మందం ఉండేలా గుండ్రంగా లేదా, చతురస్రంగా కుకీస్ చేసుకోవాలి. వాటిని బేకింగ్ షీట్ మీద ఒకదానికొకటి తగలకుండా పరిచినట్లు అమర్చాలి. అవెన్‌ను 160 డిగ్రీల సెల్సియస్ వద్ద ప్రీహీట్ చేసి.. 12 నిమిషాలు బేక్ చేయాలి. చల్లారాక.. వైట్ చాక్లెట్‌ను చిలకరించాలి. అంతే.. రుచికరమైన కుకీస్ రెడీ.

'వాసూ! నీకు రెండ్రోజులు తిండి పెట్టకుండా మాడ్చాలిరా' అన్నాను.

'పర్లేదు, మిల్క్ షేక్‌లు తాగి బతికేస్తాగానీ.. నాకెందుకురా శిక్ష? నువ్వు వంట చేసినంతలో ఇంత ఫ్రస్ట్రేషనా?' అన్నాడు వాసు.

'నువ్వు డిస్టర్బ్ చేయడం వల్ల.. ఉప్పు రెండుసార్లు వేశాను' ఉక్రోషంగా అన్నాను.

'ఆడటం తెలీకపోతే తబలా సరిగ్గా లేదన్నారట. నీకు కంగారెక్కువ'

'నన్ను మరీ అండరెస్టిమేట్ చేయకు.. మాస్టర్‌షెఫ్‌ని కావాల్సినవాణ్ణి'

'చాల్లేగానీ.. ఇంతకీ కూర పనికొస్తుందా?'

'రిపేర్ చేస్తా! ఇవాళ టీ మానేయ్! ఈ పాలు కూరలో పోస్తే ఉప్పు బ్యాలెన్సయిపోతుంది'

'లేదు తలనొప్పిగా ఉంది, టీ కావాల్సిందే'

'సరే.. పెరుగుందా?'

'పెరుగూ లేదు, పనీరూ లేదు'

'పోనీ.. పాల ప్యాకెట్ తీసుకురా ప్లీజ్'

'నాకు మీటింగ్ ఉందని చెప్పాగా! కావాలంటే నువ్వే తెచ్చుకో' అనేసి వాసు స్నానానికి వెళ్లిపోయాడు.

ఇక లాభంలేదని కొంచెం కారం వేశా. ఉహూ ఉప్పు తగ్గలేదు. చింతపండు జోడించా. లాభం లేకపోయింది. కరివేపాకు కారం కనిపిస్తే వేశా.. అయినా బాగవలేదు. శనగపిండి కోసం వెతికా.. ఊళ్లో మా అమ్మ అయితే ఎంచక్కా సరుకులన్నీ డబ్బాల్లో వరుసగా సర్దుతుంది. మేం బ్రహ్మచారులం.. శతమర్కటాల్లా.. ఎప్పుడూ దూకుళ్లే తప్ప.. కుదురుగా, నిదానంగా ఉండటం మాకెక్కడ వీలవుతుంది? ఏది కావాలన్నా ప్యాకెట్ తెచ్చుకోవడం, అవసరమైనంత ఉపయోగించి, మిగిలిందాన్ని అలాగే ఉంచేస్తాం. దాంతో వంటింటి గట్టుమీద, కింద గోడ పొడుగునా బియ్యం, పప్పులు, ఉప్పు, పసుపు, గరంమసాలా, కూరగాయలు.. ఇలా డజన్ల కొద్దీ పొట్లాలూ, కవర్లూను. ఒక్కోటి విప్పి చూడటం, అది కాదని విసిరేయడం.. మొత్తానికి శనగపిండి కాదు గానీ బియ్యప్పిండి దొరికింది. ఓ గుప్పెడు వేసేశా.. ఉండలు కడితే చిరాకేసి గ్లాసుడు నీళ్లు చేర్చా. తీరా ఉప్పూ లేదూ, కారం లేదూ.. కనీసం కూరలా కూడా లేదు.. నీళ్లచారులా తయారైంది. విరక్తిగా స్టవ్వు ఆఫ్ చేశాను. ఇవాళ్టికి సరిపెట్టేసుకోమని వాసుని బుజ్జగించాను. డబ్బాలో అన్నం, ఆవకాయ పచ్చడి వేసుకుని ఆఫీసుకు బయల్దేరాను- 'ఈ ఆడోళ్లు ఏళ్ల తరబడి పద్ధతిగా వంటెలా చేస్తారో?!' అనుకుంటూ.

– రతన్‌బాబు గుమ్మడి, హైదరాబాద్

వనంలో విందు

కార్తికమాసంలో పూజలు, పెళ్లిళ్ల కోలాహలంతో పాటు ఊరూ వాడా వనభోజనాలు సందడి కనిపిస్తుంది. మనసుకు నచ్చిన ఆత్మీయులతో కలిసి పచ్చటి చెట్ల మధ్య పంచభక్ష్య పరమాన్నాలు తింటుంటే.. అంతకంటే ఆనందం ఇంకేముంటుంది! మీ వనభోజనంలో వీటిని చేర్చుకుని చూడండి...

అలసంద వడలు

కావలసినవి: అలసందలు - కప్పు, బియ్యప్పిండి - 4 స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు - పావు స్పూన్, మొక్కజొన్న పిండి - ఒకటిన్నర టేబుల్ స్పూన్, అల్లం ముద్ద, జీలకర్ర - స్పూన్ చొప్పున, ఉల్లిపాయ - 1, పచ్చిమిర్చి - 2, కొత్తిమీర తరుగు - పావు కప్పు, నూనె - వేయించేందుకు సరిపడా

తయారీ: అలసందలను కడిగి, నానబెట్టాలి. నాలుగు గంటల తర్వాత ఉప్పు చేర్చి.. గ్రైండ్ చేయాలి. పిండిని వెడల్పాటి పాత్రలోకి తీసి.. పసుపు, అల్లం ముద్ద, జీలకర్ర, సన్నగా తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో గారెలు చేసి.. కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని టిష్యూ కాగితం మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. కరకరలాడే అలసంద వడలు కొబ్బరి లేదా పల్లీ పచ్చడితో తింటే వహ్వా అనిపిస్తాయి.

క్యారెట్ గులాబ్‌జామ్

కావలసినవి: పంచదార - 250 గ్రాములు, పాలు - 200 ఎం.ఎల్, యాలకులు - 4, క్యారెట్లు - 600 గ్రా, మిల్క్ పౌడర్ - 100 గ్రా, నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు, ఉప్మారవ్వ - 5 టేబుల్ స్పూన్లు, నూనె - వేయించేందుకు సరిపడా, పిస్తా పలుకులు - 2 స్పూన్లు

తయారీ: పంచదారలో 200 ఎం.ఎల్ నీళ్లు, యాలకులు చేర్చి సన్న సెగ మీద కలియతిప్పుతుండాలి. కొంచెం చిక్కగా అయ్యాక దించేసి పక్కనుంచాలి. క్యారెట్లు కడిగి.. పీల్ చేసి.. గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. క్యారెట్ ముద్దను వేయించాలి. అది వేగిన తర్వాత పాలు, రవ్వ జతచేసి.. కలియబెడుతుండాలి. పాలన్నీ ఇగిరిపోయి.. పొడిపొడిలాడుతున్నప్పుడు మిల్క్ పౌడర్ జోడించి.. ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. దగ్గరగా అయ్యాక సెగ తీసేసి.. ఆరేడు నిమిషాల పాటు చల్లారనివ్వాలి. ఈ మిశ్రమంతో చిన్న బాల్స్‌లా చేసి కాగుతున్న నూనెలో దోరగా వేయించాలి. వాటిని పంచదార సిరప్‌లో వేసి, పిస్తా పలుకులు చల్లాలి. అవి ఓ గంట నానితే చాలు.. నోరూరించే క్యారెట్ గులాబ్‌జామ్ రెడీ.

పనస పులావ్

కావలసినవి: బాస్మతి బియ్యం - 2 కప్పులు, పనసకాయ ముక్కలు - 3 కప్పులు, పెరుగు - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, నెయ్యి - టేబుల్ స్పూన్, ఉల్లిపాయలు - పెద్దవి 2, టొమాటో - 1, పుదీనా, కొత్తిమీర తరుగు - గుప్పెడు చొప్పున, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒకటిన్నర స్పూన్, పచ్చిమిర్చి - 4, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర, కచ్చాపచ్చా దంచిన మిరియాలు, పులావ్ పౌడర్ - స్పూన్ చొప్పున, పసుపు - అర స్పూన్, యాలకులు - 3, లవంగాలు - 5, దాల్చినచెక్క - అంగుళం ముక్క, స్టార్‌మొగ్గ - 1, జాపత్రి - కొద్దిగా, బిర్యానీ ఆకులు - 2, జీడిపప్పులు - 10, నిమ్మరసం - పావు స్పూన్

తయారీ: పనసకాయ ముక్కలను నీళ్లలో వేసి ఉంచాలి. బియ్యం కడిగి ఓ పావుగంట నానబెట్టాలి. కుక్కర్‌లో నూనె, నెయ్యి వేడిచేసి.. బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క, స్టార్‌మొగ్గ, యాలకులు, లవంగాలు, జాపత్రి, జీలకర్ర, మిరియాలు, జీడిపప్పులు, వేయాలి. అవి వేగాక పుదీనా, ఉల్లి తరుగు, టొమాటో, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు, పనసకాయ ముక్కలు జతచేసి.. కలియతిప్పుతుండాలి. అవి కాస్త వేగాక... ధనియాల పొడి, గరంమసాలా, పసుపు, ఉప్పు, పులావ్ పౌడర్, పెరుగు వేసి కలపాలి. నిమిషం తర్వాత బియ్యం, తగినన్ని నీళ్లు జోడించి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. కుక్కర్ మూత తీసి.. కొత్తిమీర తరుగు, నిమ్మరసం చల్లితే పనస పులావ్ పూర్తయినట్లే. ఇందులోకి కీరదోస రైతా సూపర్‌గా ఉంటుంది. ఈ లెక్కల ప్రకారం అవసరమైనంత మోతాదులో చేసుకోవాలి.

aha@eenadu.in

ఆహా!

బ్రెడ్డు బంగాళదుంపలతో చిరుతిండి

పాఠకవంట

మనందరికీ సాయంత్రమయ్యేసరికి ఏవో చిరుతిళ్లు కావాలనిపిస్తుంది. అలాంటప్పుడు మిర్చిబజ్జీ, సమోసా, పకోడీల్లాంటివి చేస్తాం లేదా తెప్పించుకుంటాం. ఎప్పుడూ అవేనా అనిపించకుండా కొంచెం ప్రత్యేకమైన స్నాక్స్ కావాలంటే 'ఆలూ ట్రయాంగిల్స్' బాగుంటాయి.

ఈ చిరుతిండి కోసం.. బంగాళదుంపలు - 4, బ్రెడ్ స్లైసులు - 6, ఉప్పు - రుచికి తగినంత, అల్లం పచ్చిమిర్చి ముద్ద - స్పూన్, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ - అర స్పూన్ చొప్పున, బియ్యప్పిండి - 2 టేబుల్ స్పూన్లు, మొక్కజొన్న పిండి - టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు - గుప్పెడు, నూనె - వేయించడానికి సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో నీళ్లలో ముంచి తీసిన బ్రెడ్ స్లైసులను, ఉప్పు, అల్లం పచ్చిమిర్చి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ జతచేసి కలపాలి. ఇప్పుడు బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి కూడా వేసి ఉండలు కట్టకుండా మరోసారి కలపాలి. ఈ మిశ్రమంతో కాస్త మందమైన రొట్టెలు చేసి.. త్రిభుజాల్లా కట్ చేయాలి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే.. కరకరలాడే చిరుతిండి సిద్ధమైపోతుంది. ఈ 'ఆలూ ట్రయాంగిల్స్' పల్లీ లేదా పుదీనా పచ్చడితో తింటే సూపర్‌గా ఉంటాయి. ఒకసారి ప్రయత్నించి చూడండి.. ఇంట్లో అందరికీ నచ్చేస్తాయి.

– వి.రోహిత, హైదరాబాద్

కీళ్లనొప్పులను తగ్గిస్తాయివి!

ఆహారం ఆరోగ్యం



అనేక పదార్థాల్లో నువ్వులు ఉపయోగిస్తాం. ఇవి రుచిలోనే కాదు.. పోషకవిలువలు అందించడంలోనూ అదుర్సే!

- నువ్వులను మన ఆహారంలో చేర్చుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- ఎముకలకు పటుత్వం వస్తుంది. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.
- ఆయుర్వేద వైద్యంలో వీటిని మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు.
- రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తంలో చక్కెర స్థాయి క్రమద్ధంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది.
- ముఖానికి మెరుపు వస్తుంది. చర్మం ముడతలు పడకుండా అరికడతాయి కాబట్టి వయసు మీదపడినట్లుండదు.
- నువ్వుల్లో ప్రొటీన్లు, విటమిన్లు, విస్తారంగా ఉంటాయి.
- వేయించిన నువ్వుల కంటే నానబెట్టిన లేదా మొలకెత్తినవి మరీ మంచిది.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేటి (నవంబరు 2, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: క్రీడల్లో విద్యార్థినులు ఉన్నతంగా రాణిస్తున్నారని హెచ్‌ఎం సుజాత తెలిపారు. బుచ్చిలోని బెజవాడ బుజ్జమ్మ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం శనివారం జరిగింది. హెచ్‌ఎం మాట్లాడుతూ అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీల్లో లహరి, అండర్-17 నెట్‌బాల్ పోటీల్లో మోక్షిత, అండర్-14 నెట్ బాల్ పోటీల్లో సాహిత, గీతిక ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

ప్రతిభ చూపిన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): సంగం మండలం పెరమన జాతీయ రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నగరంలోని గుర్రాల మడుగు సంఘానికి చెందిన శేషం శేరమ్మ, బాల వెంగయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబ సభ్యులను శనివారం మంత్రి నారాయణ పరామర్శించారు. అధైర్యపడొద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ అనురాధ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, జడ్పీటీసీ మాజీ సభ్యులు విజేతరెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ. 11,613
సవర ధర:	రూ. 92,904
వెండి గ్రాము :	రూ. 157. 70

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	137
లేయర్	120
బ్రాయిలర్స్	246
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	204

EENADU Classifieds

AGRI BUSINESS

SEEDS

KNM-1638, BPT-5204 (900) 25 Kgs, KNM-12368, 12510, DRR-5375,80, B- SPL, నంద్యాల సీడ్స్. సెల్: 94906 23039.

AUTO

VEHICLES FOR SALE

Tanker Lorriers for Sale Ashok Leyland 14 Tyre 2018, 2019 Model 4 No's 34KL Explosive MS Tanker Lorries with Good Running Condition. Contact: 9848281345.

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

A reputed High School for sale at Vidavaluru & Pre Primary School also in Prime Location of Nellore city. 9390930091

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటిపద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

BUILDING CONSTRUCTION

Building Contract for Structural, architectural vasthu plan, quality construction with material, renovation work and interior, any work. Contact: 94912 77325

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp: సండే మార్కెట్, పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత ✆ 2347011

EDUCATION

DISTANCE EDUCATION

10th/Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS, MA, M.Com, M.Sc, MCA, MBA, MLIS, Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT ✆ 9030030125

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

వీర వృద్ధుల ఆశ్రమం, వృద్ధులకు, మంచానున్న వారికి, కోమస్థితి, నాజల్ ఫీడింగ్, పక్షవాతం వారికి అన్ని సేవలందించగల ఆశ్రమం, నెల్లూరు. ✆ 9542445666

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

సాక్షి Opp. అల్లీపురం రోడ్డు, ధనలక్ష్మీపురంలో 100 అం||ల కమర్షియల్ ప్లాట్లు, శ్రీహరినగర్, SP ఆఫీస్ దగ్గర కమర్షియల్ బిల్డింగ్స్ అమ్మ|| 7702023359

FLAT FOR SALE

ఒక్కొక్క ఫ్లోర్‌కు ఒక్కొక్క ఫ్లాట్ కలిగిన 2100 Sft ఇండిపెండెంట్ ఫ్లోర్ అమ్మకమునకు కలదు. చిల్డ్రన్స్ పార్క్ దగ్గర, Nellore ✆ 9441863343

పెద్ద చెరుకూరు (అల్లీపురం) సిరిగార్డెన్స్‌లోని గణేష్ సాగర్ అపార్ట్‌మెంట్‌లో 2BHK West ఫేస్ ఫ్లాట్స్ (1300 Sft) అమ్మబడును. మర్రి శీనయ్య. ✆ 97019 04999, 96184 84822.

నెల్లూరు, మూలాపేట రాగిచెట్టు సెంటర్, సింహపురి ప్రైడ్ Appartmentలో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మబడును. ✆ 8333940904

HOUSE FOR SALE

నెల్లూరు గాంధీబొమ్మసెంటర్, రాయాజీవీధి దగ్గర ఉన్న ద్రోణంరాజు వారి వీధిలో D.No.17-51గల 22.5 అం||ల మిద్దె ఇల్లు అమ్మబడును. ✆ 83094 31114

విజయ మహల్ సెంటర్ శ్రీనివాస అగ్రహారం 2వ మెయిన్ రోడ్డు నందు 34 అంకణములు సిమెంట్ రేకుల ఇల్లు 800 SFT అమ్మబడును. సంప్రదించండి: 9866559551 (నో బ్రోకర్స్)

నెల్లూరు పడారుపల్లి మారుతి లేఅవుట్‌లో 22 అం||లో 25 అం|| కట్టుబడి గల డూప్లెక్స్ ఇల్లు, 3 బెడ్‌రూం, వెస్ట్‌ఫేస్, కార్ పార్కింగ్‌తో అమ్మబడును. ధర 80 లక్షలు ✆ 94401 82350

LAND FOR SALE

Land for sale: నాలుగు ఎకరాల ల్యాండ్ ఫర్ సేల్ మనుబోలు దగ్గర NH5 బైపాస్ పక్కన, Contact: 9849048316, 9299990603

PLOT FOR SALE

West Facing 33 Ank plot Iskcon city Block C for Sale. No Brokers. Ph: 9121846697

Corner Plot, Srinagar Colony, Konda Balaram Reddy Layout, Damoro Showroom Backside. No Mediators. Ph: 8317516116

నెల్లూరు ధనలక్ష్మీపురంలోని నిజాం ఎస్టేట్‌లో గల డీటీసీపీ అప్రూవల్ కలిగిన తూర్పు ఫేసింగ్ 33.33 అంకణం కలిగిన మూడు ప్లాట్స్ అమ్మకానికి కలవు. ఫోన్: 9949257950

నెల్లూరు సిటీ వెదాయపాలెం చంద్రమౌళినగర్ ఏరియాలో 32 అంకణముల దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మకంనకు కలదు. ✆ 8790698889.

నెల్లూరు ధనలక్ష్మీపురం వద్ద ఉన్నMK లేఅవుట్‌లో 26 అంకణముల ప్లాట్ అమ్మబడును. సంప్రదించండి. ✆ 98499 98265

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట RSR స్కూల్ ఎదురు వీధిలో పూర్ణా బిస్కట్ ఫ్యాక్టరీ ప్రక్కన 175 అంకణముల స్థలం అమ్మబడును. సంప్రదించండి. ✆ 9866721827

ఆత్మకూరు బస్టాండ్ Opp: అల్లీపురం కొత్తకాల్వ సెంటర్ 3వ మైలు, పొదలకూరు దగ్గర నుడా అప్రూవ్ ప్లాట్స్. అం. లక్ష, స్పాట్ రిజి, బ్యాంకులోన్. ✆ 9121459131

రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు గ్రాడ్యుయేట్స్ & పోస్ట్ గ్రాడ్యుయేట్స్, రిటైర్డ్ పర్సన్స్ & లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం + ఇన్సెంటివ్స్ ✆ 93469 48665

LEASE/ SALE

వనంతోపు సెంటర్‌లో ఉన్న మా రాయల్ సూపర్ మార్కెట్‌ను ఫ్రాంఛైజ్‌గా కానీ మీరుకోరిన విధంగా మీకు సేల్‌గా కానీ ఇవ్వబడును. కాంటాక్ట్ ✆ 98480 13463

TO LET

నెల్లూరు విజయమహల్ గేట్ దగ్గర శ్రీనివాస అగ్రహారం దీప్తి టవర్స్ అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్‌లో 2 బెడ్‌రూమ్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. 99630 14114.

టెక్కేమిట్ట BLS అపార్టుమెంట్‌లో ఈస్ట్‌ఫేస్ 1400 Sft 2BHK ఫ్లాట్ నెం : 202, 24 hrs కరెంట్, లిఫ్ట్‌తో అద్దెకు కలదు. ✆ 9491926097

టెక్కేమిట్ట BLS అపార్టుమెంట్‌లో ఈస్ట్‌ఫేస్ 1400 Sft, 2 BHK ఫ్లాట్ నెం: 102, 24 Hrs కరెంట్, లిఫ్ట్‌తో అద్దెకు కలదు. ✆ 98669 04722

TO-LET
నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్కు రోడ్డు, అయోధ్యనగర్ నందు 8000 చ|| అ|| గల 4 అంతస్తుల భవనము, స్కూలు, కాలేజి, కోచింగ్ అకాడమి (or) P.G. హాస్టలు వ్యాపార లావాదేవీలకు అనుకూలము గల భవనము అద్దెకు కలదు.
సం|| 94415 09707

COMMERCIAL

In Nellore Pogathota Commercial Space of 2000 Sft Ground Floor, 1st Floor 900 Sft, 2nd Floor 1000 Sft available for Hospitals & Diagnostic Centres. ✆ 90009 33199

Available G+2, 5,000 Sft. Commercial Building for Rent at Fathekhanpeta Main Road, Nellore Town. 9849048316, 9299990603

గోడౌన్ లీజుకు : హరనాథపురం గోమతినగర్ మధ్యలో NH16 కి దగ్గర 3600 Sft. ఏ వస్తువులైన భద్రపర్చుటకు. ✆ 98489 20567, 94909 59859

నెల్లూరు వేదాయపాళెం GNT రోడ్డులో 564sft 1128sft 1692sft కమర్షియల్ షాప్స్ GF & FF విడివిడిగా బాడుగకు కలవు. ✆ 9849998265

పొగతోట సాయిబాబా గుడి దగ్గరలో (1700 sqf) హాస్పిటల్స్ కొరకు గ్రౌండ్ ఫ్లోర్, 3 కార్ల పార్కింగ్ (Open Place తో) బాడుగకు ✆ 92984 53998

నెల్లూరు పొదలకూరురోడ్డు కావేరినగర్‌లో 2000sft గల షాపులకు లేక సూపర్ మార్కెట్‌కు లేక బ్యాంక్‌లకు, ఆఫీసులకు బాడుగకు ఇవ్వబడును. ✆ 9960622594

నెల్లూరు మైపాడు రోడ్డు హైవే సర్వీస్ రోడ్డుకు దగ్గరలో 33&40 అం||లు ప్లాట్లలో గోడౌన్ కట్టి అద్దెకు ఇవ్వబడును, ప్లాట్లు అమ్మబడును. అం||:2,25,000. ✆7675815600

నెల్లూరు ధనలక్ష్మీపురంలో 2000 s.ft (2nd ఫ్లోర్) ఆఫీస్, కమర్షియల్‌కు ఫర్నిచర్‌తో సహా అద్దెకు కలదు. సంప్ర: 94254 01476

JOBS

రామకృష్ణ గ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు,పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18వేలు ✆ 95420 47788, 82475 00574

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96764 91122.

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూడిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+ వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 01122, 96769 01122.

సురక్ష హాస్పిటల్ కందుకూరు నందు PRO గా పనిచేయుటకు Degree, Any Qualification Persons కావలెను. సంప్ర. ✆ 93476 41395

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

కంప్యూటర్ / జెరాక్స్ ఆపరేటర్స్ కావలెను. అనుభవం అవసరం లేదు. యువతీ, యువకులు సంప్ర: యూనివర్సిటీ జెరాక్స్, గాంధీబొమ్మ వద్ద, నెల్లూరు. 9848154861

ప్రముఖ కంపెనీలో స్కానింగ్ కోసం అభ్యర్థులు అవసరం. అర్హత: ఇంటర్/ ఏదైనా, డిగ్రీ, కందుకూరు Ph: 9710545012.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన రిసెప్షనిస్ట్ కావలెను. Contact: 9492806925, 9491033663

ఫోర్స్ మోటార్స్ కంపెనీ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & రిసెప్షనిస్ట్ కావలెను. అమృత మోటార్స్, బుజబుజనెల్లూరు ✆ 9581299916, 9492934103

CAMS ఆఫీస్ నందు పని చేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్ కావలెను. ఫ్లవర్ మార్కెట్ దగ్గర, ఆత్మకూరు బస్టాండ్, నెల్లూరు. ✆ 93912 99220

ప్రముఖ ఆయుర్వేదిక్ కంపెనీ తరపున పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్ & ఎగ్జిక్యూటివ్స్ & బిజినెస్ ప్రమోట్ చేయగలిగిన లేడీ టెలికాలర్స్ కావలెను. 7286808808

చిల్డ్రన్స్ పార్క్ సాయిబాబా గుడి దగ్గర సాయి అక్షయ హోమ్ P.No.103, సా|| 5.30 నుంచి 7.30 వరకు వంట చేయుటకు వంట మనిషి కావలెను. 8074953936

బెంగుళూరులోని స్టీల్ కంపెనీలో పని చేయుటకు 2 పోస్టులు Male/ Female కావలెను. జీతం :12500/-, ఇల్లు ఇవ్వబడును. ✆9845088333, 9010559955

కావలెను
WANTED
SALES Executive / Promoter / Consultant
SERVICE Executive / Promoter / Consultant
APPLY WITH RESUME
SIVA MEDICAL SYSTEMS
13-2-70/A, 2nd Lane, Gunturivari Thota, Kottapeta, Guntur - 522 001.
Cell: +91 - 707 777 6560, hr@sivamedicalsystems.in / sivamedicalsystems@gmail.com

TOURS AND TRAVELS

2 రైలు యాత్రలు: 1. కాశీ, అయోధ్య, చిత్రకూటం, ప్రయాగ 16-1-26, 2. వైద్యనాధ్, కామఖ్య, కలకత్తా 24-1-26, 7 రోజులు, టిక్కెట్: 14,000, K.వాసు. ✆ 94913 40504

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రశాంతి నిలయం.. దేదీప్యమానం

సత్యసాయి శత జయంతి వేడుకలకు పుట్టపర్తి ముస్తాబు అవుతుంది. ప్రశాంతి నిలయం విద్యుత్తు కాంతులతో దివ్యతేజోమయంగా వెలుగులీనుతోంది. స్వాగత తోరణాలు, భవనాలను అందంగా ముస్తాబు చేశారు. యజుర్వేద మందిరం, ట్రస్టు కార్యాలయం, సత్యసాయి ఇండోర్ స్టేడియం, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, మందిరంలోని చెట్లకు విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయడంతో దగదగమెరుస్తున్నాయి.

- న్యూస్‌టుడే, పుట్టపర్తి

పింఛన్లు 93.18 శాతం పంపిణీ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లావ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఉదయం 7 గంటలకే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు ప్రారంభించారు. తొలిరోజు 2,63,531 మందికిగాను 2,46,847 మందికి 93.18 శాతం పింఛన్లు పంపిణీ చేశారు. మిగిలిన వారికి సోమవారం పంపిణీ చేయనున్నారు.

పారిశ్రామిక హబ్‌గా మారుస్తాం

పెద్దన్నవారిపల్లి ప్రజావేదికలో సీఎం చంద్రబాబు

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు, చిత్రంలో మంత్రులు సత్యప్రసాద్, సవిత, ఎంపీ బీకే, ఎమ్మెల్యే కందికుంట తదితరులు

గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరిస్తున్న సీఎం

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే బృందం: రానున్నరోజుల్లో శ్రీసత్యసాయి జిల్లా అగ్రగామిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తలుపుల మండలం పెద్దన్నవారిపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉంటుంది. జిల్లాకు సమీపాన ఉన్న బెంగళూరు ఎయిర్‌పోర్టు ఓ వరం. లేపాక్షి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. హిందూపురానికి మరిన్ని పెట్టుబడులు తీసుకొస్తాం. డిఫెన్స్ కారిడార్ కింద పరిశ్రమలు ఏర్పాటు అవుతాయి. పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తిని పెంచుతామన్నారు. జిల్లాలో 2.64 లక్షల మందికి పింఛన్ల కోసం రూ.116 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో భర్త చనిపోతే భార్యకు పింఛను ఇచ్చేవారు కాదు. ఇప్పుడు వెంటనే ఇచ్చేలా చూస్తున్నాం. మాకు డబ్బు ముఖ్యం కాదు ప్రజలను ఆదుకోవడమే ప్రధాన కర్తవ్యం. వైకాపా హయాంలో 2.50 లక్షల మంది వాలంటీర్లను పింఛన్లు ఇవ్వడానికి పెట్టారు. ప్రస్తుతం గతం కంటే మెరుగ్గా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు.

● కదిరిలో అడిషనల్ జిల్లా కోర్టు ఏర్పాటు చేస్తాం. మైనార్టీలకు 6 నుంచి 12 వరకు చదువుకునేందుకు పాఠశాల మంజూరు. ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఒక దివ్యక్షేత్రంగా మారుస్తాం. రెండు డిగ్రీ కళాశాలలు, రూ.7 కోట్లతో మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు.

రోడ్డు నిర్మించాలని.. ముప్పు తప్పించాలని..

● చంద్రబాబు ప్రసంగిస్తుండగా వడ్డిపల్లెకు రోడ్డు కావాలంటూ కొందరు యువకులు అరిచారు. సీఎం స్పందించి రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

● యరబోయిన పసులతో పులివెందుల వాసులకు ముప్పుతప్పేలా చర్యలు చేపట్టాలని అక్కడి ప్రజలు ప్రజావేదిక వద్ద ఫ్లెక్సీలు ప్రదర్శించారు.

ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి

కొండకు అటువైపు జగన్.. ఇటువైపు మేం

సభలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ మారుమూల పల్లెలో సీఎం పర్యటన ఎందుకు పెట్టారని అందరూ అనుకుంటారు. దీనికి ఒక ప్రత్యేకత ఉంది. ఈ గ్రామంలో కొండకు అటువైపు జగన్.. ఇటువైపు మేమున్నాం. కదిరికి వైకాపాతో మేలు జరుగుతుందని నమ్మబలికాడు. ఇక్కడ గొడ్డలి కొనుగోలుచేసి బాబాయ్‌ను చంపి.. ఈ ప్రాంతానికి అప్రతిష్ఠ తీసుకొచ్చారని విమర్శించారు. జగన్ రక్తం పారించిన గడ్డకు కూటమి ప్రభుత్వంలో సాగు, తాగునీరు అందించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ మరో 20 ఏళ్లు అధికారంలో కొనసాగితే దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడుతుందన్నారు.

ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు పరిటాల సునీత, సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఎంతో ఆనందంగా ఉంది

- రెడ్డెమ్మ, టీ దుకాణం నిర్వాహకురాలు

ముఖ్యమంత్రి చేతుల మీదుగా పింఛన్ తీసుకోవడం ఆనందంగా ఉంది. ఇక్కడ టీ తాగి, నా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భర్త కరోనా కాలంలో చనిపోయారు. ఇద్దరు కుమార్తెల వివాహానికి రూ.6 లక్షల వరకు అప్పు చేసినట్లు చెప్పడంతో.. ఆదుకునేలా కలెక్టరును సీఎం ఆదేశించారు.

ఇద్దరు మహిళల దత్తత

తలుపుల, న్యూస్‌టుడే: ప్రజావేదికలో పీ-4 కార్యక్రమంలో భాగంగా ఇద్దరు మహిళలను దాతలు దత్తత తీసుకున్నారు. వారిని ఎలా అభివృద్ధి చేస్తారు. మీ ఆదాయ వనరులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి దాతలను ప్రశ్నించారు. అనంతరం వారిని సన్మానించారు.

● మహేశ్వరి విభిన్న ప్రతిభావంతురాలు. ఇంటర్ చదువుకుంది. పింఛన్ సొమ్ముతో తల్లిదండ్రులను పోషిస్తుంది. ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరింది. ఇందుకు గ్రామీణ రూరల్ ఫ్రెండ్స్ సంస్థ అధ్యక్షుడు మన్సూర్ ముందుకొచ్చి దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈయన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. వేతనంలో 30 శాతం సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగ అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

● చైతన్య అనే మహిళకు చెందిన ముగ్గురు పిల్లలను దత్తత తీసుకుంటున్నట్లు వేపమానిపేటకు చెందిన తెదేపా నాయకుడు బాబురెడ్డి అలియాస్ బాబు ప్రకటించారు. పిల్లలను చదివించడానికి, ఆరోగ్యపరంగా మెరుగైన వైద్యం చేయించడానికి దత్తత తీసుకున్నారు. ప్రభుత్వం పరంగా ఆమెకు పక్కా గృహం మంజూరు చేయాలని జిల్లా కలెక్టరును ముఖ్యమంత్రి ఆదేశించారు.

పోలీస్‌స్టేషన్లకు కొత్త వాహనాలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చొరవతో సీఎస్ఆర్ నిధుల ద్వారా కదిరి పోలీస్ సబ్‌డివిజన్‌కు 8 కొత్త వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ వాహనాల తాళాలను శనివారం తలుపుల మండలంలోని పెద్దన్నవారిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఎస్పీ సతీష్‌కుమార్‌కు అందజేశారు. కదిరి నియోజకవర్గ పరిధిలోని పోలీసు వాహనాలు సరైన కండీషన్‌లో లేవని తెలుసుకున్న ఎమ్మెల్యే రూ.1.10 కోట్లు సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషియల్ రెస్పాన్స్‌బులిటీ) నిధులతో ఈ వాహనాలను కొనుగోలు చేశారు. ప్రభుత్వంపై భారం పడకుండా వాహనాలు కొనుగోలు చేయించిన కందికుంటను ముఖ్యమంత్రి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి ఉన్నారు.

సీఎం నుంచి తాళం అందుకుంటున్న ఎస్పీ సతీష్‌కుమార్

జ్యోతి వెలిగించి శిబిరాన్ని ప్రారంభిస్తున్న ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్

అంతర్జాతీయ వైద్యశిబిరం ప్రారంభం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శనివారం అంతర్జాతీయ వైద్యాశిబిరాన్ని ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ ప్రారంభించారు. శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ నుంచి 67 మంది, సత్యసాయి సేవా సంస్థలకు చెందిన 145 మంది వైద్యులు, 70 మంది పారా మెడికల్ సిబ్బంది, 70 మంది అనుబంధ ఆరోగ్య సంరక్షణ నిపుణులు జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, గైనకాలజీ, నేత్రవైద్యం, ఈఎన్‌టీ, డెర్మటాలజీ, సైకియాట్రీ తదితర వైద్య సేవలు అందించనున్నారు. రోగులకు ఉచితంగా మందులు ఇవ్వనున్నారు. ఈ నెల 30 వరకు నిర్వహించే ఈ శిబిరంలో రోజూ ఉదయం 9 నుంచి రాత్రి 7గంటల వరకు రోగులకు వైద్యసేవలందిస్తారు.

చిన్నారులు.. దేవతామూర్తులు

సోమందేపల్లి అంబాభవాని కల్యాణ మండపంలో బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నుంచి ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్య దర్శనం సెట్టింగ్ వేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వేషధారణ ఆకట్టుకుంది.

-న్యూస్‌టుడే, సోమందేపల్లి

చువ్వలు.. ప్రమాద ఘంటికలు

చెన్నేకొత్తపల్లి మండలం ఎన్ఎస్‌గేట్ సమీపంలో 44వ జాతీయ రహదారి వంతెన ప్రభుత్వ నర్సరీ వద్ద ఇనుప చువ్వల దిమ్మె ప్రమాదకరంగా ఉంది. ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలు అదుపు తప్పి రహదారి పక్కకు దూసుకెళ్లకుండా దారి పక్కన దిమ్మెలు ఏర్పాటు చేశారు. ఒక దిమ్మెను గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో కాంక్రీట్ తొలగి ఇలా ఇనుప చువ్వలు బయటకు వచ్చాయి. అదుపు తప్పిన వాహనం వాటిపై పడితే పెను ముప్పు వాటిల్లే ఆస్కారం ఉంది.

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

మహిళల నవ చైతన్యం.. మనమిత్రతో సొంతం!

“ అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళలకు సరికొత్త నైపుణ్యాలు అందివ్వడానికి ప్రజ్ఞా వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ కృత్రిమ మేధ ఆధారిత ఈ లెర్నింగ్ అందుబాటులోకి తీసుకొచ్చింది. కోరుకున్న సేవలు అరచేతిలో చూసుకుంటున్నారు. సంఘంలో సభ్యులు అయి ఉండి ఆండ్రాయిడ్ ఫోను ఉంటే చాలు నైపుణ్యాల పెంపు, విజ్ఞానవేదికగా వాడుకొనే వెసులుబాటు కల్పించారు. ఆయా ప్రాంతాల్లో శిక్షణలు ఇవ్వడంతో మనమిత్ర యాప్ ద్వారా 9రకాల వాట్సప్ సేవలు విరివిగా ఉపయోగించుకుంటున్నారు. ”

అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో..

నగర, పురపాలికలు:	12
మెప్మా ఫెడరేషన్లు:	628
సంఘాలు:	20,322
సభ్యులు:	2,03,220
రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు:	3700

వాట్సప్ సేవలపై అవగాహన పొందుతున్న మహిళలు

ఏం చేయాలి

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలో సభ్యులు అయి ఉండాలి. వాట్సప్ నంబరు 95523 00009కు సభ్యుల వాట్సప్ నుంచి హాయ్ అని మెసెజ్ చేయాలి. ప్రభుత్వానికి సంబంధించిన పలురకాల సేవలు అందులో కన్పిస్తాయి. కేవలం మెప్మాకు సంబంధించిన మనమిత్ర ఫ్లాట్‌ఫాం మీద క్లిక్ చేస్తే 9రకాల సేవల్లో కావాల్సిన అంశం వివరాలు పొందొచ్చు.

★ స్వయం సహాయక సంఘం, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్, జడ్‌యూఎస్ వివరాలు
★ పొదుపునకు సంబంధించిన అంశాలు చూసుకోవచ్చు
★ తీసుకున్న రుణం, చెల్లించిన వివరాలు, నిల్వ ఉన్న అప్పు
★ సంఘానికి సంబంధించిన ఆడిట్ నివేదిక దిగుమతి చేసుకోవచ్చు
★ ప్రజ్ఞా వర్చువల్ ట్రైనింగ్ అకాడమీలో పేర్లు నమోదు చేసుకోవచ్చు.

కొత్త అంశాలు నేర్చుకున్నా.. - రమాదేవి, రాణినగర్

నేను కేవలం 10వ తరగతి మాత్రమే చదివా. వాట్సప్ సేవల ద్వారా కంప్యూటర్ ఇంజినీరింగ్ చదివిన తరహాలో అవగాహన పొందొచ్చు. వీడియో చూసి కొత్త అంశాలను నేర్చుకున్నా..

ప్రతి సభ్యురాలికి చేరువ - విశ్వజ్యోతి, మెప్మా పీడీ

మనమిత్ర వాట్సప్ సేవలు ప్రతి సభ్యురాలికి చేరువ చేస్తాం. నగర, పురపాలికల్లో శిక్షణలు ఇస్తున్నాం. వర్చువల్ తరగతులు వినేవారి వివరాలు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేస్తున్నాం.

శిక్షణతోపాటు ధ్రువపత్రం..

మనమిత్ర వాట్సప్ సేవల్లో భాగంగా ప్రజ్ఞా వర్చువల్ ట్రైనింగ్ అకాడమీలో నమోదు చేసుకొనే అవకాశం ఉంది. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు మీద అవగాహన పొందవచ్చు. డిజిటల్, ఫైనాన్షియల్ లిటరసీ వంటి 12 రకాల కోర్సులను వీలును బట్టి ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్‌లో నేర్చుకోవచ్చు. పలు వీడియోల ద్వారా విన్న వివరాలను ఏ మేరకు అవగాహన ఉందో ప్రశ్నలు అందులో ఉంటాయి. వాటిని పూర్తి చేసి ధ్రువపత్రం దిగుమతి చేసుకొనే అవకాశం ఉంది.

పగలు తవ్వకం.. రాత్రి అమ్మకం

● ఇసుకాసురుల బరి తెగింపు

శింగనమల (బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గంలో ఇసుకాసురులు బరి తెగిస్తున్నారు. తరచు పోలీసులు, రెవెన్యూ అధికారులు ఇసుక వాహనాలపై దాడులు చేస్తున్నా అక్రమ రవాణా ఆగడం లేదు. పగటిపూట పోలీసులు, రెవెన్యూ అధికారులు రహదారులపై నిఘా వేస్తుండటంతో అక్రమార్కులు వారిని తప్పుదోవ పట్టించేందుకు పథకం పన్నారు. ఇందులో భాగంగా పగలంతా చీలేపల్లి సమీప వాగులో హిటాచీలు, జేసీబీ యంత్రాలతో ఇసుక తవ్వి కుప్పలుగా వేసుకుంటున్నారు. అర్ధరాత్రి వేళల్లో తవ్విన ఇసుకను టిప్పర్లకు నింపుకొని అనంతపురం నగరం, ఇతర పట్టణాలకు తరలించి, అమ్మేసుకొని సొమ్ము చేసుకుంటున్నారు.

రోజుకు 15 టిప్పర్లపైనే...

ప్రతి రోజూ రాత్రుల్లో వాగు నుంచి 15 టిప్పర్లపైనే ఇసుక తరలిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఒక్కో టిప్పరు ఇసుక రూ.12వేలు నుంచి రూ.15వేలు పలుకుతోందని, విలువ దాదాపు రూ.2 లక్షలపైనే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో అధికారుల, పోలీసుల నిఘా ఉండదన్న ధైర్యంతో అక్రమార్కులు ఈ పంథా ఎంచుకున్నారని, గ్రామీణ రోడ్లపై టిప్పర్లు వేగంగా దూసుకెళుతుండటంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయమేస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా పోలీసులు, రెవెన్యూ అధికారులు రాత్రి వేళల్లో గస్తీ పెంచి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై న్యూస్‌టుడే తహసీల్దారు శేషారెడ్డిని వివరణ కోరగా స్పందించారు. రాత్రిపూట వాగు సమీప గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణా అరికడతామని వెల్లడించారు.

చీలేపల్లి వాగులో పగలే హిటాచీతో తవ్వకాలు

అన్న ప్రసాదానికి రూ.10.30 లక్షల విరాళం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలో ఉన్న దాళవాటం లక్ష్మీనరసింహస్వామి ఆలయ జీర్ణోద్ధారణ కుంభాభిషేక మహోత్సవం అక్టోబరు 30న ప్రారంభమైంది. నవంబరు 3 వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి వస్తున్న భక్తుల అన్న ప్రసాదానికి డా.సాయిప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ నవీన్‌నిశ్చల్ శనివారం రూ.10.30లక్షలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

అనంత జలకళ

“ **అనంతపురం (శ్రీనివాస్ నగర్), న్యూస్‌టుడే:** మునుపెన్నడూ లేనివిధంగా ఉమ్మడి అనంత జిల్లా జలకళ సంతరించుకుంది. సాధారణ వర్షపాతం నమోదైనా నీటికి కొదవలేదు. నదులు, చెరువులు, కుంటలు, జలాశయాలు, కాలువలు.. కళకళలాడుతున్నాయి. భూగర్భంలోనూ ఆశించిన మేర ఉండటం విశేషం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల వనరులను కలిపితే 106.908 టీఎంసీలు నిల్వ ఉండటం శుభపరిణామం. హెచ్చెల్సీ, హంద్రీనీవా ప్రధాన, ఉప కాలువల్లో ప్రవహిస్తున్న నీరు అదనం. గతంలో తాగునీటికే గగనంగా మారేది. ఇప్పుడు పంటలు సైతం సాగు చేస్తున్నారు. ప్రధానంగా వరి, వేరుసెనగ మాత్రమే కాదు.. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు.. ఆరుతడి పంటలు సాగు చేశారు. ”

అనంత గ్రామీణ మండలంలోని ఆలమూరు చెరువు

సాధారణ వర్షపాతమే..

ఇరు జిల్లాల్లో జూన్ నుంచి అక్టోబరు ఆఖరు దాకా సాధారణ వర్షపాతం నమోదైంది. అనంత జిల్లాలో 423.4 మి.మీ. కురవాల్సి ఉండగా.. 442.2 మి.మీ నమోదైంది. శ్రీసత్యసాయి జిల్లాలో 478.4 మి.మీ.లకుగాను 483.3 మి.మీ వర్షం కురిసింది. మొత్తంగా పడిన వానలో 9 నుంచి 12 శాతం భూమిలోకి ఇంకుతుంది. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలో 84 టీఎంసీలు భూగర్భంలో అందుబాటులో ఉన్నట్లే.

నిండుగా..

ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా 14 రకాల జలాశయాలు ఉన్నాయి. భైరవానితిప్ప, యోగివేమన, పేరూరు, పీఏబీఆర్, ఎమ్పీఆర్, కణేకల్లు, చాగల్లు, పెండేకల్లు, సుబ్బరాయసాగర్, ముచ్చుకోటతోపాటు హంద్రీనీవా ప్రధాన కాలువ కింద జీడిపల్లి, గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి ఉన్నాయి. ఇవన్నీ దాదాపు నిండాయి.

● పీఏబీఆర్, చాగల్లు, బీటీపీ, యోగివేమన ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేసిన సంగతి తెలిసిందే. అటు చిత్రావతి గేట్లను ఎత్తారు.

● ఇప్పటికే హెచ్చెల్సీకి 16.25 టీఎంసీలు దాకా జిల్లాకు చేరాయి. హంద్రీనీవా కింద 20 టీఎంసీలకుపైగా సరఫరా అయ్యాయి.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

జలవనరులు	సంఖ్య	నిల్వ (టీఎంసీలు)
చెరువులు	1484	4.891
ప్రాజెక్టులు	14	18.017
భూగర్భజలం		84.000

(c) eenadu

చెస్‌లో విద్యార్థికి అంతర్జాతీయ రేటింగ్

సాయి సౌరిక్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు పట్టణంలోని మండీ బజారులో ఉంటున్న వరదారు వీరేంద్ర, సౌమ్య దంపతుల కుమారుడు సాయి సౌరిక్ చదరంగంలో అంతర్జాతీయ రేటింగ్ సాధించాడు. రోటరీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న సౌరిక్ కర్నూలులో గత నెలలో జరిగిన అంతర్జాతీయ చదరంగం టోర్నీలో ర్యాపిడ్ విభాగంలో 1440, బ్లిట్జ్‌లో 1651 రేటింగ్ దక్కించుకున్నట్లు శిక్షకుడు అనిల్ వెల్లడించారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు శ్రీసాయిదీప్తి

రాయదుర్గం పట్టణం: రాయదుర్గం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రీసాయి దీప్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ అండర్-17 పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం జయప్రద శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థినితోపాటు శిక్షణ ఇచ్చిన పీడీలు గౌతమి, లత, ప్రబలలను పలువురు అభినందించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

అన్నికులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరంపరలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 02న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

పేరుకే కాలనీలు.. అసౌకర్యాలు కోకొల్లలు!

గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి, న్యూస్‌టుడే: జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన పేరుతో గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులను వంచించింది. అధికారులు పెద్ద ఎత్తున నిధులు విడిపోయి గించి కట్టిన కట్టడాలన్నీ వృథా అయ్యాయి. ప్రధానంగా గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి పురపాలికల్లో రూ.కోట్లు పక్కదారిపట్టాయి. కాలనీలకు తాగునీటి పథకాలు, రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయగా అధికారులు, గుత్తేదారులు అరకొర సౌకర్యాలు కల్పించి రూ.కోట్లు కాజేశారు.

గుత్తిలోని జగనన్న కాలనీ దుస్థితి

రూ.కోట్లు గుమ్మరించారంతే..

గుంతకల్లులోని దోనిముక్కల కాలనీలో రూ.2 కోట్లతో తాగునీటి ట్యాంకులు నిర్మించారు. ఇది ఎక్కడా పని చేయడం లేదు. బోర్లు వేయించి చిన్న చిన్న ట్యాంకులను ఏర్పాటు చేసి చేతులు దులిపేసుకున్నారు. ట్యాంకులు అలంకారప్రాయంగా ఉన్నాయి.

● ప్రస్తుతం పురపాలక అధికారులు ట్యాంకర్లతో ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. కాలనీలో ఏర్పాటు చేసిన నీటి పథకాలు మూలనపడ్డాయి. ఇక్కడ భారీగా నిధులను కాజేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

● తాడిపత్రిలోని ఎర్రగుంటపల్లి జగనన్నకాలనీలో ఎలాంటి సౌకర్యాలు, మౌలిక వసతులులేవు. రూ.లక్షలతో చేపట్టిన పనులన్నీ మధ్యనే ఆపేశారు. కాలనీ పట్టణానికి కాలనీ దూరంగా ఉండటం అధికారులు ఎవరూ పట్టించుకోలేదు. తాగునీటి పథకాలు, రోడ్లు, తదితర నిర్మాణాలేవీ చేపట్టలేదు. నిధులేమా స్వాహా అయ్యాయన్న ఆరోపణలు ఉన్నాయి.

● గుత్తిలో నాలుగు కాలనీలు ఉన్నాయి. నేమితాబాదు గ్రామానికి వెళ్లేదారిలో ఉన్న కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నేమితాబాదు రోడ్డులోని కాలనీలో బోర్లు వేసి నీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. అవేవీ పని చేయడం లేదు. జనం నివాసం ఉంటున్నా మౌలిక సదుపాయాలను కల్పించ లేదు. లచ్చానిపల్లి రోడ్డులోని కాలనీలో ఉప్పునీటి కుళాయిలు ఉన్నాయి. ఇక్కడ తాగునీటిని ప్రైవేట్ ప్లాంట్లలో కొనాల్సి వస్తోంది. చెట్నేపల్లి కాలనీ, కొత్తపేట లేఅవుట్‌లోనే ఇదే పరిస్థితి ఉంది.

నిధులు వెనక్కువెళ్లాయి

గుత్తిలోని కాలనీలకు ప్రభుత్వం రూ.11కోట్లు ఇచ్చింది. పక్కా గృహాలు పూర్తికాకపోవడంతో అవన్నీ వెనక్కువెళ్లాయి. ప్రస్తుతం రూ.243 కోట్లతో గార్లదిన్నె ఎంపీఆర్ డ్యామ్ పథకం పనులు పూర్తయితే కాలనీలకు తాగునీటి పైపులైన్‌లను ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పిస్తాం. కొత్తపేట లేఅవుట్ గ్రామీణంలో ఉండటంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి సౌకర్యం కల్పించాల్సి ఉంది. - **కేతన్, డీఈఈ, ప్రజాఆరోగ్య విభాగం,గుంతకల్లు**

పింఛన్ ఇప్పించండయ్యా..

సురేశ్‌కు అన్నం తినిపిస్తున్న తల్లి వెంకటలక్ష్మి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కల్లూరుకు చెందిన వెంకటలక్ష్మి, చిన్న నారాయణ దంపతుల కుమారుడు సురేష్ దివ్యాంగుడు. కదలలేని స్థితిలో ఉన్నాడు. తల్లే అన్నం తినిపించడంతో పాటు ఇతర సేవలు చేస్తోంది. వైకాపా ప్రభుత్వ హయాంలో విద్యుత్తు బిల్లు అధికంగా వచ్చిందన్న కారణంతో పింఛను నిలిపివేశారని తల్లి బోరుమంది. తర్వాత విద్యుత్తు బిల్లు సరిచేశారని, పింఛన్ కోసం ఎన్నిమార్లు దరఖాస్తు చేసినా పట్టించుకోలేదని రోదించారు. ఎంపీడీవో యోగానందరెడ్డిని వివరణ కోరగా.. ఆన్‌లైన్‌లో సురేశ్ పేరుందని, వచ్చే కొత్త జాబితాలో మంజూరవుతుందని తెలిపారు.

సమాజానికి మార్గదర్శకుడు వాల్మీకి మహర్షి

ఉరవకొండ, న్యూస్‌టుడే: రామాయణ గ్రంథాన్ని రచించి, ధర్మ మార్గాన్ని సూచించిన వాల్మీకి మహర్షి సమాజానికి మార్గదర్శకుడని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉరకొండ మండలం ఆమిద్యాలలో మహర్షి విగ్రహాన్ని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబుతో కలిసి శనివారం ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒక వ్యక్తి మారగలడు అనడానికి వాల్మీకి జీవితమే నిదర్శనమన్నారు. నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుకోవాలన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలనే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి మార్పుకు సంకేతమని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదర్శంగా ఎలా జీవించాలో ఆయన తెలియజేశారన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలన్నది దశాబ్దాలనాటి కల అని, దానిని నెరవేర్చడానికి డబుల్ ఇంజిన్ సర్కారు దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కోరారు. మంత్రి నాయకత్వంలో ఉరవకొండ ప్రాంతం అభివృద్ధి వైపు దూసుకెళ్తోందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు సుంకరత్నమ్మ, ప్రతాప్‌నాయుడు, మాజీ ఏఎంసీ ఛైర్మన్‌లు రేగటి నాగరాజు, మారెన్న, జడ్పీటీసీ మాజీ సభ్యుడు గుర్రం సుధాకర్, వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ కమిటీ ప్రతినిధులు రామాంజనేయులు, శ్రీరాములు, ఆదెప్ప, ఎర్రిస్వామి, సుంకన్న, వన్నూరుస్వామి, ఓబులేసు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహావిష్కరణలో మంత్రి పయ్యావుల, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తదితరులు

వంతెన ఛిద్రం.. జర భద్రం

పెనుకొండ-మడకశిర వెళ్లే ప్రధాన రహదారిలో పెద్దమంతూరు వద్ద పెన్నానదిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. ఈ వంతెనకు ఇరువైపులా రక్షణ దిమ్మెలు పూర్తిగా ఛిద్రమయ్యాయి. పదుల సంఖ్యలో గుంతలు ఏర్పడి ప్రమాద స్థితికి చేరినా ఎవరికీ పట్టడం లేదు. రహదారుల, భవనాలశాఖ ఏఈ వెంకటేశ్వర్లుతో మాట్లాడుతూ మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. **- న్యూస్‌టుడే, రొద్దం**

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

EDUCATION

DMLT 2 సం॥ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏగ్రూపైనా) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

ముదిగుబ్బ మం॥ రాళ్ళ అనంతపురంలో హైవేకు ఆనుకొని ఉన్న 75 సెంట్ల స్థలం, ATP టౌన్ అనంతటౌన్ షిప్ నందుకల డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, ఈనాడు ఆఫీసు దగ్గరకల 4 సెంట్ల స్థలము వెంటనే అమ్మబడును. Cont: 9912733883

HOUSE FOR SALE

ATP టౌన్, విద్యుత్‌నగర్-2, హమాలికాలని దగ్గర, ప్లాటు నెం.88, D.No:12-5-243 నందుకల గ్రౌండ్ మరియు 1వ ఫ్లోరుతో నిర్మితమై, బోర్ మరియు మున్సిపల్ వాటర్ కనెక్షన్ కల్గిన ఇల్లు అమ్మబడును. Cell: 9441078762.

PLOT FOR SALE

ATPటౌన్, సవేరా హాస్పిటల్, అయ్యప్పస్వామి గుడి వెనుక, 8.4 సెంట్ల AHUDA అప్రూవల్ కార్నర్ ప్లాట్ సేలుకి కలదు. (నోబ్రోకర్స్) Cell: 9494981688.

TO LET

అనంతపురం, వేణుగోపాల్‌నగర్, సాయిబాబా గుడి వెనుకవీధి, పెంట్‌హౌస్ (2nd Floor, 1BHK) ఈస్ట్ ఫేసింగ్ బాడుగకు కలదు. సంప్రదించండి. ✆ 9493832318.

JOBS

WANTED FACULTY Reputed Coaching Centre. 1. General English, 2. General Studies, 3. Mathes for SSC CGL work @ Anantapuram. Ph.No: 83329 12328.

Wanted: Telecallers, Custodians (Ladies) Montessori Elite EM School, Gollapalli, Rapthadu, ATP. Call: 8886654850, 9100281294.

అనంతపూర్‌లో డెంటల్ ల్యాబ్‌లో పనిచేయుటకు Executives కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ & బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ Local Only. Contact. 9866770040, 9959599665.

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబికేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు ✆ 92814 52843, 82475 00792

రామకృష్ణగ్రూప్ (AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 96764 91122, 95736 91122.

మహీంద్రా ట్రాక్టర్ షోరూం (వినాయకమోటార్స్) అనంతపురం నందు వర్క్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.ఆత్మకూరు, CKపల్లి, గార్లదిన్నె, సింగనమల, బుక్కరాయసముద్రం, పెనుగొండ, పరిగి మరియు సోమందేపల్లి మండలాల వారికి ప్రాధాన్యత.ఆసక్తి కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వీరికి శాలరీతో పాటు మంచి ఇన్సెంటీవ్‌లు ఇవ్వబడును. అనుభవం కలవారికి ప్రాధాన్యత. మీ బయోడేటాను ఈ మెయిల్ చేయగలరు. mail ID: vinayakamotors.atp@gmail.com 9603347448/ 9603347441

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

UTCL, పెన్నికోట, కొలిమిగుండాల సైట్ కొరకు AP లైసెన్స్ హోల్డర్లు అయిన ఎలక్ట్రీషియన్, మెకానికల్/ BE- గల ఇంజనీర్లు, డిప్లొమా ITI ఫిట్టర్లు మరియు డ్రైవర్ కావలెను. సంప్ర: 9573049515, 9342042576.

ప్రముఖ కంపెనీలో స్కానింగ్ కోసం అభ్యర్థులు అవసరం. అర్హత: ఇంటర్/ ఏదైనా, డిగ్రీ, ధర్మవరం. Ph: 7639430742.

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. ✆ 9666242777

పోలార్‌బేర్ ఐస్ క్రీమ్ సన్డే జోన్, ATP నందు పనిచేయుటకు గెస్ట్ సర్వీస్ అసోసియేట్స్ కావలెను. 10+2 లేదా ఆపైన అర్హులు. జీతం 10K నుండి 12K కాంటాక్ట్ Cell: 9440514348.

అనంతపురం పట్టణం నందు ప్రముఖ Company నందు టెలికాలర్స్‌గా పనిచేయుటకు ఆసక్తిగల తెలుగు, కన్నడ యువతులు కావలెను. జీతం: 9,000-12,000. ఇన్సెంటివ్స్ సెల్: 9398063479

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి రీజినల్ మేనేజర్ (Regional Manager) అవసరం. అర్హత: B.Sc/ M.Sc. ఫిషరీస్, స్థానం: శ్రీసత్యసాయి జిల్లా, బయోడేటా పంపగలరు: info@udayaquaconnects.com

తిరుపతిలోని పావని కన్‌స్ట్రక్షన్ నందు పనిచేయుటకు సైట్ ఇంజనీర్స్ కావలెను. Qual: బీటెక్/ డిప్లొమా/ సివిల్. Sal: 25k to 35k. ✆ 9441886594.

FACULTY/ TEACHERS

Wanted Experienced Female Staff for Science and English Subject (3 to 5 Classes) to Work in Blossoms School, Aravind Nagar, ATP. Mob: 9030777676

WANTED Teachers: English, Mahths Subjects For 6 to10th EM Classes. Cont: Vignan EM High School, Somandepalli, SSS (Dist) 8309913221, 9347986668

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్స్, ASOలు ధర్మవరం, హైదరాబాద్‌లో పనిచేయుటకు కావలెను. జీతం: 15,000- 20,000/. రూం & భోజనం ఫ్రీ.సంప్ర: 6302549622, 9573095856

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఎస్కేయూ గ్రూప్-ఎ పోటీల్లో ఆర్ట్స్ కళాశాలదే హవా

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ అనుబంధ అంతర్ కళాశాలల గ్రూప్-ఎ క్రీడా పోటీల్లో అనంతపురం ఆర్ట్స్ కళాశాల జట్లు ఆధిపత్యం చాటాయి. పలు క్రీడాంశాల్లో ఆ కళాశాల జట్లు అద్భుతంగా ఆడి ట్రోఫీలు అందుకున్నాయి. వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, చదరంగం పోటీల్లో ఆర్ట్స్ కళాశాల జట్లు ఛాంపియన్లుగా నిలిచాయి. టేబుల్ టెన్నిస్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో రన్నరప్ ట్రోఫీలను అందుకున్నాయి. ఎస్వీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలు ముగిశాయి. విజేత జట్లకు ఎస్కేయూ క్రీడా మండలి కార్యదర్శి బి.జెస్సీ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పి.పద్మశ్రీ, వ్యాయామ అధ్యాపకులు ఎ.శ్రీరామ్, శత్రుఘ్న, నగేష్‌నాయక్‌లు ట్రోఫీ అందజేశారు. గ్రూప్-ఎ పోటీలు ముగిశాయి. ఇక ఈ పోటీల్లో ప్రతిభ పాటవాలు చూపిన క్రీడాకారులను అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపిక చేస్తారు. ఎస్కేయూ వ్యాయామ విద్యావిభాగం అధికారులు నియమించిన సెలెక్షన్ కమిటీ సభ్యులు జట్లను ఎంపిక చేస్తారు.

బాల్‌బ్యాడ్మింటన్ విజేతగా ఆర్ట్స్ కళాశాల జట్టు

ర్యాగింగ్ జోలికెళ్తే భవిష్యత్తు నాశనం

మాట్లాడుతున్న మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యవాణి

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ర్యాగింగ్ జోలికి వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యవాణి తెలిపారు. శనివారం అనంతపురం ప్రభుత్వ వైద్యకళాశాలలో ర్యాగింగ్ నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కష్టపడి ఎంబీబీఎస్ సీటు సాధించి ఉంటారని, మిమ్మల్ని చదివించేందుకు తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఎన్నో ఇబ్బందులు పడుతుంటారని వారిని దృష్టిలో ఉంచుకుని ఆశలను నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ, డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులు సీనియర్లు, జూనియర్లు అనే ఇగోలకు పోకుండా స్నేహభావంతో మెలగాలన్నారు. ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉంటాయని ఒకసారి కేసులో ఇరుక్కుంటే బయటకు వచ్చే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు రెగ్యులర్‌గా కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఫోరెన్సిక్ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ శంకర్‌నాయక్‌తోపాటు వైద్యులు, వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.

పత్తి పంటకు సస్యరక్షణ తప్పనిసరి

పెరవలిలో పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు చిత్రంలో రైతులు

బుక్కరాయ సముద్రం, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న పత్తి పంటను కాపాడుకోవడానికి రైతులు తక్షణమే సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని రెడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త కిషోర్‌రెడ్డి సూచించారు. ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మలతతో కలసి ఆయన పోతురాజుకాల్వ, పెరవలి, బండమీదపల్లి తదితర గ్రామాల్లోని పత్తి పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. వర్షానికి దెబ్బతిన్న పంటకు పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు, బోరాన్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. ఆత్మ పీడీ పద్మలత మాట్లాడుతూ పత్తి పైరులో రసం పీల్చు పురుగుల ఉధృతి అధికంగా ఉందని, సమస్య అధిగమించడానికి ఫ్లోనిక్‌మైడ్ అనే మందును 60 గ్రాములు చొప్పున పిచికారీ చేసుకోవడంతో పాటు ఎకరాకు 15 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం అధికారి రూమన, రైతులు పాల్గొన్నారు.

ఐక్యతే అభివృద్ధికి మార్గం

గోరంట్ల, న్యూస్‌టుడే: రాజకీయ పార్టీలను పక్కనపెట్టి ఐక్యంగా నడుంబిగిస్తే అదే అభివృద్ధికి మార్గం అవుతుందని రెడ్డి సంఘం నాయకులు పేర్కొన్నారు. గోరంట్లలో వేమన విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో శనివారం భూమిపూజ చేశారు. అనంతరం మహాత్మాగాంధీ కూడలి నుంచి ఎస్‌ఎల్‌ఎన్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ వేమన చిత్రపటానికి పూలమాలలువేసి సమావేశం కొనసాగించారు. నాయకులు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికలకే పరిమితం చేసుకోవాలని సూచించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పేద పిల్లలకు ఆర్థికసాయం అందించి చదువుకు ప్రోత్సహించాలని కోరారు.

ర్యాలీగా వస్తున్న రెడ్డి సామాజిక వర్గీయులు

తల్లీబిడ్డ మృతి చెందితే వైద్యులదే బాధ్యత

కలెక్టర్ ఆనంద్ హెచ్చరిక

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: తల్లి జన్మనిస్తూ.. బిడ్డ జన్మిస్తూ మృతి చెందితే సంబంధిత వైద్యులదే పూర్తి బాధ్యత అని కలెక్టర్ ఆనంద్ హెచ్చరించారు. గర్భిణి, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ మినీ కాన్ఫరెన్సు హాలులో మాతా, శిశు మరణాలపై సమీక్ష జరిపారు. అనంత గ్రామీణ మండలం కురుకుంట-2, యాడికి, రాయదుర్గం, కొర్రపాడు పీహెచ్‌సీల పరిధిలో ఒక్కొక్కరు చొప్పున తల్లులు చనిపోయిన ఘటనలపై కలెక్టర్ ఆరా తీశారు. ఒక మహిళ గర్భం దాల్చిన నాటి నుంచే వైద్య సేవలు మొదలు కావాలని కలెక్టర్ అన్నారు. మొదటి నుంచి ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణ ఉంటే వారు ఎలా చనిపోతారని ప్రశ్నించారు. ఆశా, ఏఎన్‌ఎం, సూపర్‌వైజర్, పీహెచ్‌సీ వైద్యుల పర్యవేక్షణ విధిగా ఉండాలని సూచించారు. ప్రతి గర్భిణితోనూ విధిగా పది నిమిషాలు మాట్లాడాలన్నారు. వారి ఆరోగ్య సేవలు, అంగన్‌వాడీ కేంద్రం అందించే పౌష్టికాహారంపై ఆరా తీయాలన్నారు. 12వ వారంలో నమోదు చేసుకుని.. ప్రసవం పొందిన ఆరు మాసాలు దాకా వారిపై నిఘా ఉంచాలని కలెక్టర్ అన్నారు.

ఆర్ఎంపీపై క్రిమినల్ కేసు

ఈమాత్ర మరణాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొర్రపాడు పీహెచ్‌సీ పరిధిలోని చెదళ్లకు చెందిన రాధమ్మ మృతికి కారణమైన ఆశా కార్యకర్తను ఉద్యోగం నుంచి తొలగించి, పోలీసు కేసు నమోదు చేయాలన్నారు. యాడికి మండలం వీరన్నపల్లిలో హరిత మాతృ మరణానికి మూలమైన ఆర్ఎంపీపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్కడి వైద్యాధికారికి తాఖీదు జారీ చేయాలి. ఆశా, ఏఎన్ఎంపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కురుకుంటలో మృదుల మరణానికి కారణమైన వైద్యాధికారి, సంబంధిత సిబ్బందికి మెమోలు జారీ చేయాలన్నారు.

వైద్యులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ఆనంద్

రెడ్‌క్రాస్ సేవల విస్తరణ

జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. రక్తకేంద్రాల్లో నిల్వలు పుష్కలంగా ఉండేలా శిబిరాలు ఎక్కువగా నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సీఎస్ఆర్ నిధుల సమకూర్చడానికి సహకారం అందిస్తామన్నారు. కుష్ఠు వ్యాధి నిర్మూలనపై ఈనెల 17 నుంచి 30 దాకా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబీదేవి, ఎయిడ్స్-టీబీ వైద్యాధికారి జయలక్ష్మి, సర్వజన ఆస్పత్రి వైద్యులు షంషాద్ బేగం పాల్గొన్నారు.

అమ్మకు అన్నం తీసుకెళ్తూ.. కాలువలోపడి విద్యార్థి విషాదాంతం

పృథ్వీరాజ్

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని బుర్నాకుంటకు చెందిన పృథ్వీరాజ్(15) అనే విద్యార్థి శనివారం యాడికిలో కాలువలో జారిపడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలో ఉంటున్న భీమలింగ, శశికళ దంపతులకు ఇద్దరు పిల్లలు. మొదటి సంతానం కుమార్తె, రెండోవాడు పృథ్వీరాజ్. లక్షుంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. బంధువుల పెళ్లి నేపథ్యంలో రెండు రోజులుగా పాఠశాలకు వెళ్లలేదు. శనివారం పొలంలో పని చేస్తున్న తన తల్లికి భోజనం తీసుకెళుతూ, యాడికి కాలువపైనున్న వంతెన దాటే క్రమంలో ఆకస్మాత్తుగా అందులో పడిపోయాడు. అటు వైపుగా వెళ్తున్న కొందరు రక్షించే ప్రయత్నం చేశారు. బాలుడిని కాలువ నుంచి బయటికి తీసుకుని పెద్దవడుగూరు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించడంతో తల్లి శశికళ కుమారుడి మృతదేహంపై పడి బిగ్గరగా రోదించడం అక్కడివారిని కలచివేసింది. ఏడాది క్రితం భర్త, ఇప్పుడు కొడుకు దూరమవడంతో ఆమెను ఓదార్చడం ఎవరితరం కాలేదు.

మారెమ్మ ఆలయంలో చోరీ

దుండగుల దుశ్చర్య

ఆలయంలో చెల్లాచెదురుగా పడేసిన సామగ్రి, మద్యం సీసా

నార్పల, న్యూస్‌టుడే: నార్పల మేజర్ పంచాయతీలోని మారెమ్మ ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చొరబడి హుండీ చోరీ చేయడమే కాకుండా అమ్మవారి విగ్రహం ముక్కును ధ్వంసం చేశారు. ఆలయంలోనే మద్యం తాగి అక్కడ సీసా పడేసి వెళ్లిపోయారు. శనివారం ఉదయాన్నే ఆలయానికి వచ్చిన అర్చకులు చోరీ జరిగిన ఆనవాళ్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు క్లూస్ టీంతో అక్కడికి చేరుకొని ఆధారాలు సేకరించారు. అమ్మవారి ముక్కుపుడక కోసం విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృత్యువాత

తండ్రి పరిస్థితి విషయం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: సంతోషంగా నాన్నమ్మ ఇంటి నుంచి నాన్నతో కలిసి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వస్తుండగా స్కార్పియో వాహనం మృత్యువై దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో ప్రజ్వల్(6) మృత్యువాత పడగా ఆయన తండ్రి తీవ్ర గాయాలతో ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతున్న ఘటన శనివారం కళ్యాణదుర్గం గోళ్ల గ్రామ సమీపంలో చోటుచేకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. గోళ్లకు చెందిన ఎర్రిస్వామి తన కుమారుడు ప్రజ్వల్‌తో కలిసి పాతచెరువులో నాన్నమ్మ ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యారు. ప్రధాన రోడ్డులోకి రాగానే అనంతపురం నుంచి కళ్యాణదుర్గం వైపు వేగంగా వస్తున్న స్కార్పియో వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. రెండు వాహనాలు పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లాయి. ప్రమాదంలో ఎర్రిస్వామి, ప్రజ్వల్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని 108లో అనంతపురంలోని సవేరా ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. చికిత్స పొందుతూ చిన్నారి మృతిచెందాడు. తండ్రి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఎర్రిస్వామి- కళావతి దంపతులకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ప్రజ్వల్. కూలి పనులు చేసుకొంటూ పిల్లలను పోషించుకొనే వారు. ఒక్కగానొక్క కుమారుడంటే అందరికి అంతులేని ప్రేమ. క్షణాల్లో రోడ్డు ప్రమాదం బాలుడిని కబళించడంతో ఆ తల్లి కన్నీరుమున్నీరుగా విలపించింది. సంఘటనా స్థలానికి గ్రామీణ పోలీసులు చేరుకొని పరిస్థితిని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజ్వల్

స్వామి దర్శనం.. రూ.6లక్షలు మాయం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద శనివారం చోరీ జరిగింది. పట్టణంలోని బీసీకాలనీకి చెందిన ఓబులేసురెడ్డి తన పొలం అమ్మగా వచ్చిన డబ్బు రూ.6లక్షలతో అప్పులు కట్టాలని భావించాడు. తన భార్యతో కలిసి ఎస్‌బీఐ నుంచి డబ్బు డ్రా చేసుకొని, ఇంటికి వెళుతూ మార్గమధ్యలో అయప్పస్వామి ఆలయానికి వెళ్లారు. తన స్కూటీ డిక్కీలో నగదు ఉంచి స్వామిని దర్శించుకునేందుకు ఆలయంలోకి వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా డిక్కీలో ఉంచిన డబ్బు కనిపించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై సురేశ్‌బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

హిందూపురం
•హిందూపురం •పెనుకొండ •మడకశిర

జ్యోతుల ఊరేగింపులో భక్తులు

ఘనంగా జ్యోతుల ఉత్సవం

లేపాక్షి, న్యూస్‌టుడే: గోవిందవరపల్లిలో తులశాలదేవి జయంతిని పురస్కరించుకుని శనివారం మహిళలు జ్యోతులను మోశారు. ఆదివారం అమ్మవారి బ్రహ్మోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామస్థులు ఈశ్వరప్ప, నారాయణస్వామి, వెంకటప్ప, ప్రభాకర్, ఆనంద్, సతీష్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: తిమ్మలాపురం బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-నాగరాజు**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **-రంగస్వామి, సర్పంచి, తాళికెర**

సమస్య: దాసరపల్లి ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య నెలకొంది. **-హనుమంతరాయప్ప**
సమాధానం: సత్వరమే పరిష్కరిస్తాం. **-గౌరమ్మ, సర్పంచి, కరికెర**

సమస్య: కరికెర వినాయకనగర్‌లో కాలువల నుంచి తీసిన చెత్త అలాగే ఉంది. **-గోవిందప్ప**
సమాధానం: రెండు రోజుల్లో తొలగిస్తాం. **-శివకుమార్, ఉప ఎంపీడీవో**

సమస్య: బంగారుపల్లిలో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందిగా ఉంది. **-వెంకటరాముడు**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **-మహేశ్, ఏఈ**

సమస్య: పట్టణంలోని దశరథ రామయ్య కాలనీలో దోమల బెడద ఎక్కువగా ఉంది. **-విజయ్**
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్,** –న్యూస్‌టుడే, గుడిబండ, హిందూపురం గ్రామీణం, అర్బన్

కందికి తెగులు.. రైతుకు దిగులు



మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: కంది పంటకు సెనగపచ్చ పురుగు, మారుకా మచ్చల పురుగులు సోకాయి. కందిని పూత దశలోనే తినేసి తీవ్రంగా నష్ట పరుస్తున్నాయి. ప్రతి ఏటా వేరుసెనగ పంట సాగుచేసి నష్టాలు చవి చూస్తున్న రైతులు ప్రత్యామ్నాయంగా కంది సాగు చేస్తున్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడినిచ్చి మార్కెట్‌లో ఆశించిన ధర ఉంటాయనే ఉద్దేశంతో రెండేళ్లుగా కంది సాగుపై మొగ్గుచూపుతున్నారు. అక్టోబరు నుంచి పూత, పిందె ప్రారంభమై నవంబరు చివరికి పంట కోతకు వస్తుంది. ప్రస్తుతం పూత, పిందె దశలలోనే తెగుళ్లు పంటను దెబ్బతీస్తున్నాయి.

పూతపై పురుగు

పూత, పిందె రాలిపోతున్నాయి

మాకున్న ఏడెకరాల్లో కంది పంట సాగుచేశాం. దాదాపు రూ.1.50లక్షలు ఖర్చయ్యింది. కంది పంట అక్టోబరు, నవంబరులో వస్తుంది. ఈ సమయంలో వర్షం, మంచుల కారణంగా కందిపూలు, పిందెలకు తెగుళ్ల సోకుతున్నాయి. పిందెలకు పురుగులు రంధ్రం చేస్తుండడంతో దిగుబడి దెబ్బతింటోంది. పిందెలు రాలిపోతున్నాయి. అధికారులు పంటను పరిశీలించి తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలి. **: నర్సేగౌడు, గౌడనహళ్లి, మడకశిర మండలం**

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రస్తుతం కంది పూత, పిందె దశలో ఉంది. సెనగపచ్చ, మారుకా మచ్చల పురుగు సోకాయి. వీటి నివారణకు తొలిదశలో క్లోరోపైరిపాస్ మందు ఒకలీటరు నీటికి 2.5 ఎంఎల్ కలిపి పిచికారీ చేయాలి లేదా అసిఫేట్ 1 గ్రాము లేదా ఏమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే తెగుళ్లు తగ్గుముఖం పడతాయి. **- తిమ్మప్ప, వ్యవసాయాధికారి, మడకశిర**

డ్రోన్ సాంకేతికత సద్వినియోగం చేసుకోండి : మంత్రి

రైతులతో మాట్లాడుతున్న మంత్రి సవిత

రొద్దం, న్యూస్‌టుడే: డ్రోన్ టెక్నాలజీ చాలా ప్రయోజనకరంగా మారిందని, దీంతో కూలీల కొరత, అసమాన ఎరువుల వినియోగం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించడానికి సాయపడతాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సవిత రైతులకు సూచించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన హనుమప్ప(68) అనే తెదేపా సీనియర్ నాయకుడు అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం సమాచారంతో ఆమె, తెదేపా నాయకులు కలిసి గ్రామంలోని పౌతికకాయం వద్దకు చేరుకుని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆర్. కుర్లపల్లి వద్ద సాగు చేసిన కంది పంటతో పాటు మొక్కజొన్న దిగుబడి కురులను ఆమె పరిశీలించారు. అనంతరం ఇటీవల సుబ్బరాయప్పకొట్టాల గ్రామానికి చెందిన రామన్న అనే వృద్ధుడు మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

జగన్ వాస్తవాలు గుర్తించాలి : తెదేపా

సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

హిందూపురం: ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గూగుల్, ఇతర కంపెనీలు పెట్టుబడులు రాష్ట్రానికి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని, జగన్ వాస్తవాలు గుర్తించాలని తెదేపా నాయకులు అన్నారు. శనివారం ఎమ్మెల్యే బాలకృష్ణ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు వెంకటేశ్, అభిలాష్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్‌కుమార్ మాట్లాడారు. [illegible] కరుల సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పరిమితమై వాస్తవాలు గుర్తించటం లేదని ఆరోపించారు. సీఎం, మంత్రి నారా లోకేశ్ విదేశాలకు వెళ్లి రాష్ట్రాభివృద్ధికి విపరీతంగా పెట్టుబడి దారులను ఆకర్షిస్తున్నారన్నారు. వారు హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గం, పట్టణం అభివృద్ధికి రూ.వందల కోట్లు తీసుకొచ్చారని త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. వైకాపా నాయకులు పై విషయాలు గ్రహించాలన్నారు. పార్టీ నియోజకవర్గం సమన్వయకర్త శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు, షఫీవుల్లా, రామాంజనమ్మ, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వల్ప మరమ్మతు చేస్తే ఉపయోగం

ఆలదపల్లి మద్దిపి రోడ్డులో ఉన్న తాగునీటి ట్యాంకుకు కొన్నేళ్లుగా నీరు నింపకపోవడంతో వృథాగా ఉంది. శుభ్రం చేయించి బిరడాలు అమర్చితే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ విషయమై ఇన్‌ఛార్జి ఉప ఎంపీడీవో సుధాకర్‌ను వివరణ కోరగా పంచాయతీ అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయించి నీరందిస్తామన్నారు. –న్యూస్‌టుడే, అమరాపురం

రోడ్లపైనే పశువులు.. తరచూ ప్రమాదాలు

పట్టణంలోని ప్రధాన రోడ్లపై పశువులు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. వీటిని నియంత్రించాలని పట్టణవాసులు కోరుతున్నారు. ప్రధాన కూడళ్లలో నిద్రించడం, వాహనాల్లో వెళ్లేవారికే కాదు పాదచారులకు సైతం అడ్డంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయమై శనివారం పట్టణ ప్రజలు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. –న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

నిరుపయోగంగా శుద్ధజల కేంద్రం

పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ప్రీకాటు బి మిల్లు యాజమాన్యం గతంలో ఆర్వోప్లాంట్ అందజేశారు. అందులోని పరికరాలు పాడైపోవడంతో నిరుపయోగంగా ఉంది. ఈ విషయమై డాక్టర్ స్వరూపారెడ్డి, డా.నవీనలు మాట్లాడుతూ కొత్తది ఏర్పాటు చేసేందుకు నివేదిక పంపామని, ఎవరైనా దాతలు ముందుకొస్తే ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, పరిగి

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

ఎన్‌ఆర్ రొప్పంలో అంగన్‌వాడీ భవన నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది. గత తెదేపా హయాంలో నిధులు మంజూరుకాగా 80 శాతం పూర్తి చేశారు. వైకాపా ప్రభుత్వంలో ఐదేళ్ల పట్టించుకోలేదు. ఇప్పటికైనా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్ మాట్లాడుతూ పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. –న్యూస్‌టుడే, గుడిబండ

7న గుడ్డం రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

హిందూపురం అర్బన్ : పట్టణంలో ప్రసిద్ధి చెందిన గుడ్డం రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలను ఈనెల 7వతేదీ(శుక్రవారం) నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేంద్రుడు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇల్లు

పెనుకొండ: నియోజకవర్గ వ్యాప్తంగా అర్హత ఉన్న ప్రతికుటుంబానికి ఇంటిని మంజూరు చేస్తామని మంత్రి సవిత పేర్కొన్నారు. స్థానిక ఉప్పరవాడలో రూ.15లక్షలతో చేపడుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణానికి శనివారం మంత్రి భూమిపూజ చేశారు. అనంతరం ఇదే కాలనీలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు.

పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

మడకశిర గ్రామీణం : పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ధ్యేయమని ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పేర్కొన్నారు. మండలంలోని ఈ.రామగిరి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటికీ వెళ్లి పింఛన్ అందజేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఐటీడీపీ సేవలకు వెలకట్టలేం

హిందూపురం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఎన్నికల సమయంలో ఐటీడీపీ ప్రతినిధులు అందించిన సేవలకు వెలకట్టలేమని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ అన్నారు. శనివారం మున్సిపల్ ఛైర్మన్ అసెంబ్లీ నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షుడిగా నియమితులైన నజీర్‌అహ్మద్, పట్టణ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌లను సత్కరించారు.

‘ఎమ్మెల్యే రాజు మాటలను వక్రీకరించాయి’

పెనుకొండ, సోమందేపల్లి, న్యూస్‌టుడే: మడకశిర నియోజకవర్గంలో ఇటీవల జరిగిన బాబా సాహెబ్ డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణలో స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాట్లాడిన మాటలను కొన్ని మతవాద సంస్థలు వక్రీకరించాయని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకుడు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ అన్నారు. శనివారం పెనుకొండ ఎంక్యాయు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నాయకులతో కలసి ఆయన నిర్వహించారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్ వంటి మత గ్రంథాలను కించపరిచే ఉద్దేశం ఆయనకు లేదన్నారు.

‘మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వద్దు’

పెనుకొండ,సోమందేపల్లి : రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు హరి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బాబావలి డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం తిరోగమన చర్య అని రాయలసీమ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ముద్రించిన పుస్తకాలను పలువురు నాయకులు, సభ్యులతో కలసి వారు శనివారం పెనుకొండ గాంధీజీ విగ్రహం వద్ద విడుదల చేశారు.

పొట్టిశ్రీరాములు జీవితం స్ఫూర్తిదాయకం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగు వారి భవిష్యత్తు, ఆత్మగౌరవం, ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టిశ్రీరాములు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ప్రధానోపాధ్యాయుడు కె.భూతన్న పేర్కొన్నారు. శనివారం టీడీపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు.

హిందూపురం గ్రామీణం : పట్టణంలోని పొట్టిశ్రీరాములు పురపాలక ప్రాథమికపాఠశాలలో ఉపాధ్యాయులు నాగార్జున, భీమప్ప, ప్రబంజి, విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఎంఈవోలు గంగప్ప, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు. శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

భక్తిభావంతో ముందుకెళ్లండి

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి భక్తుడు భక్తి భావంతో ముందుకెళ్లినప్పుడు మనం చేరుకోవాల్సిన గమ్యాన్ని సునాయాసంగా చేరుకోగలుగుతామని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ధర్మపురంలో ఉన్న శ్రీనివాస ఆలయం నుంచి లక్ష్మీవెంకటేశ్వర పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో 100మంది కాలినడక కలియుగ వైకుంఠానికి పయమయ్యారు.

మడకశిర గ్రామీణం : వెంకటేశ్వరస్వామి మాలధరించిన భక్తుల బృందం శనివారం మడకశిర పట్టణంలోని కోట వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి అభిషేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి తిరుమలకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

గోరంట్ల : విషపూరిత ఆకులు తిని శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన గోరంట్ల మండలంలోని బూదిలి పంచాయతీ గొల్లపల్లికి చెందిన పార్వతమ్మ(45) హిందూపురంలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భర్త రామప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై షేక్షావలి చెప్పారు.

చెట్టును ఢీకొన్న కారు.. అయిదుగురికి గాయాలు

మొరంపల్లి(చిలమత్తూరు) : మండల పరిధిలోని మొరంపల్లి సమీపంలో ఓ కారు చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న అయిదుగురు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలిలా.. శనివారం కర్ణాటక రాష్ట్రం గౌరిబిదనూర్‌కు చెందిన స్నేహితులు తెల్లవారుజామున నీరాను తాగడానికి మొరసనపల్లి సమీపంలో ఒక దుకాణం వద్దకు వచ్చారు. తాగాక తిరుగు ప్రయాణంలో కారు వేగాన్ని అదుపు చేయలేక చెట్టును ఢీకొట్టారు. బెలున్లు తెరుచుకోవడంతో స్వల్పగాయాలతో బయటపడ్డారు. రంజిత్ కుమార్, రవికుమార్, హర్షిత్‌కుమార్, అల్తాఫ్, అజయ్‌లు ఉండగా రంజిత్‌కుమార్ తలకు తీవ్రగాయమైంది. స్థానికులు 108 వాహనంలో వారిని బాగేపల్లి ఆసుపత్రికి తరలించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి..

చిలమత్తూరు, న్యూస్‌టుడే: చిలమత్తూరు మండలంలో శనివారం సాయంత్రం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు గాయపడ్డారు. కోడూరు పంచాయతీ వడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు, గంగాధర్‌లు ద్విచక్రవాహనంలో సొంత పనుల నిమిత్తం చిలమత్తూరుకు వెళ్లి తిరుగు వెళ్తూ డి.తుమ్మలకుంట సమీపంలోకి రాగానే కారును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆంజనేయులు కాలు మూడు భాగాలుగా విడిపోయినట్లు తెలిపారు. గంగాధర్ స్వల్పగాయాలతో బయటపడ్డారు.

కొడికొండ చెక్‌పోస్టు: కొడికొండ చెక్‌పోస్టు వద్ద కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. గోరంట్ల మండలం మల్లాపల్లి గ్రామానికి చెందిన నరసింహప్ప బాగేపల్లికి వెళ్తుండగా కొడికొండ చెక్‌పోస్టు సమీపంలోకి రాగానే ఒక మహిళ కారు నడుపుకుంటూ వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరసింహప్ప తలకు గాయమైంది. క్షతగాత్రుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

రాయల విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, శంకం పూరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

మడకశిర: మడకశిర పట్టణంలో శనివారం శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. కార్యక్రమంలో బలిజసంఘం నాయకులు ఎస్.చంద్రశేఖర్, రామకృష్ణ, బొజ్జప్ప, నియోజకవర్గ వ్యాప్తంగా బలిజ సోదరులు అధిక సంఖ్యతో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.

యోగా, పరుగు పందెంలో క్రీడాకారుల ప్రతిభ

ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

పరిగి, న్యూస్‌టుడే: పెనుకొండ డివిజన్ స్థాయిలో నిర్వహించిన యోగా, పరుగు పోటీల్లో పాల్గొన్న బీచిగానపల్లి ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 బాలుర విభాగంలో చరణ్‌తేజ్, బాలికల విభాగంలో సునీత, అండర్-14 విభాగంలో వంశీకృష్ణ, లిఖిత్‌లు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరితో పాటు అథ్లెటిక్స్‌లో 3 కిలోమీటర్ల పరుగు పందెంలో 6వ తరగతికి చెందిన శ్రీలత, అశ్రితలు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనరసప్ప, పీడీ ఆదినారాయణలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రొళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని బాజయ్యనపాళ్యం గ్రామ సమీపంలో మలుపు వద్ద ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా.. కర్ణాటక రాష్ట్రం మధుగిరి తాలుకా కంబదనహళ్లి గ్రామానికి చెందిన గోవిందరాజు(35) గ్రామాల్లో చింతపండు, ఇతర వస్తువులు కొనుగోలు చేసేందుకు ద్విచక్ర వాహనంలో వచ్చి సాయంత్రం తిరుగు ప్రయాణం అయ్యాడు. రత్నగిరి గ్రామానికి చెందిన శివరాజు అతివేగంగా ఆటోను నడుపుతూ మలుపులో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గోవిందరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై హిదాయతుల్లా తెలిపారు.

ఎంజేపీ ప్రిన్సిపల్‌గా మంజుల

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ మహాత్మా జ్యోతిబా పులె బీసీ గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా మంజుల శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇదే గురుకులంలో హిందీ అధ్యాపకురాలిగా ఉన్న ఈమెను ప్రిన్సిపల్‌గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులకు మంచి బోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

అడవుల సంరక్షణతోనే మానవాళికి మనుగడ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: అడవుల సంరక్షణతోనే మానవాళికి మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరు అడవులను, వన్యప్రాణులను కాపాడుకుందామని అటవీశాఖ అధికారులు పిలుపునిచ్చారు. కార్తికమాసోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కదిరేపల్లి గ్రామంలో విద్యార్థులు, స్థానిక ప్రజలకు చెట్ల పెంపకం వలన కలిగే ప్రయోజనాలపై తెలియజేశారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పెంచాలన్నారు. అటవీశాఖ సిబ్బంది భాస్కర్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడికి గ్రామస్థుల ఘన స్వాగతం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మాజీ సైనికుడు అనిల్‌కుమార్‌రెడ్డికి చల్లాపల్లి గ్రామస్థులు శనివారం ఘన స్వాగతం పలికారు. 17 ఏళ్ల పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో సైనికుడిగా విశిష్ట సేవలు అందించిన ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సొంతూరుకు చేరుకొన్న అనిల్‌కుమార్‌రెడ్డిని గ్రామ ప్రజలు, మిత్రులు, విద్యార్థులు ఊరేగించారు. దేశ సైనికుడిగా పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తనకు వ్యవసాయం అంటే ఎంతో మక్కువ అని, అందుకే జై జవాన్ తర్వాత జై కిసాన్‌గా సొంతూరులో జీవించాలనేదే లక్ష్యం అన్నారు. నాయకులు సత్యనారాయణరెడ్డి, అంజనరెడ్డి, ఈశ్వర్, దామోదర్, మాజీ సైనికుడు నరసింహులు, హనుమంతరాయుడు, ప్రజలు పాల్గొన్నారు.

అనిల్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్లు

గోరంట్ల, న్యూస్‌టుడే: దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అత్యధిక మొత్తం పింఛన్‌గా ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. తలుపుల మండలంలో శనివారం జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు జిల్లా మంత్రి సవితతో కలిసి వెళుతూ మార్గమధ్యలో గోరంట్లలోని రాజీవ్‌కాలనీలో పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.

రాజీవ్‌కాలనీలో పింఛన్ అందజేస్తున్న మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత

బోధిస్తారు.. సాయం చేస్తారు

ప్రభుత్వ పాఠశాలలకు సొంత నిధులు వెచ్చిస్తున్న ఉపాధ్యాయులు

హిందూపురం, పరిగి, న్యూస్‌టుడే: బెల్, బిల్లుకే ఉపాధ్యాయులు పరిమితం కాకుండా ప్రభుత్వం అందించే వేతనంలో కొంత పనిచేస్తున్న పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు హిందూపురం, పరిగి మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు.

నామఫలకం బహూకరణ

హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అక్కడ పనిచేసే ప్రధానోపాధ్యాయుడు **ఎం.ఆంజనేయులు** రూ.50వేలు విలువ చేసే నామఫలకం, టీఎల్‌ఎం, పశ్నపత్రాలు, ఇతర సామగ్రి భద్రపరచుకోవటానికి అవసరమైన ఇనుప పెట్టెలు అందించారు. పాఠశాలకు చాలా ఏళ్లుగా నామఫలకం(నేమ్ బోర్డు) లేక పాఠశాల గుర్తించేందుకు ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం సుందరంగా ఏర్పాటు చేయటంతో గ్రామ ప్రజలు, ఎంఈవో ఏహెచ్ గంగప్పలు అభినందించారు.

సభల నిర్వహణకు పోడియం ఏర్పాటు

పరిగి మండలం మోదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సమావేశ ప్రాంగణం ఉన్నప్పటికీ సభలు, సమావేశాలు ఏర్పాటు చేస్తే వీటి నిర్వహణకు పోడియం లేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ విషయాన్ని గమనించిన పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న హెప్సిబాగ్రేస్ రూ.20వేలు వెచ్చించి పోడియం సిద్ధం చేయించారు. దీంతో ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేకుండా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయురాలి దాతృత్వాన్ని కొనియాడి పాఠశాల ఉపాధ్యాయులు సత్కరించారు.

అందించిన పోడియం ముందు ఉపాధ్యాయురాలు హెప్సిబాగ్రేస్

దాతల సహకారం.. భజన మండలి ప్రోత్సాహం

గోరంట్లలో రూ.1.20 కోట్లతో శ్రీసత్యసాయి సేవాసదనం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండల సత్యసాయి బాబా భజనమండలి ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనానికి అనుకుని రూ.1.20కోట్లతో నిర్మించిన శ్రీసత్యసాయి సేవాసదనం ప్రారంభానికి సిద్ధమైంది. సత్యసాయిబాబా నిలువెత్తుచిత్రం, ఆకర్షణీయంగా దేవతల బొమ్మలతో భవనాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించారు. భవిష్యత్తులో భజనమండలి లేదా పుట్టపర్తి సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఎంత పెద్ద కార్యక్రమమైనా నిర్వహించే విధంగా రూపకల్పన చేశారు. పై అంతస్థులో ఆధ్యాత్మిక ప్రసంగాలు, దైవచింతనతో కూడిన కార్యక్రమాలు, భజనలు చేయడానికి అనువుగా నిర్మాణం చేశారు. కిందభాగంలో అవసరమైతే చిన్నచిన్న కార్యక్రమాలకు అద్దెకు ఇవ్వడం, వచ్చే సొమ్ముతో నిర్వహణ కొనసాగించే ఆలోచనతో ప్రణాళికలు సిద్ధం చేశారు. బాబా శతజయంతి వేడుకల్లో భాగంగా ప్రారంభించాలన్న ఆశయంతో వేగంగా పనులు పూర్తిచేయడం గమనార్హం.

ప్రారంభానికి సిద్ధమైన శ్రీసత్యసాయి సేవాసదనం

ఏడాదిన్నరలో పూర్తి

దశాబ్దాల క్రితం గోరంట్లలో శ్రీసత్యసాయి భజన మండలి ఏర్పాటైంది. అప్పటి నుంచి వేకువజామున నగర సంకీర్తన, అన్నప్రసాదాలు పంపిణీ, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఏడాదిన్నర క్రితం స్థానికంగా మంచి భవనం నిర్మించాలని తలంచి స్థలం కోసం పంచాయతీ పాలకవర్గాన్ని ఆశ్రయించడం, వారు స్పందించి ఆరు సెంట్లు ఇవ్వడం జరిగాయి. దీంతో దాతల సహకారంతో నిర్మాణం పూర్తిచేశారు.

రత్నాకర్ చేతులమీదుగా ప్రారంభోత్సవం

శ్రీసత్యసాయి సేవాసదనం భవనాన్ని శ్రీసత్యసాయి ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ చేతుల మీదగా 5వ తేదీ కార్తిక పౌర్ణమి నాడు ప్రారంభిస్తున్నారు. సత్యసాయి సేవాసంస్థల రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథులుగా కార్యక్రమానికి హాజరవుతున్నట్లు వివరించారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

విద్యా సామగ్రి పంపిణీ

విద్యార్థులతో ఉపాధ్యాయులు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కొండమనాయునిపాళ్యం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శనివారం ఏడీసీసీ బ్యాంక్ మాజీ ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి విద్యా సామగ్రి పంపిణీ చేశారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అనువుగా ఉండే పుస్తకాలను ఏటా పంపిణీ చేస్తున్నట్లు శివశంకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రూప, ఉపాధ్యాయ సిబ్బంది, మాజీ సర్పంచి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని సాధన ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా మీకు నచ్చిన పండుగ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థి సంతోష్ ప్రథమ, ఎనిమిదో తరగతి అమృత ద్వితీయ, ఏడో తరగతి హర్షవర్ధన్ తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు సాదిక్‌బాషా చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు రాజేష్, శ్రీనివాసులు, బయారెడ్డి, కల్పలత, హల్‌మాస్ పాల్గొన్నారు.

విజేతలతో ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి గ్రామంలో కాలువలు లేకపోవడంతో నిత్యం మురుగు వీధుల్లో ప్రవహిస్తోంది. భరించలేని దుర్వాసన వస్తుంది. దోమల బెడద అధికంగా ఉంది. సమస్యలు పరిష్కరించాలి. **- శ్రీనివాసులు**

సమాధానం: పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటాం. వీధుల్లో మురుగు ప్రవహించకుండా చూస్తాం.

సమస్య: జగరాజుపల్లి గ్రామంలో నిత్యం వీధి దీపాలు వెలుగుతున్నాయి. నియంత్రణకు చర్యలు తీసుకోండి. **- నాగరాజు**

సమాధానం: వీధి దీపాలు రాత్రివేళ వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

- నాగేశ్వరరెడ్డి, ఎంపీడీఓ

సమస్య: ఎస్‌ఎస్‌ఆసుపత్రిలో నిత్యం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. తగు చర్యలు చేపట్టండి. **- మల్లేశ్వరరావు, సందీప్, ఎస్‌ఎస్‌ఆసుపత్రి**

సమాధానం: విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తాం.

- శ్రీనివాసనాయక్, ఏఈ

– న్యూస్‌టుడే, పుట్టపర్తి

సమస్య: మండలంలోని మద్దెల చెరువు తండాలోని ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులకు ఇబ్బందిగా మారింది.

- శ్రీనివాసులు నాయక్, స్థానికుడు.

సమాధానం: కొత్త భవనాన్ని నిర్మించడానికి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశాం.

- అరుణమ్మ, ఎంఈఓ

సమస్య: తగరకుంటలో రోడ్డుకు ఆనుకొని ఏర్పాటు చేసిన తాగు నీటి తొట్టె నెర్రెలు చీలడంతో నీటి నిల్వకు ఆస్కారం లేకుండా పోయింది. **- రాజు, స్థానికుడు.**

సమాధానం: నీటి తొట్టెను మరమ్మతు చేపడుతాం.

- మనోహర్, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, కనగానపల్లి

చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి

గ్రామస్థుల సమస్యలు ఆలకిస్తున్న సీఎం

చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న పరిటాల శ్రీరామ్

ప్రజావేదికలో మాట్లాడుతున్న చైతన్య. ఆమె ముగ్గురు పిల్లల చదువు, బాగోగులు చూసుకుంటానని దాత బాబురెడ్డి ప్రకటించారు

కదిరి, న్యూస్‌టుడే: తలుపుల మండలం పెద్దన్నవారిపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు శనివారం మధ్యాహ్నం మంత్రులు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్ మేరకు 12.45 గంటలకు ఉండవల్లి నుంచి పెద్దన్నవారిపల్లి హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత, ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, సునీత, సింధూరరెడ్డి, ఎంపీ బీకే పార్థసారథితోపాటు మున్సిపల్ ఛైర్మన్లు దిలీపాడున్నీసా, పూలనాగరాజు, కూటమి పార్టీ నాయకులు నిమ్మల కిష్టప్ప, పార్థసారథి, విష్ణువర్ధన్‌రెడ్డి, పల్లె రఘునాథరెడ్డి, పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు భైరవ ప్రసాద్, శివశంకర్, సీఎంకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్పీ సతీష్‌కుమార్ పర్యవేక్షణలో పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.

పాలనలో వ్యత్యాసం ప్రజలకు తెలియాలనే..

పెద్దన్నవారిపల్లిలో కార్యక్రమ ఉద్దేశాన్ని ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ తెలిపారు. వైకాపా, కూటమి పార్టీ పాలనలో వ్యత్యాసం ప్రజలకు అర్థం కావాలనే ఏర్పాటు చేశామన్నారు. పరిశీలన సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు ఇంత మారుమూలన కార్యక్రమం ఎందుకు అనే చర్చ జరిపారన్నారు. అయితే వైకాపాలో జరిగిన నష్టం, అప్రతిష్ఠ కూటమి అధికారంలో చంద్రబాబు పాలనలో జరిగిన మేలు, భవిష్యత్తులో మరింత మంచి జరుగుతుందని తెలపడానికి ఈ గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు. చంద్రబాబుతోనే కదిరి ప్రాంత అభివృద్ధి సాకారం అవుతుందన్నారు.

● సీఎం దగ్గరకు వెళ్లి మాట్లాడటమే కష్టం. అలాంటిది ఆయన చేతుల మీదుగా పింఛన్ తీసుకోవడం ఆనందంగా ఉందని పెద్దన్నవారిపల్లికి చెందిన సంగీత కళాకారుడు మల్లయ్య అన్నారు. చంద్రబాబు తమ ఇంటికి వచ్చి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని మరి వెళ్లారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

● రూ.1000 పింఛను పెంచడానికి జగన్‌కు ఐదేళ్లు పట్టిందని పెద్దన్నవారిపల్లికి చెందిన గంగులమ్మ అన్నారు. చంద్రబాబు రూ.3 వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచారన్నారు. పైగా తమ ఇంటికి వచ్చి పలకరించారు. ప్రతినెల క్రమం తప్పకుండా మీ ఇంటి పెద్దకొడుకు లెక్క పింఛన్ పంపిణీ చేస్తానని చెప్పారన్నారు.

మహేశ్వరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ప్రకటిస్తున్న దాత మన్సూర్

పార్టీ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

తలుపు తట్టి పింఛన్ అందిస్తున్న ప్రభుత్వం: సునీత

నసనకోటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేస్తున్న పరిటాల సునీత

రామగిరి, న్యూస్‌టుడే: ప్రతి నెల ఒకటో తేది ఉదయాన్నే తలుపు తట్టి లబ్ధిదారులకు పింఛను అందిస్తున్న ప్రభుత్వం మనదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం రామగిరి మండలం నసనకోటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ఎంపీడీఓ గంగావతి, తెదేపా నాయకులు రామ్మూర్తి నాయుడు, స్థానిక సర్పంచి లలితమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు పరంధామ యాదవ్, శ్రీధర్ నాయుడు, మారుతీ ప్రసాద్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే సింధూరరెడ్డి

నల్లమాడ, న్యూస్‌టుడే: మండలంలోని చారుపల్లి, బడవాండ్లపల్లి, రెడ్డిపల్లి, కట్టకింద పల్లి తండా, వెళ్లమద్ది, కొత్తపల్లి తండాలో శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛను పంపిణీ చేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పాలన సాగిస్తున్నారని కొనియాడారు.

ఘనంగా హాకీ ఇండియా శతాబ్ది వేడుకలు

క్రీడాకారులతో జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: హాకీ క్రీడపై అందరూ ఆసక్తి చూపుతున్నారని జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యాయుడు సూర్యప్రకాష్ తెలిపారు. శనివారం పట్టణంలోని బాలుర క్రీడా మైదానంలో హాకీ ఇండియా శతాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్రీడాకారులకు హాకీ స్టిక్స్, బాల్స్, క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ హాకీ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 7న గిన్నిస్‌బుక్ వరల్డ్ రికార్డు కోసం 1000 మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంలో కూడా ఓ మ్యాచ్ జరుగుతుందన్నారు. అదే రోజు సీనియర్ హాకీ క్రీడాకారులకు సన్మానం కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో హాకీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరిప్రసాద్, జాయింట్ సెక్రటరీ అరవింద్‌గౌడ్, ట్రెజరర్ అంజన్న, కోచ్ హుసేన్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

విద్యార్థులతో హెచ్‌ఎం, అధ్యాపకులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండల పరిధిలోని గొట్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు అర్హత సాధించినట్లు పాఠశాల పీడీ రమేష్ బాబు తెలిపారు. గత నెల 31న బత్తలపల్లిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డివిజన్‌స్థాయి లాంగ్‌జంప్, హైజంప్, జావెలిన్‌త్రో, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలికల విభాగంలో తేజశ్రీ, ప్రేమలత, బాలుర విభాగంలో జాకీర్, హేమంత్ విజేతలుగా నిలిచారు. వీరిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యార్థులను శనివారం పాఠశాలలో హెచ్‌ఎం జగన్నాథం, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులకు అభినందనలు

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: అండర్-14, 17 విభాగాల్లో ఖోఖో, చెస్, పరుగుపందెం, షటిల్ బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి పోటీలకు స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్‌ఎం ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు హరిప్రసాద్, ఉపాధ్యాయులు శనివారం అభినందించారు. చెస్‌లో గీతిక, షటిల్ బ్యాడ్మింటన్‌లో మణికంఠ, 200 మీటర్ల పరుగుపందెంలో నజీబా, జోయా ఫిర్దోస్, అండర్-17 ఖోఖో బాలుర విభాగంలో రిహాన్, ప్రభాస్, అభిలాష్, ఆకాష్, అజయ్, బాలికల విభాగంలో నజీబా, పవిత్ర, లిఖిత, హర్షిత, యశ్విని, అండర్-14 ఖోఖో బాలుర విభాగంలో ఫర్హాన్, యగ్నేష్, యోక్షిత్‌వర్ధన్, తన్వీర్, అక్మల్, జగదీశ్వరరెడ్డి, బాలికల విభాగంలో జోయా ఫిర్దోస్, మిస్బా, నిహారిక, నందిని, స్వర్ణ, పూజిత ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

సచివాలయ ఉద్యోగులపై కమిషనర్ ఆగ్రహం

లబ్ధిదారులకు పింఛను అందజేస్తున్న కమిషనర్ సాయికృష్ణ

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో పింఛన్ల పంపిణీ సందర్భంగా కొందరు వార్డు ఉద్యోగులపై ఇన్‌ఛార్జి కమిషనర్ సాయికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కొందరు వార్డు ఉద్యోగులు ఒకే చోట కూర్చొని పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్న విషయం కమిషనర్ దృష్టికి వచ్చింది. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసి మరోసారి ఇలా జరిగితే శాఖపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను సొమ్ము అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ సిబ్బంది ఇలా వ్యవహరించడం తగదన్నారు. కార్యక్రమంలో టీపీఆర్ఓ విజయ్‌భాస్కర్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సౌకర్యాల కల్పనే లక్ష్యం

శుద్ధజల యంత్రం అందజేస్తున్న హరీష్‌బాబు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్ అన్నారు. శనివారం బత్తలపల్లి మండలం సంజీవపురంలోని కస్తూర్బా బాలికల విద్యాలయానికి మంత్రి సత్యకుమార్‌యాదవ్ చొరవతో శుద్ధజల యంత్రాన్ని హరీష్ శనివారం హెచ్‌ఎంకు అందజేశారు. కొన్ని రోజుల నుంచి పాఠశాలలో ఆర్వో ప్లాంటు పనిచేయక విద్యార్థులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి యంత్రాన్ని అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పురపాలక వైస్ ఛైర్‌పర్సన్ శంషాద్‌బేగం, అధ్యాపకులు పాల్గొన్నారు.

కదిరి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ప్రిన్సిపల్ సునీత మాట్లాడారు. అధ్యాపకులు చెన్నారెడ్డి, శంకర్, రవీంద్ర, నస్రీన్‌షాహిది పాల్గొన్నారు.

ముదిగుబ్బ: ముదిగుబ్బలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు మహేష్, జయశ్రీ, మాధవి, సంగీత, వెంకటేశ్వర్లు, హరినాథ్, నాగరాజు, శ్రీధర్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం పట్టణం: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు

నేత్రదానంతో ఇద్దరికి చూపు

నేత్రాలను అందజేస్తున్న దాత కుమారుడు రాజేంద్ర

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని తొగటవీధికి చెందిన పెద్దకోట్ల రామకృష్ణ శనివారం మృతి చెందారు. నేత్రదానంపై యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బాధిత కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. రామకృష్ణ నేత్రాలను దానం చేసేందుకు కుమారుడు రాజేంద్ర అంగీకరించారు. రెడ్‌క్రాస్ సొసైటీ డీవై కుళ్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ టెక్నీషియన్ రాఘవేంద్ర నేత్రాలను సేకరించారు. వీటిని రాజేంద్ర యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధి వైకే శ్రీనివాసులుకు అందజేశారు. పోలా ప్రభాకర్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

స్తంభాలను తప్పించి వెళ్లాల్సిందే

ధర్మవరం పట్టణంలోని గ్రంథాలయం వద్ద మూడు రహదారుల కూడలిలో విద్యుత్తు స్తంభం రహదారిపై ప్రమాదకరంగా ఉంది. దీనికి ఇరువైపులా ద్విచక్ర వాహనదారులు ప్రమాదభరితంగా రాకపోకలు చేస్తున్నారు. రాత్రివేళ ఏమాత్రం ఏమరుపాటుగా వెళ్లినా వాహనదారులు స్తంభాన్ని ఢీకొనే ప్రమాదం పొంచి ఉంది. మూడు రహదారుల కూడలి మధ్యన ఉన్న స్తంభాన్ని తొలగించి మరోచోట ఏర్పాటు చేయాలని విద్యుత్తుశాఖ అధికారులను ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ధర్మవరం

ఆలయాల భూములను పరిరక్షించుకుంటాం

మాట్లాడుతున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ జయశ్రీ

ధర్మవరం, న్యూస్‌టుడే: హిందూ దేవాలయ భూముల పరిరక్షణకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ జయశ్రీ అన్నారు. శనివారం పట్టణంలోని నేసేపేట శమీనారాయణస్వామి ఆలయంలో హిందూ జాగరణ సమితి సమావేశం డా.వివేక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నియోజకవర్గంలోని దేవాలయాల భూముల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని వక్తలు పేర్కొన్నారు. కాశీవిశ్వనాథస్వామి, నిడిమామిడి మఠం భూముల పరిరక్షణకు ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలన్నారు. ధర్మవరంలో హిందూ శ్మశానవాటికకు ప్రత్యేక స్థలం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో డా.వివేక్, కూటమి పార్టీల నాయకులు పరిశే సుధాకర్, గుండా పుల్లయ్య, డిష్ రాజు, ఇస్కాన్, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, ఆలయాల కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బడి ముందు పశువుల పాక

పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు ప్రాథమిక పాఠశాల ముందు పశువులను కట్టేస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు వెళ్లే సమయంలో విద్యార్థులను పశువులు పొడవడం లేదా తొక్కడం చేస్తాయేమోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి, పశువులను అక్కడ కట్టి వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం

డ్రోన్ సాంకేతికత సద్వినియోగం చేసుకోండి : మంత్రి

రైతులతో మాట్లాడుతున్న మంత్రి సవిత

రొద్దం, న్యూస్‌టుడే : డ్రోన్ టెక్నాలజీ చాలా ప్రయోజనకరంగా మారిందని, దీంతో కూలీల కొరత, అసమాన ఎరువుల వినియోగం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించడానికి సాయపడతాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సవిత రైతులకు సూచించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన హనుమంతప్ప(68) అనే తెదేపా సీనియర్ నాయకుడు అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం సమాచారంతో ఆమె, తెదేపా నాయకులు కలిసి గ్రామంలోని భౌతిక కాయం వద్దకు చేరుకుని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆర్.కుర్లపల్లి వద్ద సాగు చేసిన కంది పంటతో పాటు మొక్కజొన్న దిగుబడి కంకులను ఆమె పరిశీలించారు.

భక్తిశ్రద్ధలతో బాబా గంధోత్సవం

ప్రార్థనలు చేస్తున్న భక్తులు

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: స్థానిక హజరత్ ఓడీసీ బాబా ఆరాధన సందర్భంగా శనివారం పెనుకొండ ఫకీర్ల జల్సా నడుమ గంధోత్సవం ఘనంగా నిర్వహించారు. బాబా దర్గాను భక్తులు సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆదివారం అన్నదానంతో పాటు రాత్రికి ఖవ్వాలి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంగళమడక బయపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దర్గాను విద్యుత్తు దీపాలు, రంగు రంగుల పూలతో అలకరించారు.

గిర్రాజుకాలనీలో మురుగు సమస్య పరిష్కారం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరంలోని గిర్రాజు కాలనీలో పూడుకుపోయిన మురుగు కాలువలను శనివారం మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్ శుభ్రం చేయించారు. కాలనీలో సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని హరీష్ అన్నారు.

పల్లెలు.. మురుగు కూపాలు

దుర్వాసన, దోమల బెడదతో గ్రామస్థుల అవస్థలు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ పరిధిలోని బాలప్పగారిపల్లి కాలనీ, మత్తినగారిపల్లి గ్రామాలు మురుగు కూపాలుగా మారాయి. అందులో నుంచి భరించలేని దుర్వాసన వస్తుండటం.. దోమల బెడద అధికంగా ఉండటంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. బాలప్పగారిపల్లి కాలనీలో కాలువల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీరు మురుగులో కలిసి రహదారిపై 50 అడుగుల మేర నిలిచిపోయింది.

● మత్తినగారిపల్లి వెళ్లే సీసీ రహదారిపై ఇళ్లలో నుంచి వచ్చే మురుగునీరు, కుళాయిల లీకేజీ నీరు నిల్వ చేరుతుంది. పైప్‌లైన్‌కు కుళాయిలు విరిగిపోవడం, లీకేజీ కావడంతో నీరు, మట్టితో కలిసి పాచి పడుతోంది. ఈ దారిలో గ్రామస్థులు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు జారి పడి గాయాల పాలవుతున్నారు. నీరు రహదారిపైకి చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని, లీకేజీని అరికట్టడంతో పాటు మురుగునీరు రహదారిపై పారబోయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఇబ్బందులు లేకుండా చర్యలు

- పోలప్ప, ఎంపీడీవో, కదిరి మండలం

బాలప్పగారిపల్లి కాలనీలో మురుగును సిబ్బందిని పంపి తొలగించేస్తాం. మత్తినగారిపల్లిలో పైప్‌లైన్‌ను పరిశీలించి లీకేజీ నివారణకు చర్యలు చేపడతాం. కుళాయిలు బిగించి, ఇళ్లలోని వాడుకనీరు రోడ్లపై పారబోయకుండా గ్రామస్థులకు అవగాహన కల్పిస్తాం.

బాలప్పగారిపల్లి కాలనీ రహదారిలో నిలిచిన మురుగు

మృతుడు హైదరాబాద్ వాసిగా గుర్తింపు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం మండలం గొట్లూరు గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన వ్యక్తి హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన యాదాతి రాముగా కుటుంబ సభ్యులు శనివారం గుర్తించారు. గత నెల 28న గొట్లూరు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి అపస్మారకస్థితిలో ఉన్న వ్యక్తిని స్థానికులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతిచెందాడు. మృతుడి ఫొటోను సామాజిక మాధ్యమాల్లో చూసి కుటుంబ సభ్యులు గుర్తించారని ధర్మవరం గ్రామీణ ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్‌ఐ చెప్పారు.

మూర్ఛతో యువకుడి మృతి

కనగానపల్లి, న్యూస్‌టుడే: కేశఖండన కార్యక్రమానికి వెళ్లిన యువకుడికి మూర్ఛ వ్యాధి రావడంతో మృతి చెందిన ఘటన కదిర పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. కనగానపల్లి మండలం బాలేపాళ్యానికి చెందిన నాగేంద్ర కుమార్ (25) పుట్టకతో మూగవాడు. చిన్నప్పటి నుంచి కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడుతుండేవాడు. సమీప బంధువులు కదిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కేశఖండన కార్యక్రమాన్ని నిర్వహించడంతో బంధువులతో కలిసి శుక్రవారం అక్కడికి వెళ్లాడు. శనివారం ఉదయం ఆలయంలో కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఉన్నఫళంగా మూర్ఛ వ్యాధి రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యసేవలను అందిస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని వ్యభిచార గృహంపై శనివారం ఒకటో పట్టణ పోలీసులు దాడులు చేశారు. ఈ దాడిలో వ్యభిచార గృహ నిర్వాహకుడు, ఒక మహిళ, ఒక విటుడు పట్టుబడ్డారు. వారిపై కేసు నమోదు చేశామని వన్‌టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

క్రైం కార్నర్

ఆలయాల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాసులు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం మండలంలోని చిగిచెర్ల, గొట్లూరు, రాంపురం గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. శనివారం గ్రామీణ పోలీసుస్టేషనులో ఎస్‌ఐ కేసు వివరాలు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట ఎన్టీఆర్ కాలనీకి చెందిన గురునాథం అంజయ్య, గురునాథం ఆంజనేయులు, కర్ణాటక రాష్ట్రం తుముకూరు జిల్లా పావగడ తాలూకా ఎగువపల్లికి చెందిన వెంకటేశ్వర్లు ఆలయాల్లో చోరీలకు పాల్పడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని 340 గ్రాముల బరువైన 30 వెండి గొడుగులు, 3 గ్రాముల బంగారు తాళిబొట్టు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా రిమాండుకు ఆదేశించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

(c) eenadu

ఈనాడు శ్రీకాకుళం

ఆదివారం నవంబరు 2, 2025

అయ్యో.. దేవుడా..!

విగతజీవులుగా మారి..

నేనున్నానంటూ లోకేశ్ భరోసా

తొక్కిసలాట ఘటన తెలిసిన వెంటనే మంత్రి నారా లోకేశ్ కాశీబుగ్గకు ప్రయాణమయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు హైదరాబాద్ నుంచి విశాఖకు విమానంలో చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, హోంమంత్రి అనితతో కలిసి పలాస చేరుకున్నారు. తొలుత ఘటన జరిగిన ఆలయానికి వెళ్లి పరిస్థితులు చూశారు. కారణాలు, లోపాలపై కలెక్టరు, ఎస్పీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సామాజిక ఆసుపత్రికి చేరుకుని బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి ఆరా తీశారు. క్షతగాత్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మెరుగైన వైద్య చికిత్స అందించేలా అధికారులకు సూచించామని తెలిపారు.

రాగోలు జెమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి నారా లోకేశ్

కష్టమొస్తే నీకే చెబుతాం..
ఆపదొచ్చినా నిన్నే వేడుకుంటాం..
దుఃఖమైనా నీతోనే పంచుకుంటాం..
ఏమైనా నీపైనే భారం వేస్తాం..

అలాంటి మేము..
కనులారా చూడాలని.. మనసారా కొలవాలని..
ఆనందంగా అడుగులేస్తూ నీ సన్నిధికి చేరాం..
ఇంతలోనే అంతా చెల్లాచెదురైపోయింది..
క్షణాల్లో ఊహకందని ఘోరం జరిగిపోయింది..

పాదాల కింద ప్రాణాలు నలిగిపోయాయి..
కళ్ల ముందే కలలు కరిగిపోయాయి..
తేరుకునేలోగా ఆశలు చెదిరిపోయాయి.
మా ఇంటి దీపాలు ఆరిపోయాయి..

'భగవంతుడా.. నీ దర్శనానికి వచ్చినవారిని తీసుకెళ్లిపోయావా..' అంటూ బాధిత కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు.

– న్యూస్‌టుడే, పలాస, కాశీబుగ్గ, పలాస గ్రామీణం, మందస, సోంపేట, వజ్రపుకొత్తూరు, ఇచ్ఛాపురం గ్రామీణం, నందిగాం, టెక్కలి, పట్టణం, శ్రీకాకుళం అర్బన్, గ్రామీణం

సంఘటనకు అరగంట ముందు

క్షణాల్లోనే అంతా..

కొన్ని క్షణాల్లోనే అంతా జరిగిపోయింది. ఏం జరుగుతుందో తెలియక అంతా పరుగులు తీశారు. తమ వారెక్కడున్నారో అంతుచిక్కక ఆందోళన చెందారు. వారిని చూసే వరకు అనుభవించిన సంఘర్షణ చెప్పలేనిదంటూ పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.

రెండు కాళ్లు విరిగిన భక్తురాలు

ఒక్కసారిగా వచ్చేశారు

నేను ఆటోలో కొందరిని తీసుకు వచ్చాను. వారితో పాటు దర్శనానికి వెళ్లాను. ఆలయం లోపలి నుంచి ఒక్కసారిగా జనం వచ్చేశారు. మెట్ల వద్ద పడిపోవటంతో కుడి కాలికి దెబ్బ తగిలింది.
– రంగాల హరికృష్ణ, ధర్మపురం, ఇచ్ఛాపురం మండలం

కేవలం పది నిమిషాల్లోనే..

మేము 20 మంది రెండు ఆటోల్లో గుడికి వచ్చాం. కేవలం పది నిమిషాల్లోనే తోపులాట జరిగింది. కింద పడగానే నన్ను తొక్కుకుంటూ వెళ్లిపోయారు. దేవుడి దయవల్ల బయట పడ్డాను. – మమత, అంజనాపురం

మూగబోయిన పరిసరాలు

ఘటన అనంతరం అక్కడి పరిస్థితి హృదయ విదారకంగా మారింది. భక్తులు స్వామికి సమర్పించేందుకు తెచ్చిన పూలు, పండ్లు, కొబ్బరికాయలు, పత్రి, ఇతర పూజా సామగ్రితో ఆలయ ప్రాంగణమంతా నిండిపోయింది. బాధిత కుటుంబీకుల వేదనతో పరిసరాలు మూగబోయాయి.

నిర్లక్ష్యమే కారణం

ఆలయం ప్రైవేట్ వ్యక్తికి చెందినది. నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగానే ఘటన జరిగింది. బందోబస్తు కావాలని పోలీసులకు సమాచారం ఇవ్వలేదు. రద్దీ పెరుగుతుందని తెలిసి మేమే సిబ్బందిని పంపించాం. దీనిపై కేసు నమోదు చేశాం.
– కేవీ మహేశ్వరరెడ్డి, ఎస్పీ

గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తున్న స్థానికులు

అందరికీ మెరుగైన వైద్యం..

రెయిలింగ్ విరిగిపోవడమే ప్రమాదానికి కారణం. ఇలాంటి ఘటన జరుగుతుందని అసలు ఊహించలేదు. క్షతగాత్రులను పలాస, టెక్కలి, సోంపేట, శ్రీకాకుళం ఆసుపత్రులకు తరలించాం. అందరికీ మెరుగైన వైద్యం అందేలా చూస్తాం.
– స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కలెక్టర్

మృతురాలి వద్ద రోదిస్తున్న బంధువులు

8 మంది మహిళలే ..

దుర్ఘటనలో బాలుడు మినహా మృతుల్లో 8 మంది మహిళలే. వారిలోనూ 50 ఏళ్ల వయసుపైబడినవారు ఆరుగురు ఉన్నారు. ఒడిశాకు చెందిన ఓ యువతి దుర్మరణం పాలయ్యారు. వారి కుమారులు, కుమార్తెలు, కుటుంబ సభ్యుల రాకతో ఆలయ పరిసరాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

● ఆలయం వద్ద భీతావహ పరిస్థితిని చూసి ఎమ్మెల్యే గౌతు శిరీష చలించిపోయారు. అక్కడే కన్నీటిపర్యంతమయ్యారు.

మృతదేహాన్ని తరలిస్తూ..

అక్కడే ఉన్నారు..

మంత్రి అచ్చెన్నాయుడు మధ్యాహ్నం ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. రాత్రి వరకు ఆసుపత్రిలోనే గడిపారు. మృతదేహాల తరలింపు నుంచి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే వరకు దగ్గరుండి పర్యవేక్షించారు.

ఆసుపత్రి వద్ద సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న మంత్రి అచ్చెన్న, కలెక్టర్ స్వప్నిల్, ఎస్పీ మహేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే శిరీష

పలాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

గాయపడింది వీరే..

దువ్వు కుమారి, బడియా కళావతి, బి.నిమ్మమ్మ, చెలియ కాంతమ్మ, పిన్నింటి నాగమ్మ, దట్టి కాంతమ్మ, దట్టి ఆదమ్మ, సాపాలి వెంకటమ్మ, తోపల వెంకమ్మ, గున్న చిట్టెమ్మ, దుంప భారతి, పిన్నింటి సూరమ్మ, పిన్నింటి నాగమ్మ, పిన్నింటి గౌరి, రాపాక చిన్నారావు, రోణంకి రామలక్ష్మి, బొడ్డు మమత, బొడ్డు సరోజనమ్మ, పైల సీతమ్మ, పైల నర్సమ్మ, రేగల హరికృష్ణ, ఎల్. అనసూయ, బర్ల రోహిణి, పైల జయమ్మ, బి.పుష్పలత.

కన్నీటి వేదన

● స్పందించిన మానవత్వం..

విషాద సమయంలో మానవత్వం కొన్ని ప్రాణాలను కాపాడింది. స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొని హాహాకారాలు చేస్తున్న బాధితులను యుద్ధ ప్రాతిపదికన ఆసుపత్రికి తరలించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తక్షణమే కాశీబుగ్గ చేరుకుని పరిస్థితులను పర్యవేక్షించారు.

ఎప్పుడెప్పుడు ఏం జరిగిందంటే..?

సమయం	ఏం జరిగింది
06:00	ఉదయం 6 గంటలు: ఆలయం తెరిచారు
06:30	దర్శనానికి భక్తులకు అనుమతి ఇచ్చారు
09:00	ఒక్కసారిగా అంతా రావడంతో రద్దీ పెరిగింది
10:00	ప్రధాన ద్వారం మెట్ల వద్ద తాకిడి ఎక్కువైంది
11:00	బయటకు వచ్చేవైపు నుంచి వెళ్లేందుకు ప్రయత్నించారు
11:35	మెట్ల వద్ద తలుపులు మూసేయడంతో గుమిగూడారు
11:45	బయటకు వెళ్లేవైపు తలుపు తీయడంతో తోపులాట జరిగింది
11:55	రెయిలింగ్ విరిగి ఒకరిపైఒకరు పడికొందరు మృతి చెందారు
12:05	మధ్యాహ్నం: కొందరికి ఊపిరాడుతున్నట్లు గుర్తించి ఆసుపత్రికి తరలించారు
12:45	మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకున్నారు
01:00	పోలీసులు మృతుల వివరాలను ఆసుపత్రి వద్ద సేకరించారు
04:00	పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాలను అప్పగించారు
05:15	అధికారులు క్షతగాత్రుల వివరాలు సేకరించారు
07:30	రాత్రి: మంత్రులు రామ్మోహన్ నాయుడు, నారా లోకేశ్, అనిత రాక
08:30	బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం ప్రకటన

తొలిమంచు కురిసింది..

ఇటీవల వచ్చిన మొంథా తుపాను ప్రభావం తర్వాత చలి మొదలైంది. జిల్లా వ్యాప్తంగా దట్టంగా మంచు కురుస్తోంది. శనివారం ఉదయం ఎనిమిది గంటల వరకు మంచు కమ్మేయడంతో ప్రజలు బయటకు రాలేని పరిస్థితి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. జలుమూరు మండలం తిలారు రైల్వే గేటు వద్ద శనివారం ఉదయం 7 గంటల సమయంలో పరిస్థితిని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, జలుమూరు, కోటబొమ్మాళి

ఆధ్యాత్మిక నేలపై నిర్లక్ష్యపు జాడ..!

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం, టెక్కలి

ఆలయాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు కరవు

ఆధ్యాత్మికతకు పెట్టింది పేరు సిక్కోలు. పురాతన, చరిత్రాత్మక, ప్రతిష్ఠాత్మక ఆలయాలెన్నో కొలువైన నేల. మరెన్నో నూతన ఆలయాలు పుట్టుకొస్తున్నాయి. జిల్లాలో దేవాదాయ శాఖకు చెందిన ఆలయాలు 795 ఉండగా, ప్రైవేటువి 1,342 ఉన్నాయి. పర్వదినాలు, పండగలు, జాతర్ల సమయంలో భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. రద్దీకి అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో ఊహించని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

భద్రత డొల్ల

★ జిల్లాలోని ప్రైవేటు ఆలయాలు, మందిరాలు భక్తులను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నాయి. ★ పెద్దఎత్తున భక్తులు వస్తున్నా సరిపడా ఏర్పాట్లు ఉండటం లేదు. ★ కొన్నిచోట్ల నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ★ నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమాలు, పూజలకు ఎంత మంది భక్తులు వస్తారనే అంచనా వివరాలు పోలీసులకు ఇవ్వకుండా గోప్యత పాటిస్తున్నారు. ★ దేవాదాయ శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

★ నిర్వాహకులు ప్రముఖుల సేవలో తరించడం, ఆలయ ఖ్యాతిని పెంచుకోవడానికి ఆసక్తి చూపుతున్నారే తప్ప భద్రతను పట్టించుకోవడం లేదు.

ఇదీ పరిస్థితి

★ రథసప్తమి వేడుకలు (అరసవల్లి), కొత్తమ్మతల్లి జాతర (కోటబొమ్మాళి) మినహాయిస్తే మిగిలిన చోట్ల సరైన భద్రతా చర్యలు ఉండటం లేదు.

★ పీర్లకొండ (ఇచ్ఛాపురం మండలం), వేణుగోపాలస్వామి (గార మండలం శాలిహుండం), నీలమణిదుర్గమ్మ (పాతపట్నం), రాజరాజేశ్వరి అమ్మవారి జాతర (చినవత్సవలస), ఎండలమల్లికార్జునస్వామి (రావివలస), శ్రీముఖలింగేశ్వరస్వామి (జలుమూరు మండలం శ్రీముఖలింగం), వాసుదేవ పెరుమాళ్ (మందస) ఆలయాల్లో జరిగే ఉత్సవాల్లో రద్దీకి తగినట్లు ఏర్పాట్లు కనిపించడం లేదు.

ఏం చేయాలి..

★ అన్ని ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా పోలీసులు పర్యవేక్షించాలి.

★ ఉత్సవాల వివరాలు, నిర్వహించే తేదీల సమాచారాన్ని సేకరించి ఏర్పాట్లపై సమీక్షించాలి.

★ స్థానికంగా ఔత్సాహికులను, యువతను గుర్తించి వాలంటీర్లుగా సేవ లందించేలా ప్రోత్సహించాలి. ★ ఇరుకుగా ఉన్న ఆలయ ప్రాంగణాలు, భక్తులు పోటెత్తే అవకాశం ఉన్న చోట పకడ్బందీ ఏర్పాట్లు అవసరం. ★ తగినన్ని క్యూలైన్లు ఏర్పాటు చేసి గాలి, వెలుతురు సక్రమంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

★ ప్రతిష్ఠాత్మకంగా వేడుకలు నిర్వహించే చోట బందోబస్తు ఏర్పాటు చేయాలి.

ఎన్టీఆర్ వైద్య సేవల పునరుద్ధరణ

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలోని 13 ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు పునరుద్ధరించినట్లు జిల్లా ఎన్టీఆర్ ఆరోగ్య సేవ సమన్వయ కర్త పి.ప్రకాశ్‌రావు తెలిపారు. ప్రభుత్వం ప్రైవేటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్(ఆశా)ల మధ్య ఒప్పందం కుదరడంతో శుక్రవారం రాత్రి నుంచి రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందించేందుకు ప్రైవేటు ఆసుపత్రులు సన్నద్ధమయ్యాయి. శనివారం ఉదయం నుంచి పూర్తిస్థాయి సేవలు అందిస్తున్నట్లు శ్రీకాకుళం జిల్లా ఆశా ప్రతినిధులు స్పష్టం చేశారు.

ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో రోగుల వివరాలు నమోదు చేస్తున్న ఆరోగ్య మిత్రలు

తపాలా శాఖ పనివేళల్లో మార్పు: పాతబస్టాండ్: జిల్లా కేంద్రంలోని తపాలా శాఖ కార్యాలయాల్లో సేవల పనివేళలు పొడిగించినట్లు జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ హరిబాబు తెలిపారు. ప్రధాన తపాలా కార్యాలయం, జిల్లా కోర్టులోని కార్యాలయంలో సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

(c) eenadu

ప్రముఖుల పరామర్శ

ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్
పలాస ఆసుపత్రి వద్ద మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు
ఘటనాస్థలిలో ప్రమాదం జరిగిన తీరును డీఐజీ గోపీనాథ్‌జెట్టికి వివరిస్తున్న ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి
ఆసుపత్రిలో బాధితురాలితో మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన ప్రమాద ఘటన తెలుసుకున్న వెంటనే జిల్లాకు చెందిన ప్రముఖ నేతలు అక్కడి చేరుకున్నారు. పరిస్థితి పరిశీలించారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు గొండు శంకర్, మామిడి గోవిందరావు, అశోక్, కూన రవికుమార్, తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కలమట వెంకటరమణ, జనసేన ఎమ్మెల్యేలు లోకం మాధవి, వంశీకృష్ణ శ్రీనివాస్, నిమ్మక జయకృష్ణ, మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్, సీదిరి అప్పలరాజు, ఇతర నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఘటనాస్థలిలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి దగ్గరుండి సహాయకచర్యలు పర్యవేక్షించారు. – న్యూస్‌టుడే, బృందం

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయినటువంటి వంజరాపు ప్రసన్న కుమార్ తండ్రి లేటు వంజరాపు సత్యన్నారాయణ, నీలమ్మకాలనీ, 3వ లైను, పాలకొండ, మన్యం జిల్లా వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం, నా క్లయింట్ తల్లిదండ్రులైన వంజరాపు సత్యనారాయణ, బెవర సుగుణాంబకు గర్భవాసమున 3 గురు పిల్లలు కలిగి మొదటి సంతానము నెల్లి జ్యోతిర్మయి భర్త లేటు తవిటినాయుడు, ఈమెకు ఇదివరకే నా క్లయింట్ తల్లిదండ్రులు వీలునామా ద్వారా కొంత ఆస్తిని దఖలు పరిచినారు. తదనంతరం నా క్లయింట్ రెండవ సంతానముగాను, వంజరాపు శ్రీకాంత్ మూడవ సంతానము అను వారులు ఇంతవరకు మిగిలియున్న స్థిరాస్తుల విషయములలో ఎటువంటి పంపకములు జరుపుకొనలేదు. కావున నా క్లయింట్ తమ్ముడైన వంజరాపు శ్రీకాంత్ కొన్ని స్థిరాస్తులను నా క్లయింట్‌నకు తెలియకుండా అమ్మకము జరిపియున్నారని తెలియవచ్చినది. అటువంటి అమ్మకాలు చట్టరీత్యా చెల్లనేరవనియు మరియు క్రింది తెలియపరిచిన స్థిరాస్తులుపై ఏ విధమైన క్రయ విక్రయాలుగానీ, మార్పులు చేర్పులు గానీ, మరియు ఎట్టి లావాదేవీలు ఎవరైన జరిపినచో అట్టి వ్యవహారములు చట్టరీత్యా చెల్లనేరవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. కావున ఎవరైనా నా క్లయింటుకు తెలియకుండా నా క్లయింట్ తమ్ముడుతో జరిపిన ఆస్తి వ్యవహారములకు నా క్లయింటుకు ఎటువంటి సంబంధము లేదు. అట్టి వారిపై న్యాయపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు గైకొనబడునని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ఈ ఆస్తులకు సంబంధించిన పత్రాలు నా క్లయింట్ తమ్ముని దగ్గర ఉన్న కారణముగా ఆస్తులు కలిగివున్న ప్రదేశాలు మాత్రమే తెలియజేయడమైనది.

ఆస్తుల వివరములు :
1. పాలకొండలో గల నీలమ్మ కాలనీలో ఇల్లు, మురళీమోహన్ నగర్‌లో ఇంటిస్థలం మరియు నాగవంశపు వీధిలో గల కృష్ణసాయి డిగ్రీ కళాశాలలో గల 10 శాతము వాటా. 2. విశాఖపట్నంలోగల కొమ్మాదిలో గల ఇంటి ప్లాట్
3. శ్రీకాకుళం నందు పెద్దపాడులోగల ఇంటిస్థలం.
4. వీరఘట్టం మండలంలోగల వాటపాగు గ్రామ పరిధిలో పంటపొలాలు మరియు నీలానగరములోగల పాత ఇల్లు మరియు పంట భూములు, తెట్టంగిలో గల పంట భూములు.
5. రాజాంలో గల అంతకపల్లిలో గల 8 ఇంటిస్థలాలు, (8 ప్లాట్లు).

P.S.Gandhi, Advocate
1-4-56, Adivaram Peta, BALAGA, Srikakulam Cell: 9848063543

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన శ్రీ పొట్నూరు లేటు కృష్ణమూర్తి గారి కుమారుడు పొట్నూరు నాగేశ్వరరావు, వాడపాలెం గ్రామం, గార మండలం, ప్రస్తుతం విశాఖపట్నంలో నివాసముంటున్నవారు నాకు ఇచ్చిన భోగట్టాపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

నా క్లయింటు తండ్రిగారికి వమరవిల్లి గ్రామం మరియు కలింగపట్నం గ్రామము, గార మండలం, శ్రీకాకుళం జిల్లాలో సుమారు య. 7-48ట్లు భూమి కలదు. సదరు భూమిని నా క్లయింటు తండ్రిగారు, నా క్లయింటు మరియు నా క్లయింటు సోదరుడు అయిన పొట్నూరు కూర్మస్వామి జాయింటు వ్యాపారం చేసి పై తెలిపిన భూములలో ఎక్కువ భూములను నా క్లయింటు తండ్రిగారి పేరున పెట్టుట జరిగినది. అదేవిధముగా వాడపాలెం, గార మండలంలో డోరు నెం. 2-2 లగాయతు 2-5 వరకు గృహములు నిర్మించడమైనది. అదే విధముగా సుమారు 250 తులముల బంగారం, 200 తులముల వెండి సామాన్లను సంపాదించియున్నారు.

ఇట్లుండగా తే: 14-12-2007వ సంవత్సరములో నా తండ్రి గారిని తీర్థయాత్రలకై నా క్లయింటు సోదరుడు అయిన కూర్మస్వామి తిరుపతి తీసుకుని వెళ్లి ఒదిలివేసి అక్కడ తప్పుడు రిపోర్టు యిచ్చి తిరుపతిలో మిస్సింగ్ కేసుగా FIR రిజిష్ట్రి చేయించుకుని వచ్చియున్నారు. నా క్లయింటు కుటుంబ సభ్యులు గట్టిగా ప్రశ్నించగా పై రిపోర్టు అంశమును తెలియపరచినారు. పై తెలిసిన ఆస్తులన్నియు పొట్నూరు కూర్మస్వామి ఆధీనములోనే ఉన్నవి. ఇట్లుండగా సదరు కూర్మస్వామి పై ఆస్తులన్నింటిని తన పేరున రెవెన్యూ రికార్డులలో నమోదు చేయించుకొనుటకు ప్రయత్నించుచున్నట్లుగా తెలియగా తే: 18-9-2022 దీని గార మండల తహసీల్దార్ గారికి నా క్లయింటు సదరు విషయమును విన్నవించుట జరిగినది. కాగా సదరు తహసీల్దార్ గారు ఇరువురిని పిలిచి పరిష్కరించుతామని తెలియజేసియున్నారు. ఆ దర్మిలా ఎట్టి చర్యలు తహసీల్దార్ గారు తీసుకోనందున మరలా తే: 26-12-2022 దీని, శ్రీకాకుళం జిల్లా కలెక్టరు గారికి స్పందన కార్యక్రమంలో రిపోర్టు చేయడం జరిగినది.

గతములో నా క్లయింటు తే: 10-9-2013 దీని నా క్లయింటు కూర్మస్వామికి నోటీసు పంపించియున్నారు. అందులో నా క్లయింటు తండ్రిగారు తే: 15-7-2005 దీని వ్రాసిన వీలునామాను అనుసరించి ఆస్తి పంపకము గురించి కోరగా కూర్మస్వామి స్పందించలేదు. తే: 9-10-2025 దీని మరలా నోటీసు పంపినప్పటికీ కూర్మస్వామి నోటీసును తిరస్కరించియున్నారు.

తే: 23-10-2025 దీని రెవెన్యూ రికార్డును పరిశీలించగా మొత్తం ఆస్తిని గార మండలం రెవెన్యూ ఆఫీసు సిబ్బంది సహకారంతో కూర్మస్వామి పేరున నమోదు చేయించుకుని ఉన్నారు.

కాబట్టి సదరు ఆస్తుల విషయమై ఎవరైనా పైనుదహరించిన శ్రీ పొట్నూరు కూర్మస్వామి ద్వారా ఎట్టి లావాదేవీలు జరిపించిన ఎడల అవి నా క్లయింటును బంధించవు. మరియు నా క్లయింటు తీసుకునే సివిలు, క్రిమినల్ చర్యలకు బాధ్యులు అవుదురని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

N. KALIDAS REDDY, Advocate
Visakhapatnam -03, Cell: 9391370237, 9848183950

WANTED FACULTY
BALAJEE POLYTECHNIC
Marupalli, Gajapathinagaram, VZM Dist - 535270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	M.TECH / B.TECH
	CSE (COMPUTERS)	M.TECH / B.TECH / MCA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (Male/Female)	D.P.ED, B.P.ED
	LAB ASSISTANTS (DEEE,DME,DCE,DECE,DCME)	DIPLOMA RELEVANT BRANCH

❖ Please send your resumes to E-mail :- balajee.edu@gmail.com
❖ 2024/25 Appearing candidates are also eligible.
Mobile No's :- 8331865609, 8008083353, 7799772299

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా
కాపు/ తెలగ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నారు వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితలతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (02 నవంబరు 2025, ఆదివారం) రేపు (03 నవంబరు 2025 సోమవారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయో డేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సాప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు.

గురువులూ.. మైదానం పిలుస్తోంది..!

ఉపాధ్యాయులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

–న్యూస్‌టుడే, పొందూరు

ఉపాధ్యాయులు బోధనకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గురువులకు ఆటల పోటీలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రస్తుతం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఆడించినట్లే ఉపాధ్యాయులకు మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు నిర్వహించనుంది. షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు విడుదల చేశారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలు చేపట్టనుండగా శారీరక దృఢత్వం, ఆరోగ్యం, ఒత్తిడిని అధిగమించడం, బృంద స్ఫూర్తి కోసం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

నిర్వహణ బాధ్యత వీరిదే

మండలస్థాయి పోటీల నిర్వహణ బాధ్యత మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ చూసుకోవాలి. ఎంఈవో-1, 2 నిర్వహణ అధికారులుగా వ్యవహరిస్తారు. డివిజన్ స్థాయిలో డివిజన్ కోఆర్డినేటర్, డిప్యూటీ డీఈవో, జిల్లాస్థాయిలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి, డీఈవో, రాష్ట్రస్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, ఏడీ, జేడీ(కోఆర్డినేషన్), జేడీ(ఎస్ఈఆర్-1,2) ఈ బాధ్యతలు నిర్వహిస్తారు.

చర్యలు తీసుకుంటున్నాం

ఉపాధ్యాయులకు సంబంధించి ఆటల పోటీలకు మండల, డివిజన్, జిల్లాస్థాయి పోటీలకు సంబంధించి పోటీలకు సన్నద్ధం చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే మండల స్థాయిలో ఉన్న ఉపాధ్యాయులకు సూచనలు అందించాం. ఉత్తర్వుల ప్రకారం ఆటల పోటీలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం.

-ఎ.రవిబాబు, జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీకాకుళం

జట్లు ఎంపిక ఇలా..

మండలస్థాయి జట్లను కమిటీ ఎంపిక చేస్తుంది. ఉపాధ్యాయులకు సంబంధించి క్రికెట్ జట్టులో ఒక ఎంఈవో, ప్రధానోపాధ్యాయుడు, ముగ్గురు పాఠశాల సహాయకులు(లాంగ్వేజ్), నాన్ లాంగ్వేజ్‌కి చెందిన నలుగురు ఎస్ఏలు, పీఈ, పీఈటీ ఒకరు, ఏడుగురు ఎస్జీటీలు కలిపి మొత్తం 16 మందితో ఏర్పాటు చేయాలి.

★ ఉపాధ్యాయినుల త్రోబాల్‌కు ఎంఈవో, ప్రధానోపాధ్యాయిని ఒకరు, లాంగ్వేజ్ ఎస్ఏలు ఇద్దరు, నాన్ లాంగ్వేజ్ ఎస్ఏలు ముగ్గురు, ఎస్ఏ పీఈ, పీఈటీ ఒకరు, ఎస్జీటీలు అయిదుగురు కలిపి 12 మంది ఉంటారు.

పోటీలు ఎప్పుడు జరుగుతాయి

స్థాయి	తేదీలు (నవంబరు నెల)
మండల	15, 16
డివిజన్	22, 23
జిల్లా	28, 29, 30
రాష్ట్ర	6, 7 లేదా 13, 14, 15(డిసెంబరు)

బూడిదే తప్ప.. ఉపాధి ఉండదు..!

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: థర్మల్ ప్లాంట్‌పై జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు వాస్తవాలు చెప్పాలని సీపీఎం పార్టీ కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.మోహనరావులు డిమాండ్ చేశారు. సీపీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇండోసోల్ కోసం బూర్జ మండలంలోని జెన్‌కో పేరిట భూసేకరణకు ప్రయత్నిస్తోందని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల రిజర్వాయర్ ఆరు టీఎంసీల నీటిని పవర్ ప్లాంట్‌కు ఇవ్వడం వల్ల జిల్లా మారిపోతుందని, ప్రజలు ఉపాధి కోల్పోయి వలస బాట పడతారన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల బూడిద మిగులుతుందే తప్ప ఉపాధి ఉండదన్నారు. పవర్ ప్లాంట్‌ను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న డి.గోవిందరావు

స్మార్ట్ కిచెన్ నిర్ణయం ఉపసంహరించుకోవాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యార్థులకు, మధ్యాహ్న భోజన పథక కార్మికులకు నష్టం చేకూర్చే స్మార్ట్ కిచెన్ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని మధ్యాహ్న భోజన కార్మికులు డీఈవో కార్యాలయ ఏడీ శ్రీనివాసరావుకు విజ్ఞప్తి చేశారు. 20 ఏళ్లుగా పనిచేస్తున్న ఈ పథకాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వంట విధానాన్ని రద్దు చేసి ఒకే చోట స్మార్ట్ కిచెన్ పేరుతో సామూహిక వంట శాల నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖాధికారులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. తక్షణమే వీటిని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఏడీ శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

విద్యుదాఘాతంతో మహిళ మృత్యువాత

నక్క నాగమ్మ (పాత చిత్రం)

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నరసన్నపేట మండలం జగ్గునాయుడుపేట గ్రామంలో విద్యుదాఘాతంతో శనివారం ఓ మహిళ మృతి చెందారు. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. . గ్రామానికి చెందిన నక్క నాగమ్మ(60) పచ్చగడ్డి తెచ్చేందుకు గ్రామ సమీపంలోని పొలాల్లోకి వెళ్లి గడ్డి కోసి గోనెలో మూట కట్టి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో గట్టుపై తెగి పడి ఉన్న విద్యుత్తు తీగను తొక్కడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. సాయంత్రం పొలాలకు వచ్చిన స్థానికులు నాగమ్మ విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. ఆమెకు ముగ్గురు కుమారులున్నారు. ఈ విషయాన్ని ఎస్ఐ సీహెచ్.దుర్గాప్రసాద్ వద్ద ప్రస్తావించగా ఇంత వరకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.

రహదారి ప్రమాదంలో యువకుడి మృతి

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస సమీప మొగిలిపాడు-శాసనాం మధ్య జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడు మృతి చెందినట్లు కాశీబుగ్గ ఎస్సై నరసింహమూర్తి తెలిపారు. ఇచ్ఛాపురం నుంచి టెక్కలి వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో యువకుడు మృతి చెందాడన్నారు. మృతుడి వయసు 35 సంవత్సరాలు ఉంటుందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

లారీ ఢీకొని భవన కార్మికుడి దుర్మరణం

అప్పన్న

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: లారీ ఢీకొని యువకుడు మృతిచెందిన ఘటన పొందూరు ఇండియన్ గ్యాస్ గోదాం సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీకాకుళం గ్రామీణ మండలం పెద్దపాడుకు చెందిన కలగ అప్పన్న అలియాస్ తారకేసు (19) పొందూరు మండలం కొంచాడలోని తన పెద్దమ్మ ఇంట్లో ఉంటూ భవన కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం పని నిమిత్తం ద్విచక్రవాహనంపై గ్రామం నుంచి కృష్ణాపురం బయలుదేరాడు. మార్గమధ్యలో రాజాం నుంచి చిలకపాలెం వైపు వెళ్తున్న భారీ లారీ వెనక నుంచి యువకుడిని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో అప్పన్న కింద పడిపోగా లారీ పైనుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. తండ్రి అప్పలరాజు, తల్లి దుర్గమ్మ కొడుకు మరణ వార్త విని కన్నీరుమున్నీరుగా విలపిస్తోండటంతో పెద్దపాడు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ పేర్కొన్నారు.

డైట్ ఉద్యోగ దరఖాస్తుల గడువు పెంపు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లా వమ్మరవల్లి విద్యా శిక్షణా సంస్థ(డైట్)లో ఒప్పంద ప్రాతిపదిక అధ్యాపక పోస్టుల నియామకానికి దరఖాస్తుల గడువు తేదీ పెంచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 8 ఉద్యోగాలకు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థులు 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ యాజమాన్య పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న స్కూల్ అసిస్టెంట్‌లు లీప్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. దరఖాస్తు, జత చేయాల్సిన ధ్రువపత్రాలను సంబంధిత డీడీవోతో సహ జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి అందజేయాలన్నారు. వివరాలకు 94409 73633 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

వృత్తి విద్య విద్యార్థులకు ఓజేటీతో మేలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (ఓజేటీ)తో మేలు చేకూరుతుందని జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి(ఇంటర్ విద్య) రేగ సురేష్ కుమార్ అన్నారు. ఆదివారం నుంచి జిల్లాలో 26 కళాశాలల్లో ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంపై శనివారం కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 31వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని ఎంతో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. శ్రీకాకుళం, నరసన్నపేట, పలాస కేంద్రాలుగా కమిటీలను ఏర్పాటు చేసి ఇద్దరు ప్రిన్సిపాళ్లను, ముగ్గురు జూనియర్ లెక్చరర్లను పర్యవేక్షణకు నియమించామన్నారు. ప్రతి వృత్తి విద్యా విద్యార్థి నాలుగు వారాల శిక్షణ అందుకునే విధంగా ప్రణాళిక రూపొందించి సంబంధిత ప్రిన్సిపాళ్లకు ముందుగా అందించాలన్నారు. దీనిపై ఇటీవల జూమ్ సమావేశం నిర్వహించి కార్యాచరణ వివరించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.శ్యాంసుందర్, అధ్యాపకులు ఎం.శ్రీనివాస్, ఎం.లక్ష్మి, డి.రాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	బ్యాగ్‌లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

పాన్‌షాప్ దగ్ధం.. రూ. 2 లక్షలు నష్టం

దుకాణంలో దగ్ధమైన ఫ్రిజ్, ఇతర వస్తువులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: శీతల పానీయాలు, చిరు తినుబండారాలను విక్రయించే పాన్‌షాప్ దగ్ధం కావడంతో రూ.2 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సంతపేట వద్ద పాత జాతీయ రహదారిపై ఉన్న దుకాణం శనివారం తెల్లవారుజామున కాలుతుండటం చూసిన అటుగా వెళ్తున్నవారు చూసి దుకాణ యజమానికి, అగ్నిమాపకదళానికి సమాచారమందించారు. వారు లోపే దుకాణం మొత్తం కాలి బూడిదైంది. ఫ్రిజ్, ఇతర సామగ్రితోపాటు సరకుల కోసం ఉంచిన రూ.12 వేల నగదు కాలిపోయిందని యజమాని జాజుల దుర్గ తెలిపారు. విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు వ్యాపించాయని స్థానికులు భావిస్తున్నారు. డ్వాక్రా సభ్యురాలైన దుర్గ పొదుపుచేసి, ఆపై బ్యాంకు రుణంతో దీన్ని నిర్వహిస్తున్నారు.

నిమ్మాడలో కార్యక్రమాలు రద్దు

కోటబొమ్మాళి: కాశీబుగ్గ ఘటనలో భక్తులు మృతి చెందిన నేపథ్యంలో నిమ్మాడలో ఆదివారం దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతి కార్యక్రమాలు రద్దు చేసినట్లు కేంద్ర, రాష్ట్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో ఎర్రన్నాయుడు విగ్రహాల వద్ద అంజలి ఘటిస్తూ, కాశీబుగ్గ మృతుల ఆత్మశాంతిని కోరుతూ నివాళులర్పించాలని సూచించారు.

ఇన్‌ఛార్జి డీఆర్వోగా లక్ష్మణమూర్తి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారిగా ఎస్.వి.లక్ష్మణమూర్తిని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నియమించారు. డీఆర్వోగా పనిచేసిన ఎం.వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ పొందడంతో రెగ్యులర్ డీఆర్వో వచ్చినంత వరకు లక్ష్మణమూర్తికి బాధ్యతలను అప్పగించారు. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

EENADU Classifieds

AGRI BUSINESS

ప్రముఖ కంపెనీ యొక్క శ్రీగంధం ఎర్రచందనం మహాగని టేకు, కొబ్బరి, జామ, సీతాఫలం లభించును. 2 సం॥ సర్వీస్ & రిప్లేస్‌మెంట్. Ph: 8185037777.

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

Invest once our running Business, Get a steady monthly income from your investment. ✆ 7794982606

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

EDUCATION

TUITIONS

శ్రీకాకుళంలో ఇంటి దగ్గర ఇంటర్ సెకెండ్ ఇయర్ ఎకనామిక్స్ సబ్జెక్ట్ 2 గంటలు చెప్పుటకు ట్యూటర్ (F) కావలెను. ✆ 9441623453.

FINANCIAL SERVICES

LOAN MELA
✦ Home Loan @ 7.35% pa
90% of Property value 100% on Old Property Purchase
EMI START FROM @ 689/- PM PER LAC
(PMAY Subsidy upto 1.80 Lacs)
Loan for Self Construction
Loan for Site purchase
75% of Market Value
WE DO CASH SALARY
GROUP HOUSES
3 FEET ROADS ALSO
✦ HOME LOAN TAKE OVER & Top up @ 7.35%
LOAN FOR EDUCATION CENTRE
PROJECT LOANS TO BUILDERS
PERSONAL LOANS for Self Employed & Salary Employed
Upto 30 Lacs @ 10.55% to 13.5%
BUSINESS LOANS
NO PROCESSING FEE
NO HIDDEN CHARGES
Loans from All Govt. Banks Pvt. Bank and NBFC
SRINIDHI
99633 04466
99498 91166

HEALTH & CARE

AYURVEDIC

కేరళ ఆయుర్వేద పంచకర్మ చికిత్సాలయం శ్రీకాకుళంలో అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు అద్భుతమైన థెరపీ అందించబడును. C: 9550785003 (డా॥ దేవి).

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూప్ VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

వైజాగ్ సిటీ పరిధిలో (గూగుల్ డేటా సెంటర్) గజం 15000/- హైవే రోడ్డు ప్రక్కన గ॥ 7 వేలు, ఇండిపెండెంట్ ఇల్లు 40L ✆ 7661973283, 8374482518

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

2BHK 1100 Sft Deluxe Flats for sale @ P.N.Colony Jn., Srikakulam Carparking free Ready to occupy ✆ 9827707719.

2&3 BHK New Flats at PM Palem 2nd Bus Stop E&S/F @ 43L & N/F @ 62L. 1050 Sft E/F @ 4800/- Sft. 1st Bus Stop. ✆ 9494432404.

Visakhapatnam in Sujathanagar 3BHK 1500Sft E/W Facing VUDA Site All Emenities Nr.BRTS Rd.Walkable.9989077663, 9441935055.

Tallavalasa near Tirumala School, Close to Highway 950sft North & South Facing New Flats for Sale. ✆ 7569397533.

HOUSE FOR SALE

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. Ph: 9989831259

House for Sale G+1 S/F 180 Sqyds (18x90) at PN Colony Srikakulam Rental Income 10,000/- PM ✆ 7997642915, 7842863576.

G+1 ఇల్లు 180 చ॥గలలో (18x90) PN కాలనీ శ్రీకాకుళంలో అమ్మకంనకు కలదు. అద్దె ఆదాయం నెలకు 10వేలు. 7997642915, 7842863576.

శ్రీకాకుళం పట్టణం రైతుబజార్ జంక్షన్, జగన్నాథస్వామి మందిరం ఎదురుగా తూర్పువైపు 60 అడుగుల రోడ్డు 150 చ॥గజాల ఇల్లు మరియు ఖాళీ స్థలం అమ్మకం కలదు. ✆ 8985008926, 7075480260.

LAND FOR SALE

Bhogapuram mandal, gum city road, Ravi valasa 2 adj sites of 32 & 31cents each. ✆ 9849124749

PLOT FOR SALE

Bheemili. Excellent Seaview for Resorts/ Guest House (600 Sq.Yds./ 1200 Sq.Yds.) connected to upcoming Bhogapuram Int. Airport & Google Data Centre Price 39,000/- Sq.Yd. Ph.: 8074507091, 8886012727.

Sun Shine City. Opp. Korukonda Sainik School, Phase-2. 4 plots of 200 sq.yds each Vizianagaram 98491 24749

Opp. NH; Bhoomatha: Prasanth Vihar Lyt (VUDA Appr) : Plot-183 Sq.Yds.; 40ft. Rd - Dev: 8309148445 (M&WAp)

SITE FOR SALE
Running A+ Car wash Business on highway opposite Cricket Stadium with Site
Madhurawada
Visakhapatnam
✆95816 58074

హైవే ప్లాట్ అమ్మకానికి 94 చదరపు గజాలు / 846 చదరపు అడుగులు, కొప్ప గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా. NH-16 వైజాగ్ – శ్రీకాకుళం హైవే పక్కన. Call: 9993097999

విశాఖలో VMRDA అప్రూవ్డ్ ప్లాట్లు NH16 పేసింగ్ భోగాపురం & తర్లువాడ గూగుల్ డేటాసెంటర్ దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్‌తో. ✆9949135149

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి 15కి NH-16 హైవేకి దగ్గరలో 190 ఎ॥ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఎంట్రన్స్ ప్లాట్స్ 311+311=622గ॥ W/F గ॥ 9999/- బ్యాంక్‌లోన్ కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. 9502191141

శ్రీకాకుళం రాగోలు అప్పలరాజు స్కూల్ వెనుక 36x50 కొలతలతో ఈస్ట్ ఫేసింగ్ లే-అవుట్ బిట్టు అమ్మకంనకు కలదు. సంప్ర : 9963413944.

COMMERCIAL SPACE FOR SALE

1350 Sft. Commercial 3rd&4th Flr Space 100Ft Rd, P.M.Palem, Vizag, 2nd Bus Stop, SBI Bank. Suit for Offices,Clinics. 9121088807

TO LET

4500 sft 3 floor Building Plinth area & suitable Hospitals Office at srikakulam town. Ph: 8919714171, 9440216967

శ్రీకాకుళం సానావీధి ట్రస్ట్ హాస్పిటల్ ఎదురుగా శ్వేత సదన్‌లో ఫస్ట్ ఫ్లోర్, 2 బెడ్ రూమ్ డీలక్స్ హౌస్ గలది అద్దెకు కలదు. ✆ 9849460350.

శ్రీకాకుళం టౌన్ ఉగ్రన్ హై స్కూల్‌కు చేరువలో బ్యాచ్‌లర్స్‌కు రూమ్స్ అద్దెకు కలవు. కావలసినవారు సంప్రదించండి. ✆ 8466958781.

JOBS

Marketing Executive's to promote Olympiad Exams in Schools sal:12,000 to 15,000/- + Incentives. Must have exp. in schooling related products marketing. C: 8332991662.

వైజాగ్, VZM, శ్రీకాకుళం జిల్లాల్లో Govt సంస్థల్లో రెవెన్యూ, రైల్వే, స్కూల్స్, హాస్పిటల్స్, ఇరిగేషన్, GVMCలలో కాంట్రాక్ట్/ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో రికార్డ్&జూ॥అసిస్టెంట్స్, సూపర్‌వైజర్స్, బుకింగ్ క్లర్క్స్, కంప్యూటర్ & డేటాఎంట్రీ ఆపరేటర్స్, కమర్షియల్ క్లర్క్స్, అటెండర్స్, MNO, FNO, స్టాఫ్‌నర్స్, ల్యాబ్‌టెక్నీషియన్స్ ANM, GNM. 10th, ఇంటర్, ఏదీ డిగ్రీ, బీటెక్, P.Gవారు Age:18to42 జీ:19to55K ఇంటర్వ్యూ: 3, 4,5 10to5PM ✆ 7036613444.

Candidates with fluent English required for Data entry - US timings. B/D. Pharma, BDS, B.Com, B.Sc, BA, B.Ed can apply. Contact: 9490123845.

Mining Foreman or Supervisor with 10 Years Experience Required. Email: nriwellbeing@gmail.com ✆ 7036636670.

కావలెను
సెక్యూరిటీ గార్డ్స్ : 50 No's
(నెల్లూరు ప్రముఖ హాస్పిటల్ లో పనిచేయుటకు)
జీతం:14,000+ ఉచిత వసతి
PF, ESI కలదు (డ్యూటీ 12 గం.)
గౌరి, అయ్యప్ప సొసైటీ, నెల్లూరు.
ఫోన్: 95026 86907
8247036280, 7386665282

WANTED
A Reputed Engg. College Requires
✦ PHYSICAL DIRECTORS (M/F)
✦ MBA-MARKETING & HR
✦ JR. ACCOUNTANT
✦ DTP OPERATORS
✦ TECHNICIANS
✦ BUS DRIVER
✦ BUS MECHANIC & SUPERVISOR
✦ HOSTEL WARDEN (M/F)
✦ SECURITY OFFICER & SECURITY GUARDS
with relevant experience.
SVVS EDUCATIONAL SOCIETY
VISAKHAPATNAM
e-mail: svvses2025@gmail.com
Ph: 98858 24167, 96661 40562

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు,పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18వేలు ✆ 92814 52838, 92814 52845.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+ జీతం. ✆ 95025 91122

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 91122, 99490 21122.

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

సోంపేట టీవీఎస్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్, కంప్యూటర్ ఆపరేటర్, టెక్నీషియన్స్ కావలెను. సంప్ర॥ 8277151090, 9491994420.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

పైడిభీమవరం పరవాడ అచ్యుతాపురం Hyd ఫార్మాకంపెనీలలో 10th, డిగ్రీ, MSc కెమిస్ట్రీ, బిటెక్, డిప్లమో, ITI, MBA (Fin/ HR) సూపర్‌వైజర్స్, స్టోర్, సిస్టమ్ ఆపరేటర్, హెల్పర్స్ 8341177761, 8019647888

ప్రముఖ- Autonagar Plastic కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. 10th pass, I.T.I, Fitter, Ph: 9298800774.

వైజాగ్ ఎక్స్‌ప్రెస్ డైలీ న్యూస్ పేపరుకి మండలాలు వారిగా విలేకరులు కావలెను. ✆ 8500459713, 8897469303.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

SBI లైఫ్ శ్రీకాకుళం బ్రాంచ్‌లో అడ్వైజర్స్ కావలెను. నిరుద్యోగులు, Rtd. ఎంప్లాయిస్, గృహిణి, పోస్టల్, రియల్ ఎస్టేట్ మరియు 2nd income కోసం చూస్తున్న వారు వెంటనే సంప్ర॥ మేనేజర్: 9701553222.

సెకో/ ఏపీ శాక్స్ సహకారంతో శ్రీకాకుళం కేంద్రంగా యూత్ క్లబ్-బెజ్జిపురం నిర్వహిస్తున్న టార్గెట్ ఇంటర్ వెన్షన్ (కోర్ కాంపోజిట్) ప్రాజెక్టులో ప్రాజెక్టు మేనేజరుగా పనిచేయుటకు ఎం.ఏ సోషల్ వర్క్/ సోషియాలజీ/ సైకాలజీ విద్యార్హత: కంప్యూటర్ నాలెడ్జితోపాటు 3సం॥లు (కనీసం) సంబంధిత ప్రాజెక్టులో అనుభవం కలవారు ఈ నెల 8వ తేదీలోగా దిగువ మెయిల్ ఐడి:ycbtiproject@gmail.comకి గాని మొబైల్ నెం.9346744523కి గాని దరఖాస్తు పంపించవచ్చు. తే 10-11-2025 దిన వైసీబీ ఆఫీసులో ఇంటర్వ్యూ నిర్వహించబడును.

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (Male/ Female, లీడర్స్, LIC, అగ్రిగోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం 25K C: 9281073690.

ICICI, HDFC, Axis, IDFC, Kotak బ్యాంక్‌లో Asst. మేనేజర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్) Age: 30లోపు Q: డిగ్రీ, బీటెక్, MBA ✆ 8179805919.

ఉదయ్ ఆక్వా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్. B.Sc./ M.Sc/ B.F.Sc./ M.F.Sc. (ఫిషరీస్) అర్హత కలిగిన అభ్యర్థులు అవసరం. ఫిషరీస్ ఫీల్డ్ పనిలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. జాబ్ స్థలం: మూలపొలం, శ్రీకాకుళం జిల్లా. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ వివరాలు పంపవచ్చు: info@udayaquaconnects.com

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి జూనియర్ ఇంజినీర్స్ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్) Junior Engineers (Electronics and Instrumentation) అవసరం. అర్హత: B.Tech/ M.Tech Engineers స్థానం: శ్రీకాకుళం, బయోడేటా పంపగలరు: info@udayaquaconnects.com

SECURITY GUARDS

ఎచ్చెర్లలో పనిచేయుటకు SecurityGuard కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. PF/ESI సదుపాయం కలదు. Ph:9949826283, 8341732380

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

చక్కగా చేశారు.. అభినందనలు

మొంథా తుపాను సమయంలో సమయస్ఫూర్తి, సత్వర నిర్ణయం, బృందానికి నాయకత్వం వహిస్తూ, ప్రజలను రక్షించడంలో చక్కటి పాత్ర పోషించారు. అభినందనలు' అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన భుజం తట్టి చెప్పిన మాటలు ఉత్సాహాన్ని ఇచ్చాయని ఇచ్ఛాపురం తహసీల్దారు ఎన్.వెంకటరావు అన్నారు. తుపాను సందర్భంలో రెండు రోజులపాటు శ్రమించిన తహసీల్దారుకు సైక్లోన్ మొంథా ఫైటర్ జ్ఞాపిక, ప్రశంసాపత్రం శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా సైక్లోన్ మొంథా ఫైటర్లను గుర్తించి, వారిని సీఎం సత్కరించారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం పదిలం

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని యువసూర్య చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఎం.రాంబాబు అన్నారు. ఎం.తోటూరులో ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి పాఠశాల నుంచి పూర్ణ థియేటర్ వరకు శ్రమదానం చేశారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. భానుతేజ పాల్గొన్నారు.

తొక్కిసలాటలో కింద పడిపోతున్న మహిళలు

రోదిస్తున్న చొక్కర అమ్ములమ్మ భర్త రాజారావు

ఆసుపత్రి వద్ద వైద్యులతో మాట్లాడుతున్న లోకేశ్

వివరాలు సేకరిస్తున్న కలెక్టర్, ఎస్పీ

దురదృష్టకరం..

తొక్కిసలాటలో 9 మంది చనిపోవడం దురదృష్టకరం. మృతి చెందిన వారిలో ఎక్కువ మంది మొదటిసారి వచ్చినవారే. ఇది ఎవరూ కావాలని చేసినది కాదు. - గౌతు శిరీష, ఎమ్మెల్యే

ప్రభుత్వ విప్ పరామర్శ

కాశీబుగ్గ ఘటనలో మృతి చెందిన లొట్ల నిఖిల్ కుటుంబ సభ్యులను సోంపేట మండలం బెంకిలిలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ పరామర్శించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట

కనీవినీ ఎరుగని ఘోరం..

కన్నీటి పర్యంతమవుతున్న మృతుల బంధువులు

సొమ్మసిల్లిన మహిళలు

ఘటనా స్థలం వద్ద పరిస్థితి

వివరాలు నమోదు చేస్తున్న పోలీసులు

కార్తిక ఏకాదశి పర్వదినాన కాశీబుగ్గలో జరిగిన ఘోరం కనీవినీ ఎరుగనిదని స్థానికులు పేర్కొన్నారు. శనివారం కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన ప్రశాంతంగా ఉండే జంట పట్టణాలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆలయంలోని ఆర్తనాదాలు విన్న స్థానికులు హుటాహుటిన అక్కడికి చేరుకుని సొమ్మసిల్లిన వారికి సపర్యలు చేశారు. విషయం తెలియగానే ఎమ్మెల్యే గౌతు శిరీష అక్కడికి చేరుకుని ఘటనపై ఆరా తీశారు. సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. మృతదేహాల వద్ద కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు అక్కడున్న వారిని కదిలించాయి. మృతుల్లో 13 ఏళ్ల బాలుడు ఉండగా.. ఆ తల్లిదండ్రుల వేదన వర్ణనాతీతం. రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ఆలయానికి చేరుకుని ఘటనపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి వెళ్లి బాధితులు, కుటుంబ సభ్యులను కోల్పోయిన వారిని పరామర్శించారు. - న్యూస్‌టుడే, పలాస/గ్రామీణం, కాశీబుగ్గ, సోంపేట, మందస, వజ్రపుకొత్తూరు/గ్రామీణం

ప్రభుత్వానిదే బాధ్యత: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

కాశీబుగ్గలోని వెంకటేశ్వరాలయంలో జరిగిన భక్తుల తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అది ప్రైవేట్ గుడి అంటూ వ్యాఖ్యలు చేయడం సరికాదు. ఈ ఘటనపై ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబాలను ఆదుకోవాలి. - న్యూస్‌టుడే, పలాస

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాల్సిందే

పలాస ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాలను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ కాశీబుగ్గ ఆలయంలో తోపులాట ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. తప్పించుకునే విధంగా వ్యవహరించడం సరికాదు. ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగానే దురదృష్టకరమైన ఘటన జరిగింది. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. గాయపడిన వారిని ప్రభుత్వమే ఆదుకోవాలి. - న్యూస్‌టుడే, కాశీబుగ్గ

ఏర్పాట్లు చేయడంలో విఫలం..

మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

మహిళకు సీపీఆర్ చేస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గలో వేంకటేశ్వరస్వామి ఆలయానికి పెద్దఎత్తున భక్తులు వస్తున్నారన్న విషయం ప్రభుత్వం, పోలీసుల దృష్టిలో ఉంది. రద్దీ నియంత్రణకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. జిల్లాలో ఇలాంటి పరిస్థితి రావడం అత్యంత బాధాకరం. ఎస్పీ దీనిపై సీరియస్‌గా ఆలోచన చేయాలి. పోలీసులు జాబ్ చార్టు ప్రకారం స్పందిస్తున్నారా.. లేక పొలిటికల్ వర్క్ చేస్తున్నారా? అనే విషయమై సమీక్షించుకోవాలి. ఈ వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారనే అంశంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. - న్యూస్‌టుడే, పలాస, కాశీబుగ్గ, వజ్రపుకొత్తూరు గ్రామీణం

చిరకాల సమస్యకు మోక్షం

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం కంచరవీధి కూడలి నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గం ఇబ్బందికరంగా ఉంది. నిత్యం వందలాది మంది మత్స్యకారులతోపాటు మూడు వార్డుల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ సమస్యపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు రావడంతో పురపాలకులు స్పందించారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.15 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పనులను శనివారం నాల్గోవార్డు కౌన్సిలర్ శేఖర్, ఐదో వార్డు కౌన్సిలర్ నారాయణ బెహరా పరిశీలించారు. పుర ఏఈ కిషోర్ పర్యవేక్షిస్తారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

సోంపేట: సోంపేట ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం ఆదివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ యజ్ఞేశ్వరరావు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సోంపేట, బెంకిలి, జింకిభద్ర తదితర గ్రామాలకు సరఫరా ఉండదన్నారు.

ఈ మార్గంలోనే రాకపోకలు

కేదారిపురం నుంచి అదే గ్రామంలోని జగనన్న కాలనీ వెళ్లే రహదారి దారుణంగా ఉంది. గోతులు ఏర్పడటంతో చిన్నపాటి వర్షం పడినా నీరు నిల్వ ఉండిపోతోంది. దీని కారణంగా ఆ మార్గంలో నడవడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సీసీ రోడ్డు వేయాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఆశ దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే రోడ్డు నిర్మించి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

కాలువ రోడ్డులో కలిసింది

ఇచ్ఛాపురం పుర పరిధి కేపీ కాలనీలో కచ్చా కాలువ ధ్వంసమైంది. పాలకులు పట్టించుకోకపోవడంతో స్థానికులే రాళ్లను పేర్చి దీనిని నిర్మించుకున్నారు. మట్టిరోడ్డుపైనే రాకపోకలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మూడు రోజుల కిందట కురిసిన వర్షాలకు కాలువ గట్టుగా ఉండే రాళ్లన్నీ కదిలిపోయాయి. అవి రోడ్డుపైకి చేరాయి. సమస్యను పరిశీలించి, జన ఇక్కట్లు తొలగించే చర్యలు చేపడతామని కమిషనర్ రమేష్ తెలిపారు. న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పొంచి ఉన్న ప్రమాదం



మాణిక్యపురం వద్ద ఆర్అండ్‌బీ రోడ్డులో మొంథా తుపాను కారణంగా కురిసిన వర్షాలు, ఈదురుగాలులకు ఒకవైపు తాటి, మరోవైపు కొబ్బరి చెట్లు వాలి ప్రమాదకరంగా ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ యు.శ్రీనివాసరావును వివరణ కోరగా వెంటనే తొలగించి ప్రమాదం జరగకుండా చూస్తామని తెలిపారు.
- న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)
9502198883
8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: ఇచ్ఛాపురం పట్టణంలో పాత జాతీయరహదారి అంధకారంలో ఉంటోంది. అక్కడక్కడా మాత్రమే వీధి దీపాలు వెలుగుతున్నాయి. **- ఎం.కృష్ణారెడ్డి, ఇచ్ఛాపురం** ❖ కొత్త స్తంభాలు ఏర్పాటుతో పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరిస్తాం. **- ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం** - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం ?: గోవిందపురం ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల చుట్టూ 10 ఏళ్ల కిందట నిర్మించిన ప్రహరీ పాడవ్వడంతో పశువులు, కుక్కల సంచరిస్తున్నాయి. **- పి.సంతోష్, ఇంటర్ విద్యార్థి** ❖ పరిశీలించి, ప్రహరీ నిర్మాణానికి కృషిచేస్తాం. **- వెంకటరమణ, ఎంఈవో2, వజ్రపుకొత్తూరు** - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

కవిటి గ్రామీణం, సోంపేట, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. శనివారం ఆయన కవిటి మండలం జగతిలో గోడకూలిన ఇంటిని పరిశీలించి, బాధితులను పరామర్శించారు. అనంతరం బొరివంకలో కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు.

జగతిలో కూలిన ఇంటి గోడను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

కవిటి గ్రామీణం, కంచిలి: రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ అన్నారు. బొరివంకలో రూ.50 లక్షలతో నిర్మించనున్న శివాలయానికి శంకుస్థాపన చేశారు. తెదేపా మండలాధ్యక్షుడు కృష్ణారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాసుదేవు ప్రధాన్ పాల్గొన్నారు. ❖ తలతంపర గ్రామంలో కొలువైన నీలకంఠేశ్వర ఆలయంలో పార్వతీపరమేశ్వర విగ్రహాలు ప్రతిష్ఠించారు. పూజల్లో ప్రభుత్వ విప్ అశోక్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంతో సుపరిపాలన

పెదంచలలో పింఛనుదారుకు నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే శిరీష

పలాస గ్రామీణం, కంచిలి గ్రామీణం, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందిస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస మండలం పెదంచలలో శనివారం పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే 90శాతం ఎన్నికల హామీలు అమలు చేశామని, రాబోయే రోజుల్లో ఇళ్ల పట్టాల పంపిణీ చేపడతామని పేర్కొన్నారు. మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామన్నారు. అంతకుముందు శ్రీకృష్ణ భజన కమిటీ ఆధ్వర్యంలో ఏకాదశి సందర్భంగా నిర్వహిస్తున్న 24 గంటల భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. పీరికట్ల విఠల్, లక్ష్మణ్ పాల్గొన్నారు. ఇచ్ఛాపురం, కంచిలి మండలం పెద్దకొజ్జిరియాలో జరిగిన పింఛన్ల పంపిణీలో తెదేపా నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అసంపూర్తి భవనాలు పూర్తి చేయరూ..!

గోవిందపురం ఉన్నత పాఠశాలలో నాడు-నేడులో భాగంగా అదనపు భవనాలు, ప్రహరీ నిర్మాణానికి రూ.1.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. పాఠశాలలో కొన్ని గదుల్లో మరమ్మతులు చేసి వదిలేశారు. మూడు అదనపు భవనాల నిర్మాణం ప్రారంభించి పునాదుల స్థాయిలోనే విడిచి పెట్టారు. ప్రహరీ నిర్మాణం సైతం చేపట్టలేదు. ఇక్కడ 260 మంది విద్యార్థులు చదువుతున్నారు. మరోవైపు జూనియర్ కళాశాల కూడా పాఠశాల గదుల్లోనే కొనసాగుతోంది. కళాశాలకు అదనపు గది అంటూ ఒక్కటీ లేదు. ఈ నేపథ్యంలో ఇక్కడ అదనపు గదుల అవసరం చాలా ఉన్నప్పటికీ ఆ మేరకు చర్యలు లేవు. తక్షణమే నిర్మాణం పూర్తిచేసి రానున్న విద్యా సంవత్సరానికైనా విద్యార్థులకు అందించాలంటూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. దీనిపై ఎంఈవో- 2 వెంకటరమణను వివరణ కోరగా.. చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

భక్తిశ్రద్ధలతో కార్తిక ఏకాదశి

ఇచ్ఛాపురం/గ్రామీణం, పలాస, మందస, సోంపేట, కంచిలి, కవిటి గ్రామీణం, వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కార్తికమాసంలో పరమపవిత్రమైన ఉత్థాన ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గిలాయివీధిలోని వెంకటేశ్వరాలయంలో తెన్నేటి తేజేశ్వరశర్మ ఆధ్వర్యంలో, లక్కవరంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు వైభవంగా నిర్వహించారు.

ఇచ్ఛాపురం: జగన్నాథస్వామికి తులసిమాలలతో అలంకరణ

❖ పూండి అయ్యప్పస్వామి ఆలయ సన్నిధిలో శనివారం 40 మంది అయ్యప్ప భక్తులు మండల దీక్షలు తీసుకున్నారు. అనంతరం మాలధారులు గురుస్వాములు ఆధ్వర్యంలో అయ్యప్ప పూజలతోపాటు పలు శివాలయాలను దర్శించుకున్నారు.

బొడ్డకాళిలో వెంకన్న దర్శనానికి బారులుదీరిన భక్తులు

పలాస పెద్దవీధిలో తిరువీధిలో పాల్గొన్న భక్తులు

పూడిక తొలగింపు

స్పందనకు వందనం

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో మురుగునీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. ఈ సమస్యపై గురువారం 'పనులు అడ్డదిడ్డం తిప్పలే నిత్యం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పుర కమిషనర్ ఎన్.రామారావు స్పందించారు. ముత్యాలమ్మకోనేరు ఎదురుగా ఉండే కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగించి, వ్యర్థాలను డంపింగ్‌యార్డ్‌కు తరలించారు. పలాస నుంచి కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి వరకు కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, పలాస

దీపాలు వెలిగాయ్

పలాస, న్యూస్‌టుడే: పలాస నేతాజీనగర్‌లో వీధీ దీపాలు వెలిగాయి. వీటిపై 'మేమున్నాం మీకు తోడుగా'గా ఫిర్యాదు చేయగా పురపాలక సంఘం అధికారులు స్పందించారు. సిబ్బంది మరమ్మతులు చేపట్టడంతో దీపాలు వెలిగాయి. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.
❖ పలాస - కాశీబుగ్గ పుర పరిధి రోటరీనగర్‌లోని ఓ వీధిలో విద్యుత్తు దీపం వెలిగింది. ఈ దీపం చాలా రోజుల నుంచి వెలగడం లేదని శుక్రవారం 'మేమున్నాం.. మీకు తోడుగా..' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పుర అధికారులు స్పందించారు. సిబ్బంది వెంటనే దీపం ఏర్పాటు చేశారు.
- న్యూస్‌టుడే, కాశీబుగ్గ

సమస్య తీరింది..

వజ్రపుకొత్తూరు సంతోషిమాత ఆలయం దరిలో తీగజాతి మొక్కలు అల్లుకుని ప్రమాదకరంగా వాలి ఉన్న కొబ్బరి చెట్టును తొలగించారు. దీనిపై శుక్రవారం 'ఆపద వాలి చూస్తోంది..!' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. విద్యుత్తు శాఖ ఏఈ వెంకటరమణ పర్యవేక్షణలో చెట్టును తొలగించి ప్రమాద నివారణ చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

చెట్టును తొలగించారు..

ఇచ్ఛాపురం మండలం హరిపురం గ్రామ సమీప రోడ్డుపై తుపాను ప్రభావంగా చెట్టు విరిగి పడింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' ఎంపీడీవో వై.ప్రభాకరరావు దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించారు. రాకపోకలకు అడ్డుగా ఉన్న చెట్టును తొలగించి సమస్య పరిష్కరించారు.
- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అమరజీవి పొట్టి శ్రీరాములు

శ్రీరాములు, తెలుగుతల్లి వేషధారణలో చిన్నారులు

కవిటి గ్రామీణం, కంచిలి, న్యూస్‌టుడే: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ దీక్షతో ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఆయన స్వగృహం వద్ద, ఎంపీడీవో కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ❖ కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జగదీష్‌కుమార్, ఎన్‌సీసీ పీవో నరసింహకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు.

సంఘ పెద్దలకు ఘన సత్కారం

సోంపేటలోని సోమేశ్వర ఆలయంలో రాధాకృష్ణ తెలుకల సంఘం ఆధ్వర్యంలో ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలైన తెలుకల మోహనరావు దంపతులను సత్కరించారు. సంఘ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట

స్టూడెంట్ అసెంబ్లీకి ముగ్గురి ఎంపిక

విజేతలతో విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం, కంచిలి గ్రామీణం: రాష్ట్రస్థాయి స్టూడెంట్ అసెంబ్లీ కార్యక్రమాన్ని ఈనెల 26న అమరావతిలో నిర్వహించేందుకు ప్రతి నియోజకవర్గం నుంచి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసే ప్రక్రియను ఇచ్ఛాపురంలో శనివారం చేపట్టారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నియోజకవర్గస్థాయి వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల నుంచి మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈవోలు అప్పారావు, ఎస్.విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు పరిశీలకుడిగా వమ్మరవల్లి డైట్ అధ్యాపకులు శరత్‌కుమార్ వ్యవహరించారు. ఇందులో ఆరాధ్య పాణిగ్రహి(కంచిలి మండలం ఎంఎస్‌పల్లి ఏపీఎంఎస్), కె.స్నేహ(ఇచ్ఛాపురం మండలం కొత్తశాసనాం జడ్పీ ఉన్నత పాఠశాల), ఆర్.వెన్నెల(సోంపేట ఏపీఎంఎస్) విజేతలుగా నిలిచారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

ఇచ్ఛాపురం/గ్రామీణం:స్కూల్ గేమ్స్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ముగ్గురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఎంఈవోలు అప్పారావు, విశ్వనాథం, హెచ్‌ఎం అభినందించారు. అథ్లెటిక్స్‌లో డి.కుమారి, ఎస్.జయరామ్ ఎంపిక కాగా, స్విమ్మింగ్‌లో చైతన్య బెహరా ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో పాల్గొనేందుకు సత్యసాయి పాఠశాల విద్యార్థులు ఆరుగురు శనివారం పయనమయ్యారు. ఈనెల 3, 4 తేదీల్లో పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొన్నట్లుగా డైరెక్టర్ విక్కి తెలిపారు.

స్పందించారు.. పరిష్కరించారు

ఇచ్ఛాపురం: గొల్లవీధి, శాంతినికేతన్‌వీధి, బాబాప్రెస్‌వీధి ప్రాంతీయులు చిదంబరేశ్వరాలయానికి వెళ్లాలన్నా, రైల్వేగేటు వైపు సాగాలన్నా, దుర్గంధభరితమైన మురుగునీటిలో అడుగు పెట్టాల్సిందే. ఒకసారి వర్షం పడితే, వారం రోజులు ఇదే పరిస్థితి. రైల్వే అభివృద్ధి పనుల వల్ల సమస్య జటిలంగా మారింది. అధికారులు స్పందించకపోవడంతో జనం పాట్లు చూడలేక, జనసేన నియోజకవర్గ బాధ్యులు దాసరి రాజు, ఐటీడీపీ పుర బాధ్యులు జగదీష్, రామారావు సొంత సొమ్ములతో మురుగునీరు పారేందుకు వీలుగా కాలువ తవ్వించారు.

పరిశ్రమల సందర్శనతో అవగాహన

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఒకేషనల్ విద్యలో పరిశ్రమల సందర్శనతోనే విద్యార్థుల్లో మరింత అవగాహన కలుగుతుందని వృత్తి విద్య శిక్షకుడు బి.రామ్‌కుమార్ అన్నారు. శనివారం రాజపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఒకేషనల్ ఆటోమోటివ్ ట్రేడ్ విద్యార్థులు పరిశ్రమల సందర్శనలో భాగంగా ఇచ్ఛాపురంలోని హర్ష మోటార్స్‌ను సందర్శించారు. వాహనాల సర్వీసింగ్ విధానాలు, ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగం తదితర అంశాలు పరిశీలించి వాటిపై అవగాహన కల్పించారు.

బాధితులకు వితరణ

కవిటి గ్రామీణం: మొంథా తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు బైరాగిపుట్టుగలో ఇంటి గోడలు కూలిపోయిన బాధితులకు జనసేన జిల్లా కార్యదర్శి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి నిత్యావసర సరకులు అందజేశారు. అనంతరం దూగానపుట్టుగలో గ్రంథాలయాన్ని పరిశీలించి అవసరమైన పుస్తకాలు అందజేస్తానన్నారు. జనసైనికులు కె.ప్రశాంత్ కుమార్, బి.రాజశేఖర్, హేమచలపతి, మనోజ్‌కుమార్, కృష్ణయ్య పాల్గొన్నారు.

(c) eenadu

టెక్కలి

• టెక్కలి • నరసన్నపేట • పాతపట్నం

కార్యకర్తలే తెదేపాకు బలం

తెదేపాకు కార్యకర్తలే బలమని పాతపట్నం ఎమ్మెల్యే గోవింద రావు అన్నారు. శనివారం పార్టీ మెళియాపుట్టి మండల కార్య వర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అధ్యక్షు డిగా నంబాళ్ల వెంకట్రావు, ప్రధాన కార్యదర్శిగా బొమ్మ ప్రసాద రావు, ఆరుగురు సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్య క్షుడు సలాన మోహనరావు, బైరిసింగి దినకర్ పాల్గొన్నారు. అంతకు ముందు పెద్దలక్ష్మీపురంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ ఉన్నారు. - న్యూస్‌టుడే, మెళియాపుట్టి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కా రానికి కృషి చేస్తాం.

?: కోటబొమ్మాళి పెట్రోల్ బంకు ఎదురుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో రాక పోకలకు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నాం.
- నలంద పట్నాయక్, గ్రామస్థుడు

☛ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తెలియజేస్తాం. తక్షణమే వీధి దీపాలు బాగు చేయించి, ఇబ్బందులు తీరుస్తాం. **- చింతాడ సన్యాసి, ఈవో, కోటబొమ్మాళి పంచాయతీ**
- న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

క్రమశిక్షణతో సాధన చేస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని నందిగాం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె.హేమలత పేర్కొన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఎం.ప్రణీత (10వ తరగతి), ఎం.రాజ్యలక్ష్మి (10వ తరగతి), ఎస్.దిలీప్ (8వ తరగతి) విజేతలుగా నిలిచారు. వారికి హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.
- న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

చిత్రాలు గీసి.. అబ్బురపరిచి

టెక్కలిలోని ఆర్‌సీఎం పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు జరిగాయి. ఎన్.లాస్య (9వ తరగతి), బి.భావనప్రియ (8వ తరగతి), డి.అక్షర (7వ తరగతి) విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ యానీ, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.
- న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ప్రకృతి సేద్యానికి ప్రణామం

- నియోజకవర్గం: టెక్కలి
- యూనిట్లు: 5
- సేంద్రియ సాగు చేస్తున్న పంచాయతీలు: 20
- రైతులు: 4,972
- విస్తీర్ణం (ఎకరాల్లో): 5,720.74

- న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

వ్యవసాయంలో విత్తు నాటింది మొదలు పంట చేతికొచ్చే వరకు ఎరువులు, పురుగు మందుల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. దీంతో నేల సారం కోల్పోవడంతో పాటు రైతులకు మేలు చేసే కీటకాలకు సైతం హాని కలుగుతోంది. ఈ ఉత్పత్తులను తీసుకున్న వారు అనారోగ్యం బారిన పడుతున్నారు. వీటిని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల్ని ప్రకృతి సేద్యం చేసేలా ప్రోత్సహిస్తున్నాయి.

రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయం

టెక్కలి మండలంలో రైతులతో కషాయాలు తయారు చేయిస్తున్న సిబ్బంది

రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ఆవు పేడ, మూత్రంతో తయారుచేసిన ఘన, ద్రవ జీవామృతాలు, కషాయాలు వినియోగిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులను చైతన్య పరిచి సాగు విస్తీర్ణం పెంచుతున్నారు. వరి పంటకు ప్రాథమిక దశలో 400 కిలోల ఘన జీవామృతం వేసుకుంటే యూరియా వేయక్కర్లేదు. మధ్యలో 25 కిలోల ద్రవ జీవామృతం వినియోగిస్తే రెండో, మూడో విడతల్లోనూ రసాయన ఎరువుల అవసరం ఉండదని ప్రకృతి సేద్యం సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. దీంతో నేలలో పోషకాలు వృద్ధి చెందుతాయని చెబుతున్నారు. మండలానికి రెండు కేంద్రాలను ఏర్పాటు చేసి కషాయాలు, ఘన, ద్రవ జీవామృతాలను అందుబాటులో ఉంచుతున్నారు.

ఆదాయం పెంచేందుకు కృషి: ప్రకృతి వ్యవసాయంలో ఖర్చు తగ్గడంతో పాటు ఆరోగ్యకరమైన దిగుబడులు వస్తాయి. జిల్లాలో రబీ, ఖరీఫ్ సీజన్లలో ఈ విధానంలో పంటలు పండించేందుకు రైతుల్ని ప్రోత్సహిస్తున్నాం. ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నాం. **- పి.సత్యనారాయణ, జిల్లా ప్రాజెక్టు మేనేజరు, ప్రకృతి వ్యవసాయం**

అన్నదాతల ఆసక్తి

టెక్కలి మండలంలో అక్కవరం, భగవాన్‌పురం, చాకిపల్లి, అయోధ్యపురం, బూరగాం, తేలినీలాపురం, నందిగాం మండలం సైలాడ, వల్లభరాయపాడు, శివరాంపురం, నర్సిపురం గ్రామాల్లోని రైతులు సేంద్రియ విధానంలో సాగు చేపట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. సంతబొమ్మాళి మండలం గోవిందపురం, కాపుగోదాయవలస, చిన్నతుంగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలంలో సౌడాం, దుప్పలపాడు, చిన్న బమ్మిడి, చిన్నహరిశ్చంద్రపురం, ఎత్తురాళ్లపాడు గ్రామాల్లో రైతులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. వరి పంట కోత దశలో జొన్నలు, కట్టె జనుము పంటలు వేస్తున్నారు. పొలం గట్లను వెడల్పు చేసి, కర్రలు పెట్టి కాకర, బీర, చిక్కుడు, పూల సాగు చేపడుతున్నారు.

లారీని ఢీకొన్న బొలెరో.. ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: కోటబొమ్మాళి- నరసన్నపేట మార్గంలో గ్రానైట్ పలకలతో వస్తున్న లారీని అదే మార్గంలో వెళ్తున్న బొలెరో శనివారం రాత్రి ఢీకొంది. ఘటనలో బొలెరో నుజ్జు కాగా ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఘటనాస్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

WANTED FACULTY
హిరమండలం శ్రీరామ జూనియర్ కళాశాల మరియు శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాలలో పనిచేయుటకు "కెమిస్ట్రీ" అధ్యాపకులు కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
Cont: 08946 296305, 9441178791

అద్దెకు/ లీజుకు
నరసన్నపేట మెయిన్ రోడ్ రిలయన్స్ ట్రెండ్స్ ప్రక్కన RTC కాంప్లెక్స్ దగ్గర 4 అంతస్తుల కమర్షియల్ భవనం (11,000 Sft) లిఫ్ట్, పార్కింగ్ సదుపాయాలతో అద్దెకు/ లీజుకు కలదు.
సంప్రదించండి : 9000505808, 9701044489, 9478418698

ఇవేం చెత్త పనులు..!

పలాస నుంచి టెక్కలి చేరుకునే మార్గంలో పాత జాతీయ రహదారిపై పరిస్థితి ఇది. పట్టణంలో సేకరించిన చెత్తను పంచాయతీ సిబ్బంది వాహనాల్లో తరలించి గుట్టలుగా పోసి నిప్పు పెడుతుండటంతో ఆ మార్గంలో రాకపోకలు చేసే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్లుగా పరిస్థితి ఇలాగే ఉన్నా.. పట్టించుకునే వారే లేకుండా పోయారని వాపోతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి వెంకటశ్రీనివాసరావు మాట్లాడుతూ.. చర్యలు చేపడతామని చెప్పారు.
- న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ప్రసంగిస్తున్న జేఎన్‌టీయూ జీవీ వీసీ వెంకట సుబ్బారావు

సాంకేతికతను చేరువ చేయండి

టెక్కలి, న్యూస్‌టుడే: సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందుతుందో, సవాళ్లు సైతం అదే రీతిలో ఎదురవుతున్నాయని జేఎన్‌టీయూ జీవీ ఉపకులపతి వి.వెంకటసుబ్బారావు అన్నారు. టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్నాతకోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సాంకేతికతను సామాన్యుడికి చేరువ చేసేలా పరిశోధనలు సాగించాలని విద్యార్థులకు సూచించారు. గవర్నింగ్ బాడీ ఛైర్మన్ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి, కళాశాల ఛైర్మన్ కె.సోమేశ్వరరావు, డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, కోశాధికారి నాగరాజు, ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, నాగశేషు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం

వృద్ధురాలికి పింఛను అందిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

నందిగాం, న్యూస్‌టుడే: మొంథా తుపానుకు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వల్లభరాయపాడులో శనివారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి పంట నష్టం వివరాలను తీసుకెళ్లామని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ బెంగళూరులో ఉండి తుపాను కోసం మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందని తెలిపారు. విపత్తు సమయంలో అధికారులను ముందుండి నడిపించడం ఒక్క చంద్రబాబుకే దక్కిందని స్పష్టం చేశారు. అంతకు ముందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. పలు రహదారులను ప్రారంభించి, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నాయకులు పినకాన అజయకుమార్, మళ్ల బాలకృష్ణ, పోలాకి చంద్రశేఖరరావు, సనపల కూర్మనాయకులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలు చేస్తున్న ఉపవిద్యాశాఖాధికారి విలియమ్

శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

పాతపట్నం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని టెక్కలి ఉప విద్యాశాఖాధికారి పి.విలియమ్ అన్నారు. శనివారం ప్రహరాజపాలెంలోని డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. సైన్స్ ల్యాబ్‌లో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. జిల్లా సైన్స్ అధికారి ఎన్.కుమారస్వామి, ప్రిన్సిపల్ పి.పద్మావతి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పాతపట్నం, కొత్తూరు, న్యూస్‌టుడే: కాశీబుగ్గ ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరమని పాతపట్నం ఎమ్మెల్యే గోవిందరావు, తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కలమట వెంకటరమణమూర్తి పేర్కొన్నారు. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, బాధిత కుటుంబాలను పరామర్శించారు.

పనుల గుర్తింపునకు గ్రామ సభలు

హిరమండలం, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపునకు ఈనెల 10 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో శ్రీనివాసరావు తెలిపారు. శనివారం తంప, ధనుపురంలో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు.

15 మందిపై బైండోవర్ కేసులు

సారవకోట, పాతపట్నం: గొలుసు దుకాణాలు నిర్వహిస్తూ పట్టుబడిన 15 మందిని ఎక్సైజ్ అధికారులు తహసీల్దార్ ఆర్.విజయలక్ష్మి ముందు శనివారం బైండోవర్ చేశారు. ఎక్సైజ్ సీఐ కోట కృష్ణారావు మాట్లాడుతూ.. అలుదు, కిన్నెరవాడ, పద్మాపురం, అవలింగి, బుడితి, బైదలాపురం, బెజ్జి, బంజీరుపేట, భద్రాచలం, గోపాలపురం, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన 40 మందిని ఇప్పటి వరకు బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. ఎక్కడైనా గొలుసు దుకాణాలు నిర్వహిస్తే 93479 34787 నంబరుకు సమాచారం తెలియజేయాలన్నారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు

నరసన్నపేట, న్యూస్‌టుడే: యువత అంతర్జాల వినియోగంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని వక్తలు సూచించారు. స్థానిక ఎల్.వి.ఆర్.డిగ్రీ కళాశాలలో శనివారం అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.ప్రసాదరావు, ఏఎస్సై తులసినాయుడు, కళాశాల ఏవో జగన్నాథరావు పాల్గొన్నారు.

అవగాహనతో పంటలను కాపాడుకోవచ్చు

జలుమూరు: ప్రకృతి వైపరీత్యాల సమయంలో అవగాహనతోనే పంటలను కాపాడుకోవచ్చని ఉద్యాన శాఖాధికారిణి కత్తిరి సునీత అన్నారు. అల్లాడ వద్ద మొంథా తుపాను ప్రభావంతో పాడైన పంటలను శనివారం ఆమె పరిశీలించారు. ఉద్యాన విస్తరణాధికారిణి ఆమని, వ్యవసాయ సహాయకురాలు మీనాక్షి ఉన్నారు.

వైద్యానికి తొలి ప్రాధాన్యం

నరసన్నపేట: వైద్యానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. మాకివలస ఆయుష్ కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. రోగులకు సేవలందించేందుకు వైద్యులు చొరవ చూపాలన్నారు. వైద్యురాలు సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన పోలీసుల అమరవీరుల దినోత్సవంలో కోటబొమ్మాళి కేజీబీవీ తొమ్మిదో తరగతి బాలిక ఎ.లావణ్య ప్రతిభ చూపారు. మహిళలు, పిల్లల భద్రతపై ప్రసంగించి జిల్లాస్థాయిలో తృతీయ స్థానం సాధించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ప్రశంసాపత్రం, బహుమతి అందజేశారు.

లేఅవుట్ల పరిశీలన

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: నౌపడలోని లేఅవుట్లను సుడా అధికారి వెంకటేశ్ శనివారం పరిశీలించారు. అనుమతులు లేకుండా లేఅవుట్లు ఏర్పాటు చేయడం సరికాదని, నోటీసులు అందజేస్తామని తెలిపారు. ఇన్‌ఛార్జి పంచాయతీ అధికారి ఉప్పాడ ఉమాపతి ఉన్నారు.

ఊరూరా పింఛన్ల పండగ

పాతపట్నం, కోటబొమ్మాళి, కొత్తూరు, పోలాకి, జలుమూరు, న్యూస్‌టుడే: అర్హతే ప్రామాణికంగా రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నాయకులు, అధికారులు పేర్కొన్నారు. శనివారం పలుచోట్ల పింఛన్ల పంపిణీ కార్యక్రమం సందడిగా జరిగింది. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు తెలిపారు.

లింగాలవలసలో నగదు అందిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి, చిత్రంలో కూటమి నాయకులు

వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీలో లక్ష దీపారాధన

కార్తిక మాసం తొలి ఏకాదశి సందర్భంగా శనివారం ఆలయాల్లో భక్తుల తాకిడి కనిపించింది. టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. దీపారాధనలు, సామూహిక వ్రతాలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. - న్యూస్‌టుడే బృందం

చిన్నదూగాం కూడలిలో లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి బారులు

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ఘనంగా ఆదిత్యుని కల్యాణం

కార్తిక ద్వాదశిని పురస్కరించుకుని శనివారం అరసవల్లి సూర్యనారాయణ స్వామి కల్యాణాన్ని ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఆలయ అనివెట్టి మండపంలో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో ఉషా, ఛాయ, పద్మిని సమేత సూర్యనారాయణ స్వామికి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ(రామలక్ష్మణ): బాహుబలి ద ఎపిక్ ★ సరస్వతి: మాస్ జాతర ★ సూర్యమహల్: తెలుసు కదా ★ సన్‌ఫ్లవర్: డ్యూడ్ ★ మారుతి: కాంతారా- చాప్టర్-1 ★ కిన్నెర: కర్మణ్యే వాధికారస్తే ★ కీర్తన: కె-ర్యాంప్ ★ కీర్తి: బైసన్ - న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: పుర పరిధి ఎన్టీఆర్ కాలనీలో కాలువల్లో పూడికలు పేరుకుని ఇబ్బందులు పడుతున్నాం. - స్థానికులు

సమాధానం: చర్యలు తీసుకుంటాం. - టి.రవి, పుర కమిషనర్, ఆమదాలవలస

? రావికంటిపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. - రమణ, స్థానికుడు

● విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. జాన్సన్, పుర ఏఈ, ఆమదాలవలస

? ఎస్‌బీఐ ఎదురుగా రహదారిపై ద్విచక్రవాహనాలు ఇష్టానుసారంగా నిలుపుతున్నారు. - లక్ష్మణరావు, స్థానికుడు

● పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - బాలరాజు, ఎస్సై, ఆమదాలవలస

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

చిత్రలేఖనం.. చిత్తరువు అద్భుతం

ఈనాడు ఆధ్వర్యంలో శనివారం శ్రీకాకుళం మండలం సింగుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. 'మేక్ ఇన్ ఇండియా' పండగకు సంబంధించి నిర్వహించిన ఈ పోటీలకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. 10వ తరగతి విద్యార్థి పి.రాజేష్, 8వ తరగతి విద్యార్థి జి.వనంతి, 9వ తరగతి విద్యార్థి జి.పూర్ణకలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతమ్మ తదితరులు అందజేశారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

ఉపాధి వేతనదారుల గుర్తింపులో జాప్యం

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, పొందూరు, ఆమదాలవలస గ్రామీణం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్షేత్రస్థాయిలో కొందరు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. పనులకు రాకున్నా మస్టర్లలో హాజరు వేసుకుని నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో వీటన్నింటికీ అడ్డుకట్ట వేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కేవైసీ ప్రవేశపెట్టింది. ప్రతి ఉపాధి వేతనదారుడి ముఖ చిత్రం ఆధారంగా ఈ కేవైసీ చర్యలు తీసుకుంటున్నారు. దీని ద్వారా అర్హులైన కూలీలకు పనులు కల్పించేలా కృషి చేస్తున్నా ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

మందకొడిగా సాగుతున్న ఈకేవైసీ ప్రక్రియ

పకలంలో వేతనదారుల ముఖ చిత్రాలను చరవాణిలో గుర్తిస్తున్న క్షేత్ర సహాయకుడు

గ్రామాల్లో ప్రజలు ఇళ్ల వద్ద ఉండకపోవడంతో ఈ కేవైసీ ముందుకు సాగడం లేదు. వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయం వెళ్లి సాయంత్రానికి వస్తుండటం, మరికొందరు వివిధ పనుల పేరుతో ఇతర గ్రామాలు, పట్టణాలకు వెళ్లిపోతుండటంతో ఈ కేవైసీ చేసేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

శతశాతం పూర్తి చేసేలా కృషి

ఈ కేవైసీ చేయించుకునేందుకు ఉపాధి పత్రాలు చెల్లుబాటు అవుతాయి. లేకుంటే ప్రయోజనం ఉండదు. చేసిన పనులకు వేతనదారులకు డబ్బులు అందని పరిస్థితి ఏర్పడుతుంది. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ కేవైసీ శతశాతం పూర్తి చేయాలని క్షేత్రస్థాయి సహాయకులకు సూచించాం. - శ్రీనివాసరావు, లక్ష్మీనరసమ్మ, శ్రీనివాసరావు, రవికుమార్, నాలుగు మండలాల ఉపాధి ఏపీవోలు

నియోజకవర్గంలోని 110 పంచాయతీల పరిధిలో 72,565 మంది ఉపాధి కూలీలు ఉండగా 60,271 మందికి మాత్రమే ఇప్పటి వరకు ఈ కేవైసీ పూర్తి చేశారు. వంద శాతం పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించినప్పటికీ చాలా గ్రామాల్లో ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఫలితంగా అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదు. మండలాల్లో సిబ్బంది దీనిపై దృష్టి సారించకపోవడంతో సమస్యలు ఎదురవుతునే ఉన్నాయి.

ఆమదాలవలస నియోజకవర్గ వివరాలు

మండలం	పంచాయతీలు	ఉపాధి వేతనదారులు	ఈకేవైసీ పూర్తి
సరుబుజ్జిలి	21	13,112	9,911
ఆమదాలవలస	30	14,630	12,688
పొందూరు	29	27,006	22,896
బూర్జ	30	17,817	14,776

బీఆర్‌ఏయూలో ఎర్రన్నాయుడికి నివాళి

ఎచ్చెర్లలోని డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో శనివారం కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీసీ కె.ఆర్.రజని, రిజిస్ట్రార్ బిడ్డికి అడ్డయ్య, సీనియర్ ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

భక్తిశ్రద్ధలతో కార్తిక ఏకాదశి పూజలు

లావేరు: ప్రత్యేక అలంకరణలో శ్రీనివాసుడు

కార్తిక ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా విష్ణు, శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రసిద్ధ ఆలయాల్లో హరిహరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించారు. కొన్నిచోట్ల అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. – న్యూస్‌టుడే, బృందం

గార: వేణుగోపాలుడికి క్షీరాభిషేకం

నక్కవీధి ఉమాజఠలేశ్వరాలయంలో

ఆకట్టుకున్న పౌరాణిక నాటక ప్రదర్శనలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్య నెలవారీ సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా శనివారం బాపూజీ కళామందిరంలో రెండు పౌరాణిక నాటక ప్రదర్శనలు, నాట్యాచార్యుడు డా.శ్రీకాంత్ రఘుపాత్రునికి అభినందన సత్కారం, పేద కళాకారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. కలగ లక్ష్మయ్య 25వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. చింతామణి నాటకం, సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటికలు ఆకట్టుకున్నాయి.

వృద్ధురాలికి గాయాలు.. రాజాం: విజయనగరం జిల్లా రాజాం పుర పరిధి కొత్తవలస కూడలి వద్ద శనివారం ద్విచక్రవాహనం ఢీకొని జి.సిగడాం మండలం గెడ్డకంచరాం గ్రామానికి చెందిన 73 ఏళ్ల వృద్ధురాలు పి.సత్తెమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. కొత్తవలసలోని తన కుమార్తె ఇంటికి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్సై వై.రవికిరణ్ తెలిపారు. ఆమె ప్రస్తుతం రాజాంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

వినియోగంలోకి తీసుకురండి..

ఆమదాలవలస పురపరిధిలోని జొన్నవలస 30 పడకల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో కొన్నేళ్లుగా రక్తనిల్వల ఫ్రిజ్‌లు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో రక్తం సేకరించి నిల్వ చేసిన వినియోగించుకునేలా వాటిని సిద్ధం చేసి ఆతర్వాత పట్టించుకోలేదు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ హరిణి వద్ద ప్రస్తావించగా వాటి నిర్వహణ కోసం ప్రత్యేక గది ఏర్పాటుచేసి వినియోగంలోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

వాలింది.. కూలిపోయేలా ఉంది

పొందూరు మండలం గోరింట గ్రామం నుంచి గోకర్లపల్లికి వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభం పూర్తిగా ఓ వైపు వాలి ప్రమాదకరంగా మారింది. రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్తు ఏఈ సుధీర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

ప్రహరీ నిర్మించరూ..

ఆమదాలవలస మండలం రామచంద్రాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. బడికి రక్షణ లేకపోవడంతో స్థానికులు పాఠశాల ప్రాంగణంలో వ్యర్థాలు పడేస్తున్నారని, బహిర్భూమికి వెళ్తున్నారని పేర్కొంటున్నారు. తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకెళ్లగా ప్రహరీ నిర్మాణానికి రూ.9 లక్షలు మంజూరు చేశారని, పనులు చేపడుతున్నట్లు ఎంఈవో అప్పలరాముడు తెలిపారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

అవస్థల మార్గం..

సరుబుజ్జిలి మండలంలో వ్యాసులపేట గ్రామానికి వెళ్లే రహదారి బురదతో అధ్వానంగా తయారైంది. ఇటీవల వర్షాలకు రహదారి అంతా పాడైపోయిందని స్థానికులు చెబుతున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. గ్రామానికి అంబులెన్స్ రావాలన్నా కష్టంగా ఉందని వాపోతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ రాజ్ శాఖ ఏఈ కూర్మనాథరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ప్రమాదానికి ముందే మేల్కోండి

పొందూరు మండలం బురిడికంచరాం గ్రామంలో ఇళ్ల మధ్య తాగునీటి పథకం పనికి రాని మొక్కలు అల్లుకుని శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తాగునీటి పథకాన్ని కూల్చేయాలని పలుమార్లు విన్నవించుకున్న ఎవరూ పట్టించుకోవట్లేదని పేర్కొంటున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎం.వి.కె.నాయుడు మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని, త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు

రైతులను ఆదుకోవడంలో విఫలం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని వైకాపా నియోజకవర్గ కన్వీనర్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం రామచంద్రాపురం, కనకముడిపేట, చెవ్వాలకులపేట, ఆనందపురం గ్రామాల్లో మొంథా తుపాను కారణంగా నీట మునిగిన పంటలను ఆయన పరిశీలించారు.

వైద్య శిబిరానికి స్పందన

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మండలంలోని ఎల్.పి.ఎం.అగ్రహారంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 140 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. శ్రీరామా యువత ఆధ్వర్యంలో రాగోలు జెమ్స్ ఆసుపత్రి వైద్యులతో రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం కొంచాడలో అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి కూల్చివేసిన విషయం విదితమే. శనివారం సీడీపీవో అనురాధ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కార్యకర్త నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో, తహసీల్దారులకు వినతి పత్రాలను అందజేశారు.

రూ.3 కోట్లతో ప్రతిపాదనలు

లావేరు, న్యూస్‌టుడే: ఉపాధి పథకంలో భాగంగా 2026-27 సంవత్సరానికిగాను గుమ్మడాం పంచాయతీ పరిధిలో వివిధ రకాలు పనులు చేపట్టేందుకుగాను రూ.3 కోట్లతో ప్రతిపాదనలు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి కెల్ల రామకృష్ణ అన్నారు. శనివారం సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఉప సర్పంచి డి.ధర్మారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: విద్యతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగి వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని మండల విద్యాశాఖ అధికారి కె.ఎ.రాములు అన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. పలు మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు సత్తాచాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం పెంట గ్రామంలో తుపాను కారణంగా గోడ కూలిపోయిన యండమూరి సత్యం కుటుంబానికి దవళపేట గ్రామానికి చెందిన న్యాయవాది పేడాడ శ్రీరామ్ బియ్యం, దుప్పట్లు, నగదు అందజేశారు.

తొక్కిసలాట ఘటనపై ధర్మాన దిగ్భ్రాంతి

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటలో 10 మంది మృతి చెందిన ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందని మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యమే ఘటనకు కారణమని ఆరోపించారు. శనివారం ప్రకటన విడుదల చేశారు.

పింఛన్లతో ఆర్థిక భరోసా

వృద్ధులకు, దివ్యాంగులకు పింఛన్ల పంపిణీతో ఆర్థిక భరోసా పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, బృందం

బూర్జ: లక్కుపురంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవి తదితరులు

రణస్థలం: దేరశాంలో పింఛను పంపిణీ చేస్తున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

శ్రీకాకుళం గ్రామీణం: పీజీపేటలో లబ్ధిదారుడికి నగదు అందిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

జడ్పీలో కారుణ్య నియామకం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తూ మృతి చెందిన కృష్ణారావు కుమారుడు చంద్రకాంత్‌కు సాంఘిక భద్రతా పథకం ద్వారా ఆఫీసు సబార్డినేట్ ఉద్యోగం కల్పించి గార జడ్పీ ఉన్నత పాఠశాలలో నియమించారు. సోంపేట, సీతంపేట ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారులు జి.భాస్కరరావు, ఆర్.సుధారాణిలను డిప్యూటేషన్‌పై శ్రీకాకుళం ఎస్సీ కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. శ్రీకాకుళం ఎంపీడీవో కార్యాలయ జూనియర్ సహాయకుడు పి.నేతాజీని డిప్యూటేషన్‌పై సీతంపేట ఐటీడీఏకు కేటాయించారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను జడ్పీ అధ్యక్షురాలు పి.విజయ శనివారం తన కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో డి.సత్యన్నారాయణ పాల్గొన్నారు.

జడ్పీ అధ్యక్షురాలు పిరియా విజయతో చంద్రకాంత్ తదితరులు

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

ఎచ్చెర్ల, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఎచ్చెర్లలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన దీర్ఘాసి ఈశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు సీఎం సహాయ నిధి చెక్కును శనివారం అందజేశారు. డీసీఎంఎస్ అధ్యక్షుడు చౌదరి అవినాష్, పార్టీ మండలాధ్యక్షుడు బెండు మల్లేసు, తెదేపా నేతలు పాల్గొన్నారు. •పొందూరు మండలంలో ఆనారోగ్యతో బాధపడుతున్న పలువురిని ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి ప్రమీల పరామర్శించారు. రాపాక గ్రామానికి చెందిన ఎలకల రాజుకు రూ.1.97 లక్షలు, కోటిపల్లికి చెందిన గురుగుబిల్లి ఉమాశంకర్‌కు రూ.54,600, తుంగపేటకు చెందిన కూన దమయంతికి రూ.5.40 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. జరిగింది.

పొందూరు: రాపాకలో చెక్కు ఇస్తున్న కూన ప్రమీల

అమరజీవికి నివాళి

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని మాజీ స్పీకరు తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని పొట్టి శ్రీరాములు కూడలిలో ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, జడ్పీ ఛైర్‌పర్సన్ పిరియా విజయ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

గుంత పూడ్చారు..

స్పందనకు వందనం

ఆమదాలవలస పట్టణ ప్రధాన రహదారి శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ సమీపంలో తాగునీరు పైపులైన్ల కోసం తీసిన గుంతను పూడ్చకపోవడంతో ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు పడేవారు. 'ఈనాడు'లో ఈ నెల 28న 'ప్రమాదమని తెలిసినా పూడ్చరెందుకు' శీర్షికన వచ్చిన వార్తకు అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం బుడుమూరులో గత నెల 31న అగ్ని ప్రమాదం జరిగి మూడు పూరిళ్లు దగ్ధమైన విషయం తెలిసిందే. శనివారం బాధితులకు భాజపా సీనియర్ నాయకులు ఇజ్జాడ శ్రీనివాసరావు ఒక్కొక్కరికి రూ.2,500 నగదు, 25 కేజీల బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. లావేరు పీఏసీఎస్ ఛైర్మన్ కూనపల్లి దామోదరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. అగ్ని ప్రమాద బాధితులను మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరామర్శించారు. వారికి నిత్యావసర సరకులు తదితర సామగ్రి అందజేశారు.

బాధితులకు సామగ్రి ఇస్తున్న భాజపా నాయకులు

పాఠశాలలో మత బోధనలు చేస్తున్నారని ఆరోపణ

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మత బోధన చేస్తున్నారని, కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. ఆమదాలవలసలోని ఓ పాఠశాలలో వారం రోజుల కిందట పరీక్ష రాయకుండా తీర్థయాత్రలకు వెళ్లిరావడంతో ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ మందలించడంపై వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై ఎంఈవోకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి రాములు పాఠశాలను సందర్శించారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు వెనుదిరిగారు.

ఇరువర్గాల కొట్లాట

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: గార మండలం శ్రీకూర్మంలో ఇరు వర్గాల మధ్య శనివారం ఉదయం జరిగిన కొట్లాటలో రెండు వైపులా ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సి.హెచ్.గంగరాజు తెలిపారు.

బస్టాండ్లలో సమస్యల తిష్ఠ

సరుబుజ్జిలిలో మరుగుదొడ్ల దుస్థితి ఇది..

★ పొందూరులో పంకాలు మూలకు చేరి ఉక్కపోతతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పనికిరాని మొక్కలు దట్టంగా పెరిగాయి. సరుబుజ్జిలి బస్టాండ్‌లో గుంతలుదేరింది. ఆమదాలవలస బస్టాండ్ ఆవరణలో వర్షం కురిస్తే బురదలో ప్రయాణికులు రాకపోకలకు అష్టకష్టాలు పడుతున్నారు.

★ కార్తికమాసం కావడంతో మహిళలు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు వెళ్తుంటారు. దీంతో బస్టాండ్లలో కనీసం తాగేందుకు నీరు, పంకాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్ల ఉన్నప్పటికీ నిర్వహణ అధ్వానంగా ఉండటంతో ఆరు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

– న్యూస్‌టుడే, పొందూరు

★ మరుగుదొడ్లు, తాగునీటి వసతుల్లేక ఇబ్బందులు

నియోజకవర్గంలోని మండల కేంద్రాల బస్టాండ్లలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. మౌలిక సదుపాయాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వందల సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. వారికి కావాల్సిన తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు లేక అవస్థలు తప్పడం లేదు. అధికారులు స్పందించి కనీస వసతులు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆమదాలవలస: గుంతలతో అధ్వానంగా ప్రాంగణం

● చర్యలు తీసుకుంటున్నాం

ఆర్టీసీ బస్టాండ్లలో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ కోసం మరమ్మతు పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తాగునీటి సౌకర్యం కల్పిస్తాం. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.– అమరసింహుడు, డిపో మేనేజర్-1, శ్రీకాకుళం

భగవద్గీత శ్లోకాల పోటీ

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: గీతా జయంతి సందర్భంగా తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ శ్లోకాల పోటీ నిర్వహించనున్నట్లు తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ జె.శ్యామ్ సుందరం ప్రకటనలో తెలిపారు. 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులకు భగవద్గీతలో గుణత్రయ విభాగయోగం(14వ అధ్యాయం), 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంపద్విభాగ యోగం(16వ అధ్యాయం)లో పోటీలు ఉంటాయని తెలిపారు. ప్రతి విభాగంలో ప్రథమ బహుమతికి రూ.1116లు, ద్వితీయ రూ.816లు, తృతీయ బహుమతికి రూ.516లు పారితోషికం ఇస్తామన్నారు. జిల్లా కేంద్రంలో పీఎన్‌కాలనీలో నారాయణ తిరుమల వేంకటేశ్వరాలయంలో ఈ నెల 23న ఉదయం 10 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. వివరాలకు 95537 45950, 82472 05184 నంబర్లకు చరవాణిలో సంప్రదించాలని పేర్కొన్నారు.

(c) eenadu

అమరజీవి త్యాగం చిరస్మరణీయం

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలుగు సంఘాల ప్రతినిధులు, కమిటీ సభ్యులు

టీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చెన్నై మైలాపూర్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవనంలో శనివారం తెలుగు నేతలు, స్మారక భవన నిర్వాహక కమిటీ సభ్యులు అక్కడి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్మారక భవన నిర్వాహక కమిటీ ఛైర్మన్ కె.అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని అన్నారు. రాష్ట్రం కోసం సర్వస్వం త్యాగం చేసి చివరికి ప్రాణాలే అర్పించిన ధన్యజీవి అని కమిటీ సభ్యులు డా.ఎంవీ నారాయణ గుప్తా, నిర్వాహక కమిటీ సభ్యులు విస్సాలి శంకరరావు తెలిపారు. అమరజీవిని నిరంతరం గుర్తు చేసుకుంటున్నామని ఆంధ్ర కళా స్రవంతి అధ్యక్షుడు జేఎం నాయుడు తెలిపారు. జనని ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య మాట్లాడుతూ నిస్స్వార్థంగా భాష, రాష్ట్రం కోసం ప్రాణాలు త్యజించారన్నారు. డా. ఏవీ శివకుమారి కూడా అమరజీవి త్యాగనిరతిని గుర్తు చేశారు. కమిటీ సంయుక్త కార్యదర్శి ఊరా శశికళతో పాటు ఊరా అంజనేయులు, యర్రబ్నేని పట్టాభిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీల సభలకు మార్గదర్శకాలపై సమాలోచన

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని రాజకీయ పార్టీల సభలకు మార్గదర్శకాలు, విధివిధానాలు రూపొందించే విషయమై అధికారులతో ముఖ్యమంత్రి స్టాలిన్ సమాలోచన నిర్వహించారు. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో సమాలోచన జరిగింది. పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ప్రభుత్వ ముఖ్య అధికారులు పాల్గొన్నారు. మార్గదర్శకాలు రూపొందించడం, జనరద్దీ నివారణకు చేపట్టాల్సిన చర్యలు, భద్రతా ఏర్పాట్లపై చర్చించినట్లు సమాచారం.

బిహారీల వ్యవహారం మళ్లీ తెరపైకి

- మోదీ ఆరోపణలపై డీఎంకే ఆగ్రహం
- విమర్శలను తిప్పికొట్టేందుకు యత్నం

స్టాలిన్
మోదీ
సెల్వ పెరుంతగై

చెన్నై, న్యూస్‌టుడే: 'తమిళనాడులో బిహార్‌కు చెందిన వలస కార్మికులను డీఎంకే ప్రభుత్వం దారుణంగా మోసగిస్తోంది' అంటూ బిహార్ శాసనసభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్రమోదీ చేసిన వ్యాఖ్యలపై డీఎంకే, కూటమి పార్టీల నేతలు తీవ్రస్థాయిలో ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. మోదీ వ్యాఖ్యలు దేశ సమైక్యతను దెబ్బతీసేలా ఉన్నాయంటూ ఎదురుదాడికి దిగాయి. తమిళులపై విద్వేషాన్ని ఎన్నికల రాజకీయాల కోసం ప్రధాని మోదీ బయటపెట్టారని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపించారు. బిహార్‌లోని ప్రజలు తమను ప్రశ్నించకుండా చేసే ఉద్దేశంతో వారిని పక్కదారి పట్టించేందుకు మోదీ ఇలాంటి ఆరోపణలు చేశారని డీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి తెలిపారు. తమిళులపై చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ వెంటనే వెనక్కి తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి వేర్పాటువాద, విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై హితవు పలికారు. బిహార్‌లో ఉద్యోగావకాశాలు కల్పిస్తే అక్కడి వారంతా వలస కార్మికులుగా ఇక్కడికి ఎందుకు వస్తారని డీఎంకే కూటమి పార్టీల నేతలు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలోని బిహార్ వలస కూలీలు సంతోషంగా జీవిస్తున్నట్లు పలు సందర్భాల్లో మీడియా సమక్షంలో వెల్లడించడాన్ని ఉదహరిస్తున్నారు.

వారిపైనే ఆ విమర్శలు

నయినార్ నాగేంద్రన్, వానతి శీనివాసన్

బిహారీలు, తమిళుల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారంటూ డీఎంకే, మిత్రపక్షాలు అనిపించడంతో రాష్ట్రంలోని భాజపా నేతలు ఉలిక్కిపడ్డారు. మోదీ వ్యాఖ్యలను సమర్థించే ప్రయత్నం చేశారు. అవి బిహారీలను కించపరిచిన డీఎంకే నేతలను ఉద్దేశించి చేసినవి మాత్రమేనని చెబుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల మహిళలను పందులతో పోల్చి సీనియర్ మంత్రి దురైమురుగన్ హేళన చేశారని చెబుతున్నారు. అప్పుడు డీఎంకే నేతలకు దేశ సమైక్యత, భిన్నత్వంలో ఏకత్వం గుర్తుకు రాలేదా అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ప్రశ్నించారు. మోదీ తమిళులను కించపరచలేదని, బిహార్ ప్రజలకు వ్యతిరేకంగా విద్వేష బీజాలు నాటే డీఎంకే వారినే విమర్శించారని భాజపా మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వానతి శీనివాసన్ తన 'ఎక్స్' పేజీలో వెల్లడించారు.

ఇది తొలిసారి కాదు

- ఒడిశా శాసనసభ ఎన్నికల ప్రచారంలో పూరీ జగన్నాథ్ ఆలయం ఖజానా తాళం చెవులు తమిళనాడులో దాచిపెట్టారంటూ మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షాలు ఆరోపించారు.
- తమిళనాడులో బిహార్ వలస కార్మికులపై దాడులు జరుగుతున్నట్లు 2023లో కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ ఉద్రిక్తత తలెత్తింది. అప్పటి బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సైతం స్పందించి ఉన్నతస్థాయి అధికారుల బృందాన్ని తమిళనాడుకు పంపారు. ఎట్టకేలకు అవి ఫేక్‌గా తేలడంతో వాటిని వైరల్ చేసినందుకు బిహార్‌కు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు.

తక్కువ వేతనాలు..

భాషా సమస్య ఉన్నా తక్కువ వేతనాలకు పనిచేయడానికి ముందుకురావడంతో చిన్న పరిశ్రమలు నుంచి కూరగాయల దుకాణాల వరకు అన్నింటిలోనూ ఉత్తరాది వలస కూలీలను పనికి పెట్టుకుంటున్నారు. ఏజెంట్ల ద్వారా రాష్ట్రానికి వలస కూలీలు వస్తున్నారు.

- నెలకు సంపాదన రూ.15-20 వేలు
- పనివేళలు 8 గంటలతో పాటు అదనంగా 4 గంటలు
- రాకకు కారణాలు సొంతూరిలో పనుల్లేకపోవడం

రాష్ట్రం	ఒడిశా	బిహార్	ఝార్ఖండ్	పశ్చిమ బెంగాల్
వలస కార్మికులు (లక్షల్లో)	2.86	2.47	1.90	1.90

- ప్రభుత్వం వద్ద నమోదైన గణాంకాల కన్నా అనధికారికంగా ఇంకా ఎక్కువ మంది పనిచేస్తున్నారని ఉళైపోర్ ఉరిమై ఇయక్కం తెలిపింది.

ప్రతి అంగుళం లెక్కిస్తూ..

కరూర్‌లో కొనసాగుతున్న సీబీఐ దర్యాప్తు

తనిఖీ చేస్తున్న సీబీఐ అధికారులు

పోలీసులతో వాగ్వాదం చేస్తున్న స్థానికులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్‌లో సీబీఐ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. శనివారం ఉదయం 7 గంటలకు వేలుసామిపురంలో తనిఖీ చేపట్టారు. సిట్, ఏకసభ్య కమిషన్, ప్రజల వాంగ్మూలం, వీడియో ఆధారాలను పోల్చడానికి 3డి లేజర్ స్కానర్ పరికరాన్ని ఉపయోగించారు. లేజర్ పరికరంతో ఘటనా స్థలాన్ని కొలత వేశారు. కరూర్-ఈరోడ్ రహదారిపై ఎవరూ రాకుండా బారికేడ్లు ఉంచారు. ప్రజలకు అసౌకర్యం కలగడంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తాము చుట్టూ తిరిగి వెళితే ఆలస్యమవుతుందన్నారు. పోలీసులు వారిని శాంతింపజేసి ప్రత్యామ్నాయ మార్గం ద్వారా కోయంబత్తూర్ రోడ్డుకు పంపారు.

పావురం బతికింది..

నామక్కల్ జిల్లా రాశిపురం సమీపంలోని బిళ్ళానల్లూర్ పంచాయతీ పావడి మైదానంలో 60 అడుగుల ఎత్తైన హైమాస్ట్ లైట్ ఉంది. లైట్‌పై కూర్చున్న పావురం కాలు తాడులో ఇరుక్కుపోయింది. రెండు గంటల సేపు ఎగరలేక తలకిందులుగా వేలాడుతూ ఉండిపోయింది. యువకులు దాన్ని రక్షించారు. కిందకి తెచ్చి నీళ్లు తాపించి వదిలిపెట్టారు. యువకులను స్థానికులు అభినందించారు.

- విల్లివాక్కం, న్యూస్‌టుడే

పదవులు వరించినా వదులుకున్నా

- పార్టీ నుంచి తొలగింపుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా

మాట్లాడుతున్న సెంగోట్టయన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: అన్నాడీఎంకేలో చీలికలు ఏర్పడకూడదన్న ఉద్దేశంతో పార్టీ ఉన్నత పదవికి అవకాశం వచ్చినా రెండు సార్లు వదులుకున్నానని మాజీమంత్రి సెంగోట్టయన్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం, ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్‌తో కలవడంతో సెంగోట్టయన్‌ను పార్టీ నుంచి ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తొలగించారు. ఈరోడ్ జిల్లా గోపిలో శనివారం మద్దతుదారులతో సెంగోట్టైయన్ సమాలోచన జరిపారు. మాజీ ఎంపీ సత్యభామ, మాజీ యూనియన్ కార్యదర్శులు, గోపి, అందియూర్ ప్రాంతీయ నిర్వాహకులు, ఓపీఎస్ వర్గీయులు పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1975లో అన్నాడీఎంకే మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించడానికి తనకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. జయలలిత తనను పలుసార్లు ప్రశంసించారని తెలిపారు. పార్టీకి విశ్వాసంగా ఉన్నందునే ఎంజీఆర్, జయలలితా తనకు పలు పదవులు కట్టబెట్టారని చెప్పారు. 'అమ్మ' కన్నుమూత తర్వాత అందరు ఐక్యంగా ఉండాలని కోరానన్నారు. ఇదే విషయాన్ని వరుస ఓటముల నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల తర్వాత డిమాండ్ కూడా చేశానని తెలిపారు. ఎడప్పాడి పళనిసామి ఆమోదించని కారణంగా గతనెల 5న బహిరంగంగా వెల్లడించానన్నారు. అన్నాడీఎంకే నుంచి తొలగించడం బాధగా ఉందని ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు సెంగోట్టయన్ తెలిపారు. ద్రోహంలో నోబెల్ బహుమతి ఎడప్పాడి పళనిసామికి ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

ద్రోహుల చెంత చేరడంతోనే చర్యలు

ప్రసంగిస్తున్న ఎడప్పాడి పళనిసామి

సేలం, న్యూస్‌టుడే: పార్టీ ద్రోహులతో సంబంధాలు పెట్టుకోవడంతో పాటు డీఎంకే బీ టీమ్‌గా వ్యవహరించడంతోనే సెంగోట్టయన్‌పై చర్యలు చేపట్టినట్లు అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిసామి పేర్కొన్నారు. శనివారం సేలంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇది పార్టీలోని సీనియర్ నేతలంతా కలిసి తీసుకున్న నిర్ణయమన్నారు. ఆరు నెలలుగా సెంగోట్టయన్ కార్యకలాపాలు పార్టీకి వ్యతిరేకంగా ఉన్నాయని ఆరోపించారు. గతంలో డీఎంకే నిర్వాహకులు చేపట్టిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలోనూ ఆయన పాల్గొన్నారని గుర్తు చేశారు.

ఓపీఎస్, టీటీవీపై విమర్శలు.. అన్నాడీఎంకేకు ద్రోహం చేసిన వ్యక్తి ఒ.పన్నీర్‌సెల్వం పునరుద్ఘాటించారు. ఆయనకు సమన్వయకర్త పదవి ఇచ్చినా అది పోగానే పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు. ఓపీఎస్ తదితరులు డీఎంకేకు పరోక్షంగా మద్దతిస్తున్న విషయం ఇప్పుడు బయటపడిందన్నారు. జయలలిత జీవించి ఉన్నపుడే 2011లోనే టీటీవీ దినకరన్‌ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించినట్లు గుర్తు చేశారు.

పార్టీ బలోపేతంపై సమీక్ష.. తొలుత ఎడప్పాడి పళనిస్వామి శనివారం సేలంలో పార్టీ బలోపేతంపై సమీక్ష నిర్వహించారు. నెడుంజాలైనగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ నిర్వాహకులు పలువురు పాల్గొన్నారు.

ద్రోహంలో ఈపీఎస్‌కు నోబెల్ బహుమతి ఇవ్వొచ్చు

మాట్లాడుతున్న టీటీవీ దినకరన్

ప్యారిస్, న్యూస్‌టుడే: ద్రోహానికి నోబెల్ బహుమతి ఎడప్పాడి పళనిసామికే ఇవ్వాలని ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ తెలిపారు. మదురైలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1972లో పురట్చి తలైవర్ ఎంజీఆర్ పార్టీ ప్రారంభించినప్పటి నుంచి సెంగోట్టయన్ శాసనసభ సభ్యుడిగా ఉన్నారని చెప్పారు. సెంగోట్టయన్‌ను పసుంపొన్‌లో కలవడం రాజకీయ పరమైన కార్యక్రమం కాదన్నారు. ద్రోహాన్ని ఓడిచేందుకు ముగ్గురం కలిశామని సెంగోట్టయన్ చెప్పారన్నారు. డీఎంకే మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ఎడప్పాడి పళనిసామి మార్గం చూపుతున్నారన్నారు. ఆయన్ను ముఖ్యమంత్రిని చేసిన శశికళను పార్టీ నుంచి తొలగించిన ఎడప్పాడి పళనిసామి ద్రోహి లేక తాము ద్రోహులమా అని ప్రశ్నించారు.

రాష్ట్ర హక్కుల కోసం పోరాడుదాం: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: పోరాడకుంటే సొంతమైన భూభాగం మాత్రమే కాకుండా ఓటుహక్కు కూడా కోల్పోతామని నాడే చాటిన నేతల మార్గంలో తమిళనాడు హక్కులు కోసం పోరాడుదామని ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునిచ్చారు. సరిహద్దు పోరాటం త్యాగుల సంస్మరణ దినం సందర్భంగా ముఖ్యమంత్రి తన 'ఎక్స్' పేజీలో ఓ సందేశం ట్వీట్ చేశారు. నేడు మనం నివసించే రాష్ట్రంలోని పలు ప్రాంతాలను పోరాడి పొందిన కుమరి పితామహుడు మార్షల్ నేసమణి, మ.పొ.సి వంటి పలువురు పోరాటయోధులకు సరిహద్దు పోరాటం త్యాగుల సంస్మరణ రోజు సందర్భంగా వీర వందనం చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు.

డీఎంకే నుంచి రాష్ట్రాన్ని కాపాడుదాం: విజయ్

చెన్నై, న్యూస్‌టుడే: ప్రజావ్యతిరేక డీఎంకే నుంచి జనబలంతో రాష్ట్రాన్ని కాపాడుదామని, 2026లో నిజమైన పాలన ఏర్పాటు చేద్దామని టీవీకే అధ్యక్షుడు విజయ్ తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... తమిళనాడు నిర్మాణానికి కారణమైన సరిహద్దు పోరాటం త్యాగులు, 'తమిళనాడు' పేరు పెట్టడానికి కారకులైనవారి త్యాగాలను స్మరిద్దామని, సదా కీర్తిద్దామని పిలుపునిచ్చారు.

తంజావూర్ బృహదీశ్వర ఆలయాన్ని నిర్మించిన రాజరాజచోళన్ జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యుద్దీపాల కాంతులతో బృహదీశ్వరాలయం, తంజావూర్ వెలుగులీనింది. రాజరాజచోళన్ విగ్రహానికి పీఠాధిపతులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. ఆయన కీర్తిని స్మరించుకున్నారు. - ఆర్కేనగర్, న్యూస్‌టుడే

పౌర్ణమి గిరిప్రదక్షిణకు ప్రత్యేక రైలు

వడపళని, న్యూస్‌టుడే: పౌర్ణమి గిరి ప్రదక్షిణకు విళుపురం-తిరువణ్ణామలై అన్‌రిజర్వుడు ప్రత్యేక రైలు నడుపుతున్నట్టు దక్షిణ రైల్వే శనివారం ప్రకటన విడుదల చేసింది.

- **06130** విళుపురంలో 4న 10.10కి బయలుదేరి అదేరోజు 11.45కు తిరువణ్ణామలై చేరుతుంది.
- **06129** తిరువణ్ణామలైలో 12.40కి బయలుదేరి అదేరోజు 14.15 గంటలకు విళుపురం వస్తుంది. ఈ రైలు వెంకటేశపురం, మాంబలపట్టు, అయందూర్, తిరుకోయిలూర్, అడిచ్చానూర్, అందంపాల్యం, తండరాజ్ స్టేషన్లలో ఆగుతుంది.

పున్నమి ఘడియలివే..

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ జరగనుంది. 4వ తేదీ రాత్రి 9.43 గంటలకు పున్నమి ప్రారంభమై 5వ తేదీ రాత్రి 7.27 గంటలకు ముగుస్తుందని ఆ సమయంలో 14 కి.మీ మేర గిరిప్రదక్షిణ చేయడం ఉత్తమమని ఆలయ అధికారులు వెల్లడించారు.

నవంబరు ఒకటిన తమిళనాడు దినోత్సవాన్ని పురస్కరించుకొని వల్లియమ్మాల్ మహిళా కళాశాల విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, ముఖంపై తమిళనాడు అనే అక్షరాలను రంగులతో దిద్దుకున్న దృశ్యం - ఆర్కేనగర్, న్యూస్‌టుడే

సంస్కృతికి ప్రతిరూపాలు

శ్రేష్ఠ భారత్ ప్రదర్శన తిలకిస్తున్న గవర్నర్ ఆర్.ఎన్.రవి

దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అవతరణ దినోత్సవాల్లో భాగంగా గిండి రాజ్‌భవన్‌లో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' ప్రదర్శనను శనివారం ఏర్పాటు చేశారు. గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రారంభించి స్టాళ్లను తిలకించారు. వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు, సంగీతం, కళలు, వంటకాలు వంటి వాటిని ప్రదర్శించిన విద్యార్థులతో ముచ్చటించారు. పలు ప్రాంతాలకు చెందిన సంస్కృతి, వారసత్వాన్ని కళ్లకు కట్టే ప్రతిరూపాలు ప్రదర్శనలో చోటుచేసుకున్నాయి. వివిధ విద్యాసంస్థల నుంచి 600 మందికిపైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. - చెన్నై, న్యూస్‌టుడే

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

ధ్రువపత్రం అందిస్తున్న మంత్రి సుబ్రమణియన్

నగర ప్రజల శరీర, మానసిక ఆరోగ్య సంరక్షణ ప్రయత్నంలో భాగంగా నిర్వహించిన 'గెట్ ఫిట్ చెన్నై' వాకథాన్, సైక్లథాన్‌లో ప్రజలు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. చెన్నై మహానగర పాలక సంస్థ, తమిళనాడు సైక్లింగ్ అసోసియేషన్ సంయుక్తంగా శనివారం ఉదయం నిర్వహించాయి. వేళచ్చేరి రైల్వే లింక్ రోడ్డులోని చెన్నై సిల్క్స్ సమీపం నుంచి ప్రారంభమైన వాకథాన్ 3 కి.మీ, సైక్లథాన్ 6 కి.మీ మేర కొనసాగాయి. సుమారు 500 మందికి పైగా యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి సుబ్రమణియన్, జీసీసీ కమిషనర్ కుమరగురుభరన్, తమిళనాడు సైక్లింగ్ అసోసియేషన్ ఛైర్మన్ సుధాకర్, కార్పొరేషన్ కౌన్సిలర్లు, అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

- చెన్నై, న్యూస్‌టుడే

ఆరోవిల్‌లో ట్రామ్ సేవలు

దక్షిణ రైల్వే సర్వే


ఆరోవిల్‌లోని మాతృమందిరం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఆరోవిల్‌లో త్వరలో ట్రామ్ పరుగులు తీయనుంది. విళుపురం జిల్లాలోని ఆరోవిల్ వైశాల్యం దాదాపు 20 చ.కి.మీ. ఇందులో 74 హెక్టార్లు అంతర్జాతీయ జోన్‌లో ఉన్నాయి. 50 వేల జనాభా కలిగిన అంతర్జాతీయ నగరం. చుట్టూ పారిశ్రామిక, సాంస్కృతిక, నివాస, అంతర్జాతీయ మండలాలు, పచ్చని అడవులు, పొలాలు, పర్వత శ్రేణులు ఉన్నాయి. వివిధ దేశాల నుంచి చాలామంది ఇక్కడ నివసిస్తున్నారు. కేంద్రప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్న ఈ నగరంలో ఇప్పుడు 4.4 కి.మీ మేర ట్రామ్ నడిపేందుకు దక్షిణ రైల్వే బృందం క్షేత్రస్థాయి సర్వే నిర్వహించింది. తిరుచ్చి డివిజినల్ రైల్వే మేనేజర్ బాలక్‌రామ్ నేగి నేతృత్వంలోని బృందం ఆరోవిల్‌లో పరిశీలించింది. ట్రామ్‌వే మార్గం, అమలుకు అవసరమయ్యే సాంకేతిక అవసరాలను అంచనా వేయడానికి వారు క్రౌన్ రోడ్(ట్రామ్ నడిచే రహదారి)లో ప్రయాణించారు. ఆరోవిల్ ట్రస్ట్ స్పెషల్ డ్యూటీ అధికారి సీతారామన్, సీనియర్ సలహాదారు వేణుగోపాల్ కూడా సర్వేలో పాల్గొన్నారు. ట్రామ్‌వే.. పార్కులు, సేవా కేంద్రాలు, ప్రజా స్థలాలు, కమ్యూనిటీ కేంద్రాలను కలుపుతుందని, ఇది తక్కువ వేగంతో, విద్యుత్ లేదా సౌరశక్తితో నడిచే రవాణా వ్యవస్థ అని ఆరోవిల్ నిర్వాహకం ప్రకటనలో తెలిపింది. ఇ ప్రశాంతమైన వాతావరణంలో ప్రైవేట్ మోటారు వాహనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందన్నారు.

పర్యాటకాభివృద్ధి.. ట్రామ్ రాకతో పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. పుదుచ్చేరి, విల్లుపురం జిల్లాల్లో లాడ్జిలు, రెస్టారెంట్లు, చిన్న దుకాణాలు కొత్తగా వస్తాయి. స్థానికుల ఆదాయం కూడా పెరుగతుంది. ప్రస్తుతం ఆరోవిల్‌లో చాలా ఆంక్షలు ఉన్నాయి. ట్రామ్ రాక నేపథ్యంలో వాటిని సడలిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

టాయ్ ట్రైన్ కూడా.. ట్రామ్ సర్వీస్ సౌరశక్తి లేదా విద్యుత్‌తో నడపడమే కాకుండా కిండర్ గార్డెన్ జోన్ లోపల 595 మీటర్ల ట్రాక్ విస్తరింపజేసి 12 బోగీలతో టాయ్ ట్రైన్ నడిపేందుకు కూడా సర్వే చేశారు.

అప్పట్లో చెన్నైలో.. 1895లో మద్రాస్ ఎలక్ట్రిసిటీ సిస్టమ్ అనే సంస్థ చెన్నైలో ట్రామ్ సేవలు ప్రారంభించింది. గంటకు 7 కి.మీ వేగంతో ఇవి చెన్నై చుట్టూ తిరిగాయి. 1931లో రైలు సర్వీసు ప్రారంభమైన తర్వాత ట్రామ్‌ల వినియోగం తగ్గింది. 1953లో ట్రామ్ సర్వీస్‌లు నిలిపేశారు.

మన మురుగన్.. మలేసియా విగ్రహం కన్నా ఎత్తు

- సేలం ముత్తుమలై ఆలయంలో నిర్మాణం

– న్యూస్‌టుడే, టీనగర్

తమిళనాడులోని సేలం జిల్లా ఆత్తూరు సమీపంలోని పుత్తిర గౌండంపాళయం వద్ద ఉన్న శ్రీ ముత్తుమలై మురుగన్ ఆలయ ప్రాంగణంలో నిర్మించిన మురుగన్ విగ్రహం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనదిగా గిన్నీస్ రికార్డుకెక్కింది. 35 అడుగుల పీఠంపై 111 అడుగుల ఎత్తైన షణ్ముఖుని విగ్రహం కొలువైంది. మలేసియాలోని 140 అడుగుల మురుగన్ విగ్రహమే ఇప్పటివరకు ప్రపంచంలో ఎత్తైనదిగా ఉండేది. ఆ రికార్డును ముత్తుమలై మురుగన్ అధిగమించాడు. మలేసియాలోని విగ్రహాన్ని రూపొందించిన తిరువారూర్ త్యాగరాజ స్థపతి బృందమే ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దింది.

ఆరు పవిత్ర క్షేత్రాల నుంచి మట్టి

ఆత్తూరుకు చెందిన వ్యాపారవేత్త, శ్రీ ముత్తుమలై మురుగన్ ఆలయ పాలకమండలి ఛైర్మన్ శ్రీధర్ ఈ విగ్రహ నిర్మాణానికి పునాది వేశారు. మలేసియా వెళ్లి చూడలేనివారు ఇక్కడికొచ్చి దర్శించుకోవాలన్న సంకల్పంతో 2014లో పనులు ప్రారంభించినా ముందుకు సాగలేదు. 2016లో పనులు ఊపందుకున్నాయి. మురుగన్ కొలువైన ఆరు ప్రధాన పవిత్ర స్థలాల (ఆరుపడై వీడు) నుంచి మట్టి తీసుకొచ్చి విగ్రహ పీఠం కింద ఉంచారు.

పాదాల వద్ద పూజ చేస్తున్న తమిళనాడు విద్యుత్తు బోర్డు ఛైర్మన్ రాధాకృష్ణన్ దంపతులు

పంచవర్ణాలతో శోభ

మలేసియాలోని విగ్రహం ఒకే రంగులో ఉండగా, ఇక్కడి విగ్రహం పంచవర్ణాలతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. సుమారు ఆరేళ్ల పాటు నిర్మాణం కొనసాగింది. 2022 ఏప్రిల్ 6వ తేదీ మహాకుంభాభిషేకం నిర్వహించారు. ఆ సమయంలో హెలికాప్టర్ ద్వారా పుష్పవర్షం కురిపించారు.

146 అడుగుల విగ్రహం

లిఫ్ట్ సౌకర్యం

విగ్రహం పక్కనే ప్రత్యేకంగా లిఫ్ట్ ఏర్పాటు చేశారు. భక్తులు ఈ లిఫ్ట్ ద్వారా పైకి చేరుకుని, మురుగన్ చేతిలో ఉన్న వేల్‌కు స్వయంగా క్షీరాభిషేకం చేసే అవకాశం కల్పించారు. దీనికి అదనపు రుసుము ఉంటుంది. మహా కుంభాభిషేకం జరిగినప్పటి నుంచి ఏటా ఇక్కడ తైపూసం, శూరసంహారం వంటి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. విగ్రహ సందర్శనకు ప్రస్తుతం ఎటువంటి ప్రవేశ రుసుము లేదు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (2 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ప్రైవేటు వర్సిటీలుగా ఎయిడెడ్ కళాశాలలు

❖ మార్పును వ్యతిరేకిస్తున్న విద్యా నిపుణులు
❖ నిర్ణయం వెనక్కు తీసుకోవాలని 'ఏయూటీ' డిమాండ్

- న్యూస్‌టుడే, వడపళని

రాష్ట్రంలో ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న కళాశాలలను ప్రైవేటు విశ్వవిద్యాలయాలుగా మార్చడానికి ప్రభుత్వం ముందుకొచ్చింది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని పలువురు విద్యా నిపుణులు వ్యతిరేకిస్తున్నారు. ఈ నిర్ణయంతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు నాణ్యమైన ఉన్నత విద్య పొందలేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు ప్రైవేటు విశ్వవిద్యాలయాలు (సవరణ) బిల్లు 2025లో ఎయిడెడ్ కళాశాలలను ప్రైవేటు వర్సిటీలుగా మార్చడానికి అనుమతిస్తూ.. పట్టణ ప్రాంతాల్లో వాటిని స్థాపించేందుకు భూమి అవసరాల నిబంధనలను సడలించింది. అయితే పలు ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విస్తృత సంప్రదింపులు జరిగిన తర్వాత బిల్లును ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది.

చెన్నైలోని ఓ ఎయిడెడ్ కళాశాల

సబ్సిడీ విధానం ఉత్తమం

జర్మనీ, ఐర్లాండ్ లాంటి దేశాల్లోని ప్రైవేటు వర్సిటీల్లాగా అర్హులైన వారికి సబ్సిడీతో విద్యను అందించే నిబంధన తీసుకురావాలని అళగప్ప విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ఎస్.రాజేంద్రన్ సూచించారు. సమాజంలోని వర్గాలవారికి ఉచిత, నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు కళాశాలలను ప్రైవేటు వర్సిటీగా మార్చడానికి 100 ఎకరాల భూమి అవసరమని ఓ పట్టణ ఆర్డినెన్స్‌లో కూడా మార్చిందని ప్రభుత్వం పేర్కొంది. ప్రైవేటు విశ్వవిద్యాలయాలను స్థాపించేందుకు భూమి అవసరాన్ని మున్సిపల్ లేదా పట్టణ పంచాయతీలో 25 ఎకరాలు, ఇతర ప్రాంతాల్లో 50 ఎకరాలకు బిల్లు సడలించింది. దీనివల్ల విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కావడం, క్రీడల్లో పాల్గొనడం తగ్గే ఆస్కారం కూడా లేకపోలేదని పలువురు విద్యావేత్తలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అసోసియేషన్ ఆఫ్ యూనివర్సిటీ టీచర్స్ (ఏయూటీ) ప్రతిపాదనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

విద్యావేత్తల సూచనలు

ప్రభుత్వం ఉపసంహరించుకున్న బిల్లును సమీక్షించిన తర్వాత పలువురు విద్యావేత్తలు తమ సూచనలను వచ్చారు. ఎయిడెడ్ కళాశాలలను ప్రభుత్వ వర్సిటీలుగా మార్చడం, సరసమైన విద్యను అందించడానికి వర్సిటీలుగా మారిన తర్వాత ఎయిడెడ్ కళాశాలలకు ప్రభుత్వ గ్రాంట్లను కొనసాగించడం, ఉన్నత విద్యలో చేరడానికి ప్రస్తుత రిజర్వేషన్ విధానాన్ని కొనసాగించడం వంటి సూచనలను నిపుణులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మద్రాస్ వర్సిటీ మాజీ ఉపకులపతి ఎస్పీ త్యాగరాజన్ మాట్లాడుతూ... డీమ్డ్, ప్రైవేటు వర్సిటీల్లో రుసుములు చాలా ఎక్కువని, ఆ సంస్థలు అధిక రుసుములతోనే నిధులు సమకూర్చుకుంటున్నాయని తెలిపారు. ఇప్పుడు కళాశాలలను ప్రైవేటు వర్సిటీలుగా మార్చడానికి అనుమతించడంతో పేద విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందలేని ఆస్కారం ఉందని పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంబత్తూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతంలో సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

4వ తేదీ...

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం ఇండోర్ విద్యుత్తు ఉప కేంద్రంలో ఈనెల 4వ తేదీ అత్యవసర మరమ్మతులు చేపడుతున్న కారణంగా ఆరోజు నగరంలోని సెక్కుపేట నడువీధి, కవరై వీధి, సాలై వీధి, ఎన్నక్కర వీధి, మదంగీశ్వరర్ ఆలయం వీధి, మామల్లన్ నగర్, మిన్ నగర్, పీఎస్కే వీధి తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది.

హక్కులు తిరిగి పొందుదాం

నేతల తమిళనాడు దినోత్సవ శుభాకాంక్షలు

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళనాడు దినోత్సవాన్ని పురస్కరించుకుని నేతలు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. * తమిళనాడును దుష్టశక్తుల నుంచి కాపాడి మళ్లీ శాంతి, అభివృద్ధి మార్గంలో పయనించేలా ప్రతిజ్ఞ చేద్దామని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తెలిపారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత మనం కోల్పోయిన భూభాగం కంటే హక్కులే ఎక్కువ కోల్పోయామని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ తెలిపారు. పొరుగు రాష్ట్రాలను సోదర రాష్ట్రాలుగా భావిస్తున్నా కూడా వారి నుంచి నీటిని పొందే హక్కులను కోల్పోయామని తెలిపారు. * తమిళనాడు అభివృద్ధి బాటలో పయనించాలని, కోల్పోయిన హక్కులను తిరిగి సాధించేందుకు ప్రపంచంలోని తమిళులంతా ప్రతిజ్ఞ పూనాలని పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ పిలుపునిచ్చారు.

బలవంతంగా విరాళాల సేకరణ తగదు: అన్బుమణి

సైదాపేట: విరాళాలు సేకరించాలని విద్యాశాఖ అధికారులను బలవంతం చేయటం ఖండించదగినదని పీఎంకే నేత అన్బుమణి తెలిపారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుకు 'నమ్మ స్కూల్.. నమ్మ ఊరు పల్లి(మన స్కూల్, మన ఊరి బడి) పథకానికి 3వ తేదీ లోపు రూ.80 కోట్ల విరాళాలు వసూలు చేయాలని ఉపాధ్యాయులు, విద్యాధికారులు బలవంతం చేస్తున్నట్లు వార్తలు వచ్చాయన్నారు. నిధుల కేటాయింపు పెంచటం ద్వారా మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న ఉదయనిధి స్టాలిన్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై కారపాక్కంలో సీఎంఆర్ఎల్ తరఫున రూ.27 కోట్ల వ్యయంతో ఒక్కియం మడువు కాలువ గట్టును పటిష్టం చేసే పనులు జరుగుతున్నాయి. ఈ పనులను శనివారం ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పరిశీలించారు. వెంట జీసీసీ మేయర్ ప్రియ, ఎమ్మెల్యే అరవింద్ రమేష్, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, కార్పొరేషన్ కమిషనర్ జె.కుమరగురుబరన్, అసిస్టెంట్ కమిషనర్లు, పలువురు అధికారులు ఉన్నారు.

ఎంపీ సీవీ షణ్ముగానికి మహిళా కమిషన్ సమన్లు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడైన సీవీ షణ్ముగం ఇటీవల విళుపురంలో నిర్వహించిన అన్నాడీఎంకే బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. అప్పుడు డీఎంకే ప్రభుత్వ ఉచిత పథకాలు, మహిళల గురించి చేసిన అనుచిత వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. ఆయన వ్యాఖ్యలపై మాదర్ సంఘాలు రాష్ట్ర మహిళా కమిషన్‌లో ఫిర్యాదు చేశాయి. ఆ మేరకు సీవీ షణ్ముగం ఈ నెల 17వ తేదీ విచారణకు హాజరుకావాలని కమిషన్ సమన్లు జారీ చేసింది. సమన్లు పొందిన సీవీ షణ్ముగం తరఫు న్యాయవాది మహిళా కమిషన్‌లో హాజరవడానికి సమయం కోరారు. ఆ ప్రకారం ఈనెల 7వ తేదీ ఉదయం 11గంటలకు చెన్నైలోని మహిళా కమిషన్‌లో హాజరు కావాలని శనివారం సమన్లు జారీ చేశారు.

'మెట్రో'లో 93.27 లక్షల మంది ప్రయాణం

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మెట్రో రైళ్లలో అక్టోబరు నెలలో 93,27,746 మంది ప్రయాణించారని, 17వ తేదీ అత్యధికంగా 4,02,010 మంది పయనించారని సీఎంఆర్ఎల్ తెలిపింది. ఎన్‌సీఎంసీ సింగార చెన్నై కార్డు 47,59,171 మంది, టోకెన్ విధానం 19,45,259 మంది, ఓఎన్‌డీసీ విధానాన్ని 8,75,731 మంది వినియోగించుకున్నారని పేర్కొంది.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే గోవిందరాజన్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండిలోని శ్రీలంక శరణార్థి శిబిరానికి చెందిన దేవకి(28), గుమ్మిడిపూండి సమీపం పొన్నాయకి చెందిన భవానీ(19), తిరువళ్లూరు కాలనీకి చెందిన గాయత్రి(17) వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నారు. వీరు ముగ్గురు, గోపాలపురానికి చెందిన కళాశాల విద్యార్థిని పావిని(18) కలిసి ఎన్నూరు పెరియకుప్పం వద్ద సముద్రంలో శుక్రవారం స్నానం చేస్తుండగా అలల్లో చిక్కుకుని గల్లంతై మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే గోవిందరాజన్ శనివారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

దక్షిణ రైల్వేలో జాతీయ సమైక్యతా దినోత్సవం

వడపళని, న్యూస్‌టుడే: దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. జనరల్ మేనేజరు ఆర్ఎన్ సింగ్ ఆధ్వర్యంలో ఏజీఎం విపిన్ కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ కె.హరి కృష్ణన్, ఇతర అధికారులు పాల్గొని జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేశారు. దక్షిణ రైల్వేలోని ఆరు డివిజన్లు, వర్క్‌షాపుల్లో కూడా కార్యక్రమాలు జరిగాయని దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో తెలిపింది.

అన్నాడీఎంకే జిల్లా కార్యదర్శుల సమావేశం 5న

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే జిల్లా కార్యదర్శుల సమావేశం ఈ నెల 5వ తేదీ జరుగుతుందని పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఓ ప్రకటనలో తెలిపారు. చెన్నై రాయపేటలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ఉంటుందని, జిల్లా కార్యదర్శులంతా తప్పకుండా హాజరవ్వాలని సూచించారు. అన్నాడీఎంకే నుంచి మాజీ మంత్రి సెంగోట్టయన్‌ను తొలగించటం, టీటీవీ దినకరన్, పన్నీర్‌సెల్వంతో ఆయన భేటీ అయిన నేపథ్యంలో సమావేశం ప్రధాన్యత సంతరించుకుంది

పుస్తకాలు ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

'సిరి సిరి' క్రేజీ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: నటుడు క్రేజీ మోహన్ రాసి నటించి కలైజ్ఞర్ టీవీ చానల్‌లో ప్రసారమైన 'సిరి సిరి క్రేజీ' నాటకాన్ని పుస్తక రూపంలోకి తీసుకురాగా సచివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ ఆవిష్కరించారు. తొలి ప్రతిని ఎంపీ కమల్‌హాసన్ స్వీకరించారు. కార్యక్రమంలో దర్శకుడు ఎస్.పి.కందన్, మక్కళ్ నీది మయ్యం ప్రధాన కార్యదర్శి అరుణాచలం తదితరులు పాల్గొన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి రాసిన నాటకాలతో మురుగేశ పాండియన్ సంకలనం చేసిన 'కలైజ్ఞర్ నాడగంగళ్' పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించగా తొలి ప్రతిని సీపీఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి ముత్తరసన్ స్వీకరించారు. రచయిత మురుగేశ పాండియన్, ఆయన సతీమణి సంతానం తదితరులు ఉన్నారు.

రహదారులశాఖ నిర్మాణాలు ప్రారంభం

రహదారులశాఖ నిర్మాణాలు ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి

చెన్నై, న్యూస్‌టుడే: రహదారులశాఖ తరఫున రూ.1,248.24 కోట్లతో పూర్తయిన నిర్మాణాలను ముఖ్యమంత్రి స్టాలిన్ సచివాలయం నుంచి ప్రారంభించారు. వాటిలో ఈరోడు, తిరువారూర్, మయిలాడుతురై, తంజావూర్, తిరువళ్లూర్, తిరునెల్వేలి, అరియలూర్, మదురై జిల్లాల్లో రూ.1,177.15 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులు, వేలూర్ జిల్లాలో రూ.71.09 కోట్ల వ్యయంతో రైల్వే లెవల్ క్రాసింగ్‌లకు బదులుగా నిర్మించిన ఫ్లైఓవర్లు ఉన్నాయి.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION): RAJAMPET
O.S. No. 194/2011
1. W.R Jagadeesh having died his L.R's
2. W. Vijayamma, W/o Late Jagadeesh
3. W. Sravani, D/o Late Jagadeesh
4. W. Lokesh, S/o Late Jagadeesh
5. W. Dileep Kumar, S/o Late Jagadeesh

No. 2 to 5 are residing at 3/166, Kotha Bazar, Rly Kodur Post & Mandal, Annamayya District. **- Plaintiffs**

Vs

W.T.Shoba, W/o Shesha Chalam, aged 46 years, Hindu, House Wife, 36-South West Cross Road, Katpadi, Vellore District, Tamil Nadu. **- Defendant No.4**

Summons to Defendant No.4

The Plaintiff filed a suit against the defendants for permanent Injunction before this Hon'ble court and the Hon'ble court issues a summons to you and the summons not served to you. You may appear before the Hon'ble court on 19.11.2025 at 10.30 A.M. either in person or through an Advocate. If you fail to appear, the matter will be decided as exparty.

By order of the court
D.Narasimhulu, B.Com, B.L
Advocate, Nandalur, Annamayya Dt.
Cell: 8330959586

పనులు ప్రారంభిస్తున్న స్టాలిన్

గిండి ఎకో పార్కు పనులు ప్రారంభం

చెన్నై: గిండిలో 118 ఎకరాల్లో హార్టికల్చర్ అండ్ ప్లాంటేషన్ క్రాప్స్ విభాగం తరఫున ఎకో పార్కు ఏర్పాటు కానుంది. తొలివిడతగా అక్కడి జలవనరుల కరకట్టలు పునరుద్ధరణ, అరుదైన వృక్షాలు, అందమైన పువ్వుల మొక్కలు నాటే పనులను శనివారం ముఖ్యమంత్రి స్టాలిన్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పలు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన

వీవోసీ రోడ్డులో బహుళార్థ సాధక కేంద్ర నిర్మాణానికి పునాదిరాయి అందిస్తున్న మంత్రి శేఖర్‌బాబు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై హార్బరు ఎమ్మెల్యే నిధుల కింద 59వ డివిజన్‌లోని టీఎన్‌పీఎస్‌సీ రోడ్డులో రూ.60లక్షల వ్యయం, 57వ డివిజన్‌లోని వీఓసీ రోడ్డులో రూ.75లక్షల వ్యయంతో బహుళార్థ సాధక కేంద్రాలు, 54వ డివిజన్‌లోని వాల్‌టాక్స్ రోడ్డు తిరుపల్లి వీధి ఎదురుగా రూ.65లక్షల వ్యయంతో చౌకదుకాణం నిర్మాణానికి మంత్రి పి.కె.శేఖర్‌బాబు శంకుస్థాపన చేశారు. జీసీసీ మూలధనం నిధి కింద 59వ డివిజన్‌లోని ఐజక్ వీధిలో రూ.79లక్షల వ్యయంతో బహుళార్థ సాధక కేంద్రం నిర్మాణం, 55వ డివిజన్‌లోని పోర్చుగీస్ చర్చ్ వీధిలో రూ.1.70 కోట్ల వ్యయంతో చెన్నై మాధ్యమిక పాఠశాల భవనం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెంట మేయర్ ప్రియ తదితరులు ఉన్నారు.

కరుగుతున్న అన్నాడీఎంకే: మంత్రి శేఖర్‌బాబు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: ఎడప్పాడి పళనిసామి హయాంలో అన్నాడీఎంకే కరిగిపోతోందని మంత్రి శేఖర్‌బాబు విమర్శించారు. దిండుక్కల్ పళని మురుగన్ ఆలయం సహా 10 ఆలయాల్లో రూ.26.36 లక్షలతో ఏర్పాటు చేసిన టచ్‌స్క్రీన్ వసతిని శనివారం చెన్నై నుంచి ప్రారంభించారు. రాష్ట్రంలో అన్ని ప్రధాన ఆలయాల్లో సీసీటీవీ కెమెరాలు అమర్చే పనులు 80శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఆలయాలకు సొంతమైన 2,19,381 ఎకరాల భూములను సర్వే చేయించి లక్ష సరిహద్దు రాళ్లను నాటామని పేర్కొన్నారు.

ప్రజా ప్రయోజన వ్యాజ్యం సర్వరోగ నివారిణి కాదు

మద్రాసు హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: అన్ని తప్పులకు ప్రజా ప్రయోజన వ్యాజ్యం సర్వరోగ నివారిణి కాదని మద్రాసు హైకోర్టు తెలిపింది. నేర కేసుల్లో న్యాయస్థానాలకు పోలీసులు తప్పుడు సమాచారం ఇవ్వడాన్ని అడ్డుకొనేలా నిబంధనలు తీసుకురావాలని దిల్లీకి చెందిన ఆదిత్య అనే వ్యక్తి మద్రాసు హైకోర్టులో ప్రజా ప్రయోజనవ్యాజ్యం దాఖలు చేశారు. తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ సింగిల్ జడ్జి విచారించారన్నారు. ఎఫ్ఐఆర్ ప్రాతిపదికన విచారణ జరిపి, అభియోగపత్రం దాఖలు చేసినట్లు పోలీసులు తెలపడంతో న్యాయమూర్తి పిటిషన్ కొట్టివేశారన్నారు. అనంతరం నకలు ఇవ్వాలని కోరగా ఎలాంటి అభియోగపత్రం దాఖలు చేయలేదని తెలిసిందన్నారు. న్యాయస్థానాల్లో తప్పుడు సమాచారం తెలిపిన పబ్లిక్ ప్రాసిక్యూటర్, పళ్లికరనై పోలీసు ఇన్‌స్పెక్టరుపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనంలో శనివారం విచారణకు వచ్చింది. కోర్టులో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు ఆధారాలు ఉంటే చట్టపరమైన చర్యలను పిటిషనర్ చేపట్టాలని న్యాయమూర్తులు తెలిపారు. అలాకాకుండా పబ్లిక్ ప్రాసిక్యూటర్, పోలీసు అధికారిపై చర్యలు చేపట్టాలని, వ్యక్తిగత కారణాల కోసం దాఖలు చేసిన ఈ కేసు ప్రజా ప్రయోజనవ్యాజ్యంగా ఊహించడం కూడా కుదరదని తెలిపి కొట్టివేశారు. ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని వ్యక్తిగత సమస్యలు తీర్చేందుకు ఉపయోగించడం కుదరదన్నారు.

EENADU
Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater (5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9 Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

JOBS

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

ఈపీఎస్ ఏ-1 నిందితుడైతే జైలుకు పంపాలిగా?

మాజీ మంత్రి దిండుక్కల్ శ్రీనివాసన్

ప్యారిస్, న్యూస్‌టుడే: కొడనాడు కేసులో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఏ1 నిందితుడైతే జైల్లో ఎందుకు వేయలేదని మాజీ మంత్రి దిండుక్కల్ శ్రీనివాసన్ ప్రశ్నించారు. మదురైలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎడప్పాడి పళనిసామి కన్నా ముందు పుట్టాడని మాజీ మంత్రి సెంగోట్టయన్ సీనియర్ నేత అవుతారా అన్నారు. వయసులో చిన్నవాడైనా పళనిసామికి అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. జయలలిత పార్టీ నుంచి తొలగించిన ద్రోహి టీటీవీ దినకరన్ అన్నారు. టీటీవీ దినకరన్, ఒ.పన్నీర్‌సెల్వానికి మధ్య సెంగోట్టయన్ చిక్కుకున్నాడని తెలిపారు.

ఉద్యోగ నియామకాల్లో అవినీతిపై పోలీసులు 'ఎఫ్ఐఆర్' నమోదు చేయాలి

ప్యారిస్: ఉద్యోగ నియామకాల్లో అవినీతి వ్యవహారమై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తమిళనాడు ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, నీటిసరఫరా శాఖలో 2,538 ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఒక్కో నియామకానికి రూ.35 లక్షల వరకు లంచం తీసుకున్నందుకు ఆధారాలు లభించాయని, ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డీజీపీకి ఈడీ నివేదిక పంపింది. ఈ నేపథ్యంలో అవినీతిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా తమిళనాడు పోలీసులని ఆదేశించాలని ఈడీ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

చెన్నైలో 7 నుంచి 'సమతా ఇష్టి' మహాయాగం

టీనగర్: లోక కల్యాణం, విశ్వశాంతి కాంక్షిస్తూ త్రిదండి చిన్న జీయర్ స్వామి నేతృత్వంలో చెన్నైలో 'సాప్తాహ్నిక పంచకుండాత్మక సమతా ఇష్టి' మహాయాగం జరగనుంది. చెన్నైకి చెందిన జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమతా ఇష్టి సేవా కమిటీ ఈ ఆధ్యాత్మిక క్రతువు నిర్వహించనుంది. ఈనెల 7వ తేదీ నుంచి 13 వరకు చెన్నై పెరంబూరు ఎస్పీఆర్ సిటీలో జరగనుంది.

భూటాన్‌లో నర్సుల ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

వడపళని, న్యూస్‌టుడే: భూటాన్ ప్రభుత్వ ఆరోగ్యశాఖలో నర్సులుగా పనిచేయడానికి 'ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కార్పొరేషన్ లిమిటెడ్(ఓఎంసీఎల్)' దరఖాస్తులను ఆహ్వానించింది. అభ్యర్థులు బీఎస్సీ నర్సింగ్ చదివి, కనీసం రెండేళ్ల అనుభవం కలిగి ఉండాలి. పురుషులు, మహిళలు 23 నుంచి 45ఏళ్లలోపు ఉన్నవారు అర్హులు. రెండు నుంచి ఐదేళ్ల అనుభవమున్న వారికి నెల వేతనం రూ.65 వేలు, ఆరు నుంచి పదేళ్లు ఉంటే రూ.73వేలు, పదేళ్లకు పైగా ఉంటే రూ.86 వేలు ఉంటుందని ఓఎంసీఎల్ పేర్కొంది. www.omcmanpower.tn.gov.in వెబ్‌సైట్ నుంచి వివరాలు తెలుసుకోవచ్చు. ఉద్యోగానికి సంబంధించిన, వేతన వివరాలకు 044 - 2250 2267 నెంబరుపై సంప్రదించాలి. అర్హులైన అభ్యర్థులు బయోడేటా, విద్యార్హతల ధ్రువపత్రాలు, పాస్‌పోర్ట్, అనుభవంతో కూడిన వివరాలు ovemclmosa2021@gmail.com అనే మెయిల్ ఐడీకి ఈ నెల 3వ తేదీలోగా పంపాలి.

ప్రసంగిస్తున్న గవర్నర్ ఆర్.ఎన్.రవి

పటేల్ దార్శనికతపై అవగాహన అవసరం

చెన్నై, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ దార్శనికతపై విద్యార్థులకు అవగాహన అవసరమని గవర్నర్ ఆర్.ఎన్.రవి తెలిపారు. పటేల్ మెమోరియల్ ట్రస్ట్ తరఫున ఆయన 150వ జయంతి వేడుకలను గిండి రాజ్‌భవన్‌లో నిర్వహించారు. గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేసి ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశం స్వయంప్రతిపత్తి కలిగిన సుమారు 560 సంస్థానాలతో ఉందని, వాటన్నిటినీ సమన్వయం చేసి ఒకే అధికారం కిందకు తీసుకొచ్చేందుకు ఆయన దార్శనికతతో వ్యవహరించారని పేర్కొన్నారు.

వారు ఏకమైనా ఏమీ చేయలేరు

మాట్లాడుతున్న దిండుక్కల్ శ్రీనివాసన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే పాలనను కూల్చాలని చూసిన వ్యక్తి టీటీవీ దినకరన్ అని మాజీ మంత్రి దిండుక్కల్ శ్రీనివాసన్ ఆరోపించారు. అన్నాడీఎంకే దిండుక్కల్ పశ్చిమ జిల్లా తరఫున జరిగిన బహిరంగసభలో పాల్గొన్నారు. అన్నాడీఎంకే మర్రిచెట్టు అని, టీటీవీ దినకరన్, శశికళ, ఓపీఎస్, సెంగోట్టైయన్‌లాంటివారిని తన నీడన పెంచిందన్నారు. జయలలిత కన్నుమూత తర్వాత 18మంది ఎమ్మెల్యేలను తన వద్ద ఉంచుకొని అన్నాడీఎంకే ప్రభుత్వాన్ని కూల్చాలని స్టాలిన్‌తో కలిసి ప్లాన్ చేసిన వ్యక్తి టీటీవీ దినకరన్ అన్నారు. ఐదేళ్లలో ఓపీఎస్ అన్నాడీఎంకేపై పలు కేసులు వేశారన్నారు. న్యాయస్థానం ఈపీఎస్‌కే చిహ్నం, జెండా సొంతమని తీర్పునిచ్చిందన్నారు. సెంగోట్టయన్, టీటీవీ, ఓపీఎస్, శశికళ ఏకమై ఏవీ చేయలేరని, పెంచి పోషించిన పార్టీకే ద్రోహం తలపెట్టారని ఆరోపించారు

డీఎంకే అవినీతి నిత్యం బయటికొస్తుంది

మాట్లాడుతున్న అన్బుమణి

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: డీఎంకే అవినీతి నిత్యం బయటికొస్తుందని పీఎంకే నేత అన్బుమణి తెలిపారు. అరియలూరు జిల్లా పర్యటనలో భాగంగా పెరియ నాగలూర్‌లోని సున్నపురాయి గనిని పరిశీలించారు. సిమెంట్ ప్లాంట్ వాయు కాలుష్యాన్ని ఆపాలంటూ చుట్టుపక్కల గ్రామస్థులతో కలిసి నిరసన చేపట్టారు. అనంతరం అన్బుమణి విలేకరులతో మాట్లాడుతూ నరక పాలనకు ఇంకా నాలుగు నెలలే మిగిలి ఉందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే డిపాజిట్లు కోల్పోయే స్థితికి చేరుకుంటుందని తెలిపారు. కులాల వారీ జనగణనతో తమిళనాడు వేగంగా పురోగతి చెందుతుందన్నారు.

మళ్లీ కలుస్తాం

మాట్లాడుతున్న ఓపీఎస్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: సెంగోట్టయన్, తాను మళ్లీ కలిసే అవకాశం ఉందని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం తెలిపారు. తేని జిల్లా పెరియకుళం తెన్‌కరైలో ఉన్న ఓపీఎస్‌ను కలిసేందుకు శనివారం ఆయన ఇంటికి మద్దతుదారులు వచ్చారు. పసుంపొన్‌లో శశికళ, టీటీవీ దినకరన్ సమావేశం కాకపోవడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు.

(c) eenadu

వెన్నుపోట్లను అధిగమించి ఎదిగా: ఆనందరాజ్

ట్రైలర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్బీ ఉదయకుమార్, ఆర్కే సెల్వమణి, ఆనందరాజ్, పేరరసు తదితరులు

చెన్నై, న్యూస్‌టుడే: వర్ధమాన దర్శకుడు ఎ.ఎస్. ముకుందన్ దర్శకత్వంలో ఆనందరాజ్, సంయుక్త ముఖ్య పాత్రల్లో నటించిన 'మదరాస్ మాఫియా కంపెనీ' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం చెన్నై నగరంలో నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మాత అన్నాదురై మాట్లాడుతూ... ఏటా విడుదలయ్యే చిత్రాల్లో 5శాతం మాత్రమే హిట్టవుతున్నాయని, అయినా చిత్రనిర్మాణంపై మోజుతో ఏటా నిర్మాతల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. నటి ఆరాధ్య మాట్లాడుతూ... చిత్రంలో తాను ఆంగ్లో ఇండియన్ క్యారెక్టర్‌లో నటించానన్నారు. నటి దీప మాట్లాడుతూ... ఆనంద్‌రాజ్‌కు భార్య క్యారెక్టర్‌లో నటించానని, ఆయన విలన్ అని, నిజంగా చిన్నపిల్లాడి మనస్తత్వమని తెలిపారు. నటి షకీలా మాట్లాడుతూ... ఈ చిత్రంలో తనకు మంచి క్యారెక్టర్‌లో నటించే అవకాశం కల్పించారంటూ దర్శకుడికి కృతజ్ఞతలు చెప్పారు. నటి సంయుక్త మాట్లాడుతూ... నేడు సినిమాల్లో అవకాశాలు లభించడం సులభం కాదన్నారు. పెళ్లయితే సినిమా అవకాశం ఇవ్వడంలేదని, ఈ పరిస్థితి మారాలని అభిప్రాయపడ్డారు. దర్శకుడు పేరరసు మాట్లాడుతూ... చిన్నతనంలో ఆనందరాజ్ చిత్రాలు చూస్తే భయంగా ఉండేదని, ఇప్పుడు ఆయన కామెడీ కూడా చేయడంతో నవ్వు వస్తుందని తెలిపారు. నటుడు ఆనందరాజ్ మాట్లాడుతూ.. ఆర్కే సెల్వమణి, తాను కలిసి చదువుకున్నామని, అప్పుడే రౌడీలా వ్యవహరించడంతో తనంటే ఎవరికీ గిట్టేది కాదని చెప్పారు. పలువురు తనను వెన్నుపోటు పొడిచారని, వాటన్నింటినీ అధిగమించి ఎదిగానని తెలిపారు. దర్శకుడు ఎ.ఎస్.ముకుందన్ మాట్లాడుతూ... నిర్మాత అన్నాదురై న్యాయవాది అయినా చిత్రపరిశ్రమను ప్రేమించారన్నారు. చిత్రాన్ని 6 నెలల్లో పూర్తిచేశామని తెలిపారు. చిత్రంలో నటించడానికి మొదట ఆనందరాజ్ నిరాకరించారని, తర్వాత కథ విని ఒప్పుకున్నారని తెలిపారు.

సురేశ్ రవి సినిమా చిత్రీకరణ పూర్తి

చెన్నై: బీఆర్ టాకీస్ కార్పొరేషన్ పతాకంపై భాస్కరన్, రాజపాండియన్, డేంకి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రంలో సురేశ్ రవి, యోగిబాబు ముఖ్యపాత్రల్లో నటించారు. దీప బాలు, తేజా వెంకటేశ్, కరుణాకరన్, వేల రామమూర్తి, ఆదిత్య కతిర్, అప్పుకుట్టి, ఆదిర తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. కె.బాలయ్య దర్శకత్వం వహించిన ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంతో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ సినిమా చిత్రీకరణ పనులు ప్రస్తుతం పూర్తయ్యి నిర్మాణానంతర పనులు ప్రారంభమైనట్లు చిత్ర బృందం ప్రకటించింది.

ఓ సన్నివేశంలో సురేశ్ రవి, యోగిబాబు

'రూట్' సినిమా...

చెన్నై: వెరుస్ ప్రొడక్షన్స్ నిర్మాణంలో గౌతమ్ రామ్ కార్తిక్, భవ్య త్రిఖ జంటగా నటించిన చిత్రం 'రూట్: రన్నింగ్ ఔట్ ఆఫ్ టైమ్'. సైన్స్ ఫిక్షన్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రానికి సూర్యప్రతాప్.ఎస్ కథ రాసి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ద్వారా బాలివుడ్ నటుడు అపర్‌శక్తి ఖురానా తమిళ చిత్రసీమకు పరిచయమవుతున్నారు. వైజీ మహేంద్రన్ ముఖ్యమైన పాత్రలో నటించగా పావని రెడ్డి, లింగ, ఆర్జే ఆనంది తదితరులు ఇతర నటీనటులు. సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సంబరాలు చేసుకున్న ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది.

సంబరాల్లో చిత్రబృందం

క్రీడాకారిణి కార్తికకు ధ్రువ్ విక్రమ్ అభినందనలు

కార్తికకు కానుక అందిస్తున్న ధ్రువ్ విక్రమ్

చెన్నై, న్యూస్‌టుడే: కబడ్డీ క్రీడాకారిణి కార్తికను నటుడు ధ్రువ్ విక్రమ్ అభినందించారు. బహ్రెయిన్‌లో జరిగిన ఆసియా యూత్ గేమ్స్‌లో కబడ్డీ విభాగంలో భారత్ తరఫున పురుషులు, మహిళల జట్లు స్వర్ణ పతకాలు సాధించిన విషయం తెలిసిందే. ఈ రెండు జట్లలోనూ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు అభినేష్, కార్తిక ఉండటంతో వారిని ముఖ్యమంత్రి అభినందిస్తూ రూ.25లక్షల ప్రోత్సాహక నిధి అందజేశారు. ఈ నేపథ్యంలో సినీనటుడు ధ్రువ్ విక్రమ్ కార్తికను పిలిపించి కానుక అందజేసి అభినందించారు.

ముగిసిన 'ఎన్‌ఎల్‌సీ' ప్రచార కార్యక్రమం

నెహ్రూ పార్కులో పునరుద్ధరించిన ఇండియా మ్యాప్‌ను ప్రారంభించిన సీఎండీ ప్రసన్నకుమార్

వడపళని, న్యూస్‌టుడే: కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మార్గదర్శకత్వంలో అక్టోబరు 2 నుంచి 31వ తేదీ వరకు పెండెన్సీని తగ్గించడం, స్వచ్ఛతను సంస్థాగతీకరించడం, పౌర సేవలను మెరుగుపరచడంపై నేషనల్ లిగ్నైట్ కార్పొరేషన్ (ఎన్‌ఎల్‌సీ) 5.0 ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సందర్భంగా ప్రచారం శుక్రవారంతో ముగిసింది. ఎన్‌ఎల్‌సీ సీఎండీ ప్రసన్నకుమార్ మోటుపల్లి నైవేలి టౌన్‌షిప్‌లో బ్లాక్ నెంబరు-10లో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని ప్రారంభించారు. వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్ కోసం ప్రత్యేకంగా ఇండోర్ స్టేడియాన్ని బ్లాక్ నెంబరు-28లో ఆయన ప్రారంభించారు. వీటితో పాటు బ్లాక్-13, బ్లాక్-8లో పలు వసతులు అందుబాటులోకి తీసుకొచ్చారు. పలువురు ఉన్నతాధికారులు, యూనియన్ సంఘాల ప్రతినిధులు, కార్మికులు, స్థానికులు కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఎన్‌ఎల్‌సీ శనివారం ఓ ప్రకటనలో పేర్కొంది.

శ్మశానవాటికల నిర్వహణ ఉత్తర్వులు అందజేత

చెన్నై: బీసీ, ఎంబీసీ, మైనారిటీల సంక్షేమశాఖ తరఫున విరుదునగర్, తేని, రామనాథపురం, తిరువళ్లూర్, పెరంబలూర్, శివగంగై జిల్లాల్లో క్రైస్తవులకు ప్రభుత్వ ఉమ్మడి సమాధుల తోటలు, విరుదునగర్, తేని, తిరువళ్లూర్, పెరంబలూర్, శివగంగై జిల్లాల్లో ముస్లింలకు ప్రభుత్వ ఉమ్మడి ఖబరస్తాన్ ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించింది. అక్కడ మౌలిక వసతులు కల్పించి పర్యవేక్షణ పురపాలక సంస్థలకు అప్పగించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, బీడీవోలకు ముఖ్యమంత్రి సచివాలయంలో అందించారు.

నియామక ఉత్తర్వులు...

చెన్నై: గృహనిర్మాణం, పట్టణాభివృద్ధిశాఖ కింద కొనసాగుతున్న తమిళనాడు గృహనిర్మాణ మండలిలో సాంకేతిక సహాయకుల ఉద్యోగ ఖాళీలకు 36 మందిని, పట్టణ ప్రణాళిక మిషన్‌లో సర్వేయర్, సహాయ డ్రాఫ్ట్సమాన్ ఉద్యోగ ఖాళీలకు 24 మందిని టీఎన్‌పీఎస్‌సీ ద్వారా ఎంపిక చేశారు. వారికి సచివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ నియామక ఉత్తర్వులు అందించారు.

పసుంపొన్‌లో ఎన్నికల నాటకం

మాజీ మంత్రి ఆర్బీ ఉదయకుమార్

ప్యారిస్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకేను దెబ్బతీసే వ్యూహంతో పసుంపొన్‌లో ఎన్నికల నాటకం జరిగిందని మాజీ మంత్రి ఆర్బీ ఉదయకుమార్ తెలిపారు. ఈ నాటకానికి కథ, మాటలు రాసింది సెంగోట్టయన్ అని, అందుకే ఆయనపై క్రమశిక్షణ చర్యలు చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ఇంటికెళ్లి కలిసిన ఓపీఎస్ మద్దతు తెలిపారన్నారు

ఎడ్వినకు పళనిసామి శుభాకాంక్షలు

ఎడ్వినకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఈపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: బహ్రెయిన్ దేశంలో జరిగిన మూడో ఏసియా యూత్ గేమ్స్‌లో 400 మీటర్ల రిలే, 1000 మీటర్ల మేడ్లీ రిలే పోటీల్లో తిరునెల్వేలికి చెందిన క్రీడాకారిణి ఎడ్విన పాల్గొని రజత పతకాలు సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ఎడ్విన అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని చెన్నై గ్రీన్‌వేస్ రోడ్డులోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు పొందింది.

వీధి శునకాలకు యాంటీ రేబిస్ టీకాలు

శునకాలకు టీకాలు వేస్తున్న దృశ్యం

చెన్నై, న్యూస్‌టుడే: జీసీసీ పరిధిలోని పది జోన్లలో 1,00,347 వీధి శునకాలకు యాంటీ రేబీస్ టీకాలు వేశారు. వీధికుక్కల కాటు నుంచి ప్రజలను కాపాడేందుకు, పిచ్చికుక్కలు లేని నగరాన్ని రూపొందించడానికి టీకాలు వేసే పనులను యంత్రాంగం చేపట్టింది. ఆగస్టు 9న ఈ కార్యక్రమం ప్రారంభించింది. అత్యధికంగా మాధవరం జోన్‌లో 11,671, తిరు.వి.క నగర్ జోన్‌లో 10,576, రాయపురం జోన్‌లో 8,211, తేనాంపేట జోన్‌లో 7,088 వీధి శునకాలకు టీకాలు వేశారు. ప్రస్తుతం అన్నానగర్, కోడంబాక్కం, షోళింగనల్లూర్ జోన్లలో ఈ పనులు జరుగుతున్నాయి.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వ సాయం వెల్లడి

చెన్నై, న్యూస్‌టుడే: వేర్వేరు ఘటనల్లో నీటమునిగి మరణించినవారి కుటుంబాలకు ప్రభుత్వ సాయాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. తిరువళ్లూర్ జిల్లా పెద్దికుప్పంలోని శ్రీలంక తమిళుల పునరావాస కేంద్రానికి చెందిన దేవకి(29), పొళైయానికి చెందిన భవాని(19), గోపాలపురానికి చెందిన షాలిని(18), తిరువల్లికాలనీకి చెందిన గాయత్రి(18) శుక్రవారం పెరియకుప్పం బీచ్‌లో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు సముద్రంలో మునిగి మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబీకులు, బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబాలకు రూ.3లక్షలు చొప్పున సీఎం పబ్లిక్ రిలీఫ్ ఫండ్ నుంచి అందించాలని ఆదేశించారు. నామక్కల్ జిల్లా పొన్‌పరపట్టికి చెందిన పళనిసామి(33) అక్టోబరు 26న కట్టిపాలెయంలోని చెరువులో చేపలు పట్టేందుకు దిగి ప్రమాదవశాత్తు నీటమునిగి మరణించాడు. ఆయన కుటుంబానికి కూడా రూ.3 లక్షలను సీఎం పబ్లిక్ రిలీఫ్ ఫండ్ నుంచి అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

క్రీడాకారులకు భాజపా ఆర్థికసాయం

సైదాపేట, న్యూస్‌టుడే: ఇటీవల బహ్రెయిన్ దేశంలో జరిగిన ఏసియా యూత్ గేమ్స్‌లో కబడ్డీ విభాగంలో పసిడి పతకం సాధించిన క్రీడాకారిణి కన్నగినగర్‌కు చెందిన కార్తికకు భాజపా క్రీడా విభాగం తరఫున రూ.లక్ష నగదు బహుమతి, ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేశారు. అలాగే కన్నగినగర్ కబడ్డీ జట్టు కెప్టెన్ సుజికి రూ.50 వేల నగదు, సైకిల్, కోచ్‌కు స్మార్ట్ వాచ్ బహుమతిగా అందించారు. భాజపా చెన్నై తూర్పు జిల్లా క్రీడా, నైపుణ్యాభివృద్ధి విభాగం తరఫున డాక్టర్ విఘ్నేశ్వరన్, శరవణన్ నేతృత్వంలో శనివారం జరిగిన కార్యక్రమంలో క్రీడా, నైపుణ్యాభివృద్ధి విభాగ కో-కన్వీనర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ కుమారుడైన నయినార్ బాలాజీ బహుమతులు అందజేశారు.

ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం కింద 70,449 మంది చేరిక

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలలో ప్రారంభస్థాయి తరగతుల్లో గతేడాది 71,398మంది విద్యార్థులు చేరారు. ఈ ఏడాది 7717 పాఠశాలలో, 70,449మంది విద్యార్థులు ప్రవేశం పొందినట్లు పాఠశాల విద్యాశాఖ ప్రధానకార్యదర్శి చంద్రమోహన్ తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరంలో 4074 నర్సరీ, ప్రైమరీ పాఠశాలలో ఎల్‌కేజీలో 28,077మంది, ఐదుగురు మొదటి తరగతిలో చేరారన్నారు. 3,654 మెట్రిక్యులేషన్ పాఠశాలల్లో 42,273 మంది ఎల్‌కేజీలో, 94మంది మొదటి తరగతిలో ప్రవేశాలు పొందారన్నారు.

ఆలయ పశువుల చోరీపై దర్యాప్తు చేయాలి

సైదాపేట, న్యూస్‌టుడే: సేలంలోని కోట్టై మారియమ్మన్ ఆలయానికి దానంగా ఇచ్చిన ఎద్దు, దూడను గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించటం దిగ్భ్రాంతి కలిగించిందని హిందూ మున్నని రాష్ట్ర అధ్యక్షుడు కాడేశ్వర సుబ్రమణియన్ తెలిపారు. ఆ వ్యక్తి ఎద్దు, దూడను వధించి మాంసంగా విక్రయించినట్లు తెలిస్తోందన్నారు. ఈ తరహా చేష్టలతో మత ఘర్షణలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఎద్దును దానంగా ఇచ్చిన యజమానికి దాన్ని చూసేందుకు ఆలయానికి వెళ్లినప్పుడు చోరీ ఘటన బయటపడిందని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదని అన్నారు.

రేపు కర్పగ వినాయక ఆలయ కుంభాభిషేకం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై పట్టణంలోని తిరువూడల్ వీధిలో ఉన్న కర్పగ వినాయక ఆలయ మహా కుంభాభిషేకం 3వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగనుంది. ఈ సందర్భంగా ఆలయం వద్ద యాగశాల పూజలు ప్రారంభించారు.

సిరువాపురి ఆలయ హుండీ ఆదాయం రూ.81 లక్షలు

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం సిరువాపురిలోని ప్రసిద్ధ బాలసుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఉంది. ఈ క్షేత్రంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను శనివారం లెక్కించారు. రూ.81 లక్ష నగదు, 89 గ్రాముల బంగారం, 5 కిలోల వెండి ఆదాయంగా లభించినట్లు ఆలయ ఈవో మాధవన్ వెల్లడించారు.

చెరకు గడల కోసం ఏనుగు సోదాలు

లారీని అడ్డుకున్న ఏనుగు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: సత్యమంగళం సమీపంలో సరకు వాహనాలను అడ్డగించిన ఓ ఏనుగు చెరకు గడల కోసం వెతకడం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈరోడ్ జిల్లా సత్యమంగళం పులుల అభయారణ్యంలో ఉంటున్న అడవి ఏనుగులు సత్యమంగళం-మైసూరు జాతీయ రహదారి, సమీపంలోని గ్రామాలకు వెళ్లే మార్గాలలో సంచరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి కర్ణాటక వైపు ఓ లారీ వెళ్తుండగా అడవి నుంచి బయటికి వచ్చిన ఏనుగు అడ్డగించి ట్రక్కులో చెరకు గడల కోసం సోదా చేసింది. దీంతో కాసేపు వాహనాలు నిలిచిపోయాయి.

తుది దశలో ఈరోడ్ బస్ టెర్మినల్ పనులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ నగరంలో రూ.74.90 కోట్ల వ్యయ అంచనాతో 19.9 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న సమీకృత బస్సు టెర్మినల్ నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయి. విద్యుత్తు, పెయింటింగ్, టైల్స్ అమర్చే పనులు వేగంగా జరుగుతున్నాయి. దీన్ని 12,247 చ.మీ విస్తీర్ణంలో నిర్మించారు. 63 బస్ బేలు, 134 దుకాణాలు, 883 ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ వసతి, 100 వాహనాలకు సౌకర్యంగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేశారు. రిజర్వేషన్ కౌంటర్లు, హోటళ్లు, క్లోక్ రూం ఏర్పాటు చేశారు. మొదటి అంతస్తులో రెండు రెస్టారెంట్లు, స్త్రీ, పురుషులకు ప్రత్యేక డార్మిటరీలు, ఆధునిక వాణిజ్య హాలు కూడా ఉంది. నవంబరు రెండోవారం లోపల అన్ని పనులు పూర్తవుతాయని అధికారులు తెలుపుతున్నారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే దక్షిణ జిల్లాలకు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది. నగరంలోని సెంట్రల్ బస్టాండ్‌లో రద్దీ తగ్గుతుంది. నవంబరు 27వ తేదీ గోపిచెట్టిపాలయంలో జరుగనున్న ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్టాలిన్ టెర్మినల్‌ని ప్రారంభిస్తారని సమాచారం.

ఎం-శాండ్ లారీ బోల్తా.. ముగ్గురు కూలీల మృతి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ జిల్లా చెన్నిమలై సమీపంలో ఎం-శాండ్ లోడుతో వెళ్తున్న మినీ లారి బోల్తాపడిన ఘటనలో ముగ్గురు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు కథనం మేరకు... కరూర్ జిల్లా చెన్నిమలై ప్రాంతంలో ఉన్న రాళ్ల క్వారీ నుంచి ఎం-శాండ్ లోడుతో ఓ మినీ లారీ శనివారం వేకువజామున 4 గంటలకు కరూర్ వైపు బయల్దేరింది. కరూర్-చెన్నిమలై రోడ్డులో కడైవీధి సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన బోల్తాపడింది. ప్రమాదంలో అందులో ఉన్న ఉత్తరాది రాష్ట్రానికి చెందిన సిక్కందర్ కేటా(21), విద్యానాథ్ ప్రభాకరన్(47), అజయ్ బంగారా(30) అనే కార్మికులు అక్కడికక్కడే మృతిచెందారు. డ్రైవర్ చందన కుమార్(41), క్లీనర్ పల్ జెమ్స్ పర్వా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న చెన్నిమలై పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి క్షతగాత్రులను కరూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కారును నీళ్ల ట్యాంకర్ ఢీకొనడంతో యువకుడు...

ప్యారిస్: చెన్నైకి చెందిన విఘ్నేష్ శనివారం తెల్లవారుజామున తన సోదరుడు, స్నేహితుడితో కలిసి కారులో వానగరానికి బయలుదేరాడు. కారు కీళ్పాక్కం సిగ్నల్ వద్ద వెళ్తుండగా ఎదురుగా వచ్చిన నీళ్ల ట్యాంకర్ లారీ ఢీకొంది. ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ విజయ్ అనే యువకుడు మృతిచెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ట్యాంకర్ లారీ డ్రైవరుని అరెస్టు చేశారు.

వాల్‌పారై వద్ద ఆడ పులి...

కోయంబత్తూరు: కోయంబత్తూరు జిల్లా వాల్‌పారై సమీపంలోని తేయాకు ఎస్టేట్ వద్ద శుక్రవారం అటవీశాఖ సిబ్బంది ఓ ఆడ పులి మృతిచెంది ఉండటాన్ని గుర్తించారు. సమాచారం మేరకు వాల్‌పారై ఫారెస్ట్ రేంజ్ అధికారి సురేశ్‌కృష్ణ, అటవీశాఖ బృందం అక్కడకు చేరుకొని పరిశీలించారు. పులి వృద్ధాప్యంతో మరణించి ఉండొచ్చని భావిస్తున్నారు. శనివారం కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన కోచ్ ఆత్మహత్యాయత్నం

ప్యారిస్, న్యూస్‌టుడే: కన్నియాకుమరి వద్ద ఉన్న పిళ్లైతోప్పునకు చెందిన ప్రదీప్ విద్యార్థులకు తైక్వాండో శిక్షణ ఇస్తున్నాడు. విద్యార్థులను పోటీలకు ఇతర ప్రాంతాలకు తీసుకెళ్తుంటాడు. మదురైలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీకి కన్నియాకుమరి నుంచి పాఠశాల విద్యార్థినులను ప్రదీప్ తీసుకెళ్లాడు. తల్లిదండ్రులతో వచ్చిన విద్యార్థినులను పంపిన ప్రదీప్ ఒంటరిగా వచ్చిన పదో తరగతి విద్యార్థినిని మాత్రమే మధ్యాహ్నం మరో పోటీ ఉందని తన గదిలో ఉంచుకున్నాడు. విద్యార్థినిని బెదిరించిన అత్యాచారానికి పాల్పడ్డాడు. విద్యార్థినిని తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో వారు కన్నియాకుమరి ఆల్ ఉమెన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలిసిన ప్రదీప్ భయంతో ఆత్మహత్యకు యత్నించాడు. ప్రస్తుతం ఆసారిపళ్లం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో రూ.20లక్షలు పోగొట్టుకున్న యువకుడు

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా గుడియాత్తానికి చెందిన యోగానందరాజు అనే యువకుడి సెల్‌ఫోన్‌కు ఆన్‌లైన్ ట్రేడింగ్ చేస్తే అధిక లాభాలు పొందవచ్చని గత ఆగస్టులో వాట్సప్ సందేశం వచ్చింది. నిజమని నమ్మిన యువకుడు రూ.20 లక్షలు పెట్టుబడి పెట్టాడు. తర్వాత తన డబ్బులను తీసుకోవడానికి ప్రయత్నించగా కుదరలేదు. దీంతో బాధితుడు వేలూరు ఎస్పీ కార్యాలయంలోని సైబర్ క్రైమ్ విభాగంలో శనివారం ఫిర్యాదు చేశాడు.

ఇద్దరు పిల్లలను చంపి తండ్రి బలవన్మరణం

భార్య వివాహేతర సంబంధమే కారణం

కృష్ణన్, కయల్‌విళి, నిదర్శన్ (పాతచిత్రాలు)

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: భార్య వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో మనస్తాపానికి గురైన భర్త తన ఇద్దరు పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. తిరువణ్ణామలై జిల్లా సేత్తుపట్టు సమీపం తెల్లారాందం గ్రామానికి చెందిన కూలీ కృష్ణన్(40), పూంగోడి భార్యాభర్తలు. వీరికి కుమార్తె కయల్‌విళి(9), కుమారుడు నిదర్శన్(7) ఉన్నారు. ఆరు నెలల క్రితం పూంగోడికి మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయమై దంపతుల మధ్య గొడవలు జరిగాయి. దీంతో పూంగోడి భర్త, పిల్లలను వదిలేసి ప్రియుడితో వెళ్లిపోయింది. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి కృష్ణన్ పిల్లలను గొంతు నులిమి చంపి అనంతరం ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సేత్తుపట్టు పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య


హరిత (పాతచిత్రం)

తిరుత్తణి, న్యూస్‌టుడే: ప్రేమను తల్లిదండ్రులు వ్యతిరేకించడంతో మనస్తాపానికి గురైన నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. తిరువళ్లూరు జిల్లా కనకమ్మసత్రం సమీపం లక్ష్మీపురం గ్రామానికి చెందిన హరిత(19) తిరుత్తణిలోని ఓ ప్రైవేటు నర్సింగ్ కళాశాలలో రెండో ఏడాది చదువుతోంది. ఆమె ఓ యువకుడిని ప్రేమించినట్లు తెలుస్తోంది. అయితే కుమార్తె ప్రేమను తల్లిదండ్రులు వ్యతిరేకించారు. దీంతో మనస్తాపానికి గురైన హరిత శుక్రవారం రాత్రి ఇంట్లోని గదిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

మహిళ మెడలోని బంగారు గొలుసు చోరీ

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా వేలూరు నగరంలోని పాత బస్టాండ్‌లో కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన విజయ(55) శనివారం బెంగళూరు వెళ్లడానికి బస్సు కోసం వేచి ఉంది. ఇదిలా ఉండగా ఆమె మెడలో ఉన్న ఐదు సవర్ల బంగారు గొలుసు చోరీకి గురైంది. బాధితురాలు వేలూరు నార్త్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అడవిలో కాలిన స్థితిలో యువతి మృతదేహం లభ్యం

హత్య చేసినవారిని అరెస్టు చేయాలని బంధువుల ఆందోళన

మీరాజాస్మిన్ (పాతచిత్రం), ఆందోళన చేస్తున్న బంధువులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకు వెళ్లిన యువతి అడవిలో కాలిన స్థితిలో మృతదేహంగా కనిపించిన ఘటన తిరుచ్చిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... తిరుచ్చి జిల్లా శ్రీనివాసనగర్‌కు చెందిన మీరాజాస్మిన్(22) గత ఏప్రిల్‌లో కళాశాల విద్య ముగించి ఉద్యోగం కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఇదిలా ఉండగా శుక్రవారం ఓ సంస్థలో ఉద్యోగానికి ఇంటర్వ్యూకు వెళ్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. రాత్రయినా రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి యువతి సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చేపట్టారు. ఎంఆర్ పాళ్యం సమీపంలోని అడవిలో సిగ్నల్ చూపించింది. పోలీసులు అక్కడకు చేరుకొని కాలిన స్థితిలో యువతి మృతదేహాన్ని గుర్తించి మీరాజాస్మిన్‌గా నిర్ధారించారు. మృతదేహం పక్కనే మద్యం సీసాలు పడి ఉన్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. మీరాజాస్మిన్ కళాశాలలో చదువుతున్నప్పుడు స్నేహితురాలి సోదరుడిని ప్రేమించింది. తర్వాత ఇద్దరూ విడిపోయారు. మనస్తాపానికి గురైన ప్రియుడు ఆరు నెలల క్రితం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో పగ తీర్చుకునేందుకు యువకుడి బంధువులు అపహరించి హత్య చేశారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మీరాజాస్మిన్‌ను హత్య చేశారని, నిందితులను కనిపెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు శనివారం ఆందోళన చేశారు.

ఇండస్‌ఇండ్ బ్యాంకు మోసం కేసులో

మరో ఉద్యోగిని అరెస్టు

శివగామి

ప్యారిస్: ప్రవాస భారతీయుల బ్యాంకు చెక్కులపై నకిలీ సంతకాలు చేసి రూ.8 కోట్లకు పైగా నగదు కాజేసిన కేసులో మరో మహిళను పోలీసులు అరెస్టు చేశారు. దిండుక్కల్‌కి చెందిన అర్జున్ పాండియన్ బంధువులు అమెరికాలో ఉంటున్న దీనదయాళన్, దినకరన్, పాండియన్, ఈయన భార్య చిత్రల తరఫున చెన్నై పోలీసు కమిషనరు కార్యాలయంలో ఓ ఫిర్యాదు చేశారు. అందులో.. దీనదయాళన్, దినకరన్, పాండియన్, చిత్ర తదితరులకు ఇండస్ ఇండ్ బ్యాంక్ అన్నానగర్ బ్రాంచ్‌లో మూడు ఖాతాలు ఉన్నాయని తెలిపారు. ఆ ఖాతాల నుంచి 2015 జూన్ 6వ తేదీ నుంచి 2020 సెప్టెంబరు 6వ తేదీ వరకు అనుమతి లేకుండా చెక్కులు, వోచర్స్‌పై బ్యాంకు అధికారులు నకిలీ సంతకాలు చేసి రూ.1.43 కోట్లు తీసుకున్నారని చెప్పారు. అనంతరం సెంట్రల్ క్రైం బ్రాంచ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆరోపణలు నిజమని తేలింది. అదేవిధంగా పలువురు ఖాతాదారుల నగదు సుమారు రూ.8 కోట్లను బ్యాంకు మేనేజరు, ఉద్యోగులు కాజేశారని గుర్తించారు. అనంతరం ఐదుగురు బ్యాంకు ఉద్యోగులను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో పరారీలో ఉన్న బ్యాంకు ఉద్యోగిని శివగామిని అరెస్టు చేసినట్లు పోలీసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

నగలతో పారిపోయిన కుదువ దుకాణం యజమాని...


సునీల్

ప్యారిస్: తాకట్టు పెట్టిన బంగారు నగలతో పారిపోయిన దుకాణ యజమానిని పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై ఆళ్వార్‌తిరునగర్‌కు చెందిన జయచంద్రన్ స్థానికంగా ఉన్న ఓ దుకాణంలో 46 గ్రాముల నగలు తాకట్టు పెట్టాడు. తిరిగి వాటిని తీసుకోవడానికి వెళ్లగా దుకాణం మూసి ఉండడంతో పాటు యజమాని ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. జయచంద్రన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నగలు తాకట్టు దుకాణ యజమాని సునీల్ సుమారు 328 గ్రాముల నగలతో పారిపోయినట్లు తెలిసింది. పరారీలో ఉన్న సునీల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు శనివారం ప్రకటనలో పోలీసులు తెలిపారు.

చోరీ నిందితులు ఇద్దరు...

వేలూరు: తిరుపత్తూరు జిల్లా ఆంబూరు సమీపం కమ్మియాంపట్టు పుత్తూరుకు చెందిన అరుణ్(50) తన పొలంలో ఇల్లు నిర్మించుకున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం ఇంటికి తాళం వేసి పొలంలో పనిచేస్తుండగా దొంగలు తాళం పగులకొట్టి బీరువాలోని 12 సవర్ల బంగారు నగలు చోరీ చేశారు. అరుణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో చోరీకి పాల్పడిన పెరియంగుప్పం గ్రామానికి చెందిన రంజిత్(23), కార్తిక్(22)ను శనివారం అరెస్టు చేశారు.

క్రైం కార్నర్

విమానాశ్రయంలో పక్షులు, బంగారం స్వాధీనం

స్వాధీనం చేసుకున్న బంగారం ఉన్న టాబ్లెట్లు, బంగారం,

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై విమానాశ్రయానికి గురువారం ఉదయం 6.45కి కౌలాలంపూర్ నుంచి వచ్చిన ఇండిగో విమాన ప్రయాణికుల వద్ద కస్టమ్స్ విభాగ 'ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్(ఏఐయూ)' అధికారులు తనిఖీ చేశారు. ఓ ప్రయాణికుడి చెక్‌ఇన్ ట్రాలీ బ్యాగులో చాక్లెట్లు, ఆహార పదార్థాల కింద 5 రంధ్రాలున్న ప్లాస్టిక్ పెట్టెలు కనిపించాయి. అందులో పది బాలి మైనా (ల్యాపకోప్టర్ రోత్స్ చిల్డి) పక్షులను గుర్తించారు. వాటి దిగుమతికి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. సదరు ప్రయాణికుడితో పాటు వెంట ఉన్న ఇద్దరు సహచరులను అదుపులోకి తీసుకుని జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. అదేవిధంగా ఎయిర్ ఏషియా విమానంలో గురువారం బ్యాంకాక్ నుంచి వచ్చిన దేశీయ ప్రయాణికుడి వద్ద తనిఖీ చేసి పురీషనాళంలో దాచి ఉంచిన పేస్ట్ రూపంలో ఉన్న బంగారంతో కూడిన మూడు స్థూపాకార టాబ్లెట్లను గుర్తించారు. 733 గ్రాముల రూ.86.28 లక్షలు విలువజేసే బంగారాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసినట్లు అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

రోడ్డుపై బోల్తాపడిన టిప్పర్

తప్పిన ప్రమాదం



మహాబలిపురం, న్యూస్‌టుడే: చెన్నై నుంచి ఈస్ట్ కోస్ట్ రోడ్డు మీదుగా శనివారం ఉదయం అక్కరైకు ఇసుక తీసుకొచ్చేందుకు కూలీలతో ఓ టిప్పర్ లారీ బయలుదేరింది. శివకాశికి చెందిన ప్రేమ్‌కుమార్(26) డ్రైవరు. టిప్పర్ ఈంజంబాక్కం బస్టాప్ వద్ద వెళుతుండగా ఓ ద్విచక్ర వాహనం అకస్మాత్తుగా రోడ్డుకు అడ్డం వచ్చింది. దానిని తప్పించడానికి టిప్పర్ డ్రైవర్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి రోడ్డుకు ఎడమ పక్కన ఆగి ఉన్న ఆటోను ఢీకొని బోల్తాపడింది. ఆటో టిప్పర్ కింద చిక్కుకొని నుజ్జునుజ్జు అయింది. అందులో ఉన్న అందులో వచ్చిన ముగ్గురు వ్యక్తులు కొంచెం దూరంలో నిలబడి ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాదం కారణంగా ఈసీఆర్‌లో సుమారు 2 గంటలపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని లారీని పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ఆబాలగోపాలం.. ఆనంద పరవశం

తిరుపతిలో ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన నాల్గవ బాలోత్సవం ఆబాలగోపాలన్ని అలరించింది. చిన్నారుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహాన్నిచ్చాయి. - న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే): శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. శుక్రవారం శ్రీవారిని 63,539 మంది దర్శించుకున్నారు. రూ.3.76 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

18 వేల టోకెన్ల జారీ

శ్రీవారి సర్వదర్శనానికి తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారం 18 వేల టోకెన్లు జారీ చేశారు. వీరికి ఆదివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరుగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు జారీ చేశారు.

పట్టణాలపై కాసుల వర్షం

- 15వ ఆర్థిక సంఘం నిధుల జమ

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పుర, నగర పాలక సంఘాల ఖాతాలకు 2024-25 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం తొలి విడత నిధులు జమయ్యాయి. ఈ నిధులను ఇంటింటికి రక్షిత మంచినీరు, అంతర్గత రోడ్లు, మురుగు పారుదల మెరుగు, వరద కాలువల నిర్మాణం, మురుగు శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు, ఘన వ్యర్థాల నిర్వహణ, శ్మశాన వాటికల అభివృద్ధికి వినియోగించాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కౌన్సిల్ ఎన్నికలు జరగకపోవడంతో శ్రీకాళహస్తి, గూడూరు పురలకు నిధులు మంజూరు కాలేదు.

మంజూరైన నిధులు (రూ.కోట్లలో)

పట్టణాలు	టైడ్	అన్‌టైడ్
తిరుపతి	7.52	5.02
వెంకటగిరి	1.14	0.76
సూళ్లూరుపేట	1.04	0.69
నాయుడుపేట	1.12	0.77

రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

తిరుపతి(కలెక్టరేట్), న్యూస్‌టుడే: మండల, డివిజన్ కార్యాలయాలు, కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరుగుతుందని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తెలిపారు.

కావలెను
• బ్రాంచ్ హెడ్ • డిప్యూటి HR మేనేజర్
• టీం లీడర్స్ • సేల్స్ ఎగ్జిక్యూటివ్స్
• ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్స్
• ఏక్ససరీస్ ఇన్‌ఛార్జ్
• ఏక్ససరీస్ ఫిట్టర్
• PDI ఎగ్జిక్యూటివ్ • PDI టెక్నీషియన్
• అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ • రిసెప్షనిస్ట్
• డ్రైవింగ్ స్కూల్ ఇన్‌ఛార్జ్
• డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్
WALK IN INTERVIEW
సోమవారం నుండి శనివారం వరకు
ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు
VISHNU CARS
సర్వే నెం. 192/2ఎ/2ఎ, నెం. 19, తిరుపతి బైపాస్ రోడ్, కొత్రమంగళం, రేణిగుంట, తిరుపతి.
సంప్ర : 9121414049, 9154983848
hrdnlr@vishnucars.in

మూగ రోదన.. మృత్యుఘోష

- జూలో వరుస మరణాలతో కలవరం
- అందుబాటులో లేని ఆధునిక వైద్యం

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో పునరావాసం పొందుతున్న వన్యప్రాణుల మృత్యు ఘోష కలవరపెడుతోంది. ఏడాది కాలంగా వరుసగా వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. జూ అధికారులు చెబుతున్నట్టు వివిధ రకాల అనారోగ్య కారణాలతో ఎక్కువ శాతం జంతువులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇది చాలదన్నట్టు ప్రమాదాలు, వృద్ధాప్యం రూపంలోనూ మృత్యువు కబళిస్తోంది.


మృతి చెందిన మగ జాగ్వార్ కుశ (పాతచిత్రం)

లెక్కల్లో గందరగోళం

పోస్టుమార్టం నివేదికల్లో జంతువులు వివిధ వ్యాధులతోనే చనిపోతున్నట్టు స్పష్టమవుతోంది. వయసు మీరి చనిపోతున్న జంతువుల వయసులోనూ అధికారుల లెక్కలు వేరేలా ఉన్నాయి. 11 నుంచి 23 ఏళ్ల వయసు వరకు చనిపోతున్న జంతువుల మరణాలనూ వృద్ధాప్య మరణాలేనని తెల్చుతున్నారు. అడవుల్లో జీవించే వాటి కంటే జూ పార్కుల్లో అన్ని సదుపాయాల మధ్య రక్షింపబడే వన్యప్రాణులు ఐదు నుంచి పదేళ్లు ఎక్కువకాలం జీవిస్తుంటాయి. జూలో ఆధునిక వైద్య విధానాలు, పరికరాల సమస్యతో సరైన వైద్యం అందడం లేదనే విమర్శలున్నాయి. అధికారులు మాత్రం సీజనల్ వ్యాధులు, నిరవధికంగా కురిసే వర్షాలతో పుట్టుకొచ్చే బ్యాక్టీరియా కూడా వాటిని కోలుకోలేని దెబ్బతీశాయంటున్నారు.

- 2024 నవంబరు నుంచి 2025 అక్టోబరు వరకు జూపార్కులో రాయల్ బెంగాల్ టైగర్లు, తెల్లపులులు, జాగ్వార్, సింహాలు, ఇప్పుడు వాలబీ లాంటి అరుదుగా చెప్పుకొనే 7 వన్యప్రాణులు మృత్యువాత పడ్డాయి.
- ఆగస్టు నుంచి అక్టోబరు వరకు ఐదు వన్యప్రాణులు చనిపోయాయి.

సీజనల్ వ్యాధులతోనే ఇబ్బంది..

జూపార్కులో భద్రత, సదుపాయాల మధ్య వన్యప్రాణులను కాపాడుతుంటాం. ఇతర ప్రాంతాల నుంచి తెచ్చే జంతువులు సీజనల్ జబ్బులను తట్టుకోలేకపోతున్నాయి. అన్ని పార్కుల్లోనూ ఇలాంటి పరిస్థితులుంటాయి. త్వరలో మరిన్ని తుపాన్లు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. - సి.సెల్వం, క్యూరేటర్

అమ్మ మాటలే ఐఏఎస్‌ను చేశాయి

- ఇంటి నుంచే సివిల్స్‌కి సన్నద్ధత..!
- అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ

మొదటి అడుగులోనే విఫలం.. రెండోది ఇంటర్వ్యూ.. చతికిలపడ్డారు.. మూడోది ప్రిలిమ్స్ ముందు బోల్తాపడ్డారు.. ఈ వరుస వైఫల్యాలు ఎంతో వేదనకు గురిచేశాయి. అయినా ఆగిపోలేదు.. అలిసిపోలేదు.. నా వల్ల కాదని పుస్తకం వదల్లేదు సందీప్ రఘువాన్షీ. ఓటమి పాఠాల స్ఫూర్తితో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించారు. తిరుపతికి అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనింగ్)గా వచ్చారు. ఈ స్థాయికి చేరుకునేందుకు చేసిన అలుపెరుగని పోరాటాన్ని 'ఈనాడు'తో పంచుకున్నారు.. - తిరుపతి, ఈనాడు డిజిటల్

మధ్యప్రదేశ్‌లోని మారుమూల గ్రామం అమ్రోడ్ మాది. నాన్న మహేంద్ర రైతు.. అమ్మ జానకీ టీచర్.

అమ్మ కల..

నేను నిరాశపడిన ప్రతిసారీ అమ్మ భరోసా ఇచ్చేది. కలెక్టర్ తలుచుకుంటే జిల్లా రూపురేఖలు పూర్తిగా మార్చొచ్చని.. ఐఏఎస్‌ల స్ఫూర్తి ప్రస్థానాన్ని చెప్పేది.. అలా వెన్నుతట్టి ప్రోత్సహించింది.

కంపెనీలో నష్టపోయా

రైతు బిడ్డగా.. మారుమూల గ్రామీణుల జీవన స్థితిగతులు దగ్గర నుంచి చూస్తూ పెరిగా. ఉన్నతంగా చదువుకుంటే అందరి తలరాతలు మార్చొచ్చని అమ్మ తరచూ చెప్పేది. ఆ స్ఫూర్తి పాఠాలు ఐఏఎస్‌ని కావాలనే లక్ష్యాన్ని బలపరిచాయి. ఐఐటీ దిల్లీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలిగా.. కానీ పైచదువులకు ఆర్థిక స్థోమత లేదు. ఇంట్లో అడగలేక ఓ ప్రైవేటు కంపెనీలో మార్కెటింగ్ ఉద్యోగంలో చేరా. కొన్నాళ్లు చేశాక 2018లో సొంతంగా రూ.60 లక్షలతో కంపెనీ పెట్టా. కానీ కొవిడ్‌తో నష్టం రావడంతో మూసేశాం.

గ్రామాల రూపురేఖలు మార్చాలి..

తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం. జిల్లాకు 50 శాతం జీడీపీ పరిశ్రమల నుంచి వస్తోంది. ఈ రెండింటిని సమన్వయం చేసుకుని పని చేయాలంటే కత్తిమీద సామే. ప్రధానంగా మారుమూల గ్రామీణులు, రైతుల జీవన స్థితిగతులను మార్చేందుకు పరిశీలించా. ఇక్కడ రిస్క్ తీసుకునేందుకు చాలా వ్యాపార సంస్థలు సిద్ధంగా ఉన్నాయి. వాటిని ప్రోత్సహిస్తే ఎక్కువ మందికి ఉపాధి కల్పించొచ్చు.



అభిరుచులు

ఈత కొడతా..
స్నేహితులతో క్రికెట్ ఆడటమంటే ఇష్టం.. కానీ స్విమ్మింగ్ చేద్దామంటే చాలు.. వెళ్లిపోతా.

ఆహారం
శాకాహారం, దాల్‌బటి.

పుస్తకాలు..
స్వాతంత్ర్య సమరయోధులవి, అత్యంత పేద గ్రామాల్లోనూ ప్రాజెక్టులు, వాటి పనితీరు ఎలా ఉండాలో చెప్పిన 'ఎవ్రీబడి లవ్స్ ఏ గుడ్ డ్రౌట్' పుస్తకం చాలా ఇష్టం.

యువపారిశ్రామికవేత్తల ప్రస్థానంతో మ్యాగజైన్

ఇటీవల ప్రారంభించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను దగ్గరుండి చూసుకున్నా. 800 స్టార్టప్ కంపెనీల ఏర్పాటుకు ఆలోచనలొస్తే 215 ఎంపిక చేశాం. ప్రారంభోత్సవంలో 60 మంది ప్రదర్శనలిచ్చారు. ఉత్తమ ఆలోచనలున్న 30 మంది పారిశ్రామికవేత్తల స్ఫూర్తిదాయక ప్రయాణాలను ఒక మ్యాగజైన్‌లా ముద్రించి.. ఎయిర్‌పోర్టు, తిరుపతి.. తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనే ఆలోచనను ఉన్నతాధికారులతో పంచుకున్నా.. త్వరలో కార్యరూపం దాల్చనుంది.

ఉచిత ఆన్‌లైన్ క్లాసులే..



పైసా.. పైసా కూడబెట్టిందంతా నష్టపోయా. దీంతో సివిల్స్ వైపు దృష్టి సారించా. ఇంట్లోనే ఆన్‌లైన్‌లో ఉచితంగా క్లాసులు వింటూ సెల్‌లోనే రాసుకునేవాడ్ని. మాక్ టెస్టులు రాస్తూ సన్నద్ధమయ్యా. అయినా మూడుసార్లు వరుస వైఫల్యాలే. బాధలో నుంచి బయటకొచ్చేందుకు కొన్ని నెలలుపట్టింది. నాలుగోసారి ప్రయత్నించా.. ఊహించిన విధంగా 967 మార్కులతో యూపీఎస్సీ 277వ ర్యాంకు వచ్చింది.

4న ఉద్యోగ మేళా

తిరుపతి(కలెక్టరేట్): బాలాజీ కాలనీలోని ఎస్వీసీసీ డిగ్రీ కళాశాలలో 4న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం తెలిపారు. చెన్నైకి చెందిన 18 కంపెనీలు 860 ఉద్యోగాలను భర్తీ చేస్తాయన్నారు. సమాచారం కోసం 81435 76866, 99888 53335.

హీలియోస్ హాస్పిటల్స్
కొత్త భవనంలోకి మార్చబడినది
పాత భవనంలో సేవలు పూర్తిగా నిలిపివేయబడ్డాయి
గమనిక : మాకు ఇతర బ్రాంచ్‌లు లేవు
డోర్ నెం.1-11, చెన్నాయగుంట,
ఎస్.వి.ఇంజినీరింగ్ కాలేజ్ (SVCE) ప్రక్కన
కరకంబాడి మెయిన్‌రోడ్డు, తిరుపతి - 517507
Scan for New Location
☎ : 0877-2223636/39,
✆ : 7331123637/38

ముఖ్యమంత్రి మెచ్చారు.. కానీ..!

- ఆలన కరవైన అధునాతన వ్యర్థాల నిర్వహణ కేంద్రం
- పూర్తిస్థాయిలో వినియోగిస్తే ప్రయోజనాలు



"తిరుపతిలో ఇంత పెద్ద ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఉందా.. దీన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలి. - స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు తిరుపతి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలివీ.."

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు మెచ్చుకున్న ఈ ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం రేణిగుంట మండలం తూకివాకంలో ఉంది. రూ.120 కోట్లతో తెదేపా హయాంలో నిర్మించిన కేంద్రం నిర్వహణ వైకాపా హయాంలో నీరుగారింది. తిరుపతి నగరంలో ఉత్పత్తి అయ్యే ప్రతి కిలో వ్యర్థాన్ని నిర్వహించి జీరో వేస్టేజ్ నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పని చేయాల్సి ఉండగా.. లక్ష్యానికి సుదూరంగా పయనిస్తోంది.

భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్: నగరంలో నిత్యం 25 టన్నులకు పైగా భవన నిర్మాణ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటాయి. రోజుకు 80 టన్నుల సామర్థ్యం గల ఈ ప్లాంట్ వ్యర్థాలతో పుట్‌పాత్‌లకు వినియోగించే పేవర్ బ్లాక్స్, పార్కింగ్ టైల్స్ తయారు చేయొచ్చు.

ప్రస్తుతం: భవన నిర్మాణ వ్యర్థాల్ని ప్లాంట్‌కు చేర్చడంలో నగరపాలిక విఫలం కావడంతో ఇది పని చేయడం లేదు.

- నగర జనాభా: 4.73 లక్షలు
- తిరుపతి నగర విస్తీర్ణం: 30.44 చ.కి.మీ.
- వర్షపు, మురుగు కాలువల నిడివి: 890 కి.మీ.
- ఉత్పత్తయ్యే తడి, పొడి వ్యర్థాలు: 252 టన్నులు
- ద్రవ వ్యర్థాలు: 55 ఎంఎల్‌డీలు
- పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య: 1,091
- ఇంటింటి చెత్త సేకరణ వాహనాల సంఖ్య: 105


తూకివాకంలోని మురుగునీటి శుద్ధి కుంటలు

మురుగు నీటిశుద్ధి ప్లాంట్

నగరంలో నిత్యం 55 ఎంఎల్‌డీల మురుగు నీరు ఉత్పత్తి అవుతోంది. ప్లాంట్‌లో 32 ఎంఎల్‌డీల నీటిని శుద్ధి చేయొచ్చు. ఓ సిమెంట్ కర్మాగారానికి నిత్యం 5 ఎంఎల్‌డీల శుద్ధి చేసిన నీటిని విక్రయిస్తూ నెలకు రూ.15 లక్షల ఆదాయం పొందుతున్నారు. రోజూ 18 ఎంఎల్‌డీల నీటిని స్థానిక రైతుల అవసరాలకు సరఫరా చేస్తున్నారు. మరో 25 ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధి కోసం రూ.47 కోట్ల ప్లాంట్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి.

బయో మిథనైజేషన్ ప్లాంట్

హోటళ్లు, మార్కెట్లు, వసతిగృహాల్లోని తడి, ఆహార వ్యర్థాలతో సీఎన్‌జీ ఉత్పత్తికి ప్లాంట్ ఏర్పాటు చేశారు. రోజుకు 50 టన్నుల వ్యర్థాలు కావాల్సి ఉండగా.. 20 టన్నులకు మించి రావడం లేదు. దీంతో 700 కిలోల బయోగ్యాస్ ఉత్పత్తి అవుతోంది. దీన్ని కిలో రూ.76కు విక్రయిస్తున్నారు.

పొడి వ్యర్థాల నిర్వహణ .. రోజుకు వంద టన్నుల ప్లాస్టిక్, కాగితపు, గాజు, ఇతర పొడి వ్యర్థాలు నిర్వహించగల ప్లాంట్‌లో 40 టన్నుల వ్యర్థాల్నే ప్రాసెస్ చేస్తున్నారు. ఓ ప్రైవేటు సంస్థ బేళ్లు, కట్టలుగా తయారు చేసిన వ్యర్థాల్ని కర్మాగారాలకు కిలో రూ.40 చొప్పున విక్రయిస్తుండగా.. అందులో రూ.2 నగరపాలికకు చెల్లిస్తోంది.

తడివ్యర్థాల... తడి వ్యర్థాల్ని సేంద్రియ ఎరువుగా మార్చి రైతులకు, నగరపాలిక అవసరాలకు వినియోగించే లక్ష్యంతో రూ.3 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్ పెట్టారు. రోజుకు వంద టన్నుల వ్యర్థాల్ని నిర్వహించవచ్చు. ప్రస్తుతం మూతపడింది.

Apollo HOSPITALS CHENNAI
మా వైద్య నిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై ఆర్థోపెడిక్ & స్పైన్ క్లినిక్@ అరగొండ
పరిస్థితులు/ లక్షణాలు:
• భుజంలో నొప్పి • రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఫ్రాక్చర్లు
• వెన్నెముక, మోకాలు & తుంటి కీలు నొప్పి • లిగమెంట్ సమస్యలు
• ఆస్టియోఆర్థరైటిస్ • టెన్నిస్ ఎల్బో & దీర్ఘకాలిక భుజం సమస్యలతో బాధపడుతున్నవారు
• బిగుసుకుపోయిన & వంగని భుజం • మోకాలు & తుంటి మార్పిడులు
• స్పాండిలైటిస్
డా. విజయ్ కిషోర్ కొండ్రెడ్డి
DNB (Ortho), D.Ortho, M.Ch (Ortho), FIA (Germany), FIAS (Australia)
హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్
సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్
అపోలో హాస్పిటల్, చెన్నై

శనివారం, 08 నవంబర్ 2025 | ఉ.9.00 గం. - మ.2.00 గం. వరకు
అపోలో హాస్పిటల్స్
అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జిల్లా)
EHS సదుపాయం కలదు
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 91006 81066 / 99854 15915

నేడు కైశిక ద్వాదశి ఆస్థానం

తిరుమల, న్యూస్‌టుడే: కైశిక ద్వాదశి పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని ఆదివారం తితిదే నిర్వహించనుంది. ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి, భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందు మాడవీధుల్లో ఊరేగిస్తారు.

104FM Tirupati
ఈ FM 104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

ముగిసిన డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: ఈ విద్యా సంవత్సరం డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. మూడు విడతల కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తికాగా 42.5% ప్రవేశాలు జరిగాయి. క్వాంటమ్ కోర్సులతోపాటు కంప్యూటర్ అప్లికేషన్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, బోటనీ, జువాలజీకి తదితర కోర్సులపై విద్యార్థులు ఆసక్తి చూపారు. తితిదే నిర్వహణలోని ఎస్వీ ఆర్ట్స్, ఎస్‌జీఎస్, ఎస్వీ ఓరియంటల్, శ్రీపద్మావతి మహిళ డిగ్రీ కళాశాలల్లో మొదటి, రెండు విడతల్లో 90 శాతం ప్రవేశాలు పూర్తయ్యాయి.

ఎస్వీయూ పరిధిలోని కళాశాలలు

ప్రభుత్వ **18**.. ప్రైవేటు **103**
సీట్లు **31,514**, చేరికలు **42.50** శాతం
తితిదే కళాశాలలు **4**
సీట్లు **3,736**, చేరికలు **90** శాతం

ఇవీ వివరాలు

- 1న: ధ్రువపత్రాల అప్లోడింగ్ పూర్తి
- 2న: ఐచ్ఛికాల నమోదు
- 3, 4న: సీట్ల కేటాయింపు
- 7 లోపు కళాశాలల్లో చేరాలి

అప్పు అడగటానికి వచ్చి.. అంతమొందించి

- భార్యతో కలిసి పినతల్లి హత్య
- వారం రోజుల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ, ఎస్సైలు

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలో సంచలనం రేకెత్తించిన ఒంటరి మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. ఈ హత్యలో మృతురాలి బావ కుమారుడు, అతని భార్యతో కలసి దురాగతానికి పాల్పడినట్లు సీఐ మురళీనాయుడు శనివారం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. నాగలాపురం బీసీకాలనీకి చెందిన మునిలక్ష్మి (55)భర్త 33 ఏళ్ల కిందట మరణించడంతో తల్లిదండ్రుల చెంతకు చేరింది. చేతిమగ్గం నేసుకుంటూ ఒంటరిగా జీవనం సాగిస్తోంది. గత నెల 24న ఆమె భర్త అన్న మునస్వామి కుమారుడు నీలి దుర్వాసులు, అతని భార్య మునీశ్వరిలు నాగలాపురానికి వచ్చారు. తన పినతల్లి ఇంటిలో భార్యతో ఒక రోజు ఉన్న దుర్వాసులు మునిలక్ష్మిని హత్య చేసి. . 25న తెల్లవారుజామున వెళ్లిపోయారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అక్కడే పడుకొని..

మునిలక్ష్మి ఇంటికి వచ్చిన హంతకులు తొలుత ఆమెను రూ.30 వేలు అప్పుగా అడిగారు. ఇవ్వక పోవడంతో రాత్రి పడుకున్నారు. ఉదయం మూడు గంటలకు మునిలక్ష్మి కాళ్లను మునీశ్వరి పట్టుకోగా.. ముఖంపై దిండుపెట్టి దుర్వాసులు నులిమి చంపాడు. అనంతరం ఆమె వద్ద ఉన్న 35.300 గ్రాముల రెండు బంగారు చైన్లతో పాటు రెండు జతల కమ్మలు, ఒక జత మాటీలు, రెండు ఉంగరాలతో 4 గంటల సమయంలో ఇంటిని విడిచి పరారయ్యారు. జాగిలాలు గుర్తు పట్టకుండా కారంపొడి చల్లారు.

సీసీ కెమెరాల ఆధారంగా గుర్తింపు

స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఆసరాతో అనుమానితుల చిత్రాలను సేకరించారు. వారం రోజుల వ్యవధిలో హంతకులను తిరుపతి సమీపంలోని మంగళంలో పట్టుకుని శనివారం కోర్టులో హాజరుపరిచారు.

- **గతంలో హత్య చేసి..** హంతకులు తమిళనాడులోని మాదరపాకంలో స్థిరపడ్డారు. అక్కడ అద్దెకు ఉంటున్న ఇంటి యజమాని భార్యను 2000లో హత్య చేశారు. ఈ కేసులో చెంగల్పట్టు కోర్టు 14 ఏళ్ల జైలు శిక్ష విధించింది. 2018లో విడుదలై తిరుపతిలోని మంగళంలో ఉంటున్నారు.

Apollo HOSPITALS CHENNAI
మా వైద్యులను సంప్రదించండి - అపోలో చెన్నై న్యూరో క్లినిక్ @ తిరుపతి & అరగొండ
వ్యాధి లక్షణాలు/ పరిస్థితులు
• మూర్ఛ • మెడనొప్పి
• మెదడులో కణుతులు • ముఖ భాగంలో నొప్పి
• సెరిబ్రల్ స్ట్రోక్ • వంగని వెన్నుపూస & ఇతర నాడీ సంబంధ సమస్యలు
• వెన్నునొప్పి
డా. ఎం. బాలమురుగన్
DNB (న్యూరో సర్జరీ), FNS (జపాన్)
FNS (ఆస్ట్రేలియా), FAANS (USA)
సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్

శనివారం, 08 నవంబర్ 2025 | సా.5.00 గం. - రా.8.00 గం. వరకు
అపోలో క్లినిక్
29 ఓల్డ్ తిరుచానూర్ రోడ్, లక్ష్మీపురం సర్కిల్, తిరుపతి - 517501
ఆదివారం, 9 నవంబర్ 2025 | ఉ.10.00 గం. - ఉ.11.30 గం. వరకు
అపోలో హాస్పిటల్స్
అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జి)
ఆర్థ్రోస్కోపి, మొత్తం తుంటి మార్పిడి మరియు వెన్నుముక శస్త్రచికిత్సలకు ఆరోగ్యశ్రీ పథకం కలదు
తిరుపతి అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 9491139025 / 9985422583
అరగొండ అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 9100681066 / 9985415915

(c) eenadu

95.64 శాతం పింఛన్ల పంపిణీ

తిరుపతి(భవానీనగర్): జిల్లాలో శనివారం 2,51,100 మంది (95.64) పింఛను లబ్ధిదారులకు రూ.107.76 కోట్లు పంపిణీ చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు తెలిపారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

ఏరియావైజ్ ఫ్రాంచైజ్ అవకాశము కలదు. కొద్దిమందికి మాత్రమే. ఎటువంటి ఇన్వెస్ట్‌మెంట్ లేదు. 200 ట్యాక్స్ సర్వీసులు నెలకు పదివేల పైన. 9059102066, Hyd

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, SURAPARAJU MANJULA, W/o Suraparaju Subramanyam, Residing at D No. 12-313, Vasundhara Nagar, Thukivakam, (Post, Panchayat), Renigunta (MO), Tirupati (Dist.), A.P. 517520. Henceforth be known as Suraparaju Manjula (New Name) wife of Suraparaju Subramanyam instead of Manjula (Old Name) Wife of Suraparaju Subramanayam.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

కే.శే.సరోజమ్మడీలక్స్ ఓల్డేజ్ హోంలో భార్య/ భర్త/ ఇంటిలో వుండుటకు వీలులేని ఏ వయస్సు స్త్రీ, పు॥లైన చేరవచ్చును. AC రూంలు కలవు. తిరుపతి. 91823 07077.

REAL ESTATE

GENERAL

సిరి కన్‌స్ట్రక్షన్ వారు తిరుపతి పరిసర ప్రాంతాలలో ప్లాట్స్ అమ్మబడును. కొనబడును. ఇల్లు కట్టి ఇవ్వబడును. ✆ 99639 86270, 88972 07066.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

తిరుపతి పట్టణ & పరిసర ప్రాంతాల్లో ఇంటి స్థలాలు అపార్ట్‌మెంట్ ప్లాట్స్ మరియు ఖాళీ సైట్లు అమ్మాలన్నా, కొనాలన్నా సం: 97030 50098, 78932 33230.

FLAT FOR SALE

GENERAL

NEW East/ West 3BHK Flats 1450 Sft SALE at Hathiramji Colony, Near Annamaiah Circle, TPTY. Cont: ✆ 98852 75099.

Ready to Occupy New 3 BHK, 2 BHK High Quality Flats. Postal Colony, 2nd Lane, 60 Meters to Main Road. ✆ 77020 86871.

Rs. 55 LAKHS, 2 BHK, East Face Postal Colony, Tirupati (Wood Work + GST+ Registration Extra) ✆ 96422 99369, 70957 01056.

FLAT FOR SALE: Ready to occupy near Taj Hotel 1020 sft Rs. 4400/- sft Contact: 94904 18752.

తిరుపతి, తిరుచానూరు రోడ్డులోని పద్మావతిపురంలో టెంపుల్ వ్యూ రెసిడెన్సీలో ఫ్లాట్ నెం:102, 1600 sqft 3BHKని అమ్మబడును. ధర: 60 లక్షలు, Negotiable డా॥ నారాయణ రాజు, కోడూరు.90521 60690, వాచ్‌మెన్ 63095 85533.

తిరుపతి సదరన్ స్పైస్ రెస్టారెంట్ దగ్గర నూతనముగా నిర్మించిన Serenity 7Apartmentలో 3BHK ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మబడును. ✆76740 81507,90590 90909.

LAND FOR SALE

GENERAL

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 km, చెన్నై రోడ్. 9840037133, 9444174822, 7904825478

తిరుపతి జిల్లా, నాయుడుపేట ముందు NH హైవేరోడ్డుకు ఆనుకొని వీస్తీర్ణం: 0.38సెంట్లు, కన్వర్షన్‌భూమి అం॥ 228,12x6=72 sft 36,000/-. 98483 15763.

PLOT FOR SALE

TIRUCHANOOR

తిరుచానూరు రోడ్డు తాజ్ హోటల్‌కు 1.5 Km దగ్గర్లో తనపల్లి రోడ్డులో తుడా అనుమతి పొందిన "టెంపుల్ బెల్స్" గేటెడ్ లేఔట్ నందు "తూర్పు ముఖం" 40 ft రోడ్, 33x60 = 55 అంక॥ జాగా Rs.1,49,000 ఒక అంక, అన్ని సౌకర్యాలతో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువుగా. Ph: 9849263261

GENERAL

INVESTMENT PLOTS/ Farm House Plots/ Villa Plots for Sale: Lucky Ventures (India's No-1 Real Estate Company). ✆ 91145 61456.

చంద్రగిరి రోడ్, కాలూరు క్రాస్‌లో సాయిలక్ష్మి లే-అవుట్, ఇండ్లనడుమ, పడమర వీధిపోటు, 49.5 అం॥ వెస్ట్‌ఫేస్ తుడా అప్రూవ్డ్ ప్లాటు అమ్మకం. ✆ 91548 41821.

తడలో నేషనల్ హైవేకి ఆనుకొని పద్మవతి గ్రీన్‌సిటీ లేఅవుట్ నందు ఒక్కొక్కటి 25 అంకణాలు గల 3 ప్లాట్స్ W/F లో అమ్మకం. సంప్ర॥ 8978890079.

తిరుపతి టు చెర్లోపల్లిరోడ్డు తాటితోపు, విద్యానగర్, తిరుపతి టు రాయల్ చెరువు రోడ్డు, MM, డాలర్స్ మొ॥ తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకంకు కలవు. ✆ 92471 52500.

తిరుపతి, తాటితోపు L.N.నగర్, తుడాఅప్రూవ్, 40'X60' కమర్షియల్ కొరకు మెయిన్‌రోడ్డుకి 3వప్లాట్, బిల్డింగ్ కట్టుకోవడానికి అనువైన ప్లాట్‌అమ్మకానికి కలదు ✆ 94919 31250, 63051 72489

శ్రీకాళహస్తి, తొండమనాడు దగ్గర తుడ అప్రూవల్ ప్లాట్లు పూర్తి డెవలప్‌మెంట్‌తో అన్ని డాక్యుమెంట్లతో అమ్మకానికి కలవు. ✆ 95027 76981.

WANTED

GENERAL

తిరుపతి టౌన్ పరిధిలో రవాణా సౌకర్యం ఉన్న రోడ్డులో 3000 Sqft గల స్థలం దీర్ఘకాలిక లీజుకు కావలెను. 9885811909 కు సంప్రదించగలరు.

TO LET

2 BHK, 1st Floor, Bhavani Nagar, Near Swetha Hospital Road, Office Purpose, or Agencies. Cont: ✆ 90142 26257.

తిరుపతి, రేణిగుంట రోడ్డు, ఆటోనగర్, నారాయణాద్రి హాస్పిటల్‌కు దగ్గర నిత్య హోమ్స్ అపార్ట్‌మెంట్‌లో 2100 Sft, 3 బెడ్ రూమ్స్ D1 డూప్లెక్స్ ఫ్లాట్ బాడుగకు ఇవ్వబడును. 2 కార్ పార్కింగ్ సౌకర్యం. ✆ 94412 00243, 99859 80193.

తిరుపతి, M.R.పల్లి, శాంతినగర్‌లో సింగిల్ బెడ్‌రూమ్, కిచెన్, హాలు అన్ని సౌకర్యములతో బ్యాచ్‌లర్స్‌కు, ఆఫీసు పర్పస్‌కు బాడుగకు ఇవ్వబడును. ✆ 99634 57272.

JOBS

చిరంజీవ I.M.F.ప్రై॥లి॥లో లోన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ & చిట్‌ఫండ్ బిజినెస్ మార్కెటింగ్ చేయుటకు "బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఆఫీసర్స్, ఫ్రాంచైస్"లు మండలాల వారిగా కావలెను. ✆ 72868 74417 & 78935 61565.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బ్రాహ్మణ/ ఆర్యవైశ్య శాఖాహార మహిళా వంట మనుషులు, పని మనుషులు వెంటనే కావలెను. ఉచిత వసతి, భోజనము కలదు. మంచి జీతం, బోనస్ ఇవ్వబడును. (తిరుపతి). ✆ 63001 25349.

Wanted Female Telecallers for Banking Process Qlf: Any Degree. Sal: 12 to 15K + Incentives, R.C. Road, Tirupati. ✆9701995550

TELE CALLERS Female Qua: Any Degree & Basic System Knowledge. N. Sreenatha Reddy Recovery Agency, Bairagipatteda, Tirupati. ✆ 90328 01545.

DATA ENTRY Technician Required with Good Typing Speed, Computer Knowledge for a Reputed ITES Company in Tirupati. Any Graduate. ✆75695 10341.

PART TIME Jobs for Teachers with Experience and Fresher Wisdom Academy, SV Nagar, Tirupati. ✆ 98660 87500, 83415 54014.

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు ✆ 92814 52843, 82475 00792

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 96764 91122, 95736 91122.

తిరుపతి నందు మా ఆఫీసులో పనిచేయుటకు మార్కెటింగ్ టీమ్ కావలెను. 25 Yrs. పైబడిన యువతీ యువకులు. Q. Inter above.✆ 90320 99199.

తిరుపతి, శ్రీనివాసపురం రామిరెడ్డి రాయలసీమ స్కూల్ దగ్గర మాదాలం హోమ్ స్టేలో పనిచేయడానికి భార్యభర్త కావలెను. ఉచిత వసతి కలదు. Con: 94926 73654, 94410 64822.

ప్రముఖ మెడికల్ షాపు నందు పాకాల & మంగళం పేటలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన యువతీ, యువకులు కావలెను. ✆ 91004 16121, 76708 86602.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

తిరుపతి వరదరాజస్వామి గుడి వద్దనున్న IOC పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. ✆ 94922 35378, 98662 33003.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

తిరుపతి బస్టాండ్ సమీపంలో విద్యార్థులకు ఫోన్ ద్వారా కౌన్సిలింగ్ చేయగల మహిళా ఎడ్యుకేషన్ టెలి కౌన్సిలర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. ✆ 90327 88662.

కేంద్ర ప్రభుత్వం తరపున నిర్వహించే సర్వోదయ డ్రగ్ డి అడిక్షన్ సెంటర్, మదనపల్లిలో ట్రైనర్ కమ్ సూపర్‌వైజర్స్-4 (Rs.15000 నెలకు)- గ్రాడ్యుషన్, కౌన్సిలర్/ సోషల్ వర్కర్స్-2 (17,500 నెలకు) M.S.W/ సైకాలజీ-2, నర్స్-2 (GNW/ ANW- 15000 నెలకు) పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాను ✆ 6303054138 వాట్సాప్‌కు పంపగలరు.

అరుణాచలం ఆశ్రమంలో పనిచేయుటకు మేనేజర్ (చురుకుగా అందరితో మాట్లాడే తత్త్వం) మరియు వంట మనుషులు కావలెను. వసతి కలదు. T: 98483 36088, 7601030217

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. ✆ 9666242777

బెంగుళూరులోని స్టీల్ కంపెనీలో పనిచేయుటకు 2 పోస్టులు Male/ Female కావలెను. జీతం :12500/-, ఇల్లు ఇవ్వబడును. ✆98450 88333, 90105 59955

MARKETING/ SALES

Hyderabad based Tissue MFG Company Needs Sales Marketing Teams 9 No.s Includes PDM/ SE/ SO. M: 7997409995, mahesh@peaceforever.in

FACULTY/ TEACHERS

WANTED TEACHERS Reputed School in Renigunta Seeking Passionate & Dedicated Teachers for Primary & High School (Subjects : Maths, Social & Computers). ✆ 73862 43267.

DRIVERS

తిరుపతి, శ్రీదేవి కాంప్లెక్స్ ఎజె న్యూస్ చానల్ & దినపత్రిక కార్యాలయంకు 4 సం.ల Exp. కారు డ్రైవర్ కావలెను. సం॥ ✆ 89859 89977.

HUMAN RESOURCES

నెల్లూరు పొలంలో గెస్ట్ హౌస్‌లో పనిచేయడానికి భార్యాభర్తలు, పనివాళ్ళు కావలెను. contact : 8886611147

EENADU THE EC WAY CLASSIFIEDS B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770 కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

AYURVEDIC

ఆయుర్వేద చికిత్స దగ్గు ఆయాసం, గస, జలుబు, తుమ్ములు, పిల్లికూతలు, ముక్కులోంచి నీరు కారడం , ఊపిరితిత్తుల్లో నిమ్ము, ఇస్నోఫిలియ సైనసైటిస్, బ్రాంకైటిస్, డస్ట్, ఫుడ్ ఎలర్జీ, శ్వాసకోస ఎలర్జీ వ్యాధిగ్రస్తులు తక్షణ ఉపశాంతి, సత్వర నివారణ కొరకు ఈ క్రింది తేదీలలో డాక్టర్ గారిని సంప్రదించండి సమయం: ఉ. 9గం॥ -సా.6గం॥ ★3వ తేది: తిరుపతి, దామోదర్‌లాడ్జీ★4వ తేది: మదనపల్లి గణేష్ లాడ్జీ★ 5వ తేది: కడప సిటీ లాడ్జీ.★6వ తేది: పులివెందుల సప్తగిరి లాడ్జీ. DR. M.V.V సత్యనారాయణ సాయి ఆయుర్వేదనిలయం, బావాజీపేట VJA-3 ✆ 7989555017

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్ డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు 0877-2222606 7337556382

PAEDIATRIC

శ్రీ విష్ణు చిల్డ్రన్స్ హాస్పిటల్ మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి డా॥ కె.కీర్తన MD Pediatrics, SVMC, Ex-Senior Resident RUIA - Fellowship in Neonatology పుట్టిన బిడ్డల & చిన్న పిల్లల స్పెషలిస్ట్ + 24 గం॥ల అత్యవసర చికిత్స + NICU + PICU + నెల తక్కువ, బరువు తక్కువ పిల్లలకు చికిత్స + వెంటిలేటర్ + CPAP, SURFACTANT వేయుట + అన్ని రకాల టీకాలు వేయబడును 6303553359

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్ డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2258183, 9490109100 ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా॥ సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ) సంపూర్ణ గుండె చికిత్స ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్ పిడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు టియం.టి, హోల్టర్ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్ వెంటిలేటర్ సదుపాయం 24 గం॥ ఐసియు ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా॥ ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్ పిల్లలు లేనివారికి చికిత్స నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు అల్ట్రాసౌండ్ స్కానింగ్ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు 24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్ చెస్ట్, అలర్జీ & గైనకాలజి ★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి., 24 గంటల అత్యవసర కేసులు చూడబడును డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP డా॥ బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు. 10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2280567, 2229444, 9247779341

డా॥ సి.తిరుమల, MD (చెస్ట్), శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. ఆస్మా, అలర్జీ, T.B., కొవిడ్ సమస్యలకు సంప్ర: 18-3-53, శాంతినగర్, ఖాదీకాలనీ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి. ✆ 94411 74811.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్ ★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి ★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి ★ నరములు, కండరముల జబ్బులు ★ మెదడు & వెన్నెముక ఇన్ఫెక్షన్ ★ తల, కాళ్ళు చేతులు వణుకుట ★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు 10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్ 24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్ పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి. డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో) 576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2226668, 9394831151

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

సంకల్పించి.. సాకారం చేసి..

■ సొంత వ్యాపారంతో మహిళల ఆర్థికాభివృద్ధి

మహిళా వర్సిటీ (తిరుపతి), న్యూస్‌టుడే: కుటుంబ పోషణతోపాటు ముఖ్యంగా ఉద్యోగ, వ్యాపార రంగంలో మహిళల పాత్ర పురుషుల కంటే భిన్నంగా ఉంటుంది. మారుతున్న సమాజానికి అనుగుణంగా మహిళల అభిరుచులు, ఆలోచనల్లో సరికొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ మార్పుల్లో భాగంగానే మహిళలు వ్యాపార రంగంలో వినూత్నంగా, విభిన్నంగా రాణించగలుగుతున్నారు తిరుపతికి చెందిన రంగప్రియ, తులసి.

సిబ్బందితో ఎంబ్రాయిడరీ వర్క్ చేయిస్తున్న తులసి

ఆర్థికంగా ఎదగాలని

తిరుపతి ఎమ్మార్‌పల్లికి చెందిన జి.తులసి డిగ్రీ వరకు చదువుకున్నారు. చిన్నపిల్లలు ఉండటంతో ఉద్యోగం చేసే వీలు లేకపోవడంతో ఇంట్లోనే వస్త్రాలు కుట్టడంపై మెలకువలు నేర్చుకున్నారు. మంచి డిజైన్లతో చుట్టుపక్కల వారి వస్త్రాలు కుట్టేవారు. ఎనిమిది సంవత్సరాల క్రితం డ్వాక్రా సంఘం నుంచి రుణం తీసుకొని సాయి బ్లౌజ్ కలెక్షన్స్ పేరుతో ఒక దుకాణాన్ని ప్రారంభించారు. ఎంబ్రాయిడరీ మిషన్లు కొనుగోలు చేసి ఏడు మందికి ఉపాధి కల్పిస్తున్నారు. అన్ని ఖర్చులు, సిబ్బంది జీతాలకు పోను నెలకు రూ.లక్ష సంపాదిస్తున్నారు. ఆన్‌లైన్ సర్వీసు కూడా చేస్తుండటంతో యూఎస్‌ఏ, కెనడా వంటి దేశాల్లోని ఎన్నారైల నుంచి ఆర్డర్లు తీసుకుని వారికి నచ్చిన విధంగా డిజైన్లు కుట్టి కొరియర్ ద్వారా చేరవేస్తున్నారు.

అమెరికాకు ఎగుమతి

తిరుపతి కరకంబాడిలోని తిరుమలానగర్‌కు చెందిన రంగప్రియ పదో తరగతి వరకే చదువుకున్నారు. ఆర్థికపరంగా ఎవరిపైనా ఆధారపడకూడదనే ఆలోచనతో తనకు బాగా వచ్చిన ఊరగాయల తయారీనే ఎంచుకొని ఇంట్లోనే మెలకువలు నేర్చుకున్నారు. 2024లలో వారాహి నేచురల్ ప్రొడక్ట్స్ (వీఎన్‌పీ) పేరుతో లైసెన్స్ తీసుకుని ఇంట్లోనే సంస్థను ప్రారంభించారు. మామిడి, టమాటా, అల్లం, నిమ్మకాయలతో ఊరగాయలు తయారు చేసి నగరంలోని పలు హోటళ్లకు పంపిణీ చేస్తున్నారు. అమెరికాలో పలువురు ఎన్నారైలు ఈమె నుంచి ప్రత్యేకంగా ఆర్డర్లు ఇచ్చి తెప్పించుకుంటున్నారు. చిరుధాన్యాలతో పొడులు తయారు చేస్తూ న్యూట్రిషన్ హెల్త్ కిట్ల రూపంలో ప్యాక్ చేసి ఆర్డర్లు ఇచ్చిన వారికి పంపుతున్నారు. హెర్బల్ హెయిర్ కేర్ ఆయిల్ కూడా సొంతంగా తయారు చేస్తూ నెలకు రూ.50 వేల వరకు సంపాదిస్తున్నారు.

రంగప్రియ తయారు చేసిన పొడులు, ఊరగాయలు

రంగప్రియ

తితిదే ఏవీఎస్‌వో కళావతి బదిలీ

తిరుపతి (తితిదే): వైకాపా ప్రభుత్వంలో తితిదే ఏవీఎస్‌వోగా బదిలీపై వచ్చిన కళావతిని ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం శనివారం మాతృసంస్థకు బదిలీ చేసింది. పలు అంశాల్లో విచారణ పేరిట ఈమె తితిదే ఉద్యోగుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసినట్లు తితిదే యంత్రాంగం, పాలకమండలి పెద్దలకు ఉద్యోగులు గతంలో ఫిర్యాదు చేశారు. కళావతి స్థానంలో మూడు నెలల కిందటే ఏవీఎస్‌వోగా తొమ్మిదో సెక్టార్‌లో విధులు నిర్వహిస్తున్న శివకుమార్ బదిలీపై వచ్చారు. కానీ కళావతిని కొనసాగించడంతో ఇప్పటివరకు బాధ్యతలు తీసుకోలేదు. ఎట్టకేలకు శనివారం ఆమె బదిలీ కావడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

విద్యార్థులను ఒత్తిడికి గురిచేయొద్దు: కలెక్టర్

ఉత్సాహంగా బాలోత్సవం

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్. వేదికపై అధికారులు, అతిథులు

తిరుపతి (విద్య): ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను చదువుపై ఒత్తిడికి గురిచేయరాదని, వారు కోరుకున్న అంశంలో ప్రోత్సహించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌జీఎస్‌ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శనివారం జరిగిన నాలుగో బాలోత్సవ ప్రారంభ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండు రోజులు పాటు జరిగే వేడుకల్లో మొదటి రోజున 21 అంశాలపై విభాగాల వారీగా 16 సాంస్కృతిక వేదికలపై వివిధ ప్రతిభా కార్యక్రమాలు నిర్వహించారు. డీఈవో కేవీఎన్ కుమార్, బాలోత్సవం కమిటీ ఛైర్మన్ దామోదరం, కార్యదర్శి నాగార్జున, కస్తూరిబా గాంధీ ట్రస్ట్ ఛైర్మన్ పీసీ రాయులు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (2 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ముగిసిన అంతర కళాశాలల పోటీలు

వాలీబాల్ విజేత ఎస్వీ ఆర్ట్స్ కళాశాల జట్టు

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ఎస్వీయూ అంతర కళాశాలల నాలుగో విడత పురుషుల క్రీడా పోటీలు ఉత్సాహంగా ముగిశాయి. పోటీలకు ఎస్వీయూకు అనుబంధంగా ఉన్న పలు కళాశాలలకు చెందిన 22 జట్లు తరలివచ్చాయి. శనివారం జరిగిన హ్యాండ్‌బాల్, వాలీబాల్, ఖోఖో పోటీల్లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. విన్నర్ రన్నర్ జట్లకు ఎస్వీయూ వీసీ నరసింగరావు, వ్యాయామ విద్యా విభాగం విభాగాధిపతి శివశంకర్ రెడ్డి తదితరుల చేతుల మీదగా ట్రోఫీ, పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఎవరీ బంగారు?!

☛ వైకాపా హయాంలో డీజీపీ కార్యాలయం వద్ద కలిశానన్న ఫిర్యాది..

☛ పోలీసు శాఖలో ఉద్యోగా? లేక అరుణ నియమించుకున్న ఏజెంటా?

☛ జైలులో ఉన్నా.. ఓ ఎస్సై ద్వారా సమాచారం వస్తుందని బెదిరింపు

నిడిగుంట అరుణ

ఈనాడు - అమరావతి

'వైకాపా హయాంలో పోలీసు శాఖలో తిష్ఠ వేసి అనేక వ్యవహారాలు చక్కబెట్టుకున్న నిడిగుంట అరుణ అరాచకాలు విజయవాడలోనూ సాగాయి. ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు దండుకున్న వ్యవహారంలో సూర్యారావుపేట స్టేషన్‌లో రమేష్‌బాబు అనే వృద్ధుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. దీనిపై శుక్రవారం పీటీ వారెంట్‌పై నిందితురాలు నిడిగుంట అరుణను విజయవాడలోని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో తిరిగి నెల్లూరు కారాగారానికి తరలించారు.'

'ఈమె చేతిలో మోసపోయిన పలువురు బాధితులు ఉన్నారని భావిస్తున్నారు. ప్రస్తుతానికి ఒక్కరే ఫిర్యాదు చేశారు. 2021లో తాను డీజీపీ కార్యాలయం బయట బంగారు అలియాస్ రజనీకాంత్‌ను కలిసి.. తెలిసిన వారికి ఉద్యోగాలు కావాలని అడిగినట్లు ఫిర్యాదుదారుడు చెబుతున్నారు. బంగారు అనే వ్యక్తి పోలీసు శాఖలో ఉద్యోగా? లేక అప్పట్లో డీజీపీ కార్యాలయంలో అరుణ ఏర్పాటు చేసుకున్న వ్యక్తా? అనేది బయటకు రాలేదు. ఈ కేసుపై పోలీసులు గోప్యత పాటిస్తున్నారు. అరుణను కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు రాబట్టే యోచనలో ఉన్నారు.'

జైల్లో ఉన్నా.. అదే తీరు.. ప్రస్తుతం అరుణ.. నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంది. అయినా ఆమె వ్యవహార శైలి ఏమాత్రం మారలేదు. విజయవాడలో కోర్టుకు తెచ్చిన సందర్భంలోనూ ఫిర్యాదుదారుడి పట్ల దురుసుగా ప్రవర్తించింది. నేను బయటకు వచ్చాక నీ అంతు చూస్తా.. నిన్ను నాశనం చేస్తా అని విరుచుకుపడింది. తాను జైలులో ఉన్నా.. ఓ ఎస్సై ద్వారా తనకు అన్నీ తెలుస్తుంటాయని హెచ్చరించింది. గూడూరుకు చెందిన బుల్లెట్‌బాబు అలియాస్ ఉదయభాస్కర్‌పై అక్కడ పలు కేసులున్నాయి. ఇతనితో కలిసి ఈ కేసులో అరుణ డబ్బులు వసూలు చేసింది.

భయపడి నాలుగున్నరేళ్ల తర్వాత ఫిర్యాదు

ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలకు అరుణ, ఆమె అనుచరుడు బుల్లెట్‌బాబు.. విజయవాడలో విడతల వారీగా రూ.24.50 లక్షలు తీసుకున్నారు. తనను ఆశ్రయించిన వీరులపాడు వారి నుంచి డబ్బు తీసుకుని అరుణ ముఠాకు రమేష్‌బాబు ఇచ్చినట్లు తెలిసింది. వైకాపా హయాంలో నెల్లూరు జిల్లాలో ఆమె హవా నడుస్తుండటంతో రమేష్‌బాబు.. ఆమెకు వ్యతిరేకంగా ఫిర్యాదు ఇచ్చేందుకూ సాహసించలేదు. రెండేళ్ల కిందట డబ్బులు వెనక్కి ఇవ్వమని అడగడంతో.. నెల్లూరు పిలిపించి.. బెదిరించి పంపారు. అరుణ అరెస్టు తర్వాత.. నెల్లూరు పోలీసులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని రమేష్‌బాబు కలిశారు. వారి సూచన మేరకు విజయవాడలో ఫిర్యాదు చేశారు.

వీఓఐపీ ద్వారా కాల్స్.. తాము ఏ నంబరు నుంచి ఫోన్ చేస్తున్నామో తెలియకుండా అరుణ అనుచరులు ప్రాక్సీ సర్వర్, వీఓఐపీ (వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రొటోకాల్) ద్వారా మాట్లాడేవారు. డబ్బులు తీసుకునేందుకు ఈ గ్యాంగ్ విజయవాడ వచ్చినప్పుడు రమేష్‌బాబు ఫోన్ తీసుకుని అందులో వివరాలను క్షుణ్ణంగా పరిశీలించేవారు. ఫోన్ రికార్డింగ్ చేస్తున్నారా? ఏవైనా కీలక ఆధారాలు ఉన్నాయా? అని పరిశీలించాకే ఇచ్చేవారు. తీసుకున్న డబ్బులు కానీ, ఉద్యోగాలు కానీ ఇవ్వకపోవడంతో... రూ.24.50 లక్షలు రమేష్‌బాబు వీరులపాడు వారికి అందజేశారు.

మట్టి కరిగింది.. ప్రమాదం నిలిచింది



చంద్రగిరి నుంచి పాకాలకు వెళ్లే మార్గంలో ఆరు వరుసల జాతీయ రహదారి పక్కన బోడింబాయి వద్ద విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. స్తంభాల చుట్టూ మట్టిని తొలగించడంతో ఈ పరిస్థితి ఎదురైంది. భారీవర్షాలు, ఈదురుగాలుల కారణంగా అనుకోని ఘటన జరిగి ప్రాణనష్టం జరగక ముందే అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులు కోరుతున్నారు. - **ఈనాడు, తిరుపతి**

రూ.కోటి కాజేసిన ఆర్‌పీ నౌహీర

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: రిసోర్స్ పర్సన్ నౌహీర రూ.కోటి కాజేసిందని తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపారు. తిరుపతిలోని 26 డ్వాక్రా సంఘాల నుంచి రూ.లక్షల్లో నగదు వసూలు చేసేది. తీసుకెళ్లిన నగదును బ్యాంకులో జమ చేయకుండా కాజేసేది. నకిలీ కౌంటర్ ఫైల్ తీసుకెళ్లి సభ్యులకు చూపించడంతో సభ్యులు అప్పు జమైనట్లు భావించేవారు. కొన్ని నెలల తర్వాత అప్పు జమ కాలేదని తెలిసి ఆశ్చర్యపోయారు. నౌహీరను నిలదీయడంతో ఆచూకీ లేకపోయింది. పలు విధాలుగా ప్రయత్నించినా సమస్య పరిష్కారం కాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. నౌహీర డబ్బు కాజేసేందుకు బ్యాంకు మేనేజరు ధనంజయ, మెప్మా అధికారులు కృష్ణవేణి, అమ్మాజీ, ప్రమీల సహకరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్‌పీకి రెడ్డెమ్మ, వసంత, పాతిమ, లత, ప్రసన్న తోడ్పాటు అందించడం వల్ల రూ.కోటి నగదు కాజేసిందని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బాలుడిపై వీధి కుక్క దాడి

బాలాయపల్లి, న్యూస్‌టుడే: కయ్యూరు కాలనీలో శనివారం మూడేళ్ల బాలుడిపై వీధి కుక్క దాడిచేసి గాయపరిచింది. సుమన్, పుష్పలత దంపతుల కుమారుడు భరత్ నరసింహ అనే బాలుడు ఇంటి ముందు ఆడుకుంటుండగా ఘటన చోటుచేసుకుంది. ముఖంపై గాయాలవడంతో తల్లిదండ్రులు వెంకటగిరిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. తెదేపా ఎంపీటీసీ సభ్యుడు చెముడుగుంట చంద్రమౌళి అధికారులకు ఫిర్యాదు చేశారు. డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణను వివరణ కోరగా కుక్క దాడి ఘటనపై సమాచారం అందిందని సోమవారం పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు.

గాయపడిన భరత్ నరసింహ

(c) eenadu

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

ఆలయం ఎదుట జస్టిస్ కె.ఎస్.ముద్గల్ తదితరులు

శ్రీవారి సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎస్.ముద్గల్ శనివారం ఉదయం బ్రేక్‌లో దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. ● తెలంగాణ మంత్రి వి.శ్రీహరి మధ్యాహ్నం ప్రత్యేక ప్రవేశ దర్శన సమయంలో స్వామిని దర్శించుకున్నారు.

హథీరాంజీ మఠం భవనాన్ని కూల్చకుండా చర్యలు

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుపతి గాంధీరోడ్డులోని హథీరాంజీ మఠం భవనాన్ని పాత తరహాలోనే మరమ్మతులు చేసి, పునర్నిర్మిస్తామని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ మౌర్య, మఠం అధికారులు, ఇంజినీర్లతో కలిసి సమీక్షించారు. వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా, ప్రస్తుత నిర్మాణం దెబ్బతినకుండా యథావిధిగా నిర్మించి మరమ్మతుల బడ్జెట్‌ను ప్రతిపాదించి ప్రభుత్వానికి పంపుతామన్నారు. తర్వాత పనులు పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఆర్డీవో రామ్మోహన్, మఠం ఫిట్ పర్సన్ బాపిరెడ్డి, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్తిక వన మహోత్సవం

చంద్రగిరి: తొండవాడ పంచాయతీ ముక్కోటి ఆలయ సమీపంలోని నారాయణ గార్డెన్స్‌లో ఆదివారం తిరుపతి ఆర్యవైశ్య కార్తిక సంధ్య అకాడమీ ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు.

గ్రేటర్‌లో పుదిపట్ల, పెరుమాళ్లపల్లిని చేర్చండి

చంద్రగిరి, న్యూస్‌టుడే: గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనను జనసేన పార్టీ స్వాగతిస్తోందని, గ్రేటర్ విస్తరణలో తిరుపతి గ్రామీణ మండలం పుదిపట్ల, పెరుమాళ్లపల్లి పంచాయతీలను చేర్చాలని జనసేన నియోజకవర్గ బాధ్యుడు దేవర మనోహర్ కోరారు. శనివారం కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

విజ్ఞాన కేంద్రాలు విలవిల

❖ వైకాపా నేతల స్వార్థంతో తితిదే గ్రంథాలయాల్లో సమస్యలు ❖ విద్యార్థినులకు తిప్పలు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: తితిదే కళాశాలల్లో గ్రంథాలయాధికారుల కొరత నెలకొంది. ఫలితంగా నిర్వహణలో సమస్యలు నెలకొన్నాయి. విద్యార్థినులు అవసరమైన పుస్తకాలు పొందలేక ఇబ్బంది పడుతున్నారు. లక్షల్లో పుస్తకాలు దుమ్ము పడుతున్నాయి.

పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల గ్రంథాలయంలో లక్ష పుస్తకాలున్నాయి. పద్మావతి జూనియర్ కళాశాలలో మరో పాతిక వేల పుస్తకాలున్నాయి. ఈ రెండు కళాశాలల్లో దాదాపు 4 వేలకు పైగా విద్యార్థినులున్నారు. నిత్యం వందలాది మంది విద్యార్థినులు పుస్తకాల కోసం వెళ్తున్నా కావాల్సిన పుస్తకాలు ఏ ర్యాక్‌లో ఎక్కడున్నాయో చెప్పేవారు లేక ఇబ్బంది పడుతున్నారు. పద్మావతి డిగ్రీ కళాశాలలో డిజిటల్ గ్రంథాలయం అందుబాటులోకి తెచ్చినా విద్యార్థినులు అవగాహన లేక వినియోగించుకోలేకపోతున్నారు.

అయినవారి కోసం తొలగింపు..

తితిదే ఆధ్వర్యంలోని శ్రీపద్మావతి డిగ్రీ, జూనియర్ కళాశాలతోపాటు ఎస్వీ జూనియర్, ఎస్జీఎస్, ఎస్వీ ఆర్ట్స్, ఆయుర్వేద కళాశాలల గ్రంథాలయాల్లో 2007లో ఆరుగురు కాంట్రాక్టు లైబ్రేరియన్లను విధుల్లోకి తీసుకున్నారు. 13 ఏళ్లపాటు వారి సేవలు వినియోగించుకోగా 2020లో అప్పటి వైకాపా పెద్దలు వారిని తొలగించి తమకు కావాల్సిన వారిని నియమించుకున్నారు. బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయితే ఆ వెంటనే ఉద్యోగంలో చేరని వారిని సర్వీసు నుంచి తొలగించారు. తిరిగి విధుల్లోకి తీసుకోవాలని బాధితులు పలు మార్లు తితిదే అధికారులను కలిసినా ఫలితం లేదు. దీంతో 2020 నుంచి సమస్య పరిష్కారం కాక ఖాళీల భర్తీకి నోచుకోక సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో తితిదే ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల గ్రంథాలయం

కార్డులు లేక కష్టాలు..

విద్యార్థినులకు కొత్తగా లైబ్రరీ కార్డులు మంజూరు చేయడం లేదు. గ్రంథాలయాధికారి ఉంటే వివరాలు నమోదు చేసుకుని పుస్తకాలు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో పుస్తకాలు ఇవ్వడం, తీసుకోవడం సమస్యగా మారింది. గ్రంథాలయంలో చదువుకొని తిరిగి వచ్చేటప్పుడు అక్కడే పెట్టి రావాల్సి వస్తోంది. పుస్తకాల నమోదు, కొత్తగా కొనుగోళ్లు, రికార్డుల నిర్వహణ తదితర పనులను కళాశాల అధ్యాపకులు, సహాయక సిబ్బందితో తాత్కాలికంగా చేయిస్తున్నారు.

ఖాళీ పెన్ను.. కారాదు పెను శాపం

తిరుపతి ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో జరిగిన బాలోత్సవంలో ప్లాస్టిక్ ఫ్రీ తిరుపతి సభ్యుడు శివాజీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు పేపర్ అట్టతో తయారు చేసిన ప్లాస్టిక్ పెన్నుల డ్రాప్ బాక్సులు అందజేశారు. వాటిని ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి పాఠశాలలో వందల సంఖ్యలో ఖాళీ అయిన ప్లాస్టిక్ పెన్నులను భూమిలో వేస్తుండటంతో పర్యావరణం కలుషితమవుతోందని, ఖాళీ అయిన ప్లాస్టిక్ పెన్నులను డ్రాప్ బాక్సుల్లో వేయడం కారణంగా కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. -ఈనాడు, తిరుపతి

వైభవంగా అమ్మవారి బ్రహ్మోత్సవాల నిర్వహణ

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని జేఈవో వీరబ్రహ్మం అన్నారు. శనివారం స్థానిక పరిపాలనా భవనంలో తితిదే అధికారులతో బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. **తిరుచానూరు, న్యూస్‌టుడే:** శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో వివిధ శాఖల సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు నిర్వహించనున్నట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. తిరుచానూరులో బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.

ప్రజాధనం కుండీల పాలు

తిరుపతి లీలామహల్ నుంచి కరకంబాడికి వెళ్లే మార్గంలో చెన్నారు గుంట చెరువు వద్ద ముళ్లచెట్లలో మొక్కల కుండీలు నిరుపయోగంగా కనిపిస్తున్నాయి. వైకాపా ప్రభుత్వంలో కుండీలను వందల సంఖ్యలో తయారు చేయించారు. కొన్నింటిని ఖాళీ ప్రదేశాల్లో, రహదారుల పక్కన ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. చాలా కుండీలు ఇలా వదిలేశారు. కొన్ని పగిలిపోయాయి. ప్రజాధనం వృథా అయ్యింది. -ఈనాడు, తిరుపతి

డంపింగ్‌యార్డు కాదు.. రహదారే

మంగళం ఆర్టీవో కార్యాలయం కూడలి నుంచి రేణిగుంటకు వెళ్లే మార్గంలో రహదారి పక్కన డంపింగ్ యార్డును తలపిస్తూ చెత్తాచెదారం వేస్తున్నారు. వ్యర్థాల కారణంగా ముక్కుపుటాలు అదిరేలా దుర్వాసన వస్తుండటంతో ఇటువైపుగా వెళ్లే వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -ఈనాడు, తిరుపతి

తిరుమలనగర్‌లో అంధకారం

గాంధీపురం పంచాయతీ తిరుమలనగర్ 3వ క్రాస్‌లో వీధి దీపాలు వెలగకపోవడంతో అంధకారం అలుముకుంది. ఐదు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదు. ఇళ్ల మధ్యన ఉన్న ఖాళీ స్థలాల్లో ముళ్లచెట్లు, పిచ్చిమొక్కలు ఎక్కువగా ఉన్నాయి. వీటిలో నుంచి విషసర్పాలు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. -న్యూస్‌టుడే, తిరుపతి గ్రామీణం

విజేతలతో రత్నం కిశోర్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు

బహుమతులు పొందిన విద్యార్థులతో నారాయణ ఒలింపియాడ్ ఉపాధ్యాయులు

పోటీ పరీక్షలతోనే విజ్ఞానం మెరుగు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్ననాటి నుంచే పోటీ పరీక్షలపై శ్రద్ధ చూపాలని, తద్వారా వారిలో జ్ఞాపకశక్తి పెరిగి ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశాలు ఉంటాయని రత్నం కిశోర్స్ హైస్కూల్ ప్రిన్సిపల్ టి.పురుషోత్తమ రెడ్డి, నారాయణ ఒలింపియాడ్ స్కూల్ హెచ్‌ఎం ఎ.మధు చంద్రుడు పేర్కొన్నారు. శనివారం ఈ రెండు పాఠశాలల్లో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు జరిగాయి. రత్నం కిశోర్స్ పాఠశాలలో ప్రతిభ చూపిన జి.మీతు షాలిని(ప్రథమ), వి.మోక్షిత(ద్వితీయ), ఎస్.పేరణి శ్రేయ(తృతీయ)లకు ప్రిన్సిపల్‌తో కలిసి ఇన్‌ఛార్జి కె.శ్రీలత బహుమతులు అందజేశారు. నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో విజేతలుగా నిలిచిన ఎ.జన్య(ప్రథమ), ఎస్.మోహిత్ సాయి(ద్వితీయ), డి.టీనా ప్రియాంక రాయ్(తృతీయ)లకు అకడమిక్ డీన్లు పి.మురళి, ఎ.విజయ్, ఉపాధ్యాయిని గాయత్రి బహుమతులు అందజేశారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

పాకాల, న్యూస్‌టుడే: విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ఆధునిక నైపుణ్యాలు మెరుగుపరుచుకుంటే పోటీ ప్రపంచంలో రాణించవచ్చని కుప్పం ద్రవిడ వర్సిటీ మాజీ రిజిస్ట్రారు ఆచార్య రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్వీ రమేష్‌కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన డిగ్రీ మొదటి ఏడాది విద్యార్థుల 'దీక్షారంభం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు పేటెంట్ కల్పించాలి

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: నాయీబ్రాహ్మణ కుల వృత్తిని దోచుకుంటున్న కార్పొరేట్ సంస్థలను తరిమికొట్టాలని, నాయీబ్రాహ్మణులకు పేటెంట్ కల్పించాలని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఆవులపాటి బుజ్జిబాబు విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

విదేశీ పర్యటనకు కమిషనర్

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య స్పెయిన్ దేశ పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 7 తర్వాత ఆమె తిరిగి తిరుపతికి రానున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో అధికారిక పర్యటనకు వెళ్తున్నట్లు చెబుతున్నారు. కమిషనర్‌తో పాటు ప్రస్తుతం ఆమె ఇన్‌ఛార్జి జేసీగా, తుడా ఇన్‌ఛార్జి వీసీగా వ్యవహరిస్తున్నారు. ఆయా పోస్టులకు ప్రత్యామ్నాయ అధికారులకు బాధ్యతలు అప్పగించారు.

పీఎంఏజీవై గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆదర్శ గ్రామాల అభివృద్ధికి(పీఎంఏజీవై) ప్రణాళికలు రూపొందించాలని జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు పేర్కొన్నారు. తిరుపతి గ్రామీణ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పీఎంఏజీవై పథకానికి ఎంపికైన 19 మండలాల సిబ్బందితో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించే అంశంపై సమీక్షించారు. జిల్లాలోని పలు పంచాయతీల్లో 50 శాతంపైన ఎస్సీ జనాభా ఉన్న 52 గ్రామాలు 2025-26 పీఎంఏజీవై పథకానికి ఎంపికయ్యాయని తెలిపారు.

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు

ఎస్వీయూ రెక్టార్‌గా అప్పారావు

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ నూతన రెక్టార్‌గా ఆచార్య అప్పారావును నియమిస్తూ వీసీ నరసింగరావు శనివారం నియామక పత్రం అందజేశారు. రెక్టార్ కార్యాలయంలో అప్పారావు బాధ్యతలు స్వీకరించారు.

స్విమ్స్‌లో అవినీతికి తావివ్వొద్దు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్‌లో అవినీతికి తావులేకుండా సేవలు అందించాలని సంచాలకులు డాక్టర్ ఆర్వీ కుమార్ పేర్కొన్నారు. శనివారం శ్రీపద్మావతి ఆడిటోరియంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్‌లో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. స్విమ్స్‌కు వచ్చే రోగులు, వారి సహాయకుల వద్ద ఎలాంటి అవినీతికి పాల్పడవద్దని సూచించారు. విజిలెన్స్ అధికారి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసనంద సరస్వతి స్వామిపై ఫిర్యాదు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసనంద సరస్వతి స్వామి తితిదే నుంచి వీఐపీ బ్రేక్ దర్శనం, ఇతర సేవా టికెట్లు పొంది.. వాటిని వనం శ్రీనివాస్ అనే వ్యక్తి ద్వారా దళారులను ఆశ్రయించి అధిక మొత్తంలో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలంగాణకు చెందిన శివకామేశ్వరి శక్తిపీఠం శివానంద స్వామి శనివారం తితిదే పరిపాలనా భవనంలో ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌కు ఫిర్యాదు చేశారు.

శతాధిక వృద్ధురాలి మృతి

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: తిరుపతి అర్బన్ మండలం మంగళం సమీపంలోని తిరుమలనగర్‌కు చెందిన శతాధిక వృద్ధురాలు, ఈశానేశ్వర శివాలయం వ్యవస్థాపకురాలు కేతారి నరసమ్మ(103) శనివారం మృతి చెందారు. సొంత నిధులతో శివాలయాన్ని నిర్మించిన దాతగా, ధర్మకర్తగా ఈ ప్రాంత వాసులకు సుపరిచితురాలు.

గరుడ వారధిపై ప్రమాదాల కట్టడికి చర్యలు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: గరుడ వారధి వంతెనలో ప్రమాదాల కట్టడికి చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. శనివారం ఇంజినీరింగ్ అధికారులు, పోలీసులతో కలిసి లక్ష్మీపురం కూడలి వంతెనను పరిశీలించారు. ఇక్కడే ఎందుకు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి సూచనలు చేశారు. అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, డీఎస్పీలు భక్తవత్సలం, రామకృష్ణాచారి, సీఐ సంజీవకుమార్ పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డులను పరిశీలిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

ప్రతిభావంతులకు పురస్కారాలు

పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 18 మంది విద్యార్థులు, పోలీసు సిబ్బంది పిల్లలు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు, బహుమతులను ఎస్పీ అందజేశారు. అదనపు ఎస్పీ నాగభూషణరావు, డీఎస్పీలు శ్రీలత, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

● **ఆత్మీయ వీడ్కోలు:** ఆర్ఎస్ఐ టీవీ రామకృష్ణ, తిరుమల ఏఎస్ఐ వై.విజయబాబు ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా పోలీసు అతిథిగృహంలో వారిని ఎస్పీ ఘనంగా సన్మానించారు.

త్వరలో ఆక్రమణల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ముత్యాలరెడ్డిపల్లె తితిదే క్వార్టర్స్‌లో కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి ప్రహరీ నిర్మించడంతో 'ఈనాడు'లో శనివారం 'రాత్రికి రాత్రే.. కాలువ కబ్జా' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన కమిషనర్ మౌర్య విచారణ జరిపించారు. కాలువ మొత్తం సర్వే జరిపి రెండు, మూడు రోజుల్లో ఆక్రమణలను తొలగించనున్నట్లు ప్రణాళిక విభాగం అధికారులు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: ఏపీ ఫారెస్ట్ అసోసియేషన్ తిరుపతి విభాగం అధ్యక్షుడిగా బి.రవినాయక్ ఎన్నికయ్యారు. ఏపీ ఫారెస్ట్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం కపిలతీర్థం సమీపంలోని ఫారెస్ట్ కార్యాలయంలో జరిగాయి. ప్రధాన కార్యదర్శిగా సి.ఆనంద్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా టి.గణేష్, కోశాధికారిగా ఆర్.భాగ్యరాజు, ఉపాధ్యక్షురాలిగా ఎం.సునీత, సంయుక్త కార్యదర్శిగా ఎస్.శ్రీకాంత్, కార్యనిర్వాహక కార్యదర్శిగా రమాదేవి ఎన్నికయ్యారు.

రవినాయక్

పింఛను అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు, కూటమి నాయకులు

తిరుమలలో పింఛన్ల పంపిణీ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. స్థానిక బాలాజీనగర్‌లో ఇంటింటికి తిరిగి అర్హులకు అందజేశారు. కొందరు తమకు పింఛన్లు రాలేదని, కాలనీలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

శుభస్వీకరణ



మా ఇంటిదైవం శ్రీ యుండ్లూరి వెంకటరామయ్యగారు 23-10-2025 వ తేదీ గురువారం స్వర్గస్థులైనారు. తదుపరి వారి కర్మక్రియలు: 02-11-2025 వ తేది ఆదివారం ఉదయం: 9.00 గం॥లకు లక్ష్మీపురం సర్కిల్, హోటల్ రామాకాంత్ నందు జరుగును.

కీ॥శే॥ యుండ్లూరి వెంకటరామయ్యగారు, బైరాగిపట్టెడ, తిరుపతి

మనుమడు: డా॥ సందీప్ Radiologist, జీవన్ స్కాన్స్, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 94401 59529

15వ వర్ధంతి



మంచికి మారుపేరుగా నిలిచి అందరి మన్ననలు పొంది ఆప్యాయత, అనురాగాలు పంచి మా శ్రేయస్సు కొరకు నిరంతరం శ్రమించి మాకు బంగారు భవిష్యత్తును అందించిన శ్రీ కొల్లె ఆరేళ్ళ కృష్ణయ్య గారు దైవ సన్నిధి చేరి 15 ఏండ్లు గడిచినా మీ మధురస్మృతులను మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ కొల్లె ఆరేళ్ళ క్రిష్ణయ్య గారు
అధినేత, S.K. గ్రూప్ ఆఫ్ హోటల్స్, తిరుమల, తిరుపతి
తిరుపతి గాంధీ భవన్ ట్రస్ట్ మెంబర్
జననం: 22.03.1940 - మరణం: 02.11.2010

భార్య: శ్రీమతి కె.నాగరత్నమ్మ
కుమారుడు: కొల్లె ఆరేళ్ళ రెడ్డికుమార్ మరియు కుటుంబ సభ్యులు

శ్రీ కృష్ణ స్వీట్స్ & బేకరీ, తిరుపతి

గమనిక: వర్ధంతి సందర్భంగా లక్ష్మీపురం సర్కిల్‌లోని అన్నపూర్ణేశ్వరి గుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా

తిరుమల బ్రాంచ్, మేదరమిట్ట, తిరుమల, తిరుపతి జిల్లా, ఆం.ప్ర-517504

వాహనము ఇ-వేలము సంక్షిప్త ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా బ్యాంకు ద్వారా జప్తు చేయబడిన/స్వాధీనం చేసుకోబడిన హైపోథెకేటెడ్ మోటారు వాహనాన్ని పార్టీల మధ్య కుదిరిన హైపోథెకేషన్/లోన్ ఒప్పందం కింద ఉన్న అధికారాలను ఉపయోగించి బ్యాంక్ స్వాధీనం చేసుకుందని/జప్తు చేసిందని, మరియు ఈ వాహనం క్రింద పేర్కొన్న ఖాతా/ల నుండి బకాయిలను తిరిగి పొందేందుకు "ఉన్నది ఉన్నట్లు", "ఏది ఉన్నదో అది", మరియు "ఏదైతే ఉన్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఈ ద్వారా నోటీసు ఇవ్వబడింది. రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/వాహనం/మొత్తం బకాయిలు/రిజర్వ్ ధర/ఇ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపు మొత్తం వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.

ఋణగ్రహీత/లు/ హామీదారులు పేరు & చిరునామా	శ్రీ కె.వెంకటేశం, # MBC 34, టిటిడి దేవస్థానములు, తిరుమల, ఆం.ప్ర.-517504 ఖాతా నెం.81180600000977 CIF ID: JP3062969
మొత్తం బకాయిలు	తేది.26-10-2025 నాటికి రూ.5,51,940.26 పై.
వాహనం రకం & మోడల్ ఆర్‌టిఓ రిజిస్టర్డ్ నెం.	MOTOR CAR (Hatchback) RENAULT KIGER RXT MT 1.0 ECE Make: 08/2021 Reg. No: AP39KZ3373 Chasis: MEEHBC004M8026686 Engine No: B4DA417E099523 Fuel: Petrol Colour: MAHOGANY BROWN Odometer Reading: 47,968 KMs
ఇ-వేలం తేది, సమయం, ప్రారంభ సమయం, ముగింపు సమయం	తేది.18-11-2025 మధ్యాహ్నం గం.02.00 నుండి సాయంత్రం గం.05.00 వరకు
బిడ్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయం	తేది.18-11-2025, ఉదయం గం.11.00 లలోపు
రిజర్వు ధర	రూ.4,65,000/-
ధరావతు (ఇఎమ్‌డి)	రూ.46,500/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇఎమ్‌డి డిపాజిట్ ఖాతా నెం.: ఐఎఫ్‌యస్‌సి కోడ్ : బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ :	A/c # 81180015181869 IFSC: BARB0VJTIM Medaramitta, Tirumala Branch
వాహనం / చరాస్తి తనిఖీ తేదీ & సమయం	ది.03-11-2025 ఉదయం గం.10.30 ని.ల నుండి ది.17-11-2025 సాయంత్రం గం.04.30 గం.ల వరకు
వాహనం / చరాస్తి పార్కింగ్ ప్రదేశం:	పార్క్ చేయబడిన పార్కింగ్ యార్డ్ : బ్రైట్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ప్లాటు నెం.480, రోడ్ నెంబర్ యస్ఎ గోపాల్‌నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, మొబైల్: 9989894455

గమనిక: వాహనం పార్కింగ్ యార్డ్ నుండి విడుదలయ్యే తేదీ వరకు వాహన పార్కింగ్ ఛార్జీలు మరియు ఆర్‌టిఓ సంబంధిత ఛార్జీలు బిడ్డర్ భరించాలి.

పైన పేర్కొన్న క్రమ సంఖ్య కోసం బ్యాంక్‌నెట్ ఆస్తి ID & వేలం ID వివరాలు కింద ఇవ్వబడ్డాయి:

క్రమ సంఖ్య	BAANKNET Property ID	Auction ID
1	BARB0JP3062969	

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://baanknet.com వెబ్‌సైట్ లింక్‌ను చూడండి/సందర్శించండి. బిడ్డింగ్‌లో పాల్గొనేవారు శ్రీ కె వెంకటేశ్వర్లు గారిని మొబైల్: 9943432652లో సంప్రదించగలరు.

తేది: 29-10-2025
ప్రదేశం: తిరుపతి

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

శ్రీకాళహస్తి
• శ్రీకాళహస్తి • సత్యవేడు

తిరుచ్చిపై శ్రీరామచంద్రమూర్తి

శ్రీరామచంద్రమూర్తికి తిరుచ్చి ఉత్సవం

నారాయణవనం, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తిక తెప్పోత్సవాలలో భాగంగా శ్రీరామచంద్రమూర్తికి తిరుచ్చి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి పూజలు చేశారు. సాయంత్రం శ్రీ సీతా, లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చివాహనంపై ఊరేగించారు. తెప్పోత్సవాన్ని రద్దు చేశారు. ఆదివారం యథావిధిగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

శనిభగవానుడికి విశేష అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీశనిభగవానుడికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం అర్చకులు, వేదపండితుల నేతృత్వంలో సంకల్ప పూజలు చేశారు. తిలతైలంతో పాటు వివిధ పూజా ద్రవ్యాలతో నిర్వహించిన అభిషేకాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భావితరాలకు ఆరోగ్యాన్ని అందిద్దాం

మొక్కలు నాటుతున్న జనసేన నాయకులు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం, సంరక్షించడం అలవాటు చేసుకుని భావితరాలకు ఆరోగ్యాన్ని అందించాలని జనసేన నాయకులు కోరారు. శనివారం తొట్టంబేడు మండలంలోని కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆశయంలో భాగంగా 'మన పర్యావరణం మన బాధ్యత' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, ప్రదీప్‌కుమార్, నవీన్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జయజయహే మహిషాసురమర్దిని

మహిషాసుర సంహారం నృత్య రూపకం

కార్తిక మాస సాంస్కృతికోత్సవాల్లో భాగంగా కళాకారులు ప్రదర్శించిన మహిషాసుర సంహారం నృత్యరూపకం ఆహుతులను కట్టుకుంది. నాట్య ప్రదర్శనలో భాగంగా శనివారం నవదుర్గా స్వరూపిణిగా అమ్మవారి వైభవాన్ని చూసి సభికులు మంత్రముగ్ధులయ్యారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

నాణ్యతకు తిలోదకాలు.. నెలలకే కందకాలు

☛ నిత్యం ప్రమాదాలు ☛ రేణిగుంట- కడప జాతీయ రహదారి దుస్థితి

▸ రైల్వే వంతెనపై కనిపిస్తున్న ఇనుప చువ్వలు

▸ చెంగారెడ్డిపల్లి సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంత

రేణిగుంట, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనం రేణిగుంట-కడప రహదారి పనులు. రోడ్డుపై గుంతలను పూడ్చేందుకు సుమారు ఆరు లక్షల నిధులను మంజూరు చేశారు. చేసిన పనులు 11 నెలలకే అధ్వానంగా మారాయి.

నిత్యం ఇబ్బందులు.. రేణిగుంట మండలంలో పలు జాతీయ రహదారులు ఉన్నాయి. ఇందులో నిత్యం రద్దీగా ఉన్న వాటిల్లో కడప మార్గం ఒకటి. ఈ రహదారితో రేణిగుంట మండలంలో పలు రహదారులు కలవడంతో వాహనాల రద్దీ రెట్టింపు అవుతుంది. ఈ రోడ్డును విస్తరణ చేయాల్సి ఉన్నా ఆ దిశగా పనులు చేపట్టడం లేదు. రోడ్డు సర్వే జరిగి మార్కింగ్ చేసి వెళ్లారే తప్ప ఇంత వరకు కనీసం అధికారులు ఇటువైపు చూడలేదు. పైగా ఈ మార్గంలో ఏర్పడిన గుంతలు ప్రస్తుతం ప్రమాదంగా మారాయి.

ఆదమరిస్తే ఆస్పత్రికే.. మండలంలోని చెక్‌పోస్ట్ కూడలి నుంచి చెంగారెడ్డిపల్లి, కరకంబాడి, మామండూరు మీదగా కడప రహదారిని ఏర్పాటు చేశారు. దీంతో సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్డు తప్ప విస్తరించలేదు. రేణిగుంట కూడలి నుంచి కుక్కలదొడ్డి వరకు సుమారు 20 కిలోమీటర్లు పొడవునా ఈ మార్గంలో ప్రమాదకరమైన మలుపులు, కనిపించని గుంతలు చోదకుల పాలిట మృత్యు కుహరాలుగా మారాయి. ప్రధానంగా రేణిగుంట కూడలి దాటిన వెంటనే ఉన్న రైల్వే వంతెనపై ఏర్పడిన గుంతలో వంతెన ఇనుప కమ్మీలు కనిపిస్తున్నాయి. ఇక్కడ ద్విచక్ర వాహనం, ఆటో వంటివి దిగితే అక్కడికక్కడే టైర్ పేలిపోతుంది. పాతరేణిగుంట నుంచి కరకంబాడి వరకు ఉన్న కొంత దూరంలో అడుగుకొక గుంత ఏర్పడి ప్రమాదంగా మారాయి. ఇటీవల ఒక రైల్వే ఉద్యోగి ద్విచక్ర వాహనంలో వస్తూ పడి ఆసుపత్రి పాలయ్యాడు. మరో రైతు ద్విచక్ర వాహనంలో వస్తూ పడి కాలు విరిగింది.

ఏడాది కాకుండానే .. సరిగ్గా గత ఏడాది డిసెంబరులో రోడ్డు దారుణంగా ఉందని ఈనాడులో కథనాలు ప్రచురితం కావడంతో జాతీయ రహదారుల అధికారులు స్పందించారు. సుమారు ఆరు లక్షలతో గుంతలకు మరమ్మతులు చేపట్టారు. కొంత రోడ్డు పనులు చేశారు. ఈపనుల్లో నాణ్యత లేక పోవడంతో కొన్ని నెలలకే గుంతలు పడ్డాయి. ప్రస్తుతం ఈ గుంతలతో ప్రమాదాలకు గురవుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రస్తుతం ఇక్కడ జాతీయ రహదారి అధికారులను వివరణ కోరగా ఈ సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని కదూరు-సత్యవేడు మార్గంలో యానాదివెట్టు వద్ద రహదారి నిర్మాణం అసంపూర్తిగా నిలిచింది. సీసీరోడ్డును ఏక వరుసగా ఒకవైపు వేసి వదిలేశారు. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. **- రమేష్, రాచర్ల**

సమాధానం: నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని గుత్తేదారుడిని ఆదేశించాం. **- దుర్గేష్, ఏఈ, ఆర్‌అండ్‌బీ**

నాగలాపుపురం, న్యూస్‌టుడే: సమస్య: వీకేఎం వీధిలోని తాగునీటి కుళాయిలకు బిరడాలు లేక పోవడంతో నీరు వృథా అవుతోంది. దెబ్బతిన్న కుళాయిలకు బిరడాలను ఏర్పాటు చేయాలి. **- రవికుమార్, నాగలాపురం**

సమాధానం: వారం రోజుల్లో కుళాయిలకు మరమ్మతులు చేయిస్తాం. **- చిన్నదురైసుధ, సర్పంచి, నాగలాపురం**

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని అల్లప్పగుంటలో పలు వీధుల్లో తాగునీటి కళాయిలు లీకేజీ కారణంగా ఇళ్ల వద్ద అధ్వానంగా మారుతోంది. **- కృష్ణయాదవ్**

సమాధానం: తాగునీటి కుళాయిలు లీకేజీ కాకుండా రెండు మూడు రోజుల్లో మరమ్మతులు చేయిస్తాం.

- మునస్వామి, సర్పంచి

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని తుంబూరు ఎస్టీ కాలనీలో మురుగు కాలువల నిర్వహణ అధ్వానంగా మారింది. దీంతో నివాసాలవద్దే నిలిచిపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. **- శ్రీనివాసులు**

సమాధానం: కాలువలను శుభ్రం చేసి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **- అరుణ, ఎంపీడీవో**

షిఫ్ట్ ఆపరేటర్ కుటుంబానికి పరామర్శ

బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

బీఎన్‌కండ్రిగ న్యూస్‌టుడే: మండలంలోని నీర్పాకోటలో షిఫ్ట్ ఆపరేటర్‌గా పని చేస్తున్న సాంబయ్య శుక్రవారం విద్యుదాఘాతంతో మరణించారు. ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. విద్యుత్ శాఖ సీఎండీ శివశంకర్‌తో మాట్లాడి మృతుడి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

యూరియా కార్డుల పంపిణీలో జాప్యం

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని మేర్లపాక సచివాలయ పరిధిలో యూరియా కార్డులు పంపిణీ చేయక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్డులు కలిగిన వారికి మాత్రమే ఎరువులు అందుతుండటంతో రైతులు ఆందోళనలో పడ్డారు. దిక్కుతోచని స్థితిలో తమిళనాడు ప్రాంతం నుంచి అవసరమైన ఎరువులను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి యూరియా కార్డుల గురించి అవగాహన కల్పించడమే కాకుండా సకాలంలో పంపిణీ చేయాలని కోరారు.

ఇస్రో ఛైర్మన్ నారాయణన్‌తో ఆలయ అధికారులు

ఉపగ్రహం విజయవంతానికి పూజలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జీఎస్‌ఎల్‌వీ ఎఫ్16 ప్రయోగం పరిపూర్ణంగా విజయవంతం కావాలని ఇస్రో అధికారులు పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ నారాయణన్ శనివారం అధికారులు, శాస్త్రవేత్తలతో కలసి వాయులింగేశ్వరున్ని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ఘనంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయం తరపున తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు గుర్రప్పశెట్టి, ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం, ఏపీఆర్‌వోలు రవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎస్టీలకు ఆధార్ నమోదు కేంద్రం

రేణిగుంట: స్థానిక సచివాలయం ఒకటిలో నవంబరు 5వ తేదీన ఎస్టీలకు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రవిచంద్ర తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు పీఎంయూ గిరిజన సంక్షేమ శాఖ, తిరుపతి ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. దీన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

మాట్లాడుతున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: లాన్ టెన్నిస్ పోటీల్లో జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. పట్టణంలోని విక్రం టెన్నిస్ అకాడమీలో శనివారం రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ క్రీడాకారుల ఎంపిక పోటీలు జరిగాయి. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని మరింత పెంచే దిశగా క్రీడాకారులు సత్తా చాటాలని కోరారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అండర్-14, 17, 19 విభాగాల్లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని ఒక్కో జిల్లా నుంచి 30 మంది వంతున 13 జిల్లాల నుంచి 390 మంది క్రీడాకారులు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెలలో దిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి భానుమూర్తి తెలిపారు. కార్యక్రమంలో రిపబ్లిక్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బి.జె.ప్రసాద్, మన్మథరావు, విక్రం అకాడమీ ఛైర్మన్ ప్రవీణ్, తెదేపా నేతలు విజయకుమార్, చెంచయ్యనాయుడు, రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్‌కుమార్, భార్గవి తదితరులు పాల్గొన్నారు. ● రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లోని త్రోబాల్‌ను జాతీయ స్థాయి క్రీడగా గుర్తించి నిర్వహణకు అనుమతించాలని వ్యాయామ ఉపాధ్యాయులు విన్నవించారు. రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ క్రీడాకారుల ఎంపిక పోటీల కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన శాప్ ఛైర్మన్ రవినాయుడును శనివారం కలసి వినతి పత్రాన్ని అందజేశారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

శ్రీకాళహస్తిగ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: తితిదేకు అనుబంధంగా శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తిక శుక్ల ఏకాదశిని పురస్కరించుకుని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని స్థానికులతో పాటు బయట ప్రాంతాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని వైకుంఠనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దాతలు అన్నదానం చేశారు.

దుమ్ము రేగుతుంది

సత్యవేడు, న్యూస్‌టుడే: సత్యవేడు, నాగలాపురం మండలాల నుంచి శ్రీసిటీకి వెళ్లే రహదారిపై ప్రయాణం నరక ప్రాయంగా మారుతోంది. మండలంలోని చమర్తికండ్రిగ వద్ద క్వారీల నుంచి అధిక లోడుతో టిప్పర్లు తిరగడంతో రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో ద్విచక్ర వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై ట్యాంకర్లు ద్వారా నీళ్లు చల్లితే కొంత వరకైనా దుమ్మును అదుపు చేయవచ్చని వాహనదారులు కోరుతున్నారు.

ఈ దారిలో వెళ్లేదెలా?

మండలంలోని అంబాక్కం పంచాయతీ పేరడం గ్రామంలోని పలు వీధులు పిచ్చిమొక్కలు, మురుగుతో అధ్వానంగా మారాయి. డ్రైనేజీ కాలువలు లేక పోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగు రోడ్లపైకి చేరుతోంది. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, సత్యవేడు

రైతులకు తప్పని సంకటం

ఇటీవల కురిసిన ఎడతెరిపిలేని వర్షాలతో తొట్టంబేడు వ్యవసాయ శాఖ కార్యాలయం వరదనీటితో మడుగును తలపిస్తోంది. నిల్వచేరిన వర్షపునీరు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో కార్యాలయానికి వచ్చే రైతులకు తిప్పలు తప్పలేదు. అడుగు వేయలేని దుస్థితి. అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. - న్యూస్‌టుడే, తొట్టంబేడు

రోజంతా ఉల్లాసమే

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా అమలుచేస్తున్న 'నో బ్యాగ్ డే'ని పురష్కరించుకొని మండలంలోని దిగువసాంబయ్యపాళెం ఫౌండేషన్ పాఠశాల విద్యార్థులు రోజంతా ఉల్లాసంగా గడిపారు. నెల చివరి శనివారం సందర్భంగా విద్యార్థులు పుస్తకాలు లేకుండా పాఠశాలకు వచ్చారు. రోజంతా అభినయ గేయాలు చెప్పడం, ఆటలు, పాటలు, బొమ్మలతో ఉపాధ్యాయుడు బాలసుబ్రహ్మణ్యం చెప్పే వివిధ మెలకువలను శ్రద్ధగా నేర్చుకున్నారు. - న్యూస్‌టుడే, తొట్టంబేడు

పక్కకు జరిగితే ప్రమాదం

ఏర్పేడు మండలంలోని చింతలపాళెం సమీపంలో పల్లం-బీవీపురం ప్రధాన రహదారిపై ప్రమాదకరమైన గుంత ఏర్పడటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి ఎస్ఎస్ కెనాల్ కల్వర్టు వద్ద రోడ్డు నీటి ప్రవాహానికి కోతకు గురైంది. ప్రతి ఏటా వర్షా కాలంలో ఈ సమస్య తలెత్తడంతో గ్రామీణులు ప్రమాదానికి గురవుతున్నారు. - న్యూస్‌టుడే, ఏర్పేడు

పనులు చేసి ఆదుకోండి

రేణిగుంట పంచాయతీలోని జ్యోతినగర్ చివరి వీధి అధ్వానంగా మారింది. సిమెంటు రోడ్డుగా పనులు ప్రారంభించి వదిలేశారు. ప్రస్తుతం చిన్నపాటి చినుకు పడినా అడుగు తీసి అడుగు వేయలేని స్థితి. వెంటనే ఇక్కడ మిగిలిన సగభాగం రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రేణిగుంట

చిత్రాలు మేటి.. ప్రతిభను చాటి

విజేతలతో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలకు ఆనవాళ్లుగా వస్తున్న పండుగల ప్రాభవాన్ని అద్భుతమైన చిత్రాలతో చక్కటి రూపును ఇచ్చారు పట్టణంలోని బాబుఅగ్రహారం పురపాలక సంఘ ఉన్నత పాఠశాల విద్యార్థులు. 'ఈనాడు-ఈటీవీ' నేతృత్వంలో 'మీకు ఇష్టమైన పండుగలు' అంశానికి సంబంధించి పాఠశాల ఆవరణలో శనివారం చిత్రలేఖన పోటీలు జరిగాయి. పాఠశాలకు చెందిన మహ్మద్ సుఫియాన్, హర్షవర్ధన్, మునిగణేష్‌లు తమదైన నైపుణ్యంతో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుక్మాందరెడ్డి, వెంకటాద్రి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.


చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ముక్కంటి సేవలో కేంద్ర సహాయ మంత్రి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ సహాయ మంత్రి కృష్ణకుమార్ విష్ణోయ్ వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చారు. కుటుంబ సభ్యులతో వచ్చిన వీరికి శనివారం ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనానంతరం ఆలయం తరపున తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

సహాయ మంత్రి కృష్ణకుమార్ విష్ణోయ్‌కు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న ఆలయ అధికారులు

స్పందనకు వందనం

కాలువలు శుభ్రం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని పిచ్చాటూరు రోడ్డులో మురుగునీటి కాల్వల్లో పేరుకు పోయిన వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. ఇక్కడి దుర్గంధంపై 'మేమున్నాం మీకు తోడుగా'లో అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కమిషనర్ భవానీప్రసాద్ స్పందించి పరిష్కరించారు.

పిచ్చిమొక్కల తొలగింపు

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని రాజుగుంట గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలు తొలగించారు. పిచ్చి మొక్కల కారణంగా విష పురుగులతో అవస్థలు పడుతున్నారని శనివారం 'ఈనాడు'లో 'మేమున్నాం..మీకుతోడుగా'లో ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి శిరీషా చర్యలు చేపట్టారు.

ఆలయ స్వచ్ఛతకు శ్రమిద్దాం

శ్రీకాళహస్తి: ఆలయాలను దర్శించుకోవడం కాకుండా శ్రమదానంతో శుభ్రం చేసేందుకు సిద్ధమైంది యువతరం సేవా సమితి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో భక్తకన్నప్ప కొండకు వెళ్లే మార్గం, అక్కడి పరిసరాలు ఎంతో అధ్వానంగా వ్యర్థాలతో గుట్టలుగా మారిపోయాయి. ఇక్కడి ప్రదేశాన్ని స్వచ్ఛందంగా శుభ్రం చేయాలని యువతరం సేవా సమితి సభ్యులందరూ సిద్ధమయ్యారు. ఆదివారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ముక్కంటి ఆలయ సహకారంతో పాటు స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తి కలిగిన వారు ఎవరైనా ఇందులో భాగస్వాములు కావచ్చునని సమితి సభ్యులు తెలిపారు.

పీఎంఏజీవై గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక

తిరుపతి(గ్రామీణం): ప్రధానమంత్రి ఆదర్శ గ్రామాల అభివృద్ధికి(పీఎంఏజీవై) ప్రణాళికలు రూపొందించాలని జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు పేర్కొన్నారు. తిరుపతి గ్రామీణ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పీఎంఏజీవై పథకానికి ఎంపికైన 19 మండలాల సిబ్బందితో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించే అంశంపై సమీక్షించారు. జిల్లాలోని పలు పంచాయతీల్లో 50 శాతంపైన ఎస్సీ జనాభా ఉన్న 52 గ్రామాలు 2025-26 పీఎంఏజీవై పథకానికి ఎంపికయ్యాయని తెలిపారు.

ఎస్వీయూ రెక్టార్‌గా అప్పారావు

తిరుపతి(ఎస్వీయూ): శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ నూతన రెక్టార్‌గా ఆచార్య అప్పారావును నియమిస్తూ వీసీ నరసింగరావు శనివారం నియామక పత్రం అందజేశారు. రెక్టార్ కార్యాలయంలో అప్పారావు బాధ్యతలు స్వీకరించారు.

'దండుకున్న డబ్బు తిరిగివ్వాలి'

ధర్నా చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ తదితరులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాజీవ్ నగర్‌లో పేదల కోసం కాంగ్రెస్ పార్టీ ఇళ్ల పట్టాలిస్తే వైకాపా వాళ్లు అడ్డగోలుగా అమ్ముకున్నారని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ ధ్వజమెత్తారు. పార్టీ శ్రేణులతో కలసి అక్కడి పేదలకు న్యాయం చేయాలని శనివారం ధర్నా నిర్వహించారు. 2007లో వంద ఎకరాల భూములు సిద్ధం చేసి ఆరు వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక ఇక్కడి స్థలాలను యథేచ్ఛగా అమ్ముకుని సొమ్ము చేసుకున్నట్లు వివరించారు. వైకాపా హయాంలో భారీగా ఇక్కడ స్థలాలు క్రయ, విక్రయాలు జరిగాయన్న ఆరోపణలు ఉన్నాయని, దండుకున్న డబ్బులను అక్రమార్కుల నుంచి తిరిగి రాబట్టాలని డిమాండ్ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 300 కట్టడాలను కూల్చేశారన్నారు. నియోజకవర్గంలో 20 వేల ఎకరాల పరిధిలో భూముల ఆక్రమణలు జరిగాయని, వీటిపై ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలన్నారు. ముక్కంటి ఆలయంలో రోజుకు రూ.10 లక్షల మేర అవినీతి జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ బత్తెయ్యనాయుడు, నేతలు నరేంద్రనాయుడు, జనార్దన్‌రెడ్డి, రవికుమార్, సమీవుల్లా, పెద్దకృష్ణయ్య, వినోద్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

రేణిగుంట, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పిల్లపాలెం సమీపంలో స్వర్ణముఖి నదీ తీరాన అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. దీంతో దాడులు చేసి మూడు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను తన కార్యాలయ ఆవరణలో ఉంచామన్నారు.

రాష్ట్ర కార్యవర్గంలో చోటు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన జయశ్యాంకు వైకాపా రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించింది. యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్ఠానం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వైకాపా నేతలు పలువురు అభినందనలు తెలిపారు.

इंडियन बैंक | Indian Bank | ఇండియన్ బ్యాంక్
ఇలాహాబాద్ ALLAHABAD
నవాబుపేట బ్రాంచ్, నెల్లూరు
ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర, నవాబుపేట, నెల్లూరు, ఫోన్ నెం.94906 90256

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, నవాబుపేట బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయి మొత్తం రూ.21,47,876/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.01-11-2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.19-11-2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత : శ్రీ పిన్నక సీతారామయ్య, తండ్రి : లేటు పి.వీరాంజనేయులు, ఇంటి నెం.2-89, ప్రసంగులపాడు, కొరిశపాడు మండలం, ప్రకాశం జిల్లా-523183
హామీదారు: శ్రీ కురపాటి ప్రసాద్, తండ్రి: కురపాటి వెంకటయ్య, డి.నెం.3-1117, ఫ్లాటు నెం.జి-1, చిన్నా రెసిడెన్సీ, వెంగమాంబ వీధి, శెట్టిగుంట రోడ్డు, నెల్లూరు-524002

తనఖా ఉంచిన స్థిరాస్తులు

ఎ-షెడ్యూలు : చిత్తూరు జిల్లా, శ్రీ తిరుపతి బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, సత్యవేడు సబ్-జిల్లా, వరదయ్యపాలెం మండలం, మత్తేరిమిట్ట గ్రామ పంచాయితీ, చిలమత్తూరు గ్రామ ఖాతాలో, సర్వే నెంబ.267-3, 267-5, 267-6, 267-7, 268-2, 268-3బి, 268-5, 268-6, 268-7, 268-8, 268-9, 268-10, 268-11, 268-12, 268-13, 268-14, 268-15, 268-23 విస్తీర్ణం ఎ.2.40 సెంట్ల భూమి వ్యవసాయ భూమి నుండి వ్యవసాయేతర భూమిగా మార్పు అనంతరం గౌరవనీయ సబ్-కలెక్టర్, తిరుపతి మరియు మత్తేరిమిట్ట గ్రామ పంచాయితీ లేఅవుట్ ప్లాన్ వైడ్ పిఆర్ నెం.32-2016 క్రింద ప్రొసీడింగ్స్ నెంబ.J/999/2016, J/1000/2016 మరియు J/1001/2016, తేది:30-07-2016 "లుంబిని టౌన్‌షిప్" లేఅవుట్ ప్లాట్ల నందు 855 చ॥గ॥ల ఖాళీస్థలంలో ప్లాట్ నెం.6 ఆస్తి.
హద్దులు: తూర్పు: 40అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.7, పడమర: 40అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: 33అ॥ వెడల్పు రోడ్డు.
ఈ హద్దుల మధ్య 855 చ॥గ॥ల స్థలం, దీనిలో 42 చ॥గ॥ల అవిభాజ్యపు స్థలం అన్ని యూజిమెంటరీ హక్కులతో కలదు.
బి-షెడ్యూల్: పై ఎ-షెడ్యూల్‌లోని మొత్తం స్థలంలో నిర్మితమైన "ఏఎంజి లుంబిని హోమ్స్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, మూడవ అంతస్తు, ఫ్లాట్ నెం.302 విస్తీర్ణం 1110 చ॥అ॥ (కామన్ ఏరియా) ఆర్‌సిసి స్లాబ్ ఫ్లాట్
హద్దులు: తూర్పు: లిఫ్ట్ కొంతమేర మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కామన్ కారిడార్
ఈ హద్దుల మధ్య విస్తీర్ణం 1110 చ॥అ॥ (కామన్ ఏరియాతో కలిపి) ఆర్‌సిసి స్లాబ్ ఫ్లాట్ మరియు స్టిల్ట్ ఫ్లోర్ నెం.302 కి చెంది 98 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అన్ని సౌకర్యాలు మరియు సదుపాయాలు, అన్ని యూజిమెంటరీ హక్కులతో సహా కలదు.
నెల్లూరు యస్ఆర్ఓ. సందలి రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.5297/2018, తేది.17/5/2018 ప్రకారం గల ఐటమ్ కలదు.

రిజర్వు ధర : రూ.27,90,000/- ధరావతు : రూ.2,79,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/-ఆస్థి ఐడి నెం.: IDIB6631704406

ఆస్థి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం : 19-11-2025, ఉదయం గం.11.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు

బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్ లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt. Ltd వారి వెబ్ సైట్ https://baanknet.com ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కోసం ఫోన్ నెంబర్ : 82912 20220 కు కాల్ చెయ్యగలరు. రిజిస్ట్రేషన్ స్టేటస్ కొరకు మరియు EMD స్టేటస్ కొరకు support.BAANKNET@psballiance.com కు E-Mail చెయ్యగలరు.
ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి మరియు ఈ పోర్టల్ కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు-82912 20220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్ సైట్ లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ప్రాపర్టీ ID నెంబర్ ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది.

సంప్రదించవలసిన వ్యక్తి : సంజీబ్ మరియు మొబైల్ నెం. : 96420 56499, అధీకృత అధికారి & బ్రాంచ్ మేనేజర్

తేది : 01.11.2025, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు

(c) eenadu

గూడూరు
•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట



సేవలకు సత్కారం

కోట, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో సేవలు అందించిన కోట తహసీల్దారు జయ జయరావును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్కరించారు. అమరావతిలో శనివారం జరిగిన కార్యక్రమంలో సైక్లోన్ మొంథా ఫైటర్ అవార్డును అందజేశారు.

గూడూరులో నిమ్మ ధరలు
మొదటి రకం: కేజీ రూ. 20 నుంచి రూ. 35 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 20 వరకు

గ్రామ కార్యదర్శి సస్పెన్షన్

బాలాయపల్లి, న్యూస్‌టుడే: కయ్యూరు గ్రామ కార్యదర్శి మోహన్‌రాజును సస్పెండ్ చేస్తూ శనివారం ఆదేశాలొచ్చాయి. వివాహ ధ్రువీకరణ పత్రం ఇవ్వడంలో కార్యదర్శి అవకతవకలకు పాల్పడినట్లు జేసీ‌‌‌‌‌‌కు అందిన ఫిర్యాదుల విచారణలో తేలడంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో కయ్యూరు పంచాయతీకి వెంగమాంబాపురం కార్యదర్శి, నిడిగల్లుకు సిద్ధగుంట కార్యదర్శిని ఇన్‌ఛార్జిగా నియమించినట్లు డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.

రోడ్డు పనుల పరిశీలన

ర.భ. అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పడమర వీధి, పాత ఉపఖజానా కార్యాలయం ఎదురు ర.భ. రోడ్డును శనివారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెదేపా నాయకులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి సీఎస్ఆర్ నిధులతో రోడ్డు శాశ్వతంగా త్వరలో పూర్తి చేస్తామన్నారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, పౌరసమ్మ కమిటీ ఛైర్మన్ ఎన్.సుబ్బారావు, ఆసుపత్రి కమిటీ సభ్యుడు జీవీఆర్ నాయుడు, నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. నాయుడుపేట, న్యూస్‌టుడే: నాయుడుపేట ఎల్.ఏ సాగరంలోని పీసీఎస్ గోదాములో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు అందజేశారు.

చెంగాళమ్మ ఆలయంలో ఇస్రో ఛైర్మన్ పూజలు

ఆలయంలో ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం(ఇస్రో) సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ఆదివారం చేపట్టనున్న ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శనివారం రాత్రి చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యనిర్వహణాధికారి ప్రసన్నలక్ష్మి స్వాగతం పలికారు. ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, షార్ అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

సరకులు అందిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ ప్రమీల, మధురెడ్డి

కోట, న్యూస్‌టుడే: కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని 250 మంది మత్స్యకారులకు శనివారం అధికారులు, తెదేపా నాయకుల చేతుల మీదుగా నిత్యావసర సరకులను అందజేశారు. ప్రమీల, ఎంపీటీసీ సురేష్, మాజీ ఎంపీటీసీ చెంగారెడ్డి, డిప్యూటీ తహసీల్దారు మల్లికార్జునరావు పాల్గొన్నారు.

వాకాడు, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా జీవనాధారం కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని వాకాడు ఏఎంసీ ఛైర్మన్ మర్రి ప్రమీల అన్నారు. అంజలాపురం గ్రామంలో మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరకులను ఆమె పంపిణీ చేశారు. వైస్ ఛైర్మన్ మధురెడ్డి, కోట ఎంపీటీసీ దారా సురేష్, తెదేపా నేతలు పాల్గొన్నారు.

సాగుకు సిద్ధం.. రబీకి ఊతం

✦ నెల ముందుగానే అందిన నీరు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను పుణ్యమా అంటూ గూడూరు డివిజన్‌లోని చెరువులు, వాగులు, నదులు జలకళ సంతరించుకున్నాయి. గత ఐదేళ్లుగా పూర్తి స్థాయిలో నిండని చెరువులు సైతం ప్రస్తుతం నిండుకుండలా మారాయి. రైతులకు నెల రోజుల ముందుగానే సాగునీరు అందడంతో రబీ పంటలకు సిద్ధమవుతున్నారు.

నియోజకవర్గాల పరిధిలో ॥ టీఎంసీలు

గూడూరు డివిజన్‌లోని గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల్లోని చెరువులు, రొయ్యల వాగులు, స్వర్ణముఖి, కాళంగి, పంబలేరు వాగు సైతం వరద నీటితో నిండాయి. వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీ కి ఏడాది ఆగస్టు నుంచే నీరు పుష్కలంగా రావడంతో పాటి చెరువులకు నీరు చేరింది. వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి మండలాల్లో 256 చెరువులు ఉండగా 66 నిండుకుండలా మారాయి. 1173 ఎంసీఎఫ్‌టీ సామర్థ్యం మేర నీరు నిల్వ ఉండటంతో 25 శాతం చెరువులు మాత్రమే నిండాయి. డివిజన్‌లో గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల్లో 90 శాతం చెరువులు నిండుకోగా, మిగతావి 75-80 శాతంలో ఉన్నాయి. ప్రస్తుతం 11 టీఎంసీల నీరు మూడు నియోజకవర్గాల పరిధిలో నిల్వ ఉంది. పంబలేరు వాగులోకి 2 వేల క్యూసెక్కులు, కాళంగి నదిలోకి 3 వేల క్యూసెక్కులు వరదనీరు

వివరాలిలా

నియోజకవర్గం	చెరువులు	ఆయకట్టు	నీటి నిల్వ సామర్థ్యం (ఎంసీఎఫ్‌టీల్లో)
గూడూరు	280	55574	4694
సూళ్లూరుపేట	474	67033	5542
వెంకటగిరి	256	25000	1173
స్వర్ణముఖి బ్యారేజీ	10	9500	35
	1020	1,57,107	11,444

వరద నీటితో వాకాడులోని చెరువు

చేరింది. మూడు నియోజకవర్గాల పరిధిలో 1,57,107 ఎకరాల ఆయకట్టు ఉండగా, అనధికారికంగా మరో 30 వేల ఎకరాలకు నీరు అందుతుంది.

30 వేల క్యూసెక్కులు విడుదల

వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీ 40 వేల క్యూసెక్కులు నీరు చేరింది. 10 వేల క్యూసెక్కులు చెరువులకు విడుదల చేయగా, 35 ఎంసీఎఫ్‌టీ సామర్థ్యం మేర నీటిని నిల్వ ఉంచారు. 30 వేల క్యూసెక్కులను గత పది రోజులుగా దిగువకు విడుదల చేశారు. ఈ విషయమై జలవనరుల శాఖ గూడూరు ఈఈ బాబును వివరణ కోరగా వరద నీరు చేరుకోవడంతో రైతులకు సాగునీటి కష్టాలు తొలగినట్లు చెప్పారు.

మేము న్నాం.. మీకు తోడుగా..
గూడూరు : 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 96188 78782
వెంకటగిరి : 80085 73966
సమయం: 10 AM TO 1 PM

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పురపాలిక పరిధిలోని కామాక్షినగర్ ప్రాంతంలో కాలువల్లో మురుగు పారదం లేదు. – వెంకటరమణ, కామాక్షినగర్
సమాధానం: కాలువల్లో సిబ్బందితో పూడిక తొలగించి మురుగు వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్వర్లు, కమిషనర్
నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: అన్నమేడు వెళ్లే రోడ్డు పొడవునా గండ్లు పడి కంపచెట్లతో సమస్యగా ఉంది. – రవి, స్థానికుడు
సమాధానం: చెట్లను తొలగించి గండ్లు పూడ్చి వేస్తాం. – దీఈ పరమేశ్వర్ ర.భ
సమస్య: అగ్రహారపేట నుంచి ఎస్టేట్ కార్యాలయం వద్దకు వెళ్లే వీధి చెట్లతో కమ్ముకుపోయింది. – బాబు, స్థానికుడు
సమాధానం: చెట్లను తొలగిస్తాం. – ఎస్.కె. ఫజుల్లా, కమిషనర్
సమస్య: దర్గా కూడలిలో వెల్లాచెదారం, కూరగాయలు గుట్టలుగా పారబోస్తున్నారు. – రాము, స్థానికుడు
సమాధానం: వెల్లాచెదారం వేయకుండా వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశాం.
వెంకటగిరి, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని 24వ వార్డు అంబేడ్కర్ నగర్ కాలనీలో 20 రోజులుగా చెత్త నిల్వలు పేరుకుపోయాయి. – నారాయణ
సమాధానం: కార్మికులకు సూచనలు చేసి నిల్వలు తొలగించేలా చూస్తాం. – రామారావు, పారిశుద్ధ్య అధికారి

బహుమతులతో వివేకానంద పాఠశాల విద్యార్థులు

మినర్వా పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిత్రలేఖనం.. బహుమతుల ప్రదానం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ వివేకానంద ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను శనివారం నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను బి.లాస్య, పి.మేరీ పవిత్ర, వి.త్రివేణి సాధించారు. మినర్వా పాఠశాలలో జరిగిన చిత్రలేఖన పోటీల్లో బి.ప్రదీప్తరెడ్డి, ఎం.రుచిత, కె. సుష్మశ్రీతలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ రామ్‌ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలంకరణలో అయ్యప్పస్వామి

వేడుకగా కుంభాభిషేకం

తడ, న్యూస్‌టుడే: తడకండ్రిగలో కాశీమాత ఆలయం 11వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. శనివారం కుంభాభిషేకం నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు పరంధామయ్య ఆచారి, సభ్యులు పాల్గొన్నారు. వెంకటగిరి: మున్సిపల్ రింగురోడ్డులోని అయ్యప్ప ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. వాకాడు: వాకాడులోని సాయి సేవా నిలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. పలు ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు. బాలాయపల్లి: అలిమిలి సమీపంలోని కనుమరాయికొండపై లక్ష్మీనరసింహుని ఆలయంలో విశేష పూజలు చేశారు. మూల విరాట్‌ను పూలతో అలంకరించారు.

పారదర్శకంగా యూరియా పంపిణీ

వెంకటగిరి, న్యూస్‌టుడే: రైతులకు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా యూరియా పంపిణీ చేస్తోందని ఏఎంసీ ఛైర్మన్ బాలకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని వెంకటగిరి, బాలాపేట సొసైటీల పరిధిలో రైతులకు యూరియా పంపిణీ చేపట్టారు. పుల్లకొల్లు రాజేశ్వరరావు, సత్యనారాయణ, ఆనంద్, చేనేత ప్రకోష్ఠ డైరెక్టర్ గంగాధర్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ సూరి, డైరెక్టర్లు రవీంద్రుడు, గురుప్రసాద్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల ప్రోత్సాహం

వాకాడు, న్యూస్‌టుడే: విద్యార్థుల విద్యాభివృద్ధి తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరమని భాజపా సీనియర్ నేత శ్రీ భారత్ ట్రస్టు ఛైర్మన్ కె.కోటేశ్వరరావు అన్నారు. శనివారం కొండూరుపాలెం, తూపిలిపాలెం గ్రామాల్లో ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న విద్యా వికాస్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలయ్య, కాపు మహేంద్ర, వెంకటేష్, కొండూరు చిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

పింఛను అందజేస్తున్న తెదేపా నేతలు

గూడూరు పట్టణం: కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని తెదేపా నేతలు తెలిపారు. పట్టణంలోని 28వ వార్డులో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సూచనల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు శనివారం లబ్ధిదారులకు అందజేశారు. కిరణ్‌కుమార్, చెంచురామయ్య, శ్రీనివాసులు, ఇస్రాయిల్ పాల్గొన్నారు.

బిల్డింగ్ అమ్మబడును
సూళ్లూరుపేట హోలీక్రాస్ స్కూల్ ప్రక్కన 3 అంతస్తుల భవనం (9 ఇళ్లు, 3BHK-1, 2BHK-4, 1BHK-4) అమ్మకానికి కలదు. కట్టబడి 9500 Sft, Plot విస్తీర్ణం 2,744 Sft గెస్ట్‌హౌస్, హాస్టల్స్, క్లినిక్స్, రెసిడెన్షియల్ లకు అనుకూలం. వాటర్ అన్‌లిమిటెడ్, ఇళ్లకు వాటర్ ట్యాంక్స్.
Cont: 94404 20144

రోడ్డు కుంగినా పట్టదు

కోట నుంచి బీసీ గురుకుల కళాశాల వరకు ఇటీవల నిర్మించిన ర.భ రోడ్డు పలు చోట్ల కుంగిపోయింది. రోడ్డు మరమ్మతులకు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ రూ.1.82 కోట్ల నిధులు మంజూరు చేయించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి గురుకుల కళాశాల వరకు రోడ్డును నిర్మించారు. ర.భ ఇన్‌ఛార్జి ఏఈ మల్లికార్జునరావును వివరణ కోరగా త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు.– న్యూస్‌టుడే, కోట

ముంచుకొచ్చి.. ముప్పు దాగి

గూడూరు - దుగరాజపట్నం రోడ్డు ప్రమాదకరంగా మారింది. వాకాడు నుంచి దుగరాజపట్నంకు వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డును కమ్మేశాయి. దీంతో చోదకులు పలుమార్లు ప్రమాదాల బారిన సందర్భాలు ఉన్నాయి. మలుపుల వద్ద సమస్య మరింత ఎక్కువగా ఉంది. ర.భ ఇంజినీర్లు కంపచెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వాకాడు

వరద జ్ఞాపకం.. నేటికీ పదిలం

ముట్టెంబాక- చిట్టమూరు వెళ్లే రహదారిలో 2015 వరదలకు చిన్నపాటి వంతెన కొట్టుకుపోయింది. స్థానికులు నడుం బిగించి తాత్కాలిక మరమ్మతులు చేసుకొని రాకపోకలు పునరుద్ధరించారు. తర్వాత ర.భ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసినా 2023లో వరదలకు మరలా రోడ్డు కొట్టుకుపోయింది. ఇప్పటికీ శాశ్వత మరమ్మతులు చేపట్టలేదు.
- న్యూస్‌టుడే, వాకాడు

దుగరాజపట్నం ఓడరేవు ఎక్కడ?

ధర్నా చేస్తున్న మాజీ ఎంపీ చింతా మోహన్, కాంగ్రెస్ కార్యకర్తలు

వాకాడు: పన్నెండేళ్ల కిందట కాంగ్రెస్ హయాంలో మంజూరైన దుగరాజపట్నం ఓడరేవు నిర్మించాలని విభజన చట్టంలో పెట్టినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని మాజీ ఎంపీ చింతామోహన్ విమర్శించారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఓడరేవును నిర్మించాలంటూ పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి శనివారం ఆయన వాకాడులో ధర్నా చేపట్టారు. దయాకర్, వెంకటయ్య, సమీవుల్లా పాల్గొన్నారు. **కోట:** కూటమి ప్రభుత్వం కేవలం కోటీశ్వరులకు అండగానే ఉంటూ పేదలను తుంగలో తొక్కేస్తోందని మాజీ ఎంపీ చింతామోహన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సిద్ధవరంలో బహుజన ఐక్య వేదిక నాయకులు మీజూరు మాధవ్, పలువురితో చర్చించారు.

వృద్ధురాలికి అంత్యక్రియలు

గూడూరు పట్టణం: ఓం సాయిరాం ఛారిటీస్ వృద్ధాశ్రమంలో ఉంటున్న సత్యవతి(85) అనే వృద్ధురాలు శనివారం మృతి చెందడంతో ఆశ్రమ నిర్వాహకురాలు కల్యాణి మెగా బ్రదర్స్ సేవా సమితి సభ్యులను సంప్రదించారు. వారు వృద్ధురాలి అంత్యక్రియలను నిర్వహించారు.

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ (రైతు ధర)	137
లేయర్	120
బ్రాయిలర్స్	246
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	204

శనిభగవానుడికి విశేష అభిషేకాలు

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీశనిభగవానుడికి శనివారం విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

కరపత్రాలు విడుదల చేస్తున్న జైభారత్ సంస్థ ప్రతినిధులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: హిందూ-ముస్లింల ఐక్యతను చాటుతూ జై భారత్ సంస్థ ఆధ్వర్యంలో 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే జైహో 3వ జాతీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఆ సంఘం జాతీయ కార్యదర్శి లోకనాథ్ తెలిపారు. పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద కరపత్రాలను శనివారం విడుదల చేశారు. నాగరాజు, విజయ్, శ్యామ్‌సుందర్, బాబురావు పాల్గొన్నారు.

అనుసంధానం కాక.. వేరే దారి లేక

✦ ప్రమాదకరంగా రహదారి దాటుతున్న ప్రజలు

నాయుడుపేట కోళ్ల ఫారం వద్ద ఇదీ పరిస్థితి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలను కలిపే సర్వీసు రోడ్లు లేక స్థానికులు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. నాయుడుపేట మండలం కోళ్లఫారం వద్ద జాతీయ రహదారి పక్కనే శీతల గిడ్డంగి భవనాన్ని కేంద్ర నిధులతో చేపట్టారు. రైతులు పండించిన కూరగాయలు, పండ్లు నిల్వ చేసి మార్కెట్‌కు తరలింపునకు వీలుగా నిర్మించారు. ప్రజల రాకపోకలకు జాతీయ రహదారి నుంచి వెళ్లడానికి రోడ్డు వసతి లేదు. భవనం సమీపంలో 200 మీటర్ల దూరం వరకూ సర్వీసు రోడ్డు వేసి ఆపేశారు. వైకాపా హయాంలో రైతుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా రహదారి నిర్మించడంతో అవస్థలు తప్పడం లేదు.

❖ పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు, పెన్నేపల్లి, కానూరు శిరసనంబేడు, చెంబడిపాళెం, పెసల గురప్పతోట, పాలచ్చూరు, దిరసనమాల, కప్పగుంటకండ్రిగ పలు గ్రామాల ప్రజల రాకపోకలకు సర్వీసు రోడ్డు లేదు. సర్వీసు రోడ్డు ఉంటే మూడు నాలుగు కిలోమీటర్లు తిరిగి పోవాల్సిన అవసరం ఉండదు. తాళ్వాయిపాడు వద్ద శ్మశాన వాటికకు వెళ్లేందుకు దారి లేక రహదారిపై దాటుతున్నారు.

వివరాలిలా..
71వ జాతీయ రహదారి నిర్మాణం : నాయుడుపేట- రేణిగుంట
దూరం : 56 కిలోమీటర్లు
వ్యయం : రూ.2300 కోట్లు
పై వంతెనలు : 3
ప్రధాన వంతెనలు :7
చిన్న వంతెనలు :10
అండర్‌పాస్‌లు :25

❖ నాయుడుపేట నుంచి పరిసర గ్రామీణ ప్రాంతాలను కలిపేందుకు సర్వీసు రోడ్డు లేదు. 16వ నంబరు జాతీయ రహదారి మల్లాం కూడలి నుంచి జువ్వలపాళెం, కారుమంచివారికండ్రిగ, మందబయలు, పెళ్లకూరు మండలం కానూరు, తాళ్వాయిపాడు గ్రామాలకు రాకపోకలకు సర్వీసు రోడ్డు వసతి లేకుండా చేశారు. రైతులు తాము పండించిన దిగుబడులను తరలించేందుకు దారి వసతి లేక నానా ఇక్కట్లు పడుతున్నారు. రహదారిని 10- 20 అడుగుల ఎత్తులో నిర్మించడంతో తంటాలు పడుతున్నారు.

❖పెళ్లకూరు మండలం చావాలి వద్ద మిక్చర్ ప్లాంట్ అమర్చారు. వాహనాలు వెళ్లేటప్పుడు సాధారణ మార్గంలో వెళ్లి తిరిగి ప్లాంట్ వద్దకు చేరుకునేటప్పుడు వ్యతిరేక దిశలో రావాల్సిన పరిస్థితి.

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో యువకుడి దుర్మరణం

పెళ్లకూరు, న్యూస్‌టుడే: నందమాల గ్రామంలో శనివారం గంధం వీరస్వామి(23) అనే యువకుడు విద్యుత్తు నియంత్రిక దగ్గరకు వెళ్లి స్విచ్ ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతంతో దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు మృతుడు పొలాల్లో ఉన్న పంపు సెట్టుకు విద్యుత్తు సరఫరా కాకపోవడంతో దగ్గరలో ఉన్న నియంత్రిక వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై కింద కింద పడిపోయాడు. స్థానికులు ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే అప్పటికే మృతి చెందారు. ఘటన ప్రాంతాన్ని ఎస్సై నాగరాజు పరిశీలించి వివరాలు సేకరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కోట, న్యూస్‌టుడే: కోట ఆర్టీసీ బస్టాండ్ మలుపు వద్ద స్కూటర్‌ను వాకాడు డిపోనకు చెందిన బస్సు ఢీకొంది. ద్విచక్రవాహన చోదకుడు హర్షద్‌కు గాయాలవగా స్థానికులు ఆసుపత్రిలో చేర్చారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని తమ్మినపట్నం సమీపంలో లేబర్ కాలనీలో ఇటీవల జరిగిన ఓ హత్య కేసులో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గూడూరు గ్రామీణ సీఐ కిశోర్‌బాబు, ఎస్సై సురేష్‌బాబు వివరాల మేరకు.. ఒడిశా ప్రాంతానికి చెందిన కూలీలు సాగరమాల రహదారి పనుల నిమిత్తం వచ్చారు. మద్యం మత్తులో కూలీలు సమీర్ నాయక్, నర్సింగ్ ఓరమ్ మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో సమీర్ నాయక్ ఇనుపరాడ్డుతో నర్సింగ్ ఓరమ్‌పై దాడి చేయడంతో ఆయన మృతి చెందాడు. పరారైన సమీర్‌ను శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు.

హుండీ చోరీ కేసులో ఇద్దరు..

తడ, న్యూస్‌టుడే: దేవాలయాల్లో హుండీ చోరీలకు పాల్పడే ఇద్దరు నిందితులను తడ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఇటీవల వెండ్లూరుపాడు వేంకటేశ్వరస్వామి ఆలయం గేటు తాళాలు పగులకొట్టి హుండీలోని సొమ్మును చోరీ చేశారు. ఈ కేసులో సూళ్లూరుపేట పట్టణంలోని వత్రపాళేనికి చెందిన దిలీప్, ఆనంద్‌లను అరెస్టు చేసి సూళ్లూరుపేట కోర్టులో హాజరు పరచినట్లు తడ ఎస్సై కొండప నాయుడు తెలిపారు. నిందితుడు దిలీప్ పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడు. ఇద్దరు నిందితులకు కోర్టు రిమాండు విధించినట్లు ఎస్సై తెలిపారు.

इंडियन बैंक Indian Bank ఇండియన్ బ్యాంక్ నాయుడుపేట బ్రాంచ్
ALLAHABAD
ORR కాంప్లెక్స్, పాత GNT రోడ్డు, నాయుడుపేట-524126. ఫోన్ : 97019 44997

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, నాయుడుపేట బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా/నిర్మాణాత్మకంగా (లాంఛనముగా) (ఏది వర్తింమనో అది) స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయిలు రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.19.11.2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత : 1. M/s S Homes, రిజిస్టర్డ్ ఆఫీస్, డి.నెం. 8-3-167, మహాదేవ నగర్, వనంతోపు, సూళ్లూరుపేట, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, పార్టనర్స్ : 2. శ్రీ సొల్లేటి వెంకటరమణయ్య, తండ్రి : యస్ పెద్ద కొండయ్య, డి.నెం.12-468, నారాయణరావుపేట, మోడ్రన్ హైస్కూల్ ఎదురుగా, సంతపేట, నెల్లూరు-524001. 3. శ్రీమతి సోలేటి భాగ్య లక్ష్మి, భర్త : యస్.వి.రమణయ్య, డి.నెం.12-468, నారాయణరావుపేట, మోడరన్ హైస్కూల్ ఎదురుగా, సంతపేట, నెల్లూరు 524001. 4. శ్రీ కాపుగంటి జయ ప్రకాష్, తండ్రి : కె. వెంకట సుబ్బయ్య, డి.నెం. 8/80, రాజవీధి, గూడూరు-524101. 5. శ్రీ మన్నెం శ్రీనివాసులు, తండ్రి : యన్. రామసుబ్బయ్య, పోలీస్ స్టేషన్ దగ్గర, ముత్తుకూరు-524344. హామీదారు/లు : 6. సోలెట్టి వెంకట రాంనాయుడు, తండ్రి : సోలెట్టి పెద్ద కొండయ్య, డి.నెం.12-468, నారాయణరావుపేట, మోడరన్ హైస్కూల్ ఎదురుగా, సంతపేట, నెల్లూరు 524001. 7. సోలెట్టి భాగ్య లక్ష్మి, భర్త : యస్.వి.రామయ్యయ్య, డి.నెం.12-468, నారాయణరావుపేట,మోడ్రన్ హైస్కూల్ ఎదురుగా, సంతపేట, నెల్లూరు 524001. 8. కె జయ ప్రకాష్, తండ్రి : కె వెంకట సుబ్బయ్య, డి.నెం. 8/80, రాజా వీధి, గూడూరు-524101. 9. ఎమ్.శ్రీనివాసులు, తండ్రి : ఎమ్.రామసుబ్బయ్య, పోలీస్ స్టేషన్ దగ్గర, ముత్తుకూరు-524344. 10. కె.నాగేశ్వరరావు, తండ్రి : కె.రంగయ్య, సెట్టి, 10-49, బాపూజీ వీధి, సూళ్లూరుపేట సిటీ, నెల్లూరు-524121.
11. మరణించిన శ్రీ కె కోటేశ్వరరావు, తండ్రి : కె.రంగయ్య శెట్టి, 9-8-62, బాపూజీ స్ట్రీట్, సూళ్లూరుపేట నగరం, నెల్లూరు-524121 చట్టరీత్యా వారసులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : అనగా 1.శ్రీమతి పద్మావతి - భార్య, 2. శ్రీమతి పి.శైలజ, కుమార్తె, 3. శ్రీమతి కె నీలిమ-కుమార్తె, 4. శ్రీ శంకర్ దయాళ్ గుప్తా-కుమారుడు.
బకాయి మొత్తం: తేది.31-10-2025 నాటికి: రూ.4,87,13,301/- (అక్షరాల నాలుగు కోట్ల ఎనభై ఏడు లక్షల పదమూడు వేల మూడు వందల ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలుమరియు ఖర్చులతో సహా.
స్థిరాస్తి వివరములు: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా (ప్రస్తుతం తిరుపతి), గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్, సూళ్ళూరుపేట మున్సిపాలిటీ, వనంతోపు వీధి ఏరియా, డి.నెం.4-199 యొక్క పడమర వైపున, పట్టా నెం.159, సర్వే నెం.5/2 మరియు 20 లో ఇంటి స్థలం విస్తీర్ణం ఎకరా 1.00 సెంట్లు లేదా 593 అంకణములు లేదా 4749.11 చ॥గ॥లులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ 1) శ్రీ కందగద్దల నాగేశ్వర రావు మరియు 2) శ్రీ కందగద్దల కోటేశ్వర రావు (మరణించినారు) వారి పేరున కలదు. 1వ అంతస్తు : ఫ్లాట్ నెం.1, 2, 3, 4, 5, 6, 8, 9, 10, 2వ అంతస్తు : ఫ్లాట్ నెం.1, 2, 3, 8, 9, 3వ అంతస్తు : ఫ్లాట్ నెం.4,5,7,8,10, మొత్తం 19 ఫ్లాట్లు సూళ్ళూరుపేట మున్సిపాలిటీ వారి తనఖాలో ఉన్న 4వ అంతస్తులోని ఫ్లాట్స్ నెం.1, 2, 3, 4.
హద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: నెర్రి కాలువ, దక్షిణం: కె కృష్ణారావు స్థలం & ఇల్లు, ఉత్తరం: పరమేశ్వరి నగర్ లేఅవుట్ కాంపౌండ్ వాల్.
రిజర్వు ధర :రూ.260.00 లక్షలు ధరావతు :రూ.26.00 లక్షలు బిడ్ పెంపుదల మొత్తం రూ.1.00 లక్ష ఆస్తి ఐడి నెం. : IDIB6609853570A
ఆస్తి పై ఋణభారాలు : ఏవి తెలియవు (సూళ్ళూరుపేట మున్సిపాలిటీ వారి తనఖాలోని నాల్గవ అంతస్థులోని ఫ్లాటు నెం.1, 2, 3, 4 లు మినహాయించి)
ఇ-వేలం తేది & సమయం: 19-11-2025 ఉదయం 10.00 గంటలకు
బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్ లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt. Ltd వారి వెబ్ సైట్ https://baanknet.com ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కోసం ఫోన్ నెంబర్ : 82912 20220 కు కాల్ చెయ్యగలరు. రిజిస్ట్రేషన్ స్టేటస్ కొరకు మరియు EMD స్టేటస్ కొరకు support.BAANKNET@psballiance.com కు E-Mail చెయ్యగలరు.
ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి మరియు ఈ పోర్టల్ కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు-82912 20220 ను సంప్రదించండి.
https://baanknet.com వెబ్ సైట్ లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ప్రాపర్టీ ID నెంబర్ ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది.
తేది: 31.10.2025, ప్రదేశం: నాయుడుపేట సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

(c) eenadu

నేడు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమై తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం లంకపల్లి బుల్లయ్య కళాశాలలో నిర్వహించనున్నారు. ఈ దీపోత్సవంలో పాల్గొనే మహిళలకు పూజా సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. ఎంట్రీ పాసులు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు కళాశాల మైదానంలో పంపిణీ చేస్తారు. పరిమిత సంఖ్యలోనే పాసులు ఉంటాయి. చిన్నపిల్లలకు అనుమతిలేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, సీతంపేట

సమయం: ఈరోజు (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు
స్థలం: డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల మైదానం

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం నేటి సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

ఈటీవీ ఆంధ్ర ప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

డీసీపీ-1గా మణికంఠ

జగదాంబ కూడలి, న్యూస్‌టుడే: విశాఖ శాంతి భద్రతల విభాగం డీసీపీ-1గా 2018 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన 'మణికంఠ చందోలు'ను నియమిస్తూ శనివారం రాత్రి ఉత్తర్వులు వచ్చాయి. ఇక్కడ అదే హోదాలో పని చేస్తున్న కృష్ణకాంత్ పటేల్ విజయవాడకు బదిలీ అయ్యారు.

పరుగుతో మమేకం.. ఉపయోగాలు అనేకం!!

ఆదివారం ప్రత్యేకం

★ 'వైజాగ్ రన్నర్స్' కృషికి ఫలితం
★ మారథాన్ నిర్వహణకు ఏర్పాట్లు

ఈనాడు, విశాఖపట్నం: కొందరి ఆలోచన.. ఎందరికో ప్రేరణగా మారింది. అదే 'వైజాగ్ రన్నర్స్'గా ఏర్పడింది. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహనకు ఏటా చక్కటి కార్యక్రమాలు చేపడుతున్నారు. నిర్వహించే 'మారథాన్'లో వేల మంది భాగస్వాములవుతున్నారు.

ఏడాది	మారథాన్‌లో భాగస్వాములు
2025	అంచనా 10,000
2024	సుమారు 8000
2023	6000
2022	4000

★ పదేళ్ల క్రితం... బాలకృష్ణ (బిజినెస్), భరత్ చౌహాన్ (విశ్రాంత నౌకాదళ కెప్టెన్), కె.శ్రీనివాస్ (బిల్డర్), వైద్యులు డా.రాధిక, డా.గాయత్రి.. ఇలా కొందరు కలిసి అలవాటుగా బీచ్‌లో నడక సాగించేవారు. పలు మారథాన్లలో పాల్గొనేవారు. పరుగుపై ఆసక్తి ఉన్న ఇంకొందరు వీరికి జతయ్యారు. అందమైన బీచ్ రోడ్డునే వేదికగా చేసుకొని 'మారథాన్'లు నిర్వహించాలని భావించారు. 'వైజాగ్ రన్నర్స్' పేరుతో 2021లో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేశారు.

★ 2022 నుంచి ఇప్పటివరకు మూడుసార్లు మారథాన్ నిర్వహించగా ఈ నెల 30న నాలుగోసారి చేపట్టనున్నారు. పరుగుకు వచ్చే వారికి తగిన సౌకర్యాలు కల్పించాలంటే ఆర్థిక సహకారం అవసరం. ఈ సంస్థకు మొదటి నుంచి సంధ్య మెరైన్స్ సంస్థ సహకరిస్తోంది. మరికొందరు విరాళాలు అందిస్తున్నారు.

పోటీ ఇలా..

32 కి.మీ.: 'ఎంజీఎం' గ్రౌండ్ నుంచి కురుసురా జలాంతర్గామి, ఆర్‌కేబీచ్, సీహారియర్ మ్యూజియం, కైలాసగిరి, జూ, సాగర్‌నగర్, ఇస్కాన్ టెంపుల్, పెద్ద రుషికొండ, రామానాయుడు స్టూడియో మీదుగా వెళ్లి ఫిల్మ్‌నగర్ క్లబ్ వద్ద మలుపు తీసుకొని మళ్లీ ఎంజీఎం గ్రౌండ్‌కు చేరుకోవాలి.

21 కి.మీ.: ఎంజీఎం గ్రౌండ్స్ వద్ద ప్రారంభమై బీచ్ రోడ్డు మీదుగా కైలాసగిరి, ఇస్కాన్ టెంపుల్, రాడిసన్‌బ్లూ వద్ద మలుపు తీసుకొని తెన్నేటిపార్క్ మీదుగా ఎంజీఎంకు రావాలి.

10 కి.మీ.: ఎంజీఎం గ్రౌండ్ వద్ద ప్రారంభమై బీచ్ రోడ్డు మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద మలుపు తీసుకొని రోప్ వే వరకు వెళ్లి అక్కడ మలుపు తీసుకొని ఎంజీఎంకు చేరుకోవాలి.

5 కి.మీ.: ఎంజీఎం పార్క్ వద్ద ఆరంభించి ఎన్టీఆర్ విగ్రహం వద్ద మలుపు తీసుకొని వైఎంసీఏ వరకు.

మూడు విభాగాల్లో విజేతలకు బహుమతి (రూ.లలో)

కి.మీ.	32	21	10
విన్నర్	45,000	40,000	15,000
మొదటి రన్నర్	35,000	30,000	10,000
రెండో రన్నర్	25,000	20,000	7,500



నమోదు ఇలా: వైజాగ్ రన్నర్స్, వైజాగ్ మారథాన్ వెబ్‌సైట్ల ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చు.

కేటగిరీలు

★ ఓపెన్‌తో పాటు వయసుల వారీగా ప్రైజ్‌మనీ అందిస్తారు.
★ ప్రతి విభాగంలో పురుషులు, మహిళలకు వేర్వేరుగా విన్నర్‌తో పాటు ఇద్దరు రన్నర్లకు నగదు ప్రోత్సాహకాలుంటాయి.
★ ఓపెన్ కేటగిరీతో పాటు 45-54 వయసుల మధ్య ఒక కేటగిరీ, 55-64 మధ్య ఇంకో కేటగిరీ, అలాగే 65ప్లస్ కేటగిరీ ఉంటాయి.

అన్ని రకాల సౌకర్యాలతో: సరదాగా పరిగెట్టే మేము ఇప్పుడు మారథాన్ నిర్వహిస్తున్నాం. ఆరంభించినప్పటి నుంచి మంచి స్పందన వస్తోంది. పాల్గొనే వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం. ఎక్కడికక్కడ తాగునీటి సదుపాయం, వైద్య సహకారం ఏర్పాటు చేస్తాం. అథ్లెట్లను ప్రోత్సహించేందుకు ఇదో అవకాశం. నగర ప్రజలకు ఆరోగ్యంపై అవగాహనకూ దోహదపడుతుంది' అని వైజాగ్ రన్నర్స్ సభ్యులు **భరత్ చౌహాన్** పేర్కొన్నారు.

విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న మంత్రి నారా లోకేశ్, చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర హోంమంత్రి అనిత, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, తదితరులు

నగరానికి వచ్చిన మంత్రి లోకేశ్

ఎన్ఏడీకూడలి(కరాసగణ), న్యూస్‌టుడే : శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు మంత్రి నారా లోకేశ్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో శనివారం సాయంత్రం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇక్కడి నుంచి ప్రత్యేక వాహనశ్రేణిలో శ్రీకాకుళం జిల్లా బయలుదేరి వెళ్లారు. ఆయనతోపాటు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జిల్లా ఉన్నతాధికారులు ఉన్నారు.

ఉద్యోగాల పేరిట మోసం | 6లో

VISAKHA DAIRY
VEHICLES FOR SALE
1. Bolero Camper
2. 15KL Tanker with chassis
3. CAR ALUTURAS - Mahindra
Further details visit our website:
www.visakhadairy.com
Managing Director

SCHOLARSHIP TEST
Date: 9th Nov. 2025 (Sunday)
COACHING FOR IIT-JEE & NEET
TEST CENTRES
ASCENT CLASSES
1. Beside K A Paul Auditorium, CBM Compound, Asilmetta, Visakhapatnam.
2. Opp. NSTL Family Gate, NAD Kotha Road, Visakhapatnam.
3. Opp. Cricket Stadium, Opp. MVV City 3rd Gate, P M Palem, Visakhapatnam.
Exam Timings: 10:00 a.m. to 12:15 p.m
DAV PUBLIC SCHOOL
STEEL PLANT
Sector-3, Ukkunagaram, Vizag.
Exam Timings: 10:00 a.m. to 12:15 p.m
SPRING DALES HIGH SCHOOL
NEW GAJUWAKA
Near Pantulugari meda, Gajuwaka, Vizag.
Exam Timings: 2:30 p.m. to 4:45 p.m
For Registration Contact Office
Asilmetta Campus
0891-2556015, 8897342167, 9704004847
NSTL Campus:
8977939346, 7989866197, 9948274565, 6303213908
P.M. Palem Campus:
8341064067, 8977792062
www.ascentclasses.edu.in
ascent CLASSES
Focusing on IIT-JEE & NEET
Registration Fee ₹100/- (1 PP Photo)
Those Studying CLASS 10th are eligible to apply

WANTED
CIVIL ENGINEERS
2Nos (5Years Experience)
ELECTRICAL ENGINEER
1No. (03 Yrs Experience)
Working Exp. must be MES Works
Work location @ Dega Nr.Airport
GORLE INFRA PROJECTS
Sheelanagar, Visakhapatnam
7997885432, 9581433992

WANTED STAFF
★ SITE/RESIDENT ENGINEER (CIVIL) B.Tech/ Diploma (CIVIL)
★ SITE SUPERVISOR/ OFFICE ASSISTANT (Computer Knowledge) Degree (Construction Field)
★ ACCOUNTANT (Construction Field)
★ DRIVER Experience for above 3 to 15 Years
Preferred: MES/ DGNP/CPWD/RAILWAY
SVS ENTERPRISES
NAD Jn. VSP,
Cont: 7032170174
mail id: constructionsenginneers2016@gmail.com

WANTED
SENIOR ACCOUNTS MANAGER
Qualification : M.Com and above with minimum 5 years working experience in Tally Prime.
JUNIOR ACCOUNTANT
Qualification : B.Com / M.Com with minimum 3 years working experience in Tally Prime
Interested & Eligible candidates can send their CV/resume to smseahr2025@gmail.com before 10th November 2025
SMSEA Group
A2, Seasands Apartment, Sector-1, MVP Colony, Visakhapatnam

ముగ్గురిలో ఒకడు.. పరిశోధక ధీరుడు!

★ అమెరికాలో సదస్సుకు హాజరు
★ ఐపీఈ విద్యార్థి శ్రీహర్ష ఘనత



శాస్త్రవేత్త అర్విగోతో శ్రీహర్ష

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విశాఖలోని భారత ఇంధన, శక్తి సంస్థ (ఐపీఈ) విద్యార్థి వందవాసి శ్రీహర్షకు అరుదైన గౌరవం లభించింది. ఇటీవల అమెరికాలో జరిగిన 'కార్బన్ క్యాప్చర్ యుటిలైజేషన్ అండ్ స్టోరేజ్ (సీసీయూఎస్)' సదస్సులో పాల్గొనే అవకాశం కలిగింది. ప్రపంచ వ్యాప్తంగా కేవలం 40మంది పరిశోధక విద్యార్థులు పాల్గొనగా, మనదేశం నుంచి ముగ్గురికి మాత్రమే ఈ అవకాశం లభించింది. వారిలో శ్రీహర్ష ఒకరు. మిగిలిన వారు ఖరగ్‌పూర్, ఢిల్లీ ఐఐటీలకు చెందిన విద్యార్థులు. 30 మంది వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, పరిశ్రమల ప్రతినిధులు ఉపన్యాసకులుగా హాజరయ్యారు.

చేస్తున్న పరిశోధన ఇదీ: శ్రీహర్ష ఐపీఈ విశాఖపట్నంలో పరిశోధక విద్యార్థి. సొంతూరు కృష్ణా జిల్లా గుడివాడ. 'గాలిలో కార్బన్ డయాక్సైడ్ (సీఓ2)ను ద్రవ(లిక్విడ్) రూపంలోకి మార్చి దాన్ని భూమిలో చమురు ఉన్న ప్రాంతంలోకి పంపిస్తే ఇంటర్‌ఫేషియల్ టెన్షన్(మధ్యస్థ తలతన్యత) ఏర్పడుతుంది. తద్వారా చిక్కగా ఉన్న చమురు పలుచనై సులభంగా పైకి తీసుకు రావడానికి అవకాశం కలుగుతుంది. అదేవిధంగా వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ మోతాదును తగ్గించి కాలుష్యాన్ని కొంత వరకు తగ్గించవచ్చు' అనే అంశంపై శ్రీహర్ష పరిశోధన చేస్తున్నారు.

ద్రవ రూపంలోకి ఎలా మార్చుతారంటే: వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్‌ను 1070 పౌండ్ల అధిక పీడనంతో భూమిలోకి పంపిస్తే ఆ ఒత్తిడికి వాయువు ద్రవ రూపంలోకి మారుతుంది. చమురు తీసే బావుల వద్ద దీన్ని పైపుల ద్వారా భూమిలోకి పంపిస్తారు. అందులో కొంత మేర చమురుపైకి చేరి మధ్యస్థ తలతన్యత ఏర్పడుతుంది. ఈ కారణంగా చమురును రిగ్‌ల ద్వారా వేగంగా పైకితీసుకురావచ్చు. మిగిలిన ద్రవరూప కార్బన్‌డయాక్సైడ్ బావిలో చమురు పూర్తిగా తగ్గిన తర్వాత అక్కడున్న శిలాల్లో పొదుగుతూ మారి వాటిల్లో కలిసిపోతుంది.

సదస్సు ఎవరు నిర్వహించారంటే: అమెరికాలోని కొలరాడో పెట్రోలియం రీసెర్చ్ స్కూల్ ఆఫ్ నార్వే, కొలరాడో నార్వే ఎనర్జీ ట్రాన్సిషన్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థలు సంయుక్తంగా ఈ సదస్సు నిర్వహించాయి. దీనికి శాస్త్రవేత్త అర్విగో నేతృత్వం వహించారు. అక్కడి స్కూల్ ఆఫ్ మైన్స్‌లోని ల్యాబ్‌లో ఏ విధంగా పరిశోధనలు జరుగుతున్నాయో చూపించారని శ్రీహర్ష తెలిపారు. ఈ సదస్సుతో ఇంధన శక్తి రంగంలో వస్తున్న మార్పులు, వివిధ దేశాలు ఇంధన శక్తిని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నాయో తెలుసుకున్నానని, ఇది తన పరిశోధనలకు ఎంతో ఉపకరిస్తుందని వివరించారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ సదస్సులో పాల్గొనే అవకాశం తనకు రావడం ఆనందంగా ఉందన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు కమ్మ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతోంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబరు 2న), రేపు (సోమవారం, నవంబరు 3న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

చందన శోభితం

కార్తిక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం భీమిలిలోని ఐశ్వర్య దివ్య క్షేత్రంలో కొలువైన ఐశ్వర్య వేంకటేశ్వర స్వామికి చందనంతో అలంకరణ చేసి పూజలు చేశారు. –న్యూస్‌టుడే, భీమునిపట్నం

WANTED
A Reputed Hospital Requires
1) GENERAL PHYSICIAN Qlf: MD(Gen) & 2 Years Experience. Salary:1.60 Lakhs -1.80 Lakhs
2) RECEPTIONIST Qlf: Any Degree & Computer Knowledge & 2years Experience. Salary: 15K-18K
3) HR MANAGER Qlf: Any Degree/ PG & Computer Knowledge & 2years Experience. Salary: 25K-30K
4) ACCOUNTANT Qlf: B.Com & Tally & 2 Years Experience. Salary: 25K-30K
Contact: S.S.CHALAM
L.B.COLONY, VIZAG
9505114114

SRI SURYODAYA E.M. HIGH SCHOOL
P.R.Gardens,Near N.G.GO'S Colony, Bus Stop, Visakhapatnam.
Cell: 9440479782,9550215574,6304168743
WALK-IN -INTERVIEW
Higher Classes: VI Std to X Std
HINDI,ENGLISH,SOCIAL STUDIES.
Lower Class: II Std
(Mother Teacher)
English fluency is must
Attend to Interview with copy of Testimonials Immediately
Correspondent

WANTED OFFICE PREMISES FOR A LOGISTICS COMPANY
Required Locations : MVP COLONY, LAWSONS BAY, SEETHAMMADHARA, ASILMETTA,WALTAIR UPLANDS, SIRIPURAM, KIRLAMPUDI LAYOUT, PANDURANGAPURAM, DASPALLA HILLS.
Monthly Rental would be Rs. 30,000/- max
Main entry: East, North East preferably with 100% Vaastu,
Sft Required: 800 with Partitions & Parking area
Contact : 7075736369, 7675877485
E-mail: logistics@sriprasunamba.in

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
ప్రదర్శన మరియు అమ్మకం
వెడ్డింగ్ సీజన్ స్పెషల్
నవంబర్ 7 నుండి 11
హోటల్ గ్రీన్ పార్కు
వాల్తేరు మెయిన్ రోడ్డు, విశాఖపట్నం
భారతదేశం నలుమూలల గల 150+ సర్టిఫైడ్ వీవర్స్ & బెస్ట్ డిజైనర్స్ నుండి
భారత దేశం నలుమూలలా ప్రామాణికమైన & నమ్మకమైన సిల్క్ & కాటన్ చీరలు వీవర్స్ ధరకు మాత్రమే
అన్నీ లేటెస్ట్ వెరైటీలు & కొత్త డిజైన్‌లు
UP TO 50% DISCOUNT
M: 9441987009 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

WANTED FACULTY
BALAJEE POLYTECHNIC
Marupalli, Gajapathinagaram, VZM Dist - 535270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	M.TECH / B.TECH
	CSE (COMPUTERS)	M.TECH / B.TECH / MCA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (Male/Female)	D.P.ED, B.P.ED
	LAB ASSISTANTS (DEEE,DME,DCE,DECE,DCME)	DIPLOMA RELEVANT BRANCH

✤ Please send your resumes to E-mail :- balajee.edu@gmail.com
✤ 2024/25 Appearing candidates are also eligible.
Mobile No's :- 8331865609, 8008083353, 7799772299

కమాండ్ సీఎస్‌గా వైస్‌అడ్మిరల్ సుశీల్‌మీనన్

సింధియా, న్యూస్‌టుడే: తూర్పు నౌకదళ కమాండ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా వైస్‌అడ్మిరల్ సుశీల్‌మీనన్ శనివారం నియమితులయ్యారని నేవీ వర్గాలు తెలిపాయి. నేషనల్ డిఫెన్స్ అకాడమీలో విద్యాభ్యాసం చేసిన ఆయన 1992లో నేవీలో చేరారు. క్షిపణుల విభాగం, ఆపరేషన్స్, శిక్షణ, స్టాఫ్ నియామకాల్లో సమర్థంగా పనిచేశారు. ఐఎన్ఎస్ రణవిజయ్, తల్వార్, ముంబయి నౌకలో కార్యనిర్వహణ అధికారిగా చేసిన ఆయనకు 2023లో రియర్ అడ్మిరల్‌గా పదోన్నతి లభించింది. ఇప్పుడు ఈఎన్‌సీకి పదోన్నతిపై వచ్చారు.

ఆరోగ్య భాగ్యం.. ఆనంద యోగం..

ఇతర వ్యాయామాల కంటే యోగాసనాల పట్ల పలువురు విశ్రాంత ఉద్యోగులు ఆకర్షితులవుతున్నారు. నరాల బలహీనత, మోకాళ్ల నొప్పులు, మలబద్ధకం తగ్గించే ఆసనాలు చేయడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటున్నామని చెబుతున్నారు సెక్టార్-8 హరిత పార్కు యోగాభ్యాసకులు. 65 నుంచి 90 ఏళ్ల వయసువారు ఇందులో సభ్యులుగా ఉన్నారు. మలి వయసులో మోకాళ్లు, భుజాల నొప్పులు లేకుండా ఉన్నామంటే ఈ ఆసనాలే కారణమంటున్నారు. ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ఇక్కడికి వచ్చి వివిధ ఆసనాలు వేస్తూ ఆనందంగా ఉంటున్నామని చెబుతున్నారు. – న్యూస్‌టుడే, మురళీనగర్

శ్రద్ధాంజలి
మా అందరికీ ప్రేమానురాగాలు పంచి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా తండ్రిగారు శ్రీ కలారి సీతారామరాజు గారు భౌతికంగా మామండి దూరమైనందుకు చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుమారుడు
కలారి ఉదయ్ కుమార్ వర్మ
మరియు కుటుంబ సభ్యులు
దశాహం: తేది. 05-11-2025 బుధవారం
విశాఖపట్నం, ఆనందపురం - పెందుర్తి హైవే, కె.కె.ఆర్. గౌతమ్ స్కూల్ ప్రక్కన గల మా స్వగృహము నందు జరుపబడును.
సెల్: 9908333301, 9440059123
కీ॥శే॥ కలారి సీతారామరాజు గారు
జననం: 15-06-1955
మరణం: 25-10-2025



సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
THE EENADU WAY CLASSIFIEDS
పదవీ విరమణ శుభాకాంక్షలు
ఈనాడు క్లాసిఫైడ్స్
జన్మదిన శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
లీగల్ ప్రకటనలు
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

'వందేభారత్' రీషెడ్యూల్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : లింక్ రైళ్లు అందుబాటులో లేక రెండు రైళ్లను రీషెడ్యూల్ చేసి నడుపుతున్నామని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. శనివారం రాత్రి 10 గంటలకు బయలుదేరాల్సిన విశాఖ- న్యూదిల్లీ (20805) ఏపీ ఎక్స్‌ప్రెస్ ఆదివారం ఉదయం 8 గంటలకు, ఆదివారం ఉదయం 5.45 గంటలకు బయలుదేరాల్సిన విశాఖ- సికింద్రాబాద్ (20833) వందేభారత్ ఉదయం 11.30 గంటలకు బయలుదేరేలా మార్పు చేశామన్నారు.

ఉద్రిక్తతకు దారి తీసిన డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

డిగ్రీ విద్యార్థి సాయితేజ్(21) ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, కుటుంబ సభ్యులు శనివారం ఆందోళనకు దిగారు. కళాశాల ఎదుట బైఠాయించారు (చిత్రంలో). వీరి ఆందోళన ఓ దశలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.

6లో

ఇక్కడ వేగం ఇంతే!!

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే పలు రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రిస్తున్నామని సీపీ శంఖబ్రతబాగ్చీ శనివారం తెలిపారు. ప్రజలంతా సహకరించి, సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే... కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ప్రాంతం పేరు	వాహన వేగం (గంటకు కిలోమీటర్లలో)
మర్రిపాలెం- కూర్మన్నపాలెం	50
కూర్మన్నపాలెం- కొమ్మాది	40
కొమ్మాది - రాజులపాలెం	50
ఆనందపురం- పినగాడి	60
మోపాడ- ఆర్కే టౌన్‌షిప్	60
రుషికొండ - భీమిలి	40
పెందుర్తి- బాజీకూడలి	40

చతుర్థ వర్ధంతి
జననం: 11-07-2002
మరణం: 02-11-2021
కీ॥శే॥ కాతా వెంకట వేణు వర్షిత్
మా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి అతి చిన్న వయస్సులోనే భగవంతుని సన్నిధికి చేరి మమ్ములను దుఃఖసాగరంలో ముంచినావు. నీవు మమ్ము వీడి నేటికి 4 సం॥లు గడిచినా నీ జ్ఞాపకాలు మరువలేము. నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ... శోకతప్త హృదయాలతో...
తల్లిదండ్రులు: కాతా బాలకృష్ణ, లక్ష్మీ పద్మజ
సీనియర్ టీడీపీ నాయకులు
వర్షు ఆక్వా ప్రింట్స్ | వర్షు ఫౌండేషన్
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు మరియు కంపెనీ సిబ్బంది పెదగంట్యాడ, గాజువాక

(c) eenadu

VISAKHA DAIRY
Sealed quotations are invited for supply of starflex boards, Backlit Glow sign boards, digital Wall stickers and job works of wall/shop painting. For details visit our website www.visakhadairy.com.
Managing Director

'నిర్వహణ వైఫల్యాలే ప్రమాదానికి కారణం'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : అనకాపల్లి జిల్లా పరిధిలోని సాయి శ్రేయస్ ఫార్మాస్యూటికల్స్ పరిశ్రమలో నిర్వహణ వైఫల్యాల కారణంగానే ఈ ఏడాది జూన్‌లో ప్రమాదం జరిగిందని మానవ హక్కుల వేదిక(హెచ్‌ఆర్‌ఎఫ్) ప్రతినిధులు ఆరోపించారు. ఈ ఘటనపై కాలుష్య నియంత్రణ మండలి నియమించిన బృంద సభ్యులు సరైన నివేదిక ఇవ్వలేదని వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శరత్, కార్యవర్గ సభ్యురాలు అనురాధ, ప్రతినిధులు రఘు, జుహేరా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవస్థాగత వైఫల్యాలను ప్రస్తావించకుండా, బయట ఉండే చిన్న చిన్న కారణాలే నివేదికలో పేర్కొనడం సరైంది కాదన్నారు. సంస్థలో అంతర్గత భద్రత వైఫల్యంతోనే ప్రమాదం జరిగిందన్న విషయాన్ని కమిటీ నిర్ధారించకపోవడం బాధ్యతారాహిత్యమేనని వారు అభిప్రాయపడ్డారు. ప్రమాదం జరిగిన 48 గంటల్లో ఇవ్వాల్సిన నివేదిక 75 రోజుల తర్వాత ఇచ్చారన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ 1951 క్రింద ఏర్పాటు చేయబడింది)
52-14-77/1, న్యూ రేసపువానిపాలెం, బుల్లయ్య కాలేజీ దగ్గర, విశాఖపట్నం-530013.
ఫోన్ : 0891-2747661, 94908 24955 ఇ-మెయిల్ : vizag@apsfc.com
ISO | APSFC

ఫార్మ్ నెం.7
స్థిరాస్తి అమ్మకానికి సంబంధించిన నోటీసు SFCs చట్టం 1951లో సెక్షన్ 32G మరియు AP RR ACT 1864 లో 36 వ సెక్షన్ ప్రకారం.

క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న మొత్తం ఆస్తి శ్రీమతి కుక్కల కృష్ణ కుమారి వారికి చెందినది. Sec.32-G of SFCs' Act, 1951 r/w సెక్షన్, ఆం.ప్ర రెవెన్యూ రికవరీ చట్టం 1864 లోని సెక్షన్ 36 నందు M/s.Esskay Shipping Private Limited (in liquidation) డి.నెం.25-40-40, గంగుల వారి వీధి, విశాఖపట్నం వారిచే స్వీకరణ సంతకము చేయబడినది. బకాయి ఋణ మొత్తాలను తిరిగి వసూలు చేసుకొనే నేపథ్యంలో తేది.11.12.2025 న సమయం మ॥ 02.00 గం॥లకు (లేదా వాయిదా పడిన ఆ తేదీ) న బహిరంగ వేలం ద్వారా విక్రయించబడుతుంది. వేలంలో అధిక మొత్తానికి పొందిన వారికి షెడ్యూలు ఆస్తి మొత్తం స్వాధీనం చేయబడుతుందని తెలియజేయడమైనది.

ఋణ ఎగవేతదారు మరియు గ్యారంటర్ల పేర్లు	షెడ్యూలు ఆస్తి	బకాయి మొత్తం తేది.	రిజర్వు ధర
1) శ్రీమతి కుక్కల కృష్ణ కుమారి, W/o. లేటు కె. నాగేశ్వర రావు, నివాసం డి. నెం.9-29-10ఎ, గోకుల్ నివాస్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం. 2) శ్రీ కుక్కల వెంకట రామ విద్యాసాగర్ S/o లేటు కె. నాగేశ్వర రావు, నివాసం డి. నెం.9-29-10ఎ, గోకుల్ నివాస్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం. 3) శ్రీ కుక్కల సాయి హనుమాన్ నాగేశ్వర్, S/o లేటు కె. నాగేశ్వర రావు, నివాసం డి. నెం.9-29-10ఎ, గోకుల్ నివాస్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం.	విశాఖపట్నం, వాల్తేరు వార్డు, సిరిపురం, బాలాజీ నగర్, టి.ఎస్.నెం.6/2 లోని ప్లాట్ నెం.17 నందు 338.5 చ॥గ॥లు విస్తీర్ణంలో ... 9-29-10ఎ & 10/2 ... తూర్పు: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: ... పడమర: ... ఉత్తరం: ...	31.10.2025 నాటికి రూ.25,90,71,361.10 పై	రూ. 432.25 లక్షలు
	వేలం నిర్వహించు స్థలం APSFC కార్యాలయం బుల్లయ్య కాలేజ్ దగ్గర, విశాఖపట్నం		ధరావత్తు రూ. 64.85 లక్షలు

నియమ నిబంధనలు
1) ... 12) పాటదారుడు వేలంలో స్వాధీనపరుచుకొన్న తరువాత ఆ ఆస్తిలో లోపాలు, అంచనా నష్టాలకు APSFC బాధ్యత వహించదు. ఈ ఆస్తి "ఎక్కడ ఉన్నది అలానే ప్రాతిపదికన" "ఎక్కడ ఏదో అదే ప్రాతిపదికన" మరియు "కొనుగోలుదారుడు" బాధ్యత వహించు ప్రాతిపదికన విలువ కట్టి వేయబడుతుంది.

తేది : 02.11.2025
ప్రదేశం : విశాఖపట్నం
సం/- సీనియర్ బ్రాంచ్ మేనేజర్ & AP RR ACT 1864, G.O.Ms.No.80, తేది.27.01.2009 ప్రకారం నియమించబడిన కలెక్టర్ విశాఖపట్నం బ్రాంచ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 28.11.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు): 1) M/s ఇన్ఫినిటీ షిప్పింగ్ & ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం: 7-5-42, 1వ అంతస్తు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఎదురుగా, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. 2) శ్రీ నరవ అప్పారావు (డైరెక్టర్), తండ్రి: లేటు గురువులు, డి.నెం: 14-15-17/3, శ్రీ రామ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 4, గ్రౌండ్ ఫ్లోర్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002. 3) శ్రీ నరవ రాజశేఖర్ (డైరెక్టర్), తండ్రి: ఎన్ అప్పారావు, ఎంవిపి ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, ఎల్‌ఐజి-4, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. 4) శ్రీమతి నరవ అనురాధ (డైరెక్టర్), భర్త: నరవ అప్పారావు, శ్రీ రామ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 4, గ్రౌండ్ ఫ్లోర్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002. 5) శ్రీ పి ఆర్ జె శ్రీనివాస రాజు, తండ్రి: పి హరినాథ రాజు (డైరెక్టర్), డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. 6) శ్రీమతి పి పి హేమ శ్రీదేవి (డైరెక్టర్), భర్త: పి ఆర్ జె శ్రీనివాస రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. 7) శ్రీమతి చిట్టూరి జానకీరామ్ (డైరెక్టర్), భర్త: సిహెచ్ ఎస్ ఆర్ ప్రసాద్, డి.నెం: 10-3-8/51, ఫ్లాట్ నెం 508, కైలాసమెట్ట, విశాఖపట్నం-530003. హామీదారులు: 1) శ్రీ నరవ అప్పారావు (హామీదారు), తండ్రి: ... [illegible]

రిజర్వు ధర: రూ. 77,28,000/- ధరావత్తు సొమ్ము: రూ. 7,72,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 77,500/-
రిజర్వు ధర: రూ. 3,90,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 39,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3,90,000/-
రిజర్వు ధర: రూ. 6,95,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 69,50,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 6,95,000/-
రిజర్వు ధర: రూ. 15,60,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,56,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 15,60,000/-

https://baanknet.com ... https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in
తేది : 28-10-2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గిరిజనుల స్వాతంత్ర్య పోరాటాలు ఎనలేనివి

కార్నివాల్‌ను ప్రారంభిస్తున్న గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్.భార్గవి, కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు, త్యాగాలు ఎనలేనివని ఏపీ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, మిషన్ డైరెక్టర్ ఎస్.భార్గవి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. గిరిజనుల సంక్షేమార్థం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంత్యుత్సవాల్లో భాగంగా రుషికొండ గిరిజన సాంస్కృతిక పరిశోధన అండ్ శిక్షణ మిషన్ (టీసీఆర్ అండ్ టీఎమ్) కార్యాలయం ఆధ్వర్యంలో గిరిజన స్వాభిమాన్ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 15వ తేదీ వరకు కొనసాగనున్నాయి. తొలి రోజు కార్నివాల్‌ను ప్రారంభించి మాట్లాడారు. సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన జాతుల సంక్షేమానికి దోహదపడేలా అడవుల పరిరక్షణ వంటి అంశాలను చాటి చెబుతూ మొక్కలు నాటారు. రాష్ట్రంలోని పలు ఐటీడీఏల గిరిజన కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మందారాణి తదితర అధికారులు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

బహిరంగ ప్రకటన
సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఏరియా, దొండపర్తి, స్టేషన్ రోడ్డు, విఘ్నేష్ ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.101రు, డోరు నెం. 48-23-3 రు, పిన్‌కోడ్ - 530016 పోస్టు కాపురస్తులు, మొసలికంటి (లేటు) సీతారామ్ గారి కుమారుడు మొసలికంటి సీతా హనుమత్ రామ శ్రీనివాస్ మహా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేరిన, అల్లిపురం వార్డు, గొల్లలపాలెం గ్రామం తాలూకు సర్వే నెంబరు 688, బ్లాకు నెంబరు 24, టి.పి. నెంబరు 20/54గా ఎప్రూవల్ కాబడి "శ్రీరాములు నాయుడు నగర్" అను పేరుగల లే-అవుట్ దాఖలా ప్లాటు నెంబరు 104 బాపతు 444 చ॥గ॥లు లేక 371.243 చ॥మీ॥లు విస్తీర్ణం కలిగిన స్థలము అందలి 48-7-12 రు కలిగిన స్థిరాస్తికి హద్దులుగా తూర్పు: ప్లాటు నెం.105రులో చేరిన స్థిరాస్తి, దక్షిణం: అ॥ 40 అ॥ వెడల్పు గల రోడ్డు, పడమర: ప్లాటు నెం.103 రులో చేరిన స్థిరాస్తి, ఉత్తరం: ప్లాటు నెం.119రులో చేరిన స్థిరాస్తి.
పై హద్దులు మధ్యస్థమైన స్థిరాస్తి యందు మా క్లయింటుకు మాత్రమే సర్వ సంపూర్ణ హక్కులు గలవు. సదరాస్తిని డెవలప్‌మెంట్ నిమిత్తం M/s. SREE KUBERA CONSTRUCTIONS తరఫున మేనేజింగ్ పార్ట్‌నర్ అయిన జి. పల్లంరాజు గారి కుమారుడు జి. వెంకట సుబ్రమణ్య కుమార్ గారికి నా క్లయింట్ దఖలు పరుస్తున్నారు. కనుక ఎవరైనా పైన వివరించిన ఆస్తి విషయములో ఎలాంటి లావాదేవీలు జరిపిన అట్టివారు మరియు కొన్నవారు సైతం మా క్లయింట్ తీసుకొను క్రిమినల్ మరియు సివిల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచున్నాము.
కె. పృథ్వీరాజు, అడ్వకేట్. సెల్ 9246671564
Flat No. GF-5, Ground Floor, Sree Raghavendra Towers, Pattabhi Reddy Gardens, Visakhapatnam -530007.

'రైల్వే జోన్ గెజిట్ విడుదల చేయాలి'

మాట్లాడుతున్న లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జీ

అల్లిపురం, న్యూస్‌టుడే : విశాఖ రైల్వే జోన్‌కు సంబంధించి గెజిట్ విడుదల చేయాలని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేశారు. శనివారం డాబాగార్డెన్స్ సమీప వీజేఎఫ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గెజిట్ విడుదలపై ఇప్పటికే కేంద్ర రైల్వే మంత్రికిలేఖ రాశామన్నారు. జోన్‌కు సంబంధించి అదనపు రైళ్లు, ప్రాజెక్టులు వచ్చేలా సీఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.ఎస్.ఎస్.మూర్తి, గోపి, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our **MVP COLONY BRANCH**

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT D	50	50,000	25,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
LT P	50	4,000	2,00,000
FT VZ	40	1,25,000	50,00,000
FT Z	40	25,000	10,00,000
TT T	30	10,000	3,00,000
ST V	25	1,00,000	25,00,000

Please Contact Branch Manager **Mr. M. SUDHAKAR**, for further details.
Mobile No. 80085-96280, Landline: 0891-2724848, 2710591

ఉద్రిక్తతకు దారి తీసిన డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

★ విద్యార్థి సంఘాలు, కుటుంబ సభ్యుల ఆందోళన
★ భవనంపైకి ఎక్కి దూకేస్తామని బెదిరింపులు
★ పోలీసుల హామీతో శాంతించిన విద్యార్థులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: విశాఖ నగరంలో డిగ్రీ విద్యార్థి సాయితేజ్(21) ఆత్మహత్య చేసుకోవడానికి కారకులపై చర్యలు తీసుకోవాలని శనివారం విద్యార్థి సంఘాలు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సాయితేజ్ మృతదేహానికి శనివారం ఉదయం కేజీహెచ్ శవాగారంలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు. అక్కడికి చేరుకున్న విద్యార్థి సంఘాలు నిరసనకు దిగాయి. వేధించిన మహిళా అధ్యాపకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంవీపీ కాలనీలోని సమతా కళాశాల వద్దకు చేరుకుని రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. రాత్రి వరకు ఈ ధర్నా కొనసాగడంతో ట్రాఫిక్ నిలిచిపోయి వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. 7గంటల సమయంలో మృతుడి సోదరుడు, ముగ్గురు సహచర విద్యార్థులు కళాశాల భవనంపైకి ఎక్కి దూకేస్తామని బెదిరించారు. దీంతో కళాశాల వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఏసీపీలు లక్ష్మణమూర్తి, నరసింహమూర్తి, ఎంవీపీ, దిశా స్టేషన్ల సీఐలు ప్రసాద్, నిర్మల, పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించి కిందకు దిగి వచ్చారు. అనంతరం కళాశాల యాజమాన్యం, మృతుడి కుటుంబ సభ్యులతో తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, నగర పోలీసు కమిషనర్(సీపీ) శంఖబ్రత బాగ్చీ చర్చలు జరిపారు. రూ.10లక్షల పరిహారం, మృతుడి సోదరుడు, సోదరిని ఉచితంగా చదివిస్తామని హామీ ఇవ్వడంతో కుటుంబసభ్యులు ధర్నా విరమించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళా అధ్యాపకులను విచారించాలని దిశా స్టేషన్ పోలీసులను సీపీ ఆదేశించారు.

మైకులో విద్యార్థులను వారిస్తున్న దిశా స్టేషన్ సీఐ నిర్మల

కళాశాల భవనంపైకి ఎక్కి ఆందోళన చేస్తున్న విద్యార్థులు

Radisson BLU
RESORT VISAKHAPATNAM
TENDER NOTICE
Sealed Tenders are invited for Fixed Price Annual Supply Contract in the following categories to Raddisson Blu Resort, Rushikonda Beach Road, Visakhapatnam. The Period of contract will be for **12 months Commencing from 01-02-2026 to 31-01-2027**

CATEGORIES

Vegetables/ Exotic Vegetables	Fish IQF & Fresh Sea Food
Fruits (Indian / Imp)	Fresh Male Mutton
Fresh & Frozen Food Items	Poultry (Chicken, Cold Cuts, Eggs)
Milk & Dairy Products	Canned Food Products, Bakery Products
Ice Cream, Mineral Water	Printing & Office Stationery
Groceries, Dry Fruits, Rice	Tent House,Scrap,Charcoal,Rock Salt
Frozen Buffalo Meat & Pork Items	House Keeping Cleaning Supplies
Hardware, Plumbing, Electrical & Paints, Waste Cooking Oil, Disposable Items, Fuel Gel, HSD, Cooking Gas Cylinder.	

Tender Forms: will be available with the Finance Department starting from **03-11-2025** to **12-11-2025** between 10 am to 5 pm. Duly filled Application to be submitted on or before **19-11-2025** before 5 pm in a sealed envelope. **Raddisson Blu Resort** Visakhapatnam reserves the right to reject any or all tenders without assigning any reason whatsoever *(Non Refundable Participation Fees of Rs.500 per application is applicable).
Contact - Mobile No : **91542 47308 / 91548 31194**
RADISSON BLU RESORT
Rushikonda Beach Road, Visakhapatnam- 530045

ఆర్థికాభివృద్ధికి సహకార బ్యాంకుల పాత్ర కీలకం

జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : దేశ ఆర్థికాభివృద్ధిలో సహకార బ్యాంకుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. షీలానగర్ అయ్యప్పస్వామి ఆలయం పక్కన ది కనకమహాలక్ష్మీ కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ నూతన శాఖను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఆర్థిక సహకారం అందించడానికి బ్యాంకు నిత్యం కృషిచేయాలన్నారు. డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ.. అక్కయ్యపాలెం కేంద్రంగా ఏర్పడిన సంస్థ షీలానగర్‌లో 37వ శాఖ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కనకమహాలక్ష్మీ కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ రూ.1769 కోట్ల టర్నోవర్‌తో నడుస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంకు అధికారిణి టి.ప్రవీణ, వీసీబీ వైస్ ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, సంస్థ ఛైర్మన్ జామిశెట్టి వెంకట సత్యనారాయణమూర్తి, రామకృష్ణంరాజు, కొమ్మారెడ్డి రాంబాబు, రామకృష్ణ, శ్యామ్‌కిశోర్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరిట మోసం

మహిళా న్యాయవాది సహా ఇద్దరు అరెస్టు

సత్యవతి అప్పలరమణ సదాశివరావు

గాజువాక, న్యూస్‌టుడే: తాను న్యాయవాదినని, జిల్లా కోర్టులో అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగుల నుంచి రూ.4.లక్షల వరకూ వసూలు చేసిన కేసులో మహిళా న్యాయవాది పి.సత్యవతి(58), సహాయకులు జి.అప్పలరమణ(33), ఎ.సదాశివరావు(63)లను గాజువాక పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సీఐ అళహరి పార్థసారథి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గాజువాక జోగవానిపాలేనికి చెందిన సత్యవతి న్యాయవాదిగా కొనసాగుతున్నారు. బాధితులు జి.శ్రీను, జి.కొండబాబులకు కోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆమె నమ్మించారు. సహాయకులు ఆటోడ్రైవర్లు జి.అప్పలరమణ(33), ఎ.సదాశివరావుల సాయంతో వారి నుంచి రూ.4,04,500 వసూలు చేశారు. అయితే తాము చెల్లించిన డబ్బు తిరిగి ఇచ్చేయాలని బాధితులు కోరగా, తాను న్యాయవాదినని, తనపై ఎలాంటి చర్యలు తీసుకోలేరని బెదిరించినట్లు దర్యాప్తులో తేలిందని సీఐ తెలిపారు. నిషేధిత డిపాజిట్ పథకాల చట్టం-2019 కింద వీరి ముగ్గుర్నీ అరెస్టు చేశారు. గాజువాక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య చేసి.. స్వామి అవతారమెత్తి..!

మారువేషంలో తిరుగుతున్న నిందితుడి అరెస్టు

నాటి యుగంధర్, నేటి భైరవస్వామి

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ లక్ష్మణమూర్తి, చిత్రంలో సీఐ ఎర్రన్నాయుడు, తదితరులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తి మారువేషంలో తిరుగుతుండడంతో.. రెండో పట్టణ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి అరెస్టు చేశారు. శనివారం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ లక్ష్మణమూర్తి తెలిపిన వివరాలివి. 2021లో రెండో పట్టణ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో మద్దిలపాలేనికి చెందిన పి.యుగంధర్(39) ప్రధాన నిందితుడు. అతడిపై అప్పట్లోనే రౌడీషీట్ ఉంది. కేసు విచారణ నేపథ్యంలో కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరిగేవాడు. గడ్డం, మీసం పెంచి తలకట్టుతో వేషం మార్చి భైరవస్వామిగా పేరు మార్చుకున్నాడు. ఇన్నాళ్లు హిమాలయాలు, కాశీ, కేదార్‌నాథ్, బద్రీనాథ్ తదితర ఆధ్యాత్మిక ప్రాంతాల్లో తిరుగుతూ పోలీసుల నుంచి తప్పించుకున్నాడు. దీంతో అతడిపై నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ అయింది. ఎట్టకేలకు నిందితుడు విశాఖ వస్తున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కార్యక్రమంలో సీఐ ఎర్రన్నాయుడు, ఎస్సైలు సతీష్, మన్మథరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	111	105
లైవ్	138	125
డ్రెస్డ్	200	220
స్కిన్‌లెస్	228	230

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
విశాఖపట్నం బ్రాంచ్, డోర్ నెం. 47/15/12, స్టేషన్‌రోడ్డు, ద్వారకానగర్, విశాఖపట్నం-530016. ఫోన్ : 8925950121, ఇ-మెయిల్ ఐడి: Iob0121@iob.in
ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు
సర్ఫేసీ చట్టం, 2002 నందలి సెక్షన్ 13, సబ్-సెక్షన్ (2) ప్రకారం జారీచేయబడినది

నెం.	ఋణ స్వభావం	లిమిట్ (రూ.లలో)	వడ్డీ రేటు	డిమాండ్ నోటీసు తేదీ	తేది. 28.08.2025 నాటికి మొత్తం బకాయి
1	SUBHAGRUHA - HOUSING LOANS 0121035170000271	రూ. 37,80,000/-	ROI 10.00%	28.08.2025	రూ. 38,12,908/-

NPA తేది: 26.08.2025 డిమాండ్ నోటీసు తేది: 09.09.2025
తేది: 09.09.2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
విశాఖపట్నం బ్రాంచ్, డోర్ నెం. 47/15/12, స్టేషన్‌రోడ్డు, ద్వారకానగర్, విశాఖపట్నం-530016. ఫోన్ : 8925950121, ఇ-మెయిల్ ఐడి: Iob0121@iob.in
ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు
సర్ఫేసీ చట్టం, 2002 నందలి సెక్షన్ 13, సబ్-సెక్షన్ (2) ప్రకారం జారీచేయబడినది

నెం.	ఋణ స్వభావం	లిమిట్ (రూ.లలో)	వడ్డీ రేటు	డిమాండ్ నోటీసు తేదీ	తేది.21.10.2025 నాటికి మొత్తం బకాయి
1	SUBHAGRUHA - HOUSING LOANS 0121035170000132	రూ. 55,84,000/-	ROI 10.50%	21.10.2025	రూ. 56,39,219/-

NPA తేది: 19.10.2025 డిమాండ్ నోటీసు తేది: 23.10.2025
తేది: 23.10.2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్ర్కీన్-1
మాస్ జాతర

స్ర్కీన్-2
కె ర్యాంప్

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం ఆలయానికి విచ్చేశారు. వీరికి డిప్యూటీ ఈవో సింగం రాధ, అర్చకులు స్వాగతం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. డిప్యూటీ ఈవో స్వామివారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: పురుషోత్తపురం ఎన్ఏడీ కాలనీకి వెళ్లే రహదారిలో గోతులు ఏర్పడడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – **ముత్యాలరావు**
✓: నిధులు మంజూరైన వెంటనే మరమ్మతులు చేయిస్తాం. –శంకర్రావు, జడ్పీ, జోన్–8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం కలపాక పంచాయతీలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. – **శ్రీను.** ✓: సిబ్బందిని పంపి, కుక్కల్ని పట్టి తరలిస్తాం. –**మురళీధర్ పట్నాయక్, ఈవోపీఆర్డీ, పరవాడ**

పొదలు తొలగించారు

స్పందనకు వందనం

వేపగుంట, న్యూస్‌టుడే : నాయుడుతోట నుంచి మేహాద్రి రిజర్వాయర్‌కు వెళ్లే మార్గంలోని అప్పలనర్సయ్య కాలనీ ముఖద్వారానికి ఎదురుగా ఉన్న విద్యుత్తు స్తంభంపై పొదలు అల్లుకుపోయాయి. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. విద్యుత్తు ఏఈ సురేశ్ స్పందించి, తమ సిబ్బందితో తుప్పల్ని తొలగించారు.

అన్నదాన ప్రభువే.. శరణమయ్యప్ప

అయ్యప్ప స్వామి

అయ్యప్ప ఆలయాల్లో మాలధారణ భక్తులకు అన్నదానం

పెందుర్తి, న్యూస్‌టుడే: హరిహర సుతుడు అయ్యప్ప స్వామిని భక్తజనం అన్నదాన ప్రభువుగా కీర్తిస్తారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన మాలధారులకు భిక్ష(అన్నదానం) అందించిన వారిపై మణికంఠుడి అనుగ్రహం ఉంటుందని విశ్వసిస్తారు. ఇంతటి పవిత్రమైన కార్యాన్ని నిత్యం వందలాది మందికి అందించాలన్న లక్ష్యంతో పలు దేవాలయాలు, పీఠాలు అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు మండలం రోజులు నిత్యాన్నదానం చేస్తున్నారు.

భక్తుల సహకారంతో నిర్వహణ..

అయ్యప్ప దీక్ష స్వీకరించిన భక్తులు వివిధ కారణాలతో ఇళ్ల వద్ద భోజనం చేయలేని పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే భక్తులైన దాతల సహకారంతో ఆలయాలు, పీఠాలు మాలధారణ భక్తులకు అసౌకర్యం లేకుండా ఈ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. నిత్యం వేలాది మందికి ఆహారం తయారు చేసి పెట్టడంలో పీఠాల కుటుంబ సభ్యులు, ఆలయ భక్త బృందాల సభ్యులు భక్తి శ్రద్ధలతో శ్రమిస్తున్నారు.

★ పెందుర్తిలోని ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గత నెల 26 నుంచి నిత్యాన్నదానం ప్రారంభించారు. డిసెంబర్ 6వ తేదీ వరకు ప్రతి రోజు భక్తులకు అన్నదానం చేయనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. మాలధారులతో పాటు వారితో వచ్చిన కుటుంబ సభ్యులకు కూడా భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ★ సుజాతనగర్‌లోని శ్రీపూర్ణ పుష్కల సమేత ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ నెల 27వ తేదీ వరకు భక్తుల సహకారంతో రోజుకు 150 మందికి అన్నదానం చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త వాకా చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ★ వేపగుంట కూడలి సమీపంలోని శివాలయం కొండపై ఉన్న అయ్యప్ప స్వామి సన్నిధిలో డిసెంబర్ 1వ తేదీ వరకు 200 మంది దీక్షాధారులకు ప్రతిరోజు భిక్ష అందజేయనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ★ 98వ వార్డు అప్పన్నపాలెం దరి శ్రీకృష్ణాలయం సమీపంలో శ్రీధర్మశాస్త్రా ద్రవిడ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ వరకు అయ్యప్ప మాలధారులకు భిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు సుమారు 600 మంది ఇక్కడ అన్నదానం చేస్తున్నారు. ★ వేపగుంట దరి కృష్ణానగర్ అయ్యప్ప స్వామి, 93వ వార్డు ప్రహ్లాదపురంలోని నూకాంబిక ఆలయాల్లో కార్తిక మాసం నెల రోజులు కొనసాగనున్నాయి.

భిక్ష స్వీకరిస్తున్న అయ్యప్ప మాలధారణ భక్తులు

చిత్రాలతో మెప్పించి.. విజేతలుగా నిలిచి..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

వేపగుంట, న్యూస్‌టుడే: చిత్రలేఖనం పోటీలు విద్యార్థుల సృజనాత్మకతకు పదును పెడతాయని ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల కో-ఆర్డినేటరు జీవీఎస్.భగవాన్ అన్నారు. శనివారం గోపాలపట్నం సమీప ఆర్ఆర్ వెంకటాపురం ఆళ్వార్‌దాస్ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగలు' అనే అంశంపై జరిగిన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఎల్.హనుశ్రీ ప్రథమ, వై.రక్షిత ద్వితీయ, డి.దీక్షిత తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మత్స్యకార కుటుంబాలకు నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పరవాడ, న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. తుపాను నేపథ్యంలో ముత్యాలమ్మపాలెం పంచాయతీలో మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం సమకూర్చిన 50 కిలోల బియ్యం, కిలోచొప్పున ఉల్లిపాయలు, పప్పు, పంచదార, నూనె, బంగాళదుంపలను శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం పంచాయతీల్లో 1801 కుటుంబాలకు, మూలస్వయంభూరం గ్రామంలో 15 కుటుంబాలకు చేయూత అందిస్తున్నామన్నారు. అనంతరం తుపాను సమయంలో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు, సిబ్బందిని ఎమెల్యే సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రత్యేకాధికారిణి అనిత, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రమేశ్‌నాయుడు, సర్పంచి చింతకాయల సుజాత, మాజీ సర్పంచి ముత్యాలు, ఎంపీటీసీ సభ్యురాలు దేవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సబ్బవరం విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు, పీఈటీలు

సబ్బవరం, న్యూస్‌టుడే: అంతర్ జిల్లాల జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక శనివారం సబ్బవరం అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈనెల 7 నుంచి బాపట్ల జిల్లా చీరాలలో ఈ పోటీలు జరగనున్నాయి. సబ్బవరం గురుకులం నుంచి పి.సాగర్, పుప్పాల అవినాష్, పి.ప్రవీణ్ కుమార్, ఎంఏఎల్ కళాశాల నుంచి జి.ఆశ్రిత్‌కుమార్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ కేశవరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, సూర్యనారాయణ, ఏపీ టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ నెల 26 నుంచి 30 వరకు జమ్ముకశ్మీర్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

జాతీయ థాంగ్‌టా క్రీడలో ప్రతిభ

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలానికి చెందిన విద్యార్థి కేకేవీఎస్.సాత్విక్ గతనెల 28 నుంచి 30 వరకు గోవాలో నిర్వహించిన 31వ జాతీయ సబ్ జూనియర్ థాంగ్‌టా ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో ఏపీ రాష్ట్రం తరఫున పాల్గొని 41 కేజీల విభాగంలో రజత పతకం సాధించినట్లు కోచ్ గొర్లె పుష్పారావు శనివారం తెలిపారు. ఈ మేరకు వాడచీపురుపల్లిలో జరిగిన కార్యక్రమంలో విజేత సాత్విక్‌ను మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు తదితరులు అభినందించారు. కార్యక్రమంలో ఎం.తులసీరావు, కూండ్రపు శ్రీను, యూనస్ రాణి తదితరులు పాల్గొన్నారు.

నీటి నమూనాల సేకరణ

స్పందనకు వందనం

ముల్లోడు గెడ్డవాగులో నీటి నమూనాలు సేకరిస్తున్న పీసీబీ సిబ్బంది

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడలోని పెద్దచెరువు, ముల్లోడు గెడ్డ తదితర ప్రాంతాలను శనివారం కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు పరిశీలించారు. ఫార్మా రసాయనాలు చెరువులోకి చేరడంతో దుర్వాసన వస్తున్న నేపథ్యంలో 'పెద్ద చెరువుకు జల గండం' శీర్షికతో గతనెల 31న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పీసీబీ ఈఈ ముకుందరావు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది పెద్దచెరువు, ముల్లోడు గెడ్డలోని నీటి నమూనాలను సేకరించి తీసుకెళ్లారు. ల్యాబ్‌లో పరీక్షలు చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఈఈ తెలిపారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన లారీ

పరవాడ, న్యూస్‌టుడే: రహదారి డివైడర్‌పైకి ఓ లారీ దూసుకెళ్లిన ఘటన లంకెలపాలెం-పరవాడ మార్గంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. లంకెలపాలెం నుంచి పరవాడ వెళ్తున్న లారీ రాంకీ ఫైర్‌స్టేషన్ వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న కారును తప్పించే క్రమంలో అదుపుతప్పి డివైడర్ పైకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో లారీ ముందు చక్రాలు దెబ్బతిన్నాయి. డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. నిత్యం రద్దీగా ఉండే రహదారిలో ఆ సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

వాడచీపురుపల్లిలో వృద్ధురాలికి నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

పరవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం పెందుర్తి నియోజకవర్గంలో విజయవంతంగా జరిగింది. పరవాడ మండలంలోని నాయుడుపాలెం, వాడచీపురుపల్లి గ్రామాల్లో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని పలువురు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్‌నాయుడు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, కూటమి నాయకులు కన్నూరు వెంకటరమణ, కూండ్రపు శ్రీరామ్మూర్తి, సన్ని, బుగిడి గోవింద, లాలం ఈశ్వరరావు, కూండ్రపు శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో 97 శాతం పింఛన్ల పంపిణీ చేశామని ఎంపీడీవో పి.పద్మజ తెలిపారు. శనివారం ఆమె మండలంలోని బల్లిపాలెం, నారపాడు, బాటజంగాలపాలెం, నల్లరేగులపాలెం, గాలిభీమవరం గ్రామాల్లో పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.

బల్లిపాలెంలో నగదు అందిస్తున్న ఎంపీడీవో పద్మజ

పెందుర్తిలో 94.37శాతం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలోని తొమ్మిది గ్రామ సచివాలయాల పరిధిలో 94.37శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీవో గుండు అప్పలరాజు తెలిపారు. మండలంలో 4,193మందికి గాను 3,957మందికి రూ.1,68,26,000 నగదు పంపిణీ చేసినట్లు వివరించారు. మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు.

వాలిమెరకలో పింఛన్ల పంపిణీని పర్యవేక్షిస్తున్న పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు

'గానప్రియ' ప్రతిభకు ప్రశంసలు

గానప్రియను సత్కరిస్తున్న నారాయణరావు, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే : పార్లమెంట్‌లో ప్రసంగించిన పెందుర్తి మండలం రాంపురం గ్రామానికి చెందిన ఎం.గానప్రియను శనివారం పలువురు అభినందించారు. ఢిల్లీ నుంచి తిరిగొచ్చిన ఆమెను జీవీఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, విశ్రాంత ఎంఈవో బి.సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో గానప్రియ తల్లిదండ్రులు శ్రీను, భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులు నాగు, త్రినాథ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ★ ఏపీ ఆయిల్ సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, ఏపీపీఎస్సీ మాజీ ఛైర్మన్ గొల్లు సూర్యనారాయణ ఫోన్‌లో గానప్రియకు అభినందనలు తెలిపారు.

పాఠశాల సమస్యలపై సమీక్ష

ప్రమాదకరంగా ఉన్న చెట్టును పరిశీలిస్తున్న కార్పొరేటరు బల్ల శ్రీనివాసరావు, తదితరులు

వేపగుంట, న్యూస్‌టుడే : వేపగుంట జడ్పీ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన పాఠశాలను సందర్శించి, వివిధ అంశాలపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల వర్షాలకు పాఠశాల ప్రాంగణంలోని భారీ వృక్షం పక్కకు ఒరగడంతో, వెంటనే జీవీఎంసీ సిబ్బందితో తొలగిస్తామని కార్పొరేటర్ తెలిపారు. పాఠశాల గదులతో పాటు, మరుగుదొడ్ల వద్ద పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు.

దారంతా గుంతలు.. తప్పని అవస్థలు

ఫోకస్

సబ్బవరం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా సబ్బవరం మండలం అసకపల్లి-లంకెలపాలెం రహదారి అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు చేరి రహదారి చెరువును తలపిస్తోంది. ఏడేళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. ఈ రహదారి సుమారు 12కి.మీ. పొడవు ఉంటుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లంకెలపాలెం నుంచి సుమారు 7కి.మీ పొడవున మరమ్మతులు చేపట్టింది. మిగిలిన 5 కి.మీ పొడవున కంకర వేసి గుంతలు పూడ్చింది. ప్రస్తుత వర్షాలకు కంకర తేలిపోతుంది. గుంతలు పెద్దవవుతున్నాయి. దీంతో ఫార్మాసిటీ, ఎస్ఈజెడ్, ఏపీఎస్ఈబీ వెళ్లే ఉద్యోగులు, సుమారు పది గ్రామాల ప్రజలు ఈ మార్గం ద్వారా ప్రయాణం సాగించడానికి అవస్థలు పడుతున్నారు. గుంతల కారణంగా అదుపుతప్పి పడిపోతున్నామని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి మిగిలిన రహదారికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

బురద రంగు.. నీచు వాసన

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-8 పరిధిలో సరఫరా అవుతున్న మంచినీరు రంగు మారడంతో పాటు నీచు వాసన వస్తోందని పలు కాలనీల ప్రజలు వాపోయారు. ఇటీవల కురిసిన వర్షాలతో తాటిపూడి జలాశయం నుంచి సరఫరా అవుతున్న నీరు ఎర్రగా వస్తోంది. దీనికి తోడు దుర్వాసన వస్తోందని పలువురు చెబుతున్నారు. మూడు రోజులుగా చినముషిడివాడ గణేశ్‌నగర్‌లో రంగుమారిన నీటితో ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసి చంద్రశేఖర్ తెలిపారు. దీనిపై జోన్-8 నీటి సరఫరా విభాగ ఏఈ రాజశేఖర్ మాట్లాడుతూ నీటిని శుద్ధి చేసే చర్యలు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. దుర్వాసన రాకుండా ట్యాంకులు శుభ్రం చేయిస్తామన్నారు.

సింహాద్రినాథుడికి వైభవంగా స్వర్ణ తులసీదళార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాద్రినాథుడికి శనివారం స్వర్ణ తులసీదళార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు.

'అయోడిన్' లోపం.. రుగ్మతలకు మూలం

సబ్బవరం, న్యూస్‌టుడే : మానవ శరీరంలో అయోడిన్ లోపిస్తే అనేక రుగ్మతలు వస్తాయని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.హైమావతి అన్నారు. ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సబ్బవరం మండలం ఆరిపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అయోడిన్ లోపంతో వచ్చే రుగ్మతలపై విద్యార్థులకు వివరించారు. జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎస్‌సీడీ ఎస్తేర్ రాణి, సబ్బవరం పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ చక్రవర్తి, సీహెచ్‌వో స్వర్ణలత, ప్రధానోపాధ్యాయుడు ఎంజే రవీంద్రబాబు పలు సూచనలు చేశారు.

మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి హైమావతి

చెరువులో వృద్ధుడి మృతదేహం గుర్తింపు

సబ్బవరం, న్యూస్‌టుడే : ఆవులను మేతకు తీసుకువెళ్లిన ఓ వృద్ధుడు, చెరువులో మృతదేహమై తేలిన ఘటన సబ్బవరం మండలం బాటజంగాలపాలెం బంజరులో చోటు చేసుకుంది. శనివారం బాధిత కుటుంబ సభ్యులు, సీఐ రామచంద్రరావు తెలిపిన వివరాలివి. గ్రామానికి చెందిన **ఇందుకూరి వెంకట రమణ రాజు** (60) శుక్రవారం మధ్యాహ్నం ఆవులను మేతకు తీసుకెళ్లి, సాయంత్రమైనా ఇంటికి తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టగా, శనివారం ఉదయం చిక్కాల చెరువులో వెంకట రమణరాజు మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

అభివృద్ధికి అవినీతే ఆటంకం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అభివృద్ధికి అవినీతి పెద్ద ఆటంకంగా మారిందని, ప్రతి ఒక్కరు నిజాయతీగా ఉన్ననాడే అభివృద్ధి సాధ్యమని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ అన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా శనివారం ఏయూలోని డాక్టర్ వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా నిలిచి దేశాభివృద్ధిలో భాగం కావాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, వివిధ విభాగాల ప్రిన్సిపాళ్లు, డీన్‌లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో ధ్యాన మందిరం ప్రారంభం

పరవాడలో ర్యాలీ చేస్తున్న పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రతినిధులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడలో నూతనంగా నిర్మించిన పృథ్వీ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని శనివారం సీనియర్ పిరమిడ్ మాస్టర్ శివగణేశ్వరరావు వనిత దంపతులు ప్రారంభించారు. పరవాడకు చెందిన సత్యనారాయణ, వెంకటలక్ష్మీ దంపతులు ఈ ధ్యాన మందిరాన్ని నిర్మించారు. ధ్యానం సంపూర్ణ ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, బుద్ధికుశలతకు, ఆనందంగా జీవించడానికి ఎంతో దోహదపడుతుందని శివగణేశ్వరరావు అన్నారు. అనంతరం పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రతినిధులు ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని గ్రామంలో శాకాహార సద్భావన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రామునాయుడు, బాల మేడమ్, మూర్తి, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవస్థలపై అవగాహన అవసరం

ప్రసంగిస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శంకర్

సబ్బవరం, న్యూస్‌టుడే: సమాజంలో అన్ని వ్యవస్థలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శంకర్ అన్నారు. నిఘా వారోత్సవాల్లో భాగంగా శనివారం కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.... ప్రభుత్వ సంస్థల్లో ఎక్కడైనా అవినీతి, అక్రమాలు జరిగితే విద్యార్థులు ప్రశ్నించాలని, ఆయా ఘటనలపై అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్.సత్యనారాయణ, అధ్యాపకులు రజిని, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకాదశి పూజలు.. పోటెత్తిన భక్తులు..

వేంకటాద్రిపై స్వామికి అలంకరణ

సుజాతనగర్ హరిహర క్షేత్రంలో..

రవినగర్ శేషాద్రి శిఖరంపై..

రాంపురంలో సత్యనారాయణ స్వామి

పెందుర్తి, న్యూస్‌టుడే: కార్తిక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని వివిధ దేవాలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివెళ్లడంతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ★ పెందుర్తి వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యుల నేతృత్వంలో అర్చకులు విశేష అర్చనలు చేశారు. శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత బస్సు రవాణా, అన్నదానం సదుపాయం కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు రామానుజాచార్యులు తెలిపారు. పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్, ట్రాఫిక్ ఎస్సై నరసింగరాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. ★ సుజాతనగర్ హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామికి విశేషపూజలు జరిపారు. కేదారేశ్వరుడికి విశేష అలంకరణ చేసి అర్చనలు చేశారు. ★ వేంకటాద్రి ఘాట్‌రోడ్డులోని శ్రీమహాకామేశ్వరీ సహిత ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో, రాంపురం సాధూమఠం దరి శ్రీరమా సత్యనారాయణ స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. **వేపగుంట, న్యూస్‌టుడే:** నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో ఏకాహం పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో అఖండ దీపారాధన ఏర్పాటు చేశారు. నాయుడుతోట వెంకటసాయినగర్, వేపగుంట మెట్టపైనున్న శివాలయాల్లో, ముత్యమాంబ, కృష్ణానగర్ దుర్గామల్లేశ్వర సహిత అయ్యప్పస్వామి ఆలయంలో, ప్రహ్లాదపురం, సింహపురి కాలనీ, శానాతివానిపాలెం, లక్ష్మీపురం, నరవ ఉమానాగలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ కొండపై కొలువైన శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

వేంకటాద్రిపై శ్రీవారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో..

ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ కొండపై..

(c) eenadu

క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ ఇలా!

చెఫ్ స్పెషల్

పిల్లలు కుకీసను చాలా ఇష్టపడతారు. అందులోనూ క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ అయితే.. చూసేందుకు ఆకర్షణీయంగా, రుచిలో అద్భుతంగా ఉండి మరింత నచ్చేస్తాయి. వాటిని సులువైన పద్ధతిలో ఇలా చేసి చూడండి.

కావలసినవి: అన్‌సాల్టెడ్ బటర్ - కప్పు, పంచదార పొడి - ముప్పావు కప్పు, వెనిలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూన్, మైదాపిండి - 2 కప్పులు, ఉప్పు - చిటికెడు, పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలు (ఆన్‌లైన్‌లో దొరుకుతాయి) - అర కప్పు చొప్పున, వైట్ చాక్లెట్ - అలంకరించేందుకు

తయారీ: క్రాన్‌బెర్రీలను ముక్కలుగా కోసి ఉంచాలి. వెడల్పాటి పాత్రలో వెన్న, పంచదార పొడి, వెనిలా ఎక్స్‌ట్రాక్ట్, ఉప్పు వేసి ఎలక్ట్రిక్ మిక్సర్‌తో నాలుగు నిమిషాల పాటు బాగా కలపాలి. అందులో కొంచెం కొంచెం మైదా వేస్తూ బీట్ చేయాలి. మొత్తం కలిసిపోయి, మెత్తటి పిండి తయారయ్యింది- అనుకున్నాక.. పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలను జోడించాలి. అవి ఒకే దగ్గర కాకుండా పిండి అంతటా సమంగా ఉండేలా కలపాలి. ఈ పిండిని రెండు భాగాలు చేసి పాలిథిన్ కాగితంతో చుట్టి.. రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. రెండు గంటల తర్వాత పిండిని బయటకు తీసి.. పావు అంగుళం మందం ఉండేలా గుండ్రంగా లేదా, చతురస్రంగా కుకీస్ చేసుకోవాలి. వాటిని బేకింగ్ షీట్ మీద ఒకదానికొకటి తగలకుండా పరిచేసుకుని అమర్చాలి. అవెన్‌ను 160 డిగ్రీల సెల్సియస్ వద్ద ప్రీహీట్ చేసి.. 12 నిమిషాలు బేక్ చేయాలి. చల్లారాక.. వైట్ చాక్లెట్‌ను చిలకరించాలి. అంతే.. రుచికరమైన కుకీస్ రెడీ.

వనంలో విందు

కార్తికమాసంలో పూజలు, పెళ్లిళ్ల కోలాహలంతో పాటు ఊరూ వాడా వనభోజనాల సందడి కనిపిస్తుంది. మనసుకు నచ్చిన ఆత్మీయులతో కలిసి పచ్చటి చెట్ల మధ్య పంచభక్ష్య పరమాన్నాలు తింటుంటే.. అంతకంటే ఆనందం ఇంకేముంటుంది! మీ వనభోజనంలో వీటిని చేర్చుకుని చూడండి...

అలసంద వడలు

కావలసినవి: అలసందలు - కప్పు, బియ్యప్పిండి - 4 స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు - పావు స్పూన్, మొక్కజొన్న పిండి - ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, అల్లం ముద్ద, జీలకర్ర - స్పూన్ చొప్పున, ఉల్లిపాయ - 1, పచ్చిమిర్చి - 2, కొత్తిమీర తరుగు - పావు కప్పు, నూనె - వేయించేందుకు సరిపడా

తయారీ: అలసందలను కడిగి, నానబెట్టాలి. నాలుగు గంటల తర్వాత ఉప్పు చేర్చి.. గ్రైండ్ చేయాలి. పిండిని వెడల్పాటి పాత్రలోకి తీసి.. పసుపు, అల్లం ముద్ద, జీలకర్ర, సన్నగా తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో గారెలు చేసి.. కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని టిష్యూ కాగితం మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చుకుంటాయి. కరకరలాడే అలసంద వడలు కొబ్బరి లేదా పల్లీ పచ్చడితో తింటే వహ్వా అనిపిస్తాయి.

క్యారెట్ గులాబ్‌జామ్

కావలసినవి: పంచదార - 250 గ్రాములు, పాలు - 200 ఎం.ఎల్, యాలకులు - 4, క్యారెట్లు - 600 గ్రా, మిల్క్ పౌడర్ - 100 గ్రా, నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు, ఉప్మారవ్వ - 5 టేబుల్ స్పూన్లు, నూనె - వేయించేందుకు సరిపడా, పిస్తా పలుకులు - 2 స్పూన్లు

తయారీ: పంచదారలో 200 ఎం.ఎల్ నీళ్లు, యాలకులు చేర్చి సన్న సెగ మీద కలియతిప్పుతుండాలి. కొంచెం చిక్కగా అయ్యాక దించేసి పక్కనుంచాలి. క్యారెట్లను కడిగి.. పీల్ చేసి.. గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. క్యారెట్ ముద్దను వేయించాలి. అది వేగిన తర్వాత పాలు, రవ్వ జతచేసి.. కలియబెడుతుండాలి. పాలన్నీ ఇగిరిపోయి.. పొడిపొడిలాడుతున్నప్పుడు మిల్క్ పౌడర్ జోడించి.. ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. దగ్గరగా అయ్యాక సెగ తీసేసి.. ఆరేడు నిమిషాల పాటు చల్లారనివ్వాలి. ఈ మిశ్రమంతో చిన్న బాల్స్‌లా చేసి కాగుతున్న నూనెలో దోరగా వేయించాలి. వాటిని పంచదార సిరప్‌లో వేసి, పిస్తా పలుకులు చల్లాలి. అవి ఓ గంట నానితే చాలు.. నోరూరించే క్యారెట్ గులాబ్‌జామ్ రెడీ.

పనస పులావ్

కావలసినవి: బాస్మతి బియ్యం - 2 కప్పులు, పనసకాయ ముక్కలు - 3 కప్పులు, పెరుగు - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, నెయ్యి - టేబుల్ స్పూన్, ఉల్లిపాయలు - పెద్దవి 2, టొమాటో - 1, పుదీనా, కొత్తిమీర తరుగు - గుప్పెడు చొప్పున, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒకటిన్నర స్పూన్, పచ్చిమిర్చి - 4, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర, కచ్చాపచ్చా దంచిన మిరియాలు, పులావ్ పౌడర్ - స్పూన్ చొప్పున, పసుపు - అర స్పూన్, యాలకులు - 3, లవంగాలు - 5, దాల్చినచెక్క - అంగుళం ముక్క, స్టార్‌మొగ్గ - 1, జాపత్రి - కొద్దిగా, బిర్యానీ ఆకులు - 2, జీడిపప్పులు - 10, నిమ్మరసం - పావు స్పూన్



తయారీ: పనసకాయ ముక్కలను నీళ్లలో వేసి ఉంచాలి. బియ్యం కడిగి ఓ పావుగంట నానబెట్టాలి. కుక్కర్‌లో నూనె, నెయ్యి వేడిచేసి.. బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క, స్టార్‌మొగ్గ, యాలకులు, లవంగాలు, జాపత్రి, జీలకర్ర, మిరియాలు, జీడిపప్పులు, వేయించాలి. అవి వేగాక పుదీనా, ఉల్లి తరుగు, టొమాటో, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు, పనసకాయ ముక్కలు జతచేసి.. కలియతిప్పుతుండాలి. అవి కాస్త వేగాక.. ధనియాల పొడి, గరంమసాలా, పసుపు, ఉప్పు, పులావ్ పౌడర్, పెరుగు వేసి కలపాలి. నిమిషం తర్వాత బియ్యం, తగినన్ని నీళ్లు జోడించి రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. కుక్కర్ మూత తెరిచి.. కొత్తిమీర తరుగు, నిమ్మరసం చల్లితే పనస పులావ్ పూర్తయినట్టే. ఇందులోకి కీరదోస రైతా సూపర్‌గా ఉంటుంది. ఈ లెక్కల ప్రకారం అవసరమైనంత మోతాదులో చేసుకోవాలి.

కీళ్లనొప్పులను తగ్గిస్తాయివి!

ఆహారం ఆరోగ్యం

అనేక పదార్థాల్లో నువ్వులు ఉపయోగిస్తాం. ఇవి రుచిలోనే కాదు.. పోషకవిలువలు అందించడంలోనూ అదుర్స్! ● నువ్వులను మన ఆహారంలో చేర్చుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ● ఎముకలకు పటుత్వం వస్తుంది. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ● ఆయుర్వేద వైద్యంలో వీటిని మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు. ● రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తంలో చక్కెర స్థాయి క్రమంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. ● ముఖానికి మెరుపు వస్తుంది. చర్మం ముడతలు పడకుండా అరికడతాయి కాబట్టి వయసు మీదపడినట్లుండదు. ● నువ్వుల్లో ప్రొటీన్లు, విటమిన్లు, విస్తారంగా ఉంటాయి. ● వేయించిన నువ్వుల కంటే నానబెట్టిన లేదా మొలకెత్తినవి మరీ మంచిది.

కూర.. చారైంది!

బ్యాచ్‌లర్స్ కిచెన్

'వాసూ! నీకు రెండ్రోజులు తిండి పెట్టకుండా మాడ్చాలిరా' అన్నాను.

'ఏర్రేయ్, మిల్క్‌షేకులు తాగి బతికేస్తాగానీ.. నాకెందుకురా శిక్ష? నువ్వు వంట చేసినందుకే ఇంత ఫ్రస్టేషనా?' అన్నాడు వాసు.

'నువ్వు డిస్టర్బ్ చేయడం వల్ల.. ఉప్పు రెండుసార్లు వేశాను' ఉక్రోషంగా అన్నాను.

'ఉడకం తెలిసిపోతే ఆ తేడా సరిగ్గా లేదన్నారట. నీకు కంగారెక్కువ!'

'నువ్వు మరీ అండరెస్టిమేట్ చేయకు.. మాస్టర్‌షెఫ్‌ని కావాల్సినవాణ్ణి'

'వాళ్లేగానీ.. ఇంతకీ కూర పనికొస్తుందా?'

'రిపేర్ చేస్తా! ఇవాళ టీ మానేయ్! ఈ పాలు కూరలో పోస్తే ఉప్పు బ్యాలెన్సైపోతుంది'

'లేదు తలనొప్పిగా ఉంది, టీ కావాల్సిందే'

'సరే.. పెరుగుందా?'

'పెరుగూ లేదు, పరుగూ లేదు'

'పోనీ.. పాల ప్యాకెట్ తీసుకురా ప్లీజ్'

'నాకు మీటింగ్ ఉందని చెప్పాగా! కావాలంటే నువ్వే తెచ్చుకో' అనేసి వాసు స్నానానికి వెళ్లిపోయాడు.

ఇక లాభంలేదని కొంచెం కారం వేశా. ఊహూ ఉప్పు తగ్గలేదు. చింతపండు జోడించా. లాభం లేకపోయింది. కరివేపాకు కారం కనిపిస్తే వేశా.. అయినా బాగాలేదు. శనగపిండి కోసం వెతికా.. ఊళ్లో మా అమ్మ ఎంచక్కా సరుకులన్నీ డబ్బాల్లో వరుసగా సర్దుతుంది. మేం బ్రహ్మచారులం.. శతమర్కటాల్లా.. ఎప్పుడూ దూకుళ్లే తప్ప.. కుదురుగా, నిదానంగా ఉండటం మాకెక్కడ వీలవుతుంది? ఏది కావాలన్నా ప్యాకెట్ తెప్పుకోవడం, అవసరమైనంత ఉపయోగించి, మిగిలిందాన్ని అలాగే ఉంచేస్తాం. దాంతో వంటింటి గట్టుమీద, కింద గోడ పొడుగునా బియ్యం, పప్పులు, ఉప్పు, పసుపు, గరంమసాలా, కూరగాయలు... ఇలా డజన్ల కొద్దీ పొట్లాలు, కవర్లున్నాయి. ఒక్కోటి విప్పి చూడటం, అందులో ఉన్నది విసిరేయడం.. మొత్తానికి శనగపిండి కాదు గానీ బియ్యప్పిండి దొరికింది. ఓ గుప్పెడు వేసేశా.. ఉండలు కడితే చిరాకేసి గ్లాసుడు నీళ్లు చల్లా. తీరా ఉప్పు లేదూ, కారం లేదూ.. కనీసం కూరలా కూడా లేదు.. నీళ్లచారులా తయారైంది. విరక్తిగా స్టవ్ ఆఫ్ చేశాను. ఆపై ఇంటి సరిపెట్టేసుకోవాలని వాసుని బుజ్జగించాను. డబ్బాలో అన్నం, ఆవకాయ పచ్చడి వేసుకుని ఆఫీసుకు బయల్దేరాను- 'ఈ ఆడోళ్లు ఏళ్ల తరబడి పద్ధతిగా వంటెలా చేస్తారో?!' అనుకుంటూ.

– రతన్‌బాబు గుమ్మడి, హైదరాబాద్

aha@eenadu.in

ఆహా!

బ్రెడ్డు బంగాళదుంపలతో చిరుతిండి

పాకవంట

మనందరికీ సాయంత్రమయ్యేసరికి ఏవో చిరుతిళ్లు కావాలనిపిస్తుంది. అలాంటప్పుడు మిర్చిబజ్జీ, సమోసా, పకోడీలాంటివి చేస్తాం లేదా తెప్పించుకుంటాం. ఎప్పుడూ అవేనా అనిపించకుండా కొంచెం ప్రత్యేకమైన స్నాక్స్ కావాలంటే 'ఆలూ ట్రయాంగిల్స్' బాగుంటాయి.

ఈ చిరుతిండి కోసం.. బంగాళదుంపలు - 4, బ్రెడ్ స్లైసులు - 6, ఉప్పు - రుచికి తగినంత, అల్లం పచ్చిమిర్చి ముద్ద - స్పూన్, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ - అర స్పూన్ చొప్పున, బియ్యప్పిండి - 2 టేబుల్ స్పూన్లు, మొక్కజొన్న పిండి - టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు - గుప్పెడు, నూనె - వేయించేందుకు సరిపడా తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో నీళ్లలో ముంచి తీసిన బ్రెడ్ స్లైసులను, ఉప్పు, అల్లం పచ్చిమిర్చి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ జతచేసి కలపాలి. ఇప్పుడు బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి కూడా వేసి ఉండలు కట్టకుండా మరోసారి కలపాలి. ఈ మిశ్రమంతో కాస్త మందమైన రొట్టెలు చేసి.. త్రిభుజాల్లా కట్ చేయాలి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే.. కరకరలాడే చిరుతిండి సిద్ధమైపోతుంది. ఈ 'ఆలూ ట్రయాంగిల్స్' పల్లీ లేదా పుదీనా పచ్చడితో తింటే సూపర్‌గా ఉంటాయి. ఒకసారి ప్రయత్నించి చూడండి.. ఇంట్లో అందరికీ నచ్చేస్తాయి.

– వి.రోహిత, హైదరాబాద్

రాట పూజలో పాల్గొన్న ఈఓ శోభారాణి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, తదితరులు

శాస్త్రోక్తంగా 'మార్గశిర' రాటోత్సవం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నిర్వహించే మార్గశిర మాసోత్సవాలను పురస్కరించుకుని శనివారం రాట పూజలు చేశారు. కార్యక్రమానికి దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లు, అన్నదానం తదితర చోట్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ ఈవో కె.శోభారాణి మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జి.విజయలక్ష్మి, కె.నాగరాజు, ఆలయ అధికారులు సీహెచ్‌వీ.రమణ, ఎస్.అనంద్‌కుమార్, కె.రాజేంద్రకుమార్, ఎంవీ.రమణ, కె.పద్మజ, కనకరాజు, వేద పండితులు పాల్గొన్నారు.

● నగరంలో సీబీఎం కాంపౌండ్ ప్రాంతానికి చెందిన పి.లక్ష్మి, పీజే.గాంధీ కుటుంబ సభ్యులు శనివారం అమ్మవారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి రూ.3,83,100ల విరాళాన్ని ఈవో శోభారాణికి అందించారు.

సింహగిరిపై ఏకాదశి వైభవం

వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

సింహాచలం, న్యూస్‌టుడే: కార్తిక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్న స్వామి కొలువైన సింహాచలం క్షేత్రం శనివారం భక్తజన సందోహంగా మారింది. వేలాది మంది భక్తులు సింహాద్రినాథుడి దర్శనానికి తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 32 వేల మంది స్వామిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూలైన్లు, ఇతర ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీతో సింహగిరి మాడవీధులు, దర్శనం క్యూలైన్లు, బస్టాండ్లు, ప్రసాదాల విక్రయశాలలు, కేశఖండనశాల, గంగధార ప్రాంతాల్లో రద్దీ నెలకొంది.

సింహగిరి మాడవీధుల్లో భక్తుల రద్దీ

ఖజానాకు రూ.35 లక్షల ఆదాయం

అప్పన్న స్వామికి దర్శనం టికెట్లు, ఇతర రూపాల్లో ఒక్క రోజులోనే సుమారు రూ.35 లక్షలు ఆదాయం సమకూరింది.

- రూ.300, రూ.100 టికెట్లు విక్రయం ద్వారా : రూ.19.55 లక్షలు
- ప్రసాదాల విక్రయం : రూ.10.73 లక్షలు
- కేశఖండనశాల: రూ.2.22 లక్షలు
- సత్రాల అద్దె: రూ.39 వేలు
- వివిధ సేవలు : రూ.70 వేలు
- విరాళాలు: రూ.71 వేలు
- మొత్తం 32 వేల మంది భక్తులు దర్శనం చేసుకోగా వీరిలో 20 వేల మంది ఉచిత దర్శనం క్యూలైన్లు ద్వారా స్వామిని దర్శించుకున్నారు.

మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండ

అల్లిపురం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో మొంథా తుపానుతో ఇబ్బందులు ఎదుర్కొన్న మత్స్యకార కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం 34వ వార్డులోని పలు కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం, ఇతర నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... తుపాను కారణంగా వేట నిలిచిపోవడంతో, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించి.. బాధితులకు చేయూత ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ముందస్తు జాగ్రత్తలతో తుపాను నష్ట తీవ్రత తగ్గిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఓ శ్రీహరి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాల సుందరీకరణపై దృష్టి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు విశాఖ వస్తున్న అతిథులకు ఆహ్లాదం అందేలా పర్యాటక ప్రాంతాలను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. శనివారం ఆయన వుడా పార్కు, ఎంజీఎం పార్కు, సీ హారియర్స్, టీయూ-142 తదితర పర్యాటక ప్రాంతాల్లో పర్యటించారు. దేశ, విదేశాల నుంచి వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ముందుగానే వాహనాల పార్కింగ్ స్థలాలను ఎంపిక చేయాలన్నారు. కలెక్టర్ వెంట వీఎంఆర్‌డీఏ ప్రధాన ఇంజినీర్ వినయ్‌కుమార్, ఎస్‌ఈ భవానీశంకర్, కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

తెన్నేటి పార్కులో పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, తదితరులు

వైద్యరంగంలో రేడియాలజీ పాత్ర కీలకం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: వైద్య రంగంలో రేడియాలజీ సంబంధిత అత్యాధునిక వైద్య విధానాలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయని రేడియాలజిస్టు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. గీతం వైద్య కళాశాలలో శనివారం నుంచి నిర్వహిస్తున్న ఇండియన్ రేడియాలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ (ఐఆర్‌ఐఏ) ఏపీ రాష్ట్ర సదస్సుకు శనివారం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రేడియాలజిస్టుల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ సదస్సు నిర్వహణకు సహకారం అందించిన గీతం అధ్యక్షుడు, ఎంపీ శ్రీభరత్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎంపీ బైరెడ్డి శబరిని సత్కరిస్తున్న సదస్సు నిర్వాహక కమిటీ ప్రతినిధులు

✦ గౌరవ అతిథులుగా విచ్చేసిన చిన్మయ విశ్వవిద్యాపీఠ్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ముక్కమాల అప్పారావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు మాట్లాడుతూ రేడియాలజీలో కృత్రిమ మేధ, ఆగ్మెంటెడ్ ఇంటెలిజెన్స్ వినియోగం మున్ముందు ప్రభావితం చేస్తుందన్నారు.

✦ గీతం ప్రో-వీసీ డాక్టర్ బి.గీతాంజలి, సదస్సు నిర్వాహక కార్యదర్శి, ఐఆర్‌ఐఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వి.సురేష్, కార్యదర్శి డాక్టర్ ఉమామహేశ్వరరెడ్డి, కేజీహెచ్ రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ బుజ్జిబాబు, ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ వర్మ తదితర నిర్వాహక కమిటీ ప్రతినిధులు మాట్లాడారు.

✦ ఈ సందర్భంగా దిల్లీ ఎయిమ్స్ రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజుశర్మకు ప్రతిష్ఠాత్మక కాకర్ల సుబ్బారావు స్వర్ణపతకం, డాక్టర్ ఏవై లక్ష్మి (ఎస్‌వీఐఎంఎస్, తిరుపతి)కి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, డాక్టర్ కె.సుషెన్ కుమార్‌కు డాక్టర్ జీవీ మోహన్‌ప్రసాద్ గోల్డ్ మెడల్ (బెస్ట్ యంగ్ అచీవర్)ను ప్రదానం చేశారు. విజయవాడకు చెందిన డాక్టర్ వీఎస్ వరప్రసాద్‌ను సత్కరించారు. వైద్య పరికరాల ప్రదర్శన స్టాళ్లను అతిథులు వీక్షించి నిర్వహణ తీరు తెలుసుకున్నారు.

వెంటాడి... వేటాడి..

■ మూకుమ్మడి దాడి ■ యువకుడిపై హత్యాయత్నం ■ నలుగురికి రిమాండ్

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పాత గొడవల నేపథ్యంలో యువకుడిని కిడ్నాప్ చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం రాత్రి పీఎంపాలెంలో చోటుచేసుకుంది. ఈ కేసులో అయిదుగురు నిందితులను గుర్తించిన పోలీసులు శనివారం నలుగురిని రిమాండ్‌కు తరలించారు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధురవాడ వాంబేకాలనీకి చెందిన రాకేష్‌రెడ్డి(19)కి పీఎంపాలెం ఆర్‌హెచ్‌కాలనీకి చెందిన కృపారక్షణ (22), దాసరి మనోహర్ (22)ల మధ్య పాత గొడవలు ఉన్నాయి. రెండు నెలల క్రితం వీరిరువురు కొందరు యువకులను వెంటబెట్టుకుని వాంబేకాలనీలో రాకేష్‌రెడ్డిపై దాడికి యత్నించడంతో అతను తప్పించుకున్నాడు. ఇది తెలిసిన అతని తల్లిదండ్రులు కుమారుడిని నర్సీపట్నంలోని బంధువుల ఇంటికి పంపించారు. ఇన్ని రోజులు అక్కడే ఉండి వారం రోజుల క్రితం తిరిగి ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న కృపారక్షణ, మనోహర్‌లు ఆర్‌హెచ్ కాలనీకి చెందిన రౌడీషీటర్ సయ్యద్ రెహమాన్ అలియాస్ మున్నా (30), కోరాడ వెంకటేష్ (28), చెన్నా గిరీష్ (21)లతో కలిసి రాకేష్‌రెడ్డిపై పథకం రచించారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం వారంతా బృందంగా కలిసి చంద్రంపాలెం పూర్వపు దుర్గా థియేటర్ ప్రాంతంలో ద్విచక్రవాహనంపై ఒంటరిగా వెళ్తున్న అతడిని అడ్డుకున్నారు. ఆపై మాట్లాడేందుకు రమ్మని వారి ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని పీఎంపాలెం ఆఖరిబస్టాప్ మీదుగా శంభువానిపాలెం అటవీప్రాంతంలోకి తీసుకెళ్లారు. అక్కడ మూకుమ్మడిగా పిడి గుద్దులతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో పాటు చిత్రహింసలకు గురిచేసి విడిచి పెట్టారు. దీనిపై బాధితుడి సమాచారం మేరకు అతడి స్నేహితులు డయల్ 112కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అయిదుగురు యువకులు అతనిపై దాడి చేసినట్లు తెలుసుకున్నారు. ఆపై గాయపడిన రాకేష్‌రెడ్డిని ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతున్నాడు. అతని ఫిర్యాదుతో ఆర్‌హెచ్ కాలనీలో తీవ్రంగా గాలించిన పోలీసులు రౌడీషీటర్ మున్నాతో పాటు మరో ముగ్గురు యువకులను శనివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో నిందితుడు కృపారక్షణ కోసం గాలిస్తున్నట్లు ఎస్సై డి.రాము తెలిపారు. నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించామని సీఐ పేర్కొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 28.11.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఋణగ్రహీత : శ్రీమతి చంద్ర కళ యల్లా, భర్త: యల్లా సుబ్బారావు, ప్లాట్ నెం.45, సమీప డోర్ నెం. 73-123, ఫ్లాట్ నెం.401 & 402, 3వ అంతస్తు, మహాలక్ష్మి కృష్ణ రెసిడెన్సీ, సన్‌షైన్ డ్రై క్లీనర్స్ ఎదురుగా, బక్కన్నపాలెం గ్రామం, మధురవాడ, విశాఖపట్నం-530041. సహ-ఋణగ్రహీత : శ్రీ యల్లా సుబ్బారావు, తండ్రి: వై. రాధాకృష్ణ, ప్లాట్ నెం.45, సమీప డోర్ నెం.73-123, ఫ్లాట్ నెం.401 & 402, 3వ అంతస్తు, మహాలక్ష్మి కృష్ణ రెసిడెన్సీ, సన్‌షైన్ డ్రై క్లీనర్స్ ఎదురుగా, బక్కన్నపాలెం గ్రామం, మధురవాడ, విశాఖపట్నం-530041.

బకాయి మొత్తం: తేది. 30.06.2025 నాటికి బకాయి రూ.66,31,134.25/- (అక్షరాల అరవై ఆరు లక్షల ముప్పై ఒక్క వేల నూట ముప్పై నాలుగు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, జీవీఎంసి బక్కన్నపాలెం గ్రామ పరిధి, ప్లాట్ నెం. 45, సర్వే నెం. 74/1, మొత్తం 500 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 37.50 చ॥గ॥ లేదా 31.35 చ॥మీ॥ వాటాతో "మహాలక్ష్మి కృష్ణ రెసిడెన్సీ", 3వ అంతస్తులో నిర్మాణపు ఏరియా 983.00 చ॥అ॥ (కామన్ ఏరియాలు కలుపుకొని) కలిగిన ఫ్లాట్ నెం.401 మరియు మొత్తం 500 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 24.80 చ॥గ॥ లేదా 20.732 చ॥మీ॥ వాటాతో కలిగి 3వ అంతస్తులో 650.00 చ॥అ॥ నిర్మాణపు ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) కలిగిన ఫ్లాట్ నెం.402. మొత్తం విస్తీర్ణం 2 ఫ్లాట్స్ ప్లింత్ ఏరియా 1633 చ॥అ॥ (983.00+650.00) (కామన్ ఏరియాలు కలుపుకొని), 2 కారు పార్కింగ్ ఏరియా స్టిల్ట్ ఫ్లోర్‌లో 200 చ॥అ॥. రిజిష్టర్డు సేల్‌డీడ్ నెం. 996/2018, తేది 03.03.2018 ప్రకారం శ్రీమతి చంద్రకళ యల్లా, భర్త: సుబ్బారావు పేరునగలదు. మొత్తం స్థలానికి హద్దులు : తూర్పు : 30 అ॥ వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం. 44, ఉత్తరం : 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.50. 3వ అంతస్తులోని ఫ్లాట్ నెంలు.401 & 402 (మొత్తం ప్లింత్ ఏరియా 1633 చ॥అ॥) లకు హద్దులు : తూర్పు: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా, మెట్లు మరియు లిఫ్ట్, దక్షిణం: శూన్యాకాశం.

రిజర్వు ధర: రూ. 53,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 5,30,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 53,000/-

ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేదీ : 31.10.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ | విశాఖపట్నం బ్రాంచ్, ద్వారకానగర్, విశాఖపట్నం.

47/15/12, స్టేషన్ రోడ్డు, విశాఖపట్నం. ఇ-మెయిల్: iob0121@iob.in, సెల్: 8925950121

e-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు నందలి రూలు 8(6) / రూలు 9(1) నిబంధనల ప్రకారం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి ఋణగ్రహీత: (1) శ్రీమతి గోపపరపు మణి, భర్త: గోపపరపు గంగాధర నరసింహారావు, రైల్వే క్వార్టర్స్ నెం.12బి, డిబికె క్వార్టర్, సౌత్ జైల్ రోడ్డు, వాల్తేర్, ఆర్‌యస్, విశాఖపట్నం-530004 (ఋణగ్రహీత), (2) శ్రీ గోపపరపు గంగాధర నరసింహారావు, తండ్రి: జి. కుమార్‌రావు, రైల్వే క్వార్టర్స్ నెం.12బి, డిబికె క్వార్టర్, సౌత్ జైల్ రోడ్డు, వాల్తేర్, ఆర్‌యస్, విశాఖపట్నం-530004 (సహ-ఋణగ్రహీత) వారు చెల్లించవలసిన బకాయి రూ.41,24,633/- (అక్షరాల నలభై ఒక లక్ష ఇరవై నాలుగు వేల ఆరు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది.05.12.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది : 05.12.2025, ఉ॥ 10.30 గం॥ల నుండి మ॥ 12.30 గం॥ల వరకు
(వేలం పూర్తి అయ్యేవరకు ప్రతి 10 ని॥లకు ఒకసారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును)
ఇ-వేలం ప్లాట్‌ఫాం: https://baanknet.com/eauction-psb/bidder-registration

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును https://baanknet.com పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 03.12.2025 సాయంత్రం 5 గం॥ లోపుగా చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు

(శ్రీ గోపపరపు గంగాధర నరసింహారావు & శ్రీమతి గోపపరపు మణి పేరున గల ఆస్తి)
(విశాఖపట్నం ఎస్ఆర్ఓ డాక్యుమెంట్ నెం. 1057/2023, తేది 06.10.2023 గల ఆస్తి)

విశాఖపట్నం, జివిఎంసి పరిధి, అల్లిపురం వార్డు, బ్లాక్ నెం. 30, డి.నెం. 31-3-34/1, అమ్మవారివీధి, అసెస్‌మెంట్ నెం. 1086187857, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ నెం. 1121021403 250398, 1121021403 225852 & 1121021403 276594, టి.ఎస్. నెం. 838 లో మొత్తం 60.48 చ॥గ॥ లేదా 50.56 చ॥మీ॥ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ 425 చ॥అ॥, ఫస్ట్ ఫ్లోర్ 425 చ॥అ॥ మరియు సెకండ్ ఫ్లోర్ 359 చ॥అ॥ కలిగిన ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు యావత్తు. హద్దులు: తూర్పు: మజ్జి అప్పలనర్సమ్మ యొక్క ఎసి షీట్ ఇల్లు మరియు సిసి లేన్, దక్షిణం: సానా అమ్మాజీ యొక్క ఆర్‌సిసి ఇల్లు, పడమర: ఇమంది అప్పారావు గారు దండా చౌదరికి అమ్మిన డాబా ఇల్లు, ఉత్తరం: దూడ సత్యారావు గారు సురేష్ రెడ్డి కి అమ్మిన ఆర్‌సిసి ఇల్లు మరియు సిసి లేన్.

రిజర్వు ధర: రూ. 48,01,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,08,100/-

బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/- ఏమైనా తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు: లేవు

ఆస్తి తనిఖీ తేది & సమయం: తేది. 04.12.2025 వరకు, ఉ॥ 10 గం॥ నుండి సా॥ 4 గం॥ల లోపుగా.

*స్థానిక ప్రభుత్వ బకాయిలు (ఆస్తి పన్ను, నీటి పన్ను, కరెంటు బిల్లులు మొ॥) : బ్యాంకు వారికి తెలియదు.

*చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ఏర్పాటుచేసిన https://www.iob.in/e-Auctions.aspx, https://www.publishtenders.gov.in, https://www.iob.in, https://baanknet.com లింక్‌ను రిఫర్ చేయండి. మరిన్ని వివరములకు సంప్రదించండి: ఫోన్: 8925950121

తేది: 30.10.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

(c) eenadu

Continued on Page No's 16 & 17

EENADU eClassifieds

AGRI BUSINESS

ప్రముఖ కంపెనీ యొక్క శ్రీగంధం ఎర్రచందనం మహాగని టేకు, కొబ్బరి, జామ, సీతాఫలం లభించును. 2 సం॥ సర్వీస్ & రిప్లేస్‌మెంట్. Ph: 8185037777.

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

టాటా హారియర్ కారు అమ్మకం
2024 మోడల్, టాటా హారియర్, డీజిల్, A BS6 P2 D FKLK + LUNWT NCT BCK, 5 IN ALL, 21978 KMS RUNS, వేలం ద్వారా అమ్మకం.
92466 11933
91003 49279

BUSINESS SERVICES

GK గోల్డ్‌లోన్స్ బ్యాంకు/ప్రైవేటు తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ ధరకు కొనబడును/ అధిక రుణం ఇప్పించబడును. 8897731257.

BUSINESS OFFER

Invest once our running Business, Get a steady monthly income from your investment. ✆ 7794982606

Caravan Sales : Suitable for Farm House, Resorts & Staying,13 to 18 Lakhs. for Details Kommadi Metro Beside. ✆ 76759 50509

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

పెన్నింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లోగాని, మీ పొలంలోగాని వేయబడును. అన్ని రకాల మొక్కలు 3Years Warrantyతో వేయబడును. C: 8074323184.

Wanted business partner for existing ice cubes plant (for bars, clubs, caterers) Contact: 9110708408.

BUILDING CONSTRUCTION

LRS
FRESH APPLICATIONS
BPS
AWARENESS
LICENSED CIVIL ENGINEER
N. SAMPATH REDDY (Regd.)
9908613579
9989966440

RRNV Constructions we Takeup Civil Works with Material Contract Per sft 1500/- to 1900/- ✆ 7207831395, 9866746418.

For Construction of Foundations & Compound Walls for your Open Plots in & around Vizag. Contact: 9666967549.

VIZAG TDR | BPS
Contact for BPS
PLAN APPROVALS
PILLA BRAHMAJI RAO
Rtd. BUILDING INSPECTOR
GVMC PRESENT
LICENSED SURVEYOR
92904 41348

మంచి క్వాలిటీ మెటీరియల్స్‌తో మీకు నచ్చినట్లుగా ఇల్లు, డూప్లెక్స్, విల్లాలు, గ్రూప్‌హౌస్, అపార్ట్‌మెంట్స్ నిర్మించి ఇవ్వగలము. పాత ఇంటిని రీమోడల్ చేయదలిచిన సంప్ర॥ డెవలప్‌మెంట్‌కి సైట్స్ కావలెను. 9966222349.

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

No కన్సల్టింగ్ ఫీజు, తక్కువ ఖర్చుతో వాల్ క్రాక్స్, స్లాబ్,బాత్రూమ్, వాటర్‌ట్యాంక్ లీకేజీలు, పెస్ట్ కంట్రోల్, స్లాబ్ డిస్మెండిల్, వెల్డింగ్ వర్క్స్. సింహాద్రి వాటర్ ప్రూఫింగ్ వర్క్స్. ✆ 97046 21648.

27 సం॥ Exp తో పాత, కొత్త వాల్‌క్రాక్స్, చెమ్మలు, స్లాబ్, బాత్‌రూమ్ లీకేజీ, ప్రెజర్ గ్రౌటింగ్, చెదలు, బొద్దింకలు, పెస్ట్ కంట్రోల్, గ్యారంటీతో ✆ 9676276693.

వన్‌టైమ్ ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్: అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకులు లైఫ్‌టైమ్ గ్యారంటీ కావాలంటే 33 సం॥ల అనుభవం గల మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టరు దగ్గర ఉన్న స్పెషల్ కెమికల్ ఫార్ములాతో ట్రీట్‌మెంట్ చేయించుకోండి ✆ 9393900900.

శ్రీసాయి వాటర్ ప్రూఫ్ వర్క్స్ గ్యారెంటీతో మీ బాత్‌రూం లీక్స్, వాటర్ ట్యాంక్ లీక్స్, వాల్ క్రాక్స్, స్లాబ్ లీక్స్, వర్క్ ఫెయిల్ అయితే డబ్బులు వాపస్. ✆ 9701107676.

EDUCATION

TUITIONS

International Math's Olympiad (IMO) & Math's Academic & Competitive Coaching- Marripalem Vuda layout. ✆ 9182463908

Engineering Tuitions BE, B.Tech, Polytechnic, CA, Inter, ICSE, CBSE (4th-12th) Spoken English, Hindi, C, JAVA. ✆ 9347046459.

HOME TUITIONS

Elite Home Tuitions CBSE/ICSE/State 1std to10th, Inter +1,+2 All Subjects& Polytechnic best faculty is Provided ✆ 9490769067

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ ✆ 73862 01191

లోన్‌మేళా: అన్నిరకాల బ్యాంక్‌లోన్స్ OD లోన్స్ తక్కువ వడ్డీకి టేక్‌ఓవర్ & టాపాప్ చేయబడును. బిల్డర్స్ సైట్ కొనడానికి కన్‌స్ట్రక్షన్స్‌కి లోన్స్ చేయబడును. వర్క్ ఫ్రం హోమ్, పార్ట్‌టైం జాబ్స్ కలవు. ✆ 9133036645.

బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీ నుండి గృహ, విద్య, వైద్యం, వ్యాపార, వాణిజ్య భవనాలపై కొనుగోలు/ తనఖా రుణాలు తక్కువ వడ్డీ, ఫీజు లేదు. ✆ 9494835691.

SB లోన్స్‌లో Govt.Rtd ఎంప్లాయిస్‌కి 2 రో॥ పర్సనల్ లోన్స్. కొత్త వ్యాపారానికి ముద్ర లోన్స్, హౌసింగ్, మార్టిగేజ్ లోన్స్. ✆ 7780172539, 7207410495

LOAN MELA
✦ Home Loan @ 7.35% pa
90% of Property value 100% on Old Property Purchase
EMI START FROM @ 689/- PM PER LAC
(PMAY Subsidy upto 1.80 Lacs)
Loan for Self Construction
Loan for Site purchase
75% of Market Value
WE DO CASH SALARY
GROUP HOUSES
3 FEET ROADS ALSO
✦ HOME LOAN TAKE OVER & Top up @ 7.35%
LOAN FOR EDUCATION CENTRE
PROJECT LOANS TO BUILDERS
PERSONAL LOANS for Self Employed & Salary Employed
Upto 30 Lacs @ 10.55% to 13.5%
BUSINESS LOANS
NO PROCESSING FEE
NO HIDDEN CHARGES
Loans from All Govt. Banks Pvt. Bank and NBFC
SRINIDHI
99633 04466
99498 91166

FOOD

CATERING SERVICES

కనకమహాలక్ష్మి కేటరింగ్ (వైజాగ్) వివాహాది శుభకార్యములకు, ఇతర ఫంక్షన్లకు క్వాలిటీ ఫుడ్, క్యాటరింగ్ కొరకు కె.ఎస్.ప్రసాద్, మద్దిలపాలెం ✆ 9346304680.

HEALTH & CARE

AYURVEDIC

యోగా & ప్రకృతిచికిత్స కేంద్రము 15 సం॥ పిల్లలకు ఉచితంగా, వృద్ధులకు 50% డిస్కౌంట్‌తో యోగా నేర్పబడును. అన్ని ఆరోగ్యసమస్యలకు మందులు లేకుండానే చికిత్సలు చేయబడును. PCOD/ ఒబెసిటీ-సంతానలేమితో బాధపడుతున్నవారికి ఆస్తమా, ఎలర్జీలకు, Autism పిల్లలకు గ్యారంటీతో ప్రత్యేక ప్రక్షాలనా చికిత్స. ADD Health, MVP Colony. 7569902073

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution, Safe & Genuine (Govt. Licenced) SPL. in Termite & Cockroach. Coastal Pest Control. ✆ 7416532121, 8121219307.

Are you worried about termite in your house or office? One stop pest solution for cockroaches, bedbugs Call now 9331970561.

INTERIOR DECORATORS

RRNV Interiors & Constructions Interior starting per Sft from Rs.500/- 72078 31395, 98667 47418.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

భారీపరిశ్రమలోని ఉపయోగించని/ పనికిరాని యంత్ర పరికరాలు కొనబడును. ఏదైనా పరిశ్రమ అమ్మాలని/ కొనాలని ఉన్నా సంప్ర॥ amaravati.hyd26@gmail.com ✆ 94403 78266.

MACHINERY FOR SALE

MEDICAL LAB INSTRUMENTS FOR SALE
1. UNICORN 230 FULLY AUTOMATIC BIOCHEMISTRY ANALYZER. MFG : VECTOR
2. TMT WITH SOFTWARE MFG : VECTOR
3. 100MA X-RAY PLANT MFG : CARESTREAM
4. 12 CH ECG MACHINE WITH REPORT. MFG : CONTEC
98496 36969

INDUSTRIAL SHED

FACTORY SHED FOR SALE
Size 160x52 Ft
Price Rs.80 per Sqft (Negotiable)
Location : ANANDAPURAM
8977636919

PROFESSIONAL SERVICES

ASTROLOGY

Sree Nithya Astrology & Vastu Consultation, corrections & remedies for all problems 7995805015.

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సీ' వ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9248445591

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసి రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్. 8919106992, 9059595022

విశ్వశాంతి గ్రూప్ VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

REAL ESTATE

GENERAL

Are you a layout owner looking to boost sales? Partner with us. We specilaze in promoting layouts across in vizag. ✆ 9908973321

VMRDA APPROVED PLOTS FOR SALE
2000 sq.yds in Gated community Villa project, 80ft Road, DORATHOTA ROAD, BHEEMILI
260 Sq. yds at DABBANDA, Near SIMHACHALAM
FLAT FOR SALE
2BHK 1125 sft East facing with all amenities Beside CID OFFICE, PINAPLECOLONY
Contact direct owner
LORVEN INFRA
✆ 9849999852

WANTED
VMRDA & RERA APPROVED LAYOUT FOR MARKETING
32 years experience, having qualified team and wide customer base.
OWNERS MAY CONTACT DIRECTLY
ASR ESTATES AND CONSTRUCTIONS.
✆ 888 555 6575

కోహినూర్ హిల్స్ లేఅవుట్ కొత్తవలసలో 1200 గ॥ ప్లాటు (90x120) అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ కొరకు డెవలప్మెంట్‌కు ఇవ్వబడును. ఆసక్తిగల బిల్డర్స్ సంప్ర॥ 8885611779.

వైజాగ్ సిటీ పరిధిలో (గూగుల్ డేటా సెంటర్) గజం 15000/- హైవే రోడ్డు ప్రక్కన గ॥ 7 వేలు, ఇండిపెండెంట్ ఇల్లు 40L ✆ 7661973283, 8374482518

వైజాగ్, భీమిలి, ఆనందపురం, తగరపువలస, భోగాపురం ఏరియాల్లో ఉడా అప్రూవ్డ్ ప్లాట్లు అమ్మాలన్నా కొనాలన్నా వెంటనే సంప్రదించండి. ✆ 9715971579.

విశాఖలో ఫ్లాట్స్/ప్లాట్ కొనాలనుకుంటున్నారా లేదా అమ్ముకోవాలనుకుంటున్నారా &కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలనుకుంటున్నారా సంప్ర॥ APRERA ఏజెంట్. 9948477979

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

AKKAYYAPALEM

2 BHK (W/F) with Cupboards in Sri Ram Enclave at Akkayyapalem Abidnagar Coastal Bank Bldg. No Brokers. 9848020990.

FLATS FOR SALE
AKKAYYAPALEM (VIDYUT NAGAR)
(4 Months to occupy)
3 BHK FLATS East Facing 1680 Sft
3rd & 5th Floor.
✆ 9885677206, 8977897777

980 Sft W/F 2 BHK Lift, Car Parking, Kailasapuram, 560 E/F, Allipuram 1 BHK E/F Thatichetlapalem. Contact: 9121538353.

1350, 1450, 1662 Sft. North & West facing Flats in Seethammadhara & Akkayyapalem. Contact: 8885926926, 9553894444.

ANAKAPALLI

2&3 BHK Deluxe Flats Car Parking, Lift, Generator @ New Colony, SR Hotel Backside, Anakapalli. Booking. 9885657999.

3BHK Dlx 100 Ft. Road Facing Flat Car Park, Lift, Gen. @ Ring Road Nr. Rly. Station, Anakapalli. Work in Progress. 9885657999.

BEACH ROAD

NEW FLAT for SALE
3 BHK Flat - 1850 sft.
Second floor, Sea View, Greenery, Total interior work done, All amenities,
READY TO OCCUPY
Car Parking, walkable distance to beach, Official area,
MAHARANIPETA, Visakhapatnam.
Ph: 99635 96589

FLATS FOR SALE
Ready to Occupy
2000 Sft
3 BHK
Chinna Waltair, Near Vuda Park, Beach Road
Cont: 8008153335

5520 sft Fully Furnished Luxurious N/F 4 B/R Duplex Flat with Sea View 4 & 5th floors Total VRV A/C (incl.washrooms) Home Theater, Office, Servant Room with 3 Cars Parking is for Sale at Kirlampudi Layout Con: 9849688299

3BHK Flat Sale at Chinawaltair, 1880 Sft Group House, 2 Car Parkings with Furniture. ✆ 7981593694.

Sea View Flat R.K. Beach 1)3BHK S/F 1450 Sft. 1.35 Cr., 2)2200 Sft. E/F 3BHK Sft.: 11000 Negotiable. Con.: 9395111133.

FLAT FOR SALE
EAST POINT COLONY
4100 Sft 4BHK DUPLEX FLAT
3 Car Parkings
9849279035

CHODAVARAM

చోడవరం జంక్షన్ కోఆపరేటివ్ కోలనీలో 2 BHK 1156 Sft. E/F 5th ఫ్లోర్ అమ్మకానికి కలదు. @ 23 లక్షలు మాత్రమే. ✆ 9885215580.

DWARAKANAGAR

2BHK 1228 Sft. Premium Flats North Facing Ready to occupy (No GST) Nr. BVK College, Dwarakanagar. Ph.: 9542794669/ 9492458777

GAJUWAKA

Celest 3BHK East Facing 1650sft Flat for Sale. Gated community in Gajuwaka. Call : 9494019000

FLATS FOR SALE
గాజువాకలో
3 బెడ్‌రూం ఫ్లాట్స్
కేవలం 38.99 లక్షలకే
(ఉచిత క్లబ్‌హౌస్ సదుపాయాలు, జనరేటర్, విద్యుత్ మరియు అన్ని సౌకర్యాలు కలిపి)
కొన్ని ఫ్లాట్లు మాత్రమే
గృహ ప్రవేశానికి సిద్ధంగా కలవు
77939 31000
70938 14153

DELUX FLATS FOR SALE
ALL FLATS AS PER VASTU
3 BHK - 1330 Sft
2 BHK - 1135 Sft
@ Pantulu Gari Meda
GAJUWAKA-Nr. NH Road
→ Work in Progress ←
91210 37765
89196 10262

E/F 1000Sft 2BHK Near by Park, Timpany School Main Road Side Flats VUDA Colony Ready to Occupy, Gajuwaka. ✆ 9603626627.

3BHK 1350 Sft. F/F & 3rd Flr. W/F Car Parking @ Sri Vardhini Heights 1 Matrusri Nagar, Duvvada Sale. 8438137506, 9701161045.

Flats for Sale Sramikanagar 2&3 BHK 1400 SFt. with Car Parking East & West Facing. Gajuwaka 9948700138, 8143251873.

2BHK Ready to Occupy N/S/Facing 1050 Sft. Lift, Generator, CCTV, Car Park @ VUDA Phase-II, Gandhinagar, GWK. ✆ 8333871177.

3 BHK IN GAJUWAKA
READY TO MOVE
CHINNAGANTYADA
NEAR CMR CENTRAL
✆ 8977999861

JAGADAMBA

Group House Flat for Sale (1100 Sft) G/F AVN College Down Left Side 6th Building Opp. To Dilip Sweets Shop Main Road Near Purna Market. 9391155009/ 9393100456.

KOTHAVALASA

2BHK 850 Sft. Flat for Sale. Fully Furnished 100% Vastu East Facing at Kothavalasa UDS 30 Sq.Yds. 8008785134, 7893501869.

KOMMADI

E/F 3BHK Flat 3230 Sft. @ Kommadi NH Gated Community 5th Floor with beautiful view and ventilation. 9392959008.

2Bed Room Flat for Sale West Face Shivashakti Nagar Blue City Kommadi Jn., Vizag. Ph: 9246616299.

FLATS FOR SALE
2 BHK - 1078 Sft.
East Facing 5th Floor in SQUARE ONE APARTMENTS
@ Annam Raju Layout, KOMMADI
Opp. Gayatri Womens College
✆ 7801002502

Ready to occupy 3BHK West Facing Flats for Sale. AU Teachers Layout, Kommadi ✆ 9866546660, 7989983359.

2bhk flat for resale near kommadi raithu bazaar. east facing 954 sft. With car parking. Contact: +91 8374923532

855+60 Sft 2BHK, 4 years Old Flat 4th Floor, E/F Nr. NH-5 Teachers Layout Kommadi Road Contact: 9492959596, 9618427958.

NEW 2 BHK FLATS FOR SALE
1134 sft. W/E facing Flats with car parking, lift & Generator. Ready to occupy. Carpenter colony, near IOC Petrol bunk.
KOMMADI
✆ 81218 31666

KURMANNAPALEM

3BHK Aganampudi 1500 Sft. East/ West Facing only Top 2 Flats Under Construction. Steelplant Road, Srinivasanagar. 8008843568, 9000804070.

3 BHK 2000 Sft N/F 2nd Floor Lakeview Near Gayatrimatha Temple Nr. Kurmannapalem Ready to Occupy. Ph: 8332960355.

3 BHK 1223 Sft S/W Facing with Cupboards Lift Car Parking 3 Yrs old Vadlapudi Nr. Sivalayam VEPZ Road. ✆ 9949701827.

FLATS FOR SALE
READY TO OCCUPY
NO GST
2 BHK-1065 sft
35,99,999/-
(North Facing)
3 BHK-1425 sft
50,99,999/-
(East facing)
AGANAMPUDI
Duvvada Rly. Station Road
✆ 78937 67622

MADHURAWADA

3BHK 1580 Sft East & 2 BHK 1220 Sft West Flats for sale. Facing 60 Ft Rd., 2nd Bit from 100 ft Rd., Opp. SBI Saipriya Layout. ✆ 9966671599.

2 & 3 BHK Brand New Flats for sale at 100 Feet Road Nagarampalem Madhurawada. No GST. Contact : 7993134477.

P.M. Palem, Gayatri Nagar Rd No 4, Brand New Deluxe Luxury Flat For Sale. 3BHK 2000 Sft. 1 Flat Per Floor. 1st Floor Available. Gen, Lift, Car Parking, CCTV Facilities. Ph: 8977982709

2&3 BHK New Flats at PM Palem 2nd Bus Stop E&S/F @ 43L & N/F @ 62L. 1050 Sft E/F @ 4800/- Sft. 1st Bus Stop. ✆ 9494432404.

FLATS FOR SALE
MADHURAWADA
near RTC Colony
2 BHK 1050 sft north & south facing with Premium Specifications
PRIME ELEGANCE
READY TO OCCUPY. @3,999/sft
77023 23749
93908 68878

NEW FLATS FOR SALE
MIDHILAPURI VUDA COLONY, ROAD OPPOSITE TO ICICI BANK
MADHURAWADA.
3 BHK - 1420 TO 1515 SQ.FT.
NORTH / EAST / SOUTH FACINGS
NO GST - READY TO OCCUPY
OC ISSUED BY GVMC
LAST FEW FLATS
8822882828, 7075425471

FLAT FOR SALE
3BHK 2000 Sft Flats Ready to Occupy, Very Nr. to Highway Road @ MPR Residency, Srivalli Naagar Madhurawada Behind GVMC Zonal Office (Cost 75Lakhs)
Only 1Flat Available
PH: 8985079692

Flats for sale, 3 Bhk E F 1400 sft, W.F. 2 in, Avk Sri Krishna Towers, P.M. Palem Madhurawada, Contact, Dr. Ramesh: 9581410100.

Visakhapatnam, Madurawada: 3BHK E/F, 1360 sft, interiors, amenities at Revallapalem for sale. 54L, Near Srinivasa School, adj. Gayathri Engg. college. ✆ 9490755489, 8247754600

Ready to Occupy 2,3 BHK Deluxe Flats for Sale. Putty, Car Parking, Generator. P.M.Palem Nr. 1st Bus Stop No GST. 8106696666.

2BHK 960 Sft. E/F Flat 4th Flr. with Lift, Car Parking, 3rd Bus Stop Main Road PM Palem. Contact: 9182650432.

2BHK 1000Sft+ 80Sft C.P. G/F 10Yrs. Old, N/F at P.M.Palem, 2nd Bus Stop. Close to Main Rd. Lift, CC Cameras, Generator 7702270515.

Ready to Occupy 1750+80 Sft 3BHK Flat E/F Nr. NH-5 Midhilapuri VUDA Colony, Madhurawada. Contact: 9492959596, 9618427958.

1050 Sft. 2BHK Furnished S/F 5th Flr (2 Yrs Old) @ 59 Lakhs *1560 Sft 3BHK E/F, 3 Yrs Old. 5th Flr, 79 L, PM Palem. ✆ 9246643439

1850 Sft 3BHK Deluxe flats For Sale Mithilapuri VUDA Colony Each Floor 1 flat 100% Vasthu Nr. Main Raod. ✆ 8977391434.

P.M.Palem Flat For Sale. 3BHK 1500 Sft. Near Sanketika Engg College. Car Parking, Gen, Lift, CCTV. Ph: 7842189511

3-1/2 yrs old Flat +interiors- 1050 S.Ft.- North face, 5th Fl. (top)+Car Park., Near Sankethika College, P.M.Palem, Visakha- Cost Rs.50 Lakhs. Cont: 8330981053 or 9866134847.

Madhurawada RTC Colony 3 Floors. Ready to move New Building each Floor 1850 Sft. 4600 Sft. East Flat Sale. 7989132561.

2 BHK 900 Sft E/F 5th Flr Flat, Car Parking Ravellapalem Abutting 100 Ft Bakkannapalem Road 10 Yrs. Old. ✆ 7842171212.

FLATS FOR SALE
❖MADHURAWADA ❖KOMMADI ❖P.M. PALEM
❖ 2 BHK-1050 Sft. E/F
❖ 2 BHK-1240 Sft. E/F
❖ 2 BHK-1075 Sft. E/F
❖ 3 BHK-1615 Sft. S/F
❖ 2 BHK-1100 Sft. N/F
Handover Shortly | Direct Owner / Builder
✆ 6305272331

FLAT for SALE
MADHURAWADA
(Near Sub-Registrar Office)
2BHK - 925 SFT. W/F
FLAT in MVV OZONE, Gated Community, UDS: 23 sq.yards, 8 Years Old with Car Parking / LIFT / Generator. Cost Rs. 35.99 Lakhs
Ph: 90638 01556

మధురవాడ శ్రీణంరాజు కళ్యాణమండపం దగ్గర 2BHK 1100 Sft., W/F, 7 Yrs. ఓల్డ్ 5th ఫ్లోర్ @ 47L. UDS 40 గ॥. కార్ పార్కింగ్ ఫర్ సేల్. ✆ 8309887784.

2బెడ్ న్యూ సౌత్ ఫేస్ ఫ్లాట్ ఫుల్ ఇంటీరియర్ వర్క్‌తో అమ్మకం. లిఫ్ట్,జనరేటర్,కార్‌పార్క్ ఫుల్ గ్రౌండ్ వాటర్ P.Mపాలెం లాస్ట్ బస్‌స్టాప్ దగ్గర. 9704991797.

MVP COLONY

3925 sft East face 1flat per floor. 2car parking, N-E 2 road corner, Prime location Lawsonbay Colony. ✆ 8978763496

Pedawaltair 3 BHK (1270 Sft. & 1490 Sft.) 4 BHK 3000 Sft. Nr. Visakha Eye Hospital and MVP Colony 3 BHK 1295 Sft. Flats for Sale. No GST, Ready to Occupy @MVP Sector-1. ✆ 9888859333.

3BHK 2025 Sft E/F DLX Flats 5 Floors Each Floor One Flat @ MVP colony Sec-6 Hand over in 3 Months 7999/- Sft. ✆ 9505026333, 9246671272.

Lansum SQUARE
FLATS FOR SALE
Opp. MVP DOUBLE Rd.
Premium, Spacious
East & West Facing
CITY & SEA VIEW
READY TO OCCUPY
3BHK-2165 sft - 2965 sft
OXYGEN TOWERS
F No. 3207, 2685 sft
CONTACT
93460 38244
77939 44443

FLATS FOR SALE
READY TO OCCUPY
MVP COLONY
3 BHK each Flr. single Flat 2300sft Luxury New Flats north facing like Individual House (Flats) with Premium Specifications @ sec-11, MVP Colony, VIZAG
9000922731
9866122731

FLATS FOR SALE
2100 Sft North East corner Flats For Sale in 60 feet Road,Opp. AUTOBAHN, Lawsons Bay Colony,Near Nandi Temple,Visakhapatnam.
Ph: 80080 14447

2BHK 1000 Sft. E/F Flat with Lift. Only Scooter Park, 4 Yrs. Old. Beside Ramalakshmi Appt. Pedawaltair 52 Lac. ✆ 9848492948

Ready to Occupy. New 3Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph: 9949292699

2BHK 840 Sft. N/F Old Flat with Car Parking. Cup Boards, as Vastu Nr. Ushodaya Jn., Pedawaltair. Sale. Ph.: 7382921849.

SRI SURYA CONSTRUCTIONS
GATED COMMUNITY
@ CHINNAMUSHIDIWADA, VISAKHAPATNAM
2 BHK & 3 BHK FLATS
Ready to Occupy
SBI APPROVED PROJECT
Member of CREDAI
3699/- PER SFT.
✆ 9652 33 4448 | 8358 88 5999

Your Choice, Your Price ~~5999/-~~
Premium Corner Units ₹ 5499/- sft
Special Selective Units ₹ 4999/- sft
HURRY! Avail Limited Flats only
Premium Gated Community
•MVV• GREEN FIELD
LIVE THE PRIME LIFE
YENDADA
5 ACRES, 4 BLOCKS
2&3 BHK, 550 UNITS
1250 TO 2479 SFT
G+5 Floors Club House with Top Class Amenities
READY TO MOVE
NO GST
✆ 95179 91799

3 BHK FLAT@MADHURAWADA FOR THE PRICE OF 2 BHK@YENDADA
MVV&GV SUNRISE
Nearest to all upcoming IT companies, Malls,Star Hotels & Metro stations
SPECIAL OFFER ~~4999/-~~ ₹ 3999/- sft
READY TO OCCUPY
NO GST
Limited period offer! hurry
HURRY! LAST FEW FLATS AVAILABLE
3 BHK FLATS 1595 to 2258 Sft. RTC Colony, MADHURAWADA
✆ 99486 61600
RERA Regd. No.P03280031929

From the makers of Prestigious MVV City
MVV BUILDERS
MVV GV THE GRAND
Just Pay to BOOK 10%*
Company will pay your interest for 24 Months*
— Andhra's Mega Luxurious Gated Community —
Resort style Lifestyle
*t&c apply
~~5999/-~~ ₹5499/- sft Block: 2,3,4,5 for Limited Flats Only!
~~6999/-~~ ₹6499/- sft ICONIC Block-1 for Limited Flats Only!
✆ 99486 61600 / 98489 16600
NEAR CRICKET STADIUM, MADHURAWADA
9.5 Acres | 5 Blocks | Clubhouse 75000 sft | 2&3 BHK | 1390 sft to 2090 sft | 285 mtrs away from NH | 100 ft & 80 ft Road approach

AAvinash PROPERTIES
Handpicked property with real values
PREMIUM PLOTS AT PRIME LOCATIONS
R. TALLAVALASA Commercial VMRDA Approved Plotwith 80"ft road facing, behind SASI College 266 sq. yds.
TAGARAPUVALASA Y Jn, Commercial VMRDA Approved Plots, NH-5 facing 183 & 366 sq. yds.
SRI CHAKRA SAI MEADOWS at DAKAMARRI Close to Highway & Educational Institutions 90, 180, 240 sq. yds
Ph: 9989773031, 9866844433

FLATS FOR SALE
READY TO OCCUPY
3 BHK 1272 Sft.
2 BHK 1069 Sft.
NO GST
☛100% Vasthu Complaint
☛Excellent Car Parking
☛Very near to CMR Central, D-Mart, Renowned Schools
@ GAJUWAKA
Contact: 9908734267, 9949618495

Ready to move in
1950 sft. 3 BHK EAST FACING
SAI SREE'S SAROVEER APARTMENTS
A New Home for A new begining
● 100% Vaasthu
● All 3 BHK Flats
Sai Sree CONSTRUCTIONS
Cont.: 7799245679
Sector-12, Near Ushodaya Junction, MVP Colony

LUXURY DUPLEX VILLAS READY TO MOVE
CHINAMUSHIDIWADA, PULAGALIPALEM
110 Lakhs
❖ Upcoming Vepagunta to Juttada 80 ft. Road adjacent
❖ Upcoming Google Data Centres tarluwada and adivivaram 10 min drive
❖ North, South, East Facing available
❖ The best Quality and Location
Total 40 Villas + Club House + Park
3 BHK & 4 BHK Luxurious Villas
100% VAASTU
YATI COLONY VINAYAKA ESTATES
SCHEDULE A VISIT
✆ 98855 40776, 95506 40776, 89787 57073

Vaibhav Aavaas
@ Atchuthapuram
Behind HP Petrol Bunk, Duppituru Village, Vizag.
Sri Vaibhava Sai Homes Pvt Ltd.
Flat Sizes: 790 Sft to 1000 sft
2 BHK Flats Starting from 24 lakhs
Including
✦ Air Conditioner
✦ Geyser
✦ Chimney
✦ Wood work
✦ Modular Kitchen
Rental Guarantee from the day of Registration
For Details Contact Ph: 99889 62777, 81423 45687

(c) eenadu

EENADU Classifieds

FLAT FOR SALE

MADDILAPALEM

3 BHK East 1500 Sft. UDS 60 Sq.yds, 2nd Floor, Corner Flat, At Maddilapalem, Opp. Krishna collage ✆ 9652236857, 9030036857.

3BHK 1450 Sft 2nd Flr Fully Furnished 1 Car Parking & Bike Parking Nr. Krishna Clg. HB Colony Road. Cell: 9866223374.

1000 Sft. 2BHK E/F 2nd Floor 65L, 1300 Sft. 3BHK W/F 3rd Floor 85L. Lift. Car Parking 7Years Krishna College. ✆ 9553311004.

Sivajipalem Premium Flat Sale. 2 BHK 920 Sft North Facing. Opp. Sivajipark Road. Cont: 9866122731, 9000922731.

New 3BHK with extraordinary Interior for Sale Opp: Krishna College Main Gate Maddilapalem Ph: 7702892529.

MURALINAGAR

3 BHK S/F 1601 Sft. NGGO's Colony, Kapparada Ready to Occupy Lift, Carparking Generator, Fully Furnished. ✆ 9492708989.

FLAT for SALE
975 Sft - 2BHK, 3rd floor, North east facing, with single bathroom, deluxe flat with modern interior at VS PLAZA, with car parking - Nr Vuda Community Hall, MADHAVADHARA.
✆ 85689 66666 98661 92229

N A D

2BHK 1050 Sft Flat For sale with High Quality Interior Woodwork, Marble Flooring, 2nd Floor, Lift & Carpark at APSEB Colony, near Saibaba Temple, NAD Jn. No Brokers Pls. ✆ 9182957597.

PENDURTHI

2 BHK 1000 Sft & 3 BHK 1260 Sft, Near Police Station, Pendurthi Centre, Zudio Backside. Contact: 8886216096, 9393108858.

NEW 2 BHK FLAT FOR SALE
900 sft. S/F 3rd floor Flat with car parking, lift & Generator. Ready to occupy. near Sarada Peetham
CHINAMUSHIDIWADA
✆ 87909 29190

RAMNAGAR

75 Lakhs Jail Road Jn. East Facing Flat 1050 Sft.+ Car Parking 80 Sft. 4 Yrs. Old Fully Furnished work. 9059837191.

3BHK premium NRI flat. Nowroji Rd.Urgent Sale. City Center.1900sft, S/E Entrance, 100% vastu. Ph: 6302481714, 9666635454.

RUSHIKONDA

2625 Sft, E/F, 3 BHK, Each Floor Single Flat, Opp. Radison Blue Hotel, Beach Road, Rushikonda. Cont: 8977810236.

FLATS FOR SALE
2 BHK-1150 & 3 BHK-1570 SFT
READY TO OCCUPY
NO GST

Available 2 BHK only
BRINDAVANAM
Beside ISKCON TEMPLE, SAGARNAGAR
Lansum Properties LLP
98488 55569

SIRIPURAM

FLAT FOR SALE
2BHK 1057 SFT.
South Facing 5th Floor Flat (30Yrs old) A BLOCK SEASHELLS Nr.NAVY HOUSE, backside WALTAIR CLUB
PH :73495 72001

COMMERCIAL FLAT FOR SALE
2985 SFT LUXURIOUS COMMERCIAL FLAT FOR SALE at Siripuram with Ready Rental Income from Reputed Tenant
✆ 9849188822

2 BHK, 1370 Sft- 60 Sq.yds UDS, N/F flat @ Facor Layout, Sampath Vinayak temple road. Call: 9985597645, 9515285952. www.hanureddyrealty.com

SEETHAMMADHARA

Sale - 1320 Sft. E/F 4th Flr. Flat @ Sri Sampath Castle, S-Dhara, Nr. Ganesh Babu Child Hospital, Car Park, Lift. ✆ 8919698728.

1975 sft, 3BHK, S/F, 4th flr, 5 yrs old, UDS: 70yrd, Cozy interiors @ TPT colony, Setamdhara, nr. Laddu Gopal, Rate: 1.8 Cr., fix Ct: 9866323041

FLATS FOR SALE

Ready to Occupy 1240 Sft. New 2 BHK East Facing Flats For Sale
Opp. Kashtriya Kalyana mandapam Seethammadhara, Visakhapatnam
Contact: 91007 58261

FLATS FOR SALE

Ready to Occupy 1150 Sft. New 2 BHK North & South Facing Flats For Sale
Behind Volo officce, Nr. Children park Seethammadhara, Visakhapatnam
Contact: 70930 52225

PREMIUM FLATS FOR SALE

3 BHK 2,100 SFT. EAST FACING FLATS
Ready to Occupy
MRC CONSTRUCTIONS NRI HOSPITAL ROAD, SEETHAMMADHARA, VSP
9030309030, 9666669890

DELUX FLATS FOR SALE

ALL FLATS AS PER VASTU
All 3 BHK Premium Flats 2200 Sft & 1850 Sft
@ Seethammadhara North Extention Layout
Work in Progress
91210 37765
89196 10262

2B/R 1060Sft, S, 1100, 2 B/R, E 1400, 3 B/R S @Seetammadara, 1500, 3 B/R Akkayyapalem, 1100 2B/R Yendada. ✆ 7674909589, 8688926789.

1750 Sft 3Bedroom Flat 2Yrs. Old Fully Furnished Flat for sale at Seethammadhara, Doctors Colony, 9985125184, 8247470346

Rs.6999/Sft Luxury 3BHK 2450 Sft New Flat. North East Facing. 100% Vastu, Lift, Generator, 2 Parkings. Ph: 7893126804

1150 Sft, 2 BHK, E/F - 60 Lakhs. Flat @ KRM Colony, Vizag. Call: 9908909298, 9515285952, www.hanureddyrealty.com

2BHK Flat for Sale. 35 Years Old UDS 40 Sq.Yds. at Seethammadhara North Extension. Contact: 9492623355.

2BHK Flat Sale. 840 Sft. UDS 44.4 (Sq.Ys.), F-4, Ground Flr., Carpark. Aradhana Appts. BLS Layout, Loan available. ✆ 9052130778.

2 BHK & 3 BHK flats f or sale in Seethamadhara and PM Palem. Contact: 7993833919.

Seetamdhara, Balayya Sastry Layout, On Port Stadium Backside Double Road, 2 Bhk, 950 Sft For Sale, Contact: 9100038869.

SUJATHANAGAR

FLATS FOR SALE

3 BHK 1500 Sft. E/W/Facing, Premium Specification, VUDA Site, Lift, Generator, Car Parking, 80 Feet Road, SUJATHANAGAR. Walkble distance from BRTS Road.
9989077663, 9441935055

42L&75L 3 BHK W/F Ready to Occupy & E/F Under Construction in Krishnarayapuram just 400 Mtrs BRTS ✆ 9912120077, 9866116165

2 BHK 1200 Sft W/F 3rd Flr 4 Yrs old, Fully Furnished Techno Heights. Loan Avail. Sujathanagar ✆ 9989077663, 9441935055.

New 2BHK Premium Luxury West Facing 1100 Sft. Flats Sale @ Sft. 3000/- Nr. Jogulamba Bus Stop, Chinamusidiwada. 8143872529.

2BHK, 3BHK Deluxe Flats with car parking near BRTS Main road, Purusotapuram. Work in Progress. Bank loans. ✆ 9052222246.

SHEELANAGAR

విశాఖపట్నం: షీలానగర్, వెంకటేశ్వర కాలనీ, రోడ్ నెం.5 1st ఫ్లోర్ 2BHK ఫ్లాట్ అమ్మబడును. Cell: 89889 89222, 98482 12612.

TAGARAPUVALASA

1120Sft., East/West Facing 2BHK with Puja Room & Car Parking Royal Abode Nr. Basara Degree College, Tagarapuvalasa Jn. Ph: 9908612333

Tallavalasa near Tirumala School, Close to Highway 950sft North & South Facing New Flats for Sale. ✆ 7569397533.

YENDADA

Yendad Spark Gvr Enclave 2 BHK 1150 sft Fully Furnished Flat For Sale Call: 9885110815.

FLATS FOR SALE

Ready to Occupy 1750 Sft. New 3 BHK North Facing Flats For Sale Near Soma Restaurant Behind Petrol Bunk,
Yendada, Visakhapatnam
Contact: 70930 52225

FLAT FOR SALE
GATED COMMUNITY, 2 BHK, 1110 SFT., NEW FLAT, 1ST FLOOR EAST FACING
VAISAKHI SKYLINE, YANDADA, VIZAG
✆ 8184815118 8520957200

MK ONE
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS APARTMENT
Gated Communiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

LUXURIOUS FLATS FOR SALE
Luxurious
3 BHK NEW FLATS
@ YENDADA EAST & WEST FACING, AREA 2876 Sft, CLEAR TITLE;
RERA APPROVED; No GST
9393740888

Yendada Valley Front Apartment 1730 Sq.Ft. N/F Daspalla Layout, Senora Beach Resort Road. 7 Yrs Old. ✆ 9100956099.

3BHK (S/F) 1300 Sft. Fullcup Boards, Car Parking, Lift, No Mediators, Yendada Petrol Bunk Back, Vivekanandanagar. 9908420668

3 BHK New N/F with Pooja Room 1625 Sft Canara Bank Backside Nr. SkyPark Yendada No Brokers Pls. 9848419417, 9866546660.

Flat for sale 2325Sft, carparking 150Sft, Flat No.401, Entire 3rd Floor, E/F, Undivided Share 85 Sq.yds @ Vivekananda Nagar, Yendada, Vizag (Direct parties only): 9246620037

GENERAL

2790 Sft 3BHK 3rd Floor East Facing Maharanipeta Ocean View Apartment 2 Car Parking Ph: 9717795837.

2BHK Flat for sale. 1128 sq.ft. near Sampath Vinayaka Temple, Asilmetta. Full city view, great ventilation. ✆ 9963941888

2BHK 1125 Sft East & West Facing Flats for sale at Pineapalle Colony Arilova, with Car park. ✆ 9866909622, 7396663627.

NEW 2 BHK PREMIUM FLATS FOR SALE
1062 sft. N/S facing Flats with car parking, lift & Generator. Ready to occupy at
AU OUT GATE
✆ 81218 31666

FLATS FOR SALE
2 BHK, 1200 Sft., E/W FACING at RUSHIKONDA.
3 BHK 1800 Sft., N/F at MITHILAPURI COLONY
SIRI BUILDERS
✆ 9397667799 8464912345

ఫ్లాట్ అమ్మకం
చిన వాల్తేరు వద్ద 2 BHK, 4వఅంతస్తు, 1080 చు॥అ॥లు, ఇందు రెసిడెన్సీ, U/S 35 చు॥గ॥లుతో కూడిన ఫ్లాట్ వేలం ద్వారా అమ్మకం.
92466 11933
91003 49279

ఫ్లాట్ అమ్మకం
గాజువాక, గ్రీన్ సిటీ హోమ్ నందు మూడవ అంతస్తులో 1100 చు॥అ॥లతో, పార్కింగ్ సౌకర్యంతో గల ఫ్లాట్ నెం.బి2-406 యొక్క రిజర్వు ధర రూ.32,76,000/- గా నిర్ణయించి అమ్మబడును.
98496 36969

3 BHK సీతమ్మధార TPT కోలనీ, సీతంపేట అక్కయ్యపాలెం, NAD కొత్తరోడ్ ఏరియాలలో క్రొత్త ఫ్లాట్స్ సేల్. ✆ 9948446705.

వైజాగ్, పెందుర్తి , BRTS రోడ్, 2BHK Flat 850+80cp sftలో S/F విత్ కబోర్డ్స్‌తో (6years old) ఇప్పటివరకు use చేయలేదు. 32 లక్షలకు అమ్మకము ✆ 70755 53377

విశాఖపట్నం సీతమ్మపేట బజారు దగ్గర, మధురానగర్ పొలడైరీ వీధి అమృత ఎన్‌క్లేవ్ గ్రౌండ్‌ఫ్లోర్ 2BHK Flat అమ్మకమునకు కలదు. ✆ 62815 56902.

HOUSE FOR SALE

ANAKAPALLI

ఇల్లు అమ్మకమునకు కలదు
అనకాపల్లి, గాంధీనగరం నందు 3,500స్క్వేర్ ఫీట్స్ ఇండిపెండెంట్ ఇల్లు (421 చదరపు) గజముల స్థలము నందు) అమ్మకమునకు కలదు. అంచనా విలువ 1 కోటి 99 లక్షలు ఆసక్తి గలవారు సంప్రదించగలరు.
9398149909

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+G+1) in 121 SqYds can get 24K Rent Excellent Property at Atpm. ✆ 9885824528.

BEACH ROAD

Villa for Sale 4000 Sft. Individual Villa, 4BHK 2 Car Park, Prime Location, near Novotel. ✆ 9550131313.

BHEEMILI

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. Ph: 9989831259

భీమిలి నేర్లవలసలో 220 గ॥లలో S/E కార్నర్ ఇల్లు, 182x81=1638 గ॥లు S/F స్థలం అమ్మకం. ✆ 7981188649, 9490375968.

BHOGAPURAM

Premium Triplex/ Duplex Villas @ 6000/ Sft. onwards 200- 400 Sq.Yds./ City Luxury at Bhogapuram Prices ✆ 9121142835/ 33

DWARAKANAGAR

HOUSE FOR SALE
Independent 3 Floor House for Sale at DWARAKANAGAR 1st Lane extension 80x48=426 Sqyds. North facing. Getting Rents> 1.5 Lakhs/M.
Ph: 7981324370

GAJUWAKA

311 Sq.yds with Old House North Facing for Sale at VUDA Phase-II, Gandhi Nagar, Nr Jug Jn, ✆ 9949798988, 8309853494.

గాజువాక శ్రీనగర్ ఏరియాలలో 100 చు॥గ॥లో 3 Floors బిల్డింగ్ అమ్మకానికి కలదు. Contact: 9394521999.

JAGADAMBA

Property for sale in SBI Colony, 300SY with house. NW corner. No Agents. ✆ 9000537306, 9922965404

KOTHAVALASA

పెందుర్తి దరి దేశపాత్రునిపాలెం వద్ద 124 గ॥ న్యూ ఇండివిడ్యువల్ G+1 హౌస్ అమ్మకం కలదు. లోన్ సౌకర్యం కలదు. ✆ 8790698889.

KURMANNAPALEM

Vuda phase-1 267Sq.yd S/F 40ftRd 3Store semi-commercial building For Sale Cellar+G+2 Each flr 2200sft. Ph: 7330767171

KAPULUPPADA

3BHK, Luxury Individual Villa, Fully Finished, 150 Sq.Yds, East, Chepaluppada, Gated Community. ✆ 9652236857, 9030036857.

MADHURAWADA

Individual House 66 Sq.Yds. W/F LIG Housing Board Colony, Near Ramalayam, P.M.Palem 2nd Bus Stop. Contact: 7702270515.

MVP COLONY

Independent House for Sale – MVP Colony, Vizag Prime Area! 2 BHK x 2 (Back-to-Back), 280 Sq.Yds, North Facing, 5th House from Main Road, Near More Supermarket, Sector 11. Price Rs.1,45,000/Sq.Yd - negotiable. Ph: 99868 27897, 98801 56834.

MURALINAGAR

3000 Sqyards G+1 Building for sale near Ramalayam Temple Two Road corner at Muralinagar. Contact: 9704012866, 7760232232.

MARRIPALEM

House for sale at Marripalem Jyothi nagar, area 240 sqyds, G +2 floor buildg, no brokers. ✆ 9618476777, 9989199630

104 ఏరియా jn॥కుంచుమాంబ గుడి ఎదురు షాప్స్ వెనుక 156చు॥గ॥ 2 పోర్షన్స్ ఇండిపెండెంట్ హౌస్ మేడ మీద3 ఫ్లోర్స్ వేసుకునే సౌలభ్యం కలదు.8978280133

N A D

Old House 100 Sqyds (15x60) S/F 15 Ft Rd 100 Mts to Main Rd Opp. Gopalapatnam CMR 75L, Negotiable. ✆ 8309494629, 9966633166

PENDURTHI

Pendurthi - Juthada G+1 & Dplx. Indp. House, N/F, E/N, N/W, W/F, W/S in 160, 100, 111, 85 Syd's Loans availble. ✆ 9440165171, 9398796679.

N/E కార్నర్ 92 Sq.Yds. 1800 Sft. 3BHK డూప్లెక్స్ ఇల్లు దేశపాత్రునిపాలెం BRTS రోడ్డు నుండి 200 మీ॥ 48 ల॥ రిఫ్రీ. 8121359688.

36 లక్షలకే ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి ఉంది (120 చు॥గ॥) అన్‌రిజిస్ట్రేషన్ ఇల్లు పెందుర్తి ఆంజనేయస్వామి గుడికి దగ్గరలో వీరభద్రనగర్ BC కాలనీ 6301815854.

పినగాడి, పెదగాడి, రాంపురంలలో ఇళ్ళు, ఇళ్ళస్థలాలు అమ్మబడును, కొనబడును. పెందుర్తి హైవేకి దగ్గరలో ఇళ్ళస్థలాలు కలవు. ✆7794988238, 6304405253.

SEETHAMMADHARA

233 Sqyds North Facing 7 Bed Rooms, 4 Bath Rooms Independent 2 Stored House at Seethammadhara. Cont: 7207134455.

SUJATHANAGAR

East Facing G+2 Floorwise east individual House North East VUDA Sites (Nearby Rd.) Sujatha Nagar & PDT. 9985522599, 9966584548

SHEELANAGAR

2 Floor Individual Building for Sale 338 Sq.yards Measurment 40x76 BHPV Employee Layout MIG Sheelanagar ✆ 9848456658

GENERAL

BUILDING FOR SALE
@ LANKELAPALEM, RK LAYOUT
200 Sq.yds Stilt + Ground + 2 floors building, Each floor Two flats (Total 6 flats) Total building given for rent. Rental income from the day of registration. Present rent 45,000/- per building.
Ph: 94917 65335

For sale on plot 426sq.yards with duplex house, F/N Dasapallahills, Vizag only genuine buyers. cont: 7674838202

One Town - Kanchara Veedhi near to Beach Road 65 Sq.yds, 2 Floor House for Sale Contact: 9246154216.

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

120 చు॥గ॥ 3 పోర్షన్స్ ఇల్లు 1 BHK బోరు / GVMC వాటర్ విష్ణుపుర కాలనీ Sec-4, ఆరిలోవ, 40 Ft రోడ్డు అమ్మకం. ✆ 8074674442.

వేపగుంటకు 2KM దూరం సాధులమ్మకాలనీలో 30' రోడ్డు N/F 142 గజాల్లో G+1 (సెల్లార్) ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకం. 9885624423, 8142332603.

ఆరిలోవ శ్రీకాంత్‌నగర్ డబుల్ బెడ్ రూమ్ & కమర్షియల్ ప్రోపర్టీ సేల్‌కి పెట్టబడినది. నెలకి 22,000/- రెంట్. 8019301264, 8019501264.

శ్రీకాకుళం పట్టణం రైతుబజార్ జంక్షన్, జగన్నాథస్వామి మందిరం ఎదురుగా తూర్పువైపు 60 అడుగుల రోడ్డు 150 చు॥గజాల ఇల్లు మరియు ఖాళీ స్థలం అమ్మకు కలదు. ✆ 8985008926, 7075480260.

పెందుర్తి - పోలీస్ స్టేషన్ డౌన్ 800 మీటర్లులో N/F, 150 గ॥లో G+1, 3BHK ఇల్లు లోన్ సదుపాయంతో 96 లక్షలకు నిర్మించి ఇవ్వబడును.7842848977

VZM దాసన్నపేట రింగ్ రోడ్‌కు 2KMలో పడాలపేటను ఆనుకొని 2BHK ఇండివిడ్యువల్ హౌసెస్ & 2BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సం: 9393237788.

HOUSE FOR SALE
Visakhapatnam mid of the city for Sale Beautiful Duplex Villa at Pedawaltair, Near Visakha Eye Hospital, Vizag Good Location. Ready to Move constructed in 197 Square Yards 3000 Square feet North Facing Near to Park.
Ph: 85005 34442

LAND FOR SALE

ANANDAPURAM

ఆనందపురం- తర్లువాడ గూగుల్ డేటా సెంటర్‌కు వెళ్ళే రోడ్ ఫేసింగ్‌తో 576 గ॥ అమ్మకం. గజం ధర:9400/- 98666 23569, 99856 84795.

BHOGAPURAM

Bhogapuram mandal, gum city road, Ravi valasa-2 adj sites of 32 & 31cents Each. ✆ 9849124749

GAJUWAKA

8Acres of @ Gangavaram Village, Pedagantyada Mandal Nr.Gangavaram Port, Suitable for Industries or Warehouse. Ph: 7731946661

YELAMANCHILI

7.80ఎ.వ్యవసాయభూమి యలమంచిలి- అడ్డురోడ్డు వెళ్ళే NH-5రోడ్ దారి గోకులపాడు దగ్గరలో గెడ్డపాలెంకు వెళ్ళే (NH-5నుండి1KM) 30ft రోడ్డును ఆనుకొని, 2బోర్లుతో అమ్మకానికి కలదు.నక్కపల్లి దగ్గర. 9177310510.

GENERAL

66 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. జాతీయ రహదారి సమీపంలో ఆరికతోట గ్రామం, విజయనగరం జిల్లా. సంప్రదించండి 7799229993.

ఘాట్‌రోడ్ నుండి మాడుగుల వెళ్ళే రూట్‌లో 2K.M. దూరంలో మెయిన్‌రోడ్డును ఆనుకొని 70 సెంట్లు భూమి అమ్మకం. ✆ 7207345777, 9640352090.

PLOT FOR SALE

CHIKKADPALLY

Baghamberpet PRIME Location Plot 120 Sq.yard/ 1080 Sqft Contact: 9884758983

ANANDAPURAM

Vuda Approved PLOTS FOR SALE
167 & 200 Sq. Yds at "TARLUVADA"
Anandapuram Mandal, Visakhapatnam.
✆ 9848322201

Google Data Center, Nr. VMRDA Plots Anandapuram, Tagarapuvalasa & Bhogapuram Highway facing with Loan. ✆ 9494794937.

Google Data Center @ Taruluvada (IT-HUB) Premium Plots 40 & 60ft Roads Meni-Rest & Swimming Pool Bank Loan. ✆ 8309646918.

642 Sq.Y. LRS approved Site for Sale with Compound Wall, Vellanki Very Near to Dorathota Main Road. Int.: 9246613788.

240 Sqyds E/F & W/F at Anandapuram & 500 Sqyds W/F, at Revidi @ 12,999/- * 3436 Sqyds Bhogapuram. @ 2,999/-. ✆ 9246643439.

Google Data centre near by VMRDA layout 167, 267, 400, 500, 1000, sq.yds for sale. ✆ 9966311167.

166 Sqyds & 174 Sqyds E/F VUDA Nr. Tarluwada, Anandapuram & Savaravilli, Bhogapuram for Sale. Cont: 6301125247.

Anandapuram Jn., Palavalasa 740 Sqy. E/F Registered Land after Tollgate near NH5 toward Anandapuram ✆ 9490177389.

PLOTS FOR URGENT SALE
VIZAG 'G TARLUWADA GOOGLE DATA CENTER / IT HUB
VMRDA LP NO: 38/24
BANK LOAN FACILITY
SPOT REGISTRATION
OWNER PLOTS - 200, 400, 800 Sq.yds with 60, 40 Ft. Roads @ BAKURUPALEM 150 Ft Road., Nr. Petrol Bunk & BUS Stop.
✆ 9346516388

ఆనందపురం క్లస్టర్ డేటా సెంటర్ దగ్గరలో VMRDA, RERA అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. బ్యాంకు లోన్ స్పాట్ రిజిస్ట్రేషన్ @13999/- గ॥. ✆ 7702867555, 7337584639.

ఆనందపురం రాజులతాళ్ళవలస హైవేకి 1KM దూరంలో హౌస్ కట్టుకోవటానికివీలుగా 167 (30x50) గజాలు ఉడా ప్లాట్ అమ్మకంకి కలదు. 9951889119.

ఆనందపురంకి అతి చేరువలో గూగుల్ డేటా సెంటర్‌కి కేవలం 5KM దూరంలో VUDA అప్రూవల్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. 9951611123.

ఆనందపురం Subhagruha NVR Estatesలో 167 చు॥గ॥ VUDA Approved అండర్‌గ్రౌండ్ విద్యుత్ స్థలం అమ్మకానికి కలదు. ✆ 9701155599

ANAKAPALLI

200 Sqyard Plot for sale at Anakapalli, Kasimkota, VMRDA, RERA, NH Facing. Contact: 9000562466, 6300043281.

అనకాపల్లి మారేడుపూడి గ్రామం GPR లే అవుట్ గ్రీన్ యూనిట్ బ్లాక్‌లో 500 చ.గ.(75x60) WF ప్లాట్ అమ్మకం Wattsapp. 8500492109

ARAKU/PADERU

గ్లోబల్ డేటాహబ్ & AP ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న వైజాగ్-అరకురోడ్డులో VMRDA, DTCP & ఫామ్‌ల్యాండ్ ప్లాట్లు అందుబాటుధరలో 6302626576.

ATCHYUTAPURAM

220 SY North 40 Ft Rd DTCP Aprvd Ganesh Tship Layout Somavaram 2km Before Atchutapuram. ✆ 9398490701, 9032456235

అచ్యుతాపురం, రాంబిల్లి మండలం, హరిపురం గ్రామంలో సువర్ణభూమి వెంచర్‌లో 244.44 గజముల స్థలము అమ్మకమునకు గలదు. సంప్రదించండి. K.M.G. శర్మ ✆ 9849297148.

BEACH ROAD

167, 183, 200 SqYds E/F in New Layout -VUDA Approved the Golden Beach Phase-II, Very near to Beach Road. ✆ 7989142262.

BHEEMILI

From Beach Road 500 Mtrs. Excellent Venture VUDA/ RERA/ approved Layout Villa Plots Sale Bank Loan Avail. 8897956418.

Bheemili. Excellent Seaview for Resorts/ Guest House (600 Sq.Yds./ 1200 Sq.Yds.) connected to upcoming Bhogapuram Int. Airport & Google Data Centre Price 39,000/- Sq.Yd. Ph.: 8074507091, 8886012727.

Bheemili, Kapuluppada VUDA Layout Plots 167, 267, 534, 600, 800, 1150 2nd plot from beach road Sale. ✆ 9866883434.

Dorathota Bheemili 200Syd's VUDA Plot for Sale, North Facing ✆ 9989458845.

VUDA approved 180 Sq.Yds. (30x55) E/F Near INS Kalinga Bheemili is for Sale. Contact 8367233999, 7997170011.

BHOGAPURAM

333.33 Sqyds N/E Corner VUDA Plot at Bantupalli(Vi) 2KM from Highway Nr. Bhogapuram Airport Res/ Comm. Use ✆9441571553.

Bhogapuram Airport, Near Highway VMRDA Plots for Sale. Bank Loan Availabale. Contact: 7995145324.

VMRDA Approved Luxury Villa Plots with All Amenities are for Sale. Near Bhogapuram Highway. Contact: 9394143777.

Plot for sale 1179.39 sq.yds. with guest house near Bogapuram International Airport. Call/WhatsApp: 9550444850.

534 Sq.Yds. VUDA approved 3 Roads Corner Plot in Raja Infra Layout @ Akkivaram Near Bhogapuram. Genuine Buyers only. Ph.: 7032871499.

200 Sq.Yds. at Srikakulam Dist. Dharmavaram (Vill) VMRDA & RERA Gated Project Beach view Facing. 6300043281, 9000562466.

Special Offer - VUDA Plots Sq.Yd 11999 /- Only. Near NH-16 , Bhogapuram. Ph: 8309227118, 9291656288

Bhogapuram Nr. Airport Gated Community VMRDA Plots & Villas with Swimming Pool, 100 Ft. Rd. Face 70% Bank Loan 8499911449.

VMRDA అప్రూవ్డ్ Plots భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర & VSP-VZM రోడ్ ఐనాడ జం॥ దగ్గర రెసిడెన్షియల్ ఏరియాలో స్పాట్ రిజిస్ట్రేషన్ / బ్యాంక్‌లోన్ ఫెసిలిటితో సేల్ ✆ 7995105369.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.

Rs.16000/- Per Sq.Yard భోగాపురం టోల్‌గేట్‌ని ఆనుకొని హైవే ఫేసింగ్ లేఔట్లో 335 చ||గ||లు N/W కార్నర్, అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకం. ఫోన్: 9603434344

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి 15కి NH-16 హైవేకి దగ్గరలో 190 ఎ॥ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఎంట్రన్స్ ప్లాట్స్ 311+311=622గ॥ W/F గ॥ 9999/- బ్యాంక్‌లోన్ కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. 9502191141.

KOTHAVALASA

Kothavalsa, Desipatripalem VUDA Approved 352 Sqyds West facing 40ft road Plot for sale. Ph: 8247823928, 8074124006

3 Bits each 180 sq.yds Rate: 4500/-(neg), Kothavalasa, Nr Mushiram Jn. Vuda Layout & LRS bits. contact: 7736565869.

కొత్తవలస దేవరాపల్లి హైవే S. ఆనందపురం దగ్గరలో 12D, 68D బస్‌స్టాప్‌లకు దగ్గరలో నార్త్/ఈస్ట్ కార్నర్ 400 చు॥గ॥ చుట్టూ ఫెన్సింగ్, మామిడి మొక్కలతో అమ్మకం. గ॥ 5,500/- డైరెక్ట్ పార్టీస్. 9502191141.

KURMANNAPALEM

VUDA Phase-3, 166.67 Sq.Yds East Facing, 33Ft. Road, MIG, Rajeevnagar, Kurmannapalem, VSP. Ph: 9963028242, 8374910679.

కూర్మన్నపాలెం ఉడా ఫేస్2 గ్లోరియా స్కూల్ వెనుక E/F 120S/Y 32x34 సైజుతో డైరెక్ట్ పార్టీకు అర్జెంటుగా కలదు. ✆ 8977282848, 9848496317

దువ్వాడ రైల్వేస్టేషన్‌కి అతిదగ్గరలో విజ్ఞాన్ యూనివర్సిటీకి ఆనుకొనిఉన్న మెయిన్‌రోడ్డుకు కార్నర్ 311 చు॥గ॥ స్థలం W/Fలో అమ్మకమునకు కలదు. 8978890079.

నేషనల్ హైవేకి దగ్గరలో అగనంపూడి, దువ్వాడ రైల్వేస్టేషన్‌కి వెళ్ళె రోడ్డు పక్కన 311 చు॥గ॥ స్థలము వెస్ట్ ఫేసింగ్‌లో అమ్మకం. ✆ 9063437194.

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Nr. Blue Marino Villas 400 & 534 VUDA, Nidigattu Harbrcity Layout Nr. 500&580 Pvt. ✆ 8822909999.

167, 200, 267 Sq.Yds. Plots for Sale at Kapuluppada Near Beach & Near TCS. 75% Bank Loan available. 9494794937.

Kapuluppada VUDA Satellite Layout 600, 1200 Yard Site for Sale. Contact: 7993756689.

MADHURAWADA

VUDA Approved North facing 267 Sqyds at Madhurawada, Ayodyanagar. ✆ 9985003759, 7989123906.

SITE FOR SALE
P.M.PALEM - I.T.PARK CENTERలో 1100 గజాలు అమ్మకంనకు కలదు.
Con: 8074219582
BOYIPALEMలో 1500 గజాలు అమ్మకంనకు కలదు.

Site for Sale (North East Corner) Siddardhanagar Baba College Road P.M.Palem. Contact: 9177561099, 9440354886.

Midhilapuri Colony 33 Feet Road to 10 Feet Road 133 Sq.Y. (30x40). 80 Lacs. Semi Commercial 55 Sq.Y. 35 Lacs ✆ 8978941242.

Madhurawada Revenue Layout 200 Sq.d Commercial Site (Midhilapuri VUDA Colony 200, 217 Sq.d) P.M.Palem Cricket Stadium Opp 200 Sq.d VUDA Approved. ✆ 8179369758.

Madhurawada N/F 440 Sq.Yds VUDA very near to Highway, Sitanagar Adj. JNNURM Colony, No Brokers. Contact: 9100109397.

Madhurawada Max Back side Road 650 Sq. Vuda 40 Ft Road. P.M. Palem 2nd Bus Stop 167 E/F 133 N/F. Rushikonda Nr. Siluer Oaks School 580 Sq. Contact: 6302379709.

SITE FOR SALE
Running A+ Car wash Business on highway opposite Cricket Stadium with Site
Madhurawada
Visakhapatnam
✆ 95816 58074

VUDA PLOT FOR SALE
NORTH EAST CORNER
383 SQ.YDS
LAKE VIEW LAYOUT
@MADHURAWADA,
Near Registrar Office
✆ 9948333303

మధురవాడ RTC కాలనీ & మానవ ఆంజనేయ కాలనీ మధ్యలో ఉన్న బూర్జునగర్ లేఅవుట్‌లో 133 చు॥గ॥ (40x30) స్థలం అమ్మకం ✆ 9885950512

300 చు॥గ॥ సౌత్ ఫేసింగ్ స్థలం మధురవాడ అయోధ్యనగర్ మెడికల్ కాలేజి లేఅవుట్ నందు అమ్మకం. ✆ 9182828978, 9848709850.

***మధురవాడ 267** గ, 534 గ, *బోయపాలెం హైవే దగ్గర 200 గ, *మామిడిలోవ హైవే 167 గ, *భీమిలి రోడ్ 289 గ. 9440556711, 9502521529

మధురవాడ బోయపాలెం (హైవేకి 200 మీటర్ల దూరంలో Opp: ఫైడా కాలేజి రోడ్‌లో 369 చ.గ. ఉడా బిట్ 2రోడ్స్ ఈస్ట్& సౌత్ ఫేసింగ్ 30' రోడ్‌తో గజం: 32 వేలు ✆ 9000602381

MURALINAGAR

150 Sq.Yds Site for Sale. S/F at Madhavadhara VUDA Layout, VSP. Cont: Ratnam Properties Management ✆ 7780737339.

N A D

240 Sq.Yds Plot (5 Cents) with 20 Feet Road Near by Naiduthota Padmanabhanagar Vepagunta. 9154535558, 9381716545.

PENDURTHI

Pendurthi Gullepalli 150' Road 40 Acrs VMRDA Gated Comm Resi. Layout 150, 183, 201, 333 Sqy. Loan 75% & Spot Reg. 8099455556.

పెందుర్తి దగ్గరలో బస్ రూట్‌ని ఆనుకొని అన్ని సదుపాయాలతో 100 చు॥గ॥ కేవలం 14,00,000/- మాత్రమే. సంప్ర॥ 7386337633.

పెందుర్తి గోరపల్లి వుడా LP No.: 8/2004, శేషాద్రినగర్ లేఅవుట్ 400 గ॥ నార్త్ ఫేసింగ్ వుడా సైట్ అమ్మకంనకు కలదు. Ct.: 9603608999.

పెదగాడి జనచైతన్య సాయిసాగర్ VUDA లేఔట్‌లో 2 ప్రక్క ప్రక్క బిట్స్ (240+240Sq.Yards 36x60)W/F అమ్మకం Wattsapp. 8500492109.

పెందుర్తి దగ్గర గండిగుండంలో 2 ప్లాట్స్ అమ్మకానికి కలవు. *363 చు॥గ॥ (46x71) *312చు॥గ॥ (40x70) W/F Wattsapp. 8500492109.

పెందుర్తి దరి క్రాంతినగర్‌లో గల ఉడా అప్రూవల్ సైట్. 180 గజాల కార్నర్ బిట్ అమ్మకమునకు కలదు. ఫోన్: 99511 71696

RLY. NEW COLONY

Commercial Site 327Sq.Yds 95x31 Railway New Colony Main Road Visakhapatnam for Sale Wattsapp. 9490817394.

RUSHIKONDA

Rushikonda 700 Sq.d Radisson Blu Resort Opp. (Pedda Rushikonda 278, 578 Sq.d Nr. Sai Priya Resorts Opp) (Tarakarama VUDA Layout 167, 180 Sq.d) VUDA. ✆ 8179369758.

PLOT FOR SALE
OUT RIGHT
1280 Sq.Yards
Two side Roads, N/W, Near SAGAR NAGAR Beach. No Mediators
✆ 9866672512 9705614488

SABBAVARAM

సబ్బవరం 'లా' యూనివర్శిటీ దగ్గర NADజం॥కు 23కి.మీ. పంచాయితీ అప్రూవ్డ్ ల్యాండ్ కన్వర్షన్ బిట్లు E&W/F స్పాట్ రి.జి॥ స్పెషల్ ఆఫర్‌తో 9550666109.

SEETHAMMADHARA

PLOT FOR SALE
Plot No.101, 267 sq yrds, NORTH FACING, Opp. NRI HOSPITAL SEETHAMMADARA Visakhapatnam
Direct Parties Only
Contact :
90000 14105

VUDA Plot 269 Yds (39x62) West Facing 50 Ft Rd Padmavathinagar 100 Mts to BRTS Main Road. ✆ 8309494629, 9966633166.

SUJATHANAGAR

పెందుర్తి సుజాతానగర్ పార్క్ ఎదురుగా ఇల్లు (172.22 చ.గ) అమ్మకమునకు కలదు. మీడియేటర్స్ వద్దు. కొనుగోలు చేయువారు wats app 9490817394

సుజాతనగర్ to 2KM దూరంలో ఉడా లేఅవుట్‌లో ప్లాట్స్ @ 16,500/- East/West/South Facing తో కలవు. ✆ 9014227230.

SIMHACHALAM

గోపాలపట్టణం, మల్లపువానిపాలెం, భగత్‌సింగ్ నగర్ Port లేఔట్‌లో, W/F, 267 చ||గ|| (40x60) ప్లాట్. ✆ 93932 63812/ 86882 85543.

TAGARAPUVALASA

Sale 400 SqY, 770 SqY (VUDA approved), 3865 SqY Surrounded by Residential Area Near Tagarapuvalsa. Mob: 9848426532.

Annavaram Beach Rd. before very Nr. to Airport Road VUDA/ RERA Venture 183 Sq.Yd. 29L Bank Loan 20 L arranged. 8897956418.

288 Sq.Yds. East Facing VUDA Plot for Sale @ Near Tallavalasa Highway, VSP. Residential Area. Ct.: 7386588111.

Tagarapuvalasa Revidi (Vill) 440 Sq.Y S/E Corner & VZM Highway Lendi College back Entrance 60 Ft. Road Facing 624 Sqy S&East West 40 Ft. Rd. 4 Plots 800Sqy. 9849626454

తగరపువలసలో NH-5కి 1Km పరిధిలో Oakridge ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, W/F, 302 చ||గ||ల VUDA ప్లాట్ అమ్మకం. ✆ 91603 12999

రాజుల తాళ్ళవలస ఏరియా హోసిని ఫేజ్- 1 & 2 లేఅవుట్‌లో 180, 267, 303 గ॥ ఈస్ట్, వెస్ట్, నార్త్ ఫేసింగ్ ఉడా ప్లాట్లు ఫర్ సేల్. ✆ 9246694411.

VZM ROAD

విజయనగరంకి అతిచేరువలో 3 విలేజ్‌ల జంక్షన్‌లో సెమికమర్షియల్ 500 గజాలు అమ్మకంకి కలదు. గజం కేవలం 10,000/- మాత్రమే. 9951889119.

TUNI

తుని, D-మార్ట్ ఎదురుగా 75 సెంట్లు స్థలము తుని డిగ్రీ కాలేజ్ దగ్గరలో 1ఎ.16 సెంట్ల స్థలము అమ్మబడును. ✆ 9848582586, 92474 69099.

GENERAL

584 Sq. Yds Site Main Road Facing (East Facing) Padmanabham mandalam Visakhapatnam. 9440210525, 8919005758.

267 Sqyds (40x60) East facing VUDA Plot Desapatrunipalem. Price Per Sqyard 18000. Near Steel Plant. ✆ 9133337676.

174 Sq.yrds site for Sale at kakaninagar, 37x42, Near Bus Stop, contact: 8074723237

VUDA Plots for Sale. 300SqYd. Sontyam Anandapuram Per SqYd.11999/- *400 SqYd. Bhogapuram PerSqYd.12500/- B Srinivas 9059917267

350 Sq.yds Sontyam Layout Direct VMRDA Nearest Google Data Center More Details. Contact: 9246627196.

Sun Shine City. Opp. Korukonda Sainik School, Phase-2. 4 plots of 200 sq.yds each- Vizianagaram- 98491 24749

Opp. NH; Bhoomatha: Prasanth Vihar Lyt (VUDA Appr) : Plot-183 Sq.Yds.; 40ft. Rd - Dev: 8309148445 (M&WAp)

PLOTS FOR SALE
ATCHUTAPURAM MADUTHURU JN.
Praposed 180ft 4 lane Road, Near Google Data Center and Industrial Hub
Rs.9,999/-
✆ 9441122447 9849122447

ఖాళీ స్థలం అమ్మకం
భీమిలి, సంగివలస, ఇండోర్ స్టేడియం వద్ద 1694 చు॥గ॥ల ఖాళీ స్థలము యొక్క కనీసపు ధర రూ.94,67,000/-గా నిర్ణయించి అమ్మబడును.
98496 36969

PLOT FOR SALE
233 sq yards. Vuda Approved Plot. at Phool Bagh Road Near Maruthi Jnanamandiram Vizianagaram.
99895 47573

భోగాపురం ఎయిర్‌పోర్ట్ 672 చు॥గ॥ S/F & పూసపాటిరేగ హైవే 53 సెంట్లు E/F స్థలం అమ్మకం డైరెక్ట్ పార్టీస్ Ph.: 7660923334.

ఎండాడ, కొమ్మాది, మధురవాడ, బోయపాలెం, ఆనందపురం ఏరియాలలో కమర్షియల్ & నివాస ప్లాట్స్ కలవు. వుడా LP & ప్రైవేటు ప్లాట్స్. ✆ 9948446705.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

విజయనగరం ప్రదీప్‌నగర్‌లో మరియు వసంత్ విహార్ వుడా అప్రూవ్డ్ లే-అవుట్‌లో స్థలాలు అమ్మకమునకు కలవు. సంప్ర : 9440139666, 9440305444.

HOUSE PLOTS FOR SALE
10 KM to BHOGAPURAM AIRPORT 15 KM Tarluwada GOOGLE AI HUB. 2 KM to Jonnada Ring Road
Sq.yd Rs.7000/- with Registration.
(Direct Owner Sale)
✆: 9151318111 8919189884

దీపావళి ఆఫర్. పినగాడి, గుల్లేపల్లి దగ్గర 80 చు॥గ॥ ఇంటి స్థలం 5 లక్షల 60 వేలకే స్పాట్‌పే రి.జి.స్త్రీ. సబ్బవరంలో ప్లాట్స్ కలవు. 8179735533.

నేవీ మెటీరియల్ చీఫ్‌గా వైస్‌అడ్మిరల్ శివకుమార్

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళానికి చెందిన 'చీఫ్ ఆఫ్ మెటీరియల్‌'గా వైస్ అడ్మిరల్ బి.శివకుమార్ బాధ్యతలు తీసుకున్నట్లు శనివారం నేవీ వర్గాలు తెలిపాయి. ఆయన నౌకాదళంలో 1987 జులై ఒకటిన చేరి.. పలు విభాగాల్లో కీలక పదవులు చేపట్టారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చెన్నై ఐఐటీలో, ఎంటెక్ మద్రాస్ ఐఐటీలో చేశారు. వైస్ అడ్మిరల్ కిరణ్ దేశ్‌ముఖ్ నుంచి ఆయన బాధ్యతలు చేపట్టారు.

చీఫ్ ఆఫ్ మెటీరియల్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న వైస్‌అడ్మిరల్ బి.శివకుమార్ (కుడివైపు ఉన్న వ్యక్తి)

'రాకాసి అల'... లాక్కెళ్లిపోయింది..

తీరంలో పదో తరగతి విద్యార్థి గల్లంతు

భానుప్రసాద్ (పాతచిత్రం)

పరవాడ, న్యూస్‌టుడే: పాఠశాలకు వెళ్లకుండా ముత్యాలమ్మపాలెం తీరంలో సరదాగా ఈతకొట్టేందుకు వెళ్లిన విద్యార్థి గల్లంతయ్యాడు. పరవాడ సీఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాలిలా.. రావికమతం మండలం తోటకూరపాలెం గ్రామానికి చెందిన ఎస్.భానుప్రసాద్(15) తానాం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో ఉంటూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం 8.40 గంటలకు వసతి గృహంలో అల్పాహారం తిని, పాఠశాలకు వెళ్తూ మరో నలుగురు విద్యార్థులతో కలిసి ఆటోలో తీరానికి వెళ్లారు. సుమారు ఉదయం 10 గంటల సమయంలో అయిదుగురు విద్యార్థులు కలిసి ఈత కొడుతుండగా... బలమైన కెరటం రావడంతో వారంతా లోపలకు కొట్టుకుపోయారు. వెంటనే స్థానిక మత్స్యకారులు స్పందించి.. నలుగురు విద్యార్థులను ఒడ్డుకు చేర్చారు. ఈ ప్రమాదంలో భానుప్రసాద్ గల్లంతయ్యాడు. సీఐతో పాటు, అనకాపల్లి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, తానాం వసతిగృహం వార్డెన్ నారాయణరావు తదితరులు తీరానికి చేరుకున్నారు. గల్లంతైన బాలుడి ఆచూకీ కోసం పోలీసులు డ్రోన్లు, మత్స్యకార బోట్ల సాయంతో రాత్రి వరకు గాలించినా, ఆచూకీ లభ్యం కాలేదు. భానుప్రసాద్ తండ్రి పెంటయ్య కూలిపనులు చేస్తుండగా, తల్లి ఇప్పటికే మృతి చెందారు. వసతి గృహం వార్డెన్ నారాయణరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు. ★ భానుప్రసాద్ గల్లంతైన ఘటనపై బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ఆందోళన వ్యక్తం చేశారు. బాలుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారుల్ని ఆదేశించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్‌తో సవిత ఫోన్‌లో మాట్లాడారు.

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

అందుబాటులో ఏపీఈపీడీసీఎల్ యాప్

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఈపీడీసీఎల్ ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ ఫోన్లలో 'ప్లేస్టోర్' ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరిస్తారు.

–న్యూస్‌టుడే, గురుద్వారా

జిల్లా	ఉమ్మడి విశాఖ
కనెక్షన్లు	1702206
ప్రతినెలా బిల్లు (రూ. కోట్లు)	రూ.818 కోట్లు

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్‌పే ద్వారా సర్వీసు నంబరు, చరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

సప్లయి పొజిషన్: వినియోగదారుడు సర్వీసుకు సంబంధించి విద్యుత్తు సరఫరా తీరును ఎప్పటికప్పుడు లైవ్‌లో చూసుకునే సదుపాయం కలదు.

మొబైల్ లింకింగ్ : విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించి చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్ : ఏఏ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సప్లై వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

లింక్ ఆధార్: వినియోగదారుడు విద్యుత్తు సర్వీస్‌కు తమ ఆధార్ వివరాలను జత చేసుకోవచ్చు.

కన్జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

లోడ్ కంప్లెయింట్: విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు వంటి ఫిర్యాదులను వినియోగదారుడు నేరుగా ఫిర్యాదు చేయడమే గాక కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్య పరిష్కారం ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసుకుని నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు : వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్ : వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే : సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడి నుంచి బిల్లు చెల్లించొచ్చు.

పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే రాష్ట్ర ఆవిర్భావం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ-కళాభారతి, పైడా కౌశిక్ మెమోరియల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. కళాభారతి అధ్యక్షుడు ఎం.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన ఆయన గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. అనంతరం పొట్టిశ్రీరాములు జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. నగరంలోని 13 కళాశాలలు, 22 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ★ పాఠశాల స్థాయి. వక్తృత్వ పోటీల్లో భవిష్యశ్రీ, లినిషా (ప్రియాంక విద్యోదయ స్కూల్), రోహిణి (పోలాక్ స్కూల్) వరుస స్థానాల్లో నిలిచారు. కళాశాల స్థాయిలో.. ఆరుద్ర (బి.వి.కె కళాశాల), శ్రావ్య (పైడా కళాశాల), ధనుష్ యాదవ్(ఆదిత్య కళాశాల) విజేతలుగా నిలిచారు. ★ వ్యాసరచన పోటీలు.. కళాశాల స్థాయిలో ప్రీతి (ఆర్ట్స్ కళాశాల), భార్గవి (గాయత్రి కళాశాల), వర్షిత (సాయి ప్రిజమ్ కళాశాల) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల స్థాయిలో బి.అనూష (విజ్ఞాన్ విహార్‌స్కూల్), శుభం వర్మ(విశాఖ వాలీ స్కూల్), పృథ్వీ (భాష్యం స్కూల్) వరుస స్థానాల్లో నిలిచారు. కళాభారతి నిర్వాహకులు డాక్టర్ రాంబాబు, సీఎస్.ఎన్ రాజు, పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, డాక్టర్ డి.సరోజ్, సుసర్ల రాంగోపాల్ తదితరులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

విజేతలుగా నిలిచిన విద్యార్థులతో కళాభారతి నిర్వాహకులు

భాగస్వామ్య సదస్సుకు త్వరితగతిన ఏర్పాట్లు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. శనివారం ఆయన అధికారులతో కలిసి సదస్సు జరగనున్న ఏర్పాట్లను పరిశీలించారు. దేశ విదేశాల నుంచి సుమారు 3వేల మంది ప్రతినిధులు, అతిథులు నగరానికి రానున్నారు. వారికి సౌకర్యాల కల్పనలో లోటుపాట్లు రాకుండా చూడాలన్నారు. మైదానం చదును, వీఐపీల పార్కింగ్ ప్రాంతం, సదస్సు జరిగే ప్రాంగణంలో అంతర్గత రహదారులు ఎప్పటికి పూర్తవుతాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సదస్సు జరిగే ప్రాంతాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్‌కు సూచించారు. పర్యవేక్షక ఇంజినీర్లు శాంతిరాజు, శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజినీరు గంగాధరరావు, ఏపీ ఆర్బన్ గ్రీన్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

లక్ష్మణరావును అభినందిస్తున్న సీఎం చంద్రబాబు

ఉత్తమ సేవలకు గుర్తింపు

పరిశ్రమలు, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో చేపట్టిన సహాయక చర్యలకు గాను పూర్వ విశాఖ జిల్లా మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. శనివారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మణరావుకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించారు.

PLOT FOR SALE

GENERAL

ఉడా నార్త్ ఈస్ట్ కార్నర్ బిట్, 167 చదరపు గజాలు, రావాడ విలేజ్, పరవాడ మండలం @ 7,000 Rs. Contact: 8179261983

హైవే ప్లాట్ అమ్మకానికి 94 చదరపు గజాలు / 846 చదరపు అడుగులు, కోష్ట గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా. NH-16 వైజాగ్ – శ్రీకాకుళం హైవే పక్కన. Call: 9993097999

3999/- గజం ధర, DTCP అప్రూవల్ ఇండ్ల స్థలంలు నల్లబిల్లి దగ్గరలో అమ్మకానికి కలవు. నో బ్రోకర్స్ ఫోన్: 9348388699.

పినగాడికి 6KM దూరంలో చంద్రయ్యపేట ఊరిలో ఇల్లు స్థలాలు అతి తక్కువ ధరలో లభించును. చ॥గ॥ 5,999/- మాత్రమే. Contact: 8465960148.

పెందుర్తి ప్రశాంతినగర్ పోర్ట్ కళ్యాణ మండపం దగ్గర E/F ఉడా 267 గ॥, వరుణ్ మోటార్స్ మరిడిమాంబదగ్గర E/F 150 గ॥ అమ్మకం 8688056659

కొత్తవలస సిటీలో ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు 142 చ.గ. సైట్ అమ్మకంనకు కలదు. సం: 9133043555, 9704369399.

బోయపాలెం 200 గజాలు (30x60) నార్త్ ఫేసింగ్ 40 ఫీట్ రోడ్డులో వుడా స్థలము అమ్మకమునకు కలదు. Ph: 9177066935, 8367678786.

☛ Nr. తగరపువలస, పోలిపల్లి హైవే ఫేస్, ఆనందపురం, భోగాపురం హైవే ఫేస్, పూసపాటిరేగ హైవే ఫేస్, రణస్థలం హైవే ఫేస్ ☛ చ॥గ॥ 6,000/- నుండి 12,500/- & 13,000/- నుండి 20,000 వరకు ఉడా ప్లాట్లు కలవు. గేటెడ్ కమ్యూనిటీ అన్ని డవలప్‌మెంట్స్ పూర్తిచేసి. 90% బ్యాంకు లోన్‌తో.. స్పాట్ రిజిస్ట్రేషన్ L.P. నెంబర్‌తో.. 96177 96999 92474 57590

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Commercial Space for Sale. 6750 Sft. each 1350 Sft. 5 Floors on 100' Rd. Suit for Hospitals & Showrooms, P.M.Palem. 9121088807.

5000 చ॥గ॥ కమర్షియల్ బిట్ అమ్మకము 200ft మెయిన్ రోడ్డు ఫేసింగ్ విజయనగరం బైపాస్ రింగ్ రోడ్డు నందు. C:9848155578.

COMMERCIAL LAND SALE
N/F, 1400 Sq.Yards & 1500 S.Ft. Flat Sale, E/F, Near Traffic Police Station PM PALEM ✆ 80740 05775

LEASE

GENERAL

Commercial Space 2200 Sft for Lease KIMS Hospital Opposite Seethammadara, Vizag. ✆ 9030309030.

Long Lease Dasapalla Hills 10,000 Sft., Sheelanagar 33,000 Sft., Yendada 1,00,000 Sft., Health City 1,00,000 Sft., Marikavalasa 1,20,000 Sft. Con.: 9395111133.

LEASE/ RENT

GENERAL

Rent/Lease @ MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

N/F Two Flrs. 2nd & 3rd Commercial Space Approx 3000 Sft. P/Flr. Rent/ Lease. Suitable Banks, Offices, Schools etc., Nr. Petrol Bunk, Akkayyapalem Main Road, VSKP-16. ✆ 9052269992, 9848642877.

N/F 400 Sq.yds. 3000 Sft. Industrial Shed Rent/ Lease Suitable Small Scale Industries, Warehouses, Retail Outlets, Offices etc., Nr. Sangam Office, Akkayyapalem, VSP-16. Cont: 9052269992.

COMMERCIAL SPACE FOR RENT & FUNCTION HALL LONG LEASE
2nd and 3rd floors each floor 1800 sft with Central A/C, 80 Ft. Road Facing, Opp: Vijetha Super Market, P.M. Palem Very near to Car Shed Jn.,
DVR GRAND
A/C Function Hall and A/C Rooms. LONG LEASE కి ఇవ్వబడును.
Cont: 8885578333

WANTED

GENERAL

Wanted Immediately Site/ Building for Corporate College/ Hospital out rate or Development, Vizag City or Kurmannapalem to Tagarapuvalasa or Dwarakanagar Area. Cont.: 9395111133.

Require 2000 Sft Warehouse in Vizag City for Rent/ Lease for Food Products Business. Contact: 9167906206

కొనటానికి/ Development అర్జెంటుగా ల్యాండ్ కావలెను. భీమిలి నుండి తగరపువలస, ఆనందపురం హైవే నుండి నీళ్ల కుండీలు, ఆనందపురం పరిసర ప్రాంతాల్లో 9395111133.

TO LET

ANAKAPALLI

అనకాపల్లి శారదా గ్రంథాలయం వీధిలో శ్రీలక్ష్మీగణపతి వైన్ & జనరల్ స్టోర్స్ 1st ఫ్లోర్ (15x35) గల హాలు అద్దెకు కలదు. Cont: 9247139691.

BEACH ROAD

Rent: 4 B/R with attached bathrooms, sea view, 3,100 sft apt with 3 car parkings at Pandurangapuram. Ph: 9246675860.

3 BHK Flat for Rent at Beside SBI Beach Road Lane RK Beach Furniture with Interiors. Cont: 9032522661

Semi - Furnished flat, 1200 Sft, 100 meters distance from beach. Kirlampudi Layout Contact: 7330798990

DWARAKANAGAR

Tolet 3BHK Flat 1350 Sft. South Facing 1st Floor, Car Parking at Rajendranagar, Seethammapeta, Vizag. ✆ 9573658780.

GAJUWAKA

Srinagar, GWK, Indp F/F 4 Rooms Hall Kitchen Open Space for Office Bachelors Hostales GDWN. Cont: 9247212449.

JAGADAMBA

3BHK, F.No:304, VishnuSurya Prabha Paradise KGH UpRoad, Nr. Jagadamba Mosque, Vizag. Residence Purpose. 9849544287, 9908035477

MADHURAWADA

3 BHK Individual S/F 2nd Flr around Balcony, Pooja @ PM Palem NH-5, Hostel, Guest House/Resi/Office. Ph: 9989992051.

MVP COLONY

Gadiraju Empire, MVP Colony 3BHK premium Flat In Gated Community, Full Woodwork, Modular Kitchen with Chimney, Geysers, ACs in All Rooms & Hall. ✆ 9618630772

To-let: 2 B/R Flat, Sree Complex, C Block, Near Venkojipalem Petrol Bunk, Side of Medicover Hospital. Ph: 9440958086

NARSIPATNAM

నర్సీపట్నం కృష్ణాబజార్ మెయిన్‌రోడ్డులో 1600 Sft. షాపు అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 9849457575, 8790302929.

SEETHAMMADHARA

1600Sft. 3BHK Flat, Lift, CP, Cupboards, asper Vastu, CCCameras, 24Hrs. Wtr, Power @ Main Rd, Sitammadara. 8897693208, 9290663125

1600 Sft. 3BHK Flat Furnished at TPT Colony Seethammadhara & 3000 Sft. Open Floor at Subbalakshmi Nagar. ✆ 9849116584.

Tolet for Office/ Commercial/ Residence Independent 1st Floor 2B/R at B.S. Layout with all amenities. Ph.: 9951542667.

2600 Sq Ft. 3BHK Luxurious South Facing Flat for rent in North Extension Layout, Seethammadhara: Call: 89787 35577.

3B/R Dlx 1500 Sft. Flat Semi Furnished with Car Park, 2nd Floor HB Colony Main Road. Cont.: 9849280106, 8897543659.

GENERAL

To-let- 1200 Sq. feet 2 BHK Flat Peda Waltair beside Visakha Eye Hospital. ✆ 8106918505.

To-let- 2400 Sq. feet 3BHK Flat, Siripuram Jn., Beside Life Styles. ✆ 8106918505.

Doctor Chambers for Rent @ Nowroji Road, Visakhapanam. Prime Location. Suitable for Consultants. ✆ 7997592222.

Ramnagar Near Care Hospital 1900 Sft 3B/R Furnished with Fall Ceiling 1st & 3rd FLR @36000/- ✆ 9246212671/ 9866735212.

COMMERCIAL

AKKAYYAPALEM

1000 Sft. Commercial Space To-Let at Akkayyapalem Opp. Maharani Parlour for Offices Fully Furnished. Cont: 9542323000.

AUTONAGAR

Ground- Floor 7500 Sft Opp: S.S. Parlour beside K.K.Towers Appt. & Part 2600 Sft– 1400 sft Total: 4000 Sft Ground Floor at 'B'- Block, Autonagar near-by pydithallimma temple for Rent. Contact: 9704012866, 7760232232.

BEACH ROAD

TO-LET COMMERCIAL
5th FLOOR, 3500 SFT
Ready to Occupation Prefer for MNC Company, Office or any Commercial Purpose at East Point Colony Near Sai Baba Park
9848193359

DWARAKANAGAR

2800Sft Commercial Space 2nd Flr Pavan Towers Road Facing Opp: Budhil Park Hotel Dwarakanagar. ✆ 9440305360.

2,600 sft plug-n-play for software office ACs & 33 KVA genset Nr Sampath Vinayaka Temple Vizag. ✆ 98482 85415

JAGADAMBA

Vizag-1 Town- Sea Horse Jn., Opp. Port Entrance- Garuda Mansions- Comml. Space 1800 Sft. each on 1st. & 2nd Fls. Furnished & A.Cs for Bank/ Software/ Shipping Co.+ 10 x 12 Ft. Shop on Gr. Fl. suitable for ATM/Shop. Ph: 9849317915/0891-2567409.

KURMANNAPALEM

Commercial 2 Floors G+1 2200 Sft. Each For Rent Near Dama Convention Phase-7, VUDA Colony, Kurmannapalem. ✆ 7702232229.

MADHURAWADA

3200 sft commercial space for rent in Ground & 1st floor in prime locality near NH16 Highway of P M Palem 80 feet road with lift and parking. Preferred for Office or Corporates Call or msg: 9059209162

RLY. NEW COLONY

Commercial Space for Rent 2000 Sft. N/F 1st Flr. S.S.Towers Srikanya Rd, Sharing/ IT, Offices Ph: 9177747003, 9490184140.

RUSHIKONDA

4BHK duplex house, 3000sft, 3 floors suitable for guest house, office etc. at Sagar nagar Mob: 8121335699

SANKARAMATHAM

New Commercial 2000 Sft 1st floor, S/F at Shankaramatham Road for Warehouse/Godown/Office. ✆ 9866727774, 8985649078.

SEETHAMMADHARA

Commercial Offices 2200 & 1200 Sft. for Rent Seethammadhara B.S.Layout, Behind 4th Town P.S ✆ 9963324242, 9848199077.

YENDADA

Visalakshinagar. Highway facing building. Ground floor 1600 sft. 2nd, 4th and 5th floors, each 3200 sft. Rent For Banks, Offices, Hotel, Doctor Clinics, Showrooms. Ph: 9652474621

GENERAL

Gopalapatnam, Ground Floor, Mainroad, 2000 Sft commercial space for Long Lease, Contact: 9948705849.

A Budget Economy Lodge (Dabagardens) (* 4.2 Rated) in full running condition for lease C: 8897955558, 9652222447.

Tolet Waltair main road, Prakasaraopeta, opp. Sitharam Temple, D.No:12-4-28, 1 st flr. & II nd flr. 650sft each for rent commercial use Cont: 9849874013 / 9000270913.

Large open land with boundary wall for Lease/Rent in Kanithi, Gajuwaka. For Details, Call : 8978877880.

4600 sft Commercial Property for Long Lease Ground and First Floors (2300 sft Carpet Area each Floor) Opposite 3 Town PS, Peda Waltair Main Road. Con: 9849688299

WANTED

GENERAL

Require lodge/guest house/function hall in Vizag for long term lease, call 7064140007

AGENTS

MADHURAWADA

3BHK Flat 1800 Sft E/F for Rent Sailakshmi Gardens Madhurawada near MVV City Cupboards, Car parking. ✆ 9490489655.

SECOND SALE

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891-2798616, 2563759

మిదున్ ఏజన్సీ, కొనబడును: పాత A/Cలు, సెంట్రల్ A/Cలు, ఇన్వర్టర్, బ్యాటరీలు, ఫ్రిజ్, వాషింగ్‌మిషన్స్, ఫర్నిచర్, ఆన్‌లైన్ UPSలు కొనబడును. Cont:6309745364

JOBS

Wanted Accounts Manager(M) Having Knowledge in Tally (People who Mailed before need not apply). E-Mail: info@premcoals.in

Wanted Telecallers *Marketing Executives *Accountants 2 Yrs Exp. Madhurawada, VSP. 9618009775, 7382621806.

Wanted Civil site Engineers (B.Tech/ Dip) with Min. 2 years experience.work Location: Visakhapatnam. Ph: 7702975666

Wanted Delivery boys (Part Time) for Dental Lab Service. Contact Ph: 9490123845 Visakhapatnam.

Wanted Technicians (Field Job) Qua: 10th + ITI. Ph: 9246613966.

Draughtsman (Civil) with Auto CAD & PDCR- B.Arch, B.Tech., Diploma (Civil)- Experienced Preferred. Contact: 9848159212

Wanted Experience Pest Control Operator for Visakhapatnam. Contact: 9331970561.

Wanted Staff. Shridurga Enterprises. Exclusive Ayurvedic Showroom, Hotel Green Park Rd., Jagadamba Jn. ✆ 9440513448.

Teacher to Teach 7th-10th Maths (Morning) & Evening 10th Maths Tuitions. Gayathri School, Poornamarket, VSP. 9642996222.

Wanted Female Accountant with Experience in Tally Prime & Stock Reports. Salary Rs. 15,000/- Contact ✆ 9908811119.

Wanted Experienced (M/F) Receptionist for a Luxury Hotel in Bheemili. Who can Handle Front Desk, Booking Apps and Customer Calls. Salary: 25K-40K. 8074607091.

Wanted Tiffin & Biryani Masters, Chinese Chefs, Supervisor, Cashier, Room Service Boys for Hotel Industry. ✆9110753936.

Engineering/ MBA Graduates Required for Electrical Equipment sales & Tendering. Excellent Knowledge in MS Excel & Office Mandatory Candidates With 2 Years Exp. Preferred hr@wsinsulators.in ✆ 97016 67103

Architect (Fresher/ Exper) Diploma/ B.Arch & Civil Engr.) Architect Office Back Ground. Diploma/ B.Tech. ✆ 9440032022/ 7981078853. bdtbhaskar@gmail.com

Telecallers Female with or without Experience, good speaking and digital marketing preferred. Call: 9440857985

WANTED
BTAH, Gajuwaka, Vizag.
1. ELECTRATION DC Experience : 5 years
2. KAMANI MESTRY Experience : 5 years
3. MECHANICS Experience : 5 years for dumpers
4. MECHANICS Experience : 5 years For Wheel Loaders & Excavators
5. WORK SHOP (Incharge) For Dumpers Experience : 5 years
6. SUPERVISORS Experience : 3 years
7. OPERATION INCHARGE Experience : 5 years
8. STORE INCHARGE Experience : 5 years
9966228132

WANTED COMPUTER OPERATORS (FEMALE ONLY)
Qualification: Any Degree
Interview Date : 02-11-2025 (Sunday)
Timings: 9.30 AM to 6.00 PM
Salary : Rs.18,000/-
@ WELCARE PHARMA,
D.No. 39-26-5/7, 1st Floor, Rajeev Nagar, Near NAD Junction, Marripalem, Vizag.
88978 57239
96189 84239

WANTED
SALES EXECUTIVES
FOR A TECHNOLOGY PRODUCTS DISTRIBUTOR.
Any Graduate with 0-2 yrs Exp.
Contact us on the below for Interview
LAPIS TECHNOLOGIES
LALITHA NAGAR, VIZAG
vsp@lapistechnologies.in
✆7075766469, 7075766465

RECRUITMENT DRIVE
HANU REDDY REALTY (MNC)
REAL ESTATE AGENTS
8th November 2025
SATURDAY
TIME: 4 PM
VENUE : # 9-14-11, VIP Road, Vizag.
Age: 25+, (M/F)
* Training Provided
* High-Earning Potential
90007 30302
93945 47007
www.hanureddyrealty.com

WANTED
A Reputed Engg. College Requires
+ PHYSICAL DIRECTORS (M/F)
+ MBA-MARKETING & HR
+ JR. ACCOUNTANT
+ DTP OPERATORS
+ TECHNICIANS
+ BUS DRIVER
+ BUS MECHANIC & SUPERVISOR
+ HOSTEL WARDEN (M/F)
+ SECURITY OFFICER & SECURITY GUARDS with relevant experience.
SVVS EDUCATIONAL SOCIETY VISAKHAPATNAM
e-mail: svvses2025@gmail.com
Ph: 98858 24167, 96661 40562

WALK IN INTERVIEW
On 2nd, 3rd & 4th at 9am-6pm
AutoCAD / ArcGIS Experts
(0–1 Year Experience)
Note: Immediate joiners are preferred.
Geosis Technologies Pvt. Ltd.
Muralinagar, Visakhapatnam
Contact: 7702777399
8247661711, 9963413125

WALK-IN-INTERVIEW
A multi crore org. No.1 position in AP & TG as per job calender Fin. Year 2025-26 , 2nd Half appoint below positions in Vizag Region & Branches.
❖REGIONAL MANAGERS: 5 POSTS
Qlf: Retd. Grade-1 officers for State / Central in any Dept.
Yearly Package: 20 Lakhs (Salary + Allowances)
❖CHIEF ADMINISTRATIVE OFFICERS: 15 POSTS
Qlf: Working / Retd. in any Public / Pvt. Co's
Yearly Package: 12 Lakhs (Salary + Allowances)
NOTE: (1) Appoint immediately after selections (2) Training period: 1 Month (3) Attend with full Bio-Data (4) Interviews @ Office Premises
Interviews on 2nd & 3rd Nov. 2025
Con: M.B.N. SATYANARAYANA DOCTORS COLONY, VSP
PH:9573222999

WANTED
ACCOUNTANT
who got experience in construction field.
ARK INFRA, Seethammadhara
✆90106 25757

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F హౌస్‌వైఫ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం +Incen కలదు. 9550097707

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్, స్టాఫ్ కావలెను. సంప్రదించండి. ✆ 9246234599.

Wanted Helpers: కార్పెంటర్ హెల్పర్స్, ఫిట్టర్స్, ప్లంబింగ్ హెల్పర్స్ కావలెను. 10th/ ITI/ చదువుతో ప్రమేయంలేదు. మద్దిలపాలెం, VSP. 8885161888/ 8886655592.

ఇంట్లో అన్ని పనులు చేయుటకు సీతమ్మధార దగ్గరలో ఉన్న 25 సం.లోపు పనిమనిషి కావలెను. టైమింగ్స్: ఉ.10.00 - సా: 6:30. ఫోన్: 8977574803.

వైజాగ్, VZM, శ్రీకాకుళం జిల్లాల్లో Govt సంస్థల్లో రెవెన్యూ, రైల్వే, స్కూల్స్, హాస్పిటల్స్, ఇరిగేషన్, GVMCలలో కాంట్రాక్ట్/ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో రికార్డ్&జూ॥అసిస్టెంట్స్, సూపర్‌వైజర్స్, బుకింగ్ క్లర్క్స్, కంప్యూటర్ & డేటాఎంట్రీ ఆపరేటర్స్, కమర్షియల్ క్లర్క్స్, అటెండర్స్, MNO, FNO, స్వీపర్స్, ల్యాబ్‌టెక్నీషియన్స్, ANM, GNM. 10th, ఇంటర్, ఎనీ డిగ్రీ, బీటెక్, P.Gవారు Age:18to42 జీ:19to55K ఇంటర్వ్యూ: 3, 4,5 10to5PM ✆ 7036613444.

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు,పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబికేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. బో+వ+ జీతం 16-18వేలు ✆ 92814 52838, 92814 52845.

33KV లైసెన్స్ ఉన్న డిప్లొమా, బి.టెక్ అభ్యర్థులు 2 సం॥ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నందు అనుభవం ఉన్నవారు HPCL నందు కావలెను. ✆ 9676618389.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. బో+వ+ జీతం. ✆ 95025 91122

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. బో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 91122, 99490 21122.

ఫార్మా డిస్ట్రిబ్యూటర్ వద్ద పనిచేయుటకు ఇంటర్ పాసైన యువకులు డెలివరీ కమ్ కలెక్షన్ బాయ్స్‌గా కావలెను. శాలరీ: 15,000/- రైల్వేన్యూకాలనీ పరిసరాలవారికి ప్రాధాన్యత. ✆ 9985860303.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

"MR సమోసా" కంపెనీ కంచరపాలెం నందు వర్కు చేయుటకు అకౌంటెంట్ & మార్కెటింగ్ పర్సన్స్ కావలెను ఇంటర్వ్యూ:శనివారం & ఆదివారం ఉ: 11గం to 4pm. Cont:7989548665.

ప్రముఖ కేటరింగ్ సంస్థలో పనిచేయుటకు అనుభవంగల వంట మాస్టర్లు సూపర్‌వైజర్స్ హెల్పర్స్ కావలెను. ✆ 9110520370, 8179869428.

Marvellous Detective Agency, దొండపర్తిలో చేయుటకు Investigators (M), ఫ్రెషర్స్‌కు జీ॥ 10K+TA-DA, Driving must.

ప్లంబింగ్ వర్క్స్, RO వర్క్స్, వాటర్ సాఫ్ట్‌నర్ వర్క్స్ తెలిసిన అభ్యర్థులు కావలెను. శాలరీ up to 20K సంప్రదించండి. 7675873076.

స్టేట్‌బ్యాంక్ లైఫ్‌లో సీతమ్మధారలో అడ్వైజర్స్ నియామకం అర్హత 10th, 30సం॥ ఆపైన రిటైర్డ్ ఎంప్లాయిస్ చిట్‌ఫండ్స్ గృహిణులు రియల్ ఎస్టేట్ ఏజెంట్స్‌కు అవకాశం. 7989349476.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు రికవరీ & ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, సిస్టమ్ ఆపరేటర్స్ M/F కావలెను. మంచి జీతం +ఇన్సెంటివ్స్. 8019250190, 8885066228

ఫైనాన్స్ రంగంలో అనుభవం గల వైజాగ్ బ్రాంచ్ కొరకు వైజాగ్‌సిటీ, అనకాపల్లి, గాజువాక, చోడవరం, నర్సీపట్నం ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ స్టాఫ్ కంప్యూటర్ నాలెడ్జ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్+TA. రాఘవ ఆటో ఫైనాన్సియర్స్ దొండపర్తి. 7680880513, 9100902198, 9100980842.

రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు పనిచేయుటకు టెలీకాలర్స్ మార్కెటింగ్ సిబ్బంది మరియు వంట మనిషి కావలెను. ✆ 6305751591, 6302153169.

వైజాగ్‌లోని బ్యూటీ సెలూన్‌లో పనిచేయుటకు 30 సం॥లోపు ఫీమేల్ హెల్పర్స్ కావలెను. Qlf: Inter, జీతం: 20,000/-, వసతి సౌకర్యం కలదు. ✆6309573535

ప్రముఖ చిట్‌ఫండ్ కంపెనీలో పనిచేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. విద్యార్హత ఇంటర్ ఆపైన ఆకర్షణీయమైన జీతం+ పెట్రోల్ అలవెన్స్+ కమీషన్. సెల్. 9949302302.

అచ్యుతాపురం ప్రముఖ ఇండస్ట్రీలో పనిచేయుటకు ITI, DIP & B.Tech Electrical & Instrumention 2-5 yrs అనుభవం గల (M) కావలెను. 8143119966

SHPL Pvt Ltd ఆయుర్వేద ప్రొడక్ట్ డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు బోయ్స్/గర్ల్స్ కావలెను. నెలకు 30 వేలు వరకు సంపాదించగలరు. ఇంటర్వ్యూ Nov- 3rd. ✆9392443999

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. M/F జీతం మరియు ఇన్సెంటివ్. ఇంటర్, డిగ్రీ Ph: 8520921898, 9704362161.

వాంటెడ్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్స్-10 M/F, DTP/ Tally ఫ్యాకల్టీ-1 M/F, ఎగ్జిక్యూటివ్స్-5 cmsvizag.com@gmail.com ✆ 8465870102.

కళాసీలు కావలెను. భువనేశ్వర్ పెయింట్స్ & హార్డ్వేర్, మర్రిపాలెం, పెందుర్తి, వైజాగ్. Ph: 9703009555.

ICICI, HDFC, Axis, IDFC, Kotak బ్యాంక్‌లో Asst. మేనేజర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్) Age: 30లోపు Q: డిగ్రీ, బీటెక్, MBA ✆ 8179805919.

ఒక భాషలో ప్రావీణ్యత ఉండి ఏదైనా ఒక కళలో ఆసక్తి కల్గి 35లోపు ఉన్న స్త్రీలు మా పాఠశాలకు కావలెను. జీ.18 వేలు వరకు గాజువాక 9299256838.

వైజాగ్ రెస్టారెంట్‌లో పనిచేయడానికి యువకులు కావలెను (వెయిటర్‌లు), భోజనం & వసతి కల్పించబడును. అనుభవం అవసరం లేదు. ✆ 9856993993.

లారీ మెకానిక్స్ *మెకానిక్ హెల్పర్స్ *లారీ ఎలక్ట్రీషియన్స్ *రిసెప్షనిస్ట్ *సూపర్‌వైజర్స్. 3-4సం॥ Exp టాటామోటర్స్ కమర్షియల్ వెహికల్ వర్క్‌షాప్ ఆనందపురం. 8977112399, 8121443704

మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ & కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న లేడి టెలీకాలర్స్ మరియు గ్రీటింగ్ & గిఫ్ట్ షాప్‌లో పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. ✆ 9177491548.

ఉదయ్ ఆక్వా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్. B.Sc./ M.Sc/ B.F.Sc./ M.F.Sc. (ఫిషరీస్) అర్హత కలిగిన అభ్యర్థులు అవసరం. ఫిషరీస్ ఫీల్డ్ పనిలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. జాబ్ స్థలం: మూలపొలం, శ్రీకాకుళం జిల్లా. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ వివరాలు పంపవచ్చు: info@udayaquaconnects.com

FACULTY/ TEACHERS

Wanted Maths Teacher for Classes IV to VIII (EM) and 1 Std. Mother Teacher. Salary: 10K to 15K. Cont: Sri Gayatri Vidyanilayam, Sec-3, MVP Colony. 9246645789, 9246612798.

Wanted Teachers 1st -5th Maths,1st-10th Assistant Teachers (Female) 6th-10th Tutors (4.30-7.30 PM) Geethanjali School, Pedawaltair, Nr. Polmamba Temple. 9704115882, 8639915658

Wanted Exp. & Qulfd. Teachers 6th to 10th Maths, Physics. (Full/ Part Time) Salary 20 to 25,000/- & 3rd to 5th Hindi & LKG Teacher. Salary Negotiable. Sri Krishna School, Maddilapalem. 8106321819.

Tutors required for Engineering Maths M1, M2, M3 & Tutors for Mechanical, Civil, ECE, EEE & Inter Maths Call: 8500711637.

DRIVERS

Wanted Travel Experienced Car Driver. Contact: 7008284510.

అర్జెంటుగా ఊబర్ / ఓలా నడుపుట కొరకు డ్రైవర్స్ కావలెను. మధురవాడ, కొమ్మాది ప్రాంతం వారికి ప్రాధాన్యత. సంప్ర: 9505036363.

సీతమ్మధార బాలయ్యశాస్త్రీ లేఅవుట్‌లో డ్రైవింగ్ చేయుటకు అనుభవం ఉన్న కారు డ్రైవర్ కావలెను. ✆ 9703492601, 8106499542.

ACCOUNTING

మీరు డిగ్రీ చదువుకున్నారా? అకౌంటెంట్‌గా ఉద్యోగం చేయాలనుకుంటున్నారా? అయితే అకౌంటెంట్ ఉద్యోగంలో చేయవలసిన పనులను నేర్చుకోండి. ✆ 9292959527

HUMAN RESOURCES

Wanted Billing Boys, Sales Girls, Helpers, (Surrounding people preferable) Daliraju Supermarket, Akkayyapalem Main road, Vizag - 16. Ph: 98482 98705, 9948448459

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ ఆఫీసర్స్ కావలెను. (Male / Female గాజువాక & వైజాగ్ సిటీ) మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 9396333199.

స్కూల్‌లో పనిచేయుటకు అనుభవంకల్గిన సెక్యూరిటీగార్డు, ఆయా కావలెను. వీరు భార్యాభర్త అయి ఉండవలెను. సెక్యూరిటీగార్డుకి 10,000/- ఆయాకి 6,500/- ఉచిత రూం ఇవ్వబడును. శ్రీకృష్ణా స్కూల్, మద్దిలపాలెం. ✆ 8106321819

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- బైసన్ కాలామదన్
రాములమ్మ- కాంతారా
తాతా- కె-ర్యాంప్
సప్తగిరి- మాస్ జాతర

కొవ్వొత్తుల ప్రదర్శన

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పెద గంట్యాడలో అదానీ పోర్టు సిమెంట్ యూనిట్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్షాలు, జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. సీతానగరం నుంచి ఉక్కు నిర్వాసిత కాలనీ మీదుగా ప్రదర్శన కొనసాగింది. అఖిలపక్ష నాయకులు డి.ఆదినారాయణ, పులి వెంకట రమణారెడ్డి, కె.సత్యనారాయణ, యెల్లేటి శ్రీనివాస్, ఎం.శంకరనారాయణ, నమ్మి రమణ, మసేనురావు, అప్పారావు, జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాఖను హరిత నగరంగా మార్చుదాం..

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: విరివిగా మొక్కలు పెంచి నగరాన్ని హరిత విశాఖగా మార్చుకుందామని, ప్లాస్టిక్ సంచులకు బదులుగా వస్త్ర సంచులను వినియోగించాలని సి.టి.జి. వనమాలి సభ్యులు ప్రజలకు పిలుపునిచ్చారు. దొండపర్తి సమీపంలోని వైర్‌లెస్ కాలనీలో శనివారం అక్కయ్యపాలెం సి.టి.జి సభ్యుల సమావేశం ఇన్‌ఛార్జి విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇంటి వద్ద సేంద్రియ పద్ధతిలో కూరగాయలు పెంచాలన్నారు. ఔషధ మొక్కలు, కూరగాయల నారు, విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనితరాజ్, వైద్యులు వరలక్ష్మి, వెంకటేశ్వర్లు, కర్రి జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: గొల్లల పాలెం(భీమిలి)లో కుళాయిల రాక మంచినీటికి ఇబ్బందులు పడుతున్నాం. - గొల్లల పాలెం వాసులు ✓: మంచినీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం. - సురేష్, ఏఈ

?: ముబారక్‌కాలనీ(ఎండాడ)లో వ్యర్థాలు పేరుకుపోయాయి. - కాలనీవాసులు ✓: పరిసరాల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. - రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: ముసలయ్యపాలెం(సాగర్‌నగర్)లో పందుల సంచారం ఎక్కువగా ఉంది. - చంటి, స్థానికుడు ✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. -రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: సాగర్‌నగర్ ప్రధాన దారికి ఇరువైపులా దుకాణాలు, వాహనాలు పెట్టడంతో ఆర్టీసీ బస్సులకు ఇబ్బందిగా ఉంది. - సాగర్‌నగర్ వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు

?: కారుషెడ్డు (మధురవాడ) కూడలిలో సాయంత్రం ఎక్కడికక్కడ వాహనాలు నిలిపేస్తున్నారు. - రాజా, మధురవాడ ✓: ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తాం. - పీఎం పాలెం ట్రాఫిక్ పోలీసులు

?: గొల్లల ఎండాడలో 158/ఏ/9/3 గల విద్యుద్దీపం వారం రోజులుగా వెలగడం లేదు.- దువి, మహేష్, గొల్లల ఎండాడ ✓: విద్యుద్దీపానికి మరమ్మతులు చేపడతాం.-సాయిరాం, ఏఈ

?: సాగర్‌నగర్‌లో పందుల స్వైరవిహారం చేస్తున్నాయి. - లేఅవుట్‌వాసులు ✓: పెంపకందారులపై చర్యలు తీసుకుంటాం. - రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

స్పందనకు వందనం

దీపాలు వెలిగాయి



ఎండాడ, న్యూస్‌టుడే: ఈనాడు లేఅవుట్ (సాగర్ నగర్)లో వారం రోజులుగా విద్యుత్ దీపాలు వెలగక నిత్యం ఇబ్బందులు పడుతున్నారని 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్ ఏఈ సాయిరాం సిబ్బందితో దీపాలకు మరమ్మతులు చేపట్టారు.

అడ్డొస్తున్నాయని.. నరికేస్తున్నారు

ఇష్టారాజ్యంగా చెట్ల తొలగింపు

వుడాకాలనీ గాంధీ విగ్రహం కూడలికి సమీపంలో రాత్రి వేళ తొలగించిన చెట్టు

మధురవాడ, న్యూస్‌టుడే: పచ్చదనం పెంపులో భాగంగా వీఎంఆర్డీఏ, జీవీఎంసీ విభాగాలు ఎప్పటికప్పుడు రోడ్ల పక్కన మొక్కలు నాటుతున్నారు. పెరిగిన చెట్లను విచ్చలవిడిగా నరికేయకుండా కఠిన నిబంధనలు ఉన్నాయి. అయినా క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల అలసత్వంతో లక్ష్యం నీరుగారుతోంది. ఏపుగా పెరిగిన చెట్లను కొందరు తమ స్వార్థానికి ఇష్టారాజ్యంగా నరికేస్తున్నారు. నిలువరించాల్సిన అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారు.

■ జీవీఎంసీ జోన్-2 పరిధిలోని మిధిలాపురి వుడాకాలనీ, రెవెన్యూ కాలనీ, కృష్ణానగర్, బృందావనగర ప్రాంతాల్లో ఈ దుస్థితి నెలకొంది. సంబంధిత కాలనీల్లో రోడ్ల పక్కన భారీ వృక్షాలు ఉన్నాయి. సమీప స్థల యజమానులు తమకు అడ్డుగా ఉన్న కొమ్మలు తొలగించకుండా ఏకంగా చెట్లను మొదలకు నరికేస్తున్నారు. దీంతో ఆయా మార్గాల్లో పచ్చదనం కనుమరుగవుతోంది. కాలుష్యం పెరిగి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది.

■ **వాల్టా చట్టం ఏం చెబుతోంది అంటే..:** వాల్టా చట్టం-2002 ప్రకారం సొంత స్థలం, రోడ్ల పక్కన ఉన్న చెట్లను తొలగించాల్సి వస్తే నిబంధనల ప్రకారం అధికారుల అనుమతి కచ్చితంగా తీసుకోవాలి. ఎక్కడ చెట్టు కొట్టేస్తున్నారో సమీపంలో రెండు మొక్కలు నాటాలి. అయితే ఈ నిబంధనను పాటించే వారు చాలా అరుదు. జీవీఎంసీ, అటవీశాఖ స్థానిక అధికారులను మచ్చిక చేసుకుని వృక్షాల నరికివేతకు పాల్పడుతున్నారు. కొంత మంది వ్యాపారులు సైతం దుకాణాలకు అడ్డుగా ఉన్నాయని ఎలాంటి అనుమతులు లేకుండానే చెట్లను కొట్టేస్తున్నారు.

రెవెన్యూ కాలనీలో చెట్టును కొట్టి దుంగలు వాహనంలో తరలింపు

■ **రాత్రికి రాత్రే మాయం..:** కాలనీల్లో ఇటీవల కాలంలో పెద్ద సంఖ్యలో వ్యక్తిగత ఇళ్లతో పాటు బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో ఆయా ప్లాట్లలోని, రోడ్ల పక్కన ఉన్న వృక్షాలతో నిర్మాణ పనులకు ఇబ్బందిగా ఉందంటూ కొందరు తొలగిస్తున్నారు. బిల్డర్లయితే రాత్రికి రాత్రే భారీ వృక్షాలను నేలమట్టం చేస్తున్నారు. తెల్లారేసరికి కొమ్మలు నరికి మోడు సైతం అక్కడ కనిపించకుండా మాయం చేస్తున్నారు.

■ **అనుమతి తప్పనిసరి:** మొక్కలు నాటి కాపాడటం పర్యావరణ పరిరక్షణలో భాగమని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా వృక్షాలను నేలకూలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. మొక్కల సంరక్షణ, పెంపకం తదితరాలకు సంబంధించి జోన్-2 పరిధిలో ఇద్దరు ఉద్యానవన విభాగం అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. నిర్మాణానికి అడ్డుగా ఉండి తప్పక తొలగించాల్సి వస్తే కచ్చితంగా అధికారుల అనుమతి తీసుకోవాలి.

- కె.కనకమహాలక్ష్మి (జోన్-2, జెడీ)

చిత్రాలు గీసి.. విజేతగా నిలిచి

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

ఎండాడ, న్యూస్‌టుడే: 8వ వార్డు పరిధి ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' 'ఈటీవీ' ఆధ్వర్యంలో 'మీకు ఇష్టమైన పండగ' అన్న అంశంపై శనివారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎ.శ్రీలక్ష్మి (తొమ్మిదో తరగతి), డి.క్రిష్ (ఎనిమిదో తరగతి), టి.గాయత్రి (పదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల హెచ్‌ఎం పి.ఉషారాణి, ఉపాధ్యాయులు సీహెచ్ హరికుమార్, శారద, సంధ్య ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

విశిష్ట సేవలకు సత్కారం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం వైద్య కళాశాలలో జరుగుతున్న 'ఐఆర్ఐఏ' రాష్ట్ర సదస్సులో రేడియాలజిస్టు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి శనివారం ఆంధ్రప్రదేశ్ వైద్యమండలి ఛైర్మన్ డాక్టర్ డి.శ్రీహరిరావును సత్కరించారు. ప్రజారోగ్య, వైద్యరంగానికి, ప్రస్తుతం కౌన్సిల్ ఛైర్మన్‌గా అందిస్తున్న సేవలతో పాటు ఐఎంఏ మాజీ నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ రెడ్‌క్రాస్ ఛైర్మన్‌గా తిరుపతి జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ సన్మానం చేశారు. రేడియాలజీ అసోసియేషన్ జాతీయ, రాష్ట్ర నాయకులు డాక్టర్ ఉమేష్ కృష్ణమూర్తి, వరప్రసాద్, పంకజ్ శర్మ, మోహన్ ప్రసాద్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వి.సురేష్, డాక్టర్ మామహేశ్వరరెడ్డి, డాక్టర్ ముక్కామల అప్పారావు, గీతం ప్రో-వీసీ డాక్టర్ బి.గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీహరిరావును సత్కరిస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి

బాధిత కుటుంబానికి పరిహారం

పద్మనాభం, న్యూస్‌టుడే: కష్ట సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడవద్దని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పల్లె గెడ్డలో గల్లంతైన కాళ్ల ధనుశ్రీ కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి ఓదార్చారు. మద్ది పంచాయతీ పరిధి తునిపాలెం గ్రామానికి చెందిన ధనుశ్రీ (12) పల్లె గెడ్డలో గురువారం గల్లంతైంది. తక్షణమే రెవెన్యూ, పోలీసు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయ చర్యలు చేపట్టినా ఆచూకీ లభ్యం కాలేదు. శుక్రవారం ఉదయం ఘటనా స్థలానికి కొద్ది దూరంలో శవమై తేలింది. ఈ మేరకు ప్రభుత్వం తుపాను సహాయ నిధి నుంచి రూ.4 లక్షలు మంజూరు చేసింది. శనివారం ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తండ్రి శ్రీను, తల్లి దుర్గలను ఓదార్చి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఆనందరావు, సీఐ సీహెచ్.శ్రీధర్, మండల తెదేపా అధ్యక్షుడు కె.రమణ, స్థానిక నాయకులు కె.నగేష్‌కుమార్, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ధనుశ్రీ తల్లిదండ్రులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

అభివృద్ధికి అవినీతే ఆటంకం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అభివృద్ధికి అవినీతి పెద్ద ఆటంకంగా మారిందని, ప్రతి ఒక్కరూ నిజాయతీగా ఉన్ననాడే అభివృద్ధి సాధ్యమని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ అన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా శనివారం ఏయూలోని డాక్టర్ వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా నిలిచి దేశాభివృద్ధిలో భాగం కావాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, వివిధ విభాగాల ప్రిన్సిపాళ్లు, డీన్‌లు, డైరెక్టర్లు, పాల్గొన్నారు.

ఛిద్రమైన రహదారులు

కొమ్మాది, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు మధురవాడ పరిసర ప్రాంతాల రహదారులు అధ్వానంగా మారాయి. అడుగేస్తే మడుగే అనేంతలా ఉన్నాయి. అసలక్కడ రోడ్డుందా అనిపించే దారులు లెక్కలేనన్ని దర్శనమిస్తున్నాయి. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులు ఛిద్రమై ఉండడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా శివశక్తినగర్ నుంచి ఐటీ హిల్స్‌కు వెళ్లే ప్రధాన రహదారి మరింత దారుణంగా ఉంది. ఏర్పడిన గుంతల్లో స్థానికంగా ఉండే కాంక్రీట్ మిశ్రమం వేయడంతో అస్తవ్యస్తంగా మారింది. టీచర్స్ లే-అవుట్‌తో పాటు గాయత్రీ విద్యా పరిషత్ కళాశాల నుంచి రేవళ్లపాలెం వెళ్లే పలు అంతర్గత రహదారులు వర్షాలకు మరింత దెబ్బతిన్నాయి. కూటమి పాలకులు స్పందించి ఆయా రహదారులను అభివృద్ధి చేయాలని నివాసితులు కోరుతున్నారు.

బురదమయంగా శివశక్తినగర్ - ఐటీహిల్స్ మార్గం

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీలోని లేమర్తి గ్రామాల ఆరాధ్య దేవత శ్రీ చింతాలమ్మవారి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.



సంద్రం చెంత.. సూర్యుడి పులకింత!

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: విశాఖ-భీమిలి బీచ్‌రోడ్డులో శనివారం తెల్లవారుజామున కనిపించిన సుందర దృశ్యమిది. తుపాను కారణంగా వారం రోజులుగా మబ్బుల మాటున దాగిన సూరీడు శనివారం తెల్లారి అయిదున్నరకే తేజస్సుతో సముద్రుని చెంత పులకించాడు. బీచ్‌రోడ్డులో ఉదయం నడకకు వచ్చిన వారు, అటుగా ప్రయాణించిన వాహనదారులు ఆసక్తిగా తిలకించారు.

తుపాను బాధితులకు నిత్యావసరాలు

మత్స్యకార కుటుంబాలకు సరకులను అందజేస్తున్న ఎమ్మెల్యే గంటా

భీమునిపట్నం, న్యూస్‌టుడే: తుపాను వల్ల వేటసాగక జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. భీమిలి తోటవీధి వార్డు సచివాలయం వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. మొంథా తుపాను సమయంలో ప్రభుత్వంతో పాటు అధికార యంత్రాంగం పటిష్ఠంగా పని చేయడంతో తక్కువ నష్టంతో బయటపడ్డామన్నారు. నియోజకవర్గంలో పెద నాగమయ్యపాలెం వద్ద ముంపునకు గురవకుండా ప్రజలను అర్ధరాత్రి 12 గంటలకు తుపాను రక్షిత భవనానికి తరలించామన్నారు. భీమిలి మండలంలో 3 వేల మంది తీరప్రాంత మత్స్యకారులకు రేషన్ కార్డులపైన బియ్యం, నూనె, పంచదార వంటి ఆరు రకాల వస్తువులను పంపిణీ చేశారు. అలాగే భీమిలి జోన్ పరిధిలో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లను అందజేశారు. కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్నికుమారి లక్ష్మి, తహసీల్దార్ పి.రామారావు, జెడ్సీ వి.అయ్యప్పనాయుడు, తెదేపా నాయకులు జి.నూకరాజు, సి.హెచ్. విజయబాబు పాల్గొన్నారు.

పీఎంపాలెం, న్యూస్‌టుడే: తుపాను నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ప్రకటించిన రేషన్ సరకులను పీఎంపాలెంలోని మూడు డిపోల పరిధిలో ఉన్న 12 మంది లబ్ధిదారులకు కూటమి నాయకులు అందజేశారు. భాజపా రాష్ట్ర మీడియా ప్రతినిధి కె.ఎన్.పి. చక్రవర్తి, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు గరే గురునాథ్, జనసేన వార్డు అధ్యక్షుడు సంతోష్‌నాయుడు, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు రేషన్ సరకులు అందిస్తున్న కూటమి నాయకులు

సింహగిరి మాడవీధుల్లో తిరువీధి వేడుక

సింహాచలం, న్యూస్‌టుడే: కార్తిక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహగిరిపై శనివారం రాత్రి అప్పన్న స్వామి గ్రామ తిరువీధి వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. దేవతామూర్తులను సింహగిరి మాడవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

తగరపువలస, గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని రామాద్రి దేవాలయాల సముదాయంలోని శ్రీ భూసమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు సూర్యానారాయణ పర్యవేక్షణలో తులసి వ్రత పూజ, హారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. తగరపువలస జాతీయరహదారిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సత్యనారాయణస్వామి కొండపై సామూహిక వ్రతాలు చేశారు.

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ సాగరేశ్వరాలయంలో పరమశివుడి విగ్రహాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రంపా లక్ష్మీనారాయణ శర్మ తదితరుల సమక్షంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేడుకగా జరిగాయి.

వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని వేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో శ్రీవారిని గంధంతో కన్నుల పండువుగా అలంకరించారు. ఇందులో ఐశ్వర్య దివ్య క్షేత్రంలోని కొలువైన శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి, సాగరతిరుమల క్షేత్రంపైన వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి మూలవిరాట్టులో శనివారం చందనం అలంకారంతో భక్తులకు కనువిందు చేశారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి స్వామిని దర్శించుకుని పూజాధికాల్లో పాల్గొన్నారు. కాగా ఈనెల 3 వరకు చందన అలంకరణతో ఉన్న శ్రీవారిని భక్తులకు దర్శించుకోటానికి అవకాశాన్ని కల్పించారు.

అనంతుని గిరిపై అనంత పద్మనాభస్వామి

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభంలోని కొండపైన ఉన్న అనంత పద్మనాభ స్వామివారిని, కొండ దిగువున ఉన్న కుంతీమాధవ స్వామిని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

బీచ్‌రోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

సాగర్‌నగర్ సాగరేశ్వరాలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

భీమిలిలో..

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని మురళీనగర్ ప్రాంతానికి చెందిన బొడ్డు భగవాన్ పాత్రుడు దంపతులు శనివారం రూ.1,00,106 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో ప్రొటోకాల్ పర్యవేక్షకుడు పి.సునీల్‌కుమార్, పీఆర్వో నాయుడికి అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

పర్యవేక్షకుడు సునీల్‌కుమార్‌కు విరాళం చెక్కు అందిస్తున్న దాతలు

శ్రీనివాసుడి సన్నిధిలో భక్తుల రద్దీ

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: కార్తిక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అప్పన్న పూలతోట దరి సింహాచలం దేవస్థానం ఉప దేవాలయం వేంకటేశ్వర స్వామి సన్నిధి భక్తజన సందోహంగా మారింది. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని తులసి కోట వద్ద మహిళలు దీపారాధనలు చేశారు. భక్తుల రద్దీ కారణంగా ఆర్టీసీ కాంప్లెక్సు వరకు దర్శనం క్యూలైన్లు బారులుతీరాయి.

శ్రీవారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

సింహాద్రినాథుడికి వైభవంగా స్వర్ణ తులసీదళార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాద్రినాథుడికి శనివారం స్వర్ణ తులసీదళార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులను చేశారు. బంగారు తులసీ దళాలతో దేవతామూర్తులకు అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సం కనులపండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తజనం

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం ఆలయానికి విచ్చేశారు. వీరికి డిప్యూటీ ఈవో సింగం రాధ, అర్చకులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. డిప్యూటీ ఈవో స్వామివారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

దామచర్ల సత్యకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న డిప్యూటీ ఈవో రాధ

వాలంటీర్లకు గౌరవవేతనం పంపిణీ

చిప్పాడ(తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలం చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ యాజమాన్యం పరిసర గ్రామాల్లో విద్యాభివృద్ధికి తోడ్పాటునందించే ప్రక్రియలో భాగంగా సీఎస్సార్ కింద నియమించిన విద్యా వాలంటీర్లకు శనివారం గౌరవ వేతనం అందించింది. చిప్పాడ, అన్నవరం, నాగమయ్యపాలెం, పరిసర గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో తమ సంస్థ తరఫున నియమించిన 16 మంది విద్యా వాలంటీర్లకు రూ.11 లక్షల చెక్కును జనరల్ మేనేజరు ఎం.సత్యనారాయణరావు, డిప్యూటీ జనరల్ మేనేజరు పి.జగదీశ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దివీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వాలంటీర్లకు చెక్కును అందిస్తున్న దివీస్ జీఎం ఎంఎస్ఎన్ రావు, డీజీఎం జగదీశ్, తదితరులు

తీర ప్రాంతాల్లో శుభ్రత చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గుడ్లవానిపాలెం, జూపార్కు తీరాల్లో జేసీబీ సాయంతో శనివారం చెత్త తదితర ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. మొంథా తుపాను ప్రభావంతో సముద్రంలో నుంచి ఆయా బీచ్‌లకు అధిక సంఖ్యలో చెత్త కొట్టుకురావడంతో అధ్వానంగా మారాయి. దీంతో గత నెల 30న 'ఈనాడు'లో 'వ్యర్థాల తీరం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.రవి పర్యవేక్షణలో చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించి బీచ్‌లను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు.

గుడ్లవానిపాలెం బీచ్‌లో జేసీబీ సాయంతో తొలగిస్తున్న చెత్త

మత్స్యకార కుటుంబాలను ఆదుకుంటాం

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: తుపాను బాధితులకు అన్నివిధాలా సాయం అందిస్తామని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త, కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు డా.పంచకర్ల సందీప్ అన్నారు. తుపాను ప్రభావిత గ్రామాలైన చిన నాగమయ్యపాలెం, మూలకుద్దు గ్రామాల్లో శనివారం పర్యటించి మాట్లాడారు. తుపాను వల్ల నష్టానికి గురైన ప్రతి మత్స్యకార కుటుంబాన్ని ప్రభుత్వపరంగా, పార్టీపరంగా, వ్యక్తిగతంగా ఆదుకుంటామన్నారు. ఆయా గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఆర్డీవోలకు విన్నవించామన్నారు. జనసేన మండల శాఖ అధ్యక్షులు నక్కా శ్రీధర్, నాయకులు ఎరుసు సూర్రెడ్డి, గిడిజాల పాపారావు, బొడ్డు రాజు, కొయ్య శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నాగమయ్యపాలెం తుపాను ప్రభావిత బాధితులతో మాట్లాడుతున్న జనసేన సమన్వయకర్త సందీప్, తదితరులు

గంజాయి స్వాధీనం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ రైల్వేస్టేషన్ మీదుగా గంజాయిని అక్రమంగా రవాణా చేసేందుకు యత్నించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు జీఆర్పీ సీఐ ధనుంజయనాయుడు తెలిపారు. తమిళనాడు తిరువళ్లూరుకు చెందిన సుకుమార్ 4.3 కిలోల గంజాయిని తమిళనాడుకు తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. సరకు స్వాధీనం చేసుకుని, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు.

రైల్వే పోలీసుల అదుపులో నిందితుడు

డాక్యుమెంట్ పోయినది

నడింపల్లి రేవంత్ కుమార్ రాజు S/o (లేటు) N.రామాంజనేయరాజు, D.No:1-405, పెద్దిపాలెం, ఆనందపురం, విశాఖపట్నం. పైన తెలిపిన పేరుతో కలిగిన ఒరిజినల్ డాక్యుమెంట్ No : 3169/2006 పెద్దిపాలెం నుంచి ఆనందపురం వెళ్ళేటప్పుడు జారి పోయినది ఎవరికైనా దొరికన యెడల క్రింది ఫోన్ నెంబర్‌కు తెలపగలరు. 7842223333.

LAXMI GANESH TUITION CENTRE

❖Coaching available for Classes VI to Inter (CBSE / STATE / ICSE)
❖Special Coaching for (English for Inter, Degree & Engineering)
❖Spoken English Classes.

Result Oriented Teaching websheets and Assignments for Students.

R. DEVI, MA (Lit), P.G.D.F.E., M.Ed
OPP: VIJAYAM SCHOOL, KOMMADI, MADHURAWADA, VIZAG -530048
✆7993301598, 9110783109

(c) eenadu

విశాఖ తూర్పు

తాగునీరు దుర్వాసన వస్తోందని ఫిర్యాదు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు మంగాపురంకాలనీలో గత కొన్నిరోజులుగా కుళాయిలద్వారా సరఫరా అవుతున్న తాగునీరు దుర్వాసన వస్తోందని కాలనీవాసులు మంచినీటి సరఫరా విభాగ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో పక్కవీధిలోకి వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు. దీనిపై తాగునీటి సరఫరా విభాగ ఏఈ సత్యనారాయణను వివరణ కోరగా సిబ్బందితో పైపులైన్లను పరిశీలించగా ఎక్కడా సమస్య కనిపించలేదన్నారు. మరోసారి పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

పోటీల్లో పాల్గొన్న తోటగరువు ఉన్నత పాఠశాల విద్యార్థులు

విజేతలకు బహుమతులందిస్తున్న ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: ఎంవీపీకాలనీ మూడో సెక్టార్ ధర్మశక్తినగర్‌లో వీధికుక్కలు అధికమయ్యాయి. విద్యార్థులు, వృద్ధులపై దాడి చేసి కరిచేస్తున్నాయి. – **ఆర్. రామారావు, ఎంవీపీకాలనీ.** ✓: మీ ప్రాంతానికి వాహనాన్ని పంపించి కుక్కలను తరలిస్తాం. – **శ్రీనివాసరావు, శానిటరీ అధికారి.**

ఇందిరానగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: గ్రామీణ తహసీల్దారు కార్యాలయానికి ఎదురుగా గల వెటర్నరీకాలనీలో వీధి దీపాలు వారం రోజులుగా వెలగడం లేదు. ఆకతాయిలు, చిల్లర దొంగల బెడద అధికంగా ఉంది. – **బి.వాసు, కాలనీ సంఘం ప్రతినిధి.** ✓: వీధి దీపాలను పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – **గాయత్రి, ఏఈ**

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 19వ వార్డు ఎంవీపీకాలనీ సెక్టార్-12 కాలువల్లోని పూడికలు తీసి రహదారిపై వేశారు. రోజుల తరబడి తరలించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. – **రమేష్, ఎంవీపీ సెక్టార్–12** ✓: తక్షణమే సిబ్బందిని పంపించి పూడికను తొలగిస్తాం. – **శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: ఎంవీపీకాలనీ సెక్టార్-4లో చెత్త, చెట్టుకొమ్మలు పేరుకుపోయి పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. – **స్థానికులు, ఎంవీపీ సెక్టార్–4** ✓: మీ ప్రాంతానికి సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగిస్తాం. – **ప్రసాద్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: ఎంవీపీ సెక్టార్-4లో రహదారులపై గుంతలు పడ్డాయి. ఈ ప్రాంతంలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. వారి కార్యాలయాలు, ఇళ్లకు వెళ్లే దారులు బాగున్నాయి. మిగతా ప్రాంతాల్లో అధ్వానంగా ఉన్నాయి. – **త్రినాథ్, ఎంవీపీ సెక్టార్–4** ✓: రహదారుల మరమ్మతులకు ప్రతిపాదనలు చేశాం. నిధులు విడుదలైన వెంటనే పనులు చేపడతాం. – **ఇంజినీరింగ్ విభాగ ఏఈ**

నిర్వహణ కొరవడి.. పార్కులు పాడుబడి..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

నియోజకవర్గంలోని పలు ఉద్యానవనాలు అధ్వానంగా మారాయి. కనీస వసతులు లేకపోవడంతో పాటు నిర్వహణ పడకేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఎంవీపీకాలనీ సెక్టార్-6లోని శ్రీవేంకటేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీనివాస ఉద్యానవనం మందుబాబులకు నిలయంగా మారింది. బెంచీలు అధ్వానంగా మారాయి. ఇటీవలి భారీ వర్షాలకు చెట్టుకొమ్మలు విరిగిపడ్డా తొలగించేవారు కనిపించడం లేదు. వీధి దీపాలు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ ఎంవీపీ సెక్టార్-2లోని వెస్ట్ అండ్ పార్కు కళావిహీనంగా మారింది. వాకింగ్ ట్రాక్‌పై గడ్డి మొలిచింది. వీధి దీపాలు పనిచేయడంలేదని కాలనీవాసులు తెలిపారు. 20వ వార్డు రామరాజునగర్ పార్కులో పిల్లల ఆటవస్తువులు మూలకు చేరాయి. పార్కులో పడిపోయిన చెట్టుకొమ్మలు తొలగించడంలేదు.

★ 15వ వార్డులోని జీవీఎంసీ పార్కు, స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఉక్కు కళావేదిక పార్కు, సీఎంఆర్ పాఠశాల సమీపంలోని ఉన్న పార్కు కూడా మందుబాబులకు అడ్డాగా మారాయి. ఉక్కుకళావేదిక పార్కుకు ప్రహరీ లేకపోవడంతో ఆకతాయిలు తిష్ట వేస్తున్నారు. కొందరు ఇక్కడ మట్టి పోగులు వేశారు.

★ సీఎంఆర్ ప్రాథమిక పాఠశాల సమీపంలోని అబ్దుల్ కలాం పార్కులో టైల్స్ దెబ్బతిన్నాయి. పార్కులో గేదెలు కడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందించి పార్కులను అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



సిమెంట్ బెంచి దుస్థితి

ఎంవీపీకాలనీ సెక్టార్-6 పార్కులో వాకింగ్ ట్రాక్ ఇలా..

'పండగ' చిత్రం.. సృజన రూపం..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తోటగరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 'మీకు నచ్చిన పండగ' అంశంపై చిత్రలేఖన పోటీలు జరిగాయి. గొర్లె శ్రీను (8వ తరగతి) ప్రథమ, సుర జస్విత్ (8వ తరగతి) ద్వితీయ, కిల్లో సిమోన్ (9వ తరగతి) తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని జికె భవాని, ఉపాధ్యాయులు అనూరాధ బహుమతులు అందించి అభినందించారు.

★ పదోవార్డు సుందర్‌నగర్ కీర్తి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కె.జస్విత (8వ తరగతి) ప్రథమ, ఎ.చాందిని (10వ తరగతి) ద్వితీయ, కె.గీతిక (9వ తరగతి) తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ జి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ బంగారుతల్లి బహుమతులు అందించి అభినందనలు తెలిపారు.

చిత్రాలు గీస్తున్న కీర్తి పాఠశాల విద్యార్థులు

విజేతలకు బహుమతులందిస్తున్న ఉపాధ్యాయులు

'వ్యాసరచన' విజేతలకు బహుమతుల ప్రదానం

విజేతలకు ధ్రువపత్రాలు, జ్ఞాపికలు అందజేస్తున్న నిఘా విభాగ డీఎస్పీ ఎస్.మురళీకృష్ణ తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని నిఘా విభాగం (విజిలెన్స్) డీఎస్పీ ఎస్.మురళీకృష్ణ సూచించారు. డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ నిఘా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిఘా విభాగ సీఐలు పి. రమణయ్య, టి.అప్పలనాయుడు, కళాశాల ప్రిన్సిపల్ బి. సుజాత, అధ్యాపకులు బి.ఆర్.వేదవ్యాస్, ఎన్‌సీసీ అధికారి బి. సన్యాసిరావు, అర్పీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాఖను హరిత నగరంగా మార్చుదాం..

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: విరివిగా మొక్కలు పెంచి నగరాన్ని హరిత విశాఖగా మార్చుకుందామని, ప్లాస్టిక్ సంచులకు బదులుగా వస్త్ర సంచులను వినియోగించాలని సి.టి.జి. వనమాలి సభ్యులు ప్రజలకు పిలుపునిచ్చారు. దొండపర్తి సమీపంలోని వైర్‌లెస్ కాలనీలో శనివారం అక్కయ్యపాలెం సి.టి.జి. సభ్యుల సమావేశం ఇన్‌ఛార్జి విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇంటి వద్ద మొక్కలు పెంచాలని సూచించారు. ఔషధ మొక్కలు, కూరగాయల నారు, విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనితరాజ్, వైద్యులు వరలక్ష్మి, వెంకటేశ్వర్లు, కర్రి జగన్నాధరావు పాల్గొన్నారు.

మొక్కలను ప్రదర్శిస్తున్న సి.టి.జి. వనమాలి సభ్యులు

'గానప్రియ' ప్రతిభకు ప్రశంసలు

గానప్రియను సత్కరిస్తున్న నారాయణరావు, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పార్లమెంట్‌లో ప్రసంగించిన పెందుర్తి మండలం రాంపురం గ్రామానికి చెందిన ఎం.గానప్రియను శనివారం పలువురు అభినందించారు. ఢిల్లీ నుంచి తిరిగొచ్చిన ఆమెను జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, విశ్రాంత ఎంఈవో బి.సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో గానప్రియ తల్లిదండ్రులు శ్రీను, భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులు నాగు, త్రినాథ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

★ ఏపీ ఆయిల్ సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, ఏపీపీఎస్సీ మాజీ ఛైర్మన్ గొల్ల సూర్యనారాయణ ఫోన్‌లో గానప్రియకు అభినందనలు తెలిపారు.

తెలుగు భాష, సంస్కృతులను కాపాడుకోవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహించకపోవడం ప్రజలను అవమానించడమేనని తెలుగు దండు వ్యవస్థాపక అధ్యక్షుడు పరవస్తు ఫణిశయనసూరి అన్నారు. శనివారం తెలుగుదండు ఆధ్వర్యంలో మద్దిలపాలెం తెలుగుతల్లి విగ్రహం వద్ద తెలుగుతల్లికి నీరాజనం కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం తెలుగు భాష, సంస్కృతులకు ముప్పు వాటిల్లుతోందన్నారు. పోరాటాలతో వాటిని కాపాడుకుని భావి తరాలకు అందజేయడం మన కర్తవ్యమన్నారు. ప్రభుత్వం వెంటనే అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సాహితీవేత్తలు, భాషాభిమానులు తిరుపతి రాజమన్నార్, దేవిశ్రీ, శ్యామ్‌సుందర్, పంతుల లలిత, మాధవి, అడపా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుతల్లి విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న పరవస్తు ఫణిశయనసూరి తదితరులు

స్పందనకు వందనం

విశాలాక్షినగర్ న్యూస్‌టుడే: పదోవార్డు సుందర్‌నగర్, ఆదర్శనగర్‌లలో దోమలు అధికమై వ్యాధులు ప్రబలుతున్నాయని శనివారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి జీవీఎంసీ మలేరియా విభాగ అధికారి మంగరాజు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది కాలువల్లో ద్రావణం పిచికారీ చేయడంతోపాటు వీధుల్లో ఫాగింగ్ చేశారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 20వ వార్డు శివాజీపాలెం రామరాజునగర్ పార్కు వద్ద ఇటీవలి తుపాను గాలులకు విరిగిపడిన చెట్ల కొమ్మలను తరలించడంలేదని శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ స్పందించారు. వెంటనే సిబ్బంది, జేసీబీ సహాయంతో చెట్ల కొమ్మలను తరలించి శుభ్రం చేయించారు.

ఘనంగా కార్తిక ఏకాదశి పూజలు

ఎంఎంటీసీకాలనీ త్రిమూర్తిక వేంకటేశ్వరస్వామి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కార్తిక శుద్ధ ఏకాదశి పూజలను శనివారం పలు ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంఎంటీసీకాలనీలోని త్రిమూర్తిక వేంకటేశ్వరస్వామి ఆలయం, కొత్త వెంకోజీపాలెం రామాలయం, ఎంవీపీకాలనీ సెక్టార్-6 లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. ఎంవీపీకాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు.

ఎంవీపీకాలనీ శ్రీవేంకటేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పూజలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు కాశీవిశ్వేశ్వరాలయంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ సి.హెచ్.జ్యోతి, ప్రధాన అర్చకులు కాశీప్రసాద్, కమిటీ సభ్యులు చిన్నప్పారావు పాల్గొన్నారు. బీచ్‌రోడ్డు పాండురంగాపురంలోని రుక్మిణి సమేత ప్రసన్న పాండురంగ స్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. అనంతరం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.

పాండురంగస్వామి ఆలయంలో..

హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో దీపోత్సవం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: హరేకృష్ణ మూమెంట్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సిరిపురంలోని ఓ హోటల్ దరి ఈ కార్యక్రమం జరిగింది. అఖండ హరినామ సంకీర్తన, తులసీ పూజ, కృష్ణ భగవానుడికి నెయ్యిదీపాలతో ఆరాధన చేశారు. హరేకృష్ణ మూమెంట్ అధ్యక్షులు నిష్కించన భక్తదాస కార్తిక మాసం విశిష్ఠతను వివరించారు. ఉపాధ్యక్షులు శ్రీయదురాజ దాస, తదితరులు పాల్గొన్నారు.

తులసీకోటకు పూజలు

చురుగ్గా పింఛన్ల పంపిణీ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో శనివారం సామాజిక పింఛన్ల పంపిణీ చురుగ్గా సాగింది. 20వ వార్డు పెదవాల్తేరు గాంధీ సెంటర్ పరిసరాల్లో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. 151 సచివాలయ పరిధిలో 209 మందికి సుమారు రూ.9 లక్షలు అందజేశారు. వీరిలో 71 మంది వితంతువులు, 107 మంది దివ్యాంగులు, 28 మంది హిజ్రాలు, ఇద్దరు అభయ హస్తం పింఛనుదారులు ఉన్నారు. తెదేపా నాయకులు బైరెడ్డి పోతన్నరెడ్డి, శివా రెడ్డి, గోవింద రెడ్డి, వాసు, శ్రీను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : 13వ వార్డు పరిధి కృష్ణాపురంలో శనివారం జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, సచివాలయ ఉద్యోగులు, స్థానిక కూటమి నాయకులతో కలిసి సామాజిక పింఛన్లు అందజేశారు. తొలిరోజు 95శాతం పంపిణీ చేశామని, ఆది, సోమవారాల్లో మిగతా వారికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని జెడ్సీ తెలిపారు. వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, కూటమి నాయకులు సత్యనారాయణ, మారిక జక్కన్న, పైడిరాజు, కేబుల్ ప్రసాద్ పాల్గొన్నారు.

పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు, తదితరులు

గంజాయి స్వాధీనం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ రైల్వేస్టేషన్ మీదుగా గంజాయిని అక్రమంగా రవాణా చేసేందుకు యత్నించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు జీఆర్పీ సీఐ ధనుంజయనాయుడు తెలిపారు. తమిళనాడు తిరువళ్లూరుకు చెందిన సుకుమార్ 4.3 కిలోల గంజాయిని తమిళనాడుకు తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. సరుకు స్వాధీనం చేసుకుని, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు.

క్రియా యోగ.. ఒక ఆధ్యాత్మిక విద్య

మాట్లాడుతున్న పరమహంస ప్రజ్ఞానందగిరి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: క్రియా యోగ ఒక ఆధ్యాత్మిక విద్య అని ప్రజ్ఞామిషన్ (పుణె) అంతర్జాతీయ క్రియా యోగా కేంద్రం ఆధ్యాత్మిక మార్గదర్శి పరమహంస ప్రజ్ఞానందగిరి అన్నారు. శనివారం పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన క్రియా యోగా గురించి వివరించారు. కర్మయోగ, జ్ఞానయోగ, భక్తి యోగాలనే క్రియా యోగా అంటారని తెలిపారు. క్రి అంటే మనిషి చేసే పనులన్నీ క్రియ చేస్తుందని, యా అంటే మనిషి చేసే పనులకు ప్రాణశక్తి, ఆత్మశక్తి ఇస్తుందని, యోగ అంటే మనిషిలో ఆత్మ, పరమాత్మ కలయిక అని వివరించారు. ఇది శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా వృద్ధి చెందిందని పేర్కొన్నారు.

అడ్డుగా గుంతలు..తప్పని పాట్లు

ఆరిలోవ అంబేడ్కర్ కూడలి నుంచి చినగదిలి సాయి బాబా ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో సూర్యతేజనగర్ కల్వర్టు వద్ద భూగర్భ విద్యుత్తు కేబుళ్ల కోసం మూడు నెలల క్రితం గుంతలు తవ్వారు. ఇప్పటికీ వాటిని సరిగా పూడ్చకపోవటంతో వాహనచోదకులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. రహదారిలో గోతులు పూడ్చి నెల రోజులైనా ఇక్కడ మాత్రం అలాగే వదిలేశారు. ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

దర్పణం

ఆరోగ్య నగరిలో.. అనారోగ్య పరిసరాలు

చినగదిలి ఆరోగ్య నగరి(హెల్త్‌సిటీ)లోని ప్రధాన రహదారులు, ఖాళీ ప్రదేశాలలో భవన నిర్మాణ వ్యర్థాలు పోసేస్తుండడంతో పరిసరాలు డంపింగ్‌యార్డును తలపిస్తున్నాయి. రెండేళ్ల క్రితం ముడసర్లోవ జలాశయం వెనుక భాగంలో వ్యర్థాలు వేయకుండా గెడ్డర్లు ఏర్పాటు చేశారు. దీంతో రాత్రి వేళల్లో కొందరు హెల్త్‌సిటీలోని ఖాళీ ప్రదేశాలలో పోసేసి వెళ్లిపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇటీవల మరింత ఎక్కువైందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, విశాలాక్షినగర్

నడకదారులిలా.. నడిచేది ఎలా..!

హనుమంతువాక నుంచి దీనదయాళపురం వరకు సేవామార్గంలోని నడక దారులను కొందరు ఆక్రమించి భవన నిర్మాణ సామగ్రి ఏర్పాటు చేస్తున్నారు. కంకర, ఇసుక, మట్టి రోడ్డుపైకి వచ్చేయడంతో ఆసుపత్రులకు వచ్చేవారు, కొండపైభాగంలో ఉండే వారు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. దీంతో పలువురు రోడ్డుపై వెళ్తూ వాహనాలు ఢీకొని గాయపడుతున్నారు. జీవీఎంసీ పట్టణప్రణాళిక అధికారులు స్పందించి నడకదారులపై ఆక్రమణలు తొలగించాలని స్థానిక నడక సంఘం ప్రతినిధులు కోరుతున్నారు. – విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

క్లిక్ క్లిక్

అభివృద్ధి పనులకు భూమి పూజ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 18వ వార్డు సెక్టార్-9 గొల్లవీధిలో అభివృద్ధి పనులకు శనివారం వార్డు కార్పొరేటర్ మంగవేణి భూమి పూజ చేశారు. ఇక్కడ సుమారు రూ.13లక్షల వ్యయంతో భూగర్భడ్రైనేజీ పైపులైన్లు నిర్మిస్తామన్నారు. పనులను సత్వరమే ప్రారంభించి సకాలంలో పూర్తిచేయాలని అధికారులను కోరారు.

స్థలం కేటాయింపునకు విన్నపం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జిల్లా యాదవ సంఘం భవనానికి ఎండాడలో ఇచ్చిన స్థలాన్ని రద్దు చేసి, పెదగదిలి ప్రాంతంలో మరో స్థలాన్ని కేటాయించేలా కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ పీలా శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇదే అంశంపై ఇప్పటికే కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు లేఖ రాశామని కార్పొరేటర్ తెలిపారు.

పిల్లర్ గుంతలో దూకి ఆత్మహత్య



పి.సత్యనారాయణ (పాతచిత్రం)

మాధవధార, న్యూస్‌టుడే: మద్యం తాగడానికి డబ్బులివ్వలేదని భార్యతో గొడవపడి పిల్లర్ల కోసం తవ్విన గుంతలో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కంచరపాలెం పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. జ్ఞానాపురంలో నివాసముంటున్న పట్నాల సత్యనారాయణ(45) మద్యానికి బానిసై భార్య చిన్నితో తరచూ గొడవలు పడుతుండేవాడు. దీంతో భార్య పిల్లలను తీసుకుని వేరుగా ఉంటోంది. ఇటీవల పెద్ద మనుషుల సమక్షంలో కలిసి జ్ఞానాపురం వద్ద ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. గత నెల 31న మద్యం కోసం ఇంట్లో డబ్బులు అడిగాడు. దీంతో మళ్లీ ఇద్దరికి గొడవ జరిగింది. కోపంతో ఇంట్లోంచి బయటకు వెళ్లిన సత్యనారాయణ జ్ఞానాపురంలోని రైల్వేస్టేషన్ ఎనిమిదో ప్లాట్‌ఫారానికి ఆనుకొని నిర్మాణాల కోసం తవ్విన పది అడుగుల పిల్లర్ గోతిలోకి అమాంతంగా దూకేశాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం ఉదయం అటుగా వెళ్తున్న కొంతమంది యువకులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచరపాలెం సీఐ కె.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తీర శుభ్రతలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

ఏయూ సమాచారం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్-2025లో భాగంగా ఏయూ జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) వలంటీర్లు శనివారం తెన్నేటి పార్కు, తెన్నేటి పార్కు సాగర తీరంలో వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమాన్ని రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్ ప్రారంభించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి హానికరమని, ఎవరూ తీరంలో ప్లాస్టిక్ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌కు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రాంతీయ డైరెక్టరేట్ యూత్ అధికారి ఆర్.సైదా పాల్గొన్నారు. ఏయూ అనుబంధ పది కళాశాలల నుంచి 200మంది ఎన్.ఎస్.ఎస్.వలంటీర్లు పాల్గొని చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఏయూ విద్యార్థి వ్యవహారాల డీన్ ఎస్.హరనాథ్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం సమన్వయకర్త డి.సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

తెన్నేటి పార్కు తీరం శుభ్రతలో పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

ప్రధాన పరిపాలనా భవనం వద్ద గోడను నిర్మిస్తున్న దృశ్యం

ఎట్టకేలకు గోడ నిర్మాణం

ఈనాడు కథనానికి స్పందన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో శిథిలమైన గోడను ఇంజినీర్లు ఎట్టకేలకు పునఃనిర్మించారు. ఏయూ ప్రధాన పరిపాలన భవనం వద్ద అర్ధ వృత్తాకారంలో నిర్మించిన గోడ గతంలో భారీ వృక్షం నేలకొరగడంతో కూలిపోయింది. దీనిపై 'ఈ శిథిలం కనబడలేదా' శీర్షికతో శుక్రవారం 'ఈనాడు'లో వచ్చిన కథనానికి ఏయూ ఇంజినీర్లు స్పందించి గోడను పునఃనిర్మించారు.

సదస్సులో మాట్లాడుతున్న ఆచార్య వై.సత్యనారాయణ

అభివృద్ధికి అవినీతే ఆటంకం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అభివృద్ధికి అవినీతి పెద్ద ఆటంకంగా మారిందని, ప్రతి ఒక్కరు నిజాయతీగా ఉన్ననాడే అభివృద్ధి సాధ్యమని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ అన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా శనివారం ఏయూలోని డాక్టర్ వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా నిలిచి దేశాభివృద్ధిలో భాగం కావాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, వివిధ విభాగాల ప్రిన్సిపాళ్లు, డీన్‌లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు నిత్యావసరాలు అందజేత

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఇటీవలి తుపానుకు ఆరిలోవ బీసీకాలనీలో రోడ్డు కుంగి నష్టపోయిన బాధితులకు శనివారం ప్రభుత్వం సాయం అందించింది. 549వ రేషన్ డిపో వద్ద వీఆర్‌ఓ శాంతి, తెదేపా నాయకులతో కలిసి ఒక్కో కుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యం, కిలో ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పంచదార, పామాయిల్ అందించారు. కార్యక్రమంలో ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ముగడ రాజారావు, కొల్లి ఎర్రాజీ, గణపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 18వ వార్డు అప్పుఘర్ తీరంలో తుపాను బాధిత మత్స్యకారులకు 50కిలోల చొప్పున బియ్యం, కందిపప్పు, పామాయిల్, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, పంచదార వంటి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ జి.మంగవేణి, నాయకులు మసేను, కె.సూరిబాబు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందిస్తున్న నాయకులు

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

ఎయిర్‌పోర్టు స్టేషన్ సీఐ బాధ్యతల స్వీకరణ

వి.శంకర్‌నారాయణ

మాధవధార, న్యూస్‌టుడే: ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరిస్తానని పెండింగ్ కేసులను పూర్తి చేసేలా చూస్తానని ఎయిర్‌పోర్టు సీఐ వి.శంకర్ నారాయణ పేర్కొన్నారు. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఈయన నగరంలోని గాజువాక, దువ్వాడ, కంచరపాలెం ట్రాఫిక్‌లో ఎస్సైగా విధులు నిర్వహించారు. 2023లో సీఐగా పదోన్నతి పొందారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన జి.ఉమామహేశ్వరరావును సీసీఎస్-3కి బదిలీ చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐకి సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 41వ వార్డు పరిధిలో పలుచోట్ల విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. -ఎస్.మరియదాసు, జ్ఞానాపురం ✓: సిబ్బందిని పంపి, దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. -సంతోష్, విద్యుత్తు అధికారి.

?: జ్ఞానాపురం పరిధిలో వీధి కుక్కల బెడద పెరిగింది. దీంతో ఒంటరిగా నడిచి వెళ్లే మహిళలు, వృద్ధులు, చిన్నారులు భయాందోళన చెందుతున్నారు. -జి.శ్యామలరావు, జ్ఞానాపురం ✓: ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, కుక్కల్ని పట్టి తరలిస్తాం. -జనార్దనరావు, జోన్-5 ప్రజారోగ్య విభాగం సూపర్‌వైజర్.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 36వ వార్డు సున్నపు వీధిలో నెల రోజుల నుంచి భూగర్భడ్రైనేజీ లీకవుతుంది. తీవ్ర దుర్వాసనతో పాటు, వీధులన్నీ అపరిశుభ్రంగా మారుతున్నాయి. -భారతి, స్థానిక మహిళ ✓: తక్షణమే సిబ్బందిని పంపి, శుభ్రత పనులు చేయిస్తాం. -అప్పలరాజు, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు కళింగనగర్ నుంచి మాధవధారకు వెళ్లే ప్రధాన రహదారిలోని చెత్త కుండీల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. తీవ్ర దుర్వాసన, దోమలతో జ్వరాల బారిన పడుతున్నాం. - పి.రాజేశ్వర్ ✓: సిబ్బందిని పంపించి వ్యర్థాలను శుభ్రం చేయిస్తాం. - వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 24వ వార్డు గాంధీనగర్, టీబీటీ కాలనీల్లో పలు వీధి దీపాలు వెలగక అంధకారం అలుముకుంటోంది. రాత్రుళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - సురేశ్ ✓: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. - వార్డు సచివాలయ కార్యదర్శి

స్పందనకు వందనం

కాలువ రక్షణ గోడల నిర్మాణం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాతనగరం లీలామహల్ థియేటర్ సమీపంలోని గెడ్డకు కాలువ రక్షణ గోడలు శిథిలావస్థకు చేరుకుని, నిరంతరం రోడ్డుపైకి ప్రవహించేది. తీవ్ర దుర్వాసనతో పాటు, స్థానికులు రాకపోకలకు ఎదురైన సమస్యలపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిన కాలువ రక్షణ గోడల నిర్మాణ పనులు ప్రారంభించారు.

యూజీడీ లీకేజీలకు అడ్డుకట్ట

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 50వ వార్డులో యూజీడీ లీకేజీలకు అడ్డుకట్ట వేసేందుకు జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం 'ఈనాడు'లో 'యూజీడీ లీకేజీ.. తప్పని ఇక్కట్లు' శీర్షికతో ప్రచురించిన వార్తకు యూజీడీ విభాగం ఏఈ, సిబ్బంది మాధవధార పరిసర ప్రాంతాల్లోని యూజీడీ మ్యాన్‌హోల్స్‌ను పూర్తి స్థాయిలో పరిశీలించారు. సమస్యలున్న యూజీడీ వద్ద మరమ్మతులు నిర్వహించి, లీకేజీలు అరికట్టేలా చర్యలు తీసుకున్నారు.

కొమ్మలు తొలగించి.. తరలించకుండా వదిలేసి..

చిన్నూరు వద్ద..

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ఏదైనా ప్రభుత్వ శాఖ పనులు మొదలుపెడితే దాన్ని పూర్తి చేసేవరకు ఆ శాఖ అధికారులే బాధ్యత వహించాలి. ప్రారంభించిన పని పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేయడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు ఆ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు చెట్ల కొమ్మలను తొలగిస్తున్నారు. వాటిని తరలించకుండా రోజుల తరబడి అక్కడే వదిలేస్తుండటంతో అవి కుళ్లి తీవ్ర దుర్వాసన, ఈగలు, దోమల బెడదతో పాటు ఎండిన ఆకులు ఇళ్లల్లోకి, ద్విచక్ర వాహనదారుల పైకి ఎగరడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఎన్‌జీజీఓఎస్ కాలనీలో రహదారిపై చెట్ల కొమ్మలు

★ జీవీఎంసీ 26వ వార్డు పరిధిలోని ఎన్‌జీజీఓఎస్ కాలనీ, చిన్నూరు, శాంతిపురం ప్రాంతాల్లో 20 రోజుల క్రితం విద్యుత్తు శాఖ సిబ్బంది చెట్ల కొమ్మలను తొలగించారు. ఎక్కడికక్కడ వాటిని కుప్పలుగా పోసి వదిలేశారు. గత నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షాలకు అవి కుళ్లి వ్యర్థాలుగా మారుతున్నాయి. రహదారి పక్కనున్న చెట్ల కొమ్మలు తొలగించే బాధ్యతను ఈపీడీసీఎల్ సంస్థ గుత్తేదారుకు అప్పగిస్తోంది. గుత్తేదారు వాటిని సకాలంలో తరలించకుండా నెలలు కొద్దీ వీధుల్లో కుప్పలుగా వేసి వదిలేస్తున్నారు. విషయం తెలియక స్థానికులు శానిటేషన్ సిబ్బందిని నిలదీస్తున్నారు. వాటిని తక్షణమే తొలగించాలంటూ తమపై ఒత్తిడి తీసుకొస్తున్నారని శానిటేషన్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చిత్రాలు గీస్తున్న పెన్ పాఠశాల విద్యార్థులు; విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ సంధ్య, ఉపాధ్యాయులు

చిత్రాలు గీసి.. సృజనతో మెరిసి..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: ప్రస్తుత నిర్వహిస్తున్న పలు పోటీల్లో విద్యార్థులు పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పెన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ సంధ్య పేర్కొన్నారు. 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో అక్కయ్యపాలెంలోని పెన్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పి.అశ్వద్(9వ తరగతి-ప్రథమ), ఎ.బ్యూలా(7వ తరగతి-ద్వితీయ), టి.జోయల్(9వ తరగతి-తృతీయ) స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

★ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని ఎం.ఎస్.ఎం పాఠశాల డైరెక్టర్లు ఎం.ఎస్.ఎన్.మూర్తి, యు.సురేష్‌కుమార్, ప్రిన్సిపల్ వై.పవన్‌కుమార్ పేర్కొన్నారు. ఈ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో పి.రిషిక(8వ తరగతి-ప్రథమ), పి.హర్షిత (9వ తరగతి-ద్వితీయ), ఎస్.కె.సమీర(6వ తరగతి-తృతీయ) స్థానాల్లో నిలిచారు. వీరికి ఉపాధ్యాయులు చేతులమీదుగా బహుమతులు అందజేశారు

పోటీల్లో పాల్గొన్న ఎంఎస్ఎం పాఠశాల విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

పిల్లర్ గుంతలో దూకి ఆత్మహత్య

పి.సత్యనారాయణ (పాతచిత్రం)

మాధవధార, న్యూస్‌టుడే: మద్యం తాగడానికి డబ్బులివ్వలేదని భార్యతో గొడవపడి పిల్లర్ల కోసం తవ్విన గుంతలో దూకి వ్యక్తి మృతి చెందాడు. కంచరపాలెం పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. జ్ఞానాపురంలో నివాసముంటున్న పట్నాల సత్యనారాయణ(45) మద్యానికి బానిసై భార్య చిన్నతో తరచూ గొడవలు పడుతుండేవాడు. దీంతో భార్య పిల్లలను తీసుకుని వేరుగా ఉంటోంది. ఈ మధ్య కాలంలోనే పెద్ద మనుషుల సమక్షంలో కలిసి జ్ఞానాపురం వద్ద ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. గత నెల 31న మద్యం కోసం ఇంట్లో డబ్బులు అడిగాడు. దీంతో మళ్లీ ఇద్దరికీ గొడవ జరిగింది. కోపంతో ఇంట్లోంచి బయటకు వెళ్లిన సత్యనారాయణ జ్ఞానాపురంలోని రైల్వేస్టేషన్ ఎనిమిదో ప్లాట్‌ఫారానికి ఆనుకొని నిర్మాణాల కోసం తవ్విన పది అడుగుల పిల్లర్ గోతిలోకి అమాంతంగా దూకేశాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం ఉదయం అటుగా వెళ్తున్న కొంతమంది యువకులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచరపాలెం సీఐ కె.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: ఎమ్మెల్యే

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లు, ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. జీవీఎంసీ 45వ వార్డు తాటిచెట్లపాలెం ఏపీఎస్సార్ నగర్‌లో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జోన్-5 జెడ్సీ బి.రాము, ఏపీడీ పుణ్యవతి, కూటమి నేతలు ముత్యాలనాయుడు, భరణికాన రాజు, నూకరాజు, త్రినాథరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

అల్లిపురం, న్యూస్‌టుడే : విశాఖ దక్షిణం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించేందుకు వార్డుల వారీగా జనవాణి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం అచ్చియ్యమ్మపేట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల వద్ద 31, 34, 35 వార్డులకు సంబంధించిన ప్రజా సమస్యలపై జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆయా సమస్యల్ని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జోన్-4 జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు, కార్పొరేటర్ కందుల నాగరాజు, రెవెన్యూ, ప్రజారోగ్యం, ఇంజినీరింగ్ శాఖాధికారులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాతకు సత్కారం

శ్రీరామరాజును సత్కరిస్తున్న సంస్థ సభ్యులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కాశీలో హనుమాన్ మఠ్ వద్ద క్షత్రియ సేవా సంఘం ప్రతినిధి రామరాజు ఆధ్వర్యంలో నిత్యాన్నదానం చేస్తుంటారు. విశాఖ వచ్చిన రామరాజును పాతనగరం వివేకానంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్కరించారు. సంస్థ అధ్యక్షుడు అప్పారావు మాట్లాడుతూ... రామరాజు నేతృత్వంలో తెలుగు భక్తులకు ఉచితంగా అన్నప్రసాదంతో పాటు, వసతి సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. సంస్థ ప్రతినిధులు అప్పలస్వామి, ఎల్లాజీ, దానయ్య, నల్లయ్య, నూకరాజు, గురుమూర్తి, కోదండ తదితరులు పాల్గొన్నారు.

26వ వార్డులో కార్డెన్ సెర్చ్

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 26వ వార్డు రామకృష్ణానగర్‌లో నాలుగో పట్టణ శాంతిభద్రతల విభాగం సీఐ సీహెచ్.ఉమాకాంత్ ఆధ్వర్యంలో శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తనిఖీలు చేశారు. వాహనాల వివరాలు సేకరించి పత్రాలు పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, మత్తు పదార్థాల విక్రయం, దొంగిలించిన వాహనాలు ఉన్నాయా అనే వివరాలను సేకరించేందుకు కార్డెన్ సెర్చ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఎస్సైలు చిన్నంనాయుడు, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల దస్త్రాలను తనిఖీ చేస్తున్న సీఐ ఉమాకాంత్, ఎస్సైలు

ఆకతాయిల అల్లర్లకు అడ్డేది..?

ఖాళీ ప్రదేశంలో పెరిగిన తుప్పలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఏవీఎన్ కళాశాల ఎదురుగా ఆంధ్ర మెడికల్ కళాశాలకు చెందిన ఖాళీ స్థలం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. సుమారు 200 గజాల స్థలంలో కళాశాలకు సంబంధించిన ఓ కార్యాలయం ఉండేది. కొన్నేళ్ల కిందట కార్యాలయాన్ని తరలించడంతో, భవనం నిరుపయోగంగా మారి, శిథిలావస్థకు చేరుకుంది. ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు ఏపుగా పెరిగిపోయాయి. విషపురుగుల సంచారం ఎక్కువైంది. దీంతో అటువైపు ఎవరూ వెళ్లడం లేదు. ఇదే అదనుగా కొందరు ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ... స్థానికంగా అల్లర్లు సృష్టిస్తున్నారు. దీంతో నివాసితులు, ఏవీఎన్ కళాశాల విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఆంధ్ర మెడికల్ కళాశాల నిర్వాహకులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

శిథిలం.. కూలితే ప్రమాదం..!



జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 36వ వార్డు రంగిరీజు వీధిలోని బాబాజీ కొండపై ఉన్న మంచినీటి ట్యాంకు శిథిలమై ప్రమాదకరంగా మారింది. ఎక్కడికక్కడ పగుళ్లు ఏర్పడి, నీరంతా లీకవుతోంది. దీనికితోడు సరైన నిర్వహణ లేకపోవడంతో ట్యాంకు పరిసరాలు అధ్వానంగా మారాయి. ట్యాంకు సమీప ప్రాంతాల్లో సుమారు 100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి, శిథిల ట్యాంకును తొలగించి, కొత్తది నిర్మించాలని వారు కోరుతున్నారు.

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి అన్నప్రసాద పథకానికి మురళీనగర్‌కు చెందిన బొడ్డు భగవాన్ పాత్రుడు దంపతులు శనివారం రూ.1,00,106 విరాళంగా సమర్పించారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సీబీఎం కాంపౌండ్ ప్రాంతానికి చెందిన పి.లక్ష్మి, పీజే.గాంధీ కుటుంబ సభ్యులు శనివారం కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ నిత్యాన్నదాన పథకానికి రూ.3,83,100ల విరాళాన్ని ఈవో శోభారాణికి అందించారు.

స్థలం కేటాయింపునకు విన్నపం

మేయర్‌కు వినతి అందిస్తున్న కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జిల్లా యాదవ సంఘం భవనానికి ఎండాడలో ఇచ్చిన స్థలాన్ని రద్దు చేసి, పెదగదిలి ప్రాంతంలో మరో స్థలాన్ని కేటాయించేలా కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ పీలా శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇదే అంశంపై ఇప్పటికే కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు లేఖ రాశామని కార్పొరేటర్ తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. ఇటీవల వర్షాలకు వ్యాధులు వ్యాపించి, పలువురు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో శిబిరం ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ సూర్యతేజ ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. నిర్వాహకులు పుండరీకాక్షయ్య, నాయుడు, కమలప్రియ, సాయి తదితరులు పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేస్తున్న వైద్యుడు

విశాఖను హరిత నగరంగా మార్చుదాం..

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: విరివిగా మొక్కలు పెంచి నగరాన్ని హరిత విశాఖగా మార్చుకుందామని, ప్లాస్టిక్ సంచులకు బదులుగా వస్త్ర సంచులను వినియోగించాలని సి.టి.జి. వనమాలి సభ్యులు ప్రజలకు పిలుపునిచ్చారు. దొండపర్తి సమీపంలోని వైర్‌లెస్ కాలనీలో శనివారం అక్కయ్యపాలెం సి.టి.జి సభ్యుల సమావేశం ఇన్‌ఛార్జి విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇంటి వద్ద సేంద్రియ పద్ధతిలో కూరగాయలు పెంచాలన్నారు. ఔషధ మొక్కలు, కూరగాయల నారు, విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనితరాజ్, వైద్యులు వరలక్ష్మి, వెంకటేశ్వర్లు, కర్రి జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను ప్రదర్శిస్తున్న సి.టి.జి వనమాలి సభ్యులు

అర్హులకు సంక్షేమ పథకాలు

38వ వార్డులో పింఛను నగదు అందిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన 38వ వార్డులో పలువురు లబ్ధిదారులకు పింఛన్ల సొమ్ము అందజేశారు. మొంథా తుపాను బాధితుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో సరకులు, నగదు అందిస్తున్నామన్నారు. వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి, నాయకులు కోసూరి శ్రీనివాసరావు, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

అప్రకటిత కోతలతో అవస్థలు

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 50వ వార్డు పరిధిలోని పలు సెక్టార్లలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో కాలనీవాసులు అవస్థలు పడ్డారు. ముందస్తు ప్రకటన లేకుండా సుమారు 5 గంటల పాటు విద్యుత్ కోత విధించడంతో దుకాణదారులు, వృద్ధులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

సేవలతోనే గుర్తింపు

బ్రహ్మానంద రెడ్డిని సన్మానిస్తున్న కళాశాల కరస్పాండెంట్ జి.మధుకుమార్, అధ్యాపకులు

సీతంపేట: డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో ఎన్‌సీసీ అధికారిగా 22 ఏళ్ల పాటు విధులు నిర్వహించిన మేజర్ టి.బ్రహ్మానంద రెడ్డి పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా శనివారం కళాశాల కరస్పాండెంట్ జి.మధుకుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మానందరెడ్డి ఎన్నో రక్తదాన శిబిరాలు, సామాజిక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆ సేవలో ఆయనకు పేరు తెచ్చాయన్నారు. ప్రిన్సిపల్స్ జీఎస్‌కే చక్రవర్తి, డి.దీపక్‌చౌదరి, కె.సోమేశ్వరరావు, ఎన్‌సీసీ అధికారులు బి.ఆర్.ఎస్.లక్ష్మణ్‌రెడ్డి, ఉమానాగేశ్వరి, లక్ష్మణబాబు, రమాగోస్వామి పాల్గొన్నారు.

వైభవంగా ఏకాదశి పూజలు


అలంకరణలో సీతారాముల ఉత్సవమూర్తులు

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీ కప్పురాడ వైభవ వేంకటేశ్వరుడి దివ్య క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. కార్తిక శుద్ధ ఏకాదశి సందర్భంగా ఉదయం 4:30కు సుప్రభాత సేవ, 9 నుంచి సహస్ర తులసీ దళార్చన పూజలు చేశారు. భక్తులు ఆషాడ శుద్ధ ఏకాదశి నుంచి కార్తిక శుద్ధ ఏకాదశి వరకు చేపట్టిన చాతుర్మాస వ్రతదీక్షలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ★ మురళీనగర్ శిర్డీసాయి ధ్యాన మందిరంలో సాయినాథుడికి పంచామృతాలతో అభిషేకం చేశారు. జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర దంపతులు హాజరయ్యారు. సీతారామాలయంలోని ఉత్సవమూర్తులకు సహస్ర తులసిదళాలతో అర్చన జరిపారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అక్కయ్యపాలెం జగన్నాథపురం మూడుగుడుల సముదాయం వద్ద శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సామూహిక కుంకుమ పూజ, సత్యనారాయణస్వామి వ్రతాలు జరిపారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. సంఘం అధ్యక్షుడు రాజగిరి అప్పలరాజు, ఛైర్మన్ మళ్ల త్రినాథరావు, పంచాయతీ కమిటీ ఛైర్మన్ కొయిలాడ వేణుగోపాల్ పాల్గొన్నారు. ★ జీవీఎంసీ 14వ వార్డు గణేష్‌నగర్‌లోని త్రిముఖ విఘ్నేశ్వర పంచాయతన ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు జరిపారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షుడు టి.ఎస్.ఎన్.మూర్తి, ఉపాధ్యక్షుడు జి.కృష్ణ సభ్యులు పర్యవేక్షించారు.

మాధవధార, న్యూస్‌టుడే: మాధవధార, అప్పయ్యనగర్‌లో వెలసిన మాధవస్వామి, శివాలయం, భూసమేత విజయ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు దీపారాధన చేశారు.

వైభవుడి దర్శనం కోసం బారులుతీరిన భక్తులు

శవాగారం వద్ద ఆందోళన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : అధ్యాపకురాలి వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న డిగ్రీ విద్యార్థి సాయితేజ్ (21) మృతదేహానికి శనివారం కేజీహెచ్‌లో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతుడి బంధువులు, విద్యార్థులు ఆందోళన నిర్వహించగా, పోలీసులు సర్ది చెప్పారు.

'ప్రమాదంలో భారత రాజ్యాంగం'

సీతంపేట, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని ఆల్ ఇండియా దళిత రైట్స్ మూవ్‌మెంట్(ఏఐడీఆర్ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.నిర్మల్ ఆరోపించారు. దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో పౌర గ్రంథాలయంలో 'రాజ్యాంగం-దళిత హక్కులు-భాజపా విధానాలు' అనే పేరుతో శనివారం రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల్ మాట్లాడుతూ దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలు కావడం లేదన్నారు. దేశ వ్యాప్తంగా వేలాది కేసులు నమోదవుతున్నా శిక్షలు మాత్రం ఐదు శాతానికి మించి పడటం లేదని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ జైళ్లలో ఎలాంటి బెయిలు లేకుండా మగ్గిపోతున్నవారిలో అధిక శాతం ఎస్సీ, ఎస్టీలేనన్నారు. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికను తొలగించే ప్రయత్నం భాజపా, ఆర్.ఎస్.ఎస్ చేస్తున్నాయని ఆరోపించారు. డీహెచ్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి కె.సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు రాజులు, రిమ్స్ పూర్వ సంచాలకులు డాక్టర్ తెన్నేటి జయరాజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వి.ఎస్.నిర్మల్

గంజాయి స్వాధీనం

రైల్వే పోలీసుల అదుపులో నిందితుడు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ రైల్వేస్టేషన్ మీదుగా గంజాయిని అక్రమంగా రవాణా చేసేందుకు యత్నించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు జీఆర్పీ సీఐ ధనుంజయనాయుడు తెలిపారు. తమిళనాడు తిరువళ్లూరుకు చెందిన సుకుమార్ 4.3 కిలోల గంజాయిని తమిళనాడుకు తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. సరకు స్వాధీనం చేసుకుని, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు.

కీ॥శే॥ శ్రీమతి ఇందాన మరియమ్మ గారు
మరణం: 29-10-2025

పరలోక పిలుపు

చిరకాలం యెహోవా మందిరంలో నేను నివాసం చేసెదను. - కీర్తనలు 23:6

మంచితనం, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, అందరినీ చిరునవ్వుతో పలుకరించే కీ॥శే॥ శ్రీమతి ఇందాన మరియమ్మ గారు దైవసన్నిధికి చేరినందుకు చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కోడిగుడ్ల శ్రీధర్
4ıవ వార్డు ప్రెసిడెంట్

శ్రీమతి కోడిగుడ్ల పూర్ణిమ
Ex. స్టాండింగ్ కమిటీ మెంబర్ & మున్సిపల్ కార్యదర్శి, YSRCP, 4ıవ వార్డు కార్పొరేటర్

(c) eenadu

గాజువాక
• గాజువాక • విశాఖ పశ్చిమం

భరోసా కిట్ల పంపిణీ

భరోసా కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు

గాజువాక, న్యూస్‌టుడే: మొంథా తుపాను వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు శనివారం గాజువాక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు భరోసా కిట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ 1200 మత్స్యకార కుటుంబాల అవసరాలను గుర్తించి ఈ సాయం అందజేస్తున్నామన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

యాదవ సామాజిక భవనం ప్రారంభం

గాజువాక, న్యూస్‌టుడే : పాతగాజువాకలో రామాలయం వద్ద గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన యాదవ సామాజిక భవనాన్ని 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు ప్రారంభించారు. గ్రామసంఘాల నాయకులు ఉరుకూటి అప్పారావు, గొలగాని అప్పారావు, ఉరుకూటి బాబూరావు, పైడిరాజు, యల్లాజీ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ ఎనర్జీ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

గాజువాక, న్యూస్‌టుడే: పెదగంట్యాడలోని న్యాక్ శిక్షణ కేంద్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా స్మార్ట్ ఎనర్జీ మీటర్ టెక్నీషియన్ కోర్సులో శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు న్యాక్ విశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులై, 18 నుంచి 40ఏళ్లలోపు అభ్యర్థులు 3 నెలల కోర్సులో చేరవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 83090 03957కు సంప్రదించాలని కోరారు.

గుండె జబ్బులకు ప్రత్యేక చికిత్స!

★ అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్య సేవలు
★ ఇప్పటి వరకు 12 మందికి వినియోగం

అగనంపూడి, న్యూస్‌టుడే: మారుతున్న జీవనశైలి కారణంగా ఇటీవలి కాలంలో గుండె జబ్బులతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ముందుగా బయటికి ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా వ్యాధితో ఒక్కసారిగా మనుషులు కుప్పకూలుతున్నారు. అలాంటివారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక చికిత్స అందించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. స్టెమీ (సెగ్మెంట్ ఎలివేషన్ మైయోకార్డియల్ ఇన్‌ఫ్రాక్షన్) కింద అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలోనూ ఖరీదైన చికిత్సను ఉచితంగా చేస్తున్నారు. 2023లో స్టెమీ కార్యక్రమానికి రూపకల్పన చేయగా.. గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింత సమర్థంగా అమలు చేస్తున్నారు.

అగనంపూడి ఆసుపత్రిలో.. : అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రికి ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు మధ్య కాలంలో 60 మంది రోగులు గుండె జబ్బులతో వచ్చారు. వారికి పరీక్షలు నిర్వహించిన సిబ్బంది 12 మందికి వ్యాధి తీవ్రంగా ఉందని గుర్తించి వెంటనే స్టెమీ కింద చికిత్స అందించారు. ఖరీదైన ఇంజక్షన్ చేసి ప్రాణాలు కాపాడారు. మిగిలిన స్వల్ప లక్షణాలు ఉన్న వారికి తగిన చికిత్స చేసి ఇళ్లకు పంపించారు.

వైద్య సేవలు ఇలా...: గుండెపోటు వచ్చిన రోగికి వెంటనే ఒక గంటలో చికిత్స అందించాల్సి ఉంటుంది. దానినే గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా క్షణాల్లోనే మనిషి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది. గుండెపోటు సమస్యతో రోగి ఆసుపత్రికి రాగానే ఈసీజీ తీసి ఆ వివరాలను వాట్సాప్ ద్వారా హబ్ ఆసుపత్రికి పంపుతారు. అక్కడి వైద్య నిపుణుల సూచనలతో రోగికి ప్రథమ చికిత్సను ప్రారంభిస్తారు. వ్యాధి తీవ్రతను బట్టి రూ. 40వేల ఖరీదైన ఇంజక్షన్ ఉచితంగా ఇస్తారు. ప్రధాన ఆసుపత్రికి రోగిని తరలించి మెరుగైన చికిత్స చేస్తారు.

వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకురావాలి.. గుండెలో నొప్పి రావడం, ఆయాసంగా, ఎడమవైపు బరువు పెట్టినట్టుగా ఉండడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే అశ్రద్ధ చేయకుండా రోగిని ఆసుపత్రికి తీసుకురావాలి. గోల్డెన్ అవర్‌లో వచ్చిన రోగికి స్టెమీ కింద సత్వర చికిత్స అందించడానికి జిల్లాలోని ప్రభుత్వ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు ఉన్నాయి. ఈసీజీ తీసి రిపోర్టును హబ్ ఆసుపత్రికి పంపిస్తాం. వ్యాధి తీవ్రతను బట్టి ఇంజక్షన్ చేసి ప్రాణాలను కాపాడతాం. – డాక్టర్ పి.గోపీకృష్ణ, సూపరింటెండెంట్, అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రి

అందమైన బొమ్మలు.. అలరించిన బాలలు
'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు; విజేతలకు బహుమతులు అందజేస్తున్న నడుపూరు హైస్కూలు హెచ్ఎం రాచకొండ శ్రీనివాస్ తదితరులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రగతి హైస్కూలు ప్రిన్సిపల్ షణ్ముఖరావు తదితరులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నడుపూరు హైస్కూల్లో శనివారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'నాకు ఇష్టమైన పండగ..' అన్న అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలుగా నిలిచిన బి.మౌనిక, బిందుమాధవి, మెర్సీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచకొండ శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

ప్రగతి హైస్కూల్లో..

చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక సనత్‌నగర్ ప్రగతి హైస్కూల్లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'నాకు ఇష్టమైన పండగ..' అన్న అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలుగా నిలిచిన ఎం.దీపిక, బెన్నీ, హారికలకు పాఠశాల ప్రిన్సిపల్ శీర షణ్ముఖరావు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఎయిర్‌పోర్టు స్టేషన్ సీఐ బాధ్యతల స్వీకరణ

శంకర్ నారాయణ

మాధవధార, న్యూస్‌టుడే: ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరిస్తానని పెండింగ్ కేసులను పూర్తి చేసేలా చూస్తానని ఎయిర్ పోర్టు సీఐ వి.శంకర్ నారాయణ పేర్కొన్నారు. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఈయన నగరంలోని గాజువాక, దువ్వాడ, కంచరపాలెం ట్రాఫిక్‌లో ఎస్సైగా విధులు నిర్వహించారు. 2023లో సీఐగా పదోన్నతి పొందారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన జి.ఉమామహేశ్వరరావును సీసీఎస్-3కి బదిలీ చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐకి సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

గంజాయి స్వాధీనం.. నిందితుడి అరెస్టు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ రైల్వేస్టేషన్ మీదుగా గంజాయిని అక్రమంగా రవాణా చేసేందుకు యత్నించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు జీఆర్పీ సీఐ ధనుంజయనాయుడు తెలిపారు. తమిళనాడు తిరువళ్లూరుకు చెందిన సుకుమార్ 4.3 కిలోల గంజాయిని తమిళనాడుకు తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. సరకు స్వాధీనం చేసుకుని, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు.

బారులు కట్టి... భక్తిని చాటి...

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఏకాదశి, శనివారం కావడంతో షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలోని వేంకటేశ్వరస్వామికి, బీహెచ్‌పీవీ కూడలిలోని ప్రసన్నగిరిపై ప్రసన్న వేంకటేశ్వరునికి విశిష్ట పూజలు జరిగాయి. దర్శనానికి వందలాదిగా భక్తులు క్యూకట్టారు. గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి.

షీలానగర్ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో దర్శనానికి క్యూ కట్టిన భక్తులు

ట్రాక్ మార్చాల్సిందే ఫోకస్

వుడా లేఅవుట్ గ్రీన్‌బెల్ట్ పార్కులో ట్రాక్ బురదగా ఉండడంతో పక్కనుంచి వెళ్తున్న నడకదారులు

కరాస, న్యూస్‌టుడే : జీవీఎంసీ 52వ వార్డు, మర్రిపాలెం వుడాలేఅవుట్ గ్రీన్‌బెల్ట్‌లో ఉన్న ఉద్యానవనాల్లో ఉదయం, సాయంత్రం నడకకు వచ్చే వారికి నాసిరకం పనులతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడ నడక కోసం వేసిన ట్రాక్‌లు వర్షం పడిన ప్రతిసారి బురదమయంగా మారుతున్నాయి. దీంతో ఆ దారిలో నడవలేక ట్రాక్ మార్చాల్సిన పరిస్థితి నెలకొంది.

అల్పాహారం తింటూ.. సమస్యలు వింటూ..

రోడ్డు పక్కన ఓ బండి ముందు టిఫిన్ చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

సింధియా, న్యూస్‌టుడే : పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు శనివారం ఉదయం 61వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. పలు వీధుల్లోకి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. జెడ్పీ రాము కూడా ఎమ్మెల్యే వెంట ఉండగా.. ఓ దుకాణం ముందు ఎమ్మెల్యే అల్పాహారం చేస్తూ ఆయనతో వార్డులోని పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట తెదేపా నాయకులు మజ్జి సోమేష్, కాకి పోలిరెడ్డి, ఉరుకూటి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి చెస్ పోటీల్లో 17 ఏళ్లలోపు బాలబాలికల విభాగంలో అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని పాఠశాల పీడీలు ఇస్మాయిల్, నర్సింహామూర్తి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో క్రీడాకారులను హెచ్ఎం కాంతం అభినందించారు. మూడు జిల్లాలకు జరిగిన పోటీల్లో అభిలాష్ 8వ స్థానం, బాలికల విభాగంలో స్వప్న 15వ స్థానంలో నిలిచారన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: నాతయ్యపాలెం కేదారి వీధిలో డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతోంది. అటుగా వెళ్లలేకపోతున్నాం. –గోవిందరావు, నాతయ్యపాలెం,
సమాధానం: ఎప్పటికప్పుడు ప్రత్యేక శుభ్రత చేపడతాం. –డాక్టర్ కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్
?: పాతగాజువాక పల్లా వీధిలో పందుల బెడద ఎక్కువగా ఉంది. –సీహెచ్ రావు, గాజువాక
✓: నిర్మూలన చర్యలు తీసుకుంటాం. –డాక్టర్ కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

అందుబాటులోకి కల్వర్టు దారి

స్పందనకు వందనం

వికాస్‌నగర్ (పెదగంట్యాడ), న్యూస్‌టుడే : గాజువాక జడీజీ వెళ్లే దారి వికాస్‌నగర్ గెడ్డపై కొత్తగా శ్లాబ్ కల్వర్టు నిర్మించి ఎట్టకేలకు రాకపోకలకు సిద్ధం చేశారు. 'ఈనాడు'లో గెడ్డ మార్గం దుస్థితిపై ఇటీవల వార్తలు ప్రచురించగా సంబంధిత అధికారులు స్పందించి రూ.23 లక్షలతో గెడ్డపై కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మించడంతో నివాసితుల ఇబ్బంది తీరింది.

కొవ్వొత్తుల ప్రదర్శన

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడలో అదానీ పోర్టు సిమెంట్ యూనిట్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అఖిల పక్షాలు, జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. సీతానగరం నుంచి ఉక్కు నిర్వాసిత కాలనీ మీదుగా ప్రదర్శన కొనసాగింది. అఖిలపక్ష నాయకులు డి.ఆదినారాయణ, పులి వెంకటరమణారెడ్డి, కె.సత్యనారాయణ, యల్లేటి శ్రీనివాస్, ఎం.శంకరనారాయణ, నమ్మి రమణ, మసేనురావు, అప్పారావు, జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో అఖిలపక్ష నాయకులు

భక్తిశ్రద్ధలతో ఏకాదశి పూజలు

గాజువాక, అగనంపూడి, సింధియా, న్యూస్‌టుడే : ఏకాదశి పూజలు గాజువాక, పశ్చిమ నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు శనివారం ఉదయం నుంచే తరలివచ్చారు. ఆలయ కమిటీలు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

→ అగనంపూడి శాంతినగర్ కాలనీలో..

పారిశ్రామిక ప్రాంతంలో ఏకాదశి పూజలో పాల్గొన్న భక్తులు

వాంబేకాలనీలో..

గౌరీ పరమేశ్వరుల ఉత్సవం

హైస్కూలురోడ్డు (గాజువాక), న్యూస్‌టుడే: గాజువాక హైస్కూలు రోడ్డు గౌరీ సేవాసంఘం ఆధ్వర్యంలో శనివారం గౌరీ పరమేశ్వరుల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. సామూహిక అర్చనలు, విశేష పూజల్లో మహిళలు పాల్గొన్నారు. ఆలయ 50వ వార్షికోత్సవంలో భాగంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు పాలుపంచుకున్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

అగనంపూడి: అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీలోని లేమర్తి గ్రామాల ఆరాధ్య దేవత శ్రీ చింతలమ్మవారి ఆలయ వార్షికోత్సవం శనివారం జరిగింది. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బహిరంగ ప్రకటన

[illegible]

గండేపల్లి త్రినాధమూర్తి, BA, BL
గండేపల్లి ప్రవల్లిక, BBA, LLB (Hons)
న్యాయవాదులు
డో.నెం. 65-3-243/3, ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీ, శ్రీహరిపురం, మల్కాపురం, విశాఖపట్నం-11. సెల్: 9248877758, 9440331983

విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా అధ్యాపకులు నిలవాలి

కార్యశాలకు హాజరైన అధ్యాపకులు

కూర్మన్నపాలెం (దువ్వాడ), న్యూస్‌టుడే: దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం 'డిజైన్ థింకింగ్, ఇన్నోవేషన్' అంశంపై అధ్యాపకులకు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీటీఈ ప్రతినిధులు యోగేష్ వాధవాన్, విధికర్ విశాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా అధ్యాపకులు నిలవాలన్నారు. రెక్టార్ వి.మధుసూదనరావు, డీన్ కె.మధుసూదనరావు, ఈవెంట్ కో-ఆర్డినేటర్ సంపత్ దక్షిణమూర్తి, డీన్‌లు, వివిధ పాఠశాలల ప్రిన్సిపళ్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయండి

ఆటోనగర్ ఆదర్శంగా కనిపించాలి

ఆటోనగర్‌లో మొక్కలు నాటుతున్న ఏపీఐఐసీ చీఫ్ ఇంజినీర్ మణిభాస్కర్‌తో ఏపీఐఐసీ అధికారులు, ఐలా ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 13, 14 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సును పారిశ్రామికవేత్తలంతా విజయవంతం చేయాలని ఏపీఐఐసీ చీఫ్ ఇంజినీర్ మణిభాస్కర్ అన్నారు. శనివారం ఆయన ఏపీఐఐసీ అధికారులతో కలిసి ఆటోనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు, ఐలా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కలిసి పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఏజెడ్ఎమ్ లోహిత్, డీజెడ్ఎమ్ హరహరరావు, ఐలా కమిషనర్ కిశోర్, ఐలా ఇన్‌ఛార్జి ఛైర్మన్ కె.ఈశ్వరరావు, కార్యదర్శి చీకటి సత్యనారాయణ, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

అంకిత భావంతో అవినీతి నిర్మూలన

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

సింధియా, న్యూస్‌టుడే: అంకితభావంతో పనిచేస్తే అవినీతి నిర్మూలన సాధ్యపడుతుందని షిప్ బిల్డింగ్ డైరెక్టర్ కెప్టెన్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. హిందుస్థాన్ షిప్‌యార్డులో శనివారం నిఘా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు సాయం

అగనంపూడి, న్యూస్‌టుడే : ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రెండు పేద కుటుంబాలకు సాయం చేయడానికి పెదమడక సర్వహిత ఛారిటబుల్ ట్రస్టు ముందుకొచ్చింది. ట్రస్టు ప్రతినిధి పిల్లా శ్రీనివాస్ శనివారం ఆయా కుటుంబాలను కలిసి నెలకు సరిపడా నిత్యావసర సరకులను అందించారు. ట్రస్టు వ్యవస్థాపకుడు గుదే సుశీల గజేంద్రరావు, అధ్యక్షుడు ఎం.మస్తాన్‌రెడ్డి, ప్రతినిధులు పట్టా రామఅప్పారావు, కె.హనుమంతురావు, ఎస్.గోవిందరావు పాల్గొన్నారు.

గోపాలపట్నంలో సినిమాలు

శ్రీనరసింహ: బాహుబలి ఎపిక్,
నరసింహం: మాస్ జాతర, మౌర్య: కె-ర్యాంప్
ఎస్టీబీఎల్‌లో: స్క్రీన్-1: కాంతార
స్క్రీన్-2: మాస్ జాతర, స్క్రీన్-3: కె-ర్యాంప్,
స్క్రీన్-4: బాహుబలి ఎపిక్

రక్షణ గోడలు నిర్మించాల్సి ఉంది

40వ వార్డు బొబ్బిలివీధి కొండవాలుపై పర్యటిస్తున్న అధికారులు

మల్కాపురం, న్యూస్‌టుడే : ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాల నేపథ్యంలో పరిస్థితులు తెలుసుకునేందుకు జీవీఎంసీ 40వ వార్డు జైఆంధ్రాకాలనీ కొండవాలుపై శనివారం వర్క్స్ విభాగానికి చెందిన డీఈ సుబ్బారావు, ఏఈ ప్రవీణ్‌కుమార్ పర్యటించారు. కొండవాలుపై రెండు చోట్ల రక్షణ గోడలు నిర్మించాల్సి ఉందన్నారు. గతంలో జారిన కొండచరియలను పరిశీలించారు. తెదేపా సీనియర్ నాయకులు ఆర్ఆర్.రాజు, రామారావు, వర్క్ ఇన్‌స్పెక్టరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయతీని చాటి.. పర్సును అప్పగించి..

గాజువాక, న్యూస్‌టుడే: బాధితుడు పోగొట్టుకున్న రూ.25వేల నగదు పర్సును శనివారం గాజువాక పోలీసులకు అప్పగించి కంచరపాలేనికి చెందిన షబానా అజ్మా నిజాయతీని చాటుకున్నారు. గాజువాక సీఐ అళహరి పార్థసారథి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. షీలానగర్ కిమ్స్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అజ్మా ఉదయం ద్విచక్ర వాహనంపై వస్తుండగా గాజువాక డిపో వద్ద పర్సు దొరికింది. అందులో రూ. 25 వేల నగదు, పలు కార్డులు ఉన్నాయి. ఆమె గాజువాక సి.ఐ.కి ఈ పర్సును అప్పగించారు. అందులో ఉన్న వివరాల ఆధారంగా ఆ పర్సు శ్రీహరిపురం ఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీకి చెందిన డి.సతీష్‌కుమార్‌దిగా తేలింది. ఆయనను స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ సూర్యకళ సమక్షంలో అతనికి అజ్మా చేతుల మీదుగా పర్సును అప్పగించారు.

ఎస్ఐ సూర్యకళ సమక్షంలో పర్సును అందజేస్తున్న షబానా అజ్మా

తుపాను సాయం అందజేత

సింధియా, న్యూస్‌టుడే: మొంథా తుపాను బారిన పడ్డ మత్స్యకార కుటుంబాలకు శనివారం 61వ వార్డు జాలారివీధిలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్వో రమేష్, జెడ్పీ రాము, పౌరసరఫరాల శాఖ సర్కిల్-3 ఏఎస్‌వో కృష్ణ, ఇతర విభాగాల సిబ్బంది, స్థానిక వార్డు తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

62వ వార్డులో..

మల్కాపురం, న్యూస్‌టుడే : మొంథా తుపానుతో నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాలకు జీవీఎంసీ 62వ వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి మాలినాయుడు గుడివాడ అప్పన్న కాలనీ, త్రినాథపురం రేషన్ డిపోల్లో శనివారం నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కూటమి నాయకులు నర్సింగరావు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి బోరు ప్రారంభం

బోరు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రమణ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 90వ వార్డు బాజీకూడలిలో సంత ప్రాంగణంలో మంచినీటి సదుపాయం లేక వ్యాపారులు ఇబ్బందులు పడేవారు. స్థానిక వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ స్పందించి సంతప్రాంగణంలో బోరు మంజూరు చేయించి.. శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అరుణ్‌కుమార్, యలమంచిలి ప్రసాద్, వర్తక సంఘం అధ్యక్షులు రమణ, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 52వ వార్డు పరిధిలోని గౌరీనగర్(రిక్షాకాలనీ)లో సుమారు రూ. 20లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించనున్న సామాజిక భవన పనులకు శనివారం కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షుడు మారుతి, శ్రీను, సింహాద్రి, మహిళలు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

నిత్యావసరాల పంపిణీలో డిప్యూటీ మేయర్ గోవిందరాజు, కరణంరెడ్డి తదితరులు

గంగవరం(పెదగంట్యాడ), న్యూస్‌టుడే: గాజువాక 65వ వార్డు గంగవరంలో పేదలకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. పౌరసరఫరాల శాఖ సర్కిల్-3 ఆధ్వర్యంలో మత్స్యకారులు, తెల్లకార్డుదారుకు డిప్యూటీ మేయర్ డి.గోవిందరాజు, భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, తెలుగు యువత నగర కార్యదర్శి మొల్లి పెంటిరాజు చేతుల మీదుగా అందజేశారు. ఏఎస్ఓ కృష్ణ అధ్యక్షత వహించారు.

IN THE HONOURABLE COURT OF THE XIII ADDITIONAL DISTRICT JUDGE AT GAJUWAKA
EP No: 107/2019 in AC No: 416/2017
BETWEEN:
M/s Shriram City Union Finance Ltd,
Dwarakanagar Branch, Visakhapatnam ..D.H.R
AND
M/s Sai Sadguru Finance Corporation & others ..J.D.Rs
TO:
JDR 2: SMT. Goluguri Venkata Lakshmi W/o G. Sarreddy, D.No. 29-5-2, Gollapalem, Dabagardens, Near Women's College Down, Visakhapatnam.

వేలం ప్రకటన
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై నెంబరు అవార్డు అమలులో సొమ్ము రాబట్టు నిమిత్తం పైన ఉదహరించిన న్యాయస్థానంలో తేది 19/11/2025 న ఉ. 10.30 నిిల నుండి సా॥ 5.00 గంటల మధ్యకాలంలో బహిరంగంగా వేలం వేయబడును. కావున కావలసినవారు ఆ సమయములో వేలంలో పాల్గొనవచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియపరచటమైనది.

JDR No.2 SCHEDULE OF IMMOVABLE PROPERTY
Item No.01: (Property Covered Under Document NO: 3781/2013)
An undivided and unspecified extent of 30 Sq.Yards or 25.08 Sq. meters out of 661.11 Sq. yards or 552.77 Sq. meters along with unfinished flat, Flat No. E-3, in Fourth Floor, with plinth area of 875 SFT and car parking 75 SFT bearing plot Nos. 11,12, 13 &14 bearing TD No. 3072, VUDA LP No. 1/2008 covered by S.No. 7/4M 4part of Narava Village within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Sub Registrar Office, Gajuwaka Visakhapatnam is measured and bounded by: **East:** 40' wide Road - 119 feet or 36.27 meters; **South:** 33' wide Road - 50 feet or 15.24 meters; **West:** Plot Nos. 36, 35, 34&33 part - 119 feet or 36.27 meters; **North:** Plot No. 14 part - 50 feet or 15.24 meters.
Out of total property bounded above an undivided and unspecified extent of 30 Sq. yards or 25.08 Sq. meters out of 661.11 Sq. yards along with Flat No. E-3, in Fourth Floor of SRI SAI-1, measuring 875 SFT (including common areas and balconies) car parking 75 SFT and the flat bounded by: **East:** Common Corridor; **South:** Stair Case; **West:** Open Space; **North:** Flat No. E-4
Item No.02: (Property Covered Under Document NO: 3780/2013)
An undivided and unspecified extent of 36 Sq. Yards or 30.10 Sq. meters out of 661.11 Sq. yards or 552.77 Sq. meters along with unfinished flat, Flat No. E-4, in Fourth Floor, with plinth area of 950 SFT and car parking 75 SFT bearing plot Nos. 11,12,13 &14 bearing TD No. 3072, VUDA LP No. 1/2008 covered by S.No. 7/4M 4part of Narava Village within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Sub Registrar office, Gajuwaka Visakhapatnam is measured and bounded by: **East:** 40' wide Road - 119 feet or 36.27 meters; **South:** 33' wide Road - 50 feet or 15.24 meters; **West:** Plot Nos. 36, 35, 34&33 part - 119 feet or 36.27 meters; **North:** Plot No.14 part - 50 feet or 15.24 meters
Out of total property bounded above an undivided and unspecified extent of 36 Sq. yards or 30.10 Sq. meters out of 661.11 Sq. yards along with Flat No. E-4, in Fourth Floor of SRI SAI-1, measuring 950 SFT (including common areas and balconies) car parking 75 SFT and the flat bounded by:
East: Open Space; **South:** Common Corridor & Flat No. E-3, **West:** Open Space; **North:** Open Space
DHR VALUE: 28,00,000/- **AMIN VALUE:** 30,00,000/-
HEARING DATE: 19/11/2025 **FURTHER HEARING:** 26/11/2025
KODURI SREENIVASA RAO, ADVOCATE
S-2, BAHARAT APPARTMENTS, SEETHAMMADHARA, VISAKHAPATNAM. **CELL: 9908495858, 9059040872**

ఏడొంపుల గెడ్డలోంచి మృతదేహాన్ని తీసుకెళ్తున్న గ్రామస్థులు

అంతిమ యాత్రకు తప్పని అవస్థ

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలం పెదకాద గ్రామానికి చెందిన ఉపాధి క్షేత్ర సహాయకుడు నాగిరెడ్డి వెంకట్ శుక్రవారం మృతిచెందారు. గ్రామ శ్మశానం ఏడొంపుల గెడ్డ అవతల భాగంలో ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో వెంకట్ భౌతిక కాయాన్ని గ్రామస్థులు నడుంలోతు నీళ్లలో శనివారం ఇలా ప్రమాదకరంగా అవతల ఒడ్డుకు తీసుకెళ్లారు. వాగు అవతల శ్మశాన వాటికతో పాటు పలువురి రైతుల పొలాలూ ఉన్నాయి. గెడ్డ ఉద్ధృతంగా ప్రవహించినప్పుడల్లా అవస్థలు పడుతుంటారు. నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరం నుంచి పెదకాద మీదుగా దత్తిరాజేరు, గరివిడి, చీపురుపల్లి, రాజాం ప్రాంతాలకు వెళ్లాలన్నా ఇదే మార్గం. సంబంధిత అధికారులు స్పందించి వంతెన నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వంటబట్టని పాఠం వినేదెలా మాస్టారు!

డెంకాడ మండలం అక్కివరం పంచాయతీ పరిధి యాతపేట ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులు చాలక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఐదు తరగతులకు చెందిన 26 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. భవనాలు లేక అందరికీ ఒకే గదిలో పాఠాలు చెబుతున్నారు. దీనికితోడు బియ్యం, ఇతర సామగ్రి కూడా ఇక్కడే ఉంచుతున్నారు. వంటశాల సైతం లేదు. నిర్వాహకులు ఇంటివద్ద వండి తీసుకొస్తున్నారు. మరుగుదొడ్లకు నీటి సరఫరా లేదు. సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేశామని ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ అప్పారావు తెలిపారు.

– న్యూస్‌టుడే, డెంకాడ

వనితలారా.. విజయీభవ..

మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్లో భారత్ అడుగు పెట్టింది. ఆదివారం సౌత్ ఆఫ్రికాతో తలపడుతున్న మహిళా క్రికెటర్లకు బలిజిపేట మండలం వెంగాపురం శ్రీ భారతి పబ్లిక్ స్కూలు విద్యార్థులు ఇలా 'ఆల్ ది బెస్ట్ ఉమెన్ ఇన్ బ్లూ' అంగ్ల అక్షరాల ఆకృతిలో కూర్చొని అభినందనలు తెలిపారు.

– న్యూస్‌టుడే, బలిజిపేట

ఆమె సేవలు బంగారం

బంగారమ్మ

మెంటాడ, న్యూస్‌టుడే: ఇటీవల తుపాను సమయంలో అందించిన సేవలకు గాను మెంటాడ మండలంలోని లక్ష్మీపురానికి చెందిన ఆశా కార్యకర్త వై.బంగారమ్మ ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. అమరావతిలో జరిగిన కార్యక్రమంలో వీటిని అందించారు. మెంటాడ పీహెచ్‌సీ పరిధిలోని లక్ష్మీపురానికి చెందిన మీసాల పార్వతి మొంథా తుపాను సమయంలో ప్రసవ వేదనతో బాధపడింది. సమాచారం తెలుసుకున్న బంగారమ్మ గర్భిణి ఇంటికెళ్లి ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు యత్నించింది. ఒకవైపు జోరువాన, మరోవైపు ఆసుపత్రికి వెళ్లే దారిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్న చంపావతి నది. పరిస్థితిని పీహెచ్‌సీ వైద్యులు లోకేశ్వరరావు, కల్యాణ్‌లకు ఫోన్‌లో వివరించింది. స్థానికుల సాయంతో సమీపంలోని జరాడ గట్టు పైనుంచి ఆటోలో గర్భిణిని నెల్లిమర్లకొండ ఆంధ్ర గ్రామానికి చేర్చారు. అప్పటికే అవతలి ఒడ్డున 108 వాహనంతో వేచి ఉన్న వైద్య సిబ్బంది పార్వతికి ప్రాథమిక చికిత్స అందించి, గజపతినగరం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. శస్త్రచికిత్స చేయడంతో మగబిడ్డకు జన్మనిచ్చింది. బంగారమ్మ సేవలను కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో సీఎం ప్రశంసాపత్రం, జ్ఞాపికను ఆమెకు అందజేశారు.



సీఎం ఇచ్చిన ప్రశంసా పత్రం

తపాలా బుకింగ్ సేవల సమయం పెంపు

విజయనగరం కోట: విజయనగరం ప్రధాన తపాలా కార్యాలయంలో బుకింగ్ సేవల గతంలో కంటే గంట సమయం పెంచినట్లుగా ఆ శాఖ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు కార్యాలయం పనిచేస్తుందన్నారు. మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఉన్న స్పీడ్‌పోస్టు, రిజిస్టర్ పోస్టు, పార్శిల్ బుకింగ్ సేవలను మధ్యాహ్నం 3.30 గంటల వరకు అందించనున్నట్లు తెలిపారు.

రూ. 5 లక్షలతో
మీ సొంత ఇంటిని ప్రారంభించండి
బొబ్బిలికి 1 కి.మీ. దూరంలో
మిగతా సొమ్మును 50 సులభ వాయిదా పద్ధతిలో కట్టండి
RK Estates WE SAY WE DO
K. Raghunath
Project Manager
Cell: 94408 42425

వెంకన్న వైభవం

కార్తిక శుద్ధ ఏకాదశి సందర్భంగా జిల్లా అంతటా ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరుడిని కొలిచారు. శనివారం విజయనగరంలోని దిబ్బవీధి కల్యాణ మండపంలో వేంచేసి ఉన్న వేంకటేశ్వరస్వామికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

వనానికి వెళ్దాం.. విందారగిద్దాం

ఎత్తైన కొండలు.. చేతికందేటట్టు మేఘాలు.. కనువిందు చేసే పచ్చదనం నడుమ.. నదిలో సాగిపోయే బోట్లు.. ఇదీ ఉమ్మడి జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో మనసుకు ఆహ్లాదం పంచే వాతావరణం. కార్తికమాసం నేపథ్యంలో వనవిహారాలకు సందర్శకులను ఆహ్వానిస్తున్నాయి.

–న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, తాటిపూడి (గంట్యాడ), వంగర

వైకుంఠగిరి.. ఆహ్లాదసిరి

గంట్యాడ మండలం ఎగువ కొండపర్తి గిరిజన గ్రామం సముద్రమట్టానికి 3360 అడుగుల ఎత్తులో ఉంది. అనంతగిరి ఏజెన్సీకి దగ్గరగా ఉండడంతో వైకుంఠగిరిగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడకు వెళ్లాలంటే అనంతగిరి మండలం కోనిపల్లి నుంచి 18 కిలోమీటర్లు మోటారు బైక్‌పై ప్రయాణించాలి. మధ్యలో ఎన్.ఆర్.పురం జలపాతం ప్రకృతి ప్రేమికులను అబ్బురపరుస్తోంది. విజయనగరం నుంచి 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాటిపూడికి గంటకొక బస్సు ఉంది. ఆటోలు పెద్దసంఖ్యలో అందుబాటులో ఉన్నాయి.

మద్దువలస అందాలు చూడతరమా..!

శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి పర్యాటకులు మద్దువలస జలాశయం అందాలు చూసేందుకు తరలివస్తుంటారు. కొండపై షిర్డీ సాయి మందిరం. కిలోమీటరు దూరంలోని పాండవుల పంచ.. 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంగమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. కార్తికమాసంలో త్రివేణి సంగమం వద్ద స్నానాలు ఆచరిస్తారు. ఈ జలాశయం రాజాం పట్టణానికి సుమారు 22 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రాజాం కాంప్లెక్స్ నుంచి కొప్పర, రుషింగి, వంగర, బంగారువలస బస్సులు ఎక్కి మద్దువలస జలాశయం సమీపంలో దిగొచ్చు. ఆటోలు అందుబాటులో ఉంటాయి.

అడవికి వెళ్లిన అనుభూతి

నెల్లిమర్ల మండలం సారిపల్లిలో 150 ఎకరాల్లో నగరవనం ఆకట్టుకుంటోంది. ఇందులో పది ఎకరాలు ఆహ్లాదంగా మార్చారు. పిల్లలను ఆకట్టుకునేలా వివిధ రకాల జంతువుల బొమ్మలు ప్రదర్శన పెట్టారు. విశ్రాంతి గదులు, యోగా మందిరం, వ్యాయామ శాల, పిల్లల పార్కులు అందుబాటులో ఉన్నాయి. సుమారు 500 మీటర్ల మేర ట్రెక్కింగ్‌కు అవకాశం ఉందని రేంజ్ అధికారి బి.రామ్ నరేష్ చెబుతున్నారు. ప్రవేశానికి పెద్దలకు రూ.20, పిల్లలకు రూ.10 రుసుము పెట్టారు. శుభకార్యాలు, పార్టీలు, ప్రీ వెడ్డింగ్ షూట్‌లకు అవకాశం కల్పిస్తారు. విజయనగరం నుంచి రవాణా సౌకర్యం అందుబాటులో ఉంది.

తాటిపూడి.. మన్యం అందాలకు ముఖద్వారం

ప్రసిద్ధి చెందిన అరకు, అనంతగిరి, బొర్రా, లంబసింగి, వంజంగి, చింతపల్లి ప్రాంతాలకు తాటిపూడి కొండలు ముఖద్వారంగా ఉన్నాయి. ఇక్కడ బోటు షికారు మరచిపోలేని అనుభూతినిస్తుంది. జలాశయానికి అవతల కొండపై అటవీశాఖ ఆధ్వర్యంలో ఎకో టూరిజం కేంద్రం ఉంది. పది కాటేజీలు అద్దెకు అందుబాటులో ఉన్నాయి. ఆహార పదార్థాలూ అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం బోట్లు తాటిపూడిలోనే తిరుగుతున్నాయి.

హోమ్ స్టేల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పర్యాటకులకు స్నేహపూర్వక వసతిని కల్పించేందుకు హోమ్ స్టే, బెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి తెలిపారు. హోటల్‌లో కాకుండా సొంతింట్లో ఉన్న అనుభూతిని కల్పించి, తక్కువ ఖర్చుతో వసతిని సమకూర్చడం, స్థానికులకు ఉపాధి కల్పించడం దీని ఉద్దేశమన్నారు. హోమ్‌స్టేల ఏర్పాటు కోసం యజమానులు https://nidhi.tourism, https://aptourism.gov.in/trades/login/#firm వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం పర్యాటకశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

కన్నకొడుకే కాలయముడు

కిరాతకంగా తండ్రి హత్య

బాధ్యతగా మోసిన భుజాలే భారమయ్యాయి
పాదాలు కందిపోకుండా పెంచిన ప్రాణంపై
ప్రేమపాశమే రెప్పపాటులో కత్తిదూసింది..
వేలుపట్టి నడిపించిన చేతులు అచేతనమయ్యాయి..
లేవలేని నిస్సహాయతతో ఊపిరి నిట్టూర్చింది..
కుమారుడి రూపంలో కిరాతకం జడలువిప్పింది
జన్మనిచ్చిన గుండె ఘోషిస్తూ కన్నుమూసింది

పోలీసుల అదుపులో నిందితుడు రాము



హత్యకు వినియోగించిన కత్తి

బాడంగి, బొబ్బిలి, న్యూస్‌టుడే: కొడుకే కాలయముడిగా మారి తండ్రిని కడతేర్చాడు. ఈ ఘటన బాడంగి మండలం గొల్లాది గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. తాగిన మైకంలో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు... గ్రామానికి చెందిన మామిడి రాము.. తండ్రి సత్యం(62)ను హతమార్చాడు. పక్షవాతంతో కొన్నాళ్లుగా మంచానికే పరిమితమైన తండ్రి తనకు భారమయ్యాడని భావించాడు. ఎవరూ లేని సమయంలో అతని కత్తితో తల, మొండాన్ని వేరు చేశాడు. తలను ఇనుప బేసిన్‌లో ఉంచి సచివాలయం వెనుక దాచాడు. స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. డీఎస్పీ భవ్యారెడ్డి, సీఐ నారాయణరావు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

సైకోలా మారి.. మృతుడికి భార్య ఆదెమ్మతో పాటు ముగ్గురు కుమారులు. మిగతా ఇద్దరూ విశాఖలో ఉంటున్నారు. తాపీ మేస్త్రీగా పనిచేస్తున్న రాము రోజూ పూటుగా మద్యం తాగి కుటుంబ సభ్యులతో గొడవ పడుతుంటాడు. మత్తులో సైకోలా మారిపోతాడు. తనకు సరైన వైద్యం అందించడం లేదని భార్య గంగ, తల్లిని హింసపెడుతుంటాడు. మనమరాలికి జ్వరం రావడంతో రెండు రోజులుగా ఆదెమ్మ ఆస్పత్రిలో ఉంటున్నారు. కుటుంబ సభ్యులు రాము ప్రవర్తనపై విసిగిపోయారు. ఇంటిపెద్ద ప్రాణాలు తీస్తాడని వారు ఊహించలేకపోయారు.



కీ।।శే।। కలారి సీతారామరాజు గారు
జననం: 15-06-1955
మరణం: 25-10-2025

శ్రద్ధాంజలి

మా అందరికీ ప్రేమానురాగాలు పంచి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా తండ్రిగారు శ్రీ కలారి సీతారామరాజు గారు భౌతికంగా మానుండి దూరమైనందుకు చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారుడు
కలారి ఉదయ్ కుమార్ వర్మ
మరియు కుటుంబ సభ్యులు

దశాహం: తేది. 05-11-2025 బుధవారం
విశాఖపట్నం, ఆనందపురం - పెందుర్తి హైవే, కె.కె.ఆర్. గౌతమ్ స్కూల్ ప్రక్కన గల మా స్వగృహము నందు జరుపబడును.
సెల్: 9908333301, 9440069123

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
EENADU THE WAY CLASSIFIEDS
పదవీ విరమణ
ఈనాడు క్లాసిఫైడ్స్
జన్మదిన శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
అంత్యక్రియలు,
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

మరుపల్లి జడ్పీహెచ్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్

గజపతినగరం, బొండపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా విద్యాశాఖ మంత్రి లోకేశ్ పనిచేస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. మరుపల్లి కస్తూర్బా పాఠశాలలో రూ.43 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులు, జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.15.58 లక్షల విలువైన పీఎంశ్రీ ప్రయోగశాల, బొండపల్లి మండలంలోని కేజీబీవీలో రూ.10 లక్షలతో నిర్మించిన బాలికల వసతి గృహం నూతన భవనాలను శనివారం ఆయన ప్రారంభించారు. అదనపు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, డీఈవో మాణిక్యం నాయుడు, సమగ్రశిక్షా ఏపీసీ రామరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యర్థికి చెక్‌పెట్టారు..

మెదడుకు పదును పెట్టారు.. ఎత్తుకు పైఎత్తు వేశారు.. ప్రత్యర్థిని చిత్తు చేసి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు. శనివారం పార్వతీపురంలోని ఆర్సీఎం పాఠశాల వద్ద జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ చదరంగం పోటీలు ఉత్సాహంగా జరిగాయి. 150 మంది విద్యార్థులు హాజరయ్యారు. అండర్-14, 17 విభాగాల్లో అయిదుగురు చొప్పున 20 మందిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. వీరు ఈనెల 7, 8, 9వ తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన విజయనగరం ఫ్లాట్ నెం-S4, సాయి అమృత రైన్‌బో టవర్స్, నాయుడు కాలనీ, తోటపాలెం, రొంగలి దేముడు (లేటు) గారి కుమారుడు రొంగలి శ్రీనివాసరావు మాకు ఇచ్చిన భోగట్టాపై జారీచేసిన బహిరంగ ప్రకటన.

ఈ దిగువ షెడ్యూల్‌లో తెలిపిన యావత్ ఆస్తులు మా క్లయింట్ తన స్వార్జితపు ద్రవ్యంతో కొనుగోలు చేసి వాటిని అభివృద్ధి పరిచి సదరు ఆస్తుల నుంచి నెలసరి ఆదాయం వచ్చే విధంగా అభివృద్ధి చేసియున్న సదరు ఆస్తులన్నీ మా క్లయింట్‌కు పూర్తిగా చెందవల్సియున్నవి. కాని, తన భార్య అయిన రొంగలి భవాని సదరు ఆస్తులను దురుద్దేశపూర్వకంగా అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నిస్తూ మరియు సదరు ఆస్తులపై వచ్చే నెలసరి ఆదాయానికి సరి అగు లెక్కలు చూపకుండా దుర్వినియోగం చేస్తున్నందున మా క్లయింట్ విజయనగరం నాల్గవ అదనపు జిల్లా కోర్టులో O.S. 64/2025 దావా వేసి సదరు తేలేవరకు షెడ్యూల్ దాఖలా ఆస్తులు విషయమై ఎటువంటి లావాదేవీలు జరపకుండా రొంగలి భవానిపై I.A. 740/2025 నెంబరుతో మధ్యంతర ఉత్తర్వులు పొందియున్నారు. మరియు సదరు ఆస్తులపై రావాల్సిన నెలసరి ఆదాయాన్ని కోర్టువారు నియమించిన అధికారి ద్వారా వసూలు చేయు నిమిత్తం I.A. 791/2025 నెంబరు గల పిటిషన్ కూడా దాఖలు చేసియున్నారు. పై విషయములను మభ్యపరచి సదరు రొంగలి భవాని గారు షెడ్యూలు దాఖల ఆస్తుల విషయమై లావాదేవీలు జరుపుతున్నట్లుగా తెలియవచ్చినది. షెడ్యూల్ దాఖల ఆస్తుల విషయమై ఎవరైనా రొంగలి భవాని గారితో గాని ఆమె అనుమతి పొందిన వారితో గాని ఏమైనా లావాదేవీలు జరిపించినచో వారు వారి సొమ్ము నష్టపోవుటమే కాక నా క్లయింట్ హక్కులకు ఎట్టి భంగం కలగదని యావన్మందికి ఈ పత్రికాముఖ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడం అయినది.

షెడ్యూలు

ఐటం నం.1. ప్లాటు నం.80 కామాక్షినగర్ లేఅవుట్, విజయనగరంలో గల ఎస్.నం.39లో 300 చ.గజాల విస్తీర్ణంతో 7 రెసిడెన్షియల్ ప్లాట్లు గలది. బిల్టప్ ఏరియా 2645 చ.అడుగులు ప్రతి ఒక్కంటికి అనగా గ్రౌండ్, 1వ, 2వ అంతస్తులు మరియు 531 చ.అడుగుల రూఫ్ గల నిర్మాణంతో మార్కెట్ విలువ: రూ.1,48,23,150 అనగా చ.గజం ఒక్కంటికి రూ.10,000/- + స్ట్రక్చర్ ధర రూ.1,18,23,150. హద్దులు: తూర్పు: ప్లాటు నం.81. దక్షిణం: లే అవుట్ రోడ్. పడమర: ప్లాటు నం.79, ఉత్తరం: ప్లాటు నం.52. ప్లాటు కొలతలు: తూర్పు నుంచి పడమర: 45 అడుగులు (13.72 మీటర్లు) ఉత్తరం నుంచి దక్షిణం 60 అడుగులు (18.30 మీటర్లు)

ఐటం నం.2. ప్లాటు నం. 81 కామాక్షినగర్ లేఅవుట్, కణపాక విజయనగరంలో గల సర్వే నం.39లో 300 చ.గజాల విస్తీర్ణంలో 6 రెసిడెన్షియల్ ఫ్లాట్లు గల బిల్టప్ ఏరియా 300 చ.అడుగులు గ్రౌండ్‌లో, 2645 చ.అడుగుల 1వ మరియు 2వ అంతస్తుల్లో నిర్మాణంతో మార్కెట్ విలువ: రూ.83,73,313 అనగా చ.గజం ఒక్కంటికి రూ.10,000/-. + స్ట్రక్చర్ ధర రూ.53,73,313/-. హద్దులు: తూర్పు: ప్లాటు నం.81, దక్షిణం: లే అవుట్ రోడ్. పడమర: ప్లాటు నం.79. ఉత్తరం: ప్లాటు నం.52. ప్లాటు కొలతలు: తూర్పు నుంచి పడమర: 45 అడుగులు (13.72 మీటర్లు) ఉత్తరం నుంచి దక్షిణం: 60 అడుగులు (18.30 మీటర్లు).

ఐటం నం.3. ప్లాటు నం. 184, 184ఎ, కామాక్షినగర్ లేఅవుట్ విజయనగరంలో సర్వే నం.41/1లో 466.66 చ.గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్, 1వ మరియు 2వ అంతస్తులు ప్రతిది 1850 చ.అడుగులు. నిర్మాణంతో మార్కెట్ విలువ: రూ.1,29,36,100 అనగా చ.గజం ఒక్కంటికి రూ.10,000/- + స్ట్రక్చర్ ధర: రూ.82,69,500/-. హద్దులు: తూర్పు: లే అవుట్. దక్షిణం: ప్లాటు నం.221 మరియు 221ఎ ఖాళీ స్థలాలు. పడమర: ప్లాటు నం.183 ఖాళీ స్థలం. ఉత్తరం: లే అవుట్ రోడ్. ప్లాటు కొలతలు: తూర్పు నుంచి పడమర: 70 అడుగులు (21.35 మీటర్లు) ఉత్తరం నుంచి దక్షిణం: 60 అడుగులు (18.30 మీటర్లు).

ఐటం నం.4. విజయనగరం, కణపాక రెవిన్యూ, కామాక్షినగర్ లేఅవుట్, సర్వేనం.4/1, విస్తీర్ణం 1000 చ.గజాలు విజయనగరంలో గ్రౌండ్ ఫ్లోర్, 1వ అంతస్తు, 2వ అంతస్తు, 3 వ మరియు 4 అంతస్తులలో ప్రతిది 6305 చ.అడుగులు స్టిల్ట్ సహా. మార్కెట్ విలువ: రూ.5,75,39,700 అనగా చ.గజానికి రూ.10,000/-. స్ట్రక్చర్ ధర: రూ.4,75,39,700/-. హద్దులు: తూర్పు: మొహమ్మద్ బారి ఇల్లు. దక్షిణం: విజయనగరం నుంచి బొడ్డవరంకు రోడ్డు. పడమర: రుమా బేగం ఖాళీ స్థలం. ఉత్తరం: ఎలగడ శాంతమ్మ ఇల్లు. ప్లాటు కొలతలు: తూర్పు నుంచి పడమర: 100 అడుగులు (30.48 మీటర్లు). ఉత్తరం నుంచి దక్షిణం: 90 అడుగులు (27.43 మీటర్లు).

ఐటం నం.5. కరకవలస గ్రామం, రామవరం పంచాయితీ, గంట్యాడ మండలం, విజయనగరం జిల్లాలో సర్వే నెం.32/6ఎ మరియు ఎ. 0.20 1/2 సెంట్ల విస్తీర్ణం గల మెట్ట భూమిలో నయారా ఎనర్జీ పెట్రోలు బంకు గలదు. మార్కెట్ విలువ రూ.1,14,90,000/- చ.గజానికి రూ.10000/-., స్ట్రక్చర్ ధర రూ.14,90,000/-. హద్దులు: తూర్పు: గేదెల వెంకటరావు మొదలగువారి మామిడి తోట. దక్షిణం: వానపల్లి వెంకటరావు మామిడి తోట. పడమర: గూడబండి విజయ్ ప్రతాప్ మెట్ట భూమి. ఉత్తరం: ఎస్.కోట నుంచి విజయనగరంకు రోడ్డు.

ఐటం నం.6. ఎ) ప్లాటు నం.లు 14. కణపాక, విజయనగరంలో గల కొత్త సర్వే నం. 83/1 పాత సర్వే నం. 67/1 మరియు 67/2లో 629.36 చ.గజాల విస్తీర్ణం. ఖాళీ నివేసిత స్థలం మార్కెట్ విలువ రూ.1,84,08,500/- అనగా చ.గజం ఒక్కంటికి రూ.10000/-. హద్దులు: తూర్పు: ప్రతివాది పేరిట కొన్న ప్లాటు నం.15 . దక్షిణం: మొండి వెంకట శ్రీనివాసరావు ఖాళీ సలం. పడమర: ప్రతివాది పేరిట కొన్న ప్లాటు నం.13. ఉత్తరం: విజయనగరం నుంచి ఎస్.కోటకు పోవు రోడ్డు. ప్లాటు కొలతలు: ఉత్తరం వైపు తూర్పు నుంచి పడమర: 34 3/4 అడుగులు (10.59 మీ.లు) దక్షిణంవైపు తూర్పు నుంచి పడమర: 34 3/4 అడుగులు (10.59 మీ.లు) తూర్పు వైపు ఉత్తరం నుంచి దక్షిణం: 161 అడుగులు (49.10 మీ.లు) . పడమరవైపు ఉత్తరం నుంచి దక్షిణం 165 అడుగులు (50.32 మీలు.)

(బి) ప్లాటు నం.లు. 13 కణపాక, విజయనగరంలో, కొత్త సర్వే నం. 83/1 పాత సర్వే నం.67/1 మరియు 672/2లో 635.52 చ.గజాలు విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ప్రతివాది పేరిట కొన్న ప్లాటు నం.14. దక్షిణం: మొండి వెంకట శ్రీనివాసరావు ఖాళీ స్థలం. పడమర: ప్లాటు నం.12లో ఖాళీ స్థలం. ఉత్తరం: విజయనగరం నుంచి ఎస్.కోట పోవు రోడ్డు. ప్లాటు కొలతలు: ఉత్తరంవైపు తూర్పు నుంచి పడమర: 34 1/4 అడుగులు (10.43 మీ.లు) దక్షిణం వైపు తూర్పు నుంచి పడమర: 34 1/4 అడుగులు (10.43 మీ.లు). తూర్పువైపు ఉత్తరం నుంచి దక్షిణం: 165 అడుగులు (50.32 మీ.లు) పడమరవైపు ఉత్తరం నుంచి దక్షిణం: 169 అడుగులు (51.54 మీ.లు)

(సి) ప్లాటు నం.15 కణపాక, విజయనగరంలో కొత్త సర్వే నం. 83/1, పాత సర్వే నం.67/1 మరియు 67/2, 575.97 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: 40 అడుగులు రోడ్డు. దక్షిణం: ప్లాటు నం.15 దక్షిణ భాగం. పడమర: ప్రతివాది పేరిట కొన్న ప్లాటు నం.14. ఉత్తరం: విజయనగరం నుంచి ఎస్.కోట పోవు రోడ్డు. ప్లాటు కొలతలు: ఉత్తరం వైపు తూర్పు నుంచి పడమర: 29 అడుగులు (8.84 మీ.లు) దక్షిణంవైపు తూర్పు నుంచి పడమర: 36 అడుగులు (10.98 మీలు). తూర్పువైపు ఉత్తరం నుంచి దక్షిణం: 158 అడుగులు (48.19 మీ.లు). పడమర వైపు ఉత్తరం నుంచి దక్షిణం: 161 అడుగులు (49.10 మీ.లు)

ఐటం నం.7. ఎ) పార్వతీపురం మునిసిపాలిటీలోని సుందర నారాయణపురం రెవిన్యూ పరిధిలో గల సర్వే నం. 599/5లో గల ఎ.0.40 సెంట్లు,. 650 చ.అడుగుల స్టిల్ట్, గ్రౌండ్ ఫ్లోర్, 1వ అంతస్తు, 2వ అంతస్తులలో 9531 చ.అడుగుల ప్రతి అంతస్థులో గల నిర్మాణంతో మార్కెట్ విలువ: రూ.9,94,25,040/- చ.గజం ఒక్కొంటికి రూ.26,500/-. స్ట్రక్చర్ ధర: రూ.2,50,34,240/-.హద్దులు: తూర్పు: నడిమింటి లక్ష్మి, బుదరాయవలస చిన్న మొదలగువారి మాగాణి భూములు. దక్షిణం: కోన పాపయ్యమ్మ మాగాణి భూమి. పడమర: బూరాడ గుంప స్వామి మాగాణి భూమి. ఉత్తరం: కోన పాపయ్యమ్మ మరియు బూరాడ గుంప స్వామి అమ్మిన భూమి.

(బి) పార్వతీపురం మునిసిపాలిటి సుందర నారాయణపురం రెవిన్యూ పరిధిలో గల సర్వేనం. 601/10ఎ లో ఎ. 0.09 సెంట్లు మరియు సర్వే నం.601/10 బి2 లో ఎ.0.09 సెంట్లు మొత్తం ఎ.0.18 సెంట్ల భూమి. హద్దులు: తూర్పు: జమ్ము జనార్దన రావు మొదలగువారి మాగాణి భూమి. దక్షిణం: జమ్ము సత్తిబాబు మాగాణి భూమి. పడమర: కొన్న కుసుమ కుమారి మాగాణి భూమి. ఉత్తరం: ఐటం నం.9 (ఎ)లోని భూమి.

ఐటం నం.8. ఎ) పార్వతీపురం మునిసిపాలిటిలోని సుందర నారాయణపురం రెవిన్యూ పరిధిలో గల సర్వే నం.601/10 బి లో ఎ.0.10 సెంట్ల మాగాణి భూమి. మార్కెట్ విలువ: రూ. 22,08,000/- అనగా ఎకరానికి రూ. 46,00,000/-. హద్దులు: తూర్పు: ఎస్.నం.601/11లో భూమి. దక్షిణం: ఎస్.నం.601/9లో భూమి. పడమర: ఎస్.నం.600/9లో భూమి. ఉత్తరం: ఎస్.నం.599/4ఎ మరియు 599/5బిలో భూమి.

బి) సర్వే నం.599/5 ఎ-1లో ఎ.0.13 సెంట్లు, సర్వే నం.599/5 ఎ-2 లో ఎ.0.13 మరియు ఎస్.నం.599/5ఎ 2బి భాగంలో ఎ.0.13 సెంట్లు, సుందర నారాయణపురం రెవెన్యూ పార్వతీపురం మునిసిపాలిటిలో గలది. మార్కెట్ విలువ రూ.17,94,000/- ఎకరానికి రూ.46,00,000/-. హద్దులు: తూర్పు: ఎస్.నం.598లో భూమి. దక్షిణం: 599/5బిలో భూమి. పడమర: 599/4బిలో భూమి. ఉత్తరం: ఎస్.నం.599/3 ఎ, 599/3 బిలో భూమి.

సి.హెచ్. రాంబాబు, బి.రామలక్ష్మి
న్యాయవాదులు,
విజయనగరం. సెల్: 90001 93501

మన ఆలయాలు ఎంత భద్రం!

కాశీబుగ్గ ఘటనతో అధికారుల అప్రమత్తం

ఈనాడు, విజయనగరం

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీవెంకటేశ్వర ఆలయంలో భక్తుల తొక్కిసలాట ఘటనతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆదేశాల మేరకు డీఆర్వో శ్రీనివాసమూర్తి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, జిల్లా దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారులతో మాట్లాడారు. ప్రైవేటు ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు.

● వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు దేవాలయాలు ఎన్ని ఉన్నాయి.. భక్తులు ఎంత మంది ఏ సందర్భాల్లో దర్శించుకుంటారు.. ఆయా దేవాలయాల్లో కల్పించిన భద్రత ఏర్పాట్లు.. సమగ్ర సమాచారం వెంటనే అందజేయాలని ఆదేశించారు.

● కార్తిక మాసంలో వైష్ణవ, శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తే అవకాశం ఉన్నందున అక్కడి తాజా పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు దృష్టిసారించారు. జిల్లా వ్యాప్తంగా చిన్నా, పెద్దా 80 వరకు ఆలయాలున్నాయి. ఇందులో 50 వరకు శివాలయాలున్నాయి.

ఇదీ భక్తుల రద్దీ..

● ఏటా కార్తిక శుద్ధ ఏకాదశి నాడు బొబ్బిలిలోని వేణుగోపాలస్వామి ఆలయానికి పది వేల మంది, పుణ్యగిరికి 5వేల మంది, రాజాంలోని వేంకటేశ్వర ఆలయానికి 27 వేల మంది, సంగంలోని సంగమేశ్వరాలయానికి 5 వేల మంది వస్తుంటారు.

● సంతకవిటి మండలం సిరిపురంలోని ఆలయానికి మహా శివరాత్రికి 3వేల మంది, గుణుపూర్ సీతారామపురంలోని ఆలయానికి శ్రీరామనవమి రోజు 4 వేల మంది, చీపురుపల్లి కనకమహాలక్ష్మి ఆలయానికి ఏటా జరిగే ఉత్సవానికి 3 లక్షల మంది హాజరవుతుంటారు.

నెల్లిమర్ల మండలం రామతీర్థంలో ఏప్రిల్‌లో జరిగే శ్రీరామనవమికి 20 వేల మంది.. ఇదే ఆలయానికి మహాశివరాత్రి నాడు 50 వేల మంది భక్తులు దర్శించుకుంటారు.

● మెరకముడిదాం మండలం కొండలవేరు గ్రామంలోని కంచమ్మతల్లి ఆలయానికి నాగులచవితి నాడు 12 వేల మంది, ఎల్.కోట మండలం తలారిలోని అప్పన్నబాబు పేరంటాలు తీర్థానికి అధిక సంఖ్యలో వస్తుంటారు. బొండపల్లి మండలం పాల్తేరు, కోమరువు గ్రామాల్లో గంగా పేరంటాల తీర్థంలో ఒక్కొచోట పదుల సంఖ్యలో పది వేల మంది చొప్పున భక్తులు సందర్శిస్తారు.

● ఇంతవరకు జిల్లాలో ఏ ఆలయంలోనూ దుర్ఘటనలు జరగలేదు. ప్రత్యేక ఉత్సవ వేళ ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

కాపు/ తెలగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (02 నవంబరు 2025, ఆదివారం) రేపు (03 నవంబరు 2025 సోమవారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు.

ఫోన్/యాప్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేయదలిచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సాప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు.

WANTED FACULTY

BALAJEE POLYTECHNIC

Marupalli, Gajapathinagaram, VZM Dist - 535270.

DESIGNATION	BRANCH	QUALIFICATION
LECTURERS	MECH, EEE, ECE, CIVIL	M.TECH / B.TECH
	CSE (COMPUTERS)	M.TECH / B.TECH / MCA
	MATHS, PHYSICS, CHEMISTRY & ENGLISH	M.SC (RELEVANT STREAM) & M.A
NON-TEACHING	PHYSICAL EDUCATION TEACHER (PET) (Male/Female)	D.P.ED, B.P.ED
	LAB ASSISTANTS (DEEE,DME,DCE,DECE,DCME)	DIPLOMA RELEVANT BRANCH

✤ Please send your resumes to E-mail :- balajee.edu@gmail.com

✤ 2024/25 Appearing candidates are also eligible.

Mobile No's :- 8331865609, 8008083353, 7799772299

విద్యార్థి నాయకులను లాక్కెళ్తున్న పోలీసులు

ఎస్ఎఫ్ఐ ఆందోళన ఉద్రిక్తం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: నగరంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల వద్ద శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకుల ఆందోళన ఉద్రిక్తత నెలకొంది. కళాశాల అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ నాయకులు నిరసన తెలిపారు. నిర్వాహకులు జరుగుతున్న భవనంలో తరగతులు నిర్వహించడాన్ని వ్యతిరేకించారు. కళాశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు పోలీసులు 13 మంది విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేసి, ఒకటోపట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.రాము, వెంకటేష్ మాట్లాడుతూ వేరొక పేరుతో అనుమతి తీసుకుని, కార్పొరేట్ బ్రాండ్ పేరుతో నడుపుతున్నారని, రుసుముల అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. క్యాంపస్ నియామకాల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న వారిని తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చినబాబు పాల్గొన్నారు.

పింఛను కాల్‌సెంటర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాం సుందర్‌రెడ్డి

పింఛన్ల పంపిణీలో విజయనగరం ప్రథమం

విజయనగరం మయూరి కూడలి, కొత్తవలస, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శనివారం వేగవంతం చేసినట్లు కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న పింఛను కాల్‌సెంటర్‌ను ఆయన పరిశీలించారు. మండలాల వారీగా పంపిణీ తీరును పరిశీలించారు. ఉదయం నుంచి సచివాలయాల సిబ్బంది నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారు. ఈ నెల వీటి పంపిణీలో విజయనగరం జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. విజయనగరంలో 2,58,895 మందికి రూ.110.01 కోట్లు పంపిణీ చేసి 94.81 శాతంతో ప్రథమ, మన్యం జిల్లాలో 1,29,853 మందికి రూ.55.37 కోట్లు పంపిణీ చేసి 92.84 శాతంతో 8వ స్థానంలో ఉన్నట్లు డీఆర్డీఏ పీడీలు శ్రీనివాస్, సుధారాణి తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 28.11.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఋణగ్రహీత : మెస్సర్స్ హారిక ఇంజనీర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ కల్లపల్లి సూర్యప్రకాష్, ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, సాయి సుబుధి అపార్ట్‌మెంట్స్, ఐక్కన్నపాలెం, పియమ్ పాలెం, విశాఖపట్నం-530041. ప్రొప్రయిటర్ : శ్రీ కల్లపల్లి సూర్యప్రకాష్, తండ్రి: వెంకట సూకరాజు, ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, సాయి సుబుధి అపార్ట్‌మెంట్స్, ఐక్కన్నపాలెం, పియమ్ పాలెం, విశాఖపట్నం-530041. హామీదారు : శ్రీ యల్లా సుబ్బారావు, తండ్రి: రాధాకృష్ణ, ఫ్లాట్ నెం.45, డోర్ నెం.73-123 దగ్గర, ఫ్లాట్ నెం.401 & 402, 3వ అంతస్తు, మహా లక్ష్మి కృష్ణ రెసిడెన్సీ, సన్‌షైన్ డ్రై క్లీనర్స్ ఎదురుగా, ఐక్కన్నపాలెం గ్రామం, మధురవాడ, విశాఖపట్నం-530041.

బకాయి మొత్తం: తేది. 30.09.2025 నాటికి బకాయి రూ.1,11,33,531.10/- (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల ముప్పై ఒక్క రూపాయల పది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: నెల్లిమర్ల మండలం, విజయనగరం మున్సిపాలిటీ పరిధి, నెల్లిమర్ల ఎస్.ఆర్.ఒ., జరజాపుపేట, సర్వే నెం. 94/28 పార్ట్, తాజ్‌బాబా నగర్ లేఅవుట్ నందు శ్రీ కల్లపల్లి సూర్యప్రకాష్ పేరున గల 111.11 చ॥గ॥ విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 420. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.421, దక్షిణం: లే-అవుట్ రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.419, ఉత్తరం: ఫ్లాట్ నెం.401. (సేల్ డీడ్ నెం.2762/2017 తేది.08.11.2017 ప్రకారం ఆస్తి వివరణ).

రిజర్వు ధర: రూ. 2,15,000/- ధరావత్తు సొమ్ము: రూ. 21,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 2,500/-

ఆస్తి నెం.2: నెల్లిమర్ల మండలం, విజయనగరం మున్సిపాలిటీ పరిధి, నెల్లిమర్ల ఎస్.ఆర్.ఒ., జరజాపుపేట, సర్వే నెం. 96/2 పార్టు, తాజ్‌బాబా నగర్ లేఅవుట్ నందు శ్రీ కల్లపల్లి సూర్యప్రకాష్ పేరున గల 62.22 చ॥గ॥ విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 599. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.600, దక్షిణం: లేఅవుటు రోడ్డు, పడమర: లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం.598. (సేల్ డీడ్ నెం.2762/2017 తేది.08.11.2017 ప్రకారం ఆస్తి వివరణ).

రిజర్వు ధర: రూ. 1,20,000/- ధరావత్తు సొమ్ము: రూ. 12,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,500/-

ఆస్తి నెం.3: నెల్లిమర్ల మండలం, విజయనగరం మున్సిపాలిటీ పరిధి, నెల్లిమర్ల ఎస్.ఆర్.ఒ., జరజాపుపేట, సర్వే నెం. 96/18 పార్ట్, తాజ్‌బాబా నగర్ లేఅవుట్ నందు శ్రీ కల్లపల్లి సూర్యప్రకాష్ పేరున గల 111.11 చ॥గ॥ విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 563. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.562, దక్షిణం: ఫ్లాట్ నెం.566, పడమర: ఫ్లాట్ నెం.564, ఉత్తరం: లేఅవుటు రోడ్డు. (సేల్ డీడ్ నెం.2763/2017 తేది.08.11.2017 ప్రకారం ఆస్తి వివరణ).

రిజర్వు ధర: రూ. 2,15,000/- ధరావత్తు సొమ్ము: రూ. 21,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 2,500/-

ఆస్తి నెం.4: నెల్లిమర్ల మండలం, విజయనగరం మున్సిపాలిటీ పరిధి, నెల్లిమర్ల ఎస్.ఆర్.ఒ., జరజాపుపేట, సర్వే నెం. 96/19 పార్ట్, తాజ్‌బాబా నగర్ లేఅవుట్ నందు శ్రీ కల్లపల్లి సూర్యప్రకాష్ పేరున గల 66.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 564. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.563, దక్షిణం: ఫ్లాట్ నెం.565, పడమర: లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు. (సేల్ డీడ్ నెం.2763/2017 తేది.08.11.2017 ప్రకారం ఆస్తి వివరణ).

రిజర్వు ధర: రూ. 1,28,000/- ధరావత్తు సొమ్ము: రూ. 12,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,500/-

ఆస్తి నెం.5: నెల్లిమర్ల మండలం, విజయనగరం మున్సిపాలిటీ పరిధి, నెల్లిమర్ల ఎస్.ఆర్.ఒ., జరజాపుపేట, సర్వే నెం. 96/19 పార్ట్, తాజ్‌బాబా నగర్ లేఅవుట్ నందు శ్రీ కల్లపల్లి సూర్యప్రకాష్ పేరున గల 102.22 చ॥గ॥ విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 565. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.566, దక్షిణం: లే-అవుట్‌రోడ్డు, పడమర: లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం.564. (సేల్ డీడ్ నెం.2763/2017 తేది.08.11.2017 ప్రకారం ఆస్తి వివరణ).

రిజర్వు ధర: రూ. 1,96,000/- ధరావత్తు సొమ్ము: రూ. 19,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 2,000/-

ఆస్తి నెం.6: నెల్లిమర్ల మండలం, విజయనగరం మున్సిపాలిటీ పరిధి, నెల్లిమర్ల ఎస్.ఆర్.ఒ., జరజాపుపేట, సర్వే నెంబ. 96/20 పార్ట్, తాజ్‌బాబా నగర్ లేఅవుట్ నందు శ్రీ కల్లపల్లి సూర్యప్రకాష్ పేరున గల 111.11 చ॥గ॥ విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 566. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.567, దక్షిణం: లే-అవుట్ రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.565, ఉత్తరం: ఫ్లాట్ నెం.563. (సేల్ డీడ్ నెం.2763/2017 తేది.08.11.2017 ప్రకారం ఆస్తి వివరణ).

రిజర్వు ధర: రూ. 2,15,000/- ధరావత్తు సొమ్ము: రూ. 21,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 2,500/-

ఆస్తి నెం.7: నెల్లిమర్ల మండలం, విజయనగరం మున్సిపాలిటీ పరిధి, నెల్లిమర్ల ఎస్.ఆర్.ఒ., జరజాపుపేట, సర్వే నెం. 96/21, 96/22 పార్ట్, తాజ్‌బాబా నగర్ లేఅవుట్ నందు శ్రీ కల్లపల్లి సూర్యప్రకాష్ పేరున గల 193.11 చ॥గ॥ విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 581. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.582, దక్షిణం: లే-అవుట్ రోడ్డు, పడమర: లేఅవుటు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం.580. (సేల్ డీడ్ నెం.2763/2017 తేది.08.11.2017 ప్రకారం ఆస్తి వివరణ)

రిజర్వు ధర: రూ. 3,70,000/- ధరావత్తు సొమ్ము: రూ. 37,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3,700/-

ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 29-10-2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చీపురుపల్లి స్టేషన్‌కు..

అమృత్ భారత్ వెలుగులు

నిర్మించిన పాదచారుల వంతెన

చీపురుపల్లి, న్యూస్‌టుడే: అమృత్ భారత్ పథకం పనులతో చీపురుపల్లి రైల్వేస్టేషన్‌కు నూతన శోభ సంతరించుకుంది. చీపురుపల్లి, రాజాం, పాలకొండ నియోజకవర్గాలతో పాటు చుట్టు పక్కల మండలాల ప్రజలు ఈ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. దశాబ్దాల కాలంగా స్టేషన్ అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎట్టకేలకు అమృత్ భారత్ పథకంలో భాగంగా ప్రధాని మోదీ సార్వత్రిక ఎన్నికల ముందు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మొదట్లో పనులు నత్తనడకన సాగినా.. ప్రస్తుతం చురుగ్గా జరుగుతున్నాయి. తుది దశకు చేరుకున్నాయి.

● స్టేషన్‌లో 1, 2, 3 ప్లాట్‌ఫారాలను విస్తరించి పొడిగించి షెడ్లు ఏర్పాటు చేసి, గచ్చులు వేశారు. స్టేషన్‌కు వచ్చే రైళ్ల బోగీల నంబర్లు ముందుగా తెలిసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. స్టేషన్‌లో పాదచారుల వంతెన పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ప్లాట్‌ఫారాలపై పాత గచ్చులు తొలగించి, కొత్తగా నిర్మించారు. కొద్ది నెలల కిందట నిలిచిపోయిన నూతన భవన నిర్మాణ పనులు పునః ప్రారంభమయ్యాయి.

16 మంది కార్యదర్శులకు ప్రొబెషన్ ఖరారు

విజయనగరం అర్బన్: జిల్లాలో 16 మంది గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులకు ప్రొబెషన్ ఇచ్చారు. 2014-20 మధ్య ఉద్యోగంలో చేరారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి ఉత్తర్వులొచ్చినట్లు డీపీవో మల్లికార్జునరావు తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయినటువంటి వంజరాపు ప్రసన్న కుమార్ తండ్రి లేటు వంజరాపు సత్యన్నారాయణ, నీలమ్మకాలనీ, 3వ లైను, పాలకొండ, మన్యం జిల్లా వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం, నా క్లయింట్ తల్లిదండ్రులైన వంజరాపు సత్యనారాయణ, బెవర సుగుణాంబకు గర్భవాసమున 3గురు పిల్లలు కలిగి మొదటి సంతానము నెల్లి జ్యోతిర్మయి భర్త లేటు తవిటినాయుడు, ఈమెకు ఇదివరకే నా క్లయింట్ తల్లిదండ్రులు వీలునామా ద్వారా కొంత ఆస్తిని దఖలు పరిచినారు. తదనంతరం నా క్లయింట్ రెండవ సంతానముగాను, వంజరాపు శ్రీకాంత్ మూడవ సంతానము అను వారులు ఇంతవరకు మిగిలియున్న స్థిరాస్తుల విషయములలో ఎటువంటి పంపకములు జరుపుకొనలేదు. కావున నా క్లయింట్ తమ్ముడైన వంజరాపు శ్రీకాంత్ కొన్ని స్థిరాస్తులను నా క్లయింట్‌నకు తెలియకుండా అమ్మకము జరిపియున్నారని తెలియవచ్చినది. అటువంటి అమ్మకాలు చట్టరీత్యా చెల్లనేరవనియు మరియు క్రింది తెలియపరిచిన స్థిరాస్తులుపై ఏ విధమైన క్రయ విక్రయాలుగానీ, మార్పులు చేర్పులు గానీ, మరియు ఎట్టి లావాదేవీలు ఎవరైన జరిపినచో అట్టి వ్యవహారములు చట్టరీత్యా చెల్లనేరవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. కావున ఎవరైనా నా క్లయింటుకు తెలియకుండా నా క్లయింట్ తమ్ముడుతో జరిపిన ఆస్తి వ్యవహారములకు నా క్లయింటుకు ఎటువంటి సంబంధము లేదు. అట్టి వారిపై న్యాయపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు గైకొనబడునని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ఈ ఆస్తులకు సంబంధించిన పత్రాలు నా క్లయింట్ తమ్ముని దగ్గర ఉన్న కారణముగా ఆస్తులు కలిగివున్న ప్రదేశాలు మాత్రమే తెలియజేయడమైనది.

ఆస్తుల వివరములు :

1. పాలకొండలో గల నీలమ్మ కాలనీలో ఇల్లు, మురళీమోహన్ నగర్‌లో ఇంటిస్థలం మరియు నాగవంశపు వీధిలో గల కృష్ణసాయి డిగ్రీ కళాశాలలో గల 10 శాతము వాటా. 2. విశాఖపట్నంలోగల కొమ్మాదిలో గల ఇంటి ప్లాట్ 3. శ్రీకాకుళం నందు పెద్దపాడులోగల ఇంటిస్థలం.

4.వీరఘట్టం మండలంలోగల వాటపాగు గ్రామ పరిధిలో పంటపొలాలు మరియు నీలానగరములోగల పాత ఇల్లు మరియు పంట భూములు, తెట్టంగిలో గల పంట భూములు.

5. రాజాంలో గల అంతకపల్లిలో గల 8 ఇంటిస్థలాలు. (8 ప్లాట్సు).

P.S.Gandhi, Advocate

1-4-56, Adivaram Peta, BALAGA, Srikakulam Cell: 9848063543

రోడ్డు ప్రమాదంలో ఇంటిపెద్ద మృతి

గోవిందరావు (పాతచిత్రం)

భోగాపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన భోగాపురం మండలంలోని అప్పన్నపేట వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. దానాలపేటకు చెందిన డి.గోవిందరావు(34) ద్విచక్రవాహనంపై ముంజేరు నుంచి భోగాపురం వైపు వస్తుండగా వ్యాను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గోవిందరావు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. భార్య కొండమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.పాపారావు తెలిపారు.

ఉపాధ్యాయుడి ఇంట్లో భారీ చోరీ

12 తులాల బంగారు ఆభరణాల అపహరణ

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని వెలమవారివీధి సన్‌రే అపార్టుమెంట్ మూడో అంతస్తులోని ఉపాధ్యాయుడు బెవర రామకృష్ణ ఇంట్లో భారీ చోరీ జరిగింది. బీరువాలోని 12 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. ఎస్సై రమేష్ వివరాల ప్రకారం.. అనంతపురంలో చదువుతున్న కుమార్తె జాహ్నవి వద్దకు రెండ్రోజుల కిందట రామకృష్ణ వెళ్లారు. భార్య రాధ శుక్రవారం స్వగ్రామం సీతానగరం మండలం బగ్గందొరవలస వెళ్లారు. శనివారం సాయంత్రం ఇంటికొచ్చి చూసేసరికి తలుపులు, బీరువా తెరిచి ఉన్నాయి. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో డీఎస్పీ భవ్యారెడ్డి, ఎస్సై రమేష్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. అపార్టుమెంటులోని సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఆభరణాలు చోరీకి గురైన బీరువాలోని లాకరులో రూ.7.80 లక్షలు భద్రంగా ఉంది. బీరువాలో 15 తులాల ఆభరణాల్లో 12 తులాలు కనిపించడం లేదని, మిగిలినవి ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. రామకృష్ణ ఫ్లాటు కొనుగోలు చేసిన సమయంలో బంగారం కుదవ పెట్టి బ్యాంకులో రుణం తీసుకున్నారు. ఇటీవల వ్యక్తిగత రుణం వాడుకుని ఆభరణాలను విడిపించారు. ఇది తెలిసిన వ్యక్తులే ఇలా చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

రాంబాబు (పాత చిత్రం)

గుర్ల, న్యూస్‌టుడే: పెళ్లి కావడంలేదనే మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గుర్ల మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గుజ్జంగివలస గ్రామానికి చెందిన బద్రి రాంబాబు (30) వెల్డింగ్ పనులు చేస్తూ.. తల్లి అప్పయ్యమ్మతో కలిసి నివసిస్తున్నాడు. మద్యానికి బానిసయ్యాడు. ఎవరూ పెళ్లి చేసుకునేందుకు అమ్మాయిని ఇవ్వడంలేదనే కారణంతోనే మనస్తాపానికి గురయ్యాడు. గతనెల 30న తల్లి అప్పయ్యమ్మ జరజాపుపేటలోని తన కుమార్తె ఇంటికి వెళ్లగా.. అదే రోజు ఇంట్లో పంకాకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం అప్పయ్యమ్మకు పింఛను ఇచ్చేందుకు సచివాలయ సిబ్బంది వచ్చారు. దుర్వాసన రావడం తలుపు తీసి చూసేసరికి ఉరివేసుకొని ఉన్నాడు. తల్లి ఫిర్యాదు మేరకు హెచ్‌సీ త్రినాథరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	125	220	230

EENADU Classifieds

AGRI BUSINESS

ప్రముఖ కంపెనీ యొక్క శ్రీగంధం ఎర్రచందనం మహాగని టేకు, కొబ్బరి, జామ, సీతాఫలం లభించును. 2 సం॥ సర్వీస్ & రిప్లేస్‌మెంట్. Ph: 8185037777.

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

పెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లోగాని, మీ పొలంలోగాని వేయబడును. అన్ని రకాల మొక్కలు 3Years Warrantyతో వేయబడును. C: 8074323184.

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

EDUCATION

HOME TUITIONS

8th క్లాస్ స్టూడెంట్‌కు అన్ని Subjects క్లాసు చెప్పుటకు విజయనగరం ఉడా కాలనీ నందు హోమ్ ట్యూటర్ (M/F) కావలెను. C: 7207307421.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

Invest once our running Business, Get a steady monthly income from your investment. 5L-5Cr. ✆ 7794982606

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

FINANCIAL SERVICES

SB లోన్స్‌లో Govt.Rtd ఎంప్లాయిస్‌కి 2 రో॥ పర్సనల్ లోన్స్. కొత్త వ్యాపారానికి ముద్ర లోన్స్, హౌసింగ్, మార్టిగేజ్ లోన్స్. ✆ 7780172539, 7207410495

HEALTH & CARE

RHEUMATOLOGY

విశాఖ డాక్టర్స్ ప్లాజా రుమటాలజి క్లినిక్ డా॥ మావిడి సునీల్ కుమార్ M.D (AIIMS), D.M Rheumatologist & Immunologist

● కీళ్ల వాతం ● దీర్ఘకాలిక జాయింట్ నొప్పి/ వాపులు ● స్పాండిలైటిస్ ● సోరియాటిక్ ఆర్థరైటిస్ ● వాస్కులైటిస్ ● మయోసైటిస్ కండరాల బలహీనత ● గౌట్ ఆర్థరైటిస్ ● స్క్లెరోడెర్మా ● చిన్నపిల్లల ఆర్థరైటిస్

ప్రతినెలా ఒకటో బుధవారం మరియు మూడో బుధవారం (ఉ॥ 10.00 నుండి మ॥ 3 గంటల వరకు)

కోట జంక్షన్, మువ్వగోపాల నర్సింగ్ హోమ్ ఎదురుగా గుమ్చీ రోడ్, విజయనగరం

9246667726, 6304421420

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్

Dr.Nirmala Vangapandu M.D(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician

మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు

R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM

FOR APPOINTMENT : 63054 71147

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

వైజాగ్ సిటీ పరిధిలో (గూగుల్ డేటా సెంటర్) గజం 15000/- హైవే రోడ్డు ప్రక్కన గ॥ 7 వేలు, ఇండిపెండెంట్ ఇల్లు 40L ✆ 7661973283, 8374482518

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

FLAT FOR SALE

2&3 BHK New Flats at PM Palem 2nd Bus Stop E&S/F @ 43L & N/F @ 62L. 1050 Sft E/F @ 4800/- Sft. 1st Bus Stop. ✆ 9494324204

3BHK Flat for sale G2, 1st floor E/F, 1380sft, Bhagyalakshmi enclave easy buy showroom backside, Ring Rd. VZM. ✆9182650432.

Tallavalasa near Tirumala School, Close to Highway 950sft North & South Facing New Flats for Sale. ✆ 7569397533.

HOUSE FOR SALE

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. Ph: 9989831259

House Sale, Rent 2BHK N/F VUDA Approved 222 Sy Site Sale, 267 Sy N/F & 267 S/F VT Agraharam VZM. Ph: 8897096792

LAND FOR SALE

Bhogapuram mandal, gum city road, Ravi valasa-2 adj sites of 32 & 31cents each. ✆ 9849124749

66 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. జాతీయ రహదారి సమీపంలో ఆరికతోట గ్రామం, విజయనగరం జిల్లా. సంప్రదించండి: 7799229993.

PLOT FOR SALE

అయ్యన్నపేటలో 200 గ॥ పంచాయతీ సైట్ & భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గరలో 191 గ॥ VUDA అప్రూవ్డ్ సైట్అమ్మకం. 9396867788, 8978073335

విజయనగరం-ఐనాడ జం॥ 5th బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 200 గ॥ E/F హౌస్‌సైట్ ఫర్‌సేల్. ✆ 9462555999.

విజయనగరం ప్రదీప్‌నగర్‌లో మరియు వసంత్ విహార్ వుడా అప్రూవ్డ్ లే-అవుట్‌లో స్థలాలు అమ్మకమునకు కలవు. సంప్ర: 9440139666, 9440305444.

Bheemili. Excellent Seaview for Resorts/ Guest House (600 Sq.Yds./ 1200 Sq.Yds.) connected to upcoming Bhogapuram Int. Airport & Google Data Centre Price 39,000/- Sq.Yd. Ph.: 8074507091, 8886012727.

Sun Shine City. Opp. Korukonda Sainik School, Phase-2. 4 plots of 200 sq.yds each- Vizianagaram- 98491 24749

Opp. NH; Bhoomatha: Prasanth Vihar Lyt (VUDA Appr) : Plot-183 Sq.Yds.; 40ft. Rd - Dev: 8309148445 (M&WAp)

SITE FOR SALE

Running A+ Car wash Business on highway opposite Cricket Stadium with Site Madhurawada Visakhapatnam ✆95816 58074

PLOT FOR SALE

233 sq yards. Vuda Approved Plot. at Phool Bagh Road Near Maruthi Jnanamandiram Vizianagaram.

97010 84143 99895 47573

హైవే ప్లాట్ అమ్మకానికి 94 చదరపు గజాలు / 846 చదరపు అడుగులు. కోష్ట గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా. NH-16 వైజాగ్ – శ్రీకాకుళం హైవే పక్కన. Call: 9993097999

VZM టౌన్ జమ్ము శ్రీవెంకటేశ్వర గార్డెన్ ఉడా లే-అవుట్ (KVR) 30x65 W/F 217 చ.గ. స్థలం గజం: 14,500/- అమ్మకానికి కలదు. ✆ 9441306168.

COMMERCIAL SPACE FOR SALE

1350 Sft. Commercial 3rd&4th Flr Space 100Ft Rd, P.M.Palem, Vizag, 2nd Bus Stop, SBI Bank, Suit for Offices,Clinics. 9121088807

WANTED

Wanted 200- 400 Sq.Y. Site development based Ayyanapeta, Kamakshi Nagar, Vizianagaram & Visakhapatnam ✆ 9052451919.

LEASE/ SALE

విజయనగరంలో PWD మార్కెట్లో మొదటి అంతస్తులో గల 2BHK ఇల్లు అమ్మకానికి కలదు. ఏరియా 1078 Sq.ft కార్నర్ హౌస్. Ph: 8500783836

TO LET

COMMERCIAL

2500 Sq.Ft. Commercial Space for Office & Bank, Very Good Environment, near PWI Market, Upper Tank Bund Road, Vizianagaram. Ph: 9493888222.

JOBS

Wanted marketing executives degree, MBA marketing 2years experience in hospital field Chetan Gastro&Liver Centre VZM 9441430888, 08922-22872.

వైజాగ్, VZM, శ్రీకాకుళం జిల్లాల్లో Govt సంస్థలో రెవెన్యూ, రైల్వే, స్కూల్స్, హాస్పిటల్స్, ఇరిగేషన్, GVMCలలో కాంట్రాక్ట్/ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో రికార్డ్&జూ॥అసిస్టెంట్స్, సూపర్‌వైజర్స్, బుకింగ్ క్లర్క్స్, కంప్యూటర్ & డేటాఎంట్రీ ఆపరేటర్స్, కమర్షియల్ క్లర్క్స్, అటెండర్స్, MNO, FNO, స్టాఫ్‌నర్స్, ల్యాబ్‌టెక్నీషియన్స్, ANM, GNM. 10th, ఇంటర్, ఏదీ డిగ్రీ, బీటెక్, P.G.వారు Age:18to42 జీ:19to55K ఇంటర్వ్యూ: 3, 4,5 10to5PM ✆ 7036613444.

Mining Foreman or Supervisor with 10 Years Experience Required. Email: nriwellbeing@gmail.com ✆ 7036636670.

కావలెను

సెక్యూరిటీ గార్డ్స్ : 50 No's (నెల్లూరు ప్రముఖ హాస్పిటల్ లో పనిచేయుటకు) జీతం:14,000+ ఉచిత వసతి PF, ESI కలదు (డ్యూటీ 12 గం.)

గౌరి, అయ్యప్ప సొసైటీ, నెల్లూరు. ఫోన్: 95026 86907 8247036280, 7386665282

WANTED

A Reputed Engg. College Requires

+ PHYSICAL DIRECTORS (M/F)
+ MBA-MARKETING & HR
+ JR. ACCOUNTANT
+ DTP OPERATORS
+ TECHNICIANS
+ BUS DRIVER
+ BUS MECHANIC & SUPERVISOR
+ HOSTEL WARDEN (M/F)
+ SECURITY OFFICER & SECURITY GUARDS with relevant experience.

SVVS EDUCATIONAL SOCIETY VISAKHAPATNAM

e-mail: svvses2025@gmail.com

Ph: 98858 24167, 96661 40562

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు,పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18వేలు ✆ 92814 52838, 92814 52845.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+ జీతం. ✆ 95025 91122

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 91122, 99490 21122.

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఎక్స్‌పీరియన్స్‌డ్ & ఫ్రెషర్స్ కావలెను, బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ✆ 9731567105, 9731722666.

VZMలో చికెన్ షాపులో అనుభవం కలిగిన కటింగ్ మాస్టర్ & హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 8317641940.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

పైడిభీమవరం పరవాడ అచ్యుతాపురం Hyd ఫార్మా కంపెనీలో 10th, డిగ్రీ, MSc కెమిస్ట్రీ, బిటెక్, డిప్లమో, ITI, MBA (Fin/ HR) సూపర్‌వైజర్స్, స్టోర్, సిస్టమ్ ఆపరేటర్, హెల్పర్స్ 8341177761, 8019647888

ప్రముఖ- Autonagar Plastic కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. 10th pass, I.T.I, Fitter, Ph: 9298800774.

వైజాగ్ ఎక్స్‌ప్రెస్ డైలీ న్యూస్ పేపరుకి మండలాలు వారీగా విలేకరులు కావలెను. ✆ 8500459713, 8897469303.

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

గజపతినగరం శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ అనుభవం కలిగిన యువతి,యువకులు కావలెను. C:7659990665, 9492218996

సెట్/ ఏపీ శాక్స్ సహకారంతో శ్రీకాకుళం కేంద్రంగా యూత్ క్లబ్- బెజ్జిపురం నిర్వహిస్తున్న టార్గెట్ ఇంటర్ వెన్షన్ (కోర్ కాంపోజిట్) ప్రాజెక్టులో ప్రాజెక్టు మేనేజరుగా పనిచేయుటకు ఎం.ఏ సోషల్ వర్క్/ సోషియాలజీ/ సైకాలజీ విద్యార్హత: కంప్యూటర్ నాలెడ్జితోపాటు 3సం॥లు (కనీసం) సంబంధిత ప్రాజెక్టుల్లో అనుభవం కలవారు ఈ నెల 8వ తేదీలోగా దిగువ మెయిల్ ఐడి:ycbtiproject@gmail.com కి గాని మొబైల్ నెం.9346744523కి గాని దరఖాస్తు పంపించవచ్చు. తే 10-11-2025 దిన వైసీటీ ఆఫీసులో ఇంటర్వ్యూ

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (Male/ Female, లీడర్స్, LIC, అగ్రిగోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం 25K C: 9281073690.

ICICI, HDFC, Axis, IDFC, Kotak బ్యాంక్‌లో Asst. మేనేజర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్) Age: 30లోపు Q: డిగ్రీ, బీటెక్, MBA ✆ 8179805919.

Solar Companyలో పనిచేయుటకు M/F Accountant కావలెను. Tally Compulsary రావలెను. C: 9492731212, 9494703452.

ఉదయ్ ఆక్వా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్. B.Sc./ M.Sc/ B.F.Sc./ M.F.Sc. (ఫిషరీస్) అర్హత కలిగిన అభ్యర్థులు అవసరం. ఫిషరీస్ ఫీల్డ్ పనిలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. జాబ్ స్థలం: మూలపొలం, శ్రీకాకుళం జిల్లా. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ వివరాలు పంపవచ్చు: info@udayaquaconnects.com

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి జూనియర్ ఇంజినీర్స్ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్) Junior Engineers (Electronics and Instrumentation) అవసరం. అర్హత: B.Tech/ M.Tech Engineers స్థానం: శ్రీకాకుళం, బయోడేటా పంపగలరు: info@udayaquaconnects.com

WANTED

విజయనగరం ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు PHARMACIST కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు.

వెంకటపద్మ హాస్పిటల్ మూడు లాంతర్ల జం॥, VZM ✆ 7995666692

FACULTY/ TEACHERS

Wanted Teachers to teach Maths for the classes VI to IX (Part/FullTime) PEN School, Vizianagaram. ✆ 9701416999, 9515127277.

A Private School is seeking applications from Qual., & Exp., candidates for the positions of Teacher and H.M ✆ 9391446389

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? బుడతనాపల్లి- బీరాజేరు రహదారిలో వంతెనపై గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. - **ప్రయాణికులు** ★ చర్యలు తీసుకుంటాం. - **కృష్ణమూర్తి, పీఆర్ ఏఈ** – గంట్యాడ గ్రామీణం

? రామభద్రపురం ప్రధాన రహదారిపై చిన్నపాటి వర్షానికి నీరు నిలిచిపోతోంది. కాలువలు నిర్మించాలి.- **స్థానికులు** ★ ప్రతిపాదనలు పంపిస్తాం. - **సూరిబాబు, ఈవో** – రామభద్రపురం

? మోకాలుపాడులో సామూహిక మరుగుదొడ్లకు నీటి సదుపాయం లేదు. - **స్థానికులు** ★ నీటి సదుపాయం కల్పిస్తాం.- **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – గంట్యాడ గ్రామీణం

? గుజ్జంగివలస ఎస్సీ కాలనీలో స్విచ్ పనిచేయక వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. - **స్థానికులు** ★ కొత్త స్విచ్ వేస్తాం. - **చంద్రశేఖర్, లైన్‌మెన్** – న్యూస్‌టుడే, గుర్ల

కాలువల శుభ్రం

స్పందనకు వందనం

రాజాం గ్రామీణం: శ్రీకాకుళం- రాజాం రహదారిలో కాలువలు సక్రమంగా లేక పట్టణంలోని ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవహిస్తోంది. దీనిపై గతనెల 29న వార్త ప్రచురితమవడంతో కమిషనర్ శ్రీనివాసరావు స్పందించారు. కాలువలు శుభ్రం చేయించారు.

వ్యర్థాల తొలగింపు

రాజాం పట్టణం: రాజాం పట్టణ పరిధిలోని డోలపేట చెక్‌పోస్టు వద్ద రహదారి పక్కన చెత్త నిల్వలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై గతనెల 30న వార్త ప్రచురితమవడంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ప్రసాద్ స్పందించారు.

మురుగు బాధ తీరింది

గంట్యాడ గ్రామీణం: బుడతనాపల్లి ఉన్నత పాఠశాల రహదారిపై మురుగు పేరుకుపోయింది. రోడ్డుపైకి చేరడంతో తీవ్ర దుర్గంధం వ్యాపించింది. దీనిపై ఇటీవల వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. మురుగు తొలగింపజేశారు.

ముచ్చర్లవలసలో మంచినీటి సరఫరా

రామభద్రపురం, న్యూస్‌టుడే: ముచ్చర్లవలసలో నీరు కలుషితమవడంతో ప్రజలు అతిసారం బారినపడ్డారని 'ఈనాడు'లో వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఢిల్లీశ్వరరావు, ఏఈ పవన్‌కుమార్, సర్పంచి కనిమెరక శంకరరావు ఆధ్వర్యంలో శనివారం రక్షితనీటి ట్యాంకులోని నీరును బయటకు తీసి, క్లోరినేషన్ చేసి ప్రజలకు అందించారు.

రైతుల ఇంటి వద్దకు సేవలు.. గజపతినగరం, న్యూస్‌టుడే: పాడి రైతుల ఇంటి వద్దకు సెమెన్ తీసుకుని వెళ్లి ఆవులు, గేదెలకు కృత్రిమ గర్భధారణ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గజపతినగరం, దత్తిరాజేరు మండలాల్లోని 9 మంది సచివాలయాల సహాయకులకు సెమెన్ తీసుకెళ్లే కంటైనర్లను శనివారం మరుపల్లిలో అందించారు. ఆవులకు సూడి ఇంజెక్షన్ వేయించేందుకు రూ. 40, ఆడ దూడ పుట్టాలంటే రూ.150 చెల్లించాలని, సేవలు వినియోగించుకోవాలన్నారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శనివారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో) ★ టమాటా: 40 ★ వంకాయలు: 50 ★ దొండ: 40 ★ బీర: 48 ★ బెండ: 50 ★ కాకర: 46 ★ చిక్కుడు: 45 ★ ఆనపకాయ (ఒకటి): 25 ★ అరటి (జత): 20 ★ మునగ: 70 ★ ఉల్లి: 30 ★ బంగాళదుంపలు: 30 ★ అల్లం: 55- 80 ★ వెల్లుల్లి: 80 ★ పచ్చిమిర్చి: 60 ★ క్యాబేజీ: 40 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

★ ఎస్‌వీసీ సీతారామా: **మాస్ జాతర** ★ ఎస్‌వీసీ సీతారామా మినీ: **కె-ర్యాంప్** ★ ఎస్‌వీసీ అప్సర: **బాహుబలి ది ఎపిక్**
– న్యూస్‌టుడే, రాజాం

★ బొబ్బిలిలో.. ★ లక్ష్మీ: **బైసన్** ★ వాసవి: **మాస్ జాతర** ★ టీబీఆర్ స్క్రీన్-1: **బాహుబలి ది ఎపిక్** ★ టీబీఆర్ స్క్రీన్-2 : **కె-ర్యాంప్** – న్యూస్‌టుడే, బొబ్బిలి

వాహనాలు రోడ్డెక్కవ్.. చెత్త బిన్లు పనిచేయవ్

న్యూస్‌టుడే- బొబ్బిలి

నిరుపయోగంగా ఆటోలు

బొబ్బిలి పురపాలిక స్వచ్ఛతలో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించినా.. క్షేత్రస్థాయిలో సమస్యలు తప్పడంలేదు. ఇంటింటా చెత్త సేకరణకు వినియోగించే మినీ బిన్లు, వీధుల్లో సేకరించిన వ్యర్థాలను వాహనాలకు అందించే చోట ఉండాల్సిన కాంపాక్టు బిన్ల కొరత వేధిస్తోంది. పుష్ కాట్స్ మరమ్మతులకు గురై పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని 31 వార్డుల్లోనూ పారిశుద్ధ్య సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి.

గత ప్రభుత్వ నిర్వాకంతో సమస్య..

గత ప్రభుత్వ హయాంలో సరఫరా చేసిన విద్యుత్తు ఆటోలు వచ్చిన నాటి నుంచి పనిచేయడం లేదు. నేటికీ వినియోగంలోకి తీసుకురాలేదు. వీటికి ఛార్జింగ్ చేసేందుకు సుమారు రూ.3 లక్షల అంచనా వ్యయంతో షెడ్డు నిర్మించి విద్యుత్తు సౌకర్యం కల్పించారు. ఆటోలు బాగుచేసేందుకు రూ. 5 లక్షలు అవసరమని ప్రతిపాదనలు తయారు చేశారు. కానీ వినియోగంలోకి రాలేదు.

శివారుల్లోనే వ్యర్థాలు..

పురపాలికకు ఇటీవల మినీ బిన్లు సరఫరా చేసినా.. అరకొరగా ఉన్నాయి. ఉన్నవి విరిగిపోతున్నాయి. పుష్‌కాట్స్ చక్రాలు ఊడిపోయి లాగేందుకు పనికిరాకుండా ఉన్నాయి. దీంతో కార్మికులు చెత్తను శివారు ప్రాంతాల్లో వదిలేస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో రహదారులపై చెత్త వేయకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన కాంపాక్టు బిన్లు తుప్పుపట్టి పాడయ్యాయి. వీటిని కొనుగోలు చేసేందుకు 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 10 లక్షలు కేటాయించారు. టెండర్లు పిలిచినా ఇంతవరకు అందజేయలేదు. ఇటీవల పురపాలక సాధారణ నిధులు రూ.5 లక్షలు కేటాయించారు.

పోలీసుస్టేషన్ వద్ద పాడైన కాంపాక్టు బిన్

★ పట్టణ జనాభా: **62 వేలు** ★ వార్డులు: **31** ★ కాంపాక్టు బిన్లు ఉన్నవి: **30**, ★ కావాల్సినవి : **20** ★ పుష్‌కాట్స్ : **60**, ఇంకా అవసరం : **20** ★ మినీబిన్లు: **65**, కావాల్సినవి: **30** ★ పనిచేస్తున్న వాహనాలు: **రెండు ట్రాక్టర్లు, ఒక కంపాక్టర్, టిప్పర్** ★ మరమ్మతులకు గురైనవి: **ఒక కాంపాక్టర్, 10 విద్యుత్తు ఆటోలు, ఒక ట్రాక్టర్**

అత్యవసర టెండర్లు పిలుస్తాం.. పాడైన పారిశుద్ధ్య వాహనాలకు మరమ్మతులు చేసేందుకు కౌన్సిల్ సభ్యుల ఆమోదం తీసుకున్నాం. బాగు చేయిస్తాం. పనులకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం. బిన్ల కొనుగోలుకు నిధులు కేటాయించాం. అత్యవసర టెండర్లు పిలుస్తాం. – ఎల్.రామలక్ష్మి, పుర కమిషనర్, బొబ్బిలి

ప్రతిభ చూపారు.. ప్రశంస పొందారు

బొబ్బిలి పట్టణంలోని శ్వేతాచలపతి ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. "మీకు ఇష్టమైన పండగ" అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు కె.రాగసుధ, టి.ప్రవీణ్, పదో తరగతి విద్యార్థిని బి.నైనికాశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల ప్రిన్సిపల్ ఫ్రాన్సిస్ జార్జి, ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, సమన్వయకర్త సతీష్ విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

9న రైతు సంఘం జిల్లా మహాసభలు.. మెంటాడ: ఎస్.కోటలో ఈ నెల 9న జరగనున్న రైతు సంఘం జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు కోరారు. శనివారం మెంటాడలో గోడప్రతులను ఆవిష్కరించారు. నాయకులు రాములు, జి.లక్ష్మి, జి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు దారి

శ్రీకాకుళం- రాజాం ప్రధాన రహదారిలో పట్టణంలోని చివరి పెట్రోలు బంకు సమీపంలో గోతులు ఏర్పడ్డాయి. దీంతో వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. సమీపం వరకు రహదారుల విస్తరణ పనులు జరగడంతో అక్కడి వరకు వేగంగా వస్తున్నారు. ఒక్కసారిగా గోతులు కనిపించడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. సమస్యను ర.భ.శాఖ జేఈ నాగభూషణరావు దృష్టికి తీసుకెళ్లగా.. గోతులు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం

శిథిలావస్థలో వంటగది

బొబ్బిలి మండలంలోని భోజరాజపురం ప్రాథమిక పాఠశాల వంటగది శిథిలావస్థకు చేరింది. చిన్న వర్షానికి పైకప్పు కారిపోవడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇంటివద్ద భోజనం వండి తెచ్చి, విద్యార్థులకు పెడుతున్నారు. పాఠశాల భవనం కూడా శిథిలావస్థకు చేరింది. వరండాలోనే తరగతులు నిర్వహిస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారులకు చెప్పగా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారని ఉపాధ్యాయుడు చెల్లంనాయుడు చెప్పారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

పొలం కాదు.. క్రీడా మైదానమే

ఇటీవల వర్షాలకు చీపురుపల్లి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం దమ్ము పొలంలా తయారైంది. గతంలో తెదేపా హయాంలో మైదానాన్ని ఉపాధిహామీ నిధులతో అభివృద్ధి చేశారు. సరైన నిర్వహణ లేకపోవడంతో వర్షాలు కురిస్తే ప్రాంగణమంతా బురదమయమవుతోంది. సాధన చేసేందుకు వీలు లేకుండాపోతోంది. పాఠశాలలో 700 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రాంగణాన్ని అభివృద్ధి చేసి, వసతులు కల్పించాలని కోరుతున్నారు. సమస్యను ఎంఈవో బూసినాయుడు దృష్టికి తీసుకెళ్లగా.. ఉన్నతాధికారులకు నివేదిస్తున్నామన్నారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి

అల్లుకున్న నిర్లక్ష్యం..!

రాజాం పట్టణం పరిధిలోని సారధి గ్రామానికి వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభానికి పనికిరాని మొక్కలు అల్లుకుని ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఆ దారిలో నిత్యం రాకపోకలు సాగిస్తుంటామని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం విద్యుత్తుశాఖ ఏఈ కుమార్ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

రక్షిత మంచినీటి పథకం ప్రారంభం

బొండపల్లి: మంచినీటి పథకం శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి

గజపతినగరం, బొండపల్లి, న్యూస్‌టుడే: గజపతినగరం, బొండపల్లి మండలాల్లోని పలు అభివృద్ధి పనులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. బొండపల్లిలో జల్‌జీవన్ ఫేజ్-2 ద్వారా 1,154 కుళాయిలను, రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. మరుపల్లి ఉన్నత పాఠశాలలో జాతీయ, రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో రాణిస్తున్న క్రీడాకారులను, పెన్సిల్ ముల్లుపై మంత్రి పేరు చెక్కి బహుమతిగా అందజేసిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఇ.ప్రియమణిని అభినందించారు. పాఠశాల మైదానం చదును చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీసీ రామారావును ఆదేశించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

గొట్నిందలో దివ్యాంగుడికి పింఛను అందిస్తున్న ఎమ్మెల్యే

గరివిడి, న్యూస్‌టుడే: రాజకీయాలు, కులాలకు అతీతంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. శనివారం గరివిడి మండలం బొండపల్లిలో 330 మంది, గొట్నిందలో 195 మంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. నేతలు పి.బలరాం, ఎస్.సురేష్ కుమార్, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన పనులు చేపడతాం

కోతకు గురైన కాలువను పరిశీలిస్తున్న బేబినాయన

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి మండలం బొత్సవానివలసలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్నారు. అనంతరం ఇటీవల వర్షాలకు కోతకు గురైన మల్లినాయుడు చెరువు కాలువ గట్టును పరిశీలించారు. త్వరితగతిన పనులు చేపడతామని, నిధులు ఎంత అవుతాయనే విషయంపై అధికారులతో మాట్లాడారు. నాయకులు రామకృష్ణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ అధ్యక్షుడిగా తహసీల్దారు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ అధ్యక్షునిగా తహసీల్దారు డి.ధర్మరాజు నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం చీపురుపల్లిలో మేనేజింగ్ కమిటీ సభ్యులు బీవీ గోవిందరాజులు, ఇప్పిలి నీలకంఠం, డీఆర్ ప్రసాదరావుతో సమావేశమయ్యారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో రెడ్‌క్రాస్‌లో శాశ్వత సభ్యులుగా నమోదైన వారితో ఈనెల 10న సమావేశమై కమిటీని ఎన్నుకుంటామన్నారు.

నిఘా వ్యవస్థపై అవగాహన

అధ్యాపకుల సూచనలు వింటున్న విద్యార్థులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో శనివారం నిఘా వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.రమేష్‌కుమార్ నిఘా వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో బి.విజయేశ్వరరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇట్లామామిడిపల్లిలో అతిసారం

బాడంగి సీహెచ్‌సీలో బాధితులు

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం ఇట్లామామిడిపల్లిలో అతిసారం వ్యాప్తితో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన గొర్లి మంగ, గంటా అప్పలనరసమ్మ, లెంక నారాయణమ్మ, రాయపల్లి అచ్యుతమ్మ, ఆరికతోట గ్రామానికి చెందిన కె.గౌరిలు రెండురోజుల నుంచి బాడంగి సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు. నిల్వ మాంసం, ఆహారం తినడం వల్ల వ్యాపించినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామని వైద్యులు చెబుతున్నారు. నీటి నమూనాలు ల్యాబ్‌కు పంపామని, నివేదిక వస్తే అసలు విషయం తెలుస్తుందంటున్నారు. ఆరికతోట పీహెచ్‌సీ వైద్యాధికారిణులు అపర్ణ, గాయత్రి ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డీఎస్‌వో సత్యనారాయణ, సిబ్బంది ఇంటింట సర్వే చేశారు. పరిశుభ్రత పనులు చేపట్టారు.

ఇద్దరు అధికారులకు మెమోలు .. గ్రామంలో శనివారం డీపీవో మల్లికార్జునరావు పర్యటించారు. వ్యర్థాలు పేరుకుపోవడంతో పాటు ఇళ్ల ముందు పశువులు కట్టడం వల్ల దోమలు ఎక్కువగా ఉండటం గమనించి పంచాయతీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవోపీఆర్డీ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి నదియకు మెమోలు జారీ చేశారని ఎంపీడీవో రత్నం తెలిపారు.

కర్షకులను ఆదుకోవాలి

చీపురుపల్లి: మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని చీపురుపల్లి మండల వైకాపా నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు డిమాండు చేశారు. చీపురుపల్లిలో శనివారం మాట్లాడారు. ఎక్కడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు దోచుకుంటున్నారన్నారు.

వృద్ధురాలికి గాయాలు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పురపాలిక పరిధిలోని కొత్తవలస కూడలి వద్ద శనివారం ద్విచక్రవాహనం ఢీకొని శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలం గెడ్డకంచరాం గ్రామానికి చెందిన 73 ఏళ్ల వృద్ధురాలు పి.సత్తెమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. కొత్తవలసలోని తన కుమార్తె ఇంటికి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా.. ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్సై వై.రవికిరణ్ తెలిపారు. ఈమె ప్రస్తుతం రాజాంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

క్యాబేజీ రైతుకు తీవ్ర నష్టం

బాడంగి: మొంథా తుపాను రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. బాడంగి మండలం గజరాయునివలసలో సుమారు రెండు ఎకరాల్లో నలుగురు రైతులు క్యాబేజీ పంట సాగు చేశారు. అంతా పాడైందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మదుపు డబ్బులు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని రైతు వర్రి నారాయణరావు అన్నారు.

రాజ్యాంగ దినోత్సవ పోటీలు

రాజాం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నియోజకవర్గం స్థాయి పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీల్లో ముగ్గురు విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రేగిడి ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.శృతి (9వ తరగతి), అంబాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.శ్వేత (10వ తరగతి), ఉంగరాడ మెట్ట ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ విద్యార్థి వి.వెంకటేష్ (9వ తరగతి) విజేతలుగా నిలిచినట్లు ఎంఈవో పి.ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

బొండపల్లి, న్యూస్‌టుడే: గొట్లాం గ్రామ సమీపంలోని కొనేటి చెరువు వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై యు.మహేష్ తెలిపారు. 45-50 ఏళ్ల మధ్య వయసు ఉంటుందన్నారు. నలుపు ప్యాంటు, నీలం రంగు చొక్కాతో ఉన్నాడన్నారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

తెర్లాం: సత్యసాయి జయంతి పురస్కరించుకొని డి.గదబవలసలో శనివారం 100 మంది పేదలకు నిత్యావసరాలు అందజేశారు. ★ **మెంటాడ:** లోతుగెడ్డ పంచాయతీ కొండపర్తి బాడవకు చెందిన గిరిజన మహిళ కె.కొండమ్మ కుటుంబానికి ఎస్సై కె.సీతారాం నిత్యావసరాలు అందజేశారు.

ఊరూరా ఏకాదశి పూజలు

సంతకవిటి: తాలాడ శివాలయంలో పూజలు

కార్తికమాసం ఏకాదశి సందర్భంగా శనివారం ఊరూరా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ, వేంకటేశ్వర ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. భారీగా తరలివచ్చి పూజలు చేశారు. స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు.– న్యూస్‌టుడే, బృందం

బొబ్బిలి: గొర్లెసీతారాంపురం వేంకటేశ్వర ఆలయంలో..

వంగర: కొనంగిపాడులో కోలాటం నడుమ రామకల్పవృక్షం ఊరేగింపు

విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల కేజీబీవీని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షుడు సుంకరి రమణమూర్తి శనివారం సందర్శించారు. ప్రమాదంలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్యం గురించి ఆరా తీశారు. జనసేన నేతలు సంతోష్, కూర్మారావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థి నాయకుల ఎన్నిక

ఓట్లు వేయడానికి వరుసలో ఉన్న విద్యార్థులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం పిరిడి ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థి నాయకుల ఎన్నికలు నిర్వహించారు. 6 నుంచి పదోతరగతి వరకు 196 మంది ఓట్లు వినియోగించుకున్నారు. ఆరుగురు బరిలో ఉండగా.. చప్ప దుర్గాప్రసాద్ 26 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. పోలింగ్, లెక్కింపు అంతా సాధారణ ఎన్నికలను తలపించేలా నిర్వహించారు. ఉపాధ్యాయులు మధుసూదనరావు, శంకరరావు, జాషువాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటిన గురుకుల క్రీడాకారులు

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: కె.కొత్తవలస గురుకుల పాఠశాల విద్యార్థులు 11 మంది రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సీతారాం తెలిపారు. కబడ్డీ, ఖోఖో, పరుగు తదితర విభాగాల్లో రాష్ట్రస్థాయిలో పాల్గొంటారన్నారు. ఇటీవల గంట్యాడలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో గడసాం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు విభాగాల్లో 14 మంది సత్తాచాటినట్లు పీఈటీ శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులను శనివారం అభినందించారు.

రాకపోకలకు అంతరాయం

బొబ్బిలి- తెర్లాం రహదారిపై కారాడ వద్ద ఆగిపోయిన లారీలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం పారాది కాజ్‌వే పైనుంచి నీరు రావడంతో రామభద్రపురం- రాయగడ మధ్య భారీ వాహనాలను అధికారులు ఇటీవల నిలుపుదల చేశారు. వారం రోజులుగా లారీలను రామభద్రపురం నుంచి తెర్లాం మీదుగా మళ్లిస్తున్నారు. ఆయా రహదారుల్లో భారీ గోతులు ఏర్పడ్డాయి. శనివారం కారాడ వద్ద లారీ గుంతలో ఆగిపోయింది. దీంతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. వంతరాం, రాజాం, శ్రీకాకుళం, తెర్లాం నుంచి ఆర్టీసీ బస్సులను తెర్లాం నుంచి రామభద్రపురం మీదుగా బొబ్బిలి మళ్లించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి మండలం కొండలక్ష్మీపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆర్.శేఖర్, జి.అనంత్ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం బాబూరావు తెలిపారు. ఈనెల 8 నుంచి విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. సర్పంచి పి.కామేశ్వరావు, ఎస్‌ఎంసీ ఛైర్మన్ కె.రామారావు, పీడీ శ్రీకాంత్ అభినందించారు.

డివిజన్‌స్థాయి క్రీడలు

బొబ్బిలి: బొబ్బిలి గురుకుల పాఠశాలలో శనివారం డివిజన్ స్థాయి క్రీడాపోటీలు జరిగాయి. 200 మంది క్రీడాకారులు హాజరయ్యారు. 100, 200 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, హైజంప్ పోటీలు జరిగాయి. జిల్లా జట్లను ఎంపిక చేశారు. పీడీ వెంకటనాయుడు, ఎంఈవో వాసు పాల్గొన్నారు.

భవనం పూర్తయ్యేదెన్నడో..?

బొండపల్లి మండలం దేవుపల్లి రెల్లిపేట కాలనీ వద్ద వైకాపా హయాంలో నాడు-నేడులో భాగంగా రూ.10 లక్షలతో అంగన్‌వాడీ కేంద్ర భవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బిల్లులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారుడు పనులు సగంలో వదిలేశారు. భవనం లేక ఇరుకు అద్దె గదిలో కేంద్రం నిర్వహిస్తున్నామని, పిల్లలు ఇబ్బంది పడుతున్నారని కార్యకర్తలు వాపోతున్నారు. ఇప్పటికైనా నిర్మాణం పూర్తి చేయించాలని కోరుతున్నారు. విషయం ఎంపీడీవో గిరిబాల వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. – న్యూస్‌టుడే, బొండపల్లి

తీగల రాపిడితోనే ప్రమాదం

విద్యుత్తు తీగలు పరిశీలిస్తున్న అధికారులు

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల కేజీబీవీని శనివారం ట్రాన్స్‌కో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ స్వప్న పరిశీలించారు. విద్యుత్తు సరఫరా తీరును తనిఖీ చేశారు. విద్యుత్తు వ్యవస్థను చూసుకునేందుకు ఒక లైన్‌మెన్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పంకా కెపాసిటర్ వద్ద ఉన్న కప్పుతో విద్యుత్తు తీగల రాపిడి కారణంగా ప్రమాదం జరిగినట్లు గుర్తించారని, పాత వైరింగ్ మార్చుకోవాలని, మూడో ఫేజ్‌లో ఉండేలా చూసుకోవాలని నివేదించనున్నట్లు సమాచారం. ట్రాన్స్‌కో ఏఈ నారన్నాయుడు, ప్రిన్సిపల్ జానకి ఉన్నారు.

విజయనగరంలోనే కొనసాగించాలి

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ మండలాన్ని విజయనగరం జిల్లాలోనే కొనసాగించాలంటూ గ్రామస్థులు, యువకులు కోరారు. ఈ మేరకు శనివారం రాత్రి మెంటాడలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. గతంలో పార్వతీపురం మన్యంలో కలుపుతామనడంతో పోరాటాలు చేసి, విజయనగరంలో కొనసాగేలా చేశామన్నారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రస్తావన తెస్తున్నారన్నారు. నాయకులు ఆర్.రామారావు, ఎంపీపీ సన్యాసినాయుడు, కొల్లా భరత్, పి.విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

గంట్యాడ మండలం లక్కిడాం కూడలి మీదుగా భీమసింగి వెళ్లే ప్రధాన రహదారి చంద్రంపేట కూడలిలో గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే మార్గంలో ఏమాత్రం ఆదమరిచినా అంతే సంగతని స్థానికులు భయపడుతున్నారు. ఏడాదిగా గోతులు కనిపిస్తున్నా.. చిన్నపాటి కొమ్మలు పెట్టి వదిలేస్తున్నారంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం ఎంపీడీవో రమణమూర్తి వద్ద ప్రస్తావించగా.. ఆ శాఖాధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

వైభవంగా గౌరమ్మ నిమజ్జనం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని కళ్లెంపూడిలో గౌరీదేవి నిమజ్జన వేడుకలు శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. నెల రోజుల పాటు అమ్మవారికి విశేష పూజలు చేశారు. మంగళ వాయిద్యాలు, నృత్యాలు, బాణసంచాతో ఊరేగింపు చేపట్టారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు.

గౌరీదేవిని ఊరేగిస్తున్న గ్రామస్థులు

ప్రగతి.. ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో స్వీయ నమ్మకం, నాయకత్వ లక్షణాలు, సంభాషణ నైపుణ్యాలు పెంపొందించేందుకు శనివారం నగరంలో నారాయణ సీబీఎస్‌ఈ పాఠశాలలో నిర్వహించిన స్టూడెంట్ లెడ్ కాన్ఫడెన్స్ వేదికగా నిలిచింది. విద్యార్థులు తమ విద్యాప్రగతిని ప్రాజెక్టుల రూపంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఎదుట ప్రదర్శించారు.

ప్రాజెక్టు గురించి వివరిస్తున్న విద్యార్థి

చిత్రాలు అద్భుతం.. బహుమతులు సొంతం

విజయనగరం మహారాణిపేట విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో 8, 9, 10వ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబర్చి బహుమతులు సొంతం చేసుకున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎస్.జితశ్రీ (ఏడోతరగతి), వి.హిమవర్ష కార్తిక(ఏడో తరగతి), బి.గీతశ్రీ (పదో తరగతి)లకు ప్రిన్సిపల్ రాణి విమల, ఉపాధ్యాయినులు పి.యశోద, ఎం.గుణసుందరి బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు.

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

దాహం తీర్చుకో

సీసాలతో తెచ్చుకో..

బడుల్లో మూలకు చేరిన ఆర్వో ప్లాంట్లు

విజయనగరం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే

కళ్లముందే ఆర్వోప్లాంట్లు ఉన్నా.. నీరు తాగలేకున్నారు విద్యార్థులు. గత వైకాపా ప్రభుత్వం హయాంలో విజయనగరం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు కింద ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు మూలకు చేరడంతో ఈ దుస్థితి ఏర్పడింది. పాడైనవి బాగు చేసేందుకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. దీంతో తాగునీటికి అవస్థలు పడుతున్నారు.

స్పందించరూ.. బాగు చేయరు

కంటోన్మెంట్ ఉన్నత పాఠశాలలో 400 మంది వరకు విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ ఆర్వో ప్లాంటు కొంతకాలంగా పనిచేయడం లేదు. మొదట్లో యాప్, టెక్నీషియన్స్ ద్వారా మరమ్మతులు చేసేవారు. ప్రస్తుతం ఎవరూ స్పందించడం లేదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. దీని బాగుకు రూ.30 వేలు వ్యయం అవుతుందన్నారు. ● ఎరుకల పేట, జొన్నగుడ్డిలోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ నగర పాలక సంస్థ కుళాయి ఉండడంతో దాంతో నెట్టుకొస్తున్నారు. ఎంపీపీఎస్ కణపాక, మహారాణిపేట, ఆనందగజపతి, సిటీ బాలుర ఉర్దూ, హిందూ ఎలిమెంటరీ, కాట వీధి, కంచర్లవారి, కొత్తమజ్జిపేట, ఎంజేబీ, ఎంపీపీఎస్ హరిజన, సరస్వతి, ఎంపీఎల్ పీఎస్ఆర్‌కే, బీటీఆర్, నెయ్యలపేట, ఎంపీపీఎస్ గుంకలాం, ఇందిరానగర్, ఎంపీపీఎస్ జమ్ము, పూల్‌బాగ్, ద్వారపూడి, రామజోగిపేట, ప్రదీప్‌నగర్, ప్రశాంత్‌నగర్, సుంకరిపేట, చెల్లూరు, రాకోడులో ప్లాంట్లు పాడయ్యాయి. ఇలా నియోజకవర్గంలో 122 పాఠశాలకు గానూ 52 చోట్ల పని చేయడం లేదు.

బోరు నీరే దిక్కు..

బడుల్లో ప్లాంటు పాడవడంతో ఇంటి నుంచే సీసాల ద్వారా తెచ్చుకుంటున్నారు. నగర పాలక సంస్థ కుళాయిల నీరు, మధ్యాహ్న భోజన నిర్వాహకుల ద్వారా తెప్పించుకుంటున్నారు. కొన్నిచోట్ల బోరు నీరే దిక్కవుతోంది. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో కలుషిత నీరు సరఫరా అయ్యే అవకాశం ఉంది. దీనివల్ల అస్వస్థతకు గురయ్యే ప్రమాదముంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో ఆర్వో ప్లాంటు ఉందా.. లేదా? తాగునీటి కోసం ఏ పద్ధతులు అవలంబిస్తున్నారు? తదితరాలపై వివరాలు సేకరిస్తున్నారు.

పాడైనవి గుర్తిస్తున్నాం.. నియోజకవర్గ పరిధిలో పనిచేయని వాటి వివరాలు సేకరిస్తున్నాం. 52 పాడైనట్లు గుర్తించాం. ప్లాంట్లు ఏర్పాటు చేసినప్పుడు టెక్నీషియన్స్ నంబర్లు ఇచ్చారు. కొంతమంది స్పందిస్తున్నారు.

– లలితకుమారి, ఎంఈవో

తెరపై ఈనాడు

★ ఎన్సీఎస్: **బాహుబలి** ★ శ్రీకృష్ణ: **బాహుబలి** ★ ఆదిత్య: **కర్మణ్యే వాధికారస్తే** ★ లీలామహల్: **బైసన్** ★ రంజనీ స్క్రీన్-1: **బాహుబలి** ★ శివరంజనీ స్క్రీన్-2: **మాస్ జాతర** ★ హిమగిరి: **మాస్ జాతర** ★ సప్తగిరి: **కె-ర్యాంప్.**

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

? కలెక్టర్ ఆఫీసు ఎదురు సంజీవయ్యనగర్‌లో విద్యుత్తు దీపం వెలగడం లేదు. ? బొడ్డువారి కూడలి నుంచి బుచ్చెన్న కోనేరు కూడలి వరకు పలుచోట్ల దీపాలు మొరాయిస్తున్నాయి. - **స్థానికులు** ★ దీపాలు వెలిగేలా చూస్తాం. - **రత్నాకర్, డీఈఈ** –విజయనగరం పట్టణం

? పినవేమలికి వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం - **స్థానికులు** ★ వెలిగేలా చర్యలు తీసుకుంటాం - **శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ, విజయనగరం**

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

వేగ నియంత్రిక.. రాత్రిపూటా కనిపించేలా

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరంలోని వేగని యంత్రికలకు తెలుపు, పసుపు రంగులు అద్దుతున్నారు. వాహనదారుల భద్రతపరంగా ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు నగర పాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు. రామారాయుడు రోడ్డు, శాంతినగర్, ఎన్‌సీఎస్ సినిమా హాలు రోడ్.. ఇలా నగరంలో 30 చోట్ల ఈ తరహా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాత్రివేళ బీటీ స్పీడ్ బ్రేకర్లను గుర్తించక ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించి మార్పు చేశామని పేర్కొన్నారు.

రామారాయుడు దారిలో నియంత్రికకు రంగులు

17 నుంచి కుష్ఠు వ్యాధిగ్రస్థుల గుర్తింపు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సమాజం నుంచి కుష్ఠు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 17 నుంచి 30 వరకు వ్యాధిగ్రస్థుల గుర్తింపునకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం తన చాంబర్లో నిర్వహించిన ఈ వ్యాధి నిర్మూలన సమన్వయ కమిటీ సమావేశంలో సంబంధిత గోడ, కరప్రతులను ఆవిష్కరించారు. ప్రజలు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించి, అనుమానితులకు చికిత్స అందించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిటీ సభ్యులు డీఎంహెచ్‌వో డా.కె.జీవనరాణి, కుష్ఠు నివారణ అధికారిణి కె.రాణి, జడ్పీ సీఈవో సత్యనారాయణ, సమాచార పౌరసంబంధాలు, ఐసీడీఎస్, మెప్మా, విద్య, వైద్యశాఖల అధికారులు పాల్గొన్నారు.

గోడ కరప్రతులను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

ఒరిగిన స్తంభాలు.. గాల్లో ప్రాణాలు

నగరంలోని పలుచోట్ల విద్యుత్తు స్తంభాలు పక్కకు ఒరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. ఇటీవల నాయుడు కాలనీ నాలుగోవీధిలో ఓ స్తంభం ఒరిగి గాలులకు మూడు స్తంభాలు నేలకొరిగాయి. ఆ సమయంలో అటు ఎవరూ వెళ్లకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవిస్తున్నా చర్యలు శూన్యం. స్థానిక కేవీఎల్‌పురం ప్రధాన దారిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీనిపై విద్యుత్తు శాఖ ఈఈ పి.త్రినాథరావును వివరణ కోరగా.. ఆయా ప్రాంతాల్లో పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

మాదక ద్రవ్యాలతో అనర్థాలపై అవగాహన

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల వినియోగం.. వాటి వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు తెలుసుకోవాలని ఔషధ నియంత్రణ ఇన్‌స్పెక్టర్ ఆర్. లలిత సూచించారు. శనివారం విజయనగరం రెడ్‌క్రాస్ భవనంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్య ఆవశ్యకత, నాయకత్వ లక్షణాలు, నానో మెడిసిన్, ఆన్‌లైన్ డ్రగ్ వ్యాపారం తదితర అంశాలపై ఆమె వివరించారు. ఇందులో సంస్థ ప్రతినిధులు చందక మన్మథరావు, ఐ-బ్యాంక్ టెక్నీషియన్ ఎ.రమణ, మహారాజ ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఔషధ నియంత్రణ ఇన్‌స్పెక్టర్ లలిత

సందడిగా జనజాతీయ గౌరవ దివస్

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జన జాతీయ గౌరవ దివస్ శనివారం విజయనగరం మహారాణి పేట గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈనెల 15 వరకు ఉత్సవాలు నిర్వహిస్తామని గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. శాఖాధికారులు ఉమా లక్ష్మీ, అప్పలరాజు దొర పాల్గొన్నారు.

పట్టణంలో గిరిజన సాంప్రదాయ వస్త్రాలతో ర్యాలీ

జామి: ప్రత్యేక అలంకరణలో స్వామివారు

కంటోన్మెంట్: కార్తిక దీపాలు వెలిగిస్తూ..

డెంకాడ మండలం చింతలవలసలో..

విజయనగరంలో..

శ్రీనివాసుడి విగ్రహం వద్ద పూజలు..

ఏకాదశి పర్వదినం.. భక్తి పారవశ్యం

కార్తిక మాసం తొలి ఏకాదశి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాలు శనివారం కిక్కిరిశాయి. భక్తులు వేకువ జామునే నదులు, గెడ్డలు, చెరువుల వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు. వేంకటేశ్వరుని దర్శించుకుని అభిషేకాలు, విశేష పూజలు చేశారు.

– న్యూస్‌టుడే, ఎల్.కోట, ఎస్.కోట, కంటోన్మెంట్, జామి, నెలిమర్ల, డెంకాడ

ఎస్.కోటలో లక్ష తులసి పూజ చేస్తున్న అర్చకులు

వేడి టీ పడి బాలుడికి గాయాలు

విజయనగరం నేరవార్తా విభాగం: వేడి టీ పడి పది నెలల బాలుడికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం కుమ్మరివీధి సమీపంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు గ్లాసులో టీ తెచ్చి బల్ల మీద పెట్టారు. బాలుడు ఆడుకుంటూ ఆ గ్లాస్ వద్దకు వెళ్లడంతో అది మీద పడటంతో శరీరం కాలిపోయింది. వెంటనే సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

పాఠశాలలో బాలికకు అస్వస్థత

నేరవార్తా విభాగం: నగరంలో బుచ్చెన్నకోనేరు సమీపంలోని ప్రైవేటు పాఠశాలలో అయిదో తరగతి చదువుతున్న బాలిక శనివారం అస్వస్థతకు గురైంది. పాఠశాల యాజమాన్యం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకుని బాలికను సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు రాలేదని సీఐ టి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రామధనస్సు ఆకృతిలో నేడు కార్తిక దీపోత్సవం

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: రామనారాయణంలో ఆదివారం సాయంత్రం రామధనస్సు ఆకృతిలో కార్తిక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తలు నారాయణం శ్రీనివాస్, నీరజావల్లి తెలిపారు. శనివారం ఆలయంలో భక్తులతో కలిసి గోడప్రతులు ఆవిష్కరించారు. ప్రతి ఏడాది శ్రీరామ, పార్వతీపరమేశ్వరులు, కార్తిక దామోదర స్వామి నామస్మరణతో వేలాది మంది భక్తుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఆలయ అధికారులు

చిమ్మచీకట్లు.. వెళ్లాలంటే ఇక్కట్లు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణంలోని జగనన్న కాలనీలో వీధి దీపాలు నిరంతరాయంగా వెలుగుతున్నాయంటూ శనివారం సాయంత్రం ఈపీడీసీఎల్ సిబ్బంది తొలగించారు. దీంతో కాలనీలో చీకట్లు అలముకున్నాయి. ఇక్కడ 300 వరకు దీపాలు అమర్చగా, ఆన్, ఆఫ్, నియంత్రణ కోసం స్విచ్‌లు, మీటర్లు ఏర్పాటు చేయలేదు. సుమారు 100 వరకు దీపాలు రాత్రిపగలూ వెలుగుతూనే ఉన్నాయి. ఇటీవల ఇది గమనించిన ఆ శాఖ ఏఈ వెంకటరావు వెంటనే మీటర్లు, స్విచ్చులు వేయాలని సిబ్బందిని ఆదేశించారు. వారు పంచాయతీ ఈవో, ఈవోపీఆర్డీకి సమాచారం ఇచ్చినా స్పందన లేకపోవడంతో తొలగించారు. పాములు, విష కీటకాలు తిరుగుతున్నాయని, చరవాణి వెలుగుల్లో రాకపోకలు సాగిస్తున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈపీడీసీఎల్ ఏడీ వెంకటరావు, ఈవో అనురాధ మాట్లాడుతూ పంచాయతీకి కొన్ని రోజుల క్రితం మీటర్లు ఇచ్చామని, అమర్చిన తర్వాత స్విచ్‌లు వేసి కనెక్షన్లు ఇస్తామని, దీపాలు వెలిగేలా చర్యలు చేపడతామన్నారు.

వీధుల్లో దీపాల్లేక అంధకారం

రైలు నుంచి జారిపడి యువకుడికి గాయాలు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస-కంటకాపల్లి రైల్వే లైన్ మధ్య అడ్డూరువానిపాలెం సమీపంలో హౌరా- చెన్నై ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి జారిపడి యువకుడికి గాయాలైన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారంతో చేరుకుని, క్షతగాత్రుడిని విశాఖ కేజీహెచ్‌కు తరలించామని 108 వాహన టెక్నీషియన్ భాస్కరరావు తెలిపారు. ఆధార్‌కార్డు ద్వారా పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన ఎం.అర్జున్‌గా గుర్తించామన్నారు.

విద్యుత్తు అంతరాయం నేడు

లక్కవరపుకోట: నిర్వహణ పనుల నిమిత్తం మల్లివీడు 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఆదివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఇంజినీరింగు అధికారి జి.వెంకటసత్యం తెలిపారు. గంగుబూడి కూడలి, మల్లివీడు, కొత్త గంగుబూడి, కొత్తవలస మండలం ఉత్తరాపల్లి, చిన్నిపాలెం, గాంధీనగర్, అప్పన్నపాలెం, నిమ్మలపాలెం కూడలికి మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉండదన్నారు.

చిట్టిబాబుకు సత్కారం

నెల్లిమర్ల: ఐక్యరాజ్యసమితిలో ఈనెల 3 నుంచి జరగనున్న రెండో ప్రపంచ సామాజిక అభివృద్ధి సదస్సుకు హాజరవనున్న పి.ట్టిబాబును శనివారం ఘనంగా సత్కరించారు. జైభీమ్‌రావు భారత పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, నాయకులు రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

'టెట్'ను మినహాయించండి

విజయనగరం విద్యావిభాగం: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని ఫ్యాప్టో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేసింది. విద్యాహక్కు చట్టంలో మార్పు తెచ్చేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని, సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరుతూ శనివారం ఫ్యాప్టో నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడికి వినతిపత్రాలు అందజేశారు.

మౌనిక, సుస్మితకు అభినందన

కంటోన్మెంట్: హైదరాబాద్ హరిహరా కళాభవన్‌లో జరిగిన జాతీయ ఇంద్రజాల ప్రదర్శనలో విజయనగరానికి చెందిన మ్యాజిక్ సిస్టర్స్ మౌనిక, సుస్మితలను ప్రఖ్యాత ఇంద్రజాలకుడు జాదూగర్ సికిందర్ అభినందించారు. ఇప్పటి వరకు వారిచ్చిన ప్రదర్శనలు, పొందిన అవార్డులు, సత్కారాలు ఆయనకు తెలియజేశారు.

నిత్యావసరాల పంపిణీ

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: తుపాను బాధిత మత్స్యకారులకు కోనాడలో శనివారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే లోకం మాధవి నిత్యావసరాలు అందజేశారు. ★ భోగాపురంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అందజేశారు. మండలాధ్యక్షుడు కె.సత్యనారాయణ, నాయకులు అప్పలరామిరెడ్డి, ఎల్లాజీ పాల్గొన్నారు.

పేదల పెన్నిధి.. ఎన్టీఆర్ భరోసా



జామి: అట్టాడలో పింఛను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్

విజయనగరం గ్రామీణం, జామి, కొత్తవలస, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పేదల పెన్నిధిగా నిలుస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. జామి మండలం అట్టాడలో పింఛన్లు పంపిణీ చేశారు. మండలాధ్యక్షుడు పి.స్వామినాయుడు, డీఆర్‌డీఏ పీడీ పి.శ్రీనివాస్, ఎంపీడీవో ఎన్.అప్పలనాయుడు ఉన్నారు. కొత్తవలసలో ఎమ్మెల్యే లలితకుమారి అందజేశారు. రాష్ట్ర దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ పి.వి.రత్నాజీ, పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్ పోతునాయుడు ఉన్నారు. నెల్లిమర్లలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు, నాయకులు ఎస్. రవిశేఖర్, కె.ఆనంద్‌కుమార్ అందజేశారు. విజయనగరం మండలంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, కమిషనరు పి.నల్లనయ్య, తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ యశస్వి, ఏఎంసీ అధ్యక్షుడు నర్సింగరావు, ఐవీవీ రాజు, గంటా రవి, కోదండరామ్, పోలినాయుడు, 49వ డివిజన్ కంటోన్మెంట్‌లో కలెక్టరు ఎస్.రాంసుందర్‌రెడ్డి పింఛను అందజేశారు.

కల్లుగీత కార్మికుడికి పింఛను ఇస్తున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తదితరులు

మహాసభల విజయవంతానికి పిలుపు

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతోందని, ఆర్థిక వ్యవస్థ కుంగిపోతోందని సీపీఎం (ఎంఎల్) లిబరేషన్ విజయనగరం అధ్యక్షుడు శంకరరావు అన్నారు. శనివారం విజయనగరంలో సమావేశంలో మాట్లాడారు. డిసెంబరు 6, 7 తేదీల్లో కడపలో జరగనున్న 9వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన కరప్రతులను ఆవిష్కరించారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

జామి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తోన్న రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే లలితకుమారి పేర్కొన్నారు. పీఎం ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ స్కీంలో భాగంగా రామయ్యపాలేనికి చెందిన ఎన్.ఎర్నిబాబుకు రూ.1.05 లక్షల రాయితీతో మంజూరైన ఆటోను ప్రారంభించారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి

డెంకాడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. శనివారం డెంకాడ మండలం ఆర్.ముంగినాపల్లిలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. గునుపూరుపేట యాతపేటలో తాగునీటి పథకం, ఇంటింటి కుళాయిలు, అదనపు భవనం, ఆర్ఎస్‌కే, వెల్నెస్ కేంద్రాలు, వ్యవసాయ డ్రోన్‌ను ప్రారంభించారు. ఎంపీపీ బి.వాసుదేవరావు, ఎంపీడీవో భవాని, తహసీల్దారు రాజారావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈ వైకుంఠరావు, పంచాయతీరాజ్ డీఈ మోహన్, సర్పంచి పి.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

గునుపూరుపేటలో రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగమాధవి

శ్రీరాముల త్యాగఫలం ఆంధ్ర రాష్ట్రం

లక్కవరపుకోట, వేపాడ, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించడంలో పొట్టి శ్రీరాముల త్యాగ నిరతిని విద్యార్థులు తెలుసుకోవాలని ఉపాధ్యాయులు అన్నారు. కిత్తన్నపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. శ్రీరాములు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. హెచ్ఎం సీహెచ్ రామసన్యాసిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వేపాడలో ఎంపీడీవో సీహెచ్.సూర్యనారాయణ, పరిపాలనాధికారి మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వేపాడలో నివాళులర్పిస్తున్న ఎంపీడీవో సూర్యనారాయణ

ప్రజాప్రయోజన ప్రాజెక్టులు చేయాలి

జి.ఎస్.ఎన్.రాజును సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం ప్రతినిధులు

డెంకాడ, న్యూస్‌టుడే: యువ పరిశోధకులు సృజనాత్మక ఆలోచనలతో మానవాళికి ఉపయోగపడే ప్రాజెక్టులను తయారు చేయాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.ఎస్.ఎన్.రాజు పిలుపునిచ్చారు. జొన్నాడలోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్ అడ్వాన్స్‌మెంట్ సదస్సు ముగింపులో శనివారం పాల్గొన్నారు. ఆయనను కళాశాల యాజమాన్యం సత్కరించింది. సంస్థ కార్యదర్శి కె.శివరామకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ టి.హరిబాబు, డాక్టర్ వి.అంజిరెడ్డి, ప్లేస్‌మెంట్ డీన్ ప్రకాష్‌బాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని అడ్డుకుంటున్న వైకాపా

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నియోజకవర్గ సంక్షేమాన్ని వైకాపా నాయకులు అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే నాగమాధవి ఆరోపించారు. శనివారం అలుగోలులో మన ప్రజలతో మన ఎమ్మెల్యే కార్యక్రమంలో మాట్లాడారు. రామతీర్థం గిరిప్రదక్షిణ రహదారికి జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు తీర్మానం చేయకపోవడంతో పనులు ఆగిపోయాయని, పూసపాటిరేగలో అభివృద్ధి పక్కనెట్టి, శ్మశాన వాటికకు రూ.60 లక్షలు ఖర్చు చేయడం సరికాదన్నారు. సీహెచ్ వెంకటరమణ, పి.గోవిందరావు, కె.గోవింద తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ఎల్.కోట ఆదర్శ పాఠశాలలో నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ఎం.జయశ్రీ (ఆదర్శ, కొత్తవలస), వి.మనోజ్ (ఉన్నత, గంగుబూడి), కె.హేమలత (కేజీబీవీ, జామి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని నిర్వాహకులు తెలిపారు. వీరు జిల్లా స్థాయిలో పాల్గొంటారన్నారు. పర్యవేక్షకులుగా ఎంఈవోలు కూర్మారావు, శ్రీనివాసరావు, బాల భాస్కరరావు ఉన్నారు.

ప్రకటన

ది హానరబుల్ కోర్ట్ ఆఫ్ ది అడిషినల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు - విజయనగరం

I.A. No. 34/2021, O.S. 105/2021

Between

గేడి అప్పన్న ...ప్లైన్‌టిఫ్/Plaintiff

And

గోవింద్ నాగరాజేష్ ...Defendant

పైన తెల్పిన నెంబర్లు గల దావా, డిఫెండెంట్ అయిన గోవింద్ నాగరాజేష్ యొక్క సదరు స్థిరాస్తి అయిన శ్లాబ్డ్ ఇల్లు ఫ్లాట్ నెం. 501 పసుపతి అవిష్కార్ అపార్ట్‌మెంట్, S.V.N. నగర్, విజయనగరం టౌను ఏరియాలో ఉన్న స్థిరాస్తికి, మా క్లయింట్ గారికి యివ్వవలసిన రుణం (బాకీలు) నిమిత్తం, పై ఆశామీ అయిన గోవింద్ నాగరాజేష్‌పై కోర్టులో దావా వేసి ఉన్నాము. కేసు పెండింగ్‌లో ఉన్నది. సదరు ఈ ఇంటిని ఎవరైన, ఎప్పుడైన, కొనుగోలు చేసిన, క్రయం పర్చుకున్న ఆ వ్యక్తిపై దావా వేసి కోర్టు ద్వారా తగు చర్యలు తీసుకుంటామని యిందు మూలముగా బహిరంగ ప్రకటన చేయడమైనది.

ఇట్లు
A. కలీమ్
అడ్వకేట్, ఆబాద్ వీధి,
విజయనగరం-2, సెల్: 9440616293

(c) eenadu

నేడు తెప్పోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీనివాసుడు హంస వాహనంపై ఉన్న తెప్పపై స్థానిక నృసింహసాగర్(పుష్కరిణి)లో జల విహారం చేసేందుకు ఆలయాధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 2న రాత్రి 8 గంటలకు ఈ వేడుక నేత్రపర్వంగా జరగనుంది. ఉత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

విఫలమైనా విశ్రమించొద్దు

మహిళలు తక్కువని అనుకోవద్దు
నరసాపురం డీఎస్పీ శ్రీవేద

ఈనాడు డిజిటల్, భీమవరం, న్యూస్‌టుడే, నరసాపురం

లక్ష్యాన్ని ఛేదించటానికి తపనతో పాటు సాధన అవసరం. ఈ క్రమంలో కొన్నిసార్లు విఫలమైనా విశ్రమించొద్దు. ముఖ్యంగా మహిళలు తమను తాము తక్కువ చేసుకోవద్దు. ఒకతల్లిగా భావిభారత పౌరులను తీర్చిదిద్దుతున్నాం... సమాజాన్ని అదే విధంగా చూడాలి' అని చెబుతున్నారు నరసాపురం డీఎస్పీ శ్రీవేద. తల్లిగా... వైద్యురాలిగా... పోలీసు అధికారిగా తమదైన ముద్రవేసిన ఆమె సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని గుజరాత్‌లోని కెవాడియాలో నిర్వహించిన ఏక్తా దివస్ కవాతులో రాష్ట్ర పోలీసు బృందానికి నాయకత్వం వహించారు.

బహుమతిగా భావిస్తున్నా.. జాతీయస్థాయిలో ప్రధాని ముందు ప్రదర్శనలో పాల్గొంటున్న రాష్ట్ర జట్టుకు నేతృత్వ బాధ్యతలను అప్పగించడం ప్రభుత్వం నాకు ఇచ్చిన బహుమతిగా భావిస్తున్నా. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన నా తోటి అధికారులతో కలిసి ఇక్కడ పనిచేయడం భవిష్యత్తు విధి నిర్వహణకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

కుటుంబ నేపథ్యమిది.. మాది శ్రీకాకుళం జిల్లా. నాన్న సూర్యప్రకాశరావు తీర ప్రాంత ఐజీ హోదాలో పదవీ విరమణ చేశారు. అమ్మ సుప్రియరాణి గృహిణి. మేం ముగ్గురం ఆడపిల్లలమే. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో వివిధ రంగాల్లో స్థిరపడ్డాం. పెద్దక్క వ్యాపారవేత్తగా, చిన్నక్క న్యాయవాద వృత్తిలో స్థిరపడ్డారు. భర్త అరవింద్ హైకోర్టులో న్యాయవాది. మాకు ఒక పాప.

గోల్డ్ మెడలిస్ట్.. విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో దంత వైద్య కోర్సు పూర్తిచేశాను. ఔట్ స్టాండింగ్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికై బంగారు పతకం సాధించాను. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీడియాట్రిక్ కంటెస్ట్‌లో మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీ పూర్తయింది. దంత వైద్యురాలిగా ఒక ఏడాది సేవలందించా.

భర్త ప్రోత్సాహం.. ప్రజలకు మరింత దగ్గరగా ఎందుకు సేవ చేయకూడదని నన్ను నేను ప్రశ్నించుకున్నా. గ్రూప్స్‌కు సిద్ధమవుతానని ఇంట్లో చెప్పా. నాన్న స్ఫూర్తితో పోలీసు రంగంలోకి వెళ్తానని చెప్పగా అవసరమైన సూచనలు సలహాలు భర్త అరవింద్ చెప్పారు. వారి ప్రోత్సాహంతో విజయం సాధించా.

తొలి ప్రయత్నంలోనే.. గ్రూపు-1 కోసం ప్రత్యేకంగా కోచింగ్ ఏమీ తీసుకోలేదు. రోజూ క్రమం తప్పకుండా పత్రికలు చదివేదాన్ని. అవసరమైన సమాచారాన్ని సొంతంగా నోట్స్ రాసుకున్నా. మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసునేదాన్ని. ఇంటర్వ్యూకు హాజరయ్యే ముందు హైదరాబాద్‌లో కొంత శిక్షణ తీసుకున్నాను. తొలి ప్రయత్నంలోనే 2022లో డీఎస్పీగా ఎంపికయ్యాను.

ప్రత్యేక శిక్షణతో.. కవాతులో పాల్గొనేందుకు ముందు 23 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా 11 రాష్ట్రాలకు చెందిన 16 కంటింజెంట్లు పాల్గొన్నారు.

రూ.వెయ్యి కోట్ల.. పరిహారం వేడుక

ముంపు మండలాల్లో పండగ వాతావరణం
నిర్వాసితుల మోముల్లో సంతోషం

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

వేలేరుపాడు, వేలేరుపాడు గ్రామీణ, కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితులకు పునరావాస పరిహారం రూ. వెయ్యి కోట్లు జమ చేయడంతో ముంపు మండలాల్లో శనివారం పండగ వాతావరణం నెలకొంది. వేలేరుపాడులో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన చెక్కుల పంపిణీకి వేలాది మంది తరలివచ్చారు. అంతకు ముందు మంత్రి నిమ్మల, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, శిరీషాదేవి, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, జడ్పీ వైస్‌ఛైర్మన్ పద్మశ్రీకు రాష్ట్ర సరిహద్దు గ్రామం మేడేపల్లి వద్ద కూటమి నాయకులు, నిర్వాసితులు ఘన స్వాగతం పలికారు. సభా ప్రాంగణం వరకు ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వేదికపై వేలాది మంది కరతాళ ధ్వనుల మధ్య ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జేసీ అభిషేక్‌గౌడ, జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ, కేఆర్‌పురం ఐటీడీఏ పీవో రాములునాయక్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

టోల్‌ఫ్రీ నంబరులో సంప్రదించండి

41.15 కాంటూరు పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాస కాలనీల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించాం. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే కాలనీలకు తరలిస్తాం. నిర్వాసితుల కోసం టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు చేస్తున్నామని, ఎవరికైనా పరిహారం అందకపోతే ఫోన్ చేయవచ్చు. - వెట్రిసెల్వి, కలెక్టర్

18 ఏళ్ల ఎదురుచూపులకు తెర

అదిగో.. ఇదిగో అనడమే తప్ప 18 ఏళ్లుగా పరిహారం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2025 జనవరిలో వ్యక్తిగత ప్యాకేజీ ఇచ్చారు. ఇప్పుడు 41.15 కాంటూరులో ఉన్న మా ఇంటికి రూ.5.20 లక్షలు వచ్చాయి. - నక్కా సావిత్రి, దామరచర్ల, కుక్కునూరు మండలం

ఆనందంగా ఉంది..

ముంపునకు గురయ్యే గ్రామంలో ఎదుగూబొదుగూ లేని జీవనం సాగిస్తున్నాం. ఈ ఏడాది జనవరిలో వ్యక్తిగత పరిహారం జమ కాగా.. ఇప్పుడు ఇంటికి రూ.4 లక్షలు పడ్డాయి. చాలా ఆనందంగా ఉంది. - గోలి ఇస్మాయిల్, దామరచర్ల

గత ప్రభుత్వం పట్టించుకోలేదు..

గత ప్రభుత్వం నిర్వాసితులను కనీసం పట్టించుకోలేదు. 2022 జులైలో గోదావరి వరదల కారణంగా ముంపునకు గురైన వేలేరుపాడు, చింతూరు మండలాల్లో పర్యటించిన మాజీ సీఎం జగన్ కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరలోనే రెండు దఫాలుగా పరిహారం ఇచ్చాం. - బాలరాజు, ఎమ్మెల్యే

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

Your SB A/c *5270 Credited for Rs:713982.00 on 01-11-2025 16:28:16 by EAI Avl Bal

అంగడాల కొండయ్య ఖాతాకు జమైనట్లు వచ్చిన సంక్షిప్త సందేశం

సంక్షోభంలోనూ సంక్షేమం

గత ఐదేళ్ల పాలనలో సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన ఘనత సీఎం చంద్రబాబుదే. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారు. ముంపు మండలాల్లో 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు పరిహారం అందించేందుకు కృషి చేస్తా. - మిరియాల శిరీషాదేవి, రంపచోడవరం ఎమ్మెల్యే

గౌడ/శెట్టిబలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **గౌడ/శెట్టిబలిజ కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (02 నవంబరు 2025, ఆదివారం), రేపు (03 నవంబరు 2025, సోమవారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 80086 21414 & 91549 18858 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

భక్తులారా కంగారొద్దు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

కార్తికం కావడంతో భక్తుల తాకిడితో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. ఈ నెల 3న కార్తిక రెండో సోమవారం, 5న కార్తిక పౌర్ణమి అయినందున మరింత రద్దీ ఉంటుంది. ఇదే సమయంలో శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన సంఘటనతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా భక్తులను అప్రమత్తం చేస్తున్నారు.

జిల్లాలో పాలకొల్లు క్షీరారామం, భీమవరంలో సోమారామంతో పాటు లక్ష్మణేశ్వరం, నత్తారామేశ్వరం, జుత్తిగ, భీమవరం గ్రామీణ మండలం యనమదుర్రు తదితర ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేశారు. పంచారామ క్షేత్రాలకు గత సోమవారం 18 వేల మందికి పైగా వచ్చారని, ఇప్పుడా సంఖ్య మూడు రెట్లు ఉండొచ్చంటున్నారు.

పార్కింగ్ ప్రాంతాలు

● భక్తులు వచ్చే బస్సులు, కార్లు, వాహనాలకు పార్కింగ్ ప్రాంతాలు కేటాయించారు. ● భక్తులు క్యూ పాటిస్తే ఇబ్బందులు ఉండవు. దర్శనం కోసం తోపులాట ఒక్కోసారి తొక్కిసలాటకు దారితీస్తుంది. అలాంటి సమయంలో భక్తులు ఒక్కసారిగా ఆందోళన చెందితే ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి.

ఏర్పాట్లు చేశాం

ఆలయాల వద్ద బారికేడ్లు, అంతరాలయంలో రద్దీ ఉండకుండా ఏర్పాట్లు చేశామని దేవాదాయ శాఖ జిల్లా ఏసీ వి.హరి సూర్యప్రకాష్, ప్రతి ఆలయం దగ్గర బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ అద్నాన్ నయిం అస్మి తెలిపారు.

మాణిక్యాలరావు ఆశయాలు ముందుకు తీసుకెళ్దాం

విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే శ్రీనివాస్, మాణిక్యాలరావు కుమార్తె గట్టిం సింధు, అల్లుడు నవీన్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాజకీయాల్లో డబ్బు ఒక్కటే ప్రధానం కాదు.. సేవాభావం, మంచి ఆలోచనా విధానం కొలమానమని నిరూపించిన గొప్ప వ్యక్తి దివంగత నేత, మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దామన్నారు. తాడేపల్లిగూడెం హౌసింగ్‌బోర్డు కాలనీ కూడలిలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన మాణిక్యాలరావు విగ్రహావిష్కరణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్యే శ్రీనివాస్, మాణిక్యాలరావు కుమార్తె గట్టిం సింధుతో కలిసి ఆయన విగ్రహావిష్కరణ చేశారు. రాజకీయంగా ఆయన నాకు ఆదర్శమన్నారు. అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తాడేపల్లిగూడేనికి గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఏపీ నిట్‌ను గూడేనికి తీసుకురావడంలో ఆయన కీలకపాత్ర పోషించారని, నిట్ ప్రాంగణంలో ఆయన విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అనంతరం భవన, ఇతర కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ మాట్లాడుతూ మాణిక్యాలరావు కూటమి నాయకులతో పాటు నియోజకవర్గ ప్రజల మదిలో చిరస్మరణీయుడిగా నిలిచారన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎంపీ పాకా సత్యనారాయణ, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన మాణిక్యాలరావు అభిమానులు, నాయకులు ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. మాణిక్యాలరావు కుమార్తె సింధు, అల్లుడు నవీన్, వియ్యంకుడు గట్టిం మాణిక్యాలరావు, నియోజకవర్గ భాజపా కన్వీనర్ ఈతకోట తాతాజీ, రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

లాహిరి.. లాహిరిలో..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని డాక్టర్ బీవీరాజు-వీరమ్మ పార్కులో బోటు షికారు అందుబాటులోకి వచ్చింది. వాటర్ బోటింగ్‌ను కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం ప్రారంభించారు. భవ్య భీమవరంలో భాగంగా ఇప్పటికే పలు పార్కులు, కూడళ్లు అభివృద్ధి చేశామని కలెక్టర్ తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ వంటి పట్టణాలకే పరిమితమైన బోటు షికారు భీమవరం డాక్టర్ బీవీరాజు ఫౌండేషన్ సహకారంతో ఇక్కడ పార్కులో ఏర్పాటు చేయడం సంతోషించదగిన విషయమన్నారు. పిల్లలు, పెద్దలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా ఇలాంటి బోటు షికారును భీమవరం ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్న ఎడ్వర్డ్ ట్యాంకులో కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, ఎంఈ పి.త్రినాథరావు, సహాయ కమిషనర్ ఎ.రాంబాబు పాల్గొన్నారు.

శివం.. సుందరం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తికమాస ఏకాదశిని పురస్కరించుకుని పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష అభిషేకాలు చేశారు. అనంతరం స్వామిని తులసి, పుష్పమాలలతో నేత్రపర్వంగా అలంకరించారు.

అప్సడాలో నమోదుకు 15 వరకు గడువు పొడిగింపు

చేపలు పడుతున్న రైతులు, కూలీలు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆక్వాసాగుదారులు అప్సడాలో నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వం నుంచి రాయితీలు పొందుతారు. దాని కోసం మొదట అక్టోబరు 15 వరకు తర్వాత అదే నెల 31 వరకు ప్రభుత్వం గడువు ఇచ్చింది. ఇప్పటికీ నమోదు చేయించుకోని రైతులు అధికశాతం మంది ఉన్నారు. నమోదు చేసుకోకపోయినా విద్యుత్తు రాయితీ అందుతుండటమే దానికి కారణమని అధికారులు చెబుతున్నారు. కాని ఇప్పుడు ప్రభుత్వం దానిపై దృష్టి సారించింది. నవంబరు 15 వరకు మరోసారి గడువు పొడిగించింది. ఈ సారి కచ్చితంగా ఆక్వాసాగుదారులంతా తమ వివరాలను నమోదు చేయించుకోవాలని మత్స్యశాఖ ఏడీ ఎల్ఎల్ఎన్ రాజు తెలిపారు.

జిల్లాలో ఇలా (లక్షల ఎకరాల్లో)	
ఆక్వాసాగు విస్తీర్ణం	1.33
గతంలో నమోదు చేయించుకున్నది	0.60
ఇంకా చేయించుకోవాల్సిన విస్తీర్ణం	0.73

బతికిస్తే.. బతికిస్తాయి

ఉద్యానపంటల్లో సస్యరక్షణ చర్యలు ఇవే

ఉండి, మార్టేరు, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో ఉభయ జిల్లాల్లో కురిసిన అధిక వర్షాలు ఉద్యాన పంటలకు తీవ్ర నష్టాలే మిగిల్చాయి. 888.42 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అదే సమయంలో పంటల సంరక్షణకు రైతులు తక్షణం చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎస్.మల్లికార్జునరావు, ఉద్యాన శాస్త్రవేత్త ఆర్.బిందుప్రవీణ సూచించారు.

కూరగాయలు.. పొలంలో నిలిచిన నీటిని బయటకు తోడించాలి. వర్షాలు తగ్గిన వెంటనే 19:19:19/13:0:45/యూరియా వంటి పోషకాలు చల్లాలి.

బీరపాదులు

అరటి.. మూడు నెలల కంటే చిన్న వయసున్న మొక్కలు 4-5 రోజులు 2-3 అడుగుల నీటిలో మునిగితే వేరు వ్యవస్థ పూర్తిగా కుళ్లిపోతోంది. నీరు తగ్గిన వెంటనే ఆ మొక్కలు తీసేయాలి. భూమి ఆరిన తర్వాత తేలికపాటి దుక్కి దున్ని సిఫార్సు చేసిన దూరంలో సూది పిలకలు మరోసారి నాటుకోవాలి.

☛ అయిదారు నెలల వయసు, గెలలు వేసే దశల్లో మొక్కలు దెబ్బతింటే నేల ఆరిన తర్వాత అంతర సేద్యం చేయాలి. మొక్కకు 100 గ్రాముల యూరియా+80 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 20-25 రోజుల వ్యవధిలో రెండు మూడు దఫాలు చల్లుకోవాలి.

☛ దుంపలు కుళ్లిపోకుండా కాపర్ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొక్క చుట్టూ తడిసేలా చల్లాలి.

బొప్పాయి.. కొత్తగా మొక్కలు నాటిన చోట్ల అవి పసుపు రంగులోకి మారతాయి. కాండం కుళ్లు తెగులు లక్షణాలు కనిపిస్తే రెడోమిల్ 2 గ్రాములు/ఎలైట్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొదళ్లు తడిసేలా చల్లాలి.

☛ కాయ కోత దశలో పండు ఈగ ఉద్ధృతి అధికమవుతోంది. ఇటువంటి చోట్ల మిథైల్ యుజనాల్ ఎరలు ఎకరానికి 10-15 ఏర్పాటు చేసుకోవాలి.

కొబ్బరి.. అయిదేళ్లలోపు మొక్కలు వారం కంటే ఎక్కువ రోజులు నీటిలో ఉంటే ఆకులు పసుపుగా మారి, ఎదుగుదల తగ్గి, మొవ్వ కుళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. తోటలు సాధారణ స్థితికి వచ్చిన వెంటనే 500 గ్రాములు యూరియా + కిలో ఎస్ఎస్‌పీ + 1.5 కిలోలు ఎంవోపీ (అయిదేళ్లు పైబడిన ప్రతి చెట్టుకు) చొప్పున అందించాలి.

కోకో.. ముంపునకు గురైన ఈ తోటల్లో భూమి నుంచి వ్యాప్తి చెందే శిలీంధ్ర తెగుళ్ల నివారణకు ఒక శాతం బోర్డో మిశ్రమం/0.3 శాతం కాఫర్ ఆక్సీక్లోరైడ్ ద్రావణం చెట్టుకు 3 లీటర్ల చొప్పున మొదళ్లు, నేల తడిసేలా చేయాలి.

☛ పిందెలు పడిపోకుండా, కాయ కుళ్లు తెగులు రాకుండా ఒక శాతం బోర్డో మిశ్రమాన్ని పిచికారీ చేయాలి.

☛ సాధారణ స్థితిలోకి మొక్కలొచ్చిన వెంటనే సిఫార్సు కంటే ఎక్కువగా ఎరువులు అందించాలి. మొక్కకు నత్రజని 100, భాస్వరం 40, గంధకం 140 గ్రాముల చొప్పున చల్లుకోవాలి.

ప్రకటనల కొరకు సంప్రదించండి 80080 12494

గురువులకు ఆటవిడుపు!

15 నుంచి పోటీలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: నిత్యం బోధన, పాఠాలు, పరీక్షలు అంటూ తలమునకలయ్యే గురువులకు ఆటవిడుపు కోసం తొలిసారి ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఆటలతో శారీరక దృఢత్వం, ఆరోగ్యం, ఒత్తిడి నియంత్రణ కలుగుతుంది. క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాల పెంపు, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయి. ఈ క్రమంలో ఒత్తిడిని జయించి ఉల్లాసంగా గడిపేలా ఆటల పోటీలు దోహదపడతాయని యంత్రాంగం భావిస్తోంది.

● స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి వివిధ స్థాయిల్లో పోటీలు జరగనున్నాయి. గురువుల్లో పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలను కేటాయించారు. మండల స్థాయిలో ఉపాధ్యాయుల నుంచి జట్ల ఎంపిక ఉంటుంది. మండల స్థాయిలో జరిగిన పోటీల్లో విజేత జట్లకు క్రమంగా డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు ఉంటాయని స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి అలివేలు మంగ తెలిపారు.

షెడ్యూలు ఇలా..
మండల స్థాయిలో: నవంబరు 15, 16 తేదీల్లో..
డివిజన్: నవంబరు 22, 23
జిల్లా: నవంబరు 28, 29, 30
రాష్ట్ర: డిసెంబరు 6, 7 లేదా 13, 14, 15 తేదీల్లో..

ఉమ్మడి జిల్లాలో.. గ్రేడ్-2	
ప్రధానోపాధ్యాయులు:	392
స్కూల్ అసిస్టెంట్లు	
భాషోపాధ్యాయులు:	2,208
భాషేతర ఉపాధ్యాయులు:	3,509
ఎస్జీటీలు:	5,242

డబ్బులేవీ?

ధాన్యం కమీషన్ బకాయి రూ.60 కోట్లు

విస్సాకోడేరు (పాలకోడేరు), భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

గతంలో డ్వాక్రా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేవారు. తర్వాత సహకార సంఘాలకు ఆ బాధ్యతలను అప్పగించారు. తేమ శాతం నమోదు, ట్రక్కు సీట్లు జనరేట్ చేయడంతో పాటు మిల్లులు నుంచి గోనె సంచులు తీసుకొచ్చి రైతులకు పంపిణీ చేయడం సొసైటీల బాధ్యత. ఇందుకు ప్రభుత్వం టన్నుకు సుమారు రూ.250 వరకు కమీషన్ రూపంలో ఇవ్వాలి.

జిల్లాలో సుమారు 2.20 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. రబీ, ఖరీఫ్ రెండు పంటలకు సుమారు 18 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుండగా, సొసైటీల ద్వారా సుమారు 15 లక్షల టన్నుల వరకు కొనుగోలు చేస్తున్నారు. దీని నిమిత్తం ఏటా సుమారు రూ.12 కోట్లు నుంచి రూ.15 కోట్ల వరకు కమీషన్ రూపంలో వస్తుంది. నాలుగేళ్ల నుంచి పూర్తిస్థాయిలో చెల్లింపులు జరగకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. జిల్లా విభజన అనంతరం రూ.115 కోట్ల బకాయిలు ఉండగా, రూ.44 కోట్లు చెల్లించారు. తాజాగా రూ.11 కోట్లు విడుదల చేయగా, ఇంకా రూ.60 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. దీంతో సిబ్బంది వేతనాలతో పాటు, గోనె సంచుల రవాణా ఛార్జీలను సైతం సొసైటీల సొంత ఖాతా నుంచి చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. మరో పక్క సంచి ఒక్కింటికి చెల్లిస్తున్న 50 పైసలు రవాణా ఛార్జీలు ఏ మాత్రం సరిపోవడం లేదని పాలకవర్గాలు గగ్గోలు పెడుతున్నాయి.

ఈ నెల పంచదార లేనట్లేనా?

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: తెల్ల రేషన్‌కార్డుదారులకు నవంబరు నెలకు సంబంధించిన పంచదార అందలేదు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15 వరకు పంపిణీ చేస్తారు. దానికి అవసరమైన సరకులు ముందు నెల చివరి నాటికి పౌర సరఫరాల శాఖ గోదాముల నుంచి రేషన్ దుకాణాలకు చేరిపోతాయి. జిల్లావ్యాప్తంగా ఈ సారి బియ్యం మాత్రమే సరఫరా చేశారు. పంచదార ఇచ్చేదే అరకొర. అది కూడా ఈ నెల ఇవ్వకపోవడం దారుణమని లబ్ధిదారులు వాపోతున్నారు. జిల్లాకు వచ్చిన పంచదారను అత్యవసరంగా తుపాను బాధితులకు ఇవ్వాల్సి వచ్చింది. మిగిలిన వారికి రెండు రోజుల్లో వచ్చే అవకాశముందని పౌర సరఫరాల సంస్థ సహాయ జిల్లా అధికారి రవిశంకర్ తెలిపారు.



కీ॥శే॥ కఠారి సీతారామరాజు గారు
జననం: 15-06-1955
మరణం: 25-10-2025

శ్రద్ధాంజలి

మా అందరికీ ప్రేమానురాగాలు పంచి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా తండ్రిగారు శ్రీ కఠారి సీతారామరాజు గారు భౌతికంగా మానుండి దూరమైనందుకు చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారుడు
కఠారి ఉదయ్ కుమార్ వర్మ
మరియు కుటుంబ సభ్యులు

దశాహం: తేది. 05-11-2025 బుధవారం

విశాఖపట్నం, ఆనందపురం - పెందుర్తి హైవే, కె.కె.ఆర్. గౌతమ్ స్కూల్ ప్రక్కన గల మా స్వగృహము నందు జరుపబడును.

సెల్: 9908333301, 9440059123

(c) eenadu

ఎంఈవోల సమావేశం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించేలా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డీఈవో ఇ.నారాయణ కోరారు. మండల విద్యాశాఖాధికారులతో సమావేశాన్ని భీమవరం ఏఆర్‌కేఆర్ పురపాల పాఠశాలలో శనివారం నిర్వహించారు. పదో తరగతి 100 రోజుల ప్రణాళిక పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tanker Lorriers for Sale Ashok Leyland 14 Tyre 2018, 2019 Model 4 No's 34KL Explosive MS Tanker Lorries with Good Running Condition. Contact: 9848281345.

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

BUILDING CONSTRUCTION

మీసొంత స్థలములో అనుకున్న బడ్జెట్లో అనుకున్న సమయానికి ఇంజనీరింగ్ వాస్తు, నాణ్యత ప్రమాణాలతో ఇల్లు నిర్మించి ఇవ్వబడును. SP కన్‌స్ట్రక్షన్స్. ✆ 99488 47689.

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం||ల అనుభవం ★5 సం||ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ కంట్రోల్ ★25 సం|| అనుభవం, 5 సం|| గ్యారంటీతో ★వాసనలేని ★మరకలు పడని బేయర్ కెమికల్స్ తో ★ చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

ఏలూరు విజయ వృద్ధుల ఆశ్రమం. వృద్ధులు, పేషెంట్స్, మంచంపై ఉన్నవారిని ఆశ్రమంలో చేర్చుకోబడును. వైద్య సదుపాయం కలదు. సంప్ర|| 96033 38054.

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 9951751166, 9505276677

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెద కాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండ లోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

ప||గో||జిల్లా తణుకులో DTCP అప్రూవుడు లేఅవుట్‌లో Individual Buildings కట్టించి ఇవ్వబడును. సంప్ర|| ✆ 98662 92016.

FLAT FOR SALE

ఏలూరుఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీమేన్షన్‌లో 2BHK 1300SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. ✆ 94401 88188. 95539 66666

2 BedRoom 1250 Sft One flat per Floor కార్ పార్కింగ్ చినఅమిరం, భీమవరం. Per Sft 2400. ✆ 94414 58357.

ప||గో||జిల్లా భీమవరంలో సుబ్బారాయుడి గుడి దగ్గరలో వెస్ట్ ఫేసింగ్ గల 2BHK Flat అమ్మకం. సంప్ర|| ✆ 98662 92016.

తణుకు-కమ్మ కల్యాణ మండపం శ్రీసాధ హైట్స్ 3rd ఫ్లోర్‌లో 2BHK ఫుల్లీ ఫర్నిష్డ్ తూ.ఫే. ఫ్లాట్ (1000 SFT) కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 96904 88888.

తణుకు నరేంద్ర సెంటర్ (నియర్ శ్రీదేవి హోటల్) అలమూరు వారి స్ట్రీట్‌లో అలమూరి కాంప్లెక్స్‌నందు ఫ్లాట్స్ & షాప్స్ అమ్మకమునకు కలవు. Cont: 98482 02556, 90008 55496.

ఏలూరు ఆశ్రంహాస్పటల్ దగ్గర పిచ్చుకలనాగేశ్వరరావు వెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 9440188188, 9553966666

తాడేపల్లిగూడెం గొల్లగూడెం సెంటర్ FCI కాలనీ 1వ వీధి సాయిస్వరూప అపార్ట్‌మెంట్ 3rd ఫ్లోర్ 201 ఫ్లాట్ అమ్మబడును. ✆ 79890 02053, 94944 50225.

ఏలూరు తంగెళ్ళమూడి మెయిన్ రోడ్‌కి 2వ బిట్ గ్రూప్ హౌస్‌లో 1 ఫ్లాట్ 900 sft, 13 అ|| పార్కింగ్‌ది అమ్మకం. ✆ 79818 89431, 93999 15529.

HOUSE FOR SALE

Luxury Villas, Flats, Resort for Sale in Goa. Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

భవనం అమ్మకం
ఏలూరు, పుష్పలీల నగర్, ఆంజనేయస్వామి గుడి దగ్గర, 339.20 చ||గ||లలో గల భవనం వేలం ద్వారా అమ్మకం
98482 49289
91609 49910

భవనం అమ్మకం
పాలకొల్లు, సుబ్బారాయుడి గుడి దగ్గర, 252.07 చ||గ||లలోని గ్రౌండ్ + మొదటి + రెండవ అంతస్తులతో గల ఆర్.సి.సి భవనం వేలం ద్వారా అమ్మకం
98482 49289
91609 49910

కమర్షియల్ భవనం అమ్మకం
తణుకు, రాష్ట్రపతి రోడ్డు, ఎస్. ఎమ్. వి.ఎమ్. పాలిటెక్నిక్ కాలేజ్ ఎదురుగా గల 1255 చ||గ||లలో ఉన్న రెండు అంతస్తుల కమర్షియల్ భవనం అమ్మబడును.
98496 36969

ఏలూరు కొత్తపేట అడపావారి వీధిలో ఈస్ట్ వెస్ట్ ఫేస్ 125 గ||ల్లో RCC బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 81850 62325.

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతిసమీపంలో నూతనంగా నిర్మిస్తున్న డీలక్స్ 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ E, W ఫే. ✆ 95535 11126

ఖండవల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం పైన షాపు గలది అమ్మకమునకు కలదు. సంప్ర|| సెల్: 93921 22526.

LAND FOR SALE

3 Cents East Facing Land in Housing board colony near Erra Vanthena, Amalapuram. Contact: 7993833919

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, కొత్తముప్పర్రు గ్రామంలో 3 ఎకరాల 12 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. Cell: 99664 54552.

తణుకు, పైడిపర్రు జం., NH రోడ్ సమీపంలో 41 సెం. (2000 గ||) అమ్మకం. ఫ్యాక్టరీలకు, గొడౌన్స్, హాస్పిటల్స్, చర్చి, హోటల్స్, ఇండోర్ స్టేడియం, కల్యాణ మండపాలకు అనువైనది. ✆ 94403 37281, 90145 26077

450 ఎకరాల్లో ★అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6లక్షలకే ★5వ సంవత్సరం నుండి సంవత్సరంకి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

PLOT FOR SALE

ప్లాటు/స్థలం అమ్మకం
1) ఏలూరు, కత్తెపు వీధిలో 170 చ||గ||ల ఖాళీ స్థలం.
2) ఏలూరు, స్వర్ణాంధ్రనగర్, వెంకటాపురం పంచాయితీ, ప్లాటు నెం.57తో గల 286 చ||గ||ల స్థలం వేలం ద్వారా అమ్మకం.
98482 49289
91609 49910

ఏలూరు తంగెళ్ళమూడి లూనానినగర్‌లో తూర్పు 220 చ.గ., వెస్ట్ 266 చ.గ. DTCP స్థలములు అమ్మకము. ✆ 99856 49535, 96182 66166.

ఏలూరు కొత్తపేట పపరుపేట దాసరి వారి వీధిలో 158 గ|| ఈస్ట్ ఫేస్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 63093 70495, 77939 74822.

పాలకొల్లు చినగోపురం వీధిలో 18-3-5B నెంబర్ గల సుమారు 900 చ||గ|| స్థలం ఏకమొత్తంగా కాని విడివిడిగా కాని అమ్మకమునకు కలదు. కావల్సిన వారు సంప్ర|| ✆ 99121 56789.

ఏలూరు హైవేకు ఆనుకొని, రామచంద్ర కాలేజ్ ఎదురు వెంచర్‌లో మా స్వంత & కార్నర్ ప్లాట్స్ 180 చ||గజాలు అమ్మబడును. ✆ 98858 97799.

విజయవాడ చుట్టుప్రక్కల, గొల్లపూడి మరియు బందరు రోడ్లలో అన్ని Layout & Non Layout మార్కెట్ ధరకే అమ్మిపెట్టబడును. ✆ 98484 32502

ఏలూరు చాటపర్రు రోడ్ మెయిన్ రోడ్‌కు ఆనుకొని 205 గ||ల స్థలం అన్నివసతులు గలది అమ్మకమునకు కలదు. ✆ 94407 73420, 94911 45496.

తాడేపల్లిగూడెం కరకట్ట, వార్డ్ నెం: 12నందు, 1200 చ.గ. హాస్పిటల్స్, స్కూల్స్, కాలేజీలకు అనువైన ఖాళీస్థలం అమ్మబడును. ✆ 99497 46789.

ఏలూరు శ్రీరామ్‌నగర్ 11వ రోడ్డు చివర సారధి ఫంక్షన్‌హాలు ప్రక్క HYD లేఅవుట్‌లో 327 చ.గ. దక్షిణ ఫేస్ స్థలము అమ్మకము. ✆ 83744 78308.

ఏలూరులో సోమవారపాడు చెరువు దగ్గర పామాయిల్ తోట ప్రక్కన (215+215) మొత్తం 430 చ||గ|| వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకం. ✆ 94938 02187

భీమవరం భారతి విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ||గ|| స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సంప్ర|| సెల్: 93921 22526.

ఏలూరు మినీ బైపాస్ రోడ్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న KK రాజు గ్రీన్‌సిటీలో 160 గ|| తూర్పు, 150 గ|| వెస్ట్ ఫేస్ ప్లాట్స్ అమ్మకం. ✆ 90009 13457

తణుకు- చివటం ముళ్ళపూడి వెంకటరాయుడు నగర్‌లో 400 చ||గ|| దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మకంనకు కలదు. ✆ 94935 44444, 96904 88888.

T.P. గూడెం ఐషర్ షోరూమ్ ప్రక్కన DTCP చే అప్రూవ్ చేయబడిన తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన వెస్ట్‌ఫేస్ స్థలములు అమ్మకం. ✆ 79974 18959.

భీమవరం, కొవ్వాడపుంత తూర్పు 35X50 అడుగులు మరియు పడమర 30X63 కొలతలు గల రెండు స్థలములు అమ్మబడును. ఫోన్: 92475 86889.

రాజధాని అమరావతిలో ఇంటి స్థలాన్ని సొంతం చేసుకోండి. APCRDA అప్రూవ్ 70% లోన్ 133గ|| నుండి ప్రారంభం. ✆ 8328077728, 7780541116

ఏలూరు, విజయలక్ష్మి థియేటర్ ప్రక్కలైన్, నాగేంద్ర కాలనీ, గవర్నమెంట్ స్కూల్ ప్రక్కన 310 చ||గ|| తూర్పు, పడమర ఫేసింగ్ స్థలం అమ్మకం. ✆ 93947 71115.

ఏలూరు శాంతినగర్ 4వ రోడ్డు ఆంధ్రాబ్యాంక్ కాలనీ ఎదురుగా 280 చ||గ|| ఉత్తరం ఫేసింగ్ ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. ✆ 98854 43551.

TO LET

భీమవరం ఆదివారం బజారు G.V.R. కాంప్లెక్స్‌లో 2BHK ఫ్లాట్స్ (రెసిడెన్సియల్/ కమర్షియల్) అద్దెకి ఇవ్వబడును. Cont: 98491 33995.

ఏలూరు పవర్‌పేట రైల్వేస్టేషన్స్, ఓల్డ్ బస్టాండ్, కాలేజీలకు దగ్గరలో కొత్తపేట, సబ్బవరపువారి వీధిలో 3BHK ఫ్లాట్స్ అద్దె 15 వేలు. ✆ 7386936789.

జంగారెడ్డిగూడెం బస్టాండ్ దగ్గర చందన బ్రదర్స్ ఎదురుగా G+1 బిల్డింగ్ (1800 sft) అద్దెకు ఇవ్వబడును. సం|| 94403 44343.

COMMERCIAL

ఏలూరు R.R. పేట మెయిన్ రోడ్‌లో బట్టల షాప్స్, రెడీమేడ్ షాప్స్‌కు, సెల్‌ఫోన్ షాప్స్‌కు అనువైనది. 1000 చ||అ||ల విస్తీర్ణం గల షాపును ఏకంగా/ విడిగా గానీ అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 98485 50449.

ఏలూరు చాటపర్రు రోడ్డు ఎంట్రన్స్, Opp: పెట్రోల్ బంకు, గూడూరి రాజు గోడౌన్ షెడ్డు అద్దెకు ఇవ్వబడును. 76 పో||, 36 వె||. సంప్ర|| ✆ 99489 58612.

పెంటపాడు గోయంకాకాలేజ్ దగ్గర్లో 200 గజాలు డ్యూప్లెక్స్ ఇల్లు బ్యాంక్స్ హాస్పటల్స్ స్కూల్స్, ఫ్యామిలీ పర్పస్‌కి లాంగ్‌టైమ్ రెంట్‌కు ఇవ్వబడును. ✆ 73060 02000

తణుకు పట్టణం వైపు ఉన్న రైల్వేగేటు వద్ద గల సురక్షా హాస్పటల్ ఎదురుగా వున్న భవనంలోని మొదటి అంతస్తులో గల 24 వందల SFT విస్తీర్ణం అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, ఆసుపత్రులకు, ఇతర వ్యాపార కార్యాలయాలకు ఉపయోగపడును. Cont: 88863 44499.

భీమవరం గుండువారి కాంప్లెక్స్‌లో C బ్లాక్ ఫస్ట్‌ఫ్లోర్ నందు 10X24 షాపులు అద్దెకు ఇవ్వబడును. Cont No: 99122 43953.

ఏలూరు ఆంధ్ర హాస్పటల్ రోడ్డులో విజయబార్ ఎదురు (మ్యాంగో ఐస్‌క్రీమ్స్‌పైన) 1000 చ.గ. విస్తీర్ణం గల 1వ, 2వ ఫ్లోర్లు షాపులకు/ ఆఫీసులకు అద్దె/ లీజుకు లిఫ్ట్‌తో కలదు. 99596 21166

TO-LET
భీమవరం J.P. రోడ్‌లో సుమారు 600 Sq.Feet కలిగిన మొదటి అంతస్తు హోటల్‌లైన్స్ బేకరీ ఎదురుగా షాపులకు గానీ, డెంటల్ హాస్పటల్‌కు అనుకూలమైనది అద్దెకు ఇవ్వబడును.
Cont: 94410 36777 80087 00191

SECOND SALE

వాషింగ్‌మిషన్స్, LED TV లు, ఫ్రిజ్‌లు, ఇన్వర్టర్స్, AC లు లేటెస్ట్ మోడల్స్ తక్కువ వాడి ఫుల్ కండీషన్‌తో తక్కువ ధరలో అమ్మకము. ✆ 87121 68544.

JOBS

Wanted Primary Teachers Salary 10k. High School Teachers all Subjects. Salary 15k. Q: B.Ed/P.G. ✆ 83097 09043, Veeravasaram

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

వామకుంట గ్రామం తిరువూరు (M) ఖమ్మం దగ్గర DTCP అప్రూవ్ ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. లేడీస్ & జెంట్స్. 9642223242.

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు,పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18వేలు ✆ 92814 52838, 92814 52845.

బెంగుళూరులో తెలుగు డ్రైవర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు:20 నుండి 45 సం. జీతం 20 వేలు+భోజనం+వసతి. ఫోన్: 8106335414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+ జీతం. ✆ 95025 91122

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 91122, 99490 21122.

ఏలూరులో వంశీ కాంప్లెక్స్‌లో వర్క్ చేయుటకు DTP ఆపరేటర్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: ✆ 94401 88143, 88865 59155.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కలిగిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

రామ్‌రాజ్ కాటన్ షోరూమ్, భీమవరం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, బాయ్స్ కావలెను. మరియు క్లాత్ కౌంటర్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. Age: 18 to 35. Ph: 99635 34374.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం: 16-18K ✆ 9704051122, 9010680011.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు Exp. గల లేడీ ఇంచార్జ్, నర్సు, ఆయాలు, లేడీ కుక్ కావలెను. వసతి+భోజనం ఫ్రీ. వనస్థలిపురం, గుర్రంగూడ, Hyd. ✆ 8500603028

Exp. నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం: Rs: 20,000/- నుండి 25,000/- వరకు. కూకట్‌పల్లిలో Hyd ✆ 6302532832, 8019117633.

ఏలూరు అశోక్‌నగర్‌లో HP పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు గుమస్తా కావలెను. అర్హత: 10 ఆపైన. సంప్ర: ✆ 93980 11674.

ఏలూరులోని ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు పని చేయుటకు కలెక్షన్ ఏజెంట్ కావలెను. లోకల్ వార్కి మాత్రమే. సంప్ర|| 81791 84361.

భీమవరంలోని ప్రముఖ హోటల్ నందు పని చేయుటకు ఫ్రంట్ ఆఫీస్ స్టాఫ్ కావలెను. Cont: 84988 44844.

ప్రముఖ విద్యా సంస్థలో బస్సుల నిర్వహణ కోసం ఇన్‌ఛార్జి మరియు రిలేషన్ ఆఫీసర్స్ (PROs) కావలెను అనుభవం అర్హతను బట్టి జీతం. సంప్రదించండి సెల్: 88977 30230, ఏలూరు.

అరుణాచలం ఆశ్రమంలో పనిచేయుటకు మేనేజర్ (చురుకుగా అందరితో మాట్లాడే తత్త్వం) మరియు వంట మనుషులు కావలెను. వసతి కలదు. T: 98483 36088, 7601030217

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది మరియు డీలర్ కావలెను. ✆ 9666242777

ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి రీజినల్ మేనేజర్ (Regional Manager), జూనియర్ ఇంజినీర్స్ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్) Junior Engineers (Electronics and Instrumentation) అవసరం. అర్హత: B.Sc/ M.Sc. ఫిషరీస్, స్థానం: కాకినాడ జిల్లా, బయోడేటా పంపగలరు: info@udayaqua-connects.com

FACULTY/ TEACHERS

అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ ఇంగ్లీష్ బోధించుటకు పార్ట్‌టైమ్ లెక్చరర్స్ కావలెను. రత్నం కోచింగ్ సెంటర్, భీమవరం-2. ✆ 98482 33141

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.80 పై||
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
THE EENADU WAY CLASSIFIEDS

దక్షిణ కాశీ.. పాతాళ భోగేశ్వరాలయం

పాతాళ భోగేశ్వరస్వామి

పంచ బుగ్గలు కోనేరు

కార్తికం.. దర్శనీయం

కలిదిండి, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా కలిదిండి శివారు భోగేశ్వరలింగం పార్వతి సమేత పాతాళ భోగేశ్వర స్వామి వారి దేవస్థానం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందింది. ఏటా మహా శివ రాత్రి ఉత్సవాల సమయంలో 2 లక్షలకు పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. కార్తిక మాసంలో విశేష పూజలు జరుగుతుంటాయి.

విశిష్టత.. 11వ శతాబ్దంలో వేంగి రాజు రాజరాజ నరేంద్రుడి కుమారుడు రాజరాజ నరేంద్రుడి పాలనలో నిర్మించినట్లు స్థల పురాణం చెబుతోంది. కలిదిండికి తూర్పు ఆగ్నేయాన భోగేశ్వర లంకలో ఓరోజు ఒక రైతు నాగలితో పొలం దున్నుతుండగా.. భూమి లోపల నుంచి నెత్తురు చిమ్మిందట. ఆ ప్రదేశంలో లోతుగా తవ్వి చూడగా.. స్వయంభూ లింగం దర్శనమిచ్చిందట. నాగలి కర్రు తగిలి ఆ భూలింగం నుంచి రక్తం ప్రవహించడంతో విరిగిన భాగాన్ని అతికించారట. నేటికీ అతికించిన భాగంలో చెమ్మగిల్లుతున్నట్టుగా గోచరిస్తుంది.

పాదాలు గుర్తులు.. ఓ రోజు స్వామివారు ఆలయం వద్ద ఉన్న ధ్వజస్తంభం ఎక్కి, అర్చకుల కోసం ఎదురు చూస్తున్నారట. ఆకస్మికంగా అలికిడి రావడంతో స్వామివారు పైనుంచి కిందకు దూకేశారట. ఆనాటి స్వామివారి పాదాల గుర్తులను ధ్వజ స్తంభం ఎదుట నేటికీ ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.

పంచ బుగ్గలు కోనేరు.. స్వామివారి ఆలయ ప్రాంగణంలోని పంచ బుగ్గల కోనేరుకు ఓ ప్రత్యేకత ఉంది. కోనేరులో దిగి.. 'హరహర' అంటే 'బుడ బుడ' అంటూ నీరు పైకి వస్తుందని భక్తులు నేటికీ నమ్ముతారు.

దర్శన సమయాలు.. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు దర్శనానికి అవకాశం ఉంటుంది.

మార్గం ఇలా.. ఏలూరు నుంచి 44 కి.మీ., భీమవరం నుంచి 30 కి.మీ. గుడివాడ నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది. ఏలూరు నుంచి కైకలూరు మీదుగా.. భీమవరం నుంచి జువ్వలపాలెం మీదుగా.. గుడివాడ నుంచి ముదినేపల్లి మీదుగా ఆలయానికి బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోల్లో నేరుగా చేరుకోవచ్చు.

కొండముచ్చులను బంధిస్తున్న నలుగురి అరెస్టు

పట్టుబడిన నిందితులతో అటవీశాఖ అధికారులు

నరసాపురం, అత్తిలి, న్యూస్‌టుడే: కొండముచ్చులను బంధిస్తున్న నలుగురిని శనివారం అరెస్టు చేసినట్లు పశ్చిమగోదావరి జిల్లా అటవీ రేంజర్ ఎం.కరుణాకర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నెల్లూరుకు చెందిన నక్కల చిరంజీవి, బాలకృష్ణ, డబ్బా సురేశ్, పవర్ బాలకృష్ణలు కొద్దికాలం కిందట గణపవరం వచ్చి తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరు శనివారం అత్తిలి మండలం లక్ష్మీనారాయణపురంలో కొండముచ్చు(లంగూర్)లను పట్టుకుని బంధిస్తుండగా స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ సిబ్బంది ఘటనాస్థలానికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద బంధించిన కొండముచ్చులను విడిపించి, వదిలించినట్లు తెలిపారు. దీనికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని కరుణాకర్ చెప్పారు. ప్రత్యేక పరిస్థితుల్లో వాటిని బందిపోట్టి వస్తే ముఖ్య వన్యప్రాణి సంరక్షణాధికారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

4న సాఫ్ట్‌బాల్, నెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4న అండర్ 14, 17 బాల బాలికల సాఫ్ట్ బాల్, నెట్ బాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ కార్యదర్శులు అలివేలుమంగ, డి.సునీత, పీఎస్ఎన్. మల్లేశ్వరరావు, దుర్గాప్రసాద్‌లు శనివారం ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు వేదిక వద్దకు ఉదయం 9 గంటలకు పుట్టిన రిపోర్ట్ చేయాలన్నారు. వివరాలకు 80741 53923 నంబరును సంప్రదించాలన్నారు.

క్రీడాంశం	వేదిక
సాఫ్ట్‌బాల్	పెదవేగి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల
నెట్‌బాల్	గొరగనమూడి జడ్పీ ఉన్నత పాఠశాల (పాలకోడేరు మండలం)

శ్రీవారికి సహస్ర దీపాలంకరణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక మాసం ఏకాదశి శనివారం సందర్భంగా జువ్వలపాలెం రోడ్డులో డీజీఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ఉదయం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు బారులుతీరి స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో స్వామి వార్ల ఉత్సవమూర్తులకు ఊయల సేవ, వివిధ రకాల పుష్పాలతో అర్చన, సహస్ర దీపాలంకరణ నేత్రపర్వంగా నిర్వహించారు.

స్మృతులు పంచుకొని.. ఆత్మీయత పెంచుకొని!

4 దశాబ్దాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

దెందులూరు, న్యూస్‌టుడే: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1981-82లో వ్యాయామ విద్యనభ్యసించిన.. ఆచార్యులు, ప్రధానాచార్యులు, పోలీసు క్రీడ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడిన వారంతా తరలివచ్చారు. నాటి మధుర స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకుని.. ఆటపాటలతో రోజంతా ఆనందంగా గడిపారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. చిన్నారుల కూచిపూడి నృత్య సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి, ఆంధ్రా విశ్వవిద్యాలయ ఆచార్యుడు డాక్టర్ పి.ఆర్.నారాయణస్వామి రూ.లక్ష చెక్కును ప్రధానాచార్యుడు నతానియేలుకు అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం తరఫున కళాశాలకు చేయూతనిస్తామని వారు హామీ ఇచ్చారు.

గోదావరికి మళ్లీ వరద

కుక్కునూరు, న్యూస్‌టుడే: గోదావరికి మళ్లీ వరద చేరుతోంది. రెండు రోజుల కిందటి వరకూ 16 అడుగుల కనిష్ఠ స్థాయిలో ఉన్న నీటిమట్టం శనివారం మధ్యాహ్నం 3 గంటలకు 28.20 అడుగులకు చేరింది. మొంథా తుపాను ఏపీలో తీరం దాటాక ఉత్తర ఛత్తీస్‌గఢ్ వైపు పయనించడంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురిశాయి. ఆ ప్రభావంతో వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. ఈ వరదంతా గోదావరికి వచ్చి చేరుతుండటంతో మళ్లీ నీటిమట్టం పెరిగింది. 25 అడుగులకు చేరే, తగ్గుముఖం పడుతుందని సీడబ్ల్యూసీ అధికారులు చెబుతున్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల రైతులు ఆందోళన చెందుతున్నారు.

ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద.. పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద శనివారం సాయంత్రానికి నీటిమట్టం 29.10 మీటర్లకు పెరిగింది. 48 గేట్ల ద్వారా 3.42 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళ్తోందని, మరో లక్ష క్యూసెక్కుల వరకు పెరిగే అవకాశం ఉందని జలవనరుల శాఖాధికారులు తెలిపారు.

విద్యార్థుల ఆటో బోల్తా

తీవ్ర గాయాలపాలైన గొర్రెల సత్యనారాయణ

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు మండలం తేతలి గ్రామం వద్ద జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన ప్రమాదంలో విద్యార్థుల ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో తణుకు పట్టణం బ్యాంక్ కాలనీలోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. సైకిల్‌పై ప్రయాణించే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. ఉండ్రాజవరం మండలం వడ్లూరు గ్రామానికి చెందిన గొర్రెల సత్యనారాయణ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శనివారం ఉదయం సైకిల్‌పై తేతలి గ్రామంలో కొన్ని ఇళ్లకు పాలు పోసి తిరిగి వెళ్తుండగా తేతలి జాతీయ రహదారిలో ఉన్న వెల్డింగ్ షాపు సమీపంలో తేతలి నుంచి తణుకు వైపు ప్రైవేటు పాఠశాల విద్యార్థులను ఎక్కించుకున్న ఆటో డ్రైవర్ మిద్దె వెంకన్న అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి ఎదురుగా వచ్చే సైకిల్‌ని ఢీకొట్టి ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తణుకు గ్రామీణ ఎస్సై కె.చంద్రశేఖర్ తెలిపారు.

MUNICIPAL CORPORATION, ELURU
e-PROCUREMENT TENDER NOTICE No: 172-185/General & SCC/2025-26, DATED: 31-10-2025

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Providing BT Pot Holes, Construction of Compound Wall, Supply and Delivery of RCC NP3 Pipes and Construction of CC Roads at Various Places in Municipal Corporation, Eluru"** Total No. of works is 14 with an amount of Rs. **168.71** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 03-11-2025. Last date of receipt of tenders is 10-11-2025. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax: 08812 - 245990).

Sd/- **Commissioner**
Municipal Corporation, Eluru

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే: రాయకుదురు పుంత రహదారిలో ఆక్వా చెరువులకు వెళ్లే విద్యుత్తు తీగల కారణంగా విద్యుదాఘాతానికి గురై ఆచంట మండలం పండితవల్లూరు గ్రామానికి చెందిన పితాని సాయి(40) మృతి చెందినట్లు ఎస్సై ఎం.రాజ్‌కుమార్ శనివారం తెలిపారు. మృతుని తండ్రి వెంకటేశ్వరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

సార్వత్రిక ప్రవేశ ఫీజు చెల్లించేందుకు 8 వరకు గడువు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ సార్వత్రిక విద్యాపీఠం(ఓపెన్ స్కూల్) 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు అడ్మిషన్ ఫీజు చెల్లించుకునేందుకు ఈ నెల 8 వరకు అవకాశం ఉందని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. గతంలో అనుత్తీర్ణులైన అభ్యర్థులు పాత సిలబస్‌లో రాసేందుకు రూ.300 దరఖాస్తు ఫీజు చెల్లించడానికి కూడా 8వ తేదీ వరకు అవకాశం ఉందని ప్రకటనలో తెలిపారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
తాడేపల్లిగూడెం బ్రాంచ్, బస్టాండ్ అవుట్‌గేట్ ఎదురుగా, కె ఎన్ రోడ్డు, తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్-534101. ఫోన్ నెం: 08818-222346. ఇ-మెయిల్: iob1911@iob.in

e-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు నందలి రూలు 8(6) / రూలు 9(1) నిబంధనల ప్రకారం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి ఋణగ్రహీత: M/s. విజయ కృష్ణ ఎలక్ట్రికల్స్ & ఎలక్ట్రానిక్స్ (ప్రొప్రయిటర్: వీరబత్తుల ఆదినారాయణ), ఆఫీస్ చిరునామా: 4-88-26/3, కోతి బొమ్మ సెంటర్, వార్డ్ 2, తాడేపల్లిగూడెం-534101 రెసిడెన్స్ చిరునామా: డోర్ నెం.302, రాయల్ మాన్షన్ అపార్ట్‌మెంట్, గణేష్ నగర్, తాడేపల్లిగూడెం-534101 (ఋణగ్రహీత) & శ్రీమతి వీరబత్తుల శకుంతల, భర్త : వీరబత్తుల ఆది నారాయణ, ఫ్లాట్ నెం.302, రాయల్ మాన్షన్ అపార్ట్‌మెంట్, గణేష్ నగర్, తాడేపల్లిగూడెం-534101 (తనఖాదారు) వారు తేది. 01.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.44,86,850/- (అక్షరాల నలభై నాలుగు లక్షల ఎనభై ఆరు వేల ఎనిమిది వందల యాభై రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది **17.11.2025** న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన **విక్రయించబడునని** యాపస్మందు ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 17.11.2025, ఉ|| 11:00 గం||ల నుండి మ|| 12:00 గం||ల వరకు
(వేలం పూర్తి అయ్యేవరకు ప్రతి 10 ని||లకు ఒకసారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును)
ఇ-వేలం ప్లాట్‌ఫాం: https://baanknet.com/eauction-psb/bidder-registration
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును https://baanknet.com పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 15.11.2025 సాయంత్రం 5.00 గం|| లోపుగా చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు:
తాడేపల్లిగూడెం ఎస్ఆర్ఓ లో రిజిష్టర్ అయిన రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5849/1993 తేది: 29.12.1993 ప్రకారం శ్రీమతి వీరబత్తుల శకుంతల, W/o. వీరబత్తుల ఆది నారాయణ పేరున గల ఆస్తి: పశ్చిమగోదావరి జిల్లా రిజిస్ట్రేషన్, తాడేపల్లిగూడెం మండలం, కొండ్రుప్రోలు గ్రామం, లక్ష్మీశ్వరపుర అగ్రహారం పంచాయితీ, తాడేపల్లిగూడెం మున్సిపల్ ఏరియా యొక్క పరిధి, ఆర్ ఎస్ నెం.204/4 లోని మొత్తం విస్తీర్ణం ఎ.1.10 సెంట్లు లేదా 5324 చ||గ|| భూమి యావత్తు ఆస్తి. హద్దులు : ఉత్తరం : నడింపల్లి సత్యనారాయణ యొక్క భూమి, దక్షిణం : శీలంశెట్టి సూర్య నారాయణ యొక్క భూమి, తూర్పు : విక్రేత యొక్క భూమి, పడమర : రోడ్డు.

రిజర్వు ధర: రూ. 81,75,000/- | **ధరావత్తు సొమ్ము: రూ.8,17,500/-**

బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/- ఏమైనా తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు: లేవు
ఆస్తి తనిఖీ తేది & సమయం: తేది 28.10.2025 నుండి ఉ|| 10 గం||ల నుండి సా|| 4 గం||ల లోపుగా.
*స్థానిక ప్రభుత్వ బకాయిలు (ఆస్తి పన్ను, నీటి పన్ను, కరెంటు బిల్లులు మొ||) : బ్యాంకు వారికి తెలియదు.
*చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ఏర్పాటుచేసిన https://baanknet.com, https://www.iob.in/ e-Auctions.aspx, https://www.publishtenders.gov.in, https://www.iob.in లింక్‌ను రిఫర్ చేయండి. మరిన్ని వివరములకు సంప్రదించండి: ఫోన్: 8925951911.

తేది: 27.10.2025, ప్రదేశం: తాడేపల్లిగూడెం — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ|| 5 - ఉ|| 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ|| 7 - ఉ|| 9
రాశివాసి	ఉ|| 9 - ఉ|| 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ|| 10 - మ|| 2
ఈవారం అతిథి	మ|| 2 - సా|| 5
టెస్ట్ డ్రైవ్	సా|| 5 - సా|| 7
హ్యాష్ ట్యాగ్	సా|| 7 - రా|| 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా|| 9 - ఉ|| 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

భీమవరం

•భీమవరం •ఉండి

ఖోఖో జిల్లా జట్టులో మోగల్లు విద్యార్థులు

పాలకోడేరు, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్‌ఐ) ఖోఖో జిల్లా జట్టుకు మోగల్లు ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎం.త్రినాథులు తెలిపారు. శృంగవృక్షం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో ఎస్.ధరణి నాగప్రకాష్, జి.విజయ్‌భాస్కర్, అండర్-14 విభాగంలో వి.యశ్వంత్‌లు ప్రతిభ చూపడంతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికచేసినట్లు పీడీ కె.సూర్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులు

అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులపై కేరళ రాజధాని తిరువనంతపురంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సుకు రాష్ట్ర రైతు నాయకుడు బి.బలరాంకు ఆహ్వానం వచ్చినట్లు శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బెంగుళూరుకు చెందిన ఫౌండేషన్ ఫర్ అగ్రేరియన్ స్టడీస్ సంస్థ ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకూ నాలుగు రోజులపాటు సదస్సు నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు విద్యుత్తు ఉపకేంద్రంలో నిర్వహణ నిమిత్తం ఆదివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు ఆకివీడు, మాదివాడ, సమతానగర్, అజ్జమూరు, దుంపగడప, గుమ్ములూరు, కుప్పనపూడి, తాళ్లకోడు, అయిభీమవరం గ్రామాల పరిధిలో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఈఈ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

భీమవరం పట్టణం:	80085 74471	ఆకివీడు:	800085 74525
భీమవరం మండలం:	80085 74533	ఉండి:	80085 74526
పాలకోడేరు :	80085 74467	కాళ్ల	94401 04042
వీరవాసరం:	80085 74475		

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొత్తపూసలమూరు, గూట్లపాడు గ్రామాల్లో వర్షపునీరు ఇళ్ల ముందు నిలిచిపోయి పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. - లక్ష్మణ్

✔ చర్యలు చేపడతాం - రామాంజనేయప్రసాద్, ఈవోపీఆర్డీ

ఉండి, న్యూస్‌టుడే: ? చినపుల్లేరు వెళ్లే ఆర్అండ్ బీ రహదారికి చేర్చి ఉన్న పక్కా డ్రెయినేజీ కొన్నిచోట్ల దెబ్బతిని మురుగునీటి పారుదలకు ఇబ్బందులున్నాయి. - సత్యనారాయణ, పెదపుల్లేరు.

✔ చర్యలు తీసుకుంటాం. - శివాజీ, గ్రామ కార్యదర్శి

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? పాలకోడేరు కొత్తపేట సిమెంట్ రహదారి చివరిలో వర్షం, మురుగు నీరు నిలిచిపోయింది. దీంతో దోమలు, దుర్వాసన బాధలతో ఇబ్బందులు పడుతున్నాం. - ఎం.నాగమణి

✔ చర్యలు తీసుకుంటాం. - బంగారు గోపి, కార్యదర్శి, పాలకోడేరు.

పొదుపు రుణం.. ఉపాధికి ఊతం

వ్యాపారాల్లో రాణిస్తున్న మహిళలు

భీమవరం గ్రామీణ, వీరవాసరం, న్యూస్‌టుడే: సంపాదించాలన్న ఆశక్తి ఉన్నా సహకారం లేని ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటున్న మహిళలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. మరింత మెరుగైన జీవనోపాధులు కల్పించాలనే లక్ష్యంతో ఉన్నతి, స్త్రీనిధి, పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ తదితర పథకాల ద్వారా రుణం అందజేస్తోంది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది మహిళలు వృత్తి వైపు వ్యాపారాలు పెంచుకుని పచ్చళ్లు, నూనె మిల్లులు, పేపర్ ప్లేట్ల తయారీ, సోయా పాలతో పన్నీరు పరిశ్రమలు స్థాపించి ఉపాధి పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

మా గ్రామంలో తాగునీటి కోసం స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో నీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటు చేయడం ద్వారా స్థానికులకు నీటి అవసరాలు తీర్చడంతోపాటు ఉపాధి పొందొచ్చనే ఆలోచనతో పీఎంఈజీపీలో రూ.7 లక్షలు రుణం తీసుకున్నా. ప్రతినెలా రూ.7 నుంచి రూ.10 వేలు ఆదాయం సంపాదిస్తున్నా.
- పి.వరలక్ష్మి, పెన్నాడపాలెం

నూనె మిల్లును పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్

భీమవరం గ్రామీణ మండలానికి చెందిన సౌభాగ్య స్వయం సహాయక సభ్యురాలిగా ఉంటూ పీఎంఈజీపీ పథకంలో రుణం పొంది నూనె మిల్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ ఆర్గానిక్ పద్ధతిలో పండించిన వేరుసెనగ, నువ్వులు తదితర ఉత్పత్తులను నూనె ఆడించి విక్రయిస్తూ ఉపాధి పొంతుతున్నారు. దీంతోపాటు పచ్చళ్లు తయారు చేసి విక్రయించడం, డ్రైఫ్రూట్స్ ఉత్పత్తులను అమ్మడం ద్వారా కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నానని తెలిపారు.
- సౌభాగ్య, నరసింహపురం

ఏదైనా వ్యాపారం చేయాలనే ఆలోచనతో పేపర్ ప్లేట్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేశా.

బ్యాంకు లింకేజీ ద్వారా రూ.2 లక్షలు రుణం తీసుకుని యూనిట్ స్థాపించా. నా భర్త సహాయంతో మార్కెటింగ్ చేస్తూ ఉపాధి పొందుతున్నాం. **- వీరవల్లి లక్ష్మి, బంటుమిల్లి**

డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో బ్యూటీపార్లర్ శిక్షణ పొందా. బ్యాంకు లింకేజీ ద్వారా రూ.2 లక్షలు, స్త్రీనిధి ద్వారా రూ.2 లక్షలు తీసుకుని వీరవాసరంలో బ్యూటీపార్లర్ ఏర్పాటు చేశా. దీంతో పాటు వన్ గ్రామ్ గోల్డ్ వస్తువులు విక్రయించడం ద్వారా ఉపాధి పొందుతున్నా. **- చొప్పల గంగ, శృంగవృక్షం**

చిత్రలేఖనంలో మెరుపులు

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలను భీమవరంలోని పస్తుల సాగరం పురపాలక, నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో శనివారం నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై జరిగిన చిత్రలేఖనం పోటీలో పండుగ విశేషాలు తెలియజేస్తూ విద్యార్థులు చిత్రాలతో ఆకట్టుకున్నారు.

విద్యార్థినులతో పస్తుల సాగరం పురపాలక పాఠశాల ఉపాధ్యాయులు

విజేతలతో నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు

● పస్తుల సాగరం పాఠశాలలో ఎ.యోగీశ్వరి(9వ తరగతి), బి.శ్రీజ(7వ తరగతి), బి.బేబీ సాయి మహాలక్ష్మి(9వ తరగతి)లకు బహుమతులను ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సునీత, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ● నారాయణ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో ఎన్.జనని(9వ తరగతి), ఆర్.అనూహ్య(8వ తరగతి), వి.దేవి సాయిశ్రీ(8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయుడు జి.రామకృష్ణ, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

తుపాను బాధిత కుటుంబాలకు సాయం

ఆకివీడు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో ఆకివీడు పరిధిలో ముంపునకు గురైన 67 కుటుంబాలకు శనివారం అధికారులు, కూటమి నాయకులు సరుకులు అందజేశారు. వారి బాధితులకు రూ.1.61 లక్షల నగదు జమచేసినట్లు తహసీల్దార్ వరాక్ తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ బొల్లా వెంకట్రావు, గొంట్లా గణపతి, గంధం ఉమా, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు: బాధితులకు బియ్యం, సరుకులు అందిస్తున్న అధికారులు, నాయకులు

ఉండి: తుపానులో దెబ్బతిన్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన సహాయాన్ని అందిస్తున్నామని తహసీల్దార్ కె.నాగార్జున తెలిపారు. చెరుకువాడ ప్రాథమిక పాఠశాలలో పునరావాసం కల్పించిన 25 కుటుంబాలకు రూ.3 వేల చొప్పున నగదు, కూరగాయలు, నిత్యావసర వస్తువులను శనివారం పంపిణీ చేశారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ.. **భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** తెలుగు యువత పట్టణాధ్యక్షుడు గొలగాని రమేష్ ఆధ్వర్యంలో శనివారం భీమవరం పట్టణం 28వ వార్డులో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ వాటిని అందజేసి మాట్లాడారు. సామాజిక సేవలో తెదేపా శ్రేణులు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటాయన్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాలకూ సురక్షిత జలాలు

చినపుల్లేరు(ఉండి), న్యూస్‌టుడే: శివారు ప్రాంతాలకు సైతం సురక్షిత జలాలు అందిస్తున్నామని ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు తెలిపారు. చినపుల్లేరు గ్రామంలో రూ.21.75 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన మైక్రో ఫిల్టర్, 50 ఏళ్ల తరువాత మట్టి పూడికతీత పనులతో అభివృద్ధి పరిచిన వాడకం చెరువును, రూ.16.50 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సీసీ రహదారులను శనివారం ఆయన ప్రారంభించారు. సర్పంచి పెన్మెత్స సావిత్రి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్‌డీ మైక్రో ఫిల్టర్ అందుబాటులోకి రావడం శుభపరిణామమని తెలిపారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకురావాలని సూచించారు. మైక్రో ఫిల్టర్ల నిరంతర నిర్వహణపై దృష్టిసారించాలని స్పష్టంచేశారు. ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, మండల తెదేపా అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, ఉపసర్పంచి బొర్రా సువర్ణరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనివాసరావు, ఏఈ హరనాథరాజు, గ్రామ మాజీ సర్పంచులు వేగేశ్న సోమరాజు, వేగేశ్న కృష్ణంరాజు, రంపా సౌలురాజు, తెదేపా నాయకులు ఇందుకూరి రాంభద్రిరాజు, నీతిపూడి సుధాకర్, బొర్రా పరశురాముడు, నాగరాజు, జీవీఎస్ఎన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

చినపుల్లేరులో పశువుల చెరువులో వాడకం రేవుని ప్రారంభిస్తున్న ఉపసభాపతి రఘురామకృష్ణరాజు

పనులకు భూమి పూజ.. **కోపల్లె, జక్కరం(కాళ్ల), న్యూస్‌టుడే:** కాళ్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపసభాపతి రఘురామకృష్ణరాజు శనివారం భూమి పూజ నిర్వహించారు. కోపల్లె ఉన్నత పాఠశాలలో రూ.1.17 కోట్ల వ్యయంతో 8 తరగతి గదులకు, జక్కరంలో రూ.6 లక్షలతో చేపట్టనున్న సీసీ రహదారికి ఆయన భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు బూడి నాగమణి, కూచంపూడి పద్మావతి ఎంపీడీవో స్వాతి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకూ పోరాటం

ఉండి, న్యూస్‌టుడే: రద్దు దస్తావేజు పేరుతో ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి తనకిచ్చిన అక్రమణ సవరణపై న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తానని కలిదిండి మండలం పడమటిపాలెం బర్రిలంకగరువు ప్రాంతానికి చెందిన కురెళ్ల రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. తనకు న్యాయం చేయాలంటూ ఆయన శనివారం ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తంచేసి మీడియాతో మాట్లాడారు. తాతల కాలం నుంచి పడమటిపాలెం, బర్రిలంక గ్రామంలో 9 సెంట్ల భూమి తమ అధీనంలోనే ఉందన్నారు. ఆ భూమిపై నకిలీ ధ్రువపత్రాలు సృష్టించారని, ముగ్గురు అధికారుల సహకారంతో ఉండిలో అక్రమ సవరణ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. తనకు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రాజ్‌కుమార్ డిమాండ్‌చేశారు.

పింఛను ఇదిగో.. ఆసరాగా దాచుకో

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సామాజిక పింఛన్లు వృద్ధులకు వితంతువులకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం 19వ వార్డు భీమేశ్వరస్వామి ఆలయం పక్క వీధిలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు శనివారం పంపిణీ చేశారు. పింఛను సద్వినియోగం చేసుకుని కొంత మొత్తాన్ని దాచుకుంటే భవిష్యత్తు అవసరాలకు ఆసరాగా ఉంటుందని సూచించారు. జిల్లాలో 2,25,639 మందికి రూ.97.72 కోట్లు పింఛన్లుగా అందజేశారు.

పింఛను అందిస్తున్న కలెక్టర్ నాగరాణి

కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం : తోట

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: కూటమి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరం పట్టణం 22వ వార్డు జాలర్ల వీధిలో శనివారం ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. సూపర్ జీఎస్టీతో సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, యిందుకూరి రామలింగరాజు, కోళ్ల నాగబాబు, మాదాసు కనకదుర్గ, పామర్తి వెంకట్రామయ్య, ఉప్పులూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సామాజిక పింఛను మొత్తాన్ని అందిస్తున్న సీతారామలక్ష్మి

మోగల్లు కాలనీని వీడని ముంపు

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లు దేవుడు మాన్యం పేదల కాలనీని ముంపు వీడటం లేదు. తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు కొత్త కాలనీ దాదాపు ముంపు బారిన పడింది. సమీపంలో ఉన్న మురుగు కాలువ ఉద్ధృతితో వరద నీరు ముంచెత్తి రహదారులు, నివాసాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. ఇప్పటికీ ముంపు తొలగక కాలనీవాసులు మోకాళ్లలోతు నీళ్లలోనే రాకపోకలు సాగిస్తున్నారు. మురుగు నీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని కార్యదర్శి కె.సుజాత తెలిపారు.

ప్రకటనలకే పరిమితం.. కాలువలు కలుషితం

ఉండి, న్యూస్‌టుడే: కాలువ గట్లు, రహదారులకు ఇరువైపులా చెత్త పడేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఉండి పంట కాలువ వెంబడి ఏర్పాటు చేసిన బ్యానర్లు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. ఈ బ్యానర్లు ఉన్న ప్రదేశాల్లోనే కొందరు ఇళ్లు, దుకాణాల్లోని వ్యర్థాలను పడేయడం గమనార్హం. దీంతో ఉండి, కాళ్ల మండలంలోని గ్రామాలకు తాగునీటి సరఫరా ప్రశ్నార్థకంగా మారింది. పంట కాలువల సంరక్షణకు ప్రజలందరూ సహకరించాలని జలవనరులశాఖ ఏఈ ఫణిశంకర్ విజ్ఞప్తి చేశారు.

కుళ్లిపోతున్న వరి చేలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో గరగపర్రులో నేల వాలిన వరి పంట కుళ్లిపోవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు. పొట్ట, ఈనిక దశలో ఉన్న స్వర్ణ రకం పంట అధికంగా ఈదురుగాలులు, వర్షానికి పడిపోయింది. పొలాల్లోని నీరు తొలగకపోవడంతో దుబ్బులు కుళ్లిపోవడంతో పాటు గింజ మొలకలు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహదేవపట్నం వెళ్లే రహదారి సుమారు 200 ఎకరాల్లో పైగా పంట నేలనంటినట్లు రైతులు వాపోతున్నారు.

వీధులన్నీ మురుగుమయం

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: భీమవరం 11వ వార్డులో గరువుపేటకు వెళ్లే రహదారి ఇరువైపులా డ్రెయినేజీ సరిగా లేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలకు వెళ్లే వీధి మలుపులో రోడ్డుపై మురుగు, వర్షం నీరు రోజుల తరబడి నిలిచిపోవడంతో పారిశుద్ధ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై శానిటరీ అధికారి జంపన సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఆ ప్రాంతం పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

అడుగడుగునా గుంతలే

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం నుంచి కలిదిండి మీదుగా విజయవాడ వెళ్లే మార్గం లో జువ్వలపాలెం వద్ద పరిస్థితి ఇది. ఏ మాత్రం ఆదమరుపుగా ఉన్నా గుంతల్లో పడితే ప్రమాదమే. రోజుకి ఈ మార్గంలో సుమారు 24 వేల వాహనాలు తిరుగుతుంటాయి. జిల్లావాసులతో పాటు కలిదిండి, గుడివాడ, విజయవాడ వెళ్లే వారితో నిత్యం ఎంతో రద్దీగా ఉంటుంది. దీని ప్రాముఖ్యత దృష్ట్యా అధికారులు స్పందించి గుంతలు పూడ్చించాలని ప్రజలు కోరుతున్నారు.

సోమేశ్వరుడికి పంచామృతాభిషేకం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయంలో కార్తికమాసం ఏకాదశి శనివారం సందర్భంగా సోమేశ్వర స్వామికి ఉదయం పంచామృతాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ప్రధానార్చకులు రామకృష్ణ, సోంబాబు స్వామివారికి నేత్రపర్వంగా పుష్పాలంకరణ, సహస్ర నామ పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఏకాదశి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు.

భోగలింగేశ్వరుడి సేవలో కలెక్టర్

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక మాస ఏకాదశి సందర్భంగా భీమవరం బీవీరాజు పార్కు ఎదుట ఉన్న పార్వతీ సమేత భోగలింగేశ్వరస్వామి ఆలయాన్ని కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం దర్శించుకున్నారు. స్వామివారికి స్వయంగా జలాభిషేకం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆలయ నిర్వాహకులకు తెలిపారు. ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

10న వాయులింగేశ్వరస్వామి కల్యాణం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, దేవాదాయశాఖ సహకారంతో ఈనెల 10న వాయులింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు ఉద్దరాజు కాశీవిశ్వనాథరాజు శనివారం తెలిపారు. ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆనంద ఫంక్షన్ హాల్‌లో వాయులింగేశ్వరస్వామి, జ్ఞాన ప్రసునాంబిక దేవి కల్యాణ మహోత్సవం, ఉదయం నుంచి కాళహస్తి దేవాలయం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులందరూ స్వామివార్ల కల్యాణ వేడుక తిలకించాలని మహోత్సవ కమిటీ ప్రతినిధులు కంతేటి వెంకట్రాజు, సీహెచ్.రంగసాయి, దాయన చంద్రాజీ, రఘుపతిరాజు కోరారు.

విగ్రహం వద్ద నినాదాలిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు

పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని పీఎస్ఎం బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.ప్రసాద్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఉపాధ్యాయులు, విద్యార్థినులు నివాళులర్పించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల పోరాటంలో తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ దీక్షలో ఆయన త్యాగం అజరామరమన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ రంగసాయి, సునీత, ఫణికుమారి, లక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకం.. బిర్సా ముండా ఉద్యమాలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆదివాసీల సమస్యలపై బిర్సాముండా చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని ఇన్‌ఛార్జి డీఆర్వో శివన్నారాయణరెడ్డి అన్నారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జనజాతీయ గౌరవ దివాస్-2025 ప్రారంభ వేడుకలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బిర్సాముండా, అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు దేశం కోసం చేసిన త్యాగాలను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వేడుకలు నవంబరు 1 నుంచి 15 వరకు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో గిరిజన, సాంఘిక, బీసీ సంక్షేమశాఖల జిల్లా అధికారులు పుష్పరాణి, అరుణకుమారి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

రోజూ విద్యార్థులకు మజ్జిగ వితరణ

అయిభీమవరం(ఆకివీడు), న్యూస్‌టుడే: అయిభీమవరంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో రోజూ మజ్జిగ అందించేందుకు గ్రామానికి చెందిన 'అక్షయ చారిటబుల్ ట్రస్ట్' వ్యవస్థాపకుడు కనుమూరి రామకృష్ణరాజు(బిల్డర్) ముందుకొచ్చారు. శనివారం నుంచి విద్యార్థులకు మజ్జిగ సరఫరా చేయడం ప్రారంభించారు. ఎంఈవో ఎ.రవీంద్ర, సర్పంచి జి.సామ్రాజ్యం, ప్రధానోపాధ్యాయురాలు కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేడు కొమరాడ సహకార సంఘ కమిటీ ప్రమాణ స్వీకారం

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: కొమరాడ-గొర్లమూడి సహకార సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం ఆదివారం నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, కూటమి ముఖ్య నాయకులు హాజరు కానున్నారు.

బాబూరావు మృతితో కార్మికలోకానికి లోటు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్మిక నేత చింతకాయల బాబూరావు మృతి కార్మిక వర్గానికి తీవ్రలోటని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.వాసుదేవరావు అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కార్మిక సంఘాల నాయకుడు బాబూరావు చిత్రపటానికి శనివారం భీమవరం సీఐటీయూ కార్యాలయం నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎం.ఆంజనేయులు, వైకుంఠరావు, డి.నాగేశ్వరరావు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

బిల్డింగ్ అమ్మకమునకు కలదు
భీమవరం మెంటే వారి తోట మెయిన్ రోడ్డు అనుకోని వండర్ కిడ్స్ స్కూల్ దగ్గర 3 సెంట్లు, 2 షాపులు, 2 BHK ఇహెచ్‌కె, పైన 3 BHK బిల్డింగ్ అమ్మకమునకు కలదు.
94928 10099

సత్వరమే సేవలందించాలి : డీఎంహెచ్‌వో

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఆసుపత్రికి వచ్చే రోగులకు సత్వరమే వైద్య సేవలందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి గీతాబాయి సూచించారు. శనివారం పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, శుభ్రత, రికార్డుల నిర్వహణ పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగుల పట్ల ప్రేమ పూర్వకంగా మెలగాలని, సకాలంలో సేవలు అందించాలని ఆమె వైద్య సిబ్బందికి సూచించారు. వైద్యాధికారి గులాబ్ రాజ్‌కుమార్, సీహెచ్‌వో సత్యనారాయణ, పీహెచ్ఎన్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తితో మాట్లాడుతున్న గీతాబాయి

రేపు మండల పరిషత్తు సమావేశం

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: భీమవరం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఈనెల మూడో తేదీన ఉదయం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మురళీగంగాధరరావు తెలిపారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఎంపీపీ పేరిచెర్ల విజయనర్సింహరాజుతో తదితరులు హాజరవుతారని తెలిపారు.

సర్వర్ సమస్యతో నిరీక్షణ

ఆకివీడు, న్యూస్‌టుడే: సర్వర్ సమస్యతో ఇంటర్‌నెట్ 'ఆధార్' 'ఈకేవైసీ' నమోదు ప్రక్రియకు అవరోధం ఏర్పడింది. దీంతో ఆకివీడు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి రిజిస్ట్రేషన్లు జరగలేదు. జిల్లాలో పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద జనం నిరీక్షిస్తూ అవస్థలు పడ్డారు. మధ్యాహ్నం 1 గంట తర్వాత సమస్య పరిష్కారం కావడంతో అప్పటి నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. అనేక చోట్ల రాత్రి 7 గంటల వరకు కొనసాగాయి. ఈ సర్వర్ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యాలయంలో వచ్చిందని జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు తెలిపారు.

కవితా కల్పవల్లి దేవులపల్లి

తణుకు, న్యూస్‌టుడే: కవితా కల్పవల్లి, భావ కవితల పాలవెల్లి, తెలుగు కళామతల్లి సిగలో విరిసిన సిరిమల్లి దేవులపల్లి అని సాహితీ సామ్రాజ్యం వ్యవస్థాపకులు తాడినాడ భాస్కరరావు కొనియాడారు. సినీ గేయ రచయిత దేవులపల్లి కృష్ణ శాస్త్రి జయంతి సందర్భంగా భాస్కరరావు అధ్యక్షతన శనివారం స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్రపై వక్తలు మాట్లాడారు. అనంతరం కన్‌స్ట్రక్షన్ సైట్ ఇంజినీర్ బూరుగుపల్లి నవీన్‌ను నిర్వాహకులు సత్కరించారు. గ్రంథాలయాధికారి గుత్తికొండ కృష్ణారావు, విశ్రాంత గ్రంథాలయాధికారి నున్న వెంకటరామారావు, గుత్తికొండ స్రవంతి, పలువురు పాఠకులు పాల్గొన్నారు.

14 నుంచి ధ్యాన శిక్షణ తరగతులు

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 14, 15, 16 తేదీల్లో ప్రత్యేక ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సొసైటీ ప్రతినిధి కేవీడీ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శనివారం వీరవాసరం గ్రూపు దేవస్థానాల ప్రాంగణంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆలయ ఈవో వేణుగోపాలరావుతో ఆవిష్కరింపచేశారు.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

సస్యరక్షణతో తెగుళ్ల నివారణ

యలమంచిలి, న్యూస్‌టుడే: నేలవాలిన వరిచేలను మాగినపుడు, మాగుడు తెగుళ్లు సోకకుండా సస్య రక్షణ చర్యలు చేపట్టాలని నరసాపురం ఏడీఏ పీవీవీఎస్ఎస్‌పీ ప్రసాద్ రైతులకు సూచించారు. యలమంచిలిలో వర్షాలకు నేలకొరిగిన వరిచేలను ఆయన శనివారం పరిశీలించారు. తెగుళ్ల నివారణకు ఎకరాకు 200 మి.లీ. ప్రోపికోనా జోల్ పిచికారీ చేయాలని సూచించారు. అలస్యంగా నాట్లు వేసిన చేలలో నీరు తగ్గగానే పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా, పొటాష్ 20 కిలోలు చల్లితే పైరు ఎదుగుదల బాగుంటుందన్నారు. మండల వ్యవసాయాధికారిణి బాలాత్రిపురసుందరి, తెదేపా నాయకుడు చిలుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రూ.38 లక్షల విలువైన పనుల గుర్తింపు

గ్రామ సభలో మాట్లాడుతున్న బాబూరావు

పోడూరు, న్యూస్‌టుడే: శ్రామికులకు ఎక్కువ రోజులు ఉపాధి కల్పించే దిశగా గ్రామాల్లో పనులను గుర్తించాలని ఉపాధి హామీ పథకం జిల్లా అదనపు అధికారి కె.బాబూరావు సూచించారు. గుమ్మలూరు సచివాలయం వద్ద శనివారం ఉపాధి హామీ పథకం గ్రామ సభ నిర్వహించారు. రూ.38 లక్షల విలువైన 86 పనులను గుర్తించి తీర్మానాలు ఆమోదించారు. పోడూరు మండలంలో ఇప్పటి వరకు 13 గ్రామ సభల నిర్వహించి 986 పనులను గుర్తించినట్లు బాబూరావు తెలిపారు. నాయకులు రమేశ్, దుర్గారావు, నాగలక్ష్మి, జయరామ్, రాంబాబు పాల్గొన్నారు.

వేంకన్నకు తులసీదళార్చన

నరసాపురం: పాతబజారు వద్ద..

నరసాపురం పట్టణం, పాలకొల్లు ఆధ్యాత్మికం, మార్టేరు, పెనుగొండ, న్యూస్‌టుడే: కార్తికమాస ఏకాదశి సందర్భంగా నరసాపురం, పాలకొల్లు పట్టణాలతో పాటు పలు ప్రాంతాల్లో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం ఉదయం అభిషేకాలు, తులసీదళార్చనలు నిర్వహించారు. నరసాపురంలో పాతబజారు, వస్త్రాదు వారి వీధి, కొప్పినీడి వీధిలో ఉన్న ఆలయాల్లో స్వామిని పుష్పాలు, తులసి మాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ★ చాతుర్మాస ఏకాదశి మహోత్సవ దీక్ష ముగింపు సందర్భంగా నరసాపురం పట్టణంలోని రుక్మిణీ సత్యభామ సమేత రాజగోపాల స్వామి ఆలయంలో పంచామృతాభిషేకాలు, సహస్ర నామార్చనలు వైభవంగా నిర్వహించారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వేములదీవి పరిధి కాపుల కొడపలో కొలువైన వైభవ వేంకటేశ్వర స్వామి శనివారం ప్రత్యేకాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. హనుమంతుడు స్వామికి ఊయల సేవ చేస్తున్నట్లుగా ప్రతిమలను తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు చేశారు.

శివాలయాల్లో రుద్రాభిషేకాలు

నరసాపురం: అలంకరణలో అమరేశ్వరస్వామి

నరసాపురం పట్టణం, ఆచంట, న్యూస్‌టుడే: కార్తిక మాస ఏకాదశి సందర్భంగా అన్ని ప్రాంతాల్లో శివాలయాలు శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులతో కిటకిటలాడాయి. నరసాపురం పట్టణంలో అమరేశ్వర, బసవేశ్వర, ఏకాంబరేశ్వర, కపిల మల్లేశ్వర, విశ్వేశ్వర స్వామి, భద్రాద్రి రామసాయి ఆలయాల్లో రుద్రాభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు. ★ ఆచంటలోని ఉమారామలింగేశ్వర ఆలయంలో మహిళలు ఉపవాస దీక్షలు, దీపారాధనలు చేశారు. కొడమంచిలి, వల్లూరు, వేమవరం, పెనుమంచిలి శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

ఆచంట: దీపారాధన చేస్తున్న మహిళలు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? లక్ష్మీనగర్‌లో కొద్ది రోజులుగా డ్రెయినును శుభ్రం చేయడం లేదు. మురుగు నిలిచిపోయి దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. - వెంకట్
✔ శుభ్రం చేయిస్తాం. - లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? గంటలమ్మ గుడి రోడ్డులో చెత్తను సక్రమంగా తొలగించడం లేదు. ఆ ప్రాంతంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. - నారాయణరావు, నరసాపురం
✔ చర్యలు తీసుకుంటాం. - అంజయ్య, పురపాలక కమిషనర్

పోడూరు, న్యూస్‌టుడే: ? పెనుమదంలో మహాలక్ష్మి ఆలయ ప్రాంతం, అల్లంగుంట రహదారిలో వీధిదీపాలు పగటి పూట కూడా వెలుగుతున్నాయి. - స్థానికులు
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సీతారామయ్య, ఇన్‌ఛార్జి కార్యదర్శి

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? లాకులపేట పాలెంలో పలు చోట్ల వీధిదీపాలు వెలగడం లేదు. - సత్యనారాయణ, మొగల్తూరు.
✔ మరమ్మతులు చేయిస్తాం. - ముచ్చర్ల చిన్న, పంచాయతీ కార్యదర్శి

కళా నైపుణ్యంతో ప్రత్యేక గుర్తింపు

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలని ఉపాధ్యాయులు సూచించారు. కళా నైపుణ్యంతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందవచ్చన్నారు. పాలకొల్లులోని ఎంపీకేవీఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. చక్కటి చిత్రాలు గీసి ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో పి.గౌతమ్ సాయి దుర్గ (9వ తరగతి), డి.నవ్యతేజశ్రీ (7వ తరగతి), ఎ.అవంతిక (10వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని ఏపీపీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు వి.శ్రీలక్ష్మి, సీహెచ్ శిరీషలు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఉల్లంపర్రు మాంటిస్సోరి పాఠశాలలో..

పాలకొల్లు మండలం ఉల్లంపర్రు మాంటిస్సోరి స్కూల్ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో 51 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో తొమ్మిదో తరగతి విద్యార్థులు కె.భవ్య, ఆర్.పూజిత, కె.ఉజ్వలలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని ఎస్.వసంతలక్ష్మి, ఉపాధ్యాయులు సీహెచ్ ఉషాకుమారి, ఎం.దుర్గారాణిలు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

కబడ్డీలో బాలికల ప్రతిభ

ఆచంట, న్యూస్‌టుడే: పెనుమంచిలి ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులకు జిల్లా కబడ్డీ జట్టులో స్థానం లభించింది. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14 బాలికల కబడ్డీ పోటీలను ఇటీవల తణుకులో నిర్వహించారు. ఈ పోటీల్లో రాణించిన తాడి లల్లీ, మంగిన సత్యహర్షిత, భావన కీర్తనలు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పీడీ సత్యనారాయణ, హెచ్ఎం బి.వెంకటేశర్వర్లు తెలిపారు.

చేలు కుదేలు.. దిగుబడిపై దిగాలు!

పెట్టుబడులూ దక్కవంటున్న అన్నదాతలు

పోడూరు, న్యూస్‌టుడే: మరో నెల రోజులు ఆగితే ధాన్యం రాశులు అన్నదాతలకు సిరులు కురిపించేవి. ఇంతలోనే ముంచుకొచ్చిన మొంథా తుపాను రైతులను నిండా ముంచింది. కీలక దశలో ఉన్న చేలు నేలకొరగడంతో దిగుబడులపై తీవ్ర ప్రభావం ఉంటుందని, కనీసం పెట్టుబడులు రావడం కూడా కష్టమేనని సాగుదారులు చెబుతున్నారు. నేలనంటిన వరి దుబ్బులను పైకి నిలబెట్టి రక్షించుకునేందుకు రైతులు క్షేత్రంలో శ్రమిస్తున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఎకరానికి రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టామని.. చేలు ఏపుగా ఎదిగి దిగుబడిపై గంపెడాశలు పెట్టుకున్న దశలో ఉండగా తుపాను కారణంగా శోకాన్ని మిగిల్చిందని వాపోతున్నారు. ● పోడూరు మండలంలో వద్దిపర్రు, రావిపాడు, ఆచంట మండలంలో ఎ.వేమవరం, పాలకొల్లు మండలంలో ఆగర్రు, ఆగర్రుపాలెం గ్రామాల్లో నష్టం తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ గ్రామాల్లో రైతులు మురుగు కాలువల ముంపుతో ఇప్పటికే రెండు, మూడు సార్లు వరి నాట్లు వేయాల్సి వచ్చింది. ఇప్పుడు తుపాను కారణంగా మరోసారి నష్ట పోయారు.

పాలకొల్లు మండలంలో ఒరిగిన పైరును పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

నమోదు ప్రక్రియ పూర్తి.. రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు గత రెండు రోజులుగా క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాలను నమోదు చేశారు. పాలకొల్లు సబ్ డివిజన్ పరిధిలో పోడూరు, పాలకొల్లు, ఆచంట మండలాల్లో సుమారు 1527 ఎకరాల్లో చేలు దెబ్బతిన్నట్లు ఏడీఏ పి.మురళీకృష్ణ తెలిపారు. 33 శాతం చేను దెబ్బతింటే ఎకరాకు రూ.10 వేల వరకు పరిహారం అందుతుందని పేర్కొన్నారు.

సబ్ డివిజన్‌లో నష్టం వివరాలు ఇలా..

మండలాల వారీగా దెబ్బతిన్న చేలు (ఎకరాల్లో)	
పాలకొల్లు	652
పోడూరు	625
ఆచంట	250

తుపాను బాధితులకు అండగా ప్రభుత్వం: మంత్రి

పాలకొల్లు, న్యూస్‌టుడే: తుపాను బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటూ అండగా నిలుస్తోందని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు వీవర్స్ కాలనీలో చేనేత కుటుంబాలకు చెందిన 490 మందికి తుపాను అత్యవసర సాయంగా నిత్యావసర సరుకులను ఆయన శనివారం సాయంత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తుపాను సాయం కావాలని ఎవరూ అడగకముందే సీఎం చంద్రబాబు స్వచ్ఛందంగా స్పందించి బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. పవన్‌ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రాన్ని మరోసారి లూటీ చేసేందుకు వైకాపా నాయకులు దుష్ప్రచారాలు చేస్తున్నారని, వారి చెబుతున్న కల్లబొల్లి మాటలు నమ్మితే అథోగతి తప్పదని మంత్రి పేర్కొన్నారు. కూటమి నాయకులు గండేటి వెంకటేశ్వర్లు, పెన్మెట్స బాబు, ఉన్నమట్ల కబిర్లీ, తులా రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో నిమ్మల, నాయకులు

నరసాపురం గ్రామీణ, మొగల్తూరు, న్యూస్‌టుడే: వేములదీవి పడమర, వేములదీవి తూర్పు, చినమైనవానింక, మొగల్తూరు మండలం కేపీ పాలెం గ్రామాల్లో తుపాను బాధితులకు శనివారం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, పలువురు నాయకులు శనివారం బియ్యం, నిత్యావసర సరకులు అందజేశారు.

వేములదీవి: సరకులు అందజేస్తున్న చేస్తున్న నాయకులు

కౌలు రైతులను ఆదుకోండి

పెనుమంట్ర, న్యూస్‌టుడే: తుపాను కారణంగా నష్టపోయిన కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా నాయకుడు కూసంపూడి సుబ్బరాజు కోరారు. మండలంలోని జుత్తిగ గ్రామంలో దెబ్బతిన్న వరి చేలను ఆయన శనివారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈదురు గాలులకు ఎక్కువ శాతం చేలు నేలకొరగడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 33 శాతానికి పైగా పంట దెబ్బతింటేనే బీమా వర్తిస్తుందనే నిబంధనను ప్రభుత్వం తొలగించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

నరసాపురం: మాట్లాడుతున్న న్యాయమూర్తి వాసంతి

లోక్ అదాలత్ విజయవంతానికి కృషి

నరసాపురం, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి న్యాయవాదులు, పోలీసులు సమన్వయంతో కృషి చేయాలని పదవ అదనపు జిల్లా జడ్జి ఎ.వాసంతి సూచించారు. పట్టణంలోని న్యాయస్థాన సముదాయ మందిరంలో పోలీసు అధికారులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజీకి అవకాశం ఉన్న వాటిలో అత్యధిక కేసులను డిసెంబరు 13న నిర్వహించే లోక్ అదాలత్‌లో పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. న్యాయమూర్తులు జి.గంగరాజు, ఆర్.వరలక్ష్మి, ఎస్.రాజ్యలక్ష్మి, నరసాపురం బార్ అసోసియేషన్ కార్యదర్శి వి.సూర్యప్రకాశరావు, పాలకొల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ప్రసాద్, సీఐలు బి.యాదగిరి, కె.రజనీకుమార్, ఎక్సైజ్ సీఐ ఎస్.రాంబాబు, పలువురు ఎస్సైలు, కోర్టు లైజనింగ్ అధికారి కె.సూర్యభాస్కరరావు పాల్గొన్నారు.

రాజీమార్గంతో సమయం, డబ్బు ఆదా

సమీక్షలో జడ్జి లావణ్య

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌ను డిసెంబరు 13న నిర్వహించనున్నట్లు పాలకొల్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.వి.ఎస్.ఎన్.లక్ష్మి లావణ్య పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. అన్ని సివిల్, మనోవర్తి, కుటుంబ తగాదాలు, గృహ హింస, ఎక్సైజ్ తదితర రాజీ యోగ్యమైన కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు. దీని వల్ల సమయం, డబ్బు ఆదా అవుతాయని చెప్పారు.

ఇలా.. వదిలేస్తే ముప్పే!

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ పరిధి గొల్లగూడెం వీధిలో వర్తక సంఘ భవనం సమీపాన విద్యుత్తు నియంత్రిక చుట్టూ ఇలా పిచ్చిమొక్కలు పెరిగి ప్రమాదకంగా మారాయి. వాటిని ఇలాగే వదిలేస్తే ముప్పు తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎంపీడీవో టి.సూర్యనారాయణ మూర్తి తెలిపారు.

ఆగని వృథా.. తప్పని వ్యథ

నరసాపురం పట్టణం న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి రాయపేటలో పైపులైను మరమ్మతుల కోసం వారం కిందట ఇలా గుంత తవ్వి వదిలేశారు. మరమ్మతులు పూర్తి చేయకపోవడంతో ఇప్పటికీ తాగునీరు వృథాగా పోతోంది. వెంటనే మరమ్మతులకు చర్యలు చేపడతామని పురపాలక కమిషనర్ ఎం.అంజయ్య పేర్కొన్నారు.

తొలగని చెట్లు.. నేతన్నలకు ఇక్కట్లు

నరసాపురం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో చేనేత కార్మికులు ఉండే పడుగుల తోటలో భారీ వృక్షాలు నేలకూలాయి. వాటిని నేటికీ తొలగించలేదు. ఇలాంటివి కార్మికుల నేత పనులకు ఆటంకంగా మారాయి. ఈ సమస్యను పురపాలక కమిషనర్ ఎం.అంజయ్య దృష్టికి తీసుకువెళ్లగా పడుగుల తోటలో కూలిన చెట్లను తొలగించేందుకు చర్యలు చేపడతామన్నారు.

ఈ మార్గంలో జాగ్రత్త!

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: వర్షాల కారణంగా సిద్ధాంతం- దొంగరావిపాలెం ప్రధాన రహదారి పొడవునా గుంతలు ఏర్పడడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. దొంగరావిపాలెంలో నాగదేవత గుడి సమీపాన ఏర్పడిన గుంతలతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ అంశంపై ఆర్అండ్‌బీ ఏఈ ప్రసాద్ స్పందిస్తూ ఈ మార్గంలో ఇప్పటికే మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు.

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

Creditor I.P.No.9/2024

వాయిదా: 06-11-2025

పిటీషన్:
పిటిషనరు:
మెండా వెంకటేశ్వరరావు, S/o కొండలరావు, శివాలయం స్ట్రీట్, మామిడికుదురు గ్రామం, మామిడికుదురు మండలం, తూ.గో.జిల్లా.
రెస్పాండెంట్లు: మారం హనుమంత కుమార్, S/o రాధా కృష్ణమూర్తి, రాయ్ పేట, డోర్ నెం.14-8-11/5, నర్సాపురం, నర్సాపురం మండలం, ప.గో.జిల్లా.
2.మారం భాగ్య లక్ష్మి, W/o. రాధా కృష్ణమూర్తి, రాయ్‌పేట, డోర్ నెం.14-8-11/5, నర్సాపురం, నర్సాపురం మండలం, ప.గో.జిల్లా.
3.మారం కృష్ణ కుమార్, S/o. రాధా కృష్ణమూర్తి, రాయ్‌పేట, డోర్ నెం.14-8-11/5, నర్సాపురం, నర్సాపురం మండలం, ప.గో.జిల్లా.
4.మోదలవలస సతీష్ చంద్ర, S/o. దేవేశ్వరరావు, డోర్ నెం. 5-168/5, సైడిపర్రు, తణుకు.
5.ఆఫీసర్ రిసీవర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.
పై నెంబరు గ్రంధంలో పిటిషనరుకు 1వ రెస్పాండెంట్ ప్రోనోటు బకాయి ఉన్నందున ఆ ప్రోనోటు బకాయి పరిష్కారం కాకుండా, 1 టు 3 రెస్పాండెంట్లు 4వ రెస్పాండెంట్‌తో కుమ్మక్కై ది.30-09-2023వ తేదిన క్రయ దస్తావేజు నెం.6672/2023ను నామమాత్రంగా వ్రాయటం జరిగింది. ఆ నామమాత్రంగా వ్రాసిన క్రియ దస్తావేజు నెం.6672/2023ను రద్దు చేయవలసినదిగా పిటిషన్‌ను పిటిషనరు కోర్టులో వేసినారు. ఆ విషయాన్ని ఈ ప్రకటన ద్వారా తెలియజేయటం జరిగింది.

వాయిదా: 06-11-2025
డి.సుబ్రహ్మణ్యం, అడ్వకేట్,
పాలకొల్లు. సెల్: 98491 73674

ఉచిత కంటి వైద్యశిబిరం.. పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలోని కామాక్షీ దేవి ఆలయ ఆవరణలో వడ్రంగి కార్మికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. భీమవరం మాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు సుమారు 200 మందికి నేత్ర పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సంఘం మండల అధ్యక్షుడు అనుపోజు బాలదుర్గాప్రసాద్, కార్యదర్శి ర్యాలీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పారిశుద్ధ్య పనులు.. పోడూరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావం పలు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు అధికారులు చర్యలు చేపట్టారు. మట్టపర్రు ప్రధాన వీధులు, చినపాలెం, పెదపాలెంలలో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయించి ముగ్గు, బ్లీచింగ్ చల్లించారు. డ్రెయిన్‌లో అవరోధాలు లేకుండా వ్యర్థాలను తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి ఎం.సేవాకిశోర్ తెలిపారు.

మహిళా విభాగం అధ్యక్షురాలిగా మంగాదేవి.. పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం పాలకొల్లు పట్టణ అధ్యక్షురాలిగా నాగులకొండ మంగాదేవిని నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేశ్ భవానీ తెలిపారు. సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పొన్నమండ ముత్యాలరావు అధ్యక్షతన రాజేంద్రనగర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు నియామక పత్రం అందించినట్లు పేర్కొన్నారు.

గృహాలు మంజూరు చేయాలని వినతి.. నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: తమకు గృహాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు మల్లవరం గ్రామస్థులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఇళ్లు మంజూరు కాకపోవడంతో రెండేళ్లుగా పూరి గుడిసెల్లోనే కాలం వెళ్లదీస్తున్నామని గ్రామస్థులు ఆయనకు తెలిపారు.

రోడ్లు నిర్మించాలంటూ ధర్నా

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలంలో ఛిద్రమైన రోడ్లను నిర్మించాలని కోరుతూ సీపీఎం నాయకులు శనివారం ధర్నా చేశారు. ఆచంట మీదుగా వెళ్లే అన్ని రహదారులు దుస్థితిలో ఉన్నాయని, ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఆ పార్టీ మండల కార్యదర్శి పి.మోహనరావు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

పింఛన్ల పంపిణీ

లబ్ధిదారులకు నగదు అందజేస్తున్న రామరాజు తదితరులు

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలో పలు ప్రాంతాల్లో లబ్ధిదారులకు సంక్షేమ పింఛన్లను తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ శనివారం పంపిణీ చేశారు. తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ, వడలి, మునమర్రు తదితర గ్రామాల్లో లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు శనివారం సంక్షేమ పింఛన్ల సొమ్ము పంపిణీ చేశారు. మండలంలోని 15 గ్రామాల్లో 93 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేసినట్లు ఎంపీడీవో టి.సూర్యనారాయణ మూర్తి తెలిపారు.

సత్వరమే సేవలందించాలి: డీఎంహెచ్‌వో

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఆసుపత్రికి వచ్చే రోగులకు సత్వరమే వైద్య సేవలందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి గీతాబాయి సూచించారు. శనివారం పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, శుభ్రత, రికార్డుల నిర్వహణ పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగుల పట్ల ప్రేమ పూర్వకంగా మెలగాలని, సకాలంలో సేవలు అందించాలని ఆమె వైద్య సిబ్బందికి సూచించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తితో మాట్లాడుతున్న గీతాబాయి

సినీ గాయకుడు రాజుకు కన్నీటి వీడ్కోలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో శుక్రవారం గుండె పోటుతో మృతి చెందిన సినీ గాయకుడు గోగులమండ రాజుకు ఆయన స్వగ్రామమైన నరసాపురం మండలం చిట్టవరంలో శనివారం అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఆయన భౌతిక కాయాన్ని ఆర్డీవో దాసి రాజు, వైఎన్ కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షుడు చినమిల్లి సత్యనారాయణరావు, సర్పంచి తాడి లక్ష్మణరావు, పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

చికిత్స పొందుతూ మృతి

మొగల్తూరు, న్యూస్‌టుడే: చెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై శనివారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. ముత్యాలపల్లి పరిధి చింతరేవుకు చెందిన కొప్పాడ పెద్దిరాజు(51) ఈ ఏడాది జూన్ 27న కాయలు కోసేందుకు మామిడిచెట్టు ఎక్కారు. పట్టుతప్పి నేలపై పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను కుటుంబ సభ్యులు విజయవాడలోని ప్రయివేటు ఆసుపత్రిలో చేర్చగా గత నెల 31న మృతి చెందారు. దీనిపై ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ సుభాని తెలిపారు.

విద్యార్థి అదృశ్యం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం శిరగాలపల్లికి చెందిన 15 ఏళ్ల బాలుడు అదృశ్యమైనట్లు శనివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శిరగాలపల్లిలో 8వ తరగతి చదువుతున్న జాషువా శుక్రవారం ఉదయం పాఠశాలకు అని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అతడు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు. బాలుడి ఆచూకీ లభ్యం కాకపోవడంతో అతడి తండ్రి ఆంజనేయులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయి!

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: కార్తికమాస ఏకాదశి సందర్భంగా క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులతో పాటు, వారపు సంతకు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో శనివారం సాయంత్రం పాలకొల్లు పట్టణంలో రద్దీ ఏర్పడి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. ప్రధాన కూడళ్లను దాటి వెళ్లేందుకు 15 నుంచి 30 నిమిషాల సమయం పట్టడంతో ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. స్థానిక లాకు కూడలిలో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో పట్టణ సీఐ కె.రజనీకుమార్ రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను కమబద్ధీకరించాల్సి వచ్చింది.

లాకుల కూడలిలో నిలిచిన వాహనాలు

పంట నష్టం అంచనాకు డ్రోన్ సర్వే

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసేందుకు యర్రంశెట్టిపాలెంలో శనివారం వ్యవసాయశాఖ అధికారులు డ్రోన్ సర్వే నిర్వహించారు. దీని వల్ల పంట నష్టాన్ని కచ్చితంగా అంచనా వేయవచ్చని ఏడీఏ ప్రసాద్ పేర్కొన్నారు. ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ యర్రంశెట్టి బాబులు మాట్లాడుతూ తుపాను సమయంలో నష్ట నివారణకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రశంసనీయమన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగాలు చిరస్మరణీయం

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పాలకొల్లులో వాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కెట్ యార్డు రహదారిలో ఉన్న ఆయన విగ్రహానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు రేపాక ప్రవీణ్‌బాను మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు చిరస్మరణీయమన్నారు.

విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సంఘం సభ్యులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు రైల్వేగేటు కూడలిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

AYEM HIGH SCHOOL
Kambotlapalem
WANTED TEACHERS
Wanted English speaking teachers for 10th class Maths. English speaking teachers for lower classes.
Salary: 15,000/- per month
Contact:
83416 28723

ది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, సీతారామపురం స్టాఫ్
గుబ్బల శ్రీనివాసరావు, CEO
కామిశెట్టి వెంకటేశ్వర్లు, స్టాఫ్ అసిస్టెంట్
SKS వెంకటేశ్వర్లు, స్టాఫ్ అసిస్టెంట్
మాదాసు వెంకట శేషగిరిరావు, స్టాఫ్ అసిస్టెంట్
పైడిమర్రి సతీష్, స్టాఫ్ అసిస్టెంట్
కూనపురెడ్డి అయ్యప్పస్వామి, స్టాఫ్ అసిస్టెంట్
K.Y.P. రాజు

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

జిల్లా పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఎంపికైన వారితో ఉపాధ్యాయులు

మోదుగగుంట (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం మోదుగగుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు డివిజినల్ స్థాయి పోటీల్లో సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎం.శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌ను పాఠశాల సిబ్బంది, గ్రామ నాయకులు, సర్పంచి అభినందించారు.

నాణ్యతలేని మాంసం విక్రయిస్తే చర్యలు

మాట్లాడుతున్న శంకర భావన్నారాయణ ఇతర అధికారులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యాధులకు గురైన, మృతి చెందిన గొర్రెల మాంసం విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో శామ్యూల్ హెచ్చరించారు. శనివారం అత్తిలి ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని మాంసం దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. అత్తిలి పశువైద్యాధికారి కరణం శంకర భావన్నారాయణ, పీహెచ్‌సీ డాక్టర్ నాగరాజు, ఉప ఎంపీడీవో జి.భాస్కర్, గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

కేశవ స్వామికి విశేష పూజలు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: మండపాకలోని శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామి దేవాలయంలో క్షీరాబ్ధి ఏకాదశి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయాన్నే స్వామికి పంచామృతాలతో అభిషేకం, సహస్రనామార్చన, నక్షత్ర హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించారు.

వెంకటేశ్వర ఆలయాల్లో.. ఇరగవరం, న్యూస్‌టుడే: కార్తిక ఏకాదశి సందర్భంగా గోటేరు, తూర్పు విప్పర్రు గ్రామాల్లో కొలువైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. శనివారం రోజున ఏకాదశి తిథి కలిసి రావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈడూరులోని వరాల వేంకన్న, అత్తిలి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో, ఉరదాళ్లపాలెంలోని భూసమేత వేంకటేశ్వరుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని వేకువజామునే సుప్రభాత సేవతో మేల్కొలిపి, ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం రకరకాల పుష్పాలు, తులసి మాలలు, స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరణ చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

శబరిమలకు సైకిల్ యాత్ర

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన నూకల పెద్దకాపు శబరిమలైకు సైకిల్‌పై యాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర శనివారం పట్టణానికి చెరుకుంది. పుణ్యక్షేత్రాలు దర్శించుకుంటూ వెళ్తున్నానని తెలిపారు.

బడి.. ఉపాధి ఒడి

వృత్యంతర శిక్షణలో విద్యార్థులు

న్యూస్‌టుడే, తణుకు

ఒకప్పుడు డిగ్రీ పూర్తయితేగానీ ఉపాధి దొరికేది కాదు. ఉద్యోగం సాధించాలన్నా మరింత కష్టపడాల్సి వచ్చేది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటోంది. ఇందులో భాగంగా సర్వ శిక్షా ఆధ్వర్యంలో జిల్లా సమన్వయకర్త సంజీవ్ పర్యవేక్షణలో పీఎంశ్రీ పాఠశాలల్లో వృత్తి విద్యా కోర్సులు అమలు చేస్తూ తరగతులు నిర్వహిస్తోంది. అంతటితో ఆగిపోకుండా క్షేత్ర స్థాయిలో అనుభవపూర్వక పరిజ్ఞానం పొందేలా వృత్యంతర శిక్షణకు అవకాశం కల్పిస్తోంది.

ప్రత్యేక ట్రైనర్లతో.. తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో చెరో మూడు పీఎంశ్రీ పాఠశాలల్లో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులు అమలు చేస్తున్నారు. తరగతులు బోధించేందుకు సమగ్ర శిక్షా విభాగం వృత్తి విద్యా శిక్షకులను నియమించింది. ఏయే రంగాల్లో అవకాశాలున్నాయి, సమస్యలను ఎలా అధిగమించాలనేదానిపై ఆటోమోటివ్ కోర్సుకు దిశేంద్ర, ఎలక్ట్రానిక్స్‌కు మూర్తి శిక్షణ ఇస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఇటీవల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఆటోమోటివ్ వృత్యంతర శిక్షణకు వెళ్లారు. ద్విచక్రవాహన షోరూంలో శిక్షణ పొందారు.

ద్విచక్రవాహన షోరూంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఎక్కడైనా రాణించవచ్చు

ఎనిమిది రోజులపాటు ద్విచక్రవాహన షోరూంలో వృత్యంతర శిక్షణ పొందాను. వాహనాలకు ఎదురయ్యే సమస్యలను తెలుసుకున్నా. మరమ్మతుల గురించి అవగాహన వచ్చింది. ముఖ్యంగా ద్విచక్రవాహనాల పెట్రోల్ ట్యాంకులోకి గాలివెళ్తే తొందరగా స్టార్ట్ అవ్వవని చెప్పారు. అదే సమస్య మా పక్కింటి అన్నయ్య వాహనానికి వస్తే నేను వెంటనే ట్యాంకు తెరిచి సరిచేసిన రెండు నిమిషాల తర్వాత స్టార్ట్ అయ్యింది. సీతాకాలంలో ఈ సమస్య అధికంగా ఉంటుందని తెలుసుకున్నాను. నైపుణ్యం ఉంటే ఎక్కడైనా ఉద్యోగం సంపాదించవచ్చు. స్వయంగా షెడ్డు పెట్టుకొని అయినా ఉపాధి పొందొచ్చనే ధీమా వచ్చింది. **- తిర్రే మణిదీప్, పదో తరగతి**

నైపుణ్యం సొంతం

ద్విచక్రవాహన విడిభాగాల షోరూంలో ఇంటర్న్‌షిప్ చేశాను. వాహనాలకు ఉండే విడి భాగాల పనితీరుతో పాటు, కొనుగోలుదారులతో, వాహనం మరమ్మతులకు తెచ్చేవారితో ఎలా మాట్లాడాలి, వ్యాపార మెలకువలు బాగా అర్థమయ్యాయి. ఈ శిక్షణ ద్వారా భావ వ్యక్తీకరణ, షోరూం నిర్వహణ నైపుణ్యాలు నేర్చుకున్నాను. కొలువు సాధించేందుకు ఇవి దోహదపడతాయి. ఈ నైపుణ్యంతో సులభంగా ఉద్యోగం సాధించవచ్చు. **- ఎస్.దేవిశ్రీ, పదో తరగతి**

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం గాంధీబొమ్మ కూడలిలోని కుళాయి కోసం తవ్విన గుంత పూర్తిగా పూడ్చకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది **- వెంకట్**

✔ గుంతను పూర్తిగా పూడ్చిస్తాం. **- వెంకటేశ్వరరావు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్**

? తాడేపల్లిగూడెం బ్యాంక్‌కాలనీలో రహదారిపై మురుగు చేరి రహదారి పాడవుతోంది **- ప్రీతమ్, స్థానికుడు**

✔ రహదారిపై మురుగు నిలవకుండా చూస్తాం **- సోమేశ్వరరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్**

చెత్త శుభ్రం.. **అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే:** అత్తిలి పంచాయతీ కుమ్మర వీధిలో రహదారిపై చెత్త వర్షం కారణంగా కుళ్లి దుర్గంధం వెదజల్లుతోందని శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అత్తిలి పంచాయతీ కార్యదర్శి జి.భాస్కర్ స్పందించారు. చెత్తను పొక్లెయిన్‌తో శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం

బురద తొలగింపు.. **తణుకు, న్యూస్‌టుడే:** 'తప్పు వారిది.. దిద్దుబాటు వీరిది' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జాతీయ రహదారి అధికారులు స్పందించారు. ఉదయం ఉండ్రాజవరం వెళ్లే రోడ్డులో పేరుకుపోయిన బురదను యంత్ర సహాయంతో తొలగించేందుకు చర్యలు చేపట్టారు. వర్షం వచ్చినప్పుడు, స్థానిక ప్రజాప్రతినిధులు హెచ్చరించినప్పుడు కంటి తుడుపు చర్యగా వచ్చి శుభ్రం చేసి వెళ్లిపోవడం జాతీయ రహదారి అధికారులకు పరిపాటిగా మారిందని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. సర్వీసు రోడ్డు బాగు చేసి సమస్యకు పరిష్కారం లభించేలా చూడాలని కోరుతున్నారు.

వేద పాఠశాల ప్రారంభం

ప్రాంగణంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

కొబ్బరితోట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: శంకరమఠం ఆధ్వర్యంలో కొబ్బరితోటలో వేద పాఠశాలను శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ తరం శంకరమఠం నిర్వాహకుడు వేమూరి రామం మాట్లాడుతూ శృంగేరిమఠం సంప్రదాయలను అనుసరిస్తూ ఎనిమిదేళ్ల పిల్లలను చేర్చుకుని 12 సంవత్సరాల వరకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ★ మండలంలో కొత్తగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను శనివారం ఎమ్మెల్యే శ్రీనివాస్ సత్కరించారు. ★ పెంటపాడు వెలంపేటలోని గోకీశ్వర మహోత్సవాల్లో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సత్కరించారు. తెదేపా మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు, ముదునూరు సొసైటీ ఛైర్మన్ దాసరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

10న వాయులింగేశ్వరస్వామి కల్యాణం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, దేవాదాయశాఖ సహకారంతో ఈనెల 10న వాయులింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు ఉద్దరాజు కాశీవిశ్వనాథరాజు శనివారం తెలిపారు. ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆనంద ఫంక్షన్ హాల్‌లో వాయులింగేశ్వరస్వామి, జ్ఞాన ప్రసునాంబిక దేవి కల్యాణ మహోత్సవం, ఉదయం నుంచి కాళహస్తి దేవాలయం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు ఉంటాయని, భక్తులందరూ స్వామివార్ల కల్యాణ వేడుక తిలకించాలన్నారు.

సమన్వయంతో తుపాను నష్టాన్ని నియంత్రించాం

ఖండవల్లిలో సరకులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

ఇరగవరం, తణుకు, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా అధికారులు, కూటమి నాయకులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శనివారం ఇరగవరం మండలంలోని 250 కుటుంబాలకు నిత్యావసర సరకులు రాధాకృష్ణ అందజేసి మాట్లాడారు. ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం, కిలో ఉల్లిపాయలు, పంచదార, బంగాళా దుంపలు, పామాయిల్ అందజేశారు. తుపాను ప్రభావంతో ఇబ్బందులు పడిన బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తుపానుకు తణుకు నియోజకవర్గంలో కూలిన చెట్లు, విద్యుత్తు స్తంభాలను విద్యుత్తు, అగ్నిమాపక, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించారని చెప్పారు. అధికారులు, కూటమి శ్రేణులను రాధాకృష్ణ అభినందించారు. తహసీల్దార్ ఎం.సుందరరాజు, సర్పంచి ఎం.నాగమణి, కూటమి నాయకులు పాల్గొన్నారు. ★ కాలిపట్నంలో 13 పేద కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం, నిత్యావసర వస్తువులు అందించినట్లు పౌర సరఫరాల శాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు.

సత్ప్రవర్తనతో సేవలందించాలి: డీఎంహెచ్‌వో

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తితో మాట్లాడుతున్న గీతాబాయి

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఆసుపత్రికి వచ్చే రోగులను సత్ప్రవర్తనతో వైద్య సేవలందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి గీతాబాయి సూచించారు. శనివారం పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, శుభ్రత, రికార్డుల నిర్వహణ పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగుల పట్ల ప్రేమ పూర్వకంగా మెలగాలని, సకాలంలో సేవలు అందించాలని ఆమె వైద్య సిబ్బందికి సూచించారు. వైద్యాధికారి గులాబ్ రాజ్‌కుమార్, సీహెచ్‌వో సత్యనారాయణ, పీహెచ్‌ఎన్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయ అధికారి తదితరులు

కొనసాగుతున్న అవినీతి రహిత సమాజ స్థాపన

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రంథాలయంలోని అవినీతి రహిత సమాజస్థాపన కార్యక్రమం శనివారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ అవినీతిని అరికట్టేందుకు చేయాల్సిన కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ సిబ్బంది, సీనియర్ సిటిజన్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

సృజనాత్మకత వెలికి తీసేందుకు పోటీలు

బహుమతులు అందుకున్నవారితో మానవత సభ్యులు

తణుకు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రతిభా పోటీలు దోహదం చేస్తాయని మానవత సంస్థ రాష్ట్ర విస్తరణ అభివృద్ధి కమిటీ కన్వీనర్ కోడూరి రాధాపుష్పావతి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మానవత కెరీర్ గైడెన్స్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా శాంతి ర్యాలీ ఛైర్మన్ గమిని రాంబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అమరజీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు సభ్యుడు గోకవరపు కాశీవిశ్వేశ్వరరావు ఆర్థిక సహాయంతో బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి అధ్యక్షతవహించారు. ఎంఈవో బండి ఆంజనేయులు, కటారి శారదాదేవి, కటారి కాశీవిశ్వనాథరాజు, ఆలపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఇరగవరం, న్యూస్‌టుడే: మానవత సేవా సంస్థ తణుకు శాఖ ఆధ్వర్యంలో రేలంగి ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'రాష్ట్ర అవతరణలో పొట్టి శ్రీరాములు పాత్ర' అనే అంశంపై శనివారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఎం.మహాలక్ష్మి (ప్రథమ), డి.లావణ్య (ద్వితీయ), ఎం.ఈశ్వరి(తృతీయ) స్థానం సాధించారు. విజేతలకు జ్ఞాపిక, ధ్రువ పత్రాలు అందించారు. మానవత శాంతిరథం ఛైర్మన్ గమిని రాంబాబు, తణుకు మండల అధ్యక్షుడు కడించెర్ల రాజరాజేశ్వరరావు, దాట్ల సత్యనారాయణ రాజు, కడించెర్ల శ్రీనివాస గుప్త పాల్గొన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

తణుకు, న్యూస్‌టుడే: గీత వృత్తి రక్షణ బాట కార్యక్రమంపై ఆదివారం స్థానిక అమర వీరుల భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా గీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కామన మునిస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గీత వృత్తి పట్ల వ్యతిరేకంగా పని చేస్తోందన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను, జీవోలను ప్రభుత్వం రద్దు చేసి గీత కార్మికుల జీవితాలను రోడ్డున పడేసిందన్నారు. ఈ సమావేశానికి అన్ని పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాలు హాజరవుతారని పేర్కొన్నారు.

కవితా కల్పవల్లి దేవులపల్లి

తణుకు, న్యూస్‌టుడే: కవితా కల్పవల్లి, భావ కవితల పాలవెల్లి, తెలుగు కళామతల్లి సిగలో విరిసిన సిరిమల్లి దేవులపల్లి అని సాహితీ సామ్రాజ్యం వ్యవస్థాపకులు తాడినాడ భాస్కరరావు కొనియాడారు. సినీ గేయ రచయిత దేవులపల్లి కృష్ణ శాస్త్రి జయంతి సందర్భంగా భాస్కరరావు అధ్యక్షతన శనివారం స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్రపై వక్తలు మాట్లాడారు. అనంతరం కన్‌స్ట్రక్షన్ సైట్ ఇంజినీర్ బూరుగుపల్లి నవీన్‌ను నిర్వాహకులు సత్కరించారు. గ్రంథాలయాధికారి గుత్తికొండ కృష్ణారావు, విశ్రాంత గ్రంథాలయాధికారి నున్న వెంకటరామారావు, గుత్తికొండ స్రవంతి, పలువురు పాఠకులు పాల్గొన్నారు.

నవీన్‌ను సత్కరించిన నిర్వాహకులు

కరదీపికలు.. ప్రగతి సూచికలు

దండగర్ర జడ్పీ ఉన్నత పాఠశాలలో కరదీపికతో బోధిస్తున్న ఉపాధ్యాయిని

తాడేపల్లిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో గాడి తప్పిన విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయి. సర్కారు బడుల్లో చేపడుతున్న మార్పులు విద్యాభివృద్ధికి దోహదపడుతున్నాయి. తొలిసారిగా ఉపాధ్యాయులకు కరదీపిక (హ్యాండ్ బుక్) పేరుతో పుస్తకాలు అందించింది. ఎస్‌సీఈఆర్‌టీ సహకారంతో 'సమగ్ర శిక్షా' ద్వారా 'సామర్థ్యాధారిత బోధన- అభ్యసన ఉపాధ్యాయ వనరు' పేరుతో వీటిని రూపొందించింది. బోధనలో కొత్తదనాన్ని ప్రోత్సహించేలా, మూస విధానానికి తిలోదాకాలిచ్చేలా వీటిని రూపుదిద్దారు.

★ తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో 331 పాఠశాలల్లో 22,342 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు సబ్జెక్టుల వారీగా కర దీపికలను రూపొందించారు. ఒక్కో ఉపాధ్యాయుడికి వారి తరగతుల ఆధారంగా మూడు నుంచి అయిదు చొప్పున అందజేశారు. ప్రతి పీరియడ్ బోధన సమయం, ఉపయోగించిన టీఎల్ఎం, అభ్యసన కృత్యాలు, రిమార్కులను వీటిలో ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. అకడమిక్ క్యాలెండర్‌లోని పని దినాలతో దీనిని అనుసంధానం చేశారు. ఏ రోజు ఏఏ సబ్జెక్టులు, అంశాలు ఎలా చెప్పాలో వీటిలో తేదీలతో సహా వివరించారు. 'విద్యా పురోగతికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని' దండగర్ర జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ తెలిపారు.

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
తాడేపల్లిగూడెం	93	7,539
పెంటపాడు	65	3,606
తణుకు	49	4,790
అత్తిలి	68	3,243
ఇరగవరం	56	3,164

చివరి మజిలీకీ చిక్కులే

పెంటపాడు మండలం పరిమెళ్ల గ్రామ శ్మశాన వాటికకు వెళ్లే మార్గం అధ్వానంగా మారింది. రహదారిపై వర్షపు నీరు నిలిచిపోతుండడంతోపాటు ఇరువైపులా తుప్పలు దట్టంగా పెరిగాయి. చెత్త కూడా ఇక్కడే పారబోస్తుండడంతో చివరి మజిలీకి చిక్కులు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం టూటౌన్**

డంపింగ్ యార్డును తలపిస్తున్న శ్మశాన వాటిక

ఆలయ పాలకవర్గం ప్రమాణస్వీకారం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బల్లిపాడు మదన గోపాలస్వామి దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం ఆలయ కార్యనిర్వహణాధికారి లోకనాథ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడిగా గారపాటి వెంకట సుబ్బారావు, సభ్యులుగా ఆకుల వేంకటేశ్వరరావు, తిరుపతి రత్నాకరరావు, కొల్లి సంతోషం, పెద్దింటి శ్రీనివాసాచార్యులు, దాసం ఆదినారాయణ, మీసాల రత్నకుమారి, గుమ్ములూరి రాధ, పెచ్చెట్టి సత్యవతి, దేవభక్తుల కమలమ్మ, పెద్దింటి సత్యనారాయణాచార్యులు ప్రమాణస్వీకారం చేశారు. ముత్యాల నాగేశ్వరరావు, గారపాటి ధనరాజు, విత్తంశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.



నిత్యావసర సరకుల పంపిణీ

జగన్నాథపురం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: జగన్నాథపురంలో కూటమి నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. సర్పంచి చంద్రిక అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. అనంతరం 100 కుటుంబాలకు సరకులు అందజేశారు. నాయకులు గడ్డం సాల్మన్‌రాజు, అరిగెల కృష్ణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

స్తంభం ఒరిగి.. ఆందోళన పెరిగి

గణపవరం మండలం సరిపల్లె శివారు కొత్తపల్లి మార్గంలో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. ఆక్వా చెరువుల వద్దకెళ్లే పొలాలు, కాలువల వెంబడి తీగలు వేలాడుతున్నాయి. ఎప్పుడు తీగలు తెగిపోతాయోనని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు తీగలను సరిచేయిస్తామని విద్యుత్తు ఏఈ పరమేశ్వరరావు తెలిపారు. **- న్యూస్‌టుడే, గణపవరం**

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయండి

బాబూరావు చిత్రపటానికి నివాళులర్పిస్తూ..

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని వేల్పూరు కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు బళ్ల చినవీరభద్రరావు ప్రభుత్వాన్ని కోరారు. వేల్పూరు లోని పార్వతీదేవి ఆలయ ప్రాంగణంలో శనివారం భవన నిర్మాణ కార్మికుల సంఘం (సీఐటీయూ అనుబంధం) సమావేశం యర్రా మల్లికార్జునరావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఇటీవల మృతి చెందిన కార్మిక ఉద్యమ నేత చింతకాయల బాబూరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 14 మందితో సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బళ్ల చిన వీరభద్రరావు, అధ్యక్షుడిగా వాటాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పోరపల్లి రామకృష్ణ, కార్యదర్శి, సహ కార్యదర్శిగా అల్లాడి నాగబలరాం, లంకే దుర్గారావు, కోశాధికారిగా బొక్కా బాలాజీరావుతోపాటు మరికొంతమంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

తణుకు, న్యూస్‌టుడే: సివిల్ సప్లై, ఎస్‌డబ్ల్యూసీ జట్టు కార్మికులు బాబూరావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బాబూరావు రైస్ మిల్లులో కార్మికుడిగా జీవితం ప్రారంభించి సీఐటీయూ అఖిల భారత నాయకుడిగా ఎదిగారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ అన్నారు. నాయకులు రంగారావు, శ్రీనివాసరావు, కాంతారావు, ఏసు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కదలని మురుగు.. వదలని అవస్థలు

పేదల కాలనీల్లో సమస్యల మోత

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం నియోజకవర్గం పరిధిలోని పేదల కాలనీలకు జలగండం వీడడం లేదు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అట్టహాసంగా ప్రారంభించిన సెంటు స్థలంలో ఇళ్ల నిర్మాణాలు పేదల పాలిట శాపంగా మారాయి. పేదల కోసం ఊళ్లు నిర్మిస్తున్నామని బాకా ఊదిన నాటి వైకాపా పాలకులు వాటిని పూర్తి చేయడాన్ని గాలికి వదిలేయడంతో ఆయా కాలనీల్లో నివాసం ఉండేవారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. నిత్యం సమస్యలు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

కుంచనపల్లి విద్యుత్తు ఉప కేంద్రం సమీపంలోని కాలనీలో చేరిన వర్షం నీరు

మండలం /గ్రామం	మంజూరైన ఇళ్లు	పూర్తయినవి	ప్రారంభం కానివి
తాడేపల్లిగూడెం	3031	2870	820
పట్టణం	3694	2630	401
పెంటపాడు	2259	1961	312
మొత్తం	8994	7461	1523

చినుకుపడితే అడుగేయలేం

కుంచనపల్లి కాలనీలో చినుకు పడితే అడుగు వేయలేని దుస్థితి. దారులు పుంత రోడ్లను తలపిస్తున్నాయి. పట్టణానికి దూరంగా ఉండడం.. కాలనీలో సరైన వసతులు లేక నివాసం దుర్భరంగా మారింది. **- ఎం.కృష్ణవేణి, కుంచనపల్లి**

తాగునీటికీ తప్పని తిప్పలు

పెంటపాడు మండలం బి.కొండేపాడు కాలనీలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. ఉదయం వీధి శివారులో ఒకసారి మాత్రమే కుళాయి వస్తుంది. వాడుకోవడానికి వేరే చోట నుంచి తెచ్చుకోవాల్సిందే. నివాసాల మధ్య మురుగు చేరి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు వృద్ధి చెంది కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. **- నాగలక్ష్మి, బి.కొండేపాడు**

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్ట్, తణుకు

E.P.No. 5/2020 in O.S.No. 290/2015

(సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం)

Between:

కొండవీటి బాబు తండ్రి వెంకట్రామయ్య - DHR

మరియు

గోకులమండ లక్ష్మి, భర్త విజయ్ ఇంటి నం. 2-7/1-14/A, సంజీవనగర్, నిడదవోలు - JDR

DHR తరఫున చేసిన వేలం ప్రకటన

పై నంబరు గ్రంథంలో JDR అయిన గోకులమండ లక్ష్మి వారి వద్ద నుండి DHR కి రావలసిన బాకీ రాబట్టుకొనే నిమిత్తము ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్ట్‌వారు ది. 20-11-2025 తేదీన ఉదయం 11-00 లకు బహిరంగముగా వేలము వేయుదురని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది. ఆసక్తి గలవారు శ్రీ కోర్ట్ వారు విధించిన షరతులకు లోబడి పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

వేలం షెడ్యూలు దాఖలా ఆస్తి: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం జిల్లా రిజిస్ట్రార్ వారి పరిధి తణుకు మండలం, సజ్జాపురం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసు పరిధిలో తణుకు మున్సిపాలిటీ పరిధిలో గల జిరాయితీలిటీ రి.స.నెం. 35/4 దగ్గర ఇంటి నం. 35-47-6 పూరా 405.4 చ.గజముల స్థలములో 64 చ.గజముల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: **తూర్పు:** 24 అ JDR మిగిలిన స్థలము, **దక్షిణం:** 24 అ JDR మిగిలిన స్థలము, **పడమర:** 24 అ మున్సిపల్ రోడ్, **ఉత్తరం:** 24 అ మున్సిపల్ రోడ్

ఈ హద్దుల మధ్య గల చ.గ. 64 చ.గజముల ఖాళీ నివేశన స్థలము.

SRO Value Rs. 16,00,000=00

పిటిషనర్ విలువ Rs. 18,00,000=00

తణుకు 01-11-2025 సం/- యామజాల సత్యనారాయణమూర్తి అడ్వకేట్, తణుకు, 98499 19010

(c) eenadu

కడప గడపకు స్వాగతం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం కడపకు వచ్చిన మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పుష్పగుచ్ఛం అందించారు. రాష్ట్ర అతిథి గృహంలో హైకోర్టు న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి కూడా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

వారెవ్వా పోరుమామిళ్ల చెరువు



మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పోరుమామిళ్ల చెరువు నిండుకుండను తలపిస్తోంది. గత నెలలో బ్రహ్మంసాగర్ నుంచి 0.50 టీఎంసీ నీటిని నింపారు. ఇటీవల వర్షాలకు మలిచెవ్వ వాగు నుంచి అధికంగా వరద నీరు వచ్చింది. మొత్తంగా 0.72 టీఎంసీ నీటితో చెరువు కళకళలాడుతూ కనువిందు చేస్తోంది. **- న్యూస్‌టుడే, పోరుమామిళ్ల**

ఈనాడు
వైఎస్సార్ కడప

అపర బ్రహ్మల అపరంజి బొమ్మలు

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా కడప నగర సమీపంలోని వైవీయూలో శనివారం ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. విద్యార్థుల కుంచె నుంచి జాలువారిన చిత్రాలు ఇక్కడ ప్రదర్శించారు. సహజత్వం ఉట్టిపడేలా ఉన్న ఈ చిత్రాలను పలువురు తిలకించి ఆశ్చర్య చకితులయ్యారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తిలకించి చిత్రకారులను అభినందించారు.

ప్రదర్శనను తిలకిస్తున్న వెంకయ్య నాయుడు

నువ్వే బాగున్నావ్..: చిత్రంతో విద్యార్థిని

నాట్య రూపాల మయూరి

ఎంత చక్కగున్నదో: చిత్రాన్ని ఆసక్తిగా తిలకిస్తూ...

బొమ్మలు పక్కకి గుర్తులు: చిత్రాల వద్ద సెల్ఫీ తీసుకుంటున్న యువతుల సందడి

- ఈనాడు, కడప- న్యూస్‌టుడే, మారుతీనగర్(కడప)

92 శాతం మందికి పింఛన్లు

కడప (గ్రామీణ), న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ మొదటిరోజైన శనివారం సజావుగా సాగింది. గ్రామ, వార్డు సచివాలయ సహాయకులు ఉదయం నుంచి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదు అందించారు. నవంబరు నెలకు గాను అన్ని పింఛన్లు కలిపి 2,56,197 మంది లబ్ధిదారులకు రూ.111,46,48,000 సొమ్ము మంజూరైంది. సాయంత్రానికి సుమారు 92 శాతం పంపిణీ చేసినట్లు డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి తెలిపారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా ఈ నెల 5న అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తులకు ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ ఆర్‌ఎం గోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని డిపోల నుంచి ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులు ఈ నెల 4వ తేదీ సాయంత్రం బయలుదేరి వెళ్తాయని వివరించారు. ముందస్తు టిక్కెట్లు కావాల్సిన వారు ఆయా బస్టాండ్లలో రిజర్వేషన్ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

పద్మవ్యూహంలో పట్టణ వాసులు

నానాటికీ పెరుగుతున్న వాహనాలు.. అందుకు అనుగుణంగా విస్తరణకు నోచని రహదారులు.. ప్రణాళికలు లేకుండా వెలుస్తున్న కట్టడాలు.. నిలిపేందుకు ప్రత్యేకంగా వసతులు లేని భవనాలు, దుకాణ సముదాయాలతో పట్టణాల ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపిస్తున్నాయి. వీటిలో చిక్కుకుంటున్న పట్టణ వాసులు అభివృద్ధి అభిమన్యుల్లా మారాల్సి వస్తోంది.

- కడప నగర విస్తీర్ణం: 164 చ.కి.మీ
- ద్విచక్ర వాహనాలు: 1.50 లక్షలు
- ఆటోలు: సుమారు 6– 7 వేలు
- కార్లు, ఇతర భారీ వాహనాలు: 8 వేలు

- పట్టణం: ప్రొద్దుటూరు
- జనాభా: 2.50 లక్షలు
- విస్తీర్ణం: 7 కిలో మీటర్లు
- ద్విచక్ర వాహనాలు: లక్ష
- కార్లు : 10 వేలు
- ఆటోలు: 2 వేలు

ప్రొద్దుటూరు పట్టణంలోని గాంధీరోడ్డు, మార్కెట్ వీధి, హోమస్‌పేట, మెయిన్‌బజార్, మైదుకూరు రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువ. ఉదయం, సాయంత్రం సమయాల్లో ద్విచక్ర వాహనదారులు, పాఠశాలలు, కళాశాలల బస్సులు, విద్యార్థులు, సొంత పనుల నిమిత్తం ప్రజలు అధికంగా తిరుగుతుంటారు. ● గాంధీరోడ్డులో ఆసుపత్రులు, బ్యాంకులు, సూపర్‌మార్కెట్లు, మొబైల్ దుకాణాలు అధికంగా ఉండటంతో రద్దీగా ఉంటుంది. పార్కింగ్ స్థలాలు లేకపోవడం సమస్యగా మారింది. పలుచోట్ల మధ్యలో వాహనాలు పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకున్నా.. రోడ్లు ఇరుకుగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ● శాశ్వత పార్కింగ్ ప్రదేశాలు అవసరం. **- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు నేరవార్తలు**

కడపలో గోకుల్ లాడ్జి- వన్‌టౌన్ కూడలి, కోటిరెడ్డి కూడలి-గోకుల్ లాడ్జి మధ్య రహదారి మధ్యలో ద్విచక్ర వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతానికి వచ్చే కార్లకు స్థలాలు లేవు. ● రైల్వేస్టేషన్ రోడ్డులో జయనగర్ వ్యాయామ కళాశాల కూడలి నుంచి ఎన్జీవో కూడలి వరకు ఉన్న హోటళ్లు, ఇతర వ్యాపార సముదాయాల ఎదుటే పలు వాహనాలను నిలుపుతున్నారు. ● బళ్లారి రోడ్డు, రవీంద్ర నగర్ వంటి ప్రాంతాల్లో ఫంక్షన్‌హాళ్లకూ పార్కింగ్ వసతి లేక వాహనాలు రోడ్డెక్కుతున్నాయి. ● ట్రంకు రోడ్డులో పరిస్థితి మరింత దారుణం. ● పాత కూరగాయాల మార్కెట్, బీకేఎం వీధి, వైవీ స్ట్రీట్ ప్రాంతాల్లో నిత్యం వేల మంది అవస్థలు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, కడప నగరపాలక, కడప నేరవార్తలు**

పట్ట లేనంత కష్టం

పోరుమామిళ్ల మండలం పరిధిలోని టేకూరుపేట, రహ్మత్ సాహెబ్‌పేట, చిన్నయరసాల, తిరువెంగళాపురం, సూరిశెట్టిపల్లి, బాలిరెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, తోకలపల్లి గ్రామాల రైతులు మొక్కజొన్న అధికంగా సాగు చేశారు. పంట కోత కోసిన తర్వాత రహదారులపై ఆరబెట్టారు. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాల నుంచి రక్షించుకునేందుకు పట్టలు లేకపోయాయి. దీంతో కంకులు తడిసి మొలకలు వచ్చాయి. పెట్టిన పెట్టుబడి కూడా చేతికందే పరిస్థితి లేకపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మండల వ్యాప్తంగా 360 ఎకరాల మేర పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించారు. **- న్యూస్‌టుడే, పోరుమామిళ్ల**

చచ్చినా చావే

బద్వేలు మండలం తిప్పనపల్లె దళితవాడలో శ్మశానానికి దారి లేకపోయింది. దీంతో ఎవరైనా మృతిచెందితే అంత్యక్రియలు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మొంథా తుపాను ప్రభావంతో ఇటీవల భారీ వర్షాలు కురిసి వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ గ్రామానికి చెందిన ఓ వృద్ధుడు మరణిస్తే.. మృతదేహాన్ని నీటిలో మోసుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి తలెత్తింది. **- న్యూస్‌టుడే, బద్వేలు**

దేవుడి తోడు.. మనదే కప్పు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: భారత మహిళల క్రికెట్ జట్టు ఉమెన్స్ వరల్డ్ కప్ సాధించాలని కోరుతూ కడప నగరంలోని దేవుని కడప ఆలయంలో పలువురు శనివారం పూజలు చేశారు. ఆదివారం నాటి మ్యాచ్‌లో భారత జట్టు గెలిచేలా చూడు దేవుడా అంటూ కలియుగ దైవం వేంకటేశ్వరుని మహిళా క్రికెటర్లు వేడుకున్నారు. కడప క్రీడాకారిణి నల్లపురెడ్డి శ్రీచరణి ఉత్తమంగా రాణించాలని కోరుకున్నారు. మహిళా క్రికెటర్లు శ్రీవల్లి, హసిపా, హారిణి, రేష్మా, కుశాల, లాస్య, చరిత, అయిషా, మౌనిక తదితరులు పూజలు చేసిన వారిలో ఉన్నారు.

పారిశ్రామికానికి ప్రోత్సాహం

ఔత్సాహికులకు అందనున్న రాయితీలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఒక పరిశ్రమ ఏర్పాటైతే చదువుకున్న పిల్లలకు వేలల్లో ఉద్యోగాలొస్తాయి. పరిసరాల్లో చిన్నచిన్న వ్యాపారాలు పెరిగి పలువురి జీవితాలు బాగుపడతాయి. పన్నుల రాబడి అధికమై ఆదాయం వస్తుంది. తద్వారా అభివృద్ధి వేగవంతమవుతుంది. ఈ విషయాన్ని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. అందులో భాగంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు పారిశ్రామిక ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. ఈ రాయితీ మొత్తం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తోంది.

అప్పుల ఊబిలోకి నెట్టిన వైకాపా

వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి చూపే వాటిలో పారిశ్రామిక రంగం ఒకటి. ఎంతో ప్రాధాన్యమున్న ఈ రంగాన్ని గత ప్రభుత్వం ఐదేళ్లలో తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసింది. దీనికితోడు ఎస్సీ, ఎస్టీలను కోటీశ్వరులను చేస్తామంటూ ఆర్భాటంగా చేపట్టిన వైఎస్సార్ జగనన్న బడుగు వికాస పథకం పేదలను మరింత దిగజార్చి.. వారిని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేసింది.

ఆసరాగా నిలుస్తున్న కూటమి

గతంలో ప్రోత్సాహకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న పారిశ్రామికవేత్తలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈ పరిశ్రమలను ప్రోత్సహించాలని రాయితీలు అందిస్తోంది. నాడు జగన్ ప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని నిర్లక్ష్యం చేసి పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలను ఇవ్వకుండా మోసం చేయగా.. కూటమి ప్రభుత్వం వారిని ఆదుకునే దిశగా చర్యలు చేపట్టింది.

ఖాతాలకు జమ కానున్న సొమ్ములు

వైఎస్సార్ కడప జిల్లాలో 2004 యూనిట్లకు గాను రూ. 156.51 కోట్లు విడుదలయ్యాయి. అన్నమయ్య జిల్లాలో 704 యూనిట్లకు గాను రూ. 47.13 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ రాయితీలు కూడా ఉన్నాయి. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన 650 ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్‌కు రాయితీలు అందనున్నాయి. బస్సులను ఏర్పాటు చేసుకున్న ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం రాయితీ ఖాతాల్లో పడనుండగా... ఇతర ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ లబ్ధిదారులకు 20 శాతం వరకు జమ కానుంది.

రామయ్య క్షేత్రంలో భక్తజన సందోహం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పవిత్ర కార్తిక మాసంలోని ఏకాదశిని పురస్కరించుకుని ఒంటిమిట్ట కోదండ రామాలయం భక్తులతో శనివారం కిటకిటలాడింది. తెలుగు రాష్ట్రాల నుంచి సందర్శకులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఇష్టదైవం శ్రీరామచంద్రమూర్తిని దర్శించుకున్నారు. సీతమ్మ ఎదుర్కోలు మండపం, ధ్వజస్తంభం, బలిపీఠం, రామలింగేశస్వామి ఆలయం వద్ద అతివలు భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు. పుట్ట వద్ద నాగేంద్రుడికి పూజలు చేశారు. తితిదే అన్నదానంలో భోజనం చేసేందుకు యాత్రికులు చాలామంది తరలిరావడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది.

శ్రీకారం చుట్టుకున్న మహోత్సవం

ప్రత్యేక పూజలు చేస్తున్న వీరబ్రహ్మేంద్ర స్వామి పూర్వపు మఠాధిపతి కుటుంబ సభ్యులు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి మహోత్సవాలు బి.మఠంలోని స్వామి వారి మఠప్రాంగణంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత సుప్రభాత స్తోత్ర పారాయణం, వేదస్వస్తి, ఉపనిషత్తు పారాయణం, అనుజ్ఞ, మహా గణాధిపతి, గోపూజలు, పంచగవ్య పాశనం, కలశ స్థాపన నిర్వహించారు. రాత్రి హరికథా కాలక్షేపం ఏర్పాటు చేశారు. కార్తిక శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని ఆదివారం 417 కలశాలతో మాడ వీధులగుండా ఊరేగింపు నిర్వహిస్తారు.

కార్మికునికో కార్డు

అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేస్తున్నాయి. ఈ-శ్రమ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కార్మికుల గుర్తింపునకు ఈ పోర్టల్‌లో ఉచిత నమోదుకు అవకాశం కల్పిస్తోంది. వైఎస్సార్ జిల్లాలో 4,89,186 మంది కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. ఇప్పటికీ సుమారు 3,79,537 మందే ఈ-శ్రమ్ కార్డులు పొందారు. **- న్యూస్‌టుడే, గోపవరం**

ఎవరు అర్హులు

- 18-59 ఏళ్ల వయసు ఉన్న కార్మికులు

ఈ కార్డులకు అర్హులు. అసంఘటిత రంగ కార్మికులు వీటిని పొందడం ద్వారా సామాజిక భద్రత లభిస్తుంది. ఇప్పటివరకు కొన్ని పథకాలు కుటుంబంలో ఒక్కరికే వర్తించేవి. ఫలితంగా కుటుంబంలో ఒకరిద్దరు కార్మికులుంటే నష్టపోయే పరిస్థితి. ఈ-శ్రమ్‌తో ప్రతి అసంఘటిత కార్మికుడికి సామాజిక భద్రతతోపాటు వివిధ పథకాలు అందుతాయి.

దరఖాస్తు ఇలా

- ఈ-శ్రమ్ గుర్తింపు కార్డు కోసం చరవాణిలో గూగుల్ ద్వారా సొంతంగా దరఖాస్తు చేసుకోవచ్చు.
- కార్మిక శాఖ కార్యాలయాలు, సీఎస్‌ఈ కేంద్రాల ద్వారానూ దరఖాస్తు చేసుకోవచ్చు.

- ప్రస్తుతం జిల్లాలోని కార్మికులు: 4,89,186
- ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు: 3,79,537
- ఇంకా నమోదు కావాల్సిన వారు: 1,09,649

ఆర్థిక ప్రయోజనం

- ఈ-శ్రమ్‌తో ప్రతి అసంఘటిత రంగ కార్మికుడికి ఏడాదిపాటు సురక్షా బీమా యోజన ద్వారా రూ.2 లక్షల ప్రమాద మరణ, అంగవైకల్య బీమా ఉచితంగా వర్తిస్తుంది.
- వలస కార్మికులను ఎక్కడున్నారో గుర్తించి వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటారు.
- కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే చంద్రన్న బీమా సాయం కింద రూ.5 లక్షలు అందజేస్తారు.
- కార్మికుడి కుమార్తె, కార్మికురాలి వివాహ సందర్భంగా రూ.20 వేలను మూడేళ్ల తర్వాత ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో అందజేస్తారు.

మాన్‌ధనం

- పీఎం-శ్రమ యోగి మాన్ ధన్ (ఎస్ వైఎం) పథకానికి 18-40 ఏళ్ల వయస్సు కార్మికులు అర్హులు.
- కార్మికులు వయస్సు ప్రకారం కొంత నగదు చెల్లిస్తే అందుకు సరిపడా డబ్బును ప్రభుత్వాలు చెల్లిస్తాయి.
- 61 ఏళ్లు దాటిన తర్వాత కార్మికులకు పింఛను వస్తుంది.
- తక్కువగా రూ.55, ఎక్కువగా రూ.200 చెల్లించాల్సి ఉంటుంది.

ఇల్లు కట్టబోతే శాసనం లభ్యం

ప్రొద్దుటూరు, ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ సినీ హబ్ థియేటర్ వెనుక ఓ ఇంటి నిర్మాణం కోసం చేపట్టిన తవ్వకాల్లో శిలాశాసనం బయల్పడింది. భారత పురావస్తు పరిశోధన శాఖ డైరెక్టర్ మునిరత్నంరెడ్డి మాట్లాడుతూ.. క్రీస్తు శకం 1523 జనవరి 24న శాసనం వేయించినట్లు ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయలు తిరుమల దేవి పుణ్యం కోసం కావులూరు గ్రామంలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయం ప్రాకారం, కోడి(ఆలయం శిఖరం) కట్టించినట్లు అందులో పేర్కొన్నారన్నారు.

ఎగిరి దూకితే పతకమందెను

పోల్‌వాల్ట్‌లో జిల్లా విద్యార్థినుల ప్రతిభ

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఆ ఇద్దరూ పేదింటి బిడ్డలు. అయితేనేం క్రీడల్లో మెరికలు. పెండ్లిమర్రి మండలం గంగనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నారు. చదువుతో పాటు ఆటలన్నా ఆసక్తి ఎక్కువ. ఈ విషయాన్ని గమనించిన ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శివశంకర్‌రెడ్డి.. ప్రతిరోజూ పాఠశాల ముగిశాక పోల్‌వాల్ట్‌లో శిక్షణ ఇచ్చారు. దీంతో అనతికాలంలోనే ఆ ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 26 నుంచి 30 వరకు హరియాణాలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు.

బంగారు ఫౌజియా

పెండ్లిమర్రి మండలం వడ్లవాండ్లపల్లెకు చెందిన ఖాదర్, ఫరిదాల కుమార్తె సుహానా ఫౌజియా. పోల్‌వాల్ట్‌లో రాణిస్తోంది. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయి పోటీల్లో మూడుసార్లు బంగారు పతకాలు సాధించింది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ ఏడాది జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించాలనే లక్ష్యంతో శ్రమిస్తోంది.

వెండి పతక మోసిన

పెండ్లిమర్రి మండలం వడ్లవాండ్లపల్లెకు చెందిన రహీంబాషా, మహబీ దంపతుల కుమార్తె మోసిన. ఈమె ఇప్పటి వరకు మూడుసార్లు రాష్ట్రస్థాయి పోల్‌వాల్ట్ క్రీడలో పాల్గొని రెండు వెండి, ఒక కాంస్య పతకం సాధించింది. ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో సాగిన స్కూల్ గేమ్స్‌లో 1.65 మీటర్ల ఎత్తు ఎగిరి వెండి పతకం అందుకుని జాతీయ స్థాయి పోటీలకు మరోసారి అర్హత సాధించింది. క్రీడా కోటా కింద పోలీస్ శాఖలో ఉన్నత ఉద్యోగం సాధిస్తానని నమ్మకంగా చెబుతోంది.

ఏటా మూడు ఉర్దూ బడుల మూత

చిత్రంలో కనిపిస్తున్నది వైఎస్సార్ జిల్లా చాపాడు మండలం ఖాదర్‌పల్లె ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల. నాలుగేళ్ల క్రితం వరకు ఇక్కడ 90 మంది విద్యార్థులుండేవారు. గత ప్రభుత్వం నాడు-నేడు కింద రూ. 40 లక్షలతో ఇక్కడ ఆధునికీకరణ పనులు చేసింది. అయితే ఉపాధ్యాయులను నియమించడం మరిచింది. దీంతో ఇక్కడ చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపలేదు. ఫలితంగా ఆ సంఖ్య ప్రస్తుతం 12 మందికి పడిపోయింది. దీంతో ఖర్చు చేసిన రూ. లక్షల ప్రజాధనం నిరుపయోగంగా మారినట్లైంది. **- న్యూస్‌టుడే, చాపాడు**

- 1997లో ప్రభుత్వం ప్రత్యేక ఉర్దూ డీఎస్సీ నిర్వహించి ఎక్కడా ఖాళీల్లేకుండా పోస్టులు భర్తీ చేసింది.
- రోషిణి పథకం కింద 2000లో 400 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటుచేసింది.
- ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 262 ఉర్దూ మాధ్యమం పాఠశాలలున్నాయి.
- వైకాపా ప్రభుత్వం తన పాలనా కాలంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు.
- ఫలితంగా ఆయా పాఠశాలల్లో వందకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.
- ఈ పరిణామంతో గ్రామీణ ప్రాంతాల్లో ఏటా మూడు నుంచి నాలుగు ఉర్దూ బడులు జిల్లా వ్యాప్తంగా మూతపడుతున్నాయి.
- ఖాళీలున్న చోట్ల వాలంటీర్ల నియామకానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని కడప డీఈవో షంషుద్దీన్ తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

(c) eenadu

సమైక్యత.. సంస్కృతి పరిరక్షణలో యువత కీలకం

● మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఈనాడు, కడప; న్యూస్‌టుడే, యోవేవి: దేశ సమైక్యత, సంస్కృతి, విలువలను కాపాడటంలో యువత కీలకపాత్ర పోషించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం ఆయన కడప వచ్చారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకల్లో పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. మన కట్టుబొట్టు, సంస్కృతీ సంప్రదాయాలు, వేషభాషలు, యాసను కాపాడుకోవాలన్నారు. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులకు కొంత సమయాన్ని తప్పక కేటాయించాలని సూచించారు. దేశం బలోపేతం కావాలంటే యువత తమ శక్తి, సామర్థ్యాలను గుర్తించి, సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి యోగి వేమన బోధనలు మార్గదర్శకమన్నారు. మాతృభాషకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అనంతరం వర్సిటీ చిత్రకళా విభాగం విద్యార్థులు గీసిన ఛాయాచిత్రాలను వెంకయ్యనాయుడు పరిశీలించి, వారిని అభినందించారు. కార్యక్రమంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, వీసీ బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ పద్మ, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు తదితరులు పాల్గొన్నారు.


వల్లభ్ భాయ్ పటేల్ చిత్రాన్ని పరిశీలిస్తున్న వెంకయ్యనాయుడు తదితరులు

యువ స్ఫూర్తి.. సేవా నిరతి

జాతీయ సేవా పథకంతో గ్రామాల దత్తత
పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- న్యూస్‌టుడే, వేంపల్లె

కుమ్మరాంపల్లె వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

తరగతి గదుల్లో ఎప్పుడు ల్యాప్‌టాప్‌లతో కుస్తీ పడుతూ అధ్యాపకులు చెప్పే పాఠాలు వింటూ సాంకేతిక విద్యనభ్యసించే ట్రిపుల్ ఐటీ విద్యార్థులు కళాశాల ఆధ్వర్యంలో చేపట్టే జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) కార్యక్రమంలో భాగస్వాములై సేవల బాట పట్టారు. ఈ పథకం ద్వారా సేవాభావాన్ని పెంపొందించుకుని గ్రామాల దత్తత తీసుకుని ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించి అభివృద్ధి పనులు చేపట్టారు. తద్వారా గ్రామాల ప్రగతికి బాటలు వేశారు. ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లో ఎనిమిది వేల మంది విద్యార్థులు సాంకేతిక విద్యనభ్యసిస్తున్నారు. ఇక్కడ జాతీయ సేవా పథకానికి సంబంధించి 15 యూనిట్లు ఉన్నాయి. ఒక్కో యూనిట్‌లో దాదాపు వంద మంది విద్యార్థులు వాలంటీర్లుగా పని చేస్తున్నారు. వేంపల్లె, చక్రాయపేట మండలాల్లోని పలు గ్రామాలను వారు దత్తత తీసుకున్నారు. స్వచ్ఛ భారత్‌పై ర్యాలీలు నిర్వహించారు.

చేపట్టిన కార్యక్రమాలివి..

ఇడుపులపాయ ప్రాంగణంలోని ఇడుపులపాయ, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలపై గ్రామీణులకు అవగాహన కల్పించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. పరిసరాల శుభ్రత కోసం వీధుల్లో బ్లీచింగ్ చల్లించారు.

ఎంతో సంతృప్తి కలుగుతోంది

ఎన్‌ఎస్‌ఎస్ సేవా కార్యక్రమం ద్వారా దత్తత గ్రామాలకు వెళ్లి సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం తోటి విద్యార్థులతో కలిసి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో పెరిగిపోయిన పిచ్చిమొక్కలు తొలగించాం. వీధుల్లో బ్లీచింగ్ చల్లించి మొక్కలు నాటాం. కుమ్మరాంపల్లె గ్రామంలోని ఎస్సీ, ఎస్టీలలో కేంద్ర, రాష్ట్ర పథకాలపై అవగాహన కల్పించాం. ఎంతో సంతృప్తి కలుగుతోంది.

- రామతులసి, సివిల్ విద్యార్థిని, కసునూరు

యువతకు మార్గదర్శకం

ఎక్కడో పుట్టి ట్రిపుల్ ఐటీకి వచ్చి దత్తత గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉంది. ఆయా గ్రామాల్లో సంపూర్ణ అక్షరాస్యతపై తెలియజేస్తున్నాం. డ్రగ్స్ వాడకం వల్ల అనర్థాలు, ఇతరత్రా వాటిపై గ్రామీణ యువతకు అవగాహన కల్పించాం.

- గణకీర్తి, ఈసీఈ విద్యార్థిని, న్యూజండ్ల

పల్లెలకు సొబగులద్దుతున్నాం

తోటి విద్యార్థులతో కలిసి దత్తత గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడంతో నూతన సొబగులు సంతరించుకున్నాయి. గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు దయనీయంగా ఉన్నా వీధులన్నింటినీ బాగు చేయించాం. గ్రామాల్లోని ప్రతి ఒక్కరినీ కలిసి పొదుపు, సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన, ఇతర ప్రభుత్వ పథకాల గురించి తెలియజేస్తున్నాం. ఎవరికి వారు స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని గ్రామీణులకు హిత బోధన చేశాం.

- బాదంటి నాగదేవ్, ఈసీఈ విద్యార్థి, ఆదోని

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబర్ 02న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.



పోలీసు శాఖకు మంచి పేరు తేవాలి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: హోంగార్డులు జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకు రావాలని హోంగార్డుల కమాండెంట్ ఎం.మహేష్‌కుమార్ అన్నారు. హోంగార్డుల యూనిట్లను పరిశీలించేందుకు వచ్చిన కమాండెంట్ కడప పోలీసు కార్యాలయ ఆవరణలో ఉమేష్‌చంద్ర కల్యాణ మండపంలో శనివారం హోంగార్డులతో దర్బార్ పరేడ్ నిర్వహించారు. రానున్న రోజుల్లో చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. ఆర్ఐ శ్రీశైలరెడ్డి, హోంగార్డులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హోంగార్డుల కమాండెంట్ మహేష్‌కుమార్

3న ఖోఖో, అథ్లెటిక్స్ ఎంపికలు

కడప క్రీడలు: ఖోఖో, అథ్లెటిక్స్ కడప డివిజనల్ స్థాయి ఎంపికలు ఈ నెల 3న నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ కడప డివిజనల్ కోఆర్డినేటర్ సాజిద్ తెలిపారు. క్రీడా పాఠశాలలో అథ్లెటిక్స్, కడప మున్సిపల్ ఉర్దూ హైస్కూల్‌లో ఖోఖో ఎంపికలు జరుగుతాయన్నారు.

మురుగు కులమెరుగుతుందా!

● అనధికార నిర్మాణాలతో అడ్డుకున్న వైకాపా నేతలు

పెన్నపేరూరు(ఒంటిమిట్ట), న్యూస్‌టుడే: ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరులో ఓ సామాజిక వర్గానికి చెందిన వారి నివాసాల నుంచి బయటికి వస్తున్న మురుగు పారకుండా మరో సామాజిక వర్గానికి చెందిన వైకాపా నేతలు అడ్డుకట్ట వేశారు. ఈ ఘటన శనివారం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉన్న వీధిలో నుంచి మురుగు పారేందుకు సమీపంలో మరో సామాజిక వర్గానికి చెందిన నివాసాల గుండా పంట పొలాల్లోకి వెళ్తోంది. దీంతో స్థానిక వైకాపా కార్యకర్తలు ఏకంగా సిమెంట్ కాంక్రీట్‌తో మురుగు పారకుండా ఎత్తుగా నిర్మాణం చేపట్టారు. దీంతో పాఠశాల పక్కనే మురుగు నిల్వలు పేరుకుపోయి దుర్వాసన వస్తుండటంతో జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నరసయ్య మండల ఎస్.ఐ. ప్రణయ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన అక్కడికి చేరుకుని మురుగు నీటిని పరిశీలించారు. అనధికారిక నిర్మాణాలు చేపట్టిన వారిని పిలిపించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. తమ నివాసాల వద్ద మురుగు పారనివ్వమని తెగేసి చెప్పారు. మాట వినకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. మురుగు కులమెరుగుతుందా అని మండల వాసులు చర్చించుకున్నారు.

పెన్నపేరూరు జడ్పీ ఉన్నత పాఠశాల పక్కనే రహదారిలో నిలిచిన మురుగు

విజిలెన్స్ కమిషనర్‌కు జమ్మలమడుగు ఎమ్మెల్యే లేఖ

ఈనాడు, కడప: గండికోట పరిహారం పేరిట వైకాపా నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని.. డీకేటీ పట్టాలను చూపిస్తూ ప్రజాధనం కాజేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌కు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఫిర్యాదు చేశారు. కొండాపురం మండలంలోని కొండాపురం, ఏటూరు, వపల్లె, కె.బొమ్మేపల్లి గ్రామ పరిధిలోని భూములకు అక్రమంగా పట్టాలు తీసుకున్నారు.. ఈ వ్యవహారంలో విచారణ ద్వారా నిగ్గు తేల్చాలంటూ డీకేటీ పట్టాల జాబితాను జత చేశారు. ఈ విషయంలో ప్రజలు దాఖలు చేసిన పలు ఫిర్యాదులను ఆయన ఉదహరించారు. అక్రమాలను గుర్తిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

నిందితుడిపై పోక్సో కేసు నమోదు

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన విద్యార్థిని (15)పై లైంగికదాడికి యత్నించిన గోపవరం శ్రీను అనే 40 ఏళ్ల వ్యక్తిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని ఎస్సై తిమోతి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు.. మండలంలోని ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని సొంత పనిపై తల్లితోపాటు శుక్రవారం కలసపాడుకు వచ్చారు. తర్వాత సొంతూరికి వెళ్లేందుకు వాహనాలు అందుబాటులో లేకపోవడంతో ఆ మార్గంలో వెళుతున్న శ్రీను మరొక వ్యక్తి తమ ద్విచక్ర వాహనంలో వీరికి లిఫ్ట్ ఇవ్వగా చెరొక వాహనంలో కూర్చొన్నారు. మార్గమధ్యలో శీను బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించాడని శనివారం తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు.

పింఛన్ సొమ్ముతో పరారీ

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: అంకాళమ్మ గూడూరులోని గ్రామ సచివాలయ ఉద్యోగి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పింఛను సొమ్ము రూ.6.50 లక్షలతో పాటు రాయితీ శనగ విత్తనాల కోసం రైతులు చెల్లించిన రూ.7 లక్షల నగదుతో ఉడాయించాడని పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం నుంచి అతని ఆచూకీ లభ్యం కాకపోవడంతో సచివాలయ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పింఛనుదారులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని వారికి రావాల్సిన మొత్తాన్ని త్వరలోనే అందించే ఏర్పాటు చేస్తామన్నారు.

అపహరించి దాడి చేశారని ఫిర్యాదు

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన యల్లారెడ్డితో పాటు పలువురు తనను అపహరించి దాడి చేసి గాయపరిచారని హైదరాబాద్‌కు చెందిన ప్రియాంత్‌రావు ఫిర్యాదు చేశారని పులివెందుల పోలీసులు తెలిపారు. యల్లారెడ్డికి రూ.88 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ప్రియాంత్‌రావు మూడు చెక్కులను ఇచ్చారు. ఆయన బ్యాంకు వద్దకు వెళ్లగా అవి చెల్లనివని తేలింది. దీంతో పులివెందుల, కనిగిరి, అనంతపురం పోలీస్ స్టేషన్‌లలో ఇతరుల సాయంతో చెల్లని చెక్కులు ఇచ్చారంటూ కేసులు నమోదు చేయిచారు. ఈ క్రమంలో ప్రియాంత్‌రావు కేసులో భాగంగా పులివెందుల కోర్టుకు వాయిదా నిమిత్తం శనివారం వచ్చారు. అనంతరం తిరిగి కడపకు కారులో వెళ్తుండగా యల్లారెడ్డితో పాటు మరో ఆరుగురు మార్గ మధ్యలో వాహనాన్ని అపహరించి సమీపంలోని పొలాల వద్దకు తీసుకెళ్లి దాడి చేశారని బాధితుడు వాపోయారు. అనంతరం వారి నుంచి తప్పించుకుని పులివెందుల పోలీస్ స్టేషన్‌లో పోలీసులను ఆశ్రయించగా అపహరణ కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్‌ఛార్జి సీఐ హాజీవల్లీ తెలిపారు.

కార్తిక పూజల్లో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: నగరంలోని దేవుని కడప శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి సందర్శించారు. ఆలయ నిర్వాహకులు, వేద పండితులు ఆమెకు స్వాగతం పలికారు. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో కార్తిక దీపం వెలిగించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు.

దీపం వెలిగిస్తున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి, చిత్రంలో న్యాయమూర్తులు

భక్తులకు తితిదే దైనందిని, క్యాలెండర్ల విక్రయం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో తితిదే-2026 డైరీలు, క్యాలెండర్లను శనివారం భక్తులకు విక్రయించారు. తిరుపతి నుంచి చిన్న, పెద్ద దైనందిని, తెలుగు పంచాంగం, టేబుల్ క్యాలెండర్లు వచ్చాయని ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ తెలిపారు. తూర్పు గోపురం ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన అమ్మకపు కేంద్రంలో భక్తులు కొనుగోలు చేశారని చెప్పారు.

తితిదే డైరీలు, క్యాలెండర్లు కొనుగోలు చేస్తున్న భక్తులు

పారిశ్రామికవేత్తలు తరలి రావాలి

మారుతీనగర్ : ప్రభుత్వ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమలు స్థాపించి రాయితీ అందని ఎస్సీ, ఎస్టీ ఎంఎస్‌ఎంఈ పారిశ్రామిక వేత్తలు ఈ నెల 3వ తేదీ కలెక్టరేట్‌కు రావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ .. నాలుగేళ్ల నుంచి ఎంఎస్‌ఎంఈ ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీలకు రాయితీలు అందక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఈఎంఐలు చెల్లిస్తున్నారన్నారు. సోమవారం కలెక్టరేట్‌కు వస్తే కలెక్టర్ శ్రీధర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చి అనంతరం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా జిల్లా జట్ల ఎంపిక

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు జార్జిక్లబ్ ఇండోర్ స్టేడియంలో శనివారం ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 బాల బాలికల స్క్వాష్ క్రీడా జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా హాజరైన 30 మంది క్రీడాకారుల మధ్య పోటీలు రసవత్తరంగా సాగాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నెగ్గిన విజేతలను కాకినాడలో జరిగే ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశామని ప్రభుత్వ వ్యాయామ సంచాలకుడు అమరావతి రాఘవేంద్రకుమార్ తెలిపారు.

★ **రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు : బాలురు:** ఇంతియాజ్, డి. మొహమ్మద్ రియాజ్, సి.సుశాంత్, సి.సుమంత్ (ప్రొద్దుటూరు), మహమ్మద్ గౌస్ (కడప), **బాలికలు..** ఎస్.ఆసియా, యాస్మిన్ (ప్రొద్దుటూరు), ఒ.లక్ష్మీ (జడ్పీ హెచ్ఎస్ చిన్నగురవలూరు), ఎస్. రషీదా (కడప), వి.ధనలీల (జడ్పీ హెచ్ ఎస్ గంగాయపల్లి)

రాష్ట్రస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు

ఉత్సాహంగా అండర్-14 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు ప్రారంభం

కడప క్రీడలు, న్యూస్‌టుడే : ఏసీఏ సౌత్‌జోన్ అండర్-14 మెన్ మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. వైఎస్సార్-ఏసీఏ స్టేడియంలో, కేవోఆర్ఎం క్రికెట్ మైదానాల్లో తొలిరోజు పోటీలు ఉత్సాహంగా సాగాయి. కడప జట్టు కర్నూలుపై తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించే దిశగా వెళ్తోంది. అనంతపురం-నెల్లూరు జట్ల మధ్య జరుగుతున్న మరో మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతోంది.

మునిజ్ఞానేశ్వర్

రోహిత్‌రెడ్డి

★ వైఎస్ఆర్ఆర్-ఏసీఏ క్రికెట్ స్టేడియంలో కడప-కర్నూలు జట్లు పోటీ పడ్డాయి. టాస్ గెలిచిన కర్నూలు జట్టు తొలుత బ్యాటింగ్ చేసి తన తొలి ఇన్నింగ్స్‌లో 125 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఆ జట్టు బ్యాట్స్‌మెన్ రిషిత్ 44 పరుగులు చేశారు. కడప బౌలర్లలో మునిజ్ఞానేశ్వర్ నాలుగు వికెట్లు తీశారు. అనంతరం కడప జట్టు బ్యాటింగ్ చేసి తొలిరోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసింది.

★ కెఎంఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో నెల్లూరు జట్టు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 58.5 ఓవర్లలో 186 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. జట్టులో కిన్నుకిషల్ 48 పరుగులు చేశారు. అనంతపురం బౌలర్ రోహిత్ రెడ్డి 6 వికెట్లు తీశారు. ఆపై అనంతపురం జట్టు తన తొలి ఇన్నింగ్స్‌ను ఆరంభించి తొలిరోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు కోల్పోయి 86 పరుగులు చేసింది. నెల్లూరు బౌలర్ శ్రీచరణ్‌కు 2 వికెట్లు పడ్డాయి.

కడప-కర్నూలు జట్ల మధ్య పోరు

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 9810299062

BUSINESS SERVICES

BUSINESS OFFER

India Student.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L / Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువెలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 6309572064, 7386275652.

ఏరియావైజ్ ఫ్రాంచైజ్ అవకాశము కలదు. కొద్దిమందికి మాత్రమే. ఎటువంటి ఇన్వెస్ట్‌మెంట్ లేదు. 200 ట్యాక్స్ సర్వీసులు నెలకు పదివేల పైన. 9059102066, Hyd

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT-(CT/MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏనీ గ్రూప్). Cell : 7416623777, 7416523777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ: 10-11-2025.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770 కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపీ, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

AYURVEDIC

ఆయుర్వేద చికిత్స, దగ్గు ఆయాసం, గస, జలుబు, తుమ్ములు, పిల్లికూతలు, ముక్కులోంచి నీరు కారడం, ఊపిరితిత్తుల్లో నిమ్ము, ఇస్నోఫిలియ సైనసైటిస్, బ్రాంకైటిస్, డస్ట్, ఫుడ్ ఎలర్జీ, శ్వాసకోశ ఎలర్జీ వ్యాధిగ్రస్తులు తక్షణ ఉపశాంతి, సత్వర నివారణ కొరకు ఈ క్రింది తేదీలలో డాక్టర్ గారిని సంప్రదించండి సమయం: ఉ. 9 గం|| సా.6 గం|| ★3వ తేదీ: తిరుపతి, దామోదర్ లాడ్జీ ★4వ తేదీ: మదనపల్లి గణేష్ లాడ్జీ, ★5వ తేదీ: కడప సిటీ లాడ్జీ, ★6వ తేదీ: పులివెందుల సప్తగిరి లాడ్జీ, DR. M.V.V సత్యనారాయణ సాయి ఆయుర్వేద నిలయం, బావాజీపేట VJA-3 ✆ 79895 55017

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. గత 20 సం||లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా|| యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్ డా|| యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు 0877-2222606 7337556382

CARDIOLOGY

డా|| సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజి) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D & కలర్ డాప్లర్, పీడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, వెంటిలేటర్ సదుపాయం. 24 గంటలు ఇంటెన్సివ్ కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా|| ఆర్. నిరుపమ, MBBS, D.G.O. (24 గం||లు ఎమర్జెన్సీ, ICU, Cathlab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Type of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర|| వెంకటరమణ హార్ట్ మరియు మెటర్నిటీ హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877 - 2258183, 94901 09100.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా|| ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా|| గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్ ★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి ★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి ★ నరములు, కండరముల జబ్బులు ★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్ ★ తల, కాళ్లు చేతులు వణుకుట ★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు డా|| యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు 10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ., పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర|| పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా|| నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర|| సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూప్ VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 99517 51166, 9505276677

కే.శే.సరోజమ్మడీలక్స్ ఓల్డేజ్ హోంలో భార్య/భర్త/ ఇంటిలో వుండుటకు వీలులేని ఏ వయస్సు స్త్రీ పు||లైన చేరవచ్చును. AC రూంలు కలవు. తిరుపతి. 91823 07077.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు. 93999 55545.

FLAT FOR SALE

2 BHK 1010 Sft. with Car Parking For Sale At Lakshmi Sai Apartment Flat No. 506 Gopavaram Panchayat Proddutur Kadapa District. Ph: 9561976668

Flat For Sale No 411, - 2 BHK, Sri Vijaya Durga Apartments, Sri Vijaya Durga Colony, Near Sri Vijaya Durga Temple, Built-Up, Kadapa. Ph: 9502471396

TO LET

COMMERCIAL

కడప, 13/110, B.K.M. వీధి, నార్త్ ఫేసింగ్, 51X10, ఏజెన్సీలకు షోరూంలకు అనువైనది. సంప్రదించండి. ✆ 965250 5783.

JOBS

Wanted Experienced Drivers and Security persons for a Reputed Educational Institution in Rayachoty. Contact: 8217200025, 7093473533.

Wanted Accountant in our Madanapalli Branch. Qul: Any Degree with GST Tally Experience. Email: cjnhitechmotorsho@gmail.com Con: 88855 26899.

చిరంజీవి I.M.F ప్రై||లి||లో లోన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ & చిట్ ఫండ్ బిజినెస్ మార్కెటింగ్ చేయుటకు "బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఆఫీసర్స్, ఫ్రాంచైజ్"లు మండలాల వారిగా కావలెను. ✆ 72868 74417 & 78935 61565.

దియాన్ నాన్‌సర్జికల్ స్లిమ్మింగ్ & న్యూట్రీషన్ క్లినిక్ నందు పని చేయుటకు Receptionists మరియు ఫిజియోథెరపిస్ట్‌లు కావలెను. Qualification : Receptionist- Degree / Inter, Physiotherapist - BPT. Ph: 7981794397, Address: సంధ్య సర్కిల్, కడప.

రామకృష్ణగ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు ✆ 92814 52843, 82475 00792

రామకృష్ణగ్రూప్ (AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 96764 91122, 95736 91122.

తిరుపతి, సేవా సంస్థ నందు పనిచేయుటకు రిసెప్షనిస్టు, వంట మనుషులు, నైట్ డ్యూటీ చేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్ M/F కావలెను. Cont: 98492 96456.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్. ఏజ్: 22-35. ఫ్రెషర్స్ కూడా కావలెను. ✆ 6281037879.

UTCL, పెట్నికోట, కొలిమిగుండాల సైట్ కొరకు AP లైసెన్స్ హోల్డరు అయిన ఎలక్ట్రీషియన్, మెకానికల్/ BE-గల ఇంజనీర్లు, డిప్లొమా ITI ఫిట్టర్లు మరియు డ్రైవర్ కావలెను. సంప్ర: 9573049515, 93420 42576.

కడప ఆర్మీ ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు ఫిజిక్స్, బయాలజీ ప్లైమరీ పిల్లలకు బోధించుటకు టీచర్లు & PET (మహిళ) కావలెను. సంప్ర|| 9493371898, 8331951098.

కేంద్ర ప్రభుత్వం తరపున నిర్వహించే సర్వోదయ డ్రగ్ డి అడిక్షన్ సెంటర్, మదనపల్లిలో ట్రైనర్ కమ్ సూపర్‌వైజర్స్-4 (Rs.15000 నెలకు)- గ్రాడ్యుయేషన్, కౌన్సిలర్/ సోషల్ వర్కర్స్-2 (17,500 నెలకు) M.S.W/సైకాలజీ-2, నర్స్-2 (GNW / ANW-15000 నెలకు) పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాను ✆ 6303054138 వాట్సాప్‌కు పంపగలరు.

అరుణాచలం ఆశ్రమంలో పని చేయుటకు మేనేజర్ (చురుకుగా అందరితో మాట్లాడే తత్వం) మరియు వంట మనుషులు కావలెను. వసతి కలదు. T: 98483 36088, 7601030217

ప్రొద్దుటూరులో పార్ట్‌టైం జాబ్ కలదు. కేవలం యువకులకు మాత్రమే అవకాశం. వివరాలకు: శివ శంకర్. సెల్: 9160854887.

బెంగుళూరులోని స్టీల్ కంపెనీలో పనిచేయుటకు 2 పోస్టులు Male/Female కావలెను. జీతం :12500/-, ఇల్లు ఇవ్వబడును. ✆9845088333, 9010559955

FACULTY/ TEACHERS

Wanted Teachers: Nursery, L.K.G. & Hindi Lady Teachers Nur to V Class. Cell: 7989909584, 8688394447. Ramanjaneyapuram, Kadapa.

Wanted Teachers: Pre-Primary & Primary (All Subjects). Qua: Any Degree. Receptionist (Lady), Driver. 80748 75926, 8074511299.

HOSPITALITY

కడప నగరం, హిమాలయ ఆసుపత్రి నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్, వార్డుబాయిలు, ఆయమ్మలు కావలెను. సెల్: 9100745905.

HUMAN RESOURCES

నెల్లూరు పొలంలో గెస్ట్‌హౌస్‌లో పనిచేయడానికి భార్యాభర్తలు, పనివాళ్లు కావలెను. contact : 8886611147

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SAVE TIME AND MONEY BY BOOKING EENADU CLASSIFIED

ప్రొద్దుటూరు

● ప్రొద్దుటూరు ● జమ్మలమడుగు ● బద్వేలు ● మైదుకూరు

చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం ఇచ్చిన దాత నీలం నారాయణ, కుటుంబ సభ్యులు

రాజుపాళెం: మండలంలో వెల్లాలలోని చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు రూ.1,90,788 విరాళం ఇచ్చినట్లు ఈవో వెంకటరమణ, ఉత్సవ కమిటీ ఛైర్మన్ జీఎల్.నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం సంజీవరాయుని స్వామిని దర్శించేందుకు వచ్చిన నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలోని జలదుర్గానికి చెందిన నీలం నారాయణ, కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళం ఇచ్చారన్నారు. సానె సంజీవరాయుడు, పంజగళ్ల సంజీవరాయుడు, మాయలూరు సహజానందారెడ్డి.పల్లా రామాంజనేయ రెడ్డి, జింకా సంజీవ కూడా విరాళాలు ఇచ్చారని వివరించారు.

పొదల్లా అల్లుకుపోతున్న నిర్లక్ష్యం

మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లె ప్రకాష్‌నగర్ కాలనీ ఎదురుగా విద్యుత్తు స్తంభానికి పొదల్లా తీగజాతి మొక్క అల్లుకుపోతోంది. మైదుకూరు-పోరుమామిళ్ల రహదారి పక్కనే నిర్లక్ష్యం చోటు చేసుకుంది. ప్రమాదాలకు తావివ్వకుండా విద్యుత్తు శాఖ అధికారులు స్పందించాల్సి ఉంది. ఈ విషయమై ఏఈ రామభద్రయ్యను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా సిబ్బందిని పంపి తీగజాతి మొక్కను తొలగిస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, మైదుకూరు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

?: పెద్దముడియం మండలం జె.కొట్టాలపల్లె గ్రామం సమీపంలో పెద్ద ప్రమాదకర గని గుంతలు ఉన్నాయి. రాత్రివేళల్లో రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. వీధి దీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలి. -చిట్టెపు నాగేశ్వరరెడ్డి, స్థానికుడు, జె.కొట్టాలపల్లె గ్రామం

✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. -సురేష్, పంచాయతీ కార్యదర్శి, జె.కొట్టాలపల్లె

?: పెద్దముడియం మండల పరిధిలోని జె.కొట్టాలపల్లె గ్రామంలోని రామగోవిందరెడ్డి సమీపంలో సిమెంటు రహదారిపై నీరు నిల్వ ఉంది. వీటితో దోమల బెడద ఎక్కువగా ఉంది. చర్యలు చేపట్టాలి. -గురప్ప, స్థానికుడు, జె.కొట్టాలపల్లె గ్రామం

✓: రహదారిపై నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకుంటాం. -సురేష్, కార్యదర్శి, జె.కొట్టాలపల్లె -న్యూస్‌టుడే, పెద్దముడియం

అవస్థల చదువులు.. వరండాల్లోనే తరగతులు

● ఇరుకైన గదులు..ఒక్కో బల్లపై ముగ్గురు
● 17 ఏళ్లుగా అవే సమస్యలు.. ఆవేదనలు

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు విద్య

ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. వేలాది మంది విద్యను అభ్యసించిన కళాశాల ఇది.. ఎందరినో ఉన్నత స్థానాలకు చేర్చిన సరస్వతీ నిలయం.. అలాంటి విద్యాలయం సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. అరకొర వసతుల మధ్యే బోధన సాగుతోంది. ఆ కళాశాలను బాగు చేసేందుకు అధికారులు, పాలకులు ముందుకు రాలేదు. సమస్యలను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాని ప్రొద్దుటూరులోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల దుస్థితిపై ప్రత్యేక కథనం..

పాఠశాల గదుల్లో కళాశాల పాఠాలు

ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం రోడ్డులోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ విభాగాలు అందులోబాటులో ఉన్నాయి. ప్రొద్దుటూరుతో పాటు జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, కమలాపురం, చాపాడు, రాజుపాళెం, చాగలమర్రి, దువ్వూరు, ఖాదర్‌పల్లె, ప్రాంతాల నుంచి 200 మంది విద్యార్థులు కళాశాలకు వస్తున్నారు. ఉర్దూ కళాశాలను 2008లో ఏర్పాటు చేశారు. ఇప్పటికీ సొంత భవనం లేదు. 17 ఏళ్లుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అదనంగా ఉన్న గదుల్లోనే కళాశాల విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత విద్యార్థుల సంఖ్యకు ఎనిమిది తరగతి గదులు అవసరం ఉంది. నాలుగు గదులు మాత్రమే ఉండగా అందులో ఒకటి పెంకులతో నిర్మించింది. అవి సరిపోక విద్యార్థులు వరండాల్లో కూర్చోబెట్టి బోధన చేస్తున్నారు. మూడు గదులు ఇరుకుగా ఉండటంతో ఒక్కో బల్లపై ముగ్గురు, నలుగురు విద్యార్థులను కూర్చోబెడుతున్నారు. పెంకుటి గది వర్షం వచ్చినప్పుడల్లా ఉరుస్తుండటంతో చదువులకు ఇబ్బందిగా మారింది. కేవలం రెండు మాత్రమే మరుగుదొడ్లు ఉండటంతో నరకయాతన పడుతున్నారు. నాలుగు ల్యాబ్ గదులకు ఒక్కటి కూడా లేదు. దీంతో ప్రయోగ పరికరాలు బీరువాల్లో భద్రపరచుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రాక్టికల్స్ చేయించాలంటే సమస్యగా మారింది. కళాశాల ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటికీ రెగ్యులర్ అధ్యాపకులను నియమించలేదు. ప్రస్తుతం ప్రిన్సిపల్‌తో పాటు మరొక అధ్యాపకుడు రెగ్యులర్ కాగా... మరో పది మంది అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఫలితాలు మెరుగ్గానే ఉన్నా వసతులు సమకూరడం లేదంటూ విద్యార్థులు వాపోతున్నారు. ఈ సమస్యలపై కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చేరేందుకు వచ్చిన కొందరు విద్యార్థులు వసతులు లేక పోవడంతో వెనక్కి వెళ్లిపోయారన్నారు. ఇక్కడి సమస్యపై పలు సార్లు ఉన్నతాధికారులు, పాలకుల, స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు.

ల్యాబ్‌లు లేకపోవడంతో బీరువాల్లో ప్రయోగ పరికరాలు

సరిపడా గదులు లేక వరండాలో కూర్చున్న విద్యార్థులు

పరిహారమైనా ఇప్పించండి.. రాజముద్రైనా తొలగించండి

రాజోలి జలాశయ బాధితులతో మాట్లాడుతున్న చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి

పెద్దముడియం, న్యూస్‌టుడే: రాజోలి జలాశయ నిర్మాణం చేపట్టి ముంపు బాధితులకు పరిహారం ఇప్పించండి లేకుంటే. తమ పొలాలపై ఉన్న రాజముద్రనైనా తొలగించి న్యాయం చేయాలంటూ రాజోలి బాధితులు నియోజకవర్గ తెదేపా ఇన్ఛార్జి భూపేష్‌రెడ్డిని వేడుకున్నారు. శనివారం నెమళ్లదిన్నె గ్రామంలో పింఛన్ల పంపిణీకి హాజరైన ఆయనను ప్రజలు కలిశారు. దీంతో జలాశయ బాధితుల సమస్యలు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని భూపేష్‌రెడ్డి తెలిపారు. అనంతరం దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. జమ్మలమడుగు ఏఎంసీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి, పీఏసీ ఛైర్మన్ లక్కిరెడ్డి పురుషోత్తంరెడ్డి, గ్రామ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కూటమి నాయకులు శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మాధవరెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రుచితోపాటు నాణ్యమైన భోజనం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు కూటమి ప్రభుత్వం 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' ద్వారా రుచితోపాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పీఆర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించే స్మార్ట్ కిచెన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనరు వెంకటరామిరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి, వైస్ ఛైర్మన్ మల్లికార్జున, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

5న అవధూత కొండయ్య స్వామి పుట్టినరోజు వేడుకలకు ఏర్పాట్లు

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు పురపాలక ధరణితిమ్మాయపల్లెలోని ఊసయ్య ఆశ్రమంలో ఈనెల 5 నుంచి నాలుగురోజులపాటు భక్త బృందం ఆధ్వర్యంలో అవధూత కొండయ్య స్వామి పుట్టినరోజు వేడుక నిర్వహించనున్నారు. ఈనెల 5న జన్మదిన వేడుక అదేరోజు ప్రభ, ఆర్కెస్ట్రా, జబర్దస్త్, పౌరాణిక నాటకాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. 6న రాష్ట్రస్థాయిలో బండలాగుడు పోటీ, 7న పెద్దబండలాగుడు పోటీ, 8న చిన్నబండలాగుడు పోటీ, అదేరోజు మనుషులచే పరుగు, గుండెత్తు పోటీ నిర్వహించనున్నారు. పుట్టినరోజు వేడుక నిర్వహించే నాలుగురోజులు అన్నప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు.

గృహ నిర్మాణ ఉద్యోగులపై క్రిమినల్ కేసులకు ఆదేశం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు గృహనిర్మాణశాఖలో అవతవకలకు పాల్పడిన ఉద్యోగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పీడీ రాజారత్నంను ఆదేశిస్తూ ఆ శాఖ రాష్ట్ర ఎండీ అరుణ్‌బాబు ఉత్తర్వులిచ్చారు. ఈ విషయమై శనివారం డీఈఈ డి.రాజశేఖర్ మాట్లాడుతూ... గత వైకాపా పాలనలో జగనన్న లేఅవుట్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు రూ.1.25 కోట్ల విలువైన 13,678 మెట్రిక్ టన్నుల ఇసుక దుర్వినియోగమైందని విజిలెన్స్ అధికారుల తేల్చారు. దీనిపై ఇదివరకే హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు కుమారి, ఇందిర, గుర్రప్పలను సస్పెండు చేశారు. తాజాగా ఏఈని తప్పించి తక్కిన ముగ్గురు వర్క్ ఇన్‌స్పెక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎండీ ఉత్తర్వుల ప్రతిలో పేర్కొన్నారన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రి సీజ్

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు గాంధీరోడ్డులోని సీఎస్ఆర్ ఆసుపత్రిని డిప్యూటీ డీఎంహెచ్‌వో గీత సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి స్కానింగ్ కేంద్రంలోని యంత్రాన్ని బయటకు తీసుకెళ్లినట్లు విచారణలో తేలింది. దీంతో ఇటీవల స్కానింగ్ కేంద్రాన్ని సీజ్‌చేసి యంత్రాన్ని అధికారులు తీసుకెళ్లారు. ఆ సమయంలో వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో స్కానింగ్ కేంద్రాన్ని మాత్రమే సీజ్‌చేసి వెళ్లిపోయారు. శనివారం ఆసుపత్రిని సీజ్ చేసినట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో గీత తెలిపారు.

అమరజీవికి నివాళులు

కలసపాడులో అమరజీవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, సుదర్శన్, తదితరులు

పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలను వేస్తున్న పుర కమిషనర్ రవిచంద్రారెడ్డి

ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహం, చిత్రపటాలకు శనివారం పలు సంఘాల నాయకులు, ప్రతినిధులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పుర వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. పొట్టిశ్రీరాములు మద్రాసు నుంచి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆంధ్ర రాష్ట్ర అవతరణకు 58 రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి అమరులు అయ్యారని కొనియాడారు. ఆయన త్యాగఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆయన సేవలు అజరామరమని అన్నారు. -న్యూస్‌టుడే, మైదుకూరు, ప్రొద్దుటూరు విద్య, కలసపాడు, ప్రొద్దుటూరు పట్టణం

ప్రొద్దుటూరు లైట్‌పాలెం సెంటర్‌లో పొట్టిశ్రీరాముల విగ్రహానికి నివాళి అర్పించిన ఆర్యవైశ్యసభ ప్రతినిధులు

మైదుకూరులో నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య ప్రతినిధులు

విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ప్రొద్దుటూరులోని కడప హైస్కూల్‌లో 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. చౌడేశ్వరి సుధ (10వ తరగతి), ప్రమితరెడ్డి (7వ తరగతి), భువనేశ్వర్ (7వ తరగతి) విద్యార్థులు వరుస విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డి బహుమతులు అందించారు. ● సరోజిని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో సుష్మశ్రీ (9వ తరగతి), జువేరియా (9వ తరగతి), సాయి (7వ తరగతి) విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో రాణించారు. వారికి ప్రధానోపాధ్యాయుడు శివకుమార్, ఉపాధ్యాయులు పద్మావతి, కావ్యలు బహుమతులు అందించారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రొద్దుటూరు సరోజిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్, ఉపాధ్యాయులు పద్మావతి, కావ్య

ప్రొద్దుటూరులోని కడప హైస్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డి

సురక్షిత నీటి సరఫరాకు తీర్మానం

బి.కోడూరు, న్యూస్‌టుడే: ప్రజలకు సురక్షిత జలం సరఫరా చేయాలని మండల సర్వసభ్య సమావేశం తీర్మానించింది. శనివారం బి.కోడూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కోడూరు చెన్నమ్మ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్‌రావు మాట్లాడుతూ గ్రామాల్లో ట్యాంకులను శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు చెప్పారు. మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ. బి.కోడూరు నుంచి సగిలేరు గురుకుల పాఠశాల వరకు రహదారిని విస్తరించాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు దావీదు మాట్లాడుతూ... గుంతపల్లె గ్రామ రహదారి పరిస్థితి దారుణంగా ఉందన్నారు.

బంగారు నగల చోరీ

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలోని శంకరయ్యగారి వీధి భారతీ కాంప్లెక్స్‌లోని బంగారం వస్తువుల తయారీ దుకాణంలో శనివారం చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు బంగారంతో పాటు నగదు అపహరించారు. దీంతో బాధితుడు ఒకటో పట్టణ ఠాణా పోలీసులను ఆశ్రయించారు. పట్టణానికి చెందిన పోలంకి మహేష్ 23 ఏళ్లుగా స్వర్ణకారుడిగా పనిచేస్తున్నారు. బంగారం తీసుకుని వస్తువులను తయారు చేస్తుంటారు. శనివారం మధ్యాహ్నం తన దుకాణానికి తాళం వేసి భోజనానికి ఇంటికి వెళ్లారు. సాయంత్రం వచ్చి చూసేసరికి 20 గ్రాముల గట్టి బంగారం, 30 గ్రాముల నల్లల దండ, రూ.50 వేలు నగదు కనిపించలేదని బాధితుడు తెలిపారు. దీంతో అదే విషయాన్ని ఒకటో ఠాణా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సీసీ కెమెరాలు పరిశీలించగా ఓ గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేసినట్లు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనపై విచారణ చేస్తున్నారు.

18 మంది జూదరుల అరెస్టు

దువ్వూరు, న్యూస్‌టుడే : మండలంలోని చిన్నశింగనపల్లె, గుడిపాడు గ్రామాల్లో శనివారం జూదమడుతున్న 18 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వినోద్‌కుమార్ తెలిపారు. జూద కేంద్రాలపై దాడి చేసి చిన్నశింగనపల్లె గ్రామంలో ఏడుగురిని అరెస్టు చేసి రూ.2900 నగదును, గుడిపాడులో 11 మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.3,160 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ట్రైనీ ఎస్సై జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చాపాడు, న్యూస్‌టుడే: మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారిపై కృష్ణపట్నం వెళ్లే హైవే వంతెన కింద ప్రైవేటు బస్సు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. ప్రొద్దుటూరు మండలం కల్లూరుకు చెందిన బాబు, అజీజ్‌బాషా బేల్దారి పనికి మైదుకూరుకు వెళ్లారు. శనివారం సాయంత్రం ద్విచక్రవాహనంపై ఇద్దరు ఇంటికి తిరిగి వస్తుండగా బస్సు ఢీకొంది. ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కాగా.. పోలీసులు స్పందించి మైదుకూరు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

ఘన నివాళి

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: జీఎస్టీ తిరుపతి అసిస్టెంట్ కమిషనర్ ఎన్.చెన్నారెడ్డి సతీమణి ఎన్.రాధమ్మ ప్రథమ వర్ధంతి శనివారం నిర్వహించారు. కుటుంబ సభ్యులు చెన్నారెడ్డి, యశ్వంత్ రామిరెడ్డి, ప్రణతి, కృష్ణమ్మ, సుబ్బలక్ష్మమ్మ, బంధుమిత్రులు ఘన నివాళులర్పించారు.

రాధమ్మ చిత్రానికి పూలమాలలతో నివాళి

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ అవసరం

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రంగస్వామి

మైదుకూరు : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి పిలుపునిచ్చారు. మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీ క్రీడా ప్రాంగణంలో శనివారం బద్వేలు డివిజన్ ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించారు. అర్బన్ సీఐ రమణారెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగేంద్ర హాజరయ్యారు. విద్యాసంస్థల ప్రతినిధి చెన్నంశెట్టి నరసింహులు పాల్గొన్నారు.

మాల మహానాడు కార్యవర్గం ఎంపిక

నూతన కార్యవర్గంతో జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచు నాగమల్లీశ్వరి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: మాలమహానాడు నూతన కార్యవర్గాన్ని పోరుమామిళ్ల పట్టణంలోని అంబేడ్కర్ భవనంలో శనివారం ఎంపిక చేశారు. మాలమహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచు నాగమల్లీశ్వరి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా జక్కుల కిరణ్, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడిగా కిషోర్, కాశినాయన మండల అధ్యక్షుడిగా యవాన్, బి.కోడూరు మండలం అధ్యక్షుడిగా గడ్డం ఏసోబును ఎన్నుకున్నారు. జడ్పీటీసీ సభ్యుడు ముత్యాల ప్రసాదు, ఐత్రంపేట సర్పంచి జక్కుల పవన్, ఎంపీటీసీ సభ్యుడు చెన్నరాయుడు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణను శనివారం మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి బ్రహ్మంగారిమఠంలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను, పేదలకు ఉచిత వైద్యాన్ని దూరం చేస్తోందని అన్నారు. అనంతరం ఇటీవల మొంథా తుపానుకు కూలిపోయిన వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహాన్ని పరిశీలించారు. వైకాపా నాయకులు శివారెడ్డి, రామయ్య, రత్నకుమార్, మనోహర్, సుబ్బారెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ దుకాణదారుల సమస్యలకు పరిష్కారం

మాట్లాడుతున్న ఆర్డీవో చంద్రమోహన్, పక్కన కమిషనర్ నరసింహారెడ్డి తదితరులు

బద్వేలు, న్యూస్‌టుడే: చికెన్ దుకాణదారులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆర్డీవో చంద్రమోహన్ హామీ ఇచ్చారు. బద్వేలు ఆర్డీవో సభా భవన్‌లో శనివారం సాయంత్రం జరిగిన చికెన్ దుకాణదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరు సహకరిస్తే దుకాణాలను నిర్మించి డిప్పు ద్వారా ఎంపిక ప్రక్రియ చేపడతామన్నారు. దుకాణదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కరే ఆర్డీవోకు ఏకరవు పెట్టారు. గతంలో తమ వద్ద రూముల నిర్మాణానికి డబ్బు కట్టించుకొని నిర్మాణాలు చేపట్టలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. సమావేశంలో గోపవరం తహసీల్దార్ త్రిభువనరెడ్డి, ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్, పురపాలక కమిషనర్ నరసింహారెడ్డి, పట్టణ, గ్రామీణ సీఐలు లింగప్ప, కృష్ణయ్య చికెన్ దుకాణదారులు పాల్గొన్నారు.

బద్వేలు రెవెన్యూ డివిజన్‌ను మార్చొద్దు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు రెవెన్యూ డివిజన్‌ను అన్నమయ్య జిల్లాల్లో కలపకుండా కడప జిల్లాలోనే కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. శనివారం బద్వేలు పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో పలు సంఘాల నాయకులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప పార్లమెంట్ పరిధిలో ఉండే బద్వేలు రెవెన్యూ డివిజన్‌ను రాజంపేట పార్లమెంట్ పరిధిలో కలపడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని చెప్పారు. * సీపీఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఆర్డీవోను కలిసి బద్వేలు డివిజన్‌ను కడప జిల్లాలోనే కొనసాగించాలని వినతిపత్రం సమర్పించారు.

జమ్మలమడుగులో 'స్టూడెంట్ అసెంబ్లీ' పోటీలు

గెలుపొందిన విద్యార్థులతో జిల్లా నోడల్ అధికారి చిట్టిబాబు, ఉపాధ్యాయులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: అమరావతిలో నిర్వహించే స్టూడెంట్ అసెంబ్లీ కోసం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగులో పోటీలు నిర్వహించినట్లు జిల్లా నోడల్ అధికారి చిట్టిబాబు తెలిపారు. శనివారం స్థానిక పీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను జరిగాయి. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి మండలానికి ముగ్గురు చొప్పున పోటీల్లో పాల్గొన్నట్లు చెప్పారు. చివరగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఆరుగురు పాల్గొనగా వారిలో మొదటి స్థానంలో సంగీత, ఎర్రగుంట్ల జడ్పీహెచ్ఎస్ (బాలురు), ద్వితీయ స్థానంలో ముద్దనూరు మండలం కొర్రపాడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి వీర మనోహర్, మూడో స్థానంలో ఎర్రగుంట్ల రాణివనం, జడ్పీహెచ్ఎస్ విద్యార్థి హుమేర విజేతలుగా నిలిచారన్నారు. ఈ ముగ్గురికీ త్వరలో జరిగే జిల్లాస్థాయి పోటీలు జరుగనున్నాయన్నారు.

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: ముంథా తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సాయిశ్రీకి వినతి పత్రం అందజేశారు. చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. నాయకులు నాగేంద్ర, లక్ష్మీనారాయణ, సంతోష్, భరత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శిగా నియామకం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: వైకాపా యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పోరుమామిళ్ల రెడ్డినగర్‌కు చెందిన చిత్తా గిరిప్రణీత్‌రెడ్డిని రాష్ట్ర అధ్యక్షుడు నియమించారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధికి విశిష్ట సేవలు అందించాలని కోరారు. జడ్పీటీసీ సభ్యుడు ముత్యాల ప్రసాదు, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సి.బాషా, రాజశేఖర్, డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, రంగసముద్రం పంచాయతీ సర్పంచి చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆంగ్లేయ కాలపు వంతెన.. ప్రమాదపుటంచున

● మొంథా ధాటికి కుంగిన వందేళ్ల నిర్మాణం

-న్యూస్‌టుడే, చాపాడు

మొంథా తుపానుతో కుందూనదిలో వరదలు పోటెత్తాయి. చాపాడు మండలం సీతారామపురం పాత వంతెనపై మూడు రోజులపాటు వరద నీటి ప్రవాహం కారణంగా రహదారి గుంతలుపడ్డాయి. ఓ పిల్లరు కుంగిపోయింది. కాంక్రీటు, రక్షణ దిమ్మెలు కొట్టుకుపోయాయి. నీటిమట్టం తగ్గితే ఎక్కడెక్కడ దెబ్బతిందో పూర్తిగా కనిపించే అవకాశముంది. బ్రిటీష్‌వారు 1929లో దీని నిర్మించగా, అప్పటినుంచి చెక్కుచెదరలేదు. 2011లో వంతెన కింద ఓ గోడ కుంగిపోయిందని ప్రమాదం పొంచి ఉందని 'ఈనాడు'లో ప్రచురితమవగా అప్పటి జిల్లా కలెక్టరు అనిల్‌కుమార్ స్వయంగా పరిశీలించారు. అప్పట్లో రూ.60 లక్షలు మంజూరు చేసి త్వరితగతిన మరమ్మతులు చేపట్టారు. అప్పటి నుంచి రాకపోకలు సాగిన ఈ వంతెనపై 14ఏళ్ల తర్వాత మళ్లీ మరమ్మతులు చేసిన గోడ పక్కనే స్లాబు కుంగిపోవడం గమనార్హం. అధికారులు స్పందించి భారీ వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఖాజీపేట మండలం నుంచి ఈ మార్గంలో 16 పల్లెలకు చెందిన ప్రయాణికులు మైదుకూరు-ప్రొద్దుటూరు పట్టణాలకు వెళతారు.

దెబ్బతిన్న వంతెనపై ప్రమాదకరంగా ప్రయాణం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

పెద్దకర్మ
అనురాగం, ఆప్యాయతలను మాకు పంచి, మా ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి మా హృదయాలలో చెరగని ముద్రవేసిన మీ జ్ఞాపకాలు సదా మా మదిలో చిరస్మరణీయం. మీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...



కీ॥శే॥ శ్రీమతి పూల బాలమ్మ
W/o కీ॥శే॥ శ్రీ పూల గుర్రప్ప
మాజీ సర్పంచ్, గండికోట, మరణం : 19.10.2025
కుమారుడు : పూల నాగేశ్వరరావు మరియు కుటుంబ సభ్యులు
కార్యక్రమం : 02-11-2025వ తేదీ ఆదివారం ఉదయం 9.00 గం॥లకు క్వార్టర్ F-2, అల్ట్రాటెక్ సిమెంట్ టౌన్‌షిప్, తుమ్మలపెంట, తాడిపత్రి (మం) నందు పెద్దకర్మ జరుగును.

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

కళల కాణాచి కడప
మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

మారుతీనగర్, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా సాహిత్యానికి పేరొందింది కడప అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కొనియాడారు. యోగివేమన విశ్వవిద్యాలయం నూతన పరిపాలనా భవనంలోని అన్నమయ్య సెనెట్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన వల్లభ్ భాయ్ పటేల్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు.. చిత్రంలో కలెక్టర్ శ్రీధర్

● **పార్టీలు మారడం మంచి విధానం కాదు :** ప్రస్తుతం రాజకీయ నాయకులు చిన్న పిల్లలకు డైపర్లు మార్చినంత సులభంగా రోజుకో పార్టీ మారుతున్నారని.. ఇది మంచి విధానం కాదన్నారు. ఒకే పార్టీని నమ్ముకున్న వారు ఏ రోజైనా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అందుకు తానే నిదర్శనమని వివరించారు. చిన్నతనం నుంచి ఒకే పార్టీలో ఉంటూ నమ్మకంతో ఉంటూ ఏబీవీపీ కళాశాల కార్యదర్శి నుంచి ఉప రాష్ట్రపతి స్థాయికి ఎదిగినట్లు గుర్తు చేశారు.

● **పెద్దదర్గా ఉరుసుకు ఆహ్వానం :** కడప చిన్నచౌకు : ప్రసిద్ధిగాంచిన కడప పెద్ద దర్గా ఉరుసుకు హాజరు కావాలంటూ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును శనివారం కడప ఆర్అండ్‌బీ అతిథి గృహంలో దర్గా నిర్వాహకులు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ నెల 5 నుంచి 9 వరకు దర్గా ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. పెద్దదర్గా మత సామరస్యానికి ప్రతీక అని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు దర్గా నిర్వాహకులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి

మారుతీనగర్, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో పెన్నా, కుందూ, పాపఘ్ని నది పరివాహక ప్రాంతాల్లో వాణిజ్య పంటలు, ఉద్యాన పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శనివారం దెబ్బతిన్న పంటల చిత్రాలను చూపుతూ మాట్లాడారు. ప్రభుత్వం తక్షణమే దెబ్బతిన్న అన్ని పంటలకూ నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

నీట మునిగిన పంటలను చూపుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

బాలవికాస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డైరెక్టర్ గంగయ్య, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, హిమబిందు

సాయికృష్ణ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో విజేతలతో కరస్పాండెంట్ సుశీల, వైస్ ప్రిన్సిపల్ శిరీష

చిత్రలేఖనంతో మనో వికాసం

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం యర్రముక్కపల్లెలోని బాలవికాస్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండుగ' అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బి.సాయితేజశ్విని (9వ తరగతి), ఎం.త్రినిధి (9వ తరగతి), ఎం.శరణ్య (7వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ సుబ్బరాయుడు, డైరెక్టర్ గంగయ్య, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, హిమబిందులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

● **కడప విద్య:** భాగ్యనగర్ కాలనీలోని శ్రీసాయికృష్ణ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో శ్రీలేఖ (9వ తరగతి), ఎస్.అలీ జాహ్నవి (7వ తరగతి), డి.హర్షిత (8వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ సుశీల, వైస్‌ప్రిన్సిపల్ శిరీష బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఉన్నతీకరించి వదిలేశారు!
అరకొర సదుపాయాలతో విద్యార్థులకు ఇక్కట్లు

కడప విద్య, న్యూస్‌టుడే : కడప నగరంలోని గౌస్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలను నాలుగేళ్ల కిందట ఉన్నతీకరించారు. ప్రస్తుతం ఒకే ఆవరణలో 1 నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలో 121 మంది, 6 నుంచి 9వ తరగతి వరకూ 102 మంది మొత్తంగా 223 మంది విద్యార్థులున్నారు. ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడితో పాటు మరో 8 మంది ఉపాధ్యాయులు పని చేస్తుండగా 121 మంది విద్యార్థులు కలిగిన ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే బోధిస్తున్నారు. దీంతో సరైన విద్య అందడం లేదని విదార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

పాఠశాల ఆవరణలో పనిచేయని ఆర్వో ప్లాంట్

మరో కిటికీ వద్ద సన్‌షెడ్ ఊడిపడటంతో...

ఇదీ పరిస్థితి! : ● విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా విద్యాశాఖ లెక్కల ప్రకారం మరో ముగ్గురు ఎస్జీటీలు ఇక్కడ సేవలందించాల్సి ఉంది. ఇప్పటి వరకు విద్యా వాలంటీర్లను సైతం పాఠశాలకు ఇవ్వకపోవడంతో అటు పని భారంతో ఉపాధ్యాయులు, ఇటు పూర్తి స్థాయిలో విద్య అందక విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. ● కొన్నేళ్ల కిందట ఎంపీ నిధులు వెచ్చించి ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు మరమ్మతులకు గురి కావడంతో గత ప్రభుత్వంలో నాడు నేడు పనుల పేరుతో మరమ్మతులు చేసినా కొన్ని రోజులకే మూలకు చేరింది. దీంతో తాగు నీటి కోసం విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు సరిపడా మరుగుదొడ్లు లేక పోవడంతో విద్యార్థులు ఆరు బయటే మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తోంది. భవనాల కిటికీల వద్ద నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకోవడంతో అవి ఎక్కడ పడతాయోనని భయాందోళన చెందుతున్నారు. ● దేవుని కడప ప్రధాన రహదారికి పక్కనే పాఠశాల ఉండగా రోడ్డు ఎత్తు కన్నా తక్కువ ఎత్తులో ఉండటంతో ప్రహరీ సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రహరీ ఎత్తు పెంచాలని.. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ● ఈ విషయాలపై డీఈవో షంషుద్దీన్ మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ-2025 నియామకాలలో భాగంగా ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు 200 మందికి పైబడి ఉపాధ్యాయులను కేటాయించామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోస్టుల భర్తీ జరుగుతుందన్నారు. విద్యా వాలంటీర్ల విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని వివరించారు.

7న వైవీయూ అంతర్ కళాశాలల పోటీలు

మారుతీనగర్, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయంలో నవంబరు 7వ తేదీన అంతర కళాశాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం వ్యాయామ విద్య, క్రీడా శాస్త్రాల బోర్డు కార్యదర్శి డాక్టర్ రామసుబ్బారెడ్డి తెలిపారు. పురుషులు, మహిళలకు రోలర్ స్కేటింగ్, రైఫిల్ షూటింగ్, యోగ, టేబుల్ టెన్నిస్ పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట ఒరిజినల్ ఎస్ఎస్ సర్టిఫికెట్, టెన్త్, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లు, వీటితో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలపై ప్రిన్సిపల్‌తో అటెస్టేషన్ చేయించుకుని తీసుకుని రావాలన్నారు. క్రీడాకారుల వయస్సు 17 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు.

బాల్య వివాహం అడ్డగింత

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లెలో నిర్వహిస్తున్న బాల్య వివాహాన్ని గ్రామ పంచాయతీ ఈవో నాగభూషణ్‌రెడ్డి నిలిపేశారు. స్థానిక ఓ వీధికి చెందిన బాలిక(15)కు చక్రాయపేటకు చెందిన యువకుడికి ఇచ్చి వివాహం చేయాలని ఇరు కుటుంబాల పెద్దలు నిర్ణయించారు. శనివారం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఈవో దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే ఇరు కుటుంబాలను తన కార్యాలయానికి పిలిపించి కౌన్సెలింగ్ చేశారు. దీంతో వివాహం నిలిచిపోయింది.

డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

మారుతీనగర్, న్యూస్‌టుడే: స్వాతంత్య్ర సమరయోధుల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు డీవైఎఫ్ఐ ఏర్పాటయిందని జిల్లా కార్యదర్శి శివకుమార్ తెలిపారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శనివారం డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. జిల్లా నాయకులు సునీల్, ఎల్లయ్య, విజయ్, పెద్దన్న, లోకనాథరెడ్డి, దినేష్, దేవేంద్ర పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనే ధ్యేయం

కడప నేరవార్తలు, బిల్టప్, న్యూస్‌టుడే: జిల్లాలో అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని ఏసీబీ సీఐ నాగరాజు, నగరపాలక అదనపు కమిషనర్ రాకేష్‌చంద్ర పిలుపునిచ్చారు. అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా శనివారం నగరంలో ఏసీబీ ఆధ్వర్యంలో విద్యార్థులతో అంబేడ్కర్ కూడలి నుంచి మహావీర్ కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులతో అవినీతిని నిర్మూలించాలంటూ నినాదాలు చేశారు. అనిశా అధికారులు పాల్గొన్నారు. **సిద్దవటం:** సిద్దవటంలో శనివారం ఏపీఎస్పీ పదకొండో బెటాలియన్ పోలీసులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కమాండెంట్ ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో బెటాలియన్ అధికారులు, పోలీసులు స్థానిక బెటాలియన్ నుంచి బాకరాపేటలోని మూడు రోడ్ల కూడలి వరకు కొవ్వొత్తుల పట్టుకుని ర్యాలీ చేశారు.

సిద్దవటంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బెటాలియన్ సిబ్బంది

రిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో అవగాహన ర్యాలీ చేస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ జమున, వైద్య విద్యార్థులు

ఆరోగ్యంపై అవగాహన సదస్సు

నర్సజన అనువతి, న్యూస్‌టుడే: మానవ ఆరోగ్యం, జంతు ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ ఈ మూడు పరస్పర సంబంధం కలిగి ఉన్నాయని ఇవి లేకుండా మానవ మనుగడ సాధ్యం కాదని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున అన్నారు. స్థానిక రిమ్స్ వైద్య కళాశాలలో శనివారం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్ (ఏపీఎస్ఎం), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడిసిన్ రీసెర్చ్(ఐసీఎంఆర్) ఆధ్వర్యంలో వన్ హెల్త్ కార్యక్రమంలో నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ దివ్యశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అమర జీవికి నివాళి

పులివెందుల, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్రం కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రం సాధనకు కృషిచేసిన త్యాగశీలి పొట్టి శ్రీరాములు అని పులివెందుల పురపాలక ఛైర్మన్ వరప్రసాద్, కమిషనర్ రాముడు అన్నారు. పులివెందుల పురపాలక కార్యాలయంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. పూల అంగళ్ల కూడలిలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలువేసి నివాళులర్పించారు. **వేంపల్లె:** ఆధ్యాపయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని వేంపల్లె ఆర్యవైశ్య అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(అవోపా) అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్‌కుమార్ అన్నారు. వేంపల్లెలో శనివారం అవోపా ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వేంపల్లెలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న అవోపా అధ్యక్షుడు సునీల్‌కుమార్ తదితరులు

టిప్పర్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ అద్దె బస్సు

కొత్తమాధవరం (ఒంటిమిట్ట), న్యూస్‌టుడే: కొత్తమాధవరం పంచాయతీ మల్లేశ్వరపురం (పాత అటవీ తనిఖీ కేంద్రం) వద్ద కడప-రేణిగుంట జాతీయ రహదారిలో టిప్పరును వెనుక వైపు నుంచి ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొట్టింది. పులివెందుల డిపోనకు చెందిన బస్సు శనివారం తిరుపతికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కడప నుంచి మంగంపేటలో ముగ్గురాయి కోసం వస్తున్న టిప్పరు చోదకుడు వాహనాన్ని ఒక్కసారిగా వేగాన్ని తగ్గించడంతో బస్సు చోదకుడు ఢీకొట్టారు. బస్సు ముందు భాగం అద్దం పగిలిపోయింది. బస్సులో ఉన్న 70 మందికి పైగా ప్రయాణికులు సురక్షితంగా బయట పడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

వెంకయ్యకు నేతల సత్కారం

అరవిందనగర్, కడప విద్య, న్యూస్‌టుడే: మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడిని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహకకార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్‌లు సత్కరించారు. జిల్లా పర్యటనకు కడపకు శనివారం వచ్చిన ఆయన్ను ఆర్అండ్‌బి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం భాజపా జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి కలిసి మాట్లాడారు.

మాక్ అసెంబ్లీకి విద్యార్థుల ఎంపిక

సింహాద్రిపురం, కమలాపురం, న్యూస్‌టుడే: అమరావతిలో ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న మాక్ అసెంబ్లీలో పాల్గొని తమ స్వరాన్ని వినిపించటంతో పాటుగా తమ ప్రాంత సమస్యలను తెలియజేందుకు ప్రభుత్వం ఓ అవకాశం కల్పించింది. ఇందుకోసం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. సింహాద్రిపురం మండలం హిమకుంట్ల పాఠశాలకు చెందిన డి.నాగవైష్ణవి విజేతగా నిలిచి ఎంపికైందని ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణమ్మ తెలిపారు. కమలాపురంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి తేజనరసింహచారి, చెన్నూరు మండలం చిన్నమాచుపల్లె పాఠశాలకు చెందిన పల్లవి, మనోజ్ఞలు ఎంపికయ్యారని ఉపాధ్యాయులు తెలిపారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు అవశ్యం

కడప విద్య, న్యూస్‌టుడే: పరిసరాలు శుభ్రంగా ఉంచడం ద్వారా వర్షాకాలంలో ప్రబలే వ్యాధులను అరికట్టాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటరామిరెడ్డి, ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా అన్నారు. స్థానిక నాగరాజుపేట నగరపాలక ఉన్నత పాఠశాలలో శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్-2 ఆధ్వర్యంలో వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పరిసరాలను పచ్చదనంతో నింపి కాలుష్య రహిత వాతావరణాన్ని పెంపొందించాలన్నారు. అనంతరం స్థానికంగా పలు వీధుల్లో విద్యార్థులు స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని అఫ్రీపున్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శచీదేవి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గురివిరెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా

స్థానిక సమస్యలపై సీపీఐ సమర భేరి

మారుతీనగర్, న్యూస్‌టుడే: దశాబ్దాలు గడుస్తున్నా నగరంలో పలు ప్రాంతాల్లో మౌలిక వసతులు సక్రమంగా లేవని సీపీఐ నగర కార్యదర్శి వెంకటశివ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సమస్యలపై సీపీఐ సమరభేరి కార్యక్రమంలో భాగంగా శనివారం నగర సౌత్ జోన్‌లోని 14, 16 డివిజన్‌లో ఆయన పర్యటించారు. కనీస వసతులు లేక స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. దోమల రహిత నగరంగా కడపను తీర్చిదిద్దేందుకు చేపట్టిన డ్రైనేజీ పనుల్లో అవినీతి రాజ్యమేలుతోందని విమర్శించారు.

దృష్టి లోపం నివారణకు చర్యలు

పీవీఆర్ఐ ప్రతినిధి సూర్యప్రకాశ్‌కు చెక్కును అందజేస్తున్న యురేనియం పరిశ్రమ జీఎం సుమన్‌సర్కార్

వేముల, న్యూస్‌టుడే: కంటిచూపుతో ప్రపంచాన్ని జయిద్దామని యురేనియం పరిశ్రమ జీఎం సుమన్‌సర్కార్ అన్నారు. యురేనియం పరిశ్రమ పరిసర గ్రామాలతో పాటు జిల్లాలో ఇతర ప్రాంతాల్లో దృష్టి లోపం నివారణకు యూసీఐఎల్ సీఎస్ఆర్ నిధులు కేటాయించింది. అందుకు సంబంధించిన రూ.24.20 లక్షల చెక్కును కడపకు చెందిన పీవీఆర్ఐ ప్రతినిధి సూర్యప్రకాశ్‌కు పరిశ్రమ కార్యాలయంలో శనివారం అందజేశారు. కంటి సంరక్షణ సేవలు అందుబాటులో ఉండేలా పీవీఆర్ఐ చుట్టుపక్కల గ్రామాల్లో క్రమం తప్పకుండా వైద్యశిబిరాలు నిర్వహిస్తూ అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్‌కే బర్మాన్, భూసేకరణాధికారి నవీన్‌కుమార్‌రెడ్డి, పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

రాపూరు, న్యూస్‌టుడే: రాపూరు మండలంలోని పెంచలకోన దేవస్థాన నిత్యాన్నదాన పథకం నిర్వహణకు కడప జిల్లా మాధవరానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి దంపతులు శనివారం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ ఉప కమిషనర్ శ్రీనివాసులురెడ్డికి అందజేశారు. అనంతరం వారు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా జన జాతీయ గౌరవ్ దివస్

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: జన జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమం కడప నగరంలో శనివారం ఘనంగా జరిగింది. నగరంలోని బుడ్డాయపల్లెలోని ఎస్టీ బాలుర గురుకుల పాఠశాల ఆవరణంలో జరిగిన వేడుకలకు సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై గిరిజన యోధుడు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఎస్టీ కార్పొరేషన్ పర్యవేక్షకుడు సురేష్, బంజారా సేవా సంఘం రాష్ట్రకోశాధికారి డాక్టర్ శివానాయక్, గిరిజనాభివృద్ధి సంఘం అధ్యక్షుడు సుధాకర్, బీఎస్ఎస్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్‌రాథోడ్, నాయకులు సిద్ధు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, గిరిజన సంఘం నేతలు

ఆర్ఈఎంఎస్ పథకం పునరుద్ధరణపై హర్షం

కడప చిన్నచౌకు: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత నిలిపేసిన విశ్రాంత ఎంప్లాయీస్ మెడికల్ పథకం (ఆర్ఈఎంఎస్)ను తిరిగి పునరుద్ధరించడం అభినందనీయమని ఆర్టీసీ ఈయూ జోనల్ అధ్యక్షుడు కేకే కుమార్, జోనల్ కార్యదర్శి రాజశేఖర్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రూ.4 లక్షల వరకు వైద్య సాయం అందించే ఈ పథకాన్ని ఆర్టీసీలో విలీనం అనంతరం నిలిపేశారన్నారు. ఈ విషయాన్ని ఆర్టీసీ ఎండీ దృష్టికి తీసుకెళ్లగా మళ్లీ ఆయన ఈ పథకాన్ని తిరిగి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు.

ఎస్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఒంటిమిట్ట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎం.మస్తాన్‌బాబు(అధ్యక్షుడు), బి.యల్లయ్య (ప్రధాన కార్యదర్శి), ఎన్.వెంకట కృష్ణయ్య (ఆర్థిక కార్యదర్శి)గా నియమితులయ్యారు. గౌరవాధ్యక్షుడిగా పి.నరసయ్య, సహాధ్యక్షుడిగా పీవీ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా పలువురు ఎన్నికయ్యారు. సీపీఎస్ కన్వీనర్‌గా ఎన్.హరినాథ్‌రెడ్డి, ఆర్థిక కమిటీ సభ్యులు, సలహా మండలి సభ్యులుగా ఎంపికయ్యారు.

ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్‌రెడ్డి అన్నారు. ఒంటిమిట్ట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. గురువుల హక్కుల సాధన కోసం తమ వంతుగా కృషి చేస్తామన్నారు. వేతన సవరణ కమిషన్‌ను వెంటనే నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నేడు కార్తిక వన మహోత్సవం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: పద్మశాలీయ సేవా సంఘం ఆధ్వర్యంలో నవంబరు 2న కడప శివారులోని పద్మశాలీయ భవన్‌లో కార్తిక వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు అవ్వారు సుబ్బరాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ముందుగా ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీభావనారాయణ స్వాముల వారి కల్యాణం ఉంటుందని.. అనంతరం వన భోజనాలు ఉంటాయన్నారు. కార్యక్రమానికి వచ్చే మహిళలు, పిల్లలకు ఆటల పోటీలుంటాయని తెలిపారు.

రైతుబజారులో కూరగాయల ధరలు



కడప వ్యవసాయం : రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-40, క్యాబేజి-25, క్యారెట్-70, బీన్స్-0, బీట్‌రూట్-55, కీర-30, దోస-40, దొండకాయలు-45, ముల్లంగి-35, అల్లం-60, 80, కాలీఫ్లవర్-34, క్యాప్సికం-55, టమాట-18, 20, మిరపకాయలు-30, వంకాయలు-45, బెండకాయలు-40, బీర-50, కాకర-50, మటిక్కాయ-50, చిక్కుడు-50, అలసందకాయలు-45, అనపకాయలు-55, ఉల్లిపాయలు-15, 20, మునగకాయలు-60.

వేంపల్లె: గాయత్రీదేవి అలంకరణలో గౌరీదేవి.. ఉత్సవాల ప్రారంభంలో భక్తులు.. పులివెందుల: వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

ఆలయాలకు కార్తిక శోభ

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలో పద్మావతి సమేత కల్యాణ వెంకటరమణస్వామి ఆలయంలో ఘనంగా ఏకాదశి పూజలు నిర్వహించారు. మహిళలు కార్తిక దీపాలను వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ● **వేంపల్లె:** వేంపల్లె సంఘంవీధిలో వెలసిన గౌరీదేవి అమ్మవారి కార్తిక మహోత్సవ వేడుకలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ● **ఒంటిమిట్ట:** ఒంటిమిట్ట కోదండ రామాలయంలోఅభిషేకం క్రతువు ఆద్యంతం నేత్రానందంగా జరిగింది. రామయ్యకు శనివారం సుప్రభాత సమయాన తితిదే సహాయ

● **నేటి నుంచి గండి క్షేత్రంలో పవిత్రోత్సవాలు : చక్రాయపేట:** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గండిక్షేత్రంలో వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం నుంచి 5వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గండి ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య శనివారం తెలిపారు. కార్యనిర్వహణాధికారి పి.బాలరాజు వస్త్రాలు సమర్పించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

CHANGE OF NAME
I, NAGIREDDY LAKSHUMMA D/o SUBBANNA (Old Name), R/of D.No. 99/118, Professors Colony, CMR Palli, Chinthakomma dinne (M), YSR Kadapa Dist, AP. I have changed my name as BASIREDDY LAKSHMI DEVI, W/o **BASIREDDY VENKATA REDDY** (New Name). Henceforth, I shall be known as BASIREDDY LAKSHMI DEVI for all purposes.

పద్మశాలీయ సేవా సంఘం, కడప
శ్రీ భద్రావతి భావనారాయణ స్వాముల వారి కళ్యాణ మహోత్సవం మరియు కార్తీక మాస వనభోజన కార్యక్రమ ఆహ్వానం
తేదీ : 02.11.2025 ఆదివారం ఉ॥ 8 గం॥ల నుండి
వేదిక : పద్మశాలి కళ్యాణ మండపం తిరుపతి రోడ్, కడప.
SPHOORTHY
INSTITUTE OF MATHS & SCIENCE
IIT & NEET Foundation Classes, VI Class to X Class, State / C.B.S.E. Classes & I Class to X Class
Yerramukkapalli, Kadapa. Cell : 9985247237.

(c) eenadu